Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 27
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
1-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

"ఆజాద్ హింద్ పార్టీ"

కలకత్తా, జనవరి 31—

నేతాజీ సుభాస్‌చంద్ర బోస్ ఆశయ సంసిద్ధినిమిత్తం శ్రీ శరత్ చంద్ర బోస్ "ఆజాద్ హింద్ పార్టీ" అనే పేరుతో ఒక నూతన రాజకీయ పక్షాన్ని ఏర్పరచ నున్నాడు. ఈ సందర్భంలో శ్రీ శరత్‌చంద్ర బోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, హిందూ ముస్లిం సామరస్యంసందర్భంలో ఇతరపార్టీల యత్నాలు విఫలమైనవనీ, అట్టి సామరస్యాన్ని ఆజాద్ హింద్ పార్టీయే చేకూర్చగలదనీ అన్నాడు.

ఇండియాలో కమ్యూనిస్టుల అరెస్టు

తనకు సంబంధం లేదని ఇండియా మంత్రి ప్రకటన

లండన్, జనవరి 30—

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి హారీ పోలిట్ ఈ మధ్య వ్రాసిన అసమ్మతి లేఖకు లార్డ్ పెథిక్‌లారెన్స్ సమాధానమిస్తూ, "ఇండియన్ కమ్యూనిస్టులపై జరిగిన పోలీసు దాడులతో నాకెట్టి సంబంధంలేదు" అన్నాడు.

ప్రజాస్వామ్య సిద్ధాంతానికి సంస్థానాధిపతుల ప్రాతికూల్యం

నెహ్రూ తీర్మానాన్ని తాము ఆమోదించలేమని భోపాల్ నవాబ్ ప్రకటన

పంజాబ్ లీగ్ ఉద్దేశం

లీగ్ వైఖరి మారబోదా?

...ని నిర్ణయ ప్రకటన ...డు జరగవచ్చునట

కరాచీ, జనవరి 30—

భారత ముస్లిం లీగ్ కార్యవర్గం నేటి ... ప్రధాన రాజకీయ సమస్య విష... నిర్ణయానికి వచ్చారని, కార్యవర్గం ...భిప్రాయంతో కూడుకొన్న తీర్మానం ... మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ రేపు ... సమావేశంలో ఆమోదానికి ప్రతి...మ్యకంగా తెలుస్తున్నది.

భారత కాంగ్రెస్ సంఘంవారు ఆమో...త్మకంపై కొందరు లీగ్ కార్యవర్గ... ఇంతవరకు చేస్తూవచ్చిన బహిరంగ ...వి అభిప్రాయాలే ఈ తీర్మానంలో ...బడగలవని. లోగడ లీగ్ కౌన్సిల్ ...న్నిని దానిచేత రద్దు చేయించే...డు లీగ్ కౌన్సిల్ తిరిగి సమా...లే గనక కార్యవర్గం నిశ్చయించి ...ర్యవర్గంవారు ఆ విషయం మామూ...ంచి పూడుకొందురే గాని దానికోసం ...ర్మానం తయారుచేయ నవసరం లేక ...ప్పటి లీగ్ అభిజ్ఞ వర్గాలు ద్వారా ...ది.

... కాంగ్రెస్ సంఘం ఆమోదించిన ...మ అసంతృప్తినింకా వెల్లడిస్తూనే గ్రూపింగ్‌క్లాజ్ విషయమై బ్రిటిష్ ... వ్యాఖ్యానం కాంగ్రెస్ వివరంగా లేదని వారు వాదిస్తున్నారు.

...ర్యవర్గసభ్యులచేత ఆమోదించబడిన తరవాత, ఈ ప్రధాన తీర్మానం రేపు రాత్రిగాని, శనివారం ఉదయంగాని ప్రకటింపబడవచ్చును.

పంజాబ్ పరిస్థితి

పంజాబ్ పరిస్థితివిషయమై లీగ్ కార్యవర్గం వారు అతిశ్రద్ధగా ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో కార్యాచరణసంఘం వివేకిక నాధారం చేసుకొని తయారుచేసిన ఒక తీర్మానం బహుశా శనివారం ఉదయం కార్యవర్గ సమావేశంలో చర్చకు రాగలదు.

ఇప్పటి కార్యవర్గసభ్యులు పంజాబ్ ప్రభుత్వం తీసుకొన్న చర్యను తీవ్రంగా గర్హిస్తూ, అప్పటి పరిస్థితివల్ల మిక్కిలి ఆందోళన చెందుతున్నారు. దీనిని ప్రతిఘటించేనిమిత్తం వారొక కార్యక్రమాన్ని తయారుచేసి, ఈ విషయంలో భారతదేశం అంతట అవలంబించవలసిన చర్యను గురించి ఆలోచించి, నిశ్చయిస్తారని తెలుస్తున్నది.

లీగ్ కార్యవర్గం బీహార్ పరిస్థితివిషయమై కూడా ముస్లిములకు సంబంధించినంతవరకు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తారని, ఈ తీర్మానాన్ని కార్యవర్గంలోని బీహార్ సభ్యులు తయారుచేస్తున్నారని కూడా తెలుస్తున్నది.

బీహార్ పరిస్థితివిషయంలో నిష్పాక్షికమైన విచారణ జరపబడాలని, తమ మాన ధన ప్రాణాలకింకేమీ ప్రమాదం వుండదని బీహార్ ముస్లిములకు ధైర్యం కలిగించడానికి తగిన చర్య తీసుకోబడాలని, అపరాధవర్గంపై సాముదాయిక జరిమానాలు విధించబడాలని, ఇంకా శాంతిభద్రతలను కాపాడడానికి అవసరమయ్యే చర్యలన్నీ తీసుకోబడాలనీ ఈ తీర్మానంలో కోరబడతాయని భావిస్తున్నారు.

కార్యాచరణ సంఘ సమావేశం

లీగ్ కార్యాచరణ సంఘం ఇవాళ సాయంకాలం మిస్టర్ యూసఫ్ అబ్దుల్లా హరూన్ బసలో సమావేశమై, మూడు గంటలసేపు సమాలోచనలు జరిపారు.

ఈ సంఘంవారు రేపు సాయంకాలం కార్యవర్గ సమావేశంముందు చర్చకు తెచ్చేనిమిత్తం పంజాబ్ పరిస్థితిపై తన అభిప్రాయాలను తెలియజెయ్యవలసిందని మిస్టర్ గజ్నఫర్ ఆలీఖాన్‌ను ఆహ్వానించారు.

తృతీయ ప్రపంచ యుద్ధం రాగలదా?

వాషింగ్టన్, జనవరి 29—

మిత్రరాజ్యసమితిలోని ప్రపంచ ఆహారసంఘం డైరెక్టర్ జనరల్ సర్ జాన్ ఆర్ నేటిరాత్రి బ్రాడ్ కాస్టుచేస్తూ ఇలా అన్నాడు:

"గురువారంలో వాషింగ్టన్‌లో సమావేశమైన ప్రపంచ ఆహార సంఘంచేసిన ప్రణాళిలతో ప్రపంచ రాజ్యాలు సహకరించకపోతే తృతీయ ప్రపంచయుద్ధం తప్పదు."

"ప్రభుత్వాన్ని పడగొట్టడమే"

బెదిరింపులకు తాము లొంగబోవడంలేదని ప్రధాని ప్రకటన

లాహోరు, జనవరి 30—

పంజాబ్ ప్రధాని మాలిక్ కిజర్ హయ్యత్ ఖాన్ తివానా నేడు పంజాబ్ పరిస్థితినిగురించి ఈ క్రింది ప్రకటన చేశారు. "ముస్లిం లీగ్‌ను అణిచివేసే ఉద్దేశం పంజాబ్‌కు ఎంతమాత్రం లేదు. కాని, పంజాబ్‌లో రాజకీయ మతవర్గాలను సంతోషితం చేయడానికి ముస్లింలీగ్ ఉద్యమమై బెదిరిస్తున్నప్పుడు, దానిని పంజాబ్ ప్రభుత్వం సహించలేదు. రాష్ట్రంలో శాంతిరక్షణ సందర్భంలోను, ప్రజాస్వామిక సూత్రాల సముద్ధరణ సందర్భంలోను పంజాబీయు లందరు పంజాబ్ ప్రభుత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"కేవలం బలప్రయోగం మూలంగా ముస్లింలీగ్‌వారు మిశ్రమమంత్రివర్గాన్ని పడగొట్టాలని చూస్తున్నారు.

"ఇలా ముస్లిం లీగ్ వారు బెదిరిస్తున్నారంటే ప్రస్తుత రాజ్యాంగవిధానం ప్రకారం దాని అంతరార్థమేమిటో పంజాబ్‌లోని ముస్లిములు, హిందువులు, సిక్కులు గ్రహించుకోవాలి. మంత్రివర్గాలు శాశ్వతంగా వుండిపోయేవికావు అసెంబ్లీలో మెజారిటీ పక్షం ప్రోద్బలం వున్నంతసేపే అవి నిలవగలవు. అసెంబ్లీలో ప్రతిపక్షంలోగల పార్టీకిగాని, పార్టీలకుగాని, వాటి ఇబ్బందులను చట్టబద్ధమైన పద్ధతులలో వెల్లడి చేసుకోడానికి, వాటి బలాన్ని స్థిరపరుచుకోడానికి అవకాశం కలదు. ప్రస్తుతం పదవిలోవున్న మంత్రివర్గాన్ని పడగొట్టాలంటే, ప్రతిపక్షం అసెంబ్లీలో మెజారిటీ సంపాదించాలి. ఈ ముఖ్య సూత్రాల ఆమోదం మీదనే మన ప్రజాస్వామిక సంస్థలు నేడు పనిచేస్తున్నవి.

"ముస్లిం లీగ్‌వారు అసెంబ్లీలో అత్యధిక సంఖ్యాబలంగల పక్షం తమదిఒక్కటేనని, అందువలన సాధారణ ఎన్నికలు జరిగిన అనంతరం తామే మంత్రివర్గాన్ని ఏర్పరిచి వుండవలసిందనీ వాదిస్తున్నారు.

"వారు అప్పటిలో అసెంబ్లీలో మెజారిటీ బలం సంపాదించలేక, మంత్రివర్గాన్ని ఏర్పరచలేక పోయారు కాబట్టి, ఇప్పుడు మంత్రివర్గాన్ని బలప్రయోగంమీద పడగొట్టడానికి ప్రయత్నించడం సముచితచర్య యే అని చెప్పుకుంటున్నారు. ఒకవేళ వారి యత్నం జయప్రదమైతే, ఏ పార్టీకి చెందిన మంత్రివర్గమైనా స్థిరంగా పంజాబ్‌లో పరిపాలన సాగించలేదు. అన్ని పార్టీలకుగల ఆయుధం శాసనోల్లంఘనం ఒక్కటే. ప్రజాస్వామిక రాజ్యాంగవిధానంక్రింద శాసనోల్లంఘనాయుధాన్ని ప్రయోగించడమంటే ప్రజాస్వామిక పద్ధతులకు స్వస్తి చెప్పడమన్నమాటే."

"పరిస్థితి అదుపులోకివచ్చింది"

లాహోరులోను, అమృతసర్‌లోను అలజడి తగ్గిందని, పరిస్థితి అదుపులోకి వచ్చిందని పంజాబ్ ప్రభుత్వంవారు నేడు ఒక ప్రకటన చేశారు. ఇంకా ఆ ప్రకటనలోని అంశాలు ఇవి: "నిన్నరాత్రి లాహోరులో ఉద్యమ నాయకులు అరెస్టుచేయబడినారు. విద్యార్థులు చిన్నచిన్న జట్లుగా బయలుదేరి, ముస్లిం దుకాణదారులను హర్తాళ్ జరపవలసిందని విజ్ఞప్తిచేశారు.

నిన్న విద్యార్థులు పెద్ద ఊరేగింపు ఏర్పాటు చేశారు. వారిలో పదిమందిని మాత్రమే అరెస్టు చేశారు. 72 మంది విద్యార్థులను లాహోరుబైటికి తీసుకుపోయి, వారిని అక్కడ విడిచిపెట్టారు. అమృతసర్‌లో హర్తాళ్ జరగలేదు. ముస్లిముల దుకాణాలు మామూలు ప్రకారం తెరిచివున్నాయి.

వార్తల ప్రచురణసందర్భంలో పంజాబ్ ప్రభుత్వ నిషేధంపట్ల అసమ్మతిసూచకంగా లాహోరులోని నాలుగు ముస్లిం లీగ్ పత్రికలు ప్రచురణను నిలిపివేసినవి. జనాబ్ జిన్నా ఆదేశానుసారం అవి రేపటినుంచి తిరిగి ప్రకటింపబడుతాయి. ఈ పత్రికలు పదిహేను రోజులవరకు పంజాబ్ ప్రభుత్వం అధికారయుక్తంగా జారీచేసే ప్రకటనలను అసలు ప్రకటించకుండా వదలివేయడానికి నిశ్చయించుకున్నాయి.

పంజాబ్‌లో ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును గురించిన విమర్శలుగల "డాన్" (ఢిల్లీ పత్రిక)ను పదిహేను రోజులవరకు పంజాబ్ రాష్ట్రంలోకి రానివ్వకూడదని పంజాబ్ గవర్నర్ ఒక ఉత్తర్వు జారీచేశారు.

కొన్ని ప్రధాన సూత్రాల విషయంలో నరేంద్రమండలి రాజీ పడలేదట; రాజీ పడబోదట కూడా

ఇండియన్ యూనియన్ అధికారాలు పెంచడానికి ఎంతమాత్రం వీలులేదని సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 30—

"వైదొలగవలసిందని. అనగా సంస్థానాలను పరిత్యజించవలసిందని, లేదా కొన్ని నిర్బంధాలకు లోబడిమాత్రమే సంస్థానాధిపత్యాన్ని కొనసాగించవలసిందని మనలను (సంస్థానాధీశులు) కోరుతున్నారు. ఇట్టి బెదిరింపులకు లొంగిపోవడం మనకు ప్రతిష్ఠకరం కాదు. అనేక రంగాలలో అభివృద్ధికి మనదే ముందడుగు. కొందరి గుడ్డివిశ్వాసాలను మనం ఆమోదించకపోవడంచేత, మన హక్కులన్నీ వదలుకొని, మనదారిన మనము పోవలిసిందేనా?" అంటూ నేటి సాయంత్రం జరిగిన నరేంద్రమండలి సభకు అధ్యక్షత వహించిన భోపాల్ నవాబ్ ఉపన్యసిస్తూ ప్రశ్నించాడు.

ఈ సభకు దాదాపు 60 మంది సంస్థానాధీశులు, 100 మంది సంస్థాన మంత్రులు హాజరైనారు.

రాజకీయంగా భారతదేశం పురోభివృద్ధిగాంచకుండా సంస్థానాధీశులు అవరోధాలు కల్పించబోరని, స్వాతంత్ర్య సముపార్జనా కృషిలో వారు కూడా సహకరించగలరని ఈ సందర్భంలో భోపాల్ నవాబ్ వివరించాడు.

తిరువాన్కూర్ దివాన్ సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉపన్యసిస్తూ, అమాత్య ప్రణాళిక ప్రకారం యూనియన్ ప్రభుత్వానికి కూడా మూడు శాఖ లుండగలవని, అంతకు మించి మరి ఏ ఇతర అధికారాలు దానికివ్వాలని అమాత్య ప్రణాళిక పేర్కొనలేదని అన్నారు.

మైసూరు దివాన్ సర్ ఎ. రామస్వామి ముదలియార్ ఉపన్యసిస్తూ, ప్రజాపరిషత్తుచే ఆమోదింపబడిన లక్ష్యాల నిర్వచన తీర్మానం (పండిట్ నెహ్రూ ప్రతిపాదించినది) పూర్తిగా అత్యంత ప్రమాదకరమైన విషయాలతో కూడివున్నదని, ఇందుమూలంగా భారత రాజ్యాంగవిధాన నిర్మాణ కార్యక్రమం తప్పక విలంబన జరుగగలదని అన్నాడు.

సభ ప్రారంభసమయంలో అధ్యక్షుడు భోపాల్ నవాబ్ ఉపన్యసిస్తూ, భారత సంస్థానాధీశులపై నిర్దిష్టకార్యక్రమంప్రకారం దుష్ప్రచారం సాగించబడుతున్నదని అన్నాడు.

ఇటీవల అనేక సందర్భాలలో మన మాతృభూమి రాజకీయ పురోభివృద్ధికి తాము అవరోధాలు కల్పింపబోమని అనేకసార్లు స్పష్టంచేయడం జరిగినప్పటికీ, బ్రిటిష్ ఇండియా వర్గాలు ఇందుకు తగిన ఉత్సాహంతో, తమతో సహకరించడానికి సంసిద్ధత కనపరుపలేదని వివరిస్తూ భోపాల్ నవాబ్ ఇలా అన్నాడు:—

"కొన్ని సూత్రాలపై సంస్థానాధీశులు రాజీ చేసుకొనజాలరు. పండిట్ నెహ్రూచే ప్రతిపాదింపబడి, ప్రజాపరిషత్తుచే ఆమోదింపబడిన లక్ష్యాల నిర్వచన తీర్మానంలోని కొన్నిసూత్రాలు నరేంద్రమండలి ఆమోదాన్ని పొందిన అమాత్య ప్రణాళికకు భిన్నంగా వున్నాయి.

కొంతమంది భారత రాజకీయ నాయకుల ఉపన్యాసాలనుంచి కొన్ని భాగాలను ఉదహరించి, అమాత్య ప్రణాళిక పేర్కొన్నదానికంటె ఎక్కువ అధికారాలు ఇండియన్ యూనియన్‌కు కావాలని వారు కోరుతున్నారని, ఇప్పటికే నిర్ణయింపబడినవాటిని మించి ఇంకే అధికారాలు ఇండియన్ యూనియన్‌కు ఇవ్వబడబోవని అత్యంత సన్నిహిత అధికారవర్గాలు తనకు హామీ ఇచ్చినవని భోపాల్‌నవాబ్ అన్నాడు.

ఈ సమావేశ వివరాలనుగురించి, సమావేశం పూర్తిఅయినపిదప అధికారపూర్వకంగా ఒక చిన్న నివేదిక పత్రికావిలేఖరులకు అందజేయబడింది.

భారతదేశంలో సంస్థానాధిపతులకు స్వస్తి చెప్పించడానికై కొన్ని పార్టీలు క్రమబద్ధంగా అసలు సంగతులను మార్చి, సంస్థానాధిపతులపై అసత్యప్రచారాలను చేస్తున్నందుకు భోపాల్ నవాబ్ అమితంగా విచారించాడని, ఆ పిదప ఇలా అన్నాడని ఈ అధికార ప్రకటన తెల్పుతున్నది.

"ఇక ఇప్పుడు మనం ఒక నిర్ణయానికివచ్చి, మన భావి కార్యవిధానాన్ని ప్రకటించడం అత్యవసరం."

1946 లో నరేంద్రమండలి వార్షిక సమావేశంలో తా నుపన్యసిస్తూ, సంస్థానాలలో ప్రజల పౌరసత్వాలనుగురించి తాను చేసిన ప్రకటనను అన్ని సంస్థానాలు వెంటనే అమలులో పెట్టాలని, ఇది జరిగినట్లయితే, సంస్థానాలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించడానికి తగు పరిస్థితి సంస్థానాలకు రాగలదని భోపాల్‌నవాబ్ సంస్థానాధిపతులను హెచ్చరించాడు.

యూనియన్ అధికారాలపై సర్ సి. పి. వివరణ

అమాత్య ప్రణాళిక ప్రకారం ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి విదేశాంగ వ్యవహారాలు, దేశరక్షణ, రహదారులశాఖలుమాత్రమే వుండగలవని, ఈ మూడుశాఖలనిర్వహణకు అవసరమైనధనాన్ని సేకరించడానికి తగు అధికారాలుమాత్రం దీనికి వుండగలవని వివరిస్తూ, సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉపన్యసించాడు.

"ఈ ధనాన్ని సేకరించడానికి తగు అధికారాలు" అన్నవిషయం సంస్థానాలకు ముఖ్యంగా సంబంధించినదని, ఈ మూడుశాఖల అధికారాల విషయం కూడా సంస్థానాలకు సంబంధించినదేనని వివరిస్తూ, ఈ సందర్భంలో సంస్థానాలు తమ స్వంత సైనికదళాలనే వుంచుకొనవచ్చునా, లేదా అన్న సమస్య ఉత్పన్నం కాగలదని అన్నాడు.

రహదారుల శాఖ విషయంకూడా సంస్థానాలకు చాలా ముఖ్యమైనదేనని, ఇందుమూలంగా బ్రిటిష్ ఇండియాలోని ఒకపార్టీ ప్రతినిధులు సంస్థానాలపై పన్ను విధించడానికి కూడా యూనియన్ ప్రభుత్వానికి అధికారం కలదని వాదించగలరని తనకు అనుమానంగా వున్నదని సర్ సి. పి. అన్నాడు.

పన్నులు, సుంకాలు కూడా విదేశాంగ శాఖక్రిందకే రాగలవని ఎక్కడో ఒకచోట పండిట్ నెహ్రూ అన్నాడని ఉదహరిస్తూ, ఇలాంటి ముఖ్యమైన విషయాలను నిర్ణయించే టప్పుడు, ముందుగా సంస్థానాలను సంప్రదించి, వాటి అభిప్రాయాలను తీసుకొనడం అత్యవసరమని సర్ రామస్వామి అయ్యర్ అన్నాడు.

నరేంద్రమండలి రాయబార సంఘం ప్రసక్తి తెచ్చి, సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఇలా అన్నాడు:—

"భావి భారత యూనియన్‌లో సంస్థానాల ప్రతిపత్తి నిర్ణయించడమే నరేంద్రమండలి రాయబార సంఘం ప్రధానకర్తవ్యం. అయితే, ప్రజాపరిషత్తు ఒక రాయబార సంఘాన్ని నియమిస్తూ, దాని అధికారాలను పరిమితంచేయడంద్వారా ఉభయరాయబారసంఘాల హక్కులను కుంచించింది. తుదకు సంస్థానాల సరిహద్దులను, సంస్థాన ప్రభుత్వాల రాజ్యాంగ విధానాలను నిర్ణయించడానికి కూడా తనకు హక్కుకలదని ప్రజాపరిషత్తు భావిస్తున్నట్లు తోస్తున్నది అంటే, భారతదేశంలో సంస్థానాలు వుండడానికి హక్కువున్నదా? లేదా అన్న విషయమై ప్రజాపరిషత్తు పరిశీలన ప్రారంభించిందన్నమాట.

"సంస్థానాల శ్రేయస్సును ఆకాంక్షించేవారు ఈ పరిస్థితులన్నింటిని అతిశ్రద్ధగా పరిశీలించక తప్పదు" అంటూ, సంస్థానాధీశులు సమైక్యతతో వ్యవహరించాలని సర్ సి. పి. అన్నాడు.

సర్ ఎ. రామస్వామి ముదలియార్ ఉపన్యసిస్తూ, ప్రజాపరిషత్తు ఆమోదించిన లక్ష్యాల నిర్వచన తీర్మానం అత్యంత ప్రమాదకరమైనదని, ఇందుమూలంగా రాజ్యాంగవిధాన నిర్ణయ కార్యక్రమం విలంబన కాగలదనీ అన్నాడు.

లక్ష్యాల నిర్వచనగురించి ప్రస్తావిస్తూ, సంస్థానాలలో రాజ్యపరిపాలనవిషయమై సంస్థానాధిపతులు ఎలాంటి రాజీచేసుకొనజాలరనీ, తన అత్యధిక సంఖ్యాక ప్రాబల్యంతో ముందు భారత ప్రభుత్వాన్ని నడిపింపనున్న పార్టీని కొంత హెచ్చరించడం అత్యవసరమని అన్నాడు.

తన పక్షబలాన్ని అవకాశంగా తీసుకొని, యథేచ్ఛగా భావి భారత స్వరూపాన్ని నిర్ణయించగల మనుకొంటున్న పార్టీకి సంస్థానాలలో రాజరికాన్ని నిలబెట్టడంద్వారా గుణపాఠం నేర్పడం అత్యవసరమని కూడా ఈ సందర్భంలో శ్రీ రామస్వామి మొదలియార్ అన్నాడు.

డచ్ వారి వాగ్దాన భంగం?

ఇండోనేసియన్ ఒడంబడికపై సంతకం పెట్టబోవడంలేదట

బటేవియా, జనవరి 31—

ఇండోనేసియన్ ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి మహమ్మద్ నసీర్ నిన్న యీ క్రింది విధంగా ప్రకటించాడు:

"జావాలో ఇప్పటికి కొన్నిచోట్ల ఇండోనేసియన్ సైనికులకు, డచ్ సైనికులకు పోరాటం జరుగుతున్నది.

ఇండోనేసియన్ సమస్య సత్వర పరిష్కారమార్గం లింగట్ జతిలో(జావా) గత నవంబరులో జరిగిన ఒడంబడిక ముసాయిదాపై సంతకాలు పెట్టడం"

ఇండోనేసియన్, డచ్ ప్రతినిధుల మధ్య లింగట్ జతిలో జరిగిన ఒడంబడికలో, డచ్ సామ్రాజ్యంలో ఉపభాగంగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనేసియా స్థాపనకు అవకాశమియ్యబడింది. దీనిపై డచ్, ఇండోనేసియన్ ప్రతినిధులుమాత్రం చేవ్రాళ్లు చేశారుగాని, అధికారరీత్యా డచ్ ప్రభుత్వం దీనినింకా ధృవపరచలేదు.

మహమ్మద్ నసీర్ ఇంకా యీ క్రిందివిధంగా ప్రకటించాడు:-

"డచ్ కమీషన్ జనరల్ ఇండోనేసియాకు తిరిగి వచ్చారుగాని, డచ్ ప్రభుత్వం ఒడంబడికపై సంతకం పెట్టడానికి ఇంకా సిద్ధంగా లేనట్లు కనిపిస్తుంది.

"దీనినిబట్టి లింగట్‌జతి ఒడంబడిక సందేహాస్పదమౌతున్నది. తన్మూలంగా, డచ్ - ఇండోనేసియన్ అభివృద్ధినిరోధకులు ఒడంబడికను రద్దుచెయ్యాలని బహిరంగంగా ఆందోళన చెయ్యడానికి అవకాశం చిక్కగలదు."

ఇండోనేసియాపట్ల డచ్‌ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోదలచిందనే వార్తలకు ఆధారం లేదని నిన్న డచ్‌ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించాడు.

డచ్ ఈస్టిండీస్ లెఫ్టినెంట్ గవర్నర్-జనరల్ డాక్టర్ వాన్‌మూక్‌స్థానే త్వరలో, ప్రస్తుతం రష్యాలో రాయబారి ఏ. హెచ్. జే. లోవింగ్ నియమించబడగలడనీ, ఇతడు డచ్-ఇండోనేసియన్ ఒడంబడికకు వ్యతిరేకియనీ బయలుదేరిన వదంతులనుగురించి డచ్‌ప్రభుత్వ ప్రతినిధి ఇలా అన్నాడు:-

"డాక్టర్ వాన్‌మూక్ రాజీనామా గురించి ఇంకా యేదీ నిర్ణయం కాలేదు. అయితే తను డచ్-గవర్నర్ జనరల్‌గా విధి నిర్వహించడం బాధాకరంగా వున్నదిగనుక, తన రాజీనామాను ఆమోదించవలసిందని రెండు సార్లు ప్రభుత్వాన్ని కోరాడు"

నలుగురు డచ్‌సైనికుల మరణం

బటేవియా, జనవరి 30—

"మెదాన్ (సుమత్రా), సురబాయా (జావా), సమరిందో (బోర్నియో) లలో జరిగిన సంఘర్షణలలో నలుగురు డచ్ సైనికులు మరణించి, నలుగురు గాయపడ్డారు" అని డచ్ సైనిక ప్రతినిధి నేడు ప్రకటించాడు.

నెదర్‌లాండ్స్‌లో ఇండియా ప్రతినిధి

కృష్ణమేనన్ సంభాషణలు

హేగ్, జనవరి 29—

ఇండియా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వి. కే. కృష్ణమేనన్ నేడు నెదర్‌లాండ్స్ విదేశాంగ మంత్రితో సమావేశం జరిపి, నెదర్‌లాండ్స్‌లో భారత ప్రతినిధి నియామకం గురించి చర్చించాడు.

లండన్‌లో ఇండియా హైకమిషనర్ కార్యదర్శి, ఆర్. ఎస్. మణి కూడా కృష్ణమేనన్‌తో వచ్చారు.

జాతి విద్వేష వ్యతిరేక సమరం

అమెరికాలో ప్రచారానికై పాల్ రాబ్సన్ సంసిద్ధం

రెండు సంవత్సరాలవరకు సినిమాలలో నటించడట

సెయింట్‌లూయీ, జనవరి 30—

అమెరికా అంతటా జాతివిద్వేష వ్యతిరేక ప్రచారం సాగించడానికి రెండుసంవత్సరాలవరకు ఫిల్ములలోగాని, నాటకాలలో గాని నటించనని ప్రఖ్యాత నీగ్రోగాయకుడు పాల్ రాబ్సన్ నేడు ప్రకటించాడు.

ఈ వారంలో ఇంతకుముందు ఇక్కడి నాటకశాలముందు జరిగిన అసమ్మతి ప్రదర్శనకు పాల్ రాబ్సన్ నాయకత్వం వహించాడు.

పాల్ రాబ్సన్ ఇంకా యిలా ప్రకటించాడు.

"అమెరికాలో నీగ్రోలు మున్నగువారి ప్రాథమిక పౌరస్వత్వాలను గౌరవించాలని మేము ప్రజలకు విజ్ఞాపన చెయ్యవలసివుంది. నేను కేవలం కమ్మనిపాటలు పాడుతూ కూర్చొనడంకాక, నీగ్రోల పౌరస్వత్వాల సాధనకై ఎలుగెత్తి చాటాలి"

భారతదేశం ఆహారదుస్థితి

ఇతరదేశాల సహాయంలేనిదే 1947 గడువబోదు

ప్రపంచ ఆహారసంఘంలో భారత ప్రతినిధి విజ్ఞాపన

వాషింగ్టన్, జనవరి 30—

అంతర్జాతీయ అత్యవసర ఆహారసంఘంలో నేడు భారతప్రతినిధి వి. కే. ఆర్ రావు "ఇండియా ఆహార పరిస్థితి 1946 కంటె అధ్వానమౌతున్నది" అని ప్రకటించాడు.

భారత దుస్థితిగురించి ఇంకా యీ క్రింది వివరాలు తెల్పాడు:

"మా గోధుమనిల్వలు పూర్తిగా అయిపోయాయి, ఇండియాలో ఎక్కడచూచినా ఇక నాలుగువారాలకంటె మించి గోధుమ సప్లయిలు లేవు. ఎగుమతి దేశాలనుంచి తిరిగి సహాయం పొందనిదే ఇండియాకు 1947 గడవదు."

యు. పి. ప్రభుత్వంక్రింద పనిచేస్తున్న లక్నోలోని 12 మంది యూరోపియన్ ఉద్యోగులు (ఇండియన్ సివిల్ సర్వీసుకు చెందినవారు) తమను బ్రిటన్ సివిల్ సర్వీస్‌లోకి, వలసరాజ్యాలలోని సివిల్ సర్వీసులకు బదిలీచెయ్యవలసిందని అధికారులను కోరుకున్నారు.

టర్కీ కమ్యూనిస్టుల అరెస్టు

ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నించారట

అంకారా, జనవరి 30—

ఇస్తాంబూల్‌లో పట్టుబడిన పత్రాలను, రహస్య లేఖలనుబట్టి, ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఒక రహస్యోద్యమం సన్నాహపడుతున్నట్లు తెలుస్తున్నదని నిన్న టర్కీ పార్లమెంటులో దేశీయాంగమంత్రి ప్రకటించాడు.

టర్కీ కార్మిక కర్షకుల సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యాలయాన్ని, బ్రాంచీలను గత డిసెంబరులో పోలీసువారు సోదాలు జరిపి, 70 మందికి పైగా పార్టీ ప్రచారకులను అరెస్టుచేశారు.

ట్రేడ్ యూనియనులనే సాకుతో కమ్యూనిస్టు ప్రచారం చేశారని, వారిపై మిలిటరీకోర్టులలో కేసులు పెట్టబడగలవని అప్పుడు భావించబడింది.

ఇస్తాంబూల్‌లోను, పశ్చిమ థ్రేస్‌రాష్ట్రంలోను వామపక్షాల్ని అణచడంమూలంగా విపరీతమైన విప్లవోద్యమం బయలుదేరకుండా విచ్ఛిన్నమైనదనీ, లేకపోతే టర్కీ శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లివుండేదనీ టర్కిష్ అధికారులు ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

ఇరాక్ ప్రభుత్వ చర్య

బాగ్దాద్, జనవరి 31—

ఇరాక్‌లో 1946 ఎన్నికల చట్టాన్ని అనుసరించి ఎట్టిసంఘటనలులేకుండా ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్తగా యేర్పడిన కోట్లా పార్టీకి ఎక్కువ వోట్లు వస్తున్నట్లు కనిపిస్తున్నది.

ఇరాక్‌లో కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడింది. మిగిలిన వామపక్షాలు ఎన్నికలలో పాల్గొనడానికి అంగీకరించబడింది.

చైనీస్ కమ్యూనిస్టు బలాల విజయం

పింగ్‌సీన్ నగరం ఆక్రమణ

షాంగ్‌హై, జనవరి 30—

పీపింగ్-హాంకో రైలుమార్గం ఉత్తరభాగంలో గల పింగ్‌సీన్ నగరం కమ్యూనిస్టుదళాల వశమైందని నేడు కమ్యూనిస్టు కార్యాలయం ప్రకటన తెల్పుతున్నది.

పీపింగ్‌కు 27 మైళ్ళలోగల వైషన్ ధాంగ్‌కు టీన్‌ట్సిన్‌లోని ప్రభుత్వ దళాలు త్వరితంగా పంపబడ్డాయి. పీపింగ్‌వద్ద కమ్యూనిస్టులు నిన్నరాత్రి ఒక రైలుస్టేషనుపై ముట్టడులు జరిపారు.

కమ్యూనిస్టు ఆఫీసర్లు

ప్రభుత్వ ప్రాంతాలనుంచి వైదొలగడానికి సౌకర్యాలు

నాన్‌కింగ్, జనవరి 30—

చైనా ప్రభుత్వ, కమ్యూనిస్టులమధ్య తన మధ్యవర్తిత్వాన్ని ఉపసంహరించుకోడానికి అమెరికా నిర్ణయించుకొనడంచేత, చైనీస్ ప్రభుత్వ వశంలోని ప్రాంతాలనుంచి కమ్యూనిస్టు ఆఫీసర్లు తమ కేంద్రమైన యెనాన్‌కు తరలిపోడానికి సౌకర్యాలు చెయ్యగలమని అమెరికన్ అధికారులు చెప్పారు.

చైనీస్ ప్రభుత్వం అంగీకరిస్తే నాన్‌కింగ్‌లో తమ కార్యాలయాన్ని వుంచుకోగలమనీ, లేనిచో యెనాన్‌కు మార్చుకోమనీ ఒక కమ్యూనిస్టు ప్రతినిధి అన్నాడు.

ఇండో-చైనాలో ఫ్రెంచి దళానికి ఉక్కిరిబిక్కిరి

హాంగ్‌కాంగ్, జనవరి 30—

హానోయ్, సైగాన్‌ల మధ్యలోవున్న హ్యూ అనేచోట వియత్‌నామ్ దళాలు ఫ్రెంచి దళాలను దిగ్బంధంచేశాయని వియత్‌నామ్ రేడియో ప్రకటించింది.

ఇక్కడకు టూరేన్, లావోస్‌లనుంచి అదనపు ఫ్రెంచిదళాలు రాలేకుండా వియత్‌నామ్ సైనికులు అడ్డగిస్తున్నారనికూడా ప్రకటించబడింది.

అయితే, దిగ్బంధంచెయ్యబడిన సైనికులెందరో వియత్‌నామ్ రేడియో ప్రకటించలేదు.

మాతృభూమి ★ రెండో సంచిక వెలువడింది

ఇందులో రచయితలు. ★ కృష్ణకృపలానీ ★ డాక్టర్ పట్టాభి ★ తిగవల్లి శివరావు ★ వేటూరి శివరామశాస్త్రి ★ శ్రీమతి చంద్రలేఖాపండిట్ మున్నగువారు

కాపీలకు ఇప్పుడే త్వరపడుడు సంవత్సర చందా రు. 13/-

వివరాలకు:

మేనేజర్ - మాతృభూమి - 379, ఎస్‌ప్లనేడ్, మద్రాస్ 1.

గ్రామ పునర్నిర్మాణము
గాయకులు కావలెను

విశాఖపట్నం జిల్లాలో ప్రస్తుతము గ్రామపునర్నిర్మాణ ప్రణాళిక అమలులో నున్న పెందుర్తి, గాదపిర్లాలలో మద్యపాన నిషేధమువలన ప్రజలలో కలుగు లేమిని బోగొట్టే పాటలుపాడి ఉత్సాహము కలుగజేయుటకు ఇద్దరు గాయకులు (Ballad Singers) కావలెను

జీతము.— నెలకు రూ. 35/- + రూ. 16/- అలవెన్సు

యోగ్యతలు:—(1) కనీసము ఎనిమిదవ తరగతి సర్టిఫికేటు కలిగి యుండవలెను.
(ii) పాటలు పాడుటలో అనుభవము, ఉత్సాహము కలిగి యుండవలెను.
(iii) వయస్సు 20—35 సం॥ ఉండవలెను.
(iv) సత్ప్రవర్తనను గూర్చి యోగ్యతాపత్రము ఉండవలెను.

దరఖాస్తులు శ్రీ విశాఖపట్నం జిల్లా కలెక్టరు వారికి 1947 సం॥ ఫిబ్రవరి 10 వ తేదీలోగా సర్టిఫికేట్ల నకళ్ళతో చేరవలెను.

ప్రెస్టులు డెవలప్‌మెంటు ఆఫీసరువారి యెదుట వారు కోరినప్పుడు స్వంత ఖర్చులతో హాజరగుటకు సిద్ధపడి యుండవలెను.

(సం) ఎ. హెచ్ సౌతాం,
కలెక్టరు, విశాఖపట్నం.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

ఈ దిగువ తెలిపిన ప్రదేశాలలో పబ్లిక్ కన్వీనియన్స్‌ను, స్నానాల గదులను నిర్మించడానికి వేర్వేరు టెండర్లను కమీషనరు 1947 ఫిబ్రవరి 10వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు. ప్రతి టెండరును నిర్ణీత ఫారంలోనే దాఖలుచేయాలి. అది రు. 3/- వెలకు స్పెషల్ ఇంజినీర్ వద్ద దొరుకుతవి. ఈ దిగువ తెలియజేసిన టెండర్ డిపాజిట్‌ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించిన రసీదును టెండర్ ఫారంతో చేర్చిపంపాలి.

	టెండర్ డిపాజిట్
(1) మూర్‌మార్కెట్ పార్కులో పి. సి. నెం. 149, పబ్లిక్ కన్వీనియన్స్. అంచనావేసిన ఖరీదు రు. 3770/-	రు. 200/-
(2) తండియార్‌పేటలో జగన్నాథ నాయుడు పేటలో పి. సి. నెం. 150, పబ్లిక్ కన్వీనియన్స్, స్నానాలగది అంచనావేసిన ఖరీదు రు. 7440/	రు. 375/-
(3) చాకలిపేటలో వి వెంకట కృష్ణన్ వీధిలో పి. సి. నెం. 151, పబ్లిక్ కన్వీనియన్స్ అంచనా వేయబడిన ఖరీదు రు. 12260/-	రు. 600/-
(4) రాయపురం చెట్టిగార్డెన్ హట్టింగ్ గ్రౌండ్‌వద్ద పి సి. నెం. 152, పబ్లిక్ కన్వీనియన్స్ అంచనావేసిన ఖరీదు రు. 11,120/-	రు. 550/-
(5) అడయార్ ఏరియాలో పి సి. నెంబర్లు 153 నుండి 155 వరకు సెక్షన్ 1— పబ్లిక్ కన్వీనియన్స్‌లు అంచనావేసిన ఖరీదు రు. 18,540/-	రు. 950/-
(6) అడయార్ ఏరియాలో పి సి. నెంబర్లు 156 నుండి 158 వరకు సెక్షన్ 2— పబ్లిక్ కన్వీనియన్స్‌లు అంచనావేసిన ఖరీదు రు 18,540/-	రు. 950/-
(7) అడయార్ ఏరియాలో పి సి. నెంబర్లు 159 నుండి 161 వరకు సెక్షన్ 3— పబ్లిక్ కన్వీనియన్స్‌లు అంచనావేసిన ఖరీదు రు 18,540/-	రు. 950/-
(8) ఆర్మ్స్ రోడ్డులో పి. సి. నెం 162 పబ్లిక్ కన్వీనియన్స్ అంచనావేసిన ఖరీదు రు. 3,810-	రు 200/-
(9) రంగూన్ వీధిలో పి. సి. నెం. 163 పబ్లిక్ కన్వీనియన్స్ అంచనావేసిన ఖరీదు రు. 4,800/-	రు 250/-

రిప్పన్ బిల్డింగ్స్, జనవరి 28, 1947 } జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

ఉచితం! ఉచితం! ఉచితం!
మా వస్తువులను ప్రకటనామూలకరం చేయుటకోసం మేము నీ కేలండర్‌ను ఉచితంగా ఇవ్వ నిశ్చయించుకున్నాము
ఇండో అమెరికన్ కార్పొరేషన్,
చాందిన్నార్, అమృతసర్ అని వ్రాయండి.

HYDROCELE & HERNIA
వరిబీజములు

ఆపరేషనులేకుండా, తిరిగి రాకుండా కుదర్చబడును అత్యద్భుతమయిన చికిత్స, గుణముసకు జవాబుదారి సర్టిఫికటుకును వివరములకు, సంత్సలాసకు [illegible] పంపినవారికి మాత్రమే. [illegible] డాక్టర్:—సి యస్ రావు. నెం. 186, రాయపేట హైరోడ్డు, చెన్నపురి.

ఆంధ్ర ప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1947 ఫిబ్రవరి 1 శనివారం

బడి పంతుళ్లు

కడుపునిండని పంతులు చెప్పగలిగింప వొంటబట్టని చదువే.

మన విద్యావిధానాన్ని అభివృద్ధి పరచుకోవాలంటే, ఓంప్రథమంగా జరగవలసిన సంస్కరణ,—కనీసం ముప్పొద్దుల కడుపునిండుగా తిండి తినగల పాటిగానైనా బడిపంతుళ్ల జీతాలను పెంచడమే.

దీన్ని గుర్తించడమే కాకుండా, ఇందు విషయమై తగు చర్య తిసుకొన్న మన విద్యాశాఖా మంత్రి శ్రీ అవినాశలింగం చెట్టియార్ గారు అభినందనీయులు.

అయితే, ఉపాధ్యాయులకు, ముఖ్యంగా ప్రాథమికోపాధ్యాయులకు, వేతనాభివృద్ధి సందర్భంలో పూర్తిగా న్యాయం జరిగినట్టు తోచదు.

ఒకే అర్హతలను కలిగి, ఒకే బాధ్యతలను వహిస్తున్నవారికి ఒకే విధమైన వేతనా లివ్వడం న్యాయం.

అయినా, కొత్త స్కేల్సు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ యాజమాన్యం కింద నిర్వహించబడుతున్న పాఠశాలలలోనివారికంటె తక్కువ వేతనాలను తదితర ఉపాధ్యాయులకు ఏర్పాటు చేశారు.

ఇట్టి విభేదాన్ని చేయడం అక్రమం; అన్యాయం.

అయితే, అందరికీ సమాన వేతనా లివ్వడం న్యాయం గనక, ప్రభుత్వ యాజమాన్యం కింద నిర్వహించబడుతున్న పాఠశాలలోని ఉపాధ్యాయులకు కొంచెం అధికంగా నిర్ణయించిన వేతనాలను తగ్గించమని ఎవ్వరు అనరు. నిజానికి వీరికి కొత్తగా ఏర్పాటుచేసిన జీతాలైనా కడుపునిండనివే. అంచేత తక్కిన వారందరికి కనీసం వీరి కిచ్చినరీతిగానైనా జీతా లివ్వడం అవసరం.

గడచిన నాలుగైదు రోజులలో వివిధ ప్రాంతాలనుంచి, విభిన్నసంస్థల నుంచి ప్రతినిధులుగా వచ్చి, ప్రధాన మంత్రికేమి, విద్యాశాఖమంత్రికేమి తమ కష్టసుఖాలను నివేదించుకున్న ప్రాథమికోపాధ్యాయులు తెలిపిన కోర్కెలు అతి స్వల్పమైనవేకాక, అతిసమంజసమైనవి కూడా.

లోయర్‌గ్రేడ్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్లకు కరువుభత్యం కాక ముప్ఫయి రూపాయల జీతమివ్వమని మాత్రమే వీరు కోరుతున్నారు. ఏడాదికి ఒక రూపాయ చొప్పున మాత్రమే ఇంక్రిమెంట్ అడుగుతున్నారు. ఆ ఇంక్రిమెంట్ నైనా నలభై రూపాయల తర్వాత చెల్లించ నవసరం లేదంటున్నారు. హయ్యర్‌గ్రేడ్ వారి విషయంలో కూడా కొంత తప్పి నెత్తినిపెట్టమని వీరడగడంలేదు.

ఈ బడుగు పంతుళ్ళ బడుగు కోర్కెలను తీర్చలేకపోతే, మన రాష్ట్రంలో విద్యాభివృద్ధి ఏ విధంగా కొనసాగ గలదు? ప్రజాబాహుళ్య నిరక్షరాస్యత కళంకాన్ని సాధ్యమైనంతత్వరలో మాపుకోవాలనే మన పరమాశయం ఏ విధంగా సఫలం కాగలదు?

ప్రభుత్వేతర ప్రాథమికోపాధ్యాయులపట్ల ఇన్ని ఏళ్ళూ చూపబడినట్లే, దేశభాషా పండితులపట్ల కూడా చిన్నచూపు చూడబడింది.

"ఉపాధ్యాయ పండితుల దౌర్భాగ్య దశ" అని శీర్షిక క్రింద "[illegible]" [illegible] కౌర్యాలయానికి వచ్చిన ఒక లేఖ కోసం ఈ క్రింది వాక్యాలు:

"ఇప్పటికైన తెలుగు పండితుల జీవితాలను గూర్చి నిస్పృహము యుండుట వారి దౌర్భాగ్యమేమను విచారించుట! జీతమెంతో తేలనే లేదు. గ్రాంటు బడులలో తెలుగు పండితులుగా హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలలోనున్నా నా వంటి విశ్వవిద్యాలయ ప్రాచ్య పట్టభద్రుల గతి యేమి! మహాత్మా! తెలుగు పండితులు కూడ సకుటుంబముగ నున్నవారేయని శ్రీవారు గుర్తింపకుందురా? రోజునకు రెండు రూపాయలేని పుచ్చుకొనుట కర్హతలేని యీ తెలుగు చదువేల?"

ఉపాధ్యాయ, పండిత లోకంలోని నిస్పృహకు ఈ లేఖయే నిదర్శనం.

ఈ నిస్పృహను తొలగించడానికి తక్షణ చర్య జరపడం మన ప్రభుత్వ కర్తవ్యమని వేరుగా చెప్ప నవసరం లేదు.

లీగ్ ప్రజాపరిషత్తులో చేరేసూచనలేమీలేదట

సామరస్యంకోసం లీగ్ నాయకులలో యత్నం కనబడదు

(మన విలేఖరి)

కరాచీ, జనవరి 30—

ముస్లిం లీగ్ కార్యవర్గంవారు తిరిగి ఇవాళ ఉదయం సమావేశమై మూడుగంటల సేపు చర్చించారు. సమావేశానంతరం మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ రాజకీయ దుకస్థమస్యలనుగురించి చర్చించామని ఒక సంగ్రహప్రకటన చేశారు. ముస్లిం లీగ్‌కు కాంగ్రెస్ చిత్తశుద్ధిపట్ల విశ్వాసం కుదరడంలేదు గనుక, అది కాంగ్రెస్‌తో కలియకుండా వేరే వుండిపోవడానికే చూస్తున్నది. ప్రస్తుతం అవలంబింపబడుతున్న వైఖరిని బట్టిచూస్తే, ముస్లింలీగ్ సభ్యులు ప్రజాపరిషత్తులో ప్రవేశించడానికి కార్యవర్గం అనుమతిస్తుం దనుకోడాని కేమీ ఆస్కారం కనబడడంలేదు. రాజ్యాంగవిధాన నిర్మాణ ప్రణాళికవిషయంలో సంస్థానాధీశ్వరుల వైఖరి ఏమీ అనుకూలంగా లేదు. పూర్తిగా త్రోసిపుచ్చక పోయినప్పటికీ, బ్రిటన్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడితే, తమకు లాభిస్తుందనే ఆశతో వ్యవధికోసం ముస్లిం లీగ్ అంతవరకు గడ్డివాములో కుక్క విధానాన్ని అవలంబిస్తుంది. ప్రస్తుతం లీగ్‌ను విశేషంగా కలవరపెట్టి అత్యధిక ప్రాధాన్యం వహిస్తున్న విషయం పంజాబ్ పరిస్థితి. పంజాబ్‌లోని చర్యలు కేవలం లీగ్‌ను అణిచివెయ్యాలనే ఉద్దేశముతోనే తీసుకోబడ్డాయని వారు భావిస్తున్నారు.

కార్యవర్గ సమావేశానంతరం బెంగాల్ ప్రధాని మిస్టర్ సుహ్రావర్డీ మిస్టర్ జిన్నాతో తూర్పు బెంగాల్‌లో గాంధీజీ పర్యటన, అచ్చటి హిందువులలోను, ముస్లిములలోను దానిద్వారా కలుగుతున్న నైతికపరిణామం మొదలైన విషయాలను గూర్చి చాలాసేపు ముచ్చటించారు.

రేపటి కార్యవర్గ సమావేశంలో చర్చకు వచ్చే రాజకీయ తీర్మానం మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ చేత ప్రతిపాదించబడుతుంది. లాబీ వర్గాలలో కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తున్నారు సమైక్యతకోసం, సామరస్యంకోసం ప్రయత్నించడానికి లీగ్ నాయకులు ఇష్టపడుతున్నట్లేమీ కనబడదు.

మద్రాసు అసెంబ్లీలో అధికార బిల్లుల ఆమోదం

మద్రాసు, జనవరి 31—

నేడు మద్రాసు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే మద్రాసు సిటీ పోలీసు యాక్టు (1888), మద్రాసుజిల్లా పోలీసు యాక్టు (1858) లకు సవరణలు ప్రతిపాదిస్తూ, ప్రధాని ప్రకాశం ప్రతిపాదించిన బిల్లుపై చర్చ జరిగింది.

ఈ బిల్లుపై శ్రీ వెంకటసుబ్బయ్య, హెచ్. యస్. టౌన్, టి విశ్వనాథం, మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ బేగమ్ మీర్ అమ్ముద్దీన్, వి ఐ. మునుస్వామిపిళ్లె గారలు ప్రసంగించిన పిమ్మట క్లాజువారీగా ఓటింగ్ జరిగి, ఆమోదింపబడింది. తదనంతరం ఈ బిల్లు చట్టంచేయవలసిందని ప్రధాని ప్రతిపాదింపగా ఆమోదింపబడింది.

ఆ పిదప న్యాయశాఖామంత్రి శ్రీ కె భాష్యం మద్రాసు హైకోర్టు యాక్టు (1927) కు కొన్ని సవరణలు తెస్తూ, ఒక బిల్లు ప్రతిపాదించారు. దానిపై చర్చ జరగకుండానే ఆమోదింపబడింది.

తదనంతరం స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి మిస్టర్ డేనియల్ థామస్ ప్రతిపాదించిన మద్రాసు సిటీ మునిసిపల్ బిల్లు ఆమోదింపబడింది.

అంతటితో ఫిబ్రవరి 3 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలవరకూ అసెంబ్లీ సభను స్పీకరు వాయిదా వేశారు.

తెలుగు జంగముల సభ

మద్రాసు, జనవరి 31—

మద్రాసు మింటు స్ట్రీటులో వున్న శ్రీ [illegible] మఠంలో తెలుగు జంగముల [illegible] విషయం ఏర్పాటు చేయుటకు ఫిబ్రవరి రెండవతేదీ ఉదయం ఎనిమిదిగంటలకు శ్రీ [illegible] గారి అధ్యక్షతన అత్యవసర సమావేశం [illegible] అందరు దయచేయవలెనని పి. [illegible] దేవర, కె. కొరవస్వామి [illegible] దేవర, ఎన్. గంగాధరదేవరగారలు కోరుచున్నారు.

"నవఖాలిలో నా కృషి బీహార్ ముస్లిముల మేలుకొరకే"

ముస్లిం రాయబారులకు గాంధిజీ సమాధానం

జయాగ్ (నవఖాలి) జనవరి 30—

నవఖాలిలో శాశ్వతమైన శాంతి సామరస్యాలు స్థాపించబడాలంటే, జిల్లాలోని హిందువులు, ముస్లిములు కలిసి సమష్టిగా ప్రయత్నించవలసి వున్నదని నవఖాలీజిల్లా ముస్లిం లీగ్ కార్యదర్శి ముజిబార్ రహ్మాన్ నాయకత్వంక్రింద నిన్న సాయంకాలం గాంధీజీని సందర్శించడానికి వాంచ్‌గాన్ వచ్చిన రాయబారవర్గంవారు ఆయనకు విశదంచేశారు.

బయటివారు జోక్యం కలిగించుకుంటూ వుండడంవల్ల, తాము నమ్మినదానిని ఆచరణలో పెట్టడానికి ఆటంకం కలుగుతున్నదని, గాంధీజీ ఉనికివల్ల తమకేమీ నష్టం కలగదని తమకు తెలుసు గనక, ఆయన అక్కడ వుండడానికి తమ కెట్టి అభ్యంతరం లేదని ఈ రాయబారవర్గంవారు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఆయన చిత్తశుద్ధి విషయమై ఇచ్చట ముస్లిములకు నమ్మకం కుదిరేనిమిత్తం గాంధీజీ కనీసం కొన్నిరోజులపాటైనా బీహార్‌లో పర్యటనం చెయ్యాలని వారు కోరుతున్నారు.

గాంధీ మహాత్ముడు వారితో ఇలా అన్నాడు: "నాకు హిందూ-ముస్లిం పక్షపాతంలేదు నేను ఉభయపక్షాల ప్రజాసామాన్యానికి చెందినవాడనని బుజువుచేసుకోదల్చుకొన్నాను. ముస్లిముల ఆదరాన్ని, సహృదయత్వాన్ని పొందడానికి నేనేమిచెయ్యాలో చెబితే, వినడానికి సిద్ధంగా వున్నాను కాని, నన్ను నవఖాలీ విడిచి వెళ్ళిపొమ్మంటే మాత్రం, అందుకు నేనెన్నడూ అంగీకరించలేను.

"ముస్లిం లీగ్‌వర్గాలవారు నేను బీహార్ వెళ్లి పర్యటనంచెయ్యాలని కోరుతున్నారన్న సంగతి నాకు తెలుసును. ఏమైనా, నవఖాలీలో వుండే, బీహార్ ముస్లిములకు హితవు చేకూర్చడానికి శక్తివంచనలేకుండా పాటుపడుతున్నాను."

తూర్పుబెంగాల్‌లో గాంధీజీ కృషి ఫలితం

ప్రజలలో ఆత్మవిశ్వాసం ఏర్పడినట్లు సుహ్రావర్డీ నమ్మకం

కరాచీ, జనవరి 30—

బెంగాల్ ప్రధాని మిస్టర్ హెచ్. ఎస్ సుహ్రావర్డీ, మహాత్మాగాంధీ పాదచారియై తూర్పు బెంగాల్‌లో చేస్తున్న గ్రామ పర్యటనం అచ్చటి ప్రజలలో తిరిగి ధైర్యం, ఆత్మవిశ్వాసం నెలకొల్పడానికి తోడ్పడిందని నేడిక్కడ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మిస్టర్ సుహ్రావర్డీ ఇలా అన్నారు: "అదిలో గాంధీజీ బెంగాల్‌కు రావడం హిందువుల పలాయనం తిరిగి అధికమవడం చిత్రంగా ఒకేసారి జరిగినా, ఆయన తూర్పుబెంగాల్‌లో పాదచారియై చేస్తున్న గ్రామ పర్యటనం వారిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగించడానికి తోడ్పడింది."

జనాభా మార్పిడివిషయమై ముచ్చటిస్తూ ఆయనిలా అన్నారు,

"జనాభా మార్పిడికి ఉభయపక్షాలవారి అంగీకారం ముందు ముఖ్యం. పిమ్మట జాగ్రత్తగా ఆలోచించి తయారుచేసిన ఒక ప్రణాళిక ప్రకారం ఇది జరగవలసివున్నది. అయితే, అమానుషంగా హింసించబడి ధన మాన ప్రాణాల భద్రతవిషయమై నిరంతరాందోళితులైన ప్రజలు వలసలు పోతూ వుంటే వారినెవరూ ఆపలేరు.

బెంగాల్ ప్రభుత్వం గాంధీజీకోసం చేసిన రక్షణ ఏర్పాట్లను తొలగించవలసిందని కోరికోరిక విషయమై మాట్లాడుతూ మిస్టర్ సుహ్రావర్డీ, "గాంధీజీ కోసం చేసిన రక్షణ ఏర్పాట్లను రద్దుచెయ్యమని నన్ను కోరడం చాలా అసంగతంగా వున్నది. ఒకవేళ ఆయనకేమైనా సంభవిస్తే దానికెవరు బాధ్యులవుతారు? ఎవరైనా పిచ్చివాడు వచ్చి ఎదురుపడి ఆయన్నెపటబడి కొడితే ఆయన నెవరు రక్షిస్తారు?" అని ప్రశ్నించారు.

మిత్రరాజ్య సమితిలో దక్షిణాఫ్రికా సభ్యత్వం

ఉపసంహరించుకొనబోవడం లేదని స్మట్స్ వివరణ

కేప్‌టౌన్, జనవరి 30—

దక్షిణాఫ్రికా యూనియన్ సెనేట్ సభలో ప్రధాని ఫీల్డ్ మార్షల్ స్మట్స్ ప్రసంగిస్తూ, మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం [illegible] దక్షిణాఫ్రికాకు ఉద్దేశం లేదని, అయితే, తనకు ప్రతిబంధకాలు కల్పిస్తున్న మిత్రరాజ్య సమితి నుంచి దక్షిణాఫ్రికా వైదొలగగలదని ఇక్కడ కొన్నివర్గాలు అనుకొంటున్నారని, తనుమాత్రం అందుకు సమ్మతించనని వివరిస్తూ ఇలా అన్నాడు:—

"మిత్రరాజ్య సమితి ఆరంభంలోనే మనకు ఇంకా [illegible] ద్వారా [illegible]

"[illegible] దక్షిణాఫ్రికా [illegible]

కాలికట్, జనవరి 30—

"మలబారు విప్లవ గుణపాఠాలు" అన్న గ్రంథాన్ని ముద్రించినందుకుగాను, రు. 3000 ధరావతు చెల్లించమని "దేశాభిమాని" ప్రెస్‌వారికి మలబారు జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

ఈ ధరావత్తు ఫిబ్రవరి నాలుగవ తేదీలోగా చెల్లించాలట.

3 వ పేజీ తరువాయి

కమ్యూనిస్టులపై చర్య

చర్యలను నిరోధించడానికి ఇట్టి ఆర్డినెన్సునుగాని, లేక శాసనాన్నిగాని అమలుజరిపిన మెందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు. కమ్యూనిస్టులు ఎన్ని తిప్పలు పెడుతున్నారో, ఒక్కొక్కసారి దాదాపు 6 వేలనుంచి 10 వేలదాకా ప్రోగైన గుంపులను వెడంగొట్టడానికైనా ఒక చోటునుంచి మరొక చోటికి పోలీసు దళాలు ఎలా పరుగులు తీయవలసివస్తున్నదో వారికి తెలియదు. కేవలం ఇట్టి సంఘటనలలో చిక్కుకొన్నవారికి మాత్రమే అమాయకులైన ప్రజలకు కూడా ఇందుమూలంగా ఎంతటి ఉపద్రవం కలుగుతున్నదో ఇలా ప్రశ్నించేవారికి తెలియదు. ప్రభుత్వం తన సర్వశక్తులను వినియోగించి, అన్నీ విఫలం కావడంచేతనే, తుదకు పరిస్థితులు చరమస్థాయికి చేరినపిమ్మట, ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం అమలులోనికి తెచ్చింది. వెలకొలదిగా గుంపులు గుమికూడి, న్యాయశాస్త్రాన్నే తమ గుప్పిటిలో పెట్టుకున్నప్పుడు, ప్రస్తుతంవున్న పోలీసుబలం నిష్ప్రయోజనకర మవుతుంది. అప్పుడు వెనకాముందూ చూడకుండా తుపాకులు ప్రేల్చడ మొక్కటే సాధనం అలాంటి చర్య మా కిష్టంలేదు. సంఘానికి వారు ఉపద్రవకరంగా పరిణమించకుండా నిరోధించి, వారు ఉపజ్ఞతో, శాంతియుత మార్గాలను అనుసరించేటట్టు చూడడమే మా ఏకైక ఆశయం.

"శాంతి భద్రతలకు ఎలాంటి ప్రమాదం లేదని ఏ క్షణంలో విశ్వాసం కుదిరితే, ఆ క్షణంలోనే ఈ ఆర్డినెన్సును ఉపసంహరించవచ్చు. వారు (కమ్యూనిస్టులు) శాంతియుత మార్గాలను అనుసరించడానికి అన్ని అవకాశాలూ కల్పించాము అవి నిరర్థకమే. గత్యంతరం లేకపోయినపుడే, దేశానికి, ప్రజలకు బాధ్యత వహించి వుండడం చేత, మా విధ్యుక్తధర్మానికి తలవొగ్గి, ఈ ఆర్డినెన్సును అమలులోనికి తెచ్చాము. ఇంక కొద్దిరోజులవరకు మాత్రమే ఇది ఆర్డినెన్స్‌గా వుంటుంది. ఇందుకుసంబంధించిన బిల్లు తయారు కాగానే, అప్పుడు దానిని అసెంబ్లీలో ప్రతిపాదిస్తాము. అప్పుడు వారు దానిని త్రోసిరా జనవచ్చు.

"ప్రభుత్వం అవలంబించిన ఈ చర్యను సమర్థిస్తూ, ఇక్కడ వున్న చాలామంది సభ్యులు స్వానుభవాలను ఉగ్గడిస్తూ ప్రసంగించగలరని నాకు పూర్తిగా విశ్వాసం వుంది. ప్రభుత్వం ఉత్తరువులకు సంబంధించిన రహస్యాలనుగాని, సెక్రటేరియట్‌లో పని జరగడంలో ప్రభుత్వం ఎదుర్కొనవలసివస్తున్న అవరోధాలనుగాని, నేను ఇప్పుడు బయటపెట్టబోవడం లేదు. కాని ఒక్కటిమాత్రం చెబుతాను ప్రభుత్వం అతిక్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటూ వస్తున్నది.

ఇంతలో ఒక సభ్యుడు (శ్రీ పి వెంకటేశ్వర్లు గారే) ప్రభుత్వానికి ఒక విశిష్టమైన ప్రతిపత్తి వున్నదని ఏదో అనగా, దానికి సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నాడు:

"కమ్యూనిస్టులకుగాని, దేశంలో తమ యిష్టం వచ్చినట్టు వ్యవహరించగల మనుకొనేవారికిగాని, ఒక ప్రతిష్ఠ, మర్యాద అంటూ ఏదీ లేదు."

అప్పటికి ఫలహారాల సమయం కావడంచేత, అసెంబ్లీ కొంతసేపు విరమించి, తిరిగి సమావేశమైన పిదప, ఆర్డినెన్సునుగురించి ప్రధాని ఇలా ఉపన్యాసం ప్రారంభించారు.

జోషీ ప్రోత్సాహం

"ఒకప్పుడు కేవలం ఒక సిద్ధాంతంగా కాకపోయినా, ఒక విధానంగానైనా అహింసకు కమ్యూనిస్టులు కట్టుబడి వుండగలరని తోచింది. ఎప్పుడైతే కాంగ్రెసునుంచి విడిపోయారో, ఆ వెంటనే తాము హింసావిధానానికి వ్యతిరేకులము కామని ప్రకటించారు

"క్రిందటిసారి అసెంబ్లీ ఎన్నికసమయంలో మిస్టర్ పి. సి జోషీ (అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి) మద్రాసు వచ్చినపుడు, కేవలం హింసను ప్రబోధించాడు. బహుశా ఇలాంటివారి ఉపన్యాసాలవల్లనే ఆ పిదప రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో హింసాత్మక చర్యలు జరిగివుండవచ్చు."

ఎన్నికలలో అపజయం

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వివరిస్తూ, విధిగా కొత్త ఆంధ్రదేశంనుంచి, ఒకరు, తమిళనాడు నుంచి మరొకరు అసెంబ్లీసభ్యులుగా ఎన్నికయినారని, ఎలాంటి పరిస్థితులలో వీరిద్దరు గెలవడం జరిగిందో తనకు తెలుసునని ప్రధాని ప్రకాశం అన్నాడు.

"ఇతరుల పొలాలను స్వాధీనం చేసుకొనుమని కమ్యూనిస్టులు ప్రోత్సహించగా, వేలకొలది ప్రజలు బయలుదేరిపోతూ వుండడం మొదలగు సంఘటనలను ఫోటోతీసి సభ్యులకు చూపించడానికి అప్పుడు అవకాశాలు లేకపోయినవి దౌర్జన్యంద్వారా తమకు అనుకూలంగా ప్రజలను తిప్పుకోడానికి కమ్యూనిస్టులు ప్రారంభించారు."

ఇంతలో ప్రధాని తననే సంబోధిస్తూ ఉపన్యసిస్తున్నాడుగాని, స్పీకర్‌ను కాదని శ్రీ వెంకటేశ్వర్లు అనగా, తా నెన్నడూ అసెంబ్లీసభ్యుని సంబోధించలేదని, ఈ సందర్భంలో ఆయనపట్ల సానుభావాన్ని వెలిబుచ్చుతున్నానని ప్రధాని అన్నాడు.

కార్మిక సమ్మెలు

కమ్యూనిస్టుల ప్రేరేపణ మూలాన సాగించబడిన కార్మికసమ్మెల ప్రసక్తితెచ్చి, ఏలూరు తోళ్ళ కార్మికుల సమ్మె, పల్లవరం (మద్రాసు శివారు గ్రామం) సమ్మెలను వివరించి, కార్మికులలో ప్రాబల్యం సంపాదించడమే [illegible] కమ్యూనిస్టులు [illegible] ప్రధాని ఇలా అన్నాడు —

"డిశంబరు 22 వ తేదీన శ్రీ ఎ యస్ కె అయ్యంగార్ [illegible] కమ్యూనిస్టు నాయకులు, [illegible] సమావేశమై, జనవరినెలలో మొత్తం రాష్ట్రంలో కార్మిక సమ్మెలు సాగించి, కార్మికులపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్నవిధానాన్ని నిరసించాలని తీర్మానించారు. సమ్మెలు సాగించడం చట్టవిరుద్ధం కాకపోవడం ఈ విధంగా వినియోగించుకొనబడింది. వారు ఎవరైనాసరే, విచక్షణలేకుండా సమ్మెలు సాగిస్తూ ప్రజాజీవితాన్ని దుస్తరం చేయడానికి వీలు లేదు అకారణంగా సమ్మెలుసాగించడం జరుగుతున్నది కనుక, ఇవి చాలా ప్రమాదకరమైనవి ఇందుచేత, మామూలు న్యాయశాస్త్రాల్ని త్రోసిపేసి, ప్రత్యేకంగా ఆర్డినెన్సును ప్రభుత్వం అమలుజరుపవలసి వచ్చిందని చెప్పడానికి నేను చింతిస్తున్నాను ప్రస్తుతం అధికారంలోవున్న మంత్రివర్గం కమ్యూనిస్టుల పట్ల ఎంతగానో ఉదాసీన వైఖరిని ప్రదర్శించిందని అంటున్నారు. ఇట్టి మంత్రివర్గం అత్యవసర మార్గాలను అనుసరించవలసి రావడం నిజానికి శోచనీయం"

స్వాతంత్ర్యవారోత్సవాల సందర్భంలో "లెనిన్ దే"కూడా కలిసిరావడంచేత, మద్రాసులో కమ్యూనిస్టులు సాగించదలచిన ఉత్సవాల సంగతి ప్రధాని ప్రకాశం వివరించబోతుండగా, శ్రీ వెంకటేశ్వర్లు అడ్డుతగిలారు.

"మిమ్మల్ని బయటికి పంపవలసి వస్తుంది"

కమ్యూనిస్టు సభ్యునికి స్పీకర్ హెచ్చరిక

ఇంతలో శాసనసభ మర్యాదను పాటించవలసిందని, మద్రాసు శాసనసభ 68 వ నిబంధన ప్రకారం తాను చర్య తీసుకొనవలసిన పరిస్థితిని కల్పించవలదని శ్రీ వెంకటేశ్వర్లును స్పీకర్ హెచ్చరించారు.

(మద్రాసు శాసనసభ 68 వ నిబంధనప్రకారం తనకు ఏ సభ్యుడి నడవడియైనా శాసనసభ మర్యాదకు భిన్నంగా వున్నదని తోచినపుడు, ఆయన్ను ఈ శాసనసభనుంచి వెళ్ళిపోవలసిందని ఆ సభ్యుని స్పీకర్ కోరవచ్చు. అలా స్పీకర్ కోరగానే, ఆ సభ్యుడు ఎవరైనా సరే, సభనుంచి వెళ్ళిపోవలసిందే ఇక ఆ రోజు సభకు అలా వెళ్లిపోయిన సభ్యుడు హాజరు కాకూడదు. —ఎడిటర్)

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, ప్రభుత్వం తీసుకొన్న ఇలాంటి ముఖ్యచర్య విషయంలో అసెంబ్లీ సభ్యులకు, ప్రజలకు కమ్యూనిస్టుల చర్యలను వివరింపదలిచాననీ అందుచేతనే ఇంత దీర్ఘప్రకటన చేయవలసి వచ్చిందని ప్రధాని ప్రకాశం అన్నాడు.

ప్రతిపక్షనాయకుని అభినందనలు

అంతట ప్రతిపక్షనాయకుడు మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రధానిని అభినందించి, ఈ ఆర్డినెన్సు అసాధారణమైనది కనుక, దీన్ని గురించి చర్చించడానికి ఒకరోజును కేటాయించాలని, అప్పుడు ఇతర సభ్యులు (కమ్యూనిస్టులు) చెప్పేదికూడా వినడానికి సభ్యులకు అవకాశం రాగలదని అన్నాడు.

ఇందుపై చర్చ జరగాలని మిస్టర్ సలామ్ కూడా కోరాడు అసెంబ్లీ కార్యక్రమ విధానాన్ని వివరిస్తూ, చర్చ జరగడానికి ఒక ప్రతిపాదన అవసరమని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన లేదు కనక, ఇప్పుడు చర్చజరగడం సక్రమం కాదని, ఇంకా సమాచారం కావలెనని సభ్యులు తలంచినట్టయితే, ప్రధానిని సభ్యులు కొన్ని ప్రశ్నలు వేయవచ్చునని స్పీకర్ అన్నాడు.

ఈ ఆర్డినెన్స్‌పై ఒక తీర్మానానికి శ్రీ వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) నోటీసిచ్చారని, అది సోమవారంనాడు చర్చకు రాగలదని, అప్పుడు సభ్యులు చర్చలో పాల్గొనడానికి అవకాశం రాగలదని, తరువాత ఈ ఆర్డినెన్స్‌పై బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించినప్పుడు కూడా చర్చ జరగగలదని స్పీకర్ అన్నాడు.

అసెంబ్లీ సభ్యుల హక్కులు

ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్న శ్రీ కె. ఎ అనంత నంబియార్ (కమ్యూనిస్టు) అసెంబ్లీ చర్చలలో పాల్గొనడానికి అవకాశం కల్పించబడగలదేమో వివరించవలసిందని శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) కోరాడు.

ఇందుకు సమాధానమిస్తూ, ఇంగ్లండులో పార్లమెంటు సభ్యులకు కొన్ని హక్కులున్నవని, అవి ఇండియాలో అసెంబ్లీ సభ్యులకు లేవని, ఈ మధ్యనే ఢిల్లీలో జరిగిన స్పీకర్ల సమావేశంలో ఈ విషయం చర్చించడమైనది. ఆ సమావేశ నిర్ణయాలనుబట్టి, ఒక బిల్లును ప్రతిపాదించడానికోసం ఒక ఉపసంఘాన్ని తాను నియమించబోతున్నానని, ప్రస్తుతానికి శ్రీ నంబియార్ విషయంలో అసెంబ్లీ ఏమీ చేయజాలదని స్పీకర్ అన్నాడు.

"ఇందుకు అవసరమైన ఉత్తరువులను ప్రధాని జారీచేయవచ్చుగదా?" అని తిరిగి శ్రీ వెంకటేశ్వర్లు ప్రశ్నించగా, దానికి ప్రధాని ఇలా సమాధానమిచ్చాడు —

"కొంతకాలంనుంచి నేనీ విషయాన్ని ఆలోచిస్తున్నాను ఆ సభ్యుని (శ్రీ అనందనంబియార్) అసెంబ్లీకి రానిచ్చినంతమాత్రంచేత, ఎలాంటి విపరీతసంఘటనలు జరుగబోవని ఎవ్వరూ హామీ నివ్వజాలరు నేనీ విషయాన్ని ఆలోచిస్తున్నాను త్వరలో ఈ సంగతి తెల్పి వేయగలను"

వెంకటేశ్వర్లు:— ఈ అసెంబ్లీ సభ విరమింపబడినపుడు ఇట్టి సభ్యులను అరెస్టుచేయడం జరగబోదని ప్రధాని హామీ నివ్వగలరా?

ప్రధాని:— అసెంబ్లీ సభలో వున్నంతకాలం ఏ సభ్యుని ఎవ్వరూ ముట్టుకొనజాలరు అసెంబ్లీ సభకు వస్తున్నప్పుడుగాని, సభనుంచి వెళుతున్నప్పుడుగాని కూడా ఇంతే అలాగాకుండా, ఇంటికో సంబంధించినంతవరకూ, ఎవరైనా విపరీత పరిస్థితిని సభ్యుడు కల్పించనంతకాలం కూడా అలాంటి చర్యలు తీసుకొనబడవు కాని, మీరు మాత్రం అలాంటి పరిస్థితులు కల్పించబోరని ఆశిస్తున్నాను

అంతటితో ఈ సందర్భంలో చర్చ ముగిసింది

("అబద్ధం" అనే మాటను శ్రీ పి వెంకటేశ్వర్లు ఉపసంహరించుకొనే సందర్భంలో జరిగిన వాగ్వాదాన్ని నిన్ననే ఆంధ్రప్రభ కొంత ప్రకటించింది. మిగిలినది ఇక్కడ ప్రచురిస్తున్నాము)

వెంకటేశ్వర్లు:—నేను అనని మాటను ఉపసంహరించుకోమని నన్ను కోరుతున్నారు నేను అన్న ఫోరంలో "అబద్ధం" అనేమాట శాసనసభ మర్యాదకు భంగకరమైనది కాదు

అంతట మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ అందుకుని ఏ ఫోరంలో అన్నప్పటికీ "అబద్ధం" అనే మాట శాసనసభ మర్యాదకు భంగకరమైనదేనని అన్నాడు. అంతట ఆ మాటను శ్రీ వెంకటేశ్వర్లు ఉపసంహరించుకోగా తిరిగి ఈ విధంగా ప్రధాని ఉపన్యాసం ప్రారంభించాడు.

"కమ్యూనిస్టులు హింసాయుత చర్యలకు దిగుతూ, రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వ్యవసాయానికి ఆటంకం కల్పిస్తున్నారు." అంతట శ్రీ వెంకటేశ్వర్లు పాయింట్ ఆఫ్ ఆర్డర్ కోరగా, "ఆర్డర్, ఆర్డర్" అని కేకలు బయలుదేరినవి.

ప్రధాని ప్రకాశం ఉపన్యాసాన్ని ముగించినంతనే ఉపన్యసించడానికి శ్రీ వెంకటేశ్వర్లుకు అవకాశం కల్పించగలనని స్పీకర్ అన్నాడు.

వెంకటేశ్వర్లు:— నేనేమీ ప్రకటన చేయబోవడం లేదు, హైకోర్టులో కొన్ని కేసులు నడుస్తున్నవి. కనుక ఆ కేసులకు ప్రతిబంధకం కాగల విషయాలను ఇక్కడ చెప్పరాదని....

అంతట శ్రీ కల్లూరి సుబ్బారావుగారు అందుకొని "అక్కడి వారు ఎలాపోతే మీకేం. మీరేమీ కలతచెందబోకండి" (నవ్వు) అన్నాడు.

స్పీకర్:—ప్రధానిని ఉపన్యసించనివ్వండి.

మనముందరం, కమ్యూనిస్టు సభ్యులుకూడా, బాధ్యతగల అసెంబ్లీ సభ్యులమని, అధ్యక్షుడు కూర్చోమని కోరుతున్నప్పుడు సభ్యుడు కూర్చోవడం సముచితమని ప్రధాని అన్నాడు.

తాజా వార్తలు

మద్రాసు, జనవరి 31—

ఫోర్ట్ సెంట్ జార్జిలో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం ఆర్. బి. రామకృష్ణ రాజా గారి అధ్యక్షతను ప్రారంభమైంది.

వెంటనే కానప్పోయినా, ఏదో కొకప్పుడు మద్రాసు సెక్రెటేరియట్ వుద్యోగాలు పునర్నిర్మాణం జరగగలవని, మంత్రుల పోర్టుఫోలియోలలో సయితం పునర్నిర్మాణం జరగగలవని ప్రధాని అన్నాడు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యం

ప్రజాపరిషత్ సభ్యుల అభిప్రాయం

బెజవాడ, జనవరి 31—

ప్రజాపరిషత్తు సమావేశంనుంచి మద్రాసుకు తిరిగివస్తున్న శ్రీ కళా వెంకట్రావు, శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీమతి దుర్గాబాయమ్మగార్లను మన విలేఖరి సందర్శించి భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం తీర్మానం విషయమేమైందని ప్రశ్నించగా రాబోయే సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారని, ప్రజాపరిషత్తువారి తీర్మానాన్ని అంగీకరిస్తారని తెలిపారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యమని వీరు తెలిపారు. ఈ సమస్య అతిమెలకువతో సాధింపబడిందని శ్రీ కళా వెంకట్రావుగారన్నారు.

మద్రాసు జనవరి 31—

టెక్స్టయిల్‌శాఖ పునర్నిర్మాణం సందర్భంలో జాయింటు ప్రావిన్షియల్ టెక్స్టయిల్‌కమిషనర్, అసిస్టెంటు టెక్స్టయిల్ కమిషనర్ (రంగుల శాఖ) టెక్స్టయిల్ కమిషనరుకు పెర్సనల్ అసిస్టెంటు ఉద్యోగాలను రద్దుచేయుటకు మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఉడెగోళం పశువుల జాత్ర

రాయదుర్గం తాలూకా ఉడెగోళం సమీపమున నుండు శ్రీ మద్దానేశ్వరస్వామి దేవాలయమువద్ద మహాశివరాత్రి రథోత్సవము, జాత్ర 19.2.47 నుండి 25-2-47 వరకూ వైభవముగా జరుగును. పశువుల పోటీలో గెలుపొందినవారికి బహుమతులు లివ్వబడును అంగళ్లు పెట్టగోరువారు 12-2-47 లోపుగా రాయదుర్గం తహశీల్‌దారు వారికి రూ 25/- అడ్వాన్సుతో సహా అర్జీ పంపవలెను.

రాయదుర్గం, 29-1-47. తిప్పేస్వామప్ప, సర్వాధికారి.

బెజవాడ-సువార్త

(గుంటూరు) చరకాశ్రమమువారి బ్రాంచి, బెజవాడలో, టౌను పోలీసుస్టేషను పడమరవీధిలో ఏర్పాటుచేయబడినది అచ్చట సమస్త ఆయుర్వేదౌషధములు అసలు క్యాటలాగు ధరలకే దొరకవచ్చును. వర్తకులకు, వైద్యులకు ప్రత్యేక కమీషను పద్ధతులు గలవు.

చరకాశ్రమం: ఆయుర్వేద ఫార్మసీ, 199, పట్నం బజారు, గుంటూరు. మరొక బ్రాంచి — నర్సరావుపేట.

కుష్టు ★ బొల్లి

వగైరా మేహములు, నె. నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం జి. వి. రెడ్డి, (ఆయుర్వేదపు) [illegible] అండ్ కో. (డివిజన్) గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా

మహా విజ్ఞప్తి

మాకు [illegible] పంపేప్పుడు, వారితో పాటు [illegible] సమీపంలో [illegible] వివరాలు [illegible] కూడా తెలియజేయాలి లేనిచో అట్టి చెల్లింపుల విషయంలో వెంటనే వ్యవహరించడానికి సాధ్యపడదు [illegible] జరగవచ్చును, [illegible] అసౌకర్యం కలుగుతుంది.

మేనేజర్
"ఆంధ్రప్రభ"

"రాష్ట్రీయ ప్రభుత్వ కార్యాలయంలో కూడా కమ్యూనిస్టు పార్టీవారి గూఢచారులు"

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సు ప్రయోగకారణాలపై ప్రధాని ప్రకాశం చేసిన ప్రకటన పూర్తి వివరాలు

"బలాత్కారంగా భూముల ఆక్రమణ: హత్యలు, ఇతర దురాగతాలు"

మద్రాసు, జనవరి 31.—

చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్స్‌ను ఎందువల్ల మద్రాసు ప్రభుత్వం అమలులోనికి తేవలసివచ్చిందో వివరిస్తూ ప్రధాని ప్రకాశం నిన్న మద్రాసు అసెంబ్లీలో చేసిన ప్రకటనను కొంతవరకు నిన్ననే 'ఆంధ్రప్రభ' ప్రచురించింది. మిగతాభాగాలను ఇక్కడ ప్రచురిస్తున్నాము — ఎడిటర్.

ప్రధాని ప్రకాశం ఉపన్యసిస్తున్న సమయంలో "అణిచిన" అనేమాటను శ్రీ వి. వెంకటేశ్వర్లుగారు ఉపయోగించగా, దానిని ఉపసంహరించుకోవలసిందని స్పీకర్ పట్టుపట్టగా, కొంత వాగ్వివాదం జరిగిన తరువాత ఆయన ఆమాట ఉపసంహరించుకొన్నారు. తదుపరి శ్రీ ప్రకాశం వెంటనే తిరిగి ఈ విధంగా ఉపన్యసించారు.

"వ్యవసాయానికి అవరోధాలు కల్పింపబడడం ఒక్క ప్రాంతంలోనే కాదు, రామ్నాడ్, వ్యాలాప్, మన్నార్‌గుడి, మాయవరం, తంజావూర్ మొదలైన ప్రాంతాలలో కమ్యూనిస్టుల ప్రోద్బలంపై వేలకొలది ప్రజలు బయలుదేరి ఎంతో విస్తీర్ణంగల పొలాలను బలవంతంగా స్వాధీనపరచుకొని, న్యాయంగా భూములపై హక్కుగలవారిని అక్కడినుంచి పారద్రోలడానికి, కొన్నిచోట్ల పంటలు పండించడానికి వీలులేకుండాను చేస్తున్నట్లు నివేదికలు వచ్చాయి. ఇలాంటి సంఘటనలు జరగడం ఒక [illegible], కొన్ని నెలలనుంచి జరుగుతున్నాయి.

రాష్ట్రంలో శాంతిభద్రతలను, వ్యక్తుల [illegible] రక్షించడానికి బాధ్యతవహించిన [illegible] మేము కమ్యూనిస్టుల [illegible] పరిస్థితులవల్ల చాలా ఆందోళన [illegible] వచ్చాము.

[illegible] జిల్లాలో బలవంతంగా భూమిని [illegible] చేసుకొనడాన్ని విరోధించడానికై [illegible] పంపవలసి వచ్చింది. పండిన పంట [illegible] హక్కు కలిగివున్న యజమానులు [illegible] ఇలాగే అభ్యంతరాలు కలుగ[illegible] కూడా పోలీసులను పంపవలసి [illegible].

[illegible]లో చాలా కొద్దిమంది పోలీసులను [illegible] పంపాము. కాని, అక్కడ వ్యవసాయం [illegible] ప్రజలను రెచ్చగొట్టుతూ పోలీసుల[illegible] కొనసాగించకుండా అవరోధాలు [illegible]. ఇట్టి సంఘటనల మూలంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినవి.

"తంజావూరుజిల్లా కొరత ప్రాంతాలకు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నది. రాష్ట్రంలోని అన్నిజిల్లాలలోనికి బంగారం వంటి ఈ జిల్లా కేవలం కమ్యూనిస్టులవల్ల ఎడారిగా మారిపోయింది. ("సిగ్గు, సిగ్గు" అని కేకలు) పైన నేను వివరించిన సంఘటనలన్నింటిలోను ఈ ప్రజాప్రతినిధి ప్రభుత్వం ఎంతఓర్పుతో ఇంతవరకూ వ్యవహరించిందో, అంతఓర్పుతో మరొక ప్రభుత్వం వ్యవహరించేదేకాదు.

"ప్రజాపరిషత్తు సభ్యులిద్దరు నా వద్దకు వచ్చి, తంజావూర్ జిల్లాలో కమ్యూనిస్టులు సాగిస్తున్న ఘోరకృత్యాలనుగురించి వివరించారు. ఇదే విధంగా సర్దార్ వేదరత్నంపిళ్లైకూడా నాకు చెప్పారు. ఆ పిదప తంజావూరుజిల్లా ప్రధాన పోలీసు అధికారికి ఈ విషయం తెలియజేయబడింది.

"రెవెన్యూమంత్రి శ్రీ కరంత్ తంజావూర్ జిల్లాలో పర్యటన చేయవలసివచ్చింది, ఆయన అక్కడ చూచిన విషయాలను ఒక నివేదిక రూపంలో తయారుచేశారు. నిజానికి తంజావూర్ జిల్లాలో వ్యవసాయానికి కల్గించబడిన అవరోధాలను తొలగించడానికై ఇరుపక్షాలతోను సంప్రదించి. వారి మధ్య రాజీకుదర్చడానికి ఇద్దరు మంత్రులు ప్రయత్నించారు. శ్రీ రాఘవమీనన్, శ్రీ కె. భాష్యంగారలు ఈ జిల్లాకువెళ్లి, రాజీకి రావలసిందని ఇరుపక్షాలను కోరారు ఈ ఇద్దరు మంత్రులు రావడంవల్ల, పరిస్థితి కొంచెం కుదటపడగలదని ప్రజలు ఆశించారు.

"కాని, దురదృష్టవశాత్తు పరిస్థితులు ఏ మాత్రం కుదటపడలేదు. పైగా విషమించాయి, పూర్తిగా అధర్మ కార్యాలు కొనసాగించబడినవి. స్థానిక మిరాశీదారుని సేవకు లిద్దరిలో ఒకడు హత్యచేయబడినాడు. అసలు ప్రభుత్వమంటూ ఏదైనా ఒకటి వున్నదా అని ప్రతివారు ప్రశ్నించడం ప్రారంభించారు. నిజానికి హుక్కుంగా చెప్పాలంటే, వ్యవసాయానికి కమ్యూనిస్టులు అవరోధాలు కల్గిస్తున్న ప్రాంతాలలో అరాచకం ప్రబలింది"

అబ్దుల్ సలామ్ — అక్కడ న్యాయస్థానం ఏదీ లేదా?

ప్రధాని.— అక్కడ న్యాయస్థానాలు వున్నవి. న్యాయవాదులు కూడా వున్నారండీ.

వెంకటేశ్వర్లు:— ఏ న్యాయస్థానమైనా దీనిపై తన అభిప్రాయాన్ని..

ప్రధాని:— న్యాయస్థానాలు తీర్పు చెప్పగలవు కాని, రాష్ట్రంలో అరాచకత్వాన్ని ఈ ప్రభుత్వం ప్రబలనివ్వబోదు కమ్యూనిస్టులుగాని, తదితరులుగాని ఇతరుల ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకొనడానికి ఈ ప్రభుత్వం అనుమోదించబోదు. పరిస్థితులు అంతవరకువస్తే, ఇలాంటి సంఘటనలు జరగడానికి ఈ ప్రభుత్వం అవకాశం కల్పించబోదు — ఇదే విధంగా ఆర్డినెన్సు అమలులోనికి వచ్చింది.

"ఇంతమాత్రమే కాదు.. తరుణం వచ్చినప్పుడు, ఈ ఉదంతాన్నిగురించి ఒక చరిత్ర వ్రాయవచ్చు. మలబారులో కమ్యూనిస్టులు పోలీసుదళాలతో వివాదం పెట్టుకొన్నారు ప్రస్తుతం అమలులో వున్న శాసనాలవల్ల పరిస్థితులను అదుపులోనికి తేగలమని ప్రభుత్వం ఆశించినట్లయితే, ఇలాంటి ఆర్డినెన్సును అమలులోనికి తెచ్చేదికాదని సభ్యులందరు గ్రహించగలరని విశ్వసిస్తున్నాను.

"మలబారులో పోలీసులకు కమ్యూనిస్టులకు బాహాబాహీ పోరాటాలు జరిగాయి, ఆప్రాంతాలలో పర్యటన చేసిన శ్రీ గిరిగారు అక్కడ జరుగుతున్న ఘాతుకచర్యలనుగురించి నాతో చెప్పారు. ఈ విషయం నాకే సంబంధించినదికావడంచేత, నేనే ఈ విషయాన్నిగురించి పరిశీలన ప్రారంభించాను అనేకచోట్ల గోతులుత్రవ్వి, తుపాకులు సంపాదించి, బల్లెములను సేకరించి, సర్వశక్తిని సమీకరించుకొని, పోరాటానికి సంసిద్ధంగా వుండడం నేను చూచాను. పోలీసులను ఎదుర్కొనడంద్వారా నిజానికి కమ్యూనిస్టులు యుద్ధాన్ని ప్రారంభించారు. ప్రక్కనేవున్న అడవులలో దాక్కొనడానికి అవకాశం వుండగలదు, అక్కడ ఇంకా ఎట్టి రహదారులూ నిర్మింపబడలేదు. పోరాటాన్ని సాగించడానికి కమ్యూనిస్టులు మలబారును ఎన్నుకొన్నారు, క్లుప్తంగా చెప్పాలంటే, అక్కడ పోలీసులకు కమ్యూనిస్టులకు యుద్ధం జరిగిందనే."

వెంకటేశ్వర్లు. ఎంతమంది పోలీసులు మరణించారు?

ప్రధాని:- పోలీసువారు జాగ్రత్తగా వుండి వుండకపోతే బహుశా వారందరు చంపబడివుండేవారే వారు తమవిధి నిర్వర్తించడానికి చాలినంతమంది వున్నారు. తమకు తగిలిన గాయాలకు లెక్కచెయ్యకుండా తమపై జరిగిన ముట్టడులను ప్రతిఘటించగలిగారు. కొందరుపైనకూడా కమ్యూనిస్టులను తరిమికొట్టుకున్నారు. ఇటువంటి చర్యల మూలంగా గవర్నమెంటుకు ఎంత వ్యయమైనదో సులభంగా అర్థం కాగలదు. కమ్యూనిస్టులు అక్కడ తమ లీల ప్రారంభించింది, కొందరు నాయకులు మద్రాసువచ్చి, ప్రభుత్వానికి విజ్ఞాపనచేశారు వారు చేసిన విజ్ఞాపనలో కొన్ని నేను ఈ వేళ తెల్పినట్టివే వారందరు నాకు మిత్రులే. ఒకప్పుడు మేమంతా జెయిళ్లలో కలిసివున్నాము కొందరికి బుద్ధిగరపాము గాని, వారు బుద్ధితెచ్చుకోడానికి ఇష్టపడినట్లుంది.

"మా మెత్తదనం కనిపెట్టి అయితేనేమి, ఆదిలోనే మేము సరియైన చర్యలు తీసుకొనక పోవడంచేతనేమి, తమ యిష్టంవచ్చినట్లు భూములను ఆక్రమించుకోవచ్చునని తలపోశారు.

"మలబారు పరిస్థితిగురించి నివేదిక పంపవలసిందని పోలీసుశాఖకు చెందిన ఒక వుద్యోగిని పంపించాను ప్రభుత్వానికి ఆ నివేదిక అందినది. కమ్యూనిస్టులు ఎంతవరకు ప్రవర్తించారో, ఎటువంటి పనులుచేశారో అది తెల్పగలదు. సూక్ష్మంలో చెప్పాలంటే, నిజానికి మలబారులో అరాజకం ఏర్పడింది. క్రమంగా రైతుల తిరుగుబాటు ఉత్తర జిల్లాలకుకూడా ప్రాకింది. కమ్యూనిస్టుల చేతులలో నాలుగు పత్రికలు వున్నాయి.

వెంకటేశ్వర్లు: నాలుగు పత్రికలు నాలుగు భాషల్లో.

స్పీకర్: (ప్రధానితో) దయచేసి మధ్య అడ్డు మాటల్ని లెక్కచేసుకోకండి.

ప్రధాని. అటువంటి మనుష్యుల అడ్డు మాటల్ని లెక్కచేసివుంటే నేను ఎక్కడో మరొకచోటవుండే వాణ్ణి.

ప్రధాని ఇంకా యిలా అన్నారు:

"కమ్యూనిస్టు దిన పత్రికలు తమకు తోచినట్లు వ్రాస్తున్నాయి. ప్రభుత్వం వీటినన్నింటినీ ఓపికతో కనిపెడుతూ వుంది. అవి తమయిష్టం వచ్చినట్లు వ్రాసుకోడానికి అనుమతించాం. కాని, ఈ రాష్ట్రంలో తమ పత్రికలద్వారా అరాజకం తేవడానికి పూర్తిగా స్వేచ్ఛ వుందని వారు భావించారు. 1921 లో జరిగినట్లుగా మాప్లాల విప్లవం జరపాలని "దేశాభిమాని" వ్రాసింది. 1921 లోని పరిస్థితులే ఇప్పుడున్నాయనీ, అందుచేత విప్లవం అవసరమనీ వ్రాసింది.

శ్రీ వెంకటేశ్వరులు: అది సామ్రాజ్య తత్వానికి వ్యతిరేకమైనది.

ప్రధాని:— సామ్రాజ్యతత్వానికి కల, శోక లేదు. మీరు ప్రస్తుతం ప్రజలవిషయంలో వ్యవహరిస్తున్నారు. మిమ్ము సరియైనమార్గంలో పెట్టడానికి తోడ్పడేవారి విషయంలోకూడా మీరు సామ్రాజ్యతత్వం అనేపదాన్ని ప్రయోగించడానికి వీలు లేదు.

తరవాత ప్రధానమంత్రి, స్పెషల్ ఆఫీసర్ అందజేసిన నివేదికలోనుంచి కొన్ని భాగాలను చదివారు. దానిలో మలబారులో కమ్యూనిస్టుల చరిత్ర, కాంగ్రెస్ నాయకుల విడుదల (1942 ఉద్యమంలో అరెస్టుచేయబడినవారు) వరకు వివరించబడి వున్నది.

ప్రధాని తరవాత ఇలా అన్నారు:- కమ్యూనిస్టులు ఒకప్పుడు కాంగ్రెస్‌వాదులే. కొంతకాలం గడిచినమీదట వారు కాంగ్రెస్‌కు వ్యతిరేకులై, గత యుద్ధాన్ని ప్రజాయుద్ధంగా వర్ణించారు."

శ్రీ వెంకటేశ్వరులు:- ఇవన్నీ ప్రస్తుతాంశాలకు సంబంధించిన విషయాలేనా?

ప్రధాని:— నేను ప్రస్తుతం ఆర్డినెన్సును గురించి మాట్లాడుతున్నాను. అనేక విషయాలతో పాటు అది కమ్యూనిస్టులకుకూడా సంబంధించింది. ఇదే ప్రస్తుతాంశం కాకపోతే ఇక దేనిని ప్రస్తుతాంశం అంటాము?

"కమ్యూనిస్టులు, పల్లెలలో నివసించే అమాయక ప్రజలను సైతం విడిచిపెట్టక, ప్రజలనందరినీ తప్పుదారిలో దింపారు. వారు కాంగ్రెస్‌పై అనేక అపూతకల్పనలు చేశారు. వారు ఈ విధంగా ప్రజాసీకాన్ని తమ పక్షంగా చేసుకున్నట్లు భావిస్తున్నారు. నేను జెయిలునుంచి బయటికి వచ్చినమీదటకూడా, నేను ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుల ధర్మల పరిశీలనవిషయమై శ్రద్ధవహించాను వారు చేసిన దుష్టచర్యలు అలావుండగా, ఇటీవల జరిగిన శాసనసభల ఎన్నికలను బట్టి చూడగా వారికి ప్రజాసీకంమీద పలుకుబడి లేనట్లే సువ్యక్తమైనది

ఈ ప్రభుత్వాన్నికూడా వారు బెదిరించారని గత అసెంబ్లీ సమావేశంలో నేను సూచించి వున్నాను అట్టి పరిస్థితిలో ప్రభుత్వం చేయవలసిందేమిటి? ప్రభుత్వంవారు దేనిని లక్ష్యంచేయకుండా వారి విధులను నిర్వహించాలి.

ఆకాశరామన్న లేఖలద్వారా, ఇతర పద్ధతుల ద్వారా వారు ఏ ప్రభుత్వాన్నీ బెదరించలేరు

"ఇలాంటి విషయాలలో కోర్టులు ఏవిధంగా నిర్ణయించినప్పటికీ, ఈ విషయాల నన్నిటినీ కనిపెడుతూ వస్తున్న ప్రజలుకూడా పర్యవసానాలను, నిశ్చయాలను చేసుకోవచ్చు

అంతట శ్రీ వెంకటేశ్వరులుగారు ప్రధానమంత్రి ప్రసంగానికి తిరిగి అడ్డురాబోయారు

అంతట స్పీకరులేచి, ఈ విషయమై ఎవ్వరైనా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట దలచినట్లు నోటీసు యిచ్చివున్నారు కాబట్టి ఆ సోమవారం వచ్చినప్పుడు, దానినిగురించి ప్రసంగించ వచ్చునన్నారు.

ఇప్పుడు ప్రధాని, ఆహారోత్పత్తిని అధికం గావించడానికి తాము చేసిన కృషి. దానికి కమ్యూనిస్టులు... ముఖ్యంగా తంజావూరు జిల్లాలోనివారు... [illegible] నూటికి 30 పాళ్లవరకు కొరతబడిపోయాయి. అప్పుడు కమ్యూనిస్టులు మరొక ఉద్యమాన్ని లేవదియ్యడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ప్రభుత్వానికి వర్తమానంరాగా కిసాన్ సభలు [illegible] విధానం అవలంబించబోతున్నారని వారు గ్రహించారు వెంటనే తగినచర్య తీసుకొనకపోయినట్లయితే మామూలు ధాన్యం ఎగుమతులకే భంగం వస్తుందని ప్రభుత్వం విశ్వసించింది.

ఇంతవరకు చెప్పి, దుండగీడుల కార్యకలాపాలవల్ల జరిగిన విధ్వంసనక్రియలను నిరూపించే ఫోటోగ్రాఫ్‌లను ప్రధాని పరిశీలనార్థం సభ్యులకు పంచిపెట్టారు. తిరిగి ప్రధాని ఇలా అన్నారు:

కాంగ్రెస్‌వారు పదవులను స్వీకరించినవెంటనే వారు ముందు జెయిళ్లలోవున్న కమ్యూనిస్టులను విడుదల చేయించారు ఇదే బహుశా ప్రభుత్వం చేసిన అపరాధం అయివుంటుంది. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నంతవరకు కమ్యూనిస్టులు ముస్లింలీగ్‌వారి ప్రత్యేక ప్రతిపత్తి తీర్మానాన్ని. వారి పాకిస్థాన్ కోర్కను సమర్థించారు. ఈ సందర్భంలో కిసాన్‌లను వుపయోగించుకోడానికి వారు ప్రబలంగా యత్నించారు కాంగ్రెస్‌వారు పదవులు స్వీకరించడం అవకాశంగా తీసుకొని కమ్యూనిస్టులు, కిసాన్‌ల కష్టనష్టాలన్నీ వెంటనే తొలగింపబడతాయని, కార్మికులు లేమిచేసినా ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఎట్టిచర్యను తీసుకోదని కిసానుల మనస్సులలో విపరీతమైన ఆశలను రేకెత్తించారు

భారతదేశంలో వున్న కమ్యూనిస్టులందరు తమ పార్టీకి వ్యతిరేకంగా ప్రభుత్వం అమలు జరపబోయే చర్యలన్నింటిని ముందుగానే తెలుసుకొని జాగ్రత్తపడే నిమిత్తం ఒక గూఢచారి విధానాన్ని తప్పక అవలంబించాలని బొంబాయిలోని అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ ఉత్తరువులను జారీచేసిందని బెజవాడలో "ప్రజాశక్తి" కార్యాలయంలో పట్టుబడిన కాగితాలనుబట్టి స్పష్టమవుతున్నది.

"ప్రతిచోట తమ గూఢచారు లున్నారని, తుదకు ఈ సెక్రటేరియట్‌లో కూడా వారి గూఢచారులున్నారని ప్రచారంచేసుకుంటూ వచ్చారు."

మద్రాసు రాష్ట్రమంతటా ఇటీవల చెలరేగిన కార్మిక, వ్యావసాయిక సమ్మెలు, మూకదాడులు, ధాన్యం రవాణాలకు అవరోధాలు, హత్యలు,కొట్లాటలు మొదలగు సంఘటనలను ప్రధాని ప్రకాశం వివరించారు.

ఇటీవల జరిగిన దక్షిణాది రైల్వేసమ్మె ప్రసక్తి తెచ్చి, ఇందుమూలంగా గోల్డెన్ రాక్‌లోని నూటికి 40 మంది ఉద్యోగులు పనినుండి విరమించారని, కొయంబత్తూర్, మధుర నగరాలలో బట్టల మిల్లులను వశపరచుకోవాలనే తలంపుతో కమ్యూనిస్టులు అక్కడకూడా సమ్మెలు ప్రారంభించారని, తుదకు మద్రాసులో పాకీపనివారి సమ్మెకుకూడా వారే కారకులని, ఇట్టి సమ్మెలలో నిజానికి తమ ఉద్యోగాలను నిర్వహించుకోవాలన్నవారిపై అనేక అత్యాచారాలు చేయడం జరిగిందని, ఈ సందర్భంలో చాలామంది కమ్యూనిస్టులపై కుట్రకేసు పెట్టబడినదనీ, అది ప్రస్తుతం విచారణలో వున్నదనీ ప్రధాని ప్రకాశం అన్నారు.

కమ్యూనిస్టుల హింసాత్మక చర్యలు

అన్నింటికంటె కిసాన్ ఉద్యమంద్వారా కమ్యూనిస్టులు సాగించిన విధ్వంసకవిధానం ముఖ్యమైనదని వివరిస్తూ, శ్రీ ప్రకాశం ఇలా అన్నారు:—

"మలబారు జిల్లాలోని చిరక్కల్ తాలూకా ఈ విషయంలో పెట్టింది పేరు ఇక్కడ ఒక పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్, ఒక పోలీసు అతిదారుణంగా హత్యచేయబడడానికి వీరే కారణం. డిసెంబరు నెలవచ్చేసరికల్లా, కమ్యూనిస్టులకు ధారాళమైన ధైర్యం వచ్చింది. అప్పుడు కొంతమంది మలబార్ స్పెషల్ పోలీసులు వారిని అరెస్టుచేయడానికి వెళ్లగా, పోలీసులపై వారు 8 సార్లు తుపాకులు ప్రేల్చారు. ఈ పోరాటంలో 8 మంది కమ్యూనిస్టులు మరణించారు. వీరిలో ముగ్గురు మాజీ సైనికులుకూడా వున్నారు. ఒక కొండపై అనేక ఆయుధాలను పోలీసులు పట్టుకున్నారు.

తంజావూరు జిల్లాలోని ఆలత్తూర్‌లో ఇలాంటి సంఘటనే మరొకటి జరిగింది అక్కడ పంటపొలాలకు కాపలాకాస్తున్న ఇద్దరిని వారు హత్యచేశారు.

"మలబారులో ఒక పోలీసు గస్తీకేంద్రాన్ని కమ్యూనిస్టులు వశపరచుకొన్నారు. ఈ సందర్భంలో మలబార్ స్పెషల్ పోలీసులు తుపాకులు ప్రేల్చడంవల్ల, అయిదుగురు కమ్యూనిస్టులు మరణించారు, పదిమందికి గాయాలు తగిలాయి మందసాలో జమీన్ రైతులను శిస్తులు చెల్లించవలదని ప్రోత్సాహపరిచి, పన్ను నిరాకరణోద్యమం సాగించారు. దక్షిణ కెనరాలో భూస్వాముల అడ్డగించి, పండిన పంటలను కోసుకొని వెళ్లవలసిందిగా ప్రజలను ప్రోత్సాహపరిచారు.

"ఈ విధంగా శాంతిభద్రతలను కాపాడడం ప్రభుత్వానికి దుస్సాధ్యం చేశారు ఇంత ధనం కమ్యూనిస్టులకు ఎక్కడినుంచి వచ్చింది? వాళ్లు ఎంత ఖర్చు పెట్టుతున్నారో!

"మద్రాసు రాష్ట్రంలోగాక, ఇతర ప్రాంతాలలో కమ్యూనిస్టులు, మహోపద్రవకరంగా పరిణమించారు

'ఇటీవల ఢిల్లీలో తాత్కాలిక భారతప్రభుత్వం హోం శాఖామంత్రి ఏర్పాటుచేసిన రాష్ట్రీయ ప్రధానుల సభలో ఇతర రాష్ట్రాలలో ఏమేమి జరుగుతున్నదీ మాకు తెలిసింది

ఆర్డినెన్సు ప్రయోగానికి కారణాలు

"ఇదేవిధంగా పరిస్థితులన్నింటినీ సాగనిస్తే ఈ దేశంలో మహావిప్లవకరమైన పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ లక్ష్యంతోనే మావారు ప్రభుత్వ శాంతిరక్షణ ఆర్డినెన్సు [illegible]

"కమ్యూనిస్టులు [illegible]

(మిగతా 2 వ పేజీలో)

కుఱ్ఱవాళ్లకు: కబుక్కుమను శబ్దము... ఆట ప్రారంభమైనది— దానిని పట్టుకో! లేదు తప్పిపోయింది. పర్వాలేదు. పొడుగాటి కఱ్ఱకు గురిచూడు — ఈసారిదానిని కొట్టేసావు అయితే ఒక్కనిమిషము. మీచేతులను చూడండి! ఓ,అవును, మీరులైఫ్‌బాయ్ అలవాటును నేర్చుకొని యున్నారని మాకు తెలుసును అయితే మీరిప్పుడు కడుగుకొనుట అవసరమని తలచరా? మరియు భోజనముచేయుటకు ముందర చాలాముఖ్యమైన లైఫ్‌బాయ్‌తో కడుగుట ను మఱువవలన మీరు తప్పవచ్చును— లైఫ్‌బాయ్‌తో కడుగుట క్రిములను. మలినమును పోగొట్టుటయుపంటియు, ఆన్‌టిసెప్టిక్ అయినటువంటియునైన నొక క్రియయని మఱువకండి అదలంపు మీతల్లితండ్రు లెదార్పు నిచ్చునో మీకుతెలియదు కావున లైఫ్‌బాయ్ అలవాటును తప్పకుండ యుంచుకొనుట మీలోయున్నది.

తల్లితండ్రులకు: మీపిల్లలు యింట్లోనో, పాఠశాలలోనో, వీధిలోనో లేకయెక్కడ ఆడినను మలినములోని హానికరమైన క్రిములనుండి ఎల్లప్పుడు అపాయములోనుందురు. సాధారణమైనదియ్యు, మలినము 27 కు తక్కువకాని వివిధములైన రోగములకు కారణమని [illegible] లైఫ్‌బాయ్‌తో పరిశుభ్రముగను, [illegible]

లైఫ్‌బాయ్‌గురించి మీరేమి తలచెదరో Dept A110 P O Box 758 Bombay కు వ్రాయండి "నేనెందుకు లైఫ్‌బాయ్ నుపయోగించుచున్నాను" అనేప్రశ్నకు యుత్తమమైన ప్రత్యుత్తరమునకు ప్రతినెలనొక బహుమాన మివ్వబడును.



లైఫ్‌బాయ్ మంచిసబ్బుకంటెను యుత్తమమైనది— ఇది మంచి అలవాటు

L 94-86 40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

మా సరికొత్త హాస్యసరికార్డును వినండి!

ప్రొఫెసర్ బి. అప్పలస్వామి

N. 18814 { సంగీత సమ్మేళనము / శ్రీ పోట్లట్టి నారాయణ / గుడిసింటి కాపురము



మా క్రొత్త వీణ రికార్డు!
కె. సుబ్రహ్మణ్యం

N. 18938 { రాగం-తానం-కల్యాణి / రాగం-తానం-తోడి

మా గ్రామఫోన్ వర్తకులందరి యొద్దనూ దొరకును

"హిస్ మాస్టర్స్ వాయిస్"

HIS MASTER'S VOICE

ది గ్రామఫోన్ కంపెనీ, లిమిటెడ్,
డండం - బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - లాహోరు

DJK 5.70

నేడు మొదలు ప్రధానాంధ్ర కేంద్రములలో!



★ రాజకుమారి
★ పి. యు. చిన్నప్ప
★ కుమారి రుక్మిణి
నటించిన
T. N. T. వారి

"పంకజవల్లి"
(తమిళం)

డైరెక్టరు: ఎస్. సౌందరరాజన్

ది 30-1-47 గురువారం మొదలు
రాజమండ్రి - - మినర్వా

ది 1-2-47 శనివారం మొదలు
బెజవాడ - మారుతి   గుంటూరు - రాధాకృష్ణ

త్వరలో ప్రదర్శన:— కాకినాడ - - మినర్వాలో

★ ★ చమ్రియా రిలీస్ ★ ★

హిందుస్థాన్ ఐడియల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
మచిలీపట్టణము

1946 లో అద్భుతమైన అభివృద్ధి

ప్రీమియములు చెల్లించిన వ్యాపారం	....	రూ. 16,00,000
అమలులోనున్న వ్యాపారం	....	,, 60,00,000
భీమా నిధి	....	,, 5,75,000
కంపెనీ ఆస్తులు	....	,, 10,00,000
ఖర్చుల నిష్పత్తి	...	,, 10%

కంపెనీ మూలధనం రూ 4,50,000 లకు పెంచబడింది

అగ్ని భీమా, మోటారు భీమాలను ప్రారంభించేయబడింది

కంపెనీలో వాటాలు తీసుకొని ముఖ్యముగా సహకరించగోరుచున్నాము

ఘ. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు.

మద్రాసు కార్పొరేషన్
జనరల్ స్టోర్స్

నోటీసు

1947 ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1947-48 సంవత్సరానికి ఈ దిగువ తెలిపిన వస్తువులను సప్లయి చేయడానికి సీల్డు టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 1947 ఫిబ్రవరి 18 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు:

1 వ భాగం (i) వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్.
(ii) డ్రైనేజి ఇంజనీరింగ్.
(iii) మెటల్స్.
2 వ భాగం (i) సండ్రీ ఆర్టికల్స్.
(ii) సన్న హెవీ కెమికల్స్.
(iii) ద్రావకాలు, నూనెలు
(iv) పెయింట్స్, వార్నిష్ వగైరా.
3 వ భాగం (i) కలప (సాన్, రౌండ్).
(ii) బిల్డింగ్ సామగ్రి.
(iii) వివిధ వస్తువులు.
(iv) బొగ్గు, కోక్ వగైరా.

టెండర్, షెడ్యూలు, ఒడంబడికల ఫారములు ఒక్కొక్క భాగానికి మూడు కాపీలు రు. 5/-లకు మద్రాసు ప్రెసిడెన్సీ బేసిన్ బ్రిడ్జిలోని స్టోర్సు ఆఫీసరు ఇన్-ఛార్జివద్ద దొరకగలవు.

(ప్రతి టెండరర్ టెండర్ డిపాజిట్‌గా టెండర్ చేసిన వస్తువుల మొత్తం ఖరీదులో 10 వ వంతు గాని, రు 500/-గాని (ఏది తక్కువ అయితే అది) కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి, దాని తాలూకు స్టాంపు వేసిన రసీదును టెండర్లతో చేర్చి పంపవలెను. రొక్కంగాని, కరెన్సీ నోట్లుగాని స్వీకరింపబడవు.

రిప్పన్ బిల్డింగ్స్, జనవరి 30-1-47 — జె. పి. యల్. షినోయ్, కమీషనర్.

ఆంధ్రరాష్ట్రవార్తలు

చీరాల

చీరాల వెంకట్రామ్ ఎంకుటిగారి భవనంలో ఇటీవల శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారి అధ్యక్షతను చీరాల పేరాల బ్రాహ్మణుల సభ జరిగింది. చీరాల, పేరాల బ్రాహ్మణ సంఘం ఏర్పాటుచేసి, శ్రీ భూసపాటి లింగనాయకామాత్యులవారు(అధ్యక్షులు), చీరాల ఎర్ర్యయంయులుగారు(కార్యదర్శి) ముదుమూటిల్ల గోపాలకృష్ణయ్యగారు (సంయుక్త కార్యదర్శి), రావుసాహెబ్ రావుల రోఖనాథం పంతులుగారు (కోశాధికారి) కార్యవర్గంగా ఏర్పడ్డారు.

కాళహస్తి

కాళహస్తి బోర్డు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. ఎస్ కృష్ణమూర్తిశాస్త్రిగారి ఉద్యోగ విరమణ సందర్భంలో 26 వ తేదీని శ్రీ రాజా వెంకటరంగారాయనిం గారి అధ్యక్షతను రీడింగ్ రూములో బహిరంగసభ జరిగింది శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారి బోధనా కౌశలాన్ని గురించీ, ఆయన పాఠశాలకు చేసిన సేవను గురించీ ప్రశంసిస్తూ ప్రసంగాలు చేయబడినవి.

పెదవుద్దాలి

గుడివాడ తాలూకా పెదముద్దాలి గ్రామంలో శ్రీ ప్రకాశంగారి పేర ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘాన్ని శ్రీ కపూర్ 26 వ తేదీని స్థాపించారు. దానికి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

నిడదవోలు

శ్రీ బిల్లాప్రగడ ప్రకాశరాయనింగారు అనంతపురంజిల్లా ఇన్ స్పెక్టింగ్ అసిస్టెంట్ సెక్స్ టయిల్ కమీషనర్‌గా మద్రాసు ప్రభుత్వంవారిచే నియమింపబడిన సందర్భంలో నిడదవోలు పుర ప్రముఖులు 27వ తేదీని ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

కలవచర్ల

ఇటీవల కలవచర్ల గ్రామంలో శ్రీ ప్రకాశం చరఖాసంఘ ప్రారంభోత్సవం మహావైభవంగా జరిగింది. శ్రీపతానేని విశ్వేశ్వరరావుగారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు శ్రీ ముట్నూరి సోమసుందరంగారు సభను ప్రారంభించారు శ్రీరామగజపతిరాజు, వంకజగ్గన్నశాస్త్రి, పులవ పోశయ్య, నంబూరి శోభనాద్రి ఆచార్యులు, పతానేని తమ్మేశ్వరరావుగార్లు చరఖా ప్రాముఖ్యతనుగురించి ప్రసంగించారు.

బాపట్ల

27 వ తేదీని బాపట్ల పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన శ్రీ వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ ప్రతివాది భయంకరా చార్యులుగారు కాంగ్రెసు ఆశయాలను గురించి, కాంగ్రెసు వ్యతిరేక శక్తులనుగురించీ, అండమాన్ దీవులలోని జీవితాన్నిగురించీ ప్రసంగించారు

ఆర్డినెన్సు కింద కమ్యూనిస్టుల అరెస్టు

హైకోర్టులో దరఖాస్తు కొట్టివేత

మద్రాసు, జనవరి 31—

ప్రజారక్షణ ఆర్డినెన్సు ననుసరించి జనవరి 23 వ తేదీని అరెస్టుచేయబడిన పి ఆర్ గణేశన్ మరి ఇతర కమ్యూనిస్టుల తరఫున మద్రాసు హైకోర్టులో దాఖలుచేయబడిన "హెబియస్ కార్పస్" (కోర్టులో హాజరుపెట్టమని) దరఖాస్తును న్యాయమూర్తులు మిస్టర్ జస్టిస్ హార్వెల్, మిస్టర్ జస్టిస్ బెల్ ఈ రోజున కొట్టివేశారు.

వారిని అరెస్టుచేసిననాటికి ఆర్డినెన్సు అమలులోకి వచ్చిందన్న ప్రభుత్వ న్యాయవాది వాదాన్ని తాము అంగీకరించామని అందువల్ల అరెస్టులు న్యాయసమ్మతమేనని ఈ దరఖాస్తును కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పుచెప్పారు.

ఫెడరల్ కోర్టుకు అపీలుచేయుటకు అనుమతించవలసిందని కోరగా అందుకు న్యాయమూర్తులు అంగీకరించలేదు.

గుంటూరు బడిపంతుళ్ల ఉపవాసం

జీతాల విషయంలో తమకు న్యాయం జరగలేదని

గుంటూరు, జనవరి 28—

గుంటూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయులు సుమారు నూరుగురు ప్రభుత్వంవారు నిర్ణయించిన గ్రాంటులను నిరసిస్తూ, నేడు ఉపవాసదీక్ష పూని, అయిదువందలమంది విద్యార్థులతో తమ కనీసపు కోర్కెలను తెలియజేయటానికి శ్రీ కొండా వెంకటప్పయ్యగారివద్దకు, డాక్టరు ఎ వి.యస్. చలపతిరావుగారివద్దకు వెళ్ళారు. పౌరులు, సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయులు, ప్రాథమికోపాధ్యాయుల వల్ల సాను భూతి తెలిపారు ప్రాథమికోపాధ్యాయులందరికీ వేతనాలు, సౌకర్యాలు సమానంగా వుండాలనీ, గవర్నమెంటు గుమాస్తాలకంటె రెండు సంవత్సరాలు అధికంగా శిక్షణపొందిన ఉపాధ్యాయులకు జీతాలు తక్కువగా వుండడం అక్రమమనీ వారన్నారు.

గ్రాంటుపద్ధతిని తొలగించి, పాఠశాలల ఖర్చులు పూర్తిగా ప్రభుత్వంగారే భరించాలనీ, ఆ యేర్పాటు జరిగిన ద్వారానే నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టాలనీ ఈ విషయమై ప్రభుత్వంవారికి మరొక తి తెలియజేయాలనీ ఉపవాసవ్రతంలో వున్న వారు నిశ్చయించుకున్నారు.

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల జీతాలు

విద్యాశాఖామంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 30—

ఆంధ్రరాష్ట్ర ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల తరఫున శ్రీ మాగంటి బాపినీడుగారు, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నిన్నటిరోజున విద్యాశాఖ మంత్రి శ్రీ టి ఎస్ అవినాశలింగం చెట్టిగారిని కలుసుకుని, ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల వేతనాలు అతి స్వల్పంగా ఉన్నవని విన్నవించారు

ఆ విషయం పరిశీలిస్తానని మంత్రిగారు తెలిపారట

ఎయిడెడ్ స్కూళ్ల గ్రాంటులు

మద్రాసు జనవరి 29—

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్లకు మంజూరు చేసే గ్రాంటులు 1947 జనవరి ఒకటవతేదీనుంచి, మూడుమాసాల కొకసారి కాక, నెలనెలకు అందజేయాలని ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు జనవరి, ఫిబ్రవరి మాసాల గ్రాంటులు యేప్రెల్‌లోను, ఆటుపిమ్మట, నెలనెలకు అందజేయబోతున్నారు

రాజమండ్రి ప్రాథమిక ఉపాధ్యాయుల సభ

జీతంచాలదని మొర

రాజమండ్రి, జనవరి 29—

రాజమండ్రి వీరేశలింగం ఉన్నతపాఠశాలలో నిన్న శ్రీ ఆర్. సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన స్థానిక ఎయిడెడ్, సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయుల సభలో, ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయులకు మేనేజిమెంటువారు ప్రభుత్వంవారితో సమానంగా జీతాలను, ఇతర సౌకర్యాలను ఇచ్చేటట్లు ప్రభుత్వంవారు పూనుకోవాలనీ, కరువు బత్తెమును 1945 మార్చి 1 వ తేదీనుంచి యిప్పించాలనీ. ప్రభుత్వంవారు పండితులకు పట్టభద్రులతో సమానంగా జీతాల నివ్వాలనీ తీర్మానం చేయబడింది.

హరిజన సమస్యను స్నేహభావంతో పరిష్కరించాలి

ఒంగోలు, జనవరి 29—

కారుమంచి పరిస్థితులనుగురించి మా ప్రత్యేక విలేఖరి మద్రాసు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తిగారితో మాట్లాడగా, ఆయన యిలా అన్నారు:

"హరిజన సమస్యను స్నేహభావంతోనే పరిష్కరించాలి. అప్పుడే పరిష్కారం శాశ్వతంగాను, స్థిరంగాను ఉండగలదు, కోపాన్ని ప్రేరేపించే ప్రయత్నాలను హరిజనులు, సవర్ణులు విసర్జించాలి. దేశాభ్యుదయం వివిధవర్గాల పరస్పర సుహృద్భావంమీదనే ఆధారపడి వుంటుంది, హరిజనులకు బాధ కలిగించేపనులు సవర్ణులు చేస్తున్నట్లయితే, హరిజనులు బెదరిపోకూడదు: ధైర్యాన్ని దిగకూడదు. త్వరలోనే హరిజనులు తమ ఉచిత స్థానాన్ని పొందగలరు. సవర్ణులు, దుస్థితిలోవున్న సాటివారిపట్ల అధికమైన ఆదరణ చూపాలని కోరుతున్నాను."

నందిగామ తాలూకాలో తపాలాఫీసుల సదుపాయం

ముప్పాళ్ల, జనవరి 29—

ఇటీవల నదిగామ తాలూకాలో ముప్పాళ్ల, గుర్లపాడు, చింతలపాడు, ఈర్లపాడు, చందర్లపాడు గ్రామాలలో ప్రభుత్వంవారు ప్రజాసౌకర్యంకోసం కొత్తగా తపాలాఫీసులను తాత్కాలికంగా స్థాపించారు

ప్రజలందరు ఈ ఆఫీసుల ప్రయోజనాన్ని సాధ్యమైనంత అధికంగా పొందవచ్చును.

మునిసిపాలిటీల ప్రజారోగ్యశాఖోద్యోగులు

ప్రధానికి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 29—

మునిసిపాలిటీలకు చెందిన ప్రజారోగ్యశాఖోద్యోగుల ప్రతినిధులు కొందరు నిన్నటిరోజున ప్రధాని ప్రకాశంగారిని కలుసుకుని ప్రభుత్వంవారు ఈ మధ్య చేసిన జీతముల హెచ్చింపు తమకు చేయ న్యాయం లేదని, సమానార్హతగల ఇతర శాఖోద్యోగులకన్న తమకు తక్కువజీతములు నిర్ణయింపబడినవని తెలియ జేస్తూ ఒక మెమోరాండమ్ దాఖలుచేశారు

హౌస్ సర్జన్ల అలెవెన్సులు

మద్రాసు జనవరి 29—

మద్రాసు నగరంలోను, జిల్లాలలోనుగల ప్రభుత్వ ఆస్పత్రులలో జీతాలమీద నియమింపబడిన హౌస్ సర్జన్లకు హౌస్ ఫిజీషియన్లకు మద్రాసు ప్రభుత్వంవారు నెలకు రూ॥ 60 చొప్పున 1947 జనవరి ఒకటవతేదీనుంచి అలవెన్సు మంజూరుచేశారు ఉచితంగా నివాసాలు యేర్పాటు చేయనివారికి మద్రాసు నగరంలో నెలకు రూ॥ 15 చొప్పున విశాఖపట్నంలో నెలకు రూ॥ 10 చొప్పున ఎస్తుతం ఇస్తున్న ఇంటి బాడుగ అలవెన్సు ఇకమీదట కూడా ఈయబడును

మద్రాసు, జనవరి 29—

మద్రాసు హైకోర్టు నూతన ప్రధానన్యాయమూర్తి మిస్టర్ జస్టిస్ ఎఫ్ డబ్ల్యు. జెంటిల్ కలకత్తానుంచి ఈ రోజున ఓడమీద వచ్చారు.

మద్రాసు షెరీఫ్ ఎస్. రామస్వామినాయుడుగారు, హైకోర్టు రిజిస్ట్రారు మున్నగువారు ఆయనకు హార్బరుదగ్గర స్వాగత మిచ్చారు

సింధు ప్రభుత్వంవారు ఫిబ్రవరినెలనుంచి ఏడుగురు పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడానికి నిశ్చయించుకున్నట్లు కరాచీ వార్త.

వాణిజ్య వీధి

సవరను రేటు

మద్రాసు, జనవరి 31—

	రు.అ.పై
సవరం చిల్లరధర	68-12-0
పాట్లా బంగారం	107- 8-0
మూసా బంగారం	106 8-0
వెండి వందతులాలు	158 0-0
వెండి తులం	1-10-0

పంచదార

8½ మణుగు "లోహాట్"	రూ 58-5-3
9 మణుగు "ఆగోరి"	రూ 64-2-9

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

కొబ్బరినూనె

38 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	295-0-0

న్యూయార్కు-పత్తి [మార్చి]

జనవరి 30—

నేటి ఓపెనింగు	31.45
నేటి క్లోజింగు	31 47

1947 వ్యయనామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి
శనివారం ఫిబ్రవరి 1-వ తేదీ
దశమి ఉ॥ 7-46 గంటలవరకు
ఏకాదశి తె॥ 6-25 గంటలకు
రోహిణి నక్షత్రం సా॥ 5-8 గంటలవరకు
వర్జ్యం: ప॥ 9-38 నుంచి 11-8 గంటలవరకు
తిరిగి వర్జ్యం: రా॥ 10-20 నుంచి 11-50 గం

డిసెంబర్ 8 వ తేదీ "ములుకోలపై" ఆంక్ష

మద్రాసు జనవరి 29—

1946 డిసెంబరు 8వ తేదీని ప్రచురింపబడిన ములుకోలు ప్రతులను ప్రభుత్వంవారు జప్తుచేసుకోమని ఉత్తర్వుచేశారు "1942 ఆగస్టు విప్లవం" అన్న శీర్షికను, ఆ నాటి పత్రికలో ప్రకటింపబడిన వ్యాసం అభ్యంతర కరమైనదని ఈ చర్య జరిపినారట.

కీర్తిశేషులైన శ్రీ కర్రా మావుళ్లయ్యగారు: సంతాప సభలు

రాజమండ్రి, జనవరి 29—

శ్రీ కర్రా మావుళ్లయ్య (చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు; తూర్పుగోదావరి జిల్లా చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి)గారి అకాల మరణంపట్ల సంతాపం తెలపడానికి నిన్న రాజమండ్రి శ్రద్ధానంద హాల్‌లో శ్రీ ముట్నూరి సోమసుందరంగారి అధ్యక్షతను జరిగింది

శ్రీ పతానేని విశ్వేశ్వరరావు, తమ్మేశ్వరరావు, రాయపూడి రామకృష్ణారావుగార్లు, తదితరులు శ్రీ మావుళ్లయ్యగారి సేవాతత్పరతను గురించి ప్రసంగించారు.

శ్రీ మావుళ్లయ్యగారు సంఘసంస్కారాలన్నిటిలోను పనిచేసినవారేనని, ముఖ్యంగా చేనేత పారిశ్రామికులలో కాని ఆయన చేసిన సేవ నాటి లేదని వక్తలు చెప్పారు

ఆయన ఆత్మకు శాంతికలగాలని సభలో తీర్మానం చేయబడినది

మండపేట, నిడదవోలు, చింతలపల్లి మొదలగు గ్రామాలలోకూడ శ్రీ మావుళ్లయ్యగారి స్మారక సభలు జరిగినవి

గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల నూలువర్తకుల సభ

బందరు, జనవరి 27—

గుంటూరు, కృష్ణా, గోదావరిజిల్లాలలోని నూలు, బట్టల వర్తకులు బందరులో మొన్న శ్రీ కొల్లిపర గంగాధర బాబూరావుగారి (రత్నసెట్టి పట్టి) అధ్యక్షతను సమావేశమైనారు

శ్రీ వి శివరామకృష్ణయ్య, కె వెంకటరత్నం, టి మల్లికార్జునరావు, గుడివాడ పేరాజు, పి గుర్నాథంగార్లు ఉత్పత్తి కొనుగోలుదారుల సహకార సంఘాలవల్ల ఇప్పుడు వ్యాపారంచేస్తున్న వారికి కలుగుతున్న నష్టాలనుగురించి విపులంగా చెప్పారు

రాష్ట్రంలోని అన్ని రకాల వర్తకులు జిల్లా సంఘాలుగా ఏర్పడి, ఛెంబర్ ఆఫ్ కామర్సులో సభ్యులుగా చేరి ఆందోళన చేస్తేనేగాని ప్రయోజనం కలుగజాలదని అధ్యక్షుడు ప్రసంగించారు

హరిజనులకు పోలీసువారివల్ల ఇబ్బందులు

మద్రాసు, జనవరి 30—

ఒంగోలు తాలూకా కారుమంచి గ్రామంలోని హరిజనుల ప్రతినిధులు కొందరు ఈ రోజు హరిజనోద్ధరణ శాఖామంత్రి శ్రీ వి కూర్మయ్యగారిని సందర్శించి, తమ గ్రామంలోని హరిజనులకు పోలీసువారు కలిగిస్తున్న యిబ్బందులను విన్నవించారు ఒంగోలు జిల్లాకుచెందిన ఇరువురు శాసనసభ్యులుకూడా ఈ సందర్భంలో మంత్రిగారిని కలుసుకున్నారు.

విషయాన్ని పరిశీలిస్తానని మంత్రిగారు వాగ్దానమిచ్చారట

ఒక మరాఠీ కరపత్రంకోసం ధూలియాలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని జనవరి 29 వ తేదీని పోలీసులు సోదా చేశారు.

మీ పండ్లకు గిబ్స డెంటిఫ్రిస్ సేవాడుడు యేలననగా...

సరియైన పద్ధతులు శిధిలత రానీయక ఆపును



శిథిపోయిన పళ్లు అనేక రోగములకు మూలకారణమని మీడాక్టర్ మీకు చెప్పుదురు. పళ్ల కాపుదలకు పురాతనపద్ధతులు అనగా మసిబొగ్గుగాని తదితర మోటు పదార్థములుగాని ఉపయోగించుటవలన, పళ్లపైగీతలుపడి వాటిని తరచు అపాయములోనికి తెచ్చును — గీతలు పడినపన్ను త్వరలో శిధిలత జెందును. పళ్లు గీతలుపడకుండ నిరపాయముగతో ముట్టగిబ్సు డెంటిఫ్రిస్ ప్రత్యేకముగ తయారు చేయబడినది. గిబ్సు డెంటిఫ్రిస్ వాడి సరియైన పద్ధతులకు మార్చుకొని మీపళ్లను శిధిలత జెందకుండ కాపాడుకొనుడు. గిబ్సు విషక్రిమి నాశకరమైనది, యింపైన రుచికలది. మరియు మీపళ్లను నిరపాయముగ శోమి తెల్లగ నుంచును.

గిబ్సు చాలకాలము వచ్చును మరియు ఇతర దంతధావన పదార్థముల కంటెను వెలతక్కువ.
గిబ్సు వేలితోఉపయోగించ వచ్చును

గిబ్స్ డెంటిఫ్రిస్

GD. 16-33 TL — D. & W. GIBBS LIMITED, LONDON, ENGLAND

ప్రకటన

సింధియా-స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్‌వారి ఎస్. ఎస్. ఎంగ్లెస్టాన్ 1947 ఫిబ్రవరి 12 వ తేదీ ప్రాంతాల విశాఖపట్టణం రేవులో బయలుదేరి రంగూను వెళ్తుంది దానిలో ఫస్టుక్లాస్, సెకండ్‌క్లాస్, డెక్ ప్యాసింజర్లు ప్రయాణంచేయడానికి వసతి పాయం వున్నది.

ప్రయాణం చేయదలచుకున్నవారు విశాఖపట్టణంలో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ వద్ద పరీక్షకు హాజరుకావాలి. ఆమ్మె ప్రయాణానికి ఆయన అనుమతి యిచ్చినవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వబడుతవి.

ప్రయాణ ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేకుండా
ఫస్టుక్లాస్	రు 188/-	రు 160/-
సెకండ్ క్లాస్	రు 126/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, ఏర్పాట్లకు ఈ దిగువ అడ్రసుకు వెంటనే వ్రాయండి.

మెసర్స్ ఎ వి. భానోజీరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,
ఏజెంట్స్: ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్,
వియర్ హార్బర్ మెయిన్‌గేట్, విశాఖపట్టణం.

దంతాలు వచ్చేశాయ
బిడ్డల ఆరోగ్యం ఆనందం



బిడ్డల ఆరోగ్యం, ఆనందం చైసినాల్‌పై ఆధారపడివుంది. అందుకే నెల నిండినది మొదలు చైసినాల్‌ఇవ్వాలని వెద్యులు సిఫారసుచేస్తారు అలాచేస్తే పంతాలు వచ్చేటప్పటికి ఏబాధావుండదు పిల్లలకు అజీర్ణం, దగ్గులు, అతిసారం, కడుపునొప్పి, గ్రైపింగ్ మున్నగువాని లేమివలన బిడ్డల్ని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బిడ్డలకు పుష్టి కలిగించే అపూర్వ ప్రాయమైన టానిక్
మీ బిడ్డకు ఇవ్వవలసింది చైసినాల్
వెల 2-12-0 ప్యాకింగ్, పోస్టేజిఅదనం



Product of:
A PETERSON & Co, PEOPLES' BUILDING, Sir P M ROAD, FORT, BOMBAY
Stockists. PAREKH TRADING CO, Princess Street, Bombay 2.

ప్రశస్తమైన హిమాలయా కస్తూరి, కాశ్మీరం, స్పెయిన్ దేశాల కుంకుమ పువ్వు, నేపాళదేశపు సిలాజిత్, అంబర్, ముత్యాలు
Sign of
మొదలగునవాటినే వాడినట్లు ఇవి ప్రాచీన వైద్యశాస్త్ర ప్రవీణులచే ఆమోదింపబడినవి మీ దగ్గరివాడు గుర్తింపండి
సప్లయిదారులు:— హిమాలయా స్టోర్స్
(గేటెస్ట్ ఇంపోర్టర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ ఆఫ్ క్వాలిటీ హిమాలయా టిబెటన్ అండ్ ప్రాడక్ట్స్ ఇన్ సౌత్ ఇండియా)
88, గోవిందప్ప నాయక్ స్ట్రీట్, జి టి మద్రాసు
ధరలపట్టీ ఉచితం — టెలిగ్రామ్: SILAJIT
HIMALAYA STORES HSO OTTAPALAM
Purity



జమ్మి వెంకటరమణయ్య & సన్స్ హెడ్ ఆఫీసు మైలాపూరు మద్రాసు

ఆల్బో-శాంగ్



సారవంతమైన ఆహారం లేక కృషించి పోతున్న పసిబిడ్డలకు, పెద్దవారికి బలవర్ధకమయిన ఆహారం.

ఇది విటమినులను, హార్మోనులను నష్టముచేస్తుంది ప్రకృతి కనుగుణంగా ఐరైజ్ చేయబడినది; ఫాస్ఫరేటెడ్ లవణాలు కలిసినది. ఇది మనం నిత్యమూ తినే ఆహారంలోని పుష్టిని పదిరెట్లకంటె హెచ్చుగా వృద్ధిచేస్తుంది.
వెల బహుస్వల్పం దీని ఖరీదు రు 1-2/-
పెద్ద సైజులలోగూడ వున్నవి.

జె. అండ్ జె. డిఛేన్
రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ (దక్కన్)
PMS 22 A

కావలెను

అంబాళ్ ఆయింట్‌మెంట్‌ను, ఆజాద్ టూత్ పౌడర్‌ను విక్రయించడానికి జిల్లా సోల్ ఏజెంట్లు కావలెను.

షరతులకు వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:—

మెసర్స్ ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ
దానవాయిపేట - - - రాజమండ్రి

సౌందర్యమునకు సహజమైన తోడు

టాంకో కొబ్బెరనూనె మరియు షాంపూను క్రమం తప్పకుండ పట్టించి, దీనికి తోడు సాధారణ పుష్పములతో కొప్పును చతురతతో అలంకరించిన, ఏ శిరోజాలంకార శాలగాని చేకూర్చని సౌందర్యమును చేకూర్చును.

టాంకో కొబ్బెరనూనె మరియు షాంపూ

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 4475.

సంపుటి 8 సంచిక 5
8 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు ఆదివారం
2-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

దక్షిణాఫ్రికా భారతీయ నాయకుల మాతృదేశ ప్రయాణంపై ఆంక్ష

జోహాన్సుబర్గ్, జనవరి 31—

ఢిల్లీలో జరుగనున్న అఖిల ఆసియా మహాసభలో పాల్గొనడానికై త్వరలో ఇండియాకు వెళ్లనున్న దక్షిణాఫ్రికా భారతీయ నాయకులు యం. యం. దాదూ, డాక్టర్ జి. యమ్. నాయకర్‌గారలకు ప్యాస్‌పోర్టులు నిరాకరించబడినవి.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

ఫిబ్రవరి కడపటివారంలో

న్యూఢిల్లీ జనవరి 31—

రాష్ట్రపతి ఆచార్యకృపలానీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఫిబ్రవరినెల కడపటివారంలో సమావేశపరుస్తున్నారు. అప్పుడు సభవారు రాజకీయ పరిస్థితిని గురించే కాక, కాంగ్రెస్ నియమావళి ఉపసంఘ నివేదికను గురించికూడా చర్చిస్తారు.

రాష్ట్రపతి కృపలానీ వచ్చేవారం బీహార్ పర్యటన నిమిత్తం బయలుదేరుతున్నారు.

ప్రజాపరిషత్తు బహిష్కరణకే ముస్లింలీగ్ పునర్నిర్ణయం

అసలు ఆ పరిషత్తునే రద్దుచేయడం న్యాయం కాగలదట

అమాత్యప్రణాళికను కాంగ్రెసు నిజానికి ఆమోదించనేలేదనీ, ఆమోదించబోదనీ ఆరోపణ

ప్రజాపరిషత్తు పరిమితులుమీరి అక్రమంగా సంచరించినదనికూడా విమర్శ

కరాచీ, జనవరి 31—

డిసెంబరు ఆరవతేదీనాటి బ్రిటిష్ ప్రభుత్వ వ్యాఖ్యానంతోకలిపి, మే 16 నాటి అమాత్య ప్రణాళికను కాంగ్రెసు ఆమోదించనేలేదని, ప్రజాపరిషత్తుకై జరిగిన ఎన్నికలేమి, ప్రజాపరిషత్తు ప్రారంభమై కార్యక్రమం సాగించడమేమి చెల్లదగనివని, అంచేత, ప్రజాపరిషత్తును వెంటనే రద్దుచేయాలని కోరుతూ, నేడు అఖిల భారత ముస్లిం లీగ్ కార్యవర్గం దాదాపు మూడువేల మాటలు గల ఒక తీర్మానాన్ని చేసింది.

భారత రాజ్యాంగవిధాన నిర్ణయ కార్యక్రమసందర్భంలో కంట్రాక్టు చేసుకొనగల పార్టీలలో పెద్దదియైన కాంగ్రెసు, డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనలో బ్రిటిష్ ప్రభుత్వంచేసిన వ్యాఖ్యానంతో చేర్చి మే 16 నాటి అమాత్య ప్రణాళికను ఆమోదించలేదు కనుక, అమాత్య ప్రణాళికపై లోగడ తాను చేసిన నిర్ణయాన్ని పునరాలోచించడానికై అఖిలభారత ముస్లిం లీగ్ కౌన్సిల్‌ను సమావేశపరచడంవల్ల ప్రయోజనమేమీ వుండబోదని లీగ్ కార్యవర్గం భావిస్తున్నదని కూడా విశదీకరింపబడింది.

జనవరి ఆరవతేదీనాటి అఖిల భారత కాంగ్రెసు సంఘ తీర్మానంపై తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ముస్లింలీగును, ప్రజానీకాన్ని మోసంచేయడానికై తిరిగి కాంగ్రెసు చేసిన మరొక "మాటల గారడీ" అని లీగ్ కార్యవర్గం పేర్కొన్నది.

ప్రజాపరిషత్తు తొలిసమావేశంలో ఏ విధమైన కార్యక్రమం జరగాలని అమాత్య ప్రణాళిక వివరిస్తున్నదో, ఆ పరిమితులను నిర్లక్ష్యం చేసి ఒక్క కాంగ్రెసు ప్రతినిధులు మాత్రమే వున్న ప్రజాపరిషత్తుకొన్నిసూత్రాలపైన, కార్యక్రమంమీద, నిర్ణయాలు చేయడం జరిగిందని, ఇందుమూలంగా ప్రజాపరిషత్తు సెక్షన్ల అధికారాలు కుంచించబడినవని వివరిస్తూ ఇలా పేర్కొన్నది:—

"ఇట్టి చర్యలద్వారా అసలే వికలాంగంగా వున్న ప్రజా పరిషత్తును మరింత వికృతంగా తయారుచేసి, అమాత్య ప్రణాళికలో పేర్కొన్నదానికి పూర్తిగా భిన్నమైన ప్రజా పరిషత్తును సృష్టించాలని కాంగ్రెసు ప్రయత్నిస్తున్నది.

"కాంగ్రెసుగాని, శిఖ్ఖులుగాని, షెడ్యూల్డు జాతులుగాని మే 16 నాటి అమాత్య ప్రణాళికను ఆమోదించలేదు కనుక, దానిని (అమాత్య ప్రణాళికను) రద్దుచేస్తూ, వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటనచేయాలని ముస్లిం లీగ్ కార్యవర్గం కోరుతున్నది.

"ప్రజాపరిషత్తుకై ఎన్నికలు జరగడమేమి, ప్రజాపరిషత్తును సమావేశపరచడమేమి, ఆదినుండి రాజ్యాంగవిరుద్ధంగా జరిగింది. ప్రజాపరిషత్తు ఇంకా కొనసాగడమేమి, అది నిర్ణయాలు చేయడమేమి పూర్తిగా చట్టవిరుద్ధం కాగలదు కనుక, వెంటనే ప్రజాపరిషత్తును రద్దుచేయాలనికూడా ముస్లిం లీగ్ కార్యవర్గం కోరుతున్నది."

తీర్మానం పూర్తిపాఠం

అఖిలభారత ముస్లింలీగ్ కార్యవర్గం నేడు తిరిగి సమావేశమై, భారతదేశ పూర్వస్వరూప (...)

చర్చించినపిదప ఈ విధంగా మూడువేల మాటలు గల తీర్మానాన్ని ఆమోదించింది —

"1946 డిసెంబరు ఆరవతేదీన బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను, ఆ పిదప డిసెంబరు 22వ తేదీన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ, 1947 జనవరి ఆరవతేదీన అఖిలభారత కాంగ్రెసు సంఘంచేసిన తీర్మానములను, ఈ సభలలో బాధ్యత గల కాంగ్రెసు నాయకులు చేసిన ఉపన్యాసాలను, ఇంతవరకు జరిగిన రెండు సమావేశాలలోని ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని అతిజాగ్రత్తగా అఖిలభారత ముస్లింలీగ్ కార్యవర్గం పరిశీలించింది. ఇందుపై తన అభిప్రాయాన్ని ఈ విధంగా వివరిస్తున్నది.-

"డిసెంబరు ఆరవ తేదీనాటి ప్రకటనద్వారా అమాత్య ప్రణాళికలోని 19 పేరాలోని అయిదవ, ఎనిమిదవ క్లాజులపై ముస్లిం లీగ్ చేసిన వ్యాఖ్యానమే సమంజసమైనదని బ్రిటిష్ ప్రభుత్వం ధృవీకరించింది. ఈ సందర్భంలో అమాత్య రాయబారవర్గ అభిప్రాయాన్నేమి, బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశాన్నేమి అది వివరించిందికూడా. ఈ ప్రకటనద్వారానే కాంగ్రెసు మరొక అభిప్రాయాన్ని వెల్లడించిందనికూడా బ్రిటిష్ ప్రభుత్వం వెల్లడించింది.

"డిసెంబరు ఆరవ తేదీనాటి ప్రకటనలోని తుదిపేరాలో "ఆమోదకరమైన ఒక విధానం ద్వారా ప్రజాపరిషత్తు కార్యక్రమం నడుపజాలని పక్షంలో, దాని కృషి సఫలీకృతంకాగల అవకాశం లేనే లేదు" అని కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఉద్ఘాటించింది. "భారత ప్రజానీకంలోని ఒక పెద్ద వర్గానికి ప్రాతినిధ్యంలేని ప్రజాపరిషత్తు భావిభారత రాజ్యాంగవిధానాన్ని నిర్మించడం జరిగినపక్షంలో", కాంగ్రెసు పేర్కొంటున్నట్టుగానే, అటిరాజ్యాంగవిధానానికి సమ్మతించని ప్రాంతాలపై దానిని బ్రిటిష్ ప్రభుత్వంకూడా నిర్బంధించబోదు" అని కూడా ఈ ప్రకటనలో స్పష్టంగా బ్రిటిష్ ప్రభుత్వం వివరించింది

"1946 డిసెంబరు 12 వ తేదీన కామన్సులో ఈ మాట అర్థాన్ని, వివరీకరిస్తూ అటువంటి పరిస్థితులలో అమలుజరుగగలదో వివరిస్తూ, సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఉపన్యసించాడు. ఈ సందర్భంలో "ఈ ప్రకటనలోని తుది పేరాలోని క్లాజు అమలు జరుపవలసిన అగత్యంకూడా రాగలదని ప్రభుత్వం గుర్తిస్తున్నది" అని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అన్నాడు.

"బహుశా ప్రజాపరిషత్తులో ప్రవేశించవలసిందని ముస్లిం లీగును ప్రోత్సహించడానికి తగిన అవకాశం లేనపుడు, ముస్లిం లీగుకు మెజారిటీగల ప్రాంతాలు ప్రజాపరిషత్తు నిర్ణయాలకు కట్టుబడి వుండ నవసరంలేదని వివరించవలసి రాగలదనే ఉద్దేశంతో ఇట్టి ప్రకటన చేయడం బ్రిటిష్ ప్రభుత్వానికి అనివార్యమై వుండవచ్చు.

కాంగ్రెసు బాధ్యత

"బ్రిటిష్‌ప్రభుత్వం ఇట్టి ప్రకటన చేయడంవల్ల పై చర్య తీసుకొనవలసిన బాధ్యత కాంగ్రెసుపై పడింది.

"డిసెంబరు ఆరవ తేదీనాటి ప్రకటనవల్ల కలిగిన పరిస్థితిని ఎదుర్కొనడంలో మే 16 నాటి అమాత్య ప్రణాళికలోని ప్రధాన సూత్రాలపై తాను లోగడ చేసిన వ్యాఖ్యానాలను, లోగడ వెల్లడించిన తనఅభిప్రాయాలకే కట్టుబడివుండడానికై కాంగ్రెస్ ప్రయత్నించినందుకు అఖిలభారత ముస్లిం లీగ్ కార్యవర్గం చింతిస్తున్నది. కాంగ్రెసు లోగడ చేసిన వ్యాఖ్యానం అమాత్య ప్రణాళిక సృష్టికర్తల అభిప్రాయానికేమి, బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశానికేమి పూర్తిగా భిన్నమైనది. రాజ్యాంగ [illegible] [illegible] కాంగ్రెసు వర్కింగ్ కమిటీ [illegible]

(...) వ్యాఖ్యానం పూర్తిగా ధ్వంసం చేయడం అయినా [illegible]

అమాత్య రాయబారవర్గం అభిప్రాయంగురించి చేయబడిన ఈ పునః ప్రకటనమూలంగా కాంగ్రెసు ఆమోదించని [illegible]

[illegible]

తీర్మానంద్వారా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరస్కరించింది

అదే తీర్మానంలో డిసెంబరు ఆరవ తేదీనాటి|

ప్రకటనవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించి, నిర్ణయించేందుకు అఖిలభారత కాంగ్రెసు సంఘాన్ని సమావేశపరచాలనికూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

"కాంగ్రెసు బుకాయిస్తున్నట్టుగా స్పష్టంగా వివరిస్తూ, వ్యాఖ్యానంపై బ్రిటిష్ ప్రభుత్వం పునరుద్ఘాటించడంవల్ల, ఈ తీర్మానంలో బ్రిటిష్‌ప్రభుత్వాన్ని, ముస్లిం లీగ్ చేసిన వ్యాఖ్యానమే సరియైనదని తెలిపినందువల్ల, దానిని కూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ దుయ్యబట్టింది

ఎ. ఐ. సి. సి. తీర్మానం

"జనవరి ఆరవ తేదీన సెక్షన్లలో అవలంబించదగు కార్యక్రమ విధానాన్నిగురించి బ్రిటిష్ ప్రభుత్వంచేసిన వ్యాఖ్యానం ప్రకారం వ్యవహరించాలని సలహా నివ్వడానికి ఆమోదిస్తున్నది." అంటూ అఖిలభారత కాంగ్రెసు సంఘం తీర్మానంలో పేర్కొన్నది. ఇంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరింపగలవారి కెవ్వరికీ దాని (కాంగ్రెసు) చిత్తశుద్ధిపై అనుమానం కలగడానికి వీలులేదు అయితే, ఈ తీర్మానంలోనే పైకాగాన్ని వివరిస్తూ మరికొన్ని క్లాజులను అఖిలభారత కాంగ్రెసు సంఘం చేసింది

కాంగ్రెసు మోసం

"ఇలా విశేషంగా చేర్చబడిన క్లాజులు ప్రజాపరిషత్తు సెక్షన్ల సభలో ఒక రాష్ట్రానికి, అంతకంటెకూడా హీనమైన దేమంటే ఒక రాష్ట్రంలో కొంతభాగానికికూడా, పంజాబులో శిఖ్ఖులకు వీటో అధికారాన్ని చేకూర్చగలవని ముస్లిం లీగ్ కార్యవర్గం భావిస్తున్నది. అంచేత, ఆదిలో తీర్మానంలో పేర్కొనబడిన "కాంగ్రెస్ ఆమోదం" పూర్తిగా నిరర్థకమైనదని, తిరిగి "మాటల గారడీ" చేయడంద్వారా బ్రిటిష్ ప్రభుత్వాన్నేమి, ముస్లిం లీగ్‌నేమి, ప్రజలనేమి, మోసంచేయాలనే తలంపుతోనే ఈ తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం చేసిందని ముస్లిం లీగ్ కార్యవర్గం భావిస్తున్నది.

"ఇప్పుడు ఉత్పన్నమైన ప్రశ్న లేక సమస్య అతిసాధారణమైనది. ఇందుకు కావలసినదల్లా సూటిగా సమాధానం చెప్పడమేగాని, ఇలాంటి తిరుగుళ్లు కాదు. డిసెంబరు ఆరవతేదీనాటి వ్యాఖ్యానంతో కలిపి అమాత్య ప్రణాళికను కాంగ్రెసు నిష్కల్మషంగా, చిత్తశుద్ధితో ఆమోదిస్తున్నదా? లేదా? ఈ ప్రకటనలకు కాంగ్రెసు కట్టుబడి, దురదృష్టవశాత్తు సిమ్లా సమావేశంలో ప్రధాన రాజకీయపక్షాల మధ్య సమాధానం కుదరకపోవడంచేత. కేవలం మధ్యవర్తిగా భారతదేశంలోని ప్రధాన రాజకీయపక్షాల దయాయానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను తు.చ. తప్పకుండా కాంగ్రెసు అమలు జరుపగలదా అన్నదే సమస్య. దీనికి విస్పష్టంగా ఎదో ఒక సమాధానం చెప్పడం మాత్రమే అవసరం

"డిసెంబరు ఆరవతేదీ ప్రకటనలో కార్యవిధానాన్ని వివరిస్తూ, వివాదగ్రస్త సమస్యలను ఉభయపక్షాలలో ఏదైనా ఫెడరల్ కోర్టుకు ప్రతిపాదించవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన సూచనసంగతి అఖిలభారత కాంగ్రెసు సంఘ తీర్మానంలోనే ఉపహరించబడలేదు.

అయితే, ఈ తీర్మాన ప్రతిపాదకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను రెండవరోజున అఖిల భారత కాంగ్రెసు సంఘ సభలో ఈసంగతి ప్రశ్నించగా, కార్యవిధానంగురించి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన సూచనను కాంగ్రెసు ఆమోదించినదే లేదని ఒకరకంగా సమాధానమిచ్చాడు.

అస్సాం వైఖరి

"దాని ప్రజలలోని ఒక సెక్షన్ ప్రతినిధుల సాధ్యానికుండానే, ప్రజాపరిషత్తు రాజ్యాంగవిధానాన్ని నిర్ణయించడం జరిగినపక్షంలో, అం [illegible]

[illegible]

(...) పూర్తిగా విస్పష్టమైన అర్థాన్ని తెలిసి, అస్సాంలో ఒక వర్గాన్ని, వాయువ్యరాష్ట్రాన్ని.

(మిగతా 2 వ పేజీలో)

"ప్రజాపరిషత్తు ఆగబోదు"

"లీగ్‌కు బ్రిటిష్ ప్రభుత్వమే సమాధానమివ్వాలి"

లీగ్ కార్యవర్గం తీర్మానంపై కాంగ్రెస్ వర్గాల వ్యాఖ్య

ఏపార్టీ కలిసిరాకపోయినా ఆగవలదని గాంధీజీ సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

ముస్లింలీగ్ కార్యవర్గ తీర్మానంపై కాంగ్రెసు వర్గాలు ఆశ్చర్యాన్నేమి, ఆందోళననేమి ప్రదర్శించడంలేదు.

కాంగ్రెసు వైఖరిపై ఇప్పుడు ప్రత్యేకంగా వివరమైన ప్రకటనను చేయవలసినఅవసరం లేదని, డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనను కాంగ్రెస్ ఆమోదించనేలేదన్న ముస్లింలీగ్ ఆరోపణకు సమాధాన మివ్వడం అత్యవసరమైతే, దానికిసమాధానాన్ని బ్రిటిష్‌ప్రభుత్వమే ఇవ్వవలసి వుంటుందని, కాంగ్రెసు అధికారవర్గాలు అంటున్నారు.

ఓటింగ్ విధానంపై అమాత్య ప్రణాళిక షరతులను కాంగ్రెసు అపార్థం చేసుకున్నదని బ్రిటిష్ ప్రభుత్వం భావించిన పక్షంలో, (...) ముస్లింలీగ్ ప్రతినిధులను లండన్‌కు ఆహ్వానించి, తన వ్యాఖ్యానాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం పాలికి వివరించిందని, ఇప్పుడుకూడా అఖిలభారత కాంగ్రెస్‌సంఘ తీర్మానం, డిసెంబరు ఆరవ తేదీ ప్రకటనామోదం కానేరదని అది భావించిన పక్షంలో తన అభిప్రాయాన్ని ప్రకటించడానికి అది వెనకాముందూ చూడబోదని ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు అన్నాడు.

ప్రజా పరిషత్తును గురించి ఈ ప్రముఖుడే ముచ్చటిస్తూ, దాని కార్యక్రమం నిలిపివేయబడబోదని ప్రస్తుత స్థితిలో ప్రజాపరిషత్తును రద్దుచేసే సమస్య ఉత్పన్నమే కాజాలదని అన్నాడు.

ఏ వర్గం, ఏ పార్టీ ఎలాంటి వైఖరిని అవలంబించినా ప్రజా పరిషత్తు కార్యక్రమాన్ని కొనసాగించి తీరవలసిందేనని డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనపై కాంగ్రెసుకు గాంధీజీ సలహా ఇచ్చాడని కూడా ఈ ప్రముఖ కాంగ్రెసు నాయకుడు బయటపెట్టాడు

"ఒకవేళ అంతగా అయితే ఈ ప్రజాపరిషత్తు నిర్మించగల రాజ్యాంగ విధానం, దానికి సమ్మతించని ప్రాంతాలకు అనువర్తింప చేయబడకపోవడం వినా మరొకటేమీ జరుగబోదు దానికి సమ్మతించే ప్రాంతాలకు అరాజ్యాంగవిధానాన్ని అమలు జరుపవచ్చుగదా, వెంటనే ఇందుకు సమ్మతించనిప్రాంతాలు తదనంతరం సమ్మతించవచ్చుగదా?" అనికూడా ఈ కాంగ్రెసు నాయకుడు ప్రశ్నించాడు.

బెయిల్‌ఫర్డు వ్యాఖ్య

"భారత సమస్యాపరిష్కారాన్ని జనాబ్ జిన్నా కోరడమే లేదు"

ఆక్స్‌ఫర్డ్, జనవరి 31—

"బ్రిటన్‌లో మిస్టర్ చర్చిల్ అధికారంలోకి రాగలడని మిస్టర్ జిన్నా ఆశపెట్టుకున్నాడని నాకు అనిపిస్తున్నది." అని హెచ్. ఎన్. బెయిల్స్‌ఫర్డు బహిరంగసభలో ప్రకటించాడు."

"మిస్టర్ జిన్నా భారత సమస్యా పరిష్కారాన్ని కోరుతున్నాడని అనుకోను బ్రిటన్‌లో టోరీపార్టీ బలపడేవరకు ఎదురుచూడాలని జిన్నా తలంపు" అని బెయిల్స్‌ఫర్డు నిన్న 'ఇండియా భవిష్యత్తు' గురించి మాట్లాడుతూ అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు.

నాజీ పార్టీకి, ముస్లింలీగ్‌కు పోలికలున్నాయి హిందువులపట్ల ముస్లిముల ధోరణి, యూదులపట్ల నాజీల ధోరణి వంటిది.

"మనతరంలో భారత సమస్యా పరిష్కారం చూడము. కాని, ఒకవేళ అది జరిగితేకనక బ్రిటన్‌కు దానితోసమిత్తం లేకుండా జరిగినదై వుంటుంది.

"బ్రిటిష్ ప్రభుత్వం చిత్తశుద్ధి మాట అలావుండగా, ఉద్ధృత విప్లవాన్ని బ్రిటిష్ అధికారులు ఇండియాలో ఎదుర్కొనవలసి వచ్చేది ఎన్నాళ్లుకాలం భారత ప్రజల్ని అణచివుంచి [illegible] బ్రిటిష్ వైరుధ్యం [illegible]"

కరాచీ, జనవరి 31—

జనాబ్ జిన్నా ఆదివారంనాడు కరాచీనుంచి "మలబార్ హిల్"కు వెడతాడు.

ఇండో-చైనా విషమపరిస్థితి

సంప్రతింపులకు రావలసిందిగా వియత్‌నాంలోని ఫ్రెంచిసేనానికి ఫ్రాన్సు ప్రధాని ఆదేశం

పారిస్, జనవరి 31—

ఇండో-చైనా పరిస్థితిగురించి సంప్రతించడానికై రావలసిందని ప్రధానమంత్రి పాల్ రమాడియర్ ఉత్తర ఇండో-చైనా టోంకింగ్ రాష్ట్రంలోని ఫ్రెంచి సైన్యాధ్యక్షునికి ఉత్తరువు పంపాడని నేటి రాత్రి తెలియవచ్చింది.

కొన్నిరోజులక్రిందట వియత్ నామ్ సైనికులు ముట్టడించి జరిపిన దక్షిణ ఇండో-చైనానుంచి మరేమీ వివరాలు తెలియలేదు.

హనోయ్-హైఫాంగ్ రోడ్డును కాపలాకాస్తున్న ఫ్రెంచి సైనికులు తూరి అనే ప్రదేశంవద్ద వియత్ నామ్ సైనికులపై ఆకస్మికంగా అర్ధచంద్రాకారంగా ముట్టడి జరిపారు.

గంటసేపు పోరాటం జరిగినపిమ్మట వియత్ నామ్ సైనికులు పారిపోగలిగారు. కాని, 32 మంది మరణించారు.

టోంకింగ్‌రాష్ట్రం ఈశాన్యభాగంలో వున్న ఫ్రెంచిదళం యెన్‌యాప్ అనే పట్టణాన్ని వశపరుచుకున్నదని. వియత్ నాం సైన్యాన్ని నాశనం చేసి విశేషంగా యుద్ధసామగ్రి వశపరచుకున్నదనీ ఒక ఫ్రెంచి ప్రకటన తెల్పుతున్నది.

ఇండో-బర్మీస్ స్వచ్ఛంద దళం

పంపడానికి తీర్మానం

కలకత్తా, జనవరి 30—

వియత్ నామ్‌కు ఇండో-బర్మీస్ జాయింటు స్వచ్ఛంద దళాన్ని పంపడానికై శరచ్చంద్రబోస్, బర్మా ప్రతినిధి కర్నల్ యాన్ నయంగ్ జరిపిన సంభాషణలు పూర్తి అయాయి సౌకర్యాలు సమకూడిన పక్షంలో స్వచ్ఛందదళాన్ని పంపడానికి తీర్మానించారు.

దక్షిణాఫ్రికాకు బ్రిటిష్ రాజదంపతుల ప్రయాణం

లండన్, జనవరి 31—

రాజుమార్జ్ లిస్టర్లీని వెంటనిడుకొని రాజదంపతులు నేడు బకింగ్ భవనంనుంచి మధ్యాహ్నం 2-20 నిమిషాలకు దక్షిణాఫ్రికాకు బయలుదేరారు

ప్రముఖ బ్రిటిష్ యుద్ధనౌక "వాన్‌గార్డ్" రాజదంపతులతో రేపు వుదయం బయలుదేరగలదు. రాజదంపతులు కేప్‌టౌన్‌కు ఫిబ్రవరి 17 వ తేదీకి చేరుకోగలరు

హాస్‌పేట జనవరి 31—

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ఫిబ్రవరి 26 వ తేదీనుంచి 12 రోజులు కర్ణాటకంలో పర్యటన చేస్తాడని కర్ణాటరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు జిల్లా కాంగ్రెసు సంఘాలకు జారీచేసిన ప్రకటనలో తెలియజేయబడినది.

(7 వ కాలం తరువాయి)

ఈజిప్షియన్ సంభాషణలు విఫలమైనాయనీ, 1936 ఒడంబడికకే కట్టుబడి వుండగలమనీ ప్రధానమంత్రి ప్రకటించాడు. అందుచేత, ఇంకా పదిసంవత్సరాలవరకు సూయెజ్ కాలువ ప్రాంతంలోనే బ్రిటిష్ సైన్యాలు వుండగలవు అందుచేత, బ్రిటన్‌కు పాలస్తీనా అవసరంలేదు

"యూదులకు మనం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను భగ్నపరిచాము "

పాలస్తీనాలో బ్రిటిష్ సైన్యాలు వుండకపోతే, అక్కడ అంతర్యుద్ధం రాగలదనేది కారణం కాదనీ, అట్టి అంతర్యుద్ధం రాకుండా చేయవలసిన బాధ్యత మిత్రరాజ్య సమితిదనీ చర్చిల్ అన్నాడు.

ప్రతిపక్షం చేసిన విమర్శలకు కాలనీల శాఖామంత్రి ఆర్థర్ క్రీచ్-జోన్స్ సమాధానమిస్తూ, "పాలస్తీనా భవిష్యత్తుగురించి బ్రిటన్‌కు ఒక విధానం లేదనే విమర్శ ఆధార రహితమైంది" అని అన్నాడు.

పాలస్తీనా సమస్యను శాంతిగా పరిష్కరించడానికే బ్రిటిష్ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నాడు.

గ్రన్నర్ ఉరిశిక్ష వాయిదా

పాలస్తీనా, జనవరి 31—

[illegible] ఉరిశిక్ష విధింపబడిన 31 సంవత్సరాల యూదు విప్లవకారుడు డోవ్ గ్రన్నర్ ప్రివీకౌన్సిలుకు విజ్ఞాపనచెయ్యడంచేత, ఉరితీత నిరవధికంగా వాయిదా వెయ్యబడింది.

ఆస్ట్రేలియా కొత్త గవర్నర్ జనరల్

లండన్, జనవరి 31—

ఆదిలో బోయిలర్‌లను చేసుకుంటూ వుండి, ప్రస్తుతం న్యూ సౌత్‌వేల్సుకు పోషకిస్తు ప్రధానిగా వున్న విలియమ్ జాన్ మాక్ కెల్, గవర్నర్ ప్రభువు స్థానే ఆస్ట్రేలియా గవర్నర్ - జనరల్‌గా నియమించబడ్డాడు. మాక్‌కెల్ వయస్సు 56 సంవత్సరాలు.

సర్ బాజ్‌పాయ్ గౌరవార్థం విందు

అమెరికన్ విదేశాంగ కార్యాలయంచే

వాషింగ్టన్, జనవరి 30—

అమెరికాలో ఇండియన్ ఏజంట్-జనరల్ సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ ఇండియాకు తిరిగి వెళ్లనున్న సందర్భంగా అమెరికన్ విదేశాంగ కార్యాలయం ఆయనగౌరవార్థం విందు యిచ్చింది. ఉన్నత ఇండియన్ వుద్యోగులు, విదేశాంగ కార్యాలయోద్యోగులు, భారతమిత్రులు విందుకు హాజరయారు.

సర్ బాజ్‌పాయ్ విదేశాంగమంత్రి జనరల్ మార్షల్‌తో 25 నిమిషాలు సమావేశం జరిపాడు. "ఆర్థ్యాత్మిక దృష్టితో ప్రాథమిక సమస్యలపై మాట్లాడుకున్నాము" అని సమావేశం అనంతరం అన్నాడు.

పాలస్తీనానుంచి బ్రిటిష్ స్త్రీలను, బాలబాలికలను పంపించివేయడానికి జనరల్ సర్ కన్నింగ్‌హాం నిర్ణయం

జెరూసలేం, జనవరి 31—

పాలస్తీనానుంచి బ్రిటిష్ స్త్రీలను, బాలబాలికలను పంపించి వెయ్యాలని హైకమిషన్ జనరల్ సర్ అలన్ కన్నింగ్‌హాం నేడు ఉత్తరువు చేశాడు.

పాలస్తీనాలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి బ్రిటిష్ సైనికుల చర్యలకు బ్రిటిష్ స్త్రీలు, బాలబాలికలు, ఇతర బ్రిటిష్ పౌరులు ఆటంకం కారాదనే ఉద్దేశంతోనే పౌరుల్ని పంపివేస్తున్నామని ఈ ఉత్తరువుల్లో సూచించబడింది.

ఎవరెవరు పాలస్తీనానుంచి వంపివెయ్యబడగలరో వారందరికీ నోటీసులు పంపబడ్డాయి.

ఫిబ్రవరి 4 వ తేదీ మంగళవారంనాడు బ్రిటిష్ స్త్రీల, బాల బాలికల నిర్గమనం ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

ప్రయివేటు ప్రదేశాలలో నివసిస్తున్న బ్రిటిష్ సైనికోద్యోగులలో వివాహితులు, అవివాహితులు కూడా నేడుసాయంత్రం 5 గంటలలోగా ఆర్లైన్‌లీ బారక్స్‌కు మకాం మార్చివెయ్యాలని ఉత్తరువు చెయ్యబడింది.

సైనికుల కుటుంబాలను పంపివెయ్యడానికి అప్పుడే ఏర్పాట్లు పూర్తిఅయాయని. అవివెంటనే ఈజిప్టులో పెట్టబడగలవనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ సోదాలు

యూదు విప్లవకారులచే ఎక్స్-మేజర్ కాలిన్స్ నిర్బంధించబడిన కొండగుహకోసం నేడు కూడా బ్రిటిష్ సైనికులు సోదాలు చేశారు.

సర్ కన్నింగ్‌హాం వుత్తరువుప్రకారం పాలస్తీనానుంచి పంపివెయ్యబడగలవారు సుమారు 2000 మందికిపైగా వుండగలరని తెలుస్తున్నది

బ్రిటిష్ వార్తాపత్రికల విలేఖరులందరు పాలస్తీనాను విడిచి వెళ్ళిపోవాలని వుత్తరువు చెయ్యబడింది. వారు పాలస్తీనాలోనే వుంటామంటే అన్ని ప్రమాదాలకు సిద్ధపడి వుండాలని తెల్పబడింది.

కామన్సులో చర్చ

లండన్, జనవరి 31—

చర్చిల్ యుద్ధకాలపు ప్రభుత్వంలో కాలనీల శాఖామంత్రిగా వున్న ఆలివర్ స్టాన్లీ నేడు కామన్సుసభలో పాలస్తీనా యూదు విప్లవకారుల దౌర్జన్యాలపై చర్చను ప్రారంభిస్తూ ఇలా అన్నాడు:

"పాలస్తీనావిషయమై బ్రిటిష్ ప్రభుత్వం నిస్సహాయత్వం కనబరుస్తున్నది. పాలస్తీనా సమస్యను అది పరిష్కరించజాలకపోతే, పాలకు

తేనెకు ప్రఖ్యాతి చెందిన పవిత్ర క్షేత్రాన్ని రక్తపాతానికి నిలయంగా చేసినదవుతుంది. పాలస్తీనా సమస్యను పరిష్కరించలేకపోయిందని బ్రిటన్ ఇంకా చెడ్డపేరు తెచ్చుకొనడంకంటె, దానినుంచి వైదొలగడం శ్రేయస్కరం.

"పాలస్తీనాలో నిజానికి యుద్ధపరిస్థితులు యేర్పడి వుండగా, బ్రిటిష్ ప్రభుత్వం శాంతి కాలానికి అనుగుణమైన చర్యలు తీసుకొంటూ, ప్రమాదానికి లోనవుతున్నది.

"పాలస్తీనావల్ల బ్రిటన్‌కు గత 18 మాసాలనుంచి ఒక నిర్ణీత విధానం లేదు."

"బ్రిటిష్ ప్రభుత్వం ఒక విస్పష్ట విధానాన్ని ప్రకటించగలదని ప్రతిపక్షంవారు ఆశిస్తున్నారు"

చర్చిల్ విమర్శ

ప్రతిపక్ష నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ యిలా అన్నాడు.

"పాలస్తీనా సంఘటనలమూలంగా మన కు ప్రపంచమంతటా మిక్కిలి అపకారం జరుగుతున్న దనడంలో సందేహంలేదు."

యూదు విప్లవకారులకు వేయబడిన శిక్షలను తగ్గించడంప్రసక్తితెచ్చి యిలా అన్నాడు:

"ఉద్రేకపూరితులైన కొద్దిమంది యూదు విప్లవకారులను ఎదుర్కొనడానికి మీకు గుండెధైర్యం లేదని చూపుతున్నారు అక్కడే లోపం వుంది.

"యూదు విప్లవకారుడు గ్రన్నర్ ప్రివీకౌన్సిలుకు విజ్ఞప్తిచేసిన కారణాన, అతడిపై విధించబడిన ఉరిశిక్ష అమలుజరపకుండా నిల్పబడిందట. కాని, ఇది నిజంకాదు యూదుల బెదిరింపునకు లొంగి. ఇది ఆపుచెయ్యబడింది.

"పాలస్తీనాలో బ్రిటిష్ సైన్యం ఇంకా ఎంతకాలం వుండాలని నా ప్రశ్న మనం ఈజిప్టునుంచి వైదొలగుతున్నాము గనుక, సూయెజ్ కాలువ రక్షణకు కీలకస్థానమైన పాలస్తీనాలో మన సైన్యాలు వుండవలసివున్నది అంటున్నారు

"ఇది కేవలం పొరపాటు ఎందుకంటే,

(మిగతా 5 వ కాలంలో)

Telegram: "SANTHA", TRICHY. Factory: TRICHY

Genuine Rangoon Diamonds

ఒరిజినల్ శాంతా వజ్రములు (రిజిస్టర్డ్)



రాయల్ స్టార్ వజ్రములు (రిజిస్టర్డ్)

వి పి పి ఆర్డర్లవిషయంలో సత్వరం వ్యవహరిస్తాము.

ప్రొప్రయిటర్: వి. పి. నరసింహులు నాయుడు

పెద్దబజారు - - - - తిరుచినాపల్లి

భారతదేశములో మన భారతీయుల వల్ల తయారుచేయబడిన



భారతమాతా మిస్కి-ఇంగువనే వుపయోగించ వలయును అన్నిచోట్లయందును అమ్మబడును

ఆంధ్రా యూనివర్సిటీ
కావలెను

రు 30-2-60 గ్రేడ్ + కరువుభత్యంమీద పని చేయగల ఫిట్టర్ అండ్ ప్లంబర్ మెకానిక్కు కావలెను. దరఖాస్తులను వాల్తేరులోని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు 1947 ఫిబ్రవరి 28 వ తేదీవరకు స్వీకరిస్తారు. రిజిస్ట్రారుకు, స్వంత అడ్రసు వ్రాసుకున్న స్టాంపుగల కవరును పంపించి, నిర్ణీత దరఖాస్తు ఫారమును తెప్పించుకోవచ్చును. దరఖాస్తుదారుడు స్వంతఖర్చుమీద వాల్తేరువచ్చి పరీక్షకు సిద్ధపడాలి. వాటర్, గ్యాస్, శానిటరీ పైపులను నిర్మించడంలోను, వాటి మరమ్మత్తు మొదలయిన పనులలోను ప్రావీణ్యం గలిగి వుండాలి.

ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్.

ఎల్లప్పుడు ఆనందజీవన సాగించాలి

కల్పతరు అమృత భోగ

యౌవనము నొసగే టానిక్కుగా

విశ్వం ఉపయోగించవచ్చును:

బాలవృద్ధులకు: కోడుపడిన అమూల్య మైనది



కల్పతరు ఆయుర్వేదిక్ వర్క్సు
223, చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా.

[illegible]

నోటీసు

1947-48 సంవత్సరమునకు కాకినాడ మున్సిపల్ సరిహద్దులలో నున్న మార్కెట్లు, కార్టుస్టాండ్లు, ప్లాటరు హవుసులు ఎగైరాలలో ఫీజులు వసూలు చేసుకొను హక్కులను ఏ 10 ఫిబ్రవరి 1947 సం॥రం తేదీ సోమవారం పుదయం 9 ఘంటల నుండి కాకినాడ మున్సిపల్ ఆఫీసులో బహిరంగ ముగావేలం వేయబడును. ఇతర వివరములకు యీ దిగువ సంతకముదారునుండి ఆఫీసుటైములో తెలుసుకొనవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, కాకినాడ, 27-1-47 — వై. గురురెడ్డి, కమీషనరు

అమ్మకమునకు

37 హార్సు పవరు సర్రకొత్త బ్లాకుస్టోను హారిజంటలు ఆయిలు యింజన్ ఒరిజినల్ ప్యాకింగుతోనున్నది. వివరములకు:

ఘోసెట్సు సిండికేటు, కొన్నెంటు వీధి

బెజవాడకు వ్రాయవలెను.

"మూలవ్యాధులకు పైల్సు క్యూర్ తియ్యని పైలు క్యూర్ కిళ్లలు ఒల్లని పైల్సు క్యూర్ పౌడర్ రెండుమందులు పదిరోజులకు రు 2-8-0 33 సంవత్సరముల మానవసేవ— పైల్సుక్యూర్, పిఠాపురం."

పంజాబ్‌లో ప్రశాంత పరిస్థితి

లాహోర్, జనవరి 31—

లాహోర్‌లో కల్లోలం పూర్తిగా సమసిపోయింది. అమృతసర్‌లో పరిస్థితి కుదుటపడింది. మొత్తానికి పంజాబ్‌లో ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని వివరిస్తూ నేడు పంజాబ్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

నాజీ విచారణలు

ఫ్రాంక్‌ఫర్ట్, జనవరి 31—

హిట్లర్ అంతరంగిక ఫొటోగ్రాఫర్ హైనరిచ్ హాఫ్‌మన్‌కు నేడు మ్యూనిక్ కోర్టులో పదిసంవత్సరాల కఠినశిక్ష విధింపబడింది. అతడి ఆస్తినంతను స్వాధీనం చెయ్యాలని కూడా ఉత్తరువు జేయ్యబడింది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1947 ఫిబ్రవరి 2 ఆదివారం

కనీస ధర్మం

వైఖరిలో కొత్త లేదు; విధానంలో కొత్త లేదు; విమర్శలో కొత్త లేదు.

ఇంతే కాదు. ఆర్భాటం పాతదే; ఆక్రోశం పాతదే; ఆరోపణలు పాతవే.

ఈ కారణాలవల్ల ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ కరాచీలో సమావేశమై చేసిన సుదీర్ఘ తీర్మానం ఎవ్వరికీ ఆశ్చర్యకరం కాజాలదు.

అది ఎంత దీర్ఘ తీర్మానమైనా, దాని సారాంశాన్ని ఒక ముక్కలో చెప్పవచ్చు.

దేశం మొత్తానికి సంబంధించినంత వరకు తను మెజారిటీ సంఘం ప్రాబల్యాన్ని సహించబోనని పేర్కొంటున్న ముస్లింలీగే, సెక్షనుల వద్దకు వచ్చేసరికి మెజారిటీసంఘప్రాబల్యం శిరోధార్యం కావాలని కోరుతున్నది.

"నేను నీ కంటిలో వేలు పెడుతాను; నీవు నా నోటిలో వేలుపెట్టు" అనడంకంటె ఇది వేరు కాదు.

బి. వర్గంలో అస్సాం స్వాతంత్ర్యాన్ని, సి. వర్గంలో సిక్కు జాతి స్వేచ్ఛను, సరిహద్దురాష్ట్రం స్వయం నిర్ణయాధికారాన్ని హరించి తీరాలని ముస్లింలీగ్ పట్టుదల. ఇది — మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇటీవల వేసిన ప్రశ్నావళి సందర్భంలో మేము వివరించినట్లు — అమాత్య ప్రణాళిక ప్రధాన ప్రాతిపదికలలో రెండింటికి (రాష్ట్రాల స్వయంనిర్ణయాధికారానికి, మైనారిటీల రక్షణలకు) పూర్తిగా విరుద్ధం.

అమాత్యప్రణాళికను ఈ విధంగా తాను భగ్నపరచగోరుతూ, కాంగ్రెస్ ఆ ప్రణాళికను ఆమోదించనేలేదని ముస్లిం లీగ్ విపరీత వాదాన్ని చేస్తున్నది. ప్రజాపరిషత్తునే రద్దుపరచాలని ప్రతిపాదిస్తున్నది కూడా.

ఈ తీర్మానం తర్వాత తాత్కాలిక ప్రభుత్వంలోని లీగ్ ప్రతినిధులను వైదొలగిపొమ్మనడం వైస్రాయి కనీస ధర్మం. దాన్ని ఆయన నిర్వర్తించకపోతే, భారత సమస్యా పరిష్కార సందర్భంలో బ్రిటన్ చిత్తశుద్ధిని పూర్తిగా శంకించవలసి వస్తుంది.

1వ పేజి తరువాయి

ముస్లింలీగ్ నిర్ణయం

శిఖ్ఖులను, తుదకు బలూచిస్తాన్‌ను కూడా ఆయా వర్గాలకు సంబంధించిన సెక్షనులు పూర్తిగా సమావేశమై "సింపుల్ ఓటు మెజారిటీతో (ఒకే ఒక ఓటు మెజారిటీ వచ్చినా, అదే అంతిమ నిర్ణయంగా ఆమోదించడం) చేసిన నిర్ణయాలను త్రోసిరాజవలసిందిగా" చెప్పగొట్టడానికి కూడా ఎ. ఐ. సి. సి. తీర్మానంలో ప్రయత్నం జరిగింది.

"ప్రజాపరిషత్తు సెక్షన్ల కార్యవిధానానికి కట్టుపడి వుండరాదని, అస్సాం రాజ్యాంగ విధానాన్ని దానిప్రతినిధులే నిర్మించుకోవాలని వివరిస్తూ, ఇటీవల అస్సాంరాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానం చేయడానికి కూడా అఖిలభారత కాంగ్రెసు సంఘం ఇచ్చిన ప్రోత్సాహమే కారణమని, అఖిలభారత కాంగ్రెసు నాయకులతో సంప్రదించిన పిదపనే ఇలాంటి తీర్మానాన్ని అస్సాం కాంగ్రెసువారులు చేసినారనీ ముస్లిం లీగ్ కార్యవర్గం విశ్వసిస్తున్నది.

"ప్రజాపరిషత్తు కార్యక్రమం పూర్తిగా చట్టవిరుద్ధం"

"డిశెంబరు 9 వ తేదీన ప్రారంభమై, మరి కొన్నాళ్లవరకు, తిరిగి జనవరి 20 న ప్రారంభమై మరి కొన్నాళ్లవరకు ప్రజాపరిషత్తు సమావేశాలు జరిగాయి. పైగా ఈ సమావేశాలలో ప్రజలకు తెలిసినంతవరకు అప్పుడే అతి ముఖ్య నిర్ణయాలు కూడా జరిగాయి. ఇందులో కొన్ని సమావేశాలు రహస్యంగా జరిగినవి కనుక, ఇతరంగా అది ఏ తీర్మానాలను చేసిందో, ఎట్టి నిర్ణయాలకు వచ్చిందో, సరిగా తెలుసుకోవడం అసంభవం. లక్ష్యాలు వివరిస్తూ, "సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యం" అనే పేరుతో ఒక తీర్మానాన్ని కూడా ప్రజాపరిషత్తు ఆమోదించింది.

"భారతదేశాన్ని 'సర్వస్వతంత్ర ప్రజాస్వామ్యంగా ప్రకటించడమేగాక, భావిభారత రాజ్యాంగవిధాన ప్రాతిపదికలనుకూడా ఈ తీర్మానము నిర్ణయిస్తున్నదని తీర్మాన ప్రతిపాదకుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అన్నాడు. ఇది అతి ముఖ్య తీర్మానం.

రాజ్యాంగవిధానంలో విధిగావుండవలసిన కొన్ని వరతులను అది పేర్కొన్నది. ఆ తీర్మానంలో రాజ్యాంగ విధానానికి ప్రాతిపదికగా అనేక విషయాలు ఉదహరింపబడినవి. యూనియన్ లేక రిపబ్లిక్ విధులను, యూనియన్‌కుగల అధికారాలను లేక యూనియన్‌లో అంతర్భూతమైవున్న అధికారాలను, అందుమూలంగా కలుగగల పరిణామాలను ఈ తీర్మానం వివరించింది. ప్రస్తుతంవున్న సరిహద్దులనుగురించి, సంస్థానాలనుగురించి, అధికారాలను గురించి, అవశిష్టాధికారాలను గురించి, ప్రజలనుంచియే అధికారాలు సంక్రమించడాన్ని గురించి, మైనారిటీల హక్కులను గురించి, ప్రాథమిక పౌరస్వత్వాలను గురించికూడా ఈ తీర్మానం కొన్ని అభిప్రాయాలను వెల్లడించింది.

"ఒక రాజ్యాంగ విధానానికి ఇవి ప్రాతిపదికలనడంలో సందేహంలేదు. ఇవి అన్నీ మే 16 నాటి అమాత్య ప్రణాళిక విధించిన పరిమితులకు, దాని షరతులకు అతీతంగా వున్నవి. అంచేత ఈ తీర్మానం చట్టవిరుద్ధమైనదే గాక, ప్రజాపరిషత్తు లక్ష్యానికి విరుద్ధమైనది కూడా. ఇట్టి తీర్మానాన్ని ఆమోదించే అధికారం ప్రజాపరిషత్తుకు లేనే లేదు.

"ఉపసంఘాల నియామకానికి అర్హత లేదు"

"ఆ పిదప అనేక ఉపసంఘాలను ప్రజాపరిషత్తు నియమించింది. అమాత్యప్రణాళికలోని 20వ పేరానుబట్టి పౌరస్వత్వాలనుగురించి, మైనారిటీల హక్కులనుగురించి, పరిహద్దు [illegible] జరిన ప్రాంతాలనుగురించి సలహా నివ్వడానికై ఒక సలహాసంఘాన్ని కూడా అది ఎన్నుకొన్నది. ఎజెండా నిర్ణయ సంఘాన్ని, మరికొన్ని ఉపసంఘాలను కూడా అది నియమించింది. కొన్ని నిర్ణయాలను అది రహస్యంగా చేసినది కనుక, అది ఏ నిర్ణయాలు చేసినదో, ఎట్టి తీర్మానాలను చేసినదో చెప్పడం దుస్తరం. కార్యవిధానానికి సంబంధించిన నియమావళికూడా ప్రజాపరిషత్తు తయారుచేసింది. ఇందుమూలంగా సెక్షన్లపై కూడా అది కొంత కంట్రోలు పొందగలిగిందని తెలుస్తున్నది. ఇది చట్టసమ్మతమైన విధానంకాదు. ఇందులో 63 వ నిబంధన పూర్తిగా న్యాయవిరుద్ధంగా ఇలా వుంది:—

"63" (1) యూనియన్ రాజ్యాంగ విధానంపై అంతిమ నిర్ణయం చేసే ముందుగా, అది నిర్ణయించగల గడువులోగా, వివిధ రాష్ట్రాలు, సంస్థానాలు రాజ్యాంగ విధానంపై, ప్రజాపరిషత్తు చేసిన తీర్మానాలపై తమ తమ అసెంబ్లీల ద్వారా తమ అభిప్రాయాలను ప్రకటించడానికి ప్రజాపరిషత్తు అవకాశం కల్పించవచ్చు లేదా తన క్షిప్తమైన పక్షంలో రాజ్యాంగ విధానం తొలి ముసాయిదాపైనే తమ అభిప్రాయాలను రాష్ట్రాలు, సంస్థానాలు ప్రకటించగల అవకాశాన్ని వానికి ప్రజాపరిషత్తు కల్పించవచ్చు.

(2) ఒక రాష్ట్రం రాజ్యాంగ విధానంపై అంతిమ నిర్ణయం జరిగేముందుగాని లేక ఆ సెక్షన్‌కు ఒక వర్గీయరాజ్యాంగ విధానాన్ని నిర్ణయించడం అత్యవసరమని అంతిమంగా నిశ్చయించేముందుగాని, అందుకు సంబంధించిన రాష్ట్రంయొక్క అభిప్రాయాన్ని దాని అసెంబ్లీద్వారా తాను నిర్ణయించిన గడువులోగా తెలుసుకొనే అవకాశాన్ని కల్పించాలి. (ఎ) రాజ్యాంగవిధానంలోని ప్రాతిపదికలను వివరిస్తూ చేయబడిన తీర్మానంపైగాని ఆ సెంబ్లీలోని మెజారిటీ సభ్యులు నిర్ణయించినపక్షంలో తీర్మానం తొలి ముసాయిదాపైగాని రాష్ట్ర అసెంబ్లీ తన అభిప్రాయాన్ని ప్రకటించడానికి అవకాశం వుండాలి. (బి) వర్గీయ రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించడం అవసరమని సెక్షన్ నిర్ణయించిన వెంటనే దానిపైన వర్గీయ ప్రభుత్వానికి ఏ ఏ శాఖలుండవలెననే సమస్యపైన రాష్ట్ర అసెంబ్లీ తన అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశం కల్పింపబడాలి.

వర్గీయ రాజ్యాంగం

"యూనియన్ శాఖల అధికారాలను గురించి నివేదిక సమర్పించడానికై మరొక సంఘాన్నికూడా ప్రజాపరిషత్తు నియమించింది. అమాత్య ప్రణాళిక ప్రకటింపబడిన వెంటనే ఇండియా మంత్రి లార్డ్ పెథిక్‌లారెన్స్ బ్రాడ్‌కాస్టుద్వారాను, పత్రికా విలేఖరుల సభలో ముచ్చటిస్తూ సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఈ విషయాన్ని వివరించివున్నారు.

వారిద్దరుకూడా యూనియన్ రాజ్యాంగ విధానం నిర్ణయ సమస్య చర్చకు వచ్చేలోగానే వర్గీయ రాజ్యాంగ విధానాలను తయారుచేయడానికి సెక్షన్లకు అధికారం కలదని స్పష్టంగా వివరించారు.

"ఈ సందర్భంలో" అన్నిరాష్ట్రాల ప్రతినిధులు కలిసి తొలినారిగా సమావేశమైన పిదప, సెక్షన్లుగా విడిపోగలరు. ఈ సెక్షన్లు రాష్ట్రీయ, వర్గీయ వ్యవహారాలను నిర్ణయించగలవు. తదనంతరం వీరందరు కలిసి సమావేశమై యూనియన్ రాజ్యాంగ విధానాన్ని నిర్ణయిస్తారు అని ఇండియా మంత్రి పేర్కొన్నాడు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఉపన్యసిస్తూ, "కాగా, మూడు సెక్షన్లు ముందు రాష్ట్రీయ, వర్గీయ రాజ్యాంగవిధానాలను నిర్ణయించినపిదప, వారు సంస్థాన ప్రతినిధులతో కలిసి యూనియన్ రాజ్యాంగ విధానం నిర్ణయిస్తారు. ఇదే అంతిమ మట్టం. యూనియన్ ఆదిలో వివరింపబడిన మూడు శాఖలు మాత్రమే ..." అని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అన్నాడు.

"పైన ఉదహరింపబడిన వివరణలనుబట్టి, కేవలం కాంగ్రెసు పార్టీ ప్రతినిధులు మాత్రమే గల ప్రజాపరిషత్తుకొన్ని సూత్రాలపైన, కార్యవిధానంపైన అమాత్య ప్రణాళికలోని షరతులను నిర్లక్ష్యం చేసి కూడా నిర్ణయాలు చేసిందన్న సంగతి విస్పష్టం. ఈ నిర్ణయాలు ప్రజాపరిషత్తు అధికారాలనేమి, కార్యక్రమాన్నేమి కుంచిస్తున్నవి. ఈ నిర్ణయాలను చేయడంద్వారాను, కాంగ్రెసుచేత ఎన్నుకొనబడినవారు కాంగ్రెస్ ప్రతినిధులుగల ఉపసంఘాలను నియమించడంచేతను ఇప్పటికే వికలాంగమైవున్న ప్రజాపరిషత్తుకు కేవలము వికృత స్వరూపమిచ్చి, అమాత్య ప్రణాళిక రూపొందించినదానికి పూర్తిగా భిన్నమైనదానిని సృష్టించడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వానికి వినతి

ఈ పరిస్థితులన్నింటిని పరిశీలించిన పిదప అమాత్య ప్రణాళికలోని కార్యవిధానంపై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన తుది సముచిత వ్యాఖ్యానాన్ని కాంగ్రెసు తిరస్కరించిందని, ఇప్పటికే జరిగిన రెండు సమావేశాలలోను ప్రజాపరిషత్తు చేసిన నిర్ణయాలనుబట్టి, తన చిత్తంవచ్చినట్లు కాంగ్రెసు దానిచేత నిర్ణయాలనుచేయిస్తూ అమాత్య ప్రణాళికలోని ప్రాథమిక సూత్రాలన్నిటిని భగ్నపరిచిందని, ఇందుమూలంగా అమాత్యప్రణాళికపై రాజీకుదరడానికిగల అవకాశాలన్నీ వమ్ముచేయబడినవని ముస్లింలీగ్ కార్యవర్గం భావిస్తున్నది. అంచేత, మే 16 వ తేదీనాడు అమాత్య రాయబారవర్గం ప్రకటించిన అమాత్య ప్రణాళికను ఇన్ని నెలలు గడిచినప్పటికీ కాంగ్రెసు ఆమోదించకపోవడంవల్లను, శిఖులుగాని, షెడ్యూలు జాతులుగాని కూడా దాన్ని ఆమోదించకపోవడంచేతను, అమాత్య ప్రణాళిక భగ్నమైనదని ప్రకటించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని ముస్లింలీగ్ కార్యవర్గం కోరుతున్నది.

"అమాత్య ప్రణాళికను ప్రధాన రాజకీయ పక్షద్వయం ఆమోదించిననాడే, దాన్ని అమలు జరిపి, దానిప్రకారం రాజ్యాంగవిధాన నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికి వీలవుతుంది.

"మే 16 నాటి అమాత్య ప్రణాళికనుకాంగ్రెసు ఆమోదించి వుండలేదు, ఆమోదించదు కూడా. అమాత్య ప్రణాళికను ఆమోదిస్తు జూన్ ఆరవతేదీనే ముస్లింలీగ్ తీర్మానించింది. అయితే అమాత్యప్రణాళికను యథాతథంగా నిష్కర్షగాఆమోదించడానికి కాంగ్రెసు తిరస్కరించింది కనుక, జులై 29 వ తేదీన ముస్లింలీగ్ తన ఆమోదాన్ని ఉపసంహరించుకొనవలసి వచ్చింది.

ప్రజాపరిషత్తు చట్టవిరుద్ధమైనదట

"అంచేత మొదటనుంచి ముస్లింలీగ్ గట్టిగా ఆక్షేపిస్తున్నప్పటికీ, ప్రజాపరిషత్తుకు ఎన్నికలు జరగడమేమి, ఆపిదప ప్రజాపరిషత్తును సమావేశ పరచడమేమి పూర్తిగా చట్టవిరుద్ధమని ముస్లింలీగ్ కార్యవర్గం భావిస్తున్నది. ఎందుకంటే రాజకీయ పక్షద్వయమేగాక, శిఖులు, షెడ్యూలు జాతులుకూడా అమాత్య ప్రణాళికను ఆమోదించ పోవడమే ఇందుకు కారణం కాగా, ప్రజాపరిషత్తు ఇంకా కొనసాగడమేమి, అది నిర్ణయాలు చేయుట మేమి పూర్తిగా చట్టవిరుద్ధమే కాగలవు గనుక దాన్ని వెంటనే రద్దుచేయాలని లీగ్ కార్యవర్గం కోరుతున్నది.

"1946 డిశెంబరు ఆరవతేదీనాటి వ్యాఖ్యానంలో చేర్చితే 16 వ నాటి అమాత్యప్రణాళికను కాంగ్రెసు ఆమోదించలేదని ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ స్పష్టంగా భావించడం చేత, ఈ పరిస్థితిలో అమాత్య ప్రణాళికపై జులై 29 వ తేదీన తాను చేసిన నిర్ణయాన్ని గురించి పునరాలోచించేందుకై ముస్లింలీగ్ కౌన్సిల్‌ను సమావేశపరచినందువల్ల ప్రయోజన ముండబోదని లీగ్ కార్యవర్గం భావిస్తున్నది."

విదేశాలలో విద్యాభ్యాసానికి విద్యార్థి వేతనాలు

మౌలానా ఆజాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 31—

విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నేడు జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడుతూ యిలా అన్నాడు. "విదేశాలలో విద్యాభ్యాసానికై యివ్వబడే విద్యార్థివేతనాలను పవిత్రమైనవిగా భావించాలని ప్రజలను, విదేశాలకు విద్యకై వెళ్ళే విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తున్నాను. భావిభారత విద్యాభివృద్ధికి ఈవిద్యార్థివేతనాలు మూలాధారం."

పాలస్తీనా సమస్యపై సంభాషణలు

అరబ్‌లకింకా ఆశారేఖ కానవస్తున్నదట

లండన్, జనవరి 30—

నేడు పాలస్తీనా సమస్య గురించి తిరిగి సమావేశం జరిగింది. రెండు గంటలపైగా చర్చలు జరిగిన పిమ్మట సమావేశం వాయిదా పడింది.

పాలస్తీనా సమస్యా పరిష్కారానికై బ్రిటిష్ ప్రభుత్వానికి పంపబడిన ప్లానులను విదేశాంగ మంత్రి బెవిన్ సమీక్షచేసి, వాటిలో దేని సమలు జరపడానికైనా చిక్కు లున్నాయని వివరించాడట. బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలను, అరబ్‌ల ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని బెవిన్ సూచించగా అరబ్‌లు అంగీకరించారు. అరబ్, బ్రిటిష్ ప్రతినిధులతో కూడిన పరిశీలక సంఘం ఒకటి రెండు రోజులలో సమావేశం కాగలదు.

సంభాషణలు సాగించడానికి అరబ్‌లు సమ్మతించడంచేత, వారికింకా ఆశారేఖ కానవస్తున్నదని లండన్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

"తుదకు విధిలేకపోబట్టే ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్స్"

కమ్యూనిస్టులపై గైకొనబడిన చర్యలపై మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రధాని ప్రకటన

మద్రాసు, జనవరి 31—

చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్సు ఎందువల్ల మద్రాసు ప్రభుత్వం అమలులోకి తేవలసి వచ్చిందో వివరిస్తూ ఈ రోజు మధ్యాహ్నం శ్రీ ఆర్ బి రామకృష్ణ రాజుగారి అధ్యక్షతను సమావేశమైన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభలో ప్రధాని ప్రకాశం ఈ రోజుకూడా ఉపన్యసించారు.

రాష్ట్రప్రజల ప్రశాంతజీవనానికి కమ్యూనిస్టుల వల్ల యేవిధంగా భంగం కలిగిందో తెలియజేస్తూ, కమ్యూనిస్టుల [illegible] విద్యార్థులలోకూడా అశాంతి, క్రమశిక్షణకు భంగం కలుగజేయబడ్డవని ప్రధాని అన్నారు.

ప్రధాని ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.- "ఆంధ్రదేశంలోని విద్యాస్థలను సమ్మెలు ఈమధ్య దౌర్జన్యపూరితమైనవి, ప్రజాశాంతికి అపాయకరమైన పరిస్థితులు లేర్పడ్డవి. ఈ అల్లరులు ఒక పరిమిత ప్రదేశంలో మాత్రమే జరిగినట్లయితే వాటిని చక్కబరచుటకు ప్రస్తుతమున్న న్యాయాధికారాలు చాలివుండేవి. కాని, రాష్ట్రమంతటా అశాంతి రేకెత్తించి, వ్యవసాయము, పరిశ్రమలు మున్నగువాటినన్నింటినీ స్తంభింపజేయుటవల్ల వెంటనే తగుచర్యలను తీసుకోక తప్పదని ప్రభుత్వంవారు అభిప్రాయపడ్డారు. ఎవరు ఏమన్నప్పటికీ, ప్రజాశాంతికి ఇంతటి భంగం కలిగినప్పుడు ఇట్టి చర్యలను తీసుకోకుండా ఏప్రభుత్వం ఊరుకోలేదు.

"న్యాయసమ్మతంగా ప్రవర్తించే ప్రజలపై ఈ ఆర్డినెన్సులోని నిబంధనలు ఎన్నడూ అమలు జరుపరు. వారు తమ తమ కార్యక్రమాలను నిష్పలవిడిగా కొనసాగించుకోవచ్చు. అయినా, ఆహార పదార్థాలకు, గుడ్డలకు పెద్దకొరత యేర్పడ్డ ఈ సమయంలో, ఉత్పత్తులకు, రవాణాలకు హాని కలిగింపబూనిన రహస్యోద్యమాలన్నీ గట్టిగా అణచివేయుండకని. అర్థిక సంబంధమైన అసంతృప్తిని తొలగించుటకు ప్రభుత్వంవారు పాయశక్తులా పాటుపడతారని ప్రజలు నిస్సందేహంగా నమ్మవచ్చు. కాని స్వలాభాపేక్షతో ఈ కారణాన్ని ఉపయోగించడానికి అంగీకరించరు.

కరూర్ ఫేక్టరీకి నష్టం

"కరూర్‌లో ఒక చేనేత ఫేక్టరీని అనవాలు పట్టుటకైనా వీలులేకుండా కమ్యూనిస్టులు నాశనం చేశారు. ఇటువంటి సంగతులు జరుగుతుంటే న్యాయ మెక్కడ? ప్రభుత్వపరిపాలనెక్కడ? న్యాయము, ప్రజాశాంతి తొలగిపోతే ఎడల మేముమంత్రులుగా ఉండటానికి అనర్హులం. ఈ చర్యలన్నీ జరుగుతున్న సమయంలో మంత్రులు ఎంత ఓపికపట్టవలసి వచ్చిందో మీరూహించలేరు. తంజావూరు జిల్లాలో రైతుల వివాదాలను పరిష్కరించుటకు వెళ్లిన మంత్రులను ప్రత్యక్షంగా అవమానపరచరు. ఇంతకాలం ఓర్మిచూపినందుకు, ముందుగానే తగుచర్య తీసుకోనందుకు ప్రభుత్వంవారు విచారిస్తున్నారు."

మన్నారుగుడి అల్లరు

మన్నారుగుడిలో రైతుల వివాదాలు పరిష్కారం కానున్న సమయంలో కమ్యూనిస్టులు యేవిధంగా భంగం కలిగించిందీ, తమిళ జిల్లాలలో ఈ అశాంతికి మూలకారణం తెలుసుకోడానికి రెవెన్యూ మంత్రి వెళ్లగా, సాక్ష్యాలు తీసుకోడానికి వీలులేకుండా ఏరీతిగా అడ్డుతిగిలిందీ ప్రధాని తెలిపారు.

డాక్టర్ వి కె వి జాన్: "కమ్యూనిస్టులుకూడా ఒకకాలంలో పావలా మెంబర్లేగా?

ప్రధాని:- "అవునండి కాని, 1942 లో కాంగ్రెస్ వాదులందరు జైలులోకి వెళ్లినసమయంలో కమ్యూనిస్టులు ఎదురుతిరిగి కాంగ్రెస్‌పై వ్యతిరేకప్రచారం ప్రారంభించారు. నేను విడుదలైన పిమ్మట కమ్యూనిస్టులు తీవ్రంగా పనిచేస్తున్న గ్రామాలన్నింటిలోను తొమ్మిది మాసాల పాటు సంచారంచేయవలసివచ్చింది. మన భారత కమ్యూనిస్టు సోదరులు కమ్యూనిస్టులలో యే వర్గానికి చెందినవారో నాకు తెలియదు. వీరు కారల్ మార్క్సు సిద్ధాంతాల ననుసరించేవారు మాత్రంకాదు. దోపిడీలు, దుండగాలు, నిప్పుపెట్టుట మొదలైన న్యాయ విరుద్ధమైన కార్యాలను సాగించడమే వీరి సిద్ధాంతంలా కనిపిస్తున్నది."

ఈ విషయం ప్రాముఖ్యత దృష్ట్యా, చర్చకు యేర్పాటు చేయవలసిందని జనాబ్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ కోరగా, తీర్మాన మేదీ ప్రవేశపెట్టలేదు కాబట్టి అది సాధ్యంకాదని, ప్రశ్నలుమాత్రం వేయవచ్చునని అధ్యక్షుడు తెలిపారు.

జనాబ్ కె టి. ఎమ్ ఇబ్రహీమ్, వ్యతిరేక పక్షనాయకుడు జనాబ్ కె ఉప్పిసాహెబ్‌కూడా చర్చజరుపుటకు సావకాశం చేకూర్చవలసిందని కోరారు.

ప్రభుత్వ చర్యలు అసమ్మతి వెల్లడిచేస్తూ అసెంబ్లీలో తేబడ్డ తీర్మానం ఆమోదింపబడిన ఎడల కౌన్సిల్‌వారు దానిపై చర్చ సాగించుటకు సావకాశం కలుగునని రెవెన్యూ మంత్రి శ్రీ [illegible]గారు అన్నారు.

జనాబ్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ మాటలాడుతూ ఈ విషయం కౌన్సిల్‌కు వచ్చేసరికి అది పాతబడి చప్పగిలిపోతుంది.

అధ్యక్షుడు - "ఆ మాటకొస్తే, ఈ సభే అటువంటిదని నేను వేరే చెప్పనక్కర్లేదు.

కమ్యూనిస్టుపార్టీవారి ప్రవర్తనవల్ల పరిస్థితులు క్రమక్రమేపి అధ్వానమవుతుండగా ప్రభుత్వం వారు ఆ విషయం ప్రజలకు, శాసనసభ్యులకు ఇన్నాళ్లు ఎందుకు తెలియజేయలేదని జనాబ్ ఎమ్మార్ ప్రధానిని ప్రశ్నించారు.

ఆర్డినెన్సుకు హేతువు

ప్రధాని — "ప్రభుత్వంవారు నిశ్శబ్దంగా ఊరుకోలేదు. పరిస్థితులు ముదురుగా మారిపోవా వచ్చాయి. ఆర్డినెన్సు అమలుజరప నక్కర లేకుండానే వాటిని అరికట్టాలని ప్రభుత్వం ప్రయత్నించింది. అది అసాధ్యమైన పిమ్మటనే ఈ చర్యకు పూనుకోవలసి వచ్చింది.

జనాబ్ ఉప్పి సాహెబ్:—"మాప్లాలను, ముస్లిమ్ లీగ్ వారిని ప్రేరేపించడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించారని ప్రధాని తన ప్రకటనలో తెలిపారు. అందువల్ల మాప్లాలు ప్రేరేపించబడినట్లు దృష్టాంతరాలు ఉన్నవా?

ప్రకాశంగారు:—"1921 వ సంవత్సరపు మాప్లా తిరుగుబాటు పరిస్థితులను ఈనాటి స్థితిగతులను సరిపోలుస్తూ "దేశాభిమాని" పత్రికలో ఒక సంపాదకీయంవ్రాసి అందుమూలంగా మాప్లాలను పురికొల్పడానికి ప్రయత్నించారు. ఆవ్యాసం చదివితే మీకే బోధపడుతుంది."

మాప్లాలుగాని, ముస్లిమ్ లీగ్‌వారుగాని తిరుగుబాటు చేసినట్లు ఎక్కడైనా ప్రత్యక్ష నిదర్శనా లున్నవా అని జనాబ్ ఇబ్రహీమ్ ప్రశ్నించగా కమ్యూనిస్టుల పలుకుబడికి మాప్లాలు లొంగిపోలేదని ప్రధాని సమాధాన మిచ్చారు.

ఈ ఆర్డినెన్సు గవర్నరు స్వంతబాధ్యతను పురస్కరించుకొని అమలుజరుపబడింది కాబట్టి అసెంబ్లీలోగాని, కౌన్సిలులోగాని చర్చజరగటం చట్టవిరుద్ధంకాదా అని శ్రీ ఆర్ సూర్యనారాయణ రావుగారు ప్రశ్నించారు.

ప్రధాని శ్రీ సూర్యనారాయణరావుగారు పొరబడుతున్నారు. రాష్ట్రీయ స్వపరిపాలన అమలులో నున్నకాలంలో గవర్నరు స్వంత బాధ్యత అన్నది లేదు. 1931 లో ఆనాటి ఇండియా కార్యదర్శి జట్లెండు ప్రభువు, మంత్రుల పరిపాలనకింద ఒకటి, గవర్నరు స్వంత బాధ్యతకింద మరొకటి. రెండు ప్రభుత్వాలు ఒకే సమయంలో పరిపాలించనేరవని స్పష్టంగా తెలిపారు.

ఈ విషయాన్నే గవర్నరు మొన్న బేంక్వెటింగ్ హాలులో ఉపన్యసిస్తూ, వెల్లడిచేశారు. ప్రజా ప్రతినిధులైన మంత్రులతో సంప్రతించిన పిమ్మటనే గవర్నరు తన స్వంత బాధ్యతను వినియోగించాలని 1937 లో కాంగ్రెసువారు పోరాడి అందుకు అంగీకరింప జేశారని మీకు జ్ఞాపకం ఉండి వుండవచ్చు."

మిస్టర్ తియోబాల్డు:— "తిండి గుడ్డల కొరత కార్మికులను ప్రేరేపించుటలో కమ్యూనిస్టులకు ముఖ్యంగా సాయపడ్డది. కాబట్టి ఆహార పరిస్థితి చక్కబడినదో లేదో తెలియజేయమని ప్రధానిని కోరుతున్నాను. శాంతిభద్రతలను నెలకొల్పుటలో పోలీసువారు అనేక ఆటంకాలను ఎదుర్కొనవలసివచ్చిందని ప్రధాని వివరించారు. ఈ సందర్భంలో సభవారు పోలీసువారికి తమ కృతజ్ఞతను వెల్లడిచేయాలని నా అభిప్రాయం."

ప్రధాని:- "ఆహార పరిస్థితి విషయంలో పరిస్థితులు చక్కబడుతున్నవని మేము ఊహిస్తున్నాము. దైవానుగ్రహము వల్ల వర్షాలు బాగా కురియడంవల్ల పంటలు బాగానే పండినవి. కాని, మన నష్టాలలో చాలాభాగం దిగుమతులపై ఆధారపడి ఉన్నవి. ఈ దిగుమతుల సంగతి అందరకు విశదమే. ప్రపంచ ఆహార పరిస్థితి యేమాత్రమూ బాగుపడలేదని పత్రికలలో అప్పుడే ప్రకటనలు బయలుదేరినవి. అందువల్ల ఈ విషయమై ఏదీ ఇదమిత్థంగా ప్రకటించలేము."

సహకార సంస్థల ఏర్పాటు

ఆంధ్ర వాణిజ్యమండలి తీవ్ర విమర్శ

మద్రాసు, జనవరి 31—

ఉత్పత్తిదారుల - కొనుగోలుదారుల సహకార సంఘాలను నెలకొల్పుటలో మద్రాసు ప్రభుత్వం వారనుసరిస్తున్న విధానాన్ని నిన్న సాయంకాలం ఆంధ్రవాణిజ్యమండలివారి యాజమాన్యాన జరిగిన రాష్ట్రవాణిజ్య సంస్థల సమావేశంలో తీవ్రంగా ఖండించారు.

ఈ సమావేశానికి ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ బి. శేషాచలంగారు అధ్యక్షత వహించారు. వివిధ జిల్లాలనుంచి 70 యూనియన్ల ప్రతినిధులు హాజరైనారు.

మద్రాసు షెరీఫ్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు సభకు ప్రారంభోత్సవం జరిపిన పిమ్మట, శ్రీ శేషాచలంగారు మాట్లాడుతూ, తమ పరిపాలనలోనున్న ప్రజలు ధనవంతులై, అభివృద్ధి పొందేటట్లు చూడుట ప్రభుత్వవిధియని, అందుకుగాను పరిశ్రమలను పెంపొందించి, ఉత్పత్తులను హెచ్చుచేయాలేగాని, దొంగవ్యాపారం ప్రబలిందనే సాకుతో వ్యాపారస్థులను తొలగింపజూచుట అయుక్తమని అన్నారు.

వి ఎమ్ కొఠారీగారు మాట్లాడుతూ సహకార సంస్థలలోకూడా అవినీతి లేకపోలేదని అన్నారు.

ప్రస్తుత వ్యాపార విధానాన్ని మార్పుచేయరాదని, నూతనపంపకం ఇప్పటివలెనే సాగాలిగాని సహకార సంస్థల నేర్పాటు చేయరాదని ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు. కొందరు మంత్రులు వివక్షత లేకుండా చేస్తున్న విమర్శలకు తమ అసమ్మతిని వెలిబుచ్చుతూ, ఆహార వస్త్ర సమస్యలను పరిష్కరించుటలో వర్తకులతో సంప్రదించవలసిందని, ప్రభుత్వ విధానంవల్ల వ్యాపారస్థులకు కలిగిన ఇబ్బందులను ప్రభుత్వం వారికి [illegible] ప్రతినిధివర్గం యేర్పాటు చేయాలని మరొక తీర్మానం చేశారు. మలబారులో సహకార సంస్థలద్వారా మిల్లుగుడ్డ, నూలు పంపకం సాగించుటవల్ల, రెండు లక్షలమంది నిరుద్యోగులగుటకాబట్టి, తమ అసమ్మతిని సూచిస్తూ సభవారు తీర్మానించారు.

సభలో అనేకమంది ప్రముఖులు ఉపన్యసించారు.

"నా ప్రస్తుతోద్యమం శత్రువులను మిత్రులుగా చేసుకోడానికే"

ముస్లిముల సమావేశంలో గాంధీజీ అభిభాషణ

నవగ్రామ్, జనవరి 31—

"నా ప్రస్తుతోద్యమం శత్రువులను మిత్రులుగా చేసుకోడానికే" అని గాంధీజీ నేడు నవగ్రామ్ నుంచి అంకి వెళుతున్నమార్గంలో ఒక ముస్లిం గృహంలో ప్రవేశించినప్పుడు అక్కడ కూడిన ముస్లిములను ఉద్దేశించి అన్నారు.

గాంధీజీ ఇప్పటికి రోజుకు ఒక గ్రామం చొప్పున 25 గ్రామాలలో యాత్ర సాగించారు. మార్గమధ్యంలో 150 గ్రామాలు దర్శించారు. ఆయన ఈ సందర్భంలో 125 మైళ్ళదూరం యాత్ర సాగించారు. ఆయన మార్గమధ్యంలో 30 గృహాలను దర్శించారు.

"ఆదర్శ కుటీరం" గురించి గాంధీజీ విమర్శ

(మన ప్రత్యేక విలేఖరి)

నవగ్రామ్, జనవరి 31—

గాంధీజీ నిన్న అంకిలో ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ తను నేడు ఈ సమావేశానికి 15 నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు సభ్యుల క్షమాపణ వేడుకొన్నారు.

జమాన్ సాహెబ్, యూసఫ్ సాహెబ్ లు తాము తయారుచేసిన ఒక ఆదర్శప్రాయమైన కుటీరాన్ని చూపించడానికి గాంధీజీని తీసుకు వెళ్లడమే ఈ ఆలస్యానికి కారణం. జమాన్ సాహెబ్ నవఖాలీ ఆడిషనల్ జిల్లా మేజిస్ట్రేటుగా వున్నాడు.

గాంధీజీ ఆ కుటీరాన్ని చూచి, అది చాలాచిన్నదనీ వేసవిలో తలుపులు, కిటికీలు మూసుకుని కూర్చుంటే లోపల ఉడికిపోతుందనీ అన్నాడు.

ఆ కుటీరం ఉక్కురేకులతో నిర్మించబడింది గనక కనీసం 30 సంవత్సరాలు ఉపయోగిస్తుందని జమాన్ సాహెబ్ అన్నాడు. అంతట గాంధీజీ అంతకన్న చౌకగా విశాలంగావున్న తాటాకులతో ఏర్పరచడమే మేలన్నాడు.

అలాగ వెదురు, తడకలు, చొప్పక మట్టిగోడలతో తయారైన కుటీరాలు ఎంతో అందంగా వుంటాయన్నాడు.

ఆశ్రితులు వ్యగ్రామాలకు మరలివస్తున్నారని జమాన్ సాహెబ్ తెలిపినప్పుడు గాంధీజీ చాలా ఆనందించారు. ప్రజలెవ్వరూ భీతిచెందకూడదని, వారు నిర్భీకులైవుంటే, వారిని ఎవ్వరూ తరుమగొట్టలేరని గాంధీజీ అన్నారు.

అంకికి గాంధీజీ ఆగమనం

అంకి, జనవరి 30—

గాంధీజీ నేడు త్రివర్ణపతాకాన్ని పట్టుకుని, జయగో నుంచి అంకికి 2½ మైళ్ళదూరం 45 నిమిషాలలో నడిచివచ్చారు. ఇది గాంధీజీ తీర్థయాత్ర సందర్భంలో దర్శిస్తున్న 26 వ గ్రామం.

గాంధీజీ సామర్‌ఖిల్ చేరుకుంటారు. అంతటితో మహాత్ముని తీర్థయాత్ర కార్యక్రమంలో ప్రథమభాగం పూర్తికాగలదు. ఫిబ్రవరి 3 వ తేదీనుంచి గాంధీజీ ప్రతిగ్రామంలోను రెండేసి రోజులుంటారు. గాంధీజీ యాత్ర కార్యక్రమంలో రెండవభాగం కూడా పూర్తి అయేసరికి ఆయన నవఖాలీ జిల్లాలో మొత్తం 47 గ్రామాలుదర్శించగలుగుతారు.

గాంధీజీ దర్శనార్థం షానవాజ్ ఆగమనం

కలకత్తా, జనవరి 31—

మేజర్ జనరల్ షానవాజ్ ([illegible]) గాంధీజీదర్శనార్థం నవఖాలీకి ఫిబ్రవరి 3 వ తేదీని వెళుతున్నారు. శ్రీ అరవిందబోస్‌తో సహా ఆయన వెళ్లి ఆర్తరక్షణ యత్నాల సందర్భంలో గాంధీజీతో సంభాషించనున్నారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 1—

	రు.అ.పై.
సవరం దిల్లరధర	68.10.0
పాట్లా బంగారం	107. 8.0
మూసా బంగారం	106. 8.0
వెండి పందరులాలు	159 0.0
వెండి తులం	1.10.0

పంచదార

8¼ మణుగు "బోహాట్"	రూ 58.5.7
9 మణుగు "గోలీ"	రూ 64.2.9

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80-10.0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

కొబ్బరినూనె

36 పౌనుల ఒప్పు — వ్యాపారంలేదు

ఆముదం

రాడువ	295-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

జనవరి 31—

నేటి ఓపెనింగు	31.48
నేటి క్లోజింగు	31.82

1947 వ్యయనామ సంవత్సర

మాఘ శుద్ధ ద్వాదశి

ఆదివారం ఫిబ్రవరి 2-వ తేదీ

ద్వాదశి తెల్లవారి 4.0 గంటలవరకు

మృగశిర నక్షత్రం సా॥ 3-31 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 11.10 నుంచి 12.46 గంటలవరకు

స్వర్ణోత్సవ - ఆగమనసందర్భంలో

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము

ఎబదియేండ్లుగా ప్రజాలోకమునకు సేవజేయుచు, ప్రజల ఆరోగ్యమును పెంపొందించుచు, ఆనంద సంతృప్తులను కల్గించి, ప్రజానురంజకమైనదని వెల్లడించుటకు గర్వించుచున్నాము.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్
టి-నగర్... మద్రాసు.

EASTERNS 379.

హిందూదేశము పేటెంటు మందులు

ఆయుర్వేదిక్, హెల్లోపతిక్, యూనానీ వైద్యములలోని 431 దేశీయ, విదేశీయ పేటెంటు మందుల రహస్యము—మందులందు ఏయే వస్తువులు యెన్ని యెన్ని భాగములు కలుపబడినవో, యెటుల తయారు చేయబడినవో, మొదలగు సర్వ వివరములను వెల్లడించగల అపూర్వమగు పుస్తకము. వెల రు. 3-0-0 మాత్రమే:

డాక్టరు జి. వి. చలపతిరావు,
సాతులూరు P. O. గుంటూరు Dt.

గర్భ నిరోధక చికిత్సాలయము
కోయంబత్తూరు

స్త్రీలను శిశువులను కను యంత్రములుగ భావింపకుడు. రహస్యావయవములగురించి తగు సలహా యివ్వబడును. అన్నివ్యాధులకు ప్రత్యేకౌషధాలు కలవు.

త్వరలో జమీందారీవిధానం రద్దు

జరపదగునని కౌన్సిల్‌లో రెవెన్యూమంత్రి తీర్మానం

రద్దు సందర్భంలో ప్రభుత్వం బిల్లు మూడునెలలలో తయారుకాగలదట

జమీందారీలకు ఉచితమైన నష్టపరిహార మివ్వదగునని మంత్రి సూచన

మద్రాసు, జనవరి 31—

మద్రాసురాష్ట్రంలో జమీందారీల రద్దునిమిత్తం, ఈసందర్భంలో హక్కులు కోల్పోయినవారికి తగినంత నష్టపరిహారం చెల్లింపునిమిత్తం మద్రాసు ప్రభుత్వం త్వరలో ఒక శాసనాన్ని చేయాలని సిఫారసుచేస్తూ మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో రెవిన్యూమంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావు, డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, సి. ఎన్. ముత్తురంగ మొదలియార్, సర్. ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రభృతులు పాల్గొన్నారు. తిరిగి ఈ తీర్మానంపై కౌన్సిల్ సమావేశంలో సోమవారం చర్చ సాగుతుంది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రెవిన్యూమంత్రి ఇలా అన్నారు: "ఈ సందర్భంలో భారతదేశంలో భూస్వామ్యవిధానం పుట్టుపూర్వోత్తరాలు తెలియపరచడంవలన ఈ తీర్మానాన్నిగురించి నిర్ణయించడానికి సభ్యులకు సదుపాయం కలుగుతుందనుకుంటాను. ప్రప్రథమం బ్రిటిష్‌ప్రభుత్వంవారు ఈ రాష్ట్రంపై అధికారం సంపాదించినప్పుడు, వారు భూమిశిస్తుల వసూళ్లకై కొంతమంది ప్రముఖులను నియమించారు.

బ్రిటిష్ ప్రభుత్వంవారు అట్టి ప్రముఖులతో 1802 లో ఒడంబడికలు చేసుకున్నారు. అప్పటిలోని పట్టాలు, శిస్తునిర్ణయాలనుగురించిన రిజిష్టర్లు స్థిరపరచబడినవి. తదనంతరం ఆ విధానం ఏ విధంగా పనిచేసిందో మీకు తెలుసు. అనుభవాన్ని బట్టి ఆ విధానం సంతృప్తికర మనిపించలేదు. అప్పటిలో ఆదాయాన్నిబట్టి పేష్కష్‌ను నిర్ణయించారు. అది అనేకసందర్భాలలో నేటి శిస్తులకన్న తక్కువగానే వుండేది.

రైతులనుంచి వసూలుచేసే శిస్తులను, ఏ పరిస్థితిలోనూ హెచ్చించకూడదనే స్పష్టాంగీకారం మీదనే పేష్కష్ నిర్ణయించబడింది.

అప్పటిలో పేష్కష్ దాదాపు రు. 47 లక్షలు వసూలయేది. అనగా, ఈ మొత్తం ప్రస్తుతం జమీందారులు వసూలుచేస్తున్న మొత్తంలో మూడువంతులలో రెండువంతు లన్నమాట.

దీనినిబట్టిచూస్తే, రైతులనుంచి జమీందార్లు దాదాపు రు. 70 లక్షలు-అనగా పేష్కష్‌కన్న ఒకటిన్నరరెట్లు అధికంగా - శిస్తులు వసూలుచేస్తున్నట్లు తేలుతున్నది.

మొదట స్పష్టాంగీకారం జరిగివున్నప్పటికీ, జమీందారులు ఒకసారికన్న ఒకసారి శిస్తులను హెచ్చిస్తూవచ్చారు.

1865 లోని పన్నుల వసూలుచట్టం (రెంట్ రికవరీ ఆక్ట్) ప్రకారం ఈ పన్నుల హెచ్చింపును అరికట్టడానికి యత్నం జరిగింది. కాని, 1871 లో మద్రాసు హైకోర్టు నిర్ణయంఫలితంగా పన్నులను తిరిగి హెచ్చించడానికి జమీందారులకు అధికారమొసగబడింది.

జమీందారులు కౌలుదార్లను భూములనుంచి వెళ్లగొట్టడం ప్రారంభించినప్పుడు, పరిస్థితి మరింత విషమించింది.

ఈ పరిస్థితినంతటినీ గురించి ఆలోచించిన మీదట, రైతుల భూస్వామ్య హక్కును స్థిరపరచడానికై ఒక శాసనాన్ని ప్రవేశపెట్టాలని రెవిన్యూ బోర్డువారు సిఫారసుచేశారు.

అంతట 1908 లో మద్రాసు ఎస్టేట్స్ ల్యాండ్ ఆక్ట్ ప్యాసుచేయబడింది. అందువలనకూడా లాభించలేదు. భూస్వామ్య హక్కు శాశ్వతమొనర్చబడినప్పటికీ, రైతులు చెల్లించవలసిన పన్నులు హెచ్చింపబడుతూనే వచ్చాయి.

అప్పటినుంచి 1937 వరకు, అనగా, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రిపదవులు స్వీకరించిన నాటివరకు, ఈ రాష్ట్రంలో రైతులు ఎన్నోబాధలకు, దుస్థితికి పాల్పడ్డారు. అంతట జమీందారీ విధానాన్నిగురించి సమగ్రంగా పరిశీలించడానికి, రైతులకు అవసరమైన సదుపాయం విషయమై సిఫారసులు చేయడానికి అప్పటిలో రెవిన్యూ మంత్రిగావున్న శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షత క్రింద ఒక సంఘాన్ని నియమించవలసిందిగా మద్రాసు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిళ్ళలో ఒక తీర్మానం చేయబడింది.

ఈ సంఘంవారు ఈ జమీందారీ సమస్యను గురించి సమగ్రంగా ఆలోచించిన మీదట, 1938 లో నివేదికను సమర్పించారు. దానిని ఉభయశాసనసభలు ఆమోదించాయి. 1939 లో కాంగ్రెస్ మంత్రులు పదవులను పరిత్యజించవలసివచ్చింది. ఆటుపైన ఈవిషయంలో వారేమీ చేయడానికి వీలు లేకపోయింది.

బెంగాల్‌లోని ఫ్లౌడ్ కమిషన్‌కూడా జమీందారీ విధానాన్ని రద్దుచేయాలనే సిఫారసు చేసివున్నది. తదనంతరం క్షామకారణ విచారణ సంఘంవారు ఇతర సమస్యలతో పాటు ఈ సమస్యను గురించికూడా విచారణచేశారు. తిరిగి కాంగ్రెస్‌వారు శాసనసభల ఎన్నికలకు పోటీచేసినప్పుడు, వారు ఒక ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు. అందులో వారు ఈ రాష్ట్రంలో భూమిపన్ను విధానం మార్పుచేయబడుతుందని స్పష్టంగా సూచించి వున్నారు. అనగా, ఈ విషయంలో వారు 1937 లోని ఎన్నికల ప్రణాళికలో కన్న ఒక అడుగు ముందుకు వేశా రన్నమాట.

ప్రస్తుతం రైతుకు, ప్రభుత్వానికి మధ్యన ఎవ్వరూ మధ్యవర్తులు లేకుండా చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

జమీందారీ విధానాన్ని రద్దుచేసి, హక్కులు కోల్పోయినవారికి నష్టపరిహారం చెల్లించవలసిందని రాష్ట్రీయ కాంగ్రెస్ ప్రభుత్వాల నన్నింటినీ భారతజాతీయ కాంగ్రెస్ ఆదేశించింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగుతున్న బీహార్, యు. పి; సి. పి. లు ఈ విషయమై ఇదివరకే చర్య తీసుకున్నాయి. నేడు నేను మీదుటపెట్టినట్టి ప్రతిపాదనలవంటివాటిని ఆ రాష్ట్రాలలోని శాసనసభలు ఆమోదించి, జమీందారీ విధానం రద్దు నిమిత్తం శాసనాలను తయారుచేస్తున్నవి.

ప్రభుత్వోద్దేశం

ఈ సందర్భంలో ఈ తీర్మానాన్ని కౌన్సిల్ సభ్యులు, అసెంబ్లీ సభ్యులు ఆమోదిస్తే, ఆటుపైన సాధ్యమైనంత త్వరలో ఒక శాసనాన్ని తయారుచేయాలని ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు.

"కాలవిలంబన నిమిత్తమే ఈ తీర్మానం ప్రతిపాదింపబడుతున్నదని బైటివారు కొందరు సూచిస్తున్నారు. కాని, ఈ విషయంలో కాలవిలంబన చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు.

ఈ శాసనం సందర్భంలో మద్రాసులోని వెనుకటి అడ్వొయిజర్ల ప్రభుత్వంవారు వివరాలను తయారుచేసి వుండడం మిక్కిలి ప్రశంసనీయం. తిరుపతి దేవస్థానాల ఎస్టేట్లసందర్భంలో వారు ఈ సమస్యనుగురించి ఆలోచించవలసివచ్చింది. అందుకై వారు ఒకబిల్లు ముసాయిదా వ్రాశారు. కాని, దానిని ఇండియా మంత్రివద్దకు పంపేసరికి, ఆయన దానిని ఆమోదించలేదు. అంతటితో ఆ విధానాన్ని వెనకపెట్టవలసి వచ్చింది.

జమీందారీ విధానాన్ని రద్దుచేయడంవిషయంలో ఎల్లరూ ఏకీభవించారు. ఇక జమీందారీల పరిపాలన సమస్య ఉత్పన్నమౌతున్నది. కాబట్టి, ఈ విషయమై శాసనం చేయడానికి ఇదే సముచిత సమయం.

నెల్లూరు, చిత్తూరు, రామనాడ్, సేలం, మున్నగు జిల్లాలలో ఈ సమస్యను పరిష్కరించవలసివున్నది. ఈ విషయాన్ని నేను స్వయంగా గుర్తించాను. ఈ ప్రాంతాలలో జమీందారులకు రైతులకు మధ్య "యుద్ధం" జరుగుతున్నది. పేటలో రైతులస్థితి మిక్కిలి శోచనీయంగావుంది. అక్కడి శిస్తులు విపరీతంగా పెరిగిపోయివున్నాయి. అనేక ప్రదేశాలలో చెరువుగట్లు తెగగొట్టబడినవి. అలాచేస్తే, మున్ముందు చెరువుగట్ల కింది భూములను, చెరువులమధ్య భూములను పేరంవేయవచ్చుననే జమీందారుల ఊహ. జమీందారీ భూములకు చేరువనున్న రియత్వారీ భూములలోని రైతులు జమీందారీ రైతులకన్న తక్కువ శిస్తులు చెల్లిస్తున్నారు. రైతులు మరపు [illegible] తోటలు, అరటితోటలు వేసుకుంటె, జమీందారులు పన్నులను అనేక రెట్లు హెచ్చిస్తున్నారు. ఈ పద్ధతి చాలా ఘోరంగావుంది.

రియత్వారీ భూములలో [illegible] శిస్తు [illegible] జమీందారీ భూములలో [illegible] ఎస్టేట్సు ల్యాండ్ ఆక్ట్‌లో [illegible] లేదు.

జమీందారీ ప్రాంతాలలో చాలావరకు సక్రమమైన పరిపాలన పద్ధతిలేదు. అనేక జమీందారీ భూములు సర్వేచేయబడలేదు. సరిగ్గా సర్వేజరగనిదే, శిస్తులను నిర్ణయించడానికి వీలుకాదు.

ఈ విషయంలో గ్రామంలోని రైతు లందరూ, జమీందారుతో సహా, గ్రామకరణంమీద ఆధారపడవలసిందే.

అడవుల సమస్య

రామనాడ్, చిత్తూరులలో మంచి అడవులున్నాయి. అక్కడి అడవులు నరికివేయబడుతున్నవి. ఈ విషయాన్ని నేను స్వయంగా చూచాను. చెరువులుగా వుండవలసినవాటినికూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఒకచోట రైతులు రెండవ పంట పండించదలచినారు. వారికి నీరు కావాలి. కాని, జమీందారులు చెరువుభూములను వేలంవేయడంకోసం నీరు పట్టలేదు, ఇట్టిపరిస్థితిలో క్రిమినల్ ప్రొసీజరుకోడ్డులో 144 వ సెక్షన్ ప్రయోగం తప్ప, గత్యంతరంలేదు.

గ్రామకంఠం భూములను ఒకరికి ఇవ్వకూడదని ఎస్టేట్స్ ల్యాండ్ ఆక్ట్‌లో వున్నప్పటికీ ఇవి అలా ఇచ్చివేయబడుతున్నవి. కొద్దిమంది జమీందారుల సదుపాయంనిమిత్తం 1801 లో ఏర్పరచబడిన జమీందారీ విధానం ఎల్లకాలం అమలులో వుండాలని 1847 లో ప్రజాప్రభుత్వంవారు వాదించలేదు. ప్రజాప్రభుత్వం అనిపించుకునేది ఏదైనా, ఇట్టి విధానాన్ని అంతమొందించక తప్పదు.

నష్టపరిహారం

జమీందారీలకు తగిన నష్టపరిహారం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం పూనీ వడివున్నది, ఈ సందర్భంలో దుకాణంలోని సరకుకు ధర కట్టినట్లే, జమీందారీ భూమికి కూడ ధరకడతా రనుకోకూడదు. జమీందారీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించినవారికి, అసలు జమీందార్లకు నష్టం పరిహారం ఇవ్వాలా అనే సందేహంకూడా కలుగుతుంది, అయినప్పటికీ, ప్రస్తుత విధానాన్ని బట్టి, ప్రభుత్వం కొంత నష్టపరిహారం ఇవ్వదలచినారు.

కొందరుఏజెంట్లు విపరీతంగా హెచ్చుపన్నులు రాబట్టినారని నిరూపిస్తే, ఈ విషయంలో నష్టపరిహార నిర్ణయంసందర్భంలో నేను గత 140 సంవత్సరాలలోని పద్దులనుగురించి ఆలోచించడానికి సిద్ధపడుతాను.

ఈ 140 సంవత్సరాలలో జరిగిన అక్రమాలకన్నిటికి ఏజెంటు జవాబు చెప్పవలసి వుంటుంది. ఆ ప్రకారం జరిగినపొరు, ఏజెంటుకు నష్టపరిహారం పొందడానికి హక్కు కలుగుతుంది.

ఈ నష్టపరిహారం ఏ రూపంగా వుండాలనే సమస్యకూడా ఉత్పన్నంకాగలదు. బీహారులో జమీందారులకు ఒక ఎస్టేటుపై ఏడాదికివచ్చే పన్నుపై అయిదుమొదలు పన్నెండురెట్లవరకు నష్టపరిహారం చెల్లించవచ్చునని ప్రతిపాదించబడింది.

జమీందారీల పరిపాలనను తీసుకునేముందు, దానిని ప్రభుత్వం సంపూర్ణంగా సంస్కరించవలసి వుంటుంది.

"జమీందారీల రద్దు విషయంలో ఒక బిల్లు రెండు, మూడు నెలలలోపున తయారుకాగలదని చెప్పగలను."

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ జమీందారుకు రైతుకు మధ్య మరికొందరు వ్యక్తులు కాలక్రమంలో ఏర్పడ్డారని, వారుకూడా ఇతరుల శ్రమపడి సంపాదించిన దానిని గుంజుకుని జీవిస్తూ వచ్చారని అన్నారు.

ఈనాములు

ఈ బిల్లు ఈనాందారులకుకూడా వర్తిస్తుందా అనే ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, జమీందారీ భూములలోవలెనే ఈనాము భూముల విషయంలో కూడా పరిస్థితి ఏర్పడినపక్షంలో, సభ్యుల సమ్మతమైనచో, ఈ బిల్లు ఈనాము భూములకుకూడా వర్తింపజేయబడుతుందన్నారు. కొన్ని ఈనామ భూములలో పరిస్థితి జమీందారీ భూములలోకన్న ఘోరంగా వున్నట్లు నేను స్వయంగా చూచాను, కారణం ఏమంటే జమీందారు అనేక గ్రామాలమీద బతుకుతుంటే, ఈనాందారు ఒకగ్రామంమీదే బతకవలసి వుంటుంది. శాసనం చేసేటప్పుడు ఈ విషయాలను అన్నింటినిగురించి ఆలోచించవలసి వుంటుంది.

డాక్టర్ రాజన్:— ఈ సందర్భంలో ప్రభుత్వంవారు ఒకశాసనాన్ని ప్రవేశపెట్ట దలచుకున్నప్పుడు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిన అవసరమేమిటి?

జవాబు:—"ఉభయశాసనసభలు, ప్రభుత్వ సంకల్పాన్ని ఆమోదించి ప్రోత్సహించినప్పుడు ప్రభుత్వం అతిత్వరలో బిల్లును తయారుచేయగలుగుతారు."

రెండు బిల్లులు ఎందుకు ?

శ్రీ సి. ఎన్. ముత్తురంగ మొదలియార్:— "ప్రస్తుతం ఎస్టేట్ భూములలో శిస్తుల తగ్గింపు నిమిత్తం ఒక బిల్లు, జమీందారీల రద్దుకు మరొక బిల్లు-ఇలా రెండు బిల్లులు ప్రవేశపెట్టడం అనవసరం. ఈ రెండింటికీ బదులు జమీందారీ బిల్లు ఒక్కటే ప్రవేశపెడితే, దానిమూలంగా రెండు ఉద్దేశాలు నెరవేరవా?

ప్రధాని: పన్నుల తగ్గింపునిమిత్తం ప్రకటించబడిన బిల్లు 1939 అక్టోబరుకు పూర్వమే శాసనం కావలసింది. కాని. అనివార్యకారణాలమూలంగా అది వెనుకబడింది. [illegible] బిల్లులను ప్రవేశపెట్టడం [illegible]

ముఖ్యం."

డాక్టర్ సర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్: జమీందారుల విషయంలో ప్రభుత్వం [illegible]

కాంగ్రెస్‌తో అస్సాం సంబంధం

శ్రీ గోపీనాథ బార్డోలాయ్ విశదీకరణ

కలకత్తా, జనవరి 30—

"అస్సాం త్వరపడి ఎట్టిచర్య తీసుకోదు. అది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని, ప్రజాపక్షత్తును అలవరుస్తూనే వుంటుంది. కాని, ఈ ప్రక్రియలో అది ఆహుతి అయిపోదు" అని అస్సాం ప్రధాని శ్రీ గోపీనాథ బార్డోలాయ్ నేటి రాత్రి యూనివర్సిటీలో విద్యార్థుల సమావేశంలో వెల్లడిచేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"అనేక సంవత్సరాలు పోరాటంద్వారాను, త్యాగాల ద్వారాను కాంగ్రెస్‌కు అస్సాంకు మధ్య ఏర్పడిన సంబంధాన్ని ఇప్పుడు తెగతెంపులు చేసుకోవాలని ఎవ్వరూ ఆశించరు. కాని, అస్సాంకుగల చిక్కులను కాంగ్రెస్ సమగ్రంగా అవగాహన చేసుకోలేదని అనేకులు అభిప్రాయపడుతున్నారు.

"ముందు ఏమి జరగబోతుందో చెప్పలేను. కాని, భారతదేశ పరిస్థితిని బుద్ధిపూర్వకంగా విషమింపజేయడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గాని, ముస్లింలీగ్ గాని, అస్సాం ప్రజలుగాని పూనుకొరనే ఆశించవచ్చును.

ఈ విషయంలో మరికొంత లొంగుబాటు వుండదనే ఆశిస్తున్నాను. ఈ మన ప్రయత్నమంతా విఫలమైతే,—బహూశా అలా జరగకపోవచ్చు— మనం ఒక తీక్షణ సమరానికి సిద్ధపడివుండాలి. స్వాతంత్ర్యం అనేది మనకు బయటివారు బహూకరించే వస్తువుకాదు, అది ప్రాతికోతలద్వారా మనకు సంప్రాప్తించేదికాదు. మన స్వప్రయత్నంమీదే అది లభిస్తుంది.

అస్సాం, బెంగాల్ రాష్ట్రాలలో బ్రిటిష్ వాణిజ్యవర్గాలు విశేషంగా పెట్టుబడి చేసివుండడమే విషమ పరిస్థితికంతా ముఖ్యకారణం. అట్టివర్గాలకు ఎక్కడైనా తోడ్పడేవారు దొరికితే, వారి సఖ్యాన్ని కాపాడుకోడానికే బ్రిటిష్ వాణిజ్యవర్గాలు ప్రయత్నిస్తాయి."

హిందుస్థానీ యాత్రా దళం

ఉత్తర హిందుస్థానంలో పర్యటనకు ఏర్పాట్లు

మద్రాసు, జనవరి 31—

దక్షిణభారత హిందీ ప్రచారకసభ ప్రధాన కార్యదర్శి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

మద్రాసు దక్షిణభారత హిందీ ప్రచారసభవారి దశవిధ ప్రచార కార్యక్రమాన్ని అనుసరించి దక్షిణప్రాంతంలోని హిందుస్థానీ ప్రచారకులు అఖిలభారత విజ్ఞానయాత్ర నేర్పాటుచేయ సంకల్పించారు. సభాధీనంలో పనిచేసే ప్రచారకులు కొందరు ఉత్తరదేశంలో కొంతకాలముండి, అచ్చటి సంస్కారం, విజ్ఞానం, ఆచార వ్యవహారాలు, భాష, సాహిత్యం, కళలు, చరిత్రములు మొదలయిన విషయాలలో ప్రత్యక్షజ్ఞానం పొందడం అత్యవసరం. హిందుస్థానీ అంతర్‌ప్రాంతీయైక్యతకు యేకైక సాధనమైన అఖిలభారత సాంస్కృతిక సమన్వయ సిద్ధికై హిందుస్థానీ ప్రచారకులు పూనుకోడం ఎంతో సమంజసంగా వున్నది.

ఫిబ్రవరి మధ్యలో ఈ యాత్ర ప్రారంభింపబడుతుంది. మద్రాసు ప్రాంతంనుంచి నాలుగు భాషలకు ప్రాతినిధ్యాన్ని వహించే యీ యాత్రాదళం సభ్యులు ఉత్తర హిందుస్థానంలోని ముఖ్య ప్రసిద్ధమైన వివిధ స్థలాలను దర్శిస్తారు. వివిధ విషయాలకు సంబంధించిన అచ్చటి ప్రముఖుల అభిప్రాయాలను తెలుసుకొంటారు. అచ్చటి జాతీయ సంస్థలలో కొంతకాలముండి, హిందుస్థానీ ప్రచారానికి సంబంధించిన అనేక విషయాలను తెలుసుకుంటారు. వ్యాసాలు ఉపన్యాసాలద్వారా దక్షిణదేశ సమస్యలను అచ్చటివారికి తెలియజేస్తారు.

ఉత్తర హిందుస్థానంలోని అనేక సంస్థలవారు ఈ యాత్రాశయాలను, ఉద్దేశాలను గౌరవించడమే గాక, సహాయం చేస్తామనికూడ హృదయ పూర్వకంగా వాగ్దానంచేశారు.

తమిళనాడు హిందీప్రచారసభ ప్రధాన ప్రచారసంఘటకులు శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఈయాత్రా దళాధిపతులు.

బందరు విద్యార్థుల సమ్మె ముగింపు

(మన విలేఖరి)

బందరు, జనవరి 31—

జిల్లా కలెక్టరు మధ్యవర్తిత్వంవల్ల ఈ రోజునుంచి బందరు కాలేజీ, హైస్కూలు విద్యార్థుల సమ్మె ముగిసింది. పరీక్షకు దరఖాస్తు కట్టించని విద్యార్థులవిషయం కలెక్టరు పరిశీలించి, వారిలో అయిదుగురిని దరఖాస్తు కట్టనీయమని హెడ్ మాస్టరుకు సిఫార్సుచేశారు. కాలేజీ విద్యార్థులలో దరఖాస్తులు కట్టనీయని వారి విషయంలో అన్యాయం జరగలేదని కలెక్టరు అభిప్రాయపడ్డారు.

అహింసా ప్రచారానికి ఇద్దరు హరిజనులు

వినయాశ్రమం, జనవరి 30—

గుంటూరుజిల్లా పొన్నూరు ప్రాంతంలోని వినయాశ్రమంనుంచి శ్రీ గొల్లపూడి సీతారామ శాస్త్రిగారు అహింసా ప్రచారానికి ఇద్దరు హరిజన ప్రచారకులు కావాలని ప్రకటిస్తున్నారు.

బస్తా ఒకటికి అర్థరూపాయి మిల్లింగు రేటు

మిల్లర్ల ప్రతినిధులతో ప్రభుత్వోద్యోగుల సంప్రదింపులు

బెజవాడ, జనవరి 30—

కొనుగోలు, పుత్రిత్రిదారుల సహకార సంఘాల తరఫున ఆర్. సి. కపూర్‌గారు ఆంధ్రరాష్ట్ర మిల్లర్ల సంఘ ప్రతినిధులతో ఇటీవల సమాలోచనలు జరిపి, బస్తా ఒకటికి ఎనిమిదణాలచొప్పున మిల్లింగ్ రేటుగా నిర్ణయించడానికి వారిని ఒప్పించారు. ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బారావుగారు యీ సమాలోచనలలో పాల్గొన్నారు. సహకార సంఘాలు తమ తమ ప్రాంతాలలో గల మిల్లుల కన్నిటికి ధాన్యాన్ని ఆడుకొనడానికి అవకాశం కల్పించడానికి కూడా నిర్ణయించబడింది.

ఈ నిర్ణయం ప్రకారం యిదివరకు మిల్లర్లు ఏజెంట్లుగా వుండి, సేకరించిన ధాన్యం మాత్రం ఆడి, బియ్యం మాత్రం సంఘాల స్వాధీనం చేయడానికి యుక్తమైన మిల్లర్లు ధాన్యమాడగా వచ్చిన పూక ఒక్కటే మినహా, అన్ని పదార్థాలు, అంటే తవుడు, నూకలు మొదలయినవి, సంఘాల సాధీనం చేయడానికి అంగీకరించబడింది. ఆరు మాసాల తరువాత పునరాలోచనపై యీ రేటు హెచ్చుతగ్గులు చేయడానికి సంఘాలకు అవకాశం కూడా కల్పించబడింది.

కృష్ణాజిల్లాలో 30 లక్షల మూలధనంతో 59 సంఘాలు యింతవరకు రిజిష్టరుచేయబడినవి. ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి యీ సంఘాలు పనిని ప్రారంభించగలవని తెలుస్తున్నది.

అమలాపురం తాలూకా పశుప్రదర్శనం

అమలాపురం, జనవరి 29—

అమలాపురం తాలూకా ఆఫీసులో తాలూకా పశుప్రదర్శనం జనవరి 27 వ తేదీని జయప్రదంగా జరిగింది.

శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు (ఎమ్. యల్. సి.) సభాధ్యక్షత వహించారు. శ్రీ తురగా పురుషోత్తంగారు (ఎమ్. యల్. సి.) సభను ప్రారంభించారు.

ప్రదర్శనంలో 16 తరగతుల పశువులు పాల్గొన్నవి. రు. 1000/- విలువకు సరిపడగల 60 బహుమతు లివ్వబడినవి. ఛాంపియన్‌షిప్ షీల్డు శ్రీ జె. వి. బి. రామయ్య జమీందారుకు (పేరూరు) వెళ్ళింది.

పుంగనూరు అరెస్టులు

(మన విలేఖరి)

మదనపల్లి, జనవరి 29—

పుంగనూరులో యిటీవల జరిగిన మతకలహ సందర్భంలో అరెస్టయిన 46 మందికి జామీను నిరాకరింపబడింది. వీరిలో డా. సిద్దప్ప, బి. కృష్ణమూర్తి, రెడ్డిపల్లి, శ్రీనివాసరావు, ఆజీజుల్లా, నగిరిగార్లు కలరు. ఇంకా ఒకరిని అరెస్టు చేశారని తెలిసింది.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళాసభ తెనాలి తాలూకా చిలుమూరులో ఫిబ్రవరి 15, 16 తేదీలలో జరుగుతుంది.



కూనపరెడ్డి అద్భుయ్యనాయుడు (మచిలీపట్టణం) కుమారుడు కె. కృష్ణరావు, బి. ఎ., యల్. యల్. బి., బార్. ఎట్. లా కోర్సును పూర్తిచేయడానికి ఆక్స్‌ఫర్డ్‌లో బ్యాచిలర్ ఆఫ్ సివిల్ లాస్ (బి. సి. యల్.) చదవడానికి త్వరలో ఇంగ్లండు వెళ్లుతున్నారు.

త్వరలో త్వరలో
మీ అభిమానమైన థియేటర్లులో
శ్రీ వెంకట్రామా పిక్చర్సువారి
అద్దంకి, పారుపల్లి, జయమ్మ, సరోజ, శ్రీరంజని, అనసూయ నటించిన



బ్రహ్మరథం

అతి త్వరలో విడుదల

కవి: బలిజేపల్లి — నృత్యం: వెంపటి — స్టూడియో: శోభనాచల
దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి, బి. ఎ.

ఆంధ్ర:—పూర్ణా పిక్చర్సు, బెజవాడ.
రాయలసీమ:-మల్లికార్జునా పిక్చర్సు, నంద్యాల.
నైజాము:-
దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, హైదరాబాద్.

యు. యస్. ఎ. నుంచి ప్రకటింపబడిన పాత వార్తాపత్రికలను తెప్పించుకోదలచినవారు ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

SURAIYA BROTHERS
13, Clive Street, CALCUTTA.

దినాగపూరు పయనీర్
ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(స్థాపితము: 1921)
హెడ్ ఆఫీసు: నాగపూరు

జీవిత భీమాలు అత్యంత అనుకూల పద్ధతులలో దొరకును.
పిల్లల చదువు, ఉద్యోగము, సౌకర్యములకు వుపయోగించు
మా పిల్లల ఎండౌమెంటు పాలసీ అమూల్యము—

వివరములకు:

3. తంబుచెట్టి వీధి, మద్రాసు 1. — పి. ఎస్. ఆర్. శర్మ, బ్రాంచి సెక్రటరీ.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
నోటీసు

మద్రాసు జార్జిటౌన్‌లో కొత్వాల్ బజారువద్ద బుకింగ్ ఆఫీసు తెరువబడుతుంది.

పట్టణంలోను, ఇతర ప్రాంతాలకు గుడ్సును, సామాన్లును బుక్ చేయడంకోసం టౌన్ బుకింగ్ ఆఫీసు మద్రాసు జార్జిటౌన్‌లో నెం. 4, గిరామ్ స్ట్రీట్‌వద్ద 7-2-1947 న తెరువబడుతుంది. ఈ ఆఫీసులో ప్రయాణీకులు బుక్ చేయబడరు.

ఇప్పుడు మౌంట్‌రోడ్డు బుకింగ్ ఆఫీసువద్దనుంది సాల్ట్‌కొటార్స్‌కు, [illegible] అంతే విధంగా [illegible] చేయబడుతుంది.

సాలు చందా రు. 5-8-0 — ఆంధ్రజ్యోతి — విడి ప్రతి 0-6-0
సచిత్ర మాసపత్రిక

మామూలు ఆకర్షణలతో ఫిబ్రవరి సంచిక 3 వ తేదీకి వెలువడుతుంది. మీ కాపీకి ముందుగానే జాగ్రత్తపడండి

ఉగాదికి ప్రత్యేక కథల సంచిక

రెట్టింపు పేజీలతో, ఉత్తమ కథలతో వెలువడుతుంది

ఆఫీసు - 37, ఆచారప్పన్ వీధి - జి. టి. మద్రాసు

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—బెజవాడ
బ్రాంచీలు:
గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, గణుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్సు



సరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో లభించును. పాకీ, దళ్ళాని క్లిప్ కలిగిన కలాలు మావద్ద దొరుకుతవి. గోల్డుప్లేటుపాళీగలది రు 5-8-0. మీడియమ్ రు 6-8-0. 14 క్యా. గోల్డు నిబ్ రు. 9-8-0. అతి ప్రశస్తమైనది రు. 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 ఆ. సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు. 5/- పోస్టేజి రు. 0-12-0. రు. 10/- [illegible] ఆర్డర్లకు 12½% [illegible] ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:

YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.

లస్టర్

రిజిష్టర్డ్

టానిక్ — TONIC

వీర్య శక్తి ప్రభావ మెక్కుడున్నదికి తీసిన ఆహార పదార్థములను జీర్ణించుకొనడానికై నరములకు శక్తి అవసరము. అటువంటి చైతన్యము నిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. లస్టరును వుపయోగించుటవల్ల, ధాతునష్టము, పుష్టివ్యాధి, మలబద్ధకము, అజీర్ణము, మేహ ఖురుపులు, నిశ్శక్తి, నరముల దౌర్బల్యము, పైత్యవ్యాధులు ఇవన్నియూ మాయమై, రక్తశుద్ధియై, శరీరమునకు కాంతివచ్చును

వెల పెద్ద సీసా 3-12-0. మీడియం 2-2-0.

దిలస్టర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ.,

చిక్‌పేట్, బెంగుళూరు సిటీ.

స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. సెంట్రల్ స్టోర్స్, కదిరి. అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి. సమర్థ కాఫీ వర్క్సు, కడప.



అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

మహా సిద్ధి దాత కవచము

పూజనీయుడగు నొకానొక పురాణ మహాయోగీశ్వరి కోర్కె ననుసరించి పంచిపెట్టబడుచున్నది. లక్షరూపాయలు వెచ్చించినను, కాయశక్తుల కష్టబడినను, ఆత్మహత్యచే వయినను పొందరలేని లక్ష్యము, కేవలము ఈ కవచము ధరించుకొనుటచే సాధించగలరు అష్టదాతువులచే చేయబడిన కవచమునకు గౌరవ మూల్యము రు. 7-12-0. బంగారు కవచము రు. 16-12-0 ఇది ఆధ్యాత్మిక శక్తులసహాయంతో తయారైనది. మీ జీవితంలో వివాహం, ప్రేమ, ధనార్జన, వృత్తి, అభివృద్ధి, సేవ, బదిలీ మొదలైన క్లిష్టసమస్యల పరిష్కారానికి జయప్రదంగా తోడ్పడుతుంది. మీ బాధలనుగురించి వివరంగా వ్రాస్తే, వాటి శీఘ్ర నివారణకు అనువైన కవచాన్ని సిఫారసుచేస్తాము.

ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

SRI PARASNATH MANDAPLAL BIGHA No. 2, Katrisarai (Gaya).

పోల్‌ఏజంటు.— కె. అచ్యుతరాం, బెజవాడ

స్త్రీలకు మాత్రము

దేశాయిగారి వనితా జీవన్

అకాల బహిష్టు, శ్వేతరక్త ప్రసరములు, బుతుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును బుడ్డి 1 కి రు. 1-8-0

దొరకుచోట్లు.—

బెజవాడ.— చంద్రమౌళీశ్వర కంపెనీ.

రాజమండ్రి.— ఈశ్వరదాస్ కరీపెని

విల్లూపు — ఆర్యన్ ఫార్మసీ, ట్రంక్‌రోడ్.

శ్యాంపిలాగు కావలసినవారు

యీ క్రింది విలాసమునకు వ్రాయవలయును

దామోదర్ అండ్ కో

113, నైనియప్పనాయకన్ వీధి. పి టి మద్రాసు

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:— అశాస్త్రీయమైన మందులను వాడవద్దు పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోపోని" తీసికొనుడు. సురక్షితమైనది, ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి ఋతుస్రావము ప్రారంభమగును గ్యారంటీ యివ్వబడును వెలరు రు 3—8—0. వి. పి. అ, 0—12—0 లు రోధక్: సంతాననిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు ఒకే మారే కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు 5/- తాత్కాలికము రు 2-0 వి. పి. అ 12. జాబు యింగ్లీషులో వ్రాయుము

KAVIRAJ M. BHATTACHARYA (A.M.) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA. 120,1,1, Upper Circular Road, CALCUTTA. 9.

మద్రాసు ప్రభుత్వంవారి కొత్త ఖద్దర్ విధానం

మద్రాసు ప్రభుత్వ ఖాదీ ప్రణాళికను గురించిన ఈ క్రింది ప్రకటన జనవరి 30వ తేదీని మద్రాసు అసెంబ్లీ సభ్యులకు అందజేయబడింది.

గత పర్యాయం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రధాని శ్రీ ప్రకాశం ఎందుబాగారు ప్రసంగిస్తూ, గాంధీమహాత్ముడు, అఖిలభారత చరఖా సంఘంవారు ఒసగిన సలహాల ప్రకారం మద్రాసు ప్రభుత్వం ఖాదీ ప్రణాళిక సవరింపబడుతుందని చెల్లడిచేశారు. తదనంతరం ప్రణాళిక వివరాలు తయారుచేయబడినవి వాటిని ప్రభుత్వం వారు ఆమోదించారు.

కుటీరపరిశ్రమల అభివృద్ధినిమిత్తం, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమం కొనసాగించడం నిమిత్తం ప్రభుత్వం ఎంచుకున్న 27 ఫిర్కాలలోను ఖాదీ ప్రణాళికను తీవ్రంగా అమలుజరపడానికి మొదట తలపెట్టబడింది. కాని, ప్రస్తుత ప్రణాళికలో జరిగిన సవరణప్రకారం కొన్ని దశలలో ఈ ఖాదీప్రణాళికను కొనసాగించ దలచినారు. ప్రభుత్వం ఆమోదించిన ఈ ప్రణాళిక రెండు భాగాలుగా వుంటుంది.

మొదటి భాగంక్రింద ఖాదీవిషయంలో కొన్ని ప్రాంతాలను స్వయంపోషకంగా చేయడానికి యత్నం జరుగుతుంది. ఈ విధానం తమిళనాడులో పెల్లకోవిల్, అవనాశి, పులియంకురిచి కేంద్రాలలోను, ఆంధ్రదేశంలో కోటఉరట్ల, గురవారెడ్డిపాలెం, ఎర్రగొండపాలెం కేంద్రాలలోను, ఎక్కిమకోస్తాలో పయ్యనూరు-నీలేశ్వర్ కేంద్రంలోను అమలు జరపబడుతుంది. ఈ కేంద్రాలలో జరిగే పనులకు ప్రభుత్వం స్వయంగా బాధ్యతవహించి వుంటుంది.

ఇక ఖాదీ ప్రణాళికలో రెండవభాగం 27 ఫిర్కాలకు వర్తింపజేయబడుతుంది. అక్కడి ప్రజలు ఉచితంగా నూలుతీయడం, నేతపనులు నేర్చుకోడానికి ఏర్పాట్లు చేయబడుతుంది.

మద్రాసు ప్రభుత్వంవారు అదనపు వ్యయానికి గురికాని పద్ధతిని ఈ ప్రాంతాలలో ఖాదీఉత్పత్తి అభివృద్ధికై పాటుపడుతున్న సంస్థలకు వాటి శక్త్యనుసారం సహాయం చేస్తారు. అనగా, ప్రభుత్వంవారు స్థానికంగా చరఖాలు, ఇతర ఖాదీ పరికరాల ఉత్పత్తిసందర్భంలో తోడ్పడుతారు, కలపను, ప్రత్తిని వారు మొదట ఇచ్చి, తరవాత వాటి ధరలను ఆ సంస్థలనుంచి రాబట్టుకుంటారు

కాలక్రమంలో ఈ ఖాదీ ప్రణాళికలోని మొదటి భాగాన్ని కొత్త ప్రాంతాలలో వర్తింపజేయడానికి అనుకూల పరిస్థితి ఏర్పడేటిగా ఈ ప్రణాళికలోని రెండవభాగం కొనసాగించబడుతుంది.

ఖాదీ సంఘాలు

అఖిలభారత చరఖా సంఘంవారు సిఫారసు చేసిన పద్ధతులప్రకారం ఈ ఖాదీ ప్రణాళిక తయారు చేయబడింది. ఈ ప్రణాళికలోని మొదటి భాగాన్ని అమలు జరపడం సందర్భంలో ప్రభుత్వంవారు ఈ ప్రాంతాలలో అఖిలభారత చరఖా సంఘంవారికి గల ఆస్తులను, బాధ్యతలను స్వీకరిస్తారు. ఆ సంఘంనుంచి ఇప్పటికి ఆరు కేంద్రాలను ప్రభుత్వంవారు తీసుకున్నారు. ఈ నెలాఖరుకు ఈ ప్రాంతంలో మిగిలిన మరొక కేంద్రంకూడా ప్రభుత్వ యాజమాన్యం కిందికి వస్తుంది. ప్రణాళిక మొదటిభాగంలోని ఉద్దేశం ఇది.

ఈ ప్రణాళిక అమలుజరిగే ప్రాంతంలో ప్రజలలో వయోధికులకు ఏడాదికి తలకు 20 గజాల చొప్పున, పిల్లలకు తలకు పది గజాలచొప్పున ఖాదీ వస్త్రం సరఫరా ద్వారా ఆ ప్రాంతానికి బట్టలవిషయంలో స్వయంపోషక స్థితి చేకూర్చడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశం. అఖిలభారత చరఖా సంఘంవారి సూచనలప్రకారం, గ్రామ ఖాదీ సంఘాలు, కేంద్ర ఖాదీసంఘాలు ఈ కార్యక్రమాన్ని కొనగిస్తాయి. ఈ సంఘంలో పనిచేసే వారందరూ అనధికారోద్యోగులై వుంటారు. వివిధ సంఘాలకు తోడ్పాటునిమిత్తం ఒక కేంద్ర ఖాదీ సంఘోద్యోగి, కొంత సిబ్బందితో నియమింపబడుతారు.

ఒకొక్క కేంద్రంలోను ప్రభుత్వంవారు ఒక కేంద్ర ఖాదీసంఘాన్ని నియమిస్తారు దీనిలో రాష్ట్రీయ శాసనసభా ప్రతినిధులు ఇద్దరు, అఖిలభారత చరఖా సంఘ స్థానికశాఖ ప్రతినిధి ఒకరు, ఆ ప్రాంతంలో ఖాదీ నేతపనివారి ప్రతినిధి ఒకరు, మరి అయిదుగురు అనధికారోద్యోగులూ, ఈ కేంద్ర ఖాదీసంఘంలో వుంటారు అయిదుగురు అనధికారోద్యోగ ప్రతినిధులలో కనీసం ముగ్గురు ఆ కేంద్రంలో నివసించే పలుకుబడి గలవారై వుండాలి ఈ సంఘం దానికి అధ్యక్షుని స్వయంగా ఎన్నుకోవచ్చు ఈ కేంద్రసంఘానికి కేంద్ర ఖాదీ ఉద్యోగియే కార్యదర్శిగా వుంటాడు.

కేంద్ర ఖాదీసంఘంతో సలహాచేసినమీదట రాష్ట్రీయ టెక్స్‌టైల్ కమిషనరు ప్రతిగ్రామంలోను ఒక గ్రామ ఖాదీసంఘాన్ని నియమిస్తాడు. ఈ సంఘంలో గ్రామంలో పలుకుబడిగల ప్రముఖులు అయిదుగురికి మించకుండాను, ముగ్గురికి తక్కువకాకుండాను వుంటారు ఈ సంఘం కూడా స్వయంగా ఒక అధ్యక్షుని ఎన్నుకోవచ్చు.

ఆయా ప్రాంతాలలో అఖిలభారత చరఖాసంఘ స్థానికశాఖల కార్యదర్శులు గౌరవప్రాంతీయ ఖాదీ ఉద్యోగులుగా పనిచేస్తారు

గ్రామ ఖాదీసంఘాలు, కేంద్ర ఖాదీసంఘాలు, ఈ క్రింది అంశాల సంస్థికి కృషి చేస్తాయని ప్రభుత్వంవారు విశ్వసిస్తున్నారు: (1) ప్రతి కేంద్రంలోను ఎన్నికుటుంబాలు నివసిస్తున్నాయో అన్ని చరఖాలు వుండేలాగ చేయాలి. తరవాత అంతమంది నూలుతీయగలవారికికూడా తరిఫీదు చేయాలి. (2) వీలైనంతవరకు ఒక గ్రామంలో తయారైన నూలు వీలైనంతవరకు ఆ క్కడే నేయించే ఏర్పాటు జరగడం.

నూలుతీయడం, నేతపనులలో తరిఫీదు

ఈ విధానంప్రకారం ఈ క్రింది పనులలో ప్రజలను తరిఫీదు చేయడానికి ప్రభుత్వంవారు అఖిలభారత చరఖాసంఘంవారి సహాయంతో ఏర్పాటు చేస్తారు దీనికయే వ్యయాన్ని ప్రభుత్వంవారే భరిస్తారు: (1) నూలుతీయడానికి మూడు నెలలు తరిఫీదు, (2) ఖాదీప్రవేశిక విధానం, (ఒక సంవత్సరం తరిఫీదు), (3) బునాయికార్యకర్త విధానం (ఖాదీ నేత సందర్భంలో ఒక సంవత్సరం ప్రత్యేకంగా తరిఫీదు): (4) ప్రతి కేంద్రంలోను కొత్తగా నూలు తీయడం, చిలపలుచుట్టడం, ఏకులు తయారు చేయడం నేర్చుకోదలచినవారికి రోజుకు రెండు గంటలచొప్పున రెండునెలలు తరిఫీదు; (5) ప్రతి కేంద్రంలోను నేత నేర్పే తరగతులు.

(1) మొదలు (4), (5) అంశాల విషయంలో ఏడాదిపొడుగునా ఎన్నిసార్లయితే అన్ని సార్లు ఈ శిక్షణ విధానం సాగుతుంది. వీటిలో మొదటి పద్ధతిలో ఒక సంవత్సరంలో దాదాపు 1,200 వందల మంది తరిఫీదు చేయబడుతారు చరఖాలు, ఏకులు చేసేసాధనాలు, నూలుచుట్టే పరికరాలవిషయంలో స్థానిక సంఘాలు కోరిన సహాయాన్ని వీలైనంతవరకు ప్రభుత్వంవారు చేస్తారు.

నూలుతీసేవారు స్వయంగా ప్రత్తి పండించుకుని, గింజలుతీసి, ఏకులు తయారుచేసుకునే విధానాన్ని ప్రభుత్వంవారు ప్రోత్సహిస్తారు.

ఒక గ్రామంలో నూలుతీసే కుటుంబం, ఆ నూలును నేతకు ఉపయోగించదలిస్తే, దానిని కేంద్ర ఖాదీ ఉద్యోగి కొంటాడు లేక నూలు తీసినవారే దానిని ఖాదీ ఉద్యోగికి ఇచ్చి, దానికి బదులుగా అతనివద్దనుంచి ఖాదీ బట్టలను తీసుకోవచ్చును. ఆ నూలును నేయించి, ఆ కేంద్రంలో నివసిస్తున్న కుటుంబాలకు విక్రయిస్తారు.

ఒక కుటుంబంలోనివారు స్వయంగా తీసిన నూలుతో ఖాదీ నేయబడినప్పుడు, అట్టి బట్టపై గజానికి నాలుగు అణాలచొప్పున ఆ కుటుంబానికి ధనసహాయం చేయబడుతుంది

ప్రయివేటు ఉత్పత్తి కంట్రోల్

రాష్ట్రం అంతటా సక్రమ పద్ధతులలో ఖాదీ ఉద్యమాభివృద్ధినిమిత్తం ప్రయివేటుగా జరిగే ఖాదీ ఉత్పత్తిని ప్రభుత్వంవారు కంట్రోలు చేయదలచినారు.

ఇక ఈ విషయంలో వర్తకులపైకూడా తీవ్రంగా కంట్రోల్ ప్రవేశపెట్టవలసివస్తుంది. ఎందుకంటే, ఇలా జరగనిచో స్వచ్ఛమైన ఖాదీ తయారుచేసే అఖిలభారత చరఖాసంఘం, దానిచే ఆమోదింపబడిన సంస్థలు, ప్రభుత్వానుమతిపై ముమ్మందు బయలుదేరనున్న సంస్థలు చేసే పనికి విఘాతం కలుగును

ఈ కంట్రోల్ పద్ధతిని అమలుపరచడం సందర్భంలో, ఆయా ప్రాంతాలలో ఖాదీ పరిశ్రమాభివృద్ధి సక్రమపథంలో సాగడంనిమిత్తం ప్రభుత్వంవారు (1) అధికారయుక్తంకాని సంస్థలకుగల లైసెన్సులను రద్దుచేయవచ్చు: లేక కొత్తలైసెన్సులు నిరాకరించవచ్చు; (2) అనధికార సంస్థలు తయారుచేసిన ఖాదీని, అది ఉత్పత్తి అయిన ప్రాంతంలోనే విక్రయించాలని నిర్బంధం ప్రవేశ పెట్టవచ్చు.

వర్తకుల లైసెన్సులను రద్దుచేసేసందర్భంలో వారికి చేతిలోవున్న సరకు అమ్ముకొపోడానికి తగినంత అవకాశం ఇవ్వబడుతుంది

ధరల కంట్రోల్ కూడా అమలుజరపబడుతుంది.

ఏడు కేంద్రాలలోను ఖాదీ ఉత్పత్తి సంపూర్ణంగా సాగుతున్నప్పుడు, పాలుసరి వ్యయం కోటి రూపాయలకు మించదని అంచనా వేయబడింది. ఈ ప్రణాళిక జయప్రదంగా సాగుతున్న పక్షంలో, నష్టం రు 5½ లక్షలకు మించదని ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు ఈ రు. 5½ లక్షలలో రు 3 లక్షలు ప్రజలను తరిఫీదు చేయడంనిమిత్తం, రు. 2½ లక్షలు ధనసహాయం నిమిత్తం వ్యయపరచబడుతాయి.

"గాంధి చిత్రాలయు" కార్యవర్గ సభ

మద్రాసు, జనవరి 27—

"గాంధీ చిత్రాలయు" (మైలాపూరు, మద్రాసు) కార్యనిర్వాహకసభ్యులు యీ నెల 26 వ తేదీన సమావేశమై 30 వ తేదీన హిందీ ప్రచారసభ ఆవరణలో జరుగవలసిన గాంధీ చిత్రాలయ ప్రథమ వార్షికోత్సవము అనివార్య కారణములచే వాయిదా వేయబడినది. ఈ ఉత్సవం ఎప్పుడు ఏర్పాటు చేయబడునదీ తిరిగి పత్రికాముఖము ముందుగా తెలియజేయబడుతుంది.

గ్రహస్థితి

గ్రహస్థితి:- వృషభంలో రాహువు: కర్కాటకంలో శని, వృశ్చికంలో గురు కేతువులు, ధనుస్సులో శుక్రుడు. మకరంలో రవి కుజులు, కుంభంలో బుధుడు, మిథున, కర్కాటక, సింహాలలో చంద్రుడు,

• • •

ఫిబ్రవరి 6, 7 తేదీలలో బంగారు ధర చురుకుగా ఉండే సూచనలున్నవి

తారాబలం-చంద్రబలం

[ఫిబ్రవరి 2 వ తేదీ ఆదివారంనుంచి, ఫిబ్రవరి 8 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 పా.]

మీ రాజ్యాధిపతి శుభగ్రహుడు అనేక విధాల యోగ్యుడుగా ఉండటంవల్ల మీ అదృష్టానికి, మీ యోగానికి యేమీ లోపంరాదు. కాని, అనేక సమయాలలో మీ పనికను అడ్డగించే ప్రతికూల లక్షణాలు కనబడుతూ ఉంటవి ఒక సమయంలో మిత్రులు ఆదరం చూపరు, ఒక సమయంలో ధనకష్టం కనబడుతుంది, మరొక సమయంలో అనారోగ్యం చికాకు పరుస్తుంది. ఈ విధంగా మీకు నిరుత్సాహం కలిగించవచ్చు. కాని, ఆ ఆటంకాలు అంతలో తీరిపోయి మీ ప్రయత్నంయొక్క ఫలితాన్ని పొందగలుగుతారు. వివాహాది శుభకార్యాలు, పుణ్యకార్యాలు యెక్కువ ఆనందదాయకంగా నెరవేరుతవి. దూరప్రయాణంకూడా కలుగుతుంది. అలంకార, విలాసవస్తువులు కొద్ది ఆయిష్టంతో కొనవలసి వస్తుంది. మీకు దేహసౌఖ్యం తక్కువ. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో గౌరవ, ధనవృద్ధి;

2, 3 లలో విశేషాదాయం, అధికమైన ఖర్చు, సంచారం, కలతలు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా; రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారంలో మీరు ధనాదాయ విషయంలో చేస్తున్న ఆలోచనలు సఫలమవుతవి. వృత్తి, వ్యాపారాలలో విశేషం తోడుకనబడకపోయినా, గౌరవం పెరుగుతుంది. నిందురనం కనబడుతుంది. ఈ వారం మధ్యకాలంలో అధికారులతో గాని, యితర పెద్దలతోగాని వివాదాలు పడవలసి వస్తుంది, ఆ వివాదాలు ఒకసందర్భంలో రాజసమ్మాళానికి లాగుతవేమోనని అనుమానానికికూడా అవకాశంఉంది తవాని. శంకరులకు అభిషేకం, రుద్రపారాయణ మొదలయినవి చేయించుకొనండి, తప్పక శుభంకలుగుతుంది. అసమర్థులయిన దుర్మార్గులు కొందరు మీ విరోధులవద్ద చేరి నిష్కారణంగా భయపెట్టుతూ ఉంటారు, కాని, మీరు భయపడనవసరంలేదు. బహుశా దూరప్రయాణం ఒకటి చెయ్యవలసి రావచ్చు. ఏ సందర్భంలో కేవలం మిత్రులపైన ఆధారపడి ఉరుకోవద్దు స్వశక్తి లాభకరం శుభకార్యాలలో పాల్గొంటారు 6, 7 లలో కష్టసవారలు. మనశ్శాంతి, మిత్రసమావేశం.

మిథునం [మృగశిర 3, 4 పా; ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీ పట్టుదల నెగ్గే కాలం యిది. మీరు, మీ స్నేహితులు వివాదాలు పడవచ్చు, కాని, మీ అదృష్టకాలం. మీ ఆప్తుల అనురాగాభిమానాలు కలిసి మీకు ప్రోత్సాహకరమైన శుభయోగ ఫలితాలు యిస్తవి మీకు యింతకుముందు కలిగిన మనోబాధ తొలగిపోతుంది మిమ్ములను అణచి ఉంచిన శత్రువులలోనుంచి బయటపడతారు ఈ వారంలో శుభకార్యాల పేరుతో ధనవ్యయం కావటమేకాకుండా, దేహశ్రమకూడా యెక్కువవుతుంది. ఒకచోట స్థిరంగా ఉండకుండా తిప్పట యెక్కువ అవుతుంది. [illegible] చాలా చిక్కుగా ఉంటుంది కాని, 6, 7 తేదీల తరువాత కాని ఆ యిబ్బంది తీరిపోతుంది. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. కాకులకు అన్నం కాని మరియే యితర భక్ష్య పదార్థాలుకాని బలివేస్తూ ఉండండి, క్షేమకరం, సుబ్రహ్మణ్య సహస్రనామ పారాయణ మంచిది. అధికారులవద్ద అనుకూలత, వృత్తిలో శత్రుబాధా నివృత్తి కలుగుతవి. 4 లో కుటుంబంలో కలహాలు, ధనవ్యయం అనారోగ్యం.

కర్కాటకం [పునర్వసు 4 పా; పుష్యమి, ఆశ్లేష.]

గ్రహబలం అనుకూలంగా ఉన్నప్పుడు పొరపాట్లుచేసినా శుభప్రదంగానే ఫలిస్తవి కాని, గ్రహాలు శుభంగా లేనప్పుడు చిక్కులు కనబడుతవి అందువల్ల సాధ్యమయినంతవరకు యిబ్బందులు రాకుండా ఉండేటట్లు చూచుకొనటం మంచిది ఈ వారంలో క్రొత్త వ్యవహారపు యిబ్బందులు తలయెత్తే అవకాశాలున్నవి వాటిని మీరు యుక్తితో, ఓర్పుతో తప్పించుకొనటం ధర్మం అంతమాత్రంచేత మీ యోగానికి, మీ గౌరవానికి దెబ్బతగులుతుందని అనుకోవద్దు శరీరారోగ్యం సరిగాఉండదు. అనేక సందర్భాలలో శ్రమకు తగిన ఫలం కనబడదు ఇతరుల ప్రోత్సాహపు మాటలువిని మోయలేని బరువులు, చెయ్యలేని ఖర్చులు పైన పెట్టుకోవద్దు పుణ్యకార్యాలు నెరవేరుతవి సత్పురుషుల మైత్రి లభిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో కొంతవరకు తృప్తికరంగానే ఉంటుంది. 2, 3 లలో సుఖభోగాలకై ధనవ్యయం, సంచారం, అసౌఖ్యం.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఇతరుల వాగ్దానాలనే పూర్తిగానమ్మి భారమైన పనులేవీ ప్రారంభించవద్దు నిరుపయోగమైన పనులకు అధికంగా ధనవ్యయం చేసేసందర్భాలు యేర్పడుతవి కాని మీరు మీ బుద్ధిని ఉపయోగించి ఆలోచించుకొంటే చాలా లాభకరం. మీ శత్రువులు చాటున తెలియకుండా మిమ్ములను రెచ్చగొట్టి కలహాలకు, ఖర్చులకు లాగటానికి చూస్తారు. మీరు సహనంతో చల్లగా కూర్చుంటే వారి ప్రయత్నాలు నిరర్థకంగానే పోతవి వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధికోసం మీరుచేసే ప్రయత్నాలు ప్రస్తుతం ఫలించటం కష్టం. అయితే, కొద్ది వారాలలో మీకు అనుకూలత తప్పక కలుగుతుంది. ప్రయాణ ప్రయత్నాలు ప్రస్తుతం నిలిచిపోయే సూచనఉంది భార్యకు కొద్ది అనారోగ్యం చేసి త్వరగానే నెమ్మదిపడుతుంది శుభ,పుణ్య కార్యాల విషయంలో చికాకులు లేకనా పనులు నెరవేరిపోతవి స్థిరాస్తి ఏగిరా కొనే ప్రయత్నాలు అనుకూలంగా కనబడుతవి 6, 6 లలో అనారోగ్యం, నీచులతో కలహాలు, ధనవ్యయం, శ్రమ.

కన్య [ఉత్తర 2, 3, 4 పా; హస్త, చిత్త, 1,2 పా.]

ఈ వారం దేహారోగ్యం అంతగా బాగుండదు దానిఫలితంగానే మనస్సు కూడా స్థిమితంగా ఉండదు చిలకడలయిన ఆలోచనలు రావు ఎప్పుడూ సంసారపు యిబ్బందులగురించీ, వృత్తిలో ఏర్పడిన చిక్కులగురించి, అంచనాను మించి అవుతూఉన్న ఖర్చులగురించీ, చింత ఎక్కువ అవుతుంది. దీనికి తగినట్లు భార్య ఆరోగ్యంకూడా సరిగా ఉండదు. వృత్తి, వ్యాపారాలలో యేవిధమయిన భంగము రాదుకాని, శత్రు[illegible]హాలు, శక్తి మిగిలినశ్రమ యెక్కువఅవుతవి ప్రయాణాలు అధికంగా చేస్తారు; అయితే వాటివల్ల ఎంతవరకు ప్రయోజనం ఆశించవచ్చనే విషయం సంశయమే కొన్నిసందర్భాలలో తక్కువస్థితి పురుషులు మీకు సహాయంచేస్తారు అయితే, ముందుగా, మీపైన వినుక్కొని కోపగించుకొంటారు అది కేవలం మీమీద అభిమానమేకాని, ద్వేషంకాదు. కోర్టు కచేరీలలో పరాజయం పొందుతామోనని భయపడతగిన పరిస్థితులున్నవి 4, 5 లలో శ్రీమంతగిన ప్రయోజనం ఉండదు, తీరని ఆలోచనలు.

తుల [చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

ఈవారం గతవారంకన్నా కొంతబాగుంటుంది. అంతే. ధనాదాయం కొద్దిగా పెరిగినట్లు కనబడవచ్చుకాని, దానికి మించిన ఖర్చులు వచ్చి పడుతవి. ప్రయాణాలు అధికంగా చేస్తారు వృత్తి, వ్యాపారాలలో వృద్ధాశ్రమ యెక్కువ అధికారుల మూలంగా కొంత సహాయం లభిస్తుంది. శుభ, పుణ్య కార్యాలు అనుకొన్నట్టు జరుగుతవి బంధుమిత్రులు అధికంగా మీ యింటికివస్తారు. కాని, మీ మనసుకు శాంతి ఉండదు. అందుకు కారణం, యితరులు మిమ్ములను యింకా యింకా ఒత్తిడి చేసి, మీ వల్ల సహాయం పొందిన్నీ అసంతృప్తి కనబరచటమే జూదం, రేసువంటి పనులలో దిగితే లాభంగాదు యితరులతో భాగస్తులుగాచేరి క్రొత్త వృత్తులు ఆరంభించటానికి అనుకూలంగా ఉంటుంది 2,3, లలో సంచారం; శుభసంతోష కార్యాలు; అధిక వ్యయం.

వృశ్చికం [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ.]

కంటిముందర అనేక ఆశాకాంతులు కనబడుతవి; కాని, వెంటనే చేతికి అందిరావు. అయితే, అంతమాత్రంచేత నిరాశచెందవలసిన అవసరంలేదు. క్రమక్రమంగా రాబోయే కొన్ని వారాలలో విశేషమయిన అనుకూలత కనబడుతుంది. మీరు ఎదిమందిలో మంచి పేరుప్రతిష్ఠలు పొందుతారు మీరు శుభ, పుణ్యకార్యాలు తృప్తికరంగా నెరవేరుస్తారు ప్రయాణాలు చెయ్యవలసిన అవసరాలు కనబడుతవికాని, ఆ ప్రయాణాలు సాగటం అసంభవం అదవాచేసినా, యిబ్బందులు యెక్కువ, చోరభయం అత్యుష్ణంవల్ల ఆరోగ్యం బాగుండదు, దగ్గు మొదలయిన బాధలు కనబడుతవి కోర్టు కచేరీలలోని పనులు ఎటూతేలవు ఆడంబరాలకై వ్యయ మెక్కువ పండితులపైకిటిలుగుతుంది మధ్యవర్తిత్వం, వ్యవహారపరిష్కారం చేస్తారు 2, 3 లలో విద్యా, వినోద కాలక్షేపం, తిరుగుట, విలాసములకై ఖర్చులు.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రస్తుత సమయమంతా, వివాదాలతో, వ్యవహారాలతో గడుస్తుందేమోనవిపిస్తున్నది. ప్రతి విషయంలోనూ పట్టుదల పెరుగుతుంది. మీ మనస్సులో ఉన్న విషయాన్ని ధైర్యంగా పైకి చెబుతారు శత్రువృద్ధి ఉంటుంది అయితే. ఏ విధమైన హాని కాని ఉండదు. ధనాదాయం కొన్ని సమయాలలో శూన్యంగా కనబడుతుంది. కొన్ని సమయాలలో అత్యధికం వేసేటంత యెక్కువగా ఉంటుంది. కాని, మీ చేతిలో కొంచెం కూడ[illegible]మయినా నిలవదు. ఆదాయంకన్నా ముందు ఖర్చులు సిద్ధమవుతవి కొత్త. వ్యాపార వృత్తులు ప్రారంభించటానికి కాలం అనుకూలంగా ఉంది కోర్టు కచేరీలలో యీవారమే ఒక నిర్ణయం కాకపోయినా, వ్యవహారం అనుకూలమవుతుందనే సూచనలు కనబడుతవి. దేహారోగ్యం బాగుండదు. 4, 5 లలో సంసారంలో అనారోగ్యం; ఖర్చు లెక్కువ; అన్ని పనులలోనూ విఘ్నాలు

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

మనస్సుకు అశాంతి యెక్కువ. ఏ పని తలపెట్టినా శీఘ్రంగా నెరవేరదు మీరు న్యాయంగా మాట్లాడవచ్చుకాని, అది యితరులకు వికటంగా కనబడుతుంది; అది కేవలం ప్రస్తుతగ్రహదోషమే వృత్తి ఉద్యోగాలలో పట్టుంబని ఎదురుచూచిన మంచిమార్పు రాదు. పైవారితో కలహాలు వస్తవి దూర పయాణాలుచేస్తారు దేహసౌఖ్యం కొంచెమైనా ఉండదు, పిల్లల అనారోగ్యంకోసం ధనవ్యయంచేస్తారు ధనాదాయం విశేషంగా ఉండదు గురు, పండిత జనుల సహవాసంతో కాలం గడుస్తుంది. శుభకార్యాలు ప్రారంభిస్తారు కాని చురుకుగా ముందుకు సాగే అవకాశం తక్కువ. కోర్టు వ్యవహారాలు అనుకూలం అయ్యే సూచనలు లేవు స్పెక్యులేషను వ్యాపారంలో దిగటం యీవారం బొత్తిగా మంచిదికాదు. 4, 6 లలో వివాహాదికార్యాలలో పాల్గొంటారు. వస్త్రాలంకారాదిప్రాప్తి. స్థిరాస్తి లభించే సూచనలు

కుంభం [ధనిష్ఠ 3, 4 పా; శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మిత్రులమధ్య పట్టుదలలు పెరుగుతవి ప్రారంభించిన పనులు ముందుకు పోవటం కష్టం. కొందరు మీకు సహాయంచేయడానికి పూనుకొంటారు కాని, గ్రహవైపరీత్యంవల్ల సహాయం చేయలేరు వృత్తి గౌరవాదుల విషయంలోకూడా అంత తృప్తికరంగా ఉండదు. ప్రయాణం చేస్తారు. కాని ధనవ్యయం అమితం. స్థిరాస్తి, విలువగల వస్తువులు మొదలయినవి కొనడానికి అవకాశాలు వస్తవి ఆకస్మాత్తుగా పుణ్యకార్యాలు, శుభకార్యాలు నెరవేరే సూచన ఉంది. వంచన స్వభావంగల మిత్రులు దగ్గర చేరుతారు జాగ్రత్తగా ఉండండి. అధికారులవద్ద ఉన్న పనులు మనసుకు బాధ కలిగిస్తవి కాని అనుకూలించవు కుటుంబపరిస్థితులు ఇంపుగ ఉండవు 6,7 లలో పిల్లల ఆరోగ్యం బాగుండదు. వివాహాది శుభకార్యాలలో కాలం గడుస్తుంది.

మీనం [పూర్వాభాద్ర 4 పా; ఉత్తరాభాద్ర రేవతి.]

ఈ వారం విశేష శుభయోగదాయకమయినదిగా కనబడదు కాని శ్రమలోను, కలహాలలోను కొన్ని పనులు సాధిస్తారని కనబడుతున్నది. బంధుమిత్రులతో విరోధాలు పెరుగుతవి దేహసౌఖ్యం కొంచెమైనా ఉండదు అన్నివైపుల అశుభవార్తలు. ప్రోత్సాహకరమైన వార్తలు వినబడుతవి కాని ఏదీ చేతికిరాదు బహుశా ఒకరు ప్రయాణం చెయ్యవలసివస్తుంది వృత్తి, ఉద్యోగాలలో మార్పులు రాగల అవకాశం కనబడుతుంది అధికారులతో కలహాలు. కోర్టు కచేరీలలో ప్రతికూల లక్షణాలు కనబడుతవి. అధికమయిన ఖర్చులు వచ్చిపడి మీ మనస్సు మరీ బేజారుగా ఉంటుంది. కాని, ధైర్యంతో ఉండండి. దేవుడు ఆదాయం ఖర్చులకు తగినట్లు చూపుతాడు. కొందరు పడి సాహసకార్యాలకు దిగవద్దు అప్పులు తేవద్దు రేసు స్పెక్యులేషన్ లాభించవు 6, 7 లలో శుభ వాతావరణం. విద్వాంసుల పరిచయం, కార్యసిద్ధి.

—పోటూరి సుబ్బరాయ శాస్త్రి.

ప్రకటన

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్‌వారి ఎస్. ఎస్. ఎంగ్లిస్తాన్

1947 ఫిబ్రవరి 12 వ తేదీ ప్రాంతాల విశాఖపట్టణం రేవులో బయలుదేరి రంగూను వెళ్లుతుంది దానిలో ఫస్ట్‌క్లాస్, సెకండ్‌క్లాస్, డెక్ ప్యాసింజర్లు ప్రయాణంచేయడానికి వసతి పాయం వున్నది.

ప్రయాణం చేయదలచుకున్నవారు విశాఖపట్టణంలో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ వద్ద పరీక్షకు హాజరు కావాలి. ఆయన ప్రయాణానికి ఆయన అనుమతి యిచ్చినవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వబడునవి.

ప్రయాణ ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేకుండా
ఫస్టుక్లాస్	రు 188/-	రు 160/-
సెకండ్ క్లాస్	రు 126/-	రు. 112/-
డెక్	—	రు 28/-

ఇతర వివరాలకు, ఏర్పాట్లకు ఈ దిగువ అడ్రసుకు వెంటనే వ్రాయండి.

మెసర్స్ ఎ వి. భానోజీరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,

ఏజెంట్స్: ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్,

వియర్ హార్బర్ మెయిన్‌గేట్, విశాఖపట్టణం.

ఆంధ్రా రహట్

60' అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును

* బలిష్ఠమైన పనిముట్లు
* హెచ్చు మన్నిక
* తక్కువ సవితనము
* ఎప్పుడేని సడక
* సరసమైన ధర



నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడు మోటల నీరు కడునులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:

డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు బెజవాడ

పోల్ ఏజంట్లు:

ఆంధ్రా యింజనీరింగ్ కంపెనీ

ఇంజనీర్సు - - - - బెజవాడ

ఏజెంట్లు: జి. సుబ్బరాజు,

మేనేజరు, వై. యమ్. అండ్ సన్సు, పార్కురోడ్డు, బెజవాడ.

రక్తమును వృద్ధిచేయుటకు అమోఘమైన

రసాయనము

జండువారి

హెమోపెరన్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, అయము, కాల్షియం, గ్లిసరోఫాస్ఫేట్సు, మాల్టు గలవు. రుచికరమైనది.

దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని, నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

ఆంధ్రదేశమునందు మా జండు ఏజంట్లవద్ద దొరుకును. లేనియెడల క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ధర 2 ఔన్సు బుడ్డి రు. 2-0-0.

దామోదర్ అండ్ కంపెని

113, నైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.

జండుమందులు జండు ఏజంట్లవద్దనే కొనవలెను

ZANDU

శ్రీ కృష్ణాశ్రమం హరిజన
ఇన్‌డస్ట్రియల్ స్కూలు, గుంటూరు

1. ధాన్యము, ముడిబియ్యముగా విసరు చేతి మిషన్లు విక్రయించుచున్నాము. మిషన్ 1కి ఆశ్రమం డిలివరి ధర రు 250-0-0.

2. స్టీల్ ట్రంకులు సైజులు వారిగా తయారుచేసి కంట్రోలు ధరలకు హోలుసేలుగా అమ్మబడుచున్నవి.

3. చేతితో తయారైన కాగితములను విక్రయించుచున్నాము.

మద్ది వెంకటరంగయ్య,
మేనేజింగు ట్రస్టీ.

గుర్రంమార్కు అమృతాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్య దాయక ఔషధి

కృష్ణా, గుంటూరు ప. గోదావరి జిల్లాలకు
సోల్-ఏజంట్లు :
బియోకాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ.

ది రాయలసీమ బ్యాంక్
లిమిటెడ్
హెడ్ ఆఫీసు : బళ్లారి

ఈ బ్యాంకు ఇప్పుడు ఏడాదికి 3 పర్సెంటుచొప్పున మూడునెలలకు, అంతకన్న ఎక్కువ కాలపరిమితికి సీజన్ డిపోజిట్లు తీసుకుంటారు. 30-6-1947 వరకే వాటి కాలపరిమితి పూర్తి కాగలదు.

బళ్లారి,) బి. వి. శేషగిరిరావు,
[illegible]-1-47) బి. కామ్, సెక్రెటరీ.

మదరాస్ శాండల్ ఆయింట్‌మెంట్
చర్మరోగ నివారిణి
ఏజంటు: పి. జి. ఎస్. వాసన్
4, బందరువీధి, మద్రాసు.

నకిలు వాటినిచూచి మోసపోకండి
మైక్రా ఆయుర్వేదిక్
ఇంజక్షన్సునె వాడండి
ఆయుర్వేదిక ఇంజక్షన్సును కనిపెట్టి తయారుచేయునది వీరొక్కరే.
జి. ఏ. మిశ్ర ఆయుర్వేదిక్ ఫార్మసీ
(రిజిష్టర్డ్) ఝాన్సి, (యు. పి.)
ఆంధ్ర, దత్తమండలాలకు సోల్ ఏజంట్లు.
శ్రీమదన్‌మోహన్ ఆయుర్వేద
వైద్యశాల, గుంటూరు

MISSED MENSES
Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs 5- & Extra-Special Rs. 8-. (V.P. As 12)
Mrs. P. DEVEL, L.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist HARRY & SON
93, China Bazar Rd., MADRAS.

నెరిసిన వెంట్రుకల ఔషధము
రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగునుమార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును. గుణంకానిచో డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2/- మధ్యతరమైయుండిన రూ. 3-8-0 పూర్తిగా యుండిన రూ. 5/-.
గమనింపు.—ఇది మెదడుకు కంటికి మంచి పోషణనిచ్చు ఔషధము
S. S. GUPTA PHARMACY
(AD) GOLBAGICHA P.O., GAYA.

జర్మనీలో నేతాజీ సుభాస్ చంద్రబోస్

హిట్లర్‌తో ఇంటర్‌వ్యూ వివరాలు

రచన
ప్రమోద్‌సేన్ గుప్త

ప్రమాదభూయిష్టమైన దీర్ఘప్రయాణం సలిపి, ప్రకటకు నేతాజీ ఇంతిరష్యనులకూ జర్మనులకూ యుద్ధం ప్రారంభమయే సమయానికి కొంచెం ముందుగా జర్మనీ చేరారు. తన ఆరోగ్యం కోలుకొనేనిమిత్తం కొద్ది మాసాలపాటు అతడొక ఆరోగ్యాశ్రమంలో గడపవలసి వచ్చింది.

ఈ సమయంలో నేను దక్షిణ ఫ్రాన్సులో మరి కొందరు విద్యార్థులతో పాటు "టూలౌస్" విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నాను. మేమందరం పారిస్‌నుంచి పారిపోయివచ్చిన కాందిశీకులమే. నేతాజీ భారతదేశం విడిచిపెట్టినప్పటినుంచి ఆయనను గురించి మేము అనేక విధములైన వదంతులను వింటూ వచ్చాము. జపాన్‌కు పారిపోవాలని ప్రయత్నిస్తూవుండగా, విమానప్రమాదం వల్ల సుభాస్‌చంద్ర బోస్ మరణించాడని ఒక రాయిటర్ వార్త అన్ని ఫ్రెంచి వార్తాపత్రికలలోను ప్రకటించబడింది. కాని, అనతికాలంలోనే నేతాజీ మారువేషంతో జర్మనీలోనే వున్నాడని నేనొక స్విస్ పత్రికలో చదివాను. తలా తోకాలేని ఇటువంటి పరస్పరవిరుద్ధమైనవార్తలు టూలౌస్‌లోవున్న మా చిన్న భారతీయ వర్గానికి విచిత్రంగాను, దురవగాహంగాను వుండి ఆందోళన కలిగించేవి.

యుద్ధం సాగుతూవుండగా జర్మనీలో నేతాజీ చర్యలనుగురించి మళ్లీ అనేకరకాల విచిత్రవార్తలు వినబడడం ప్రారంభించాయి. కొన్ని విషయాలను గురించి భారతీయులతో చర్చించేనిమిత్తం నేతాజీ పారిస్ వచ్చాడనికూడా నేను విన్నాను. పిమ్మట 1942 జూన్ ప్రాంతంలో నా సన్నిహిత భారతీయ మిత్రులలో కొందరు ఫ్రాన్సు దేశం నుంచి అదృశ్యులై పోయారని నాకు తెలిసింది. నాకేమీ అర్థం కాలేదు. కట్టుదిట్టంగా దిగ్బంధం చెయ్యబడిన ఫ్రాన్సుదేశంనుంచి వీరు ఎలా తప్పించుకొని పోగలిగారు? లేక వీరు బెర్లిన్‌దారి పట్టారా?

నూతన పరిస్థితి

ఏ జులైకే నేం. కొద్దిరోజులలో నాకు జరుగుతున్న సంగతంతా తెలిసింది. ఇదివరలో "హిందుస్థాన్ స్టాండర్డ్" పత్రికకు పారిస్‌విలేఖరిగా వుండి పేరుబడసిన నా మిత్రుడు డాక్టర్ జె. కె. బెనర్జీ, తను వస్తున్నట్టు నాకు ముందు తెలియజెయ్యకుండానే ఒకనాటి ఉదయం నాదగ్గరకు వచ్చాడు. మేమిద్దరం ఒక ఫలహారశాలకు వెళ్ళి ప్రశాంతంగా వున్న ఒకమూల కూర్చున్నాం. అప్పుడు బెనర్జీ, భారతదేశాన్ని స్వతంత్రజాతిగా గుర్తించవలసిన ఆగత్యాన్ని గురించి జర్మన్ అధికారులతో వాదించి, వారిని ఒప్పించడానికి నేతాజీ పడిన శ్రమ, చూపినపట్టుదల, ఒక భారత జాతీయసైన్యాన్ని నిర్మించడానికి ఆయన తయారుచేసిన ప్రణాళిక, జరుగుతున్నకృషి మొదలైనవన్నీ నాకు కథగా చెప్పాడు. తరవాత నాతో కొన్ని విషయాలు చర్చించేనిమిత్తం నన్ను బెర్లిన్‌కు తీసుకురావలసిందని నేతాజీ నాకు కూడా రానూ పోనూ టిక్కెట్లు ఇచ్చి తనను పంపించాడని, నేతాజీతో చర్చించిన పిమ్మట ఆయన అభిప్రాయాలతో నేను ఏకీభవించక ఆయనకు సహాయం చెయ్యడానికి నా కిష్టంలేకపోతే, వెంటనే నేను వచ్చివెయ్యడాని కెట్టి అభ్యంతరంవుండదని బెనర్జీ నాకు తెలియజేశాడు. ఈ సమస్యనుగురించి మేము మూడురోజులు చర్చించాం.

నా జీవితంలో నేనొక గొప్ప రాజకీయ విషమ ఘట్టాన్ని ఎదుర్కోవలసివచ్చింది. నేను మొదటి నుంచి తీవ్రమైన ఫాసిస్టు వ్యతిరేకవాదిని. అందుచేత, యుద్ధమధ్యంలో నాజీ జర్మనీలో ప్రవేశించడానికి నాకు మనస్కరించడంలేదు. అయితే, యుద్ధంవల్ల ఒక కొత్త పరిస్థితి యేర్పడి, భారతదేశ దాస్యవిమోచనంకోసం పోరాడడాని కొక అద్భుతమైన అవకాశం లభించింది. నేను సాధకబాధకాలన్నీ బాగా ఆలోచించుకొని చివరకు బెర్లిన్ వెళ్లి నేతాజీని సందర్శించడానికి నిశ్చయించుకొన్నాను.

నేను జర్మన్ రాజధాని బెర్లిన్ చేరినవెంటనే నేతాజీతో చాలాసేపు చర్చించాను. నేతాజీ బెర్లిన్‌లోని సోఫీన్ స్ట్రాసీ అనే వీధిలో ఒక బంగాళాలో నివసిస్తున్నాడు. నేతాజీవాదనతో నేను పూర్తిగా సంతృప్తిచెంది ఆయన ఏర్పరుస్తున్న సంస్థలో చేరడానికి వెంటనే అంగీకరించాను.

ఆజాద్ హింద్ సంఘాన్ని స్థాపించడంకోసం నేతాజీ ఎంత శ్రమపడ్డాడో, ఎన్నికష్టాల నెదుర్కొన్నాడో, ఎంత రాజకీయచతురత, ఓరిమి ప్రదర్శించాడో నాకు తరవాత తెలిసింది.

ఆరోగ్యాశ్రమంనుంచి బెర్లిన్ రాగానే నేతాజీ, జర్మన్ విదేశాంగ కార్యాలయంవారితో భారతీయ విప్లవోద్యమానికి విదేశాలలోనుంచి దోహదంచేసే ఒక భారతీయసంస్థను జర్మనీలో స్థాపించే నిమిత్తం సంప్రదింపులు ప్రారంభించాడు. సుభాస్‌బోస్ నాయకత్వంక్రింద బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా ఒక స్వతంత్ర భారతీయసంస్థను స్థాపించడానికి విదేశాంగ కార్యాలయంలో కొంతమంది నాజీ ప్రముఖులు మొదట అంగీకరించలేదు. భారతదేశంతరఫున బ్రిటన్‌తో యుద్ధంచెయ్యడం వీరి కిష్టంలేదు. నాజీలలో అగ్రనాయకులలో కొంతమంది మొదటినుంచి బ్రిటన్‌తో సంధి చేసుకోవాలనే చూస్తూ వచ్చారు. కాని చివరకు అది సాగలేదు.

బ్రిటన్‌ను అభిమానించే యీ జర్మన్‌వర్గం వారు తమ విదేశాంగ కార్యాలయం ఆధ్వర్యం క్రింద ప్రత్యేక భారతీయశాఖ నొకదానిని నెలకొల్పి నేతాజీని తమ స్వప్రయోజనంకోసం వినియోగించుకోవాలని ఉద్దేశించారు. కొంతమంది జర్మన్ సైనికవాదులు ముందు బ్రిటన్‌ను వోడించి పిమ్మట భారతదేశాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆశించడంచేత, వారు సుభాస్‌చంద్ర బోస్ నాయకత్వంక్రింద ఒక స్వతంత్ర భారతీయసంస్థ స్థాపనకు అంగీకరించలేదు.

నేతాజీ ఊహలు

కాని, ఒక పరరాజ్యం తన నౌక సాధనంగా వినియోగించుకోడానికి అంగీకరించే వ్యక్తి ఎంతమాత్రం కాడు నేతాజీ. అందుచేత ఆయన, భారతదేశాన్ని స్వతంత్ర జాతిగా గుర్తించి, కేవలం భారతీయులచేత నిర్వహించబడే, ఒక స్వతంత్ర భారతీయసంస్థను స్థాపించుకోడానికి ముందు అంగీకరిస్తే తప్ప, తాను జర్మన్ ప్రభుత్వంతో సహకారం చెయ్యజాలనని వారికి స్పష్టగా చెప్పాడు.

అదృష్టవశాత్తు, కెప్లర్, డాక్టర్ వాన్ ట్రాట్ మొదలైన విదేశాంగ కార్యాలయంలోని అగ్రనాయకులు కొందరు నేతాజీ అభిప్రాయాలతో ఏకీభవించి, ఆయనకు తగిన ప్రోత్సాహం ఇచ్చారు. అనేకమంది జర్మనులలాగే కెప్లర్‌కుకూడా భారతదేశమంటే ఒక అనిర్వచనీయమైన భక్తి, గౌరవం వున్నవి. అతనికి భారతదేశ స్వాతంత్ర్యోద్యమంపట్ల మంచి విశ్వాసం కుదిరింది. అతడే నేతాజీకి రిబ్బన్‌ట్రాప్‌తోను, హిట్లర్‌తోను పరిచయంచేశాడు.

దీర్ఘంగా సంప్రదింపులు జరిగిన పిమ్మట నేతాజీ విజయంపొందాడు. 1942 మార్చిలో బెర్లిన్ నగరంలో స్వతంత్ర

(మిగతా 8 వ పేజీలో)

★★ ఆజాద్ హింద్ పార్టీ

నేతాజీ లక్ష్యాల పరిపూర్తి పరమావధిగా కొత్త రాజకీయపక్ష సంస్థాపన

నేతాజీ లక్ష్యాలను సాధించేందుకై, ఆయన దిగవిడిచిపోయిన కార్యక్రమాన్ని కొనసాగించడమే ప్రధానలక్ష్యంగా "ఆజాద్ హింద్ పార్టీ" అనే పేరుతో ఒక అఖిలభారత పార్టీని స్థాపించడానికి శ్రీ శరత్‌చంద్రబోసు ప్రయత్నిస్తున్నారు.

జనవరి 27 వ తేదీన బెలగాచియా విల్లాలో (ఉత్తరకలకత్తా) ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రతినిధులు, అందుకు సంబంధించిన తదితర దళాల ప్రతినిధులు సమావేశమైనారు. ఈ సందర్భంలో "ఆజాద్ హింద్‌పార్టీ" స్థాపనకు శ్రీ శరత్‌చంద్ర బోస్ కొన్ని నిర్దిష్ట సూచనలు ప్రతిపాదించారు.

ఇట్టి పార్టీని స్థాపించేందుకై అవసరమైన ప్రాథమిక కార్యక్రమాన్ని శ్రీ శరత్ బోసు కొనసాగిస్తున్నారు.

జనవరి 27 వ తేదీనాటి సమావేశంలో ఉపన్యసిస్తూ, "ఆజాద్ హింద్ పార్టీ" వంటి పార్టీయే భారతదేశంలో హిందూ-ముస్లిం సమైక్యతను సాధించగలదని శ్రీ శరత్‌బోసు ఉద్ఘాటించారు.

ఆజాద్ హింద్ పార్టీ లక్ష్యాలు ఈ క్రింది విధంగా వివరింపబడినవి :—

(1) భారత సంపూర్ణ స్వాతంత్ర్యం, సర్వస్వతంత్ర భారతవర్షంలో సోషలిస్టు ప్రజాస్వామిక రాజ్య సంస్థాపన ఆజాద్ హింద్ పార్టీ ప్రధాన లక్ష్యం.

(2) ఈ లక్ష్య సాధనకై భారతదేశంనుంచి సంపూర్ణంగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని, బ్రిటిష్ ప్రాబల్యాన్ని, బ్రిటన్ ప్రయోజనాలను తొలగించడానికి, బ్రిటిష్ ఇంపీరియలిజమ్‌పై అంతిమ స్వాతంత్ర్య సమరాన్ని సాగించడానికై భారత ప్రజానీకాన్ని ఆయత్తపరచడానికి ఆజాద్ హింద్ పార్టీ కృషిచేస్తుంది.

(3) నేతాజీ సుభాస్‌చంద్ర బోస్ లక్ష్యాలను బేషరతుగా ఈ పార్టీ ఆమోదిస్తూ, రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలో ఆయన విడిచిపెట్టిన కార్యక్రమాన్ని కొనసాగించడమే ప్రధాన కర్తవ్యంగా కార్యక్రమాన్ని సాగిస్తుంది.

(4) స్వతంత్ర భారతవర్షంలో కాయకష్టంతో వ్యవసాయం చేసేవారికి భూమిపై ఆధిపత్యం వుండాలని ఆజాద్ హింద్ పార్టీ విశ్వసిస్తున్నది. ఏ రూపంలోనైనా భూస్వామ్య విధానం వుండరాదని, గ్రామస్థులకు ఋణభారం పూర్తిగా తొలగించబడాలని దీని ఆశయం.

(5) దేశసౌభాగ్యం ఇనుమడించి, జీవన ప్రమాణం వృద్ధిపొందేందుకై సహకారపద్ధతులపై, శాస్త్రీయంగా వ్యవసాయం వృద్ధిపొందడానికి ఈ పార్టీ ప్రోత్సాహ మిస్తుంది.

(6) ప్రజా శ్రేయస్సుకై దేశంలోని అన్ని కీలక పరిశ్రమలను జాతీయంచేసి, ప్రజల వినియోగంకోసమే ఒక నిర్ణీత ప్రణాళికప్రకారం, ఆ పరిశ్రమలన్నిండిని ప్రభుత్వమే నిర్వహించాలి.

(7) దేశమంతటా విస్తృత శక్తి సరఫరాచేసే ప్రాతిపదికపై సోషలిస్టు పారిశ్రామికాభివృద్ధి విధానాన్ని అమలుజరపడమే ముందుగా స్వతంత్ర భారతవర్షం ప్రధాన కర్తవ్యమని ఈ పార్టీ విశ్వసిస్తున్నది. త్వరితంగా, సోషలిస్టువిధానంపై పారిశ్రామికాభివృద్ధికి కృషి చెయ్యడంవల్ల ప్రజల జీవన ప్రమాణం వృద్ధిపొందడమేగాక, దేశరక్షణ శక్తి కూడా వృద్ధిగాంచగలదు.

(8) బ్రిటిష్ ఇంపీరియలిజమ్‌పై భారత ప్రజానీకం సాగించిన [illegible] పోరాటంలో [illegible] విజయం పొందిన తరువాత స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని నిర్మించడంలోను భారతప్రజలకు నాయకత్వం వహించి, వారిని ఈ పార్టీ నడిపిస్తుంది.

(9) బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా పతనమైపోయి, భారతప్రజలు సంపూర్ణంగా స్వతంత్రులైన పిదప, అప్పుడు ప్రజల అభిమతాన్ని పోషిస్తు రిపబ్లిక్ యూనియన్ సంస్థాపించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై పడుతుంది.

(10) స్వతంత్రభాష, సంస్కృతులనుబట్టి, ఒక్కొక్కవర్గంగా వుండగల ప్రాంతాలకు సంపూర్ణ స్వేచ్ఛ, సర్వస్వతంత్రం, పురోభివృద్ధి లభించుకొనడానికి పూర్తిస్వాతంత్ర్యం వుండాలని. ఈ పురోభివృద్ధిని లక్షించుకొనడంలో యూనియన్ ప్రభుత్వంగాని మరొకరుగాని ఎట్టి అవరోధమూ కల్పించడానికి వీలులేదని ఈ పార్టీ విశ్వసిస్తున్నది.

(11) రోమన్‌లిపితో సర్వసాధారణమైన హిందూస్థానీ జాతీయభాషగా అంగీకరింపబడాలని. భాషా ప్రయుక్త రాష్ట్రాల మధ్య ఈ జాతీయభాష సమైక్యతను సాధించగలదని ఆశిస్తున్నది

(12) దేశం ఆర్థికంగా పురోభివృద్ధి పొందడానికై కేంద్ర పునర్నిర్మాణ విచారణసంఘాన్ని యూనియన్ ప్రభుత్వం స్థాపించాలని, ఇది 20 ఏండ్లలోగా దేశాన్ని పారిశ్రామికంగా మార్చి, అభివృద్ధికర మార్గంలో నడిపించడానికి ప్రణాళిక తయారుచేయాలని కోరుతున్నది.

(13) స్త్రీ పురుషులమధ్య సమాన హక్కులుండాలని, సాంఘిక, సాంస్కృతిక, ప్రజా జీవిత రంగాలలో కృషి చేయడానికి భారత స్త్రీలకు [illegible] ఈపార్టీ ఆశయం.

(14) సర్వస్వతంత్ర భారతవర్షంలో మత స్వాతంత్ర్యం గ్యారంటీ చేయబడాలని ఆశిస్తున్నది

(15) 40 ఏండ్ల వయస్సు వచ్చేవరకు భారతీయ యువకులందరు సైనికశిక్షణ పొందాలని ప్రభుత్వం నిర్బంధించాలని [illegible] అమలుజరపాలని [illegible]

(16) అన్ని వర్గాలవారికి ఉచితనిర్బంధ విద్యావిధానం, యూనివర్సిటీలలోకూడా, అమలుజరపాలని ఆశిస్తున్నది.

(17) సంఘానికి తాను చేస్తున్న సేవకు ప్రత్యామ్నాయంగా తినడానికి ఆహారాన్ని, ధరించుకొనడానికి వెలవును, ప్రభుత్వాన్ని అర్థించడానికి స్వతంత్ర భారతవర్షంలో అన్నివర్గాలకు హక్కు వుండాలి.

(18) నేతాజీ నిర్మించిన పతాకాన్నే సొంత పతాకగా ఈ ఆజాద్‌హింద్ పార్టీ స్వీకరిస్తుంది.

డాక్టర్ హోమ్స్ ఇండియా పర్యటనం

అమెరికాలో గాంధిజీ స్నేహితుడు

న్యూయార్క్, జనవరి 28 —

వాటుమల్ ఫౌండేషన్‌వారు నియమించగా, భారతీయ విశ్వవిద్యాలయాలలో ఉపన్యసించడానికై ఇక్కడనుంచి సెప్టెంబరునెలలో డాక్టర్ జాన్ హైన్స్ హోమ్స్ ఇండియాకు వెళ్లనున్నారు.

ఈయనకు గాంధీజీపట్లగల శ్రద్ధాభక్తులు అపరిమితం. గాంధీజీ సిద్ధాంతాన్ని అమెరికాలో ప్రచారంచేయడానికై ఈయన చాలా కృషి చేశారు.

రాయిటర్ విలేఖరితో ప్రసంగిస్తూ, భారతదేశానికి తాను వెళ్లడం చాలా ఆనందదాయకంగా వున్నదని వివరిస్తూ ఇలా అన్నారు —

"మానవుని ప్రాథమిక హక్కైన స్వాతంత్ర్యంకోసం కృషిచేస్తున్న భారత ప్రజానీకాన్ని తెలుసుకొనే అవకాశం నాకు దొరికినందుకు సంతోషిస్తున్నాను. మానవ ప్రపంచంలో ఏ విశ్వాసాను మనం అవలంబిస్తున్నామో, ఆస్ట్రేలియా అమెరికా, భారత దేశాలు అత్యంత సన్నిహితమైనవని నా అభిప్రాయం. ప్రాక్ పశ్చిమ ఖండాలు ఒకటి నొకటి అవగతం చేసుకొని, విశ్వశాంతికి పరస్పరసహకారంతో కృషిచేయడానికై నేనేమైనా సహాయం చేయగలిగితే, చాలా ఆనందిస్తాను"

మద్రాసు, జనవరి 28 —

మద్రాసు [illegible] ప్రభుత్వంవారి పునర్నిర్మాణ ప్రణాళిక జనవరి 27 వ తేదీనుంచి, తిరుచునాపల్లి, తంజావూరు, మలబారు, కోయంబత్తూరు జిల్లాలలో అమలులోకి వచ్చింది.

ఆరోగ్యానికి రాజమార్గం
Mepacrine-Boots
మలేరియాను నివారిస్తుంది

ప్రతి సంవత్సరం మలేరియావల్ల లక్షలకొలది కుటుంబాలకు దుర్భరదారిద్ర్యం, దుఃఖం, అనారోగ్యం తప్పడం లేదు. ఈ వ్యాధిస్థితిమూలంగా ఎంతో కార్యభంగం, అవకాశాలు, వృత్తులు చేజారిపోతం సంభవిస్తున్నది.

కాని, ఇప్పుడు మలేరియాను నివారింపవచ్చు.

మలేరియాను నివారించగల అద్భుతమైన కొత్త టేబ్లెట్లనుగురించి మీ వైద్యుని అడిగి తెలుసుకోండి. వాటివెల స్వల్పం. సులభంగా పుచ్చుకోవచ్చు. వాటివల్ల దేహ మనశ్శక్తులకు హాని కలగదు.



వీటినిగురించి మీ వైద్యుని అడగండి
ఇవి పెద్ద కెమిస్టు లందరివద్ద లభిస్తాయి
DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO. LTD NOTTINGHAM ENGLAND

ఒక అపూర్వావకాశం!
చౌకధరగల చేనేతవస్త్రాలు
చౌక దరలు | REGISTERED No. 4446 KAMADHENU | పూచిగలవి
కామధేను ట్రేడ్ మార్క్ స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.
కోటింగ్, షర్టింగ్, దోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.
కామధేను రిజిస్టర్ మార్క్ సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్న మీదటే సరకులను కొనాలి.
వివరాలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE

సేవాదీక్షకు జెనిత్
ది జెనిత్ అస్యూరెన్స్ కంపెని లిమిటెడ్‌లోనే
మీరు భీమా చేయండి
స్థాపితం: 1916 హెడ్ ఆఫీస్: బొంబాయి
జీవితం, అగ్ని, ప్రమాదం, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ భీమా వ్యాపారాలను సాగిస్తున్నది.
వివరాలకు వ్రాయండి : జాన్ జ్ఞానముత్తు, మేనేజర్.
మదరాసు శాఖ
113, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.
ఫోన్ : 2803 గ్రాంస్: జెనిత్‌లైఫ్

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
("ఇండియాలో ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలో అన్నిటికన్న పెద్దది")
స్థాపన—డిసెంబర్, 1911

ఆథరైజ్‌డ్ కాపిటల్	రు. 3,25,00,000	రిజర్వు, ఇతర నిధులు	రు. 2,74,30,600
సబ్‌స్క్రైబ్‌డ్ కాపిటల్	రు. 3,04,39,600	డిపాజిట్ 31/12/45 నాటికి	రు. 1,05,23,64,400
పెయిడ్ అప్ కాపిటల్	రు. 2,51,26,625		

హెడ్ ఆఫీసు—మహాత్మాగాంధీ రోడ్డు, ఫోర్ట్, బొంబాయి.
ఇండియా అంతటా బ్రాంచీలు, పే ఆఫీసులు 320 కి పైగా కలవు.
మేనేజింగ్ డైరెక్టర్—మిస్టర్ హెచ్. సి. కాప్టెన్ జె పి
లండన్ ఏజెంట్లు—మెస్సర్సు, బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్ అండ్ మెస్సర్సు, మిడ్‌ల్యాండ్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్క్ ఏజెంట్లు—ది గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్.
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహిస్తారు. దరఖాస్తు చేసుకుని షరతులను తెలుసుకోవచ్చును.
దక్షిణ ఇండియాలో బ్రాంచీలు—అడోని, అలెప్పీ, ఆర్కాట్, అంబాసముద్రం, బెంగుళూరు, బెజవాడ, కాలికట్, కన్ననూరు, చిదంబరం, చైనాబజారు (మదరాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, ధారాపురం, కోవ్ (త్రోడాపురం), దిండిగల్లు, ఏలూరు, ఎర్నాకుళం, ఈరోడు, గుంటకల్లు, గుంటూరు, కరూరు, కొట్టాయం, కోవిల్‌పట్టి, కుంభకోణం, కర్నూలు, మదరాసు, మధుర, నంద్యాల, పొల్లాచి, క్విలాన్, రాజమండ్రి, రాజపాళయం (రామనాడ్‌జిల్లా), సేలం, శివకాశి, తాడిపత్రి, తంజావూరు, తేని, తిరునెల్వేలి, తిరుప్పూర్, తిరువారూర్, తిరుచిరాపల్లి, తిరుపూరు, టూటికొరిన్, ఒడమల్‌పేట్, విరుదునగర్, వన్ రోడ్, వెల్లూరు, వేలూరు, మంగళూరు, మౌంట్ రోడ్డు (మదరాసు), కాకినాడ, పాలఘాట్, కొల్లూరు.
ఈ బ్యాంకువారి సెక్యూరిటీస్ కంపెనీ, ఎగ్జిక్యూటర్, ట్రస్టీ వ్యవహారాలు నిర్వహిస్తుంది

మొటిమలనుపోనిచ్చి సౌందర్యమునిచ్చును

మెదడుకు చలువదనమునిచ్చి
వెంట్రుకలను మృదువుగాపెంచును

గోదావరి ఏజెన్సీ ప్రాంతంలోని నూగూరు తాలూకాను నైజాం కైంకర్యం చేస్తుందా?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సందర్భాన

ఆంధ్రజాతిలో అప్రమత్తత అవసరం

రచన
శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

పోలవరం ప్రాజెక్టు చూచిరావడానికి వ్యవసాయశాఖామంత్రి శ్రీ కుమారస్వామి రాజా గారు పోలవరం వెళ్ళివచ్చారని ఇటీవల పత్రికలలో ప్రకటింపబడింది.

హైదరాబాదు సంస్థానం వారు మునిగిపోయే తమ ప్రాంతాలలో బొగ్గుగనులు పడే అవకాశాలున్నందున, నష్టపరిహారం ఎక్కువ ఇవ్వాలని కోరారని, నిపుణులచే ఆ ప్రాంతాలను పరిశోధన చేయించి చూడగా, అట్టిఅవకాశాలేమీ లేనట్లు తేలిందని, కనుక ఇపుడు నైజాం నష్టపరిహారాన్ని ద్రవ్యరూపంలో కాక, స్థలరూపంలో కోరుచున్నదని, నూగూరుతాలూకాలో ప్రాంతం నైజాముకు ఇందునిమిత్తమై ఇచ్చుటకు ఏర్పాటులు జరుగుచున్నవని కూడా ఈ వార్తలో వివరింపబడింది.

నైజాంప్రభుత్వం తరపున 1946 లో వ్యాపారరాయబారవర్గం వస్తుసామగ్రి కొనదలచి లండను వెళ్ళినపుడు, బెజవాడ-బందరు రైలుమార్గం కావాలని కోరింది. తర్వాత, కాకినాడ కావలెనన్నదని తెలిసింది. దాన్ని ఆంధ్రులు ప్రతిఘటించారు. ఆ తర్వాత ఇప్పుడు వరంగల్—విశాఖపట్నం రైలుమార్గం నిర్మాణానికై నైజాం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వదంతిగా వుంది. ఆంధ్రులు స్వరాష్ట్రం కావలెనని కోరుతున్న ఈ తరుణంలో ఇది సాధ్యం కాదేమోనని నైజాం కొత్త ఎత్తు వేసి, ఇప్పుడు నూగూరుప్రాంతం కోరుతున్నది.

ఏజన్సీలో భద్రాచలానికి ఇంకా పడమరగా తూర్పుగోదావరి జిల్లాలో ఈ నూగూరు తాలూకా వుంది. ఈ తాలూకా 1906 లో సి. పి నుంచి మదరాసు రాష్ట్రంలో కలిసింది. దీని జనసంఖ్య 3800మందే. అయినా వైశాల్యంమాత్రం 365 చదరపుమైళ్లు. ఇంతేకాదు ముఖ్యంగా యిది కీలక స్థానంలో వుంది. ఈ తాలూకా గోదావరికి ఆనుకొనివుంది. పడమర, దక్షిణ సరిహద్దంతా గోదావరి నదియే, పర్ణశాల ఆలయగ్రామం, ఈ గోదావరికి పడమరగా వరంగల్లు జిల్లావున్నది. ఈ తాలూకాకు ఉత్తరాన, తూర్పుబస్తర్ సంస్థానం వుంది. ఉత్తరాన చాందాజిల్లా వుంది. అంటే, ఈ తాలూకా చాందా జిల్లాకు దక్షిణంగాను, చెన్నరాష్ట్రానికి ఉత్తరంగాను వుంది, నైజాం బస్తరుసంస్థానములను విభజించివేసింది. అందువల్ల, ఈ రెండు సంస్థానాలు కలుపవలెనంటే, ఆనాడు జర్మనీకి డాన్జిగ్ రేవుకు మధ్య పోలెండువున్నట్లే ఇది అటంకంగా వుంది, అంచేత, రేవుపేరుతో పోలెండును హిట్లరు కాజేయ దలంచినట్లు, రామపాదసాగరు పేరుతో దీన్ని నైజాం కాజేయ జూస్తున్నది.

రామపాదసాగర ప్రాజెక్టునిర్మాణానికి నైజాం, అడ్డుతగలడంలో గల అంతరార్థం తనభూమి మునుగుతుందనికాదు. దీనిలో చాలా ఖనిజ సంపద వున్నది: వరంగలు జిల్లాలో ఉత్తరంగా గోదావరి ప్రవహిస్తున్నది. ఈగోదావరికి అడ్డకట్టకట్టి ఆవట విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయించి, ప్రాజెక్టునిర్మించి, గుడ్డలపరిశ్రమ, సిమెంటు, కాగితం, వివిధ వాడకపు వస్తువుల పరిశ్రమలు, వీటితో ఆయుధాగారం తయారుచేయవలెనని, 40 కోట్ల రూపాయల పెట్టుబడితో ఆధునిక మాంచెస్టరు నిర్మిస్తామని నైజాం ప్రభుత్వం ఇటీవల ప్రకటనలు చేసింది, అక్కడ ఆ విధంగా పరిశ్రమలు పెట్టుతానంటే, ఏ ఆంధ్రుడు దిగులుపడడు; సంతోషిస్తాడు కూడా.

కాని, దీని సంతటిని దోస్తుమహమ్మద్, మరి కొందరు మహమ్మదీయ కోటీశ్వరుల హస్తగతం చేసి, బీదజనాన్ని తక్కువ కూలీకింద దోపిడీ చేయవలెనను కుతంత్రంతోను, ఈ పరిశ్రమ, ప్రాజెక్టుల, విద్యుచ్ఛక్తి ఫలితంగావచ్చే చైతన్యాన్ని, హిందూ- మహమ్మదీయ కక్షలపేర అణచవలెనని, అందుకు బలంగా బ్రిటిష్‌సైన్యాన్ని పోషించడానికి, పెట్టుబడుల నిలుపుకొనడానికి ఒడంబడికలు జరిగినవి.

అయితే యీ కుట్రకు ఈనూగూరుతాలూకాకు సంబంధముండనవచ్చు. కాని, నూగూరు తాలూకాకు ఉత్తరం, తూర్పుదిశలలో బస్తరుసంస్థానం వుంది. బస్తరు సంస్థానంలో దక్షిణభాగంలో అధికంగా ఆంధ్రులున్నారు అంతేకాదు. ఈ బస్తరు సంస్థానంలో ఇనుము, రాగి, అల్యూమినం, సీసం, మున్నగు విలువగల ఖనిజసంపదలున్నవి. ఈ సంస్థానంలో ప్రజానీకం ఎక్కువభాగం ఆదిమవాసులు. అభివృద్ధిలేదు. అందుచే ప్రపంచంలో అత్యంత ధనికుడైన నైజాం ఈ ఖనిజసంపద సంతటిని 50 సంవత్సరాలకు గుత్తకు తీసుకున్నాడు. ఈ ఖనిజ సంపదను త్రవ్వించి, యీ అమాయకపు ప్రజానీకాన్ని దోచి, ఆ ముడిపదార్థాలన్నీ తీయించి, కరీంనగరం జిల్లాలోని ఆంధ్రులను వస్తూత్పత్తిలో దోచుకొని, మోసుకొని పోవలెనంటే, ఈ బ్రిటిష్ ఇండియా సరిహద్దు అడ్డంగావుంది అందువలన దీనిని కబళించితే, ఇపుడుచేసే దోపిడీకాక, నైజాం ప్రాంతంలో వి. బస్తరు ప్రాంతంలో వి ప్రజానీకపు కష్టాన్ని దోచుకోవడమే కాకుండా, ఈ నూగూరు తాలూకాలో వున్న నేలబొగ్గు, ఇతర ఖనిజసంపద కూడా తానే దోచుకొనవచ్చు. ప్రజాస్వామ్యం కోరకుండా, బస్తరును కూడా అణచటానికి తనసైన్యాలను, బ్రిటిష సైన్యాలను నడపవచ్చు. పరిశ్రమలు పెంపొందించితే, నిరంకుశత్వాన్ని విచ్చలవిడిగా సాగించవచ్చు. చాందాజిల్లా ఆంధ్రులకు, చెన్నపురి ఆంధ్రులకు మధ్య చీలిక సంభవిస్తుంది. వరంగల్, బస్తరు,నూగూరు ఆంధ్రులను కలిపి దోపిడీ చేయ నైజాం ఎత్తువేశాడు. ఇది ఆంధ్రోద్యమానికి, ఆంధ్రజీవితానికే గొడ్డలిపెట్టు.

నూగూరు తాలూకా ఏజన్సీ ప్రాంతం, ఇది గవర్నరు స్వంత అధికారంక్రింద ఉన్నదనవచ్చు. ఇది కొంత మినహాయించిన ప్రాంతం కావున, మంత్రులకూ ఇక్కడ అధికారాలున్నవి, ఇచటినుంచి శాసనసభకు సభ్యులెన్నుకోబడ్డారు. వీరి ప్రమాదాన్ని గుర్తించాలి. ఈ విషయంలో ఆంధ్రులు తీవ్రంగా ఆలోచించాలి. ఆనాడు కాకినాడ, బందరు ప్రాంతాలను నైజాం ఆశించాడని తెలియగానే ఎదుర్కొన్న ఆంధ్రజాతి ఈ నాడు కూడా ఈ నైజాం దురాశను ఎదుర్కోవాలి. అంతా అయిన తర్వాత చేసే దేమీ వుండబోదు. త్వరగా జాగ్రత్తపడాలి.

అమెరికాలో మిగులు బంగాళా దుంపలు

నాశనం చేయడానికి ప్రభుత్వం సంకల్పం

లండన్, జనవరి 30—

"యూరప్, ఆసియా ఖండాలలోని అనేక దేశాలలో క్షామదేవత స్వైరవిహారం చేస్తూండగా, అమెరికా ఆహారపదార్థాలను నాశనంచేస్తున్నది" అంటూ మిగులుగా తేలిన 2 కోట్ల బుషెల్స్ (అమెరికన్ కొలమానం) పరిమాణంగల బంగాళాదుంపలను తగులబెట్ట గలమని అమెరికన్ వ్యవసాయశాఖ చేసిన ప్రకటనపై "న్యూయార్క్‌పోస్టు" పత్రిక వ్యాఖ్యానం చేసింది.

అమెరికాలో పండిన ధాన్యాదులధరలలో మందంలేకుండా చేయడానికై అదనపు ధాన్యాదులను నాశనం చేసే విధానంలో ఇది తొలిచర్య కావచ్చునని కూడా ఈ పత్రిక వ్రాసింది.

(యు. పి. ఐ.)

సింధుమంత్రి మీర్ గులామాలీఖాన్ తాల్పూర్ ఈజిప్టుకు వెళ్లి, అక్కడి వ్యవసాయ సహకార బ్యాంకింగ్ పద్ధతులను పరిశీలించ నున్నారు.



శరీరం బయటిభాగాన్ని పరిశుభ్రంగా వుంచుకోవడం మిక్కిలి సముచితం కాబట్టి, దాని ప్రాముఖ్యాన్నిగురించి వొక్కి చెప్ప నక్కరలేదు. ఇక శరీరంలో అంతర్భాగాలలో చేరునట్టి, వాటివిధులకు అడ్డువస్తూ, మలబద్ధానికి, అనుదినం ప్రాప్తించు అనేకబాధలకు మూలకారణమైనట్టి మలిన పదార్థాలను పారదోలి, అంతఃపరిశుభ్రత చేకూర్చటం అంతకన్న ముఖ్యావసరం. అవసరాన్నిబట్టి ఒక గ్లాసుడు ప్రకాశవంతమైన ఆండ్రూస్‌ను సేవిస్తే, అది అంతఃపరిశుభ్రతచేకూర్చి, తత్ఫలితంగా ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడుతుంది. ఆండ్రూస్ ఏవిధంగా శరీరారోగ్యాన్ని చేకూర్చుతుందో పరిశీలించండి.

మొదట .... ఆండ్రూస్ నోటిని, నాలుకను శుభ్రపరిచి, ఉల్లాసం కలిగిస్తుంది.

తరవాత .... అది జీర్ణకోశంలో ప్రవేశించి, అమ్లాన్ని పోగొట్టుతుంది.

తదనంతరం .... ఆండ్రూస్ యకృత్తును సక్రమస్థితిలో వుంచి, పైత్యాన్ని నివారిస్తుంది.

తుట్టతుదకు .... అంతఃపరిశుభ్రత పూర్తి అవటానికి, ఆండ్రూస్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. అది బాధాకరమైన విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తంలోని వేడిని తగ్గించి, దానిని శుభ్రపరుస్తుంది.



టిన్నులలోను, బొట్లాలుగాను ప్యాక్‌చేయబడినవి.
ఎల్లచోట్ల సరికొత్త సరుకు లభిస్తుంది.

ANDREWS

ఆండ్రూస్ లివర్ సాల్ట్

చలవచేసి - ఉల్లాసం - చురుకుతనం కలిగిస్తుంది

మాధవదాసుని చరిత్రము

(పరమపద మార్గము)

నీలి వీరరాఘవదాసుగారి ప్రణీతము

మాధవదాసుగారి చరిత్రమును ప్రచురించుటకు ముఖ్యకారణమేమన—వ్యాసమహర్షులవారి శిష్యుడైన జైమిని కవిచే రచియింపబడి, తులూచి అను పండితోత్తమునిచే స్వభాషయందు సత్కరింపబడిన పురాణగాథ అగుటచేత, అందున గల దోరాలు, కీర్తనలు, పాటలు ప్రతివారున్నూ సులభముగా చదువగల కవితాధారతో యుండుటచేతను, రామానుజులవారి తిరుమంత్ర ప్రభావము, కథలోని నైపుణ్యము—ముఖ్యముగా—దొమ్మరిపేరుమయొక్క ఘట్టము, కవి సమర్థించిన రీతి, చదువరులే ఆనందించగలరు. పామరుల కెల్లరకు పరమానందమును, ముక్తిదాయకమును చేకూర్చు పరమభక్తుని చరిత్రము—పలువురు నాటకముగాను, ముఖ్యముగా స్త్రీలు ప్రతిదినము పఠించుటకు అనువగు గ్రంథము.

వెల రు. 0-14-0

విక్రయుదారు:

వి. వి. నాయుడు అండ్ సన్స్

పల్లిపర్రు - ట్రంక్‌రోడ్డు - నెల్లూరు



ఫోన్: 2481 గ్రామ్సు: Pecoa

ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్

(పెకోలా మార్కు)

స్టాండర్డ్ బెల్ట్ ఎండ్‌డ్రైవ్ అండ్ సైడ్‌డ్రైవ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్ మరియు ఆండర్సన్ బెల్ట్ ఎక్స్‌పెల్లర్స్ సరసమయిన ధర, ప్రశస్తమయిన రకం. అన్నిరకాల ఎక్స్‌పెల్లర్ల విడిభాగాలు మా వద్ద దొరుకును.

THE PUNJAB ENGINEER'S CORPORATION LTD.,
Pink House, Royal Park, McLeod Road, LAHORE.

హిందుస్థాన్ ఐడియల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము

1946 లో అద్భుతమైన అభివృద్ధి!

పెయిడప్ అయిన వ్యాపారము	....	....	16 లక్షలు
అమలులోఉన్న వ్యాపారము	....	....	60 లక్షలు
ఆస్తులు	....	....	10 లక్షలు
ఖర్చుల తగ్గింపు	..	....	10%

కంపెనీ ఏజెన్సీ మంచి లాభదాయకము

వివరములకు ప్రధాన కార్యాలయమునకు వ్రాయుడు.

తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగు డైరెక్టరు

భిల్లపెనుమర్తి రామకృష్ణారావు, జనరల్ మేనేజరు

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లింపబడిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు (బ్రాంచీలు) 3 నుండి 6 నెలల వరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను యీక్రింది వడ్డీ రేటుప్రకారము అంగీకరించును.—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేది వరకు యీ డిపాజిట్లు తిరిగి యియ్యబడవు.

(బోర్డువారి అనుమతి)

యస్. గోపాల అయ్యర్. సెక్రెటరీ

నారసింహలేహ్యము

(బంగారు చేరినది)



మేహములు, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము,సొబమూలిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు దాలును. 20 తులముల డబ్బి రు. 3-4-0. వి. పి. ఖర్చు ప్రత్యేకం. పి. పి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా. మద్రాసు బ్రాంచి. 7,'సీను మొదలి వీధి, జి. టి.

రాజ్ సిరాలు

ఫౌన్‌టెన్ కలములకు ప్రశస్తమైనవి.
అన్నిరంగులలోను, అన్నిచోట్ల దొరకును.

వర్తక వివరములకు

వి. ఎస్. కుమారన్ అండ్ బ్రదర్సు
చీరాల

కీర్తి మ్యాజిక్ క్యూర్

అమోఘమైన ఫలితాన్ని చూపగల ఔషధం ఇచన్‌ను, ఎగ్జిమాను, రింగ్ వర్మ్‌ను, మొటిమలను, గాయాలను 24 గంటలలో మాన్పగలదు వెల రు 0-6-0 యానువాక్చరర్లు కీర్తి కెమికల్ అండ్ పెర్‌ఫ్యూమరీ వర్క్సు. కిరాణాబజార్, బళ్లారి

బహిష్టు

ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయినా, "చుంబక్ రేవతి"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు 2-12-0

"దంపతి - సఖ" మీ ఇష్టానుసారం సంతాననిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0 తాత్కాలిక గుణమిచ్చేది రు 1-8-0

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి

వెల రు 2-8-0

Kaviraj M. Kabyatirtha
70, Cornwalis Street, Calcutta.

GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION TNR OF SECOND CATALOGUE)

Last date for receipt of tenders is 1st March, 1947

Following types of stores are available for sale:

Decauville Rolling Stock and Track: Decauville Track; Decauville Rails and Fittings.

Locomotives and Spares: Decauville Locomotives; Locomotive Spares—Standard Gauge; Locomotive Spares—Meter Gauge; Locomotive Running Shed Equipment.

Rolling Stock (excluding Decauville): Wagons—various Standard Gauge; Wagons—various Meter Gauge; Railway Cranes, Trolleys—Hand, Other Rolling Stock.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section TNR of the Second Catalogue which is available at Re. 1/- on or about 1st February, 1947, from the addresses given below:

A. Regional Commissioner (Disposals) at
BOMBAY-Mercantile Chambers, Graham Road, Ballard Estate.
CALCUTTA-6, Esplanade East.
LAHORE-G.P.O. Square, The Mall.
CAWNPORE-15/159, Civil Lines.

B. Dy. Regional Commissioner (Disposals) at
KARACHI-Variawa Building, McLeod Road.
MADRAS-United India Life Building, Esplanade.

C. All Important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

NOTE: Watch for further announcement regarding Section TNR of Third Catalogue which will contain a further list of stores available for disposal.

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI

AC 202



వి. ఎ. నిలయంవారి "లుకోరియాక్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.

30 మాత్రల ప్యాకెటు రు. 2-8-0. ప్యాకింగు, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

రామానాయుడుపేట - - మచిలీపట్టణం

అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

శ్రేష్ఠమైన కోయంబుత్తూరు చిరలు

కరణా స్పెషల్

(80, 100 నంబర్లు) 5, 6, 7, 8, 9 గజములలో లభిస్తాయి.

ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారస్థులు :

కరణా వి. ఎల్లయ్యచెట్టి అండ్ బ్రదర్,

రంగే గౌండర్ వీధి, కోయంబుత్తూరు, ఎస్. ఐ. రైల్వే

ఇంజినీరింగ్ వర్క్సు ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఫానిక్స్ పంకాలు

ఎసి. డిసి.

సీలింగ్, టేబిల్ పంకాలు అన్నిసైజులలోను, పోర్ట్రేబిలలోను గవర్నమెంట్ మరియు ఐ. యస్. డి. లిస్టులోను ఉన్నవి.

అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రావీణ్యంతో తయారైనవి—అందమైనవి—నాణ్యమైనవి ప్రభుత్వ కంట్రోల్ ధరలకు దొరకగలవు

సోల్ సౌత్ ఇండియా ఏజెంట్లు

ఇండియన్ ట్రేడింగ్ కంపెనీ,

310-11, లింగిచెట్టి వీధి - - - మద్రాసు

ఫోన్: 4181 టెలిగ్రామ్ "సోర్డ్‌షైన్"

డిస్ట్రిబ్యూటర్లకు వ్రాయండి

ఆర్. ఎం. ఎస్. అండ్ కో., లిమిటెడ్

16, బ్రాడ్వే, మద్రాసు - - - ఫోన్: 4060

ది ఇండో లంక ట్రేడర్సు

38, లింగచెట్టి వీధి - - - మద్రాసు

ప్రసాదరావు అండ్ సన్స్

213, రాయపేట హైరోడ్డు - - - మద్రాసు

T.A.S. రత్నం స్పెషల్

REGISTERED TRADE MARK

మదరాసు నశ్యం

కారం, వాసన, గుణం కలిగినది.

పోస్టుబాక్సు నెం. 1151,
చాకలపేట, మదరాసు.

వి టా - అ శో క

ఫలపారిటి పర్యప్రసాదిని. శ్వేత ప్రదరములు, ఋతుశూల ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్ర లేకుండుట, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులను పోగొట్టి, టానిక్కుగా పనిచేయును గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.

మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు

అన్ని టవున్లలోను స్టాకిస్టులు కావలెను.

టాన్సో-క్యూర్

ఆపరేషన్ లేకయె

గొంతులోనికండలను వారించును

సీసా మందు సీసా రు. 4/.

మావద్ద అనేకరకములఆయుర్వేద ఔషధములుదొరకును.

శ్రీచెన్నకేశవఫార్మసీ,మచిలీపట్నం.

10000000 ఫోటోలు.

కోటి ఫోటోలను లక్షయిండ్లకు సప్లయి చేయగలిగినందుకు మేము గర్వించుచున్నాము 100 శృంగారనాయికలు, సినిమాతారల ఫోటోలు 8 తక్కువ పాకెటుసైజు ఆల్బములలో వి. పి. ద్వారా 3-0-0 ఏజెంట్లు కావలెను.

జిన్‌బాల ఏజెన్సీలు—రాజమండ్రి.

లకోటాప్రశ్నలు

6 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి పేర్లువేసిపంపిన కేరళమహిమచే ఫలితములు వ్రాసి మీ నీళ్లకవరువహా పంపుటకు రు 2. సంగర ఫలితం నెలవారీ రు. 3-8 పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

కేశకలాపం

ఆ తలకట్టుపైననే మీ ముఖసౌందర్యము యొక్క వృద్ధిక్షయములు ఆధారపడియున్నవి. ఆ సొగసు క్షీణింపకుండా కేశవర్ధినిచే వృద్ధి చేసికొనుడు.

మంచి తలకట్టులేక హీనముగా నుండుట కంటె విచారకరమైనది మరియొకటి లేదు వక్ష పడకుండా కుదుళ్లను గట్టిపరచుటలో కేశవర్ధిని తన్న వేరొకటి లేదు.

అందరు సుందరులు కాకపోవచ్చును కాని, సుందర కేశభరము నందరూ పొందవచ్చును. మీకు కేశములు బాగుగాయుండిన, వాటిని అటులనే గట్టిపరచుకొనుడు కేశములు తక్కువగా యుండిన, కేశవర్ధిని వాడి వాటిని వృద్ధిపరచుకొనుడు. కేశవర్ధిని కేశవృద్ధికే కాక, కేశములకు అందమునిచ్చును.

కేశవర్ధిని

నేడే వాడుడు.

కేశవర్ధిని రు. 12 కేశవర్ధిని షాంపూ రు. 12

ప్యాకింగు పోస్టేజి అదనము.

వర్తకులందరివద్ద దొరుకును

లేక

సౌత్ ఇండియా కెమికల్స్

కోయంబత్తూరు.

6

LEPROSY & LEUCODERMA

Acute or chronic, partial or all over the body, treated successfully by our safe, sure, world-wide reputed and tested Herbal Home-treatment in four weeks Particulars on request.

KAMALA WORKS,
M 6, Panchpota, BENGAL.

పెట్రోల్ పై పన్ను హెచ్చింపు

శ్రీ కరంత్ ప్రతిపాదన: మద్రాస్ అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, జనవరి 30—

మద్రాసు అసెంబ్లీలో నేడు ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారు మద్రాసురాష్ట్ర ప్రభుత్వాంధ్ర రెవిన్యూ ఆర్థికనెన్సునుగురించి ప్రకటనచేసినమీదట,రెవిన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. కరంత్‌గారు పెట్రోల్‌పై పన్ను హెచ్చింపువిషయమై ప్రభుత్వం పక్షాన ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

శ్రీ కరంత్‌గారు ఈ తీర్మానాన్ని గురించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ప్రస్తుతం పెట్రోలుపై గ్యాలనుకు అణన్నర చొప్పున, మోటార్ స్పిరిట్లపై గ్యాలనుకు అర్ధణా చొప్పున పన్ను విధింపబడుతున్నది. ఈ లెక్క ప్రకారం ప్రభుత్వంవారు ఈ సంవత్సరంలో రు 50 లక్షల 2 వేలు రాబడి వస్తుందను కున్నారు. కాని, వాస్తవంగా అందులో సగం సొమ్మే చేరింది. అందువలన, ప్రభుత్వంవారు పెట్రోలుపై పన్నును గ్యాలనుకు పావలా చొప్పున, మోటార్ స్పిరిట్లపై పన్నును గ్యాలన్‌కు అణన్నర చొప్పున 1947 ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి విధించదలచినారు. దీనిమూలంగా మరు సటి సంవత్సరం రు. 65 లక్షలు ఆదాయం లభించగలదు."

తరవాత రెవిన్యూమంత్రి, ఈ పన్నుల ను హెచ్చించవలసిన ఆవశ్యకతనుగురించి ఇలా అన్నారు: "మద్యనిషేధ విధానాన్ని అమలుజరపడంమూలంగా రు 5½ కోట్లు రాబడి నష్టమైనది. మరికొన్ని జిల్లాలలో ఈ సంవత్సరం మద్య నిషేధాన్ని ప్రవేశపెడితే మరి రు. 5 కోట్లు రాబడి తగ్గుతుంది ఇట్టి నష్టాలను భర్తీచేయడానికై పన్నులు హెచ్చించకపోతే వీలులేదు

మోటారుబండ్ల చట్టంక్రింద ప్రభుత్వానికి రు. 150 లక్షలకన్న అధికంగా ఆదాయం లభించదు. కాని, రోడ్ల మరమ్మతుకై ప్రభుత్వం రు. 257 లక్షలవరకు వ్యయపరచవలసి వస్తున్నది కాబట్టి, పన్నును హెచ్చించవలసిన ఆవశ్యకత స్పష్టంగా కనిపిస్తున్నది.

ప్రభుత్వంవారు ఇంకా పన్నుల హెచ్చింపు విషయమై రెండు మూడు ప్రతిపాదనలను తీసుకు రానున్నారు. వాటిలో ప్రస్తుత ప్రతిపాదన మిక్కిలి సమంజసమైనది. దీనికి ఎవ్వరూ అభ్యంతరపెట్టజాలరు.

చర్చ వివరాలు

తరవాత రెవిన్యూమంత్రి ప్రతిపాదనపై చర్చ జరిగింది. ప్రతిపక్ష నాయకుడు మహమద్ ఇస్మాయిల్ సాహెబ్ ఈ పన్ను రేటు చాలా హెచ్చుగా వున్నట్లు భావిస్తున్నా, ప్రతిపాదనను బలపరిచారు

సర్ స్టూవర్ట్ టౌన్ ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, ఈ పన్ను హెచ్చింపు అనవసర మన్నారు.

అబ్దుల్ హమీద్‌ఖాన్ ప్రసంగిస్తూ, మద్య నిషేధం వుండవలసిందేకాని, దానికి పన్నుల విధానానికి ముడిపెట్టడం సబబుకా దన్నారు రాష్ట్రంలో రోడ్లను ప్రభుత్వం మరమ్మతు చేసి, వాటిని సక్రమ స్థితిలో వుంచా లన్నారు.

శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు ఈ ప్రతిపాదనను బలపరుస్తూ ఇలా అన్నారు. ప్రస్తుత సందర్భంలో ప్రభుత్వంవారు మద్యనిషేధం ప్రసక్తి తీసుకు రావలసింది కాదు. ఈ పన్నులేవీ అవసరం లేకుండానే ప్రభుత్వంవారు సంపూర్ణ మద్యనిషేధ కార్యక్రమాన్ని వెంటనే అమలుజరపవచ్చుననే నా నమ్మకం. ప్రస్తుతం పన్నులు హెచ్చింపబడినందున, బస్సు యజమానులు ఈ అవకాశాన్ని పురస్కరించుకుని, బస్సుఛార్జీలను హెచ్చించవచ్చును. కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం జాగ్రత్తపడి బస్సుఛార్జీలను కంట్రోల్ చేయాలి

శ్రీ వి. ఐ మునిస్వామి పిళ్ళెగారు ప్రసంగిస్తూ, అనేక మోటారులు బొగ్గుతో నడుస్తున్నవి గనక, బొగ్గు పరిశ్రమను రాష్ట్రంలో అభివృద్ధి చేయా లన్నారు.

బేగం అమీరుద్దీన్ ఈ ప్రతిపాదనను బలపరిచింది. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఈ ప్రతిపాదనను బలపరుస్తూ తెలుగులో ప్రసంగించారు.

మిస్టర్ ఫౌలర్ ప్రసంగిస్తూ, త్రాగుబోతుల సముద్ధరణనిమిత్తం మోటార్లు వాడేవారిపై పన్ను విధించడం సమంజసమే నన్నారు. ఆయన ప్రసంగిస్తున్నప్పుడు స్పీకర్‌స్థానే డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా వున్నారు. ఆమె తరవాత లేచిపోడం, తిరిగి స్పీకరువచ్చి కూర్చోడాన్ని మిస్టర్ ఫౌలర్ గుర్తించక స్పీకర్‌వైపు తిరిగి ఇంకా శ్రీసంబోధనా వాక్యాలను ప్రయోగించారు. ఈ తమాషానుచూచి, సభ్యులంతా నవ్వుతున్నారు అంతట మిస్టర్ ఫౌలర్ తమకు స్పీకరును అవమానించే ఉద్దేశం ఏంతమాత్రం లేదన్నప్పుడు, సభలో తిరిగి హర్షధ్వనులు బయలుదేరాయి.

అబ్దుల్ సలామ్‌గారు రాష్ట్రంలో మోటార్ల మూలంగా రోడ్లకు కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఒక సంఘాన్ని నియమించా లన్నారు

శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు ప్రసంగిస్తూ, ఈ పన్నును రూపాయవరకు పెంచవచ్చు నన్నారు ఈ సంవత్సరం కాకపోతే, వచ్చే సంవత్సరమైనా ఈపని చేయవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ కె వరదాచారిగారు ప్రసంగిస్తూ, వ్యవసాయ యంత్రాలు నడపడానికి పెట్రోల్ ఉపయోగించేవారివిషయంలో ఈ పన్నును వర్తింపజేయరాదన్నారు.

మహబూబ్ అలీబేగ్, పి. వెంకటేశ్వర్లు, కె ఎ. నాచియప్పగౌండర్, పెర్నాండిస్, పొన్నుస్వామి గౌండర్, వెంకటసుబ్బయ్య నయ్యర్ మహమద్‌గార్లుకూడా ఈ ప్రతిపాదనను గురించి ప్రసంగించారు.

రెవిన్యూ మంత్రి జవాబు

సభ్యుల విమర్శలకు రెవిన్యూ మంత్రి జవాబిస్తూ, ఈపన్ను కేవలం అమ్మకాల పన్నువంటిది గనుక, పెట్రోల్ దిగుమతిదారులపై దాని భారాన్ని తోయడానికి వీలులే దన్నారు, రాష్ట్రంలో వ్యవసాయపు పనులకు పెట్రోల్ ఉపయోగించేవారు బహుస్వల్పంకాబట్టి, వారిని మినహాయించవలసిన అవసరం కనిపించడం లేదన్నారు. రాష్ట్రంలో రోడ్లను మరమ్మతుచేసి సక్రమస్థితిలో వుంచడం విషయమై మంత్రి హామీఇచ్చినమీదట, ఆ ప్రతిపాదనను అసెంబ్లి ఆమోదించింది.

మిస్టర్ అన్వార్: పెట్రోల్ రేషనింగ్‌పోతే, ప్రభుత్వానికి అధికాదాయం లభిస్తుంది. కాబట్టి, పెట్రోల్, రేషనింగ్‌ను తీసివేయాలని భారతప్రభుత్వానికి మీరు విజ్ఞప్తిచేస్తారా?

మంత్రి: తప్పకుండా భారతప్రభుత్వానికి ఈ విషయమై విజ్ఞప్తిచేస్తాము. అంతేకాక, భారత ప్రభుత్వం విధించే డ్యూటీని 12 అణాలకు తగ్గించాలనికూడా కోరుతాము."

పబ్లిక్ అకౌంట్స్ కమిటీలోకి కొమ్మండుగురు సభ్యులను, హౌస్ కమిటీలోకి ఆరుగురు సభ్యులను ఎన్నుకోడానికి స్పీకరు తేదీలను నిర్ణయించాలని ప్రధాని ప్రకాశంపంతులుగారు రెండు తీర్మానాలను ప్రవేశపెట్టారు.

పరిశ్రమల బోర్డులోకి ఒక అసెంబ్లీసభ్యుని ఎన్నుకోడం విషయంలో అట్టి తీర్మానాన్నే శ్రీ వి వి గిరిగారు ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానాలను సభవారు ఆమోదించారు అప్పుడు ఈ మూడు సంస్థలకు ఎన్నికల సందర్భంలో నామినేషన్ పత్రాలను సోమవారం, ఫిబ్రవరి 3 తేదీ సాయంకాలం 4 గంటలకు అందజేయాలని స్పీకరు ప్రకటించారు. తరవాత మద్రాసు అసెంబ్లీ జనవరి 31 వ తేదీ వగలు 11 గంటలకు వాయిదావడింది.

వేరుశనగ ధరలు

కంట్రోల్‌ను పూర్తిగా రద్దుచేయాలని ప్రభుత్వానికి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి విజ్ఞప్తి

"ఇప్పటి ఏర్పాట్లు రైతాంగంపై గొడ్డలిపెట్టు" అని ఆంధ్రరాష్ట్ర వేరుశనగ వుత్పత్తిదారుల సభలో అధ్యక్షోపన్యాసం

(మన ప్రత్యేక విలేఖరి)

బండి ఆత్మకూరు, జనవరి 29—

ఆంధ్రరాష్ట్ర వేరుశెనగ వుత్పత్తిదారుల మహాసభ నిన్న బండిఆత్మకూరులో, శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగింది. సుమారు పదివేల రైతులు- సభలో పాల్గొన్నారు, నిన్నవుదయం విషయనిర్ణయ సభ శ్రీ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగింది. వివిధ జిల్లాలనుండి 300 మందిలమంది వచ్చి, సభలో పాల్గొన్నారు. చర్చలు జరిగినపిమ్మట రైతుల కోర్కెలను వివరిస్తూ తీర్మానాలు చేశారు.

అలంకరించబడిన రథంలో నాయకులను సభాస్థలానికి తీసుకువచ్చారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ గోవవరం రామిరెడ్డిగారు నాయకులను, ప్రతినిధులను ఆహ్వానిస్తూ ఇలా ప్రసంగించారు:

స్వాగతోపన్యాసం

"మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తి అయే మొత్తం వేరుశనగలో నూటికి 85 పాళ్లు మన కర్నూలు, కడప, బళ్ళారి, అనంతపురం జిల్లాలలోనే పండుతున్నది. అందులో విరంతరం కరువు మహాపిశాచానికి ఆహుతై, కృశించిపోతున్న మన బీద ప్రాంతాలకు నాలుగుపుట్ల తెచ్చేవంట యీ వేరుశనగమాత్రమే. భూమిశిస్తులు, పెండ్లి వగైరా శుభకార్యాలు, కాడిక్రిందికి గిత్తలు, మందులు, మాకులు వగైరాలన్నీ దీనితోనే చెల్లబడి కావాలి.

రైతు పండించు యావత్తు వదుకులకు, కనీస ధరలు నిర్ణయించాలని యెన్నో సంవత్సరాలనుంచి ఆచార్య రంగా, రైతు కాంగ్రెసు ఆందోళన చేస్తుండగా, కనీసధరలకు బదులుగా, ప్రభుత్వం ధరల కంట్రోలును పూనుకొన్నది. వాస్తవిక రైతుతత్వ జ్ఞానరహితమైన యే చట్టమైనా రైతులకు అరిష్టదాయకంగాక మానదు.

ఈ కంట్రోలుమూలాన, రైతులకు అపారమైన నష్టం చేకూరుతుంది. సైగా లాభమంతా, నూనె ప్యాక్టరీదారులకు చెందుతూవుంది. పుట్టికి దాదాపు రు. 10 ల లాభం వ్యాపారస్తులకు అదనంగా గిట్టుతూవుంది. కంట్రోలు ధర మణుగుకు రు 2-12-0 వుండగా, యిప్పుడు వ్యాపారస్తులు గ్రామాల వెంటబడి, రు. 3-8-0 ల వరకూ ధరలు పెంచి, బ్లాక్ మార్కెటులో కొనడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ధరలతో కావివచ్చటికీ, వ్యాపారులు లాభం వుండనే వుంటుందట. దీన్నిబట్టి, ప్రస్తుత కంట్రోల్ అర్థరహితమై, రైతాంగానికి నష్టదాయకమని స్పష్టమవుతున్నది. ఇలాంటి రైతు అభివృద్ధి నిరోధక చట్టాలు అమలుకు వస్తూండగా చూచి వూరకుంటే, మన రైతుజాతికి రక్షణమార్గం లేదనే చెప్పాలి.

"ఎవరైనా సరే, యే ప్రభుత్వమైనా సరే, రైతులకు నష్టమైన ధోరణిలో ప్రవర్తిస్తున్నప్పుడు, యెదురుతిరిగి సత్రమాందోళన చేయడానికి—అవసరమైతే, సత్యాగ్రహంకూడా చేయడానికి—రైతాంగానికి సంపూర్ణమైన హక్కుగలదు. ఈ హక్కును తీసివేయడానికి ప్రపంచంలో ఏలాంటి ప్రభుత్వానికైనా తాహతులేదని నేను నవాలు చేస్తున్నాను. మన జాతీయ పితామహుడగు మహాత్మాగాంధి కూడా, రైతుల యీ జన్మహక్కును గుర్తించారు.

"రైతాంగమంతా యేకమై—సంఘశక్తిని పెంపొందించుకొని, ఇట్టి అభివృద్ధి నిరోధకమైన కంట్రోలును రూపుమాపేవరకూ విద్రపోరాదు. రైతుల్లోనున్న, ఆ మహత్తర విప్లవజ్వాల వెలిగి, ప్రజ్వలించిననాడే, ప్రపంచమూ, ప్రభుత్వాలూ మన శక్తి సామర్థ్యాలను తెలుసుకోగలవు"

పతాకోత్సవం

జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఆంధ్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు ప్రసంగిస్తూ, దేశంలోని వివిధ వర్గాలన్నీ త్రివర్ణ పతాకం క్రింద చేరివున్నాయన్నారు.

రైతులు, కూలీలు కాంగ్రెసును స్వంతం చేసుకోవాలని, రైతులు కమ్యూనిస్టుల మాయలలో చిక్కుకోక, కాంగ్రెస్ అండనే చేరాలని, ఈ ధరల కంట్రోల్ రద్దుకుకూడా ఈ పతాకం క్రిందనే పోరాడాలని అన్నారు.

ప్రారంభోపన్యాసం

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకసుబ్బయ్యగారు, సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు.

"భారతదేశీయులు 100 కి 80 మంది వ్యవసాయంమీదే ఆధారపడి వున్నారు ఆంధ్రలోనూ డెల్టా ఏరియా రైతులకంటె మెట్ట రైతు అహర్నిశలు విశ్రాంతిలేక సేద్యంలో కొలంగిడు పలచి వస్తున్నది. కష్టానికి తగిన ప్రతిఫలం పొందలేక అతివృష్టి అనావృష్టి దెబ్బలకు తట్టుకుంటూ, వర్తకుల దోపిడికి వల్ల నష్టపడుతూ, గత్యంతరంలేక ఆ భూమినే కనిపెట్టుకొని బాధపడుతున్నారు.

ఇన్ని బాధలుపడుతూ పండించే పంటలలో మన రాష్ట్రంలో ముఖ్యమైన పంట ఒకటి వేరుశనగ, మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించిన కంట్రోలు ధర రు 8-8-0 రైతాంగానికి నష్టదాయకం. ధరనిర్ణయం జరుగునప్పుడు ప్రజా ప్రభుత్వంవారు, రైతుప్రతినిధుల నాహ్వానించి, రైతుల ఆదాయ వ్యయాలను, దర్శించి, ఉత్పత్తిదారుకు ప్రోత్సాహం కలిగించునట్లు ధర నిర్ణయించు పద్ధతులు, యితర దేశములవలె మన ప్రభుత్వం వారు అవలంబించనందువల్ల, న్యాయమైన పంటధర పొందలేక పోతున్నాము.

"సరియైన ధరలు కావాలని కాంగ్రెస్, రైతు కాంగ్రెస్ సంఘాలు ఆందోళన చేస్తూనే వున్నవి.

మెట్టప్రాంతంలో కూడా సహకార పంఘాల ద్వారా మిల్లింగు సౌకర్యాలేర్పరచాలి. వర్జీనియా వగైరా తప్ప, మిగతా నూనె, పిట్టు, పొట్టుమీద లాభం రైతుకు చెందునట్లు అవకాశం కల్గించాలి అలా చేస్తే, సరియైన ధరకు సహకారసంస్థలే నూనె, ఎరువును యితరులకు సప్లయి చేయగలవు పర్కింగు ఛార్జీలు ప్రభుత్వం నిర్ణయించాలి.

రైతుకు న్యాయమైన ఖర్చు ఎంత ఆదాయం ఎంత అని రైతుప్రతినిధుల ద్వారా తేల్చాలి, రైతు కుటుంబం ఖర్చు ఎంత కావాలి, అతివృష్టి అనావృష్టి దోషాలవల్ల వచ్చే నష్టం, ఆదనం విత్తనంతో సహా చూచుకొని, ధర నిర్ణయం జరగాలి. అధికాహారోత్పత్తికి తోడ్పడునట్లు పండించు సరకులకు న్యాయమైన ధరలు యివ్వాలి. లేనట్లయితే, వ్యాపార పంటలు లాభంగదా అని రైతులు భ్రమపడుతారు. అధికాహారోత్పత్తి క్షీణిస్తుంది. కరవు తాండవమాడుతుంది. కాన, ప్రభుత్వంవారు యింపీరియల్ మణుగుకు రు 13 లధర నిర్ణయించాలి. లేదా కంట్రోలు తీసివెయ్యాలి.

రాష్ట్రరైతాంగం మేల్కొనాలి

దేశంలో ప్రతి సంస్థకు ప్రధాన పునాది రైతుకు తెరువుకు ఆధారభూతుడై, అన్ని వర్గాలవల్ల దోపిడిచేయబడుతున్నవాడు రైతు. అతని క్షేమం మిగతా వర్గాలకు కంటకమైనది. అధికసంఖ్యాకులైన రైతులు కూలీలు, అభివృద్ధికి రావలెనంటే, అధికారంలోనూ సారస్వతంలోను ముందుకు వచ్చుటకు కావలసిన యేర్పాట్లు చేసికోవాలి అలా జరుగకపోతే, ఎప్పటికీ రైతుకు విముక్తిలేదని గ్రహించండి."

అధ్యక్షోపన్యాసం

తర్వాత అఖిలభారత ఆహార వుత్పత్తిదారుల సభాధ్యక్షులు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ఇలా అధ్యక్షోపన్యాసం చేశారు.

"మన కోర్కెలు తీర్మానాలు న్యాయ ధర్మ సమ్మతమై వున్నంతవరకు, మన మెవరికీ భయపడ నవసరం లేదు. సంఘంలో అన్ని యిబ్బందులు, అన్ని కష్టనష్టాలు మనవే. ఏ చట్టాలు వచ్చినా, ఏ కంట్రోలు ప్రవేశపెట్టినా, కడకు నష్టపడేది, బాధపడేది మన రైతాంగమే. దేశంలో అన్నివృత్తులవారు, అన్ని వర్గాలవారు కష్టాల నుండి గడతేరుతున్నారు.

"యుద్ధారంభంలోనే రైతులు ఆర్థికంగా గట్టెక్కబోతిన్నారు. ఎన్నడూ కనివిని ఎరుగని కంట్రోళ్ళుతప్పి పైనపడ్డాయి. ప్రభుత్వంచేసే వివిధచట్టాలు రైతుల జీవితంలో ఎలా పరిణమిస్తాయో తెలుసుకోలేని ప్రభుత్వాలు మనకు దాపురించాయి.

"వరిధాన్యపు ధరను కంట్రోల్ చేశారు. తత్ఫలితంగా మిల్లుదారులు బాధపడ్డారు. జనపవిత్తుల ధరను కంట్రోల్ చేశారు. రైతులు యమయాతనలలోనైనారు; పుగాకుపైనను మరొకచట్టంతో కంట్రోల్ చేశారు. దీనివలన రైతులంతా విపరీత ఆర్థికదుస్థితికిలోనయే పరిస్థితులు సంభవించాయి. ఇలాటి అర్థరహితమైన చట్టాలన్నింటికీ ఆదినుంచి రైతుకాంగ్రెసు, రంగాగారి యధ్యక్షతన ఎదిరించి పోరాడింది. మనం పట్టిందల్లా బంగారమయింది. రైతు వ్యతిరేకచట్టాలన్నింటినీ రద్దుచేయించుకో గలిగాము.

"ఈ విజయమంతా రైతులలోని, ఐకమత్యశక్తిపైన ఆధారపడివుంది. నైతిక బలసంపత్తి వున్నంతసేపూ, మన మెవరికీ జంకనవసరంలేదు. మన ప్రతినిధులు, కాంగ్రెసువారు ప్రభుత్వానికి వచ్చినారు. వారు రైతులుకాకపోబట్టి, రైతు జీవిత వ్యవహార వివరాలు వారికి తెలియవు అందులో ఎక్కువగా పట్టణవాసులు. అయినప్పటికీ, యథార్థాన్ని వృష్టపరేటప్పటికి, కాంగ్రెసు మంత్రులు వారి తప్పును గ్రహించి, వెనువెంటనే అనువర్తించారు, పొగాకు కంట్రోళ్ళను రద్దుచేశారు. చేసినతప్పును గుర్తించి పోరటలిచి మార్చుకోడంలోనేవుంది. మన ప్రధాని ప్రకాశంగారి విశిష్టత, కనుకనే ఆయనను దేశమంతా, ప్రజానాయకు డంటూ కొనియాడుతున్నది.

"వరి, జొన్నలు, తదితర ధాన్యాదుల ధరలన్నింటిని కంట్రోలుచేశారు. రైతు కొనుబడిచేసిన వస్తువుల ధరలతోబాటు వీటి ధరలు కూడా పెరిగాయి గ్రామీణ ప్రజలపై ప్రత్యేకశ్రద్ధ అభిమానాలు, కల్గివుండవలసిన బాధ్యతను మంత్రులు గుర్తించేలాగ మనం చేయాలి.

"వేరుశనగ ధరలు కంట్రోలు మన రైతాంగానికి గొడ్డలిపెట్టు, అర్థరహితమైన యీ కంట్రోలు ద్వారా అపునుచంపి, చెప్పులు దానంచేసినట్లయింది. రైతాంగ అభివృద్ధి నిరోధకమైన ఈ కంట్రోళ్లను ఎంతత్వరగా రద్దుచేస్తే, దేశానికి—కాంగ్రెసుకు అంతమేలు మనలో బలం వున్నంతసేపూ యీలాంటి చిత్తుచట్టాలన్నీ గాలి కెగిరి పోగలవు"

అఖిలభారత రైతు కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఆచార్య రంగా, శ్రీ కృష్ణసర్తు పాలివాల్‌గార్లు, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎన్ శంకరరెడ్డిగారు, అయ్యదేవర కాళేశ్వరరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, యన్. నాగప్ప ప్రభృతులు సభ జయప్రదంగా జరగాలని కోరుతూ సందేశాలు పంపారు.

శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి, శ్రీ ఈదుల బలరామిరెడ్డిగారలు పున్యసించిపిపిన ఈ క్రింది తీర్మానాలను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు:

తీర్మానాలు

"వేరుశనగ ఉత్పత్తిదారులకు కిట్టుబాటుగాని ధరలు నిర్ణయించి, మధ్యవర్తులైన - నూనె మిల్లు వ్యాపారస్తులకు పుట్టికాయకు రు 8- మంచి రు. 10 ల వరకు అధిక లాభాలు చేకూర్చిపెట్టినట్లు - నెరేటును నిర్ణయించిన, ప్రభుత్వచర్యను రైతాంగ వ్యతిరేక ధోరణిని ఈ సభవారు పూర్తిగా ఖండిస్తున్నారు.

(2) వేరుశనగ కంట్రోలును పూర్తిగా రద్దు చేయవలసిందిగా ఈ సభవారు, మద్రాసు ప్రభుత్వాన్ని, కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

(3) ఆహార పదార్థాలపై కంట్రోల్‌ను పూర్తిగా రద్దుచేయాలని ఈ సభవారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ రామలింగారెడ్డిగారి వందనాలతో సభ ముగిసింది.

కలకత్తా ఆంధ్ర అసోసియేషన్

కలకత్తా జనవరి 22—

కలకత్తాలోని ఆంధ్ర అసోసియేషన్ యాజమాన్యాన ఆంధ్రరాష్ట్రదినోత్సవం 19 వ తేదీన జరిగింది. కలకత్తాలోవున్న ఆంధ్రులు ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్థులు మూడువందలకుపైగా సభకు హాజరయినారు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి యస్ నారాయణ్‌గారే సభకు అధ్యక్షత వహించారు. శ్రీ దిగుమర్తి రామస్వామిగారు సభను ప్రారంభించారు.

తల్లులకు! క్షీరవర్ధక సాధనం

పసిబిడ్డల ఆరోగ్యానికి తల్లిపాలను మించినది మరొకటి లేదుకాబట్టి, ప్రతి తల్లి స్వయంగా పాలిచ్చి బిడ్డను పెంచడానికి అభిలాషపడుతుంది.

కాని, దురదృష్టవశాత్తు తల్లులకట్ట వున్న పాలు ఒకొక్కప్పుడు పిల్లలకు చాలదు. అందు వలన ప్రసవాత్పూర్వం, ప్రసవానంతరం తల్లులు "ఓవల్‌టిన్" తాగితే, పుష్కలంగా పాలువదలమేకాక, తల్లి దేహారోగ్యానికి కూడా తోడ్పడుతుంది.

"ఓవల్‌టిన్" మంచి బార్లీ మాల్ట్‌తో, మీగడతేరిన ఆవుపాలతో, పుష్టినిచ్చే అనేక ప్రకృతిసిద్ధమయిన విటమిన్లతో తయారైనది. గర్భిణీ స్త్రీలకు, పిల్లల తల్లులకు ఇది చేసే మేలును వైద్యులు, నర్సులు ఎల్లచోట్లా గుర్తించారు, అతి పోషకాహారము ప్రాశస్త్యము.

అందరు కెమిస్టులవద్దను, స్టోర్లలోను అమ్మబడుతున్నది

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్సు ట్రేడింగుకంపెనీ (ఇండియా) లిమిటెడ్, 18, ట్యాంక్ స్ట్రీట్, బొంబాయి. కలకత్తా, కరాచీ, మద్రాసు రంగూనులలో కూడా

'ఓవల్‌టిన్'

'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము

మాతా శిశువుల ఆరోగ్యానికి "ఓవల్‌టిన్" సర్వోత్తమమే

OV/108

"ఓవల్‌టిన్" సరికొత్త సరకు సక్రమంగా ఎప్పటికప్పుడు లభించగలదు. దీని గరిష్ఠధరలను ప్రభుత్వంవారు నిర్ణయించారు. అంతకన్న హెచ్చుధర చెల్లించవద్దు.

ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనది తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చిరపుల్లూరు

అలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచీలు గలవు

ఆయుర్వేద మందులు

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయబడిన వంట. ఒజ్జి ఔషధములు, భస్మములు, ఆసవారిష్టములు, లేహ్యములు, పేటెంటు మందులు సరసమైన ధరలకు లభించును. అన్నిపట్టణములయందును ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను. కేటలాగు ఉచితము.

కృష్ణాలేబొరేటరీ, మద్రాసు
సబ్‌ఆఫీసు, పార్కురోడ్, బెజవాడ.

EASTERNS 388

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

స్థాపితము: **1923** హెడ్డాఫీసు: మచిలీపట్టం

మద్రాసు, సికింద్రాబాదు, ఉత్తరసర్కారు లందంతటను ఆఫీసులు కలవు

సీజన్ డిపాజిట్లు

3 నెలలకు, అటుపైన 2¼% వంతున తీసుకొనబడును

రు 10,000/- లు. అంతకుపైన మొత్తములు ఆరునెలలకు తక్కువకాని కాలపరిమితికి 3% వంతున అంగీకరింపబడును.

30-9-47 వరకు యీ డిపాజిట్లు నిలువవుంచనియబడును.

వారణాశి కృష్ణమూర్తి, ఎం.ఏ; బి. కాం. ఎల్.ఎల్.బి; సి.ఎ.ఐ.ఐ.బి; జనరల్ మేనేజరు.

ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు



మా వద్ద నాణ్యమైన ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు, విడి సామానులు, రైసు మిల్లు సామానులు సరసమైన ధరలకు దొరకును. వలయువారు యీ క్రింది అడ్రసుకు వ్రాసిన యెడల వివరములు తెలుపబడును.

ప్రొప్రయిటరు: కొకరపర్తి భావనారాయణ,

డి నేషనల్ యింజినీరింగ్ కంపెనీ, బెజవాడ

IODISAL అయొడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, యింటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు రాజన్ డ్రగ్ స్టోర్స్, రైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ

...కృష్ణదేవరాయ
...చిత్రంలోనూ
...శ్రీకృష్ణ ...లీలలు

ఉడెగోళం పశువుల జాత్ర

...ఉడెగోళం ఎమ్మిగనూరు ...శ్రీ ...స్వామి దేవాలయమువద్ద ...జాత్ర తిరునాళ్లు, తా॥ 19-2-47 నుండి 26-2-47 వరకు వైభవముగా జరుప బడును. పశువుల పోటీలో గెలుపొందినవారికి ...బహుమతులివ్వబడును. అంగళ్లు పెట్టగోరువారు 12-2-47 లోపుగా రాయదుర్గం సహాశీల్దారు వారికి రు. 25/- అర్జీతో సహా అర్జీ పంప వలెను.

రాయదుర్గం, 29-1-47. తిప్పేస్వామయ్య, ధర్మాధికారి.

మద్రాసు కార్పొరేషన్

రెవిన్యూ శాఖ

ప్రకటన

ఇందుమూలంగా ప్రజలందరికి తెలియజేయడ మేమనగా: మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంలో iv షెడ్యూలులో 4-ఎ నిబంధన ప్రకారం, సదరు చట్టంలో iv షెడ్యూలులోని 2, 3-ఎ, 4 నిబంధనల ననుసరించి విధింపబడిన ఏ రకమైన పన్ను మార్పును గురించి అయినా, దరఖాస్తు ప్రిపేరింగ్, పెండెన్సీల కాలంలో (ఎ) పన్నులను వసూలు చేయడానికి (బి) పన్ను వసూలుకు సంబంధించిన వ్యవహారరీత్యా చర్య తీసుకోడానికి ఎట్టి అభ్యంతరంలేదు.

అందుచేత, అస్తులు గలవారందరు నో టీ సు జారీచేసిన 15 రోజులలోగా పన్నులను చెల్లించి, వేగంగా వసూలు కావడానికి సహాయపడాలని కోరుతున్నాము. దరఖాస్తులు పెట్టుకున్నవారిలో తగ్గింపులు జరిగినవారికి అధికంగా చెల్లింపబడినది వారి కోరిక ననుసరించి వాపస్ చేయబడుతుంది, లేదా, తరువాత 6 నెలలకు చెల్లించవలసిన పన్నులో మినహాయింపు చేయబడుతుంది.

రిప్పన్ బిల్డింగ్స్, 27-1-1947. కె. ఎ. ఎల్. పినోయ్, కమీషనర్.

యు. యస్. ఎ. నుంచి వైట్ ఆయిల్‌ను తెప్పించుకో దలచిన వారు ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

SURAIYA BROTHERS
13, Clive Street, CALCUTTA.

రూపవాణి

బ్రిటన్‌లో చలనచిత్రాలు

నటీనటులకోసం నిర్మాతల తాపత్రయం

ప్రపంచ చలనచిత్ర రంగంలో అమెరికాతోపాటు సరిసమానమైన అంతస్తునకు బ్రిటన్‌ను చేర్చడానికి బ్రిటిష్ చలనచిత్ర నిర్మాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. హాలీవుడ్‌లో సాలుకు ఎన్ని చిత్రాలు తయారౌతున్నవో, అన్ని చిత్రాలను గాకపోయినా, మూడింట రెండువంతుల చిత్రాలను నిర్మించడానికి, అమెరికన్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకొనడానికి, పరిశ్రమను అభ్యధికంగా అభివృద్ధి చెయ్యడానికి సంకల్పించి, అనంతమైన కృషి చేస్తున్నారు.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామకాలంలో బ్రిటిష్ ప్రభుత్వం దేశంలోని ఫిలింస్టుడియోలను తన ఆధీనం చేసుకొని, యుద్ధకృషికి వినియోగించుకొన్నది. ఇప్పుడు వాటిని యజమానులకు విడుదల చేస్తున్నది. యజమానులు ఈ స్టుడియోలను ఇప్పుడు చలనచిత్ర నిర్మాణానికి అనుగుణంగా పునరాయత్తం చేసుకొంటున్నారు.

బ్రిటన్‌లో వున్న ఫిలిం స్టుడియోలన్నీ సమాయత్తమై, నిర్మాణాన్ని ప్రారంభిస్తే, ఇప్పుడు తయారౌతున్న చలనచిత్రాల సంఖ్య ద్విగుణీకృతం కావడానికి సందేహం లేదు.

అన్ని స్టుడియోలు మార్గంలో పడడానికి ఒక్క సంవత్సరంకంటె ఎక్కువ కాలం పట్టదు. అసోసియేటెడ్ బ్రిటిష్ సంస్థ ఎల్‌స్ట్రీ స్టుడియోలను 6,50,000 పౌనులు ఖర్చుపెట్టి "శ్రీ మోడల్" చేస్తున్నది. ఇది తయారైతే, సాలుకు 12 చిత్రాలు నిర్మించగలదు.

ఎల్‌స్ట్రీలో నేవున్న బ్రిటిష్ నేషనల్ స్టుడియోస్, దానికి చేరువనేవున్న హాలీవుడ్ మెట్రో గోల్డ్విన్ మేయరువారి మెట్రో బ్రిటిష్ స్టుడియోస్ తయారౌతున్నాయి.

మెట్రో బ్రిటిష్ స్టుడియోస్‌నుంచి హాలీవుడ్ చిత్రాల ప్రమాణంలోనే చిత్రనిర్మాణం కొనసాగగలదు.

నాజీ విమానాలు బాంబులు వేసి ధ్వంసంచేసిన టెడ్డింగ్టన్ స్టుడియోస్ 3,50,000 పౌనుల ఖర్చుపై పునర్నిర్మించబడుతున్నాయి.

బ్రిటిష్ లయన్ సంస్థకు చెందిన సౌండ్ సిటీ ఇంచుమించుగా పూర్తిఅయినట్లే. ఈ సౌండ్ సిటీ స్టుడియోలో అలెగ్జాండర్ కోర్డా చిత్రనిర్మాణం సాగిస్తారు. ఈ స్టుడియోలోనే హాలీవుడ్ వార్నర్ బ్రదర్స్ కొన్ని చిత్రాలను నిర్మించడానికి ఏర్పాట్లు పూర్తిచేసింది.

డెన్హాంలోని పైన్ వుడ్ స్టుడియోస్ కూడా త్వరిగా ఆధునాతన విధానాలపై చిత్రనిర్మాణాన్ని భారీగా సాగించడానికి వీలుగా నిర్మించబడుతున్నాయి.

ఇన్ని స్టుడియోలూ చిత్రనిర్మాణానికి సన్నాహాలను చురుకుగా చేసుకొనడంతో నటీనటుల కోసం తీవ్రమైన పోటీ ఏర్పడింది. నిజానికి పేరు తెలిసిన ...నటీనటులు బ్రిటన్‌లో బహుకొలదిమందే వున్నారు. ఈ కొలదిమందీ ఎవరో ఒకరి కాంట్రాక్టులో వున్నారు. అయితే, పైకి వస్తూ వస్తూవున్న నటీనటులు, పైకి రాగల నటీనటులు పెక్కుమంది వున్నారు. ప్రతిభావంతులైన డైరెక్టర్లు ఉన్నారు. వీరికి చాలా గిరాకీ ఏర్పడింది. వీరికోసమే నిర్మాతల తాపత్రయం హెచ్చిపోయింది.

ఒకప్పుడు ఏదైనా ఫిల్మ్ కంపెనీ పిలిచి ఉద్యోగమిస్తేనే చాలని సంతోషించి, సంతృప్తిపడే ఈ నటీనటులు, ఇప్పుడు నిర్మాతలకు తాము ఫలానా షరతులపైనైతేనే బుకింగ్‌కు అంగీకరిస్తామని షరతులను సూచిస్తున్నారు.

ఈ షరతులు ఎలా వుంటాయో మీకు చెప్పిడిస్తే, ఫిల్మ్ నిర్మాతలు తమ కంపెనీలనే ఈ నటీనటులకు దఖలుపరచివేయకూడదా అని అడుగుతారు.

కొన్ని సంవత్సరాలపాటు చలనచిత్రాలలో వరుసగా నటిస్తూ వచ్చినప్పటికీ, వారి ప్రతిభను ప్రపంచం గుర్తించదు. వారు అంతమాత్రంగానే వుండిపోతారు. చివరకు ఒక నిర్మాత చక్కని—ఆకర్షణీయమైన—ప్రేక్షక హృదయంగమమైన కథను చిత్రంగా తయారు చెయ్యబూని, సంవత్సరాల తరబడిన ఎదుగూ బొదుగూ లేకుండా బాధపడుతున్న నటుని ఎన్నుకొని, తెలివైన దర్శకుని నియమించుకొని, శ్రద్ధగా చిత్రం తయారుచేసి, తగిన పబ్లిసిటీ ఇచ్చి, విడుదల చెయ్యడంతో ఆ నటుడు బ్రహ్మాండమైన కీర్తిపొందుతాడు.

ఫలితంగా ఆ నటుడు తన్ను పైకి తీసుకువచ్చిన నిర్మాతనుగాని, దర్శకునిగాని తుదకు అభినందించడానికికూడా సిద్ధపడడు. ఇక ఏ నిర్మాతైనా పిలిస్తే—కథ ఎవరు వ్రాశారు, సంభాషణలెవరువ్రాశారు, ఫోటోగ్రాఫరెవరు ఇత్యాది ప్రశ్నలతో, షరతులతో బేరం ప్రారంభించి, నిర్మాతలకు చిరాకు కలిగిస్తాడు.

బ్రిటిష్ నటీనటులు నిర్మాతలనుంచి కోరుతున్న వేతనాల ధోరణిచూస్తే, పరిశ్రమ త్వరలోనే విధ్వంసమై పోకుండా నిలబడగలదా అనే సందేహం కలుగుతున్నది. ఆర్థికంగా బ్రిటిష్ చిత్రాలు విజయంపొందడం ఎలా సంభవంకాగలదనే శంకకు ఎడమిస్తున్నది కూడా.

కాగా, పరిశ్రమ నిలబడడానికి, నటీనటులు సముచిత ప్రతిఫలాన్ని కోరడానికి, నిర్మాతలలో పోటీతగ్గి, చిత్రనిర్మాణం విస్తృతంగా కొనసాగడానికి బ్రిటిష్ నిర్మాతలందరూ సమాలోచించుకొని, ఒక సమష్టివిధానాన్ని అనుసరించడం యుక్తం, అవసరమూను.

("పిక్చర్ గోయర్")

"డార్క్ మిర్రర్" చిత్రంలో హాలీవుడ్‌తార ఒలీవియా డి హేవిలెండ్

గాంధీజీ పర్యటన కార్యక్రమం

ఫిబ్రవరి 4న రెండవఘట్టం ప్రారంభం

జయాగ్ (నవఖాలి), జనవరి 31—

మహాత్మాగాంధీ ఫిబ్రవరి 3 వ తేదీని 28 వ గ్రామం సాహూరిభిల్ చేరగానే ఆయనసాగిస్తున్న గ్రామసర్యటన కార్యక్రమంలో మొదటి ఘట్టం పూర్తి అవుతుంది. ఆయన ఫిబ్రవరి 4 వ తేదీని త్రిపురజిల్లాలో హైమ్‌చార్ ప్రాంతంలోని గ్రామాలకు ప్రయాణం మొదలుపెట్టడంతో రెండవ ఘట్టం ప్రారంభమవుతుంది.

గాంధీజీ తన పర్యటన కార్యక్రమాన్ని గురించి రోజువారీగా ఒక డైరీలో వ్రాస్తున్నారు. ఆయన రోజూ రాత్రి నిద్రపోయేముందు ఆనాడు తను చేసినవన్నీ ఆ డైరీలో వ్రాస్తారు.

మద్రాసు, జనవరి 25—

మద్రాసు రాష్ట్రీయ టెక్స్‌టయిల్ కంట్రోలు గాలు ప్రవేశపెట్టిన పునర్నిర్మాణ ప్రణాళిక దక్షిణకనరా జిల్లాలో జనవరి 23 వ తేదీని, గుంటూరు, రామనాథం, కృష్ణా జిల్లాలలో జనవరి 24 వ తేదీని అమలులోకి వచ్చింది.

ఆయనసంగీతంపెవి స్మృతిని చిరకాలంగా వుంచుకొండి

ఈ మహాత్ముని జ్ఞాపకం చేయగల రికార్డుతో మీ సంపుటిని వృద్ధిచేసుకొండి — పండిత మదనమోహన మాళవ్యా

రికార్డు నెం. యన్. 18819 — మదనమోహన మాళవ్యా, భారత మాతృపవిత్రా

యస్. దక్షిణామూర్తిచే పాడబడినది



మా గ్రామఫోన్ వర్తకులందరి యొద్దనూ దొరకును
"హిస్ మాస్టర్స్ వాయ్స్"
HIS MASTER'S VOICE
ది గ్రామఫోన్ కంపెనీ, లిమిటెడ్,
డండం - బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - లాహోరు

5 వ పేజీ తరువాయి

★ జర్మనీలో నేతాజీ బోస్

రాయబార ప్రతిపత్తిగలిగిన ఆజాద్ హింద్ సంఘం సంస్థాపించబడింది. అప్పటినుంచి, భారతదేశం స్వతంత్రరాజ్యం కాకపోయినా, నేతాజీకి స్వతంత్రదేశాల రాయబారికుండే అన్ని హోదాలను ఇచ్చి, ఆయనను "హిజ్ ఎక్సెలెన్సీ" అనే బిరుదుతో సంబోధించడం ప్రారంభించారు.

ఒడంబడిక

ఈ క్రింది షరతులతో నేతాజీకి, జర్మన్ ప్రభుత్వానికి మధ్య ఒక ఒడంబడిక జరిగింది: (ఎ) ఆజాద్ హింద్ సంఘాన్ని భారతదేశ స్వాతంత్ర్యంకోసం పోరాడే స్వతంత్ర భారతీయ సంస్థగా గుర్తించడానికి జర్మన్ ప్రభుత్వం అంగీకరించింది. (బి) బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతమొందించడానికే కృషి చెయ్యాలని ఉభయపక్షాలవారు అంగీకరించారు. (సి) రష్యాతో జరుగుతున్న యుద్ధవిషయంలో ఆజాద్ హింద్ సంఘం తటస్థంగా వుంటుంది. (డి) యుద్ధానంతరం తీర్చుకొనే పద్ధతిని జర్మన్ ప్రభుత్వం ఆజాద్ హింద్ సంఘానికి నెలనెలకు కొంత సర్కీత ధనం ఇస్తుంది.

ఆజాద్ హింద్ సంఘాన్ని స్థాపించడంలో ముఖ్యోద్దేశ మేమని నేను ప్రశ్నించగా, తానొక ప్రత్యేక సంస్థను స్థాపించి దానికి నాయకుడుగా వుండాలని కాంక్షించడం లేదని, యావద్భారతదేశానికి ప్రతినిధిగా పనిచేస్తున్నానని, భారతదేశ దాస్యవిముక్తికై పోరాడే నిమిత్తం సామ్రాజ్య వ్యతిరేకశక్తుల నన్నిటిని సమీకరించడమే తన ప్రధానోద్దేశమని నాకు నేతాజీ స్పష్టంచేశాడు.

నేను పిమ్మట ఆజాద్ హింద్ సంఘ కార్యాలయానికి వెళ్లాను. ఈ కార్యాలయం యుద్ధానికి పూర్వం లక్సెంబర్గ్ రాయబారి కార్యాలయంగా వుండిన ఒక బ్రహ్మాండమైన సుందర భవనంలో నెలకొల్పబడి వున్నది.

ఆజాద్ హింద్ సంఘంతాలూకు వివిధ శాఖలను చూచాను: ఇంగ్లీషులోను, అన్ని ప్రధాన భారతదేశ భాషలలోను ప్రచారం చేసే ఆజాద్ హింద్ రేడియో స్టేషన్, పత్రికా శాఖ, నిర్మాణ శాఖ, విద్యాశాఖ మొదలైనవి. వీటినన్నింటిని నేతాజీ స్వయంగా స్థాపించి, సక్రమంగా పని చేస్తున్నవో, లేదో తను రోజూ జాగ్రత్తగా పరిశీలిస్తూ వుండేవాడు. ఇంత దీక్ష, ఓరిమి, శక్తి, సామర్థ్యం నేతాజీ కెలా సిద్ధించాయో, అందరకు ఆశ్చర్యంవేసేది. ఇదికాక, అయన నౌకాసారి సందర్శించి ధన్యత చెందాలనే కోరికతో, ఆయనతో అనేక క్లిష్ట సమస్యలనుగురించి సంప్రదించే వుద్దేశంతో యూరప్ ఖండం అన్ని మూలలనుంచి నిత్యం అనేకమంది స్త్రీలు, పురుషులు, రచయితలు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, రాయబారులు వచ్చిపోతూ వుండేవారు. వారందరితోను ఆయన ఓపికతో, ప్రశాంతతతో సంభాషించి పంపిస్తూ వుండేవాడు.

హిట్లర్‌తో పరిచయం

ఆజాద్ హింద్ సంఘం స్థాపించబడిన కొంత కాలానికి, తనను వచ్చి కలుసుకోవలసిందని హిట్లర్ నేతాజీకి ఆహ్వానం పంపించాడు. ఈ సమావేశం ఒకగంటసేపు జరిగింది. అప్పుడే నేతాజీ, మరు రచించిన "మేన్ కాంఫ్" అనే గ్రంథంలో భారతదేశాన్నిగురించి వ్రాసిన అభిప్రాయాలను మీ రింకా విశ్వసిస్తున్నారా? అని హిట్లరును ప్రశ్నించాడు. బ్రిటన్‌తో జర్మనీ స్నేహంగా వుండవలసిన అవసరం ఏర్పడిన ప్పుడు, బ్రిటన్‌ను సంతోషపెట్టేనిమిత్తం తానవన్నీ వ్రాశానని, ఆ గ్రంథం పునర్ముద్రణలో ఆ వాక్యాలన్నీ తొలగింపచేస్తానని హిట్లర్ సమాధానం చెప్పాడు.

...ఆ సమావేశంలో ...భారత సైన్యాన్ని తయారుచెయ్యాలని ...కలలుకంటూ వుండేవాడనని నేతాజీతో అన్నాడు. అటువంటి భారత జాతీయ సైన్యం నిర్మించబడితే తప్ప, భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకొని నిలబెట్టుకోడానికి సాధ్యపడదని ...పూర్తిగా ...తీసుకుంటూ ...సంపాదించాలని ... నేతాజీ కొని మహాసభ ... కోసం ...తెల్పుకుని ...వచ్చారు. కాని, ...పూసుకోడానికి ముందు, ఒక రెజిమెంట్ తయారవడానికి కనీసం పదివేల మంది సైనికులైనా సమీకరించవలసి వున్నది. తాను ఆవిరో పదిమంది మాత్రమే ...దీర్ఘతో. ...విద్యార్థులు, ...జర్మనీలో ...సైనికులు ...సేనగా ... నాయకుడు, నౌకాదళం ...నెలలు, ...వున్నవాయి ...ఖైదీలు ఈ సైన్యంలో వాలంటీర్లుగా వచ్చి చేరడం ప్రారంభించారు. త్వరలోనే భారతజాతీయ సైన్యంలో 3,500 మంది సభ్యులు తయారయారు.

భారత జాతీయ సైనిక కేంద్రం

నేను బెర్లిన్‌కు రాగానే నేతాజీ నన్ను తీసుకు వెళ్ళి భారత జాతీయ సైనిక శిక్షణకేంద్రం చూపించాడు. సైనికులంతా అమితోత్సాహంతో వున్నారు. ఉద్యమంకోసం, నేతాజీకోసం ప్రాణలను అర్పించడానికి వారంతా సంసిద్ధులై వున్నారు. మాలో వున్న హిందువులు, ముస్లిములు, శిక్కులు అంతా కలిసి ఒకే పంక్తిని కూర్చుని భోజనాలు చేశాం. వంటలు ముస్లిములు చేశారు. అక్కడ హిందూ-ముస్లిం విచక్షణవంటి క్షుద్రవిషయాలకు తావులేదు. అంతా సమరసభావంతో, ఏకైక పవిత్రాశయ సిద్ధికోసం అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారు.

భారత జాతీయ సైనికశిక్షణ నంతా మేజర్ క్రాప్ అనే ఒక జర్మన్ చే నిర్వహించబడుతున్నది. అతడు శిక్షణ నొసగడంలో మంచి నిపుణుడే కాక, సైనికులను తన బిడ్డలవలె చూసుకొనే సుస్వభావుడు. అతనికి నేతాజీపై అమిత భక్తి.

ఆగ్నేయ ఆసియా

మా దురదృష్టంకొద్దీ నేతాజీ జర్మనీలో అట్టే కాలం వుండడానికి వీలులేకపోయింది. అక్కడ ఆయన నిర్వహించవలసినదంతా స్వల్పకాలంలో పూర్తిచేశాడు. ఈలోగా ఆగ్నేయ ఆసియాలోని పరిస్థితులు ఆయన మధురస్వప్నాలను ఆచరణలోకి తేవడానికి మరింత అనుకూలంగా పరిణమించాయి. బెర్లిన్‌లోని జపానీస్ రాయబారి జనరల్ ఒషీమాతో నేతాజీ సమావేశాలు అధికం కాజొచ్చాయి. 1943 ఫిబ్రవరి ఆరంభంలో ఒకనాడు తాను లెనిన్‌గ్రాడ్‌నుంచి రాస్టావ్ వరకుగల రష్యన్ యుద్ధరంగాన్ని దర్శించడానికి వెళుతున్నానని, తాను తిరిగి వచ్చే సరికి సుమారు మూడు మాసాలు పడుతుందని నేతాజీ మాతో చెలిబిచ్చాడు. మే మెల్లరం ఆ మాట నమ్మి ఆయన రాకకోసం ఎదురు చూశాం. పిమ్మట జూన్ నెలలో హఠాత్తుగా నేతాజీ సురక్షితంగా షోనాన్ (సింగపూర్) చేరాడని పత్రికలలో చదివాం. రష్యన్ యుద్ధరంగానికి వెళ్ళడానికి బదులు, నేతాజీ విమానంలో బోర్డో వెళ్ళి, అక్కడనుంచి హస్సన్‌ను, స్వామి తెనుకొని ఒక సబ్మరీన్‌లో భారతదేశ స్వాతంత్ర్య భాగ్య సంపాదన ప్రయత్నంలో మరొక చరిత్రాత్మక ఘట్టాన్ని ప్రారంభించే నిమిత్తం ఆగ్నేయ ఆసియాకు తరలి వెళ్ళాడని తరవాత మాకు తెలిసింది.

రమేష్ చంద్రపై నేరం

విడుదలకు కోర్టు అసమ్మతి

బొంబాయి, జనవరి 30—

"పీపుల్స్ ఏజ్" పత్రికలో "ఆపరేషన్ ఎసైలమ్" అనే వ్యాసం వ్రాసినందుకుగాను అరెస్టుచేయబడిన పత్రికా సంపాదకీయ వర్గానికి చెందిన రమేష్ చంద్రను విడుదల చేయమని కోరుతూ దాఖలుచేసిన దరఖాస్తును బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటు తోసివేశారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం సోదాచేసిన పిమ్మట, జనవరి 14 వ తేదీని రమేష్‌చంద్రను పోలీసువారు అరెస్టుచేశారు.

రమేష్‌చంద్రను ప్రెస్ ఎమర్జన్సీ చట్టనిబంధనలననుసరించి అరెస్టుచేశారు. ఇదివరకి ముఖ్యమైన సాక్ష్యములు ఇంకా తీసుకోలేదు కాబట్టి, ఆయనను విడుదలచేయగల సమయం ఇంకా రాలేదని మేజిస్ట్రేటు తెలిపారు.

గాంధీజీకి పాంచ్‌గ్రామ్‌స్త్రీల విజ్ఞాపన

జోయాగ్ (నవఖాలి), జనవరి 29—

మహాత్మాగాంధి నిన్న మధ్యాహ్నం పాంచ్ గ్రామంలో స్త్రీలసమావేశంలో ప్రసంగిస్తూ, పెరుపులను విసర్జించి ...వుండాలని, అన్ని ...నివారించాలని వారికి బోధించారు.

అనేకమంది స్త్రీలు, రోగాల సంభవించిన కల్లోలాల ఫలితంగా తమకు తటస్థించిన కష్టకథలను ఆయనకు నివేదించారు. దానలను అల్లి, అమ్ముకొని జీవించడం వృత్తిగాగల స్త్రీలు, ...ఇళ్లన్నీ దోచుకోబడి ధ్వంసం గావించబడ్డాయని, అందువల్ల ...ఏమీ లేక ...వున్నామని తెలియజేస్తూ గాంధీజీకి లిఖితపూర్వకమైన విజ్ఞాపనను సమర్పించారు. గాంధీజీ వారి విజ్ఞాపనను స్వీకరించి, నేను దానిని పరిశీలిస్తున్నాను.

త్వరలో వచ్చుచున్నది!
శ్రీ శారదా ప్రొడక్షన్సువారి
"పల్నాటి యుద్ధం" (తెలుగు)
★ కన్నాంబ ★ గోవిందరాజుల ★ నాగేశ్వరరావు ★ లింగమూర్తి
★ వరలక్ష్మి ★ చంద్రకళ ★ ★ ★ నటించినది
డైరెక్టరు: ప్రసాద్
సీడెడ్, బొంబాయి ప్రెసిడెన్సీ, నైజాం, మైసూరు హక్కులకు:
వంకదారి పుల్లయ్యశెట్టిగారు
మల్లిఖార్జునా పిక్చర్సు
గాంధీనగరం, బెజవాడ - - హెడ్ ఆఫీసు: నంద్యాల
నైజాం, మైసూరులకు: యస్. యల్. నహతా, గవర్నరుపేట, బెజవాడ



వివరములకు
మారుతీ ట్రేడింగ్ కంపెని
తెనాలి

పశువైద్య యోగావళి
రైతుల కిది చట్టా వంటిది. 375 పశువుల మందులు అన్ని రకముల ఇంజెక్షన్లు తయారుచేసుకొనివాడు పద్ధతులు, పథ్యములు, రోగనిదానములు, ఫొటోలతో వర్ణింపబడినది. వెల రు. 4-0-0.

ప్రాచీన పశు సంజీవి
వేదములకాలమునుంచి యిప్పటి వరకు చేయుచున్న పశువైద్య విధానములు, ప్రాచీన పశువైద్య యోగములు చక్కగా తెలుపబడినవి.
వెల రు. 2-0-0.
ఈ రెండు గ్రంథములు తెప్పించుకొనువారికి పోస్టేజి యుండదు.

అనుభవ పశువైద్య చింతామణి
650 పేజీలు, దక్కని బైండు, 250 ప్రతులు మాత్రమే గలవు.
పోస్టేజితో రు. 11-0-0.

వలయువారు:
పశువైద్య గ్రంథమాల
మారీసుపేట - - తెనాలి

చిత్రజగతి

"లక్ష్మమ్మ" చిత్రం నిర్మించడానికి సన్నాహాలు పూర్తిచేసుకున్న మహాత్మా పిక్చర్స్ వారు అగ్రిమెంటుషరతుల విషయంలో శ్రీమతి భానుమతి, అమెరికర్త రామకృష్ణారావు (డైరెక్టర్)ల మధ్య ఏర్పడ్డ ...ఫలితంగా ఆ అగ్రిమెంటు రద్దు కావడంతో, కంపెనీవారు శ్రీమతి భానుమతి స్థానే మాలతిని బుక్‌చేసుకున్నారు.

• • •

మాలతి, నారాయణరావు, హేమలత, ...మొదలైనవారితోను, ఇంకా ఒకరిద్దరు కులీన విద్యావతులతోను రిహార్సల్సు జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తారు. సంభాషణలు, కథ శ్రీ గోపీచంద్‌గారు వ్రాశారు.

• • •

శ్రీ శారదా ప్రొడక్షన్స్‌వారి "పల్నాటియుద్ధం" ఉగాదినాటికి విడుదల కాగల దనుకొంటున్నారు.

• • •

వాహినీవారి "యోగి వేమన" చిత్రం కూడా ఉగాదిప్రాంతంలోనే విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

• • •

వరలక్ష్మి, లక్ష్మీరాజ్యం, ప్రకాశరావు మొదలైనవారితో ...ఫిలింసువారు "ద్రోహి" చిత్రాన్ని శ్రీ ...స్టుడియోస్‌లో ...గతంల నిర్మిస్తున్నారు.

మరొక బెర్నార్డ్ షా రచన

చలనచిత్రంగా నిర్మించ ...యత్నం

రోమ్, (...)

...బెర్నార్డ్ షా "...అండ్ ది ..." అనే ...నాటకాన్ని చిత్రంగా నిర్మించనున్నట్లు "రోమ్ డెయిలీ అమెరికన్" పత్రిక వ్రాస్తున్నది.

మదనపల్లి, జనవరి 29—

మదనపల్లి ప్లేగు తీవ్రతనుగుర్తించి, మద్రాసు ప్రజారోగ్యశాఖా డైరెక్టర్ డాక్టర్ ...జనవరి 28 వ తేదీని మదనపల్లివచ్చి, ప్లేగు వచ్చిన ప్రాంతాలను చూచారు. ...18 ...71 మందికి ప్లేగువచ్చినదని 18 మంది ...చనిపోయినారని ...వున్నారు ...చెయ్యాలని ...అన్నారు ...ఆస్పత్రిలో చేరుతూ నేవున్నారు.

మహా భవిష్యత్తు
1947 వ సంవత్సరమునకు మాసవారీగా
ప్రొఫెసర్: ప్రసాద్
ఆస్ట్రాలజర్, స్పిరిట్యుయలిస్టు, సాముద్రికుడు,
...14-S-14-Ry.
వెల ...రు. 0-14-0. ...పోస్టేజి ...రు. 0-1-0. ...
...
కాపీలు దొరకు చిరునామా:
వేంకట్రామ అండ్ కో.,
...
...విజయవాడ (...)
వేంకట్రామ అండ్ కో వారి అన్ని బ్రాంచిలలోను దొరకును

శ్రీ విస్
ఆమ్ల హెయిర్ ఆయిల్

మహిళలకు అత్యుత్తమమైన కేశవర్ధక తైలం
SRIVIS AMLA hair oil
S. VISWANADHAM & CO.,
44, BUNDER STREET, MADRAS

ఆజాద్ హింద్ ఫౌజు (జాతీయ సైన్యము)
రచయిత: కోటమర్తి చినరఘుపతి
ఇందు నేతాజీ జీవితము, అంతర్ధానం, ఆజాద్ హింద్ ఫౌజు నిర్మాణం, రాజ్యస్థాపన, ఇంఫాల్ యుద్ధం, కెప్టెన్ షా నవాజ్, సెహగల్, ధిల్లాన్, లక్ష్మి మున్నగువారి అరెస్టులు, విచారణ మున్నగు విషయాలతో ముద్రింపబడినది. వెల రు 1-0-0
జాతీయనాయకులు—(1 వ సంపుటము)
1. కాశీనాథుని నాగేశ్వరరావు, 2. ...3. అయ్యదేవర కాళేశ్వరరావు, 4. ఎల్లమిల్లి అన్నపూర్ణ (170 పుటలు, ...) వెల రు 1-0-0
నాయకులు—(2 వ సంపుటము)
1. ... 2. ... 3. ...రాల గోపాలకృష్ణయ్య (178 పుటలు, ...) వెల రు 1-0-0
జవహర్‌లాల్ ...
అనువాదకులు: కే. వి. ...యం. ఏ., బి. ఇ. డి., ...నరసింగరావు.
కాంగ్రెసునాయకుల జీవితములు—విడి పుస్తకాలు
1. మహాత్మగాంధి, 2. కస్తూరిబా, 3. జవహర్‌లాల్, 4. బాబు రాజేంద్రప్రసాద్, 5. టాగూర్, 6. మౌలానా ఆజాద్, 7. జిన్నా, 8. ఆచార్య కృపాలానీ, 9. ...ప్రకాశం. ...వెల రు 1-0-0
వలయువారు: శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్ - రాజమండ్రి

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 28
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
3-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806263

కొత్త ఆర్డినెన్స్ క్రింద తమిళ కాంగ్రెసు ప్రముఖుని అరెస్టు

(మన విలేఖరి)

కుంభకోణం, ఫిబ్రవరి 1—

తమిళనాడు కాంగ్రెసు సంఘ సభ్యుడు, మాయవరం నగర కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ జి. నారాయణస్వామి నాయుడుగారిని చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్స్ క్రింద కుంభకోణం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు నేటి సాయంత్రం అరెస్టుచేశారు.

మిస్టర్ అసఫాలీ అమెరికా ప్రయాణం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1.

మిస్టర్ అసఫాలీ భారతదేశ రాయబారిగా అమెరికాకు ఢిల్లీనుంచి ఫిబ్రవరి 8 వ తేదీన బయలుదేరుతున్నారు. ఆయన ఫిబ్రవరి 16 తేదీకి న్యూయార్కు చేరుకుంటారు. మధ్యంలో ఆయన కెయిరోలో మూడు రోజులుంటారు తరవాత ఆయన కెయిరోనుంచి మాల్టా మీదుగా లండనుకు ఫిబ్రవరి 11 వ తేదీని చేరుకుంటారు ఆయన లండన్ నుంచి ఫిబ్రవరి 15 తేదీని న్యూయార్కుకు బయలుదేరుతారు.

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్స్: కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చర్చ

ఆర్డినెన్స్‌ను ఉపసంహరించవలసిందిగా వైద్యనాథయ్యర్, కాశేశ్వరరావుగార్ల వాదన

మద్రాసు, ఫిబ్రవరి 2—

నేటి ఉదయం బాన్‌క్వెటింగ్ హాలులో మద్రాసు ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి అధ్యక్షతన జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ఇటీవల మద్రాసు ప్రభుత్వం అమలులోనికి తెచ్చిన చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్సుపై చర్చ జరిగింది.

ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ శ్రీ వైద్యనాథయ్యర్, యస్. యస్ వరదాచారి, అయ్యదేవర కాశేశ్వరరావు, అల్లూరి సత్యనారాయణగారలు ఉపన్యసించినపిదప శ్రీ పి గోవిందమీనన్ ఆర్డినెన్స్‌ను సమర్థిస్తూ ఉపన్యసించారు ఆ పిదప సాయంత్రం వరకు లెజిస్లేచర్ పార్టీసభ వాయిదా పడింది.

మొత్తం కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సభ్యులు 194 మందికిగాను దాదాపు 135 సభ్యులు నేటి సమావేశానికి హాజరైనారు

సభ ప్రారంభం కాగానే, పార్టీసభలలో ఏ విషయాన్నైనా ముందు చర్చించ వలసిందిగా తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సభ్యులకు హక్కుకలదని, వారు కోరిన విషయాలు ముందు చర్చకు వచ్చేటట్టు చూడాలని కొందరు సభ్యులు ప్రధానిని కోరారని, ఈ సంగతి తాను ఆలోచించగలనని ఆయన సమాధానం చెప్పినాడని తెలుస్తున్నది

ఆ పిదప చెన్నరాష్ట్ర ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుపై తమతమ అభిప్రాయాలను ప్రకటించవలసిందిగా ప్రధాని ప్రకాశంపంతులు కోరగా దానిపై చర్చ ప్రారంభమైంది.

"ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్స్‌ను ప్రస్తుతం వున్న రూపంలో ప్రభుత్వం అమలులోనికి తేవడం అక్రమమని, పౌరస్వత్వాలను అణచివేయుడమే కాగలదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ భావిస్తున్నది" అనే తీర్మానాన్ని శ్రీ ఎ. వైద్యనాథ అయ్యర్ ప్రతిపాదించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, కొద్దిరోజులలోనే మద్రాసు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాబోతుండగా ఇట్టి ఆర్డినెన్స్‌ను మద్రాసు ప్రభుత్వం అమలులోనికి తేవడం అక్రమమని శ్రీ వైద్యనాథయ్యర్‌గారు అన్నారని తెలుస్తున్నది. ఇంతవరకు ఎన్ని ఆర్డినెన్స్‌లను కాంగ్రెసు ప్రతిఘటించిందో, అన్నింటిని కలిపి చూచినప్పటికీ ఈ ఆర్డినెన్స్‌కు సరితూగజాలవని, పౌరస్వత్వాలకు ఇది గొడ్డలిపెట్టు కాగలదని, కాల్లోలంవల్ల ప్రజల ఆస్తిపాస్తులు సర్వనాశనం కావడాన్ని తనకంటె ప్రతిఘటించగలవారు మరొకరు లేకపోయినా, ఇంతమాత్రంచేత అసాధారణ అధికారాలను ప్రభుత్వం కైవశంచేసుకొనడానికి తాను సమ్మతింపజాలనని, ఇందుమూలంగా "శుద్ధ తెలివి తక్కువ దద్దిమ్మ" యైన అధికారులకు విపరీతమైన అధికారాల నివ్వడం హర్షించతగినది కాదనికూడా శ్రీ వైద్యనాథయ్యర్ అన్నారట.

"మనగోతులు మనమే త్రవ్వుకోగలమా ?"

ఒకవేళ మంత్రివర్గమునుంచి కాంగ్రెసు వైదొలగవలసివచ్చినట్లయితే, ఈ ఆర్డినెన్స్ కాంగ్రెసుకే ముప్పుతేగలదని, నిజానికి ప్రధాని అసెంబ్లీలో వర్ణించినదంతా వాస్తవమే అయినప్పటికీ, పరిస్థితులు అంతదూరం విషమించి పోకుండానే సముచిత చర్యలను తీసుకొనవలసి ఉండినా అధికారులు సలహాలను ఇచ్చి వుండవలసింది. ప్రజామంత్రివర్గమని చెప్పుకుంటున్న మంత్రివర్గం నూతన సంవత్సరకానుకగా ఇట్టి ఆర్డినెన్సును ప్రజలపై ప్రయోగించడం తగదనికూడా శ్రీ వైద్యనాథయ్యర్ విమర్శించారట.

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాలో బ్రిటన్ తిష్ట

ఆచంద్రార్కం వుండాలని తెల్లదొరలు కోరుతున్నారా ?

(మన విలేఖరి)

కరాచీ, ఫిబ్రవరి 1—

ముస్లిం లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానంపై వ్యక్తిగతంగా జనాబ్ జిన్నా వైఖరిని పూర్తిగా విమర్శిస్తూ ప్రకటనలు చేసిన కాంగ్రెసు వాదులలో ... మిత్రాం గిద్వానీ మొదటివాడు ఈయన సింధు రాష్ట్ర కాంగ్రెసు పంపూర్యక్షుడు

ముస్లిం లీగ్ తీర్మానంపై తన అభిప్రాయాన్ని ... జనాబ్ జిన్నా కోరికను మన్నించి ప్రజాపరిషత్తును బ్రిటిష్ ప్రభుత్వం రద్దుచేయగలదని ... విశ్వసించజాలనని డాక్టర్ గిద్వానీ ... డు.

ముస్లిం లీగ్‌కు చెందని ముస్లింసంస్థలు ... సమైక్యతతో ముస్లిం లీగ్ అభివృద్ధి ... విధానాన్ని ఎదిరించడం అత్యవసరమని ఈ సందర్భంలో డాక్టర్ గిద్వానీ అన్నాడు

ఇదే విధంగా స్థానిక కాంగ్రెసు వాదులలో ... అన్నారు.

... ముస్లిం లీగ్ ఏమి చర్య తీసుకొనదో చెప్పడం కష్టతరమే అయినా, ప్రస్తుతానికి ... ఎత్తువల్ల ప్రజాపరిషత్తు విచ్ఛిత్తి ... జనాబ్ జిన్నా ఆశిస్తున్నాడనిమాత్రం ...

... పిదప ప్రజాపరిషత్తులోని ముస్లిం ... వేరే సమావేశమై "బి". "సి" ... రాజ్యాంగ విధాన నిర్మాణానికై యత్నించ ...

... నెల 15 వ తేదీ ప్రాంతంలో ఇక్కడి ... జనాబ్ జిన్నా బొంబాయి వెళ్లి ఆ పిదప ... సభలో పాల్గొనడానికై ఢిల్లీ వెడు ...

లార్డ్ వేవెల్ అసంతృప్తి?

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1—

నిన్న కరాచీలో ముస్లిం లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానం ధోరణి పట్ల లార్డ్ వేవెల్‌కు అసంతృప్తి జనించిందని, సహాయ నిరాకరణకే ముస్లింలీగ్ నాయకులు నిర్ణయించడం చాలా దురదృష్టకరమని వైస్రాయి భావిస్తున్నాడని అభిజ్ఞవర్గాలు అంటున్నారు.

ముస్లిం లీగ్ కరాచీ తీర్మానంపై లార్డ్ వేవెల్‌గాని, బ్రిటిష్ ప్రభుత్వంగాని ఏ విధంగా ప్రకటన చేయగలదోనని కాంగ్రెసు నాయకులు నిరీక్షిస్తున్నారనికూడా తెలుస్తున్నది.

జనాబ్ జిన్నా బిర్రబిగింపు

నిర్బంధ వర్గీకరణకు కాంగ్రెసు ఆమోదించగలదనే భ్రమయేకారణం?

ముస్లింలీగ్‌కు నరేంద్రుల లోపాయికారీ మద్దతు

('ఆంధ్ర ప్రభ' ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1—

"అంతా అనుకున్నట్టే జరిగింది", "వేవెల్ దగాచేశాడు", "తిరిగి బ్రిటిష్ ప్రభుత్వంపైనే బాధ్యతపడింది"—ఇవీ, నిన్న ముస్లింలీగ్ కార్యవర్గం చేసిన తీర్మానం (ప్రజా-పరిషత్తును 'రద్దుచేయాలంటూ) పై రాజకీయవర్గాలలో వినవచ్చిన విమర్శలు.

ఎంతదూరంపోవాలో అంతవరకు జనాబ్ జిన్నా పోయాడాని, ప్రస్తుతం ఈ విషయం ప్రజాపరిషత్తుకే సంబంధించినది కావడంచేత, ఇక కాంగ్రెసు ఎలాంటి హామీలను ఇవ్వవలసిన అవసరం లేనేలేదని రాజకీయవేత్తలు అంటున్నారు.

డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనలో వివరింపబడిన కార్యవిధానాన్ని కాంగ్రెసు ఆమోదించినదో లేదో ఇప్పుడు నిష్కర్షగా వివరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసిన అవసరం వచ్చిందని, కేవలం అసత్య వాగ్దానాల ద్వారానే తాత్కాలిక ప్రభుత్వంలోనికి ముస్లింలీగ్ గొనిరాబడిందేమోకూడా స్పష్టంగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించవలసి వుంటుందని రాజకీయ వేత్తలు అంటున్నారు.

ముస్లిం లీగ్ తన వైఖరిని మార్చుకొనగలదని కాంగ్రెసుకు లార్డ్ వేవెల్ హామీ ఇచ్చాడని, ఇప్పుడు ఆయన తన మాటలను నిలబెట్టుకొనవలసిన తరుణం వచ్చిందనికూడా ఈ సందర్భంలో రాజకీయవర్గాలు విమర్శిస్తున్నారు

ముస్లింలీగ్ పత్రిక "డాన్" వరుసగా వ్రాస్తున్న సంపాదకీయాలు, ముస్లిం లీగ్ కార్యవర్గ సభ్యులు చేస్తున్న ప్రకటనలు, లీగ్ కార్యదర్శి మిస్టర్ లియాకత్ ఆలీ వేసిన ప్రశ్నావళి ఇదివరకే ముస్లిం లీగ్ ఇలా నిర్ణయించగలదని నిరూపించినవి

మొదటినుంచి మొండిపట్టుపట్టడం, కాంగ్రెసును అంటోకనపెట్టి తుదకు దానిచేత అతి ముఖ్య నిర్ణయాలు చేయించి, దేనికీ సమ్మతించక, ఎదురుతిరిగి ప్రత్యర్థిని దుయ్యబట్టుతూ, దానిలో లోపాలను వెదుకుతూ, తిరిగి బిర్రబిగవడం—ఇదే జనాబ్ విధానమని, తిరిగి ఈ విధానాన్నే ఆయన అనుసరిస్తున్నాడని రాజకీయ వేత్తలు అంటున్నారు.

అమాత్య ప్రణాళికలో 19 వ పేరాలో అతిముఖ్యమైన "సింపుల్ మెజారిటీ ఓటింగ్" విధానానికి బ్రిటిష్ ప్రభుత్వంచేత ఒప్పించినపిదప, నిర్బంధ వర్గీకరణకు అమాత్య ప్రణాళికలో అవకాశం ఎక్కడా లేకపోవడంచేత దానికోసం తిరిగి బిర్రబిగిస్తే, అందుకుకూడా కాంగ్రెసు ఆమోదించగలదనే వుద్దేశంతోనే జనాబ్ జిన్నా ఇలా వ్యవహరిస్తున్నాడని తోస్తున్నది

సంస్థానాధిపతులతో జనాబ్ జిన్నా కుట్ర

భోపాల్ నవాబ్ అధ్యక్షత్వంక్రింద సంస్థానాధిపతులు, జనాబ్ జిన్నా యాజమాన్యం క్రింద ముస్లిం లీగ్లులసి ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ఇలా తీర్మానాలు చేశారని, వీరికి బ్రిటిష్ దనికవర్గాల మద్దతుకూడా కలదని సూక్ష్మ ఎరిశీలకులు అంటున్నారు.

ఏది ఎలాజరిగినప్పటికీ ప్రజాపరిషత్తు తిరిగి ఏప్రిల్ నెలలోగాని సమావేశం కాబోదు గనుక ఈలోగా చాలా మార్పులు జరగడానికి అవకాశం వుంది.

ముస్లిం మెజారిటీ రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఒక ప్రజాపరిషత్తును ఏర్పాటుచేయాలని ఆదినంతరం కోరడానికి ప్రాతిపదికగా ఆ విధంగా కరాచీలో లీగ్ కార్యవర్గం తీర్మానం చేసిందని రాజకీయ వేత్తల అభిప్రాయం.

ప్రస్తుతానికి తిరిగి బ్రిటిష్ ప్రభుత్వంపైనే బాధ్యత పడిందని కూడా వీరు అంటున్నారు.

నరేంద్ర మండలి కనుసైగ చేసిందా ?

కాంగ్రెసు వైఖరిని విమర్శిస్తూ నరేంద్రమండలి, ముస్లిం లీగ్ చేసిన తీర్మానాలు పరస్పరం సంబంధం కలిగివున్నవని, నరేంద్రమండలి ఆ విధంగా తీర్మానంచేయుడంవల్లనే ముస్లిం లీగ్ మరింత బిర్రబిగిసిందని విశ్వాసిక రాజకీయ వేత్తలు అంటున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇక సంస్థానాధీశుల సహకారాన్ని పొందగలిగేటట్టుగా వారిపట్ల తనవైఖరిని కాంగ్రెసు మార్చుకొనడం అత్యవసరమని ఒక సంస్థాన ప్రతినిధి అన్నాడు.

ప్రస్తుతం ప్రజాపరిషత్తులో కేవలం కాంగ్రెసు ప్రతినిధులు మాత్రమే వున్నారని తన తీర్మానంలో ముస్లిం లీగ్ చేసిన విమర్శకు ఇటీవల మిస్టర్ చర్చిల్ అన్నమాటలే ప్రాతిపదికయని, మిస్టర్ చర్చిల్‌కు ప్రజాపరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేన్‌బాబు సమాధానమిచ్చాడని కాంగ్రెసు వర్గాలు అంటున్నారు.

ప్రజాపరిషత్తుపట్ల ఇంతటి విద్వేషభావాన్ని ముస్లిం లీగ్ ప్రకటించినందుకు కాంగ్రెసు అధికారవర్గాలు ఆశ్చర్యం ప్రకటించారు.

అలీజహీర్ విమర్శ

లక్నో, ఫిబ్రవరి 1—

"ఇవ్విటికి మొండిపట్టు పట్టడానికే ముస్లిం లీగ్ నిర్ణయించడం శోచనీయం. అమాత్య ప్రణాళికను తిరస్కరించడానికి మారుగా "బి", "సి" వర్గాలలోని మైనారిటీలకు లీగ్ నాయకులు హామీ నిచ్చి, ప్రతిష్టంభనా నివారణకు కృషి చేసి వుంటే చాలా బాగుండేది" అని తాత్కాలిక భారతప్రభుత్వ మాజీ సభ్యుడు మిస్టర్ అలీ జహీర్ లీగ్ కార్యవర్గ తీర్మానాన్ని విమర్శించాడు.

ముస్లిం లీగ్ ఈ కార్యవర్గం అవలంబించిన ఆశోచనీయ విధానాన్ని ముస్లింప్రజానీకం త్రోసిరాజనగలదని తానాశిస్తున్నాననికూడా ఈ సందర్భంలో మిస్టర్ అలీజహీర్ అన్నాడు.

రాష్ట్రపతి ఆచార్య కృపలాని నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:—"కాంగ్రెస్ వర్కింగ్ కమిటీనుంచి శ్రీ శరత్ చంద్రబోస్ రాజీనామా చేసినందున, ఆయన స్థానే డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్‌ను పనిచేయవలసిందని నేను కోరాను, అందుకు డాక్టర్ ఘోష్ సమ్మతించారు."

పంజాబ్ మంత్రివర్గం

ప్రజలకు ప్రాతినిధ్యంవహించడంలేదని ముస్లింలీగ్ కార్యవర్గం విమర్శ

శాసనధిక్కారోద్యమాన్ని అహింసాయుతంగా కొనసాగించమని ముస్లిములకు విజ్ఞప్తి

కరాచీ, ఫిబ్రవరి 1—

అఖిల భారత ముస్లిం లీగ్ కార్యవర్గంవారు నాలుగు రోజుల సమావేశం అనంతరం నేటి రాత్రి 8-45 గంటలకు తిరిగి ఎప్పుడు కలుసుకొనేదీ తేదీ నిర్ణయించకుండా సమావేశం వాయిదావేశారు. ఈ సమావేశంలోనే పంజాబ్ పరిస్థితిపై ఒక దీర్ఘమైన తీర్మానం ఆమోదించబడింది. బీహార్ పరిస్థితినిగురించి, హజారా పరిస్థితిని గురించికూడా వీరు ఆమోదించిన రెండు తీర్మానాలు రేపు వెలువడతాయని తెలుస్తున్నది.

పంజాబ్ తీర్మానంలో ముస్లిం లీగ్ నేషనల్ గార్డ్స్‌పై నిషేధాజ్ఞను విధించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆ అవమాన కరమైన ఉత్తరువులను విజయవంతంగా ప్రతిఘటించినందుకు పంజాబ్ ముస్లిములను అభినందించారు.

పంజాబ్‌లో ముసల్మానులు గురికావలసివచ్చిన కష్టనష్టాలకు కార్యవర్గం, వారికి తమ హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తూ, పంజాబ్ రాష్ట్రంలో ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని అణచివేసే ఉద్దేశంతో ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యను ప్రతిఘటించడం విషయంలో క్రమశిక్షణతోకూడిన అహింసాయుతమైన, గౌరవప్రదమైన వైఖరిని ప్రదర్శించాలని సలహా ఇచ్చారు.

పంజాబ్ ముస్లిం లీగ్ వారి ప్రస్తుత ఉద్యమం కేవలం మామూలుపౌరస్వత్వాలను తిరిగి చేకూర్చే నిమిత్తమే ఉద్దేశింపబడిందని, మత వర్గ ద్వేషాలతో దాని కెంతమాత్రం సంబంధంలేదనీ కార్యవర్గ సమావేశంలో పునరుద్ఘాటించబడింది.

రాజకీయోద్యమాలపై విధించిన నిషేధాజ్ఞలన్నిటిని వెంటనే రద్దుచేసి ఈ సందర్భంలో అరెస్టు చెయ్యబడి జైలులో పెట్టబడిన వారినందరను విడుదల చెయ్యవలసిందని వీరు పంజాబ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముస్లింలీగ్ కార్యవర్గం పంజాబ్ పరిస్థితి విషయమై ఆమోదించిన తీర్మానంలో ఈ క్రింది విషయాలున్నవి:

ప్రజాప్రాతినిధ్య బలంలేని పంజాబ్ మంత్రివర్గం

ప్రజాప్రాతినిధ్య బలంలేని ప్రస్తుత పంజాబ్ మంత్రివర్గానికి ప్రజాదరణ ఎంతమాత్రంలేదు. పంజాబ్‌లో అత్యధిక సంఖ్యా బలంగల ముస్లిం లీగ్ పార్టీకి, మొత్తంమీద ముస్లిము లందరకు ప్రతికూలంగా పనిచేసే పక్షాలకు చెందిన వారిందులో సభ్యులుగా వున్నారు ప్రజాభిప్రాయానికి, ప్రజాస్వామిక సూత్రాలకు భయపడే యీ మంత్రులు, రాజకీయ చైతన్యం అలవరచుకొన్న పంజాబ్ ప్రజానీకం కోరికలకు వ్యతిరేకంగా తమ పదవులను భద్రంగా నిలబెట్టుకోవాలనే కాంక్షతో నిర్లక్ష్యంగా, నిర్దాక్షిణ్యంగా ప్రజల రాజ్యాంగ స్వాతంత్ర్యాన్ని నిరాకరించి, ప్రజాభిప్రాయాన్ని అణచివేసే పాసిస్టు పద్ధతుల నవలంబిస్తూ తమకు ప్రతిపక్షులైన వారినందరను హింసించడానికి పూనుకొన్నారు.

ఏదో ఏదాది కొకసారి తొందరగా బడ్జెట్‌పై వోటు చెయ్యడానికి తప్ప, రాష్ట్ర శాసనసభలు పని చెయ్యడం మానివేసి చాలాకాలమయింది.

అనధికార అంశాలను శాసనసభలలో ప్రవేశపెట్టడానికి ప్రతికూలపక్షంవారి కెంతమాత్రం అవకాశం లేనేలేదు. రాష్ట్రంలో ఎక్కడా సభలు జరగకూడదని 144 వ సెక్షన్ ప్రయోగించడంలో వీరి పరిపాలనా క్రమంలో మామూలు మర్యాదయిపోయింది.

పౌరస్వత్వాలను, పత్రికాస్వాతంత్ర్యాన్ని నామమాత్రావశిష్టాలుగా చేసే నిమిత్తం ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును వీరు ఏకోశాక వంకకో అమలు పరిచారు. ఈ అంశాలన్నిటికీ, వానివల్ల కలిగే సకల విధ కష్టనష్టాలకు ఒక్క ముస్లిములే గురికావలసి రావడం ప్రత్యేకంగా గమనించదగిన విషయం. తక్కిన వర్గాల వారందరకు తమ తమ ప్రతినిధులు మంత్రివర్గంలోను, పరిపాలనా యంత్రాంగంలోను వుండడమే దీనికి కారణం.

హింసాకాండ

ముస్లిములలోని ప్రబలమైన సంఘీభావాన్ని నాశనం చెయ్యాలనే ఉద్దేశంతోనే ప్రస్తుత మంత్రివర్గం ఒక తీవ్రమైన హింసాకాండను ప్రారంభించింది దీనికి ముఖ్యంగా గురి అయినవారు పల్లెటూళ్ళలో నివసించే ముస్లిం ప్రజాసామాన్యము. వారిలో అనేక వేలమందికి దక్కేది, కిరసనాయిలు మొదలైన కంట్రోల్ వస్తువులు దొరకకుండా చేయబడుతున్నది. ముస్లింలీగ్‌ను అణచివెయ్యడానికి మంత్రివర్గం అవలంబించే విధానంలో పనిముట్లుగా పని చెయ్యడానికి నిరాకరించిన ముస్లిం ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు మొదలుకొని గ్రామోద్యోగుల వరకు అందరను అవమానించి, క్రూరత్వంతో కూడిన పదవులనుంచి తొలగిస్తున్నారు.

పంజాబ్‌లోని ప్రస్తుత విషమ పరిస్థితికి, ముస్లిముల రాజకీయ రాజ్యాంగ ఉద్యమాలను అణగద్రొక్కి, వారికేవిధమైన పౌరస్వత్వాలు లేకుండా చెయ్యడానికి ప్రయత్నిస్తున్న పంజాబ్ ప్రభుత్వమే కారణమని లీగ్‌కార్యవర్గంవారు పూర్తిగా విశ్వసిస్తున్నారు

పంజాబ్‌లో అనేక విషమ పరీక్షలకు గురి అవుతూ, అనేక విధములైన కష్టనష్టాలకు పాల్పడుతున్న ముస్లిములకు లీగ్ కార్యవర్గం తన హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తూ, ప్రజాస్వామిక సూత్రాలను రూపుమాపడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను ప్రతిఘటించడం విషయంలో గౌరవప్రదంగా పూర్తిగా అహింసాయుతమైన క్రమశిక్షణను ప్రదర్శించవలసిందని వారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పంజాబ్‌లో ముస్లింలీగ్ నడిపిస్తున్న ఉద్యమం కేవలం ప్రజలకు పౌరస్వత్వాలను తిరిగి చేకూర్చడానికేనని, దానికీ మత వైషమ్యాలకు ఎట్టి సంబంధంలేదని లీగ్ కార్యవర్గం పునరుద్ఘాటిస్తూ, ప్రత్యేకాధికారాలను వినియోగించి రాజకీయోద్యమాలను అణగద్రొక్కడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంటనే ఆపుచేసి, ఈ సందర్భంలో అరెస్టు చేయబడి, జైలులో పెట్టబడిన వారినందరను విడుదల చెయ్యవలసిందని పంజాబ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు"

పాలస్తీనా విభజనకు బ్రిటిష్ ప్రభుత్వామోదం?

కాలనీల మంత్రి ప్రణాళికను తయారుచేసి దానిని వెంటనే అమలు జరపాలని కోరుతున్నాడట

విభజనకు మంత్రివర్గంలో అధికసంఖ్యాకులు సమ్మతిస్తున్నారట

లండన్, ఫిబ్రవరి 2—

పాలస్తీనాలో యూదులకు ఇదివరలో మారిసన్ ప్రణాళికలో సూచింపబడినకంటె కూడా, ఎక్కువ భూభాగం యిచ్చి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాలని కాలనీల శాఖామంత్రి ఆర్థర్ క్రీచ్-జోన్స్ ఒక నూతన ప్రణాళికను తయారుచేశాడనీ, అందుమూలంగా బ్రిటిష్ మంత్రివర్గంలో భేదాభిప్రాయాలు యేర్పడ్డవనీ నేటి "అబ్జర్వర్" పత్రిక ప్రకటించింది.

"అబ్జర్వర్" పత్రిక రాజకీయ విలేఖరి ఇంకా యీ క్రింది విధంగా వ్రాస్తున్నాడు.

"... అరబ్‌లతో నేమి, యూదులతో నేమి లండన్ సంప్రదింపులు ఇంతవరకు ఏ విధంగాను ఫలించక పోయినప్పటికి, పాలస్తీనా విషయమై క్రీచ్-జోన్స్ ... ప్రణాళిక తయారు చేశాడని ... తెలిసింది

"పాలస్తీనాను విభజించాలనే సూత్రాన్ని మాత్రమేకాక, మారిసన్ ప్రణాళిక ఆమోదించిన దానికంటె కూడా ఎక్కువమేరను యూదుల కివ్వాలని ... ది నిర్ధారిస్తున్నది.

"క్రీచ్-జోన్స్ ప్రతిపాదనలు మంత్రివర్గంలో భేదాభిప్రాయాల్ని కలిగించింది ఈ ప్రణాళికను వెంటనే అమలు జరపాలని ఆయన అంటున్నాడు. అమలుజరిపి, ఆ పిమ్మట యూదు, అరబ్ నాయకులతోనిమిత్తం లేకుండా మిత్రరాజ్య సమితికి పంపాలంటున్నాడు.

"బ్రిటిష్ మంత్రులలో అధిక సంఖ్యాకులు క్రీచ్‌జోన్స్ ప్రణాళికను దానిని వెంటనే జరపాలనే ప్రతిపాదనను ఆమోదిస్తున్నా నాకు సమ్మతగిన కారణాలు కానవస్తున్నాయి

"పాలస్తీనా విషయంలో బ్రిటిష్ ప్రభుత్వంఈ ప్రణాళికకంటె కూడా జాగ్రత్తతో తన విధానాన్ని అవలంబించాలని విదేశాంగమంత్రి బెవిన్‌వాదన. ప్రధాని అట్లీ ఈ వాదనను బలపరుస్తున్నాడు."

"అందుచేత, అరబ్‌లతో, యూదులతో సంభాషణలను ఇంకా సాగించాలని, ఫలితం కానరాకపోతే, బ్రిటిష్ నిర్ణయాన్ని సెప్టెంబరువరకు వాయిదా వెయ్యాలనీ బెవిన్ అంటున్నాడు.

"ఏమంటే ... అంతర్జాతీయం ... బెవిన్ యూదులతో, అరబ్‌లతో వేర్వేరుగా సమాలోచించి, తన సంభాషణల ఫలితాన్ని మంత్రివర్గానికి నివేదించాలి

"ఆ విధంగా బెవిన్ అరబ్‌లను కలుసుకొని, అరబీల ప్రతిపాదన మూలంగా పాలస్తీనాసమస్య పరిష్కారం కాదని చెప్పాడట. ఇంకయూదులతో ఇలా అన్నాడట— పాలస్తీనా సమస్యా పరిష్కారానికి మీ సూచనకై బ్రిటిష్ ప్రభుత్వం ఇంకా ఎదురుచూస్తున్నది.

"ఈ సంభాషణలు యీ విధంగా జరుగుతూ వుండగా పార్లమెంటరీ కార్మిక పక్షంలోని విదేశ వ్యవహారాల సంఘం సమావేశమై, తుదకు పాలస్తీనా విభజన యత్నాన్ని ఆమోదించినదని నాకు తెలియవచ్చింది

ఏది ఏమైనా, ప్రభుత్వం తన ప్రణాళికను మిత్రరాజ్య సమితిలో ప్రవేశ పెట్టగలదనేది ఇప్పుడు నిశ్చయమైంది.

"జనరల్ అసెంబ్లీలో బ్రిటన్‌ను సమ్మా ప్రతిఘటించే మోడిల, అరబ్ రాజ్యాలు రష్యన్ రాజ్యాల కూటమిలో చేరగలవని అనుకోవచ్చు"

పాలస్తీనాలోని అమెరికనులు

నిర్గమించరని ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1—

పాలస్తీనాలో గల 4,900 మంది అమెరికనులను వైదొలగింప నవసరం కానరావని నేడు జర్నలిస్టుల సమావేశంలో విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ప్రకటించాడు.

జెరూసలేంలోని అమెరికన్ కన్సల్-జనరల్ పింకెర్టన్ నుంచి వచ్చిన సమాచారాన్ని పురస్కరించుకొని ఈ నిర్ణయం చెయ్యబడిందనికూడా అతడన్నాడు.

బ్రిటిష్ పౌరుల నిర్గమనం

జెరూసలేం, ఫిబ్రవరి 1—

పాలస్తీనాలోని బ్రిటిష్ కుటుంబాల నిర్గమనం సోమవారం కాక, మంగళవారంనాడు ప్రారంభం కాగలదని తెలుస్తున్నది

ఓడరేవుల వరకు బ్రిటిష్ కుటుంబాలను చేరుకవెళ్ళడానికి రాయల్ విమానాలు ఉపయోగించబడగలవు ఇందునిమిత్తం మూడు ప్రత్యేక విమానాలు కేటాయించబడ్డాయి.

సర్ జి. ఎస్. భాజ్‌పాయ్ పితృ వియోగం

లక్నో, ఫిబ్రవరి 1—

సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ గారి తండ్రి సర్ సీతల్ ప్రసాద్ బాజ్‌పాయ్ లక్నోలో నేటి రాత్రి మరణించారు. ఆయన ఇదివరకు యు.పి. లో జిల్లా, సెషన్ జడ్జిగా పనిచేసి రిటైరైనారు. ఆయన జైపూర్‌లో ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు.

ముస్లింస్త్రీ వాలంటీర్ దళం

కరాచీ, ఫిబ్రవరి 1—

నిన్న కరాచీలో జరిగిన ముస్లింస్త్రీల బహిరంగ సభలో పంజాబ్ స్త్రీ నేషనల్ గార్డ్స్ సహాయార్థం సుమారు 1,000 మంది స్త్రీ వాలంటీర్లను చేర్చుకొన్నారు.

పంజాబ్ ప్రభుత్వ ... చర్యలను ఖండిస్తూ ఈ సభలో ఒక తీర్మానం ఆమోదింపబడింది.

ప్రకటన

కలెక్టర్ ఆఫీస్, గద్వాల్ స్టేట్

తేదీ 30-1-47

ఇందుమూలకముగా అంగ్రేజీ యిలాకావారలకు హెచ్చరిక చేయునది ఏమన, గద్వాల సంస్థానములో మాఘ శు॥ 15 లకు జరుగబడే ఉత్సవములో అనేకులు జూదముయ ఆడుటకు ఏయిచేస్తూ వుంటారు. యీ సంవత్సరం యీలాటి ఏవిధమైన జూదములు యీ ఉత్సవములలో జరుగగూడదని కఠినమైన ఉత్తర్వులు యివ్వబడివున్నవి. కాబట్టి, వుత్సవమునకు ఏయిచేయువారలు యీ జూదముల వుద్దేశ్యముకు వుంచకూడదని యీద్వారా తెలుపబడుతున్నది. ఒకవేళ ఎవరేకాని యిందుకు విరుద్ధముగా వర్తించిన కఠినమైన శిక్ష యివ్వబడునని యీధిగా నమ్మవలసినది.

మహమ్మద్ అలీఖాన్,
1st తాలూకాదారు, గద్వాల్ స్టేట్ (N. S. Ry.)

మద్రాసు కార్పొరేషను
జనరల్ స్టోర్స్

నోటీసు

1947 ఏప్రిల్ 1 వ తేదీనుండి 1947-48 సంవత్సరానికి ఈ దిగువ తెలిపిన వస్తువులను సప్లయిచేయడానికి సీల్డు టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 1947 ఫిబ్రవరి 13 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు

1 వ భాగం (i) హార్డ్వేర్ ఎంజినీరింగ్
(ii) టూల్స్ ఎంజినీరింగ్
(iii) మెటల్స్
2 వ భాగం (i) సండ్రీ ఆర్టికల్స్
(ii) సబ్బు, హెవీ కెమికల్స్
(iii) ద్రావకాలు, నూనెలు
(iv) పెయింట్స్, వార్నిష్ వగైరా
3 వ భాగం (i) కలప (సాన్, రౌండ్)
(ii) బిల్డింగ్ సామగ్రి
(iii) వివిధ వస్తువులు
(iv) బొగ్గు, కోక్ వగైరా

టెండర్, పెర్ఫ్యూ ఒడంబడికల ఫారములు ఒక్కొక్క భాగానికి మూడు కాపీలు రు. 5/- లకు మద్రాసు ట్రెవిలియన్ బేసిన్ స్ట్రీటులోని స్టోర్సు ఆఫీసరు ఇన్ ఛార్జివద్ద దొరకగలవు.

ప్రతి టెండరర్ టెండర్ డిపాజిట్‌గా టెండర్ చేసిన వస్తువుల మొత్తం ఖరీదులో 10 వ వంతు గాని, రు. 500/- గాని (ఏది తక్కువ అయితే అది) కార్పొరేషన్ (ట్రెజరీలో చెల్లించి, దాని తాలూకు స్టాంపువేసిన రశీదును టెండర్లతోచేర్చి పంపవలెను. రొక్కంగాని, కరెన్సీ నోట్లుగాని స్వీకరింపబడవు.

రిప్పన్ బిల్డింగ్స్, 30 జనవరి 1947. — జె. పి. ఎల్. షినోయ్, కమిషనర్.

నోటీసు

1947-48 సంవత్సరమునకు కాకినాడ మున్సిపల్ పరిహద్దులలోవున్న మార్కెట్లు, కసాయిశాలలు, [illegible] హవుసులు వగైరాలలో ఫీజులు వసూలు చేసుకొను హక్కులను ది 10 ఫిబ్రవరి 1947 సంవత్సరం తేదీ సోమవారం పుదయం 9 ఘంటల నుండి కాకినాడ మున్సిపల్ ఆఫీసులో బహిరంగ ముగావేలం వేయబడును. ఇతర వివరములకు యీ దిగువ సంతకముదారునుండి ఆఫీసుటైములో తెలుసుకోవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, కాకినాడ, 27-1-47 — వై. గురురెడ్డి, కమీషనరు.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్చక, కస్తూరి, అంబరు, హిమాలయపర్వత వనమూలికలతో తయారుచేయబడినది [illegible] వెల రు. 5/- డాక్టర్ ఎ. శివరాజు, చికాకోలు.

న్యూ ఆయిల్ ఎంజిన్స్ 3 బి. హెచ్. పి. నుంచి 10 బి. హెచ్. పి. వరకు. ఇంగ్లీషు మేక్. వర్టికల్ కోల్డ్ స్టార్టింగ్—స్లో స్పీడ్, డెలివరీ 1947 ఏప్రిల్‌నుంచి జూన్ వరకు.
THE NATIONAL ENGINEERING CO.
379/A, Esplanade Road, Madras 1

వేరుసెనగనూనె ఎగుమతి

మద్రాసు, ఫిబ్రవరి 1—

ఇతర రాష్ట్రాలకు (ప్రభుత్వంవారి ఖాతాను వేరుసెనగపప్పు, వేరుసెనగనూనె సప్లయిచేయుటకు ఆమోదింపబడిన టెండర్లుగలవారు జనవరిమాసానికి నిర్ణయించిన సరకును అందజేయగల తేదీని ఫిబ్రవరి 28 వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వంవారు ప్రకటించారు.

వేరుసెనగపప్పు వేరుసెనగనూనె ధరల కంట్రోలు, రవాణా విషయాలనుగురించి మద్రాసు ప్రభుత్వంవారు కేంద్రప్రభుత్వంవారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారట

ఒరిస్సాలో విద్యాసంస్థలపై బ్రిటిష్ పతాకం

కాంగ్రెసువాది ప్రభుత్వం

[illegible] విద్యార్థులమ్మె విరమణ

కటక్, ఫిబ్రవరి 1—

[illegible] ఒరిస్సా రాష్ట్రంలోని విద్యాసంస్థలపై యూనియన్ జాక్ [illegible] ... కాంగ్రెసు [illegible] ... కాలేజి విద్యార్థులు సమ్మె విరమించారు.

ఈ కాలేజి భవనంపై బ్రిటిష్ పతాకం [illegible] "ఆంధ్ర (ఒరిస్సా?) [illegible]

బొంబాయిలో పోలీసు కాల్పులు

బొంబాయి, ఫిబ్రవరి 2—

[illegible] ప్రజల గుంపుపై పోలీసు [illegible] కాల్పులు [illegible] తెలుస్తున్నది

[illegible] ఫిబ్రవరి 1—

"ముస్లిం జహా" అనే కమ్యూనిస్టు [illegible] సంపాదకుడు [illegible] కమ్యూనిస్టు [illegible] పోలీసువారు ఈ రోజున అరెస్టుచేశారు.

పౌర స్వత్వాలను భద్రతా సంఘం కాపాడాలి

పౌర స్వత్వాల సంఘానికి భారత ప్రతిపాదన

హరిజనుల వద్దనుంచి ఇంకా ఎట్టి ఫిర్యాదులూ రాలేదు

(మన వాషింగ్టన్ విలేఖరి సెక్స్ ప్లేజర్స్ నుంచి)

మాంట్రీల్, జనవరి 31—

మిత్రరాజ్య సమితిలోని "పౌరస్వత్వాల సంఘం" లోని భారత ప్రతినిధి శ్రీమతి హన్సా మెహతా ప్రపంచ పౌరస్వత్వాల బిల్లు ముసాయిదాను తయారుచేస్తున్నది. ఇది త్వరలో పౌరస్వత్వాల సంఘానికి అందచెయ్యబడాలి

వ్యక్తిగత స్వాతంత్ర్య నిరోధంవల్ల అసమ్మతి తెల్పుతూ ఈ సంఘం ప్రస్తుత సమావేశంలో పౌరస్వత్వాల అంతర్జాతీయ చట్టాన్ని పూర్తి కావించి, మొదట సాంఘిక, ఆర్థిక సమస్యల ఆమోదానికి పంపి, పిమ్మట సెప్టెంబరులో సమావేశమయే జనరల్ అసెంబ్లీకి దాఖలు చెయ్యాలి

ఇంతవరకు పెనామా, బెల్జియమ్ మున్నగు దేశాలు, ఒక అమెరికన్ కార్మికసంఘం పౌరస్వత్వాల గురించి తమ ప్రతిపాదనలు పంపించాయి.

ప్రపంచమంతటా పౌరస్వత్వాలను భద్రతా సంఘం కాపాడే బాధ్యతను స్వీకరించాలని భారత ప్రతినిధివర్గం ప్రతిపాదిస్తున్నది. అంతే, కేవలం కమ్మని పదజాలంతో అర్థంలేని ప్రతిపాదనలు చెయ్యడం కాక, వాటిని అమలుజరపడానికై భారత ప్రతినిధివర్గం వాటికి ప్రాణంపోస్తున్నది

పౌరస్వత్వాల సూత్రాలను మిత్రరాజ్యాలన్నీ అమలుజరిపి తీరాలని భారత ప్రతినిధివర్గం ప్రతిపాదన నిర్దేశిస్తున్నది. పౌరస్వత్వాల బిల్లు ప్రపంచ ప్రణాళికలోని భాగంగా చెయ్యాలని భారత ప్రతినిధివర్గం తలంపు.

భారత ప్రతిపాదనకు అభ్యంతరాలు

ఈ సమావేశంలో భారత ప్రతిపాదన ప్రవేశపెట్టబడే యెడల, బహుశా బ్రిటన్, అమెరికా, రష్యా, ఆస్ట్రేలియాలు దానిని ప్రతిఘటించ గలవు, అయితే ఇవి ఒకే విధమైన కారణంచెప్పక, వేర్వేరు కారణాలు తెల్పగలవు.

భారతీయుల సమస్యల గురించి ఈ సంఘానికి ఇంతవరకు వచ్చిన 1000 లేఖల ప్రతినొకదానిని సంపాదించ గలిగాను. వీటిలో ఆరులేఖలు మాత్రం, భారతీయులకు పౌరస్వత్వాలు యివ్వడం లేదని ఫిర్యాదు చేస్తున్నాయి.

వీటిలో రెండులేఖలు అమెరికన్ సంఘాల నుంచి వచ్చినట్టివి. ఆ సంఘాల పేర్లను ప్రస్తుతం ప్రకటించడానికి వీలుకాదు. దక్షిణాఫ్రికన్ భారతీయులకు న్యాయం జరిగించాలని ఈ లేఖలలో తెల్పబడింది.

దక్షిణాఫ్రికాలోని ఒక భారతీయసంఘం, బ్రిటిష్ డొమినియనులలోనికి భారతీయులు స్వేచ్ఛగా వెళ్ళడానికి హక్కువుండాలని కరాచీనుంచి, పార్శీలను శ్వేతజాతివారుగా అమెరికా గుర్తించడంలేదని ఫిర్యాదుచేస్తూ శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక భారతీయునివద్దనుంచి లేఖలు వచ్చాయి.

వర్ణవిభేదంవల్ల అసమ్మతి తెల్పుతూ బ్రిటిష్ గయానానుంచి ఒక లేఖ వచ్చింది.

ఇంతవరకు హరిజనుల వద్దనుంచి ఒక్క లేఖకూడా రాలేదు.

కాంగ్రెసుపట్ల కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వైఖరి

శ్రీ జయప్రకాశ్ విశదీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

"శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడు) ఢిల్లీ రాష్ట్రీయ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ సమావేశంలో ఇలా అన్నాడు:" సంపూర్ణ స్వాతంత్ర్యం నిమిత్తం సాగుతున్న పోరాటం ఇంకా పూర్తికాలేదు. సామ్రాజ్య వ్యతిరేక వర్గాలన్నీ ఇప్పుడు ఒక పతాకంకిందచేరి సమష్టి ప్రతిఘటన సాగించవలసి వుంటుంది కాబట్టి నేడు కాంగ్రెసునుంచి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ విడిపోవలసిన అవసరం కనిపించడంలేదు.

కాంగ్రెస్ దాని విప్లవ స్వభావాన్ని వదలుకుని, ప్రస్తుతం రీతిగా సమాధాన వైఖరిని అవలంబిస్తూ చట్టబద్ధమైన కార్యక్రమాన్ని అనుసరించే పక్షంలో, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఒక ప్రత్యేక సంస్థగా ఏర్పడవలసి వుంటుంది

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటిరాత్రి పాట్నాకు వెళ్ళాడు.

స్టేట్ కౌన్సిల్ అధ్యక్షపదవికి హుస్సేన్ ఇమామ్ నియామకం

న్యూఢిల్లీ జనవరి 31—

మిస్టర్ హుస్సేన్ ఇమామ్ స్టేట్ కౌన్సిల్ అధ్యక్షునిగా నియమించబడినట్లు ప్రకటించబడింది. గత కౌన్సిల్ సమావేశంలో రాజీనామా ఇచ్చిన సర్ [illegible] మేనకజీ దాదాభాయ్ స్థానే మిస్టర్ ఇమామ్ ఈ పదవిని స్వీకరిస్తారు

మిస్టర్ హుస్సేన్ ఇమామ్ స్టేట్ కౌన్సిల్‌లో ముస్లిం లీగ్ పార్టీ నాయకునిగా వుంటున్నారు.

తాజావార్తలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1—

సరిహద్దు మండలి [illegible] తీర్మానం సందర్భంలో భోపాల్ నవాబు, [illegible] అభ్యంతరాలు [illegible] తెలుస్తున్నది.

"లొంగుబాటుకన్న ఆత్మహత్య మేలు"

నవగ్రామ్‌లో మహిళలకు గాంధీజీ హితవు

నవగ్రామ్ ఫిబ్రవరి 31—

నవగ్రామ్‌లో మహిళలు గాంధీజీతో ప్రసంగిస్తూ, [illegible] హింసించేటప్పుడు వారిపై [illegible] ప్రతిహింస [illegible] అవలంబించవలసి వచ్చినప్పుడు [illegible] గాంధీజీ ఇంకా ఇలా అన్నారు:

"హింసకు ఉపక్రమించడానికి సన్నాహం లేని అవసరంలేదు. అత్యుత్కృష్టమైన ధైర్యసాహసాలను అలవరచుకొని ఎదిరించేందుకు అవలంబించే అహింసకే ఎంతో పూర్వికృష్ట అవసరం.

అహింసావలంబకుడు విపరీత పరిస్థితిలో ఎన్నడూ పడడు అతడు ధైర్య సాహసాలతో మరణానికి సన్నద్ధుడౌతాడు. పురుషుడుగాని, స్త్రీగాని మరణానికి వెరవకుండా దుండగీళ్లను ఎదుర్కొనాలి. తమకు ఎవ్వరూ తోడులేరని జంకకూడదు. ఎందుకంటే, వారు నిజంగా అపేక్షించవలసిన సహాయం భగవంతునినుంచే రాగలదు.

ఇంతకన్న మరొకవిధంగా నేను హితబోధ చేయలేను. నేను బోధించే దానిని అమలు జరుపడానికే ఇక్కడికి వచ్చివున్నాను. దుండగీళ్ళు ఎదుర్కొనేటప్పుడు స్త్రీలకు ఆయుధాలులేకుండా ప్రతిఘటన సాధ్యపడదనుకోండి. అట్టి పరిస్థితిలో ఆయుధాలు ఉపయోగించాలని వారికి ఎవ్వరూ సలహా యివ్వనవసరంలేదు. వారా పనిచేసి తీరాలి.

స్త్రీలు ఆయుధాలు ఉపయోగించవచ్చునా అనే ప్రశ్నకు గాంధీజీ ఇలా జవాబిచ్చారు: "ప్రజలు సహజంగా స్వతంత్రులై వుండాలి. అహింసకే మహత్తరమైన ప్రతిఘటనశక్తివున్నట్లు గుర్తించినవారు ప్రజలు తదనుగుణంగా తమ జీవితాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తారు. హింసావిధానంలోనినిష్ప్రయోజకత్వాన్ని గుర్తించలేనివారు ఆయుధాలు సంపాదించి, వాటిని తమ శక్తికొద్దీ ప్రయోగించడానికి ప్రయత్నిస్తారు.

"దుండగీళ్ల ఎదుర్కొనే అప్పుడు స్త్రీ వారికి లోబడడంకన్న ఆత్మహత్య చేసుకోడం సముచితంకాదా" అని ఒకస్త్రీ ప్రశ్నించగా అందుకు గాంధీజీ ఇలా జవాబిచ్చారు:

"జీవితంలో ఎక్కడా లొంగుబాటుకు అవకాశం వుండకూడదనేదే నా ఉద్దేశం. లోబడడంకన్న ఆత్మహత్య చేసుకోడమే స్త్రీకి మేలు. ప్రాణాలను ఎలా అంతమొందించుకోడం అనేవిషయంలో నేను సలహా చెప్పదలచుకోలేదు. ఇక్కడ మరొక విషయాన్ని గుర్తించాలి ఒక స్త్రీ ఆత్మహత్య చేసుకోదలచిందంటే ఆమెకు అట్టి నైతిక ప్రతిఘటనబలం వున్నదన్నమాట. తదనుగుణంగా ఆమె చిత్తశుద్ధి కూడా కలిగివుంటుంది. అట్టిస్త్రీని దుండగీళ్లు ఏమీ చేయలేరు."

"ప్రాణం తీసివేయవలసివచ్చినప్పుడు తన ప్రాణాన్నే అంతమొందించుకోడం మంచిదా, లేక ఎదుటివానిని చంపడం మంచిదా" అని ఒకరు ప్రశ్నించగా గాంధీజీ జవాబిస్తూ ఈ రెండింటిలో ఏది మంచిదని ఆలోచించవలసివస్తే మొదటి పద్ధతే తనకు సమ్మతమన్నారు.

అమిషపారాకు గాంధీజీ ఆగమనం

గాంధీజీ జైత్రయాత్ర కార్యక్రమం

అమిషపారా, ఫిబ్రవరి 1—

గాంధీజీ నేడు అమిషపారా చేరుకున్నారు. ఇది జైత్రయాత్ర కార్యక్రమం సందర్భంలో గాంధీజీ దర్శిస్తున్న 27 వ గ్రామం. గాంధీజీ నవగ్రామ్‌నుంచి నేటిపుదయం 7-30 గంటలకు బయలుదేరి 8-45 గంటలకు అమిషపారా చేరుకున్నాడు. దాదాపు మూడుమైళ్ళు నడవడానికి గాంధీజీకి 75 నిమిషాలు పట్టింది.

మార్గమధ్యంలో గాంధీజీ రెండు ముస్లింగృహాలను దర్శించారు. అక్కడ ఆయనకు నారింజ పండ్లు సమర్పించబడినవి గాంధీజీతో స్థానిక ముస్లిం యూనియన్ అధ్యక్షుడు ప్రయాణం చేస్తున్నాడు. గాంధీజీ శ్రీ జమీనీ భట్టాచార్యగారి ఇంటిలో బసచేస్తారు.

గాంధీజీ జైత్రయాత్ర కార్యక్రమంలో మొదటి భాగం సాధుర్‌ఖిల్ చేరుకోడంతో సమాప్తి చెందుతుంది ఇక కార్యక్రమంలో రెండవభాగంప్రకారం గాంధీజీ ఈ క్రింది తేదీలలో ఈ క్రింది గ్రామాలను దర్శించనున్నాడు:

ఫిబ్రవరి 5 వ తేదీని శ్రీనగర్; 6 వ తేదీ ధరమ్‌పూర్; 7 వ తేదీ ప్రసాద్‌పూర్, 8 వ తేదీ నందిగ్రామ్, 9,10 వ తేదీలలో విజయనగర్, 11 వ తేదీ హాంసండీ, 12 వ తేదీ [illegible]; 13, 14 తేదీలు కేరోవా; 15,16 తేదీలు దేవీపూర్; 17 వ తేదీ చార్ సుఖియా; 18 వ తేదీ అలూనియా, 20 వ తేదీ రామ్‌పూర్‌లామాయా, 21 వ తేదీ కమలాపూర్ (ఆర్జిపర్గాపూర్); 22 వ తేదీ చార్ కృష్ణాపూర్, 23 వ తేదీ చార్ సోల్లా: 24 25 తేదీలు దార్ హైమ్ అనగా గాంధీజీ ఫిబ్రవరి 5 వ తేదీ లగాయతు 17 గ్రామాలలో పర్యటన సాగించనున్నారు.

మోటారు రవాణా పునర్నిర్మాణం

జిల్లా ట్రాఫిక్ బోర్డుల స్థాపన

మద్రాసు, ఫిబ్రవరి 1—

మోటారు రవాణాకు పునర్నిర్మాణం [illegible] యుద్ధానికి పూర్వం [illegible] జిల్లా ట్రాఫిక్ బోర్డులు తిరిగి అమలులోకి తేవాలని ప్రభుత్వం [illegible]

జిల్లా ట్రాఫిక్ బోర్డుల కొనసాగు సభ్యులు, ఇతర అనధికార ప్రతినిధులతోబాటు జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు అక్కాయిషీలో పనిచేస్తారు.

ఆందోళన చెందవలదని అస్సాముకు గాంధీజీ సలహా

"ఎ. ఐ. సి. సి. తీర్మానంలో తగు రక్షణలున్నవి"

గౌహతీ, జనవరి 31—

సెక్షన్లపట్ల, వర్గీకరణపట్ల అస్సాం అవలంబించదగు విధానాన్ని స్పష్టంగా వివరించబడకపోయినా, అందుకు తగినంత అవకాశం ఎ. ఐ. సి. సి. తీర్మానంలో కల్పించబడినదని, ఇప్పుడే ఎలాంటిచర్య తీసుకోనడం అసమంజసం కాగలదని అస్సాం కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా తయాబుల్లాకు కాజిఖిల్ నుంచి గాంధీజీ వ్రాసిన లేఖలో వివరించారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానంవల్ల అస్సాం అసంతృప్తిని వెల్లడిస్తూ, సలహా ఇవ్వవలసిందని కోరుతూ గాంధీజీకి మౌలానా తయాబుల్లా వ్రాసిన లేఖకు సమాధానంగా జనవరి 26 వ తేదీన ఈ లేఖను గాంధీజీ వ్రాశారు.

ఆ లేఖలో గాంధీజీ ఇలా వ్రాశారు:—

"అస్సాంవారులు ఎందువల్ల ఆందోళన చెందుతున్నారో నాకు అర్థం కావడంలేదు ఆందోళనయే మానవుని పతితుణ్ణిగా చేస్తుంది. పైగా చాలమందికి సంబంధించిన సమస్యవల్ల అసలు ఆందోళన తగదు. ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానం పత్రికలలో విస్పష్టంగా ప్రచురింపబడినట్లయితే, అది స్పష్టంగా అస్సాంకు సలహా నివ్వలేకపోయినా, అస్సాం ప్రజలు తమ అభిమతానికి విరుద్ధంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్బంధాలను పెట్టడం లేదని తేలింది.

"అంతేత ముమ్ముందు పరిస్థితులు ఎలా పరివర్తనం చెందగలవో నిదానించి తెలుసుకొని, వాటికి అనుగుణంగా అస్సాం వ్యవహరించడం సమంజసం. ఇప్పుడే ఏదో జరగగలదని భావించి నిర్ణయాలను చేయడం తగదు. ఏ చర్య తీసుకొన్నప్పటికీ, అస్సాం స్వపరిపాలన హక్కుకు భంగం కలిగించేదిగా వుండరాదు. ఎవ్వరూ ఆందోళన చెందరాదు."

ఈ లేఖలోని విషయాలు స్పష్టంగాలేవని అనుకొన్న పక్షంలో తిరిగి తనకు పరోక్షలేఖ వ్రాయవలసిందనికూడా మౌలానా తయాబుల్లాకు గాంధీజీ సలహా ఇచ్చారు.

ముస్లింలీగ్ నిర్ణయం

కాంగ్రెస్ అగ్రనాయకుని విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

కాంగ్రెస్ అగ్రనాయకులలో ఒకరు నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరికి ఈ క్రింది సంగతులు తెలిపినారు - "ప్రజాపరిషత్తు సమావేశాలలో పాల్గొనకూడదని ముస్లింలీగ్ ఇటీవల నిశ్చయించుకున్న సందర్భంలో ఈ విషయంలో కాంగ్రెస్ వెంటనే చేయవలసిందేమీలేదు. కాబట్టి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని వెంటనే సమావేశపరచ నవసరంలేదు.

"ప్రస్తుతం ముస్లింలీగ్ నిర్ణయం విషయమై వైస్రాయికి బ్రిటన్‌లోని అధికారులకు కలిగే అభిప్రాయాలను తెలుసుకోవాలని దేశ ప్రజలందరూ ఎదురుచూస్తుంటారు " ముస్లింలీగ్ వర్కింగ్‌కమిటీ కరాచీ తీర్మానం చేసినమీదట కూడా ముస్లింలీగ్ ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంలో వుంచనివ్వవచ్చునా "అనే సమస్య వైస్రాయిని క్లేశ పరచనున్నది. ఈ విషయమై చర్య తీసుకోవలసిందని వైస్రాయిని తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధులు ఒత్తిడి చేయవచ్చు

ఈ పరిస్థితిలో ఇటీవల అఖిలభారత కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానాన్నిబట్టి, అది డిసెంబర్ 6 వ తేదీ ప్రకటనలోని షరతులకు అనుగుణంగా నడుచుకున్నట్లు తెలుసుందో, అవకో అభిప్రాయం వెల్లడిచేయవలసిందని వైస్రాయిని, వైస్రాయిద్వారా లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వాధికారులను కాంగ్రెస్ ఒత్తిడి చేసినట్లు కాగలదు

లీగ్‌కు ప్రతికూలంగా సమష్టి ప్రతిఘటన యత్నాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

జమాయత్-ఉ-ఉలేమా-ఇ-హింద్, అహ్రార్, మోమిన్, ముస్లిం మజ్లిస్ ప్రతినిధులు ఒక సమష్టి విధానాన్ని స్థిరపరిచే నిమిత్తం నేడు తాత్కాలిక ప్రభుత్వ విద్యాశాఖాసభ్యుడు మౌలానా ఆజాద్‌ను కలుసుకొని ఆయనతో ఇష్టాగోష్ఠి జరిపారు

ఈ సమావేశంలో ఇంకా కచ్చితమైన నిర్ణయాలేమీ చేయబడలేదు ఏమైనా వీరంతా [illegible] సమావేశమై దేశంలో ముస్లింలీగ్‌ను [illegible] ప్రతిఘటించే నిమిత్తం ఒకవిధానాన్ని స్థిరపరచనున్నారని తెలుస్తున్నది.

పఠానిస్థాను పట్ల రెడ్‌షర్టు రాయబారుల ఆగమనం

[illegible], ఫిబ్రవరి 1—

[illegible] రాయబార వర్గంగా వెళ్లి [illegible] పఠానిస్థాన్ ప్రాంతంలో తమ [illegible] ముగించుకొని [illegible] త్వరలోనే తమ నివేదికను ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కు సమర్పిస్తారు.

పంజాబులో లీగ్ ఆందోళన

ఉత్సాహం తగ్గుతున్న సూచనలు

లాహోర్, ఫిబ్రవరి 1—

"తాను సాగిస్తున్న ఆందోళనను ఆపుచెయ్యాలనే ఉద్దేశం ముస్లిం లీగ్‌కు లేకపోయినా, ఇదివరకున్నంత ఉత్సాహం మాత్రం కనబడడంలేదని రాష్ట్రం అన్ని మూలలనుంచి వస్తున్న కబుర్లను బట్టి తెలుస్తున్నది" అని నేటి సాయంకాలం 6 గంటలకు పంజాబ్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"లాహోర్‌లో పరిస్థితి రెండురోజులనుంచి కొంత చక్కబడింది. ప్రస్తుతం మార్పేమీ లేదు శుక్రవారంనాడు ఏదోకొంత సంచలనం పుట్టిందిగాని, లాహోర్‌లో బయలుదేరిన ఊరేగింపు మామూలు ప్రకారం చెదరగొట్టబడింది. కొంతమంది వ్యక్తులుమాత్రం పట్టణంనుంచి బయటకు తీసుకువెళ్ళిపోయారు గాని ఎవరినీ అరెస్టుచెయ్యలేదు.

"శుక్రవారం కావడంవల్ల క్రితంరాత్రి ముందు జాగ్రత్తకోసం పదిమందిని అరెస్టుచెయ్యడంవల్ల అమృతసర్‌లో పరిస్థితి కొంచెం ఆందోళనకు కారణమయింది హైర్‌దీన్ మసీదులో ఒక సభ జరిగిన పిమ్మట ఒక ఊరేగింపు బయలుదేరింది. 24 గురు మాత్రమే అరెస్టుచెయ్యబడ్డారు.

"ఇతర జిల్లాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి, ఇద్దరు నాయకులు అరెస్టు చెయ్యబడడంవల్ల సిమ్లాలో ముస్లిం దుకాణాలన్నీ మూసివేయబడ్డాయని తెలుస్తున్నది.

"ఇవాళ పగలు బయలుదేరిన ఊరేగింపులో జనం దౌర్జన్యంగా ప్రవర్తించడంవల్ల లాఠీచార్జి చెయ్యవలసి వచ్చింది. తత్ఫలితంగా అయిదుగురు గాయపడ్డారు. వారిలో ఒకడు తరవాత మరణించాడు.

"గుజరాత్ సియాల్‌కోట్‌లోను, కర్నాల్‌లోను పరిస్థితి అదుపులోనికి వచ్చింది. చిన్న చిన్న ఊరేగింపులు బయలుదేరాయి. కొద్దిమంది అరెస్టుచేయబడ్డారు.

"జలంధర్‌లో శుక్రవార ప్రార్థనల అనంతరం కొన్ని ఊరేగింపులు బయలుదేరాయి ముల్తాన్‌లో సంచలనం అధికమయింది, ప్రార్థనల అనంతరం ఆమ్‌ఖాస్ తోటలో ఒక సభ జరిగినపిమ్మట ఒక ఊరేగింపు బయలుదేరింది. ఒకగంటలో అంతా చెదిరి వెళ్లిపోయారు లూధియానా, కాంబెల్‌పూర్, అమోబాలా పట్టణాలు ఇదివరకుకంటె ప్రశాంతంగా వున్నవి. ఈ నగరాలలో చిన్న చిన్న ఊరేగింపులు మాత్రం బయలుదేరాయి లూధియానాలో రెండు, మూడు ఊరేగింపులు బాటంటట ఆపే చెదిరిపోయాయి కాంబెల్‌పూర్‌లో కొద్దిమంది మాత్రమే అరెస్టు చేయబడ్డారు. రోహతక్‌లో ఊరేగింపుదార్లు రాళ్లు రువ్వడం ప్రారంభించగా వారిని బలవంతంగా చెదరగొట్టవలసి వచ్చింది.

"మాంట్‌గోమరీ, ల్యాల్‌పూర్, గుజ్రాన్‌వాలా, షేకుపురా, హిస్సార్‌లలో పరిస్థితి చక్కబడింది. జీలంలో ఒక ప్రదర్శన జరిగింది. కొద్దిమందిని పట్టుకొని డిటెన్షన్‌లో వుంచారు."

128 మంది షియాల అరెస్టు

144 సెక్షన్ అతిక్రమణ సందర్భంలో

అలహాబాదు, జనవరి 31—

అలహాబాదులో చెహల్లుం ఉత్సవం సందర్భంలో 144 వ సెక్షన్‌క్రింద జారీచేయబడిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఊరేగింపు సాగించిన నేరానికి దాదాపు 100 మంది షియా ముస్లిములను పోలీసులు అరెస్టుచేశారు అరెస్టు కాబడినవారిలో 12 మంది స్త్రీలుకూడా వున్నారు.

ఈ అరెస్టులసందర్భంలో నగరంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది అంతట అనేక దుకాణాలు మూసివేయబడినవి.

నేటి సాయంకాలం 5 గంటలయేసరికి షియాలు నిషేధాజ్ఞ ఉల్లంఘన మానివేశారు. వారు తిరిగి నిషేధోల్లంఘనకు పూనుకుంటారని తెలుస్తున్నది.

నేటి సాయంకాలానికి 128 మంది (ఎనమండుగురు స్త్రీలతోసహా) అరెస్టు చేయబడినారు.

కొల్హాపూర్‌లో రాజకీయ పరిస్థితి

పరిశీలించే నిమిత్తం బజాజ్, శాహోల నియామకం

కొల్హాపూర్, ఫిబ్రవరి 1—

అఖిలభారత సంస్థాన ప్రజామండలి స్థాయీ సంఘంవారు కొల్హాపూర్ సంస్థానంలోని రాజకీయ పరిస్థితిని పరిశీలించే నిమిత్తం శ్రీ కమలనయన్ బజాజ్‌ను, శ్రీ శాహాను నియోగించారు

సంస్థాన ప్రజాప్రతినిధులు [illegible] సంస్థానంలోని పరిస్థితిని [illegible] బజాజ్, శాహోగార్లను నియమించారు

పీడితియులు ఫిబ్రవరి 15 వ తేదీకి కొల్హాపూర్ వెళతారని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు

తద్యాంతరం శ్రీ యస్ యస్ వరదాచారి ప్రసంగిస్తూ, అసెంబ్లీలో పలువురు వివరించినంత వాస్తవమే అయి వుంటే, సాధ్యమైన తక్కువ నిర్బంధంతో పరిస్థితిని అదుపులోనికి తేవడానికి తగు అధికారాలనే ప్రభుత్వం వినియోగించి వుండడం నబబు అనే దాని తరువాత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ అభిమతాన్ని తెలుసుకోకుండా మద్రాసు మంత్రివర్గం ఇలాంటి అసాధారణ చర్యలను తీసుకొనడం అసమంజసమని విమర్శించారని తెలుస్తున్నది.

సంపూర్ణంగా తనమీదే మంత్రివర్గం బాధ్యత వేసుకొనడంవల్లనే, పార్టీ విశ్వాసాన్ని మంత్రివర్గం కోల్పోయిందని విశదమవుతున్నదని, కాంగ్రెసుపార్టీ ఆశయాల ప్రకారం మద్రాసు మంత్రివర్గం వ్యవహరించడమే లేదని, అవసరమైనప్పుడల్లా ప్రభుత్వంవున్న అధికారాలను వినియోగించుకున్నట్లయితే పరిస్థితులు ఇంతటి విషమ స్థితికి రాకుండా ప్రభుత్వం నిరోధించగలిగి వుండేదని శ్రీ వరదాచారి అన్నారట

క్రిందటి కాంగ్రెసు మంత్రివర్గంలో అప్పటి ప్రధాని శ్రీ సి రాజగోపాలాచారిగారు క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును అమలు జరుపదలచినప్పుడు కూడా కాంగ్రెసు హైకమాండు సలహాపై ఆనంగించి ఉపసంహరించుకున్నారని, అదేవిధంగా ఇప్పుడు ప్రకాశంగారు కాంగ్రెసు హైకమాండును సలహా అడిగినట్టయితే బాగా వుండేదని కూడా శ్రీ వరదాచారిగారు అన్నారట

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కూడా ఈ ఆర్డినెన్సును ప్రతిఘటిస్తూ అట్టి ఆర్డినెన్సును అమలు జరపడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నట్లు తెలుస్తున్నది; కాంగ్రెస్ మంత్రులు ఇప్పటికీ స్వాతంత్ర్య సమరం సాగిస్తున్న సందర్భంలో వారు ఇట్టి ఆర్డినెన్సును అమలు పరచడానికి పూనుకోడం చాలా ప్రమాదకరమైనపని, ప్రజాప్రభుత్వం ఏర్పడగానే, ప్రజలందరూ తమ పౌరస్వత్వ హక్కులు సముద్ధరింపబడుతాయని ఆశించారు అట్టి పరిస్థితిలో వారు పోలీసులకు అపరిమితాధికారాలిచ్చి ప్రజలకు అపోహ కలిగిస్తున్నారు "

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు శ్రీ వైద్యనాథయ్యర్‌గారి తీర్మానాన్ని బలపరుస్తూ ఇలా అన్నట్లు తెలుస్తున్నది: "ఘోరచర్యలను అణచడమే ప్రభుత్వంవారి ఉద్దేశమైతే, వారు దోషులను శిక్షించడానికి సాధారణ న్యాయశాసనాలనే ఉపయోగించవచ్చు వారు కమ్యూనిస్టు సంస్థను నిషేధించి వుండవచ్చు. అంతేకాని, వారు ఇట్టి ఆర్డినెన్సును జారీచేయడం ఎంతమాత్రం సముచితంకాదు."

శ్రీ కె. మాధవమీనన్‌గారు ఇలా అన్నట్లు తెలుస్తున్నది:"

"ఆర్డినెన్సులోని ఏర్పాట్లు మిక్కిలి అసహ్యకరంగా ఇట్టి ఆర్డినెన్సును కాంగ్రెస్ ప్రభుత్వంవారు జారీచేయడం మిక్కిలి శోచనీయం, అయినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న చర్యను కాంగ్రెస్ పార్టీసభ్యులు పూర్తిగా ఖండిస్తున్నారనే అభిప్రాయాన్ని మనం దేశంలోని దుండగీళ్లకు కలగనివ్వకూడదు. ఈ ఆర్డినెన్సును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఒకతీర్మానాన్ని చేసిందంటే, మలబార్‌లో పరిస్థితి మిక్కిలి విషమిస్తుంది. కాబట్టి ఈ ఆర్డినెన్సు స్థానే ప్రజాసమ్మతమైనట్టి, తీవ్రతరంగానట్టి ఒకబిల్లును ప్రవేశపెట్టాలని నేను ఒక సవరణను ప్రతిపాదించి వున్నాను లేనిచో, కాంగ్రెస్ తిరిగి ఎన్నికలలో నియోజక వర్గాలను స్వాధీనపరుచుకోజాలదు.

తరవాత శ్రీ ఎం వి గోవిందమీనన్‌గారు ఆర్డినెన్సును బలపరుస్తూ మలబారులోని పరిస్థితిని వివరించారట. ఇట్టి ఆర్డినెన్సు లేకపోతే మలబార్ ప్రజల ధనప్రాణాలకు ఎట్టిరక్షణా వుండదని ఆయన ప్రధానమంత్రికి సూచించారట. ఈ ఆర్డినెన్సు మూలంగా పౌరహక్కులకు భంగపాటు కలుగుతుందన్నమాట వాస్తవమేకాని, రాష్ట్రంలో లక్షలకొలదీ ప్రజల సౌహక్కులకు మహోపద్రవం వాటిల్లే పరిస్థితిలో ఇట్టి ఆర్డినెన్సును అమలు జరపక తప్పదన్నారట.

అంతట నేను మధ్యాహ్నం 12.18 గంటలకు పార్టీ సమావేశాన్ని ప్రధాని తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

"కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులు కారు"

ప్రకాశం విధానంపై మిస్టర్ జోషి తీవ్రవిమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 1—

"కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ఆచరణలో పెట్ట[illegible] చేస్తున్న ఒత్తిడే మద్రాసు రాష్ట్రంలోని కమ్యూనిస్టులపై శ్రీ ప్ర[illegible] ఆగ్రహం కలగడానికి అసలు కారణం" అని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మిస్టర్ పి సి జోషీ ఈ రోజు ఒక పత్రికా విలేఖరితో ముచ్చటిస్తూ తెలిపారు [illegible]

మిస్టర్ జోషి ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్ర పరిస్థితి మరింత విషమిస్తున్నది. ధరలు పెచ్చుపెరుగుతున్నవి కూలి [illegible] ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన ప్రకారం [illegible] అమలు జరుపుమని రాజకీయాభిప్రాయాల ప్రసక్తిలేకుండా ప్రతి ట్రేడ్ యూనియన్ కోరుతున్నది దీనికి బదులు, ప్రధాని ప్రకాశం [illegible] ప్రత్యేక పోలీసులను, [illegible] సంస్థలు [illegible] హక్కులను [illegible] కాంగ్రెస్ వాగ్దానాలను [illegible] చేస్తున్నాడు.

"దౌర్జన్య విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ ప్రోత్సహించలేదు. కేవలం దౌర్జన్య వల్ల శాంతిలను [illegible] ఎదుర్కొన్నప్పుడు మేము స్వయంరక్షణకు పూనుకుంటాం."

మలబారు అలజడులు

మలబారు రైతుల అసంతృప్తి సందర్భంలో బీడు భూములను రైతులకు స్వాధీనం చెయ్యమనే ఉద్యమములకు, ఉత్తర్వు చేయవలసిందని ప్రధాని ప్రకాశంగారికి కమ్యూనిస్టు నాయకుడు శంకరన్ నంబూద్రిపాడు 1946 డిసెంబరు 31 తేదీన వ్రాసినలేఖ విషయాలను మిస్టర్ జోషి తెలియజేశారు.

జమీందారీ విధానం

జమీందారీ విధానం రద్దుచేయుటలో ప్రధాని ప్రకాశం బ్రిటిష్‌వారు భారత స్వాతంత్ర్య విషయంలో అనుసరిస్తున్న విధానాన్నే అనుసరిస్తున్నారని, బాకీకాలానికి సంబంధించిన వాగ్దానాలన్నీ మిషతో రైతులను యేకమ్మడిగా వెళ్లగొట్టడంలోను, ధాన్యం దొంగ వ్యాపారంలోను జమీందారులను నిర్బంధించిగా వదిలేశారని మిస్టర్ జోషి అన్నాడు. రైతులను వెళ్లగొట్టడానికి తెల్లగా నేరాలను వెంటనే నిలుపుదలచేసి అడవులలో రైతుల కొంపలను రక్షించమని బంజరు భూములను సాగుచేయుటకు అనుమతి ఇప్పించమని కిసాన్ సభలు కోరుతున్నవి రైతు ఉద్యమాన్ని అణచివేయాలన్న జమీందారు కోర్కెనే ప్రధాని ప్రకాశం మన్నించారు."

కమ్యూనిస్టుల తోడ్పాటు

"కాంగ్రెస్ ప్రణాళికను అమలుజరుపుటలో కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ మంత్రివర్గానికి హృదయపూర్వకంగా తోడ్పడగలదని, ఎక్కడైనా కమ్యూనిస్టులు దౌర్జన్యాన్ని ప్రబోధించినా, న్యాయవిరుద్ధమైన కార్యాలకు పూనుకున్నా వారి నేరాలను విచారణకు పెట్టి తగు రీతిని శిక్షించవచ్చు.

దౌర్జన్య చర్యలకుగాను న్యాయశాస్త్రరీత్యా అమలుజరిపి మా కామ్రేడ్‌సను విచారణకు పెట్టుటకు ప్రకాశం మంత్రివర్గంవారికి ఓపిక లేకపోయింది. న్యాయాన్ని మరుగుపరచి తప్పుదారిపట్టించేందుకోసం ఈ అక్రమమైన ఆర్డినెన్సును వినియోగించారు. మేము ప్రజాస్వామ్య సిద్ధాంతాల ననుసరించేవారం. మా హక్కులను అణచలేరు."

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు ధిక్కరణ

ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ తీర్మానం

గుడివాడ, ఫిబ్రవరి 1—

ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీ సభ గుడివాడలో జనవరి 27 వ తేదీన జరిగింది.

ఆంధ్రదేశంలోని పలుప్రాంతాలనుంచి ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులు కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అడ్‌హాక్ కమిటీ సభ్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, చుండి జగన్నాథం, మున్నూరి బాలకృష్ణ, రామకుమార వర్మగార్లు వచ్చారు సుమారు ఏడెనిమిది గంటలచర్చ అనంతరం దేశంలో యీమధ్య అమలు జరుపబడుతున్న నిర్బంధవిధానంపై ఈ క్రింది తీర్మానం ప్యాస్‌చేసినట్లు తెలుస్తున్నది:

"దేశం అంతటా కమ్యూనిస్టులపైనను, కొన్ని ప్రాంతాలలో కాంగ్రెసు సోషలిస్టు ప్రముఖులపైనను జరుపబడుతున్న నిర్బంధ విధానాన్ని యీ సభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ వారి జాతీయ వ్యతిరేక వంతాతో మా పార్టీకివున్న తీవ్ర భేదాభిప్రాయాలు అందరికీ తెలిసినవే. ఆ వంకమాత్రంచేత ఆర్డినెన్సులద్వారా వారిని అణచివేయ ప్రయత్నించడాన్ని మేము హర్షించజాలము ఆర్డినెన్సుల రాజ్యం, వాక్స్వాతంత్ర్యాలు మొదలగు పౌరస్వత్వ హక్కులను భగ్నంచేసి, దైనందిన ప్రజా జీవితాన్నే భరింపరానిదిగా చేసివేస్తుంది. కనుక ప్రతి స్వాతంత్ర్య వాంఛా పరుడూ, ఆర్డినెన్సును ఎదుర్కొనాలని ఈ సభ హృదయపూర్వకంగా కోరుతున్నది.

జమీందారీ విధానాన్ని మద్రాసు ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలనీ, మద్రాసు ప్రభుత్వ టెక్స్‌టైల్ పాలసీని వ్యతిరేకించాలనీకూడా ఈ సభ తీర్మానిస్తున్నది "

ఢిల్లీ అసెంబ్లీలో అడ్జర్నమెంట్ తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

కమ్యూనిస్టుపార్టీకి చెందిన అన్ని రాష్ట్రాలలో కాఫీలను, కమ్యూనిస్టుల నివాసాలను, ట్రేడ్ యూనియన్‌లు, కిసాన్‌సభలను సోదామింతటూ ఒకేసారి సోదాచేసి కొన్ని పత్రాలను స్వాధీనపరచుకున్న విషయం చర్చించుటకుగాను ఎమ్. ఎస్. జోషీ (కేంద్ర శాసనసభ్యుడు) ఒక అడ్జర్నమెంటు తీర్మానం ప్రతిపాదించారు.

ఢిల్లీలో జరిగిన సోదాలను గురించి చర్చించుటకు ఆయన మరొక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానం

రాష్ట్రపతికి ఆవేదింపు నిబంధనలు

లాహోర్, జనవరి 30—

పంజాబ్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు డాక్టర్ ఎస్ డి కిచ్లూమీద, మరికొందరు రాష్ట్ర కాంగ్రెస్ ఆఫీసు బేరర్లమీద విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించబడనున్న రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సమావేశం, కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఉత్తర్వుప్రకారం రద్దుగావించబడిందని రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి సర్దార్ దేవ్‌సింగ్ నేడు ప్రకటించారు.

ఎలెక్ట్రిక్ రింగ్

ఈ ఉంగరం ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావం మూలంగా తయారు చేయబడింది. ఇది అద్భుతంగా పని చేస్తుంది. ఈ ఉంగరాన్ని ధరించిన వ్యక్తి ఎంత దుస్సాధ్యమైన, ఎంత క్లిష్టమైన పనినైనా జయప్రదంగా సాధించగలుగుతాడు. ఇది మిమ్ము అన్ని ప్రమాదాలనుంచి, వ్యాధులనుంచి రక్షిస్తుంది. దుష్టగ్రహ బాధవుండదు. ఈవుంగరాన్ని ధరించినవారు (ఎదుటిమనిషి స్త్రీయైనా, లేక పురుషుడైనా, ఆ వ్యక్తి ఎంత గర్విష్ఠియైనా, లేక ఎంత అసూయతో కూడుకున్నా) ఆ వ్యక్తిని సులభంగా వశపరుచుకోగలరు. ఆవ్యక్తులు మీపట్ల అతి వినమ్రులై మీకు ఎదురాడను ధరించలేక విహరిస్తారు. ప్రేమ, వాదోపవాదాలు, ఉద్యోగాల విషయంలో మీరుకృతకృత్యులై విశేషంగా డబ్బు సంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ ఉంగరం మీకు అంగరక్షణాననగుతుంది. ఒకసారి దీనిని ఉపయోగించి, దీని అద్భుత ఫలితాలను మొదటి రాత్రే పరీక్షించండి. వెల రు. 4 తపాలాఖర్చుతోసహా. ఫలితం కనిపించలేదంటే సొమ్ము వాపసుచేయబడుతుంది.

IMPERIAL CHAMBER OF SCIENCE
(A.P.M.) P. B. 61 Lahore.

స్పినిక్స్

రెగ్యులర్ మోడల్ యు. ఎస్. ఏ. ఫౌంటెన్ పెన్స్ 927 మరియు 900 పాయింట్ గోల్డ్ ప్లేటెడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ డజను రు. 40/-

* * *

లక్స్ ఎలెక్ట్రిక్ సిగరెట్ లైటర్ ఏసి/డిసి 230—250 వోల్ట్సు. 3 దమ్మిడీలతో 4000 సిగరెట్లు వెలిగించవచ్చు. ఒక్కొక్కటి రు. 10/- ఎస్. ఓ. ఆర్. రిజర్వేషన్. టోకుగా కొనేవారికి స్పెషల్ రేట్లు

* * *

స్వచ్ఛమైన కాంఫర్ టేబ్లెట్స్ పౌను ఒకటికి రు. 12-8/- హాఫ్‌రౌండ్ టేబిల్ పౌను 13/6 అణాలు. మెంథాల్ క్రిస్టల్ పౌను ఒకటికి రు. 5/- బ్లూపిన్ కాంఫర్ పెయిల్ రు. 43/- స్వచ్ఛమైన కాంఫర్ పౌడర్ పౌను రు. 12/-

* * *

ఈ క్రిందివారికి ఆర్డర్లు బుక్‌చేసుకోండి:

యునైటెడ్ ఇంపోర్టర్స్

చిదంబరం

రు 1,000 లు పందెం

అద్భుత పరిశోధన

మ్యాజిక్ రింగ్

ఈ ఉంగరము మ్యాజిక్ మెస్మరిజం శక్తితో తయారుచేయబడ్డది. దీన్ని ధరించినవారికి అపజయమనేది లేదు. అన్ని ఆపత్తులనుండి అది కాపాడుతుంది, మనుష్యులు వశమవుతారు. ప్రేమ, వ్యాపారం, ఉద్యోగములలో జయం కలుగుతుంది. ఇది అంగరక్షకుడుగా పనిచేస్తుంది. మొదటిరాత్రి లోనే యీ వుంగరంయొక్క ప్రభావం వెల్లడి అవుతుంది. ఖరీదు రు. 1-15. ప్యాకింగు పోస్టేజి యెక్‌స్ట్రా 0-13-0. 3 వుంగరాలు రు. 5. 12 వుంగరాలు రు. 18.

గుణం లేకపోతే ఖరీదు వాపసు

MOHANI BHANDAR
P. B. 233, (A.Pb.M.), Lahore.

సుభాషిత రత్నాకరము

ఇందు వేలకొలది ... న్యాయములు, తెనుగు సామెతలు, హితోపదేశములు సవివరణముగ కూర్చబడిన 200 పుటల గ్రంథము. మీ అడ్రెసు సరిగా వ్రాయుడు. పోస్టేజితో రు 1-6-0 పంపబడును. విద్వాన్ మునుసూరి వెంకటశాస్త్రి శ్రీ వెంకటేశ్వర ఖద్దరుభవనము, రాజమండ్రి

కావలెను

ఛోటరకం సిగరెట్లు అగ్గిపెట్టెలు, సబ్బులు తలనూనెలు అమ్మడానికి ఏజెంట్లు కావలెను. షరతులకు, శాంపిళ్లకు ఉచితంగా యిచ్చే 1947 క్యాలెండరుకు వ్రాయండి:

FEDERAL INDUSTRIES,
No 330, LAHORE.

కుష్టు ★ బొల్లి

ఎగ్జిమా మేహమచ్చలు మొ. సమాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితం బి వి రెడ్డి, (ఫ్రొప్రయిటరు, బి రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

ఉచితం! ఉచితం! ఉచితం!

సావస్తువులను వ్యాపకంలోకి తేవడం కోసం మేము నేడే రేడియోను ఉచితంగా ఇవ్వ నిశ్చయించుకొన్నాము.

ఇంటో అమెరికన్ కార్పొరేషన్, బొటాడాఫ్ 5, అమృతసర్ ఆఫీ వాపసుంది

డచ్ వారి గొంతెమ్మ కోరికలు

ఇండొనీసియనులు సమ్మతించాలట

సంభాషణలు విఫలమైతే ఇండొనీసియాను అణచివెయ్యగలమని డచ్ సేనాని బెదిరింపు

బటేవియా, జనవరి 31—

డచ్—ఇండొనీసియన్ ఒడంబడికపై డచ్ కమిషన్-జనరల్ సంతకం పెట్టడానికి ఇష్టపడగలడని, అయితే ఇండొనీసియన్ అధికారులు తమ సైనికులకు యుద్ధవిరామపు టుత్తరువు లియ్యాలని నేడు డచ్ ప్రకటనలో తెల్పబడింది.

అందులో ఇంకా యీ విధంగా ప్రకటించబడింది: "డచ్ పార్లమెంటులో కమిషన్-జనరల్ ఆ వొడంబడికగురించి చేసిన వివరణను, డిసెంబర్ 10, 19 తేదీలలో నెదర్‌లాండ్స్ విదేశాంగమంత్రి చేసిన వ్యాఖ్యానాలను ఇండొనీసియనులు ఆమోదించాలి."

ఒక ఇంటర్‌వ్యూలో డాక్టర్ షారియర్ ఇలా అన్నారు.

"అసలు వొడంబడికపై సంతకం పెట్టగలనని పదిహేనురోజుల క్రిందట చెప్పాను. ఇండొనీసియన్ ప్రతినిధులతో డచ్ ప్రతినిధులు జరిపిన సంభాషణల నిర్ణయాలకు కూడా కట్టుబడి వుండగలనని అప్పుడు ప్రకటించాను.

"దీనిని డచ్‌వారు అప్పట్లో ఆమోదించనప్పటికీ, ఆప్రకారం జరపడానికి నేను ఇప్పటికీ సంసిద్ధుడను.

"ఒడంబడికగురించి డచ్‌వారు తమ యిష్టం వచ్చినట్లు ఏమిచెప్పినా చెప్పుకోగలరు. కాని, ఒడంబడికలో భాగంగా, ముసాయిదాపై వ్రాళ్ళు జరిగినపిమ్మట చెయ్యబడిన ఉపన్యాసాలనేమి, ప్రకటనలనేమి మేము ఆమోదించాలనడం నిజానికి క్రొత్తఒడంబడికను చేసుకోడానికి సంభాషణలు జరపాలనడం కాగలదు."

ఇండొనీసియాలో డచ్‌కమిషనర్-జనరల్‌కు సలహా యివ్వడానికై ఆయిదవ రాయబారవర్గ సభ్యుడుగా వెళ్ళవలసిందని డచ్‌ప్రభుత్వం ప్రొఫెసర్ జాన్ వెర్డిల్‌కు ఉత్తరువుచేసింది. ఇతడు అంతర్జాతీయ న్యాయశాస్త్రములో నిపుణుడు.

ఆదిలో డచ్ రాయబార వర్గంలోని సభ్యులు ముగ్గురు మాత్రమే. అర్థశాస్త్రవేత్త ప్రొఫెసర్ పోస్తుమా ఈ మధ్యనే రాయబారవర్గ సభ్యుడుగా, ఆర్థిక విషయాలపై చర్చలనిమిత్తం పంపబడ్డాడు.

డచ్ రాయబారవర్గ విస్తరణను డచ్‌పార్లమెంటు ఆమోదించవలసి వుంది.

నెదర్‌లాండ్స్ ఈస్టిండీస్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ స్పూర్ నేటిరాత్రి యీవిధంగా ప్రకటించాడు:

"ఇండొనీసియన్ మిలిటరీ అధికారులతో సంభాషణలు విఫలమైన పక్షంలో అక్కడ శాంతి భద్రతలను నెలకొల్పడానికై డచ్ మిలిటరీ అధికారులకు తగినంత బలంవుంది."

ఇండొనీసియన్ పరిస్థితిపై డచ్ ప్రభుత్వంతో చర్చించడానికై జనరల్ స్పూర్ ప్రస్తుతం హాలెండ్‌లో వున్నాడు. ఇండొనీసియనులు యుద్ధవిరామ సంధి షరతులను 350 పర్యాయాలలో అతిక్రమించారనీ, అయితే డచ్‌వారు చేసిన పొరపాట్లు కూడా లేకపోలేదనీ ప్రకటించాడు.

డచ్‌వారి కళ్ళలో దుమ్ముకొట్టిన స్త్రీ

సింగపూరుకు ఆగమనం

సింగపూరు, జనవరి 31—

జావామట్టు దుర్భేద్యంగా వున్న డచ్ నౌకల కాపలాను తప్పించుకొని ఇండొనీసియన్ బ్రాడ్‌కాస్టులు చేస్తున్న ఒక స్త్రీ ప్రస్తుతం సింగపూరు చేరుకుంది. ఆమె పేరు కోటెట్ తంత్రి.

జపానువారు శరణాగతులైనప్పటినుంచికూడా ఈమె డచ్‌వారికి వక్కలో బల్లెంవలె వుంది. ఇండొనీసియన్ రహస్యోద్యమ ప్రచారకుల సహాయంతో ఆమె సింగపూరుకు ఒక పడవలో వచ్చింది.

ఈమె అమెరికా దేశస్థురాలు. 1934లో చిత్రకారిణిగా బాలీ వెళ్లింది.

సింగపూరులో ఆమె రెండు నెలలు వుండడానికి అనుమతించబడింది. ఈలోగా అమెరికా వెళ్ళడానికి పాస్‌పోర్టులు తయారుకాగలవు.

పోలానగరంనుంచి ఇటాలియన్ నిర్గమనం

మొత్తం 33,000 మంది జనాభా

రోమ్, ఫిబ్రవరి 1—

ఇదివరలో ఇటాలియన్ సౌకర్యంగా పోలా నగరం యూగోస్లావియా పరం చెయ్యబడడానికి ముందు అక్కడి జనాభా 33 000 మందికూడా నగరాన్ని విడిచి వెళ్ళిపోడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

పోలా శరణార్థులకు అన్నివిధాలా సహాయపడడానికి ఇటాలియన్ ప్రభుత్వం యేర్పాట్లు చేస్తున్నది.

ఆస్ట్రేలియాలో "వర్షం" కురిపించడానికి యత్నం

సిడ్నీ, జనవరి 24—

ఆస్ట్రేలియాలో "వర్షం" కురిపించడం నిమిత్తం రాయల్ ఆస్ట్రేలియన్ విమానదళం వారు కొన్ని పరిశోధనలు సాగిస్తున్నారు. వారి విమానాలలో నేడు మూ స్కాట్ విమానాశ్రయంనుంచి బయలుదేరి, మేఘమండలంలోకివెళ్లి అక్కడనుంచి మంచుగడ్డ ముక్కలను జల్లుతారట. ఈ ప్రక్రియ మూలంగా వర్షంకురిపించవచ్చునని వారి ఆశయం. ఈ వార్తను "సిడ్నీ సన్" నేడు ప్రకటించింది.

జనాభా మార్పిడి సూత్రం

మతకలహాలకు నివారింపబోదని గఫర్‌ఖాన్ ఉద్ఘాటన

పెషావర్, ఫిబ్రవరి 1—

జనాభాను మార్పిడిచేసినంత మాత్రాన మతకలహాలు నమసిపోవాలవని ఇది ఉభయవర్గాలకు శ్రేయస్కరం కాదని నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ముచ్చటిస్తూ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ ఉద్ఘాటించాడు.

పరస్పర విద్వేషంపైనా పరస్పర ద్వేషంపైనే మత విభేదాలు ... కొంగల ... ఈ సందర్భంలో "ఎదిగాన్ని గాంధీ" అన్నారు.

... బాహర్ ... వారి ప్రాంతాలలో ... కూడా ... ఖాన్ అన్నారు. (యు పి ఐ)

మద్యనిషేధ కార్యక్రమం

అక్టోబరు నుంచి మరి 8 జిల్లాలలో అమలు జరపడానికి కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ ఆమోదం

వచ్చే సంవత్సరంలో మద్రాసు రాష్ట్రమంతటా?

మద్రాసు, ఫిబ్రవరి 1—

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు పార్టీనాయకుడగు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను గవర్నమెంట్ హౌస్‌లో బాంక్వెటింగ్ హాల్‌లో సమావేశమై, 1947 అక్టోబర్ 1వ తేదీనుంచి మరి ఎనిమిది జిల్లాలలో మద్రాసు మంత్రులు మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలన్న విషయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కొందరు రాష్ట్రంఅంతటికీ తక్షణం మద్యనిషేధాన్ని వర్తింపజేయాలని వాదించారు. కాని, అట్టి విధానంతో గల చిక్కులను ప్రధానమంత్రి విశదపరిచినమీదట, ఈ సంవత్సరం మరి ఎనిమిది జిల్లాలలో మాత్రం మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి సభవారు అంగీకరించారు.

1-0 మంది పార్టీ సభ్యులలో దాదాపు 130మంది నేటిసభకు హాజరైనారు.

నేటిసమావేశానికి పత్రికా విలేఖరులను రానివ్వలేదు.

నేటిసభలో ప్రధాని ఒక ప్రకటనచేస్తూ నెల్లూరు, గుంటూరు, తంజావూరు, తిరుచినాపల్లి, మధుర, నీలిగిరి అనే ఆరు జిల్లాలలోమాత్రం ప్రభుత్వంవారు మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టదలచినారని, ఈ విషయమై సభ్యులు అభిప్రాయం వెల్లడించవలసిందనీ కోరాడట.

శ్రీ ఎ వైద్యనాథ అయ్యర్ ప్రసంగిస్తూ ఎంతత్వరలో రాష్ట్రంఅంతటా మద్యనిషేధాన్ని వర్తింపజేస్తే అంత మంచిదని సూచించారట.

శ్రీ వైద్యనాథఅయ్యర్‌గారి ప్రతిపాదనను శ్రీ ఆయ్యదేవర కాళేశ్వరరావుగారు బలపరుస్తూ, 1947 అక్టోబర్ 1వ తేదీలోపున మద్య నిషేధ విధానాన్ని రాష్ట్ర మొత్తానికి వర్తింపజేయాలన్నారు.

శ్రీ కె టి కోసల్‌రామ్‌గారు మధుర, తిరునెల్వేలి జిల్లాలలోకూడా మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారట.

కొన్ని జిల్లాలలో మద్యనిషేధ కార్యక్రమాన్ని ప్రభుత్వోద్యోగులు అమలుజరుపుతున్న విధానాన్ని కొందరు సభ్యులు తీవ్రంగా విమర్శిస్తూ వారిని ప్రభుత్వంవారొకకంట చూడాలని కోరాగ మద్యపాననిషేధం అమలులోకివచ్చిన జిల్లాలలో ప్రజలు అమితోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని, ఉద్యోగులు తమ విధులను సరిగా నిర్వర్తించునట్లు చూచుటలో శాసనసభ్యులు తోడ్పడాలని ప్రధాని సమాధాన మిచ్చాడట.

రాబోయే సంవత్సరంలో చంగల్‌పట్టు జిల్లా, మద్రాసు నగరంలో కూడా నిషేధం ప్రవేశపెడతారా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా చంగల్‌పట్టుజిల్లాలో కట్టకడపటగాని అమలు జరుపరని ప్రధాని ప్రత్యుత్తర మిచ్చాడట.

ఆరుజిల్లాలలో మాత్రమే ముందుసాటికి మద్యనిషేధం ప్రవేశపెట్టాలన్న మంత్రివర్గంవారి ప్రతిపాదనను శ్రీమతి లక్ష్మీశంకరయ్యర్ బలపరుస్తూ మాట్లాడారు. 1948 వ సంవత్సరంలో మిగతా పదకొండు జిల్లాలలోనూకూడ మద్యపాన నిషేధం అమలులో తేబడునని శ్రీ గోపాలరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా ప్రకాశంగారు తెలిపారట.

ప్రధాని ప్రకటన

మరికొందరు సభ్యులుకూడా మాట్లాడినపిమ్మట ప్రధాని ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నాడట. "మంత్రివర్గంవారి అభిప్రాయాన్ని మాత్రమే నేను సభవారికి తెలుపుతున్నాను. మద్యపాన నిషేధ కార్యక్రమం నడిపించుటలో మీ సహకారాన్ని అర్థిస్తున్నాను. రాష్ట్రమంతటకు నిషేధ కార్యక్రమం వర్తింపజేయాలని మంత్రివర్గంవారుకూడా ఆతృతపడుతున్నారు. కాని, కార్యాచరణలో గల కొన్ని ఇబ్బందులవల్ల వారు ప్రమత్తులై మెలగవలసివచ్చింది.

ఈ సందర్భంలో మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధకార్యక్రమం గురించి ఇతర రాష్ట్రాలలోని ప్రజాభిప్రాయం యేవిధంగా ఉంటుందో యోచించమని పార్టీసభ్యులను కోరుతున్నాను. ఈ సమస్యను సూలంగా పరిశీలించిన పిమ్మటనే మంత్రివర్గంవారు తను అభిప్రాయాన్ని వెల్లడిచేశారు. అందువల్ల ఈ మద్యనిషేధ కార్యక్రమం సందర్భంలో మంత్రివర్గానికి మద్రాసు ప్రభుత్వానికి చిక్కులు కలిగించవద్దని పార్టీ సభ్యులను కోరుతున్నాను."

అంతట కొందరు కరతాళధ్వనులు చేయగా అది ప్రధాని తీర్మానానికి ఆమోదసూచకంగా కొందరు పరిగణించారు. కాని కొందరు రాష్ట్రమంతటా మద్యనిషేధం అమలుజరుపుటా లేదా అన్నవిషయమై ఓట్లు తీసుకోవాలని కోరారట.

సభవారు నిర్ణయించవలసినది ఆరుజిల్లాలలోనా లేక ఎనిమిదిజిల్లాలలో ప్రవేశపెట్టాలా అన్న విషయమేగాని, రాష్ట్రమంతటా ప్రవేశపెట్టుట గురించి కాదని ప్రధాని తెలిపాడట. ఈ అభిప్రాయాన్ని మంత్రి గిరిగారుకూడా సమర్థించగా మరి కొంతకాలం చర్చ జరిగిన పిమ్మట రాబోయే సంవత్సరంలో మరి ఎనిమిది జిల్లాలలో మద్యనిషేధం అమలు జరుపుటకు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పిమ్మట సమావేశం ఆదివారం ఉదయం తొమ్మిదిగంటలకు వాయిదా వేయబడ్డది.

అధికార ప్రకటన

ఈరోజు మధ్యాహ్నం జరిగిన మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంగురించి ఈ క్రిందివిధంగా ఒక అధికార ప్రకటన వెలువడ్డది:—

మద్యపాన నిషేధ కార్యక్రమం ఇతరజిల్లాలకు విస్తరింపజేయుట గురించి ప్రధాని ప్రకాశం ప్రకటనతో సమావేశ కార్యక్రమం ప్రారంభమైనది. మద్యపాన నిషేధాన్ని విస్తరింపజేయుటలో శాసనసభ్యులు గత పార్టీసమావేశంలో వెలిబుచ్చిన అభిప్రాయాలను మంత్రివర్గ వారికి తెలియజేసినపిమ్మట, ఈ సమస్యకు సంబంధించిన అన్నివిషయాలను విపులంగా చర్చించి, ప్రస్తుతానికి మరి ఆరుజిల్లాలలో మాత్రమే ప్రవేశపెట్టాలని మంత్రివర్గంవారు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని ఎక్కువ జిల్లాలలో నిషేధం అమలు జరుపుటలోగల సాధకబాధకాలను పార్టీవారికి వెల్లడిచేయుట తన ధర్మమని ప్రధాని తెలిపాడు. ఒక్కసారిగా పెద్దపెట్టున ఈ కార్యక్రమం నడిపించుట అతిసాధ్యమని ఇతర రాష్ట్రాల ప్రజలకూడా అభిప్రాయపడి వారు తమ సానుభూతిని తెలియజేశారు. ఎనిమిది జిల్లాలోను మద్యపాననిషేధం ప్రారంభించిన పిమ్మట దాని పరిణామాలను పూర్తిగా గ్రహించుటకు తగిన సావకాశం లేకపోయింది. ఈ విషయాల నన్నింటినీ సమాలోచించిన పిమ్మట, నాలుగు జిల్లాలకు మాత్రమే విస్తరింపజేయాలన్న మంత్రివర్గంవారి అభిప్రాయాని, ఎనిమిది జిల్లాలకు వర్తింప జేయాలన్న పార్టీ సభ్యుల అభిప్రాయానికి మధ్యేమార్గంగా మంత్రివర్గం వారొక మధ్యమార్గాన్ని యోచించారు.

ఈ విషయమై సభ్యులు చాలాసేపు చర్చించిన పిమ్మట మంత్రివర్గంవారు సూచించిన ఆరుజిల్లాలకు మరి రెండుజిల్లాలు చేర్చుటకు సభవారు ఏకగ్రీవంగా అంగీకరించారు. మంత్రివర్గంవారు ఎంచిన ఆరు జిల్లాలూ ఇవి—నెల్లూరు, గుంటూరు, మధుర, తంజావూరు, తిరుచినాపల్లి, నీలగిరి.

... జనవరి 31—

... ఫిబ్రవరి 20వ తేదీ ... 12 రోజులు ... కాంగ్రెస్ ... ఆరంభం చేరింది.

మార్షల్ స్మట్స్ ఫాసిస్టు విధానం

దక్షిణాఫ్రికా సెనేట్ ఆమోదించగలదట

సెనేటర్ బాస్నార్‌పై తీవ్ర విమర్శలు

("ఆంధ్ర పత్రిక" ప్రత్యేక విలేఖరి)

జోహాన్స్ బర్గ్, ఫిబ్రవరి 1—

విదేశాలలో దక్షిణాఫ్రికా తరపున పురోగామి దృక్పథంగలవారు ప్రాతినిధ్యం వహించకుండా నిరోధించడానికై దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న శోచనీయమైన వైఖరి ఇటీవల జరిగిన దక్షిణాఫ్రికా సెనేట్ సభలో స్పష్టంగా బయటపడింది.

దక్షిణాఫ్రికా వర్ణ విభేద సమస్యను గురించి అమెరికాలో సెనేటర్ బాస్నర్ చేస్తున్న ప్రచారాన్ని డాక్టర్ ఎడ్గార్ బ్రూక్స్‌తో సహా చాలామంది సెనేటర్లు ఖండించారు. మిత్రరాజ్య సమితికి ప్రతిపాదించే నిమిత్తమై దక్షిణాఫ్రికా రాజ్యాంగ విధానాన్ని తయారుచేసేందుకుగాను ఇంకా ఎక్కువగా దక్షిణాఫ్రికాలోని అన్ని జాతులకు ప్రాతినిధ్యంగల ఒక జాతీయ మహాసభను ఏర్పరచాలని సెనేటర్ బాస్నర్ ప్రతిపాదనపై జరిగిన చర్చలో అసలు రంగు బయటపడింది.

ఈ ప్రతిపాదన అసహ్యంగా వున్నదని విమర్శిస్తూ పరోక్షంగా సెనేటర్ బాస్నర్‌నే సెనేట్‌లో జనరల్ స్మట్స్ దుయ్యబట్టారు. భారతదేశమే మిత్రరాజ్యసమితి కాదని, దక్షిణాఫ్రికా సముచితమైన పని చేసినట్లయితే, అది మరొకరిని చూచి భయపడవలసిన అవసరం లేదని కూడా ఫీల్డ్ మార్షల్ స్మట్స్ అన్నారు.

ఈ ధోరణిలోనే చాలామంది సెనేటర్లుకూడా ఉపన్యసించారు.

మొత్తానికి ఈ ప్రతిపాదనపై చర్చ పూర్తికాకుండా సోమవారందాకా సెనేట్ సభ వాయిదా పడింది. సోమవారంనుంచి మరొక రెండురోజులు చర్చ జరిపి సెనేటర్ బాస్నర్ ప్రతిపాదనను త్రోసివేస్తూ, జనరల్ స్మట్స్ విధానాన్ని సమర్థించుతూ నిర్ణయం చేయగలదు.

జాతీయవాదులు భారతదేశానికి విరుద్ధంగా పూర్తిగా ప్రచారం చేస్తున్నారు. దక్షిణాఫ్రికాలోని భారతీయులు, భారతదేశానికి "తొత్తుల"ని, అందుచేత దక్షిణాఫ్రికా భవితవ్య నిర్ణయంలో వారికేమాత్రం సంబంధం వుండరాదని వారు ప్రచారం చేస్తున్నారు.

భారతదేశానికి వెళ్లదలచిన దక్షిణాఫ్రికా భారతీయ నాయకులకు ప్యాస్‌పోర్టు లివ్వరాదని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని పార్లమెంటు సభ్యుడు ... డాక్టర్ నాయుడు, ... ప్యాస్‌పోర్టు ... దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన ప్రకటన జాతీయవాదులకు ... ఖండించినాడు.

యుద్ధంలో నౌకానష్టాలు

కేప్‌టౌన్, జనవరి 31—

దక్షిణాఫ్రికా నౌకావారానికి ప్రారంభోత్సవం సందర్భంగా దక్షిణాఫ్రికా ప్రధాని జనరల్ జాన్‌స్మట్స్ నేవీసార్థి బ్రాడ్‌కాస్టుచేస్తూ యీక్రింది విషయాలు బయటపెట్టారు.

యుద్ధసమయంలో శత్రువులు దక్షిణాఫ్రికా తీరంలో ... ముంచివేశారు ... 100 ... నౌకలు ... ప్రమాదవశాత్తు నౌకలు 4.

జర్మనీలో నాజీలు

పునరుజ్జృంభిస్తున్నట్లు నిదర్శనాలు

యూరపియన్ సమస్యల పరిశీలక సంఘం హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 1—

"జర్మనీ అంతటా నాజీసంస్థలు ఇప్పటికి పనిచేస్తున్నాయి. అర్జెంటీనాలో నాజీలు కీలకమైన పదవులలో వున్నారు" అని యూరపియన్ సమస్యల పరిశీలకసంఘం పునః ఆరోపణలు చేస్తున్నది.

ఈ సంఘం ఇంకా యీ క్రిందివిధంగా ఆరోపిస్తున్నది:

"ముఖ్యమైన జర్మన్ నగరాలలోమాత్రమే కాకుండా కుగ్రామాలలో సయితం రహస్య నాజీ సంస్థలు పనిచేస్తూనే వున్నాయి."

ఈ సంఘం ఇద్దరు బవేరియన్ రాజకీయ నాయకుల పేర్లు పునఃహరించి, వీరు ప్రమాదకరులని తెలియవచ్చినదంటూ యిలా హెచ్చరించింది.

"క్రొత్తగా ఎన్నికలలో విజయంపొందిన వీరి గతచర్యలు మిత్ర మిలిటరీ గూఢచారులకు తెలియదా? లేక, వారిసంగతి తెలిసివుండి ఏమీచేయలేక పోతున్నారా? అదికాదంటే, వారు ఎన్నికకాకుండా అటంకపరచడానికి ఇష్టంలేదా?"

నాజీసంస్థల విధ్వంసం గురించిగాని, విదేశాలలోని నాజీ ఆస్తులను మిత్రరాజ్యాలకు అప్పగించడం గురించిగాని విలంబన జరగరాదని ఈ సంఘంవారు తిరిగి హెచ్చరిస్తున్నారు.

జర్మనీపట్ల ఫ్రెంచి విధానం

నూతన మంత్రివర్గం పునర ద్ఘాటన

పారిస్, జనవరి 29—

జర్మనీపట్ల ఫ్రాన్సు అనుసరించదగు విధానం ... ఫ్రెంచి మంత్రివర్గంలో నేడు "సంపూర్ణ ఏకీభావం" కుదిరింది. జర్మనీలో ఫెడరల్ రాజ్యవిధానం అమలుజరపాలని, ... ప్రాంతం మిత్రరాజ్యసమితి అధికారం క్రిందనే వుండాలని ఫ్రెంచి మంత్రివర్గం అభిప్రాయపడుతున్నదని నేటి అధికార ప్రకటన తెల్పుతున్నది.

మంత్రివర్గ సమావేశానంతరం విదేశాంగమంత్రి బిదా, విదేశవ్యవహారాల సంఘసమావేశానికి హాజరై, జర్మనీపట్ల ఫ్రెంచి మంత్రివర్గ విధానాన్ని పునరుద్ఘాటించాడు.

... సరిహద్దులను ... మిలిటరీ ... కొలోన్, ... మిలిటరీ ... లండన్ ... ప్రకటించింది.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10 900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు ప్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు సగువ వడ్డీ రేట్లప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్టుకూడ నిలువయుండనీయబడదు.

(బోర్డువారి ఆనుమతి)
యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.

ప్రకటన

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్‌వారి ఎస్. ఎస్. ఎంగ్లెస్టాన్ 1947 ఫిబ్రవరి 12వ తేదీ ప్రాంతాల విశాఖపట్టణం రేవుళ్ళో బయలుదేరి రంగూను వెళ్తుంది. దానిలో ఫస్ట్‌క్లాస్, సెకండ్‌క్లాస్, డెక్ ప్యాసింజర్లు ప్రయాణంచేయడానికి వసతి సౌకర్యం వున్నది.

ప్రయాణం చేయదలచుకున్నవారు విశాఖపట్టణంలో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ వద్ద పరీక్షకు హాజరుకావాలి. ఆన్నా ప్రయాణానికి ఆయన అనుమతి యిచ్చినవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వబడుతవి.

ప్రయాణ ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేకుండా
ఫస్టుక్లాస్	రు 188/-	రు. 160/-
సెకండ్ క్లాస్	రు 126/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, ఏర్పాట్లకు ఈ దిగువ అడ్రసుకు వెంటనే వ్రాయండి:

మెసర్స్ ఎ. వి. భానోజీరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,
ఏజెంట్స్: ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్,
నియర్ హార్బర్ మెయిన్‌గేట్, విశాఖపట్టణం.



ఆటోమేటిక్ ఆరుగుళ్ల పిస్తోలు

లైసెన్సు అవసరం లేదు

నాటకాలు, సినిమాలకు, ఆపాయ సమయములో దొంగలను భయపెట్టటానికి మంచి వుపయోగకరము. ప్రేల్చినప్పుడు శబ్దము మంటలు వచ్చును. నిజమైన రివాల్వర్ వలె వుంటుంది. సైజు 7½"×4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిస్కు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు. 2/- స్పెషల్ కావర్ అక్సెడెంట్లు నెం. 666 రు. 10/- అదనము రు. 1-2/- లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు నూనెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 7 (2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE, P.B. 61, LAHORE

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల!

"పంచబాణ రసాయనము"

వెంటనే సేవింపుము

20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.

వాడుకలోనున్న 300 విధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. కేటలాగు ఉచితం.

ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి.

ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయౌషధములను
మాఅనుభూతమందులనుమాగ్రంధములనుమావద్దను
మాఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడు సిద్ధముగనుండును
N.B: మాకుఆంధ్రదేశమందు సుమారు100 ఏజన్సీలుకలవు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు ఏదోఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో కలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? నూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు వచ్చుకుతుంది, నౌకరిలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యము, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యము, పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లే. లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అకస్మాత్తుగనైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అంగ మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి పి ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. ... అప్పటంగా మొదట్లో ... నారి ... ఇది అప్పుడు ... యిప్పుడే ... 4 (2 69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) Jullunder City.

భారతదేశపు ఆహార పరిస్థితి

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావ్ వివరణ

వాషింగ్టన్, జనవరి 30—

"భారతదేశం ఆహార పరిస్థితి 1946 లో కన్న ఇప్పుడు మరింత అధ్వాన్నంగా ఉంది. గోధుమ నిలవలన్నీ పూర్తిగా తరిగిపోయినట్లే ఎక్కడా నాలుగువారాలకు కావలసిన సరుకుకుమించి నిలువ లేదు. విదేశాలు విరివిగా సహాయంచేయనిదే ఈ సంవత్సరం గడవటం దుర్లభం" అని అంతర్జాతీయ అత్యవసర ఆహారసమితికి భారతీయ ప్రతినిధిగా వెళ్లిన భారత ప్రభుత్వపు ఆహారశాఖ సలహాదారుడు డాక్టర్ వి. కె ఆర్. వి. రావ్ ఈనాటి సమావేశంలో తెలిపారు.

ఆహారధాన్యాల పంపకం

1946 లో మద్రాసుకు ఎక్కువ కోటా

న్యూ ఢిల్లీ, జనవరి 30—

1946 వ సంవత్సరంలో భారతదేశానికి విదేశాలనుంచి వచ్చిన 22,49,000 టన్నుల ఆహార ధాన్యాలలోను మద్రాసు రాష్ట్రానికే అత్యధిక భాగం లభించినట్లు కేంద్ర ఆహారశాఖవారి లెక్కల వల్ల తెలిసింది.

మద్రాసు రాష్ట్రానికి 4,97,000 టన్నులు లభించగా, బొంబాయికి 4,09,000 టన్నులు, బెంగాల్‌కు 2,26,000 టన్నులు, మైసూరుకు 1,59,000 టన్నులు, తిరువాన్కూర్‌కు 1,31,000 లు, యు పి కి 1,46,000 బీహార్‌కు 1,23,000 టన్నులు లభించినవి

గోధుమ రేషన్ బియ్యంవాడేవారికి నిలుపుదల

మద్రాసు, ఫిబ్రవరి 31—

ఫిబ్రవరి, మార్చిమాసాలలో చెన్నరాష్ట్రానికి గోధుమ, గోధుమపిండి మొదలైన పదార్థాలు సరఫరా చేయబడలేదు. కాబట్టి బియ్యం రేషన్ తీసుకునేవారికి ఇంతటినుంచి గోధుమలు సరఫరాచేయడం విరమించుకోవాలని ప్రభుత్వంవారు నిశ్చయించారు. కొత్త నిబంధనలు అందేవరకు అదనంగా గోధుమ, అన్నం, రొట్టె తినేవారికి మాత్రమే ఇకమీదట గోధుమలు సప్లయి చేయబడును. బియ్యం తీసుకునేవారి 12 ఔన్సుల రేషన్‌లో మిగిలిన రెండు ఔన్సులు మొక్కజొన్నగాని, జొన్నలు మొదలైనవిగాని సప్లయి చేయబడును.

ఈ ఉత్తర్వు విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి; కృష్ణా దక్షిణ కెనరా జిల్లాలకు వర్తించదు.

కొబ్బరి, కొబ్బరినూనె ఎగుమతి పెర్మిట్లు

మద్రాసు, జనవరి 31—

కొబ్బరి, కొబ్బరినూనె ఎగుమతి విషయంలో సివిల్ సప్లయిస్ కమీషనర్ ఈ క్రిందివిధంగా ప్రకటిస్తున్నాడు:—

1947 జనవరి ఒకటవతేదీన ప్రభుత్వంవారు ప్రకటనలో కొబ్బరికాయ, కొబ్బరి, కొబ్బరినూనె జిల్లాకలెక్టరుగాని సివిల్ సప్లయిస్ కమీషనర్ గాని పెర్మిట్ ఇయ్యనిదే, అందుకో తెలిపిన షరతులప్రకారంగాని, ఈ రాష్ట్రంలోని యే జిల్లానుంచి భారతదేశంలోని ఇతరజిల్లాలకు పంపరాదని ఉత్తర్వు చేయబడింది. ఇందువల్ల ఆ నేటినుండి వర్తకులు సివిల్‌సప్లయిస్ కమిషనర్‌కు దరఖాస్తులు పెడుతున్నారు. ఈ రాష్ట్రంలోని ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు ఎగుమతిచేయుటకే ఈ దరఖాస్తులు పెట్టబడినవి

రాష్ట్రంలోని ఒక జిల్లానుంచి మరొకజిల్లాకు ఎగుమతి ఎగుమతులు చేయుటకు పెర్మిట్లను జిల్లా కలెక్టర్లే మంజూరుచెయవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది రాష్ట్రేతర భాగాలకు ఎగుమతిచేయవలసినప్పుడే సివిల్ సప్లయిస్ కమీషనర్ అనుమతి అవసరము, అందువల్ల ఈ రాష్ట్రంలోని జిల్లాలలో ఎగుమతి చేయుటకు పెర్మిట్ల సందర్భంలో ఎవరు వ్యయంగా శ్రమపడి మద్రాసు దాకా రానక్కరలేదు."

శ్రీ బి. ఎస్. మూర్తి (మద్రాసు పార్లమెంటరీ కార్యదర్శి) గారి నాయకత్వంక్రింద ఇటీవల హరిజనులు తిరుపతికొండలెక్కిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం

శ్రీరంగం దేవాలయంలో హరిజనుల ప్రవేశం

శ్రీరంగం, ఫిబ్రవరి 1—

దక్షిణ భారతదేశంలో శ్రీరంగంలో సుప్రసిద్ధమైన శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో నేడు పగలు 11 గంటలకు హరిజనులు ప్రవేశించారు మద్రాసు మంత్రులు శ్రీ కె. కోటిరెడ్డి, ఎం. భక్తవత్సలం, వేముల కూర్మయ్య, ఎ. బి. మునుస్వామిపిళ్లె ప్రభృతుల నాయకత్వంక్రింద హరిజనులు నేడు శ్రీరంగం దేవాలయంలో ప్రవేశించారు ఈ సందర్భంలో దాదాపు వెయ్యిమంది కాంగ్రెస్ వాదులుకూడా ఈ హరిజన దేవాలయ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నారు.

ఆలయ ద్వారంవద్ద మంత్రులకు హరిజనులకు శ్రీ కె శ్రీనివాసన్‌గారు (శ్రీరంగం మునిసిపాలిటీ అధ్యక్షుడు) స్వాగత మొసగినారు.

హరిజనుల, కాంగ్రెస్‌వాదుల సభ దేవాలయంలోని వెయ్యిస్తంభాల మండపంలో శ్రీ శ్రీనివాసన్‌గారి అధ్యక్షతను జరిగింది.

ఆళ్వార్ తిరుణగిరి ఆలయంలో హరిజన ప్రవేశం

తిరునెల్వేలి, ఫిబ్రవరి 1—

శ్రీ నమ్మాళ్వార్ లక్ష్మ్రగేసరుని జన్మస్థలమైన ఆళ్వార్ తిరుణగిరిలో శ్రీ ఆదినాథ ఆళ్వార్ ఆలయంలో జనవరి 31 వ తేదీని హరిజనులు ప్రవేశించారు.

చిదంబరంలో

చిదంబరంలో చరిత్రప్రసిద్ధిగాంచిన తిల్లయ్యమ్మన్ దేవాలయంలో హరిజనులు ప్రవేశించారు

కోయంబుత్తూరులో

కోయంబుత్తూరులో శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో, శ్రీ విశాలాక్షి ఆలయంలో హరిజనులకు ప్రవేశార్హత కలిగింది.

రామేశ్వరంలో

రామేశ్వర దేవాలయంలో హరిజనులకు ప్రవేశాధికారాలివ్వడం విషయమై ఆలయ ధర్మకర్తలు మరునటిరోజు సమావేశంలో నిర్ణయించనున్నారు ధర్మకర్తలలో మెజారిటీ ఈ సంస్కరణకు అనుకూలాభిప్రాయమే కలిగివున్నారు.

విశాఖపట్టణంలో హరిజన దేవాలయ ప్రవేశం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1—

విశాఖపట్టణంలోని సుప్రసిద్ధ శ్రీ సీతారామస్వామిగారి దేవాలయంలో హరిజన ప్రవేశం ఏకాదశినాటినుంచి జరగడానికి ఆలయధర్మకర్త శ్రీ అంకితం భానోజీరావుగారంగీకరించారు ఏకాదశినాటి పురము హరిజనుల పూరేగింపు జరిగింది శ్రీ అంకితం జగ్గారావుగారు (భానోజీ రావుగారి కుమారుడు) స్థానిక కాంగ్రెసు నాయకులు పూరేగింపులో పాల్గొన్నారు ముఖ్యమైన వీధులలో పూరేగింపు జరిగిన తర్వాత హరిజనులను శ్రీ భానోజీరావుగారు, ఆయన సతీమణి ఆలయంలోకి ఆహ్వానించారు నాటి వుత్సవంలో పాల్గొన్న హరిజనులలో స్త్రీలు శిశువులు కూడ వున్నారు

పూజలు జరిగిన తరువాత అర్చకులు అందరికి ప్రసాదాలను పంచిపెట్టారు. పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ గుప్తగారు కాంగ్రెసు తరఫున, ప్రజలతరఫున శ్రీ అంకితం కుటుంబాన్ని అభినందించారు

బుడతనపల్లిలో హరిజన దేవాలయ ప్రవేశం

బుడతనపల్లి, జనవరి 30—

విజయనగరం తాలూకా బుడతనపల్లి గ్రామంలో స్థానిక కాంగ్రెసు సంఘ యాజమాన్యాన జనవరి 29 వ తేదీని హరిజనులు శ్రీరామ దేవాలయంలో ప్రవేశించారు

వారు సవర్ణులతో సమానంగా ఆదరింపబడ్డారు.

"ఆలయ ప్రవేశంవిషయంలో నిరశనవ్రతం అనుచితం"

శ్రీ జగ్‌జీవన్ రామ్ హితవు

నాగపూర్, జనవరి 29—

"దేవాలయ ప్రవేశసమస్య విషయంలో నిరశనవ్రతం పూనడం వాంఛనీయం కాదు. మీరు దయవుంచి నిరశనవ్రతం మానండి హరిజనులకు ఆలయప్రవేశం కలిగించే నిమిత్తం సకల ప్రయత్నాలు జరుగుతున్నవి" అని రామ్‌టెక్ దేవాలయం ధర్మకర్తల మనస్సు కరిగించి, ఆ ఆలయంలో హరిజనులకు ప్రవేశార్హత కలిగించాలని నాగపూర్‌లో జనవరి 26 వ తేదీనుంచి ఆమరణ నిరశనవ్రతం సాగిస్తున్న శ్రీ వినాయకరావుకు భారత తాత్కాలిక ప్రభుత్వ కార్మికశాఖ సభ్యుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఒక టెలిగ్రాంలో తెలియజేశారు.

ఆంధ్ర జిల్లాలలో ఆచార్య రంగాగారి పర్యటన

మద్రాసు జనవరి 31—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

శ్రీ ఆచార్య రంగాగారు ఫిబ్రవరి 11 వ తేదీనుంచి 14 వ తేదీ వరకు విశాఖజిల్లాలోను, 15 మొదలు 17 వరకు తూర్పుగోదావరి జిల్లాలోను, 18 మొదలు 20 వరకు పశ్చిమ గోదావరి జిల్లాలోను పర్యటన చేస్తారు

ఆయాజిల్లాలలోని కాంగ్రెసు సంఘాలవారు, కాంగ్రెసు సేవాసంఘ నిధికి విశేషంగా విరాళాలను వసూలుచేసి శ్రీ రంగాగారి పర్యటన సందర్భంలో పెద్దమొత్తాలుగా ఇవ్వాలని కోరుతున్నాను. శ్రీ రంగాగారి పర్యటన కార్యక్రమం జయప్రదంగా నెరవేరేటట్లు ఆయా కాంగ్రెసు సంఘాలవారు కృషి చేస్తారని ఆశిస్తున్నాను

శ్రీ రంగాగారు ఫిబ్రవరి 21 వ తేదీన గుంటూరులో జరగనున్న అఖిలభారత పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలోను నూనె గింజల ఉత్పత్తి దారుల మహాసభలోను పాల్గొని 22 వ తేదీని ఢిల్లీకి వెళ్తారు

తాడేపల్లిగూడెం తాలూకా సహకార మహాసభ

శ్రీ గురవారెడ్డిగారి అధ్యక్షతను

తాడేపల్లిగూడెం, జనవరి 26—

నేటిదినం తాలూకా సహకార సంఘ సభ శ్రీ పి ఎస్ గురువారెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ పాలకోడేటి గురుమూర్తిగారు జాతీయ పతాకోత్సవం జరిపారు, తదుపరి శ్రీ వరసింహదేవర సత్యనారాయణగారు సభను ప్రారంభిస్తూ, 1904 నాటినుండి సహకారసంఘాల స్థితినిగురించి సింహావలోకనము చేశారు వచ్చిన ఉత్పత్తి కొనుగోలుదారుల సహకార సంఘములు క్రొత్తగా వచ్చి, పాత సహకార సంఘముల నాశనమునకు తోడ్పడిన వని వివరించక పాత సహకార సంఘాలన్నీ అంతకుముందు వాని లోట్లను, క్రొత్తసంఘములలో లేకుండా, తగిన సహాయము చేయుట విధియనియు, మన జాతీయప్రభుత్వంవారు కూడా పాత సహకార సంఘోద్యోగులనుండి అవసర సహాయము తీసుకొని క్రొత్తసంఘములను జయప్రదముగా నడుపుట విధియనియు చెప్పారు

అధ్యక్షులు శ్రీ పి. యస్. గురువారెడ్డిగారు సహకారసంస్థల వ్యాప్తి, కర్తవ్యములపై వుపన్యసిస్తూ, క్రొత్తగా ప్రభుత్వంవారు పెట్టబోవు సహకారసంస్థలు, ప్రజాబాహుళ్యానికి ఏ విధముగా శ్రేయోదాయకము కాబోతున్నదీ వివరించారు క్రొత్త సహకారసంఘాలు మన అభ్యుదయమునకు తోడ్పడునని నమ్మి, వాటిలోనున్న చిన్న లోటుపాటులను ప్రభుత్వమునకు తెలిపి సరిచేసుకొనుట ధర్మమని చెప్పారు.

తదుపరి డెప్యూటీ రిజిష్ట్రారుగారు, తాడిమేటి కుటుంబశాస్త్రి, ఖండవిల్లి కృష్ణారావు, అంకిరాజు శంకరరావు, అల్లాప్రగడ నరసింహశర్మ, యస్. కృష్ణస్వామిగార్లు వుపన్యసించారు.

మద్రాసు విద్యార్థులపై లాఠీ ఛార్జి

విచారణ ప్రారంభం

మద్రాసు, జనవరి 30—

ప్రెసిడెన్సీ కాలేజీవద్ద విద్యార్థులపై జరిగిన లాఠీ ప్రయోగంసందర్భంలో యేర్పాటుచేయబడ్డ విచారణలో ఈ రోజున పోలీసువారితరపు సాక్ష్యం పూర్తయింది. రేపటి రోజున విద్యార్థుల సాక్ష్యం తీసుకుంటారు.

నగర విద్యార్థులపై జరిగిన లాఠీప్రయోగం, బాష్పవాయు ప్రయోగంగురించి అనధికార విచారణ యేర్పాటుచేయాలని, అరెస్టుచేయబడినవారేగాక, ఇతరుల వాఙ్మూలాలు, సాక్ష్యాలు కూడా తీసుకోడానికి ప్రభుత్వంవారు అనుమతించాలని మద్రాసు విద్యార్థిసంస్థ కార్యదర్శి పి. రామచంద్రన్‌గారు ప్రభుత్వంవారికి విన్నవించారు.

హరిజనోద్ధరణ ప్రత్యేకశాఖ ఏర్పాటు

మద్రాసు, జనవరి 30—

లేబర్ కమీషనర్ ఆఫీసులోనున్న ఇతర కార్యకలాపాలనుంచి హరిజనోద్ధరణకు సంబంధించిన కార్యక్రమం విడదీసి, హరిజనోద్ధరణకొక ప్రత్యేకోద్యోగిని నియమించాలని మద్రాసు ప్రభుత్వంవారు యోచిస్తున్నారట లేబర్ కమీషనర్ పారిశ్రామిక కార్మికసమస్యలను పరిష్కరించుటలో యావత్కాలము వినియోగించుటకు సావకాశం కలిగించి, హరిజనోద్ధరణ ముమ్మరంగా, శీఘ్రంగా కొనసాగుటకు ప్రత్యేకోద్యోగిని నియమించాలని యోచిస్తున్నారట.

శ్రీ అరవపల్లి వెంకటరావుగారికి మూడు నెలలు శిక్ష

గుంటూరు ఫిబ్రవరి 1—

ఆంధ్రమహాసభ ఛేంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు, అనేక ప్రజాసంస్థలతో సంబంధం గల వారు శ్రీ అరవపల్లి వెంకటరావుగారు బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తున్నందుకు స్థానిక సబ్‌మేజిస్ట్రేటు నిన్న 3 నెలలు కఠినశిక్ష విధించారు

కిరసనాయిల్ రేషనింగ్

మద్రాసు, జనవరి 29—

1947 ఫిబ్రవరి 1 వ తేదీనుంచి విద్యుద్దీపాలు లేని యిండ్లలో నివసిస్తున్నవారికి పదిరోజులకొక సీసాచొప్పున ఇవ్వబడుతుంది.

విద్యుద్దీపాలున్న యిండ్లలో నివసిస్తున్నవారికి నెల 1 కి ఒక సీసా మాత్రమే ఇవ్వబడుతుంది.

గుడిసెలలో నివసిస్తున్నవారికి, దుకాణదారులకు (ఇదివరకే కార్డులు ఇవ్వబడినవారికి) నెలకు రెండు సీసా లివ్వబడును

బి సి ప్రయారిటీ హ్యాండ్లర్లకు ఇప్పుడివ్వబడుతున్నదానిలో ముప్పాతికమాత్రమే ఇవ్వబడుతుంది

నాల్గవ ఆంధ్రరాష్ట్ర శిల్పకళా పరిషత్సభ ఫిబ్రవరి 18, 19 20వ తేదీలలో కోటప్ప కొండ వద్ద జరుగుతుంది

వాణిజ్య వీథి

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 1—

నేటి ఓపెనింగు	31.30
నేటి క్లోజింగు	31 04

1947 వ్యయనామ సంవత్సర మాఘ శుద్ధ త్రయోదశి సోమవారం ఫిబ్రవరి 3-వ తేదీ

త్రయోదశి రాత్రి 1.38 గంటలవరకు

ఆర్ద్ర నక్షత్రం పగ 1.50 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 1.0 నుండి 2.30 గంటలవరకు

ఆంధ్రరాష్ట్రవార్తలు

నిడుబ్రోలు

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల అసోసియేషన్ జనవరి 28 వ తేదీని పాములపాటి బుచ్చినాయుడుగారి అధ్యక్షతన రామానీడు రైతాంగ విద్యాలయంలో సమావేశమై చెన్న రాజధానిలో ధాన్యంధర పెంచవలెనని తాత్కాలిక ప్రభుత్వ ఆహారశాఖ మంత్రిని కోరుతూ తీర్మానించేశారు. యీరోజున ఆహారశాఖ మంత్రి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ధాన్యం ధర పెంచవలసినదిగా కోరుతూ పై అసోసియేషన్ ప్రెసిడెంటు టెలిగ్రామ్ యిచ్చినారు

తణుకు

తణుకులో శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజుగారిచే నిర్మింపబడిన "విక్రమదేవ్" భవనానికి మద్రాసు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు జనవరి 29 వ తేదీని ప్రారంభోత్సవం చేశారు అనంతరం శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారి ద్వితీయ పుత్రుని జ్ఞాపకార్థం నిర్మింపబడిన నరేంద్ర సాహిత్య మండలి సభకు శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు అధ్యక్షత వహించారు శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు మొదలయిన ప్రముఖులు ప్రసంగించారు.

కనిగిరి

జనవరి 24 వ తేదీని కనిగిరిలో హిందువులు, క్రైస్తవులు, ముస్లిములు కలిసి సభచేశారు, సభకు సుమారు 2000 మంది హాజరయినారు. మతవిభేదం లేకుండా, రాజకీయ భేదాభిప్రాయాల వల్ల స్నేహభావం చెడకుండా, కనిగిరిలోని పౌరులెల్లరు యిప్పటివరకు వున్నట్లుగానే యికముందెల్ల కాలం తాము భారతీయులమని గ్రహించి, పరస్పర హృద్భావంతో ప్రవర్తించాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది.

ఆదోని

ఆదోని వాస్తవ్యులు శ్రీ యరే మల్లేశప్పగారు ఒక లక్ష రూపాయల స్వంతధనంతో వీరశైవ కన్నడ హైస్కూలును స్థాపించడానికి ప్రయత్నం చేస్తున్నారు మరొక లక్షరూపాయలతో వీరశైవ విద్యార్థులకు ఉచితభోజనాది సౌకర్యాల నేర్పాట్లు చేయడానికి సంకల్పించుకున్నారు జనవరి 29 వ తేదీని బళ్లారినుంచి డివిజనల్ ఇన్‌స్పెక్టరువచ్చి పాఠశాలా భవనానికి స్థలాన్ని నిర్ణయించారు

కాకినాడ

హరిజన దేవాలయ ప్రవేశాన్ని గురించి జనవరి 27, 28, 29 తేదీలలో శ్రీ పొన్నుస్వామిఅయ్యర్ అధ్యక్షతను కాకినాడ కళాశాలలో ప్రజాభిప్రాయ పరిషత్సభలు జరిగినవి శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి, శృంగారం వెంకటఅప్పలాచారిగార్లు హరిజన దేవాలయ ప్రవేశానికి వ్యతిరేకంగాను, శ్రీ కొమాండూరి శఠగోపాచారి, కృష్ణబ్రహ్మశాస్త్రి, యమ్ వి వి కె. రంగాచారిగార్లు హరిజన దేవాలయ ప్రవేశాని కనుకూలంగాను ప్రసంగాలు చేశారు సత్వరమే హరిజనులకు దేవాలయ ప్రవేశ మివ్వించాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది ఆలయప్రవేశాన్నిగురించి పౌరులు ఉత్సాహపడుతున్నారు.

నర్సాపురం

శ్రీ తోలేటి పేర్రాజుగారి అధ్యక్షతను నర్సాపురంలో 19 వ తేదీని పురప్రముఖుల సభ జరిగింది. ప్రజాపరిషత్తువారు భాషాప్రయుక్తరాష్ట్ర విభజన జరపాలనీ, పరిషదధ్యక్షులను, కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షులను, రాష్ట్రపతిని కోరుతూ సభవారు తీర్మానం చేశారు సత్వర ఆంధ్రరాష్ట్రసిద్ధికి ప్రత్యేక కృషిచేయవలసిందని శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

బడి పంతుళ్ల గోడు

పొట్టకుచాలని జీతాలతో వృత్తి సాగించజాలమని మద్రాసు ప్రభుత్వానికి హెచ్చరిక

(మన విలేఖరి)

మదనపల్లి జనవరి 31—

చిత్తూరు జిల్లా ఉపాధ్యాయ సంఘం యాజమాన్యాన మదనపల్లిలో జనవరి 29 వ తేదీని జరిగిన ఉపాధ్యాయ మహాసభలో జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ సి రామారెడ్డిగారు ఉపన్యసిస్తూ. ఉపాధ్యాయుల జీతాల విషయంలో ప్రజాప్రభుత్వం మిక్కిలి అన్యాయం చేశారనీ, ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలలో పనిచేయు వారికీ, ఎయిడెడ్ సంస్థలలో పనిచేయువారికీ వ్యత్యాసం చూపడం కాంగ్రెసు ప్రభుత్వానికి తగదని విమర్శించారు ఉపాధ్యాయులకు జీవనోపాధికి వసతులు కల్పించనిచో, రాబోవు యెన్నికల్లో కాంగ్రెసు సంస్థ అభ్యర్థులకు వోట్ల నివ్వమనీ, విద్యార్థులద్వారా వారి తలిదండ్రుల వోట్లనుకూడా రాకుండా చేస్తామనీ చెప్పే వాదనను తానూ సమర్థిస్తున్నాననీ రామిరెడ్డిగారన్నారు. కాంగ్రెసు సంస్థ యీనాడు పదవీస్వీకారణంచేసి ప్రభుత్వము చేస్తుందంటే, ఆదంతా ముఖ్యంగా ఉపాధ్యాయుల అనుకూల్యప్రచారమే అని వీరు అన్నారు.

ఇ యస్. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షతవహించారు. కార్యదర్శి హెచ్. సుందరరావుగారు నివేదికను సమర్పించారు పి. యస్. వారి, బి ఆర్. కుమార్, యస్. శ్రీనివాసన్, సి.సుబ్బరావు, పి రామయ్య, ఎ. వెంకట్రామయ్య (పుల్లంపేట) గార్లు కూడా వుపన్యసించారు. సమ్మెలుచేయక, వేరొక విధానాన్ని అవలంబించుట సమంజసమని అందరూ అంగీకరించారు.

ప్రభుత్వం ప్రకటించిన జీతాల స్కేళ్ళు యెంతమాత్రమూ తృప్తికరంగా లేవనీ, జీతాల విషయంలో ఉపాధ్యాయులలో వ్యత్యాసం చూపించడం అనుచితమని, రాష్ట్రీయ ఉపాధ్యాయుల సంఘంవారు ప్రభుత్వం తమ్ము గుర్తించునట్లు చేయుట కొకమార్గాన్ని సూచించవలెనని కోరుతూ సభలో తీర్మానించారు

...పాధ్యాయుల కంతగా లాభకారిగా లేదనీ, ప్రాథమికోపాధ్యాయు లందరు సంఘాలు ఏర్పరచుకొని, వారి స్వశక్తిచేతనే తమ తమ హక్కులు సంపాదించుకోగలరనీ చెప్పారు.

ప్రభుత్వంవారు ప్రకటించిన స్కేలు ప్రాథమికోపాధ్యాయు లెవ్వరికీ సంతృప్తిగా లేవని, కొత్త స్కేలును ఇవ్వటం ధర్మమని తీర్మానించారు.

మిస్ ప్రాంకు "ఎగ్జిబిషన్"ను తెరిచారు సాయంకాలపు సభలో వృత్తివిద్యపై శ్రీ బి హెచ్. సత్యనారాయణగారు, నిర్బంధ ప్రాథమిక విద్యపై గార్లంక సత్యనారాయణగారు, "మన విద్య" అన్న శీర్షికను కార్యదర్శి పోతంశెట్టి వెంకటరెడ్డిగారు ఉపన్యసించారు

రాత్రి "ప్రతాపరుద్రీయం" నాటకంలోని కొన్ని అంకాలు ప్రదర్శింపబడినవి.

నర్సాపురం తాలూకా ఉపాధ్యాయుల సంఘం

"నర్సాపురం తాలూకా బోర్డు ఎలిమెంటరీ స్కూలు టీచర్సు యూనియనువారు తమ ప్రాథమికోపాధ్యాయులకు మద్రాసు ప్రభుత్వంవారు యిచ్చుటకు నిర్ణయించుకొన్న రివైజ్డు స్కేలు అసంతృప్తికరంగా వున్నందున, తమ కష్టనష్టములను తెల్పుకొనుటకు సదరు స్కేళ్ళలో తగిన న్యాయం చేయవలసినదిగా కోరుటకు మద్రాసు ప్రభుత్వంవారివద్దకు నలుగురు యూనియను సభ్యులను ది 28-1-47 న డెప్యుటేషన్ పంపుటకు నిశ్చయించినారు"

ఉపాధ్యాయుల సత్యాగ్రహం

పునాదిపాడు, జనవరి 29—

కృష్ణాజిల్లా పునాదిపాడు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారు జనవరి 29 వ తేదీ సాయంకాలం సమావేశమై ఈ దిగువ తీర్మానం చేశారు:

"ఉపాధ్యాయుల జీతాలలో ప్రభుత్వంవారిటీవల చేసిన మార్పు ఉపాధ్యాయ లోకానికంతకు తీవ్రమైన ఆశాభంగాన్ని కలిగించింది వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఒకే యోగ్యతగల ఉపాధ్యాయులలో ప్రభుత్వంవారు చూపిన భేదభావం దుస్సహంగా వున్నది. ఉపాధ్యాయులకు న్యాయమైన జీతాల నివ్వడానికి ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు ఆదాయం తగినంత లేదని చెప్పిన కారణం విపరీతంగా వున్నది.

పనిచేసేవారి భోజనానికి సరిపడే జీతాల నివ్వలేని సంస్థలు జీవించలేవు ఏ నాగరిక ప్రభుత్వానికైనా విద్యావ్యాప్తి, విద్యాభివృద్ధి ప్రప్రథమం, ప్రధానం అయిన సమస్యలుగా వుండాలి.

ప్రభుత్వం వారు తమ నిర్ణయాన్ని గురించి పునర్విమర్శ చేసుకోకపోతే, ఉపాధ్యాయులెల్లరు సక్రమంగా సత్యాగ్రహం ప్రారంభించడానికి తగిన ప్రణాళికను తయారుచేయవలసిందని కృష్ణాజిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుని, ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుని కోరుతునాం"

మద్రాసు, జనవరి 30—

ఆంధ్రదేశంలోని ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలోపాధ్యాయుల తరఫున అన్నంభొట్ల రామమూర్తి, కొంపెల్ల కృష్ణమూర్తి, గోటేటి జగన్నాథరావు, కె లూయీ, జి రూబెన్‌గార్లు మొదలైనవారు ఇటీవల ప్రభుత్వంవారు రివైజు చేసి ప్రకటించిన స్కేళ్ళపై అసంతృప్తిని వెలిబుచ్చుతూ, అన్ని ఏజెన్సీలలోని ప్రాథమికోపాధ్యాయులకు సమాన వేతనాలుండేటట్లు చేయవలసిందిగా కోరుతూ, ఒక మెమోరాండం ప్రధాని ప్రకాశంగారికి దాఖలు చేసుకొనగా, వారు దాన్ని సావధానంగా విని, ఆలోచిస్తామన్నారు.

బెజవాడ మునిసిపల్ ఉపాధ్యాయుల యూనియన్

బెజవాడ, జనవరి 29—

బెజవాడ మునిసిపల్ ఎలిమెంటరీ ఉపాధ్యాయ యూనియన్ సర్వసభ్య సమావేశం జనవరి 24 వ తేదీని శ్రీ కె. అనంతయ్యగారి అధ్యక్షతన జరిగినది. అనేకమంది ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వెల్లడిచేశారు

ప్రస్తుతం వేతనాల కమిటీ సిఫార్సుచేసిన వేర్వేరు గ్రేడుల వుపాధ్యాయుల వేతనాలు వుపాధ్యాయు లందరికి చాలా నిరుత్సాహమును కలిగించినవని, ప్రస్తుతం బెజవాడ మ్యునిసిపాలిటీలో హయ్యర్‌గ్రేడ్ వుపాధ్యాయులు రు. 28 మొదలు రు 45 ల వరకు వేతనమును పొందుతుండగా, కమిటీవారు రు 25-1-0 వరకే సిఫార్సు చేయుటవల్ల, ఉన్నది పోగొట్టుకొనుటయేగాని, యేమాత్రం లాభములేదని తెలియజేస్తూ, 1944 45 శాలరీస్ కమిటీ ప్యాసుచేసిన వేతనములు, ఇంక్రిమెంటులలో కొద్ది మార్పులతో సాధారణ యిచ్చేలాగున వుండటం వుచితమని సభవారు ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు

రామచంద్రపురంతాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం

శనివారం 25 తేదీని రామచంద్రపురం తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం ద్వితీయ వార్షికోత్సవం స్థానిక హైస్కూలు భవనంలో జరిగింది శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు.

శ్రీ మారెళ్ళపూడి పుత్రసత్యశర్మగారు ప్రభుత్వం ప్రకటించిన "రివైజ్డు" స్కేలు ప్రాథమికో...

ఆరోగ్యసుధ
సహస్త మేహసెగ సవాయి వ్యాధులకు
తులము 1కి. రు. 6-0-0 లు
స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్తవ్యాధులకు
తులము 1కి. రు. 4-0-0 లు
బాలసుధ
బాలురయొక్క సమస్తవ్యాధులకు
50. మాత్రలు రు. 1-0-0
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.RY.)

హాలేరిన
అతిసారానికి, జిగట, రక్తపరోచనాలకి అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్తవిరోచనాలు, వాంతులు జబ్బుపల్లవచ్చిన జ్వరం వీటిని తగ్గించును.
అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి సాధ్యమౌతాయి
6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

క్యాప్సినాల్
దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి
ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా "క్యాప్సినల్" సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు ఇన్‌ఫ్లుయెంజా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.
6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.
4 ప్యాకెట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు
అన్నిషాపులలోనూ దొరకును
ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
చికపేట - బెంగుళూరు సిటీ
స్టాకిస్టులు:—
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. సెంట్రల్ స్టోర్స్, కదిరి. అబ్దుల్ నబీ సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి. నమస్తే కాఫీ వర్క్స్, కడప

అమ్మకమునకు
37 హార్సు పవరు సరిక్రొత్త బ్లాకుస్టోను హోరిజంటలు ఆయిలు యింజన్ ఒరిజినల్ ప్యాకింగులో నున్నది. వివరములకు ·
ఫోనిక్సు సిండికేటు, కాన్వెంటు వీధి
బెజవాడకు వ్రాయవలెను.

హాంకాంగ్‌లో చేయబడిన అద్భుతంగా నికెల్‌వేసిన టిన్ను, ఇత్తడి ఫ్లాష్‌లైట్ టార్చెస్ ఇప్పుడే దిగుమతి అయినవి. ఈ క్రింది విలాసానికి వ్రాయండి :
SURAIYA BROTHERS
13, Clive Street, CALCUTTA.

బహిష్టు కాకపోయినా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయినా "ఋతుప్రవర్తిని" పూర్తిగా ఒక్కరోజులో బహిష్టు అయేట్లుగ చేస్తుంది నిరపాయమైనది గవర్నమెంటు రిజిస్టర్డు రు 3/-
అన్నినిగ్రహానికి "పార్వతి" మిక్కిలి ప్రమాదరహితమైనది తాత్కాలిక ఫలితానికి మందు రు 2/- శాశ్వతంగా పనిచేసేది రు. 4-8-0.
వి పి 12 అణాలు.
Kaviraj R Chakravorty (A P)
Bhowanipur Calcutta —25
Stockist — APPAH & CO.,
286 China Bazaar Road, or Esplanade.

ఉడెగోళం పసువుల జాత్ర

రాయదుర్గం తాలూకా ఉడెగోళం సమీపమున నుండు శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయమువద్ద మహాశివరాత్రి రథోత్సవము, జాత్ర 19-2-47 నుండి 25-2-47 వరకు వైభవముగా జరుగును ఎద్దుల పోటీలో గెలుపొందినవారికి బహుమతు లివ్వబడును అంగళ్లు పెట్టగోరువారు 12.2.47 లోపుగా రాయదుర్గం తహశీల్దారు వారికి రూ 25/- అర్జీతో సహ అర్జీ పంపవలెను.

రాయదుర్గం, 29-1-47. తిప్పిస్వామప్ప, పర్యాధికారి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press 100 Wallajah Road, Mount Road, Madras.

"హొటల్ బృందావన్"
2 వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేటు

(రిజిష్టర్డ్) స్టార్ రంగూన్ డైమండ్స్ (రిజిస్టర్డ్)
★ ధరల పట్టీ ★ సీల్డు పాకెట్లు
ఎ. సుబ్బరాయలు చెట్టి,
షరాఫు వ్యాపారము - - పెద్ద బజారు - - తిరుచునాపల్లి

సైజులు		ఎక్స్ట్రా స్పెషల్	ఫస్ట్ క్వాలిటీ	జూనియర్ ఫస్ట్	సైర్-బ్లూ	ఎరుపు రాళ్లు
3 మొదలు 4 వరకు	100కి	60—0—0	52—0—0	46—0—0	70—0—0	56—0—0
5 మొదలు 6 వరకు	,,	55—0—0	47—0—0	41—0—0	65—0—0	40—0—0
7 మొదలు 8 వరకు	,,	47—0—0	39—0—0	33—0—0	62—0—0	36—0—0
9 మొదలు 10 వరకు	,,	44—0—0	36—0—0	30—0—0	60—0—0	30—0—0
11 మొదలు 15 వరకు	,,	40—0—0	32—0—0	28—0—0	55—0—0	27—0—0
16 మొదలు 20 వరకు	,,	40—0—0	32—0—0	26—0—0	55—0—0	27—0—0
21 మొదలు 50 వరకు	,,	32—0—0	28—0—0	24—0—0	40—0—0	20—0—0
పెద్ద సైజు ½ నుంచి 1 కారట్ వరకు		..	...	....	....	...

ముందు ప్రకటించిన ధరలు మారవచ్చును. వి. పి. పి ఆర్డర్ల విషయంలో వెంటనే శ్రద్ధ వహించబడుతుంది.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 29
విడిజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
4-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

కొత్త ఇటాలియన్ మంత్రివర్గ స్థాపన

రోమ్, ఫిబ్రవరి 2—

ఆల్ కైడ్ డి గాస్పెరి నేడు కొత్త మంత్రివర్గం స్థాపించబడినట్లు ప్రకటించారు. ఈ నూతన ఇటాలియన్ మంత్రివర్గంలో ఎనుగురు క్రిస్టియన్ డెమోక్రాట్లు, ముగ్గురు సోషలిస్టులు, ముగ్గురు కమ్యూనిస్టులు, ఇద్దరు స్వతంత్ర పక్షంవారు మంత్రులుగా వున్నారు.

డి గాస్పెరి ప్రధానిగా వుంటారు. స్వతంత్ర పక్షానికి చెందిన కౌంట్ స్ఫోర్జా విదేశాంగశాఖను, గాస్పారోటో జాతీయ రక్షణశాఖను నిర్వహిస్తారు.

కమ్యూనిస్టు ఆఫీసుల సోదాల

ఢిల్లీ అసెంబ్లీలో అడ్జర్నమెంట్ ప్రతిపాదన త్రోసివేత

కేంద్రప్రభుత్వానికి ఎట్టి జోక్యం లేదని, బొంబాయి ప్రభుత్వమే సోదాలు జరిపించిందని పటేల్ వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 3—

నేడు ఢిల్లీ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగా సమస్త భారత దేశంలోను కమ్యూనిస్టు, రైతు, కార్మిక కార్యాలయాలపై పోలీసులు దాడులు చేసి, కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేసిన సంగతి వెంటనే చర్చించాలని శ్రీ యస్. యమ్. జోషి ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ తీర్మానాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిఘటించగా, అధ్యక్షుడు త్రోసిపుచ్చాడు.

అడ్జర్నమెంట్ ప్రతిపాదనను చర్చకు ఆమోదించరాదని హోంశాఖ సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిఘటిస్తూ, బొంబాయి ఛీఫ్ ప్రెసిడెన్సీ కోర్టులో కేసు నడుస్తున్నదని వివరిస్తూ ఇలా అన్నాడు:

"గత సంవత్సరం ఏప్రిల్, ఆగస్టునెలల మధ్యన దేశరక్షణ శాఖలో కొన్ని ముఖ్యమైన పత్రాలు దొంగిలింపబడినట్టుగా తెలుస్తున్నది. ఈ విషయమై బొంబాయి ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి మధ్య కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవి. ఆఫీసియల్ సీక్రెట్ యాక్టుక్రింద ప్రాసిక్యూషన్ అమలు జరుపడానికి అవకాశం వున్నదని బొంబాయి ప్రభుత్వానికి ఈ సందర్భంలో న్యాయవాదులు సలహా నిచ్చారు.

"ఆ సలహా ప్రకారం డిశెంబరు 18 వ తేదీ ఆఫీసియల్ సీక్రెట్ యాక్టు 13 నిబంధన ప్రకారం ఏప్రిల్ 4 వ తేదీనుంచి ఆగస్టు 4 వ తేదీ లోపున పీపుల్స్ వజ్ పత్రికలో ప్రచురింపబడిన 8 వ్యాసాల విషయంలో ఆ పత్రిక సంపాదకునిపై కేసు పెట్టడానికి బొంబాయి పోలీసు కమీషనరుకు బొంబాయి ప్రభుత్వం అధికారమిచ్చింది. 1946 సెప్టెంబరులో పీపుల్స్ ఏజ్ లో ప్రకటింపబడిన "ఆపరేషన్ ఎస్సలమ్" అనే వ్యాసం సందర్భంలో డిశెంబరు 23 వ తేదీన చర్యయే తీసుకొనబడింది:

"ఈ కేసుకు సంబంధించిన విషయాలు దేశర్యాప్తు చేయడానికై బొంబాయి పోలీసులు సోదాలు చేయవలసివచ్చింది. వారు బొంబాయి ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు కోర్టులో అభియోగం దాఖలు చేశారు.

"పైన పేర్కొన కాగితాలు మాత్రమేగాక ఇంకా చాలా రహస్య పత్రాలు కూడా దొంగిలింపబడినవని, మరికొన్ని రహస్య పత్రాలనుంచి కొన్ని భాగాలు దొంగిలింపబడినవని ఆరోపింపబడింది. అందుచేత ఒకే సమయంలో సోదాలు జరపడం అత్యవసరమని బొంబాయి పోలీసు కమీషనర్ భావించారు. ఆలాకాని పక్షంలో ఈ కాగితాలు, ఇందుకు సంబంధించిన వారుకూడా అంతర్ధానం కాగలరని ఆయన విశ్వాసం. పోలీసుయాక్టు 165 వ సెక్షన్ ప్రకారం సోదాల సందర్భంలో సహకరించవలసిందని కేంద్రప్రభుత్వ రహస్య పోలీసు శాఖను అర్థించడానికి బొంబాయి ప్రభుత్వానికి అధికారం వుంది.

"తమ కర్తవ్య పాలనలో బొంబాయి పోలీసులకు సహాయం చేయడంవినా కేంద్రప్రభుత్వ రహస్య పరిశోధక శాఖవారు ఇంకా ఏమీ చేయలేదు.

"ఇటీవల పత్రికలో ప్రచురింపబడిన వర్తమానాన్నిబట్టి ఆ రెస్టు చేయబడిన వారితరఫున దాఖలుచేయబడిన బెయిల్ పిటీషన్ బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కొట్టివేశారని తెలిసింది.

" అందుచేత ఈ విషయం విచారణలో వున్నది. కనుక చర్చించడానికి వీలులేదు.

"న్యాయస్థానానికి వెళ్లవలసిందిగా బొంబాయి ప్రభుత్వానికి సలహానివ్వడంవినా ఈ విషయములో కేంద్రప్రభుత్వం మరేమీ చేయనేలేదు.

"ఏ రాష్ట్రానికైనా కేంద్ర ప్రభుత్వ మివ్వదగు సముచిత సమాధాన మిదియే."

"ప్రాసిక్యూషన్ కేసు తేలిపోకుండా చేయడంలో కేంద్ర ప్రభుత్వ రహస్య పోలీసు శాఖను బొంబాయి ప్రభుత్వం సహాయం కోరడానికి హక్కులు వున్నవి."

అంతట శ్రీ యస్. యమ్. జోషి మధ్యపెడుతూ ఈ విషయంలో విచారణలోవున్న అంశమని అనడానికి వీలులేదని, సోదాలు, అరెస్టులు అదివరకే జరిగాయని, ఇప్పుడు బెయిలు అప్లికేషన్ విషయంలో మాత్రమే న్యాయస్థానానికి వెళ్లడం జరిగిందని అన్నాడు.

దానికి సమాధానమిస్తూ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలుచేసిన పిదపనే సోదాలు, అరెస్టులు జరిగినవని, కేసుకు సంబంధంలేని కొన్ని కాగితాలు తిరిగి ఇవ్వబడినవనికూడా తనకు తెలిసిందని సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నాడు.

నేడు ఢిల్లీ అసెంబ్లీసభ ప్రారంభంకాగానే సర్దార్ మంగళసింగ్ ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ తీర్మానంపై పండిట్ నెహ్రూ ఉపన్యసించాడు. ఈ సందర్భంలో హజారాజిల్లాపై బాంబులు వేయరాదని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని అన్నాడు.

తదనంతరం నవాబ్ సిద్దికి అలీ ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ తీర్మానంపై చర్చజరిగింది.

మద్రాసు, ఫిబ్రవరి 3—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేటి సాయంకాలం పోర్టు సెంట్ జార్జిలో సమావేశమైనది. ప్రశ్నోత్తరాల అనంతరం జమీందారీల రద్దుకు సంబంధించిన తీర్మానంపై చర్చసాగింది.

ప్రకాశం ప్రభుత్వానికి అత్యంత విషమ పరిస్థితి

మంత్రివర్గాన్ని పూర్తిగా పునర్నిర్మాణం చేయాలని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో కొన్నివర్గాల పట్టుదల

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సు ప్రకటన కారణంగా పార్టీలో పెద్ద తుపాను

('ఆంధ్ర ప్రభ' రాజకీయ విలేఖరి)

మద్రాసు, ఫిబ్రవరి 3—

మద్రాసు మంత్రివర్గం స్థాపింపబడి పదినెలలే అయినా, అప్పుడే అది అత్యంత ప్రమాదపరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రస్తుత మంత్రివర్గం అధికారంలో వుండగలదో, లేదో ఈ వారంలో తేలగలదు.

మద్రాసు మంత్రివర్గం ఈ గండం గడిచి గట్టెక్కవలెనంటే, ప్రధాని ప్రకాశంగారు తన ప్రాబల్యాన్ని, రాజకీయ చతురతను పూర్తిగా వినియోగించవలసిందే. ఈ సందర్భంలో ప్రధాని చేతిలోవున్న పాచిక మూడు మంత్రిపదవులు మాత్రమే. వీటిని ప్రతిపక్షవర్గాలకు ఇవ్వగలమనడంద్వారా మంత్రివర్గం పతనం కాకుండా ఆయన ప్రయత్నించవచ్చు. కాని, ప్రస్తుతం మంత్రివర్గాన్ని పూర్తిగా ప్రతిఘటిస్తున్న మెజారిటీవర్గాలు మంత్రివర్గాన్ని పూర్తిగా పునర్నిర్మించవలసిందిగా పట్టుపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఎవరి ఎత్తులు ఎంతవరకు పారగలవో మొత్తానికి ఈ వారంలోనే తేలవచ్చు.

నిన్న జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ మంత్రివర్గానికి పూర్తిగా తలనొప్పి కల్గించిందని చెప్పవచ్చు.

చెన్నరాష్ట్ర ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సు ఒక్కదానిపై మాత్రమే నిన్న పూర్తిగా చర్చ నడిచింది. తుదకు మంత్రివర్గానికి ప్రతికూలంగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయించకుండా ఎలాగో నిన్నటికి సభను విరమించడం జరగడం వల్ల అప్పటికి మంత్రివర్గం ఆ గండం తప్పించుకోవడం జరిగిందట.

ఇందుపై చర్చను మంగళవారందాకా వాయిదా వేయడమే మంత్రివర్గం ఇప్పటికి బ్రతికి బయటపడింది చెప్పడానికి తగు కారణమని అధికార వర్గాలలో ఒక ప్రముఖుడు అన్నాడు.

నిన్న కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభకు హాజరైన 135 మందిలోను కనీసం 80 మందియైనా మంత్రివర్గానికి ప్రతికూలంగా, శ్రీ వైద్యనాథ అయ్యర్ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసి వుండేవారిని కూడా ఈ ప్రముఖుడు అన్నాడు. ఇలా జరిగినట్లయితే మంత్రివర్గంపై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ విశ్వాసం సడలిపోయిందని నిరూపింపబడేది.

కాగా, ప్రస్తుతం మంత్రివర్గం ఈ గండం గడిచి గట్టెక్కాలంటే ప్రధాని ప్రకాశం తన సర్వశక్తి, సామర్థ్యాలను వినియోగించవలసిందే. ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుపై చర్చ సాగించేందుకు తిరిగి మంగళవారంనాడు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశమవుతుంది. అనగా ప్రకాశంగారు ఈ గండాన్ని తప్పించుకొనడానికి వున్న వ్యవధిఅల్లా దాదాపు 36 గంటలు మాత్రమే నన్నమాట.

మంత్రివర్గంనుంచి ఇటీవలనే శ్రీ ఒక్కిని పీరాస్వామిగారు రాజీనామా నిచ్చిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఇందుమూలంగా మంత్రివర్గంలో ఒక స్థానం ఖాళీయైంది. ఇదిగాక మరొక రెండు స్థానాలు నూతనంగా కొత్తగా కల్పించబడగలవని వదంతిగా వుంది. కాగా, ప్రస్తుతం ప్రధాని ప్రకాశంగారి చేతిలోవున్న "పాచిక" ఈ మూడు స్థానాలే. ఈ మూడు స్థానాలలో ఒక్కొక్కదానిని ఒక్కొక్క ప్రతిపక్షవర్గానికి గాని, లేదా అవసరమైతే రెండింటినిగాని లేదా మొత్తం మూడు స్థానాలనుగాని ఒకే ప్రతిపక్షవర్గానికి ఇవ్వడంద్వారా మంత్రివర్గానికి కాంగ్రెసువారిలో మెజారిటీ సంపాదించడానికి ప్రకాశంగారు ప్రయత్నించవచ్చు.

ఈ ప్రతిపక్ష వర్గాలలో అన్నింటికంటె ప్రాబల్యం గలిగివున్నది, "సి ఆర్ గ్రూప్" అని వ్యవహరించబడుతున్నదే. ఇందులో నిజానికి "సి. ఆర్." లేనేపోయినా దానికా పేరు స్థిరపడిపోయింది. ఈ వర్గంలో డాక్టర్ టి యస్. యస్. రాజన్, ఎ. వైద్యనాథయ్యర్, యస్. యస్. వరదాచారి, మున్నగువారు ప్రముఖులు వున్నారు. ఈ వర్గానికి ఒకటిగాని లేదా అవసరమైతే రెండు స్థానాలనుగాని మంత్రివర్గంలో ఇచ్చి, దానిని తన వైపు త్రిప్పుకొనడానికి ప్రకాశంగారు ప్రయత్నించవచ్చు. ఇది ప్రకాశంగారికి చాలా ఇష్టమైన పనికూడా.

ప్రస్తుతం మంత్రివర్గంలో వున్న స్థానాలు 13 మాత్రమే (ఇందులో ఒకటి ఖాళీగా వుంది.) మంత్రివర్గాన్ని రక్షించడానికై అవసరమైతే మంత్రుల సంఖ్యను 15 దాకా పెంచడానికి ప్రధాని ప్రకాశం సుముఖులేనని విశ్వసనీయంగా తెలుస్తున్నది. పైన నేను పేర్కొన్న మిగిలిన రెండు స్థానాలన్నది ఈ సందర్భంలోనే.

నిన్న సాయంత్రం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ వాయిదాపడిన కొంతసేపటికే "సి. ఆర్. గ్రూప్‌తో" ప్రధాని ప్రకాశం తరపున మంత్రివర్గానికి వారి సహకారం పొందేందుకై రాయబారాలు ప్రారంభించబడినవట.

మంత్రివర్గంలో తమ వర్గానికి ఏదో ఒకటి, రెండుస్థానాలు, స్వల్పాధికారాలు [illegible] కొన్ని "సి. ఆర్. గ్రూప్" కోరుతున్నదట.

తిరిగి ప్రధాని పదవిని ప్రకాశంగారే నిర్వహించడానికి ఒప్పుకుంటూ మొత్తం మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని ఈ గ్రూప్ కోరుతున్నట్టు తెలుస్తున్నది. అంటే ఒక్క ప్రకాశంగారు వినా తదితర మంత్రులందరు తప్పుకోవలసిందేనని, ఆదినుంచి "సి. ఆర్. గ్రూప్" పట్టు పట్టుతున్నట్టుగా తిరిగి కాంగ్రెసు హైకమాండు సలహాతో కొత్తగా ప్రకాశంగారు మంత్రివర్గాన్ని నిర్మించాలని వారు కోరుతున్నారట.

ఇక తమిళనాడులోని కాంగ్రెస్ వర్గాలలో పెద్దది శ్రీ కామరాజనాడార్ యాజమాన్యాన నడుస్తున్నది. ఈవర్గంకూడా పూర్తిగా మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలనియే కోరుతున్నదట. ఒక రిద్దరిని నియమించడం ద్వారా మంత్రివర్గాన్ని పెంచడం వల్ల ప్రయోజనం లేదనికూడా ఈ వర్గం అభిప్రాయమట.

ప్రధాని ప్రకాశంగారితో అన్ని విషయాలలోను ఏకీభవించజాలకుండా వున్న "ఆంధ్రా గ్రూప్" (కళా వెంకట్రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతుల ముఠా)కూడా ప్రతిపక్షవర్గంలో చేరినదే. ఈ వర్గం ఏ దారి తొక్కదలచిందో ఇంకా పూర్తిగా బయటపడలేదుగాని, తదితర ప్రతిపక్షవర్గాలు నిర్ధారణగా ఒకమార్గం తొక్కితే, వారిని అనుసరించడానికి వీరు సంసిద్ధంగా వున్నారని చెప్పవచ్చు.

చాలా రోజులనుంచి మంత్రివర్గంపై ప్రతిపక్షవర్గాలకు అసంతృప్తి వున్నప్పటికీ ఇన్ని నేళ్లు మంత్రివర్గం ఇలాంటి విపరీత పరిస్థితులను ఎదుర్కొనవలసి రావడానికి ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సు మాత్రమే తక్షణ కారణంగా కనబడుతున్నది. ఈ ఆర్డినెన్సు కాంగ్రెసుపార్టీలో చాలామంది సభ్యులకు అసంతృప్తి కలిగించిందని, ముందుగా ఈ సంగతి కాంగ్రెసుపార్టీ సభ్యులతో మంత్రివర్గం ఆలోచించలేదని తెలుస్తున్నది.

అయితే, ఇన్నాళ్లనుంచి మంత్రివర్గంపై ప్రతిపక్షవర్గాలకు కలిగిన అసంతృప్తి వెల్లడించడానికి శాంతిరక్షణ ఆర్డినెన్సు ఇప్పుడు ఒక సాధనమైంది. మంత్రివర్గంపై ప్రతిపక్షవర్గాలకు ఇంతవరకు ఏ విషయాలలో అసంతృప్తి కలిగిందో అందరికీ విదితమే. ఇందులో అన్నిటికంటె ముఖ్యమైనది మద్రాసు ప్రభుత్వం టెక్స్టైల్ విధానమే. మద్రాసు మంత్రివర్గ విధానానికి వ్యతిరేకంగా తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించిన పిదప పైనా ఇందుపై తన విధానాన్ని వివరిస్తూ ఇంతవరకు మద్రాసు మంత్రివర్గం ప్రకటన చేయనేలేదు.

ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుకు న్యాయశాస్త్రరీత్యా మద్రాసు మంత్రివర్గం బాధ్యత వహించవలసిందే. అయితే కాంగ్రెసు పార్టీ సభనాటికి (నిన్న) యిక్కడలేని ముగ్గురు మంత్రులు శ్రీ యం. భక్తవత్సలం, వి. కుమారస్వామి రాజా గారలు యీపత్రిక స్పందించారు. ఇదివరకే టెక్స్టైల్ విధానం విషయంలోకూడా అది ప్రకటించబడిన వెంటనే శ్రీ కుమారస్వామిరాజా దాన్ని విమర్శిస్తూ మొదట ప్రకటనచేసి ఆ పిదప ఆ విధానాన్ని ఒప్పుకున్నారన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని వివిధ వర్గాలు తమ తమ బలాలను సమీకరించు కొంటున్నారు. తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ నిన్న ప్రాంతీయ వాయిదాపడిన వెంటనే మంగళవారంనాటి సభ బాజించవలసిందిగా ఈ సభ గెలుపు తన సహచరులను [illegible] తెలుస్తున్నది.

సభకాని ఇక ప్రధాని ప్రకాశంగారు [illegible] మంత్రుల నలుగురు ప్రధాని ప్రకాశంగారు [illegible] తెలుస్తున్నది. మొత్తంమీద మంగళవారంనాటి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం తప్పనిసరిగా మంత్రివర్గం భవిష్యత్తు నిర్ణయించగలదనడం అతిశయోక్తి కాదు.

ప్రధాని ప్రకాశంగారి ప్రభుత్వ విధానాన్ని ప్రతిఘటిస్తున్న కాంగ్రెసుపార్టీ సభ్యుల సంతకాలు సేకరించబడుతున్నట్లుకూడా తెలిసింది.

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు: మద్రాసు అసెంబ్లీలో చర్చ ప్రారంభం

"స్వాతంత్ర్య సమరంపై ఇది గొడ్డలిపెట్టు" అని కమ్యూనిస్టు సభ్యుని విమర్శ

గురువారంనాటికి తీర్మానంపై చర్చ వాయిదా

మద్రాసు, ఫిబ్రవరి 3—

మద్రాసు అసెంబ్లీలో చెన్నరాష్ట్ర ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును నిరసిస్తూ శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు)గారు ప్రతిపాదించిన తీర్మానంపై నేడు చర్చ ప్రారంభమైంది.

అసెంబ్లీ సమావేశం ప్రారంభంకాగానే ఈ తీర్మానంపై చర్చను గురువారందాకా వాయిదా వేయవలసిందని ప్రధాని ప్రకాశంగారు ప్రతిపాదన చేయగా, దానికి అసెంబ్లీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినందుచేత, ప్రధాని ప్రతిపాదన త్రోసిపుచ్చుతూ చర్చ నేడే జరగవలెనని స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్లై నిర్ణయించాడు. తీర్మాన ప్రతిపాదకుడు ఉపన్యసించిన పిదప గురువారందాకా చర్చ వాయిదా బడింది.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే నేడు, ముందు ఏర్పాటు ప్రకారం తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందిగా శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారిని స్పీకరు పిలువగా ప్రధాని ప్రకాశంగారు లేచి ఇందుపై చర్చను గురువారందాకా వాయిదా వేయాలని, అప్పటికి ఇందుకు సంబంధించిన విషయాలన్నీ సభ్యులకు అందజేయగలనని అన్నారు. ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించడానికి వీలు కలుగగలదని వివరిస్తూ, చర్చ వాయిదా వేయాలని కోరుతున్న ప్రతిపాదన చేశారు.

ప్రధాని ప్రకాశంగారికి సమాధానమిస్తూ ఈ విషయంపై సాధ్యమైనంత త్వరగా అసెంబ్లీ సభ్యులు చర్చించగల అవకాశాన్ని కల్పించవలసిందే కాని నేటికే ఈ తీర్మానాన్ని చర్చించడానికి నిర్ణయించాలని, ప్రతిపక్షనాయకునికి, తదితర వర్గాల నాయకులకు చర్చను వాయిదావేయడానికి ఇష్టంలేదని, అందుచేత తనకు నమ్మకమేమీ లేదని స్పీకర్ అన్నాడు.

అంతలో కొందరు సభ్యులు అభ్యంతరం లేవదీశారు.

అప్పుడే అందుపై ప్రసంగించడానికి మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్, ఆర్. వి. స్వామినాథన్ లేవగా, వాయిదా వేయడానికి ఒక్కసభ్యుడు అభ్యంతరం చెప్పినా, తాను చర్చను సాగించవలసిందేనని స్పీకర్ అన్నాడు.

ఆ పిదప మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్ ప్రసంగిస్తూ ఎజెండాను మార్చడంవల్ల సభ్యులకు చాలా చిక్కులు కలుగగలవని, సాధ్యమైనంత వరకు నేటి ఎజెండా చర్చ జరిగేటట్లు చూడవలసిందని అన్నాడు.

తరువాత మిస్టర్ అబ్దుల్ సలామ్ ప్రసంగిస్తూ అసెంబ్లీ 8 రోజులలో సమావేశం కానున్నదనగా ప్రజారక్షణ ఆర్డినెన్సు అమలులోనికి తెచ్చి, దానిక్రింద అనేక చర్యలు తీసుకొన బడినవని, తిరిగి ఇప్పుడు చర్చను వాయిదా వేయమని ప్రధాని కోరడంవల్ల ఆలోపున మరికొందరిని ఈ ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేయడం జరుగవచ్చునని, కాగా ఈలోగా ఈ ఆర్డినెన్సు క్రింద ఎవరిపైన కొత్తగా చర్యతీసుకొనబడబోదని ప్రధాని హామీనిచ్చిన పక్షంలో నే వాయిదా వేయడం సముచితమని అన్నాడు.

అంతట స్పీకర్ మాట్లాడుతూ ప్రధాని పైవిధంగా హామీనిచ్చినట్లయితే చర్చను వాయిదా వేయవచ్చునని అన్నాడు.

ఆ పిదప ప్రతిపక్షనాయకుడు మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ ఎజెండాను మార్చడం తగదని, ఇప్పుడు ఈ తీర్మానం చర్చను వాయిదావేయకుంటే మొత్తం నేటికి సభనే వాయిదావేయవలెనని. చేసినట్లయితే అనర్థాంతరం లేదని అన్నాడు.

అంతట ప్రధాని ప్రకాశంగారు మాట్లాడుతూ వివిధసభ్యుల ధోరణి చూచినపిదప తాను ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నానని, చర్చను సాగించవలసిందని కోరారు.

తదనంతరం స్పీకర్ పిలువగా శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు)గారు ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదించారు:

"మద్రాసు ఆర్డినెన్సు నెం 1—1947 (చెన్నరాష్ట్ర శాంతిరక్షణ ఆర్డినెన్సు)ను నిరసిస్తూ, ఈ ఆర్డినెన్సు ఉపసంహరించవలసిందిగా మద్రాసు గవర్నరును మద్రాసు మంత్రివర్గం కోరాలని, ఈ ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేయబడినవారి నందరిని విడుదల చేయాలని మద్రాసు అసెంబ్లీ కోరుతున్నది."

ఎలాంటి పరిస్థితులలో ఈ ఆర్డినెన్సు ప్రయోగింపబడినదో అందరికీ విదితమేనని, అప్పుడు ప్రధాని మద్రాసు నగరంలో లేనేలేదని శ్రీ వెంకటేశ్వర్లుగారు వివరిస్తుండగా స్పీకర్ అడ్డుకొని "మీ రెంతసేపు మాట్లాడుతారు" అని ప్రశ్నించగా తనకు మూడుగంటలు కావాలని శ్రీ వెంకటేశ్వర్లు సమాధానమివ్వగా అలా వీలులేదని మధ్యాహ్నం 1-30 గంటలవరకు మాట్లాడవచ్చునని స్పీకర్ అన్నాడు.

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" సంపాదకీయం

తదనంతరం శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రధాని ప్రకాశం శిఫారసుపైనే ఈ ఆర్డినెన్సు మద్రాసు గవర్నర్ జారీచేసినట్టుగా "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రిక సంపాదకీయం వ్రాసిందని, అప్పటికి చాలారోజుల క్రిందటనే ప్రధాని ఢిల్లీవెళ్లి వుండడంచేత, అట్టి దేశభక్తి పరాయణుడు ఇట్టి ఆర్డినెన్సుకు శిఫారసు చేయజాలడని తాను ఆలో అనుకున్నాననీ, కాని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సంపాదకీయం సరియైనదేనని తనకు తెలిసిందని, ఈ ఆర్డినెన్సుకు ప్రధాని మద్రాసు మంత్రులందరు శిఫారసు చేసినట్లుకూడా తనకు తెలిసిందని అన్నాడు.

ఈ ఆర్డినెన్సు ప్రయోగింపబడక ముందే కమ్యూనిస్టులపై దాడిచేయడానికి సిద్ధంగా వుండవలసిందని పోలీసులకు ఉత్తరువులు అంది వుండవచ్చునని వివరిస్తూ శ్రీ వెంకటేశ్వర్లు ఇలా అన్నాడు:—

"కమ్యూనిస్టులపైన, రైతులపైన పోలీసులు ఒకేసారి దాడులు జరిపారు. ఇది ఎలా జరిగిందో అర్థం కావటంలేదు. అనేక మంది దాయిల, బాలికలుకూడా అరెస్టు చేయబడినారు. వారిలో డాక్టర్ టి యస్. యస్. రాజన్‌గారి బంధువైన బాలిక కూడా అరెస్టు చేయబడివున్నది. ఆ వార్తను తెలుపుకోవడానికికూడా వారికి అవకాశం కల్పించబడలేదు. అసెంబ్లీలో ఒక బిల్లు రూపంలో దీనిని ప్రతిపాదించేవరకు ప్రధాని ఎందుకు వేచి వుండజాలపోయారు?

"రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం స్థాపింపబడగానే ప్రజల నోటికి తాళం వేసినా అన్నింటిని ప్రభుత్వం ఉపసంహరించ గలదని ప్రజలు ఆశించారు. ఆర్డినెన్సుల రాజ్యంవల్ల అందరిలోనెల్ల ఎక్కువ నష్టం అనుభవించినవారు ప్రజలే [illegible] ఇందుకు కారణం.

"అలాంటి కాంగ్రెసు ప్రభుత్వం దోషులని

(మిగతా 2వ పేజీలో)

"పండించేవానిదే పొలం"

భూమి ఖామందుకంటె రైతుకే ఎక్కువ ఫలసాయం చెందాలనే ఉద్యమానికి గాంధీజీ ఆశీర్వాదం

(మన ప్రత్యేక విలేఖరి)

నవగ్రామ్, జనవరి 31—

బెంగాల్‌లో వ్యవసాయదారుకు అతడు సాగుచేసే భూమినుంచి అధిక ప్రతిఫలం లభింపజేయడంనిమిత్తం సాగుతున్న "తెభాగా" ఉద్యమాన్నిగురించి గాంధీజీ నేడు ప్రార్థనసమావేశంలో ఒక ప్రశ్నకు ఇలా జవాబిచ్చారు; "అసలు ఈ భూమి లోకేశ్వరుని (భగవంతుడు) కి చెందింది. కాబట్టి, అది దానిలో పనిచేసే కర్షకునికే చెందుతుంది."

గాంధీజీ ప్రప్రథమం నేటి ప్రార్థన సమావేశానికి అత్యధికంగా ప్రేక్షకులు వచ్చినందుకు, ప్రార్థనసమయంలో నిశ్శబ్దంగా వున్నందుకు వారిని అభినందించారు. తరవాత గాంధీజీ ఇలా అన్నారు: "పరదానుగురించి, ఇస్లాముకు సంబంధించిన ఇతర విషయాలనుగురించి ప్రసంగించడానికి నాకు హక్కు లేదని కొందరు విమర్శించినసందర్భంలో నా వైఖరిని సమర్థిస్తూ, ఇద్దరు నాకు లేఖలు వ్రాసివున్నారు.

ఈ లేఖలను వ్రాసిన మునిములు ఇస్లాం విశాల దృష్టితో కూడుకున్నదని కొరాన్ నుంచి ఉదాహరణలతో సహా, నాకు సూచించారు. ఇస్లాం విమర్శలకు తావొసగుతుందనీ, అది ప్రపంచ ప్రజలను కొరాన్ పఠించాలని కోరుతున్నదనీ వారు నాకు తెలియజేశారు.

ప్రతివర్గానికి, ప్రతిజాతికి ఒక ప్రవక్త, లేక మతబోధకుడు వుండి తీరుతాడని ఒక ముస్లిం విలేఖరి నాకు వ్రాశారు. నాతో ఏకీభవించే ముస్లిములు ఉన్నారని వెల్లడిచేయడానికే నే నీ లేఖలనుగురించి ఉదాహరించాను. ఈ సభలో పలువురు ముస్లిములు ఉన్నారు. నిష్పక్షపాత దృష్టితో వ్రాయబడిన ఈ లేఖలోని అంతరార్థాన్ని సభలోని ముస్లిములు గ్రహించుకోగలరనే నా అభిప్రాయం."

తరవాత ఒకడు గాంధీజీ ఇలా ప్రశ్నించాడు: "హిందువులలో వడ్రంగులను, చేపలు పట్టేవారిని, వ్యవసాయదారులను కొందరు ముస్లిములు బహిష్కరిస్తున్నారు. ఈ వృత్తులను ముస్లిములు క్రొత్తగా అవలంబిస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రజలకు ప్రభావం ఏట్టి సలహాల నివ్వాలి?"

గాంధీజీ జవాబు — "ఈ వార్తలో అతిశయోక్తి కనిపిస్తున్నది. అటే ముస్లిముల సంఖ్య బహుస్వల్పమై వుంటుంది. ఈ బహిష్కారం ఎంతో కాలం నిలువదు. అది ముస్లిమ్ లకు జరుగుతున్నట్లయితే, దాని ఫలితంగా ముస్లిం మెజారిటీ రాష్ట్రాలను హిందువులు అన్యాయంగా వదలిపెట్టవలసి వస్తుంది. ఏమైనప్పటికీ ఇటువంటి పద్ధతిని తలపెట్టినట్లుగానే ప్రోత్సహిస్తున్నట్లుగాని నేను వినివుండలేదు. ఈ విషయమై ప్రశ్నిస్తున్నవారు ఈ సంగతిని అధికారులకు తెలియజేయాలి. అంటే, దోషులను అధికారులు శిక్షించాలనే ఉద్దేశంతో కాదు. ఈ విషయంలో ఆసక్తిగలవారు ప్రజలను జాగ్రత్తచేయడానికి ఇది సాధనం. కాను తమను సంఘటనా ఈ విషయంలో బాధ్యతతో ప్రవర్తించేలాగ చేయవలసిందనే మన భగవంతుని ప్రార్థించాలి.

ప్రశ్న:- "భూస్వామికి ప్రస్తుతం పంటలో రావలసిన భాగాన్ని మూడవవంతుకు తగ్గించడానికై ప్రస్తుతం ఒక ఉద్యమం సాగుతున్నది, దీని విషయంలో మీ అభిప్రాయం ఏమిటి?"

గాంధీజీ:—"భూస్వామికి చేరవలసిన భాగాన్ని సగంనుంచి మూడవవంతుకు తగ్గించాలన్న ఉద్యమాన్ని నేను హర్షిస్తున్నాను. ఈ భూమి లోకేశ్వరునికి చెందింది. కాబట్టి, దానిలో పనిచేసే కర్షకులకే ఆ భూమి చెందుతుంది. అట్టి ఆదర్శస్థితి ఏర్పడేవరకు, భూస్వామికి చేరవలసిన భాగం తగ్గింపుసందర్భంలో సాగుతున్న ఉద్యమం సముచితమే కాగలదు. కాని, ఈ ఉద్యమం సాగించేవారు నిర్బంధ విధానాన్నిగాని, హింసాపద్ధతులనుగాని అనుసరించకూడదని హెచ్చరిస్తున్నాను. హింసావిధానాన్ని నేను ప్రోత్సహించలేను. ప్రజాభిప్రాయాన్ని గుర్తెరిగిన అధికారులే ఈ సంస్కరణను ప్రవేశపెట్టగలుగుతారు. కాబట్టి, ఈ విషయంలో మీరు ఓర్పువహించి వుండాలి.

"పర్యవసానాన్నే దృష్టిలో వుంచుకుని, కార్యసాధనకై ఆక్రమమైనట్టి హింసాయుతమైనట్టి పద్ధతుల ప్రయోగాన్ని నేను ఆమోదించలేను. సందేహాస్పదమైన పద్ధతులను అవలంబించడం మూలంగా అనేక ఉద్యమాలు విఫలమైనవి."

పండిట్ నెహ్రూతో వియత్నామ్ ప్రతినిధి సమావేశం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1—

భారతదేశంలోని వియత్ నామ్ ప్రతినిధి మిస్టర్ మైదేచౌ నేడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకొని, ఆయనతో వియత్ నామ్ పరిస్థితిని గురించి చర్చించారు.

పండిట్ నెహ్రూ, వియత్ నామ్ ఉద్యమం ఎట్ల తన సంపూర్ణ సానుభూతిని పునరుద్ఘాటిస్తూ, యుద్ధం చెయ్యడానికి కాకుండా, వైద్యసహాయం చేసేనిమిత్తం ఎవరైనా భారతీయ వైద్యులు వియత్ నామ్‌కు వెళ్లాలని కోరే పక్షంలో, వారు పాస్‌పోర్టులకొరకు సక్రమపద్ధతిలో దరఖాస్తు చేస్తే, తగిన సదుపాయాలన్నీ చేకూర్చబడతాయని మిస్టర్ చౌకు చెప్పినట్టు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

పత్రికా స్వాతంత్ర్యంపై విధింపబడిన ఆంక్షలను గురించి చర్చించాలని శ్రీమతి మణిబెన్ కారా ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపాదించిన అడ్జర్నమెంటు తీర్మానమును ఆమోదించే విషయమై మధ్యపెడుతూ ఇటీవల ప్రచురింపబడిన ప్రెస్ ఆర్డినెన్సులోగల అధికారాలను సమకూర్చగల బిల్లు ఒకటి త్వరలోనే ప్రతిపాదింపబడగలదని సర్దార్ పటేల్ అన్నాడు.

ప్రకటన

కలెక్టర్ ఆఫీస్, గద్వాల్ స్టేట్

తేది 30-1-47

ఇందుమూలముగా అంగ్రేజీ యిలాకావారలకు హెచ్చరిక చేయునది ఏమన, గద్వాల సంస్థానములో మాఘ శు॥ 15 లకు జరుగబడే ఉత్సవములో అనేకులు జూదములు ఆడుటకు దయచేస్తూ వుంటారు. యీ సంవత్సరం యీలాటి ఏవిధమైన జూదములు యీ ఉత్సవములలో జరుగనీయబడని కఠినమైన ఉత్తర్వులు యివ్వబడివున్నవి. కావున, పుత్సవమునకు విచ్చేయువారలు యీ జూదముల వుద్దేశ్యముతో వుంచకూడదని యీ ద్వారా తెలుపనుపుతూవున్నది. ఒకవేళ ఎవరేకాని యిందుకు విరుద్ధముగా ప్రవర్తించిన కఠినమైన శిక్ష యివ్వబడునని రూఢిగా నమ్మవలసింది.

మహమ్మద్ అలీఖాన్,

Ist తాలూక్‌దారు, గద్వాల్ స్టేట్ (N. S. Ry.)

మాదర్ శాండల్ ఆయింట్‌మెంట్
చర్మరోగ నివారిణి
తయారు: పి. జి. ఎస్. వాసన్
4, బంగారువీధి, మద్రాసు.

కం॥ శ్రీ వేంకట రంగావత
రవణము సమయించిజేరె—రమయింవ
శ్రీ వరదునియందు, వరని [గయిన్!
తవరల ఎక్షించుమమ్ము—దయారో శ్రీశా॥

మా తండ్రిగారు పరమపద మలంకరించిన సంవత్సరములో 7, 8, 9 తేదీలు కార్యక్రమములు నూజవీడు, గొల్లపల్లి, మద్రాసులో జరుపబడు సందర్భములో ఇదివరకు పొరపాటున పత్రికలలో అచ్చుకాబడినవి. కాన, తామందరు ఎచటనున్నవీలున్న అచటకు దయచేయ ప్రార్థన.

ఇట్లు సుజనవిధేయుడు,
శ్రీమన్ నారాయణప్పారావు.

1. తెలుగు పండితుడు (భాషాప్రవీణ) 2. ఫిజిక్సు బి. ఇడి. లేక బి. ఏ., 3. సై. యం. సి. ఎ. హయ్యరుగ్రేడు ట్రెయినింగు చదువుటకు కమిటీ సహాయముకోరువారు అప్లికేషన్లు ఫిబ్రవరి 15 లోగా చేరవలెను. దాతరత్న మల్లెల రత్నమ్మగారు, ప్రెసిడెంటు, యస్. వి. వి. హైస్కూలు, తాడికొండ, గుంటూరు జిల్లా.

మద్రాసు కార్పొరేషన్
రెవిన్యూ శాఖ
ప్రకటన

ఇందుమూలంగా ప్రజలందరికి తెలియజేయడమేమనగా: మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంలో iv షెడ్యూలులో 4-ఎ నిబంధన ప్రకారం, సదరు చట్టంలో iv షెడ్యూలులోని 2, 3-ఎ, 4 నిబంధనల ననుసరించి విధింపబడిన ఏ రకమైన పన్ను మార్పును గురించి అయినా, దరఖాస్తు స్వీకరింగ్, పెండెన్సీల కాలంలో (ఎ) పన్నులను వసూలు చేయడానికి (బి) పన్ను వసూలుకు సంబంధించిన వ్యవహారరీత్యా చర్య తీసుకోడానికి ఎట్టి అభ్యంతరంలేదు.

అందుచేత, ఆస్తులు గలవారందరు నోటీసు జారీచేసిన 15 రోజులలోగా పన్నులను చెల్లించి వేగంగా వసూలు కావడానికి సహాయపడాలని కోరుతున్నాను. దరఖాస్తులు పెట్టుకున్నవారిలో తగ్గింపులు జరిగినవారికి అధికంగా చెల్లింపబడినది వారి కోరిక ననుసరించి వాపస్ చేయబడుతుంది, లేదా, తరువాత 6 నెలలకు చెల్లించవలసిన పన్నులో మినహాయింపు చేయబడుతుంది.

రిప్పన్ బిల్డింగ్స్, 27-1-1947. — జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

మద్రాసు కార్పొరేషన్
జనరల్ స్టోర్స్
వేలం నోటీసు

1947 ఫిబ్రవరి 10 వ తేదీ పగలు 10 గంటలకు కార్పొరేషన్ జనరల్ స్టోర్స్, (పెరియిన్ బేసిన్ వీధి, జి. టి., మద్రాసు)లో దాదాపు 37,010 ఖాళీ సిమెంటు గోనెసంచులు బహిరంగవేలంలో అమ్మబడతాయి.

ఈ సంచులను జనరల్ స్టోర్సులో శనివారం రోజులలో పగలు 10 గంటలకు మధ్యాహ్నం 12 గంటలకు మధ్యను, ఇతర రోజులలో మధ్యాహ్నం 2-30 గంటలకు— సాయంకాలం 5 గంటలకు మధ్యను పరిశీలించవచ్చును. అమ్మకం షరతులనుగురించిన వివరాలు జనరల్ స్టోర్సులో లభిస్తాయి.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 1-2-1947. — జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు సభల వాయిదా

[illegible], ఫిబ్రవరి 1— కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. [illegible] ప్రకటిస్తున్నారు.

"ఈ నెల 7, 8 తేదీలలో [illegible] జరగవలసిన [illegible] సభలు [illegible] ఏప్రిల్ [illegible] వాయిదా వేయబడింది."

బందరులో కట్టెల కరువు

బందరు, ఫిబ్రవరి 1— బందరులో [illegible] తీవ్రంగా వున్నది.

ఈ [illegible] గ్రామాలనుంచి [illegible] మొదలైన [illegible] వున్నది.

బందరు [illegible] ఈ అవకాశాన్ని [illegible] అధికారులను [illegible] చేస్తున్నారు. వారు దీపావళికి [illegible] సలిపివేశారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 4 మంగళవారం

వియత్‌నాం

ఏక ప్రాచ్యజాతి కొనసాగిస్తున్న ఏక స్వాతంత్ర్య సమరంలో ఒక భాగమే—లేదా, ఒక ఘట్టమే—ఇండో-చైనాలో నేడు కొనసాగుతున్న భీషణ యుద్ధం.

ఏకోన్ముఖమైన ఈ ప్రాచ్యజాతి స్వాతంత్ర్య సమరం ప్రాచ్య ఖండాన్ని పీడించడంలో ఏకంగా నిలుస్తున్న పాశ్చాత్య సామ్రాజ్య శక్తులతో.

ఈ విషయాన్ని ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమిషనర్ చాలా చక్కగా గుర్తిస్తున్నట్టున్నాడు. అందువల్లనే అతడు నిన్న సైగాన్‌లో "న్యూస్ క్రానికల్" విలేఖరితో ప్రసంగిస్తూ, ఇండో-చైనానుంచి ఫ్రాన్సుకు స్వస్తి జరిగితే, ప్రాచ్య ఖండంలో ఏ ఇతర పాశ్చాత్య రాజ్య ప్రాబల్యం మరి ఎంతోకాలం నిలవబోదని హెచ్చరించాడు. ఇంతే కాదు. ఇండో-చైనా జాతీయ విప్లవాగ్నిని వియత్‌నాం ప్రజారుధిర వాహినులను ప్రవహింప జేయడం ద్వారా చల్లార్చివేయడంలో బ్రిటన్, హాలెండ్, యునైటెడ్ స్టేట్సుల సహకారాన్ని అర్థించాడు కూడా.

ఈ హైకమిషనర్ అర్థిస్తున్న సహకారం ఫ్రాన్సుకు లభించడం సంభవమే. నిజానికి ఇండో-చైనాలోనే ఇదివరలో ఫ్రాన్సుకు బ్రిటన్ ఎంతగానో తోడ్పడి వున్నదికూడా.

1945 లో జపాన్ పరాజయం చెందినంతనే ఇండో-చైనాలో ఒక మూలనుంచి మరొక మూలవరకు ఒక్కుమ్మడిగా జాతీయ విప్లవం చెలరేగింది; వియత్‌నాం రిపబ్లిక్ సంస్థాపన జరిగింది.

ఈ రిపబ్లిక్ బలపడిపోతే, ఇక దాన్ని కూలదోయడం సాధ్యపడదని, జపాను సేనలను నిరాయుధం చేయడమనే సాకుతో, బ్రిటిష్ సైన్యాలు ఇండో-చైనాలో ప్రవేశించి, కొత్తగాఏర్పడిన వియత్‌నాం ప్రజాసైనిక దళాలతో యుద్ధాన్ని కొనసాగించినవి. ఈ యుద్ధాన్ని బ్రిటిష్ విరమించింది ఇండో-చైనాకు ఫ్రాన్సునుంచి దాని సైన్యాలు చేరగలిగిన పిమ్మటనే!

బ్రిటిష్‌వారు కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఇండో-చైనాకు చేరిన ఫ్రెంచి బలాలు ఆరు నెలలపాటు సంకుల సమరాన్ని సాగించినవి. అయినా వియత్‌నాం రిపబ్లిక్‌ను జయించడం దుస్తరంకాగా, ఫ్రాన్సు ఆ రిపబ్లిక్‌ను గుర్తిస్తున్నాననక తప్పలేదుగాని, ఏవో రాయబారాల సాకుతో కొంత విలంబన సాధించి, ఈ లోపున ఇండో-చైనా జాతీయ శక్తులలో విభేదాలు కల్పించి, వాటిని విచ్ఛిన్నం చేయడానికి అది సంకల్పించుకున్నది.

ఇండియాలో ఏ. బి. సి. [illegible] ను బ్రిటిష్‌వారు కల్పించలేదా? ఇండియాలో ప్రతి స్వదేశ సంస్థానాన్ని ఒక అల్‌స్టర్‌గా చేయడం లేదా? [illegible] పాలస్తీనాను రెండుగా చీల్చడానికి వారు ఆలోచించడం లేదా? ఇండోనేసియా విషయంలో డచ్‌వారు దాదాపు ఇట్టి విధానాన్నే అనుసరించడం లేదా? అయినప్పుడు ఇండో-చైనాలో ఫ్రాన్సువారు ఈ [illegible] ఎందుకు ఉపయోగించరు?

ఈ ఉద్దేశంతోనే కొచ్చిన్‌చైనాలోని కొందరు స్వార్థపరులను—దేశద్రోహులను—ఫ్రాన్సు చేరదీసింది. వారిచేత ఒక స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపింపజేసింది.

ఇండో-చైనాలో [illegible] రాష్ట్రాలున్నాయి. వీటిలో తూర్పు నున్నవి టాన్‌కింగ్, అన్నాం, కొచ్చిన్-చైనా రాష్ట్రాలు; పడమట నున్నవి లోస్, కంబోడియా రాష్ట్రాలు. పడమట నున్న రెండింటి కంటె, తూర్పునున్న మూడు రాష్ట్రాలు అన్ని విధాల అతి ముఖ్యమైనట్టివి. దేశప్రజ ఈమూడింటిలోనే అధికం. (మొత్తం రెండుకోట్ల ముప్పయి లక్షల ప్రజలలో రెండుకోట్లు వీటిలోనే వున్నది.) దేశ సంపత్తికూడా వీటిలోనే అధికం. ముఖ్యంగా వరిపంట విషయంలో కొచ్చిన్-చైనాకున్నట్టిది ప్రపంచం మొత్తంమీదనే ఎన్నికకు రాగలిగినంతటి ప్రముఖ స్థానం.

ఇండో-చైనాలోని తూర్పు రాష్ట్రాలకున్న ఈ ప్రాధాన్యం దృష్ట్యా, వాటి సమైక్యతను భగ్నపరచడానికే ఫ్రాన్సు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నది.

తూర్పు రాష్ట్రాలు మూడింటిలో అన్నాం, టాన్‌కింగ్ రాష్ట్రాలే జాతీయ విప్లవానికి ప్రధాన కేంద్రాలు.

స్వాతంత్ర్య సమరంలో ముందంజవేస్తున్న ఈ రాష్ట్రాలతో లోస్, కంబోడియా రాష్ట్రాలు ఫెడరల్ యూనియన్ ఏర్పరుచుకోడానికి ఫ్రాన్సుకు అభ్యంతరం లేదటగాని, కొచ్చిన్ చైనామాత్రం తక్కిన దేశంనుంచి విడిపోవలసిందేనట!

కొచ్చిన్ చైనా ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటే, నూటికి 90 మంది ప్రత్యేక రాజ్యాన్ని (పాకిస్థాన్) కోరరు. ఈ ధైర్యంతోనే కొచ్చిన్ చైనా ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని వియత్‌నాం రిపబ్లికన్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు సమ్మతించకూడా, ఫ్రాన్సు వాగ్దానభంగాన్ని చేసింది.

గత్యంతరంలేక వియత్‌నాం రిపబ్లిక్‌ను గుర్తించినప్పటికీ, ఇండో-చైనానుంచి తాను పూర్తిగా వైదొలగిపోవలసిన అగత్యాన్ని తప్పించుకొనడానికి ఫ్రాన్సు చేస్తున్న ప్రయత్న ఫలితమే ప్రస్తుత యుద్ధం.

ఈ యుద్ధాన్ని మరింత ఘోరంగా నేడు, భీకరంగానేడు కొనసాగించడం నిమిత్తం ఫ్రాన్సు ఇండో-చైనాకు సైన్యాలను పంపించడానికి నిర్ణయించినట్టు వార్త వచ్చింది. టాంకులను, విమానాలను, విషవాయువులను ఉపయోగించడానికి ఇదివరలోనే సంకోచించని ఫ్రాన్సు ఇకముందు ఏరెంతటి రాక్షసత్వాని కైనా సంకోచించకపోవచ్చు.

కాని, వియత్‌నాం ప్రజానీకం స్వాతంత్ర్యసమరాన్ని విరమించదు; పరాజయాన్ని గుర్తించదు. విజయమో, వీరస్వర్గమో అనే పట్టుదలతో అది ఆత్మరక్షణకై సమరం సాగిస్తుంది. అప్పుడే స్త్రీ[illegible] రణరంగంలో నిలుస్తున్నారు.

ఈ అగ్నిపరీక్ష సమయంలో వియత్‌నాంకు సర్వవిధాలా సహాయం చేయడం ప్రతి ప్రాచ్య దేశీయుని విధి. నిజానికి ఇది వియత్‌నాం స్వాతంత్ర్య రక్షణ [illegible] కాదు; సర్వ ప్రాచ్య స్వాతంత్ర్య రక్షణకు [illegible]!

రైలులో విషప్రయోగం

[illegible], జనవరి 28— [illegible] ఒక రైలుపెట్టెలో ప్రయాణిస్తున్న [illegible] వారికి [illegible].

[illegible] మిఠాయి వారికివ్వబడినట్లు [illegible] తెలిసినప్పుడు వెంటనే వారి ఆస్తిపాస్తులు హరించబడినవి. ప్రస్తుతం వీరిలో ఒకరు స్పృహ లేకుండా వున్నారు. రెండవవారు ప్రమాద స్థితిలో ఉన్నారు.

1వ పేజి తరువాయి

మద్రాసు అసెంబ్లీ

తాను భావించిన వారిని న్యాయస్థానాలలో హాజరుపెట్టి, వారి వాదన వినే అవకాశాన్ని కలిగించడానికి వెనకా ముందు చూస్తున్నందుకు ప్రజలు నిర్విణ్ణులైనారు.

"ఇంపీరియలిస్టు ప్రభుత్వం ఎన్ని నిరంకుశాధికారాలనుస్వీకరించిందో అన్ని నిరంకుశాధికారాలు ఈ ఆర్డినెన్సులో వున్నవి.

"స్వాతంత్ర్య సమరానికై మరొక సంగ్రామం అనివార్యంకాగలదని ప్రభుత్వ పక్షం భావించడంలేదా? మరి అలాంటప్పుడు ఇది ఒక బిల్లురూపంకూడా పొందినపక్షంలో దానిని ఇంపీరియలిస్టు ప్రభుత్వం వినియోగించుకోదా? ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వారిసహాయంతోనే ప్రజాప్రతినిధి ప్రభుత్వాలు వ్యవహరించాలిగాని ఆర్డినెన్సుల సహాయంతో కాదు.

"ఆర్డినెన్సును సమర్థించే సందర్భంలో కమ్యూనిస్టులను బలిదానం చేయాలని ప్రధాని ప్రయత్నించాడు. నేడు కమ్యూనిస్టులను నిర్బంధించవచ్చు. కాని ఈ ఆర్డినెన్సు వున్నంతకాలం అతడు కమ్యూనిస్టుఅయినా, కాంగ్రెసువాది అయినా ట్రేడ్ యూనియన్ నాయకుడు అయినా తాను సురక్షితుడని భావింపజాలడు."

ఈ సందర్భంలో ఆర్డినెన్సువిషయమై తుదకు కాంగ్రెసుపార్టీతోనైనా ప్రధాని ఆలోచించలేదని శ్రీ వెంకటేశ్వర్లు అన్నాడు.

ప్రధాని ప్రకాశం ప్రకటన చేస్తూ కమ్యూనిస్టులపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఇటీవల కార్మికులు విరివిగా సమ్మెలు సాగించడానికి ఆర్థికంగా వారికి కలిగిన అసంతృప్తియే కారణమని, సమ్మెలకు కమ్యూనిస్టులు బాధ్యులనడం సమంజసంకాదని అన్నాడు.

వ్యావసాయక ప్రతిష్టంభనకు కమ్యూనిస్టులే బాధ్యులని ప్రధాని ప్రకాశం చేసిన ఆరోపణకు సమాధానమిస్తూ శ్రీ వెంకటేశ్వర్లు ఇలా అన్నాడు:

"ఫలవంత భూములను బీడులుగా తయారు చేయడానికి జమీందారులే కారకులు. కవులుదారులను వెళ్లగొట్టడానికి వారు ప్రయత్నించారు. జమీందారీలను రద్దుచేసేటప్పుడు తాము ఎక్కువ నష్టపరిహారం పుచ్చుకొనవచ్చుననే తలంపే దీనికి కారణం.

"మన్నారుగుడిలో పరిష్కర్త ఇచ్చినతీర్పును అమలుజరపడానికి మిరాశీదార్లు ఆమోదించలేదు. ప్రభుత్వంకూడా ఈ సందర్భంలో మౌనం వహించింది.

"కోయంబత్తూరులో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు కలసి ఏర్పాటు చేసిన కార్మిక యూనియనులు కలిసి ఆరునెలల బోనస్ ఇవ్వవలసిందిగా కోరగా వాటిని నిరాకరించడం జరిగింది. కార్మికుల కోరికలను యజమానులచేత ఒప్పింపజేయడానికే తానే సమ్మెకు నాయకత్వం వహించగలనని తమిళనాడు కాంగ్రెస్ [illegible] వాగ్దానం చేశాడు.

మలబారులో కమ్యూనిస్టుల హింసాకాండను గురించి ముచ్చటిస్తూ ఇందుపై నిష్పాక్షిక అనధికార విచారణ సంఘాన్ని నియమించవలసిందని శ్రీ వెంకటేశ్వర్లు అన్నాడు. విచారణ చేయడానికై ఒక యూరోపియన్ అధికారిని అక్కడికి పంపడాన్ని విమర్శించాడు.

శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు హింసావిధానాన్ని ప్రోత్సహించే ఉపన్యాసాలను గురించి, వార్తాపత్రికలలో వాటి ప్రచురణను నిషేధించడానికి ఆర్డినెన్సులో గల షరతులను గురించి ఇలా అన్నారు: కత్తికి ఎదురుకత్తి దీయవలసిందని ఇటీవల ప్రజలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విజ్ఞప్తి చేశాడు. అప్పుడు ఆయన చేసిన దీర్ఘోపన్యాసంలో దేశంలోని అప్పటిసంఘటనలను ఉదాహరించాడు. ఆ ప్రకటన ధారలదేశం అంతటా పత్రికలలో ప్రచురించబడింది.

అట్టి ప్రకటనలను నేను మద్రాసులో ప్రకటించాననుకొండి. అప్పుడు అప్రకటన చేసిన నాయకుడు ఎంతగొప్పవాడైనప్పటికీ, ఈ ఆర్డినెన్సు ప్రకారం అతనిపై చర్యతీసుకోవచ్చు.

1942 లోని ఆగస్టు తీర్మానం సంగతి అందరికీ తెలిసిందే. 1857 లోని భారత స్వాతంత్ర్య సమరాన్ని జాతీయనాయకులు శ్లాఘించివున్నారు. అట్టి మహత్తర సంఘటనలను గురించి నేడు మనం ప్రసంగించడం, ప్రకటించడం కూడా ఈ ఆర్డినెన్సు క్రింద నేరాలుగా భావింపబడతాయి.

ఈ రెండు సంఘటనలను ప్రశంసిస్తూ పండిట్ నెహ్రూ అనేక ప్రకటనలు చేసివున్నాడు.

"దేశాభిమాని" పత్రిక చెల్లించిన ధరావతును స్వాధీన పరుచుకుని, దానికి కొత్త ధరావతు చెల్లించవలసింది—రాయి. అప్పుడు ప్రధానమంత్రి "స్వరాజ్య పత్రిక సంపాదకుడే." ఆ పత్రిక ధరావతు స్వాధీన పరుచుకోబడినప్పుడు ఆయనకు ఏటి భావం కలిగిందో తెలుసుకోదలచినాను. [illegible]

తరువాత శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు కమ్యూనిస్టు పత్రికలు [illegible] ప్రకటనలను గురించి ఉదాహరించారు. [illegible] సభ్యులు ఆ ప్రకటనల కాపీలను అసెంబ్లీకి [illegible] కోరారు. [illegible] శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారు [illegible].

"కమ్యూనిస్టులు మేము [illegible]"

తరువాత శ్రీ వెంకటేశ్వర్లుగారు ఇలా అన్నారు: "కమ్యూనిస్టులు [illegible] కాంగ్రెస్ ప్రభుత్వానికి [illegible] మేము [illegible] ఉన్నాము. మేము ఏమిచేసినా [illegible] చేస్తున్నాముగాని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిఘటించే ఉద్దేశం మాకులేదు.

"వ్యవసాయదారుల [illegible] భూమిపైగల హక్కు విషయంలో కమ్యూనిస్టుల [illegible] బలపరుస్తూ గాంధీజీ ఒకప్రకటన చేశారు. ఆ ప్రకటనను కమ్యూనిస్టులు చేస్తే, అది జాతీయ [illegible]

పంజాబ్ పరిస్థితులు
"పౌరసత్వపు హక్కులు తిరిగి చేకూర్చాలి"
జనాబ్ జిన్నా ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 2— "ఏ విధమైన మర్యాదలేకుండా పరిస్థితులను ధైర్యంతో, బాహాటంగా ఎదుర్కొని పంజాబు ప్రజల పౌరసత్వపు హక్కులను తిరిగి చేకూర్చవలసిందని పంజాబు ప్రభుత్వం వారికి, పంజాబు గవర్నరుకు, వైస్రాయికి మరొక పర్యాయం తెలియజేస్తున్నాను" అని పంజాబు పరిస్థితుల విషయమై జనాబ్ జిన్నా ఈరోజున ఒక ప్రకటనలో అన్నాడు. ఉద్యమాన్ని శాంతియుతంగా సాగించాలని, మతకలహాలకు తావీయరాదని ముస్లిములందరకు, ముఖ్యంగా యువకులకు జనాబ్ జిన్నా విజ్ఞప్తిచేశాడు. న్యాయమైన హక్కులకోసం పోరాడుతున్న తమత్యాగాలు వృధాపోవని ఈ ప్రకటనలో తెలిపాడు.

ఆప్రకటనలో ఇంకా ఇలా వున్నది.

"పంజాబు ప్రభుత్వంవారనుసరిస్తున్న విధానం, వారు సాగిస్తున్న చర్యలు శాంతిభద్రతలకు, మతసామరస్యానికి భంగం కలుగునన్నభీతిపై ఆధారపడ్డవి కావని స్పష్టంగా తెలుస్తున్నది. పంజాబు మంత్రివర్గంవారు అమలుజరిపిన అసాధారణమైన అత్యవసర చట్టాలకు గురియైనది పంజాబు ముస్లిములే. వీటిని ముస్లిమ్‌లీగ్ పార్టీపైన, ముస్లిమ్‌లపైన ప్రయోగించి చిన్నాభిన్నమైన తమ మంత్రివర్గాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దౌర్జన్యంవల్ల మంత్రివర్గాన్ని పడగొట్టాలని, న్యాయవిరుద్ధంగా ప్రవర్తించాలని యత్నిస్తున్నారన్నవార్త శుద్ధఅబద్ధం. పరిపాలనలోఉన్న ప్రభుత్వాన్ని ఓడించడానికి అధికసంఖ్యాకుల ఓట్లు సంపాదించడం ఒక్కటే సక్రమమైన విధానమని పంజాబు ప్రధాని అన్నాడు. కాని, 1946 మార్చినెలలో తమ మంత్రివర్గం ఏర్పడిన పిమ్మట ఇంతవరకు శాసనసభ సమావేశం ఒక్కసారి మాత్రమే జరిగింది. అదైనా కొద్దిరోజులులే. అతి స్వల్పమైన తమ సంఖ్యాబలంగురించి వారికే అనుమానంగా ఉన్నదని దీనివల్ల విస్పష్టమవుతున్నది. ప్రజాభిప్రాయాలను వెల్లడి చేయకుండా పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సు మున్నగు అత్యవసర అధికారాలను అమలు జరుపడం ప్రారంభించారు. ఈ విధానాన్నే ముస్లిమ్ లీగ్ ఎదుర్కొంటున్నది.

స్వర్గీయ మున్షీ ఈశ్వర శరణ్
మహాత్ముని సందేశం

అలహాబాద్, ఫిబ్రవరి 1— మున్షీ ఈశ్వరశరణ్ మరణానికి చింతిస్తూ, హరిజన ఆశ్రమం సూపరింటెండెంటుకు గాంధీజీ ఈ క్రింది సందేశాన్ని పంపించాడు.

"మున్షీజీ మరణించినట్లు మీరు పంపిన తంతి వార్త అందింది. హరిజనులకు ఆయనచేసిన సేవ అతి శ్లాఘనీయమైనది. ఆయన కుటుంబంవారెవరు హరిజన ఆశ్రమంలో ఆయనస్థానాన్ని ఎవరు ఆక్రమించిందీ తెలియజేయకోరుతాను."

ఈ సందేశం హిందీలో వ్రాయబడ్డది.

గుంటూరు పట్టణ కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశం

గుంటూరు, జనవరి 31— జనవరి 31 వ తేదీని గుంటూరులో జరిగిన పట్టణ కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావుగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ పొత్తూరు రామచంద్రరావుగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

బందరు, ఫిబ్రవరి 1— ఇటీవల చల్లపల్లి హైస్కూలు విద్యార్థుల సమ్మె చాలింపబడినది. పరీక్షకు పంపక నిలిపి వుంచబడిన విద్యార్థులలో ముగ్గురు సప్లిమెంటరీ లిస్టులో చేర్చబడారు.

ప్రతికూల చర్యకౌతుందా?

అంతట శ్రీ వెంకటేశ్వర్లు గారిని పది నిమిషాలలో ప్రసంగాన్ని ముగించవలసిందని స్పీకరు హెచ్చరించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు:— ఈ తీర్మానాన్ని ఎవరు బలపరుస్తారు?

శ్రీ వెంకటేశ్వర్లుగారు:— శ్రీ వైద్యనాథ అయ్యర్. దేవ సత్యనారాయణగారు.

తరువాత శ్రీ వెంకటేశ్వర్లుగారు ఇలా అన్నారు: "ఇటీవల ఒక ఇంటెలిజెన్స్ [illegible] కొందరికి జరిమానాలు విధించబడినవి. [illegible] ఇది న్యాయమా?

[illegible] ఆ విషయాన్ని ప్రభుత్వం [illegible] హెచ్చరిస్తున్నాను.

ఈ ఆర్డినెన్సు మూలంగా ప్రజాస్వామ్యానికే [illegible].

ఈ ఆర్డినెన్సు [illegible] ప్రజానాయకుడు [illegible] కోవచ్చు.

మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ (ముస్లిం లీగ్ నాయకుడు) ఈ తీర్మానాన్ని బలపరిచారు.

అంతట సమావేశాన్ని స్పీకరు గురువారం పగలు 11 గంటలకు వాయిదా వేశారు. ఆర్డినెన్సు తీర్మానాన్ని గురించి గురువారం పగలు 11 గంటలకు అసెంబ్లీలో చర్చ సాగుతుంది.

బెజవాడలో లాఠీ ఛార్జి
ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు నిరసన సందర్భంలో
శ్రీ కొటూరి పిచ్చయ్యగారి అరెస్టు

బెజవాడ, ఫిబ్రవరి 3— మద్రాసు ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు ఖండన నిమిత్తం నిన్న బెజవాడలో పట్టణ విద్యార్థి ఫెడరేషన్, యూత్‌లీగ్‌ల యాజమాన్యాన జరిగిన బహిరంగసభ సందర్భంలో పోలీసులు లాఠీచార్జి చేసి యూత్‌లీగ్‌కు చెందిన శ్రీ కొటూరి పిచ్చయ్యగారిని అరెస్టు చేశారు.

అంతకుపూర్వం ఊరేగింపు ఏర్పాటుచేయబడింది. బహిరంగసభ కొంతసేపు సాగినమీదట సబ్‌ఇన్స్‌పెక్టర్ పి. ఎ. నారాయణరావునాయుడుగారు అక్కడికి వచ్చి, 144 వ సెక్షన్ అమలులో వున్నదని అధ్యక్షునికి తెలిపినారు. ఈ సందర్భంలో మంత్రుల చర్యలను నిరసించే సభలు, ఊరేగింపులు నిషేధింపబడినవి గనుక వక్తలు ప్రధానాంశాలను గురించి మాత్రమే ప్రసంగించాలని హెచ్చరించారు.

సభవారు ఒక తీర్మానం చేసినమీదట "బ్రిటిష్ సామ్రాజ్యతత్వం నశించుగాక", "పోలీసు జులుమ్ నశించుగాక" అని నినాదాలు చేశారు.

అప్పుడు కొందరు ఉద్రిక్తులై నినాదాలుచేస్తూ సబ్‌ఇన్స్‌పెక్టర్, పోలీసుల చుట్టూచేరారు. ఇక ప్రమాదం సంభవిస్తుందని అనుమానించి, మొదట హెచ్చరించిన మీదట లాఠీచార్జి చేయవలసిందని సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆజ్ఞాపించాడు.

144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి, విధుల నిర్వహణ సందర్భంలో పోలీసు ఉద్యోగులకు అడ్డువచ్చిన నేరానికి పోలీసులు శ్రీ కొటూరి పిచ్చయ్యగారిని అరెస్టుచేశారు.

ఈ లాఠీ ఛార్జి సందర్భంలో 31 మంది గాయపడ్డారు. వారిలో ఎనిమిది సంవత్సరాల వయసుగల బాలికకూడావున్నది.

ప్రజలు రాళ్లువిసిరిన సందర్భంలో రాళ్లదెబ్బల మూలంగా నలుగురు రిజర్వు పోలీసులు గాయపడినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘటన సందర్భంలో నిష్పక్షపాతయుక్తంగా విచారణ జరపాలని ప్రధాన మంత్రికి యూత్ లీగ్‌వారు విజ్ఞప్తి చేశారట.

(యూత్ లీగ్, విద్యార్థి ఫెడరేషన్ ఇవి రెండూ కమ్యూనిస్టుల యాజమాన్యంక్రింద నడుస్తున్న సంస్థలు)

ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
చర్చకు రానున్న బిల్లులు:
అడ్జర్నుమెంటు తీర్మానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నవి. ఢిల్లీ అసెంబ్లీ పది వారాలు గడచినమీదట తిరిగి సోమవారం సమావేశమౌతున్నది. ఈ పదివారాలలోపునా, కాంగ్రెస్ ముస్లింలీగ్ సంస్థలు రాజకీయరంగంలో విభిన్న నిర్ణయాలు చేసుకున్నవి. ఇవికాక ఇంకా దేశంలో జరిగిన అనేక సంఘటనలనుబట్టి అసెంబ్లీ కార్యక్రమం చాలా ఒత్తిడిగా వుంటుందనుకోవచ్చు.

ఈ సందర్భంలో ఢిల్లీ అసెంబ్లీలో వివిధ సభ్యులు 15 అడ్జర్నుమెంటు తీర్మానాలను ప్రవేశపెడుతున్నారు.

వాటిలో కాంగ్రెస్ సభ్యుల పేరటవున్న ఆరు అడ్జర్నుమెంటు ప్రతిపాదనలను బహుశా కాంగ్రెస్ సభ్యులు ప్రతిపాదించకపోవచ్చు. ఇటీవల కేంద్ర పరిపాలన క్రిందవున్న ప్రాంతాలకు వర్తింప జేయబడిన ప్రెస్ ఆర్డినెన్సును గురించి మిస్ మణిబెన్ కారా ఒక అడ్జర్నుమెంటు తీర్మానాన్ని ప్రతిపాదించనున్నది. కమ్యూనిస్టులఅరెస్టు కమ్యూనిస్టు కార్యాలయాల సోదాలనుగురించి శ్రీ ఎస్. ఎం. జోషీ ఒక అడ్జర్నుమెంటు తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నాడు.

హైదరాబాదులోను, పాలస్తీనాలోను భారత సేనల వినియోగాన్నిగురించి విజయనగరం మహారాజకుమార్ [illegible] ఒక అడ్జర్నుమెంటు తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారు. [illegible] గురించి సర్దార్ మంగళసింగ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నాడు.

[illegible] బిల్లులు

ఈ నాటి [illegible] అసెంబ్లీ సమావేశంలో దాదాపు 25 [illegible] ప్రవేశపెట్టనున్నారు. [illegible] మరి 26 [illegible] ఈ నాటి అసెంబ్లీలో పరిశీలించబడవచ్చును.

ఈ [illegible] తీర్మానాల సందర్భంలో [illegible] ఫిబ్రవరి 7 వ తేదీని [illegible].

[illegible] ఫిబ్రవరి 18 [illegible].

[illegible]

[illegible], జనవరి 31— "[illegible] కాంగ్రెసు కార్యాలయం [illegible] మీద. [illegible]" అని కార్యదర్శి శ్రీ [illegible] నారాయణరాజుగారు ప్రకటిస్తున్నారు.

3వ పేజీ తరువాయి

ఇండో-చైనా

తిరోగమిస్తున్న వియత్‌నామ్ బలాలు పోతూ, పోతూ సుమారు 12 ఇండ్లను, ఒక చర్చిని దగ్ధపరిచారని తెలుస్తున్నది.

వియత్‌నామ్ వారు అవలంబించ బోతున్నారని ఇవాళ వియత్‌నామ్ రేడియో ప్రకటించిన "భూదగ్ధ విధానా"ని కిది అంకురార్పణమై వుంటుందని ఫ్రెంచి అధికారులంటున్నారు.

ఫ్రెంచి సివిలియన్ పోలీసుదళం ఏర్పాటు

హనోయ్, ఫిబ్రవరి 2— వియత్‌నామ్‌వారి దౌర్జన్యక్రియలను ప్రతిఘటించే నిమిత్తం సైనికబలాలకు సహాయకరంగా పనిచెయ్యడానికి ఏర్పాటుచెయ్యబడుతున్న "సాయుధ రక్షణదళం" (సివిలియన్ పోలీసు దళం) లో 18 సంవత్సరాలకు పైబడిన వయస్సుగల ఫ్రెంచి యువకులంతా వచ్చిచేరాలని నేడిక్కడ ప్రకటింపబడింది.

ఉత్తర ఇండో-చైనాలోని 500 మంది "టువే" వియత్‌నామ్ గోరిల్లా సైనికులు చైనీస్ అన్నమైట్స్ నివసించే హనోయ్‌నగర మధ్యభాగంలో ఇంటింటినీ ఆక్రమించుకుంటూ పురోగమించి వస్తున్న ఫ్రెంచి సైనికులను తీవ్రంగా ఎదిరిస్తున్నారని తెలుస్తున్నది. ఈ గోరిల్లాదళం వియత్‌నామ్ సైన్యంలో ఒకభాగంగా కలిపివేయబడుతున్నది. వీరికి, హనోయ్‌లో వియత్‌నామ్ ప్రతిఘటన సంఘ నాయకుడు, మాస్కోలో శిక్షణపొందిన దోదిన్ థియెన్ అనే భూస్వామి నాయకత్వం వహిస్తున్నాడు.

ఫ్రెంచి అదనపుబలాల ఆగమనం.

హనోయ్, ఫిబ్రవరి 2— ఫ్రెంచిసేనలకు కలుగుతున్న విశేషమైన ఒత్తిడిని తగ్గించేనిమిత్తం "ఇల్‌డీ ఫ్రాన్స్" అనే ఫ్రెంచినౌక కొచ్చిన్-చైనాలోని కేప్ సెయింట్ జాక్సు అనేచోట లంగరువేసి సుమారు 18,000 మంది ఫ్రెంచి సైనికులను దింపింది.

వియత్‌నామ్ రక్షణ, దేశీయశాఖ మంత్రులు, దండెత్తి వస్తున్న ఫ్రెంచివారికి వ్యతిరేకంగా ఒక కొత్త దౌర్జన్యోద్యమాన్ని ప్రారంభించేనిమిత్తం అవలంబించవలసిన కార్యక్రమం వివరిస్తూ, ఇండో-చైనా అంతటవున్న వియత్‌నాం గోరిల్లాలకు ఉత్తరువు చేశారని వియత్‌నామ్ రేడియో ప్రకటించినట్టు ఫ్రెంచివర్గాలద్వారా తెలుస్తున్నది.

హ్యూనగరంపై వియత్‌నామ్‌దళాల ముట్టడి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 1— అన్నాం రాజధాని హ్యూనగరంలోని ఫ్రెంచి రక్షణస్థావరాన్ని వియత్‌నామ్ దళాలు ఊపిరి సలపకుండా ముట్టడించి విజృంభిస్తున్నవని, ఆ ఫ్రెంచి స్థావరానికి సహాయం చేసేనిమిత్తం లావోస్‌లోని ఫ్రెంచి బలాలు విశ్వప్రయత్నం చేస్తున్నవని నేడు వియత్‌నామ్ రేడియో ప్రకటించింది.

కొచ్చిన్ సంస్థానం: సోషలిస్టుల పోరాటం
నాయకుల అరెస్టు
(మన విలేఖరి)

[illegible], ఫిబ్రవరి 1— నిన్నటిరోజున పోలీసు నిర్బంధనలో పెట్టిన 23 గురిలోను ఎమ్. వి. మీనన్, కె. వి. మీనన్ మరి అయిదుగురుతప్ప, మిగిలినవా రందరినీ ఈ రోజు ఉదయం విడుదలచేశారు. ఏ విధమైన అల్లరులు లేకుండా అన్ని ప్రదర్శనాలు శాంతియుతంగా గడచినవి.

సభలు సమావేశాలు జరుపరాదన్న ఆంక్షను సోషలిస్టులు ఉల్లంఘించుటకు నిశ్చయించారట. ఫిబ్రవరి అయిదవతేదీని "నిర్బంధ విధాన నిరసన దినోత్సవా"న్ని జరుపమని కొచ్చిన్ విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి చేశాడు.

ప్రజామండలి సభ్యుల నిరాహారదీక్ష

ఈ రోజు ఉదయం ఇద్దరు చిత్తూరు ప్రజామండలి సభ్యులు ప్రజామండలి అధ్యక్షుని ఇంటి యెదుట నిరాహారవ్రతం ప్రారంభించారు.

లాఠీప్రయోగం

ఈ రోజున అనేక దుకాణాలవారు హర్తాళం చేశారు.

కే. వి. మీనన్ నాయకత్వాన ఊరేగింపు చేసిన వారు చెల్లాచెదరవుటకు నిరాకరించగా, పోలీసులు లాఠీప్రయోగం చేశారు.

బొంబాయిలో మరికొన్ని ప్రాంతాలలో కర్ఫ్యూ

బొంబాయి, ఫిబ్రవరి 1— బొంబాయి ఉత్తరభాగంలో [illegible] ఉదయం ఎనిమిది గంటలవరకు బొంబాయి ప్రభుత్వంవారు కర్ఫ్యూ విధించారు. వీటితో ఇప్పటికి మొత్తం [illegible], నగరం మొత్తంలో సగం భాగంలో కర్ఫ్యూ అమలులో వున్నది.

కర్ఫ్యూ పొడిగింపబడినవల్ల, మతకలహాల పరిస్థితి మరింత విషమించినట్లు తలవరాదని, చిన్న చిన్న సంఘటనలను అరికట్టడమే దీని ఉద్దేశమని ప్రభుత్వవర్గాలు తెలిపినవి.

గుంటూరు కమ్యూనిస్టులు: బెయిల్‌పైన విడుదల
(మన విలేఖరి)

గుంటూరు, జనవరి 31— ఈ మధ్య అరెస్టు చేయబడిన ఆరుగురు గుంటూరు కమ్యూనిస్టులను ఒక్కొక్కరు 200 రూపాయల పున ధరావతు చెల్లించినిమ్మట బెయిలుమీద విడుదల చేశారు. [illegible] కోడ్ 107 వ సెక్షన్ క్రింద [illegible] ఫిబ్రవరి మూడవతేదీని విచారణ జరుగుతుంది.

వేస్ప్రిన్

చిన్న డాక్టరు - స్వదేశీ వస్తువు

దీనిని ఉద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, వారిపుండ్లు, కరపాణి, చెప్పుకాట్లు, మొటిమలు (Pimples), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్త స్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును ఇంతేకాక, ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును. 1/2 బొన్సు రు. 0-14-0. 1/4 బొన్సు రు. 0-8-0. అన్ని అంగళ్లలోను దొరకును.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చిక్‌పేట - బెంగుళూరు సిటీ.

స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ. సెంట్రల్ స్టోర్సు, కదిరి. ఆబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి. నమస్తే కాఫీ వర్క్సు, కడప.

ది మద్రాస్ ఫ్రూట్సు కమిషన్ ఏజెంట్సు అసోసియేషన్

12, బందరు వీధి - జి. టి., మద్రాసు

పండ్లు, కూరగాయలు అమ్మే వర్తకుల, కమిషన్ ఏజెంట్ల ప్రథమ రాష్ట్రీయ మహాసభ ప్యూలూరు నగరంలో 1947 ఫిబ్రవరి కడపటి వారంలో జరుగుతుంది. అందువలన, జిల్లాలలోని వర్తకులందరూ వారి పూర్తివిలాసాన్ని సాధ్యమైనంత త్వరలో పై సంఘానికి తెలియపరచాలని కోరుతున్నాము. ఇలా చేసినచో, ఈ మహాసభను గురించి ఈ సంఘంవారు వర్తకులకు వివరాలు తెలియజేయడానికి వీలవుతుంది.

(సంతకం) ఎస్. నటేశ ముదలియార్, ప్రెసిడెంట్.



బ్రాంచి: ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టి వీధి, జి. టి., మద్రాసు.

అద్భుతమైన మోటారు

నూతన

ఓల్డ్సు మొబైల్

(ఎక్సు ఫ్యాక్టరీ వెల రు. 10,900: పన్నులు మినహా)

చక్కని ప్రదర్శన గృహాలు

డిస్ట్రిబ్యూటర్లు

శ్రీ సత్యనారాయణ మోటారు స్టోర్సు

బెజవాడ - - - గుంటూరు

సబ్ డీలర్లు

జనరల్ మోటారు స్టోర్సు - ఏలూరు

శ్రీ కేసరీ నాటకమండలి, మద్రాసు.

'మందు మహిమ'

వి. పి. హాలులో

గురువారం 6-2-'47

6-30 గంటలకు

రేట్లు - రు. 3-8-0, 2-8-0, 1-11-0, 1-3-0, 0-9-0

కె. సుబ్బారావు, సెక్రటరీ

కావలెను

పక్రమంగా పనిచేస్తున్న టూరింగ్ సినిమా హాల్తి సెట్ కావలెను. ఈక్రింది విలాసానికి వ్రాయుడి హెచ్. హనుమంతప్ప, ముస్సుందు, ...

ఇండో-చైనాపై యుద్ధం

అశేష సైనికబలాలను పంపించి, మరింత భీషణంగా కొనసాగింప ఫ్రాన్సు నిర్ణయం

పారిస్, జనవరి 2—

ఇండో-చైనాకు అదనపు సైన్య దళాలను పంపించడానికి నిన్న రాత్రి ఫ్రెంచి ప్రభుత్వం నిశ్చయించిందని నమ్మకంగా తెలుస్తున్నది. ఇండో-చైనాలో జరుగుతున్న యుద్ధం త్వరగా అంతమొందించడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకోబడతాయట.

ఫ్రెంచి ఉన్నత సైనికాధికారులలో ఒకరైన జనరల్ పియర్ కోనిగ్‌ను అచ్చటి ఫ్రెంచి సైన్యాలకు నాయకత్వం వహించేనిమిత్తం ఇండో-చైనాకు పంపుతారని కూడా తెలుస్తున్నది.

మంత్రివర్గ సమావేశంలో ఫ్రెంచి ప్రధాని రమడీర్, విదేశాంగ శాఖామంత్రి జార్జెస్ బిదా, కాలనీల మంత్రి మారియస్ మూటే, మరో ఆరుగురు రాజకీయ, సైనికోద్యోగులు పాల్గొన్నారు.

ఫ్రెంచి ప్రధాని ఎమ్. పాల్ రమడీర్, ఇండో-చైనా పరిస్థితివిషయమై సంప్రదించేనిమిత్తం ఉత్తర ఇండో-చైనాలోని టాంగ్ కింగ్ రాష్ట్రంలో ఫ్రెంచిదళాలకు కమాండరుగా వుంటున్న జనరల్ మోర్లియర్‌ను పారిస్‌కు పిలిపించాడని ఇవాళ రాత్రి పారిస్‌లో తెలిసింది.

మార్క్సిస్టు ఉపద్రవం

టాంగ్‌కింగ్ రాష్ట్రంలో వియట్ నామ్ పార్టీ సాగిస్తున్న తిరుగుబాటు నిజానికి ఒక అంతర్జాతీయ మార్క్సిస్టు రాజ్యస్థాపనకుముందు ఆగ్నేయ ఆసియాలో ఒకమూల జరుగుతున్న ప్రయత్నమని ఇది విజయవంతంగా కొనసాగినట్టయితే ఈ ఉద్యమం ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించ వచ్చునని ఇండో-చైనా ఫ్రెంచి హైకమిషనర్ అడ్మిరల్ డార్జెన్లూ అభిప్రాయ పడుతున్నాడని సైగాన్‌లోని "న్యూస్ క్రానికల్" పత్రిక విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఈ విలేఖరి తన పత్రికకు కేబుల్ చేస్తూ, ఇట్టి మార్క్సిస్టురాజ్యం దేశదేశాలకు ప్రాకిడంసంభవం కాబట్టి ప్రాచ్యఖండంలో కాలనీలు గల పాశ్చాత్య రాజ్యాలవారు—బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్, అమెరికాలు—ఒకచోటజేరి ఈ సమస్యను కూలంకషంగా చర్చించి ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమైన ఇట్టి ఉద్రేకాలను కాలనీల ప్రాంతాల నుంచి రూపుమాపేనిమిత్తం ఒక సమష్టి విధానాన్ని నిర్ణయించవలసిన ఆగత్య మెంతైనావున్నదని అడ్మిరల్ డార్జెన్లూ అన్నాడని వ్రాస్తున్నాడు.

వియట్‌నామ్ సమస్యలను పరిష్కరించుకోడాని కని వంకపెట్టి క్రిందటి వేసవిలో ఫ్రాన్స్‌కు వచ్చిన వియట్‌నామ్ రాయబారవర్గం, నిజానికి తాము దౌర్జన్యయుక్తంగా మార్క్సిస్టు రాజ్యాన్ని స్థాపించడానికి పూనుకొన్నట్టయితే ఫ్రాన్సులోని అతివాద వర్గాలవారు తమ ఉద్యమానికెంత సహాయం చెయ్యగలరో తెలుసుకోడానికే వచ్చారని ఈ అడ్మిరల్ అన్నాడట.

ఆగ్నేయ ఆసియాలో ఒక "అంతర్జాతీయ మార్క్సిస్టు రాజ్యస్థాపన"కు ప్రయత్నం జరుగుతున్నదని అడ్మిరల్ డార్జెన్లూ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని లండన్ "డెయిలీ వర్కర్" పత్రిక తీవ్రంగా ఖండిస్తూ, ఈ విధంగా ప్రసంగించిన వారు తప్పకుండా ఒక నాజీ సైనికవాది అయి వుంటాడని మనం అనుకోవచ్చునని వ్రాసింది.

"డెయిలీ వర్కర్" డార్జెన్లూను ఇంకా ఇలా విమర్శించింది.

"అడ్మిరల్ డార్జెన్లూ వెకిలగ్రక్కిన ఈ విపరీత వాదాన్నిబట్టి ఫ్రాన్స్‌లోని అభివృద్ధి నిరోధకులంతా సాయుధసైన్యాలపై యావదధికారం తమ హస్తాలలోనే వుండాలని ఎందుకు పట్టుబడుతున్నారో మనకు బోధపడుతుంది.

"పీనివల్లనే ఫ్రెంచి సైనికోన్నతాధికారులు ఒడంబడికలను అవలీలగా భగ్నంచేసే స్వామి ద్రోహపుటుద్దేశాలు కూడా మనకు స్పష్టమవుతున్నవి. ఇవే ఇండో-చైనాలో యుద్ధం ఐయలుదేరడానికి కారణమయాయి.

"తన స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనే ప్రయత్నంలో అసమానధైర్యసాహసాలను ప్రదర్శించి ప్రపంచ ప్రశంసలను చూరగొన్న ఫ్రాన్స్ దేశం తానిప్పుడు నిరంకుశపీడారత్వం అవలంబించడం శోచనీయం."

అంతర్జాతీయ రెడ్ క్రాస్ స్విస్ ప్రతినిధి బార్టిస్ అస్కిమన్, ఫ్రెంచికమిషనర్ ఎమ్. జీన్ సెయింటెనీతోను, బ్రిటిష్, చైనా కాన్సల్స్‌తోను, ఉత్తర ఇండో-చైనాలో పోరాడుతున్న ఫ్రెంచి, వియత్‌నామ్ సైన్యాలచేత పట్టుబడిన సివిల్, మిలిటరీ ఖైదీల విడుదల విషయమై సంప్రదించే నిమిత్తం గురువారంనాడు హనోయ్ వచ్చాడు.

నామ్ డిన్‌లో ఫ్రెంచి విజయం

సైగాన్, ఫిబ్రవరి 3—

ఫ్రెంచిదళాలు, హనోయ్‌కి ఆగ్నేయంగా 50 మైళ్ల దూరంలోవున్న నామ్ డిన్‌వద్ద, ఇవాళ మధ్యాహ్నం ఒక అద్భుతమైన తిరుగుదాడిసలిపి అంతకుముందు ఫ్రెంచిరక్షణ క్షేత్రాలలో పొరబడిన వియట్ నామ్ దళాలను పారద్రోలివేశాయని ఫ్రెంచివారు హనోయ్‌నుంచి ప్రకటించారు. పట్టణ పొలిమేరలలో నన్న 'ఉదయం వియట్ నామ్ స్థావరాలపై ప్రారంభించబడిన పెద్దదాడి" పూర్తిగా విజయవంతంగా" కొనసాగిందని తెలుస్తున్నది.

పురోగమిస్తున్న ఫ్రెంచి సాయుధదళాల ముందు పారిపోతూ వియట్ నామ్ బలాలు యుద్ధభూమిలో 95 గురు మరణించిన సైనికులను, అధికంగా ఆయుధాలను, మందుగుండు సామానును దిగవిడిచి పోయారు. ఇద్దరు ఫ్రెంచి సైనికులు చనిపోయారు; 15 గురు గాయపడ్డారు

(మిగతా 2 వ పేజీలో)

నరేంద్రమండలిలో విభేదాలు:

భోపాల్ నవాబ్ ప్రతిపాదనలపట్ల పురోగమనాభిలాషుల వైముఖ్యం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

నరేంద్రమండలి స్థాయీ సంఘం ఎంత ఘాటైన మాటలతో తీర్మానం చేసినప్పటికీ, నరేంద్రమండలిలో పూర్తిగా విభేదాలు పొడచూపినవని తెలుస్తున్నది. భోపాల్ నవాబ్, సర్ సి. పి. రామస్వామి అయ్యర్, సర్ ఎ. రామస్వామి మొదలియార్ ఒకవర్గంగా వున్నారని, నరేంద్రమండలిలోని ఎదితర సభ్యులందరు తీర్మానం రూపంలో లేకపోయినా, మాటలతో నైనా తీవ్రంగా వారిని ప్రతిఘటిస్తున్నారని తెలుస్తున్నది.

ఒక పరిస్థితిలో భోపాల్ నవాబ్ రాజీనామా నివ్వడానికి కూడా సిద్ధమైనాడట.

(ఈ వార్తను నిన్ననే "ఆంధ్రప్రభ" తాజా వార్తలలో ప్రకటించింది.)

కొంతమంది సంస్థానాధిపతులు, మంత్రులు కలిసి, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్‌గార్లను కలుసుకొని, తాము ప్రజాపరిషత్తుతో సహకరించగలమని స్పష్టంగా చెప్పారని తెలుస్తున్నది.

ప్రజాపరిషత్తు సభలో పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానంవల్ల భారత సంస్థానాధీశులలో అనేక అపోహలు కలిగినవని, వాటిని తొలగించడం అత్యవసరమని, అయితే ఎట్టి పరిస్థితిలోనైనా తాము జాతీయ శక్తులతోనే సహకరించగలమని కూడా వీరు స్పష్టంగా చెప్పారట.

తాము నరేంద్రమండలి స్థాయీ సంఘ సమావేశంలో తీర్మానం ఆమోదింపబడడానికి విరోధించ దలచినప్పటికీ, సంస్థానాధీశులందరూ చర్చిల్, జిన్నాలతో కుట్ర సాగిస్తున్నారనే అభిప్రాయం కలిగించడం తమకు సుతరామూ ఇష్టంలేదని కూడా వీరు చెప్పారట.

భోపాల్ బెదిరింపు

భోపాల్ నవాబ్ పాదికల్లా రాజీనామా పత్రమే. అయితే, ఈయన సభలలో కాక, ఇష్టాగోష్ఠి సంభాషణలలో మాత్రమే తాను రాజీనామా చేయగలనని బెదిరిస్తూ వచ్చాడట. ఇప్పుడు నరేంద్రమండలి అధ్యక్షపదవిని స్వీకరించడానికి ఒక్క సంస్థానాధీశుడుకూడా ముందుకు రావడంలేదట. అందేత ఎలాగూ ముందు సంవత్సరంతో ఆయన పదవీకాలం పూర్తికాగలదు కనుక అంతవరకు పేరివుండడానికే చాలామంది నిర్ణయించుకొన్నారట.

లోగడ ప్రజాపరిషత్తు రాయబార సంఘం నిర్ణయించినటుగా నే ఫిబ్రవరి 7 వ తేదీన ఆ రాయబార సంఘంతో బరోడా దివాన్ సర్ బి. యల్. మిత్తర్ సమావేశం జరపగలడని ఇప్పుడు తెలుస్తున్నది. ఫిబ్రవరి 8 వ తేదీన నరేంద్ర మండలి రాయబార సంఘంతో ప్రజాపరిషత్తు రాయబార సంఘం సమాలోచనలు ప్రారంభం కాగలవన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే ఈ సమావేశంలో బరోడా దివాన్‌కూడా సంస్థాన రాయబార సంఘంలో పాల్గొన గలడో లేదో ఇంకా తేలలేదు.

ప్రస్తుతం బరోడా మహారాజు లండన్‌లో వున్నాడు అందేత, వచ్చేవారంలో వైస్రాయితో కూడా సర్ మిత్తరే సంభాషిస్తాడు

డిస్టా, శ్రీ కె యం. మున్షీ ఉద్ఘాటించారు.

అమాత్య ప్రణాళిక విధించిన పరిమితులను ప్రజాపరిషత్తు లక్ష్యాల నిర్వచన తీర్మానం అలక్ష్యం చేసిందని భోపాల్ నవాబ్ చేసిన ఆరోపణ అక్రమమైనదని వివరిస్తూ, శ్రీ మున్షీ ఇలా అన్నాడు:—

ప్రధాని అట్లీచేసిన ప్రకటనయేమి అమాత్య ప్రణాళికలోని 24 వ పేరాయేమి, భారతదేశమే లేక భారత ప్రజానీకమే యిచ్ఛగా కామన్ వెల్తు నుంచి తొలగిపోడానికి సర్ణయించుకోడానికి హక్కు కలిగివున్నదని, ఇండో-బ్రిటిష్ సంధిని చేసుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నిరూపిస్తున్నవి.

"అంటే, భారతదేశం సర్వ స్వాతంత్ర్యాన్ని పొందవచ్చు నన్నమాట భారత ప్రజానీకానికే సర్వ స్వాతంత్ర్యాధికారం వున్నదని అమాత్య ప్రణాళికయే నిర్వచించింది.

ప్రధాని అట్లీ చేసిన ప్రకటనలో 'భారతదేశం', 'భారతీయులు' అనే పదాలు ఒకదాని కొకటి ప్రత్యామ్నాయంగా ఉదహరింపబడినవి.

"అమాత్య ప్రణాళికలోని 18 వ పేరాలో ప్రజాపరిషత్తు భారత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించుతున్నట్లు వివరింపబడింది. ఈ ప్రణాళికలో 19 వ పేరాలో కూడా జనసంఖ్యనుబట్టి మాత్రమే సంస్థానాలకు ప్రజాపరిషత్తులో 93 స్థానాలు కేటాయించబడినట్లు వివరింపబడింది. అనగా, సంస్థాన ప్రతినిధులుగా సంస్థాన ప్రజలే ఎన్నుకొనబడాలన్నమాట.

"అమాత్య ప్రణాళికలోని 24 వ పేరాలో భారతప్రజలే తమ భావి రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించుకొనాలని నిర్వచింపబడింది. భారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించవలసిందిగా భారతీయులు, భారతనాయకులు కోరబడినారు. అనగా, భారత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించగల ప్రజాపరిషత్తు భారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించాలని, ఇండో-బ్రిటిష్ సంధిని చేసుకోవాలని, కామన్‌వెల్తులోనే వుండడమో, విడిపోవడమో నిర్ణయించాలని దాని పర్యవసానమన్నమాట.

"భారత ప్రజల కిష్టమైనపక్షంలో, ఐర్లెండువలెనే ప్రజాస్వామిక రాజ్యాంగ విధానంతో కామన్ వెల్తులో వుండడమో, లేక విడిపోవడమో నిర్ణయించుకోవాలి. ఎలా నిర్ణయించడం జరిగినప్పటికీ భారతదేశానికి ప్రజాస్వామ్య రాజ్యాంగ విధానం వినా, మరొకటి నిర్ణయింపబడడానికే అవకాశంలేదు.

"లక్ష్యాల నిర్వచన తీర్మానంద్వారా సంస్థానాలకు రాష్ట్రాలకు మధ్య సరిహద్దులను కూడా ప్రజాపరిషత్తు నిర్ణయిస్తున్న దనుకోవడం అర్థ తెలివితక్కువతనం. యూనియన్ ప్రజాపరిషత్తులో బ్రిటిష్ ఇండియా ప్రతినిధులు, సంస్థానాల ప్రతినిధులుకూడా వుంటారు. సరిహద్దులవిషయంలో సమంజసమైన మార్పులకు వీరిద్దరూ సమ్మతించనిదే, అలా జరగడం అసంభవం. అంతేకాని, మెజారిటీద్వారా సరిహద్దులను మార్పు చేయవచ్చుననే అర్థమివ్వగల దేమీ ప్రజాపరిషత్తు లక్ష్యాల నిర్వచన తీర్మానంలో లేనే లేదు.

ఇక లక్ష్యాల నిర్వచన తీర్మానంలో వివరింపబడిన ప్రాథమిక పౌరస్వత్వాలు, మైనారిటీహక్కులుకూడా, అమాత్య ప్రణాళికలోని 20 వ క్లాజులో వివరింపబడినవే.

"అంచేత, జనాబ్ జిన్నాతో నేస్తం కలపడానికి భోపాల్ నవాబ్ ప్రయత్నించకపోయిన పక్షంలో, చిత్తశుద్ధిగలవా రెవరైనా, భయపడదగిన కారణా లేమీ ప్రజాపరిషత్తు లక్ష్యాల నిర్వచన తీర్మానంలో కనుపించనే కనిపించవు.

"రాయబార సంఘం ప్రజాపరిషత్తులో సంస్థానాలకు ప్రాతినిధ్యం లభించే విషయం ఒక్కదానినిగురించే చర్చించవలసి వుంటుందని అమాత్య ప్రణాళిక స్పష్టంగా వివరించింది. రాజ్యాంగ విధాన ప్రాతిపదికలను రాయబార సంఘాలేమి, ప్రజాపరిషత్తు తొలినమావేశమేమి నిర్ణయించడానికి అవకాశమే లేదు. ప్రజాపరిషత్తుతో తగాయిదా పెట్టుకొన దలచకపోయిన పక్షంలో, ఇంతవరకు చేయబడిన ఆరోపణలు ప్రజాపరిషత్తులో ప్రవేశించకుండా ఏ సంస్థానాన్నీ విరోధించజాలినంత దారుఢ్యంగా లేనే లేవు."

నరేంద్రమండలి రాయబార సంఘం

బరోడా ప్రాతినిధ్యానికి మహారాజు అసమ్మతి

బరోడా, ఫిబ్రవరి 2—

నరేంద్రమండలి రాయబార సంఘంలో బరోడా దివాన్ సర్ బి. యల్. మిత్తర్‌ను నియమించడాన్ని బరోడా మహారాజు ఆమోదించనేలేదని తెలుస్తున్నది.

జనవరి మూడవ వారంలో నరేంద్రమండలి స్థాయీసంఘం సమావేశమై, ఆయా సంస్థానాధీశుల ఆమోదానికి లోబడి సర్ బి యల్. మిత్తర్, సర్. వి టి కృష్ణమాచారి, రాయబహదూర్ రామచంద్ర కాక్ (కాశ్మీర్) లను నరేంద్ర మండలి రాయబారవర్గంలో నియమించిన సంగతి 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే.

ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో విడిగా సమాలోచనలు జరుపుకోడానికే బరోడా మహారాజు నిర్ణయించాడని, కాగా, ఇందుకై వచ్చే వారంలో బరోడా దివాన్ ఢిల్లీ వెళుతున్నాడని తెలుస్తున్నది

ప్రజాపరిషత్తు లక్ష్యాల నిర్వచన

"అమాత్య ప్రణాళికకు అనుగుణంగానే వుంది"

భోపాల్ నవాబు మున్షీ సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి —

అమాత్య ప్రణాళికలో ఎన్నుకొనిబడిన రాజ్యాంగ విధానానికి సంబంధించిన మాటలలో హొందుపరచడమె జరిగింది అదే ప్రజాపరిషత్తు ఆమోదించిన లక్ష్యాల నిర్వచన తీర్మానం. అమాత్య ప్రణాళిక ... ఆమె ఉద్దేశ్యం ప్రణాళిక ... యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ముచ్చ

కలకత్తా కొట్లాటలు:

దక్షిణాదివారికి నష్టం

మద్రాసు, ఫిబ్రవరి 2—

కలకత్తా కొట్లాటలవల్ల కలకత్తాలోని దక్షిణాది వారికి కలిగిన నష్టాన్ని తెలుసుకోడానికి మద్రాసు ప్రభుత్వంవారిచే నియమింపబడిన శ్రీ డి వి రామస్వామిగారు (ఎమ్ ఎల్. ఎ) కలకత్తాలో విచారణ పూర్తిచేశారు. వీరి నివేదిక త్వరలోనే ప్రధాని ప్రకాశంగారికి అందజేయబడుతుంది.

అఖిలభారత హరిజన్ లీగ్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

ఫిబ్రవరి 22 వ తేదీన ఢిల్లీలో జరుగు అఖిలభారత హరిజన్ లీగ్ వార్షిక సమావేశానికి పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. కలకత్తా కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీ హేమ చంద్ర నస్కార్ (ప్రజాపరిషత్తు సభ్యుడు) ఈ సమావేశానికి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. ఈ సమయంలోనే జరుగనున్న హరిజన్ లీగ్ రజతోత్సవానికి యు పి మంత్రి గిరిధరిలాల్ అధ్యక్షతవహిస్తారు.

రాత్రి ... ప్రముఖ ... మిస్. సి. హెచ్. భాషా ఎగాకోత్సవం జరుపుతారు.

శాంతిరక్షణ ఆర్డినెన్సు

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీసభలో ఖండన మండనాలు

మంగళవారంనాడు తిరిగి చర్చకు నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 3—

నిన్న ఉదయాన మద్రాసు ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ మధ్యాహ్నం 12.45 గంటలకు విరమించబడి, తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశమై, ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును కొంతతడవు చర్చించింది.

(ఉదయాన జరిగిన చర్చలను పూర్తిగా నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది. మిగతా వివరాలను ఇక్కడ ప్రచురిస్తున్నాము —ఎడిటర్)

మధ్యాహ్నం రెండుగంటలకు తిరిగి పార్టీసభ ప్రారంభంకాగానే, ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సును సమర్థిస్తూ శ్రీ యం నారాయణ మీనన్ ఉపన్యసించారు

ఆర్డినెన్సులోని అధికారాలు కొందరు పార్టీ సభ్యులు వివరించినంత ఘోరంగా లేవని, ప్రభుత్వ శాసనాలకు భిన్నంగా వ్యవహరించే ప్రజానీకానికి ఈ ఆర్డినెన్సు ... రాజాలని శ్రీ నారాయణ్ మీనన్ వాదించారని తెలుస్తున్నది

కొంతి తీరదల దక్షిణాన్నే, పారితో జారియ ఉద్యమాలను అణచి ఆడ్డిన్నే నిరంకుశ ప్రభుత్వాలు ఇటీ ఆర్డినెన్సులను ప్రకటించడానికి, ప్రస్తుతం ప్రజామంత్రివర్గం ఈ ఆర్డినెన్సు ప్రకటించడానికి ఎక్కడా సంబంధంలేదని, ప్రజా మంత్రివర్గం అవసరమైన అధికారాలను స్వీకరించడానికి అభ్యంతరపెట్ట నవసరంలేదని ఈయన అన్నాడట

ఈ సందర్భంలోనే ప్రస్తుతం మలబారు పరిస్థితులను, మలబారులో కమ్యూనిస్టుల సిరాగతాలను వివరించి, ఇలాంటి విపరీత పరిస్థితులవల్లనే ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం ప్రకటించవలసి వచ్చిందని, ప్రభుత్వ శాసనాలను ఉల్లంఘించి ... ప్రజానీకాన్ని రక్షించడం ప్రభుత్వం ప్రధానకర్తవ్యం మనుకూడా శ్రీ నారాయణ మీనన్ వాదించారట.

శ్రీ కొక్కన్, యం కన్నియప్పన్‌గారలు ప్రసంగిస్తూ, ఈ ఆర్డినెన్సువల్ల సంక్రమించిన ... అధికారాలు దుర్వినియోగం కావచ్చునని తమ సందేహాలను వెల్లడించారట.

శ్రీ యస్. రంగారెడ్డిగారు ప్రసంగిస్తూ ప్రస్తుతం విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడిన ప్రాంతంలోనే ఈ ఆర్డినెన్సులోని అధికారాలను అమలు జరుపవలసిందని, అవసరాన్నిబట్టి, ఆ పిదప ఆయా ప్రాంతాలకు దీన్ని అనువర్తింప జేస్తూ వుండాలని సూచించారట.

శ్రీ కుప్పుస్వామినాయుడు, టి. యస్. పట్టాభిరామన్ గారలు ప్రసంగిస్తూ, ఆర్డినెన్సును ఖండించారట.

శ్రీ యం నారాయణరావు ప్రసంగిస్తూ, తమ జిల్లాయైన పశ్చిమగోదావరి జిల్లాలో కమ్యూనిస్టులు చేస్తున్న దురాగతాలనువర్ణించి, ఇట్టి ఆర్డినెన్సును ప్రయోగించకుండా ప్రజానీకాన్ని కమ్యూనిస్టుల నుంచి ప్రభుత్వం రక్షించడం అసంభవమని, ప్రజాసేవలో పేరెన్నికగన్నవారలే నేడు మంత్రివర్గంలో వున్నారుగనుక వారు అనవసరమైన చర్యలను తీసుకొనరని విశ్వసించవచ్చునని అన్నారట ఇట్టి ఆర్డినెన్సును ప్రయోగించడంవల్ల ప్రజా విశ్వాసాన్ని మంత్రివర్గం కోలుపోవనే లేదని కూడా ఆయన వాదించారట

ప్రత్యేక ఆహ్వానంపై హాజరువచ్చిన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు ప్రసంగిస్తూ, ప్రస్తుతం ఆర్డినెన్సును ప్రభుత్వం ఉపసంహరించడం జరిగితే, పరిస్థితి మరింత విషమించగలదని, ఇంకా ఎక్కువ హింసాదుర్చలు జరుగగలవని అన్నారట ఈ సందర్భంలో 1942 నుంచి కమ్యూనిస్టులు చేస్తున్న దురాగతాలను వర్ణించి, ప్రజలను విప్లవకర స్థితినుంచి తప్పించడానికి ఈ ఆర్డినెన్సు అత్యవసరమని శ్రీ ఓబులరెడ్డి వాదించారట

శ్రీమతి లక్ష్మీ అమ్మాళ్ రంగస్వామి ... గారలు ఆర్డినెన్సును ... ప్రసంగిస్తూ ఈ ఆర్డినెన్సును అవకాశంగా ... కొందరు ఉన్నతోద్యోగులు ... హరిస్తున్న ... వివరించి, ఆర్డినెన్సును ఉపసంహరించవలసిందిగా కోరారట

శ్రీ ... ప్రసంగిస్తూ ... జిల్లా పరిస్థితులను వివరించి, ... ప్రజలు ... ఆర్డినెన్సు ... ఉపసంహరించవలసిందని కోరారట

తమయిన్నాళ్ళ ఉపన్యాసం ... ముందే ప్రధాని ప్రకాశంగారు ప్రదేశానికి వెళ్లవలసి వుండడంచేత, నేటికి కాంగ్రెస్ పార్టీ సభ విరమించబడిందని, తిరిగి మంగళవారం ఉదయం 9.30 గంటలకు ... సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సభ జరుగునని ప్రకటిస్తూ, సభను ప్రకాశం ముగింపు చేశారు.



నయాస్

యిండియా ఉత్పత్తులలో ఉత్తమమైనది

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,808
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యీ డిపాజిట్టుకూడ నిలువయుండనీయబడదు.

(బోర్డువారి అనుమతి)

యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.



ప్రకటన

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లిమిటెడ్‌వారి ఎస్. ఎస్. ఎంగ్లెస్టాన్ 1947 ఫిబ్రవరి 12 వ తేదీ ప్రాంతాల విశాఖపట్టణం రేవులో బయలుదేరి రంగూను వెళ్లతుంది. దానిలో ఫస్ట్‌క్లాస్, సెకండ్‌క్లాస్, డెక్ ప్యాసింజర్లు ప్రయాణంచేయడానికి వడుపాయం వున్నది.

ప్రయాణం చేయదలచుకున్నవారు విశాఖపట్టణంలో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ వద్ద పరీక్షకు హాజరుకావాలి. ఎవ్వరి ప్రయాణానికి ఆయన అనుమతి యిచ్చినవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వబడును.

ప్రయాణ ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేకుండా
ఫస్ట్‌క్లాస్	రు. 188/-	రు. 160/-
సెకండ్‌క్లాస్	రు. 126/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, పైన వ్రాసిన ఈ క్రింది అడ్రసుకు వెంటనే వ్రాయండి

మెసర్స్ ఎ. వి. భానోజిరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,

ఏజెంట్సు. ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెని, లిమిటెడ్.

వియన్ హార్బర్ మెయిన్‌గేట్, విశాఖపట్టణం.

స్వయం

వెండితో

యే కారణముతోను యెనామల్ రంగులు వెలచిపోకుండ గొప్ప పని వారిచే తయారింపబడినవి.

*

Distributors:
RAJA AGENCIES,
Exporters, Importers
Distributors, SALEM.

కీల్ డబుల్ ప్రాజెక్టర్ పూర్తి సెట్లు

ఇప్పుడు కొద్దిగా వున్నవి. కావలసినవారు వ్రాయవచ్చును. పోస్టు బాక్సు నెం. 246, "ఆంధ్ర ప్రభ"

విద్యా యోగ్యత గలిగి మెషీన్ డ్రాయింగ్‌లో అనుభవం పొందిన డ్రాఫ్ట్స్‌మన్ [illegible] ఫౌండరీలో, మెషీన్‌షాపులో అనుభవం [illegible] కార్మికులను కంట్రోలు చేయగల ఫోర్ [illegible] కావలెను. యోగ్యతలను, కనీసపు వేతనా [illegible] కె. పి. పి. లిమిటెడ్, వుయ్యూరు వ్రాయండి.

600 చ॥ గజముల స్థలం అమ్మకం

[illegible] ఆర్యాపురంలో పిఠాపురం రాజావారి [illegible] వెనుక మధ్యవీధిలో చతురపుస్థలం అమ్మకానికి సిద్ధంగా యున్నది. ఈ క్రిందివారితో సంప్రతించవచ్చును.

ఏజంటు
ఆంధ్రప్రభ, రాజమండ్రి

లేఖలు

ఉపాధ్యాయ పండితుల దౌర్భాగ్యం

ఆర్యా!

[illegible] ఎన్ని మారినా, ఉపాధ్యాయుల స్థితి [illegible] మారుటలేదు. గవర్నమెంటు అనీ బోర్డు అనీ, స్థానిక సంస్థ అనీ, గ్రాంటుబడులనీ విభజించి ప్రభుత్వంవారిచ్చేచే అధికవేతనం కాని విభిన్నతకే దారితీస్తున్నది. ఒకే తరగతికి పాఠముచెప్పు గ్రాంటుబడి ఉపాధ్యాయుని న్యూనత యేమిటి? [illegible] వారి అధికృత యేమిటి?

ఇప్పటికీ తెలుగు పండితులకు మంచి రోజులు వచ్చినట్లు లేదు. గ్రాంటుబడులలో తెలుగు పండితులుగా హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్న నావంటి విశ్వవిద్యాలయ ప్రాచ్య పట్టభద్రుల గతియేమిటి? తెలుగు పండితుడు రోజుకు రెండు రూపాయల జీతానికి అనర్హుడా? ఇక ఈ తెలుగు చదు వెందుకు?

సాలూరు, 26-1-1947
పద్మనాభస్వామి, తెలుగు పండితుడు, శ్రీ సూర్యయ్య హైయర్ ఎలిమెంటరీ పాఠశాల.

కాంగ్రెసు ప్రభుత్వం వర్ణవిభేదం

ఆర్యా!

వర్ణభేదాన్ని పాటించరాదని కాంగ్రెసువారు బహుకాలంనుంచి ప్రజలకు బోధిస్తున్నారు. ఇప్పుడు మన రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం స్థాపించబడినది. మద్యనిషేధం, హరిజన దేవాలయ ప్రవేశం మొదయిన అనేక మార్పులను ప్రభుత్వంవారు శాసనంద్వారా ప్రవేశపెడుతున్నారు.

నేటివరకు మనదేశంలో కులభేదాలను ప్రభుత్వం కూడా కొంతవరకు పోషించి బలపరుస్తూవచ్చింది. పాఠశాలలో ప్రవేశించదలచుకున్న విద్యార్థి దరఖాస్తు పత్రంలో తన మతం, జాతి, కులంపేర్లను వ్రాయాలనే నిర్బంధం ఇప్పటికీ అమలులో వున్నది. ఉద్యోగాల విషయమై చెప్పనే అక్కరలేదు. కులంపేరు చెప్పడానికి నిరాకరించినవారిని పాఠశాలలలోను, ఉద్యోగాలలోను ప్రవేశంలేదు.

కాంగ్రెసు మంత్రివర్గంవారు అన్ని విధాలైన దరఖాస్తు పత్రాలలోను "కాస్ట్‌కాలమ్"ను ఎందుకు తీసివేయరో తెలియకుండేదు.

కాకినాడ, 3, జనవరి, 47
ఇట్లు, పి. వి. నరసింహారావు

టెక్స్‌టయిల్ కంట్రోల్ శాఖలో పునర్నిర్మాణం

మద్రాసు జనవరి 31—

మద్రాసు టెక్స్‌టయిల్ కంట్రోలు శాఖలో ప్రవేశపెట్టబడిన పునర్నిర్మాణ ప్రణాళిక జనవరి 29వ తేదీ వుదయంనుంచి చిత్తూరు, కర్నూలు జిల్లాలలో అమలులోకి వచ్చింది.

సభలు : సమావేశాలు

తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం బందరులో జరుగుతుంది.

"హోటల్ బృందావన్"

2వ లైను - అరండల్‌పేట - గుంటూరు

కాఫీ, భోజన అండ్ వసతి గృహం

అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేటు

ప్రభాత్ టాకీస్ - బళ్లారి

ఆంధ్ర గాయకరత్నం

★ త్యాగయ్య ★

రేణుకా వారి

అసమాన భక్తిపూరితమైన తెలుగు సంగీత చిత్రపరం

రమ్యమైన 2వ వారం

వేలకొలది ప్రజలను ఆకర్షించి, జయప్రదముగా నడుస్తున్నది

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు — బెజవాడ

బ్రాంచీలు

గవర్నరుపేట (బెజవాడ), [illegible], తెనాలి

సేవింగ్సు డిపాజిటు

3, 4, 5, 6 మాసములు వాయిదాకు [illegible] సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

[illegible] సంవత్సరమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు

వం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

కన్న బిడ్డల ఆకలిబాధ చూడలేకపోయిన తల్లి

ముగ్గురు బిడ్డలను నూతిలో పడవేసి, తానుకూడా పడగా తనకు చావైనా రాలేదట

అనంతపురం, ఫిబ్రవరి 1—

చెరువుగ్రామం వాస్తవ్యుడు శ్రీ చిన్నకొట్ల చిన్నతామన్నగారి భార్య తన ముగ్గురు బిడ్డలను నూతిలో పడవేసి, తానుకూడా పడింది. బిడ్డలు మరణించారు. నీరు స్వల్పంగా వుండడంవల్ల, ఆమెమాత్రం చావలేదు.

భర్త ఒక్కడే కూలిచేసి, కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. కొంతకాలంనుంచి ఆయన జబ్బుతో బాధపడుతూ లేవలేని స్థితిలో వున్నాడు. బిడ్డల ఆకలిబాధ చూడలేకే తల్లి శిశుహత్యకు, ఆత్మహత్యకు పూనుకున్నది.

బళ్లారిజిల్లా ప్రథమ విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

రాయదుర్గం, ఫిబ్రవరి 2—

బళ్లారిజిల్లా విద్యార్థి కాంగ్రెసు మహాసభ బళ్లారిలో నిన్న మధ్యాహ్నం ప్రభాత్ టాకీసులో శ్రీ దామోదర సింగ్ అధ్యక్షాన జరిగింది. శ్రీ ఎన్. ఎస్. వరదాచారిగారు సభను ప్రారంభించారు. రాయలసీమ జాతీయ ముస్లిమ్ నాయకుడు మిస్టర్ బియ్యాబానీ సాహెబ్, శ్రీ టెకూరు సుబ్రహ్మణ్యంగార్లు సభకు హాజరైనారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారు శ్రీ వరదాచారిగారిని సదస్యుల కెరుకపరచారు.

శ్రీ వరదాచారిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు.

"రాజకీయ కల్లోలంలో బడివున్న నాకు మీ ప్రసన్న ముఖాలను చూడగానే నా కష్టాలన్నిటినీ మరచి పోయినాను. ఇక్కడికి రావడంవల్ల డిటెన్యూలో వున్న నా స్నేహితులను చూడడానికి వీలయింది. తంజావూరుజైలులో శ్రీ సీతారామరెడ్డిగారు, శ్రీ అనంతాచారిగారు, శ్రీ టెకూరు సుబ్రహ్మణ్యంగారు "విడతీయరాని ముగ్గురు" అని అనిపించుకున్నారు. వారి క్రమశిక్షణ, శీలంపట్ల గౌరవం చూపనివారు లేరు. ఈ ప్రాచీన విజయనగరంలో పుట్టి, పెరిగి వారిచే తరిఫీదు చేయబడిన మీకు నేను చెప్పవలసిన దంతగాలేదు. యమ్మిగనూరునుంచి ఎదిమంది ముస్లిములు గాంధీటోపీలు ధరించి, ప్రతినిధులుగా సభకురావడం మన మందరం గర్వపడదగిన విషయం.

మీరు నిరక్షరాస్యతను తొలగించడానికి కృషిచేయాలి. గాంధీజీ ఆదేశాన్ని ప్రచారం చేయాలి. ఖద్దరు ధరించండి. గాంధీజీ చెప్పే విషయాలు పైకి చిన్నవిగా కనుపించినా, వాటిని ఆచరించడం చాలా కష్టం.

ప్రస్తుత మంత్రివర్గం ప్రజల అవసరాలను తీర్చక పోవడమేగాక, చాలా అవకతవకలు చేస్తున్నది. ఇది కాంగ్రెసు సంస్థకే కళంకం. తక్కిన రాష్ట్రాలలోకంటె, మన రాష్ట్రంలోని మంత్రివర్గం అన్ని విషయాలలోను వెనుకబడినదనే చెప్పాలి. ప్రజల విశ్వాసాన్నికూడ కోల్పోతున్నది."

శ్రీ అవినాశలింగంచెట్టి, పట్టాభి సీతారామయ్య, గొల్లపూడి సీతారామశాస్త్రి, దివాకర్, ఆచార్యం రంగాగార్లవద్దనుంచీ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వద్దనుంచీ సందేశాలు వచ్చినవి.

'అగ్గస్టు విప్లవంలో నాకు సంపూర్ణ విశ్వాసం వున్నది. అవసరమైతే, పోటీ ప్రభుత్వం నడుపుతాం" అని శ్రీ ఆచార్య రంగాగారు వ్రాసిన మాటలను సభలో చదివేసరికి, జయ జయధ్వానాలతో సభాభవనం ప్రతిధ్వనించింది.

డిటెన్షన్ రద్దుకావాలనీ, పోలీసువారి అత్యాచారాలనుగురించి విచారణ జరగాలనీ తీర్మానాలు చేయబడినవి.

తూర్పు గోదావరిజిల్లా సభ

పిఠాపురం, ఫిబ్రవరి 1—

తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెసు ద్వితీయసభ పిఠాపురంలో నేటి వుదయం ప్రారంభమైనది. సుమారు 70 మంది ప్రతినిధులు హాజరయినారు. గ్రామంలో పెద్దపూరేగింపు జరిగింది. 'విప్లవం వర్ధిల్లాలి' 'జాతీయకాంగ్రెసు వ్యతిరేకవాదం నశించాలి' అనే నినాదాలు మిన్నుముట్టినవి. తరువాత శ్రీ ఎన్. వి. ఎస్. ప్రసాదరావుగారు త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించారు.

"విద్యార్థుల రాజకీయ సాంఘిక, వైజ్ఞానిక, విద్యావిషయక పురోభివృద్ధికి కృషిచేయడంలో గత సంవత్సరానుభవాన్ని దృష్టిలో వుంచుకోవాలి" అని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వి. లక్ష్మణస్వామిగారు చెప్పారు.

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ ప్రారంభోత్సవం

బెజవాడ, జనవరి 26—

కీర్తిశేషులైన శ్రీ వెలిదండ్ల హనుమంతరావుగారి స్మారకచిహ్నంగా బెజవాడలో స్థాపింపబడిన గ్రంథాలయ నూతనభవన ప్రారంభోత్సవం నిన్న శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిచే జరుపబడింది. రావుబహదూర్ శ్రీ నంద్యాల రంగనాథాచారిగారు సభ [illegible] వహించారు.

ఏ రాజకీయ పక్షానికిచెందని [illegible] ప్రచారం సాగించడమే గ్రంథాలయ [illegible] మని శ్రీ హరిసర్వోత్తమరావుగారు చెప్పారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆరు వేల రూపాయల విరాళాన్ని యిచ్చిన ఆనందా బిల్డింగ్ నాప్లైటివారి ఎజెన్ శ్రీ బొడ్డపాటి శ్రీరాములు, తాడంకి లక్ష్మీనారాయణగార్లు గ్రంథాలయంవారిచే సన్మానింపబడ్డారు.

శ్రీమతి పొంపసాల సీతారామ కర్త గారు, శ్రీమతి గుడిపూడి ఇందుమతి దేవిగారు (కవయిత్రి) డాక్టర్ అప్పమాంబగారు, శ్రీ [illegible] వెంకటరమణయ్యగారు శ్రీ కొప్పా సీతారామయ్యగారు సభలో ప్రసంగించారు.

ధాన్యం ధర పెంచుతారా?

కొంత పెంచడానికి అనుమతించవలసిందిగా తాము ఢిల్లీకి వ్రాశామని ఆంధ్ర కాంగ్రెస్, కిసాన్ నాయకులకు ప్రధాని ప్రకాశంగారి హామీ

మద్రాసు, ఫిబ్రవరి 1—

వేరుశెనగకాయ, ధాన్యం ధరల కంట్రోల్ వలన రైతాంగానికి కలుగుతున్న బాధలను గురించి, రేషన్ కంట్రోల్ వస్తువులు అందుబాటుగాక, పల్లెప్రజలు పడుతున్న కష్టాలనుగురించి, ఉద్యోగస్థుల లంచగొండితనాన్నిగురించి ఒక దీర్ఘమైన మెమొరాండమును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం, రాష్ట్ర ధాన్య, వేరుశెనగ, పుగాకు వుత్పత్తిదార్ల సంఘాలు, కిసాన్ కాంగ్రెసు సంస్థలు జనవరి 30వ తేదీన ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారికి సమర్పించాయి. దీనిలోని కోర్కెలనుగురించి స్వయంగా చర్చించడానికై నేటి వుదయం దాదాపు వందమంది రైతులు, ఆంధ్ర జిల్లాలలోని ప్రముఖ కిసాన్, రాష్ట్రకాంగ్రెసు నాయకులు శ్రీ ప్రకాశం పంతులుగారిని కలుసుకున్నారు. శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ, కందుల ఓబులరెడ్డి, గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, సుబ్బ తాతరాజు, సి. కాలిరెడ్డి, స్వామి ప్రేమానంద్, జి. రామిరెడ్డి, బాచిన సుబ్బారావు, పి. బి. నాయుడు ప్రభృతులు ఈ రాయబారంలో పాల్గొన్నారు.

మెమొరాండంలో ధాన్యం, వేరుశెనగకాయ ధరలు వ్యవసాయదారులకు ఖర్చులు కిట్టుబాటుగాకుండా వుండేలాగున నిర్ణయించబడి, మధ్యవర్తులకు హెచ్చులాభాలు చేకూరుస్తున్నవనీ, అందువలన రైతాంగంలో ప్రభుత్వ కంట్రోల్ విధానంపట్ల విపరీతమైన అసంతృప్తి, ప్రాతికూల్యం ప్రబలిపోయిందని తెలియజేశారు. బొగ్గును, పుగాకు ఉత్పత్తిదారులే సరాసరి గనులనుండి తెప్పించుకొనే హక్కును కాంగ్రెసు ప్రభుత్వం తొలగించి, మధ్యవర్తులైన ఏజెంట్ల ద్వారా పంపిణీ చేయడాన్ని గర్హించారు. సరాసరి రైతులే బొగ్గు తెప్పించుకొనే హక్కును యివ్వాలని కోరారు. రేషన్‌షాపులు పదిరోజులవరకు మూసివేయబడి, కంట్రోలు వస్తువులు, పట్టాలు, యెరువులు వగైరా ఏవీకూడ ప్రజలకు అందుబాటుగాక, గ్రామప్రజలు అనేక విధాలుగా బాధలుపడుతున్నారనీ, బ్లాక్‌మార్కెటు, ఉద్యోగస్తుల లంచగొండితనం పెరిగిపోవడం తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నదనీ వారు ప్రధానికి తెలియజేశారు.

లోగడ యివ్వబడిన రెండవ బోనసు మెట్ట ధాన్యానికి కూడా వర్తింపజేయకపోవడాన్ని గర్హించారు. వస్తువులు కంట్రోల్ రేట్లకు సక్రమంగా ప్రజలకు సప్లయికావడం లేదన్నారు. ధాన్యాదులపై ఇతర పంటలపై అన్నివస్తువులపై కంట్రోల్ తొలగించి, ప్రజల కష్టాలు తొలగించడం ప్రభుత్వ ధర్మమనీ, యిప్పటి విధానంవల్ల బ్లాకుమార్కెటుదారుడు, ఉద్యోగస్తులు మాత్రమే లాభం పొందుతున్నారనీ రాయబారులు ప్రధానికి తెలిపినారు.

జమీందారీలలో రైతాంగానికి, రెవెన్యూ, పోలీసు ఉద్యోగులు పెడుతున్న బాధలను చిక్కులను వివరించారు. భూవసతిలేని వ్యవసాయ కూలీలు సహకార పద్ధతిమీద పోరంబోకులు, సారెన్లు రాంపేరు భూములను ఇంతకాలం యివ్వనందుకు అసంతృప్తి ప్రకటించారు.

ధాన్యానికి రెండవరకం వడ్ల బస్తా ఒకటికి రు 13/-, ఒకటవ రకం వడ్లు బస్తా ఒకటికి రు 15/-ధరలు నిర్ణయించాలని, వేరుశెనగకాయ కంట్రోలును పూర్తిగా తొలిగించాలని కోరారు.

ప్రధాని సమాధానం

ప్రధాని [illegible] ప్రకాశంపంతులుగారు రాయబారులు బరువారిస్తూ, రైతు ప్రతినిధులను, కాంగ్రెసు మిత్రులను కలుసుకోగలిగినందులకు తమ ఆనందాన్ని వెల్లడిచేశారు. ధాన్యం ధరల హెచ్చింపునుగురించి వేరుశెనగ కంట్రోలు రద్దును గురించి, రాష్ట్ర కాంగ్రెసువారు కిసాన్ కాంగ్రెసు నాయకులు సమర్పించిన మెమొరాండంలోని కోర్కెలను బలపరుస్తూ, ధరలు హెచ్చించడానికి అంగీకరించవలసిందిగా భారత ప్రభుత్వంవారికి మద్రాసు ప్రభుత్వం నిన్ననే తంతివార్త పంపించినది. కేంద్రప్రభుత్వ సమాధానంకోసం వేచియున్నామని రాయబారులకు జవాబిచ్చారు.

[illegible] రైతులు సరాసరి జరిగే [illegible] ప్రభుత్వ [illegible] పునరాలోచించి, ఈ గుత్తవిధానాన్ని సహాయం చేస్తామన్నారు. ఈ పై విషయాలను గురించి ఆచార్య రంగగారితోకూడ ఢిల్లీలో సంప్రదించానని ప్రధాని అన్నారు.

జమీందారీలలోని రైతుల బాధల సందర్భంలో క్రిమినల్ కేసులలో పెట్టవలసిన డిఫెన్సు పెట్టినట్లేకాదని కాంగ్రెసువాదులు, రైతులు చెప్పినప్పటికే వారు లాభం కలుగ చేయకపోతే, [illegible] కలుగజేసుకుని, ప్రభుత్వానికి తాము పూనుకుంటామని ప్రధాని అన్నారు.

కమ్యూనిస్టు ప్రచారానికి ప్రజలు లొంగకుండా వుండి, పోలీసుదుండగీంద్రను కూడా బైటపెట్టాలని, అందుకు కాంగ్రెస్ కమిటీలు, ప్రజలు ప్రచారం చేస్తేనేగాని లాభంలేదని చెప్పారు.

ప్రభుత్వం చేస్తున్న లోటుపాట్లను కాంగ్రెస్ కమిటీలు, ప్రజలు సరిదిద్దగలరని, అట్లు చేయడాన్ని తాను హర్షిస్తాననికూడా జవాబిచ్చారు.

ఉత్పత్తిదారుల కొనుగోలుదారుల సహకారసంఘాలు

ఎవరి దారి వారిదే కారాదని రైతులకు ప్రభుత్వం హెచ్చరిక

మద్రాసు, జనవరి 31—

కృష్ణా జిల్లాలో ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల సహకార సంఘాలస్థాపన సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటించారు—

"కృష్ణా జిల్లాలోని కొన్ని గ్రామాలలో ఇదివరకు నిర్ణయించబడిన యూనిట్లకు బదులు అంతకంటె చిన్న చిన్న యూనిట్లు చేసి, సంఘాలు స్థాపించాలన్న అభిప్రాయం ప్రజలు తున్నట్లు ప్రభుత్వంవారికి తెలిసింది. తమగ్రామానికిగాని, తాము ఎంచుకున్న కొన్ని గ్రామాలకు కలిపిగాని ఒకసంఘం యేర్పాటుచేస్తే పేరుధనం కట్టిపేస్తామని కొందరుగ్రామస్థులు 50 వేలు, అంతకుమించి స్థానికాధికారుల దగ్గరకు షేరుధనం తీసుకువచ్చారు. ఈ కొత్త సహకార సంఘాల విధానం రైతులకే లాభదాయం కావాలని రైతులు చూపుతున్న పట్టుదలను ప్రభుత్వంవారు అభినందిస్తున్నారు. కాని, ఇట్టి ఎవరికివారు తలకొకదారికి పోవడం మున్ముందు రైతులకే హానికరంకావచ్చు. కాబట్టి, ప్రభుత్వంవారు ఈ పద్ధతిని ప్రోత్సహించరు. అయిదువేల ఒన్నులకులోపు సేకరించగల సంఘాలకు ఆర్థికస్థిరత్వం వుండదు కనుక, అనేకమైన చిన్న చిన్న సంఘాలను స్థాపించరాదని ప్రభుత్వంవారు సలహా నిస్తున్నారు.

"చిన్న చిన్న యూనిట్లుగా ఉన్నట్లయితే అచ్చటి పలుకుబడిగల వార్తేవారు సంఘాన్ని సక్రమంగా నడిపిస్తారన్న వాదంతో ప్రభుత్వంవారు యేకీభవించలేదు. ఈ సహకార సంస్థలను స్థాపించుటలో అభిప్రాయం ప్రజలలో ఐక్యత చేకూర్చడమే గాని, విడదీయుటగాదు. నూరుమంది షేరు హోల్డర్లకు ఒక ప్రతినిధి చొప్పున యేర్పాటుచేయబడిన ప్రతినిధుల సర్వసభ్యసంఘంవల్లను, ఈ సంఘంనుంచి ఏడుగురు డైరెక్టర్లను ఎన్నుకొనే పద్ధతివల్లను స్థానికవిభేదాలు సమసిపోయి ఐక్యత యేర్పడగలదు. ఈవిషయాల దృష్ట్యా, చిన్న చిన్న సంఘాలను స్థాపించాలన్న అభిప్రాయాన్ని మార్చుకుని, ఆడిలో నిర్ణయించిన యూనిట్లను అనుసరించి సంఘాలు స్థాపించుటలో స్థానికాధికారులకు తోడ్పడవలసిందని ప్రభుత్వంవారు కోరుతున్నారు."

కార్మికజనోద్ధరణ కార్యక్రమం

మరి పది జిల్లాలలో

మద్రాసు, జనవరి 30—

మద్రాసు ప్రభుత్వంవారి కార్మికశాఖ కార్యకలాపం వచ్చే సంవత్సరంనుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపజేయాలని ప్రభుత్వంవారు నిశ్చయించారు. ప్రస్తుతం కార్మికశాఖ 14 జిల్లాలలో మాత్రమే పనిచేస్తున్నది. ఈ నిర్ణయం మిగిలిన పదిజిల్లాలలోని కార్మికులకు లాభదాయకం కాగలదు. ఈ యేర్పాటు మూలంగా ప్రభుత్వ వ్యయం మరి మూడు లక్షలు పెరుగును.

ప్రభుత్వ కార్మికశాఖవారు హరిజనులకు, ఇతర పేదలకు గృహవసతి నిర్మించుటకు పథకాలు సిద్ధం చేస్తున్నారు.

కాలేజి విద్యావిధానం పునర్నిర్మాణం

మద్రాసు జనవరి 30—

కాలేజి విద్యావిధానం పునర్నిర్మాణం విషయం గురించి సమాలోచించుటకు మద్రాసు ప్రభుత్వంవారొక సంఘాన్ని నియమించ నున్నారట. ఎలిమెంటరీ, సెకండరీ విద్యావిధానం పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ఏర్పాట్లు వారావరకు పూర్తయినవని విద్యాశాఖమంత్రి కార్యాలయంవారు తెలిపారు.

కోయంబత్తూరు మిల్లుపనివారి నిర్ణయం

12వ తేదీనుంచి సమ్మె

మద్రాసు, ఫిబ్రవరి 2—

కోయంబత్తూరు టెక్స్‌టయిల్ మిల్లు యజమానులకు కార్మికుల మధ్య ఏర్పడ్డ వివాదం పరిష్కారం కాలేదని, అందువల్ల ఈ నెల 12వ తేదీనుంచి సమ్మె చేయుటకు కార్మికులు నిశ్చయించారని కార్మిక నాయకుడు ఆర్. కుప్పుస్వామి తెలియజేశాడు.

ఆరుమాసాల జీతం బోనస్, బర్తరఫ్ చేసినవారిని తిరిగి నియమించడం, సాలుకి 28 రోజుల సెలవు మున్నగునవి కార్మికులు కోరారు.

వీరులపాడు, జనవరి 29—

వీరులపాడులో జనవరి 2వ తేదీని నూతనంగా పోస్టు ఆఫీసు స్థాపించబడినది. బెజవాడ పోస్టల్ ఇన్స్‌పెక్టరు ప్రారంభోత్సవం చేశారు.

మార్కెట్ స్థితి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 3—

	రు. అ. పై.
నవరం చిల్లరధర	68-10-0
పాల్తా బంగారం	107- 6-0
మూసా బంగారం	106- 6-0
వెండి వందతులాలు	160 0-0
వెండి తులం	1-10-0

పంచదార

8¼ మణుగు "బోహట్"	రూ 58-11-6
9¼ మణుగు "శగోరీ"	రూ 64- 9-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది	
ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	285-0-0

1947 వ్యయనామ సంవత్సర
మాఘ శుద్ధ చతుర్దశి
మంగళవారం ఫిబ్రవరి 4-వ తేదీ
చతుర్దశి రాత్రి 11-22 గంటలవరకు
పునర్వసు నక్షత్రం ప॥ 12-18 గంటలవరకు
వర్జ్యం. రాత్రి 7-40 నుంచి 9-10 గం॥వరకు

ఒంగోలు తాలూకాలో కరువు?

రైతుల సదుపాయానికై ప్రభుత్వానికి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణగారి విజ్ఞప్తి

కొల్లూరు, ఫిబ్రవరి 3—

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణగారు ఇలా తెలియజేస్తున్నారు:

"ఒంగోలుతాలూకాలో చందలూరు, తురవానిపాలెం, కడవకుదురు, కరవది మొదలయిన గ్రామాలలో నేను సంచారంచేసి, జనవరి 7వ తేదీన మాచెర్లవారి పాలెంలో జరిగిన ఒంగోలుతాలూకా కిసాన్ కాంగ్రెసు మహాసభకు వెళ్లాను. సభకు వచ్చిన వివిధగ్రామాల రైతులతోను, రైతాంగ సేవకులతోను, తాలూకా పంటల పరిస్థితినిగూర్చి మాట్లాడాను. ఈ సంవత్సరం సకాలంలో సక్రమంగా వర్షాలు కురియనందున, నవంబర్‌లో అధికంగా వర్షాలు కురియడంవలన, తాలూకాలోని పొలకరి, పైరుపంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నవని వారు తెలిపారు. దీనితోపాటు పశుగ్రాసం కూడా నష్టమైపోవడంవలన, పశువులను పోషించడం కష్టతరంగావున్నదని రైతులు, రైతాంగ సేవకులు తెలియజేశారు.

పంటలు బాగా పండిన సంవత్సరంలోనే తాలూకాలోని పంటలు, ఈ తాలూకా ప్రజలకు చాలక, ఇతర ప్రదేశాలపై ఆధారపడవలసి వస్తుండగా పంటలు పండని ఈ సంవత్సరంలో ప్రజల సంగతి వేరే చెప్ప నవసరం లేదని వారన్నారు.

ఈ తాలూకాలో గత సంవత్సరం పండినపంటలలో అయిదవవంతు కూడా ఈ సంవత్సరం పండలేదన్నారు. రైతులకుకూడా ఆహారపదార్థాలు కొనవలసినగతి పట్టిందన్నారు. దీనిని బట్టి చూడగా, తాలూకాలో త్వరలో కరువు రానున్నదని గోచరిస్తున్నది. కాబట్టి ప్రభుత్వం వారు వెంటనే తగు శ్రద్ధ తీసుకుని, ఈ తాలూకా ప్రజలను కరువునుండి రక్షించడానికి యీ దిగువ నాకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను:

(1) ఇతర ప్రదేశాలనుంచి ఈ తాలూకా ప్రజలకు సరిపోగల ఆహారపదార్థాలను వెంటనే తీసుకొని వచ్చి తాలూకా ప్రజలను కరువునుంచి రక్షించాలి.

(2) దూరప్రదేశాలనుంచి పశుగ్రాసం (గడ్డి) యీ తాలూకా పేదరైతాంగం, కూలీలు తెచ్చుకోడానికై వాగన్లు ఉచితంగా సప్లయిచేయాలి.

(3) వి. రేషన్‌కార్డుదారులైన (ఆహార పదార్థాలు) యీ తాలూకా పేదరైతాంగానికి కూడ ఆహారపదార్థాల 'రేషనింగ్' అమలుజరపాలి.

(4) తాలూకాలో కరువుపనులు ప్రారంభించి, పేదరైతాంగానికి, కూలీలకు పని కలుగజేయాలి.

(5) తాలూకాలోని ప్రజలను కరువు, కాటకాలనుంచి రక్షించడానికై, తాలూకాలోని మేజరు, మైనరు ప్రాజెక్టులను వెంటనే నిర్మాణం చేయాలి.

(6) పంటలు బాగుగాపండని కారణాన, పండిన కొద్దిపంటలు వ్యవసాయ ఖర్చులకే చాలకున్నవి. ఇందువలన రైతులు శిస్తులు చెల్లించలేని స్థితిలో వున్నారు. కాబట్టి శిస్తులవసూళ్ళను కొంతకాలంవరకు ఆపుదల చేయాలి.

విశాఖజిల్లా విభజనపట్ల అసమ్మతి

విశాఖపట్టణం, జనవరి 27—

విశాఖజిల్లాను రెండుగా విభజించాలని మద్రాసు ప్రభుత్వంవారు ఇటీవల జారీచేసిన ఉత్తరువుపట్ల తీవ్రమైన అసమ్మతిని తెలుపుతూ, జనవరి 26వ తేదీని శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతను విశాఖపట్టణంలో పౌరసభ జరిగింది. శ్రీ బి. యస్. మల్లికార్జునరావు గారు (అసెంబ్లీ సభ్యులు), శ్రీ కొల్లూరి వీరభద్రరావుగారు, శ్రీ వల్లమాని అప్పారావుగారు, శ్రీ ఇవ్వాపుంతపు యజ్ఞనారాయణగారు, తదితర ప్రముఖులు ప్రసంగించారు. కేంద్ర కార్యవర్గంవారిచే తయారుచేయబడిన మెమొరాండం సభలో ఆమోదింపబడినది. అది కలెక్టరుకు పంపబడుతుంది. దీనిలో వేలకొలది పౌరులు సంతకాలు చేస్తున్నారు.

బిస్‌మాగ్ సేవించండి

మీకు, "పిలిచిన వెంటనే" పలికే ఓపిక లేకపోతే, నవ్వడానికి కావలసిన చురుకుదనం కూడా లేకపోతే, "బైసురేటెడ్ మెగ్నీషియా" అనే BISMAG "బిస్‌మాగ్"ను పుచ్చుకోండి. అది అజీర్ణానికి, గాస్ట్రిటిస్‌కు, ఆయాసానికి, కడుపునొప్పి మొదలైన బాధలకు కారణమైన అతిపులుపును వెంటనే, పూర్తిగా విరిచివేస్తుంది.

పనికిమాలిన అనుకరణలను చూచి మోసపోకండి. బాగా జీర్ణం కావాలంటే, ...పుచ్చుకోండి



బిళ్లలుగాను, చూర్ణంగాను, అన్ని మందుల షాపులలో దొరుకుతుంది.

Sole Distributors in India
Geoffrey Manners & Co. Limited
BOMBAY, CALCUTTA, MADRAS AND LAHORE

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జ్యాఫ్రే మానెర్సు అండ్ కో. లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు

యౌవన సౌకుమార్యాన్ని సంరక్షించుకోడానికి నిత్యం ఉపయోగింపవలసిన

కామినియా సో

రిజిస్టర్డ్

అనుకరణలను చూచి మోసపోవద్దు

ఇండియాలో తయారైన సోప్సులలో శ్రేష్ఠమైనది

బిళ్ళ ఒకటికి వెల రు. 1/-

వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ

285, జుమ్మా మసీద్, బొంబాయి

అమ్మకం

మావద్ద చెరకు గానుగలు, మిషను గానుగలు, చమురు రాట్నములు, పప్పు రాట్నములు, షెల్లర్లు, పైరుబాల్సు, ఎక్స్‌పెల్లరు పార్టులు, 22", 24", 25" సైజు పిల్లరు ప్రెస్సులు తయారుగా నున్నవి. వాటరు జాకట్లు, పిస్టనులు వగైరాలు ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారుచేసి యివ్వగలము.

ది నేషనల్ యింజనీరింగ్ వర్క్సు,
చోడే అప్పారావు, కాకినాడ.

మెషినరీ: మోనొబ్లీ పంప్ సెట్స్

2" × 1¼" స్ట్రాటర్, స్విచ్, ఫీట్ వాల్వ్‌గల 1¼ హెచ్. పి. ఎసి. మోటారుతో సహా.

THE NATIONAL ENGINEERING CO.,
379/A, Esplanade Road, Madras 1.

ఉడెగోళం పశువుల జాత్ర

రాయదుర్గం తాలూకా ఉడెగోళం సమీపమున నుండు శ్రీ మద్దానేశ్వరస్వామి దేవాలయమువద్ద మహాశివరాత్రి రథోత్సవము, జాత్ర 19-2-47 నుండి 25-2-47 వరకు వైభవముగా జరుగును. పశువుల పోటీలో గెలుపొందినవారికి బహుమతు లివ్వబడును. అంగళ్ల పెట్టగోరువారు 12-2-47 లోపుగా రాయదుర్గం తహశీల్‌దారు వారికి రూ. 25/- అడ్వాన్సుతో సహా అర్జీ పంపవలెను.

రాయదుర్గం, 29-1-47.
తిప్పేస్వామప్ప, సర్వాధికారి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the 'Indian Express' Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 30
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం 5-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

క్విట్ ఇండియా: బ్రిటిష్ ప్రముఖుని సమర్థన

గౌహతి, ఫిబ్రవరి 4—

సాధ్యమైనంత త్వరగా ఇండియానుంచి బ్రిటన్ వైదొలగాలని, స్వతంత్ర భారత నిర్మాణానికై తమ సర్వస్వాన్ని వినియోగించి శాంతియుతంగా భారతీయులు కృషిచేయాలని నిన్న శ్రీ ఉపేంద్ర బోసు (యం. యల్. సి.) గౌరవార్థమై జరిగిన విందులో బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు సర్ వాల్టర్ స్మిరెట్ ఉపన్యసిస్తూ, ఉద్ఘాటించాడు.

మిస్టర్ చర్చిల్ టోరీ పార్టీ
ఎన్నటికీ అధికారానికి రాజాలదు

లండన్, ఫిబ్రవరి 3—

బ్రిటిష్ కార్మికపక్షం ప్రధాన కార్యదర్శి మార్గన్ ఫిలిప్స్ నేడు యిలా ప్రకటించాడు:

"బ్రిటన్‌లో కన్సర్వేటివ్‌లకు ఇంక అధికారంలోకి రాగల అవకాశంలేదు. ఏ విధంగా అయినా అధికారంలోకి దొడ్డి గుమ్మంనుంచి రావాలని చూస్తున్నారు."

బ్రిటన్‌లో మిశ్రమ మంత్రివర్గం యేర్పడగలదనే వదంతులను తీవ్రంగా ఖండించాడు.

ప్రకాశం ప్రభుత్వం: తుపాను తగ్గిపోయిన సూచనలు

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్స్‌ను ఖండిస్తూ శ్రీ వైద్యనాథ అయ్యర్ ప్రతిపాదించిన తీర్మానం ఉపసంహరణ

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ: మంగళవారంనాటి చర్చ వివరాలు

ఆర్డినెన్స్‌ను శాసనంగాచేసే సందర్భంలో కాంగ్రెసు సభ్యుల సూచనలను తప్పక పాటించగలమని ప్రధాని ప్రకాశంపంతులుగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 4—

మద్రాసు ప్రధాని టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన నేటి ఉదయం 9-30 గంటలకు బాన్‌క్వెటింగ్ హాలులో కాంగ్రెసుపార్టీ సభ ప్రారంభంకాగా, 'చెన్నరాష్ట్ర ప్రజాశాంతి ఆర్డినెన్స్ పౌరస్వత్వాలపై గొడ్డలిపెట్టు కాగలదని, అది అక్షయమైనదని కాంగ్రెసు పార్టీ భావిస్తున్నదని లోగడ సమావేశంలో (ఆదివారంనాడు) తాము ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ ఎ. వైద్యనాథయ్యర్ గారు ఉపసంహరించుకొన్నారని తెలిసింది.

ఉదయం సమావేశంలో కాంగ్రెసుపార్టీసభ్యులు చేసిన సూచనలను గుర్తించుకొనియే ఆర్డినెన్సులోని అధికారాలను ప్రభుత్వానికివ్వగల బిల్లును తయారుచేయగలమని ప్రధాని హామీనిచ్చినపిదపనే శ్రీ వైద్యనాథయ్యర్ గారు తీర్మానం ఉపసంహరించుకోవడం జరిగిందని, ఆ పిదప ఆర్డినెన్స్‌పై మరికొంతసేపు చర్చ జరిగినమీదట, సాయంత్రం మూడు గంటలదాకా సమావేశం వాయిదా వేయబడిందనికూడా తెలిసింది.

ఆర్డినెన్స్‌లోని అధికారాలను ప్రభుత్వానికి చేకూర్చగల బిల్లును తయారుచేయడంలో కాంగ్రెసు పార్టీ సభ్యులు చేసిన సూచనలను చేర్చడానికై అవసరమైతే, తాము ఒక ఉపసంఘాన్నికూడా నియమించగలమని ప్రధాని ప్రకాశంగారు సూచించారట.

కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సర్క్యులర్

తాత్కాలిక ప్రభుత్వం హోమ్ శాఖనుంచి మద్రాసు ప్రభుత్వానికి ఒక సర్క్యులర్ వచ్చినట్టుగా ఇటీవల పత్రికలలో ప్రచురించబడిన వార్తలను గురించి ఆ చోటికీయగా మామూలు ప్రకారమే కేంద్ర ప్రభుత్వమునుంచి మద్రాసు ప్రభుత్వానికి ఒక సర్క్యులర్ వచ్చిందిగాని, ఇందులో అసాధారణమైనదేమీలేదని, అయితే ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును మద్రాసు మంత్రివర్గం జారీచేసిన పిదప వారంరోజులకు ఈ సర్క్యులర్ వచ్చిందని కమ్యూనిస్టులపై మద్రాసు ప్రభుత్వం తీసుకొన్న చర్యకు, ఈసర్క్యులర్‌కు ఏమీ సంబంధం లేదని తెలిసింది.

నేటి ఉదయం జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభకు మొత్తం 190 మంది సభ్యులలోను 160 మంది సభ్యులు హాజరైనారు.

నేటి కాంగ్రెసుపార్టీ సభ ప్రారంభమయ్యేటప్పుడు పార్టీ సభ్యులు పైకి ఎంతగానో ప్రశాంతంగా వున్నట్లు కనిపించినా, వారిలో ఉద్రేకభావాలు పొంగి పొరలుతున్నట్లు స్పష్టంగా గోచరించినవి.

మద్రాసు మంత్రివర్గం పునర్నిర్మించబడవలసిన అవసరమే వచ్చినట్టయితే, అట్టి సందర్భంలో రాగల ఏ పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధమై తమతమ బలాలను సమీకరించుకొనియే నేటి ఉదయం సభకు కాంగ్రెసు పార్టీలోని వివిధ గ్రూపులు వెళ్లినవి.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని అన్ని వర్గాలకంటే అధిక ప్రాబల్యం గల ఒకవర్గం నాయకుడు తన వర్గానికి చెందిన సభ్యులందరికీ అత్యవసర సందేశాలను పంపి నేటి సమావేశానికి పిలిపించారని, నేటి మంత్రివర్గంలో ముఖ్యమైన మార్పులు జరుగగలవనియే ఇలా వారిని పిలిపించడం జరిగిందని అందరు యనేప్పుగా చెప్పుకొంటున్నారు.

సమావేశం ప్రారంభం కాక పూర్వం బాన్‌క్వెటింగ్‌హాలు ఎదుటనున్న పచ్చిక బయళ్లలో వివిధవర్గాలు, వేరువేరుగా సంప్రదింపులు సాగించినవి.

నేటి సమావేశానికి పత్రికా విలేఖరులను రానివ్వలేదు పైగా అన్ని ద్వారాలు పూర్తిగా బందోబస్తుకూడా చేయబడింది ఒక్క ప్రేక్షకుని కూడా లోనికి రానివ్వలేదు

"సమావేశం ప్రారంభంకాగానే, చెన్నరాష్ట్ర ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సును జారీచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఒక సర్క్యులర్ పంపినమాట వాస్తవమేనా?" అని శ్రీ ఎ. వైద్యనాథయ్యర్ గారు ప్రధాని ప్రకాశంగారిని ప్రశ్నించినట్టు తెలిసింది.

ఈ ప్రశ్నకు ప్రధాని ప్రకాశం సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం హోంశాఖ తాఖీదుపై ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును మద్రాసు ప్రభుత్వం ప్రకటించినదన్న వదంతిని ఖండించారని, పైగా కాంగ్రెసు హైకమాండ్ సలహా ననుసరించి ఈ ఆర్డినెన్సును జారీచేయడంకూడా జరుగలేదని వివరించారని తెలుస్తున్నది.

అసలు ఏ సర్క్యులర్‌లోను చెన్నరాష్ట్ర ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు ప్రసక్తి లేనే లేదనికూడ ప్రకాశంగారు చెప్పారట.

ఆ పిదప రహస్య పత్రాలు పత్రికలలో ప్రకటింపబడడాన్ని గురించి ముఖ్యంగా చర్చ జరిగిందని తెలిసింది.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశాలు రహస్యంగా నడుస్తున్నవని, అందలి సభావిశేషాలను సభ్యులెవ్వరూ బయటపెట్టరాదని కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు సభ్యులను కోరారట.

స్వప్రయోజనాలకోసం తమపార్టీ రహస్యాలనే సభ్యులు వెల్లడిస్తున్నందుకు సంతాపాన్ని వెలిబుచ్చుతూ, కాంగ్రెసుపార్టీ సభకు సంబంధించినంతవరకు సభ్యులందరు సభావిశేషాలను అతిగోప్యంగా వుంచవలసిందని ప్రధాని ప్రకాశంగారు హెచ్చరించారట.

తదనంతరం లోగడ సమావేశంలో (ఆదివారంనాడు) శ్రీ వైద్యనాథయ్యర్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరిగిందని, కొందరు ఆర్డినెన్సును ప్రతిఘటిస్తూ, మరి కొందరు సమర్థిస్తూ సంభాషించారని తెలిసింది.

పిదప ప్రధాని ప్రకాశం పంతులుగారు ప్రసంగిస్తూ, ఈ ఆర్డినెన్స్‌లోగల అధికారాలన్నింటిని ప్రభుత్వానికి చేకూరుస్తూ బిల్లు నొకదానిని త్వరలోనే మద్రాసు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రతిపాదించగలదని, అప్పుడు సభ్యులు సవరణలు ప్రతిపాదించడానికి అవకాశం వుండగలదని అన్నారట.

తాను కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు కావడంచేత, దీనిపై జరిగిన చర్చల సందర్భంలో అసహ్యకరమైనఅధికారాలనిసభ్యులు పేర్కొన్న వాటిని మార్పుచేయడానికై ప్రయత్నించగలనని శ్రీ ప్రకాశంగారు చెప్పారట.

కాంగ్రెసు పార్టీసభ్యులు చేసిన సూచనలన్నీ బిల్లులో చేర్చబడినవో లేదో పరిశీలించడానికై అవసరమైతే, త్వరలోనే ఒక ఉపసంఘాన్ని కూడా నియమించగలనని ప్రధాని ప్రకాశంగారు సూచించారని, ఈఉపసంఘం బిల్లు ముసాయిదాను మార్పుచేయడానికి పూర్తిగా అధికారం కలిగి వుంటుందని ఆయన అన్నాడని తెలిసింది.

ఈ సమయంలో పార్టీ నాయకుడు ఇచ్చిన హామీన్నిబట్టి లోగడ తాము ప్రతిపాదించిన తీర్మానంపై ఓటింగ్ జరిగితీరాలని తానుపట్టుబట్టబోవడంలేదని శ్రీ వైద్యనాథయ్యర్ ప్రకటించారని తెలిసింది.

అంతటితో సాయంత్రం మూడు గంటలదాకా పార్టీ సభ వాయిదా వేయబడింది.



హీరాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం

భారత ప్రతిష్టంభన
…రంరోజులలోగా పార్లమెంటులో అధికార ప్రకటన వెలువడగలదట
…స్లింలీగ్ సహాయ నిరాకరణ నిర్ణయంపై …ష్ మంత్రివర్గం రహస్య సమాలోచనలు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 3—

ఇటీవల కరాచీలో ముస్లిం లీగ్ కార్యవర్గం ప్రజాపరిషత్తును రద్దు చేయాలంటూ చేసిన తీర్మానాన్ని బ్రిటిష్ మంత్రివర్గంలోని ప్రముఖులు అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని తెలిసింది. ఈ వారంలోనే పార్లమెంటులో ఇందుపై ఒక ప్రకటన వెలువడగలదని వినికిడి.

ప్రజాపరిషత్తును విచ్ఛిత్తి చేయడానికై ముస్లిం లీగ్ కట్టకడపటి ప్రయత్నాన్ని చేసినప్పటికీ, ఇప్పటికీ భారత ప్రతిష్టంభనా నివారణకు అవకాశం లేకపోలేదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ముస్లిం లీగ్ మెత్తపడుతున్నదని ఇంగ్లండులోని పత్రికల ఢిల్లీ విలేఖరులు లోగడ జోస్యం చెప్పినప్పటికీ, అందుకు భిన్నంగానే లీగ్ కార్యవర్గం నిర్ణయించింది. అయితే, ఈ నిర్ణయం లండన్‌లోని భారతీయ వర్గాలకు ఏమాత్రం ఆశ్చర్యాన్ని కలిగించనేలేదు. కాని, ప్రజాపరిషత్తు ఎన్నికలు రాజ్యాంగబద్ధానికి విరుద్ధమైనవని అది ఎందువల్ల పేర్కొన్నదో దురూహ్యంగా వుంది.

ముస్లిం లీగ్ తీర్మానం పూర్తిగా అనమంజసంగా వున్నదని వివరిస్తూ మిస్టర్ హెచ్. యస్. బ్రైల్స్‌ఫర్డ్ ఇలా అన్నాడు

"ముస్లిం లీగ్ సహకరించగల సూచనలను ఏమాత్రం బయట పెట్టినా, దానిపట్ల కాంగ్రెసు ఎంతో సౌజన్యంగా ప్రవర్తించివుండేదని నా భావం. ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ఏదైనా ప్రయోజనకరమైన పనిచేయడానికి అవకాశంలేదని నా అనుమానం. అన్నింటిలోనికి అత్యుత్తమమైన మార్గం ఏమంటే, కొన్ని నెలల్లోగా ఎలానారేటీన ఇండియానుంచి మనం వైదొలగ గలమని ప్రకటించడ మొక్కటియే అప్పుడు కాంగ్రెసు, ముస్లిం లీగ్ పక్షాలు బాధ్యత తమపై పడినవని గుర్తించి, ఆచరణయోగ్యమైన ఒక సమాధానానికి రావడానికి తప్పక కృషిచేయగలవని నా విశ్వాసం."

లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానంపై లేబర్ పార్టీ సభ్యుడు మిస్టర్ రెజినాల్డ్ సోరెన్‌సన్ ఇలా అన్నాడు:—

"ఎవరి బలాబలాలు వారు ప్రదర్శించవలసిన అవసరం ఇప్పుడు వచ్చిందని నా అభిప్రాయం. ముస్లిం లీగ్ ఎక్కడ "పప్పులో కాలువేస్తున్నదో" నిష్కర్షగా ఇపుడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించాలి మెజారిటీ పురోగమనాన్ని మైనారిటీ వీటోచేయడానికి వీలులేదని ఆదిలో ప్రధాని అట్లీచేసిన ప్రకటనకు కట్టుబడి, బ్రిటిష్ ప్రభుత్వం వ్యవహరించాలి."

గ్రీస్‌లోని బ్రిటిష్ సైన్యాలు
త్వరలో సగం వైదొలగ గలవట

ఏథెన్స్, ఫిబ్రవరి 3—

బ్రిటిష్ ప్రభుత్వం తనకు ఏథెన్స్‌లోగల సైన్యాల్ని త్వరలో సగానికి తగ్గించివెయ్యగలదని నేడు అధికార ప్రకటన వెలువడింది.

500 పౌనులు బహుమతి
24 గంటలలోపున పునర్యౌవనప్రాప్తి

యౌవనోత్సాహశక్తులు కలిగించడానికి ఉగ్యర్పిద్ధమైన విటమిన్ టానిక్ అగు విటొజెను శక్తివంతమైనది కాదని ఎవరైనా రుజువుచేయగలిగితే, వారికి 500 పౌనులు రొక్కంగా బహుమతి ఇస్తాము. మీరు అకాలంలో వృద్ధాప్యలక్షణాలుగాని, దౌర్బల్యంగాని సంప్రాప్తించినచో, మీపై అద్భుతంగా పనిచేయడానికి ఒక్కసారి విటొజెను కు అవకాశమివ్వండి. 20 రోజులకు సరిపడే ఔషధం సీసా ఒకటికి వెల రు. 5/- మాత్రమే. అంచెడు కేసుబుంగన్ను లభిస్తుంది, రేప, కల్చెరిన విలాసంనుండి వి. పి. పి. ద్వారా (పోస్టుఖర్చు అదనం) తెప్పించుకోవచ్చు.

VITOGEN AGENCY
P.O. BOX 1141, BOMBAY 1.

తూర్పు బెంగాల్‌లో మహాత్ముని దర్శనార్థం వస్తున్న గ్రామస్థులు

సరిహద్దు రాష్ట్రంలో గాంధీజీ పర్యటన
సంభవమే నట

కలకత్తా, ఫిబ్రవరి 3—

గాంధీజీ సరిహద్దు రాష్ట్రానికి పర్యటన నిమిత్తం వెళ్లవచ్చు అయితే ఆయన సరిహద్దు ప్రయాణం సందర్భంలో ఇంకా తేదీలు నిర్ణయం కాలేదు సంపూర్ణంగా ప్రశాంత పరిస్థితి ఏర్పడినప్పుడు దృఢవిశ్వాసం కలిగినప్పుడుగాని గాంధీజీ నవఖాళీ జిల్లాను వదలిపెట్ట దలచుకోలేదని తెలుస్తున్నది.

సరిహద్దునుంచి ప్రస్తుతం కలకత్తా వచ్చివున్న శ్రీ ఎం. జోషి, గణేశసింగాప్లు గాంధీజీని కలుసుకుని, ఆయనను సరిహద్దు రాష్ట్రానికి ఆహ్వానించారు

సరిహద్దురాష్ట్ర పరిస్థితి విషయమై పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, సర్దార్ బలదేవ్‌సింగ్, డాక్టర్ ఖాన్‌సాహెబ్ ప్రభృతులతో గాంధీజీ ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నాడట.

"నేను మోసపోను"

సాత్ ఘరియా, ఫిబ్రవరి 2—

గాంధీజీ నిన్న అమిషపారాలో హిందూ, ముస్లిముల సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: నవఖాలీలో హిందూ ముస్లిములు అన్యోన్యంగా నివసిస్తున్నట్లు నాకు దృఢవిశ్వాసం కలిగినప్పుడు నేను అత్యంతానందంగా నవఖాలీ వదలిపెడతాను అంతేగాని నేను మోసపోను. అవసరమైతే, నా ఉద్యమ సాఫల్యంనిమిత్తం ఇక్కడ నా ప్రాణాలను అర్పించడానికికూడా సిద్ధంగా వున్నాను.

ప్రజలను బాధలపాలుచేసి, వారికి కష్టంకలిగించిన దుండగీళ్ల హృదయాలు పునీతం అవాలి, ఇదే మతాభిమానంగలవారికి ముఖ్యలక్షణం

"తోడిమానవులను హత్యచేసి, వారి ఆస్తులను దోచుకున్నవారిని మతాభిమానులనలేము"

నవఖాలీ ప్రజల సహాయార్థం విరాళాలు
వాటిని గాంధీజీ వినియోగిస్తున్న పద్ధతి

సాధుర్‌ఖిల్, ఫిబ్రవరి 3—

నవఖాలీ జిల్లాలో పీడిత ప్రజల సహాయార్థం 'నాన్‌ఫెర్రస్ మెటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" సంస్థ రు 82,500 విరాళం, మోర్వీ మహారాజా రు 10,000 విరాళం గాంధీజీకి పంపారు ఇలా గాంధీజీ స్వీకరిస్తున్న విరాళాలు కమ్మరం, నేత, వ్యవసాయపు పనులకు సంబంధించిన పనిముట్లను కొనడానికి వినియోగించబడుతుంది. కల్లోల సమయంలో నష్టపడిన ప్రజలకు ఈ పనిముట్లను పంచిపెడతారు.

గాంధీజీ ఆరోగ్యస్థితి:
చాలా బడలిక చెందివున్నాడని డాక్టర్ సుశీలానయ్యర్ ప్రకటన

సోత్ ఘరియా, ఫిబ్రవరి, 2—

చండీపూర్‌లో శాంతిసేవాదళ కార్యక్రమాన్ని సాగిస్తున్న డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న గాంధీజీని పరీక్షించడం నిమిత్తం సాత్ ఘరియాకు వచ్చింది. ఆమె గాంధీజీని పరీక్షించిన మీదట ఆయన చాలా బడలిక చెందివున్నాడని ఆయన ఆరోగ్యం విషయమై ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలిపింది.

భారత సైన్యంలోని బ్రిటిష్ ఆఫీసర్లు
బ్రిటిష్ సైన్యంలో చేర్చుకోడానికి యుద్ధకార్యాలయం యేర్పాట్లు

లండన్ ఫిబ్రవరి 3—

నేడు కామన్సు సభలో ఇండియా ఉపమంత్రి ఆర్థర్ హెండర్సన్, కర్నల్ డంకన్‌కు సమాధానమిస్తూ యిలా అన్నాడు:

"బ్రిటిష్ సైన్యాలలో ఎంతమందిని చేర్చుకోడానికి వీలుందో అంతమంది బ్రిటిష్ సైనికాధికారులను ఇండియన్ సైన్యంనుంచి పంపవలసిందని యుద్ధ కార్యాలయంలో ఏర్పాట్లు చెయ్యబడ్డాయి.

"బ్రిటిష్ సైనికాధికారులలో కొందరిని భారత ప్రభుత్వం, భారతసైన్యంలో వుండవలసిందని ఆహ్వానిస్తుంది. అందుకు యిష్టపడేవారు భావి భారత సైన్యంలో పనిచేయగలరు."

వియత్నామ్‌కు స్వచ్ఛంద సైన్యం

కొలంబో, ఫిబ్రవరి 3—

వియత్నామ్ జాతీయవాదులకు సహాయంగా బర్మానాయకుడు కర్నల్ యాన్ మైంగ్ నాయకత్వాన వెళ్ళనున్న వాలంటీరు దళంలో చేరడానికై సింహళంనుంచి త్వరలో ఒక విద్యార్థి వాలంటీరుదళం వెళ్ళగలదు.

సింహళ విద్యార్థినాయకుడు సమరకోన్ ఈ మధ్యనే కలకత్తాలో శరచ్చంద్రబోస్, యాన్ మైంగ్‌లను కలుసుకొని వచ్చాడు, ఈ నెలమధ్య ప్రాంతంలో ఇతడు తన వాలంటీరు దళంతో రంగూన్‌కు వెళ్ళగలడు.

చైనీస్ యుద్ధం
లిన్స్కీపై ప్రభుత్వ దళాల ముట్టడి

షాంగ్ హై ఫిబ్రవరి 3—

సుమారు 200,000 మంది చైనీస్‌ప్రభుత్వ సైనికులు కమ్యూనిస్టుల దుర్గం లిన్స్కీనగరాన్ని ముట్టడిస్తున్నారు ఇది షాంటుంగ్ రాష్ట్రంలోనిది. ఇది త్వరలో పట్టుబడగలవకాశం కాగలదు.

బెవిన్, జోన్స్‌లతో యూదునాయకుల సమావేశం
పాలస్తీనా విభజన జరగాలని కోరగలరట

లండన్, ఫిబ్రవరి 3—

నేడు యూదు ప్రతినిధులు విదేశాంగమంత్రి బెవిన్‌ను, కాలనీలమంత్రి క్రీచ్-జోన్స్‌ను కలుసుకున్నప్పుడు, పాలస్తీనాను విభజించి, స్వతంత్ర యూదురాజ్యాన్ని స్థాపించాలని కోరగలరని తెలుస్తున్నది.

గత శనివారంనాడు బ్రిటన్ ఐర్లెండులలోని 1500 మంది యూదులు సమావేశం జరిపి, పాలస్తీనాలో స్వతంత్ర యూదు రాజ్యాన్ని నెలకొల్పాలని పునరుద్ఘాటించారు.

డోవ్ గ్రన్నర్ ఉరిశిక్ష సమస్య

జెరూసలేం, ఫిబ్రవరి 3—

యూదు విప్లవకారుడు డోవ్ గ్రన్నర్ బుధవారంవరకు ఉరితీయ్యబడడని నేటిరాత్రి టెల్-అవీవ్‌నుంచి వచ్చినవార్త తెల్పుతున్నది.

ఇంతకుముందు బ్రిటిష్‌వారు పెట్టబడిన అప్పీలులో డోవ్ గ్రన్నర్ సంతకంచెయ్యడానికి నిరాకరించాడు ఇప్పుడు అతడి బంధువు అతడి తరపున అప్పీలు చేశాడు.

యూదువిప్లవకారులను పట్టుకోడానికి యూదు ఏజన్సీవారు బ్రిటిష్ మిలిటరీ అధికారులతో సహకారంచేసేదిలేదని వారంరోజులలో తెల్పాలని పాలస్తీనాప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంతిమ సందేశం యిచ్చాడు.

పాలస్తీనానుంచి బ్రిటిష్ స్త్రీలను, బాలబాలికలను పంపి వెయ్యడం-విస్తర్జన ప్రారంభమయింది.

టెల్-అవీవ్‌లోని బ్రిటిష్ ఆర్మీలు కొద్దుతను వెళ్ళరాదని మిలిటరీ అధికారులు హెచ్చరించారు.

భద్రతా సంఘానికి ఈజిప్ట్ ఫిర్యాదు
అమెరికా బలపరచగలదట

(మన ప్రత్యేక విలేఖరి)

కెయిరో, ఫిబ్రవరి 3—

ఈజిప్టునుంచి బ్రిటిష్ దళాలు వైదొలగాలని భద్రతా సంఘానికి ఈజిప్ట్ చేసిన విజ్ఞాపనను అమెరికా బలపరచగలదని భావించబడుతున్నది.

ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికను (1936) రద్దు చెయ్యాలనే ప్రతిపాదనను కూడా అమెరికా బలపరుస్తుందని వినికిడి.

సూడాన్‌పై అయిదు సంవత్సరాలవరకు ఆంగ్లో-ఈజిప్షియన్ జాయింటు పరిపాలన వుండాలని, ఆ పిమ్మట, అంతర్జాతీయ పరిశీలక సంఘం యాజమాన్యమున సూడాన్ ప్రజలు ప్లెబిసైట్ ద్వారా భావి నిర్ణయంచేసుకోగలరని అమెరికా ప్రతిపాదించనున్నదని తెలుస్తున్నది

బ్రిటిష్ సైన్యాధిపతి యింటిలో బాంబు

అలెగ్జాండ్రియా, ఫిబ్రవరి 3—

నేటిరాత్రి బ్రిటిష్ కాన్సులేట్‌లో అలెగ్జాండ్రియాలోని బ్రిటిష్ సైన్యాధ్యక్షుని మేడమీద గదిలో ఒక బాంబు ప్రేలింది.

ఇది నాటుబాంబు అని, దీనిలోనుంచి ఎవరో విసిరినారనీ, అయితే ప్రమాదాలేవీ సంభవించలేదని నమ్మబడుతున్నది

ప్రకటన

కలెక్టర్ ఆఫీస్, గద్వాల్ స్టేట్

తేదీ 30-1-47

ఇందుమూలకముగా అంగ్రేజీ యిలాకావారలకు హెచ్చరిక చేయునది ఏమన, గద్వాల సంస్థానములో మాఘ శు॥ 15 లకు జరుగబడే ఉత్సవములో అనేకులు జూదములు ఆడుటకు వచ్చేస్తూ వుంటారు. యీ సంవత్సరం యీలాటి ఏవిధమైన జూదములు యీ ఉత్సవములలో జరగకూడదని కఠినమైన ఉత్తర్వులు యివ్వబడివున్నవి. కావున, వుత్సవమునకు దయచేయువారలు యీ జూదముల వుద్దేశ్యములు వుంచకూడదని యీద్వారా తెలుపుచేస్తూవున్నది. ఒకవేళ ఎవరేకాని యిందుకు విరుద్ధముగా వర్తించిన కఠినమైన శిక్ష యివ్వబడునని రూఢిగా నమ్మవలసింది.

మహమ్మద్ అలీఖాన్,
1st తాలూక్‌దారు, గద్వాల్ స్టేట్ (N. S. Ry.)

మొటిమల నివారణ

3 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మ్‌ను (NIXODERM) మొదటిసారి ఉపయోగించేసరికే, మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి. నేటిరాత్రి నిక్సోడర్మ్‌ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. కొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద నివసించి, మొటిమలు, కురుపులు, పుండ్లు, తీట, తామర, వాపు మున్నగు వాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది. మీ చర్మంలో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను మీరు పారద్రోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది. కాబట్టి, నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి. నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న హామీపై అమ్మబడుతుంది. గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పిఇచ్చినచో, సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm చర్మ వ్యాధులకు
నిక్సోడెర్మ్

BD. 24/4.

10000000 ఫోటోలు

కోటి ఫోటోలను ఖాతాదార్లకు సప్లయి చేయగలిగినందుకు మేము గర్వించుచున్నాము. 100 దేశీయనాయకులు, సినిమాస్టారుల ఫోటోలు 8 లక్కని పాకెటులోనైజ ఆల్బములలో వి. పి. పి. ద్వారా రూ. 3-0-0. ఏజెంట్లు కావలెను.

ఇన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

మద్రాసు కార్పొరేషన్
ప్రకటన

మొదట 3 నెలలకు, తరువాత ఆరు నెలలకు ఈ దిగువ తెలిపిన వస్తువులను సప్లయి చేయటానికి సీల్డు టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 1947 ఫిబ్రవరి 14వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు రిప్పన్ భవనాలలోని తన ఆఫీసులో స్వీకరిస్తారు. వేరుసెనగ పిండి సప్లయికి, కాన్సర్వెన్సీ ఎడ్లకు దాణాలు కొట్టడానికి మాత్రం టెండర్లు 1947 ఏప్రిల్ 1వ తేదీనుండి ఒక సంవత్సరానికి సుకోబడుతవి. కావలసిన వస్తువివరాలు ఈ క్రింద తెలుపబడినవి:—

1. శుభ్రమైన మేలురకం ఎండు గడ్డి .... పౌనులు. 5,00,000
శుభ్రమైన మేలురకం ఉలవలు .... పౌనులు. 1,00,000
తుంగిరకళ తవుడు.... పౌనులు. 54,200
పట్టణంలోని పశువు డిపోల వద్ద కాన్సర్వెన్సీ ఎడ్ల మేతకు తక్కువ వచ్చిగడ్డి....పౌనులు. 1,37,500
2. పట్టణంలో కావలసిన మేలైన వేరుసెనగ పిండి .... పౌనులు. 6,50,000
3. పట్టణంలోని పశువుల డిపోలవద్ద కాన్సర్వెన్సీ ఎడ్లకు దాణాలు కొట్టడం.

అన్ని విషయాలు, వివరాలు, షరతులుగల టెండర్ ఫారములు రు 2/- వెలకు మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌వద్ద దొరకగలవు. టెండర్ ఫారముతోపాటు దానిలో తెలిపిన డిపాజిట్ సొమ్మును కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించిన రసీదునుకూడ పంపాలి. 1 (బి). (సి). 2, 3. నెంబర్లుగల వస్తువుల మాదిరులను తెల్లని సీల్డు సీసాలలో పంపాలి.

3వ నెంబరుగల పనికి నిర్ణీతమైన ఫారమ్ లేదు. టెండరర్లు తమ ధరలను సీల్డు కవరులోని లేఖద్వారా తెలియజేయాలి. ఫారియప్లు లేక దాణాలు కొట్టడంలో అనుభవం గలవారే టెండర్లను దాఖలుచేయాలి. టెండరర్లు ఒక్కొక్క పశువుకు దాణాలు కొట్టడానికయ్యే ఖరీదును తెలియజేయాలి. వారు, పది డిపోలలో ప్రతిదానికి రు. 15/ డిపాజిటును కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి, రసీదును పంపాలి. టెండర్లు ఆమోదింపబడినవారు కార్పొరేషన్‌వారివద్ద మొత్తం సొమ్ములో పదవవంతు క్యాష్ సెక్యూరిటీగా చెల్లించి, కంట్రాక్టుపని సక్రమంగా నిర్వహించడానికి ఒడంబడిక పత్రాన్ని వ్రాయాలి.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 1-2-1947 } జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

సైదాపేట డంపింగ్ గ్రౌండులో 1945-46 లోను, 1946-47 లోను నిలవచేయబడిన రబ్బిష్ మెన్యూరును, నైట్ సాయిల్‌ను, తీసుకుపోగల హక్కు ప్రతిసంవత్సరానికి ప్రత్యేకంగా రిప్పన్ భవనాలలోని హెల్త్ ఆఫీసరు కచేరీలో ఈ నెల 10వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరగబోయే బహిరంగ వేలములో విక్రయింపబడుతుంది. వేలంలో పాల్గొనదలచినవారు తమ యోగ్యతను సూచించే ఎర్నెస్ట్ మనీగా రు. 200/- వేలమును నడిపించే అధికారివద్ద డిపాజిట్ చేయాలి. వేలంలో గెలిచినవారు పాటసొమ్ములో 100 కి 50 వంతున ముందుగా చెల్లించాలి. వేలంసొమ్మును ఆరు సమానవాయిదాలలో చెల్లించాలి. కాంట్రాక్టు సక్రమ నిర్వహణం విషయమై అతడు ఒడంబడిక పత్రం వ్రాయాలి. వీనియ సంబంధమైన యితర షరతు వివరాలు మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ వద్దనుండి తెలుసుకోవచ్చు.

రిప్పన్ బిల్డింగ్స్, 3 ఫిబ్రవరి, 1947 } జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

ఆంధ్రప్రభ

అగణ్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 5 బుధవారం

స్టెర్లింగ్ నిల్వలు

ఋణం చేసినవారు బలవంతుడైనప్పుడు, ఆ ఋణం మొత్తాన్ని తీర్చడంలో ఎన్ని పేచీలైనా పెట్టగలడు. కోరితే అతడు అసలు వాయిదాలనే ఎగవేయవచ్చు. లేదా, కొంతే చెల్లించి, కన్నీళ్లు తుడవవచ్చు.

స్టెర్లింగ్ నిల్వల సందర్భంలో బ్రిటన్ ఇంతే చేయబోతున్నదా?

ఈ నిల్వల విషయమై న్యూ ఢిల్లీలో నిన్న బ్రిటిష్ ప్రభుత్వ రాయబారులు భారత ప్రభుత్వ ప్రతినిధులతో సంభాషణలు ప్రారంభించబోతుండగా, లండన్ "టైమ్సు" పత్రిక వ్రాసిన సంపాదకీయం ఇట్టి అనుమానానికి అస్కార మివ్వక పోవడం లేదు.

"స్టెర్లింగ్ నిల్వలు" అనబడేవి, నిజానికి బ్రిటన్ ఇండియాకు పడిన ఋణమే.

యుద్ధసమయంలో తాను ఖరీదు చేసిన వస్తువులకేమి, తాను చేయించుకున్న పనిపాటలకేమి, బ్రిటన్ పూర్తిగా డబ్బివ్వలేక, కొంత బకాయిని పెడుతూ పోయింది. ఆ బకాయి మొత్తాలే "స్టెర్లింగ్ నిల్వ" లంటే.

ఎప్పటికప్పుడు బకాయిలను పేర బెట్టి, ఆ బకాయిలన్నీ చేరి పెద్ద మొత్తం కాగా, దానిలో కొంత భాగాన్ని కొట్టివేయడం న్యాయమని లండన్ "టైమ్సు" ఇప్పుడు శ్రీరంగ నీతులను చెబుతున్నది.

ఇండియా తనకు తానుగా కోరి యుద్ధంలో దిగలేదు; బలవంతాన దాన్ని బ్రిటన్ యుద్ధంలోకి దించింది.

ఇంతేకాదు. బ్రిటన్ యుద్ధ వ్యయంలో కొంతభాగం ఇండియా రక్షణకోసం జరుగుతున్నదని చెప్పి, ఆ భాగం ఎంతో నిర్ణయించడానికి అప్పటి ఇండియా గవర్నమెంట్‌తో (అంటే, తన తాబేదారులతో) ఒక ఒడంబడికను చేసుకున్నదికూడా. ఈ ఒడంబడిక కారణంగా ఇండియా యుద్ధవ్యయం ఎన్నోరెట్లు పెరిగిపోయింది.

ఇంత జరిగిన తర్వాత స్టెర్లింగ్ నిల్వలలో అధికభాగం ఇండియా రక్షణకై బ్రిటన్ ఖర్చు పెట్టవలసినట్టిదే గనక, ఆ నిల్వల మొత్తాన్ని తగ్గించాలని "టైమ్సు" వ్రాస్తున్నది.

ఈ వ్రాత అపసవ్యమైనదే కాదు; అసహ్యమైనది కూడా.

వంగరాష్ట్రంలో నేమి, అన్య ప్రాంతాల నేమి క్షుధార్తితో అలమటించి, ప్రాణాలు వీడిన లక్షలాది ప్రజల రక్తమాంసాలే ఈ స్టెర్లింగ్ నిల్వలు.

చివరకు మందు మాకులను పోలిన అత్యవసర జీవితావశ్యకాలు సయితం కరువై పోగా, ఏ డెనిమిది ఏళ్లనుంచి భారత ప్రజాకోటి పడుతున్న కష్టాల ప్రోగే ఈ స్టెర్లింగ్ నిల్వలు.

"ఇన్‌ఫ్లేషన్" కారణంగా భారతీయులు పడుతున్న అష్టకష్టాల ఫలితమే ఈ స్టెర్లింగ్ నిల్వలు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి భారతదేశం విధిలేక జారవిడవవలసి వచ్చిన అవకాశాల సంచయమే ఈ స్టెర్లింగ్ నిల్వలు.

ఇట్టి స్టెర్లింగ్ నిల్వలలో, ఇండియా బాట్లు తన చేతిలో కలదుగదా అని, కొంతభాగం ఎగవెయ్యడానికి బ్రిటన్ ప్రయత్నంచేస్తే, అంతకంటె మహాపచారం వుండబోదు; ఈ మహాపచారాన్ని స్వతంత్ర భారతదేశం సహించబోదు కూడా.

వీటిని బ్రిటన్ పూర్తిగా చెల్లించవలసిందే; వెంటనే చెల్లించవలసిందే!

నరేంద్రమండలిలో విభేదాలు లేవా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

ఇటీవల నరేంద్రమండలి స్థాయీ సంఘం రాయబార సంఘానికి సూచనలిస్తూ చేసిన తీర్మానంపై నరేంద్రమండలిలో చీలికలు పుట్టినమాట అసత్యమని, ఆవిధంగా లోగడ పత్రికలలో ప్రకటింపబడిన వార్తలు ఆధారకల్పనలేనని నేడు తెలియవచ్చిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ప్రపంచ శాంతి సభ

గాంధీజీ సమావేశపరచనున్నారట

అమిషపారా, ఫిబ్రవరి 1—

ఈ యేడు భారతదేశంలో ఒక ప్రపంచశాంతి సభను ఏర్పాటుచేసే విషయమై మహాత్మాగాంధి తన అమెరికన్, భారత, యూరోపియన్ మిత్రులతో చర్చలు సాగిస్తున్నాడని తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఈ సభను ఏర్పాటుచెయ్యడంలో, ఒకవారం రోజులపాటు ప్రార్థనలు సలిపి, ప్రపంచం అంతటా శాశ్వతమైన శాంతిని స్థాపించడానికి తగు మార్గాల నన్వేషించేనిమిత్తం చర్చలు జరపడమే ప్రధానోద్దేశమని తెలుస్తుంది.

ప్రపంచంలోని అన్నిదేశాలలోను, భారతదేశంలోను వున్న తన మిత్రులకు, శాంతివాదులకు గాంధీమహాత్ముడే ఆహ్వానాలను పంపించవచ్చునని కూడా తెలుస్తున్నది.

ఈ విషయమై ఇంకా ఏ విధమైన కడపటి నిర్ణయాలూ చెయ్యబడకపోయినా, ఈ సభ సేవాగ్రామ్‌లోగాని, శాంతినికేతనంలోగాని జరుపబడవచ్చునని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధిద్వారా తెలియవస్తున్నది.

భారత ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి

శ్రీ కృష్ణమీనన్ నియమింపబడినట్లు అధికార ప్రకటన

లండన్, ఫిబ్రవరి 1—

యూరప్ ఖండంలోని వివిధ రాజ్యాలలో భారతీయ రాయబారుల నియామకం విషయమై ఇష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపేనిమిత్తం శ్రీ వి. కె. కృష్ణమీనన్ భారతప్రభుత్వపు ప్రత్యేకప్రతినిధిగా నియమించబడ్డాడని చివరకు ఇండియా హైకమీషనర్ కార్యాలయంనుంచి ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఈ సందర్భంలోనే శ్రీ కృష్ణమీనన్ డెన్మార్కు వెళ్లినప్పుడు ఆయన పండిట్ నెహ్రూ ప్రత్యేక ప్రతినిధిహోదాతో వెళ్లాడు. కాని, ఆయన ఇటీవల బెల్జియం, హాలెండు ప్రభుత్వాలతో సంప్రదించడానికి వెళ్లినప్పుడు నేడు ఇండియా హౌస్‌చే అధికారపూర్వకంగా ప్రకటించబడిన అధికార హోదాలోనే, భారత ప్రభుత్వపు ప్రత్యేక ప్రతినిధిగా వెళ్లి, సంప్రదింపులు జరిపి వచ్చాడు.

శ్రీ కృష్ణమీనన్ త్వరలోనే స్వీడన్‌కు బయలుదేరబోతున్నాడు. ఆయన ప్రస్తుతం ఇండియా లీగ్ కార్యాలయంలో, దక్షిణాఫ్రికా ప్రభుత్వపు "మాలపల్లి" చట్టాన్ని ప్రతిఘటించే నిమిత్తం ప్రారంభించబోయే ఉద్యమానికి సర్వం సమాయత్తంచెయ్యడంలో నిమగ్నుడై వున్నాడు.

తాజా వార్తలు

సాదుర్‌జిల్, ఫిబ్రవరి 4—

నిన్నసాయంత్రం ప్రార్థనసభలో ఉపన్యసిస్తూ ప్రజాపరిషత్తును రద్దుచేయాలంటూ ఇటీవల లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానం ప్రసక్తితెచ్చి, ప్రజాపరిషత్తులో చేరి తమకున్న కష్టాలను ముస్లింలీగ్ వెల్లడించ జరిగితే తాను సంతసించగలనని, ముస్లింలీగ్ హింసద్వారా తన కోర్కెను సాధించడానికి ప్రయత్నించడం లేదని తనకు తెలుసునని, ఈ సందర్భంలో ఆది స్వలాభానికై ప్రజాపరిషత్తులో చేరడం శ్రేయస్కరమని కూడా గాంధీజీ అన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వం విధినిగురించి ముచ్చటిస్తూ, అమాత్య ప్రణాళిక ప్రకారం ఆది వ్యవహరించవలసి వుంటుందని, భారతదేశంతో వ్యవహరించడంలో ఇంతవరకు బ్రిటిష్ ప్రభుత్వం సంపాదించుకొన్న ఖ్యాతిని ఇప్పుడు పోగొట్టుకొనజాలదని తాను తలస్తున్నానని కూడా గాంధీజీ అన్నాడు.

"అమెరికాలో రాయబార పదవికి మీరే అర్హులు"

అసఫాలీకి గాంధీజీ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

"భారతదేశంలోని అనేక మతాల సమష్టి సంస్కృతికి ప్రాతినిధ్యం వహించడానికి మీరే సర్వవిధాల తగినవారు. మిమ్మల్ని ఈ ప్రాతినిధ్యం వహించమని కోరడానికి భారతదేశానికి హక్కున్నది." అని అమెరికాలో భారత రాయబారిగా నియమించబడిన మిస్టర్ అసఫ్ ఆలీకి వ్రాసిన లేఖలో గాంధీమహాత్ముడు తెలియజేశాడు.

గాంధీజీ ఆలేఖలో ఇంకా ఇలా వ్రాశాడు: "మీరు బాగా ఆరితేరిన కాంగ్రెస్‌వాదులు కీర్తిశేషులైన హకీమ్ సాహెబ్ అజ్మల్‌ఖాన్, డాక్టర్ అన్సారీగార్లకు మీరంటే ఎట్టి ఆదరాభిమానాలుండేవో నేనెరుగుదును. మీ మిత్రులైన యితర హిందూ ప్రముఖుల మాట అటుంచి, మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు మీరంటే ఎంత విశ్వాసమో కూడా నాకు బాగా తెలుసును.

"భారత తాత్కాలిక ప్రభుత్వం అమెరికాలో మొదటి భారత రాయబారిగా నియమించడానికి మిమ్మల్ని ఎన్నికచేసుకోవడంలో మంచి ఔచిత్యం పాటించింది. అన్నింటికంటె ముఖ్యం, నిరాడంబరజీవితం, నిశితమైన మేధాశక్తి ఆదర్శాలుగాగల కాంగ్రెస్ సంస్థలో మీరు ఖ్యాతి గడించుకొన్న సభ్యులు. కాంగ్రెస్ ఆదర్శాలకు ప్రాతినిధ్యం వహించడానికి అన్ని విధాలా మీరు తగినవారు."

అమెరికాలో ప్రథమ భారతరాయబారిగా నియమించబడిన మిస్టర్ అసఫ్ ఆలీ గౌరవార్థం నేడు జరపబడిన సన్మానానికి అయిదువందల మందికి పైగా ఢిల్లీ పౌరప్రముఖులు హాజరయ్యారు. ఈ సన్మాన సభకు కొంతమంది భారత తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు, విదేశ రాయబారులు కూడా హాజరయ్యారు.

అనేక సంస్థల తరఫున ప్రతినిధులు వచ్చి మిస్టర్ అసఫ్ ఆలీని పుష్పమాలాలంకృతుణ్ణి చేశారు. ఢిల్లీపౌరుల తరఫున ఆయనకు మిస్టర్ హల్లార్ అహమ్మద్ జబేరీ సమర్పించిన సన్మానపత్రంలో, మిస్టర్ అసఫ్ ఆలీ చేసిన అసమాన దేశసేవకు కృతజ్ఞత తెలుపబడింది. ఆయన ఆధ్యాత్మిక శక్తి సామర్థ్యాలమూలంగా అమెరికా భారతదేశాల మధ్య మైత్రి ఇనుమడించగలదని ఆశించబడింది.

అసఫ్ ఆలీకి వైస్రాయి విందు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 3—

వైస్రాయి లార్డ్ వేవెల్ నేటి మధ్యాహ్నం మిస్టర్ అసఫ్ ఆలీని, శ్రీమతి సరోజినీ నాయుడును విందుకు ఆహ్వానించాడు.

ఇండియా స్టర్లింగ్ ఋణాలు

పరిష్కారంవిషయమై ఢిల్లీలో సంభాషణల ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

ఇండియాకు బ్రిటన్ యివ్వదేలిన స్టర్లింగ్ ఋణపరిష్కారంవిషయమై బ్రిటిష్ రాయబారవర్గానికి, భారత ప్రభుత్వ ప్రతినిధులకు మధ్య నేడిక్కడ ప్రాథమిక సంప్రదింపులు ప్రారంభమయాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సర్ ఎన్. ఆర్. పిళ్లే ప్రత్యేక ఆహ్వానంమీద భారత రాయబారవర్గంలో చేరి, సంప్రదింపులలో పాల్గొంటున్నారు.

బ్రిటిష్ రాయబారవర్గంవారు ఇక్కడకు వచ్చి అయిదురోజులయింది. వీరు వచ్చినప్పటినుంచి, ఆర్థికశాఖాధికారులతో ఈ విషయమై ఇష్టాగోష్ఠి సంభాషణలు జరుపుతూ, ఇండియా స్టర్లింగ్ నిలవల పరిష్కారాన్నిగురించి అనధికారవర్గాల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు.

ప్రస్తుత సంభాషణలు ఈ సమస్య విషయమై కేవలం ప్రాథమిక పరిశీలనకొరకే ఉద్దేశించబడ్డవి. కాబట్టి మొదట్లో వీరు, సుమారు 1600 కోట్ల రూపాయిల మొత్తం నిలవ కావడానికి గల కారణాలనుగురించి జాగ్రత్తగా పరిశీలిస్తారు.

ఉభయ రాయబార వర్గాలమధ్య ప్రస్తుతం ప్రారంభమైన యీ సంభాషణలు సుమారు రెండు వారాలపాటు జరగవచ్చును.

ఇవాళ రెండుగంటలసేపు సంభాషణలు జరిగిన పిమ్మట, సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది.

స్టర్లింగ్ నిలవలను స్తంభింపజేసే ఉద్దేశం లేదు

లండన్, ఫిబ్రవరి 3—

ఇండియా స్టర్లింగ్ నిలవల పరిష్కారంవిషయమై ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపులు విఫలమై పోయినట్టయితే, బ్రిటన్ యీ నిలవలను స్తంభింపజెయ్యవలసి వస్తుందని కొన్ని బ్రిటిష్ పత్రికలు చేసిన సూచన పలుకుబడిగల కొందరు లండన్ ప్రముఖులచే ఖండింపబడుతున్నది. ఇండియా స్టర్లింగ్ నిలవల పరిష్కారంవిషయమై ఏమీ ఆందోళన అవసరం లేదని వీరు అంటున్నారు. ఈ ఋణాలు భారతదేశానికి ఎంతవేగంగా అవసరమో అంత వేగంగాను బ్రిటన్ చెల్లించగలదని, ఏమైనా ప్రస్తుత సంప్రదింపులలో నిలవలను స్తంభింపజెయ్యడమనే ప్రసక్తి రావలసిన అవకాశమేమీ లేదని వీరు అభిప్రాయపడుతున్నారు.

బెంగాలీ హిందువులకై బెంగాల్ విభజన?

హిందూమహాసభచే సమాలోచన సంఘ నియామకం

కలకత్తా, ఫిబ్రవరి 2—

బెంగాలీ హిందువుల సముదాయంనిమిత్తం బెంగాల్‌ను విభజించవలసిన ఆవశ్యకతను, గల సాధ్యాసాధ్యాలను గురించి ఆలోచించడం నిమిత్తం ఒక సంఘ నియామకం నిమిత్తం బెంగాల్ హిందూ మహాసభ వర్కింగ్ కమిటీ, సభ్యులు నేడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతను సమావేశమైనారు.

హైదరాబాద్ రాజకీయ ఖైదీల విడుదల

కమ్యూనిస్టులు మినహా

హైదరాబాద్, ఫిబ్రవరి 2—

హైదరాబాద్ ప్రభుత్వంవారి సిఫార్సు ననుసరించి, గత మార్చినెలలో షా మంజిల్ కొట్లాటల సందర్భంలో అరెస్టుచేయబడి, స్పెషల్ ట్రిబ్యునల్ విచారణకు పెట్టబడిన 80 మంది ముస్లిమ్‌లనువిడుదలచేయమని నైజామ్ ఈరోజున ఉత్తర్వు చేశారు. ముద్దాయిలు క్షమాపణపత్రాన్ని అందజేశారు.

పది సంవత్సరాలక్రితం ధోల్‌పేట మతకలహాల సందర్భంలో శిక్షవిధింపబడిన 19 గురు హిందువుల, హుస్నా మతకలహాలకు సంబంధించిన 14 గురు హిందువుల, ముజ్జర్ కొట్లాటలలో శిక్షించబడిన మరి నలుగురు హిందువుల యావజ్జీవశిక్షలను రద్దుచేసి, వారిని విడుదలచేయుటకు కూడా హైదరాబాద్ నైజాం అనుమతించాడు.

చట్టవిరుద్ధమైన ప్రసంగాలు చేసినందుకు వరంగల్ మునిసిపాలిటీనుంచి బైటకు పంపించిన ఎస్. పి. సేక్సేనా, వైశంపాయన, వై బి జోషీ, వి. రామచంద్రన్‌గార్లపై తేబడ్డ నేరాలను ఉపసంహరించడానికి, బీదర్ కొట్లాటలలో అరెస్టు చేసి, హైకోర్టుతీర్పుకు వచ్చిన ఒక హిందువు, 28 గురు ముస్లిములపై నేరాలను రద్దుచేయుటకు కూడా నైజాం అంగీకరించాడు.

చట్టవిరుద్ధమైన ప్రసంగాలు చేసిన మరి నలుగురిపై తేబడ్డ ప్రాసిక్యూషన్‌లనుకూడా విరమింపచేయుటకు నైజాం ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ప్రభుత్వ ప్రకటన

ఇటీవల ప్రకటించబడిన రాజ్యాంగ సంస్కరణల ననుసరించి ఎన్నుకోబడిన కొత్త శాసనసభ ప్రారంభోత్సవ సమయానికి మతకలహాలకు రాజకీయనేరాలకు శిక్షింపబడిన వారందరిని విడుదలచేయుటకు నైజాం ప్రభుత్వంవారు నిశ్చయించారని, ఈ సంస్కరణల ముఖ్యోద్దేశమైన మతసామరస్యం చేకూర్చుటకుగాను ఈ నిర్ణయం చేయబడ్డదని ఈ రోజున వెలువడ్డ ఒక ప్రభుత్వ ప్రకటనలో ఉన్నది.

కమ్యూనిస్టుపార్టీ, దానికి సంబంధించిన ఇతర సంఘాలపైన ఆంక్ష అమలులో ఉన్నంతకాలం ఈ విడుదలసౌకర్యం వారికి వర్తించదని ఈ ప్రకటనలో ఉన్నది. కాని, నల్లగొండజిల్లాలో ఆ మధ్య జరిగిన అల్లరుల సందర్భంలో అరెస్టు చేసిన 920 గురిలోను, 701 మందిని విడుదలచేశారట. మిగిలినవారిలో దౌర్జన్యాలకు పూనుకొన్నట్టు తగిన సాక్ష్యం లేనివారినికూడా విడుదలచేస్తారట. ప్రజాశాంతికి అపాయకరమని తోచినవారిని మాత్రం విడుదల చేయరని ఈ ప్రకటనలో ఉన్నది.

ఆంగ్లో-బర్మన్ ఒడంబడిక

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి ఆమోదం

రంగూన్, ఫిబ్రవరి 3—

గతవారం లండన్‌లో జరిగిన ఆంగ్లో-బర్మన్ ఒడంబడికను ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి కార్యవర్గం నిన్నరాత్రి ఆమోదించింది.

ఈ మండలి సుప్రీంకౌన్సిలు ఈనెల 15, 16, 17 తేదీలలో సమావేశమై ఒడంబడికను ధ్రువపరచగలదు. సమావేశానికి అన్నిజిల్లాలనుంచి ప్రతినిధులు రాగలరు.

ఖైదీలుగావున్న బోస్‌వీరులను విడుదల చేయరా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—

ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుల విడుదల విషయంలో తాత్కాలికప్రభుత్వంలోని కాంగ్రెస్ ముస్లింలీగ్ సభ్యులు ఏకగ్రీవాభిప్రాయాన్ని వెల్లడించి వున్నప్పటికీ, కొంతమంది బోస్‌వీరుల విడుదలకు ప్రధాన సైనిక కార్యాలయంవారు అభ్యంతరపెడుతున్నందున, వారు ఇహాలా విడుదల చేయబడరు.

ప్రస్తుతం నిర్బంధంలోవున్న బోస్ వీరులు దారుణహత్యానేరాలు చేశారు కాబట్టి, వారిని విడుదల చేయడానికి వీలులేదని అధికారులు వాదిస్తున్నారట.

మద్రాసు హైకోర్టు

నూతన ప్రధాన న్యాయమూర్తి పదవీ స్వీకరణ

మద్రాసు ఫిబ్రవరి 3—

మద్రాస్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన మిస్టర్ ఎఫ్. డబ్ల్యు. జెంటిల్ ఈరోజు ఉదయం గిండి గవర్నమెంటు హౌస్‌లో గవర్నరుసమక్షాన్ని రాజభక్తిప్రమాణం తీసుకుని పదవిని స్వీకరించాడు.

హైకోర్టులో, జెనిన్ రాజయ్యానుతో కూడా చీఫ్‌కోర్టు న్యాయస్థానాన్ని అలంకరించిన పిమ్మట అడ్వొకేట్ జనరల్ కె. రాజాఅయ్యర్‌గారు న్యాయవాదుల తరపున స్వాగతమిచ్చారు.

"పాకిస్తాన్"

లాహోర్‌లో ముస్లింలీగ్ కొత్త పత్రిక

లాహోర్, ఫిబ్రవరి 4—

మిస్టర్ ఎమ్. ఏ. జిన్నాచే స్థాపింపబడిన "పాకిస్తాన్" అనే ఆంగ్ల దినపత్రిక ప్రచురణ నేడు లాహోర్‌లో ప్రారంభింపబడింది. లోగడ సైనిక ప్రధాన కార్యస్థానంలో పబ్లిక్ రిలేషన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా వున్న మిస్టర్ షేక్ అహమ్మద్ షైక్ ఈ పత్రికకు తాత్కాలిక సంపాదకుడుగా పనిచేస్తున్నాడు.

మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

సెక్రటేరియట్‌లో తెలుగు ఉద్యోగులు

మద్రాసు, ఫిబ్రవరి 3—

శ్రీ జె. శివషణ్ముగంపిళ్ళెగారి అధ్యక్షతను మద్రాసు అసెంబ్లీ తిరిగి సమావేశమైంది.

ప్రశ్నోత్తర సమయంలో, ప్రభుత్వ సెక్రటేరియట్‌లో ఆంధ్రులు ఎంతమందివున్నారని శ్రీ కళా వెంకటావుగారు ప్రశ్నించగా, మొత్తం 878 మంది ఉద్యోగులలోను (నౌకరులుకాక) 146 మంది తెనుగువారని ప్రధాని సమాధానమిచ్చారు.

ఆంధ్రులకు, తమిళులకు సమాన ప్రాతినిధ్యమీయబడునా అని జనాబ్ అబ్దుల్ సలామ్ ప్రశ్నించగా ఆవిషయమై వాగ్దానం చేయలేనని ప్రధాని బదులు చెప్పారు. జిల్లా పాటుదరిఖాస్తు దిశాలను ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ పరిశీలించవలసిందో తెలియజేయడం కష్టమని, శాంతిభద్రతల స్థాపనకొరకు అనేకసార్లు రప్పించవలసి వచ్చిందని శ్రీ ఎన్. నాగప్పగారికి ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్:—ఎంతమంది ముస్లిములకు, బట్టల మిల్లులు, దుంపనెయ్యి, సిమ్మెంటు ఫేక్టరీలు స్థాపించుటకు అనుమతి నిచ్చారో తెలియజేస్తారా?

మంత్రి గిరిగారు:-ఇంతవరకు ముస్లిములు ఎవరికి అనుమతి నీయలేదు..కొన్ని కంపెనీలలో మాత్రం ముస్లిములు మేనేజింగు డైరెక్టర్లుగా ఉన్నారు.

జనాబ్ మహమద్ ఇస్మెయిల్:— టెక్స్‌టయిల్ మిల్లులు స్థాపించుటకు ముస్లిములు దరఖాస్తులు పెట్టారా?

శ్రీ గిరిగారు:— కోటాలు కేటాయించిన పిమ్మట కొన్నివచ్చాయి కాని, టెక్స్‌టయిల్ విధానంలో మార్పువల్ల అన్నిదరఖాస్తులు విరిచిపోయినవి.

శ్రీ పి. నటేశముదలియార్:—సిమ్మెంటు ఫ్యాక్టరీలు స్థాపించడానికి దరఖాస్తులు వచ్చాయా?

శ్రీ గిరిగారు:— లేదు.

ఫ్యాక్టరీ స్థాపించడానికి శాసనసభ్యులెవరికైనా అనుమతినిచ్చారా? అని, కర్నూలులో సిమ్మెంటు ఫేక్టరీ పెట్టుటకు దరఖాస్తులు వచ్చినవా అని ప్రశ్నించగా నోటీసులోలేదని మంత్రిగారు త్రోసిపేశారు.

టెక్స్‌టయిల్ విధానం గురించి చర్చించుటకు సావకాశమిస్తారా అని ప్రశ్నించగా జనాబ్ అబ్దుల్‌మజీద్ అట్టి అవకాశం కలుగజేస్తానని ప్రధాని వాగ్దానంచేసినట్లు అధ్యక్షుడు తెలిపాడు.

త్రాగుడు మాన్పుటకు ప్రచారం

మద్యపాన నిషేధం అమలులోనున్న జిల్లాలలో త్రాగుడు దురలవాటు పోగొట్టుటకుగాను వినోదాలు మున్నగునవి ఏర్పాటుచేయబడ్డవని ఎ. బి. శెట్టిగారికి మంత్రి కోటిరెడ్డిగారు సమాధానమిచ్చారు.

ఎ. వెంకటసుబ్బయ్య:-నిషేధం ప్రారంభించనున్న జిల్లాలలోనివారి మనస్సు మార్చుటకు ఏదైనా ప్రయత్నిస్తారా?

శ్రీ కోటిరెడ్డిగారు:- స్వతంత్రతనష్టం లేదైనా అపనికి పూనుకుంటే సంతోషిస్తాం.

రెవెన్యూ ఉద్యోగులకు మామూళ్లు

జమాబంది సమయంలో మామూళ్ల వసూలు చేయరాదని రెవెన్యూ ఉద్యోగులను అనేకసార్లు ప్రభుత్వంవారు నిషేధించారని, ఈ సందర్భంలో తమకు ఫిర్యాదులేవీ రాలేదని కె. టి. కోసల్‌రామ్‌గారి ప్రశ్నకు సమాధానమిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ కరంతుగారు తెలిపారు. ఈ విషయమై ఒక నివేదిక పంపమని జిల్లా కలెక్టర్లను కోరారని కూడా ఆయన అన్నారు.

బీగమ్ అమీరుద్దీన్:- కలెక్టర్లు మాత్రం మామూళ్లు పుచ్చుకోరా? అటువంటప్పుడు వారిని నివేదిక పంపమనడంవల్ల ప్రయోజన మేమిటి?

మంత్రి:- ఏ వుద్యోగీ మామూళ్లు తీసుకోరాదని మా అభిప్రాయం. కలెక్టర్లు తీసుకుంటారని ఎవరు సూచించలేదు.

కార్మికులకు రేషన్‌లు

కాయకష్టం పడేవారికి అదనపు రేషన్లు ఈయబడుతున్నవని, కొన్ని గ్రామాలలో బియ్యంతో పాటు బియ్యంనూకకూడా రేషన్‌లో చేర్చి ఇస్తున్నారని మంత్రి రాఘవమీనన్‌గారు పి. వెంకటేశ్వర్లుగారి ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

370 తరగతులవారు కాయకష్టంపడేవారికిందవస్తారని, వ్యవసాయదారులు, జెస్తలు, కల్లుగీసేవారు కూడా ఇందులోనే చేర్చబడ్డారని బీడీఫ్యాక్టరీలలోను తోలు పరిశ్రమలలోను పనిచేసేవారి విషయం ఇదమిత్థంగా చెప్పలేనని సభ్యులప్రశ్నల పరంపరకు సమాధానంగా మంత్రి రాఘవమీనన్‌గారు తెలిపారు.

సరిహద్దుగాంధితో సరిహద్దు మంత్రుల చర్చ

పెషావర్ ఫిబ్రవరి 3—

సరిహద్దుప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్‌తో సహా, సరిహద్దుమంత్రులందరు నేడు చార్‌సద్దా ప్రాంతంలోని షాహీబాగ్‌వద్ద ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌ను కలుసుకొని, ఆయనతో కొన్ని ముఖ్యాంశాలనుగురించి కొంతసేపు చర్చించారు. గఫర్‌ఖాన్ తిరిగి ఫిబ్రవరి 4వ తేదీని పెషావర్‌కు మరలి వస్తారు.

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4—

అఖిల భారత పశు ప్రదర్శనం ఢిల్లీలో ఫిబ్రవరి 10వ తేదీ మొదలు 15వ తేదీ వరకు జరుగుతుంది. భారత తాత్కాలిక ప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖా సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఫిబ్రవరి 15వ తేదీని వైస్రాయి బహుమతులను పంచి పెడతారు.

ఢిల్లీ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

భారతదేశంలో రైలు ఇంజన్ల నిర్మాణం

సంవత్సరానికి 120 ఇంజన్లు నిర్మించడానికి ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

నేడు ఢిల్లీ అసెంబ్లీసభలో ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కంచరాపాలెంలో దాదాపు 1,140 కోట్ల రూపాయలతో రైలు ఇంజన్ల నిర్మాణానికై ఒక వర్క్‌షాపును నిర్మించడానికి ఇటీవలనే ప్రభుత్వం అనుమతించిందని రైల్వే శాఖా సభ్యుడు డాక్టర్ జాన్ మత్తయి అన్నాడు.

ఈ వర్క్‌షాపులో రోజుకు ఒకషిఫ్టు మీద పని జరిగితే, ఏడాదికి 120 ఇంజన్లు, 50 బాయిలర్లు నిర్మింపబడగలవని, రోజుకు రెండు షిఫ్టులపై పనిజరిగితే, 150 ఇంజన్లు, 60 బాయిలర్లు నిర్మింపబడగలవని, ఇందుకు కావలసిన యంత్ర సామగ్రికొరకై పారిశ్రామిక శాఖ అర్డర్లు పెట్టిందనీ అన్నాడు.

ఈ కొత్త వర్క్‌షాప్ నిర్మాణం 1947 ఆగష్టు-సెప్టెంబరుల మధ్యలో పూర్తి కాగలదని, ఆ పిదప పని ప్రారంభమైతే, 1950 కి మొదలు నాటికిగాని ఇంజన్ల నిర్మాణం ప్రారంభం కాదనీ అన్నాడు.

3వ పేజీ తరువాయి

సరిహద్దుప్రాంతాలకు నూతన విధానం

ఆయినా, ఇప్పుడు కొద్దిరోజులవరకు వాయిదా వేయడంవల్ల మించుకుపోయేది ఏమీ లేదని సర్దార్ పటేల్ అనగా, సభ్యులు గొల్లుమన్నారు.

కాంగ్రెసు సంస్థ పెద్దది కావడంచేత, దానికి సంబంధించిన వార్తలు ఎక్కువగా వచ్చుటచేత వాటిని ఆలిండియా రేడియో ప్రచారం చేస్తూ వుండవచ్చునని; ఒక వేళ ముస్లిం వార్తలు ఎక్కువగా లేకపోవడంచేత వాటికి చోటు వుండక పోవచ్చునని, దానికి సంబంధించిన వార్త లున్నప్పుడు, వాటిని అలక్ష్యం చేయడం లేదనికూడా సర్దార్ పటేల్ అనగా, అంతట ఈ అడ్జర్నమెంటు ప్రతిపాదకుడు దానిని త్రోసిపేశారు.

పంజాబ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వ సహాయం

పంజాబ్‌లో ప్రభుత్వం పౌరసత్వాలను హరించడానికై కేంద్రప్రభుత్వం సైనిక సహాయం వంపడంద్వారా చేస్తున్న సహాయాన్ని చర్చించాలనే మిస్టర్ అహమ్మద్ ఈ ప్రతిపాదనను అక్రమంగా వున్నదని అధ్యక్షుడు త్రోసిపుచ్చాడు.

ఇందుపై దేశరక్షణశాఖా సభ్యుడు సర్దార్ బల్దేవ్‌సింగ్ ప్రసంగిస్తూ, సైనికదళాలను పంపించడం ఇంతవరకు పంజాబ్ ప్రభుత్వం ఏ విధమైన సందేశం పంపబడలేదని అన్నాడు.

అయితే, పోలీసులకు మిలిటరీ సహాయాన్ని తీసుకున్న సమయాలు లేకపోలేదని, కాని, దానికి ప్రత్యేక ఉత్తర్వు అవసరం లేదని, లాహోర్‌లోను ఇతర ప్రాంతాలలోను తగు రక్షణకోసం సైనికదళాలను వుంచవలసిందని స్థానిక సేనాని పంజాబ్ ప్రభుత్వం అర్థించినట్లుగా తనకు తెలిసినదని మిస్టర్ బాల్డియా అన్నాడు.

అంతట ఈ ప్రతిపాదనను సభాధ్యక్షుడు త్రోసివేశాడు.

తదనంతరం ఈస్టిండియా రైల్వేకు చెందిన జమాల్‌పూర్ వర్క్‌షాప్‌లోని ముస్లిమ్ ఉద్యోగుల పరిస్థితి చర్చించాలని మిస్టర్ గజ్నఫర్ ఆలీ ప్రతిపాదించిన ప్రతిపాదనకూడా సభాధ్యక్షుడు త్రోసిపుచ్చాడు.

బిల్లుల ప్రతిపాదన

రబ్బరుబోర్డు సంస్థాపనకై నియమావళి

భారతదేశంలో ఉత్పత్తి అయ్యేరబ్బరును అమ్మకంచేసే విషయంలోను, ఎగుమతులు, దిగుమతుల విషయంలోను ప్రభుత్వానికి సలహా నివ్వడానికి, సంగ్రహంగా చెప్పాలంటే, రబ్బరు పరిశ్రమాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలలోనూ కృషిచేయడానికి ఒక రబ్బర్ బోర్డును సంస్థాపించడానికై పారిశ్రామికశాఖ సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఒక బిల్లును ప్రతిపాదించాడు.

రైల్వేలపై సరుకుల రవాణాను ప్రభుత్వం కంట్రోలుచేయడానికి అధికార మివ్వగల ఒక బిల్లును రైల్వేశాఖాసభ్యుడు డాక్టర్ జాన్ మత్తయి ప్రతిపాదించాడు.

తదనంతరం ఆర్థికశాఖాసభ్యు పోక బిల్లును, వర్క్స్-మైన్స్ శాఖాకార్యదర్శి ఒక బిల్లును ప్రతిపాదించిన పిదప లంచగొండితనాన్ని నిర్మూలించడానికై ప్రభుత్వాని కధికారాలివ్వగల ఒక బిల్లును హోంశాఖా సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిపాదించగా, దాన్ని ఢిల్లీ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ బిల్లుపై సర్దార్ పటేల్ ప్రసంగిస్తూ ప్రస్తుతం ఆఫీసరు మొత్తం 1100 లంచగొండితనం కేసులు దాఖలు చేయబడినవని, వానిలో 700 మంది ప్రభుత్వోద్యోగులు వున్నారని, వీరిలో 30 మంది గెజెటెడ్ ఉద్యోగులున్నారని మొత్తం 5 కోట్ల 65 లక్షల రూపాయలకు ఈ కేసులు నడుస్తున్నవని అన్నాడు.

ఈ అంకెలనుబట్టి లంచగొండితనాన్ని నిర్మూలించేందుకై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనడం అవసరమని తేలిందని, కాగా ఈ బిల్లును ఆమోదించాలని సర్దార్ పటేల్ కోరాడు.

ఈ బిల్లుపై కొంతమంది సభ్యులు ప్రసంగించిన పిదప ఆమోదింపబడింది.

తరువాత రబ్బరు పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన బిల్లును శ్రీ రాజగోపాలాచారి ప్రతిపాదించగా దానిపై చర్చజరుగుతుండగా అసెంబ్లీ సభ బుధవారందాకా వాయిదా వేయబడింది.

"నా చేతిలో కీలుబొమ్మగా వుంటేనే-"

ఇరాన్‌కు అప్పు యివ్వడానికై అమెరికా తెల్పుతున్న షరతులు

(మన ప్రత్యేక విలేఖరి)

టెహరాన్, ఫిబ్రవరి 3—

ఇరాన్ ప్రభుత్వం ప్రజా పక్షాన్ని, వామపక్ష సంస్థల్ని అణచివేసే పక్షంలో దానికి అమెరికా అప్పుయివ్వడానికి సమ్మతిస్తున్నట్లు వదంతిగా వుంది.

అమెరికన్ ప్రభుత్వానికి విశ్వసనీయులైనవారే ఇరాన్ పార్లమెంటు సభ్యులుగా వుండాలనీ, ఇరాన్‌కు పంపబడగల అమెరికన్ ప్రతినిధివర్గం ఇరాన్‌కివ్వబోవున అప్పుతీసిన ధనాన్ని వినియోగించాలనీకూడా అమెరికన్ ప్రభుత్వం షరతులు పెట్టిందట.

ఎన్నికలలో డెమోక్రాట్ పార్టీకి విజయం

ఇరాన్ ప్రధాని మవమ్ సుల్తానే నాయకత్వాన గల డెమోక్రాట్ పార్టీ ఎన్నికలలో విజయం పొందుతున్నది. మొత్తం 77,89? వోట్లలో డెమోక్రాట్ పార్టీకి 51,603 వోట్లువచ్చినట్లు అధికారికరీత్యా వెలువడిన లెక్కలు తెల్పుతున్నాయి.

వోట్ల లెక్కింపు నేటితో పూర్తికాగలదు. ఫలితాలు, అధికారరీత్యా ఫలితాలు వారం రోజులవరకు వెలువడవని భావించబడుతున్నది.

ఇండో-చైనా విషమపరిస్థితి

అయిదుగురు ఫ్రెంచి రిపబ్లిక్ కమిషనర్లతో సైగాన్‌లో హైకమిషనర్ దీర్ఘ సమాలోచన

సైగాన్, ఫిబ్రవరి 3—

ఇండో-చైనా విషమ పరిస్థితిగురించి అయిదుగురు ఇండో-చైనాలోని ఫ్రెంచి రిపబ్లిక్ కమిషనర్లు నేటి మధ్యాహ్నం సైగాన్‌లో ఫ్రెంచి హైకమీషనర్ అడ్మిరల్ థీరీ డీ ఆర్జెన్లియో అధ్యక్షతకింద సమావేశం జరిపారు. ఈ సమావేశం చాలా రోజులు జరగగలదని భావించబడుతున్నది. అయితే, ఏ విషయాలపై చర్చలు జరుపుతున్నారో రహస్యంగా వుంచబడింది.

ఇండో-చైనాలో శాంతిస్థాపనకై ఫ్రెంచి మంత్రివర్గం ఏదో ఒక విధమైన సమాధానానికై సిద్ధపడుతున్నట్లు నేడు ఎక్కువగా సూచనలు కానవస్తున్నాయని పారిస్‌వార్త తెల్పుతున్నది.

సైగాన్‌లో జరుగుతున్న ఫ్రెంచి కమిషనర్ల సమావేశం అత్యంత ముఖ్యమైనదిగా పారిస్‌లో భావించబడుతున్నది.

బహుశా ఇండో-చైనాలో మిలిటరీ పరిపాలనను తొలగించి, పౌరపరిపాలనను నెలకొల్పుదానికి ఫ్రెంచిప్రభుత్వం యోచిస్తున్నట్లు పరిశీలకులు అనుకొంటున్నారు.

ఇండో-చైనాలో ఫ్రెంచి విధానం

ముందుగా కమ్యూనిస్టు పార్టీని నేలమట్టం చెయ్యాలట

సైగాన్, ఫిబ్రవరి 2—

వియత్ నామ్ ప్రభుత్వంలో ప్రాబల్యం కలిగివున్న వియత్ మిన్‌ను (కమ్యూనిస్టుపార్టీ) ఫ్రెంచి సైనికదళాలు అణచివెయ్యగలిగిన వెంటనే ఇండో-చైనాలో శాంతిఒడంబడిక యేర్పడగలదని ఉన్నత ప్రభుత్వవర్గాలవారు భావిస్తున్నారు.

వారు ఇంకా యిలా అంటున్నారు:

"వియత్ మిన్ పార్టీ తన శక్తిని కోల్పోతున్నట్లు సూచనలు కానవస్తున్నాయి. కాని, విప్లవానికి ప్రోత్సాహకారకులను దండించినప్పుడే, మిగిలినవారు సంభాషణలకు రాగలరు.

"వియత్ మిన్ పార్టీతో ఫ్రెంచివారు సంభాషణలు జరిపే అభిప్రాయం మానుకున్నారు. ఈ సారి యుద్ధవిరామసంధి జరిగితే, అది హోచిమిన్‌తో మాత్రం జరగదు"

వియత్‌నామ్ గొరిల్లాల భీషణ ప్రతిఘటన

మధ్యహనోయ్‌లో ఫ్రెంచివారు ఇల్లు తరువాత యిల్లుసోదా చేస్తూ వశపరుచుకుంటూ జరుపుతున్న పురోగమనాన్ని సుమారు 500 మంది వియత్ నామ్ గొరిల్లా సైనికులు భీషణంగా ప్రతిఘటిస్తున్నారు మాస్కోలో శిక్షణ పొందివచ్చిన ఒక భూస్వామి ఈ దళానికి నాయకత్వం వహిస్తున్నాడట.

ఫ్రెంచివారిని గొరిల్లాలు ప్రతిఘటించడం నిమిత్తమై వియత్ నామ్ రక్షణ, దేశీయ శాఖా మంత్రులు కొత్త వ్యూహరచనలు చేశారని వియత్ నామ్ రేడియో ప్రకటించింది.

ఇండో-చైనాలోని ఫ్రెంచిసైన్యాలకు అదనపు సైనిక సహాయాన్ని గొనివచ్చిన 43,000 టన్నుల ఫ్రెంచినౌక పెయుంట్ జాక్స్ రేవులో సుమారు 8,000 మంది ఫ్రెంచిసైనికులను దింపింది.

హనోయ్‌లో 18 సంవత్సరాలు మించిన ఫ్రెంచి దృఢకాయులందరు పౌరరక్షణ దళంలో చేరవలసి వుంటుందని ప్రకటించబడింది.

ఫాన్ పాపెన్ విచారణ

న్యూరెంబర్గ్ ఫిబ్రవరి 3—

ప్రముఖ నాజీ రాజకీయ వేత్త ఫ్రాంజ్ ఫాన్ పాపెన్ నేడు కోర్టులో ముద్దాయిగా నిలబడ్డప్పుడు వెక్కి వెక్కి యేడుస్తూ విలపించాడు. అతని దుఃఖంచూచి భార్యకూడా విలపించింది.

ఫాన్ పాపెన్ తరపు ప్లీడరు కోర్టులో యిలా అన్నాడు:

"ఫాన్ పాపెన్ టర్కీలో రాయబారిగా వుండగా, అమెరికనులతో శాంతి సంభాషణలకై నిరాయుధంగా వెళ్ళాడు. కాని, ఆయన ప్రయత్నాలు ఫలించలేదు."

ఇండియా సరిహద్దుప్రాంతాలపట్ల కొత్త విధానాన్ని అనుసరించడం

ఢిల్లీ అసెంబ్లీలో నెహ్రూ ఉద్ఘాటన

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 4—

నిన్న ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభమైనపుడు ప్రభుత్వ పక్షంలో తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ సభ్యులుఆదిలో కానరాకపోవడం అతి విచిత్రంగా వుంది. ఢిల్లీ అసెంబ్లీకి హాజరుకావలసిన ముస్లిం లీగ్ సభ్యులు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, మిస్టర్ చుంద్రిగర్ కూడా నేడు మొదట్లో సభకు రానేలేదు. తుదకు ముస్లిం లీగ్ కోటాలో కేంద్ర ప్రభుత్వంలో చేరిన న్యాయశాఖాసభ్యుడు శ్రీ జోగేంద్రనాథ్ మండల్ కూడా ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయ్యేవరకు సభకు రానేలేదు.

భారత నాయకులు ప్రభుత్వాధికారాన్ని స్వీకరించినపిదప, ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభంకావడం ఇదే తొలిసారియైనా, నేటి సమావేశం మాత్రం అత్యంత సాధారణంగా, ఏ విధమైన హడావిడి లేకుండా ప్రారంభమైనదని చెప్పవచ్చు.

ప్రేక్షకస్థానాలు చాలావరకు ఖాళీగానే వున్నవి. ప్రముఖ ప్రేక్షకస్థానాలలో అమెరికన్ రాయబారులు జార్జి మెరల్, థామస్ వీల్ వున్నారు. ఢిల్లీ అసెంబ్లీ సభాధ్యక్షునికి ప్రక్కగా అమెరికాలో భారత రాయబారిగా నియమింపబడిన మిస్టర్ ఆసఫాలీ కుర్చున్నాడు.

తాత్కాలిక ప్రభుత్వ విద్యాశాఖాసభ్యుడు మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ ఢిల్లీ అసెంబ్లీ సభ ప్రారంభం కాబోయే ముందు ప్రమాణాన్ని స్వీకరించి, రిజిస్టర్‌లో ఉరుదూలో సంతకం పెట్టాడు. ఈ సందర్భంలో సభలో హర్షధ్వనులు చెలరేగినవి ఈ సమయంలోనే ఒక విచిత్రసంఘటనకూడా జరిగింది. అసెంబ్లీ కార్యదర్శి మౌలానా ఆజాద పేరు తప్పుగా ఉచ్చరించరించగా, అప్పుడు "నా పేరు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్" అని ఢిల్లీ అసెంబ్లీ కార్యదర్శికి ఆయన చెప్పవలసివచ్చింది. అందుచేత సభ్యులందరు నవ్వారు. మౌలానా ఆజాద్ తదనంతరం శ్రీ లక్ష్మీకాంత మైత్రకూడా ప్రమాణం స్వీకరించాడు.

నేటి ఢిల్లీఅసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రైలు ఇంజన్ల నిర్మాణం, విమాన తపాల రవాణా విలంబన, పత్రికలకు, వార్తా సంస్థలకు టెలిప్రింటర్ వసతులు మొదలుగాగల అనేక విషయాలపై ప్రశ్నలడుగబడినవి.

భారత నాయకులు ప్రభుత్వాధికారాన్ని స్వీకరించిన పిదప, ఇదే తొలి ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం కావడంచేత, చాలామంది ప్రేక్షకులు సభకు రాగలరనుకొని, ఖాకీ పోలీసు బందోబస్తు చేయబడింది. ప్రవేశపత్రాలను బాగా పరిశీలించిన పిదపనేగాని, ఎవ్వరినీ లోపలికిపోనీయడం జరుగలేదు. తుదకు ఢిల్లీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సర్ మహమ్మద్ యామిన్‌ఖాన్‌నుకూడా ప్రవేశపత్రం తీసుకొని రావలసిందిగా వారు కోరారు. ఏమైనప్పటికీ, నేటి సమావేశం అత్యంత సాధారణంగానే ప్రారంభమైంది.

సరిహద్దుపట్ల భారత ప్రభుత్వ విధానం

మార్చవలసిన ఆవశ్యకతను వివరిస్తూ నెహ్రూ ప్రకటన

హజారాజిల్లాలోని ప్రజలపై సరిహద్దులోని కొండజాతులు దాడిచేసి, వారికి అమితనష్టాన్ని కల్గించకుండా తగుసమయంలో ప్రభుత్వం చర్యను తీసుకొనజాలకపోయిన విషయంగురించి విచారించవలెనని సర్దార్ మంగళసింగ్ ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ తీర్మానాన్ని చర్చకు ఆమోదించవచ్చునా? లేదా? అనే విషయమై మాట్లాడుతూ, చాలాదూరం ఆలోచించిన పిదపనే సరిహద్దుపై బాంబులువేయకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని వివరిస్తూ, పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"వెంటనే సరిహద్దుకు సాయుధబలాలను పంపాము. అనేక షరతులు ప్రకటించాము. వారిపై ప్రభుత్వం విధించిన షరతులు కొండజాతివారు ఆమోదించారు. ఈ షరతులు సాధారణమైనవికావు. 75 వేల రూపాయల జరిమానా చెల్లిస్తూ, 75 తుపాకులు, 40 మంది మనుష్యులను హామీగా ప్రభుత్వపరం చేయాలని ఈ షరతులలో విశదీకరించబడినవి.

"నిజంగా హామీఖైదీలను తీసుకోవడం ముదావహమైన విషయం కాదు" (హర్షధ్వనులు)

ఇంతలోనే ముస్లిం లీగ్ సభ్యుల బెంచీలలో నుంచి "అది రాక్షసచర్య" అని ఒక కేక వినబడింది.

ఆ పిదప తిరిగి పండిట్ నెహ్రూ ఇలా ప్రారంభించారు:

"నిజమే అదిరాక్షసత్వమే సరిహద్దు ప్రాంతాలలో జరుగుచున్న దోపిడీలుకూడా మిక్కుటమైన రాక్షస చర్యలకు ఏమాత్రం తగ్గిపోవని సభ్యులు గ్రహించాలి ఇలాంటి దాడులను. ఇంతటి దారుణహత్యలను. ఈ విధంగా ప్రజలను అపహరించడాన్ని ఏ ప్రభుత్వం సహించజాలదు వాటిని నిరోధించడానికే ప్రయత్నిస్తుంది. తిరిగి ఇలాంటి సంఘటనలు జరిగడం సంభవిస్తే ఎంతటి శక్తి అవసరమైతే, అంతటి శక్తితోను ఈ సారి ప్రభుత్వం నిరోధిస్తుంది. అయితే, బాంబులు వేయుటంద్వారా వారిని నిరోధించాలా లేక నెలంబడకాలను పంపడంద్వారానా అనేది ఈ సభ నిర్ణయించాలి"

ఇందుకు [illegible] వచ్చిన అడ్జర్నమెంటు తీర్మానాలు [illegible] కొంటిపిచ్చుగా వున్నవని, ఒకరు ఇంకా ఎక్కువ కఠినమైన చర్యలను తీసుకుని, ఇట్టి సంఘటనలను నిరోధించనందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే, మరొకరు ఇంతటి కఠినచర్యలను తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఇందువల్ల ప్రభుత్వం ఎంతటి ఉదాసీన వైఖరిని అవలంబించిందో తెలియగలదని పండిట్ నెహ్రూ అన్నాడు.

ఇలాంటి సంఘటనలు జరగడానికి చాలా కారణాలున్నవని, సరిహద్దు ప్రాంతాలపట్ల దీర్ఘకాలిక విధానాన్ని అనుసరించక పోయినపక్షంలో, ఇట్టి సంఘటనలను నిరోధించడం అసంభవమని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:-

"ఇట్టి దురదృష్ట సంఘటనలను నిరోధించగల విధానాన్ని రూపొందించవలసిన బాధ్యత ఈ సభపై వుంది. ఇంతవరకు జరిగిన ప్రతిస్పందనల విషయాన్ని ప్రభుత్వం ప్రకటించింది.

"హజార్ జిల్లాపై పెద్దయెత్తున దాడి జరగనే లేదు. అయితే, కొందరిని హత్యచేయడం, ఆస్తిపాస్తులు ధ్వంసంచేయడం జరిగింది. కాని, వెంటనే క్షణమాత్రమైనా విలంబనచేయకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసుకున్నది.

"దీర్ఘకాలిక విధానాన్ని ప్రభుత్వం అనుసరించడం జరిగితే, పరిస్థితి మరొక విధంగా మారవచ్చు. బహుశా ఇలాంటి సంఘటనలు జరుగకపోవచ్చు కూడా. ఇలాగే నేడు భారతదేశంలో జరుగుతున్న అనేకసంఘటనల విషయంలో కూడా చెప్పవచ్చు. అయితే, మనకు వెనుక కొన్ని ఆచారాలున్నవి; వీనిలో కొన్ని చాలా దుష్టమైనవి కూడా. ఒక్కక్షణంలో వీటిని మార్చడం అసంభవం; అందుచేత దేశస్వాతంత్ర్య సముపార్జనకై మనం కృషిచేస్తున్నాము. పరిస్థితులను యథేచ్ఛగా మనం మార్చుకొనడానికి అవకాశం రాగలదు కనుకనే, స్వాతంత్ర్యాన్ని మనం అభిలషిస్తున్నాము." ("వినుడు, వినుడు" అని కేకలు)

అంతట ఈ అడ్జర్నమెంటు ప్రతిపాదనను వెంటనే చర్చించవలసినంతటి అవసరమేమీ లేదని, ప్రస్తుతం సంఘటనలు జరుగుతూవుండకపోవడమే ఇందుకు కారణమని, ఇది ఒక తీర్మానం రూపంలో ప్రతిపాదించబడినట్టయితే, చర్చించడానికి తాను సిద్ధంగా వున్నానని పండిట్ నెహ్రూ అన్నాడు.

తదనంతరం ఈ విషయాన్ని ఇప్పుడే చర్చించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ, సర్దార్ మంగళసింగ్ ప్రసంగించాడు. కాని, సభా నాయకుడు పండిట్ నెహ్రూ, ప్రతిపాదకుడు సర్దార్ మంగళసింగ్ చెప్పినవాటినిబట్టి, ఇప్పుడే చర్చించవలసినంతటి అత్యవసరసమస్య కాదని తనకు తోస్తున్నదని వివరిస్తూ, అడ్జర్నమెంటు ప్రతిపాదనను స్పీకర్ త్రోసివుచ్చాడు.

తదనంతరం ఇటీవల కమ్యూనిస్టుల కార్యాలయాలపై జరిగిన పోలీసుదాడులనుగురించి వెంటనే చర్చించాలని శ్రీ యస్. యమ్. జోషి, అడ్జర్నమెంటు ప్రతిపాదనను సభాధ్యక్షుడు త్రోసిపేసినపిదప (ఈ వార్తను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది). పత్రికా స్వాతంత్ర్యంపై విధించబడిన ఆంక్షల సంగతి, ఆర్డినెన్స్ సంగతి చర్చించాలని శ్రీమతి మణిబెన్ కారా ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ ప్రతిపాదనను చర్చకు ఆమోదించడమా లేదా అనే చర్చ ప్రారంభమైంది.

ఇందుకు హోంశాఖా సభ్యుడు సర్దార్ పటేల్ ప్రతిఘటిస్తూ, ఈ ఆర్డినెన్స్‌లోగల అన్ని అధికారాలు ప్రభుత్వానికి చేకూర్చగల ఒక బిల్లును త్వరలోనే ప్రభుత్వం ప్రతిపాదించగలదని అన్నాడు.

ఇట్టి బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్నట్టు తన కార్యదర్శికి నోటీసు అందినదని అధ్యక్షుడు శ్రీ మవలంకర్ అన్నాడు

ఆ పిదప ఇందుపై కొంసేపు చర్చ జరిగిన తదనంతరం, అడ్జర్నమెంట్ ప్రతిపాదనను సభాధ్యక్షుడు త్రోసిపేశారు.

ఆలిండియా రేడియో

ముస్లిం లీగ్ వార్తలను అణగ్రదొక్కుతూ, కాంగ్రెసు వార్తలపట్ల ప్రత్యేకశ్రద్ధతో ఆలిండియా రేడియో బ్రాడ్‌కాస్టు చేస్తున్న విషయాన్నిగురించి వెంటనే చర్చించాలని నవ్యాబ్ గులామ్ భిక్ నైరాంగ్ ప్రతిపాదించిన అడ్జర్నమెంటు ప్రతిపాదనను కూడా అధ్యక్షుడు త్రోసిపుచ్చాడు.

ఇందుపై మిస్టర్ నైరాంగ్ ప్రసంగిస్తూ, తన ప్రతిపాదనను ఒక్క నిమిషం వాయిదావేయడం జరిగినా అది ప్రమాదకరం కాగలదని, ప్రతిరోజు ఒకే వార్తలపట్ల పక్షపాతంతో ఆలిండియా రేడియో బ్రాడ్‌కాస్టుచేయడమే ఇందుకు కారణమని అన్నాడు.

వార్తలను పక్షపాతంతో ఆలిండియా రేడియో బ్రాడ్‌కాస్టు చేస్తున్నదన్న ఆరోపణను ఖండిస్తూ, బ్రాడ్‌కాస్టింగ్ శాఖా సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సమాధానమిచ్చాడు.

ఒకవేళ ఆలిండియా రేడియో పక్షపాతంతో వ్యవహరిస్తున్నప్పటికీ, అది ఎప్పటినుంచి జరుగుతున్నదో ప్రతిపాదకుడు వివరించనేలేదని, ఇందుకై ఈ విషయాన్ని చర్చించవలసినంతటి అవసరం ఏమీ లేదని అన్నాడు

ఒకవేళ ప్రతిపాదకుడు పదిరోజులనుంచి లేక రెండు నెలలనుంచి పక్షపాతంతో ఆలిండియా రేడియో వార్తలను బ్రాడ్‌కాస్టుచేస్తూవుండడం నిజమే [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌక ధరలు — పూచిగలవి

కామధేను ట్రేడ్ మార్క్ స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్క్ సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్న మీదటే సరకులను కొనాలి.

వివరాలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE

మద్రాసులో నూతన వ్యాపార ప్రారంభోత్సవం

M. S. మాణిక్యం పిళ్లై

ఇనుము, పెయింట్ వ్యాపారస్థులు

28, వెంకటాచల ముదలి వీధి, మద్రాసు 3.

పైన తెలిపిన విలాసంలో 5-2-1947 మొదలు నూతన వ్యాపారం ప్రారంభిస్తున్నాము. ఇట్లు ఎల్లరి ఆదరాభిమానాలు కాంక్షించే

M. S. మాణిక్యం పిళ్లై (కోయంబుత్తూరు; మధుర)

ఎస్. కుప్పుస్వామి ముదలియార్

(Prop. S. Kuppusamy & Co.) మద్రాసు, బెంగుళూరు, బెజవాడ

[illegible] (నం: 1 నుండి 4) ఒకే ధర. 3 ఏండ్ల గ్యారంటీ సరకు కొద్దిగా వున్నది.



ఫాషన్‌లోపలి అధునాతనమైన రకాలు. దృఢమైన స్విస్ లివర్ మెకానిజం, జ్యూవెల్స్ కలవి. క్రోమియుము కేసు, మరియు 10 ఏళ్ల గ్యారంటీగల రోల్డ్ గోల్డ్ కేసులలో లభిస్తాయి. వెల:— నం. 1 [illegible] సుపీరియర్ రు 48/-, రోల్డుగోల్డు రు. 62/-. 15 జ్యువెల్సు క్వాలిటీ:— నం. 2 [illegible] సుపీరియర్ ప్లాస్టిక్ వాటర్‌ప్రూఫ్ బ్యాండ్‌తో రు. 75/-, రోల్డుగోల్డు రు 85/-, మరియు సుపీరియర్ రు. 98/-. నం. 5 లేడీ సైజ్:— రు 55/-, రోల్డుగోల్డు రు. 70/- మరియు 15 జ్యూవెల్స్ రు. 95/-. రోల్డు గోల్డు రు. 110/- పోస్టేజి ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.

YOUNG INDIA WATCH CO. (A|2) Post Box 6744, CALCUTTA.

జైహింద్! **గొప్ప ప్రకటన** జైహింద్!

ఆర్. శ్రీనివాసన్ (భాగవతార్ పిక్చర్స్)

"జైహింద్"

ప్రదర్శనాన్ని తమిళం, తెలుగు, అన్ని భాషలలోను ఇవ్వబోతున్నారు

నేతాజీ పాత్ర: రాజా చంగల్‌రాయన్

దర్శకత్వం: డి. ఎస్. కోట్నిస్ అండ్ కె. అరుణాచలం

కథ, డైలాగులు, స్క్రిప్టు: కె. అరుణాచలం

వివరాలకు: భాగవతార్ పిక్చర్స్ - [illegible] - కోయంబుత్తూరు - టెలిగ్రాం: "స్టార్స్"

వైబ్రో

(గర్భాశయ రోగ నివారిణి)

స్త్రీలకు ప్రతిమాసము బహిష్ఠ చక్కగా కాకపోవుటవలన కలుగు ఋతుశూల, అకాలబహిష్ఠ, ఋతురక్తము అధికముగాను, అల్పముగాను పోవుట, తెలుపు, ఎరుపు, మిశ్రమకుసుమ వ్యాధులు, బహిష్ఠ నిలిచిపోవుట మొదలగు సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. సీసా వెల రు. 2-8-0. అన్ని షాపులలోను దొరకును.

రు. 5,000 బహుమానం

"ఓటోజన్" (విటమిన్ టానిక్)ను సేవించిన మొదటి 24 గంటలలోపలనే [illegible] లలో ఆశ్చర్యకరంగా వీర్యశక్తి ఉత్సాహం హెచ్చుతుంది. దీనిమూలంగా శ్రీ పురుషులు, వారి అసలు వయసుకన్న 15 మొదలు 20 సంవత్సరాల తక్కువ వయసుకలవారివలె కనిపించడమేగాక, అట్టి యౌవనానందాన్ని అనుభవించగలుగుతారు. శక్తిహీనత, [illegible] క్షీణించడం, నరాలబలహీనత్వం తగ్గిపోతే, రక్తం చెడిపోవడం, చర్మబాధలు, మనోవ్యాకులత, నిద్రలేమి, మున్నగువాటిమూలంగా మీరు బాధపడుతున్నరో, ఓటోజన్ (టానిక్) మీకు ఆనందమయజీవనానికి ఆశాజ్యోతి కాగలుగుతుంది. ఇది ది మావెరి లేబరేటరీ [illegible], ఇంగ్లాండ్‌వారిచే కనిపెట్టబడినది; ప్రొఫెసర్ ఎ. వి. పార్కర్ పర్యవేక్షణకింద తయారుచేయబడినది. రమ్యమైన ముఖవర్చస్సు, శరీరదార్ఢ్యం, ఎముకబలం, [illegible] ఆరోగ్యంకు అనేక లక్షలమందికి ఇది వరప్రసాదమైనది. ఓటోజన్‌ను ఉపయోగించటం చేతనే మీ వ్యవహారంలో ఆకస్మాత్తుగా అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. మీ నేత్రాలలో కాంతి ప్రవేశిస్తాయి. తూనిక హెచ్చుతుంది, మీ బుగ్గలకు, పెదిమలకు లేత గులాబీ రంగు వస్తుంది. మీకు ఆకలి హెచ్చుతుంది. అప్పుడు ఎంత దుర్బలులైనా ప్రతిరోజూ ఒక పౌను లేక అంతకన్న ఎక్కువ వెన్నను సులభంగా జీర్ణంచేసుకోగల శక్తి ఏర్పడుతుంది. ఓటోజన్ సేవనవలనే ఫలితాలను చూచి, అనుభవజ్ఞులైన వైద్యులు, ప్రముఖ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపడ్డారు. 100 సంవత్సరాలు వయసుగలవారికి ఓటోజన్ తిరిగి యౌవనాన్ని చేకూర్చింది. మీరు ఒక్కచిక్కనుపోర్సులో, ఓటోజన్ మూలంగా మీ తూనిక ఒక వారంలోపున 3 మొదలు 10 పౌనులవరకు హెచ్చుతుంది. మీ శరీరానికికూడా [illegible] చేకూరుతుంది. చిన్నతనంలోవలె మీ శరీరం మృదువుగా, ఆకర్షణీయంగా, కోమలంగా తయారౌతుంది. కాబట్టి మీరు వెంటనే, ఓటోజన్‌ను సేవించడం ప్రారంభించి, యౌవనాన్ని, శరీరదార్ఢ్యాన్ని, బలాన్ని, ఆరోగ్యాన్ని ముఖసౌందర్యాన్ని కాపాడుకుంటూ 100 సంవత్సరాలు జీవించండి.

ఓటోజన్ అద్భుతమైన శక్తిప్రభావాలనుగురించి మాకు ఇప్పటివరకు చేరిన యోగ్యతాపత్రాలు యథార్థమైనవి కావని ఎవరైనా ఋజువుచేయగలిగితే, రు. 5000 బహుమానం ఇవ్వబడుతుంది. ఒక పెట్టె ఒకటికి రు. 6 మాత్రమే. ఉపయోగించవలసిన విధానాన్ని సూచించే పత్రంకూడా పెట్టెలోవుంటుంది. (పోస్టుఖర్చు, బంగి ఖర్చులు ప్రత్యేకం). ఆర్డర్ ఇచ్చేటప్పుడు మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులోనే విడివిడి అక్షరాలుగా వ్రాసివంపాలి. ఈ షరతును పాటించలేకపోయినా తగాదాలేదు.

ప్రసిద్ధ కెమిస్టుల అందరివద్ద, అన్నిస్టోర్లలోను అమ్మబడుతుంది.

షరా:— ఏ కారణంచేతనైనా మీ కెమిస్టు మీకు "ఓటోజన్"ను సంపాదించియివ్వలేకపోతే, మీరు నేరుగా ఇండియా ఆఫీసుకు ఈ క్రింది విలాసానికి వ్రాయవచ్చును.

THE OTOGEN DEPOT,

India Office: 87, Nicholson Road, LAHORE.

అజాద్ హింద్ ఫౌజు (జాతీయ సైన్యము)

రచయిత: కోటమర్తి చినరఘుపతి

ఇందు నేతాజీ జీవితము, అంతర్ధానం, ఆజాద్ హింద్ ఫౌజు నిర్మాణం, రాజ్యస్థాపన, ఇంఫాల్ యుద్ధం, కెప్టెన్ షా నవాజ్, సెహగల్, ధిల్లాన్, లక్ష్మి మున్నగువారి ఆత్మకథలు, విచారణ మున్నగు విషయాలతో ముద్రింపబడినది. వెల రు 1—0—0

జాతీయనాయకులు—(1 వ సంపుటము)

1. కాశీనాథుని నాగేశ్వరరావు. 2. డాక్టరు పట్టాభి. 3 అయ్యదేవర కాళేశ్వరరావు. 4. ఎలమర్తి జగన్నాథశాస్త్రి (170 పుటలు, గ్లేజు పేపరు). వెల రు 1—0—0

జాతీయనాయకులు—(2 వ సంపుటము)

1. టంగుటూరి ప్రకాశం పంతులు, 2 బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం, 3 దుగ్గిరాల గోపాలకృష్ణయ్య (178 పుటలు, గ్లేజు పేపరు) వెల రు 1—0—0

జవహర్‌లాల్ ఇందిరకు లేఖలు—రచయిత: జవహర్ పండితుడు. అనువాదకులు: కే. వి దీక్షితాచార్యులు, యం ఏ, బి ఇ డి, కట్లపల్లి నరసింగరావు

కాంగ్రెసునాయకుల జీవితములు—విడి పుస్తకాలు

1. మహాత్మాగాంధి, 2 కస్తూరిబా, 3 జవహర్‌లాల్, 4 బాబు రాజేంద్రప్రసాద్ 5 టాగూర్, 6 మౌలానా ఆజాద్, 7 జిన్నా, 8 ఆచార్య కృపాలని 9 టంగుటూరి ప్రకాశం వెల ప్రతి 1కి రు 0—8—0 పరాకీ నేతాజీ వెల రు 1—0—0

దొరకుచోటు: శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్ - రాజమండ్రి

ఖాదీ అభివృద్ధికి ప్రత్యేకశాఖ నిర్మాణం

లెజిస్లేటివ్‌కౌన్సిల్‌లో ప్రధాని ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 3—

ఈ నాటి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో, చెన్నరాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను ఒక్కొక్క ఫిర్కాలో ప్రభుత్వంవారు అమలు జరపదలచిన గ్రామాభివృద్ధి కార్యక్రమం వివరాలు సభ్యుల కందజేయబడ్తవని ప్రధాని ప్రకాశం గారు ఆర్. సూర్యనారాయణ రావుగారికి తెలిపారు.

ప్రభుత్వంవారొక ప్రత్యేక ఖాదీశాఖను, పారిశ్రామికశాఖను స్థాపించారని, వాటి వివరాలను కాలక్రమేణా వెల్లడిచేస్తారని మరొక ప్రశ్నకు సమాధానంగా ప్రధాని తెలియజేశారు.

ఫిర్కా పురోభివృద్ధి ఉద్యోగులు, జిల్లా కలెక్టర్ల అజమాయిషీలో పనిచేస్తారని మరొక సభ్యునికి ప్రత్యుత్తరమిస్తూ ప్రధాని అన్నారు.

రాయలసీమలో అభివృద్ధి కార్యక్రమాలను నడిపించుటకు రాయలసీమ ఆర్థికాభివృద్ధి సంఘాన్ని పునర్నిర్మాణం చేయుటకు ఒక కమీషనర్‌ను నియమించడం గురించి ప్రభుత్వంవారు యోచిస్తున్నారని ప్రధాని ఆర్. సూర్యనారాయణరావుగారికి తెలియజేశారు.

చేనేత పరిశ్రమకు గ్రాంటులు

శ్రీ. సూర్యనారాయణరావుగారికి వి. వి గిరి ఇలా తెలిపారు —

"చేనేత పరిశ్రమను ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వంవారిచ్చిన గ్రాంట్ ... మద్రాసు ప్రభుత్వం ... అందింది. ఈ సొమ్ము మద్రాసు చేనేత

(మిగతా 3 వ కాలంలో)

స్వయం సంపూర్ణ విధానం

ప్రత్యేకంగా ఎన్నుకొనబడిన కొన్ని కొన్ని ఫిర్కాలలో మద్రాసు కాంగ్రెస్ ప్రభుత్వంవారు అమలు జరపనున్న ప్రణాళిక వివరాలు

మద్రాసు, ఫిబ్రవరి 3—

కొన్ని ఫిర్కాలను ఏరుకుని, వాటి సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికై ఉద్దేశించబడిన మద్రాసు ప్రభుత్వంవారి గ్రామపునర్నిర్మాణ ప్రణాళిక వివరాలు నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుల కందజేయబడినవి. ఆహార వస్త్రాల విషయంలో ఆయా ఫిర్కాలలోని గ్రామాలను స్వయం పోషకాలుగా చెయ్యడమే ఈ ప్రణాళిక ప్రధానోద్దేశం.

వ్యవసాయదారులకు అవసరమైన అదనపు సౌకర్యాలనందజేసి, భూములలో ఇదివరకు పండుతున్న పంటకంటె అధికంగా పండించడానికి కవకాశాలు కల్పించడం, ఆయా ఫిర్కాల కనుగుణంగావుండే గృహపరిశ్రమలను పునరుద్ధరించి, వాని అభివృద్ధికి తోడ్పడడం ఈ ప్రణాళిక కార్యక్రమంలోని ప్రధానాంశాలు. ప్రస్తుతం సాగుతున్న గృహపరిశ్రమలను ఆధునిక పద్ధతులపై నడిపించడానికి, కొత్త పరిశ్రమల నభివృద్ధిపరచడానికి సహాయభూతంగా వుండేటందుకు ఈ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి ఇతర ప్రాంతాలకంటె ముందు లభించేటట్టు చెయ్యడానికి ప్రభుత్వం నిశ్చయించారు.

సహకార సంఘాలవంటి ప్రభుత్వామోదం పొందిన సంస్థలద్వారా ముడిపదార్థాలను సప్లయి చెయ్యడానికి, గృహపరిశ్రమల ఫలితంగా తయారైన వస్తువులను అమ్మించడానికి తగిన ప్రయత్నాలు చేయబడుతున్నవి.

ప్రస్తుతం లభ్యమౌతున్న వ్యవసాయపు పంటలను అభివృద్ధిపరచేనిమిత్తం ఈ ప్రత్యేక ఫిర్కాలకు అవసరమైన ఆహారపదార్థాలు, పశువుల మేత మొదలైన విషయాలనుగురించి ప్రత్యేకంగా పరిశీలించడానికి ఏర్పాట్లు చేయించాలని కూడా నిశ్చయించబడింది.

గ్రామీణుల అవసరాలనుగురించి విచారణ జరిపేనిమిత్తం ఒక ప్రశ్నావళి తయారుచేయబడింది. ఈ సమగ్రమైన ప్రశ్నావళిలో గ్రామ జీవనానికి సంబంధించిన అన్ని విషయాలు యిమడ్చబడివున్నవి. ఆయా ప్రాంతాలలో అవలంబించబడుతున్న వ్యవసాయపద్ధతులు, సాగుచేయబడడానికి యోగ్యమైన భూమిపరిమితి, గ్రామభూములలో వివిధ రకాలకు సంబంధించిన వివరాలు, నీటి పారుదల సదుపాయాలు, పశుసంపద పరిస్థితి మొదలైనవి విచారణీయాంశాలలో ముఖ్యమైనవి. గ్రామాలలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వీటికి సంబంధించిన సమస్యలు, వంటచెరకు, దీప సదుపాయాల పరిస్థితి, ప్రస్తుతం లభ్యమౌతున్న రాకపోక సాధనాలు, అమలులో వున్న గ్రామ పరిశ్రమలకు సంబంధించిన వివరాలు, గ్రామాలలో వ్యవసాయ ఫలసాయ విక్రయ సదుపాయాలు, నిరుద్యోగ సమస్య, సహకార పరపతి సంఘాలు, పంచాయతీ విధానాలు మొదలైన వానినిగురించి విచారణ సలపబడడానికికూడా ఈ ప్రశ్నావళి ఉద్దేశించబడింది.

ఈ ప్రశ్నావళిప్రతులు జిల్లా కలెక్టర్లకు, ఫిర్కా అభివృద్ధి ఉద్యోగులకు పంపించబడ్డాయి. ఈ విచారణ ఒకనెల రోజులలో పూర్తి అవుతుంది. విచారణవల్ల లభ్యమైన విచారాల ననుసరించి ప్రత్యేక కార్యక్రమాలు అమలుజరపబడతాయి.

గ్రామాభివృద్ధి కార్యక్రమంలో ఒక భాగమైన ప్రభుత్వ ఖాదీ విధానం వివరాలు ఇదివరకే ప్రచురించబడ్డాయి

వృత్తి-ద్యావిధానాన్ని ప్రోత్సహించడానికికూడా నిశ్చయించబడ్డది.

ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టేనిమిత్తం ఒక్క మద్రాసు తప్ప, తక్కిన జిల్లాలలోని ఫిర్కాలను ఎన్నికచేశారు. ఈ విధంగా విశాఖపట్టణం జిల్లాలో రెండు ఫిర్కాలలోను, విశాఖపట్టణం జిల్లా ఏజన్సీలో ఒక ఫిర్కాలోను, గోదావరి జిల్లా ఏజన్సీలో ఒక ఫిర్కాలోను మొట్టమొదట ఈ కార్యక్రమం ప్రారంభించబడుతున్నది.

ఒక్కొక్క ఫిర్కాకు ఒక్కొక్క డిప్యూటీ తహశీల్దారు హోదాగల ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్‌ను నియమించారు. కొన్ని గ్రామాలను కలిపి ఒక గ్రూపుగాచేసి, ఒక్కొక్క ఫిర్కాను నాలుగైదు ఇటువంటి గ్రూపులుగా విభజించారు.

ఈ గ్రూపులపై అధికారులుగా రివెన్యూ ఇన్‌స్పెక్టర్లవంటి గ్రామాభివృద్ధి ఉద్యోగులు, ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కులోబడి పనిచేస్తూ వుంటారు. వీరిక్రింద ఇంకా తక్కువతరగతి ఉద్యోగులుకూడా వుంటారు. వీరుకాక, కేవలం ఫిర్కాలలోని ఖాదీ, గృహపరిశ్రమల అభివృద్ధిని చూసే ఫిర్కా గృహపరిశ్రమోద్యోగుల నియామకానికి కూడా ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారు.

ప్రభుత్వం బెజవాడ, మద్రాసు నగరాలలో కూడా ఖాదీ, గృహపరిశ్రమాభివృద్ధికై ఒక ప్రణాళికను తయారుచేసి దానిని అమలుపరచే నిమిత్తం బెజవాడలో ఒక ఉద్యోగిని, మద్రాసులో ఇద్దరు ఉద్యోగులను నియమించడానికి నిశ్చయించారు.

(1 వ కాలం తరువాయి)

పారిశ్రామిక సహకార సంఘంవారికి ఏటేటా అందజేస్తున్నాం. మార్కెటింగ్ సౌకర్యాలను పెంపొందించుటకు, పరిశ్రమ అభివృద్ధికి ఈ గ్రాంటును వారు వినియోగిస్తున్నారు. 1947-48 సంవత్సరంనుంచి చేనేత పరిశ్రమకు గ్రాంటు మంజూరు చేయలేమని కేంద్ర ప్రభుత్వంవారు తెలియజేశారు. కాని, గ్రాంటు విరమించుటలు చేయరాదని వారిని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వారు సహాయంచేయడం విషయంకూడా ఆలోచిస్తున్నాం."

అంతట ప్రధాని లేచి, ఈ విషయం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పరస్పర అజ్మాయిషీలమీద ఆధారపడి ఉంటుందని అన్నారు.

బర్మాకు కూలీల ప్రయాణం

బర్మానుంచి వచ్చిన కాందిశీకులు తిరిగి వెళ్ళడం విషయంలో గుప్తపత్రాలు కలిగి, తమ స్వంత ఖర్చులమీద వెళ్ళగలిగినవారినే పంపుటకు అంగీకరించాలని, కాయకష్టంపడేకూలీలనువెవరైనా ప్రత్యేకంగా రమ్మంటేనేగాని పంపరాదని కేంద్ర ప్రభుత్వంవారు తెలియజేశారని శ్రీ గిరిగారు సమాధాన మిచ్చారు.

రాయలసీమ సహకార సంఘాలు

రాయలసీమ సహకారసంస్థల విచారణసంఘం వారి సిఫార్సులను ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారని అనంతపురం, కడపజిల్లాల కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు వెంటనే సహాయంచేయడం గురించి కూడా ఈ సిఫార్సులలో వున్నదని మంత్రి గిరిగారు సూర్యనారాయణరావుగారికి తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్ర ప్రాజెక్టు సందర్భంలో పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఇలా అన్నారు:- "తుంగ, లక్కవల్లి నదీ జలాలను వినియోగపరచడంగురించి మైసూరు ప్రభుత్వం వారు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంలో మైసూరు ప్రభుత్వానికి మద్రాసుప్రభుత్వానికి ఒకసమాధానం కుదిరింది. ఈ రెండు ప్రాజెక్టులవల్ల, తుంగభద్రా ప్రాజెక్టుకు యే అపకారం సంభవించదని మద్రాసు ప్రభుత్వంవారికి నమ్మకం కలిగింది. అనంతపురం జిల్లాలోని ధర్మవరం, బుక్కపట్నం చెరువులకు ఆధారమైన చిత్రావతి నదీ జలాన్ని రామసాగర మనే మరొక చెరువులోకి పెట్టాలని మైసూరు ప్రభుత్వంవారు యోచిస్తున్నట్లు మద్రాసు ప్రభుత్వం వారికి తెలియదు."

జమీందారీల రద్దు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ ప్రతిపాదనకు ఏకగ్రీవామోదం

మద్రాసు, ఫిబ్రవరి 3—

జమీందారీ విధానం రద్దు నిమిత్తం, జమీందారులకు నష్టపరిహారమివ్వడం నిమిత్తం ప్రభుత్వంవారు త్వరలో ఒక శాసనాన్ని చేయాలని సూచిస్తూ రెవిన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ తీర్మానాన్ని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

మిస్టర్ అహ్మద్ ఇబ్రహీం 1894 భూస్వామ్య దినదబ్బ ప్రాతిపదికపై నష్టపరిహారం ఇవ్వాలని సూచిస్తూ ప్రవేశపెట్టిన సవరణను సభవారు త్రోసివేశారు.

మిస్టర్ కె. టి. ఎం. అహ్మద్ ఇబ్రహీం (ముస్లింలీగ్) తమ సవరణను ప్రతివాదిస్తూ ఇలా అన్నారు: "జమీందారీలను రద్దుచేయడానికి తగిన కారణాన్ని మంత్రి నిరూపించలేకపోయారు. జమీందారులు రాజకుటుంబాలకు, ఉన్నత కుటుంబాలకు చెందినవారేగాని, కేవలం పన్నులువసూలు చేసే ఏజంట్లుకారు. కాబట్టి వంశ పారంపర్యంగా వస్తున్న హక్కులను భంగపరిచే ముందు, వారికి న్యాయంచేయడం చాలా ముఖ్యం."

శ్రీ ఎన్. రంగారెడ్డిగారు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, రైతులనే ఈ నష్టపరిహారాన్ని చెల్లించవలసిందని ఒత్తిడిచేయడం లేదన్నారు. ఈనాందదారులకు కూడా ఈ శాసనాన్ని వర్తింపజేయాలని ఆయన సూచించారు.

మిస్టర్ రాజాద్దీన్:- ప్రభుత్వంవారు ఎల్లప్పుడూ జమీందారులను పీడించి రైతుకు లాభంచేయాలని చూస్తున్నారు. జమీందారీ విధానాన్ని రద్దుచేయడం కన్నా, దానిలోని లోపాలను చక్కబరచడం మంచి దనుకుంటాను"

శ్రీ ఎం. నారాయణమీనన్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ఇలా అన్నారు: "జమీందారులు 1802 లో వసూలుచేసిన పన్నులలో తమవాటాగా ఎంత భాగాన్ని తాము తీసుకునేవారో, ఆ వాటాను బట్టి వారికి ఇవ్వవలసిన నష్టపరిహారం నిర్ణయించవచ్చును."

డాక్టర్ వి. కె. జాన్ ప్రసంగిస్తూ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి మంత్రి అవలంబించిన పద్ధతిని ప్రశంసించారు. బస్సు సర్వీసులను ప్రభుత్వపరం చేయడం, బట్టల మిల్లుల రద్దు విషయంలోకూడా ప్రభుత్వం ఇట్టి పద్ధతిని అవలంబించాలని సూచిస్తున్నాను. ఒక్క జమీందారులను, మధ్యవర్తులనేగాక, ఇతర భూస్వాములనుకూడా తొలగించడానికి ఒక శాసనం అవసరమనే నా అభిప్రాయం.

"రైతులు స్వతంత్రులవడానికై అన్యువిటీ ఫండ్ విధానాన్ని సూచిస్తున్నాను. దీనిప్రకారం రైతు ఒక నిర్ణీతకాలంలో భూమిపై హక్కును జమీందారులనుంచి, మధ్యవర్తులనుంచి కొనగలుగుతారు. ఈ సందర్భంలో భూస్వామికి రైతు ఒకబాండు వ్రాసి ఇస్తారు. దానికి సహకార సంఘాలు పూచీపడుతాయి. దానిపై నూటికి రు. 5 చొప్పున వడ్డీ ఏర్పాటు కూడా వుండవచ్చు. రైతు ప్రస్తుతం భూస్వామికి ఇస్తున్న శిస్తునే ఇకముందుకూడా ఇచ్చుకుంటూ కాలక్రమంలో ఆ భూమికి తనే యజమాని కావచ్చు. ఈ పద్ధతి జమీందారులకు, రైతులకు, దేశానికికూడా లాభకరం, అంతేకాక, ఈ పద్ధతిమూలంగా కమ్యూనిస్టుల జోక్యాన్ని ప్రతిఘటించవచ్చు"

"శ్రీ ఎ. గోవిందాచారిగారు తీర్మానాన్ని బలపరుస్తూ, దానిని సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామనాథన్ చెట్టియార్ కూడా ఈ తీర్మానాన్ని బలపరిచారు.

శ్రీ డి. కృష్ణమూర్తిగారు ప్రసంగిస్తూ, నష్టపరిహారాన్ని నిర్ణయించడం సందర్భంలో ప్రభుత్వం చాలా జాగ్రత్తపడా లన్నారు

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు: "జమీందారులను కేవలం పన్నులు వసూలు చేయడానికే ప్రభుత్వం నియమించివున్నారు కాబట్టి, జమీందారులకు నష్టపరిహారం అసలు ఇవ్వ నవసరం లేదనే నా అభిప్రాయం. కొందరు సభ్యులు సూచించిన ప్రకారం భూస్వాధీనపట్ట ప్రాతిపదికపై జమీందారులకు నష్టపరిహారం ఇవ్వదలచుకుంటే, ఏ ప్రభుత్వం ఒక్కరోజైనా ఆగలేదు.

ఈ విషయమై ఆలోచించడానికి నమస్తులతో నిష్పక్షపాతయుక్తమైన ఒక సంఘాన్ని నియమించాలని సూచిస్తున్నాను."

మిస్టర్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ ప్రసంగిస్తూ ఆఫ్ఘనిస్థాన్‌లో వెనుకటి రాజు అమానుల్లా పతనాన్ని ఉదాహరించారు. ప్రభుత్వంవారు త్వరపడి అనాలోచితంగా సంస్కరణలను ప్రవేశపెట్టడంలోగల ప్రమాదాన్ని గురించి ఆయన హెచ్చరించారు. అమానుల్లా పద్ధతులను అనుసరించేవారికి అమానుల్లాకు పట్టినగతే పడుతుందన్నారు." (నవ్వు).

శ్రీ కరంత్ జవాబు

రెవెన్యూమంత్రి శ్రీ కె. ఆర్. కరంత్‌గారు సభ్యుల విమర్శలకు జవాబిస్తూ ఇలా అన్నారు:

"రైతులు విత్తనాలు జల్లడంమొదలు పంటలు కోసేవరకు ప్రతిదశలోను వారికి జమీందారీవిధానంమూలంగా అనేక ఇబ్బందులు కలుగుతూ, ఆనందమనేది శూన్యమై వారి జీవితం దుఃఖభాజనం ఔతున్నది. ఈ విధానం వలన ఏకొద్దిమందికో మేలు జరిగినప్పటికీ, మొత్తంమీద దీనిమూలంగా కలిగిన కీడే విశేషంగా వుంది. ఎక్కడో కొందరు జమీందారులు ఒక ఆసుపత్రిని స్థాపించారంటే అందులో విశేష మేమిలేదు. ఇలాటి స్వల్ప సదుపాయాలను పురస్కరించుకుని జమీందారీ విధానాన్ని రద్దు చేయకూడదంటే, బ్రిటిష్‌వారు మనకు తంతి, తపాలా, రైల్వే సదుపాయాలు చేశారు కాబట్టి వారు మనకు అనంద శాశ్వతం పరిపాలకులై వుండవలసిందేగాని, వారు ఇండియాను వదలిపెట్టకూడదని వాదించిన ట్లౌతుంది.

"ఇక జమీందారుల దృక్పథం ఈ విషయంలో ఎలావుందో చూడండి. పదిసంవత్సరాల అనంతరం పరిస్థితి మరీ విషమించినప్పుడు, దొరికేది ఏమీవుండదు కాబట్టి, వెంటనే ఏదో నష్టపరిహారం ఇచ్చి, ఈ వ్యవహారాన్ని పరిష్కారం చేయడమే ఉత్తమమని జమీందారులు నాతో అన్నారు. ఈ సంగతినే వారు వెనుకటి అడ్వయిజర్ల ప్రభుత్వానికికూడా తెలియజేశారు.

ఈ పరిస్థితిలో ముమ్ముందు మరొక ప్రభుత్వంచే వెళ్ళగొట్టబడడంకన్న, జమీందారులు ప్రస్తుతం లభించే నష్టపరిహారంతో సంతృప్తిచెందడం శ్రేయస్కరం.

"ఇక నష్టపరిహారం చెల్లింపువిషయంలో ఆలోచించవలసిన అంశాలు ఇవి: ప్రభుత్వానికి రు 47 లక్షలు పేష్కష్ చెల్లించవలసివుండగా, జమీందారులు 1802 లో దాదాపు రు 71 లక్షలు శిస్తులు వసూలుచేశారు. అదే నేటికి రు. 206 లక్షలకు పెరిగింది. కాని, పేష్కష్ మట్టుకు మారలేదు. ఈ పరిస్థితిలో వారికి న్యాయదృష్ట్యా, లేక నైతికదృష్ట్యా, తగినంత నష్టపరిహారం చెల్లించడంలోని ఔదార్యాన్ని సభ్యులు గుర్తించుకోవచ్చు.

"అంతేకాదు, జమీందారుల అశ్రద్ధమూలంగా కాల్వలు, చెరువులు మున్నగువాటికి సంభవించిన నష్టం ఎంతో ప్రస్తుతం సులభంగా అంచనా వేయలేము. జమీందారులు వసూలుచేసిన హెచ్చు పన్నులను, కాల్వలు, చెరువులు మరమ్మతు చేయకపోడంమూలంగా కలిగిన నష్టాలను దృష్టిలో వుంచుకొని నిర్ణయించవలెనంటే, జమీందారులే విశేషంగా ఎంతో సొమ్మును ప్రభుత్వానికి ముదరా ఇవ్వవలసి వస్తుంది. అట్టి మొత్తాన్ని వారెన్నటికీ వాపస్ చేయలేరు.

"ఈ విషయంలో ఇప్పటికే ఎంతో కాలవిలంబన జరిగిందని పలువురు ఫిర్యాదుచేసివున్నారు. కాబట్టి, ఈ సందర్భంలో నిష్పక్షపాతయుక్తమైన సంఘాన్నిగాని, నిపుణుల సంఘాన్నిగాని నియమించాలన్న సూచనను ఆమోదించలేము. ఇదివరకే ఈ విషయమై అడ్వయిజర్ల ప్రభుత్వంతో సహా వెనుకటి ప్రభుత్వాలు ఉపయుక్తమైన అనేక అంశాలను సేకరించి వున్నవి.

"అడ్వయిజర్ల ప్రభుత్వంవారు మరొక దృక్పథంతో జమీందారీల రద్దుకు ఒక ప్రణాళికను తయారుచేశారు. కాని, ప్రస్తుతం మనం మన ఉద్దేశాలకు అనుగుణమైన ప్రణాళికను సిద్ధపరచవలసివున్నది. కాబట్టి ఈ విషయాలను అన్నిటినీ దృష్టిలో వుంచుకుని, సాధ్యమైనంత త్వరలో ఒక శాసనాన్ని ప్రవేశపెట్టదలచినాము.

"ఈనాందారీల రద్దు సమస్యవిషయంలో దీనిని గురించి ప్రత్యేకంగా పరిశీలించాలని ఎస్టేట్ ల్యాండ్ చట్ట విచారణ సంఘంవారే సూచించివున్నారు. అందువలన, ప్రభుత్వంవారు ఈ విషయమై ప్రత్యేకంగా ఆలోచించనున్నారు. దానికై పూర్వసన్నాహాలు ఇదివరకే జరిగాయి. ఈనాములలో అనేక రకాలున్నట్లు ప్రభుత్వానికి తెలుసు. కొన్ని రకాల ఈనాము భూములు అయిదారు ఎకరాల వైశాల్యం మాత్రం కలిగి వున్నాయి.

"ఈ జమీందారీ విధానం మూలంగా ఈ దేశంలోని రైతులు కష్టనష్టాలకు పాలై, సుఖంలేక ఎంతో బాధపడుతున్నారు. కాబట్టి, ఈ విధానాన్ని కాలవిలంబన లేకుండా అంతమొందించాలి. దీనికై ప్రభుత్వంవారు అతి జాగ్రత్తగా శాసనాన్ని తయారుచేస్తారు.

"ఈసందర్భంలో ప్రభుత్వానికి కోహనమొనగదానికై సభవారు ఈ తీర్మానాన్ని బలపరచాలని కోరుతున్నాను"

అంతట వోటింగులో మిస్టర్ కె. టి. ఎం. అహ్మద్ ఇబ్రహీంగారి తీర్మానం వీగిపోయింది. తరవాత శ్రీ కరంత్‌గారి తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు

తరవాత మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు సిటీపోలీసు, జిల్లాపోలీసు చట్టసవరణ బిల్లులు మద్రాసు హైకోర్టు (అజమాయిషీ) బిల్లును, సిటీ మునిసిపాలిటీ చట్టసవరణ బిల్లును ప్యాసు చేశారు.

తరవాత మద్రాసు కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 5 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా పడింది.

తాడేపల్లిగూడెంతాలూకా భూమి తనఖాబ్యాంకుసభ్యుల సమావేశం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 2—

తాడేపల్లిగూడెంలో నేడు జరిగిన భూమి తనఖా బ్యాంకు సభ్యుల సమావేశానికి శ్రీ రత్నసభాపతి మొదలియార్ హాజరైనారు. ఇప్పుడు తాడేపల్లిగూడెంలో వున్న బ్యాంకు నియమయోగ్యంగా వున్నందువల్ల, కొత్తబ్యాంకును స్థాపించడానికి, ఉపయోగించినంతవరకు పాతబ్యాంకును కూడా కొత్తబ్యాంకువారి అధికారం క్రింద పనిచేయించడానికి తీర్మానం చేయబడినది.

రివైజ్‌డ్ స్కేల్ జీతాలపట్ల పోలీసువారి అసమ్మతి

ఏలూరు, ఫిబ్రవరి 3—

పోలీసువారి జీతాలనుగురించి ప్రభుత్వంవారు ఇటీవల చేసిన ప్రకటనవల్ల అసమ్మతిని తెలుపుతూ, ఏలూరు రిజర్వుపోలీసువారు గత 1 వ తేదీని జీతాలను తీసుకోడం మానివేశారు.

బిజినెస్ పేజీ

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 4—

	రు.అ.పై.
సవరం చిల్లరధర	68.10.0
పొట్లా బంగారం	107. 4.0
మూసా బంగారం	106. 4.0
వెండి వందతులాలు	158. 0.0
వెండి తులం	1.10.0

పంచదార

8½ మణుగు "దోహాద్"	రూ 58-11-6
8½ మణుగు "శగోరీ"	రూ 64- 9-0

వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెపిన్ నరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

కొబ్బరినూనె

86 పౌనుల డబ్బా వ్యాపారంలేదు

ఆముదం

బారువ 295-0-0

న్యూయార్క్ పత్తి [మార్చి]

ఫిబ్రవరి 3—

నేటి ఓపెనింగు	32 22
నేటి క్లోజింగు	31.69

1947 వ్యయనామ సంవత్సర మాఘ శుద్ధ పౌర్ణమి బుధవారం ఫిబ్రవరి 5-వ తేదీ

పౌర్ణమి రాత్రి 9-15 గంటలవరకు
పుష్యమి నక్షత్రం ప॥ 10-39 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 10.44 నుంచి 12-15 గం॥వరకు

కొబ్బరినూనె ధరల నిర్ణయం

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 3—

కొబ్బరికాయలు, కొబ్బరినూనె ధరల సందర్భంలో మద్రాసు ప్రభుత్వం వారు ఈ క్రింది విధంగా ప్రకటించారు:—

మద్రాసు రేవుదగ్గర కొబ్బరి గరిష్ఠధర టన్ను ఒకటికి రూ. 936/- గాను కొబ్బరినూనె టన్ను ఒకటికి రూ. 884/- గాను, కొచ్చిన్ రేవుదగ్గర కొబ్బరి రూ. 1456, నూనె రూ. 1390 గాను కేంద్రప్రభుత్వంవారు నిర్ణయించారు. ఈ ధరల నిర్ణయాన్ననుసరించి మద్రాసు ప్రభుత్వంవారు కొబ్బరికాయలు కొబ్బరి, కొబ్బరినూనెల గరిష్ఠ ధరలను ఈ క్రింది విధంగా నిర్ణయించారు:—

కొబ్బరికాయ — వెయ్యి ఒకటికి. రూ 170/-, కాయ ఒకటికి మూడు అణాలు,

కొబ్బరి:— మణుగు ఒకటికి టోకుధర 34—6—2, చిల్లరధరం 120 తులాల వీశకు రూ. 1—6—5.

కొబ్బరినూనె:— 35 పౌనుల డబ్బా (డబ్బాతోసహా) టోకు ధర రూ 26—2—3.

చిల్లరధర, వీశ ఒకటికి రూ॥ 2.7.0 అమ్మకం పన్ను ఈ ధరలకు చేర్చబడలేదు (ఈ ధరలు మలబారు, దక్షిణ కనరా జిల్లాలకు వర్తించవు)

కొబ్బరికాయలు, కొబ్బరి, కొబ్బరినూనె ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయుటకు జిల్లా కలెక్టరుగాని, సివిల్ సప్లయిస్ కమీషనర్‌గాని అనుమతి ఈయవలెను.

సబ్బులు, తలనూనెలు తయారుచేసేవారు మరి యితర పారిశ్రామికులు జిల్లా పారిశ్రామికోద్యోగులద్వారా మలబారు కలెక్టరుకు దరఖాస్తు పెట్టవలెను.

విశాఖ జిల్లా యానాం రైతుల మహాసభ

టెక్కలి, ఫిబ్రవరి 1—

తెంబూరులో నిన్న సాయంత్రం ఉత్తరవిశాఖ జిల్లా యానాం రైతుల మహాసభ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు, శ్రీ పి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ గౌతు లచ్చన్నగారు సభను ప్రారంభించారు. శ్రీ కె. ఎస్. తిలక్‌గారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు. జమీందారీ బిల్లుతోపాటు, యానాం బిల్లును గురించికూడా ప్రభుత్వంవారు ఆలోచించాలనీ, కొండజాతులవారికి, హరిజనులకు, బంజరు భూములను వ్యవసాయానికై యివ్వాలనీ, ఉత్తరవిశాఖ జిల్లాను శ్రీకాకుళం జిల్లాయని వ్యవహరించాలనీ తీర్మానాలు చేయబడినవి

పర్లాకిమిడి కాలేజి విద్యార్థుల సమ్మె

కటకంలో జరిగిన విద్యార్థుల అరెస్టులకు అసమ్మతిని తెలుపుతూ, పర్లాకిమిడి కాలేజి విద్యార్థులు నిన్న సమ్మె చేశారు.

చిన్నవస్తువునుండి ఎక్కువ ఉపయోగమును పొందుట

A. C. 93 TG



సమస్య— తొమ్మిది అగ్గిపుల్లలతో 5 ముక్కోణములను ఏర్పరచుడు.

జవాబు:— అగ్గిపుల్లలను పటములో తెలుపబడినట్లు ఏర్పరచుడు. గీతగీచిన పుల్లలచే ఐదవ ముక్కోణము కలుగును.



ప్రస్తుతమందు ధరలనుబట్టి, ఆహారము, బట్టలు, విద్య విషయములలో ఏదో ఒక పద్ధతి ప్రకారము కాకుండ ఇష్టమువచ్చినట్లు ఖర్చుపెట్టుట మానుకొనుగా కొద్ది ధనమునుండి ఎక్కువ లాభమునుపొందుట సాధ్యము కాదు. కుటుంబ ఆదాయవ్యయములను తారుమారుచేయు అవసర సందర్భములకు గాను ముందుగా ఎంగును ఏర్పాటు చేసికొనకూడదు? పట్టుదలతోను, క్రమముగాను దాచుకొన్నయెడల మీకు ఎప్పుడును కొంత నిలువధనము ఉండగలదు. ఈ దాచుకొన్న సెకముతో నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను, స్టాంపులనుకొనుట ఉత్తమమైన పెట్టుబడిమార్గము.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

వీటివలన కలుగు ముఖ్యమైన లాభములు ఏవనగా:—

1. మీరు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1000 లేక 5000 రూపాయలకు కొనవచ్చును.

2. ఒక కుటుంబములోని ప్రతి మనిషియు (ఈడు వచ్చిన మనిషి లేక మైనరు) 5,000 రూపాయల వరకు కొనవచ్చును. ఇద్దరు కలిసి 10,000 రూపాయల వరకు కొనవచ్చును.

3. 12 సంవత్సరములలో వీటి విలువ 100 కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ, రూ 1-8-0 లు అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డీ.

4. వచ్చే వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్టనవసరములేదు.

5. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని రొక్కముకకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో 18 మాసములు దాటిన చాలును)

6. కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. ఇట్లు కొనగా కొనగా, స్టాంపుల మొత్తము 5 రూపాయలైనపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.

7. సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజెంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యూరోలలోగాని దొరకును.

మీ సేవింగ్సు గ్రూపులో మీరు ఇప్పుడే చేరండి!



ఇత్తడి వస్తువులు తళతళ మెరవడానికి

ఏజెంట్లు: పారీ అండ్ కంపెనీ, లిమిటెడ్, మద్రాసు.

వెన్నునొప్పి 3 గంటలలో తగ్గిపోతుంది

మీకు వెన్నులోగాని, పక్కలలోగాని, సూదిగుచ్చినట్లు పోట్లు బాధగాని వున్నచో, మామూలు ఔషధాలు పుచ్చుకోడం మూలంగా ఆ బాధలు నివారణకావు. ఎందుకంటె మీరు మూత్రపిండాలలోని క్రిములను సంహరించాలి. మూత్రపిండాలు సక్రమంగా పనిచేయడానికి ఇతర చిహ్నాలు ఇవి, మూత్రం స్వల్పంగా, తరుచు మంటతో రావడం, రాత్రులలో నిద్రలేమి, కాళ్లపీకులు, నడ్డినొప్పి, నరబలహీనత, తలనొప్పి, మాంద్యం, కళ్లలో మచ్చలు, కీళ్లవాతం, ఆకలిశక్తి మందగించడం, శీలమండలు ఉబ్బడం, మొదలగునవి.... సిస్టెక్స్ (CYSTEX) అనబడు మూలకారణాన్నే తొలగించి ఈ వ్యాధులను నివారిస్తుంది. దీని గుణం 24 గంటలలో కనిపిస్తుంది. బాధలన్నీ పూర్తిగా 3 వారాలలో పోతాయి. వ్యాధినివారణకానిచో ఖాళీ పాకెట్ వాపసుపొందే పూచీపై ఏ కెమిస్టునుండి ఐనా సిస్టెక్స్ (CYSTEX) సంపాదించి వెంటనే వాడి చూడండి. 24 గంటలలో గుణం కనిపిస్తుంది; వారంరోజులలో వ్యాధి పూర్తిగా నివారింపబడుతుంది. ఈ పూచీ మీకు సంరక్షణ కలుగజేస్తుంది. ప్రస్తుతం 3 సైజులలో లభిస్తుంది.

Cystex సిస్టెక్స్ — మూత్రపిండాలకు, బొవ్వులకు సంబంధించిన బాధా నివారణకు.

Ad No BD 16/5

సుభాషిత రత్నాకరము

ఇందు వేలకొలది సుభాషితములు, న్యాయములు, తెలుగు సామెతలు హితోపదేశములు సవివరముగ కూర్చబడిన 200 పుటల గ్రంథము. 1 అణాను సరిగా వ్రాయుడు పోస్టేజితో రు 1-8 వలయువారు విద్వాన్ ముసునూరి వెంకటశాస్త్రి శ్రీ వెంకటేశ్వర బుద్ధుభవనము, రాజమండ్రి

MISSED MENSES
Restored at any stage by using KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. Special Rs. 5/- & Extra-Special Rs. (V.P As. 12).
Mrs. P. DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

"జన్మనిగ్రహం" సుఖజాత్య నివారణకు నిగ్రహానికి అమోఘమైన కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. ... వాడుచున్నారు. ప్రింటోసుగు 1-8 రు. 2-... పురుషులకు 6 గట. పెట్టె రు. 4-0-0 ... ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు, ...

కావలెను

చౌకరకం సిగరెట్లు, అగ్గిపెట్టెలు, సబ్బులు, తలనూనెలు అమ్మడానికి ఏజెంట్లు కావలెను. షరతులకు, సాంపిళ్లకు ఉచితంగా యిచ్చే 1947 క్యాలెండరుకు వ్రాయండి:
FEDERAL INDUSTRIES, No 330, LAHORE.

గర్భ సంరోధక చికిత్సాలయము

కోయంబత్తూరు

స్త్రీలను శిశువులను కను సుఖంతములుగ కావించు ... ఉపాయములగురించి తెలుసుకోగోరువారికి ... యివ్వబడును. అన్ని వ్యాధులకు ప్రత్యేకోపచారము కలదు.

కావలెను

సక్రమంగా పనిచేస్తున్న టూరింగ్ సినిమా పూర్తిసెట్ కావలెను. ఈక్రింది విలాసానికి వ్రాయండి. హెచ్. హనుమంతప్ప, మర్చెంట్, హరిహర్.

కుష్ఠు ★ బొల్లి

సగ్గెరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఉడెగోళం పశువుల జాత్ర

రాయదుర్గం తాలూకా ఉడెగోళం సమీపమున నుండు శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయమువద్ద మహాశివరాత్రి రథోత్సవము. జాత్ర 19.2.47 నుండి 25.2.47 వరకు వైభవముగా జరుగును. పశువుల పోటీలో గెలుపొందినవారికి బహుమతు లివ్వబడును. అంగళ్లు పెట్టగోరువారు 12.2.47 లోపుగా రాయదుర్గం తహశీల్‌దారు వారికి రూ 25/- అర్జన్నుతో సహ అర్జీ పంపవలెను.

రాయదుర్గం, 29.1.47. తిప్పేస్వామప్ప, పర్యాధికారి.

వి. ఎ. నిలయంవారి "లుకోరియాక్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.

80 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0 ప్యాకింగు, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడుపేట - - మచిలీపట్టం
అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 31
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
6-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 306266

ఫ్రాన్సు సైనిక పతకం: స్వీకృతికి స్టాలిన్ వైముఖ్యం

పారిస్, ఫిబ్రవరి 4—

సైనికుని గౌరవించడానికి తా నివ్వగలిగిన ఉత్తమోత్తమ పతకాన్ని ఫ్రాన్సు యివ్వగోరగా, దాన్ని పుచ్చుకొనడానికి స్టాలిన్ ఒప్పుకోలేదు.

జపానువారికి మరణ దండన

రాబాల్‌లో అయిదుమందికి

టోకియో, ఫిబ్రవరి 5—

యుద్ధకాలంలో నైరృతి పసిఫిక్ దేశాలలో హత్యలు చేసిన నేరానికి నేడు న్యూగినీలోని రాబాల్‌లో అయిదుగురు జపానువారు ఉరితీయబడ్డారని జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది.

ప్రజాపరిషత్తు విచ్ఛిత్తికి యత్నిస్తున్న జిన్నాకు వైఫల్యం తథ్యం

అమాత్య ప్రణాళికకు స్వస్తిచెప్పే ఉద్దేశం బ్రిటన్‌కు లేదట

ముస్లింలీగ్ విధానం మార్చుకొనకపోతే, దాని ప్రతినిధులు తాత్కాలిక ప్రభుత్వంనుంచి తప్పుకొనవలసిందేనట

ప్రజాపరిషత్తుతో రాయబారాలను ప్రారంభించవలసిందిగా సంస్థానాధీశులకు ఆదేశం

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 4—

ప్రజాపరిషత్తును భగ్నపరచాలనే ముస్లిం లీగ్ వేసిన కడపటిపాచిక పారబోదని వైట్‌హాల్‌తో సాన్నిహిత్యంగల వర్గాలద్వారా నాకు తెలియవచ్చింది. ప్రజాపరిషత్తుకు జరిగిన ఎన్నికలనుగాని, ప్రజాపరిషత్తును గాని బ్రిటిష్ ప్రభుత్వం రద్దుచేసి, అవి చట్టవిరుద్ధమైనవని ప్రకటించగలదనే ప్రశ్నేలేదు. ప్రజాపరిషత్తు కార్యక్రమమేమి, నిర్ణయాలేమి చెల్లనేరవనే ప్రశ్నకూడా లేనేలేదు.

లీగ్ తీర్మానంవల్ల ముఖ్యంగా కలిగిన ఫలితం ఇక్కడివారికి ఆగ్రహం కలిగించడమే. ఇక్కడి రాజకీయ వేత్తలు అడుగుతున్నదిది: "మూడునెలలక్రిందట ముస్లిం లీగ్ తనకు చిత్తశుద్ధి కలదన్నట్లు నటనచెయ్యడానికి బదులు ఈ నిర్ణయాన్నే ఎందుకు ప్రకటించలేకపోయింది?"

భారత సమస్యా పరిష్కారంలో ఇకమీద విలంబన జరగడానికిగాని, ప్రతిష్టంభనలు యేర్పడడానికిగాని బ్రిటిష్ ప్రభుత్వం సమ్మతించదు. కనుక, అమాత్య ప్రణాళికప్రకారం జరగవలసిందేనని భావించబడుతున్నది.

ఆలిండియా కాంగ్రెస్‌కమిటీ డిసెంబర్ 6 వ తేదీ ప్రకటనలోని కొన్ని "షరాలు" బ్రిటిష్ ప్రభుత్వానికి అసంతృప్తి కలిగిస్తున్నప్పటికీ, మొత్తంమీద కాంగ్రెస్‌తీర్మానం సంతృప్తికరంగావున్నదని ప్రభుత్వం భావిస్తున్నది.

అమాత్య ప్రణాళికలోని కీలకసూత్రాలలో వొకటి రాష్ట్రీయ స్వపరిపాలనకు చెందినదనీ, అందుచేత కాంగ్రెస్ తీర్మానంలోని "షరాలు" అమాత్యప్రకటన ఆశయానికి అడ్డుతగలడంలేదనీ ఇక్కడ భావించబడుతున్నది.

నరేంద్రులుకూడా తమ పరిమితి లోపలవుంటే ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో చర్చలు ప్రారంభించితీరాలనిఇక్కడ భావిస్తున్నారు. వారు చర్చలు ప్రారంభించాలంటూ వైట్ హాల్ నుంచి త్వరలో వారికి సలహాలు పంపబడగలవని కూడా తెలుస్తున్నది.

ఈసారి ప్రజాపరిషత్తు సమావేశమైనప్పుడు సంస్థానాల ప్రతినిధులు హాజరు కాగలరు.

ముస్లిం లీగ్ తన నిర్ణయాన్ని మార్చుకొనకపోతే, తాత్కాలిక ప్రభుత్వంనుంచి అది రాజీనామా చెయ్యాలని బ్రిటిష్ ప్రభుత్వం చెప్పక తప్పదని అంటున్నారు. అయితే, బ్రిటిష్‌ప్రభుత్వం లీగ్‌ను యీ విధంగా ఆదేశించడం అది కాంగ్రెస్‌తో సహకరించడానికి నిరాకరిస్తున్నందున కాదు పోతే, లీగ్‌ను కించపరచాలనీ కాదు; దానిని ప్రతిఘటించాలనీ కాదు కాని, తాత్కాలిక ప్రభుత్వంలో ఏదో వొక విధమైన సంఘీభావం కుదరనిదే ప్రభుత్వ పరిపాలన విచ్ఛిన్నం కాగలదేమో ననే భయంతోమాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం లీగ్‌కు పైవిధంగా ఉత్తరువు పంపగలదు.

తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లిం లీగ్ ప్రవేశంతో వివిధ మతాల ప్రయోజనాల రక్షణకోసమై ప్రభుత్వం యేర్పడినట్లయిందనీ, దానితో ప్రభుత్వ పరిపాలన కొనసాగడానికి అనేకవిధాల ఆటంకాలు కలుగుతున్నవనీ అంటున్నారు.

లీగ్‌మంత్రులు తాత్కాలిక ప్రభుత్వంలో చేరినప్పటినుంచికూడా, ప్రధాన సమస్యలపై నిర్ణయాలు ఎప్పటికప్పుడు వాయిదావెయ్యబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ వర్గాలవారు ఎవరికి వారే యమునాతీరే అవుతున్నారు. ఈ విధంగా

"రహస్య నిర్ణయాలు ఏవీ జరగలేదు"

ప్రజాపరిషత్తు విషయంలో ఆరోపణలపై ఖండన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 4—

[illegible]షత్తు సెక్రటేరియట్ నుంచి ఈ క్రింది [illegible]బడింది:

[illegible] వ్యవహారాలను గురించి అఖిల [illegible]లీగ్ వర్కింగ్‌కమిటీ సభ్యులు [illegible]లో ఒక తీర్మానంచేస్తూ దానిలో [illegible]: "ప్రజాపరిషత్తు ఒక కార్యా[illegible] సంఘాన్ని, ఇంకా అనేక సంఘా[illegible]చింది. కొన్ని నిర్ణయాలు అతి [illegible]గాయి గనక, అవి ఎట్టి తీర్మా[illegible] ఏ విషయాలను గురించి నిర్ణ[illegible]కోడం చాలా కష్టం."

[illegible] లీగ్ చేసిన ఆరోపణ సందర్భంలో [illegible]మూలంగా ఈక్రింది సంగతులు [illegible]: ప్రజాపరిషత్తు రహస్యంగా [illegible] పుండలేదు. అది రహ[illegible] స్యానుచేయలేదు. రెండు [illegible] పక్షులందరూ ఒక కమిటీగా [illegible]గా కార్యక్రమ నియమావళిని ప్రజాపరిషత్తు బడ్జెట్టునుగురించి చర్చించు[illegible] ఈ రెండు విషయాల సందర్భంలో స్వేచ్ఛగాచర్చించుకోడం అవసరంకాబట్టి [illegible]త్తం ఇట్టివిధానం అవలంబించ[illegible] పై సభ్యులు బహిరంగసమావేశాలు [illegible] వాటిగురించి నిర్ణయించుకున్నారు. [illegible] సమావేశాలలో మరే అంశాన్నిగురించీ [illegible] జరగలేదు; మరే నిర్ణయం జరగలేదు."

బీహారు రాష్ట్రంలో [illegible]పదివేల హిందువులచే [illegible]మత స్వీకరణ

పాట్నా, ఫిబ్రవరి 4—

గత మూడుమాసాలలోను సుమారు 10,000 [illegible] బీహార్ హిందువులు శిక్కుమతంలో చేరా[illegible] తెలుస్తున్నది. ఒక్క పాట్నా జిల్లాలోనే [illegible]మారు 2,000 మంది హిందువులు ఈ మతంలో [illegible]రారు. పాట్నాలో నలుగురు ముస్లి[illegible] శిక్కు మతంలో చేరారు.

శిక్కుమతంలో ఒక్కసారిగా ఇంత మందిని [illegible]చ్చుకోవడం బీహార్‌లో ఈ మధ్య ఎప్పుడూ [illegible] పుండలేదు. అన్యమత స్వీకరణంచేసిన ఈ [illegible]ందువులలో అధికసంఖ్యాకులు క్రింది వర్గాలకు [illegible]ందిన పేదవారే అయినప్పటికీ వారిలో సవర్ణ [illegible]ందువులుకూడా అధికంగా లేకపోలేదు.

ముస్లిం లీగ్ వైఖరిపట్ల లార్డ్ వేవెల్ ఆందోళన

కరాచీ తీర్మానం విషయమై నెహ్రూతో చర్చ

తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్ ప్రతినిధులను తొలగిస్తే శాసన ధిక్కారణ సాగుతుందా?

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 4—

ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ కరాచీ తీర్మానం మూలంగా ఏర్పడిన పరిస్థితినిగురించి ఇప్పటికే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్ పక్షనాయకుడు) వైస్రాయి లార్డ్ వేవెల్‌తో చర్చించివున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఢిల్లీలో జనవరి 6 వ తేదీ అఖిలభారత కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానం సందర్భంలో కాంగ్రెస్ అవలంబించిన వైఖరి సమంజసంగానే వున్నదని బ్రిటిష్ ప్రభుత్వంవారును, తానూ అభిప్రాయపడుతున్నట్లు వైస్రాయి ఇదివరకే తాత్కాలికప్రభుత్వం లోని ముస్లిం ప్రతినిధులకు తెలియజేయడంకూడా జరిగిందట. అటుపైన ముస్లిం లీగ్ కరాచీలో ఈ విధంగా తీర్మానించడంవలన వైస్రాయి చాలా చికాకు పడుతున్నట్లు తెలుస్తున్నది.

రాజ్యాంగవిధాన నిర్ణయ ప్రణాళికపట్ల ముస్లిం లీగ్ తన అంగీకారాన్ని బొంబాయి సమావేశంలో ఉపసంహరించుకుంది. ఆ వైఖరిని మార్చుకో కూడదనే లీగ్ వర్కింగ్ కమిటీ కరాచీలో తీర్మానించింది. ఇందుమూలంగా ఏర్పడుతున్న పరిస్థితిని వైస్రాయి లార్డ్ వేవెల్, బ్రిటిష్‌ప్రభుత్వంవారు ఇప్పుడో, లేక మున్ముందో ఎదుర్కొనక తప్పదని అభిజ్ఞ రాజకీయవర్గాలు సూచిస్తున్నవి.

లీగ్ వైఖరిలోని అంతరార్థాన్ని గురించి ఢిల్లీలోను, లండన్‌లోను అధికారులు ఆలోచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో తాత్కాలిక ప్రభుత్వం నుంచి లీగ్‌ప్రతినిధులను తొలగించాలని కాంగ్రెస్ ఒత్తిడి చేసే విషయం ఆలా వుండగా, ఈ సమస్య విషయమై ముందుగా ప్రసక్తి తీసుకురా వలసిన విమ[illegible] వుంచే దేశంలో ఆరాజకం, అర్థిక సంక్షోభ రా[illegible] తప్పదు.

ముస్లిం లీగ్ తాజా ఫోరించిపట్టి, అది కాంగ్రెసుతో సమాధాన పడజాలదనీ, లేదా సహకరించజాలదనీ స్పష్టమైంది. అందుచేత లీగ్ మంత్రుల రాజీనామా ప్రస్తుతం అవసరమౌతున్నది.

ఢిల్లీలో [illegible] ముస్లిం లీగ్ తన విధానాన్ని మార్చుకుంటే తప్ప, లీగ్ మంత్రులు రాజీనామా [illegible] వైస్రాయి కోరడం తప్పనిసరి కాగలదు.

బ్రిటిష్ ప్రభుత్వం [illegible] ముస్లిం లీగ్ ఫోరించి మానగలదనీ, [illegible] తీర్మానం ఎలా వున్నప్పటికీ లీగ్ నాయకత్వానికి విఘాతం రాగలదనీ ఆశించబడుతున్నది.

తర్మాన్ని తను నెరవేర్చాలనే వైస్రాయిఅభిప్రాయపడుతున్నారు. కాని, దేశపరిస్థితి మిక్కిలి సంక్షోభితంగావున్న ప్రస్తుతసమయంలో ఈ సమస్యను గురించి వెంటనే ఎదుర్కోవాలా, లేక మరొక సమయానికి దానిని వాయిదావేసివుంచవచ్చునా అనే ప్రశ్న ఉత్పన్నమౌతున్నది. ఎందుకంటే, ప్రజాపరిషత్తు తిరిగి ఏప్రిల్ కడపటివారంలో, 28వ తేదీ ప్రాంతాలలో జరగనున్నది.

ముస్లిం లీగ్‌వారు ప్రజాపరిషత్తులో చేరకూడదనే దృఢనిశ్చయం కలిగివుండేపక్షంలో ముస్లిం లీగ్ ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంలో నుంచి పంపివేయకతప్పదు. ఈ పరిస్థితిలో ముస్లిం లీగ్‌వారు ప్రత్యక్ష పతిఘటన సాగించడం నిశ్చయమేనా?

ప్రస్తుత పరిస్థితిని వైస్రాయి లార్డ్ వేవెల్ ఫిబ్రవరి నెలలోనే జనాబ్ జిన్నాను ఆహ్వానించి, ఆయనతో స్వేచ్ఛగా సమగ్రంగా చర్చిస్తాడనుకోవచ్చు. ఈ వారంలోనే ఈ విషయమై మిస్టర్ లియాకత్ అలీఖాన్‌తో వైస్రాయి నిష్కర్షగా ప్రసంగిస్తాడనుకోవచ్చు.

ఈ విషయమై పండిట్ నెహ్రూతో వైస్రాయి చర్చించాడంటే, దీనినిబట్టి కరాచీ తీర్మానంద్వారా తనూ, తాత్కాలిక ప్రభుత్వంలోని లీగ్‌ప్రతినిధులు చాలా చిక్కుపరిస్థితిలో పడ్డట్టు వైస్రాయి గుర్తించినట్లు సువ్యక్తం కాగలదు.

చైనా యుద్ధరంగానికి ఛాంగ్-కై-షెక్

ప్రభుత్వ సైన్యాల పరిశీలనకు

షాంగ్‌హై, ఫిబ్రవరి 4—

జనరలిస్సిమో ఛాంగ్-కై-షెక్ నేడు నాన్‌కింగ్‌[illegible], 250 మైళ్ళ దూరంలో ప్రైవేట్ ప్రభుత్వ సైన్యాలు [illegible] సైన్యాలు తీవ్రంగా యుద్ధం చేస్తున్న రంగానికి తన ప్రయివేటు విమానంలో బయలుదేరి వెళ్ళారు. ఆయన నేడే తిరిగిరాగలరని నాన్‌కింగ్ పర్గాలవారంటున్నారు.

దక్షిణ షాంటుంగ్‌లోని కమ్యూనిస్టులపై [illegible] దండయాత్రను ప్రారంభించ[illegible] చూడాలని ఛాంగ్-కై-షెక్ [illegible].

[illegible] రాష్ట్రంలో [illegible] ప్రభుత్వ [illegible] 21,000 మంది [illegible] కమ్యూనిస్టులు కేంద్రమైన [illegible] నాన్‌కింగ్‌కు వచ్చిన వార్తలు [illegible]. లిన్యీకోసం భీషణ సమరం జరిగిగలదని భావించబడుతున్నది.

ఇండొనీసియాలో రాజీయత్నం బెడిసిపోయినట్లే

ఒడంబడికపై సంతకాలుపెట్టక బటేవియానుంచి ఇండొనీసియన్ రాయబారుల నిర్గమనం

బటేవియా, ఫిబ్రవరి 4—

డచ్ ఈస్టిండీస్ ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకొని, సంతకాలు పెట్టడానికై బటేవియా వచ్చిన ఇండొనీసియన్ ప్రతినిధులు సంతకాలు పెట్టకుండా నేడు జోగ్ జగర్తాకు (మధ్యజావా) వెళ్లిపోయారని అధికారరీత్యా బయటపెట్టబడింది.

ఒక డచ్ ప్రతినిధి యిలా అన్నారు: డచ్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా స్థాపనకై రచించబడిన ఒడంబడికను వ్యాఖ్యానించడంలో భేదాభిప్రాయాలు వచ్చాయి. ఈ ఒడంబడిక గత నవంబరులో లింగజ్జతిలో చెయ్యబడింది."

ఒక డచ్ మిలిటరీ ప్రతినిధి యీలా అన్నారు: "బాండియోంగ్‌లో డచ్‌వారి ప్రదేశంలో డచ్ గస్తీదళంతో ఇండొనీసియనులు సంఘర్షించి, నలుగురు మరణించారు.

"అనేకచోట్ల డచ్‌గస్తీ దళాలపై కాల్పులు చెయ్యబడ్డాయి. కాని, డచ్ వారికి ప్రమాదాలు సంభవించలేదు."

కొచిన్‌చైనాలో తీవ్ర యుద్ధం

ఫ్రెంచివారి సైనిక స్థావరాలపై తెరిపిలేకుండా వియత్‌నామ్ సైనిక దళాల ముట్టడులు

ఇండో-చైనాకు మరొక ఫ్రెంచి సైన్యం ప్రయాణం

పారిస్, ఫిబ్రవరి 5—

"కొచిన్-చైనా గ్రామాలలో వియత్‌నాం జాతీయ వాదులు భయోత్పాతం కలిగిస్తూ, మెకోంగ్ రాష్ట్రంలోని ఫ్రెంచి మిలిటరీ స్థానాలపై తెరిపిలేని ముట్టడులు జరుపుతున్నారు." అని ఒక ఫ్రెంచి మిలిటరీ కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

"మార్షల్ జోఫ్రీ" అనే ఫ్రెంచి 2000 మంది ఫ్రెంచినౌక సైనికులతో నిన్న మార్సెయిల్స్‌నుంచి ఇండో-చైనాకు బయలుదేరింది.

గత అయిదు రోజులనుంచికూడా వియత్‌నామ్ జాతీయవాదులు కొచిన్-చైనాలోనేమి, దక్షిణ అన్నాం, కాంబోడియాల పరిసరాలలోనేమి ఫ్రెంచి మిలిటరీ స్థావరాలపై ముట్టడులు జరిపారు.

కాంబోడియాలోని సోక్‌త్రంగ్, తవిన్ ప్రాంతాలలో వియత్‌నామ్ సైనికులపై ఫ్రెంచి విమాన, పదాతి, ఫిరంగి దళాలు సంయుక్తంగా ముట్టడి జరిపాయి.

వియత్‌నామ్ జాతీయవాదుల వశంలో గల నిర్బంధ శిబిరాలలో పౌరులేమి, ఫ్రెంచి సైనికులేమి, హామీఖైదీలేమి గౌరవంగా చూడబడుతున్నారని నేటిఉదయం హనోయ్‌కి వచ్చినవార్తలు తెల్పుతున్నాయి.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధులతోవియత్‌నామ్ అధికారులు నిన్న సంభాషణలు జరిపిన పిమ్మట, వియత్ నామ్ శిబిరాలనుంచి 20 మంది విదేశ హామీ ఖైదీలు విడుదల చెయ్యబడ్డారని నిన్నరాత్రి ఫ్రెంచి వార్తా సంస్థ ప్రకటించింది.

అమెరికాలోని కమ్యూనిస్టులు

రష్యనులు సహాయం చెయ్యరాదని రూజ్వెల్టు సతి

న్యూయార్క్, ఫిబ్రవరి 3—

అమెరికా, రష్యాలమధ్య సంబంధ బాంధవ్యాలలో పొరపొచ్చులు లేకుండా వుండాలంటే రష్యనులు అమెరికాలోని కమ్యూనిస్టులకు సహాయ పడరాదని రూజ్వెల్టుసతి "లుక్" పత్రికలో వ్రాసింది.

బరంపురం, ఫిబ్రవరి 2—

గంజాం జిల్లాబోర్డు సిబ్బంది యాపన్మంది తమకు జీతాలను వృద్ధిచేయలేదనీ, కరువుభత్యం ఇవ్వడంలేదనీ ఈ నెల 1వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

బట్టల పరిశ్రమ వికేంద్రీకరణ

మద్రాసు ప్రధాని వైఖరి రాష్ట్రపతి కృపలానీ సమర్థన

మద్రాసు, ఫిబ్రవరి 5—

రాష్ట్రపతి ఆచార్య జె. బి. కృపలానీ, ఖాదీ ఉద్యమాభివృద్ధి, బట్టల పరిశ్రమల వికేంద్రీకరణ విధానాన్ని బలపరుస్తూ జనవరి 27 వ తేదీన మద్రాసు ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారికి ఈ క్రిందిలేఖ వ్రాశారు.

"మీ రాష్ట్రంలో బట్టల పరిశ్రమ వికేంద్రీకరణ విషయంలో రాష్ట్రపతి హోదాలో నా అభిప్రాయాన్ని తెలియపరచవలసిందని మీరు కోరివున్నారు. మీరట్‌లో నేనుఅధ్యక్షోపన్యాసం చేసిన సందర్భంలో ఈ విషయాన్నిగురించి నా అభిప్రాయాన్ని వెల్లడించివున్నాను. వీలైనంతవరకు పరిశ్రమల వికేంద్రీకరణ జరపడానికే కాంగ్రెస్ నిశ్చయించుకునివున్నది. బట్టల పరిశ్రమ విషయంలో 1920 లగాయతు ఖాదీ ఉద్యమాభివృద్ధికై కాంగ్రెస్ ప్రత్యేకంగా తీవ్ర కృషి చేస్తున్నది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ విధానాన్ని అనుసరించి బట్టల పరిశ్రమనుతిరిగి కేంద్రీకరించడం సముచితంకాదు కాబట్టి, ఖాదీ ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి తీసుకునే ప్రతిచర్యా, కాంగ్రెస్ దృష్టిలో సరియైనదే కాగలదు."

బర్మా సరిహద్దు ప్రాంతాల భవితవ్యం

చర్చలకై కొండజాతి నాయకుల సమావేశం

రంగూన్‌కు బాటమ్లీ ఆగమనం

రంగూన్, ఫిబ్రవరి. 4—

ప్రస్తుతం బ్రిటిష్ ఆధిపత్యం క్రిందవున్న "షెడ్యూల్డు ప్రాంతాల" రాజకీయ భవితవ్యాన్ని గురించి ప్రాథమిక చర్చలు జరిపేనిమిత్తం బర్మా సరిహద్దు ప్రాంతాల కొండజాతుల పరిపాలకులు, నాయకులు లాషియోకు సమీపంలో "బర్మారోడ్డు" పైవున్న పాంగ్‌లాంగ్ అనే కొండ పట్టణంలో గురువారంనాడు సమావేశ మవుతున్నారు.

బ్రిటిష్ డొమినియన్ల ఉపమంత్రి మిస్టర్ ఎ. జి. బాటమ్లీ నేడిక్కడకు వచ్చారు. ఆయన ఈ సరిహద్దు నాయకుల సమావేశానికి హాజరవుతారు. యు-ఆంగ్‌శాన్, మరికొందరు గవర్నర్ కార్యవర్గసభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని తెలుస్తున్నది.

సరిహద్దు ప్రాంతాలలో నివసించేకొండజాతులవారు సుమారు 20 లక్షలమంది వున్నారు. వీరు బర్మాదండయాత్ర సమయంలో అత్యంత ప్రముఖపాత్ర నిర్వహించారు. ప్రస్తుత సమావేశంలో ఈ అన్ని జాతులవారి నాయకులు పాల్గొంటారు. బర్మా సరిహద్దు కొండజాతుల సమస్యవరిగా భారత స్వదేశ సంస్థానాల సమస్యను పోలివుంటుంది.

ఈ పాంగ్‌లాంగ్ సమావేశం ఫిబ్రవరి 12 తో పూర్తి అవుతుంది. పిమ్మట ఫిబ్రవరి 15 వ తేదీన దక్షిణ షాన్ సంస్థానాల రాజధాని టాంగ్యీలో షాన్ సంస్థానాల ఫెడరల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశాన్ని బర్మా గవర్నర్ సర్ హ్యూబర్ట్ రాన్స్ ప్రారంభిస్తారు. దీనికి సరిహద్దు ప్రాంత పరిపాలకవర్గ డైరెక్టర్ జె. ఐ. లెవిన్ అధ్యక్షతవహిస్తారు.

భారతీయ విదేశ రాయబారుల శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు ఆచార్య ఎన్. జి. రంగాగారు అడిగిన ప్రశ్నకు పండిట్ నెహ్రూ జవాబిస్తూ అఖిలభారత ప్రభుత్వోద్యోగుల సర్వీసును భారతీయ విదేశ రాయబారుల శాఖను ఏర్పరిచే పద్ధతులను ఇలా విశదపరిచారు: "ఫెడరల్ సర్వీసెస్ కమిషన్‌వారు జరిపే సాధారణమైన పోటీ పరీక్షద్వారా ఈ రెండు సర్వీసులలోకీ భారతీయ యువకులను రిక్రూట్ చేస్తారు. ఈ పోటీ పరీక్షలో విదేశ రాయబారులశాఖకు ఎంచుకునేవారి విషయంలో కొన్ని ప్రత్యేకార్హతలు వుండేలాగ చూస్తాము.

"ఈ కొత్త సర్వీసులలోకి ప్రప్రథమం కళాశాలలలో విద్య పూర్తిచేసి వైటికివచ్చిన యువకులను నియమించడానికి వీలులేదు. కాబట్టి జీవితరంగంలో వివిధ వ్యవహారాలు సాగిస్తున్నవారిలో కొంచెం పెద్ద వయసుగలవారినే మొదట ఈ సర్వీసులలోకి తీసుకోవలసివస్తుంది. ప్రస్తుతం మావద్ద ఇండియన్ పొలిటికల్ సర్వీసుకు, ఇతర సర్వీసులకు చెందిన భారతీయోద్యోగులున్నారు. వారికి విదేశాలలో స్వదేశానికి రాయబారులుగా వుండే అనుభవం కలదు."

కృష్ణా సీలింగ్ ఫ్యానులు

తిరువాన్కూరు సంస్థానమువారిచే పరీక్షింపబడి, అప్రూవు కాబడినది

ప్రతిచోటను అమ్మబడును

కృష్ణా ఇంజనీరింగ్ వర్క్సు

జి. టి. రోడ్డు - - అమృతసర్

ఎస్. ఎస్. చార్లు, FRES (LONDON), గాంధి నగర్, బెజవాడ

మంచి అల్యూమినియం పోతపాత్రలు

మా వద్ద నాణ్యమైన పొలంగిన్నె, డేగిశా, ఎసరుగిన్నె, వెన్నగిన్నె, పాలతెపాలా, చెంబు, టోపీకంచం, చెంబుకంచం, పింగాణీదేసిన్లు, దాకలు వగైరా యీపత్తు రకములు అన్నిసైజులలోను, తేలికతూకంలో, మెత్తనిసరకు సీలింగుధరకు దొరుకును. వర్తకులకు 10% కమీషనుతో దెస్టినేషన్ డెలివరికి సప్లయిచేయుదుము.

ఇంకా మంచి నాణ్యమైన మూగలు నె 1 లు లగాయతు 80 నెంబరువరకు అన్ని సైజులలో మా వద్ద దొరుకును. వలయువారు ఆర్డర్లతో అడ్వాన్సు పంపవలెను.

యూనివర్సల్ ఇండస్ట్రీస్ - శీతమ్మసంఘ, పోష్టుబాక్సు 16, రాజమండ్రి

వేలం నోటీసు

1947-48 సంవత్సరమునకు మార్కెట్లు, స్లాటరు హౌసులు బండ్లమోటులు, పండ్లు, కూరగాయల అంగళ్లు మరియు రోడ్డుమార్జనుల వద్దగల చెట్ల ఫల పనూలుచేసుకొను స్వాతంత్ర్యములను 1947 వ సం॥ ఫిబ్రవరినెల 18 వ తేది గురువారం మధ్యాహ్నం 1 గంటకు హిందూపురం, మునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారివల్ల వేలం వేయబడును. ఇతర వివరములకు 1947 వ సం॥ జనవరినెల అనంతపురంజిల్లా గెజెట్టుయొక్క స్పెషల్ అనుబంధము చూడవచ్చును.

హిందూపురం మునిసిపాల్టీ, 4-2-47. — కె. శామ్యుయల్, కమీషనరు.

కావలెను

పేరి వర్సన్నపాలెం గ్రామములో తెలుగు, హిందీ నేర్పుటకు, తెనుగులో ట్రెయినింగు పరీక్ష ఉత్తీర్ణులైనవారున్నూ, హిందీలో విశారదకు తక్కువ కాకుండా పరీక్ష ఉత్తీర్ణులై, హిందీ నేర్పి, పరీక్షలకు పెట్టించగలవారున్నూ ఒక ఉపాధ్యాయుడు కావలసి వున్నారు. జీతము, వారి వారి అనుభవములనుబట్టి యివ్వబడును. గాన, వారి అభిప్రాయములను ఈ దిగువ అడ్రస్సువారికి తెలియపర్చవలెను.

గుట్టా సీతారామయ్య,
పేరి వర్సన్నపాలెం, కానుమోలు పోస్టు, 2-2-47

మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సు డిపార్టుమెంటు

నోటీసు

...నుంచి రెడ్‌హిల్స్ వాటర్ వర్క్సువరకు ... కనబడుతున్న భాగాలకు, ... 75 గజాల దూరంలోవున్న గోడకు ... కన్నూరావికి టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు 1947 ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

... టెండరు ఫారాలను ... రు. 3/- చెల్లించి మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సు ఎంజనీరువద్ద పొందగలరు.

కార్పొరేషన్ ట్రెజరీలో రు. 200, డిపాజిట్ ... రసీదును టెండరు ఫారంతో ... టెండరు విషయమై ... టెండరు నిర్ణయకాలంలో ... చెక్కుడుగాని యిస్తే స్వీకరించరాదు.

... అంచనా విలువ సుమారు రు 8,000/ ... అంచనా వేయబడినది.

రిప్పన్ బిల్డింగ్స్, ... ఫిబ్రవరి, 1947. — కె. పి. ఎల్. మీనన్, కమీషనరు.

... స్వామాజ్యము అమూల్య గ్రంథము ... విషయరంజకము: రెడ్డిచరిత్ర. సమస్త ... విరూపణము. కోరువారికి విషయసూచిక (Contents) పంపబడును.
... కొడుపల్లి శివరామదాసుగారు, రామకోటి ..., ఆఫీసు, కెలమంగలంపోస్టు, సేలంజిల్లా.

టిన్‌ప్లాట్ మెషినులు, పవర్ ప్రెస్, లేబర్ ... మెషిను, "స్క్వేయర్ అండ్ రవుండు షియర్‌లాస్," ప్లాన్‌చింగ్ మెషినులు మావద్ద లభించును.
A. S. S. & SONS,
95, Akkipet, Bangalore City.

కొవ్వూరు తాలూకా గ్రంథాలయ సంఘం

నిడదవోలు, ఫిబ్రవరి 2— నిన్న సాయంత్రం ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారి అధ్యక్షతను యువజన కాంగ్రెస్ ఆఫీసులో కొవ్వూరు తాలూకా గ్రంథాలయ సంఘ సమావేశం జరిగింది. దానిలో తాలూకా గ్రంథాలయ సంఘ కార్యవర్గం ఎన్నుకోబడింది.

నూజివీడు, గుడివాడ, పామర్రు మోటారు పనివారి సమ్మె

నూజివీడు, ఫిబ్రవరి 3— నూజివీడు, గుడివాడ, పామర్రు మోటారు పనివారు ఈ నెల 1 వ తేదీ రాత్రి 12 గంటల నుండి సమ్మె చేస్తున్నారు. వీరికి స్థానిక కాంగ్రెసువారు అండగా వున్నారు. ఈ సమ్మె మూలంగా ప్రయాణీకులకు ఇబ్బందిగా వున్నదని, జోక్యం కలుగజేసుకోవలసినదని జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు టెలిగ్రామివ్వబడింది.

ఆంధ్రరాష్ట్ర మహిళా సభ

గుంటూరు, ఫిబ్రవరి 2— ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళాసభ ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి మోటూరి ఉదయంగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్ర మహిళా సభను గురించి గుంటూరు జిల్లాలోని గ్రామాలలో స్త్రీలు మిక్కిలి ఉత్సాహం చూపుతున్నారు. విరాళాలను వసూలుచేయడంలో, గౌరవ సామగ్రికి కావలసిన వస్తువులను సేకరించడంలో, సిద్ధం చేయడంలో స్త్రీలు బాగా శ్రద్ధగా ...

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1947 ఫిబ్రవరి 6 గురువారం

తిరిగి "టైమ్సు"

"లండన్ టైమ్సు" కంటె ఎక్కువ ప్రచారంగల పత్రికలు కొన్ని బ్రిటన్‌లో లేకపోలేదు.

"డెయిలీ హెరాల్డ్", "డెయిలీ ఎక్స్‌ప్రెస్", "న్యూస్ క్రానికల్", "డెయిలీ మెయిల్" పత్రికల ప్రచారము ఇరవై లక్షలకుపైగా. ఇక, "టైమ్సు" ప్రచారం బహుశా పది లక్షలైనా కాదేమో.

ప్రచారం తక్కువైనా, పలుకుబడి విషయంలో "టైమ్సు"దే పై చెయ్యి.

స్వతంత్ర వ్యాఖ్యలను చేస్తుందనే ప్రతీతినిగడించుకొనడమే "లండన్ టైమ్సు"కుగల ఈ పలుకుబడికి కారణం.

"ఇంగువ కట్టినగుడ్డ" గనక, స్వతంత్ర వ్యాఖ్యల విషయంలో "టైమ్సు" విశిష్టతను ఈ నాటికీ త్రోసిపుచ్చడం కొంత కష్టమైనా, రానురాను అది బ్రిటిష్ పరిపాలక వర్గాల, ముఖ్యంగా టోరీ వర్గాల, అభిప్రాయాలను ప్రతిధ్వనిస్తున్నట్టు అనుమానించవలసివస్తున్నది.

మనదేశానికి సంబంధించినంతవరకు మొన్న స్టెర్లింగ్ నిల్వల విషయమై "టైమ్సు" వ్యాఖ్య టోరీల అభిప్రాయాలనే ధ్వనిస్తున్నది. కాగా, నిన్నను ప్రజాపరిషత్తు పట్ల ముస్లింలీగ్ వైఖరిని గురించి అది వ్రాసిన సంపాదకీయంలోకూడా తిరిగి టోరీల అభిప్రాయాల ఛాయలే కానవస్తున్నాయి.

ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ కరాచీలో చేసిన తీర్మానంలోని "వాంఛనాలలో కొన్ని కేవలం విపరీతమైన"వని పేర్కొని, వాటిని ఖండించడంలో "టైమ్సు" కొంచె త్యాన్నే పాటించింది. కాని, ప్రస్తుత ప్రతిష్టంభన బాధ్యత కొంతవరకు కాంగ్రెసుపై కూడా కలదని ఇది చేసిన నింద వక్రమైన వ్రాతే అని చెప్పక తప్పదు.

"లీగ్ కేవలం ఒక మత వర్గానికి సంబంధించిన ప్రయోజనాలనుమించి అన్యాన్ని లక్షించలేక పోతున్నది." అని తానే వ్రాస్తున్నప్పుడు, లీగ్ సహకారాన్ని సంపాదించడానికి కాంగ్రెసు ఇంకను ఏమేమో చెయ్యాలనడం భావ్యం కాగలదా?

"టైమ్సు" పేర్కొంటున్నట్టు "వర్గీకరణ" అమాత్య ప్రణాళికకు ఒక ముఖ్య ప్రాతిపదికే. కాని, అ ప్రణాళికకు రాష్ట్రాల స్వయం నిర్ణయాధికారం కూడా ఇంత ముఖ్యమైన ప్రాతిపదికే.

అయినప్పుడు అస్సాం, సరిహద్దు రాష్ట్రాలను గాని, శిఖ్ఖుజాతిని గాని, వాటి అభిమతాలకు భిన్నంగా ఏవర్గంలోను, బలవంతంగా చేర్చరాదని కాంగ్రెసు తీర్మానించడం "టైమ్సు" వ్రాసినట్టు "అసమంజసం" ఏవిధంగా కాగలదు?

లీగ సహకార సంపాదనకు అస్సాం, సరిహద్దు రాష్ట్రాల అభీష్టాలను త్రోసిపుచ్చడమైనా, శిఖ్ఖుజాతి అభిమతాలను తృణీకరించడమైనా తగు మూల్యమేనని "టైమ్సు" అభిప్రాయమైతే కావచ్చునేమో గాని, భారత జాతీయవాదుల దృష్టిలో ఇది కేవలం విపరీత మూల్యం.

ఒకవేళ ఈ విపరీత మూల్యాన్ని చెల్లించడానికి సంసిద్ధపడినా, ముస్లిం లీగ్ కలిసి రాగలదనే హామీ ఎంత మాత్రం లేదుగదా?

"టైమ్సు" తన సంపాదకీయంలో స్వయంగా వ్రాసినట్టు "అమాత్యప్రణాళికను అదిలో ఆమోదించడంలో పొరపాటు చేసినట్టు భావించి, పాకిస్తాన్ స్వతంత్ర రాజ్య... చేస్తున్నదేమో!" అని అనుమానించ దానికి అంతులేని నిదర్శనాలు కానవస్తున్నవి గదా?

ముస్లింలీగ్‌ను ఏదో ఒకవిధంగా కాంగ్రెస్ కూడగట్టుకు రాకపోతే, దేశంలో అరాచకం తప్పదని "టైమ్సు" చేస్తున్న హెచ్చరిక ముస్లింలీగ్ బెదిరింపుల పునశ్చరణ మాత్రమే. ఈ బెదిరింపులకు జడిసి, దేశ భవిష్యత్తుకే భంగం తెచ్చుకొనడానికి ఏ భారత జాతీయవాది సమ్మతించబోడు.

"ఇది భారతీయ నాయకుల రాజకీయజ్ఞతకు పరీక్ష సమయ"మని "టైమ్సు" ఉద్బోధిస్తున్నది గాని, నిజానికి ఇది బ్రిటన్ చిత్తశుద్ధికే, (నిన్నను గాంధీజీకూడా ఉద్ఘాటించినట్టు) పరీక్షాసమయం.

"ఈ ప్రాతిపదికపై (అమాత్య ప్రణాళిక ప్రాతిపదికపై) ప్రజాపరిషత్తు ఏర్పడి, అది పని ప్రారంభించిన తర్వాత, దాని యుక్తాయుక్త విచక్షణను శంకించడంగాని, దాని నిర్ణయాలలో జోక్యం కలిగించుకొనడం గాని జరగబోదు" అని అమాత్య ప్రణాళికలో స్పష్టంగా కలదు.

ప్రజా పరిషత్తు అమాత్య ప్రణాళిక ప్రాతిపదికలపైనే ఏర్పడింది. వాటి ప్రకారమే పని చేస్తున్నది. అంచేత లీగ్ చేరినా, చేరకపోయినా అది నిర్విఘ్నంగా, నిరాటంకంగా సాగవలసిందే.

"ముస్లింలీగ్‌ను "టైమ్సు" వెనక వేసుకు వచ్చినా, ప్రజా పరిషత్తు ఆగబోదు; తన బాధ్యతలకు స్వస్తి చెప్పబోదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం చట్టసవరణ బిల్లు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 6— మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారి అధ్యక్షతను ఈ రోజున తిరిగి సమావేశమైంది.

ప్రశ్నోత్తరాలకు పిమ్మట ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటులో అయిదుగురు ముస్లిములకు సిండికేట్‌లో ఇరువురకు ప్రాతినిధ్యముండేటట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం చట్టాన్ని సవరించాలని జనాబ్ అబ్దుల్ లతీఫ్ ఫరూకి ఒక బిల్లు ప్రతిపాదించగా, విద్యా శాఖామంత్రి, శ్రీ అవినాశిలింగం చెట్టిగారు ప్రతిఘటించారు.

స్టీమర్ ప్రమాదం

123 మంది మరణం

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 4— ఒకస్టీమరు ఇక గంటసేపులో కాంటన్‌కు బయలుదేరుతుండగా పెట్రోలు డబ్బాలకు నిప్పు అంటుకుంది. ప్రయాణీకులు హార్బరులోకి దూకారు. ఆయినప్పటికీ స్టీమరులో 123 మంది కాలిపోయారు.

అమెరికాలో రైలు ప్రమాదం

కాలిఫోర్నియా, ఫిబ్రవరి 4— లాస్ ఏంజలిస్‌నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో-వెళ్లుతున్న రైలుకు ప్రెస్నోవద్ద ప్రమాదం జరిగినందున అధమం 60 మందికైనా గాయాలు తగిలి వుంటాయి. కొన్ని రైలుపెట్టెలు కాలిపోయాయి. ఒక పెట్రోలు బండికి గుద్దుకోగా ఈ ప్రమాదం జరిగింది.

'హిందుమహిమ నాటక ప్రదర్శనం'

మద్రాసు, ఫిబ్రవరి 5— ఫిబ్రవరి ఆరవతేదీ సాయంకాలం 6-30 గంటలకు విక్టోరియా పబ్లిక్ హాలులో "హిందు మహిమ" అనే నాటకం ప్రదర్శించబడును.

సవరణ

చిత్తూరు జిల్లా ఉపాధ్యాయ సంఘ యాజమాన్యాన మదనపల్లిలో జరిగిన ఉపాధ్యాయ సభలో శ్రీ వి. రామి రెడ్డిగారి ఉపన్యాసం ఫిబ్రవరి 3 వ తేదీన "ఆంధ్రపత్రిక"లో ప్రకటించబడింది. రాబోవు యెన్నికలలో కాంగ్రెసు సంస్థ అభ్యర్థులకు ఓట్లు ఇవ్వవద్దని చెప్పేవారనుచు రామిరెడ్డిగారు సమర్థించలేదనీ ఈ పొరపాటుకు చింతిస్తున్నామని " ...

గ్రామాలలో విజిలెన్సు కమిటీలు

మద్రాసు అసెంబ్లీలో ప్రధాని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 6— మద్రాసు శాసనసభ ఈ రోజు ఉదయం శ్రీ జె. శివషణ్ముగం పిళ్లెగారి అధ్యక్షతను తిరిగి సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తర సమయంలో, గ్రామాలలో నేరస్థులను పట్టుకొనుటలో గ్రామకరణాలకు సాయపడుటకుగాను నియమించబడిన విజిలెన్సు సంఘాల విషయమై ప్రధాని ప్రకాశంగారు అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఈ సంఘాలలో గ్రామ తలారి, గ్రామ కావలివాడు ఒక అధ్యక్షుడు, 5 గురు మొదలు ఏడుగురు వరకు సభ్యులు ఉంటారని, వీరిని, సబ్ డివిజనల్ ఆఫీసర్ లేక జిల్లా సూపరింటెండెంటు అనుమతిపై పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నియమిస్తాడని ఎన్. నాగప్పగారికి ప్రధాని తెలియజేశారు.

ఈ సంఘాలు అనధికార వ్యవస్థలని, పలుకుబడి సత్ప్రవర్తనగలవారినే సభ్యులుగా ఎంచుతారని, అవసరం వెంబడి ప్రత్యేక పోలీసులుగా నియమించబడటానికి అర్హులైకూడా ఉండాలని ప్రధాని అన్నారు.

సంఘకార్య కలాపం విషయంలో, నేరస్తులను, నేరాలను, పట్టుకొనుటలో గ్రామతలారులను, గ్రామకావలదారులకు సాయపడవలెననీ, నేరములను పట్టుకొనుటలోను, నివారించుటలోను పోలీసువారికి వీరు సాయపడవలెనని కూడా ప్రధాని తెలిపారు. దొంగతనాలు, దోపిడీలు మున్నగు వాటికి సంబంధించిన వార్తలను పోలీసువారికి వీరు తెలియ జేయాలని, దుండగీడు చర్యలను నివారించాలని ప్రధాని ప్రకాశంగారు తెలిపారు.

గ్రామాలలో ప్రస్తుతం ప్రబలిన విశేషాలకు ఈ సంఘాలు మరింత హెచ్చువేసినవో లేదో తనకు తెలియదని, గ్రామస్థుల పరస్పర మైత్రితో విచారించడం అలవాటు చేసుకోని ఎడల గ్రామాలలో శాంతి భద్రతల నెలకొల్పుటకు ఏ ప్రయత్నం చేసినా కొనసాగదని ఎన్. నాగప్పగారికి ప్రధాని సమాధాన మిచ్చారు.

గ్రామస్థులలో పలుకుబడి సత్ప్రవర్తన కలవారి తాలూకాలేనన్న ఉన్నవా అని జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రశ్నించగా సంఘసభ్యులకు నియమించే అధికారులకు వివరాలు తెలిసి ఉండాలని, దర్యాప్తులు చేస్తారని ప్రధాని జవాబు చెప్పారు.

ఎన్. నాగప్ప:—దొంగని పట్టడానికి దొంగే తగినవాడన్న సామెత మీకు తెలుసా?

ప్రధాని:—నేరస్తుర్ని పట్టుకోడానికి వారు అర్హులే కావచ్చు. కాని, వారుకూడా నేరస్తులే నన్న విషయం వారిని అనర్హులుగా చేస్తుంది.

సహకార సంఘాల స్థాపన

గ్రామాభివృద్ధికి ఎన్నుకోబడిన ప్రదేశాలలో గృహ నిర్మాణానికి ఇరిగేషన్ సౌకర్యాలకు సహకార సంఘాలు స్థాపించడం మంచిదేనని, హిందూపురం, రాజమండ్రి, బెజవాడ, కర్నూలు పిర్కాలలో ఇట్టి సంఘాలు స్థాపించబడ్డవని మంత్రి గిరిగారు, కె. వరదాచారిగారికి తెలిపారు. స్థానిక పరిస్థితులు సానుకూలంగా ఉన్న ఏ ఇతర ఫిర్కాలలోనైనా ఇట్టిసంఘాలు స్థాపించమని కోరిన అన్ని ప్రదేశాలలోను వాటిని ఏర్పాటు చేయమని సహకార శాఖ డైరెక్టరుకు తెలియజేశారని శ్రీ గిరిగారు అన్నారు.

మరణదండన రద్దుచేయడం విషయమై ప్రభుత్వంవారు యోచిస్తున్నారని మంత్రి భాష్యంగారు జనాబ్ మొహిదీన్ కుట్టికి జవాబు చెప్పారు.

గృహ నిర్మాణానికి భూముల స్వాధీనం

గ్రామస్థుల వసతులు యేర్పాటుచేయుటకు భూములు స్వాధీనం చేసుకోడం, యుద్ధకాలంలో నిలుపుదలచేయుమని 1943 లో రెవెన్యూబోర్డువారు జిల్లాకలెక్టర్లకు ఉత్తర్వుచేశారని, ఈ ఉత్తర్వును ప్రభుత్వంవారు ఈ మధ్యనే రద్దుచేసి అందుకు సంబంధించిన పనులను త్వరగా ముగించమని ఆజ్ఞాపించారని మంత్రి కరంత్‌గారు జి. వెంకటరెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

నెల్లూరులో మురికికాల్వలు

నెల్లూరులో భూమి అడుగునుంచి మురికికాల్వలు యేర్పాటుచేయడానికి 1938లో ఒక పథకం తయారైనదని, కాని, అప్పటి ఆర్థికపరిస్థితుల దృష్ట్యా నెల్లూరు మునిసిపాలిటీవారి కోరికపై అది నిలుపుదల చేశారని జనాబ్ ఆర్. ఎ. అన్సారికి శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగారు తెలియజేశారు. యుద్ధానంతర ప్రణాళిక ననుసరించి మొదటి అయిదు సంవత్సరాల కార్యక్రమంలోను ఈ యేర్పాటుకూడా చేర్చబడ్డదని ఆమె అన్నారు.

దొంగ వ్యాపారం

చేనేతగుడ్డల ఎగుమతిలో జరుగుతున్న దొంగ వ్యాపారం గురించి కె. ఆనంద నంబియార్‌గారి బదులు (జైలులో ఉన్నారు) పి. వెంకటేశ్వర్లుగారు ప్రశ్నిస్తూ, రాజా సర్ అన్నామలైచెట్టియార్, డాక్టర్ అళగప్పచెట్టియార్, దివాన్ బహదూర్ మురుగప్పచెట్టియార్ మున్నగువారు చేస్తున్న దొంగవ్యాపారం విషయమై మద్రాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు 1946 సెప్టెంబరు 3 వ తేదీని పంపిన ఉత్తరం విషయమై ఏమైనదీ తెలియజేయమని కోరారు.

ఈ ఉత్తరం ప్రతిపక్షునికి అందచేయబడిందని, 1946 సెప్టెంబరు 19 వ తేదీని కమ్యూనిస్టు పార్టీవారు పంపిన ఉత్తరంసందర్భంలో ప్రభుత్వంవారు ఈ క్రిందిచర్యలు తీసుకున్నారని శ్రీగిరిగారు అన్నారు:— "మురుగప్పకంపెనీ, టి.ఎమ్. ఎస్. టెక్స్‌టయిల్స్ వ్యవహారాలు గురించి దర్యాప్తులు జరుగుతున్నవి, ఉమయాళ్ వీవింగ్ ఎస్టాబ్లిష్‌మెంటుపై ప్రాసిక్యూషన్ సాగుతున్నది.

"సౌత్ ఇండియన్ కార్పరేషన్ విషయంలో కోర్టు విచారణ జరుగుతున్నది. కాబట్టి ఆ విషయం చర్చించరాదు. మధుర శారీస్టోర్సుకు 2400 గజాలకు రాష్ట్ర టెక్స్‌టయిల్ కమీషనర్ పెర్మిట్ ఇచ్చారు. దానిని ఆ కంపెనీ ఒక బ్రోకరుకు ...

పాలస్తీనా సమస్యపై సంభాషణల వైఫల్యం: దేశవిభజన ప్రతిపాదనకు అరబ్బు నాయకుల ప్రాతికూల్యం

లండన్, ఫిబ్రవరి 6— నేటి మధ్యాహ్నం పాలస్తీనా సంభాషణలలో అరబ్ ప్రతినిధులు పాలస్తీనా విభజనకు ఎట్టి ప్రణాళికను సమ్మతించమని తెల్పారు. సమావేశం అనిర్ణయంగా వాయిదా వెయ్యబడింది.

పాలస్తీనా గురించి బ్రిటిష్ ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేదని విదేశాంగమంత్రి బెవిన్ అరబ్ ప్రతినిధులకు తెల్పినట్లు భావించబడుతున్నది.

అటు యూదులకు, ఇటు అరబ్‌లకు సమ్మతంగా వుండగల ప్రణాళికను తయారుచేయడానికై బెవిన్, క్రీచ్ జోన్స్‌లు అత్యంత శ్రద్ధతో, సహకారంతో కృషిచేస్తున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి తెల్పుతున్నారు.

పాలస్తీనానుంచి నిర్గమనం

ఉరిశిక్ష విధించబడివున్న యూదు విప్లవకారుడు డోవ్ గ్రన్నర్ తరఫున అతడి ప్లీడరు ప్రివీ కౌన్సిలుకు ప్రయివేటుగా అర్జెంటు తంతివార్త పంపించారు.

జెరూసలేం, హైఫా, టెల్-అవీవ్, జాఫాల నుంచి పాలస్తీనా అంతటా పెద్ద సైనికశిబిరమైన సరఫండ్‌కు బ్రిటిష్ పౌరులు నిర్గమిస్తున్నారు. మిలిటరీ కాన్వాయ్‌దళాలు వీరికి రక్షణగా వుంటున్నవి.

పాలస్తీనా సమస్య

రెండు రోజులలో బ్రిటిష్ విధాన ప్రకటన?

లండన్, ఫిబ్రవరి 4— పాలస్తీనా సమస్యను పరిష్కరించే నిమిత్తం వచ్చే 48 గంటలలోగా బ్రిటిష్ ప్రభుత్వం ఒక విధానం నిర్ణయిస్తుందని నేటి రాత్రి ఇక్కడ తెలిసింది.

బ్రిటిష్ మంత్రివర్గం రేపుగాని, గురువారం నాడుగాని సమావేశమై ఈ విషయంపై విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ అభిప్రాయాలను విని ఒక కడపటి నిర్ణయం చేస్తారు.

లండన్‌లో నేటి రాత్రి విఫలమైన పాలస్తీనా సమావేశానంతరం, కడపటి నిర్ణయాన్ని గురించి తెలుసుకునే నిమిత్తం రెండురోజులలో తిరిగి సమావేశం అవడానికి సిద్ధంగా వుండవలసిందని అరబ్బులు కోరబడ్డారు.

బ్రిటిష్ ప్రభుత్వంవారి విధానం ఏవిధంగా వుంటుందో సమావేశంలో ఏమీ సూచించ బడలేదు.

ఈ కడపటి విధానం, బ్రిటిష్ కాలనీల మంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్స్ సూచించిన విధంగా పాలస్తీనాను తత్క్షణం విభజించడమో, లేక మిస్టర్ బెవిన్ సూచించిన విధంగా క్రమక్రమేణ మిత్ర రాజ్యసమితి మధ్యవర్తిత్వంద్వారా పాలస్తీనా విభజనకు ఏర్పాటు చెయ్యడమో అయివుంటుందని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

యూదు ఏజెన్సీ కొన్ని షరతులు పెట్టి యీ విభజనకు అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఈ వారాంతంలో జరిగిన బ్రిటిష్, యూదు సమాఖ్యవారి రహస్య సమావేశంలో యూదు ప్రతినిధులు చేసిన ఉపన్యాసాలనుబట్టి పైవిషయం విశదమవుతున్నది. పాలస్తీనా సమగ్ర సమావేశానికి పూర్వం ఒక ఆంగ్లో-అరబ్ సంఘం ఏర్పడి ఇష్టాగోష్ఠి సంభాషణలు జరపాలన్న సూచన నేనాడో విస్మరించబడింది. నేడు మిస్టర్ బెవిన్ ఇంటిలో జరిగిన మూడుగంటల చర్చలలోను అసలు విషయం ప్రసక్తే రాలేదు.

నేటి సమావేశంలో అరబ్బులంతా విభేదాలు లేకుండా ఒక్కమాటమీద నడిచారు. అనేకమంది ప్రతినిధులు మాట్లాడారు.

ప్రతి అంశంపైన తమ ఏకగ్రీవాభిప్రాయం వెల్లడించారు. వారు పట్టినపట్టు విడువలేదు.

బ్రిటిష్ ప్రభుత్వంవారి సూచనలను గురించి వినడానికి జరగబోయే సమావేశమే ఈ సందర్భంలో జరిగే సమావేశాలలో కడపటిదవుతుందని ఇక్కడ భావించబడుతున్నది.

రాయబారులటపాసంచులలో రష్యాకు యురేనియమ్

యాటం రహస్య సంపాదనకై కెనడాలో రష్యన్ ప్రయత్నాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 4— యాటంబాంబ్ నిర్మాణానికి ప్రధానంగా కావలసిన ప్రత్యేకంగా శుద్ధిచెయ్యబడ్డ యురేనియం (233), యురేనియం (235) లోహం తాలూకు మచ్చు ముక్కలు, రష్యన్ రాయబారి కార్యాలయం టపాసంచులద్వారా ఒట్టావా నుంచి మాస్కోకు పంపించబడ్డాయని ఒట్టావాలోని రష్యన్ రాయబారి కార్యాలయంలో లోగడ గూఢలిపిని అర్థముచేసే గుమాస్తాగా పనిచేసిన ఐవర్ గౌసెంకో నేడిక్కడ ప్రకటించిన ఒక వ్యాసంలో వ్రాశారు.

18 మాసాల క్రిందట గౌసెంకో బయట పెట్టిన రహస్యాలనాధారంగా చేసుకొనే రష్యాకు రహస్యాలనందజేస్తున్నారనే నేరంతో కెనడాలో కొందరు గూఢచారులపై కేసులు పెట్టబడి విచారణలు జరపబడ్డవి.

రష్యన్లు యాటం బాంబ్‌ను గురించిన రహస్యాలను సంపాదించడానికి చాలా కాలంనుంచి ప్రయత్నిస్తున్నారని, ప్రపంచంలో ఇంకా ఎవరూ యాటం బాంబ్‌ను గురించి వినడానికి కొన్ని మాసాల ముందుగానే యాటంబాంబ్‌కు సంబంధించిన వివరాలన్నీ మాస్కోలో వున్నవారికి తెలుసునన్నీ వివరిస్తూ గౌసెంకో "కాస్మాపాలి...

కాశ్మీర్ ప్రజల ఉద్యమం

బక్షి గులామ్ మహమ్మద్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— "కనీసం అత్యంతవరకు షేక్ అబ్దుల్లాను కాశ్మీర్ ప్రభుత్వం జైలులో ఉంచలేదని మాకు తెలుసు. కాని ఈ విషయం చాలా వరకు భారతదేశ పరిస్థితులమీద ఆధారపడి ఉంటుంది. కాశ్మీర్ ఉద్యమాన్ని సంస్థానాధీశులు తమకొక పరీక్షగా పరిగణిస్తున్నారు. సంస్థానాలలోని పదికోట్లమంది సంస్థాన ప్రజలుకూడా ఆ విధంగానే యోచిస్తున్నారు. ఈ సమస్య ఒక్క కాశ్మీర్‌కు చెందినది మాత్రమేకాదు. ఇది భారత సంస్థానాలన్నింటికి వర్తిస్తుంది" అని కాశ్మీర్ జాతీయ మహాసభాధ్యక్షుడు, అఖిలభారత సంస్థాన ప్రజామండలి ఉపాధ్యక్షుడు బక్షి గులామ్ మహమ్మద్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

తమ ఆశయం నెరవేరేవరకు కాశ్మీర్ ప్రజలు ఉద్యమాన్ని నిరంతరాయంగా సాగిస్తారని, గత కొన్ని మాసాలుగా కొందరు అజ్ఞాతవాసంలో వుండి ఉద్యమాన్ని నడిపిస్తున్నారని, వేలకొద్దీ ఇండ్లు సోదాచేసినప్పటికీ పోలీసులు వారిని పట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. (యు. పి. ఐ.)

కమ్యూనిస్టుల కేసు విచారణ

బదిలీచేయాలని దరఖాస్తు

మద్రాసు, ఫిబ్రవరి 5— మధుర సబ్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణకు పెట్టబడిన నేరాలను మద్రాసు నగరంలో యే కోర్టుకైనా బదిలీ చేయవలసిందని కోరుతూ ఎమ్. ఆర్. వెంకట్రామన్, పి. రామమూర్తి మరి యిద్దరు కమ్యూనిస్టుల తరఫున ఈ రోజున మద్రాసు హైకోర్టులో ఒక దరఖాస్తు దాఖలు చేయబడింది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఈవిషయమై నోటీసు పంపాలని, దానికి సమాధానం ఫిబ్రవరి ఆరవ తేదీలోగా రావాలని కోర్టువారు ఉత్తర్వు చేశారు.

హజరాజిల్లాలో జరిమానాలు

సిద్దిక్ అలీఖాన్ ప్రతిపాదనపై చర్చకు పండిట్ నెహ్రూ సమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5— హజరా జిల్లాలో ప్రజలపై విధించబడిన జరిమానాలు; కొండజాతులనుంచి భూమి శిస్తులను తీసుకోడం గురించి నవాబ్ సిద్దిక్ అలీఖాన్ ప్రతిపాదించనున్న ఆక్షేపణ తీర్మానంపై ఢిల్లీ అసెంబ్లీలో నేటిసాయంకాలం 4 గంటలకు చర్చ జరుగుతుంది. ఈ విషయం అత్యవసరంగా చర్చించవలసింది కాకపోయినా, ఆ ప్రతిపాదనలోని ఆరోపణలను బట్టి దానిపై చర్చ జరగడం తనకు సమ్మతమేనని పండిట్ నెహ్రూ (విదేశవ్యవహార శాఖ సభ్యుడు) తెలిపినారు.

బీహార్ అసెంబ్లీలో అమ్మకాల పన్ను బిల్లు

పాట్నా, ఫిబ్రవరి 3— బీహార్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి ఉదయం ప్రారంభమైనవి. లీగ్ సభ్యులు 34 మంది అసెంబ్లీకి హాజరుకాలేదు. నేడు బీహార్ అసెంబ్లీలో ఆర్థికశాఖమంత్రి శ్రీ అనుగ్రహనారాయణ సిన్హాగారు బీహార్ అమ్మకాల పన్ను బిల్లును ప్రవేశపెట్టారు. ఇట్టి శాసనం ఇతర రాష్ట్రాలలోకూడా వున్నదనీ, ప్రప్రథమంలో బొంబాయి ప్రభుత్వం ఈ పన్నును విధించినప్పుడు గాంధీజీకూడా ఆ పన్ను ఉద్దేశాన్ని బలపరిచారనీ తెలిపినారు. అంతట ఆ ప్రతిపాదనను అసెంబ్లీ ఆమోదించింది.

ఇండియాకు డాక్టర్ దాదా నాయకర్ల ప్రయాణం

అలహాబాదు, ఫిబ్రవరి 4— డాక్టర్ నాయకర్ (నేటాల్ భారత కాంగ్రెస్ అధ్యక్షుడు,) డాక్టర్ దాదూ (ట్రాన్స్‌వాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు) భారతదేశ పర్యటన నిమిత్తం ఫిబ్రవరి 10 వతేదీని డర్బన్‌నుంచి ఒక సముద్ర విమానంలో కిరాచీకి బయలుదేరుతున్నారని డర్బన్ సత్యాగ్రహ సంఘమువారు పంపిన తంతివార్త అఖిలభారత కాంగ్రెస్ సంఘ కార్యాలయానికి చేరింది.

బస్సుపుట్టి బండ్లవాళ్ల కడుపు కొట్టింది!"

బరంపురం, ఫిబ్రవరి 2— ఈ నెల 1 వ తేదీనుంచి బరంపురంలో టవున్ బస్సు సర్వీసు ఏర్పాటుచేయబడింది. దానికి గంజాం జిల్లా కలెక్టరు లైసెన్సు ఇవ్వడం వల్ల తమకు నష్టం కలుగుతున్నదని తమ...

మిస్టర్ జె. జె. సింగ్ మద్రాసు రాక

అమెరికా, భారతదేశాలమధ్య వ్యాపార సంబంధం పెంపొందాలి

ఉద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 5— "అమెరికాలో భారతీయ రాయబారిగా నియమించబడిన మిస్టర్ అసఫ్ అలీ అమెరికా భారతదేశాల వైజ్ఞానిక, ఆర్థిక, రాజకీయ సన్నిహిత సంబంధాలను మరింత పెంపొందించగలరని నేను విశ్వసిస్తున్నాను" అని అమెరికాలో ఇండియా లీగ్ అధ్యక్షుడు మిస్టర్ జె. జె. సింగ్ పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు. ఆయన బొంబాయినుంచి ఈనాడే మద్రాసు వచ్చారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అమెరికాతో మన వాణిజ్య, వ్యాపార సంబంధాలు మరింత ప్రోత్సహించి అభివృద్ధిచేయాలని నా అభిప్రాయం. భారతదేశపు పారిశ్రామిక వృద్ధికి ప్రస్తుతం తోడ్పడగలదేశం అమెరికా తప్ప మరేదీ నాకు కనిపించదు. అమెరికా యంత్రసామగ్రి, వాటిని నడిపించే నిపుణులు మనకు అత్యవసరం. భారతీయులు అమెరికావారికి చాలా స్నేహభావం కలదు. భారతదేశంలో వ్యాపార సంబంధాలు పెంపొందించాలని అనేకమంది అమెరికా వ్యాపారస్థులు ఆతృతపడుతున్నారు. వ్యాపార సంబంధాలు ఉభయతారకమైనవి. వాటిని మనమందరం పెంపొందించాలి. అమెరికాలో ప్రప్రథమ భారతీయ రాయబారిగా నియమించబడిన మిస్టర్ అసఫ్‌అలీ ఇందుకు తగిన సౌకర్యాలు కల్గిస్తారని నేను ఆశిస్తున్నాను."

లీగ్ విధానాలు

ముస్లిమ్ లీగ్ కార్యవర్గనిర్ణయాన్ని గురించి మీ అభిప్రాయమేమని అడుగగా సింగ్ ఇలా అన్నారు:—"అసలు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ తీర్మానం అమాత్య ప్రణాళికను బ్రిటిష్‌వారు పిమ్మట చేసిన వ్యాఖ్యానంతో ... నదని బ్రిటిష్ ప్రభుత్వంవారు ... నా నమ్మకం. ఈ అభిప్రాయాన్ని లార్డ్ పెథిక్, మిస్టర్ అట్లీ ... వరకు తెలియచేసిన సంగతి ... విషయమే. బ్రిటిష్ ప్రభుత్వంవారు ... ప్రకటనలోని పదప్రయోగంమీద ... ఆధారపడతవని నాకు తోస్తున్నది.

"ఆ ప్రకటన వెలువడ్డ పిమ్మట ... నిర్ణయాన్ని పునర్విమర్శింపవచ్చు.

ఆ విధంగా పునర్విమర్శించి ప్రజా ... పాల్గొనవచ్చు. పాకిస్తాన్ ... పెట్టిన పోరాటం సాగించడానికే ... సూచిస్తుంది. కాని, పాకిస్తాన్ గురించి గంభీరంగా మాట్లాడుతున్నప్పటికీ ... సాగించడానికి ముస్లిమ్ లీగ్ ప్రస్తుతం ... వదలేదని నాకు తోస్తున్నది. అందువల్ల ... లీగ్ నిర్ణయ... నేను ఆశిస్తున్నాను.

ఏడు సంవత్సరాల తర్వాత ... భారత దేశానికి తిరిగివచ్చినందున దేశపరిస్థితులు ... ప్రశ్నించగా ప్రజలలో ... చైతన్యంఎక్కువగా ఉన్నదని, సరిహద్దురాష్ట్రం, పంజాబు మున్నగు రాష్ట్రాల అంతర్భాగాలలో ... విశదమైందని, కాని ఈ చైతన్యం ... మతవివాదాలకు దారితీసిందని ఆయన అన్నారు.

ప్రస్తుత యేర్పాట్లనుబట్టి మిస్టర్ సింగ్ ఈ నెల ఏడవతేదీని మద్రాసునుంచి ... నాగపూర్ వెడతారు. అటుపిమ్మట ... తేదీని అమెరికాకు ప్రయాణమవుతారు.

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ప్రతినిధుల సమావేశం

పిఠాపురం, ఫిబ్రవరి 2— నేటిఉదయం సుమారు 9 గంటలకు తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశం ప్రారంభమయింది. సాయంత్రం 6 గంటల వరకు సభ జరిగింది. విలేఖరులను లోనికి రానీయలేదు. సాయంత్రం కాకినాడ పట్టణ విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శిని ఈ సమావేశాన్ని గురించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"గత సంవత్సరానుభవాలను పునశ్చరణచేసుకోడంకాని, దాని కార్యక్రమ నిర్ణయంకాని జరుగలేదు. ప్రతినిధుల్లో కొందరి అమర్యాద కరమైన ప్రవర్తన ఫలితంగా మహిళా ప్రతినిధులు నొచ్చుకొని వెళ్లిపోయారు. పదవులకోసం పోరాటం ఎక్కువయింది. శాంతియుతంగా సభ ముగియలేదు. ప్రజాస్వామ్య సూత్రాలేమీ అనుసరించబడలేదు."

నూతన సంవత్సర కార్యక్రమమేమీ తనకు తెలియదనీ, ఆ ప్రసక్తే రాలేదనీ నూతన సంవత్సర కార్యదర్శి అన్నాడు.

సాయంత్రం వైజ్ఞానిక సభలో ఉపన్యసిస్తూ ఎస్. వి. ఎస్. ప్రకాష్ (రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ నాయకుడు) విద్యార్థి కాంగ్రెస్‌వారు ఢిల్లీ సాంప్రదాయాన్ని ఎదిరించి పెట్టినంతవరకు విద్యార్థులకు ముక్తి లేదన్నారు.

తరువాత ప్రతివాది భయంకరాచారిగారు మాట్లాడారు. నాటకాలతో సభ ముగిసింది.

(4 వ కాలం తరువాయి)

అమ్మగా ఆతను మద్రాసులో మరొక బ్రోకరుకు, రెండవ బ్రోకరు మూడవ వానికి విక్రయించారు. మూడవ బ్రోకరు పెర్మిట్‌లో ఉన్న 2400 లు సంఖ్యను 42000 లుగా మార్చి ఒక కంపెనీకి విక్రయించారు. ఈ సంఖ్యను మార్పుచేసిన బ్రోకరుపై ఫిర్యాదు తేబడ్డది.

"శ్రీకాకుళం విషయంలో, 1500 గజాలకు పర్మిట్ ఇయ్యగా అది వారికి అందకుండా ఒక గుమాస్తా ప్రొక్క్ పెట్టాడు. పిమ్మట ... తీసుకొని అతనిని ... మనోహర ... కంపెనీ ...

లక్నో ముస్లిముల కొట్లాటలు

350 మంది అరెస్టు

లక్నో, ఫిబ్రవరి 4—

రెండుతెగలకుచెందిన షియాలకు, సున్నీలకు ఈ రోజున జరిగిన కొట్లాటఫలితంగా ఆరుగురు గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి. ఈ సందర్భంలో 350 మందిని పోలీసువారు నిర్బంధనలో పెట్టారు.

బరోవఫత్ దినోత్సవ సందర్భంలో విధించబడిన 144 వ సెక్షన్ ఉత్తర్వును ఉల్లంఘిస్తూ కొందరు సున్నీలు ఒక ఊరేగింపుచేసి "మాదేసహాబా" (మతసూక్తులు) పఠించడం ప్రారంభించగా సున్నీలకు, షియాలకు వివాదం యేర్పడ్డది. అంతట పోలీసు జిల్లా సూపరింటెండెంటు పోలీసు సిబ్బందితోవచ్చి కొందరిని అరెస్టుచేశారు. లక్నో సున్నీ బోర్డునాయకులు పదిమందిని ఈరోజు ఉదయాన్నే ముందు జాగ్రత్తకుగాను, అరెస్టుచేశారు.

సాయుధ పోలీసుదళాలు నగరమంతటా గస్తీలు తిరుగుతున్నారు.

హోంశాఖామంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయి సాయంకాలం పోలీసు కొత్వాల్‌లో పోలీసు ఉద్యోగులతో పరిస్థితులు సమాలోచించారు!

ఆగ్రాలో ఒకని మరణం

ఈ రోజున జరిగిన మతకలహంలో ఒకరు మరణించగా ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలినవి. 144 వ సెక్షన్‌ఉత్తర్వు నుల్లంఘించి కొందరు ఊరేగింపు జరిపారు. నల్గీ మండి బజారులో కొన్ని కొట్లాటలలో దోపిడీలు జరిగినవి.

రాళ్లు రువ్వుట నిలుపుదల చేయుటకు పోలీసులు పాటులు కాల్చి అనేకమందిని అరెస్టుచేశారు.

ఢిల్లీలో ఏనుగు ఊరేగింపు

ఢిల్లీ ముస్లిములు ఈద్-ఉల్-మిలాద్ పండుగలో ఏనుగు ఊరేగింపు ఉత్సవం జరపగా ఏనుగుతో ఊరేగింపుకు లైసెన్సు లేనికారణాన్ని పోలీసువారు అటంకపరచారు. కాని ప్రజలు గంటలకాలం కదలకుండా కూర్చున్నందున పోలీసువారు ఊరేగింపు సాగనిచ్చారు.

బెంగాల్ అసెంబ్లీ

కలకత్తా, ఫిబ్రవరి 3—

బెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి సాయంకాలం ప్రారంభమైనవి. అసెంబ్లీలోని ముగ్గురు సభ్యులు, ఆయిదుగురు ప్రసిద్ధ వ్యక్తులు మరణించినందుకు సానుభూతి సూచకంగా నేడు అసెంబ్లీ సభ్యుల వ్యవహారాలను మర్నాటికి వరకు వాయిదా వేశారు.

"ఇవి విపరీతవాంఛలు"

ప్రజాపరిషత్తు విషయమై ముస్లింలీగ్ చేసిన తీర్మానంపై "లండన్ టైమ్సు" నిశిత విమర్శ

లండన్, ఫిబ్రవరి 4—

గత వారం కరాచీలో ముస్లిం లీగ్ వర్కింగ్‌కమిటీ చేసిన నిర్ణయాలను "టైమ్స్" పత్రిక విమర్శిస్తూ, వాటిలో కొన్ని "విపరీతమైనవి" అని వర్ణించి, ముస్లిముల భయసందేహాలను తొలగించవలసిందని కాంగ్రెస్‌కు సలహా యిస్తున్నది.

"టైమ్స్" పత్రిక ఇంకా యీ క్రింది విధంగా వ్రాసింది:

"కరాచీ నిర్ణయాలు అసాధారణమైనవని ఇండియాలో అభిప్రాయమేర్పడినట్లుగానే బ్రిటన్‌లో కూడా అభిప్రాయపడుతున్నారు. ముస్లిం లీగ్ గత వేసవిలో చేసిన "ప్రత్యక్ష ప్రతిఘటన" తీర్మానం ఫలితంగా ఇండియాలో మతకలహాలు తీవ్రతర స్వరూపం దాల్చినవి. విషాదకరమైన "ప్రత్యక్ష ప్రతిఘటన" తీర్మానంలోని ధోరణి, పదప్రయోగం కరాచీ తీర్మానం జ్ఞప్తికి తెస్తున్నది.

"కాని, ప్రత్యక్ష ప్రతిఘటన తీర్మానంకంటె కూడా కరాచీ తీర్మానం క్రమబద్ధ భారత రాజ్యాంగాభివృద్ధికి అవరోధం కలిగిస్తున్నది. విస్తృత పాతమైన పరిశీలకులెవరూ ఇది కాదనలేరు. కాంగ్రెసు వైఖరిపట్ల తను అసంతృప్తి చెందడానికి లీగ్‌కు కారణాలు కలవు అయితే, అది తన అసంతృప్తిని వెల్లడించడంలో తిరిగి మత విభేదాలనే సాకుగా చూపుతూ, మరొకసారి తన అశక్తతను ప్రదర్శించింది.

"జనవరి 6 వ తేదీ తీర్మానం ద్వారా అది బ్రిటిష్ వ్యాఖ్యానాన్ని కొన్ని షరతులతోమాత్రమే కాంగ్రెస్ ఆమోదించింది. ప్రజాపరిషత్తు త్వరలో సెక్షనులుగా విడిపోనున్నది. వాటిలో నిర్ణయాలు వ్వల్ప మెజారిటీతో జరగాలని కాంగ్రెస్ తెల్పు తున్నది. అయినప్పటికీ, బ్రిటిష్ వ్యాఖ్యానాన్ని ఆమోదించడమే కాంగ్రెస్ తీర్మానంలోని సారాంశం.

"రాష్ట్రీయవర్గీకరణ విషయంలో రాష్ట్రాలపై బలాత్కారం జరగరాదనీ, పంజాబులోని సిఖ్ఖుల హక్కులు కాపాడబడాలనీ కాంగ్రెస్ కోరడం లీగ్‌కుగల సందేహాల దృష్ట్యా వాంఛనీయం కానప్పటికీ, ముస్లిం లీగ్ కోరుతున్న వాగ్దానాలనే ఆది సిఖ్ఖులకు, అస్సాముకు, సరిహద్దు రాష్ట్రానికి యివ్వాలని కాంగ్రెస్ కోరుతున్న దన్నమాట.

రాష్ట్ర వర్గీకరణ సూత్రానికి ప్రమాదంలేకుండా లీగ్ ఈ విధంగా చేసివుండవలసింది. దురదృష్టవశాత్తు లీగ్ కార్యవర్గం ఈ అవకాశాన్ని జారవిడిచింది. బీహారు మతకలహాలవల్లనేమి, అస్సాం అధికారులు కొందరు ముస్లిములను ఆ రాష్ట్రం నుంచి పంపివెయ్యడంవల్లనేమి, పంజాబులో లీగ్ చర్యలపై ప్రభుత్వ నిషేధంవల్లనేమి దానికి ఆగ్రహకారణాలు చాలా కలవనడంలో సందేహంలేదు.

"ముస్లిం లీగ్ ప్రవేశించని కారణాన ప్రజాపరిషత్తు కార్యక్రమం నిల్పబడదనీ, లీగ్ విలంబన పుచెత్తులు వినిగిస్తున్నవని చాలా విమర్శలు వెలువడ్డాయి. కాని, అమాత్య ప్రణాళిక విఫలమైనదనీ, ప్రజాపరిషత్తును రద్దుచెయ్యాలనీ బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ ముస్లిం లీగ్ తీర్మానం చెయ్యడం విపరీతమైనట్టిది.

"అమాత్య ప్రణాళిక విఫలంకాలేదు. ముస్లిం లీగ్ తనపై బరిమూలంగా ప్రజాపరిషత్తు విజయవంతం కావడం దుర్ఘటం చేస్తున్నప్పటికీ, వివిధ వర్గాలమధ్య సమాధానం పొసగి, భారత రాజ్యాంగ విధానం ఉత్పన్నం కావడానికి ఇప్పటికీ అవకాశం వున్నదని అమాత్య ప్రణాళిక ఆశ కలిగిస్తున్నది.

అన్ని వర్గాలకు ప్రాతినిధ్యంలేని ప్రజాపరిషత్తు తయారుచేసిన రాజ్యాంగ విధానాన్ని అందుకు

(మిగతా 6 వ కాలంలో)

పంజాబులో ముస్లింలీగ్ శాసనధిక్కారం

లాహోర్‌లో మొత్తం 61 మంది అరెస్టు

లాహోర్, ఫిబ్రవరి 4—

పంజాబు ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు నుల్లంఘించి పెద్ద ఊరేగింపు జరిగినందుకుగాను ఈ రోజు సాయంకాలం లాహోర్ నగర ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు నవాబ్ జాదా రషీద్ అలీఖాన్, మరి 60 మంది ముస్లిములు అరెస్టుచేయబడ్డారు.

నిన్నటిరోజున అరెస్టుచేసిన పదకొండుగురు ముస్లిమ్ స్త్రీలను పోలీసు లారీలో ఊరువెలుపలకు తీసుకువెళ్లి లారీనుంచి దిగమనగా వారు నిరాకరించినందుకు లారీలోనే భాష్పవాయు ప్రయోగం చేశారు. అంతట వారు రోడ్డుమీద పడివుండగా ముస్లిమ్‌లీగ్‌వారు మోటారులోవచ్చి తీసుకువెళ్లారు.

నవఖాలీలో హత్యాకాండ

బెంగాల్ కౌన్సిల్‌లో అడ్జర్నుమెంటు తీర్మానం

బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశాలు నేడు ప్రారంభమైనవి.

గత అక్టోబరులో నవఖాలీ త్రిపుర జిల్లాలలోని హత్యాకాండను గురించి, ఈ సందర్భంలో బెంగాల్ ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోక పోడాన్ని గురించి కౌన్సిల్‌లో ఒక అడ్జర్నుమెంటు తీర్మానం ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనపై ఫిబ్రవరి 6 వ తేదీన చర్చ జరుగుతుంది.

"ప్రజాపరిషత్తులో చేరడం ముస్లింలీగ్ కే శ్రేయస్కరం:" గాంధిమహాత్ముని ఉద్బోధ

సోదుర్‌పూర్, ఫిబ్రవరి 4—

నిన్న సాయంత్రం ప్రార్థనసభలో ఉపన్యసిస్తూ ప్రజాపరిషత్తును రద్దుచేయాలంటూ ఇటీవల లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానం ప్రసక్తితెచ్చి, ప్రజాపరిషత్తులోచేరి తమకున్న కష్టాలను ముస్లిం లీగ్ వెల్లడించడం జరిగితే తాను సంతసించగలనని, ముస్లిం లీగ్ హింసద్వారా తన కోరికను సాధించడానికి ప్రయత్నించడం లేదని తనకు తెలుసునని, స్వలాభాన్ని కాంక్షించైనా లీగ్ ప్రజాపరిషత్తులో చేరడమే శ్రేయస్కరమని కూడా గాంధీజీ అన్నారు. (ఈ వార్తను సంగ్రహంగా నిన్నకూడా "ఆంధ్రపత్రిక" తాజావార్తలో ప్రకటించింది—ఎడిటర్)

బ్రిటిష్ ప్రభుత్వం విధినిగురించి ముచ్చటిస్తూ, అమాత్య ప్రణాళిక ప్రకారం అది వ్యవహరించవలసి వుంటుందని, భారతదేశంతో వ్యవహరించడంలో ఇంతవరకు బ్రిటిష్ ప్రభుత్వం సంపాదించుకొన్న ఖ్యాతిని ఇప్పుడు పోగొట్టుకొనకాలదని తా నాశిస్తున్నాననికూడా గాంధీజీ అన్నారు.

ప్రజాపరిషత్తు విషయంలో ముస్లింలీగ్ చేసిన తీర్మానాన్నిగురించి గాంధీజీ నేడు ప్రార్థన సమావేశంలో ఇలా అన్నారు:

కాంగ్రెస్ తీర్మానం చిత్తశుద్ధితో కూడుకున్నది కాదనీ, కాంగ్రెస్ తీర్మానంలోని మాటలూ, కాంగ్రెస్ ఉద్దేశమూ ఒకటికాదనీ ముస్లింలీగ్ భావిస్తున్నట్లు వారు చేసిన తీర్మానాన్నిబట్టి నేను ఊహించుకుంటున్నాను. ప్రజాపరిషత్తు ఎన్నికలు, దాని కార్యకలాపాలు న్యాయబద్ధమైనవి కావని లీగ్ తీర్మానం సూచిస్తున్నది. ఒకరు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదని మరొకరు ఆరోపించడం సబబుకాదు. మహత్తరసంస్థలు ఒకదానిని మరొకటి శత్రుసంస్థగా పరిగణించడం సమంజసంకాదు. అట్టి అభ్యాసం మన స్వాతంత్ర్యానికి దారితీయలేదు.

"ఈ ప్రజాపరిషత్తు ఎన్నికలు, కార్యకలాపాలు న్యాయబద్ధమైనవికావనిదో, వాటినిగురించి న్యాయస్థానంలో సవాల్ చేయవచ్చు. అలా జరగనినాడు అట్టి ఆరోపణలు నిరర్థక మౌతాయి. 1920లోను, తదనంతరం నేను న్యాయస్థానాలను ఆమోదించలేదు. ముస్లింలీగ్ వారుకూడా ఆదేవైఖరిని అవలంబించేపక్షంలో వారున్యాయబద్ధతనుగురించిన ప్రసక్తిని ఎన్నడూ రానివ్వకూడదు. లీగ్‌వారికి అట్టి విశ్వాసం వున్నచో, వారు ముస్లిం సమస్య విషయంలో కాంగ్రెసు చిత్తశుద్ధిని పరిశోధించాలనే వారికి నా సలహా. వారు ఖడ్గబలంపై ఆధారపడదలచుకుంటే తప్ప-వారి అట్టి ఉద్దేశం లేదని నాకు తెలుసు-వారు విధిగా ఈ పద్ధతిని అనుసరించాలి.

"ప్రజాపరిషత్తు సవర్ణ హిందువులకు మాత్రమే ప్రాతినిధ్యం వహించివున్నట్లు ముస్లిం లీగ్ సూచించింది వాస్తవంగా ప్రజాపరిషత్తులో షెడ్యూల్డ్ తరగతివారు, క్రైస్తవులు, పార్సీలు ఆంగ్లో-ఇండియనులు వున్నారు వారందరూ తాము భారతదేశ పుత్రులనే భావమే నిశ్చయంగా కలిగివున్నారు డాక్టర్ అంబేద్కర్ కూడా ఈ ప్రజాపరిషత్తుకు హాజరైనారు. ఇక దానికి హాజరైన తక్కిన షెడ్యూల్డ్ తరగతివారినిగురించి పేరు చెప్పనవసరంలేదు సిఖ్ఖు ప్రతినిధులుకూడా ప్రజాపరిషత్తులో పాల్గొన్నారు. వారందరూ తమతమ ప్రత్యేక సమస్యల విషయమై ప్రజాపరిషత్తులో వాదించవచ్చును.

బ్రిటిష్ ప్రభుత్వ విధి

ప్రజాపరిషత్తును బ్రిటిష్ ప్రభుత్వంవారు రద్దుచేయాలని ముస్లింలీగ్ వాదిస్తున్నది. బ్రిటిష్ ప్రభుత్వంవారు ఇప్పుడు చిక్కు పరిస్థితిలో పడినా వారు స్వేచ్ఛగా వెల్లడించిన ప్రణాళికకు బద్ధులై వుంటారని ఆశిస్తున్నాను. ఆ ప్రణాళిక ప్రకారం ఏవో కొన్ని రాష్ట్రాలు స్వతంత్రంగా వుండదలచినప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వంవారు తాము ప్రకటించిన ప్రణాళిక ప్రకారం విధిగా నడుచుకోవాలి.

ఇండియా విషయంలో ఇదివరకు న్యాయంగా వ్యవహరించారన్న ఖ్యాతిని బ్రిటిష్‌వారు పోగొట్టుకోరనే ఆశిస్తున్నాను.

"నేను ముస్లిం లీగ్ రాజకీయాలను గురించి ఇలా చెప్పవలసివచ్చింది. కాని, అంతమాత్రాన హిందువులు, ముస్లిములు పరస్పర విరోధభావం కలిగివుండాలని ఊహించుకోకూడదనే నా హెచ్చరిక.

"లీగ్ మనతో కలియకతప్పదు"

లీగ్ నిర్ణయంపై సర్దార్ ప్రతాప్‌సింగ్ అభిప్రాయం

లాహోర్, ఫిబ్రవరి 1—

ముస్లిం లీగ్ కార్యవర్గంవారి కరాచీతీర్మానం విషయమై యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు సర్దార్ ప్రతాప్‌సింగ్ ఇలా అన్నాడు:

"చివరకు ముస్లిం లీగ్ ఎలాగూ ప్రజాపరిషత్తులో చేరక తప్పదు. ఎంత మొండిపట్టుపట్టి బేరాలాడితె అంతలాభం వస్తుందనేఆశతోనే వారిలా కాలవిలంబన చేస్తున్నారు.

"నిజానికి కాంగ్రెస్ తీర్మానంలో ఏ పక్షంవారైనా వ్రేలుపెట్టి చూపించదగిన విషయమేమీ లేదు అందరకు సమానంగా న్యాయంజరగడమే ప్రప్రధానంగా శ్రద్ధవహించవలసిన విషయమని అంగీకరించేపక్షంలో కాంగ్రెస్ తీర్మానంలోని ప్రతి అక్షరం తూచివెయ్యబడిందని స్పష్టమవుతుంది. మైనారిటీల హక్కులను అక్రమంగా తా మనుభవించాలనే ఉద్దేశంలేనివా రెవరూ దీని కన్యథా వచించలేరు, ఇప్పుడు లీగ్ నిరాకరించడంవల్ల మైనారిటీవర్గాలవారి హక్కులపట్ల లీగుకు సానుభూతి ఏమీలేదని "బి", "సి" సెక్షన్‌లలోని మైనారిటీ వర్గాలవారి మనస్సులలో సందేహముత్పన్నంకాక మానదు. ముస్లిం లీగ్ ఇటువంటి తీర్మానం ఆమోదించడం మిక్కిలి శోచనీయం."

రాష్ట్రపతి కృపలానీ

అలహాబాదు, ఫిబ్రవరి 3—

రాష్ట్రపతి జె. బి. కృపలానీ నేడు శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీకృష్ణ కృపలానీ నందిత కృపలానీలతో సహా ఢిల్లీ మెయిలులో నేడు అలహాబాదు చేరుకున్నారు. ఆయన సోదరాలు రేపు వెడతారు. శ్రీమతి నందితకృపలానీ శాంతినికేతనానికి వెళుతుంది.

టెక్స్‌టయిల్ కంట్రోలు పునస్సిద్ధాంతం

మద్రాసు, ఫిబ్రవరి 4—

మద్రాసు ప్రభుత్వం టెక్స్‌టయిల్ కంట్రోలు కాలంలో ప్రవేశపెట్టబడిన పునర్విభజన ప్రణాళిక ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం నుంచి సేలం, ఉత్తర ఆర్కాటు జిల్లాలలో అమలులోకి వచ్చింది.

విదేశాలలో భారతీయులు

హక్కుల రక్షణ విషయమై నెహ్రూ ప్రభుత్వం శ్రద్ధ

తూర్పు ఆఫ్రికా భారతీయుల సమస్య విషయమై మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు జరగవచ్చు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 5—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ (భారత ప్రభుత్వ విదేశ వ్యవహారశాఖ సభ్యుడు) నేడు ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సేఠ్ గోవిందదాస్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, ఇలా అన్నారు: "బ్రిటిష్ కొలంబియాలోని భారతీయులకు వోటింగ్ హక్కులు కలగజేయడం విషయమై భారత ప్రభుత్వంవారు కెనడా ప్రభుత్వంతో రాయబారాలు సాగిస్తున్నారు.

"బ్రిటిష్ కొలంబియాలో భారతీయులకు వోటింగ్ హక్కులు లేకపోవడంమూలంగా, వారికి కలుగుతున్న అనర్హతలివి: వారు గ్రామీణ జిల్లా, మునిసిపల్ బోర్డులలో ట్రస్టీలుగా పనిచేయడానికి, మునిసిపల్ ఆఫీసులలో పనిచేయడానికి, జూరర్లుగా పనిచేయడానికి వీలులేకున్నది, పబ్లిక్ వర్క్సు శాఖలో కంట్రాక్టర్లుగా పనిచేయడానికిగాని, కలప అమ్మడానికిగాని వారికి అధికారంలేదు. వారికి కొన్ని వృత్తులలో తమపేర్లు రిజిస్టర్ చేసుకోడానికి హక్కులేకున్నది. భారతీయులకు న్యాయ వృత్తిలో నిషేధం లేకపోయినప్పటికీ, బార్ సంఘాల వంటివి భారతీయులను ఆ వృత్తిలోకి రానివ్వకుండా చేస్తున్నవి.

"ఈ విషయాన్ని కెనడా ప్రభుత్వంవారు బ్రిటిష్ కొలంబియా ప్రభుత్వానికి తెలియచేశారు. రాష్ట్రీయ ఎన్నికల చట్టంలోని షరతుల పరిశీలన నిమిత్తం బ్రిటిష్ కొలంబియాలో నియమించబడిన సంఘంవారు ఈ సమస్యను గురించి ఆలోచిస్తున్నారట. ఆ సంఘం ఇంకా సిఫారసులు చేయలేదని తెలుస్తున్నది."

సర్దార్ మంగళసింగ్ అడిగినప్రశ్నకు పండిట్ నెహ్రూ ఇలా జవాబిచ్చారు:

"ఈసందర్భంలో భారతీయులకుగల అనర్హతల తొలగింపువిషయమై కెనడాప్రభుత్వంవారు అనుకూలాభిప్రాయమే కలిగివున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని, భారతీయుల అనర్హతలనుగురించి రాష్ట్రీయ శాసనసభ ఆలోచిస్తున్నది.

"ఒకటి రెండు నెలలలో కెనడా హైకమిషనర్ ఇండియాలో వుండవచ్చుననీ, అలాగే ఇండియా హైకమిషనర్ కెనడాలో వుంటాడనీ ఆశిస్తున్నాము.

తూర్పు ఆఫ్రికాలో భారతీయుల ఇబ్బందులు

కెన్యా పీఠభూములలో వ్యవసాయ ప్రయోజనాల నిమిత్తం భూములను కొనడానికి, నైరోబీ, మొంబాసాలలో నివేశస్థలాలు కొనడానికి భారతీయులకుగల అనర్హతలను గురించిన ప్రశ్నకు పండిట్ నెహ్రూ ఇలా జవాబిచ్చారు:

కెన్యా పీఠభూములలోను, నైరోబీ, మొంబాసాలలోనుభూములను సంపాదించడం విషయంలో భారతీయులకుగల నిర్బంధాలను తొలగించడానికి తాత్కాలిక ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారు ఈ ఇబ్బంది నేడు కొత్తదికాదు. దీనిమూలంగా భారతీయులేకాక, ఆఫ్రికా ఆదిమవాసులుకూడా బాధపడుతున్నారు.

"ఇటీవల తూర్పు ఆఫ్రికాలో కొన్ని వలస బిల్లులు ప్యాసుచేయబడినవి. వీటిమూలంగా భారతీయులకు తూర్పు ఆఫ్రికాలో ప్రవేశించడానికి వీలులేకపోతున్నది. ఈ సందర్భంలో తూర్పు ఆఫ్రికాకు భారతీయ రాయబారవర్గం పంపబడింది. దాని నివేదికను గురించి ప్రస్తుతం ఆ ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

ఈ విషయంలో భారతీయులపైగల నిర్బంధాలు తొలగడానికి సాధ్యమైనట్టి అవసరమైనట్టి చర్యను ప్రభుత్వంవారు తీసుకుంటారు. మన పూర్వానుభవాన్నిబట్టి ఇలాటి విషయాలలో విజ్ఞప్తులవలన లాభంలేదన్న సంగతి అందరికి తెలిసిన విషయమే.

విదేశ భారతీయుల సమస్య భారతదేశ స్వాతంత్ర్య సమస్యతో సమ్మిళితమై వున్నది. ఇండియాకు స్వాతంత్ర్యం లభించడంతో, విదేశాలలోని భారతీయుల స్థితికూడా చాలా వరకు చక్కబడగలదు."

"తూర్పు ఆఫ్రికా భారతీయ సమస్యను మిత్రరాజ్య సమితి ఎదుటపెట్టడం విషయమై ప్రభుత్వంవారు ఆలోచిస్తారా" అని సేఠ్ గోవిందదాస్ ప్రశ్నించగా, "అలాగే ఆలోచిస్తా"రని పండిట్ నెహ్రూ జవాబిచ్చారు.

మరొక ప్రశ్నకు పండిట్ నెహ్రూ జవాబిస్తూ, భారతీయులు కోరే హక్కుల మూలంగా ఆఫ్రికా ఆదిమ నివాసుల హక్కులకు అనర్థం కలగకుండా చేయడానికి జాగ్రత్త పడుతున్నామన్నారు.

రాష్ట్రాలలో హిందుస్థానీ ప్రచారం

హిందీ ప్రచారసభవారి సూచనలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1—

అఖిలభారత హిందీ ప్రచారసభ కార్యవర్గ సమావేశం ఈ రోజున డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్యక్షతను జరిగింది.

విద్యార్థులందరు నాగరి, ఉర్దూ లిపులలో హిందుస్థానీ నభ్యసించుట లక్ష్యముగా పెట్టుకుని, హిందుస్థానీ భాషను ఆ రెండు లిపులలోను వ్యాపింపజేయుటలో మరింత కృషిచేయమని రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ సభవారు తీర్మానించారు.

ప్రభుత్వ పాఠశాలలలోను ప్రభుత్వపు గ్రాంటును పొందుతున్న పాఠశాలలలోను హిందుస్థానీ ఉపాధ్యాయులను నియమించమని, హిందుస్థానీ పరీక్షలలో రెండు లిపులలోను ఉత్తీర్ణులైన వారికే సర్టిఫికెట్లు నీయాలని, వారికి స్కాలర్‌షిప్‌లు, బహుమతులు యేర్పాటు చేయమని రాష్ట్రప్రభుత్వాలను కోరారు.

అన్ని రాష్ట్రాలకు కలసి "హిందూస్థానీ క్వాలిఫై" అనే పట్టభద్ర పరీక్షను యేర్పాటు చేయుటకు తీర్మానించారు వివిధ రాష్ట్రాలలో యేర్పాటుకానున్న శిక్షణకేంద్రాలలో హిందుస్థానీ ప్రచారక పరీక్షకు సెలబస్ నిర్ణయించారు.

అఖిలభారత హిందీ ప్రచారసభ (వర్ధా)వారి యాజమాన్యాన ఒక హిందుస్థానీ మాస పత్రికను నడిపించుటకు నిశ్చయించారు.

హోటళ్లలో పాలవాడకం

కంట్రోలు ఉత్తర్వు

మద్రాసు, ఫిబ్రవరి 3—

అవసర వస్తువుల సప్లయిచట్ట నిబంధనల క్రింద, కాఫీహోటళ్లు మొదలైన ఫలహార శాలలలో పాల ఉపయోగాన్ని కంట్రోలుచేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటించారు:-

ఒక్కొక్క ప్రాంతానికి ప్రభుత్వంవారిచే నియమింపబడిన తేదీలలో ఈ ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

ఈ చట్టనిబంధనల ననుసరించి ఆవుపాలు, గేదెపాలు, గొర్రెపాలు, మేకపాలు, పాలపొడి వాడుగా పరిగణింపబడును.

హోటళ్లు ఫలహారశాలలు, టీవాళ్లు, ఐస్‌క్రీమ్‌వాళ్లు, ఉండేభోజన, ఫలహారశాలలు మున్నగు వాటిలో ఐస్‌క్రీమ్, పేడా, కోవా మున్నగు పదార్థాలను పాలతో తయారుచేసి విక్రయించరాదు.

నెయ్యి, వెన్న, కాఫీ, కోకో మున్నగు వాటికి పాల ఉపయోగించడానికి ఈ నిషేధం వర్తించదు.

సింధు అసెంబ్లీ

కరాచీ, ఫిబ్రవరి 3—

సింధు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 17 వ తేదీనుంచి ప్రారంభమౌతాయి. ఈ సందర్భంలో 15 ప్రభుత్వ బిల్లులు చర్చకు వచ్చును.

కాకినాడ, ఫిబ్రవరి 2—

కంట్రోలు ధరకన్న హెచ్చుధరకు గుడ్డలు అమ్మినందుకుగాను, ఇద్దరు బట్ట గుడ్డల వ్యాపారస్తులను పోలీసువారు అరెస్టు చేశారు.

మలయాకు భారతీయుల వలస నిషేధం

పండిట్ శ్రీ కృష్ణదత్త పలివాల్:—"ఆజాద్ హింద్ ప్రభుత్వ సభ్యులలో ఒకరగు మిస్టర్ ఇ. వి. దేవీ (మలయా భారత కాంగ్రెసు అధ్యక్షుడు) మలయాకు భారతీయుల వలసను భారత ప్రభుత్వం నిలిపివేయాలని సూచించిన సంగతిని భారత ప్రభుత్వం గుర్తించిందా?

పండిట్ నెహ్రూ: "1938 లగాయతు మలయాకు నిపుణులైన కార్మికుల వలస నిలిపివేయబడింది. నైపుణ్యంలేని కార్మికుల వలసను ఇకమీద నిలిపివేయాలన్న ప్రశ్న ఉత్పన్నం కాదు. నిపుణులగు కార్మికులను మలయాకు పంపడం సందర్భంలో భారతీయ వలసచట్ట నిబంధనలను పాటించాలి. అనగా వలసప్రజలకు మలయాలో ఉద్యోగం ఇచ్చేవారు ఏ షరతులపై కార్మికులను తీసుకుంటారో, వాటి విషయమై వలసప్రజల రక్షకుడు (ప్రొటెక్టర్) మొదట సంతృప్తి చెందవలసి వుంటుంది. అందువలన మలయాకు అట్టి కార్మికుల వలసను నిలుపుదలచేయడం అనవసరమనే భారత ప్రభుత్వంవారు భావిస్తున్నారు.

(3 వ కాలం తరువాయి)

అయిష్టంగావున్న ప్రాంతాలలో అమలు జరపరాదనే బ్రిటిష్ ప్రకటనపై ముస్లిం లీగ్ ఆధారపడినట్లుంది. అందుచేత, మెజారిటీ అభివృద్ధికి ఒక మైనారిటీ అనిర్దిష్టంగా అవరోధం కలిగించజాలదనేదికూడా ప్రధానమైనది. బహుశా ముస్లిం లీగ్ ఈ విషయాన్ని కానలేక పోతూవుండవచ్చు

కాంగ్రెసుకు విజ్ఞాపన

"భారతదేశంలో ఐకమత్యం కుదిరే అవకాశాలు దిగజారే పరిస్థితికి లీగ్, కాంగ్రెస్‌లు రెండూ కూడా నిందించబడ గలవు.

"అమాత్య ప్రణాళికను ఆమోదించినందుకు లీగ్ పరితపిస్తూ, ఇక సమాధానపడరాదనే పట్టుదలతో పాకిస్తాన్‌నే లక్ష్యంగా పెట్టుకొనివుండవచ్చు. అదే అయితే లీగ్-కాంగ్రెస్‌ల సమాధానం అత్యవసరమని గుర్తించి, ప్రజాపరిషత్తులో లీగ్ ప్రవేశించకుండా సాకులు చెప్పడానికి అస్కార మియ్యకపోవడం కాంగ్రెస్ బాధ్యత.

"ప్రజాపరిషత్తు సమావేశం వాయిదాపడింది. ఈ లోగా కాంగ్రెస్ నాయకులు తాత్కాలిక ప్రభుత్వంలోని లీగ్ మంత్రుల స్థానాలకు ప్రమాదం రానియ్యక, కాయకష్టులా లీగ్ సందేహ నివృత్తికి ప్రయత్నించడం వివేకంకాగలదు. వారి రాజకీయ పరిజ్ఞానంపై సమస్యాపరిష్కారం చాలావరకు ఆధారపడివుంటుగలదు. లీగ్‌ను లక్ష్యపెట్టనక్కరంలేదని వారు భావిస్తే, భారతదేశంలో రక్తపాతం జరగగల ప్రమాదం వుంటవచ్చు.

"ప్రజాపరిషత్తు తన విధి నిర్వహణకు శక్తిసిద్ధమైంది. అందులో కాంగ్రెస్ పార్టీకి ప్రాబల్యం వున్నప్పటికీ, అది కేవలం హిందూ సంస్థకాదు. నాన్ ముస్లిం మైనారిటీలకు దానిలో తగినంత ప్రాతినిధ్యం కలదు.

"కాని, అది ముస్లిం హక్కులను ఏ-తగా కాపాడినప్పటికీ, ముస్లిం లీగ్ ప్రతినిధులు లేనిదే ప్రజాపరిషత్తు సంపూర్ణం కాజాలదు.

"తాము రాయబారాలు జరిపినం ఒక ప్రజాపరిషత్తు లోపనో, సంఘ ప్రజాపరిషత్తుల లోపనో సన్నయ మయేవరకు నిరీక్షించడం ముందుకు రావడానికి సందేహించడం తప్పదు."



అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

ది మద్రాస్ ఫ్రూట్స్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్

12, బందరు వీధి - జి. టి., మద్రాసు

పండ్లు, కూరగాయలు అమ్మే వర్తకుల, కమీషన్ ఏజెంట్ల ప్రథమ రాష్ట్రీయ మహాసభ మద్రాసు నగరంలో 1947 ఫిబ్రవరి కడపటి వారంలో జరుగుతుంది. అందువలన, జిల్లాలలోని వర్తకులందరూ వారి పూర్తివిలాసాన్ని పొడ్డ మైనంత త్వరలో పై సంఘానికి తెలియపరచాలని కోరుతున్నాము. ఇలా చేసినచో, ఈ మహాసభను గురించి ఈ సంఘంవారు వర్తకులకు వివరాలు తెలియచేయడానికి వీలుపడుతుంది.

(సంతకం) ఎస్. నటేశ ముదలియార్, ప్రెసిడెంటు.



'మాలి', (నెలకో పుస్తకం)

తెలుగుదేశమంతటా ఏజంట్లు కావాలి. కాపీ నాలుగణాలు. 25 కాపీలకు ధరావతు పది రూపాయలు. వివరాలకు:

N. R. CHENDUR,
2-Washermen Alley, G. T., MADRAS.

పోస్టుబాక్సు నెం. 1151, ధాకలపేట, మదరాసు.



ఏజంటు: పి. ఓ. ఎస్. బావన్ 4, బందరువీధి, మద్రాసు.

3 నిమిషాలలో ఉబ్బసంవ్యాధి క్రిములు సంహారం

గొంతుక అణిచివేయునట్టి, ఆయాసపెట్టునట్టి గురక తెప్పిస్తున్నట్టి ఉబ్బసము, శ్వాసకాస, మీ శరీరానికి విషప్రాయమై ఆరోగ్యాన్ని చెడగొట్టి, పండెను దుర్బలపరుస్తాయి మెండాకో (MENDACO) అనునది అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన ఔషధం. అది 3 నిమిషాలలో ఉబ్బసం వ్యాధి క్రిములను సంహరిస్తుంది, రక్తాన్ని శుద్ధి చేస్తుంది, శరీరానికి నూతనశక్తి, ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అందువలన మీకు రాత్రులలో హాయిగా నిద్ర, మంచి జీర్ణశక్తి, జీవితసుఖం లభిస్తుంది మెండాకో (MENDACO) ఉపయోగించగా మీకు 24 గంటలలోపున బాధతొలగింది, సులభంగా శ్వాస పీల్చడానికి వీలుపడేలాగ చేస్తుంది. 8 రోజులలో ఉబ్బసాన్ని సంపూర్ణంగా పోగొట్టుతుంది. లేనిచో ఖాళీ ప్యాకేజిని పంపినచో సొమ్ము వాపసు చేయబడుతుంది మెండాకోను (MENDACO) నేడే మీ కెమిస్టునుండి తెప్పించుకొండి ఇది మీకు పూర్తిగా ఎంతగానో ఉపకారాన్ని, శ్వాసకాసను, ... వ్యాధిని అద్భుత నివారణౌషధం.

Mendaco మెండాకో

Ad. No. BD 3/1.

మా పవర్ మెషిన్‌లో తయారయే స్వచ్ఛమైన 160 & 100 బిళ్లలు గల

శక్తి మార్కు కర్పూరం టిన్నులు

మీ ప్రదేశంలో గల మా ఏజెంట్లవద్ద పొందవచ్చును ఏజెంట్లులేని ప్రదేశాలలోమాత్రం మాకు ఆర్డర్లు పంపవచ్చు. ముద్దకర్పూరం, పొడుం టోకువ్యాపార్లులకు, చిల్లర వ్యాపారులకు సరఫరా చేయబడుతుంది.

ఉత్పత్తిదారులు:

బొంబాయి ట్రేడింగ్ కంపెనీ,

3/516, హైరోడ్, తిరువళ్లిక్కేణి, మద్రాసు.

JUST UNPACKED

సరికొత్త సరుకు ఇప్పుడే చేరింది

ఎలెక్ట్రికల్ సామానులు, ఇంగ్లండులోను, యు. ఎస్. ఏ. లోను తయారైన ఫౌంటెన్ పెన్స్, ప్రశస్తమైన నల్ల, కాపీయింగ్, రంగు పెన్సిళ్లు, పాప్పీ అండ్ స్ప్రాంగ్ రైమ్‌జ్యాస్ ట్రిమ్మర్లు, గొడుగులు, థర్మాఫ్లాస్కులు, 1. పి. హోల్ 1 పాయింట్; హరికేన్‌లాంతర్లు, టాయిలెట్‌సామానులు, స్టేషనరీ వస్తువులు వగైరా.

జిల్లాలలో వ్యాపారాన్ని వృద్ధిచేయడంకోసం ప్రత్యేకమైన స్వల్పధరలు నిర్ణయింపబడినవి. వివరాలకు వెంటనే వ్రాయండి.

ALL-INDIA TOILET DISTRIBUTORS,
Dr. Subbarayan Road, SALEM.

కావలెను

అంబాళ్ ఆయింట్‌మెంట్‌ను, ఆజాద్ టూత్ పౌడర్‌ను విక్రయించడానికి జిల్లా సోల్ ఏజెంట్లు కావలెను.

షరతులకు వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:—

మెసర్స్ ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ

దానవాయిపేట - - - రాజమండ్రి



చెన్నరాష్ట్రానికి మరకదుళ్లు

కోటాల విషయమై కేంద్రప్రభుత్వంవారి వైఖరి చట్టసమ్మతమైనదికాదని ప్రధాని ప్రకాశం వాదం

మద్రాసు ప్రభుత్వంవారి టెక్స్టయిల్ విధానం సరియైనదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభలో సమర్థన

మద్రాసు, ఫిబ్రవరి 4—

మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడ్డ మరకదుళ్ళ విషయమై కేంద్రప్రభుత్వం అవలంబించిన వైఖరి చట్టసమ్మతమైనది కాదని నేటి మధ్యాహ్న ఫలహారానంతరం తిరిగి సమావేశమైన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో మద్రాసు ప్రభుత్వ టెక్స్టయిల్ విధానంపై చర్చను ప్రారంభిస్తూ ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

కాంగ్రెస్ ఆశయాలను త్రికరణశుద్ధిగ అమలపెట్టడానికి కంకణం కట్టుకొన్న మద్రాసు ప్రభుత్వం లెజిస్లేచర్ పార్టీ సభ్యులుకూడా కృత్తిని ప్రోత్సహించి, అభివృద్ధిపరచే విధానాన్ని ఆచరణలో పెట్టడానికి పూనుకొన్నారు. మహాత్మాగాంధి ఈ ప్రభుత్వ విధానానికి తన సంపూర్ణమైన ప్రోద్బలం ఇవ్వడమేగాక ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి విషయమై న్యాయశాస్త్రజ్ఞుల అభిప్రాయం తెలుసుకోవలసిందని వారికి సలహా యిచ్చారు. న్యాయశాస్త్రజ్ఞులు మద్రాసు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య న్యాయసమ్మతమైనదని సమర్థించారు. ఈ విషయమై మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ సందర్భంలో ముందుముందు కలుగబోయే పరిణామాలను గుర్తించి సభవారి తెరింగించి వారి సలహా కావాలని హామీ యిచ్చారు.

చర్చ ఇంకా ముగియలేదు. సమావేశం రేపు 8-30 గంటలకు వాయిదా వేశారు.

ప్రధానమైన గంభీరోపన్యాసంచేస్తూ శ్రీ ప్రకాశం పంతులుగారు ఖాదీ పరిశ్రమను ప్రోత్సహించే విషయంలో మద్రాసు రాష్ట్రంకోసం కేటాయించబడ్డ మరకదుళ్ళను వాపసుచేసివెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించడానికిగల పుట్టుపూర్వోత్తరాలను వరుసగా విశదీకరించి చెప్పారని తెలుస్తున్నది.

ప్రకాశం పంతులుగారు ఇంకా యిలా అన్నారు: మన వరిపాలనా విధానంలోను ఖాదీ కార్యక్రమానికికూడా తగినస్థానం కల్పించబడాలని ముఖ్యోద్దేశ్యంతో వున్న స్వచ్ఛమైన కాంగ్రెస్ నిర్మాణాత్మక నేను ప్రస్తుత "టెక్స్టయిల్ విధానాన్ని" అమలుపరచడానికి విశ్వయించుకున్నాను. ఈ విధానానికి గాంధీ మహాత్ముని సంపూర్ణ ప్రోద్బలం వున్నది. ఖాదీ ఉత్పత్తిని ప్రోత్సహించదల్చుకున్నప్పుడు అది బాగా వ్యాప్తి చెందడానికి మనం అవకాశం కల్పించవలసి వుంది. ఇది కొనసాగాలంటే రాష్ట్రంలో కొత్త బట్టల మిల్లులు స్థాపించ బడడానికి ప్రభుత్వం అనుమతించకూడదు. ఈ విషయం గాంధీజీకి నివేదించబడినప్పుడు, ఖాదీ బాగా వ్యాప్తి పొందడానికి తగిన అవకాశం కల్పించబడాలనే అభిప్రాయంతో ఆయన పూర్తిగా ఏకీభవించారు.

మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడిన మరకదుళ్ళ విషయంలో ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి న్యాయసమ్మతంగాలేదు. కేటాయించబడ్డ మరకదుళ్ళను వాపసుచేసి వెయ్యాలని మద్రాసు ప్రభుత్వం చేసిన నిశ్చయాన్ని ఆమోదించడం లేదని కేంద్ర ప్రభుత్వంనుంచి వర్తమానం రాగానే ఆ సమాచారం గాంధీజీకి తెలియజెయ్యబడింది. ఈ విషయమై న్యాయశాస్త్రనిపుణుల అభిప్రాయం తీసుకోవలసిందని ఆయన సలహాయిచ్చారు. వెంటనే ఈ విషయమై తన అభిప్రాయం ఇవ్వవలసిందని అడ్వకేట్ జనరల్‌ను అడుగగా, కేంద్రప్రభుత్వంవారి వైఖరి న్యాయసమ్మతంగా లేదని, మద్రాసు ప్రభుత్వం యీ కదుళ్లను తమకవసరంలేదని తిరగగొట్టివెయ్యడానికి న్యాయశాస్త్రరీత్యా ఎట్టి ఆక్షేపణ వుండబోదని అతడు తెలియజేశాడు. ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో ఇంకా ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నది. పర్యవసానం తెలగానే సభవారికి నివేదిస్తాను."

శ్రీ ఎన్. ఎస్. వరదాచారిగారు ఖాదీవిధానాన్ని అమలుపరచాలన్న సదుద్దేశాన్ని బలపరుస్తూ, ప్రస్తుతం కొత్తబట్టలమిల్లుల స్థాపనను నిరాకరించడానికి తగినంతగా ఖాదీ అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు ఇంకా విజయవంతంగా జరగలేదేమో అని తమసందేహం వెలిబుచ్చారు. అయినా, ఈ ఖాదీవిధానాన్ని గురించి అప్పుడప్పుడు చర్చలు జరిపి అవసరమైన మార్పులు చేస్తూవుండాలని ఆయన సూచించారని తెలుస్తున్నది.

శ్రీ కామరాజనాడార్, ప్రభుత్వం ఖాదీవిధానాన్ని ప్రతిఘటించాలని తెలుస్తున్నది. ఇటువంటివిధానం అమలు జరపడంవల్ల రాష్ట్రంలో వస్త్ర పరిస్థితి మరీ అధ్వాన్నమై పోతుందని, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీతో ముందుగా సంప్రతించకుండా ప్రధాని ఈ విధానం అవలంబించబడాలని నిశ్చయించడం శోచనీయమని, కేటాయించబడ్డ మరకదుళ్లను ప్రభుత్వం వాపసుచెయ్యడం ఉత్తమమైన పనికాదని ఈయన అభిప్రాయపడ్డారు.

ఖాదీ అభివృద్ధికి భంగకరం కాగలదని, ప్రభుత్వం కొత్త బట్టల మిల్లుల స్థాపనకు నిరాకరించే పక్షంలో, ఆ కారణంచేతే ప్రస్తుతం పనిచేస్తున్న మిల్లులనుకూడా నిషేధించవలసి వుంటుందని శ్రీ ఎ. కాశీశ్వరరావుగారు అన్నారని తెలుస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో నూలు కొరత ఏర్పడివున్నది కనుక మంత్రివర్గంవారి ప్రస్తుత ఖాదీ విధానం ద్వారా రాష్ట్ర అవసరాలకు తగినంత నూలు లభ్యమవుతుందా అనికూడా ఈయన పార్టీ నాయకుని ప్రశ్నించారట.

సి. ఎన్. ఎమ్. మొదలియార్ సమర్థన

పిమ్మట శ్రీ సి. ఎన్. యమ్. మొదలియార్ గారు ప్రభుత్వ ఖాదీ విధానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు.

కేంద్రప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వం కదుళ్లను తప్పక తీసుకోవాలని పట్టుపట్టే పక్షంలో ఆ విషయం పార్టీసభ్యులకు తెలియజేసి వారిసలహాను తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

అంతటితో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం రేపు రాత్రి 8-30 గంటలకు వాయిదా వేశారు

అధికార ప్రకటన

నేటి సమావేశాన్ని గురించి ఈక్రింది అధికారప్రకటన చెయ్యబడింది:

ఫిబ్రవరి 2 వ తేదీని వాయిదా వెయ్యబడిన ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుపై చర్చ తిరిగి నేటి ఉదయం 9-30 గం॥ ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలవరకు జరిగింది. మధ్యాహ్న ఫలహారం నిమిత్తం సమావేశం వాయిదావేసేముందు పార్టీనాయకుడు మలబారు, తంజావూరు, కోయంబత్తూరు మొదలైన ప్రదేశాలలో కమ్యూనిస్టులు జరిపిన దౌర్జన్యకాండలను గురించి వివిధసభ్యులు మూడు గంటలసేపు ప్రసంగించిన విషయాలను సింహావలోకనంచేసి ఆర్డినెన్సును అమలుజరపడాన్ని ప్రతిఘటిస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని శ్రీ వైద్యనాథ అయ్యర్‌గారిని కోరారు.

పిమ్మట శ్రీ వైద్యనాథ అయ్యర్‌గారు తన దృక్పథాన్ని గురించి విశదంచేసి, చివరకు తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. తరవాత పార్టీ నాయకుడు, అసెంబ్లీకి సమర్పించే నిమిత్తం బిల్లును తయారుచేసేటప్పుడు చర్చావసమయంలో వివిధసభ్యులు చేసిన సూచనలను గురించి ఆలోచిస్తానని తెలియజేశారు.

మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం తిరిగి ప్రారంభమయింది. నాయకుడు ప్రభుత్వ టెక్స్టయిల్ విధానంపై చర్చను ప్రారంభించారు. ప్రధాని ప్రారంభోపన్యాసం అయిన పిమ్మట ఈ విషయమై కొందరు సభ్యులు మాట్లాడారు. చర్చ పూర్తి కాలేదు.

సభ రేపు రాత్రి 8-30 గంటలకు వాయిదా వేయబడింది

ప్రహజసౌందర్యం

శీతాంగుల ప్రతిదినం 'కామినియా ఆయిల్' ఉపయోగించి తలవెంట్రుకల సౌందర్యాన్ని పెంపొందింప జేసుకుంటున్నారు. అది కుంతలాలకు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
(రిజిష్టర్డ్)

పరీక్ష సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి.

ఆటో దిల్ బహార్
(రిజిష్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం.

పాశ్చాత్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. పరీక్ష సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి.

అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షలు

ప్రయివేటు విద్యార్థులకు సౌకర్యాలు

వాల్తేరు, జనవరి 30—

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షలకు ప్రయివేటుగా హాజరుకావడం సందర్భంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ క్రింది విధంగా ప్రకటించాడు:

"ప్రభుత్వశాఖలలోను ఇతరశాఖలలోను ఉద్యోగాలు చేస్తున్నవారుకూడా, కొన్ని షరతులపై ఉపాధ్యాయులు, స్త్రీలవలెనే మెట్రిక్యులేషన్, ఇంటర్‌మీడియేట్, బి. ఎ. డిగ్రీ పరీక్షలకు ప్రయివేటుగా హాజరగుటకు అవకాశం చేకూర్చుటకు ఎకడెమిక్ కౌన్సిలు వారు నిర్ణయించారు. ఈ ఏర్పాటు 1948 వ సంవత్సరం మెట్రిక్యులేషన్ పరీక్షనాటికి, 1947 సెప్టెంబరు ఇంటర్ మీడియేట్, బి. ఎ. పరీక్షల నాటికి అమలులోకి వస్తుంది."

నెల్లూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ తృతీయవార్షిక సభలు కోవూరుతాలూకాలోని అల్లూరు పట్టణంలో ఫిబ్రవరి 15, 16, తేదీలలో జరగనున్నవి.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కాకినాడ

రాష్ట్రీయ స్వయంసేవకసంఘంవారు సంక్రాంతి మహోత్సవాన్ని ఫిబ్రవరి 1 వ తేదీని శ్రీ సమయమంత్రి అచ్చన్న పంతులుగారి అధ్యక్షతను జయప్రదంగా జరిపారు. సంఘోశయములను గురించి శ్రీ దేశముఖ్‌గారు ఉపన్యసించారు.

• • •

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కళాశాలలలోని అధ్యాపకుల జీతాలను గురించి తెలుసుకోడానికి విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులు ఫిబ్రవరి 2 వ తేదీని కాకినాడ వచ్చారు.

• • •

ఆంధ్రదేశంలో సంగీత కళాభివృద్ధికై 1948 డిసెంబరులో స్థాపించబడిన "సంగీత విద్వత్సభ" ప్రథమ సంగీత కచేరీ దివాన్ బహద్దరు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తి నాయుడుగారి ఆధ్వర్యాన ఈ నెల 1-వ తేదీని సాయంకాలం అన్నదాన సమాజం హాలులో జయప్రదంగా జరిగింది. డాక్టర్ శ్రీపాద పినాకపాణిగారు తమ గానంతో సభ్యులను రంజింపజేశారు.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు హైస్కూలు భవనంలో ఫిబ్రవరి 1 వ తేదీ సాయంకాలం 4 గంటలకు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారికి విద్యార్థులు వెండి పళ్లెన్ని, మహమ్మదీయబాలురు ఒక వెండి లోటాను సమర్పించి సత్కరించారు. సభకు కళాప్రపూర్ణ శ్రీ జనమంచి శేషాద్రి శర్మగారు అధ్యక్షత వహించారు. శ్రీ షడ్దర్శనం సుబ్బరామ శర్మగారు సభను ప్రారంభించారు. శ్రీ నారాయణాచార్యులవారు "శివతాండవం" నుంచి, ప్రస్తుతం వ్రాస్తున్న "కాంగ్రెసు బుర్రకథ" నుంచి కొన్ని భాగాలను చదివి వినిపించారు.

పండూరు

కాకినాడతాలూకా తిమ్మాపురంఫిర్కా కోఆపరేటివ్ స్టోర్సుకు శ్రీ రుద్రా సీతారామస్వామిగారు అధ్యక్షుడుగా ఎన్నుకోడిబడినందున, ఆ ఫిర్కాలోని పండూరు గ్రామంలో శ్రీ బావిసెట్టి వెంకటరావుగారి ఆధిపత్యాన అధ్యక్షునికి, డైరెక్టరులకు, సన్మానం జరిగిన సందర్భంలో శ్రీ అవసరాల అచ్చన్న పంతులుగారు స్టోర్సు ఉపయోగాలను గురించి విపులంగా ముచ్చటించారు. తరువాత శ్రీ కావవరపు వెంకటసుబ్బారాయుడు, దార్ల నగరయ్యగారలు స్టోర్సును నడిపించే విధానం మొదలయిన సంగతులను గురించి విశదపరచారు. శ్రీ బావిసెట్టి వెంకటరావుగారి అంత్యోపన్యాసంతో సభ ముగిసింది. అల్పాహారవిందు జరిగింది.

నరసాపురం

పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం ఉత్పత్తిదార్ల సహకారసంఘం డైరెక్టర్లలో ఒకరినిగా మహమ్మద్ మీర్జా షెరీఫ్‌ను నామినేటుచేసి, అధ్యక్షుని ఎన్నికను 4 వ తేదీని జరుపకుండా మదరాసు ప్రభుత్వం వాయిదావేసింది.

రాజమండ్రి

చేనేత ఉద్యమనిర్మాతలైన శ్రీ కర్రా మావుళ్ళయ్యగారి అకాలమరణం సందర్భంలో పట్టణ చేనేత కాంగ్రెస్ యాజమాన్యాన జాంపేటలో శ్రీ ఆనెం వీరభద్రుడుగారి అధ్యక్షతను జనవరి 29 వ తేదీ రాత్రి సానుభూతి సభ జరిగింది. శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు, దామకూరి శ్రీనివాసరావు, కనకం అప్పలస్వామి, పొన్నాడ వెంకటాద్రి, యానంరెడ్డి వెంకట్రావు, వంక జగన్నాథశాస్త్రిగార్లు శ్రీ మావుళ్లయ్యగారి ప్రజాసేవనుగ్గడిస్తూ, తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. పీడితప్రజాసేవకు పురోభివృద్ధికై తమ ప్రాణాన్నైనా కోల్పోయిన యీ త్యాగమూర్తి ఆత్మశాంతికై అన్నిగ్రామాల చేనేత కాంగ్రెస్ సంఘాలు సానుభూతి సభలు జరపాలని శ్రీ కనకం అప్పలస్వామిగారు తెలియపరిచారు.

సామర్లకోట

సామర్లకోట ఫిర్కాలోని వివిధగ్రామసంఘ అధ్యక్షులు, మిల్లుబట్టలవర్తకులు శ్రీ దుద్దుంపూడి సత్యనారాయణగారి అధ్యక్షతను ఇటీవల సమావేశమైనారు. ప్రభుత్వ టెక్స్టయిల్ విధానాన్ని ఆమోదిస్తూ, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ టెక్స్టయిల్ కమీషనరు వస్త్రపంపక విధానాన్నిగురించి వివరంగా బోధించినందుకు ఆయన నభినందిస్తూ, ప్రభుత్వంవారు వెంటనే నేత బట్టల ధరలను నిర్ణయించాలని కోరుతూ సభలో నాలు చేయబడినవి.

తిరుపతి

శ్రీ రాఘవేంద్రస్వాములవారి మఠంలో జనవరి 29, 30, 31 తేదీలలో శ్రీ మధ్వ నవమీ మహోత్సవం శ్రీ అనంతగిరిరావుగారి (చిత్తూరుజిల్లాజడ్జి) అధ్యక్షతను జరిగింది. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ పండితుడు శ్రీ ఎమ్. సీతారామాచార్యులుగారు, శ్రీ కె. ఎల్. వ్యాసరాయశాస్త్రిగారు, శ్రీ ఎస్. గోపాలకృష్ణాచార్యులుగారు, శ్రీ నారాయణదాసుగారు, శ్రీ జయతీర్థాచార్యులుగారు శ్రీ మధ్వ సిద్ధాంతాలనుగురించి ప్రసంగించారు.

"మా పట్ల కేవలం శీతకన్ను"

జీతనాతాల విషయమై బడిపంతుళ్ల ఆందోళన

నర్సాపురం, జనవరి 31—

నర్సాపురం ట్రైనింగ్ హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. నరసింహారావుగారి అధ్యక్షతను జనవరి 30వ తేదీని సమావేశమయి, యిటీవల ప్రభుత్వంవారు ఉపాధ్యాయుల జీతాలనుగురించి చేసిన ప్రకటనపట్ల ఈ దిగువ తీర్మానం చేశారు:

"ప్రభుత్వంవారు ఉపాధ్యాయుల వేతనాలను గురించి చేసిన ప్రకటన ఆశాభంగాన్ని, అసంతృప్తిని కలిగిస్తున్నది. ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయబడిన వేతనాలు వారి పరీక్షార్హతలకుగాని, వృత్తిగౌరవ ప్రపత్తులకుగాని తగినవిగా లేవు. ప్రభుత్వంవారికికూడ ఉపాధ్యాయ వృత్తియందున్న యిటువంటి నిరాదరణభావం ఈ వృత్తిని అవలంబించనున్న వారికేగాక, ఇంతకు ముందే ఈ వృత్తిలోనున్న వారికికూడ మిక్కిలి నిరుత్సాహాన్ని కలిగిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులకు, స్థానిక, ప్రత్యేక సంస్థలలోని ఉపాధ్యాయులకు వేతనాలలో గలభేదం కేవలం అన్యాయం."

గుంటూరు తాలూకాలో

తాడికొండ, జనవరి 31—

గుంటూరు తాలూకాబోర్డు ఉపాధ్యాయసంఘం వారు శ్రీ ఆర్. వి. సుబ్బయ్యగారి అధ్యక్షతను తాడికొండ గ్రామంలో నేడు సమావేశమై, మద్రాసు ప్రభుత్వంవారు ఇటీవల ఉపాధ్యాయుల జీతాలనుగురించి చేసిన ప్రకటన చాలా అసంతృప్తికరంగా వున్నదని తీర్మానించారు.

నందిగామ తాలూకాలో

పెనుగంచిప్రోలు, జనవరి 28—

కృష్ణాజిల్లా నందిగామతాలూకాబోర్డు ఎలిమెంటరీ స్కూళ్ల ఉపాధ్యాయసంఘ వార్షికోత్సవం పెనుగంచిప్రోలులో శ్రీ మోటూరి అంకినీడు చౌదరిగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది.

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. బుల్లియ్యగారు సభను ప్రారంభించారు.

శ్రీ మోటూరి అంకినీడు చౌదరిగారు తమ అధ్యక్షోపన్యాసంలో, ప్రభుత్వంవారు ప్రకటించిన ప్రాథమికోపాధ్యాయుల జీతాలతో ఉపాధ్యాయులు సంతృప్తిపడలేదని వక్కాణించారు

నిర్బంధ విద్యావిధానం బుర్రకథ చెప్పబడింది. తెలుగు తల్లి నాటకం ప్రదర్శింపబడింది.

ఢిల్లీ, వర్ధా, జబల్‌పూర్‌లలో జరుగుతున్న ప్రాథమికోపాధ్యాయుల సమ్మెలను బలపరుస్తూ తీర్మానంచేయబడింది.

ఇటీవల మద్రాసు ప్రభుత్వంవారు ఉపాధ్యాయుల జీతాల విషయమై చేసిన మార్పులలో సవరణలు జరగాలనీ, ఎన్. జి. ఓ లకు. ఇంపీరియల్ సర్వీసులో వున్న వారికి మంజూరుచేసిన బోనసులను ఉపాధ్యాయులకు కూడ ఇవ్వాలనీ తీర్మానాలు చేయబడినవి.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 1—

ఇక్కడి ఉపాధ్యాయుల సంఘంవారు శ్రీ వి. సత్యనారాయణగారి అధ్యక్షతను సన్న సమావేశమై, ఈ దిగువ తీర్మానం చేశారు:

"ఉపాధ్యాయుల జీతాలనుగురించి ఇటీవల ప్రభుత్వంవారు చేసిన ఏర్పాటు చాలా నిరుత్సాహకరంగా వున్నది. లోయర్ డివిజన్ గుమాస్తాలకంటె వీరి తక్కువ జీతాల నేర్పాటుచేయాలి. ఇంటర్‌మీడియెట్, బి. యి డి. ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రాముఖ్యత చూపబడాలి. ఉపాధ్యాయులకు ప్రభుత్వంవారిచ్చే పరిమితి లోకల్‌బోర్డు, మునిసిపాలిటీలలోని ఉపాధ్యాయులకుకూడ వర్తింపాలి. ఈ విషయాలనుగురించి "జిల్లా టీచర్స్ గిల్డ్" వారు తగిన కృషిచేయాలి."

అమలాపురంలో

అమలాపురం, జనవరి 27—

అమలాపురం ఉపాధ్యాయ సంఘంవారు జనవరి 27 వ తేదీన సమావేశమై, ఉపాధ్యాయులకు ప్రభుత్వంవారు నిర్ణయించిన వేతనాలపట్ల తీవ్రమైన అసమ్మతిని తెలుపుతూ, ఇతర ప్రభుత్వోద్యోగులతో సమానంగా ఉపాధ్యాయులకు జీతాలను, ఇతర సౌకర్యాలను ఏర్పాటుచేయాలని కోరుతూ తీర్మానంచేశారు.

కాకినాడలో

కాకినాడ, జనవరి 29—

కాకినాడ రక్షణోదయ ట్రైనింగ్ స్కూలు విద్యార్థులు జనవరి 28 వ తేదీని సమావేశమై, ప్రభుత్వంవారు ఉపాధ్యాయులకు నిర్ణయించిన జీతాలనుగురించీ, ప్రభుత్వంవారి పాఠశాలలలోని ఉపాధ్యాయులకు, స్థానిక, ప్రత్యేక సంస్థలలోని ఉపాధ్యాయులకు చూపబడుతున్న భేదాలను గురించీ అసమ్మతిని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

పునాదిపాడులో

పునాదిపాడు, ఫిబ్రవరి 3—

పునాదిపాడు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటప్పయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"ఉపాధ్యాయులకిప్పుడు విషమపరిస్థితి ఏర్పడినది. "కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ యాజమాన్యాన ఈ నెల 8 వ తేదీని బెజవాడలో జరిగే సమావేశంలో చేయబడే నిర్ణయంమీద ఉపాధ్యాయవృత్తి అభ్యుదయం ఆధారపడివుంటుంది. అన్ని తరగతుల ఉపాధ్యాయులకు అన్యాయం జరిగింది దీనికి కారణం మనకు ధైర్యవిశ్వాసాలు, సంఘీభావం లేకపోవడమే. శనివారంనాటి సభకు హాజరుకాగల ఉపాధ్యాయుల సంఖ్య మన శక్తిని సూచిస్తుంది. ఉపాధ్యాయులెల్లరు సభకు హాజరై జీవించడానికి, అనుకూలించే వేతనాన్ని సాధించడానికి, మన వ్యక్తి గౌరవాన్ని నిలబెట్టుకోడానికి దృఢనిశ్చయాన్ని ప్రకటిస్తారని ఆశిస్తున్నాను"

బందరు విద్యార్థులు: బెయిలుమీద విడుదల

బందరు, ఫిబ్రవరి 3—

కాలేజి విద్యార్థులసమ్మె సందర్భంలో అరెస్టుచేయబడిన 21 మంది విద్యార్థి ఫెడరేషన్ సభ్యులను ఈ రోజున బెయిలుమీద విడుదల చేశారు. వీరిమీద కేసులు తేబడ్డవి.

ఖమ్మం తాలూకా స్టేటుకాంగ్రెసు మహాసభ ఫిబ్రవరి 14, 15 తేదీలలో గొల్లపాడు గ్రామంలో శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్యగారి అధ్యక్షతను జరుగుతుంది.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 5—

	రూ.అ.పై.
సవరం చిల్లరధర	88-10-0
పాట్లా బంగారం	107- 1-0
మూసా బంగారం	106- 0-0
వెండి వందతులాలు	156- 0-0
వెండి తులం	1-10-0

పంచధార

8½ మణుగు "టోపాట్"	రూ 58-11-6
9 మణుగు "శగోరి"	రూ 64- 9-0

వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెషిన్ నరకు కొత్తది

ఎక్స్‌పిల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

కొబ్బరినూనె

బారువ	295-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 4—

నేటి ఓపెనింగు	31.82
నేటి క్లోజింగు	32.20

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ పాడ్యమి
గురువారం ఫిబ్రవరి 6-వ తేదీ
పాడ్యమి రాత్రి 7-26 గంటలవరకు
ఆశ్లేష నక్షత్రం ప॥ 9-22 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 8-51 నుంచి 10-23 గం॥వరకు

అమ్మకపు పన్ను చట్టం సవరణ

వ్యాపారస్థుల సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 3—

అమ్మకపు పన్ను చట్టం సవరణ సందర్భంలో రెవిన్యూ శాఖామంత్రి సూచించిన ప్రతిపాదనలను పరిశీలించుటకు దక్షిణభారత వాణిజ్య మండలివారి యాజమాన్యాన నిన్నసాయంకాలం వివిధ జిల్లాల వ్యాపారసంస్థల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వి. పాండురంగయ్యగారు అధ్యక్షత వహించారు.

అమ్మకపు పన్ను విషయంలో ఒక్కొక్క రాష్ట్రం ఒక్కొక్క మార్గాన్ని అనుసరించడంవల్ల వ్యాపారానికి ఇబ్బంది కలుగుతున్నది కాబట్టి దేశం మొత్తంమీద కేంద్రప్రభుత్వంవారే పన్ను విధించి దానిని ఆయారాష్ట్రాల వాటాల ప్రకారం పంచిపెట్టడం మంచిదని సభవారు వక్కాణించారు.

సరుకు చేతులు మారినప్పుడల్లా పన్ను విధించడం కొనుబడిదారునికి క్షేమదాయకం కాదని, ఆహారపదార్థాలు, పండ్లు, బంగారం, ఖాదీ మున్నగువాటి జాబితాలను, కేంద్రప్రభుత్వంవారు హెచ్చుగా పన్ను విధించిన వస్తువుల జాబితాలను మద్రాసు ప్రభుత్వంవారు తయారుచేయించి వాటిపై అమ్మకపు పన్ను లేకుండా చేయాలని వీరు సూచించారు

పన్ను విధించగల కనిష్ఠ మొత్తం రు 10,000 నుంచి రు. 7,500 కు తగ్గించడం విషయమై తమ అసమ్మతిని తెలియజేస్తూ, బొంబాయిలో రూ. 10 వేలనుంచి రూ. 30 వేలకు ఈ సంఖ్య పెంచబడిందని, మద్రాసు ప్రభుత్వంవారుకూడా ఆవిధంగానే చేయాలని వీరు కోరారు.

చెన్నరాష్ట్రానికి బర్మా బియ్యం రాక

మద్రాసు, ఫిబ్రవరి 4—

కొచ్చిన్‌రేవులో 4000 టన్నుల బర్మాబియ్యం దింపినపిమ్మట "జనకృష్ణ" అనే నౌక మార్మగోవా రేవులో మరి మూడువేలటన్నుల బియ్యం, ధాన్యం దింపింది, వీటిలో రెండువేల టన్నులు చెన్నరాష్ట్రానికి ఒక వెయ్యిటన్నులు హైదరాబాద్ సంస్థానానికి కేటాయింపబడ్డవి.

సభలు: సమావేశాలు

35వ అఖిలభారత ఆయుర్వేద మహాసమ్మేళనం భిషగ్రత్న ఆచంట లక్ష్మీపతిగారి అధ్యక్షతను కాన్పూరులో ఈ నెల 12వ తేదీనుంచి 15వ తేదీవరకు జరుగుతుంది.

• • •

ఇదివరలో యుద్ధంలో పనిచేసి విడుదలఆయినవారు తమ కష్టాలను ప్రభుత్వంవారికి తెలియజేయడానికి, సంఘం నిర్మాణం చేసుకోడానికి ఈ నెల 16వ తేదీని తెనాలిలోని నేషనల్ క్లబ్‌లో సమావేశమవుతారు.

• • •

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గ, సర్వసభ్య సమావేశాలు నిడదవోలు రైలుస్టేషనువద్ద మరుపల్లివారి సత్రంలో ఈ నెల 12వ తేదీని ఉదయం 10 గంటలకు, సాయంత్రం 3 గంటలకు వరుసగా జరుగుతవి.

• • •

నందిగామఫిర్కా ఆహారసంఘ సభ్యుల సమావేశం శ్రీ వేజండ్ల వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను ఈ నెల 6 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చందర్లపాడులో జరుగుతుంది.

• • •

తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సర్వసభ్యుల సమావేశం ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బందరులోని కాంగ్రెసుసంఘ కార్యాలయంలో జరుగుతుంది నాటిపుదయం 10 గంటలకు పైసంఘ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

• • •

ఫిబ్రవరి 19వ తేదీనుంచి 25వ తేదీవరకు ఏడు రోజులు తాడిపత్రి స్వరాజ్యాశ్రమంలో శ్రీ మూల లక్ష్మీనారాయణస్వామిగారి అధ్యక్షతను స్వరాజ్య మహాసభలు జరగనున్నవి.

మేహధ్వంసిని

శరీరము కృశించి మానవుని తేజస్సును తీయ తిరంగివుండు, మేహవాయువు, మేహప్రణము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, శీఘ్రస్ఖలనము "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. హెచ్చుగా పథ్యము లేదు. ఇంజక్షనులు అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్ద సీసా 1-8 రు. 4-4-0
మీడియం .. 2-8-0

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్లా అమ్మబడును.

ది అస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని,
చిక్‌పేట్, బెంగుళూరు సిటీ.

స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ. సెంట్రల్ స్టోర్సు, కడప. అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్సు, తాడిపత్రి. నమస్తే కాఫీ వర్క్సు, కడప.

"హోటల్ బృందావన్"

2వ లైను - అరండల్‌పేట - గుంటూరు

కాఫీ, భోజన అండ్ వసతి గృహం

అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

శ్రీ బాబీ గురుకుల్

బాబీ నగర్ - బెజవాడ పోస్టు

నా కుమారుడు స్వర్గీయ బాబీ స్మృతిచిహ్నంగా శ్రీ బాబీ గురుకుల్ అనే మిడిల్ స్కూలు స్థాపిస్తున్నాను. ఇది 1947 జూన్‌నుండి తెరవబడబోతున్నది. దీనిలో పని చేయడానికి నెలకు రు 60/- మీద ఒక బి. ఏ., బి. ఇడి., 40/- మీద ఇద్దరు ట్రెయిండు ఇంటరులు కావాలి. ఇవి పర్మనెంటు స్థానాలు. వెంటనే దరఖాస్తు చెయ్యండి.

పాటిబండ మాధవశర్మ ఎం. ఏ

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

వి. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

STYLISH DRESS MATERIALS

(సిల్కు, కాటన్, వులెన్)

ప్రశస్తమైన స్టైల్సులతోసహా అన్నిరకాల ఉన్ని దుస్తులు, అఖిలభారత ప్రముఖులు తయారుచేసిన బనియనులు, అందమైన రెడీమేడ్ దుస్తులు. రకరకాల సొగసైన సిల్కు, నూలుచీరెలు, హోల్డాల్సు వగైరా సంతృప్తికరంగా అందజేయగలము.

మేము ఎగుమతిశాఖను ఏర్పాటుచేశామని సంతోషంతో తెలియజేయగలుగుతున్నాము. ఎగుమతి ఆర్డర్ల విషయమై వెంటనే శ్రద్ధవహించబడుతుంది.

SRI KRISHNA STORES, Bazaar Street, Salem.

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్సు, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి:	తిరుచినాపల్లి బ్రాంచి:
7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.	15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. D. O.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 32
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
7-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806267

పోలెండ్ కొత్త అధ్యక్షుడు

వార్సా, ఫిబ్రవరి 5—

ఒక పేదరైతు కడుపున పుట్టి, చిన్నవాడుగా ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసిన బోల్‌స్లా బీరుట్ నేడు పోలెండుకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. ఏడేండ్లపాటు ఈయన ఈ పదవిలో వుంటాడు.

వైస్రాయి వేవెల్‌కు కాంగ్రెసు నాయకుల హెచ్చరిక

పదిహేను రోజులలోగా ముస్లింలీగ్ నిర్ణయంపై బ్రిటిష్ ప్రభుత్వపు అభిప్రాయం ప్రకటించితీరాలని

ప్రజాపరిషత్తును విచ్ఛిత్తిచేసే అధికారం ఎవ్వరికీలేదని అమాత్య ప్రణాళికలోనే కలదని విశదీకరణ

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 6—

సాధ్యమైనంత త్వరగా ప్రజాపరిషత్తును గురించి తన అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని తాత్కాలిక భారత ప్రభుత్వంలోని కాంగ్రెసు నాయకులు హెచ్చరించారని తెలుస్తున్నది. సహాయ నిరాకరణకే ముస్లిం లీగ్ పునర్నిర్ణయించడంవల్ల ఏర్పడిన పరిస్థితిపై తన నిర్ణయాన్ని ప్రకటించడానికై బ్రిటిష్ ప్రభుత్వానికి కాంగ్రెసు నాయకులు 15 రోజులు వ్యవధి నిచ్చారనికూడా తెలిసింది.

ఈ విషయమై లార్డ్ వేవెల్‌తో పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ నిష్కర్షగా సంభాషించారని, స్పష్టంగా బ్రిటిష్‌ప్రభుత్వం ప్రకటనచేయడం అత్యవసరమని వీరు గట్టిగా చెప్పారని తెలుస్తున్నది.

అయితే లార్డ్ వేవెల్ వెనకాముందూ చూస్తున్నాడని, ఇకముందు తీసుకొనవలసిన చర్యను గురించి ఇంతవరకు ఆయన ఒక నిర్ణయానికి రాలేక బ్రిటిష్ ప్రభుత్వం ఆదేశానికై నిరీక్షిస్తున్నాడని తెలుస్తున్నది. కాని, వైస్రాయి రాజ్యాంగ సలహాదారులు, తుదకు ఈ పదవులలోని బ్రిటిష్‌వారుకూడా, ముస్లింలీగ్ కార్యవర్గం కరాచీలో చేసిన తీర్మానాన్నిబట్టి దాని ప్రతినిధులు తాత్కాలికప్రభుత్వంనుంచి వైదొలగడమో లేక అది ప్రజాపరిషత్తులో చేరడమో జరిగితీరాలని చెప్పడంకంటె, చేయదగింది మరొకటిలేదని లార్డు వేవెల్‌కు చెప్పారట.

పదిహేను రోజులలోగా, ఏదో ఒకటి తేలక తప్పదని అభిజ్ఞవర్గాలు విశ్వసిస్తున్నారు.

ఆర్డినెన్సు ఖైదీలు

ప్రత్యేక తరగతిక్రింద పరిష్కరిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 6—

నేడు మద్రాసు అసెంబ్లీలో పి. వెంకటేశ్వర్లు గారడిగిన ప్రశ్నకు న్యాయశాఖామంత్రి మిస్టర్ కే. భాష్యం సమాధానం చెబుతూ 1947 జనవరి 18 నాటికి రాష్ట్రంలోని జయిళ్లలో 13,755 మంది ఖైదీ లున్నారని చెప్పారు. సామాన్య ఖైదీల తరగతులను రెండు చేయవలెనన్న సూచనలపై యింకా నిర్ణయం చేయలేదు. రాజకీయ ఖైదీలను యిప్పుడు "ప్రత్యేక తరగతి ఖైదీలు"గా చూస్తున్నారు. మద్రాసు ప్రజా శాంతి రక్షణ ఆర్డినెన్స్ కింద అరెస్టు చేయబడినవారిని ఆతరగతి క్రిందనే చేర్చారు. ఖైదీలకు మజ్జిగ యిస్తున్నారు.

ప్రజాపరిషత్తును విచ్ఛిత్తిచేసే అవకాశం

అమాత్యప్రణాళికలో లేనేలేదని అభిజ్ఞుల విశ్వాసం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 6—

…కం. ప్రజాపరిషత్తు విచ్ఛిత్తిచేయబడ… వాదని విచ్ఛిత్తిచేసేందుకై వైస్రాయి… బ్రిటిష్‌ప్రభుత్వానికేమి అధికారం కలదా?" ప్రశ్నలు ముస్లింలీగ్ కరాచీతీర్మానంపై …మైనవి.

…ఇందుకుగురించి ప్రముఖ రాజ్యాంగ విధు… …భిప్రాయాలను ఈ విధంగా వివరించవచ్చు:

…త్తు ఏ లక్ష్యంతో స్థాపించబడినదో, …ం పూర్తికాకముందే, దానిని విచ్ఛిత్తి …అవసరం రాగలదని అమాత్యప్రణా…ళికకర్తలు భావించివుండ లేదు. …ములోని విభిన్న వర్గాలమధ్యవిభేదాలు …వారుభావించినారనడం స్పష్టమే. …రాజ్యాంగ ప్ర విషయాలను పరిష్క… వారు అనేకమార్గాలను వివరిం… వారు ఎన్నడూ ఆదిలోనే ప్రజాపరి…తీయగల అవసరం రాగలదని …వరాదు.

…రను రద్దుచేసే అధికారం గవర్నర్ … 1919 … ద్వారా ఆయనకు సంక్రమించిన …లో కూడా దీని ప్రసక్తి లేనేలేదు.

…వర్నర్ జనరల్‌ప్రసక్తిలేకుండానే, …సమావేశపరచడమేమి, వాయిదా …ప్రజాపరిషత్తు అధ్యక్షుడే సాగిస్తు…

…రో ఢిల్లీ అసెంబ్లీకి, ప్రజాపరిషత్తుకు …లేదు.

…ప్రజాపరిషత్తు కార్యక్రమంలో …ప్రభుత్వంకూడా ఏ విధమైన జోక్యం …దానికి అవకాశంలేదు. అమాత్య …ప్రకారం, ప్రజాపరిషత్తు భారత …రాజ్యాంగవిధానాన్ని నిర్మించవలసివుండనే. 15వ …కారం ఆ రాజ్యాంగ విధానాన్ని …ప్రభుత్వం ఆమోదించ… …లోచించవలసివుంటుంది. అదైనా …, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య ప్రభు…స్వాధీనంచేయడంవల్ల సంక్రమించ… సమస్యల పరిష్కారానికై జరుగ… ముందుగానే భారత రాజ్యాంగ విధా… బ్రిటిష్‌ప్రభుత్వం ఆలోచించడానికి …వుంటుంది. (యు. పి. ఐ.)

గాంధీజీ శాంతియాత్ర కార్యక్రమంలో ద్వితీయ ఘట్టం

శ్రీనగర్ (నవఖాలి), ఫిబ్రవరి 6—

నవఖాలి, త్రిపురజిల్లా గ్రామాలలో గాంధీజీ శాంతియాత్ర కార్యక్రమంలో ద్వితీయఘట్టం …ప్రారంభమైనది. సాదుర్‌ఖిల్ గ్రామంనుంచి నేటి వుదయం సరిగ్గా 7-30 గంటలకు గాంధీజీ బయలుదేరారు. గాంధీజీ 28 రోజులుగా చైత్రయాత్ర సాగించడంలో ఒక సాదుర్‌ఖిల్‌లో మాత్రమే ఒకపెట్టున రెండు పగళ్ళు, రెండు రాత్రులు వున్నారు.

గాంధీ దాదాపు రెండుమైళ్లదూరం 40 నిమిషాలలో నడిచి, శ్రీనగర్ చేరుకున్నారు. గాంధీజీ నేటినుంచి అనుసరించనున్న 20 రోజుల కార్యక్రమంలో శ్రీనగర్ మొదటి గ్రామం.

గాంధీజీ నిన్న రాత్రి ప్రత్యేక ఆహ్వానంపై సాదుర్‌ఖిల్‌లో ఒక ప్రముఖ ముస్లిం ఇంటికివెళ్లి అక్కడ ప్రార్థన జరిపినారు. ఈ ప్రార్థన సమావేశానికి గ్రామంలోని ముస్లిములు పలువురు హాజరైనారు.

గాంధీజీ శ్రీనగర్ చేరుకోడానికై వాలంటీర్లు దారి పరిపాలాల గట్లమీదుగా ఒక బాటను ఏర్పరిచారు.

గాంధీజీ నేటి వుదయం మంచు తెరలు విడక పూర్వమే బయలుదేరారు.

నవఖాలీలో అస్పృశ్యుల యాత్రలు సాగిస్తున్న … నేడు శ్రీనగర్‌లో గాంధీజీని …ండ.

సరిహద్దు ప్రాంతాలపట్ల భారత ప్రభుత్వ విధానం

ప్రజాపరిషత్తు, అది నియమించిన సలహా సంఘం నిర్ణయించగలవని పండిట్ నెహ్రూ వివరణ

ఢిల్లీ అసెంబ్లీలో ముస్లింలీగ్ సభ్యుని అభిశంసన తీర్మానం ఓటమి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 6—

ఇటీవల హజారా జిల్లాపై నాన్‌పీర్ సరిహద్దువాసులు జరిపిన దాడుల సందర్భంలో ప్రభుత్వం సాముదాయక జరిమానాలను విధించడం, హామీ ఖైదీలుగా కొందరిని పట్టుకొనడం రాక్షసకృత్యమని భారత ప్రభుత్వ చర్యను నిరసిస్తూ, నేడు ఢిల్లీ అసెంబ్లీలో ముస్లింలీగ్‌సభ్యుడు మిస్టర్ సిద్దికీ ఆలీ ప్రతిపాదించిన అడ్జర్నుమెంటు తీర్మానానికి అనుకూలంగా 16 ఓట్లు, ప్రతికూలంగా 64 ఓట్లు రావడంవల్ల వీగిపోయింది.

మిస్టర్ సిద్దికీ ఆలీ ప్రతిపాదనకు అనుకూలంగా వోటుచేసిన 16 మందిలోను, ముస్లిం లీగ్ సభ్యులుకాక, ఒక్క యన్. శివరాజ్ మాత్రమే వున్నాడు. యూరోపియన్ పక్ష సభ్యులు, తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ ప్రతినిధులు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, మిస్టర్ చుంద్రిగర్, విద్యాశాఖాసభ్యుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వోటింగ్‌సమయంలో సభలో లేరు.

ముస్లిం లీగ్‌సభ్యుని ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, ఢిల్లీ అసెంబ్లీలోని సరిహద్దు రాష్ట్రానికి ఏకైక ప్రతినిధి మిస్టర్ గనీఖాన్ ఇలా అన్నాడు:—

"ఈ అడ్జర్నుమెంట్ తీర్మాన ప్రతిపాదకుడు నవాబ్ సాహెబ్ పాకిస్థాన్ స్వతంత్ర రాజ్యస్థాపన సూత్రంపట్ల అత్యంత విశ్వాసం కలవాడు—అనగా పాకిస్థాన్‌లో నివసించే లక్షలాది మైనారిటీ ప్రజలను, దీనిలోని మెజారిటీవర్గం మైనారిటీగావున్న ప్రాంతాలలో సుఖంగా మనగలంపజేశ…, హామీ ఖైదీలను చేయడమే ధర్మమని, న్యాయమని, అంతరంగికభద్రతకు అత్యవసరమని విశ్వసిస్తున్నాడన్నమాట. అయినప్పటికీ, ఎవరిమీదనైనా ఏమన కెట్టి ఆధిపత్యంలేదో, అట్టివారిబారినుంచి, భారతీయులను రక్షించేందుకై కొంతమంది హామీ ఖైదీలను తీసుకొనడాన్ని మిస్టర్ సిద్దికీ ఆలీ ఇక్కడ ప్రతిఘటిస్తున్నాడు. ఇది కేవలం "శాంతి" అనే పేరుతో ఆయన ప్రదర్శిస్తున్న కుటిల రాజనీతి మాత్రమే."

తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఇప్పుడు అనుసరిస్తున్న విధానం ఎలాంటిదైనప్పటికీ ప్రజాపరిషత్తు సలహాసంఘం ఈ విషయాన్ని పరిశీలించి, తన సలహాలను అందచేసేవరకు, ఆ విధానాన్ని తీవ్రంగా మార్పుచేయడానికి వీలులేదని ప్రభుత్వం నిర్ణయించిందని విదేశశాఖ సభ్యుడు పండిట్ నెహ్రూ అన్నాడు.

చర్చ వివరాలు

తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ తీర్మానం మత విషయాలకు సంబంధించినదికాదని, సరిహద్దు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలపైకి సరిహద్దువాసులు దాడి చేసినపుడు హిందువులకు, ముస్లిములకుకూడా నష్టం కలిగిందని, అయితే ఇట్టి దాడులను నిరోధించేందుకై ప్రభుత్వం సముచిత విధానాలను అవలంబించిన పక్షంలో దానిని ముస్లిం లీగ్ సమర్థించగలదని మిస్టర్ సిద్దికీ ఆలీ అన్నాడు.

ఈ దాడులకు ప్రధానోద్దేశమేమిటో విదేశశాఖ గ్రహించలేక, దాడిచేసినవారిపై అమానుషమైన చర్యలను అది తీసుకొనడం సమంజసం కాదు. కొన్ని వస్తువులను విపరీతంగా బ్లాక్‌మార్కెట్ ధరలకుగాని సరిహద్దు ప్రాంతీయులకు అమ్మడానికి ఆ గ్రామాలలోని దుకాణదారులు ఆమోదించకపోవడమే ఈ దాడులకు కారణమని, బ్లాక్‌మార్కెట్ వర్తకులు సరిహద్దు ప్రాంతవాసులను నానా ఇబ్బందులు పెట్టుతున్నారని కూడా మిస్టర్ సిద్దికీఆలీ అన్నాడు. ప్రభుత్వం విధించిన జరిమానా చాలా ఎక్కువగా వున్నదని వివరిస్తూ, హామీ ఖైదీలను తీసుకొనడాన్ని విమర్శించాడు.

తదనంతరం సరిహద్దు రాష్ట్రప్రతినిధి ఖాన్ అబ్దుల్ గనీఖాన్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఈ విషయమై గత సోమవారంనాడు సర్దార్ మంగళ్‌సింగ్ చేసిన ప్రసంగాన్ని తాను శ్రద్ధగా విన్నానని, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో ప్రభుత్వాలు విఫలంకాగా, అదే పరిస్థితిని … సమయంలో సరిహద్దురాష్ట్రం విజయం పొందిందని అన్నాడు.

నవాబ్ సిద్దికీ ఆలీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడంలో ఆయన ఉద్దేశమేమిటో సర్దార్ మంగళ్‌సింగ్ ప్రశ్నించారనీ, అనేకమంది అమాయికుల ప్రాణ రక్షణార్థమై కొంతమంది హామీ ఖైదీలను తీసుకొనడం అత్యంత సమంజసమని, మతావేశంతో వెర్రెత్తినవారికి మాత్రమే ఇది అమానుషకృత్యంగా కనబడగలదని అన్నాడు.

హామీ ఖైదీలను తీసుకొనడాన్నిబట్టే అది మంచిదో, చెడ్డదో చెప్పడం కష్టతరము, ఇలా చేయడంలోగల వుద్దేశాన్ని, దానివల్ల కలిగిన ఫలితాన్నిబట్టి, దాని మంచి చెడుగులను చెప్పవచ్చునని, కొద్ది సంఘటనలు జరిగినందుకు పఠానులు సిగ్గుపడుతున్నా, తాము శాంతిని నెలకొల్పగలిగినందుకు వారు గర్విస్తున్నారని వివరిస్తూ, మిస్టర్ గనీఖాన్ ఇలా అన్నాడు:—

"తన ప్రజలకు శాంతి, భద్రతలను కల్పించాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వమని వ్యవహరించడానికే వీలులేదు. ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంకంటె, కాలువలు త్రవ్వించడం, పోస్టాపీసులు నిర్మించడం మొదలగునవి ప్రధానములైనవి కానేకావు."

అడ్జర్నుమెంటు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ దోపిడిగాండ్రపట్ల ప్రభుత్వం చాలా ఔదార్యాన్ని చూపిందని సర్దార్ మంగళ్‌సింగ్ విమర్శించాడు.

"రాక్షసత్వం లేనేలేదు"

పండిట్ నెహ్రూ సమాధానం

ప్రభుత్వంలో ఎన్నిలోపాలున్నప్పటికీ, ఈ విషయంలో మాత్రం విజయవంతంగా వ్యవహరించిందని వివరిస్తూ, తాత్కాలిక భారత ప్రభుత్వ విదేశ శాఖ సభ్యుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"ప్రభుత్వం రాక్షస విధానాన్ని అవలంబించిందని, దానిని ఈ తీర్మానం విమర్శించడానికి ఆస్కారమేలేదు. ఈ సందర్భంలో రాక్షసత్వ ప్రసక్తేలేదు. ఎంతో దౌర్జన్యంతో, న్యాయంగా మేము (ప్రభుత్వం) ఈ విషయంలో వ్యవహరించాము" (హర్షధ్వానాలు)

సరిహద్దు ప్రాంతీయవాసులపట్ల ప్రభుత్వం అవలంబించదగు విధానాలను వివరిస్తూ, అనేక సూచనలు చేరినవని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"ఈ ప్రాంతాలపై విమానాల దాడులు జరపాలని కూడా ఒక సూచన చేరింది. విమానదాడులు చేయడానికి మా కేమాత్రం ఇష్టంలేదని ఈ అసెంబ్లీసభ్యు లందరికీ తెలిసిందే. కల్లోలాన్ని అణచడానికి ఇది సముచితవిధానమని కూడా ఈ సూచనలు చేసినవారు వాదించారు. [illegible] ప్రాంతాలకు కూడా ఇవి ప్రాక వచ్చునని సూచించబడింది. ఇతరప్రాంతాలకు కూడా ఈ కల్లోలం ప్రాకడం ఎంతటి ప్రమాదకరమో అందరికీ తెలుసు. అయినప్పటికీ, బాంబులు వేయడం మాకు సుతరామూ ఇష్టంలేదు.

హామీ ఖైదీలను తీసుకోకపోతే ప్రత్యామ్నాయం ఏది?

"ఈ విషయమై ఒకటి రెండు రోజులు అందరితో సంప్రదిస్తూ, రాత్రింబగళ్లు నేను … సంచరించాను. అనేక కారణాలవల్ల బాంబులు వేయరాదని నిర్ణయించుకొన్నాను. ఇటీవల హజారాజిల్లా నుంచి వచ్చిన వార్తలు నిర్ణయాన్ని బలపరిచినవి."

75 … జరిమానా, 75 తుపాకులు, 40 మంది మనుషులు హామీగా నివ్వడం షరతులుగా ప్రకటించబడినవని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు.

"జరిమానానుగురించిగాని, తుపాకులను గురించిగాని నేనెక్కువగా చెప్ప నవసరంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది. ఇక హామీఖైదీల విషయంలోనే, వారిని ఉరితీయాలో … వివరించవలసిందని తీర్మాన ప్రతిపాదకుడు కోరాడు. అంతకుముందు మీరు తెలుసుకోవాలి. ఈ సరిహద్దువాసులు ఇండియా ప్రభుత్వంనుంచి హామీ…

(మిగతా 2 వ పేజీలో)

చైనా యుద్ధం

అన్నిరంగాలలో త్వరలో అత్యంత తీవ్రంకాగలదట

నాన్‌కింగ్, ఫిబ్రవరి 5—

చైనాలో మంచూరియా రంగం తప్పించి, మిగతా అన్నిరంగాలలో తీవ్రతరయుద్ధం విజృంభించగలదని భావించబడుతున్నది.

రష్యనులు డైరెన్‌ను ఆక్రమించుకొని వున్నంతవరకు మంచూరియారంగం మిగతా రంగాలవలె తీవ్రస్వరూపం దాల్చదని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికన్ సైన్యాలు నిర్గమించడలేదా?

ఉత్తర చైనాలోని అమెరికన్‌దళాలు ఎవరికీ తెలియని ప్రదేశాలకు పంపబడుతున్నాయని షాంగ్‌హైలోని సోవియెట్ వార్తా సంస్థ ప్రకటించింది.

అమెరికన్ సైన్యాలతో కూడా టెంటులు, రెఫ్రిజిరేటర్లు, పరుపులు వగైరాలు పంపబడుతున్నట్లు కళ్లారాచూచినవాళ్లు చెప్పారని సోవియెట్ వార్తాసంస్థ ప్రకటించింది.

"ఈ సామానులు అమెరికాకుకాక, చైనాలో మరొక ప్రాంతానికి పంపబడడం అనుమానాలకు తావిస్తున్నది."

ఇంకా యీ విధంగా ప్రకటించింది:

"చైనానుంచి అమెరికన్ సైన్యాలు తరలించబడగలవని ప్రకటించినప్పటికీ, అమెరికన్ సైనికుల కుటుంబాలు పీకింగ్‌కు వస్తూనే వున్నాయి."

"ఆంగ్‌శాన్‌కు బ్రిటిష్‌వారు మసిపూసి పంపించారు"

ఇండియాకంటె మిన్నగా బర్మాకు ఏదో కట్టబెట్టబడినదనడం హాస్యాస్పదమని యుసా ఉద్ఘాటన

లండన్, ఫిబ్రవరి 6—

జనరల్ యూ ఆంగ్‌శాన్ రంగూన్‌లో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ బర్మా మాజీమంత్రి యూ సా ఇలా అన్నారు:

"బర్మానాయకుడు యూ ఆంగ్‌శాన్ పూర్తిగా బ్రిటిష్‌వారి రాజనీతి తంత్రం ఉచ్చులో చిక్కుకొని అయినా వుండాలి. లేకపోతే ఆయన రాజ్యాంగ విషయాలలో బొత్తిగా ప్రవేశంలేనివాడైనా అయివుండాలని తోస్తుంది. భారతదేశం సాధించగలిగిన దానికంటె బర్మాయే అధికంగా సాధించిందని అతడు చెప్పడం మిక్కిలి హాస్యాస్పదంగా వున్నది. నిన్న ఆంగ్‌శాన్ రంగూన్‌లో చేసిన ప్రకటన చదువుకొని అనేకవేలమంది భారతీయ రాజకీయవేత్తలు నవ్వుకుని వుంటారు.

"1935 వ సంవత్సరపు బర్మా చట్టం రద్దుగావించబడిందని ఆంగ్‌శాన్ అనడం కేవలం బర్మా ప్రజల కళ్లలో దుమ్ముకొట్టడమే అవుతుంది. సంపూర్ణ స్వాతంత్ర్యానికి వీసం తక్కువైతే తాము ఆమోదించమని ఘోషిస్తున్న బర్మా ప్రజలు ఈ 1935 బర్మా చట్టాన్ని పూర్తిగా ద్వేషిస్తున్నారు. పార్టీ రాజకీయాలనే నెపంతో ఆంగ్‌శాన్ తాను లండన్‌లో చేసిన ఘోరమైన పొరపాటును కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు. అతడు లండన్ సంభాషణల ఫలితంగా చేసిన నిర్ణయం విషయంలో మాకు అభిప్రాయ భేదం కలగడానికి కారణం నిజానికి పార్టీ రాజకీయాలు కాదు. పరిస్థితులను జాతీయదృష్టితో పరిశీలించినవారెవరికైనా మా అభిప్రాయాలే సరిఅయినవని తోచక మానదు. బర్మా ప్రజలు సామాన్యంగా తాను భావిస్తున్న దానికంటె అధికమైన రాజకీయ చైతన్యం గలవారన్న సంగతి ఆంగ్‌శాన్ విస్మరిస్తున్నట్లున్నారు. అతడు బ్రిటిష్ ప్రజల నుద్దేశించి అయితే నేమి, బర్మా ప్రజల నుద్దేశించి అయితే నేమి, ఏమి చెప్పినప్పటికీ బర్మాప్రజల ఆశయాల ననుసరించి బర్మా రాయబార వర్గం ఏకగ్రీవంగా కోరిన కోరికలను బ్రిటిష్ ప్రభుత్వం చెల్లించలేదన్న సంగతి మాత్రం స్పష్టం. ఈ సత్యాన్ని ఆంగ్‌శాన్‌గాని, బ్రిటిష్ ప్రభుత్వంవారుగాని కాదనజాలరు."

బర్మా రాయబార విజయం

జనరల్ ఆంగ్‌శాన్ వివరణ

రంగూన్, ఫిబ్రవరి 6—

"స్వాతంత్ర్యం ప్రాప్తించిన పిమ్మట బర్మా బ్రిటన్‌తో హృదయపూర్వకమైన మైత్రిని పెంపొందింపజేసుకోవాలని నేను కోరుతున్నాను" అని బర్మాప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ యూ ఆంగ్‌శాన్ అన్నాడు.

బర్మా రాజ్యాంగ కార్యక్రమానికి బ్రిటిష్ ప్రభుత్వంవారి "వైట్ పేపర్"ను ప్రాతిపదికగా అంగీకరించవలసిందని సోదర దేశభక్తులకు విజ్ఞప్తి చేస్తూ అతడు ఇంకా ఇలా అన్నాడు:

"దేశంలో అరాజకం తీసుకురావాలనే ఉద్దేశం నాకెంత మాత్రంలేదు. మనం ప్రజాబలం కూర్చుకోవలసి వున్నప్పటికీ, వెంటనే పోరాటానికి ఉద్యమించవలసిన అవసరం ఇప్పుడేమీలేదు. ఒక సంవత్సరంలోపున బర్మాకు స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నేను పూర్తిగా నమ్ముతున్నాను. దీనిని సాధించడంలో మన శక్తిసామర్థ్యాలను వృథా వెచ్చించ నవసరంలేదు.

"లండన్ సంభాషణలలో మనం విజయం సాధించాం. నేను మన దేశ ఆశయాలు ముఖ్యంగా మనస్సులో పెట్టుకొని … కృతకృత్యుణ్ణయాను. ప్రజాపరిషత్తు స్థాపన, అధికారయుక్తమైన తాత్కాలికప్రభుత్వం, మనం అనుభవిస్తున్న హక్కులే సరిహద్దు ప్రాంతప్రజలకుకూడా చెందేటట్లు చెయ్యడం మొదలైనవిషయాలను నేను సాధించాను. నా నాయకత్వాన్ని అంగీకరించి నేను చెప్పినట్లు నడుచుకోవలసిందని మిమ్మల్నిప్పుడు కోరుతున్నాను."

డచ్ వారితో ఒడంబడిక

సంతకాలు పెట్టడానికి ఇండొనేసియా షరతు

ఒడంబడికలో డచ్ ప్రభుత్వ ప్రకటనలను చేర్చరాదు

బటేవియా, ఫిబ్రవరి 5—

ఇండొనేసియన్ ప్రతినిధులు ఈ వారాంతంలో జోగ్‌జకర్తానుంచి తిరిగి వచ్చిన పిమ్మట యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనేసియా స్థాపనగురించిన ఒడంబడికపై సంతకాలు చెయ్యగలరని ఇండొనేసియన్ రిపబ్లిక్ అధికార వర్గాలవారు అంటున్నారు.

డచ్ అధికారులతో భేదాభిప్రాయాలు రాగా ఇండొనేసియన్ ప్రతినిధులు సంతకాలు చెయ్యక జోగ్‌జకర్తాకు మరలిపోయారని ఇంతకు ముందు ప్రకటించబడింది.

డచ్‌ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ నెలలలో చెరిబోన్ ఒడంబడికను (యునైటెడ్‌స్టేట్స్ ఆఫ్ ఇండొనేసియా గురించినది) వ్యాఖ్యానిస్తూ చేసిన ప్రకటనలు డచ్ రాయబారవర్గానికి సలహాలయితే వాటివిషయమై తమకు అభ్యంతరము లేదని ఇండొనేసియనులు అంటున్నారు.

అయితే, వాటిని ఒడంబడికలో చేరుస్తామంటే చిక్కులు రాగలవని అన్నారు.

ముగ్గురు డచ్ సైనికుల మరణం

సుమత్రాలోని మెడాన్‌లో, జావాలోని బాండుంగ్‌లో ఇండొనేసియన్ సైనికులతో జరిగిన సంఘర్షణలలో ముగ్గురు డచ్ సైనికులు మరణించారని నేడొక డచ్ ప్రతినిధి అన్నాడు.

మెడాన్ పడమటి శివార్లలో ప్రవేశించిన 500 మంది విప్లవకారులు తరిమివెయ్యబడ్డారనీ, వారుకాక ముగ్గురు విప్లవకారులు మరణించారనీ కూడా అతడన్నాడు.

ఒక జపానువాని నాయకత్వానగల మరొక దళంకూడా తరిమివెయ్య బడిందట.

లండన్, ఫిబ్రవరి 6—

గుంటూరు దొమ్మీ కేసుసందర్భంలో … కూరి కోటయ్య ప్రభృతుల అప్పీలునుగురించి ప్రివీకౌన్సిల్ ఆలోచించి, ఆ కేసును హైకోర్టు పునర్విచారణ చేయాలని నిర్ణయించారు.

శ్రీ బిక్కిన వీరాస్వామిగారి బదులు శ్రీ బిక్కిన వెంకటరత్నంగారికి మద్రాసు మంత్రివర్గంలో స్థానం

మద్రాసు, ఫిబ్రవరి 6—

మద్రాసు మంత్రివర్గంలో పదమూడవ మంత్రిగా శ్రీ బిక్కిన వీరాస్వామిగారి స్థానంలో శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు నేడు నియమించబడ్డారు. ఆయన ప్రమాణం స్వీకరణచేసి, పదవిలో ప్రవేశించాడు.

మద్రాసు అసెంబ్లీ మరొక గంటకు సమావేశం కాబోతున్నదనగా, పదమూడవ మంత్రిగా శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు గవర్నరు ఎదుట ప్రమాణం స్వీకరించడం జరిగింది.

మద్రాసు మంత్రివర్గంలో శ్రీ బిక్కిన వెంకటరత్నంగారిని నియమించేవిషయం ఇంతవరకు అతిరహస్యంగా వుంచబడింది. అందుచేత, నేడు మధ్యాహ్నం 11 గంటలకు మద్రాసు అసెంబ్లీ సమావేశం ప్రారంభంకాగానే, వ్యవసాయ శాఖామంత్రి కుమారస్వామిరాజాగారి ప్రక్కన ఎవరో కొత్తవారు కూర్చొని వుండడం చూచి చాలామంది ఆశ్చర్యపడ్డారు. అంతట పత్రికా విలేఖరులు విచారించగా శ్రీ బిక్కిన వీరాస్వామిగారి స్థానంలో పదమూడవ మంత్రిగా శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు నేటి ఉదయమే నియమించబడినట్లు తెలిసింది.

అసెంబ్లీ సభ ప్రారంభంకాగానే, మిస్టర్ అబ్దుల్ హమీద్ (ముస్లిం లీగ్) లేచి, మంత్రివర్గ స్థానంలో కూర్చొన్న కొత్తవారు కొత్త మంత్రియా అని ప్రశ్నించగా, ఆయనిలా సమాధాన

(మిగతా 2 వ పేజీలో)

అమ్మకానికి

తిరుచినాపల్లిలో భీమనగర్ ప్రాంతాన హిబర్‌రోడ్డువద్ద వున్న శ్రీ కన్నన్ రైస్ మిల్స్ లిమిటెడ్, 2 ఎకరాల భూమి, భవనాలు, జింకు షీట్ గొడౌనులు, స్టీమ్‌పంపులు గలిగిన 150, 100 … 2 కార్నిష్ బాయిలర్లు, 75 బి. హెచ్. పి. హారిజాంటల్ స్టీమ్ ఎంజిన్, 50, 26, 5 హెచ్. పి. ఎలెక్ట్రిక్ మోటార్లు, 5 అడుగుల అష్టకోలతగల ఎంగెల్‌బెర్గ్ షెల్లర్లు, హల్లర్లు, సెపరేటర్లు, ఎలివేటర్లు, పంకాలు, పుల్లీలు, షాఫ్టింగులు వగైరా గలిగి సక్రమస్థితిలోవున్న పూర్తి సెట్‌తోసహా అమ్మకానికి సిద్ధంగావున్నది.

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

ది మేనేజింగ్ డైరెక్టర్,
శ్రీ కన్నన్ రైస్ మిల్స్ లిమిటెడ్,
భీమనగర్, తిరుచినాపల్లి.

కేల్ డబుల్ ప్రాజెక్టర్ పూర్తి సెట్లు

ఇప్పుడు కొద్దిగా వున్నవి. కావలసినవారు వ్రాయవచ్చును. పోస్టు బాక్స్ నెం. 246, "ఆంధ్ర ప్రభ"

మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సు డిపార్టుమెంటు

నోటీసు

"కిల్పాక్లో ఇనుకను వాష్ చేయడానికి, పిల్టర్లను ఓవర్హాల్ చేయడానికి" 1947-48 సంవత్సరానికి టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనరు 1947 ఫిబ్రవరి 14 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్, కాంట్రాక్టుల అచ్చుఫారములు రు. 2 చెల్లించి మద్రాసు కార్పొరేషన్ వాటర్ వర్క్సు ఎంజినీర్ వద్ద దొరకగలవు. వాటిని వాపస్ చేస్తే స్వీకరింపబడవు. ఆ నిర్దిష్టఫారములలో దాఖలు చేయబడిన టెండర్లనుగురించి మాత్రమే ఆలోచింపబడుతుంది.

టెండర్ఫారముతోపాటు, కార్పొరేషన్ ట్రెజరీలో రు. 500/- డిపాజిటును చెల్లించి దానితాలూకు రశీదును పంపాలి; లేకపోతే టెండర్ ఆమోదింపబడదు. టెండర్ల విషయకాలంలో రొక్కం ... చెక్కులుగాని యిస్తే అంగీకరింపబడవు.

ట్రాక్టు మొత్తం విలువ సుమారు ...00/-

...ంగ్స్, 1947. } కె. పి. ఎల్. ఓనోయ్, కమిషనర్.

అజీర్ణమా?

తిన్న ఆహారము పులుపుగా మారిన, కడుపులో వాయువుచేరిన, కడుపులో మంట, కడుపునొప్పి, వాంతి యగునట్లున్న, మరితర జీర్ణశక్తియొక్క ఆటంకములను నివృత్తించుటలో అనేకమందిచే మెక్లీన్స్ బ్రాండ్ స్టమక్ పౌడరు వాడబడుట చూడ అది ఎంత నమ్మకమైనదో తెలియగలదు. తలనొప్పులు, మనస్సున్యంగుట, నిద్రపట్టకుండుట, గుండె దడదడ కొట్టుకొనుట, ఇతర్నియు కడుపులో తారుమారైన సంభవించును. వీటికి ఈ పొడరును తప్పకుండ ఉపయోగించవలెను.

పై పదహారించినవాటిలో దేనితోనైనను బాధపడుచుండిన, మెక్లీన్స్ బ్రాండ్ స్టమక్ పొడరును నేడే కొని, సేవించి, బాధ ఎంత త్వరగా నివారణమగునో మీ స్వానుభవమువలన తెలుసుకొనుడు.

మెక్లీన్స్ బ్రాండ్ స్టమక్ పొడరును తప్ప మరేదీ కొనకుడు. దానిమీద "అలెక్స్ సి. మెక్లీన్" అను చేవ్రాలుండును.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరును ఉపయోగించుడు.

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

ఆకలైనపుడు చేతికందినదానిని భుజించి, ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృధాగా డబ్బును వ్యయముచేయు విధముననే కొందరు సర్వసముగ దొరకునట్టి కృత్రిమపు నస్యములనుకొని ఉపయోగించి కాలక్రమమున తలనొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్రలేమి, నరముల పటుత్వము తగ్గుట, దృష్టిమాంద్యము మున్నగు వ్యాధులపాలై, ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు.

కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుదాన్ని ప్రజలు గుర్తించటంలేదు ఏలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయటకు తెలియుటలేదు కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కటేనని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు. కృత్రిమపునస్యాలను ... మాటంలేదు.

శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పుండదు నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపదగినది. నేడే పరీక్షించి, దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

... అంబాళ్ & కంపెనీ

...వాలాపేట్టై నెం. 3 :: మద్రాసు

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 7 శుక్రవారం

ఇళ్ల కరువు

తిన్న తిండికి, కట్ట బట్టకు కరువు వచ్చినట్టే, నిలవ నీడకు కూడా కరువే వచ్చింది.

మన దేశంలో అసలు ఆది నుంచీ ఒక కొంప ఏర్పరచుకోవడం కష్టంగానే వుంటున్నది కాబోలు! లేకపోతే, "ఇల్లు కట్టిచూడు; పెళ్లి చేసిచూడు" అనే సామెత వచ్చేదా?

స్వంత యిల్లు కట్టుకోవడం అందరికీ సాధ్యపడినా, పడకపోయినా, ఇదివరలో అద్దెకొంపైనా దొరుకుతూ వుండేది. ఇప్పుడు అదీ కష్టమైపోయింది.

ఇదివరకు పాతి కిచ్చేదానికి ముప్పాతిక బాడు గివ్వడానికి పూనుకున్నా, అసలు ఖాళీకొంప కనబడనే కనబడదు. ఎక్కడైనా ఒకటి కనబడితే, ఆ ఇంటి ఆసామి హిరణ్యాక్ష వరాలన్నీ కోరుతున్నాడు. అతడు ఎంత అడిగితే, అంత అద్దె యివ్వాలి. కనీసం ఏ మూడునెలల అద్దెనో "అడ్వాన్సు" ముడుపుగా చెల్లించుకోవాలి. కేవలం "అడ్వాన్సు"గా పుచ్చుకున్నా, కొంత మెరుగే. కొన్ని కొన్నిచోట్ల కొందరైతే ఇల్లు అద్దెకిచ్చినందుకు ఒక సంచినో, అర సంచినో దక్షిణగా చెల్లించమంటున్నారు కూడా. (ఈ దక్షిణను బొంబాయిలో "పగ్రీ" అని అంటున్నట్టుగా వినికిడి.) ఇక, ఆ కొంపకు ఏదైనా మరమ్మతు అవసరమైతే, దాన్ని మీ అవసరం గనక మీరే చేయించుకొనండని అంటున్న వారుకూడా లేకపోలేదు!

కూడు, గుడ్డలతోపాటు కొంపలకు కూడా ఇప్పు డింత కరు వేర్పడ్డానికి కారణం,—అసలే అంతంత మాత్రంగా సాగుతూవుండే గృహనిర్మాణం యుద్ధ కారణంగా దాదాపు పూర్తిగా నిలిచిపోవడమే.

రంగూన్ నుంచి వచ్చే బియ్యం నిలిచిపోయినంతనే, తిండికి కరువేర్పడ్డట్టు, రంగూన్నుంచి వచ్చే టేకు నిలిచిపోవడంతో కలపకు కరువొచ్చింది. నాటుటేకు కొద్దీ గొప్పో వుంటే, దాన్ని మిలిటరీ వారు పుచ్చి వేసుకున్నారు. కాగా, గిద్దెడు గింజలు కాచుకోడానికి కట్టె పుల్లలే కరువైనప్పుడు, ఇటుక ఆమాలు ఎలా కాలతాయి? ఇటుక లేక, కలప లేక, చిన్న చిన్న కొంపలు కట్టుకోవడం కష్టమైతే, ఇనుం లేక, సిమ్మెంట్ లేక పెద్ద పెద్ద భవంతులు లేవడం నిలిచిపోయింది. దానితో గృహవసతికి బస్తీలలోనే కాకుండా, పల్లెలలో కూడా కటకట తప్పడంలేదు.

ఈ చెడ్డ యిబ్బందిని గురించే నిన్న మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్లో మిస్టర్ జె. ఒ. ఆంథోనీ ఒక తీర్మానం తెచ్చాడు. తలదాచుకోడానికి ఇంత నీడలేకపోవడంవల్ల ప్రజారోగ్యానికి భంగం వాటిల్లుతున్నదని ఈయన హెచ్చరించాడు కూడా.

మంచి కొంప లేకపోవడంవల్ల రోగం, నొప్పి రావడమే కాకుండా అసలు బ్రతుకే భారమౌతుంది కూడా! బొంబాయి ప్రభుత్వంవారు ఒకప్పుడు నియమించిన "రెంట్ ఇంక్వైయిరీ కమిటీ"వారి నివేదికలో చెప్పబడినట్టు, "ఇల్లు ఎండ, వానల నుంచి తల దాచుకోడానికేమి, వండుకు తిని, పడుకోడానికేమి ఉపయోగించే స్థలంమాత్రమే కాకుండా బహుముఖమైన సాంఘిక జీవనానికే కేంద్రం." అందేత గృహవసతి సరిగా లేకపోవడం సాంఘిక క్షేమం పైనే గొడ్డలిపెట్టు.

మానవుడు ఆరోగ్యంగా, సుఖంగా వుండాలంటే, అతడికి గంటకు 3,000 ఘనపు అడుగుల మంచి గాలి కావాలనీ, ఇది దొరకడం ఇంటిలో ప్రతి ఒక్కనికి దామాయిషాను ఇంచుమించు నూరు అడుగుల చోటువున్నప్పుడేనని వైజ్ఞానిక శాస్త్రవేత్తల అభిప్రాయం.

ఇంటిలోని ప్రతి మనిషికి కావలసిన ఈ 100 చదరపు అడుగుల చోటులో నూరోవంతైనా ఇప్పుడు మద్రాసులో జరుగుతున్నట్టు సగటున ఇంటికి 300 మంది వుంటే లభిస్తుందా?

మన దేశంలో 1941 నాటి జనాభా లెక్కల ప్రకారం మొత్తం ఏడుకోట్ల అరవై లక్షల యిళ్లు వున్నాయి. వీటిలో ఒక కోటి బస్తీలలో వుంటే, మిగిలినవి పల్లెలలో వున్నాయి. 1931-1941 మధ్య జనాభా పెరిగినంతగా, ఇళ్లు పెరగనందున 1921—1931 మధ్య ప్రతి ఒక్క ఇంటిలో వుండేవారి సగటు సంఖ్య 5 అయితే, 1931—41 మధ్య, 5.1. ఆటుతర్వాత జనాభా మరింత పెరిగిపోయి, గృహనిర్మాణం దాదాపు నిలిచిపోయినందున, ఇప్పుడు ప్రతి ఇల్లు మరింత క్రిక్కిరిసిపోయిందనే అనుకోవాలి.

ప్రతి పక్షుల జంటకు ఒక గూడైనా వుంటుందిగాని, ప్రతి సంసారానికి ఒక యిల్లు చొప్పున మనం నోచుకోలేకున్నాము.

ఈ దౌర్భాగ్యస్థితిని తొలగించడానికి మన రాష్ట్రీయ ప్రభుత్వం తగుచర్యను వెంటనే తీసుకోవాలి. భారత ప్రభుత్వంవారు ఏదో చేస్తారని (మంత్రి భక్తవత్సలంగారు సూచించినట్టు) చేతులు ముడుచుకు కూర్చోరాదు. బొంబాయి ప్రభుత్వం నిర్ణయించుకున్న మేరకైనా, గృహవసతి ఏర్పాటులకు ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పరచుకోవాలి.

శాంతి రక్షణ ఆర్డినెన్సు:

అసెంబ్లీ ఎదుట

కార్మికుల అసమ్మతి ప్రదర్శనం

మద్రాసు, ఫిబ్రవరి 6—

మద్రాసునగరంలో వివిధ ఫ్యాక్టరీలలోను, వర్క్షాపులలోను పనిచేసే కార్మికులు దాదాపు 2,000 మంది నేడు పనులలోకి వెళ్లడం మానివేసి, మద్రాసు ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుపట్ల అసమ్మతి సూచకంగా ఫోర్టు సెంట్ జార్జిలో అసెంబ్లీ మందిరం ఎదుట ప్రదర్శనం జరిపినారు. తరవాత వారు వాలాజారోడ్, మౌంట్ రోడ్డు మీదుగా ఊరేగి, తౌన్ స్క్వేర్ వద్ద చెదిరిపోయారు.

1వ పేజీ తరువాయి

కొత్త మంత్రి

మిచ్చారు:

"శ్రీ చిక్కన వీరాస్వామిగారి స్థానంలో వారు మంత్రిగా నియమింపబడినారు. నేడే వారు ప్రమాణం స్వీకరింతారు"

ప్రధాని ప్రకాశంగారి సమాధానం అసెంబ్లీలో వివిధవర్గాలకు సంభ్రమాశ్చర్యాలను కల్గించింది, ఎవరికివారు, ఇంతవరకు మాకు తెలియనేలేదంటే మాకు తెలియనేలేదని కలవరపడ్డారు.

శ్రీ వెంకటరత్నంగారు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి—భద్రాచలం నియోజకవర్గంలో మద్రాసు అసెంబ్లీ సభ్యులుగా ఎన్నుకొనబడినారు. ఈయన తూర్పు గోదావరి జిల్లా బోర్డు వరం వాస్తవ్యుడు. వెనుకటి లెజిస్లేటివ్ కౌన్సిల్లో ఈయన సభ్యులుగా వుండేవారు.

రామచంద్రపురం తాలూకాబోర్డు అధ్యక్షుడుగా 12 ఏండ్లు పనిచేశారు. చాలాకాలం రామచంద్రపురంతాలూకా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడుగా పనిచేశారు. చెన్నరాష్ట్రీయ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. 1920 నుంచి వీరు కాంగ్రెసుసభ్యులుగా వున్నారు కాంగ్రెసు ఉద్యమాలలో పాల్గొన్నందువల్ల వీరు రెండుపర్యాయాలు జైలుకు వెళ్లారు.

మాజీ మద్రాసు మంత్రి శ్రీ చిక్కన వీరాస్వామిగారు ఇంతవరకు నిర్వహించిన ఆటవీ, సింకోనా, చేపల పరిశ్రమ, గ్రామ పారిశ్రామిక శాఖలను కొత్త మంత్రి శ్రీ చిక్కన వెంకటరత్నంగారు నిర్వహించగలరని తెలుస్తున్నది.

పదవులను కోల్పోయే ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగులకు నష్ట పరిహారం: బ్రిటిష్ ప్రభువులసభలో చర్చ

లండన్, ఫిబ్రవరి 6—

నేడు లార్డ్సుసభలో, రాజ్యాంగ పరిణామాల ఫలితంగా ఉద్యోగాలను గోల్పోయే ఇండియన్ పోలీసు, ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగులకు ఇవ్వవలసిన పరిహారాల విషయమై ప్రభుత్వంవారేమి చెయ్యదల్చుకున్నారని వైకౌంట్ సైమన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండియామంత్రి లార్డ్ పెథిక్ లారెన్సు, ఆవిషయమై తాను నేడేమీ ప్రకటన చెయ్యలేనని తెలియజేశాడు.

పై సమస్యపై చర్చను ప్రారంభిస్తూ, లార్డ్ సైమన్ ఇలా అన్నాడు:

"ఈ సమస్యలో ఒక్క ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగుల భవిష్యత్తేకాక ఇండియన్ పోలీసు, ఆటవీ శాఖలకుచెందిన ఉద్యోగులు, కొందరు మిలిటరీ ఉద్యోగుల భవిష్యత్తుకూడా యిమిడి వున్నది.

"పండిట్ జవాహర్లాల్ నెహ్రూ, స్వతంత్ర భారతప్రభుత్వంలోకూడా ప్రస్తుతం వున్న ఇండియన్ సర్వీసు ఉద్యోగులే పనిచెయ్యడానికి అంగీకరించినప్పటికి, 1942 విప్లవోద్యమాన్ని అణచడానికి బాగా సహాయపడిన ఉద్యోగులను పదవులలో వుంచడానికి మాత్రం అంగీకరించడంలేదని తెలుస్తున్నది. ఇండియన్ సర్వీసు ఉద్యోగుల సదుపాయాల విషయంలో బ్రిటిష్పార్లమెంటు కలుగజేసుకోకుండా తన కెందుకని వూరుకోకూడదు."

సమాలోచన ఇంకా పూర్తికాలేదు

ఇండియామంత్రిలార్డ్ పెథిక్ లారెన్సు ఇలా సమాధాన మిచ్చాడు.

"రాజ్యాంగ పరిణామాల ఫలితంగా ఉద్యోగాలను గోల్పోయే ఇండియన్ పోలీసు, సివిల్ సర్వీసు ఉద్యోగులకు కిప్పించవలసిన పరిహారాల విషయం బ్రిటిష్ ప్రభుత్వంవారిచే కొంతకాలంనుంచి శ్రద్ధగా ఆలోచింపబడుతున్నదని. ఈ సందర్భంలోనే భారత తాత్కాలిక ప్రభుత్వ సభ్యులతో సంప్రదించుట జరిపేనిమిత్తం లోగడ ఇండియా ఉపమంత్రి ఒకసారి భారతదేశానికి వెళ్ళివచ్చాడని సభ్యులకు విదితమే."

"పరిహారానికి అర్హులు"

పిమ్మట లార్డ్, హైలే ప్రసంగిస్తూ, "తమ విషయంలో ప్రత్యేకమైన బాధ్యతవున్న బ్రిటిష్ పార్లమెంటులో తమ కష్టనష్టాలనుగురించి చెప్పుకోడానికి ఇండియన్ సర్వీసు ఉద్యోగులకు అవకాశం లేదు. తమ భవిష్యత్తు విషయమై ఈ ఉద్యోగులు ప్రస్తుతం సందిగ్ధావస్థలోవున్నారు వీరంతా తమ ఉద్యోగాలు రద్దు గావింపబడే తేదీ, తమకు రావలసిన పరిహారాలు మొదలైన విషయాలను గురించి ఒక ప్రకటన వెలువడాలని ఆతురతతో ఎదురుచూస్తున్నారు. అసలు ఇండియన్ సర్వీసు ఉద్యోగులకు పరిహారాలివ్వబడ లన్న సూత్రాన్నే కొంతమంది భారత ప్రభుత్వ సభ్యులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని పత్రికలలో ప్రకటింపబడుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

"ఈ సర్వీసు ఉద్యోగులవిషయంలో తనకున్న గురుతర బాధ్యతను బ్రిటిష్ పార్లమెంటు శ్రద్ధగా గుర్తించి, ఈ సమస్యను కేవలం భారత ప్రభుత్వానికే విడిచిపెట్టకుండా వీరికి న్యాయం జరిగేటట్టు చూడవలసివున్నది.

"బలవంతంమీద పదవులనుంచి విరమింప చేయబడినవారికి పరిహారం ఇవ్వబడే విధంగానే వీరికికూడా పరిహారం ఇవ్వబడవలసివున్నది." అని స్పష్టంచేశాడు.

ఇండియా మాజీ వైస్రాయి లార్డ్ లిన్లిత్గో ఇలా అన్నారు:

"భారత రాజ్యాంగ సంస్కరణలు అమలులోకి వచ్చేముందు వుండే నూతన బాధ్యతలను నిర్వహించవలసిన భారతీయ రాజకీయ వేత్తలు, అనేక క్లిష్ట పరిస్థితులలో కూడా భారత దేశం కోసం, భారత ప్రజానీకం కోసం మిక్కిలి స్వామి భక్తితో భారతీయ మంత్రులు, యూరోపియన్ నాయకులు అనే విచక్షణలేకుండా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న యీ ఇండియన్ సర్వీస్లోని ప్రజా సేవకులకు ఔదార్యంతో అన్యాయంచేస్తారని నేను నమ్మను."

తరవాత లార్డ్ లాయిడ్ (కాన్సర్వేటివ్పక్షం) ఇండియన్ సర్వీసులలోని ఉద్యోగులు చేసిన అద్భుతమైన సేవను ప్రశంసిస్తూ, "ఈ సర్వీసు లంటూ లేకపోయినట్టయితే భారతదేశంలో అభివృద్ధిగాని, భారతీయులలో స్వపరిపాలన కావాలనే చైతన్యంగాని లేకపోయివుండును. వీరి భవిష్యత్తువిషయమై ఒక సంతృప్తికరమైన ప్రకటన త్వరలోనే వెలువడుతుందని ఆశిస్తున్నాను" అని అన్నాడు.

ఇండియన్ సర్వీసులలోని ఉద్యోగుల సౌకర్యాలనుగురించి శ్రద్ధతీసుకోవలసిన బాధ్యత ఇండియా మంత్రిపైవున్నదని లార్డ్ సైమన్ ఉద్ఘాటించాడు.

దీనితో చర్చ ముగిసింది.

1వ పేజీ తరువాయి

ఢిల్లీ అసెంబ్లీలో లీగ్ ఓటమి

ఖైదీలను తీసుకోవడం ప్రతినిత్యమూ జరిగే సంగతే. ఏదో ఒకదానికోసం కొందరిని ఎత్తుకొనిపోవడం చాలా తరుచుగా జరుగుతూ వుంటుంది. ఒక్కొక్కసారి దీనికిగల కారణాలు చాలా శోచనీయంగా వుంటవికూడా.

"దీనిని ఎదుర్కొనడ మెలాగన్నదే అసలు సమస్య. ఈ సమస్యా పరిష్కారానికై ఇక్కడ సభ్యులలో ఎవరైనా సరే, సూచనలుచేస్తే చాలా సంతసిస్తాను. హామీఖైదీలను తీసుకొనడమంటే, వారిని డిటెన్యూలుగా షరతులు అమలుజరిగేవరకు కొన్ని నిర్బంధాలలో వుంచడమని నాకు తెలుసు. దురదృష్టవశాత్తు, కొంతకాలంనుంచి ఈ విధానం సరిహద్దు ప్రాంతాలలో అమలులో వుంది. ఇది నాకు సమ్మతమైనా, కాకపోయినా, అక్కడ వుండి, కార్యభారాన్ని వొదలదాలుస్తున్న అధికారులకు నేను అవరోధాలు కల్పించడం సముచితంకాదని అనుకున్నాను. దీనికి ప్రత్యామ్నాయంగా మరొక విధానాన్ని నేను సూచించగలిగేవరకు, ఈ విధానాన్ని అనుసరించరాదని వారికి చెప్పడం భావ్యంకాదని అనుకున్నాను.

"భారతదేశంలో వేలకొలదిగా ప్రజలు నిర్బంధింపబడుతున్నారు. కాగా, నలభైమందినో, లేక అరవైమందినో డిటెన్యూలుగా వుంచడం మధ్యయుగంనాటి రాక్షసత్వమని మీరు భావిందబోరని విశ్వసిస్తున్నాను.

"ప్రభుత్వం ఏదైతే చేసిందో, అపని తదనంతరం జరిగినవాటినిబట్టి న్యాయమైనదని తేలింది. దుండగీండ్రను భయపెట్టడం, అదే సమయంలో వారు ప్రతిహింసకుపూనే స్థితిని రానివ్వకుండా చూడడం అత్యవసరం. ఇది చాలా క్లిష్టమైన సమస్యయే. కాని, ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం విజయంపొందింది. మొదటి రెండు, మూడు రోజులలోను విపరీతంగా హత్యలు, దోపిడీలు, ఆస్తిపాస్తులను ధ్వంసంచేయడాలు జరిగినవిదప పూర్తిగా కట్టుబడినవి. పోలీసులతోగాని, సైనికులతోగాని వీరిని నిరోధించగలిగేవారిమే. ఇప్పుడు ఇంతదారుణంగా వున్నవని ఆరోపింపబడిన షరతులు ప్రకటింపబడినవెంటనే అవి ఆమోదింపబడినవి. పూర్తిగా జరిమానాలు చెల్లించబడినవో లేదో నాకు తెలియదు. కాని, నాలుగింట మూడువంతులు జరిమానాలు చెల్లించబడినవి. షరతులలో విధింపబడినటులుగా చాలామంది తుపాకులు, మనుష్యులు స్వాధీనంచేయబడినారు: సరిహద్దు ప్రాంతీయ నాయకులు ఈ షరతులు ఆమోదించి, సముచిత ప్రవర్తనానికి హామీ ఇచ్చారు."

తదనంతరం దాడి విశేషాలను వివరిస్తూ, డిశెంబరు 7, 8వ తేదీలలో చాలామంది సరిహద్దు బటూర్, ఓగి గ్రామాలపై దాడిచేశారని, 15 మంది హిందువులను ఇద్దరు ముస్లిములను హత్యచేశారని, బజార్లను తగులబెట్టారని, ఆ పిదప హజారాజిల్లా అంతటా చిన్నచిన్న సంఘటనలు ప్రారంభమైనవని ఆ పిదప రెండుమూడురోజులకు ఐదారుగురు హిందువులు, స్త్రీలు, పసిపాపలు కలిసి లారీలో పారిపోవ ప్రయత్నిస్తుండగా, వారందరినీ హత్య చేయడం జరిగిందని, దీనిలో 14 మంది, అందులో ఎక్కువమంది స్త్రీలు హత్య చేయబడినారని పండిట్ నెహ్రూ అన్నాడు.

"ఢిల్లీ అసెంబ్లీ ఆమోదాన్ని పొందగల విధానాన్ని ప్రభుత్వం అవలంబించాలి. ఇందుకు రెండే మార్గాలున్నవి. ప్రభుత్వం అవలంబించిన విధానం అసెంబ్లీకి ఆమోదకరంగాని పక్షంలో, ఆ విధానాన్ని మార్పు చేయునైనా చేయాలి; లేదా మేము రాజీనామా నివ్వాలి.

"ఇది మతవిషయానికి సంబంధించిన సమస్య కాదని తీర్మాన ప్రతిపాదకుడు చెప్పాడు. కాని దురదృష్టవశాత్తు ఇందుపై చాలా మత ఆవేశం ప్రబలింది. నోటికివచ్చినట్లల్లా మాటలు వాడబడినవి. ఈ తీర్మానంలోని మాటలేమి, ప్రతిపాదకుని ప్రసంగమేమి రాక్షసత్వాన్ని నిరూపిస్తున్నవి. ఇది కేవలం అమానుషం. కేవలం ఇంతటి నీచపదాలను వాడాలని తలంపుతోనైనా ఆలా అనడం జరిగి వుండవచ్చు, లేదా ఆ మాటల అర్థం తెలిసే ప్రయోగించడం జరిగివుండక పోవచ్చు.

ఈ తీర్మానంలో సరిహద్దు ప్రాంతాలపట్ల విశాల దృక్పథంతో విధానాన్ని రూపొందించాలనే సమస్యకూడా మిళితమై వుందని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"ఇది చాలా పెద్ద సమస్య. ఈ సమస్యపై ఎక్కువసేపు ఇప్పుడు నేను ప్రసంగించడం భావ్యంకాదు. అధికారాన్ని స్వీకరించిన వెంటనే సరిహద్దు ప్రాంతాలకు వెళ్లివచ్చాను. అప్పటినుంచి నేనీ సమస్యను గురించి ఆలోచిస్తున్నాను ఇందులో కొన్ని విధానాలను గురించి నా సహచరులతో ముచ్చటించాను.

"ప్రజాపరిషత్తు కార్యక్రమాన్నిబట్టి, సలహాసంఘం నియమింపబడినందువల్ల, ఇప్పుడే విదేశశాఖ కొత్త విధానాన్ని రూపొందించడం భావ్యంకాదు. ఇందువల్ల, మరి కొన్ని కారణాలవల్ల మేము కొత్త విధానాన్ని రూపొందించడానికి యత్నించలేము అది సరిహద్దు సమస్యయైనా, మరొకటైనా సమస్తభారతదేశంలో కానవస్తున్న అనేక పరిణామాలు ఒకదానికొకటి అనుసంధించి వున్నవి అందుచేతనే అన్నివిషయాలను కలిపి పరిశీలించదలిచాము."

తదనంతరం విదేశశాఖ వెనుకటి నుంచి అవలంబిస్తూ వస్తున్న విధానాన్ని వివరించి ఎంతగా జాగ్రత్తలు తీసుకొంటున్నప్పటికీ భారత దేశంలోని వివిధ ప్రాంతాలలోను కల్లోలాలు జరుగుతూనే వున్నవని పండిట్ నెహ్రూ అన్నాడు.

ఆ పిదప వరుసగా సర్దార్ మంగళసింగ్, మౌలానా జఫార్ అలీఖాన్, క్వాజా నజీముద్దీన్ ప్రసంగించారు.

క్వాజా నజీముద్దీన్ ప్రసంగిస్తున్న సందర్భంలో బీహార్ ప్రభుత్వం నాయకులు జరిమానాలు విధించలేదని అనగా కాంగ్రెసువారు చాలా కోపంతో ... "నవఖాలీలో ... జరిమానాలు విధించబడినవా? అని శ్రీ ... ప్రశ్నించగా ... విధించబడినవని నజీముద్దీన్ సమాధాన మిచ్చాడు.

వియోగి:—నవఖాలీసంగతేమిటి?

నజీముద్దీన్:—రెంటికి సాపత్యంలేదు (హర్షధ్వనులు)

వియోగి:—మీరు నవఖాలీ వెళ్లారా?

నజీముద్దీన్:—అక్కడి సంగతులన్నీ నాకు పూర్తిగా తెలుసు (విపరీతమైన హర్షధ్వనులు)

అనంతరం అన్సారీ ప్రభుత్వం అవలంబించినట్లుగా ప్రతిరాష్ట్రంలోను అధికారంలో నున్న ప్రభుత్వం అవలంబించాలి, హామీ ఖైదీలను పండిట్ నెహ్రూ విడుదల చేయించాలని నజీముద్దీన్ అన్నాడు.

తదనంతరం ఈ తీర్మానంపై ఓటింగ్ జరుగగా వీగిపోయింది.

శాంతి రక్షణ ఆర్డినెన్సు

మద్రాసు అసెంబ్లీలో లీగ్ పక్షం విమర్శ

"పత్రికాస్వాతంత్ర్యానికి స్వస్తి"

మద్రాసు, ఫిబ్రవరి 6—

నేడు ఉదయం 11 గంటలకు మద్రాసు అసెంబ్లీ స్పీకర్ మిస్టర్ జె. షణ్ముగంపిళ్లై అధ్యక్షతను తిరిగి సమావేశమైంది. ప్రశ్నోత్తరాలు జరిగిన పిదప మద్రాసు ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సుపట్ల అసమ్మతి ప్రకటిస్తూ పి. వెంకటేశ్వర్లుగారు తెచ్చిన తీర్మానంమీద చర్చ ప్రారంభమైంది.

ప్రతిపక్షనాయకుడు జనాబ్ ఎస్. ఇ. ఇస్మెయిల్ సాహెబ్ తీర్మానాన్ని బలపరుస్తూ ఆర్డినెన్సు నిబంధనల ననుసరించి ఏ పోలీసునైనా ఉద్యోగులు అరెస్టు చేయవచ్చునని, ఏ గ్రామస్తునైనా ప్రతి చిన్న ఉద్యోగి కారణమున్నా లేకపోయినా శోధించుటకు అవకాశ మున్నదని అన్నారు.

"దౌర్జన్యాన్ని మేము పోషిస్తు సిద్ధాంతాన్ననుసరించే ముస్లిమ్ లందరం ప్రతిఘటిస్తాం. ముస్లిమ్ లీగ్ వారికి కమ్యూనిస్టులకు ఏవిధమైన పరస్పర ఒడంబడికగాని అంగీకారంగాని లేదు. ఈ ఆర్డినెన్సువల్ల కనీసపు హక్కులుకూడా లేకుండా పోతున్నవి. ఈ ఆర్డినెన్సు ఒక్క కమ్యూనిస్టులతో ఆగదు. ఇది ఇతరులపైకూడా వర్తింపచేయవచ్చు.

ఈ సమయంలో శ్రీమతి అమ్మన్న రాజాగారు అధ్యక్ష స్థానాన్ని ఆక్రమించారు.

జనాబ్ మహమద్ ఇస్మెయిల్ ఇంకా ఇలా అన్నారు: "మలబారులో కొంతకాలం క్రిందట ముస్లిములను బహిష్కరించారు. సేలంజిల్లాలో కొందరు ముస్లిముల ఆస్తులను దోచుకున్నారు.

ఈ బహిష్కరణలను స్థానిక కాంగ్రెస్ వాదులే నిర్ణయించారట, బడగల, కొల్లమ్ మున్నగు అనేక ప్రాంతాలలో ఈ రీతిగా ముస్లిమ్లకు అనేక ఇక్కట్లు కలిగించారు, పోలీసువారు ఏ జోక్యము కలుగ జేసుకోలేదు. ఇవన్నీ చూస్తే ప్రభుత్వం సరిగా శాంతిరక్షణలు చెయ్యలేక పోతున్నదనే అభిప్రాయం ప్రజలలో కలిగింది,

శ్రీమతి అమ్మన్న రాజాగారు:—"మీ ప్రసంగానికి చర్చనీయ తీర్మానానికి సంబంధం నాకు బోధపడటం లేదు."

జనాబ్ ఇస్మెయిల్:—"ప్రజలలో కలిగిన అశాంతిని అరాజకాన్ని యుక్తసమయంలో అరికట్టినట్టయితే ఈ ఆర్డినెన్సుకు అగత్యం లేదని మనవి చెయ్యడమే నా ఉద్దేశం. వాణియంబాడిలో కొంపలు తగల పెట్టినప్పుడు వాటిని ఆర్పివేయడానికి పోలీసువారు యే ప్రయత్నం చేయలేదు సరిగదా అందుకు సంసిద్ధులైన వారిని ఆటంక పరచారు. దోపిడీలు చేసిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఇట్టి న్యాయవిరుద్ధమైన కార్యాలను విచ్చలవిడిగా సాగనియ్యడంవల్లనే ప్రజలలో అరాజకం ప్రబలింది. కాంగ్రెస్ వాదులే ఇట్టి చట్ట వ్యతిరేకమైన కార్యాలను అనేకం చేశారు. ముస్లిములకు వీరు చేసిన అన్యాయాలు మసీదుల దగ్గర జరిపిన అల్లరులు ఇన్నన్ని కావు కాంగ్రెస్ వాదులు ప్రారంభించిన కల్లోలాలే ఈ నాడు వారికి ఎదురుతిరిగినై.

సహకారసంఘాల స్థాపన

"ఈ దౌర్జన్యాలన్నీ కాంగ్రెస్ మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన పిమ్మటనే ఎందుకు ప్రారంభంకావాలి అని నా ప్రశ్న. గ్రామసంఘాలు, సహకార సంఘాలు స్థాపించడం ప్రారంభించిన తర్వాత న్యాయాను గుణ్యంగా ప్రవర్తించడంపట్ల మోజు మరింతతగ్గింది. ఈ సహకార సంఘాలలో ముస్లిములకు తగిన ప్రాతినిధ్యమీయనే లేదు.

"కమ్యూనిస్టు పత్రికలు ప్రజలను ప్రేరేపిస్తూ వ్యాసాలు వ్రాసినవని మొన్న ప్రధాని అన్నాడు మద్రాసులో ఉన్న ఇతర పత్రికల సంగతేమిటని నా ప్రశ్న. ప్రజోద్రేకాన్ని రేకెత్తించిన ఈ వ్యాసాలను నేను కొన్నింటిని ప్రభుత్వంవారికి పంపించాను. ఇంతవరకూ ఏచర్య తీసుకున్నట్టు నాకు తెలియదు.

పత్రికాస్వాతంత్ర్యానికి స్వస్తి

"ముస్లిమ్ లీగ్ కార్యవర్గంవారు కరాచీలో చేసిన తీర్మానం "లిబరేటర్" పత్రిక ప్రకటించబోగా ప్రెస్ ఎడ్వయిజరు అనుమతి లేకుండా ప్రకటించరాదని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు ఈ ఆర్డినెన్సువల్ల పత్రికాస్వాతంత్ర్యానికి అప్పుడే విఘాతాలు ప్రారంభమైనాయి.

జాతీయ ముస్లింలకు ప్రభుత్వంవారు చూపిస్తున్న సౌకర్యాలకు అంతులేకుండా ఉన్నది. అనేకమంది ఇతరముస్లిములకు అనేక ఇబ్బందులు కల్గినా లక్ష్యంచేయక ఒకరిద్దరు జాతీయ ముస్లిముల సౌకర్యార్థం అనేక అన్యాయాలు జరుగుతున్నవి ప్రజలహక్కులన్నింటినీ అంతమొందిస్తున్న ఈ ఆర్డినెన్సు అనవసరం అని నా అభిప్రాయం. సామాన్య న్యాయశాస్త్రంపై ప్రజలకు తగిన మోజు ఉండేటట్టుచేస్తే చాలు ఈ ఆర్డినెన్సువల్ల ప్రభుత్వంవారు ఉద్దేశించిన లక్ష్యాలు ఎన్నటికీ కొనసాగవు.

ప్రజాప్రభుత్వ మనిపించుకుంటున్న ఈ ప్రభుత్వంపై పెలపెల ప్రజలు ఈ నాడు తిరుగుబాటుచేస్తున్నందుకు మూలకారణమేదో మంత్రివర్గంవారు తెలుసుకోవాలి. ఎవరికైతే ఈ ఆర్డినెన్సు వర్తింపచేయదలచారో వారికి ఇది వర్తించనే వర్తించదు. అరెస్టు చేసిన ... విడుదల చేసిన ఏ హామీ కలుగుతుందని కోను. కమ్యూనిస్టుల సంఘరను ... పెట్టాలి."

అంతట సభవారు ఫలహారాలకు లేచారు.

తాజావార్తలు

లండన్, ఫిబ్రవరి 6—

బ్రిటిష్ విద్యాశాఖా మంత్రిణి మిస్ ఎల్లెన్ విల్కిన్సన్ నేడు ఆస్పత్రిలో మరణించింది, బ్రిటిష్ మంత్రివర్గంలో వున్న ఒకేఒక స్త్రీ విల్కిన్సన్.

అఖిల ఆసియా ముస్లిం రాజ్యాల రాజకీయ సమస్య

ఒకటిగా చెయ్యడం పాలస్తీనా అరబ్లకు సమ్మతంకాదు.

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 5—

పాలస్తీనా సంభాషణలలో పాల్గొంటున్న అరబ్ రాయబారవర్గ సభ్యుడు మిస్టర్ క్యూమీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చెయ్యగా యిలా అన్నాడు:

"మేము గాంధీజీ అభిమానులమైనప్పటికీ, మాకు అహింసా తత్వంలో విశ్వాసం లేదు.

"త్వరలో భారతదేశానికి స్వాతంత్ర్యం రావాలని మా కోరిక. భారతదేశం ... దని, అరబ్ రాజ్యాలతో మైత్రిగా ... ఆశిస్తున్నాము.

"జనాబ్ జిన్నా ప్రతిపాదించిన ... ముస్లింల సమావేశం జరగడం మాకు ... తమే కాని, సమావేశం ఇండియాలో ... మరొకచోట జరపడం సముచితం. ఈ సమావేశంలో కేవలం ముస్లిం సమస్యలు చాలి, అఖిల ఆసియా ముస్లిము రాజ్యాన్ని ఒకటిగా చెయ్యడం మాకు ... కాదు."

మరుచటి పోటీపందెము...

ఒరిస్సా, నైజాం సంస్థానానికి, ఆంధ్ర జిల్లాలకు, తమిళనాడుకు ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్స్

బరహంపూర్, సికంద్రాబాద్, బెజవాడ, మధుర.

హిందూస్తాన్ బైసికిళ్లు

పోల్ డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసురాజధాని, మైసూరు నైజాము, తమిళనాడు, కొచ్చిన్ సంస్థానములకు

జై హింద్ ఏజన్సీస్, (బెజవాడ) లి.

గాంధీనగరము - - బెజవాడ

పాలస్తీనాలో మధ్యేమార్గం

యూదు, అరబ్ రాజ్యాల స్థాపనకై దేశ విభజన: బ్రిటన్ కంట్రోల్‌లో ఫెడరల్ ప్రభుత్వ స్థాపన

బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలపై ఊహలు

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 5—

అరబ్, యూదుల కోరికలకు మధ్యేమార్గంగా వుండగల విధానాన్ని నిర్ణయించి, దానిని పాలస్తీనాలో అమలుజరపడానికి బ్రిటిష్ మంత్రివర్గం నిశ్చయించినదని వైట్‌హాల్‌కు చెందిన విషయజ్ఞులొకరు అన్నారు.

అతడింకా యీ క్రింది విషయాలు తెల్పారు: "పాలస్తీనాను యూదు, అరబ్ రాజ్యాలుగా విభజించి, రెండింటిమీదనూ అధికారంగల ఫెడరల్ ప్రభుత్వాన్ని నెలకొల్పుతుంది. మాండేటరీ అధికారంగల బ్రిటిష్ ప్రభుత్వం తత్కాలికంగా ఫెడరల్ ప్రభుత్వాధికారంలో వుండగలదు.

బ్రిటిష్ మంత్రివర్గం తయారు చేసిన పాలస్తీనా ప్రణాళిక ప్రకారం యూదులకు, మోరిసన్ ప్రణాళికలో అనుమతించబడిన దాని కంటె ఎక్కువ భూభాగం రాగలదు. పాలస్తీనాలోని రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కూడా యివ్వబడగలవు."

కొత్తప్రణాళిక ననుసరించి యూదులకు పరిమితిలేకుండా వలసవచ్చే అధికారం యివ్వబడిందో లేదో ఈ విషయజ్ఞుడు తెల్పలేదు.

పాలస్తీనా సమస్యా పరిష్కారానికై ఎట్టిప్రణాళికను అమలుజరపదలచినా యూదులేమి, అరబ్‌లేమి ఇతోధికంగా ప్రతిఘటించగలరని బ్రిటిష్ ప్రభుత్వం యోచించినదని ఇతడన్నాడు.

"అందుచేత, ఎట్టి పరిస్థితికైనా సిద్ధపడి వుండాలి గనుక పాలస్తీనానుంచి బ్రిటిష్‌పౌరులను పంపివేస్తున్నది. బ్రిటిష్ ప్రణాళిక ప్రకటించబడిన పిదప పాలస్తీనాలో దౌర్జన్యాలు మరింత విజృంభించినట్లయితే, విప్లవకారులను నమూలంగా అణచి వెయ్యడానికి బ్రిటిష్ సైన్యం తీవ్రంగా ముట్టడులు జరపగలదు."

యూదు ఏజన్సీవైఖరి

నేడు యూదు ఏజన్సీ ప్రతినిధి ఒకరు యిలా అన్నాడు:

"వలసవచ్చే యూదుల విషయమై నిర్బంధాలు విధించేయెడల గాని, యూదుల స్వపరిపాలనకు అవరోధాలు కల్పించేయెడల గాని బ్రిటిష్ ప్రణాళికను యూదులు నిరాకరించగలరు."

ఈ వారంతంవరకు, లేదా సోమవారంవరకు బ్రిటిష్ ప్రణాళిక ప్రకటింపబడదని ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

పాలస్తీనానుంచి బ్రిటిష్ పౌరుల నిర్గమనం పూర్తి అయినతోడనే బ్రిటిష్ ప్రణాళికప్రకటించబడగలదని కొందరు విషయజ్ఞులన్నారు.

మానవస్వత్వాల

భారతీయ ప్రతినిధులు సూచించిన ముసాయిదాపై చర్చ

లేక్ సక్సెస్, ఫిబ్రవరి 4—

మిత్రరాజ్య సమితి మానవ స్వత్వాల సమావేశానికి భారతీయ ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి హన్సామెహతా, "అంతర్జాతీయ మానవ స్వత్వాల బిల్లు"పై నేటి సమావేశంలో ప్రసంగిస్తూ సర్వసమత్వ హక్కు ప్రతిమానవునకు వుండతలసిన ప్రధాన హక్కులలో ఒకటని ఉద్ఘాటించి, రాజకీయ స్వాతంత్ర్యం అనే హక్కుకు కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాల హోదా చేకూర్చవలెనని సూచించింది.

ఎమ్. కేలెంతైన్ కెస్లియాకోవ్ (రష్యా) స్వేచ్ఛా స్వాతంత్ర్యాల.పేరుతో యివ్వబడిన అనేక హక్కులం జాపితాను, కొన్నిటిని అనవసరమని, కొన్నిటిని నిర్వచనం సరిగాలేదని, కొన్నిటిని జాతీయ శాసనాలకు విరుద్ధంగా వున్నవని కారణాలుచెప్పి ప్రతిఘటించాడు. జీవికంపై స్వాతంత్ర్యం, వ్యక్తిగతస్వేచ్ఛ మిత్రరాజ్య సమితికి విజ్ఞాపన చేసుకొనే హక్కు, రక్షణ హక్కు, ఆస్తి హక్కు, పరదేశాలకు వలస పోయే హక్కు, పరదేశాలకు వలసపోయే హక్కు, పరిపిడాకాండకుతోడ్పడే హక్కు మొదలైన వాని విషయంలో ఇతడు తన అభ్యంతరాన్ని స్పష్టం చేశాడు.

శ్రీమతి హన్సా మెహతా రాయిటర్ విలేఖరితో అన్నది: "ఈ సమావేశంలో కొంత మంది ప్రతినిధులు సూచించినట్టు ఇటువంటి మానవ 'బిల్లు' ఒక సాధారణ తీర్మానం రూపంలో ఎందుకుండ వలసివచ్చిందో ఊహింప శక్యంగాకుండా వున్నది.

దీనిపై చర్చించడానికి చాలా తీర్మానాలు, ఎవ కిన్నెరు ప్రధానంగా అవసర మన్ని దేశాలచేత ఆమోదింపబడి, వంతకం చేయబడిన ఒక నిర్దిష్టమైన ప్రమాణపత్రం. దేశాలచేత ఆమోదింపబడిన ఈ మానవ హక్కుల క్రమంగా ఆదరణలోకి తీసుకువచ్చే మిత్రరాజ్యసంఘానికి అధికారం ఇవ్వబడవలసి వున్నది."

న్యాయ, సమత్వం, భద్రత ఈ మూడు విషయాలకు సంబంధించిన హక్కులు "అంతర్జాతీయ స్వత్వాల బిల్లు"లో వుండాలని సూచిస్తూ భారత ప్రతినిధివర్గం తరఫున శ్రీమతి హన్సా మెహతా జనవరి 31 వ తేదీని ఒక ముసాయిదాను సమర్పించింది.

ఈ స్వత్వాల బిల్లును తయారు చెయ్యడమే కాక ఈ సమావేశం వారు దానిని ఆచరణలో పెట్టడానికి తగిన పాధనాలనుగురించి కూడా ఆలోచిస్తారు.

ఇండియా రబ్బరు పరిశ్రమకు రక్షణ

ఢిల్లీ అసెంబ్లీలో బిల్లు సెలెక్టు కమిటీకి అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

నిన్న ఢిల్లీ అసెంబ్లీలో మిస్టర్ ఇ. యల్. సి. గ్విల్టు ప్రతిపాదనమీద రబ్బర్ (ఉత్పత్తి, విక్రయం) బిల్లు సెలెక్టుకమిటీ చర్చకు పంపడానికి అంగీకరింపబడింది. రబ్బర్ బోర్డును స్థాపింప సుద్దేశించినప్పుడు దాని ప్రయోజనాధికారాలనుగురించి జాగ్రత్తగా చర్చించి నిర్ణయించవలసి ఉంటుందని మిస్టర్ గ్విల్టు సూచించారు.

ఇండియా రబ్బరు పరిశ్రమకు రక్షణ అవసరమని మిస్టర్ మను సుబేదార్, డాక్టర్ జియుద్దీన్ అహమ్మద్ వాదించారు.

రబ్బర్ బోర్డులో కార్మికులకు తగిన ప్రాతినిధ్యం వుండవలెనని మిస్టర్ యన్. యమ్. జోషీ అన్నాడు.

మిస్టర్ డి.డి. కర్మార్కర్ రబ్బర్‌బోర్డులో ఢిల్లీ అసెంబ్లీసభ్యులు యిద్దరైనా ఉండవలెనని కోరారు.

పార్లమెంటరీ శాఖా సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారు బిల్లు సెలెక్టు కమిటీకి పంపవలెననే ప్రతిపాదన నంగీకరిస్తూ యీ శాసనం చేయడంలో సంస్థానాలతో సంప్రతించినట్లు, అక్కడ కూడా యిట్టి శాసనం చేయబడునని అన్నారు.

రబ్బర్ సెన్సు ధనం పరిశోధనలకు వినియోగింప బడుతుంది. బోర్డు ఒక సహకార సంస్థగా ఉంటుంది. ఈ శాసనాన్ని చేయడం రబ్బరు ఉత్పత్తి దార్లకుకూడా యిష్టమే. రక్షణ చాలా అవసరం కూడాను అని రాజగోపాలాచారిగారన్నారు.

అంతట సభవారు మిస్టరు గ్విల్టు సెలెక్టు కమిటీ ప్రతిపాదనకు అంగీకరించారు.

ప్రథమంలో హోం మెంబర్ సర్దార్ పటేల్ చీఫ్ కమిషనర్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పాలన విశేషంగా ఉండేటట్లు చేయడానికి ఒక బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో క్రిందటివారం ప్రచురించిన ప్రెస్ ఆర్డినెన్సునిబంధనలు కూడా చేరినవి.

1942 కాఫీ మార్కెట్ విస్తరణ చట్టం సవరణ బిల్లును సభవారు అంగీకరించారు. ఈ బిల్లులో జోషీగారు ఉపపాదించిన సవరణను ముగ్గురు కార్మిక ప్రతినిధులను నియమించే ముందు కార్మిక సంస్థలను సంప్రతించ వలెనన్న దానిని సి. రాజగోపాలాచారిగారు అంగీకరించారు. మిస్టర్ జగ్జీవనరాం ఫాక్టరీల చట్టం సవరణబిల్లును ఉపపాదించగా అందుకు సభవారు అంగీకరించారు. ఈ సవరణ ప్రకారం 250 మంది పైగా పనివారు ఉండే ఫాక్టరీలలో ఒక నిర్ణీత ప్రమాణం ప్రకారం భోజన, ఫలాహారశాలలను పెట్టేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధన చేయడానికి అధికార మీయబడింది.

ఇండియన్ రైల్వేస్ ఆక్టు సవరణ బిల్లును డాక్టర్ జాన్ మత్తై ప్రవేశపెట్టారు. ఈసవరణ ప్రకారం వస్తువుల రవాణాలో రైల్వేల బాధ్యత నూరు రూపాయల విలువవస్తువులపై గాకుండా మూడువందల రూపాయల విలువగల వస్తువులపైనే ఉండునట్లు చేయబడింది. ఈ బిల్లుపై చర్చ యింకా ముగియలేదు.

కోస్గి, ఫిబ్రవరి 4—

ఆదోని తాలూకా కోస్గి గ్రామంలో బళ్ళారిజిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్యసమావేశం ఈ నెల 11 వ తేదీని జరుగుతుందనీ, ఆంధ్రరాష్ట్ర రాజకీయ సభకు అధ్యక్షుని ఎన్నుకోడం, మొదలయిన విషయాలు చర్చింపబడుతవనీ సంఘకార్యాలయ మేనేజరు తెలుపుతున్నారు.

ప్రపంచ రాజ్యాల ఆయుధ విసర్జన

భద్రతా సంఘం చర్చలలో రష్యా, అమెరికాల వివాదం

లేక్ సక్సెస్ (న్యూయార్క్), ఫిబ్రవరి—6

భద్రతా సంఘం ఆయుధ విసర్జనసందర్భంగా అనుసరించదగిన విధానాన్ని నిర్ణయించడానికై ఆరుగురు భద్రతా సంఘం సభ్యులు సమావేశమై నిర్ణయానికి రాలేకపోయారు.

ఈ ప్రతినిధులు వేర్వేరుగా ప్రతిపాదనలు చేశారు. అమెరికన్ ప్రతిపాదన మినహా, మిగిలినవన్నీ సారాంశంలో ఒక్కలాగే వున్నాయి.

రష్యన్ ప్రతినిధి ఆంద్రీ గ్రోమికో యిలా అన్నాడు:

"రష్యన్ ప్రతిపాదనకు, ఫ్రెంచి ప్రతిపాదనకు పెద్దతేడా యేమీ లేదుగనుక, చర్చకు ఫ్రెంచి ప్రతిపాదనను మూలంగా తీసుకోవాలి"

సాధ్యమైనంత త్వరలో పరమాణు శక్తి కంట్రోలు విచారణ సంఘంవారి నివేదికను పరిశీలించి, పిమ్మట భద్రతా సంఘానికి మూడు నెలలలో ఆయుధ విసర్జనగురించి నివేదికను పంపడానికై ఒక సంఘాన్ని నియమించాలనేది ఫ్రెంచి ప్రతిపాదన.

ఆయుధ విసర్జన సంఘంవారి నిర్ణయాలు పరమాణుశక్తి కంట్రోలు సంఘానికి అడ్డుతగలరాదనే షరాను ఫ్రెంచి ప్రతిపాదనలో చేర్చాలని అమెరికన్ ప్రతినిధి పట్టుపట్టగా, రష్యన్ ప్రతినిధి ప్రతిఘటించాడు.

సయాం విదేశాంగ మంత్రి రాజీనామా

బ్యాంకాక్, ఫిబ్రవరి 5—

నిన్న సయామ్ ప్రధాన మంత్రికి తన రాజీనామాను అందచేసిన విదేశాంగమంత్రి డిరెక్ జెయిన్‌నామ్ నేడు పత్రికావిలేఖరులతో యిలా అన్నాడు:

"నేను రాజీనామా యివ్వడానికి ప్రవాసితో భేదాభిప్రాయాలేవీ రాలేదు. సయాం యుద్ధానంతర రాజకీయాలలో ప్రథమఘట్టాన్ని విజయవంతంగా పూర్తికావించినాము గనుక నేను విశ్రాంతి తీసుకోవాలని భావించాను. అదే రాజీనామాకు కారణం"

మద్రాసు, ఫిబ్రవరి 5—

[illegible]

యూనివర్సిటీ సంస్థలలో ముస్లిములకు ప్రాతినిధ్యం

లీగ్ సభ్యుల ప్రతిపాదనలకు మద్రాసు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుల అసమ్మతి

మద్రాసు, ఫిబ్రవరి 5—

అన్నామలై యూనివర్సిటీ చట్టాన్ని ఆంధ్రా యూనివర్సిటీ చట్టాన్ని సవరించడానికై జనాబ్ ఎం. ఎస్. ఎ. అబ్దుల్ మజీద్, జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్‌లు రెండు బిల్లులను మద్రాసు అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి అనుమతి కోరారు, కాని, ఆ బిల్లుల ప్రతిపాదనకు అసెంబ్లీ సమ్మతించలేదు.

ఈ యూనివర్సిటీల సినేట్లలో ముస్లిములకు అధిక ప్రాతినిధ్యం నిమిత్తం ఈ బిల్లులను ప్రతిపాదకులు ప్రవేశపెట్ట దలచినారు.

ముస్లిములు ఉరుదూ భాషద్వారా విద్య నేర్చుకోడానికి ప్రభుత్వంవారు తగు ఏర్పాటుచేయాలని కోరుతూ బేగం మీర్ అమీరుద్దీన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని గురించి అసెంబ్లీ సభ్యులు నేడు చర్చించారు. ఇంకా ఈ తీర్మానంపై చర్చపూర్తి కావిదే అసెంబ్లీ సమావేశం మరుసటిరోజుకు వాయిదా పడింది.

అంతకు పూర్వం మద్రాసు ప్రధాని ప్రసంగిస్తూ నేడు అసెంబ్లీలోను, లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోను అనధికార విషయాలపై చర్చ సాగవలసి వుంటుంది కాబట్టి, ఈ విషయమై రోజంతా అసెంబ్లీలో చర్చ జరపడానికి సాధ్యపడదని సభ్యులకు తెలియజేశారు.

ఇక అసెంబ్లీసమావేశాలు పూర్తిఅయినమీదనే లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి కాబట్టి రేపటినుంచి అసెంబ్లీ సమావేశం రోజంతా సాగుతుందని ప్రధాని అన్నారు.

అన్నామలై యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు

అన్నామలై యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లును జనాబ్ మజీద్ ప్రవేశపెడుతూ ఇలా అన్నారు:

"చట్టం ప్రకారం దక్షిణ భారత ముస్లిం విద్యాసంఘం తరఫున ఇద్దరు ముస్లిములు యూనివర్సిటీ సినేటులో ప్రాతినిధ్యం వహించవచ్చు. ఇటీవల యూనివర్సిటీలో ఎన్నో అభివృద్ధులు జరిగాయి. కాబట్టి యూనివర్సిటీ సినేటులో ముస్లిం విద్యాసంఘం తరఫున ఆయిదుగురు ముస్లిములకు ప్రాతినిధ్యం ఇవ్వడం సముచితం."

బేగం మీర్ అమీరుద్దీన్ ఈ ప్రతిపాదనను బలపరిచింది.

శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టిగారు (విద్యాశాఖ మంత్రి) ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు:— ఈ చట్టం మొట్టమొదట ఏర్పడినప్పుడే ముస్లిములకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వాలన్న సమస్య ఆలోచించబడింది. అప్పుడు ముస్లిములకు ఒక్క స్థానం ఇస్తే చాలునని పించింది. ఇప్పటికీ ముస్లిం ప్రాతినిధ్యాన్ని హెచ్చించవలసిన అవసరం కనిపించడంలేదు ముస్లిముకు ఒక స్థానమే సినేటులో కేటాయించబడినా, వాస్తవంగా ఇద్దరికి ప్రాతినిధ్యం ఇస్తున్నారు. ప్రభుత్వంవారు మున్ముందు వివిధ యూనివర్సిటీ చట్టాలను సవరించదలచినారు. అప్పుడు ముస్లిం సభ్యులు సలహా లివ్వవచ్చు."

తరవాత మిస్టర్ మజీద్ ప్రతిపాదన వోటుకు పెట్టబడింది. వోటింగ్‌లో ఈ ప్రతిపాదన వీగిపోయినట్లు స్పీకర్ ప్రకటించాడు.

ఆంధ్రా యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు

ఆంధ్రా యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్ అనుమతి కోరుతూ ఇలా అన్నారు:" ప్రస్తుతం విద్యారంగంలో ముస్లిముల క్షేమానికి భంగపాటు కలుగుతున్నది. కాబట్టి ఆంధ్రయూనివర్సిటీ సినేటులో ముస్లిములకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వాలి. ఆంధ్రదేశంలోని ముస్లిముల మాతృభాష ఉరుదూకాదని విద్యామంత్రి వాదిస్తున్నారు, దీనినిబట్టి యూనివర్సిటీ చట్టాల సవరణ నిమిత్తం మంత్రివర్గం చేసేప్రతిపాదనలు ముస్లింసంఘానికి న్యాయంచేకూర్చలేవని భీతికలుగుతున్నది."

శ్రీ అవినాశిలింగంచెట్టిగారు (విద్యామంత్రి): విద్యావిషయంలో — లీగ్ సభ్యులైనాసరే, ఇతరులైనాసరే — సూచించే అంశాలను స్వీకరించడానికి మేము సిద్ధంగావున్నాము. ఈ సూచనలు ప్రజాక్షేమానికి సంబంధించినవైతే, వాటిని ముఖ్యంగా నేను ఆమోదిస్తాను.

"దురదృష్టవశాత్తు హమీద్‌ఖాన్‌గారి బిల్లును నేను ఆమోదించలేకున్నాను. జనాబ్ హమీద్ ఖాన్‌గారు ఆంధ్రా యూనివర్సిటీ సినేటులో ముస్లిము ప్రతినిధులకు ఆయిదు స్థానాలు కోరుతున్నారు ఒకప్పుడు ఆ సినేటులో ముస్లిములకు ఆరు మొదలు ఎనిమిది స్థానాలవరకు ఇవ్వడం కూడా జరిగింది"

తుదకు వోటింగ్‌లో హమీద్‌ఖాన్‌గారి ప్రతిపాదనకూడా వీగి పోయింది.

యూనివర్సిటీ చట్టాల సవరణకు శాసనం

త్వరలో ఏర్పడగలదని కౌన్సిల్‌లో మంత్రి ప్రకటన

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో నేడు జనాబ్ [illegible] ఆంధ్రా యూనివర్సిటీ [illegible]

ముస్లిం ప్రతినిధులను ఎన్నుకోడానికి అధికారం కలుగుతుంది ఈబిల్లును జనాబ్ కె. టి. అహ్మద్ ఇబ్రహీం బలపరిచారు. కాని ఈ బిల్లు ప్రతిపాదనకు కౌన్సిల్ అంగీకరించ లేదు.

ఈ సందర్భంలో విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టిగారు సభ్యుల విమర్శలకు జవాబిస్తూ వివిధ యూనివర్సిటీ చట్టాల సవరణ విషయమై ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనీ, త్వరలో ప్రభుత్వం వారు ఈ విషయమై ఒక శాసనాన్ని సభలో ప్రవేశపెట్ట నున్నారనీ తెలిపినారు.

విద్యామంత్రి.—మీరు ఏ ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్ట దలచినారో తెలిపితే, ఆటుపైన ఈ బిల్లు విషయంలో ప్రభుత్వంవారు తమ వైఖరిని నిర్ణయించుకో గలుగుతారు.

జనాబ్ ఫరూక్:—ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ప్రతిఘటించని పక్షంలో, మా ఉద్దేశాలు వ్యక్త పరచడానికి మాకు ఏ అభ్యంతరంలేదు.

అధ్యక్షుడు:—ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిఘటిస్తుందనే భావంతోనే మీరు చెప్పదలచుకున్నది చెప్పండి.

జనాబ్ ఫరూకి:— ఈ బిల్లును ప్రభుత్వం ప్రతిఘటించనున్నదని మంత్రి సూచిస్తున్నందుకు విచారిస్తున్నాను. ముస్లిములపట్ల ప్రభుత్వం సానుభూతి వైఖరి అవలంబించాలి. ప్రభుత్వంవారు ముస్లిములకు తోడ్పడుతున్నట్లు వాగ్దానాలుచేయడమేగాని, క్రియలోకి వచ్చేసరికి, వారు ముస్లిముల అభివృద్ధిని అన్నివిధాలా నిరోధించడానికే యత్నిస్తున్నారు. ప్రభుత్వం మైనారిటీ సంఘం పట్ల సానుభూతివహించాలి. కనీసం ఈ రాష్ట్రంలోనైనా హిందూముస్లిములు వాస్తవిక దృష్టికలిగి వున్నారని మనం భారతదేశానికి నిరూపించాలి. ఈరాష్ట్రంలో మనం పరస్పర సద్భావ సంబంధం కలిగి వున్నాము. కాబట్టి మాముస్లిం మైనారిటీ స్థితిగతులను అభ్యున్నతి పరచడానికి కాంగ్రెస్ కృషిచేయాలి."

విద్యామంత్రి ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు: ఈ విషయంలో ఒకపార్టీకి అన్యాయం చేయడం, లేక దానిపట్ల పక్షపాతం కనపరచడం అనే సమస్య లేనేలేదు. అభివృద్ధి చెందవలసిన ప్రతిసంఘానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. ఈ బిల్లు పైకి ప్రమాద రహితంగా కనిపిస్తున్నా, వాస్తవంగా అది ప్రమాదభరితమైనదే.

1946-48లో ఎక్స్ అఫీషియో సభ్యులుకాక, ఆంధ్రాయూనివర్సిటీసినేట్‌లో 63మందిసభ్యులలో ఎనమండుగురు ముస్లింలు. ఇప్పుడు వారు ప్రత్యేక నియోజకవర్గం కోరవలసిన అవసరం ఏమిటో నాకు తెలియడంలేదు."

అహ్మద్ ఇబ్రహీంసాహెబ్:— ఈ రాష్ట్ర ముస్లిముల విశాలభిప్రాయాలను వెల్లడించగల ప్రతినిధులు సినేటులో వుండాలనే మా వుద్దేశం.

మంత్రి:— ప్రస్తుతం సినేటులోవున్న ఎనమండుగురు ముస్లిములలో ఆరుగురు ఎన్నుకోబడినవారే, ముస్లిములకు దక్షిణభారత ముస్లిం విద్యాసంఘం ఒక్కటే ప్రాతినిధ్యం వహిస్తుందన్న వాదాన్ని నేను ఆమోదించలేను. ఈబిల్లును ఆమోదిస్తే సినేటులో మూడవవంతు సభ్యులు ముస్లిము లౌతారు. అప్పుడు ఇతర మైనారిటీలకు తగు న్యాయం చేయలేము. సిండికేటులోకి కూడా ప్రతి సంవత్సరం ఒక ముస్లిం ప్రతినిధి ఎన్నుకోబడుతున్నారు. జనాభాలో ముస్లిములు నూటికి దాదాపు ఆరువంతులు మాత్రమే వున్నారు కాబట్టి, ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే ముస్లిములకు ప్రస్తుతం ఇచ్చిన ప్రాతినిధ్యాన్ని చాలావరకు తగ్గించవలసి వుంటుంది.

మిస్టర్ కె. ఉప్పిసాహెబ్ (ప్రతిపక్ష నాయకుడు), డాక్టర్ వి. కె. జాన్, కె. టి. అహ్మద్ ప్రభృతులు ప్రసంగించిన మీదట ఫరూకి ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం నామినేటు చేసిన లేక నియమించిన ముస్లిమును ముస్లిములు తమ నిజప్రతినిధులుగా భావించజాలరని అన్నారు.

అంతట ఫరూకి ప్రతిపాదన వోటింగులో వీగిపోయింది.

జనాబ్ కె. టి. అహ్మద్ ఇబ్రహీంసాహెబ్ అన్నామలై యూనివర్సిటీ చట్టసవరణ బిల్లు ప్రతిపాదనకై సభ్యుల అనుమతి కోరినారు. ఈ ప్రతిపాదనను విద్యామంత్రి ప్రతిఘటించారు.

ఈసందర్భంలో, ప్రధాని శ్రీ ప్రకాశంపంతులుగారు ప్రసంగిస్తూ రాష్ట్రంలో యూనివర్సిటీ విద్యా సంస్కరణల సందర్భంలో ప్రభుత్వం ఒక నిపుణులసంఘాన్ని నియమించడానికి నిశ్చయించుకున్నదని, మూడు యూనివర్సిటీలలోను సిండికేట్లలో వివిధ సంఘాలకు ఇవ్వవలసిన ప్రాతినిధ్యాన్ని గురించి అప్పుడు ఆలోచించవచ్చుననీ అన్నారు.

ఒకరోజు ఇండియా అంతటా రైల్వేవారి సమ్మె

లేజ్‌జుడికేటర్ నివేదిక నెలాఖరకు ప్రకటన కానిపక్షంలో

బొంబాయి ఫిబ్రవరి 4—

రైల్వేపనివారికి రైల్వేబోర్డుకు మధ్య జరిగిన [illegible]

ఆనాసియెషన్ ప్రెస్ విలేఖరికి తెలిపినారు.



సేల్స్ డిపో: నం. 14, G. స్ట్రింగర్ స్ట్రీట్ (లోన్‌స్క్వయరు), మద్రాసు.
సేల్స్ డిపో: ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటీ.

"హోటల్ బృందావన్"
2వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



సరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో అరిగిపోనిపాళీ, చక్కని క్లిప్ కలిగిన కలాలు మావద్ద దొరుకుతవి గోల్డుప్లేటుపాళీగల్లది రు. 5-8-0. మీడియమ్ రు. 6-8-0. 14 క్యా. గోల్డు నిబ్ రు. 9-8-0. అతి ప్రశస్తమైనది రు. 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ. సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు. 5/- పోస్టేజి రు. 0-12-0. రు. 10/- ఆర్డర్‌తో రు. 100/-లకు. అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 1½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి:
YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 ఏప్రిల్ 30 వ తేదీ వరకు యీ డిపాజిట్లుమాత్ర నిలువ నుంచుకొనబడును.
(బోర్డువారి అనుమతి)
యన్. గోపాల అయ్యర్. సెక్రెటరీ.



ఆటోమాటిక్ ఆరుగుళ్ల పిస్తోలు
లైసెన్సు అవసరం లేదు
నాటకాలు, సినిమాలకు, అపాయ సమయములలో దొంగలను భయపెట్టడానికి మంచి ప్రయోజనకరము ప్రతిరూపము వలె, మంచి నల్లని నిజమైన రివాల్వర్ వలె వుండును సైజు 4½" x 4"
[illegible]
IMPERIAL CHAMBER OF SCIENCE. P.B 61, LAHORE

మద్రాసు నగరంలో నివసించేవారికి మాత్రం

చక్కెర రేషను పరిమాణంలో మార్పు

రాజధానిలో యితరప్రాంతాలకు మెక్కువ సప్లయి చేయుటకు మద్రాసు పట్టణవాసులు తక్కువ పంచదారను వాడుకొనుటకు, న్యాయమైన పంపకము జరుపుటకు యీ మార్పులు చేయబడినవి

1 గ్రూపు: నెలకు 50 రూ. గాని అంతకు తక్కువగాని ఆదాయముగలవారు, 3 సంవత్సరములు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు ½ వీశె.

2-వ గ్రూపు: నెలకు 50 రూ. మించక 80 రూ. తక్కువగాని ఆదాయము కలవారు రెండు సంవత్సరములు పైబడ్డ వయస్సుకలవారికి ఒక్కొక్కరికి నెలకు ¾ వీశె.

3-వ గ్రూపు: నెలకు 80 రూ. మించి 100 రూ. లకు మైబడని ఆదాయము కలవారికి రెండు సంవత్సరములు పైబడ్డ వయస్సుకలవారికి నెలకు తలకొక ½ వీశె.

4-వ గ్రూపు: ఆదాయము 100, 200 రూ. మధ్యవున్నవారికి రెండు సంవత్సరాలకు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు ¾ వీశె.

5-వ గ్రూపు: ఆదాయము రూ. 200, 500 మధ్యవున్నవారికి రెండు సంవత్సరాలకు పైబడ్డవారికి నెలకుతలకొక 1 వీశె.

6, 7 గ్రూపులు: 500 రూ. ఆదాయము మించినవారికి రెండు సంవత్సరములు పైబడ్డవారికి నెలకు తలకు 1 వీశె.

ఏ కుటుంబమైనాసరే, అది ఏ గ్రూపుకు చెందినదైనాసరే, కుటుంబంలోఉన్న వ్యక్తుల సంఖ్యతో నిమిత్తంలేకుండా నెలకు 6 వీశెలచక్కెర గరిష్ఠప్రమాణంగా యివ్వబడుతుంది.

రాజధానిలోని ప్రతిమానవుడు కష్టపడుతున్నంతమాత్రం పంచదారను న్యాయసమ్మతంగా పంపిణీ చేయబడును.

మద్రాసు ప్రభుత్వ ప్రచురణా శాఖా డైరక్టరుచే ప్రకటింపబడినది.

MGK 2176

హిందూదేశపు పేటెంటు మందులు

ఆయుర్వేదిక్, యెల్లోపతిక్, యూనాని వైద్యములలోని 431 దేశీయ, విదేశీయ పేటెంటు మందుల రహస్యము — మందులందు ఏయే వస్తువులు యెన్ని యెన్ని భాగములు కలుప బడినవో, యెటుల తయారు చేయబడినవో, మొదలగు సర్వ వివరములను వెల్లడించగల అపూర్వమగు పుస్తకము. వెల రు. 3-0-0 మాత్రమే.

డాక్టరు జి. వి. చలపతిరావు,

సాతులూరు P. O. గుంటూరు Dt.

తూనిక 10 నుంచి 25 పౌనులు

హెచ్చుడానికి సినీమాతారలు అవలంబించు నూతన పద్ధతి

ఇక స్త్రీ పురుషుల బలహీనులై, బక్క చిక్కి, బరువు తగ్గిపోయి, ఆరోగ్యాన్ని కోల్పోయి విన్న పోయుస్థితిలో వుండటం అతంతవ్యం. హాలీవుడ్‌లో సినీమాతారలు రాత్రింబవళ్లు ఎంతో శ్రమపడి పని చేస్తారు కాబట్టి, వారి శరీరారోగ్యం చెడకుండా, బరువు తగ్గకుండా కాపాడడానికి వైద్యులు ఎంతనో కృషిచేయవలసివుంటుంది. ఈ కృషి ఫలితంగానే నేడు ప్రపంచం అంతటా స్త్రీ పురుషులకు ఆరోగ్యం, బలం, తూనిక, శరీర పౌష్టవాన్ని ఒసగే అమృతసాధన కనిపెట్టబడినది. సినీమా తారల ఆరోగ్యానికై కాలిఫోర్నియాలోని ఒక వైద్యుడు శక్తివంతమైన ఎక్స్‌ట్రాక్టులను కలిపి, మనో హరమైనట్టి, రుచిగలట్టి టేబ్లెట్లుగా జయప్రదంగా తయారుచేయగలిగాడు. దీనికి "బ్యురాయిడ్స్" (BUROIDS) అని పేరు.

దీనిమూలంగా చక్కని ఎర్రరక్తం, నరాలకు బలం, శరీరానికి శక్తి, ఉత్సాహం, తేజస్సు చేకూరుతుంది. "బ్యురాయిడ్స్" (BUROIDS) శరీర పౌష్టవం చేకూర్చడమేగాక, స్త్రీ పురుషులను వారి అసలు వయసుకన్న పది సంవత్సరాలు తక్కువ వయసు కలవారుగా కనిపించేలాగ, యౌవనానందం అనుభవించేలాగ చేస్తుంది. ప్రస్తుతం "బ్యురాయిడ్స్" (BUROIDS)ను ఈ దేశంలోకి కెమిస్టులు దిగుమతి చేస్తున్నారు. ఇది చాలా జయప్రదంగా పనిచేస్తున్నది కాబట్టి, మీకు కావలసినంత తూనిక, బలం, ఉత్సాహశక్తులను ఈ "బ్యురాయిడ్స్" (BUROIDS) ఇవ్వగలదని హామీ ఇవ్వగలదు. మీకు గుణం కనిపించకపోతే, ఖాళీ ప్యాకేటిని పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. "బ్యురాయిడ్స్" (BUROIDS) కోసం మీ కెమిస్టును నేడే కోరండి. ఈ పూచీ మీకు సంరక్షణ పొందగలరు.

Buroids తూనిక బ్యురాయిడ్స్ హెచ్చుడానికి

Ad. No. BD. 711

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినవి. రస విషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మూలలికవసు లోకములో లేకుండ చేయబడు. వీర్యవృద్ధిత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/-. డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

కొంపలు లేక కటకట

చెన్నపట్నంలో ప్రతి 300 మందికి ఒకే యిల్లు

రాష్ట్రం మొత్తంపై ఏర్పడిన గృహవసతి కొరత సమస్యపై మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 6 —

చెన్నరాష్ట్రం అంతటను యిండ్లవసతి తగినంత లేకపోవడంచేత, ప్రజారోగ్యానికి ముప్పు సంభవించవచ్చుననే హెచ్చరికను నిన్న మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మిస్టర్ కే. ఓ. ఆంథోనీ ఒక తీర్మానాన్ని ఉపపాదించి, దానిపై ప్రసంగిస్తూ, ప్రభుత్వానికి చేశారు.

ప్రభుత్వపక్షాన మంత్రి భక్తవత్సలంగారు ప్రత్యుత్తరమీయగా, మిస్టర్ ఆంథోనీ తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. మిస్టర్ వి. కే. జాన్ ఆవిధమైన తీర్మానాన్నే మరియొకదానిని ఉపపాదించగా, దానిమీద చర్చ ప్రారంభమైంది. కాని, అది ముగియలేదు. తిరిగి ఈసారి అనధికార సభ్యుల తీర్మానాల రోజున చర్చ జరుగుతుంది.

మిస్టర్ కే ఓ ఆంథోనీ తీర్మానంలో రాష్ట్రం అంతటా గృహనిర్మాణ సమస్యను పరిశీలించి, ముఖ్యంగా పట్నాలనే వాటిలో ఏ విధంగా ఇండ్లు లేక ప్రజలు యిబ్బంది పడుతున్నారో విచారించి, యిండ్లవసతి నెక్కువ చేయటాన్నిగురించి తగిన సూచనలు చేయటానికి ఒక ఉపసంఘాన్ని నియమించవలెనని ప్రభుత్వానికి సలహానీయ గోరారు.

మిస్టర్ ఆంథోనీ తీర్మానంపై ప్రసంగిస్తూ, గృహనిర్మాణానికి ప్రభుత్వం ధనసహాయం చేయవలెనని, ఆర్థికసహాయ సంఘాలను, గృహనిర్మాణ సహకార సంఘాలనుస్థాపించి మధ్యరకం తరగతి వారికి తోడ్పడవలెనని కోరారు. అంతేకాకుండా గృహనిర్మాణపరికరాలు, స్థలంధరలను కంట్రోలు చేయవలెనని, స్వంతంగా యిండ్లు కట్టుకొనేవారికి ఐదేండ్లపాటు ఆస్తి పన్ను లేకుండా నిషేధించవలెనని కూడా ఆయన సూచించారు.

"జాతియ పునర్నిర్మాణ సమాలోచక సంఘం గృహనిర్మాణ సమస్యకు ప్రాధాన్య మిచ్చింది. భోర్ కమిటీ ప్రతిరాష్ట్రంలోను గృహనిర్మాణ శాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించవలెనని సూచించింది.

"ఏనాటి కేడాది జనాభా పెరిగిపోతున్నదికాని, యిండ్లు పెరగడంలేదు. మద్రాసు పట్టణంలో చూస్తే, నూటికి 75 మంది ఒక్కొక్క గదిలో కాలం గడపవలసివస్తున్నది రాష్ట్రమంతటాకూడా అంతే. క్షయ, కాసవ్యాధులు, మరియితర అంటువ్యాధులు విపరీతంగా పెరిగిపోతున్నవంటే, అందుకు ముఖ్యమైన కారణం తగిన గృహవసతి లేకపోయినందువల్లకాదని యెవరైనా అనగలరా? పట్నంలో ఉన్న 12½ లక్షల జనాభాలో 9 లక్షల మంది కార్మికజాతికి చెందినవారు. మూడు వందల మందికి ఒక్కొక్క యిల్లు ఉన్నదన్నమాట. పట్నంలో 200 పరచేరీలు ఉన్నవి. అందు 2 లక్షల పైగా నివసిస్తున్నారు. వీరుగాకుండా వీధులలో, వరండాలమీద, కాలిబాటలమీద పడి ఉండేవా రెందరో ఉన్నారు. వీరందరికి పట్నంలో 2½ లక్షలు పైగా యిండ్లు కావాలి. ఇది చాలా అవసరమైన సమస్య. ఇండ్లు కట్టి లాభాలు తీసేవారికి ప్రోత్సాహ మీయరాదు. ప్రతి కార్మికునకు ఒక యిల్లు యేర్పడేటట్లు చేయటం కనీస ధర్మం. ఈ విషయాలన్నీ విచారించటానికి అధికారం అనధికార సభ్యులుగల ఒక కమిటీని నియమించవలెనని నేను కోరుతున్నాను."

ఆర్ సూర్యనారాయణరావుగారు తీర్మానాన్ని బలపరిచారు.

మంత్రి భక్తవత్సలంగారు ప్రత్యుత్తరమిస్తూ యీ సందర్భంలో భారత ప్రభుత్వ సూచనలను సమీక్షించారు. భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ సూచనలపై పట్నాలలో పారిశ్రామిక కార్మికులకు గృహవసతి చేయవలెననే విధానాన్ని ఉపసంహరించుకుంటూ తాత్కాలికంగా శీఘ్రకాలంలో నిర్వర్తించదగిన ఒక విధానాన్ని అంగీకరించారు. దాని ప్రకారం కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలు కార్మిక గృహనిర్మాణానికి అయ్యేఖర్చులో నూటికి 12½ చొప్పున భరించేటట్లు ఒప్పుకున్నారు. మద్రాసుప్రభుత్వం యీ క్రొత్తసూచనలవిషయం ఆలోచిస్తున్నది.

ఇకను పట్నాలలో గృహనిర్మాణంవిషయంలో మునిసిపల్ కౌన్సిళ్లు, మద్రాసు కార్పొరేషను బాధ్యత వహించవలసివున్నదని మంత్రి వివరిస్తూ, ప్రభుత్వం అందుకు కావలసిన ధనం ఋణరూపంగా యిస్తుందన్నారు. అయితే, స్థానిక సంస్థలు తిరిగి ఆ ఋణాన్ని యివ్వగల స్థితిలో ఉండాలి. మద్రాసు కార్పొరేషన్ అమంజికరైలో మధ్యతరగతివారికి ఇండ్లు కట్టించేనిమిత్తం వారికి 8 లక్షలు ఋణం యివ్వడానికి బడ్జెట్‌లో ఏర్పాటు చేయబడినట్లు మంత్రిగారు తెలిపారు.

ప్రభుత్వోద్యోగులకు యిండ్లవసతి విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, యీ సందర్భంలో వచ్చే సంవత్సరం తగిన సూచనలను పంపవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరినట్టు మంత్రిగారు చెప్పారు. ఆయన యింకా యిలా చెప్పారు :

"మిలిటరీ ప్రయోజనాలకుగాను నిర్మించిన భవనాలు, సామగ్రి మొదలైనవాటిని భారత ప్రభుత్వంనుంచి స్వాధీనపరచుకోడానికి మంత్రివర్గ ఉపసంఘ మొకటి స్థాపించబడింది. వాటిని ప్రభుత్వోద్యోగులకుగాని, ప్రజలకుగాని ఇతర సంస్థలకుగాని ఏ విధంగా ఉపయోగించవచ్చునో యీ ఉపసంఘం సలహాల నిస్తుంది.

"మద్రాసు పట్టణంలో "సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్ట్" పనిచేస్తున్నది. అభివృద్ధి సూచనలు సిద్ధంకావడానికి కొన్ని మాసాలు పట్టవచ్చు. పట్టణనిర్మాణానికి, గృహనిర్మాణానికి, మురికి కూపాలులేకుండా చేయటానికి మద్రాసు ప్రభుత్వం యుద్ధానంతర పునర్నిర్మాణ విధానాన్ని సిద్ధంచేసింది. ఆ యోజనలు వెంటనే ఆచరణలో పెట్టడానికి వీలుకాదు. వాటిని భోర్ కమిటీ సూచనల ననుసరించి టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ పరిశీలిస్తున్నారు.

భారత ప్రభుత్వం సూచించిన శీఘ్రకాల విధానాన్ని గురించి పరిశీలించడానికి ఒక ఉపసంఘం నియమించబడింది. అది 1946 సెప్టెంబరు 19వ తేదీన సమావేశమై, భారతప్రభుత్వంతో యిందు సహకరించవలెనని సూచించింది. ఒకకమిటీ పనిచేస్తుండగా, యింకొక దాన్ని నియమించడం అనవసరమని మంత్రి భక్తవత్సలంగారు చెబుతూ, ఆంథోనీగారిని తమ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

ప్రభుత్వం తీర్మానోపపాదకులు చేసిన సూచనలను గమనించవలెనని హామీయిచ్చిన మీదట మిస్టర్ ఆంథోని తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఒక సభ్యుడు తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నా, మరి ఒక సభ్యుడు అదే తీర్మానాన్ని ఉపపాదించే హక్కుకలిగి ఉన్నాడంటూ, డాక్టర్ వి కే జాన్ తన తీర్మానాన్ని ఉపపాదించారు.

ఆర్ సూర్యనారాయణ రావుగారు తీర్మానాన్ని బలపరిచారు.

అప్పటికి సాయంత్రం 5-25 గంటలైంది. ప్రధాని ప్రకాశంగారు మంత్రివర్గ సమావేశానికి పోవలెననడంచేత, అధ్యక్షులు తీర్మానంపైచర్చను ఈ సారి సమావేశానికి వాయిదావేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ తిరిగి 10వ తేదీ సోమవారం 11 గంటలకు సమావేశమౌతుంది.

కొబ్బరికాయ ధర మద్రాసు అసెంబ్లీలో

అడ్జరన్‌మెంటు ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 5 —

కొబ్బరికాయ ధర నిర్ణయం విషయమై చర్చించుటకు ఈ రోజు మద్రాసు అసెంబ్లీలో జనాబ్ మొహిదీన్ కుట్టి ఒక అడ్జరన్‌మెంటు ప్రతిపాదన ప్రవేశపెట్టాడు.

ఈ సందర్భంలో జనాబ్ కుట్టి మాట్లాడుతూ ధరలు నిర్ణయించుటలో ప్రభుత్వంవారు కూలి విషయమై యోచించలేదని, ఇందువల్ల అనేక మంది రైతులకు గొప్ప నష్టం వస్తుందని అన్నారు.

మంత్రి రాఘవమీనన్‌గారు సమాధానమిస్తూ ఇలా అన్నారు — "కొబ్బరికాయల వ్యాపారం మద్రాసు రాష్ట్రానికి తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాలకుకూడా చెందినది కాబట్టి వాటిధరలను కేంద్రప్రభుత్వంవారు నిర్ణయించారు. ధరలు ఎనిమిది తొమ్మిది రెట్లు పెరిగినవని ఫిర్యాదులు రావడంవల్ల వారు కంట్రోలుచేశారు. కంట్రోలు రాగానే సరకంతా మాయమైంది. అందువల్ల మద్రాసు ప్రభుత్వంవారు ఎగుమతులపై నిబంధనలు జారీ చేశారు. ధరల విషయంలో మద్రాసు ప్రభుత్వంవారు వ్యాపారస్థులతో సమాలోచించిన పిమ్మటనే వాటిని నిర్ణయించారు. పరిస్థితులను శ్రద్ధతో పరిశీలించి అవసరం వెంబడి, ఈరాష్ట్రానికి సంబంధించిన ధరలను సవరిస్తాము."

అంతట ప్రధాని ప్రకాశంగారులేచి సరుల విషయంలో మద్రాసు ప్రభుత్వంవారికి జోక్యం లేదని సభలు సరికాదని కొబ్బరి, కొబ్బరినూనె ధరలు

(మిగతా 6వ కాలంలో)

ముస్లిములకు ఉరుదూలో విద్యాబోధన

అసెంబ్లీలో బేగం అమీరుద్దీన్ ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 5 —

"కళాశాలలలోను, పాఠశాలలలోను ఉరుదూ ద్వారా విద్య నేర్చుకోదలచిన ముస్లిం విద్యార్థుల సదుపాయం నిమిత్తం ప్రభుత్వంవారు తగు ఏర్పాట్లు చేయాలని ఆ సెంబ్లీ సిఫారసుచేస్తున్నది" అని బేగంసుల్తాన్‌మీర్ అమీరుద్దీన్ (ముస్లింలీగ్) ఒక తీర్మానాన్ని అసెంబ్లీలో నేడు ప్రతిపాదించింది.

ఈ సందర్భంలో ఆమె ఇలా అన్నారు:

"నేను అసలు అసెంబ్లికి తెలియపరిచిన తీర్మానంలో అనేకమార్పులు చేయబడినవి. దానితో తీర్మానంలోని బలమే పోయింది. ప్రస్తుత కాంగ్రెస్ మంత్రివర్గంవారు ముస్లిం సంస్కృతిని అణచివేయడానికే యత్నిస్తున్నట్లు ముస్లిములకు అనుమానం కలుగుతున్నది: ముస్లిముల పురోగమనం నిర్దుష్టమైన విద్యావిధానంపై ఆధారపడి వుంటుంది. వారికి మాతృభాషలద్వారా విద్యనేర్పినప్పుడుతప్ప, వారికి రాష్ట్రంలో ఇతర సంఘాలతో సమానంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కలగదు.

ముస్లిముల మాతృభాష ఉరుదూకాదని ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులు ప్రకటించడం మూలంగా ముస్లిములపై పిడుగుపడినట్లయింది.

ఇంకా బేగం అమీరుద్దీన్ ప్రసంగం పూర్తి కానిదే అసెంబ్లీసమావేశం రేపటికివాయిదావడింది.

మద్రాసునగరంలో మరి 30 బస్సులు

మద్రాసు అసెంబ్లీలో శ్రీ చెట్టిగారు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ ఆర్. రాఘవమీనన్ జవాబిస్తూ, మద్రాసు నగరంలో మరి 30 బస్సులు అదనంగా తిరగడానికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

బజారు ధరలు

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 6 —

	రు.అ.పై.
నవరం దిల్లరధర	68-10-0
పాట్లా బంగారం	107-5-0
మూసా బంగారం	106-4-0
వెండి వందతులాలు	156-8-0
వెండి తులం	1-10-0

పంచదార

8½ మణుగు "బోహట్"	రూ 58-11-6
9 మణుగు "శగోలీ"	రూ 64-9-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది	
ఎక్స్‌పిల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202-0-0

కొబ్బరినూనె

బారువ	295-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 5 —

నేటి ఓపెనింగు	32 38
నేటి క్లోజింగు	32 50

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ విదియ

శుక్రవారం ఫిబ్రవరి 7-వ తేదీ

విదియ సా 5.54 గంటలవరకు

మఖ నక్షత్రం ఉ॥ 8.21 గంటలవరకు

వర్జ్యం: సా. 4.8 నుంచి 10.23 గం॥వరకు

స్త్రీల హక్కుల సంరక్షణ

మద్రాస్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చర్చ

పొలాలపై వారసత్వం హక్కు 1937 ఏప్రిల్‌నుంచి సంక్రమింపజేయాలనే సూచనకు ఆమోదం

మద్రాసు, ఫిబ్రవరి 6 —

నిన్నరాత్రి మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశమైనప్పుడు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు మద్రాసు హిందూ స్త్రీల ఆస్తి వారసత్వ చట్టం సవరణబిల్లుకు ఉపాదించ దలచిన సవరణను గురించి చర్చించి అందుకు అంగీకరించారు. హిందూ స్త్రీ ఆస్తి వారసత్వచట్టం వ్యవసాయ భూములకుకూడా వర్తించవలెనని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టబోతున్నారు. ఆ బిల్లు నిబంధనలు 1937 ఏప్రిల్ 14వ తేదీనుంచి ఆచరణలోకి రావలెనని శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారి సవరణ. అయితే 1937 ఏప్రిల్ 14 నుంచి యీ బిల్లు అంగీకరింపబడిన తేదీలోగా స్త్రీకి వారసత్వం గల ఆస్తి రిజిస్టరు దస్తావేజుద్వారా ప్రతిఫలానికి అన్యాక్రాంతం చేయకుండా వుంటేనే ఆ ఆస్తి సంక్రమిస్తుంది.

పార్టీసమావేశం బాంక్వెటింగ్‌హాలులో నిన్న రాత్రి 9 నుంచి 11-15 వరకు జరిగింది. పార్టీ నాయకుడు శ్రీ టి. ప్రకాశం పంతులుగారు అధ్యక్షతవహించారు.

ప్రారంభంలో శ్రీ ఏ. వైద్యనాథ అయ్యర్ గారు యీ మధ్య అరెస్టుచేయబడిన కమ్యూనిస్టులకు జెయిళ్ళలో డిటెన్యూల కిచ్చే సౌకర్యాలను కలుగజేయవలెనని, తిరుచినాపల్లిలో అరెస్టుచేసిన బి ఏ సీనియర్ క్లాసు విద్యార్థిని పరీక్షకు కూర్చోడానికి వీలుగా వుండేటట్లు విడుదల చేయవలెనని, జెయిళ్ళలోనున్న కమ్యూనిస్టులను బంధువులు వెళ్ళి చూడడానికి అనుమతి నీయవలెనని న్యాయశాఖామంత్రిని కోరినట్లు తెలుస్తున్నది.

న్యాయశాఖామంత్రి భాష్యంగారు కమ్యూనిస్టులకుడెటిన్యూలకిచ్చే సౌకర్యాల నివ్వనట్లుచెబుతూ, యితర విషయాలను ప్రభుత్వంవారు ఆలోచిస్తా రన్నారట.

బందరు విద్యార్థుల సమ్మె

ఈమధ్య బందరు విద్యార్థులు సమ్మెచేసినప్పుడు పోలీసువారు జరిపిన అత్యాచారాలను గురించిన ఆరోపణలపై సమగ్రమైన దర్యాప్తు చేయించాలని శ్రీ ఎ కాశేశ్వరరావుగారు ప్రధాన మంత్రిని అడిగారని, అరెస్టుచేసిన 20 మంది విద్యార్థులను విడుదలచేస్తూ, యీ సంఘటనల సందర్భంలో విచారణజరుపు కోరారని తెలుస్తున్నది.

ప్రధాని ఆ ఆరోపణ లేవో చూసేదని, ఆ విషయం, యితర విషయాలు ప్రభుత్వం ఆలోచిస్తుం పన్నారట.

మిశనాకు కాంగ్రెస్ సంఘసభ్యుడైన నారాయణస్వామి నాయుడుగారు నోటా సుబ్బునాయుడు ప్రకృతిసమా స్థితిలో మున్నారని ఆయనను విడుదల చేయవలెనని గుంటూరు నరసింహారావు, ఎం. ఎన్ని యప్పన్, పి. కక్కన్ గారలు కోరగా ప్రధాని ఆ విషయం ఆలోచిస్తామన్నారని తెలుస్తుంది.

స్త్రీల ఆస్తి వారసత్వ చట్టం

కె భాష్యంగారు హిందూ స్త్రీల ఆస్తివారసత్వ చట్టం సవరణబిల్లు ఆవశ్యకతనుగురించి వివరిస్తూ 1937 మార్చిలోఢిల్లీ అసెంబ్లీ ఆచట్టాన్ని అంగీకరించినప్పుడు 1935 భారతప్రభుత్వచట్టం ఆచరణలోకి రాగా, రాష్ట్రస్వాతంత్ర్యం వచ్చిందని వ్యవసాయం రాష్ట్ర ప్రభుత్వ పాలనాంశమైందని, 1941లో ఫెడరల్ కోర్టు వ్యవసాయ భూముల విషయంలో ఢిల్లీ అసెంబ్లీకి శాసనాధికారం లేదని నిర్ణయించిందని, అందుచేత ఆ వ్యవసాయ భూములకు హిందూ స్త్రీవారసత్వ చట్టం వర్తించేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలు శాసనం చేయవలసి వచ్చిందని తెలియజేశారట.

శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ గారు ఈ బిల్లు 1937 ఏప్రిల్ 14 నుంచి అమలులోకి వచ్చేటట్లుగా ఒక సవరణ నుపపాదింపకోరింది.

ఈ సవరణతో ఆసివరలో పంపకం జేఅయిన భూములవిషయంలోను, యితర విధాల అమరకం జరిగి యెన్ని చేతులో మారిన భూములవిషయంలోను న్యాయశాస్త్రరీత్యా చిక్కులు కలుగగలవని కే. భాష్యంగారు సూచించారట.

ఏ. వైద్యనాథ అయ్యర్‌గారు యీ చిక్కులు రాకుండా యీ చట్టం రిజిస్టర్ దస్తావేజుద్వారా అమరకం జరిగిన ఆస్తికి వర్తించదని నిర్ణయిస్తే యుక్తంగా ఉంటుందని, ఆస్తి పంపిణీ జరిగినా ఆది స్వాధీనంలోఉన్నవారు కొంతభాగాన్ని వితంతువైన తల్లికో, తోబుట్టువుకో, భ్రాతృ భార్యకో యివ్వడానికి కష్టం ఉండదని సూచించారు.

ఏ. కాశేశ్వరరావుగారు, లక్ష్మీ శంకరయ్యర్ గారు సవరణను బలపరిచారు.

న్యాయశాస్త్ర దృష్ట్యా కలిగే చిక్కులనుగురించి విచారించడానికి న్యాయశాస్త్ర నిపుణులుగల ఒక కమిటీ నియమిస్తే బాగుంటుందని శ్రీ భాష్యంగారు చేసిన సూచనను సభవారు అంగీకరించలేదట. చివరకు పార్టీవారు ఉపనిబంధనతో కూడిన సవరణకు అంగీకరించారు.

బహుపత్నీత్వ నిషేధం, విడాకుల బిల్లు

హిందువులలో బహుపత్నీత్వాన్ని నిషేధిస్తూ, విడాకుల హక్కు ఉండాలని శ్రీ కాశేశ్వర రావుగారు అసెంబ్లీలో ఉపపాదించదలచిన బిల్లుపై పార్టీసభ్యులు చర్చించారు.

బొంబాయి అసెంబ్లీలో శ్రీమతి లీలావతి మున్షీ ఉపపాదించిన యిట్టి బిల్లు నిబంధనలను శ్రీ కాశేశ్వర రావుగారు సభ్యులకు చదివి వినిపించారు. శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు బిల్లును బలపరిచారు.

శ్రీ యస్ యన్ వరదాచారిగారు బహుపత్నీత్వాన్ని నిషేధించుటకు సమ్మతిస్తూ, విడాకులచట్టం భారత సాంప్రదాయాలకు విరుద్ధమంటూ ప్రతిఘటించారు.

కల్లూరి సుబ్బారావుగారుకూడా ఆదే ధోరణిలో మాట్లాడారు.

ఈ బిల్లులమీద చర్చ గురువారంరాత్రి మళ్లీ పార్టీ సమావేశమైనప్పుడు జరుగుతుంది.

సాంఘిక శాసనాలు: కాంగ్రెస్‌సభ్యులు

శాసనసభలలో సాంఘిక శాసనాలపై వోటు చేసేటప్పుడు కాంగ్రెస్‌పార్టీసభ్యులు తమ యిచ్ఛ వచ్చినట్లు వోటు చేయటానికి సమ్మతించడం వాంఛనీయమని కాశేశ్వరరావుగారు ప్రకాశంగారిని కోరినట్లు, పార్టీమీటింగులో భేదాభిప్రాయాలున్నా శాసనసభలలో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయాన్ని వెల్లడించడమే అనుసరణీయమార్గమని ప్రధాని అభిప్రాయపడినట్లు తెలుస్తుంది.

అయితే పార్టీ సభ్యులు సాంఘిక విషయాలలో స్వయంగా బిల్లులను ఉపపాదించవచ్చునని, వాటిపై ప్రభుత్వమే బిల్లులను ఉపపాదించవలెననే నిర్బంధం ఉండదని ప్రధాని ఒప్పుకున్నారట.

(3 వ కాలం తరువాయి)

గురించి కేంద్రప్రభుత్వంవారు ఉత్తర్వు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు కలదని అన్నారు.

తగినంతమంది సభ్యులు బలపరచనందున అడ్జరన్‌మెంటు ప్రతిపాదన వీగిపోయింది.

సరసము సులభము

కేశ ఆరోగ్యానికి కేశ వృద్ధికి

కాశ్మీర్-కుసుమ్

MFRS. B SHAW AYURBEDASHRAM CALCUTTA

మీ తలనూనెలో వేసియుంచుడు

యునైటెడ్ కన్‌సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

నిరీక్షించండి!

పి. యు. చిన్నప్ప, పి. భానుమతి, టి. ఎ. మధురం, ఎం. కె. మీనలోచని, టి. ఎస్. దురైరాజ్, డి. బాలసుబ్రహ్మణ్యం నటించిన

★ రత్నకుమార్ ★

న్యూటోన్ స్టూడియోలో అతి త్వరగా తయారుచేయబడుచున్నది

విడుదలకు సిద్ధంగా వుంది

పి. కన్నాంబ, వి. ఎ. చెల్లప్ప, కె. ఆర్. రామస్వామి, టి. ఎస్. దురైరాజ్, ఎస్. పి. ఎల్. ధనలక్ష్మి, కె. ఆర్. చెల్లం నటించిన

"దైవనీతి" {భక్తిరసపూరిత గాథ / తిరువిళైయాడల్ పురాణం}

విండ్సర్ ప్రొడక్షన్స్ తయారుచేసిన చిత్రం

సంపూర్ణ వినియోగహక్కులు (సిలోన్ మినహాగా) మేము కలిగివున్నాము.

వివరాలకు :

MURUGAN TALKIE FILM CO.,

MADURA BANGALORE BEZWADA

జె. డబ్ల్యు. డిపోస్

గ్రైప్‌టానిక్

పిల్లల ఆరోగ్యమునకు

దేశీయ వైద్యపద్ధతిని మూలికలతో తయారు మనదేశమున.

అన్ని అంగళ్లలోనూ దొరకును. వివరాలన్నీ మందుతోగలవు.

ఏజెంట్లు : వి. యస్. నారాయణసన్స్,

హెడ్డాఫీసు — కాకినాడ.

ప్రకటన

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్‌వారి ఎస్. ఎస్. ఎంగ్లెస్టాన్ 1947 ఫిబ్రవరి 12వ తేదీ ప్రాంతాల విశాఖపట్టణం రేవులో బయలుదేరి రంగూను వెళ్లుతుంది. దానిలో ఫస్టుక్లాస్, సెకండ్‌క్లాస్, డెక్ ప్యాసింజర్లు ప్రయాణంచేయడానికి వసతి సదుపాయం వున్నది.

ప్రయాణం చేయదలచుకున్నవారు విశాఖపట్టణంలో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ వద్ద పరీక్షకు హాజరుకావాలి. బర్మా ప్రయాణానికి ఆయన అనుమతి యిచ్చినవారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వబడుతవి.

ప్రయాణ ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేకుండా
ఫస్టుక్లాస్	రు 188/-	రు. 160/-
సెకండ్ క్లాస్	రు 128/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, ఏర్పాట్లకు ఈ దిగువ అడ్రసుకు వెంటనే వ్రాయండి :

మెసర్స్ ఎ. వి. భానోజీరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,

ఏజెంట్స్ : ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్, వియర్ హార్బర్ మెయిన్‌గేట్, విశాఖపట్టణం.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకొనవలెనంటే. నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? మూపాయలు ఎట్లా రొయుకుతవి. దినవృత్తి ఎప్పుడు రొయుకుతుంది. నౌకరీలో అభివృద్ధి, సతిపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగింద్లీ, భూమి లేక ఆస్తిపలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతమార్గంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీని. ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) Jullunder City.

శ్రీ బాపీ గురుకుల్

వాడీ నగర్ — బెజవాడ పోస్టు



నా కుమారుడు స్వర్గీయ బాపీ స్మృతిచిహ్నంగా శ్రీ బాపీ గురుకుల్ అనే మిడిల్‌స్కూలు స్థాపిస్తున్నాను. ఇది 1947 జూన్ నుండి రిజిస్టరు కాబోతున్నది దీనిలో పనిచేయడానికి నెలకు రు 60/- మీద ఒక బి ఏ., బి ఇడి., 40/- మీద ఇద్దరు ట్రెయిండు ఇంటరులు కావాలి ఇవి పర్మనెంటుస్థానాలు వెంటనే దరఖాస్తుచెయ్యండి.

పాటిబండ మాధవశర్మ ఎం. ఏ.,

వుడ్ స్క్రూలు ½"×4 మరియు 5

నియమంగా మాపెద్దనే సరసమైనే ఖాతాదార్లకు ½"×4 మరియు 5 వుడ్ స్క్రూలను గ్రోసు ఒకటికి 12 అణాల చొప్పున ఇప్పుడు మేము సప్లయి చేయగలమని ఆనందంగా ప్రకటిస్తున్నాము.

మా ఇతర వస్తువులు,

వుడ్ స్క్రూలు ½" నుండి 2" వరకు.

మెషిన్ స్క్రూలు 1/8", 5/32", 3/16", ¼" అన్ని కొలత.

టిన్‌మాన్స్ రివెట్స్ నెంబర్లు 6 నుండి 20 వరకు

UNIVERSAL SCREW FACTORY, Chheharta, Amritsar.

మద్రాసు ఏజంట్లు మెసర్స్ ఖాన అండ్ కో., 38, సెంబుదాస్ వీధి, మద్రాసు 1.

వృధాపరచకు

నేడు బట్టలు అత్యంత విలువగల వస్తువులు. కనుకనే, 501 సబ్బుతో వుతికి మీ బట్టలను ఎంతకాలం మన్నుటకు వీలుటుందో అంతకాలమూ మన్నించుకో. కాని, సబ్బుని వృథాపరచక పొదుపుగా ఉపయోగించు. కాని కొలదిగా, మురికిని తొలగించడానికి అవసరమైనంతమాత్రమే. ఈవిధంగా సబ్బు మిగులుతుంది బట్టలూ మన్నుతాయి.



501 సబ్బులు

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 33
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
8-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

బోసువీరుల విడుదల?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఢిల్లీ అసెంబ్లీలో నిన్న శ్రీ సన్యాల్ అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ బోసువీరుల విడుదలగురించి ప్రభుత్వం పరిశీలన సాగిస్తున్నదని దేశరక్షణశాఖా కార్యదర్శి అన్నాడు.

స్టాలిన్‌పై హత్యాయత్నం

లండన్, ఫిబ్రవరి 6— 1944 లో మార్షల్ స్టాలిన్‌ను హత్యచేయడానికై జర్మన్ లఫ్ట్‌వాఫ్ వైమానిక దళానికి చెందిన స్పెషల్ డ్యూటీ సర్వీసు యత్నించగా, వారు బ్రిటిష్, అమెరికన్ వైమానిక దళాలకు చిక్కారని నేడు బ్రిటిష్ వైమానిక మంత్రుల కార్యాలయం ప్రకటించింది.

అయితే హత్యాప్రయత్నానికి సంబంధించిన పూర్తివివరాలు ఎన్నడూ ప్రకటించబడవనికూడా వైమానిక శాఖాప్రతినిధి అన్నాడు.

వియత్‌నాం రిపబ్లిక్‌ను హతమార్చాలని ఫ్రాన్సు ఆలోచన?

తక్షణ యుద్ధ విరామాన్ని, సంధి రాయబారాలను ఇండో-చైనా కోరగా ఫ్రెంచి ప్రభుత్వంవారి మౌనం

పారిస్, ఫిబ్రవరి 6— వియత్‌నామ్ రిపబ్లికన్ ప్రభుత్వం ఇండో-చైనాలో యుద్ధాన్ని తక్షణం ఆపుచేసి, 1946 మార్చి 6 వ తేదీనాటి ఫ్రాంకో-వియత్‌నామ్ ఒడంబడికలోని సూత్రాలకు అనుగుణంగా తిరిగి సంప్రదింపులు కొనసాగించవలసిందని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరిందని నేడు పారిస్‌లోని వియత్‌నామీస్ రాయబార వర్గ అధ్యక్షుడు చేసిన ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

ఈ సూచనలు, ఉత్తర ఇండో—చైనాలో వున్న టాంగ్‌కిన్‌లోని వియత్‌నామ్ ప్రభుత్వ ప్రధానకార్యాలయంనుంచి నిన్న తమరాయబార వర్గానికి చేరాయని, వాటిని ఫ్రెంచిప్రభుత్వానికి అందజెయ్యడానికి తమ కధికారం ఇవ్వబడిందని పారిస్‌లోని ఒక వియత్‌నామ్ రాయబారవర్గ నాయకుడు తెలియజేశాడు.

రాయబారవర్గాధ్యక్షుని ప్రకటనలో ఇలా వున్నది:

"వియత్‌నామ్ భూములను రక్తప్రవాహాలతో నింపుతున్న యీ సంఘర్షణ క్రమంగా విస్తృతమై అంతర్జాతీయ సమస్యగా పరిణమించబోతున్నది. రాజకీయ స్వాతంత్ర్యం, స్వాతంత్ర్యానికి భంగంలేకుండా ఫ్రెంచి యూనియన్‌లోనే ఒక అంతర్భాగంగా కలిసివుండడం అనే తమ పవిత్రమైన హక్కులను సంరక్షించుకొనే నిమిత్తం వియత్‌నామ్ ప్రజలు ఈ పోరాటాన్ని తుదివరకు సాగించడానికి కృతనిశ్చయులైవున్నారు.

"కాని, ఉభయజాతులవారి ఉన్నతాదర్శాలను గుర్తించి వియత్‌నామ్ ప్రభుత్వం, ఇదివరలో జరిగిన ఒడంబడికలోని సూత్రాల కనుగుణంగానే ఒక కొత్త అవకాశం ఏర్పడితే తనరెండు లక్ష్యాలనుకూడా శాంతియుతంగా సాధించవచ్చునని విశ్వసిస్తున్నది. ప్రజాస్వామిక సూత్రాల ననుసరించిన న్యాయసమ్మతమైన శాంతి ఏర్పడడం ఇప్పుడు మరీ తప్పనిసరి అవుతున్నది.

"ఈ పరిస్థితులలో వియత్‌నామ్ రిపబ్లికన్ డెమోక్రాటిక్ ప్రభుత్వం ఈ క్రింది సూచనలను చేస్తున్నది.

(1) అన్ని రంగాలలోను యుద్ధం విరమించబడాలి (2) యుద్ధ విరమణ ఉత్తరువులను తక్షణం అమలుజరిపే యుద్ధ విరమణ సంఘాలు ఏర్పరచబడాలి (3) ఉభయపక్షాలకు చెందిన సైన్యాలు 1946 మార్చి 6, ఏప్రిల్ 3 తేదీల ఒడంబడిక పత్రాలలో నిర్దేశించబడిన స్థలాలకు ఉపసంహరించుకోబడాలి (4) ఇండో-చైనాకు అదనపు సైన్యాలను పంపించడం ఫ్రెంచివారు తక్షణం నిలుపుచెయ్యాలి ఇండో-చైనాలో మునుముందు ఫ్రెంచి అదనపు సైన్యాలు ఎన్నివుండాలి అనే విషయమై కిందటి ఒడంబడికసమయంతో నిర్ణయించుకోవచ్చును (5) డాక్టర్ హోచి మిన్ నాయకత్వం క్రిందవున్న చట్టసమ్మతమైన వియత్‌నామ్ ప్రభుత్వంతోనే ఇదివరకే కుదిరిన ఒడంబడికల నాధారంగా చేసుకుని సంప్రదింపులు తిరిగి కొనసాగింపబడాలి.

"ఉభయజాతుల ప్రజలకు అత్యవసరమైన శాంతి స్థాపించబడాలంటే ఇంతకంటె మార్గాంతర మేమీలేదు."

ఫ్రెంచివారి వైఖరి

ఈ ప్రతిపాదనలకు ప్రాధాన్యమిచ్చి ఫ్రెంచి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధతో ఆలోచించే ధోరణి ఏమీ కనబడడం లేదని నేడు ఫ్రెంచి కాలనీల కార్యాలయానికి చెందిన ఒక అధికారి తెలియజేశాడు.

అతడు ఇంకా ఇలా అన్నాడు:

"ప్రస్తుతం పారిస్‌లో వున్న వియత్‌నామ్ ప్రతినిధులను, ఇండో-చైనాలోని హోచి మిన్ ప్రభుత్వం తరఫున వ్యవహరించడానికి అధికారం పొందిన రాయబారవర్గంగా ఫ్రెంచి ప్రభుత్వం పరిగణించడం లేదు ఇప్పుడు పారిస్‌లో వున్న వియత్‌నామ్ వారు, క్రిందటి వేసవిలో జరిగిన ఫాంటెన్‌బ్లూ సమావేశానికి వచ్చి అప్పటినుంచి ఇక్కడే ఆగిపోయినవారు. ఇండో-చైనాలో యుద్ధం జరుగుతున్న యీ సమయంలో ఇప్పటి వియత్‌నామ్ ప్రతినిధులకు అప్పటి వియత్‌నామ్ ప్రభుత్వానికి మధ్య అధికార పూర్వకమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని ఎలా నమ్మగలం?

"కాగా, హోచిమిన్ తరఫున మాట్లాడడానికి ప్రస్తుతం పారిస్‌లోవున్న వియత్‌నామీస్‌కు అధికారం ఇవ్వబడిందనుకున్నాగాని, ముందు వీరితో సంప్రదింపులు జరిపి చేసుకొన్న నిశ్చయాలను వియత్‌నామ్ ప్రజలు శిరసావహించి వుంటారనిగాని ఫ్రెంచి ప్రభుత్వానికి అధికారపూర్వకంగా ఎన్నడూ తెలియజెయ్యబడలేదు

ఇండో-చైనాలో ఫ్రెంచిసేనలకు ఇటీవల [illegible] ఫ్రెంచి అధికారులతో సంప్రదింపులు జరిపినప్పుడు తమ కేమైనా లాభం వుంటుందని [illegible]

"ఈ యుద్ధవిరమణ ప్రతిపాదనలవిషయమై ఇప్పటిలో ఫ్రెంచిప్రభుత్వం చర్య తీసుకొనే సూచన లేవీ కనిపించడంలేదు.

"పారిస్‌లోవున్న వియత్‌నామ్ రాయబార వర్గాన్ని అధికార పూర్వకమైన సంస్థగా ఫ్రెంచి ప్రభుత్వం పరిగణించడంలేదు గనుక వారి యుద్ధ విరమణ సూచనల విషయమై ఫ్రెంచిమంత్రివర్గం ఆలోచిస్తా రనికూడా తోచదు."

డార్జెన్‌లూను వెనుకకు పిలిపించారా?

ఫ్రెంచి ప్రధాని ఎమ్. పాల్ రమడీర్, ఇండో—చైనాలో ఫ్రెంచి హైకమిషనర్‌గావున్న అడ్మిరల్ డార్జెన్‌లూను, అతడు తన విధులను సంతృప్తికరంగా నిర్వహించడంలేదనే కారణం చేత, ఫ్రాన్సుకు పిలిపించాడని ఒకవార్త ఇవాళ పారిస్‌లో వ్యాప్తిచెందుతున్నది.

హనోయ్ పొలిమేరలలో సంఘర్షణలు

డార్జెన్‌లూ స్థానంలో జనరల్ జాక్స్ ఫిలిప్స్ లెక్లెర్క్ నియమించబడతాడని గతవారం బయలుదేరిన వార్తలవిషయంలో అవి నిరాధారమైనవని, ఆవిషయంలో ఏమీ నిర్ధారణగా అనుకోడానికింకా సమయం రాలేదని అధికార వర్గాలవారు అన్నారు. కాని, ప్రస్తుత విషయంలో మాత్రం, వారేవిధమైన అభిప్రాయం వెల్లడించలేదు.

హనోయ్ పొలిమేరలలో హైపాంగ్‌రోడ్డుమీద నిన్నరాత్రి సలిపిన దాడిఫలితంగా ఫ్రెంచి సైనికులు ఒక ఉన్నతాధికారితో సహా మొత్తం 56 గురు వియత్‌నామ్ సైనికులను పట్టుకొన్నారని హనోయ్‌లో, నేడు వెలువడిన ఒక ఫ్రెంచివార్తను బట్టి తెలుస్తున్నది.

ఈ దాడిసందర్భంలోనే అనేక ఆయుధాలు, విశేషంగా మందుగుండు సామగ్రి ఫ్రెంచివారికి పట్టుబడ్డాయని కూడా ఆ వార్తలో వున్నది.

హనోయ్‌కి వాయవ్యంగా వున్న పాంగ్ అనే గ్రామంవద్ద ఒక బందిపోటు దొంగలజట్టుతో జరిగిన చిన్న సంఘర్షణలో కూడా ఫ్రెంచివారికి ఆయుధాలు, మందుసామగ్రి పట్టుబడ్డాయి

నిన్నరాత్రి హనోయ్‌కి దక్షిణంగా కొద్దిమైళ్ల దూరంలో వున్న డాంగ్‌నాన్ అనే గ్రామంపై వియత్ నామ్ దళాలు ఫిరంగిగుండ్లు ప్రయోగించారని, కాని ఫలితంలేకపోయిందని తెలుస్తున్నది. ఈ దాడిలో వియత్ నామ్ సైనికులు ఫ్రెంచివారివద్ద స్వాధీనంచేసుకున్న ఫిరంగుల నుపయోగించారని కూడా తెలుస్తున్నది.

హనోయ్ యుద్ధంలో ఫ్రెంచివారి నష్టాలు

ఇండో-చైనాలో డిసెంబర్ మాసంనుంచి జరుగుతున్న యుద్ధంలో ఫ్రెంచి సైనికులు మరణించినవారు, గాయపడినవారు మొత్తం 8,000 మంది వుంటారని వియత్ నామ్ హైకమాండ్ రేడియోద్వారా ప్రకటించింది.

ఆజాద్ కూడా గైర్ హాజర్

ఢిల్లీ అసెంబ్లీలో ముస్లిం లీగ్ తెచ్చిన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరిగిన సందర్భంలో

మౌలానా చర్యవల్ల లీగ్ మంత్రుల ప్రవర్తనను తప్పుపట్టడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)
న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

హజారాజిల్లాపై సరిహద్దు ప్రాంతీయులు దాడిచేసిన సందర్భంలో భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యను ఖండిస్తూ మిస్టర్ సిద్దీక్అలీ ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ [illegible]వచ్చేసరికి తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ సభ్యులు సభలో[illegible]ండా తప్పుకోవడాన్నిగురించి [illegible]వర్గాలలో తీవ్రమైన విమర్శనలు వస్తున్నాయి.

తాత్కాలిక ప్రభుత్వంలోని తమ ప్రతినిధుల [illegible] పాల్గొనడంద్వారా పండిట్ నెహ్రూను [illegible] జరుగనేలేదని ముస్లింలీగ్ పార్టీ [illegible] ఆమోదిస్తూ, కాంగ్రెసు ప్రతినిధివర్గంలో [illegible] ముస్లిం మౌలానా ఆజాద్ కూడా [illegible] పాల్గొననే లేదని వారు అంటున్నారు [illegible] విషయంలో అసెంబ్లీసభలో మౌలానా [illegible] లేకపోయినందుకు కాంగ్రెసు సభ్యులు [illegible]యారు. ఆయన ఏకారణంవల్ల ఆసమయాన అసెంబ్లీ సభలో లేకపోయినా, ఇందుమూలంగా [illegible] ఒక అమూల్యావకాశాన్ని కోల్పోయిం[illegible] భావిస్తున్నారు. ప్రతిపక్షవర్గాన్ని ఎదుర్కొనవలసిన తరుణంలో తాత్కాలిక ప్రభుత్వ [illegible] ఎవరిఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరించ[illegible], లేక అందరుకలసి ఒకటిగా వ్యవహరించవలెనా అనేసమస్యను లార్డ్ వేవెల్ దృష్టికి తేవడానికి ఇందుమూలంగా వీలు లేకుండిందని కాంగ్రెసు వర్గాలు విచారిస్తున్నారు.

సమష్టి బాధ్యత

ప్రభుత్వ విధానానికి, దాని చర్యలకు సంబంధించిన విషయాలపై రహస్యంగా జరిగే ప్రభుత్వ [illegible] సమావేశాలలో ఎవరు ఎలా ఓటు [illegible]ప్పటికీ ఢిల్లీ అసెంబ్లీలో మాత్రం ప్రభుత్వ సభ్యులందరు ఒకే జట్టుగా ఓటు చేయడం [illegible] తాత్కాలిక ప్రభుత్వమని వ్యవహరింపబడుతున్న వైస్రాయి కార్యవర్గంలో అనాదిగా వస్తున్న ఆచారం.

కమ్యూనల్ ఎవార్డ్ విషయంలో మాత్రం సర్ యస్. యమ్. సర్కార్ తటస్థంగావున్నారు. అయితే అది ప్రత్యేకంగా భారత ప్రభుత్వానికే సంబంధించిన సమస్యకాదు.

ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక సమయంలో కూడా ఒకప్పుడు సర్ అర్దేశ్వర్‌దలాల్ తటస్థంగా వున్నారు. ఇదికూడా ప్రభుత్వానికి సంబంధించిన సమస్యకాదు.

- కాని, ప్రభుత్వ విధానానికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వ సభ్యులందరు కలసి ఒకేజట్టుగా ఓటుచేయక పోవడమేమి. తమకు క్లిష్టపరిస్థితి వచ్చినందున ఓటింగ్ సమయానికి ప్రభుత్వ సభ్యులు లేచి పోవడమేమి ఇంతవరకు ఒక్కసారి కూడా జరగనేలేదు

మౌలానా ఆజాద్ నిన్న ఓటింగ్ సమయంలో హాజరై వుండిన పక్షంలో ఇది తప్పు వైస్రాయి దాకా పోయేదే

అసెంబ్లీ సభలో మరికొంతసేపు వుండవలసిందని సర్దార్ పటేల్ కోరినప్పటికీ, తాను వెళ్లిపోవాలని మౌలానా ఆజాద్ అనడం లాబీ వర్గాలందరు విన్నారు. మౌలానా ఆజాద్ లాబీలో వుండగా కాంగ్రెసు చీఫ్ విప్ శ్రీ సత్యనారాయణసిన్హా వచ్చి, అభిశంసన తీర్మానంపై ఓటింగ్ పెట్టాలని కాసుకోరబోతున్నానని, లోపలికి రావలసిందని మౌలానా ఆజాద్‌ను రెండవసారి కోరాడు.

ఈ సందర్భంలో లాబీవర్గాలలో తీవ్రంగా విమర్శలు చెలరేగుతున్నవి కనుక ఇలా చేయడంలో తన అభిప్రాయాన్ని వివరిస్తూ మౌలానా ఆజాద్ ఒక ప్రకటన చేయవచ్చు

పిలవని పేరంటానికి వచ్చిన లీగ్ ప్రతినిధులు

నిన్న మిస్టర్ సిద్దీక్ ఆలీ అభిశంసన తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలో ఢిల్లీ అసెంబ్లీ కార్యక్రమ విధానానికి సంబంధించిన ఒక చిన్న సమస్యపై లాబీవర్గాలలో తర్జన భర్జనలు ప్రారంభమైనవని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఓటింగ్ సమయంలో తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధులైన మిస్టర్ లియాకత్ అలీఖాన్, మిస్టర్ చుంద్రిగర్ సభలో లేరన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే, తాత్కాలిక ప్రభుత్వంలో మిగతా ఇద్దరు లీగ్ ప్రతినిధులు సర్దార్ రాబ్ నిష్తార్, గజ్నఫర్ అలీఖాన్ చర్చ సమయంలోనే గాక, ఓటింగ్ సమయంలో కూడా అసెంబ్లీలోనే వున్నారు వీరిద్దరు స్టేట్ కౌన్సిల్ సభ్యులు.

స్టేట్ కౌన్సిల్ సభ్యులైన ప్రభుత్వ సభ్యులు ఢిల్లీఅసెంబ్లీలో ఉపన్యసించడానికి ఢిల్లీ అసెంబ్లీ నియమావళి ఆమోదిస్తుంది. కాని, ఓటింగ్ జరిగేటప్పుడు వారు అసెంబ్లీలోగాని, తుదకు లాబీవరాలలోగాని వుండడానికి తగు అవకాశం ఆ నియమావళిలో లేనేలేదని, వీరు ఓటువేయక పోయినా అక్కడ వుండడానికి వీలు లేదని లాబీవర్గాలు అంటున్నారు ఈ విషయమై ఢిల్లీ అసెంబ్లీ అధ్యక్షుడు ఒకరూలింగ్ ఇవ్వవలసిందిగాకోరబడవచ్చు

జనాబ్ జిన్నా చూపిన పట్టుదల ఫలితం

("ఆంధ్రప్రభ" [illegible])
న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

హజారా పరిస్థితిపై ఢిల్లీ అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందని ముస్లిం లీగ్ పార్టీకి జనాబ్ జిన్నా ఆదేశం [illegible] ఢిల్లీ అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానాన్ని ప్రతిపాదించాలని లాబీవర్గాలలో వసంతిగా వుంది.

మార్చిలో త్వరలో జరుగనున్న బై-ఎలెక్షన్‌ను మనస్సులో పెట్టుకొనియే ఈ విధంగా జనాబ్ జిన్నా ఆదేశించి వుంటాడని, సరిహద్దురాష్ట్ర ముస్లిములలోను, సరిహద్దు ప్రాంతీయవాసులలోను కాంగ్రెసుపై ద్వేషం కల్గింపజేయడమే దీని ప్రధానోద్దేశమని లాబీవర్గాలు అంటున్నారు

ఢిల్లీఅసెంబ్లీలో ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ తీర్మానంలో నేమి, తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మిస్టర్ సిద్దీక్ అలీ చేసిన ప్రసంగంలోను అదారుణమైన మాటలు వాడబడినవని పండిట్

(మిగతా 2 వ పేజీలో)

యునైటెడ్‌స్టేట్స్ అధ్యక్షత

రెండుసార్లకంటె ఎవరినీ ఎన్నుకోరాదని ప్రజాప్రతినిధుల నిర్ణయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 6— అమెరికా యునైటెడ్‌స్టేట్స్ అధ్యక్షస్థానానికి ఎవరినీ రెండుసార్లకన్న యెన్నుకోరాదని రాజ్యాంగచట్టంలో సవరణను సూచిస్తూ ప్రజాప్రతినిధులసభ అంగీకరించింది. 285 మంది అనుకూలంగాను 121 మంది ప్రతికూలంగాను ఉన్నారు. అంటే రెండువంతులు మెజారిటీ రావడానికి కావలసిన వోట్లకన్న 14 వోట్లు యెక్కువగా వచ్చినవి.

ఈ సవరణ సెనెటుకూడా అంగీకరించవలసి ఉంది.

ఉప్పు పన్ను

ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికసభ్యుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికసభ్యుడు మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఆచార్య రంగాప్రశ్నకు సమాధానం చెబుతూ, ఉప్పుపన్నువిషయంలో తాను అసెంబ్లీ సమావేశం ముగిసేలోగా ఒక ప్రకటన చేయవచ్చునని చెప్పాడు.

ఇద్దరు బర్మా మంత్రులు రాజీనామా పెడతారట

రంగూన్, ఫిబ్రవరి 6— బర్మా గవర్నర్ కార్యవర్గ రవాణాశాఖ సభ్యుడు థాకిన్ బాసేన్ తన కార్యవర్గ సభ్యత్వపదవికి రాజీనామా నివ్వాలని ఉద్దేశిస్తున్నానని నేడిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ తెలియజేశాడు.

బాసేన్ ఇంకా ఇలా అన్నాడు:

"నా రాజీనామా పత్రాన్ని ఇదివరకే మా పార్టీ కార్యవర్గంవారికి సమర్పించాను.

"విద్యాశాఖ సభ్యుడు యు సా కూడా లండన్ నుంచి తిరిగిరాగానే తన కార్యవర్గ సభ్యత్వపదవికి రాజీనామా నివ్వాలని ఆలోచిస్తున్నాడు.

"ఆంగ్‌శాన్-అట్లీ ఒడంబడికను భగ్నం చెయ్యడానికి ప్రయత్నించడమే ఇంక మా దొబామాపార్టీ భావికార్యక్రమం. ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలిని ప్రతిఘటించే సంస్థల నన్నింటిని ఏకంచేసి, ఆ మండలిని నామరూపాలులేకుండా చెయ్యడానికి కృషి చెయ్యదల్చుకున్నాను.

"1947 వ సంవత్సరపు "వైట్‌పేపర్"లో కొత్త ఏమీలేదు. అది సున్నంకొట్టి కొత్తగా కనబడేటట్లు చెయ్యబడిన పాత "వైట్ పేపరే".

థాకిన్ బాసేన్, యుసా, వీరుభయులూ కూడా లండన్‌లో బ్రిటిష్ మంత్రివర్గానికి, బర్మా రాయబారవర్గంలో ఇతర సభ్యులకు మధ్య జరిగిన ఒడంబడికను తీవ్రంగా ప్రతిఘటించారు.

ఆంగ్‌శాన్ నాయకత్వంకింద వున్న ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి, థాకిన్ టాన్‌టన్, థాకిన్ థియెన్‌పే ల నాయకత్వంక్రింద వున్న "రెడ్‌ఫ్లాగ్" కమ్యూనిస్టుపార్టీ - ఈ రెండు పార్టీలు తమతమ విభేదాలను విస్మరించి, ఒక్క పార్టీగా తప్పక కలిసిపోయి పనిచెయ్యవచ్చునని ఇప్పటి బర్మా రాజకీయవర్గాలలో భావించబడుతున్నది.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలితో కలిసిపోయే పక్షంలో, కమ్యూనిస్టులకు గవర్నర్ కార్యవర్గంలో రెండు స్థానాలు ఇవ్వబడతాయి గతవారం లండన్‌లో జరిగిన ఆంగ్లో-బర్మీస్ ఒడంబడికను ప్రతిఘటించిన కార్యవర్గసభ్యులు థాకిన్ బాసేన్, యుసాలు తమ సభ్యత్వ పదవులను వదలుకొన్నప్పుడు కార్యవర్గంలో మార్పులు తప్పనిసరి అవుతాయి.

బర్మా కమ్యూనిస్టుపార్టీ సెక్రెటరీ-జనరల్ థాకిన్ టాన్‌టన్ తన పార్టీకి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి మధ్య సంప్రదింపులు జరుగుతున్నవన్న వార్తల విషయమై ప్రశ్నించగా, జరుగుతున్నవనిగాని, లేదనిగాని ఏమీ చెప్పక "ఇటువంటి పార్టీ ప్రధానసమస్య విషయమై నేను ప్రస్తుతం ఏమీ చెప్పదల్చుకోలేదు" అన్నాడు.

ఒక ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి నాయకుడు కూడా ఈ రెండు పార్టీల సమైక్యతకుగల అవకాశాలనుగురించి చర్చించడానికి నిరాకరించాడు.

"ప్రజాపరిషత్తులో సంస్థానాధీశులకు స్థానంలేదు": డాక్టర్ పట్టాభి ఉద్ఘాటన

"సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించగలవారు వాటి ప్రజలే"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— ప్రజాపరిషత్తుకు సంస్థాన ప్రజా ప్రతినిధులను ఎన్నుకొనే అధికారం సంస్థానాధీశులకు లేదని వివరిస్తూ, ప్రజాపరిషత్తు రాయబార సంఘానికి నివేదించడానికై సంస్థాన ప్రజామండలి రాయబార సంఘం ఒక మెమోరాండమును తయారుచేసింది.

ప్రజాపరిషత్తులో సంస్థానాధీశులు పాల్గొనడానికి అవకాశమే లేదని వివరిస్తూ, సంస్థాన ప్రజామండలి తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేడొక ప్రకటన చేశారు.

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతన సంస్థాన ప్రజామండలి రాయబార సంఘం నిన్న, నేడు సమావేశమై చర్చలు సాగించింది ఈ సభలకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా హాజరైనాడు.

సంస్థానప్రజలే ప్రజాపరిషత్తులో సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించగలరుగాని, ఇందుకు మరొకరికి అధికారం లేదని ఈ మెమొరాండం వివరించింది. ఈ ఈ విషయమై అమాత్య ప్రవాళిక అసందిగ్ధంగా వివరణ చేసిందని తాను భావిస్తున్నట్లుగా ఈ మెమొరాండంలో ప్రజా మండలి రాయబార సంఘం ఉద్ఘాటించింది.

సంస్థాన ప్రజా ప్రతినిధులు మరికొంత కాలానికి ప్రజాపరిషత్తులో పాల్గొనాలనే వాదనను ప్రతిఘటిస్తూ, ప్రజా పరిషత్తులోను, ఇండియన్ యూనియన్‌లోను చేరడానికి ముందుగా ఆమోదించవలసి వుంటుందని నరేంద్రమండలి పేర్కొన్న షరతులనుకూడా ఈ మెమోరాండం విమర్శించింది.

యూనియన్‌లో ఎలాంటి షరతులపై సంస్థానాలు చేరవలెనో నిర్ణయించవలసింది ప్రజాపరిషత్తే ననికూడా ఇందులో వివరింపబడింది.

డాక్టర్ పట్టాభి ప్రకటన

ప్రజాపరిషత్తులో ప్రవేశించవలసిన 93 మంది సంస్థాన ప్రతినిధులను ఎలా ఎన్నుకొనవలెననే విషయాన్ని ప్రస్తుతం సంస్థాన ప్రజామండలి రాయబార సంఘం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని పత్రికా విలేఖరులతో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"సంస్థానాల ప్రతినిధులు 93 మంది సంస్థాన ప్రజలచేతనే ఎన్నుకొనబడాలని మేము వాంఛిస్తున్నాము బ్రిటిష్ ఇండియాలోని రాష్ట్రాల గవర్నర్లు ఎంతో, సంస్థానాలలో సంస్థానాధీశ్వరులుకూడా అంతే. కాగా, ప్రజాపరిషత్తులో సంస్థానాధిపతులు పాల్గొనడానికి వీలు లేనేలేదు. వ్యక్తిగతంగా రాజుకు ప్రత్యేకాధికార మేమీ వుండజాలదు. ప్రజలకు ధర్మకర్తృత్వం వహించేవాడే రాజు. కాగా, రాజుకు సంబంధించిన అన్నివిషయాలను ప్రజలే నిర్ణయించవలసి వుంటుంది"

సంస్థాన ప్రజామండలి రాయబార సంఘం నరేంద్రమండలి రాయబార సంఘంతో సంప్రదింపులు జరుపగలదా అని ప్రశ్నింపగా, డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు:

"మాకు నరేంద్రమండలితో ఏమీ సంబంధం లేదు మాతో సంప్రదించ వలసిన అవసరం వారికున్నట్టయితే, వారే ఆ సంగతి మాకు చెప్పి, మా వద్దకు రావాలి ప్రజాపరిషత్తులో సంస్థానాధిపతులకు స్థానమే వుండరాదని మా అభిప్రాయం."

సక్రమంగా ఎన్నికలద్వారా ఏర్పాటైన అసెంబ్లీలుగాని, ఓటర్ల జాబితాలు లేని పక్షంలో తమ ప్రతినిధులు ఎలా ఎన్నుకోవాలనే విషయాన్ని సంస్థాన ప్రజలే నిర్ణయించుకోవాలని కూడా డాక్టర్ పట్టాభి సూచించారు

సర్వ స్వతంత్రాధికార సమస్యను గురించి డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు—

"ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలలో ఇది అతి స్వల్పవిషయం. ఒకవేళ తమకు రాజ్యరక్షణ లక్ష్యమని సంస్థానాధిపతులు భావిస్తే, స్వతంత్ర భారత సమాఖ్యలో భాగాలుగా సంస్థానాలు పరిగణించబడుతూ, సంస్థానాధిపతి

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా మంత్రి సలహాదారు

లండన్, ఫిబ్రవరి 6— భారత మంత్రిలార్డ్ పెథిక్-లారెన్సు తనసలహాదారుగా సర్ అకుల్ చటర్జీస్థానే సర్ హెన్రీనైట్‌ను నియమించుతున్నాడు. సర్ హెన్రీనైట్ అస్సాం గవర్నరుగా యీమధ్య పనిచేశాడు.

పాకిస్థాన్ ఉద్యమానికి అరబ్ దేశాల వైముఖ్యం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)
అలహాబాదు, ఫిబ్రవరి 6—

"విభజించి పాలించుమనే ఇంపీరియలిస్టు విధానంవల్ల, ఇంతవరకు అనేక కష్టనష్టాలు అనుభవించి, అరబ్ లీగ్‌ద్వారా సమైక్యతా సాధనకై ఇప్పుడు కృషిచేస్తున్న అరబ్ రాజ్యాలు, ప్రాచ్యఖండంలో ఏ దేశమునైనా విభజించడాన్ని సమర్థించలేవు అందులో ప్రత్యేకంగా ఆ విభజనవల్ల ఆదేశం శక్తిహీనంకాగల అవకాశం వున్నప్పుడు, ఆ చర్యను అసలే సమర్థించ లేవు" అంటూ "స్వయంనిర్ణయ" సూత్రంపై తన పత్రికలో మిస్టర్ ఫహాక్ వ్రాసిన వ్యాసాన్ని ప్రకటిస్తూ, దానికి ఉపోద్ఘాతంగా 'మిడిల్ ఈస్ట్ ఒపీనియన్' పత్రికా సంపాదకుడు వ్రాశాడు.

ఈ వ్యాసకర్త మిస్టర్ ఫహాక్ అఖిలభారత కాంగ్రెసు సంఘం మధ్యప్రాచ్యశాఖా కార్యదర్శి ఈజిప్టు హక్కులకు, ప్రజాభిప్రాయానికి పూర్తిగా భిన్నంగా నైల్‌లోయను రెండు ప్రత్యేక ప్రాంతాలుగా విభజించి, [illegible] ప్రజలను వేరుగా [illegible] ఇంపీరియలిస్టు ప్రభుత్వం యత్నిస్తున్నదని, ఇదే ఇండియాలోని ముస్లింలీగ్‌కు [illegible] కాగలదని కూడా ఈ సంపాదకుడు వ్రాశాడు.

మాతృభూమి

9 వ తేదీ సంచిక వస్తుంది
[illegible] సంచికనుంచి శరచ్చంద్రుని సీరియల్
పథేర్ దాబీ
అనువాదం శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు
కాపీలకు యిప్పుడే త్వరపడండి [illegible]
నెల చందా రూ 1—2—0 సంవత్సర చందా రూ 13—0—0
వివరాలకు: మేనేజరు, మాతృభూమి, 379, ఎస్ప్లనేడ్, మద్రాసు 1.

ది మద్రాసు ప్రెసిడెన్సీ ఎయిర్ వేస్ లిమిటెడ్

11, ప్రొమెనేడ్ రోడ్, తిరుచునాపల్లి (కాంటన్‌మెంట్)

ఈ దిగువ మార్గాలగుండా విమానయాన సౌకర్యం ఏర్పాటు చేయబడుతుందని సంతోషంతో తెలుపగలుగుతున్నాం.

(1) మద్రాసు - బెజవాడ - కాకినాడ - విశాఖపట్టణం.
(2) మద్రాసు - వెల్లూరు - అనంతపురం - బళ్లారి.
(3) మద్రాసు - పుదుకోట - దేవకోట - కొలంబో.
(4) మద్రాసు - తిరుచునాపల్లి - మధుర - జాఫ్నా.
(5) మద్రాసు - సేలం - కోయంబుత్తూరు - కళ్లికోట - మంగుళూరు - పూనా.
(6) మద్రాసు - చిదంబరం - తంజావూరు - తిరునల్వేలి.

వేలం నోటీసు

కర్నూలు జిల్లా బోర్డు స్వాధీనములోయున్న రేవులు, సంతలలో రుసుము వసూలుచేయు హక్కును, ఒక సంవత్సరమునకు అనగా 1-4-47 నుండి 31-3-1948 తేది ఆఖరువరకు యీ క్రింద కనపరచిన తేదీలలో వేలము వేయబడునని యిందుమూలకముగా ప్రకటించడమైనది. వేలముపాట పాడదలచినవారు తమకు కావలసిన వివరములు, సంతల వేలమువిషయమై, నంద్యాల అసిస్టాంటు ఇంజనీయరుగారికి, రేవులవిషయమై కర్నూలు సూపరువైజరుగారికి దరఖాస్తులు పెట్టుకొనిన బడయగలరు.

సంత పేరు	అమ్మకము తేది
తిరుపెళ్ల సంత	17-2-1947
రుద్రవరము సంత	19-2-1947
రేవులు	
తిమ్మనదొడ్డి, గుండ్రేవుల, కొండాపురము	18-2-1947

కర్నూలుజిల్లాబోర్డు ఆఫీసు, తేది 2-2-1947. (సం) యం. ఆర్. బంగారా, స్పెషల్ ఆఫీసరు.

నోటీసు

1947-48 సం॥కు

మునిసిపల్ మార్కెట్లు, జంతువధ శాలలు, బస్సుస్టాండు, పూడుచెత్త వగైరాలలో సుంకము వసూలుచేసుకొనే హక్కును ది 25-2-47 తేదీ ఉదయము 9 ఘంటలకు గుడివాడ మునిసిపల్ ఆఫీసువద్ద కమీషనరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును.

వేలమునకు సంబంధించిన షరతులు మునిసిపల్ ఆఫీసులో చూడవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, గుడివాడ, 2-2-47.) (సం) యస్. రామమూర్తి, కమీషనరు.

ది మద్రాస్ ఫ్రూట్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్

12, బందరు వీధి - జి. టి., మద్రాసు

పండ్లు, కూరగాయలు అమ్మే వర్తకుల, కమిషన్ ఏజెంట్ల ప్రథమ రాష్ట్రీయ మహాసభ మద్రాసు నగరంలో 1947 ఫిబ్రవరి కడపటి వారంలో జరుగుతుంది. అందువలన, జిల్లాలలోని వర్తకులందరూ వారి పూర్తివిలాసాన్ని సాధ్యమైనంత త్వరలో పై సంఘానికి తెలియపరచాలని కోరుతున్నాము. ఇలా చేసినచో, ఈ మహాసభను గురించి ఈ సంఘంవారు వర్తకులకు వివరాలు తెలియజేయడానికి వీలవుతుంది.

(సంతకం) ఎస్. నటేశ ముదలియార్, ప్రెసిడెంట్.

ఉచితం! ఉచితం! ఉచితం!
మానవస్తువులను పర్యటనా మోదకరం చేయడం కోసం మేము సేఫ్టీ రేజర్‌ను ఉచితంగా ఇవ్వ నిశ్చయించుకున్నాము.
ఇండో అమెరికన్ కార్పొరేషన్, లోకదర్బార్, అమృత్‌సర్ అని వ్రాయండి.

కుష్ఠు ★ బొల్లి
వగైరా స్నేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

1వ పేజీ తరువాయి

జిన్నా పట్టుదల

నెహ్రూయే అన్నాడు. ఇందుచేతనే బహుశా దీనిపై చర్చను జరిపించి, అసలు పరిస్థితిని సభ్యులందరికి విశదంచేయాలని పండిట్‌జీ భావించి వుంటాడు.

ఢిల్లీ అసెంబ్లీసభ్యులుగాని తాత్కాలిక ప్రభుత్వంలోని ఇద్దరు లీగ్‌ప్రతినిధులు ముస్లింలీగ్ సభ్యుల ఉపన్యాసాలను తయారుచేస్తూ, వారికి సలహాలనిస్తూ కనిపించారు. మిస్టర్ లియాకత్ అలీఖాన్ గదికి, లాబీవద్దాల స్థానానికి అటు ఇటూ తిరిగినవారు తిరిగినట్లే వున్నారు.

మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్, కొంతసేపైన పిదప మిస్టర్ అబ్దుర్‌రాబ్ నిష్తార్ కూడా అసెంబ్లీలోనే వున్నారు. కాని, మొత్తానికి వోటింగ్ సమయం వచ్చేసరికి, మిస్టర్ లియాకత్ అలీఖాన్, మిస్టర్ [illegible] ముఖాలు తిప్పించారు.

ప్రభుత్వపక్షాన్ని ప్రతిపక్షం ప్రతిఘటిస్తున్నప్పుడు, ప్రభుత్వంలోని కొందరు సభ్యులు ప్రభుత్వపక్షంతో కలిసి ప్రతిపక్షాన్ని ఎదుర్కొనవలసివుంటుందా? [illegible] వ్యవహరించడానికి [illegible] కోరబడగలదని [illegible] అంటున్నారు.

ప్రజాపరిషత్తులో ముస్లిం లీగ్ చేరనందువల్ల తాత్కాలిక ప్రభుత్వంలోని లీగ్ ప్రతినిధులు వైదొలగవలసిందిగా, ఆదేశం [illegible] అందుకు తమ ప్రతినిధులు రాజీనామా చేయవలసివస్తే విషమ తాత్కాలిక ప్రభుత్వంలో క్లిష్ట పరిస్థితులు కల్పించడానికే లీగ్‌నాయకులు సంసిద్ధులవుతున్నట్లు తోస్తున్నది. ఏది ఏమా [illegible] ప్రస్తుతం పూర్తిగా ప్రధాన రాజకీయ సమస్యలు ప్రతినిధుల [illegible] తాత్కాలిక ప్రభుత్వం ఇంకెంతకాలమో సాగజాలదని అభిజ్ఞులు విశ్వసిస్తున్నారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఫిబ్రవరి 8 శనివారం

రైతులకు బెడద

నిన్నను మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో వ్యవసాయాదాయాలపై పన్ను విధించడాన్ని గురించి చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ పన్నుప్రసక్తి ఈనాడు కొత్తగా వచ్చింది కాదు. దీన్ని రెండు, మూడేళ్ళనాడు తొలిసారిగా అద్వయి జర్ల ప్రభుత్వం ప్రతిపాదించింది.

అప్పటిలో ప్రజలేమి, పత్రికలేమి, ఈ ప్రతిపాదన విషయమై చేసిన విమర్శలలో ప్రధానమైనది ప్రజలకు ప్రాతినిధ్యం వహించని నిరంకుశ ప్రభుత్వం ఒక కొత్త పన్నును విధించరాదని.

ఈ విమర్శకు ఇప్పుడు తావులేదు. కాని, నాడు ఈ ప్రతిపాదన విషయమై జరిగిన కొన్ని ఇతర విమర్శలు ఈనాడుకూడా వర్తించగలవు.

వ్యవసాయాదాయాలపై పన్ను విధించవలసిందే. కాని, ఒక వైపున భూమి శిస్తు వసూలుచేస్తూ, మరొక వైపున ఈ పన్నుకూడా వేయాలనడం భావ్యం కాదు.

మన భూమి శిస్తు విధానం పూర్తిగా లోపభూయిష్ఠమైనట్టిది.

వ్యవసాయేతరుడు తన సాలీనా ఆదాయం రెండు వేలకు మించినప్పుడే ఆదాయపు పన్నును చెల్లించడం. ఇక, వ్యవసాయదారుడు ఒక సెంటును సేద్యం చేసినా, ఒక చిట్టెడు గింజలు పండించినా, భూమి శిస్తు రూపంలో పన్ను చెల్లించవలసిందే. ఇది ఘోరాన్యాయం.

అంచేత అసలు ప్రస్తుతపు భూమి శిస్తు పద్ధతినే రద్దుచేసి, వ్యవసాయపు ఆదాయాన్నిబట్టి పన్నువెయ్య నారంభించాలి. ఆ పన్నునైనా ఏ నాలుగైదు వందల మేర లోపల ఆదాయంవచ్చే రైతులపై వెయ్యరాదు. ఆ మేరకుపైన ఆదాయం ఎంత హెచ్చితే, దానిపై పన్నుకు అంత హెచ్చురేటు ఏర్పరచాలి.

ఇట్టి ఉత్తమ సంస్కరణను తలపెట్టక 5,000 రూపాయలకు మించిన వ్యవసాయాదాయాలపై పన్ను వేయాలని ఆలోచించడం భావ్యంగా తోచడం లేదు.

పైగా, అయిదువేల రూపాయలను మించిన వ్యవసాయపు ఆదాయాలపైనే పన్ను వేయడంవల్ల వచ్చే రాబడి అతిస్వల్పమైనదే కావచ్చు. ఇందువల్ల కాంగ్రెసు ప్రభుత్వం ఒక కొత్త పన్ను వేసిందనే అల్లరితప్ప, వేరే ప్రయోజనం కనబడకపోవచ్చు.

ఈ పన్నును విధించడం ఒకవేళ తప్పనిసరిఅయితే, అయిదువేలమీదను ఏ మూడువేలకో తగ్గించవలసివుంటుందేమో ఆలోచించవలసిన పనిలేదా?

నిన్నటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో రివెన్యూశాఖ మంత్రి ప్రసంగిస్తూ పంటను పండించిన రైతు దాన్ని అమ్ముకొనే సందర్భంలో అమ్మకం పన్ను వేయడం అవసరం కావచ్చునేమో నని సూచించారట.

అమ్మకంపన్ను అమ్మేవారిపై పడదు; కొనేవారిపై పడుతుంది. అంచేత పంటను అమ్ముకునే రైతుపై అమ్మకపుపన్ను భారం ఏమీ పడదని మాట నిజం అయినా, రాబడి ఎంత వ్యాపారం అయ్యింది, ఎప్పుడు అమ్మింది, ఎవరికి అమ్మింది, ఎంతకు అమ్మింది— ఈ వివరాలన్నీ ప్రతి రైతు జాగ్రత్తగా లెక్కలు వ్రాసి పెట్టుకోవాలి. రైతులలో నూటికి 80 మంది చదువురాని వారు. అయినప్పుడు వారు ఈ అన్ని లెక్కలను వ్రాసి పెట్టుకోగలరా? వ్రాసి పెట్టుకొననప్పుడు అమ్మకంపన్ను ఉద్యోగులతో వారికి బెడద తప్పదు గదా?

ఈ కారణాన పంటపై అమ్మకం పన్ను వేయడం ఎంతమాత్రం కూడదు.

బెజవాడలో 144 సెక్షన్ ఉత్తరువు

ఫిబ్రవరి ఆఖరుదాకా పొడిగింపు

బెజవాడ, ఫిబ్రవరి 7—

బెజవాడలో సభలు, ప్రదర్శనాలు నిషేధిస్తూ ఆదివరలో జనవరి 23 వ తేదీ చేసిన ఉత్తరువును నేటి నుంచి ఫిబ్రవరి నెలాఖరువరకు కూడా ఆచరణలో ఉండేటట్లు సబ్ డివిజనల్ ఆఫీసర్ మిస్టర్ వి. వెంకటరత్నం నాయుడు ప్రకటించారు. అందుకు కారణాలను ఆయన వివరిస్తూ ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్స్ పట్ల అసమ్మతి తెలుపుతూ 144 సెక్షనును ధిక్కరించి విద్యార్థి ఫెడరేషను, యువజన సమితిసభలు జరపగా 2 వ తేదీ లాఠీచార్జి చేయవలసి వచ్చెనని, యిప్పటికీ అట్టి ఉపద్రవం కలదని తెలిపారు. ఈ ఉత్తరువు బహిరంగ స్థలాలలో ప్రకటించబడింది. అంతేగాకుండా వి. వెంకటరామశాస్త్రి, భాస్కరరావు, వి. వెంకటేశ్వర్లు, టి. సూర్యప్రకాశరావు, సత్యనారాయణ గార్లకు, మరి ఐదుగురు కమ్యూనిస్టులకు జారీ చేశారు.

మద్రాసు మంత్రివర్గంలో వీరాస్వామిగారి స్థానం

ముందుగా శ్రీ కల్లూరి చంద్రమౌళిగారికి ఇవ్వగోరినారట

మద్రాసు, ఫిబ్రవరి 7—

మద్రాసు మంత్రివర్గంలో శ్రీ బిక్కిన వెంకటరత్నంగారి నియామకాన్ని గురించి కొన్ని విశేషాలు తెలిసినవి.

శ్రీ వెంకటరత్నంగారికి మంత్రిపదవి నివ్వకపూర్వం ప్రధాని ప్రకాశంపంతులుగారు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని పిలిపించి, ఆయనకు ఆ పదవి నివ్వదలచినట్లు చెప్పారట. అందుపై ఈ విషయమై తమ వర్గంతో ప్రధాని ప్రకాశంగారు సంప్రదించాలని, తమకైతాము మంత్రిపదవిని అపేక్షించడం లేదని, శ్రీ చంద్రమౌళిగారు అన్నారట.

ఆ పిదపనే శ్రీ బిక్కిన వెంకటరత్నంగారి నియామకం జరిగిందట.

శ్రీ చంద్రమౌళిగారు అవలంబించిన ఈ వైఖరికి ఆయన వర్గానికి చెందిన సభ్యులు ఆయన్ని అభినందిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

గుంటూరు ఉపాధ్యాయుల ఉపవాస దీక్ష

'ప్రభుత్వం హర్షించలేదు' అసెంబ్లీలో విద్యాశాఖామంత్రి ప్రవచన

మద్రాసు ఫిబ్రవరి, 7—

ఈ నాటి మద్రాసుశాసనసభ సమావేశంలో, గుంటూరు ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూళ్ల ఉపాధ్యాయులు, తమ జీతాలు అసంతృప్తికరంగా ఉన్నందున నిరాహార వ్రతం ప్రారంభించినట్లు తనకు నిన్నటిరోజున ఒక తంతివార్తవచ్చిందని అంతకుమించి యేవివరాలు అందలేదని విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశలింగంచెట్టిగారు పి. వెంకటేశ్వర్లు గారికి సమాధానమిచ్చారు.

ఉపాధ్యాయుల ప్రాణాలు అపాయస్థితిలో నున్నందున మంత్రిగారు ఏమైనా చేయదలచుకున్నారా అని జనాబ్, అన్సారీ సాహెబ్ ప్రశ్నించగా ఇది అనేక మందికి సంబంధించి అధిక వ్యయంతో కూడినది కాబట్టి ప్రభుత్వంవారే ఈ విషయమై యోచించాలని, కాని, ఉపాధ్యాయులనుసరిస్తున్న విధానాన్ని ప్రభుత్వంవారు హర్షించలేరని మంత్రి సమాధానమిచ్చారు.

పాట్నా, ఫిబ్రవరి 6—

బీహార్ శాసనసభలో ముస్లిమ్‌లీగ్ పార్టీ నాయకుడు జనాబ్ ఎస్. ఎమ్. ఇస్మాయిల్ బీహార్ మంత్రివర్గంపై ఒక విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించారు. శాసనసభాధ్యక్షుడు ఈ తీర్మానంపై చర్చ ఫిబ్రవరి 12 వ తేదీనాటికి యేర్పాటు చేశారు.

(8 వ కాలం తరువాయి)

బీహారులో ఆపని సాధ్యంకాదట. మహాత్మాగాంధీ చెప్పవలసింది. నిజానికి బీహారుకి అన్నారు.

[illegible] నవఖాలీ, త్రిపుర జిల్లాలలో [illegible] పూర్వకంగా యోచించిన [illegible] పాకిస్తాన్ విధానానికి [illegible] జరిగించబడిందని అన్నారు.

పంజాబ్‌లో ముస్లింలీగ్ శాసన ధిక్కారం

అసెంబ్లీలోని మొత్తం 79 మంది లీగ్ సభ్యులలో 74 మంది అరెస్టు

లాహోర్, ఫిబ్రవరి 6—

పంజాబ్ ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సుకు ప్రతికూలంగా ముస్లిం లీగ్ ఆందోళనచేసిన సందర్భంలో పంజాబ్ అసెంబ్లీ సభ్యులలో లీగ్‌కు చెందిన 79 మందిలో 74 మంది జైళ్లలోనున్నట్లు నేడు ప్రభుత్వప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఆయన మొత్తం యెందరిని అరెస్టుచేసింది ధృవంగా చెప్పలేకపోయినారుగాని, 13 వేల మంది అరెస్టుచేయబడినట్లు లీగ్‌వర్గాలద్వారా తెలిసింది.

అరెస్టు చేయబడిన లీగ్ ప్రముఖ నాయకులను లాహోర్ ఫోర్టుకు మార్చుచేసినట్లు లీగ్ వర్గాలవారు తెలుపుతున్నారు.

ఇస్లామియా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమర్ హయాత్ మల్లిక్‌ను అరెస్టు చేసినందుకు అసమ్మతితెలుపుతూ, కాలేజి విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు. వారిని సివిల్ సెక్రెటేరియట్ వద్ద పోలీసువారు ఆటకాయించారు. కొంతసేపు ప్రతికూల ప్రదర్శనలు జరిపి, వెనక్కు తిరిగి, రాష్ట్ర ముస్లిం లీగ్ కార్యాలయంవద్దకు పోయినారు.

నేడు సాయంత్రం 40 మంది ముస్లిములు మోచిగేట్ వద్దనుంచి ఊరేగింపుతో రాగా, పోలీసువారు వారిని ఎంప్రెస్‌రోడ్డుమీద అరెస్టుచేశారు.

గుజ్రాత్‌వద్ద ప్రదర్శనాలు జరిపినందుకు అరెస్టు చేయబడిన ముస్లిం లీగర్లను గుజ్రాత్ అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ విచారించి, ఒక్కొక్కరికి ఒక నెలనుంచి ఆరుమాసాలవరకు శిక్ష విధించారు.

ఖైదీల నిరశన దీక్ష

జెయిలు అధికారుల ప్రవర్తనపట్ల అసమ్మతి

బోర్‌స్టల్, జి. లందర్, సిమ్లా జెయిళ్లలో నిర్బంధింపబడిన ముస్లిం లీగ్ ఖైదీలు నూరు మందిపైగా యిప్పటికి మూడురోజులనుంచి నిరశనదీక్షలోవున్నట్లు పంజాబురాష్ట్ర ముస్లిం లీగ్ కార్యాలయానికి వచ్చిన వార్తనుబట్టి తెలిసింది. వారిపట్ల జెయిలు అధికారుల ప్రవర్తన దుస్సహంగా వుండడంవల్ల, అసమ్మతిని తెలుపడానికి వారు నిరశనదీక్ష బూనినారట.

ప్రభుత్వంమీద బేగం నూన్ నష్టపరిహారం దావా నోటీసు

పోలీసువాన్‌లో తనమీద, కొందరు ముస్లిం బాలికలమీద బాష్పవాయుప్రయోగం చేసినందుకు లక్షరూపాయలు నష్టపరిహారం కోరుతూ, మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ భార్య బేగం ఫిరోజ్‌ఖాన్ నూన్ పంజాబ్ ప్రభుత్వానికి, పంజాబు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు నోటీసు యిచ్చింది.

ఫిబ్రవరి 3 వ తేదీని తనను, పదిమంది స్త్రీలను సివిల్ సెక్రెటేరియట్ ముందు ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సు కింద అరెస్టుచేసి, పోలీస్‌వాన్‌లో లాహోర్ నుంచి 12 మైళ్ళదూరం తీసుకొనిపోయి, మూల్తాన్ రోడ్డుమీద నిర్మానుష్యంగా ఉన్నచోట దిగమంటే, తాము దిగకపోగా, పోలీసువారు బండిలోకి బాష్పవాయువు బాంబు వేశారని, దాంతో ఆమెకు ముఖంమీద మెడమీద గాయాలు తగిలినవని బేగం నూన్ ఆ నోటీసులో తెలియజేసింది.

బేగం నూన్‌తోబాటు అరెస్టుచేయబడిన మిస్ జరీనా రజాక్ కూడా అదే కారణాలమీద పంజాబ్ ప్రభుత్వంనుంచి పదివేల రూపాయలు నష్టపరిహారం కోరుతూ నోటీసు యిచ్చింది.

బీహార్ విషయంలో గాంధీజీశ్రద్ధ

విలేఖరికి బీహార్ ప్రభుత్వ ప్రతినిధి తెల్పిన వివరాలు

పాట్నా, ఫిబ్రవరి 6—

"గాంధీజీ ప్రస్తుతం బీహార్ రాష్ట్రపరిస్థితి విషయంలో మిక్కిలి శ్రద్ధ వహిస్తున్నాడు. బీహార్‌లో ఇటీవల మతకలహాల మూలంగా బయలుదేరిన క్లిష్టసమస్యను పరిష్కరించడం విషయమై నిత్యం ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో ఆయన బీహార్ ప్రభుత్వాధికారుల ద్వారా నిరంతరం అన్నిసంగతులు తెలుసుకుంటున్నాడు." అని శ్రీ యదువంశ్ సహాయ్‌గారు నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలిపినారు. శ్రీ సహాయ్‌గారు బీహార్ ప్రభుత్వ ప్రతినిధిగా గాంధీజీతో యాత్ర సాగిస్తున్నారు.

ఈ సందర్భంలో సహాయ్ ఇంకా ఈ క్రింది సంగతులు తెలిపినారు: "బీహార్‌లో మైనారిటీ సంఘ ప్రతినిధులు, మైనారిటీలకు చెందిన వ్యక్తులు వారివారి ఇబ్బందులను, ఫిర్యాదులను లేఖల ద్వారా గాంధీజీకి తెలియ జేస్తున్నారు. ఇట్టి లేఖలు గాంధీజీకి ఎన్నో చేరాయి. ఆ లేఖలలోని అంశాలను గాంధీజీ జాగ్రత్తగా పరిశీలించి, వాటిని గురించి బీహార్ ప్రభుత్వంనుంచి యథార్థాంశాలను తెలుసుకుని, అటుపైన ఆ విషయాలలో తన సూచనలు [illegible] సలహాలను బీహార్ మంత్రివర్గానికి తెలియజేస్తున్నారు."

ధరమ్‌పూర్‌కు గాంధీజీ ఆగమనం

ధరమ్‌పూర్, ఫిబ్రవరి 6—

గాంధీజీ నేటి వుదయం 8.45 గంటలకు ధరమ్‌పూర్ గ్రామం చేరుకున్నారు. ద్వితీయ ఘట్టంలో ఇది గాంధీజీ దర్శిస్తున్న రెండవ గ్రామం.

గాంధీజీ నేడు వుదయం 7.30 గంటలకు శ్రీనగర్‌నుంచి బయలుదేరి ఒక గంటమీద 15 నిముషాలలో దారపు మూడుమైళ్లు నడిచి ధరమ్‌పూర్ చేరుకున్నారు.

నేను [illegible] నవఖాలీలో ఆ [illegible] మన ఉనాదాస్‌తో సహా కొందరు ప్రచారకులు శ్రీనగర్‌కు వచ్చారు. తరువాత వారు గాంధీజీతో సహా ధరమ్‌పూర్‌కు వచ్చారు. మార్గమధ్యంలో గాంధీజీ [illegible] శ్రీ అబ్దుల్ [illegible] ఇంటికి వెళ్లారు.

ధరమ్‌పూర్‌లో గాంధీజీ శ్రీ కరోద వైద్యగారి ఇంటిలో, బస చేస్తున్నారు. ప్రస్తుతం గాంధీజీ పశ్చిమ దిశనున్న గ్రామాలలో పర్యటన సాగిస్తున్నారు. ఆయన రేపు ప్రసాద్‌పూర్ గ్రామం చేరుతారు.

అస్సాం భావి కర్తవ్యం

వర్గీకరణ విషయమై లోగడ జరిగిన నిర్ణయానికి రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారి ఆమోదం

"కాంగ్రెసువలె ముస్లింలీగ్ సౌజన్యంతో వ్యవహరించితే మేము సెక్షన్ సభలో పాల్గొంటాము" అని బార్డొలాయ్ ఉద్ఘాటన

గౌహతి, ఫిబ్రవరి 6—

వర్గీకరణవిషయమై ప్రజాపరిషత్తులోని అసెంబ్లీ ప్రతినిధులకు కొన్ని సూచనలు చేస్తూ లోగడ అస్సాం అసెంబ్లీచేసిన తీర్మానాన్ని ఆమోదిస్తూ జనవరి 17 వ తేదీన అస్సాం కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని నేడు అస్సాంరాష్ట్ర కాంగ్రెసుసంఘం అంగీకరించింది.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రజాపరిషత్తు పట్ల తన వైఖరిని మార్చుకొని, కాంగ్రెసువలెనే ముస్లిం లీగ్ కూడా సౌజన్యంతో వ్యవహరించితే, ముస్లిం లీగ్‌తో కలిసి సెక్షన్ సమావేశంలో అస్సాం ప్రతినిధులు పాల్గొనగలరని అస్సాం ప్రధాని శ్రీ గోపీనాథ బార్డొలాయ్ అన్నాడు.

ఈ సందర్భంలో అస్సాంప్రజలు సమైక్యతతో సంచరించాలని కూడా అస్సాం ప్రధాని హెచ్చరించాడు.

అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ తీర్మానాన్ని బలపరుస్తూ, ఇండియానుంచి వైదొలగిపోవాలని బ్రిటన్ మనస్ఫూర్తిగా వాంఛించడం లేదని, ప్రజాపరిషత్తును బహిష్కరించడానికి ముస్లిం లీగ్ నిర్ణయించడం శోచనీయమని, ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనే శక్తిని సమకూర్చడానికై కాంగ్రెసును శక్తివంతం చేయాలని అన్నాడు.

తదనంతరం అస్సాం ఆహార పరిస్థితిపై ఒక తీర్మానం చేస్తూ ధాన్యం ధరలను నిర్ణయించడం విమర్శించింది. ఆహార పదార్థాలపై అఖిలభారత కాంగ్రెసు సంఘం కొంత కంట్రోలు సంపాదించాలని కోరింది.

అస్సాం కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా తయాబుల్లా ఈ సభకు అధ్యక్షతవహించి, కాంగ్రెసును శక్తివంతంగా చేయవలసిన ఆవశ్యకతను వివరించాడు.

రాజ్యాంగవిధానం

స్వయంగా నిర్మించుకోడానికి రాష్ట్రానికిగల హక్కు

ముస్లిముల ప్రశ్నలకు గాంధీజీ జవాబు

శ్రీనగర్, ఫిబ్రవరి 6—

గాంధీజీ ఆగమనసందర్భంలో ఒకసభకు హాజరైన ముస్లిములు కొందరు గాంధీజీని ఇలా ప్రశ్నించారు: "ధైర్యసాహసాలుగల రాష్ట్రాలు స్వప్రథమం స్వయంగా రాజ్యాంగ విధానాలను తయారుచేసుకోవాలని, అటుపైన అవి స్వాతంత్ర్యం పొందినందుకు నిదర్శనంగా బ్రిటిష్ సేనలను ఇండియానుంచి వైదొలగిపోవలసిందిగా కోరాలనీ మీరు సూచించివున్నారు. అట్టి స్వతంత్ర భారతదేశంలో వోటింగుహక్కులు ఏ ప్రాతిపదికపై ఏర్పడుతాయి?

"మత ప్రాతిపదికపై ఏర్పడిన నియోజకవర్గాలస్థానే వృత్తినిబట్టి నియోజకవర్గాలు ఏర్పరచాలా?

"అసెంబ్లీలోకూడా మతప్రాతిపదికమీద కాక, వృత్తి ప్రాతిపదికమీద ఏర్పడిన నియోజకవర్గాలే వుండాలా?

"మైనారిటీవర్గాలకు లేక వృత్తి ప్రాతిపదికపై ఏర్పడిన వర్గాలకు స్థానాల ప్రత్యేకింపుతో సంయుక్త నియోజకవర్గాలు వుండాలా?

"తాత్కాలికంగా ఏ వర్గం పట్లనైనా అభిమానించి, ప్రాతినిధ్యం ఇస్తారా? అయితే, అది ఏ వర్గమై వుంటుంది?

"మనకు సంయుక్త నియోజకవర్గాలు, వయోజనులకు సంపూర్ణంగా వోటింగ్ హక్కులు వుండాలా?"

ఈ ప్రశ్నలకు గాంధీజీ జవాబిస్తూ, ఒక్క వోటు ఎక్కువ వచ్చినందున కలిగే మెజారిటీతో కాకుండా, అత్యధికవోట్ల మెజారిటీ బలంతో కనీసం ఒకరాష్ట్రమైనా స్వయంగా రాజ్యాంగ విధానాన్ని ఏర్పరచుకుని, దానిని అమలుజరుపవచ్చు నన్నారు.

గాంధీజీ ఇంకా ఇలా అన్నాడు:

"శత్రువును చంపకుండా, శత్రువు చేతనే ఆహుతిచేయబడుటకు సిద్ధపడినవారి స్వాతంత్ర్యాన్ని ప్రతిఘటించడానికి ఎట్టి మహత్తరశక్తి సాధ్యపడదు. 1919 లో ఇదే అభిప్రాయాన్ని నేను వెల్లడిచేశాను.

నేడు మనం ఎంతో ముందుకు సాగినాము. అమాత్య ప్రకటన మనకు అనుకూలంగా వుందనే నేను వ్యాఖ్యానిస్తున్నాను. నా దృష్టిలో ఏ ఒక్క రాష్ట్రమైనా వెల్లడించిన ఆశయాన్ని బ్రిటిష్ అమాత్యులు ప్రతిఘటించలేరనే చెప్పగలను.

"హిందూ" లేక "హబీబుర్ రహిమాన్" అనే సంతకంతో ఇంగ్లీషులో ప్రచురించబడిన కరపత్రాన్ని, అది యితర భాషలలో ఉన్నా సరే, స్వాధీనం చేసుకుంటూ [illegible] ప్రభుత్వం ప్రచురించింది. ఆ కరపత్రంలో అఖిలభారత ముస్లిం లీగ్ ప్రత్యక్ష ప్రతిఘటన కార్యక్రమం వివరింపబడింది.

అసఫాలీ అమెరికా ప్రయాణం

భారతదేశం తొలిరాయబారిగా

భర్తకు వీడ్కోలివ్వడానికై కరాచీదాకా అరుణ ప్రయాణం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7—

అమెరికాలో భారత రాయబారిగా నియమింపబడిన మిస్టర్ అసఫాలీ నేడు విమానంలో అమెరికాకు ప్రయాణమై వెళ్ళాడు.

మిస్టర్ అసఫాలీ ముందు కరాచీవెళ్ళి అక్కడనుంచి లండన్‌చేరి, ఆ పిదప వాషింగ్‌టన్ వెడతాడు.

మిస్టర్ అసఫాలీకి వీడ్కోలివ్వడానికై విమానాశ్రయంవద్దకు చాలామంది ప్రముఖులు వచ్చారు. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ బలదేవసింగ్, శ్రీమతి సరోజినీదేవి, జార్జి మెరల్ (ఇండియాలో అమెరికన్ రాయబారి) ఇంకా చాలామంది ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు విమానాశ్రయానికి వచ్చినవారిలో వున్నారు.

ఆ విమానంలోనే కరాచీదాకా శ్రీమతి అరుణ అసఫాలీకూడా వెళ్లింది.

నవఖాలీ దురంతాలు

బెంగాలు శాసనసభలలో అడ్జెరన్‌మెంటు ప్రతిపాదనలు

కలకత్తా, ఫిబ్రవరి 6—

నవఖాలీ, త్రిపురజిల్లాలలో జరిగిన అల్లరులను నివారించి వాటిని అణచుటకు తగిన చర్యలు తీసుకోనందున బెంగాల్‌ప్రభుత్వంవారిని నిరసిస్తూ బెంగాల్ అసెంబ్లీలోను, కౌన్సిల్‌లోను కాంగ్రెస్ పార్టీవారు ప్రతిపాదించిన అడ్జెరన్‌మెంటు తీర్మానాలు వీగిపోయినవి.

అసెంబ్లీలో 107 గురు తీర్మానానికి వ్యతిరేకంగాను, 74 గురు అనుకూలంగాను ఓటు చేశారు. కమ్యూనిస్టులు వ్యతిరేక పక్షంవారితో చేరగా, యూరోపియన్‌లు ఓటు చేయకుండా ఊరకున్నారు. ఆంగ్లో యిండియన్‌లు ఓటింగు సమయానికి పలాయన సూత్రం పఠించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో 23 రు ప్రతికూలంగాను 15 గురు అనుకూలంగాను ఓటు చేశారు.

కౌన్సిల్‌లో చర్చకు ప్రధాని జనాబ్ సుహ్రవర్దీ సమాధానమిస్తూ నవఖాలీ, త్రిపుర జిల్లాలు రెండింటిలోను కలిసి 182 మంది మరణించారని, 69 గాయపడ్డారని తెలిపాడు. అల్లరులకు లోనైన గ్రామాలు నవఖాలీలో 248, త్రిపురలో 178 అని, నవఖాలీలో 145 మంది త్రిపురలో 37 మంది మరణించగా నవఖాలీలో 19 మంది త్రిపురలో 50 మంది గాయపడ్డారని (30 మంది ముస్లిములతోసహా, నవఖాలీలో రెండు బలాత్కారవివాహాలు జరిగినవని, మానభంగం కలిగినవారి సంఖ్య తెలియదని ప్రధాని తెలిపాడు. ఈ సంఖ్యలు నోటిమాటమీద ఆధారపడ్డవికావని, ఇద్దరు న్యాయశాఖోద్యోగులు ఆ జిల్లాలకు వెళ్లి సేకరించినవని అన్నాడు.

ఇతర రాష్ట్రాలలో జరిగిన దారుణాలు ఈ జిల్లాలలోని అల్లరులను మరుగుపరుస్తున్నవని, మహాత్మాగాంధీ పర్యటన హిందువులలో నమ్మకం కలగడానికి ఉపకరించబడిందని, బెంగాలు ప్రభుత్వం అభిప్రాయంకూడా ఆదేనని జనాబ్ సుహ్రవర్దీ తెలిపాడు.

చర్చసమయంలో నాగేంద్రనాథ్ మహలనబీ నవఖాలీ, త్రిపురజిల్లాలలోని అల్పసంఖ్యాకులు గురియైన దారుణాలను వివరిస్తూ, ఇవి ఆలోచనపూర్వకంగా చేయబడ్డవేనని వీటిని అరికట్టుటకు ప్రభుత్వం తగినచర్యలు తీసుకోలేదని అన్నాడు.

మహాత్ముడు ఆ జిల్లాలకు వెళ్లనివుంటే అన్ని గ్రామాలు ఈపాటికి దుండగీలవశం కావలసిందేనని తీర్మానాన్ని బలపరుస్తూ లలిత చంద్రదాస్ అన్నాడు.

'గాంధీ ద్రోహి'

తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ జనాబ్ జమాన్ "ప్రస్తుతం నవఖాలీలో ముస్లిములను [illegible] సివిల్ పరిపాలనను [illegible] ఆ ద్రోహి గాంధీ నాయకత్వాన్ని క్రిమినల్ పరిపాలన సాగుతున్నది." అని అనగానే సభలో పెద్ద గందరగోళం ప్రారంభమైంది.

ఆ మాటలను ఉపసంహరించుకోమని అధ్యక్షుడు కోరగా జనాబ్ జమాన్ నిరాకరించాడు. అంతట ఆయన ఉపన్యాసాన్ని నిలుపుచేయమని అధ్యక్షుడు తెలిపాడు.

అసెంబ్లీలో

బెంగాల్ అసెంబ్లీలో జనాబ్ ఫెజుల్‌హక్ మాట్లాడుతూ నవఖాలీలో మహాత్మాగాంధి హిందువులను తిరిగి వారిగృహాలకు చేర్చగలిగినప్పటికీ

(మిగతా 3 వ కాలంలో)

హరిజనులకు విద్యాసౌకర్యాలు

లేబరు కమిటీల యేర్పాటు

మద్రాసు అసెంబ్లీలో మంత్రి కూర్మయ్యగారి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 6—

ఈనాటి మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో, ప్రభుత్వసహాయానికి అర్హులైన జాబులవారి పిల్లలకు, ఇతర విద్యాసౌకర్యాలు లేని పక్షంలోనే కార్మిక పాఠశాలను స్థాపించడం ప్రభుత్వంవారి విధానమని ఎన్. నాగప్పగారి ప్రశ్నకు సమాధానంగా హరిజనోద్ధారణ శాఖామంత్రి శ్రీ వి కూర్మయ్యగారు అన్నారు. ముఖ్యంగా అవసరమైన ప్రదేశాలలోనే హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళు స్థాపింపబడునని కూడా తెలిపారు.

హరిజనులకు విద్యా సౌకర్యాలను పెంపొందించుటకుగాను ప్రతిజిల్లాలోను లేబర్ కమిటీలు నెలకొల్పాలని ప్రభుత్వంవారు యోచిస్తున్నట్లు మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

స్త్రీల విద్యాభివృద్ధి సందర్భంలో బేగమ్ అమీరుద్దీన్‌కు సమాధానమిస్తూ, మద్రాసు ఎడ్యుకేషనల్ సర్వీసులో ఒక్క ముస్లిమ్ స్త్రీ ఉన్నదని, అర్హతకలవారు దొరకనందున అంతకుమించి నియమించలేదని విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశలింగం చెట్టిగారు అన్నారు. స్త్రీ విద్యావ్యాప్తికి ఒక స్త్రీనే డిప్యూటీ డైరెక్టరెస్‌గా నియమించుట అవసరంకాదాఅని బేగమ్ అమీరుద్దీన్ ప్రశ్నించగా, స్త్రీల విద్యాభివృద్ధి స్త్రీలే చూడాలని ఎక్కడాలేదని మంత్రిగారు సమాధాన మిచ్చారు.

జనాబ్ అన్వార్:- విద్యాశాఖా మంత్రి అవివాహితుడు కాబట్టి స్త్రీవిద్యగురించి మాట్లాడటానికి తగిన అనుభవంలేదేమో?

మంత్రిగారు:- మీరన్న కారణంవల్లనే స్త్రీవిద్యగురించి నాకు ఎక్కువ తెలిసి ఉంటుంది.

మద్రాసులో బస్సులు

బస్సు రవాణావిషయమై మంత్రి రాఘవమీనన్ గారు సమాధానమిస్తూ ఇలా అన్నారు." మద్రాసు నగరంలో ప్రస్తుతం 211 బస్సులు నడుస్తున్నవి. 52 అవసరసమయానికి అట్టేపెట్టబడినవి. ప్రభుత్వంవారిచే నడిపించబడుతున్న వేవీ లేవు. కాని, మార్చి నెలాఖరులోగా 24 బస్సులు నడిపిస్తారు. అవి విలవగా వుంటవి. బండ్లు దొరికినట్లయితే అవసరాన్నిబట్టి సంఖ్య హెచ్చింపబడును. తాత్కాలికంగా, లారీలను బస్సులుగా వాడుతున్నారు. రవాణాశాఖను జాతీయం చేయడం విషయమై ప్రభుత్వంవారింకా యోచిస్తున్నారు."

రవాణాను జాతీయం చేయడానికి సంబంధించిన యేర్పాట్లు పూర్తికానందున కొత్తవారికి పెర్మిట్లు మంజూరు చేస్తున్నారని నటేశంచెట్టిగారికి సమాధాన మిచ్చారు.

బస్సు లైసెన్సులు ఒక్క కాంగ్రెస్‌వారికే ఇయ్యాలని జిల్లా అధికారులకు ప్రభుత్వంవారేమీ చెప్పలేదని, ముస్లిమ్‌ల దరఖాస్తులను జిల్లా అధికారులు తిరస్కరిస్తున్నారనడం అసత్యమని జనాబ్ హమీద్‌ఖాన్‌గారికి మంత్రిగారు తెలిపారు.

రాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘంసమావేశంలో సంఘ నిబంధనలకు మార్పు చేయాలని తీర్మానించారని ఈ విషయమై ప్రభుత్వంవారు త్వరలోనే ఒక నిర్ణయం చేస్తారని మంత్రి గిరిగారు పి. వెంకటేశ్వర్లుగారికి బదులు చెప్పారు.

జనాబ్ ఇస్మాయిల్ (సామర్లకోట):— కొన్ని సహకారసంఘాలు గుడ్డల అమ్మకంలో దొంగ వ్యాపారం చేస్తున్న విషయం ప్రభుత్వంవారికి తెలుసా?

మంత్రి — నోటీసు కావాలి.

ఇద్దరు నేతగాండ్ర నిరాహార వ్రతం

మద్రాసు, ఫిబ్రవరి 7—

చేనేతగాండ్ర ఇబ్బందులగురించి అధికారులకు మంత్రులకు ఇదివరలో ఎన్నిసార్లు విన్నవించినా, వాటిని ఇంతవరకు తొలగించనికారణంగా, ఉత్తరమద్రాసు చేనేత పారిశ్రామికుల సంఘం ఉపాధ్యక్షుడు వి. ఎన్. షణ్ముఖం, కోశాధికారి ఎ. ఎమ్. లోకనాథన్ ఈ రోజు ఉదయం కోట ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు.

1వ పేజీ తరువాయి

పట్టాభి ప్రకటన

యాజమాన్యంక్రింద ప్రజలకు బాధ్యతవహించి వ్యవహరించగల ప్రభుత్వాలను స్థాపించడమే తన లక్ష్యమని సంస్థాన ప్రజామండలి లోగడచేసిన తీర్మానం వారి ధ్యేయాన్ని ప్రాద్రోలగలదు. ఇక మిగతా విషయాలను సంస్థానాధిపతులే నిర్ణయించుకోవాలి. వారి భవితవ్యం వారి చేతుల్లోనే వుంది. నిరంకుశ పరిపాలనయే కావాలని వారు వాంఛించిన పక్షంలో, వారికి భవితవ్యం వుండనే వుండదని చెప్పవచ్చు. పేరుమాత్రం రాజులుగా వ్యవహరించడానికి వారంగీకరించినపక్షంలో చిరకాలం వారు వర్ధిల్లగలరు. ఇంకా దేశానికి [illegible] మోజు వదిలిపోలేదు. అయితే ఇక రాజ్యాధికారం కేవల వ్యక్తిగత సౌఖ్యానికి ఒక అవకాశంమాత్రం కాజాలదు. సమానాగరికతకు, అభ్యుదయానికి ఆలవాలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి రాజరికం ఒక "తలమానిక"గా మాత్రమే పరిగణింపబడాలి. ఈ లక్ష్యాన్ని అవగతం చేసుకొని, దానికి అనుగుణంగా సంస్థానాధిపతులు వ్యవహరింపగలిగితే, వారు ఆందోళన చెందవలసిన ఆవశ్యకమే వుండబోదు."

ఐక్యాలు ఏర్పాటు చేసుకొనవలసిన సంస్థానాలు దక్షిణ యూనియన్, ఎవరికి వారు విడిగా వుండదలచిన సంస్థానాధిపతులు కొచ్చిన్ మహారాజును, చిన్న సంస్థానాలు [illegible] అనుసరించడం వాంఛనీయమని మిగతా ప్రాంతం బ్రిటిష్ ఇండియాలో చేర్పబడగలదనికూడా డాక్టర్ పట్టాభి అన్నారు.

"ఆర్డినెన్సు ప్రకటనే రాష్ట్రాన్ని కాపాడింది"

అసెంబ్లీలో యూరోపియన్ సభ్యుని ఉద్ఘాటన

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సుపై చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 7—

నిన్నటి మద్రాసు అసెంబ్లీ సమావేశంలో, ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సును ప్రతిఘటిస్తూ [illegible] వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు సభ్యుడు) గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రతిపక్షనాయకుడు బలపరుస్తూ ప్రసంగించిన పిమ్మట (ఈ ప్రసంగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.) ఆర్డినెన్సు అమలు జరుపుటలో ప్రభుత్వంవారిని సమర్థిస్తూ యూరోపియన్ గ్రూప్ నాయకుడు సర్ హెచ్. ఎస్. టౌన్, సర్దార్ వేదరత్నంపిళ్ళై, [illegible] వైద్యనాథయ్యర్ మున్నగువారు మాట్లాడారు.

సర్దార్ వేదరత్నంపిళ్ళైగారు తమిళంలో మాట్లాడుతూ కొన్నికొన్ని జిల్లాలలో ముస్లిం లీగ్‌వారు, కమ్యూనిస్టులు ప్రాణ మానవిత్తాలకు కలిగించిన అపార నష్టాన్ని వివరించి, ఈ ఆర్డినెన్సు యుక్త సమయంలో ప్రభుత్వంవారు ప్రవేశపెట్టారని, ఈ ఆర్డినెన్సు ఇప్పుడు రానియెడల తంజావూరు జిల్లాలోని 25 లక్షల జనానికి ఒక్క బస్తా ధాన్యమైనా లభించి వుండకపోయేదని, సేద్యంచేసేవారే స్వాములకావాలని మహాత్మాగాంధీ ఆదేశించినప్పటికీ, భూస్వాముల దోపిడీలు మున్నగు దౌర్జన్యాలవల్ల ఆ లక్ష్యం సాధించడానికి కాంగ్రెస్ వారు అంగీకరించరని అన్నారు. [illegible] కార్మికుల దుస్థితిని కాంగ్రెస్ మంత్రులు ఎరగకపోలేదు. వారి అభివృద్ధి మద్యపాననిషేధం అమలులోకి తెచ్చింది. [illegible] మరొక ముఖ్యపట్టం కాబోలు. ప్రస్తుత సందర్భాలలో ఈ ఆర్డినెన్సు అవసరం సమంజసమేనని వక్కాణిస్తు అన్నారు.

సర్ టౌన్ సమర్థన

యూరోపియన్ పార్టీ నాయకుడు సర్ హెచ్. ఎస్. టౌన్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

[illegible] తెలిపిన విచారకరమైన విషయాలను [illegible], ఈ ఆర్డినెన్సు అమలు జరువమని [illegible] మంత్రివర్గంవారు సలహా పీయడం [illegible] నాకు తోచింది. వీలైనంతవరకు [illegible] సహించి, ఇకతప్పని పరిస్థితులలో [illegible] వారు ఈ ఆర్డినెన్సు ప్రతిపాదించారని [illegible] ప్రకటనవల్ల బుజువైంది: ప్రభుత్వ పరిపాలన సక్రమంగా వుండాలంటే ఏ పరిస్థితినైనా ఎదుర్కొనే వారికి తగిన అధికారాలు ఉండాలి.

ఈ ఆర్డినెన్సుకుబదులు ప్రభుత్వం వారొక బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానినిగురించి సభ్యులు చర్చిస్తున్నారు. ఆర్డినెన్సులోని తప్పొప్పులను చర్చించడంకన్నా ప్రస్తుత ప్రభుత్వాన్ని [illegible] కొందరు సభ్యుల ఉద్దేశంగా కనిపిస్తోంది. పార్టీ సమావేశాన్నిగురించి పత్రికలలో ప్రకటనలుకూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నవి. ఈ విధంగా పార్టీ ప్రాబల్యాన్ని ప్రతిఘటించడం నేను హర్షించలేను. [illegible] ప్రభుత్వం వారిపై మోజేమీ లేదు. [illegible] ఈ ఆర్డినెన్సును గురించి ఏమీ తెలియని సామాన్య ప్రజల క్షేమమే నేను కోరేది. న్యాయ పరిపాలనకు భంగమేర్పడిన ఎడల చిక్కులకు పాలయ్యేది వారు కాబట్టి, ఆపాయాల నెదుర్కొనడానికి ప్రభుత్వంవారు ఆర్డినెన్సు అమలు జరిపినందుకు నేను వారిని సమర్థిస్తున్నాను.

"సభ్యులు రాజకీయాలను, మత విభేదాలను మరచిపోయి ఒక్క నిమిషం యోచించినట్లయితే ప్రభుత్వాధికారాన్ని మంచిలించుట కుద్దేశింపబడిన ఈ తీర్మానాన్ని ఎవరూ బలపరచరు"

శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు మాట్లాడుతూ, కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టులు కొందరు ఎలవూరు గ్రామంలో, చెడుగుడు పందెములన్న పేరుతో, ప్రక్క గ్రామాలలోని కమ్యూనిస్టులను రప్పించి ఒకరోజు తెల్లవారు ఝామున నిద్రిస్తున్న ప్రజలను, బైటకు రావించి స్త్రీలను పురుషులను ఈ కమ్యూనిస్టులు చావ కొట్టారని. మరొక గ్రామంలో కుమ్మరులను కొట్టి స్త్రీలను అనేక బాధలు పెట్టగా వారంతా తనవద్ద మొర పెట్టారని తెలియజేశారు కమ్యూనిస్టులు నానా భీభత్సచేస్తూ, ప్రజలను పీడిస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిచేస్తున్నదని అనేక మంది ఇన్నాళ్లూ ప్రశ్నిస్తున్నారని, ఈ ఆర్డినెన్సు అమలుజరుపడంవల్ల ప్రభుత్వంవారు యుక్తమైన పనే చేశారని ఆమె అన్నారు

ముస్లిం లీగ్ సభ్యుడు జనాబ్ సేట్ సాహెబ్ మాట్లాడుతూ ఇట్టి విషమపరిస్థితుల నెదుర్కొవలసి వచ్చినందుకు ప్రభుత్వం వారికి తన సానుభూతిని తెలియజేస్తున్నానని కమ్యూనిస్టుల ఆసర్మాలకు కార్యక్రమానికి ముస్లింలీగ్ వారు పూర్తిగా వ్యతిరేకులేనని, భారతదేశాన్ని యేదో మరమత్తు చేస్తామని చెబుతున్న కమ్యూనిస్టులకు యేమిచేయాలో వారికే తెలియదని. వారి అల్లరులను ఆదిలోనే చట్టబద్ధంగా ప్రభుత్వంవారు అణచిఉండవలసిందని అన్నాడు.

ఎ. వైద్యనాథయ్యర్‌గారు మాట్లాడుతూ ఇలా అన్నారు: "దేశంలో దౌర్జన్యాలు అల్లరులు ప్రబలినవని అందరు అంగీకరిస్తారు. ప్రజారక్షణకు తగిన చర్యలు తీసుకోలేని ఏ ప్రభుత్వానికి పరిపాలనార్హతలేదు. ప్రజాప్రభుత్వం ఆర్డినెన్సులు చేయవచ్చునా అని కొందరు అభ్యంతరపెట్టారు. గూండాలను అణచడానికి యే శాసనంవచ్చినా ఈ అభ్యంతరాలు ఉంటవి. ఇంతటి నిరంకుశాధికారాలు లేకుండా, ఇంతకన్న అనభ్యంతరమైన రూపంలో ఈ ఆర్డినెన్సును తేరాదా అన్నది అసలు ప్రశ్న. ఈలోపాలను సవరించి ఒక బిల్లు ప్రవేశపెడతామని ప్రభుత్వం వారు వాగ్దాన మిచ్చారు. ఆ వాగ్దానాన్ని వారు త్వరలోనే నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

"వ్యతిరేకపక్షనాయకుడు, ముస్లిమ్‌లకు అనేక అన్యాయాలు జరిగినవని, మసీదులదగ్గర అల్లరులు చేశారని అన్నారు. మధురలోను, మరి ఇతరచోట్ల ముస్లిములు హిందువులను చేసిన హత్యల సంగతేమని నా ప్రశ్న. అల్పసంఖ్యాకులైన ముస్లిములకు ఈ ప్రభుత్వం రేషన్‌విషయంలోను మరితరవిషయాలలోను అనేక ఆసౌకర్యాలు చేకూరుస్తున్నది. ప్రధాని ఈ విధంగా చేయడం వల్ల ప్రయోజనం లేదని నా ఉద్దేశం."

జనాబ్ రజాఖాన్, వెంకటేశ్వర్లుగారి తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ రాష్ట్రం మతకలహాలకు లోనుకాలేదని ప్రధానిచేసిన ప్రకటనతో తా నంగీకరిస్తున్నప్పటికీ, పోలీసువారికి అత్యవసర అధికారాలు చేకూర్చినట్లయితే వారు ఇతరపక్షంవారిపై కూడా వాటిని ప్రయోగించవచ్చునని, అందుకు తాను సమ్మతించనని అన్నాడు.

కళా వెంకట్రావుగారు మాట్లాడుతూ శాంతి రక్షణార్థం తేబడ్డ ఆర్డినెన్సును ప్రతిఘటించడంలో నాస్తికులైన కమ్యూనిస్టులతో ఆస్తికులైన ముస్లిమ్‌లు చేరడం

వివాహాల రిజిస్ట్రేషన్

ఢిల్లీ అసెంబ్లీలో చర్చ

సెలెక్టుకమిటీ నియామకం

ప్రతిపాదనకు అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

నిన్న ఢిల్లీ అసెంబ్లీలో, డాక్టర్ జి. వి. దేశముఖ్ ప్రతిపాదించిన 1872 స్పెషల్ మారేజి ఆక్టు సవరణబిల్లును సెలెక్టుకమిటీ విచారణకు పంపుటకు అంగీకరింపబడింది ఈ సవరణబిల్లు వివాహాలను ఉభయులు ఒప్పుకుంటే రిజిస్టరు చేసుకోడానికి సదుపాయం కలుగజేయ ఉద్దేశింపబడింది.

మిస్టర్ పి బి గోలే వివాహాల రిజిస్ట్రేషనుకు సదుపాయం కలిగించడంతో వివాహ విచ్ఛేదానికి దారితీస్తున్నారని బిల్లును ప్రతిఘటించారు

మిస్టర్ టి పి. కిర్మకర్ యిటువంటి బిల్లును ప్రజలు కావలెనని కోరడంలేదంటూ బలపరిచారు

శ్రీమతి అమ్ముస్వామినాథన్ సెలెక్టు కమిటీ విచారణ ప్రతిపాదనను బలపరుస్తూ యీ బిల్లుకు ప్రాతికూల్యం యెందుకు ఉండవలెనో బోధపడడం లేదని, దంపతులు లెవరూ వివాహ విచ్ఛేదం కోసం రిజిస్టరు చేసుకోరని అన్నది బిల్లును ప్రతిఘటించేవారి తమ భార్యలు విడాకులు పుచ్చుకుంటారని భయమా, లేకపోతే వారిలో నమ్మకం లేదా అని ఆమె అనేటప్పటికి సభలో అందరు నవ్వారు మిస్టర్ యస్. టి. ఆదిత్యన్ పండిట్ బాలకృష్ణ శర్మ, డాక్టర్ పి జి గోలాంకి యీ ఉపపాదనను బలపరిచారు.

సర్దార్ యస్ జి లింబార్కర్ యీ ఉపపాదనను ప్రతిఘటిస్తూ స్త్రీల పురోభివృద్ధికి తాను ప్రతికూలుడను గానన్నాడు. అయితే యీ బిల్లుతో వివాహాల పవిత్రతకు భంగం కలుగుతున్నదని ఆయన వాదం.

ఈ బిల్లు హిందూధర్మ శాస్త్రాన్ని వంచించడం లేదని, ఎవరైనా హిందువులు తమ వివాహాలను రిజిస్టరు చేసుకోదలచితే అందుకీబిల్లు అనుకూల్యం కలుగజేస్తుందని, అలారిజిస్టరు చేసుకోనివారికి హిందూధర్మశాస్త్రమే వర్తిస్తుందని శాసన నిర్మాణశాఖా కార్యదర్శి బిల్లు ఉద్దేశాలను వివరించారు.

డాక్టర్ దేశముఖ్ బిల్లుపై చర్చకు సమాధానం చెబుతూ మన దేశంలో స్త్రీలకు పిల్లలకు సమాన స్వత్వాలు యీయకుండా దక్షిణాఫ్రికాలోని భారతీయులపట్ల జరుగుతున్న అన్యాయాలనుగురించి మాట్లాడగలమా అని అడిగాడు.

"ఎవరుగాని యీ బిల్లు ప్రకారం నిర్బంధంగా వివాహాన్ని రిజిస్టరు చేసుకోనవసరంలేదు. ఇష్టమైతేనే రిజిస్టరు చేసుకోవచ్చు. పాతకాలపు హిందూ వివాహపద్ధతుల ననుసరించేవారికి అడ్డురాదు. దంపతులు యిష్టపడితేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని బిల్లులో స్పష్టం చేయబడ్డదని డాక్టర్ దేశముఖ్ స్పష్టం చేశారు. డాక్టర్ దేశముఖ్ మాట్లాడుతుండగా ఆయనకు మిస్టర్ యన్. వి. గాడ్గిల్‌కు వాక్కలహం రాగా అధ్యక్షుడు మందలించవలసివచ్చింది.

అంతట సభవారు దేశముఖ్ ప్రతిపాదన కంగీకరించారు. 27 మంది అనుకూలంగాను 9 మంది ప్రతికూలంగాను వున్నారు.

ఇతర బిల్లులు

సర్దార్ మంగళసింగ్ ఢిల్లీ రాష్ట్రంలోని సిక్కు గురుద్వారాల పాలనసందర్భంలో అసెంబ్లీ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు 15 మందిగల ఒక కమిటీని నియమించవలెనని ప్రతిపాదించగా సభవారు అంగీకరించారు.

మిస్టర్ శ్రీప్రకాశ్ హిందువుల అంతర్వర్ణ వివాహాలను శాస్త్రబద్ధం చేయవలెనని ఉపపాదించిన బిల్లు ప్రజాభిప్రాయార్థం ప్రకటించ సభవారు అంగీకరించారు. హిందువులు యెవరైనా మరియొక వర్ణానికి చెందిన వారిని వివాహం చేసుకోడానికి అభ్యంతరం లేకుండా వారి వారి మతధర్మాన్ని అనుసరించి వివాహకర్మ నడుపుకొనేటట్లు యీ బిల్లులో ఉద్దేశింప బడింది మిస్టర్ యన్. వి. గాడ్గిల్ యీబిల్లు యిప్పుడే యీ సెషన్‌లోనే సెలెక్టు కమిటీలో చర్చించి శాసనం చేస్తే బాగుండేది అనే అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఆయన బిల్లు సిద్ధాంతాలతో తాను యేకీభవిస్తున్నానంటూ అందులో కొన్ని లోపాలున్నవన్నారు, హిందువుల వర్ణభేదం లేకుండా యిష్టం వచ్చినవారిని వివాహంచేసుకుంటే శాస్త్ర విహితం చేస్తూ శాసిస్తే తనకు సమ్మతమని ఆయన అన్నాడు.

పండిట్ బాలకృష్ణశర్మ హిందూ సంఘంలో విజ్ఞులైన వారెవరూ యీ బిల్లు సిద్ధాంతాలను ఆక్షేపించజాలరన్నారు.

ఇంకను మరికొన్ని అనధికార సభ్యులబిల్లులు ప్రవేశపెట్టబడినవి.

ప్రిటోరియాలో భారతీయులపై శ్వేతజాతుల అత్యాచారాలు

కేప్‌టౌన్, ఫిబ్రవరి 3—

ప్రిటోరియా హోటలులో నిన్న దాదాపు 120 మంది భారతీయులు విందులో పాల్గొంటున్న సమయంలో శ్వేతజాతికి చెందిన యువకులు కొందరు ఆ హోటలులో ప్రవేశించి, భారతీయులను కుర్చీలతోను ఇతర సామగ్రితోను ఎదుర్కొని, వారిని హోటల్‌నుంచి బైటికి తరిమివేశారు. పోలీసులు వచ్చేసరికి దుండగీండ్లు పారిపోయినారు. [illegible] శ్వేతజాతులు ఇది [illegible] నారట.

[illegible] ఆశ్చర్యంగా ఉన్నదని, [illegible] దేశంలో ఎప్పుడిట్టి పరిస్థితులు కలిగినట్లయితే, మద్రాసు ఆర్డినెన్సు [illegible] బడి ఉండేదని, భారతదేశంలో కమ్యూనిస్టు [illegible] అన్నారు. [illegible]

[illegible]

తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ ప్రతినిధులు

వైదొలగవలెనని వైస్రాయికి కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

ప్రజాపరిషత్తును బహిష్కరించడానికే ముస్లిం లీగ్ నిర్ణయించడంచేత, ఏర్పడిన పరిస్థితిపై తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధులు వైస్రాయిని హెచ్చరించడం జరిగిందని ఢిల్లీలో ఏర్పడతిగా వున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలియజేస్తున్నది (ఇట్టి హెచ్చరిక జరిగినట్లు 'ఆంధ్రప్రభ' ఢిల్లీ విలేఖరి పంపిన సూచన నిన్న ప్రకటించబడింది)

ప్రజాపరిషత్తు, తాత్కాలిక ప్రభుత్వం అమాత్య ప్రణాళికలో పరస్పర సంబంధం కలిగివున్నట్లు వివరింపబడిందని, కాగా, ప్రజాపరిషత్తులో పాల్గొనజాలనిపక్షంలో తాత్కాలిక ప్రభుత్వంలో తిష్ట వేయడానికి వీలులేదనే ప్రాతిపదికకు బ్రిటిష్ ప్రభుత్వం, వైస్రాయి కట్టుబడి వుండగలరో లేదో వివరించవలసిందని వైస్రాయిని కాంగ్రెసు నాయకులు కోరినారని తెలుస్తున్నది.

సహకరణ దృక్పథంతో ప్రజాపరిషత్తులోను తాత్కాలిక ప్రభుత్వంలోను, ముస్లిం లీగ్ చేరగలదని తనకు జనాబ్ జిన్నా హామీ నిచ్చినట్లుగా, కాంగ్రెసుకు వైస్రాయి లోగడ హామీనిచ్చివున్నాడు. కనుక ఆ హామీని తు చ తప్పకుండా జనాబ్ జిన్నా అమలుజరుపగలడో లేదో కూడా వివరించవలసిందిగా వైస్రాయిని కాంగ్రెసు ప్రతినిధులు కోరారట.

కరాచీలో ముస్లిం లీగ్ కార్యవర్గం ప్రజాపరిషత్తు బహిష్కరణకే పునర్నిర్ణయం చేసినప్పటినుంచి, ఈ విషయాలన్నీ కాంగ్రెసు వర్గాలలో చర్చింపబడుతూనే వున్నవి. అయితే, హజారాజిల్లా సంఘటనలపై తాత్కాలిక ప్రభుత్వాన్నే అభిశంసించడానికి నిన్న ఢిల్లీ అసెంబ్లీలో ముస్లిం లీగ్‌పార్టీ ప్రయత్నించి విఫలమైనప్పటి నుంచి, ఈ విషయాలు ఇంకా ఎక్కువ తీవ్రంగా చర్చింపబడుతున్నవి.

ఢిల్లీకి భోపాల్ పయనం

భోపాల్, ఫిబ్రవరి 8—

నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాల్ నవాబ్ నేడు ఢిల్లీకి వెళ్ళాడు. నరేంద్రమండలి రాయబార సంఘం, ప్రజాపరిషత్తు రాయబారసంఘం సంప్రదింపులు ప్రారంభించబోతుండడంచేత ఆ సంప్రదింపులలో పాల్గొనడానికై ఈయన ఢిల్లీవెళ్లారు.

లీగ్ వలలో పడితే, ఇండియాలో బ్రిటన్‌కు అన్నీ చిక్కులేనని

ఒక బ్రిటిష్ రచయిత హెచ్చరిక

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 6—

"భారతదేశం: తుది అవకాశం" అనే శీర్షిక క్రింద సిడ్నీ జాకోబ్సన్ వ్రాసిన ఏడు పేజీల వ్యాసాన్ని ఈ వారం సంచికలో బొమ్మలతో అతి ప్రాముఖ్యంగా "పిక్చర్ పోస్ట్" వార పత్రిక ప్రచురించింది.

"శతాబ్దిన్నర బ్రిటిష్ పరిపాలన అస్తమించబోతున్నది; ఇక దీనిని ఏ శక్తి నిరోధించజాలదు" అంటూ ఈ వ్యాసంలో ఇంకా ఇలా వ్రాశారు.

"ఒకవేళ ప్రభుత్వాధికారం ఒక చేతినుంచి మరొకరికి మారడం హింసా పూర్వకంగా జరిగినట్లయితే, బ్రిటిష్‌సేనలు అతి దారుణమైన పోరాటంలో చిక్కుకొని వుండడాన్ని మనం గమనించవలసివస్తుంది. అప్పుడు స్నేహపూర్వకంగా, భారతదేశంలో వర్తకం సాగించుకొనే అవకాశాన్నికూడా మనం కోల్పోగలము.

"నిజానికి చిత్తశుద్ధితో భారతదేశానికి ప్రభుత్వాధికారం అప్పగించాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందుతుంటే, దానికి ఇప్పుడు ముస్లిం లీగ్ ప్రతిబంధకంగావడం అతి విచిత్రంగావుంది ఏమంటేనంటే ఇండియాలో బ్రిటన్ అవలంబించిన కుటిల రాజనీతివల్లనే ముస్లింలీగ్ ఉద్భవించ గలిగింది కనుకనే.

"ఇండియాలో దినదిన ప్రవర్ధమాన మవుతున్న కాంగ్రెసును ఎదుర్కొనడానికై, దానికి ప్రతికక్షిగా ముస్లింలీగ్‌ను బ్రిటిష్ కుటిలరాజనీతి సృష్టించింది. అనగా "విభజించి, పాలించే" సూత్రానికి ప్రతిఫలమే ముస్లింలీగ్. ఇప్పటికీ ఇండియాలో ముస్లిం లీగ్‌ను ప్రోత్సహిస్తున్న మహమ్మదీయేతరులు కరుడుగట్టిన సామ్రాజ్యవాదులే. ఇప్పటికీ మరికొంతకాలం ఇండియాను పాలించగలననే భ్రమతో ముస్లింలీగ్‌ను కూడా బ్రిటన్ ప్రోత్సహిస్తున్నది.

"ఒకవేళ బ్రిటన్ వైదొలగడం తప్పని సరియైన పక్షంలో అప్పుడు రెండు బలహీనమైన రాజ్యాలు ఇండియా సంస్థాపింపబడగల అవకాశాన్ని ఈ బ్రిటిష్ రాజతంత్రజ్ఞత కల్పిస్తున్నదన్నమాట. ఎన్నడో త్రోసిరాజనబడిన దీని కోసమై ఇంకా ముస్లింలీగ్ పోరాడుతున్నది.

అయితే అది ఇప్పటికే కొంత ఆలజడి చేయగలిగిన స్థితిలోనే వున్నది కనుక, అది ముఖ్యమైన పక్షంగానే ఇంకా చెలామణి అవుతున్నది.

"భారతదేశంలో బ్రిటిష్ సేనలను స్థిరంగా వుండడంలో బ్రిటన్ సముచితంగా వర్తిస్తున్నట్లు చెప్పుకోడానికి తగు అవకాశాలను కల్పించడమే ప్రస్తుత జనాబ్ జిన్నా ఎత్తులు. ఎప్పుడు మాట్లాడినా పాకిస్థాన్ సంస్థాపన అనివార్యమని. అది సంభవం కానినాడు అంతర్యుద్ధంతప్పదని ఆయనఅంటూ అనగా పాకిస్థాన్ స్థాపింపబడనినాడు దేశమంతటా మత కలహాలు చెలరేగ గలవని, వాటిని నివారించడానికై బ్రిటిష్ సేనలు అత్యవసరమని, కాగా వాటిని సర్వదా ఇండియాలో వుంచాలని తాత్పర్యం. అంచేత ఈసాకుతో ఇండియాలో తిష్టవేయడానికే బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తుండడంచేత, తిరిగి కాంగ్రెసుతో అతి దారుణమైన పోరాటాన్ని సాగించవలసిరావచ్చు.

"తాను ప్రజాపరిషత్తును విచ్ఛిత్తిచేయగలిగినా, లేక ఒక్క కాంగ్రెసుమాత్రమే ప్రజాపరిషత్తు ద్వారా భారత రాజ్యాంగవిధానాన్ని నిర్ణయించడం జరిగినా అది తిరిగి బ్రిటిష్ పార్లమెంటులో చర్చకు రాగలదని మిస్టర్ జిన్నాకు తెలుసు. అప్పుడు ఆ రాజ్యాంగ విధానాన్ని బ్రిటన్ ఆమోదించక పోయిన పక్షంలో కాంగ్రెసుతో పోరాటం అనివార్యం కాగలదు, ఎన్ని విధాలుగా చూసినా శాంతియుతంగా భారత సమస్యను పరిష్కరించడానికి అమాత్య ప్రణాళిక ఒక్కటియే తుది సాధనమని తెలుసుకొనవచ్చు.

"ఒకవేళ పోరాటమే సంభవించినపక్షంలో అది చాలా విస్తృతరంగంలో సాగుతుంది. తుది యత్నంగా ఏ తేదీనాడు ఇండియానుంచి పూర్తిగా బ్రిటిష్ సైనికదళాలు, ప్రభుత్వం వైదొలగగలవో బ్రిటన్ ప్రకటించవలసిన ఆగత్యం రావచ్చు.

"అయితే ఇప్పటికీ భారతీయులు ఒక సమాధానానికివచ్చి రక్తప్రవంతుబు ప్రవహించకుండానే భారత సమస్య పరిష్కరింప బడగల అవకాశం లేకపోలేదు.

"బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించడానికి దిన దిన ప్రవర్ధమానవుతున్న విప్లవంతోపాటుగానే, చిరకాలం అష్టకష్టాలకు లోనైన భారతీయులను పురోగమింప చేసేందుకై సాంఘిక విప్లవ చిహ్నాలుకూడా గోచరిస్తున్నవి. స్వతంత్ర భారత దేశం, స్వతంత్ర భారత ప్రభుత్వమే ఈ సమస్యలను పరిష్కరించగలదు"

అధి కాహారము
కడు చేయును

సున్నితమైన శరీరతత్వంగల పిల్లలవిషయంలో ఇది ముఖ్యముగా గమనించవలసిన విషయము. అమితంగానూ లేక ఎప్పుడుపడితే అప్పుడు ఆహారం ఇవ్వటంవల్లనూ, శీఘ్రకోశముల చెడి తక్కారణమువలన లివరు పెద్దదగును. ఈ సంగతి గమనించక పోయినా, సరియైన చికిత్సచేయక పోయినా, దాం ప్రమాదము సంభవించవచ్చును.

ఈ లక్షణములను తెలిసికొనవలెను



అప్పుడప్పుడు జ్వరము తగులుట, మలబద్ధకము లేక విరేచనములు లేక వాంతులగుట, ఆకలి లేక పోవుట, కడుపుపెద్దదగుట, నరుకు కుగాపుంటక చిరచిరలాడుట.

అపాయాన్ని ఆరంభంలోనే అణచివేయవలెను. పైలక్షణములు కనిపించిన తక్షణమే జమ్మువారి లివర్‌క్యూర్ వాడిన, ఆతిరక, క్రము, అనవసర[illegible] లేకుండా వ్యాధిని కుదిరించుటకు కాలముండదు.

జమ్మువారి
లివర్‌క్యూర్

ఉంటి పిల్లల లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు అన్ని చోట్లను దొరకును. మీరు అడ్రసుతో వైద్యుసలహా పొందుడు. జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, లివర్‌క్యూర్ క్లినిక్ అంతు ఆఫీసు. మైలాపూరు, మద్రాసు - విగ్‌పేట, కుంభకోణం, [illegible] తిరుచునాపల్లి - ఆర్కాట్ శ్రీనివాసాచారి వీధి, బెంగుళూరు సిటీ.

బెంగాల్ అసెంబ్లీ హాలుపై ముస్లిం విద్యార్థుల దాడి

సుహ్రావర్దీ ప్రభుత్వంపట్ల ప్రతికూల ప్రదర్శన

కలకత్తా, ఫిబ్రవరి 6—

నేడు బెంగాల్ అసెంబ్లీ సమావేశం సాగుతుండగా, వినాదాలుచేస్తూ అసెంబ్లీ భవనంలో చొరబడడానికి ప్రయత్నించిన నేరానికి దాదాపు వందమంది ముస్లిం విద్యార్థులను అరెస్టుచేశారు.

ప్రదర్శకులు చేసిన వినాదాలనుబట్టి, వారు ఫజలుల్‌హక్‌ను బెంగాల్ రాష్ట్ర ముస్లిం లీగ్ అధ్యక్షుడుగా నియమించాలనీ, మహాత్మా గాంధీని నవఖాలీనుంచి పంపివేయాలని, జమీందారులకు నష్టపరిహారం ఇవ్వకుండా జమీందారీలను రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది.

ఆర్థికమంత్రి మిస్టర్ మహమ్మద్ ఆలీ మున్నగు నాయకులు ప్రదర్శకులను చెదిరిపోవలసిందని కోరినా, వారు చెదిరిపోలేదు. తరువాత విద్యార్థులు అసెంబ్లీ మందిరం ముందు కూర్చున్నారు తరువాత వారు మరొకపర్యాయం అసెంబ్లీ మందిరంలో చొరబడడానికి ప్రయత్నించారు. అంతట పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జి చేశారు. అప్పుడు ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు.

తరవాత పోలీసులు అసెంబ్లీ భవనముందు ప్రదర్శనం జరుపుతున్నవారి నందరినీ మొత్తంగా అరెస్టుచేశారు.

"సుహ్రావర్దీ మంత్రివర్గం పతనమొందాలి" "ఫజలుల్ హక్ జిందాబాద్" అని ఇతరవిద్యార్థులు అసెంబ్లీ మందిరంపైట నినాదాలుచేసి తరవాత ప్రశాంతంగా చెదిరిపోయారు

అసెంబ్లీ మందిరం యెదుట నేడు 136 మంది విద్యార్థులు అరెస్టుచేయబడినప్పటికీ, తరవాత వారిలో తొమ్మండుగురిని తప్ప తక్కినవారిని విడిచిపెట్టారు. ఆ తొమ్మండుగురిని జామీనుపై విడుదలచేశారు.

బెంగాల్ ప్రభుత్వ ప్రకటన

బెంగాల్ ప్రభుత్వంవారు నేటిరాత్రి ఈ క్రింది ప్రకటన చేశారు: "నేటి ప్రదర్శనలవిషయంలో పోలీసులు చాలా నిగ్రహశక్తి ప్రయోగించారు. [illegible] పోలీసులు గాయపడినమీదనే వారు ప్రదర్శకులను అరెస్టుచేశారు. అసెంబ్లీ [illegible] పోలీసుల [illegible] సందర్భంలో ఇద్దరు ప్రదర్శకులు గాయపడ్డారు."

ముస్లిం ప్రదర్శకులు నేడు పోలీసుల [illegible] లాగివేసినట్లు. ఒక పోలీసు వ్యాగన్ [illegible] తీసివేసి, దానిని [illegible] పోలీసు అధికారులవల్లారా తెలుస్తున్నది.

సివిల్ సర్వీసు ఉద్యోగులకు నష్టపరిహారం

ఇవ్వనవసరం లేదని పాట్నా హైకోర్టు జడ్జివాదన

పాట్నా, ఫిబ్రవరి 6—

ఇండియన్ సివిల్ సర్వీసు అసోసియేషన్, బీహార్ శాఖాధ్యక్షుడు పాట్నా హైకోర్టు జడ్జి మెర్విత్ తన అధ్యక్ష పదవికి రాజీనామా నిచ్చాడు.

ఇండియన్ సివిల్ సర్వీసును రద్దుచేసే సందర్భంలో తమకు నష్టపరిహార మివ్వాలని తన సహచరులు అర్థిస్తున్నారని "సెర్చ్‌లైట్"లో ప్రకటింపబడడంచేతనే ఈయన రాజీనామా చేశారు

సివిల్ సర్వీసు ఉద్యోగులను భారతప్రభుత్వం గాక, ఇండియామంత్రియే ఉద్యోగాలలో నియమిస్తున్నాడని, ఇప్పుడు ఈ సర్వీసును రద్దుచేయడం వల్ల భారతీయులకు మరికొంత పన్నుభారం కలిగించడం సమంజసంకాదని, ఒకవేళ భారత ప్రభుత్వం వివరించగల షరతులప్రకారం ఉద్యోగాలు చేయడానికి ఇష్టంలేనివారు వెళ్ళిపోదలచుకొంటే, వారికి నష్టపరిహారం ఇవ్వవలసింది బ్రిటిష్ ప్రభుత్వమే గాని, ఇండియాప్రభుత్వం కాదని ఈయన అన్నారు

కర్ణాటక రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

హాస్పేట, ఫిబ్రవరి 5—

కర్ణాటక రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈ నెల 7 వ తేదీన హాస్పేటలో జరుగుతుంది. కర్ణాటకదేశంలో జరుగనున్న ఆచార్య కృపలానీ పర్యటనను గురించీ, కర్ణాటక రాష్ట్ర నిర్మాణాన్ని గురించీ, ఇతర ముఖ్య సమస్యలను గురించీ నేడు చర్చింపబడునవి. మద్రాసు, బొంబాయి శాసనసభలలోను, ప్రజాపరిషత్తులోను సభ్యులుగా వున్న కర్ణాటక దేశస్థులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ దివాన్ ఆర్. [illegible] శ్రీమతి కమలాదేవి, శ్రీ నిజలింగప్ప మున్నగు ప్రముఖ నాయకులు సభకు హాజరవుతారని తెలుస్తున్నది.

(ఎం. ఎస్. ఎ.) [illegible]

[illegible] ప్రవేశాన్ని కలిగించిన ఆలయం ఇది.

కింపనాయని ఆలయంలో హరిజన ప్రవేశం

మద్రాసు, ఫిబ్రవరి 5—

[illegible]

ఎమ్. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

నార్త్ ఈస్ట్ లైనుమీద ప్రయాణంచేసే రైళ్ల కాలాల మార్పులు

ఈ దిగువ తెలియజేసిన ప్యాసింజరు రైళ్ల ప్రయాణకాలాలలోని మార్పులు 1947 ఫిబ్రవరి 10 వ తేదీనుంచి అమలులోకి వస్తవి

నెం. 31 ప్యాసింజరు మద్రాసు (సెంట్రల్) నుంచి వాల్తేరుకు
నెం. 32 ఖుర్దా రోడ్డు ప్యాసింజరు వాల్తేరునుంచి మద్రాసు (సెంట్రల్)కు
నెం. 10 ప్యాసింజరు వాల్తేరునుంచి మద్రాసు (సెంట్రల్)కు
నెం. 34 ప్యాసింజరు కాకినాడ పోర్టునుంచి ఒంగోలువరకు
ఆర్. సి. 16 ప్యాసింజరు కాకినాడనుంచి సామర్లకోటకు
ఆర్. సి. 17 ప్యాసింజరు సామర్లకోటనుంచి కాకినాడ పోర్టుకు

రైళ్ల ప్రయాణకాల వివరాలకు, స్టేషనులలో ప్రదర్శింపబడిన టైమ్-టేబుల్‌పత్రంలో చేయబడిన నార్త్ ఈస్ట్ లైనుకు సంబంధించిన మార్పులను దయచేసి గమనించండి. లేదా, స్టేషన్‌మాస్టరు నడిగి వివరాలను స్వీకరించండి.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, [illegible], తెనాలి

సేవింగ్సు డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల [illegible] డిపాజిట్లు [illegible] 3-8-0 వడ్డీతో [illegible] అంగీకరింపబడును.

[illegible] 3-12-0 వడ్డీతో [illegible] అంగీకరింపబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు

ఎ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.



నేవీ సోడా వాటర్ మెషిన్
6 కాండిల్ ఫిల్టర్, క్రౌన్ కార్కింగ్ మెషిన్‌తో సహా

దీనిలోని ఫిల్టర్ మెషిన్‌తో ఒక గంటకు 60 గ్యాలన్లు శ్రేష్ఠమైన పరిశుభ్రమైన నీటిని వడపోయవచ్చును గోలీలుగల సోడాబుడ్లకు, క్రౌన్‌కార్క్ సోడాబుడ్లకు కూడా ఈ మెషిన్ ఉపయోగిస్తుంది. బంగళాలు, క్లబ్బులు, హోటళ్లు, ఆసుపత్రులు సోడా వాటర్ ఫ్యాక్టరీలలో ఉపయోగానికి మిక్కిలి అనువైనవి, నమ్మకంగా పనిచేస్తాయి.

వెల—నేవీ మెషిన్ రు. 600/- 6 కాండిల్ ఫిల్టర్‌మెషిన్ (కాండిల్‌తోసహా) రు 370/- క్రౌన్ కార్కింగ్ మెషిన్ రు 80/-

ఫిల్టర్ మెషిన్ లేకుండా కూడా ఈ మెషిన్ సరఫరా చేయబడుతుంది.

ది ఎస్సెన్స్ అండ్ బాటిల్ సప్లయి ఏజెన్సీ
14, రాధాబజార్ స్ట్రీట్, కలకత్తా

"హోటల్ బృందావన్"
2వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

SUNSHINE Glaxo
సన్‌షైన్ గ్లాక్సో
పిల్లలకు పుష్టి కావగలుగుతుంది
ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — లాహోరు

[illegible] హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్ పి. ఓ. నెం. [illegible] బొంబాయి నెం. 1.

వేరుసెనగపై కంట్రోలు రద్దుకావచ్చు

త్వరపడి పంట అమ్ముకోవలదని రైతులకు హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 3—

ఆంధ్రరాష్ట్రం నూనె ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షుడు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు, ఉపాధ్యక్షుడు శ్రీ గోపవరం రామిరెడ్డిగారు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:-

"ఇండిఆత్మకూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర వేరుసెనగ ఉత్పత్తిదారుల మహాసభ తీర్మానానుసారం ప్రధాని శ్రీ ప్రకాశంపంతులు గారితోను, ఆహారశాఖామంత్రి శ్రీ రాఘవ మీనన్ గారితోను, తదితరులతోను ఈ కంట్రోలు రైతులకు ఏవిధంగా అరిష్టదాయకమో తెలియజేశాం. వారు కంట్రోలు తీసివేయడం న్యాయమని ఒప్పుకొని, అందుకు సర్వప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ విషయంలో ఎక్కువ సంబంధమున్న కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామనికూడా అన్నారు. రైతులు త్వరపడి వేరుసెనగను విక్రయించవద్దని హెచ్చరిస్తున్నాము. వ్యాపారస్థులు, లేనిపోని పుకారులు లేవదీసి, అమాయిక గ్రామీణ ప్రజలవద్దనుంచి తక్కువధరలకు వేరుసెనగ నంతటినీ లాగివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మాయలకు లొంగవద్దని రైతులను మరీ మరీ హెచ్చరిస్తున్నాము."

హరిజనులకు తీరని అపచారం

రేపల్లె పంచాయితీబోర్డులో

రేపల్లె, ఫిబ్రవరి 4—

జిల్లా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ముష్టి ...గారు క్రింది ప్రకటన చేస్తున్నారు: "పంచాయితీబోర్డులో అనాదిచుంచి ఆది ఆంధ్రులకు, ఒక క్రైస్తవునకు స్థానం ఉండినది. జనవరి 30వ తేదీని జరిగిన వార్డుల పునర్విభజన ఫలితంగా ఈ ప్రాతినిధ్యం పోయింది. ప్రభుత్వం హరిజనోద్ధరణకు శాసనాలు చేస్తుండగా వారి ప్రాతినిధ్యాన్ని తొలగించి, పౌరసత్వపు హక్కులకు భంగకరంగా ఉండటం విపరీతంగా వున్నది. ప్రభుత్వంవారు, బోర్డువారు చేసినతీర్మానాన్ని రద్దుచేసి హరిజనుల ప్రాతినిధ్యాన్ని పౌరహక్కులను కాపాడాలని కోరుతున్నాను."

తిరుపతి ప్రాచ్య విద్యా కళాశాలలో హిందీవిద్వాన్ తరగతులు

తిరుపతి, ఫిబ్రవరి 3—

మదరాసు విశ్వవిద్యాలయంవారు పంపిన శ్రీ యన్. ఆర్. ...గారు మొన్న తిరుపతికి వచ్చి, తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో రాబోవు జూన్ నెలనుండి హిందీ విద్వాన్ తరగతులను ఏర్పాటు చేయడానికి జరిగిన కృషిని గురించి తనిఖీ చేశారు.

ప్రస్తుతం తమిళంలోను, ఆంధ్రలోను విద్వాన్ తరగతులు ఉన్నవి.

శ్రీ వెంకటేశ్వర కళాశాల

ఈ కళాశాల ఆంధ్ర పారవ్యక సంఘ ప్రారంభోత్సవాన్ని గత శనివారం శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు జరిపారు.

కాంగ్రెసు సేవాసమితి కార్యవర్గ సమావేశం

బెజవాడ, ఫిబ్రవరి 3—

నిన్న సాయంత్రం 5 గంటలకు జరిగిన కార్యవర్గసభలో ప్రస్తుతం బెజవాడనగరంలో కాంగ్రెసు కార్యక్రమం పూర్తిగా స్తంభించి పోవడంవల్ల, డివిజనల్ కమిటీలకు ఎక్కుకోబడినసభ్యులకు ప్రాథమిక సభ్యులకుగల హక్కులకు భంగం కలుగుతున్నది గనక ప్రస్తుత మేర్పడిన డివిజనల్ కమిటీ సభ్యులను, అధికారరీత్యా రాగల సభ్యులను తక్షణమే సమావేశపరచి కేంద్ర కాంగ్రెసు సంఘఎన్నికలు జరిపించవలసినదని పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు అధికారవర్గాన్ని కోరుతూ తీర్మానం చేయబడింది. బెజవాడలో ఆహార సంఘం సక్రమంగా పనిచేయక పోవడంవల్ల ప్రజలయిబ్బందిని వెంటనే తొలగించడానికి సరియైన సంఘాన్ని ఏర్పాటుచేసి పనిజరిగించ వలసినదని ప్రభుత్వంవారిని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది. బెజవాడ ఉత్పత్తి, కొనుగోలుదారుల సహకారసంఘానికి కార్యదర్శిగా బాగా తెలుగు తెలిసిన కాంగ్రెసు సేవకుడైన ఆంధ్రుని నియమించవలసినదని ప్రభుత్వంవారిని కోరుతూ యింకొక తీర్మానం చేయబడినది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

ఏలూరు

ఏలూరు, ఫిబ్రవరి 3—

ఏలూరు హిందుస్థానీ ప్రేమిమండలి పదునాలుగవ వార్షికోత్సవం 1వ తేదీని హిందూ యువజనసంఘ గ్రంథాలయంలో డాక్టరు ముల్పూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఉదయం కార్యవర్గం ఎన్నికలు, విద్యార్థుల వ్యాసరచన పోటీలు, ఉపన్యాస, జాతీయ గీతాల పోటీలు జరిగినవి. సాయంకాలం ఉపన్యాసాలు, ప్రమాణ పత్ర వితరణ, బహుమతు లివ్వడం, నాటక ప్రదర్శనాలు జరిగినవి.

* * *

పశ్చిమ గోదావరిజిల్లా ఇన్‌ఫీరియర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరఫున శ్రీ వల్లభట్ల గంగరాజు పెంటల్ (ఎం.ఎల్.ఎ), హనుమాన్ శెట్టి రామారావు, బొట్ట అప్పలస్వామిగార్లు ప్రధానామాత్యులు శ్రీ టి. ప్రకాశంపంతులుగారి వద్దకు రాయబారంవెళ్లి, ప్రభుత్వంవారి ఇన్‌ఫీరియర్ ఎంప్లాయీస్‌లను కష్టాలను గురించి తెలియజేశారు. శ్రీ ప్రకాశంగారు సావధానంగావిని వారి కోర్కెలను సాధ్యమైనంతత్వరలో నెరవేర్చడానికి ప్రయత్నిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

మదనపల్లి

మదనపల్లి తాలూకా జనవికొండ గ్రామంలో తపాలా సౌకర్యాలకై తాత్కాలికంగా బ్రాంచి పోస్టాఫీసు ఏర్పాటుచేయబడింది. గ్రామవాసులు తమ సంతోషాన్ని తెలుపుతూ సభ నేర్పాటుచేసి, ప్రభుత్వాన్ని అభినందించారు.

* * *

పుంగనూరులో మతకలహ సందర్భంలో యిటీవల అరెస్టయిన 46 మందికీ జామీనివ్వబడింది. కాని, వారు పుంగనూరుకు 15 మైళ్ల ఆవరణంలో తిరుగాడరాదని ఉత్తరువు చేశారు.

నిడదవోలు

కాపుకులానికి చెందిన శ్రీమతి వెంకటరత్నమ్మగారు (సుమారు 30 సంవత్సరాల వయస్సు) ఈ నెల 2వ తేదీని గొల్లలవీధిలోని బావిలోపడి చనిపోయింది. పోలీసువారు పంచాయతీ జరిపి, కడుపులో శూలనొప్పితో బాధపడుతూ చనిపోయిందని నిశ్చయించారు.

గుంటూరు

గుంటూరు మెడికల్‌కాలేజీ విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం ఈ నెల 1వ తేదీని ఆంధ్రక్రైస్తవ కళాశాలలో జరిగింది. లెఫ్టినెంట్ కర్నల్ సి. కె. ప్రసాదరావుగారు వైద్యవిద్యకు సంబంధించిన దేశీయ సమస్యలను గురించి ఉపన్యసించారు.

ఒంగోలు

2వ తేదీ మధ్యాహ్నం ఒంగోలులోని శ్రీ జయరాం టాకీసు హాలులో శ్రీ సాగి విజయరామరాజుగారి అధ్యక్షతను ఒంగోలు తాలూకా కాంగ్రెసుకమిటీ ఎన్నికలు జరిగినవి. శ్రీ గోరంట్ల సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగాను, శ్రీ నాదెండ్ల వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగాను, మరి ఎనిమిదిమంది కార్యవర్గ సభ్యులుగాను పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

ఇచ్ఛాపురం

ఉత్తరవిశాఖజిల్లా పర్యటనచేస్తున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, శ్రీ గౌతు లచ్చన్నగారు ఈ నెల 1వ తేదీని ఇచ్ఛాపురంలో బహిరంగసభ జరిపారు. ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు, ప్రజాపరిషత్తు కార్యక్రమం, హిందూ, ముస్లిమ్ సఖ్యత, ప్రజారక్షణదళాలు మొదలయిన విషయాలనుగురించి అయన విపులంగా ప్రసంగించారు.

ఎలమంచిలి

అనకాపల్లి కేంద్రానికి చెందిన ఎలమంచిలి, అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, గూడెం తాలూకాల బట్టలవర్తకుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఎలమంచిలి గ్రామంలో 3వ తేదీ మధ్యాహ్నం శ్రీ మేమాని సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై, "అనకాపల్లి సెంటర్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్" స్థాపించి, దానికి శ్రీ చిల్లపాటి చినసూర్యనారాయణగారిని (అనకాపల్లి) అధ్యక్షునిగాను, శ్రీ అప్పల వీరభద్రంగారిని (ఎలమంచిలి) ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

సెట్టి బలిజసంఘం కోర్కెలు

మంత్రులవద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 6—

తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల సెట్టి బలిజ సంఘం పక్షాన శ్రీ కుడుపూడి సూర్యనారాయణగారి నాయకత్వాన శ్రీ రాయన శ్రీరామమూర్తి, కాపూరి పట్టాభిరామయ్య, పిల్లి సూర్యనారాయణ మూర్తి, గుత్తుల సత్యనారాయణగార్లు మద్రాసు ప్రభుత్వం స్థానిక, కార్మిక, ఎక్సైజు, ఆరోగ్యశాఖ మంత్రులవద్దకు రాయబారంపోయి తమ సంఘంకోరికలను వివరిస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించుకున్నారు.

అందులో తమసంఘం 10 లక్షల జనాభా కలిగి యేవిధంగా వెనుకబడివుందో వివరించి విద్యావిషయికంగా ప్రోత్సాహ మీయవలెనని కోరారు.

ఉద్యోగాలలో ప్రాతినిధ్యం యీయవలెనని, స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం కలుగజేయవలెనని, మద్యనిషేధం ప్రవేశపెట్టడంచేత వేలాది కల్లుగీసేవారు వృత్తిపోయి కష్టపడవలసి ఉన్నందువల్ల వారిని ఫ్యాక్టరీలలో నియమించాలని వారికి రామపాదసాగర్, తుంగభద్రా ప్రాజెక్టుల క్రింద భూములను గ్రాంటుచేయాలని కోరారు. మద్రాసు శాసనసభలలో తమ సంఘానికి ప్రాతినిధ్యం కావలెనని కోరారు. మంత్రులు వారి కోర్కెలను సావధానంగావిని పరిష్కరించే ఆలోచన చేస్తామని చెప్పారు.

రాజంపేట తాలూకాలో పంటభూములకు దెబ్బ

ప్రభుత్వం చేయవలసిన తక్షణ సహాయం

మద్రాసు, ఫిబ్రవరి 2—

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు అస్సిస్టెంటు జెంట్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి, కడప జిల్లా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతు నాయుడుగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కడప జిల్లా సిద్దవటం, రాజంపేట తాలూకాలలో చెయ్యేరు, గుంజన వరదలవలన, వేల ఎకరాల వ్యవసాయభూమి, యిసుకతిన్నెలతో కప్పబడి, వ్యవసాయానికి నిరుపయోగమైన సంగతి అందరెరిగినదే. వేసవికారు పైరుపెట్ట లేదు. ఈ యిసుకతిన్నెలను వెంటనే తీసివేయించకపోతే రాబోయే వానకారులోకూడా పైరు పెట్టడాని కవకాశ ముండదు. కొన్ని కుటుంబాలకు చెందిన భూములు, యిసుకతో కప్పబడి వుండడంవల్ల, యేమి చేయడానికి వీలులేక, రైతులు చేతులు ముడుచుకొని కూర్చున్నారు. ఈ యిసుకతిన్నెలు, తీసివేయడం, సులభసాధ్యం కాదుగనుక, ప్రభుత్వంవారు వెంటనే 'బుల్-డోజర్సు' సహాయంతో ఈ పనికి పూనుకోవాలి. లేకపోతే, రైతులు చాలా బాధలు పడవలసి వస్తుంది. ప్రభుత్వంవారికి విన్నవిస్తున్నాము."

చీరాల, ఫిబ్రవరి 5—

నిన్న ఈ వూరిలో చీరాల ప్రైమరీ ముస్లిం లీగ్ వారి యాజమాన్యాన మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం పేరాలలో అతివైభవంగా జరిగింది. లీగ్ పతాకాలతో, లీగ్‌నాయకుల పటాలతో గొప్ప ఊరేగింపు చేయబడింది. అనంతరం పేరాల పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ రావుల లోకనాథంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పలువురు ప్రముఖులు మహమ్మద్ జీవితాన్ని గురించి ఉపన్యసించారు.

పంటపై అమ్మకం పన్ను

వేయవలసిన అగత్యం కలగవచ్చునని మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో రివెన్యూమంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ సూచించినట్టు వినికిడి

మద్రాసు, ఫిబ్రవరి 7—

వ్యవసాయదారుడు పండించిన పంటను అతడు అమ్ముకొనేటప్పుడు దానిపై అమ్మకంపన్నును బహుశా విధించవలసివుంటుందని, నిన్నరాత్రి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో రెవిన్యూమంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ గారు సూచించారు.

ఇప్పటివరకు వ్యవసాయ ఫలసాయాలను రైతు ప్రథమపర్యాయం అమ్మేసందర్భంలో అమ్మకాలపన్ను విధింపు మినహాయింపు చేయబడివున్నది.

రెవిన్యూమంత్రి విన్నరాత్రి పార్టీసమావేశంలో వ్యవసాయాదాయపు పన్నుబిల్లు ఉద్దేశాలను సభ్యులకు వివరపరిచారు, ప్రభుత్వంవారు ప్రస్తుతం ప్రజాక్షేమంనిమిత్తం అనేక కార్యక్రమాలను అమలుజరుపుతున్నారు కాబట్టి, వాటికి అయే వ్యయానికి సొమ్ము సంపాదించడానికై వారు ప్రస్తుతం తలపెట్టిన వ్యవసాయాదాయాల పన్ను నేకాక, అమ్మకాల పన్నును హెచ్చించవలసి వస్తుందనీ, దానిని మరికొన్ని సరకుల అమ్మకానికికూడా వర్తింపజేయవలసివస్తుందనీ రెవిన్యూ మంత్రి సూచించారట.

మద్రాసు ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం "బాంక్వెటింగ్ హాల్"లో జరిగింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి మద్రాసు హిందూ బహుపత్నీత్వ నిషేధం, విడాకుల బిల్లునుగురించి ప్రజాభిప్రాయం తెలుసుకొ దానికై దానిని ప్రకటించాలని పార్టీనాయకుడు శ్రీ ప్రకాశం పంతులుగారు నిర్ణయించారు.

ఈ బిల్లు ప్రతిపాదనను ఆరునెలలవరకు వాయిదా వేసివుంచాలన్న ప్రతిపాదన వీగిపోయింది.

ఈ సందర్భంలో శ్రీ ఎస్. అన్నామలై పిళ్లెగారు ప్రసంగిస్తూ, హిందూసంఘంలో తీవ్రమైన అనేక సంస్కరణలను కాంగ్రెస్ తలపెడుతున్నదనీ అట్టి చర్యవలన కాంగ్రెస్ ప్రజాభిమానాన్ని కోల్పోతుందనీ అన్నారు. అయన ఇంకా ఇలా అన్నారు: ఇంతకుముందు జరిగిన సమావేశంలోనే మనం హిందూస్త్రీల ఆస్తిహక్కుల బిల్లును ప్రవేశపెట్టడానికి నిశ్చయించుకున్నాము. ప్రస్తుతం సభవారు హిందూ ధర్మశాస్త్రంప్రకారం ఒక పురుషుడు వివాహమాడే స్త్రీల సంఖ్యను పరిమితం చేయడానికి ఒక బిల్లునుగురించి ఆలోచిస్తున్నారు. ఇలాటి సంఘ సంస్కరణవిషయంలో పార్టీ సభ్యులు త్వరపడకూడదనే నా హెచ్చరిక." మరి కొందరు సభ్యులుకూడా సాంఘిక శాసనాలను ప్రవేశపెట్టడంవిషయంలో పార్టీ త్వరపడకూడదనే అభిప్రాయం వెల్లడించారట.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు చర్చలకు జవాబిస్తూ, హిందూసంఘంలో తీవ్రమైన సంస్కరణలు ప్రవేశపెట్టేఉద్దేశంతోనే తాము ఈ బిల్లును తలపెట్టినట్లు తెలిపినారు.

అట్టి బిల్లును ప్రవేశపెట్టడానికి ఇది అనువైన సమయమేనని ఆయన అన్నారు. ఈ సమస్యను గురించి చర్చించడానికై కేంద్ర ప్రభుత్వంవారు శ్రీ బి. ఎన్. రావుగారి అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించి వున్నారనీ, హిందూ ధర్మశాస్త్రంప్రకారం వివాహపద్ధతులలో సంస్కరణలకై బొంబాయి ప్రభుత్వంవారు బిల్లులను ప్రవేశపెట్టారనీ శ్రీ కాళేశ్వరరావుగారు సూచించారు.

ఈ బిల్లు ప్రతిపాదనను ఆరునెలల వరకు వాయిదా వేసివుంచాలన్న తీర్మానం పార్టీ సమావేశంలో వీగిపోయినమీదట, ఈ బిల్లును ప్రకటించాలని సభవారు ఒక తీర్మానం చేశారట.

అదనపు పన్నులు

శ్రీ కె. ఆర్. కరంత్‌గారు (రెవిన్యూ మంత్రి) వ్యవసాయాదాయాల పన్నుబిల్లుఉద్దేశాలనుగురించి స్పష్టపరుస్తూ, ఇలా అన్నట్లు తెలుస్తున్నది: మద్యనిషేధంవంటి అధికవ్యయంతో కూడుకున్న కార్యక్రమాలను కొనసాగించవలసిందని పార్టీవారు మంత్రివర్గాన్ని కోరివున్నారు మద్యనిషేధానికై ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో మూడవ వంతును వ్యయపరచవలసి వుంటుంది.

"వచ్చేసంవత్సరాంతానికి రాష్ట్రంమొత్తానికిమద్యనిషేధాన్ని ప్రవేశపెట్టినట్లు కాగలదు. అప్పటికి ప్రభుత్వ కోశంనుంచి దాదాపు 16 మొదలు 17 కోట్ల రూపాయలు ఖర్చుకాగలవు. ఈ మద్యనిషేధ కార్యక్రమాన్ని మనం ఇలా కాకుండా, అయిదారు సంవత్సరాలలో అమలుజరిపే పక్షంలో మనం అదనంగా పన్నులు విధించవలసిన అవసరంలేకపోయేది. అంతేకాక, రాష్ట్రంలో నిర్బంధ విద్యావిధానాన్ని ప్రభుత్వంవారు ప్రవేశపెట్ట దలచినారు. ఇట్టి ప్రజాక్షేమకరమైన విధానానికి కూడా అధిక ధనవ్యయం అవసరమౌతుంది.

"ప్రభుత్వంవారు ఇట్టి కార్యక్రమాలను తలపెట్టి వున్నందున, వారు అదనపు పన్నులు లభించే మార్గాలను అన్వేషించవలసి వచ్చింది. ఇందునిమిత్తమే ప్రభుత్వంవారు రు. 5000 లకు మించిన వ్యవసాయాదాయాలపై పన్ను విధించ దలచినారు. ప్రభుత్వంవారు ఇంకా అనేక ఆదాయ మార్గాలనుగురించి ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో వారు అమ్మకాలపన్నును హెచ్చించదలచినారు. ఇదివరకు అమ్మకపుపన్ను విధింపు సందర్భంలో మినహాయింపుల కొన్ని వస్తువులపై ఈ పన్నును విధింపదలచినారు. ఇది వరలో వ్యవసాయదారుడు ప్రథమ పర్యాయం అమ్మే వ్యవసాయ ఫలసాయాలపై పన్ను వుండేదికాదు. ఇప్పుడు బహుశా వాటిమీదకూడా అమ్మకాలపన్నును విధించవలసి వుంటుంది.

తరవాత రెవిన్యూమంత్రి ఇంకా ఇలా అన్నారట: ఈ వ్యవసాయాదాయాల పన్ను బిల్లును గురించి పార్టీసభ్యులు ప్రస్తుతం విపులంగా చర్చించ వలసినవసరంలేదు. ఎందుకంటే, ఆ బిల్లును సెలెక్టు కమిటీకి పంపినన్నారు. దాని వివరాలను గురించి అప్పుడు ఆలోచించుకోవచ్చు. ఆ బిల్లును అమలుజరిపేముందు అనేక విషయాలనుగురించి చర్చించుకోవలసి వుంటుంది. ఉదాహరణకు అవిభక్త కుటుంబాలలో వున్నవారి భూములపై వచ్చే ఆదాయంపై పన్నువిధించే సమస్య సందర్భంలో చాలా జాగ్రత్తగా వుండాలి. ఇట్టి విషయాలనుగురించి సెలెక్ట్ కమిటీలో ఆలోచించుకోవచ్చు. కాబట్టి ఈసందర్భంలో మంత్రుల ప్రతిపాదనను పార్టీసభ్యులు బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు కొత్తపన్నుల విధింపు ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, ప్రభుత్వంవారు అమలుజరిపే వివిధ కార్యక్రమాలకు ఎంత ధనవ్యయం జరుగుతుందో నిర్ణయించుకోకుండా అదనపు పన్నులు విధించడం సమంజసం కావన్నారట ప్రభుత్వంవారు ఆదాయానికై ఇలా చిన్న చిన్న పన్నులు అనేకం ప్రవేశపెట్టడంకన్న, హెచ్చుఆదాయం లభించే పన్నులను కొన్నిటిని ప్రవేశపెట్టడమే మంచిదని సూచించారు.

మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలుజరపడానికి అదనపుపన్నుల విధింపు అనవసరమనీ, ఈ సంవత్సరంలోనే అదనపుపన్నులు ఆవసరంలేకుండా మద్యనిషేధాన్ని రాష్ట్రం మొత్తానికి వర్తింపజేయడం సాధ్యపడగలదని నిరూపిస్తానని శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు అన్నారట. ప్రభుత్వంవారువివిధ కార్యక్రమాలను అమలుజరపకుండానే, వాటిని అమలుపరచడానికి కావలసిన ఆదాయానికై కొత్తపన్నులు విధించేవిధానం చాలా అపసవ్యంగా వుందని శ్రీ వరదాచారిగారు అన్నారట.

"వ్యవసాయాదాయాలపన్ను బిల్లు విషయమై ఇప్పుడు త్వరపడ నవసరంలేదు. మొదటిపంటలు సిద్ధమైన మీదనే ఈ పన్నును విధించవలసి వుంటుంది. అనగా, ఆగస్టునెలలో ఈ పని జరగవలసి వుంటుంది. అందువలన ఈ బిల్లు ప్రతిపాదనను వాయిదా వేయా" అని శ్రీ వరదాచారిగారు సూచించారట.

శ్రీ ఎ. వైద్యనాథ అయ్యర్‌గారు శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు వెల్లడించిన అభిప్రాయాలను బలపరుస్తూ ఇలా అన్నారట:— ఈరాష్ట్రప్రజలకు వ్యవసాయమే ప్రధానమైన పరిశ్రమ కాబట్టి, దానిని ప్రభుత్వం ప్రోత్సహించాలి. భూమి పన్ను విధానంలో హెచ్చుతగ్గులు లేకుండా చేయడానికై దానిని సంపూర్ణంగా సంస్కరించవలసివున్నది. ఇట్టి పరిస్థితిలో వ్యవసాయాదాయాలపై పన్ను విధింపు సబబుకాదు. మరొకవిషయం. ఈ వ్యవసాయదారులు అనేకమంది చదువురానివారు. కాబట్టి, వారందరూ సరియైన పద్దులు వేసివుంచుతారని మనం అనుకోలేము. వ్యవసాయాదాయంకూడా ప్రతిసంవత్సరం మారుతుంటుందేగాని, ఒక్కవిధంగావుండదు. ఈ వ్యవసాయాదాయాల పన్ను ప్రయత్నాలు ప్రారంభించింది అయ్యరు ల ప్రభుత్వం కాబట్టి, ఈ బిల్లును మనం పూర్తిగా వదలివేయడమే ఉత్తమం."

జంగాళాలుంపల వరుగులు మొదలైనవి తెప్పించడంవిషయమై ప్రభుత్వం అనవసరంగా ధనవ్యయం చేయకూడదని శ్రీ వైద్యనాథయ్యర్ విజ్ఞప్తి చేశారట.

శ్రీ పి. ఎస్. వేలుస్వామిగారు కూడా వ్యవసాయాదాయాల పన్నుబిల్లు ప్రతిపాదనకు వ్యతిరేకంగా ప్రసంగిస్తూ ఇలా అన్నారట: "ప్రస్తుతం ధరలు పెరిగినందున, కలిగే సదుపాయం రైతులకేమీలేదు ఎందుకంటే, వారు సంపాదించగలిగిన కొద్దిపాటి సొమ్మును మద్యపానం నిమిత్తం వ్యయపరుస్తున్నారు అందువలన మొదటరాష్ట్రం మొత్తానికి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టిన మీదనే వ్యవసాయాదాయాలపై పన్నునుగురించి మనం తలపెట్టవచ్చు."

వ్యవసాయాదాయాల పన్నునుగురించి చర్చ పూర్తికానిదే పార్టీసభ ఫిబ్రవరి 9వ తేదీ ఆదివారం పగలు 9 గంటలకు వాయిదాపడింది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు

మద్రాసు అసెంబ్లీలో స్పీకర్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 8—

మద్రాసు అసెంబ్లీ స్పీకర్ ఈసారి పబ్లిక్ అకౌంట్సు కమిటీకి ఈ క్రింది సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

మిస్టర్ డబ్ల్యు. జె. ఫెర్‌నాండిజ్, ఎస్. ఎస్. వరదాచారి, సేతిసాహెబ్ ఎస్. హెచ్. హుస్సేన్, కె. రాఘవన్, ఎన్. ఎం. ఆర్. సుబ్బరామన్, కె. ఎ. నాచియప్పగౌండర్, మాగంటి బాపినీడు, పి. వి. అనంతాచార్‌గార్లు.

హౌస్ కమిటీ సభ్యులు

ఈ సారి సమావేశంలో హౌస్ కమిటీలో ఈ క్రింది సభ్యు లుంటారని స్పీకర్ ప్రకటించారు: జనాబ్ మహమద్ రఫియుద్దీన్ అన్సారీ, మహమద్ రజాఖాన్, శ్రీ కె. వరదాచారి, శ్రీమతి కె. లక్ష్మీ అమ్మాళ్, శ్రీ ఆర్. ఎస్. మాణిక్యం, ఎస్. గోవిందరాజులు నాయకర్, ఎ. జె. థామ్సన్, డబ్ల్యు. జె. ఫెర్‌నాండిజ్.

కాకినాడ, ఫిబ్రవరి 3—

ఇటీవల, దొంగమార్కెట్టులో అమ్మడానికి అమలాపురం నుంచి పడవలో తీసుకుపోతున్న 42 కొబ్బెరనూనె డబ్బాలను అసిస్టెంటు తహశీలుదారు పట్టుకున్నారు. శ్రీ జి. లక్ష్మయ్యగారి వద్ద 7 కొబ్బెరనూనె డబ్బాలు, 4 బాకిరి పోగా జప్తాలు పట్టుకోబడినవి.

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 7—

	రు. అ. పై.
సవరం దిల్లరధర	68 14-0
పాట్లా బంగారం	107. 8.0
మూసా బంగారం	106. 8.0
వెండి పందతులాలు	159. 0.0
వెండి తులం	1.10.0

పంచదార

8½ మణుగు "బోహట్"	రూ 58.11.6
9 మణుగు "శగోరి"	రూ 64. 9.0

వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెసిస్ వరకు కొత్తది

ఎక్స్‌పిల్లర్ ధర కంట్రోలు ధర	80.10.0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202. 0.0

కొబ్బరినూనె

కాడవ	295.0.0

ఆముదం

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 8—

నేటి ఓపెనింగు	32 50
నేటి క్లోజింగు	32 51

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ తదియ
శనివారం ఫిబ్రవరి 8-వ తేదీ
తదియ సా. 4-45 గంటలవరకు
పుబ్బ నక్షత్రం ఉ॥ 7.41 గంటలవరకు
వర్జ్యం: ప 2.48 నుంచి 4.23 గం॥వరకు

రైల్వే ఫెడరేషన్ నుంచి సౌత్‌ఇండియా రైల్వే యూనియన్ తొలగింపు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 5—

అఖిలభారత రైల్వేపనివారి ఫెడరేషన్ నుంచి సౌత్ ఇండియా రైల్వే యూనియన్‌ను, మిస్టర్ మీర్జా ఇబ్రహీంను వెళ్లగొట్టడాన్ని గురించి ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం నేడు దివాన్ హాల్‌లో జరిగినప్పుడు సభలో వివాదం బయలుదేరింది. ఈ వివాదం సంఘర్షణగా పరిణమిల్లింది. అప్పుడు ఫెడరేషన్ ఉపాధ్యక్షులలో ఒకడగు మిస్టర్ ఎం. ఎ. ఖాన్‌ను సభ్యులు కొట్టి తీవ్రంగా గాయపరిచారు అయనను ఇర్విన్ ఆసుపత్రిలో చేర్చారు.

సౌత్ ఇండియా రైల్వేసమ్మె కమ్యూనిస్టుపార్టీ ప్రోత్సాహంపై జరిగిందనీ, కార్మికులు అట్టి సమ్మెలలో పాల్గొనడంమూలంగా కార్మికోద్యమం దుర్బలమౌతుందని ఫెడరేషన్‌వారు అభిప్రాయపడి, ఈ కారణంమీద సౌత్ ఇండియా రైల్వే యూనియన్‌ను ఫెడరేషన్‌నుంచి తొలగిస్తున్నట్లు ఒక తీర్మానంచేశారు.

ఫెడరేషన్‌లో చేరిన కొన్నియూనియనులను గురించి నిందాపూర్వకంగా ప్రచారం చేస్తున్న కారణాన మిస్టర్ మీర్జా ఇబ్రహీంను తొలగించారట.

కాంగ్రెసు సేవాసమితి నిర్మాణ కార్యక్రమ కేంద్రం

బెజవాడ, ఫిబ్రవరి 3—

నేటి ఉదయం 9 గంటలకు సత్యనారాయణపురంలో మునిసిపల్ చిత్తరంజన లైబ్రరీకి ఎదురుగావున్న శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిగారి స్థలంలో ఇదివరకు ఏర్పరుపబడిన నిర్మాణ కార్యక్రమ కేంద్రం కాంగ్రెసు సేవాసమితి యాజమాన్యాన పునరుద్ధరింపబడి, ప్రతిష్ఠాపన మహోత్సవం జరుపబడింది. పలువురు కాంగ్రెసు సేవకులు, అభిమానులు ఇందులో పాల్గొన్నారు

మదనపల్లిలో ప్లేగు పరిస్థితి

మదనపల్లి, ఫిబ్రవరి 1—

మదనపల్లిలో ప్లేగు పరిస్థితినిగురించి విచారించడానికి ఈ నెల 1వ తేదీని శ్రీ యం. వి. పాపన్న గుప్తగారి అధ్యక్షతను ఒక పౌరసభ జరిగింది. ప్లేగు వ్యాధిగ్రస్తుల చికిత్సకై ప్రత్యేకంగా ఆసుపత్రి స్థాపించాలనీ, ఊరు ఖాళీ చేసే ఆలోచనను అధికారులు మానివేయాలనీ విద్యాసంస్థలు మొదలైనవి కొంతకాలంపాటు మూసివేయబడాలనీ కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

ఇంతవరకు డిసెంబరు 15 నుంచీ ప్లేగు వ్యాధి 70 మందికిపైగా సోకి 19 మంది మరణించారు సగటున రోజుకు ఇద్దరు ముగ్గురికి తగులుతూనే వుంది. ప్లేగు వ్యాప్తిలో వసతులు చాల తక్కువ. ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసికోవాలని ప్రజలు కోరుతున్నారు

ఉత్తరవిశాఖ జిల్లా ఇరిగేషన్ సభ

[illegible], ఫిబ్రవరి 3—

నిన్న సాయంత్రం జిల్లా ఇరిగేషన్ కమిటీ వారి యాజమాన్యాన యిక్కడ జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించిన శ్రీ శివల సుబ్బారావుగారు ఇనాందార్లకు, రైతులకు రాజీ కుదరని సందర్భంలో, న్యాయస్థానాలకు పోక, ఉభయులు స్థానిక కాంగ్రెసు ప్రజాసేవకులనే మధ్యవర్తులనుగా ఏర్పరచుకొని, పరిష్కార మార్గాలను అన్వేషించాలని చెప్పారు ఈనాందార్లకు చెల్లించవలసిన నగదు శిస్తులను, పంటభాగాలను ... చేయాలని రైతులలో ద్వేషభావాన్ని చేసేవారు కొత్త ఆర్డినెన్సును అమలుపరపడానికి కారకు లవుతారని చెప్పారు.

ఉజ్వలమైన సతీత్వము

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయరోగ నివారిణి

అరుణ ఋతుదోషములను పోగొట్టి, పూర్ణ స్త్రీత్వమును ప్రసాదింపగల స్వయం సంపూర్ణ ఔషధము. అట్టి దానిని విడువక సేవించినట్లయిన మిమ్ము ఆరోగ్యవంతులుగా జేయుటయేగాక, మీ జీవితము పరమానందమయము ఆనందమును తప్పక ఇచ్చును.



ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
టి-నగర్.... మద్రాసు.
EASTERNS 376.

మీ బిడ్డకు మంచి దగ్గు మందు

మీ బిడ్డకు దగ్గువచ్చినా, లేక జలుబుచేసినా, వెన్నుకు, రొమ్ముకు కార్సోట్ వేపర్ రబ్ పూసి రుద్దాలి. అప్పుడు దీనిమూలంగా ఉష్ణత వెంటనే రొమ్ముభారాన్ని పోగొట్టుతుంది. ఔషధతుల్యమైన దీని ఆవిరి ముక్కు, గొంతు వెళ్లి కఫాన్ని కోసివేసి, సులభంగా శ్వాసం రానిస్తుంది. శ్వాసకోశ సంబంధమైన బాధలకు కార్సోట్ వేపర్ రబ్ అత్యుత్తమ నివారణ సాధనం. దగ్గు, జలుబు, గొంతునొప్పి బాధలకు దీనిని వాడండి. ఎల్లచోట్ల లభిస్తుంది. సీసా వెల 9 అణాలు.

కార్సోట్ వేపర్ రబ్



ఏజంటు: పి. టి. ఎస్. వాసన్ 4, బందరువీధి, మద్రాసు.

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

● ఆకలైనపుడు దొరికందినవానిని భుజించి, ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృధాగా డబ్బును వ్యయముచేయు విధముననే కొందరు సరసముగ దొరకునట్టి కృత్రిమపు నెయ్యము లనుకొని ఉపయోగించి కాలక్రమమున ఒళ్లనొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్రలేమి, నరముల బలహీనము తగ్గుట, దృష్టి మాంద్యము మున్నగు వ్యాధులకులోనై, ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు.

● కృత్రిమపు నెయ్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుదాన్ని ప్రజలు గుర్తింపలేదు. ఏలన, ఈ కృత్రిమపునెయ్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయటకు తెలియుటలేదు. కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టర్లు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నెయ్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు. కృత్రిమపునెయ్యాలను కన్నెత్తియైన చూడటం లేదు.

● శ్రీ అంబాళ్ పట్టణపునెయ్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పుండదు నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపగలిగినది. నేడే పరీక్షించి దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ
తపాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

2వ వారము
అద్వితీయముగా నడచుచున్న తమిళ చిత్రము!
T. N. T. వారి
"పంకజవల్లి"
(తమిళం)





6-2-47 మొదలు
రాజమండ్రి - మినర్వా
8-2-47 మొదలు
బెజవాడ - మారుతీ
గుంటూరు - రాధాకృష్ణ
త్వరలో
కాకినాడ - మినర్వా

తారాగణం:
★ రాజకుమారి
★ చిన్నప్ప
★ కుమారి రుక్మిణి

★ ★ చిత్రప్రియా రిలీస్ ★ ★

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY. ఆదివారం * Regd. No. M. 4475.

సంపుటి 8 సంచిక 6
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
9-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806269

చర్చిల్ అదృష్టం పంట

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

తాను రచించిన ద్వితీయ ప్రపంచ సంగ్రామ చరిత్రను పత్రికలలో వరుసగా ప్రకటించుకోడానికై 'టైమ్స్', 'లైఫ్', 'ఫార్ట్యూన్' మొదలగు పత్రికల అధిపతి మిస్టర్ హెన్రీ లూస్‌కు 40 లక్షల రూపాయల కివ్వడానికి నేడు మిస్టర్ చర్చిల్ ఆమోదిస్తూ కంట్రాక్టుపై సంతకం చేశాడు. ఈ బేరం చాలారోజులు సాగింది.

చైనా యుద్ధం

కమ్యూనిస్టు కేంద్రస్థానంపై 2 లక్షల ప్రభుత్వసైనికుల ముట్టడి

నాన్‌కింగ్, ఫిబ్రవరి 7—

చైనీస్ ప్రభుత్వసైన్యాలు కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయమైన లిన్‌యీకి తొమ్మిదిమైళ్ళ సమీపంగా వచ్చాయి.

చైనీస్ ప్రభుత్వ యుద్ధతంత్ర కార్యాలయ ప్రధాని జనరల్ చెన్ చెంగ్ నాయకత్వాన 2,00,000 సైనికులు మూడుదిశలనుంచి లిన్‌యీపై ముట్టడి జరుపుతున్నారు.

"మరకదుళ్ల విషయంలో మద్రాసు ప్రభుత్వ వైఖరి శుద్ధతప్పు"

ముస్లింలీగ్ ఆడిందే ఆటగా కొనసాగవలసిందేనా?

ప్రజాపరిషత్తుపట్ల లీగ్ వైఖరిని, ఢిల్లీ అసెంబ్లీలో [illegible]వి చర్యలను స్పష్టీకరించవలెనని వైస్రాయిపేర తొమ్మిదిమంది తాత్కాలిక ప్రభుత్వ సభ్యుల లేఖ

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7—

[illegible]లో ముస్లిం లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానంవల్ల ఏర్పడిన పరి[illegible]ని వైస్రాయి, బ్రిటిష్ ప్రభుత్వం విశదీకరించాలని కోరుతూ, [తాత్కా]లిక ప్రభుత్వంలోని తొమ్మిదిమంది సభ్యులు సంతకాలుచేసి [illegible] లేఖను లార్డ్ వేవెల్‌కు పంపినారని తెలుస్తున్నది.

ఈ లేఖ తనకు చేరినట్లు వ్రాస్తూ, దానిని బ్రిటిష్ ప్రభుత్వానికి తాను పంపించినట్లు వైస్రాయి లార్డ్ వేవెల్ సమాధాన మిచ్చినాడని కూడా [తెలు]స్తున్నది.

[వై]స్రాయి వేవెల్‌కు పంపబడిన [illegible] పండిట్ నెహ్రూ, సర్దార్ [illegible], మౌలానా ఆజాద్, డాక్టర్ [రాజేం]ద్ర ప్రసాద్, సి. రాజగోపాలా[చారి, జ]గజీవన్‌రామ్, సర్దార్ బలదేవ [illegible], సి. హెచ్. భాభా, డాక్టర్ జాన్ [మ]త్తయి సంతకాలు పెట్టారు.

[illegible] సభ్యులు వైస్రాయికి [illegible] ఈ క్రింది రెండు ముఖ్యమైన [illegible] తెలుసుకోగలవని అభిజ్ఞవర్గాలు [illegible]

[illegible] అసెంబ్లీ ముస్లిం లీగ్‌పార్టీ నాయకులు [illegible] వ్యవహరిస్తుంటే, లీగ్‌పార్టీ [illegible] ప్రతిపక్షంగా సంచరించడం ఒకటి.

[అ]మాత్య ప్రణాళికపై అంతను విధిస్తూ లోగడ [illegible] ముస్లిం లీగ్ కౌన్సిల్ చేసిన తీర్మా[నాన్ని] ఉపసంహరించుకొనడం అనవసరమని [illegible] కరాచీలో ముస్లిం లీగ్ కార్యవర్గం తీర్మా[నిం]చడంచేత, తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లిం [లీగ్] ప్రతినిధులు వుండదగునా అనేది రెండవ సమస్య.

ఈ రెండు సమస్యలపైన త్వరలోనే ఒక [illegible] వైస్రాయి, బ్రిటిష్ ప్రభుత్వం [illegible]ప్రాయాలను ప్రకటించవలసినదని జరిగి[illegible] ఈ లేఖపై సంతకాలు చేసినవారు కోరా[రని] తెలిసింది.

తాత్కాలిక ప్రభుత్వంలోని తమ ప్రతినిధుల ఆమోదం, సలహాలు లేకుండానే ఢిల్లీ అసెంబ్లీలో [illegible] ముస్లిం లీగ్ సభ్యులు ప్రతిపక్షంగా వ్యవహరింపజాలరని రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

ఈ సందర్భంలో నాకు అతిముఖ్యమైన ఇంకొక విషయంకూడా తెలిసింది; గత డిసెంబరు నెలలో పండిట్ నెహ్రూ లండన్ వెళ్లినప్పుడు, అమాత్య ప్రణాళికను ఆమోదించకుండానే ముస్లిం లీగ్ ప్రతినిధులు తాత్కాలిక ప్రభుత్వంలో చేరిపోవడానికి [illegible] వలదని పండిట్‌జీ సర్ స్టాఫర్డ్ క్రిప్స్ వినతిచేశారట.

సెక్షన్‌లలో ఓటింగ్ విధానంగురించి ముస్లిం లీగ్ అభిలషిస్తున్న ప్రకారమే నిర్ణయింపబడినప్పటికీకూడా తన తీర్మానాన్ని ఉపసంహరించుకొని ప్రజాపరిషత్తులో చేరడానికి ముస్లిం లీగ్ ప్రయత్నించకపోతే, దాని ప్రతినిధులు తాత్కాలిక ప్రభుత్వంనుంచి తప్పుక వైదొలగగలరనికూడా ఈ సందర్భంలో పండిట్‌జీకి హామీ యివ్వబడిందట.

తాత్కాలిక ప్రభుత్వంలో వుండగా, ముస్లిం లీగ్ ప్రతిపక్షంగా వ్యవహరించడం సమంజసమైనదేమో తెలుసుకోవడం పండిట్ నెహ్రూ ప్రభృతుల అభిమతమని తెలుస్తున్నది.

లీగ్ ప్రత్యక్ష ప్రతిఘటన

ముస్లిం లీగ్ కరాచీ తీర్మానంవల్ల మరొక సమస్యకూడా ఉత్పన్నమైనది:

ఇందుమూలంగా నిష్కర్షగా తాను అమాత్య ప్రణాళికను నిరాకరిస్తున్నానని ముస్లింలీగ్ వివరించింది. [illegible] లేకుండానే చేసిందికూడా, పైగా ఈతీర్మానంద్వారా లోగడ బొంబాయిలో ముస్లిం లీగ్ కౌన్సిల్ చేసిన తీర్మానం యథాతథంగా వుండగలదనికూడా స్పష్టంచేసింది, బొంబాయి తీర్మానంలో ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని సాగించడానికి లీగ్ కౌన్సిల్ నిర్ణయించి వుండడంచేత, ముస్లిం లీగ్ కరాచీ తీర్మానాన్నిగురించి బ్రిటిష్ ప్రభుత్వం ఏమనుకుంటున్నదో తెలుసుకోవాలని పండిట్ నెహ్రూ, ఆయన సహచరులూ వాంఛిస్తున్నారనీ, ఒక ప్రక్కన ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ నిర్వహణకు నిర్ణయించినప్పటికీ, ఆ రాజకీయ పక్ష ప్రతినిధులు ప్రభుత్వంలో వుండవచ్చునో లేదో తెలుసుకోవాలని వా రభిలషిస్తున్నారని వినికిడి.

అందుచేత అత్యంత, కఠోర నిర్ణయాలతో, దానివల్ల అనేక పరిస్థితులు ఏర్పడ్డానికి అవకాశాలతో కరాచీలో ముస్లిం లీగ్ చేసిన సుదీర్ఘ తీర్మానాన్ని పూర్తిగా ఎవరైనా పరిశీలించినపుడు, అది అమాత్య ప్రణాళికను ఆమోదించినదా, లేదా అన్నది చాలా చిన్నప సమస్యగా గోచరించగలదని, దానివెనుక దాగివున్న విషయాలు అతి ముఖ్యమైనవని అభిజ్ఞులు అంటున్నారు.

ఈ విషయంకూడా వైస్రాయికి పంపబడిన లేఖలో ఉదహరించబడిందట.

కాగా, ప్రస్తుతం ఈ లేఖలో ఉదహరించబడిన రెండు సమస్యలు ప్రాతిపదికలకే సంబంధించినవని, ఇంతదనుక పత్రికలో వివరింపబడినదానికంటెకూడా అత్యంత ముఖ్యమైనవని గ్రహించవలసి వుంటుంది.

నేడు జరిగిన తాత్కాలిక ప్రభుత్వ సభ్యుల సమావేశానికి వైస్రాయి వేవెల్ అధ్యక్షత వహించాడు.

సోమవారంనాటికే బ్రిటిష్ ప్రభుత్వం సమాధానం

వైస్రాయికి పంపిన సమాధానంలో ఇది నిశ్చితంగా ఒక తేదీ నిర్ణయింపబడక పోయినప్పటికీ, సోమవారంనాటికల్లా వైస్రాయి వేవెల్‌కు తాత్కాలిక ప్రభుత్వసభ్యులు పంపిన లేఖకు బ్రిటిష్ ప్రభుత్వ సమాధానం అందవచ్చు నని రాజకీయ వేత్తల అభిప్రాయం.

వైస్రాయికి పంపబడిన లేఖలో ఈ రెండు సమస్యలను పేర్కొనడంలో తాత్కాలిక ప్రభుత్వం సమష్టి బాధ్యతపై బ్రిటిష్ ప్రభుత్వాభిప్రాయాన్ని స్పష్టంగా తెలుసుకొనడమే ప్రధానాశయమట.

"వైస్రాయి కార్యవర్గం" అనే పేరు తీసివేసి "మంత్రివర్గం" అనే పేరు పెట్టినందుచేత, దానికేమైనా ప్రాధాన్యం వున్నదా. లేక ఏమీ లేనే లేదా అనే సమస్య ఉత్పన్నమైనదని రాజకీయవేత్తల అభిప్రాయం.

అసెంబ్లీనిగాని, దేశాన్నిగాని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు, తాత్కాలిక ప్రభుత్వం సమష్టి బాధ్యతతో వ్యవహరించాలని వైస్రాయిగాని బ్రిటిష్ ప్రభుత్వంగాని అభిప్రాయపడితే [illegible] తన ప్రతినిధుల [illegible]

"న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్" హెచ్చరిక

తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్ ప్రతినిధులను ఉద్వాసన చెప్పాలని

లండన్, ఫిబ్రవరి 7—

"సవాల్‌చేస్తూ కరాచీలో ముస్లిం లీగ్ కార్యవర్గం చేసిన తీర్మానానికి బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా సూటిగా సమాధాన మివ్వడం అత్యవసరం" అంటూ [illegible] పత్రిక "న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్" ఈ వారం సంచికలో సంపాదకీయం వ్రాసింది.

[illegible]

[illegible] లిక ప్రభుత్వంనుంచి తప్పుకోమని చెప్పడం అనివార్యం.

"కొన్ని నెలల్లో ఏదో ఒక గడువును నిర్ణయించి, ఆ గడువునాటికి ఇండియానుంచి బ్రిటిష్ [illegible]"

ఢిల్లీ అసెంబ్లీలో పారిశ్రామికశాఖా సభ్యుడు శ్రీమాన్ రాజగోపాలాచారిగారి ఉద్ఘాటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు మద్రాసుప్రభుత్వ టెక్స్‌టైల్ విధానాన్నిగురించి ప్రశ్నోత్తరాలు జరిగినసందర్భంలో ఆచార్య రంగాగారు అడిగిన ప్రశ్నకు భారతప్రభుత్వ పారిశ్రామిక శాఖ సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారు జవాబిస్తూ "మరకదుళ్ల విషయంలో మద్రాసు ప్రభుత్వ వైఖరి శుద్ధ తప్పు" అన్నారు.

ఢిల్లీ అసెంబ్లీలో నేడు మద్రాసు ప్రభుత్వ టెక్స్‌టైల్ విధానాన్నిగురించి ప్రశ్నోత్తరాలు సాగినవి.

సేఠ్ గోవిందదాస్:—"మరకదుళ్ళను, మగ్గాలను దిగుమతి చేసుకోడానికి మద్రాసులో వివిధ నూలుబట్టల ఉత్పత్తిదారులకు ఇచ్చిన లైసెన్సులను రద్దుచేయాలని మద్రాసు ప్రభుత్వం సిఫారసు చేసినా, ప్రభుత్వం ఆ విధంగా చేయదంటేదని కొన్ని వార్తాపత్రికలు ప్రకటించినవార్త యథార్థమేనా?"

శ్రీ సి. రాజగోపాలాచారిగారు (పారిశ్రామిక శాఖ సభ్యుడు):— అవార్త నిజమే.

ప్రశ్న:— ఈ పరిస్థితిలో మద్రాసు రాష్ట్రానికి యుద్ధానంతర కాలంలో బట్టల పరిశ్రమాభివృద్ధి సందర్భంలో కేటాయించబడిన మరకదుళ్ళ, మగ్గాల కోటాను, మొదట అనుకున్నప్రకారం ఆరాష్ట్రమే ఉపయోగించుకుంటుందా?

జవాబు:— "అలాగే జరుగుతుం దనుకుంటాను."

ఆచార్య రంగా:— "మిల్లు యజమానుల [illegible] న్యాయసమ్మతమైనవి కావనీ, ఈ రాష్ట్ర ప్రభుత్వ నిశ్చయంకూడా న్యాయసమ్మతమైనది కాదనీ మద్రాసు ప్రధాని సవాలుచేస్తూ ఒక ప్రకటన చేసిన సంగతి భారత ప్రభుత్వంవారికి తెలుసునా?

జవాబు:— అట్టి ప్రకటన మాకు అధికారికంగా చేరలేదు. అట్టి ప్రకటనను వార్తా పత్రికలు ప్రకటించి వుండవచ్చు. మద్రాసు ప్రధాని వాదాన్ని భారత ప్రభుత్వం ఆమోదించజాల దనుకుంటాను.

ఆచార్యరంగా:— అయితే, మద్రాసు ప్రభుత్వంవారు, భారత ప్రభుత్వంవారు ఈ వివాద పరిష్కారానికై ఫెడరల్ కోర్టువరకు వెళ్లవలసిందేనా?

జవాబు:— అంతే, ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వ వైఖరి శుద్ధతప్పు.

శ్రీప్రకాశ్‌గారు:— ఒకవేళ మద్రాసుప్రభుత్వం ప్రతిఘటించే పక్షంలో, మద్రాసులో ఈ బట్టల మిల్లులు వున్న ప్రాంతాలను మీరు కేంద్రప్రభుత్వ పరిపాలన క్రిందవుండే ప్రాంతాలుగా ప్రకటిస్తారా? (నవ్వు.)

శ్రీ రాజగోపాలాచారిగారు:— అది సాధ్యపడదు. కాని, ఈ విషయంలో పెద్దయుద్ధం ఏదీ జరగ దనుకుంటాను, (నవ్వు.)

[illegible], ఫిబ్రవరి 8—

[illegible] జరిగేచోట్ల సాముదాయక జరిమానాలు విధింపబడునని, ఆ ఉత్తరువు జరిగిన మూడు రోజులలో అవి వసూలు చేయబడునని ప్రభుత్వ ప్రచురణ శాఖ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

యూరప్ రాజ్యాలతో సంధి ఒడంబడికలు

భారత ప్రభుత్వపక్షాన సంతకంచేయ సర్ శామ్యూల్ రంగనాధన్‌కు అధికారం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 8—

ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఫిన్లాండు దేశాలతో సంధిఒడంబడికలమీద భారత ప్రభుత్వం పక్షాన పారిస్ శాంతిమహాసభకు భారత ప్రాతినిధ్య నాయకుడుగాపోయిన సర్ సామ్యూల్ రంగనాధన్ పారిస్‌లో ఫిబ్రవరి 10 వ తేదీని సంతకాలు చేస్తాడని నేటొక ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

ఆరోజునే పారిస్ శాంతి మహాసభలో పాల్గొన్న అమెరికా, బ్రిటన్, సోవియట్ రష్యా యితర మిత్రరాజ్యాల ప్రతినిధులుకూడా ఆ సంధి ఒడంబడికలమీద సంతకాలు చేస్తారు.

సంతకాలు జరిగినా ప్రతిరాజ్యము యీ సంధి ఒడంబడికలను పర్యాయతీ ధృవపరుపవలసి ఉంటుంది.

"వియత్‌నామ్ అజేయం"

ఫ్రెంచి ప్రభుత్వం దాన్ని ఎన్నటికీ అణచలేదని ఇండో-చైనా ప్రతినిధి ఉద్ఘాటన

లండన్, ఫిబ్రవరి 8—

"ఇండో-చైనాలో వియత్‌నామ్ ప్రతిఘటనను ఫ్రాన్సు ఎన్నటికీ అణచలేదు. ఫ్రాన్సు తన దమననీతికి స్వస్తి చెప్పకొని, ప్రజాభిప్రాయానికి వాస్తవంగా ప్రాతినిధ్యం వహిస్తున్న వియత్‌నామ్ జాతీయ వాదులతో తిరిగి సంభాషణలు జరపాలి" అని లండన్‌లోని వియత్‌నామ్ అధికార ప్రతినిధి డాంగ్ ఛాన్ లూ ప్రకటించాడు.

వియత్‌నామ్ అధికార ప్రతినిధి ఇంకా యిలా అన్నాడు:

"ఏప్రిల్‌నెలలో ఫ్రెంచివారితో జరిగిన మిలిటరీ ఒడంబడికప్రకారం వియత్‌నామ్ భూభాగంలో వారు 15000 మంది సైనికులను వుంచుకోగలరు. కాని, అత్యల్ప కారణాన్ని పురస్కరించుకొని తమ సైన్యాలను మరింతగా బలపరచుకొంటూ ఒడంబడికను అతిక్రమించారు."

ఇతడు సోషలిస్టుల సమావేశంలో [illegible] ఉపన్యసించాడు. ఉపన్యాసం ముగిస్తూ యిలా అన్నాడు:

ఆర్థిక దుస్థితిలోవుంది. చిరకాలంగా శాంతిలేని దేశాన్ని అణచడం అంతకష్టమైన పనికాదు.

ఫ్రెంచివారితో జరిగిన ఒడంబడిక ప్రకారం స్వతంత్ర కొచిన్-చైనా రిపబ్లిక్‌ను ముందుగా స్థాపించి, ఆ పిమ్మట రెఫరెండమ్ తీసుకోవాలి అలాగ చెయ్యక, ఫ్రెంచివారు ఒడంబడికను దారుణంగా అతిక్రమించారు.

వియత్‌నామ్ ప్రజలు స్వాతంత్ర్య సాధనశక్తి సర్వసంసిద్ధు లయారన్న విషయాన్ని ఫ్రెంచివారు గమనించడంలేదు.

ప్రస్తుతం వియత్‌నామ్ ప్రజలు స్వాతంత్ర్య సాధనాయత్నంలో జీవన్మరణాల మధ్యవున్నారు. అందుచేత పార్టీ రాజకీయ విభేదాలు విస్మరించి వియత్‌నామ్ ప్రజలందరు ఐకమత్యంగా వుంటగలరు."

సైగాన్‌కు ఫ్రెంచి సైన్యాల ఆగమనం

హనోయ్, ఫిబ్రవరి 7—

నేడు అదనపు ఫ్రెంచి సైన్యాలు సైగాన్ చేరి, నగరవీధులవెంట వెళ్తుండగా ప్రజలు వీధులలో బారులుగానిలబడి తిలకించారు.

ఇండో చైనాలో ఫ్రెంచి సైనిక నష్టాలు

హనోయ్, ఫిబ్రవరి 7—

నేడు ఫ్రెంచి హైకమాండ్ ఒక ప్రత్యేకప్రకటనలో యీ విధంగా ప్రకటించింది:

"వియత్‌నామ్ జాతీయవాదులతో గత డిసెంబరులో పోరాటం ప్రారంభమైనప్పటినుంచిన్నీ ఫ్రెంచిసైనికులు మరణించినవారు, గాయపడ్డవారు కలిసి 1,855 మంది.

"వియత్‌నామ్ సైనికుల కాల్పులవల్ల అనేక ఫ్రెంచి విమానాలకు తూట్లుపడ్డాయి. విమానాశ్రయాలలో దిగుతుండగా ప్రమాదాలు సంభవించడంచేత రెండువిమానాలు నష్టమైనాయి.

ఫ్రెంచి సైనికస్థానంపై వియత్‌నామ్ ముట్టడి

పారిస్, ఫిబ్రవరి 8—

నేడు హానోయ్‌నుంచి వచ్చిన ఒక వార్త యీ క్రిందివిధంగా తెల్పుతున్నది.

"టోంకింగ్ రాష్ట్రంలోని హానోయ్‌కి 18 మైళ్ల దూరంలోగల [illegible] సమీపంగా గురువారం రాత్రి వియత్‌నామ్ సైనికులు ఫ్రెంచి [illegible]"

డచ్ వారితో ఒడంబడిక కుదరబోదని షారియర్

ఇండొనీసియాపై దొంగ దెబ్బతియ్యడానికి డచ్ సర్వసైన్యాధ్యక్షుని దుష్ట యత్నం

లండన్, ఫిబ్రవరి 7—

"డచ్—ఇండొనీసియన్ ఒడంబడికకు భంగపాటు జరుగుతున్నదని డాక్టరు షారియర్ ప్రకటించాడు" అని లండన్ చేరుతున్న వార్తలు తెల్పుతున్నాయి.

డాక్టర్ షారియర్ యీ క్రిందివిధంగా ప్రకటించాడట:

"డచ్ పార్లమెంటులో డచ్‌మంత్రులు చేసిన ప్రకటనలను, ఉపన్యాసాలనుకూడా ఒడంబడికలో భాగంగా చేర్చడానికి మేము అంగీకరించాలని డచ్ రాయబారవర్గంవారు గట్టిగా కోరుతున్నారు. ఇలాగ చేసినట్లయితే, తొలి ఒడంబడికపాఠాన్ని మార్చడం, కొత్త ఒడంబడికకై కొత్తగా సంభాషణలు జరపడం కాగలదు గనుక, ఇందుకు మేము సమ్మతించలేము.

"ఈ మధ్య డచ్ పార్లమెంటులో కాలనీల మంత్రి ఒడంబడికపై వింతవ్యాఖ్యానం చేశాడు. దానిప్రకారం ఒడంబడికపాఠం స్వరూపమే మారిపోగలదు, ఉదాహరణకు, ఇండొనీసియా డచ్‌సామ్రాజ్యంలోని భాగంగా వుండాలని అతడు వ్యాఖ్యానం చేశాడు.

"ఈ ప్రకటనలను ఒడంబడికలో చేర్చాలని బటేవియాలో వున్న డచ్ రాయబారవర్గంవారు పట్టుబడుతున్నారు ఇండొనీసియన్ ప్రతినిధులు ఇందుకు సమ్మతించరు."

బటేవియాలో సంభాషణలు జరుగుతూవుంటే, ఇండొనీసియాలో డచ్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ స్పోర్, ఇండొనీసియాకు ఇంకా సైన్యాల్ని పంపడానికి హేగ్‌లో యేర్పాటు చేస్తున్నాడని ఇతర వార్తలు తెల్పుతున్నాయి.

(7 వ కాలం తరువాయి)

ఉద్దేశం.

గాంధీజీ:—నేను అతిసామాన్య రైతును. భారతదేశంలో అనేకోట్లమంది ప్రజలలో [illegible] సంస్థానాధిపతు లెవరు కలిసి 640 మంది మాత్రమే. నిజానికి సంస్థానాధిపతులని చెప్పుకొనదగిన అర్హతగలవారు పదిమంది కూడా వుంటా రనుకోలేను. [illegible] ఈ సంస్థానాధిపతులు [illegible] వ్యవహరించవలసిందే. అయితే, ఇది అమాత్యప్రణాళికలో స్పష్టంగా [illegible] [illegible] ప్రణాళికపైనే భారతదేశం [illegible] నేను స్వాతంత్ర్యాన్ని స్వీకరించుటకే [illegible] [illegible] సంస్థానాధిపతులు [illegible] [illegible] స్వాతంత్ర్యాన్ని [illegible] లను ఆపలేరు. అవరోధించజాలరు."

ప్రకాశం మంత్రివర్గం

త్వరలోనే బలాబలాల పరిశీలన సంభవమా?

మద్రాసు, ఫిబ్రవరి 8—

ప్రధాని ప్రకాశంపంతులుగారికి వ్యతిరేకంగా వున్న కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని వర్గాలు తమ తమ బలాలను కేంద్రీకరించుకొంటున్నవి. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ముందురాగల వానికి సూచనలేఅయినపక్షంలో శ్రీప్రకాశం పంతులుగారితో పార్టీనాయకత్వం విషయంలో మరొక పోటీ త్వరలోనే జరుగవచ్చు.

అయితే కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోగల వర్గాలన్నీకలసి ప్రకాశంగారిని ప్రతిఘటించగలవో లేదో భవిష్యత్తే విశదీకరించగలదు. ఏమైనప్పటికీ ఇప్పుడు మరల ప్రకాశం మంత్రివర్గాన్ని ప్రతిఘటిస్తున్న వర్గాలన్నీ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యుల సంతకాలను పూర్తిగా సేకరిస్తున్నవి.

భోపాల్, ఫిబ్రవరి 8—

భోపాల్ సంస్థానంలో రాజ్యాంగ సంస్కరణలను ప్రవేశపెడుతూ నేటొక ప్రకటన చేశారు:

ప్రభుత్వ కార్యనిర్వాహకవర్గంలో యికమీదట అనధికారసభ్యులు అధికసంఖ్యాకులుగా ఉంటారు. ప్రధానిని నలుగురు మంత్రులను నవాబు నియమిస్తారు. ముగ్గురు మంత్రులు సంస్థానంలోని రాజకీయపక్ష ప్రతినిధులనుంచి నియమింపబడుతారు. మంత్రుల నిర్ణయం మతాలను బట్టియేమీ ఉండదు.

భారత స్వాతంత్ర్యసిద్ధి

సంస్థానాధీశులుగాని, బ్రిటన్‌గాని నిరోధింపజాలదని గాంధీజీ

వర్గీయ రాజ్యాంగ విధానాలనుగురించి సూచనలు

ధర్మపూర్ (నవఖాలీ), ఫిబ్రవరి 7—

"స్వాతంత్ర్యాన్ని స్వీకరించడానికై భారతదేశం సంసిద్ధంగా వున్నవాడు, బ్రిటన్‌గాని, మరి ఏ ఇతర రాజ్యాల కూటమిగాని భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించకుండా అవరోధించజాలదు" అంటూ నిన్న సాయంత్రం ప్రార్థనసభ పూర్తి కాగానే, కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ గాంధీజీ ఇలా ఉద్ఘాటించాడు:

ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రం సహాయం శ్రేయదలచినా, ఒక రాష్ట్రం స్వాతంత్ర్యాన్ని ప్రకటించదలచుకొన్నా, ఎలాంటి రాజ్యాంగవిధానం అవసరమో సూచించగలరా అని ప్రశ్నించగా, "సమస్త భారతదేశానికి స్వాతంత్ర్యం ఒకే విధంగా వుంటుంది" అని గాంధీజీ సమాధానమిచ్చాడు.

ప్రశ్న:—మీరు కలలుకంటున్న స్వతంత్ర భారతదేశంలో దేశ పురోభివృద్ధికి శారీరకంగా తోడ్పడినవారికి మాత్రమే ఓటింగ్ అధికారం వుండగలదని 1925 లో మీరు ప్రకటించారు. మరి పైన పేర్కొన్న రాష్ట్రాలుకూడా ఈ వలహానే స్వీకరించాలని మీరు నేటుకూడా అనగలరా?

గాంధీజీ:—1925 లో నే నేమి చెప్పినా దానికి ఇప్పటికీ బద్ధుడనై వుంటాను. నేను చెప్పానంటే, కొంత వయస్సు [illegible] అందరికీ, శారీరకంగా దేశ[illegible] తోడుపడగలవారికి ఓటింగ్ అధికారం [illegible] అన్నాను. కాగా, సామాన్య కార్మికునికగా ఓటింగ్ హక్కు లభించగా, ఒక [illegible] రుని కేమి, న్యాయవాదికేమి, [illegible] దేశాని కుపకరించగల పని చేయకపోతే, లభించడం దుర్లభం కాగల దన్నమాట.

ప్రశ్న:—వరుసగా, ఒకదాని [illegible] మరొకటిగా వున్న రాష్ట్రాలు [illegible] త్ర్యాన్ని ప్రకటించుతుండా, [illegible] రాష్ట్రాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించ[illegible] అన్నీ కలసి ఒకే చర్యను [illegible] వప్పుడు, సమాఖ్యలో చేరని రాష్ట్రాలు [illegible] కావా?

గాంధీజీ:—నేను కలలుకంటున్న [illegible] సాంఘికవ్యవస్థ ఏర్పడినప్పుడు, [illegible] సూచించిన సమస్య ఉత్పన్నం [illegible] అనుకోను. అనగా, అహింసా [illegible] సమస్య ఉత్పన్నం కాజాలదు. [illegible] సుహృద్భావంతో [illegible] రాష్ట్రం స్వాతంత్ర్యమే ప్రాతిపదిక[illegible] విధానాన్ని నిర్మించుకొన్నప్పుడు, [illegible] దాను రైన 'అస్సాంవాసులు, [illegible] ఒరిస్సావాసులు, రక్తసంబంధులో [illegible] తున్న బీహారీవారులు, [illegible] టికి, బెంగాల్‌వారికి శిరోమాణిక్యమై [illegible] ఇదే నేను లక్షిస్తున్న స్వాతంత్ర్యంలోని [illegible] విషయం. అట్టి స్వతంత్రదేశం అన్ని [illegible]లతోను స్నేహపూర్వకంగానే వ్యవహరిస్తుంది గాని, ఏ దేశానికీ శత్రువుగా పరిగణింపబడదు. ఇది కేవలం అరణ్యరోదనం కావచ్చు. ఇలాగే జరిగిననాడు అది కేవలం భారతదేశానికే అదృష్టమే కాగలదు.

ప్రశ్న:—ఇతరులు సయితం స్వేచ్ఛగా దానిలో చేరగలంత ఆకర్షణీయంగా స్వతంత్ర రాష్ట్ర రాజ్యాంగవిధానం వుండాలని మీ అభిమతమా?

గాంధీజీ:- "మంచిది." ఏదైనా దానిలో స్వతస్సిద్ధంగానే ఆకర్షణీయశక్తి వుంటుంది.

ప్రశ్న:- ఒకవేళ "ఏ" వర్గమంతా ఒకే రాజ్యాంగవిధానాన్ని నిర్మించుకొన్నపక్షంలో, ఇప్పుడు "బి", "సి" వర్గాలక్రింద చేర్చబడిన రాష్ట్రాలు ఏవైనా, తమ కిష్టమైనపక్షంలో, "ఏ" వర్గంలో చేరడానికి అవకాశం వుంటుందా?

గాంధీజీ.—"ఏ" వర్గం చక్కని రాజ్యాంగ విధానాన్ని నిర్మించుకొనడంలో విజయం పొందినట్లయితే, "బి", "సి" వర్గాలు "ఏ" వర్గంలో చేరడం మాత్రమేగాక; దానిలో చేరకుండా వాటిని నిరోధించడం కష్టం.

ప్రశ్న:—సంస్థానాల సంగతేమిటి: ఒక సంస్థానం చేరవలెనో లేదో నిర్ణయించగలవా రెవ్వరు: ప్రజలా? సంస్థానాధిపతులా? ఒకవేళ సంస్థానాధిపతులే ఇలా నిర్ణయించగల పక్షంలో, ముందు సంస్థానాల రాజ్యాంగ విధానంలో ఎలాంటి మార్పులు జరగాలని మీ [illegible]

(మిగతా 5 వ కాలంలో)

Telegram: "SANTHA", TRICHY. Factory: TRICHY.

Genuine Rangoon Diamonds

ఒరిజినల్ శాంతా వజ్రములు (రిజిష్టర్డ్)



రాయల్ స్టార్ వజ్రములు (రిజిష్టర్డ్)

వి. పి. పి. ఆర్డర్ల విషయంలో సత్వరం వ్యవహరిస్తాము.

ప్రొప్రయిటర్: వి. పి. నరసింహులు నాయుడు

పెద్దబజారు - - - - తిరుచినాపల్లి

జై హింద్ మోసపోవద్దు మార్కా మార్కా అని మిమ్ము కొల్లగొట్టే సరకును కొని మోస పోవద్దు. భారతదేశంలో మన భారతీయులే

తయారుచేసిన భారత్ మాతా మిస్కి ఇంగువనే కొని ఉపయోగించండి. ఎల్లచోట్లా లభిస్తుంది.

నారసింహ లేహ్యము
(అంగదశకారి)
మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాండురోగము మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, కాంతపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుడు. 20 తులముల డబ్బి రు. 3-4-0. పి. సి. ఖర్చు ప్రత్యేకం. సి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా, మద్రాసు బ్రాంచి: 7, పీసుమొదలి వీధి, జి. టి.

బ్రహ్మానంద పరిపూర్ణ బోధామృతం వర ఆత్మను మాత్మముగా తెలిసికొను జ్ఞానయోగ శాస్త్రం 5-0-0. 2. సంగీత కృతి దర్పణము 1, 2 భాగములు 4-0-0. 3. స్వరవర్ణ సుధానిధి 1-8-0. 4. పదేలుతిగలు 4 గల పెట్టె 0-14-0. 5. పీఠికలు ఏ నెంబరైనను 1 కి 0-6-0. అల్ల వెంకన్న అండు సన్స్, కాకినాడ.

రాజ్ సిరాలు
ఫౌంటెన్ కలములకు ప్రశస్తమైనవి. అన్నిరంగులలోను, అన్నిచోట్ల దొరకును.
వర్తక వివరములకు:
ఎస్. కుమారన్ అండ్ బ్రదర్సు
శివకాశి

శ్రీ లత మాత్రము
దేశాయిగారి వనితా జీవన్
అశాల బహిష్టు, శ్వేతరక్త ప్రదరములు, ముట్టుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములకు గుణపరచును. బుడ్డి 1 కి రు. 1-8-0
దొరకుచోట్లు:—
బెజవాడ:—చంద్రమౌళీశ్వర కంపెనీ.
రాజమండ్రి:—ఈశ్వరదాస్ కంపెనీ.
నెల్లూరు:—ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్.
క్యాటలాగు కావలసినవారు ఈ క్రింది విలాసమునకు వ్రాయవలయును.
దామోదర్ అండ్ కో
113, నైనియప్పనాయకవీధి, పి.టి. మద్రాసు

"జన్మనిగ్రహం" ముఖబాధ్య నివారణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో, కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుచున్నారు. ఫ్రెంచితొడుగు 1-8 రు. 2-8-0. పురుషులకు 6 గల పెట్టె రు. 3-0-0. ఖర్చువేరు. ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.



ధోవ తెరలు
శ్రేష్ఠమయిన తెల్లని ధోవ తెరలు, నాలుగుమూలలలో బాగా మూయబడినవి. చాలకాలము మన్నును.

ధో॥	పె॥	ఎత్తు	ధర॥	మేలురకం	స్పెషల్
6	3½	3½	7-12	8-14	14-0
6	4	4	8-14	9-14	15-14
6½	4½	4½	9-12	10-12	17-4
7	5	5	12-8	14-8	20-4
7½	6	6	16-8	17-8	27-4
8½	6½	6½	18-8	19-4	30-4

ప్యాకింగు, పోస్టేజి రు 1-4 ఏ మూడు ధోవ తెరలైన ఒకేసారి పీకికొన్నచో పోస్టేజి ఉచితము

హోం ప్రింటింగు ప్రెస్సు



పేర్లు, అడ్రెసులు, పుస్తకాలు, పేర వ్రాయు. ప్రోగ్రాములు మన ఆఫీసులో అచ్చు వేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లో వుండవలెను. ఖరీదు నెం 11 కు 2/8/- లు, నెం 12 కు 3/- లు, స్పెషల్ కు 3/8/- లు, శ్రేష్ఠమైనది రు 4/- లు, ప్యాకింగ్ పోస్టేజి 14 అణాలు ప్రతి ఆర్డరుతో ఒక వ్యాప్సీ బొమ్మలపోగడియారం, ఒక సైటు ఉచితం
VICTORIA WATCH CO. (AM)
Post Box No 12216 Calcutta

రెవిన్యూబోర్డులో మార్పులు

మద్రాసు, ఫిబ్రవరి 8—

రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు సర్ థామస్ ... పింఛను పుచ్చుకోడంతో సర్ యస్. వి. రామమూర్తిగారు ప్రథమ సభ్యునిగాను, సర్ ... రెండవ సభ్యుడుగాను ఉందురు. సర్ ... ఫ్లోప్సీ మూడవ సభ్యుడుగానున్న రెండవ సభ్యుడుగా పనిచేస్తారు. మిస్టర్ ఇ. యం. గావ్ ... మూడవ సభ్యుడుగా ఉంటారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1947 ఫిబ్రవరి 9 ఆదివారం

"అయ్యో! పంతుళ్లు!!"

భుక్తికో ముక్తికో అయితే చెప్ప లేముగాని, తదితర సందర్భాలలో నిరశనవ్రతాన్ని చేయడం నిస్పృహ జనించినప్పుడే.

తమ కిచ్చే జీతాలతో కడుపు నిండడంలేదని బడిపంతుళ్లు చాలా రోజులుగా మొత్తుకుంటున్నారు. తమ గతిని కానండని వారు సభలు జరి పారు; సమావేశాలు సాగించారు; తీర్మానాలు చేశారు; మహజర్లు పంపుకున్నారు; రాయబారాలు నడి పారు. దీన్నే మరింత జాతీయంగా చెప్పాలంటే, ఎంత కాళ్లా వేళ్లా పడవలెనో అంతా పడ్డారు.

వారి ఈ మొరలను—ఈ మొత్తుకోళ్లను—ఇక పెడచెవిని పెట్టడానికి వీలులేకపోయినంతనే, ప్రభుత్వంవారు బడిపంతుళ్ళ జీతాలను కొంత పెంచడానికి ఒప్పుకున్నారు గాని, పెంచవలసినంతగా పెంచలేదు; పెంచవలసిన విధంగా పెంచలేదు కూడా.

ఉప్పు, పప్పు, బియ్యం, చింత పండు, మిరపకాయ—ఇదీ. అదీ ఏమిటి?—అన్నింటి ధరలు మండి పోతున్నాయి. రూపాయి మార్చ డమే కనబడుతున్నది గాని, ఇంటికి వచ్చేది కనబడ్డంలేదు. దీనితో కొద్ది జీతాలవాళ్లు కటకటలాడి పోతున్నారు.

పెచ్చు ధరల దెబ్బ కూలీ, నాలీ చేసుకునేవాళ్ల కంటెకూడా కొద్ది జీతగాళ్లకే ఎక్కువగా తగి లింది. ఇదివరకు అరణాలో, అర్ధ రూపాయో కూలి తెచ్చుకుంటున్న వాడు ఇప్పుడు రూపాయి పావలా, రూపాయన్నర తెచ్చుకుంటున్నాడు. అంచేత ప్రతి ఒక్కదాని ధర రెండు, మూడు రెట్లు పెరిగినా, రెండు, మూడు రెట్ల కూలి వస్తున్నందున— కూలిజనం అసలు బాధపడకపోవడం లేదుగాని—అంతగా బాధపడ్డం లేదు.

పైగా, కూలి జనంలో ఇంట్లో ఎంద రుంటే అందరూ—ఆడదీ, బిడ్డాకూడా—కూలికి పోతారు. అంచేత ఎవరి రెక్కలకష్టంమీద వారే పొట్టపోసుకోగలరు.

ఇక, కొద్ది జీతగాళ్ళలో—వారిని "వైట్‌కాలర్ ఫోక్" అనవచ్చు; లేదా, లోవర్ మిడిల్‌క్లాస్ అన వచ్చు—సంపాదించేది సర్వసాధార ణంగా ఇంటిపెద్దే. అతడు తెచ్చే జీతపురాళ్ళమీదే ఇందిల్లిపాదీ బ్రత కాలి. అందువల్లనే పెచ్చు ధరల దెబ్బ వాళ్ళకే మోపుగా తగులు తున్నది.

కొద్ది జీతగాళ్ళలో మరీ నాదారి వాళ్ళు బడిపంతుళ్లు. పైగా, బడి పంతులనగానే, అదేమి పాపమో గాని, బండెడు పిల్లలు పుట్టుకొస్తారు కూడా.

ఇక, ఏమి చెప్పాలి వాళ్ళ బ్రతుకు? పూటగడపడమే కష్టమైపోతున్నది.

బ్రతుకు భారమైపోయినందు వల్లనే "మాకు కనీసం నెలకు ముప్ఫయిరూపాయల జీతమైనా ఇప్పించేరా?" అని బడిపంతుళ్లు గోలపెట్టుకున్నారు. ఈనాటి జీత మైనా వారి కిప్పించకపోతే, వారి పొయ్యిలో పిల్లి ఎలా లేస్తుంది? మన పిల్లలకు వారేమి చదువు చెబుతారు?

నెలకు ముప్ఫయి రూపాయలు—రోజుకు ఒక రూపాయదమ్మిడీ!— జీత మివ్వడానికి ప్రభుత్వంవారు ఒప్పుకోలేదు సరిగదా, తాము చేసిన కొద్దిపాటి జీతాల హెచ్చింపులో కూడా గవర్నమెంట్ బడుల పంతుళ్లు కాకులైతే, తక్కిన బడుల వారు మాలకాకు లన్నారు. ఇది వచ్చి అన్యాయం కాకపోతే, మరే మిటి?

తాము నెత్తిని నోరుపెట్టుకుని ఎంతగా మొత్తుకున్నా, దాన్ని ఆలించేవారు లేరనే, చివరికి గుంటూరులో కొందరు పంతుళ్లు ఉపవాసం మొదలుపెట్టారు. అది తప్ప వారికి వేరే దారి లేనప్పుడు వారు మాత్రం ఏం చేస్తారు? మంత్రిగారు హర్షించవచ్చు; హర్షించకపోవచ్చు. ఏమైనా, నిస్పృహ చెందినవానికి నిరశనవ్రతమే "ప్రీవీ కౌన్సిల్‌కు అప్పీలు".

"ఇది చాలామందికి సంబంధించిన విషయం. అంచేత ఇది చాలా వ్యయంతో కూడిన విషయం" అని మంత్రిగారు చెప్పడం బాగా లేదు.

చాలామందికి సంబంధించిన విషయం గనకనే, దీనితో త్వరగా ఒక నిర్ణయానికి రావాలి. చాలా మందికి సంబంధించిన విషయం గనకనే, దీనిలో న్యాయం జరగడం అవసరం. ఇక ఖర్చుమాట అంటారా? ప్రజల బిడ్డలకు చదువు చెప్పే పంతుళ్ళకు కడుపునిండా కూడుపెట్ట లేనిది ప్రజాప్రభుత్వం అనిపించుకో గలదా?

ఇంతకంటె ఈ సమస్యపై మేమేమి చెప్పగలం? నిజానికి, ఇంతకంటె ఎవరైనా ఏమి చెప్ప గలరు?

పంటల భీమా పద్ధతి

శ్రీ న్యాయపతి నారాయణ మూర్తిగారి తీర్మానం

ఢిల్లీ అసెంబ్లీ చర్చ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు పంటల భీమానిమిత్తం ఒక శక్తివంతమైన విధానాన్ని అనుసరించవలసిందని భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానంపై చర్చ జరిగిన మీదట చర్చకు సమాధానంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ (ఆహార శాఖ సభ్యుడు) ఒసగిన హామీపై, శ్రీ నారాయణ మూర్తిగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించు కున్నారు.

శ్రీ నారాయణమూర్తిగారు తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలాఅన్నారు: "ప్రతిసంవత్సరం వ్యవసాయదారులు చాలా నష్టపడుతున్నారు ఈ దేశంలో హెచ్చుమంది ప్రజలకు వ్యవసాయమే ప్రధానమైనవృత్తి కాబట్టి ప్రభుత్వంవారు పంటల భీమాపద్ధతిని ప్రవేశపెట్టాలి"

శ్రీ సేథ్ గోవిందదాస్‌గారు ఈ తీర్మానాన్ని బలపరిచారు

ఆచార్య రంగాగారుకూడా ఈ తీరానాన్ని బల పరుస్తూ ఈ ప్రతిపాదనలో కొత్త ఏమీలేదన్నారు. 1919 వరకు భారత ప్రభుత్వంవారు ఈమభీమా పద్ధతి అమలుజరిపినారనీ, ఆ సూత్రాన్నే ప్రస్తుతం పంటల భీమాకు కూడా వర్తింపజేయవచ్చుననీ అన్నారు. దేశంలో 30 కోట్ల మంది వ్యవసాయదారులున్నారనీ, వారికి ఆర్థిక నష్టం నుంచి సంరక్షణ పొందగ వలసిన బాధ్యత ప్రభుత్వానికి కలదనీ అన్నారు. ఈ తీర్మానంలోని ముఖ్య సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించాలని ఆచార్య రంగాగారు విజ్ఞప్తి చేశారు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ (ఆహారశాఖ సభ్యుడు) చర్చలకు సమాధానమిస్తూ, తీర్మానంలోని ప్రధాన సూత్రంపట్ల సానుభూతి వెల్లడించారు.

దారుదేశ పరిస్థితులకు ఈ పంటల భీమా విధానం సరిపడదు. ఈ విషయంలోగల చిక్కులకు ప్రభుత్వంవారు సిద్ధంగుండాలి"

బర్మాకు స్వాతంత్ర్యం

ఏడాదిలోగా తప్పక సాధిస్తాను

ఆంగ్‌సాన్ పునరుద్ఘాటన

రంగూన్, ఫిబ్రవరి 7—

"ఏడాదిలోగా బర్మాకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించగలనని వాగ్దానం చేస్తున్నాను" అని పదివేలమంది ప్రజలు హాజరైన బహిరంగ సభలో ఆంగ్‌సాన్ పునరుద్ఘాటించాడు.

లండన్‌నుంచి తిరిగివచ్చిన సందర్భంగా బర్మా నాయకులకు రంగూన్ కార్పొరేషన్‌వారు సన్మాన పత్రం సమర్పించగా, దానికి సమాధానమిస్తూ ఆంగ్‌సాన్ పైవిధంగా అన్నాడు.

మద్రాసు కొత్తమంత్రి
శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు

అసఫాలీ సందేశం

రాజకీయ విభేదాలు విస్మరించి నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించమని

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7—

"అనవసరమైన రాజకీయ విభేదాలతో ప్రొద్దు పుచ్చకుండా కృతనిశ్చయంతో నిర్మాణ కార్యక్రమాన్ని సాగిస్తేనే, సామాన్య ప్రజానీకం ఏది అశిస్తున్నదో, అది సిద్ధించగలదు" అంటూ, స్వాతంత్ర్య సిద్ధిపట్ల తన విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ తొలి భారతరాయబారిగా అమెరికాకు ప్రయాణమై వెళ్ళబోతూ మిస్టర్ అసఫాలీ సోదర భారత ప్రజానీకానికి ఒక సందేశ మిచ్చారు.

ఈ సందేశంలో మిస్టర్ అసఫాలీ ఇంకా ఇలా వివరించారు:

"ప్రతిక్షణం భారత ప్రజానీకానికి అత్యంత ముఖ్యమైన ఈ తరుణంలో నేను మాతృదేశాన్ని విడిపోతున్నాను.

"అయితే, ప్రపంచంలో స్వాతంత్ర్యాభిలక్షులలో అన్నింటికంటె పెద్దదైన దేశంలో మాతృదేశానికి సేవచేయడానికై, జాతి, మత విచక్షణలేకుండా నా సోదర ప్రజాసౌభాగ్యానికై కృషిచేయడానికోసం నేను వెళ్లవలసిందిగా ఆదేశించబడినందునే, ప్రస్తుతం నేను మాతృదేశాన్ని విడనాడ గలుగుతున్నాను. ప్రపంచ స్వతంత్ర్య రాజ్యాలలో శక్తివంతమైన అమెరికాలో నా మాతృదేశమైన భారతదేశానికి సన్నిహితత్వం, స్నేహభావం వృద్ధిచేయడానికై నేను వినియోగింపబడినా దనన్న భావమే, నా యీ వియోగబాధను కొంత వరకు ఉపశమింప చేయ గలుగుతున్నది.

"రాజకీయంగా మనలో మనకు ఎన్నివిభేదాలున్నప్పటికీ, భారత ప్రజానీకం శ్రేయస్సును తృణీకరించడం అసంభవం. అంతర్జాతీయ ధర్మసూత్రాంపైనా మాతృదేశం స్వాతంత్ర్య పతాకను సుస్థిరంగా ప్రతిష్ఠాపించినదని విశ్వసిస్తున్నాను, ప్రస్తుతం కానవస్తున్న రాజకీయ విభేదాలు ఏ విధంగా గోచరిస్తున్నప్పటికీ, భారతీయుల లక్ష్యాలు సిద్ధించకుండా ఏశక్తి నిరోధించ జాలదనిపూర్తిగా విశ్వసిస్తున్నాను.

"భారతదేశంలోని 40 కోట్ల ప్రజానీకం పురోభివృద్ధికై సాగవలసిన కృషి అత్యంత మహత్తరమైనది. ఇందులో ఒక రోజు విలంబన జరిగినా ప్రపంచ సౌభాగ్యానికి భారతదేశం చేయగల సహాయానికి తప్పక దెబ్బ తగుల గలదు. ఆర్థికంగా, సాంఘికంగా ఏ హక్కులను పొందడానికి భారత ప్రజలు వస్తుతః హక్కు గలిగి వున్నారో, ఆ హక్కులు వారికి లభించకుండా ఈ విలంబన అవరోధం కాగలదు.

"ఇక ఆర్థికసౌష్ఠవం విషయంలో నేడు భారత దేశానికి వున్నంత పాటవం ప్రపంచంలో ఏ దేశానికి లేనేలేదు. మనకుగల ఖనిజ సంపత్తియేమి, మానవ సంపత్తియేమి మరొక దేశానికిలేదు. మనం ఇతరదేశాలకు ఇచ్చిన లోహం చాలాపెద్ద మొత్తం స్వాతంత్ర్య, అభ్యుదయ అవకాశాలను మనం వినియోగించుకొనడమే తరువాయి.

"రాజకీయ విభేదాలను విస్మరించి ప్రజా శ్రేయస్సుకై నిర్మాణాత్మక కృషిని సాగించడం ద్వారా ప్రజలక్ష్యాన్ని సిద్ధింపచేయ గలనని విశ్వసిస్తున్నాను."

కరాచీలో అసఫాలీ

కరాచీ, ఫిబ్రవరి 7—

తొలిభారత రాయబారిగా అమెరికా వెళుతూ, నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి మిస్టర్ అసఫాలీ వచ్చారు (ఢిల్లీనుంచి బయలుదేరిన వార్తను నిన్ననే "ఆంధ్ర ప్రభ" ప్రచురించింది) మిస్టర్ అసఫాలీకి స్థానిక నాయకులు అనేకమంది విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు.

మిస్టర్ అసఫాలీ రేపు బయలుదేరి కెయిరో వెళ్లి, అక్కడ మూడురోజులు విశ్రమించి ఫిబ్రవరి 12 వ తేదీ నాటికి లండన్ చేరుతారు. వాషింగ్‌టన్ వెళ్లి ముందు లండన్‌లో నాలుగు రోజు లుండగలనని మిస్టర్ అసఫాలీ అన్నారు.

ఇక్కడిదాకా భర్తవెంటవచ్చిన శ్రీమతి అరుణ అసఫాలీ రేపు తిరిగి ఢిల్లీ వెళుతుంది.

మిస్టర్ అసఫాలీ ఇక్కడికివచ్చిన సందర్భంలో ఒక విచిత్రవిషయం ఒకటి జరిగింది నగరానికి 12 మైళ్ల దూరంలోనున్న విమానాశ్రయానికి వలంటీయరులు తీసుకొని వెళ్ళడానికై మోటారు ట్రక్కులను, ఆరుగాలన్ల పెట్రోలు ఇవ్వవలసిందని రాష్ట్రీయమోటారు ట్రాన్స్‌పోర్టు కంట్రోలరును డాక్టర్ ఛోయిత్రాం గిద్వానీకోరగా ఆయన నిరాకరించాడు లోగడ ముస్లింలీగ్ నాయకులు ఇక్కడికి వచ్చినపుడు అరడజను ట్రక్కులు ఆహ్వానసంఘానికి కివ్వబడినది.

కరాచీనుంచి పయనం

కరాచీ, ఫిబ్రవరి 8—

అమెరికాకు తొలి భారత రాయబారిగా వెడుతున్న మిస్టర్ అసఫాలీ నేటిఉదయం విమానంలో

(మిగతా 6 వ కాలంలో)

పాలస్తీనా విభజన జరగబోదట

అరబ్, యూదు ప్రతినిధులకు తన కొత్త పథకం వివరాలను బ్రిటన్ తెలియజేసిందట

లండన్, ఫిబ్రవరి 7—

బ్రిటిష్ ప్రభుత్వం తన పాలస్తీనా ప్రణాళికలోని వివరాలను నేటిరాత్రి అరబ్, యూదు ప్రతినిధులకు తెలియజేసింది.

పాలస్తీనా ప్రణాళిక ఇంకా రహస్యంగానే వుంచబడినప్పటికీ, ప్రణాళికలోని ప్రధానసూత్రం పాలస్తీనా విభజనకాదని ఇంతకుముందు కానవచ్చిన సూచనలు ధ్రువపడినట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి తెల్పుతున్నాడు. పాలస్తీనా పరిపాలనను కొంతకాలం మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంకింద వుంచాలనేది పాలస్తీనా ప్రణాళిక సూత్రాలకు ప్రాతిపదిక అని నమ్మబడుతున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం నేటి ఉదయం పాలస్తీనా ప్రణాళికను ఆమోదించింది.

పాలస్తీనా ప్రణాళికపై అరబులతో బ్రిటిష్ ప్రభుత్వం సోమవారంనాడే సమావేశం జరప వచ్చు. అందుచేత, ఈలోపుగానే అరబ్‌లు ప్రణాళికను పూర్తిగా పరిశీలించుకోగలరు.

పాలస్తీనా ప్రణాళికలోని వివరాలు నేటి మధ్యాహ్నమో, రేపు సాయంకాలమో అరబ్, యూదు నాయకులకు తెల్పబడగలవు.

విదేశాంగమంత్రి బెవిన్, వలసరాజ్యాలమంత్రి క్రీచ్-జోన్సులు నిన్నరాత్రి యూదుఏజన్సీ నాయకులను రావించి, కొత్తప్రణాళికమూలంగా రాగల ఉప సమస్యలపై యూదుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఏమైనా, పాలస్తీనా, ఏదో ఒకవిధంగా విభజించబడగలదనే అభిప్రాయం యూదులకు ఏర్పడింది, అయితే, యూదుల కియ్యబడే భాగంలోకి విదేశాలలోని యూదులు నిరాటంకంగా వలసరావచ్చుననీ, తుదకు స్వతంత్ర యూదు రాజ్యం స్థాపించబడగలదనీ స్పష్టంచెయ్యబడక పోతే, అది యూదులకు అంగీకారం కాదు.

పాలస్తీనా విభజన ప్రణాళికను అదేవిధంగా అరబ్‌లు కూడా ప్రతిఘటించగలరు.

అరబ్, యూదుల ప్రణాళికలోకలైనా ఈప్రణాళికలో తీర్పబడగలవని నమ్మబడుతున్నది. పాలస్తీనా విభజన ప్రసక్తిలేకుండా, యూదులు వలస రావడానికి వీలగునట్లు ప్రణాళిక తయారుచెయ్యబడిన దంటున్నారు.

ముందువారంలో ప్రణాళికపై చర్చలు

పాలస్తీనా ప్రణాళికపై బ్రిటిష్ ప్రభుత్వం ముందువారంలో అరబ్, యూదు రాయబారవర్గాలతోచర్చలు జరపగలదని బ్రిటిష్ అధికారులు భావిస్తున్నారు. ఈ సమావేశాలలో సమాధానం పొసగినట్లయితే, దానిని అమలుజరపడానికి ప్రభుత్వం వాగ్దానమిచ్చింది.

అరబ్, యూదుప్రతినిధులు ఇంతకుముందు చేసిన ప్రకటనలప్రకారం వారు నడుచుకోగలరని అనుకుంటే, ప్రస్తుత ప్రణాళికను ఏ పక్షంవారు కూడా అంగీకరించేటట్టు కనిపించదు.

కాని, బ్రిటిష్‌ప్రభుత్వం కేవలం తన గౌరవం నిలబెట్టుకోవాలనే తలంపుతో ఈ ప్రణాళికను చెయ్యలేదనీ. పాలస్తీనా సమస్యను అరబ్, యూదు పక్షాలు అంగీకారయోగ్యంగా వుండాలనే చిత్తశుద్ధితో దానిని తయారుచేసిందనీ బ్రిటిష్ అధికారులు అంటున్నారు.

పాలస్తీనా ప్రణాళికను నిరాకరిస్తామని అది వెలువడకముందే అరబ్‌లు, యూదులు కూడా బెదిరిస్తున్నప్రకారం జరిగితే, మిత్రరాజ్యసమితిచే ఈ సమస్యను పరిష్కరింపచెయ్యడమొక్కటే మార్గం.

అప్పుడు పాలస్తీనాపై బ్రిటిష్ ప్రభుత్వం ఏ ప్రణాళికను యూదులకుగాని, అరబ్‌లకుగాని, లేదా యిద్దరికీగాని ఇష్టంలేనిదే బలవంతంచెయ్యదనే ప్రశ్న వుండదు, యూదులకుగాని, అరబ్‌లకుగాని ఇష్టంలేని ప్రణాళికను పాలస్తీనాపై బలవంతంచెయ్యమని బెవిన్ వారికి తెల్పినట్లు కూడా నమ్మబడుతున్నది.

అయితే, మిత్రరాజ్యసమితిలో ఈ సమస్యను ప్రవేశపెట్టడంలోగల చిక్కు వాకేమంటే, అది సెప్టెంబర్‌వరకు సమావేశంకాదు. అందుచేత, అంతవరకు ఈ సమస్య అలానే వుండిపోవాలి.

1,396 బ్రిటిష్ కుటుంబాలు పాలస్తీనానుంచి నిర్గమనం

జెరూసలేం, ఫిబ్రవరి 7—

పాలస్తీనానుంచి బ్రిటిష్ కుటుంబాల నిర్గమనం నేటితో పూర్తియింది.

గత నాలుగురోజులలో బ్రిటిష్ సైనికుల కుటుంబాలేమి, పౌరుల కుటుంబాలేమి మొత్తం 1396 కుటుంబాలు పంపివెయ్యబడ్డాయి. వట్టి చివరిరైలు సరఫండ్ సైనిక నిబిరంనుంచి నేడు ఈజిప్టుకు బయలుదేరింది.

పాలస్తీనాలో బ్రిటిష్ సైనికాధికారులు నాజీ పద్ధతులు అవలంబిస్తున్నారని యూదు విప్లవకారుల రేడియో ఆరోపించింది ఈ విధంగా నిన్న రాత్రి ఇంగ్లీషు, రష్యన్, ఇటాలియన్, హీబ్రూ భాషలలో బ్రాడ్‌కాస్టు చేసింది.

అధ్యక్షుడు ట్రూమన్‌కు యూదుల విజ్ఞాపన

న్యూయార్కు, ఫిబ్రవరి 7—

పాలస్తీనా విషయమువ్యలో జోక్యం కలిగించుకోవలసిందని నిన్న రాత్రి అమెరికన్ యూదు సమావేశంవారు అధ్యక్షుడు ట్రూమనుకు విజ్ఞాపనచేశారు.

"యూదుప్రజలకు రాగల ఉపద్రవాన్ని తప్పించడానికి మాత్రమేకాక, ప్రపంచవిషయంలో అమెరికా అనుసరించవలసిన విధానాన్ని కాపాడడానికికూడా ట్రూమన్ జోక్యంకలిగించుకోవాలి" అని వారు కోరారు

యూదులచే కొత్తగా వలస ప్రదేశాల నిర్మాణం

జెరూసలేం, ఫిబ్రవరి 7—

దక్షిణ పాలస్తీనా నిర్మానుష్య నెగెబ్ ప్రదేశంలో యూదులుయువకులు నేటి ప్రాతఃకాలం కొత్త

"గా యూదుకులు ప్రదేశాల నిర్మాణం ప్రారంభించారని నేడు యూదు అధికార వర్గాలవారు ప్రకటించారు.

ఒక యూదుప్రతినిధి యిలా అన్నాడు:

"పాలస్తీనాలో మా ప్రధానాశయం, విదేశాలనుంచి యూదులను రావించి, వారికి వలస స్థానాలను నిర్మించడం, ఏది ఏమైనా సరే, దీనిని సాధించడానికి కృతనిశ్చయుల మైనాము."

"స్వయం సమృద్ధిద్వారా స్వరాజ్య సంసిద్ధి"

బీహార్ ప్రజలకు రాష్ట్రపతి నిర్మాణ కార్యక్రమ ప్రబోధం

హజారీ బెహైయా, ఫిబ్రవరి 8—

రాష్ట్రపతి ఆచార్య జె. బి. కృపాలానీ నేడు శ్రీమతి సుచేతా కృపాలానితో సహా బీహార్ రాష్ట్రంలో 18 రోజుల పర్యటననిమిత్తం బయలు దేరారు, అనుపదంతో సహా రాష్ట్రపతి కోరర్తా స్టేషన్ చేరుకునేసరికి ప్రొఫెసర్ అబ్దుల్ బారీ (బీహార్‌రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు) బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, శ్రీ కృష్ణ వల్లభ సహాయ్ (రెవిన్యూమంత్రి) ప్రభృతులు ఆయనకు స్వాగత మొసగినారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో రాష్ట్రపతి కృపలానికి సన్మానపత్రాలు సమర్పించబడినవి. ఈ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఇలాఅన్నాడు: "నాకు బీహార్‌పై ప్రత్యేకాభిమానం కలదు గనకనే, నాభారతదేశ పర్యటన కార్యక్రమాన్ని బీహార్‌లో ప్రారంభిస్తున్నాను. నేను వాస్తవంగా బీహార్ దేశస్థుడనుగానే భావించుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో తెలుగ్గలో రెండుపర్యాయాలు శిక్ష అనుభవించాను.

"రాష్ట్రాలలోగాని, కేంద్రంలోగాని, కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నంత మాత్రాన మనకు స్వరాజ్యం వచ్చినట్లవదు. ప్రజా సాంఘిక జీవితంలో సమగ్రంగా మార్పు తీసుకు రాగలిగితేనే స్వరాజ్యం చేకూరగలదు. ఇట్టి పునర్నిర్మాణాత్మకమైన కృషికి ప్రజలే ఉద్యుక్తులవాలి. ఇట్టి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించ వలసిందని గాంధీజీ 27 సంవత్సరాలుగా ప్రజలను కోరుతున్నారు.

"ప్రజలు తమకు పరిపడినంతమేలు తీసి, బట్టలు నేసుకోవలసిందని గాంధీజీ విజ్ఞప్తిచేశారు. కాని, ప్రజలు ఈ విధులను నిర్వహించలేదు.

ప్రజలే తమ జీవన పద్ధతులను సంస్కరించుకోడానికి పూనుకోకపోతే, ప్రభుత్వాలు వారికి ఎట్టి సహాయంచేయలేవు.

"అట్టి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రజలు అనుసరించదలచినచో, జీవితంగురించి వారిదృక్పథం మారాలి వారు కొత్తవృత్తులు స్వీకరించాలి. వివిధవృత్తులు ప్రప్రథమం కొన్ని ముఖ్యోద్దేశాలతో ఏర్పడ్డాయి. కాని, ప్రస్తుతం అవి సంఘసేవకు కాక, కేవలం ద్రవ్యోపార్జనకే సాధనాలౌతున్నందున, వాటి ముఖ్యోద్దేశానికి భంగపాటు కలిగింది.

"తిరిగి వివిధ వృత్తులు, వ్యాపారాలు వెనుకటి ముఖ్యోద్దేశాల సాఫల్యం నిమిత్తం, అనగా సంఘప్రయోజనం నిమిత్తం, సాగించబడినప్పుడు తప్ప ప్రజల ఇబ్బందులను తీర్చడంచాలాకష్టం. ప్రజలు ఇబ్బందులు తీరిపోయినప్పుడు తప్ప, మనం స్వరాజ్యం సంపాదించినట్లు చెప్పుకోలేము"

హజారాజిల్లా నివాసులు ప్రజాశాంతిని రక్షించినందుకు వారిని రాష్ట్రపతి కృపలానీ అభినందించారు.

ఈ సభలో రాష్ట్రపతి కృపలానీకి రు 453 బహూకరించబడినవి

రు. 19 000 విరాళాలు ఇస్తున్నట్లు కొందరు వాగ్దానించేశారు

తరవాత రాష్ట్రపతి కృపలానీ అనుచరవర్గంలో సహా నేటి మధ్యాహ్నానికి గిరిథ్ చేరుకున్నారు నేటిరాత్రి ఆయన అక్కడే వుంటారు

(4 వ కాలం తరువాయి)

ఇక్కడినుంచి కెయిరో వెళ్లారు.

కరాచీనుంచి బయలుదేరబోయే ముందు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు ఒక వీడ్కోలు సందేశం పంపుతూ దానిలో మిస్టర్ అసఫాలీ ఇలా పేర్కొన్నారు.

నేను ఢిల్లీనుంచి అనుకున్న దానికంటే ఆలస్యంగా బయలుదేరాను అప్పుడు వాతావరణం కూడా బాగాలేదు అయితే అనుకొన్న దానికంటె ముందుగా కరాచీ చేరాను. స్వాతంత్ర్య సముపార్జనకై మనం సాగిస్తున్న పురోగమనానికి ఇదిఒక చిహ్నమని నేను భావిస్తున్నాను. మాతృదేశాన్ని వదిలిపెట్టుతున్నాను. అందరికీ నా అభివాదాలు"

మిస్టర్ అసఫాలీకి వీడ్కోలివ్వడానికై విమానాశ్రయంవద్ద స్థానిక కాంగ్రెసు సభ్యులు, నాయకులు చాలామంది తెల్లవారేసరికివచ్చి, ఆయన బయలుదేరేవరకు వేచివున్నారు.

ఆరోగ్యజీవనకు బీదరికం అడ్డురాదు

పరిశుభ్రతను పాటించాలని గ్రామస్థులకు గాంధీజీ హితవు

ధరమ్‌పూర్, ఫిబ్రవరి 8—

గాంధీజీ నేడు ప్రార్థన సమావేశంలో గ్రామ పరిశుభ్రతనుగురించి ప్రసంగించారు. ఇక్కడి గ్రామాలు అపరిశుభ్రంగా వుండడం మిక్కిలి శోచనీయమని గాంధీజీ అన్నారు. ఈ సందర్భంలో ఆయన పాశ్చాత్యదేశాలలో ప్రజలు పాటించే పరిశుభ్రత నియమాలను ప్రశంసించారు.

మూర్ఛారి అర్దరతణుబంధు వైద్యశాలాధికారి వ్రాసినలేఖ ఒకటి నేడు గాంధీజీకి చేరింది. ఈ దేశంలో ప్రజలు నిరుపేదలనీ, గ్రామాలు చాలా అపరిశుభ్రంగా వుంటాయనీ, అ లేఖలో ఆ ఉద్యోగి సూచించారు. అందువలన గాంధీజీ దర్శించే ప్రతిగ్రామంలోను పరిశుభ్రతనుగురించి ప్రజలకు బోధించాలనికూడా ఆతడు ఈ లేఖద్వారా కోరుతున్నారు.

గాంధీజీ నేటి ప్రార్థన సమావేశంలో ఈలేఖను గురించి ఉదహరిస్తూ ఇలాఅన్నారు: "ఆ ఉద్యోగి కోరినప్రకారం నేను ఆ వ్యాపంతంగా ప్రచారం చేస్తాను. పరిశుభ్రత, ప్రజారోగ్య నియమాలు ... నాకెంతో ప్రీతి, యాభైసంవత్సరాలుగా నేను పాశ్చాత్యపద్ధతులను గర్హిస్తూ ప్రసంగించినాను, కాని, నేడు బ్రిటిష్‌వారినుంచి శుచిత్వ విషయంలో ముఖ్యసూత్రాలు నేర్చుకున్నట్లు నేను అత్యంతానందంగా వెల్లడిచేయగలుగుతున్నాను. నవఖాలీ జిల్లా గ్రామాలలో ప్రజలు మంచినీరు తెచ్చుకునే చెరువులలోనే స్నానం చెయ్యడం, బట్టలుతుకడం మొదలైన పనులు చేస్తున్నందుకు నాకెంతో కష్టంగావుంది, అలా చేయకూడదు. ప్రజలు అనాలోచితంగా వీధులలో, సందులలోను, ప్రజలు నడిచేగట్లమీదను మలవిసర్జన చేస్తుంటారు.

భారతదేశంలో అనేక వ్యాధులకు అజ్ఞానమే ముఖ్య కారణం. కొంతవరకు దారిద్ర్యం చిరకాలంగా హీనస్థితిలో వుండడంకూడా వ్యాధులకు కారణమౌతున్న దనుకొండి, కానీ ప్రజారోగ్య సూత్రాల విషయంలో శ్రద్ధ, అశ్రద్ధకూడా ఈవ్యాధులకు ముఖ్య కారణం. ఇట్టి పరిస్థితిలో భారతీయులు ఎలాజీవించ గలుగుతున్నారో చాలా విచిత్రంగా వుంది. జీవించే వారు జీవప్పనాలకు నిదర్శనమై వున్నారు. అందువలన నవఖాలీ ప్రజలు ఎంత త్వరగా ఆరోగ్యం, పరిశుభ్రతను గురించిన సూత్రాల అనుసరిస్తే, వారికంత క్షేమం ఒనగూడుతుం పరిశుభ్రతను పాటిస్తూ జీవించడానికి బీదరికం అడ్డురాదు."

పత్రికా విలేఖరులకు గాంధీజీ హితవు

గాంధీజీ నేడు ప్రార్థన సమావేశంలో పత్రికా విలేఖరులను గురించి ఇలా అన్నారు; భారతదేశంలో వివిధ భాగాలనుంచి పత్రికావిలేఖరులు నవఖాలీకి రావలదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలా ప్రయాణ వ్యయానికై సొమ్మును వ్యర్థపరచడం కన్న, వారు ఆ సొమ్మును నవఖాలీ ఆర్తరక్షణ నిధికి పంపడం మేలు. లేక, హరిజన్ నిధికి పంపినా మేలే, ఈ నిధి వసూళ్లు పూర్తికావడమనేది ఎన్నటికీ వుండదనుకొండి.

"ఇటీవల దూరప్రాంతాలనుంచి పలువురు విలేఖరులు ఇక్కడికి వస్తున్నారు. నాతోకూడా పర్యటన సాగిస్తున్న విలేఖరులు ఎంతో బాధపడుతున్నారు. వారు గ్రామాలలో కుటీరాలలో నివసించవలసివస్తున్నది. ఇక్కడ వారికి స్థలం కూడా చాలదు అందువలన ప్రస్తుతం నాతోకూడా వున్న కొద్దిమంది విలేఖరులు పంపేవార్తలతోనే పత్రికా విలేఖరులు సంతృప్తిచెందాలనీ, వారు ఇక్కడికి రావడానికి ప్రయత్నించకూడదనీ కోరుతున్నాను.

నేను పాదరక్షలులేకుండా కాలినడకను సాగిస్తున్న యాత్రవిషయమై ఎవ్వరికీ ఆశ్చర్యముకలగనవసరంలేదు. అందుకు ప్రజలు ఆందోళనచెందనవసరంలేదు. ఇక్కడ నవఖాలీలో భూమి పట్టువలె మృదువుగావుంది దానిపై మొలిచిన గడ్డిని చూస్తే తివాసీపరచినట్లుగావుంది.

ఈ భూమిలో గట్టిమీద నడవడానికి పాదరక్షలు అవసరంలేదనుకున్నాను. గుజరాత్‌లో నేను పాదరక్షలు లేకుండా నడవలేను.

"యాత్ర సాగించేవారు పాదరక్షలు లేకుండా నడవడమే మామూలు. ఇప్పుడు నేను సాగిస్తున్నదికూడా అట్టి నిరాడంబరమైన యాత్రయే. అందువలన ఇందులో పత్రికా విలేఖరులను ఆకర్షించే విశేషమేమీ లేదు ఈశ్వరాజ్ఞఅంతేసరి. నేను ఈ యాత్రను అతిసులభంగా కొనసాగించగలను. నా కెంతమాత్రం శ్రమ కలగడంలేదు."

ప్రసాదపూర్‌కు గాంధిజీ ఆగమనం

ప్రసాద్‌పూర్, ఫిబ్రవరి 7—

గాంధీజీ నేటిఉదయం 8.10 గంటలకు ప్రసాద్‌పూర్ చేరుకున్నారు. శాంతియాత్ర ద్వితీయఘట్టం సందర్భంలో ఇది గాంధీజీ దర్శిస్తున్న మూడవగ్రామం ఈ గ్రామంలో గాంధీజీ శ్రీ ఉపేంద్రమజుందార్‌గారి ఇంటిలో బస చేస్తారు గాంధీజీ రేపు నందిగ్రామ్ చేరుకుంటారు.

లండన్, ఫిబ్రవరి 8—

సుప్రసిద్ధ భారతీయ శిల్ప నిపుణుడు వి. శాంతారామ్, ఆయనధర్మపత్నిశ్రీ రవలియత దివాన్‌షరార్ ఈ రోజున భారతదేశానికి లండన్ నుంచి ఓడమీద తిరుగుదేరారు.

వ్యంగ్యరచన

"అబ్బబ్బ! ఏమి సమ్మెల జాడ్యం!!"

ఇటీవల బొంబాయిలో "విక్టోరియా గార్డెన్స్"లోవున్న సుప్రసిద్ధమైన జంతుశాలలో పని చేస్తున్న 150 మంది కార్మికులు జీతాలు ఎక్కువ చేయాలని, కరువు బత్తెములు, ఇతర అలవెన్సులు మొదలైన సౌకర్యాలుండాలనీ కోరుతూ సమ్మె కట్టారు. అంతట జంతు బాధానివారణ సంఘంవారు ఈ సమ్మె మూలంగా జంతు శాలలోని క్రూరమృగాలకు ఇతర జంతువులకు కలుగుతున్న కష్టనష్టాలను తెలుసుకోడానికి, ఈ సమ్మె సందర్భంలో వాటి అభిప్రాయాన్ని తెలుసుకోడానికి "షేక్-స్పియర్" అనే ప్రత్యేక విలేఖరిని జంతుశాలకు పంపారు. ఈ సందర్భంలో ఇంటర్వ్యూ విశేషాలను ఇక్కడ ప్రకటిస్తున్నాము.

సింహం:

విలేఖరిగారూ, భయపడకండి. మీరు ఎవరి మీద వచ్చారో నాకు తెలుసు. నిర్భయంగా ఇలా వచ్చి కూర్చోండి. ఇక నా సంగతి వినండి. నేను మృగరాజునన్న సంగతి మీకు తెలిసిందే గనక ఆ విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఈ రాజరికం తమకుకూడా వుందని అనేకమంది గొప్పు చెప్పుకోలేరు గాని, నే నెవరో తెలుసా? నేను బ్రిటిష్ సింహాన్ని. ఆమాట చెప్పకోడానికి నేనెంతో గర్విస్తున్నాను. మొన్న కాంగ్రెస్ వచ్చి వాకౌట్ చేసినప్పుడు నేనేమైనా బెదిరిపోయాననుకున్నారా? దానికే లెక్కచేయని నేను చీమకాటు తుల్యమైన ఈ మునిసిపల్ సమ్మెకు భయపడుతానను కున్నారా? మా సంగతి మీకు తెలియదుకాబోలు. ఈ జంతుశాలలో మృగరాజుగా తీసుకు వచ్చినప్పటినుంచి నేను ఎంతో దీక్షగా నియమాలు పాటిస్తున్నాను. అంచేత వర కొన్ని రోజులు భోజనం దొరకకపోయినా, ఏకాదశి నియమం లాగ సునాయాసంగా గడిచిపోతుంది. ఆత్మ పునీకరణకు ఈ ప్రక్రియ ఉపయోగిస్తుం దనుకోండి. ఈ దరిద్రపు సమ్మె మూలంగా, పిలిపిస్తే పలికే దిక్కు ఎవరూ లేని పరిచర్యచేసేవారులేక అవస్థపడుతున్నా. ఇంకా ఎంతసేపు మీతో మాటాడాలనే వుంది. కాని, ఇంకా మందిగా వుండామనుకున్నా ఈ లోపున కోపొచ్చిందంటే మీకే ప్రమాదం. కాబట్టి దయచేసి వెళ్ళిపొండి."



పెద్ద పులి:

అయ్యా, నమస్తే తినడానికి ఏదైనా తీసుకు వచ్చారా? చాలా పొరబడ్డాను మీరు రేషనింగ్ ప్రాంతంలోనుంచి వస్తున్నారన్న సంగతి మరిచిపోయాను. ఈ సమ్మెను గురించి నా అభిప్రాయం కావాలా మీకు? అయితే వినండి. నేను కమ్యూనిస్టు వ్యతిరేకిని కానునుకోండి. అయినా కార్మికులు గత్యంతరం లేక పోయినప్పుడు తప్ప సమ్మె కట్టకూడదనే నా నిశ్చితాభిప్రాయం. కర్మాగారాలలో కార్మికులు సమ్మె కట్టితే ప్రజలు బాధపడుతారు. జంతుశాలలో సమ్మె వస్తే బాధపడేది మేమేకదా?

"ఇదివరలో పై వీక ప్రధాన కార్యాలయం వారు మా చర్యలను తెగ పొగిడారు "పులి దెబ్బ తీస్తున్నది" (ది టైగర్ స్ట్రయిక్స్") అనే పేరుతో వారు ఒక గ్రంథం ప్రకటించారు. అలాంటిది మేమే నేడు దెబ్బతినవలసి వచ్చింది. ఇంతకంటే చెప్పుకోవలసిం దేమీ లేదండి."



ఏనుగు:

అయ్యా, మీరు మద్రాసునుంచి వస్తున్నారా? అయితే ఏమైనా కుంచెడు బియ్యం తీసుకు వచ్చారా? లేదా? ఈ మునిసిపల్ పనివారి సమ్మెమూలంగా మూడు రోజులుగా మలమల మాడిపోతున్నాను. మీ రాష్ట్రంలో మా సోదరులకు ఈ మధ్య వరి అన్నానికి బదులు జొన్నలు వండి పెడుతున్నారంట నిజమేనా? కాంగ్రెస్ మంత్రివర్గం పని చేస్తుండగా ఇలా జరగనివ్వడం భావ్యమా చెప్పండి?

"ఇలా కార్మికులు సమ్మెకట్టడం వారికి క్షేమకరంకాదు. మాకూ క్షేమకరంకాదు. అయినప్పటికి, ప్రకాశం మంత్రివర్గం మా కోడిసోదరులచే జొన్న అన్నం తినిపిస్తున్నందుకు అసమ్మతి సూచకంగా నిరాహారదీక్ష సాగించడానికి నాకిట్టి మహదవకాశాన్ని కలిగించినందుకు ఈ బొంబాయి మునిసిపల్ పనివారిని అభినందిస్తున్నాను. తిరువాన్కూరు ఏనుగులకు ప్రసిద్ధిచెందింది. కాబట్టి దానిని మా సంస్థానంగా భావించుకుంటున్నాము. సర్ సి. పి. రామస్వామిఅయ్యర్ సంస్థాన రాయబారాలసంఘ వ్యవహారాల విషయంలో తన అమూల్యమైన కాలాన్ని అంతా వ్యర్థపరచకుండా వచ్చి సంస్థానంలో మా ఏనుగుల హోదాను అభ్యున్నతి పరచడానికి కృషిచేస్తే బాగుంటుం దనుకుంటా. తిరువాన్కూరు సంస్థానంలో దంతపు పరిశ్రమ సుప్రసిద్ధిగాంచిన సంగతి మీకు తెలిసే వుంటుంది.

మేము ఎంతో భయపడినప్పుడు, లేక ఉద్రేకం చెందినప్పుడు తప్ప పరిగెత్తము మా 'గజగమనం' కావ్యప్రసిద్ధిగాంచినమాటే. ఒకసారి కాంగ్రెస్ అధ్యక్షుని ఊరేగింపు సందర్భంలో దాదాపు 40 ఏనుగులచే అధ్యక్షరథాన్ని లాగించినసంగతి మీకు తెలిసేవుంటుంది.

"నా గోడు కొంత వింటారా? ఈ రోజులలో స్థూలశరీరాన్ని ఎవ్వరూ గౌరవించడంలేదండి. సింహాన్ని చూడండి. అది బ్రిటిష్‌వారి ప్రోద్బలంతో "మృగరాజు"నని చెప్పుకుని విర్రవీగుతోంది. సర్ మహమ్మద్ ఉస్మాన్ అంతటివ్యక్తి ఒక బ్రిటిష్ వైస్రాయి క్రింద కార్యవర్గ సభ్యుడుగా పనిచేయడానికి ఒడబడినప్పుడు మృగరాజ పదవిని కోరడానికి నాకు న్యాయరీత్యాగాని, నైతికంగాగాని హక్కు ఎక్కడిది?

"అన్నట్లు మీ రాష్ట్రంలో కొబ్బరి కాయలపై కంట్రోల్ ప్రవేశపెట్టారట నిజమేనా? అవినీతి, లంచగొండితనంతోపాటు ఏనుగుల వంశాన్ని కూడా సంపూర్ణంగా నిర్మూలించడమే మీ ప్రభుత్వోద్దేశం కాబోలు?"



ఒంటె:

"అయ్యా, నా అవస్థను గురించి ఎందుకు అడుగుతారు? మూడు రోజులుగా నాకు నిద్రాహారాలు లేవు త్రాగడానికి గుక్కెడునీరైనా దొరకడం లేదు.

నేను పాకిస్థాన్ క్రిందికివచ్చే ఎడారి రాజ్యానికి అధిపతిని అందువలన నేనుకూడా లీగ్‌సభ్యుడనే కాబట్టి ఇక్కడ కాంగ్రెస్ పరిపాలన క్రిందవున్న హిందూ మెజారిటీ రాష్ట్రంలో "ఒక లీగ్ సభ్యుడు" ఆకలి దప్పులకు లోనై ఎంతో అవస్థపడుతున్నాడని తమరు దయచేసి జనాబ్ జిన్నాకు ఒక తంతివార్త పంపండి. మీ కెంతో పుణ్యం వుంటుంది.

"అయ్యా, పంజాబ్ పరిస్థితిని గురించిన తాజా వార్త లేమిటండీ? తనను ఎవ్వరూ ఏమీ చేయలేరని పంజాబ్ ప్రధాని విర్రవీగుతున్నాడా? రేపు లీగ్ ప్రతినిధులందరూ చేరి, ప్రభుత్వ కార్యాలయాల మీద దాడి జరిపేటప్పుడు అగ్రశేణిలో వుండబోయే మా ఒంటెల మంద అన సంగతిని అతను మరిచిపోయాడేమో అడిగి చూడండి!"



కంగారూ:

"అయ్యా, నాకు సమ్మెలతోగాని, ప్రజాపరిషత్తు వ్యవహారాలతోగాని నిమిత్తంలేదు. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు—ఇంగ్లండుకు మధ్య జరుగుతున్న క్రికెట్ టెస్టు పందెములను గురించి ఏమైనా చెప్పండి వింటాను. డాన్ బ్రాడ్మన్‌ను దెబ్బతీసిన మోకాలు విషయమై కొంచెం శ్రద్ధ వహించవలసిందని, నా తరఫున ఆయనకు తెలియజేయండి. ఆ కుంటికాలితో కంగారూలవలె కుప్పిగంతులు వేయవద్దని చెప్పండి.

మొసలి:

విలేఖరిగారూ, నేను రాయిస్టను. నన్ను మీరు కొంతవరకు కమ్యూనిస్టుగా భావించినా తగాదాలేదు. జీతం చాలక, అన్నవస్త్రాలకు కరువై బాధపడుతున్న మునిసిపల్ పనివారిలో మమ్మల్ని హాజా చేర్చవచ్చు పాపం, వారి పట్ల సానుభూతి చూపకుండా కన్నీరుకార్చడం తప్ప మేము చేయగలిగిం దేమీలేదు.





నక్క:

"నాకు చాలా ఆకలిగావుంది, అయితే ఇప్పుడు నేను చేసేదేమిటి? నన్ను "జిత్తులమారినక్క" అని అందరూ వర్ణిస్తారు అయినా. ఆ జిత్తులలో ఒకటీ ఇప్పుడు నాకు ఉపయోగించటంలేదు. నేడు మాకే ఎంతోదుర్గతి పట్టింది. ఇక మావద్దతులు అవలంబించేవారి దురవస్థలు గురించి వేరే చెప్పాలా? రాజకీయవాదులలో జిత్తులమారి అని పించుకున్న చాణక్య రాజగోపాలాచారిగారి గతి ఏమైందో చూడండి? సర్వం ఈశ్వరసంకల్పం!"

చారల గుర్రం:

జంతుప్రదర్శనశాల రాజిస్తున్నదంటే అందుకు మేమే ముఖ్యకారకులం. జంతుప్రదర్శనశాలలో అందరి కళ్ళూ మామీదే వుంటాయి. చారల గుర్రాన్ని "ఓర్మికి అధిదేవత"గా కొందరు వర్ణిస్తున్నారు. మమ్మల్ని కొందరు అతి బద్ధకస్తులక్రింద లెక్క కడుతున్నారు. ఎలాగో అప్రతిష్ఠ రానేవచ్చింది గనక ఈ సమ్మె పరిస్థితి ఎలా పరిణమిస్తుందో తెలిసేవరకు సమ్మెనుగురించి నా అభిప్రాయాన్ని వెల్లడించ దలచుకోలేదు. మా అభిప్రాయాలు వ్రాసుకోడానికి మీకు ఎందుకండీ ఈ బాధ? మీ చేతిలోవున్న "షార్ట్‌హాండ్ నోటుబుక్కు"ను ఇలా పారేయండి, ఈ పూటకు నాకు భోజనసమస్య తీరిపోతుంది.

నిప్పుకోడి:

నమస్కారం, విలేఖరిగారూ, నమస్కారం. ఈ దీనుడివైపు ఒక సారి చూడండి. తమరొకసారి భారత ప్రభుత్వ పారిశ్రామిక శాఖ సభ్యుని కలుసుకుని ఇనుముమీద, ఉక్కుమీదగల కంట్రోలును తీసి వేయవలసిందని విజ్ఞప్తి చేస్తారా? ఎందుకంటే ఉక్కు ముక్కలు, ఇనప మేకులే మాకు పంచభక్ష్య పరమాన్నాలన్న సంగతి మీకు తెలుసు కాదూ?

"అయ్యా, మీరు ఇల్లు చేరుకోగానే, దక్షిణాఫ్రికాలో వున్న మా పెద్దన్నయ్య జనరల్ స్మట్స్ మిత్రరాజ్య సమితిలో బ్రహ్మాండమైన ఉపన్యాసం చేసినందుకు అతనికి నా అభినందన సందేశాన్ని తంతిద్వారా తెలియజేయండి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తన సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను అభినందించి నప్పుడు, నేను మాత్రం ఆ మాన్యయ్యను అభినందిస్తే తప్పేమిటి?"

ఎలుగుబంటి:

నమస్తే: నేను నూలువడుకుతూ మాట్లాడితే మీకేమీ అభ్యంతరం వుండదనుకుంటా? నాకు హిందీలోనే మాట్లాడడం అలవాటండి; మోలటావ్‌నుంచి ప్రత్యేకంగా చేరిన ఉత్తరువుల ప్రకారం, నేను కార్మికులకు సమ్మెకట్టవలసిందని సలహా చెప్పాను. ఈ సమ్మెకు బాధ్యతఅంతా సంపూర్ణంగా నాదే. ఈ సమ్మెను తుదనెగ్గించడానికే కృషిచేస్తాను. అయ్యో, క్షమించండి 11 గంటలైపోతుంది. మాస్కోనుంచి రేడియో లో వార్తలు వచ్చే వేళ ఇదే. ఈ సమ్మెనుగురించి మాస్కో రేడియో ఏమంటుందో వినాలి ఇక నాకు సెలవు.



భరతపక్షి:

"మిత్రమా, నీకిదే నా స్వాగతం. ఇదుగో చూస్తున్నావుగా మాకెలాటి గతి పట్టిందో! షెల్లీ ఇత్యాది ప్రసిద్ధాంగ్ల కవులు మా గాన మాధుర్యాన్ని ప్రశంసిస్తూ పద్యాలు వ్రాశారు. కాని, ప్రశంసలతో పద్యాలతో కడుపు నిండుతుందా, మీరేచెప్పండి? కేకాలు చాలక అవతల కార్మికులు, తిండి లేక గూళ్ళలోపడి మేమూ ఇలా మలమల మాడిపోతున్నాము. ప్రపంచ ప్రజలందరూ "స్వాతంత్ర్యం" "స్వాతంత్ర్యం" అని ఎలుగెత్తుతున్నారు. అలాటిది స్వేచ్ఛగా గగనవిహారం చేస్తూ కాయలు, పండ్లు తిని, మకరందాన్ని గ్రోలి ఆనందిం. దానికి మాకు మాత్రం స్వాతంత్ర్యం అవసరం లేదా? అంచేత మాకు ఈ జన్మహక్కు తప్పించవలసిందిగా తాత్కాలిక ప్రభుత్వంవారికి వ్రాయరాదా?

• • •

ప్రత్యేక విలేఖరి మరికొన్ని జంతువులను ఇంటర్వ్యూ చేయా లనుకున్నారు. కాని, ఈలోపున అతడు కర్ఫ్యూ వేళలో, నిషిద్ధ ప్రదేశంలో ప్రవేశించిన నేరానికి. అతనిని బొంబాయి పోలీసులు అరెస్టు చేశారు ఈ ప్రత్యేక విలేఖరి చేతిలో వున్న "షార్ట్‌హాండ్ నోటు బుక్కు"ను పోలీసు చట్టం క్రింద "ప్రమాదకరమైన ఆయుధం"గా పోలీసులు పరిగణించి, అందులోనుంచి కొన్ని పుటలను స్వాధీనపరుచుకున్నారు. అందువలన ఇంతకన్న వివరాలు ప్రకటించడానికి వీలులేకపోయింది.

["నేషనల్ స్టాండర్డ్"నుంచి]

"భారత పరిశ్రమలపై విదేశీయుల ప్రాబల్యానికి ఇక స్వస్తి చెప్పాలి"

ఢిల్లీ అసెంబ్లీ సమావేశంలో శ్రీ ప్రకాశ్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— భారత పరిశ్రమలపై విదేశీయులకు ఎట్టి అధికారాలూ లేకుండా చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ శ్రీ ప్రకాశగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని గురించి ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు నేడు చర్చించారు.

తీర్మానం పూర్తిపాఠం

ఆ తీర్మానం పూర్తిపాఠం ఇది: "భారతదేశం బ్రహ్మాండమైన పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాన్ని తలపెట్టివున్నది. భారత పారిశ్రామిక యజమానులు కూడా ప్రస్తుతంవున్న పరిశ్రమలను అభివృద్ధిపరచడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నారు. అట్టి పరిశ్రమల పెట్టుబడి, యాజమాన్యం విషయంలో విదేశీయులు కంట్రోల్ అధికారాలు సంపాదించివున్నారు. అందువలన ఇకమీద భారత పరిశ్రమల విషయంలో ఒక విరాళంద్వారా, వాటాల అమ్మకంద్వారా, లేక అగ్రిమెంటు, కంట్రాక్టు మున్నగు ఏ పద్ధతిమూలంగాను విదేశీయులకు కలిగే అధికారాలను అరికట్టడానికి, వీలైతే వారికి యోగ్యంలేకుండా చేయడానికి అన్ని విధాలా చర్య తీసుకోవాలని కౌన్సిల్ సమేతుడగు గవర్నర్‌జనరల్‌ను అసెంబ్లీ కోరుతున్నది."

ఈ తీర్మానంపై మూడు గంటలసేపు చర్చ జరిగిన మీదట పారిశ్రామిక సరఫరాశాఖ సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారి విజ్ఞప్తిని అనుసరించి శ్రీ శ్రీ ప్రకాశగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఈ సందర్భంలో శ్రీ రాజగోపాలాచారిగారు ఇలా అన్నారు: "రాజకీయ రంగంలో వలెనే పారిశ్రామిక రంగంలో కూడా భారతీయులు స్వేచ్ఛాధికారాలు కలిగివుండాలని ఈ తీర్మానంలోవున్న ప్రధానోద్దేశంతో అందరూ ఏకీభవిస్తారు కాని, ఈ ఆశయసిద్ధికి ఈతీర్మానం సూచిస్తున్న పద్ధతి చాలా తీవ్రంగా వుంది. అందువలన ప్రభుత్వంవారు దానిని ఆమోదించలేకపోతున్నారు. శ్రీ కె. సి. నియోగిగారి అధ్యక్షతను పునర్నిర్మాణశాఖ సలహా సంఘంవారు తయారుచేసిన నివేదికనుగురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. అటుపైనవారు దేశంలోని ప్రస్తుతపరిస్థితికి అనుగుణంగా తమ విధానాన్ని నిర్ణయించుకుంటారు. ప్రస్తుత దేశపరిస్థితినిబట్టి మనం ఇతరులతో సంబంధం లేకుండా వుండలేము. ఈ విషయంలో సంకుచిత భారతీయ భావాలకు స్థానంలేదు. ఎందుకంటే మనకు అనేక విషయాలలో విదేశాల సహాయం అత్యవసరం. మనకు అనేక రకాల సామగ్రికావాలి వాటిని ఉత్పత్తి చేయవలసివస్తే, అందుకోసం మనం విదేశ పారిశ్రామికులతో అనేక విషయాలలో ఒడంబడికలు చేసుకోవలసివుంటుంది. ఈ కార్యం నెరవేరాలంటే కేవలం మనం తెప్పించే సరకులకు సొమ్ము చెల్లించినంత మాత్రంలో ఇది తీరిపోయే వ్యవహారం కాదు కాబట్టి ప్రస్తుతం ప్రతిపాదించిన స్వరూపంలోనే ఈ తీర్మానాన్ని సభవారు ఆమోదించాలని ఒత్తిడి చేయకూడదనే విజ్ఞప్తి చేస్తున్నాను."

చర్చ వివరాలు

శ్రీ శ్రీ ప్రకాశగారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు. "భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం లభించనున్నది దీనితోపాటు ఆర్థిక స్వాతంత్ర్యంకూడా మనకు కలగడం చాలా ముఖ్యం. విదేశీయ సంస్థలు నేడు భారతదేశానికి యంత్రసామగ్రి సరఫరా చేసేముందు, భారత పరిశ్రమలలో వాటికి భాగస్వామ్యాన్ని షరతుగా చేసుకుంటున్నవి.

ఇట్టిస్థితికి మనం ఒడబడలేము. ఎవ్వరి విషయంలోను మనకు మోమాటం వుండకూడదు. సొమ్ము చెల్లిస్తే సరకు ఇవ్వడానికి సమ్మతించే వారితోనే మనం వ్యవహరించాలి. కొన్ని పరిశ్రమల విషయంలో బ్రిటన్ అమెరికాలలోని నిపుణుల సహాయం మనకు అత్యవసరమని ఒప్పుకుంటాను-కాని, ఆదేశాలకు మనం యుద్ధకాలంలో ఎంతోసహాయం చేసివుండగా, ఆదేశాలిప్పుడు మనకు కావలసిన సహాయాన్ని నిరాకరించడం సముచితంకూడా."

శ్రీ వేదిలాల్ లల్లూభాయ్ ఈ తీర్మాన ప్రతిపాదనను బలపరుస్తూ పారిశ్రామికాభివృద్ధి సందర్భంలో రష్యా కనపరుస్తున్న ఆదర్శాన్ని భారతదేశం అనుసరించాలన్నారు.

ఖాన్ అబ్దుర్ ఘనీఖాన్ (కాంగ్రెస్) ఈతీర్మానాన్ని ప్రతిఘటించారు. ఆయన ఇలా చమత్కరించారు: "ఈ తీర్మానాన్నిబట్టిచూస్తే, భారతదేశంలోని దారిదోపిడిగాళ్లతప్ప, బ్రిటన్ అమెరికాలలోని దారిదోపిడిగాళ్లు భారతీయుల ఆస్తిని దోచుకోకూడదని భారత ప్రభుత్వం ఒక శాసనం చేయాలన్నట్లుగావుంది."

ఇంకా ఆయన ఇలా అన్నారు: "భారతదేశ పరిశ్రమల సముద్ధరణకు ప్రపంచంలో విదేశం పెట్టుబడిచేసిన మూలధనాన్ని ఉపయోగించినా తప్పులేదు. ఆ సొమ్ము దేశక్షేమానికి వినియోగమయేలాగచేయడమే ముఖ్యం అయినా ఇండియా దోపిడిగాళ్లకు గురికాకుండా చేయడం ముఖ్యమే. దేశం బ్రహ్మాండమైన సమస్యలను ఎదుర్కోవలసివున్నది దీనికి విశేషంగా సొమ్ముకావాలి. భారతదేశ క్షేమానికై ఎంతసొమ్మును వ్యయపరిస్తే అంతమంచిది.

బండి లాగడానికి ఎన్ని గుర్రాలుంటే అంత చురుకుగా ప్రయాణం సాగుతుంది. కాని, గుర్రాలన్నీ మనల్ని హింసించడానికి మీదికి ఉరకబోతే, వాటిని మనం నివారించక తప్పదు. ఈ విషయంలో కథియవార్ గుర్రమైనా సరే, లండన్ గుర్రమైనా సరే, మనను హింసించడానికి ఏదైనా ఒకటే కాబట్టి వాటిలో దేనినీ దగ్గరకు రానివ్వకూడదు. (నవ్వు)

మనం లాభాలవిషయంలో పెట్టుబడిదారులకు తగినంత అవకాశం కలిగించాలి. ఈ ప్రాతిపదికపై భారతదేశాభివృద్ధికి తోడ్పడదలచిన దేశ ప్రజలను మనం ఆహ్వానించాలి ఇండియా అభివృద్ధికి కావలసిన సాధన సంపత్తిని మోసుకుంటూవచ్చే గాడిద తెల్లదైనా, నల్లదైనా తేడేమి? ఎబ్బుకు జాతి మత వర్ణ విచక్షణలు లేవుకదా? అమెరికాలో నేడు శ్వేతజాతికి చెందినవారు సినీమాలలోగాని, రైళ్ళలో-నీగ్రోలసరసను కూర్చోరు. కాని, నీగ్రోలకై టూత్ బ్రష్షులు సిగరెట్లు తయారుచేయడానికై అటుఒక ఫ్యాక్టరీస్థాపనకు, లేక వ్యాపారస్థాపనకు భావ్యం అనుమతిస్తారు. ఆ కర్మాగారంలో పనిచేయడానికి అనేకవేలమంది శ్వేతజాతి స్త్రీలను నియమిస్తారు."

డాక్టర్ జియా ఉద్దీన్ అహ్మద్ ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి సొమ్ము మాత్రమే ప్రధాన కాదనీ, సొమ్ముకన్న సాంకేతిక నిపుణుల సహాయం అతిముఖ్యమని అన్నారు.

మిస్టర్ షైనన్ ప్రసంగిస్తూ ఈ తీర్మానంలోని ముఖ్యోద్దేశం చెడకుండా, అందలి పదప్రయోగాన్ని మార్పుచేయాలని సూచించారు.

శ్రీ కె. సి. నియోగి ప్రతిఘటన

శ్రీ కె. సి. నియోగిగారు ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు:

"ఈ తీర్మానంలోని ప్రధాన సూత్రాన్ని నేను ఆమోదిస్తున్నాను. కాని, దానిలోని పదప్రయోగం చాలా తీవ్రంగా వున్నందున దానిని నేను ఆమోదించలేకున్నాను. నా అధ్యక్షతను పనిచేసిన పునర్నిర్మాణ సలహా సంఘంవారు ఈ సమస్యను గురించి ఇదివరకే ఆలోచించివున్నారు. ముద్రణ సంబంధమైన చిక్కులద్వారా ఇప్పటివరకు మాసంఘంచేసిన సిఫారసులను వెల్లడిచేయడానికి వీలులేకపోయింది. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మూలధనం ఇండియాలోనే లభించగలదని మా సంఘంవారు నిర్ణయించుకున్నారు. కాని, ప్రత్యేకంగా కొన్ని పెద్దపరిశ్రమస్థాపన సందర్భంలో మనం విదేశపారిశ్రామికుల చెప్పుచేతలకు లోబడివుండక తప్పదు.

"ఇట్టి పరిశ్రమల విషయంలో కంట్రోలు అధికారాలు భారతీయులకే వుండవచ్చు, పరిమితకాలం మాత్రం విదేశస్థులు ఇట్టి పరిశ్రమలను కంట్రోల్ చేయడానికి, పరిశ్రమలను సాగించడానికి అధికారమివ్వాలి ఈ ఒక్క విషయంలో తప్ప తక్కిన పరిశ్రమల పెట్టుబడి, యాజమాన్యం విషయంలో విదేశీయుల సహాయం మనకు అనవసరమని మా సంఘం నిర్ణయించింది. ప్రస్తుత పరిస్థితిలో ఇట్టి తీర్మానాన్ని ఆమోదించడం సముచితం కాదనే నా అభిప్రాయం."

మనసుబేదార్ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ, ఈ సమస్యను గురించి సమగ్రంగా ఆలోచించడానికి ప్రభుత్వంవారు ఒక సంఘాన్ని నియమించిన మీదటగాని ఈ తీర్మానం విషయంలో చర్యతీసుకోడానికి వీలుపడదన్నారు. ఇట్టి తీర్మానాన్ని అమలు జరపడంలోకూడా న్యాయ సంబంధమైన చిక్కులు వస్తాయన్నారు.

కమ్మదనము, ఘాటు, సువాసనలకు ప్రఖ్యాతివహించు
వాసు మదాసునస్యం
3 తులముల డబ్బాలలో కూడా దొరకును.
VASU BHUPENDRANATH & CO.,
KODAMBAKKAM, MADRAS. BEZWADA.

"వినిక్రిన్"
గర్భిణీ స్త్రీలకు, ప్రసవించిన తల్లులకు, గర్భస్రావం కలిగిన వారికి, తదితరులకు పుష్టిని, జీవశక్తిని ప్రసాదించగల అమోఘమైన మిష్కోవారి ప్రొడక్టు.
వినిక్రిన్ శుష్కించిపోయిన టిష్యూలను పునర్నిర్మాణం చేస్తుంది క్షీరసంవృద్ధిని కలిగిస్తుంది జీర్ణశక్తిని అధికంచేస్తుంది లివర్‌బాధలకు అద్భుతంగా పనిచేయగల టానిక్ నరాలకు ఉపశాంతి కలిగించే ఔషధం.
వినిక్రిన్ అమూల్యమైన టానిక్. అది జీవామృతంవంటిది.
ది మైసూర్ ఫార్మకూటికల్ కార్పొరేషన్
పి. బి. 82. బెంగుళూరు
అతి ప్రశస్తమైన అన్ని ఆయుర్వేద ఔషధాలకు ఆలయం

వర్తకులకు చక్కని తరుణం
కమీషనుపద్ధతిమీద ఏ వ్యాపారం సరకునైనా తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానంలో ఏ ప్రాంతానికైనా లాభకరంగా విడుదలచేయించడానికి మేము సంతోషంతో ఏర్పాటుచేస్తాము. సరుకులో నూటికి 50 వంతులను ముందుగా అడ్వాన్సు చేయగలం.
(ఉత్తర ప్రత్యుత్తరాలను దయచేసి ఇంగ్లీషులోనే వ్రాయండి)
V. SANKARANARAYANA REDDIAR,
General Merchant & Commission Agent, Kayangulam, TRAVANCORE STATE.

ప్రశస్తమైన హిమాలయా కస్తూరి, కాశ్మీరం, స్పెయిన్ దేశాల కుంకుమ పువ్వు, నేపాళదేశపు సిలాజిత్, అంబర్, ముత్యాలు మొదలయినవాటినే వాడండి. ఇవి భారత వైద్యశాస్త్ర ప్రవీణులచే ఆమోదింపబడినవి మీ ఔషధాలకు గర్వించండి.
Sign of Purity
HIMALAYA STORES OTTAPALAM HSO
కట్టలయిదారులు:— హిమాలయా స్టోర్స్
(గ్రేజెస్ట్ ఇంపోర్టర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ ఆఫ్ క్వాలిటీ హిమాలయా టిబెటన్ అండ్ ప్రాడక్ట్స్ ఇన్ సౌత్ ఇండియా)
88, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.
ధరలపట్టీ ఉచితం. టెలిగ్రామ్: SILAJIT

ది చిత్తూర్ డిస్ట్రిక్ట్ యారన్ అండ్ క్లాత్ మర్చెంట్స్ కాన్ఫరెన్సు
(చిత్తూరు డిస్ట్రిక్ట్ యారన్ మర్చెంట్స్ అసోసియేషన్ యాజమాన్యాన ఏకాంబర కుప్పం, నగరి పోస్టు)
నగరివద్ద పుదుపేటలోని శ్రీ శివశక్తివేల్ టాకీస్‌లో
47 ఫిబ్రవరి 23 ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు.
ఈ సభవారు తమకు జరిగిన అన్యాయాలనుగురించీ, వర్తకులను తొలగించి వారి స్థానాలలో సహకారసంఘాలను స్థాపించాలని సంకల్పించిన ప్రభుత్వంవారి టెక్స్‌టయిల్ విధానాన్నిగురించీ చర్చిస్తారు నూలు, బట్టల వ్యాపారస్థులు, వర్తకసంఘాలవారు అధిక సంఖ్యాకులుగా సభకు హాజరు కాగోరుతున్నాము.
ప్రతినిధి రుసుము
ఒక్కొక్క సంఘానికి రు 25/- (పదిమంది సభ్యులు హాజరు కావచ్చు)
ఒక్కొక్క వర్తకునికి రు 2/8/-
ఆహ్వాన సంఘ సభ్యులకు రు. 10/-
సభకు హాజరు కాగోరు ప్రతినిధులు ఈ దిగువ సంతకందారునికి 15.2.47 లోగా తెలియజేయవలెను —
శ్రీ కె. వరదాచారియార్, బి. ఏ; బి. ఎల్; ఎమ్. ఎల్. ఏ, సభ కార్యక్షతవహిస్తారు.
నగరి, 7-2-47. వి. ముత్తు మునియప్పన్, ఆనరరీ మేనేజర్.

ది ఆర్యన్ ఛాంపియన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(హెడ్ ఆఫీసు : బొంబాయి)
ప్రకటన
ఇందుమూలంగా "ఆర్యన్ ఛాంపియన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్" వారి మద్రాసు బ్రాంచి '47 ఫిబ్రవరి 5 వ తేదీనుంచి 201, లింగిచెట్టి వీధిలోనికి మార్చబడుతుందని మా పోషకులకు, పాలిసీహోల్డర్లకు కంపెనీకి సంబంధించిన తదితరులకు తెలియజేస్తున్నాము
ఇకముందు ఉత్తరప్రత్యుత్తరాలు ఎంక్వయిరీలు ఈ మార్పును గమనించి జంపగోరుతున్నాము.
జీతంమీద గుంటూరులో పనిచేయడానికి ఇన్‌స్పెక్టరు కావలెను.
టి. కె. డి. పిళ్లై, బ్రాంచి సెక్రెటరీ.

ఫోను నెం. 128 టెలిగ్రామ్ అడ్రస్సు: "నాన్‌జిసేట్"
జైహింద్
షా గణపత్ దేవరాజ్, బెజవాడ
మునిసిపల్ ఆఫీసు యెదుట
● వేగరో నూనె తెంకరయిచ్చిన వర్తకులకు ఎటువంటికి పనికివచ్చు భారీ మోబిల్ ఆయిల్, రెండు మూతలుగల పీపాలు ధర రు 13/- నుంచి 17/- లకు మావద్ద దొరకును. పీపాల బింకులు (మూతలు) చిన్నవికం, పెద్దవి స్టాకు యున్నవి ఎన్నదన పీపాలకు చిన్న, పెద్ద రంధ్రములకు మరియుకూడా రెడీగాయున్నవి. 12, 16 బిందెలు నీరు పోసుకొనుటకు, యింటిలో ధాన్యాదులు నిల్వయుంచుటకున్ను ఎలుకలబారినుంచి రక్షించుటకు పీపాలు రెడీగాయున్నవి. హాట్, కాటన్, వాటర్‌ప్రూఫ్, టార్‌వాలిస్సు అస్కనైజలలో దొరకును పొగాకు బేరన్‌లకు మా తాల్కు చవుకరకము పీపా రేకులను ఉపయోగించుడు.
"ఎవర్ షార్ప్ గోల్డు క్యాప్" అమెరికన్ ఫౌంటెన్ పెన్నులు వచ్చుచున్నవి. వెల రు. 15/-. "సాఫ్ జేన్, చవుకరకం బెల్లం, పంచదార మిల్లు తీయు రసము, పోసుకొనుటకు రు. 8/- లగాయతు 10/- వరకు ఖాళీ పీపాలు దొరకును. నీరు పోసుకొను కాటన్ టెంకులు మావద్ద దొరకును."

శ్రీ కృష్ణాశ్రమం హరిజన ఇన్‌డస్ట్రియల్ స్కూలు, గుంటూరు

1. ధాన్యము, ముడిబియ్యముగా విసరు చేతి మిషన్‌లు విక్రయించుచున్నాము. మిషన్ 18 ఆశ్రమం డెలివరి ధర రు 250-0-0.

2 స్టీల్ ట్రంకులు సైజులు వారిగా తయారు చేసి కంట్రోలు ధరలకు హోలుసేలుగా అమ్మబడుచున్నవి.

3 చేతితో తయారైన కాగితములను విక్రయించుచున్నాము

మద్ది వెంకటరంగయ్య, మేనేజింగు ట్రస్టీ.

There is none better than JAMUNA HERBAL OINTMENT



A Magic Cure for Wounds, Cuts, Burns, & All Skin Diseases

జమున

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జిమొదలగు సమస్త చర్మవ్యాధులకు మాస్యుటలో పేరుగాంచినది.

...SAY CHEMICAL WORKS, GUNTAKAL

అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

ఏ. రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: బళ్లారి

ఈ బ్యాంకు ఇప్పుడు ఏడాదికి 3 పర్సెంటుచొప్పున మూడునెలలకు, అంతకన్న ఎక్కువ కాలపరిమితికి సేవింగ్సు డిపాజిట్లు తీసుకుంటారు. 30-6-1947 వరకేదిక వాటి కాలపరిమితి పూర్తి కాగలదు.

బళ్లారి,) వి. వి. శేషగిరిరావు.
21-1-47.) వి. కామ్, సెక్రేటరి.

టాన్సో-క్యూర్

ఆపరేషన్ లేకయే

గొంతులోనికండలను మాగించును.

వెల ముందు సీసా రు. 4/.

ఇతర అన్నిరకముల ఆయుర్వేద ఔషధములు దొరకును.

శ్రీచెన్నకేశవఫార్మసి, మునిపట్నం.

వి టా - అ శో క

అపూర్వ ఏర్పాటు. శ్వేతర క్తప్రదరము, ఋతుశూల ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్రపట్టకుండుట, బలహీనము మొదలగు గర్భాశయవ్యాధులను పోగొట్టి, టానిక్కుగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.

మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు

అన్ని బజార్లలోను స్టాకిస్టులు కావలె.

10000000 ఫోటోలు

కోటి ఫోటోలను లక్షియుండుకు సప్లయి చేయగలిగినందుకు మేము గర్వించుచున్నాము 100 దేశీయనాయకుల, సినిమాస్టారుల ఫోటోలు 8 దక్కని పాకెటుసైజు ఆల్బములలో వి పి పి ద్వారా 3-0-0 ఏజెంట్లు కావలెను

జీన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles ! speedy and harmless ! Rs. 3-, Special Rs. 5- & Extra-Special Rs. 8-, (V.P. As 12)

Mrs. P. DEVEL, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA

Stockist —HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక.— ఆశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిస్టర్డు) "రజో-నియోజని" తీస్కొనుడు. ఏరహాయమైనది ఎటు వంటి పరిస్థితుల లోను, 4, 5 మాసములుగా ఆగిపోయినను 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు 7-8-0 వి. పి. అ 0-12-0 లు రోధక్ సంతాన నిగ్రహమునకు. శ్రేష్ఠమైన మందు ఒకమారు వాడినచో కడుపులోనికి తిరిగి రావలెను ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు 5/- తాత్కాలికము రు 2-8 వి. పి. అ 12 జాబులు యింగ్లీషులో వ్రాయాను

KAVIRAJ M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA

120-1,1, Upper Circular Road, CALCUTTA 9.

★★ అమెరికా విజ్ఞాననిధులు

నోబుల్ బహుమానంపొంది ప్రపంచ మన్ననలందిన ప్రముఖులు

వివిధ విజ్ఞాన శాఖలలో పరిశోధనలు సల్పి ప్రపంచంలోని శాస్త్రవేత్త లందరిలోను ప్రథమంగా నిలిచినవారికి 1901 డిసెంబరు నుంచి ప్రతిసంవత్సరం నోబెల్ బహుమానాలు ఇవ్వబడుతున్నవి డైనమైటును తయారుచేసి విశేషంగా ధనం ఆర్జించిన ఆల్‌ఫ్రెడ్ బి. నోబెల్ 1896 వ సంవత్సరంలో ఇందు నిమిత్తం ఒక నిధిని ఏర్పాటుచేసి చనిపోయాడు

ఏటేటా ఇవ్వబడే అయిదు నోబెల్ బహుమానాలలోను ఈ యేడు నాలుగు బహుమానాలు అమెరికన్‌లకు లభించాయి. ఈ బహుమానాల వివ్వడం ఆరంభమైనప్పటినుంచి నాలుగు బహుమానాలు ఒక సంవత్సరంలో ఒకే దేశానికి చెందినవారికి లభించడం ఇదే మొదటిసారి

అమెరికాకు లభించిన నోబెల్ బహుమానాలు రసాయన శాస్త్రం, పదార్థవిజ్ఞాన శాస్త్రం, ప్రపంచ శాంతి, శరీర వైద్యశాస్త్రాలు—ఈ నాలుగు శాస్త్రాలలోను పరిశోధనలు సలిపి అగ్రగణ్యులని పించుకొన్న వారి కివ్వబడ్డాయి. వీటిలో రసాయన శాస్త్రం విషయంలో ముగురు సమాన ప్రతిభగల శాస్త్రజ్ఞు లుండడంవల్ల రసాయన శాస్త్ర బహుమానాన్ని ఆ ముగ్గురికి విభజించారు. అలాగే శాంతి బహుమానంకూడా ఇద్దరు అమెరికన్‌లమధ్య విభజించబడింది. ఈ విధంగా అధికంగా వచ్చిన మూడు బహుమానాలూకూడా అమెరికన్ శాస్త్రజ్ఞులకే దక్కడం మరొక విశేషం. అంటే 1946 వ సంవత్సరంలో ఆరుగురు అమెరికన్ పురుషులకు—వీరిలో ముగ్గురు రసాయన శాస్త్రజ్ఞులు, ఒకరు పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త, ఒకరు వైద్యశాస్త్రజ్ఞుడు, ఒకరు క్రైస్తవమత గురువు (ఇవాంజెలిస్ట్)—శాంతివాదిని అయిన ఒక అమెరికన్ విదుషీ మణికి మొత్తం అమెరికాకు ఏడు నోబెల్ బహుమానాలు లభించాయన్నమాట. ఒకేదేశానికి చెందినవారికి ఇన్ని నోబెల్ బహుమానాలు ఏ సంవత్సరంలోనూ లభించలేదు.

1946 వ సంవత్సరపు శాంతి బహుమానం డాక్టర్ జాన్, ఆర్. మాట్‌కు, ప్రొఫెసర్ ఎమిలీ గ్రీన్‌బాల్చ్‌కి పంచి ఇవ్వబడింది. డాక్టర్ మాట్ క్రైస్తవ యువజనసంఘం (వై. ఎమ్. సి. ఎ) కార్యదర్శకుడు. ప్రొఫెసర్ ఎమిలీ బాల్చ్ ఒక ప్రఖ్యాత ఆర్థికశాస్త్రజ్ఞురాలు. ఈమె అనేక అంతర్జాతీయ మహోద్యమాలకు నాయకురాలుగా పనిచేసింది. స్త్రీల అంతర్జాతీయ శాంతి లీగ్‌కు గౌరవాధ్యక్షురాలు ఈమె గడించిన శాంతి బహుమానం అమెరికాకువచ్చిన శాంతి నోబెల్ బహుమానాలలో ఎనిమిదవది. అమెరికాకువచ్చిన ప్రప్రథమ నోబెల్ బహుమానం 1906 వ సంవత్సరంలో రష్యా-జపాన్ యుద్ధాన్ని అంతమొందించి, సంధిచేయించేనిమిత్తం చేసినకృషికి అమెరికా ప్రెసిడెంట్ థియొడోర్ రూజ్వెల్ట్‌కు ఇవ్వబడింది.

పిమ్మట ఈ బహుమానం 1912 లో థియొడోర్ రూజ్వెల్ట్ అధ్యక్షుడుగా వున్నప్పుడు అమెరికా విదేశాంగ కార్యదర్శిగా పనిచేసిన ఎలీహూ రూట్‌కు ఇవ్వబడింది. తరవాత 1919లో నానాజాతి సమితి స్థాపనకై కృషిచేసి కృతకృత్యుడైన అమెరికా ప్రెసిడెంట్ వుడ్రో విల్సన్ ఈ శాంతి బహుమానం సంపాదించాడు. ఆ పిమ్మట ఈ బహుమానం 1925 లో చార్లెస్ జి డావెస్‌కు; 1929 లో ఫ్రాంక్ బి. కెల్లాగ్‌కు; 1931 లో జేన్ ఆడమ్స్ అనే ఆమెకు, నికోలస్ ముర్రే బట్లర్‌కు మిత్రరాజ్య సమితికి మూలకారకుడైన కార్డెల్ హల్‌కు లభించింది.

శరీర వైద్య శాస్త్రాలు

1946 లో శరీర వైద్యశాస్త్రాల నోబెల్ బహుమానం సంపాదించిన డాక్టర్ హెర్మన్ జె. ముల్లర్, వంశానుగత వాహికలపై (క్రోమోజమ్స్) ఎక్స్‌రే కిరణాలను ప్రయోగించి తత్ఫలితంగా మానవులలో ఒక తరంనుంచి మరొక తరానికి సంక్రమించే "స్వభావంలోకలిగే మార్పు" లను గుర్తించారు ఈ శాస్త్రంలో నోబెల్ బహుమానం పొందిన అమెరికన్‌లలో ఇతడు పదవ వాడు. వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమానం పుచ్చుకొన్న మొదటి అమెరికా దేశస్థుడు డాక్టర్ ఎలెక్సిస్ కారెల్, ఇతడు 1912 లో, తెగిపోయిన రక్తనాళాలను కుట్టడం, చెడిపోయిన శరీరావయవాలను తీసివేసి వాటిస్థానే కొత్త అవయవాలను అతికించడం మొదలైన అద్భుతవిషయాలను శస్త్రచికిత్సలో కనిపెట్టాడు.

తరవాత 1930 వరకు అమెరికన్ వైద్యశాస్త్రజ్ఞులెవరికీ నోబెల్ బహుమానం రాలేదు. మానవరక్తం విషయమై పరిశోధనలు సల్పి ఒక వ్యక్తి రక్తం మరొక వ్యక్తికి ప్రమాదం లేకుండా ఎక్కించేపద్ధతి కనుక్కున్నందుకు అమెరికన్ డాక్టర్ కార్ల్ ల్యాండ్‌స్టీనర్‌కు 1930లో ఈ బహుమానం ఇచ్చారు.

తరవాత 1933 లో క్రోమోజమ్స్‌పై పరిశోధనలు జరిపి కొత్తవిషయాలను కనుక్కున్నందుకు డాక్టర్ థామస్ హంట్ మార్గన్‌కు; 1934 లో పాండురోగానికి సరియైన చికిత్స కనిపెట్టినందుకు జార్జ్ ఆర్. మినాట్, విలియం పి. మర్ఫీ, జార్జ్ హెచ్ విప్పుల్ అనే ముగ్గురు అమెరికన్ డాక్టర్లకు; 1943లో రక్తాన్ని పేరుకోనిచ్చే "కె" విటమిన్‌ను తయారుచేసినందుకు డాక్టర్ ఎడ్వర్డ్ ఎ. డోయ్‌సీకి (అదేవిటమిన్‌నుకనిపెట్టిన డేనిష్ డాక్టర్ హెన్రిక్ డామ్‌కు కూడా యీ బహుమానం పంచి ఇచ్చారు); 1944 లో, నరాలపై విద్యుచ్ఛక్తి తరంగాలను ప్రసరింప జేయడంవల్ల నరాలలో కలిగే మార్పు లను గమనించి, ఆ పరిశోధన ఫలితంగా మెదడుకు నరాలకు వ్యాధులు జరిగినప్పుడు దానిని కనిపెట్టే యంత్రాన్ని సృష్టించినందుకు డాక్టర్ జోసెఫ్, డాక్టర్ హెర్బర్ట్ ఎస్ గేస్సర్‌లకు ఈ బహుమానం లభించింది.

ఉత్తమ సారస్వతానికి ఇంతవరకు ముగ్గురు అమెరికన్లు మాత్రమే నోబెల్ బహుమానం పొందారు ఈ సారస్వత బహుమానం, 1930లో పత్రికాసంపాదకుడు, నవలా రచయిత, నాటకకర్త అయిన సింక్లయర్‌లూయిస్, 1936 లో ప్రఖ్యాత నాటకకర్త యూజీన్, ఓ నీల్‌కు; 1938 లో "ది గుడ్ ఎర్త్" అనే నవల రచించి జగద్విఖ్యాతి గడించిన పెరల్ ఎస్. బక్ అనే ఆమెకు లభించింది.

రసాయన శాస్త్రం

రసాయన శాస్త్రంలో ఇంతవరకు నలుగురు అమెరికన్‌లకు నోబెల్ బహుమానం వచ్చింది 1946 లో ఇది ప్రోటీన్ అణువుపై పరిశోధనలు సల్పి కొత్త సంగతులను కనుక్కున్నందుకు డాక్టర్ జేమ్స్ బి సమ్నర్, డాక్టర్ వెండెల్ ఎమ్. స్టాన్లే, డాక్టర్ జాన్ హెచ్ నార్త్రాప్ అనే రసాయన శాస్త్రజ్ఞులకు ఇవ్వబడింది.

రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమానం పొందిన మొదటి అమెరికన్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ థామస్ డబ్ల్యూ. రిచర్డ్స్. పరమాణువుల బరువు సరిగా నిర్ణయించినందు కితనికి 1914 లో బహుమాన మివ్వబడింది.

తిరిగి 1932 వరకు అమెరికన్ల కెవరికీ రసాయన శాస్త్రంలో బహుమానంరాలేదు ఈసంవత్సరంలో ఉపరితల రసాయనశాస్త్రం (సర్‌ఫేస్ కెమిస్ట్రీ)లో చేసిన కృషికి ఇర్వింగ్ లాంగ్‌మ్యూర్ అనే శాస్త్రజ్ఞుడికే బహుమానమిచ్చారు.

రసాయన శాస్త్రంలో మూడవసారి 1934 లో "బరువు నీరు"ను (హెవీ వాటర్) కనిపెట్టిన డాక్టర్ హెరాల్డ్ సి. యూరేకి బహుమానంలభించింది.

పదార్థ విజ్ఞానశాస్త్రం

పదార్థ విజ్ఞాన శాస్త్రంలో ఇంతవరకు ఎన ముందుగురు అమెరికన్‌లకు నోబెల్ బహుమానం లభించింది.

పదార్థ విజ్ఞాన శాస్త్రంలో యీ బహుమానం పొందిన మొదటి అమెరికా దేశస్థుడు ఆల్బర్ట్ ఎ మైకేల్‌సన్, అగోళ దూర ప్రమాణాలను నిర్దుష్టంగా కొలవడానికి పనికివచ్చే ఉపకరణాలను కనిపెట్టినందుకు కితనికి 1907 లో నోబెల్ బహుమాన మివ్వబడింది. ఆల్బర్ట్ మైకేల్సన్ గణితశాస్త్రజ్ఞులలో అగ్రగణ్యుడు అగోళ గమనాన్ని ఇదమిత్థమని నిర్ణయించడం అసాధ్యమని ఇతడు నిరూపించాడు ఇతని సిద్ధాంతాలను ఆధారంగా చేసుకునే తరవాత ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ "తారతమ్య సిద్ధాంతము"ను (థీరీ ఆఫ్ రెలెటివిటీ) కనిపెట్టి నోబెల్ బహుమానం సంపాదించాడు

ఈ శాస్త్రంలో బహుమానం బడసిన రెండవ అమెరికన్ డాక్టర్ రాబర్ట్ ఎ మిల్లికన్ ఇతడు ఆల్బర్ట్ మైకేల్‌సన్ శిష్యుడు కాస్మిక్ కిరణాలను గురించి పరిశోధనలు జరిపిన యితనికి 1923 లో యీ బహుమానం వచ్చింది తిరిగి డాక్టర్ మిల్లికన్ శిష్యుడైన కారల్ డి. ఆండర్సన్‌కు, కాస్మిక్ రశ్మి ప్రసారంపై చేసిన పరిశోధనలకై 1936 లో నోబెల్ బహుమానం లభించింది అయితే ఆ యేడు బహుమానాన్ని ఇతనికి, ఇతనితో సమాన ప్రతిభను ప్రదర్శించిన ఆస్ట్రియాకు చెందిన డాక్టర్ విక్టర్ హెస్‌కు పంచిపెట్టారు

తరవాత 1927 లో, డాక్టర్ ఆర్థర్ హోలీ కాంప్టన్‌కు, ఆంగ్లదేశస్థుడైన డాక్టర్ ఛార్లెస్ టి. విల్సన్‌కు—ఇద్దరికీ, పరమాణువులనుండి ప్రతిఫలించిన ఎక్స్-రే కిరణాల ఫలితాలకు సంబంధించిన "కాంప్టన్ ఫలితాలు" అనే విషయాన్ని గురించి సాగించిన పరిశోధనలకై నోబెల్ బహుమానం పంచియివ్వబడింది.

మరి పది సంవత్సరాలకు 1937 లో డాక్టర్ క్లింటన్ జె డేవిస్సన్ కీ శాస్త్రంలో బహుమానం వచ్చింది గాని, ఇతడుకూడా దానిని మరొక ఆంగ్ల శాస్త్రవేత్తతో పంచుకోవలసి వచ్చింది.

పరమాణు పరిశోధనకై బహుమానాలు

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎర్నెస్టు ఓ లారెన్సుకు, పరమాణువిస్ఫోటక యంత్రం "సైక్లోట్రన్" తో అనేక ప్రయోగాలు సలిపి ఎన్నో కొత్తసంగతులను కనిపెట్టినందుకు 1939 లో నోబెల్ బహుమాన మివ్వబడింది. ఇతడు పరమాణు నిర్మాణక్రమం, పరమాణు హృదయం మొదలైన సూక్ష్మ రహస్యాలను పరిశోధించి, ఒక విధమైన పరమాణువును మరొక విధమైన పరమాణువుగా మార్చడాన్ని సాధించాడు.

అయస్కాంత తత్వాన్ని గురించి జరిపినసూతన పరిశోధనలకై 1944 లో డాక్టర్ ఇసిడార్ ఐ. రాబీకి నోబెల్‌బహుమానం అందజెయ్యబడింది 1946లో గురుతరోత్పీడన భౌతిక శాస్త్రంలో (హై-ప్రెషర్ ఫిజిక్స్) పరిశోధనలు గావించిన హార్వార్డ్ విశ్వవిద్యాలయం గణితశాస్త్రోపాధ్యాయుడు డాక్టర్ పెర్సీ డబ్ల్యు. బ్రిడ్గ్‌మన్ నోబెల్ బహుమానం అందుకొన్నారు.

సంవత్సరానికి అయిదు చొప్పున గత 45 సంవత్సరాలలోను ఇవ్వబడిన నోబెల్ బహుమానాలలో 30 బహుమానాలు అమెరికా దేశస్థులకు వచ్చాయి మొత్తంమీద 37 మంది అమెరికనులు నోబెల్ బహుమానాలు సంపాదించిన గౌరవం పొందారు, వీరిలో పదిమంది శాంతి దూతలు, పదిమంది పదార్థవిజ్ఞాన శాస్త్రవేత్తలు వున్నారు.

తారాబలం-చంద్రబలం

[ఫిబ్రవరి 9 వ తేదీ ఆదివారంనుంచి, ఫిబ్రవరి 15 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి

వృషభంలో రాహువు, కర్కాటకంలో శని వృశ్చికంలో గురుకేతువులు ధనుస్సులో శుక్రుడు, మకర, కుంభములలో రవి, మకరంలో కుజుడు, కుంభంలో బుధుడు.

• • •

ఈ వారం బంగారుధర కొంత తేజీగా ఉండే సూచన లున్నవి వారంమధ్యలో హఠాత్తుగా కొద్ది మంది కనబడినా నిలవదు.

• • •

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]

ఇది అవయోగకాలం కాదుకాని, ప్రతి చిన్న పనికీ కూడా ఏవో ఆటంకాలు కనబడుతూ ఉండటంవల్ల, మనస్సుకు కొంత బేజారుగా ఉండక తప్పదు. అయితే, చివరకు ఏదో ఒక విధంగా మీరు తలచిన ప్రయోజనం కలుగుతుంది ఇష్టం లేకపోయినా, ప్రయాణాలు చేస్తారు శుభకార్యాలు నెరవేరుతవి. కోర్టు కచేరీ వ్యవహారాలు అనుకూలం అయ్యేటట్లు కనబడు వి. అయితే, అవి నిదానంగా పరిష్కారమవుతవికాని, త్వరగా తేలవు లోలోపల బాధపడుతూనే ధనం అమితంగా ఖర్చుపెయ్యవలసి ఉంటుంది ఇండ్లు, భూములు మొదలయిన స్థిరాస్తి ఆర్జించటానికీ వృద్ధిచెయ్యటానికీ అనుకూలంగా ఉంది సాధు. సత్పురుషుల సహవాసంతో కాలం సుఖంగా గడుస్తుంది. వృత్తిలో వృద్ధి. 13, 14, 15 లలో విశేష ధనలాభం, పుణ్యకార్య సిద్ధి, సద్గోష్ఠి

వృషభం [కృత్తిక 2, 3, 4 పా; రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఒక్క నిముషమైనా తీరిక వుండదు. ప్రారంభించినపనులు గౌరవం పోకుండా యెట్లా నెరవేరుతవనే తహతహ అమితంగా వుంటుంది. నిజానికి మీరు అంతగా ఆదుర్దా పడవలసిన అవసరం లేదు మీ ఆప్తులు మీకు సహాయంచేస్తారు, మీరు తలచినదానికన్నా ఎక్కువ తృప్తికరంగా పనులు నెరవేరుతవి. మీరు శ్రమపడినా, ధనవ్యయం చేసినా, కొందరు గేలిమాటలు మాట్లాడుతారు కాని, వాటిని మీరు లెక్కచేయ నవసరంలేదు ధనాదాయం విషయంలో తగాదాలురావచ్చు కాని, రాజీమార్గంగా పోవటంమంచిది మీ ప్రయాణంవల్ల ధనలాభం, గౌరవవృద్ధి కలుగుతవి శుభకార్యాలు యెక్కువ తృప్తికరంగా నెరవేరుతవి వాతదోషంవల్ల అనారోగ్యం చేస్తుంది జూదం వంటి పనులలో దిగితే నష్టం వస్తుంది. 15, 16 లలో సంతోషసంచారం, అనారోగ్యం.

మిథునం [మృగశిర 3, 4 పా: ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

గడచినవారముకన్నా యెక్కువ అసంతృప్తికరంగా ఉంటుందని కనబడుతుంది ధనం గురించి చిక్కులు యెక్కువ అవుతవి మీ యిష్టం దూలలో మీ నోటివెంట వచ్చే పిసుగుమాటలవల్ల, లేనిపోని కలతలు, కలహాలకు దారితీస్తవి కొన్ని సమయాలలో అప్పు చెయ్యకపోతే, గౌరవం పోతుందేమో ననే భయం కలుగుతుంది, కాని, చేసినందువల్లకూడా యిబ్బందులే. కుటుంబంలోనివారి అనారోగ్యంవల్ల అమితంగా ధనవ్యయం కావటమేకాకుండా, ద్రిప్పటు, శ్రమ యెక్కువవుతవి దుఖావార్తలు యెక్కువ. కోర్టు కచేరీలలో అనుకూలత ఎక్కువ వృత్తిలో గౌరవం, ధనవృద్ధి. 11, 12 లలో శుభ, సంతోష కార్యానుకూలత, వ్యవహారజయం,

కర్కాటకం [పునర్వసు 4 పా; పుష్యమి, ఆశ్లేష.]

ఈ సమయంలో మీరు ధైర్యంతో త్యాగంతో వ్యవహరించకపోతే, మీరు ఎన్నో రోజులనుంచి చేసిన పెద్ద ఆలోచనలు, శ్రమ వృథా అవుతవి వ్యవహారాలు, శుభకార్యాలు ఒక దరికివస్తవి ఈ సమయంలో మీరున్నూ తగినట్లు జాగ్రత్తగా నడుచుకొంటే కీర్తి, ధనం వృద్ధి అవుతవి వృత్తి,ఉద్యోగకార్యాలనుగురించిమారప్రయాణాలు చెయ్యవలసి రావచ్చు, కాని, మీరు అనుమానం లేకుండా ప్రయాణాలు సాగించండి, మీకు గొప్ప లాభం కలుగుతుంది. కొందరు ఓర్పులేని మనుష్యులు మీకూ, మీ ఆప్తులకూ మధ్య కలతలు రేపటానికి యత్నిస్తారు, కాని, మీరు ఆలోచన లేకుండా కలహాలకు దిగవద్దు మీ ధనాదాయం పెరుగుతుంది ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి 9, 10 లలో మిత్రులవల్ల లాభం, వ్యవహారసిద్ధి, గొప్ప శుభవార్త.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

లోగడ గడచిన కొన్ని వారాలకన్నా యీ వారం చాలావరకు అనుకూలంగా ఉంటుంది. ధన నష్టాలు తొలగిపోయే అవకాశాలు కనబడుతవి పైకిఅనుకూలంగా కనబడుతూ లోపల మీకు అపకారం తలపెట్టే మనుష్యులు మీ వెంటనే ఉంటారు. జాగ్రత్తగా ఉండండి వ్యవహారాలు చాలా అనుకూలంగా నెరవేరుతవి శరీరారోగ్యం బాగుంటుంది. జీర్ణశక్తి నశిస్తుంది, అందువల్ల తగిన జాగ్రత్త, ఆహారాలు తీసుకోనండి శుభ కార్యాలు, కుటుంబ లోని యిబ్బందులు [illegible] నెరవేరే అవకాశాలు కనబడుతవి వృత్తి వ్యాపారాలలోకూడా కేవలం [illegible] వచ్చే పెళ్ళి మాటలు వినకండి [illegible] మాటలు విని ఆచరించటలో విరోధాలు, [illegible] చెయ్యకోవద్దు [illegible]. స్వల్పలాభం స్థిరాస్తిలో వృద్ధి ప్రయత్నాలు ఒకటి యీవారంలో 11, 12 లలో అనారోగ్యం తిప్పట యెక్కువ; సత్పురుష దర్శనం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త, 1, 2 పా.]

ఈ వారం కుటుంబపరిస్థితులు చాలా అసంతృప్తికరంగా కనబడుతవి అనారోగ్యాలవల్ల ధనవ్యయం అధికం; దానితోను ఒకరోకరిమధ్య మొగమాటానికి లొంగి శ్రమ ఎక్కువ, ఫలం తక్కువగా వుండే పనులను పైన పెట్టుకొని బాధపడవద్దు. మీ ఆప్తులు మిమ్మలను ఆదరంతో కనిపెట్టి వుంటారు. అయితే మీకు కావలసిన ధనసహాయంగురించి మాత్రం పూర్తిగా వారిపైన ఆధారపడవద్దు. అట్లాగే కొందరు సౌమ్యంగా వుండడంలేదే మిమ్మలను కవ్వించి కయ్యాలకు దిగుతారు మీరు ఏదీ పట్టనట్లు ఊరుకోవటం మంచిది. వృత్తి ఉద్యోగంలో కొద్ది శ్రమతో లాభం. 12, 13 లలో ప్రయాణాలు, శ్వాస, కాస బాధ.

తుల [చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

ఈ వారం కూడా చాలావరకు శుభదాయకంగానే గడుస్తుంది తలపెట్టిన పనులు నిరాటంకంగా ముందుకు నాగుతవి వృత్తి, వ్యాపారాలలో క్రొత్త అభివృద్ధి వస్తుంది, ధనాదాయం పెరుగుతుంది శుభకార్య ప్రయత్నాలు అనుకూలంగా నెరవేరుతవి పిల్లల ఆరోగ్యం తిన్నగా ఉండదు రావలసిన ధనాన్నిగురించి ఇతరులతో కలతలు పడవలసి వస్తుంది, శ్రమకరమయిన ప్రయాణాలు చెయ్యడం సంభవిస్తుంది అత్యాశకు పోయి స్నేహితులతో [illegible] చేయుపంటి పనులలో దిగితే తప్పక ఇబ్బంది పడతారు బంధుమిత్రుల కోసం మీరు పనిచేసిన [illegible] అసేయా పడిన మనుష్యులకు ఆ ఒదం ఎలుగుతుంది, విద్యా ప్రజ్ఞలవల్ల గౌరవ వృద్ధి కోర్టు కచేరీ వ్యవహారాలు అనుకూలమవుతవి

10, 11 తేదీలలో స్వల్ప అనారోగ్యం, కీర్తి ధనలాభం

వృశ్చికం [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ.]

ఇంతకు ముందు గడిచిన కాలంకన్నా ఎక్కువ తృప్తికరమయిన పరిస్థితులు ఏర్పడుతవి ఆప్తుల సహాయంవల్ల, మీ వ్యవహారపు చిక్కులు తీరిపోతవి. ఎక్కువ ధనఖర్చుపెట్టి, ఆస్తి వస్తువులు కొనదలుసుకోరు కుటుంబపరిస్థితులు చాలా తృప్తికరంగా ఉంటవి మీ వ్యాపార వ్యవహారాలలో కొత్త మనుష్యులు వచ్చి, చేరే [illegible] తెలియకుండా పోతారు [illegible] చెయ్యకొంటే [illegible] ముందే జాగ్రత్త పడండి శత్రువులు భయపడుతారు. ధైర్యంతో ఎదుర్కొనండి 13, 14 తేదీలలో గురుదేవతా దర్శనం, సభా గౌరవం

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారంకూడా దేహారోగ్యవిషయంలో తగు మాత్రం జాగ్రత్తగా వుండటం మంచిది. ఇతరులకు మీకు కావలసిన ధనం అందటం

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మీ దేహారోగ్యం మునుపటికన్నా బాగుంటుంది. అంతమాత్రంచేత ఆహార విహారాదులలో అలక్ష్యంగా ఉండవద్దు అత్యుష్ణం, రక్తదోషం కనబడుతూ ఉంటవి బంధువులవద్ద నుంచి శుభవార్త తెలుస్తుంది వృత్తి, వ్యాపారాలలో మీస్థితి మునుపటికన్నా మేలు అవుతుంది. అయితే డబ్బు విషయంలో మాత్రం సాధారణంగా ఉంటుంది. స్వంత మనుష్యులే ఏదో ఒక కలతలేపి మనశ్శాంతి లేకుండా చేస్తారు. కోర్టు, కచ్చేరీ వ్యవహారాలలో చివరకు అనుకూలం కలిగినా మొదట కొంతశ్రమ తప్పదు. 14, 15, 16 లలో జీవనమార్గంలో కలతలు, కార్యాలస్యం

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4 పా; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

మీ అదృష్టంవల్ల మీ శత్రువులు మీకు చేయదలచిన అపకారం కూడా మీకు ఉపకారమే అవుతుంది మీరు ఎన్నాళ్ళనుంచో రావలసి కొంటున్న ధనం ఎక్కువ శ్రమలేకుండా హఠాత్తుగా చేతికి వస్తుంది మీరు శీఘ్రంగా నెరవేర్చ దలచుకొన్న పెద్ద వ్యవహారాలు కొందరి జోక్యంవల్ల మెల్లగా నడుస్తవి స్థిరాస్తి, ఋణాలు మొదలయినవి కొనడానికి ఈ కాలం చాలా అనుకూలంగా ఉంది వృత్తి వ్యాపారాలమీద ఎక్కువపడనాన్ని ఉపయోగించవలసి వస్తుంది కాని, అందువల్ల ముందుముందు మీకు లాభం కలుగుతుంది లేనిపోని వ్యవహారాలు కొన్ని పైనపడతవేమో అని భయం కలుగుతుంది కాని, అటువంటి చిక్కు మీకు ఉండదు 9, 10 తేదీలలో వస్తు ధాన్య లాభం, వ్యవహార సిద్ధి

మీనం [పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి]

మీరు డబ్బు విషయంలో చేయవలసిన ధారాళంగా ఉంటే పోతే మీరు తలపెట్టిన పనులు సక్రమంగా నెరవేరుతవి మనస్సుకు తృప్తికరంగా ఉంటుంది వారి ఆరోగ్యం బాగుంటుంది వృత్తి, ఉద్యోగాలలో కొత్తమార్పులు ఏమీరావు మీకు అనారోగ్యం చేయవచ్చు అకస్మాత్తుగా కొన్ని ఖర్చులు వచ్చిపడడంవల్ల ఇతరుల సహాయంతో అప్పు చేయవలసినటులే కనబడవచ్చు కాని, అట్టి పరిస్థితి కలగకుండా చూడడం అవసరం 13, 14 తేదీలలో శుభకార్య సంతోషం, వ్యాపార వృత్తులలో లాభం, బంధుమిత్రుల దర్శనం.

—పాతూరి సుబ్బరాయ శాస్త్రి.



తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొంది యున్నారు. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును.

వెల సీసా 15 అణాలు.

RITA HAIR TONIC

కా వ లె ను

అంబాళ్ ఆయింట్‌మెంట్‌ను, ఆజాద్ టూత్ పౌడర్‌ను విక్రయించడానికి జిల్లా సోల్ ఏజెంట్లు కావలెను.

షరతులకు వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:—

మెసర్స్ ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ

దానవాయిపేట - - - రాజమండ్రి

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



సరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలతో అతిగొప్ప పాళీ, చక్కని క్లిప్ గలిగిన కలాలు మావద్ద దొరుకుతవి గోల్డుప్లేటుపాళీగలది రు. 6-8-0, మీడియమ్ రు 6-8-0. 14 క్యా. గోల్డు నిబ్ రు 9-8-0 అతి ప్రశస్తమైనది రు 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు. 5/- పోస్టేజి రు. 0-12-0 రు. 10/- అడ్వాన్సుతో రు. 100/- అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 12½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి:

YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌక ధరలు



పూచిగ

కామధేను ట్రేడ్ మార్క్ స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్క్ సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్నమీదటే సరకులను కొనాలి.

వివరాలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE

ఎల్లప్పుడు



18 వ క్యారట్ రోల్డుగోల్డుతో తయారుగాబడి, 8 సం॥ గ్యారంటీగా యుండు. కెంపు ఆభరణములనే వాడుడు. గాజులు పెద్ద జత 8-0-0. చిన్న జత 7-0-0. గుండీలు డజను 8-0-0. చంద్రహారము చైను 1కి 12-8-0

వివరములకు:— కెంప్స రోల్డు గోల్డు కో - చిలకలూడి

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10 900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను యిప్పుడు దిగువ వడ్డీ రేట్లకు డిపాజిటుగా అంగీకరించును.—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ వరకు యీ డిపాజిట్లమీద వడ్డీ నిలుపు చేయబడదు.

(బోర్డువారి అనుమతి)

యన్. గోపాల అయ్యర్. సెక్రెటరీ

"నేను లెనిన్ సెక్రటరీని"

సోవియెట్ రష్యా నిర్మాతకు సంబంధించిన కొన్ని మధుర స్మృతులు

క్రెమ్లిన్ లో (సోవియెట్ ప్రభుత్వ ప్రధాన కార్యాలయం) లెనిన్‌గదిలో కుర్చీలు, బల్లలుకూడా నాకు ఈ నాటికీ కళ్లకు కట్టి కనబడుతున్నాయి.

గోడకు ఎదురుగా వ్రాసుకొనేబల్ల, దానిముందు పేముతో అల్లబడిన కొయ్య కుర్చీ ఒకటి వుండేది. బల్లకు కుడిప్రక్కగా ఆకు పచ్చని నిలువు మూత అమర్చబడి ఒక "లైటు", దానిప్రక్కనే మూడు టెలిఫోనులుండేవి. మరొక టెలిఫోను గోడలో అమర్చబడి వుండేది, కిటికీ మట్టంమీద ఇంకొక టెలిఫోన్‌కూడా వుండేది. బల్లమీద కాగితాలు, కలాలు, పెన్సిళ్ళు గుట్టగుట్టలుగా పడివుండేవి.

బల్లమీద ఎర్రని సాదాగుడ్డవకటి ఇంగ్లీషులోని "టి" అక్షరం ఆకారంలో వేయబడి వుండేది. దీనిప్రక్కనే అతిథుల కోసమై మంచి మెత్తని కుర్చీ ఉండేవి.

రచన
లిడియా ఫతీవా

ఈ గదిలోని నాలుగువైపులగల గోడలకు అనుకొని పుస్తకాల బీరువాలు బారులుతీరి వుండేవి. వీనిలో ఎంతలేదన్నా రెండువేల పుస్తకాలైనా వుండేవి. అప్పుడప్పుడు తనకుతోచిన అనుమానాలనుగురించి పరిశీలించుకొనడానికి ఈ పుస్తకాలనుమాత్రమే లెనిన్ అట్టేపెట్టుకొన్నాడు.

ఇందులో ఒక బీరువాలోని క్రింది సొరుగులో క్రొత్త పుస్తకాలుండేవి. క్రొత్తపుస్తకాలు రాగానే ఒకసారి వాటినిచూచి అందులో తనకు మరీ ఇష్టమైనవాటిని, మరీ ముఖ్యమైనవాటిని మాత్రమే తన లైబ్రరీలో పెట్టుకొనేవాడు.

వ్రాసుకునేబల్లకు అన్నివైపులా నలుదిక్కులూ తిరగడానికి వీలైన కమ్మీలలో అమర్చబడిన పుస్తకాలు పెట్టుకొనే చిన్నబీరువాలు. వీనిలో అతి ముఖ్యమైన పుస్తకాలుండేవి.

వ్రాసుకొనే బల్లకు వెనుకవైపునున్న మూలన ఒక స్టౌ వుండేది. దానివద్ద ఒక చిన్నపుస్తకాల బీరువా, విదేశపత్రికల కట్టలు వుండేవి. కిటికీ ప్రక్కన రష్యన్ పత్రికల కట్టలుండేవి. చాలా పటాలుకూడా వుండేవి.

తనగదిలో వున్నవాటిని అటుఇటూ మార్చడం లెనిన్‌కు సుతరామూ ఇష్టం వుండేది కాదు. ఎక్కడ వున్నవస్తువు అక్కడే వుండాలని ఆయన అభిలాష. గదిని పెంచాలన్నా, మంచిబల్లలుగాని కుర్చీలుగాని వెయ్యాలన్నా వప్పుకొనేవాడుకాదు.

నేను బ్రతికివున్నంతకాలం లెనిన్‌ను మరిచిపోలేను. ఆయన ఎంతస్ఫురద్రూపియో అంతటి పుటకగలమనిషి. తనపని ఎంత సాఫీగా, ఎంత ఆడంబర రహితంగా చేసుకొనేవాడో అంత సామాన్యంగాను, అంత అణకువగాను వుండేవాడు.

ఆయన బాల్యంలోను, యౌవ్వనంలోను నిరాడంబర వాతావరణంలోనే పెరిగాడు. దొంగతనం అంటే ఆయనకు అరికాలి మంట నెత్తికెక్కుతుంది. ఆయన జీవితాంతంవరకు భోగవుదుపుదే. అమిత అవసరమైతే గాని ఏదైనా కావాలని కోరేవాడు కాదు. ఎంత చిన్నవస్తువునైనా పాడుపోకుండా ఉపయోగించుకోవడం తెలుసు.

ఇదే విధంగా ఆయన దుస్తులు కూడా అతి సామాన్యంగానే వుండేవి. శీతాకాలంలో ఆయన ధరించే కోటు, టోపి, ఆ బూట్లు ఇప్పటికీ నాకు కళ్లకు గట్టినట్టుగా కనబడుతున్నాయి.

కార్మిక సభలలో లెనిన్ ఉపన్యసిస్తూ, అచ్చంగా ఆయనా కార్మికుడువలెనే వుండేవాడుగాని, మరొక విధంగా ఎన్నడూ తోచేవాడే కాదు.

విజ్ఞాన శాస్త్రం, లలిత కళలు, సాంకేతిక శాస్త్రాలు బాగా అభివృద్ధి పొందాలని ఆయన వాంఛ. అందేత శాస్త్రవేత్తలను, కళావేత్తలను రచయితలను ప్రతినిత్యం ప్రోత్సహిస్తునే వుండేవాడు. వారు కులాసాగా కృషిచేయడానికి అవసరమైన వసతులన్నీ కల్పించబడేటట్టు చూసేవాడు.

ఎంతటి ముఖ్యమైన రాజకీయాలలో మునిగి తేలుతూ వున్నప్పటికీ, ఏ పనిలోనైనా ఎంతఅల్ప విషయాన్నైనా గ్రహించే సత్తా ఆయనకువుంది. ఉదాహరణకు ఒక చిన్నసంగతి చెబుతాను. 1918 జనవరి 18 వ తేదీన కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ కమీసార్‌కు చెందిన ప్రధానోద్యోగిని తతిణం పరిపాలన దృష్ట్యావస్తున్న ఫిర్యాదులను పూర్తిగా తనకు వివరించవలసిందని కోరాడు. సోవియెట్ ప్రభుత్వం జారీచేసిన అన్ని న్యాయసూత్రాలను, ఆదేశాలను తు. చ. తప్పకుండా ఆచరించాలని ఆయన పోరాడాడు. ప్రతిపౌరుడు ప్రభుత్వ ఆదేశాలను పాటించడం ధర్మమని ప్రచారం చేశాడు.

లెనిన్, సర్వదా ఒక క్రమపద్ధతిలో పనిచేసేవాడు. కాలాన్ని ఎలా వినియోగించుకోవాలో అందరికీ మార్గదర్శకుడై ప్రబోధించేవాడు.

వుంచేవాడు కాదు. ఏదేశ రాయబారిని ఎంత మర్యాదగా చూసేవాడో, అంతటి మర్యాదతోను అతి సామాన్య రైతును కూడా చూచేవాడు.

ఒకవేళ అప్పుడు తాను ఇంకొకరితో మాట్లాడ వలసి వుండి, అప్పుడు మాట్లాడుతున్న సంభాషణ తెగకపోతే, ఆవేచివున్న వారికి క్షమాపణ చెప్పడానికై ఆ సమయానిఁల్లా తన కార్యదర్శిని పంపేవాడు.

మానవులు సౌఖ్యంగా మనగలస్థితిని కల్పించడానికోసమే తన సర్వశక్తిని లెనిన్ ధారపోసి కృషిచేశాడు.

ప్రతినిత్యం మాట్లాడేవారితోనైనా సరే ఎంతో అణకువగాను, అమిత ఉల్లాసంగాను మాట్లాడేవాడు. మాటల్లోకి దిగితే ఎదుటివారికి ఎంతైనా హుషారు కలిగించగల సామర్థ్యం గలవాడు.

జీవితాన్ని ఎన్నివిధాల అనుభవించడానికి వీలున్నదో అన్నివిధాలా ఆయన అనుభవించాడు. ప్రకృతి అంటే మహా పెద్దసరదా. అందేత గ్రామసీమలలో దూరప్రయాణాలు చేయడం ఆయనకు ఉల్లాసం. అదైనా కాలినడకనే. ఈత, సైకిల్ తొక్కడం, మంచుమీద విహరించడం ఆయనకు చాలా ఇష్టమైన ఆటలు. పుస్తకాలను ఇంతగా ప్రేమించేవాడని చెప్పడానికి మాటలులేవు. అలాగే సంగీతమంటే చెవికోసుకొనేవాడు. చిత్రలేఖనంకూడా ఆయనకు అమిత ఇష్టమే.

ఏమీపనిలేకపోతే, చక్కనిపాట వింటూనో లేక మంచి పుస్తకం చదువుకుంటూనో ఆయన కాలం గడిపేవాడు.

తన విశాలహృదయాన్ని అనంత మేధాశక్తిని, అపార విజ్ఞానాన్ని, అనుపమ అనుభవాన్ని కార్మిక ప్రజానీకంకోసం లెనిన్ వెచ్చించాడు, కృతకృత్యుడైనాడు. ధన్యజీవి.

తన శాంతియాత్ర-సందర్భంలో ఒక ముస్లిం గృహస్థు వాకిటిలో నిలబడి, ఆ గ్రామంలో కల్లోల్ల సందర్భంలో దోచుకొనబడిన ఆస్తి పాస్తులను వాటి కామందులకు అప్పగించడాన్ని గురించి గ్రామస్థులతో చర్చిస్తున్న గాంధీజీ.

ఇండియాకు ధాన్యాదులు

1947 లో 7 లక్షల టన్నులు రాగలవని అంచనా

ఢిల్లీ అసెంబ్లీలో ఆహారశాఖా కార్యదర్శి ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 7— నిన్న ఢిల్లీ అసెంబ్లీలో ఆహారశాఖా కార్యదర్శి మిస్టర్ కె. యల్. పంజాబీ, మిస్టర్ అహమ్మద్ జాఫర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ భారతదేశంలో 15 కోట్ల 80 లక్షల జనం త్రృణ ధాన్యాల రేషన్‌కు లోనై ఉన్నట్లు తెలియజేశారు.

అన్ని రాష్ట్రాలలోను పెద్దవాళ్లకు రోజుకు 12 ఔన్సుల రేషను యిస్తున్నారు. కాయుకష్టం చేసేవారికి మరి నాలుగు ఔన్సులిస్తున్నారు. పిల్లలకు పెద్దవాళ్ల కిచ్చే రేషనులో సగం. ఈ విధానం వినియోగానికి లభ్యమైన సరుకునుబట్టి నిర్ణయింపబడింది. సరుకు యెక్కువ లభించినంతవరకు రేషను ఎక్కువచేసేమాట ఆలోచించ వీలుండదని మిస్టర్ పంజాబీ అన్నాడు.

మిస్టర్ మనుసుబేదార్ అడిగిన ప్రశ్నకు మిస్టర్ పంజాబీ సమాధానం చెబుతూ, అమెరికన్ ఇండియన్ సైన్యాలకు సంబంధించినసరుకు అదనంగా మిగిలిపోయినదానిలో యీ దేశానికి అక్కరలేనిదే బ్రిటిష్ ప్రభుత్వపరం చేసినట్లు చెప్పాడు.

దివాన్ చమన్లాల్ ప్రశ్నకు మిస్టర్ పంజాబీ యిలా సమాధానం చెప్పాడు.

"ఆహారధాన్యాలు అదనంగా సంపాదించే మార్గాలు అన్వేషింపబడుతున్నవి.

"1947 సంవత్సరం మొదటి మూడు మాసాలలోను ఇండియాకు విదేశాలనుంచి 7 లక్షల టన్నుల ఆహారధాన్యాలు రాగలవనుకుంటున్నాయి. కెనడానుంచి ఏమీ రాబోయేటట్లు లేదు. అయినా, ఆ ప్రభుత్వం ...

నుంచి జనాలవరకు ఉన్నదని చెప్పారు. పంజాబులో, బొంబాయిలో కొన్ని ప్రాంతాలలోను కొన్ని భారతప్రభుత్వ పాలితప్రాంతాలలోను పాలధర నిర్ణయింపబడింది. ఈ కంట్రోల్ విధానం జయప్రదంగా జరగడంలేదేమో తెలియదు.

రాష్ట్ర ప్రభుత్వాలు చాలావరకు గానుగపిండి ధరల కంట్రోలు చేసినవి. గడ్డిధర కంట్రోలు చేయడం సాధ్యంగా కనబడలేదు. అయినా, పాలధర కంట్రోలుచేస్తే దాన్నిబట్టి గడ్డిధరకూడా సర్దుబాటవుతుంది.

గ్రామాలకు పోస్టు సౌకర్యాలు

గ్రామాలలో పోస్టల్ సౌకర్యాలనుగురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రవాణాశాఖ కార్యదర్శి యిలా చెప్పాడు:

"గత ఏప్రిలునుంచి నేటివరకు గ్రామాలలో 475 క్రొత్తపోస్టాఫీసులు స్థాపింపబడినవి. క్రొత్తగా టెలిగ్రాఫ్ ఆఫీసులు 20 పట్నాలలో స్థాపింపబడినవి. పోస్టు టెలిగ్రాఫ్ సర్వీసుఅభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన 15 సంవత్సరాల ప్రణాళిక ఈ సంవత్సరమే ప్రారంభింపబడింది. ప్రత్యేకంగా ఒక అభివృద్ధి శాఖను స్థాపించారు. వివిధశాఖలు సమీకరించి పనిచేసే విధానాన్ని ఆలోచించడానికి శాస్త్రజ్ఞులను నియమించారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యంగా చిన్నగ్రామాలకు పోస్టు టెలిగ్రాఫు సౌకర్యాలు సమకూర్చడం ప్రధాన కర్తవ్యంగా ఎంచబడుతుంది. గ్రామాలు 6 లక్షల 50 వేలు ఉండడంచేత ప్రతి గ్రామానికి స్వంతం టపా అందేట్లు చేయడం అవసరసాధ్యం కాదు."



పోస్టేజి ప్రత్యేకము, వలయువారికి కేట్లాగు పంపబడును

ఇండియాలో మిక్కిలి ప్రజాప్రసిద్ధిగాంచిన ఆభరణాలు

10 సంవత్సరాలకు గ్యారంటీ ప్రధానమైన అన్నిషాపులలో అమ్మబడుతాయి | స్థాపన 1924 లో ఒకసారి ఆర్డర్ ఇచ్చి చూడండి

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీసులోనే వ్రాయాలి)

Sole Distributors:
AZEEZ & CO., (INDIA)
CALVETTY ROAD, COCHIN.

M. VAMANNAYAK & SONS
MANUFACTURERS OF 18 CT. ROLLED GOLD JEWELLERY
KANKANADY, MANGALORE.

"హోటల్ బృందావన్"
2వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

శ్రేష్ఠమైన కోయంబుత్తూరు చీరలు
కరణా స్పెషల్
(80, 100 నంబర్లు) 5, 6, 7, 8, 9 గజములలో లభిస్తాయి.
ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారస్థులు:
కరణా వి. ఎల్లయ్యచెట్టి అండ్ బ్రదర్,
రంగే గౌండర్ వీధి. కోయంబుత్తూరు, ఎస్. ఐ. రైల్వే

సేవాదీక్షకు జెనిత్
ది జెనిత్ అస్యూరెన్సు కంపెని లిమిటెడ్‌లోనే
మీరు భీమా చేయండి
స్థాపితం: 1918 - - హెడ్ ఆఫీస్ బొంబాయి
జీవితం, అగ్ని, ప్రమాదం, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ భీమా వ్యాపారాలను సాగిస్తున్నది.
వివరాలకు వ్రాయండి: జాన్ జ్ఞానముత్తు, మేనేజర్.
మదరాసు శాఖ
113, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.
ఫోన్ 2803 గ్రాంస్ జెనిత్‌లైఫ్

ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు


ఆరోగ్యానికి రాజమార్గం
Mepacrine-Boots
మలేరియాను నివారిస్తుంది

1. ఆరోగ్యంగావున్న విద్యార్థికే చదువు బాగా వస్తుంది.


2. ఎందుకంటే అతడు నియమంప్రకారం చదవగలడు. అతడు ఏకాగ్రబుద్ధియై వుంటాడు.


3. మీబిడ్డకు మలేరియా రాకుండా జాగ్రత్త పడాలి. మీ వైద్యుని సలహా పొందండి.

4. మలేరియాను నిర్మూలించు 'మెపాక్రిన్—బూట్స్' అను అద్భుతమైన బిళ్లలనుగురించి ఆయనను అడగండి.

5. ఈ అద్భుతమయిన బిళ్లలను వైద్యుని సలహాప్రకారం సేవిస్తే


6. అవి మీ బాలుని మలేరియానుంచి కాపాడి ఆరోగ్యజీవనకు అధికావకాశాలు కల్పిస్తుంది.

వీటినిగురించి మీ వైద్యుని అడగండి
ఇవి పెద్ద కెమిస్టులందరివద్ద లభిస్తాయి
DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO. LTD NOTTINGHAM ENGLAND.

రాజా స్నో & హేరాయిల్

మొటిమలనుపోనిచ్చి సౌందర్యమునిచ్చును
మెదడుకు చలువదనమునిచ్చు
వెంట్రుకలను మృదువుగాపెంచును

వి. ఎ. నిలయంవారి "లుకోరియా క్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యమిచ్చుటకును, సంతానమిచ్చుటకును యిదియొక్కటే సాటిలేని దివ్యౌషధము.
80 మాత్రల పాకెటు రు 2-8-0 ప్యాకింగు పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడుపేట - - మచిలీపట్టణం
అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.



కృష్ణా లేబొరేటరీ, మదరాసు
సబ్‌ఆఫీసు, పార్కురోడ్, బెజవాడ.
EASTERNS 388

పులిమార్కు కాగితములు

"ఓవర్‌లాండ్"
వైట్ (తెల్ల) బాంక్

నాన్-రాగ్ క్వాలిటీ   పౌను 1కి అణాలు 7/6

(కంట్రోల్ చేయబడిన మిల్లుధర)

బెంగాల్ పేపర్ మిల్ కం॥లి

మేనేజింగ్ ఏజెంట్లు

బామర్ లారీ అండ్ కో., లిమిటెడ్. 103, క్లయివ్ స్ట్రీట్, కలకత్తా

మెసర్స్ విల్సన్ అండ్ కో., 6/8, బహాంపీర్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.

ఇది ప్రకటన మాత్రమే ప్రాస్పెక్టస్‌కాదు.

(1913 ఇండియన్ కంపెనీల చట్టము 92 (2) సెక్షను ప్రకారం ఈ ప్రాస్పెక్టస్ ప్రతియొకటి విశాఖపట్టణములోని జాయింట్ స్టాకు కంపెనీల అసిస్టెంట్ రిజిష్ట్రారుగారి వద్ద దాఖలు చేయబడినది.)

గ్రీన్‌ల్యాండ్సు హోటల్సు, లిమిటెడ్

విశాఖపట్టణము.

(1913 సంవత్సరపు ఇండియన్ కంపెనీల చట్టము క్రింద నేర్పాటు కాబడినది.)

అనుమతి పొందిన మూలధనము .... రూ. 4,00,000/-

వాటా 1-కి రు 10 చొ॥ 40,000 సాధారణ వాటాలుగా విభజింపబడినది.

ప్రస్తుతపు యిస్యూ .... రూ. 2,00,000/-

వాటా 1-కి రు 10 చొ॥న 20,000 సాధారణ వాటాలుగా విభజింపబడినవి.

చెల్లింపవలసిన విధము

దరఖాస్తుమీద వాటా 1-కి .... రు 5/-

అలాట్‌మెంటు పిదప వాటా 1-కి .... రు 5/-

ప్రస్తుతపు షేర్లలో, రు 50,000 విలువగల 5 000 వాటాలు డైరెక్టరులు—వారి మిత్రులకు రిజర్వు చేయబడినవి. మిగిలిన 15,000 వాటాలు మాత్రము ఇపుడు ప్రజలకు యివ్వబడుచున్నవి.

డైరెక్టరులు

డా. బి. పేరిరాజు, ఎం. బి. బి. ఎస్., మెడికల్ ప్రాక్టిషనర్, గాంధినగర్. వాల్తేరు K.S.P.O.

జొన్నలగడ్డ నరసింగరావుగారు, బి. ఏ. డైరెక్టర్, మెసర్స్ గురునాథ్ అండ్ అప్పారావు లిమిటెడ్., వాల్తేరు. మెట్రోపాలిటన్ ఇండస్ట్రియల్ అండ్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్., హైదరాబాదు (దక్కన్) గాంధినగర్, అనకాపల్లి.

పి. సుందరరామయ్యగారు, కంట్రాక్టర్ అండ్ జనరల్ మర్చెంట్, గాంధినగర్. వాల్తేరు, K.S.P.O.

సి. హెచ్. గణేశ్వరరావుగారు, డైరెక్టర్.—ది ఇండియన్ ఇండస్ట్రియల్ అండ్ ప్రావిడెంట్ ఫండ్ కంపెనీ. లిమిటెడ్., ది ప్రీమియర్ ట్రేడింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్., ది విశాఖపట్టణము కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటి లిమిటెడ్., ది విశాఖపట్టణము కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, గాంధినగర్, వాల్తేరు. K S. P. O.

బి. బుచ్చయ్యగారు, భూస్వామి ప్రొప్రయిటర్, శ్రీ నాగేశ్వర ఫోటో స్టూడియో, మెయిన్ రోడ్డు, విశాఖపట్టణము

పి. బుచ్చిరాజుగారు, మేనేజింగు పార్టనర్, ది న్యూ క్రైట్ ఏజన్సీస్ కార్పొరేషన్, గోడెవారి వార్డు. విశాఖపట్టణము. (ఎక్స్ ఆఫీషియో)

బ్యాంకరులు

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, విశాఖపట్టణము బ్రాంచి.

ఆడిటరులు

బి రాజన్నగారు, జి. డి. ఏ., ఆర్. ఏ.,

రిజిష్టర్డు అకౌంటెంట్ అండ్ ఆడిటర్ 3, తంబుచెట్టివీధి, మద్రాసు.

బ్రోకరులు

ఆంధ్ర షేరు బ్రోకర్సు, బెజవాడ.

మెనేజింగు ఏజెంటు

ది న్యూ క్రైట్ ఏజన్సీస్ కార్పొరేషన్, గోడెవారి వార్డు, విశాఖపట్టణము.

రిజిష్టర్డు ఆఫీసు

గోడెవారి వార్డు, విశాఖపట్టణము.

ఆశయములు - అవకాశము

మెమొరాండము ఆఫ్ అసోసియేషన్‌లో సూచింపబడిన వివిధ పనులకొరకును, ముఖ్యముగా ఆధునాతన శాస్త్రపద్ధతులనుబట్టి, ప్రజారోగ్యోపయోగార్థము, విశాఖపట్టణములో నౌన భోజన వసతిగృహమును నిర్మించుటకును ఈ కంపెనీ స్థాపింపబడినది. విశాఖపట్టణ రైల్వేస్టేషనుకు, వ్యాపారస్థలములకు దగ్గరగా విశాఖపట్టణము మధ్యభాగములో నాలుగు వైపుల పక్కా ప్రహారీగోడ కలిగిన 6½ ఎకరముల విశాల ప్రదేశము కంపెనీవారిచే కొనుటకు తీసికొనబడినది. ప్రాచ్యపాశ్చాత్య పద్ధతులలో సర్వసౌకర్యములు గలిగి, నేటి పద్ధతులలో పెంపబడు పక్కాని భోజన వసతిగృహము యీ పట్టణమునకు చిరకాలముగానుంచి కొరతగా నున్నది. అందుచే డైరెక్టరులు యీ కంపెనీని స్థాపించినారు. సాధారణముగ పబ్లికు కంపెనీలన్ని ప్రాముఖ్యత కంపెనీలుగా వున్నవి. ఎక్సెల్ లిమిటెడ్ కంపెనీగా పేరుబడి మొట్టమొదటి సారిగ పెద్ద ప్రయత్నింపబడుచున్నది. అచ్చముగా వారికీనుకి, శాస్త్రీయపద్ధతిలో భారతదేశము నిర్వహింపబడుచున్న పెద్దపెద్ద హోటళ్ళను పరికించిన యెడల గమనింపదగిన ప్రత్యేకత కలదు. దేశమును యూరపియనులచే నడుపబడు హోటళ్ళు, హిందువులచే నడిపింపబడుచున్న మంచి వెలితెండు, ఎంచి యిచ్చుచున్న హోటళ్ళు విలువ హెచ్చుగానున్నవి. ఉత్తరాదిలోని గ్రేట్ ఈస్టరన్ హోటల్ యీ విషయములో సూచనీయము. విశాఖపట్టణములో ఆధునిక సౌకర్యములతో నడుపబడు భోజన వసతిగృహము యీ మాత్రమే మొదటిది. మొదటి సారినుండియే కంపెనీ మంచి డివిడెండును యివ్వగలదని డైరెక్టరులు విశ్వసించుచున్నారు.

సాధారణ విషయములు

వాటా దరఖాస్తును నిర్ణీత పత్రములో వ్రాసి, వాటితోబాటు పంపవలసిన సొమ్మునుగూడ చేర్చి, కంపెనీ రిజిష్టర్డు ఆఫీసుకుగాని కంపెనీ బ్యాంకరులకుగాని పంపవలయును. విశాఖపట్టణము కాక యితర స్థలములందలి బ్యాంకులమీద చెక్కులు యివ్వునపుడు బ్యాంకు కమీషన్‌కూడ అందులో చేర్చి పంపవలయును.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములు కంపెనీ రిజిష్టర్డు ఆఫీసులోగాని, కంపెనీ బ్యాంకర్లవద్దగాని, బ్రోకర్లవద్దగాని దొరకును.

లేఖలు

జమీందారీ బిల్లు

అర్యా,

క్రొత్త జమీందారీ బిల్లులో ప్రకారం కమిటీ రిపోర్టులోని సూచనప్రకారం 1802 సంవత్సరపు శిస్తు రేట్లు అమలుజరుప షరతు పెట్టినారు. అయితే, 1802 సంవత్సరపు శాశ్వతపు ఫైసలా ఖాయమనీ, అందులో జమీందారుకు రైతులిచ్చే శిస్తున్ను స్థిరంగా నిర్ణీతమైనదనీ, ఆ కమిటీ వారెంచి, ఆ రేట్లు సూచించినారు కాని, ఇప్పుడు జమీందారీల నసలే తొలగింప సర్కారు నిర్ణయించినారు. కనుక, ఆ శాశ్వత ఫైసలా అనలే రద్దు అగును. ఆ స్థితిలో 1802 సంవత్సరపు శిస్తు రేట్లిప్పుడు తెచ్చుట సబబుగా కనబడదు. సర్కారు సెటిల్మెంటు భూముల రేట్లే ఈ జమీను గ్రామాలకు అమలుజరిపితే, అంతట ఒక రేటు శయత్వారీ పద్ధతి యేర్పడి సమత్వమూ, న్యాయమూ కలుగును. మరియు ఈ పద్ధతి పెట్టితే, 1802 సంవత్సరపు రేట్ల నిర్ణయముకువలె సందిగ్ధమైన దీర్ఘ విచారణ అవసరమును పోయి, క్రొత్తరేట్లతో చట్టము త్వరలో రైతుల కుపయోగించును. మరియు గ్రామములోని సమష్టి పోరంబోకులు జలాశయములుకూడ గ్రామ పంచాయతీకే ప్రభుత్వాజ్ఞకు లోబడి పాలింపవలెననియు, ఈ చట్టంలో షరతు చేర్పర్చగలరు.

కాకినాడ, 3-2-47 } ఇట్లు కొ. శరకోసం.

తాటిపాక లాకు స్కీము

ఆర్యా!

వాల్ల సంవత్సరాల క్రిందట గన్నవరంమెయిన్ కెనాలుకు రాజోలు తాలూకా తాటిపాకవద్ద లాకు కట్టాలని కొందరు ధనిక భూస్వాములు ఆందోళన గావించారు. దీనిపై పి. డబ్లు డి. యింక్వయిరీ జరిగి, ఈ స్కీమువల్ల కొద్దిమందికి లాభం చేకూరినప్పటికీ, వేలకొలది దిగువరైతాంగానికి అపార నష్టం కలుగుతుందనే అభిప్రాయంతో త్రోసివేశారు.

కాని, గమనార్హమైన విషయం ఏమంటే. ఆనాడు ప్రతికూల అభిప్రాయం వెలిబుచ్చిన స్థానిక వుద్యోగులే నేడు, ఈ స్కీమును సిఫార్సు చేసి, పైకిపంపినట్లు రూఢిగా తెలుస్తున్నది. ఈ వార్త తాలూకా రైతాంగంలో విపరీతసంచలనాన్ని రేకెత్తించింది. వేలకొలది రైతాంగానికి అనర్థదాయకమైన ఈ స్కీమువిషయంలో మద్రాసు చీఫ్‌యింజనీరు, రాష్ట్రీయ మంత్రివర్గము దిగువ వాస్తవికవిషయాలనుగమనించి లాకునిర్మాణాన్ని విరమించవలసిందిగా కోరుచున్నాము.

(1) దాదాపు 80 వేల యకరాలకు నీటిని సరఫరా చేయగల "కెపాసిటీ"తో గన్నవరం అక్విడక్టు కట్టబడింది. కాని, నేడు రమారమి 40 వేల ఎకరాలవరకు ఈ అక్విడక్టుక్రింద సాగవుతున్నది. ఈ పెరుగుదల అంతా ప్రస్తుతం లాకు కట్టుటకు నిర్ణయించుకున్న తాటిపాకకు దిగువనే వుంది. అందువల్లనే యిక్కడి భూములకు నీటిసరఫరా సరిగా లేక, ఆగస్టునెలాఖరువరకు సాగుకావడంలేదు. ఆయకట్టు పెరుగుదల ఏమాత్రం లేనందువల్ల తాటిపాకకు పై ప్రాంతంలోని భూములకు నీటియెద్దడి కలుగక, జూలై నెలాఖరునాటికే సాగవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో లాకు కట్టడమే తటస్థించిననాడు, దిగువ రైతాంగంతాలూకు వేలకొలది ఎకరాలు బీళ్ళ క్రింద విడిచిపెట్టుకొనక గత్యంతరం లేదు.

(2) లాకుకట్టినందువల్ల తాటిపాకకు పైన అదనంగా సాగుకొకి వచ్చేభూమి ఏమాత్రం లేదు, దిగువ ప్రాంతంలోమాత్రం సాగుకు లాయకైన బంజరు దాదాపు 2000 ఎకరాలువుంది. ఇదిగాక, యిప్పటికే కాలనైజేషన్‌స్కీముద్వారా 2500 ఎకరాలు సాగుకొకి తేబడింది. ఉన్నదానికే నీటి సరఫరా సక్రమంగా చేయజాలకున్న పరిస్థితులలో, లాకుకట్టిన తర్వాత ఈ అదనపు భూములకుకూడా నీటిని యెలాగు అందజేయగలరో:

(3) రెండోఎంటను దృష్టిలో పెట్టుకొని లాకుకోసం ఆందోళన గావించబడుతున్నదని కొందరిభావన. ఏమాత్రం వ్యవసాయానుభవం వున్న రైతును అడిగినా, ఈ వాదనలో పసలేదని బోధపడుతుంది. తాటిపాకకు పైనున్న భూములన్నీ మిక్కిలి సారవంతమైనవి చక్కటిపైర్లు పండుతాయి, కాని యీ ప్రాంతంలో పొన్నమండ, మగటపల్లి, కాట్రేనిపాడు, గోగనమఠం మున్నగు కొన్నిగ్రామాలలో చవుడుభూము లున్నాయి నీటికి "రొటేషన్." దాళవాసౌకర్యం కల్పించబడింది ఇంక, దిగువప్రాంతంలోని భూములు అన్నీ మైళ్లు అంతగా కాని చవుడుభూములే. వీటికి విధిగా దాళవాసౌకర్యం కలిగించవలసిన అవసరం వుంది దీనికితోడు యీ ప్రాంతంలో 2000 ఎకరాలవరకు వరద ముంపు భూమి ఉన్నది ప్రథమ పంటకు గ్యారంటీలేని ఈ వరదముంపు భూములలో యేలాగూ దాళవా సౌకర్యం యిస్తున్నారు కూడా. భూస్వభావాన్ని బట్టి, క్రొత్తగా సాగులోకి తేబడుచున్న 4 000 ఎకరాలకూ దాళవా సౌకర్యం ప్రతిసంవత్సరం కల్పించబోతే భూములు పాక్కుపోయి, మొదటికే మోసం రావచ్చు

పైన ఉదాహరించిన వాస్తవిక విషయాలను పరిశీలించి, లాకుస్కీమును విరమింపవలసిందిగా కాంగ్రెసు మంత్రివర్గానికి విజ్ఞాపన గావిస్తున్నాము ఈ స్కీము అమలు జరిగిననాడు దాదాపు లక్ష బస్తాల ధాన్యం కొరతవచ్చి, మన తాలూకా కొరత ప్రాంతంగా మారిపోతుందని విజ్ఞులు అందనా వేస్తున్నారు ఇట్లు,

నాదోలు 5.2.47 } రుద్రరాజు రామలింగరాజు, (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు.) పెంటపాటి సత్యనారాయణ రాజు (తాలూకా రైతు కాంగ్రెస్ కార్యదర్శి)

సభలు : సమావేశాలు

ఎక్కిన కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ సాధారణ సభ్య సమావేశం బెజవాడజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో 12 వ తేదీ బుధవారం, మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది నాటి వుదయం 9 గంటలకు పై సంఘ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

"ధాన్యంధర పెరగబోదు"

'బోనసు లిచ్చే ఉద్దేశంకూడా లేదు'

అనలకు పోయి రైతులు పంట నిల్వచేసుకుంటే నష్టపడతారని మద్రాసు ప్రభుత్వం హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 7—

ధాన్యంధర పెంపకం, సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటించారు:-

"ఆహార ధాన్యాల అమ్మకానికిగాను ప్రస్తుత నికి, బోనస్సులిచ్చే ఉద్దేశ మేదీ ప్రభుత్వంవారికి లేదు ఇప్పటి ధరలను పెంచుటకు భారత ప్రభుత్వంవారు అంగీకరించడంలేదు. అందువల్ల, ధరలు పెరుగుననే అభిప్రాయంతో సరకు నిలువ చేసి, అందుమూలంగా యేర్పడే నష్టాలకు లోను గాకుండా, తమ సరకును వెంటనే ప్రభుత్వపు సేకరణోద్యోగులకు విక్రయించమని సలహా యిస్తున్నాము.

"ఈ ప్రకటన ననుసరించి రైతులు తమ సరకును విక్రయించని యెడల, కొరత ప్రదేశాలలో పరిస్థితులు అనంతృప్తికరంగా ఉన్నందున, ధాన్యసేకరణ నిబంధనలను ప్రభుత్వంవారు ఖచ్చితంగా అమలు జరుపవలసివచ్చును "

గ్రామస్థులకు వైద్య సహాయం:

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్ మోపిదేవి మహాసభలో సూచనలు

బెజవాడ, ఫిబ్రవరి 6—

"జాతీయ దృష్టితో నేగాక, మనదేశ ఆర్థిక సంవిధానదృష్ట్యాకూడ ప్రజా ప్రభుత్వములు ఆయుర్వేదమునకు తమ వైద్య ప్రణాళికలలో ప్రముఖస్థాన మీయడం అవసరం. అది వారి విధి. నేడు ఇద్దరు వుద్యమమునకు ఎందరు స్వార్థపరులు అడ్డుపడుతున్నా, ప్రజా ప్రభుత్వము ప్రజాక్షేమదృష్టితో దానిని అమలుచేస్తున్నదో, అట్లే పాశ్చాత్య వ్యామోహితులు చేస్తున్న కువిమర్శలను లక్ష్యంచేయక, గ్రామసౌభాగ్యం కొరకు ఆయుర్వేదమునకు ప్రోత్సాహము యీయవలసిన అవసర మెంతో ఉంది" అని మోపిదేవిలో జనవరి 29 వ తేదీ జరిగిన ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ మల్లాది రామమూర్తిశాస్త్రిగారు ఉద్ఘాటించారు.

ఈ సభకు ఆంధ్రదేశంలో అనేక ప్రాంతాల నుంచి ప్రతినిధులు వచ్చారు.

త్రివర్ణ పతాకారోహణం అయిన తరువాత, ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ చేబ్రోలు వెంకట సుబ్బయ్యగారు ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, కాంగ్రెసు ప్రభుత్వం ఆయుర్వేదమువల్ల కావలసినంత శ్రద్ధకనబరచుటలేదని, ప్రభుత్వము అవసర కార్య కలాపములను జరిపేటట్లు చేయుటకు వైద్యులు ఆందోళన సాగించాలని కోరారు.

శ్రీ శాస్త్రిగారు అధ్యక్షోపన్యాసములో యింకా యిలాగ అన్నారు: "ఆయుర్వేదం ప్రపంచవైద్య విధానము లన్నిటిలోనూ పురాతనమైంది. నేడు పాశ్చాత్య వైద్యవిధానాలలో కనుగొనబడుతున్న వని చెప్పబడుతున్న విషయాలు ఆయుర్వేదంలో సూత్రప్రాయంగా నిర్వచించబడినవే ఇటీవల కేంద్రప్రభుత్వ మంత్రులు శ్రీ రాజగోపాలాచార్యులుగారు తమ మద్రాసు ఉపన్యాసంలో యీ విషయాన్నే అంగీకరించారని అంటూ, వారు పాశ్చాత్య వైద్యవిధానమును ప్రోత్సాహించాలని చేసిన సూచనను ఖండించారు. పాశ్చాత్య వైద్య విధానములకు మాతృస్థాన మనదగిన సమర్థతగల ఆయుర్వేదమును పురాతనమైనదనే కారణముపై నిర్లక్ష్యము చేయకూడదని, అట్లు చేయుట విదేశ వస్త్ర పరిశ్రమకు మూలమైన ఖాదీ పరిశ్రమను నిర్లక్ష్యంచేసి, మిల్లులను ప్రోత్సహించుననడం వలెనే వుండునని అన్నారు.

మద్రాసుప్రభుత్వంతలపెట్టిన ఆయుర్వేద వైద్య ప్రణాళికను వెంటనే అమలుచేయుటకు తగిన చర్యలను తీసుకోవలెనని, ఆయుర్వేద సంబంధవిషయములను ప్రముఖ వైద్యులతో చర్చించిన తరువాతనే నిర్ణయించవలెనని కోరారు

శ్రీయుతులు గోనెళ్ల వెంకటేశ్వర్లు, ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులు, ప్రకాశచంద్ర శతపథి, తి వ. రామానుజాచార్యులు, అగ్నిహోత్రం విజయసారథి ఆచార్యులుగార్లు. యింకా యితర ఆంధ్రవైద్య ప్రముఖులు సభలో ప్రసంగించారు

తీర్మానాలు

మద్రాసు ప్రభుత్వం ప్రారంభించిన గ్రామోద్ధరణ ప్రణాళికపట్ల సంతసము తెలుపుతూ దానిలో ప్రతి గ్రామమునకూ ఒక్కొక్క ఆయుర్వేద వైద్యుని ఆరోగ్య ప్రచారంకొరకు నియమించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

కస్తూరిబానిధి వుపయోగములో ఆయుర్వేదానికి వృద్ధిభాగా "స్థిలో వుంచుకోవలెనని కోరారు

కేంద్రప్రభుత్వము ఆయుర్వేద వైద్య పరిశీలన నిమిత్తం నియమించిన "భోరా కమిటీ"లో మున్ను ఆంధ్రవైద్య ప్రముఖులకు స్థానమియ్యవలసి కోరారు

మద్రాసు ప్రభుత్వపు ఆయుర్వేదాభివృద్ధి పథకము సత్వరముగా అమలుచేయాలని కోరారు

కార్యవర్గం

ఈ సంవత్సరం క్రింది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు

అధ్యక్షులు పండిత మల్లాది రామమూర్తిశాస్త్రి, ఉపాధ్యక్షులు, కార్యదర్శి వైద్యశ్రీ ప్రకాశచంద్ర శతపథి, పుపాధ్యక్షులు ... ఎంకటరమణయ్య, ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులు, సహాయ కార్యదర్శులు చేబ్రోలు వెంకట సుబ్బారావు, వేబ్రోలు గురునాథం, లక్కావఝుల సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రచురణ కార్యదర్శి శ్రీ గోనెళ్ల వెంకటేశ్వర్లు, కోశాధిపతి కంభంమెట్టు విశ్వనాథరావు, ఆడిటరు ముక్కామల నాగభూషణంగార్లు

యం. యస్‌సి. డిగ్రీ

వాల్తేరు, ఫిబ్రవరి 6—

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు యం పూర్ణచంద్ర రావుగారికి బి యస్‌సి (ఆనర్సు) పరీక్షకొరకు వ్రాసిన వ్యాసమునకుగాను యం. యస్‌సి. డిగ్రీ నిచ్చారు.

ఉత్తరవిశాఖ జిల్లా కాంగ్రెసు సంఘం

సర్వ సభ్య సమావేశం

నౌపడా, ఫిబ్రవరి 3—

ఉత్తరవిశాఖ జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మిస్టర్ అబ్దుల్ రహమాన్ అధ్యక్షతను నేటి వుదయం జరిగింది.

ఏప్రిల్‌లో జరగనున్న ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభాధ్యక్షునిగా శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు ఎన్నుకోబడ్డారు. పిఠాపురం డెవలప్‌మెంట్ ఆఫీసరుగా వెళ్ళిన శ్రీ భమిడిపాటి కృష్ణమూర్తిగారి స్థానంలో శ్రీ శర్మగారు ఎన్నుకోబడ్డారు.

ఈ జిల్లాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలనీ. ఈ జిల్లా శ్రీకాకుళం జిల్లా అని వ్యవహరించాలనీ, జమీన్‌రైతు బిల్లుతోపాటు యీనాం, మొగసాదార్ బిల్లులను కూడ ప్రవేశపెట్టాలనీ, ఆంధ్రరాష్ట్రంలో ఛత్రపురం, గుణుపురం చేర్పబడాలనీ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సుహృద్భావ సంఘంవారికి వ్యతిరేకంగా కరపత్రాలు సచ్చువేయించిన శ్రీ బెండి కూర్మన్నగారిపై డిసిప్లినరీచర్యను తీసుకోవాలనీ తీర్మానాలు చేయబడినవి

బెజవాడ కాంగ్రెస్ సేవాసమితి కార్యవర్గ సమావేశం

బెజవాడ, ఫిబ్రవరి 3—

నిన్నసాయంత్రం 6 గంటలకు జరిగిన కాంగ్రెసు సేవాసమితి కార్యవర్గ సభలో ప్రస్తుతం బెజవాడనగరంలో కాంగ్రెసు కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోవడంవల్ల. డివిజనల్ కమిటీలకు ఎన్నుకోబడిన సభ్యులకు, ప్రాథమిక సభ్యులకు గల హక్కులకు భంగం కలుగుతున్నది ప్రస్తుత మేర్పడిన డివిజనల్ కమిటీల సభ్యులను, అధికారరీత్యారాగల వారిని తక్షణమే సమావేశపరచి, కేంద్ర కాంగ్రెసు సంఘ ఎన్నికలు జరిపించవలసినదని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధికారవర్గాన్ని కోరుతూ, తీర్మానం చేయబడింది. ఆహారసంఘం సక్రమంగా పనిచేయక పోవటంవల్ల, ప్రజల యిబ్బందిని వెంటనే తొలగించడానికి సరియైన సంఘాన్ని ఏర్పాటుచేసి, పని జరిగించవలసినదని ప్రభుత్వంవారిని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది. బెజవాడ ఉత్పత్తి కొనుగోలుదారుల సహకార సంఘానికి కార్యదర్శిగా బాగా తెలుగు తెలిసిన కాంగ్రెసు సేవకుడైన ఆంధ్రుని నియమించవలసినదని ప్రభుత్వంవారిని కోరుతూ యింకొక తీర్మానం చేయబడింది.

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘం

కార్యవర్గ సభ

బెజవాడ, ఫిబ్రవరి 6—

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదక సంఘ కార్యదర్శి, శ్రీ సత్యనారాయణాచార్యగారు క్రింద ప్రకటన చేస్తున్నారు:

"ఇటీవల మద్రాసు ప్రభుత్వంవారు కొన్ని పత్రికలమీద, పత్రికలకు సంబంధించిన వ్యక్తులమీద ప్రెస్ ఎమర్జెన్సీ చట్టంక్రింద, స్పెషల్ ఆర్డినెన్సును ప్రయోగించి తీసుకున్న చర్యను గురించి చర్చించడానికి ఈ నెల 9 వ తేదీని బెజవాడ దివ్యజ్ఞాన సమాజ భవనంలో ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదక సంఘ కార్యవర్గంవారి అత్యవసర సమావేశం జరుగుతుంది పత్రికా సంపాదకులందరు సభకు తప్పక హాజరుకావాలని కోరుతున్నాను."

తెనాలి, ఫిబ్రవరి 4—

తెనాలి తాలూకా హిందూస్థానీ సేవాదళం ఆర్గనైజింగ్ కమాండర్ శ్రీ వి వి కృష్ణగారు ఈ క్రింది విజ్ఞప్తిచేస్తున్నారు:

ఈ దళానికి కావలసిన నిధి రు 10,000 దళంవారు రసీదు పుస్తకాలతో మీ దగ్గరకు రాగానే, మీ శక్తికొలది ధనసహాయంచేసి, మీమీ గ్రామాలనుంచి వలంటీర్లను పంపి, భారతమాత దాస్యశృంఖలాలను పటాపంచలు చేయించండి.

ఉత్తరప్రత్యుత్తరాలకు, వి. వి కృష్ణ, ఆర్గనైజింగ్ కమాండర్, గాంధీచౌకు, కొల్లావారివీధి, తెనాలి అని వ్రాయండి.

ఆల్బో-శాంగ్

సారవంతమైన ఆహారం లేక కుశించిపోతు న్న పసిబిడ్డలకు, పెద్దవారికి బలవర్ధకమైన ఆహారం

ఇది విటమినులను, హార్మోనులను సప్లయిచేస్తుంది ప్రకృతి కనుగుణంగా పరైజ్ చేయబడినది: ఫాస్ఫేట్ లవణాలు కలిసినది ఇది మనం నిత్యమూ తినే ఆహారంలోని పుష్టిని పదిరెట్లకంటె హెచ్చుగా వృద్ధి చేస్తుంది. వెల బహు స్వల్పం దీని ఖరీదు రు. 1-2/- పెద్ద సైజులలోగూడ వున్నవి.

జె. అండ్ జె డిచేన్ రెసిడెన్సీరోడ్, హైద్రాబాద్ దక్కన్

రక్తమును వృద్ధిచేయుటకు అమోఘమైన

రసాయనము

జండువారి

హెమో పెరమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, అయము, కాల్షియం, గ్లిసరొఫాస్ఫేట్సు, మాల్టు గలవు. రుచికరమైనది.

దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని, నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

ఆంధ్రదేశమునందు మా జండు ఏజంట్లవద్ద దొరుకును. లేనియెడల క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ధర 2 ఔన్సు బుడ్డి రు. 2-0-0.

దామోదర్ అండ్ కంపెని

113, నైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.

జండు మందులు జండు ఏజంట్లవద్దనే కొనవలెను.

ZANDU

ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చిలుకలూరు

ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచీలు గలవు.

ఆంధ్రా రహట్

60' అడుగుల లోతువరకు బావులలోనుంచి నిరు తోడును



* బలిష్ఠమైన పనిముట్లు
* హెచ్చు మన్నిక
* తక్కువ పనితనము
* ఖర్చులేని నడక
* సరసమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడునులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:

డైమండ్ మెషినరి మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు బెజవాడ

సోల్ ఏజంట్లు:

ఆంధ్రా యింజనీరింగ్ కంపెనీ

ఇంజనీర్సు - - - - బెజవాడ

ఏజెంట్లు: జి. సుబ్బరాజు,

మేనేజరు, వై. యమ్. అండ్ సన్సు, పార్కురోడ్డు, బెజవాడ.

పోస్టుబాక్సు నెం. 1151,
చాకలపేట, మదరాసు.

ప్రపంచ చరిత్ర

(Glimpses of World History).
రచన: జవహర్‌లాల్ నెహ్రూ.
ఆంధ్రీకరణము: చింతా దీక్షితులు.
పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు కుమార్తెకు వ్రాసిన "ప్రపంచ చరిత్ర"ను ...భాగములుగా ప్రచురింపనున్నాము. మొదటి భాగము త్వరలో వెలువడును. 208 పుటలు. వెల రూ. 2-0-0.
ప్రకాశకులు- కల్చరల్ బుక్స్ లిమిటెడ్
మౌంటురోడ్ - - - మద్రాసు. 11

"గనోసైడ్"
గనేరియావ్యాధి ప్రారంభములోగాని, దీర్ఘకాలమునుండి యున్నదిగాని స్త్రీ పురుషులకు ఏడు రోజులలో నివారణ కాగలదు. అనేకమంది వాడుచున్నారు. వెల డబ్బా రు. 6/- (అయిదు ...). అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.
హోల్ ఏజంట్లు:—
వి. సేతురాం అండ్ కో
... - - - బెజవాడ
కృష్ణా, గుంటూరు, నెల్లూరు అండ్ సీడెడ్ జిల్లాలకు ఏజంట్లు:
...స్టోర్సు, గాంధీనగరం, బెజవాడ

హోల్ ఏజంటు:— కె. అచ్యుతరాం, బెజవాడ.

నకలు వాటినిచూచి మోసపోకండి
మైత్రా ఆయుర్వేదిక్ ఇంజక్షన్సునే వాడండి
ఆయుర్వేదిక్ ఇంజక్షన్సును కనిపెట్టి తయారుచేయునది వీరొక్కరే.
జి. ఏ. మిశ్ర ఆయుర్వేదిక్ ఫార్మసీ
(రిజిస్టర్డ్) ఝూన్సి. (యు. పి.)
ఆంధ్ర, దత్తమండలాలకు హోల్ ఏజంట్లు:
శ్రీమదన్‌మోహన్ ఆయుర్వేద వైద్యశాల, గుంటూరు

గుండె జబ్బు
ప్రమాదకరమైన యీ వ్యాధి ఆకస్మికముగ వచ్చి అపాయమును గల్పించుచున్నది. హార్టోజన్ గుండెజబ్బుల నన్నిటిని రానీయక అపును. వచ్చిన వానిని నివారించును. సీసా 1 కి ఖరీదు రు 5-4-0 పోస్టేజీ ప్రత్యేకము
అన్నిచోట్లను స్టాకిస్టులు కావలెను
తెనాలి. శ్రీ గుడివాడ హనుమంతరావు
గుంటూరు. వాదర్తి సింహాచలం
నరసారావుపేట రత్నాకర ఫార్మసీ
దుగ్గిరాల పల్లమ్ము ట్రేడింగు కంపెనీ
ఆంధ్ర కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు, దుగ్గిరాల, (ఎస్. ఇండియా)

కీర్తి మ్యాజిక్ క్యూర్
...ఇంపిసు, ...రింగ్ ...మేను, ...లను, ...24 గంటలలో ... వెల రు. 1-6-0 ...
...బజారు, ...

DEAFNESS
Partial or total—complicated with head noises and other troubles—how long and what causes—cured radically & permanently in four weeks by our safe cure, world-wide reputed & tested Herbal Home-treatment. Guaranteed cent per cent success. Particulars on request.
KAMALA WORKS,
Panchpota, BENGAL

కమ్యూనిస్టులపై రహస్య ప్రచారారోపణ

మిస్టర్ జోషీ ఖండన

బొంబాయి, ఫిబ్రవరి 8—

ఇండియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మిస్టర్ పి. సి. జోషీ క్రిందివిధంగా ఒక ప్రకటన చేస్తున్నారు.—

"మద్రాసు తెలుగుపత్రిక ఒకటి (ఆంధ్ర ప్రభ కాదు) కమ్యూనిస్టుపార్టీ వర్కులందరకు నే నొక సర్క్యులర్‌ను రహస్యంగా పంపినట్టు, అందు కాంగ్రెస్ మంత్రులకు ముప్పు తెచ్చిపెట్ట వలెనని, సమ్మెలు చేయవలెనని, పంటలుస్వాధీనం చేసుకోవలెనని ప్రబోధించినట్టు ప్రకటించింది. పొలాలలోవున్న పంటలను దౌర్జన్యంతోనైనా సరే, ఎవరు స్వాధీనపరుచుకుంటే, వారి చేతులలోకి అధికారం వస్తుందనికూడా ఆ సర్క్యులర్‌లో వుందట. ఆ సర్క్యులర్ భారత కార్మిక ప్రభుత్వం వారి చేతిక్కింది. దాని ప్రతులను రాష్ట్ర మంత్రివర్గాలకు పంపుతూ అల్లరులు జరగకుండా జాగ్రత్త పడవలెనని ఉత్తరువులు జారీచేసినట్టుకూడా ఆ పత్రిక ప్రకటించింది.

"ఇదంతా కట్టుకథ అని న్యాయంగా పరిశీలించే వారు గ్రహించగలరు. ఇటువంటి అసత్య, నిరాధార ప్రకటనలనుచేస్తూ కమ్యూనిస్టు పార్టీని నిందించడానికి ఇది ప్రథమం కాదు. నేను అటువంటి రహస్యపు సర్క్యులర్‌ను యెప్పుడూ ప్రకటించనే లేదు. మద్రాసులో ఆర్డినెన్సురాజ్యాన్ని సమర్థించుకోడానికి, మా పక్షం రైతులను పంటలు స్వాధీనం చేసుకోవలసిందిగా పురికొల్పిందని చెప్పడానికి యీ కథను కల్పించారని స్పష్టమవుతున్నది.

"అసలువిషయమేమంటే, కమ్యూనిస్టు కిసాన్ ప్రచారకుల నాయకత్వాన భారతదేశంలో అనేక ప్రాంతాలలో రైతు ఉద్యమాలు బయలుదేరినవి. భూస్వామి బలవంతంగా రైతును భూమి లోనుంచి వెళ్లగొట్టి, పంట స్వాధీన పరుచుకోబోతే, నిరోధించవలెనని యీ ప్రచారకులు ప్రబోధిస్తున్నారు. భూస్వాముల జులుమ్‌క్కి లొంగిపోవద్దని రైతులకు కమ్యూనిస్టుపక్షం సలహా ఇచ్చింది. మే మీ పనిని రహస్యపు సర్క్యులర్లద్వారా ఏమీ చేయలేదు. మేము ప్రచురించే వ్యాసాలద్వారా, ప్రకటనలద్వారా బహిరంగంగానే యీ ప్రచారం చేస్తున్నాము".

వాషింగ్టన్, ఫిబ్రవరి 8—

బ్రిటన్‌లో కొత్తగా అమెరికా రాయబారిగా నియమించబడ్డ మిస్టర్ డి. మార్క్స్ గార్డెనర్ నేడు లండన్‌కు బయలుదేరే ముందు న్యూయార్కులో మరణించారు.



ఇటీవల విశాఖపట్టణంలో శ్రీ సీతారామస్వామి ఆలయంలో హరిజన ప్రవేశమహోత్సవం జరిగిన సందర్భంలో తీయబడిన ఛాయాచిత్రం

"ఏది ప్రజాస్వామికం?"

కడపజిల్లా రాజకీయ ప్రచారకుల మహాసభలో శ్రీ జి. రామచంద్రరావుగారి ప్రారంభోపన్యాసం

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2—

కడపజిల్లా కాంగ్రెసు ప్రచారకుల తృతీయ మహాసభ జనవరి 31 వ తేదీని ప్రొద్దుటూరు గ్రామదేవి హాలులో జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఈ సభకు మారుమూల గ్రామాలనుంచి, దూర ప్రాంతాలనుంచి సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు. జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ వై. ఆదినారాయణ రెడ్డిగారు నాయకులను సభికులకు పరిచయం చేశారు.

మద్రాసుమంత్రి శ్రీ వి.వి. గిరి, శ్రీ పి. తిమ్మారెడ్డి, గొగినేని లక్ష్మీనారాయణ, గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగార్లు ఈ సభకు కారణాంతరాలవలన రాజాలనందున, వారు సంతాపాన్ని వెలిబుచ్చుతూ, యీ మహాసభ జయప్రదంగా జరగాలని ఆశిస్తూ సందేశాలను పంపారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావుగారు జాతీయ జండా ప్రతిష్ఠించిన పిదప ఇలా అన్నారు: "ఈ జండా స్వాతంత్ర్య సాధన చిహ్నం. కేవలం బ్రిటిషు ప్రభుత్వాన్ని వైదొలగ మనడమేకాదు. లంచగొండితనం, బ్లాక్ మార్కెట్టు నశించాలి. కాంగ్రెసు క్రమశిక్షణకు పరిపడ్డట్టుగా కట్టుదిట్టాలుచేసి నిబంధనలు, నియమావళి తయారు చేయాలనుకొంటున్నారు. ఎన్ని నిబంధనలుచేసినా, అవినీతి, తప్పుడుపనులు యెక్కువైపోతున్నాయి. మనం నీతినియమాలకు కట్టుబడి పనిచేయాలి ఎక్కడ తప్పువున్నదో అక్కడ సవరించుకోవాలి. ఈ దేశంలో నూతన చైతన్యం కలిగింది. అది మనం తెలుసుకోవాలి. విభేదాలను సవరించుకునే శక్తి కావాలి ఈ జాతీయ పతాకాన్ని చూచినప్పుడు యీ విషయాలను మనం జ్ఞాపకం వుంచుకొని, వాటిని ఆచరణలో పెట్టాలి."

అధ్యక్షుడు శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, అఖిలభారత కాంగ్రెసు సంఘ ఆర్గనైజరు శ్రీ గోపరాజు రామచంద్రరావుగారిని సభ్యులకు పరిచయం చేస్తూ, ఆయన ఎం. ఎ. ప్యాసయి, బందరు కాలేజీలో లెక్చరరుగా వుండి రాజీనామా యిచ్చి, దేశసేవచేస్తున్నారనీ, ఆయన నాస్తికవాది అనీ తెలిపారు.

ప్రారంభోపన్యాసం

శ్రీ రామచంద్రరావుగారు సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు: "శ్రీ వి వి. గిరిగారు రానందున నేనీ సభను ప్రారంభించవలసివచ్చింది. ప్రచారకుడంటే పేరులేనివాడు. ఆతడు సంస్థమీద వుండే అభిమానంతో పలదన్నా ప్రాణమైనా అర్పిస్తాడు. సంస్థ అభివృద్ధిఅంతా యీ సైనికునిమీద ఆధారపడివుంది. ప్రజాస్వామికం అంటే అధికారం. అధికారం ప్రజలకు, ప్రచారకులకు వుంది. కాని, మంత్రులకు లేదు; కమిటీలకు లేదు.

"ఇది తృతీయ ప్రచారకుల మహాసభ ప్రజలందరు అధికారులైతే అంతా మాట్లాడలేరు అందుచేత ప్రతినిధులను పంపిస్తున్నాం. ఇంతకు మునుపు ప్రధానికి ప్రకాశంపంతులుగారుకూడా ప్రచారకులే. అప్పుడు ఆయనను మనం గౌరవించాం ప్రధాని అనగానే విమర్శిస్తున్నాం, గౌరవం కావాలంటే ప్రచారకుడు కావాలి.

"కాంగ్రెసు ప్రజాస్వామికసంస్థ, అన్ని రాష్ట్రాలలోనూ తగాదా లున్నాయి. తగాదాలు తీర్చే వుపాయం ఎలాగ? దీన్ని ఆలోచించవలసింది మనమే? తీర్మానాలు చెయ్యడానికి మనకు హక్కుంది. కమిటీలు చెయ్యాలంటూరా, మనం బానిసలు అవుతాం మనం బానిసలు అనుకుంటే ప్రజాస్వామ్యం కుంటుపడుతుంది.

"మనలో రాజకీయ చైతన్యం కలగాలి మార్పు నేనే తేగలనని ప్రతివాడు అనుకున్నప్పుడు అదే ప్రజాస్వామికం. నా ఎనుబు నేనే చక్కబెట్టుకోగల నన్న ధైర్యం వుండాలి. కాలం, కర్మం కూడా రావాలంటే, రాదు అది కారులందరు తోలుబొమ్మలు. మనం వాళ్లను ఆడిస్తున్నాం. మనం నాలుగు కోట్ల తెల్లవాళ్లకు బానిసలు ఆయామంటే, దీనికి మన చైతన్యమే కారణం. మనల్ని మత చైతన్యం బానిసలక్రింద తయారుచేస్తున్నది ఇతర దేశాలవాళ్లు రాజ్యాలు యేలుతున్నారంటే దానికి వాళ్ళ రాజకీయ చైతన్యమే కారణం. ఎన్నికలలో మత సిద్ధాంతాలు కాకుండా, రాజకీయ చైతన్యం కలిగించుకొని, పూర్వసిద్ధాంతాలమీద కాకుండా, యింత వరకు యెవరిని నిలబెట్టుతున్నారో వారికి వ్యతిరేకులను నిలబెట్టాలి కాంగ్రెసు తల్లిసంస్థగనక యిరువులను తెలుపుకునివచ్చే భూమి మనది

"కాంగ్రెసు సభలు హారిజనవాడలో జరపాలి ... జరిపారు ... గ్రామాలలో జరపాలి ... వచ్చే ... ప్రొద్దుటూరు ... నూతిలో ... కొంతమందికి హక్కులేకుంటే ... ఆలోచించండి ... పోషించండి ..."

అధ్యక్షోపన్యాసం

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇలా అన్నారు —

"పూర్వం రాజకీయచైతన్యం లేనప్పుడు వారినలు, రెడ్లు ... చెప్పేవారు. కాంగ్రెసు ... మహోద్యమం వచ్చింది ... ముందు ... మంచి ... 1941 దగ్గరనుంచి ఈ

రాజకీయ ఖైదీలకు ప్రత్యేక సౌకర్యాలు

మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు

మద్రాసు, ఫిబ్రవరి 7—

రాజకీయ ఖైదీలను "ప్రత్యేక తరగతి" వారుగా పరిగణించవలెనని మద్రాసు ప్రభుత్వంవారు ఈ రోజున ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు ననుసరించి, వారికి ఈ క్రింద వివరించిన సౌకర్యాలు చేకూర్చబడును:—

ఆహారం విషయంలో "బి" తరగతి వారికిచ్చే ఆహారాన్నిస్తూ, నెలకు రు. 15/-కు మించకుండా స్వంత ఖర్చుపై ఆహారపదార్థాలను ప్పించుకోవచ్చు. స్వంత దుస్తులు ధరించవచ్చును. పత్రికలు, పుస్తకాలు మున్నగు వాటివిషయంలో "ఏ" తరగతివారికి గల హక్కులు వీరికి ఉండును. ప్రభుత్వఖర్చుపై మంచినూనె, కొబ్బరినూనె, సబ్బులు, టూత్‌పేస్టు, బ్రష్, కుర్చీ, పడకకుర్చీ, మంచం, పరుపు సప్లయిచేయబడును.

ఉదయం సాయంకాలం షికారుచేయవచ్చును. బేడ్‌మెంటన్, టెన్నిస్, బంతిఆట మున్నగునవి యేర్పాటు చేయబడును.

గ్రామవైద్యుల రిజిస్ట్రేషన్

మద్రాసు ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, ఫిబ్రవరి 7—

గ్రామవైద్యుల హోదా నెక్కువచేసి, వారి విజ్ఞానాన్ని వృద్ధిచేయడానికి మద్రాసు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

జిల్లాకలెక్టర్ సలహామీద పేయబొందికొక వైద్యుని గ్రామవైద్యుడుగా రిజిస్టర్ చేస్తారు. ఆ తరువాత దేశీయ వైద్యం సెంట్రల్ బోర్డు వారిని రిజిస్టర్ చేస్తుంది. వారికి జీతమేమీ ఉండదు. కాని, స్థానికసంస్థలు తమ ఆదాయాన్ని బట్టి, ఆ వైద్యులు చేసే సేవనుబట్టి, యేదైనా కొంత గౌరవభృతిని కల్పించవచ్చు.

గ్రామవైద్యులకు ప్రత్యేకంగా పరీక్ష ఒకటి వుంటుంది. ఆ విషయంలో వివరాలు ఆలోచనలో ఉన్నవి.

ఆత్మసంరక్షణకోసం జాగ్రత్తపడనివా రెవరు?

మద్రాసు, ఫిబ్రవరి 7—

ఆంధ్రరాష్ట్ర ఫార్వర్డు బ్లాక్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యర్రమిల్లి నరసింహారావుగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:—

"ప్రజాయుద్ధ" వినాదం, అసెంబ్లీ ఎన్నికలలో ప్రాప్తించిన పరాజయ పరంపరలు కమ్యూనిస్టు పార్టీకి తీరని దెబ్బతీసినవి. కాంగ్రెసు ప్రభుత్వం ప్రాథమిక ప్రజాస్వామిక సూత్రాలను తృణీకరించిందని కమ్యూనిస్టుపార్టీ వారు గగ్గోలు చేస్తున్నారు.

1942 జూన్‌లో అఖిలభారత ఫార్వర్డు బ్లాక్‌ను వైస్రాయి స్పెషల్ ఆర్డినెన్సుతో నిషేధించినప్పుడు సంతోషాన్ని వెల్లడిస్తూ, యుద్ధం ప్రారంభంలోనే చేయవలసిన నిషేధం విషయమై వైస్రాయి జాగుచేసినందుకు విమర్శిస్తూ 'ప్రజాశక్తి' సంపాదకీయం వ్రాసింది.

ఏ ప్రభుత్వమైనా, తన ఉనికికే భంగం కలిగిస్తున్న వారిపట్ల కనికరం వహించి ఉపేక్షించజాలదని మాత్రం మనం గ్రహించాలి.

ఈ విషయంలో రష్యాలోని కమ్యూనిస్టు ప్రభుత్వమే ప్రపంచానికి దారిచూపింది. రష్యాలో ఒక్క కమ్యూనిస్టుపార్టీకిదక్క, తక్కిన రాజకీయపార్టీకి స్థానంలేదు, ప్రభుత్వం తనకు ప్రత్యర్థి కాగలదని భావించి టాట్స్కీని దేశంలోనుంచి వెడలగొట్టిన సంగతిని భారత కమ్యూనిస్టుపార్టీ వారు విస్మరించరాదు.

మనదేశంలో అట్టి కఠినచర్యలు జరగాలని నేను కోరను. ప్రజాస్వామిక సూత్రాలకు కూడా పరిమితి కలదని మాత్రం హెచ్చరిస్తున్నాను."

గుంటూరుజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి, 5—

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావుగారు ఈ క్రింది ప్రకటనచేస్తున్నారు.

"గుంటూరుజిల్లా కాంగ్రెసు సర్వసభ్యసమావేశం ఈ నెల 14 వ తేదీని తెనాలిలోని శ్రీ సత్యనారాయణటాకీస్‌లో జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర రాజకీయమహాసభ కధ్యక్షుని ఎన్నుకోడం మొదలయిన ముఖ్యసమస్యలు చర్చించబడుతవి. తీర్మానాలను పంప దలచుకున్నవారు 10 వ తేదీలోపుగా జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి అందచేయాలని కోరుతున్నాను."

రాజంపేట, ఫిబ్రవరి 8—

రాజంపేటలో పదిరోజులనుంచి వంటచెరకు నకు బాగా కరువువచ్చింది. డిపోలకు కంట్రాక్టర్లు కొత్తగా సప్లయి చేయుటంలేదు. ప్రజలు చాలా యిబ్బందిపడుతున్నారు. సమీపంలోనే అడవి ఉండికూడా ప్రయోజనం లేకుండా పున్నది.

జిల్లాలో శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారి వలన రాజకీయ చైతన్యం కలిగింది. అంతకుముందు లేదు. పోరాటాలలో నెగ్గి, శక్తిని చూపించిన త్యాగమూర్తులెందరో వున్నారు. బ్లాక్‌మార్కెటును మనం ఎదుర్కోవాలి. మంత్రులు మనవారైనా వారు తప్పుటడుగులు వేస్తే మనం వారిని సరిదిద్దాలి.

"బ్రిటిష్‌వారు స్వతస్సిద్ధంగా బలహీనులు వారు మనలను పరిపాలిస్తున్నారంటే వ్యతిరేకశక్తులే యిందుకు కారణం. ... బలహీనతకు కారణం కులభేదాలు. స్వరాజ్యం వచ్చినప్పటికూడా పోరాటం తప్పదు. ... వివాదాలున్నాయి వాటిని నివారించేదానికి ... లేదు. రైతులు గ్రామాలలో వుండే వాస్తవం మానుకొని, ఒకటిగా చేరకపోతే ముప్పు తప్పదు."

గ్రంథ సమీక్షలు

మన ప్రాచీన సంస్కృతి

"అవర్ హెరిటేజ్"

(ఇంగ్లీషు పుస్తకం; రచన: ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్; వెల. నాలుగురూపాయలు; 135 పేజీలు; దొరుకుచోటు: నేషనల్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లికేషన్స్, బొంబాయి).

కలకత్తాలో రక్తసవంతులు; బొంబాయిలో కత్తిపోట్లు; నవఖాలీలో హత్యలు; బీహార్‌లో ప్రతిహింసావిధానం— ఇవీ నేటికి ఆరునెలలపైగా ప్రతినిత్యం మనదేశంలోని వార్తలు.

ఎటుచూచినా కల్లోలమే. ఎక్కడచూచినా మతకలహాలే. ఒకవైపున ముస్లింలీగ్, వేరొకవైపున హిందూ మహాసభ తమ తమ వర్గాలలో లోపం అణుమాత్రమైనా లేదని సమర్థించుకుంటూనే వున్నవి.

ఇదేనా, అనుక్షణం జరిగిన మతకలహాల సమీక్షయేనా భారతచరిత్ర? ఎన్నడూ భారతదేశం ప్రశాంతంగా వుండనే లేదా? అని ఎవరికైనా తోచకపోదు.

మరి భారతవర్షం అతి ప్రాచీనమైనది. ఒకప్పుడు దాని విజ్ఞానం, దాని సంస్కృతి విదేశాలకు సయితం శిరోధార్యమైంది? అనుక్షణం మతకలహాలతో అది ఎలా ప్రపంచానికి మార్గదర్శకమైనది ప్రస్తుత పరిస్థితులను తిలకిస్తున్న ఏ విదేశీయునికైనా అనుమానం కలుగకపోదు.

ఈ అనుమానా లన్నింటిని నివృత్తిచేస్తూ, ప్రాచీన భారత సంస్కృతిని సమగ్రంగా ఈ పుస్తకంలో రచయిత వివరించాడు.

అనాదినుంచి భారతచరిత్రను వివరిస్తూ, వివిధ మతాలవారు, విభిన్న సంస్కృతులు గలవారు ఎలా భారతదేశానికివచ్చి, ఏవిధంగా హిందూ మతంలో కలసిపోయారో, అప్పుడప్పుడు తమ దేశానికివచ్చిన వివిధజాతుల సంస్కృతులను విజ్ఞానాలను తమలో ఇముడ్చుకుంటూ, భారతీయులు ఎంత సమైక్యతతో ఇంతవరకు (బ్రిటిష్ పరిపాలన ప్రారంభమయ్యేవరకు) వచ్చారో ఈ పుస్తకంలో రచయిత చక్కగా విశదీకరించాడు.

... హిందువులు ... లేని ... మహోన్నత్యప్పభావములు, మరొకరు ... గ్రహించ ... సమాజంలో ... పవారో ... హిందువులు, ముస్లి ... సంస్కృతులేమి ... వచ్చినవి ... ఇప్పటికి ... పీఠం ... చూపించాడు.

మత విద్వేషం, సిద్ధాంతాలనత్తి సవఖాలీ జిల్లాలో గాంధీజీ, బీహార్‌లో ... గాంధీ, ... రాష్ట్రాలలోను ఆ రాష్ట్రంలోని కాంగ్రెసు నాయకులు అనవరతం కృషి చేస్తున్న ఈ రోజుల్లో ... సమైక్యతాసాధనకై ... ఇంగ్లీషు వచ్చిన ప్రతివారూ ... ఇంగ్లీషు తెలియనివారి కోసమైనా ఆ ... ఆంధ్రీకరించి ... తప్పకుండా చేయడం చాలా అవసరం.

ముగ్గురు హైందవ చక్రవర్తులు

[రచన. వేలూరి సత్యనారాయణ. వెల: రూపాయి; దొరుకుచోటు: వేలూరి పార్వతమ్మ, C/O ములగలేటి చంద్రయ్య, దేశవోలు, గుడివాడ].

శ్రీ సత్యనారాయణగారి బౌద్ధ మహాయుగం, ఆంధ్రులకు చిరపరిచితమైనదే. దానిలోని కొన్ని భాగాలే పుస్తకరూపంలో ప్రకటింపబడినవి. ఇందులో చంద్రగుప్తుడు, అశోకుడు, హర్షవర్ధనుడు భారతదేశాన్ని పరిపాలించినప్పటి చరిత్ర, వారి జీవితకథనాలు చక్కగా సులభశైలిలో వర్ణించబడినవి. విద్యార్థులకు ఈ పుస్తకం చాలా ఉపకరించగలదు.

చిత్రాంగి

(నాటకం)

(రచన: ఉపద్రష్ట వేంకట సీతారామయ్య. వెల. రూపాయి, దొరుకు చోటు. రచయిత, 10 హవ్‌లాక్‌స్క్వేర్, న్యూఢిల్లీ.)

దూరాన వుండడంచేత, రచయితకు నేటి తెలుగు సాహిత్యంలో అనుక్షణం వస్తున్న మార్పులేమి, కొత్త కొత్త రీతులేమి, అందులోను ప్రత్యేకంగా నాటకరచన విధానంలోని నవ్యమార్గాలేమి అంతగా తెలిసినట్టు ఈ పుస్తకం నిరూపించడంలేదు. నాటకం చాలా పాతపద్ధతిలో అదో మాదిరిగావుంది పోనీ చిత్రాంగి, సారంగధరుల విచిత్ర ప్రణయగాథను కొత్త దృక్పథంతోనే రచయిత పాఠకునికి చూపించినాడా అంటే అదైనా జాస్యం కాగా, ఆంధ్ర వాఙ్మయంలో ధర్మవరం కృష్ణమాచార్యులవారి "విషాదసారంగధర"ను ... చిత్రాంగిని ఎప్పుడో ... ఆకళింపు చేసుకొని దానిని జీర్ణించుకొన్నారు ... రచయిత కొత్తగా ... ఈ నాటకం వ్రాయవలసివచ్చిందో అర్థం కావడంగా వుంది

ఆపన్నబాల

(నాటకం)

(రచన పన్నోటి ..., వెల రూపాయి, దొరుకుచోటు, ఎల్. సి. యం మిషనరీ, బెజవాడ)

... "కృష్ణ"



పైనచూపిన పాతరకం టూత్ బ్రష్‌ను చూడండి. దాని కుచ్చులు చాలా దగ్గరగా వుండడంచేత అవి పండ్లసందులలో ప్రవేశించలేవు. విజ్డం టూత్‌బ్రష్ కుచ్చులు దూరదూరంగాను, సూటిగాను వున్నందున అవి పండ్లమధ్య దూరి, అక్కడ చిక్కుకుని పండ్లు పూడి పిప్పిపట్టటానికి కారణమైన ఆహారపదార్థాల అణువులను తొలగించి శుభ్రపరుస్తాయి. అవి నైలాన్ కుచ్చులు కనుక జంతుసంబంధమైన వాటికంటె మూడు రెట్ల కాలం పనిచేయగలుగుతవి.
Wisdom REGD.
THE CORRECT-SHAPE NYLON TOOTHBRUSH
ఇంగ్లాండులో ఎడ్డిస్ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడినది.
వీరు 1780 లో మొట్టమొదటిసారి టూత్ బ్రష్‌ను చేసినవారు.
డిస్ట్రిబ్యూటర్లు: జె. యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పోస్టు ఆఫీసు బాక్సు 258, బొంబాయి, యిరర బ్రాంచీలు.



ఈ లాంతరు, స్టవ్‌లు దిగుమతియైన వరుకులంకంటె శ్రేష్ఠమైనవని స్పష్టంగా యిప్పటికి స్థాపితమైనది. గారంటీ చీటీ యివ్వారంటే శ్రేష్ఠత్వమునకు హామీ
DAZZLE PRODUCTS LIMITED
42/1, CHETLA ROAD, ALIPORE, CALCUTTA.
మద్రాసు రాజధానిలో (సంస్థానాలతో సహా) హోల్ రిప్రజెంటేటివ్స్:—
M/S కె. రాంసన్ అండు కో (1918) 226, పూనమల్లి హైరోడ్డు, మద్రాస్.

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)
రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.
ఎల్లచోట్ల లభిస్తుంది
ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG. CO., MADURA.
ఏజంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ.



బాధపడుతున్న మానవకోటికి మహావరం

'జైహింద్' బామ్

(అన్ని నొప్పులకు, బాధలకు)

తలనొప్పి, గుండె జబ్బు, రొంప భారం, గొంతునొప్పి, మొదలయిన అన్ని బాధలకు యాటంబాంబులాగ పనిచేస్తుంది.

జైహింద్ అండ్ కో వారిచే తయారుచేయబడింది మద్రాసు 1.

సరిక్రొత్త తీరులలో తయారుచేయబడిన వసుంధరా అండ్ స్వస్తిక్ గోల్డన్ బంగారుగాజులు



వనజాగరిక స్త్రీలచే కొనియాడబడుతూన్న ఈ ఆభరణములు ప్రస్తుత నాగరీకము ననుసరించి అందమునందు, కాంతియందు, వన్నెయందు అసలు బంగారునగలవలె కనుపించునట్లు తయారుచేయబడినవి. వసుంధరా గాజులు జత 1 కి రు. 2-4-0. స్వస్తిక్ గాజులు జత 1 కి రు. 2-8-0. (తపాలాఖర్చులు ప్రత్యేకము) ది ఫోటో ఏజన్సీ, (P) 18, వీట్, జి. టి. మద్రాసు.

మహాసిద్ధిదాతకవచము

పూజనీయమగు నొకానొక పురాణ మహాయోగీశ్వరి కోర్కెపై ననుసరించి పంచిపెట్టబడుచున్నది. లక్షరూపాయలు వెచ్చించినను, శాయశక్తుల కష్టపడినను, అత్మహత్యచే వయినను సాధింపలేని లక్ష్యము, కేవలము ఈ కవచము ధరించుటచే సాధింపగలరు. అష్టధాతువులచే నిర్మించిన కవచమునకు గౌరవ మూల్యము రు. 7-12-0. బంగారు కవచము రు. 16-12-0. ఇది ఆధ్యాత్మిక శక్తులతోయింతో తయారైనది. మీ జీవితంలో వివాహం, ప్రేమ, దరిద్రత, వృత్తి, అభివృద్ధి, సేవ, ఐదిరి మొదలైన క్లిష్టసమస్యల పరిష్కారానికి జయప్రదంగా తోడ్పడుతుంది. మీ కష్టములను గురించి వివరంగా వ్రాస్తే, వాటి శీఘ్ర నివారణకు అనువైన కవచాన్ని సిఫారసుచేస్తాము. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

PARASNATH MANDAPLAL BIGHA
No. 2, Katrisarai (Gaya).



కృష్ణా, గుంటూరు వ. గోదావరి జిల్లాలకు హోల్ ఏజంట్లు: వియోకాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ.

"మూలవ్యాధులకు పైల్సుక్యూర్ తియ్యని పైల్సుక్యూర్ బిళ్లలు చల్లని పైల్సుక్యూర్ పాళాపు రెండుమందులు పదిరోజులకు రు. 2-8-0. 33 సంవత్సరముల మానవసేవ— పైల్సుక్యూర్, పీఠాపురం."

బహిష్టు

ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయినా, "దంపతి సఖ"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు ఆమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు 2-12-0.

"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాననిగ్రహం ఆమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 1-8-0

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి—"మదన విలాస్ రసాయన్" వీర్యస్తంభనము, నరాల దౌర్బల్యం, శక్తిహీనత మంద గొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తేచాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు 2-8-0.

Kaviraj M Kabyatirtha
70, Cornwalis Street, Calcutta.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు వేయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగునుమార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును గుణంకానిచో డబ్బు వాపసుచేయబడును తెల్లపు కొంచమైయుండిన రూ 2/- మధ్యతరమైయుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5/-

గమనింపుః—ఇది మెదడుకు కంటికి మంచి బలాన్నిచ్చు ఔషధము

S. S. GUPTA PHARMACY
(An) GOLBAGICHA P.O., GAYA.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express Press 100, Wallajah Road, Mount Road, Madras.

రూపవాణి

వార్తాచిత్రాల నిర్మాణం

గత సంవత్సరం మేనెల మొదటితేదీని కేంద్ర ప్రభుత్వంనుంచి వార్తా చిత్రనిర్మాణ (న్యూస్ పెరేడ్) కార్యభారం స్వీకరించిన సెంట్రల్‌సినీ కార్పొరేషన్‌వారు మూడులక్షల రూపాయలవరకు నష్టపడినమీదట చిత్రనిర్మాణాన్ని జనవరి మొదటి తేదీనుంచి నిలుపుచేసినట్లు ప్రకటించారు.

ఈ సంస్థలో ప్రధానోద్యోగిగా పనిచేసిన మిస్టర్ మోయిలన్ తాము తయారుచేసిన వార్తా చిత్రాల ప్రదర్శనవల్ల సినిమా థియేటర్ యజమానులు వహించిన ఉదాసీనభావము మిక్కిలి గర్హనీయమైనదనీ, విదేశవార్తా చిత్రాలకు వారానికి 120 రూపాయలవంతున అద్దె నిస్తూవచ్చిన థియేటర్ యజమానులు ఇండియన్ న్యూస్ పెరేడ్ చిత్రాలకు వారానికి 40 రూపాయల అద్దె ఇయడానికి ఇష్టపడకపోవడంవల్లనే. వాటి ప్రదర్శనవిషయమై సహకారం నెరపకపోవడంవల్లనే ఈ క్లిష్టపరిస్థితి ఏర్పడిందనీ వెల్లడించారు.

ఈ సందర్భంలో వార్తా చిత్రాలనిర్మాణానికి, డాక్యుమెంటరీ చిత్రాలనిర్మాణానికి తమకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నివ్వలేదనీ, తగిన సౌకర్యాలు కలిగించలేదనీ- ఆరోపణలు చేస్తూ వచ్చిన భారతీయ చలనచిత్ర నిర్మాతలు వహించిన వైఖరి విమర్శనీయమవకతీరదు.

ఈ సంస్థను మూసివేసినపుడు రంగంలో ప్రవేశించడానికి ఒక్క నిర్మాత ముందుకు రాలేదు. ఇండియన్ న్యూస్ పెరేడ్‌ను పూర్తిగా జాతీయం చెయ్యడానికి ఒక్క నిర్మాత ప్రయత్నించలేదు. ఈ ఉదాసీనభావంవల్ల విదేశ చిత్రాల పోటీనుంచి, 16 మిల్లీమీటర్ విదేశీయ డాక్యుమెంటరీ చిత్రాల పోటీనుంచి తమ్ము కాపాడ వలసినదని-భారత చలన చిత్ర పరిశ్రమను ప్రోత్సహించ వలసినదని ఆందోళనచేస్తూ వచ్చిన భారతీయ చలనచిత్ర నిర్మాతలవల్ల- భారత చలన చిత్ర పరిశ్రమ ప్రాబల్యంవల్ల విదేశీయ చలచ్చిత్ర సంస్థలకు ఎట్టి అలసభావం కలుగగలదో వేరే చెప్పనక్కరలేదు.

విజానికి ప్రభుత్వం ఆధ్వర్యాన ఇన్‌ఫర్మేషన్ ఫిలింసువారు తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రాలు ఎంతో బాగున్నవి. ఇండియన్ న్యూస్ పెరేడ్ చిత్రాలుమాత్రం ప్రజాదరణ నొందలేకపోయినవి.

ఇండియన్ న్యూస్ పెరేడ్‌ను సెంట్రల్ సినీ కార్పొరేషన్‌వారు నడపడం ప్రారంభమైన తర్వాతకూడా ఉత్తమ వార్తా చిత్రాలు తయారుకాలేదు. మహారాజులను గురించి, ఇంకా ఇతర అప్రధాన సంఘటనలను గురించి మాత్రమే వార్తా చిత్రాలు తయారౌతూవచ్చినవి. ఈ చిత్ర నిర్మాణంవల్ల ప్రజాభిమతాన్ని రేకెత్తించగల ప్రతిభావంతులు వియోగించబడకపోవడమే ఈ వైఫల్యానికి కారణమని కొందరు, నిర్మాణం తీరు తెలిసినవారిని వియమించక పోవడమే ఈ అనర్థానికి కారణమని కొందరు అంటున్నారు.

వార్తా చిత్రాల ప్రయోజనంగాని, ప్రజాభిమతాన్ని గుర్తించగలశక్తిగాని లేని వారిపై ఈ కార్యభారం పెట్టడంవల్లనే ఇండియన్ న్యూస్‌పెరేడ్ నిర్మించిన చిత్రాలవల్ల ప్రజలకు ఆసక్తి జనించలేదని ఇంకొందరు ప్రముఖులు తెలుపుతున్నారు.

అసలు దేశంలోని చలనచిత్ర పరిశ్రమ పరిస్థితిని సమీక్షిస్తే వార్తా చిత్రాల నిర్మాణానికిగల అవకాశాలు తేటతెల్లమౌతాయి.

దేశంలో 1,700 సినిమా థియేటర్లు మాత్రమే వున్నవి. దేశంలోని పరిశ్రమలలో చలనచిత్ర పరిశ్రమ ఎనిమిదవస్థానాన్ని ఆక్రమిస్తున్నదని కొందరంటున్నమాట అక్షరాల నిజమని వాదించలేము. పరిశ్రమ ఇంకా పరిపూర్ణత నందలేదనే మనం నిర్ధారణగా చెప్పవచ్చు.

అమెరికన్ న్యూస్‌రీల్‌వలె ఇండియన్ న్యూస్‌రీల్ ప్రజాభిమానాన్ని చూరగొనాలంటే, ప్రస్తుత ప్రయత్నాలకు కొన్నిరెట్లు అధికంగా కృషి జరగడం అవసరం.

ఒక దైనిక పత్రికను పకడ్బందీగా నడపడానికి ఎంతప్రయత్నం అవసరమో—వేర్వేరు ప్రాంతాలలో విలేఖరులు—రిపోర్టరులు ఏ విధంగా అవశ్యకమో అదేవిధంగా ప్రధాన నగరాలలో కనీసం 250 మంది న్యూస్‌రీల్ కెమేరామన్ వియమింపబడి—వార్తాచిత్రాల నిర్మాణం జరిగి నప్పుడుగాని ప్రశస్తమైన వార్తాచిత్ర నిర్మాణం జరగనేరదు.

అంటే ఒక దైనిక పత్రికను విస్పష్టంగా నడపడానికి ఎంతడబ్బు అవసరమో, అంతడబ్బు పెట్టుబడి పెడితేనే ఉత్తమవార్తా చిత్రనిర్మాణానికి అవకాశం ఏర్పడుతుంది. దీనినిబట్టి సుమారు 15 లక్షల రూపాయలు పెట్టుబడి చేసేపక్షంలోనే ప్రజాసామాన్యాన్ని పూర్తిగా ఆకర్షించగల వేర్వేరు సంఘటనలతో వార్తాచిత్రాలను నిర్మించి ప్రదర్శించడానికి వీలౌతుంది.

దేశంలో 15,000 సినిమా థియేటర్లుంటేనే గాని, ఇంతమొత్తం పెట్టుబడి పెట్టి చిత్రనిర్మాణానికి ప్రయత్నించడం ఫలప్రదం కానేరదు. దేశంలో 15,000 సినిమా థియేటర్లు నిర్మించడం ఇప్పట్లో సంభవంకాదు. ఎప్పటికి సంభవం కాగలదో చెప్పలేము కూడా.

ప్రపంచంలోని అన్ని దేశాలలోను ప్రదర్శించే ఫాక్స్ మువీటోన్ న్యూస్‌రీల్ కూడా వాస్తవానికి నిర్మాతలకు లాభదాయకం కాదు. అయితే ఈ న్యూస్‌రీల్ నిర్మాతలు తమ ఫీచర్ చిత్రాలకు వీటిని "బాక్‌గ్రౌండ్" కోసం ఏర్పాటుచేసుకుంటూ వుంటారు. అలా ఉపయోగించుకొనడానికి "బాక్ ప్రొజెక్షన్" విధానం ఒకటి వుంది. ఈ విధానం భారతీయ చలనచిత్ర నిర్మాతలకు ఇంకా కొత్త.

పైగా బ్రిటిష్, హాలీవుడ్ చిత్రాలు సాధారణంగా 8, లేక 10 వేల అడుగుల మించవేమో, న్యూస్‌రీల్ చిత్రాలతోపాటు ఫీచర్ చిత్రాలనుకూడా కలిపే "ప్రదర్శన కార్యక్రమం"గా ఏర్పాటుచెయ్యటం వీరికి కొన్ని సంవత్సరాలుగా పరిపాటి అయిపోయింది.

వార్తా చిత్రాలమీద వచ్చే నష్టాన్ని విదేశీయ చలనచిత్ర నిర్మాతలు ఫీచర్ చిత్రాల నిర్మాణ వ్యయానికి చేర్చివేస్తూ వుంటారు. ఫీచర్ చిత్రాలు ఏలాగునా లాభకరమే కనక వార్తా చిత్రాలవల్ల ఆ నిర్మాతలకు నష్టం కనిపించదు.

మన కర్తవ్యం

ఈ పరిస్థితిలో భారతదేశపు ప్రధాన సంఘటనలను ప్రజలు వెండి తెరమీద చూడాలంటే ఒకే ఒక మార్గం కనిపిస్తున్నది. విదేశ వార్తా చిత్రాలలో భారతీయ వార్తా చిత్రాలను చేర్చి ప్రదర్శించడం.

వారానికి 300 అడుగుల వార్తా చిత్రాలను విదేశీయ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీల ద్వారా విదేశవార్తా చిత్రాలలో చేర్చి ప్రదర్శించడంవల్ల, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల సంఘటనలతోపాటు మనదేశపు సంఘటనలనుకూడా చిత్రంలో చూసి ప్రజలు ఆనందించగలుగుతారు.

ఈ విధంగా తయారయ్యే వార్తా చిత్రాలను ప్రదర్శించడానికి సినిమా థియేటర్ యజమానులు జంకరుకూడా.

మదరాసు, బొంబాయి, కలకత్తా, పూనా, కొల్హాపూర్, కరాచీ, మైసూర్ వంటి ప్రధాన నగరాలలోని ఫిలిం స్టుడియోలలోని కెమేరామన్ పైనే ప్రధాన సంఘటనలను ఫిల్ము తీసే బాధ్యతను పెట్టాలి.

స్టుడియోలు లేని చోట్ల ఎమెచూర్ ఫోటోగ్రాఫర్ల సహకారం పొందవచ్చు. ఎమెచూర్ ఫోటోగ్రాఫర్లు 16 మిలిమీటర్ చిత్రాలు తీస్తే, వాటిని 35 మిలిమీటర్ చిత్రాలుగా డెవలప్ చెయ్యడానికి బొంబాయిలో ఒక లేబరేటరీ వున్నది.

ముడి ఫిల్ముకు, కెమేరామన్ వెళ్లి ఫిల్ము తీయడానికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వంఇవ్వాలి అలాగే ఎమెచూర్ ఫొటోగ్రాఫర్లకు కూడా ప్రభుత్వమే వార్తా చిత్ర నిర్మాణానికి అవసరమైన ముడిఫిల్ము స్టుడియోలకు, ఎమెచూర్ ఫోటోగ్రాఫర్లకు కూడా సప్లయిజరిగే సౌకర్యం కలిగించాలి.

ఏ స్టుడియోకు చెందిన కెమేరామెన్ వార్తా చిత్రాన్ని తయారు చేస్తారో, ఆ చిత్రం తాలూకు ఒక ప్రింటును ప్రభుత్వం స్టుడియోకు ఉచితంగా ఇచ్చి, దానిని స్టుడియో యజమానులు తమ ఫీచర్ చిత్రాల నిర్మాణానికి వినియోగించుకోదగు సదుపాయం చెయ్యాలి.

కనీసం తమ ఖర్చులకు, ముడిఫిల్ముకు పైకం ముట్టే పద్ధతిని ఇట్టి ప్రయత్నం కొనసాగించడానికి పెక్కుమంది ఎమెచూర్ ఫోటోగ్రాఫర్లు సిద్ధంగా వున్నారు.

వేర్వేరు ప్రాంతాలలో తయారయ్యే చిత్రాలను ఎన్నుకొని, వాటినుంచి ఉత్తమోత్తమ చిత్రాలను తయారు చెయ్యడానికి కేంద్ర సంపాదకీయవర్గం ఒకటి అవసరం.

ఈ విధంగా ప్రముఖ పత్రికారచయితలతో, రచయితలతో, టెక్నీషియనులతోకూడిన సంపాదకీయవర్గంచే సిద్ధంగా నిర్మింపబడిన వార్తాచిత్రం 300 అడుగులకు మించనిది విదేశ వార్తా చిత్రం (న్యూస్‌రీల్)తో చేర్చి మామూలుగా డిస్ట్రిబ్యూషన్ విషయంలో చిక్కు ఉండదు.

వారానికి 300 అడుగుల సినిమా వార్తా చిత్రాన్ని తయారుచేసి ముడిఫిల్ము కెమేరామన్, లేబరేటరీ, ముడిఫిల్ము, తదితర ఖర్చులతో మామూలుకే అయిదు విదేశీయ న్యూస్‌రీల్ ప్రింటులకు అయిదు కాపీలు తయారు చెయ్యడానికి వారానికి 1,75,000 రూపాయలుంటే ఎక్కువ వ్యయం కాదు.

ఈ వ్యయాన్ని డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల (సినిమాథియేటర్ యజమానుల)నుంచి ప్రభుత్వం రాబట్టవచ్చు.

మూడు సంవత్సరాలపాటు ఈ పనిని, సెంట్రల్ సినీ కార్పొరేషన్ ప్రయత్నం విఫలమైంది.

పెక్కు రాష్ట్రాలలోను కేంద్రంలోను కాంగ్రెసు అధికారంలో వున్నందున జాతీయాభ్యుదయానికి దోహదంచేయగల వార్తాచిత్ర నిర్మాణానికి ఇతోధికంగా సహాయం చేయడం నాయకులను, ప్రభుత్వాలను ప్రతిపక్షమైన ప్పుడు ఉపయోగపడుతుంది.

తాత్కాలిక ప్రభుత్వం, రాష్ట్రీయ ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధవహించడం అత్యవసరం. ప్రభుత్వాలు పూనుకొన్నప్పుడేగాని వ్యక్తిగతంగా నిర్మాతలుగాని, లాభనష్టాలు లెక్కవేసే ప్రయివేటు సంస్థలుగాని పూనుకొని నెరవేర్పదగు కార్యం కాదిది.

—రాధాకృష్ణ

ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లు నూరింట 30 వంతున భారతీవార్తాచిత్ర నిర్మాణానికయ్యే వ్యయాన్ని విదేశీయన్యూస్‌రీల్ అద్దెతోచేర్చి వసూలు చేయవచ్చు.

ఈ విధంగా వసూలైన మొత్తం ఏ సంవత్సరంలోనైనా చిత్రనిర్మాణ వ్యయానికి తగ్గితే, ఆ నష్టాన్ని ప్రభుత్వం నిర్మాతకుగాని, డిస్ట్రిబ్యూటరుకుగాని ఇవ్వవచ్చు. లేదా చిత్రనిర్మాణానికి తానే ఏర్పాటుచేసివుంటే ప్రభుత్వమే దానిని భరించవచ్చు.

ఈ నష్టం తరచుగా సంభవించడానికి అవకాశం వుండదు. విదేశాలు ఇండియాకు సంబంధించిన ప్రధాన వార్తాచిత్రాలను తమ ఫిలిం లైబ్రరీలలో అట్టే పెట్టుకొనడానికి, తమ దేశాలలో ప్రదర్శించడానికి ఉత్సుకమై వుండకపోలేదు.

దేశానికి, ప్రజలకు అవసరమైన దానిని గ్రహించి, వ్యవహరించలేకపోవడంవల్లనే సెంట్రల్ సినీ కార్పొరేషన్ ప్రయత్నం విఫలమైంది.

'నోటోరియస్' చిత్రంలో ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్



'బ్లూస్కైయిన్' చిత్రంలో జోన్ కాల్ఫీల్డ్

చిత్రజగతి

కలకత్తా వయొనీర్ పిక్చర్స్‌వారు కణన్‌దేవి, అశోకకుమార్‌లతో బంకిమచంద్రుని నవల "చంద్రశేఖర్" ను హిందీ, బెంగాలీభాషలలో తయారు చేస్తున్నారు. దర్శకుడు దేవకీ బోస్, కమలదాస్ గుప్త సంగీతదర్శకుడు.

• •

న్యూ థియేటర్స్‌వారి "వసీయత్ నామా" త్వరలోనే దేశంలోని ప్రధాన నగరాలలో విడుదల కాబోతున్నది.

"బాట్‌కాస్ట్" చిత్రం పూర్తి అయినది. హిందీ, బెంగాలీలలో "అంజన్ గఢ్" చిత్రం తయారౌతున్నది.

నర్సినీ అనే చిత్రం బెంగాలీలో తయారౌతున్నది.

సుభాష్ బోస్ జీవితం

వేర్వేరు భాషలలో చిత్రనిర్మాణం

మదరాసు, ఫిబ్రవరి 7—

భావనార్ పిక్చర్స్ (మదరాసు)వారు నేతాజీ సుభాష్‌బోస్ జీవిత కథను "జైహింద్" అనే పేరుతో తెలుగులోను, తమిళంలోను, ఇతర భాషలలోను చలనచిత్రంగా తయారుచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రంలో నేతాజీగా రాజా చెంగల్రాయన్ నటిస్తారనీ, డి కె కోట్నీస్, కె అద్దంలం ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తారని తెలుస్తున్నది.

విపణి వీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 8 —

	రు.అ.పై.
నవరం బిల్లరధర	69-4-0
పాట్లా బంగారం	108- 8-0
మూసా బంగారం	107- 8-0
వెండి పంధకులాలు	160 0-0
వెండి తులం	1-10-0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్త)	
8½ మణుగు "బోహట్"	రూ 58-11-6
9 మణుగు "శగోరి"	రూ 64- 9-0

కొబ్బరినూనె

36 సేరుల తక్కా	వ్యాపారంలేదు

ఆముదం

ఖాడక	295-0-0

వేరుశెనగగింజలు

(581 సేరులు) మెషిన్ నరకు కొత్తది	
ఎక్స్‌పెల్లర్ ధర కండ్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కండ్రోలు ధర	202- 0-0

న్యూయార్క్-పత్తి [మార్చి]

ఫిబ్రవరి 7—

నేటి ఓపెనింగు	32.58
నేటి క్లోజింగు	32.90

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ చవితి
ఆదివారం ఫిబ్రవరి 9-వ తేదీ
చవితి పా. 3-56 గంటలవరకు
ఉత్తర నక్షత్రం ఉ॥ 7-27 గంటలవరకు
వర్జ్యం: వ. 3-58 మంచి 5-32 గంటలవరకు

"ఆర్డినెన్స్ అవసరమే"

ప్రజాశాంతిరక్షణకై ప్రభుత్వం జరిపిన చర్య: మద్రాసు అసెంబ్లీలో సభ్యుల సమర్థన

మద్రాసు, ఫిబ్రవరి 7—

శాంతిరక్షణ ఆర్డినెన్సు అమలు జరిపే యుక్తసమయంలో తగుచర్య తీసుకున్నందుకు మద్రాసు ప్రభుత్వం వారిని సమర్థిస్తూ ఈ నాటి అసెంబ్లీ సమావేశంలో మరికొందరు సభ్యులు ప్రసంగించారు.

సాయంకాలం 5-35 గంటలకు చర్చ పూర్తి కానందున శనివారం ఉదయం 11 గంటలకు తిరిగి వాయిదా వేయబడ్డది. రేపటి రోజున రాత్రి పదిగంటలవరకు కూర్చుని చర్చ పూర్తిచేయాలని అధ్యక్షుడు సభవారికి తెలియజేశారు.

ఈ నాటి చర్చను పి. నటేశ మొదలియార్‌గారు ప్రారంభిస్తూ, "ధైర్యంగా" యుక్త సమయంలో ఈ ఆర్డినెన్సు అమలు జరిపినందుకు తాను ప్రధానిని ప్రశంసిస్తున్నానని, ఈ ఆర్డినెన్స్ సందర్భంలో మంత్రివర్గంలో మార్పులు, పార్టీలో విభేదాలు బయలుదేరినవని తాము వింటున్నామని. అదే నిజమైనయెడల, మంత్రివర్గానికి పార్టీ బలం లేదన్న అభిప్రాయం ప్రజలలో వ్యాపించి, శాంతిభద్రతకు భంగం కలుగగలదని ఆయన అన్నారు.

సుబ్బరామన్‌గారు మాట్లాడుతూ న్యాయవిరుద్ధమైన విధానాలలో, దౌర్జన్యంగా ప్రభుత్వాన్ని స్వాధీనపరచుకోవాలనే యత్నాలను ఏ ప్రభుత్వం సహించదని అన్నారు.

ఈ ఆర్డినెన్సు రాని యెడల, కమ్యూనిస్టులందరూ పరారై ఉండేవారు కాబట్టి, ప్రజాక్షేమున్న దృష్టితో, బాధ్యతాయుత ప్రభుత్వంవారిచే అమలుజరుపబడిన ఈ ఆర్డినెన్సును సమర్థిస్తున్నానని గోవిందమీనన్‌గా రన్నారు.

అంతట సభవారు ఫలహారాలకు లేచారు.

ఫలహార నంతరం గోవిందమీనన్‌గారు తిరిగి ప్రసంగిస్తూ, విద్యా విహీనులైన, యే పాపమెరుగని ప్రజలపై చిరక్కల్ తాలూకాలో కమ్యూనిస్టులు చేసిన దౌర్జన్యాలను వివరిస్తూ 'దేశాభిమాని' పత్రికలో వెలువడే దౌర్జన్య ప్రేరేపణలను ప్రధాని ఎలాగ సహిస్తున్నారో తనకు ఆశ్చర్యంగా ఉన్నదని అన్నారు.

ముస్లిమ్‌లీగ్ సభ్యురాలు బేగమ్ అమీరుద్దీన్ మాట్లాడుతూ ఈ ఆర్డినెన్సుద్వారా మంత్రివర్గం వారు తమ అధికారాన్ని బలపరచుకోడానికి యత్నిస్తున్నారని విమర్శించింది.

కమ్యూనిస్టులవల్ల భూస్వాములకు, వ్యవసాయదారులకుగల సన్నిహిత సంబంధాలకు శాశ్వతంగా భంగం కలిగిఉండేదని, ఈ ఆర్డినెన్సు అమలు జరుపనియెడల తంజావూరులో పంట చేతికి అందకపోయి ఉండేదని వి. బి. మునుస్వామి పిళ్లేగారు అన్నారు.

జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్ మాట్లాడుతూ ఈ ఆర్డినెన్సు ప్రజాశాంతిరక్షణ కుద్దేశింపబడినది కాదని, కాంగ్రెస్ వినా ఇతరపక్షాలను అణచివేయడమే దాని ఆంతర్యమని అన్నారు. ప్రజలలో అశాంతిని పోగొట్టి వారిని కమ్యూనిస్టులనుంచి తమ పక్షానికి త్రిప్పుకోడం మంచిదని ఈ ఆర్డినెన్స్‌కు రెండుపక్కలా, అన్ని వైపుల వాదికలదని వచించారు. అంతట వైద్యనాథయ్యర్ లేచి "అది మీకు తగినది" అని అనగా, వైద్య నాథయ్యర్ ముందు రోజున చేసిన ప్రసంగం వల్ల రాష్ట్రంలోని శాంతి భద్రతలకు భంగం కలిగిందని జనాబ్ హమీద్‌ఖాన్ సమాధాన మిచ్చారు.

వైద్యనాథయ్యరుకు, వ్యతిరేక పక్ష నాయకుడు జనాబ్ మహమద్ ఇస్మాయిల్‌కు కొంతసేపు వాదప్రతివాదాలు జరిగిన పిమ్మట ఈ విషయం ఇంతటితో విరమించ వలసిందని అధ్యక్షుడు తెలిపారు.

దౌర్జన్యవిధానాలపట్ల అసమ్మతి

పిమ్మట డాక్టర్ రామచంద్రరావుగారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, కమ్యూనిస్టులు వెల్లడిచేస్తున్న ఆదేశాలపై చాలామందికి అభిమానమున్నదని, కాని, వారి దౌర్జన్యవిధానాలకు మాత్రం అంగీకరించలేరని అన్నారు. ఆర్డినెన్సులో గల కొన్ని అభ్యంతరమైన నిబంధనలను తొలగించి కొందరికిగల భయాన్ని నివృత్తిచేయమని ప్రభుత్వంవారిని కోరారు.

కమ్యూనిస్టులపై తమకు ఏవిధమైన సానుభూతిలేదని, కమ్యూనిస్టు సిద్ధాంతాలు ముస్లిమ్ లీగ్ సభ్యులలో ఎంతవరకు వ్యాపించినవో తెలుసుకొని ముస్లిమ్‌లీగ్‌వారు విచారణ జరిపించారని, ఇంతకు పూర్వమే ప్రభుత్వం తగిన చర్యలనెందుకు తీసుకోలేదని తమ వాదమని జనాబ్ మహబూబ్ ఆలీబేగ్‌గారు ప్రసంగిస్తూ అన్నారు.

అంతట చర్చ రేపటికి వాయిదా వేయబడ్డది.

శాంతారాం తిరుగు ప్రయాణం

లండన్, ఫిబ్రవరి 4—

ప్రసిద్ధ భారతీయ చలనచిత్ర దర్శకుడు శాంతారాం, ఆయనభార్య జయశ్రీ, సినేరియో రచయిత దివాన్ షరార్ లండన్‌నుంచి ఇండియాకు ఓడపై బయలుదేరారు.

అమెరికాలో తమ చిత్రాలు శకుంతల, డాక్టర్ కోట్నీస్, ఏర్పాటు పై అన్నిదేశాలు ప్రదర్శించబడడానికి వీలుగా శాంతారాం స్వయంగా వాటిని ఎడిట్ చేశారు ఈ చిత్రాలు త్వరలోనే అమెరికా అంతట ప్రదర్శించబడునవి.

బెర్నార్డ్‌షా నాటకాలు

లండన్, ఫిబ్రవరి 5—

డెవిల్స్ డిసిప్లిన్, బ్లాంకో పోస్ట్‌నెట్ అనే తన నాటకాలను చలనచిత్రాలుగా నిర్మించడానికి బెర్నార్డ్ షా ఒక హాలీవుడ్‌సంస్థకు అనుమతి నిచ్చారు.

"అధికారానంతమున చూడవలదా ఆ అయ్యాళోభ" అనే విషయాన్ని కళ్లకు కట్టినట్టు తెలుపుతుంది

శ్రీ వెంకట్రామా పిక్చర్సు వారి

బ్రహ్మరథం



కవి: నృత్యం: ఫొటోగ్రఫీ:
బలిజేపల్లి వెంపటి శేషగిరి

దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి. బి. ఏ.

అద్దంకి - పారువల్లి - కుంపట్ల - రఘురామయ్య - ఎ. వి. సుబ్బారావు - జయమ్మ - సరోజ - సౌదామిని - టి. కనకం - శ్రీరంజని - అనసూయ

ఆంధ్ర: పూర్ణా పిక్చర్సు - బెజవాడ
రాయలసీమ: మల్లికార్జునా పిక్చర్సు - నంద్యాల
నైజాము: దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు - హైద్రాబాద్

ఆజాద్ హింద్ ఫౌజు (జాతీయ సైన్యము)

రచయిత: కోటమర్తి చినరఘుపతి

బంత నేతాజీ జీవితము, అంతర్థానం, ఆజాద్ హింద్ ఫౌజు నిర్మాణం, ఝాన్సీ స్థాపన, ఇంఫాల్ యుద్ధం, కెప్టెన్ షా నవాజ్, సెగాల్, ధిల్లాన్, లక్ష్మీ మున్నగువారి అరెస్టులు, విచారణ మున్నగు విషయాలతో ముద్రింపబడినది. వెల రు 1-8-0

జాతీయనాయకులు—(1 వ సంపుటము)

1. కాశీనాథుని నాగేశ్వరరావు, 2. డాక్టరు పట్టాభి, 3. అయ్యదేవర కాళేశ్వరరావు 4. ఎర్రమిల్లి జగన్నకాథ (178 పుటలు, గ్లేజుపేపరు). వెల రు 1-8-0

జాతీయనాయకులు—(2 వ సంపుటము)

1. టంగుటూరి ప్రకాశం పంతులు, 2. బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం, 3. గోపాలకృష్ణయ్య (178 పుటలు, గ్లేజుపేపరు). వెల రు 1-8-0

జవహర్‌లాల్ ఇందిరకు లేఖలు—రచయిత: జవహర్ పండితుడు. అనువాదకులు: కే. వి. దేశికాచార్యులు, యం, ఏ., బి. ఇ. డి., బట్లపల్లి వరద

కాంగ్రెసునాయకుల జీవితములు—విడి పుస్తకాలు

1. మహాత్మగాంధి, 2. కస్తూరిబా, 3. జవహర్‌లాల్, 4. బాబు రాజేంద్ర 5. టాగూర్, 6. మౌలానా ఆజాద్, 7. జిన్నా, 8. ఆచార్య కృపాలాని, 9. ప్రకాశం. వెల ప్రతి 1 కి రు 0-8-0. వరాసి నేతాజీ వెల రు 1-

కలయువారు: శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్ - రాజమండ్రి

శ్రీ విస్

ఆమ్ల హెయిర్ ఆయిల్

మహిళ అత్యుత్తమ కేశవర్ధక

SRIVIS AMLA
hair oil
S. VISWANADHAM & CO.
44, BUNDER STREET, MADRAS.

ది నాగపూరు పయనీర్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(స్థాపితము: 1921)

హెడ్ ఆఫీసు: నాగపూరు

జీవిత భీమాలు అత్యంత అనుకూల పద్ధతులలో దొరకును. పిల్లల చదువు, ఉద్యోగము, సౌకర్యములకు వుపయోగించు మా పిల్లల ఎండౌమెంటు పాలసీ అమూల్యము.—

వివరములకు:

3, తంబుచెట్టి వీధి, మద్రాసు 1. } పి. ఎస్. ఆర్. శర్మ, బ్రాంచి సెక్రటరీ.

రాయలసీమ పార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్, కడప, వారి

లూకో కాంపౌండు:—స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు 'అనగా తెలుపు, మెరుపు స్రావము, బహిష్టుకాలమందు నొప్పి, బహిష్టు నిలిచియుండుట మొదలగు ప్రదర వ్యాధులను పోగొట్టి, సంతానప్రాప్తిని కలుగజేయుటకు గలిగిన యావత్తు ఆటంకములను తొలగించును.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 34
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
10-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

తొలి భారతీయ సర్వసేనాధిపతి

లండన్, ఫిబ్రవరి 9—

భారత సైనికదళాలపై పూర్తిగా అధికారం భారతదేశానికే సంక్రమించినపుడు ప్రస్తుతం బ్రిగేడియర్ పదవిలోనున్న కె. యం. కరియప్ప తొలి భారతీయ సైన్యాధ్యక్షుడుగా నియమింపబడగలడని ఇటీవల ఈవెనింగ్ స్టాండర్డ్ పత్రిక ప్రచురించింది.

మద్యపాన నిషేధం

మద్రాసు, ఫిబ్రవరి 8—

1947 అక్టోబరు ఒకటవ తేదీనుంచి మద్యపాన నిషేధం అమలులోకి రాగల ఎనిమిది జిల్లాలలోను మలబార్, దక్షిణ కనరా జిల్లాలు వుండగలవని తెలుస్తున్నది. ఈ విషయమై కడపటి నిర్ణయం వచ్చే వారాంతంలోగా జరుగవచ్చు. ఇవిగాక, నెల్లూరు, గుంటూరు, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, నీలగిరి, జిల్లాలలో కూడా మద్యపాన నిషేధం అమలుజరుపబడుతుంది.

ముస్లింలీగ్‌కు వేవెల్‌ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం 'అల్టిమేటమ్'?

కరాచీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని ప్రజాపరిషత్తులో చేరవలసిందిగా హెచ్చరిక

మిస్టర్ లియాకత్ అలీఖాన్‌తో అకస్మాత్తుగా వైస్రాయి సమాలోచన

తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగడం లేదు కనుక ప్రజాపరిషత్తులో లీగ్ చేరగలదా?

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 9—

ముస్లిం లీగ్ కరాచీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని తన వైఖరిని మార్చుకోవడం అత్యవసరమని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నది. దాని అభిప్రాయాన్ని మిస్టర్ లియాఖత్ ఆలీఖాన్‌కు నిన్న వైస్రాయి లార్డ్ వేవెల్ స్పష్టంగా చెప్పాడని రాజకీయవర్గాలలో వినికిడి.

తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగడం ముస్లిం లీగ్‌కు సుతరామూ ఇష్టంలేదు కనుక అది తప్పక ప్రజాపరిషత్తులో చేరగలదనికూడా కొందరు రాజకీయవేత్తలు జోస్యం చెబుతున్నారు. ఈ సందర్భంలో అంతరంగికంగా వైస్రాయికి, బ్రిటిష్ ప్రభుత్వానికి హామీలివ్వబడినవనికూడా వదంతిగావుంది.

ముస్లింలీగ్ వర్గాలలో విస్పృహ. విరాళ ... ఎక్కువగా కానరావడంచేత, కరాచీ తీర్మానంపట్ల బ్రిటిష్‌ప్రభుత్వ వైఖరి వారికి తెలియ ... ఆవశ్యకత ఏర్పడింది.

తాత్కాలికప్రభుత్వ సభ్యులలో ఎవ్వరితోను వైస్రాయి మాట్లాడకముందుగా కార్యక్రమం నిర్ణయింపబడక పోయినా, మిస్టర్ లియాకత్ వైస్రాయి భవనానికి వెళ్లి, లార్డ్ వేవెల్‌తో సంభాషించి రావడంకూడా ఈ అనుమానానికి దోహదమిస్తున్నది.

...టివి ఇట్టి ముస్లిం లీగ్ కరాచి ... అపమంజసంగా వున్నదని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ సభ్యులకు లార్డ్‌వేవెల్ ... వని రాజకీయ వేత్తలు భావిస్తున్నారు.

... ఆరవతేదీనాటి బ్రిటిష్ ప్రభుత్వ వ్యాఖ్యానాన్ని కాంగ్రెసు ఆమోదించిందని వైస్రాయి. బ్రిటిష్ ప్రభుత్వంకూడా భావిస్తున్నట్టు వారికిస్పష్టంగా తెలియచేయబడి వుంటుందనికూడా వీరు విశ్వసిస్తున్నారు.

న్యూఢిల్లీలోని రాజకీయాలు బాగా తెలిసివున్న ఒక ముస్లిం రాజకీయవేత్త నాకీ విషయాన్ని చెప్పారు. జనవరి 6 వ తేదీనాటి తీర్మానంద్వారా డిసెంబరు 6 వ తేదీనాటి ప్రకటనను కాంగ్రెస్ ఆమోదించిందని తాము, బ్రిటిష్ ప్రభుత్వము భావిస్తున్నట్లు వైస్రాయిఎన్నడో తాత్కాలిక ప్రభుత్వంలోని లీగ్ ప్రతినిధులకు చెప్పారు.

ఆసియా ఇండియా ఉపమంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ కూడా కాంగ్రెసు డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటన ఆమోదించిందనే చెప్పారు.

ఇప్పుడు తన అభిప్రాయాన్ని వైస్రాయికి బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసింది కనుక, ఈసంగతి మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు లార్డ్‌వేవెల్ చెప్పారు. మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఈసంగతి జనాబ్ జిన్నాకు చెప్పివుంటారు.

అందుచేత ఇప్పుడు రెండేమార్గాలు. కరాచీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని ప్రజాపరిషత్తులో ముస్లింలీగ్ చేరగలదా అనే ప్రశ్న ఉత్పన్నమైంది. తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగడం దానికి సుతరామూ ఇష్టంలేదు కనుకనే బహుశా ముస్లింలీగ్ ప్రజాపరిషత్తులో చేరవచ్చునని రాజకీయ వేత్తలు అంటున్నారు.

కరాచీ తీర్మానాన్ని ఉపసంహరించుకొనడమో లేక తాత్కాలికప్రభుత్వంనుంచి వైదొలగడమో ఏదోఒకటి చేసితీరాలని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు వైస్రాయి స్పష్టంగా చెప్పింది లేనిదీ ఇంకా తెలియలేదు.

ఇలా చెప్పడానికి న్యాయమే ఆధారం ... అయితే, బ్రిటిష్ ప్రభుత్వాభిప్రాయం ప్రకారం వ్యవహరించడానికి సిద్ధంగా వుండవలసినదని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు వైస్రాయి ... వుండవచ్చు.

అయినప్పటికీ, ప్రజాపరిషత్తును బహిష్కరించడానికే ముస్లిం లీగ్ తిరిగి నిర్ణయిస్తే తాత్కాలిక ప్రభుత్వంనుంచి తప్పుకోవలసిందని అప్పుడు చెప్పక తప్పదు.

కరాచీ తీర్మానంపై వైస్రాయి అభిప్రాయం బ్రిటిష్ ప్రభుత్వాభిప్రాయంకూడా ... నాయకులకు ... ఒక నిర్ణయం జరుగగలదు.

బ్రిటిష్ ప్రభుత్వానికి మరొక విషమ సమస్య

'ఇండిపెండెంటు అబ్జర్వర్' హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 9—

భారత ప్రజాపరిషత్తును బహిష్కరించడానికిగాక, దానిలో చేరి కాంగ్రెసు లోపాలను బయట పెట్టడానికి ముస్లిం లీగ్ ప్రయత్నించి వుంటే, బాగుండేది. ఇందుకు ముస్లిం లీగ్ సమ్మతించగలదనే ఆశ లేకపోయినా, ఇలా చేయవలసిందని, దానిని వత్తిడి పెట్టడం అత్యవసరమని వివరిస్తూ నేడు ఒక వ్యాసాన్ని "ఇండిపెండెంట అబ్జర్వర్", పత్రిక ప్రచురించింది.

ఆ వ్యాసంలో ఇంకా ఇలా వుంది:—

"ప్రజాపరిషత్తు చట్ట విరుద్ధ సంస్థయని, దానిని రద్దుచేయాలని ముస్లింలీగ్ నిర్ణయించడంచేత, అమాత్య ప్రణాళికను ముస్లింలీగ్ తిరస్కరించింది కనుక తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ ప్రతినిధులచేత రాజీనామా చేయించవలసిందిగా వైస్రాయిని పండిట్ నెహ్రూ కోరడంచేత తిరిగి భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మరొక విషమ సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది.

"ఏ పార్టీ కోరికనైనా ఆమోదించి, అది కోరినట్టుగా బ్రిటిష్ ప్రభుత్వంచేసిన పక్షంలో ఆది ఆ పార్టీని వెనకేసుకు వచ్చినట్టే కాగలదు.

"అయినప్పటికీ నిర్ణయాన్ని చేయడంలో విలంబన జరిగినట్లయితే, తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధులందరు రాజీనామా చేయడంకూడా సంభవించి అందుమూలంగా భారత సమస్యయే తిరిగి ఆరోపిత పాలుకాగల ప్రమాదం లేకపోలేదు. ఈ విధంగా ఇప్పటికి చాలాసార్లు పండిట్ నెహ్రూ బెదిరించి వున్నాడుకూడా.

"న్యాయశాస్త్రరీత్యాగాని, రాజ్యాంగ చట్టరీత్యాగాని ముస్లింలీగ్ కార్యవర్గం కరాచీలో చేసిన తీర్మానం నిర్దుష్టమైనది. అందుచేత, మెజారిటీ పార్టీయైన కాంగ్రెసు తన శక్తిమేరకు భారత సమైక్యతా సాధనకై మైనారిటీవర్గాలకు తాను త్యాగంచేయగలిగినదంతా త్యాగంచేయడం అత్యవసరం కాని, తాత్కాలిక ప్రభుత్వంలో చేరింది, లగాయతు కాంగ్రెసు చేస్తున్న చర్యలేవీ దాని నాయకులకోరికకు ఇందుకు విరుద్ధంగా వుంది.

"ప్రజాపరిషత్తులో చేరి కాంగ్రెసు లోపాలను ... చూపించడానికి ముస్లిములు ప్రయత్నించివుంటే, బాగుండేది. ... ముస్లిం లీగ్ సమ్మతించగల అవకాశం లేకపోయినా ... చాలా వుంది."

ప్రజాపరిషత్తు కోసమే—

దానిని రద్దుచేయడానికి వీలులేదని జాతీయ ముస్లిమ్ నాయకుని ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 8—

"కాంగ్రెసు ... ముస్లింలీగ్‌యు, ఆమోదించు ... చేయడం అసంభవం" అని ... అన్నారు.

నవఖాలీజిల్లాలో గాంధీజీ ఒక వంతెనను దాటుతున్న దృశ్యం.

బీహార్ రమ్మని గాంధీజీకి ఆహ్వానం

కలకత్తా, ఫిబ్రవరి 8—

భారతీయైకమత్య సంఘంవారు (యూనిటీబోర్డ్ ఆఫ్ ఇండియా) గాంధీజీని తూర్పుబెంగాల్ పర్యటన పూర్తికాగానే బీహార్ రాష్ట్రానికి ఆహ్వానించ దలచినారు అందుకైవారు కార్యదర్శి శ్రీ వసుదేవ ప్రసాద్‌ను నవఖాలీకి పంపినారు.

శ్రీ ప్రసాద్‌గారు నేడు కలకత్తా చేరుకున్నారు. ఆయన నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో సంభాషిస్తూ ఇలా అన్నారు: నేను గాంధీజీకి బీహార్ పునరుజ్జీవన సమస్యను గురించి అన్ని విషయాలు తెలియ పరుస్తాను. బీహార్ రాష్ట్రంలో ముస్లిం అర్ధులు తిరిగి ప్రశాంత జీవన సాగించాలంటే, అందుకు అనుకూలమైన వాతావరణాన్ని త్వరలో ఏర్పరచడానికి గాంధీజీ బీహారుకు రావలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పదలచినాను."

పాట్నాలోని భారతీయైకమత్య సంఘంవారు తాము బీహారులో ముస్లిములు తిరిగి స్థిరనివాసా లేర్పరుచుకోడానికై ఎంతకృషి చేస్తున్నప్పటికీ, ఈ సమస్య సత్వర పరిష్కారానికై కొంతకాలమైనా గాంధీజీ బీహారులో వుండక తప్పదని వారు దృఢంగా విశ్వసిస్తున్నట్లు ఇటీవల ఒక తీర్మానం చేశారు.

శ్రీ వసుదేవప్రసాద్ గాంధీజీ దర్శనార్థం సోనాయ్‌మూరీ మీదుగా ఆదివారంనాడు బయలుదేర నున్నారు.

గాంధిజీ దర్శనార్థం షా నవాజ్ ఆగమనం

... ఫిబ్రవరి 8—

జనరల్ షా నవాజ్ (ఐ.ఎన్.ఏ.) నేడు గాంధీజీని ... ఆయన ... జిల్లాలో ... గాంధీజీ ఆదేశాను సారం హిందూ ముస్లిం సంఘాల మధ్య శాంతి సద్భావసంబంధాలు ... తున్నట్లు చెప్పారు.

శాంతి యాత్ర సందర్భంలో గాంధీజీ గ్రామస్థులకు పండ్లు పంచిపెడుతున్న దృశ్యం.

శరీర పరిశ్రమద్వారా బుద్ధి వికాసం

కాయకష్టం అవశ్యకతపై గాంధీజీ అభిప్రాయం

ప్రసాద్‌పూర్, ఫిబ్రవరి 7—

గాంధీజీ నేడు ప్రసాద్‌పూర్‌లో ప్రచారకులతో ప్రసంగిస్తూ, ప్రతివ్యక్తి నిత్యం కొంతసేపు కాయకష్టంచేయ వలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పాడు.

"టాగోర్, రామన్‌వంటి ప్రసిద్ధ పురుషులకు పొట్టకూటికోసం అలా కాయకష్టం చేయవలసిన అవసరం ఏమిటి? అదంతా వృథాశ్రమ కాదా?" అని మిస్ బినాదాస్ ప్రశ్నించగా గాంధీజీ ఇలా జవాబిచ్చారు.

బుద్ధిబలంతో పనిచేయడం జీవితంలో చాలా ముఖ్యమే అయినప్పటికీ, ప్రతిమనిషీ ఇలా రోజూ కాయకష్టం తప్పక చేసి తీరాలనే నా వాదం. ఇట్టి పనివలన మెదడుకు యిరుకుతనం ... గుతుంది. ప్రాచీనకాలం బ్రాహ్మణులు బుద్ధిబలం ప్రయోగించి పనిచేయడంతోపాటు శరీరబలంతో కూడిన పనులుకూడా చేస్తుండేవారు. ఆకాలంలో ... అలా చేయుటపోయినా, ప్రస్తుతకాలంలో వారికి అలా పనిచేయడం చాలాముఖ్యం.

మరొక ప్రశ్నకు గాంధీజీ జవాబిస్తూ ఇలా అన్నారు "కాయకష్టంచేసే ప్రభుత్వానికి సేవచేసేవారికే స్వతంత్ర భారతదేశంలో వోటింగు హక్కు ఉండాలని 1925 లో నేను వెల్లడించి వున్నాను ఇప్పటికీ నాదదే ..."

ఏకాంతజీవనం గాంధీజీ అభిలాష

గాంధీజీ ... ఇటీవల ... ఏకాంతజీవనం ... అన్నారు ...

ఎల్లప్పుడూ ఆ పోలీసులు గాంధీజీకి చేరువనే వుండి, ఆయనకు ఏ ప్రమాదం సంభవించకుండా చూస్తుండవలసిందని పోలీసు అధికారులు ఉత్తరువు జారీచేశారట.

నందిగ్రామ్‌కు గాంధీజీ ఆగమనం

శాంతియాత్ర రెండవ ఘట్టంలో దర్శిస్తున్న నాల్గవ గ్రామం

నందిగ్రామ్, ఫిబ్రవరి 8—

గాంధీజీ నేటి పూటంత 8.45 గంటలకు నంది గ్రామ చేరుకున్నారు. ఆయన ... పూర్‌నుంచి 7-30 గంటలకు బయలుదేరి మార్గమధ్యమం తాన్ని ఒక గంట 15 నిముషాలలో నడిచారు.

వారు ... ప్రసాద్‌పూర్ నందిగ్రామ్‌కు మధ్య మార్గం మైలున్నరమాత్రమే. ... వాలంటీర్లు గాంధీజీని ముందుగానే ... నేడు గాంధీజీని అనుసరించిన వారిలో జనరల్ షానవాజ్ ... జోగేశచంద్రదాస్ (నంది గ్రామ నివాసి) ... నందిగ్రామ్ చేరుకున్నారు.

... సాయంకాల ప్రార్థన ...

సామూహిక ఆహ్వానం

... అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలిపినారు.

భారత సమస్య: తిరిగి 'రెడ్డొచ్చె మొదలా'?

తాత్కాలిక ప్రభుత్వం విషమస్థితిలో....

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8—

"తాత్కాలిక ప్రభుత్వం విషమస్థితిలో పడింది" అని తాత్కాలిక ప్రభుత్వం గుట్టుమట్టులు తెలిసిన ఒక ఉన్నతోద్యోగి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో నేడు అన్నాడు.

తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు, ముస్లింలీగ్ ప్రతినిధులు అతిముఖ్య విషయాలతో కూడా పరస్పర సహకారంతో వ్యవహరించని పరిస్థితి ఏర్పడింది కనుక ఇందుపై నిష్కర్షగా ఒక చర్య తీసుకొనవలసిందని వైస్రాయిని తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధులు అడిగినారని తెలుస్తున్నది.

ఫిబ్రవరి 6 వ తేదీన ఢిల్లీ అసెంబ్లీలో విదేశ శాఖ సభ్యునిపై (పండిట్ నెహ్రూ) ముస్లింలీగ్ సభ్యుడు అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించిన సందర్భంలో ఓటింగ్ సమయానికి తాత్కాలిక ప్రభుత్వంలోని ఇద్దరు ముస్లింలీగ్ ప్రతినిధులు గైరు హాజరు కావడంవల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని కూడా తెలుస్తున్నది.

క్రొత్త ప్రణాళికను బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిపాదించగల అవకాశం కలదట

ఈజిప్టును సంతోషపెట్టడానికై ముస్లిం లీగ్ పట్ల ఉదార వైఖరి అవలంబించనున్నదా?

లండన్, ఫిబ్రవరి 9—

మధ్యప్రాచ్యంలో ప్రస్తుతం తా నెదుర్కొనవలసివచ్చిన సమస్యల దృష్ట్యా తాత్కాలిక భారత ప్రభుత్వంనుంచి వైదొలగ వలసిందిగా ముస్లింలీగ్ ప్రతినిధులను బ్రిటిష్ ప్రభుత్వం కోరబోదని, కాగా భారత సమస్యా పరిష్కారానికి అది కొత్త ప్రణాళికను ప్రతిపాదించ వచ్చునని ఉన్నతాధికార వర్గాలద్వారా తనకు తెలిసిందని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నాడు.

లార్డ్ వేవెల్‌కు పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖ బ్రిటిష్ ప్రభుత్వానికి పంపబడిందని, (వైస్రాయికి తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు నాయకులు లేఖ వ్రాసినట్టుగా నిన్ననే ఆంధ్రప్రభ ప్రచురించింది) తాత్కాలిక ప్రభుత్వం నుంచి ముస్లింలీగ్ ప్రతినిధులను తొలగించడానికి తగు ఉత్తరువులను బ్రిటిష్ ప్రభుత్వం జారీచేయాలని ఈ లేఖలో పండిట్ నెహ్రూ కోరాడని తెలుస్తున్నదని వివరిస్తూ ఆ విలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు.

బ్రిటిష్ ప్రభుత్వం మధ్యప్రాచ్యంలో ఎదుర్కొనవలసివస్తున్న సమస్యలదృష్ట్యా ఇది చాలా ముఖ్యసమస్య కాగలదని; పైగా-పండిట్ నెహ్రూ కోరినట్టుగా బ్రిటిష్ ప్రభుత్వం సంచరించడం చాలా సునిశితమైన సమస్య కాగలదని, ముస్లిం లీగ్‌కు ముస్లింరాజ్యాల సానుభూతి వున్నదని బ్రిటిష్ ప్రభుత్వం విస్మరించజాలదని ఉన్నతాధికార వర్గాలు అంటున్నారు.

లీగ్ మంకుపట్టు విడవకపోతే—

కొత్త ప్రణాళిక సంభవమా?

కరాచి తీర్మానాన్ని ముస్లిం లీగ్ మార్చుకొనని పక్షంలో భారత సమస్యా పరిష్కారానికై బ్రిటిష్ ప్రభుత్వం ఇంకొక కొత్త ప్రణాళికను ప్రతిపాదించవలసి వస్తుందని ఒక ఉన్నతోద్యోగి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరితో అన్నాడు.

"బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నో ఆశలతో ఢిల్లీలో మిశ్రమ ప్రభుత్వాన్ని తుదకు స్థాపించగలిగింది అయితే, కాంగ్రెసుకు ముస్లిం లీగ్‌కు గల విభేదాలు మిశ్రమ ప్రభుత్వం తన కార్యక్రమాన్ని నిర్వహించడానికే పూర్తిగా అవరోధం కలిగించగలంత తీవ్రంగా ఏర్పడ్డాయి. ఇప్పుడు బ్రిటిష్‌ప్రభుత్వం ఆశలన్నీ నిరాశలై పోయినవి కాగా, సాధ్యమైనంత త్వరగా నూతన ప్రణాళికను రూపొందించ వలసిందే లేని పక్షంలో భారతదేశంలో కల్లోలం చెలరేగడం ద్వారా అది అంతర్యుద్ధంగా కాగలదు" అని కూడా ఆ ఉన్నతోద్యోగి అన్నాడు.

వచ్చేవారంలో ప్రకటన అసంభవమట

భారత సమస్యపై వచ్చే వారంలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం లేనేలేదని ఇండియా కార్యాలయోద్యోగులు అంటున్నారు.

బ్రిటన్ అంతరంగిక సమస్యలైన ఆహార పదార్థాల కొరత, బొగ్గు కొరత, కార్మికుల కొరత అతితీవ్రంగా వున్నవని, వీటిని ముందు బ్రిటిష్‌ప్రభుత్వం పరిష్కరించవలసి వుంటుందని అది వచ్చేవారంలో ప్రకటన చేయగల అవకాశం లేనే లేదని ఆ ఉద్యోగుల అభిప్రాయం.

భారత సమస్యపై త్వరలో బ్రిటిష్‌మంత్రివర్గం ప్రకటన చేయగల సూచనలేమీ కనబడడంలేదని బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయోద్యోగులు అన్నారు. భారతసమస్యా పరిష్కారానికై కొత్త ప్రణాళిక అత్యవసరమనికూడా వారు అంటున్నారు.

పాలస్తీనా ప్రణాళిక

సోమవారం నాడు అరబ్‌ల సమాధానం

బ్రిటిష్ ప్రతిపాదనలు సంతృప్తిగా లేవని అరబ్ నాయకుడు

లండన్, ఫిబ్రవరి 8—

పాలస్తీనా చర్చలలో పాల్గొంటున్న అరబ్ రాయబారవర్గం సభ్యులు నేటిపుదయం ఈజిప్షియన్ రాయబార కార్యాలయంలో సమావేశమై, తాజా బ్రిటిష్ ప్రతిపాదనలపై తమ అభిప్రాయం సోమవారంనాడు బ్రిటనుకు అందచెయ్య బడగలదని ప్రకటించారు.

పాలస్తీనాను అయిదు సంవత్సరాల వరకు ధర్మకర్తృత్వంకింద వుంచాలనీ, పాలస్తీనా రాజ్యాంగ విధానాన్ని తయారు చేసుకోడానికై ఈలోగా ప్రజాపరిషత్తు నెలకొల్పాలనీ బ్రిటిష్ ప్రణాళికలో తెల్పబడినట్లు నమ్మబడుతున్నది.

ఈ అయిదు సంవత్సరాలలో, యూదులు, అరబ్‌లు ఏయే ప్రాంతాలలో అధిక సంఖ్యలో వున్నారో అక్కడ వారికే స్థానికపరిపాలన యేర్పాటు చెయ్యబడగలదట.

మొదటి రెండుసంవత్సరాలలో నెలకు 4 000 మంది చొప్పున యూదులు వలస రావడానికి అంగీకరించబడగలదట.

ఇక కేంద్రంలో బ్రిటిష్ అధికారులతో అరబ్ యూదు సలహాసంఘాలు పని చెయ్యగలవట.

బ్రిటిష్ ప్రణాళిక గురించి ఇంకా అధికారప్రకటన వెలువడలేదుగాని, పాలస్తీనా అరబ్ రాయబారవర్గ కార్యదర్శి యిలా అన్నాడు:

"బ్రిటిష్ ప్రతిపాదనలు అరబ్‌లకు సంతృప్తికరంగా లేవనేది నిజం. భావి కర్తవ్యం గురించి మేము ఇంకా ఏదీ నిర్ణయించుకోలేదు. బ్రిటిష్ ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరపడంవల్లఏదైనా ఫలితం ఉండగలదేమో కూడా మాకు తెలియదు."

జెరూసలేంలో బ్రిటిష్‌వారి బసలు

ముళ్ళతీగలుగల ప్రదేశాలలో

జెరూసలేంలోని బ్రిటిష్ పౌరులు ముళ్ల తీగలు గలనాలుగు ప్రదేశాలలోమాత్రం వుండాలని ఆదేశించబడింది. నేడు ఆ ప్రకారం జరుగుతున్నది.

బ్రిటిష్ అధికారులుకూడా ఈ ప్రదేశాలలోనే తమ విధులు నిర్వర్తించాలి. పాసులులేనిదే ఎవరుకూడా లోనికిరాకూడదు; వెలుపలికి పోకూడదు. ఈ పాసులు యివ్వవలసినవారు ఆరమంది 10 000 మంది అయినా వుంటారు వీరు తమ ఫోటోలను అన్నివేళలలో దగ్గరేవుంచుకోవాలి.

ఉరిశిక్ష విధించబడిన డోవ్‌గ్రన్నర్ విషయం ఇంకా తెలలేదు.

కలకత్తాలో హేండ్‌గ్రెనేడ్లు పోలీసుల స్వాధీనం

నలుగురి అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 8—

స్థానికంగా నేడు పోలీసులు ఒకనిని అరెస్టు చేశారు. అతనివద్ద 16 హాండ్‌గ్రెనేడ్లు పట్టుబడినవి. ఈ సందర్భంలో పోలీసులు నగరంలో మరికొన్ని ఇళ్లను సోదాచేసి ముగ్గురిని అరెస్టు చేశారు అప్పుడు మరికొన్ని హాండ్‌గ్రెనేడ్లు దొరికినవి.

కొలంబో, ఫిబ్రవరి 8—

సింహళంలో రు 7½ కోట్లు వెచ్చబడితో ఒక బట్టలమిల్లును స్థాపించనున్నారు. ఈ మిల్లు అయిదు సంవత్సరాలలో సింహళద్వీపంలో సగంమందికి వస్త్రాలు సమకూర్చగలుగుతుంది. ఈ సందర్భంలో ఒక బ్రిటిష్ నిపుణుడు తయారుచేసిన ప్రణాళికను ప్రారిశ్రామికశాఖ కార్యవర్గం వారు ఆమోదించారట.

ASOKA
BIAS BINDING
REGD No. 112649.
TRADE MARK.
OFF CENTRE FOLD
6 YDS. 5½ MET.
100% EXACT FAST COLOUR.
PURE NAINSOOK SWADESHI

రు. 1,000 బహుమానం!
... "అశోకా" ... బైండింగ్‌లేసులను కొని, ఉపయోగించండి ... రు. 1,000 ...
విజయం పొందండి.
... వివరాలకు ... వ్రాయండి
Asoka Piping Lace Co. ERODE

ది కిర్లంపూడి షుగర్ కేన్ ఫారమ్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు:
99-ఏ, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు 1.

*

ప్రజలు చందాచేయుటకైన 1947 జనవరి 29 వ తేదీని మేము తెరిచిన షేర్ సబ్ స్క్రిప్షన్ లిస్టుకు కావలసిన దానికన్న అత్యధికంగా చందాలు చేరినందున లిస్టు మూసివేయబడినట్లు ఆత్మానందంగా వెల్లడి చేస్తున్నాము.

మద్రాసు, 8-2-'47 — కే. వి. సుబ్బారావు, మేనేజింగ్ డైరెక్టర్.

కావలెను

తోలకకం సిగరెట్లు, అగ్గిపెట్టెలు, నబ్బులు, కంపెనీలు అమ్మడానికి ఏజెంట్లు కావలెను. షరతులకు, సాంపిల్సుకు ఉచితంగా యిచ్చే 1947 క్యాలెండరుకు వ్రాయండి:

FEDERAL INDUSTRIES,
No. 330, LAHORE.

కుష్ఠు ★ బొల్లి

గ్యారంటీ మేహామర్పులు, వెగ, నవాయి వ్యాధులకు శ్యాశంతి చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డ్) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

నోటీసు

శ్రీ పాశి వీరయ్య (ప్లేక్, శ్రీ హరిపురం, గ్రామం, గుడుక, కృష్ణాజిల్లా) గారికి ఆంధ్రా ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారు జారీచేసిన నెం: 283315 పట్టా నష్టమైనట్లు నోటీసు ఇవ్వబడినది కావున, ఈ నోటీసును ప్రకటించిన తేదీ నుండి మూడునెలలలోపున ఎవ్వరూ ఈ పట్టాకై ఆక్షేపణలు తెలియజేయనిపక్షంలో, ఆయనకు ఒక డూప్లికేట్ పట్టా జారీచేయుదురు. బి. వెంకటాచలం, ఎం. ఏ., బి. ఎల్., సెక్రెటరీ.

(8 వ కాలం తరువాయి)

గురించి ప్రభుత్వం ఆలోచించవలసి యున్నదని, రైతులలో భీదలకు రిలీఫ్ కలిగించే ఏర్పాట్లు చేయవలసి వుంటుందని డాక్టర్ రాజన్ తెలిపినారట.

శ్రీ టి. ఏ. కాలియప్పగౌండర్ ప్రసంగిస్తూ రైతులకు సౌకర్యం కలిగించాలని, ప్రభుత్వంవారు పన్ను రేట్లను అవలంబించిన మీదట ఈ వ్యవసాయాదాయ పన్నును అమలుపెట్టాలని కోరారట. ఈ వ్యవసాయాదాయపు పన్ను సందర్భంలో కలగనున్న చిక్కులను గురించి కూడా ఆయన వివరించారట.

శ్రీ ఆర్. వి. స్వామినాథన్‌గారు ఈ బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలన్న అభిప్రాయాన్ని వెల్లడించారట.

అంతట ప్రధాన మంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ప్రసంగిస్తూ డాక్టర్ రాజన్, కాలియప్పగౌండర్‌గార్లు వెల్లడించేసిన సూచనలను ప్రశంసించుతుని, బడ్జెట్టు ప్రతిపాదన జరిగేవరకు ఈ బిల్లు ప్రతిపాదను ప్రభుత్వంవారు వాయిదా వేసి వుంచుతారని ప్రకటించారట.

శ్రీ కె. ఆర్. కరంత్ (రెవిన్యూశాఖమంత్రి) జమీందారీల రద్దును గురించిన తీర్మానాన్ని పార్టీ సభ్యులకు తెలియపరిచారు. ఈ సందర్భంలో రైతులకు, ప్రభుత్వానికి మధ్యవుండే వారిననందరినీ తొలగించడం నిమిత్తం కాంగ్రెస్ మంత్రులు బిల్లులను ప్రవేశ పెట్టాలని మూడు నెలలక్రిందట కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశించివున్నట్లు రెవిన్యూమంత్రి తెలిపినారు. ఈ సందర్భంలో వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలు ఎట్టిచర్య తీసుకున్నాయో వివరాలు తెలియపరచ వలసిందని మద్రాసు ప్రభుత్వంవారు కోరారట. ఇప్పటికిచేరిన సమాధానాలను బట్టి బీహార్, సి. పి., యు. పి. ప్రభుత్వాలు జమీందారీల రద్దును తాన్ని ఆమోదిస్తూ తీర్మానాలు చేసినట్లు తెలుస్తున్నదని రెవిన్యూ మంత్రి అన్నారు. బొంబాయి ప్రభుత్వంవారు జమీందారీల రద్దుకు ప్రాతిపదికగా ల్యాండ్ టెనెన్సీచట్టాన్ని ప్యాసు చేశారు. ఒరిస్సా ప్రభుత్వంవారు మరుసటిఅసెంబ్లి సమావేశంలో ఇందుకై ఒక బిల్లును ప్రవేశ పెట్టనున్నారట.

మద్రాసులోకూడా ప్రభుత్వ తీర్మానాన్ని శాసనసభలు ఆమోదించగానే బిల్లును మూడునెలలలో తయారు చేయవచ్చునని రెవిన్యూమంత్రి అన్నారట.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ బిల్లును వెంటనే ప్రవేశపెట్టడానికి ఎందుకు వీలు లేదో తెలియపరచాలని కోరారట. దీనికి ఇండియామంత్రి అనుమతి అవసరమా, అవసరం లేదో తెలియపరచాలన్నారట.

అంతట శ్రీ ప్రకాశం పంతులుగారు జవాబిస్తూ ఈ బిల్లును మొదట కాంగ్రెస్ అగ్రనాయకులకు, తరువాత తాత్కాలిక ప్రభుత్వంద్వారా ఇండియామంత్రికి తెలియపరచడం అవసరమనీ, ఈ బిల్లు ప్రతిపాదనకు ఇండియామంత్రి మంచి పూర్వానుమతి పొందడం అవసరమనీ తెలిపినారట. అంతట ప్రభుత్వ తీర్మానాన్ని పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఉపాధ్యాయుల వేతనాలు

ఎలిమెంటరీ స్కూళ్ళలోని, ఎయిడెడ్ స్కూళ్ళలోని ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు సందర్భంలో శ్రీ అల్లూరి సూర్యనారాయణరాజుగారు ఒక తీర్మానాన్ని నేడు పార్టీ సమావేశంలో ప్రతిపాదించదలచినారు కాని, విద్యాశాఖమంత్రి ఇతర బిల్లులనుగురించి చర్చ ముగిసినమీదట ఈ విషయాన్నిగురించి ఆలోచించవచ్చునని సూచించారట.

మోటారు రవాణాశాఖ కార్మికుల పరిస్థితి

విచారణసంఘం యేర్పరచుటకు ప్రభుత్వనిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 8—

మోటారురవాణా సంస్థలోను, మోటారువర్కుషాపులలోను, ఇంజనీరింగ్ సంస్థ, ఫౌండ్రీలలోను పనిచేసే కార్మికుల పరిస్థితిని పరిశీలించుటకు, కార్మిక వివాదచట్టనిబంధనల ననుసరించి మద్రాసు ప్రభుత్వం వారొక విచారణ సంఘాన్ని యేర్పాటు చేయుటకు నిశ్చయించుకున్నారు.

ఈ సందర్భంలో వెలువడ్డ ప్రభుత్వ ప్రకటనలో ఈ క్రిందివిధంగా ఉన్నవి.

"వేతనాలు, కరవుభత్యాలు, బోనస్సులు, సెలవులు మున్నగు సౌకర్యాలు అభివృద్ధి చేయాలని మద్రాసు నగరంలోను, జిల్లాలలోను ఉన్న అనేకమంది మోటారు రవాణాశాఖకు చెందిన కార్మికులు ఇంజనీరింగ్, షైప్‌ఫౌండరీ కార్మికులు మున్నగువారు విన్నవిస్తున్నారని, సమ్మెలు చేస్తామని బెదరిస్తున్నారని లేబర్ కమీషనర్ ప్రభుత్వంవారికి తెలియజేశారు. ఈ సంస్థలలో ఏర్పడ్డ వివాదాలను ఇరుపక్షాలవారు ఫారంతటవారు పరిష్కరించుకోలేక పోయారు కాబట్టి కార్మిక వివాద చట్టనిబంధనల ననుసరించి ఒక విచారణ సంఘం యేర్పాటు చేయుమని లేబర్ కమీషనర్ చేసిన సూచనను ప్రభుత్వంవారు అంగీకరించి ఒక విచారణ సంఘాన్ని నియమించుటకు నిశ్చయించారు.

ఇటీవల, మద్రాసు రాష్ట్ర ట్రాన్సుపోర్టు జనరల్ వర్కర్ల సమాఖ్యవారు డిసెంబరు 18 వ తేదీని నెల్లూరులో జరిగిన సమావేశంలో, ఫిబ్రవరి 26 వ తేదీ లోగా తమ కోర్కెలు నెరవేరని ఎడల రాష్ట్రం మొత్తంమీద అన్ని మోటారు రవాణా శాఖలు సమ్మెచేయుటకు నిర్ణయించారు.

ప్రభుత్వంవారు నియమించదలచిన విచారణసంఘంవారి విచారణ పూర్తిఅయ్యేలోగా సమ్మెను సాగించి పరిస్థితులను విషమింపచేయవద్దని మోటారు రవాణాశాఖ కార్మికులను ప్రభుత్వం వారు కోరుచున్నారు."

ప్రజానీకానికి చౌకగా వస్త్రాల సరఫరా

ప్రమాణ పద్ధతుల ప్రకారం వస్త్రాల వుత్పత్తి విషయమై సమాలోచన

బొంబాయి, ఫిబ్రవరి 8—

భారతదేశంలో బట్టలసరఫరా పరిస్థితి ప్రస్తుతం ఎంతమాత్రం సంతృప్తికరంగా లేనందు వలన ప్రజల ఇబ్బందులను తొలగించడానికై త్వరలో దేశంలో ఒక ప్రమాణ పద్ధతి ప్రకారం బట్టల ఉత్పత్తి విధానం ప్రవేశ పెట్టబడుతుందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావారికి తెలుస్తున్నది.

ఈసందర్భంలో ఈ ప్రమాణపద్ధతులలో ఉత్పత్తి చేయవలసిన బట్టల రకాలు గురించి చర్చించడానికై బొంబాయిలో ఫిబ్రవరి 18 వ తేదీని టెక్స్‌టైల్ కంట్రోల్ బోర్డువారి పారిశ్రామిక ఉపసంఘం సమావేశం కానున్నది. ఈ సమావేశంలో అఖిలభారత పంపు సభ్యులుకూడా హాజరౌతారట.

"ఈ ప్రమాణ పద్ధతుల ననుసరించడంలో ప్రజానీకానికి అందుబాటులో వుండేరీతిగా చౌకధరకు నాణ్యమైన వస్త్రాలను సరఫరా చేయడమే ముఖ్యోద్దేశం," అని శ్రీ కృష్ణ రాజ్ థాకర్సీ, (టెక్స్‌టైల్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు, పారిశ్రామిక ఉపసంఘాధ్యక్షుడు) నేడు విలేఖరికి తెలిపినారు.

ఈ విధానం ప్రకారం ఉత్పత్తి చేయబడే బట్టల రకాలు ప్రజారంజకంగా వుంటాయి వాటి ధరలుకూడా గజం 12 అణాల ప్రాంతంలో వుంటాయట, వాటిలో చాలా మేలురకం వస్త్రాలు గజం రు. 1-2-0 చొప్పున సరఫరా చేయబడుతాయట.

ఈలోపున ప్రజల ఆవసరాలకు అనుగుణంగా వస్త్రాల ఉత్పత్తిని హెచ్చించడానికి యత్నాలు జరుగుతున్నవట. ఈ సందర్భంలో అహ్మదాబాదులో కొన్ని మిల్లులు ప్రస్తుతం మూడు షిప్టుల పద్ధతిని పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది.

కాఫీ ఇస్తుల ఇబ్బందులు

న్యాయశాఖామంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 8—

ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు, కె. జగదీశయ్యర్, మద్రాసు శాఖ ఉపాధ్యక్షుడు రామకృష్ణలాల్, ఈ రోజున న్యాయశాఖా మంత్రి కె. భాష్యంగారిని సందర్శించి ఎన్. జి. ఓ. ల జీతాల విషయంలోగల కొన్ని లోపాలను వెల్లడిచేస్తూ న్యాయశాఖలోని కాపీ ఇస్తు విషయం పునరాలోచించాలని కోరారు.

విశాఖపట్నం జిల్లా జమీన్ రైతు కాంగ్రెస్ మహాసభ

విజయనగరం, ఫిబ్రవరి 7—

విశాఖపట్నం జిల్లా జమీన్‌రైతుల కాంగ్రెస్ మహాసభ 13 వ సమావేశం పాలకొండజిల్లా ధలాబిలో ఆచార్య రంగా గారి అధ్యక్షతను జరుగును సమావేశానికి ప్రారంభోత్సవం నెల్లూరు వెంకటరామానాయుడుగారు, పతాకోత్సవం గౌతు లచ్చన్నగారు జరిపెదరు.

దక్షిణ విశాఖజిల్లా కాంగ్రెస్

15 వ తేదీని సమావేశం

విజయనగరం, ఫిబ్రవరి 8—

రాష్ట్రీయ రాజకీయ మహాసభకు ఆహ్వానించుటకు జిల్లాకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు విజయనగరం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిందని, దక్షిణ విశాఖ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి హెచ్. మానవ వర్మగారు ప్రకటిస్తున్నారు.

ప్రజాపరిషత్తుతో సంస్థానాల రాయబారాలు

తొలి సమావేశం పూర్తి అయినా తొలి ప్రతిబంధకం తొలగనేలేదట

భోపాల్ నవాబ్‌కు నరేంద్రుల పక్కతాళం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 9—

నిన్న ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమైన ప్రజాపరిషత్తు, నరేంద్ర మండలి రాయబారసంఘాల సమష్టి సమావేశం సాఫీగా కొనసాగిపోవడం లేదని అత్యంత విశ్వసనీయ వర్గాలద్వారా నాకు తెలిసింది. ఆదిలో అసలు ఏమి చర్చించకుండానే ఈ సమావేశం విఫలమై ఎవరి దారిని వారు లేచి పోగల ప్రమాదంకూడా కానవచ్చిందట గాని, పిదప పరస్పర సుహృద్భావ వాతావరణం ఏర్పడగా కొంత చర్చ జరిగిందట. అయితే తుదకు ఏనిర్ణయం జరగకుండానే నిన్నటి సమావేశం పూర్తి అయింది.

ఇటీవల సంస్థానాధిపతులు, మంత్రులు విడివిడిగా సమావేశమై తీర్మానంచేయగా, దానిని నరేంద్రమండలి స్థాయీసంఘం ఆమోదించింది. దానిలో కొన్ని షరతులు వివరింపబడినవనికూడా "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈ షరతులను ముందు ఆమోదించవలసిందిగా నరేంద్రమండలి ప్రతినిధులు కోరడమే రాయబారసంఘాల సమాలోచనలకు తొలి ప్రతిబంధకమైనదట.

నరేంద్రమండలి రాయబారసంఘానికి ఏకైక ప్రతినిధిగా వ్యవహరిస్తూ నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాల్‌నవాబ్ ప్రసంగిస్తూ తామాతీర్మానంలోని షరతులకు కట్టుబడి వ్యవహరించవలసిందేనని స్పష్టంగా చెప్పాడట.

నరేంద్రమండలి రాయబార సంఘానికి తానే ఏకైక ప్రతినిధిగా వ్యవహరించుచూ, మరొక సంస్థానాధిపతిగాని, మంత్రిగాని ప్రసంగించదలిచితే ముందుగా తన అనుమతి తీసుకోనేటట్లుగా భోపాల్ నవాబ్ అధికారం సంక్రమింప చేసుకొన్నాడట.

భోపాల్ నవాబ్‌కు దక్షిణాది మంత్రుల ప్రక్కతాళం

సంస్థానాధిపతులలో యువకులైన బికనీర్, గ్వాలియర్, పాటియాలా సంస్థానాధీశులు, సర్ సి. రామస్వామి అయ్యర్, సర్ ఏ. రామస్వామి మొదలియార్ వంటి దివానులు భోపాల్ నవాబ్ పాటకు ప్రక్కతాళం వేయగలరని లేక భోపాల్ తాము మౌనం వహించడంమూలంగా భోపాల్ ఆడించదల్చి ఆటగా సాగనివ్వగలరని నేటి సమావేశంలో బయటపడిందట.

కాంగ్రెసు నాయకులలో వారు ప్రయివేటుగా మాట్లాడుతున్నపుడు ప్రజాపరిషత్తులో పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాల నిర్వచన తీర్మానం సంస్థానాధిపతులకు అరిష్టదాయకమని, అది న్యాయమైనదికాదని, అందుచేతనే ప్రజాపరిషత్తు, తీర్మానానికి ప్రతిగా నరేంద్రమండలి స్థాయిసంఘం ఈ షరతులలో తీర్మానించేసిందని, దానిలో ప్రయోగింపబడిన మాటలు సమకిష్టంలేకపోయినా, మొత్తంమీద దానిభావాన్ని తాముకూడా ఆమోదిస్తున్నామని, ఆ తీర్మానాన్ని తిరిగి స్థాయిసంఘమే మార్చగలదుగాని తమకేమీ అధికారం లేదని వీరు అంటున్నారు.

నిన్న ప్రారంభమైన సమష్టి సమాలోచనలు ముందు నిరాశకల్పించినా, తదనంతరం బాగానే సాగిపోయినవని, అయితే జనాబ్ జిన్నావలెనే ప్రజాపరిషత్తు తొలిసమావేశంలో ఇట్టి తీర్మానాన్ని ఆమోదించే అధికారం దానికి లేనేలేదని సంస్థానాధిపతులు కూడా అంటున్నారట.

ఏమైనా ఇప్పటికి సమాలోచనలు సాగుతూనే వున్నవి.

నిన్నజరిగిన రాయబార సంఘాల సమష్టి సమావేశంలో ఇరుపక్షాలవారు తమ తమ దృక్పథాలను వివరించడమే జరిగింది గాని ఎట్టి నిర్ణయాలు జరగలేదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ప్రజాపరిషత్తుతో బరోడా రాయబారాలు

తనకు నరేంద్రమండలితో సంబంధం లేదని మిత్తర్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 8—

బరోడా దివాన్ సర్ బ్రోజేంద్రలాల్ మిత్తర్ నిన్న ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో సమాలోచనలు జరిపారు.

నరేంద్ర మండలి రాయబార సంఘంలో బరోడా దివాన్‌కు స్థానమివ్వబడగా, ఆయన దాన్ని నిరాకరించిన విషయం "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

నేడు బరోడా దివాన్‌ను అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా ఇలా అన్నాడు:

"నేను నరేంద్రమండలి రాయబార సంఘంలో చేరదలచుకోనిమాట వాస్తవమే. ప్రజాపరిషత్తు రాయబారసంఘంతో నేను విడిగా రాయబారాలు సాగిస్తున్నాను. బహుశా ఈ సమాలోచనలు కొద్ది రోజులలో పూర్తికాగలవని ఆశిస్తున్నాను."

నరేంద్రమండలి రాయబార సంఘంలో చేరేందుకు నిరాకరించినట్లు ప్రకటించగా బరోడా దివాన్ ఇలా అన్నాడు—

"నిజమే ఆ సంఘంలో చేరవలసిందిగా నాకు ఆహ్వానం వచ్చింది. అయితే ఆ సంఘంలో నేను చేరడానికి బరోడా మహారాజా ఆమోదించలేదు.

"పైగా, నరేంద్రమండలి ఒక్కటే భారత సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించగలదనే వాదనను నేను ఆమోదించజాలను. నేను విడిగా ప్రజాపరిషత్తు రాయబారసంఘంతో సమాలోచనలు జరపడమే ఇందుకు నిదర్శనం.

ఈ రాయబారాలలో ప్రజాపరిషత్తు పూర్తి సహకారాన్ని పొందగలగడమే బరోడా మహారాజా ప్రధానోద్దేశమని, ప్రజాపరిషత్తుకు సంస్థానాల ప్రతినిధులు ఎలా ఎన్నిక కావలెనన్నది ఒక్కటి మాత్రమే నిర్ణయించబడాలని వివరిస్తూ సర్ బి. యల్. మిత్తర్ ఇలా అన్నాడు:—

"ప్రస్తుతానికి మరొక సమస్యనుగురించి నేను ఆలోచించబోవడమే లేదు."

కథియావాడ్ సంస్థానాన్ని తన అధికారం క్రిందకు తెచ్చుకోవాలని బరోడా ప్రయత్నిస్తున్నదని ఇటీవల కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను ఖండిస్తూ సర్ బి. యల్. మిత్తర్ ఇలా అన్నాడు:—

"ఈ వార్తలలో ఒక్కటికూడైనా నిజంకాదు. బరోడాకు వ్యతిరేకంగా ఇలాంటి దుష్ప్రచారం కొనసాగించబడుతున్నదని కూడా నాకు తెలుసు. గుజరాత్‌పై గాని, కథియావాడ్‌పై గాని బరోడా ఎలాంటి ఆధిపత్యాన్ని వాంఛించడంలేదు.

"ఇండియన్ యూనియన్‌లో చేరాలన్నదే బరోడా ప్రధానలక్ష్యం. ఈలక్ష్యంతోనే ఏమైనా చిన్నసంస్థానాలు బరోడాలో కలిస్తే అప్పుడు బరోడా సమాఖ్య కొంచెం పెద్దది అవుతుంది."

అమాత్య ప్రణాళికను కాంగ్రెస్ ఆమోదించింది

నరేంద్ర మండలికి ప్రజాపరిషత్తు సంఘం హామీ

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

నేడు జరిగిన రాయబార సంఘాల సమావేశాన్ని సమీక్ష చేయడానికై నరేంద్ర మండలి స్థాయీసంఘం సమావేశమై కొంత తడవు చర్చించింది.

నేటి రాయబారసంఘాల సమావేశంలో ప్రజాపరిషత్తు రాయబారసంఘం చాలా వరకు ప్రజాపరిషత్తుకు సంస్థాన ప్రతినిధుల ఎన్నికకు సంబంధించిన విషయాలనే చర్చించిందని తెలిసింది. ప్రజాపరిషత్తులో సంస్థానాలకు కేటాయింప బడిన 93 స్థానాలను సంస్థానాలకు విభజించడాన్ని బట్టి ప్రతినిధుల ఎన్నిక ఆధారపడి వుండగలదని విర్ణయించబడిందట.

అమాత్య ప్రణాళికను యథాతథంగా కాంగ్రెసు ఆమోదించిందని, ప్రజాపరిషత్తులోని కాంగ్రెసు సభ్యులు అమాత్య ప్రణాళికనే అనుసరించగలరని ప్రజాపరిషత్తు రాయబార సంఘం నరేంద్రమండలి రాయబార సంఘానికి హామీనిచ్చిందట.

ఈ హామీ నిచ్చినప్పటికీ ప్రస్తుతం చర్చింపబడుతున్న ఒక సమస్యపైనే నిర్ణయానికి రావడం నరేంద్రమండలి రాయబార సంఘానికి చాలాకష్టంగా వున్నదట.

చిరక్కాల్ జిల్లాలో సంక్షోభం

దోపిడీ, గృహదహనం హత్యలు ఇంకా సాగుతున్నవట

కాలికట్, ఫిబ్రవరి 8—

ఉత్తర మలబారులో చిరక్కాల్‌లో ఇప్పటికి అక్కడక్కడ హత్యలు, దోపిడి, గృహదహనాలు జరుగుతున్నట్లు వార్తలు చేరుతున్నవి.

చిరక్కాల్ తాలూకాలో ఈ అల్లరుల సందర్భంలో ఇప్పటికి మొత్తం 44 మంది అరెస్టు చేయబడినారు.

మద్రాసు అసెంబ్లీలో ప్రధాని ప్రకాశంపంతులుగారు ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సును సమర్థిస్తూ ప్రసంగించిన సందర్భంలో చిరక్కాల్ తాలూకాలోని సంఘటనలను ఉదాహరించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

చెరకు బెల్లం రవాణా నిషేధం రద్దు

మద్రాసు, ఫిబ్రవరి 8—

శ్రీ వత్సవాయి తిరుపతి రాజు (కొత్తపల్లి), శ్రీ మరిం అప్పయ్యశాస్త్రిగారు (అర్వపటం) నేడువుదయం ప్రధాని శ్రీ ప్రకాశంగారితో చెరుకుబెల్లం ఎండించే రైతుల యిబ్బందులను గురించి మాట్లాడారు.

చెరుకు బెల్లం రవాణా నిషేధపుటుత్తరువు వల్ల ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం రామచంద్రపురం తాలూకాలలోని రైతులు తమవద్ద నిలవవున్న బెల్లం చెమ్మపట్టి చెడిపోతున్నదని దానివల్ల రైతులకు పెద్దనష్టము కలుగుతున్నదని చెబుతూ, పెర్మిట్లు అవసరంలేకుండా, రవాణాకు సౌకర్యము కలిగించవలసినదనీ వారు కోరారు.

శ్రీ ప్రకాశంగారు వారు చెప్పినదానినంతా సావకాశంగా విని తగు ఏర్పాట్లను వెంటనే చేయిస్తానని చెప్పారు.

మద్రాసు ఫిబ్రవరి 9—

భారతీయ సర్వ సైన్యాధిపతి సర్ క్లాడ్ ఆకిన్‌లెక్ ఈ రోజు మధ్యాహ్నం విమానంమీద మద్రాసుకు వచ్చారు.

ప్రజారక్షణ ఆర్డినెన్సు

అసెంబ్లిలో చర్చ ముగింపు

ప్రధాని ప్రత్యుత్తరం సోమవారంనాడు

మద్రాసు, ఫిబ్రవరి 8—

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సును ఉపసంహరించాలని మద్రాసు అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ ఈ రోజున పూర్తయినది.

సోమవారంనాటి సమావేశంలో ప్రధాని చర్చకు సమాధానమిస్తారు.

ఈనాటి చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు.

జనాబ్ ఎమ్. ఎస్. మజీద్ తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ ఆర్డినెన్సు అమలుజరుపుటకు ముందు శాసనసభవారితో సంప్రదించక పోవడం వల్ల ప్రభుత్వంవారు సభ గౌరవానికి భంగం కలిగించారని వాదించారు.

ఎ. సుబ్రమణ్యంగారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ మాయవరం నారాయణస్వామిగారిని విడుదలచేయాలని కోరారు.

మలబారులో గ్రామసంఘాలలో ముస్లిములకు స్థానంలేకుండా కాంగ్రెస్‌వారు అనేకయత్నాలు చేశారని జనాబ్ హైద్రాస్ అన్నారు.

కందస్వామిగారు, జనాబ్ సయ్యద్ మహమ్మద్ మౌల్వీసాహెబు సభవారు తలహారాలకు లేచారు.

ఫలహారానంతరం కె. వరదాచారిగారు ఆర్డినెన్సు ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

యూరపియన్ పార్టీనాయకుడు వెల్లడిచేసిన అభిప్రాయాలను ఖండిస్తూ ఈ ఆర్డినెన్సు ఒక్క కాంగ్రెస్‌వారికే వర్తింపజేస్తే మంచిదని జనాబ్ హుస్సేన్ కోయా హితబోధ చేశారు.

లీగ్‌వాదంపై విమర్శ

పిమ్మట, ప్రధానపార్లమెంటరీ కార్యదర్శి విశ్వనాథంగారు ఇలా అన్నారు: "ప్రతిపక్ష నాయకుడు సాధారణంగా సమంజసంగా మాట్లాడడం అలవాటు. కాని మొన్నటి రోజున ఆయనధోరణివింతగా ఉంది. ఈసమయంలోహిందూమహమ్మదీయ సమస్యను ఆయన చర్చించడం చాలా ఆశ్చర్యంగా వుంది. కమ్యూనల్ జి. ఓ. ను ప్రభుత్వంవారు భంగపరచారని ప్రతిపక్షనాయకుడు చేసిన ఆరోపణ సత్యదూరమైనది. కాంగ్రెసువారికి ఇష్టము న్నా లేకపోయినా దానిలో ఏ మార్పునూ మాత్రం తేలేదు. జాతీయ ముస్లిమ్ అభ్యర్థి సౌకర్యార్థం ఎన్నికల నిబంధనలను మార్పుచేశారనడం కూడా తప్పే. ఈ నిబంధనలలోవున్న లోపాలను 1936 లోనే మద్రాసు ప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వంవారికి తెలియజేశారు. తగినమార్పులు చేయవచ్చునని కేంద్రప్రభుత్వంవారు ప్రస్తుత ప్రభుత్వానికి తెలియజేయగా ఉమ్మడి నియోజక వర్గాల అభ్యర్థులకు కలుగుతున్న ఇబ్బందినిపోగొట్టుటకుగాను నిబంధనలను సవరించారు. ఇద్దరు ముస్లిమ్ అభ్యర్థులకేగాక, ఇరువురు ఆంగ్లో ఇండియన్‌లు, షెడ్యూలు తరగతివారికి మొత్తం పదిమందికి డిపాజిట్ సొమ్ము తిరిగివచ్చింది.

"వాగల్లిమ్మరి అల్లరుల సందర్భంలో ముస్లిమ్‌లను మసీదులో బంధించారన్న ఆరోపణ ఇదివరలో జనాబ్ హమీద్‌ఖాన్‌గారి ఉత్తర ప్రత్యుత్తరాలలోగాని, మరివక్కడానికేమీ లేదు, కాని తగిన ఋజువులేకుండా ఈ చర్చలోమాత్రం ఈవిషయం లేవడం శోచనీయం. ముస్లింలకు యేఇబ్బందులు కలిగినా వాటిని నివృత్తిచేయడానికి ప్రభుత్వంవారు ఎప్పుడూ సుముఖులే. అందువల్ల ఇట్టి ప్రకటనలను సభలో చేయుటానికి అగత్యం లేదు"

జనాబ్ ఇస్మయిల్ (తూర్పు గోదావరిజిల్లా సభ్యుడు) మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు అనవసరంగా మాట్లాడలేదని కాంగ్రెస్ సభ్యుల విమర్శలు తగిన స్థాయిలో వుంటే లీగ్ సభ్యులూ అవిధానాన్నే అనుసరిస్తారని అన్నారు.

బి. ఎస్. మల్లికార్జునరావుగారు మాట్లాడుతూ చర్చ చాలావరకు ఆర్డినెన్సును గురించి యేర్పడ్డ కొన్ని దురభిప్రాయాలమీద ఆధారపడి నడిచిందని న్యాయవిరుద్ధంగా ప్రవర్తించినవారిని శిక్షించడమే ఆర్డినెన్సు ముఖ్యోద్దేశమని అందులో స్పష్టంగా తెలుస్తున్నదని అన్నారు రాజకీయపక్షాలకు, పౌరులకు న్యాయంగాగల హక్కులను రద్దుచేయరాదని, ఉద్యోగులు ఆత్యాచారాలు చేయకుండా చూడాలని, వారికి సర్వాధికారమీయరాదని వాదించారు.

పేదల దుస్థితి

పిమ్మట మిస్టర్ విల్సన్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు దౌర్జన్యాన్ని ప్రబోధిస్తున్నారని, ఈ ఆర్డినెన్సులో ముఖ్యసూత్రంకూడా ఆ విధంగా నే ఉన్నందున దౌర్జన్యాన్ని దౌర్జన్యంతోనే ఎదుర్కొనడమా అని తనపక్ష ఆనిఅన్నారు. ప్రజలలో గల ఆర్థిక దుస్థితిని కమ్యూనిస్టులు స్వలాభాలకు ఉపయోగించుకోడానికి యత్నిస్తున్నారు కాబట్టి పేదల దుస్థితిని పోగొట్టడమే తగిన విధానమని ఆయన వాదించారు.

కాంగ్రెస్‌ప్రభుత్వం పరిపాలనలో ఉన్నందున కొందరు కాంగ్రెస్‌వారులకు కలిగిన తలబిరుసే గ్రామాలలో ప్రబలిన అసంతృప్తికి కారణమని, సత్ప్రవర్తన, వాక్చాతుర్యంగలవారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నేగావల్ల గ్రామప్రజలకు సదభిప్రాయము యేర్పడి వారికో సామరస్యం పెంపొందునని జనాబ్ అన్వార్ వచించారు.

అన్నాప్రగడ కామేశ్వరరావుగారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ అనేకమంది కమ్యూనిస్టులు ప్రజాసేవకు మిత్రులేనని, యుద్ధసమయంలో బ్రిటిష్ ఇంపీరియలిజమ్‌కు అండగా ఉన్న కమ్యూనిస్టులు ఈనాడు కమ్యూనిజమ్ బంధాలో ఉలాఘడే అవుతున్నారని ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టులకు ఉన్నతిమైన కమ్యూనిస్టు సిద్ధాంతాలకు సంబంధంలేదని ఈ లక్షలో ఎంతమంది ప్రతినిధుల ప్రసంగాలు చేసినా ప్రజలలో కమ్యూనిస్టులపై యేమాత్రం బాసుభూతి లేదని అన్నారు

జనాబ్ హెచ్. ఎస్. హుస్సేన్, కె. మధు సూదనం, కె. టి. కోశల్‌రామ్ వి. కృష్ణన్ వి. పొన్నుస్వామి గౌండర్‌గార్లుకూడా చర్చలో పాల్గొన్నారు. పిమ్మట, సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం 2-30 గంటలకు అధ్యక్షుడు వాయిదా వేశారు.

వ్యవసాయాదాయాలపన్ను

బడ్జెట్ సూచనలు ప్రకటించేవరకు వాయిదా

మద్రాసు ఎస్టేట్ ల్యాండ్స్ చట్ట సవరణ బిల్లుపై కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభలో చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 9—

మద్రాసు వ్యవసాయాదాయాల పన్ను బిల్లు మద్రాసుప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న మద్రాసు అసెంబ్లి సమావేశంలోనే ప్రవేశపెడదామనుకున్నారు కాని, ఈ బిల్లు ప్రతిపాదనను వాయిదా వేయవలసి వచ్చింది. వచ్చే నెలలో అసెంబ్లీ 1947-48 బడ్జెట్టును ప్రవేశ పెట్టిన మీదట ఈ బిల్లును ప్రభుత్వంవారు ప్రతిపాదించనున్నారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం మౌంట్ రోడ్డులో బాంక్వెటింగ్‌హాల్‌లో జరిగి నప్పుడు కొంతమంది సభ్యుల విజ్ఞప్తిని అనుసరించి ప్రధానమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఈ బిల్లు ప్రతిపాదన మరుసటి అసెంబ్లీసమావేశం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

జమీందారీ విధానం రద్దు సందర్భంలోను, జమీందారులకు తగినంత నష్టపరిహారం చెల్లింపు సందర్భంలోను ప్రభుత్వ తీర్మానాన్ని పార్టీ సభ్యులు ఆమోదించారు. ఈ బిల్లును ప్రవేశ పెట్టడం విషయంలో కొంత కాలవిలంబన తప్పదని ప్రధాని సూచించారట. ఎందుకంటే ఇట్టి బిల్లును ప్రవేశ పెట్టవలసిందని రాష్ట్రీయ మంత్రివర్గాలను కాంగ్రెస్ అగ్రనాయకులను ఆదేశించారు కాబట్టి మొదట ఈ బిల్లును కాంగ్రెస్ అగ్రనాయకులకు అందజేయాలి. తరవాత దీనిని తాత్కాలిక ప్రభుత్వం ద్వారా ఇండియా మంత్రికి తెలియజేయాలట. ఈ బిల్లు ప్రతిపాదన సందర్భంలో ఇండియా మంత్రి పూర్వానుమతి పొందడం ఆవశ్యకరమట.

తరవాత ప్రధానమంత్రి మద్రాసు ఎస్టేట్ ల్యాండ్ చట్ట (సవరణ) బిల్లును పార్టీసభలో ప్రతిపాదించి, దాని ఉద్దేశాలను విశదపరిచారట. ఆటుపైన పార్టీసభ నేటి సాయంకాలం 3.30 గంటలకు వాయిదాపడింది. మధ్యాహ్నం పార్టీ సభ్యులు తిరిగి సమావేశమై ఈ బిల్లునుగురించి చర్చిస్తారు.

డాక్టర్ రాజన్ ప్రతిపాదన

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశ ప్రారంభంలో డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ ప్రసంగిస్తూ బడ్జెట్టు ప్రతిపాదన జరిగేవరకు ఈ వ్యవసాయాదాయాలపన్ను బిల్లు ప్రతిపాదనను వాయిదా వేసి వుంచాలని నొక్కి చెప్పారట. ప్రభుత్వంవారి ఆర్థిక పరిస్థితిని గురించి బడ్జెట్టు ప్రతిపాదనసందర్భంలో విశదపరచబడిన మీదటనేగాని, ఈ లోపున కొత్తపన్నుల విధింపును గురించిన బిల్లులను ఆమోదించాలని శాసన సభలను ప్రభుత్వంవారు ఒత్తిడి చేయకూడదని డాక్టర్ రాజన్ అన్నారట. ఇట్టి బిల్లును ప్రవేశపెట్టేముందు, రైతుల స్థితి

(మిగతా 1 వ కాలంలో)

"నేను నిర్వహించవలసినదంతా ఇక్కడేవున్నది; వాషింగ్టన్‌లో కాదు"

కరాచీసభలో అరుణా అసఫ్‌ఆలీ ఉద్ఘాటన

కరాచీ, ఫిబ్రవరి 8—

"నేను నిర్వహించవలసినదంతా ఇక్కడ వున్నది; వాషింగ్టన్‌లో కాదు. స్వాతంత్ర్యోద్యమం వాకటి తప్పని సరి అవుతుందని మేము విశ్వసిస్తున్నాం, అది ప్రారంభం అయినప్పుడు మేమిక్కడ లేని లోపం రాకూడదు" అని శ్రీమతి అరుణ అసఫ్ ఆలీ నేడు కరాచీనుంచి విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరుతూ చెప్పింది.

నేటి ఉదయం కరాచీలో ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీమతి అరుణ అసఫ్ ఆలీ ఇలా అన్నది:

"బ్రిటిష్ ప్రభుత్వంతో మనం చెయ్యవలసిన దంతా పూర్తిఅయిపోయిందని భావించకూడదు. స్వాతంత్ర్య ప్రియులందరు స్వాతంత్ర్య ప్రాప్తికోసం మనం సాగించ వలసివున్న పోరాటంలో ఎక్కువనిశ్వాసంవుంచి పనిచేయ్యాలి స్వాతంత్ర్య భవనద్వారానికి బీగం వేయబడి వున్నది. దానిని మనం బద్దలుకొట్టి లోపల ప్రవేశించవలసి వున్నది."

ముస్లింలీగ్‌వారి కరాచీ తీర్మానం భారతదేశంలో బ్రిటిష్‌వారి పరిపాలనను శాశ్వతంగా వుంచడానికి లీగ్ చేస్తున్న ప్రయత్నమేగాని వేరేమీకాదని విమర్శిస్తూ శ్రీమతి అరుణ అన్నారు, మిస్టర్ జిన్నా ఎప్పుడూ బ్రిటిష్‌వారి సహాయాన్ని అపేక్షిస్తూ వుంటాడు; కాని కాంగ్రెస్ తన స్వాతంత్ర్యోద్యమబలంతో స్వాతంత్ర్యలక్ష్యాన్ని మన కంఠకంఠకు చేరువకు తీసుకువస్తున్నదని ఉద్ఘాటించింది.

మిస్టర్ జిన్నాను విమర్శిస్తూ ఆమె ఇలా అన్నది:

"మిస్టర్ జిన్నాకూడా భారతీయుడే భారతీయుడు భీరుత్వం ప్రదర్శించడం సిగ్గుచేటైన విషయం.

"లీగ్ తీర్మానాలు ఎప్పుడూ వైస్రాయికో, గవర్నర్లకో ప్రత్యేకాధికారాలను ప్రయోగించవలసిందని విజ్ఞప్తిచేస్తూవుంటాయి దీనినిబట్టి లీగ్ నాయకులకు తమ స్వశక్తిలో నమ్మకం లేదని, వారు ప్రతివిషయానికి బ్రిటిష్ పరిపాలకులపై ఆధారపడతారని స్పష్టమౌతున్నది. లీగ్ ప్రవాళారపేజిపరులైన ముస్లిముల కూటమని, వారు భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రాప్తించకుండా చెయ్యడానికే బుద్ధిపూర్వకంగా ప్రయత్నిస్తున్నారని ముస్లిం యువకులకు తేటతెల్లమయే సమయం త్వరలోనే వస్తున్నది. బ్రిటిష్‌వారు భారత దేశం నుంచి వైదొలగిననాడే యీ ముస్లింలీగ్ పెద్దల నాయకత్వానికి కూడా స్వస్తి అవుతుందని వారికి (లీగ్ నాయకులు) బాగా తెలుసును.

"ఇగ్లండు దేశం తన స్వల్పమైన పరిమాణాన్ని అనుగుణంగా హాలెండ్, డెన్మార్క్ దేశాలవలె తృప్తిపడివుంటే బాగుండేది కాని, బ్రిటన్ తన సామ్రాజ్యాన్ని వదులుకోలేదు. బ్రిటిష్‌వారు భారతదేశంనుంచి వైదొలగడం ద్వారా తమకు తామే మరణించదని పిడించుకుంటారని ఎవరైనా కాంగ్రెస్ మిత్రులింకా భావిస్తూ వుంటే వారు కేవలం భ్రమపడుతున్నారన్నమాట భారతదేశాన్ని తమ గుప్పెటలో క్షేమంగా వుంచుకోడానికి అవసరమైన అనేకరకాల ఆయుధాలు బ్రిటిష్‌వారి దగ్గర వున్నవి ముస్లిములకు హిందువులపట్ల హిందువులకు ముస్లిములపట్ల ద్వేషభావం కలిగించి, వారి పరస్పర వైమనస్యాలను వృద్ధిచెయ్యడం ఈ ఆయుధాలలో వొకటి. బెంగాలులోను, బీహారులోను ఇంగ్లీషువారి రక్తానికి బదులు హిందూ ముస్లిముల రక్తం బలి అయినందుకు నేను విచారిస్తున్నాను."

ఎరువుల, విత్తుల పంపకం

విమర్శలకు ప్రభుత్వం జవాబు

మద్రాసు, ఫిబ్రవరి 8—

ఎరువులు, విత్తులు, వ్యవసాయపు పనిముట్లు మున్నగునవి రైతులకు వ్యవసాయశాఖవారు పంచిపెట్టడం సందర్భంలో వెలువడిన విమర్శలను గురించి ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా తెలుపుతున్నారు —

వ్యవసాయశాఖవారు రైతులకు ఎరువులు, విత్తులు, పనిముట్లు పంచిపెట్టడం గురించి కొంతకాలం క్రితం పత్రికలలో కొన్ని విమర్శలు ప్రకటింపబడ్డవి.

ఈ విమర్శలను ప్రభుత్వంవారు పరిశీలించి పిమ్మట ఈక్రింది వివరాలను ప్రజలకు తెలియపరచ నుద్దేశించారు:—

1946 వ సంవత్సరంలో వేరుసెనగపిండి తయారు తగ్గినందువల్ల, దిగుమతులు తగ్గినందున వేరుసెనగపిండికి కొరతఏర్పడ్డది. అందువల్ల మిల్లులలో తయారైన వేరుసెనగపిండిని ప్రభుత్వంవారు సేకరించి వ్యవసాయశాఖ ద్వారా అందరకు న్యాయంగా పంచిపెట్టవలసి వచ్చింది. ఇతర పిండుల పంపకం విషయంలో గూడా ఈ విధానాన్నే అనుసరించవలసి వచ్చింది.

1946 అక్టోబరుతో అంతమయ్యే సంవత్సరంలో మొత్తం 1,62,013 టన్నుల ఎరువు పంచిపెట్టారు. అంతకు ముందు సంవత్సరం 6,000 టన్నులమాత్రమే పంపడమైంది. ఆ సంవత్సరంలోనే 7,678 టన్నుల మేలురకంధాన్యం విత్తులను వ్యవసాయ శాఖవారు విక్రయించారు. ఇదిగాక జనప, పిల్లిపెసర, జొన్న, వేరుసెనగ విత్తులుకూడ అమ్మబడినవి. కూరగాయల పంటవిత్తుల పంపకం వ్యవసాయశాఖకు చెందిన అన్నిడిపోల ప్రత్యేకవిధి. వీటి పంపకానికి మద్రాసు నగరంలో ఒక ప్రత్యేకడిపో వున్నది.

1946 సెప్టెంబరులోగా వ్యవసాయశాఖ వారికి 24,851 టన్నుల ఇనుము ఉక్కు లభించింది. దానిని వ్యవసాయశాఖ డిపోలద్వారా రైతులకు పంచి పెట్టించారు. ఇవిగాక 33 రకాల వ్యవసాయ పరికరాలు కూడా రైతులకు అందచేయబడ్డవి ఇరిగేషన్‌కు వాడుక ప్రత్యుటకు అగత్యమైన పంపులు, ఇంజన్లు, పైపులు మున్నగు వాటిని కూడా వ్యవసాయశాఖ వారే కొని వాటిని రైతులకు విక్రయిస్తున్నారు.

బందరులో కట్టెల కరువు

బందరు, ఫిబ్రవరి 6—

బందరులో కట్టెల సప్లయి తగ్గిపోవుటచే స్థానికాధికారులు కుటుంబమునకు తాత్కాలికంగా 6 మణుగుల కట్టెలు మాత్రమే విక్రయించవలెనని ఉత్తర్వులిచ్చారని యుద్ధకాలములోవలె రేషన్ పద్ధతి కట్టెల సప్లయికి వర్తింపచేయుదురని తెలుస్తున్నది, ఈ అవస్థ తాలూకాలోని సముద్ర తీర జిల్లా బయట ప్రాంతాలకు విరివిగా ఎగుమతి చేయుట వల్ల కలిగినట్లు తెలుస్తున్నది.

బందరులో బెల్లము, కొబ్బరికూడా దొరకుటలేదు అగ్గిపెట్టెలు మార్కెటులోనికి వచ్చినవనే పేరేగాని వచ్చిన కొలదిగంటలలో ఖర్చయిపోయినవి.

ప్రధాని ప్రైవేట్ సెక్రటరీ

ఎమ్. శ్రీనివాసరావుగారి నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 7—

ప్రధాని ప్రకాశంగారి పెర్సనల్ అసిస్టెంటుగా ఉన్న ఎమ్. శ్రీనివాసరావుగారిని ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నియమించారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ పదవిని కొత్తగా కల్పించారు. ఇది జనవరి 1 వ తేదీనుంచి అమలులోకి వచ్చింది.

ఎల్. ఐ. ఎం. వైద్యులకు క్రొత్త హోదా

ఆరోగ్యశాఖామంత్రిణి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 8—

ఎల్ ఐ ఎమ్ వైద్యులకు ఎల్ ఎమ్ పి వైద్యులతో సమానార్హత చేకూర్చుటకుగాను ఒక బిల్లు తయారవుతున్నదని జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌కు ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు ఈనాటి మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో తెలియజేశారు

వి వెంకటేశ్వర్లుగారికి సమాధానమిస్తూ, జనవరి 16 వ తేదీమొదలు 384 గురు ఇండియన్ మెడికల్‌స్కూలు విద్యార్థులు సమ్మెచేస్తున్నారని, ఎల్ ఎమ్ పి వైద్యులతో సమానమైన అర్హత, ఇతర ఆస్పత్రులలో తరిఫీదు సౌకర్యాలు, తమ డిప్లమోపేరు, స్కూలుపేరు మార్పుచేయడమూ, ప్రతిశాఖాకాలేజీను జాతీయ వైద్యశాలల నిర్మాణములో, ఎల్. ఐ ఎమ్. వైద్యులిచ్చిన సర్టిఫికెట్లను ఆమోదించడము మున్నగునవి వారు కోరుతున్నారని ఆమె తెలిపారు.

ప్రభుత్వంవారు సిఫార్సుచేసిన జీతాలను స్థానిక సంస్థలు మంజూరుచేయవచ్చునని ప్రభుత్వంవారు నిశ్చయించారని, ఎల్ ఐ ఎమ్ వైద్యురాండ్రను మాతా శిశుపోషణాలయాలలో ఉద్యోగులుగా నియమించవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారని ఈ సందర్భంలో శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు తెలియజేశారు. సమ్మెకు కారణమైన ఇతర విషయాలనుగురించి ప్రభుత్వంవారు యోచిస్తున్నారట.

సమ్మె పరిష్కారం కొగలందులకుగాను ఎల్ ఐ. ఎమ్. సంఘంవారు, విద్యార్థులు వక్కాణించిన కోర్కెలను వీలైనంతవరకు చెల్లించాలని ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారని, ఆమె అన్నారు.

జనాబ్ మహబూబ్ అలీబేగ్:—ఎల్. ఐ ఎమ్ విద్యార్థులు కమ్యూనిస్టుల అదుపాజ్ఞల్లో ఉన్నారా?

మంత్రిణి-అప్రశ్న వెంకటేశ్వర్లుగారిని అడగాలి (నవ్వు)

వెంకటేశ్వర్లుగారు—ఆ విషయం ప్రధాని మంత్రిణి (నవ్వు)

జాతీయ వైద్యకళాశాల

ఇండియన్ మెడికల్ స్కూలులో ఇస్తున్న శిక్షణవిషయమై విద్యార్థులలో అసంతృప్తిగా వున్నట్లుగా తమకు తెలుసునని, కేంద్రజాతీయ వైద్యకళాశాలను స్థాపించాలని ప్రభుత్వంవారు యోచిస్తున్నారని ప్రస్తుతమున్న విద్యార్థుల శిక్షణ పూర్తి అయ్యేవరకు ఇండియన్ మెడికల్ స్కూలు ఉండగలదని మరొక ప్రశ్నకు సమాధానంగా రుక్మిణీలక్ష్మీపతిగారు తెలిపారు.

హరిజనోద్ధరణ

హరిజనోద్ధరణకుగాను ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడం విషయమై ప్రభుత్వంవారు యోచిస్తున్నారని మంత్రి కూర్మయ్యగారు ఎస్. నాగప్పగారి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

హరిజన విద్యార్థులకు ఇంతకుముందు సంవత్సరాలకన్నా 1946-47 లో ఎక్కువ విద్యార్థి వేతనాలు మంజూరు చేశారని ఈ సందర్భంలో [illegible] స్వీకరించిన వారుకూడా వీటికిహర్హులే నని మరొక ప్రశ్నకు మంత్రి కూర్మయ్యగారు జవాబు చెప్పారు

స్థానిక సంస్థలలో సభ్యులసంఖ్య

జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు మున్నగు స్థానికసంస్థలలో సభ్యులసంఖ్యను హెచ్చు చేయడం గురించి ప్రభుత్వంవారు యోచిస్తున్నారని, మునిసిపల్ కమీషనర్లు, హెల్త్ ఆఫీసర్లు మునిసిపల్ కౌన్సిళ్ళు అదుపులో ఉండేటట్లు చేయడంగురించి, ట్రేడ్ యూనియన్‌లకు ప్రాతినిధ్య మీయడంగురించి ప్రభుత్వంవారు సమాలోచిస్తున్నారని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి మిస్టర్ డేనియల్ థామస్ పి వెంకటేశ్వర్లుగారికి తెలిపారు.

"కబడ్దార్ ఇండొనీసియా!"

ఒడంబడికపై సంతకం చెయ్యనిచో అణచివేస్తామని డచ్‌వారి బెదిరింపు

బటేవియా, ఫిబ్రవరి 8—

"ఇండొనీసియనులు డచ్‌వారితోకలిసి సహకారపద్ధతులపై ప్రభుత్వం నెలకొల్పుకోవలసిందని డచ్ కమిషన్‌జనరల్ నొక్కి చెబుతున్నాడు. లేనిచో ఇండొనీసియన్ సైన్యాలను డచ్‌వారు తుడిచివెయ్యగలరని ఇండొనీసియన్ ప్రధానమంత్రి డాక్టర్ షారియర్‌ను హెచ్చరించాము" అని నేడు ఒక ఉన్నత డచ్ అధికారి తెల్పాడు.

చెరిబోన్ ఒడంబడికపై ఇండొనీసియనులు రెండువారాలలో సంతకాలు పెట్టగలరనికూడా ఈ ఉద్యోగి అన్నాడు.

ఇండొనీసియన్ రిపబ్లిక్ సమాచారశాఖ వెలువరించిన ప్రకటనప్రకారం నేడు డాక్టర్ సోఎర్నో యిలా అన్నాడట.

"చెరిబోన్ ఒడంబడికపై డచ్‌వారు చేసిన వ్యాఖ్యానం ఇండొనీసియనుల వైఖరికి పూర్తిగా విరుద్ధం. నా అభిప్రాయంలో డచ్ వ్యాఖ్యానం ఆదిలో చేసుకున్న ఒడంబడికను అతిక్రమిస్తున్నది"

బోర్నియోలో డచ్ కుట్ర వైఫల్యం

లండన్, ఫిబ్రవరి 8—

తూర్పు ఇండొనీసియాలో స్థాపించిన రీతిగా బోర్నియోలో నూతన ప్రభుత్వాన్ని స్థాపించడానికై డచ్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విఫలమైనాయని హేగ్‌నుంచి వచ్చిన సమాచారం తెల్పుతున్నది.

డచ్ వారి ప్రోత్సాహంతో బోర్నియోలో జరిగి వుండవలసిన సమావేశం అనిర్ణయంగా వాయిదా వెయ్యబడింది

బోర్నియో రాజకీయ పక్షాల ప్రతినిధులను డచ్‌వారు సమావేశపరచలేక పోవడానికి, ఇండొనీసియన్ రిపబ్లిక్‌పట్ల బోర్నియో ప్రజలకుగల సంపూర్ణ సానుభూతి, డచ్‌వారి కుతంత్రాలపట్ల బోర్నియో ప్రజలు ఏకగ్రీవంగా అసమ్మతి తెల్పడం ప్రధాన కారణాలు.

హరిజనోద్ధరణ

కౌన్సిల్‌లో శ్రీ వి. కూర్మయ్యగారి బిల్లు ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి8—

పౌర అనర్హతల తొలగింపు చట్టంసవరణ చేయుటకు సోమవారంనాడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌సమావేశంలో హరిజనోద్ధరణ శాఖామంత్రి శ్రీ వి కూర్మయ్యగారొక బిల్లుప్రవేశ పెడతారు

కౌన్సిలువారు ఆమోదించిన పిమ్మట, వచ్చేవారంలో ఈ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టబడును.

బ్రిటిష్ సైన్యాలు వైదొలగాలని ఇరాక్ రాజకీయపక్షాల కోరిక

సిరియా, ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య యుద్ధ పరిస్థితి?

బాగ్దాద్, ఫిబ్రవరి 8—

"ఇరాక్ స్వాతంత్ర్యం, సర్వాధికారాలు దానికి వశపరచడం పూర్తికావాలి. ఇరాక్ నుంచి బ్రిటిష్ సైన్యాలు పూర్తిగా వైదొలగాలి. ఇరాక్ ఆర్థిక వ్యవస్థపై విదేశీయుల కంట్రోలు నశించిపోవాలి" అని ఇరాక్ ప్రధాన రాజకీయ పక్షత్రయ సమావేశంలో తీర్మానించబడింది. ఈ సమావేశం నేటితో పూర్తి అయింది.

ఇరాక్ విదేశ వ్యవహారాలనుగురించి సమావేశంలో చర్చించబడింది. ప్రధానరాజకీయ పక్షాలు మూడున్నూ ఏకైక్యంగా ఇంకా యీ క్రింది విధంగా కోరుతున్నాయి:

బ్రిటన్‌తో ఇరాక్‌కుగల సంబంధ బాంధవ్యాలలో దానికి ప్రపంచ ప్రణాళికను పురస్కరించుకొని సమాన ప్రతిపత్తినియ్యాలి. విదేశాలతోగల ఆర్థిక సంబంధ బాంధవ్యాలలో ఇరాక్ బేరసారాలు జరుపుకోడానికి దానికి స్వాతంత్ర్యం వుండాలి

"ఆంగ్లో-ఈజిప్టియన్ ఒడంబడికను సవరించడం సందర్భంగా ఈజిప్టు వైఖరిని ఈ సమావేశంవారు పూర్తిగా బలపరుస్తున్నారు. సిరియా స్వాతంత్ర్య వాంఛకు ఈ సభవారు దోహదమిస్తున్నారు. పర్షియన్ సింధుశాఖ చుట్టుప్రక్కల గల దేశాలతోకూడా చేర్చి అస్వతంత్ర అరబ్ రాజ్యాల జాతీయాశయాలను ఈ సభవారు బలపరుస్తున్నారు.

పాలస్తీనాలో యూదు స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించరాదనీ, పాలస్తీనాను విభజించరాదనీ, పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితిలో పరిష్కరించాలనీ కూడా తీర్మానాలు చెయ్యబడ్డాయి

ట్రాన్స్ జోర్డాన్, సిరియాల మధ్య పేచీ

బీరూట్, ఫిబ్రవరి 7—

సిరియా, ట్రాన్స్ జోర్డాన్‌లమధ్య పరిస్థితి అంతకంతకు విషమిస్తున్నదని సూచనలు కానవస్తున్నాయి మధ్యప్రాచ్యంలో అల్లకల్లోలం రాగల సంఘటనలు జరిగాయి.

వాటిలో ముఖ్యమైనవి యివి:

ఒకటి— ట్రాన్స్‌జోర్డాన్ సైనిక విన్యాసాలు.

రెండు— అఖండ సిరియా స్థాపనోద్యమాన్ని, టర్కిష్ ప్రభుత్వం బలపరిచే నిమిత్తం బ్రిటిష్, ట్రాన్స్‌జోర్డాన్‌ల ప్రయత్నాలు.

మూడు— అరబ్ లీగ్‌లోని రాజ్యాలలో రెండువర్గాలుగా చీలికలేర్పడడం.

టర్కీనుంచి అబ్దుల్లారాజా తిరిగి వచ్చినప్పటినుంచిన్నీ సిరియాలో ప్రజలను హింసించడం ఎక్కువైనదని ఒక సిరియన్ పత్రిక ప్రకటించింది.

డమాస్కస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న ట్రాన్స్‌జోర్డాన్ విద్యార్థుల తల్లిదండ్రులు అరెస్టు చెయ్యబడ్డారని మరొక పత్రిక ప్రకటించింది.

ట్రాన్స్‌జోర్డాన్, సిరియాల సరిహద్దులు త్వరలో మూసివెయ్యబడగలవని బీరూట్, డమాస్కస్‌లలోని విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఇండో-చైనా యుద్ధ తీవ్రత

వియత్‌నామ్ దళాలపై పెద్దపెట్టున ఫ్రెంచి ఫిరంగి, పదాతి దళాల ముట్టడి

హానోయ్, ఫిబ్రవరి 8—

హానోయ్ సమీపంగా గ్రేట్‌లేక్ పశ్చిమానగల గ్రామాలను కైవసం చేసుకున్న వియత్‌నామ్ దళాలను దిగ్బంధం చెయ్యడానికి నేడు పెద్దపెట్టున ఫ్రెంచి ఫిరంగి, పదాతి, పేరాషూట్ దళాలు సంయుక్తంగా ముట్టడి జరిపాయి.

హానోయ్ చుట్టుపట్ల తమరక్షణ వలయాన్ని విస్తృతం చేసుకోవాలని ఫ్రెంచివారి అభిప్రాయం

వియత్‌నామ్ దళాలు తీవ్ర ప్రతిఘటన చెయ్యలేక పోతున్నాయనీ, ఫ్రెంచి సైన్యాల ముట్టడి ఫలప్రదంగా సాగుతున్నదనీ ముట్టడి ప్రారంభమైన కొన్నిగంటల పిమ్మట ఫ్రెంచివర్గాల వారన్నారు.

వియత్ నామ్ సైనికులపై ముట్టడిజరిపిన ఫ్రెంచిదళాలు విజయం పొందినవని హానోయ్‌లోని ఫ్రెంచి హైకమాండు ప్రకటించింది.

ఫ్రాన్సుకు తిరిగి రమ్మని డార్జెన్లూకు ఉత్తరువు

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ అడ్మిరల్ థీరీ డార్జెన్లూ పారిస్‌కు తిరిగి రావలసిందని ఉత్తరువు పంపబడినట్లు నిన్న ఒక ప్రత్యేక ప్రకటనలో ఫ్రెంచి ప్రధాని రమడీర్ తెలియచేశారు.

ఇండో-చైనా పరిస్థితిగురించి, ఫ్రెంచి కమిషనర్ తీసుకున్న చర్యల్నిగురించి సమాలోచించడానికి అతడికి ఉత్తరువు పంపబడిందట

డార్జెన్లూ ఫ్రాన్సుకు ఎప్పుడు వచ్చేదీ తేదీ ప్రకటించబడలేదు.

అడ్మిరల్ డార్జెన్లూ రాజీనామా?

లండన్, ఫిబ్రవరి 8—

ఇండో-చైనా హైకమిషనర్ అడ్మిరల్ డార్జెన్లూ తనపదవికి రాజీనామా యిస్తున్నాడని అనధికారరీత్యా ప్రకటించబడిందని "సండే టైమ్సు" పారిస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

చైనీస్‌ప్రభుత్వ సైన్యాల విజయం

కమ్యూనిస్టు కేంద్రం లిన్యీలో ప్రవేశించాయట

నాన్‌కింగ్ ఫిబ్రవరి 8—

కమ్యూనిస్టు కేంద్రం లిన్యీపై ముట్టడిజరుపుతున్న చైనీస్ ప్రభుత్వ సైన్యాల అగ్రదళాలు నగరంలోకి చొరబడ్డాయనీ, అవి ప్రస్తుతం కమ్యూనిస్టులతో వీధులలో పోరాటం జరుపుతున్నాయనీ ధ్రువపడని పత్రికావార్తలు తెల్పుతున్నాయి

ఇవి ఎంతవరకు నిజమో షాంగ్‌హై, నాన్‌కింగ్‌లోని అధికార వర్గాలవారు తెల్పలేక పోతున్నారు కాని, ప్రభుత్వసైన్యాలు విజయంపొందుతున్నాయని మాత్రం తెల్పగల్గుతున్నారు.

ఆదవానిలో హరిజన విద్యార్థి వసతి గృహం

ఆదవాని, ఫిబ్రవరి 4—

నిన్న సాయంకాలం ఇక్కడ శ్రీ టి జి తిమ్మయ్య, సెట్టిగారి అధ్యక్షతను జరిగిన కాంగ్రెసు ప్రముఖుల సభలో, హరిజన విద్యార్థులకు ఉచిత వసతిగృహాన్ని స్థాపించడానికి తీర్మానం చేయబడింది

ఈ పనికై 15 గురు సభ్యులతో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది దీనికి శ్రీ [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] కార్యదర్శి

జాతీయ నాట్యకళాసమితి తృతీయ వార్షికోత్సవం

బెజవాడ ఫిబ్రవరి 11—

[illegible]

బర్మా సరిహద్దు ప్రాంత నాయకుల సమావేశం

ప్రత్యేక సంస్థానం కావాలని కారెన్ జాతివారి కోరిక

రంగూన్, ఫిబ్రవరి 8—

దక్షిణ షాన్ సంస్థానాలలోని పాంగ్‌లాంగ్‌లో జరుగుతున్న షాన్, కాచిన్ సరిహద్దు ప్రాంతాల నాయకుల సమావేశంలో ఇతర తీర్మానాలతో పాటు కాచిన్ ఒకప్రత్యేక సంస్థానంగా ఏర్పడాలన్న తీర్మానంపై చర్చ జరిగిందని నేడిక్కడ తెలిసింది. అయితే యీ వార్త ఇంకా రూఢి కాలేదు.

ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు, కొండజాతి ప్రాంతాలకు సంపూర్ణమైన స్వపరిపాలనాధికారం చేకూర్చడానికంగీకరించే పక్షంలో బర్మామంత్రుల పరిపాలనక్రిందకు రావడానికే సుముఖంగా వున్నారనితెలుస్తున్నది. గురువారంనాడు ప్రారంభమైన ఈసమావేశ వివరాలు అధికార వార్తలింకా రంగూన్ చేరలేదు.

స్వాతంత్ర్యం లభించిన పిమ్మట బర్మానుంచి విడిపోయే అధికారం వుండాలని యీ సమావేశం వారు కోరుతున్నారని పత్రికలలో ప్రకటించబడింది.

సరిహద్దు ప్రాంత ప్రజలకు బర్మా ప్రజలతో సమానమైన సదుపాయాలు, హక్కులు వుండాలని గవర్నర్ కార్యవర్గంలో షాన్, కాచిన్ సంస్థానాల ప్రతినిధులకు స్థానాలివ్వబడాలని, అవసరమైనప్పుడు బర్మానుంచి అప్పుతీసుకొనే హక్కువుండాలని కూడా వీరు కోరుతున్నట్లు ప్రకటించబడింది.

జనరల్ ఆంగ్‌సాన్, మరొక కార్యవర్గ సభ్యుడు యు టిన్ టట్‌తో కలిసి నేడు విమానంలో రంగూన్‌నుంచి పాంగ్‌లాంగ్ వెళ్లాడు.

ఈలోగా, రంగూన్‌లో జరుగుతున్న కారెన్ కాంగ్రెస్ సమావేశంలో అట్లీ- ఆంగ్ సాన్ ఒడంబడికను ఖండిస్తూ, ప్రత్యేక కారెన్ సంస్థానం ఏర్పరచబడాలనే తమ కోరికను పునరుద్ఘాటించారు. "మార్చి 3 వ తేదీలోగా కారెన్ జాతివారికి సంతృప్తికరంగా వుండేవిధంగా మార్పులు చెయ్యబడితే తప్ప" ఈ ఆంగ్లో-బర్మీస్ ఒడంబడికను అమలుపరచే ఏర్పాట్లలో పాల్గొన కూడదని కూడా యీ సమావేశంవారు నిశ్చయించారు.

35 లక్షలు జనాభాగల కారెన్ జాతివారికి బర్మా ప్రజాపరిషత్తులో 24 స్థానాలు మాత్రమే కేటాయించబడడం సరియైన ప్రాతినిధ్య మివ్వడం కాజాలదని ఒక కారెన్ కాంగ్రెస్ నాయకుడు తెలియ జేశారు అధికార పూర్వకమైన అంచనా ప్రకారం కారెన్ జాతివారి జనాభా 15 లక్షలు మాత్రమే వున్నది.

బర్మా ఎన్నికలు

బయటివారి జోక్యం పనికిరాదని థాకిన్ నూ ఉద్ఘాటన

రంగూన్, ఫిబ్రవరి 8—

ఎన్నికల విషయంలో బయటివారు ఎటి జోక్యం కలిగించుకోవడం బర్మా సహించబోదని. బర్మా ప్రజాపరిషత్తు ఎన్నికలను ఎదిరించే నిమిత్తం బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారవర్గం ఒకటి బర్మాకు రావచ్చునని లండన్‌నుంచి వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ [illegible] థాకిన్ నూ ఉద్ఘాటించారు

[illegible]

పంజాబ్ శాంతిరక్షణ ఆర్డినెన్సు

శాస్త్ర విరుద్ధమని హైకోర్టులో పిటిషన్

లాహోరు, ఫిబ్రవరి 7—

నేడు లాహోరు హైకోర్టులో ఫుల్‌బెంచి సమక్షాన పంజాబ్ ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సుక్రింద ముస్లింలీగ్ నాయకులను అరెస్టుచేయడంలో ఆ ఆర్డినెన్సు శాస్త్రవిరుద్ధమైనదనే వాదం వచ్చింది జనవరి 28 వ తేదీ అర్ధరాత్రి అరెస్టు చేయబడిన లాహోర్ ఇస్లామియా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమర్ హయత్ మల్లిక్ ఎక్షన దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ పిటిషనుపై యీ వాదం జరిగింది

గవర్నరు జనరల్ అంగీకారం లేకుండా యీ ఆర్డినెన్సు ప్రకటించబడినట్లు వాదన చేయగా అది సరికాదని రుజువు చేయబడింది.

మధ్యాహ్నం ఫిరోజుపూర్ జైలునుంచి డాక్టర్ ఉమర్ హయత్ మల్లిక్‌ను కోర్టులో హాజరుపెట్టారు. ఆయనను అరెస్టు చేయడానికి యిచ్చిన ఉత్తరవులో లోపముందని, ఆర్డినెన్సు ప్రకారం అరెస్టు చేయవచ్చుగాని డిటెన్షన్‌లో ఉంచరాదని వాదించబడ్డది.

తిరిగి సోమవారం వాదన జరుగుతుంది.

కోర్టువారు ఫలహారాలకు లేచే ముందు ముస్లిం స్త్రీలు జండాలతో కోర్టుపట్టుకువచ్చి నినాదాలు చేయగా వారిని మంచిమాటలతో పంపించివేశారు

లాహోరులో 180 మంది అరెస్టు

[illegible] 180 మందిని అరెస్టుచేశారు. [illegible] 180 మందిని అరెస్టుచేశారు. [illegible]

స్త్రీల అరెస్టు

[illegible] జనాన్ని ఖానా ఉంది.

మేహధ్వంసిని



శరీరము కృశించి మానవుని తుచ్ఛునిగా చేయు సిరంగివ్యాధి, మేహవాయువు, మేహస్రవణము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును సేవించుటకు రుచికరము హెచ్చుగా పథ్యము లేదు. ఇంజక్షనులు అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును

పెద్ద సీసా 1.8 రు. 4-4-0

మీడియం .. 2-8-0

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్లా అమ్మబడును

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని,

చిక్‌పేట్, బెంగుళూరు సిటీ

స్టాకిస్టులు.— సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ [illegible] స్టోర్స్, కదిరి అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి నమస్తే కాఫీ వర్క్స్, [illegible]

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా జరిగే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేనే ఒక కార్డుమీద మీయొక్క ఆడియు ఏదోఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి అంతే ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో కలిగే లాభనష్టాలు, ఏ మాసంలో లాభముపుంటుంది [illegible]

4 (2 (9)

SAT NARAIN JOTISH ASHRAM, (A P) Jullunder City.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచిలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేటుప్రకారము అంగీకరించును.—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్లుకూడ నిలువయుండనీయబడదు.

(బోర్డు వారి అనుమతి)

యన్. గోపాల అయ్యర్. సెక్రెటరీ.

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల!

"పంచబాణ రసాయనము"

వెంటనే సేవింపుము

20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.

వాడుకలోనున్న 300 విధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. కేటలాగు ఉచితం.

ఆయుర్వేదాచార్య శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి,

ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

హిందుస్థాన్ ఐడియల్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము

1946 సంవత్సరంలో ఏర్పాటుచేసిన పోటీ పందెములో

అందరి అర్గనైజర్లకంటె హెచ్చు వ్యాపారముచేసిన కారణంచేత,

మొదటి బహుమానము కృష్ణాజిల్లాలో అర్గనైజరుగా పనిచేస్తున్న

శ్రీ దావులూరి వెంకటేశ్వరరావుగారి కీయబడిందని

తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

వెనుకబడినవారిలో వరుసగా

1. ద్వివేదుల సంగమేశ్వరరావుగారు, పార్వతీపురము
2. గుళ్లపల్లేటి వెంకటసుబ్బారావుగారు, గుంటూరు

వున్నారు

బందరు, 5-2-47. — ఉట్లపెనుమర్తి రామకృష్ణారావు, జనరల్ మేనేజరు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి సన్సు

రాజమండ్రి (M.S.M.RY)

మా250 రకముల శాస్త్రీయౌషధములును

మాఅనుభూతమందులును మాగ్రంథములును మావద్దను

మాఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగనుండును

N.B: మాకు ఆంధ్రదేశమందు సుమారు100 ఏజన్సీలు కలవు.

విలాసం మార్పు

మా దుకాణం 1-2-47 నుండి బ్రాడీవీధి - 55 నెం. భవనం (జట్కాస్టాండు నకు తూర్పు) లోకి మార్చడమైనదని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. మావద్ద 20, 30, 40, 60 నెం. పీసులు, ధోవతులు, ఆధునికమైన ప్రింటెడ్ చీటీలు, చీరలు, కోటింగు, షర్టింగు, వాయిల్ రకాలు లభించునని తెలుపుతున్నాము. వలయువారు ఇంగ్లీషులోనే వ్రాయండి.

ERODE SWADESHI STORE, No 55, Bradi Street, ERODE.

రాయలసీమ ఫార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్, కడప వారి

మలేరియా డ్రాప్సు —అన్నివిధములగు మలేరియా (చలిజ్వరములు) జ్వరములను మాన్పి మంచి గుణమిచ్చును మలేరియా ప్రాంతములలో రోజు ఒకపూట సేవించుచుండిన ఇంక జ్వరములు రానేరావు ఇది ఆయుర్వేద ఘన మూలికలతో తయారుచేయబడినది.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.



ఆటోమాటిక్ అంగుళ్ల పిస్టోలు

లైసెన్సు అవసరం లేదు

నాటకాలు, సినిమాలకు అపాయ సమయములో దొంగలను భయపెట్టడానికి మంచి వుపయోగపడును ప్రేల్చినప్పుడు బాగ, మంటలు వచ్చును నిజమైన రివాల్వర్‌వలె వుంటుంది సైజు 7¼" × 4" [illegible] రు 8/- ఒక డజన్ గుండ్లు (అలారం [illegible]) ఉచిత [illegible] రు 2/- [illegible] రు 10/- [illegible] రు 1-2/- [illegible]

7 (2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE, P.B 61. LAHORE

కృష్ణాజిల్లా అగ్రహారీకుల అన్యాయాలు

మద్రాసు అసెంబ్లీలో మంత్రి కరంతుగారి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 7—

ఈనాటి మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో పి. వెంకటేశ్వర్లుగారికి రెవెన్యూశాఖ మంత్రి శ్రీ కరంత్‌గారు సమాధానమిస్తూ కృష్ణా జిల్లా వేములపల్లి గ్రామంలోని అగ్రహారీకులు కొందరు రైతులను అశాస్త్రీయమైన రీతులలో వెళ్లగొడుతున్నారని, కృష్ణాజిల్లా కలెక్టరు ఒక నివేదిక నందజేశాడని అన్నారు ఆయన ఇంకా ఇలా అన్నారు.— "పోలీసు ఫిర్యాదు అందిన వెంటనే బెజవాడ సబ్‌మేజస్ట్రేటు వారిపై 145 వ సెక్షన్ క్రింద చర్యలు తీసుకుని ఈ వివాదం కోర్టు విచారణకు పెట్టాలని ఉత్తర్వుచేశారు. అల్లూరిపాడు గ్రామం సీనియర్ ప్రొప్రయిటరు కూడా ఒకరైతుని వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని, కాని న్యాయవిరుద్ధమైన మార్గాల ననుసరించడంలేదని కలెక్టరు తెలియజేశాడు."

ఈ ఎస్టేటుల పరిపాలన ఒక బిల్లుద్వారా ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకుంటారా? అని కాశేశ్వరరావుగారు ప్రశ్నించగా ఆ విషయం వేరే. ఆలోచిస్తామని మంత్రిగారు సమాధానమిచ్చారు.

గుంటూరు ట్రెయినింగుస్కూలు

గుంటూరులో ఉన్న మహమ్మడన్ ట్రెయినింగ్‌స్కూలు ప్రభుత్వంవారు రద్దుచేయబోరని ఈ స్కూలు. గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూలు స్కూల్సు డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం మెడికల్‌కాలేజీ భవనంలో ఉన్నవని జనాబ్ ఎస్. ఎ. సలాం ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి సమాధానమిస్తూ, కాని, మెడికల్ కాలేజీవారికి ఆ భవనం స్వాధీనం చేయవలసివచ్చినందున, మరొక భవనం లభించనందున ఆ స్కూలు మద్రాసుకు మార్చివేయుటంగురించి యోచించమని విద్యాశాఖాధికారికి ప్రభుత్వంవారు తెలిపారని. గుంటూరు స్కూలులో 12 గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు.

నూలు పంపకం

కృష్ణాజిల్లాలో నూలుపంపకం సందర్భంలో, ఇటీవల అన్నిదరఖాస్తులు జిల్లా కలెక్టర్లు, జిల్లా బోర్డుల పరిశీలించి పంపకంచేస్తవని మంత్రి శ్రీగిరి పి. వెంకటేశ్వర్లుగారికి తెలిపారు ఈమధ్య ఢిల్లీలో జరిగిన వివిధరాష్ట్రముల టెక్స్‌టైల్ శాఖ మంత్రుల సమావేశంలో, చేనేత గాండ్లకు ఎక్కువవని కలిగించాలని తాను, ప్రబలి వాదించారని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంవారితో ఇంకా ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నారని, ఇవన్నీ ప్రభుత్వం టెక్స్‌టైల్ విధానంపై చర్చ జరుగునప్పుడు సభ్యులు చర్చించవచ్చునని ఆయన సభవారికి తెలిపారు.

పాలకొల్లు, ఫిబ్రవరి 2—

ఏలూరు పోలీసు సి. ఐ. డి. శాఖవారు పాలకొల్లులో ఈమధ్య చేసిన సోదాలలో రు 8000 ల విలువగల 5 000 జౌలుగుడ్డ పట్టుబడింది ఈ సందర్భంలో నలుగురు అరెస్టు చేయబడ్డారు కొందరి వర్తకుల ఇండ్లుకూడా సోదాచేశారు

విజయం కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచిలు.

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి

ఫిక్సుడు డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు ఒకను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు 3.12.0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

అమ్మకానికి

99% పరిశుద్ధమైన మెంథాల్, ఆయిల్ ఆఫ్ మింట్, అమెరికన్ ఉన్ని ఒట్టలు, సిట్రిక్ ఆసిడ్, ఎమిటైన్ హైడ్రోక్లోరైడ్, ఆమ్ప్యూల్స్, టేబ్లెట్స్, సాకరైన్, ఎక్స్-ట్రాక్ట్. అంతేకాక, అమెరికానుంచి సిగరెట్లు, ఉన్ని ఒట్టలు, మెంథాల్ దినుసులకి ఇంపోర్ట్ లైసెన్సు కూడా లభిస్తుంది.

వివరములకు ఈ క్రింది విలాసానికి వ్రాయవలెను

GOCULDASS HUNSRAJ 5 Kerbella Mohammed Street, CALCUTTA.
Telegraphic Youth

గాలియాత్ర గ్రంధకర్తగారి
దివ్యౌషధాలు
మొండివ్యాధులను ఖండించును
యోగి. యస్. వి. ఆచార్య. శింగరాయకొండ, నెల్లూరుజిల్లా.

"హొటల్ బృందావన్"

2వ లైను - అరండల్‌పేట - గుంటూరు

కాఫీ, భోజన అండ్ వసతి గృహం

అన్ని సౌకర్యములు గల విశాలమైన గదులు, రుచిగల పదార్థములు, పరిశుభ్రమైన రూ...

"బూరెల బుట్టలో పడిన" కమాండర్ కింగ్

భారతనావికుల నవమానించి కోర్టు మార్షల్‌కు గురైనవానికి నౌకాదళంలో ఉన్నతోద్యోగం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8—

భారత నావికుల పితూరీ సందర్భంలో దుర్భాషలాడడంలో ప్రఖ్యాతిగన్న కమాండర్ కింగ్ ప్రస్తుతం నౌకాదళ ప్రధాన కార్యాలయంలో నౌకాదళ రవాణా శాఖాధికారిగా పనిచేస్తున్నాడు. ఈ సంగతి భారత నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ సర్ జాఫ్రే మైల్స్ నేటి ఉదయం ఒక విలేఖరుల గోష్ఠిలో వెల్లడి చేశాడు.

భారత నావికులను దుర్భాషలాడి అవమానించిన నేరానికి—విచారణ సంఘనివేదికలో యీ నేరానికే అధికమైన ప్రాముఖ్యం ఇవ్వబడింది— కమాండర్ కింగ్‌ను సైనిక న్యాయస్థానంలో విచారణపరిపి విధులకు వినియోగించేశారు. కాని, నావికుల కష్టనష్టాలను తొలగించడానికి తగినచర్య తీసుకోలేదని ఇతడు మందలింపబడ్డాడు. కమాండర్‌కింగ్ ఇదివరకు ఒక్క నౌకకుమాత్రమే కమాండర్‌గా వుండేవాడు. కాని, అసభ్యప్రవర్తనకు విచారణజరిగి మందలించబడిన పిమ్మట ఇతనికి నౌకాదళ ప్రధాన కార్యాస్థానంలో ప్రతి నౌకాశాఖోద్యోగి కావాలని కాంక్షించే ఉత్తమమైనపదవి లభించింది. బహుశా గతసంవత్సరం జరిగిన భారత నావికుల పితూరీలో పాల్గొన్న నావికులనుగాని, అధికారులనుగాని దండించకూడదని ప్రభుత్వంచేసిన నిశ్చయానికి అనుగుణంగా వుండాలనే ఉద్దేశంతో ఇతనికి పదవి ఇవ్వబడివుంటుంది.

భారత నౌకాదళంలో ప్రస్తుతం 855 గురు భారతీయ ఆఫీసర్లు, 339 గురు యూరోపియన్ ఆఫీసర్లు వున్నారు శాంతిసమయంలో భారత నౌకాదళం బలం ఎంతవుండాలన్న విషయం ఇంకా నిశ్చయించబడలేదు భారతదేశానికి ఎవరు శత్రువులవుతారో ఇంకా తెలియదు; భారతదేశంలో సాంకేతిక విషయాలలో నిపుణతగల ఉద్యోగుల సంఖ్య చాలా స్వల్పంగా వున్నందున అందు నిమిత్తం మనదేశం యూరోపియన్లపై ఆధారపడవలసివున్నదన్న సంగతికూడా స్పష్టమే

నావికులకు అభివృద్ధి కార్యక్రమాలు, క్రీడా వినోదాలు మొదలైన సౌకర్యాలను కలుగజేసి వారి కష్టనష్టాలను సాధ్యమైనంత శీఘ్రంగా తొలగించేనిమిత్తం భారతనౌకాదళంలో పునర్నిర్మాణం జరపబడింది గాని పాతవిధానం ఇంకా అమలు జరుపబడుతూనే వున్నది

భారత నౌకాదళ నిబంధనలలో లోపాలేమీ లేవు

భారత నౌకాదళ నిబంధనలలో మార్పులు చెయ్యడం విషయంలో ఏమైనా చర్య తీసుకోబడుతున్నదా అని ప్రశ్నించగా సర్ జాఫ్రే మైల్స్ ఇలా సమాధాన మిచ్చాడు.

"భారత నౌకాదళ నిబంధనావళి రాయల్ నౌకాదళ నిబంధనల పద్ధతిపై తయారుచేసి 1938 లో అమలు పరచబడింది. కాని, ఈ నిబంధనలు భారతదేశ పరిస్థితుల కనుగుణంగా అప్పుడప్పుడు మార్పు చెయ్యబడుతూనే వున్నవి ప్రస్తుతం యీ నిబంధనలో ఏమిలోపాలున్నవనుకోను. ప్రస్తుత భారత రాజ్యాంగ చట్టం అమలుతో వున్నంతకాలం యుద్ధసమయంలో భారతనౌకాదళం రాయల్ నౌకాదళంతో కలిసి పని చెయ్యవలసివుంటుంది గనుక ఈ ఉభయ నౌకాదళాల నిబంధనలూ ఒకేమోస్తరుగా వుండడమే అత్యంత ఉత్తమం పరిస్థితులు మారిపోయినప్పుడు— భావిలో ఏమి జరుగనున్నదో నాకు తెలియదు— బహుశా పెద్దపెద్దమార్పులు జరగవలసివుంటుంది. ఏమైనా, ఇప్పటమలులో వున్న భారతనౌకాదళ నిబంధనావళిలో అంత పెద్ద లోపాలేమీ వున్నవనుకోను."

రైతు ఋణవిముక్తి చట్టసవరణ బిల్లు

త్వరలోనే ప్రతిపాదిస్తారట

మద్రాసు, ఫిబ్రవరి 8—

రైతు ఋణవిముక్తిచట్టం సవరణచేయుటకు మద్రాసు ప్రభుత్వంవారు త్వరలోనే ఒక బిల్లు ప్రవేశ పెడతారట

ఋణగ్రస్తులైన వ్యవసాయదారులకు త్వరగా సదుపాయం కలుగుటలోగల కొన్ని పరిపాలనకు సంబంధించిన చిక్కులను తొలగించడమే ఈబిల్లు ఉద్దేశము

డి. వి. రామస్వామిగారు, కొందరు ఇతర శాసన సభ్యులు అనేక సవరణలను ఇదివరలోనే సూచించారు. ఈ విషయాన్ని ప్రభుత్వపట్టంగా ప్రవేశ పెట్టాలని కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గంవారు నిశ్చయించి, సవరణ లన్నింటిని వ్యవసాయశాఖా మంత్రిగారికి తెలియబరచి, ఒకసవరణబిల్లు ముసాయిదా తయారుచేయించమని కోరారు

వ్యవసాయశాఖా మంత్రి వివరణ

ఈనాటి మద్రాసు అసెంబ్లీ సమావేశంలో రైతు ఋణవిమోచనచట్టం సవరణగురించి జనాబ్ ఎమ్ ఎ సలాం ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వంవారికి అందిన వివిధ విజ్ఞప్తుల దృష్ట్యా, చట్టసవరణవిషయమై ప్రభుత్వంవారు యోచిస్తున్నారని వ్యవసాయశాఖామంత్రి తెలియజేశారు.

చట్టం అమలులోకి వచ్చినపిమ్మట తీర్పుకు వచ్చిన అన్ని డిక్రీమొత్తాలను, తిరుగచెల్లించిన ఋణాల మొత్తాలను తగ్గించడము, ఇదివరలో మొత్తం తగ్గించమని దరఖాస్తుచేయగా, కొత్త వేసిన దరఖాస్తులపై ఋణకొమ్మును తగ్గించము మొదలైన మార్పులను ప్రభుత్వంవారు యోచిస్తున్నారని శ్రీ కుమారస్వామి రాజాగారు తెలిపారు 1931 నాటికి ఉన్న రెండవ తరగా కాపటి ఋణాలను తగ్గించవలసినది అవసరమని ఈయన అన్నారు

ఋణం తగ్గించడంలో కొంగటెల్లలు మాపించి… భాగం పొందిన డిక్రీలను రద్దుచేయడము … ఈ బిల్లు ఆజమాయిషీలోకి తేవాలని మంత్రిగారు తెలిపారు

వృత్తిపన్ను … ఈ చట్టం … ఈ సందర్భంలో ప్రభుత్వంవారిని కోరారు

కొబ్బరి తప్పులకు ధరఖాస్తులు

కొత్తకాపులు … కోరుతూ … పశ్చిమగోదావరి జిల్లాలో కొందరు చేసిన దరఖాస్తులు … కాలంలో అందలేదని జిల్లా … నివేదించుటచేత … మంత్రి … గారు … గారికి తెలిపారు అయినా ఈ … ప్రభుత్వంవారు కోరారని, … కాలం జరిగినవరకు పెండింగుచేయబడ్డవని ఆయన అన్నారు

మదనపల్లి పాఠశాలల మూసివేత

ప్లేగు వ్యాధి వ్యాపించి ఉన్నకారణాన

మదనపల్లి ఫిబ్రవరి 7—

మదనపల్లిలో ప్లేగు మూలంగా పాఠశాలలు, మునిసిపల్ హైస్కూల్, బోర్డు హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలు అన్నీ తాత్కాలికంగా మూసివేశారు పాఠశాలలు యీనెల 24-వ తేదీ తెరుస్తారు పరిస్థితులు బాగుండనిచో యింకా కొన్ని రోజులు మూసే ఉంచుతారు

డిసెంబరు 15 వ తేదీ నుండి నిన్నటివరకూ ప్లేగు 88 మందికి తగలగా 25 మంది చనిపోయారు

మునసబుకోర్టు మూసివేయాలని న్యాయవాది సంఘంవారు తీర్మానించి హైకోర్టుకు తెలియజేశారు

సినిమాహాళ్లు మూసివేశారు సంత జరగడం లేదు ప్రజలు అచ్చటచ్చట తమంత తాము ఖాళీచేసి వెళ్లుతున్నారు.

ఉత్పత్తి-కొనుగోలుదార్ల సహకార సంఘాల నిర్మాణం

ధాన్యసేకరణ ప్రారంభం

బాపట్ల ఫిబ్రవరి 8—

డిప్యూటీ కమీషనర్ ఆఫ్ సివిల్ సప్లయిస్ శ్రీ ఆర్ వి కపూరుగారు యీ నెల 2 వ తేదీ నుండి తెనాలిలో మకాంచేసి యీ జిల్లాలో ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘాల పనిని చురుకుగా నడిపించుటకు పూనుకొని, రిజిస్ట్రేషన్ పూర్తికాగా కృష్ణాజిల్లాలోని అవనిగడ్డ తాలూకాకు ప్రయాణమై వెళ్లారు మా విలేఖరి వారినిచూడగా యీ క్రొత్త సొసైటీల గురించి యిలా చెప్పారు.

ఈ సొసైటీలను 1946 నవంబరు మాసాంతములో ప్రారంభమై దాదాపు అన్ని జిల్లాలోని సొసైటీలు రిజిష్టరైనవనియు తూర్పుగోదావరి జిల్లాలో 41, పశ్చిమ గోదావరిజిల్లాలో 40, కృష్ణా జిల్లాలో 14, గుంటూరు జిల్లాలో 28 రిజిష్టరైనవని, తూర్పు, పశ్చిమజిల్లాలలో ధాన్య సేకరణ ప్రారంభమైనదని, కృష్ణ, గుంటూరుజిల్లాలలో 3, 4 రోజులలో ధాన్యసేకరణ ప్రారంభం కాగలదని తెలిపారు.

ధాన్యమును విధిగా సొసైటీలకు అమ్మవలెననియు, ఇతరులకు అమ్మరాదని చట్టంలో దీని విషయములో గట్టిగా నిబంధనలు గలవని, రైతులు ఇతరులు ముందుకువచ్చి సొసైటీలకు పూర్తి సహకారము నివ్వవలెనని, ఉద్యమమును విజయవంతంగా జేయవలెనని కోరారు అలాచేసిన ప్రభుత్వము ప్రజలకు చేయ తలపెట్టిన మేలు కలుగుననియు తెలిపారు

ఈ సొసైటీలు ధాన్యమును సేకరించి బియ్యమును ఎంచిపెట్టుటేగాక, రైతులకు, ఇతరులకు కావలసిన యితర సరకులను సరఫరా చేయగలవని, అందుకు కావలసినంత ధనమును రైతులు ఇతరులు సొసైటీలకు షేరు ధనము మూలంగా యివ్వవలెనని ఈ సొసైటీలు సర్వతోముఖముగ పనిచేసినప్పుడు జనులకు వారివారి అవుసరములు తీరుటేగాక, దొంగ మార్కెట్టు నశించి పోవునని, ప్రజలు సుఖముగను సంతుష్టితోను జీవింపగలరని తెలిపారు

రాజోలుతాలూకా ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘం

(మన విలేఖరి)

రాజోలు, ఫిబ్రవరి 5—

రాజోలు తాలూకాలోని ఉత్పత్తి— వినియోగదారుల సహకార సంఘాల, అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశ మొకటి ఫిబ్రవరి నాలుగవ తేదీని మోరిగ్రామములో శ్రీ ముప్పర్తి వెంకటరత్నంగారి అధ్యక్షతనుజరిగినది క్రొత్తసంఘాల డైరెక్టర్లుకూడ చాలమంది సభకు హాజరైనారు. తాలూకాలోగల సంఘాలన్నిటిని ఒక యూనియన్‌గా ఏర్పరచి, తాలూకాలో జరుగు, ఎగుమతి— దిగుమతి వ్యాపారమంతా, ఆ యూనియన్ ఏరమొనర్చ వలసినదిగా ప్రభుత్వమును కోరారు వ్యక్తి వ్యాపార లాభముల కరికట్టి సహకార సంస్థలద్వారా జన సామాన్యమునకు అందుబాటులో వుంచుటకై ప్రభుత్వము పూనుకొనినందులకు ప్రభుత్వమునకు కృతజ్ఞతను వెల్లడించారు

ధాన్యంబస్తాల తూకం

172 కాదు 166 పౌన్లు

(మన విలేఖరి)

టెక్కలి, ఫిబ్రవరి 4—

"ఈ మధ్య పశ్చిమగోదావరిజిల్లాలో యేర్పాటు చేసిన కొనుగోలు సంఘాలకు 172 పౌనుల తూకం బస్తాలను కొనవలెనంటూ రాష్ట్ర … ఎంపిన సభ్యులతో కాంగ్రెసు మంత్రివర్గంవారికి సంబంధం వున్నదని రైతులలో వచ్చిన అలజడి మాకు చాల అసంతృప్తిని కలిగించింది

నేను స్వయంగా మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారిని అడుగగా అటువంటి ఆర్డరు యేదీ లేదని, అటువంటి ఆర్డరుతో తమకు సంబంధంలేదని వెల్లడించారు

రైతులు తమ అభిప్రాయమును మార్చుకొని ధాన్యంబస్తా 1 కి 166 పౌనులు చొప్పున అమ్మవలెనని రైతులకు మనవిచేస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యనిర్వాహక సభ్యులు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరావుగారు ప్రకటిస్తున్నారు

రేషన్‌వృద్ధికై కర్నూలుప్రజల ఆందోళన

కర్నూలు ఫిబ్రవరి 5—

కర్నూలులో వివిధ వర్గములకు చెందిన స్త్రీలు పురుషులు సుమారు వెయ్యిమంది కలెక్టరుబంగళాకు ఊరేగింపుగా వెళ్లి ఇప్పుడిస్తున్న ఆహారపదార్థాలు చాలవనీ, రేషనింగ్ వృద్ధి చేయాలని … కలెక్టరు … వుండినందువల్ల, … బయటికి రాలేకపోయినారు డిప్యూటీ తహశీల్దారు, ఇతర అధికారులు అంగణంవద్దకు వచ్చి వారి కోరికలను తెలుపవలసినదని కోరారు

రేషన్ ఎక్కువ చేయాలనీ మొక్కజొన్నలకు బదులుగా జొన్నలు ఇవ్వాలనీ, కంట్రోలు … కొంగమార్కెట్టులో తప్ప మరెక్కడా దొరకడం లేదనీ కంట్రోలు ధరకు వంటచెరుకు సందిచేయాలనీ వారు కోరారు

అధికారులు … ఎంతో … మొదట వచ్చిన ప్రజలు శాంతియుతంగా వెళ్ళిపోయినారు

నూలువడుకుటలో శిక్షణ

మద్రాసు, ఫిబ్రవరి 3—

నూలువడుకుటలో శిక్షణ నిచ్చుటకు ప్రభుత్వంవారిచే యేర్పాటుచేయబడిన పది కేంద్రాలలోను శిక్షణ పొందుటకు అనేకమంది యువతీ యువకులు దరఖాస్తులు పెట్టారని, తెనుగుజిల్లాలకు చెందినవారిలో ఎవరెవరిని ఎంపుకున్నదీ వారికి త్వరలోనే తెలియజేస్తారని రాష్ట్ర టెక్స్‌టైల్ కమీషనర్ ఒక ప్రకటన చేశారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

శ్రీకాకుళం

ఉత్తర విశాఖజిల్లాలో ముఖ్యంగా "ఉద్దానం" ప్రాంతంలో ప్రధానంగా ఉన్న కొబ్బరి పరిశ్రమపై కంట్రోలు విధానంగూర్చి, రైతుల కష్టనష్టాలను తెలుసుకొని తగు చర్య తీసుకొనే నిమిత్తం సర్దారు గౌతు లచ్చన్న, బల్లెడ అప్పలస్వామి, అట్టాడ కృష్ణమూర్తిగార్లను కొబ్బరి కాయల కంట్రోలువిధానం విచారణోపసంఘంగా ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెసు సంఘంవారు నియమించారు.

ఆళ్లగడ్డ

4 వ తేదీ సాయంత్రం ఆళ్లగడ్డ రీడింగ్ రూములో, శిరువెళ్ల తాలూకా కాంగ్రెసు సాధారణ సభ్యులు, శ్రీ లక్ష్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై, మార్చినెల 15, 16 తేదీలలో ఆళ్లగడ్డలో కర్నూలుజిల్లా రాజకీయ మహాసభ జరుపుటకు నిశ్చయిస్తూ, 25 మంది సభ్యులుగల ఒక ఆహ్వాన సంఘమును ఎన్నుకొన్నారు.

దుగ్గిరాల

ఇటీవల ఈ గ్రామంలో గ్రామ యువజన కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన … వ్యాయామ పోటీలు జరిగినవి …, ఈత మున్నగు ఆటలలో గెలుపొందినవారికి రజిత పాత్రలు, పతకములు, సువర్ణాంగుళీకము బహూకరింపబడినవి పై సంఘము ప్రాథమిక బాలికా పాఠశాల బాలికలకు కొన్ని ఆటలు నేర్పించి గెలుపొందిన బాలికలకు వస్తురూపమున బహుమతు లిచ్చారు ఈ సందర్భంలో దుగ్గిరాల … ప్రాథమికోన్నత బాలికా పాఠశాల. బాలికల "బాలసరస్వతీ నాట్యమండలి" వారు సతీ సావిత్రి నాటకమును ప్రదర్శించారు పాత్రధారులకు రజిత పతకములు లొసంగుటయేగాక, సమాజమునకు రజిత పాత్ర బహూకరింపబడింది

వెంకటగిరి

వెంకటగిరి కేంద్రం ప్రాథమికోపాధ్యాయ యూనియన్ సంఘ సభ్యులు శ్రీ వెంకటగిరి రేంజి డిప్యూటీ యిన్‌స్పెక్టరుగారగు శ్రీ చివుకుల శ్రీనివాసరావుగారి అధ్యక్షతన … బాలికా పాఠశాలలో సమావేశమై, ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వంవారు ప్రాథమికోపాధ్యాయులకు నిర్ణయించిన వేతనాలు ఉపాధ్యాయ బృందమునకు ఆశాభంగం కలిగించినవని, వాటిని యెక్కువ చేయవలెనని కోరారు

తిరుపతి

తిరుపతి పురపాలకసంఘ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల వేతనముగూర్చి ప్రభుత్వంవారి నిర్ణయం అసంతృప్తికరంగా వున్నదని, వెంటనే అందు మార్పులు చేయనిచో, పరిస్థితులు విపరీతమవునని ప్రభుత్వమువారిని హెచ్చరిస్తూ తీర్మానించారు.

గూడూరు

జనాబ్ ఎ మజీదు సాహెబ్ బహదూర్, (గూడూరు సబ్‌కలెక్టరు)గారి అధ్యక్షతన బోర్డు హైస్కూలు భవనంలో 4 వ తేదీ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం జరిగింది ఇందు పలువురు హిందువులుకూడా పాల్గొన్నారు

రాయచోటి

5 వ తేదీ రాయచోటిలో ఆజాద్ మైదానంవద్ద శ్రీ టి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో యీ తాలూకాలో వరదలవల్ల బాధపడిన వారికి ప్రభుత్వంవారు వెంటనే తగుసహాయం చేయవలెనని కోరుతూ తీర్మానించారు

జిన్నూరు

ఫిబ్రవరి 5 వ తేదీని జిన్నూరులో శ్రీమతి భూపతిరాజు వెంకాయమ్మగారి అధ్యక్షతను జిన్నూరు గ్రామమహిళలు సమావేశమై, నూతన సంవత్సరమునకు అధ్యక్షురాలుగా వెంకాయమ్మగారిని, కార్యదర్శిగా పి భద్రమ్మగారిని, మరి ముగ్గురిని కార్యవర్గ సభ్యురాండ్రను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ ప్రచురణశాఖ విస్తీర్ణత

జిల్లా ఉద్యోగుల నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 8—

ప్రభుత్వంవారి కార్యక్రమాలనుగురించి ప్రచారం చేయుటకు, కొందరు సాగిస్తున్న వ్యతిరేక ప్రచారాలను ప్రతిఘటించుటకు, ప్రజలలో దురభిప్రాయాలను పోగొట్టుటకు ప్రతి జిల్లాలోను ఒక్కొక్క ప్రచురణశాఖోద్యోగిని ఇతర సిబ్బందిని నియమించుటకు మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఇందుకుగాను రాష్ట్రాన్ని ఉత్తర దక్షిణవర్గాలుగా విభజించి బెజవాడలోను, తిరుచినాపల్లిలోను వేరొక కార్యాలయం గుంటకల్ మలబారు దక్షిణ కనరాలకు ఒక్కొక్క ఉపశాఖ యేర్పాటు చేస్తారట

బెజవాడలోను తిరుచినాపల్లిలోను ఒక్కొక్క డిప్యూటీ పబ్లిసిటీ ఆఫీసర్ నియమింపబడును. వీరికి నెలకు రూ 500/-లు జీతం గుంటకల్లో వుండే సబ్ డెప్యూటీ పబ్లిసిటీ ఆఫీసర్‌కు నెలకు రూ 300 లు. మలబార్, దక్షిణ కనరాలలోని డివిజనల్ పబ్లిసిటీ ఆఫీసర్లకు నెలకు రూ. 300/-లు జీతం.

24 జిల్లాలలో నియమించే జిల్లాఉద్యోగులకు నెలకు రూ 100/-లు జీతం, రూ 50/-లు ప్రయాణబత్యం ఈ ఐదు కార్యాలయంలో ఉండే, రచయితలకు ఒక్కొక్కరికి నెలకు రూ. 70 మొదలు రూ. 100 లు జీతం యిస్తారట.

పొగాకు కనీస ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 9—

గుంటూరు పొగాకు మార్కెట్ కమిటీ నియమించిన రాయబారివర్గ సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్య (కమిటీ అధ్యక్షుడు) శ్రీ మంతెన వెంకటరాజు (యం. ఎల్. ఎ), శ్రీ సుబ్బారెడ్డి (యం ఎల్ ఎ) శ్రీ … వెంకటేశ్వర్లు (యం ఎల్ ఎ) శ్రీ బుల్లి ఆంజనేయులు (వ్యాపారప్రతినిధి) శ్రీ లావు అంకమ్మ (రైతుప్రతినిధి) గారలు వ్యవసాయశాఖా మంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారిని నిన్న సందర్శించి రైతు వాణిజ్య సంస్థల ప్రతినిధులతో కూడుకున్న పొగాకు కనీసధరల సబ్ కమిటీ 33 కేంద్రాలలో 110 గ్రామాల పరిస్థితులు పరిశీలించి తయారుచేసిన నివేదికను సమర్పించారు విపరీత వ్యయప్రయాసలతో గిట్టుబాటుగాని వ్యవసాయాన్ని సాగిస్తున్న యీ క్లిష్టకాలములో పొగాకు కనీసధరల అవసరాన్ని విపులీకరించారు సబ్ కమిటీ, మార్కెట్ కమిటీలు సిఫార్సుచేసిన ప్రకారం ఆయా గ్రేడ్లకు, కనీస ధరలు వెంటనే అమలులోపెట్టి పొగాకు రైతులకు రక్షణ కలిగించాలని కోరారు.

వర్జీనియా పొగాకు —

506 పౌనులపుట్టి 1 కి ఖరీదులు. 1-వ నం॥ గ్రేడు రు. 190 లు, 2 నం॥ రు 540 లు, 3 నంబరు రు 470 లు. యల్ జి రు 400 లు, 5 నం॥ రు 200 లు. డి జి రు 175 లు. పి. యల్ రు 70 లు. … రు 400 లు

ఎండు పచ్చిసయాపొగాకు.— 1 నం॥ గ్రేడు పౌను 1 కి రు 0-9-6 లు, 2 నం॥ రు 0-8-0 3 వ నం॥ రు 0-7-6, గుడ్డ మొ॥ రు 0-2-0 లు. నాటు 500 పౌనులపుట్టి 1 కి రు 225 లు నాటుపొగాకు తప్పా రు 200 లు (500 పౌ॥ పుట్టి ఖరీదు).

మంత్రిగారు కనీసధరల అవసరాన్ని రిపోర్టు వివరించింది తాముగూడ అంగీకరిస్తున్నామని చెబుతూ, ఆ దరఖాస్తులోని సాధకబాధకాలను, రేట్లను విచారించి నివేదిక నందించుటకు వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరును వెంటనే పంపుతామని. తరువాత వివరాలను తెలుపుతామని చెప్పారు పొగాకు అమ్మకపుసీజను దగ్గర పడ్డదని కొద్దికాలములో విచారణ ఏర్పాట్లను పూర్తిచేయవలెనని రాయబారవర్గం కోరగా సానుభూతితో ఆలోచిస్తామని హామీ యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

టెక్కలి, ఫిబ్రవరి 4—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభ్యులు నిన్నరాత్రి … ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనారు

భారతదేశంలోకెల్లా పెద్దజిల్లా అగు విశాఖజిల్లాను మద్రాసు ప్రభుత్వం పరిపాలనా సౌకర్యార్థం రెండుగా విభజించుచున్నందుకు సంతసం తెలుపుతూ, ఉత్తర విశాఖ అనుటకు బదులు శ్రీకాకుళం జిల్లాయని పేరుపెట్టాలని, జిల్లాకు తరువాయిగానున్న కలెక్టరాఫీసును శ్రీకాకుళంలో పెట్టాలనీ, చాలకాలంగా వాయిదాలు వేయబడుతున్న స్థానికసంస్థల యెన్నికలు ప్రజాప్రభుత్వహయాములోకూడా స్పెషల్ ఆఫీసర్ల చేతులలో పెట్టి జాగుచేస్తున్నారనె ప్రజావిమర్శనుగ్రహించి, వెంటనే స్థానిక సంస్థలకు యెన్నికలు జరిగించాలని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపసంఘంవారి … తీర్మానానుసారంగా జమిందారీ … చేయాలని తీర్మానాలు చేశారు.

ఉత్తర రేంజి భూస్వాముల నియోజకవర్గానికి శ్రీ పిఠాపురం యువరాజాగారిని అభ్యర్థిగా నిర్ణయిస్తూ … నిర్ణయించారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌వారు తలపెటిన హిందూస్థాన్ సేవాదళ శిక్షణశిబిరాన్ని అందించుటకు రు 500 యివ్వడానికి తీర్మానించారు

రాష్ట్ర రాజకీయ సభాధ్యక్షు లెవరు?

బెజవాడ, ఫిబ్రవరి 4—

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ … అంకినీడుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారి తీర్మానం ప్రకారం రాష్ట్ర రాజకీయ మహాసభ మార్చిలో జరుగనున్నది దేశరాజకీయ పరిస్థితులు క్లిష్టంగానున్న ఈ సమయంలో ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించగల వ్యక్తిని అధ్యక్షునిగా ఎన్నుకోవడం ముఖ్యావసరం ఈ పదవికి కేవలం … ఎన్నుకోవడంవల్ల ప్రయోజనం లేదు. విద్యార్థిదశ … కాంగ్రెసు సేవయే పరమలక్ష్యంగా పెట్టుకొని, అహోరాత్రులు … సామ్రాజ్యవాదంతో పోరాడి, … ఈ సభకు అధ్యక్షునిగా … 20 సంవత్సరాలనుంచి కాంగ్రెసు సేవచేస్తూ, ఎన్నోమార్లు జైలుకేగిన దేశసేవకులు బ్రహ్మశ్రీ … బలరామకృష్ణయ్యగారిని అధ్యక్షస్థానానికి ఎన్నుకోవలెనని కోరుతున్నాను ఈ నెల 16 వ తేదీలోపల సమావేశం కానున్న జిల్లా కాంగ్రెసు సంఘాలన్నీ ఏకగ్రీవంగా శ్రీ బలరామకృష్ణయ్యగారినే ఎన్నుకుంటారని నమ్ముచున్నాను

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 8—

నేటి ఓపెనింగు	32 99
నేటి క్లోజింగు	33 15

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
సోమవారం ఫిబ్రవరి 10-వ తేదీ
పంచమి సా. 3-39 గంటలవరకు
హస్త నక్షత్రం ఉ॥ 7.39 గంటలవరకు
వర్జ్యం: వ 3-53 నుంచి 5-32 గంటవరకు



ఎలెక్ట్రిక్ రింగ్

ఈ ఉంగరం ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావం మూలంగా తయారు చేయబడినది. ఇది అద్భుతంగా పనిచేస్తుంది ఈ ఉంగరాన్ని ధరించిన వ్యక్తి ఎంత దుస్సాధ్యమైన, ఎంత క్లిష్టమైన పనినైనా జయప్రదంగా సాధించగలుగుతారు. ఇది మిమ్ము అన్ని ప్రమాదాలనుంచి, వ్యాధులనుంచి రక్షిస్తుంది. దుష్టగ్రహ బాధవుండదు. ఈవుంగరాన్ని ధరించినవారు (ఎదుటిమనిషి స్త్రీయైనా, లేక పురుషుడైనా, ఆ వ్యక్తి ఎంత గర్విష్ఠియైనా, లేక ఎంత అసూయతో కూడుకున్నా) ఆ వ్యక్తిని సులభంగా వశపరుచుకోగలరు … మీపట్ల అతి వినమ్రులై మీరు ఎడబాటును భరించలేక విచారిస్తారు. ప్రేమ, లావాదేవీలు, ఉద్యోగాల విషయంలో మీరు కృతకృత్యులై విశేషంగా డబ్బు సంపాదిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ ఉంగరం మీకు అంగరక్షణ కాగలుగుతుంది ఒకసారి దీనిని ఉపయోగించి, దీని అద్భుత ఫలితాలను మొదటి రాత్రే పరిశీలించండి వెల రు 3 తపాలాఖర్చుతోసహా ఫలితం కనిపించలేదంటే సొమ్ము వాపసుచేయబడుతుంది.

IMPERIAL CHAMBER OF SCIENCE
(A P M) P B 61 Lahore.

ఆరోగ్యసుధ
సమస్త మేహసెగ సవాయి వ్యాధులకు
తులము 1కి. రు. 6-0-0లు

స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్తవ్యాధులకు
తులము 1కి.రు. 4-0-0లు

బాలసుధ
బాలురయొక్క సమస్త వ్యాధులకు
50.మాత్రలు రు.1-0-0

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.RY.)

ది మద్రాస్ ఫ్రూట్స్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్

12, బందరు వీధి - జి. టి., మద్రాసు

పండ్లు, కూరగాయలు అమ్మే వర్తకులు, కమీషన్ ఏజెంట్ల ప్రథమ రాష్ట్రీయ మహాసభ మద్రాసు నగరంలో 1947 ఫిబ్రవరి కడవరి వారంలో జరుగుతుంది అందువలన, జిల్లాలలో వర్తకులందరూ వారి పూర్తివిలాసాన్ని సాధ్యమైనంత త్వరలో పై సంఘానికి తెలియపరచాలని కోరుతున్నాము ఇలా చేసినచో, ఈ మహాసభను గురించి ఈ సంఘంవారు వర్తకులకు వివరాలు తెలియజేయడానికి వీలుంటుంది

(సంతకం) ఎస్. నటేశ ముదలియార్. ప్రెసిడెంట్.

రూ 1,000 లు పందెం

అద్భుత పరిశోధన

మ్యాజిక్ రింగ్

ఈ వుంగరము మ్యాజిక్ మెస్మరిజం శక్తితో తయారుచేయబడి దీన్ని ధరించినవారికి అపజయ మనేది లేదు అన్ని ఆపత్తులనుండి అది కాపాడుతుంది, మనుష్యులు వశమవుతారు ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగములలో జయం కలుగుతుంది. ఇది అంగరక్షకుడుగా పనిచేస్తుంది మొదటిరాత్రి లోనే యీ వుంగరంయొక్క ప్రభావం వెల్లడి అవుతుంది ఖరీదు రు 1-15.

ప్యాకింగు పోస్టేజి యెక్స్ట్రా 0-13-0

వుంగరాలు రు 5. 1. వుంగరాలు రు 18.

గుణం లేకపోతే ఖరీదు వాపసు

MOHANI BHANDAR
P. B. 233. (A.Pb.M.). Lahore.

బహుమూత్రము … ఏకారణంవల్లనైనా …

… ఒకటి రెండు రోజులలో … గవర్నమెంటు రిజిస్టర్డు రు 3/-

… 'పార్వతి' … ప్రమాదరహితమైనది శాశ్వత ఫలితానికి మందు రు 2/- శాశ్వతంగా పనిచేసేది రు 4-8-0

వి. పి. 12 అణాలు.

Kaviraj R Chakravorty (AP)
Bhowanipur Calcutta —25
Stockist — APPAH & CO.,
286 China Bazaar Road or Esplanade, Madras

సుభాషిత రత్నాకరము

ఇందు వెలకొలది సుభాషితములు, న్యాయములు, తెనుగు సామెతలు హితోపదేశములు సవివరణముగ కూర్చబడిన 200 పుటల గ్రంథము. మీ ఆర్డరును సరిగా వ్రాయుడు పోస్టేజితో రు 1-6-0. వలయువారు విద్వాన్ మునునూరి వెంకటశాస్త్రి. శ్రీ వెంకటేశ్వర ముద్రణభవనము, రాజమండ్రి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express Press 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 35
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
11-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ

మార్చి 5వ తేదీన ప్రారంభం కాగలదని ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—

న్యూఢిల్లీలో మార్చి 5 వ తేదీన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం కాగలదని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి నిన్న ఒక ప్రకటన చేశాడు.

ప్రకాశం మంత్రివర్గం మరి ఎన్నో రోజులు నిలవబోదా?

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని వర్గాలతో ప్రధాని రాజీయత్నం విఫలమైపోయిందట

విశ్వాసరాహిత్య ప్రకటనకు పార్టీసభ్యులలో నూరు మందికిపైగా సంసిద్ధత చూపుతున్నారట

భావి కర్తవ్యాన్ని తెలపమని కాంగ్రెస్ హైకమాండ్‌ను కోరనున్నారట

("ఆంధ్రప్రభ" రాజకీయ విలేఖరి)

మద్రాసు, ఫిబ్రవరి 10—

ప్రధాని ప్రకాశానికీ, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఆయనకు వ్యతిరేకంగా గల వర్గాలకు మధ్య విభేదాలు పరిష్కారం కాలేదు. సమాధానం కుదర్చడానికి జరిగిన ప్రయత్నాలు నిస్సందేహంగా విఫలమైనాయి. ఇక, బలాబలాలు చూచుకోవలసిన పరిస్థితి యేర్పడినట్లు కానవస్తున్నది.

నేటి సూచనల ప్రకారం, ప్రకాశంమంత్రివర్గం ప్రస్తుతం వున్నట్లుగా నిలవగల అవకాశం వున్నట్లు కానరాదు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని అధిక సంఖ్యాకులు రెండు సర్క్యులర్లపై సంతకాలు పెట్టారుంటివిలో ఒకటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఓమండూర్ రామస్వామి రెడ్డియార్‌ను ఎన్నుకోవాలని రెండవది మంత్రివర్గ పున ర్నిర్మాణం విషయంలో కాంగ్రెస్ హైకమాండు నిర్ణయానికి వదులం కావాలని.

ఈ రెండు సర్క్యులర్లుకూడా, సంతకాలతో సహా, త్వరలో కాంగ్రెస్ హైకమాండుకు పంపబడగలవనీ, భావికర్తవ్యంగురించి హైకమాండు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి సలహాయివ్వగలదనీ భావించబడుతున్నది.

సర్క్యులర్లపై సంతకాలు పెట్టిన సభ్యుల సంఖ్య 100 కి పైగా కలదట.

(మిగతా 1 వ కాలంలో)

అట్లీ-ఆంగ్‌శాన్ ఒడంబడిక

భగ్నం చెయ్యడానికి బర్మాలో సర్వపక్ష సమావేశం

రంగూన్, ఫిబ్రవరి 9—

బర్మా భవితవ్యం విషయమై జరిగిన అట్లీ-ఆంగ్‌శాన్ ఒడంబడికను భగ్నంచేసే నిమిత్తం పాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి ప్రతికూలంగా వున్న పార్టీల వారందరు కలిసి ఒక సమష్టి ప్రతిఘటన ప్రయత్నం సాగించాలని నేటిరాత్రి ఇక్కడ జరిగిన బర్మా రాజకీయ నాయకుల సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఈ సమావేశానికి ఒకప్పుడు బర్మా ప్రధానిగా పనిచేసిన డాక్టర్ బామా అధ్యక్షత వహించారు. అవలంబించవలసిన కార్యక్రమం నిర్ణయించే ఒక సంఘాన్ని ఎన్నుకున్న పిమ్మట ఫిబ్రవరి 16 వ తేదీ ఆదివారంనాడు ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభను జరపడానికి నిశ్చయించబడింది.

ఈ సమావేశం దొబామా పార్టీవారిచే ఏర్పాటు చెయ్యబడింది. దొబామా పార్టీ నాయకుడు థాకిన్ బా సేన్ కార్యవర్గంలో తన రవాణాశాఖ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నానని యీ సమావేశంలో ప్రకటించాడు. బహుశా ఇతడు తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు యీ రాత్రి అందజెయ్యవచ్చు.

పాసిస్టు వ్యతిరేక ప్రజామండలివారు, కమ్యూనిస్టుపార్టీవారు తప్ప ఈ సమావేశానికి బర్మాలోని అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు, ప్రఖ్యాత బర్మా రాజ్యాంగవేత్తలు హాజరయారు.

బర్మా మాజీప్రధాని యు సా ఇవాళే లండన్ నుంచి తిరిగివచ్చినప్పటికీ కొంచెం అస్వస్థతగా వుండడంవల్ల సమావేశానికి రాలేకపోయాడు. కాని తన పార్టీలోని యితర నాయకులను పంపించాడు. బర్మా రాజకీయ నాయకులేకాక అనేక మంది బౌద్ధమత గురువులు, కొందరు భారతీయ ప్రముఖులుకూడా యీ సమావేశానికి హాజరయారు.

డాక్టర్ బామా సమావేశంలో ఇలా ఉపన్యసించాడు:

"నాకు మళ్ళీ రాజకీయాలలో ప్రవేశించాలనే తలంపులేదు. కాని, ప్రస్తుత పరిస్థితులలో బయటికి వచ్చి యీ రెండవ "వైట్ పేపర్" అనర్థం నుంచి బర్మాను, బర్మా ప్రజలను ఉద్ధరించడానికి ప్రయత్నించక పోయినట్లయితే దేశద్రోహి నవుతాను.

"మనం శక్తివంచనలేకుండా యీ ఒడంబడికను భగ్నం చెయ్యవలసివున్నది. మనమొక నిర్మాణాత్మకమైన విప్లవోద్యమంద్వారా మన జాతీయలక్ష్యమైన సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాలి."

శత్రురాజ్యాలతో శాంతి సంధులు

ఇటలీ ఒడంబడికపై యూగోస్లావియా చేవ్రాలు పెట్టదా?

పారిస్, ఫిబ్రవరి 9—

ఇటలీ, రుమేనియా, హంగెరీ, బల్గేరియా, ఫిన్లాండ్‌ల శాంతి ఒడంబడికలపై రేపు సంతకాలు జరిగేసందర్భంలో ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం ఆంతిమసన్నాహాలు కొనసాగిస్తున్నది.

అయితే యూగోస్లావ్ ప్రతినిధి ఇటలీ ఒడంబడికపై చేవ్రాలు పెట్టేదీ లేనిదీ సూచనకావటంలేదనీ, యూగోస్లావ్ విదేశాంగమంత్రి బసచేసే హోటల్‌కు ఎన్నిసార్లు కబురుపెట్టినా అతని జాడగాని, మరే యూగోస్లావ్ ప్రతినిధి జాడగాని తెలియరాలేదని అంటున్నారు.

యూగోస్లావ్ విదేశాంగ మంత్రి ముష్యార్ సిమిష్ బెల్‌గ్రేడ్ నుంచి బుధవారంనాడు పారిస్‌కు బయలుదేరినపుడు వెలువడిన అధికార ప్రకటనలో "హంగెరీ, బల్గేరియా, రుమేనియాల శాంతి ఒడంబడికలపై సంతకాలు పెట్టడానికి విదేశాంగమంత్రి బయలుదేరాడని మాత్రమే ఉదహరించబడింది. కాని ఇటలీ శాంతి ఒడంబడిక విషయం ఏమీ పేర్కొనబడలేదు.

శాంతి ఒడంబడికలపై చేవ్రాళ్ళు 18 వ లూయీ రాజుకు చెందిన ఒకబల్లవద్దగ జరుగుతవని తెలుస్తున్నది. ఈ ఒడంబడికలపై సంతకాలు చెయ్యడానికి ఏమి మిత్రరాజ్యాల ప్రతినిధులు, అయిదు శత్రురాజ్యాల ప్రతినిధులు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలోని "క్లాక్‌రూం"లో వీరు సమావేశమై, దానికి ప్రక్కనే వున్న "శాంతిమందిరం"లో సంతకాలు చేస్తారు. ప్రతినిధులందరు నేటి రాత్రికి పారిస్ చేరుకోగలరని అనుకుంటున్నారు. శత్రురాజ్య ప్రతినిధులందరూ నేటి ఉదయానికే పారిస్ చేరుకొన్నారు.

కొత్త స్పానిష్ రిపబ్లికన్ ప్రభుత్వం

సోషలిస్టు నాయకుడు రోడాల్ఫ్ లోపిస్ ప్రధానిగా

పారిస్, ఫిబ్రవరి 9—

ప్రవాసంలోనే వుండవలసిన కొత్త స్పానిష్ రిపబ్లికన్ ప్రభుత్వం స్పానిష్ సోషలిస్టు వర్కర్స్ పార్టీ సెక్రెటరీ జనరల్ సినార్ రోడాల్ఫ్ లోపిస్ నాయకత్వాన ఏర్పాటుచెయ్యబడినదని నేటి రాత్రి కొత్త స్పానిష్ రిపబ్లికన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ప్రకటించాడు.

కొత్త రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపనకు రోడోల్ఫ్ లోపిస్ గత గురువారంనుంచి యత్నించాడట. ఇతడే ప్రధానిగాను, విదేశాంగమంత్రిగాను వ్యవహరిస్తాడని ఈ ప్రతినిధి అన్నాడు.

గిరాల్ ప్రభుత్వంపట్ల నానా పక్షాలవారిలో తీవ్రమైన అసంతృప్తి రేగడంవల్లనే గతవారాంతంలో అతడు రాజీనామా ఇచ్చాడనీ, రిపబ్లికన్ ప్రభుత్వాధ్యక్షుడు సీనార్ మార్టినెజ్ బారియో కోరికపై రోడోల్ఫ్ లోపిస్ అప్పుడు కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేశాడని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో లోపిస్ త్వరలోనే ఒక ప్రకటన చేస్తాడట.

"జర్మనీని ఒక్క రష్యాయే ఓడించేది"

ఆత్మకథలో స్టాలిన్ ఉద్ఘాటన

మాస్కో, ఫిబ్రవరి 9—

బ్రిటిష్, అమెరికన్ సైన్యాలు ఫ్రాన్సుపై దండయాత్ర జరప వలసిన అవసరం లేకుండానే రష్యా జర్మనీని నిర్జించగలిగివుండేదని జనరలిస్సిమో స్టాలిన్ ఆత్మకథలో ప్రకటించబడింది.

1944 లో జనరలిస్సిమో స్టాలిన్ సిద్ధంచేసిన యుద్ధవ్యూహంఫలితంగా రష్యా తన సైన్యాలతో మిత్రదేశాల తోడ్పాటు లేకుండానే జర్మనీని పరిపూర్ణంగా ఓడించి ప్రాన్సుకు శత్రువిముక్తి కలిగించగల పరిస్థితిలో వున్నదనీ, ఇది గ్రహించే ఆంగ్లేయులు యూరోప్‌లో రెండవరంగం ఏర్పాటు విషయంలో తొందరపడుతూవచ్చిన మిస్టర్ చర్చిల్ పశ్చిమ యూరోప్‌పై దండయాత్రకు సన్నాహాలు చేశారనీ ఈ గ్రంథం వెల్లడిస్తున్నది.

జనరలిస్సిమో స్టాలిన్ ఆత్మకథ ద్వితీయ భాగం ఈ వారంలోనే ప్రకటించబడిందట.

తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్ సభ్యులు రాజీనామా చెయ్యబోరట

"కాంగ్రెసువారికి మంత్రులుకావడానికి ఎంత అధికారం కలదో, తమకును అంతే కలదట"

లీగ్‌వలె కాంగ్రెస్‌కూడా అమాత్య ప్రణాళికను ఆమోదించనేలేదట

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—

తాత్కాలిక ప్రభుత్వంనుంచి ముస్లిం లీగ్ ప్రతినిధులను రాజీనామా చేయవలసిందని కోరవలసిందిగా వైస్రాయికి లోగడ తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు సభ్యులు వ్రాసిన లేఖకు సమాధానంగా తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లిం లీగ్ ప్రతినిధులు కూడా ఒక లేఖను వైస్రాయికి వ్రాశారని అతి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ లేఖలో మే 16 నాటి అమాత్య ప్రణాళికనేమి, డిశెంబరు ఆరవతేదీనాటి వ్యాఖ్యానాన్నేమి కాంగ్రెసు ఆమోదించనేలేదు కనుక, తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసుసభ్యు లుండడానికి అర్హత వున్నట్లయితే, తమకు కూడా ఆ అర్హతకలదని లీగ్ ప్రతినిధులు వివరించారట. ఈ లేఖను కూడా వైస్రాయి బ్రిటిష్ ప్రభుత్వానికి పంపినాడని తెలిసింది.

తాత్కాలిక ప్రభుత్వంలో వుండడానికి మే 16 నాటి అమాత్య ప్రణాళికను ఆమోదించడ మొక్కటియే అర్హత నివ్వగలిగినపక్షంలో, ఆ అర్హత తమకు మాత్రమే లేదని వైస్రాయికి వ్రాసిన లేఖలో ముస్లిం లీగ్ ప్రతినిధులు వివరించినారట.

ఆదిలో అమాత్య ప్రణాళికను ముస్లిం లీగ్ ఆమోదించిందని, భారతదేశంలోని మరొక పక్షమేదీ దానిని ఆమోదించక పోవడంచేతనే, ఆ పిదప తన ఆమోదాన్ని ముస్లిం లీగ్ ఉపసంహరించుకొన్నదనీ వీరు సూచించారట.

అమాత్య ప్రణాళికను ఎన్నడూ కాంగ్రెసు ఆమోదించనే లేదని, తుదకు జనవరి ఆరవతేదీ నాటి తీర్మానంలో కూడా కాంగ్రెస్ అమాత్య ప్రణాళికను ఆమోదించనేలేదని. కాగా ప్రస్తుత పరిస్థితులలో తాత్కాలిక ప్రభుత్వంలో వుండడానికి కాంగ్రెస్‌సభ్యుల కెట్టి అర్హతవున్నదో, తమకు అట్టి అర్హత కలదని, అందుచేత ముస్లిం లీగ్ ప్రతినిధులను రాజీనామా చేయవలసినదిగా కోరవలసిందని వైస్రాయికి కాంగ్రెస్ సభ్యులు లేఖ వ్రాయడం అక్రమమని కూడా ఈ లేఖలో లీగ్ ప్రతినిధులు వాదించారట.

ముస్లిం లీగ్ నిర్ణయించిన పిదప, ఈ విషయమై బ్రిటిష్ మంత్రివర్గం సమాలోచనలు జరుపుతున్నట్లు తమకు తెలుసునని, అమాత్య ప్రణాళికను పూర్తిగా రద్దుచేయడంకంటె, దానిని కొంతవరకు మార్చుచేయడం సంభవించవచ్చునని అంటున్నారు. (యు పి. ఎ.)

అమాత్య ప్రణాళికను మార్పు చేయడం సంభవమా?

వాషింగ్టన్, ఫిబ్రవరి 9—

భారత సమస్యపై శ్రద్ధగలిగివున్న ఇక్కడి అధికారవర్గాలు, రాజకీయ పరిశీలకులూ తాత్కాలిక ప్రభుత్వంనుంచి ముస్లిం లీగ్ ప్రతినిధులను బర్తరఫ్ చేయవలసిందిగా కోరుతున్న కాంగ్రెస్ కోరికను బ్రిటిష్ ప్రభుత్వం పాటించగలదని విశ్వసిస్తున్నారు.

భారత సమస్యా పరిష్కారానికి త్వరలోగాని కొంతకాలం పోయిన పిమ్మటగాని, బ్రిటిష్ ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను ప్రతిపాదించవచ్చునన్న వార్తపై (నిన్న "ఆంధ్రప్రభ" ప్రచురించింది) ఇక్కడి అధికారవర్గాలు వ్యాఖ్యానం చేసి, ప్రజాపరిషత్తును బహిష్కరించడానికే ...

భారత సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

పదిరోజులలోగా వెలువడబోదట

లండన్, ఫిబ్రవరి 9—

మే 16 వ తేదీ నాటి అమాత్య ప్రణాళికకు, డిసెంబరు ఆరవతేదీ నాటి తన వ్యాఖ్యానానికి కట్టుబడి బ్రిటిష్ ప్రభుత్వం వ్యవహరించగలదని అతి విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం భారతదేశ పరిస్థితి విషమించిందని చెప్పడానికి వీలులేదని, కాంగ్రెసు మరికొన్ని త్యాగాలను చేయవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదని ఇండియా లీగ్ వర్గాలు అంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో వైస్రాయి లార్డ్ వేవెల్ సర్వదా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాడని, పదిరోజులలోగా భారత సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటనచేయడం అసంభవమని అధికారవర్గాలు అంటున్నారు (యు పి. ఎ)

మౌలానా ఆజాద్ మద్రాసు రాక

మార్చినెలలో

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 9—

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దక్షిణభారత హిందీ ప్రచారసభ పట్టభద్రోత్సవ సందర్భంలో స్నాతకోపన్యాస మిచ్చుటకు అంగీకరించాడట. ఈ పట్టభద్రోత్సవం మార్చినెల మధ్యలో జరుగును.

ప్రజాపరిషత్తు ప్రతిపత్తిని, అధికారాన్ని ముస్లింలీగ్ శంకించడం దుస్సహమని హిందూమహాసభ కార్యవర్గ తీర్మానం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 9—

"ప్రస్తుతం వున్నరీతిగా ప్రజాపరిషత్తు సర్వాధికారంకలిగినసంస్థ; న్యాయ సమ్మతమైన సంస్థ. అఖండ హిందూస్థాన్ భావిరాజ్యాంగవిధానాన్ని తయారుచెయ్యడానికి దానికి అర్హతకలదు" అని నేడు ఆలిండియా హిందూమహాసభకార్యవర్గం తన అభిప్రాయాన్ని ప్రకటించింది.

హిందూమహాసభ కార్యవర్గం ఇంకా యీ విధంగా తీర్మానించింది: "దేశస్వాతంత్ర్యాన్ని సంప్రతింపులద్వారా, సమాధానం కుదుర్చుకొనడం ద్వారా సాధించాలనే తలంపును ముస్లిం లీగ్ వదులుకున్నదనడానికి కరాచీ తీర్మానం తార్కాణం. అది న్యాయబద్ధమైన మార్గాన్ని అనుసరించడంకంటె, ప్రత్యక్షప్రతిఘటన జరపాలనే కోరుతున్నదని కరాచీ తీర్మానం సూచిస్తున్నది."

నరేంద్రులు ప్రజాపరిషత్తులో చేరి, వారు దానిలో తమ సంస్థానప్రజలకు తగినంతగా ప్రాతినిధ్యం యివ్వాలనీ, సాధ్యమైనంత త్వరలో తమ సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పాలనీ హిందూమహాసభ కార్యవర్గం హెచ్చరిస్తున్నది "బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు అంతరాయంగా వుండని పారంపర్యపు హక్కులనేమి, వ్యక్తిగతమైన హక్కులనేమి నరేంద్రులు అట్టే పెట్టుకొనిన పిమ్మటనే బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పవచ్చు" అని ప్రకటించింది.

అఖండ హిందూస్థానంలో అన్నివర్గాలవారికి, సమాన ప్రతిపత్తినిస్తూ, ప్రజాస్వామిక సూత్రాలపై, న్యాయసమ్మతమైన రాజ్యాంగవిధానం ఏవిధంగా వుండవలెనో సూచిస్తూ ఒక ముసాయిదా తయారు చెయ్యడం నిమిత్తం వర్కింగ్‌కమిటీవారు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

హిందూమహాసభ వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానం పాఠం ఇది:

"భారతదేశంలోని సంస్థానాలు, రాష్ట్రాలు పరస్పర సహకారం నెరపుకోగలిగినట్లుగా చెయ్యడానికి చట్టరీత్యా కేంద్రప్రభుత్వం శక్తివంతమై సర్వాధికారం గలదిగా చెయ్యబడాలి. ఈవిధంగా జరిగేవరకు అఖండహిందూస్థానం ప్రపంచరాజ్యాలలో, ముఖ్యంగా ఆసియారాజ్యాలలో తన విధి నిర్వర్తించజాలదని మాఅభిప్రాయం. ఈ దృష్ట్యా, ప్రజాపరిషత్తు లక్ష్యాల తీర్మానంలోని రెండవ లక్ష్యం— అంటే, అవశిష్టాధికారాలతో రాష్ట్రాలకు స్వపరిపాలనాధికారాన్ని యివ్వడం— రాష్ట్రాలమధ్య పరస్పర విద్వేష విభేదాలను కలిగించకమానదనీ, తన్మూలంగా కేంద్రప్రభుత్వం శక్తిహీనమై, ఇండియన్ యూనియన్ను నామమాత్రావశిష్టంగా చెయ్యగలదని వర్కింగ్ కమిటీ భావిస్తున్నది.

"ప్రస్తుతం నిర్మితమైన ప్రజాపరిషత్తు న్యాయసమ్మతంగా సర్వాధికారాలు కలిగి, అఖండ హిందూస్థాన్ భావిరాజ్యాంగ విధానాన్ని రచించగల అర్హత గలదని మా అభిప్రాయం. ముస్లిం లీగ్ ఈ మధ్య కరాచీ తీర్మానంలో వ్యక్తపరచిన అభిప్రాయమేమి, అత్యంతదారుణమేమి వాస్తవమైనవి కావు. న్యాయసమ్మతమైనవి కావు. ప్రజాపరిషత్తును భగ్నపరచాలని మాత్రమే కాక, హిందూ ముస్లిం అంతర్యుద్ధం రాగలదనికూడా ముస్లింలీగ్ బెదిరిస్తున్నట్లుగా ఆ తీర్మానం సూచిస్తున్నదని మా అభిప్రాయం.

సంప్రతింపుల మార్గాన్ని లీగ్ విడనాడింది

"సంప్రతింపులద్వారా, ఏమా దానపథం ద్వారా దేశస్వాతంత్ర్యాని సాధించాలనే తలంపును ముస్లిం లీగ్ విడనాడినదని కరాచీ తీర్మానం సూచిస్తున్నట్లు హిందూమహాసభ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది. రాజకీయ సంభాషణలద్వారా కాక, ప్రత్యక్షప్రతిఘటనద్వారా అది తన రాజకీయ లక్ష్యాలను సాధించవలచినట్లుకూడా ఈ తీర్మానం సూచిస్తున్నది. లీగ్ తనరాజకీయ లక్ష్యాలను సాధించడానికి ప్రకటించిన మార్గాలలో ఇక మిగిలినది ప్రత్యక్ష ప్రతిఘటన మాత్రమే.

"ఏమైనా, దేశం రక్తపాత మయేరీతిగా అంతర్యుద్ధంతప్పదని లీగ్ ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం విధిగా జరగగలదని అఖండ హిందూస్థాన్ ప్రజలను ఈ కమిటీవారు హెచ్చరిస్తున్నారు. అందుచేత, భారత శాంతిభద్రతలను భగ్నపరచగల ఈ నూతన ఉపద్రవాన్ని ఎదుర్కోడానికి అన్నివర్గాల ప్రజలు సంసిద్ధులైవుండాలనీ, గత కొలదినెలలలో వివిధ ప్రాంతాలలో జరిగినట్టి దారుణకృత్యాలు జరుగకుండా ప్రతిఘటించాలనీ ఈ కమిటీవారు హెచ్చరిస్తున్నారు.

"కాంగ్రెస్ ప్రతినిధులు, ఇతర ప్రతినిధులు ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని సాగిస్తున్నారు గనుక, ముస్లిం లీగ్ దానిలో చేరుతుందో లేదో అనే యోచనలేకుండా ఆకార్యక్రమాన్ని పూర్తి కావించాలి. బ్రిటిష్‌ప్రభుత్వం అమాత్యప్రణాళికను ఉపసంహరించినప్పటికీ కూడా ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని పూర్తికావించాలి.

"అఖండహిందూస్థాన్ రాజ్యాంగవిధానానికి సంబంధించినంతవరకు హిందూమహాసభ తన విధానాన్ని పునరుద్ఘాటిస్తున్నది. భారతదేశాన్ని విభజించరాదనీ, బలియమైన ఇండియన్ యూనియన్ ఏర్పడాలనీ, అటువంటి యూనియన్ రాజ్యాంగవిధానాన్ని, యూనిట్ల రాజ్యాంగవిధానాన్ని ప్రజాపరిషత్తు తయారుచెయ్యాలనీ, ఒక మతపిపాసికి ఒక వోటువొచ్చున పద్ధతులను వోటింగుహక్కు లివ్వాలనీ, సంయుక్త నియోజకవర్గా లుండాలనీ హిందూమహాసభ కోరుతున్నది.

"ప్రజాపరిషత్తు సర్వస్వతంత్రమైనదిగా పరిగణించబడినప్పుడు, అది అఖండ హిందూస్థాన్ రాజ్యాంగవిధానాన్ని పైన తెల్పినట్లు పూర్తిగా జాతీయసూత్రాలతో రచించవచ్చునుగాని, అమాత్య ప్రతిపాదనలను పురస్కరించుకొనే తయారు చెయ్యనవసరంలేదు.

నరేంద్రులకు హెచ్చరిక

"నరేంద్రులకు సర్వాధికారం కలవననానికి మూలాధార మేది అనే వివాదంలోకి దిగకుండా, నరేంద్రులు తమ ప్రయోజనంకోసమేమి, తమ సంస్థాన ప్రజల ప్రయోజనంకోసమేమి, తమ ప్రజలకు తగినంత ప్రాతినిధ్య మిస్తూ ప్రజాపరిషత్తులో చేరవలసిందని హిందూమహాసభ వర్కింగ్‌కమిటీవారు సలహాయిస్తున్నారు. నరేంద్రులు బాధ్యతాయుత ప్రభుత్వాల స్థాపనకు అసంబద్ధంగావుండని హక్కులను అట్టేపెట్టుకొనిన పిమ్మట, వాటిని నెలకొల్పవలసిందని కోరుతున్నది.

ప్రస్తుతం అఖండ హిందూస్థాన్ రాజ్యాంగ విధానంగూర్చి విభిన్నాభిప్రాయాలు యేర్పడివున్నందున, అన్నివర్గాలకు న్యాయంజరుపుతూ, ప్రజాస్వామిక సూత్రబద్ధమైన రాజ్యాంగ విధానం ఏ విధంగా వుండాలో ప్రజలకు తెల్పడం అవసరం. అందుచేత, అటువంటి సూచనలను చెయ్యడానికై హిందూ మహాసభవారు ఈ క్రింది వ్యక్తులతో ఒక సంఘాన్ని యేర్పాటు చేస్తున్నారు:

ఎన్. సి. చటర్జీ (అధ్యక్షుడు); డాక్టర్ బి. ఎస్. మూంజే; పండిత్‌..., డాక్టర్ జి. వి. దేశ్‌పాండే; బి. జి. ఖపర్డే; గోపీనాథ్ కుంజ్రూ.

"ఈ సంఘంవారు ఇతరులను కోఆప్ట్ చేసుకోడానికి అధికారమివ్వబడింది. ఈ సంఘం తన నివేదికను వర్కింగ్ కమిటీకి ఏప్రిల్ 30 వ తేదీనగాని, ఈ లోగాగాని అందజెయ్యాలి.

"హిందూ-ముస్లిం కొట్లాటలు జరిగిన ప్రదేశాలలో పర్యటన చేసి, ఒక నివేదికను తయారు చెయ్యడానికై మరొక సంఘం నియమించబడింది.

ఈ సంఘం సభ్యులు బి. ఎస్. మూంజే (అధ్యక్షుడు); మహంత్ దిగ్విజయనాథ్; వి. జి. ఖపర్డే; జి. సత్యన్ కుమార్, గంగానాథ్ సింగ్; పండిట్ ముకుందమాళవ్యా (కన్వీనర్)"

హిందూమహాసభ వర్కింగ్ కమిటీ తిరిగి రేపు సమావేశం కాగలదు.

సంస్థానాలలోని పరిస్థితులు

నివేదికలు పంపమని సంస్థాన ప్రజాసంస్థలకు వినతి

అలహాబాదు, ఫిబ్రవరి 9—

సంస్థానాలలో ప్రజా ఉద్యమాలను గురించిన వివరాలను దపాలవారీగా అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయానికి నివేదికలుపంపంలో పంపవలసిందిగా సంస్థాన ప్రజామండలులకు వినతి చేస్తూ, కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి మిస్టర్ సిద్ధికీ అలీ ఒక ప్రకటనచేశారు.

ఇందులో హరిపుర కాంగ్రెసు మహాసభ (1937)లో సంస్థాన ప్రజా ఉద్యమాలను ప్రజామండలులకు వదలివేస్తూ, సంస్థానాలలో నిర్మాణకార్యక్రమాన్ని మాత్రమే సాగించడానికి కాంగ్రెసు నిర్ణయించినప్పటినుంచి, ప్రజామండలి నినదిన ప్రవర్ధమానమై, ఇప్పటికి శక్తివంతమైన సంస్థగా విలసిల్లిందని, సంస్థాన ఉద్యమాలపట్ల కాంగ్రెసు శ్రద్ధ ఏమాత్రం తగ్గిపోలేదని, వీటినిగురించి సలహాలివ్వగల అధికారం అఖిలభారత ప్రజామండలికే వున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులమూలకంగా, ఈ క్రింది వివరాలను దపాలవారిగా నివేదికలుపంపంలో కాంగ్రెసు కార్యాలయానికి ఆయా సంస్థాన ప్రజామండలులు పంపాలని నిశ్చయీకరింపబడింది.

(1) ప్రజామండలి ఉద్యమం (2) సంస్థానంలో పౌరస్వత్వాలు (3) సాంఘిక ఉద్యమాలు (4) సంస్థానప్రభుత్వం (5) సంస్థానప్రభుత్వం తలపెట్టిన రాజ్యాంగ సంస్కరణల ప్రణాళికలు, వానిపై ప్రజాభిప్రాయాలు (6) రైతులను, తదితర వర్గాలను ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలు (7) మైనారిటీ సమస్యలు.

(4 వ కాలం తరువాయి)

డాక్టర్ టి ఎస్ ఎస్. రాజన్‌కు, ఆయన పార్టీలోని మరొకరికి కొన్ని షరతులపై ప్రకాశం గారు మంత్రిపదవులియ్యాలనీ, తద్విపరీతంగా తాత్కాలికంగా సహకారమివ్వాలనీ అనుకున్నారు కాని, ప్రకాశంగారికి ఆ షరతులు అంగీకారయోగ్యం కాలేదు. అందుచేత, కొన్నిరోజుల పూర్వం ఆనుకున్న ఈ యేర్పాటు ఫలించలేదు.

పై సర్క్యులర్లపై సంతకాలుపెట్టిన సభ్యులు ప్రకాశాన్ని ప్రతిఘటిస్తున్న కామరాజ నాడార్, గోపాలరెడ్డి, డాక్టర్ రాజన్ వర్గాలకు చెందినవారు.

డాక్టర్ రాజన్‌వర్గానికి చెందినవారిలో ముఖ్యులు మొదట సంతకాలు పెట్టడానికి సంశయించినట్లు, ఆనిపిదప ప్రోత్సాహం చెయ్యబడిన కారణంగా సంతకాలు పెట్టినట్లు తెలియవస్తున్నది.

హైఫాకు రైళ్ళు

మంగళవారంనుంచి నిలుపుదల

జెరూసలెం, ఫిబ్రవరి 9—

జెరూసలెంనుంచి లిడ్డామీదుగా హైఫాకు పోయే ప్రయాణీకుల రైళ్ళన్నీ వచ్చే మంగళవారంనుంచి నిలిపివేయబడుతవనీ, రైళ్ళకు ఎట్టి ప్రమాదాలు సంభవించకుండ కాపాడడంకోసమే ఈ నిర్ణయం జరిగిందని నేటి రాత్రి ప్రకటించబడింది.

650 మంది యూదుస్త్రీలు, పురుషులు, బాలబాలికలతో "నెనేవ్" అనే ఒక నౌక నేటిరాత్రి హైఫా చేరుకోగానే, 100 మంది బ్రిటిష్ సైనికులు ఓడలో ప్రవేశించారనీ, యూదుశరణార్థులు సైనికులను ప్రతిఘటించలేదనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ సైనికులు వీరిని "ఎంపైర్ హేవుడ్" అనే నౌకలోకి చేర్చుతున్నారట.

పాలస్తీనా భావి

బ్రిటన్ సూచనలపై యూదు, అరబ్‌వర్గాల యోచన

లండన్, ఫిబ్రవరి 9—

పాలస్తీనా సమస్యపై బ్రిటన్ చేసిన కొత్త ప్రతిపాదనలపై అరబ్, యూదీయ ప్రతినిధి వర్గాలు రెండూ కూడా ఇంకా యోచన సాగిస్తూనే వున్నందున, రేపు ఈ సందర్భంలో సంభాషణలేమీ జరగబోవని ఒక బ్రిటిష్ వలస శాఖా మంత్రివర్గ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

యూదు ఏజన్సీ రేపు మధ్యాహ్నం జరుపుతుందనుకొన్న పత్రికా ప్రతినిధుల సమావేశం వాయిదా వేయబడింది.

అయిదు సంవత్సరాలపాటు అరబ్, యూదు ప్రాంతాలకు అర్థస్వపరిపాలనాధికారాన్ని ఇచ్చే ఈ ప్రణాళిక కాలపరిమితి అయిదు సంవత్సరాల అనంతరం పరిస్థితిని తిరిగి సమీక్షించవలసినది, పాలస్తీనా విభజనావశ్యకత లేదనీ, బ్రిటన్ తన కొత్త ప్రతిపాదనలలో తెలియజేసిందట.

దక్షిణాఫ్రికాలో భారతీయులు

నేషనలిస్టు పార్టీచే ప్రతికూల నిర్ణయం

పీటర్స్‌బర్గ్, ఫిబ్రవరి 9—

ఇక్కడి నేషనల్ పార్టీవారు నేడు పురమందిరంలో ఒక సమావేశం జరిపి, ఏడు తీర్మానాలను ఆమోదించారనీ, దక్షిణాఫ్రికాలో భారతీయ వర్తకులను బహిష్కరించి, భారతీయులకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనను బలపరచాలని వీరు ఆమోదించిన తీర్మానాలలో కలదనీ తెలియవస్తున్నది.

ఒర్రితల ఉచిత ప్రదర్శనం కానవచ్చు

శకుంతల విలాస్‌లో

(13, రంగాచార్లు రోడ్, పేపేరు)

11-2-47 సా॥ 6 గం॥కు మంగళవారం

ఆంధ్ర ప్రజా నాట్యమండలి,

నాజరుదళంచే

పల్నాటియుద్ధం.

బుర్రకథ

"కోగంటి" చే జానపదాలు

ఎల్లరూ రా ప్రార్థన.



ప్రకటన

కృష్ణాజిల్లా గుడివాడతాలూకా అంగలూరు గ్రామ కాపురస్తుడు నా భర్తగారయిన శింగవరపు వీరభద్రయ్యగారు షుమారు 8 సంవత్సరముల నుంచి ఇతరుల దుస్సంపాలులలోనై సహవాస దోషములవల్ల దుదవృత్తులలోకి దిగి ఇంటివట్టున వుండి నాతో సరిగా కాపురం చేయకుండా నాయొక్క జీవనోపాధి కూడా చూడకుండా మాకు వచ్చే ఆయవేజలు యావత్తు ఆయనగానే అర్పు పెట్టుకుంటూ నన్ను అనేకవిధముల కష్టపెట్టుచూ ఇన్నప్పుడు స్త్రీలకు పోరసత్వపుహక్కు విల్లు వస్తుం దనే ఉద్దేశ్యంతో నా విరోధుల సలహాలతో నాకు యేమీ దక్కకుండా చేయవలెనని, నాకు తెలియకుండా ఆకస్మికయంగా ఒకడత్తత యేర్పాటుచేయ దున్నట్లున్నూ, మా కుటుంబాస్తుల అనవసరంగా విక్రయములు మొదలగు అన్యాక్రాంతములుచేయ దలచేనే తలంపులో వున్నట్లున్నూ నాకు తెలియ వచ్చినది. అట్టివి యేమిచేసినామ చేయించుకున్నను నా హక్కులకు ఎన్నడూ భంగము కలుగనేరదనిన్నీ, అన్యాక్రాంతములు పొందిన పొందలోవు వారలు నష్టపెడుదురనిన్నీ ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

శింగవరపు చంద్రమతమ్మ వ్రాలు
అంగలూరు, గుడివాడతాలూకా, కృష్ణాజిల్లా
తా: 8-2-1947

ప్రకటన

1947—48 సంవత్సరమునకు బళ్ళారి డిస్ట్రిక్టుబోర్డుయొక్క నదీగటులు, మార్కెట్టులు, కమేలా, బండిమేటు 22-2-47 నుంచి ప్రారంభించ వేరువేరే తారీకులయందు బహిరంగముగా యాలం వేయబడును. వివరములకుగాను బళ్ళారి డిస్ట్రిక్టుబోర్డు స్పెషల్ ఆఫీసరుగారికి వ్రాసుకొన వచ్చును.

డిస్ట్రిక్టుబోర్డు ఆఫీసు, బళ్ళారి, తేది 7-2-47. } స్పెషల్ ఆఫీసరు.

ఆర్డినెన్సుస్థానే కొత్తబిల్లు

తయారుచేయుటకు ఉపసంఘ నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 10—

శాంతిరక్షణ ఆర్డినెన్సుకు బదులుగా మద్రాసు శాసనసభలో ప్రభుత్వంవారు ప్రవేశపెట్టదలచిన బిల్లును తయారుచేయుటకుగాను ప్రభుత్వంవారొక ప్రత్యేక సంఘాన్ని నియమించుటకు నిశ్చయించారట.

ప్రధాని ప్రకాశంగారు, మంత్రులు శ్రీ కె. భాష్యం, మిస్టర్ డేనియల్ థామస్ ఈ సంఘ సభ్యులుగా వుంటారు.

ఈ నెల నాలుగవతేదీని జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో, శాంతిరక్షణ ఆర్డినెన్సుకు బదులు త్వరలోనే ఒక బిల్లు తేబడునని, సభ్యులు సూచించిన ఆర్డినెన్సులోని లోపాలను ఈ బిల్లులో సరిదిద్దుటకు ప్రయత్నిస్తారని ప్రధాని ప్రకాశంగారు తెలిపినవిషయం మా పాఠకులకు విదితమే.

ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర సంఘ కార్యవర్గ సభ

మద్రాసు, ఫిబ్రవరి 8—

ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర సంఘ ప్రధానకార్యదర్శి శాస్త్రి జియ్యరు దాసుగారు ఇలా వ్రాస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర సంఘ కార్యవర్గ సభ ఫిబ్రవరి 16 వ తేది సాయంత్రం 3 గంటలకు బెజవాడలో ఆంధ్రరత్న భవనంలో జరుగుతుంది.

సంఘమును అఖిలభారత హరిజన లీగుకు అనుబంధము చేయుట, అఖిలభారత హరిజన లీగుకు ప్రతినిధుల నెన్నుకొనుట, సంఘ మహాసభ ఉత్తర వ్యయ ప్రణాళిక, మద్రాసు ప్రభుత్వంవారు కేటాయించిన కోటి రూపాయలకు పథకాలు వంటివి మొదలైన ముఖ్యాంశముల గూర్చి చర్చింపబడును.

అఖిలభారత హరిజనలీగ్ సమావేశం ఢిల్లీలో ఫిబ్రవరి 22 వ తేదీ జరుగుతుంది. ఆ సమావేశానికి పోయే ప్రతినిధులు 19 వ తేదీన బెజవాడలో గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్సు ఎక్కవలసి వుంటుంది వెళ్లదలచిన ప్రతినిధులు, బెజవాడలోని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయమునందు ప్రధాన కార్యదర్శిగారిపేర 12 వ తేదీ లోగా చేరునట్లు అంగీకారమును తెలుపుకొనవలెను.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 11, మంగళవారం

అనాగరిక వ్యవస్థ

"అన్నమో రామచంద్రా!"—ఈ ఆర్తనాదమే నేడు సర్వత్రా వినవస్తున్నది.

విస్తృతక్షామం ఏ దేశంలోను లేకపోవచ్చు. కాని, ముప్పొద్దుల కడుపునిండుగా తిండి దొరకనివారు కోటానుకోట్లు.

కాగా, ఆకలిమంటలకు తాళలేక, ఏ నుయ్యో, గొయ్యో చూచుకుంటున్నవారు అన్ని దేశాలలోను ఎందరో కొందరు ఈ నాటికీ కానవస్తూనేవున్నారు.

మొన్ననే అనంతపూరు సమీపంలో ఇట్టి హృదయవిదారక సంఘటన జరిగింది.

మొగుడు మంచం పట్టగా, అతడు తెచ్చేకూలి డబ్బులుకూడా లేకపోయినందున, గుక్కెడు గంజి కాసి పిల్లలకు పోయడానికైనా ఒక దారి లేకపోగా, ఆకలికి మలమల మాడిపోతున్న తన ముగ్గురు బిడ్డల బాధ మరి చూడలేక వారిని ఒక తల్లి నూతిలో పారవేసింది. తాను కూడా ప్రాణం తీసుకోవాలని ఆమె కూడా నూతిలో ఉరికింది గాని, పాపం ఆమెను చివరికి మృత్యుదేవతకూడా చిన్నచూపే చూచింది.

ఒక్క ఇండియాలోనే కాదు; నేడు జపానులో, జర్మనీలో, చైనాలో, మరికొన్ని ఇతరదేశాలలో కూడా ఇంతటి ఘోరసంఘటనలే జరుగుతున్నాయి.

అసలు కూడే దొరకడంలేదనో, దొరికినా కడుపునిండుగా దొరకడం లేదనో ప్రపంచ ప్రజ దురపిల్లుతుండగా, ధరలు పడిపోవచ్చునేమోననే భయంతో యునైటెడ్ స్టేట్సులో పదిలక్షల బంగాళాదుంపలను పెంటపోగుపై పారబొయ్యడానికి తీర్మానించుకున్నారని వార్త వస్తున్నది!

ఈ వార్త విన్నప్పుడు "ఇది నాగరిక యుగమేనా?" "మనం నాగరిక మానవులమేనా?" అని సందేహం కలగక మానదు.

కాని, ఇది నాగరిక యుగమే; మనం నాగరిక మానవులమే.

ఒక్కొక్క సంవత్సరం గడిచినకొద్దీ మన విజ్ఞానం వృద్ధి చెందుతున్నది; దృక్పథం విశాలమౌతున్నది; మన సంస్కృతి విశిష్టమౌతున్నది.

గత శతాబ్దంనాటి మన తాత, ముత్తాతలకంటె మనం అన్నివిధాల శ్రేష్ఠ మానవులమే. కాని, మానవ సంస్కృతితోపాటు మానవుని ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడమే లేదు.

కొన్ని వేల—కాదు. లక్షల—సంవత్సరాలనాడు, ఏ చెట్టు కొమ్మమీదనో, ఏ కొండగుహలోనో ఆటవిక స్థితిలో మానవుడు నివసిస్తున్నప్పటివలెనే నేడు కూడా మన ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదిక—స్వలాభమే.

ప్రకృతి రహస్యాలను మానవుడు తెలుసుకొనడంవల్లనేమి, ప్రకృతి శక్తులను మానవుడు వినియోగించుకొనగలుగుతున్నందువల్లనేమి, సకలసంపదలతో తులతూగడానికి నేడు మానవునికి ప్రతిబంధకం—ఒక్క అతని స్వార్థంతప్ప—వేరే ఏదీ లేదు.

ఈ స్వార్థం కారణంగానే పంటలను పండించడమైనా, ఫ్యాక్టరీలను నడిపించడమైనా, మానవజాతి ఉపయోగం నిమిత్తంకాక, లాభార్జన నిమిత్తమే కొనసాగుతున్నది.

"లాభార్జనకై ఉత్పత్తి" మన ఆర్థికవ్యవస్థకు ప్రాతిపదిక కావడమే ప్రపంచంలోని అన్ని అనర్థాలకు ప్రధాన కారణం.

ఒక వైపున "అన్నమో రామచంద్రా!" అని కోటానుకోట్లు అలమటిస్తుండగా నోటిదగ్గరకూడును పెంటపోగుపై పారబొయ్యనిదే నిలవలేని ఈ వికృత—ఈ విపరీత—ఈ అనాగరిక—ఆర్థిక వ్యవస్థకు స్వస్తి చెప్పగలిగితేనే, మానవునికి శాంతిసౌఖ్యాలైనా, క్షేమాభివృద్ధులైనా.

శరణార్థులకు గాంధీజీ హితవు

ఆహారం సంపాదించుకోడానికి ప్రతివారూ కాయకష్టపడాలి

ప్రసాద్‌పూర్ (నవఖాలీ), ఫిబ్రవరి 8—

నేడు గాంధీజీ ప్రార్థనానంతరం ఉపన్యసిస్తూ, శరణార్థులకు సహాయంగురించి ప్రసక్తి తెచ్చారు. గాంధీజీని ఒకరు అడిగిన ప్రశ్నబట్టి ఈ ప్రసక్తి వచ్చింది. ఆ ప్రశ్న యిది:

"దానాలు యివ్వడమంటే, మీకు ఎన్నడూ యిష్టంలేదు. ప్రతి మనిషి తనకు కావలసిన అన్నపానాదులకోసం కాయకష్టపడాలనే మూత్రాన్ని మీరు బోధిస్తున్నారు. అయితే, గత కలహంలో సమస్తమూ కోల్పోయిన గుమాస్తాలు మున్నగువారికి మీరేమి సలహాయిస్తారు? తాము అలవాటుపడిన వుద్యోగాలను అన్వేషించుకొంటూ, అవి ఎక్కడ లభిస్తే, వారక్కడకు వెళ్ళాలనా? లేక, కాయకష్టపడడానికై తాము అలవాటుపడిన జీవితాన్ని మార్చుకోవాలనా? అటువంటప్పుడు, వారికి వుండవలసిన ప్రత్యేక శక్తిసామర్థ్యాలేవి?"

గాంధీజీ యీ క్రిందివిధంగా సమాధానమిచ్చారు:

"ధానధర్మాలంటే చాలా సంవత్సరాలనుంచి నాకు యిష్టంలేదు. తనకు కావలసిన ఆహారాన్ని సంపాదించుకోడానికై ప్రతివారు కాయకష్టపడాలంకూడా ప్రచారంచేస్తున్నాను. ఇది మీకు తెలిసినదే.

"ఈ సందర్భంగా జిల్లా మేజిస్ట్రేటు, అదివరలో జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు ఆఫీసరు కలిసి నాదగ్గరకు వచ్చిన ఒక సమాచారాన్ని మీకు తెల్పవలసి వుంది.

"చెరువులను శుభ్రపరచడం, రోడ్లను బాగుచెయ్యడం, గ్రామపునర్నిర్మాణాలు, పొలాలను దదునుచెయ్యడం మున్నగు పనులను గురించి వారు అప్పుడే నిర్ణయించారు.

"ఈ పనులలో ఏదో ఒకదానిని చెయ్యగలవారు రేషనులు పొందడానికి పూర్తిగా అర్హులు. వారి వుద్దేశం నాకు బాగా నచ్చిందని వారితో చెప్పాను.

"కాని, కేవలం అనర్హులవాదని గదా అని శరణార్థులకు అకస్మాత్తుగా రేషనులు నిలపవలసిందని చెప్పను. ప్రజలు చెయ్యగల కొన్ని పనులను వారికి చూపాలి. వాటిలో ఏదోఒకటి చెయ్యడానికి నిశ్చయించుకో వలసిందని ఒకనెలరోజులు గడువు యివ్వాలి. కాయకష్టం పడగల దారుఢ్యం కలిగి వారు ఏదీ చెయ్యమనిచెప్పి, పోనీ వారైనా ఏదో ఒక పని చెయ్యగలమని సూచించకపోతే, గడువు అనంతరం అధికారులు రేషనులు యివ్వమని చెప్పగలరు."

ఈ పనులు చెయ్యడానికి ప్రభుత్వంతో శరణార్థులు, వారి మిత్రులు సంపూర్ణంగా సహకరించాలని గాంధీజీ సలహాయిచ్చారు. ఏదో విధంగా కష్టపడకుండా రేషనులు పొందాలని ఆశించడం ఎవరికైనా సరే తప్పు అని అన్నారు.

విజయనగర్‌లో గాంధీజీ

నందిగ్రామ్ (నవఖాలీ), ఫిబ్రవరి 8—

గాంధీజీ నేడుపుదయం 8 గంటలకు నందిగ్రామ్‌నుంచి విజయనగర్ వెళ్లారు. అక్కడ జోగేశ్ మజుందార్‌కు అతిథిగావుంటున్నారు. ఫిబ్రవరి 11 వ తేదీన హేంచార్‌కి వెళ్లగలరు.

రష్యా, రుమేనియాల ఒడంబడిక

యుద్ధపరిహారం చెల్లింపు సందర్భంలో

లండన్, ఫిబ్రవరి 10—

రుమేనియా, రష్యాకు యుద్ధ పరిహారాలు చెల్లించడం సందర్భంలో ఇదివరకు ఏర్పాటు చేసుకొన్న కాలపరిమితిని ఆరు సంవత్సరాలనుంచి, ఎనిమిది సంవత్సరాలకు హెచ్చించునట్లు ఒక ఒడంబడికపై రష్యా, రుమేనియాలు బుకారెస్ట్‌లో సంతకాలు చేసినవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

11 వ తేదీ ఉదయం

మద్రాసు, ఫిబ్రవరి 10—

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం పదకొండవతేదీ, మంగళవారం ఉదయం 8-30 గంటలకు జరుగునని పార్టీ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ప్రపంచమంతటిలో ఎక్కువ వరిపంట

అమెరికా వ్యవసాయశాఖవారి జోస్యం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 8—

1946-47 సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి ప్రపంచమంతట హెచ్చగలదనీ, ముఖ్యంగా బియ్యం ఉత్పత్తికీ, ఉపయోగాలు ఎక్కువ అవసరమైన దూరప్రాచ్య దేశాలలో ఈ ఉత్పత్తి యుద్ధాత్పూర్వపు ప్రమాణాన్ని అందుకోగలదనీ అమెరికన్ వ్యవసాయశాఖ నేడు జోస్యం ప్రకటించింది.

"చైనా, ఇండియా, జపాన్‌లలో వరిపంటలు ఏర్పడతగు హెచ్చుదల కారణంగా ఈ దేశాలలో, ఆహార పరిస్థితి చిక్కుబడవచ్చునైనకూడా వ్యవసాయశాఖ తన నివేదికలు సూచించింది.

ప్రపంచం మొత్తంమీద 770 కోట్ల మూటలు వరిధాన్యం పండగలదని, గత సంవత్సరం పంటకంటె నూరింట 11 వంతులు ఇది హెచ్చు అనీ ఇండియాలో గత సంవత్సరం 19,80,00,000 బుషెల్సు పండగా, ఈ ఏడు 30 కోట్ల బుషెల్సు వంకూ వుండవచ్చుననీ ఈ నివేదిక తెలుపుతున్నది.

యుద్ధానికి ముందు ప్రధానంగా బియ్యం ఎగుమతి చేసే మూడు ప్రాచ్యదేశాలలోను ఒకటైన బర్మాకు ఈ ఏటివంటలో 200 కోట్ల పౌనుల బియ్యం మాత్రమే ఇతర దేశాలకు ఎగుమతి చేయగల అవకాశం వుంటుందనికూడా ఈ నివేదిక సూచిస్తున్నది.

బర్మా కోరికలు గౌరవించబడలేదు

కరాచీలో యుసా ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 8—

రాయబారవర్గసభ్యుడుగ లండన్ వెళ్లివచ్చిన బర్మా మాజీ ప్రధాని యు సా, బర్మా భవిష్యం విషయమై బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన ప్రకటనకు తన అసమ్మతి తెలియచెయ్యడానికి గల హేతువులను వివరిస్తూ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు. బర్మా ప్రతినిధులచే ప్రతిపాదించబడ్డ ప్రధానమైన ఎనిమిది కోరికలలోను బ్రిటిష్ ప్రభుత్వం విజానికి ఒక్కదానికి ఆమోదించలేదని అతడు తెలియజేశారు.

అతని ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"తనను బర్మా ప్రభుత్వ ప్రధానమంత్రిగా గుర్తించవలసిందని ఆంగ్‌సాన్ కోరిన చిన్నకోరికనుకూడా బ్రిటిష్‌వారు మన్నించలేదు.

"బర్మా ప్రజాపరిషత్తుకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించిన మాట నిజమే. అయితే, ఈ ప్రజాపరిషత్తు సంపూర్ణాధికారాలు లేవని కూడా వారు స్పష్టంచేశారు. అంటే, ప్రజాపరిషత్తు బర్మాకు ఒక రాజ్యాంగ విధానం గాని, నిర్ణయాలుగాని బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదాన్ని పొందితేతప్ప అమలులోకి రావాలని విశదంచేశారు.

"ప్రస్తుతం అట్లీ-ఆంగ్‌సాన్ ఒడంబడిక ప్రకారం బర్మాలో కొత్తరాజ్యాంగం అమలులోకి వచ్చేవరకు ఎన్నికలద్వారా ఏర్పడబడే శాసనసభయుగాని, ఆ శాసనసభలకు బాధ్యతవహించే ప్రజాపభుత్వంగాని ఏర్పడడానికి వీలులేదు. నిర్ణయింపబడ్డ ప్రకారం ప్రజాపరిషత్తుకు 1947 ఏప్రిల్‌లో జరుపదలచిన ఎన్నికలు జరిగేమాట వుంటే ఈ స్వల్పకాలంలో దేశం నామినేట్ చేయబడిన కారవర్గంచేత పరిపాలించబడడానికి నాకేమీ అభ్యంతరంలేదు. కాని, బర్మా బ్రిటిష్ గవర్నర్‌చేత నామినేట్ చేయబడిన కార్యవర్గంద్వారా, నామినేట్ చేయబడి శాసనాధికారాలు లేని లెజిస్లేటివ్ కౌన్సిల్ సహాయంతో ఇంతవరకు అని నిర్దిష్టం కాకుండా ప్రజాపరిషత్తుకు ఎన్నికలు జరిగిన తరవాతకూడా పరిపాలింపబడుతుందని ఒడంబడికలో ఉదాహరింపబడింది. దీనికి నేనెంతమాత్రం అంగీకరించజాలను ఇంతకాలంవరకు అనిసినుపు లేకుండా బర్మా నిరంకుశాధికారానికి లోబడి వుండాలని దీనికి తాత్పర్యం.

"లండన్ సంభాషణలు ముగింపబడేముందు బర్మా గవర్నర్ కార్యవర్గానికి తాత్కాలిక ప్రభుత్వ హోదా కలుగజేయవలసిందని బర్మా ప్రతినిధులు కోరిన కోరికను బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా నిరాకరించింది."

బ్రిటన్‌లో విద్యుచ్ఛక్తి తగ్గింపు

ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానానికి కన్సర్వేటివుల యత్నం?

లండన్, ఫిబ్రవరి 9—

బ్రిటన్‌లో నేటి అర్ధరాత్రినుంచి అమలుజరగగల ప్రభుత్వపు విద్యుచ్ఛక్తి తగ్గింపు ఉత్తరువుపై కన్సర్వేటివ్‌నాయకులు తీవ్ర విమర్శకు సన్నద్ధమౌతున్నారు. వారాంతాన పీరు సమావేశం జరిపారని, రేపు పూర్తిగా ఈ విషయమై చర్చ జరపడంకోసం ప్రభుత్వం ఈ సందర్భంలో ఒక ప్రకటనచేసేటట్లు వీరు ఒత్తిడి పెడతారని తెలుస్తున్నది.

కన్సర్వేటివ్‌నాయకుల ప్రతిపాదన ప్రభుత్వంపట్ల విశ్వాసరాహిత్య తీర్మానంగా పరిణమించవచ్చుననికూడా అనేకులు తలపోస్తున్నారు.

రేపు కామన్సు సభలో ప్రధాని మిస్టర్ అట్లీ విద్యుచ్ఛక్తి తగ్గింపువిషయమై ఒక సమగ్ర ప్రకటన చేస్తారు.

బొగ్గుకురదలను తట్టుకోవడం కోసమై చేసిన ఈ ఉత్తరువుపట్ల రేగుతున్న అసంతృప్తికర విమర్శలకు మిస్టర్ అట్లీ సమాధాన మిస్తారు.

అత్యవసరంకాని పరిశ్రమలకు, ప్రజలకు ఉదయం, మధ్యాహ్నం విద్యుచ్ఛక్తి నిలిపివేయడానికి నిర్దేశింపబడిన ఈ ప్లాను ఏవిధంగా పని చేయగలదో దానినిగురించి మంత్రివర్గంతో ముందు సంప్రదించిన తర్వాతనే మిస్టర్ అట్లీ ప్రకటన చేయగలరని తెలుస్తున్నది. రేపటి కామన్సు సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ చర్చిల్ కూడా పాల్గొంటాడని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి బొగ్గు శాఖ మంత్రి మిస్టర్ ఎమాన్యుయల్ షిన్వెల్‌ను పదవినుంచి తొలగించాలని ప్రతిపాదిస్తూ లిబరల్ పార్టీసభ్యులు నిన్న సమావేశమై తీర్మానించారు.

గత 50 సంవత్సరాలలోను కని విని ఎరుగని శీతలం కారణంగా బొగ్గు సరపరా విషయమై అత్యంత విషమపరిస్థితి ఏర్పడిందని, ఈ పరిస్థితి నుంచి బయటపడటంకోసమే మూడు నాలుగు రోజులు లేదా ఒకవారం విద్యుచ్ఛక్తి సరఫరా కొంత తగ్గించివేయబడుతుందని మిస్టర్ షిన్వెల్ నిన్న పత్రికాప్రతినిధుల సభలో అన్నారు.

[తొలి భారత రాయబారిగా అమెరికాకు మిస్టర్ అసఫాలీ బయలుదేరి వెళ్ళినపుడు ఢిల్లీలో పండిట్ నెహ్రూ ప్రభృతులు వీడ్కోలిచ్చినప్పటి దృశ్యం]

నేతాజీ సుభాస్ బోస్

విమాన ప్రమాదంవల్ల మరణించినమాట వాస్తవమే నని ఢిల్లీ అసెంబ్లీలో పండిట్ నెహ్రూ వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—

విమాన ప్రమాదంలో తగిలిన గాయాలవల్ల నేతాజీ సుభాస్ చంద్రబోసు మరణించినట్టుగా లోగడ చేసిన విచారణలవల్ల భారత ప్రభుత్వానికి విశ్వాసం చిక్కిందని, నేతాజీ మరణవార్తపై బయలుదేరిన తదితర వదంతులు నిరాధారమైనవని నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ విదేశ శాఖాసభ్యుడు పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

రష్యా-చైనా సరిహద్దువద్ద శ్రీ సుభాస్ చంద్రబోస్‌ను తుపాకితో మిత్రసేనలో కాల్చిచంపినవని ఇటీవల సర్దార్ కార్తూసింగ్ కవిషీర్ చేసిన ప్రకటనను ప్రభుత్వం విశ్వసించడానికి తగుకారణాలు లేవని, అసలు ఆ వార్త నిరాధారమైనదని ప్రభుత్వం భావించడంచేత, దానిపై ఎట్టి విచారణ జరుపబోదని పండిట్ నెహ్రూ అన్నారు.

ప్రభుత్వం చేసిన విచారణలవల్ల పార్మోసావద్ద విమాన ప్రమాదంలో తగిలిన గాయాలవల్లసుభాస్ చంద్రబోసు మరణించినాడన్నది వాస్తవమేనని తేలిందని, ఈ సందర్భంలో సుభాస్ బోసుకు సేవచేసిన డాక్టర్, నర్సు చెప్పిన సాక్ష్యంకూడా దాన్ని బలపరిచిందని అన్నారు.

ఈ ప్రశ్నకు అనుబంధంగా అడుగబడిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కొంతమంది ప్రముఖులు మళ్లీకూడా సుభాస్‌చంద్రబోస్‌ను గురించి ప్రకటనలుచేస్తునే వున్నారని, ఇవికేవలం నిరాధారమైనవని, ఇట్టి ప్రకటనలు వెలువడకుండా పత్రికలనునిరోధించడం అసంభవమని, ప్రభుత్వం చేసిన విచారణలవల్ల సుభాస్‌బాబు విమానప్రమాదంలో తగిలిన గాయాలవల్ల మరణించాడన ధృవపడిందని కాగా మరొక విచారణ జరుపలేదని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

కృష్ణమీనన్ రాజీనామా?

లండన్, ఫిబ్రవరి 9—

లండన్‌లో పండిట్ నెహ్రూ ఆంతరంగిక రాయబారి పదవికి డాక్టర్ వి. కె. కృష్ణమీనన్ రాజీనామా పెట్టవచ్చునని నేడు ఇండియా లీగ్ వర్గాలలో వదంతిగా వుంది.

ప్రీవీ కౌన్సిలులో సోమవారంనాడు విచారణకు రాగల ఒక హత్యకేసు (ఇండియాలో జరిగినది) లో వాదించడానికి శ్రీ కృష్ణమీనన్ ఆమోదించాడు. గత సంవత్సరం ఆయన ఇండియానుంచి తిరిగి వచ్చిన లగాయతు, తిరిగి కేసుపట్టడం ఇదే ప్రథమం. ఇందువల్ల, పండిట్ నెహ్రూ ఆంతరంగిక రాయబారిపదవికి ఆయన రాజీనామా ఇవ్వగలడని భారతీయ వర్గాలు భావిస్తున్నారు.

ఇండియా ఉపమంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్‌తో శ్రీ కృష్ణమీనన్ సమాలోచనలు జరుపుతున్నాడని ఆయనకు సన్నిహితవర్గాలు అంటున్నవి.

'నవ జీవన్'

వారపత్రిక ప్రారంభోత్సవం

మద్రాసు ఫిబ్రవరి 10—

శ్రీ వి. ఎస్. మూర్తి (పార్లమెంటరీ కార్యదర్శి) గారి సంపాదకత్వంలో ఇంతవరకు మాసపత్రికగా నడుస్తున్న "నవజీవన్" పత్రిక వారపత్రికగా మారినసందర్భంలో నిన్న సాయంకాలం శ్రీ మూర్తిగారి ఇంట ప్రారంభోత్సవం జరిగింది.

అల్పాహారాలకు పిమ్మట శ్రీయుతులు భాగ్యా సుబ్బారావుగారు పిల్లా జగన్నాథంగారు, ఎస్. కె. ఆచార్యగారు, ఆంధ్ర శేషగిరిరావుగారు మున్నగువారు ఈ నూతనయత్నాన్ని ఆశీర్వదిస్తూ ప్రసంగించారు.

అనేకమంది ప్రఖ్యాత రచయితలు పత్రికా సంపాదకులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

అత్యుత్తమ ధైర్యం అహింసా ప్రదర్శనయే

స్త్రీలకు గాంధీజీ హితవు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 9—

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానంగా గాంధీజీ నేడు "హరిజన్" లో, "పిరికితనంకంటె హింసయే ఉత్తమం" అని అన్నారు.

"ఒక స్త్రీ అసందిగ్ధావస్థ" అనే శీర్షికకింద గాంధీజీ ఈక్రిందివిధంగా కొన్ని ప్రశ్నలకు సమాధానం యిచ్చారు:

ప్రశ్న:- దుర్మార్గులు దౌర్జన్యం జరపడానికి వచ్చినప్పుడు స్త్రీ యేమి చెయ్యాలి? పారిపోవాలా, దౌర్జన్యంతో ప్రతిఘటించాలా? పడవలను సిద్ధంగా పెట్టుకొని పారిపోవాలా, లేక ఆయుధాలతో ఆత్మరక్షణకై ఎదుర్కోవాలా?

సమాధానం:- ఈ ప్రశ్నకు నా సమాధానం చాలా సూక్ష్మమైనది. హింసాచర్యకు పూనుకోడానికైతే నాకు సన్నాహం అవసరంలేదు. ఏ సన్నాహం కావలసినా అత్యుత్తమ ధైర్య సాహసాల్ని ప్రదర్శించడానికే. ఆయుధాలు హింసావిధానమైనా సహించగలము గాని, పిరికితనాన్ని ఎన్నటికీ సహించడానికి వీలుకాదు. అందుచేత పారిపోడానికి నేను ఎన్నడూ ప్రయత్నాలుచేసుకోను. అహింసా ప్రియునికి ఆపత్తు అనేదిలేదు. ఆ వ్యక్తి ధీరోదాత్తచిత్తుడై మరణానికి సిద్ధపడేవుంటాడు.

ఇంతకు తప్ప నేను మరేదీ బోధించను. నా బోధను ఆచరణలో పెట్టడానికే నేను యిక్కడున్నాను. అటువంటి అవకాశం నాకు రాగలదో లేదో తెలియదు.

దుర్మార్గులు దౌర్జన్యం జరపడానికి వచ్చినప్పుడు స్త్రీలు నిరాయుధంగా వున్నప్పటికీ ప్రతిఘటించలేకపోతే, వారు తమతోకూడా ఆయుధాలు వుంచుకోవాలని వేరే చెప్ప నవసరంలేదు. వారు ఆ విధంగా చెయ్యనే చేస్తారు.

ఆయుధాలు తమవెంట వుంచుకోవాలా కూడదా అని నిరంతరం ఆతగడంలో పొరపాటుగలదు, ఎవరికివారు ఆత్మరక్షణ చూసుకోగలగడం స్వతహాగా అందరికీ తెలిసేవుంటాలి. వాస్తవమైన ప్రతిఘటన అహింసయేననే ప్రధాన సూత్రాన్ని వారు జ్ఞప్తియుంచుకుంటే, వారు తమ స్వభావాన్ని దానికనుగుణంగా తీర్చుకోగలరు అవిపేకమే కావచ్చుగాని, ప్రపంచంలో జరుగుతున్న దిదే ప్రపంచానికి అహింసాత్మకమైన ధైర్యంలేదు గనుకనే యాటంబాంబు తోసహా అది ఆయుధ సన్నద్ధ మౌతున్నది హింసాత్మక విద్యలవల్ల రాగల అనర్థాల్ని తెలుసుకోలేనివారు తమ శాయశక్తులా ఆయుధ సేకరణ చేస్తారు.

సైప్రస్ భవితవ్యం

బ్రిటిష్ వలసమంత్రి ప్రకటన

నికోసియా, ఫిబ్రవరి 9—

సైప్రస్‌నుంచి లండన్ వెళ్ళిన ప్రతినిధులు గతవారంనాడు బ్రిటిష్ వలసశాఖామంత్రి మిస్టర్ క్రీచ్ జోన్స్‌ను కలుసుకొని, సైప్రస్‌ను గ్రీస్‌తో చేర్చవలసిందని కోరగా, బ్రిటన్‌కు ప్రస్తుతంలో సైప్రస్ ప్రతిపత్తిని మార్చే తలంపేమీ లేదని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రకటనవల్ల సైప్రస్‌లోని గ్రీక్ పత్రికలన్నీ తీవ్రమైన అసంతృప్తిని వెలిబుచ్చినవి.

సైప్రస్ ప్రతినిధులు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీని కలుసుకొనగోరుతున్నారనీ, అయితే, మిస్టర్ అట్లీ ఎవరినీ కలిసే ఇష్టం చూపలేదని అంటున్నారు.

సైప్రస్‌ను తమకు కిచ్చివేయవలసినదిగా బ్రిటన్‌ను కోరవలసిందని గ్రీస్‌కు ప్రతిపాదించడం కోసం సైప్రస్‌లోని అన్ని పక్షాలవారు ఒక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.

అవినీతికి సంఘ బహిష్కారమే మందు

ఆచార్య కృపలాని అభిభాషణ

లోహర్‌దాగా (రాంచీ), ఫిబ్రవరి 7—

కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలానీ ఇక్కడొక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ఆహార వస్త్రపరిస్థితిని చక్కబరచడం విషయంలో నేమి, అవినీతి, లంచగొండితనం, బ్లాక్ మార్కెట్లను నిర్మూలించడం విషయంలో నేమి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలు ఆశించినంతగా ఏమీ కృషి చెయ్యడంలేదని తన కనేకమంది దగ్గరనుంచి ఫిర్యాదులు వస్తున్నవని వివరించి, అవినీతి, లంచగొండితనాలను నిర్మూలించడానికి సంఘబహిష్కారం మిక్కిలి సులువైన ఉత్తమోత్తమ పద్ధతి అని తెలియజేశారు. లంచాలను స్వీకరించే ప్రభుత్వోద్యోగులు, వారికి లంచాలిచ్చే బ్లాక్ మార్కెట్‌దార్లుకూడా తమ జీవనానికి సంఘం మీద ఆధారపడవలసినవారే గనక వారి దుర్వ్యాప్తిని మానిపించడానికి సంఘ బహిష్కారమే చక్కని మార్గం. అయితే యీ సంఘ బహిష్కారాన్ని ఆచరణలో పెడితే వారికి దుర్వ్యాపారాలతో ఎట్టి నిమిత్తం లేకుండా వుంటేనే. ఇది వక్రమంగా పరిస్తుందనికూడా ఆయన తెలియజేశారు.

ఏ మందిపపనైనా ఫలవంతంగా నిర్వహించడానికి కేంద్రప్రభుత్వానికిగాని, రాష్ట్రప్రభుత్వాలకుగాని ప్రజలు తగినంత వ్యవధి నీయలేదు. ప్రస్తుతం ఈ ప్రభుత్వాలవారు మతకలహాలను పరిష్కరించడం విషయంలో నిమగ్నులైవున్నారు. వీరి కితర విషయాలపై శ్రద్ధవహించడానికి వ్యవధి వుండడంలేదు. ఉదాహరణకు: రాష్ట్రంలో రక్తపాతం, రక్తపాతభయం ఇంకా తగ్గని బీహార్ ప్రభుత్వం ఇతర విషయాలనుగురించి యోచించడాని కెలా సాధ్యపడుతుంది? ప్రభుత్వం చక్కగా నిర్వహించబడాలంటే ముందు శాంతిభద్రతల రక్షణ మిక్కిలి అవసరం. ప్రజలు స్వశక్తిమీద ఆధారపడుతూ ప్రభుత్వానికి తోడ్పడడంకూడా తీవ్ర కర్తవ్యంత అవసరమనిచెప్పి రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు:

"బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో సంభవించిన కల్లోలాలకు కారణం పాకిస్థాన్ ఉద్యమం అయితే దేరదీసిన ముస్లిం లీగేనని నాకు తెలుసును. నవఖాలీలో ఎట్టి అమానుషాలు జరిగిపోయాయో నాకు, మహాత్మాగాంధీకి తెలిసినంతగా ఎవరికీ తెలియదు. నవఖాలీలో జరిగినదానికి ప్రతీకారంగా హిందూ మతోద్ధరణ కొరకని బీహార్‌లో జరిగిన ఘోరసంఘటనలను నేనుగాని, మహాత్ముడుగాని ఆమోదించడం లేదు. ఇటువంటి కార్యాలవల్ల హిందూమతం ఎన్నటికీ ఉద్ధరించబడజాలదు. రక్తపిపాసువులైన అనాగరికులు హిందూమతాన్ని సమర్థించడానికి అర్హులుకారు. హిందూమతస్థాపకులైన ఋషులు, మహాత్ములు అనాగరకులు కారు. నా రెవరినీ హత్యచేసి యుండరు. నా రెన్నడూ పక్షిపిల్లలను బాధించి, హింసను సమాపించలేదు. బీహార్ హిందూమత ధర్మానికి తీరని కళంకం తెచ్చిపెట్టింది."

ఆచార్య కృపలానీ రాంచీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన మధ్యాహ్నానికి మళ్ళీ రాంచీ తిరిగివెళ్ళి అప్పటినుంచి కారులో జంషెడ్‌పూర్ వెళ్లారు.

ఆంధ్రా రైస్ మిల్లు యజమాని సంఘ రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 10—

ఏలూరు ఆంధ్రా రైస్ మిల్సు అసోసియేషన్ వారు 8 వ తేదీన మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావుగారిని, శ్రీ మోటే నారాయణరావు (యమ్. యల్. ఏ.), శ్రీ మాగంటి బాపినీడు (యం. యల్. ఏ.) గారల నాయకత్వాన సందర్శించగా, కానుగోలు, పుత్తేచి సహకార సంఘములవారు ధాన్యం కాటా బస్తా 1 కి రు 0-8-0 లు చొప్పున మిల్లింగుచార్జీ యిస్తూ ఆడించగా వచ్చు నూకను మిల్లువారే తీసుకొనులాగున అంగీకరించారు. దామాషాగా సంఘముల ధాన్యం అంతా రైసు మిల్లుల కన్నిటికి ఆడించుటకు యిచ్చే యేర్పాటు చేసినామని తెలిపారు.

ప్రాక్ భారతసంస్థానాల ఫెడరల్ యూనియన్

వెరైకాలియా, ఫిబ్రవరి 7—

ప్రాక్ భారతసంస్థానాల ఫెడరల్ యూనియన్ స్థాపించుట విషయంలో సలహాదారులుగా ఉండుటకు మైసూరు మాజీ దివాన్ శ్రీ ఎన్. మాధవరావు శ్రీ కె. సి. నియోగి (కేంద్రశాసనసభ్యుడు), గార్లు అంగీకరించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాటులను చూచుటకు వి. హెచ్. కృష్ణరావు (మైసూర్ సివిల్ సర్వీస్) గారు నియమింపబడ్డారు.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ

గుంటూరు, ఫిబ్రవరి 8—

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళామహాసభ చిలకలూరు (గుంటూరు జిల్లా)లో ఫిబ్రవరి 15, 16 తేదీలలో జరుగుతుంది. డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారు సభకు అధ్యక్షత వహిస్తారు. డాక్టరు లక్ష్మి సభను ప్రారంభిస్తుంది ఆహ్వాన సంఘానికి ఆగుంబాయం ధన సహాయం వాంగా లభిస్తుందని ఆహ్వాన సంఘ కార్యదర్శిని మై. సౌభాగ్యవతి ప్రకటిస్తున్నారు.

లాహోరు, ఫిబ్రవరి 9—

పంజాబు శాంతిరక్షణ ఆర్డినెన్సు నుల్లంఘించి ఊరేగింపు జరిపినందుకుగాను 120 మంది మనుషులను ఈరోజు సాయంకాలం లాహోర్‌లో అరెస్టుచేశారు.

ఈ ఊరేగింపుకు బేగమ్ ముస్తాక్ అహమ్మద్ నాయకత్వం వహించారు అనేకమంది ముస్లిములు ఊరేగింపులో చేరారు. అరెస్టుచేసినవారిని పోలీసు స్టేషనుకు తీసుకుపెళ్లారు.

భోపాల్, నెహ్రూ సంభాషణల సాఫల్యం

ప్రజాపరిషత్తుతో సంస్థానాల ప్రతినిధుల విషయమై ఒడంబడిక కుదిరినట్టు సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—

ప్రజాపరిషత్తులో సంస్థానాలకు కేటాయించబడిన 93 స్థానాలను సంస్థానాల మధ్య విభజించేవిషయమై చర్చించడానికిగాను, వివరాలు తయారుచేయవలసిందిగా ప్రజాపరిషత్తు కార్యదర్శికి, నరేంద్రమండలి కార్యదర్శికి ఉత్తరువులు జారీచేయబడినవని, తిరిగి సమష్టి సమావేశం మార్చి ఒకటవ తేదీన ప్రారంభం కాగలదని వివరిస్తూ పండిట్ నెహ్రూ, భోపాల్ నవాబ్ కలసి నిన్న ఒక ప్రకటన చేశారు.

నిన్న, మొన్న నడచిన సమష్టి సమాలోచనలలో అమాత్య ప్రణాళిక, ప్రజాపరిషత్తు లక్ష్యల నిర్వచన తీర్మానం, నరేంద్రమండలి స్థాయీ సంఘ తీర్మానం చర్చించబడినవని, సమాలోచనలు సుహృద్భావపూర్వకంగా నడిచినవని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ప్రజాపరిషత్తు, నరేంద్రమండలి రాయబార సంఘాల తొలిసమావేశం నేటితో పూర్తి అయింది.

సమష్టి సమాలోచనలలో ఒక ప్రాతిపదికపై సమాధానం కుదరగా, ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యంగురించి చర్చించడానికి నిర్ణయించబడిందనీ, మార్చి ఒకటవ తేదీనుంచి ప్రారంభం కాగల సమావేశంలో ఈ విషయం చర్చించబడగలదని కూడా పండిట్ నెహ్రూ, భోపాల్ నవాబ్ కలసిచేసిన ప్రకటనలో కలదు.

బరోడాకు మూడుస్థానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—

నేడు ప్రజాపరిషత్తు కార్యదర్శి ఈ విధంగా ఒక ప్రకటన చేశారు:—

బరోడాదివాన్, సర్ బి. యల్. మిత్తర్ ప్రజాపరిషత్తు రాయబార సంఘాన్ని కలుసుకొని, సమాలోచనలు జరిపారు. ప్రజాపరిషత్తులో బరోడాకు మూడు స్థానాలు ఇవ్వడానికి ఆమోదించబడింది. బరోడా సంస్థానం లెజిస్లేచర్ "సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్" ఓటింగ్ ప్రకారం ఈ మువ్వురు ప్రతినిధులను ఎన్నుకొనవలెనని, ఈ ఎన్నికలో లెజిస్లేచర్‌కు ఎన్నుకొనబడినవారు, నామినేటు చేయబడిన అనధికారసభ్యులకు మాత్రమే ఓటు హక్కున్నదని, నామినేటు చేయబడిన అధికారసభ్యులకు ఓటింగ్ హక్కు లేదనికూడా ఆమోదించబడింది.

తొలి వార్తలు

నేటి ఉదయం సమావేశమైన నరేంద్రమండలి, ప్రజాపరిషత్తు రాయబార సంఘాల మధ్య సమాధానం కుదిరిందని, అమాత్య ప్రణాళికను అనుసరించి సంస్థానాధిపతుల ప్రతినిధులు కోరిన కోర్కెలు ఆమోదించబడినవని రాజకీయవర్గాలలో వినికిడి.

నరేంద్రమండలి స్థాయీసంఘ తీర్మానాన్ని విమర్శిస్తూ అధ్యక్షుడు భోపాల్ నవాబ్ ఒక సుదీర్ఘ ప్రకటన చేసిన పిదప, ఆ తీర్మానాన్ని వివరంగా పరిశీలించడానికి ఆమోదించబడిందట.

ప్రజాపరిషత్తు రాయబార సంఘం తాము అమాత్యప్రణాళికను యథాతథంగా ఆమోదించినామని కూడా స్పష్టంగా చెప్పారట.

రాయబారాలద్వారానే ఇండియన్ యూనియనులో సంస్థానాలు చేరాలని, ప్రతిసంస్థానం కూడా స్వేచ్ఛాపూర్వకంగానే యూనియన్‌లో చేరడం జరగాలని కూడా ఆమోదించబడింది. స్వేచ్ఛాపూర్వకంగా గాక, మరొక విధంగా సరిహద్దులను మార్పుచేయడమేమి, మరొకమార్పును చేయడమేమి జరుగరాదని కూడా ఆమోదించబడిందట.

సంస్థానాలకు అనిర్దిష్ట అధికారాలు

అమాత్య ప్రణాళిక-ప్రకారం యూనియన్‌కు సంక్రమించగల అధికారాలు, యూనియన్‌కు సంస్థానాలు ఇవ్వగల అధికారాలు పోను మిగతా అన్ని అధికారాలు సంస్థానాలకే వుండగలవని, యూనియన్‌కు సంస్థానాలు ఇచ్చిన అధికారాలను మాత్రమే యూనియన్ చెలాయించగలదని ఆమోదించబడిందని కూడా తెలుస్తున్నది.

అన్నిటికీ వుండే హక్కుల సంగతి జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని, ఈ విషయమై రాజ్యాంగవిధానంలో ఒక చట్టం నిర్మించవలసి వుంటుందని కూడా ఆమోదించబడినదట.

అంతరంగిక పరిపాలన, రాజ్యాంగవిధానాల విషయంలో సంస్థానాలకు సంపూర్ణ స్వపరిపాలనాధికారం గలదనే మాత్రంపైనే అమాత్య ప్రణాళిక నిర్మించబడినదని కూడా ఆమోదించబడిందట.

సార్వభౌమత్వం

నూతన రాజ్యాంగవిధానం అమలులోకి రాగానే సార్వభౌమాధికారం రద్దుకాగలదని, బ్రిటన్‌కు సార్వభౌమాధికారం రద్దయినపిదప, అది మరొకరికి సంక్రమించే సమస్య కానేకాదని కూడా ఆమోదించబడిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో యూనియన్ కేంద్రప్రభుత్వం సార్వభౌమాధికారాలను చెలాయించబోదని యూనియన్ రాజ్యాంగ విధానం వారికే అధికారాలను సమకూర్చగలదో వానిని మాత్రమే అది చెలాయించగలదని కూడా ఆమోదించబడింది.

వ్యక్తిగతంగా ఏ సంస్థానానికి ఆ సంస్థానంగాని, కొన్ని సంస్థానాల ప్రతినిధిసంఘంగాని ప్రజాపరిషత్తుతో సమాలోచనలు జరపడానికి వీలులేదని నిర్ణయించకపోయినా, అమాత్యప్రణాళికను అనుసరించి నియమించబడిన నరేంద్రమండలి రాయబారసంఘం సంస్థానాలతరఫున వ్యవహరించగలదని ఆమోదించబడింది.

రాజ్యాంగవిధానం అమలులోనికి రాబోయేముందు ఉత్పన్నం కాగల సమస్యలపై చర్చ జరిగిందని, నేటి ఉదయం జరిగినచర్చలు ముందు రాగలవానికి ప్రాతిపదికగా నడిచినవని తెలుస్తున్నది.

ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యం

ప్రతి పదిలక్షల మందికి ఒక ప్రతినిధి వుండాలనే ప్రాతిపదికపైనే అమాత్యప్రణాళిక రూపొందింపబడిందని, ఇదే ప్రాతిపదికగా సంస్థానాలకు 93 స్థానాలు కేటాయించబడినవని, పదిలక్షలకు తక్కువజనాభాగల సంస్థానాలను వర్గాలుగా ఏర్పాటుచేయడమేమి, పరస్పర సమాధానంపై ప్రాతినిధ్యం కల్పించడమేమి ప్రాతిపదికగా, సంస్థానాల ప్రాతినిధ్యం నిర్ణయించబడాలని ఆమోదించబడింది.

సంస్థానాలను ఇలా వర్గాలుగా ఏర్పాటుచేసే విషయమై ప్రజాపరిషత్తు కార్యాలయం, నరేంద్రమండలి కార్యాలయంకూడా సమాలోచనలు సాగిస్తున్నవి. ఈ విషయాన్ని సంస్థానాధిపతులు, వారి మంత్రులుకూడా ఇంకా పరిశీలిస్తారు. జరుగనున్న సమావేశంలో దీనిపై అంతిమ నిర్ణయం జరుగవచ్చు.

ప్రజాపరిషత్తుచే నియమించబడిన వివిధ ఉపసంఘాలకు సంస్థానాల ప్రతినిధులను ఎన్నుకొనే విషయంకూడా చర్చించబడిందనీ ఈ విషయంలో సహకారం చేయవలెనని సంస్థానాల ప్రతినిధులు వాగ్దానంచేశారని అయితే, ఇంకా అంతిమ నిర్ణయం జరుగలేదని తెలుస్తున్నది.

సమష్టి రాయబార సంఘంతో ప్రజామండలి ప్రతినిధుల చర్చ

నేటి సాయంత్రం నరేంద్రమండలి రాయబార సంఘం [illegible] ప్రజామండలి [illegible] ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యంవిషయమై ఇష్టాగోష్ఠిగా చర్చించారు.

పాలస్తీనాపై ధర్మకర్తృత్వాధికారం

ఎంత త్వరలో ఏర్పడితే అంత క్షేమమని సమ్నర్ వెల్స్

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—

అమెరికన్ మాజీ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ సమ్నర్ వెల్స్ నిన్న రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ పాలస్తీనా సమస్య సానుకూలంగా పరిష్కారం కానంతకాలం ప్రపంచశాంతికి ప్రమాదం తప్పదని అన్నారు.

పాలస్తీనాలోని రాజకీయ పరిస్థితి అత్యంత విషాదకరంగా పరిణమిస్తున్నదనీ, బ్రిటిష్, అమెరికన్ రాజనీతిజ్ఞులు ఈ పరిస్థితిని చక్కజేయదగు అవకాశం కలదనీ మిస్టర్ వెల్స్ అన్నారు.

పాలస్తీనాపై తమ మాండేటరీ అధికారాన్ని మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వాధికార సంఘానికి ఎంత త్వరలో వప్పగిస్తే, అంత క్షేమమని కూడా ఆయన ఉద్ఘాటించారు.

భోపాల్ నవాబ్ నాయకత్వంపట్ల సంస్థానాధిపతులలో అసంతృప్తి: కొత్తపార్టీని ఇండోర్ లేవదీయవచ్చు

("ఆంధ్ర పత్రిక" ప్రత్యేక విలేఖరి)

గోరఖండ్ (ఇండోర్) ఫిబ్రవరి 9—

భారతసంస్థానాలకు భోపాల్‌నవాబ్ ప్రాతినిధ్యంవహించజాలడని, నరేంద్ర మండలిలో మొత్తం భారతదేశంలోని సంస్థానాలలో నాలుగవవంతుకు మాత్రమే సభ్యత్వం వున్నదని ఇండోర్‌సంస్థానాధీశునికి అత్యంతసన్నిహితుడైన ఒకాయన నాతో అన్నాడు.

ఇండోర్ మహారాజు అమెరికానుంచి తిరిగి రాగానే భోపాల్‌నవాబ్ నాయకత్వాన్ని ప్రతిఘటించడానికై ఒక పార్టీని లేవదీయగలడనికూడా ఆయన అన్నాడు.

నరేంద్రమండలి రాయబారసంఘం నియామకాన్ని ఖండిస్తూ సంస్థానాలకు భోపాల్‌నవాబ్ ప్రాతినిధ్య ప్రతిపత్తిని సవాల్ చేస్తూ బరోడాదివాన్ ప్రత్యేకంగా ప్రజాపరిషత్తుతో రాయబారాలు సాగిస్తున్నందుకు ఆయన్ను అభినందించారు.

నరేంద్రమండలిలో భారతదేశంలోని మొత్తం సంస్థానాలన్నింటిలోను నాలుగవవంతుకు మాత్రమే సభ్యత్వం వున్నదని, హైదరాబాదువంటి పెద్ద సంస్థానాలు చాలావాటికి దీనిలో సభ్యత్వంలేనేలేదని, అట్టిపక్షంలో సంస్థానాలన్నింటికి తాను ప్రాతినిధ్యం వహించగలనని భోపాల్‌నవాబ్ ఎలా అనగలుగుతున్నాడో తనకు ఆశ్చర్యంగా వున్నదనికూడా ఈయన అన్నాడు.

నరేంద్రమండలి రాయబార సంఘ స్థాపన గురించి ముచ్చటిస్తూ, ఇండోర్, గ్వాలియర్ వంటి పెద్ద సంస్థానాలకు ఇందులో ఎందుకు ప్రాతినిధ్య మివ్వబడలేదో తనకు అర్థంకావడం లేదని, బిలాస్‌పూర్, దుంగర్‌పూర్, భోపాల్ వంటి చిన్న సంస్థానాలకు సయితం ఇందులో ప్రాతినిధ్యం కల్పిస్తూ పెద్ద సంస్థానాలకు వదలివేయడం ఆశ్చర్యంగా వున్నదనికూడా అన్నాడు.

మొదటగా నరేంద్రమండలి రాయబారసంఘం నియమించబడిన పిమ్మట దానిలో బరోడాకు ప్రాతినిధ్యమివ్వజూపెట్టగా, దానిని బరోడా మహారాజా నిరాకరించడం సమంజసంగా వున్నదనికూడా అన్నారు.

నరేంద్రమండలిపై సంస్థానాధిపతుల తిరుగుబాటును గురించి ప్రసంగిస్తూ, భోపాల్ నవాబ్‌ను ప్రతిఘటించడానికై ఇండోర్ మహారాజు ఒక పార్టీని లేవదీయవచ్చునని, అమెరికానుంచి ఆయన రాకకై తాము వేచివున్నామని, ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఆయన వారంరోజులలోనే ఇండియాకు తిరిగి రావచ్చునని అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో ఇండోర్ మహారాజు తెరవెనుక చాలాసార్లు పోరాడినాడని, ఆయన్ను కాంగ్రెసువర్గాలు చాలాగౌరవిస్తున్నవని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుకు ఇండోర్ మహారాజు వ్రాసిన చరిత్రప్రసిద్ధమైన లేఖ ప్రసక్తి తెచ్చి, దీనినిబట్టి కాలానుగుణ్యంగా ఆయననడుచుకొనగలడని నిరూపించబడగలదని వివరిస్తూ ఇండోర్ మహారాజువిశాలభావాలను హర్షిస్తూ, ఆయన నాయకత్వంక్రింద తాము తప్పక జయించగలమని అన్నాడు.

భోపాల్-జిన్నా కలయికపై వ్యాఖ్యానించేయడానికి ఈయన నిరాకరించినా, వారిరువురు భారతదేశంలో బ్రిటన్ అధికారం దృఢపడడానికి అనువైన విధానమునే అవలంబిస్తున్నారని అన్నాడు.

ప్రజాపరిషత్తు కార్యక్రమంపట్ల సంతృప్తిని వెలిబుచ్చుతూ, ప్రజాపరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు జోహారు లర్పించి, 40 కోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించగల ఈ మహత్తర సంస్థను ఎవ్వరూ విధ్వంసంచేయజాలరనికూడా అన్నాడు.

వియత్‌నాం రిపబ్లిక్‌పై ఫ్రాన్సు కిరాతక యుద్ధం

ఐ.క్యరాజ్యసమితికి ఫిర్యాదు చేయనున్నామని ప్రెసిడెంట్ హోచిమిన్ ప్రకటన

హానోయ్‌కి వాయవ్యంగా కోబీలో ఇంటింటికీ యుద్ధం

సింగపూర్, ఫిబ్రవరి 9—

సైగాన్‌లో తీవ్రంగా అమలుజరపబడిన సెన్సార్ నిర్బంధాలకారణంగా వియత్ నాం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ చేసిన ఒక ప్రధాన ప్రకటనను రాయిటర్ ప్రత్యేక విలేఖరి రూన్ కాంప్‌బెల్ ఇక్కడి రాయిటర్ సంస్థకు ఒక ప్రత్యేక వార్తాహరునిద్వారా అందజేయవలసి వచ్చిందని తెలుస్తున్నది.

హానోయ్ సమీపంలోనే ఫ్రెంచి అధికారులకు తెలియని ఒక చోటునుంచి రాయిటర్ విలేఖరికి డాక్టర్ హోచిమిన్ ఒక లేఖ వ్రాస్తూ ప్రస్తుత వివాదాన్ని ఫ్రెంచి అధికారులు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోనట్లయితే, మధ్యవర్తిత్వం వహించవలసినదిగా మిత్రరాజ్యసమితికి తాము విజ్ఞప్తిచేస్తామని తెలియజేశారు.

జర్మనీ, ఇటలీ, ఆఫ్రికా, బర్మా, పాలస్తీనా, ఇరాన్, ఇండియా, చైనాలలో ఎక్కడా కానరానంత తీవ్రమైన సెన్సార్‌నిర్బంధాలు నేడు ఇండో-చైనాలో అమలుజరపబడుతున్నవని కూడా రాయిటర్ ప్రత్యేక విలేఖరి రూన్ కాంప్‌బెల్ వ్రాస్తున్నారు.

హనోయ్ ప్రాంతంలో ఇంటింటికీ పోరాటం

ఒక రేవుపట్టణం ఫ్రెంచివారి కైవశం

హానోయ్, ఫిబ్రవరి 9—

ఫ్రెంచి సైనికులు హానోయ్‌కి వాయవ్యంగా కొన్నిమైళ్ల దూరంలోని రెడ్‌నది దక్షిణతీరంలోని హాయ్ డుహు రేవుపట్టణాన్ని నేడు వశపరచుకొన్నసందర్భంలో సుమారు 100 మంది వియత్ నాం గొరిల్లా సైనికులు నిహతులైనారనీ, 12 గురు ఖైదీలుగా చిక్కారనీ ఫ్రెంచివర్గాల వారు తెలుపుతున్నారు.

ఓయిలాం విమానాశ్రయం ప్రాంతంలోని కోబీ అనేగ్రామంలో ఫ్రెంచి, వియత్ నాం సైనికుల మధ్య ఇంటింటికీ పోరాటం జరిగిందట.

ఫ్రెంచి వలససైన్య పదాతిదళాలు టాంకుల సహాయంతో వియత్ నమీస్ సైనికుల భీషణ ప్రతిఘటన నెదుర్కొంటూ ముందుకు చొచ్చుకుపోవడానికి యత్నించినసందర్భంలోనే ఈ పోరాటం సంభవించిందని. 100 గురు వియత్ నమీస్ సైనికులు నిహతులైనారనీ, 27 గురు ఖైదీలుగా పట్టుబడ్డారనీ కూడా ఫ్రెంచివర్గాలవారు అంటున్నారు.

ఒక ఫ్రెంచి గస్తీ సైనికదళం రాపిడ్స్ కాలవనుంచి లోంగ్‌లోన్, హైరోవాంగ్ వైపుగా పురోగమించినసందర్భంలో వియత్ నాం సైనికులు తీవ్రంగా ప్రతిఘటించినందున, ఫ్రెంచి విమానాలు వారిపై బాంబులువేసినవనీ, క్రిందుగా ఎగురుతూ కాల్పులు జరిపినవనీ తెలుస్తున్నది.

ఉత్తర ఇండో-చైనాలోని టోన్‌కింగ్‌లోని ఫ్రెంచిసేనాని జనరల్ లూయిస్ మోర్లైర్ ఇండో-చైనా పరిస్థితినిగురించి ఫ్రెంచి ప్రభుత్వాధికారులతో సంప్రదించడంకోసం సైగాన్‌నుంచి నేడు విమానంలో పారిస్‌కు వచ్చారు.

అడ్మిరల్ డార్జెన్లియూ

రాజీనామా ఇవ్వలేదట

పారిస్, ఫిబ్రవరి 9—

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ అడ్మిరల్ డార్జెన్లియూను ఫ్రెంచి ప్రభుత్వం సంప్రదింపులకోసం పారిస్‌కు తిరిగి పిలిపించడంవల్ల, అతడు రాజీనామా ఇచ్చినట్లు అర్థం కానేరాదనీ, అడ్మిరల్ డార్జెన్లియూ రాజీనామా ఇచ్చినాడంటూ వెలువడిన వార్తలు నిజంకావనీ ఒక ఫ్రెంచి వలసశాఖా మంత్రివర్గ ప్రతినిధి నేడు ప్రకటించారు.

ఇండో-చైనాలో పరిస్థితి చాలామట్టుకు చక్కబడినందువల్ల ప్రభుత్వంతో సంప్రదింపులకోసం మాత్రమే అతడు పారిస్‌కు రప్పించబడుతున్నాడనికూడా ఈ ప్రతినిధి అన్నారు.

"మరొక ప్రపంచ యుద్ధం తప్పాలంటే"

అంతర్జాతీయ సామరస్యం హెచ్చాలి

శ్రీ లంక సుందరం హెచ్చరిక

న్యూయార్క్, ఫిబ్రవరి 9—

మిత్రరాజ్య సమితి అసెంబ్లీ సమావేశానికి భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా వెళ్ళిన డాక్టర్ లంక సుందరంగారు న్యూయార్క్‌నుంచి లండన్‌కు విమానంమీద బయలుదేరి వెళ్ళడానికి పూర్వం రాయిటర్ విలేఖరితో ఇలా అన్నారు:

"ప్రపంచ వ్యవహారాలలో తనకు నిమిత్తంలేనట్లు వర్తించడానికి అమెరికాకు అవకాశమీయడంవల్ల, భారత స్వాతంత్ర్య సంసిద్ధికి, మిత్రరాజ్యసమితి భావికికూడా అనర్థం వాటిల్లగలదు.

"చైనాలో అమెరికా తన ఇచ్చవచ్చిన పోకడ వ్యవహరించడానికి అంగీకరిస్తూ, ఇండియా స్వాతంత్ర్యవిషయంలో జోక్యం కలిగించుకొనని అమెరికానుంచి బ్రిటన్ హామీపొందినట్లు పెక్కుమంది ఉన్నతోద్యోగులతోడి సంభాషణవల్ల నాకు వ్యక్తమైంది.

"1920, 1930 ప్రాంతాలలో నానాజాతి సమితిలో సభ్యత్వంగల రాజ్యాల మధ్య [illegible] స్పష్టమైనసందర్భాన్ని కనిపించిన [illegible] ఇప్పుడు మిత్రరాజ్య సమితిలో కూడా దృగ్గోచర మౌతున్నవి. మరొక ప్రపంచ సంగ్రామం సంభవించకుండా వారించాలంటే ప్రపంచ ప్రజలు ఈ వైఖరిపట్ల ఆందోళన జరిపి, జాగ్రత్తపడడం అవశ్యకం."

బెర్లిన్, ఫిబ్రవరి 9—

బెర్లిన్‌లోని బ్రిటిష్ ఆక్రమితమండలంలోని ఒక నాట్యమందిరాన నిన్న రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంకారణంగా 60 మందికిపైన 70 మందికి లోపుగా స్త్రీపురుషులు మరణించారని తెలుస్తున్నది.

చెకోస్లోవకియాలో హంగరియనులు

హంగరియన్ విదేశాంగమంత్రి ప్రకటన

పారిస్ ఫిబ్రవరి 9—

చెకోస్లోవకియాలోని హంగరియన్ మైనారిటీపట్ల చెకోస్లోవక్ ప్రభుత్వం న్యాయముగా వర్తించడంలేదని, హంగరీ మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యవలెనని హంగరియన్ విదేశాంగమంత్రి డాక్టర్ జానోస్ గ్యోంగ్యోసి నేడిక్కడ ఒక ఇంటర్వ్యూసందర్భంలో అన్నారు.

చెకోస్లోవకియాలోని [illegible] విషయమై ఫిబ్రవరి ఆయిదవ తేదీన అగ్రరాజ్య చతుష్టయానికి హంగరియన్ ప్రభుత్వం ఒక మెమోరాండం అందజేసిందనీ, చెకోస్లోవకియా అంతర్భాగంలోకి పంపివేయబడకుండా తప్పించుకొనడానికి హంగరియనులు అనేకులు [illegible] సుడెటన్ [illegible] చెకోస్లోవకియాకు [illegible] అన్నారు.

చెకోస్లోవకియాలోని హంగరియనులకు పౌరస్వత్వాలు తొలగించబడినవని కూడా ఇతడు ఆరోపించాడు.

జావాలో పోరాటం

డచ్చివారికి అమెరికన్ ఆయుధాల సరఫరాపై ఇండొనీసియనుల ఆందోళన

బటేవియా, ఫిబ్రవరి 9—

"జావాలో డచ్చిసైన్యాలు అమెరికన్ ఆయుధాలను ప్రయోగించడం ఇండొనీసియనులకు కలవరపాటు కలిగిస్తున్నది" అని ఒక ఇండొనీసియన్ ఉద్యోగి నేడు వెల్లడించారు.

"సోయెర్‌బజారంగంలో అమెరికనుంచే శిక్షణ పొంది, అమెరికన్ ఆయుధసన్నద్ధమైన ఒక డచ్చి సైనికదళం వున్నదనీ, ఈ దళం అమెరికన్ టాంకులను, విమానాలను ఇండొనీసియనులపై ప్రయోగిస్తున్నదనీ, చెబుతూ ఈ ఉద్యోగి ఇంకా ఇలా అన్నారు:

"డచ్చి సైనికులు ఇండొనీసియనులపై ప్రయోగిస్తున్న ఆయుధాలేమి, విమానాలేమి యుద్ధకాలంలో జర్మనులపైన, జపానీస్‌పైన ప్రయోగించడానికి నిర్దేశించబడినట్టివి. ఈ ఆయుధాలు శత్రువుపై ఉపయోగించబడలేదు. మాపై ప్రయోగించబడుతున్నవి.

"యుద్ధం ముగిసినతర్వాత అమెరికనులు తమ ఆయుధసామగ్రిని విక్రయించడం విరమించుకొనినారు. అయితే ఇటీవల మనీలాలో డచ్చివారు అమెరికనులనుంచి కొన్న ఆయుధాలు ఒక ఓడనిండుగా జావాకు వచ్చినవి. అమెరికనులు ఈ సందర్భంలో పక్షపాతబుద్ధిని ప్రదర్శిస్తున్నారనక తీరదు."

"ఫిలిప్పీన్స్, మొరటాయ్ దీవులనుంచి సౌత్‌సీ మీదుగా ఇండొనీసియనులు రహస్యంగా అమెరికన్ ఆయుధాలను తెప్పించుకుంటున్నారు" అని డచ్చి సైన్యానికి చెందిన గూఢచారిశాఖ ఉద్యోగులు నేడు అన్నారు.

కొంత అమెరికన్ ఆయుధసామగ్రి చైనా నుంచి ఇండో-చైనాకు, అక్కడనుంచి ఇండొనీసియాకు దాటించబడిందనీ ఇండో-చైనాలో సంఘర్షణలు ప్రారంభంకావడంతో ఈ ఆయుధాల రవాణా నిలిచిపోయిందనీ వీరు అంటున్నారు.

అమెరికన్ ఆయుధాలు కొన్ని ఇండొనీసియాకు వచ్చినమాట వాస్తవమేగాని, వాటిని రహస్యంగా గొనివచ్చిన చైనీస్‌నుంచి ఇండొనీసియనులు విపరీతమైన వెలకు కొన్నారని ఇండొనీసియన్ ఉద్యోగి అన్నారు.

అమెరికాలోనే తయారైన మరికొన్ని ఆయుధాలు బ్రిటిష్ భారతీయ సైన్యాలద్వారా తమకు అందినవనీ, ఈ ఆయుధాలు అమెరికావే అయినప్పటికీ బ్రిటిష్‌వారికి చెందినవేననీ కొందరు డచ్చి సైనికోద్యోగులు అన్నారు.

ఇండొనీసియాలో అమెరికన్ ఆయుధ సామగ్రి ఎంత వున్నదో అంచనావేసి చెప్పడం కష్టసాధ్యమనికూడా వీరు అన్నారు.

ఇండొనీసియనులు ఉపయోగిస్తున్న ఆయుధాలు చాలామట్టుకు జాపనీస్‌వనీ, జపాన్ లొంగిపోయిన సమయంలో, ఇండొనీసియనులు వారి ఆయుధ సామగ్రిని వశపరచుకొన్నారని విదేశ వార్తాపత్రికా విలేఖరులు తెలుపుతున్నారు.

చైనాలో అంతర్యుద్ధం లిన్యీపై పంచముఖ విజృంభణ

ప్రభుత్వ సైన్యాలచే

నాన్‌కింగ్ ఫిబ్రవరి 9—

చైనీస్ ప్రభుత్వ సేనలు చైనీస్ కమ్యూనిస్టు కేంద్రం లిన్యీలో ప్రవేశించినట్లు ఇంతకుముందు వెలువడిన వార్తలు నిజంకావని, ప్రభుత్వసైన్యం లిన్యీపై ముట్టడికి అయిదుదళాలుగా విభాగించబడినదనీ తెలుస్తున్నది.

జనరల్ హోయింగ్ హూ నాయకత్వంలో ఒక దళం లిన్యీకి దక్షిణంగా 30 మైళ్ళదూరంలో చైనీస్ కమ్యూనిస్టుసేనలను ఎదుర్కొంటున్నదనీ, మరొకదళం లిన్యీకి నైరుత్యంగా 30 మైళ్ళ దూరంలోని టాంగ్‌చెంగ్‌ను సమీపిస్తున్నదనీ, మరొక దళం లిన్యీకి కనుచూపుదూరంలో వున్నదనీ తెలుస్తున్నది.

కూర్చుహోనాన్‌లో మూడేకి పశ్చిమాన కొన్ని మైళ్లదూరంలోని షాంగ్‌పిదగ్గర చైనీస్ ప్రభుత్వ-కమ్యూనిస్టు బలాల మధ్య పోరాటం జరుగుతున్నదట.

గిండీ, ఫిబ్రవరి 9—

మద్రాసు గవర్నరు ఈ నెల 14 వ తేదీ మొదలు 21 వ తేదీవరకు మధుర, రామనాడ్ జిల్లాలలో పర్యటన సాగించి, 22 వ తేదీన తిరిగి మద్రాసు చేరుకుంటారు.

కడుపునొప్పి గురించి భయపడ నవసరంలేదు!



కడుపునొప్పి అజీర్ణానికి చిహ్నం. వెంటనే బాధ నివారణకు ఒకటి లేక రెండు రెన్నీస్ బిళ్లలను చప్పరించండి. రుచ్యమైన ఈ బిళ్లలు నోటిలో సులభంగా కరిగి, జీర్ణకోశంలో ప్రవేశిస్తాయి. అవి జీర్ణకోశంలోని అమ్లాంశను త్వరలో నిరివచేస్తాయి. వెంటనే బాధ మాయమౌతుంది. కడుపు ఉబ్బరం, అజీర్ణం మున్నగువాటికి అనువైన ఆధారనివారణం. చాలకాలంగా బాధ తగ్గకపోతే మీరు వైద్యునిదగ్గిర వెళ్లవలసి వుంటుంది.

DIGESTIF
RENNIES

మంచి కెమిస్టు లందరివద్ద దొరుకుతుంది.



డైజెస్టిఫ్ రెన్నీస్ 25 బిళ్లలుగల ప్యాకెట్లలో లభిస్తుంది ప్రతిబిళ్లకు వేరే కాగితం చుట్టి వుంటుంది.

దీ సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్

ఆర్మీనియన్ వీధి, పోస్టుబాక్సు నెం. 182, మద్రాసు

అంతకంతకు అభివృద్ధి పొందుతున్నది

నూతనంగా జరిగిన వ్యాపారం

1946	....	రు. 81,00,000 లకు మించివున్నది
1945	....	రు. 67,00,000 లకు దాదాపు
1944	....	రు. 36,00,000 లకు దాదాపు

1945 డిసెంబరు 31 వ తేదీని చేయబడిన సొసైటీ మూడవ వాల్యుయేషన్‌లో అధిక లాభం వచ్చినట్లు తెలుస్తున్నది. వాల్యుయేషన్ నాటికి అమలులోవున్న ప్రాఫిట్ పాలిసీ హోల్డర్లందరికి రివర్షనరీ బోనసుల నివ్వవలసినదని ఆక్ట్యుయరీ సిఫార్సుచేస్తున్నారు.



EASTERN C.388

"హొటల్ బృందావన్"

2 వ లైను - అరండల్ పేట - గుంటూరు

కాఫీ, భోజన అండ్ వసతి గృహం

అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,668
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 లకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుకొరకు అంగీకరింతురు —

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 ఫిబ్రవరి 30 వ తేది వరకు ఈ డిపాజిట్లను స్వీకరించబడును.

(బోర్డువారి అనుమతి)
యస్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.

మెదడుకు: నరములకు

అశ్వగంధాది కల్పం

విటమినులు, కాల్షియం & కస్తూరిగలది. పిపాస, ఎన్నత్తువ, అజీర్ణము, వీర్య ము పలుచ బడుట, నరముల బలహీనత, మర్మ నపుంసకత్వము మానుపు. నవశోభా శక్తి అతిశయించును. బుద్ధితో పని చేయువారికి అమృతం అర్ధకు తిలసంపర రసాయనం. (20 రోజులకు దట్టీ రూ. 5/-) పోస్టుఖర్చువేరు

చరకాశ్రమం: ఆయుర్వేద ఫార్మసి. 199, వన్నెంబజారు, గుంటూరు

(బ్రాంచీలు — బెజవాడ (టౌను పోలీసుస్టేషను వడమర వీధి). నరసరావుపేట.

అమ్మకం

మావద్ద చెరకు గానుగలు, మిషను గానుగలు, చమురు రాట్నములు, పప్పు రాట్నములు, షెల్లర్లు, పైరుబాల్సు, ఎక్స్ పెల్లరు పార్టులు, 22", 24", 25" ...జు పిల్లరు ప్రెస్సులు తయారుగా వున్నవి. వాటరు జాకట్లు, పిస్టనులు ...రాలు ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారుచేసి యివ్వగలము.

...నల్ యింజనీరింగ్ వర్క్సు,
చోడే అప్పారావు, కాకినాడ.

మాదర్ శాండల్ ఆయింట్మెంట్

చర్మరోగ నివారిణి

టి. ఎ. ఎస్. ...
4, ...వీధి, మద్రాసు.

...ద్యముగా గమనింపవలసిన విషయము ఏది?

...కరమైనవస్తువు చేతికందినవానిని తుటించి, ఆరోగ్యము బోగొట్టుకొని మందులకోసం వృధాగా ద్రవ్యము వ్యయముచేయు విధమునను కొందరు కరవముగ దొరకునట్టి కృత్రిమపు వస్తువు లను కొని ఉపయోగించి కాలక్రమేమున తల నొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్ర లేమి, నరముల బలహీనము తగ్గుట, దృష్టి మాంద్యము మున్నగు వ్యాధులకులోనై, ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు.

కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవని లేక, వచ్చుచున్నవి అనునది ప్రజలు గుర్తించటంలేదు. ఏలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయటకు తెలియుటలేదు. కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు. కృత్రిమపునస్యాలను కన్నెత్తియైన చూడటం లేదు.

శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై పుట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పు వుండదు. నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపదగినది. నేడే పరీక్షించి, దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ

తపాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

"Break Pills" దిగంబర మునివుంగవులచే కనిపెట్టబడినవి. దన విషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి పర్యాప్తముగ కలిగించుటకు సీసా రు. 5/-. డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

యౌవన సౌకుమార్యాన్ని
సంరక్షించుకోడానికి
నిత్యం ఉపయోగింపవలసినది

కామినియా స్నో

— రిజిస్టర్డ్ —

అనుకరణలను చూచి మోసపోవద్దు

ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.

బుడ్డి ఒకటికి వెల రు. 1/-

వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
285, జుమ్మా మసీద్, బొంబాయి

కృష్ణా జిల్లా మోటారు కార్మికుల సమ్మె విరమణ

ఎక్కువ జీతా లీయడానికి నిర్ణయం

బందరు, ఫిబ్రవరి 7—

ఫిబ్రవరి 2 వ తేదీనుండి కృష్ణాజిల్లా మోటారు కార్మికసంఘమువారి యాజమాన్యాని గుడివాడలో ప్రారంభింపబడిన మోటారు కార్మికుల సమ్మె నిన్నటి రాత్రినుండి విరమింపబడింది. కృష్ణాజిల్లా కలెక్టరుగారు శ్రీ యస్ యస్. మణిగారి జోక్యం వల్ల బస్సు యజమానులు, జిల్లా మోటారు కార్మిక సంఘంలో రాజీపడిరి. ఈ రాజీషరతుల ఆగ్రిమెంటు కార్మికసంఘంతరపున శ్రీ యుల్లంరాజు వెంకట్రావుగారు, మోటారు యజమానులు దస్కతులుచేయగా, జిల్లా కలెక్టరుగారు రాజీకాయ పరుస్తూ వారుకూడా దస్కతుచేశారు రాజీప్రకారం 8 తేదీనుండి డ్రైవరుకు రు 60/- కండక్టర్లకు రు. 43/- క్లీనరుకు రూ. 31/- చెకింగు ఇన్స్పెక్టరుకు రు 41/- బస్సుస్టాండ్ సూపరైజరుకు రు 41/- చొప్పున నెలజీతం, బయటగ్రామాలకు పంపబడినప్పుడు, రోజుకు 8 అణాలు అలవెన్సు యిచ్చుటకును, సమ్మెలోచేరిన వర్కర్లను పనిమండి తొలగించుటగాని, మరేవిధముగా శిక్షించకుండుటకును ఒప్పుకోబడింది. ఈ షరతులు జిల్లాలో వున్న అన్ని బస్సు సర్వీసులవారు అమలు జరపవలసివున్నది.

కార్మికసంస్థల మెమోరాండమ్

మంత్రి గిరిగారి పరిశీలన

మద్రాసు, ఫిబ్రవరి 9—

లేబర్ యూనియన్ల పెక్కింటి తరపున టి. ఎస్. రామానుజంగారు అందజేసిన మెమోరాండమ్ను కార్మికశాఖమంత్రి శ్రీ వి. వి. గిరిగారు పరిశీలిస్తున్నారు

పారిశ్రామిక, వ్యాపార, వ్యావసాయిక సంస్థలన్నింటిలోను కనీసపు వేతనాలను గ్యారంటీ చేయడము. కరవులు హెచ్చించి, వ్యాధిగ్రస్తులకు సౌకర్యములు చేకూర్చడం, సహకార పద్ధతులలో కార్మికులకు గృహనిర్మాణం, మిల్లు గుడ్డలు పేదలకే వంచి, చేనేత గుడ్డలు, ఖద్దరు మున్నగు ఖరీదైనవి ధనవంతులకు కేటాయించడం, వంటచెరకు స్వల్పజీతగాండ్రకు మాత్రమే ఇచ్చి, బొగ్గులు పెద్ద జీతగాండ్రకు పంచిపెట్టే ఏర్పాటు, ప్రతిగ్రామానికి ఒక్కొక్క వయోజన పాఠశాల నిర్మాణము మున్నగు పర్నాలుగు విషయాలను ఈ మెమోరాండమ్లో కోరారు.

ఈ విషయాలన్నింటిని కార్మిక శాఖమంత్రి శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

బరంపురం మునిసిపల్ ఉద్యోగులు

జీతా లెక్కువ చేయకపోతే సమ్మెజరుప నిశ్చయం

(మన విలేఖరి)

బరంపురం, ఫిబ్రవరి 7—

నిన్న బరంపురం టౌనుహాలులో మునిసిపల్ ఉద్యోగులు యావన్మంది సమావేశమై, మార్చి 6 వ తేదీలోగా తమ జీతాల స్కేలు రివైజుచేయక పోయినా, కరువుభత్యం గవర్నమెంటు రేటు ప్రకారం యివ్వకపోయినా, ఆ రోజు లగాయితు సమ్మెకట్టుటకు నిశ్చయించుకున్నారు.

మునిసిపల్ ఉద్యోగస్థులతరపున ప్రభుత్వంతో సంప్రదించుటకు శ్రీ మోదర్లి సీతారామయ్య, ఆర్. సి మిశ్రోగారలను నియమించారు.

విద్యార్థుల సమ్మె ముగింపు

కటకం విద్యార్థుల సమ్మె ఫిబ్రవరి 3 తో ముగియగా, ఆ సమ్మెపట్ల సానుభూతిగా యిచ్చట యీ మధ్య సమ్మె చేసిన స్థానిక విద్యార్థులు తమ సమ్మెను ఉపసంహరించుకొన్నారు

ఎన్. జి. ఓ. ల అసంతృప్తి

మద్రాసు, ఫిబ్రవరి 9—

నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘం కేంద్ర కార్యవర్గసభ కె జగదీశయ్యార్ అధ్యక్షతను సమావేశమై, ప్రభుత్వంవారు సూచించిన జీతముమార్పుపట్ల ఎన్. జి. ఓ లందరి అసంతృప్తిని వెల్లడిచేస్తూ ఈవిషయమై ప్రభుత్వంవారు పునర్విమర్శించాలని తీర్మానించారు

కేంద్రప్రభుత్వపు వేతనసంఘం విచారణ సంఘం వారి సిఫార్సులు అందేలోగా ప్రభుత్వంవారి సూచనలోగల కొన్ని లోటులను ప్రభుత్వంవారికి వెల్లడిచేసి, సరిదిద్దించుటకు కార్యవర్గంవారికి సభవారు అధికార మిచ్చారు.

ఎన్ జి. ఓ ల వాదాన్ని మంత్రులకు శాసనసభ్యులకు నచ్చచెప్పుటకు కూడా నిశ్చయించారు

రాబోయే రాష్ట్ర మహాసభ విశాఖపట్నంలో ఈస్టరు సెలవులలో జరుపుటకు నిర్ణయించారు.

బర్మా కాందిశీకులకు ప్రభుత్వ సహాయం

చెక్కిలి, ఫిబ్రవరి 6—

చెక్కిలితాలూకా బర్మా కాందిశీకులు మొన్న శ్రీ మలిపెద్ది కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై, ప్రభుత్వంవారు తమకు యిస్తున్న భత్తెములు ఈ నెలతో రద్దు చేయరాదని, కనీసం మరి ఒక సంవత్సరంపాటు యీయవలెనని, వ్యవసాయకూలీలలో ప్రభుత్వము నెకొల్పబడిన వ్యవసాయక్షేత్రము సత్వరం సముద్రతీరగ్రామములలోకూడ నెలకొల్ప వలెనని కోరుతూ తీర్మానించారు.

కాన్పూరు ఫిబ్రవరి 8—

అఖిలభారత ఆయుర్వేద సమ్మేళన 35 వ వార్షిక సమావేశం ఈ నెల 12 వ తేదీ మొదలు 16 వ తేదీవరకు కాన్పూర్ జిల్లా, సరినాల్లో జరుగును.

ఈ సమావేశానికి డాక్టర్ ఆనంద లక్ష్మిపతిగారు అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

శ్రీకాకుళం

ఉత్తర విశాఖజిల్లా బట్టలవర్తకులు కిల్లి అప్పలనాయుడుగారి అధ్యక్షతను 6 వ తేదీ సాయంత్రం శ్రీ రామకృష్ణా థియేటరులో సమావేశమై. ప్రస్తుత విశాఖపట్నం జిల్లాను రెండుగా విభజిస్తూ ఉత్తరవిశాఖజిల్లాను శ్రీకాకుళమును ముఖ్యపట్టణముగా చేస్తూ, మద్రాసు ప్రభుత్వంవారుచేసిన ఉత్తరువును బలపరుస్తూ తీర్మానించారు. ఉత్తర విశాఖజిల్లా టెక్స్టైల్ కంట్రోలు ఆఫీసు శ్రీకాకుళంలోనే వుంచవలెనని ప్రభుత్వంవారిని కోరారు.

హిందూపురం

శ్రీ పెన్నలూరి వెంకటరామప్రభకర్మగారి అధ్యక్షతను శ్రీ కృష్ణదేవరాయ జయంతి హంపీ ఇన్స్టిట్యూటు భవనమున మంగళవారం జరుపబడింది. మహాకవి భీమరావుగారు సభను ప్రారంభించారు "సాధన" సంపాదకులు శ్రీ పప్పూరి రామాచార్యులవారు "ఆముక్తమాల్యద" గ్రంథపఠన గావించారు అనేకమంది కవులు, పండితులు శ్రీ కృష్ణదేవరాయలనుగురించి ఉపన్యసించారు.

ఎలమంచిలి

ఈ వారం విజయనగరంలో జరిగిన విశాఖపట్నం జిల్లా ఎథెలెటిక్స్ లీగ్, వ్యాయామక్రీడల సందర్భంగా, ఎలమంచిలి బోర్డు హైస్కూల్ సీనియర్ హాకీలో పాల్గొని జిల్లా రోలింగుకప్పును, కాండక్టు షీల్డును గెలుపొందింది. 6 వ తేదీ సాయంత్రం హైస్కూలు విద్యార్థులు గొప్ప ఊరేగింపుతో ఆ కప్పు, షీల్డు రెంటిని తీసికొని వెళ్లారు.

తాడేపల్లిగూడెం

ఇచ్చట కొబ్బరినూనె, అగ్గిపెట్టెలు చాలా రోజులనుంచి దొరకుటలేదు. బెల్లముకు కంట్రోలువచ్చునని తెలిసి. క్రిందటి ఆదివారం సంతకు బెల్లం కూడా రాలేదు.

రాజమండ్రి

అనకాపల్లికి ఎగుమతిచేయబడి బస్సులో తీసుకొనిపోవుచుండిన 28 డబ్బాల కొబ్బరినూనెను, ఈ రోజు స్పెషల్ బ్రాంచి సబ్ యిన్స్పెక్టరు వెంకటేశ్వర రావుగారు పట్టుకొన్నారు.

బాపట్ల

బాపట్ల ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘ కార్యదర్శి 7 వ తేదీ రాత్రి సుమారు 11 గంటలవేళ అమ్ముల పాలెం రోడ్డుమీద ఒక లారీలో 50 బస్తాల ధాన్యము రవాణా అవుతుండగా, పరిమైన పర్మిట్లు లేనికారణాన పట్టుకొని, రెవిన్యూ అధికార్లకు ఒప్పజెప్పారు. తహశీల్దారుగారు విచారణచేస్తున్నారు.

రాజంపేట

రాజంపేట భూమి తనఖాబ్యాంక్ డైరెక్టర్ల కార్యవర్గ ఎన్నికలు 7వ తేదీని శ్రీ యం వెంకట రంగారెడ్డి (గుండ్లూరు) గారి అధ్యక్షతన జరిగినది అధ్యక్షులుగా యం. వెంకటరంగారెడ్డిగారిని, ఉపాధ్యక్షులుగా గాలా పిచ్చిరెడ్డిగారిని, కార్యదర్శిగా శ్రీ వి. ఆర్. సత్యనారాయణగారిని, కోశాధికారిగా కె నరసారెడ్డిగారిని ఎన్నుకున్నారు.

కాకినాడ

శ్రీ ఉపనిషత్ స్వాములవారు 6 వ తేదీనాటికి పదిహేను రోజులనుండి రామారావుపేట ఈశ్వర పుస్తక భాండార సమీపమున ఉపనిషత్తులగూర్చి ఉపన్యసిస్తున్నారు.

శ్రీ భమిడి లక్ష్మీనారాయణ శాస్త్రిగారు తూర్పు గోదావరిజిల్లా విద్యాశాఖాధికారిగా వార్డి వున్ను కొన్నారు.

నర్సాపురం

నర్సాపురం ఉత్పత్తిదారులు, కొనుగోలుదారుల సహకార సంఘ డైరెక్టర్లు 7 వ తేదీన శ్రీ సి జోగారావుగారి అధ్యక్షతను సమావేశమై, శ్రీ జక్కం శెట్టి వెంకటసుబ్బారావుగారిని అధ్యక్షులుగాను, శ్రీ దండు సూర్యరాజుగారిని ఉపాధ్యక్షులుగాను ఎన్నుకున్నారు.

నిడుబ్రోలు

ప్రభుత్వంవారిచే మునుపల్లె కేంద్రంలో స్థాపింపబడిన కోఆపరేటివ్ స్టోర్సుకు అధ్యక్షులుగా శ్రీ సూదనగుంట అప్పారావుగారు యెన్నుకోబడినారు. వప్పులతాడిపర్తినుండి శ్రీ వేణుగోపాల రైస్ మిల్లువారు పడమట గ్రామాలకు పంపుచున్న 120 బస్తాల ధాన్యమును 7 వ తేదీ పొన్నూరు డిప్యూటీ తహశీల్దార్ పాండ్రపాడు క్యాంపుకు వెళ్తూ, మార్గమధ్యములో మున్నవద్ద పట్టుకొని, అచ్చటనే పల్వచేశారు.

అనంతపురంజిల్లా కాంగ్రెస్ సంఘం

కార్యవర్గంపై విశ్వాసరాహిత్యం

అనంతపురం, ఫిబ్రవరి 9—

అనంతపురంజిల్లా కాంగ్రెస్ సంఘ అధ్యక్షునిమీదను, కార్యనిర్వాహక సభ్యులమీదను విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ, జిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశంలో ఒక తీర్మానాన్ని చర్చించుటకు అవకాశం కలుగజేయవలెనని 42 మంది జిల్లా కాంగ్రెస్ సభ్యులు అధ్యక్షుని కోరినట్లు తెలుస్తున్నది.

అనంతపురం తాలూకా కాంగ్రెసు మహాసభ

అనంతపురం తాలూకా కాంగ్రెసు రాజకీయ మహాసభ ఫిబ్రవరి 15 వ తేదీన బండమీదపల్లి గ్రామంలో, మద్రాసుప్రభుత్వ పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ క్రొవ్విడి లింగరాజుగారి అధ్యక్షతన జరుగుతుంది.

నౌపడా ఉప్పుగల్లీ రైతుకూలీ మహాసభ

టెక్కలి, ఫిబ్రవరి 3—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను నౌపడా రైతుకూలీ మహాసభ నేటి సాయంకాలం జరిగింది. రాష్ట్ర కాంగ్రెసు సంయుక్తకార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్నగారు త్రివర్ణ జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు. రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గసభ్యుడు శ్రీ గొట్టిముక్కల రామచంద్రరాజుగారు సభను ప్రారంభించారు.

1930 లో గాంధీమహాత్ముని దండి సత్యాగ్రహంతోపాటు కాంగ్రెసు చరిత్రలో ప్రఖ్యాతి వహించిన నౌపడా ఉప్పుసత్యాగ్రహ సమరచరిత్రను జ్ఞాపకముచేస్తూ, శ్రీ రెడ్డిగారు నౌపడా ఉప్పుగల్లికి చెందిన 16 000 కూలీలు, 4,000 రైతులుగల 27 గ్రామాల కార్మికులు ఐకమత్యసాధనకు కృషిచేయాలని చెప్పారు. జిల్లా ఉప్పుగల్లీ రైతుసంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ లచ్చన్నగారికి బంది స్వరాజ్యసమరానికి సంసిద్ధులమని రైతులు వాగ్దానంచేశారు.

కంపెనీలకు, రైతులకు ఏర్పడే తగవులను పరిష్కరించడానికి న్యాయస్థానాలను ఏర్పరచాలనీ, అధికకాలం పనిచేయించిన కూలీలకు అధికవేతన మివ్వాలనీ, కూలీలను నీచంగా చూడరాదనీ, ప్రస్తుతం 20 గరిశల కుప్పకు యిస్తున్న రు. 1900 లను రు 2400 వరకు పెంచాలనీ, ఉత్తరవిశాఖజిల్లాను శ్రీకాకుళంజిల్లా అని వ్యవహరించాలనీ మద్యనిషేధాన్ని యీ జిల్లాలోగూడ త్వరలో అమలుపరచాలనీ తీర్మానాలు చేయబడినవి.

ఒరిస్సా ప్రధాని మద్రాసు రాక

విద్యార్థి కాంగ్రెస్ సమావేశం సందర్భంలో

మద్రాసు, ఫిబ్రవరి 9—

అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ మద్రాసుశాఖ తృతీయ వార్షికసమావేశం ఫిబ్రవరి 15.16 తేదీలలో జరుగును

ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ ఈ సభకు ప్రారంభోత్సవం జరుపుతారు

అనేకమంది ప్రముఖ నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

విశాఖ జిల్లా విభజన పట్ల అసమ్మతి

కలెక్టరువద్దకు రాయబారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 2—

నిన్న ప్రొద్దుట 11.30 గంటలకు, శ్రీ డి. శ్రీరామ శాస్త్రిగారి నాయకత్వాన, శ్రీ వెలుటూరి దుర్గాప్రసాదరావు గారు, కంచాల సర్వేశ్వరశాస్త్రి, వడ్లమూడి అప్పారావు మొదలైన పుర ప్రముఖులు, జిల్లా కలెక్టరును సందర్శించి, విశాఖపట్నం జిల్లా విభజన ప్రస్తుతము అనవసరము, అసంతృప్తికరము అని వకారణంగా నిరూపిస్తూ ఒక మెమోరాండము దాఖలు చేశారు.

కేంద్ర నిర్వాహకవర్గము కార్యదర్శి శ్రీ వి అప్పారావు మెమోరాండములోని ముఖ్యాంశములు కలెక్టరుగారితో విన్నవిస్తూ 1936 కు పూర్వం యీ జిల్లాలో 24 తాలూకాలు ఉండెడివి. ఒరిస్సా రాష్ట్రము ఏర్పాటుతో 4 తాలూకాలు పోయి 20 మాత్రమే మిగులుటచే విభజన అనవసరమని, తిరిగి ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిపోయిన తెలుగు తాలూకాలు మొత్తం 9 వరకు రావలసినవి వస్తే అప్పటిలో విభజన ప్రస్తావన సమంజసముగా ఉండునని తెలియజేశారు.

కలెక్టరుగారు సావధానముగా రాయబారులు చెప్పిన విషయాలు విని, మార్చి 5 వ తేదీవరకు, జిల్లాలోని సంస్థలుగాని, ప్రముఖులుగాని వచ్చి విభజనగూర్చి తెలియజేయదలచిన విషయములను తను వినుటకు సంసిద్ధుడనని తెలిపారు.

శ్రీ కె. సుందరరామయ్యగారి నాయకత్వమున విజయనగరమునుండి ఒక రాయబారం కూడా శ్రీ కలెక్టరుగారిని సందర్శించి. ప్రస్తుతం విశాఖజిల్లా విభజన కూడదని అభిప్రాయం వెల్లడించారు.

అంతర్వేది తీర్థయాత్రికులకు యువజనకాంగ్రెస్ సేవ

రాజోలు, ఫిబ్రవరి 3—

రాజోలుతాలూకా యువజన కాంగ్రెస్వారు జనవరి 31 వ తేది అంతర్వేదిలో జరిగిన బ్రహ్మాండమైన తీర్థంలో 80 మంది వాలంటీయులతోను, వైజ్ఞానిక ప్రదర్శనాలతోను ఉచితవైద్య సహాయముతోను, శిబిర నిర్మాణంచేసి, మారి పోయిన పిల్లలను దాదాపు 45 మందిని వారివారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు ఎంతో మంది రోగపీడితులకు ఉచితవైద్యసహాయంచేశారు. రాత్రులందు కొత్త పద్ధతులలో ప్రచారకులు చెప్పి రాజకీయ ప్రచారంచేశారు

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం

నంద్యాల ఫిబ్రవరి 5—

గత శనివారం పాణ్యంలో శ్రీ ఎస్ వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగిన కర్నూలు జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యవర్గ సమావేశంలో ఇటీవల మద్రాసు ప్రభుత్వం వారు నిర్ణయించిన ఉపాధ్యాయుల జీతాల పట్ల తీవ్రమైన అసమ్మతిని తెలుపుతూ, ఇదివరలో ఉపాధ్యాయుల యూనియన్వారు తెలిపిన ప్రకారం జీతాల నివ్వాలని కోరుతూ తీర్మానం చేయబడింది. గుంటూరులో ఎలిమెంటరీస్కూల్ల ఉపాధ్యాయులు చెస్తున్న నిరశనవ్రతంపట్ల సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వంవారు వెంటనే జోక్యం కలుగజేసుకోవాలని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

విపణి వీథి

చనుక రేటు

మద్రాసు, ఫిబ్రవరి 10—

	రు.అ.పై.
నవరం చిల్లరధర	89.4.0
పాట్లా బంగారం	108. 8.0
మూసా బంగారం	107. 8.0
వెండి వందతులాలు	159. 8.0
వెండి తులం	1.10.0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)

8¼ మణుగు "లోకాట్"	రూ 58-11-6
9 మణుగు "కగోరీ"	రూ 64- 9.0

కొబ్బరినూనె

88 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	295.0.0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ నరకు కొత్తది

ఎక్స్పెల్లర్ ధర కంట్రోలు ధర	80.10.0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
మంగళవారం ఫిబ్రవరి 11-వ తేదీ
షష్ఠి సా. 3.58 గంటలవరకు
చిత్ర నక్షత్రం ఉ॥ 8.22 గంటలవరకు
వర్జ్యం. వ 2.15 నుంచి 3.58 గం॥వరకు

పంజాబ్ ముస్లింలీగ్ సభ్యుల నిరాహార దీక్ష

జెయిళ్లలో అసౌకర్యాల ఆరోపణ

లాహోర్, ఫిబ్రవరి 9—

లాహోర్ సివిల్లైన్సు ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు చౌదరీ అబ్దుల్కరీమ్, ప్రొఫెసర్ ఇనాయత్ ఉల్లాఖాన్లతో సహా లాహోర్ బోర్స్టాల్ జైలులో నిర్బంధింపబడిన 64 మంది, జైలు అధికారులు తమను సరిగా చూడటం లేదన్న మిషపై ఈ రోజు ఉదయంనుంచి నిరాహారదీక్షకు పూనుకున్నట్లు పంజాబు రాష్ట్ర ముస్లిమ్ లీగ్కు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

లాహోర్ జైలులో నిర్బంధింపబడినవారిని నవాబ్ మజనాపర్ అలీఖాన్ ఇంటర్వ్యూ చేయుటకు కోరగా, పంజాబు ప్రభుత్వంవారు నిరాకరించారట.

ఊరేగింపుపై రాళ్లవర్షం

ఈ రోజు సాయంకాలం ఒక ముస్లిమ్ లీగ్ ఊరేగింపు జరుగుచుండగా బేడన్ రోడ్డులో ఒక ఇంటిపైనుంచి ఎవరో రాళ్లు రువ్వుటవల్ల ఊరేగింపులోఉన్న ఒక ముస్లిమ్కు పెద్దగాయం తగిలింది ఏమ్మట అతను అస్పత్రిలో మరణించాడు.

ముస్లిమ్ లీగ్ పోరాటం ప్రారంభమైన తర్వాత ప్రాణనష్టం కలగడానికి ఇదే తొలిసారి

ఈ అల్లరి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా పోలీసువారు వెంటనేవచ్చి బందోబస్తులు చేశారు కొందరు ముస్లిమ్ లీగ్ సభ్యులు కూడా ముస్లిములకు నచ్చజెప్పి గుంపు చెదరగొట్టారు.

పోలీసు దర్యాప్తులు జరుగుతున్నవి.

నాభా సంస్థానంలో అరెస్టులు

పాటియాలా, ఫిబ్రవరి 8—

144 వ సెక్షన్ అతిక్రమించినందుకు నాభా సంస్థానంలో మొన్న గురువారంనాడు 12 మందిని అరెస్టుచేశారని అధికారరీత్యాప్రకటించారు. ఈ 12 మంది ఫరీద్కోట సంస్థాన ప్రజలట

నాభా సంస్థానంలో కొందరు గ్రామస్థులు కాంగ్రెస్ పతాకాన్ని అమర్యాదచేశారన్న వార్త అసత్యమనికూడా ఈ ప్రకటనలో ఉన్నది.

ఉత్పత్తిదారుల-కొనుగోలుదారుల సహకార సంఘాలు

లాభాలతో పనిచేస్తవని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 8—

ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల సహకార సంఘాల స్థాపనసందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటించారు.

"సహకారసంఘాలు సాధారణంగా నష్టంమీద పనిచేస్తవని ప్రజలలో ఒక దురభిప్రాయమున్నట్లు ప్రభుత్వంవారికి తెలిసింది, మలబారులో ఉన్న 54 ఉత్పత్తిదారుల కొనుగోలుదారుల సహకారసంఘాల వ్యాపారానికి సంబంధించిన లెఖ్ఖలను ప్రభుత్వంవారు తెప్పించిచూడగా, ఈ క్రింది వివరాలు వెల్లడైనవి:

(1) గరిష్ఠలాభం నూరింట యాభైవంతులు (2) 14 గు సంఘాలకు నూరింట 20 మొదలు 50 వంతులు లాభం వచ్చింది (3) ఆరు సంఘాలకు నూరింట 15 మొదలు 20 వంతులవరకు, 12 సంఘాలకు 10 మొదలు 15 వంతులు, 14 గు సంఘాలకు అయిదుమొదలు పదివంతులు, ఆరు సంఘాలకు అయిదువంతులకు లోపు లాభం వచ్చింది. (4) రెండు సంఘాలకు మాత్రం నూరింట 1-3/4 మొదలు 1/4 వంతులు నష్టం కలిగింది.

ఈ సంఘాలు నడుస్తున్న విధానాన్నిబట్టి చూడగా, రు 50 వేలకుమించి షేరుధనంగల సంఘాలకు వచ్చినంత లాభం అంతకు తక్కువ మొత్తంగల వాటికి రాలేదని వెల్లడైనది.

అందువల్లనే ఉత్తరసర్కారులలోని నాలుగు జిల్లాలలోనూ రూ. 50 వేలకు లోపు షేరుధనంగల సంఘాలను ప్రభుత్వంవారు స్థాపించ లేదు."

సరసము సులభము

కేశఆరోగ్యానికి కేశవృద్ధికి

కాశ్మీర్-కుసుమ్

MFRS B SHAW AYURBEDASHRAM CALCUTTA

మీ తలనూనెలో వేసియుంచుడు

యునైటెడ్ కన్సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

ఇతనికి కీళ్లవాతం అద్భుతంగా పోయింది

క్రుషన్ పుచ్చుకున్నాక ఎన్నడూ ఆబాధ లేద !



అది ప్రకృతి శక్తులకు తోడ్పడుతుంది

ఒకప్పుడు ఇతనిని కీళ్లవాతం చాలా బాధించింది. తరువాత ఇతడు దానిని నిర్మూలించే పద్ధతిని తెలుసుకున్నాడు. అనేక సంవత్సరాలుగా ఇతనికి ఆబాధ లేదు. ఇలా నమ్మకంగా వ్యాధి కుదిరేపద్ధతి తెలుసుకోదగ్గదే ఈ లేఖను చదవండి:—

"ప్రతిసారి శీతకాలం వచ్చేసరికి నాకు దుఖాలలో పోట్లు బయలుదేరేవి చేతులను ఎత్తలేకపోయేవాడను. అయిదేళ్ల క్రిందట నేను క్రుషన్ సాల్టులను ఉపయోగించాను ఒక్కవారంలో నా కెంతో గుణం కనిపించింది. నెలాఖరుకు బాధ పూర్తిగా పోయింది పైగా, నేను పునర్యౌవనారోగ్యభాగ్యాలను అనుభవించగలిగాను. ఈ ఔషధం తాత్కాలికంగా కాక, శాశ్వతంగా బాధావిముక్తి కలిగించింది." —పి ఎ. పూనా.

కీళ్లవాతంలో పోట్లు. నరాలు బిగబట్టడం మొదలైనవాటికి శరీరంలో యూరిక్ ఆసిడ్ విశేషంగా చేరడమే ముఖ్యహేతువు. ఈ క్రుషన్లోని ఆరు లవణాలు మీ యకృత్తును, మూత్రపిండాలను చురుకుపరచి, మీ శరీరంలో బాధకు ముఖ్యకారణమైన అనవసరంగా వున్న యూరిక్ ఆసిడ్ను తొలగించడానికి తోడ్పడుతుంది. రోజూ ఒక "చిన్న మోతాదు" క్రుషన్ పుచ్చుకుంటే, అది శరీరంలోనుంచి మలిన పదార్థాలను పోగొట్టి, తిరిగి ఎన్నడూ యూరిక్ ఆసిడ్ను చేరనివ్వకుండా శరీరాన్ని నిర్మలస్థితిలో వుంచుతుంది.

రాయలసీమ ఫార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్. కడప, వారి

యుటో కాంపౌండు:— స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు అనగా తెలుపు, యెరుపు స్రావము, బహిష్ఠుకాలమందు నొప్పి, బహిష్ఠు నిలిచియుండుట మొదలగు ప్రదర వ్యాధులను పోగొట్టి, సంతానప్రాప్తిని కలుగ జేయుటకు కలిగిన యావత్తు ఆటంకములను తొలగించును.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

మద్రాసు నగరంలో నివసించేవారికి మాత్రం

చక్కెర రేషను పరిమాణంలో మార్పు

రాజధానిలో యితరప్రాంతాలకు యెక్కువ సప్లయి చేయుటకు మద్రాసు పట్టణవాసులు తక్కువ పంచదారను వాడుకొనుటకు, న్యాయమైన పంపకము జరుపుటకు యీ మార్పులు చేయబడినవి.

1 గ్రూపు నెలకు 50 రూ. గాని అంతకు తక్కువగాని ఆదాయముగలవారు, 2 సంవత్సరములు పైబడ్డవయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు 1/16 వీ. శె.	2-వ గ్రూపు నెలకు 50 రూ. మించక 80 రూ. తక్కువగాని ఆదాయము గలవారు రెండు సంవత్సరములు పైబడ్డవయస్కులకు ఒక్కొక్కరికి నెలకు 1/4 వీ. శె.	3-వ గ్రూపు నెలకు 80 రూ. మించి 100 రూ. లకు పైబడని ఆదాయము గలవారికి రెండు సంవత్సరములు పైబడ్డ వయస్కులకు నెలకు తలకొక 1/2 వీ. శె.
4-వ గ్రూపు ఆదాయము 100, 200 రూ. మధ్యనున్నవారికి రెండు సంవత్సరాలకు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు 3/4 వీ. శె.	5-వ గ్రూపు ఆదాయము రూ. 200, 500 మధ్యనున్నవారికి రెండు సంవత్సరాలకు పైబడ్డవారికి నెలకుతలకొక 7/8 వీ. శె.	6, 7 గ్రూపులు 500 రూ. ఆదాయము మించినవారికి రెండు సంవత్సరములు పైబడ్డవారికి నెలకు తలకు 1 వీ. శె.

ఏ కుటుంబమైనాసరే, అది ఏ గ్రూపుకు చెందినదైనాసరే, కుటుంబంలోఉన్న వ్యక్తుల సంఖ్యతో నిమిత్తం లేకుండా నెలకు 8 వీశెల చక్కెర గరిష్ఠప్రమాణంగా యివ్వబడుతుంది.

రాజధానిలోని ప్రతివారును ఇప్పుడున్నంతమాత్రం పంచదారను న్యాయసమ్మతంగా పంచుకొననిండు

మద్రాసు ప్రభుత్వ ప్రచురణ శాఖా డైరక్టరుచే ప్రకటింపబడినది.

M G K-21 TG

Edited, Printed and Published by NAWLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 36
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు బుధవారం
12-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

ఢిల్లీ అసెంబ్లీలో ఉర్దూ ఉపన్యాసం

నూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—
మౌలానా ఆజాద్ నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఉర్దూ భాషలో ఉపన్యసించగా సభాసదులు మిన్నుముట్టేటట్లు హర్షధ్వానాలు చేశారు. ప్రభుత్వ పక్ష సభ్యుడు అసెంబ్లీలో ఉర్దూలో ఉపన్యసించడం ఇదే ప్రథమం. ఢిల్లీ యూనివర్సిటీకోర్టులో లియాకత్ ఆలీఖాన్‌స్థానే మరొకరిని ఎన్నుకోవాలని ప్రతిపాదిస్తూ ఆజాద్ మాట్లాడాడు. ఆయన మంత్రిఅయిన తరువాత చేసిన ప్రథమ ప్రతిపాదన ఇదే.

స్టాలిన్ ఎన్నిక

సుప్రీం సోవియెట్ కౌన్సిల్ డిప్యూటీగా

లండన్, ఫిబ్రవరి 10—
రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన సుప్రీం సోవియెట్ కౌన్సిల్‌కు డిప్యూటీగా జనరలిజ్మో స్టాలిన్ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినాడని మాస్కో రేడియో నేడు ప్రకటించింది. మాస్కోలోని వోటర్లందరూకూడా ఈ ఎన్నికలో పాల్గొన్నారట.

బ్రిటిష్ ప్రభుత్వంవారితో లార్డ్ వేవెల్ ఉత్తర ప్రత్యుత్తరాలు

తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ ప్రతినిధుల విషయమై

కాంగ్రెసు సభ్యుల పక్షాన పండిట్ నెహ్రూ వ్రాసినలేఖకు ఇండియా మంత్రి ఇంకను సమాధానం పంపించలేదట

భావి కర్తవ్యంపై బ్రిటిష్ ప్రభుత్వ నాయకుల మధ్య సమాలోచనలు

లండన్, ఫిబ్రవరి 10—
తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధుల విషయమై పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖ పై ప్రాయిద్వారా ఇండియా మంత్రికి అందజేయబడిన సంగతిని లండన్ అధికారవర్గాలవారు ధ్రువపరుస్తున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

ప్రజాపరిషత్తును బహిష్కరించినందున ముస్లిం లీగ్ సభ్యులకు తాత్కాలిక ప్రభుత్వంలో వుండడానికి అవకాశంలేదని కాంగ్రెస్ పక్షం వాదిస్తున్నది.

పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖపై లండన్ అధికారవర్గాలకు, వైస్రాయి కీ మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు సాగినవనీ, అయితే ఇంతవరకు లండన్‌నుంచి పండిట్ నెహ్రూకు ఎట్టి సమాధానం అందజేయబడలేదనీ తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ లేఖపై ఇక్కడ పెక్కుమంది ఊహాగానం చేస్తున్నారు. ఇండియా భవితవ్యం విషయమై తాను ప్రకటించివున్న ప్రణాళికలను బ్రిటిష్‌ప్రభుత్వం సవరించవచ్చునని కొందరు, త్వరలోనే ఒక మంత్రిని ఇండియాకు పంపవచ్చునని మరికొందరు సూచిస్తున్నారు.

విశ్వసనీయ వర్గాలనుంచి తెలుస్తున్న విషయాలనుబట్టి పరిస్థితిని ఈ విధంగా క్రోడీకరించవచ్చు.

మొదటిది: పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇటీవల వ్రాసిన లేఖ దృష్ట్యా భారత రాజకీయ పరిస్థితినిగురించి గాని, ప్రజాపరిషత్తులో భారత సంస్థానాలు పాల్గొనడానికి అనుగుణంగా ఒక ఒడంబడికకు ప్రాతిపదిక కుదిరిందన్న తాజా వార్తపైగాని బ్రిటిష్ మంత్రివర్గం ఇంతవరకు ఎట్టి చర్చను జరపలేదు. ఎటువంటి నిర్ణయమూకూడా ఈ సందర్భంలో చెయ్యలేదు.

బ్రిటిష్ మంత్రివర్గంలోని ముఖ్యులైనవారిచే ఈ సమస్య ఇప్పుడు యోచించబడుతున్నదనీ, కాగా మంత్రివర్గం ఈ సమస్యపై ఏ క్షణంలో నైనా చర్చ జరపడం, నిర్ణయం చెయ్యడం సంభవమనీ చెప్పవచ్చు.

రెండవది ఇండియాకు ఒక బ్రిటిష్ అమాత్యుని పంపించే ప్రయత్నాన్ని గురించి తమకు తెలియలేదని ఉన్నత అధికార వర్గాలవారు అంటున్నారు.

మూడవది: ఇండియాపట్ల బ్రిటన్ అనుసరించదగు విధానంపై ఇంతవరకు అధికార ప్రకటన ఏదీ జరగలేదు. కాని ఇండియాలో పరిస్థితులు అతి తరచుగా మార్పొందుతూ వుండడం వల్ల బ్రిటిష్ ప్రభుత్వం ఏక్షణంలోనైనా ఒక ప్రకటన చెయ్యడంలో ఆశ్చర్యమేమీ వుండబోదని అధికార వర్గాలవారు సూచిస్తున్నారు.

బ్రిటన్‌లో బొగ్గువిషయమై ఏర్పడిన అతిక్లిష్ట పరిస్థితి సందడిలో ఇండియా విషయమై పార్లమెంటరీ వర్గాల ఆసక్తి కొంచెం మరుగున పడిపోయినప్పటికీ, ఇండియాలోని రాజకీయ పరిస్థితుల పరిణామాన్ని శ్రద్ధగా పరికించే పార్లమెంటరీ వర్గాలలో మట్టుకు ముస్లిం లీగ్ విషయమై పండిట్ నెహ్రూ ఒకలేఖ వ్రాయడనగానే ఉత్సాహం రేకెత్తింది.

సభ్యులలో విభిన్నత

ఈ సందర్భంలో రాజకీయవర్గాలు విపరీతమైన విభిన్నాభిప్రాయాలను వెలువరిస్తున్నవి.

కొన్ని వర్గాలు పండిట్ నెహ్రూ అభిప్రాయాలను బలపరచగా, మరికొన్ని వర్గాలు ముస్లిం లీగ్ పాల్గొనని ప్రజాపరిషత్తువల్ల ప్రయోజనం వుండగలదా అని శంకిస్తున్నవి.

ఏమైనా ఈ విషయమై బాహాటంగా తమ భావాలను వ్యక్తీకరించడానికి బహుకొలదిమంది పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఇష్టపడుతున్నారు.

ప్రజాపరిషత్తులో పాల్గొనడానికి ముస్లిం లీగ్ ఇష్టపడనిపక్షంలో తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగాలన్న కాంగ్రెస్ ప్రతిపాదనను కొన్ని పరిస్థితులలో బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించగలదా అనే విషయమై ప్రముఖ పార్లమెంట్ సభ్యులలో ఎట్టి నిశ్చితాభిప్రాయంగాని ఏర్పడివుండనట్లు కనిపిస్తుంది.

ఇండియాకు ఇటీవల మరొకసారివెళ్లి తిరిగి వచ్చిన ఒక కన్సర్వేటివ్ పార్లమెంట్ సభ్యుడు ఇలా అన్నాడు:

“పరిస్థితి గందరగోళపక్షంలో మనం ప్రజాపరిషత్తువల్ల ఏమో జరగగలదని ఆశించే దృష్టిని దానిపై కేంద్రీకరించడానికి వీలులేదు. అభ్యుదయాలను ఏర్పాటుచెయ్యడంకోసం తాత్కాలిక ప్రభుత్వంపైనే దృష్టి కేంద్రీకరించడం అవసరం. ఈ సందర్భంలో తాత్కాలికప్రభుత్వాన్నే మనం సాధనంగా వినియోగించుకోవచ్చు.

“ఆలా జరిగిననాడు ఉభయపక్షాలమధ్య సామరస్యం హెచ్చి, ఇండియా భావిభారతరాజ్యాంగ విధానంవిషయమై ఒక ఒడంబడిక కుదరడం విధివిహితం కాగలదు. నిజానికి ప్రస్తుతంలో ఇండియా ప్రభుత్వం దేశంలోని అన్నిపక్షాలకు, ముస్లిం లీగ్‌తోసహా ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఇంచుమించుగా అది ‘అధినివేశ’ ప్రభుత్వాధికారాలను చెలాయిస్తున్నదని చెప్పినా చెప్పవచ్చు.”

భారత సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వంవారి ప్రకటన

ఈ వారంలో జరగగలదా?

(“ఆంధ్ర ప్రభ” ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—
భారత రాజకీయ సమస్యా పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను ప్రతిపాదించనున్నదని, ఇండియాలోని రాజకీయ పక్షాల విభేదాలను పరిష్కరించడానికై ఒక బ్రిటిష్ మంత్రి త్వరలో ఇండియాకు బయలుదేరి వెళ్లగలడని లండన్‌నుంచి వెలువడుతూవున్న వార్తలను ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు విశ్వసించడంలేదు.

ఇదివరకటి సంఘటనలనుగాని, ఇప్పటి పరిస్థితులనుగాని గ్రహించనివారినుంచే ఈ వార్తలు వ్యాపించి వుంటవని, బహుశా ఈ వార్తలు ఇండియా కార్యాలయంలోని డైహార్డ్ వర్గాల విభ్రాంతిజన్యములై వుండవచ్చుననీ పరిశీలకులు సూచిస్తున్నారు.

ప్రజాపరిషత్తును ఇక రద్దుచెయ్యడం ఎవరికీ సాధ్యపడదు తుదకు బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా సంభవంకాదు, ప్రజాపరిషత్తులో ఒక్క ముస్లిం లీగ్ ప్రతినిధులు తప్ప మిగిలిన అన్నిజాతుల, మతాల, వర్గాల ప్రతినిధులు వున్నారు లీగ్‌పట్ల అభిమానంగల భోపాల్ నవాబ్‌వంటివారిమాట ఎలావున్నప్పటికీ, ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యంవిషయమై ప్రారంభమైన రాయబారాలు అనుకూలంగా సాగుతున్నవి కూడా.

పైగా మే 16 వ తేదీని డిసెంబర్ 16 వ తేదీని చేసివున్న ప్రకటనలనుంచి తప్పుకొనడానికి బ్రిటిష్‌ప్రభుత్వానికిగాని, ఆగస్టు 24 వ తేదీని చేసిన ప్రకటనను కాదనడానికి వైస్రాయికిగాని అవకాశంలేదు. ఈ ప్రకటనలను కాదనాలంటే బ్రిటిష్‌ప్రభుత్వం వైస్రాయికూడా అవహేళనకు గురికాక తీరదు.

తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగవలసినదిగా ముస్లిం లీగ్‌కు తాము సూచించదగు పరిస్థితి ప్రాపించరాదనే బ్రిటన్‌లోని టోరీలు తాపత్రయపడుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వంలోని తొమ్మండుగురు కాంగ్రెస్ సభ్యులు లీగ్ సభ్యత్వం విషయమై ఆక్షేపణ తెలుపుతూ సంతకాలుచేసి పంపిన లేఖను, వైస్రాయి లీగ్ నాయకుడు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌కు అందజేసి, తన వర్గంవారి అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరినట్లు అభిజ్ఞవర్గాలవారు ధ్రువపరుస్తున్నారు.

మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఈ లేఖపై తన వ్యాఖ్యానాన్ని వ్రాతమూలకంగా శనివారంనాడే లార్డ్ వేవెల్‌కు అందజేశారంటున్నారు

ఈ వ్యాఖ్యానం అందినమీదటనే లార్డ్ వేవెల్ బ్రిటిష్ ప్రభుత్వానికి పరిస్థితిని అమూలాగ్రం తెలియజేయుగల అవకాశం కలిగినట్లు కనిపిస్తుంది.

ఈ వారాంతంలోపుగా కామన్సుసభలో ఈ విషయమై ఒక ప్రకటన వెలువడవచ్చునని తెలుస్తున్నది.

కామన్సుసభలో ప్రకటనజరగడానికి పూర్వం బ్రిటిష్ ప్రభుత్వపు సమాధానం తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్ సభ్యులకు, ఇతర సభ్యులకు అందజేయబడుతుందని అంటున్నారు. కాగా, ఇంకా విశేషంగా విలంబన లేకుండానే త్వరితగతిని సంఘటనలు జరగగలవని భావించవచ్చు.

శత్రురాజ్యాలతో సంధి

తొలి ఒడంబడికల పత్రాలపై పారిస్‌లో 21 మిత్రరాజ్య ప్రతినిధుల చేవ్రాళ్లు

ఇటాలియన్, యూగోస్లావ్ ప్రతినిధుల అసంతృప్తి

పారిస్, ఫిబ్రవరి 10—
ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం శత్రుదేశాలతో మిత్రరాజ్యాలు చేసుకున్న శాంతిసంధులలో నేడు తొలుదొల్త ఇటలీ శాంతి ఒడంబడికపై 20 మిత్రరాజ్యాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఇండియా తరపున లండన్‌లో హైకమీషనరుగావున్న సర్ శామ్యూల్ రంగనాథన్ చేవ్రాలు పెట్టారు.

ఇటలీ శాంతిఒడంబడికకు పిమ్మట రుమేనియా, హంగరీ బల్గేరియా ఫిన్లాండుల శాంతి ఒడంబడికలపై సంతకాలు జరిగినవి. ఈ ప్రథమ శాంతి ఒడంబడికలపై సంతకాలు చెయ్యడంకోసం ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ భవనంలో 21 మిత్రరాజ్యాలకు ఆయుధ మిత్రరాజ్యాలకు చెందిన ప్రతినిధులు సమావేశమైనారు.

గత సంవత్సరం పారిస్‌లో సమావేశమైన [illegible] ఇటలీ విషయంలో యూగోస్లావియా [illegible] ప్రాదేశిక ప్రతిపాదనలన్నిటినీ అంగీకరించ [illegible] ఇటలీ శాంతి ఒడంబడికపై యూగోస్లావ్ ప్రతినిధి చేవ్రాలు పెట్టడని పెక్కుమంది [illegible] కాని యూగోస్లావ్ విదేశాంగ [illegible] నిరసనం చెయ్యకుండానే సంతకం

[illegible] తర్వాత ఒక ప్రకటనచేస్తూ యూగో [illegible] ఇటలీ శాంతిఒడంబడికపై సంతకం చేసి [illegible] ప్రాదేశిక విషయమై తన హక్కులను వదులుకొన్నట్లు కాజాలదనీ నైసర్గికంగా తమకు చెందవలసిన ప్రదేశం తమకు దఖలు పడేవరకు ఆందోళన జరుపుతూనే వుంటామనీ ముష్యూర్ సిమిక్ అన్నారు.

పోలిష్ ప్రతినిధి ఆలస్యంగా వచ్చినందున ఇటలీ శాంతి ఒడంబడికపై అతడు ఇంకా సంతకం చెయ్యలేదు.

ప్రతినిధులందరు నేటి ఉదయం పదిగంటలకు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయభవనంలో సమావేశంకాగానే, ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిదా ఇలా అన్నాడు:

“నేటితో మహా భయంకరమైన, సంక్షోభాన్వితమైన సమరం ముగిసినట్లే భావించవచ్చు.”

ఇటాలియన్ ప్రతినిధి సోరానావంక చూచి “శాంతి ఒడంబడికపై సంతకం చెయ్యడంతో సరికాదు. ఆ ఒడంబడికలోని షరతులను అక్షరాలా పాలించాలి” అన్నాడు.

ఆ తర్వాత ఇటలీప్రతినిధి సోరానా రాయిటర్ విలేఖరితో ఇటలీ శాంతిఒడంబడిక నిర్మాణంలో ఉక్కువ విగ్రహంవలెనుగా వర్తించిందని, ఒడంబడిక నిర్మాణంలో ఇటలీ ఎట్టిబాధ్యతను వహించడానికి అవకాశం కలగలేదనీ అన్నాడు. “నేను చేవ్రాలు పెట్టినది నిజమైన శాంతి ఒడంబడికకాదు. ఇటలీపై విధించబడిన కొన్నిషరతుల పత్రం మాత్రమే” అని కూడా అతడు అన్నాడు.

పాలస్తీనా ప్రణాళిక తిరస్కృతికి అరబ్, యూదు నాయకుల నిర్ణయం: విప్లవమే శరణ్యమని మఫ్టీ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 10—
పాలస్తీనావిషయమై బ్రిటన్ ప్రకటించిన కొత్త ప్రణాళికను యూదులు, అరబ్‌లుకూడా తిరస్కరించారని నిర్ధారణగా తెలియవస్తున్నది.

అరబ్‌లు ఈ కొత్త ప్రతిపాదనలను తీవ్రంగా విమర్శిస్తూ, తమ తిరస్కారాన్ని బ్రిటిష్ విదేశాంగమంత్రికి నేటి ఉదయం తెలియజేశారని వ్యక్తమౌతున్నది.

యూదు ఏజన్సీ కార్యవర్గం నేటి మధ్యాహ్నం సమావేశమై, తన అంతిమసమాధానాన్ని సిద్ధంచేస్తుందట. అయితే, కొత్త బ్రిటిష్ ప్రతిపాదనలు తాము ఇదివరలో నిరాకరించిన మోరిసన్ ప్రణాళికకంటె కూడా అధ్వానంగా వున్నవని లండన్‌లోని ‘యూదు ఏజన్సీ ప్రధాన కార్యాలయంలో అర్ధాధికారపూర్వకంగా చెప్పబడుతున్నది.

నేటి మధ్యాహ్నం ఇక్కడ నాలుగు యూదీయ సంఘాలు సమావేశమై, పాలస్తీనా విషయమై బ్రిటన్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్పష్టీకరించవలసినదిగా కోరడానికి నిశ్చయించినవనీ, ఈ సందర్భంలో బ్రిటన్ ఇచ్చే సమాధానం తృప్తికరంగావుంటే ఇటుపై జరగగల రాయబారాలకు ప్రాతిపదిక యోచించవచ్చుననీ, ఈ సంఘాలు నిర్ణయించినవట.

అగుదాత్ ఇస్రయేల్‌సంస్థ ప్రతినిధులు నేడు బ్రిటిష్ వలస శాఖామంత్రిని కలుసుకొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారట

అరబ్‌లు, యూదీయులుకూడా ప్రస్తుత రాయబారాలు విఫలమైపోయినవనే భావిస్తున్నారు. అరబ్ ప్రతినిధులు సాధ్యమైనంత త్వరలో తమ దేశాలకు తిరిగి వెళ్ళిపోవా లనుకుంటున్నారు. ఏయే వచ్చేవారం ప్రారంభంలో తమ స్వస్థానాలకు బయలుదేరవచ్చు

యూదీయులు తమ సమాధానాన్ని ఒక ప్రకటనరూపేణా తెలియజేస్తారని, బ్రిటిష్ ప్రణాళిక ప్రాతిపదికగా రాయబారాల పునరారంభానికి తమ షరతులను ఆ సమాధానంలో సూచిస్తారని అనుకుంటున్నారు

విప్లవమే గత్యంతరం

పాలస్తీనా సమస్యా పరిష్కారానికి ఇక విప్లవం, సత్యాగ్రహం మాత్రమే మార్గాంతరమని జెరూసలెం మఫ్టీ నేడు అన్నారు.

పాలస్తీనాలోని అరబ్‌సైన్యాల ప్రతినిధులతో కెయిరోలో మఫ్టీ ముచ్చటిస్తూ, పాలస్తీనాపై బ్రిటన్ తన ఆధిపత్యాన్ని నిలుపుకోదలచినంత కాలం, సభలవల్లగాని, రాయబారాలవల్లగాని ప్రయోజనం వుండబోదని అన్నారు.

“రాయబారాలమూలంగానే పాలస్తీనా సమస్యను బ్రిటన్ పరిష్కరించ దలచుకుంటే, అరబ్ బలం ప్రయోగించి అయినా, ఈ ప్రణాళికనుగురించి బ్రిటన్ మనసిరపోయేటట్లు చెయ్యడం అవసరమని కూడా అతడు అన్నాడు.

ముగ్గురు యూదులకు మరణదండన

ఆయుధాలుధరించివున్న నేరం మోపబడిన నలుగురు యూదీయులలోను ముగ్గురికి జెరూసలెంలోని సైనికస్థానం మరణదండన. ఒకరికి యావజ్జీవ కారాగృహవాసం శిక్షగా విధించింది.

నేటి రాత్రి 650 మంది యూదుశరణార్థులతోను హైఫా చేరుకొన్న ఓడలో ప్రవేశించేసందర్భాన బ్రిటిష్ సైనికులు తుపాకులు ప్రేల్చవలసి వచ్చిందని, కొంతమంది యూదీయులు ఈ కాల్పుల మూలంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

పరమాణుశక్తి వినియోగం

జపాన్‌పై నిషేధాజ్ఞ

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—
జపాన్ పరమాణుశక్తిని ఉపయోగించరాదనీ, పరమాణుశక్తి విషయమై పరిశోధనలు జరుపరాదనీ సూదూరప్రాచ్య మిత్రరాజ్య సంఘం నిర్ణయించింది

ఈ సంఘంలో 11 మిత్రరాజ్యాలు సభ్యత్వం వున్నది.

కాశ్మీరు సంస్థాన పరిస్థితుల విచారణ

శ్రీనగర్, ఫిబ్రవరి 10—
కాశ్మీరు జాతీయ సమావేశం ప్రచారక కార్యదర్శి యీవిధంగా ప్రకటించాడు:

“కాశ్మీరు సంస్థాన పరిస్థితులను పరిశీలించడానికై కాంగ్రెస్ అధ్యక్షుడు జయరామ్‌దాస్ దౌలత్‌రామ్, ఖాన్ అబ్దుల్ ఘఫార్‌ఖాన్, శ్రీప్రకాశ్‌లను ఒక సంఘంగా నియమించాడు. ఈ సంఘం వారు మార్చి 2 వ వారంలో కాశ్మీరుకు బయలుదేరి రాగలరని భావించబడుతున్నది.”

“భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం అవసరం”

మద్రాసుఅసెంబ్లీలో ప్రధానిప్రవేశపెట్టనున్నతీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 11—
రాష్ట్రాలను భాషాప్రయుక్త పద్ధతులలో పునర్విభజన చేయాలని మద్రాసు ప్రభుత్వంవారు ఒక తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీలో ప్రతిపాదించనున్నారు. ఈ తీర్మానాన్ని మద్రాసు ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఆ తీర్మానం పూర్తిపాఠం ఇది:

“భారత రాజ్యాంగ విధాన నిర్మాణం సందర్భంలో భాషాప్రయుక్త పద్ధతులపై రాష్ట్రాల పునర్విభజన అత్యవసరమని ఈ అసెంబ్లీ భావిస్తున్నది. అందువలన ఈ విషయమై ప్రజాపరిషత్తు త్వరలో ఆలోచించాలని అసెంబ్లీ అభిప్రాయపడుతున్నది. కాబట్టి ఈ విషయాలను ప్రజాపరిషత్తుకు తెలియజేయవలసిందిగా ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సిఫారసు చేస్తున్నది.”

తమ రాయబార సంఘం ప్రజాపరిషత్తు సంఘంతో జరిపిన సంభాషణలు: నరేంద్రమండలి కార్యవర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—
ప్రజాపరిషత్తు రాయబారసంఘంతో నిన్న, మొన్న సంస్థాన రాయబారసంఘం జరిపిన సంభాషణలను గూర్చి యోచించడానికై నరేంద్రమండలి ఛాన్సలర్, సంస్థానరాయబారసంఘాన్ని, నరేంద్రమండలి స్థాయిసంఘాన్ని సమావేశపరచాడు. ఈ సంయుక్తసమావేశానికి భోపాల్, పాటియాలా, నరేంద్రులు, గ్వాలియర్, బికనార్, బుంది మహారాజులు, ఇంకా అనేకమంది నరేంద్రులు హాజరయారు.

బరోడా దివాన్ సర్ బి. ఎల్. మిత్తర్‌కూడా ఈ సమావేశానికి హాజరై, జనవరి 29 వ తేదీన నరేంద్రమండలి ప్రధానసూత్రాలపై చేసిన తీర్మానంతో ఏకీభవించాడు.

ఫిబ్రవరి 8, 9 తేదీలలో రాయబార సంఘాలు జరిపిన చర్చలు వివరించబడిన పిమ్మట, ఈక్రింది తీర్మానాలను చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు:

ఒకటి—నరేంద్రమండలి 1947 జనవరి 29 వ తేదీన చేసిన తీర్మానంపై ప్రజాపరిషత్తులో చెయ్యబడిన ప్రకటనల ఫలితంగానేమి, ప్రజాపరిషత్తు రాయబారసంఘం నరేంద్రమండలి రాయబారసంఘానికి యిచ్చిన ప్రత్యుత్తరాల ఫలితంగానేమి యేర్పడిన ప్రాతిపదికపై నిన్న మొన్న జరిగిన సమావేశాలలో సంస్థాన రాయబార సంఘం అవలంబించిన విధానాన్ని ఈ సమావేశంవారు ధ్రువపరుస్తున్నారు

రెండు—రాయబార సంఘాల సంయుక్తసమావేశంలో ఛాన్సలర్ చేసిన ప్రకటనను నరేంద్రమండలి స్థాయిసంఘంవారు, నరేంద్రమండలి సలహాసంఘంవారు ఏకగ్రీవంగా బలపరుస్తున్నారు. ఈ సంఘాల సంయుక్త సమావేశం ఏకాభిప్రాయాన్నే ఛాన్సలర్ ప్రకటించాడు సంయుక్త సమావేశంలో దానిపై విభిన్నాభిప్రాయాలులేవు

మూడు—నరేంద్రమండలి ఆదేశానుసారం సంభాషణలలో రాజనీతిజ్ఞతను కనబరచిన ఛాన్సలర్‌ను, ఆయన సహచరులను, సంభాషణలలో మైత్రిని, సుహృద్భావాన్ని కనబరచిన పండిట్ నెహ్రూప్రభృతులను ఈ సమావేశంవారు అభినందిస్తున్నారు.

మూల సమావేశంలో ఎట్టి రాజకీయవిషయాలపై చర్చ జరుగలేదు కొన్ని ప్రధాన అంశాల మీద మాత్రం ఇరుపక్షాలవారు తమతమ వాదనలను పునశ్చరణచేసినట్లుంది. ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో వ్యవహరించడంలో నరేంద్రులు ఆ ప్రధానవిషయాలకు సమ్మతించినట్లయితే, పేచీ వుండదు. సంస్థానాలలో వోటింగు, ప్రజాపరిషత్తులో నరేంద్రమండలికి స్థానాలు, ప్రజాపరిషత్తుకు నరేంద్రమండలి ప్రతినిధుల నియామకం, లేదా ఎన్నిక మున్నగువాటికి సంబంధించిన విషయాలు అవి.”

యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ప్రత్యేకంగా ఇంటర్‌వ్యూ జరుపగా డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారుపై ప్రకటన చేశారు.

ప్రజాపరిషత్తులో సంస్థానాలు సీట్ల సంపకం, నరేంద్రులక్షేమి, సంస్థానాల ప్రజలక్షేమి ప్రధానమైన రాజకీయ సమస్యలపై ప్రజాపరిషత్తు రాయబార సంఘంవారు నరేంద్రులకు వాగ్దానాలిచ్చినట్లు పత్రికలలో ప్రకటితమైన వార్తలు ఎంతవరకు నిజమని ఆతడడిగాడు.

సంస్థానాలకు కేటాయించబడిన 93 స్థానాలను మే 16 వ తేదీ అమాత్య ప్రణాళికప్రకారం ఏ విధంగా పంపకంచేస్తారని విలేఖరి ప్రశ్నించగా, ఆయన యిలా అన్నాడు:

“రెండు రాయబార సంఘాలు తిరిగి మార్చి 1 వ తేదీన సమావేశమైనప్పుడు ఇది నిర్ణయించాలని అనుకున్నాం.

“ఈ పంపకం పైకి కానవస్తున్నంత సులభమైనది కాదు అమాత్యప్రణాళిక ప్రకారం, చిన్న పెద్ద కలిపి, 580 సంస్థానాలకు 93 సీట్లు యివ్వబడ్డాయి. జనాభా ప్రాతిపదికపై వీటిలో 58 స్థానాలు 16 సంస్థానాలకు యివ్వబడవలసివుంది. ఈ సమస్యను మరింత క్లిష్టంచేసే మరొక విషయం కూడా వుంది. అది, 580 సంస్థానాలలో 40 సంస్థానాలలో మాత్రమే శాసనసభలు వుండడం.”

డాక్టర్ పట్టాభి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10—
సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు, ప్రజాపరిషత్తు రాయబార సంఘసభ్యుడు అయిన పట్టాభి సీతారామయ్యగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

నిన్న సమావేశమైన రెండు రాయబార సం

కమ్యూనిస్టు ఆఫీసుల సోదా

బొంబాయిలో మరొక పర్యాయం

బొంబాయి, ఫిబ్రవరి 10—
నేటి సాయంత్రం బొంబాయి పోలీసు అధికారులు మరొకసారి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాల్ని సోదాచేశారు.

కమ్యూనిస్టుపార్టీవారు “టువర్డ్స్ ది పీపుల్స్ నేవీ” అనే పేరుతో గత సంవత్సరం నావికుల తిరుగుబాటు జరిగిన వెంటనే ప్రకటించిన పుస్తకాల ప్రతులకోసం ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఇండియా కమ్యూనిస్టు పార్టీవారు నావికుల తిరుగుబాటు విచారణ సంఘంవారికి పంపిన మెమొరాండము ఈ చిన్నపుస్తక రూపంలో ప్రకటించబడినదట.

సోదాలు చెయ్యబడిన కమ్యూనిస్టు పార్టీలు యివి—శాండ్‌హర్స్ట్ రోడ్డులోని ఇండియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం; పరేల్‌లోని బొంబాయి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం; “పీపుల్స్ ఏజ్” పత్రిక ప్రకటిత మౌతున్న ఖేత్వాడిలోని న్యూ ఏజ్ ప్రింటింగ్ ప్రెస్.

ఢిల్లీ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 10—
ఢిల్లీ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాన్ని పోలీసువారు జనవరి 14 వ తేదీన సోదాచేసి పట్టపరుచుకున్న వాటిలో “ఆపరేషన్స్ అసైలమ్” అనే పుస్తకంతప్ప, మిగిలినవన్నీ కమ్యూనిస్టు పార్టీ వారికి అప్పగించవలసిందని నేడు అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు.

సోదా జరిపిన పోలీసువారి ప్రవర్తనపై విచారణ జరప నవసరంలేదని ఆయన అన్నాడు.

500 పౌనులు బహుమతి

24 గంటలలోపున పునర్యౌవనప్రాప్తి

యౌవనోత్సాహశక్తులు కలిగించడానికి జగత్ప్రసిద్ధమైన విటమిన్ టానిక్ అగు విటొజెన్ శక్తివంతమైనది కాదని ఎవరైనా ఋజువుచేయగలిగితే, వారికి 500 పౌనులు రొక్కంరూపంగా బహుమతి ఇస్తాము. మీకు అకాలంలో వృద్ధాప్యలక్షణాలుగాని, దౌర్బల్యంగాని సంప్రాప్తించినచో, మీపై అద్భుతంగా పనిచేయడానికి ఒక్కసారి విటొజెన్‌కు అవకాశమివ్వండి. 20 రోజులకు సరిపడే ఔషధం సీసా ఒకటికి వెల రు. 5/- మాత్రమే.

ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

మీ విలాసాన్ని ఇంగ్లీషులో అక్షరాలు విడివిడిగా స్ఫుటంగా తెలిసేటట్లు వ్రాయాలి. లేనిచో, మీకు వివరాలు తెలుపడానికిగాని, మీ ఆర్డర్లను గుర్తించడానికిగాని వీలుపడదు.

అందరు కెమిస్టులవద్ద లభిస్తుంది, లేక, ఈక్రింది విలాసంనుంచి వి. పి. పి. ద్వారా (పోస్టుఖర్చు ఉచితం) తెప్పించుకోవచ్చు.

VITOGEN AGENCY.
P.O. BOX 1141, BOMBAY 1.

నోటీసు

అన్నపరెడ్డి శివారెడ్డిమీద ఆయన మైనరు కుమార్లకు గార్డియన్, అమ్మమ్మ దంటు రామమ్మ గుంటూరు డిస్ట్రిక్టు మునసబుగోర్టు పైబు O. S. 523/46 న పార్టేషన్ వగైరాలకు దావాతేగా రాజీ నామా డిక్రీ అయియున్నది. సదరు డిక్రీక్రింద మిగతావారలకు చెందవలసిన వలసాయముగూడ శివారెడ్డి అనుభవించుటకు ప్రయత్నించుచున్న ట్లున్నూ, డిక్రీక్రింద ఆయనకు చెందిన భాగము య్యావత్తు యిట్టి పరిహారముల వగైరాలకు వస్తీ భార్జీగా యుంచబడినసిగాన, యెట్టి అన్యాక్రాంత ములు భాథములేవని సకలమైనవారికి తెలియ చేయడమైనది.

పుండవల్లి.) ఇట్లు.
9-2-47 } 1. అన్నపరెడ్డి సాంబిరెడ్డి.
2. „ రామకోటిరెడ్డి.
3. „ ప్రకాశరెడ్డి.

ఉకే గార్డియన్ అమ్మమ్మ దంటు రామమ్మనిశాని.

షష్ఠిపూర్తి

వేటుకంత రామేశ్వరం (బ్రహ్మశ్రీ కోదూరు -మశాస్త్రులవారి గృహమునందు కడప జిల్లా పొద్దుటూరుగ్రామం శ్రీయుత కె. రేపల్లె గురు [illegible] ది 6-2-47 తేదీన షష్ఠ్యబ్ది [illegible] సహా వైభోగంగా జరిగనది. [illegible] సంవత్సర మాఘ బ 1ల గురువారం.

నోటీసు

శ్రీ పి. వి. కృష్ణంరాజ్ ప్రస్తుతం మాక్రింద పనిచేయడంలేదని ఇందు మూలంగా మా కాతాదార్లకు, ప్రజలకు తెలియజేస్తున్నాము. ఆయనతో మా తరఫున ఎవరెట్టి వ్యవహారం జరిపినా, అందుమూలంగా కలిగే కష్టనష్టాలకు వారే స్వయంగా బాధ్యులౌతారు.

[illegible] కన్నయ్య, పి. గోవిందరాజ్
గుంటూరు, అండ్ సన్స్ లిమి
7-2-47. టెడ్ తరపున.

మద్రాసు కార్పొరేషన్
హెల్త్ డిపార్టుమెంట్
రాయల్ స్విమ్మింగ్ బాత్,
పీపుల్స్‌పార్కు
నోటీసు

1-4-1947 ఆగాయతు ఒక సంవత్సరంవరకు [illegible] స్విమ్మింగ్‌బాత్‌వద్ద స్నానం చేసేవారి [illegible] చేసేహక్కు మద్రాసు కార్పొరేషన్, రిపన్ బిల్డింగ్స్‌లో 21-2-1947 న పొయంకాలం 3 గంటలకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుంది.

అమ్మకాన్నిగురించిన షరతులను హెల్తు ఆఫీసర్‌వద్ద తెలుసుకోవచ్చు.

రిప్పన్ బిల్డింగ్స్, } కె. పి. ఎల్. మినోన్,
మద్రాసు, 10-2-1947 } కమీషనర్.

7 నిమిషాలలో
తీట క్రిముల సంహారం

మీ చర్మ మలో దాదాపు 6 కోట్ల అతిసూక్ష్మమైన రంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములు దాగి వుండి విపరీతమైన తీట, దిబ్బలు, చర్మం వాపు మంటలు, పొరలు పూడిపోడం, గోకుడుపుండ్లు, తామర, సొరెయిసిస్, పల్లకురుపులు మొటిమలు, పాదాలపై పుళ్ళు మున్నగునవి బయలుదేరు టకు కారణం ఔతాయి. సామాన్యచికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది, ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం కొత్తగా కనిపెట్ట బడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషా లలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారం రో జులలో చర్మం యథారీతిగా మృదువుగా, వరి శుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూనీ ఇలా అవకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. పూచీగల నిక్సోడర్మ్‌ను (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరుకొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

Nixoderm చర్మ వ్యా
నిక్సోడెర్మ్ ధులకు

(BD 24/1)

జమాబందీలు రద్దుకావు

కౌన్సిల్‌లో మంత్రి కరంత్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 10—

నేడు మద్రాసు లెజిస్లేటివు కౌన్సిల్‌లో శ్రీ సి. యన్. ముత్తురంగ మొదల్యార్ అడిగిన ప్రశ్నకు మంత్రి కె. ఆర్. కరంత్ సమాధానమిస్తూ, జమాబందీవిధానం రద్దు చేసే ఆలోచనలేదని చెప్పారు. జమాబందీలలో లంచగొండితనం వున్నట్టుగా ప్రభుత్వమునకు యీమధ్య ఫిర్యాదు లేమీ రాలే దన్నారు. అయినా, ఈ సంవత్సరం జమాబందీ సమయంలో కలెక్టర్లు జాగ్రత్తగా కనిపెట్టివుండి, ఏవేలిక పంపవలసిందిగా కోరామని చెప్పారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1947 ఫిబ్రవరి 12, బుధవారం

ప్రజా ప్రభుత్వం-1

ప్రధాని ప్రకాశంగారి ప్రభుత్వం నిలుస్తుందా ? నిలవదా ?

నిలవనిపక్షంలో ఇప్పటి మంత్రివర్గంలో కొన్ని మార్పులు మాత్రమే జరుగుతవా ? లేక, సరికొత్త మంత్రివర్గం ఏర్పడుతుందా ?

సరికొత్త మంత్రివర్గమే ఏర్పడిన పక్షంలో ఎవరు ప్రధానమంత్రి ? ఎవ రెవరు ఇతరమంత్రులు ?

—ఇట్టి ప్రశ్నలు నేడు మన రాష్ట్రీయ రాజకీయవర్గాలలో ప్రాముఖ్యం వహిస్తున్నాయి.

కాని, ఈ ప్రశ్నకు ఈనాడు ప్రజాబాహుళ్యం మాత్రం ఏమంత ప్రాధాన్య మిస్తున్నట్టు తోచదు.

అన్ని వైపులనుంచి ప్రజలను చిక్కులే చుట్టుకుంటున్నాయి.

తిన తిండిలేక చిక్కు, కట్ట బట్ట లేక చిక్కు, వుండ కొంపలేక చిక్కు—వీటిలో ఏది చిన్న చిక్కు ?

చాలినా, చాలకపోయినా, కాచుకోడానికి ఇన్ని బియ్యం దొరికినా, వాటిని వండుకోడానికి కట్టెలు దొరకడం కష్టం. పచ్చిమెతుకులు తిన లేక, కాస్త పప్పు వండుకుందామంటే, దానిధర మండిపోతున్నది. ఏధరకైనా అన్నప్పుడెల్ల అది దొరకడం లేదు కూడా.

ఇక, కూరగాయలధర చెప్ప నవసరమే లేదు. చివరికి గోంగూరను కొనబోయినా, వీసె అర్ధరూపాయి ! నూటికి 90 మంది కమ్మని కూడు కడుపునిండా తిని ఎన్ని ఏళ్ళు పూళ్ళు అయిందో.

కడుపుకు తిన్నా, తినకపోయినా, కాస్త మంచిగుడ్డ కట్టుకుందామంటే, అది దొరకదు. దొరికినా చాలీ చాలని నాసిగుడ్డ. దానికైనా దిమ్మతిరిగేపాటి ఖరీదును గోర్భూడగొట్టి పుచ్చుకుంటున్నారు.

ఇక, ఎండ కెండి, వానకు తడిసి, కొంప ఏపక్కనైనా కూలితే, దాన్ని మరమ్మతు చేయించుకోడానికి ఇటుక దొరికితే, పెంకు దొరకదు; ఇవి రెండూ దొరికితే సున్నమో, సిమ్మెంటో దొరకదు. వీటి నన్నింటిని ఏ పాట్లోపడి ఏర్పరుచుకుంటే, వెదురుబొంగులకు చిక్కు, తేకు బాదులకు చిక్కు, ఇనపచువ్వలకు చిక్కు. పడిపోయిన కొంపను బాగు జేయించుకోవడానికే ఇన్ని చిక్కులైతే, కొత్త కొంప కట్టుకోడానికి ఎన్ని చిక్కులో వేరే చెప్పవలసిన పనిలేదు.

కూటికి, గుడ్డకు, కొంపకు ఇలా కటకటలాడుతుండగా, పాడి గొడ్లకు పెట్టుకుందామంటే, తవుడు దొరకడం లేదు. ఎడ్ల జతలను మేపుకుందామంటే, ఉలవలు దొరకడం లేదు. పోనీ, ఇంత జనపకట్టను బాటి ముందు పడవేద్దామంటే, మొన్నను అదునులో రెండు రెట్లు, మూడు రెట్లు ధర పెట్టినా జనప విత్తులు దొరకనందున, దొరికినా, పసలేని పాడు విత్తనం దొరికి నందున, జనుం సరిగా పెరగనే లేదు.

ఈవిధంగా రైతు నలిగినపుడు, రైతు గొడ్డుగోదలు నలిగి నప్పుడు ఇక ఎవరు సుఖంగా బ్రతుకుతున్నట్టు ?

ఈనాడు అసంతృప్తిలేని వర్గాలు ఏవైనా వుంటే అవి రెండే.

వీటిలో మొదటివర్గం,—దొంగ లాభాలను గడిస్తున్న వర్తకులు, రెండవ వర్గం,—లంచాల గడ్డి తింటున్న ఉద్యోగస్థులు.

వీరిలోనైనా అసంతృప్తి లేదా అంటే, కొంత లేకపోలేదు. కాని, ఆ అసంతృప్తి దొంగలాభాలతో గల్లా నిండడం లేదనో ! లంచం గడ్డిని పొట్టపగిలేటట్టు మెక్కలేకపోతున్నామనో !

కూటికి, గుడ్డకు, కొంపకు చిక్కులేకుండా, చిన్నచిన్నవాటికి కూడా ఈనాడు మొహం వాచిపోవడం తప్పుతున్నదా ? తలకు రాచుకోడానికి ఇంత కొబ్బరినూనె కరువౌతున్నదయ్యా ! పాలలోకి—పంచదార లేకపోతే పాయె !—ఇంత బెల్లంముక్కకూడా కరువే నయ్యో ! కూర తిరగబోత పెట్టుకోవాలంటే ఇంత నూనెబొట్టుకు గిజగిజ లాడాలయ్యో !

ఇంతగా—ఇన్నివిధాల—ప్రజలు అఘోరిస్తుంటే, వారికి ఏ మంత్రివర్గం వుంటేనేమి ? ఏది ఊడితే నేమి ?

ఎటు చూచినా, వారికి కష్టాలే కానవస్తున్నాయి.

"ఈ పాడు యుద్ధం ఎప్పుడు పోతుందా ? ఎప్పుడు మంచిరోజులు వస్తాయా ?", అని వారు ఎదురు చూచారు. ఆరేళ్లపాటు సాగి సాగి, యుద్ధమేమో పోయింది. ఆ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వంకూడా వచ్చింది. ఇక, తమ కష్టాలు గడిచినట్టే అనుకుని, ప్రజలు ఒక్కసారి "అమ్మయ్య !" అనుకున్నారు.

కాని, ఈనాడు కానవస్తున్నదేమిటి ? ఏవస్తువు ధారాళంగా దొరకడం లేదు; దేని ధర తగ్గలేదు. పైగా, అవినీతి హెచ్చింది; లంచగొండితనం హెచ్చింది.

అయినప్పుడు ప్రజా బాహుళ్యంలో నేడు మన కష్టాలు మనకు తప్పనప్పుడు "ఎవరు గద్దె నెక్కితే నేమి ? ఎవరు దిగితేనేమి ?" అని ఔదాసీన్యం ప్రబలడంలో అబ్బురం కలదా ?

"ఆకలిగొన్నవారికి సత్యం, దేవుడు మొదలైనవి అర్థంలేని మాటలు. వారికి కావలసింది కూడు. మనది కూటికి కరువు వాచిన దేశం. సత్యమని, దేవుడని, మరి ఏమేమో అని, పట్టెడుమెతుకులకై అలమటిస్తున్న కోటానుకోట్ల మందికి చెప్పబోవడం వారికి వెక్కిరించడమే. వారికి ముందు మన మింత కూడు పెట్టాలి. వారి కింత గుడ్డ, ఇంత కొంప ఏర్పరచాలి. వారికి కాస్త చదువు సంధ్యలు చెప్పించాలి; మందుమాకులు యివ్వాలి. ప్రతి వానికి అతడికి అత్యవసరంగా కావలసిన జీవితావశ్యకాలను సమకూర్చాలి. ఇది చేసినతర్వాత మనం దేవుడని, దెయ్యమని ఎన్ని కబుర్లయినా చెప్పవచ్చు."

—పండిట్ నెహ్రూ ఇటీవల భారత వైజ్ఞానిక వేత్తల మహాసభలో చేసిన ఈ ఉద్బోధను దృష్టిలో పెట్టుకుంటే, ఈనాడు మన రాష్ట్రప్రజల మనస్తత్వం చక్కగా బోధపడుతుంది.

ఆకలి గొన్నవాడు దేవునిగురించే ఆలోచించనప్పుడు, ప్రధాని ఎవడని ఎందుకు ఆలోచిస్తాడు ? మంత్రు లెవరిని ఎందుకు వ్యసనపడతాడు ?

ఢాకాలో తిరిగి మతకల్లోలం

ముగ్గురు మరణం: నల్గురికి గాయాలు

ఢాకా, ఫిబ్రవరి 10—

ఢాకా నగరంలో నేటి మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మతకల్లోలం ప్రారంభంకాగా, ముగ్గురు మరణించారు నలుగురు గాయపడ్డారు. ఎంతమందికి ప్రమాదాలు జరిగాయో అధికారరీత్యా ఇంకా ప్రకటించబడలేదు.

మధ్యాహ్నం ఒంటిగంటకు నగరంమధ్య పేటలో ఒక ఉపాధ్యాయుడు మరణించాడు దానితో నగరంలో అలజడి బయలుదేరింది పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీ మూసివెయ్యబడ్డాయి.

సాయంత్రం మూడుగంటలవరకు మరణించినవారు ముగ్గురు. గాయపడ్డవారు నలుగురు. ఈ సంఖ్యలు ఇంకా ధ్రువపడలేదు.

ఇండో-చైనాలో గెలుపొందాలంటే—

విస్తృత సైనికచర్యలు అవసరమని బిదా

అన్నాం రాజధానీనగరం అన్నిపక్కల పోరాటం

పారిస్, ఫిబ్రవరి 10—

ఇండో-చైనాలో పరిస్థితిని చక్కబరచడానికి ఎంతో డబ్బు ఖర్చుపెట్టి, అపారంగా యుద్ధ సామగ్రి పంపడం, విస్తృతంగా సైనికచర్యలు జరపడం అవసరమని ఫ్రెంచి విదేశాంగమంత్రి మూస్యూర్ జార్జెస్ బిదా నిన్న రాత్రి అన్నాడు.

రిపబ్లికన్‌పార్టీ విధాన విర్ణాయకసంఘ సమావేశంలో ఇండో-చైనా పరిస్థితిపై చర్చ జరిగిన సందర్భంలోనే బిదా ఈ విధంగా అన్నాడు.

పార్టీ నాయకుడు మార్క్స్ అంద్రీ మాట్లాడుతూ "ఇప్పుడు శాంతి స్థాపనకై రాయబారాలు ప్రారంభించవలసినది వియత్‌నమీస్, అంతవరకు ఫ్రెంచివారు రాజకీయంగా కొంత పట్టుదల వహించి వుండడమే యుక్తం" అన్నాడు.

దూరప్రాచ్యంలో ఫ్రెంచి అధికారం నిలబెట్టడానికై పాటుపడిన ఫ్రెంచి, ఇండో-చైనీస్ ప్రజలను శ్లాఘిస్తూ, ఈ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

అన్నాంలో పోరాటం

ఇండో-చైనాలో ఫ్రెంచి, వియత్‌నమీస్ బలాల మధ్య పోరాటం. అన్నాం రాజధానీ నగరం హ్యూయీ చుట్టూ కేంద్రీకరించబడింది.

హ్యూనుంచి బయలుదేరిన కొన్ని ఫ్రెంచి దళాలు పెర్‌ఫ్యూమీ నదినిదాటి, నగరంలోనికి పోవడానికై ముట్టడులు జరుపుతున్నవి.

హనోయ్ ప్రాంతంలో గస్తీ చర్యలు మాత్రమే జరిగినవని, హనోయ్‌కి దక్షిణంగా వియత్‌నమీస్ పెకన్ గ్రామాలను అగ్నిదగ్ధం చేస్తున్నారని నేడు ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

హరిజనులకు పౌరస్వత్వాలు

మద్రాసు కౌన్సిల్‌లో బిల్లు

మద్రాసు, ఫిబ్రవరి 10—

నేడు మద్రాసు లెజిస్లేటివు కౌన్సిల్‌లో హరిజనోద్ధరణ, ప్రచురణశాఖామంత్రి వి. కూర్మయ్యగారు 1888 పౌరస్వత్వ రక్షణచట్టాన్ని సవరించడానికి ఒక బిల్లు ప్రవేశపెట్టారు. మంత్రిగారు యీ బిల్లు ఉద్దేశాలను వివరిస్తూ, హరిజనులకు హోటళ్ళు, దుకాణాలు మున్నగువాటిలో ప్రవేశం కలుగజేయడానికి అభ్యంతరం లేకుండా "మత సంబంధంలేని సంస్థ" అనే పదం నిర్వచనను విస్తృతి చేయడానికి బిల్లు ఉద్దేశింపబడినదని చెప్పారు.

ఈ బిల్లును సెలెక్టుకమిటీలో చర్చించవలెనని మిస్టర్ కె. టి. యం. అహమ్మద్ ఇబ్రహీం ప్రతిపాదించగా, అందుకు సభవారు అంగీకరించారు ఈ సెలెక్టు కమిటీ నివేదిక రేపు తయారై, రేపు సాయంత్రం 5-30 గంటలకు కౌన్సిల్ సమావేశమైనప్పుడు చర్చకు వస్తుందని అధ్యక్షుడు ప్రకటించారు.

సెలెక్టుకమిటీలో మంత్రి శ్రీ భాష్యం, మంత్రి కూర్మయ్య, ఆర్. సూర్యనారాయణరావు, డాక్టర్ రాజన్, కే. టి. యం. అహమ్మద్ ఇబ్రహీం, శే. మాధవమీనన్, యన్. రంగారెడ్డి, డాక్టర్ వి కే జాన్, యం. రామభద్రరాజా హెచ్ యం జగన్నాధన్. యం పి. నారాయణమీనన్ గారలు సభ్యులుగా ఉంటారు.

ఆంగ్లో-ఫ్రెంచి ఒడంబడిక

సంప్రదింపులకు బ్రిటన్ సంసిద్ధత

లండన్, ఫిబ్రవరి 10—

ఫ్రాన్సులో సుహృద్భావ సంబంధ బాంధవ్యాలను, వాణిజ్య సంబంధాన్ని పెంపొందించుకొనడంకోసం ఒడంబడిక చేసుకొనడానికి బ్రిటన్ ఇప్పుడు సిద్ధంగా వుందని, ఈ ఒడంబడిక విషయమై సమాలోచనలు త్వరలో ప్రారంభం కాగలవని అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి సిల్వెయిన్ మాంగి యాక్ వ్రాస్తున్నాడు.

ఈ సందర్భంలో బ్రిటన్ అప్పుడే ఒడంబడిక పై వర్తులకు (పాఠకపతుకు పత్రం చేసింది [illegible] ఇరువు తెలుపుతున్నాయి.

పరస్పర సహకారంతో పనిచెయ్యాలని రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు, మంత్రివర్గాలకు కృపలానీ హితవు

కటక్, ఫిబ్రవరి 10—

"రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు, రాష్ట్ర మంత్రివర్గాలు సన్నిహిత సహకారంతో పనిచెయ్యాలి" అని రాష్ట్రపతి ఆచార్య కృపలానీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు, మంత్రివర్గాలకు ఆదేశం పంపించాడు.

కృపలానీ తన ఆదేశంలో యీ క్రిందివిధంగా తెల్పాడు :

ప్రస్తుతం కాంగ్రెస్ వివిధరాష్ట్రాలలో రెండు హోదాలతో పనిచేస్తున్నది శాంతి భద్రతలను కాపాడే బాధ్యతగల ప్రభుత్వంగా మొదటిహోదా, దేశస్వాతంత్ర్యాన్ని సాధించే ప్రజాసంస్థగా రెండవహోదా.

కాంగ్రెస్ ఈ రెండు హోదాలలోను ఫలప్రదంగా పనిచెయ్యాలంటే, ఇవిరెండూ రెండు చేతులవలె కలిసి మెలిసి పనిచెయ్యాలి.

ప్రజానీకానికి వాస్తవంగా స్వరాజ్యం తేగలది నిర్మాణ కార్యక్రమం మాత్రమే నిర్మాణ కార్యక్రమ రంగంలో కాంగ్రెస్ కమిటీలు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో చెయ్యవలసిన పని చాలావుంది.

"రాష్ట్రప్రభుత్వాల మంత్రులేమి, సాధారణ కాంగ్రెస్ ప్రచారకులేమి కాంగ్రెస్ వారేగాని అన్యులుకారు. వా రిరువురి ఆశయం ప్రజాసేవయే. అందుచేత వీరిమధ్య ఆశయవైరుధ్యం లేదు"

"కాని, ఒక్కొక్కప్పుడు ఒకమంత్రి చెయ్యదలచిన పనికి వెంటనే కారణాల్ని ప్రకటింప వీలులేని సందర్భం రావచ్చు. అట్టివి విధిగా వస్తాయి కూడా.

ఇందువల్ల తరుచు అపనమ్మకాలు కలగడం, తప్పనిసరిగా బహిరంగ విమర్శలు జరగడం కలదు. చివరకు దురభిప్రాయాలు మరింత పెరిగిపోవడం సంభవించగలదు. ఇట్టివి అనవసరం మాత్రమే కాక, ప్రస్తుత పరిస్థితులలో ఉపద్రవ కారణాలు కాగలవు గనుక, ఇట్టి సందర్భాలు శోచనీయమైనవి.

"కాంగ్రెస్‌ను ఏవిధంగానైనాసరే పడగొట్టాలని దేశంలో మతవిద్వేషప్రచారకులు, కమ్యూనిస్టులు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారకులు కొన్ని ఆందోళనలకు పథులుకాగలరని వారికి తెలుసు. అందుచేత, అవిధంగా ఆందోళన జరపడానికి వారు సందేహించరు. తద్విధంగా కాంగ్రెస్‌లో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తారు.

"కాంగ్రెస్ వ్యతిరేకులు ఆందోళన జరపడానికై చేసే నినాదాలలో ఒకటి "పౌరస్వాతంత్ర్యానికి భంగం కలుగుతున్నది," అని. మతవిద్వేష ప్రచారకులు, కమ్యూనిస్టులు తమతమ స్వార్థాల ప్రచారాలద్వారా ఈ పౌర స్వాతంత్ర్యాలకే భంగం తెస్తున్నప్పటికీ, వారు తమకు అనుకూలమని తోచినప్పుడు ధర్మపన్నాలు చెప్పడం వింతగా కనిపించగలదు.

దుర్బుద్ధి పూర్వకమైన ప్రచారాల విషయంలో కాంగ్రెస్‌వారు అలక్ష్యంగా వుండరాదు. జాతీయ విరోధుల పాచిక పారడానికి కాంగ్రెస్‌వారు అవకాశమియ్యరాదు.

"ఒకమంత్రి నిరంకుశంగా ప్రవర్తిస్తున్నాడనీ, ప్రజలకు అపకారం చేస్తున్నాడనీ కాంగ్రెస్‌వారికి బలమైన కారణాలు కనిపించినట్లయితే, కాంగ్రెస్ కమిటీద్వారా ఆ మంత్రిని హెచ్చరించడమే వారిపని.

"ముఖాముఖీ చర్చలద్వారా పరిష్కారం కాజాలని తీవ్రవిభేదం యేర్పడినట్లయితే, అది ఎప్పుడైనా సరే వర్కింగ్ కమిటీకి తెల్పవచ్చు.

"కాంగ్రెస్‌లో అనవసరంగా భేదాభిప్రాయాలు కలగకుండా చెయ్యడానికేమి, కాంగ్రెస్‌ను మహాశక్తిసంపన్నమైనదిగా చెయ్యడానికేమి ఇదొక్కటే పద్ధతి. అంతేకాదు; ప్రతిపక్షాల కుట్రలను విధ్వంసం చెయ్యడానికికూడా ఇదొక్కటేమార్గం.

"దేశం ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు తామే రక్షకులమని కాంగ్రెస్‌వారు విశ్వసించాలి. ప్రజల విశ్వాసాన్ని పొందని ఏ విప్లవాత్మక సంస్థ యైనప్పటికీ పతనం కాగలదు"

టెక్స్‌టయిల్ కంట్రోలు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 10—

"టెక్స్‌టయిల్ కంట్రోలు పోలీసుశాఖ ఆజమాయిషీలోకి తేవాలన్న ఉద్దేశాన్ని ప్రభుత్వం వారు మానుకొని ఇప్పటివలెనే టెక్స్‌టయిల్‌శాఖ వారి అజమాయిషీలోనే ఉంచాలి" అని ఎస్. ఆర్ ఎమ్ రామనాథచెట్టియార్‌గారు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపాదింపదలచిన తీర్మానం రాబోయేఅనధికార సభ్యుల తీర్మానాలపై చర్చకు యేర్పాటుచేసినరోజున సభలో ప్రవేశపెట్టబడవచ్చును.

భాషాప్రయుక్త రాష్ట్రాలు

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణంలో ఈ సభవారి విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, త్వరలోనే చెన్న రాష్ట్రాన్ని కర్నాటక, కేరళ, ఆంధ్రరాష్ట్రాలుగా విభజించే ఏర్పాట్లను ప్రభుత్వంవారు చేయాలని మంజయ్య హెగ్డేగారు కౌన్సిలులో ప్రతిపాదింపదలచిన తీర్మానానికి ప్రథమస్థానం లభించింది

అస్పృశ్యతా నివారణకు బిల్లు

బొంబాయి అసెంబ్లి ఆమోదం

బొంబాయి ఫిబ్రవరి 10—

బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లి ఒడ్డెటుసమావేశం నేటి మధ్యాహ్నం వాయిదాపడింది స్పీకరు అస్వస్థతగా వున్నందున డిప్యూటీ స్పీకరు ఎస్. ఎస్. అంగ్డీ అధ్యక్షత వహించారు.

హరిజనుల అభివృద్ధికై చెయ్యబడిన సాంఘిక దురాచారాల నివారణబిల్లును సభ్యులు చర్చించి, ఆమోదించారు.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలను వాయిదావెయ్యాలనే బిల్లుపై చర్చ నేడు పూర్తికాలేదు

కాలాజిల్లాలో పోలీసువారి కాల్పులను గురించి, బొంబాయిలో కమ్యూనిస్టు కార్యాలయాలను సోదా చెయ్యడంగురించి తేబడిన అర్జెంటు మోషను ప్రతిపాదనను స్పీకరు అంగీకరించలేదు.

ప్రజాపరిషత్తు సభ్యునిగా కే. టి. షా ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 10—

ప్రజాపరిషత్తు సభ్యత్వానికి రాజీనామాయిచ్చిన లాలా దేశబంధు గుప్త స్థానంలో ప్రొఫెసర్ కే. టి షాను బీహారు అసెంబ్లీ ఎన్నుకున్నది.

మద్రాసు, ఫిబ్రవరి 11—

భారత సర్వసేనాని ఫీల్డ్‌మార్షల్ సర్ క్లాడ్ ఆకిన్‌లెక్ / యీ ఉదయం ప్రత్యేకవిమానంలో బెంగుళూరు బయలుదేరి పోయినారు.

భారతదేశంలో "పంచాయతీ రాజ్యం"

స్థాపనసమయం సమీపిస్తున్నదని రాష్ట్రపతి కృపలానీ సూచన

పాట్నా, ఫిబ్రవరి 10—

"త్వరలోనే బ్రిటిష్‌వారు ఇండియానుంచి వైదొలగనున్నారు. భారతదేశంలో వాస్తవంగా పంచాయతీ రాజ్యస్థాపనకు సమయం ఆసన్నమౌతున్నది." అని రాష్ట్రపతి ఆచార్య జె. బి. కృపలానీ నేడు సంతాల్ పరగణాలలో మహేశన్ గ్రామప్రజలను హెచ్చరించాడు. రాష్ట్రపతి దీనినే కాంగ్రెస్ సందేశంగా వర్ణిస్తూ, అన్నిమతాలకు చెందిన ప్రజలు సామరస్య పద్ధతులతో జీవించాలని విజ్ఞప్తి చేశాడు.

రాష్ట్రపతికి నేటి సమావేశంలో విరాళం సమర్పించబడింది. తరవాత ఆయన దుమ్‌కా కు వెళ్లాడు.

3వ పేజి తరువాయి

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు

విషయమైనా నాకు పరిష్కారంగా తెలుసు. వీటన్నింటికి ముఖ్యకారణం వ్యక్తిలేదని నేను అనాడే చెప్పాను. దేశస్వాతంత్ర్య సాధనకోసం పార్టీలు, వర్గాలు యేర్పడ్డవంటే సహజమే. కాని, కొద్ది ఉద్యోగాలు, కార్యవర్గంలో స్థానాలు మున్నగు కారణాలకుగాను కొట్లాడుతున్నాం. మళ్లీ మన మందరం విద్యావంతులమే !

"ఈనాటికి ఈ విషయాలకు మనరాష్ట్రంలో ఎంతగా కాలం వృథా చేస్తున్నాం ! ఒకే ప్రజకు సేవచేయడానికిగాను, ఒకే శాసనసభచే ఎన్నుకోబడిన సభ్యులలో నాలుగు, అయిదు, ఆరు, ఏడు వర్గాలు యేర్పడడం మరే రాష్ట్రంలోనైనా ఉన్నట్లు మీరెప్పుడైనా విన్నారా ? మనం మన విద్యుక్తధర్మాలను మరవడంవల్లనే ఈ దుస్థితి ఏర్పడ్డది. కాంగ్రెస్ చేతినుండి ప్రజలను లాక్కోవాలన్న ఉద్దేశంతో, తగిన సమయం కనిపెట్టి కమ్యూనిస్టులు కార్యసాధన కుపక్రమించారు. కమ్యూనిస్టులను అరికట్టడం కాంగ్రెస్‌కు బ్రహ్మాండం కావడంలో ఆశ్చర్యంలేదు.

"ఈ ఏటికి ఎవరిపంట పండితే ఇకముందు అధికారప్రాబల్యంలో విజయసాధన వారిదేనని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తన పార్టీవారికి సలహా యిచ్చాడట.

కమ్యూనిస్టుల బెదిరింపు

"కమ్యూనిస్టులు అనేక మందిని బెదిరిస్తూ వచ్చారు. "నీకాళ్లు, చేతులు, తల తెగనరుకుతాం" అని నన్నుకూడా బెదిరించారు మన దేశప్రజలకు చేయవలసిన ప్రబోధం ఇదేనా ? అందువల్లనే, ఈ కమ్యూనిస్టు పీడను ఎదుర్కోవలసిన అగత్యాన్ని మీకు వెల్లడిచేస్తున్నాను."

ప్రధానిపై విశ్వాసరాహిత్యం

"ప్రజలలో నేగాక తనపార్టీసభ్యులలో కొందరికి కూడా తనపై విశ్వాసంలేదని, ఆ పరిస్థితులలో పరిపాలన ఎలా సాగించగలరని కొందరు సభ్యులు మిక్కిలి చాతుర్యంతో చేసిన ప్రకటనలకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు; "ఓట్లు కొనుక్కో వలసివస్తే, యీ-దని అయిదు నిమిషాలపాటు స్వీకరించడానికైనా తగదు వారిదే (వ్యతిరేకులు) తప్పని, నా మార్గం సరియైనదని ఋజువుచేయడానికి ఏ సవాలునైనా అంగీకరించగల పరిపూర్ణ యౌవ్వన దారుఢ్యం నా కున్నదని నేననుకుంటున్నాను నాదే తప్పయినట్లయితే, వారిని క్షమాపణ వేడడానికి నాకు సంకోచంలేదు. కాని, సరియైనమార్గాన్నే అనుసరిస్తున్నానని, నిశ్చయంగా ప్రజాసేవ చేస్తున్నానని నాకు తోచినప్పుడు, నేను వెనుకీయను పత్రికా ప్రకటనలుసరిగావని తెలిసినప్పటికీ వాటిని మేము ప్రతిఘటించనందున ప్రతిరోజూ ఏదో ఒక తప్పు జరుగుతున్నదని మాత్రం ఊహించకండి. ఈ రాష్ట్రప్రజలకు అపకారం చేసినట్టు తోచినట్లయితే మేము ఒక్కరోజైనా ఈ మంత్రి పదవుల నాక్రమించం."

మత కలహాలు

మతకలహాల సందర్భాలలో సేలం, మధుర జిల్లాలలో చేలరేగిన మతకలహాలను ప్రభుత్వం ఎవిధంగా సద్దుబాటు చేసిందీ వివరిస్తూ, వానియంబాడిలో నష్టపోయిన ముస్లిముల విషయం ప్రభుత్వం మరచిపోలేదని, శాంతిభద్రతలస్థాపనలో ముస్లిములు, ఇతరమతస్థులు ప్రభుత్వంవారితో యేవిధంగా ఏకీభవిస్తున్నదీ ప్రధాని తెలిపారు.

భూములను బలాత్కారంగా ఆక్రమించుట మున్నగు చర్యలు. ఇతర రాష్ట్రాలలోకూడా కమ్యూనిస్టులు ప్రారంభించినట్లు ఇతరరాష్ట్ర ప్రధానులు తనకు తెలిపారని ఈ ఆర్డినెన్సు ఇతరులతో సమాలోచించిన పిదపనే ఆ ఖరారుచేశారని త్వరలోనే ఒక బిల్లు ప్రవేశపెట్టి ఆర్డినెన్సును చట్టం చేయ నుద్దేశించామని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టుల వాదం

పిమ్మట పి. వెంకటేశ్వర్లుగారు ప్రధానికి సమాధానమిస్తూ దౌర్జన్యము, అల్లరులు పాటు 'యను కమ్యూనిస్టుల సిద్ధాంతంకాదని, ప్రధాని వివరించిన విషయాలు దేశంలో ప్రబలిన ఆర్థిక అసంతృప్తి పరిణామాలేనని, బహుశా కాంగ్రెసు స్థానంలో వారి ఉత్తరదవల్ల ఈ ఆర్డినెన్సు అమలుతో [illegible] వుండుందని అన్నారు.

మధ్యవర్తుల తీర్పును కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ అంగీకరిస్తున్నారని, తంజావూరుజిల్లాలో రైతులను, భూస్వాములు వెళ్లగొట్టడమే అల్లరులకు ముఖ్యకారణమని, బుజావుతూవారి రైతులను కమ్యూనిస్టులపై మోపి ప్రధాని ఈ ఆర్డినెన్సును సమర్థిస్తున్నారని ఆయన అన్నారు.

అంతట అధ్యక్షుడు సభను మరునాటి కుదయానికి వాయిదావేశారు.

కమ్యూనిస్టులా అహింసావాదులా?

కమ్యూనిస్టు సభ్యునివాదం

మద్రాసు, ఫిబ్రవరి 11—

ఈనాటి అసెంబ్లీ సమావేశంలో పి. వెంకటేశ్వర్లుగారు తిరిగి ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు కాంగ్రెస్‌వారివలెనే దౌర్జన్య రాహిత్య సిద్ధాంతంలో నమ్మకమున్నదని, 1942 ఆగస్టు ఉద్యమం సమయంలో జరిగిన అల్లరులకు కాంగ్రెసువారు ఏవిధంగా బాధ్యులుకారో, అవిధంగానే ప్రస్తుత అలజడికి కమ్యూనిస్టులు బాధ్యులు కానేరని అన్నారు ఆయన ఇంకా ఇలాఅన్నారు:

"ఒకరిపై దౌర్జన్యాన్ని ఆరోపించడం సులభమే. ఆ విధంగాచూస్తే కాంగ్రెసుపైనా, ముస్లిమ్ లీగ్‌పైనా అనేక ఆరోపణలు చేయవచ్చు. ప్రత్యక్ష ప్రతిఘటనకు పూనుకోమని ముస్లిమ్ లీగ్ ఆదేశించినందుకు, దేశంలో జరిగిన అల్లరుల బాధ్యత ముస్లిమ్‌లీగ్‌దే ననడం న్యాయమా ! కార్మికులను, రైతులను కమ్యూనిస్టులు దౌర్జన్యానికి ఎన్నడూ ప్రేరేపించలేదు ఎవరైనా ఎదుర్కొంటే మాత్రం కమ్యూనిస్టులు స్వరక్షణార్థం తిరగబడతారు.

"కమ్యూనిస్టులుచేసిన నేరమేమిటి ? దొంగ వ్యాపారస్థులను ఎట్టుకొనడమా ? లేక తమ హక్కుల కొరకు పోరాడుతున్న కిసానులకు సాయపడటమా ? ఈ కార్యంలో కమ్యూనిస్టులు న్యాయబద్ధంగానే ప్రవర్తించారు.

పిమ్మట ప్రధాని సమాధానమిస్తూ, ఆర్డినెన్సు అమలు జరిపినప్పటికీ దౌర్జన్య చర్యలు తగ్గలేదని ఆమధ్య మలబారులో జరిగిన తుపాకి కాల్పుల సందర్భంలో నేరారోపణ చేయబడిన ఎనమండుగురు ముద్దాయిలు ఈ నెల ఒకటవ తేదీని పోలీసువారికి సాయంచేస్తున్న ఒకటిని కొట్టి చంపేసినట్లు మలబారు కలెక్టరు ఫిర్యాదు చేశాడని తెలియజేశారు.

ఇప్పటికైనా తగినచర్యలు తీసుకున్నట్లయితేనే దేశాన్ని కమ్యూనిస్టుల పీడనుంచి కాపాడగలమని ప్రధాని వాదించారు.

పిమ్మట వెంకటేశ్వర్లుగారి తీర్మానాన్ని అధ్యక్షుడు ఓటుకు పెట్టగా తీర్మానం వీగిపోయింది.

ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల సంఘాలు

అసెంబ్లీలో ప్రధాని ప్రవచన

మద్రాసు ఫిబ్రవరి 10—

మలబారులో 2816 రేషన్ షాపులు, కలవని కురుంబనాడ్ తాలూకాలోని 111 షాపులను ఉత్పత్తిదారుల — కొనుగోలుదారుల సహకార సంఘాలు స్వాధీనం చేసుకున్నదని ఆహారశాఖామంత్రి ఆర్. రాఘవమీనన్‌గారు ఈ రోజున మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో తెలిపారు

రేషన్‌ల సప్లయిలో కాబేదారు తమ విధులను సరిగా నిర్వహించనందున వారిని తొలగించవలసి వచ్చిందని అన్ని వ్యాపారాలలోను మధ్యవర్తులను తొలగించడమే ప్రభుత్వవిధానం కాదని సర్ హెచ్. ఎస్. టౌన్‌కు ఆయన సమాధానమిచ్చాడు.

ఈ సందర్భంలో ప్రశ్నాపరంపరలు బయలుదేరగా ప్రధాని లేచి, ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల సహకార సంఘాలను స్థాపించడంవల్ల టోకువ్యాపారస్థులు, కోటాదారులు, తదితరులు తొలగవలసివస్తుందనీ, వీరివల్ల ప్రజలు పీడింపబడటమే ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టడానికి కారణమనీ, ప్రజాక్షేమందృష్ట్యా ఈవిషయంలో ప్రభుత్వంవారితో సహకరించడం ఉత్తమమనీ అన్నాడు.

ఇందుమూలంగా నష్టపడినవారికి పరిహారమీయడం విషయం ముమ్ముందు యోచిస్తారని జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్‌కు ఆయన తెలిపాడు.

దక్షిణ జిల్లాలలోకూడా ఈ సంఘాలు స్థాపింపబడతవని, వీటి నిర్మాణం విషయంలో ప్రభుత్వ విధానాన్ని పునర్విమర్శించవలసిన అగత్యంలేదని మరొకప్రశ్నకు ప్రధాని బదులు చెప్పారు.

శ్రీ రాజా రామమోహనరాయ్ అస్థికలు

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నకు మౌలానా ఆజాద్ జవాబు

ఢిల్లీ ఫిబ్రవరి 11

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ (విద్యాశాఖ సభ్యుడు) ఢిల్లీ అసెంబ్లీలో నేడు సేత్ గోవిందదాస్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, బ్రిస్టల్‌లో శ్రీ రాజా రామమోహనరాయ్ అస్థికలను ఇండియాకు చేర్చడంసందర్భంలో ఇప్పటివరకు ఎవరూ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసివుండలేదన్నారు. ఈ విషయంలో లండనులోని టాగోర్ సొసైటీ సమకృషిచేస్తున్నట్లు వార్తాపత్రికల ద్వారా తెలుస్తున్నదని, సమయం వచ్చినప్పుడు ఇందుకు తగిన చర్యలను గురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తారని మౌలానా ఆజాద్ తెలిపినారు.

జిన్నాకు టోరీల మద్దతు

ముస్లింలీగ్ కూడిరాకపోవడానికి కాంగ్రెసు వైఖరి కారణమని కన్సర్వేటివ్ పత్రిక వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 12—

"ఇండియాను సర్వ సమైక్యంచెయ్యగల రాజ్యాంగ నిర్మాణావకాశాలు అంతకంతకు తగ్గిపోతున్నవి" అని కన్సర్వేటివ్ పత్రిక 'యార్క్‌షైర్ పోస్ట్' నేడు సంపాదకీయంలో వ్రాసింది.

"ఇండియా ప్రమాదకర భవిష్యం" అనే శీర్షికతో వ్రాసిన ఈ వ్యాసంలో" యార్క్‌షైర్ పోస్ట్" ఇలా అన్నది:

"ముస్లిములు తగనికోర్కెలు కోరుతున్నారు అంటూ బ్రిటన్‌లో కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అలా వ్యాఖ్యానించడం ప్రయోజన కరంకాదు; సముచితంకాదు. నిజానికి ముస్లింలీగ్ ప్రజాప్రతినిధులతో పాల్గొనివుంటే యుక్తియుక్తంగావుండేది. కాంగ్రెస్ తన దోరణిని అంటిపెట్టుకొనడమేగాని ఇతర విషయాలను సహించలేకపోవడం లీగ్ వాదంలోని యాథార్థ్యం రుజువైవుండేదికూడా.

అయితే ముస్లింలీగ్ కలిసి కట్టుగా, గత కొన్నిమాసాలలోను కాంగ్రెస్‌వహిస్తూ వచ్చిన వైఖరిని సమన్వయించి చూస్తే ముస్లింలీగ్ వాదం యొక్క దర్శిస్థితిపై ఆధారపడే వున్నదనే విషయం తెలుస్తున్నది. కాంగ్రెస్ ముస్లింల వల్ల ఉద్దేశ పూర్వక వైఖరిని చూపింది వుంది లేదు. బ్రిటిష్ అమాత్య ప్రతినిధుల ఆగమనం సందర్భంలో కాంగ్రెస్ కొన్ని షరతులను ప్రతిపాదించడంతో ఆ ప్రతినిధుల మొదలుకే మోసం వచ్చింది.

"ప్రజాపరిషత్తు సర్వస్వతంత్ర సంస్థ అని, తన ఇష్టమొచ్చిన చొప్పున వ్యవహరించగలదని కాంగ్రెస్ పట్టుదలగా వాదిస్తున్నది. ఈ వాదాన్ని ముస్లింలు, బ్రిటిష్‌వారుకూడా గమనించడం అవసరం.

"[illegible] క్లిష్టత మరొకటి కోనుండి. [illegible] ఇండియన్ యూనియన్‌లో చేరడం [illegible] సంస్థానాధిపతులు [illegible].

"సంస్థానాధిపతులు ఇండియన్ యూనియన్‌లో చేరడం [illegible] నిర్ణయించుకోగల అధికారం [illegible] పండిట్ నెహ్రూ అంగీకరించ [illegible] తెలుస్తున్నది.

"ప్రజాపరిషత్తులో సంస్థానాలు పాల్గొనవచ్చు. [illegible] ప్రజాపరిషత్తు నిర్ణయాలకు సంస్థానాలు [illegible] ఉండరాదని నరేంద్రమండలి [illegible]. నరేంద్రులు అంతరూ ఒకేరకం [illegible] గుణపాఠం కాకపోదు.

[illegible] ప్రభుత్వం ఇష్టమైతే అంగీకరించవ [illegible] నేడు విన్యాసం [illegible]. [illegible] ముస్లింలీగ్ నాయకుల అవేశం [illegible] విషమించగలదనే [illegible].

"ఇండియాలోని వస్తుతః వర్గాలకు సమైక్యం [illegible] రాజ్యాంగ నిర్మాణకార్యం బహుకష్టంగా వున్నది. భారత నాయకులు తమలో తమకూ రావడానికి పూర్వం బ్రిటన్ [illegible] పెరుగుతూవస్తుంది. 40 [illegible] రాజకీయ వదుపేశంలో-సహృదయంతో బ్రిటన్ ఇండియావల్ల అనుసరించిన విధానం ఫలితంగానే ఈ అగ్ని పరీక్ష ఏర్పడుతున్నది. గత 40 ఏళ్లలోను బ్రిటన్ అవలంబిస్తూవచ్చిన విధానంలోని ఉత్కృష్టతను ఎవరూ గుర్తించకపోవడం శోచనీయం."

అర్జెంటీనా రైలుమార్గాలు

బ్రిటిష్‌వారినుంచి కొనడానికి అర్జెంటీనా ప్రభుత్వ నిశ్చయం

బ్యూనోస్ ఏర్స్, ఫిబ్రవరి 11—

అర్జెంటీనాలో బ్రిటిష్‌వారి సొత్తుగాగల రైళ్ళను అర్జెంటీనా ప్రభుత్వం క్రయంచెయ్యడానికి నేటి సంభాషణలలో అంగీకరించబడింది.

అయితే, అర్జెంటీనా ప్రభుత్వం చెల్లించవలసిన ధర ఇంకా నిర్ణయం కాలేదు.

మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేసుకునే అధికారం వియత్‌నాం రిపబ్లికన్ ప్రభుత్వానికి లేదని ఫ్రాన్సు ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 11—

"ఇండో-చైనాలోని పరిస్థితిపై మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చేయదగు అధికారం వియత్‌నాం ప్రభుత్వానికి లేదు. వియత్‌నాం ప్రభుత్వాన్ని విదేశాలు ఏవీ గుర్తించలేదు. గత మార్చినెలలో జరిగిన ఒక ఒడంబడికను పురస్కరించుకొని, వియత్‌నాం ప్రభుత్వాన్ని ఫ్రెంచి యూనియన్, ఇండో-చైనీస్ ఫెడరేషన్‌లలోని ఒక భాగంగా ఫ్రాన్సు మాత్రమే గుర్తించింది. ఈ ఒడంబడికను వియత్‌నామీస్ అతిక్రమించారు. కనక ఇది రద్దయిపోయినట్లే లెఖ్ఖ" అని నిన్న ఒక ఫ్రెంచి విదేశ వ్యవహారాల శాఖా మంత్రివర్గం ప్రతినిధి అన్నారు.

ఇండో-చైనాలోని వివాదాన్ని ఫ్రాన్సు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోజాలనట్లయితే వియత్‌నాం ప్రభుత్వం మిత్రరాజ్యసమితికి గాని అగ్రరాజ్య పంచకానికి గాని మధ్యవర్తిత్వం వహించవలసినదిగా విజ్ఞప్తి చేయగలదని వియత్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హో చి మిన్ అన్నారు.

ఇండో-చైనా వ్యవహారాలకు బాధ్యత వహించవలసివున్న ఫ్రెంచి విదేశవ్యవహార శాఖామంత్రివర్గం స్థానిక సెన్సార్‌షిప్ విధానాలపై ఒక నివేదికను అందజేయవలసినదిగా ఫ్రెంచి హైకమీషనర్‌ను ఆదేశించడానికి నిర్ణయించింది.

ఇండోచైనాలోని పత్రికా విలేఖరులు తమ వార్తలను సెన్సార్ అధికారులు పూర్తిగా పంపనిస్తున్నారో, తగ్గించి వేస్తున్నారో లేక అసలు పంపకమే లేదో కూడా తెలియడం లేదని రాయిటర్ వార్తా సంస్థ ఫిర్యాదు చెయ్యడంవల్లనే విదేశ వ్యవహారాల మంత్రివర్గం ఈ విధంగా నిర్ణయించింది.

పెక్కు పారిస్ పత్రికలు నేడు ఇండోచైనాలో ఫ్రెంచి అధికారులు అవలంబిస్తున్న సెన్సార్‌షిప్ విధానాన్ని తీవ్రంగా విమర్శించినవి.

మత ప్రచారకుల విడుదల

పారిస్, ఫిబ్రవరి 11—

వియత్‌నమీస్ అధీనంలోగల ప్రాంతాలలోని ఫ్రెంచి మత ప్రచారకులను, విదేశ మతప్రచారకులను, ఫ్రెంచి రాయబారికి వప్పగించడానికి వియత్‌నాం ప్రభుత్వం నిర్ణయించినట్లు వియత్‌నాం రేడియో నేడు ప్రకటించింది.

ఫ్రెంచి హైకమీషనరుకు గాయం

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనరు అడ్మిరల్ డార్జెన్లియాకాలు గాయపడ్డందున పారిస్‌కు తిరిగి వెళ్ళడం వాయిదాపడిందని అధికారవర్గాలవారు అన్నారు. ఈ ప్రమాదం వివరాలు ఏవీ ప్రకటించబడలేదు.

శరత్‌బోసు మధ్యవర్తిత్వం?

కలకత్తా, ఫిబ్రవరి 11—

వియత్‌నాం విషయమై బ్రిటిష్ ప్రభుత్వానికి, తనకూ ఏలాటి సంప్రదింపులు జరగలేదని శ్రీ శరత్‌చంద్రబోసు నేడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో అన్నారు.

ఇండో-చైనా వివాదంలో బ్రిటన్ జోక్యం కలిగించుకొననున్నదని, ఫ్రెంచి వియత్‌నమీస్ వివాదంలో మధ్యవర్తిత్వానికి శ్రీ శరత్‌చంద్రబోసును నియమించ నభిలషిస్తున్నదని లండన్ నుంచి వచ్చిన ఒకవార్తను ఒక కలకత్తా దిన పత్రిక ప్రచురించింది. ఈ మాట నిజమేనా అని ప్రశ్నించగా తన కేమీ తెలియదని శ్రీ శరత్‌బోస్ అన్నారు.

స్వఛ్ఛంద సైనికదళం

ఇటీవల బర్మానుంచివచ్చిన కర్నల్‌యాంగ్‌నైయంగ్, శరత్‌బోసుల సంభాషణ ఫలితంగా 200 మంది స్వఛ్ఛంద సైనికులను, వైద్యదళాన్ని ఇండో-చైనాకు పంపడానికి ఒక ఏర్పాటు జరిగిందని, వీరి ప్రయాణం విషయమై ప్యాస్‌పోర్టు, వైమానిక సౌకర్యాలు కలిగించవలసినదిగా తాను తాత్కాలికప్రభుత్వంలోని పండిట్ నెహ్రూ ప్రభృతులను కోరానని శరత్‌బోస్ అన్నారు.

వియత్‌నాం అవసరాలు

కొలంబో, ఫిబ్రవరి 11—

ఢిల్లీలో వియత్‌నాం ప్రతినిధి మైపిచే సింహళ ద్వీపంనుంచి వియత్‌నమీస్ సహాయానికిస్వఛ్ఛంద సైనికులను పంపేఏర్పాటు చేస్తున్న "విలోపీన్ సైనికదళం" (ఇదివరకు యుద్ధంలో పనిచేసినవారు) వారిని అభినందిస్తూ "ప్రస్తుతంలో వియత్‌నమీస్‌కు అత్యవసరంగా కావలసిం ద్రవ్యం, వైద్యదళమూను" అని అన్నారు.

హైఫాంగ్‌దగ్గర పోరాటం

సైగాన్, ఫిబ్రవరి 11—

లాంగ్సేదగ్గర ఒక ఫ్యాక్టరీలోని వియత్‌నమీస్ సైనిక నివహం పాతమార్చబడిందని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

హైఫాంగ్ ప్రాంతంలో ఫ్రెంచి సైనిక చర్యలు తృప్తికరంగా కొనసాగుతున్నవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

పాలస్తీనా సమస్య

సంభాషణల పునరారంభం

లండన్, ఫిబ్రవరి 11—

పాలస్తీనాసమస్యపై సంభాషణలను రేపు పునఃప్రారంభించడానికి బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ ఏర్పాటుచేశారు.

యూదీయులు, అరబ్బులు కూడా పాలస్తీనాపై బ్రిటన్ ప్రతిపాదించిన కొత్త ప్రణాళికను తిరస్కరించారు.

లాట్రున్ శిబిరంనుంచి రెండురోజులక్రితం తప్పించుకుపోయిన ఇద్దరు యూదు దౌర్జన్యవాదులు ఇంకా దొరకలేదు.

యూదు దౌర్జన్యచర్యల నణచివేయడంసందర్భంలో సహకరించవలసినదిగా పాలస్తీనా ప్రభుత్వం వెలిబుచ్చిన కోరికను యూదుఏజన్సీ, యూదు జాతీయ సంఘాలు రెండూ తిరస్కరించినవి.

పాలస్తీనా ప్రభుత్వం ఉపాహితపరిణామాలకు దారితీయగల చర్యలను జరుపదలచుకొన్నదనీ, శాంతియుత విధానాలద్వారానే ఈ సమస్యను పరిష్కరించ నగునని ఈ రెండు సంఘాలు పాలస్తీనా ప్రభుత్వానికి తెలియజేసినవి.

డాక్టర్ జమాలీ ప్రకటన

అరబ్ ప్రతినిధివర్గ సభ్యుడు, ఇరాక్ విదేశాంగ మంత్రి అయిన డాక్టర్ జమాల్ "పాలస్తీనాకు స్వాతంత్ర్యం సిద్ధించాలనే" అరబ్ ప్రతిపాదనకు బ్రిటిష్ ప్రణాళిక భంగకరంగా వున్నందువనే దానిని మేము తిరస్కరించాం" అన్నారు.

"యూదీయుల వలసను విరోధించవపోవడం, అరబ్‌లకు అనవసరంగా కనిపిస్తున్న దర్శకర్తృత్వాన్ని ఏర్పాటు చేయజూడడం ఇవికూడా మా తిరస్కారానికి కారణాలే" అనికూడా ఆతడు అన్నారు.

ఇండియాకు అమెరికా రాయబారిగా బ్రిటన్ పట్ల విశేషాభిమానంగల వ్యక్తిని పంపించడం సంభవమా?

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—

"బ్రిటన్‌పట్ల ఎక్కువ అభిమానం, భారతీయుల పట్ల అధికమైన విరాదరభావం కల ప్రముఖుడు అమెరికాతరపున ఇండియాలో రాయబారిగా నియమించబడగల మహా ప్రమాదం సన్నిహితమై వుందని అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు ఇమ్మానుయెల్ సెల్లర్ (న్యూయార్క్) నేడు అన్నారు.

చైనాలో అమెరికా తన ఇచ్చవచ్చిన చొప్పున వ్యవహరిస్తే తాను యే ప్రమేయమూ లేనట్లు బ్రిటన్ ఊరుకొనడానికి, భారత రాజకీయాలలో అమెరికనులు జోక్యం కలిగించుకోకుండా వుండడానికి గత సంవత్సరంలో ఉభయదేశాల మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగానే ఈ నియామకం జరుగనున్నదని ఇతడు అన్నారు.

ఈ ఒప్పందానికి అనుగుణంగానే ఇండియా వల్ల అమెరికన్ విదేశాంగవర్యుడు ఆధారపడివుండగలడని, ఇదే ఇండియా, అమెరికాల మధ్య వాణిజ్యం, నౌకరహదారీ, సుహృద్భావ సంబంధ బాంధవ్యాల అభివృద్ధివిషయకమైన ఒడంబడిక రాయబారాల ప్రారంభంవల్ల ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ విలియం క్లేటన్ అశ్రద్ధగా వర్తించడానికి కారణమని ఇతడు ఆరోపిస్తున్నారు.

మిస్టర్ సెల్లర్ ఇంకా ఇలా అన్నారు:

"బ్రిటన్ పట్ల ఎక్కువ అభిమానంగల వ్యక్తి న్యూ ఢిల్లీలో అమెరికన్ రాయబారిగా నియమించబడే పక్షంలో ఇండియా, అమెరికాల మధ్య వాణిజ్య సంబంధబాంధవ్యాలు చాలా దెబ్బతినగలవు. తమ వాణిజ్యం, ఉత్పత్తుల పరిమితిని హెచ్చేవరకు ఇండియా-అమెరికాల మధ్య వాణిజ్య విషయకమైన ఒడంబడికలు ఏవీ జరగకుండా వుండాలనే బ్రిటన్ అభిలషిస్తున్నది. తన ఉత్పత్తి ప్రమాణం హెచ్చేపక్షంలో ఇండియాకు, అమెరికాతో వర్తకం కొనసాగించడంలో అధిక్యం గాని, లాభంగాని ఏదీ వుండబోదనే బ్రిటన్ విశ్వాసం.

"జపాన్-ఇండియాల మధ్య యుద్ధాపూర్వం సాగిన వాణిజ్యంలో విశేషభాగం అమెరికా చేజిక్కించుకోవడం యుక్తం. అది జరిగినిదాడు ఇండియాతో తాను యుద్ధాపూర్వం సాగించిన వాణిజ్యాన్నే గాక, జపాన్-ఇండియాల వాణిజ్యాన్నికూడా బ్రిటన్ చేజిక్కించుకోగలదు."

ఇండియాలో రాయబారిగా ఎడ్విన్ పౌలీ నియమించబడవచ్చు

వాషింగ్టన్‌లో భారతప్రభుత్వంతరపున రాయబారిగా పనిచేసిన సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో వీడ్కోలుసమావేశం సందర్భాన అమెరికన్ విదేశాంగమంత్రి జార్జి మార్షల్ ఇండియాలో అమెరికన్ రాయబారిని త్వరలోనే నియమించే విషయమై తాను శ్రద్ధగా యోచిస్తానని అన్నాడట.

ఇండియాలో అమెరికన్ రాయబారిగా మిస్టర్ ఎడ్విన్ డబ్ల్యు. పౌలేను నియమించవలసిందని డెమొక్రాటిక్ జాతీయ సంఘనష్యులు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను ఒత్తిడి పెడుతున్నారు.

మిస్టర్ పౌలీ 1945 నుంచి మిత్రరాజ్య యుద్ధ నష్టపరిహార నిర్ణాయక సంఘంలో రాయబారి హోదాతో సభ్యుడుగా వున్నాడు.

అయితే విదేశాంగ శాఖ మిస్టర్ పౌలీ నియామకంవల్ల అంత ముముఖత్వంలేదని, మిస్టర్ హెన్రీ గ్రేడీని నియమించ నభిలషిస్తున్నదని తెలుస్తున్నది. మిస్టర్ గ్రేడీ ఈ పదవిని స్వీకరించడానికి ఇష్టపడడం లేదట.

బ్రిటన్‌లో విద్యుచ్ఛక్తి తగ్గింపు

తిరిగి యుద్ధకాలపు పరిస్థితులు సిద్ధం

లండన్, ఫిబ్రవరి 11—

బ్రిటన్‌లో బొగ్గుసరఫరా కురదలాసంధర్భంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితిని తప్పించడానికి అత్యవసరంకాని పరిశ్రమలకు, ప్రజలకు విద్యుచ్ఛక్తిసరఫరా తగ్గించివేయబడింది.

దీనితో పెక్కు పరిశ్రమలు విలిచిపోయి, 20 లక్షల మందివరకు నిరుద్యోగులైనారు. విద్యుచ్ఛక్తి వాడకంలో పోడిమిపాటించి, దేశాన్ని అనర్థక పరిస్థితినుంచి కాపాడవలసినదిగా ప్రధాని మిస్టర్ అట్లీ బ్రిటిష్‌ప్రజలకు రేడియోలో విజ్ఞప్తి చేశారు.

బొగ్గు రవాణాకు తీవ్రనిరోధం కలిగిస్తున్న మంచును విడగొట్టడానికి యుద్ధకాలంలో సైన్యం ప్రయోగించే జ్వాలాప్రయోగ యంత్రాలను ఉపయోగించగల అవకాశాలను పరిశీలించడానికి బ్రిటిష్ మంత్రివర్గం నేడు ప్రత్యేక సమావేశం జరిపింది.

యుద్ధకాలంలోవలె నాలుగు పుటలనే ప్రకటించడానికి, సైజును తగ్గించివేయడానికి లండన్ లోని పత్రికలు నిశ్చయించినవి.

కామన్సు సభలో ఈ సందర్భాన చర్చ జరిగింది. ప్రజల కోపావేశంఫలితం ప్రస్తుత ప్రభుత్వం అధికారచ్యుతి నొందడంకంటె తరణోపాయం మరొకటి ఉండబోదనీ, కనీసం రెండు మాసాలవాటైనా పరిస్థితి చామమారైన బ్రిటన్ దెబ్బతినగలదనీ ప్రతిపక్షనాయకుడు మిస్టర్ చర్చిల్ అన్నారు.

ప్రేలుడు వస్తువులతో రైలు మార్గం విధ్వంసన

ఎహానూ, ఫిబ్రవరి 10—

బొంబాయి బరోడా సెంట్రల్ ఇండియా రైల్వేలో నేటివుదయం 9 గంటలప్పుడు ఎవరో రెండు ప్రేలుడు వస్తువులను ఉపయోగించి బొంబాయి-సూరత్ సెక్షన్‌లో పాల్‌ఘర్, సఫాలా రైలుస్టేషనుల మధ్య 25 అడుగుల పొడుగైన గల రైలుమార్గాన్ని ధ్వంసం చేసినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

ఈ సంఘటన విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటివరకు పోలీసులు ఎవరినీ అరెస్టుచేయలేదు.

బర్మా నూతన రాజ్యాంగం

వచ్చే ఏప్రిల్‌కు ముసాయిదా సిద్ధం కాగలదట

రంగూన్, ఫిబ్రవరి 11—

బర్మా నూతన రాజ్యాంగ విధానాన్ని ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలిచే నియమించబడిన ఒక ఉపసంఘం తయారుచేస్తున్నది. అది వచ్చే ఏప్రిల్లో ప్రారంభం కాబోయే ప్రజాపరిషత్తు సమావేశంనాటికి సిద్ధం కాగలదని నేడు బర్మా ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి ప్రధానకార్యదర్శి యు క్యాన్యీన్ అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

క్యాన్యీన్ ఇంకా ఇలా అన్నారు: "బర్మా నూతన రాజ్యాంగవిధానానికి బ్రిటన్ ఆమోదించదేమో అనే సందేహం ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి లేదు. కాని, ఒడంబడికపై సంతకాలు జరిగే సమయంలో బ్రిటిష్ వాణిజ్యసంఘాల రక్షణలవిషయమై అభిప్రాయభేదం ఏర్పడవచ్చు.

"ఇదివరలోవలె కాక, బర్మాకుకూడా లాభదాయకంగా వుండేమాట వుంటే, విదేశాలవారు బర్మాతో వాణిజ్య వ్యాపారసంబంధాలు ఏర్పరచుకోదానికి బర్మావారి కేమీ అభ్యంతరంలేదు."

"ఫిబ్రవరి 15 వ తేదీని సమావేశం కాబోతున్న ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి సుప్రీం కౌన్సిల్‌వారు లండన్‌లో జరిగిన ఒడంబడికను ఏకగ్రీవంగా ఆమోదిస్తారని జనరల్ ఆంగ్‌సాన్ దృఢంగా విశ్వసిస్తున్నాడు."

సరిహద్దు కొండజాతులతో ఒడంబడిక

బర్మా ప్రభుత్వానికి, సరిహద్దు కొండజాతుల నాయకులకు మధ్య జరగవలసిన ఒడంబడిక ముసాయిదా తయారయిందని, దానిపై ప్రస్తుతం చర్చలు సాగుతున్నవని నేడు పాంగ్ లాంగ్‌లో ప్రకటించబడింది.

ఈ ఒడంబడిక కేవలం తాత్కాలికమైనది. బర్మా "వైట్ పేపర్"లోని షరతుల కనుగుణంగా సరిహద్దుప్రాంత ప్రజలు బర్మా ప్రభుత్వంక్రిందికి రావడంవల్ల ఉత్పన్నమయే వివిధ సమస్యలు ఈ ఒడంబడికలో చర్చించబడినట్లు తెలుస్తున్నది.

సరిహద్దుప్రాంత నాయకుల సమావేశంలో యీ ఒడంబడిక ముసాయిదాపై చర్చ జరుగుతున్న సమయంలో బ్రిటిష్ డొమినియన్ల ఉపమంత్రి మిస్టర్ ఏ జి. బాటమ్లీకూడా వున్నారు.

బర్మా ప్రభుత్వం, సరిహద్దు నాయకులు కలిసి ఒకటి, రెండు రోజులలో ఒక స్థిరమైన నిర్ణయానికి రావచ్చునని తెలుస్తున్నది.

ఆంగ్‌సాన్ జపాన్‌వారితో సహకరించాడా?

కామన్సుసభలో ప్రశ్నకు హెండర్సన్ సమాధానం

లండన్, ఫిబ్రవరి 10—

నేడు కామన్సుసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ బర్మా ఉపమంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్, బర్మాను జపానువారు ఆక్రమించుకొన్న మొదటి రోజులలో యు ఆంగ్‌సాన్ బర్మా స్వతంత్ర సైన్యానికి నాయకుడుగా వున్న మాట నిజమేగాని, ఆతడు 1943 వ సంవత్సరాంతం నాటికే మిత్రరాజ్యాలవారితో సంబంధం ఏర్పరచుకొని, అప్పటినుంచి తన ఉద్యమంద్వారా మిత్రరాజ్యాలకు సహాయం చేశాడని తెలియజేశాడు.

బర్మాజైలులో ఖైదీల తిరుగుబాటు

వార్డర్లతో సంఘర్షణ ఫలితంగా 7 గురి మరణం

రంగూన్, ఫిబ్రవరి 11—

ఆదివారం సాయంత్రం ఇన్సేన్ చెరసాలలో ఖైదీలు వార్డర్లపై తిరగబడికొట్టి జైలు తలుపులు బద్దలుకొట్టుకుని పారిపోవడానికి ప్రయత్నించినందువల్ల జైలు కావలాదార్లు తుపాకులు కాల్చవలసివచ్చింది. ఈసందర్భంలో ఏడుగురు మరణించారు: సుమారు 20 మంది గాయపడ్డారు.

బర్మా గవర్నర్ సర్ హ్యూబర్ట్‌రాన్స్ నిన్న సాయంత్రం ఈ జైలుకు వెళ్లి చూసివచ్చారని తెలుస్తున్నది.

తాత్కాలిక ప్రభుత్వ హోంశాఖామంత్రి థాకిన్ మ్యా, ఈ విషయమై తనకింకా అధికారికంగా ఏమీ వార్తలు రాలేదని తెలియజేశారు.

పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ మిస్టర్ ఆర్. జి. ప్రెస్కాట్, ఖైదీలు కర్రలతోను, రాళ్లతోను, వార్డర్లపై తిరగబడి కొట్టారని, ఇంతలో ఈ సంగతి తెలిసి పోలీసులు వచ్చే ముందు తుపాకులు కాల్చవలసివచ్చిందని, కొంత కాలంగా జైలులో ఖైదీల అలజడి ఎక్కువగావున్నట్లు ఏసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరికి తెలియజేశారు. అయితే ఆతడు కారణాలు మాత్రమేమీ చెప్పలేదు.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి వాలంటీర్ సంస్థవారి పద్ధతుల ననుసరించి నెలాళ్లనుంచి ఖైదీలు మిలిటరీ కవాతు, డ్రిల్లు చెయ్యడం ప్రారంభించారని దీనినిబట్టి ఖైదీ లేదో పెద్ద ప్రయత్నం మీదే వున్నట్లు తోస్తున్నదని కొన్ని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆదివారంనాడు ప్రభుత్వోద్యోగులు జైలుకు వెళ్లి, గుమిగూడివున్న ఖైదీలను చూసి ప్రసంశ్రవణకాశంలేదని వారిని మందలించారు. తరువాత వార్డర్లు ఖైదీలను చెదరిపోవలసిందని ఉత్తరువు చెయ్యగా వారు తిరగబడ్డారు.

భావి జీవితానికి కాపుదల మార్గమున్నదా మీకు?

మీరున్నా, మీ పోషకవర్గమున్నా, భావి జీవితము కట్టుదిట్టము చేసుకునే అందుకు సురక్షితమైన భీమా పథకాన్ని నిర్ణయించుకొని జాగ్రత పడవలసిన తరుణం నేడే తక్కువ భీమా ఖర్చుతో, పూర్తియైన లాభములను ఇవ్వగలిగి, ముందునాటి మీ అవసరములకు గరుపు, సుకరమైన పాలసీ షరతులతో, ఒక ప్లాను సిద్ధము చేసింది "ఆంధ్ర"

ఆంధ్ర "యొక్క భీమా ప్లాను వలన,భావి జీవితాన్ని కాపుదల చేయండి

1946 లో పూర్తి చేసిన కొత్త వ్యాపారం 127 లక్షలు

అన్ని భీమా వ్యాపారము కూడ నిర్వ హించబడును.

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

బ్రాంచి: ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్స్, తంబుచెట్టి వీధి, జి. టి., మద్రాసు.

పూర్వం ఇప్పుడు ముమ్ముందు

మధ్యవిషేధ వేళలలో—ఇటువంటి పునరుజ్జీవనం, ప్రతి కార్మికునకు నిలవచేసుకునేపద్ధతి బోధించినప్పుడే సంభవం కాగలదు. విపరీతమయిన నేటి మార్కెట్లు ధరలు, ముందు రానున్న అర్థికమాంద్యం, పట్టణవాసుల కంటె కార్మికులకే ఎక్కువ నష్టం.

నిరక్షరాస్యుడైన తన పొరుగువాడు కొంత నిలవచేసుకునేటట్లు చూడడం ప్రతి విద్యార్థునికి విధ్యుక్తధర్మం.

కొద్ది మొత్తములను కూడబెట్టువిధానము అణాలు సైతము దాచుకోగల గ్రామస్థులకు తగిఉన్నది. మీకు సమీపంలోవున్న పోస్టు ఆఫీసుతో దీనివిషయమై కావలసిన వివరాలన్నిటిని తెలుసుకోవచ్చు.

కొద్ది మొత్తములను కూడబెట్టు విధానము మీకు చేసే ఉపకారం ఇది:

1. సరకుల ధరలను పెరగనివ్వదు.
2. ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టుతుంది.
3. వార్ధక్యదశలో మీకు తోడ్పడుతుంది.

ధనసంచయం భద్రతను బలమును ఒనగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి

తపాలాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమించబడిన అధికారనియుక్తులగు ఏజెంట్లవద్దగాని, సేవింగ్స్ బీరోలలోగాని వీటిని సంపాదించవచ్చును.

P.N.S.O Madras.

ఏ మోడల్ కోరినా (నం. 1 నుంచి 4) ఒకే ధర. 3 సం॥ గ్యారంటీ సరకు కొద్దిగా వున్నది.



ఎటంకోవలె ఆధునికమైన రకాలు దృఢమైన స్విస్ లివర్ మెకానిజం జ్యూవెల్సు కలిగి. క్రోమియము కేసు, మరియు 10 ఏళ్ల గ్యారంటీగల రోల్డుగోల్డు కేసులలో లభిస్తాయి వెల—రు 42/-, సుపీరియర్ రు 48/-, రోల్డుగోల్డు రు 62/-, 15 జ్యూవెల్సు క్వాలిటీ—రు 68/-, సుపీరియర్ క్రోమియం రు 80/-, రోల్డుగోల్డు రు 88/- మరియు సుపీరియర్ రు 96/-, నం. 5 లేడీ సైజు క్రోమియం—రు 65/-, రోల్డుగోల్డు రు 70/- మరియు 15 జ్యూవెల్సు రు 95/-, రోల్డుగోల్డు రు. 110 - వాచ్ వివరం ఇంగ్లీషులో వ్రాయండి.

YOUNG INDIA WATCH CO (A7) Post Box 6744, CALCUTTA.



ఆటోమాటిక్ ఆరుగుళ్ల పిస్టోలు లైసెన్సు అవసరం లేదు

నాటకాలు, సినీమాలకు, అపాయ సమయములో దొంగలను భయపెట్టడానికి మంచి వుపయోగకరము ప్రేల్చినప్పుడు పొగ, మంటలు వచ్చును నిజమైన రివాల్వర్‌వలె వుంటుంది సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిస్కు) ఉచితము అదనపు ఒక డజన్ గుండ్లు రు. 2/- స్పెషల్ కాపర్ ఆక్సిడైజ్డు నెం 666 రు. రు. 10/- అదనము రు. 1-2/- లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు సూచనపట్టి ఉచితము పచ్చకపోతే ఖరీదు వాపసు జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి 7 (2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE, P.B. 61, LAHORE

ఆర్యన్ ఛాంపియన్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్

(హెడ్ ఆఫీసు: బొంబాయి)

మద్రాసుశాఖ - 201, లింగిచెట్టి వీధి - మద్రాసు, జి. టి.

భీమాకుగాని, ప్రాతినిధ్యానికిగాని సర్వోత్తమమైన సంస్థ. దక్షిణాదులో అన్ని ముఖ్య కేంద్రాలలోను చీఫ్ ఏజెన్సీలు, స్పెషల్ ఏజెన్సీలు ఇవ్వబడును. మంచి ప్రతిఫలం లభించే షరతులు, శాశ్వత సంబంధం ఏర్పరచగలదని పూచీపడుతాము.

టి. కె. డి. పిళ్లై, బ్రాంచి సెక్రేటరీ.

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

—ఉత్పత్తిదారులు—

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు. రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

కావలెను

అంబాళ్ ఆయింట్‌మెంట్‌ను, ఆజాద్ టూత్ పౌడర్‌ను విక్రయించడానికి జిల్లా సోల్ ఏజెంట్లు కావలెను.

షరతులకు వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:—

మెసర్స్ ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ

దానవాయిపేట - - - రాజమండ్రి

లస్టర్

రిజిష్టర్డు

టానిక్ TONIC

విద్యుశ్శక్తి ప్రధానమై యున్నదై లినిన ఆహార పదార్థములను ఏర్పరచుకొనువారికై నరములకు శక్తి అవసరము అటువంటి చైతన్యము నిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. లస్టరును ఉపయోగించుటవల్ల, ధాతు క్షీణము, స్వప్నస్ఖలనము, మలబద్ధకము, అజీర్ణము, మేహ కురుపులు, నరముల దౌర్బల్యము, శైత్యవ్యాధులు ఇవన్నియు మాయమై, రక్త శుద్ధియై, శరీరమునకు కాంతివచ్చును

వెల పెద్ద సీసా 3-12-0 మీడియం 2-2-0

ది లస్టర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ., చిక్ పేట్, బెంగుళూరు సిటీ.

స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ. సెంట్రల్ స్టోర్సు, కదిరి. అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్సు, తాడిపత్రి. నమస్తే కాఫీ వర్క్సు, కడప.

సహజ సౌందర్యం

[illegible]

కామినియా ఆయిల్

(రిజిష్టర్డ్)

[illegible]

ఓటో డి ల్ జ హార్

(రిజిష్టర్డ్)

[illegible]

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.

హరిజనాభ్యుదయానికి కాంగ్రెస్ కృషి

సవర్ణ హిందువులతో సరిసమానంగా పౌరస్వత్వాలు

మంత్రి శ్రీ కూర్మయ్యగారి బిల్లుకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

మద్రాసు, ఫిబ్రవరి 12—

హరిజనులు హోటళ్లు, ఫలహారశాలలు, వినోదప్రదేశాలు, షాపులు, స్మశానాలు మున్నగు ప్రదేశాలలో ప్రవేశించుటకు సవర్ణ హిందువులతో సరిసమానహక్కును చేకూరుస్తూ, హరిజనోద్ధరణశాఖామంత్రి శ్రీ వి. కూర్మయ్యగారు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో ప్రవేశబెట్టిన బిల్లును కౌన్సిలువారు నిన్నటిరోజున ఆమోదించడంతో, మనరాష్ట్రంలో సంఘ సంస్కరణ విషయంలో ఒక చారిత్రాత్మకఘట్టం ప్రారంభమైంది.

మంత్రి శ్రీ కూర్మయ్యగారు 1938 వ సంవత్సరపు పౌరసత్వపు అనర్హతల తొలగింపు చట్టాన్ని సవరణచేస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ప్రజోపయోగ సంస్థలలో హరిజనులు ప్రవేశించుటకు ఎవరూ అభ్యంతర పెట్టరాదని, అందరు హిందువులకుగల హక్కులే హరిజనులకూ కలవని 1938 వ సంవత్సరపు చట్టంలో ఉన్నప్పటికీ ప్రజోపయోగ సంస్థలనగా ఏవో నిర్దిష్టంగా తెలుపనందున అనేక సందేహాలకు తావుకలిగింది. అట్టి సందేహ నివృత్తిచేయడమే ఈ బిల్లు ముఖ్యోద్దేశం.

బిల్లును మంత్రి కూర్మయ్యగారు ప్రతిపాదిస్తూ, పీడిత విన్నజాతుల హక్కులను కాపాడడంలో, హిందువులలో ఒకరైన హరిజనులు కొన్ని శతాబ్దాలుగా అనుభవిస్తున్న ఇక్కట్లను తొలగించుటలో సెలెక్టుకమిటీవారు చూపిన ఔదార్యానికి కృతజ్ఞత వెల్లడి చేశారు.

నూతన నిబంధనలు

సెలెక్టుకమిటీవారు సూచించిన సవరణల ననుసరించి బిల్లులోని మూడు, నాలుగు సెక్షన్లు ఈ క్రిందివిధంగా ఉండగలవని మంత్రి కూర్మయ్యగారు సభవారికి తెలియజేశారు:

సెక్షన్ మూడు: రెండవ సెక్షన్లో తెలిపిన "ప్రజోపయోగకరమైన సంస్థల యజమానులుగాని, వాటిని నడిపించేవారుగాని (1) ఏ ఒక కులానికి, వర్గానికిచెందిన ప్రజలపై ఏవిధమైన నిషేధ, నిబంధనలను విధించరాదు (2) ఏ ఒక కులం, వర్గం ప్రజలపై వివక్షతచూపించుటకు తావీయరాదు.

సెక్షన్ నాలుగు:—"ప్రజోపయోగ కరమైన సంస్థలు" అన్నపదం ఈ క్రింద వివరించిన వాటికి కూడా వర్తించును.

(1) ఫలహారశాలలు, భోజనశాలలు, కాఫీ, భోజన హోటళ్ళు, బోర్డింగ్, లాడ్జింగ్ గృహాలు, విద్యార్థుల వసతి గృహాలు, భోజనం, పానీయాలు, రక్షణ, విశ్రాంతి మున్నగు సౌకర్యాలు చేకూర్చే ఇతర ప్రదేశాలు.

(2) వినోద ప్రదేశాలు.

(3) వస్తువిక్రయశాలలు, లాండ్రీలు, సెలూన్లు, వాడుక గాప్రజలు వెళ్ళేస్థలాలు.

(4) మరణించినవారిని తీసుకువెళ్ళేస్మశానాలు మున్నగు ప్రదేశాలు.

సెక్షన్ అయిదు: ఒకజాతికి చెందినవారన్న మిషపై ఏ వస్తువును విక్రయించుటకు వ్యాపారస్థులెవరూ నిరాకరించరాదు.

సెక్షన్ ఆరు, ఏడు: ఈ చట్టాన్ననుసరించి రెండవ సెక్షన్లో పేర్కొన్న జాతులవారు తమ పౌరసత్వపు హక్కులను ఉపయోగించుటలో ఆటంకంకలిగించినవారు, పీడించినవారు, మూడు, అయిదు సెక్షన్లలో వివరించిన నిబంధనలను ధిక్కరించిన వారు మొదటనేరానికి రు 50 లు మించకుండాను, రెండవ పర్యాయం ఆరునెలల శైదు, రు 1000/- లు జరిమానాతోను శిక్షింపబడుదురు.

సెక్షన్ ఏడు:— ఈ చట్టంలో పేర్కొన్న నేరాలకు పోలీసువారు వారంటులేకుండా అరెస్టు చేయవచ్చును.

ఏడవసెక్షన్లో పోలీసువారికిచ్చిన అధికారం విషయంలోను కొందరు సభ్యులు, స్మశానాలు మున్నగు స్థలాల విషయంలోను కొందరుసభ్యులు అభ్యంతరాన్ని వెల్లడిచేశారని తెలియజేసిన పిమ్మట మంత్రి కూర్మయ్యగారు బిల్లును సభలో ప్రవేశపెట్టారు.

డాక్టర్ జాన్ అభ్యంతరం

1938 వ సంవత్సరపు చట్టంలో "బ్రాహ్మణులకు మాత్రమే" అన్న హోటళ్లలో హరిజనులు ప్రవేశించుటకు ఏ విధమైన రక్షణలేదని. ఈ బిల్లులో కూడా ఆ ఏర్పాటుజరుగలేదని, ఏ ప్రజోపయోగకరమైన ప్రదేశంలోనైనా హిందువు లందరు ప్రవేశించుటకు సావకాశముంటేనేగాని హరిజన ప్రవేశవమన్న ఏర్పడనేరదని డాక్టర్ కె. వి. జాన్ వాదించారు.

వస్తు విక్రయానికి సంబంధించిన అయిదవ సెక్షన్ విషయంలో ఒక స్వతంత్రవ్యాపారస్థుడు తన కామగోలుదారులను ఎంచుకోడానికి హక్కు కలదని, స్థానికసంస్థల చట్టాన్ని సవరించిఉంటే హరిజనులకు ఎక్కువ ఉపకరించేదని ఆయన అన్నారు.

వారంటులేకుండా అరెస్టు చేయడం సందర్భంలో, ఆ నిబంధనవల్ల అనేకమందికి అకారణంగా చిక్కు కలుగుటకు సావకాశమున్నదని డాక్టర్ జాన్ తన అభ్యంతరాన్ని పునరుద్ఘాటించారు.

ఆర్. సూర్యనారాయణరావుగారు మాట్లాడుతూ ఈబిల్లు డాక్టర్ జాన్ సూచించినదానికన్న చాలా దూరం వెళ్లిందని, వారంటులేకుండా అరెస్టు చేయవచ్చునని ప్రజలకు తెలియనియెడల ఈ బిల్లువల్ల సంప్రాప్తించగల లాభాలు హరిజనులు పొందజాలరని అన్నారు.

డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, ఈ బిల్లును ప్రభుత్వంవారు ప్రవేశపెట్టినందుకు ప్రశంసిస్తూ, చట్టనిర్మాణం చేయడంతో చాలదని, ప్రజలలో, ముఖ్యంగా గ్రామీణుల దృక్పథంలో మార్పురావాలని అన్నారు.

అరెస్టుకు సంబంధించిన నిబంధన లేనియెడల పోలీసువారు తగిన చర్య తీసుకోలేరని కె. మాధవ మీనన్‌గారు వాదించారు.

ఇంతకన్న తీవ్రమైన చట్టం అవసరమని మిస్టర్ కె. ఓ. ఆంతోనీ అన్నారు.

మోశే నారాయణరావుగారు ప్రసంగిస్తూ, ప్రభుత్వంవారు కొన్ని ప్రదేశాలను స్వాధీనపరచుకొని సవర్ణ హిందువుల ఇండ్లమధ్యనే హరిజనులకు నివాసాలు ఏర్పాటుచేయడం మంచిదని సూచించారు.

జనాబ్ మహమ్మద్ ఇబ్రాహిమ్. మిసెస్. మోనా హెన్సుమన్ బిల్లును సమర్థిస్తూ మాట్లాడిన పిమ్మట శ్రీ కూర్మయ్యగారి తీర్మానాన్ని ఓటుకు పెట్టగా సభవారు ఆమోదించారు.

క్లాజులవారీగా చర్చించి సభవారు బిల్లును ఆమోదించిన పిమ్మట సభ్యులందరు మంత్రి కూర్మయ్యగారిని ప్రశంసించారు.

అధ్యక్షుడు శ్రీ ఆర్. బి రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ, సంఘసంస్కరణలో ఉన్నత ఘట్టమైన ఈ బిల్లు కౌన్సిలులో మున్ముందుగా ప్రవేశపెట్టినందుకు తాను ఆనందిస్తున్నానని అన్నారు

భాషాప్రయుక్త విభజనగురించిన తీర్మానం ప్రభుత్వంవారే ప్రతిపాదించ దలచారు కాబట్టి మిస్టర్ హెడ్జ్ ప్రతిపాదనకు అవసరం లేదని. సెక్రటేరియల్ విధానంగురించి కేంద్రప్రభుత్వం వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు ముగిసేవరకు చర్చ జరగదని ప్రధాని సభవారికి తెలియజేశారు.

అంతట అధ్యక్షులు, బుధవారం ఉదయం 10-30 గంటలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

చంద్రగిరి తాలూకా ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల కోర్కెలు

(మన విలేఖరి)

తిరుపతి, ఫిబ్రవరి 4—

చంద్రగిరి తాలూకా ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులసంఘ సమావేశము ఆదివారంనాడు చంద్రగిరిలో అధ్యక్షులు శ్రీ కె. కోదండరామానాయుడుగారి అధ్యక్షతన జరిగింది.

మదరాసు ప్రభుత్వంవారు ఉపాధ్యాయులపై శ్రద్ధవహించి వేతనమును మరల పరిశీలించి, హెచ్చుచేయవలెననీ, స్థానిక సంస్థలలోని ఉపాధ్యాయులు ప్రభుత్వపాఠశాలలలోని ఉపాధ్యాయుల మధ్య భేదం చూపరాదని, తీర్మానించారు

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జిల్లా కాంగ్రెసు భవనం, తెనాలిలో 14 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

ప్రత్యేకాంధ్రమహాసభ

మార్చి 29, 30 తేదీలలో

మద్రాసు, ఫిబ్రవరి 11—

ఆంధ్రమహాసభ సన్మానసంఘ సభ్యులు శ్రీ వింజమూరి రంగాచారిగారి అధ్యక్షతను విక్టోరియా పబ్లిక్‌హాలులో ఫిబ్రవరి 10 వ తేదీ సోమవారం సాయంకాలం సమావేశమై, ప్రత్యేకాంధ్ర మహాసభను మద్రాసులో మార్చి 29, 30 తేదీలలో జరపాలని. సన్మానసంఘ సభ్యత్వపు కనీస రుసుము రు. 10 (పది)గా నిర్ణయించాలని. సన్మానసంఘ కార్యనిర్వాహకవర్గ ఎన్నిక మార్చి 7 వ తేదీ శుక్రవారం జరపాలని తీర్మానించారు.

బొంబాయి అసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యుని ఫిర్యాదు

బొంబాయి, ఫిబ్రవరి 11—

శ్రీ ఎస్. ఎ. డాంగే (బొంబాయి అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు) నిన్న అసెంబ్లీమందిరంలో ప్రవేశించబోతుండగా, ద్వారంవద్ద కాపలావున్న పోలీసు ఉద్యోగులు ఆయనను అటకాయించారట.

అసెంబ్లీలో ప్రవేశించడానికి సభ్యులకు గల హక్కులవిషయంలో పోలీసుల జోక్యంనుంచి తనను రక్షించవలసిందని ఆయన నేటి సాయంకాలం అసెంబ్లీ స్పీకరుకు ఫిర్యాదుచేశారు ఈ విషయమై విచారణ చేయించెదనని ఆయనకు స్పీకర్ హామీ ఇచ్చారట.

మద్రాసు అసెంబ్లీకి పిఠాపురం యువరాజాగారి ఎన్నిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 11—

పిఠాపురం యువరాజాగారు, ఆయన ఒక్కరిదే సక్రమంగావున్న నామినేషన్‌పత్రం కావడం వల్ల, ఉత్తర భూస్వాముల నియోజకవర్గంనుంచి మద్రాసు అసెంబ్లీకి సభ్యుడుగా ఎన్నుకోబడ్డారని ప్రకటించబడింది.

జమీందారీలలో భూమిశిస్తులు

కొత్త బిల్లును ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆమోదం

మద్రాసు, ఫిబ్రవరి 12—

మద్రాసు ఎస్టేట్సు ల్యాండ్ రెవిన్యూ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న మద్రాసు అసెంబ్లీ సమావేశంలోనే ప్రవేశపెట్టడానికి నిన్న రాత్రి మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నిర్ణయించబడినది. ఈ పార్టీ నిర్ణయంప్రకారం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వెంటనే, దానిని సెలెక్ట్ కమిటీకి పంపించవలసి వుంటుందట.

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు (ప్రధాని) ఈ పార్టీ సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సభ గవర్నమెంట్ హౌస్‌లో బాంక్వెటింగ్‌హాల్‌లో జరిగింది. ఈ సభకు దాదాపు 120 మంది సభ్యులు హాజరైనారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేటిరాత్రి 8 గంటలకు సమావేశమైనప్పుడు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు తిరిగి మద్రాసు ఎస్టేట్స్‌ల్యాండ్ రెవిన్యూ బిల్లునుగురించి ప్రసంగిస్తూ, కొన్ని సవరణలను సూచించారు. ఈ సవరణలనుగురించి సెలెక్టు కమిటీ సభ్యులు ఆలోచించాలని ఆయన అన్నారట. ఈ సవరణల ప్రకారం శాశ్వతశిస్తు నిర్ణయించబడిన భూములతోపాటు, ఈనాముగ్రామాలకు, అగ్రహారాలకుకూడా ఈ బిల్లును వర్తింపజేయవలసి వుంటుంది. అంతేకాక, ఎస్టేటు భూములపై శిస్తులను, ప్రస్తుతం ఈ భూములకు పరిసరాలలో వున్న గవర్నమెంటు గ్రామభూములపై విధింపబడుతున్న శిస్తులతో సమానంగా చేయవలసి వుంటుంది.

ప్రభుత్వంవారు వెంటనే ఈ ఎస్టేటు భూములపై యాజమాన్యంవహించి, వాటి పరిపాలనను స్పెషల్ ఆఫీసర్లద్వారా సాగించాలని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సూచించారట. పచ్చిక బయళ్లు, అడవులు, గ్రామకంఠం భూములు మున్నగువాటి వినియోగంవిషయంలో ఎస్టేట్లలోని రైతులకు సౌకర్యాలు కలగజేయాలన్నారు.

గవర్నమెంటుగ్రామాలలో రైతులకు ప్రస్తుతం ఇట్టి సదుపాయాలున్నాయని శ్రీ కాళేశ్వరరావుగారు అన్నారు. ఎస్టేటు భూములలో ఇరిగేషన్ పనులను పబ్లిక్ వర్క్సు శాఖద్వారా కొనసాగించాలనికూడా ఆయన తెలిపినారు. ఎస్టేట్ భూములలోని చెట్లు, అడవులవిషయంలో అన్ని హక్కులు రైతులకే వుండాలని ఆయన అన్నారు.

శ్రీ మునగాల పట్టాభిరామయ్యగారు ఈ సవరణలను బలపరుస్తూ, వాటినిగురించి సెలెక్టు కమిటీ ఆలోచించడం ముఖ్యావసర మన్నారట.

శ్రీ కె. టి. కోసల్‌రామ్‌గారు ఈ బిల్లును సాధ్యమైనంత త్వరలో ప్యాసుచేయవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కిచెప్పారట. రయత్వారీ ప్రాంతాలలోకూడా శిస్తులను కంట్రోల్ చేయడం నిమిత్తం ఒక బిల్లును ప్రవేశపెట్టడంవిషయమై సభ్యులు ప్రధానమంత్రిని ఒత్తిడి చేయాలన్నారట

శ్రీ ఎన్. అన్నామలై పిళ్లెగారు ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌సంస్థ జమీందార్లతో, కర్షకులతో సహా అన్ని ప్రజావర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది కాబట్టి, ఇట్టి బిల్లును ప్యాసుచేయడంలో జమీందార్లకుగాని, రైతులకుగాని, అనర్థదాయకమైన ఏర్పాట్లు బిల్లులో లేకుండా చేయాలన్నారట.

శ్రీమతి లక్ష్మీభారతి ప్రసంగిస్తూ కాంగ్రెస్ సంస్థ ముఖ్యంగా ప్రజలలో బీదలకు సదుపాయాలు చేయడానికి ఏర్పడివున్నదనీ, జమీందారీలను త్వరలో రద్దుచేయాలనీ సూచించారు

శ్రీ రాజారామ్ నాయుడుగారు ఈ బిల్లును సెలెక్టు కమిటీకి తెలియజేయాలన్న ప్రతిపాదనను బలపరిచారు

శ్రీ [illegible] వెంకటరావుగారు ప్రసంగిస్తూ శిస్తులను 1802 లోని ప్రాతిపదికపై నిర్ణయించినా, లేక, మరొక రేటుప్రకారం నిర్ణయించినా, రైతులకు సత్వరం సదుపాయాలు చేయడం అత్యవసరమన్నారట. ఈ విషయంలో ప్రభుత్వంవారు ఎంత త్వరలో చర్య తీసుకుంటే రైతులకు, ఎల్లరకు అంత త్వరగా క్షేమం ఒనగూరుతుందన్నారట ఈ సందర్భంలో వివిధ పార్టీలకు అంగీకారయోగ్యమయేపద్ధతి సెలెక్టు కమిటీ కనిపెట్టగలదని శ్రీ [illegible] వెంకటరావుగారు ఆశించారట. సెటిల్ కానటి [illegible] ఈనాములకుకూడా ఈ బిల్లును వర్తింపజేయాలని ఆయన సూచించారట

అంతట ప్రధాన మంత్రి ఈ బిల్లును సెలెక్టు కమిటీకి తెలియపరచాలన్న సూచనను ఆమోదిస్తున్నట్లు వెల్లడిచేశారట. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రతిపాదించిన సవరణలను గురించి సెలెక్టు కమిటీ ఆలోచిస్తుందని ప్రధాని ఆశించారట.

అంతటితో పార్టీ సమావేశం ముగిసింది. తిరిగి పార్టీ సమావేశం బుధవారం రాత్రి 8-30 గంటలకు జరుగుతుంది.

తొలినాటి చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 10—

నిన్న మధ్యాహ్నం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు తిరిగి సమావేశమైనప్పుడు, మద్రాసు జమీందారీభూముల చట్ట సవరణ బిల్లునుగురించి పలువురు సభ్యులు చర్చించారట.

ప్రధాని, ఈ బిల్లును సభవారి ఆమోదానికి పెట్టగా, బిల్లు ప్రస్తుతరూపంలో శుద్ధ అనవసరమని, రైతులకు వెంటనే కొంత సహాయంచేయడం ఎస్టేట్ల పరిపాలనవిషయంలో తాత్కాలికమైన ఏర్పాట్లుచేయడం ప్రస్తుతం అత్యవసరమని అయ్యదేవర కాళేశ్వరరావుగారు వాదించారట.

అంతట ప్రధాని మాట్లాడుతూ జమీందారీ విధానం రద్దుచేయాలన్న సూత్రానికి అంగీకరించినందున, రైతులు ప్రస్తుతం చెల్లిస్తున్న శిస్తులమించిన పన్నులను తగ్గించే యేర్పాటుచేయడం కూడా తమ ధర్మమని, జమీందారీ బిల్లు ప్రవేశపెట్టుటలోగల కాలవ్యయాన్నిగురించి దేశంలో అనేకమంది రైతులు ఆందోళనచేస్తున్నవిషయం పార్టీసభ్యులు గుర్తించాలని అన్నాడట.

భూమినిపండించే వాడే భూస్వామికాని, జమీందారు కాదని, జమీందారు వసూలుచేసే కలెక్టర్ మాత్రమేనని ఇదివరలో ప్రకాశం కమిటీవారు చేసిన విచారణమూలంగా వెల్లడైందని తెలియజేస్తూ, పదేళ్లక్రితం అమలులోకి రావలసిన ఈ బిల్లు కాంగ్రెస్ మంత్రివర్గం పరిపాలనమునుంచి తప్పుకోడంవల్ల, ఇంతకాలం ఉపేక్ష జరిగిందని, ఇప్పటికైనా ఇది వెంటనే ప్రవేశపెట్టాలని, జమీందారీ విధానం రద్దుచేయడంసందర్భంలో యోచించవలసినదల్లా ఒక్క నష్టపరిహారం విషయమేనని, జమీందారులు కోరినంతపరిహారం మీయనక్కరలేకపోయినా, పరసమైన పరిహారం మీయాలన్న సూత్రానికి అంగీకరించడం అవసరమని, ఈలోగా ల్యాండ్ రెవెన్యూ బిల్లు సవరణ వెంటనే జరగాలని ప్రధాని వాదించాడట.

ఎ. వైద్యనాథయ్యర్‌గారు ప్రధాని తీర్మానానికొక సవరణ ప్రతిపాదిస్తూ, రైత్వారీ భూములతో సహా, అన్నిభూములపై ల్యాండ్ రెవెన్యూ వసూలు రద్దుచేస్తూ శాసించాలని, లేదా, నిర్ణీతసూత్రాన్ననుసరించి, అన్నిభూములకు శిస్తు శాశ్వతంగా నిర్ణయం చేయాలని అన్నారట. జమీందారీ భూముల బిల్లు రైత్వారీ ల్యాండు రెవెన్యూబిల్లు, జమీందారీవిధానం రద్దు బిల్లు-ఈ మూడు ఒకే పర్యాయం, వెంటనేగాని, కనీసం ఏప్రెల్ మాసంలోగాగాని ప్రవేశపెట్టాలని వైద్యనాథయ్యర్‌గారి సవరణ ప్రతిపాదనలో తెలియజేశారట.

ప్రస్తుతం రైత్వారీ భూములుగా ఉన్నవాటికీ, జమీందారీ విధానం రద్దయిన పిమ్మట, రైత్వారీ భూములు కాగలవాటికీ ఒకేవిధమైన రెవెన్యూ విధానం ఉండాలని. పెర్మెనెంటు సెటిల్మెంటు గల ప్రదేశాలలో 1802 సంవత్సరంనాటి పన్నును తిరిగి అమలులోకి తెచ్చినట్లయితే, పరిసర ప్రాంతాలలోని రైత్వారీ భూములలో కూడా కొంతవరకు పన్నులు తగ్గించనియెడల, ప్రజలలో అసంతృప్తి చెలరేగగలదని ఆయన వాదించాడట.

రైత్వారీ భూముల బిల్లు

రైత్వారీ భూములకు సంబంధించిన మరొక బిల్లు కొంతకాలంక్రితం తయారైనదని, ప్రస్తుత మంత్రి వర్గంవారు ఆ బిల్లు ముసాయిదాను పరిశీలిస్తున్నారని, 1810 వ సంవత్సరంనాటి రేట్లకు రైత్వారీ భూముల ల్యాండు రెవెన్యూను తగ్గించుటకుద్దేశింపబడిన ఈ బిల్లును ప్రవేశపెట్టడానికింకా కొంతకాలం పట్టగలదని ప్రధాని ప్రకాశం ప్రత్యుత్తరమిచ్చాడట కాని, ఈ బిలుకారణంగా, జమీందారీరైతులకు సహాయంచేయడానికి వాయిదా వేయవలసిన అగత్యం లేదని, వైద్యనాథయ్యర్‌గారి సవరణ, జమీందారీ రైతులకు సహాయంచేయాలన్న అసలు సమస్యను అస్పష్టం చేస్తున్నది కాబట్టి, ఆ సవరణను అంగీకరించలేనని ప్రధాని అన్నాడట.

ఎస్టేటు భూముల నన్నింటిని ప్రభుత్వ పాలనలోకి తెచ్చి, చుట్టుప్రక్కల గల రైత్వారీ భూములలో ఉన్నశిస్తులనే విధించాలని కాళేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన మరొక సవరణనుకూడా ప్రధాని కొట్టివేశాడు.

ఆటుపిమ్మట బిల్లు లక్ష్యాలు, గురించి అవకాశాలు గురించి జరిగిన చర్చలో ఏనాడో 1802 లో నిర్ణయించిన పన్నులను ఈనాడు అమలులోకి తేకూడదని శ్రీ ఎన్. ఎస్. వరదాచారిగారు, కె మాధవమీనన్‌గారు వాదించారట

జమీందారీ రైతులకు వెనువెంటనే కొంత సహాయం చేయవలసిన ఆవశ్యకతను నిరూపిస్తూ ఆర్. వి. స్వామినాథన్‌గారు బిల్లును సమర్థించారట.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 12—

	రు అ.పై.
సవరం చిల్లరధర	69-2-0
పాట్లా బంగారం	107-8-0
మూసా బంగారం	106-4-0
వెండి వందతులాలు	157-4-0
వెండి తులం	1-10-0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)	
8½ మణుగు "లోహట్"	రూ 58-11-8
8½ మణుగు "ఇగోరి"	రూ 64-9-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	295-0-0

వేరుశెనగగింజలు

(681 పౌనులు) మెసిన్ వరకు క్యాండి	
ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	30-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	262-0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 11—

నేటి ఓపెనింగు	33.08
నేటి క్లోజింగు	33.40

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ అష్టమి గురువారం ఫిబ్రవరి 13-వ తేదీ

అష్టమి సా. 6.5 గంటలవరకు

విశాఖ నక్షత్రం ప॥ 11-16 గంటలవరకు

వర్జ్యం: ప. 3.38 నుంచి 5-23 గం॥వరకు

బాపట్లతాలూకా సౌనమాగాణి రైతుల యిక్కట్లు

మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 10—

బాపట్లతాలూకాలో సౌనమాగాణి ప్రాంతములో ప్రభుత్వంవారు నూతనంగా, పెంచనున్న, పర్రి పారెస్టు, సౌనమాగాణిరైతులకు చాలానష్టదాయకము. ఈ పారెస్టు సౌనల ప్రాంతములో వేయుటవలన, సౌనలు ప్రతిసంవత్సరము మరమ్మతులు చేసుకొనుటకు వీలులేకుండా పోవునవియు, సౌనల ప్రక్కనే దొరువులుత్రవ్వి, నీరుతీయుటచే, సౌనల పూడికగ్గిపోయి, సమృద్ధిగా నీరులేక, కొన్ని వందల సంవత్సరములనుండి వున్న సౌనమాగాణి భూములు చెడిపోవుచున్నవని, బాపట్లతాలూకా వందిళ్లపల్లి గ్రామములో హరిజన వ్యవసాయ కూలీలకు యిచ్చిన సుమారు 80 ఎకరముల భూమిని ప్రభుత్వం పారెస్టు డిపార్టుమెంటువారు తీసుకొన తలపెట్టుచున్నారని, సుమారు 30 బీద హరిజన కుటుంబములు యీ భూమిమీదనే ఆధారపడి వున్నవని. ఈ భూములను ప్రభుత్వంవారు తీసుకొనుట అన్యాయమని, అటవీశాఖ మంత్రి శ్రీ బిక్కన వెంకటరత్నంగారిని బాపట్ల తాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు రొండా నారపరెడ్డిగారు కలుసుకొని తెలియజేయగా, మంత్రిగారు సౌనమాగాణి ప్రాంతంలో అడవులు పెంచుట ఆపించెదమని, వందిళ్లపల్లి గ్రామములో హరిజనులకు యివ్వబడిన భూములు వారికే వుండునట్లు చూచెదమని తెలియజేశారు.

ఆంధ్రా పేపర్‌మిల్ కార్మికుల సమ్మె

విచారణకర్త నియామకంతో సమ్మె వాయిదా

రాజమంద్రి ఫిబ్రవరి 9—

రాజమంద్రి పేపరుమిలు కార్మికులు తమ కనీస కోర్కెలను సాధించడానికి ఈ నెల 8 వ తేదీనుంచి సమ్మెచేయడానికి నిశ్చయించారు. కాని, కార్మికుల కోర్కెలవిషయమై విచారించేందుకు తూర్పుగోదావరిజిల్లా జడ్జిగారిని నియమిస్తూ, మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది.

విచారణ పూర్తికాగలవరకు సమ్మె నిలుపదల చేస్తూ 6 వ తేదీన జరిగిన యూనియన్ వర్కింగ్ కమిటి, సమ్మె కమిటీల సమావేశంలో తీర్మానించారు.



అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

పశువైద్య యోగావళి

360 పశువైద్యయోగాలు ఇంజెక్షనుతయారుచేయు పద్ధతులు పద్యాలు రోగనిదానాలుగలవు. వెల. రు. 4-0-0

ప్రాచీనపశు సంజీవి వెల. రు. 2-0-0

పశువైద్య గ్రంథయాల మారీసుపేట. తెనాలి

"జన్మనిగ్రహం" సులభసాధ్య నివారణకు, జన్మనిగ్రహానికి అమెరికాలో, కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుచున్నారు. ఫ్రెంచిలెదురు 1-8 రు. 2-8-0, పురుషులకు 6 గం పెట్టె రు. 3-0-0. అర్జంటు. ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు, చీరాలు.

పశువుల మందులు యే. శ్రీరాములు చౌదరిగారిపశువుల మందులువారిపశువైద్యగ్రంథాలు మావద్దదొరకును

న.వ. ఫార్మసీ మారీసుపేట, తెనాలి

పోస్టుబాక్సు నెం. 1151, చాకలపేట, మదరాసు.

ప్రెసిడెంటు, అమ్మా

హేర్ ఆయిల్ ఉపయోగించుడు. అది కేశములను అభివృద్ధి చేయుట గాక, మెదడు, కండ్లు వీటికి చల్లదనమును యివ్వగలదు.

RATHOD TRADING COMPANY

21, THOLASINGAM ST., SOWCARPET, MADRAS

ఉబ్బసపు కఫం

మొదటిరోజే కరిగిపోతుంది

వగర్పు, గురక, ఊపిరినొప్పితో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాన మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును రాత్రులు హాయిగా నిద్రపట్టుతుంది, పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచిరహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) బిళ్లలు సేవిస్తే, ఇదివరలో మీరు ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికీ, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు వదేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి ఇది మీకు హామీ నిస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాసను, జ్వరాన్ని నివారిస్తుంది.

Mendaco

మెండాకో

Ad No B D 10/1

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express Press 100, Wallajah Road, Mount Road, Madras.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. P. O.

రాయలసీమ పార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్. కడప, వారి

లూకో కాంపౌండు.— స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు అనగా తెలుపు, యెరుపు స్రావము, బహిష్ఠుకాలమందు నొప్పి, బహిష్ఠు నిలిచియుండుట మొదలగు ప్రదర వ్యాధులను పోగొట్టి, సంతానప్రాప్తిని కలుగజేయుటకు కలిగిన యావత్తు ఆటంకములను తొలగించును.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే. నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోఒక పుష్పముయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండుమాసాలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? వివాహయోగం ఎట్లా వున్నది, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సంతానసౌఖ్యము, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యము, పెండ్లిండ్లు, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, యింకా లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకు తెలియచేయగలమనియు ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అంగా [illegible] వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి పి [illegible] అదృష్టంగా మార్చుకోడానికి [illegible] వచ్చే ఏ సమయాలను తప్పించుకోవచ్చును ఒక్కసారి [illegible] ఎంత గట్టివాళ్లమైందీ ఇది [illegible] 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) Jullunder City.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 37
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
13-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806272

పాలస్తీనా సమస్య పరిష్కారానికి మిత్రరాజ్యసమితి ప్రత్యేక సభ ?

లండన్, ఫిబ్రవరి 11—

యూదులతో, అరబ్‌లతో జరుగుతున్న సంభాషణలు విఫలమైన పక్షంలో, పాలస్తీనా సమస్యా పరిష్కారానికై బ్రిటన్‌తో సహకరించేనిమిత్తం మిత్రరాజ్యసమితి ప్రత్యేక సమావేశం జరగాలని బ్రిటన్ కోరగలదని విదేశాంగ కార్యాలయ వర్గాలవారు నేడు సూచించారు.

ప్రత్యక్ష ప్రతిఘటనకు ముస్లిం లీగ్ విపుల సన్నాహాలు

తాత్కాలిక ప్రభుత్వంనుంచి తన ప్రతినిధులను పంపించివేయడమే సంభవించినపక్షంలో

కరాచి, ఫిబ్రవరి 11—

ముస్లిం లీగ్ మంత్రివర్గాలు గల రాష్ట్రాలు కేంద్రప్రభుత్వంతో ప్రత్యక్ష సంఘర్షణ జరపడానికై ఇక్కడ మిస్టర్ జిన్నా ప్రధాన కార్యాలయంలో విశేషంగా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ సన్నాహాలలో ముఖ్యమైనవి లీగ్ సభ్యులతోకూడిన ప్రత్యేక ప్రజా పరిషత్తును సమావేశపరచడం; జనాభా మార్పిడి.

ముస్లిం లీగ్ పాచిక పారకముందే, తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్ మంత్రులు వైదొలగాలని బ్రిటిష్ ప్రభుత్వం ఉత్తరువుచేస్తే, ప్రత్యక్ష సంఘర్షణ తప్పదని తెలుస్తున్నది.

కాంగ్రెస్-లీగ్‌ల మధ్య విషమస్థితి తొలగడానికై బ్రిటిష్ ప్రభుత్వం మరొక ప్రయత్నం చెయ్యగలదనీ, బహుశా బ్రిటిష్ ప్రధాని సి. ఆర్. అట్లీ ఇందుకై ఇండియాకు రావచ్చుననీ లీగ్ వర్గాలలో ఆశించబడుతున్నది.

ఇండియాలో విప్లవం

రానున్నదని సరిహద్దు రాష్ట్ర ప్రధాని విశ్వాసం

"దాని అనంతరమే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధి"

పెషావర్, ఫిబ్రవరి 11—

"నేను విప్లవవాదిని. అందుచేత భారతదేశంలో విప్లవం రాబోతున్నదని నావిశ్వాసం. అట్టి విప్లవం వచ్చినప్పుడు, మనం ఇతోధిక త్యాగాలు చెయ్యవలసివుంది. ఆ విప్లవానంతరమే భారతదేశం స్వాతంత్ర్యం బడయగలదు" అని సరిహద్దురాష్ట్ర ప్రధానమంత్రి డాక్టర్ ఖాన్‌సాహెబ్ నేడు మర్దాన్‌లో కాంగ్రెస్ ఎలక్షన్ సందర్భంగా జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసించారు.

డాక్టర్ ఖాన్‌సాహెబ్ ఇంకా యీ విధంగా ప్రసంగించారు:

"భారతీయులు స్వాతంత్ర్యాన్ని [illegible] నిశ్చల సహన త్యాగాలద్వారా మాత్రమే సాధించగలరు.

"మన అంతిమ లక్ష్యం సంపూర్ణ భారత స్వాతంత్ర్యం. కొందరు స్వార్థపరులు తమ [illegible] భంగం రానున్నదని గ్రహించి, [illegible] మన మనస్సును [illegible]. కాని, మనం వాటిని లక్ష్యపెట్టక [illegible] ముందుకు పురోగమించగలము.

"మన [illegible] అంతఃకలహం కాదు. [illegible] సహకారం, పరస్పర మైత్రి మన ఆశయం.

[illegible] మనం భయపడము. [illegible]"

యుద్ధఖైదీల పలాయనం

బ్రిటిష్‌వారి సహాయం

లండన్, ఫిబ్రవరి 11—

జర్మనీలపట్ల అభిమానంగల కొందరు బ్రిటిష్‌వారు బ్రిటన్‌లోను, యూరప్‌లో సహా నాజీ ఖైదీలను శిబిరాలనుంచి నేల సొరంగాలు త్రవ్వి, [illegible] నుంచి నాజీలను దాటించివేస్తున్నారని నేడు ప్రభుత్వవర్గాలవారు బయటపెట్టారు.

ఈ నేలసొరంగాలు త్రవ్వించినట్లు అనుమానింపబడుతున్నవారిపై త్వరలో కేసులు పెట్టబడగలవనీ, బ్రిటిష్ సి. ఐ. డి. పోలీసులు రెండు నెలలనుంచి వీరిజాడ తెలుసుకోడానికి పనిచేస్తున్నారనీ కూడా వీరు చెప్పారు.

ఒక స్కాట్లెండ్ యార్డ్ పోలీసు ఉద్యోగి యిలా అన్నాడు:

"నాజీలను రహస్యంగా దాటించివేస్తున్న బ్రిటిష్ రహస్య సంఘం పెద్దదని చెప్పడానికి తగిన నిదర్శనాలు కానరావు."

"ప్రజాస్వామికత్వానికి అహింసే ప్రాణం": గాంధీజీ

విజయనగర్, (నవఖాలి) ఫిబ్రవరి 11—

సోమవారం మహాత్ముడు మౌనవ్రతం అవలంబించేరోజు అవడంవల్ల ఆయనకు పంపబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాసి ప్రార్థన సమావేశంలో ప్రకటించారు. గాంధీ మహాత్మునికి పంపబడు ప్రశ్నలు [illegible], వాటి కాయన ప్రార్థన సమావేశంలో సమాధానం చెప్పడం ఈ మధ్య ఆచారమయింది. గాంధీజీ యీ క్రింది సమాధానాలిచ్చారు:

ప్రశ్న: కొంతకాలం ప్రజాసేవకులు అధికార ప్రియులుగా తయారవుతూవుండడం కొంతకాలంగా మేము గమనిస్తున్నాం. [illegible] మార్గం వున్నదా? ఈ సంస్థను ప్రజాస్వామిక సూత్రాలకు భంగంరాకుండా కాపాడడం ఎలాగ? ఈ పార్టీలో సహాయనిరాకరణంచేసి ఏమీ ప్రయోజనంలేదని తెలుసుకున్నాం. దానివల్ల ఈ సంస్థ కార్యక్రమమే కుంటుబడపోతుంది.

సమాధానం: ఇది మీ ఒక్కరి అనుభవం మాత్రమే కాదు. సర్వత్రా ఇలాగే వున్నది. అధికార ప్రియత్వం అనేది అసలు మానవునిలో వున్నది. ఇది తరచు ఆతని మృతిలోగాని అంతమొందదు.

మానవ సహజమైన యీ లోపానికి ఆ సహ ప్రచారకులు కూడా లోనై వుంటారు గనుక వీరు తమ సంస్థలోని అధికార ప్రియులను అదుపులో పెట్టడం కష్టసాధ్యమైనపని. సంపూర్ణమైన అహింసా సిద్ధాంతాన్ని అవలంబిస్తే తప్ప ఏ సంస్థా ప్రజాస్వామికసూత్రయుక్తం కాజాలదు.

ప్రశ్న: మనం తరచు చూస్తున్న విధంగా సహాయ నిరాకరణం దౌర్జన్యయుక్తంగా వుండడం ఉచితమవుతుందా?

సమాధానం: ప్రస్తుతం మనం చూచే ఉత్తమమైన సహాయ నిరాకరణం ఇంతో అంతో దౌర్జన్యాత్మకమై వుంటూవుండడం, సాధారణంగా అది అహింసా యుక్తమనే పేరుతో పూర్తిగా దౌర్జన్యాత్మకమై వుంటూ వుండడంవల్ల యీ ప్రశ్న ఉత్పన్నమయింది.

"హరిజన్", "యంగ్ ఇండియా" పత్రికల పుటలన్నీ విఫలమైపోయిన సహాయనిరాకరణం ఉదాహరణలతో నింపబడ్డాయి. ఈ సహాయనిరాకరణోద్యమాలు విఫలం కావడానికి రెండే ప్రధాన కారణాలున్నవి: అవలంబించబడిన అహింస సంపూర్ణమైన అహింస కాకపోవడమో, లేక అహింస నామమాత్రమే అయివుండడమో. ఇతరుల అధికారం చలాయించాలనే దురుద్దేశంతో సంచరిస్తున్నారని ఫిర్యాదుచేసే వారందరూకూడా అధికారమంటే అంత అపేక్షవున్నవారేగాని ఏమీ తక్కువవారు కారని నేను చిరకాల అనుభవంవల్ల గ్రహించాను. వీరిలో ఎవరి ఆశ ఎంతవరకు వున్నదో తెలుసుకోడానికి ప్రయత్నించడం, అరడజనుకు ఆరుకు భేదమెంత అని నిర్ణయించడానికి ప్రయత్నించినట్లు వృధా శ్రమ అవుతుంది.

ఇందుమించు ప్రతిగ్రామంలోను పార్టీలు, తగాయిదాలువున్నవి మనం పొరుగు గ్రామానికి వెళ్ళి ఎటువంటి సహాయం అర్థించామంటే, మన కిష్టం వున్నా లేకపోయినా, అచ్చటి అధికార వ్యామోహ పూర్వకమైన రాజకీయాలలో తగుల్కొన్నామన్నమాటే. మనం అచ్చటి ఉభయ పక్షాలతోను ఏ విధమైన సంపర్కం పెట్టుకోకుండా బయటనుంచి వచ్చిన ప్రచారకుల సహాయంతో మన పని కొనసాగించడానికి ప్రయత్నించగలమా?

ఆవిధంగా కొనసాగించదల్చుకొన్న కార్యక్రమం పూర్తిగా బయటనుంచి వచ్చే సహాయసంపత్తిపై ఆధారపడుతుంది. ఆసహాయం మనకందని నాడు మన కార్యక్రమం నిలిచిపోతుంది. అయితే, స్థానిక కార్యోత్సాహాన్ని, పరస్పర సహకార భావాన్ని పెంపొందింప చెయ్యడానికి మన మేమి చెయ్యవలసి వుంటుంది? ఫలితం ఏమైనప్పటికి సాధ్యమైనంతవరకు స్థానికంగా లభ్యమయ్యే సహాయ సంపత్తినే మనం సేకరించడానికి ప్రయత్నించాలని నా ఉద్దేశం. మనం అధికార వ్యామోహానికి దాసులం కాకపోయినట్టయితే ఎన్నడూ తప్పుచెయ్యం. ఆంగ్లవిద్య నభ్యసించిన పురుషులు, స్త్రీలు భారతదేశానికి వెన్నెముకవంటి గ్రామాలను స్వాధీనంగా విడిచిపెట్టేశారన్న సంగతి మనం జ్ఞాపకం పెట్టుకోవాలి. [illegible] చిత్తశుద్ధి గలిగిన ప్రచారకులు లభించని గ్రామాలను నేనింతవరకు చూడలేదు. స్థానిక రాజకీయాలతో మనం జోక్యం పెట్టుకోకూడదు. అన్నివర్గాలవారి దగ్గరనుంచి సహాయం సంపాదించగలిగినప్పుడే మనమీ రాజకీయాలను తప్పించుకొని బయటపడ్డామన్న మాట. కాని మనం గ్రామస్థులనే విస్మరించినట్లయితే మన కార్యక్రమం విఫలమైపోతుంది. అందుకనే నేను ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క ప్రచారకుడు మాత్రమే పనిచెయ్యాలనే నిబంధనను ఏర్పరచి అది జాగ్రత్తగా అనుసరించబడేటట్లు చూశాను. ఈ విధానం విజయవంతంగా పనిచేస్తున్నదని [illegible] చెయ్యవలసి వున్నది. ఏదో మనకు తెలిసిన కొన్ని గ్రామాలలోని అనుభవాలనే తీసుకొని సిద్ధాంతం చెయ్యడం మనకొక దురభ్యాసమైపోయింది.

ఢాకాలో మతకల్లోలం

గాయపడినవారిలో ముగ్గురి మరణం

కర్ఫ్యూ ఉత్తరువు, 144 వ సెక్షన్ అమలుజరుపబడుతున్నాయి

ఢాకా, ఫిబ్రవరి 11—

"నిన్న హిందూ-ముస్లిం మతకల్లోలంలో గాయపడినవారిలో ఇంకో ముగ్గురు మరణించారు. వీరితోకలిపి ఇంతవరకు మరణించిన వారు ఆరుగురు. గాయపడినవారు ఆరుగురు" అని అధికారరీత్యా ప్రకటించబడింది.

నిన్న అకస్మాత్తుగా మతకల్లోలం విజృంభించగానే జిల్లామేజస్ట్రేటు 144 వ సెక్షన్ రాత్రి 8 గంటలు మొదలు ఉదయం 6 గంటలవరకు కర్ఫ్యూ ఉత్తరువు అమలు జరుపబడుతున్నది.

ఢాకా విశ్వవిద్యాలయం, పాఠశాలాభాగం పాఠశాలలు నేడుకూడా మూసి వెయ్యబడ్డాయి.

నదివద్ద ఒక పడవవారు గాయపడడం మినహా నేడు మధ్యాహ్నంవరకు మరే సంఘర్షణలు జరగలేదు.

మద్రాసునుంచి అన్యరాష్ట్రాలకు నూలు ఎగుమతి

నిలుపుదలకు భారతప్రభుత్వ అసమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు ఆచార్య ఎన్. జి. రంగాగారు అడిగిన ప్రశ్నకు శ్రీ సి. రాజగోపాలాచారిగారు లిఖితరూపంగా ఈ క్రింది సమాధానాన్ని అందజేశారు:

"మద్రాసు రాష్ట్రంలో చేనేత పనివారికి సదుపాయం నిమిత్తం, మద్రాసు రాష్ట్రంనుంచి అన్య రాష్ట్రాలకు నూలు ఎగుమతులను నిలిపివేయవలసిందని ఇటీవల మద్రాసు ప్రభుత్వంవారు సూచించి వున్నారు.

"మద్రాసు రాష్ట్రంలో చేనేత పనివారికి తగినంతగా నూలు సరఫరా లేదన్న సంగతి భారత ప్రభుత్వంవారికి తెలుసు. అన్యరాష్ట్రాలలోకూడా చేనేతపనివారు దురదృష్టవశాత్తు ఇదేరీతిగా బాధపడుతున్నారు. అందువలన మద్రాసునుంచి అన్య రాష్ట్రాలకు నూలు ఎగుమతులను నిలిపివేయాలన్న సూచనను భారతప్రభుత్వంవారు ఆమోదించలేరు. లభ్యమైన నూలును భారతదేశం మొత్తంమీద సమానంగా పంచకతప్పదు. ఏరకం సరకైనా, సరఫరా తక్కువగా వున్నప్పుడు ఇదేప్రకారం జరుగుతున్నది."

అగ్గిపెట్టెల కొరత

శ్రీ ఆర్. వెంకటసుబ్బారెడ్డియార్‌కు శ్రీ రాజగోపాలాచారిగారు ఇలా జవాబిచ్చారు: అగ్గిపెట్టెల కొరతకు కారణాలివి. కార్మిక వివాదాలమూలంగా ఉత్పత్తి తగ్గింది. ఉత్పత్తి జరిగే కేంద్రస్థానాలలో మతకలహాలు, ఈ ఫ్యాక్టరీలలో రోజుకు ఎనిమిది గంటల చొప్పున పనిచేయువేళల నిర్ణయం, చిల్లర దుకాణదారులు సరకు దగ్గర వున్నప్పుడుకూడా అమ్మకపోవడం కూడా ఈ కొరతకు ముఖ్యకారణాలే. ప్రస్తుత పరిస్థితి చాలావరకు చక్కబడింది. ఇండియాలో ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రస్తుతం దేశావసరాలకు సరిపోతున్నది. ఇండియాలోను అండమాన్ దీవులలోను కొన్ని [illegible] అగ్గిపెట్టెల ఫ్యాక్టరీల ప్రయోజనానికి ప్రత్యేకించడానికై భారతప్రభుత్వంవారు ఏర్పాటు చేస్తున్నారు."

నూలు, గుడ్డల పెర్మిట్లు

రెండులక్షలు విలువగల పెర్మిట్ల దొంగవ్యాపారం

మద్రాసు, ఫిబ్రవరి 11—

రాష్ట్ర టెక్స్‌టయిల్ కమీషనర్ మంజూరు చేసిన పెర్మిట్లలో వివరాలను మార్పుచేసి సుమారు రెండులక్షల రూపాయల [illegible] పోలీసువారికి [illegible].

[illegible] బంధుచేయుటకు పోలీసువారు తగిన యేర్పాట్లు చేశారట.

"బ్రిటిష్ ప్రభుత్వ చిత్తశుద్ధిని నేను శంకించను": గాంధీజీ

విజయనగర్ (నవఖాలి), ఫిబ్రవరి 11—

గాంధీజీ నేడు ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ, "అమాత్యత్రయం రెండు నాలుకలతో వ్యవహరిస్తున్నదనీ నేను ఆరోపించను" అని అన్నారు.

అమాత్యత్రయం రెండు నాలుకలతో వ్యవహరించడం చేతనే కాంగ్రెస్, లీగ్‌లమధ్య ఇప్పుడు పేచీ యేర్పడడానికేమి, హిందూముస్లిం విద్వేషాలు బయలుదేరడానికేమి కారణమని సూచిస్తూ ఒకరు అడిగిన ప్రశ్నకు గాంధీజీ తన సమాధానంలో పైవిధంగా అన్నారు.

గాంధీజీ ఇంకా యిలా అన్నారు:

తమకు న్యాయసమ్మతమని తోచిన పరిష్కార మార్గాన్ని అమాత్యత్రయం చిత్తశుద్ధితో సూచించినది. అమాత్య ప్రణాళికలోని విశేషం, అది ఎవరిమీదను ఒత్తిడిచెయ్యక పోవడం అందుచేత, అది ఆమోదించబడిన పిమ్మట, దానితో సంబంధంగల పార్టీలవారు దానిలోని షరతులను ఆమోదించవలసివుంది. కాని, ఏ పార్టీవారు కూడా దానిని నిరాకరించగలరు తద్విధంగా, సి గ్రూపులోని అస్సాము, బి గ్రూపులోని బలూచిస్థాన్ రాష్ట్రవర్గీకరణను నిరాకరిస్తే, అమాత్య ప్రణాళిక ననుసరించి ప్రపంచంలో ఎవరూకూడా వాటిని బలవంతం చెయ్యలేరు.

"అమాత్య ప్రణాళిక బ్రిటిష్‌వారు వేసినవల అనుకుంటే, దానిలో కాంగ్రెస్‌ను, లీగ్‌ను ఎవరు తగుల్కొమన్నారు?"

హమ్‌చాదీకి గాంధీజీ ఆగమనం

హమ్‌చాదీ, (నవఖాలి) ఫిబ్రవరి 11—

గాంధీజీ రెండున్నర మైళ్ళు నడిచి నేటి ఉదయం 8-45 నిమిషాలకు హమ్‌చాదీ చేరుకున్నారు. ఆయన యిక్కడ నృపేంద్రకిశోర్ చౌదురి యింట బసచేశారు. రేపు గాంధీజీ కపిలతలి గ్రామానికి నడచివెళ్ళగలరు. గాంధీజీ శాంతి ప్రస్థానం ద్వితీయపట్టంలో ఇది ఏడవ గ్రామం.

భారత రాజకీయ ప్రతిష్టంభన

అసఫాలీద్వారా బ్రిటన్‌కు నెహ్రూ నివేదిక?

లండన్, ఫిబ్రవరి 11—

అమెరికాకు భారతరాయబారిగా వెళుతున్న మిస్టర్ అసఫాలీ లండన్ చేరుకున్న తర్వాతనే బ్రిటిష్ ప్రభుత్వం భారతరాజకీయ పరిస్థితిపై ఏ నిర్ణయమైనా చెయ్యగలదని తెలుస్తున్నది.

లండన్‌మీదుగా వాషింగ్టన్‌కు బయలుదేరి వెళుతున్న మిస్టర్ అసఫాలీ నేడే లండన్ రావలసి వున్నప్పటికీ, కెయిరోలో విలంబన జరిగి వుండాలని తెలుస్తున్నది. ఒకవేళ వాతావరణ ప్రాతికూల్యంవల్లగాని, కెయిరోలో ఆయన వుండిపోవలసివచ్చిందేమో తెలియలేదు.

కెయిరోలోవున్న సమయాన ఇండియాకు సంబంధించిన కొన్ని వ్యవహారాలనుగురించి మిస్టర్ అసఫాలీ అక్కడ సంప్రదించగలడని లండన్‌లోని భారతీయవర్గాలవారు తలపోస్తున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వానికి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూనుంచి కొత్త సందేశాలను మిస్టర్ అసఫాలీ గొనిరాగలడనికూడా వీరు విశ్వసిస్తున్నారు.

లండన్‌కు మిస్టర్ అసఫాలీ ఆగమనసందర్భంలో శుక్రవారంనాటి రాత్రి ఏర్పాటు చెయ్యబడిన ఒక విందుకు ఇండియా మంత్రి ఆహ్వానించబడినాడనీ, ఆయన ఆ ఆహ్వానాన్ని అంగీకరించాడనీ తెలుస్తున్నది.

ఇందుమించుగా లండన్‌లోని అన్ని విదేశాంగ రాయబార కార్యాలయాలకు కూడ ఈ విందుకు ఆహ్వానాలు అందజేయబడినవట.

మిస్టర్ అసఫాలీ రేపు ఉదయం 11-40 గంటలకు లండన్‌లోని హీత్‌రో విమానాశ్రయం చేరగలడని అనుకుంటున్నారు. మిస్టర్ అసఫాలీ గౌరవార్థం లండన్‌లోని ఇండియా హైకమీషనర్ సర్ శామ్యూల్ రంగనాథన్, ఇండియాలీగ్‌వారు సన్మానాలను ఏర్పాటుచేశారు.

కాంగ్రెస్‌పక్షంగా బ్రిటిష్ నిర్ణయం?

లండన్, ఫిబ్రవరి 12—

ఇండియా మంత్రికి నెహ్రూ వ్రాసినలేఖపై బ్రిటిష్ మంత్రులు యోచించారనీ, కాంగ్రెస్‌ను బలపరచడానికి అప్పుడే తీర్మానించుకున్నారనీ, గ్లోబ్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

అతడింకా యీ క్రింది విధంగా తెల్పుతున్నాడు:

"నెహ్రూ లేఖను బ్రిటిష్‌మంత్రులు యోచించారుగాని, మంత్రివర్గంగా సమావేశమై యోచించడం జరగలేదు."

"బ్రిటన్‌లో బొగ్గు కొరత మూలంగా యేర్పడిన సమస్యాపరిష్కారప్రయత్నాలలో అట్లీ నిమగ్నులైవున్నారు. అందుచేత, భారతపరిస్థితిని ప్రధాని యోచించడం, నిర్ణయించడం జరగదు.

"ఇండియాకు మరొక అమాత్య రాయబార వర్గాన్ని పంపడం గురించి బ్రిటిష్ మంత్రులు ఆలోచిస్తున్నారని కూడా చెప్పవచ్చును ఈ విషయమై కూడా ఎట్టి నిర్ణయం జరగలేదు."

మరొక బ్రిటిష్ ప్రయత్నం ఫలించగలదట

"టైమ్స్" పత్రిక సలహా

లండన్, ఫిబ్రవరి 11—

బ్రిటిష్‌ప్రభుత్వం మరొకసారి ప్రయత్నించినట్లయితే, లీగ్-కాంగ్రెస్ విభేదాలు పరిష్కారం కాగలవని "టైమ్స్" పత్రిక వ్రాసింది. ఈ సందర్భంగా తన ఢిల్లీ విలేఖరి పంపిన సమాచారాన్ని ప్రకటించింది. ఢిల్లీ విలేఖరి యీ క్రింది విధంగా వ్రాశాడట:

"భారతరాజ్యాంగ సమస్యా పరిష్కారంలో ప్రతిష్టంభన యేర్పడడమో, లేదా ఒక పార్టీకి అధికారం అప్పగించబడడమో, వీటిలో ఏది జరిగినప్పటికీ వైట్‌హాల్ నిర్ణయించవలసి వున్నదని ఇక్కడ (ఢిల్లీ) భావించబడుతున్నది.

"గత వేసవిలో అమాత్యత్రయం అంగీకృత ప్రణాళిక చెయ్యగలిగింది గనుక, బ్రిటిష్‌ప్రభుత్వం ఈసారి మరొక ప్రతినిధిని ఇండియాకు పంపినట్లయితే, ప్రస్తుత వివాదాలను పరిష్కరించగలుగుతాడని చెప్పవచ్చు లీగ్-కాంగ్రెసులమధ్య ఇటీవలి వివాదం ఇంతకు పూర్వపు వాటికంటె సులభంగా పరిష్కారం కాగలిగినట్టిది"

మద్రాసు ఫిబ్రవరి 2—

కాపెన్ జి. టి. బి. హార్వే మద్రాసు యూరోపియను నియోజకవర్గంనుంచి ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది.

గ్రామ పంచాయతీల పునర్నిర్మాణం

మద్రాసు అసెంబ్లీలో మిస్టర్ డేనియల్ థామస్ వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 11—

గ్రామపంచాయితీ సభల స్థాపన సందర్భంలో నేడు మద్రాసు అసెంబ్లీలో ఎస్. నాగప్పగారికి స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి మిస్టర్ డేనియల్ థామస్ సమాధానమిస్తూ, వేయిమంది జనాభాగల ప్రతి గ్రామానికి ఒక్కొక్క గ్రామ పంచాయితీ సభను స్థాపించడము, అంతకుతక్కువ జనాభాగల గ్రామాలకు ఉమ్మడిగా ఒక పంచాయితీ సభ యేర్పాటు చేయుటకు ప్రభుత్వ విధానమని తెలిపారు.

గ్రామ పంచాయితీలను పునర్నిర్మాణం చేసే [illegible] గ్రామాలలోను వీటిని ఏర్పాటుచేయాలన్న ఉద్దేశంతో ఒక బిల్లు తయారుచేస్తున్నారట. ప్రస్తుతం 670 పెద్ద పంచాయితీలు 6700 చిన్నవి వున్నవని ఆయన తెలియజేశారు.

(2 వ కాలం తరువాయి)

వాత యు అంగ్‌శాన్ కొంచెం తడబడుతూ, "క్షమించాలి. నేను పత్రంపై సంతకం పెట్టజాలను" అన్నాడు

"అంతట మిస్టర్ అట్లీ కోపంతో బల్లమీద పెన్సిల్‌తో కొడుతూ, "అయితే మీరిక్కడికి ఎందుకు వచ్చినట్లు? ఏదో ఒక ఒడంబడికకు రావాలనే ఉద్దేశంలేకపోతె మీరిన్నాళ్లూ యీ సమావేశాలలో కాలం ఎందుకు వృధా చేశారు? [illegible] దీని అర్థం" అని తీక్షణ స్వరంతో అడిగాడు.

"మన్నాడు మిస్టర్ అట్లీ "ఏమాలోచించారు?" అని మళ్లీ అడిగాడు. యు అంగ్‌శాన్ "[illegible]" అని జవాబు చెప్పాడు.

అమెరికా, రష్యాల పేచీ

భద్రతా సంఘంలో

యాటం బాంబు సమస్యగురించి

లేక్ సక్సెస్ (న్యూయార్క్), ఫిబ్రవరి 12—

ఆయుధ విసర్జన, యాటం బాంబు సమస్యలగురించి నిన్నరాత్రి భద్రతాసంఘంలో అమెరికా, రష్యాలకు తిరిగి పేచీ యేర్పడింది. ప్రయివేటుగా పేచీ పరిష్కారానికై ప్రయత్నాలు జరపడానికి ఇంతకుముందు సమావేశం నాలుగుగంటలు వాయిదా వెయ్యబడింది.

వాయిదా పిమ్మట భద్రతాసంఘం సమావేశం కాగా, అమెరికన్ ప్రతినిధి సెనేటర్ వారన్ ఆస్టిన్ అమెరికన్ ప్రభుత్వ వాదనను పునరుద్ఘాటిస్తూ యిలా అన్నారు:

"యాటంబాంబు విషయాలపై ఆయుధ విసర్జన విచారణసంఘం వ్యవహరించ దానికి అధికారం వుండరాదు. రష్యాతో సమాధాన పడడానికి అమెరికా తనకు సాధ్యమైనంతవరకు కలిసి వచ్చింది. అంతకుమించి అమెరికన్ ప్రభుత్వం చెయ్యగలదేమీ లేదు.

"యాటం బాంబులను గురించి ఆయుధవిసర్జన విచారణసంఘంలో రష్యా బహుశా కొత్త ప్రతిపాదనలు చెయ్యాలనే తలంపుతో వుండవచ్చు: ఇందుకు అమెరికన్ ప్రభుత్వం సమ్మతించదు."

రష్యన్ ప్రతినిధి అంద్రీ గ్రోమికో యిలా అన్నాడు:

"పరమాణుశక్తి సంఘం విధులను ఆయుధ విసర్జనసంఘ విధులనుంచి వేరుచెయ్యాలనే అమెరికన్ ప్రతిపాదనను రష్యా అంగీకరించజాలదు. డిసెంబర్ 14 వ తేదీన జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానంలో, ఇతర ఆయుధాలకు, యాటం బాంబుకు భేదా పాటిస్తూ ఉదహరించడంలేదు."

యూరప్‌లో సరిహద్దుల మార్పు

శాంతి ఒడంబడికల పర్యవసానంగా

లండన్, ఫిబ్రవరి 11—

ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఫిన్లాండ్‌ల శాంతి ఒడంబడికలపై పారిస్‌లో నిన్న సంతకాలు జరగడంతో, జర్మనీ, ఆస్ట్రియాలు మినహా యూరోప్‌లో శాంతిపరిస్థితికి అధికార పూర్వకంగా [illegible] ప్రయత్నం జరిగినదనే చెప్పవచ్చునని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

అగ్రరాజ్య చతుష్టయం ఈ శాంతి ఒడంబడికలను ధ్రువపరిచే పత్రాన్ని విదేశాంగ మంత్రుల సంఘ కార్యదర్శికి అందజేసిన 90 రోజుల అనంతరమే శాంతిస్థాపన కృషిలో అంతిమ ఘట్టం ప్రారంభం కాగలదు.

ఈ ఒడంబడికల ఫలితంగా యూరప్‌లో ప్రాదేశికమైన మార్పులు కొన్ని జరుగుతవి. రష్యాకు ఫిన్లాండ్, రుమేనియాలు కొంత భూభాగాన్ని ఇస్తాయి యుద్ధకాలాన యూరప్‌లో జర్మన్ ఆధిపత్యం కారణంగా జరిగిన సరిహద్దు మార్పులు రద్దవుతాయి.

పశ్చిమ ప్రాన్సుకు, యూగొస్లావియాకు స్వల్పంగా భూభాగాన్ని ఇవ్వడమే గాక, ట్రియెస్ట్‌లో స్వతంత్ర ప్రాంతం ఏర్పాటుకు, గ్రీసుకు డొడికనీస్ దీవులను వదిలివేయడానికి, ఆల్బేనియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి ఇటలీ అంగీకరించవలసి వస్తుంది.

ఆఫ్రికాలోని తన వలసల మీద గల హక్కును వదులుకోవలసి వుంటుంది.

ఈ వలసల భావిని ఇటలీ శాంతి ఒడంబడిక అమలు జరిగిన ఏడాదిలోపుగా అగ్రరాజ్యాలు నిర్ణయిస్తవి.

శత్రురాజ్యాలలో హంగరీ, రుమేనియాల నుంచి సోవియెట్ సైన్యాలు మినహా, ఇతర విదేశీయ సేనలు, ఒడంబడికలు ధ్రువపడిన పిదప 90 రోజులలోపుగా ఉపసంహరించబడుతవి.

ఆస్ట్రియాతో జరిగే శాంతి ఒడంబడిక ధ్రువపడేవరకు సోవియెట్ సైన్యాలు హంగరీ రుమేనియాలలో వుంటవి.

టర్కీతో అరబ్ రాజ్యాల మైత్రి

ఈజిప్టురాజు కృషి

ఇస్తాంబూల్, ఫిబ్రవరి 10—

అరబ్ రాజ్యాలకు, టర్కీకి మధ్యగల విభేదాలను ఈజిప్టురాజు ఫరూక్ స్వయంగా పరిష్కరించవచ్చునని ఇస్తాంబూల్‌లోని అభిజ్ఞవర్గాలవారు తలపోస్తున్నారు.

ఫరూక్‌రాజు శనివారంనాడు ప్రెసిడెంట్ ఇనెన్యూకు ఒక ఆంతరంగిక సందేశాన్ని అందజేశాడనీ, దీనివల్లనే ఫరూక్‌రాజు ఈ విషయమై స్వయంగా జోక్యంకలిగించుకోవచ్చుననే వదంతులు వ్యాపించినవనీ అంటున్నారు

1938 లో ఫ్రెంచివారినుంచి టర్కీకి దఖలు పడ్డ హాటేరాష్ట్రం తనకు చెందాలని సిరియా వాదం.

ఫరూక్‌రాజు జోక్యం కలిగించుకొనే విషయమే నిజమైనట్లయితే, దానికి ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదం, మధ్యప్రాచ్యంలో రష్యన్ ప్రాబల్యంకూడా కారణం కావచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఫరూక్ రాజు ఈ సంవత్సరం వసంతఋతువులోగాని, వేసవిలోగాని టర్కీని సందర్శించవచ్చు నంటున్నారు.

సిరియా ఆరోపణ

ఆర్థికంగానేమి, రాజకీయంగానేమి సిరియాకు స్వాతంత్ర్యం సంఘటించే ప్రయత్నాలలో విదేశ జోక్యాన్ని సహించబోమని సిరియన్ ప్రధాని జమీల్ మార్డమ్ బే నేడు డమాస్కస్‌లో జరిగిన ఒక పత్రికా ప్రతినిధుల సమావేశాన అన్నాడు

ట్రాన్స్‌జోర్డాన్ ప్రతిపాదించిన విశాల సిరియా ప్రణాళికకు ఎవరు మద్దతు నిచ్చినది [illegible] అతడు అన్నాడు.

ప్రధాని ప్రకాశం నాయకత్వం

కోల్పోవడం చెన్నరాష్ట్రానికి పెద్ద దెబ్బ కాగలదని రంగాగారి అభిప్రాయం

అనకాపల్లి ఫిబ్రవరి 14—

ఈ జిల్లాలో మూడు రోజులపాటు పర్యటనం చెయ్యడానికై ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చిన ఆచార్య రంగాగారు మద్రాసు మంత్రివర్గ ప్రతిష్ఠంభనను గురించి తెలుసుకొని ఇలా అన్నారు "మన రాష్ట్రం, మద్రాసు శాసనసభలు ప్రకాశంగారి నాయకత్వాన్ని కోల్పోవడమే జరిగినట్లైతే, రాజకీయాలలో అంతకంటె మరొక విషాదకర [illegible] వుండబోదు. జాతీయ గ్రామ పునర్నిర్మాణాలవిషయంలో ఆయన మనకొక విప్లవాత్మకమైన మహత్తర కార్యక్రమాన్ని ప్రసాదించారు మన ప్రజాబాహుళ్యం ఆయన నొక విధిగా చూసుకుంటున్నది. ప్రకాశంగారికి అవసరమని తోస్తే మంత్రివర్గ పునర్నిర్మాణంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీవారు ఆయనకు [illegible] ప్రజలకు అమితమైన సేవ [illegible] అప్పుడే మంత్రివర్గం [illegible] కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీనుంచి కూడా సహృదయపూర్వకమైన [illegible] విశ్వాసంతో ఆయన [illegible] గలుగుతాము."

ఆంగ్‌శాన్‌పై అట్లీ ఒత్తిడి?

బర్మా మాజీ ప్రధాని యుసా ఆరోపణ

రంగూన్, ఫిబ్రవరి 11—

బ్రిటిష్‌వారి రాజనీతి తంత్రంలో చిక్కుబడిపోయి తనకు "ఇష్టంలేక పోయినా యు అంగ్‌శాన్ ఆంగ్లో-బర్మీస్ ఒడంబడికపై [illegible] సంతకం పెట్టా"డని నేడిక్కడ యుసా ఒక ఆరోపణ చేశాడు.

ఒడంబడికపై సంతకాల విషయమై యూసా ఇలా తెలియజేశాడు.

"సంభాషణల సమయంలో, బ్రిటిష్ ప్రభుత్వంచే తయారు చెయ్యబడిన ఒడంబడికపై బర్మా ప్రతినిధులు సంతకాలు పెట్టడానికి సంకోచించినందుకు మిస్టర్ అట్లీ విశేషంగా విసుగుదలను ప్రదర్శిస్తూ వచ్చాడు

జనవరి 26వ తేదీ 10, డౌనింగ్ స్ట్రీట్‌లో జరిగిన సమావేశంలో మిస్టర్ అట్లీ హఠాత్తుగా [illegible] పత్రాన్ని [illegible] దానిపై బర్మా ప్రతినిధులను సంతకాలు పెట్టమన్నాడు. దీనితో బర్మా ప్రతినిధులు [illegible] కొన్ని నిముషాలవరకు అంతా నిశ్శబ్దంగా వుండిపోయారు. తర

(మిగతా 6 వ కాలంలో)

ఒకే విషయం

అంటేను గమనించ వగినది

MENTMORE
Auto-Flow
మెంట్ మోర్
ఆటో - ఫ్లో

దానిని పరిశీలించండి.....దానితో వ్రాయండి: ఎటువంటిదైనను కలం పలె మన్నిక—అయినా—కట్టుదలే మెత్తగా వ్రాస్తుంది. సందేహించకండి .... మా సూచనను పాటించండి. మెంట్ మోర్ కొనండి.

అద్భుత కార్యక్రమం మార్పు

ఇదివరలో ఎన్నడూ మీరు చూడలేదు; తిరిగి ఎక్కడా చూడబోరు.

13-2-47 గురువారంనుంచి

గ్రాండ్ ఫెయిరీ సర్కస్

పీపిల్స్‌పార్కు (పోస్ట్‌కొటార్స్ ఎదుట)

రోజూ రెండు ప్రదర్శనలు: సా. 6-0, రాత్రి 9-30 గం. శనివార, ఆదివారాలు మూడు ప్రదర్శనలు: మ. 3, సా. 6, రాత్రి 9-30 గం.

ప్రొప్రైటర్: పి. అంబూ; జనరల్ మేనేజర్: కె. జి. నంబియార్.

కంట్రాక్టర్: వి. జి. కన్నప్ప మొదలియార్, ప్రొప్రయిటర్, ప్రుడెన్షల్ ట్రేడింగ్ కంపెనీ, హాండ్‌మేడ్ షూస్ అండ్ లెదర్ గుడ్స్ మాన్యు ఫాక్చరర్స్; సబ్ ఏజెంట్స్ "ఫ్లెక్స్ షూస్", వన్నియప్పాన్ బిల్డింగ్స్, మద్రాసు.

మాదర్స్ ఔండల్ ఆయింట్‌మెంట్

చర్మరోగ నివారిణి

ఏజంటు: పి. జి. ఎస్. వాదన్ 4, బందరువీధి, మద్రాసు.

ఆ మిళనాడు ఖద్ద ఖద్దరు ఉత్పత్తిదారుల, వ్యాపారుల సంఘం

ప్రకటన

23-2-47 వ తేదీ ఆదివారం పైన తెలిపిన సంఘ వార్షికోత్సవమును, రాష్ట్రీయ ఖద్దర్ వ్యాపారుల కేంద్ర సంఘ స్థాపనవిషయమై సమాలోచన వంఘ సభయు జరుగును. దీనికే ఆహ్వానంగా భావించి, బైట ప్రదేశాలలోని ఖద్దర్ వ్యాపారులు తప్పకుండా వచ్చి, సభ జయప్రదంగా కొనసాగ దానికి తోడ్పడవలసిందని కోరుచున్నాము.

తిరుప్పూర్ } ఎ.పి. గౌరెన్స్వామి, ప్రెసిడెంటు
6-2-'47 } పి. కోణుముదలియార్, కార్యదర్శి

కావలెను

నర్సరావుపేట మునిసిపల్ హైస్కూలు హెడ్మాస్టరువారలు ఈ క్రింది సబ్జక్టును బోధించుటకు 65—5/2—100, స్కేలుమీద యల్. టి., లేక బి. ఇ. డి. టీచర్లవసరముండి దరఖాస్తు పూర్తిపరిగా ... మొదలగు వివరములతో దరఖాస్తులు ది 20-2-'47 తేదీలోపుగా ... పంపవలెను ... ఇంటర్వ్యూకు రావలసియుండును.

(1) Mathematics (2) Science

...

నర్సరావుపేట, పి. వెంకటరామయ్య,
8-2-'47. హెడ్మాస్టరు.

STOPPED MENSES — Be not worried — Devi Pills regulates stopped and Suppressed MENSES
GUARANTEED RESULTS
Price Rs 6/- Special Rs 7/8
PACKING & POSTAGE EXTRA
SEENU & Co. 323, MINT STREET MADRAS.1

పర్షియన్ పార్లమెంటు ఎన్నికలు

టెహరాన్, ఫిబ్రవరి 11—

... 12 ... పార్లమెంటు ఎన్నికలు ... వాయిదా వేయబడినవి ... ప్రకటన తెలుపుచున్నది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1947 ఫిబ్రవరి 13, గురువారం

ప్రజా ప్రభుత్వం-2

ప్రపంచ యుద్ధం ప్రచండ సమస్యల్ని కల్పించి పోయింది. ఆ యుద్ధం ముగిసినంతనే ప్రతిష్ఠాపించబడినందున ప్రజాప్రభుత్వాలపై వగవాని కైనా తగనంతటి భారం పడినమాట నిజం.

కాని, ప్రజానాయకులే ప్రభుత్వ నిర్వాహకులైనప్పుడు వారి ప్రజ్ఞకు, వారి ప్రతిభకు, వారి దీప్తికి, వారి దక్షతకు అసాధ్యమైనదని వుండబోదని ప్రజలు ఆశించారు. వారి ఈ ఆశ అతితోకూడినదే కావచ్చు. అయితే, వారి ఆశలో అతికలదు గనకనే నేడు వారి ఆశాభంగం కూడా అత్యంతమైనదే!

ప్రజాబాహుళ్యంలో నేడు కాన వస్తున్న ఆశాభంగంలో అధిక భాగం—నిన్నటి సంపాదకీయంలో మేము సూచించినట్టు—ఆహార సమస్యకు సంబంధించినట్టిది.

చెన్నరాష్ట్రానికి క్షామ ప్రమాదం తప్పదేమోనని భయంతోచిన సమయంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. క్షామమే తప్పక పోయినట్లయితే, అది ఎంతైనా అప్రతిష్ఠకు పాల్పడివుండేదే. కాని, కాటక ప్రమాదంనుంచి కాపాడినందుకు పొందవలసినంతగా ప్రశంసను అది పొందలేక పోవడానికి కారణం,—ధాన్య సేకరణలో నేమి, ధాన్యం ధరల విషయంలో నేమి జరిగిన కొన్ని అనుచిత చర్యలే; అపసవ్య నిర్ణయాలే.

ధాన్య సేకరణకు ఉపకరించగలదనే ఉద్దేశంతో బస్తాకు రెండు రూపాయల చొప్పున బోనస్ యివ్వగలమని ప్రభుత్వం నిరుడు చేసిన ప్రకటన హర్షించదగినట్టిదే. ఒక గడువుపెట్టి, ఆ గడువు లోపల ధాన్యం విడుదల చేస్తేనే బోనస్ ముట్టగలదని, ఆ గడువు దాటినతర్వాత ఇంకను ధాన్యం నిల్వ చేస్తే దాన్ని జప్తుచేయడమేమి, రైతు నష్టపోవడమేమి తప్పదని ఆ ప్రకటనలో పేర్కొనడం కూడా హర్షించ దగిందే!

కాని, ప్రభుత్వం తుట్టతుదివరకు ఈ ప్రకటనకు కట్టువడివుండలేదు. తాను పెట్టిన గడువులోపల రెండు రూపాయల బోనస్‌ను ఆశించైనా ధాన్యాన్ని విడుదలచేయక, దొంగ లాభాలను తియ్యాలనే దురుద్దేశ్యంతో దాన్ని నిల్వచేసినవారిపై తగుచర్య జరపడానికి బదులుగా, బస్తాకు రెండింటికి మరి రెండు వేసి మొత్తం నాలుగురూపాయల బోనస్ చెల్లింపగలనన్నది. దీనితో రెండు రూపాయల బోనస్‌కే సంతోషపడి, ధాన్యాన్ని అమ్ముకున్న వారందరు తాము దద్దమ్మలమైపోయినామని నొచ్చుకున్నారు. ఇంతే కాదు. తమ ప్రభుత్వమని తాము విశ్వసించినట్టిది మాట తప్పి తమకు అన్యాయం చేసిందని కోపగించుకున్నారు.

"నాలుగు రూపాయల బోనస్ ఆశ చూపకపోతే, అధికంగా ధాన్య సేకరణ జరిగేదా? గడ్డురోజులు గడిచేవా?" అని ఈ సందర్భంలో అనడానికి అవకాశం లేకపోలేదు. అయితే, ప్రభుత్వం లెక్కలలో నాలుగు రూపాయల బోనస్ కారణంగా ధాన్య సేకరణ అధికంగా జరిగినట్టు ఏమి కనబడినా, అధికంగా వచ్చిన ధాన్యం కొద్దిపాటే! సన్నకారు రైతు లందరు జమాబందీ రోజులలోనే ఖామిశిస్తురని తమకు పండిన కొద్ది పంటలు అమ్మివేసుకున్నారు. పంట అమ్ముకోక నప్పుడు దాకా శిస్తు కట్టగలిగినవారు గడువు దాటితే రెండు రూపాయల బోనస్ పోతుందని గడువు లోపలనే అమ్మి వేసుకున్నారు. కాగా, ఇంకా నిల్వ చేసినవారిలో పెక్కుమంది దొంగ వ్యాపారస్థులే. అంచేత నాలుగు రూపాయల బోనస్ చెల్లించడం దొంగ వ్యాపారస్థులను ప్రోత్సహించడమే అయింది. వారైనా, తమ దగ్గర నూరు బస్తాలు నిల్వ వుంటే, తప్పుడులెక్కలు చూపించి, నాలుగు వందల బస్తాలకు నాలుగేసిరూపాయలు చొప్పున పుచ్చుకున్నారు! ఈ లెక్కల గారడీతో యాభై వేలు మొదలు లక్షరూపాయలవరకు ప్రభుత్వాన్ని దోచిన రైసు మిల్లుయజమానులు కొందరున్నారట! ప్రభుత్వ ప్రకటనను నమ్మి తాను మోసపోయినానని ప్రతి రైతు అనుకోడానికి ఇది తగినంత కారణం కాదా!

నిరుడు జరిగింది ఏదో జరిగిపోయిన దనుకుంటే, ఈ ఏడు ధాన్యంధర మరీ అధ్వాన్నంగా నిర్ణయించారు. బియ్యం ధరను పెంచకుండా ధాన్యంధరను బస్తాకు దాదాపు రెండు రూపాయలు పెంచడానికి వీలు న్నప్పటికీ, కేంద్రప్రభుత్వంవారు అనుమతించడం లేదనే కారణంపై, అందుకు సమ్మతించడం లేదు. తాను కొనుక్కోవలసిన ప్రతి వస్తువు ధర మండిపోతున్నప్పుడు, తన పంటకే తక్కువధర నిర్ణయించడం తగునా అని ప్రతిరైతు కడుపు రగులుకు పోతున్నది.

ఆహార సమస్యను పరిష్కరించడంలో ఎప్పటి కప్పుడు ఏదో ఒక విధంగా గండం గడుపుకొని, గట్టెక్కడాన్నే మన ప్రభుత్వం లక్షిస్తున్నది గాని, దూరదృష్టిని ప్రదర్శించడం లేదు. ఆహారసమస్య మన రాష్ట్రానికేమి, మన దేశానికేమి, ఇప్పటిలో తీరేది కాదు. ఆహారం విషయంలో మనం స్వయం సంపూర్ణత్వాన్ని సాధించినప్పుడే ఈ సమస్య పరిష్కారమైనట్టు. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే, కర్షకుని సర్వవిధాల ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమై తీరుతుంది. ఈ విధానం ప్రస్తుతం అమలుజరగనందున ప్రతి రైతు—అతడు ధాన్యం పండించేవాడైనా వేరుశనగ పండించేవాడైనా, పొగాకుపండించే వాడైనా—అసంతృప్తి పడుతున్నాడు.

ఈ అసంతృప్తిని తొలగించడం మన ప్రజాప్రభుత్వం—అది నేటి వలె రేపుకూడా ప్రకాశంగారి ప్రభుత్వమే కావచ్చు; లేదా మరొక ప్రభుత్వం కావచ్చు—అది ఏదైనా, ఈ అసంతృప్తిని తొలగించడమే దాని ప్రధాన కర్తవ్యం.

విదేశాలలో భారత రాయబారుల నియామకం

ప్రభుత్వ విధానాన్ని గురించి పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

"రష్యాలోను, ఇతరదేశాలలోను త్వరలో జరగవలసిన భారత రాయబారుల నియామకంవిషయమై ప్రభుత్వంవారు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు." అని నిన్న ఢిల్లీ అసెంబ్లీలో, మున్ముందు ఏయేదేశాలలో భారతప్రభుత్వం రాయబారి కార్యాలయాలను స్థాపించబోతున్నది, అయా రాయబారులు నిర్వహించవలసిన విధులేమిటని శ్రీ టి. వి. కర్మర్కర్ అడిగిన ప్రశ్నకు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సమాధానం చెప్పారు. ఏయేదేశాలలో రాయబారులను నియమించేదీ ఇంకా కచ్చితంగా నిర్ణయం జరగలేదని, ఈ రాయబారులు నిర్వహించవలసిన విధులు ఇతర రాయబారులు నిర్వహించేవాటివలె పోలివుంటాయనికూడా పండిట్ నెహ్రూ తెలియజేశారు.

ముస్లిం లీగ్‌కు వ్యతిరేకులనే యీ పదవులలో నియమించాలనే విధానాన్ని విదేశవ్యవహారశాఖవారవలంబిస్తున్నారా అని మిస్టర్ అహమ్మద్ జాఫర్ ప్రశ్నించారు.

పండిట్ నెహ్రూ: ఈ పదవులలో తగిన అర్హతగలవారిని నియమించాలన్నదే ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం. ఒక వ్యక్తి ముస్లింలీగ్‌కు చెందినవాడైనంతమాత్రంచేత అతడీ పదవిని నిర్వహించడానికి అర్హుడని అర్థంకాదు. (హర్షధ్వనులు)

మిస్టర్ అహమ్మద్ జాఫర్: అంటే, ఈ పదవులను నిర్వహించడానికి తగిన అర్హతగల ముస్లిం లీగర్లెవరూ లభ్యంకాలేదని సభ్యుని అభిప్రాయమా?

పండిట్ నెహ్రూ: నేను అధికారంలోకి వచ్చాక ఇట్టి పదవులలో ఇంతవరకు జరిగినది మాత్రమే నియమించబడ్డారన్నది సభ్యునకు తెలిసిన విషయమే. వీరిలో ఇద్దరు రాయబారి హోదాగలవారు. ఒకరు ఇదివరకునుంచి సర్వీసులో వున్నవారే. విజానికి ఆ ఉద్యోగంలో కొన్ని సంవత్సరాలనుంచి శ్రీ కె. పి. ఎస్. మీనన్‌గారు పని చేస్తున్నారు; చైనాలోని భారత ప్రభుత్వ ప్రతినిధికి రాయబారి హోదా ఇవ్వబడింది. తక్కినవాటిలో ఒకదానికి, మనతోపాటే ఆ సెంబ్లీ సభ్యులైన మిస్టర్ అసఫ్ అలీ అమెరికాలో భారత రాయబారిగా నియమించబడ్డారు. ఇంక మిగిలినవి రెండు: బర్మాలో ఒక ప్రతినిధి, గోవాలో ఒక ప్రతినిధి నియమించబడ్డారు. వీ రిరువురుకూడా ముస్లిములే. వీరి శేరాజకీయపక్షంతోను సంబంధంలేదు. కాని, ఉద్యోగాలలో ప్రవేశించి కొద్దికాలమే అయినా, వారు ప్రతిభను ప్రదర్శించి, ఆ పదవులకు మిక్కిలి అర్హులని నిరూపించుకొన్నారు.

మిస్టర్ అహమ్మద్ జాఫర్ వేసిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ పండిట్ నెహ్రూ ఇలా తెలియజేశారు:

"లెనినాలో భారత రాయబారిని నియమించాలని ఇంకా అనుకోలేదు. లెనడా భారతదేశానికొక హైకమిషనర్‌ను పంపిస్తుందని, భారత ప్రభుత్వం తనతరపున కెనడాకొక హైకమిషనర్‌ను పంపుతుందని లోగడ కెనడా ప్రభుత్వం ప్రకటించింది."

ఇండియా స్టర్లింగ్ నిల్వల తగ్గింపు?

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నలకు ఆర్థికశాఖా సభ్యుని జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

"భారతదేశ రక్షణనిమిత్తం బ్రిటన్ ఎంతో సొమ్మును వ్యయపరిచిందన్న కారణాన ఇండియా స్టర్లింగ్ నిల్వలను కొంత తగ్గించాలన్న మిస్టర్ చర్చిల్ వాదాన్ని మీరు ఆమోదిస్తారా" అని ఒకరు నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థిక శాఖాసభ్యులగు మిస్టర్ లియాకత్ అలీఖాన్‌ను ప్రశ్నించగా, అందుకు ఆయన జవాబిస్తూ, నేను ఈ స్థానంలో వుండి అసమంజసమైన వాదాలను ఆమోదించ లేనన్నారు.

ఈ సందర్భంలో శ్రీ అనంతశయనం అయ్యంగార్, దివాన్ చమన్‌లాల్, మనుసుబేదార్ ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇలా జవాబిచ్చారు:

"స్టర్లింగ్ నిల్వల సమస్యనుగురించి అన్ని దృక్పథాలలోను భారత ప్రభుత్వంవారు ఆలోచించి, ఇండియాకు న్యాయం జరిగేలాగ చేస్తారు. ఈ స్టర్లింగ్ నిల్వల విషయంలో ప్రస్తుతం రాయబారాలకు పూర్వసమాలోచన ప్రారంభమైంది కాబట్టి, ఇంతటిలో ఈ సమస్యనుగురించి ఒక ప్రకటన చేయడం సాధ్యపడదు."

ప్రశ్న:— ఈరాయబారాల సందర్భంలో ఒడంబడిక షరతులను స్థిరపరిచేముందు, వాటిని అసెంబ్లీకి ప్రభుత్వంవారు తెలియపరుస్తారా?

జవాబు:— "ఒడంబడిక జరిగేముందు షరతులను గురించి అసెంబ్లీలో చర్చ జరగడం అనేది రాయబారాలు సాగించడంలో సబబైన పద్ధతి కాదని ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు. అందువలన సంతృప్తికరంగా ఒడంబడిక షరతులు కుదిరిననాడు వాటిని ప్రచురిస్తారు. ఈ రాయబారాలు ఇంగ్లండులో భారత ప్రభుత్వం వారి అభిలాషమేరకు జరుగుతున్నాయి. కాని, రాయబారాలు నాగవలసిన స్థలం విషయం అనేక అంశాలపై ఆధారపడి వుంటుంది కాబట్టి, ఇండియాలోనే జరగాలని భారతప్రభుత్వం పట్టుపట్టలేదు."

పడ్లబస్తాకు రు. 13 కనీసపుధర

ఆహారశాఖా సభ్యునికి ఆచార్య రంగా విజ్ఞప్తి

బెజవాడ, ఫిబ్రవరి 12—

ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ ఆర్. వి. ఐయ్యా రెడ్డియార్ ఇటీవల భారత ప్రభుత్వ ఆహారశాఖా సభ్యులగు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను కలుసుకుని, ఆయనకు ఒక మెమోరాండమును సమర్పించిన సందర్భంలో తెలిపిన అంశాలు ఇవి:

"ప్రస్తుతం ఆహారపదార్థాలపైన, సాగనీరుగింజలపైన గల కంట్రోల్ విధానాలు సంతృప్తికరంగా పనిచేయుటంలేదు. పరిశ్రమలకు రైతులకు కిట్టుబాటుగా లేనందువలన మద్రాసు రాష్ట్రంలో ఆహార సమస్య దీనిమూలంగా మరింత విషమించగలదు. ఈ పరిస్థితిలో ధాన్యంబస్తా ధరను కనీసం రు. 13 వరకు పెంచకపోతే రైతులు జీవనస్థానికి గురికాగలరు."

ఈ విషయాలను ఆచార్య ఎన్. జి. రంగాగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు, ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు) నేడు పత్రికలకు తెలియజేస్తూ ఒకప్రకటన చేశారు. అందులోని అంశాలివి. "మద్రాసు రాష్ట్ర ఆహారశాఖా సభ్యునికి తెలుపుకున్నారు. అంతట ఆహారశాఖా సభ్యుడు ఈ అంశాలను అన్నిటినీ మున్ముందు జరగనున్న ఆహారశాఖా మంత్రుల సమావేశంలో చర్చకు పెడుతున్నట్లు, ఆ విధంగా రైతులకు క్షేమం ఒనగూర్చ దలచి నట్లు రాయబారులకు వాగ్దాన మొసగినారు.

ఈ సందర్భంలో మద్రాసు మంత్రులు పడ్లు, బియ్యం, వేరుశనగలకు కిట్టుబాటుఅయిన ధరల నిర్ణయానికి ఒత్తిడిచేస్తారని ఆచార్య రంగాగారు విశ్వసిస్తున్నారు.

చెన్నరాష్ట్రంలో ఇళ్ల కొరత

తీర్పు విషయంలో తగు సూచనలు చేసేనిమిత్తం ఉపసంఘ నియామకానికి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 12—

నేడు ఉదయం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణ రాజాగారి అధ్యక్షతను సమావేశమైంది. అనధికార సభ్యుల తీర్మానాలు చర్చకు వచ్చినవి.

"రాష్ట్రం అంతటా యిండ్ల యిబ్బంది చాలా ఎక్కువగా వుంది. ముఖ్యంగా పెద్ద పట్నాలలోను, చిన్న చిన్న పట్నాలలోను యీ సమస్య చాలా క్లిష్టంగా వుంది. అందుచేత యీ గృహవసతి సమస్యను గురించి విచారించి పరిష్కార మార్గాలను సూచించడానికి, సామాన్యంగా ఇండ్ల వసతి ప్రమాణం ఎక్కువచేయడానికి తగిన సూచనలు చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించవలెనని ప్రభుత్వమునకు యీ సభవారు సలహా యిస్తున్నారు" అనే తీర్మానం నేడు అంగీకరించబడింది.

ఈ తీర్మానాన్ని ఉపపాదించిన మిస్టర్ కే. టి. ఆంథోనీ క్రిందటిసారి చర్చ సమయంలో ఉపసంహరించుకోవలసిందిగా మంత్రి భక్తవత్సలం కోరుతూ యీ సందర్భంలో మంత్రివర్గం ఉపసంఘం నియమించబడినట్లు చెప్పగా ఆయన అందుకు సమ్మతించాడు.

కాని నేడు కౌన్సిల్ సమావేశమైనప్పుడు డాక్టర్ వి. కే. జాన్ యీ తీర్మానాన్ని ఉపసంహరించుకోడానికి మిస్టర్ ఆంథోనీ అంగీకరించినా కౌన్సిల్ నిబంధనలలో 67 వ నిబంధన ప్రకారం చర్చ జరగవలసిందే అని సూచించగా అధ్యక్షుడు అందుకంగీకరించాడు. ఆ నిబంధన ప్రకారం ఒక తీర్మానం ఉపపాదించిన సభ్యుడు దాన్ని ఉపసంహరించుకోడానికి ఒప్పుకున్నా, సభ్యులందరు ఏకగ్రీవంగా అందుకు సమ్మతించాలి. ఒక్కరుకాదన్నా చర్చ జరగాలిసిందే. ఈ తీర్మాన సందర్భంలో డాక్టర్ వి. కె. జాన్ తీర్మానంమీద చర్చజరగవలసిందే అని భిన్నాభిప్రాయాన్ని ప్రకటించారు. అందుచేత మిస్టర్ ఆంథోనీ తీర్మానంమీద చర్చ జరిగింది.

ఆ చర్చ సందర్భంలో డాక్టర్ వి. కె. జాన్ యిలా అన్నారు.

"అన్న వస్త్రాల విషయంలో వలెనే ఇంటి విషయంలోకూడా నిర్దిష్టస్థానిక సంస్థలమీదగాక ప్రభుత్వంమీదనే బాధ్యతఉంది. గృహనిర్మాణ సమస్య ఒక ప్రణాళికతో పరిష్కారం కావలసిందే. అందునుగూర్చి చర్చించడానికి ఒక ఉపసంఘాన్ని నిపుణులతో గూడినదాన్ని నియమించాలి. ఏ విధంగా యిండ్లు కడితే అందు నివసించేవారు ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉండగలరో ఆ ఉపసంఘం నిర్ణయించాలి.

గృహ నిర్మాణోపకరణాల ధరలు పెరగకుండా చేయాలంటే వాటనన్నింటిని ప్రభుత్వమే సేకరించి యిండ్లు కట్టుకునేవారికి సరసమైన ధరలకు అందజేయాలి.

ఎన్నో కంపెనీలు గృహనిర్మాణానికిగాను తమ డబ్బు వినియోగించడానికి సిద్ధంగా ఉన్నవి. అయితే వారికి అందుకుగాను స్థలము, పరికరాలు, యితర సహాయం అవసరం. స్థానిక సంస్థలు వీరలకు యిండ్లు కట్టించడంలో తోడ్పడాలి. గత అక్టోబరులో ఇండ్ల బాడుగుల కంట్రోల్ చేస్తూ, అద్దెకున్న వారిని యిష్టంవచ్చినట్లు వెళ్లగొట్టకుండా కొన్ని నిబంధనలు చేసినా క్రొత్తయిండ్లు కట్టడానికి తోడ్పడలేదు. ఉత్పత్తిలేకుండా కంట్రోల్‌చేస్తే దాంతో దొంగవ్యాపారంకూడా సాగుతుంటుందనే అంశాన్ని ప్రభుత్వంవారు గమనించవలసి ఉంటుంది" అన్నారు.

ఆర్. సూర్యనారాయణరావుగారు యీ తీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరించి గృహవసతి నెక్కువచేసే విషయం ఆలోచించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించవలెనని కోరారు.

డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ గృహనిర్మాణ సమస్యను దీర్ఘకాల ప్రణాళికతో పరిష్కరించే ముందు తాత్కాలికంగా వెంటనే మిలిటరీ క్యాంపులను, భవనాలను ప్రజల ఉపయోగం నిమిత్తం వసతి కీయవలెనని కోరారు.

అంతట మంత్రి డేనియల్ థామస్ మాట్లాడుతూ ప్రభుత్వము, స్థానికసంస్థలు గృహనిర్మాణం విషయంలో యేమీచేయడంలేదనే అభిప్రాయంతో సభ్యులున్నట్లు కినిపిస్తున్నదని, ప్రభుత్వం యీ సమస్యను పరిష్కరించుటకు చేయగల ప్రయత్నాలన్నీ చేస్తున్నదని చెప్పారు. మద్రాసు కార్పొరేషను తలపెట్టిన క్రొత్త స్కీములను వివరించారు. ప్రభుత్వంవారు బీదలకు యిండ్లను యేర్పాటుచేసే విషయంకూడా ఆలోచిస్తున్నారు.

గుంటూరుజిల్లా నరసరావుపేట మునిసిపాలిటీ చిన్నదైనా 30 వేలు వసూలుచేసి ఉప్పు ఎనివారికి 40 యిండ్లు కట్టించగలిగింది. ప్రతి మునిసిపాలిటీ యీ విషయంలో పనిచేస్తున్నది అని ఆయన చెప్పారు.

మిస్టర్ ఎ.ఆర్. ప్రభుత్వం ఒక ప్రణాళికను, విధానాన్ని ప్రకటించాలని కోరారు. ... బియ్యం ... కావలసిన ... ఇండ్లు ... మంజూరు ... కాని సరిపడేటంత యిండ్లు కావాలని ఆయన అన్నారు.

డి. కృష్ణమూర్తిగారు ప్రభుత్వం యీ తీర్మానాన్ని అంగీకరింపగోరారు.

మంత్రి భక్తవత్సలంగారు తాము తీర్మానానికి ప్రతికూలురు కామన్నారు. తీర్మానోపపాదకుడు చేసినసూచనలు అన్నింటినీ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తుంది.

అందుచేత తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ఆయన కోరారు. కాని, సభ్యులు తీర్మానం విషయంలో పట్టుపట్టలేదు. ఉన్నందున ప్రభుత్వపక్షాన తాను తీర్మానాన్ని అంగీకరిస్తున్నానని ప్రకటించారు.

తీర్మానం ఉపపాదించిన మిస్టర్ ఆంథోనీ ప్రభుత్వం తీర్మానాన్ని అంగీకరించినందుకు మంత్రిగారికి కృతజ్ఞత తెలిపారు. పట్నంలో ఎక్కడ ఖాళీస్థలాలుంటే వాటిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని యిండ్ల నిర్మాణానికి యేర్పాటుచేయాలని కోరారు. ఎందరో ధనవంతులు లాభాలు తీడామని యిండ్లు కట్టకుండా పట్నంలో ఖాళీస్థలాలుంచారు. వాటి విషయంలో ప్రభుత్వం చర్య తీసుకోవాలి. తాత్కాలికంగా కొన్ని యిండ్లు కట్టించి, యిండ్ల కొరత తీర్చాలని ఆయన కోరారు.

అంతట అధ్యక్షుడు తీర్మానాన్ని వోటుకు పెట్టగా అది సర్వాంగీకారాన్ని పొందింది.

దాస్యాయుక్తరావు విభజన చేయవలెనని, ఇక్స్‌ప్రెస్ కంట్రోల్ పాలసీ సవరణ చేయుటం కూడదని తీర్మానాలు ఉపపాదింపగోరిన మిస్టర్ హెగ్డే, మిస్టర్ యస్. రామనాథన్ సభలో లేనందున అవి చర్చకు రాకుండా పోయినవి.

అంతట ఆర్. సూర్యనారాయణ రావుగారు ... జీతాల పెంపకం ... అసంతృప్తిని వివరిస్తూ, ... ఉపాధ్యాయులతో సహా ... జీవన ప్రమాణానికి అనుగుణంగా ... పెంచవలెనని సూచిస్తూ ఒక తీర్మానాన్ని ఉపపాదించారు.

శ్రీ సూర్యనారాయణరావుగారి తీర్మానాన్ని వి. ఆర్. కే. శర్మగారు బలపరిచారు. మిసెస్ హెస్సుమన్, మిస్టర్ లియాకత్, మిస్టర్ లతీఫ్ బలపరిచారు.

తీర్మానంపై చర్చ ముగియలేదు. సభ అంతట చాలించబడింది. మిగతా చర్చ యీసారి కౌన్సిల్ అనధికార తీర్మానాలనాడు మార్చి 7, 8, 10, 11 తేదీలలో జరుగగలదని అధ్యక్షుడు ప్రకటించారు.

కౌన్సిల్ తిరిగి మార్చి 1 వ తేదీన సమావేశమవుతుందని అధ్యక్షుడు ప్రకటించారు.

హిందూస్త్రీల ఆస్తి వారసత్వం చట్టం సవరణ బిల్లు

సెలెక్టుకమిటీకి పంపడానికి అంగీకారం

మద్రాసు, ఫిబ్రవరి 11—

నేడు మద్రాసు అసెంబ్లీలో న్యాయశాఖమంత్రి భాష్యంగారు మద్రాసు హిందూస్త్రీల ఆస్తి వారసత్వం చట్టం సవరణబిల్లును సెలెక్టు కమిటీ విచారణకు పంపవలెనని ప్రతిపాదించగా, సభవారు అంగీకరించారు.

ఈ ఉపసంఘంలో న్యాయశాఖామంత్రి (అధ్యక్షుడు), శ్రీమతి లక్ష్మీశంకరయ్యర్, శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, బేగం సుల్తాన్ మీర్ అమీరుద్దీన్, వి. యం. రామస్వామి మొదల్యార్, ఆర్. సుబ్బయ్యర్, ఎ. కాశీశ్వరరావు, యం. డి. గోవింద మీనన్‌గారలు సభ్యులుగా ఉంటారు. వీరు సాధ్యమైనంత త్వరలో నివేదికను సమర్పించవలసి ఉంటుంది. ముఖ్యంగా యీ బిల్లు 1937 నుంచి వర్తించవలెననే అంశాన్ని ప్రభుత్వం అంగీకరించిందని, ఆ విషయం విచారించడానికే సెలెక్టు కమిటీ చర్చ అవసరమైందని మంత్రి భాష్యంగారు చెప్పారు.

మంత్రి భాష్యంగారు బిల్లును ప్రతిపాదిస్తూ, ఉమ్మడి కుటుంబం ఆస్తిలో హిందూ వితంతువుకు కూడా భర్తకుగల సమానవాటా ఉండగలదని 1937 లో కేంద్ర శాసనసభవారు శాసించారని, ఈ చట్టం వ్యవసాయాదాయానికి వర్తిస్తుందా అన్న విషయమై అనేక వివాదాలు ఏర్పడి ఫెడరల్ కోర్టువరకూ వెళ్లగా, వ్యవసాయాదాయానికి ఈ చట్టం వర్తించదని, అది రాష్ట్రానికి సంబంధించినవిషయమని ఫెడరల్ కోర్టువారు 1941 లో తీర్పుచెప్పారని తెలియజేశారు. సింధు, యు. పి. ప్రభుత్వాలు ఈ విషయంలో ఇప్పటికే తగిన సవరణలు చేశారని, కొన్ని చిక్కులు ఉన్నప్పటికీ, 1937 నాటినుంచీ ఈ సవరణ వర్తింపచేయడానికే ప్రభుత్వం నిశ్చయించినదని ఆయన అన్నారు.

కొత్త ధాన్యం మరల స్థాపనపై నిషేధం

దంపుడుబియ్యం వాడుకను ప్రోత్సహించడానికి ప్రభుత్వ చర్య

మద్రాసు, ఫిబ్రవరి 11—

కొత్తధాన్యం మరలను స్థాపించడానికి లైసెన్సుల నియ్యవద్దని ప్రభుత్వం ఉత్తరువు చేశారు.

ధాన్యం మరలసంఖ్య హెచ్చిన కొద్దీ దంపుడు బియ్యం తయారు చేసుకోవాలనే ఉత్సాహం నశిస్తుందని, ప్రజలలో దంపుడు బియ్యం వాడుకను ప్రోత్సహించాలనే ప్రభుత్వ విధానం విజయవంతంగా అమలు జరగాలంటే కొత్త ధాన్యం మరలకు లైసెన్సులను నిరాకరించడం మిక్కిలి దోహదకరంగా వుండగలదని సిఫార్సు చేయబడిందని ప్రభుత్వంవారి ఉత్తరువులో వివరపరచబడింది. ప్రభుత్వం ఈ సిఫార్సు నంగీకరించి ధాన్యాన్ని బియ్యంగా మార్చే మిల్లులను కొత్తగా స్థాపించడానికి లైసెన్సుల నీయవద్దని ఉత్తరువు చేశారు.

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు సాధారణ సభ్యుల సమావేశం తెనాలిలో గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో 15 వ తేదీన జరుగుతుంది.

కార్మిక వివాద పరిష్కార బిల్లు

శ్రీ ఎన్. ఎం. జోషి సవరణ: ఢిల్లీ అసెంబ్లీ నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

కార్మికమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రవేశపెట్టిన కార్మిక వివాదాల పరిష్కారం బిల్లుపై నేడు ఢిల్లీ అసెంబ్లీలో తిరిగి చర్చ సాగింది.

మిస్టర్ పి. జె. గ్రిఫిత్స్ (యూరోపియన్ పక్ష సభ్యుడు) ఈ బిల్లును గురించి ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:

"ఈ బిల్లు రాజీపద్ధతుల ప్రాతిపదికపై కార్మిక వివాదాల పరిష్కారానికి ప్రాముఖ్య మొసగుతున్నది కాబట్టే దీనిని నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లులో ప్రస్తుత పరిస్థితికి సరిపడని అంశాలెన్నో వున్నాయి. సమ్మె కట్టడానికి కార్మికులకు గల హక్కును తొలగించకూడదనడంలో శ్రీ జోషీగారితో నేను ఏకీభవిస్తున్నాను.

భారతదేశ పరిస్థితులేవో ఆలోచించకుండా పాశ్చాత్యదేశాలలోని కార్మిక శాసనాలను అనుసరించడం చాలా ప్రమాదకరమైన పని" అని హెచ్చరిస్తున్నాను.

మిస్ మణిబెన్ కారా ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు: "ట్రేడ్‌యూనియన్ ఉద్యమాభివృద్ధికిగాని, దేశంలో కార్మికవర్గాలలో శాంతికిగాని ఈ బిల్లు దారితీయదు. కాబట్టి కార్మిక సభ్యుడు ఈ బిల్లు ప్రతిపాదనను ఉపసంహరించుకుని, ట్రేడ్‌యూనియన్ ఉద్యమాభివృద్ధికి ఇతోధికంగా దోహదమొసగే శాసనాలను ప్రవేశపెట్టాలి. ట్రేడ్‌యూనియన్ ఉద్యమం అభివృద్ధి చెందాలంటే, కార్మికులు, యజమానులు స్వేచ్ఛగా వివాదాలను పరిష్కరించుకునే విధానాన్ని ప్రోత్సహించాలి. కార్మికులు శాంతియుతంగా జీవించాలంటే వారికీవిత సౌకర్యాలు ముందు అభివృద్ధి చెందాలి. వారికి మంచి వసతి సౌకర్యాలు చేకూర్చాలి. వారికి నిరుద్యోగభయం లేకుండా చేయాలి. వారికి ప్రస్తుతం అత్యవసరమైన అనేకసదుపాయాలు చేయాలి."

శ్రీ ఎ. వేదిలాల్ లల్లూభాయ్ ఈ ప్రతిపాదనను బలపరుస్తూ ఇలా అన్నారు:

"ప్రస్తుతం దేశంలో అన్నిరకాల వస్తువుల ఉత్పత్తి ఎంతమాత్రం సరిపోని పరిస్థితిలో ప్రభుత్వంగాని, కార్మికులుగాని, పారిశ్రామిక యజమానులుగాని, సమ్మెలను ప్రోత్సహించడం ఎంతమాత్రం సముచితంకాదు. అహ్మదాబాదులో ఈ రాజీ పద్ధతి చాలాకాలంగా అమలుజరుపబడుతున్నది. అది అక్కడి కార్మికులకు, యజమానులకు కూడా క్షేమకరంగా పరిణమిస్తోంది. ఈ విధానాన్ని అనుసరించడం మూలంగానే ఇండియాలో అన్ని ప్రదేశాలలోకన్నా అహ్మదాబాదులో కార్మికులు అత్యధికవేతనాలు సంపాదించుకోగలిగారు. ఇండియాలో పారిశ్రామికాభివృద్ధులుజరుగుచున్నవి. ఈ పరిస్థితిలో కార్మికులకు సంరక్షణ చేకూర్చడం ప్రభుత్వంవారి విధ్యుక్తధర్మం. ఈ పని రాజీపద్ధతుల మూలంగానేగాని సమ్మెలద్వారా సాధ్యపడదు."

శ్రీ దివాన్ చమన్‌లాల్‌కూడా ఈ బిల్లును బలపరిచారు.

శ్రీ ఎన్. గురుస్వామిగారు ప్రసంగిస్తూ, "ప్రజోపయోగకాలు" (పబ్లిక్ యూటిలిటీ సర్వీసెస్) అనే పదానికి చేసేవిర్వచనం కార్మికక్షేమానికి భంగకరం కావటంగా వుండగలదని ప్రభుత్వం పూచీపడేపక్షంలో, ఈ బిల్లును బలపరచడానికి తమకు అభ్యంతరం లేదన్నారు.

శ్రీ జగజ్జీవన్‌రామ్ జవాబు

అంతట కార్మికశాఖసభ్యుడు శ్రీ జగజ్జీవన్ రామ్ చర్చలకు జవాబిస్తూ ఇలా అన్నారు:

"ఈ బిల్లు తప్పక కార్మికులకు క్షేమం ఒనగూర్చగలదు. దీనిని గురించి కార్మికుల అభిప్రాయం తెలుసుకోడానికి ప్లెబిసైట్ తీసేపక్షంలో అత్యధిక సంఖ్యలుగా కార్మికులు ఈ బిల్లుకు అనుకూలంగానే వోటువేస్తారు. కొన్ని నగరాలలో ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికుల స్థితిగతులను సభ్యులు దృష్టిలో వుంచుకొని, ఈ బిల్లును ప్రతిఘటిస్తున్నట్లు కనిపిస్తుంది. కాని, ఇతర వర్గాలక్రిందికివచ్చే కార్మికులు ఎంతోమంది వున్నారు. వారి విషయాన్ని మరిచిపోకూడదు. కార్మికులకు వారి ఇబ్బందులను యజమానులకు తెలియజేసి సదుపాయాలు పొందడానికి అవకాశం వుంటే ఇట్టి బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరం వుండదు."

అంతట ఈ బిల్లునుగురించి సభ్యులు చర్చించారు. అన్న ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు. "పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్" అనే పదనిర్వచనం సందర్భంలో శ్రీ ఎన్. ఎం. జోషీగారు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. ఈ నిర్వచనం రైల్వేలకు వర్తించకుండా చేయడానికి శ్రీ జోషీ మరొక సవరణను ప్రతిపాదించారు. ఈ బిల్లుపై చర్చ పూర్తికానిదే, అసెంబ్లీ సమావేశం రేపటికి వాయిదాపడింది.

కొత్తకార్ల కం పర్మిట్లు

ప్రభుత్వం కంట్రోలు తొలగించే ఆలోచన

నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 12—

మద్రాసు అసెంబ్లీ నేడు ఉపాధ్యక్షురాలు స్పీకర్ శ్రీ రుక్మిణమ్మ లక్ష్మణంగారి అధ్యక్షతన సమావేశమైంది. కొత్తకార్లు కొనడానికి పర్మిట్లు యిచ్చేవిషయంలో మలబార్ రవాణా శాఖామంత్రి మిస్టర్ రాఘవ మీనన్ ప్రశ్నలపరంపర ఎదుర్కోవలసి వచ్చింది. కొత్తకార్లు కొనుక్కోవడానికే విషయంలో పర్మిట్ల కంట్రోలు తొలగించుటనుగూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

కటక్, ఫిబ్రవరి 11—

ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీనాయకుడు ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ ... రాజీనామాను గురించి ఇదివరకు ... ఉపసంహరించుకోవాలని ... ప్రజా ... క్లిష్టసమయంలో రాజీనామా నియ్యవద్దని ప్రధానిని కోరుతూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

"కమ్యూనిస్టు దురాగతాలు అరికట్టడానికి కంకణం"

"వారి చర్యలు ప్రజలకేమి, ప్రజాప్రభుత్వానికేమి ఒక సవాల్"

ఆర్డినెన్సు ప్రకటనను సమర్థిస్తూ, మద్రాసు అసెంబ్లీలో ప్రధాని ప్రకాశంగారి ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 10— "కమ్యూనిస్టుల చర్యలు, న్యాయబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి, ప్రజలకు సవాలువంటివి. ఈ సవాలును ఎదుర్కొనకపోతే, రాష్ట్రంలో శాంతి అనేది ఉండదు. ఈ విధమైన పరిస్థితులను సాగనియ్యరాదనే నేను నిశ్చయించుకొన్నాను" అని శాంతిరక్షణ ఆర్డినెన్సును ఉపసంహరించాలని కమ్యూనిస్టు సభ్యుడు పి. వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రధాని ప్రకాశంగారు వక్కాణించారు.

ఆర్డినెన్సును అమలుజరుపవలసిన అవశ్యకతను తెలియజేస్తూ, ప్రభుత్వంవారి అంచనాలలో ఉన్న అన్నివిధానాలలోను ప్రయత్నించిన పిమ్మటే ఈ ఆర్డినెన్సును అమలుజరిపారని, భారతదేశమంతా కల్లోల పరిస్థితులలో చిక్కుకున్న సమయంలో చెన్నరాష్ట్రం ప్రజలు శాంతిభద్రతలకు భంగంరాకుండా ప్రవర్తించినందుకు వారిని ప్రశంసిస్తున్నానని ప్రధాని అన్నారు.

ఆయన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:- "వెంకటేశ్వర్లుగారి తీర్మానంపై సభవారు విపులంగా చర్చించారు. నేను ప్రారంభంలో తెలిపిన ప్రతివిషయము సత్యమేనని ఈ తీర్మానాన్ని ప్రతిఘటించిన ఒక్కొక్క సభ్యుని ప్రసంగంలోను బుజువైంది. ఈ విషయాన్ని శాసన సభ వారియెదుట పెట్టవలసిన బాధ్యతనుంచి తప్పించుకోడానికి ప్రభుత్వంవారెన్నడు ప్రయత్నించలేదు. మన రాష్ట్రంలో ఏర్పడ్డ విపరీతపరిస్థితులను సభ్యులు బాహాటంగా చర్చించినందుకు నేను సంతోషిస్తున్నాను.

"అధికారపక్ష ప్రతిపక్షనాయకుడు కూడా ఆర్డినెన్సును ప్రతిఘటించారు. దీని అంతర్యమేమో అది నేను యోచించవలసివచ్చింది. ఈ రాష్ట్రంలోని ముస్లిముల బాధలను ఆయన వివరిస్తూ, ప్రతికక్షల పక్షాన్ని వహించి మాట్లాడుతున్న సమయంలో, ఆయనకు అర్థంకాదనం నాకు అవగతమయింది. కాని, ఆయన వివరించిన విషయాలు ప్రస్తుత ప్రశ్నకు సంబంధించినవి కావు.

ప్రజల సౌజన్యం

అపూర్వమైన గత మాసాలలో ఈ రాష్ట్ర ప్రజలు చూపిన సౌజన్యం ఇకమీదట కూడా చూపగలరని నేను విశ్వసిస్తున్నాను. ఈ పరిస్థితులనుంచి మనం తప్పించుకో గలిగితే అదృష్టమే. ముస్లిమ్ నాయకులు, ఇతర కులముల వారి నాయకులు, ప్రజలు దారితప్పడం వల్ల ఏర్పడగల అపాయాలను గుర్తించడంవల్లనే ఇది సాధ్యమైంది.

"మద్రాసు, బెంగాల్, బీహారులలో జరిగిన విషయాలను చూచినపిమ్మట, మేము అతిమెలకువతో పరిస్థితులను గమనిస్తూ వచ్చాం. అందువల్ల, అటువంటి పరిస్థితుల ప్రసక్తి తెచ్చినప్పుడు, ప్రమత్తులై మాట్లాడాలి, వ్యతిరేక పక్షనాయకుడు అంత దూరం వెడతాడని నే ననుకోలేదు.

"మతకలహాల సమయంలో చెన్నరాష్ట్రం ఇంత ప్రశాంతంగా ఉండడానికి అందరూ ఆశ్చర్యపడి, ముక్కంఠ ప్రశంసించారు.

కమ్యూనిస్టుల తప్పుడుసిద్ధాంతాలు

"భారతీయ కమ్యూనిస్టు పార్టీవారు ఎప్పటికప్పుడు, నూతన సిద్ధాంతాలను తయారుచేస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలోగాని, మన రాష్ట్రంలోగాని, కమ్యూనిస్టులు అనుసరిస్తున్న విధానాలు కారల్ మార్క్సు సిద్ధాంతంపైన, ఇతర దేశాల సిద్ధాంతాలపైన ఆధారపడ్డవి మాత్రం కాదు "నియమ నిబంధనలు, సహనంలేకపోవడమే" వారి సిద్ధాంతం.

పార్టీ కార్యదర్శి ఇందుకు వ్యతిరేకమైన ప్రకటనలు చేస్తున్నప్పటికీ, పక్షపాయమైన దౌర్జన్యాలను కమ్యూనిస్టులు సాగిస్తున్నారు.

"ఇంతకుముందుగానే, ప్రస్తుతం అమలులోఉన్న చట్ట నిబంధనల ననుసరించి తగినచర్య ఎందుకు తీసుకోలేదని అనేకమంది ప్రశ్నించారు. ఈ ప్రశ్న బైలుదేరగలదన్న ఉద్దేశంతోనే, ప్రభుత్వం సహించగలిగినంతవరకు ఓపికపట్టి, కమ్యూనిస్టులు అనుసరిస్తున్న విధానాలనుంచి వారిని త్రిప్పడానికి చేసిన యత్నాలన్నీ విఫలమైన పిమ్మటే, ప్రజాశాంతికి మరింత భంగమేర్పడకుండా ఈ చర్యను తప్పనిసరిగా తీసుకోవలసి వచ్చింది. నిపుణులైన పోలీసు ఉద్యోగులు సామాన్య చట్టాల నన్నింటినీ ప్రయోగించిచూచి, కమ్యూనిస్టుల దౌర్జన్యాలను అరికట్టగల సాధనం కనిపించనిపిమ్మట, ప్రపంచంలో మరే ప్రభుత్వమైనా అనుసరింతగల విధానాల నన్నింటినీ ఈ రాష్ట్రంలోకూడా ప్రయోగించిన పిమ్మట, ఇక గత్యంతరం లేదని తోచి, ఈ అత్యవసర అధికారాలతో ప్రభుత్వంవారు సాయుధులు కావలసివచ్చింది.

"గోల్డెన్‌రాక్ బొమ్మకేసుసందర్భంలో జరిగిన దౌర్జన్యాలను కేసులు విచారణ జరుగుతున్నవి కాబట్టి, నేను బుద్ధిపూర్వకంగానే ఇక్కడ వెల్లడిచెయ్యలేదు.

"కమ్యూనిస్టుల అధికారంలో ఉన్న తెలుగు, తమిళం, మళయాళం పత్రికలద్వారా వారు చేస్తున్న చెడుపును మరేరాష్ట్రంలోను సహించరు. ఇంగ్లండులో నేరమనీ, ప్రజలను కత్తితో పొడవమని ఈ పత్రికలలో వెలువడే ఉద్రేకపూరితమైన రచనలను ఏ ప్రభుత్వం సాగనిస్తుంది? ఈ రచనలే దేశంలో ఇట్టి పరిస్థితులు ఏర్పడడానికి ముఖ్యకారణం.

"ఇంతకు పూర్వమే ఆర్డినెన్సును అమలు జరుపలేదన్న ఆరోపణకు బాధ్యత నేను వహిస్తాను. ముందుగానే అమలుజరిపి ఉంటే, అంత అవసరం ఏమి వచ్చిందని మీరే ప్రశ్నించి ఉండేవారు.

పార్టీ విభేదాలు

"హిందూ - ముస్లిమ్ అల్లరులవిషయంలో ముల్తాన్‌కొల్లాటలనాటినుంచి 20.22 కొల్లాటల

(మిగతా 2 వ పేజీలో)

ముచ్చటైన 3-వ వారం

రేణుకావారి

అసమాన భక్తిపూరితమైన తెనుగు చిత్రపటం

★ త్యాగయ్య ★

తారాగణం: నాగయ్య, జయమ్మ

అనేకవేల ప్రజలను ఆకర్షించి జయప్రదముగా నడుస్తున్నది

'ప్రభాత్' టాకీస్‌లో - బళ్లారి

రాయలసీమ ఫార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్, కడప వారి

మలేరియా కాప్సు.—అన్నివిధములగు మలేరియా (చలిజ్వరముల) జ్వరములను మాన్పి మంట గలిపివేయును మలేరియా ప్రాంతములలో రోజు ఒకపూట సేవించుచుండిన ఇంక జ్వరములు రానే రావు ఇది ఆయుర్వేద ఘన మూలికలతో తయారుచేయబడినది.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.



అసలైన ఇంద్రజాలపు అద్దం

మీరు స్త్రీలైనా, పురుషులైనా, ఈ కోరిన విషయమై ఈ అద్దాన్ని ప్రశ్నించవచ్చు. అపూర్వమైన ఆ గుప్త రహస్యం మీ వ్యాధియేదో అంతా తెలుపును. మీ భవిష్యత్తు దూరములో ఉన్న మీ ఆప్తుల క్షేమసమాచారాలు వివరంగా తెలుపును. ఉద్యోగం, వ్యాపారం గురించిన ఎరిగించు ఈ అసాధ్యా తెలుసుకోవచ్చు మరణించిన మీ మిత్రులతోను సంభాషింతో వీరిద్వారా మాట్లాడవచ్చు. మీరు ఎంత దూరానవున్నా, అపరిచితులైనా, వారిని దూరమునుండి ఈ అద్దం సహాయంతో వశ్యపరచవచ్చు. ఇలాంటి ఎన్నో శక్తులు దీనిలో ఉన్నవి. వెల 4/- స్పెషల్ రు 5/- తపాలాఖర్చులు ప్రత్యేకం. ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A.P.) P.B. 61, LAHORE.

విదేశ వ్యాపారానికి మారకం సౌకర్యాలు

విధి నిషేధాల ఆవశ్యకతనుగురించి ఢిల్లీ అసెంబ్లీలో మిస్టర్ లియాకత్‌అలీఖాన్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— విదేశపు మారకం సందర్భంలో భారత ప్రభుత్వ విధానాన్ని ఆర్థిక సభ్యుడు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు ఢిల్లీ అసెంబ్లీలో విశదపరిచారు.

విదేశపు మారకానికి సంబంధించిన చెల్లింపులను, వ్యవహారాలను కంట్రోల్ చేయడానికై ఆర్థిక సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లుపై సెలెక్టుకమిటీ నివేదించుకున్నది. ఈ బిల్లునుగురించి ఆర్థికశాఖ సభ్యుడు ప్రసంగిస్తూ, మూలధనం వినియోగాన్ని కంట్రోల్ చేయడానికై ఇట్టి బిల్లును ప్రవేశపెట్టవలసి వచ్చిందన్నారు. కాపిటల్ వ్యవహారాల విషయంలో స్టర్లింగ్ సొమ్మును ఇతర దేశాల కరెన్సీలోకి మార్చడానికి వీలుపడదని ఆయన నొక్కిచెప్పారు.

ఈ బిల్లు ఉద్దేశాలు గురించి ఆర్థిక సభ్యుడు ఇలా అన్నాడు: "విదేశపు మారకం వ్యవహారాల సందర్భంలో భారత ప్రభుత్వ విధానాన్ని అనుసరించి రిజర్వు బ్యాంకువారు విదేశపు కరెన్సీ చెల్లింపులపై నిర్బంధాలు ప్రవేశపెడుతుంటారు. ఒక్క మూలధనంగా ఉపయోగం విషయంలో తప్ప తక్కిన వ్యవహారాలపై ఈ నిర్బంధాలను తొలగించాలనే ప్రభుత్వోద్దేశం. అందువలన ప్రభుత్వంవారు ప్రస్తుత విధానాన్ని అనుసరించి, దిగుమతి లైసెన్సుతో తెప్పించుకునే సరకుల విషయంలో సొమ్ముచెల్లింపుకు అనుమతి ఒసగుతున్నారు. వలన ప్రజలు ఇండియానుంచి ఇతర దేశాలకు సొమ్మును తీసుకువెళ్లడానికికూడా పదుపాయాలు చేయబడుతాయి. విదేశాలలో భారత వాణిజ్యసంస్థల శాఖల స్థాపనకు, బ్యాంకింగ్, భీమా వ్యాపారాలకు కావలసిన మూలధనాన్ని ఇండియానుంచి విదేశాలకు చేర్చడానికి ప్రస్తుతం అభ్యంతరం వుండదు.

"విదేశపు మారకం విషయంలో నిర్బంధాల మూలంగా కలిగే అసౌకర్యాలను ప్రభుత్వంవారు గుర్తించి వున్నారు. కాని, విదేశపు కరెన్సీ స్వల్పంగా మాత్రమే లభ్యమౌతున్నది. దీనిని పొదుపుగా భారతదేశానికి కావలసిన ముఖ్యమైన యంత్రసామగ్రి పరిశ్రమలకు అవసరమైన సరకులు కొనడానికే వినియోగించాలి గాని అనవసరమైన విలాసవస్తువులు మున్నగు వాటికి వినియోగం కానివ్వకూడదు. అందుకే ఇట్టి కంట్రోల్ అవసరమైనది.

"ఈబిల్లుకు దిగుమతుల విధానంతో సంబంధం లేదు. ఎందుకంటే దిగుమతుల విషయంలోనే విదేశపు మారకంచెల్లింపు జరిగేలాగ చూడడానికి రిజర్వుబ్యాంకుకు అధికార మొసగబడివున్నది. ముమ్ముందు తెప్పించనున్న సరకులరకాలు, వాటి పరిమాణంతో ఈ బిల్లుకు నిమిత్తంలేదు.

"ఒకదేశపు కరెన్సీని మరొకదేశపు కరెన్సీగా మార్చడం సందర్భంలో ఒక వ్యక్తి తాను సంపాదించిన విదేశపు కరెన్సీని ఏ ప్రయోజనం నిమిత్తమైన వాడుకోవచ్చు ననుకోరాదు. దానిని అతడు ఇతరదేశాల కరెన్సీలోకి మార్చుకోడానికి వీలపడుతుందనే దాని అర్థం. ఉదాహరణకు రూపాయలను ఇతర దేశాల కరెన్సీ క్రింద మార్చడానికి వీలుపడుతుందనుకొండి, అప్పుడు ఒక అమెరికా దేశస్థుడు ఇండియాకు సరకులను అమ్మి, రూపాయల రూపంలో సొమ్ము తీసుకుంటే అతడు ఆ సొమ్మును చైనాలోగాని, ఈరాన్‌లోగాని, సయామ్‌లోగాని సరకులు కొనడానికి వీలుపడుతుంది. ప్రస్తుత పద్ధతి ప్రకారం అట్టి అమెరికా దేశస్థునికి ఆ రూపాయలను ఇండియాలోగాని, స్టర్లింగ్ ప్రాంతాలలోగాని సరకులు కొనడానికితప్ప మరొకపనికి ఉపయోగించదు.

ఈ బిల్లును శ్రీ మనుసుబేదార్, పి. జె. గ్రిఫిత్స్ (యూరోపియన్ సభ్యుడు) బలపరిచినమీదట దానిని ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు ఆమోదించారు.

పారిశ్రామికవివాదాల బిల్లు

మధ్యవర్తిత్వం విషయంలో నిర్బంధం: శ్రీ జోషి ప్రతిఘటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— పారిశ్రామిక వివాదాల విచారణ, పరిష్కారం నిమిత్తం శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రవేశపెట్టిన బిల్లుపై సెలెక్టుకమిటీ నివేదిక సమర్పించివున్నది. ఈ నివేదిక స్వరూపంలో వున్నబిల్లును గురించి ఢిల్లీ అసెంబ్లీలో నేడు చర్చ జరిగింది. కార్మికులకు, యజమానులకు సద్భావపూరిత సంబంధాలు చేకూర్చడం నిమిత్తమే ఈ బిల్లు ఏర్పడిందని కార్మికశాఖా సభ్యుడు పేర్కొన్నారు.

ఈ బిల్లును శ్రీ ఎన్. ఎం. జోషి ప్రతిఘటిస్తూ ఇలా అన్నాడు:

"ఈ బిల్లు మూలంగా మధ్యవర్తుల నియామకానికి కార్మికులు తప్పనిసరిగా అంగీకరించవలసి వస్తున్నది. స్వేచ్ఛగా ఒప్పందాలు కుదరాలని కార్మికులు కోరుతున్నారు.

"మధ్యవర్తిత్వ నిర్ణయం ఎడ్లకు నిర్బంధం నేయుటంలోనే నాకు అభ్యంతరం సెలెక్టుకమిటీలో ఉన్నాను. ఆ సమ్మతిలోను నొక్కి చెప్పవలసింది కాని, ఇప్పటికి ఇట్టి నిర్బంధవిధానం మూలంగా కార్మికులను నేను ఒప్పుకోకపోయినా కార్మికులకు, యజమానులకు మధ్య సద్భావనాను ఎలా సంబంధాలు ఏర్పడతాయి? నాకు సమ్మెచేసే హక్కు ప్రకారంనుంచి సంబంధం లేని సమయంలో కార్మిక సమాజాలను గురించి రాజీపడ్డాలు జరుగుతున్న సమయంలో, లేక

ప్రతిపదించబడి మూడు మాసాలు కాగానే సమ్మెలు, లాకౌట్లువిషయంలో కూడా కార్మిక ప్రతినిధులను, యజమానులను ప్రభుత్వంవారు ఒకేవిధంగా చూస్తున్నారు. ఈ ఉభయ వర్గాలూ నోటీసు ఇవ్వకుండా సమ్మెలు, లాకౌట్లు జరపడం న్యాయవిరుద్ధమని ప్రభుత్వం వారు ప్రకటించి వున్నారు కార్మికులకు వారి ఉద్యోగి సదుపాయాలు సంతృప్తికరంగా లేనిచో, వారికి సమ్మెకట్టడంతప్ప మరొక సాధనంలేదు. కాని, ఒక యజమానికి కార్మికపరిస్థితి అసంతృప్తికరంగా వున్నచో, అతడు లాకౌట్ జరప నవసరం లేకుండానే జీతాలు తగ్గిస్తాడు లేక పనిచేయవలసిన గంటలపరిమితిని హెచ్చిస్తాడన్న సంగతిని ప్రభుత్వంవారు గుర్తించినట్లు కనిపించదు. ప్రభుత్వంవారు కార్మిక ప్రతినిధులను, యజమానులను ఒకేరీతిగా చూడదలచుకుంటే, వారు ఒక్క లాకౌట్లనేకాక, కార్మికులకు అసౌకర్యం కలిగే రీతిగా వారి ఉద్యోగషరతులలో యజమానులుచేసే మార్పులనుకూడా న్యాయవిరుద్ధ చర్యగా ప్రకటించాలి"

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (కాంగ్రెస్) ఈ ప్రతిపాదనను బలపరిచారు ఈ బిల్లునుగురించి డాక్టర్ జియాఉద్దీన్ ప్రసంగిస్తుండగా, చర్చ మరునటి రోజుకు వాయిదాపడింది.

మధ్యవర్తులద్వారా వివాద పరిష్కారం జరిగే సమయంలోగాని కార్మికులు జరిపే సమ్మెలు న్యాయవిరుద్ధమైనవిగా ప్రకటింప బడుతున్నవి. నాకు సమ్మెలపై విశ్వాసంలేదు.

"కార్మికులు సమ్మె అనే ఆయుధాన్ని ప్రయోగించినప్పుడు తప్ప వారిని యజమానులుగాని, ప్రభుత్వంవారుగాని లక్ష్యపెట్టరన్న విషయం నాకు తెలుసు. ప్రస్తుత పరిస్థితిలో కార్మికులకు అటువంటి ఆయుధబలం లేకుండాచేయడం సబబుకాదు

ఈ బిల్లులోని ఇతర షరతులనుకూడా శ్రీ ఎన్. ఎం. జోషీ ఖండిస్తూ ఇలా అన్నారు. "రాజీ వ్యవహారాలు ఒకప్పుడు నాలుగు నెలలవరకు సాగవచ్చు. ఈ విషయంలో విచారణ సంఘం వారికి కాలపరిమితిలేదు. కార్మికుల ఇబ్బందులు సత్వరం నివారణకావిచో రాజీ పద్ధతులమీద, మధ్యవర్తి పరిష్కారపద్ధతులమీద వారు విశ్వాసాన్ని కోల్పోతారు.

అట్టి పరిస్థితిలో సమ్మెలు ఇప్పటికన్న అధికమౌతాయి.

"జరిమానాల విధింపు సందర్భంలో ప్రభుత్వంవారు కార్మిక ప్రతినిధిని, యజమానిని ఒకేవిధంగా పాటిస్తున్నారు. కాని, యజమాని చెల్లించనంతమట్టుకే భంగాకార్మిక

అద్దెల బిల్లు

కాంగ్రెసుపార్టీచే ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— ఢిల్లీ అసెంబ్లీలో ప్రస్తుతం చర్చకు వచ్చివున్న అద్దెల బిల్లు సందర్భంలో ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీవారు శ్రీ కె. సి. నియోగి, మోహన్‌లాల్ సాక్సేనా, సత్యనారాయణ్ సిన్హా, దేశబంధుగుప్త, ముకుందవిహారీలాల్ భార్గవిగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘంవారు భూస్వాముల తరఫున, కౌలుదారుల తరఫున వచ్చిన రాయబారుల విజ్ఞప్తులను ఆలకిస్తారు.

బర్మా మంత్రివర్గంనుంచి థాకిన్ బా సేన్ రాజీనామా

రంగూన్, ఫిబ్రవరి 10— బర్మా నాయకుడు థాకిన్ బాసేన్ నేడు గవర్నర్ కార్యవర్గంలో తన రవాణాశాఖ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

థాకిన్ బాసేన్ బర్మాగవర్నర్ సర్ హ్యూబర్ట్ రాన్సుకు సమర్పించిన లేఖలో, బర్మా భవిష్యంవిషయమై జరిగిన అట్లీ - అంగ్‌శాన్ ఒడంబడికను తా నామోదించడంలేదు గనుక, తా నింక కార్యవర్గ సభ్యుడుగా పనిచెయ్యజాలనని, ఈ ఒడంబడికవల్ల బర్మాకు ఆశాభంగం కలిగిందని, నాకు నివ్వడానికి సిద్ధంగా వున్నానని తాను లండన్‌లో బ్రిటిష్ ప్రధాని అట్లీకి కూడా వివరం చేశానని తెలియజేశారు.

విన్న లండన్‌నుంచి తిరిగివచ్చిన యూ సాకు, తనకూడా కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా విస్తారని ప్రకటించబడుతున్న వార్త లెంతవరకు నిజమని ప్రశ్నించగా, "అవును. నేను దానిని గురించే ఆలోచిస్తున్నాను. ఇంకా ఏ నిశ్చయానికీ రాలేదు" అని సమాధాన మిచ్చారు.

లండన్ సంభాషణల సమయంలో తెరమరుగున జరిగిన విషయాలు

ప్రభుత్వంలో తమకు రెండుస్థానాలివ్వనిచో జిన్నావలె తయారవుతానని థాకిన్ బాసేన్ బెదరించాడట

జనరల్ అంగ్ శాన్ సహోదారుని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 10— జనరల్ అంగ్‌శాన్‌కు అంతరంగిక సలహాదారు యు అంగ్‌ఖాన్ లండన్‌నుంచి రంగూన్ తిరిగి వెళుతూ ఇక్కడకు వచ్చారు. నిన్నరాత్రి అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా, లండన్‌లో బర్మారాజ్యాంగ భవితవ్యంవిషయమై బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు, బర్మానాయకులకు మధ్యజరిగిన సంభాషణల ఫలితంగా వెలువడిన "వైట్ పేపర్,"ను గురించి, దానికి యూసా, థాకిన్ బాసేన్‌ల ప్రతిఘటనను గురించి, ఈ ప్రతిఘటనకు కారణ భూతాలైన కొన్ని తెరమరుగు విషయాలను గురించి ఇలా అన్నారు:

"యూ సా, బాసేన్‌లు ఒడంబడిక కుదిరిందను కుంటున్న, చివరిఘడియలలో దానికి తమ అసమ్మతిని ప్రకటించారు, చివరివరకు ఈ సంభాషణలు ఎలాగా విఫలమౌతాయని వారు ఆశిస్తూ వచ్చారు. కాని, తీరాఫలితం తారుమారై, ఒడంబడిక కుదరడంతో వారి కమితమైన ఆశాభంగం కలిగింది.

"ఈఒడంబడికకు ఆమోదించడంలేదు గనుక, వా రిద్దరూ తమ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా నియ్యవలసివుంటుంది.

"ప్రస్తుతం ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఏర్పడబోయే బర్మా ప్రజాపరిషత్తు సర్వస్వతంత్రమైన సంస్థ కాజాలదని విమర్శించబడింది అయితే, పైవా రెవరో మనకు ప్రసాదించే సంస్థ ఎన్నడూ సర్వస్వతంత్రం కానేరదు కాని, తరవాత తరవాత ఆ సంస్థ ప్రజాబలంతో, ప్రజావాంఛ కనుగుణంగా సర్వస్వతంత్రం అయితీరుతుంది మేము సర్వస్వతంత్రమైన ప్రజాపరిషత్తునే కోరుతున్నాము దానికొరకు మేము శ్రమపడి లండన్‌సంభాషణలో పోరాడినాము వేరే మార్గాలద్వారా సాధించివుండేము కాని, బర్మా ప్రజలు యుద్ధంవల్ల అనేక కష్టనష్టాల ననుభవించి, అలసిపోయివున్నారు వారు తిరిగి తమ బలాన్ని సమీకరించుకోడానికి కొంత వ్యవధి అవసర మయింది.

"లండన్‌లోని డార్చెస్టర్ హోటల్‌లో బర్మా నాయకులు వేరువేరు గదులలో బసచేశారు మిస్టర్ చర్చిల్ అనుకూల కాన్సర్వేటివ్ మిత్రులు యు సా, బాసేన్‌లను వచ్చి తరచు కలుసుకుంటూవుండేవారు వీరు భిన్నయూ కూడా ఎప్పుడూ బ్రిటిష్ కాన్సర్వేటివ్ పక్ష సభ్యులతోనే మిక్కిలి దోస్తీగా కలిసివుండేవారు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో మాకు జరిగిన కడపటి సమావేశంలో బాసేన్ ఉభయపక్షాల మధ్య కుదిరిన ఒడంబడికకు తాను సమ్మతించలేనని చెబుతూ, మార్పులులేకుండా 1935 బర్మా చట్టాన్నే అమలు పరచవలసిందని బ్రిటిష్‌ప్రధాని అట్లీని కోరారు. బాసేన్, తనకు బర్మాప్రభుత్వంలో రెండు స్థానాలను ఇవ్వకపోయినట్టయితే, తాను జిన్నాగా తయారవుతానని మమ్మల్ని బెదిరించారు. ఇవే సరిగా అతడుపయోగించిన మాటలు.

"భారత దేశంలో స్వదేశసంస్థానాల సమస్యకు మా దేశపు సంస్థానాల సమస్యకు ఎక్కడా పోలిక లేదు, భారత సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి నిరాకరించి, వేరే వుండగలవు బర్మావిషయంలో అలా కాదు. బర్మాలోని కారెన్, షాన్, కాచిన్, చిన్ సంస్థానాలు స్వతంత్ర బర్మానుంచి విడివడి, వేరే నిలవగలగడం అసంభవమని బర్మాదేశపటాన్ని తిలకిస్తే బోధపడుతుంది. ఈ సంస్థానాలన్నిటికీ బర్మాలో కలిసిపోవడం తప్ప, గత్యంతరం లేదు.

"బర్మా ప్రజాపరిషత్తు ఏర్పడిన మూడు మాసాలలో ఒక సమగ్రమైన రాజ్యాంగవిధానాన్ని తయారు చెయ్యగలదని నేను విశ్వసిస్తున్నాను బర్మాలోని భారతీయుల వోటింగు హక్కును విస్తృతం చెయ్యడానికి ప్రజాపరిషత్తు తప్పక ప్రయత్నిస్తుంది."

బర్మా ప్రజాపరిషత్తుచే తయారుచెయ్యబడిన రాజ్యాంగ విధానానికి బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించనిపక్షంలో, ఏమి చెయ్యనున్నారని ప్రశ్నించగా, సమాధాన మివ్వడానికి నిరాకరిస్తూ, యు అంగ్‌ఖాన్ "మాది బుద్ధిగలబుద్ధిగల జాతి సమయానుకూలంగా ఎప్పు డేమి చెయ్యాలో మాకు బాగా తెలుసు" ననిమాత్రం చెప్పి వూరుకొన్నారు.

యు అంగ్ ఖాన్ ఇక్కడనుంచి రేపు విమానంలో బొంబాయివెళుతున్నారు అక్కడనుంచి విమానమార్గాన రంగూన్ వెళతారు.

పక్షాలలో కొత్త మంత్రివర్గం

లండన్, ఫిబ్రవరి 10— ప్రధాని ఎవరెందులనే ఏర్పాటుచేసిన కొత్త మంత్రివర్గానికి పాకిస్తాన ఆమోదించారని రేడియో నేడు ప్రకటించింది.

గ్రీసులో రైలు ప్రమాదం

ఏథెన్సు, ఫిబ్రవరి 10— గ్రీక్ నోరిజాలు ఏథెన్సుకు ఉత్తరంగా 80 మైళ్ళ దూరంలోని లేమియా రైల్వేస్టేషన్ దగ్గర ఒక రైలుకు ముందు ఉన్న ఇంజన్ పేలిపోయి ఒకరు మరణించారని ఏథెన్సు న్యూస్ ఏజన్సీ వెల్లడించింది.

స్పాట్ బ్రాండ్స్—ఇస్పహానీవారి నూతన టీ సమ్మిశ్రమాలు—గురించి వార్తలు చేరుతున్నవి. సమ్మిశ్రమ కళలో విశేష పరిశోధనాను భవఫలితంగా తయారైన ప్రత్యేక విశిష్టతగల రకాలు.

గ్రీన్ స్పాట్—రుచ్యమైన డార్జిలింగ్ టీ. మాదైన అస్సాం టీల సమ్మిశ్రమం. శ్రేష్ఠమయిన రకం.

ఎల్లో స్పాట్—శ్రేష్ఠమైన అస్సాం, డూయర్స్ బ్రోకెన్ గ్రేడ్ల సమ్మిశ్రమం గల మాదైన రకం.

రెడ్ స్పాట్—అత్యంతోత్సాహం, బలం ఒసగే ప్రఖ్యాతమైన టీ. తక్కువఖరీదు, హెచ్చులాభం

స్పాట్ బ్రాండ్స్ మేలురకం టీ సమ్మిశ్రమ ప్రపంచం

ఇస్పహానీస్‌చే తయారుచేయబడినవి

ఎం. ఎం. ఇస్పహానీ లిమిటెడ్ కలకత్తా

వి. ఎ. నిలయంవారి "లుకోరియాక్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.

90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0. ప్యాకింగు, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం

రామానాయుడుపేట - - మచిలీపట్నం

అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

వర్తకులకు చక్కని తరుణం

కమీషనుపద్ధతిమీద ఏ వ్యాపారం సరకునైనా తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానంలో ఏ ప్రాంతానికైనా లాభకరంగా విడుదలచేయించడానికి మేము సంతోషంతో ఏర్పాటుచేస్తాము. సరుకులో నూటికి 50 వంతులను ముందుగా అడ్వాన్సు చేయగలం.

(ఉత్తర ప్రత్యుత్తరాలను దయచేసి ఇంగ్లీషులోనే వ్రాయండి)

V. SANKARANARAYANA REDDIAR,
General Merchant & Commission Agent, Kayangulam, TRAVANCORE STATE.

క్రొత్త స్థాపన యొక్క అద్భుతమైన రోమనాశిని

అజద్ సబ్బు

అనవసరమైన రోమములను శీఘ్రముగా తీసివేయును. చర్మమునకు హానిచేయదు. పురాణాలకాలం నుండి కుటుంబములలో వాడబడుచున్నది. ప్రతిచోటను అమ్మబడును. ఖరీదు 3 బిళ్లలు రు. 0-8-0. వి. పి. పోస్టేజి 3 అణాలు అదనము. వివరములకు: లోకల్ జనరల్ మర్చంట్సు స్టోర్సు, షాపులలో అడుగుడి. హోల్‌సేలు: కె. డి. షా అండ్ కో, లోహార్ చాల్, బొంబాయి 2.

రు. 5,000 బహుమానం

"ఓటోజన్" (విటమిన్ టానిక్)ను సేవించిన మొదటి 24 గంటలలోపునే వ్యక్తిలో అత్యద్భుతంగా వీర్యశక్తి ఉత్సాహం హెచ్చుతుంది. దీనిమూలంగా స్త్రీ పురుషులకు, వారి అసలు వయసుకన్న 15 మొదలు 20 సంవత్సరాలు తక్కువ వయసుకలవారివలె తిరిగి సింహదమేకాక, అట్టి యౌవనానందాన్ని అనుభవించగలుగుతారు. శక్తిహీనత, జ్ఞాపకశక్తి క్షీణించడం, నరాలబలహీనత్వం తగ్గిపోడం, రక్తం చెడిపోడం, చర్మవ్యాధులు, మనోవ్యాకులత, నిద్రలేమి, మున్నగువాటిమూలంగా మీరు బాధపడుతున్నచో, ఓటోజన్ (టానిక్) మీకు ఆనందమయజీవనకు ఆశలు పొడమాపుతుంది ఇది ది సూపర్ లేబరేటరీ లిమిటెడ్, ఇంగ్లండ్‌వారిచే కనిపెట్టబడినది: ప్రొఫెసర్ ఎ. పి. పార్కర్ పర్యవేక్షణక్రింద తయారుచేయబడినది. రమ్యమైన ముఖవర్చస్సు, శరీరదార్ఢ్యం, ఎముకబలం, శుభ్రమైన రక్తంలేని అనారోగ్యులకు అనేక లక్షలమందికి ఇది వరప్రసాదమైనది. ఓటోజన్‌ను ఉపయోగించడంతోనే మీ స్వరూపంలో అకస్మాత్తుగా అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. మీ నేత్రాలలో కాంతి ప్రవేశిస్తాయి మానిక హెచ్చుతుంది, మీ బుగ్గలకు, పెదిమలకు లేత గులాబీరంగు వస్తుంది మీకు ఆకలి హెచ్చుతుంది. అప్పుడు ఎంత దుర్భరులైనా ప్రతిరోజూ ఒక పౌను, లేక అంతకన్న ఎక్కువ వెన్నను సులభంగా జీర్ణించేసుకోగల శక్తి ఏర్పడుతుంది. ఓటోజన్ కనపరిచే ఫలితాలనుచూచి, అనుభవజ్ఞులైన వైద్యులు, ప్రముఖ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపడ్డారు. 100 సంవత్సరాల వయసుగలవారికి ఓటోజన్ తిరిగి యౌవనాన్ని చేకూర్చింది. మీరు బక్కచిక్కివున్నచో, ఓటోజన్ మూలంగా మీ తూనిక ఒక వారంలోపున మొదలు 10 పౌనులవరకు హెచ్చుతుంది. మీ శరీరానికికూడా సౌష్ఠవం చేకూరుతుంది. చిన్నతనంలోవలెనే మీ శరీరం మృదువుగా, ఆకర్షణీయంగా, కోమలంగా తయారౌతుంది. కాబట్టి మీరు ఎంటనే, ఓటోజన్‌ను సేవించడం ప్రారంభించి, యౌవనాన్ని శరీరదార్ఢ్యాన్ని, బలాన్ని, ఆరోగ్యాన్ని ముఖశోభాన్ని కాపాడుకుంటూ 100 సంవత్సరాలు జీవించండి.

ఓటోజన్ అద్భుతమైన శక్తిసభావాలనుగురించి మాకు ఇప్పటివరకు చేరిన యోగ్యతాపత్రాలు యథార్థమైనవి కావని ఎవరైనా బుజువుచేయగలిగితే, రు. 5000 బహుమానం ఇవ్వబడుతుంది వెంపెట్టె ఒకటికి రుపాయి మాత్రమే ఉపయోగించవలసిన విధానాన్ని సూచించే పత్రంకూడా పెట్టెలోవుంటుంది. (పోష్టేజి, ప్యాకింగు ఖర్చులు ప్రత్యేకం) ఆర్డర్ ఇచ్చేటప్పుడు మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులోనే విడివిడి అక్షరాలుగా వ్రాసింపాలి ఈ షరతును పాటించలేకపోయినా తిరిగాదాలేదు.

ప్రసిద్ధ కెమిష్టుల అందరివద్ద, అన్నిస్టోర్సులలోను అమ్మబడుతుంది.

షరా.—ఏ కారణంవలన అయినా మీ కెమిస్టు మీకు "ఓటోజన్"ను సరఫరాచేయలేకపోతే, మీరు సరాసరి ఇండియా ఆఫీసుకు ఈ క్రింది విలాసానికి వ్రాయవచ్చును

THE OTOGEN DEPOT,
India Office: 27, Nicholson Road, LAHORE

హిందూదేశము పేటెంటు మందులు

ఆయుర్వేద, హోమియోపతిక్, యూనాని వైద్యములలోని 131 రకముల విదేశీయ పేటెంటు మందుల రహస్యాలు—మందులందు ఏయే వస్తువులు యెన్ని యెన్ని భాగములు కలుపబడినవో, మెటుల తయారు చేయబడినవో, మొదలగు సర్వ వివరములను వెల్లడించగల అపూర్వమగు పుస్తకము. వెల రు. 3-0-0 మాత్రమే.

డాక్టరు జి. వి. చలపతిరావు, సాతులూరు P. O గుంటూరు Dt

టెండర్ నోటీసు

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా కోరుకొండ దేవస్థానమునకు చెందిన ప్రపాయి, కృష్ణమూహారి, దేముడు చెరువులు, కోనేటికి, రూ. 1325/- కిమ్మత్తుగల మరామత్తులకు సీల్డు టెండర్లు వి 21-2-4 లోపుగా రూ. 25/- ధరావత్తుతో ఈ దిగువ అడ్రసుకి పంపవలయును. తేది 23-2-47 దేవస్థాన కమిటీలో టెండర్లు తెరువబడి తక్కువ టెండరు ఆమోదింపబడును షరతులు ఆఫీసునుండి తెలిసికొనవలయును.

దేవస్థానం ఆఫీసు, కోరుకొండ 8-2-47 } బి. ఎస్. భగవానులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నోటీసు

శ్రీ పానె వీరయ్య (లేట్. శ్రీ హరిపురం, చేబ్రోలుగ్రామం, గురుజ, కృష్ణాజిల్లా) గారికి ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటి లిమిటెడ్, మద్రాసు వారు జారీచేసిన నం. 23812 పట్టా నష్టమైనట్లు నోటీసు ఇవ్వబడింది కాబట్టి, ఈ నోటీసును ప్రకటించిన తేదీ మొదలు ముప్పైరోజులలోపున ఎవ్వరూ ఈ సొసైటీకి అభ్యంతరాలు తెలియజేయనిపక్షంలో, ఆయనకు ఒక డూప్లికేట్ పట్టా జారీచేయబడును

వి. వెంకటాచలం, ఎం. ఏ., బి. ఎల్., సెక్రెటరీ.

10000000 ఫోటోలు

కోటి ఫోటోలను లక్షయిండ్లకు సప్లయి చేయగలిగినందుకు మేము గర్వించుచున్నాము 100 దేశీయనాయకుల, సినిమాతారల ఫోటోలు 8 ప్రత్యేకమైన పాకెటులపైన ఆల్బములలో వి పి పి ఖర్చులతో రు. 3-0-0 ఏజెంట్లు కావలెను.

బిన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

సుభాషిత రత్నాకరము

సుమారు వేలకొలది సుభాషితములు, న్యాయములు, తెలుగు సామెతలు హితోపదేశములు సవివరణముగ కూర్చబడిన 200 పుటల గ్రంథము మీ అడ్రసు సరిగా వ్రాయుడు పోస్టేజితో రు 1-6-0 తెలియువారు. విద్వాన్ మునుమూరి వెంకటశాస్త్రి. శ్రీ వెంకటేశ్వర భద్రభవనము, రాజమండ్రి

అమ్ల జనితాలను మూత్ర పిండాలు తొలగించాలి

శరీరంలో రక్తంలో అదనంగావున్న అమ్ల జనితాలను విషపదార్థాలు మూత్రపిండాలలో గల బహు సూక్ష్మమైన 90 లక్షల గొట్టాలద్వారా, వడపోత పోదవలద్వారా తొలగింపబడుతున్నది. మూత్రపిండాలలోగాని, మూత్రకోశంలోగాని చేరిన విషపదార్థాలమూలంగా మీకు రాత్రులు నిద్ర పట్టకపోడం, నరాల దౌర్బల్యం, కాళ్లపీకుడు, కళ్లలో మత్తులు, వెన్నునొప్పి, కీళ్లనొప్పులు, స్థైర్యం మంట, మొదలయినవి సంప్రాప్తించినచో, ఇతర దేశాలలోను ఆదరపడకండి వైద్యులు సిఫారసు చేసిన సిస్టెక్స్ (CYSTEX) తోనే శరీరంలో విషాన్ని పారద్రోలండి సిస్టెక్స్ (CYSTEX) గుణం మూడు గంటలలో కనిపిస్తుంది అదే మీకు కావలసినమందు. అది మిక్కిలి సంతృప్తికరంగా పని చేస్తుంది. గుణం కనిపించలేదప రుజావుచేస్తే సొమ్ము వాపసుకు పూచీ ఇవ్వబడుతుంది. సిస్టెక్స్ (CYSTEX) కోసం నేడే మీ కెమిస్టును అడిగండి ఇది మీకు పూచీఇస్తుంది ప్రస్తుతం 3 సైజులలో లభిస్తుంది. మూత్ర పిండాలకు, కీళ్లనొప్పులకు సంబంధించిన బాగా నివారణకు.

Cystex సిస్టెక్స్

Ad. No BD 16/1

కావలెను

పొకరకం సిగరెట్లు అగరువత్తులు, సబ్బులు తలనూనెలు అమ్మకానికి ఏజెంటు కావలెను షరతులకు సాంపిల్సు ఉచితంగా మీప్పే 1947 క్యాలెండరుకు వ్రాయుండి

FEDERAL INDUSTRIES, No 330, LAHORE

కుసుమ ★ బొలి

వగైరా మేహమున్నయు సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి, (ప్రొప్రయిటరు) ఓ రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles ! speedy and harmless !! Rs 3-, Special Rs. 5- & Extra-Special Rs 8- (V.P. As 12)

Mrs. P. DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA

Stockist :-HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

ఈనాందారీ బిల్లు ఆవశ్యకత

తిరుపతి ఫిర్కా రైతుల కోర్కె

(మనవిలేఖరి)

తిరుపతి, ఫిబ్రవరి 8—

తిరుపతి ఫిర్కా ఈనాందార్ రైతు కాంగ్రెస్ మహాసభ శ్రీయుత మొసలి శ్రీనివాసుల రెడ్డి గారి అధ్యక్షతను చిన్న రామాంజపల్లెలో జరిగింది

అధ్యక్షులు మాట్లాడుతూ, ఈనాందారులు జమీందారుల సోదరులేఅని అందువల్ల ప్రకాశం ప్రభుత్వంవారు జమీందారీ 'బిల్లుతో ఈనాందారీ బిల్లుకూడా తేవాలని అన్నారు

జమీన్‌దారీ బిల్లుతో ఈనాందారు బిల్లును కూడా జత చేయవలయునని, బంజరు భూములను జమీందార్ ఇనాందారులక్రింద నుంచుటకు బదులు, వ్యవసాయ రైతు కూలీలకిచ్చి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలయునని, రైతులకు ఈనాందార్ జమీందారుల మధ్యనున్న షాతబాకీలను రద్దుపరచవలయునని తీర్మానించారు

దివితాలూకా చేనేతకాంగ్రెస్

చల్లపల్లి, ఫిబ్రవరి 8—

దివితాలూకా చేనేత కాంగ్రెస్ గ్రామసంఘముల అధ్యక్ష, కార్యదర్శుల, ప్రతినిధులు 8 వ తేదీని చల్లపల్లిలో శ్రీ బూసం భద్రయ్యగారి అధ్యక్షతను సమావేశమై, శ్రీ పోలన లక్ష్మీపతి గారిని అధ్యక్షులుగాను, బిక్క జ్ఞానకోటయ్యగారిని ఉపాధ్యక్షులుగాను, తుమ్మలచెర్ల వెంకటచలం గారిని ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

నర్సాపురం

నర్సాపురం విశ్వవిద్యాలయ భవనాలు కట్టే సందర్భంలో రాజమండ్రి కాపురస్థులు శ్రీ మామిడి బలి శ్రీరాములు సోదరులు. వారి తండ్రి లేట్ శ్రీ మామిడి వేంకటేశ్వరుడుగారి జ్ఞాపకార్థం ఒక గది కట్టించుటకు వెయ్యిరూపాయలు చేకు కలవ ఉచితంగా ఇచ్చారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం పట్టణ ప్రాథమికోపాధ్యాయులు పురపాలక సంఘోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ టి. వి. యల్. నరసింహారావు గారి అధ్యక్షతను 8 వ తేదీ సమావేశమై, యన్. జి. ఓ. లకువలె ఉపాధ్యాయులకు కూడా బోనస్ యిప్పించవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు ప్రస్తుతం చెన్నరాష్ట్రంలోగల పాఠశాలలన్నిటినీ ప్రభుత్వపరం చేసుకోవలెనని కోరారు.

టెక్కలి

ఉత్తర, దక్షిణ విశాఖ పంచాయితీబోర్డుల ఉద్యోగుల మహాసభ 8 వ తేదీని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది మదరాసు ప్రభుత్వం వారిచే ప్రకటింపబడిన జీతములస్కేలు చాల అల్పముగా నున్నవని, పంచాయితులకు రాబడి చాలదను కారణమున తమకు జీతములు తగ్గించరాదని పంచాయితీల రాబడులు వృద్ధియగు మార్గమును ప్రభుత్వము నిర్ణయించవలెనని, తమ సేవకులకు పోషణయివ్వలేని సంస్థలను ప్రభుత్వమే స్వాధీనంచేసుకొని, ప్రభుత్వోద్యోగులకువలె తమకు కూడా జీతములు నిర్ణయించవలెనని కోరుతూ తీర్మానించారు.

రామచంద్రపురం

శ్రీ దామెర్ల రామారాయవర్ధంతిసందర్భాన ఇక్కడి హైస్కూలులో 6 వ తేదీ విద్యార్థి సంఘ యాజమాన్యాన సభ జరుపబడింది శ్రీ దామకూరి భావ్యకార్ల రా. గారు అధ్యక్షత వహించారు. శ్రీ దుర్గభరపు సర్వేశ్వరరావుగారు, శ్రీ యేదిద సీతారామమూర్తిగారు ఉపన్యసిస్తూ, చిత్రకళాపాఠశాల రాజమండ్రిలో నెలకొల్పాలని కోరారు.

ముమ్మిడివరం

8 వ తేదీని శ్రీ వబ్బారి కామయ్యగారి అధ్యక్షతను, ముమ్మిడివరం ఫిర్కా చేనేత కాంగ్రెసు ఆధ్వర్యాన శ్రీ కర్రా మావుళ్లయ్య, (జిల్లా చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి)గారి అకాలమరణమునకు విచారం తెలుపుతూ తీర్మానించారు.

పాయకరావుపేట

8 వ తేదీని గ్రామ చేనేత కాంగ్రెసువారు చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కర్రా మావుళ్లయ్యగారి అకాల మరణమునకు సానుభూతి చూపుతూ పనులు మానేశారు. సాయంత్రం శ్రీ రావత్తి జగన్నాథరావుగారి అధ్యక్షతను సభ జరిపి, మావుళ్లయ్యగారి మరణమునకు విచారంతెలుపుతూ తీర్మానంచేశారు

రాయదుర్గం

సుమారు రెండు నెలలుగా రాయదుర్గం పురవాసులు గోధుమలు, కందిపప్పు దొరకనందున చాలా బాధపడుతున్నారు.

బెల్లం, కొబ్బరి ధరలు

"రైతులకు చెడ్డ అన్యాయం జరిగింది"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

నౌపడా, ఫిబ్రవరి 10—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యవర్గం ఫిబ్రవరి 8 వ తేదీని నౌపడాలో శ్రీ పెద్ది తిమ్మారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు బెల్లం, కొబ్బరి ధరల కంట్రోలు మున్నగు విషయాలను గురించి క్రిందివిధంగా తీర్మానాలు చేశారు. (వాటి సారాంశాన్ని యిదివరలోనే ప్రకటించాము)

బెల్లంధరల కంట్రోలు

"మద్రాసు ప్రభుత్వంవారు బెల్లమునకు నిర్ణయించిన ప్రస్తుత ధరలు చాలీచాలనివిగా ఉంది, రైతులకు ఖర్చులకే చాలక నష్టంవస్తూ ఉన్నది. కనుక, ప్రభుత్వం బెల్లంపండించే రైతుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని, బెల్లపుధరను రాష్ట్ర మంతటనూ ఒకటే రకముగా ఇంపీరియలు మణుగు ఒకటికి రు. 10/- ను కనీసపు ధరగా నిర్ణయించాలి, జిల్లాలలోని మిగులును జిల్లానుండి జిల్లాకు, రాష్ట్రమునుండి యితర రాష్ట్రములకు ఎగుమతిచేయుటలో పర్మిటు పద్ధతిని రద్దుచేసి, ప్రభుత్వమే ఉత్పత్తిదార్ల కొనుగోలుదార్ల సహకార సంస్థలద్వారా ఎగుమతిచేయుటకును, అదిలేని ప్రాంతములలో ఇతర సహకార సంస్థల ద్వారా ఎగుమతిచేసే పద్ధతులను ప్రవేశపెట్టి అమలుజరుపవలెనని ప్రభుత్వమును కోరారు.

కొబ్బరికాయ కంట్రోలు విధానం

ఉత్తర విశాఖజిల్లాలోని మెట్టప్రాంత కొబ్బరి వ్యవసాయదార్లు కడుబీదలుకనుకనూ, వారు కొబ్బరికాయలతోనే జీవనోపాధి గడుపుకొనే వారగుటచేతనూ, మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొబ్బరినూనె ధరల కంట్రోలు విధానం వల్ల, కాయల ఎగుమతికి పెట్టిన పర్మిట్ విధానం వల్ల, సకాలంలో కాయల ఎగుమతికాక, నిల్వవుండి కుళ్లిపోయి, కొబ్బరికాయల ఉత్పత్తిదార్లకు విపరీత నష్టం వచ్చునని ఉత్తర విశాఖజిల్లాలోని కొబ్బరి పండించే ప్రాంతం ఒరిస్సా సరిహద్దులలో వున్నందున, ఆ కొబ్బరికాయలకు ఒరిస్సా మార్కెట్టు సరిహద్దు కాపున, కంట్రోలు నియమాలతో, పర్మిట్ విధానంతో ఏర్పడిన ప్రతిబంధకాల మూలాన రైతులకు నష్టం వస్తున్నది కనుక, వెంటనే కొబ్బరికాయల ఎగుమతికి గల పర్మిట్ విధానములాంటి ప్రతిబంధకాలను తొలగించాలని కోరారు ఈలోగా వెన్వెంటనే యీ కాయల ఎగుమతికి యిబ్బందులున్నా, కొబ్బరి ఉత్పత్తిదార్ల సహకారసంఘంవారికయినా ఎగుమతి పర్మిట్లు యివ్వవలెనని, ఉత్పత్తిదార్లు తీరని నష్టాలకు గురి అవుతారని ప్రభుత్వమునకు తెలియజేశారు

రాకోపట్నం, చల్లపల్లి వగైరా జమీన్ రైతుల రక్షణ

ఆంధ్రరాష్ట్రంలో జమీందారీ యీనాందారీ ముఠాదారీ ప్రాంతాలలో తమ హక్కుల నిలబెట్టుకునుటకు చేస్తున్న పోరాటంలో ఎదుర్కొంటూవున్న యిబ్బందులు, అనుభవిస్తూవున్న కష్టనష్టాలు, పడుతూవున్న బాధలను యీ సమితీ అత్యంత జాగరూకతతో గమనిస్తూవుంది వారియెడల తమ సానుభూతిని ప్రకటిస్తూవుంది. పై జమీందారీ యీనాందారీ, వగైరా మధ్యవర్తులు అత్యాశాపరులై, రైతుల స్వాధీనంలో ఉన్నభూములను అక్రమంగా తాము స్వాధీనంచేసుకోడానికి ప్రయత్నిస్తున్నందువల్లనే, యీ సంఘర్షణలు చెలరేగుతున్నాయని యీ సమితీ అభిప్రాయపడుతున్నది. ఇలాంటివి జరుగనున్నవని తలంచే రాష్ట్రకాంగ్రెసు రాష్ట్ర రైతుకాంగ్రెసు, జమీను రైతు సంఘాలు ముందుజాగ్రత్త కొరకు వెంటనే పై మధ్యవర్తిత్వ పద్ధతులను రద్దుచేయాలనీ, యీలోగా వాటి పరిపాలన యావత్తుపై మధ్యవర్తులనుండి తొలగించి, ఆయా జిల్లా కలెక్టర్ల లేక ప్రత్యేక కమీషనర్ల అధీనం చేయాలని మొదటినుండీ ఆందోళన చేస్తున్నాయి. కాని, ప్రభుత్వం తగినంత శ్రద్ధవహించలేదని చెప్పవలసివచ్చినందుకు యీ సమితీవారు విచారపడుతున్నారు 1946 రైతుల రక్షణ చట్టం రైతులకు రక్షణ కలిగించలేకపోయింది. పైపెచ్చు, యీ సంఘర్షణలు వచ్చినచోట్ల అల్లా, స్థానికాధికార్లు జమీందార్ల యీనాందారీ వగైరాలకే మద్దతుగా వుంటూవుండడంవల్ల, పై మధ్యవర్తులు మరింత విజృంభిస్తూవున్నారు దాంతో ఎన్నోచోట్లనో రైతులపై క్రిమినలు కేసులు, అరెస్టులు జరిగిపోతున్నాయి. మధ్యవర్తులు 144 సెక్షనుతో రైతులను తమ స్వాధీనంలో ఉన్న భూములలోకి రాకుండాచేస్తూ, మరెన్నో అక్రమాలు, దౌర్జన్యాలు, దుష్కర్యలు సాగిస్తున్నారు అందువల్ల, రైతుల అవస్థనానాటికీ పెరిగిపోవడమేగాక, అన్ని విధాలా నాశనమైపోతున్నారు. ఈ విషమపరిస్థితులలో రైతులకు సహాయంకలిగించి, రక్షణనిచ్చుట ప్రభుత్వధర్మం కనుక, ప్రభుత్వము కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను, అఖిలభారత కాంగ్రెసు ఆదేశాలను, రాష్ట్ర కాంగ్రెసు జమీనురైతు కాంగ్రెసుల హెచ్చరికలను పాటించి, ధైర్యంతో ముందుకువచ్చి, వెనువెంటనే మధ్యవర్తుల దుర్మార్గాలను అరికట్టి, రైతాంగానికి రక్షణకల్పించ పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కమ్యూనిస్టు నాయకుల అరెస్టులు

బెజవాడలో

బెజవాడ, ఫిబ్రవరి 10—

నేడు శ్రీ కాటగడ్డ నారాయణరావుగారిని వారి యింటివద్ద ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు క్రింద అరెస్టుచేశారు నారాయణరావుగారు క్రిందటి అసెంబ్లీలో సభ్యుడుగా ఉండేవారు. ఆయనను అరెస్టుచేయడానికి సాయుధ రిజర్వు పోలీసుల సహాయంకూడా తీసుకోబడింది. నారాయణరావు గారిని వెల్లూరుకు డిటెన్యూగా పంపుతారని తెలుస్తున్నది

బందరులో అరెస్టులు

బందరు, ఫిబ్రవరి 10—

శనివారం రాత్రి సబ్ ఇన్స్‌పెక్టరు రామచంద్రమూర్తిగారు వెంకటేశ్వరరావు భానుప్రసాదరావు, వెంకటరామయ్య (పెదపోలు) మాలెంపాటి సీతారామయ్య, యం బాలభాస్కరరావు (నిమ్మగడ్డ) గార్లను దేవరకోట జమీలో భూముల తగాదాసందర్భంలో అరెస్టుచేశారు, వారిని శనివారం సాయంత్రమే జిల్లా సెషన్సు జడ్జి జామీనుమీద విడుదల చేశారు వారు బైటవుంటే ప్రమాదంకలదని తిరిగి అరెస్టుచేసి బందరు సబ్ జెయిలులో రిమాండులో వుంచారు

విద్యార్థి కాంగ్రెస్ రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 10—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు అధ్వర్యాన విద్యాశాఖామంత్రివద్దకు 8 వ తేదీని అన్ని జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు వెళ్ళి, డిటెన్షన్ విధానముగూర్చి, బందరులో విద్యార్థులపై సాగించిన పోలీసుచర్యలనుగూర్చి మెమోరాండము అందజేశారు

విద్యాశాఖామంత్రి ప్రత్యుత్తరమిస్తూ, హైస్కూల్సుకు సంబంధించినంతవరకు డిటెన్షన్ విధానాన్ని త్వరలో రద్దుచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కాలేజీలవిషయం యూనివర్శిటీలకు సంబంధించినదని, తాము ఏమియు చేయలేమని అన్నారు.

కర్నూలు వనస్పతి ఫ్యాక్టరీ

బిర్లాకంపెనీ అధికారాలనుగురించి కౌన్సిల్లో ప్రశ్న

మద్రాసు, ఫిబ్రవరి 10—

నేడు ఉదయం మద్రాసు లెజిస్లేటివు కౌన్సిల్ తిరిగి సమావేశమైనప్పుడు, అర్ సూర్యనారాయణరావుగారు కర్నూలుజిల్లాలో వనస్పతి ఫ్యాక్టరీ నిర్మాణానికి బిర్లాబ్రదర్సుకిచ్చిన కాంట్రాక్టు సందర్భంలో ప్రశ్నించగా, అది బ్రదర్సు "తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్" అనే పేరుతో ఒక కంపెనీ స్థాపించారని, ఆ కంపెనీ నిబంధనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మిక, పారిశ్రామిక శాఖామంత్రి గిరిగారు చెప్పారు.

బిర్లాబ్రదర్సు ఆదిలో గుంటూరుజిల్లాలో ఫ్యాక్టరీ కట్టవలెనని ఉద్దేశించారుకాదా, ప్రభుత్వంవారు నంద్యాలలోనో, కర్నూలులోనో కట్టుకోవలసిందిగా ఎందుకు సలహానిచ్చారు, కర్నూలుజిల్లాలో ఫ్యాక్టరీ కట్టుకోడానికి దరఖాస్తులు పెట్టుకుంటే బిర్లావారి దరఖాస్తు మంజూరుచేయడానికి ప్రత్యేక కారణ లేమిటని సూర్యనారాయణరావుగారు ప్రశ్నించగా మంత్రి యీ విషయంలో గత సెప్టెంబరులో ప్రభుత్వం చేసిన ప్రకటనను ఉల్లేఖించారు దానిమీద సూర్యనారాయణరావుగారు మరికొన్ని ప్రశ్నలడుగుతూ ప్రభుత్వంవారు బిర్లాకంపెనీ వారిపై విధించిన షరతులలో నూనె ఎక్స్‌పెల్లర్లను స్థాపించేవిషయం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది కావడంచేత వాటిని స్థాపించవద్దని ఏమైనా షరతువిధించారా వారు అందుకు అనుకూలంగా నడుచుకోగలరో తెలుసుకోగోరారు. మంత్రిగారు ఆవిషయంలో ప్రత్యుత్తర మీయడానికి వ్యవధికావలెనన్నారు.

సభా ప్రారంభంలో సభకు డిప్యూటీ ప్రెసిడెంటు వెంకటస్వామి నాయుడుగారు అధ్యక్షత వహించారు ప్రశ్నోత్తరాలు అయిపోయేసరికి అధ్యక్షులు అర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్ష స్థానానికి వచ్చారు. అప్పుడు సూర్యనారాయణరావుగారు తేదీనిబిర్లాకంపెనీ ఎక్స్‌పెల్లర్లను స్థాపించడానికి ప్రభుత్వం ఒప్పుకుందా లేదా అని అడగగా సరియైన సమాధానం రాలేదని, ఆ అంశం కర్నూలు జిల్లా నూనె పరిశ్రమకు చాలా ముఖ్యమైందని, యిది యిప్పుడే తేలవలసిన సమస్య అని, ప్రభుత్వంవారు బిర్లా కంపెనీచే ఎక్స్‌పెల్లర్ల స్థాపనకు ఒప్పుకుంటే కర్నూలులోని మిల్లుదారులకు దెబ్బ అని, అందుచే యీ విషయంపై చర్చ జరపడానికి అనుజ్ఞనీయవలెనని అధ్యక్షుని కోరారు. అంతలో గిరిగారు లేచి తాను చెప్పగల సంగతులన్నీ చెప్పితినని, యిప్పుడింతకన్న యెక్కువ చెప్పలేనని, యీ విషయంలో చర్చజరిపినా జరుపకున్నా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తుందని హామీనిచ్చారు.

బిర్లాకంపెనీవారు ఆ యిల్ ఎక్స్‌పెల్లర్లను స్థాపించబోమని యిచ్చిన హామీని పాలించగలరా అనే అంశాన్ని తెలుపవలెనని సూర్యనారాయణరావుగారు పట్టుపట్టారు

ఈ విషయంలో సూర్యనారాయణ రావుగారడిగిన అంశానికి ఎప్పుడు సమాధానమీయగలరని అధ్యక్షుడు అడిగాడు.

మంత్రిగారు అందుకు సంబంధించిన వారిని అడిగి యీ విషయాలు తెలుసుకోవలసి ఉంటుందని, ఒక పదిహేనురోజుల వ్యవధి కావలసి ఉండునని చెప్పారు.

మంత్రి ఆ విధంగా హామీ నిచ్చినందువల్ల చర్చతో అవసరంలేదని అధ్యక్షుడు ప్రకటించాడు.

దుంపనెయ్యి వినియోగం

గిరిగారు సూర్యనారాయణ రావుగారడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, భారత ప్రభుత్వం యీ రాష్ట్రానికి సంవత్సరానికి 21 వేల టన్నుల దుంప నెయ్యి కేటాయించిందని చెప్పారు ఇది వేరుశెనగ పండే ప్రాంతాలలో రోజుకు పది టన్నులు అనగా సంవత్సరానికి మూడువేల టన్నులు ఉత్పత్తి అయ్యేటట్లుగా ఏడు ఫ్యాక్టరీలను స్థాపించడానికి ఏడు కంపెనీలకు పంచబడింది. కావున ప్రభుత్వంవారు మరికొంత కేటాయింపుచేశారు. ఇందులో 9 వేల టన్నులు ఆ యేడు కంపెనీలకే యిచ్చారు. కొత్తదరఖాస్తులేమీ కోరలేదు ప్రథమంలో కేటాయించినప్పుడు దత్తమండలాలకు ఒక్క 10 టన్నుల ఉత్పత్తి ఫ్యాక్టరీకి మాత్రం అనుమతినిచ్చారు ఈ మండలాలనుంచి ఎక్కువ ఫ్యాక్టరీలు స్థాపించగోరుతూ 11 దరఖాస్తులు వచ్చినవి.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 11—

	రు అ. పై
సవరం చిల్లరధర	68 2-0
వాల్గా బంగారం	107-10-0
మూసా బంగారం	106-10-0
వెండి వందతులాలు	158 0-0
వెండి తులం	1-10-0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బుట్ట)

8½ మణుగు "బోహట్"	రూ 58-11-6
8 మణుగు "శగోరీ"	రూ 64- 0-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	295-0-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కండ్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కండ్రోలు ధర	202- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 10—

నేటి ఓపెనింగు	33 24
నేటి క్లోజింగు	32 20

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ సప్తమి
బుధవారం ఫిబ్రవరి 12-వ తేదీ
సప్తమి సా 4-47 గంటలవరకు
స్వాతి నక్షత్రం ఉ॥ 8-34 గంటలవరకు
వర్జ్యం: ప 3-34 నుంచి 5-17 గం॥వరకు

ప్రభుత్వ ప్రచురణశాఖ విధులు

మంత్రి కూర్మయ్యగారి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 10—

ప్రజలతోను, పత్రికలతోను ప్రభుత్వంవారికి సన్నిహితసంబంధం వుండేటట్లు చూచుటకు ప్రభుత్వవిధానాలను, జాతీయ పురోభివృద్ధి కార్యక్రమాలను ప్రచారంచేయుటకు ప్రభుత్వ ప్రచురణశాఖ ఏర్పాటుచేయబడిందని, వివిధ పత్రికా ప్రకటనలను పరిశీలించి, వాటిని ప్రభుత్వంవారికి తెలియపరచటం వీరి కార్యక్రమమని అర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు ప్రచురణశాఖ మంత్రి శ్రీ కూర్మయ్యగారు ఈ నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సమాధాన మిచ్చారు.

"మద్రాస్ ఇన్ఫర్మేషన్" పత్రికను ప్రచురించడమేకాకుండా, రేడియోద్వారా ఫిల్ము లద్వారా ప్రచారం కూడా ఈ శాఖవారు సాగిస్తారని, డెప్యూటీ పబ్లిసిటీ ఉద్యోగుల నియామకం ఇంకా జరుగలేదని మరొక ప్రశ్నకు జవాబు చెప్పారు.

మావుళ్లయ్యగారి నిర్యాణానికి సంతాపం

పెద్దాపురం, ఫిబ్రవరి 7—

పెద్దాపురం చేనేత కాంగ్రెస్ శ్రీ అల్లకవిన వీరభద్రంగారి అధ్యక్షతను చిన్న సమావేశమై, శ్రీ కర్రా మావుళ్లయ్యగారి మరణమునకు విచారం తెలుపుతూ తీర్మానంచేశారు.

సభలో శ్రీ పఠానేని విశ్వేశ్వరరావుగారు, శ్రీ అల్లకవిన వీరభద్రంగారు శ్రీ మావుళ్లయ్యగారి జీవిత విశేషాలుగూర్చి, ఆయన చేనేత పారిశ్రామికులకు చేసిన మహోన్నత సేవను వివరించారు.

యోగవ్యాయామ విశ్వకళా పరిషత్తు

అన్నవరం, ఫిబ్రవరి 10—

చిన్న అన్నవరం గుహాలయంలో జరిగిన సభలో శ్రీయుత జి వి సుబ్బారావు పంతులుగారు (పెరంబూర్ వర్క్‌షాపు మెకానికల్ ఇంజనీరు) కలిభద్రవీర శ్రీ ఆచార్య రామయోగ రావుగారి యోగవ్యాయామ విశ్వకళాపరిషత్తు భవననిర్మాణనిధికి నూటపదార్లు సమర్పించారు.

సభలు : సమావేశాలు

ఈ నెల 24 25 తేదీలలో రేపల్లె తాలూకా మహిళా కాంగ్రెసు మహాజనసభ, కాంగ్రెసును అనుసరించు ఆంధ్రరాష్ట్ర ఫార్వర్డ్ బ్లాక్ మహాజనసభ, నేతాజీ ఆంధ్ర హోమియో లేడీస్ హాస్పిటల్ శంకుస్థాపన పెనుపులివర్రు గ్రామంలో జరుపబడునవి

• • •

కాకినాడ పి ఆర్ కాలేజి పాతవిద్యార్థి సంఘ వార్షికోత్సవము ఫిబ్రవరి 16 వ తేదీ ఆదివారం శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను జరుగుతుంది

• • •

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం 14 వ తేదీ నెల్లూరు పురమందిరములో జరుగుతుంది

• • •

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్ స్థాయి సమితి సమావేశం ఫిబ్రవరి 28 వ తేదీని బెజవాడ, గవర్నరుపేటలోని దివ్యజ్ఞాన సమాజ మందిరంలో జరుగుతుంది.

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌక ధరలు — పూచిగలవి

కామధేను ట్రేడ్ మార్క్ స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్క్ సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్న మీదటే సరకులను కొనాలి.

వివరాలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE



EASTERNS.388

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

మం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.



ఏజెంట్లు : వారీ అండ్ కంపెనీ, లిమిటెడ్, మద్రాసు.

ఏ మోడల్ కోరినా (నం. 1 నుంచి 4) ఒకే ధర 3 సం॥ గ్యారంటీ సరకు కొద్దిగా వున్నది.



పటంలోవలె ఆధునికమైన రకాలు దృఢమైన స్విస్ లివర్ మెకానిజం జ్యువెల్స్ కలవి. క్రోమియము కేసు, మరియు 10 ఏళ్ల గ్యారంటీగల రోల్డుగోల్డు కేసులలో లభిస్తాయి వెల.— రు. 42/-, సుపీరియర్ రు 46/-, రోల్డుగోల్డు రు 62/-, 15 జ్యువెల్సు క్వాలిటీ — రు 68/-, సుపీరియర్ క్రోమియం రు 80/-, రోల్డుగోల్డు రు 88/- మరియు సుపీరియర్ రు 96/-, నం. 5 లేడీ సైజు క్రోమియం — రు 55/- రోల్డుగోల్డు రు 70/- మరియు 15 జ్యువెల్సు రు 95/-, రోల్డుగోల్డు రు. 110/- పోస్టేజి ఉచితం ఇంగ్లీషులో వ్రాయండి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the 'Indian Express' Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 38
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
14-2-1947

ఆంధ్రప్రభ

ఏడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

గాంధీజీవద్దకు రాయబారం?

మద్రాసు, ఫిబ్రవరి 13—
మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారిపై కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభలో ప్రతిపాదించనున్న విశ్వాస రాహిత్య తీర్మానం సందర్భంలో నవఖాలీ జిల్లాలోవున్న గాంధీజీ వద్దకు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, గొల్లపూడి సీతారామశాస్త్రిగారలు రాయబారం వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

అసెంబ్లీలో ప్రధాని మందహాసం

మద్రాసు, ఫిబ్రవరి 13—
నేటి ఉదయం అసెంబ్లీ సమావేశమైనప్పుడు సభలో వాతావరణం ఉద్రిక్తంగావున్నట్లు కానవచ్చింది. మంత్రివర్గం భవిష్యత్తు గురించి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిపై పార్టీ సమావేశంలో విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించబడ నుండడం గురించి సభ్యులు ఊహాపోహలు చేసుకుంటున్నారు.
ఏమైనా, లెజిస్లేచర్ పార్టీ నాయకుడు ప్రకాశంగారు ఆత్మోత్సాహంగా తన సహచరులతో సంభాషిస్తున్నారు.

ప్రకాశంగారి నాయకత్వంపై విశ్వాసరాహిత్య ప్రకటనకు నిర్ణయం

పార్టీ మీటింగును జరిపించవలసిందిగా 30 మంది కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యుల నోటీసు

నోటీసులోని వివరాలను తెలుపుతూ కాంగ్రెసు పెద్దలకు టెలిగ్రాములు

సమావేశం జరిపించకుండానే ఢిల్లీకి ప్రధానమంత్రి ప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 13
మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించేనిమిత్తం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయవలసిందని నేడు 30 మంది పార్టీ సభ్యులు ప్రధాని ప్రకాశంగారిని కోరారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీసమావేశాన్ని కోరే నోటీసును నేటి ఉదయం 9 గంటలకు గవర్నమెంటు హౌస్‌లోని ప్రధానిబసలో శ్రీ యస్. అన్నామలైపిళ్లె [సి. ఆర్. వర్గం] శ్రీ ఆర్. వి. స్వామినాథన్ (నాడార్ వర్గం), శ్రీ సి. కె. గోవిందన్‌నాయర్ (కేరళ వర్గం), శ్రీ మంతెన వెంకటరాజు (గోపాలరెడ్డి వర్గం) ప్రకాశం పంతులుగారికి అందజేశారు.

ఈ నోటీసుపై సంతకాలు చేసినవారు ఫిబ్రవరి 16 వతేదీ సాయంత్రం మూడు గంటలకుగవర్నమెంటు హౌస్‌లో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీసమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని ప్రకాశంగారిని కోరారు. దీనికి రేపో, మాపో సమాధాన మివ్వగలనని తనకు నోటీసు అందించిన వారికి ప్రకాశం పంతులుగారు సమాధాన మిచ్చారని తెలుస్తున్నది.

ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటకాలకు భారత రాజ్యాంగంలో స్థానం: కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 13—
ప్రయుక్త రాష్ట్రవిభజన అత్యవసరమని ప్రజాపరిషత్తుకు తెలియజేయ తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ప్రధానిగారు నోటీసిచ్చారు. గతరాత్రి సమావేశమైన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ తీర్మానాన్ని, దీనిపై శ్రీ కళా వెంకట్రావుగారు ప్రతిపాదించిన సవరణను కూడా ఆమోదించింది.

ప్రధాని ప్రకాశం పంతులుగారు ప్రతిపాదించనున్న తీర్మానం పాఠమిది:—
"భారత రాజ్యాంగవిధాన నిర్మాణం సందర్భంలో భాషాప్రయుక్త పద్ధతులపై రాష్ట్రాల పునర్విభజన అత్యవసరమని ఈ అసెంబ్లీ భావిస్తున్నది. అందువలన ఈ విషయమై ప్రజాపరిషత్తు త్వరలో ఆలోచించాలని అసెంబ్లీ అభిప్రాయపడుతున్నది. కాబట్టి ఈ విషయాలను ప్రజాపరిషత్తుకు తెలియజేయవలసిందిగా ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సిఫారసు చేస్తున్నది."
ఈ తీర్మానానికి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రతిపాదించిన సవరణ పాఠమిది:—
"ఈసారి సమావేశం ప్రారంభంకాగానే, భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనకు తగు చర్యలను ప్రజాపరిషత్తు తీసుకోవాలి. అందులో ప్రత్యేకంగా తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రరాష్ట్రాలు క్రొత్తరాజ్యాంగంలో ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడ్డానికి తగుచర్యలను ప్రజాపరిషత్తు తీసుకోవాలి. త్వరలోనే సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని, పైన వివరించిన రాష్ట్రాలసంఖ్య, తనకు అత్యవసరమైన సరిహద్దుల నిర్ణయానికి సంబంధించిన మరికొన్ని ఉపసంఘాలను వెంటనే ప్రజాపరిషత్తు నియమించాలి."

ఇండియామంత్రి చీకటిలో

దీపాలులేక: దారికానక

లండన్, ఫిబ్రవరి 12—
"దీపాలు లేకపోవడంవల్ల, ఇండియా మంత్రి లార్డ్ పెథిక్ లారెన్స్ చీకటి మరుగున (భారతసమస్యా పరిష్కారానికి దారి తెన్ను కానజాలక పోవడం వల్ల నన్నికూడా భావం) పనిచేయవలసి వస్తుండడంచేత, త్వరలో భారత సమస్యపై ప్రకటన వెలువడగల అవకాశం లేదు" అని నేటి ఉదయం ఇండియా కార్యాలయంలోని ఒక ఉద్యోగి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

ప్రస్తుతం దేశాన్ని బొగ్గుకొరత ఎదుర్కొనడంవల్ల, మొత్తం బ్రిటిష్ మంత్రివర్గమంతా ఈ సమస్యా పరిష్కారానికి తీవ్రంగా కృషిచేస్తూ వుండడంచేత, భారత సమస్యను గురించి ఆలోచించేందుకు వారికి వ్యవధియే లేకుండా వున్నదని వైట్‌హాల్‌లోని వివిధ ఉద్యోగులతోను సంభాషించిన పిదప యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తోచింది.

వైస్రాయికి, భారత రాజకీయపక్షాలకు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నవని, అన్ని విషయాలు బ్రిటిష్ మంత్రివర్గానికి తెలియచేయబడుతున్నవని తనకు తెలుసుననికూడా ఇండియా కార్యాలయోద్యోగి అన్నాడు.

ఏమైనప్పటికీ, అత్యంత ఉన్నతాధికారవర్గాలు ఈ సమస్యపై అంతిమనిర్ణయం చేయగలవని, అందుచేత అధికార ప్రకటన వెలువడేవరకు ఈ విషయమై సూచనలు తెలియకాలవని కూడా అన్నాడు. (యు పి ఐ)

కాంగ్రెసు అమాత్య ప్రణాళికను ఆమోదించనేలేదని, అందుచేత తాత్కాలిక ప్రభుత్వంలో వుండ

మిస్టర్ అసఫాలీ

మార్సెయిల్స్‌వద్ద విలంబన

లండన్, ఫిబ్రవరి 12—
తొలి భారత రాయబారిగా అమెరికా వెళుతున్న మిస్టర్ అసఫాలీ ప్రయాణంచేస్తున్న విమానం నేడు లండన్ చేరవలసింది. కాని, వాతావరణం సరిగా లేనందువల్ల మార్సెయిల్స్‌లో ఈ విమానం నేడు ఆగిపోయింది.

మిస్టర్ అసఫాలీకి స్వాగత మిచ్చేందుకై పారిస్‌నుంచి సర్ శామ్యూల్ రంగనాథన్(లండన్‌లోని ఇండియా హైకమీషనర్) నేడిచ్చట విమానాశ్రయానికి వచ్చి, ఈ సంగతి తెలుసుకొని లండన్ వెళ్ళిపోయారు.

నానికి కాంగ్రెసు ప్రతినిధులకు ఎంతటి అర్హత కలదో, అంతటి అర్హతా తమకూ వున్నదని వాదిస్తూ వైస్రాయికి తాత్కాలిక భారత ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధులు వ్రాసిన లేఖను బ్రిటిష్ మంత్రివర్గం అంతగా కాతరుచేస్తున్నట్లు తోచడంలేదు.

సంస్థానాధీశులుకూడా ప్రజాపరిషత్తులో పాల్గొనడానికి నిశ్చయించి, అంగీకారసమై కృషి చేస్తున్నారు కనుక, ప్రజాపరిషత్తులో చేరడమే ముస్లింలీగ్ అవలంబించగల సముచిత విధానమని, అప్పుడు అమాత్య ప్రణాళికను త్రోసిరాజనడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తే, అప్పుడు ఆ సంగతిని వైస్రాయికి ముస్లింలీగ్ తెలియచేయవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నది.

జనాబ్ జిన్నా ఇంకా మొండిపట్టు పట్టినట్లయితే, ముస్లిం లీగ్ వాదనంతా కొరగానిదైపోతుందని కొందరు ఉన్నతోద్యోగులు అంటున్నారు.

అమాత్య ప్రణాళిక తు. చ. తప్పకుండా అనుసరించబడగలదని వైస్రాయి లార్డ్ వేవెల్ ముస్లిం లీగ్‌కు హామీనిస్తూ, ప్రజాపరిషత్తులో ముస్లిం లీగ్ చేరడానికి అవసరమైనవన్నీ జరిగి

(మిగతా 7 వ కాలంలో)

ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని గురించి చర్చించేందుకై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశపరచవలసిందిగా కొంతమంది పార్టీసభ్యులు నేడు ఒక లేఖను శ్రీ ప్రకాశంగారికి అందజేశారని వివరిస్తూ, రాష్ట్రపతి ఆచార్య కృపలానీకి, సర్దార్ పటేల్‌కు, సి. రాజగోపాలాచారిగారికి డాక్టర్ టి. యస్. యస్. రాజన్, కామరాజనాడార్, అయ్యదేవర కాళేశ్వరరావు, కె. మాధవమీనన్‌గార్ల సంతకాలతో టెలిగ్రాములు పంపబడినవి.

ఆ టెలిగ్రాముల పాఠమిది:—
"ప్రకాశంగారి నాయకత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించేందుకై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీని సమావేశ పరచవలసిందిగా ఒక లేఖను అందచేశాము. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని 196 మంది సభ్యులలోను 110 మంది ఇందుకు అనుకూలంగా సంతకాలు పెట్టారు."

విశ్వాస రాహిత్య తీర్మానం

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కనీసం 25 మందియైనా సంతకాలతో లేఖను అందజేయాలని నియమావళిలో వుండడంచేత 30 మంది సంతకాలతో ఈ నోటీసు ప్రధాని ప్రకాశంగారికి అందజేబడింది. దాని పాఠమిది:—

"ఈ లేఖపై సంతకాలుచేసిన మేము ఈ క్రింద వివరించిన తీర్మానాన్ని ప్రతిపాదించ దలిచాము. అందుచేత 1947 ఫిబ్రవరి 16 వ తేదీన గవర్నమెంటు హౌస్ (మౌంట్‌రోడ్)లో సాయంత్రం 3 గంటలకు మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నియమావళిలోని 15 వ నిబంధన ప్రకారం మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటుచేయవలసిందని కోరుతున్నాము.

"శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో విశ్వాసం సడలిపోయిందని మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఇందుమూలంగా తీర్మానించడమైనది. ఈ తీర్మానం నెగ్గినపక్షంలో పార్టీ నాయకుని ఎన్నిక జరుపుకోడానికికూడా తీర్మానిస్తున్నది."

సంతకాలు పెట్టినవారు

ఈ నోటీసుపై ఈ క్రింది 30 మంది సంతకాలు పెట్టారు:—
(1) డాక్టర్ టి. యస్. యస్. రాజన్, (2) బెజవాడ గోపాలరెడ్డి, (3) కె. మాధవమీనన్, (4) అయ్యదేవర కాళేశ్వరరావు (5). కల్లూరి సుబ్బారావు, (6) సర్దార్ ఎ. వేదరత్నం పిళ్లె, (7) వి ఆర్. యస్. రాజు, (8) కళా వెంకట్రావు, (9) మంతెన వెంకటరాజు, (10) పళ్ళంరాజు, (11) యస్ యస్. వరదాచారి, (12) పెరుమాళ్‌స్వామిరెడ్డియార్ (13) యస్ అన్నామలైపిళ్ళె (14) కె. యం దేశాయ్, (15) యం నాగేశ్వరరావు, (16) యం యస్ పట్టాభిరామయ్య, (17) వి. లక్ష్మణస్వామి, (18) కె రాజారాంనాయుడు, (19) యస్ జయరామరెడ్డి, (20) వి. యస్ వేలు గౌండర్, (21) అల్లూరిసత్యనారాయణరాజు, (22) కె పి కామాక్షిచెట్టియార్, (23) పి కాకన్, (24) ఆర్ రామమూర్తి, (25) యస్. పరమానంద రాయర్, (26) ఆర్. నాదమునిరెడ్డి, (27) టి కె టి యస్ ఆర్. తాతాచారి, (28) కె ఈశ్వర్, (29) సి కె గోవిందనాయర్, (30) ఆర్ వి స్వామినాథన్.

గవర్నరుతో ప్రధాని ప్రకాశం సమావేశం

నేడు అసెంబ్లీ విరామసమయంలో ప్రధాని ప్రకాశంగారు గిండీకి వెళ్ళి గవర్నరుతో సంభాషించారు.

మధుర, రామ్‌నాడ్‌జిల్లాలలో సంచారానికై మద్రాసు గవర్నరు నేటిరాత్రి బయలుదేరుతున్నారు.

శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు మద్రాసు మంత్రివర్గ సమావేశం జరుగగలదు.

ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరుగనున్న అఖిల భారత ఆహార సమావేశానికి హాజరు కావడానికై ప్రధాని ప్రకాశం, మద్రాసు ఆహారశాఖ అధికారి మంత్రి ఆర్. రాఘవమీనన్‌లు ఫిబ్రవరి 15వ తేదీన మద్రాసునుంచి బయలుదేరగలరు.

మద్రాసు అసెంబ్లీ

తిరిగి ఫిబ్రవరి 27 న సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 13—
నేడు మద్రాసు అసెంబ్లీ ఫలహారాలకు లేచే ముందు రేపుసాయంత్రంతో అసెంబ్లీ సమావేశం ప్రస్తుతం ముగియునని, తిరిగి ఫిబ్రవరి 27 వ తేదీ సమావేశమవుతుందని స్పీకర్ ప్రకటించారు.

సంతకాలు పెట్టినవారు: పెట్టనున్నవారు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఆంధ్ర, తమిళ, కేరళ, కర్ణాటక సభ్యులు మొత్తం 196 మంది. ప్రకాశంగారి నాయకత్వానికి వ్యతిరేకంగా సంతకాలు పెట్టినవారి సంఖ్య, పెట్టనున్నవారి సంఖ్య ఈ క్రింది విధంగా వున్నట్లు తెలుస్తున్నది—

ఆంధ్ర సభ్యులు

మొత్తం తెలుగు సభ్యులు	77 మంది
సంతకాలు పెట్టినవారు	34
బహూశా సంతకాలు పెట్టనున్నవారు	5

తమిళ సభ్యులు

మొత్తం సభ్యులు	103 మంది
కామరాజ్ వర్గంవారు	65
వీరిలో సంతకాలు చేసినవారు	36
బహూశా చెయ్యనున్నవారు	10
సి ఆర్. వర్గంవారు	38 మంది
సంతకాలు చేసినవారు	30
మొత్తం కేరళ సభ్యులు	12 మంది
సంతకాలు చేసినవారు	6
మొత్తం కర్ణాటక సభ్యులు	4 గురు
సంతకాలు చేసినవారు	3

ఈ ప్రకారం ఇంతవరకు సంతకాలు చేసినవారు 109 మంది. సంతకాలు చేయగలరని భావించబడుతున్నవారు కూడా చేస్తే ఈ సంఖ్య 124 కాగలదు.

ప్రకాశంగారి ప్రతిపక్ష వర్గాలవారు మాటిమాటికీ సమావేశమౌతూ, ఇప్పుడు ఇకముందు కూడా తీసుకోవలసిన చర్యల్ని గురించి చర్చించుకుంటున్నారు. వీరు నిన్నరాత్రికూడా సమావేశమయారు.

ఆహార సమావేశం సందర్భంగా ప్రకాశంగారు ఫిబ్రవరి 18 వ తేదీన ఢిల్లీలో వుంటారు. అందుచేత, కొన్నాళ్ళపాటు మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ రాజకీయాలకు ఢిల్లీ కేంద్రం కాగలదు.

ప్రస్తుతం ప్రకాశంగారికి ప్రతిపక్షంగా వున్న వర్గాలవారి ప్రయత్నాలు ఫలించినట్లయితే, ఒక విషయంలో మాత్రం ముఖ్యంగా మార్పురాగలదు. ప్రధానమంత్రిగా ఎవరొచ్చినప్పటికీ ప్రస్తుతం ప్రధానికిగల పోర్టుపోలియోలు వుండక సులభమైన పోర్టుఫోలియోలు వుండగలవు. మంత్రివర్గం అంతమీద ప్రధాని కంట్రోలు కలిగి, అంతిమ నిర్ణయాలనుమాత్రం తన దగ్గర్లో వుంచుకొంటూ ముఖ్యమైన పోర్టుపోలియోలకు వేర్వేరు మంత్రులను నియమించగలరు.

కరాచీ, ఫిబ్రవరి 13—
లండన్‌లో సర్ రాబర్ట్ హచింగ్స్ (భారత ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి)కు బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య సాగినరాయబారాల ఫలితంగా ఇండియాకు టర్కీ గోధుమలు 85,000 టన్నులు సరఫరా చేయబడుతాయి.

టర్కీ వెళ్ళివచ్చిన మేజర్ జనరల్ ఆర్నాల్డ్ (రీజనల్ ఫుడ్ కమిషనర్) ఈ నెలాఖరులోపున టర్కీనుంచి గోధుమలతో మూడు ఓడలు కరాచీ చేరుతాయని సూచించాడు. వచ్చే నెలలో మరి అయిదు ఓడలు టర్కీనుంచి ఇండియాకు గోధుమలు తీసుకురానున్నవి.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

మొత్తం 15 నిమిషాలలో ఆరు బిల్లుల ఆమోదం

మద్రాసు, ఫిబ్రవరి 13—
గతరాత్రి మద్రాసు ప్రధాని శ్రీ టి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశమై అనేక ప్రభుత్వ బిల్లులను ఆమోదించింది. వీనిలో హరిజనదేవాలయప్రవేశం, అధ్యక్షుని జీతం, గుమాస్తాల ఉద్యోగషరతులు మొదలగు వానికి సంబంధించిన బిల్లు కూడా వున్నవి.

గతరాత్రి జరిగినంత స్వల్ప వ్యవధిలో పార్టీ సమావేశం ఇంతకుముందెన్నడూ జరుగనేలేదు. మొత్తం 15 నిమిషాలపాటు పార్టీసభ జరిగింది. ఈ సభకు చాలామంది సభ్యులుకూడా రానేలేదు.

విద్యుచ్ఛక్తిలేని ఫ్యాక్టరీల బిల్లు, తుంగభద్రా ప్రాజెక్టు బిల్లు హరిజనోద్ధరణ బిల్లుకూడా సభలో ఆమోదింపబడింది.

గుమాస్తాలబిల్లు విషయంలో శ్రీ కె. టి. కోసలరామ్‌గారు కొన్ని సవరణలు సూచించగా, ఆబిల్లు సెలెక్టుకమిటీకి పంపబడగలదని, అప్పుడు సవరణలసంగతి ఆలోచించవచ్చునని ప్రకాశం సమాధానమిచ్చారు.

మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌తో సమాన ప్రతిపత్తిని కౌన్సిల్ అధ్యక్షునికిచేకూరుస్తూ, అధ్యక్షుని జీతం బిల్లులో అవకాశాలున్నవి.

ఈ బిల్లు గత అసెంబ్లీ సమావేశంలోనే ప్రతిపాదింపబడవలసిందిగాని, అప్పుడు ఇతర రాష్ట్రాలనుంచి సమాచారాన్ని తెలుసుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇప్పుడు ఆ సమాచారాన్ని ఈ బిల్లులో ఆమోదింపబడింది.

అంతఃకలహాలు సమసిపోవాలి

అంతవరకు స్వరాజ్య స్థాపన సాధ్యపడదని కృపలానీ

దుంకా (బీహార్), ఫిబ్రవరి 11—
కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ప్రజలకు ప్రస్తుతం అత్యవసరంగావున్న ఆహారం, వస్త్రాలు విషయంలో ఇంకొకరి దయాధర్మాలపై ఆధారపడకుండా స్వయంపోషకంగా వుండాలని ఉద్బోధించాడు:
ఇంకా యిలా అన్నారు:
"కేంద్రంలో కాంగ్రెస్-లీగ్ ప్రభుత్వ స్థాపనతో స్వరాజ్యం వచ్చేసినట్లుగా భావించరాదు. బ్రిటిష్‌వారు వైదొలగినప్పటికీ, మనలో మనం కలహిస్తున్నంతకాలం స్వరాజ్యాన్ని స్థాపించలేము"

కటిహార్‌లో స్వాగతం

అరారియా వెళుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు కృపలానీకి కటిహార్ ప్రజలు స్టేషన్‌లో స్వాగతమిచ్చారు.

పంజాబ్‌రాష్ట్ర ముస్లిం లీగ్ అధ్యక్షుడు అరెస్టు

పంజాబ్ ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద

లాహోర్, ఫిబ్రవరి 13—
పంజాబురాష్ట్ర ముస్లిం లీగు ఆక్టింగ్ అధ్యక్షుడు మాలిక్ [illegible] నిన్నఅర్ధరాత్రి పంజాబ్ ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద లాహోరులో అరెస్టు చేశారు.

ఇవ్వాళ ఉదయం పంజాబు ముస్లిం లీగ్ కౌన్సిల్ సభ్యుడు మిస్టర్ రహీంతుల్లానుకూడా అరెస్టుచేశారు.

కటక్, ఫిబ్రవరి 11—
ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణమెహతాబ్, విద్యార్థి కాంగ్రెస్ ప్రారంభోత్సవం జరుపుటకు అవసరకార్యాలవల్ల మద్రాసు రాజాలరట.

యాటం నిర్మాణ రహస్యం

తనకే తెలుసునని ఇక అమెరికా విర్రవీగలేదని, ఫ్రాన్సు, బ్రిటన్, కెనడాలకు కూడా అది ఇప్పుడు తెలుసునని వాలెస్ ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 12—
బ్రిటన్, ఫ్రాన్సు ఒక స్కాండినేవియన్ రాజ్యం పరమాణు శక్తి పరిశోధనాగారాలను నిర్మించుకొంటున్నవనీ, ఒక్క అమెరికాకు మాత్రమే యాటం రహస్యం తెలుసునన్నది కేవలం భ్రాంతి మాత్రమేననీ మాజీ అమెరికన్ వాణిజ్య మంత్రి మిస్టర్ హెన్రీ వాలెస్ "న్యూ రిపబ్లిక్" పత్రికలో వ్రాశాడు.

ఏ స్కాండినేవియన్ రాజ్యం పరమాణుశక్తి పరిశోధనలు సాగిస్తున్నదీ మిస్టర్ వాలెస్ ఉదహరించలేదు.

"అణువు విచ్ఛిత్తి మూలంగా శక్తిని ఆవిర్భవింపజేసే పరిశోధనా గారాన్ని ఫ్రాన్సు నిర్మించుకొంటున్నదని, సంవత్సరాంతంలోపుగా ఒక స్కాండినేవియన్ దేశం కనీసం ఒక పరిశోధనాగారంలో పరమాణుశక్తిని ఉత్పన్నం చేయగలుగుతుందని, బాంబులను చెయ్యగల ఒక యాటం కర్మాగారాన్ని బ్రిటన్ నిర్మించుకొంటున్నదనీ మిస్టర్ వాలెస్ అన్నాడు.

కెనడా ప్రయత్నాలు ఈ సంవత్సరంతో మూడింట 80 పంతులు ఫలించిన వన్నాడు.

"తాము విశ్వాసంగా వుండగలమని విశ్వసించే పక్షంలో యాటం రహస్యాన్ని [illegible] అమెరికా ఇక ఇతరదేశాలతో [illegible] వలసిన పనిలేదు." అని మిస్టర్ వాలెస్ అన్నాడు.

ప్రపంచ రక్షణకై అనుసరించదగు ఒక విధానాన్ని నిర్ణయించడంలో మిత్రరాజ్యాలతో అమెరికా కూడా సహకరించాలని చెబుతూ ఇలా అన్నాడు:

"ఇప్పుడు ఇతర రాజ్యాలకు మనం అవసరం గింది. యాటం రహస్యంకాదు. దీనికి ఈ రహస్యం మనదగ్గర లేనేలేదు కూడా. ఆయుధ విసర్జన ప్రణాళికను అమలు జరపడంలో ఇతర రాజ్యాలనుకూడా సమానంగా భావించుకొని, కొంతవరకు సహకరించగలమని హామీనిచ్చేదే మన కర్తవ్యం. అదే మనం చెయ్య గలిగింది."

"హిందూమతం నిలవడం కులాలుపోతేనే": గాంధీజీ

కపిలతరి (నవఖాలి), ఫిబ్రవరి 12—
"హిందూమతం నశించకుండా నిలవవలెనంటే, అది కులవిభేదాలకు ఏంతమాత్రం తావులేని మతం కావాలి. కులవిభేదాలు లేని హిందూమతమే వర్ధిల్లగలదు" అని నేటి సాయంత్రం ప్రార్థన సభలో గాంధీజీ ఉద్ఘాటించాడు.

అస్సాంలోని మణిపూర్ తెగవారితరపున నిన్న తనతో సంభాషించిన రాయబారవర్గం ప్రసక్తి తెచ్చి, పైవిధంగా గాంధీజీ అన్నారు.

తాను లండనులో చదువుకొనే రోజులలోనే మణిపూర్ తెగవారి ధైర్యసాహసాల సంగతి తనకు తెలుసునని, మణిపూర్ తెగ హిందువులేనని అస్సాంలోని సవర్ణహిందువులు భావిస్తున్నా, వారి ఉద్ధరణకై సవర్ణ హిందువు లేమీ చేయకపోవడం శోచనీయమని ఆ రాయబారవర్గం తనకు నివేదించిందని గాంధీజీ అన్నాడు.

సవర్ణహిందువు లనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యవర్ణాలు మూడుమాత్రమే అయితే వారు భారతదేశంలో అత్యంత స్వల్ప మైనారిటీవర్గం కాగలరని, బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగి, స్వాతంత్ర్యం సిద్ధించినపిదప, ఈ మూడువర్ణాలు అంతరించగలవని, కాగా వర్ణవిభేదాలను హిందువులు విస్మరించనిదే హిందూమతం జీవించలేదని గాంధీజీ అన్నాడు.

పంచదార పరిశ్రమకు సంరక్షణ

బొంబాయి, ఫిబ్రవరి 12—
పంచదార పరిశ్రమ ప్రతినిధులు, ఉత్పత్తిదారులు, వర్తకులు నేడు బొంబాయిలో, సర్ ఆర్ కె షణ్ముఖంచెట్టిగారి అధ్యక్షతను సమావేశమై పంచదారపరిశ్రమకు సంరక్షణ విషయమై ఆలోచించారు.

ఈ పరిశ్రమకు గల సంరక్షణ 1947 మార్చి 31 వ తేదీతో అంత మొందనున్నది. ముందు ముందు ఇటి సంరక్షణ అవశ్యకత విషయమై సభ్యులు నేడు చర్చించారు.

ఈ పరిశ్రమకు విదేశపరిశ్రమల పోటీ అధికంగావున్నది గనుకను, సంరక్షణ తాత్కాలికంగా మాత్రమే అవసరం గనుకను సంరక్షణమూలంగా పంచదార ప్రజలకు చౌకధరకు లభించగలదు గనుకను పంచదారపరిశ్రమకు సంరక్షణ అవసరమని అధ్యక్షుడు సూచించాడు.

శ్రీమతి సరోజినీదేవికి డాక్టర్ బిరుదు

హైదరాబాదు (దక్కన్) ఫిబ్రవరి 12—
శ్రీమతి సరోజినీదేవి నేడు ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చింది ఆమె వెంట కూతురు శ్రీమతి పద్మజ నాయుడుకూడా వచ్చింది. ఫిబ్రవరి 16 వ తేదీన జరుగనున్న ఉస్మానియా విశ్వ విద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీమతి సరోజినీదేవి విశ్వవిద్యాలయం ప్రదానం చేయనున్న 'డాక్టర్' బిరుదును స్వీకరించి, ఒక వారం రోజులపాటు ఇక్కడ వుండి, ఆ పిదప అఖిల ఆసియా మహాసభ ఏర్పాటులు చూడడానికై తిరిగి ఢిల్లీ వెళుతుంది.

కర్నల్ హబిబుర్ రహిమాన్

లాహోర్, ఫిబ్రవరి 12—
గత మహాసంగ్రామ సమయంలో జర్మనీనుంచి బ్రాడ్‌కాస్టు చేస్తుండే కర్నల్ హబిబుర్ రహిమాన్ నేడు లాహోరు వచ్చారు. ఆయన 23 యేండ్ల నాటికి యిప్పుడు ఇండియాకు తిరిగివచ్చారు.

(2 వ కాలం తరువాయి)

[illegible] బ్రిటిష్ ప్రభుత్వం [illegible] తెలుస్తున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని ఇండియా కార్యాలయోద్యోగులు అంటున్నారు. భారతసమస్యా పరిష్కారానికై సామరస్య సాధనకు సర్వవిధాలా కృషి జరుగగలదనికూడా తెలిసింది.

ఒకవేళ ఈ కృషిఅంతా నిష్ఫలమైనపక్షంలో తాత్కాలిక భారత ప్రభుత్వం సమర్థనీయంగా పని సాగించడానికోసమైనా, ప్రభుత్వంనుంచి రాజీనామా ఇవ్వవలసిందని ముస్లిం లీగ్ ప్రతినిధులను బ్రిటిష్ ప్రభుత్వం కోరగలదని బ్రిటిష్ లేబర్ పార్టీ వర్గాలు విశ్వసిస్తున్నవి.

ది నేషనల్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (రిజిస్టర్డ్)
విశాఖపట్టణం
1947 ఫిబ్రవరి 24 వ తేదీనుండి ఏప్రిల్ 4 వ తారీఖువరకు
పారిశ్రామిక — వాణిజ్య శాలలు — క్రీడా వినోదములు — సంగీతము — నాట్యము — నాటకములు — ఇంకను పలువిధములగు వినోదములు.
స్టాలుకు, ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి: ఆర్గనైజర్ ఎస్. హెచ్. ఉప్పల్

అమ్మకానికి

100 పెట్టెలు తెలుపు (ఒకొక్క పెట్టెలో ఒక గ్రోసుకణికలు) రు 55/-
„ „ „ మార్కెట్ క్వాలిటీ రు. 45/-
„ „ „ రంగు సుద్ద కణికలు 1 క్వాలిటీ రు. 100/-
ఎస్ ఓ ఆర్ కుంభకోణం
COLLEGE CHALK WORKS, KUMBAKONAM.

నోటీసు

మా క్లయింటు, గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా, కనపర్తిగ్రామ కాపురస్తుడు వెల్లంకొండ రామయ్య అనే ఆయన తండ్రియగు కోటయ్య, పెద్దవాడై, యిప్పటికి 4 సంవత్సరములుగా చపల చిత్తత కలిగియుంటూ, మంచి చెడ్డలు తెలియకుండా వున్న సమయములో ఆయనను వశము చేసుకొని, మా క్లయింటు విరోధస్తులు కొందరు కొన్ని దస్తావేజులు వ్రాయించుకొన్నట్లుగాను, యేలాటి కారణంలేకుండాను, అక్రమంగా పుట్టించుకొన్నట్లున్నూ, ఇంకా కొన్ని కల్పించుకోబోయే యట్లున్నూ తెలియుచున్నది. పై సందర్భములలో మా క్లయింటుతండ్రి యీ నాలుగు సంవత్సరములుగా వ్రాసిచ్చినట్లు చెప్పబడేవిగాని, యికమీద వ్రాయించుకొనబోవునవిగాని, మా క్లయింటు యొక్క సమ్మతి లేక పుట్టినకారణమున చెల్లవు. మా క్లయింటునుగాని, కుటుంబ స్థితినిగాని బద్దపర్చి నేరవు మా క్లయింటు తండ్రి యెన్నడూ యేలాటి అప్పు చేయవలసిన అవసరంగాని, దస్తావేజులు వ్రాయుటగాని, ఆస్తి పరాధీనపరచుటకుగాని అవసరము కలిగినదిగాని లేదు. కావట్టి, యిందుమూలకముగా యెల్లరకూ తెలుపడమైనది.

ఒంగోలు, 15-1-47 } యడవల్లి శ్రీధరరావు, బి.ఏ.బి.ఎల్., అడ్వొకేటు.

టెండర్ నోటీసు

R. O. No. 1395—C 2. 47.

ఆదోని మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటిలో 1947-48 లో రోడ్లు మరమ్మతుచేయుటకు ది 28-2-47 తేది సాయంత్రం 4 గంట వరకు. సీలువేసిన టెండర్లు కమిషనర్ వల్లగాని, వారు లేనిచో ఆఫీసు మానేజర్ వల్లగాని తీసికొనబడును. టెండర్లు యీ ఆఫీసులో నప్లయి చేయు అచ్చుఫారములో యుండవలెను. టెండర్ ఫారము ఒకటికి 0-4-0 చెల్లించి, ఫారములను ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును. షరతుల వివరములు, కట్టవలసిన ధరావతు సొమ్ము వగైరాలు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. ఎస్టిమేటుల అంతనా మొత్తము సుమారు రూ. 18,320/—

ఆదోని, మునిసిపల్ ఆఫీసు, 1-2-47. } (సం) కె. మోహన్ రావు, కమిషనర్.

మద్రాసు కార్పొరేషన్ కావలెను

కుంభకోణం కార్పొరేషన్ హైస్కూలులో పోస్టుగ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి దరఖాస్తులు పంపవచ్చును. ఈఉద్యోగానికి వేతనం రు. 85-5-55 ప్లస్ డియర్‌నెస్ అలవెన్సు. దరఖాస్తుదారులు సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికేటు పరీక్ష కంప్లీట్ చేసివుండాలి. అంతేకాక, వారు పైజాపేట, టీచర్స్‌కాలేజీలలోను మాన్యువల్ ట్రెయినింగ్ సర్టిఫికేటును పొందివుండాలి.

దరఖాస్తులు ఈ క్రింద సంతకంచేసినవారికి 28-2-1947 నగాని, అంతకుముందుగాని చేరునట్లు పంపాలి.

రిప్పన్ బిల్డింగ్స్, 11-2-1947. } జె. పి. ఎల్. షినోయ్, కమీషనర్.

వరప్రసాదము

జగత్ప్రసిద్ధిచెందిన మాయొక్క

స్వాంత సిందూరము

అనన్యులగు మానవకోటికి విజయగా వరప్రసాదము. గుండె దుడుకు, ఆయాసము, శుక్లనష్టము, క్షయ, మేహములు, కీళ్లనొప్పులు, మూత్రకుచ్ఛములు ఇంకా అనుపాన భేదములతో సర్వవ్యాధుల నివారించును. రాలినవేళములు సహా జయించును. పనిచేయనిచో డబ్బు వాపసుచేయబడును. ఏజంట్లు కావలయును. తులము బాటిల్ రు. 5 రు. వా. మానాజిస్తుల సత్యనారాయణ, శ్రీరామ వైద్యశాల. ఏడవనోలు, పశ్చిమ గోదావరిజిల్లా.

ఉత్తర సర్కారుజిల్లాల రిటైల్ ఎరువుల వ్యాపారస్తులకు విజ్ఞప్తి

పై ఆసోసియేషన్‌వారిచే ది 29-1-47 తేదీ తీర్మానంప్రకారం మద్రాసు వ్యవసాయశాఖ మంత్రిగారిని, వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరుగారిని, ఆహారశాఖ మంత్రిగార్లవద్దకు డిప్యుటేషన్‌వెళ్ళిన మెంబర్లు పై అధికార్లను సందర్శించి తిరిగివచ్చిరి. ముందు కార్యక్రమం నిర్ణయించుటకు రిటైల్ ఎరువుల వ్యాపారస్తులందరు బెజవాడ శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సత్రములో ది 16-2-47 తేదీన సాయంత్రము 4 గంటలకు తీర్మానములు, చర్చ జరుపగలందులకు హాజరు కాగలందులకు కోరడమైనది. ఇట్లు,

కార్యదర్శులు 1. పులివాటి సుబ్బారావు, 2 తంగిరాల కామేశ్వరశర్మ, 3 గజవల్లి కోటయ్య, 4. దన్నా లక్ష్మీనారాయణ, 5. కోలా పున్నయ్య

సర్ ఔరెన్స్ షాన్

బొంబాయి, ఫిబ్రవరి 12—

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనరుగా ఉన్న సర్ ఔరెన్స్ షాన్ నిన్నమధ్యాహ్నం విమానంలో యిక్కడికి వచ్చారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 14, శుక్రవారం

ప్రజా ప్రభుత్వం-3

ఆహార సమస్య తర్వాత ముఖ్యమైనట్టిది వస్త్ర సమస్య.

ఈ సమస్య విషయమై కూడా ప్రజాప్రభుత్వంపై ప్రజాబాహుళ్యం కొండంత ఆశ పెట్టుకోగా దాని ఆశ అడియాసగానే పరిణమించింది.

బియ్యానికి రంగూన్‌పై వలె, మిల్లుగుడ్డకు బొంబాయి, అహమ్మదాబాద్, షోలాపూర్ మొదలైన వాటిమీద ఆధారపడవలసిన దుస్థితిలో చెన్నరాష్ట్రం పడిపోవడానికి బాధ్యత ప్రస్తుత ప్రజాప్రభుత్వానిది కాదనడం నిజమే.

వస్త్ర కాటకంతో నేడు ప్రతి రాష్ట్రం ఇంతో అంతో బాధపడుతున్న మాట కూడా నిజమే.

కాని, యావద్భారత ప్రాతిపదికపై వస్త్ర సమస్య పరిష్కారానికి యత్నం జరుగుతున్నప్పటికీ తక్కిన రాష్ట్రాలలో సాలీనా నగటున తలకివ్వబడుతున్న కోటాను మన ప్రజాప్రభుత్వం మన రాష్ట్రవాసులకు సాధించలేకపోయింది. ఇంతే కాదు. ఆ తక్కువ కోటానైనా ఎప్పటి కప్పుడు రప్పించలేకపోయింది. రప్పించినదానినైనా దొంగ మార్కెట్‌లోకి పోకుండా కాపాడలేకపోయింది. పై పెచ్చు, కొందరు ప్రభుత్వోద్యోగులకు—ఒక రిద్దరకు మంత్రులకు నయితం—ప్రజలకిస్తున్న కోటాను మించి మిల్లు గుడ్డ కొనుక్కోడానికి స్పెషల్ పర్మిట్లు జారీచేయబడినవనే ఆరోపణ నయితం జరగక పోలేదు!

పేదసాదలతో కూడిన ప్రజా సామాన్యానికి కావలసింది చౌకగుడ్డ. చౌకగా దొరికేది మిల్లుగుడ్డమాత్రమే. ఈ మిల్లుగుడ్డను సాలీనా నగటున తలకు పెద్దవారికైతే అయిదు గజాలకు మించి, పిల్లలకైతే రెండు గజాలకు మించి మన ప్రభుత్వం వాగ్దానం చేయలేక పోయింది. ఇక్కడ "వాగ్దానం" అని (ఈ కొద్దిపాటి కోటాకూడా సవ్యంగా అందరికీ అందడం అనుమానస్పదమే గనక) కావాలనే అంటున్నాము.

మిల్లు గుడ్డ కోటా మనకు ఎంత తక్కువైనా, మన చేనేత మగ్గాలకు నూలు పుష్కలంగా దొరికితే, చేనేత పనివారికి ఇప్పటివలె నెలకు ఏ వారం, పదిరోజులకే కాకుండా నెల పొడుగునా పని చూపిస్తే, చేనేత గుడ్డ పేదసాదలకు నయితం అందుబాటులోకి రావచ్చు. కాని, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న నూలు అన్యరాష్ట్రాలకు ఎగుమతి కావడంవల్లనేమి, మనకు మిగిలిన దానిలో కొంతభాగం దొంగ మార్కెట్టుకు చేరుతున్నందువల్లనేమి, తదితర కారణాలవల్లనేమి, ఇప్పుడు చేనేత గుడ్డ ధర మండిపోతున్నది. కలవారు నయితం దాన్ని కొనుక్కోవాలంటే కొంత సంకోచించవలసి వస్తున్నది.

అటు మిల్లు గుడ్డను తగినంత తెప్పించలేక పోయినప్పుడు, ఇటు చేనేతగుడ్డను తగినంత చౌకగా అమ్మించలేక పోయినప్పుడు ప్రజలలో అసంతృప్తి ప్రబలడం సహజమే గదా?

మిల్లుగుడ్డ ఎక్కువగా రప్పించ దానికేమి, మిల్లు నూలు ఇతర రాష్ట్రాలు ఎగుమతికాకుండా ఆపడానికేమి, మన రాష్ట్రీయ ప్రభుత్వానికి అధికారం లేదనడం వాస్తవమే. కాని, ప్రజాసామాన్యం "ఏవి రాష్ట్రీయ ప్రభుత్వాధికారాలు? ఏవి కేంద్రప్రభుత్వాధికారాలు" అని రాజ్యాంగ సూక్ష్మాల మీమాంస చేయరు. "మీరు పరిపాలనకు రావడంతో మాదిన్నాటు గనుస్నాయనుకున్నాము ఆ కష్టాలు తీరడానికి మారుగా, మోపు అవుతున్నాయి." అని అసంతృప్తిని మాత్రమే చెందుతుంది.

మన రాష్ట్రీయ ప్రభుత్వం వస్త్ర సమస్యను ప్రజా బాహుళ్యానికి సంతృప్తికరంగా పరిష్కరించలేక పోగా, భావి విషయమై ఆందోళన కూడా కలగజేసింది.

మనకు ప్రత్తి సమృద్ధిగా పండుతున్నది. తుంగభద్ర, రామపాద సాగరం మొదలైన ప్రాజెక్టులు పూర్తి అయినంతనే మనకు విద్యుచ్ఛక్తి కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఆ ప్రత్తికి, ఈ విద్యుచ్ఛక్తికి జత కూర్చితే, సి. పి., యు. పి., బెంగాల్, బొంబాయి రాష్ట్రాలకు వస్త్ర యంత్రాగారాల విషయంలో ఏ విధంగాను తీసిపోని స్థితికి మనం రాగలము. అయినా, మన రాష్ట్రీయ ప్రభుత్వం కాలానికే ఎదురీద గోరి, మనకు మరకదుళ్ల అవసరం లేదన్నది. దీనితో వస్త్ర సమస్య విషయంలో అసంతృప్తి మరింత పెచ్చు పెరిగిపోయింది.

ఈ అసంతృప్తిని తొలగించడం మన ప్రజాప్రభుత్వం—అది నేటి వలె రేపుకూడా ప్రకాశంగారి ప్రభుత్వమే కావచ్చు; లేదా మరొక ప్రభుత్వం కావచ్చు—అది ఏదైనా, ఈ అసంతృప్తిని తొలగించడమే దాని ప్రధాన కర్తవ్యం.

బీహార్ మంత్రులపై విశ్వాసరాహిత్య తీర్మానం

లీగ్‌పార్టీ నాయకునిపై ప్రతిపాదన

పాట్నా, ఫిబ్రవరి 12—

బీహార్ అసెంబ్లీలో నేడు మంత్రివర్గంపైవిశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు ఎస్. ఎమ్. ఇస్మాయిల్ ప్రతిపాదించారు. ప్రతిపాదకునితో సహా అయిదుగురు ముస్లిం లీగ్ సభ్యులు ఈ ప్రతిపాదనను సమర్థిస్తూ ఉపన్యసించారు.

శ్రీ పులిన్ ప్రసాద్‌వర్మ (కాంగ్రెస్) ఈప్రతిపాదనను ప్రతిఘటించారు.

బీహార్ కల్లోలాన్ని గురించి విచారణకు నిష్పక్షపాతయుక్తమైన విచారణసంఘాన్ని నియమించాలని లీగ్ సభ్యులు కోరారు.

చర్చ పూర్తికాకపూర్వమే అసెంబ్లీ సభ వాయిదాపడింది. రేపు ఈ విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై తిరిగి చర్చ జరుగుతుంది. రేపు శ్రీకృష్ణ సిన్హాగారు (సభానాయకుడు) చర్చ ప్రారంభిస్తారు.

హైదరాబాదుకు ఆంధ్ర మహాసభ రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 13—

ఆంధ్రమహాసభ కార్యవర్గ అధ్యక్షులు శ్రీ జి. హరిసర్వోత్తమరావుగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. పున్నయ్యశాస్త్రిగారు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ ప్రతినిధి ఒకరు నల్లగొండజిల్లా పరిస్థితులను పరిశీలించడానికి హైదరాబాదు 20 వ తేదీని పోతున్నారు. అక్కడ వారు సర్ మీర్జా ఇస్మాయిల్‌తో ఇంటర్వ్యూచేయ సంకల్పించారు.

న్యూస్‌ప్రింట్ కంట్రోల్

ఇంటిటిలో రద్దుకాదట

బొంబాయి, ఫిబ్రవరి 12—

కాగితం, న్యూస్‌ప్రింట్‌పై గల కంట్రోల్ ఇంటిటిలో రద్దు అగు అవకాశం కనిపించదని అధికారరీత్యా తెలుస్తున్నది విదేశాలనుంచి ధారాళంగా కాగితం తెప్పించుకోడానికి ఇప్పటికి ఓపలు లభ్యం కావడంలేదని ఒక అధికారి సమాచారికి తెలిపినాడు.

ఇండియాలో అనేక కారణాలవలన కాగితం ఉత్పత్తి వృద్ధికాలేదని ఆ ఉద్యోగి తెలిపినాడు. సరఫరాపరిస్థితి ఇంకా చక్కబడలేదు కాబట్టి, కాగితం ఉపయోగించు వారికి ఇచ్చిన కోటాలను తగ్గించవలసివస్తుందని ఆయన సూచించాడు. న్యూస్‌ప్రింట్ సరఫరా పరిస్థితి ఇంత చక్కబడనిపోతే మామూలు కాగితాన్నే పత్రికల ప్రచురణకు వినియోగించవలసివస్తుందనీ ఇలా జరిగినప్పుడు ప్రజాసేవం నాడునస్తే కాగితం పరిమాణం మరికొంత తగ్గిపోగలదని ఆ ఉద్యోగి అన్నాడు.

"దేశవిభజన స్వాతంత్ర్య విభజన కాగలదా?"

"అయితే, పాకిస్థాన్ సమర్థనీయం కాదు" అని గాంధీజీ ప్రకటన

విజయనగర్‌లో ప్రార్థన సభలో ఆసభకు వచ్చిన ముస్లిములువేసిన కొన్ని ప్రశ్నలకు గాంధీజీ సమాధాన మిచ్చారు.

ప్రశ్న:—"పాకిస్థాన్ అనగా ముస్లిం మెజారిటీ రాష్ట్రాలలో ముస్లిములకు హిందూ మెజారిటీ రాష్ట్రాలలో హిందువులకు సంపూర్ణస్వాతంత్ర్య సిద్ధికదా, మరి కాంగ్రెసు దీని నెందుకు ప్రతిఘటిస్తున్నది?"

గాంధీజీ:—దీనికి సమాధానం అతిస్వల్పం. పాకిస్థాన్ స్థాపన అనగా ముస్లింమెజారిటీ రాష్ట్రాలలో ముస్లిములకు, హిందూమెజారిటీ రాష్ట్రాలలో హిందువులకు స్వాతంత్ర్య సిద్ధియే అయినట్టయితే, దాన్ని పూర్తిగా నిరాకరించవలసిందే, అదృష్టవశాత్తు ఇంతవరకు ముస్లిం నాయకుడెవరు, ప్రత్యేకంగా ఖాయిదేఆజమ్ ఇట్టి నిర్వచన చేయలేదు. ఇదే దాని భావమైతే, బీహార్‌లో హిందువులు స్వతంత్రులైతే, ముస్లిములు పరతంత్రులు కావలసిందేనా? లేక బెంగాలులో హిందువులు పరతంత్రులు కావలసిందేనా? ఇలా ఎన్నడూ జరుగబోదని నేను ఆశిస్తున్నాను.

ప్రశ్న:— ప్రతి ప్రాంతంలోను కల్లోలాలకు కాంగ్రెసు, ముస్లిం లీగ్ విభేదాలే కారణంగా ఉన్నప్పటికి, ఇక్కడ (నవఖాలీలో) హిందూ-ముస్లిం సమైక్యత సాధనపై ఆశగలదా? ఒకవేళ సమైక్యత సాధించబడినా, అది ఎంతకాలం నిలుస్తుంది?

గాంధీజీ:—కాంగ్రెసు, ముస్లిం లీగ్ విభేదాలు ఒక ప్రక్కన పెరుగుతుంటే, హిందూ ముస్లిం సమైక్యత సుస్థిరంగా వుండకపోవచ్చు. పార్టీ రాజకీయాలను అలక్ష్యంచేస్తే, ఇది సంభవమే. నవఖాలీలో హిందువులు, ముస్లిములు సోదరులవలె వ్యవహరించవచ్చు. నవఖాలీవానులేనమస్త భారతదేశానికి, తుదకు కాంగ్రెసు, ముస్లిం లీగ్‌లకుకూడా మార్గదర్శకులు కావచ్చు. ఏమైనప్పటికీ ఇందుకోసమే నేనిక్కడికి వచ్చాను. అహింసా పరీక్షలో నేను ఉత్తీర్ణుడను కాదలిచాను. అహింస నిర్మలమైనదైతే నేను ఆశిస్తున్న మత సమైక్యత స్థాపింపబడగలదు. ఒకవేళ ఇది విఫలమైన పక్షంలో, ఆ ఫలితం నాదే. అహింసకు అపజయమంటూ లేదు కనుక నేనవఖాలీలోనా ఆశయాన్ని నెరవేర్చుకొనడమో, లేక నా జీవితాన్ని చాలించడమో జరిగితీరగలదని నేను అన్నానుకూడా.

ప్రశ్న:— ముస్లిములు హామీ నిచ్చినప్పటికి తమ ఇండ్లకు తిరిగిరాకుండా నవఖాలీలో హిందువులు మతద్వేషాలు తగ్గిపోకుండా చేస్తున్నారని మీ రనుకుంటున్నారా?

గాంధీజీ:— కావాలని ఎవరైనా హిందువులు తమ ఇళ్ళకు తిరిగిరాకుండా వున్నారని నే ననుకోను. ఏదొ ఒక లాభంలేకపోతే, ఎవ్వరూ తమ ఇంటినివదిలిపోరు. అయితే, ఎవరైనా లాభాలసంగతి ఆశపెట్టుతున్నట్టు నేను వినలేదు. కేవలం భయంవల్లనే వారు తిరిగి రాలేదని నేను విన్నాను. పైగా తిరిగి ఇండ్లకు వస్తున్నవారి సంఖ్య నానాటికీ వృద్ధి అవుతున్నదని రాష్ట్రీయ ప్రభుత్వోద్యోగులు నాకు చెప్పారు కూడా.

గాంధీజీ శాంతియాత్రసందర్భంలో తనకు తానే వైద్యునిగా వ్యవహరించుకోవడమేగాక, ఇతరులకు కూడా వైద్యం చేస్తున్నాడు.

గాంధీజీ ఇప్పటికి బెంగాలీ ధారాళంగా చదవగలుగుతున్నాడు. గురుదేవుడు రవీంద్రకవి రచనలను మహాత్ముడు చదువుతున్నాడు.

పంజాబులో అంబేడ్కర్ పార్టీవారి ఆర్డినెన్సు ధిక్కారం

లాహోర్, ఫిబ్రవరి 11—

లాహోర్‌లో ముస్లింలీగ్‌వారు జరుపుతున్న ఆందోళన నేడొక కొత్తవిధంగా పరిణమించింది. 46 గురు ముస్లింలీగర్లతోపాటు అయిదుగురు షెడ్యూల్డుకాలి కుల (అంబేడ్కరైట్స్) కూడా ఒక ఊరేగింపును బయలుదేరదీసి పంజాబ్ ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సును ధిక్కరించారు.

ఈ ఊరేగింపు మామూలు ప్రకారం సాయంత్రం నాలుగు గంటలకు మోచీగేటు దగ్గర నుంచి బయలుదేరింది. ఊరేగింపు మాల్ దగ్గరకు వచ్చేసరికి ఒక పెద్ద పోలీసుబట్టువచ్చి వీరిని ఆపుచేశారు. 61 మంది అరెస్టు చేయబడ్డారు.

ప్రజా శాంతిరక్షణ ఆర్డినెన్సును ధిక్కరిస్తూ సుమారు 200 మంది ముస్లింస్త్రీలు కలిసి బయలుదేరి ప్రభుత్వ భవనంవైపు ఊరేగుతూ వెళ్లారు లారెన్సు తోటలను ప్రవేశించేచోట పోలీసులు రోడ్డు మూసివేసి ఊరేగింపును తోటలలోకి మళ్ళించారు. పిమ్మట ఈ ఊరేగింపు జైలు రోడ్డు వైపు వెళ్ళి అక్కడ చెదిరిపోయింది. ఈ సందర్భంలో ఎవరూ అరెస్టుచేయబడలేదు.

అంబాలా జైలుకు లీగ్ నాయకుల మార్పు

సర్దార్ షౌకత్ హయత్‌ఖాన్, మియాన్ ముంతాజ్ దౌల్తానా మొదలైన పంజాబ్ ముస్లిం లీగ్ నాయకులను నిన్న గుజరాత్ జైలునుంచి అంబాలా జైలుకు మార్చారని నేడు పంజాబ్ ముస్లింలీగ్ ప్రధాన కార్యాలయంనుంచి వెలువడిన ప్రకటనద్వారా తెలుస్తున్నది

హిందీలో విద్వాన్ తరగతులు

తిరుపతి కళాశాలలో ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 10—

తిరుపతి శ్రీ వెంకటేశ్వర కళాశాలలో తెలుగు, తమిళం, సంస్కృతభాషలతోపాటు హిందీలో కూడా విద్వాన్ పరీక్షకు రాబోయే జూలైనుంచి శిక్షణ నివ్వబడుతుంది.

ఆహార సంఘాలు

మద్రాసు అసెంబ్లీలో ప్రశ్న పరంపర

మద్రాసు, ఫిబ్రవరి 13—

నేడు ఉదయం మద్రాసు అసెంబ్లీ స్పీకర్ జె శివషణ్ముఖంగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు రాష్ట్రంలో ఆహారసంఘాల నిర్మాణం గురించి మంత్రి రాఘవమీనన్‌గారిమీద ప్రశ్నల వర్షం కురిపించారు ఆయన వాటి కన్నింటికి సమాధానంచెబుతూ యిలా అన్నారు:

"ఆహార సంఘాలు బాగా పనిచేస్తున్నవని ప్రభుత్వం తృప్తిచెందింది వాటిని పూర్తిగా రద్దుచేసి పునర్నిర్మాణం గావించవలెనంటే అది చేయజాలరు. ఎవరో ఎక్కడో ఒకచోట పనికిమాలినవారు తప్పుచేసినంత మాత్రాన వాటిని రద్దుచేయనక్కరలేదు. అయితే వాటిని ఒకసంవత్సరం కాగానే యితరులకు ప్రాతినిధ్యం అందు కలిగేటట్లు రద్దు చేయదగునా అనేయంశం ఆలోచిస్తారు. ఆ సంఘాలలో మతాలనుబట్టి ప్రాతినిధ్యం కలుగజేయకుండా చేయవలెనని ప్రభుత్వోద్దేశం"

పి. వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నకు రాఘవమీనన్‌గారు సమాధానం చెబుతూ ఆహార సంఘాలలో కమ్యూనిస్టులను బహిష్కరించవలసిందిగా ఉత్తరువులు పంపలేదని చెప్పారు.

రజాఖాన్‌గారి ప్రశ్నకు సమాధానంగా జిల్లా ఆహార సంఘాలకు సభ్యులను నామినేట్ చేయవలసిందిగా కలెక్టర్లను కోరినట్లు రాఘవమీనన్‌గారు చెప్పారు. ఫలానావారిని నామినేట్ చేయమనలేదు.

ఆహార సంఘాలు సలహాసియయడమేకాక అజమాయిషీ పనికూడా చేస్తవని మజీద్‌గారి ప్రశ్నకు సమాధాన మీయబడింది.

చల్లపల్లి జమీలలో భూమి అమ్మకం

పి వెంకటేశ్వర్లుగా రడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి మిస్టర్ కరంత్ సమాధానం చెబుతూ చల్లపల్లి జమీందారు సాముదాయిక భూములను అమ్మినట్లు ఫిర్యాదులు వచ్చినవని చెప్పారు.

కృష్ణాజిల్లా కలెక్టరుపంపిన నివేదికనుబట్టి పాలంకిపాడు, కొడాలి. చిన కళ్లేపల్లి గ్రామాలలో పొరంబోకు భూములను అమ్మినట్లు తెలుస్తుంది, కోసూరు, యద్దనపూడి గ్రామాలలో కూడా భూముల అమ్మకం జరిగింది. యద్దనపూడిలో అమ్మబడిన భూములలో మూడువాటాలు పాటిని ప్రథమంలో ఎందుకుగాను ఉద్దేశించారో అందుకు అవసరం లేకపోయింది. ఈగ్రామాలలో అశాంతి ఉన్నట్లు ప్రభుత్వమునకు తెలియదు.

మద్రాసు ఎస్టేట్సులాండు యాక్టు సెక్షన్ 24 ప్రకారం జమీలలో సాముదాయిక భూములనాక్రమించిన వారిని తొలగించవలసిందిగా కలెక్టర్లను కోరారు

జమీందార్లు భూములను త్రీక్రమించుకోడానికి పోలీసువారు తోడ్పడుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా అని అడగగా రెవిన్యూ మంత్రి లేదన్నారు.

దేవరకోట కమ్యూనిస్టుల అరెస్టు

బందరు, ఫిబ్రవరి 12—

కమ్యూనిస్టు ప్రముఖ ప్రచారకులగు కోగంటి రామకృష్ణయ్య, కనపాటి రత్నం, మంటా కుటుంగరావు, మాలెంపాటి ప్రభాకరరావు, మాలెంపాటి మంగయ్య, మంటా సత్యనారాయణగారలను దేవరకోట ఎస్టేటు భూమిలిగాదాల సందర్భంలో అరెస్టుచేసి రిమాండులో వుంచారు.

వెల్లూరు జెయిలులో కమ్యూనిస్టులు

కిందటి శనివారం అరెస్టుచేయబడిన కమ్యూనిస్టు ప్రచారకులు వెంకటేశ్వరరావు, చంద్రప్రసాదరావు, వెంకట్రామయ్య, సీతారామయ్య, కాల భాస్కరరావుగారలను వెల్లూరు జెయిలులో డిటెన్షనుకు తీసుకొని పోయినారు.

మద్రాసు కార్పొరేషన్ కమిషనర్

తాత్కాలికంగా

శ్రీ సి. నరసింహంగారి నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 13—

మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ మిస్టర్ జె పి. యల్. షెనాయ్ సెలవు పెట్టారు వారి స్థానే మరియొకరిని నియమించేవరకు, డెప్యూటీకమిషనరుగా వున్న శ్రీ సి నరసింహంగారిని మద్రాసు కార్పొరేషను కమిషనరుగా ప్రభుత్వంవారు నియమించారు

షెనాయిగారి కొత్త ఉద్యోగం

మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌గాఉండి సెలవుపెట్టిన మిస్టర్ షెనాయి టాటా కంపెనీలో ఉద్యోగంలో చేరవచ్చునని గ్లోబ్ యేజన్సీ ప్రకటిస్తున్నది.

విశాఖపట్నం ఆసుపత్రికి హౌస్‌సర్జను

మద్రాసు, ఫిబ్రవరి 13—

మద్రాసులో కొన్ని ఆసుపత్రులలోను, విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలోను మరికొందరు హౌస్‌సర్జన్లను, ఫిజిషన్లను మద్రాసు ప్రభుత్వంవారు నియమించినట్లు తెలుస్తుంది ఈ ఉద్యోగాలకు యిద్దరిలో ఎనిమిదేసినవారిని ప్రథమంగా నియమిస్తారట

శ్రీ బి. ఎస్. మూర్తిగారు

మద్రాసు ఫిబ్రవరి 13—

శ్రీ బి ఎస్ మూర్తిగారు (పార్లమెంటరీ కార్యదర్శి), రేపు కలకత్తా మెయిలులో మద్రాసునుంచి బయలుదేరి ఫిబ్రవరి 16 వ తేదీని కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట చేరుకుంటారు అక్కడినుంచి ఆయన తెనాలి తాలూకాలోని పరిసేపుకు, ఎడ్లపల్లికి, మందాసుకు వెళ్ళి మద్రాసుకు ఫిబ్రవరి 17 వ తేదీకి మరలివస్తారు.

బహుపత్నీత్వ నిషేధం బిల్లు

అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఎ. కాళేశ్వరరావుగారికి అనుమతి

మద్రాసు, ఫిబ్రవరి 12—

నేటి మధ్యాహ్నం మద్రాసు అసెంబ్లీ సమావేశంలో అనధికారకార్యక్రమ సమయంలో బహుపత్నీత్వనిషేధ, వివాహవిచ్ఛేదాల బిల్లును ప్రవేశపెట్టడానికి శ్రీ ఎ. కాళేశ్వ రావుగారికి అనుమతి యివ్వబడింది.

అంతకుపూర్వం న్యాయశాఖమంత్రి శ్రీ కె. భాష్యంగారు, ఈ బిల్లును ప్రస్తుతస్థితిలో ప్రతిఘటించడానికి ప్రభుత్వం ఉద్దేశించడంలేదని, కాని మునుముందు ప్రజాభిప్రాయం తెలుసుకొనే నిమిత్తం దీనిని ప్రకటించమని కోరబడవచ్చునని తెలియజేశారు.

బిల్లును ప్రవేశపెట్టడానికి అసెంబ్లీ అనుమతి యిచ్చిన పిమ్మట, దీనిని గురించి ఇంకా సమాలోచన జరపడానికి ముందు ఈ బిల్లు గెజెట్‌లో ప్రకటించబడుతుందని అసెంబ్లీ స్పీకర్ శ్రీ జె శివషణ్ముగంపిళ్ళెగారు ప్రకటించారు.

తన బిల్లును గురించి శ్రీ కాళేశ్వరరావుగారు ఇలా ప్రసంగించారు.

"ఈ బిల్లును ప్రతిపాదించడంవల్ల నాకు మతాభిమానం లేదని భావించకూడదు. నేను స్వచ్ఛమైన హిందూమతాభిమానిని. (హర్షధ్వనులు) బహుపత్నీత్వాచారం మనదేశస్త్రీలం కనేక కష్టనష్టాలకు కారణ మవుతున్నది. వివాహ విధుల విషయంలోనేమి, ఆస్తి హక్కుల విషయంలో నేమి స్త్రీలకు జరుగుతున్న అన్యాయం తొలగించబడాలి. హిందూమతానికి ఏకపత్నీవ్రతం ఆదర్శం, ప్రజలిప్పుడా ఆదర్శాన్ని పూర్తిగా విస్మరించారు. కనుక దీని నొక శాసనంద్వారా పునరుజ్జీవింపజెయ్యడం మనవిధి.

"స్త్రీలకు పురుషులతోపాటు సమాన ప్రతిపత్తికలిగించే వుద్దేశంతో విడాకుల సౌకర్యంకూడా వుండాలని ప్రతిపాదించాను. విపరీత పరిస్థితులకులోనై ఇంక గత్యంతరంలేని భారతీయ స్త్రీ కొద్ది మందో తప్ప ఇతరు లీ విడాకుల సౌకర్యాన్ని అక్రమంగా వినియోగించుకోరని నా విశ్వాసం. ఈ ఉద్దేశం తోనే, దంపతులలో ఎవరికైనా కుష్ఠువంటి భయంకర దీర్ఘవ్యాధి పీడితులు కావడం, శుద్ధ అవినీతి ప్రవర్తనకు లోనవడం మొదలైన కొద్దిపాటి విపరీత పరిస్థితులలో మాత్రమే విడాకులు చెల్లుతాయని ప్రతిపాదించబడింది. అత్యవసరమైన యీ ఉత్తమమైన సంస్కరణను ప్రవేశపెట్టడానికి సభవారు సంకోచించకుండా అనుమతిస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ ఎ. కాళేశ్వరరావుగారి తీర్మానాన్ని ఐదుపరిచారు. వోటుకుపెట్టగా తీర్మానం నెగ్గింది.

దేవదాసీ పద్ధతిని రద్దుచెయ్యడానికొక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టదల్చుకున్న కారణంచేత శ్రీమతి వి. సీతామహాలక్ష్మమ్మగారు, తాము ప్రవేశపెట్టదల్చుకున్నానని నోటీసు యిచ్చిన "భోగంమేళాల నిషేధపు బిల్లు"ను ఉపసంహరించుకోడాని కంగీకరించారు ప్రభుత్వంవారి బిల్లుకు అవసరమైన సవరణలు ప్రతిపాదిస్తానని ఆమె తెలియజేశారు.

ఉర్దూద్వారా ముస్లిములకు విద్యాబోధన

పిమ్మట బేగం అమీరుద్దీన్, క్రితం రోజున అనధికార తీర్మానాలపై చర్చ జరిగినప్పుడు తన తీర్మానాన్ని గురించి మొదలుపెట్టిన వుపన్యాసాన్ని అందుకొని పూర్తిచేసింది. స్కూళ్ళను, కాలేజీలలోను ముస్లిం విద్యార్థులకు విద్య ఉర్దూభాషలో బోధించబడాలని ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ ఈమె ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఏప్రాంతంలో విద్య నభ్యసించే విద్యార్థులకు ఆ ప్రాంతభాషలోనే విద్యాబోధన జరగాలన్న ప్రభుత్వవిధానం ముస్లిం విద్యాభివృద్ధికి భంగకరమని, ఇతరవిద్యార్థులతో సరిసమానంగా వుండాలంటే ముస్లిం విద్యార్థులకు పాఠాలు ఉర్దూభాషలోనే బోధించబడాలని ఆమె తెలియజేసింది.

మిస్టర్ మహబూబ్ అలీబేగ్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ముస్లిములకు సంబంధించినంతవరకు ప్రస్తుత విద్యా విధానం ముస్లిం బాలబాలికలు తమ సంస్కృతి సంప్రదాయాలను మరచిపోవడానికి మాత్రమే వుపకరిస్తున్నదని, కొరాన్‌నుగురించి నేర్చుకోవలసిన ముస్లిం విద్యార్థులు హిందూ దేవుళ్ళను, పురాణాలనుగురించి నేర్చుకోవలసి వస్తున్నదని చెప్పి, ముస్లిముల విద్యనుగురించి శ్రద్ధవహించేవారి సమావేశ మొకటి ఏర్పాటుచెయ్యడానికి విద్యాశాఖామంత్రి నిశ్చయించినందుకు తన సంతోషం వెల్లడించారు.

శ్రీ కాళేశ్వరరావుగారి తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ 'త్వరలోనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడబోతున్నది. మన రాష్ట్రీయపాలనా వ్యవహారాలన్నీ తెలుగుభాషలోనే జరుగవలసివున్నది ఆంధ్రప్రాంతాలలో విద్య తెలుగులోనే బోధించబడాలి ముస్లిం బాలురకు తెలుగుభాష రాకపోతే వారు రేపటిదిన జీవితం ఎలా గడపగలుగుతారు? ఇదికాక, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని కోరే ప్రముఖులలో మిస్టర్ మహబూబ్ అలీబేగ్ ఒకరు ఆంధ్రదేశంలో ఒక్క తెలుగు తప్ప ఇతర భాషలలో విద్యాబోధనం జరిగినట్లయితే ప్రజలలో ఐకమత్యానికి అవకాశం కలుగుతుంది" అని తెలియజేశారు.

తరవాత మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ మాట్లాడారు. కాని ఆయన వుపన్యాసం పూర్తికాలేదు అంతట స్పీకర్ ఈ తీర్మానంపై అనధికార తీర్మానాలకొరకు ప్రత్యేకించబడిన మరొక రోజున చర్చ జరుగుతుందని ప్రకటించి అసెంబ్లీ సమావేశం రేపు (గురువారం) ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు.

వివాహం

కొత్తరం, ఫిబ్రవరి 12—

శ్రీ కొనూరి దామోదరయ్యగారి తృతీయ పుత్రుడు శ్రీ శ్రీనారాయణమూర్తిగారికి శ్రీమతి (ఇ)బొక్కలకు ఫిబ్రవరి 9 వ తేదీని బెజవాడలో శ్రీ యెన్నేని లక్ష్మీనారాయణ చౌదరిగారి నివాసం "రామానంద భవన్"లో కడు వైభవంగా వివాహం జరిగింది వధువు శ్రీ గుత్తా హరిహరబ్రహ్మంగారి ద్వితీయ కుమార్తె.

సంస్థానాల వర్గీకరణ

ప్రజాపరిషత్తులో ప్రాతినిధ్య సమస్యపై సమాలోచనలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12—

మార్చి ఒకటవ తేదీన నరేంద్రమండలి, ప్రజాపరిషత్తు రాయబార సంఘాల సమష్టి సమావేశం ప్రారంభం కాగలదని లోగడ ప్రకటించబడింది. ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యం విషయమై ఒక నిర్ణయానికి రావడమే ఈ రాయబార సంఘాల సమావేశంలో తొలి కార్యక్రమం కాగలదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ప్రజాపరిషత్తులో బ్రిటిష్‌ఇండియా ప్రాతినిధ్యం ఎలా నిర్ణయించబడిందో, అదే ప్రాతిపదికపై 93 మందికి మించకుండా ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రతినిధు లుండవలెనని, వీరైనా ఈ దిట్టంలో పాల్గొనవలెనని అమాత్యరాయబారవర్గం సూచించింది. అయితే ఈ 93 మంది ప్రతినిధుల ఎన్నిక విధానం రాయబారాలద్వారా నిర్ణయింపబడవలెనని, తొలి రాయబారాలలో సంస్థానాల తరపున రాయబార సంఘం పాల్గొనవలెను కూడా అమాత్య రాయబారవర్గం సూచించింది.

ఇది కొంతవరకు చిక్కుసమస్యగానే వుందని చెప్పవచ్చు ప్రస్తుతానికి జరిగిన నిర్ణయాల ప్రకారం కొన్ని సంస్థానాలకు అధికార, అనధికార ప్రాతినిధ్యాలు లభించగలవు. పరిశీలన జనాభా కొక ప్రతినిధి అనే ప్రాతిపదికపై హైదరాబాదుకు 16, మైసూరుకు 7, తిరువాన్‌కూర్‌కు 6, కాశ్మీర్‌కు 4, బరోడాకు 3, గ్వాలియర్‌కు 4, జైపూర్‌కు 3, ఉదయపూర్‌కు 2, జోధ్‌పూర్‌కు 2, పాటియాలాకు 2 స్థానాలు లభించగలవు. పాటియాలా, ఉదయపూర్ సంస్థానాలలో ఇంకా క్రమబద్ధమైన శాసనసభలు స్థాపింపబడకపోయినా మరొక విధమైన అనధికారసంఘాలద్వారా వానికిన్నీ, పైనపేర్కొన్న తదితర సంస్థానాలలో శాసనసభలున్నవి. కనుక తదితర వాటికి ప్రజాపరిషత్తులో అనధికారులు, అధికారులుకూడా ప్రతినిధులుకావడానికి అవకాశంవుంటుంది.

చాలా సంస్థానాలకు ఒక స్థానానికి మించి లభించే అవకాశంలేదు. అందుచేత అధికారప్రాతినిధ్యం సంపాదించడమెలాగా అనేది ఈ సంస్థానాలకు చాలా పెద్ద సమస్య. ఇండోర్, భోపాల్, కొల్హాపూర్ వంటి సంస్థానాలకు ఒక్కొ ప్రతినిధిని పంపవలసివస్తే, ఆ సంస్థానాల అధికార ప్రతినిధి మాత్రమే పంపుతవి.

కాంగ్రెసు సంస్థానాలకులని ఒక వర్గంగా ఏర్పడితేనే మరొక విధానం ఏదైనా అవలంబించడానికి వీలుంటుంది. చాలా సంస్థానాలలో జనసంఖ్య పరిశీలనకూడా లేదు. వర్గీకరణ జరగకపోతే, ఈ సంస్థానాలకు అసలు ప్రాతినిధ్యమే లభించదు. ఇకనప్పుడు అనధికార ప్రాతినిధ్యం సంగతి అనుకోవడానికే అవకాశం వుండబోదు.

ఇందుకోసమే నరేంద్ర మండలి కార్యాలయం, ప్రజాపరిషత్తు కార్యాలయం తీవ్రంగా కృషి చేస్తున్నవని తెలుస్తున్నది.

గత ఆదివారం నాడు జరిగిన రాయబార సంఘాల సమష్టి సమావేశంలో ఈ రెండు కార్యాలయాల ప్రశ్నలను ఒండొరులకు మార్చుకొని, ఒక సమాధానాన్ని రూపొందించుకోవాలని ఆదేశించబడిందట.

పది లక్షలకంటే ఎక్కువ జనాభా గలిగివున్న సంస్థానం ఆ ఎక్కువ జనాభాను మరొక సంస్థానానికివ్వడంద్వారా, అవలు ప్రాతినిధ్యం లభించడానికి వీలులేనిదానికికూడా ప్రాతినిధ్యాన్ని కల్పించ చేయవచ్చునని ఒకమార్గం ఆలోచించబడుతున్నదని తెలిసింది.

ఏమైనప్పటికీ ఈ ప్రాతినిధ్య సమస్య మార్చి ఒకటవ తేదీన ఉభయ రాయబారసంఘాల సమష్టి సమావేశం ప్రారంభమైనపుడు నిర్ణయించబడుతుంది.

రాయలసీమలోని కళాశాలలు

ఆంధ్ర విశ్వవిద్యాలయంక్రింద చేర్చే విషయంలో ఉపసంఘ నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 13—

రాయలసీమలోని కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయంక్రింద చేర్చే విషయం ఆలోచించడానికి ప్రభుత్వంవారు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఆ ఉపసంఘంలో డాక్టర్ సి. ఆర్ రెడ్డి, అక్కిరాజు సుబ్బారావు, యన్. రంగారెడ్డి, కల్లూరి సుబ్బారావు, టి విశ్వనాథం బి. గోపాలరెడ్డి, హెచ్ సీతారామరెడ్డి, టి సుబ్రహ్మణ్యం, నియాజి సాహెబ్‌గారలను సభ్యులుగా నియమించారు.

బందరుదాపున సముద్రపుటొడ్డున బాంబులపెట్టె

బ్రద్దలుకాగా యిద్దరు గ్రామీణులకు బలమైన గాయాలు

బందరు ఫిబ్రవరి 12—

బందరు తాలూకాలో సముద్రపుటొడ్డు గ్రామానికి 8 చేటలాలుల (గ్రెనేడు) గల పెట్టె ఒకటి కొట్టుకొనివచ్చింది. అవి బ్రద్దలయ్యేటప్పటికి ఆ గ్రామంలో యిద్దరికి బలమైన గాయాలు తగిలినవి ఆ గాయాలు తగిలినవారిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యస్. శ్రీనివాసరావుగారు యిక్కడ ఆసుపత్రిలో చేర్చి విచారణచేస్తున్నారు.

తిరుచినాపల్లి, ఫిబ్రవరి 12—

తిరుచినాపల్లిలో శ్రీ తాయుమానస్వామి ఆలయంలో నేడు హరిజనులకు ప్రవేశార్హత ఒసగబడింది.

పాలస్తీనా సభ వైఫల్యం

మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు తప్పకపోవచ్చునట

శుక్రవారంనాటి అంతిమ సమావేశంలో ఒడంబడిక నిమిత్తం తుదియత్నం జరగగలదట

లండన్, ఫిబ్రవరి 12—

యూదీయులకు, అరబ్‌లకు ఒడంబడిక కుదరనిపక్షంలో, బ్రిటిష్ ప్రభుత్వం పాలస్తీనా సమస్య నంతటినీ మిత్రరాజ్యసమితి సమ్ముఖాన ప్రవేశపెట్టవచ్చునని పాలస్తీనా భావిపై నేడు సంభాషణలు పునరారంభమైన సమయంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ అరబ్ ప్రతినిధులతో అన్నారు.

పాలస్తీనా సమస్యా పరిష్కారానికి అరబ్, యూదీయ ప్రతిపాదనలకు మధ్యస్థమైన ఒక మార్గాన్ని కనిపెట్టడానికి బ్రిటిష్‌ప్రభుత్వం ప్రయత్నిస్తూ వచ్చిందనీ, ఇంతవరకు యూదీయులతోగాని, అరబ్‌లతోగాని సమాధానపూర్వకమైన ధోరణి కానరాదనీ చెబుతూ మిస్టర్ బెవిన్ ఇలా అన్నారు:

"ఈ పరిస్థితిలో ఫిబ్రవరి ఏడవతేదీని అందజేయబడినవని మినహా, మీకు నేను కొత్తగా సూచించదగు ప్రతిపాదనలు ఏమీ లేవు." (ఈ ప్రతిపాదనలనే అరబ్‌లు, యూదీయులు కూడా తిరస్కరించారు.)

"యూదీయులు, అరబ్‌లు తమకు తామై, ఒక పరిష్కారమార్గాన్ని యోచించుకోవడంలో తగిన [illegible] ప్రదర్శించి వుంటే, వారి [illegible] వుండేది. మీ ఉభయపక్షాలు సమావేశమై పరిష్కారమార్గాన్ని [illegible], బ్రిటిష్ [illegible] సంతోషంతో ప్రక్కకు తప్పుకొని [illegible] కొంతమంది అయినా యూదు [illegible] కలుసుకోవాలని నేను మరొకసారి [illegible]."

[illegible] ఏ ఒడంబడిక కుదరలేదని [illegible] మంత్రివర్గానికి శుక్రవారంనాడు [illegible] విచారిస్తున్నామనీ, బ్రిటిష్ [illegible] అభిప్రాయాన్ని తెలుపడానికి అరబ్ [illegible] మరొకసారి కలుసుకొనగలమని [illegible] అన్నారు.

పాలస్తీనాకు సంపూర్ణ స్వాతంత్ర్యప్రదానం [illegible], విభజనకూడదనీ, యూదుశరణార్థులు [illegible] రాకూడదనీ, అరబ్ భూములకు రక్షణ [illegible] ప్రతిపాదిస్తూ, అరబ్ ప్రతినిధులు [illegible] ప్రకటించారు.

బ్రిటన్ వైదొలగడమే అరబ్‌ల వాంఛ

[illegible] పూర్తిగా త్రెంచివేసుకోవడమే అరబ్‌ల [illegible] బ్రిటన్ వైదొలగేపక్షంలో, [illegible] శాంతిభద్రతలను పరిరక్షించగలమనే అరబ్‌లు భావిస్తున్నారా?" అని [illegible] వలసరాజ్యశాఖామంత్రి మిస్టర్ క్రీచ్ జోన్స్ [illegible] సమావేశంలో అరబ్ నాయకులను అడిగారు.

[illegible] అరబ్ నాయకులు "అవు"నన్నారు. అయితే, బ్రిటన్‌నుంచి అరబ్‌లకు అధికారం [illegible] కావడానికి అరబ్ ప్రతిపాదనలలో అవకాశం లేకపోలేదనీ, ఒకవేళ వెన్వెంటనే బ్రిటన్ తప్పుకొనడానికేగాని నిశ్చయించుకొంటే, [illegible] పరిపాలనాధికారాన్ని వహించడానికి అరబ్‌లు సిద్ధంగావున్నారనీ వీరు అన్నారు. యూదీయులు వలసరావడానికి తాము ఏ పరిస్థితిలోనూ కూడా సమ్మతించవజాలమన్నారు.

పాలస్తీనా భవిష్యంపై అంతిమసమావేశం శుక్రవారంనాడు జరుగుతుంది. బ్రిటన్ కొత్త ప్రతిపాదనలను అరబ్‌లు తిరస్కరించడంపై బ్రిటిష్ మంత్రివర్గాభిప్రాయాన్ని మిస్టర్ బెవిన్ ఆనాడే అరబ్‌నాయకులకు తెలియజేస్తారు.

బార్కర్ ఉద్యోగవిరమణ

జెరూసలెం, ఫిబ్రవరి 12—

పాలస్తీనాలోని బ్రిటిష్‌సేనాని జనరల్ సర్ ఎవెలిన్ బార్కర్ తన ఉద్యోగాన్ని విరమించుకొని, బ్రిటన్‌కు బయలుదేరి వెళ్ళిపోయినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇతనిస్థానే మేజర్ జనరల్ జి. హెచ్. ఏ. మాక్మిలన్ రేపు విమానంలో పాలస్తీనాకు రాగలడట.

గ్రన్నర్ ఉరిశిక్షకు నియతిలేని వాయిదా

పాలస్తీనా రైల్వేస్టేషన్‌పై ముట్టడిజరిపిన నేరానికి జనవరి మొదటితేదీని మరణదండన విధించబడిన యూదునేరస్తుడు డోవ్ గ్రన్నర్ శిక్షను జనరల్ సర్ ఎవెలిన్ బార్కర్ నియతి లేకుండా వాయిదావేశారు.

నిన్నరాత్రి టెలవీవ్‌లో యూదులమధ్యనే జరిగిన ఒక సంఘర్షణలో 12 మంది గాయపడ్డారు

హైఫాకోస్తా ప్రాంతంలో 1,000 మంది యూదుశరణార్థులను గొనివస్తున్న ఒక ఓడను బ్రిటిష్‌నౌకలు నిలిపివేసినట్లు తెలుస్తున్నది.

జర్మనీలోని బ్రిటిష్ ఆక్రాంతమండలంలోగల 300 మంది యూదు శరణార్థులు పాలస్తీనాకు వలసపోవడానికి అధికారరీత్యా అనుమతించబడింది.

ఆస్ట్రేలియాకు యూదు శరణార్థులు

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 11—

హంగరీ, ఆస్ట్రియా, పోలెండులనుంచి 1000 మంది యూదు శరణార్థులు డచ్చి ఓడలో బయలుదేరి ఆస్ట్రేలియాకు వలసరావడంతో ఆస్ట్రేలియన్ ప్రభుత్వానికి ఎట్టి సంబంధంలేదనీ, వీరిరాకకు ఏడాదిక్రితమే అనుమతిపత్రాలు జారీచేయబడినవనీ ఆస్ట్రేలియన్ వలసశాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ కాల్వెల్ అన్నారు.

యూదుప్రవాస ప్రభుత్వం

పారిస్, ఫిబ్రవరి 12—

ప్రవాసంలో ఏర్పడిన యూదుప్రభుత్వంతో చేతులుకలిపి సహకరించడానికి పాలస్తీనానుంచి ప్రముఖ యూదీయులు బయలుదేరి రాదగు ఏర్పాటుజరిగినవని హీబ్రూ జాతీయ విముక్తిసంఘ ప్రతినిధి నేడు అన్నారు.

బ్రిటన్‌లో బొగ్గు కొరత

పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వపు కొత్త చర్యలు

లండన్, ఫిబ్రవరి 12—

నిషేధించబడిన గంటలలో చట్టవిరుద్ధంగా విద్యుచ్ఛక్తిని వాడుకొనేవారికి కఠినశిక్షలు విధించబడగలవని బ్రిటిష్‌ప్రభుత్వం నేడు ప్రకటించింది.

బొగ్గు విషయంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి నెదుర్కొనడంకోసం ప్రధాని మిస్టర్ అట్లీ మంత్రులతోను, బొగ్గు పరిశ్రమకు చెందిన ప్రతినిధులతోను ఒక ప్రత్యేకసంఘాన్ని ఏర్పాటు చేశారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఈ సంఘం నేడు తొలిసారిగా సమావేశమైనపుడు, పరిస్థితి మహాప్రమాదకరంగా వున్నట్లు సూచించబడింది.

యుద్ధకాలంలో ప్రధాన సైనికచర్యలు జరపవలసినపుడు ఇతర విషయాలకంటె వాటికి ఎంత ప్రాధాన్యమిచ్చి వర్తించారో, అదేవిధంగా బొగ్గు ఉత్పత్తి, సరఫరాలవిషయమై వర్తించాలని మిస్టర్ అట్లీ ప్రకటించారు.

ప్రజల విద్యుచ్ఛక్తి వాడకం దేశరక్షణ చట్టం 55 వ నిబంధన ననుసరించి కంట్రోల్ చెయ్యబడుతుందనీ, ప్రభుత్వ ఉత్తరువును అతిక్రమించేవారికి 500 పౌనులవరకు జరిమానా, లేక రెండు సంవత్సరాలవరకు ఖైదుశిక్ష విధించబడవచ్చుననీ, ప్రభుత్వప్రకటన తెలుపుతున్నది. ఇంగ్లండు, వేల్సు, స్కాట్లెండ్‌ల విషయంలో విద్యుచ్ఛక్తి వాడకం గంటలను వివరిస్తూ కొన్ని ప్రత్యేక చర్యలనుకూడా ఈ ప్రకటన సూచించింది.

బల్గేరియా ప్రభుత్వం

బ్రిటన్ గుర్తించిందట

లండన్, ఫిబ్రవరి 13—

పారిస్‌లో శాంతిసంధులపై సోమవారంనాడు జరిగిన సంతకాల ఫలితంగా బ్రిటన్ నిన్న బల్గేరియా ప్రభుత్వాన్ని గుర్తించింది.

ప్రస్తుత ప్రభుత్వాన్ని గుర్తించినప్పటికీ, ఎన్నికలకుపూర్వం ప్రజాస్వామిక హక్కులను ప్రజలకు సంక్రమింపజేయడం సంబంధంలో చేసిన వాగ్దానాలను పాలించని కారణాన తాను వహించిన వైఖరి మారలేదనికూడా బ్రిటన్ తెలియజేసింది.

అమెరికా - కెనడా ఒడంబడిక

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 12—

అమెరికా, కెనడాలు నేడు పంచసూత్రబద్ధమైన ఒక మిలిటరీ ఒడంబడికను చేసుకొన్నవి. ఈ ఒడంబడికలో సైనికుల శిక్షణ సాధన సంపత్తి మొదలగు విషయాలలో ఒకరి కొకరు సహాయం చేసుకొనడానికి అవకాశా లున్నవి.

వియత్‌నాం స్వాతంత్ర్య సమరం

హనోయ్‌కి దక్షిణదిశగా ఫ్రెంచిసేనల పలాయనం

ఇండో-చైనా సమస్యపై కామన్సుసభలో బెవిన్ ప్రకటన

మనీలా, ఫిబ్రవరి 12—

హనోయ్‌కి దక్షిణంగా వున్న విన్‌టూయ్, కామోయ్ అనే రెండుగ్రామాలనుంచి వియత్ నమీస్ గొరిల్లాలు ఫ్రెంచి సైనికులను తరిమివేసినవని ఇక్కడ వినిపించిన హనోయ్ రేడియో వార్త తెలుపుతున్నది.

హైఫాంగ్ రంగంలోని థుయ్ నోయెన్ దగ్గర వున్న వియత్ నమీస్ స్థానాలపై ఫ్రెంచి భూతల నౌకా, వైమానికదళాలు జరిపిన ముట్టడులు చెదరగొట్టబడినవని కూడా హనోయ్ రేడియో ప్రకటించింది.

హైఫాంగ్‌నుంచి వెలువడిన ఒక వార్తనుబట్టి సూడియో ప్రాంతంలో ఫ్రెంచి సైనిక చర్యలు తృప్తికరంగా జరుగుతున్నవని, హైఫాంగ్‌కు వాయవ్యంగా ఒక వియత్ నమీస్ మందుగుండు సామగ్రి గిడ్డంగి వశపరచుకోబడిందనీ తెలుస్తున్నది.

వియత్ నమీస్‌చే భూదగ్ధవిధానం

సైగాన్, ఫిబ్రవరి 13—

ఇండో-చైనాలో ఇంకా పోరాటం సాగుతున్నదని, హైదాంగ్ ప్రాంతంలో వియత్ నమీస్ భూదగ్ధ విధానాన్ని అవలంబిస్తున్నారనీ ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఫ్రెంచి సైనికదళాలు అన్నాం రాజధానీ నగరం హ్యూయాలో ప్రవేశించినవనీ, ఈ సందర్భాన జరిగిన పోరాటంలో పెక్కుమంది వియత్‌నమీస్ నష్టపడ్డారనీ తెలుస్తున్నది.

ఫ్రాన్సుపట్ల బ్రిటన్ వైఖరి

కామన్సు సభలో బెవిన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 17—

ఆంగ్లో-ఫ్రెంచి ఒడంబడికపై రాయబారాలు ప్రారంభంకావడానికి పూర్వం ఇండో-చైనా పట్ల ఫ్రాన్సు అనుసరించ దలచుకొన్న వైఖరిని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ తెలుసుకొనడం అవసరమని కామన్సు సభలో బ్రిటిష్ లేబర్ సభ్యుడు మిస్టర్ చేంబర్లేన్ సూచించగా, మిస్టర్ బెవిన్ సమాధానమిస్తూ జర్మనీనుంచి భావికాలంలో దురాక్రమణ ప్రమాదం లేకుండా తప్పించుకొనడానికే ఆంగ్లో - ఫ్రెంచి ఒడంబడిక నిర్దేశించబడిందనీ, ఇండో-చైనా సమస్యను ఫ్రాన్సుకే వదిలిపెట్ట నగుననీ అన్నారు.

ఈ సమాధానం తనకు తృప్తి కలిగించనందున మరొకసారి చర్చకు గొనివస్తానని మిస్టర్ చేంబర్లేన్ అన్నారు.

ప్రస్తుతం లండన్ సందర్శిస్తున్న వియత్ నాం ప్రతినిధి డాంగ్ చాన్ లియా ఇండో-చైనా వివాద పరిష్కారానికి శ్రీ శరత్‌చంద్రబోసును బ్రిటన్ మధ్యవర్తిగా నియమించ దలచుకొన్నదనే వార్త నిజంకాదని అన్నారు.

నేటాల్‌లో భారతీయులు

మునిసిపాలిటీలలో ప్రాతినిధ్యంపై కొత్త ఆర్డినెన్సుకు యత్నం

మారిట్జ్‌బర్గ్, ఫిబ్రవరి 12—

నేటాల్‌లోని నగర పట్టణ మునిసిపాలిటీలలో భారతీయుల ప్రాతినిధ్యంవిషయమై ఏ శాసనాన్నైనా చెయ్యదలచుకొంటే భావికాలం వాయిదా వేయవలసినదిగా నేటాల్ ప్రభుత్వ వ్యవహర్తను కోరుతూ, నేటాల్ మునిసిపల్ అసోసియేషన్ నేటి ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశానికిపూర్వం నేటాల్‌ప్రభుత్వవ్యవహర్త మిస్టర్ డిమిడెల్ మునిసిపల్ వోటింగ్‌కు సంబంధించిన ఆర్డినెన్సు ముసాయిదాను ఒక సభలో వివరిస్తూ, పెద్ద పట్టణాలలో భారతీయులు మునిసిపల్ కౌన్సిళ్ళకు ఇద్దరు భారతీయ ప్రతినిధులను ఎన్నుకోవచ్చుననీ, వీరి ప్రాతినిధ్యం రెండుసంవత్సరాలవరకు అమలుజరగగలదనీ అన్నారు.

నేటాల్ మునిసిపల్‌సంఘ ప్రతినిధులు ఇటీవల కేప్‌టౌన్‌లో జనరల్ స్మట్స్‌తో జరిపిన సంభాషణ పర్యవసానంగానే ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడిందనీ, నేటాల్‌లోని అన్ని మునిసిపాలిటీల ప్రతినిధులు సమావేశాన పాల్గొన్నారనీ తెలుస్తున్నది.

ఇది కేవలం రాష్ట్రీయ సమస్య మాత్రమేనని జనరల్ స్మట్స్ నేటాల్ మునిసిపల్ అసోసియేషన్ ప్రతినిధులతో అన్నారట.

కాంబోడియా నిర్ణయం

ఫ్రెంచి యూనియన్‌లోనే వుండిపోవాలని

పానోంపెన్, ఫిబ్రవరి 12—

కాంబోడియా రాజు నోరోడం సియానో తన దేశం ఫ్రెంచి యూనియన్‌లో ఒక భాగంగా వుండగలదనీ, ఆర్థికంగానేమి రక్షణవిషయకంగానేమి, పరిపాలనవిషయకంగా నేమి స్వతంత్రంగా వ్యవహరించదగు ప్రతిపత్తినిపొంది వుండలేదనీ తనతో చెప్పినట్లు రాయిటర్ విలేకరి ఝాన్ కాంప్‌బెల్ వ్రాస్తున్నారు.

అమెరికా సూచనకు భద్రతాసంఘం ఆమోదం

ఆయుధ [illegible] విషయంలో

న్యూయార్కు, ఫిబ్రవరి 13—

ఆయుధ [illegible] అణుశక్తి పరిశీలన సంఘ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదనీ, రెండు సంఘాల కార్యకలాపాలకు సంబంధం వుండరాదనీ అమెరికా చేసిన ప్రతిపాదనను భద్రతాసంఘం నిన్నరాత్రి ఆమోదించింది.

రష్యా, పోలెండులు మాత్రం వోటు వేయలేదు.

బీరూట్, ఫిబ్రవరి 13—

విశాలసిరియా స్థాపనకు ట్రాన్స్ జోర్డాన్ రాజు ప్రతిపాదించిన ప్రణాళికను లెబనీసు పార్లమెంట్ నిన్న తిరస్కరించింది.

జావాలో యుద్ధ విరమణకు బహుశా శనివారం ఉత్తరువు చేస్తామని ప్రధాని సుల్తాన్ షారియర్ ప్రకటన

బటేవియా, ఫిబ్రవరి 12—

ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం త్వరలోనే బహుశా—ఫిబ్రవరి 15వ తేదీ శనివారంనాడు యుద్ధ విరమణ ఉత్తరువును చెయ్యవచ్చునని రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ షారియర్ నేడు అన్నారు.

డచ్చి - ఇండొనేసియన్ ప్రతినిధుల మధ్య కొన్నిమాసాలుగా సంభాషణలు సాగినపిదప గత అక్టోబర్ 14 వ తేదీని యుద్ధ విరమణ విషయకమైన ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడిక రాయబారాలలో బ్రిటిష్ ప్రముఖులుకూడా పాల్గొన్నారు. ఆ తర్వాత ఒడంబడికను అమలులో పెట్టడంపై విభేదాలు ఏర్పడినవి.

డచ్చి, ఇండొనేసియన్ సైన్యాలు ఏ స్థానాలలో అయితే వున్నవో, అవి ఆ స్థానాలను బలపరచుకొనడానికే ఈ ఒడంబడికలో అంగీకరించబడింది.

"చెరిబాన్ ఒడంబడిక వ్యాఖ్యానంసందర్భంలో ఏర్పడిన అభిప్రాయభేదాలను గురించి నేను నిరాశపడడంలేదు. ఇవి అభేద్యమైనవి కావు. ఇట్టి విభిన్నాభిప్రాయాలు ఉత్పన్నం కావడం సహజం" అని డాక్టర్ షారియర్ అన్నారు.

మరొక బ్రిటిష్ నౌక తణిఖీ

"ఫార్‌ట్యూన్ ఆఫ్ సింగపూర్" అనే 2,400 టన్నుల బ్రిటిష్‌నౌకను డచ్చినౌకలు చెరిబాన్ దగ్గర ఆటకాయించి, తిరిగి బటేవియాకు తణిఖీ నిమిత్తం గొనివచ్చినవి.

"గత ఆరువారాలలోను ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వాధీనంలోని రేవులలో డచ్చివారిచే ఆటకాయించబడిన బ్రిటిష్ ఓడలలో ఇది పదవది" అని ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

ఒరిస్సా ప్రధాని రాజీనామా ఉపసంహరణ

కటక్, ఫిబ్రవరి 12—

ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీవారి కోరికను మన్నించి ఒరిస్సాప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ తాను పార్టీవారికందజేసిన రాజీనామా పత్రాన్ని ఉపసంహరించుకున్నారు.

శ్రీ హరికృష్ణ మెహతాబ్ రాజీనామా నివ్వడానికి కారణం ఎవరికీ తెలియకపోయినప్పటికీ, మంత్రివర్గంచే ప్రతిపాదింపబడ్డ పునర్నిర్మాణ కార్యక్రమం విషయంలో పార్టీవారు [illegible] రాజీనామా [illegible] భావింపబడుతున్నది.

శ్రీ ఎస్. కె. చెట్టియార్

సింగపూర్, ఫిబ్రవరి 12—

శ్రీ ఎస్. కె. చెట్టియార్ (మలయాలో భారత ప్రభుత్వప్రతినిధి) ఉద్యోగబాధ్యతలను వదలుకుని ఇండియాకు మరలివెళ్లి, మలయా ఫెడరేషన్ సందర్భంలో భారతీయుల స్థితినిగురించి భారతప్రభుత్వంతో చర్చించనున్నారట.

భారత ప్రభుత్వంవారు మలయాలో ప్రతినిధి స్థానానికి ఒక అనధికారోద్యోగిని నియమించడానికి నిశ్చయించుకున్నారనీ, కొత్త ఉద్యోగి పేరు ఇంకా వెల్లడికాలేదని నేను విలేకరికి తెలిపినారు. శ్రీ చెట్టియార్‌గారు మార్చినెల [illegible] చేరుకుంటారు.

బర్మాలో పోలీసు కాల్పులు

18 గురు కమ్యూనిస్టుల మరణం

రంగూన్, ఫిబ్రవరి 12—

ఐరావతీనది డెల్టాలోని శెవే ఆసేచోట కమ్యూనిస్టులకు, పోలీసు మిలిటరీ జట్టులకు మధ్య జరిగిన సంఘర్షణలో తుపాకుల కాల్పులఫలితంగా 18 మంది కమ్యూనిస్టులు మరణించారని, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

పట్టణంలో కర్ఫ్యూ అమలుపరచబడింది.

శెవేలో పోలీసులు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలపై దాడిసలిపి, ఏడుగురు కమ్యూనిస్టునాయకులను అరెస్టుచేశారు.

రంగూన్‌కు దక్షిణంగావున్న బియ్యం విస్తారంగా పండే ఐరావతీ డెల్టాలో అరాజకం విపరీతంగా ప్రబలిపోయిందనీ, అచ్చట శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తిస్తున్నవారిని—వీరు కమ్యూనిస్టులే అని భావించబడుతున్నది—అణచడానికి అధికారులు ప్రబలంగా ప్రయత్నిస్తున్నారని ఇంతకు ముందువచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ధాన్యం ప్రభుత్వానికి, వ్యక్తిపరమైన సంస్థలకు అమ్మబడకుండా నిరోధించడానికి, బియ్యం రంగూన్‌కు ఎగుమతి కాకుండా చెయ్యడానికి కమ్యూనిస్టులు ఒక "కర్షకోద్యమాన్ని" బయలుదేరతీస్తున్నారని కూడా తెలియ వచ్చింది.

ఇన్సీన్ జైలులో పరిస్థితి

రంగూన్, ఫిబ్రవరి 11—

ఆదివారంనాడు ఖయిదీలకు, కాపలావారికి మధ్య సంఘర్షణ జరిగినతరువాత, ఇన్సీన్ జైలులో ఇవాళ ప్రశాంతంగా గడిచింది.

ఖయిదీలు తిరిగి తమ తమ గదులలో ప్రవేశించారని, పరిస్థితి చక్కబడిందని జైలు సూపరింటెండెంటు తెలియజేశారు.

బర్మా జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇవాళ రాయిటర్ విలేఖరితో ఇలా అన్నారు:

"చాలా కాలంనుంచి జైలులో "ఖైదీల యూనియన్" సాగిస్తున్న "రాజకీయాందోళన" ముదిరి, పోలీసులు తుపాకులు కాల్చవలసిన అగత్యాన్ని కలిగించింది. ఖైదీలు తరచు సమ్మె చెయ్యడం ప్రారంభించారు. అప్పు డప్పుడు వారు పని చెయ్యడానికి, ఆహారం తీసుకోడానికి నిరాకరిస్తూ వచ్చారు. జైలు వార్డెనుల ఉత్తరువులను ధిక్కరించడం వారికి పరిపాటి అయిపోయింది. చివరకు ప్రవర్తనను చక్కబరచుకోవలసిందని అధికారులు ఖయిదీల కొంత అంతిమసందేశ మిచ్చారు. ఖయిదీలు దానికికూడా లక్ష్యపెట్టక పోవడంవల్ల సంఘర్షణ తప్పనిసరి అయింది."

జె.డబ్ల్యు.డిపాస్
గ్రైప్‌టానిక్

పిల్లల ఆరోగ్యమునకు

దేశీయ వైద్యపద్ధతిని మూలికలతో తయారు మనదేశమున.

అన్ని అంగళ్లలోనూ దొరకును. వివరాలన్నీ మందుతోగలవు.

ఏజెంట్లు: వి. యస్. నారాయణసన్సు,

హెడ్డాఫీసు—కాకినాడ.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కమ్మాములు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటీ	సూపరి ఫైన్ క్వాలిటీ	జూనియర్ క్వాలిటీ	ఎరెక్ట్రో ఎరుపు	ఎరెక్ట్రో రోసు	సైడ్ ఫ్లా
	రు	రు.	రు.	రు	రు	రు.
4 — 4½	80	73	68	100	60	....
5 — 6	80	73	68	80	45	90
7 — 8	70	68	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	21	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

T 129

tenor

టెనార్ సిగిరెట్లు ప్రతిచోటను కుతూహలముతో అహ్వానింబడుచున్నవి

T.129.tel.

JAMES CARLTON LIMITED, LONDON

నిరీక్షించండి!

పి. యు. చిన్నప్ప, పి. భానుమతి, టి. ఎ. మధురం, ఎం. కె. మీనలోచని, టి. ఎస్. దురైరాజ్, డి. బాలసుబ్రహ్మణ్యం నటించిన

★ రత్నకుమార్ ★

న్యూటోన్ స్టూడియోలో అతి త్వరగా తయారుచేయబడుచున్నది

విడుదలకు సిద్ధంగావుంది

పి. కన్నాంబ, వి. ఎ. చెల్లప్ప. కె. ఆర్. రామస్వామి, ఎం. వి. మణి, టి. ఎస్. దురైరాజ్, ఎస్. పి. ఎల్. ధనలక్ష్మి, కె. ఆర్. చెల్లం నటించిన

"దైవనీతి" { భక్తిరసపూరిత గాథ / తిరుపిళ్లైయాడర్ పురాణం }

విండ్సర్ ప్రొడక్షన్స్ తయారుచేసిన చిత్రం.

సంపూర్ణ వినియోగహక్కులు (సిలోన్ మినహాగా) మేము కలిగివున్నాము.

వివరాలకు:

MURUGAN TALKIE FILM CO.,

MADURA BANGALORE BEZWADA

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు [illegible] 3 నుండి 6 నెలల వరకు రు 10,000 అంతకు మించని మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ వరకు యీ డిపాజిట్లుమాత్రమే [illegible].

(బోర్డు వారి అనుమతి)

యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.

రాయలసీమ ఫార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్, కడప వారి

మలేరియా ట్రాప్సు—అన్ని విధములగు మలేరియా (చలిజ్వరము) [illegible]

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

అనేక సంవత్సరాలుగా భారత నారీమణులకు విశ్వసనీయంగా సేవచేసి. లోధ్ర పూర్తిగా ఆధారపడదగిన గర్భాశయ ఔషధము నే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోధ్ర ను వాడితే మంచి ఆరోగ్యము, బలము చేకూరుతవి.

కేసరి కుటీరము, లిమిటెడ్,
మద్రాసు 14.

ఒరిస్సా, హైదరాబాదు రాష్ట్రాలు, ఆంధ్రజిల్లాలు, తమిళనాడులకు ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు,
సికింద్రాబాద్ బెజవాడ - గుంటూరు

మరి ఎనిమిది జిల్లాలలో మద్యపాననిషేధం

అక్టోబర్ నుంచి నెల్లూరు, గుంటూరు, మధుర, తిరుచునాపల్లి, తంజావూర్, నీలగిరి, దక్షిణకనరా, మలబార్ జిల్లాలు

మద్రాసు, ఫిబ్రవరి 13—

ఈ సంవత్సరం అక్టోబర్ 1 వ తేదీనుంచి ఇంకా ఎనిమిది జిల్లాలలో మద్య నిషేధ చట్టం అమలుజరుపబడుతుంది. ఈ జిల్లా లివి—మధుర, తిరుచునాపల్లి, తంజావూరు, నీలగిరి, నెల్లూరు, గుంటూరు, దక్షిణ కనరా, మలబార్.

నిన్నరాత్రి గవర్నర్ అధ్యక్షతక్రింద ఫోర్ట్ సెంట్ జార్జిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది.

పైన తెల్పబడినజిల్లాలలో మద్యనిషేధచట్టాన్ని అమలు జరపడంమూలంగా ప్రభుత్వాని' సాలీనా సుమారు నాలుగున్నరలక్షల రూపాయల ఆదాయం తగ్గగలదని అంచనా వెయ్యబడింది

ఆరు జిల్లాలలో మాత్రమే మద్యనిషేధచట్టం అమలు జరపాలని ప్రభుత్వం ఇంతకుముందు నిర్ణయించినట్లు ప్రకటితమైంది.

ఐతే, ఎనిమిది జిల్లాలలో దాని నమలు జరపాలని మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్పార్టీ పట్టు బట్టింది, "ఆంధ్రప్రభ" రాజకీయవిలేఖరి ఇంతకు ముందు జోస్యం చెప్పినట్లుగా, దక్షిణకనరా, మలబారుజిల్లాలలో కూడా దాని నమలు జరపడానికి విన్నరాత్రి మంత్రివర్గం నిశ్చయించింది,

పై జిల్లాలతోకూడా కలిపి. మద్రాసురాష్ట్రంలో మూడింట రెండువంతుల భాగం మద్యనిషేధ చట్టంక్రిందికి రాగలదు

ప్రస్తుతం మద్యనిషేధఫలితాల ననుభవిస్తున్న జిల్లాలు ఇవి—సేలం, ఉత్తరఆర్కాట్, కోయంబత్తూర్, అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, బళ్ళారి.

ఇప్పుడు నిర్ణయింపబడిన జిల్లాలలో మద్య నిషేధచట్టాన్ని అమలుజరపడానికి ఎట్టి ఏర్పాట్లు చెయ్యాలనే ప్రశ్నపై మంత్రివర్గం ఏ నిర్ణయం చెయ్యలేదని తెలుస్తున్నది.

రాష్ట్రంలో వంటచెరకు పరిస్థితి

మద్రాసు మంత్రివర్గం రాష్ట్రంలోని వంటచెరకు పరిస్థితి గురించి. మలబారు, కొచ్చిన్ల నుంచి వంటచెరకు తెప్పించవలసిన అవసరం గురించి యోచించినట్లు తెలుస్తున్నది.

మలబారు, కొచ్చిన్లనుంచి వంటచెరకు తెప్పించడానికి ప్రభుత్వానికి అదనంగా వ్యయం కావచ్చు గనుక, వంటచెరకు ధర స్వల్పంగా హెచ్చవచ్చు.

ఉపాధ్యాయుల జీతాలు

ఉపాధ్యాయుల జీతాలను సవరించడం మంత్రివర్గంగురించికూడా యోచించినది. అయితే, ఈ ప్రశ్నపై చర్చ పూర్తికాలేదని తెలుస్తున్నది.

సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం రాత్రి 8 గంటలకు ముగిసింది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ప్రకటన

మలబార్, దక్షిణకనరాలలో మద్యనిషేధ చట్టాన్ని అమలుజరుపడానికి మంత్రివర్గం నిశ్చయించినదని ప్రధాని ప్రకాశంగారు విన్నరాత్రి బాంక్వెటింగ్ హాలులో సమావేశమైన కాంగ్రెస్ లెజిస్లేచర్పార్టీకి తెలియచేశారు. ఆయన ఈ సంగతి తెల్పగానే సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు. ఒకరుమాత్రం "విశాఖజిల్లా సంగతేమిటి?" అని కేకవేశారు గాని ప్రకాశంగారు సమాధానమివ్వలేదు.

కలకత్తాలో మద్యనిషేధం అమలు జరుపబడదా?

కలకత్తా, ఫిబ్రవరి 12—

మద్యనిషేధచట్టాన్ని బెంగాలులో అమలు జరిపేటం సందర్భంగా ప్రభుత్వ విధానాన్ని నేడు ఆరోగ్యశాఖామంత్రి మహమ్మదాలీ, బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రకటిస్తూ యిలా అన్నాడు:

"బెంగాల్ ప్రభుత్వం నవఖాలి, బకర్గంజ్ జిల్లాలలో పూర్తిగా మద్యనిషేధం అమలు జరుపుతున్నది. త్రిపుర, చిట్టగాంగ్ జిల్లాలలో కొన్ని చోట్ల అమలు జరుపుతున్నది.

"ఒక్క బకర్గంజ్ జిల్లాలో దాని నమలు జరపడం మూలంగా ప్రభుత్వానికి లక్షరూపాయల ఆదాయం తగ్గిపోయింది ఈ ఆదాయాన్ని భర్తీ చేసుకోడానికి ప్రభుత్వం విదేశాలనుంచి దిగుమతి అయే మత్తుపానీయాలపై సుంకాన్ని హెచ్చించవలసివచ్చింది.

"బెంగాల్ రాష్ట్రమంతటా మద్య నిషేధ చట్టాన్ని అమలు జరపడంలోగల అన్ని విషయాలను యోచించవలసి వుంది. అమెరికా త్వరపడి మద్యనిషేధాన్ని అమలు జేసి, తిరిగి తన చర్యను ఉపసంహరించుకున్న విషయాన్ని జ్ఞప్తి వుంచుకోవాలి."

కలకత్తాలో మద్యనిషేధం అమలు జరుపబడుతుందా అని ప్రశ్నించగా యిలా అన్నాడు:

"కలకత్తా కలగాపులగపునగరం. కలకత్తాలో పలు విదేశాలవా రున్నారు మద్యనిషేధ చట్టాన్ని వారిపై వర్తింప చెయ్యడం న్యాయ సమ్మతం కాగలదా అనే ప్రశ్న రాగలదు"

బీహారులో ఇంకనూ అవకాశంలేదు

పాట్నా, ఫిబ్రవరి 12—

నేడు బీహారు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రెవిన్యూమంత్రి కృష్ణవల్లభ సాహే యిలా అన్నారు.

"మద్యనిషేధచట్టాన్ని రాష్ట్రమంతటా అమలు జరపడం మూలంగా ఆదాయ లోటు కలుగును. పూర్తిచేసుకోడానికి మార్గాలు అన్వేషించవలసి దానిని అమలుజరపడం సాధ్యపడదు."

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 13—

	రు.అ.పై.
సవరం చిల్లరధర	89.2.0
పొట్లా బంగారం	107. 9.0
మూసా బంగారం	106. 8.0
వెండి వందతులాలు	159 0.0
వెండి తులం	1.10.0

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ నవమి
శుక్రవారం ఫిబ్రవరి 14-వ తేదీ
నవమి రా. 7-48 గంటలవరకు
అనూరాధ నక్షత్రం ప॥ 1-27 గంటలవరకు
వర్జ్యం: రా. 7-35 నుంచి 9-21 గం॥వరకు

మరకదుళ్ల కోటాలు

లైసెన్సులను రద్దుపరచడానికి వీలులేదని, వాటిని ఇతరుల కిచ్చే ప్రశ్నలేదని రాజాజీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు (భారతప్రభుత్వ పారిశ్రామిక, సరఫరా శాఖల సభ్యుడు, ఢిల్లీ అసెంబ్లీలో నేడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అడిగిన ప్రశ్నకు లిఖితరూపంగా జవాబిస్తూ, ఈ క్రింది సంగతులు తెలియజేశారు:

"మద్రాసు ప్రభుత్వంవారు తమ మరకదుళ్లను వదలుకున్నారనడం సరికాదు. మద్రాసు ప్రభుత్వంవారు వాటిని వదులుకోదలచినట్లు భారత ప్రభుత్వానికి తెలియజేసివున్నారు. కాని, భారతప్రభుత్వంవారు ఇదివరలో యిచ్చిన హామీలను పురస్కరించుకొని, లైసెన్సుదారులకు జారీచేసివున్న లైసెన్సులను రద్దుచేయడానికి వీలుపడదని మద్రాసు ప్రభుత్వానికి తెలియజేశారు.

"లైసెన్సులుపొందిన లైసెన్సుదారులు వారికి రావలసిన మరకదుళ్ల కోటాను వదులుకున్నప్పుడు తప్ప, మద్రాసురాష్ట్రానికి కేటాయించిన మరకదుళ్లకోటాను మరొకరాష్ట్రానికి కేటాయించడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు."

శ్రీ సి రాజగోపాలాచారిగారు న్యూస్ ప్రింట్ కొరతనుగురించి సేఠ్ గోవిందదాస్ అడిగిన ప్రశ్నకు లిఖితరూపంగా జవాబిస్తూ ఇలా అన్నారు: "ఈ దేశంలో న్యూస్ ప్రింట్ కొరతవచ్చింది. న్యూస్ ప్రింట్ ఉత్పత్తికి ముడిసరకుగా ఉపయోగించే కొన్నిరకాల కలప టెహ్రీ గర్వాల్, కాశ్మీర్, మున్నగు ప్రాంతాలలో అడవులలో లభించగలవు ఈ విషయంలో డెహరాడూన్లోని అటవీ పరిశోధన సంస్థలో పరిశోధనలు సాగుతున్నవి. సరకు రవాణా, విద్యుచ్ఛక్తి సరఫరాల విషయంలో వ్యయం అధిక మవడంమూలంగా ఈ పరిశ్రమను పెద్ద యెత్తుపై సాగించడానికి సాధ్యపడకున్నది. అండమాను దీవులలో లభించే కొన్ని రకాలకలపను న్యూస్ప్రింట్ ఉత్పత్తికి ఉపయోగించడం విషయమై ఆలోచిస్తున్నారు."

బొగ్గు ఉత్పత్తి హెచ్చింపుసందర్భంలో సేఠ్ గోవిందదాస్ అడిగిన ప్రశ్నకు శ్రీ సి. రాజగోపాలాచారిగారు లిఖితరూపంగా సమాధానం అందజేస్తూ, ఇటీవల భారత బొగ్గుగనుల సంఘం వారి నివేదికలోని సిఫారసులను అమలుజరిపి, ఉత్పత్తిని, రవాణా సదుపాయాలను హెచ్చించడానికి ప్రభుత్వం చర్యతీసుకుంటున్న దన్నారు.

గ్రామాలలో రోడ్ల అభివృద్ధి

డాక్టర్ జాన్ మథాయ్ (రవాణాశాఖ సభ్యుడు) శ్రీ ఎస్. కె. డి. పల్లివాల్కు జవాబిస్తూ ఇలా అన్నారు:

రాష్ట్రాలలో యుద్ధానంతర అభివృద్ధికార్యక్రమాల నిమిత్తం కేంద్రప్రభుత్వంవారు విశేషంగా ధనసహాయం చేసివున్నారు. ఆ కార్యక్రమాలలో రాష్ట్రాలలోనిరోడ్ల అభివృద్ధికికూడా ఏర్పాటు కలదు. రోడ్ల అభివృద్ధి కార్యక్రమంలో రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఒసగబడిన సరాకాలలో హెచ్చుభాగాన్ని గ్రామాలలోని రోడ్ల అభివృద్ధికి ఉపయోగించవలసిందని కేంద్రప్రభుత్వం సూచించి వున్నది. రాష్ట్రాలలో రోడ్ల అభివృద్ధివిషయంలో ఇప్పటివరకు మాకు చేరిన ప్రణాళికలనుబట్టి, రాష్ట్రాలు కేంద్రప్రభుత్వపు సలహాప్రకారమే నడుచుకుంటున్నట్లు నిదర్శనాలు కనిపిస్తున్నవి

శ్రీ కె ఎల్. పంజాబీ (ఆహారశాఖ కార్యదర్శి) ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఆహారపదార్థాల క్రయ విక్రయాలవిషయంలో ప్రభుత్వంవారు లాభాలు ఆర్జించదలచుకోలేదు.

సర్ హెరాల్డ్ షూబర్ట్ (రహదారుల శాఖ కార్యదర్శి) శ్రీ ఎస్ ఎస్. సన్యాల్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, ఇదివరకు సమ్మెకట్టిన తంతి తపాలా శాఖ పనివారిని హింసించకూడదని ఇదివరకే అధికారులకు ఉత్తరువులు జారీచేయబడిన వన్నారు. తపాలా సదుపాయాల అభివృద్ధి ఏర్పాట్లవిషయమై ప్రభుత్వం పాటుపడుతున్నట్లు మరొక ప్రశ్నకు సర్ షూబర్ట్ జవాబిచ్చారు

"బొంబాయిలో వనస్పతి ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేయవలసిందిగా బొంబాయి ప్రధానమంత్రి భారత ప్రభుత్వాన్ని కోరారా" అని శ్రీ మను సుబేదార్ ప్రశ్నించగా, కె ఎల్. పంజాబీ జవాబిస్తూ, భారత ప్రభుత్వానికి అట్టి వర్తమానం చేరలేదన్నారు.

డాక్టర్ జియాఉద్దీన్ అహ్మద్, శ్రీ కర్మకర్ గార్లు అడిగిన ప్రశ్నలకు శ్రీ పంజాబీ జవాబిస్తూ, వనస్పతికి మంచి రంగురావడానికై వెదురు తెనగనూనెను నువ్వుల నూనెను కలపడానికి ప్రభుత్వం అనుమతి ఒసగిందని ఈ పద్ధతి వచ్చే నెలనుంచి అమలు జరుగుతుందని అన్నారు.

వనస్పతియందు విటమినుల పోషణ

సర్ ఫిరోజ్ ఖరేఘాట్ (వ్యవసాయశాఖ కార్యదర్శి) ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఇలా అన్నారు: "పట్టిపోయిన పశువుల పోషణకు బొంబాయి ప్రభుత్వంవారు ఒకప్రణాళికను అమలు జరుపుతున్నారు. కలకత్తా మద్రాసు ప్రభుత్వాలు కూడా ఇట్టి కార్యక్రమాలను తలపెట్టినవి. నగరాలలో ఇట్టి కార్యక్రమాల సందర్భంలో వ్యయాన్ని రాష్ట్రీయప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం పంచుకుంటాయి"

కోయంబుత్తూరులో 32 వేల మంది కార్మికుల సమ్మె

30 మిల్లుల మూసివేత: ముగ్గురి అరెస్టు

కోయంబుత్తూరు, ఫిబ్రవరి 12—

కోయంబుత్తూరులో దాదాపు 32,000 మంది బట్టలమిల్లు కార్మికులు సమ్మె ప్రారంభించారు. మిల్లుపనివారి యూనియన్ కోరినప్రకారం యజమానులు ఆరునెలల బోనస్ ఇవ్వని కారణాన సమ్మె ప్రారంభించబడినది. కోయంబుత్తూరులోని 32 మిల్లులలో 30 మిల్లులలోని కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు అందువలన 30 మిల్లులు మూసివేయబడినవి. ఇతరులను సామూహికంగా సూచకంగా సమ్మె సాగించవలసిందని ప్రోత్సహించిన నేరానికి ముగ్గురు అరెస్టు చేయబడినారు

ఈ సందర్భంలో కార్మికశాఖామంత్రి త్వరలో కోయంబుత్తూరుకు రానున్నారు.

ప్రజారక్షణ ఆర్డినెన్సు విమర్శ

ఆంధ్రరాష్ట్ర పత్రికాసంపాదకుల సంఘ కార్యవర్గ తీర్మానం

బెజవాడ, ఫిబ్రవరి 10—

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకులసంఘ కార్యవర్గ సమావేశం విన్న దివ్యజ్ఞానసమాజ భవనంలో జరిగింది.

జన్మభూమి పత్రికా సంపాదకులు శ్రీ మోచర్ల కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు ప్రజారక్షణ ఆర్డినెన్సులో వ్యక్తిస్వాతంత్ర్యాన్ని, పత్రికాస్వాతంత్ర్యాన్ని. వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టే సెక్షన్లను ఖండించి, మద్రాసు ప్రభుత్వం ఆర్డినెన్సుకు బదులుగా చేయబోయే చట్టంలో ఈ లోపాలులేకుండా సవరించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

అనంతరం ప్రజాశక్తి సంపాదక వర్గమునకు చెందిన శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ సింగంపాటి సత్యనారాయణ, శ్రీ జె నారాయణమూర్తిగార్ల అరెస్టు విషయంలో ... విరసనతీర్మానం ... కారణంచేతనైన, సంపాదకులుగా ... ప్రాయబడుటచే తీర్మానం ఉపసంహరించుకొబడింది.

మద్రాసు, ఫిబ్రవరి 13—

చెన్నరాష్ట్ర వ్యాక్సినేటర్ల ద్వితీయ వార్షిక సమావేశం ఫిబ్రవరి 17వ తేదీన సైదాపేటలోని పానగల్ భవనంలో జరుగుతుంది. ఆరోగ్యశాఖ డైరెక్టరు సభను ప్రారంభిస్తారు. అసిస్టెంటు డైరెక్టరు అధ్యక్షత వహిస్తారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ

"ఉదరనిమిత్తం"

అను చిత్రమైన సాంఘిక నాటకాన్ని శనివారం 15-2-47 సాయంత్రం 6 గంటలకు వి. పి. హాలులో ప్రదర్శిస్తారు
శ్రీమతులు శశిమణి, అనసూయ, విశాలాక్షి ప్రభృతులు పాల్గొంటారు
టిక్కట్లు: రు. 5, 3, 2, 1, అణాలు 8

200 దేశీయ నాయకులు

సినిమా స్టారులు మొదలయిన ఫోటోలు అర్ధ పేజీ సైజు ప్రింటుచేయబడినవి 200 ఫోటోలు 16 పాకెట్ సైజు ఆల్బములలో వి. పి. పి. ద్వారా రు. 6/- లు. ఏజెంట్లు కావలెను.
టిన్టాల ఏజెన్సీలు — రాజమండ్రి.

చక్కని ఎర్రటి రక్తం తూనికను హెచ్చిస్తుంది

మీరు బక్కచిక్కి, బరువుతగ్గి, శక్తిహీనులై ఎల్లప్పుడు అలసిపోతున్నట్లో, మీ ముఖం పేలవంగావున్నట్లో, ధర్మామ్యాటలు, శక్తికింత గుంటుపడుతున్నట్లో మీలో అత్యద్భుతమైన ఆరక్షకశక్తి "జీవకళ" లోపించినట్లే, మీ శరీరారోగ్యం కృంగిపోతున్నదన్న మాట. ఈ పరిస్థితిలో మీరు హాలీవుడ్, కాలిఫోర్నియన్ వైద్యులు కనిపెట్టిన ఔషధాన్ని సేవించాలన్నమాట. ప్రసిద్ధ సినిమాతారలకు సక్రమమార్గంలో ప్రకృతి సిద్ధంగా త్వరలో తూనిక హెచ్చడానికి, చక్కని ఎర్రటి రక్తం పట్టడానికి, ఎముకలు, దండాలు గట్టిపడడానికి, అవయవాలు చేకూరడానికి ఆ వైద్యులు కనిపెట్టిన బ్యూరాయిడ్స్ (BUROIDS) అను అద్భుత సాధన ప్రస్తుతం ప్రపంచానికి లభిస్తున్నది. ఇది వెగటుగావుండదు. సేవించడానికి అనుకూలమైనబిళ్లల రూపంలో వున్నవి. దీనిని సేవిస్తే వెంటనే కొన్ని గంటలలోనే శరీరానికి నూతనంగా అవసరాలు చేకూరుతాయి. ఇది నిశ్చయంగా మీ తూనికను, బలాన్ని, శక్తిని వృద్ధిచేయగలదని, అన్నివిధాలుగాను మీకు సంతృప్తి కలిగించగలదు. కాబట్టి ఒకవేళ గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపినచో సొమ్ము వాపస్ చేయబడుతుందనే హామీపై బ్యూరాయిడ్స్ (BUROIDS) ఒసగబడుతున్నది. మీ కెమిస్టునుంచి నేడే బ్యూరాయిడ్స్ (BUROIDS) తెప్పించుకోండి. ఈ హామీ మీకు సంరక్షణ నొసగగలదు.

Buroids తూనిక
బ్యూరాయిడ్స్ హెచ్చడానికి

Ad No BD. 7/2

బహిష్టు కాంపోయినా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయినా "ఋతుప్రవర్తిని" పూర్తిగా ఒకొక్కరోజులో బహిష్టు అయేటట్లుగ చేస్తుంది నిరపాయమైనది. గవర్నమెంటు రిజిస్టర్డ్ రు 3/-

జన్మనిగ్రహానికి "పార్వతి" మిక్స్చర్ ప్రమాదరహితమైనది తాత్కాలిక ఫలితానికి మందు రు 2/- శాశ్వతంగా పనిచేసేది రు 4-8-0
వి పి 12 అణాలు
Kaviraj. R Chakravorty (A P)
Bhowanipur Calcutta —25
Stockist — APPAH & CO.,
286 China Bazaar Road, or Esplanade Madras



ఇస్పహానీస్
టీ
రుచికి
శ్రేష్ఠతకు
పొదుపుకు
ఎం. ఎం. ఇస్పహానీ లిమిటెడ్,
కలకత్తా

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—బెజవాడ
బ్రాంచీలు:
గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు,
సీజను డిపాజిట్లు
3, 4, 5 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.
పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.
వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.
మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

- ఆకలైనపుడు చేతికందినవానిని భుజించి, ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృథాగా డబ్బును వ్యయముచేయు విధముననే కొందరు సరసముగ దొరకునట్టి కృత్రిమపు నస్యము లనుకొని ఉపయోగించి కాలక్రమమున తలనొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్రలేమి, నరముల బలహీనత్వము తగ్గుట, దృష్టిమాంద్యము మున్నగు వ్యాధులకులోనై, ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు.
- కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుదాన్ని ప్రజలు గుర్తించటంలేదు ఏలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయటకు తెలియుటలేదు కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు కృత్రిమపునస్యాలను కన్నెత్తియైన చూడటంలేదు.
- శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పువుండదు నాసికకు హితమును, మెదడుకు ఉత్సాహమును కలిగింపదగినది నేడే పరీక్షించి. దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ
తపాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

STOPPED MENSES — Be not worried — Devi Pills regulates stopped and suppressed MENSES
GUARANTEED RESULTS Price Rs 6/- Special Rs 7/8 Packing & Postage extra
SEENU & Co. 323, MINT STREET, MADRAS. 1

సరసము సులభము
కేశఆరోగ్యానికి కేశవృద్ధికి
కాశ్మీర్-కుసుమ్
MFRS B SHAW AYURBEDASHRAM CALCUTTA
మీతలనూనెలో వేసియుంచుడు
యునైటెడ్ కన్సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

కూడ బెట్టవద్దు
కూడబెట్టటం స్వార్థమైన పని. అది అస్వాభావికమూ, కృత్రిమమూ అయిన లేమిని కలిగించి, ధరలను పెంచివేసి, ఇబ్బంది ఏమాత్రమూ పడలేనివారికి బాధ కలిగిస్తుంది. ముఖ్యంగా దినావసరాలకి కావలసిన 501 సబ్బువంటి ముఖ్యమైన వస్తువుల విషయంలో.



501 సబ్బులు
టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



సిరా యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో అరిగిపోని పాళీ, చక్కని క్లిప్ గలిగిన కలాలు మావద్ద దొరుకుతవి గోల్డుప్లేటుపాళీగలది రు 5 8-0. మీడియమ్ రు 6-8-0 14 క్యా గోల్డు నిబ్ రు 9-8-0 అతి ప్రశస్తమైనది రు 12/- విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ ఇరిడియమ్ రు 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు 5/- పోస్టేజి రు 0-12-0 రు 10/- అడ్వాన్సులో రు 100/ ... అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 1½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి:
YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press 100 Wallajah Road, Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 39
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
15-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806274

సరోజినీదేవి షష్టిపూర్తి

హైదరాబాదు (దక్కన్), ఫిబ్రవరి 13—

శ్రీమతి సరోజినీనాయుడు నేడు తన 60 వ జన్మదినోత్సవాన్ని స్వగృహంలో ఎట్టి పటాటోపంలేకుండా, అతి నిరాడంబరంగా జరుపుకొన్నది. దేశ, విదేశాలనుంచి అనేక శుభసందేశాలు నేడు ఆమెకు అందినవి.

శ్రీ సుధీర్ ఘోష్‌కు లండన్‌లో ఉద్యోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

లండన్‌లో ఇండియా గవర్నమెంటు పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ పదవిని శ్రీ సుధీర్ ఘోష్‌కు ఇవ్వాలని ప్రభుత్వం ఆయనకు తెలియచేసిందని స్టేట్స్‌మన్ పత్రిక ప్రచురించింది. అమాత్యదౌత్యం సందర్భంలో అమాత్య రాయబారవర్గానికి గాంధీజీకి మధ్య శ్రీ సుధీర్ ఘోష్ దూతగా వ్యవహరించిన సంగతి ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే. (యు. పి. ఐ)

కాంగ్రెస్ హైకమాండ్ వద్దకు డాక్టర్ సుబ్బరాయన్ రాయబారం

ప్రధాని ప్రకాశంగారి నాయకత్వంపై విశ్వాసరాహిత్య ప్రతిపాదన సందర్భంలో

శనివారంనాడు మరి యిద్దరు ప్రయాణమై వెళ్లడానికి నిర్ణయం

ఢిల్లీనుంచి శ్రీ ప్రకాశం పంతులుగారు తిరిగి వచ్చినపిదపనే కాంగ్రెసుపార్టీ సమావేశ ప్రసక్తి

మద్రాసు, ఫిబ్రవరి 14—

మద్రాసు ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించేందుకై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీని సమావేశ పరచవలసిందిగా 30 మంది సభ్యులతరఫున నిన్న శ్రీ ప్రకాశంగారికి [illegible] అందచేయబడిన విషయాన్ని కాంగ్రెసు హైకమాండుకు వివరించ[illegible]కు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని ప్రకాశంగారి ప్రతికూలవర్గాల[illegible] ఉదయం డాక్టర్ పి. సుబ్బరాయన్ విమానంలో బయలుదేరి[illegible].

[illegible] ప్రకాశంపంతులుగారికి [illegible]న నోటీసు నకలు, దానికి [illegible]న సమాధానం నకలు [illegible] సుబ్బరాయన్ తన వెంట [illegible]ాడని తెలుస్తున్నది.

[illegible] ఏర్పాటు చేయవల[illegible] తనకు అందిన నోటీసుకు [illegible]గారు ఈ విధంగా సమా[illegible]:—

"[illegible] 15 వ తేదీ ఉదయాన [illegible] వెళుతున్నాను. అక్కడి[illegible] తిరిగి వచ్చిన పిదప ఈ సంగతి [illegible]ను."

[illegible]యంత్రం [illegible] పిదప [illegible] ప్రకాశంగారు పత్రికా విలేఖరుల గోష్ఠిలో [illegible]రు. దాదాపు 15 నిమిషాలసేపు వంతో [illegible] చిరునవ్వులు వెదజల్లుతూ ప్రధాని [illegible] పత్రికా విలేఖరులతో సంభా[illegible].

ఢిల్లీలో ఫిబ్రవరి 16, 17 తేదీలలో అఖిల భారత ఆహారవర్గ ఏర్పాటు చేయబడినది కనుక, ఫిబ్రవరి 14 వ తేదీన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయగలరా? అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, తా నిప్పుడే తనకు నోటీసు పంపినవారికి సమాధానం పంపానని (పైన వివరింపబడినది) శ్రీ ప్రకాశంగారు అన్నారు.

తాను ఫిబ్రవరి 19 వ తేదీ ప్రాంతంలో తిరిగి మద్రాసు చేరగలనని ఈ సమావేశంలో శ్రీ ప్రకాశంగారు సూచించారు.

ప్రతిపక్షులతరఫున ఢిల్లీకి రాయబారం

గత రాత్రి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని ప్రకాశంగారి ప్రతిపక్ష వర్గాల నాయకులొకచో సమావేశమై తమ తరఫున కాంగ్రెసు హైకమాండుతో సంభాషించేందుకై ఢిల్లీకి రాయబారాన్ని పంపాలని, అందులో డాక్టర్ పి. సుబ్బరాయన్, డాక్టర్ టి. యస్. యస్. రాజన్, కళా వెంకట్రావుగారలు వుండాలని తీర్మానించారు.

ముందు డాక్టర్ సుబ్బరాయన్ ఢిల్లీ వెళ్లాలని, ఆ పిదప తక్కిన్న ఇద్దరు సభ్యులు వెళ్లాలనికూడా తీర్మానింపబడింది. ఈ తీర్మానం ప్రకారమే నేడు డాక్టర్ సుబ్బరాయన్ విమానంలో ఢిల్లీ వెళ్లారు.

రేపు డాక్టర్ టి. యస్. యస్. రాజన్, కళా వెంకట్రావుగారలు విమానంలో ఢిల్లీ వెడతారు. ఇందులో విచిత్రమేమంటే, ఈ విమానంలోనే శ్రీ ప్రకాశంగారు కూడా ఢిల్లీ వెడతారు.

విశ్వాసరాహిత్య తీర్మానానికి 114 మంది అనుకూలురు

శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపై విశ్వాసరాహిత్యాన్ని ప్రకటించడానికి, కొత్తనాయకుని ఎన్నిక జరపడానికి అనుకూలంగా ఇంతవరకు 114 మంది కాంగ్రెసు పార్టీ సభ్యులు సంతకాలు పెట్టారని తెలుస్తున్నది.

నేటి సాయంత్రం 5-30 గంటలకు మద్రాసు మంత్రివర్గ సమావేశం జరుగగలదని తెలుస్తున్నది.

రేపు శ్రీ ప్రకాశంగారితోపాటుగా ఆదనపు ఆహారశాఖామంత్రి శ్రీ ఆర్. రాఘవమీనన్‌కూడా ఢిల్లీ వెడతారు.

భారత ప్రతిష్టంభనలో బ్రిటన్ తుది నిర్ణయం

డిశెంబరు 6 వ తేదీనాటి ప్రకటన అమలుజరపడమే కాగలదా?

లండన్, ఫిబ్రవరి 13—

భారత సమస్యా పరిష్కారానికై తక్షణమే అంతిమ నిర్ణయంచేయడం ద్వారా కార్మిక ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టితీరడం అత్యవసరమని పార్లమెంటుసభ్యుల ఆందోళన క్రమక్రమంగా వృద్ధిపొందుతూ వున్నది. డిశెంబరు ఆరవ తేదీనాటి ప్రకటనకే కట్టుబడి దానిని తు. చ. తప్పకుండా అమలు జరపడానికే బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులు అంటున్నారు.

భారత సమస్యపై త్వరలో ప్రకటన వెలువడగల మూచన కానరావడంలేదని, వైస్రాయివద్దనుంచి వచ్చిన లేఖలు ఇంకా పరిశీలింపబడుతూనే వున్నవని, ప్రభుత్వ విధానాన్ని మార్చవలసిరాగల అవసరమేమీ కనుపించడమే లేదని ఇండియా కార్యాలయోద్యోగులు అంటున్నారు.

బ్రిటన్ అంతరంగిక సమస్యలకంటె భారత సమస్య ప్రస్తుతానికి అతిముఖ్యమైనది కాకపోయినా, తక్షణమే దాన్ని పరిష్కరించకపోతే ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో ఏర్పడినంతటి క్లిష్ట సమస్యగా అది పరిణమించవచ్చునని పత్రికలు వ్యాఖ్యానాలు చేస్తున్నవి.

సోషలిస్టు పక్ష వారపత్రిక 'ట్రిబ్యూన్' నేడు భారత సమస్యపై సంపాదకీయం వ్రాస్తూ, సమస్త భారతదేశానికి రాజ్యాంగ విధానాన్ని తయారు చేయగల అధికారం ప్రజాపరిషత్తుకు గలదని ప్రకటిస్తూ, మతసమస్యా పరిష్కార బాధ్యతను భారతీయులకే వదలివేసి, భారతదేశంనుంచి బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగడమొక్కటియే సముచిత మార్గమని వ్రాసింది.

దాలా నివృత్తియోజన కరమైనదని, ఇందు మూలంగా అనవసర సమస్య ఉత్పన్నం కాగలదని వీకదీకరించి, అంతకంటె ముస్లిములను సంతృప్తి పరచడానికై కేంద్రప్రభుత్వంలో సగం పాలు వారికివ్వడమే సముచితమనికూడా వ్రాసింది.

పాలస్తీనా సమస్యవంటి క్లిష్టతరమైనది భారత సమస్యగాదని, అనేక శతాబ్దాలనుంచి అనేక ప్రభుత్వాల పరిపాలనక్రింద సమైక్యతతో, సోదరభావంతో వర్తించిన ప్రధానవర్గాల మధ్య పొందుపరచడమే ఇప్పుడు ఎదుర్కొనవలసిన సమస్యయని, ఇది భారత రాజకీయవేత్తల కృషికి మించినదికాదని కూడా వ్రాసింది.

మాంచెస్టర్ గార్డియన్ వ్యాఖ్యానం

అమాత్య ప్రణాళికను తు. చ. తప్పకుండా కట్టుబడి ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని నిర్వహించడమో లేక మరికొన్ని ప్రాతిపదికలపై కొత్తరాజ్యాంగ విధానాన్నినిర్మించడమో పండిట్ నెహ్రూ తేల్చుకొనవలసిన అవసరం వచ్చిందని విపుస్తూ నేడు "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక సంపాదకీయం వ్రాసింది.

అమాత్య ప్రణాళికలోని రాష్ట్ర వర్గీకరణ సూత్రాన్ని విమర్శిస్తూ, పాకిస్థాన్ స్వతంత్ర రాజ్యస్థాపనను అర్థిస్తున్న ముస్లింలీగును సంతృప్తి పరచడానికై ఈ విధానాన్ని అమాత్య రాయబారవర్గం సూచించడం జరిగిందని, ఇది

ప్రధాని ప్రకాశం ప్రత్యర్థులపై క్రమశిక్షణ చర్య సంభవమా?

విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదన నోటీసును పత్రికలలో ప్రకటించడం కారణంగా

మద్రాసు, ఫిబ్రవరి 14—

నేటి ఉదయం 9 గంటలకు మద్రాసు ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారు తమ బసకు మంత్రులందరిని పిలిపించి, వారితో తమపై విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకై కొందరు సభ్యులు నిన్న జారీచేసిన నోటీసుసంగతి చర్చించారని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఈపరిస్థితి ఎలాఉత్పన్నమైనదో వివరించి, ఇప్పుడు ఏర్పడిన విపరీత పరిస్థితిపై తన సహచరుల అభిప్రాయాన్ని శ్రీప్రకాశం పంతులుగారు సమగ్రంగా తెలుసుకున్నారనికూడా తెలిసింది.

ప్రకాశం మంత్రివర్గం భవితవ్య నిర్ణయం సందర్భంలో త్వరలోనే కాంగ్రెసు హైకమాండుకు చెందిన ఒక ప్రధాన నాయకుడు మద్రాసురావడం జరుగవచ్చునని, మంత్రివర్గాన్ని ఎదుర్కొన్న పరిస్థితులన్నింటినీ పరిశీలించి, ఆయన సలహా లివ్వవచ్చుననీ నేడు రాజకీయ వర్గాలలో వదంతిగా వుంది.

మొత్తంమీద మద్రాసు రాజకీయ వాతావరణమంతా భవిష్యత్తునుగురించిన అనేక రకాల వదంతులతో నిండిపోయింది.

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించగలమనే నోటీసుపై సంతకాలు చేసినవారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడంకూడా సంభవించవచ్చుననికూడా వదంతి వ్యాపించింది. ఈనోటీసుపై సంతకాలు చేసినవారు ఆనోటీసును పత్రికలకు ప్రచురణ నిమిత్తం ఇవ్వడమే క్రమశిక్షణ చర్య తీసుకొనడానికి ప్రబల కారణం కాగలదని కొందరు రాజకీయ వేత్తలు అంటున్నారు. తమవాదనను సమర్థించుకోడానికై ఇటీవల రాష్ట్రపతి ఆచార్య కృపలానీ కాంగ్రెసు సభ్యులకు పంపిన సర్క్యులర్‌ను వారు ఉదహరిస్తున్నారు. ఇట్టి ముఖ్యవిషయాలపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీనుంచి అనుమతి పొందనిదే, వాటిని బహిరంగంగా చర్చించడానికి దిగరాదని, అట్లా జరిగినపక్షంలో, వారిపై క్రమశిక్షణ చర్య అమలు జరుపబడగలదని ఆ సర్క్యులర్‌లో రాష్ట్రపతి వివరించారు. కాగా, ప్రకాశంగారిపై విశ్వాస రాహిత్య తీర్మాన ప్రతిపాదనసందర్భంలో ఇందుకు సంబంధించినవా రందరిపైన క్రమశిక్షణ చర్య అమలుజరపడం సంభవించవచ్చునని కూడా ఈ రాజకీయవేత్తలు అంటున్నారు.

నిన్న జరిగిన మద్రాసు అసెంబ్లీ సమావేశం అంత ఉల్లాసంగా లేనేలేదు. అసెంబ్లీ సభ్యులు వరండాలలో వర్గాలు వర్గాలుగాచేరి, ఏవో మాట్లాడుతుంటూనే విన్నట్లు గడిపారు.

విశ్వాసరాహిత్య ప్రతిపాదన దేనికి?

కాంగ్రెసు విధానాన్ని అక్షరాలా అనుసరిస్తున్నందుకా?

ప్రతిపక్ష వర్గాల నిర్ణయంపట్ల ప్రకాశం వర్గం ఆశ్చర్యం

మద్రాసు, ఫిబ్రవరి 14—

మద్రాసు మంత్రివర్గం భవితవ్యానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని ప్రకాశం గారి ప్రతికూల వర్గాలు సంతృప్తి చెందుతూ వుంటే, ప్రకాశంగారివర్గం ఏ మాత్రం నిరుత్సాహం చెందడంలేదు. పైగా ప్రకాశంగారికి నైతికంగా గాంధి మహాత్ముడు సహాయం చేయగలడని కూడా వారు విశ్వసిస్తున్నారు. మహాత్ముని సిద్ధాంతాలపట్ల విశ్వాసంతో వ్యవహరించుతూ, వాటిని అమలు జరపడమే ప్రకాశంగారు చేస్తున్న మహాపాపమని ప్రతికూల వర్గాలవారి తాత్పర్యమని వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

నేటి ఉదయం "ఆంధ్రప్రభ" రాజకీయ విలేఖరి ప్రకాశంగారి వర్గంలోని కొందరు ముఖ్యులతో ఇంటర్వ్యూ చేశాడు. వారితో తాను మాట్లాడడంవల్ల తనకు కలిగిన అభిప్రాయాన్ని పై విధంగా వివరిస్తూ "ఆంధ్రప్రభ" రాజకీయ విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు.—

(మిగతా 2 వ పేజీలో)

తూర్పు బెంగాల్‌నుంచి గాంధీజీని వెంటనే పంపించి వెయ్యాలట

ఫజ్లుల్‌హక్ ఆర్భాటం

కోమిల్లా, ఫిబ్రవరి 12—

మిస్టర్ ఎ. కె. ఫజలుల్ హక్ నేడు కోమిల్లాలో ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ, నవఖాలీ, త్రిపుర జిల్లాలలో గాంధీజీ కొనసాగిస్తున్న కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించాడు. ఈ జిల్లాలలో గాంధీజీ వుండడం ఎంతమాత్రం సముచితం కాదని ఫజలుల్ హక్ అన్నాడు.

మిస్టర్ ఫజలుల్ హక్ నేడు కోమిల్లా వెళ్లే మార్గంలో చాంద్‌పూర్ స్టేషన్‌వద్ద సమావేశమైనవారిని ఉద్దేశించి ఉపన్యసిస్తూ, నవఖాలీ, త్రిపుర జిల్లాలనుంచి గాంధీమహాత్ముని పంపివేయాలనీ, ఆ ప్రాంతాలనుంచి సాయుధ పోలీసుదళాలను తీసివేయాలనీ తమ ప్రతిపాదించనున్నట్లు తెలిపినాడు.

మిస్టర్ ఫజలుల్ హక్ నేడు పార్టీనాయకులతో సహా కోమిల్లా జైలుకువెళ్లి, బెంగాల్ కల్లోలం సందర్భంలో అరెస్టుచేయబడిన మిస్టర్ గులామ్ సార్వార్ (నవఖాలీ ఎం. ఎల్. ఎ.)ను చూచాడు. గులామ్ సార్వార్ పదిరోజులుగా నిరశనవ్రతం సాగిస్తున్నాడు. ఫజలుల్ హక్ సలహాప్రకారం గులామ్ సార్వార్ నిరశనదీక్ష మానివేశాడు. గులాం సార్వార్ విడుదలవిషయమై మిస్టర్ ఫజలుల్ హక్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆయన నవఖాలీ, త్రిపురజిల్లాలలో దొమ్మీకేసుల సందర్భంలో కొందరు ముద్దాయిలతరఫున న్యాయస్థానంలో వాదించనున్నాడు.

జర్మనీ శాంతి ఒడంబడిక

అగ్రరాజ్య విదేశాంగమంత్రుల డిప్యూటీల చర్చ

లండన్, ఫిబ్రవరి 1—

జర్మనీ శాంతి ఒడంబడికవిషయమై రష్యా ప్రతిపాదించిన ఒక మెమోరాండంలోని కొన్ని వాక్యాల అర్థాన్నిగురించి, జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునస్థాపన చెయ్యాలన్న డెన్మార్క్ ప్రతిపాదనను గురించి అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగ మంత్రుల డిప్యూటీలు చర్చించారు.

జర్మనీ విషయంలో ప్రత్యక్షంగా శ్రద్ధగల మిత్రరాజ్యాలు, ప్రత్యేక శ్రద్ధగల మిత్రరాజ్యాలు అన్నమాటల భావాన్ని చర్చిస్తూ, ఏ ఒక్క మిత్రరాజ్యానికైనా సంబంధించిన విషయం "ప్రత్యక్ష శ్రద్ధ" గాను, అన్ని ఆక్రమిత రాజ్యాలకు సంబంధించినది "ప్రత్యేక శ్రద్ధ"గాను పరిగణించవలసి వుంటుందని వాదించారు. నేటి సమావేశం ఈ చర్చతోనే సరిపోయింది.

డెన్మార్క్ ప్రతినిధి, జర్మనీనుంచి తమకు చెందవలసిన పరిహారాన్ని బొగ్గురూపేణ ఇప్పించాలన్నాడు.

డాక్టర్ పట్టాభి

మధ్యసంస్థానాలలో పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డాక్టర్ బి. పట్టాభి సీతారామయ్యగారు ఫిబ్రవరి 15 న బయలుదేరి భారత మధ్యసంస్థానాలలో పదిరోజులపాటు పర్యటనచేస్తారు. అప్పుడు ఇండోర్, మాహో, దేవాస్, గ్వాలియర్ మున్నగు సంస్థానాలకుపోయి ఫిబ్రవరి 26 వ తేదీని ఢిల్లీకి తిరిగివస్తారు.

వియత్‌నాం రిపబ్లికన్ ప్రభుత్వం ఒకటి కలదని ఫ్రాన్సు గుర్తించబోదట:

ఫ్రెంచి ప్రధాని రమడీర్ ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 13—

ఇండో-చైనాలోని డాక్టర్ హోచిమిన్ ప్రభుత్వంతో ఫ్రెంచి ప్రభుత్వానికి సంబంధమేమీలేదని అనడం ఎంతమాత్రం అసమంజసంకాదని ఫ్రెంచి ప్రధాని ముష్యూర్ పాల్ రమడీర్ నేడు అన్నాడు.

"ఇదివరలో జరిగివున్న ఒడంబడికలను పాలించగలమని డాక్టర్ హోచిమిన్ ప్రభుత్వం వాగ్దానం చెయ్యలేదు" అనికూడా ముష్యూర్ రమడీర్ అన్నాడు.

నేడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇతడు ప్రసంగిస్తూ అన్నామీన్ ప్రజలకు ఫ్రెంచి యూనియన్‌లో కలిసివుండే పక్షంలో స్వాతంత్ర్య మివ్వడానికి ఫ్రాన్సు అభిలషిస్తున్నదని పునరుద్ఘాటించారు.

ముష్యూర్ రమడీర్ ఇలా అన్నాడు:

"శాంతి స్థాపనకు వియత్‌నమీస్ షరతులు అంటూ పారిస్‌లోని వియత్‌నాం ప్రతినిధులు అందజేసిన పత్రాన్ని లెక్కచెయ్యకుండా వుండడానికే ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించుకుంది. నిజానికి ఈ పత్రాన్ని అతడు స్వయంగా పంపించి వుండలేదు. ఆ పత్రంపైన అతడు సంతకం చెయ్యలేదు కూడా.

"ఆ సంతకం చెయ్యబడివుండి డాక్టర్ హోచిమిన్‌నుంచి ఫ్రెంచి ప్రభుత్వానికి ఎట్టి సందేశం అందలేదు

"ఇండో-చైనాలోని సైనిక పరిస్థితి మొత్తంమీద ఫ్రెంచి సేనలకు అనుకూలంగానేవున్నది

"సైగాన్‌కు ఈశాన్యంగా 350 మైళ్ల దూరంలోని హ్యూయినగర ఫ్రెంచిసేనలు విజయాన్ని సాధించినవి. హ్యూయినగరాన్ని ఫ్రెంచిదళాలు పూర్తిగా ఆక్రమించుకొన్నవి. కొన్ని స్థానాల్లో నగరాన్ని దాటివెళ్లినవికూడా.

"హానోయ్‌కి చాలామట్టుకు వియత్‌నమీస్ బాధ తప్పినది"

ఫ్రెంచి యువజనుల వైఖరి

అంతర్జాతీయ యువజన సంఘసభ్యుడు తీన్ లాటిసీర్ (ఫ్రాన్సు) ప్రస్తుతం ఇండియాలో వున్నాడు. ఇతడు న్యూఢిల్లీలో నేడు పత్రికా ప్రతినిధుల సమావేశాన ప్రసంగిస్తూ ఫ్రెంచి రిపబ్లిక్ యువకులకు ఇండో-చైనాలో ఫ్రాన్సు సైనిక చర్యలను జరపడం ఇష్టంలేదని, వియత్‌నాం రిపబ్లిక్‌ను గురించి వార్తాపత్రికలు అగమ్యంగా వుంటున్నవనీ అన్నాడు.

డాక్టర్ హోచిమిన్‌తో రాయబారాలు పునరారంభించవలసినదని, సైనిక చర్యలను వెంటనే విరమించవలసినదని కోరుతూ ఫ్రెంచి రిపబ్లికన్ యువజన సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించిందనికూడా ఇతడు అన్నాడు.

అన్నాం రాజధాని

ఫ్రెంచిసేనల వశం

సైగాన్, ఫిబ్రవరి 12—

ఇండో చైనాలోని అన్నాం రాజధాని నగరం హ్యూయిని వియత్‌నమీస్ సైన్యంనుంచి ఫ్రెంచిసేనలు వశపరుచుకొన్నవనీ, మంగళవారంనాడు భీషణ పోరాటం జరిగిన పిమ్మటనే ఫ్రెంచిసేనలు నగరంలో ప్రవేశించినవనీ నేటి ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

నగరం ఫ్రెంచి దళాల కైవశమైపోయిన సందర్భంలో పలాయనం చిత్తగించిన వారుగాక, ఇంకా మిగిలివున్న వియత్‌నమీస్‌ను ఫ్రెంచిగస్తీదళాలు తణిఖీ చేస్తున్నవనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది

అన్నాంరాజీ ఫ్రెంచి సైన్యాల రక్షణలో వున్నదట.

హానోయ్‌లోని ఫ్రెంచి సైనిక శ్రేణులలోనికి పన్నెండుగురు, పదిహేనుగురు వంతున వియత్‌నమీస్ చొరబడి ప్రధాన రక్షణస్థానాలపై దేశవాళీ బాంబులను విసిరారట.

పెరాచూట్ల సరఫరా

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ జనవరి నెలలో ఫ్రెంచి ప్రభుత్వానికి 6,000 పెరాచూట్లు విక్రయించిందన్నవార్త నిజంకాదనీ, ఇండో-చైనాలో సంఘర్షణలకు పూర్వం సరఫరాలు అందజేసే పెరాచూట్లు 3,000 ఫ్రెంచి కొనుగోలు సంఘానికి అమ్మబడినవనీ, ఆ తర్వాత ప్రభుత్వం అనుమతిలేనిదే ఎట్టి క్రయవిక్రయాలు జరపరాదనే ఉత్తరువు చెయ్యబడిందనీ నేడు వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

1947-48 సంవత్సరంలో భారత దేశానికి రెండులక్షల టన్నులచందార సప్లయికి ఏర్పాటు చేయవలసిందని భారతప్రభుత్వపు ఆహారశాఖవారు వాషింగ్‌టన్‌లోని అత్యవసర ఆహారసభవారిని కోరారు.

బర్మా మంత్రివర్గంనుంచి యుసా నిష్క్రమణ

రంగూన్, ఫిబ్రవరి 13—

బర్మా కార్యవర్గంలో విద్యాశాఖా సభ్యుడు యుసా తన రాజీనామాను నేడు గవర్నర్‌కు అందజేశాడు.

యుసా అధ్యక్షుడుగావున్న మ్యోచిట్ పార్టీవారు ప్రతికూలపక్షంలో చేరి అట్లీ-ఆంగ్‌సాన్ ఒడంబడికను ప్రతిఘటించడానికి నిశ్చయించిన పిమ్మట అతడు తన పదవికి రాజీనామా నిచ్చారు.

జరగబోయే సాధారణ ఎన్నికలలో మ్యోచిట్ పార్టీ పాల్గొనబోతున్నదా అని రాయిటర్ విలేఖరి ప్రశ్నించగా యుసాయిలా సమాధానమిచ్చాడు:

"ఈ ఎన్నికలు బయటివారి జోక్యంలేకుండా స్వేచ్ఛగా జరుగుతాయని ముందు మాకునమ్మకం కుదరాలి, ఇాశ్వరిలోనే తేలుతుందని ఆశిస్తున్నాం. అది తేలితే అప్పుడు ఏమి చెయ్యాలో పార్టీ తరువాత నిశ్చయిస్తుంది"

హైకమిషనర్‌గా యుటిన్‌టట్ నియమించబడతాడా?

గవర్నర్ కార్యవర్గంలో ఆర్థిక సభ్యుడు యు టిన్‌టట్ లండన్‌లో బర్మా హైకమిషనర్‌గా నియమించబడడానికి కెక్కువ అవకాశాలు కనిపిస్తున్నవని నేడు అనేక రంగూన్ వార్తా పత్రికలలో ప్రచురించబడింది. కాని, యు టిన్‌టట్ ఈ వుద్యోగ నియామకాన్ని గురించి తనకేమీ తెలియదని చెప్పాడు

బర్మా వెస్తున్నవారు భారతీయులు

బర్మాలో జరగనున్న సాధారణ ఎన్నికలలో వోటర్లుగా గాని, అభ్యర్థులుగాగాని పాల్గొనదలచిన భారతీయులు, "వైట్ పేపర్" లోని నిర్వచనం ప్రకారం తాము "బర్మా నివాసులు" మని నిరూపిస్తూ లిఖిత పూర్వకంగా తెలియచెయ్యవలసిందని నేడు రంగూన్ కలెక్టరొక ప్రకటన జారీచేశారు.

దరఖాస్తుచేసే భారతీయుడు తను "బర్మానివాసి" నని, తను నివసించే ప్రాంతాలలోని స్టైపెండియరీ మేజస్ట్రేట్ చేతగాని, రివెన్యూ అధికారి చేతగాని ఒక సర్టిఫికెట్టును పొంది దానిని ఫిబ్రవరి 28 వ తేదీలోగా అందేటట్లు అధికారులకు పంపించవలసి వున్నది.

స్వతంత్ర బర్మాతో ఫెడరేషన్‌కు షాన్ సంస్థానాల ఆమోదం

టాంగ్యీలో జరిగిన షాన్ సంస్థానాల ప్రీడంలీగ్ సమావేశంలో, 'మునుముందు బర్మా ఫెడరేషన్ నుంచి విడిపోయే హక్కు కుతంగంలేకుండా వుండే పద్ధతిని, బర్మా ప్రజలతో సమాన స్వాతంత్ర్య ప్రతిపత్తి, హక్కులు లభించే మాట వుంటే షాన్ సంస్థాన ప్రజలు బర్మా మంత్రివర్గ పరిపాలనక్రింద ఏర్పడే ఫెడరేషన్‌లో జేరాలని సంకల్పిస్తున్నా" రని ఒక తీర్మానం ఆమోదించబడింది. ఈ విషయం ఇక్కడ ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి ప్రధాన కార్యస్థానానికి నేడు చేరిన ఒక టెలిగ్రాంలో తెలియజెయ్యబడింది.

రంగూన్ సమ్మె పరిస్థితి క్రమిస్తుందా?

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి జెండాలను పట్టుకొని సమ్మెదారులు నేడు రంగూన్ బ్యాంకుల వద్ద పికెటింగు చేశారు. దీని ఫలితంగా సుమారు 2,000 మంది బ్యాంకు గుమాస్తాలు, 40,000 మంది షాపులలో పనిచేసేవారు సమ్మెలో

మణిలాల్ గాంధీకి ప్యాస్‌పోర్టు ఇచ్చారా?

ఇండియాకు వెళ్లడం సందర్భంలో

కేప్‌టౌన్, ఫిబ్రవరి 13—

గాంధీజీ కుమారుడు శ్రీ మణిలాల్ గాంధికి ఇండియాకు బయలుదేరి వెళ్లడానికై దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్యాస్‌పోర్టు ఇచ్చినట్లు "నేటాల్ మెర్క్యురీ" నిన్న వ్రాసింది.

తనకు ఇంకా ప్యాస్‌పోర్టు అందలేదని, అయితే, ఇండియాకు ఓడ బయలుదేరి వెళ్లిపోయినందున, ఇక మార్చిలోనేగాని ప్రయాణానికి వీలు చిక్కదనీ శ్రీ మణిలాల్ గాంధి అన్నాడు.

న్యూయార్క్, ఫిబ్రవరి 13—

బ్రిటన్‌లో అమెరికా తరఫున రాయబారిగా వుండవలసిందని కోరేపక్షంలో జనరల్ ఐసెన్‌హోవర్ అందుకు సమ్మతించగలడని ఇక్కడ పెక్కుమంది అంటున్నారు.

అమెరికన్ యుద్ధశాఖ ఉద్యోగులు చేసిన ఒక ప్రకటన ఆధారంగా ఈ వార్త వెలువడిందట. (గ్లోబ్)

జేరారు.

మధ్యాహ్నం నగరంలోని అన్నిబ్యాంకుల తలుపులు మూసివెయ్యబడ్డాయి తలుపులకు "నేడు బ్యాంకు సెలవుదినం" అనే నోటీసులు అతికించారు

ఇంతవరకు జరిగిన పరిష్కార ప్రయత్నాలన్నీ విఫలమై పోవడంవల్ల 17 రోజులనుంచి సాగుతున్న యీసమ్మె మూలంగా చాలా నష్టపడిన వ్యాపారస్థులంతా సమ్మె పరిస్థితి క్రమించి పోయిందని భావిస్తున్నారు.

చిన్నచిన్న సంస్థానాల వర్గీకరణ: నరేంద్రమండలి ఉపసంఘం చేసిన ముఖ్య సూచనలు

బొంబాయి, ఫిబ్రవరి 12—

భావి అఖిలభారత యూనియన్ రాజ్యాంగంలో సంస్థానవర్గాలు చేరడానికై చిన్న సంస్థానాలను వర్గాలుగా ఏర్పాటుచేసేందుకై కొన్ని ప్రాతిపదికలను ఇందుకోసమై నరేంద్రమండలిచే నియమింపబడిన ప్రత్యేక ఉపసంఘం తయారుచేసిందని, ఈ ప్రాతిపదికలనుగురించి ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో నరేంద్రమండలి రాయబారసంఘం చర్చించగలదని తెలుస్తున్నది.

ఒకొక్క సంస్థానవర్గానికి కనీసం ఒక కోటి రూపాయల శిస్తు, యూనియన్ లెజిస్లేచర్‌లో కనీసం ఒక స్థానమైనా లభించడానికి తగు జనసంఖ్య లభించేవిధంగా చిన్న సంస్థానాలు సంస్థాన వర్గాలుగా ఏర్పడాలని ఈ ఉపసంఘం సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

పొరుగునవున్న సంస్థానాలతోగాని, బ్రిటిష్ ఇండియారాష్ట్రంతోగాని తన హక్కులేమి సంస్థానాధిపతులు వంశపారంపర్యంగా పరిపాలన సాగించడానికేమి అవకాశం వుండే షరతులపై చిన్నసంస్థానాలు కలువవచ్చునని కూడా ఈ ఉపసంఘం సూచించిందట.

సంస్థానాలుగాని, సంస్థాన వర్గాలుగాని, తమకు ఆమోదకరమైన పనికోసం, తమకు అంగీకారయోగ్యమైన షరతులపై భారత సమాఖ్యలో చేరడానికేమి, ఇరుగు పొరుగు సంస్థానాలతోను, రాష్ట్రాలతోను వాటి రెంటికి సమానమైన విషయాలలో ఒక సమాధానంద్వారా ప్రత్యేకపు ఏర్పాటులు చేసుకోడానికేమి అవకాశం వుండాలని కూడా ఈ ఉపసంఘం సలహా ఇచ్చిందట. (యు. పి. ఐ)

కావలెను

మద్రాసు రాజధానిలో అన్ని జిల్లాలలోను, దక్షిణసంస్థానాలు సహా ఆర్గనైజర్లు కావలెను.

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్

ఇండియా ఆదర్శప్రాయమైన జీవితభీమా సంస్థ

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

వి. హెచ్. ఖదిల్కర్‌గారు బి. ఎ; బి. కామ్.

మేనేజర్: మద్రాసు బ్రాంచి 16, మూర్ వీధి, జి. టి., మద్రాసు.

బ్రిటన్‌లో తయారైనవి

"జూపిటర్" స్టౌవ్ (ప్రైమస్), ఫిలిప్స్ పెన్సిన్ బాల్స్, బిగ్‌బెన్ సిగరెట్ పేపర్, ఊనాటిక్ లైఫ్ లైటర్ రిబ్బన్స్, టార్బెన్, షెపర్డ్ 7 డే బ్లేడ్స్, అనేకరకాల కవర్లు, ఎవర్‌రెడి అండ్ ప్లాజా బ్లేడ్స్, రేజర్స్, రేక్‌లైట్ సేఫ్టీరేజర్స్, డుప్లెక్సు, కలర్ పెన్సిల్స్, మేక్వెల్స్ హౌస్ కాఫీ టిన్ను, లిన్‌కాన్ గ్రీన్‌పీస్; యూరేకా [illegible] ఇంక్ 1 డొన్సు (ఉదారంగు).

వ్యాపార వివరాలకు: సీ. జే. షేత్, నం. 2, బందర్ వీధి, మద్రాసు.

టెండర్ నోటీసు

[illegible]నుంచి కోరాపుట్టి, జయపూర్, [illegible] నుండి పైన తెలిపిన [illegible] గాని 1-3-1947 ఆగాయకు ఆరు [illegible] గవర్నమెంటు లారీలలో సరకుల [illegible] నిమిత్తం ఏజెంట్లుగాని, కంట్రాక్టర్లుగాని [illegible] సంతకం చేసినవారికి నిర్ణీతమైన [illegible] ఉపయోగించి సీల్డ్ టెండర్లను 1947 వ గావి, అంతకు ముందుగా గావి కంపెనీ, షరతులకు, పారములకు [illegible] ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, వేసాక్, [illegible] సీనియర్ అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ [illegible] గావి దరఖాస్తు చేసుకో

ఎల్ ఓ' కలగాన్, [illegible] ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (ఐ/పి) [illegible] ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ ఆఫీసు. [illegible] రెవిన్యూ (పి ఎస్) వేసాక్, మద్రాసు. 12 ఫిబ్రవరి 1947.

ప్రకటన

మా ఆయుర్వేద మందులతోపాటు 1-2-47 నుండి, పార్కురు, వాటర్‌మన్స్, స్వాన్, కామన్ సెట్లు పెన్నులు, స్పేరుపార్టులు, లభించును. పి. జగన్నాధరావు, బ్రాంచి మేనేజరు, పి. పి. ఏ. అండ్ కో, గురివాద (గోరీశంకరపురం)

కుష్ఠు ★ బొల్లి

[illegible] సేహమస్సలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యనష్టత్వము లేనివారికి వీర్యము కలిగించుటకు సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

గోధుమ రేషన్

బియ్యం తినేవారికి ఇక యిప్పబోరట

మద్రాసు, ఫిబ్రవరి 12—

గోధుమ నిలవలు మందగించుటవల్ల, ఇక మీదట గోధుమలు, గోధుమ పదార్థాలు వాటిని పరిపాటిగా వాడే ఉత్తరాదివారికి, యూరోపియన్లకు, అనారోగ్య కారణంగా వాడేవారికి మాత్రమే సప్లయి చేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

విశాఖపట్నం, కృష్ణా, ఉభయ గోదావరి దక్షిణ కెనరా జిల్లాలలో ఈ ఉత్తర్వు ఇప్పటికే అమలులో వున్నది కొంటెట్టి మిగతా జిల్లాలలో ఈనెల 16 వ తేదీనుంచి ఈ ఉత్తర్వు అమలులోకి వస్తుంది. ఇది అన్ని తరగతుల రేషన్ కార్డుదారులకు వర్తిస్తుంది

[illegible] గోధుమ [illegible] సప్లయి [illegible] ఇదివరలో [illegible] ఉత్తర్వు ఇంతటితో రద్దు చేయబడింది.

నెల్లూరు టీచర్ల గోలు

నెల్లూరు, ఫిబ్రవరి 10—

నెల్లూరు జిల్లా టీచర్లు [illegible]

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 15, శనివారం

ప్రజా ప్రభుత్వం-4

స్వాతంత్ర్యాన్ని స్వాతంత్ర్యం కోసమే ఆశించేవారు ఉన్నతాదర్శ ప్రియులైన కొద్దిమంది మాత్రమే.

ఆత్మవికాసానికి ఒక ఆటంకంగా, ఆత్మగౌరవానికి ఒక అపవాదుగా వారు పారతంత్ర్యాన్ని పరిగణిస్తారు. అంచేత వారు స్వాతంత్ర్యాన్ని స్వాతంత్ర్యంకోసమే లక్షిస్తారు.

ఇక, సామాన్య ప్రజలు స్వాతంత్ర్యాన్ని కోరడం సుఖజీవనంకోసం.

తమ దారిద్ర్యానికి, తమ దైన్యానికి, తమ కష్టాలకు, తమ నిష్ఠూరాలకు తమ పారతంత్ర్యమే కారణమని వారు సులభంగా గుర్తించలేరు.

"సాంఘికంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా, వ్యావసాయకంగా, విద్యావిషయకంగా మీ హీనస్థితికి మీ పారతంత్ర్యమే కారణం; శారీరకంగా, మానసికంగా, నైతికంగా మీ పతనానికి మీ పారతంత్ర్యమే కారణం" అని ప్రచారం చేసిన తర్వాతగాని—ప్రబుద్ధుల్ని చేసిన తర్వాతగాని—తాము దాస్యశృంఖలాబద్ధులైవున్న సంగతిని నయితం సామాన్య ప్రజలు కానలేరు.

అన్ని అనర్థాలకు తమ బానిసత్వమే కారణమని ప్రజాసామాన్యం గ్రహించడమే కష్టం గాని, ఒకసారి గ్రహించిన తర్వాత పారతంత్ర్యంపట్ల వారు ప్రదర్శించే ప్రాతికూల్యం అప్రతిహతమైనట్టిదే;

పారతంత్ర్య శక్తులను విచ్ఛేదం చేయడంలో, ప్రజా ప్రభుత్వాలను స్థాపింపజేయడంలో ఎన్నో త్యాగాలను చేసిన—ఎన్నెన్నో కష్టాలను సహించిన—సామాన్య ప్రజలు మన రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినంతనే తమ జీవితం (వెంటనే కాకపోయినా, క్రమక్రమంగానైనా) సుఖప్రదం కాగలదని ఆశించారు.

ఆరేళ్ల యుద్ధంలో కనివిని యెరగని కష్టాలకు పాల్పడినందున, ఆ యుద్ధం ముగిసినవెంటనే ప్రజాప్రభుత్వం రావడం ప్రత్యేకంగా తమ అదృష్టమేనని వారు సంతోషపద్దారుకూడా;

కాని, నేడు జరుగుతున్న దేమిటి?

యుద్ధ సమయంలో కంటె ఇప్పుడే కావలసిన వస్తువు దొరకడం కష్టమైపోతున్నది. అప్పటి కంటె ఇప్పుడే ప్రతి వస్తువుధర మండిపోతున్నది. అప్పటికంటె ఇప్పుడే దైనందిన జీవితం మరింత దుర్భరమైపోయింది.

అప్పటివలె ఇప్పుడు కూడా దొంగలాభాలు తీసేవారు వాటిని తీస్తూనే వున్నారు. అప్పటివలె ఇప్పుడుకూడా లంచాలు పట్టేవారు వాటిని పడుతూనే వున్నారు. అప్పటివలె ఇప్పుడుకూడా కలవారికి మరింత పోగుపడుతుండగా, లేనివారు మరింత నీళ్లు కారిపోతున్నారు.

"మాజల మున్నది; మా ప్రభుత్వ బలమున్నది సంఘ విద్రోహులందు ఇక శాస్తి చేస్తాము" అని ఆశించిన సామాన్య ప్రజలకు ప్రస్తుత పరిస్థితులు అసంతృప్తి కలిగించడం అత్యంత సహజంకాదా?

ధరలను కంట్రోలు చెయ్యడానికి, వాటిని ప్రజలకు లభ్యం చేయడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేయక పోలేదు. కాని, ఆ ప్రయత్నాల [illegible] వాటికి ఫూర్తిగా ఒక్క [illegible]

వెన్నపూసలు, కొబ్బరినూనె ధరలపై పెట్టబడిన కంట్రోల్ ఇందుకొక ప్రత్యక్ష నిదర్శనం. ఈ కంట్రోల్ లేనప్పుడు వీసెకు మూడు రూపాయలు చెల్లించవలసివచ్చినా, కొబ్బరినూనె దొరికేది. కంట్రోల్ రాగానే, దాని ధర వీసె ఎనిమిది రూపాయలకుపైగా పెరిగిపోవడమే కాకుండా, ఆ ధరకైనా అది అందరికీ దొరకడంలేదు.

తలమాస్తే తనువే మాసినట్టుగా భావించే మన స్త్రీలకు ఇది ఎంత బాధాకరం!

కొబ్బరినూనె కరువు కావడంపై ఈనాడు ఏ యింటిలో చూచినా ఈసడింపులే! కొబ్బరినూనె కరువైన తర్వాత తిరుపతి మొక్కులు ఎక్కువైనవని ఏ హాస్య చతురుడోగాని చమత్కరించాడు కూడా!

కంట్రోల్‌ను పెట్టినప్పుడు దాన్ని అమలుపరచడంలో ప్రస్తుతం తగినంత పట్టుదల కానరావడం లేదు సరిగదా, అసలు కంట్రోల్ ప్రకటించడంలోనే కొన్ని అవకతవకలు జరుగుతున్నాయికూడా. జనప విత్తులపై, ఎవరివద్ద ఎంతెంత సరుకు నిల్వవున్నదో లెక్కలు తీసుకోకుండా, కంట్రోల్ పెట్టడం జరిగింది. ఇంతేకాదు. కంట్రోల్ ధర అకస్మికంగా—అకారణంగా—పెంచివేయబడింది కూడా? ఈ చర్యలవల్ల పశుగ్రాసం లేక రైతు ఈ యేడు పడవలసినపాట్లు యిన్నన్ని కావు.

ప్రజాప్రభుత్వం సక్రమంగా పరిపాలన సాగించడం ప్రజలతో అది సన్నిహితదైనందిన సంబంధాన్ని పెట్టుకున్నప్పుడే. ఇది నేడు అంతగా జరగడం లేదు. ప్రభుత్వ విధానాలను గురించి, నిర్ణయాలను గురించి ప్రచారం కూడా నామమాత్రమే; ఏవేవో పెద్దపెద్ద ప్రణాళికలను ప్రకటించడమే కనబడుతున్నది గాని, దేనికీ సమగ్ర స్వరూపం లేదు. అధ్వాన్నంగావున్న పరిస్థితులను ఇది కేవలం అయోమయం చేస్తున్నది. ప్రజా సామాన్యంలోని నేటి అసంతృప్తికి ఇదొక కారణం.

ఈ అసంతృప్తిని తొలగించడం మన ప్రజాప్రభుత్వం—అది నేటి వలె రేపుకూడా ప్రకాశంగారి ప్రభుత్వమే కావచ్చు; లేదా మరొక ప్రభుత్వంకావచ్చు—అది ఏదైనా, ఈ అసంతృప్తిని తొలగించడమే దాని ప్రధాన కర్తవ్యం.

1వ పేజీ తరువాయి

మద్రాసు రాజకీయాలు

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు, మద్రాసు ప్రధానియైన శ్రీ ప్రకాశంగారిపై ఈ ప్రతికూలవర్గాలవారు విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు ఏ కారణాలు చూపుతారు? తుదకు ఒక్క కారణమైనా వారు పేర్కొననేలేదే! విశ్వాస రాహిత్య తీర్మాన ప్రతిపాదనకు ప్రాథమిక కారణాలను పేర్కొనడం అత్యవసరమని నియమావళి స్పష్టంగా పేర్కొంటున్నదికదా!

"ప్రధానిపై విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు లంచగొండితనమో, పార్టీ ఆశయాలను తృణీకరించడమో, కాంగ్రెసు విధానాన్ని ఆచరణలో పెట్టజాలకపోవడమో, లేక ఎన్నికల ప్రణాళికప్రకారం ప్రభుత్వవిధానాన్ని జరిగించజాలకపోవడమో కారణాలుగా పేర్కొనవలసివుంటుంది. మరి ప్రకాశంగారి ప్రతికూలవర్గాలవారు ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించడానికి పై కారణాలలో దేనినైనా పేర్కొనగలరా? అలా వారు పై కారణాలలో ఒకదానినైనా నిరూపించజాలరనుకొనుము, అసలు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఎలా ప్రతిపాదించగలరు?"

ప్రకాశంగారి వయస్సు మునిగిపోవడంవల్ల పార్టీకి కొత్తనాయకుడు అవసరము. [illegible] వరాలు పోషించడం ఇప్పుడు [illegible] కాలేదని మరొకరు అన్నారు

ప్రకాశంగారి ప్రతికూల వర్గాలు, అనుకూలవర్గాల విశ్వాసాన్ని పొందగల మరొక నాయకుడు [illegible] కొనసాగాలని [illegible] ప్రకాశంగారికి ప్రతికూలంగా [illegible] కొంత మంది ఆంధ్రభాషానుయాయులకు [illegible] ప్రకాశంగారికే ఓటునివ్వడం జరిగిందని [illegible] ఇలా అన్నారు—

"ఆంధ్ర ప్రజానీకం శ్రీ ప్రకాశం ఎందుకు గారికే అందగావుంది. ఆయన నాయకత్వాన్నే ఆపేక్షిస్తున్నది ప్రస్తుతం ప్రకాశంగారిని ప్రధాని పదవినుంచి తొలగించడానికై జరుగుతున్న ప్రయత్నాలే ఫలించగల పక్షంలో, అప్పుడు ఏర్పడగల కొత్త మంత్రివర్గం ఆగ్రహావేశులైన ఆంధ్ర ప్రజానీకాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. అది ఆ కొత్తమంత్రి వర్గానికి అసాధ్యమైనపని కాగలదనడంలో సందేహానికి ఆస్కారమే లేదు"

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని చాలామంది సభ్యులు ప్రతిఘటించినప్పటికీ ప్రధాని ప్రకాశంగారు టెక్స్‌టైల్ విధానాన్ని అసలు జరపడం జరిగిందా?" అని 'ఆంధ్రప్రభ' రాజకీయవిలేఖరి ప్రకాశంగారి పక్షంలోని అతిముఖ్యమైనవారిని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చారు.

"టెక్స్‌టైల్ విధానమనే మాట యేమీ చాలా తప్పు అసలు టెక్స్‌టైల్ విధానమంటూ ఒకటి ఏదీలేదు కాంగ్రెసు విధానాన్ని—నిర్మాణకార్యక్రమాన్ని—ప్రధాని ప్రకాశం అమలు జరుపుతున్నారు [illegible]

[illegible] అవసరంవచ్చిందో నాకు అర్థం కావడంలేదు."

వర్ణ, వర్గ రహిత భారత సంఘం

గాంధీజీ ఆదర్శం

తూర్పు కిరోవా, ఫిబ్రవరి 12—

గాంధీజీ నేటి సాయంకాలం కపీలకాలి గ్రామంలో ప్రార్థన సమావేశంలో ఇలా ఉపన్యసించారు:

నా చిరకాల మనోరథం సఫలమైననాడు స్వతంత్ర భారతదేశం వర్ణ వర్గ రహితమై వుండగలదు అట్టి దేశంలో ప్రజలు సాంస్కృతిక, మత రంగాలలో పూర్ణ స్వాతంత్ర్యం కలిగి పరస్పర సద్భావంతో అన్యోన్యంగా జీవిస్తుంటారు. అట్టి స్వతంత్ర భారతదేశంలో వివిధ మతాలకు చెందిన భారతీయులందరూ సంపూర్ణ సామరస్య సహకార సుహృద్భావాలతో జీవించగలరు.

అట్టి స్వతంత్ర భారతదేశంలో కోటీశ్వరులూ వుండరు, పూటకు గడవనివారూ వుండరు, అందరికీ తుల్యస్థితి ఏర్పడగలదు. ఎందుకంటే, అట్టి పరిస్థితిలో ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలుగా వుంటగలదు

స్వతంత్ర భారతదేశ లక్ష్యసిద్ధికి కృషిచేస్తూనే ఈ తనువును చాలించాలని ఆశిస్తున్నాను. ఎందుకంటే విద్వేషాలతో, మత కలహాలతో భారతదేశం విచ్ఛిన్నం కావడాన్నిచూస్తూ ఈ జీవితాన్ని భరించలేను.

"అంటరానితనం వాస్తవంగా తొలగిపోయిననాడు ఇక వర్ణవిభేదమే వుండదు. వర్ణాశ్రమ ధర్మాలు అమలులో వున్నంతకాలం అంటరానివారు ఉన్నతవర్ణానికి చెందాలని ఆశించడం సహజమే. కాని, అది అసాధ్యం. అందువలన అట్టి యత్నం గనుక జరిగిందంటే వివిధవర్ణాల మధ్యన, వారికి, అంటరాని వారికి మధ్యన యుద్ధాలు జరుగుతుంటాయన్నమాట. కాని, వర్ణ విచక్షణ నశించిననాడు ప్రజలకుతామందరూహిందువులు అనేభావమే కలగుతుంది.

"అందువలన అంటరానివారికి నా సలహా ఇది: "మీలో మీరు విభేదాలు పాటించుకోకూడదు. మీరందరూ సవర్ణ హిందువులనిపించుకునేవారికన్న విశేషంగా పరిశుభ్రతా నియమాలను పాటిస్తుండాలి. మీ విషయమై మీరు ప్రత్యేకాదరణకోరడానికి బదులు హిందూజాతితో సమ్మితమైపోడానికి ప్రయత్నించాలి."

"నవఖాలీలో కొన్ని ముఖ్య కేంద్రాలలో ఫ్యాక్టరీల స్థాపనద్వారా హిందువులందరూ ఒక చోట చేరుకునేలాగ చేయడం అవసరమా" అనే ప్రశ్నకు గాంధీజీ జవాబిస్తూ,, ఇలాగ నవఖాలీలో హిందువులు ఒక కేంద్రస్థలం చేరుకుని వుండడం, వారి జీవనోపాధికై ఫ్యాక్టరీలు నిర్మించుకోడం అనే పద్ధతి నాకు ఎంతమాత్రం నచ్చదు. కుటీర పరిశ్రమ విషయంలో నా అభిప్రాయాలను అలా వుండనివ్వండి. హిందువులు వారికై ప్రత్యేకంగా నివాసస్థలాలు, ప్రత్యేకంగా ఫ్యాక్టరీలు ఏర్పరచుకోడమనే విషయంనాకు దురూహ్యం. భారతదేశం అంతటా విషపూరితమైన పాకిస్తాన్ స్థాపనకే ఆస్తుపద్ధతి దారితీయగలదు. భారతదేశ ప్రజలలో యుద్ధాలు బయలుదేరడానికి అట్టి పద్ధతి దారితీస్తుంది, స్వాతంత్ర్యసాధనకు అది ఎంతమాత్రం మార్గం కానేరదు,

"విభిన్న మతాలకు చెందిన సంఘాలు విభిన్న ప్రదేశాలలో ప్రత్యేక నివాసాలు ఏర్పరచుకోడం నా కెంతమాత్రం సమ్మతం కాదు. నా చిరకాల మనోరథం ప్రకారం స్వతంత్ర భారతదేశం ఏర్పడిననాడు దానిలో వివిధ మతాలకు చెందిన భారతీయులందరూ సంపూర్ణ సహకార సుహృద్భావాలతో జీవించగలరు. మతవిద్వేషాలతో విచ్ఛిన్నమైపోతున్న భారతదేశాన్ని చూడడంకోసం ఈ తనువును నేను భరించలేను."

గాంధీజీ నేటి సాయంకాలం తన బసకు మైలు దూరానవున్న ఒక ముస్లిం పాఠశాలవద్ద ప్రార్థన జరిపినారు. ఒక ముస్లిం ప్రముఖుడు ఇందుకై గాంధీజీని నేడు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

"ప్రార్థనానంతరం జనాబ్ అబ్దుల్ ఖలీక్, శ్రీ యామినీ సర్కార్ (బెంగాల్ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థకు చెందిన వ్యక్తి), మిస్టర్ విల్లియం యోడర్ (అమెరికన్ మెన్నో నైట్ సొసైటీ) నేడు గాంధీజీని కలుసుకుని, ఈ ప్రాంతంలో వారు చేస్తున్న కృషినిగురించి గాంధీజీకి వివరదపరిచినారు. హిందూ ముస్లిములే కాక, బ్రిటిష్ అమెరికన్ ప్రజలుకూడా ఈ కేంద్రంలో కృషిచేస్తున్నందుకు గాంధీజీ ఆనంద భరితుడైనాడు.

లీగ్‌కు లార్డ్ వేవెల్ మద్దతు?

ఢిల్లీలో తుపానురానున్నసూచనలు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14—

న్యూఢిల్లీ రాజకీయాకాశంపై క్రమేపీ కారుమబ్బులు క్రమ్ముతున్నవి. రాజకీయ పరిస్థితులలోని నేటి స్తబ్దత ముమ్ముందు రాగల పెద్ద తుపానుకు సూచన కావచ్చునని రాజకీయవర్గాలలో అంటున్నారు.

ప్రస్తుత వైఖరినే ఇక ముందుకూడా లార్డ్ వేవెల్ అవలంబించగల పక్షంలో తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసుప్రతినిధులు, మైనారిటీల ప్రతినిధులు రాజీనామాచేయడం సంభవమేనని అభిజ్ఞవర్గాల అభిప్రాయం.

లార్డ్ వేవెల్ తిరిగి మొండికెత్తుతున్నాడనడానికి అనేక నిదర్శనలు కానవస్తున్నవి.

లార్డ్ వేవెల్‌కు అంతరంగికంగా పంపబడిన ఏ ముఖ్యసందేశమైనా, అది ఆయనకు చేరిన మరుక్షణంలోనే తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధుల చేతుల్లోకి పోతున్నది.

వ్యక్తిగతంగా లార్డ్ వేవెల్ అభిప్రాయం కూడా విస్పష్టంగా వుండడానికి మారుగా అతిరాలా ముస్లిం లీగ్ అభిప్రాయాన్ని పోలివుంటున్నదనికూడా తెలుస్తున్నది.

ఎనిమిది రోజుల క్రితం తాత్కాలిక ప్రభుత్వంలోని 9 మంది సభ్యులు (లీగ్ ప్రతినిధులు కోను మిగతావారందరు) వైస్రాయి వేవెల్‌కు అతి ముఖ్యమైన లేఖ వ్రాశారని "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే. ఈ లేఖపై బ్రిటిష్ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియచేయకముందే, మిస్టర్ లియాకత్ అలీఖాన్‌ను పిలిపించి, ఆయనకు ఈ లేఖలోని విషయాలను లార్డ్ వేవెల్ చెప్పారు అందుపై ముస్లిం లీగ్ ప్రతినిధుల అభిప్రాయాన్ని కూడా వెంటనే లండన్‌కు వైస్రాయి పంపాడు.

బ్రిటిష్ మంత్రివర్గం అనేక దేశీయ సమస్యలను ఎదుర్కొనవలసిరావడంచేత, భారత సమస్యపై అభిప్రాయాన్ని ప్రకటించడానికి కొంత వ్యవధి అవసరమైంది.

ముస్లిం లీగ్ కార్యవర్గం కరాచీలో చేసిన తీర్మానంపై తన అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం కోరబడింది.

అమాత్య ప్రణాళికను ఆమోదించే షరతుపైనే ముస్లిం లీగ్ ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంలోనికి గొనిరావడం జరుగుతున్నదని, బొంబాయి తీర్మానాన్ని ఉపసంహరించుకొనగలనని జనాబ్ జిన్నా తనకు హామీ ఇచ్చాడని వ్రాతపూర్వకంగా లోగడ పండిట్ నెహ్రూకు లార్డ్ వేవెల్ హామీ ఇచ్చినమాట ముమ్మాటికి వాస్తవం.

ఇప్పుడు తన అభిప్రాయాన్ని మార్చుకొని, డిసెంబరు ఆరవతేదీనాటి బ్రిటిష్ ప్రభుత్వ వ్యాఖ్యానాన్ని కాంగ్రెసు "నిష్కర్షగా" ఆమోదించలేదని లార్డ్ వేవెల్ అంటున్నాడట. లండన్ నుంచి తిరిగి రాగానే కాంగ్రెసు "నిష్కర్షగా" డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనను ఆమోదిస్తేనే ముస్లిం లీగ్ తన వైఖరి మార్చుకొనవలసిందిగా తాను సలహా ఇవ్వగలనని జనాబ్ జిన్నా అన్నసంగతి ఈ సందర్భంలో జ్ఞప్తి వుంచుకోవడం అవసరం.

కాగా, "నిష్కర్షగా" డిసెంబరు ఆరవతేదీ ప్రకటనను కాంగ్రెసు ఆమోదించలేదు కనుక, ముస్లిం లీగ్‌కు తాను సలహామాత్రమే ఇవ్వగలను గాని, తాత్కాలిక ప్రభుత్వంనుంచి రాజీనామా చేయవలసిందని ఖండితంగా తాను లీగ్ ప్రతినిధులకు చెప్పజాలనని కూడా లార్డ్ వేవెల్ అంటున్నాడని తెలుస్తున్నది.

ఈ వైఖరినే ఇక ముందుకూడా లార్డ్ వేవెల్ అవలంబించడం జరిగితే, తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసుప్రతినిధులు, మైనారిటీల ప్రతినిధులు (లీగ్ ప్రతినిధులు వినా మిగతావారంతా) రాజీనామా చేయడం తథ్యమని అభిజ్ఞవర్గాల అభిప్రాయం.

అందుచేతనే, న్యూఢిల్లీ రాజకీయాంబరంపై కారుమబ్బులు క్రమ్ముతున్నవని నేను పైన వివరించాను. బ్రిటిష్ ప్రభుత్వం అంతిమనిర్ణయాన్ని ప్రకటించగానే, బ్రహ్మాండమైన తుపాను చెలరేగవచ్చు కాగా, బ్రిటిష్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తేనేగాని, లేకపోతే భారతదేశంలో మరొక విప్లవం తప్పదని చెప్పవచ్చు.

పంజాబ్‌లో ముస్లింలీగ్ ఉద్యమం

తాము బలపరుస్తున్నట్లు బెంగాల్ ప్రధాని ప్రకటన

కలకత్తా ఫిబ్రవరి 13—

బెంగాల్‌లో గత ఆరు మాసాలలో ప్రవేశపెట్టబడిన 14 ఆర్డినెన్సుల పట్ల అసమ్మతి సూచించగా కాంగ్రెసుపక్ష సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలపై నేడు బెంగాల్ అసెంబ్లీలో చర్చ జరిగింది.

ఈసందర్భంలో సభ్యులు ప్రసంగిస్తూ ఢాకాలో సాముదాయిక జరిమానాలు విధించబడినవే గాని నవఖాలీ త్రిపుర జిల్లాలలో సాముదాయిక జరిమానాలు విధించబడలేదన్నారు

[illegible] ఆర్డినెన్సులను ప్రతిఘటిస్తూ పంజాబ్‌లో ప్రారంభమైన [illegible] ముస్లింలీగ్‌వారు సాగిస్తున్న [illegible] గురించి [illegible]

[illegible] పంజాబ్ ముస్లింలీగ్ సాగిస్తున్న ఉద్యమాన్ని బలపరుస్తున్నట్లు తెలుపుతూ, ఆయనే బెంగాల్‌లో ఇలాంటి ఆర్డినెన్సులు ప్రవేశపెడుతున్నారు"

ఈ తీర్మానాలపై చర్చ ఫిబ్రవరి 18 వ తేదీన కూడా సాగుతుంది.

క్రిమినల్ కేసులలో అసెసర్ల నియామకం

రద్దుచేయడానికి భారతప్రభుత్వం ఆలోచన

పెషావర్, ఫిబ్రవరి 13—

సెషన్సుకోర్టు విచారణలో అసెసర్లను నియమించే పద్ధతిని రద్దుచేస్తూ శాసనం చేయవలెనని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు యునైటెడ్ ప్రెస్‌కు తెలిసింది. ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వాలు యు. పి సరిహద్దు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వాన్ని శాసించవలసిందిగా కోరినన్నవి.

అసలు యీ అసెసర్ల పద్ధతి 1832 లో యూరోపియను జడ్జీలే ఉన్నప్పుడు వారికి భారతీయుల ఆచారాలు సాంప్రదాయాలు తెలియనందున అవి వారికి తెలియపరిచేందుకు ప్రవేశపెట్టబడినది.

విదేశీయ సహాయం లేనిదే ఇండియాకు స్వాతంత్ర్యం లేదట:

హిట్లర్ నేతాజీ బోస్‌కు చెప్పినమాట

లాహోర్, ఫిబ్రవరి 13—

ఇండియానుంచి తప్పించుకపోయి జర్మనీచేరిన తర్వాత శ్రీ సుభాస్‌చంద్రబోసు, కార్యకలాపాలను గురించి హబీబుర్ రహమాన్ నేడు ఒక ఇంటర్వ్యూ సందర్భాన వెల్లడించాడు.

యుద్ధకాలంలో ఇతడు బెర్లిన్ రేడియోలో హిందుస్తానీ భాషలో వార్తలను ప్రకటిస్తూ వుండేవాడు.

ఇండియానుంచి అఫ్ఘనిస్తాన్, రష్యాల మీదుగానే సుభాస్‌బోసు జర్మనీకి వచ్చాడని ధ్రువపరిచాడు.

జర్మనీలో తన ప్రయత్నాలు విజయం పొందడానికి అవకాశాలు విశేషంగా కనిపించనందున వచ్చినదారినే ఇండియాకు తిరిగి వెళ్లిపోవాలని సుభాస్‌చంద్రబోసు అనుకున్నాడనీ, ఆ సమయంలోనే జర్మన్ రాజకీయ నాయకులతో ఆయనకు పరిచయం కలిగిందనీ రహమాన్ అన్నాడు.

1942 మే నెలలో సుభాస్‌చంద్రబోస్ హిట్లర్‌తో ఇంటర్వ్యూ జరిపాడనీ, విదేశ సహాయంలేకుండా ఇండియా తన స్వాతంత్ర్యాన్ని సాధింపజాలదని హిట్లర్ ఆ ఇంటర్వ్యూ సందర్భాన అన్నాడనీ వెల్లడించాడు.

4500 మంది భారతీయులతో నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజు నేర్పాటుచేశాడనీ, తాత్కాలిక స్వతంత్ర భారత ప్రభుత్వ నాయకుడుగా బెర్లిన్‌లో జరిగిన ఒక జర్మన్ ప్రభుత్వాధికారుల సమావేశంలో పాల్గొని జర్మన్ భాషలో ఉపన్యసించాడనీ మిస్టర్ రహమాన్ అన్నాడు.

1943 ఫిబ్రవరిలో ఒక జర్మన్ జలాంతర్గామిలో దూరప్రాచ్యానికి బయలుదేరి సుభాస్ బోసు ఆ తర్వాత ఒక జపనీస్ జలాంతర్గామిలో ప్రయాణం సాగించాడనికూడా ఇతడు అన్నాడు.

పండిట్ నెహ్రూపట్ల ప్రశంస

పండిట్ నెహ్రూను మిస్టర్ రహమాన్ ప్రశంసించాడు. పండిట్‌జీ కృషి చెయ్యబట్టే జర్మనీలోని ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులు తిరిగి ఇండియాకు రాగలగడం సంభవమై వుండేదన్నాడు.

జర్మనీలోని బ్రిటిష్ ఆక్రాంతమండలంలో జనరల్ డి స్టువార్ట్ అనే భారత సైనిక రాయబారి ద్వారా మూలంగానే అక్కడి భారతీయులు పెక్కు ఇక్కట్లకు లోనైనారనీ, ఈ సైనిక రాయబారాన్ని పండిట్ నెహ్రూ తిరిగి పిలిపించివేయడం యుక్తమనీ ఇతడు అన్నాడు.

బీహార్ కల్లోలం: విచారణ సంఘ నియామకం

బీహార్ ప్రధాని ప్రకటన

సంయుక్త విచారణ సంఘం విషయంలో బెంగాల్ మూకీభావం

పాట్నా, ఫిబ్రవరి 13—

శ్రీ కృష్ణసిన్హా (బీహార్ ప్రధానమంత్రి) నేడు బీహార్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ బీహార్ కల్లోల పరిస్థితిని గురించి విచారణనిమిత్తం ప్రభుత్వంవారు ఒక సంఘాన్ని నియమించడానికి నిశ్చయించుకున్నట్లు వెల్లడిచేశారు.

"శ్రీ కృష్ణసిన్హా ఇంకా ఈ క్రింది సంగతులు తెలిపినారు."

నవఖాలీ, బీహార్‌లలో ఇటీవల కల్లోల పరిస్థితిని గురించి ఒక సంయుక్తసంఘం విచారణ చేయాలని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సూచించాడు ఈ సందర్భంలో బెంగాల్ ప్రభుత్వానికి లేఖ వ్రాసి వున్నాము ఇప్పటివరకు ఈ విషయంలో బెంగాల్ ప్రభుత్వంవారు తమ అభిప్రాయాన్ని మాకు తెలియజేయలేదు. అందువలన బీహార్ ప్రభుత్వంవారు ప్రత్యేకంగా ఒక విచారణసంఘ నియామకం విషయమై నిశ్చయించుకున్నారు"

రాష్ట్రంలో మతకలహాలు సాగుతున్న సమయంలో, తదనంతరం ప్రభుత్వం అవలంబించిన విధానంపట్ల అసమ్మతి సూచకంగా ముస్లింలీగ్ పార్టీ నాయకుడు మిస్టర్ ఎస్. ఎం. ఇస్మాయిల్, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించిన సందర్భంలో ప్రధానమంత్రిపై నిశ్చయాన్ని వెల్లడించారు.

ఇండియాలో కాంగ్రెస్‌మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు ఇదే ప్రథమ పర్యాయమనివచ్చును

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13—

భారత పత్రికా సంపాదకసంఘ వార్షిక సమావేశం నేడు యిక్కడ జరిగింది. ఈ సంఘానికి శ్రీ శ్రీనివాసన్‌గారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. డిప్యూటీ ప్రెసిడెంటు మిస్టర్ తుషార కాంతి ఘోష్ వైస్‌ప్రెసిడెంట్ లాలాదేశబంధుగుప్త.

కార్మిక వివాదాల పరిష్కారం బిల్లు

ఢిల్లీ అసెంబ్లీలో క్లాజువారీ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1[illegible]

ఢిల్లీ అసెంబ్లీలో నేడు కార్మిక వివాదాల పరిష్కార బిల్లుపై క్లాజువారీ చర్చ జరిగింది. కార్మిక పరిష్కార సంఘాలలో నియమించదగిన [illegible]లను గురించి శ్రీ వేదిలాల్ [illegible] సవరణను ప్రవేశపెట్టారు.

బిల్లులో దీనికి సంబంధించిన [illegible] విచారణ సంఘంలో వుండే [illegible] హైకోర్టు జడ్జీ అయివుండాలి లేక [illegible] హైకోర్టు జడ్జీ, లేక జిల్లాజడ్జీ ఉద్యోగం [illegible] యోగ్యత వుండాలి.

శ్రీ [illegible]గారి సవరణ [illegible] సంఘంలోని ప్రతిసభ్యుడు హైకోర్టు జడ్జీ జిల్లాజడ్జీగాని, అట్టి ఉద్యోగాలకు [illegible]తలు కలవారైగాని వుండాలి, [illegible] లభించనిపక్షంలో, విచారణ జరగ[illegible]లోని హైకోర్టుతో సలహాచేసి [illegible] సంఘసభ్యులను నియమించవలెను [illegible]

ఈ సవరణను ఢిల్లీ అసెంబ్లీ [illegible] ఈ విచారణ సంఘంలోని ప్రతిసభ్యుడి[illegible] జడ్జీకి ఇచ్చే జీతం ఇవ్వాలని శ్రీ ఎస్[illegible] ఒక సవరణ ప్రవేశపెట్టారు. కాని, [illegible] ఢిల్లీ అసెంబ్లీ విరమించింది.

కార్మిక వివాదం సందర్భంలో పార్టీలన్నీ [illegible]ప్తిగా దరఖాస్తు చేసుకున్నప్పుడే [illegible] మధ్యవర్తులకు తెలియజేయాలని శ్రీ ఎన్. జోషీ ప్రవేశపెట్టిన మరొక తీర్మానాన్ని అసెంబ్లీ తోసివేసింది.

ఈ సందర్భంలో చర్చకు కార్మికశాఖ [illegible] జవాబిస్తూ, కార్మికులకు, పారిశ్రామికులకు మధ్య వివాదం బయలుదేరినప్పుడు, క్షేమాన్ని అపేక్షించి అట్టి వివాద పరిష్కార సందర్భంలో జోక్యం కలిగించుకోడానికి ప్రభుత్వానికి హక్కువున్నదనీ. ఆ ప్రాతిపదికమీదనే ఈ బిల్లు ఏర్పడిందనీ అన్నారు.

ఇతర సవరణలనుగురించి రేపు చర్చ జరుగుతుంది.

ఒరిస్సా ప్రధాని రాజీనామా కారణం

(ఆంధ్రప్రభ విలేఖరి)

కటక్, ఫిబ్రవరి 13—

శ్రీ లాల్ మోహన్ పట్నాయక్ అధ్యక్షతను ఈరోజున ప్రారంభమైన ఒరిస్సా అసెంబ్లీ తృతీయ సమావేశంలో అవసర వస్తువుల కంట్రోలు, స్వాధీనం బిల్లు, ఇంటిబాడుగ కంట్రోలు బిల్లు ఆమోదింపబడినవి.

ప్రధాని హరేకృష్ణ మెహతాబ్, పార్టీనాయకత్వానికి రాజీనామానిస్తూ అందజేసిన ఉత్తరం ఉపసంహరించుకున్న పిమ్మట ఈరోజున ఖద్దరుటోపీ, ఖద్దరుకోటు, పంట్లాంధరించి అసెంబ్లీ సమావేశానికి వచ్చాడు ఈ విచిత్రమైన దుస్తులు ధరించడానికి ఇదే ప్రథమ పర్యాయం, తన రాజీనామా విషయంలో బయలుదేరిన వదంతుల సందర్భంలో అసెంబ్లీ కాంగ్రెసుపార్టీలో తనకు గలబలాన్ని పరీక్షించడానికితానురాజీనామాచేయలేదనీ, మంత్రివర్గంవారి ప్రజా పురోభివృద్ధి విధానాల, కంట్రోలు విధానాల అంతర్యాన్ని కాంగ్రెసు సభ్యులు ఇంతవరకు ప్రజలకు స్పష్టీకరించలేదు కాబట్టి వారిలో ఉత్సాహం పెంపొందించడమే తన ఉద్దేశమని శ్రీ హరేకృష్ణ మెహతాబ్ తెలిపాడు.

సర్వమత మహాసభాధ్యక్షత

మహాత్ముని నిరాకరణ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 14—

అహమదాబాదులో ఏప్రిల్లో జరిగే అఖిలమత మహాసభకు అధ్యక్షత వహించవలసిందిగా హిందూ [illegible] ప్రచారసంఘంవారు గాంధీ మహాత్మునికోరారు. అందుకు ఆయన ప్రత్యుత్తరమిస్తూ "నేను బెంగాల్ విడిచిరాలేను. ఆ కారణం చేతనేకాకపోయినా నేను అధ్యక్షత వహించడం సమ్మతించను" అని తెలియజేశారు.

ప్రజాపరిషత్తును భగ్నపరచ భోపాల్ యత్నించగా, బరోడా అడ్డుపడిన వైనం

బ్రిటిష్ ఇండియా రాయబారాల సంఘంతో సరాసరిగా తాను జరిపిన సంభాషణలపై సర్ మిత్తర్ వివరణ

మా మహారాజు దేశస్వాతంత్ర్యాన్ని కోరాడుగాని, వ్యక్తిగత హక్కులను కాదు'

బరోడా, ఫిబ్రవరి 13—

ఇటీవల తాను ఢిల్లీ వెళ్లి, ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో సమాలోచనలు సాగించి, ప్రజాపరిషత్తులో బరోడా సంస్థానానికి మూడు స్థానాలు సంపాదించుకొనివచ్చిన సంగతి సమీక్షచేస్తూ, నేడు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో బరోడా దివాన్ సర్ వి. యల్. మిత్తర్ ఉపన్యసించారు.

స్వతంత్ర భారత రాజ్యాంగవిధాన నిర్మాణకృషితో బరోడా సంస్థానం స్వేచ్ఛగా, సంపూర్ణంగా సహకరించగలదట. ప్రజాపరిషత్తును బహిష్కరించగలమనే బెదరింపుతో తమ షరతులను కాంగ్రెస్‌చేత ఆమోదింపజేయాలని ప్రయత్నించిన నరేంద్రమండలికి బరోడా ప్రతిబంధకంగా పరిణమించినదట. ఇవే ఈ సమావేశంలో బయటపడిన ముఖ్య విషయాలు.

ప్రజాపరిషత్తులో పాల్గొనడానికి కొన్ని ప్రాథమికంగా నరేంద్రమండలి పేర్కొన్న షరతులు ప్రకటించడంలో తాను, తనవల్లగల కొన్ని చిన్న సంస్థానాలు అవలంబించిన వైఖరిని వివరిస్తూ మిస్టర్ మిత్తర్ ఇలా అన్నారు:

"శాశ్వత ప్రజాశాసన సంస్థానాలు ఆమోదించే కొన్ని ప్రాథమిక షరతులుగా జనవరి 29 వ తేదీన నరేంద్రమండలి సంఘం ఒక తీర్మానం చేసింది. ఈ ప్రాథమికాలను ప్రజాపరిషత్తు రాయబారసంఘం ఆమోదించిన పిదపనే కాని నరేంద్రమండలి సంఘం రాయబారాలు ప్రారంభించాలని ఆ సంఘం షరతుపెట్టింది.

తీర్మానం ప్రకటించబడగానే, సంస్థానాల షరతులపై పత్రికలలోను, బహిరంగంగాను వాగ్వివాదాలు ప్రారంభమైనవి. రాయబార సంఘాలు కలిసి ప్రజాసంస్థానాల ప్రాతినిధ్యం, వాటికి కేటాయించిన 93 స్థానాలను సంస్థానాల మధ్య పంచే సమస్యను మాత్రమే చర్చించవలెను, అంతకు మించి చర్చించే అధికారంలేదని కాంగ్రెస్ తీర్మానంలో బరోడా మహారాజా యివ్వలేదు గనుక ఈ షరతు వివాదపడవలసిన అవసరం లేకలను కాంగ్రెసుచేత ఆమోదింపజేయగలమని సంస్థానాధిపతులు చాలా పంతోషంగా వున్నారు. నరేంద్రమండలి రాయబారవర్గం ఎలాంటి వైఖరిని అవలంబించినప్పటికీ బరోడాను అనుసరించడానికి కొన్ని చిన్న సంస్థానాలుకూడా సంసిద్ధంగా వున్నాయి.

"నేను ఈ వర్షం ప్రతినిధులను కలుసుకొని, సమస్త భారతదేశ భవితవ్యమే అగ్నిపరీక్షకు గురియైన ఈ తరుణంలో దేశభక్తితో వ్యవహరించడం అత్యవసరమని వారికి చెప్పాను. "స్వాతంత్ర్యమో లేక అణిమ్మాంతం వరదాస్యమో" ఇదే తక్షణ సమస్యగాని, సంస్థానాధిపతులకు కొన్ని ప్రత్యేక హక్కులు సిద్ధించడం అసలు సమస్యయే కాదని వారికి వివరించాను. వారు ఉదార వైఖరితో దీరోదాత్తంగా ప్రవర్తించారు. దాని ఫలితం మీకు తెలిసిందే. నైతికంగా మంత్ర ముగ్ధులైన సంస్థానాధిపతులకు సముచిత మార్గం చూపించడం నాకు చాలా కష్టమైంది. బరోడా సముచితమార్గాన్ని అనుసరించడం చూచి, ధైర్యం తెచ్చుకొని, అభివృద్ధినిరోధకశక్తులను ప్రతిఘటించి వారు విజేతలైనారు."

బరోడా సంస్థానం తరపున ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో తాను జరిపిన రాయబారాలపై వ్యాఖ్యానిస్తూ, జనాభా బట్టి ప్రాతినిధ్యం నిర్ణయించేందుకు, తమ ప్రతినిధులు ముగ్గురిని ఈ విధంగానే ఎన్నుకొనడానికి బరోడా ఆమోదించిందని సర్ వి. యల్. మిత్తర్ అన్నారు.

"మైనారిటీలకు, వెనుకబడిన తరగతులవారికి ప్రాతినిధ్యం సమకూర్చే విషయమై మాత్రమే ముఖ్యంగా మేము చర్చించాము. ధారా సభకు (బరోడా శాసన సభకు) బరోడా సంస్థాన ప్రభుత్వం చేసిన నామినేషన్లు అన్నివర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నవి గనుక, ఈ ధారాసభకు ఎన్నిక అయినవారు, నామినేట్ చేయబడిన అనధికారసభ్యులు మాత్రమే ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ ప్రకారం ఎన్నికలలో ఓట్ చేయగలిగితే, ఈ ఆశయం ఫలించగలదని, అందుకు ఆమోదించవలసిందని పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ నాకు సలహా యిచ్చారు. సాధ్యమైనంతవరకు అన్నివర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం సమకూర్చడమే మా అందరి అభీష్టం.

"ప్రజాపరిషత్తు రాయబారసంఘంతో నా రాయబారాలు అత్యంత స్నేహపూర్వకంగా నడిచినవి. ప్రాథమిక షరతులపై నా అభిప్రాయాలను స్వేచ్ఛగా నేను చెప్పాను. మా రాయబారాలే మరునాడు నరేంద్రమండలి రాయబార సంఘంతో రాయబారాలు సాగించడంలో పండిట్ నెహ్రూకు ఉపకరించినవనికూడా నేను విశ్వసిస్తున్నాను"

ఈ సందర్భంలో ధారా సభలోని ప్రజామండలి పక్షనాయకుడు నేటి ఉదయం తనకు వ్రాసిన ఉత్తరం ప్రసక్తితెచ్చి, ధారా సభకు నామినేటుచేయబడిన అనధికార సభ్యులు ఓటింగులో పాల్గొనడానికి ఆయన ఆక్షేపించినాడని వివరిస్తూ, ఇట్టి అనవసర సమస్యలపై అనవసరమైన అపోహలు ప్రబలగలవని, నామినేటు చేయబడిన అనధికార సభ్యులనుకూడా తొలగించడం జరిగితే, వెనుకబడిన తరగతుల వారికి ప్రాతినిధ్యం లభించబోదని అన్నారు.

ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో విడిగా తాను రాయబారాలు జరుపగల అధికారాన్ని వివరిస్తూ, తానెవరికి ప్రాతినిధ్యం వహించగలనో వివరించవలసిందని పండిట్ నెహ్రూ తనను కోరినపుడు తాను బరోడా మహారాజుకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పినానని సర్ మిత్తర్ అన్నారు.

స్వతంత్ర భారత రాజ్యాంగ విధాన నిర్మాణ కృషిలో పూర్తిగా సహకరించవలసిందని బరోడా మహారాజా తనకు సలహా యిచ్చాడని, పైగా తాను ఢిల్లీ వెళ్ళేముందు బరోడా ప్రజామండలి, కార్యదర్శి లోకసభ కార్యదర్శికూడా తనపై విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ తనకు లేఖలు వ్రాశారని అన్నారు.

బరోడాను అనుసరిస్తున్న చిన్న సంస్థానాల ప్రసక్తితెచ్చి సర్ మిత్తర్ ఇలా అన్నారు:—

"కథియవార్, గుజరాత్ సంస్థానాలలో, వానిపై అధికారాన్ని స్వీకరించి, వాటిని కాజేయాలని బరోడా ప్రయత్నిస్తున్నదని ప్రచారం సాగించబడుతోంది. ప్రజాపరిషత్తు రాయబారవర్గంతో నేను సమాలోచనలు జరిపినపుడు బరోడాతో కలిసివున్న సంస్థానాలకు ప్రజాపరిషత్తులో ప్రాతినిధ్య ప్రసక్తి తెచ్చాను కాని వాటివిషయం ప్రస్తావనకి తేవలదని సర్దార్ పటేల్ సలహా యివ్వగా వదిలివేశాను

ప్రజాపరిషత్తులో బరోడాకు కేటాయించబడిన మూడు స్థానాలకు త్వరలోనే ఎన్నికలు జరిపించాలని తాను ప్రయత్నిస్తున్నట్లు, తానే ఒక ప్రతినిధిగా నిలవ దలచినట్లుకూడా సర్ మిత్తర్ వివరించారు.

పాలస్తీనాకు కొత్త పథకం

బ్రిటిష్ మంత్రివర్గం సూచించబోదట

యూదునాయకులతో బెవిన్, క్రీచ్ జోన్సుల అంతిమ సమావేశంకూడా ఫలించలేదట

లండన్, ఫిబ్రవరి 13—

పాలస్తీనా సభ రేపటితో సమాప్తం కానున్నది. బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, వలసశాఖా మంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్సులు యూదు నాయకులతో జరిపిన ఇష్టాగోష్ఠికూడా విఫలమైపోయినదనీ, యూదు నాయకులు తమ అంతిమ ప్రతిపాదనలను వ్రాతమూలకంగా అందజేస్తామన్నారనీ తెలుస్తున్నది. బ్రిటిష్ మంత్రివర్గం నిర్ణయాన్నికూడా యూదు ప్రతినిధులకు వ్రాతమూలకంగానే తెలియజేస్తామని బెవిన్ వాగ్దానం చేశాడట.

పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గం కొత్త పథకాన్ని దేనినీ యోచించబోదనికూడా తెలియవస్తున్నది.

మిత్రరాజ్యసమితి సమ్ముఖాన పాలస్తీనా సమస్యను ప్రవేశపెట్టే పద్ధతిని, బ్రిటిష్ సేనలను ఈ లోపుగా ఉపసంహరించవలెననే అనేసమస్యను రేపటి సమావేశంలో బ్రిటిష్ మంత్రివర్గం చర్చిస్తుంది. మిత్రరాజ్య సమితి నిర్ణయం తేలేవరకు పాలస్తీనాలో బ్రిటిష్ సేనలను ఉండాలనే బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ సిఫారసు చెయ్య వచ్చు ననుకొంటున్నారు.

పాలస్తీనా సమస్యా పరిష్కారానికి కొత్తపథకాన్ని యోచించవలసినదిగా మంత్రివర్గం కోరబడదని తెలియవస్తున్నది.

పాలస్తీనా బావిపై బ్రిటిష్‌ప్రభుత్వం వచ్చేవారం ఒక ప్రకటనచేయ తలపోస్తున్నదని కామన్సుసభ తాత్కాలిక నాయకుడు మిస్టర్ ఆర్థర్ గ్రీన్‌వుడ్ నేడు అన్నారు.

చర్చకు వీలుగా పార్లమెంటరీ కార్యకలాపం మార్పుచెయ్యబడుతుందని తెలుస్తున్నది.

ఇరాక్ విదేశాంగమంత్రి ప్రకటన

బ్రిటిష్ ప్రభుత్వం గతవారం అందజేసిన ప్రతిపాదనలు మిత్రరాజ్య సమితి గత డిసెంబర్‌లో ఆమోదించిన ఒక తీర్మానానికి విరుద్ధంగా వున్నవని ఇరాక్ విదేశాంగమంత్రి డాక్టర్ ఫదిల్ జమాలీ రాయిటర్ విలేఖరితో అన్నారు.

"శరణార్థులకు ఆశ్రయం కలిగించే సందర్భంలో ఏదేశపు ప్రజలకుగాని, పరిసర దేశాల ప్రజలకుగాని ఆందోళనకలిగించే వైఖరి అనుసరించబడదు" అనే ఈ తీర్మానం తెలుపుతున్నదని చెబుతూ డాక్టర్ జమాలీ ఇలా అన్నారు:

"ఈ సమస్యను బ్రిటన్ మిత్రరాజ్యసమితి సమ్ముఖంలోనేగాని ప్రవేశపెడితే అరబ్ ప్రతినిధులు ఇంతకుముందు ప్రతిపాదించిన సౌకర్యాలను రద్దుచేసుకొనడమేగాక, తమ వాదాన్ని ఆద్యంతం వినాలని వేట్టుపట్టగలరు."

యూదీయులలో అంతఃకలహం

సోషలిస్టు అతివాద పక్షానికి చెందిన ఇద్దరు యూదు యువకులను టెలఅవీవ్‌లో యూదు దౌర్జన్యవాదులు ఎత్తుకపోయారు. యూదు దౌర్జన్యవాదులకు వ్యతిరేకంగా యూదు ఏజన్సీ అనధికారపూర్వకంగా సాగిస్తున్న దండయాత్రే ఈ ఎత్తుకపోవడానికి కారణమని పరిశీలకులు అంటున్నారు.

ఒక అరబ్ షుఖా పాదన్యా దగ్గరవున్న యూదు గ్రామంపై ముట్టడిజరిపిన సందర్భంలో ఒక యూదీయుడు నిహతుడైనాడని, ఆరుగురు గాయపడ్డారని పాదన్యా పత్రికా విలేఖరులు తెలుపుతున్నారు. ఈ ముట్టడి అధికారరీత్యా ధ్రువపడలేదు.

బ్రిటన్ విముఖత్వం

మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యడంపట్ల

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

పాలస్తీనా సమస్యపై బ్రిటన్ మిత్రరాజ్య సమితికి ఫిర్యాదుచెయ్యక పోవచ్చునని నాకు అత్యున్నత అధికారవర్గంనుంచి తెలియవచ్చింది

మిత్రరాజ్య సమితి సమ్ముఖాన ఈ సమస్యను ప్రవేశపెట్టడంవల్ల ప్రయోజనం వుండనేరదనీ, ఆసియా దేశాలనుంచి, రష్యానుంచి, తూర్పు యూరోపియన్ దేశాలనుంచి, లాటిన్ అమెరికన్ రాజ్యాలనుంచి తోడ్పాటువుండబోదనే బ్రిటన్ భయపడుతున్నది.

బ్రిటిష్ మంత్రివర్గం రేపు సమావేశమైనపుడు తన ప్రణాళికను అరబ్ యూదు ప్రతినిధుల ప్రతిపాదనలను వారి సమ్ముఖానవుంచి, వీటి అన్నిటినీ ప్రాతిపదికగాగొని నిర్ణయం చెయ్యవలసినదిగా మిస్టర్ బెవిన్ కోరతాడట

ఒకవేళ బ్రిటన్ ఊరుకున్నా, అరబ్‌లుగాని, యూదీయులుగాని పాలస్తీనా సమస్యపై మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచేసే అవకాశం లేకపోలేదు

అమెరికా సహాయం

బ్రిటన్‌కు బొగ్గుకొరత సందర్భంలో

పరిస్థితి ఇంకా క్లిష్టమేనని అట్లీ

లండన్, ఫిబ్రవరి 13—

బ్రిటన్ అంతటా విద్యుచ్ఛక్తి తగ్గించివేసి, బొగ్గుసరఫరాకై బ్రిటిష్‌ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేస్తున్నప్పటికీ, పరిస్థితి ఇంకా అత్యంత క్లిష్టంగానే వున్నదని ప్రధాని మిస్టర్ అట్లీ కామన్సుసభలో నేడు అన్నారు.

సోమవారంనాడు విద్యుచ్ఛక్తి వాడకాన్ని పరిమితంచేస్తూ ఉత్తరువుచేసిన తర్వాత, 78,000 టన్నుల బొగ్గు పొదుపుచెయ్యబడిందనీ, 61 ఓడలు 10,000 టన్నుల బొగ్గుతో లండన్‌కు బయలుదేరినవనీ. లండన్‌లోని విదు కేంద్రాల దగ్గర ఒక వారానికి సరిపడే బొగ్గు మాత్రమే వున్నదని మిస్టర్ అట్లీ అన్నారు

బొగ్గు ఇంకా ఎక్కువగా మిగిలేవరకు పరిస్థితి ప్రమాదకరంగానే వుండగలదని కూడా మిస్టర్ అట్లీ అన్నారు.

అమెరికా జోక్యం

లండన్, ఫిబ్రవరి 13—

బొగ్గువిషయమై బ్రిటన్‌లో ఏర్పడిన ఇబ్బందిని తొలగించడానికి తన శక్తివంచనలేకుండా తోడ్పడదలచుకొన్నానన్న ప్రెసిడెంట్ ట్రూమన్ వాగ్దానాన్ని బ్రిటన్ అంగీకరించిందన్న వార్త నిజమనిగాని కాదనిగాని ధ్రువపరచడానికి బ్రిటిష్‌ప్రభుత్వ బొగ్గు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రివర్గం నేడు నిరాకరించింది.

బ్రిటన్‌లో బొగ్గుకొరతమూలంగా ఏర్పడిన పరిస్థితిని ప్రెసిడెంట్ ట్రూమన్ పరిశీలిస్తున్నాడనీ, ఈ సందర్భాన త్వరలోనే ఒక ప్రకటన చెయ్యగలడనీ వాషింగ్టన్‌నుంచి వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 13—

యూరోపియన్ దేశాలకు బొగ్గును కొనిపోతున్న ఓడలను బ్రిటన్‌కు పంపించదగు అవకాశం లేకపోలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అన్నారు.

"ప్రస్తుతంలో బ్రిటిష్ ప్రజలు బొగ్గువిషయమై ఎదుర్కొంటున్న ఇబ్బందిని తొలగించడానికి అమెరికన్ ప్రభుత్వం తనశక్తికొలంది తోడ్పడదలచుకొన్నదని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

ఐర్లెండ్‌లో కూడా క్లిష్టస్థితి

డబ్లిన్, ఫిబ్రవరి 13—

బ్రిటన్‌లోవలెనే ఐర్లండ్‌లో కూడా బొగ్గు కొరతకారణంగా విషమపరిస్థితి ఏర్పడిందనీ, ఐర్లెండ్‌ప్రభుత్వం ఈ సందర్భంలో ప్రబల ప్రయత్నాలు చేస్తున్నదనీ తెలుస్తున్నది.

ప్రభువుల సభలో షిన్వెల్‌పై విమర్శ

లండన్, ఫిబ్రవరి 13—

బ్రిటన్‌లోని బొగ్గుకొరతపై ప్రభువుల సభలో నేడు చర్చ జరిగిన సందర్భాన ప్రతిపక్షానికిచెందిన పెక్కుమంది సభ్యులు బొగ్గు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి మిస్టర్ ఇమ్మాన్యూయల్ షిన్వెల్‌ను పనిలోనుంచి తొలగించాలని ప్రతిపాదించారు.

బ్రిటన్ విదేశాంగ విధానం

కామన్సు సభలో అట్లీ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 13—

కామన్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ఇటీవల సమావేశం కావడానికి పూర్వం అధినివేశ రాజ్యాల అభిప్రాయాలను బ్రిటిష్ ప్రభుత్వం తెలుసుకొని, తదనుగుణంగా వర్తింపనుమేగాని, విదేశాంగ మంత్రుల చర్చలనుగురించి కూడా తెలియజేస్తూ వచ్చిందని మిస్టర్ అట్లీ అన్నారు.

"ఇండియా విషయంలో కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంబిస్తూ వచ్చింది బర్మావిషయంలో ఇదే పద్ధతిని అవలంబించబోతున్నది.

"తన విదేశాంగ విధానంతో సంబంధంగల అన్ని విషయాలను ఈ దేశాలకు తెలియజేస్తూ వుండడం ఒకవిధంగా బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తూ వున్నది

"వలసరాజ్యాల గవర్నర్లకు కూడా బ్రిటిష్ ప్రభుత్వం తన ప్రధానాన్ని ఆ రాజ్యాలకు అవసరమైనసందర్భాలలో వివరిస్తూనే వుంటుంది అధినివేశ రాజ్యాలు అగ్రరాజ్య విదేశాంగ మంత్రులకుగాని, వారి డిప్యూటీలకుగాని ఏ విషయాన్ని అయినా తెలియజేయడం సంప్రదాయ ఔచిత్యం కలిగించుకోవడం బ్రిటన్ అభిమతం కాదు."

ఇండియా గవర్నమెంటువారి

DISPOSALS

ప్రతివారము ప్రత్యేకవస్తువుల విడుదల

ప్రత్యేకముగా యేరినవస్తువులు ప్రతివారము అమ్మకముద్వారా విడుదలచేయబడుచున్నవి. నిర్ణయించి ప్రకటింపబడిన ధరలమీద యెవరెంత యెక్కువ కొనుగోలు ధర యివ్వగలరో టెండర్లమూలముగా తెలుపవలసివుంటుంది. ఈ టెండర్లు పదిమంది యెదుటా విప్పి ఎక్కువధర సూచించినవారికి సరకులు అమ్మబడును. సరకుల పూర్తి వర్ణన, సరకుల మొత్తపుసంఖ్య, ఎక్కడ వున్నది, నిర్ణయింపబడిన కనీసపుధర, టెండరులుపంపే విధానము—ఈ వివరములన్నీ యీక్రింద ఉదహరించిన పత్రికలలో ప్రతి ఆదివారము ప్రకటింపబడుచుండును.

అలహాబాదు:—	ది లీడర్	హైదరాబాద్ (దక్కన్):—	మీజాన్ (ఇంగ్లీషు పత్రిక)
బొంబాయి:—	భారత్ జ్యోతి	కరాచీ:—	ది డెయిలీ గజెట్
	బాంబే క్రానికల్		ది సింధ్ అబ్జర్వర్
	ది స్టార్	లాహోర్:—	దిసివిల్ అండ్ మిలిటరీ గజెట్
	ది సండే స్టాండర్డ్		ది ట్రిబ్యూన్
	ది టైమ్సు ఆఫ్ ఇండియా (ప్రతి శనివారము)		
కలకత్తా:—	హిందూస్థాన్ స్టాండర్డ్	లక్నో:—	నేషనల్ హెరాల్డ్
	మార్నింగ్ న్యూస్		ది పైనీర్
	ది ఈస్టరన్ ఎక్స్‌ప్రెస్	మద్రాస్:—	ఇండియన్ ఎక్స్‌ప్రెస్
	ది స్టేట్సుమన్		ది హిందూ
			ది మెయిల్
ఢిల్లీ:—	డాన్	నాగపూర్:—	ది హితవాద
	ది హిందూస్థాన్ టైమ్సు		
	ది స్టేట్సుమన్	పాట్నా:—	ది సెర్చిలైట్

మీ టెండరు అవశ్యం సకాలంలో చేరేలా చూడండి

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్, న్యూఢిల్లీ వారిచే ప్రకటితము

AC 208

పిల్లలకు

ట్రైసికిల్సు, పిరాంబ్యులేటర్లు, పుష్‌చెయిర్సు, బేబీ మోటార్‌కార్లు

అనేక రకాలుగా అత్యాకర్షణీయంగా ఇండియాలోను, బ్రిటన్‌లోను తయారైనవి సరసమైన ధరలకు లభిస్తాయి

రాజా సైకిల్ కంపెనీ

డైరెక్ట్ ఇంపోర్టర్సు

సైకిళ్లు విడిభాగాలు విషయంలో టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు

8, బ్రాడ్వే, పి. బి. 1351, మద్రాసు 1.

ఫోన్: 3278 టెలిగ్రాములు: SADDLE

కొత్త స్టాకు యిపుడు లభించును

అద్భుతమైన రోమనాశని

అజద్ సబ్బు

అనవసరమైన రోమములను త్వరగా తీసివేయును. చర్మమునకు హానిచేయదు. పురాణావారి కుటుంబములలో వాడబడుచున్నది. ప్రతిచోటను అమ్మబడును. ఖరీదు 3 బిళ్లలు రు. 0-3-0. వి. పి. పోస్టేజి 9 అణాలు అదనము. వివరములకు: లోకల్ జనరల్‌మర్చంట్సు, స్టోర్సు, షాపులలో అడుగుడు.

హోల్‌సేలుఏజంట్లు: జె. డి. షా అండ్ కో. లోహార్ చాల్, బొంబాయి 2.



సమస్య:— నాలుగు అగ్గిపుల్లలతో చెయబడగల చాల చిన్న చదరము ఏది?

జవాబు:—



పటములో తెలుపబడినట్లు అగ్గిపుల్లలను వాటి తలలు ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమరవైపుల నుండునట్లు ఏర్పరచుడు.

విద్యకొరకుగాని లేక వివాహ ఖర్చులకుగాని ఉద్యోగమునుండి విరమించినపుడు కలుగగల అవసరములకుగాని ఏర్పాటు చేయుటకు డబ్బును దాచుకొనుట అనేకులకు అంతసులభమైన పనికాదు. ఒక సేవింగ్సుగ్రూపులో చేరి కొద్ది మొత్తములను దాచుకొనువారికి ఏర్పాటు చేయబడిన నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్ల స్కీములో పాల్గొనువారికి ఈ సమస్య ఎట్టి విచారమును కలిగించవలసినవసరములేదు. నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు అత్యంత భద్రమైనవేగాక అత్యధికవడ్డీ నొసంగుచున్నవి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

వీటివలన కలుగు ముఖ్యమైన లాభములు ఏవనగా:—

1. మీరు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1000 లేక 5000 రూపాయలకు కొనవచ్చును.

2. ఒక కుటుంబములోని ప్రతి మనిషియు (ఈడు వచ్చిన మనిషి లేక మైనరు) 5,000 రూపాయల వరకు కొనవచ్చును. ఇద్దరు కలిసి 10,000 రూపాయల వరకు కొనవచ్చును.

3. 12 సంవత్సరములలో వీటి విలువ 100 కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయి, రూ 1-8-0 లు అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డీ.

4. వచ్చే వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్టనవసరము లేదు.

5. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని రొక్కముకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో 18 మాసములు దాటిన చాలును)

6. కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. ఇట్లు కొనగా కొనగా, స్టాంపుల మొత్తము 5 రూపాయలైనపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.

7. సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజెంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యూరోలలోగాని దొరకును

మీ సేవింగ్సు గ్రూపులో మీరు ఇప్పుడే చేరండి!

హార్లేరిన

అతిసారానికి, వగిపు, పి త్తవిరోచ నాలకి అమోఘమైన ఔషధం.

అ సౌరం, జిగట, పిత్త విరోచనాలు, వాంతులు జబ్బులవల్లవచ్చిన జ్వరం వీటిని నిగ్రించును.
అసాధ్యమైన జబ్బు లన్ని ఈ మందుకి సాధ్యమౌతాయి

6 మాత్రలు ప్యాకెట్ 4 అణాలు

క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి

ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది రాకుండా "క్యాప్సినాల్" నవా యపడుతుంది. దగ్గులు, రొంపలు ఇన్ఫ్లుయన్జా మొదలైన వ్యాధుల్ని నిర్మూలం చేస్తుంది

6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

4 ప్యాకెట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు

అన్ని షాపులలోనూ దొరకును

ది లిస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
చిక్ పేట - బెంగుళూరుసిటీ

ఏజెన్టులు:—
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.
సెంట్రల్ స్టోర్స్, కదిరి అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్స్. తాడిపత్రి నమస్తే కాపీ వర్క్సు, కడప.

న్యూస్‌ప్రింట్ కంట్రోల్ రద్దు

ఏప్రిల్ 1 వ తేదీ తర్వాత కొత్త పత్రికలను పెట్టుకొనగోరినవారు భారత ప్రభుత్వంవారి అనుమతిని పొందవలసిన అవసరంలేదని ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13—

న్యూస్‌ప్రింట్ సలహాసంఘంవారు ఫిబ్రవరి 13 వ తేదీన సమావేశమై, ఏకగ్రీవంగా చేసిన సిఫారసును అనుసరించి, 1947 ఏప్రిల్ 1 వ తేదీలగాయతు న్యూస్‌ప్రింటు ఉపయోగం సందర్భంలో ప్రస్తుతంవున్న కంట్రోలును సడలించడానికి భారతప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు

ఈ సందర్భంలో భారతప్రభుత్వంవారు చేసిన ప్రకటనలోని అంశాలు ఇవి:

భారతీయ ప్రాచ్య వార్తాపత్రికల సంఘంవారును భారతీయ దేశ భాషా పత్రికల సంఘంవారును తయారుచేసిన ఈ క్రింది ప్రణాళికను న్యూస్ ప్రింట్ సలహాసంఘంవారు ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ విధానాన్ని భారతప్రభుత్వంవారు కూడా ఆమోదించారు.

ఏప్రిల్ 1వ తేదీలగాయతు ఒక కొత్త న్యూస్ ప్రింట్ కంట్రోల్ ఉత్తరువు అమలులోకి వస్తుంది

నూతన ప్రణాళిక

ఈ నూతన ప్రణాళికలని ముఖ్యాంశాలివి

(1) ఇకమీద దినపత్రిక, వారపత్రిక, పక్షపత్రిక, మాసపత్రికల ముద్రణకు న్యూస్‌ప్రింట్ వాడుక విషయంలో కేంద్రప్రభుత్వాను మతిని పొంద నవసరం లేదు కాని, ప్రెస్‌లా నిబంధనలు అమలు జరుగుతూనే వుంటాయి.

(2) ప్రస్తుతం అమలుజరుగుతున్న కోటా పద్ధతి రద్దుచేయబడుతుంది న్యూస్‌పేపర్లు సంచికలు ప్రకటించువారు స్వేచ్ఛగా ఎంతమంది చందాదారులనైనా చేర్చుకోవచ్చు.

(3) స్టాండర్డ్ సైజుగల దినపత్రికలు ("ఆంధ్ర ప్రభ సైజు) వారంలో ఆరురోజులు పత్రికలు ప్రకటించే పక్షంలో, అవి వారానికి మొత్తం 60 పుటలకు మించి ముద్రించడానికి వీలులేదు అదేరీతిగా వారానికి ఏడు రోజులూ పత్రికలు ప్రకటించే పత్రికలు, వారంలో 70 పుటలకు మించి ముద్రించకూడదు.

(4) ఆరు రోజులలో 48 లేక, అంతకన్న ఎక్కువ పుటలు ముద్రించే స్టాండర్డ్ సైజు దినపత్రికలు, లేక వారానికి 58, లేక అంతకన్న ఎక్కువ పుటలు ముద్రించే వార్తాపత్రికల కనీసపు ధర రెండణాలు వుండాలి వాటి గరిష్ఠధరనుకూడా నిర్ణయించవచ్చు.

(5) న్యూస్‌ప్రింట్ విషయంలో ప్రస్తుతపు గరిష్ఠధరలు అమలులోనే వుంటాయి, అప్పుడప్పుడు అవి మారుతుంటాయి.

(6) వార్తాపత్రికలు, ముద్రించేవారు వీరు కూడా నెలనెలకు ఉపయోగించబడిన న్యూస్‌ప్రింట్‌నుగురించి న్యూస్‌ప్రింట్ కంట్రోలర్‌కు లెక్కలు అందజేస్తుండాలి.

(7) న్యూస్‌ప్రింట్ ఉపయోగాన్ని ఒక్క దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికలకు మాత్రమే పరిమితం చేయవలసి వుంటుంది పుస్తకాల ప్రకటనకు సర్వసాధారణంగా అనుమతి ఒసగబడదు.

(8) న్యూస్‌ప్రింట్ ఉపయోగంసందర్భంలో నిర్బంధాల సడలింపు ఫలితంగా, మామూలు కాగితం సరఫరా చాలా కష్టమౌతుంది. కాబట్టి వార్తాపత్రికలు బులిటెను, వారపత్రికలు మున్నగు వాటిని న్యూస్‌ప్రింట్‌పై తప్ప ఇతరకాగితంపై ఉపయోగించడానికి అనుమతి ఇవ్వరు.

(9) న్యూస్‌ప్రింట్ విషయంలో జనరల్ లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టడం విషయమై ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

ఈ నిర్బంధాల సడలింపుఫలితంగా వార్తాపత్రికలు, సంచికలు మొదలైనవాటిని ఇకమీద న్యూస్‌ప్రింట్‌పై మాత్రమే ముద్రించాలి ఆ రీతిగా ఇతర రకాల కాగితాన్ని ప్రయోజనానికి అందజేయడానికి వీలవుతుంది.

ఇకమీద పత్రికలను మామూలుకాగితంపై ముద్రించడానికి అనుమతికై పంపే దరఖాస్తులను గురించి అధికారులు ఆలోచించరు కొన్ని ప్రయోజనాలకు న్యూస్‌ప్రింట్ ఉపయోగపడని పరిస్థితిలో మాత్రం అట్టిదరఖాస్తులనుగురించి అధికారులు ఆలోచిస్తారు. న్యూస్‌ప్రింట్ కోటాల నిమిత్తం, ఇతరరకాల కాగితాలపై వార్తాపత్రికల ముద్రణకు అనుమతినిమిత్తం ప్రభుత్వానికి చేరివున్న దరఖాస్తులు (ఇప్పటివరకు నిర్ణయం జరగనివి) రద్దు అయినట్లే అధికారులు భావిస్తారు

సలహాసంఘ సభలో

రాజాజీ ప్రకటన

న్యూస్‌ప్రింట్ సేకరణ, ఉపయోగంసందర్భంలో ప్రస్తుతంవున్న కంట్రోళ్లు 1947 ఏప్రెల్ 1-వ తేదీ లగాయతు ఉపసంహరింపబడుతాయని శ్రీ సి రాజగోపాలాచారిగారు (భారత ప్రభుత్వ పారిశ్రామిక, సరఫరా శాఖల సభ్యుడు) నేడు న్యూ ఢిల్లీలో జరిగిన న్యూస్‌ప్రింట్ సలహా సంఘ సభలో ప్రకటించారు.

కోయంబత్తూరు మిల్లుకార్మికుల సమ్మె

ప్రధాని రాజీప్రయత్నాలు

మద్రాసు, ఫిబ్రవరి 14—

నిన్నటినుంచి కోయంబత్తూరు టెక్స్‌టయిల్ కార్మికులందరు సమ్మె ప్రారంభించినందున, కార్మికులకు యజమానులకు సమాధానం కుదుర్చుటకుగాను తిరిగి ప్రయత్నాలు రేపటినుంచి ప్రారంభం కావచ్చును.

ప్రధాని ప్రకాశంగారి కోరికపై, ఉభయపక్షాలవారిని మద్రాసు రావించడానికి తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. కామరాజనాడార్ టెలిఫోనుద్వారా సంప్రతింపులు సాగించారు.

ఈ యత్నం ప్రధాని ప్రకాశంగారు శ్రీ కామరాజనాడార్‌తో సమాలోచించిన పిమ్మట జరిగిందని, ఉభయపక్షాలవారు రేపటిరోజున మద్రాసుకు వచ్చి, తమ్ము కలుసుకోవచ్చునని ప్రధాని పత్రికా విలేఖరులకు నిన్నసాయంకాలం తెలియజేశారు.

రాయలసీమ పార్మసూటికల్ లేబరేటరీస్ లిమిటెడ్. కడప, వారి

లూకో కాంపౌండు.—స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు అనగా తెలుపు, యెరుపు స్రావము, బహిష్టుకాలమందు నొప్పి, బహిష్టు నిలిచియుండుట మొదలగు ప్రదర వ్యాధులను పోగొట్టి, సంతానప్రాప్తిని కలుగ జేయుటకు కలిగిన యావత్తు ఆటంకములను తొలగించును.

అన్ని ముఖ్యపట్టణములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

మద్రాసు సిటీ మునిసిపల్ చట్టం సవరణ బిల్లు

సెలెక్టు కమిటీ పరిశీలనకు మద్రాసు అసెంబ్లీ ఆమోదం

కమ్యూనిస్టు సభ్యుని అడ్జర్నమెంటు తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 13—

మద్రాసు సిటీ మునిసిపల్‌చట్టం సవరణ బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పెట్టుటకు మద్రాసు అసెంబ్లీలో ఈ రోజున ఆమోదించారు.

సభాప్రారంభంలో, ఆర్డినెన్సు నిబంధనల ననుసరించి అరెస్టు చేయబడి నెల్లూరు జైలులో ఉన్న 120 మంది కమ్యూనిస్టులు తమను సరిగా చూడడం లేదన్న కారణంగా మార్చి ఒకటవతేదీనుంచి నిరాహారదీక్ష ప్రారంభింపనున్నారని, ఆ విషయమై తానొక అడ్జెరన్‌మెంటు తీర్మానం ప్రతిపాదింపదలచానని కమ్యూనిస్టు సభ్యుడు పి. వెంకటేశ్వర్లుగారు తెలుపగా, నెలాఖరువరకు గడువున్నదికాబట్టి, అది అత్యంతవసరమైనవిషయంగా తానంగీకరింపజాలనని సభాధ్యక్షుడు శ్రీ శివషణ్ముఖంపిళ్లెగారు అన్నారు.

పిమ్మట, పి. నటేశన్‌గారు మద్రాసు సిటీ మునిసిపల్‌చట్ట సవరణ బిల్లుపై చర్చప్రారంభిస్తూ, వాణిజ్యసంస్థల ప్రాతినిధ్యం తగ్గించదలచినందుకు తమ అసంతృప్తి తెలియబరుస్తూ సంఖ్య హెచ్చించకపోయినా ఉన్నదేనా ఉండనిస్తే చాలునని అన్నారు.

ప్రస్తుత కార్పరేషన్ కౌన్సిల్ జీవితకాలం నవంబరు వరకు పొడిగిస్తే మంచిదని కుమార రాజా ముత్తయ్యచెట్టియార్ సూచించారు.

మతప్రాతినిధ్య సూత్రాన్ని గుర్తించినందుకు బేగమ్ మీర్ అమీరుద్దీన్ తన సమ్మతిని వెల్లడి చేసింది.

వర్తకులు సంఘానికి వెన్నెముకవంటి వారనడం తప్పుడువాదమని, నిజానికి వారే ఈ వెన్నెముకను విచ్ఛిన్నంచేస్తున్నారని, వారి ప్రాతినిధ్యాన్ని తొలగించి సామాన్య సభ్యుల సంఖ్య హెచ్చించడం మంచిదని పి. వెంకటేశ్వర్లుగారు వాదించారు.

ముస్లిములకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని జనాబ్ సయ్యద్ మహమ్మద్, హస్సాన్‌కోయ, స్కామండ్‌లు వక్కాణించారు అంతట సభవారు ఫలహారాలకు లేచారు.

మంత్రి సమాధానం

ఫలహారానంతరం స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి మిస్టర్ డేనియల్ థామస్ సభవారి విమర్శకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:-

"1936 వ సంవత్సరపు సవరణబిల్లులో ప్రత్యేకనియోజకవర్గాలను ఏర్పాటుచేయడం మున్నగు కారణాలవల్ల మంచికన్నా చెడుగు ఎక్కువైంది. 1930 లో ప్రభుత్వం వారిచే ఏర్పాటుచేయబడిన సర్వపక్షసభవారు సభ్యుల సంఖ్య 68 మందికి హెచ్చించి సాధారణసభ్యుల ప్రాతినిధ్యం యాభైమందికి పెంచాలని, ప్రత్యేక నియోజకవర్గాలు ఆరింటికి పరిమితంచేయాలని సలహానిచ్చారు. చాలావరకు ఆ సలహాలనే ఈ బిల్లులో చేర్చాం. వ్యాపారసంస్థల ప్రాతినిధ్యం తగ్గించి, అల్పసంఖ్యాకులకు, స్త్రీలకు సంయుక్త నియోజకవర్గాలలో స్థానాలు ప్రత్యేకించబడ్డవి. 1941 వ సంవత్సరంనుంచి కార్పరేషన్‌లో స్త్రీలకుగాని, క్రైస్తవులకుగాని స్థానంలేదు అట్టిలోపాల ఈ బిల్లులో సవరింపబడ్డవి.

"కనీసం నాలుగు వార్డులలోనైనా ముస్లిమ్ ఓటర్లసంఖ్య అత్యధికంగాఉన్నందున మైనారిటీల ప్రాతినిధ్యం తగ్గగలదన్న భీతికి కారణంలేదు ఇది గాక మరినాలుగు స్థానాలు వారికి ప్రత్యేకింపబడుటవల్ల కనీసం ఎనమండుగురు ముస్లిమ్‌లను ఎన్నుకోడానికి సాధ్యమున్నది.

"ఆంగ్లో యిండియన్‌లు, క్రైస్తవులు ఎవరికి వారే అన్నవిధానాన్ని మార్చుకుని దేశాభివృద్ధి కొరకు ఇతర సోదరభారతీయులతో సహకరించాలని నా హితవు, సభ్యుల సంఖ్య జనాభాలెఖ్ఖలను బట్టే నియమింపబడింది కాబట్టి అల్పసంఖ్యాకులకు తగు ప్రాతినిధ్యం లేదన్నవాదం సరియైనది కాదు "

పిమ్మట సవరణ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పెట్టాలన్న తీర్మానాని, సభవారు అంగీకరింపగా మిస్టర్ డేనియల్ థామస్, శ్రీ భాష్యం జనాబ్ మహమద్ ఇస్మాయిల్, జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్, బేగం మీర్ అమీరుద్దీన్ కుమార రాజా ముత్తయ్య చెట్టియార్, వి ఐ మునిస్వామి పిళ్లె, డాక్టర్ రామచంద్రరావు. జి రాజమన్నార్ చెట్టి ఎమ్ భాసిసీకు, ఎమ్ కిన్నప్పన్, శ్రీమతి అమ్మన్నరాజా, సర్ హెచ్ ఎస్ టౌన్, ఆర్ వెంకటరెడి. టి విశ్వనాథంగార్లు సెలెక్టుకమిటీ సభ్యులుగా నియమింపబడ్డారని అధ్యక్షుడు ప్రకటించాడు.

ఇండియన్ మెడికల్ స్కూలు విద్యార్థుల సమ్మె విరమణ

మద్రాసు ఫిబ్రవరి 13—

ఇండియన్ మెడికల్ స్కూలు విద్యార్థులు ఈ రోజు సమావేశమై సమ్మె ముగించుటకు నిర్ణయించారు ఈ రోజున విద్యార్థులందరు తమ తమ తరగతులకు వెళ్లారు

సభలు: సమావేశాలు

ఆపంటే శ్రీ నామేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన గాన సభలు ఫిబ్రవరి 17 వ తేదీన అంకా స్వామి దీక్షితులు అనుకో (గాత్రం) సి. హెచ్ సుబ్బన్నగారు (ఫిడేలు,) అప్పారావు వెంకటేశ్వరరావుగారు (మృదంగం,) ఫిబ్రవరి 18 వ తేదీన బొబ్బిలి సంస్థానం విద్వాంసురాలు శ్రీమతి తెక సుబ్బలక్ష్మమ్మగారు (వీణ, గాత్రం,) అల్లూరి వెంకటేశ్వరరావుగారు (మృదంగం)

వినోదిని వీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 14—

	రూ.అ.పై.
సవరం చిల్లరధర	69-2-0
పాట్లా బంగారం	107- 8.0
మూసా బంగారం	106. 6.0
వెండి వందతులాలు	158. 0.0
వెండి తులం	1.10.0

పంచదార

(2 హంద్రెడ్ వెయిట్ బస్తా)	
8¼ మణుగు "లోహాట్"	రూ 58-11-6
9¼ మణుగు "ఇగోరీ"	రూ 64- 8-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	300-0-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది	
ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	60-10-6
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202. 0-0

న్యూయార్కు ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 13—

నేటి ఓపెనింగు	33 45
నేటి క్లోజింగు	33 07

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ దశమి
శనివారం ఫిబ్రవరి 15-వ తేదీ
దశమి రా. 9-48 గంటలవరకు
జ్యేష్ఠ నక్షత్రం సా॥ 3.52 గంటలవరకు
వర్జ్యం: రా 12.48 నుంచి 2.29 గం॥వరకు

స్థానికసంస్థల చట్టం సవరణ బిల్లు

మద్రాసు అసెంబ్లీలో

మిస్టర్ డేనియల్ థామస్ ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 13—

నేడు మద్రాసు అసెంబ్లీలో స్థానికపరిపాలన శాఖా మంత్రి మిస్టర్ డేనియల్ థామస్ స్థానిక స్వపరిపాలన శాఖల, మునిసిపాలిటీల చట్టసవరణ బిల్లు ప్రతిపాదిస్తూ, ఆ బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలని కోరారు.

బిల్లు ప్రయోజనాలను, లక్ష్యాలను మంత్రి వివరిస్తూ మైనారిటీలకు, స్త్రీలకు ప్రాతినిధ్యం హెచ్చించడమే ముఖ్యోద్దేశమని, మొత్తం సభ్యుల సంఖ్యలో ప్రత్యేకవర్గాల సంఖ్య నాలుగవ వంతుకు మించరాదని ప్రస్తుత నిబంధనలలో నిర్ణయింపబడుటవల్ల, కొన్ని మైనారిటీవర్గాలకు అన్యాయం జరుగుతున్నదని, అందుకుగాను మైనారిటీల సంఖ్యను నాలుగవ వంతునుంచి మూడు వంతులకు హెచ్చిస్తూ, మొత్తం సభ్యుల సంఖ్యను కూడా పెంచడానికి ఈ సవరణబిల్లు ప్రతిపాదించారని అన్నారు.

జిల్లాబోర్డుల కొత్త ఎన్నికలు వాయిదా వేయడానికి ప్రభుత్వంవారికి తగిన అధికారం చేకూర్చడం కూడా ఈ బిల్లులో ఉద్దేశింపబడిందని ఆయన తెలియజేశారు.

ప్రతిపక్షనాయకుడు జనాబ్ ఇస్మాయిల్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటు మంచిచెడ్డలు విమర్శించడానికి సమయం మించిపోయిందని, ప్రధాని ప్రకాశంగారికి ముస్లింలకు ఎంతసహాయం చేద్దామన్న సదుద్దేశమున్నా, పరిస్థితుల ఒత్తిడివల్ల చేయలేకపోతున్నట్లే. సర్వసాధారణంగా ముస్లిములకు మంచి జరుగకపోవచ్చునని అన్నారు.

కార్మికుల పాతినిధ్యం హెచ్చించాలని ఎస్ గోవిందస్వామిగారు వక్కాణించారు.

జనాబ్ అబ్దుల్ హమీద్‌ఖాన్ మాట్లాడుతూ, రాబోయే మునిసిపల్ ఎన్నికలలోను, జిల్లాబోర్డు ఎన్నికలలోను కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నారు కాబట్టి, పార్టీ ప్రాబల్యంకోసం ఈ సవరణ ఉద్దేశింపబడిందనిఅన్నారు. అంతలో దీపాలు, పంకాలు నిలిచిపోగా అధ్యక్షుడు సభను శుక్రవారం ఉదయానికి వాయిదా వేశారు.

బోస్ వీరులకు ఉద్యోగాలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 8—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి కింది ప్రకటన చేస్తున్నారు:

"ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులకు, ఆఫీసర్లకు ప్రభుత్వంవారు ఉద్యోగా లిచ్చుటకు నిశ్చయించి దరఖాస్తులను ఆయా జిల్లా కలెక్టర్ల స్పెషల్ అసిస్టెంట్లకు పంపుకోవలయునని పత్రికలలో ప్రకటనచేసి వున్నారు. దరఖాస్తులతోపాటు ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయకమిటీ కార్యదర్శిగారి సర్టిఫికేటుకూడా వుండవలెనని తెలియజేశారు

"కావున, ప్రభుత్వోద్యోగములకు దరఖాస్తులు పెట్టుకోదలచిన ఆంధ్ర ఆజాద్ హింద్ ఫౌజు సైనికులు ఆఫీసర్లు, 8 రాజావీధి త్యాగరాయనగరం, మద్రాసులోవున్న ఆంధ్ర కాంగ్రెసు ఆజాద్ హింద్ ఫౌజు సహాయ సంఘ కార్యదర్శిగారికి వ్రాసి, సర్టిఫికెట్లు పొందవలయును. లేదా వివరములతో కూడిన తమతమ దరఖాస్తులనే, పంపుచో, సర్టిఫికెట్‌ను కలిపి దరఖాస్తులనే, నరాసరి ఆయా జిల్లా కలెక్టర్ల స్పెషల్ అసిస్టెంట్లకు పంపగోరుచున్నాను".

మీ పండ్లకు గిబ్స్ డెంటిఫ్రిస్ నేవాడుడు యేలననగా...

సరియైన సంరక్షణ వలన ఆరోగ్య వంతమైన పళ్లు సిద్ధించును

మసిబొగ్గుతోగాని తదితర మోటువదార్థముతోగాని మీపండ్లను తోమినచో వాటిపైగీతలుపడి అపాయమునకు లోనగుదురు — గీతలు పడిపోయిన పళ్లు త్వరలో శిథిలతజెందును. శిధిలమగుచున్న పళ్లు — చెడిపోయిన పళ్లు — యేవిధముగ మీఆరోగ్యమునకు అపాయము కల్గించునో మీడాక్టర్ మీకుచెప్పగలరు. పళ్లుగీతలు పడకుండ నిరపాయముగతోముటకై గిబ్స్‌డెంటుఫ్రిస్ ప్రత్యేకముగ తయారుచేయ బడినది. గిబ్స్‌నువాడి, సరియైన సంరక్షణ లోపకిమారి, మీపళ్లు ఆరోగ్య వంతముగ నున్నవను నమ్మకముగనుడు ఇదివిషక్రిమి నాశకరమైనది, యింపైన రుచికలది, మరియు మీపళ్లను నిరపాయముగ తోమి తెల్లగనుంచును.

గిబ్స్ చాలకాలము వచ్చును.
ఇతర దంతధావన పదార్థములకంటె వెల తక్కువ.



గిబ్స్ పిల్లలకు చాల మంచిది.

గిబ్స్ డెంటిఫ్రిస్

GD. 15-33 TL — D. & W. GIBBS LIMITED, LONDON, ENGLAND

ఇత్తడి వస్తువులు తళతళ మెరవడానికి

ఏజెంట్లు: పారీ అండ్ కంపెనీ, లిమిటెడ్, మద్రాసు.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత దరలు — తిరుచినాపల్లి — రంగూన్ కమ్చీలు తయారు చేయు వారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపరి ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	ఎలెక్ట్రో రోసు	సైజు[illegible]
	రు	రు.	రు.	రు.	రు	రు.
4 — 4½	80	78	68	100	50	....
5 — 6	80	78	68	80	45	90
7 — 8	70	68	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	20	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

మీ పిల్లలకు లివరు స్ప్లీను వ్యాధులు కలగకుండా అన్ని విధాలా జాగ్రత్త పడండి
వ్యాధి ప్రారంభంలోనే
జమ్మివారి
లివర్‌క్యూర్
"సింపుల్" వాడండి
అన్ని చోట్లా షాపులలోను దొరకును.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు హెడ్ ఆఫీసు మైలాపూరు మద్రాసు.

SUNSHINE
Glaxo
సన్‌షైన్ గ్లాక్సో పిల్లలకు పుష్టి నొసగుతుంది

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — లాహోరు

శిశుపోషణ విషయమై అమూల్యమైన సలహాలిచ్చే పుస్తకం 4 అణాల తపాలా బిళ్లలు పంపితే లభిస్తుంది ఈక్రింది విలాసానికి మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులో పికిపికి అక్షరాలతో వ్రాసిపంపండి హెచ్ జె ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్ పి బా. నెం 202, బొంబాయి నెం. 1.

స్వయం వెండితో

యే కారణముతోను యెనామల్ రంగులు వెలచిపోకుండ గొప్ప పని వారిచే తయారింపబడినవి.

Distributors:
RAJA AGENCIES,
Exporters, Importers
Distributors, SALEM.

జీవామృతము

శక్తి, నూత్న జీవితం

జీవామృత సేవనవలన కృశించిపోయిన కండరాలను తిరిగి శక్తివంతంచేయడానికి క్షీణించిపోయిన రక్తాన్ని వృద్ధిపరచడానికి తేజోవంతమైన కళను ప్రసాదించడానికీ ఏబది ఏండ్లుగ చేసిన సేవనవలన నిరూపించడమైనది.

పండిత డి. గోపాలాచార్యులవారి ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 4475.

సంపుటి 8 సంచిక 7
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
16-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806280

బీహారులో లీగ్ పరాజయం

పాట్నా, ఫిబ్రవరి 14—

బీహార్ కాంగ్రెస్ మంత్రివర్గంపై ముస్లిం లీగ్ పార్టీ ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానం బీహార్ అసెంబ్లీలో మూడురోజులు చర్చ జరిగినమీదట వీగిపోయింది. తీర్మానానికి ప్రతికూలంగా 92 మంది, అనుకూలంగా 27 మంది వోటుచేశారు. ముస్లిం లీగ్‌కు చెందినట్టి ప్రతిపక్ష సభ్యులు పదుగురు వోటింగుసందర్భంలో తటస్థవైఖరి అవలంబించారు.

బర్మా ప్రజాపరిషత్తు

ఆంగ్లో-బర్మన్ వర్గానికి నలుగురు ప్రతినిధులు

లండన్, ఫిబ్రవరి 14—

బర్మా ప్రజాపరిషత్తుకు ఆంగ్లో-బర్మన్ వర్గం నుంచి ఎందరు ప్రతినిధులు ఎన్నుకోబడగలరని నేడు కామన్సు సభలో ప్రశ్నించారు.

నలుగురు ప్రతినిధులు ఎన్నుకోబడగలరని బర్మా ఉపమంత్రి ఆర్థర్ హెండర్సన్ సమాధానమిచ్చారు.

మంత్రుల రాజీనామాలతో ఢిల్లీకి ప్రధాని ప్రకాశం ప్రయాణం

"కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో విభేదాలు లేనే లేవు"

ప్రస్తుత వివాదం కేవలం గృహచ్ఛిద్రం మాత్రమే

కామరాజ నాడార్ ప్రకటన

మద్రాస్, ఫిబ్రవరి 14—

తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్ నేడు ఒక ప్రకటనచేస్తూ, మదరాసు రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదుల మధ్య ప్రధాన విభేదాలు ఏమీ లేవన్నారు:

ఈ సందర్భంలో ఎట్టి ఊహాగానం చెయ్యవలదని పత్రికలకు విజ్ఞప్తిచేస్తూ, శ్రీ కామరాజ నాడార్ ఇలా అన్నారు:

"మదరాస్ మంత్రివర్గంలో ఏర్పడిన విషమ స్థితిగురించి పత్రికలలో ఈ మధ్య ఎన్నో ప్రకటించబడుతున్నప్పటికీ, నేను ఏ బహిరంగ ప్రకటన చెయ్యకుండానే వుంటూ వచ్చాను. కాంగ్రెస్ పార్టీకి చెందిన వేర్వేరువర్గాలవారిలో ఆ ప్రసక్తికూడా వస్తున్నందున ఉన్న స్థితిని ప్రజలకు తెలియజేయడం అవసరమైంది.

"నాకు తెలిసినంతవరకు కాంగ్రెస్ పార్టీలో విభేదాలు లేవు. నా మట్టుకు నేను ఏవర్గాన్నీ ప్రోత్సాహం చెయ్యలేదు. మేమందరమూ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను పాలించడానికే శాసనసభలలో ప్రవేశించిన కాంగ్రెస్ వాదులం.

"ఏ పార్టీలోనైనా స్వల్పవిషయాలలో విభేదాలు ఉండడం సహజం. అటువంటిసందర్భాలలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు ఏ నిర్ణయానికి రావడానికి ముందు తమలో తామే చర్చించుకుంటారు. ఈ సమాలోచనలకు వర్గాలను అంటగట్టరాదు.

"అంతేకాక కాంగ్రెస్ మంత్రివర్గంలో సభ్యుల మాట అంత ప్రధానమైనది కాదు. కాంగ్రెస్ విధానాన్ని అమలుపరచడానికి కాంగ్రెస్‌వాదులు తమలో తాము తేల్చుకోవలసిన గృహచ్ఛిద్రం సమస్యమాత్రమే.

"ఇది కాంగ్రెస్‌పార్టీసభ్యుల విధ్యుక్త నిర్వహణకు అవరోధం కలిగింపజాలదని సామాన్య ప్రజలకు మాత్రమే అని నేను విస్పష్టంగా చెప్పగలను. కాంగ్రెస్‌పార్టీ మాట ఎలా వున్నా అవతల కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వున్నది. ఈ వ్యవహారమంతా ఇప్పుడు పార్లమెంటరీ బోర్డు సమ్ముఖాన ప్రవేశపెట్టబడింది.

"ఇదివరలోవలెనే ఇటుపైన కూడా దేశంవల్ల అభిమానంతో వర్తించవలసినదిగా నేను పత్రికలకు విజ్ఞప్తిచేస్తున్నాను. లేనిపోని ఊహాగానానికి పాల్పడి అగమ్య పరిస్థితికి దోహదమీయవలదని కోరుతున్నాను.

ఏథెన్స్, ఫిబ్రవరి 14—

గ్రీకు ప్రభుత్వంచే ఆయుధ సన్నద్ధంచెయ్యబడ్డ యుద్ధాపరాధులు ప్రజాస్వామిక ప్రభుత్వాలను భంగపాటు సంఘటించే ఉద్దేశంతో యూగోస్లావియాలో సాయుధులై తిరుగుబాటు సాగిస్తున్నారని యూగోస్లావియా మిత్రరాజ్య బాల్కన్ పరిస్థితుల పరిశీలక సంఘ సమావేశంలో నేడు వెల్లడించింది.

ప్రధాని సరసను నిలవడానికి మంత్రివర్గం నిర్ణయం?

"విశ్వాసరాహిత్య ప్రతిపాదన" ప్రయత్న ఫలితం

కేవలం ప్రభుత్వ పునర్నిర్మాణమే కాగలదని ఊహలు

మద్రాసు, ఫిబ్రవరి 15—

మద్రాసు మంత్రివర్గ సభ్యులందరివద్దనుంచి నిన్న ప్రధాని ప్రకాశంగారు తాత్కాలికంగా రాజీనామా పత్రాలను తీసుకొన్నారని తెలుస్తున్నది. ఒక్క శ్రీ కుమారస్వామి రాజా మాత్రం వూళ్ళోలేదు. మిగతా మంత్రులందరు రాజీనామా పత్రాలను ప్రధాని కిచ్చినట్లేనని చెప్పవచ్చు.

నేటి ఉదయం ప్రధాని ప్రకాశం పంతులుగారు విమానంలో ఢిల్లీవెళ్ళారు. వీరు తమవెంట మంత్రుల రాజీనామా లేఖలను తీసుకొనివెళ్ళారని, కాంగ్రెసు హైకమాండుకు ఈ రాజీనామా పత్రాలను దాఖలుచేయగలరని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. అయితే, ఇందుకుసంబంధించినవా రెవరూ (మంత్రులు) ఈ వార్తను ధ్రువపరచడం లేదు. దీనికి కారణం సువిదితమే.

మంత్రుల రాజీనామాపత్రాలను శ్రీ ప్రకాశంగారు ఢిల్లీ తీసుకొనివెళ్ళినవిషయమై స్థానిక కాంగ్రెసువర్గాలు అనేకరకాల వ్యాఖ్యానంచేస్తున్నవి. ఇందుమూలంగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని వివిధవర్గాల ప్రతినిధులతో, తుదకు ప్రకాశంగారి నాయకత్వంక్రిందనే మిశ్రమమంత్రివర్గం ఏర్పడవచ్చునని బాధ్యతగల వర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి.

నేటి ఉదయమే విమానంలో డాక్టర్ రాజన్, శ్రీ కళా వెంకట్రావుగారలు కూడా ఢిల్లీ వెళ్ళారు.

నిన్న ఉదయం ప్రకాశంగారి బసలోను సాయంత్రం సెక్రెటేరియేట్‌లోని మంత్రుల సమావేశమందిరంలోను మద్రాసుమంత్రులుఇష్టాగోష్ఠిగా మొత్తం రెండుసార్లు సమావేశమైనారు.

ప్రధాని ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడిన సందర్భంలో మంత్రులందరు ప్రకాశంగారితో సహకరించడానికి ఈ సమాలోచనలలో ఆమోదించినట్లు తోస్తున్నది. అయితే, శ్రీ భక్తవత్సలం, శ్రీ కుమారస్వామి రాజా, శ్రీ అవినాశలింగం చెట్టియార్‌గారలు మాత్రం ఈవిషయంలో ఏకీభవించలేదని కొందరు అభిజ్ఞులు అంటున్నారు.

ఏమైనప్పటికీ, ఢిల్లీలో కాంగ్రెసు హైకమాండుతో ప్రధాని ప్రకాశంగారు సంభాషించేటప్పుడు, ఆయనకు పూర్తిగా స్వాతంత్ర్య మివ్వడానికి తుదకు మంత్రులందరు ఆమోదించి, రాజీనామా పత్రాలను ప్రధాని కిచ్చారనితెలిసింది.

రాత్రి ఇష్టాగోష్ఠి సమాలోచనలు పూర్తికాగానే మంత్రులు బయటికి వస్తున్నప్పుడు, వ్యాకులభావాలు ఈ సంగతి స్పష్టంచేసినవి. నెత్తినవున్న బరువు దింపుకున్నట్టుగా, ఆందోళన అంతా అణిగిపోయినట్టుగా వీరు కనిపించారు.

వారిలో అందరికంటె ముందువచ్చినవారిని "ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి కొన్ని ప్రశ్నలు వేయగా, వా.కి సమాధానంగా విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనగురించి చర్చించాము" అన్నారు. ఆ చర్చల సంగతి వివరించవలసిందని తిరిగి ఆంధ్ర ప్రభ విలేఖరి ప్రశ్నించగా ఆయన నిరాకరించారు.

ఇంతలో మరొక మంత్రిచుట్టూ పత్రికా విలేఖరులు చేరగా "దైవం మమ్ము రక్షించుగాక. ఏదో మాకు సంబంధించిన విషయాలను మేము చర్చించుకున్నాము." అని అన్నారు.

ఇంకొక మంత్రి బయటికి రాగా ఆయన్ను

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా, బర్మాలలో బ్రిటిష్ సైన్యం

ప్రస్తుతంలో ఇంకా కొంతకాలం ఉండగలదట

బ్రిటిష్ ప్రభుత్వ రక్షణశాఖ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 14—

ఇండియా, బర్మాలలో కొన్ని బ్రిటిష్‌సైన్యాలు ప్రస్తుతంలో ఇంకా వుంచబడుతవని బ్రిటిష్ ప్రభుత్వ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

1947 - 48లో బ్రిటిష్ సాయుధబలాలకు ఆయ్యేవ్యయం గత సంవత్సరంలోకంటె ఈ ఏడాది సుమారు సగంవరకు తగ్గగలదనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

బ్రిటిష్ సైనిక, నౌకా, వైమానిక బలాలకు, సరఫరా సర్వీస్‌కు ఈ సంవత్సరం 89 కోట్ల 90 లక్షల పౌనులు వ్యయం కాగలదని, క్రిందటి సంవత్సరం వీటికి 166 కోట్ల 67 లక్షల పౌనులు వ్యయమైందనీ ఈ ప్రకటన సూచిస్తున్నది. దీనిలో ఇంకా ఇలా వున్నది:

హిందూమహాసముద్రంలోనేమి, పర్షియన్ సింధు శాఖలోనేమి బ్రిటిష్ బలాలు వుండడం అవసరం. దూరప్రాచ్యంలోని బ్రిటిష్ భూభాగాల పరిరక్షణకు కూడా సైన్యాలను వుంచడం అవసరం.

"జపాన్ ఆక్రమణలోకూడా బ్రిటిష్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తింప గోరుతున్నది.

"పాలస్తీనాలో శాంతి భద్రతలను నెలకొల్పడానికేమి, యూదు శరణార్థులు అక్రమంగా వలసపోకుండా నిరోధించడానికేమి కొంతసైన్యం అక్కడకూడా అవసరం."

బ్రిటన్ 'గోడమీదపిల్లి' వైఖరి అవలంబించగలదా?

తాత్కాలిక ప్రభుత్వంనుంచి రాజీనామా చేయవలసిందిగా లీగ్‌ను కోరబోదట.

ప్రజాపరిషత్తులో చేరమని తిరిగి సలహానివ్వగలదట

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

ముస్లిం లీగ్ కరాచీతీర్మానంపై తన అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఒత్తిడిచేస్తూ వుండడంచేత, అది బహుశా ఉభయపక్షాలపైనా నిందమోపుతూ ప్రకటనచేయడం సంభవమని ఇక్కడి రాజకీయవర్గాల అభిప్రాయం.

తాత్కాలిక ప్రభుత్వంలోని తొమ్మిదిమంది సభ్యులు వైస్రాయికేర వ్రాసిన లేఖపై నిన్న లండన్‌లోని 'టైమ్సు' పత్రిక చేసిన వ్యాఖ్యానం ధోరణిపై అభిప్రాయాన్ని బలపరుస్తున్నదని కూడా రాజకీయవేత్తలు అంటున్నారు.

ప్రజాపరిషత్తును బహిష్కరించడానికే ముస్లిం లీగ్ నిర్ణయించడం అతిశోచనీయమైనప్పటికీ, దాని ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగవలసిందిగా కోరితే, సామరస్యంగా సమాధానం కుదరగల అవకాశమే వుండబోదని ఇండియా కార్యాలయం భావిస్తున్నదని లండన్‌లోని అధికారవర్గాలద్వారా ఇక్కడికి వార్తలు చేరుతున్నవి.

అందుచేత, డిసెంబరు ఆరవతేదీనాటి ప్రకటనను తిరిగి వ్యాఖ్యానం చేస్తూ, కరాచీ తీర్మానాన్ని ఉపసంహరించుకొని ప్రజాపరిషత్తులో చేరవలసిందిగా ముస్లింలీగ్‌కు సలహానిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేయడానికి అవకాశం వున్నదని చెప్పవచ్చు.

ఏది ఎలా జరిగినప్పటికీ, తాత్కాలిక ప్రభుత్వంలోని తొమ్మిది సభ్యులు వైస్రాయికి వ్రాసిన లేఖ, దానికి సమాధానమిస్తూ, ముస్లిం లీగ్ ప్రతినిధులు వైస్రాయికి వ్రాసిన లేఖలపై ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేయడానికి ఇంకా కొంత వ్యవధి పట్టవచ్చు.

తిరిగి ఫిబ్రవరి ఆయిదవ తేదీన తాత్కాలిక ప్రభుత్వంలోని తొమ్మిదిమంది సభ్యులు (ముస్లిం లీగ్ ప్రతినిధులుపోను మిగతా వారందరు) త్వరలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటనచేసి తీరాలని హెచ్చరిస్తూ వైస్రాయికి మరొకలేఖ వ్రాశారు. దీనినికూడా బ్రిటిష్ ప్రభుత్వానికి వైస్రాయి పంపించారు.

ఈ రెండవ లేఖ కేవలం హెచ్చరికరూపంలో వున్నదని ఇది కొత్త సమస్యలను ఎత్తుకొనకుండా, తాత్కాలిక ప్రభుత్వంలోని రెండువర్గాలు రెండు వైఖరులకు నడుస్తుండడంవల్ల లోగడ తాము పంపిన లేఖపై బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటనచేయడం అత్యవసరమైనది కనుక, వెంటనే ప్రకటన చేసి తీరాలని మాత్రమే ఈ లేఖ వివరిస్తున్నదట.

బ్రిటిష్ ప్రభుత్వం సంతృప్తికరమైన ప్రకటనను చేయని పక్షంలో, తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధులు రాజీనామా చేయడం సంభవమే అయినప్పటికీ, ఇంతవరకు వైస్రాయికి వారు వ్రాసిన లేఖలలో ఈ సంగతి వారు వివరించనే లేదని తెలుస్తున్నది. నిజానికి రాజ్యాంగ విధాన నిర్మాణకృషి ప్రతిబంధకం కాని ఏ పనినైనా చేయడమేమి, శత్రువుల వలలో చిక్కడమేమి కాంగ్రెసుకు సుతరామూ ఇష్టం లేదు.

ఏమైనా, బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేసేవరకు ముందు తీసుకొనవలసిన చర్యను గురించి కాంగ్రెసు నిర్ణయించబోదు.

"తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్‌ను తొలగించాలి"

హిందూ మహాసభాధ్యక్షుని ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

ప్రజాపరిషత్తును బహిష్కరించడానికే ముస్లిం లీగ్ నిర్ణయించడంచేత, తాత్కాలిక ప్రభుత్వం నుంచి అది తప్పుకోవడం అత్యవసరము. ఆ విధంగా వైదొలగడానికి ముస్లిం లీగ్ సమ్మతించని పక్షంలో, దాని ప్రతినిధులను బ్రిటిష్ ప్రభుత్వం బయటికి పంపాలని నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ముచ్చటిస్తూ, అఖిల భారత హిందూ మహాసభాధ్యక్షుడు శ్రీ యల్. బి. భోపట్కర్ అన్నారు.

ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని గురించి ముచ్చటిస్తూ, ప్రజాపరిషత్తు సర్వస్వతంత్రసంపన్నమైనది. అది అమాత్య ప్రణాళికను అనుసరించియే రాజ్యాంగ విధానాన్ని తయారుచేయవలసిన అవసరంలేదని అయితే, అందరికీ న్యాయం జరిగేటట్టుగా ప్రజాస్వామిక సూత్రాలపైనే అది స్వతంత్రభారత రాజ్యాంగాన్ని రూపొందించవలసి వుంటుందని శ్రీ భోపట్కర్ అన్నారు.

ప్రజాపరిషత్తులో బ్రిటిష్ ఇండియా, సంస్థానాల ప్రతినిధులందరు కలిసినపక్షంలో, వారిలో ఆయిదవవంతు మాత్రమే ముస్లిం లీగ్ సభ్యులుండగలరు గనుక, వారు ప్రజాపరిషత్తులో పాల్గొనకపోయినప్పటికీ మిగతావారు యూనియన్ రాజ్యాంగాన్ని, ప్రాదేశిక రాజ్యాంగాన్ని మాత్రమే గాక, 'బి' 'సి' వర్గాల రాజ్యాంగాలనుకూడా నిర్మించాలని అన్నారు.

ప్రజాపరిషత్తులో సంస్థానాల ప్రవేశాన్ని గురించి ముచ్చటిస్తూ, సంస్థాన ప్రజలదే సర్వాధికారమని సంస్థానాధిపతులు గుర్తించి, రాజ్యాంగ విధాన నిర్మాణకృషిలో సంస్థానప్రజలకే ఎక్కువ అవకాశ మివ్వాలని కూడా భోపట్కర్ హెచ్చరించారు.

గ్రీక్ రాజకీయ నిర్బంధితుల విడుదల

ఏథెన్స్, ఫిబ్రవరి 14—

ఏథెన్స్ గ్రీస్‌లో పెలపొనిసస్ దగ్గరగల ఒక ద్వీపంపై 150 మంది గ్రీకు గెరిల్లాలు ... రాజకీయ నిర్బంధితులను విడుదల చేశారని తెలుస్తున్నది.

శాంతియుతంగా భారతీయులకు స్వాతంత్ర్య ప్రదానం

జావాలో యుద్ధ విరమణ

ఇండొనేసియా సైనికశాఖ ఉత్తరువు

బటేవియా, ఫిబ్రవరి 14—

యుద్ధం విరమించవలసినదిగా తన అధీనంలోని సైన్యాలకు ఇండొనేసియన్ రిపబ్లికన్ సైనికశాఖ ఉత్తరువు చేసిందనీ, ఈ ఉత్తరువు రేపు అర్ధరాత్రినుంచి అమలు జరగగలదనీ డచ్చి వర్గాలవారు నేడు అన్నారు.

యుద్ధవిరమణ ఉత్తరువు జరగగలదని ఇండొనేసియన్ ప్రధాని డాక్టర్ సుతన్ షారియర్ బుధవారంనాడే జోస్యం చెప్పారు. ఈ ఉత్తరువు జారీ కావడంతో గత అక్టోబర్ 14వ తేదీని డచ్చి-ఇండొనేసియన్ మిలిటరీ అధికారుల మధ్య జరిగిన ఒడంబడిక పాలించబడినట్లు అవుతున్నది.

ఈ ఒడంబడికపై సంతకాలు జరిగిన పిమ్మటనే ఉభయపక్షాలమధ్య విభేదాలు పొడమినవి.

నేటి ఇండొనేసియన్ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది:

"యుద్ధ విరమణ వుత్తరువు బుధవారంనాడు ఇండొనేసియన్ సైనిక, నౌకా, వైమానిక బలాలకు అందజేయబడింది.

"ఈ ఉత్తరువు అమలుజరగగానే, ఇండొనేసియన్ బలాలు ఉభయ పక్షాల మధ్య అంగీకరించబడిన సరిహద్దుమంచి ఒక మైలుదూరం వెనుకకు ఉపసంహరించబడవలెను. స్థానిక ఇండొనేసియన్ సేనానులు యుద్ధ విరమణకు చెందిన వివరాలనుగురించి డచ్చి సేనానులతో సంప్రదించగలరు."

ఇండొనేసియనులకు బ్రిటన్‌చే ఆయుధాల సరఫరా

ఆమ్‌స్టర్‌డం, ఫిబ్రవరి 13—

మాజీ డచ్చి వలసశాఖామంత్రి మిస్టర్ చార్లెస్ వెల్టర్ దక్షిణపక్షసభ్యుల సమావేశంలో నేడు ప్రసంగిస్తూ, బ్రిటన్ ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రి సరఫరా చేసిందని అన్నారు.

జపాన్ శరణాగతికి పిమ్మట జావాలో డచ్చి అధికార పునస్థాపనకు బ్రిటన్ తగిన తోడ్పాటు నీయలేదనికూడా ఆయన ఆరోపించారు.

ఫ్రాన్సు కొత్త ఒడంబడికలు

చెకోస్లోవకియా, పోలెండ్‌లతో

పారిస్, ఫిబ్రవరి 14—

చెకోస్లోవకియా, పోలెండ్‌లతో ఫ్రాన్సు కొత్త ఒడంబడికలు చేసుకోనున్నదని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

జర్మనీ విషయంలో రష్యాతోగాని, బ్రిటన్‌తోగాని, మరేదేశంతోగాని ఒకవర్గంగా ఏర్పడే తలంపు ఫ్రాన్సుకు లేదనికూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఫ్రాన్సు, చెకోస్లోవకియాల మధ్య ఇదివరలో జరిగి వున్న రెండు ఒడంబడికలను ధ్రువపరచడమే ఈ కొత్త ఒడంబడిక ఉద్దేశం" అని కూడా ఇతడు అన్నాడు.

బ్రిటిష్‌వారి ఏకైక లక్ష్యమని విదేశాంగమంత్రి బెవిన్ ఉద్ఘాటన

భావిప్రపంచ శాంతి భద్రతల దృష్ట్యా ఇండియా కీలకస్థానంలో కలదని, అంతర్యుద్ధ ప్రమాదం తొలగించుకోమని హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 15—

అంతర్యుద్ధ ప్రమాదాన్ని తప్పించుకొని, శాంతియుతంగా స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొనడంద్వారా సమస్త ప్రపంచానికి భారతదేశం మార్గదర్శకం కావాలని ఉద్బోధిస్తూ తొలి భారత రాయబారిగా అమెరికా వెడుతున్న మిస్టర్ అసఫాలీ గౌరవార్థమై నేడు జరిగిన విందులో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ ఉపన్యసించారు.

దాదాపు 100 సంవత్సరాలవరకు ప్రపంచ శాంతి భద్రతలు, భారతవర్షంపైనే ఆధారపడి వుండగలవని, అందుచేత భారతీయులు తమలో తాము పోరాడుకొనడంద్వారా మరొక భీకర ప్రపంచసంగ్రామాన్ని ఆహ్వానించకుండా, ఇంతవరకు ఏ లక్ష్యంతో పోరాడుతున్నారో అట్టి స్వాతంత్ర్యాన్ని సమైక్యతతో సిద్ధింపజేసుకొని, యుగయుగాలకు ప్రపంచ ప్రకాశకం శాంతి ననుభవిస్తూ, అభ్యుదయం పొందేటట్లు చూడవలసిన బాధ్యత భారతీయులపైనున్నదనికూడా ఈ సందర్భంలో మిస్టర్ బెవిన్ అన్నారు.

మిస్టర్ అసఫాలీ ఉపన్యసిస్తూ, రష్యా, బ్రిటన్, అమెరికా, తుదకు ప్రపంచంలోని ప్రతి రాజ్యంతోను భారతదేశం సహకరించి, తన శక్తినంతటిని వినియోగించుకొనడంద్వారా ప్రపంచ శాంతి అభ్యుదయాలను వృద్ధిచేయ సంకల్పించిందని అన్నారు.

ఇండియా కార్యాలయంలో ఇండియన్ అఫైర్స్ సమితి ఆధ్వర్యాన ఈ విందు జరిగింది. దీనికి బ్రిటిష్ మంత్రివర్గసభ్యులు, పార్లమెంటు సభ్యులు, విదేశశాఖా కార్యాలయానికి చెందిన సభ్యులు, భారతీయ వర్తకులు, విద్యార్థులు అనేకులు మంది వచ్చారు.

ప్రపంచంలోని తదితర రాజ్యాలతో సంబంధబాంధవ్యాలను పరిశీలిస్తూ, భారతదేశ వ్యవహారాలను లార్డ్ పెథిక్‌లారెన్సుకు వదలిపేయడమే తన ... ఏమైనప్పటికీ, ఏ విధమైన అంతర్యుద్ధానికి లోనుగాక ప్రశాంతంగా పరిపాలనాధికారాన్ని భారతీయులు స్వీకరించాలని బ్రిటిష్ మంత్రివర్గమంతా ఆశిస్తున్నదని తాను విశ్వసించడానికి అంటూ మిస్టర్ బెవిన్ ఉపన్యసించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"[illegible]

అంతర్యుద్ధం

"అనేకదేశాలు అంతర్యుద్ధంద్వారా స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఇక ముందుయుగాలలో

(మిగతా 2 వ పేజీలో)

దినేషనల్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (రిజిష్టర్డ్)
విశాఖపట్టణం
1947 ఫిబ్రవరి 24 వ తేదీనుంచి ఏప్రిల్ 4 వ తారీఖువరకు
పారిశ్రామిక — వాణిజ్య శాలలు — క్రీడా వినోదములు — సంగీతము — నాట్యము — నాటకములు — ఇంకను పలువిధములగు వినోదములు.
శాలలకు, ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి: ఆర్గనైజర్ ఎస్. హెచ్. ఉప్పల్

Telegram: "SANTHA", TRICHY. Factory: TRICHY.
Genuine Rangoon Diamonds
ఒరిజినల్ శాంతా వజ్రములు (రిజిష్టర్డ్)

రాయల్ స్టార్ వజ్రములు
వి. పి. పి. ఆర్డర్లవిషయంలో సత్వరం వ్యవహరిస్తాము.
ప్రొప్రయిటర్: వి. వి. నరసింహులు నాయుడు
పెద్దబజారు - - - - తిరుచినాపల్లి

JAI HIND
తిరుపూర్ ఖద్దర్
మాసిపోని కొత్త ఖద్దరుతో తయారుచేయబడిన 4 మూరల గడి లుంగీలును, సాదా లుంగీలును ... 7 మూరల, 8 మూరల ... తెలుపు లేక, రంగు ... ఖద్దరు లభిస్తాయి.
వలయువారు ఈ క్రింద తెలిపిన విలాసానికి వ్రాయండి:
R. S. P. SABAPATHI CHETTIAR & CO.,
KHADI PRODUCERS, Eswarankoil Street, TIRUPUR.
వరా:— ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

భారతదేశములో మన భారతీయుల వల్ల తయారుచేయబడిన

భారతమాతా మిస్కి-ఇంగువనే ఉపయోగించ వలయును. అన్ని చోట్లయందును అమ్మబడును

ఆరు పుస్తకాలూ రూ 5 లు

ఖారం వారం	—	(శ్రీశ్రీ)
రాత నవ్వింది	—	(చందూరి)
ప్రేమాగ్ని	—	(శారిన్)
వారసత్వం	—	(కృష్ణశర్మ)
నిషీమాజ్వరం	—	(చలం)
భూకేరోకం	—	(వసంతరావు)

విడిగా ఒక్కొక్కటి రూపాయి

PROTIMA BOOKS,
2, Washermen Alley, G.T., Madras.

వర్కుషాపు అమ్మకం

కుమిషన్లు, 2 డ్రిల్లింగు మిషన్లు, 1 ... మిషను, 1½ ఐ. కపుల్, షాఫ్టింగు, ఇంకా యితర సామానులు వగైరా ... వివరములకు: రామిశెట్టి వెంక ... కంపెనీ, పొద్దుటూరు, బెజవాడ. తంతి విలాసం: "మెషీన్సు"

కళాకుల ఖద్దరు ఉత్పత్తిదారుల, వ్యాపారుల సంఘం

ప్రకటన

... 17 వ తేదీ ఆదివారం మైన తెలిసిన ... వార్షికోత్సవమును, రాష్ట్రీయ ఖద్దర్ వ్యాపా... సంఘ స్థాపనవిషయమై సమాలోచన ... జరుగును. దీనికే ఆహ్వానంగా ... ప్రదేశాలలోని ఖద్దర్ వ్యాపారుల ... వచ్చి, పత ఆహ్వానంగా కొనసాగ ... హాజరుకావలసిందని కోరుచున్నాము.

ఎ. పి. దొరైస్వామి, ప్రెసిడెంటు
కె. కోటయ్యచెట్టియార్, కార్యదర్శి

వరప్రసాదము

జగత్ప్రసిద్ధిచెందిన మాయొక్క

స్కాంత సింధూరము

... మానవకోటికి విజయముగా వరప్రసా... దెబ్బ దురుకు, ఆయాసము, క్షయవ్యాధి, మేహములు, కీళ్లనొప్పులు, మూత్రకుచ్ఛ... ఇంకా అనుపాన భేదములతో సర్వవ్యాధు... దేయును. రాలిననేకముల వహి ... నివేయుదివో డబ్బు వాపసుచేయబడును. ... కావలయును. తులము వాటిల్ రు. 5 ... "పొత్తుల సత్యనారాయణ, శ్రీ రామ ... విడదవోలు, పశ్చిమ గోదావరిజిల్లా.

ఇహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:- అశాస్త్రీయమైన మందులను వాడ వద్దు. పేరొందిన వైద్యుని (గవర్న ... రిజిష్టర్డు) "రతో-వియోమోవి" తీసి ... విరహాయమైనది. ఎటువంటి పరిస్థితుల ... , 5 మాసములుగా విలిచిపోయినను. 24 ... తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. ... యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—12—0 అ. **రోధక్రి:** వంశాన వృద్ధికి గర్భమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారే ... తీసికొనవలెను. ఆరోగ్యం, ఇహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజల చేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. అ. 12. జాబులు యింగ్లీషులో వ్రాయుడు

KAVIRAJ M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA,
120-1,1, Upper Circular Road, CALCUTTA-9.

హిందువులకు విడాకుల బిల్లు

బొంబాయిప్రభుత్వ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 14—

కొన్ని పరిస్థితులలో హిందువులలో అన్ని కులాలవారికి విడాకుల హక్కులు వుండే బిల్లు బొంబాయి ప్రభుత్వ గెజెట్టులో ప్రకటించ బడింది.

ఈ క్రింది సందర్భాలలో విడాకులు పొంద డానికి బిల్లు అనుమతిస్తున్నది.

... పురుషత్వం లేకపోయినా, ఏడు సంవత్సరాలు ... ఏడు సంవత్సరాలపాటు ఉన్మాదంతోగాని, ... తోగాని వున్నా విడాకులు పొందవచ్చు ... ఉన్నప్పుడు ... విడాకులు పొందవచ్చు. ... ఇంకొక భార్యను ... రెండవ భార్యకు విడాకులు పొందడానికి హక్కు కలిగివుండును.

మద్రాసు, ఫిబ్రవరి 14—

6200 టన్నుల బియ్యముతో "జలలక్ష్మి" నౌక ... కొచ్చిన్ రేవు చేరుతుంది. ... 1,152 టన్నులు చెన్నరాష్ట్రా... 1000 టన్నులు ... 4068 టన్నులు ... సంస్థానాలకు కేటాయింపబడ్డవి.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 16, ఆదివారం

ప్రజా ప్రభుత్వం-5

కాంగ్రెస్‌కు ప్రజాదృష్టిలో, ప్రజా భావనలో, ప్రజా హృదయంలో విశిష్ట స్థానమున్నది. అంచేత కాంగ్రెసువారి నుంచి, కాంగ్రెసు ప్రభుత్వాలనుంచి వారు విశిష్టత్వాన్ని ఆశిస్తారు.

ఆడినమాటను తప్పడం ఎవని విషయంలోనైనా తప్పే. కాని, కాంగ్రెసువాని విషయంలో దాన్ని తప్పున్నరగా భావిస్తారు.

కూడనిపని చేయడం ఎవని విషయంలోనైనా దూష్యమే. కాని, కాంగ్రెసువాని విషయంలో దాన్ని దూష్యమైనదిగా మాత్రమేకాకుండా, దున్సహమైనదిగా కూడా భావిస్తారు.

సరిగా ఇదే కాంగ్రెస్ ప్రభుత్వాలకు కూడా వర్తిస్తుంది.

జస్టిస్ పార్టీవారి పరిపాలనలో ఏవైనా అనుచిత కృత్యాలు జరిగితే, ఆపార్టీ లక్ష్యాలు ఏవో కొన్ని కులాలకు పరిమితమైనవి గనక, ఆ అనుచితాలు విపరీతమైనవిగా తోచవు.

అడ్వయిజర్ల ప్రభుత్వంలో అన్యాయాలు ఏవైనా జరిగితే, విదేశీయ పరిపాలకుల కనుసన్నలలో మెలగవలసిన వారినుంచి అన్యాన్ని ఆశించలేము గదా అని తోస్తుంది.

ఇక, అది ఏ ముస్లింలీగ్, లేదా, ఏ హిందూమహాసభ మంత్రివర్గమో అయినపక్షంలో, అన్యమతవిద్వేషం ఎట్టి అసహ్య చర్యలకైనా పురికొల్పడం సహజమేనని సరిపెట్టుకుంటారు.

కాగా, కాంగ్రెసు ప్రభుత్వం ఎంత చిన్నతప్పు చేసినా, వీసం వాసిగానైనా న్యాయమార్గంనుంచి బెడిసినా, అది మహాపరాధంవలెనే గోచరిస్తుంది.

ఇది కాంగ్రెస్‌కు చెందినవారు చింతించవలసిన విషయం కాదు; గర్వించవలసిన విషయం.

తక్కినవారి విషయంలో క్షంతవ్యమైనది కాంగ్రెసువారి విషయంలో కాకపోవడం ప్రజాదృష్టిలో కాంగ్రెస్ సంపాదించుకున్న ఉన్నత స్థానానికి, ఉదాత్త ప్రవృత్తికి, ఉత్తమ ప్రతిపత్తికి నిదర్శనం. తక్కిన ప్రభుత్వాల విషయంలో సహ్యమైనది కాంగ్రెసు ప్రభుత్వం విషయంలో దుస్సహం కావడం కూడా ప్రజాహృదయంలో కాంగ్రెసుకుగల స్థానానికే తార్కాణం.

దీన్ని దృష్టిలో పెట్టుకుంటే, మన రాష్ట్రీయ ప్రభుత్వం జరిపిన కొన్నిచర్యలేమి, ప్రకటించిన కొన్ని విధానాలేమి ఈ రాష్ట్రప్రజలకు అత్యధికమైన అసంతృప్తి ఎందుకు కలిగించినవో సువిదితం కాగలదు.

ఏదో అడవిని ఎవరో ఆశ్రితునికి చౌకగా అమ్మివేశారనో, దొంగ లాభాలను తీస్తున్నారని పేరందిన వారికి నూనె ఎగుమతి లైసెన్సులను జారీ చేశారనో, కొట్లు, బస్సులు పర్మిట్ల విషయంలో కొందరి చేయి తడి అవుతున్నదనో, ప్రభుత్వోద్యోగుల విషయంలో బంధుజన పక్షపాతం ప్రదర్శించబడు తున్నదనో, ఏవేవో ఆరోపణలు—ఇవి కేవలం నిరాధారమైనవే కావచ్చు—జరిగితే, అవి అధికమైన, విపరీతమైన అసంతృప్తి కలిగించడం ... కాంగ్రెస్ ప్రభుత్వ ... ప్రతిపత్తికే ప్రమాదకరం.

"ప్రజా ప్రభుత్వం" అనే శీర్షిక (రెండవ (నేటివానికో ...) మేము ... సంపాదకీయాలు ... కాంగ్రెసు ... ప్రతిపత్తికి ... ధంగా ... దినడము.

నేటి మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఎవర్గంపట్ల మాకు అభిమానంలేదు; దేనిపట్ల దురభిమానం లేదు. మంత్రిపదవికి ఎవరువచ్చినా, దాని నుంచి ఎవరు పోయినా, అది ముఖ్యం కాదు. ఈకష్టకాలంలో ప్రజలను ఆదుకోవాలి. వారికి తిన తిండికి, కట్ట గుడ్డకు, నిలవ నీడకు ఒక దారీ దిక్కూ చూపించాలి. "కాంగ్రెసువారే నేడు పదవులలో వుండి వుండకపోతే మనగతి ఏమై పోయివుండేదో!" అనేది జనవాక్యం కావాలి. అప్పుడే ఏదైనా నిజంగా ప్రజాప్రభుత్వం కావడం!

కోయంబత్తూరు మిల్లు కార్మికుల సమ్మె

పరిస్థితిపై మంత్రివర్గం చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 15—

నిన్నరాత్రి ప్రధాని ప్రకాశంగారి అధ్యక్షతను సమావేశమైన మద్రాసు మంత్రివర్గం కోయంబత్తూరు మిల్లు కార్మికుల సమ్మెపరిస్థితిని యోచించారు.

సమ్మెచేస్తున్న కార్మికులను కాంగ్రెస్‌వారు ప్రోత్సాహపరచవచ్చునా అనే విషయంపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యపై మంత్రులు చిన్నంకోవంగా తమతమ అభిప్రాయాలు వెలిబుచ్చారనీ, సమ్మెను న్యాయంగా, సమతావంతో పరిసమాప్తం చేయించాలనీ అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్, కోయంబత్తూరు మిల్లుకార్మిక సంఘం ఉపాధ్యక్షునితో కలిసి, నిన్న రాత్రి ప్రకాశంగారిని ఆయన యింటిలో కలుసుకొని, సమ్మె పరిస్థితినిగురించి చర్చించారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన పిమ్మట, ప్రకాశంగారు ఈ వ్యవహారం చూడగలరు.

సమ్మె పరిస్థితిని పరిశీలించడానికై తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ఆఫీసువారు చిన్న ఆర్. వెంకట్రామన్‌ను పంపించారు.

శాంతిరక్షణ బిల్లు

ముసాయిదాపై మంత్రివర్గసభలో చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 15—

శాంతిరక్షణ ఆర్డినెన్సుకు బదులుగా మద్రాసు ప్రభుత్వంవారు శాసనసభలో ప్రతిపాదింపదలచిన శాంతిరక్షణ బిల్లు ముసాయిదానుగురించి నిన్న రాత్రి జరిగిన మంత్రివర్గ సభలో చర్చించారట.

మంత్రివర్గ సమావేశానికి గవర్నరు రాజాల నందున, ప్రధాని ప్రకాశంగారే అధ్యక్షత వహించారు.

బిల్లు ముసాయిదా తయారైనదట. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు ఆర్డినెన్సువిషయంలో వెలిబుచ్చిన అభ్యంతరాల నన్నింటిని దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లు తయారుచేశారట.

ఆర్డినెన్సులోగల కొన్ని నిబంధనలు ఈ బిల్లులో తీసివేశారని రూఢిగా తెలుస్తున్నది.

శాసన సభలో బిల్లును ప్రతిపాదించే ముందు గవర్నర్-జనరల్ అనుమతికి పంపబడును.

బీహారుకు రమ్మని గాంధీజీకి ఆహ్వానం

కలకత్తా, ఫిబ్రవరి 13—

శ్రీ వసుదేవ ప్రసాద్‌గారు (ఇండియా ఐకమత్య సంఘ ప్రధానకార్యదర్శి) తూర్పుబెంగాల్‌కు వెళ్ళి, గాంధీజీని నవఖాలీ, త్రిపుర జిల్లాలలో పర్యటన ముగిసిన మీదట, బీహార్‌కు రావలసిందని ఐకమత్య సంఘంతరఫున విజ్ఞప్తిచేసి, నేటిరాత్రి కలకత్తాకు మరలివచ్చారు.

ఈ ఐకమత్యసంఘ యత్నాలపట్ల సానుభూతిగల రాజకీయపక్ష ప్రతినిధులు, ఇతరసంఘ సభ్యులను సమావేశపరచదలచినట్లు శ్రీ వసుదేవ ప్రసాద్ తెలిపినారు.

రష్యా ఆక్షేపణ

యూరంట శాంతి విచారణసంఘ నివేదికపై

న్యూయార్క్ (ఐ. నూ ...), ఫిబ్రవరి 14—

యూరంట శాంతి విచారణసంఘం ... సమర్పించిన నివేదికను రష్యా ఆమోదించలేదని, ... సవరణలను ప్రతిపాదించవలెనని కోరుచున్నదని భద్రతాసంఘ సమావేశంలో సోవియట్ ప్రతినిధి మిస్టర్ ఆండ్రీ గ్రోమికో అన్నారు.

లండన్, ఫిబ్రవరి 14—

... బ్రిటిష్ ... అమెరికన్ ... మెడిటరేనియన్ ... హిందూ మహాసముద్రంలో ... రాజకీయ పరిస్థితి ... లండన్‌లో ... హీర్ నేడు అన్నారు.

స్టేట్ కౌన్సిల్‌లోని ప్రభుత్వసభ్యులు

అసెంబ్లీలో వోటువేయరాదని అధ్యక్షుని రూలింగ్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

మిస్టర్ అబ్దుల్ రాబ్ నిష్తార్, మిస్టర్ గజ్నఫర్ అలీఖాన్ (తాత్కాలిక ప్రభుత్వసభ్యులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు) హాండిపార్ జాతుల నుంచి హామీ లైసెన్సు తీసుకోడాన్నిగురించిన అడ్జర్నమెంటు తీర్మానంపై ఢిల్లీ అసెంబ్లీలో వోటింగు జరుగుతున్నప్పుడు, ఢిల్లీ అసెంబ్లీలో హాజరై, వోటింగులో పాల్గొన్నట్లు సూచిస్తూ, శ్రీ కె. సి. నియోగిగారు ఢిల్లీ అసెంబ్లీ అధ్యక్షుడగు శ్రీ జి. వి. మవలంకర్‌కు ఒకలేఖ వ్రాశారు. ఈ సందర్భంలో శ్రీ మవలంకర్ ఇలా రూలింగ్ ఇచ్చారు: "స్టేట్ కౌన్సిల్‌సభ్యులగు ప్రభుత్వ సభ్యులకు ఢిల్లీ అసెంబ్లీలో ఉపన్యసించడానికి అధికారం కలదు. కాని, అసెంబ్లీలో లాబీలు ముఖ్యభాగమైనప్పటికీ, వారికి వోటింగుసమయంలో లాబీలలో ప్రవేశించడానికి అధికారం లేదు."

సాంకేతిక విద్యలలో తరిఫీదు

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

సేఠ్ గోవిందదాస్ అడిగిన ప్రశ్నకు ఢిల్లీ అసెంబ్లీలో విద్యాశాఖ సభ్యుడు మౌలానా ఆజాద్ ఇలా జవాబిచ్చారు: "సాంకేతిక విద్యాశిక్షణ నిమిత్తం సర్కార్ కమిటీవారు దేశంలో నాలుగు వైపులా నాలుగు సంస్థల స్థాపనవిషయమై సిఫారసు చేసివున్నారు. వాటిలో ప్రాక్పశ్చిమ భాగాలలో సత్వరం రెండుసంస్థల స్థాపనకు ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది."

తూర్పు ఆఫ్రికా భారతీయుల యోగక్షేమాల రక్షణ

ఆచార్య రంగా అడిగిన ప్రశ్నకు పండిట్ నెహ్రూ లిఖితరూపంగా జవాబిస్తూ, రాజా సర్ మహారాజసింగ్ అందచేసిన నివేదికను ఆధారంగా చేసుకొని, భారత ప్రభుత్వంవారు తూర్పు ఆఫ్రికాలో తలపెట్టబడిన వలసబిల్లుల ఉపసంహరణ నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపినారు.

మధ్యప్రాచ్య దేశాలలో భారత రాయబార కార్యాలయాల స్థాపనవిషయమై ప్రభుత్వంవారు శ్రీఘ్రగతిగా ఆలోచిస్తున్నట్లు ఒక ప్రశ్నకు పండిట్ నెహ్రూ జవాబిచ్చారు.

లండన్, ఫిబ్రవరి 14—

ఆంగ్లో-ఫ్రెంచి ఒడంబడికవిషయంలో ఉభయదేశాలు తమ తమ ఒడంబడిక ముసాయిదాలను పరస్పరం అందజేయడంతో రాయబారాలు ప్రారంభమైనవనీ. ఈ సందర్భంలో సంప్రదింపులు త్వరగా ముగించబడునని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

1వ పేజీ తరువాయి

ప్రధానీ ఢిల్లీ ప్రయాణం

మరికొంతమంది విలేఖరులు ప్రశ్నించగా, "మా అంతరంగిక విషయాలను చర్చించుకున్నాము. వాటినిగురించి మీకు ఏమీ చెప్పము" అన్నారు.

ఆ పిదప మరొక ఇద్దరు మంత్రులు ఏకాఏకిని వెళ్లిపోయారు. అసలు ఎలాంటి పరిస్థితులలోను వీరు పత్రికా విలేఖరులతో మాట్లాడనే మాట్లాడరు.

తదనంతరం మరొక మంత్రి వచ్చారు. "మీరు వార్తలకోసం ఎగబడుతారా? అసలువార్తలే లేవు. ఇక చాలా?" అని ఆయన అన్నారు, అంతట "వార్తలులేవు" అనేదికూడా వార్తయేనని విలేఖరి అన్నాడు.

ప్రకాశంగారి ఢిల్లీ ప్రయాణం

నేటి ఉదయం మద్రాసుప్రధాని ప్రకాశం పంతులుగారు విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

ఈ విమానంలోనే ఆదనపు ఆహారశాఖ మంత్రి ఆర్. రాఘవమీనన్, ఆహారశాఖోద్యోగులు కొంతమందికూడా వెళ్లారు. ప్రతికూలవర్గాలవారి పంపున డాక్టర్ రాజన్, కళా వెంకట్రావుగారలు కూడా ఇదే విమానంలో ఢిల్లీ వెళ్లారు.

ప్రధాని ప్రకాశంగారు తమవెంట కట్టలు కట్టలుగా చాలా పత్రాలు తీసుకొని వెళ్లారని, కాంగ్రెసు హైకమాండుతో మద్రాసు మంత్రివర్గం భవితవ్యాన్ని గురించి చర్చించేటప్పుడు అవసరమైతే ఈ పత్రాలను వారికి చూపించడానికే తీసుకొని వెళుతున్నారని తెలిపింది.

నిన్న ఒక్కొక్కరినే మంత్రులను విడివిడిగా పిలిచి వారివద్ద రాజీనామా పత్రాలను ప్రధాని ప్రకాశంగారు తీసుకొన్నారని, సాయంత్రం ఇష్టాగోష్ఠి సమాలోచన ప్రారంభమయ్యేటప్పటికే మంత్రులనుంచి రాజీనామా పత్రాలను తీసుకొనడం పూర్తిఅయిందని అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

నిన్నసాయంత్రం జరిగిన ఇష్టాగోష్ఠి సమాలోచనలో ప్రధాని ప్రకాశంగారుపళ్ళానసాహిత్య ప్రతిపాదనను గురించి ... సూచనలను ... ... వారించలేదనుకోనాట ... అంగీకరించి ... ఒకమాటపై నిలవడానికి, "నాతో ... అందుకోలేని ..." ... చెప్పారట.

అందుకు ఏ కారణాలపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించబడగలదని ఆసమావేశంలో ప్రశ్న ఉత్పన్నమైందట. కాంగ్రెసు ప్రకాశంను అమలు జరపడంలో అతివేగంగా మంత్రివర్గం పురోగమిస్తూ వుండడం ఒకటియే అని చెప్పవచ్చును అనిప్పనమని వారు నిర్ణయించుకున్నారట.

కాంగ్రెస్ హైకమాండుకో తాను సంభాషించే టప్పుడు మంత్రివర్గమంతా ఒకేమాటపై నిలవ్వాల్సిన అవసరం వారికి తాను వివరించడానికై అవసరమైతే రాజీనామా పత్రాలను వినియోగించుకొనగలనని వారితో ప్రకాశంగారు చెప్పారట.

ఫ్రాన్సులో తీవ్ర అశాంతి

వేతనాల హెచ్చింపుకై ఉద్యోగుల ఆందోళన

సమ్మెలు విస్తరించి, అంతర్యుద్ధం కూడా సంభవించవచ్చునని కొన్నివర్గాల సూచన

పారిస్, ఫిబ్రవరి 14—

ఫ్రాన్సులో వేలాదిగా సివిల్ ఉద్యోగులు, బ్యాంకు, మునిసిపాలిటీల ఉద్యోగులు వేతనాల హెచ్చింపును కోరుతూ, ప్రభుత్వ విధానంపట్ల అసమ్మతి ప్రదర్శనలు జరుపుతున్నారు.

ప్రస్తుతం ఫ్రాన్సులో ఆర్థికంగా ఏర్పడివున్న క్లిష్టపరిస్థితికారణంగా త్వరలో నే మంత్రివర్గం విషమపరిస్థితిలో పడవచ్చునని తోస్తున్నది.

ఫ్రెంచి మంత్రివర్గం నేడు సమావేశమై, ధరల హెచ్చింపును నిరోధించడానికి, మరీ తక్కువ వేతనాలు ముట్టుతున్న కార్మికులవిషయంలో వాటిని కొంతవరకు మార్పుచెయ్యడానికి నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశానంతరం ఫ్రెంచినేషనల్ అసెంబ్లీ సమావేశంలో ప్రధాని మిస్టర్ పాల్ రమడీర్ మాట్లాడుతూ, జనవరినెలలో ఆర్థిక పరిస్థితి, కరెన్సీ పరిస్థితి ఎంత క్లిష్టంగా వున్నవో, ఇప్పుడు కూడా అంతే క్లిష్టంగా వున్నవనీ ఇన్ఫ్లేషన్‌ను తగ్గించడానికి ప్రభుత్వం తన యావచ్ఛక్తినీ వినియోగించగలదనీ అన్నారు.

ప్రజలు క్రమబద్ధంగా వర్తించనిపక్షంలో, దేశం, రిపబ్లికన్ ప్రభుత్వం కూడా క్లిష్టపరిస్థితిలో పడగలవన్నారు.

ప్రస్తుతంలో ఆర్థికంగా ఏర్పడివున్న విషమ పరిస్థితి నెదుర్కొనడానికి తాను బ్లూం ప్రభుత్వ విధానాన్నే అనుసరించగలనన్నారు.

ప్రధాని ప్రజలకు విజ్ఞప్తిచేసినప్పటికీ ప్రభుత్వ రాజకీయ వర్గాలవారు నిరాశాభావాన్నే వెలిబుచ్చుతున్నారు.

దేశంలో అశాంతి హెచ్చి, సమ్మెలు విపరీతంగా సంభవించగలవని అంటున్నారు.

కార్మికవర్గంలో అశాంతిని తగ్గించనిపక్షంలో, అంతర్యుద్ధం రేగవచ్చునని కూడా కొన్ని వర్గాలవారు భయపడుతున్నారు.

పారిస్‌నగర వీధులలో 1936 ప్రజాప్రభుత్వం ఎన్నికలనాటి సంరంభో(ద్రేకాలు కనిపిస్తున్నవి.

సీన్‌నది రెండు తీరాలలోనుకూడా కార్మికులు, ఉద్యోగులు అసమ్మతిప్రదర్శనలు, ఊరేగింపులు జరిపారు. వార్తాపత్రికలలోని పనివారి సమ్మె, ఇంకా ముగియలేదు.

వేతనాల సమస్యపైన, ఆంగ్లో ఫ్రెంచి ఒడంబడికపైన మంత్రివర్గంలో విభేదాలు కలిగినవని కూడా కొందరు అంటున్నారు.

పంటలో మూడింట రెండువంతులు రైతు, ఒకవంతు భూస్వామి అనుభవించాలని గాంధీజీ ఉద్బోధ

పెద్ద్ కిరోవా (నవఖాలీ), ఫిబ్రవరి 14—

గాంధీజీ నేడు ప్రార్థనానంతరం ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"మత సమస్యగురించి ప్రజలు మితిమీరిన దిగులుపడుతున్నట్లు కనిపిస్తుంది. మతవిషయాలకు తాము అతీతులమని భావించినట్లయితే, ప్రజలు ఎన్నడూ తప్పిదంచెయ్యరు."

గాంధీజీ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, పంటలో భూస్వామికి అర్ధభాగంకాక, మూడవ వంతు యివ్వడం న్యాయమనీ, దానిని తను బలపరుస్తున్నాననీ అన్నారు.

వృద్ధులు యిలా అన్నారు:

"ఇంతకు మాకు అభ్యంతరంలేదు. కాని, ఈ సూత్రాన్ని క్రమంగా అమలుజరపాలి. లేదంటే, మధ్యతరగతి ప్రజలు నాశనం కాగలరు. మీరు ఈ సూత్రాన్ని నైతికంగా బలపరుస్తున్నారంటే రైతులు భూస్వాములకు మూడవవంతు మాత్రమే యిస్తామని ఆందోళనజరపగలరని భయపడుతున్నాము"

గాంధీజీ యీ క్రిందివిధంగా సమాధానమిచ్చారు:

"నాకు తెలిసిన సూత్రాలనుగురించి మాత్రమే నా అభిప్రాయం యిస్తున్నాను. నేను స్థానికసమస్యల్ని పరిశీలించక పోయినప్పటికీ, భూస్వాములు అంతమాత్రంచేత. నాశనం కాజాలరు. భూములు అమ్మిచెయ్యబడజాలవు. కాని, పంటలో వచ్చే భాగంమాత్రం వగంనుంచి మూడవవంతుకు తగ్గగలదు. ఇందువల్ల భూస్వాములు ఏ విధంగా నాశనమౌతారో నాకు కారణం కనిపించదు"

"అంచేత మీలోమీకుగల (భారతీయుల) విభేదాలపై పోరాడుకొనడంద్వారా మరొక ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించక సమైక్యతతో స్వాతంత్ర్యాన్ని గైకొని యుగయుగాలవరకు ప్రపంచ శాంతిని కాపాడండి."

అంతట మిస్టర్ అసఫాలీ ఉపన్యసిస్తూ మిస్టర్ బెవిన్ భారతదేశంపట్ల సుహృద్భావాన్ని ప్రదర్శించినందుకు హృదయపూర్వక అభివందనాలు సమర్పిస్తూ, దీనివల్ల బ్రిటన్‌లోకూడా భారతీయుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించగలవారు కొందరున్నారని భారతీయులు ఆనందించగలరని వివరిస్తూ ఇలా అన్నారు:—

"నేటి భారతదేశం, కొన్నేండ్ల క్రితంనాటిది కాదు. అనాటి భారతదేశానికి నేటి భారత దేశానికి ఏవిధమైన పోలికా లేదు. మిస్టర్ బెవిన్ అన్నట్లుగా, గత ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాక పూర్వమే మేము (భారతీయులు) ప్రపంచంలోని కీలక స్థానాన్ని ఆక్రమించుకొన్నాము. అట్టి భారతదేశానికి తగు ప్రతిపత్తి, శిక్షణ బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చివున్నట్లయితే, 1942 ఏప్రిల్ 10వ తేదీనుంచి ప్రారంభమైన రాయబారాలలో ఒక సమాధానం కుదిరినట్లయితే, ద్వితీయ ప్రపంచ సంగ్రామం ఇప్పుడు పూర్తి అయినదానికంటె రెండేండ్లుముందుగా పూర్తిఅయివుండేదని ఇప్పటికైనా బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు గ్రహించాలి.

"అయినదేదో అయింది. తిరిగి ఇప్పుడైనా ప్రపంచంలోని సర్వమానవకోటి సహకారంతో సౌఖ్య ప్రపూరితమైన—ఆనంద దాయకమైన—ప్రపంచాన్ని సృష్టించేందుకు మనం (బ్రిటిష్, భారతీయులు) ప్రయత్నించాలి. అసలు సంస్కృతి అంటే ఏమిటి? మానవబలగం, నైతిక శక్తి, ప్రకృతి సౌభాగ్యాల కలయికయేగదా? మరి తిరిగి మనం ప్రపంచ సంస్కృతిని అభ్యుదయ మార్గంలో పెట్టవచ్చుగదా?

"అయితే ఈ యత్నంలో సర్వప్రపంచం సహకరించాలి. ఈ లక్ష్యసిద్ధికే భారతదేశం కృషి చేస్తారం. ఈ సందేశంతోనే నేను అమెరికా వెడుతున్నాను. సర్వప్రజానీకానికి శాంతి, అభ్యుదయముల ఆశయమే ఆ సందేశం ప్రతి దేశంతో, బ్రిటన్‌తో, రష్యాతో, అమెరికాతో, తుదకు ప్రపంచంలోనిపేరాజ్యంతోనైనాసరేస్నేహభావంతో వ్యవహరించడానికే భారతదేశం కృషి చేస్తున్నది. భారతదేశ ప్రాముఖ్యాన్ని గ్రహించినవారు దానిసద్భావాన్ని గ్రహించి, అది చాచిన చేయితో చేయికలపాలి.

"నేను భారతదేశానికి నిర్ధించిన శక్తి సామర్థ్యాలు వర్ణింప నలవికాదు. నేను మేము (భారతీయులు) తయారుచేస్తున్న ప్రణాళికలు అమలులోనికి వచ్చినపిదప అయిదేండ్లలో మీరు (బ్రిటన్) భారతదేశాన్నే గుర్తుపట్టలేదు

"కావలసినంత భూమి, అనేక నదులు, ఖనిజ సంపత్తి, హైడ్రో ఎలెక్ట్రిసిటీ అవకాశాలు. వీటన్నింటితో ప్రపంచమంతటా శాంతిని శాసించగల ప్రాబల్యం భారత దేశానికి సిద్ధించింది. నేను భారత దేశానికి వున్నట్టి ఆర్థికసౌష్ఠవం ప్రపంచంలో చాలా దేశాలకు లేనేలేదు. అంత ... ప్రమాదాన్ని తప్పించుకొని, భావిసామ్రాజ్య ... స్థాపించుకొన్నాము భారత దేశ ... ప్రపంచశాంతికి ఉపకరించేటట్లుగా మేము చేయగలం

"అంతర్జాతీయ ప్రమాదాన్ని మాపంతె ఎక్కువగా తెలుసుకొన్నవారెవరూ లేరు అయితే ప్రపంచంలో ఒకేజాతి ఆధిపత్యం వహించగలననే భ్రమ నశించేంతవరకూ శాంతి అసాధ్యమే కావచ్చు.

"ప్రపంచశాంతిస్థాపనలో నా మాతృదేశం బ్రిటన్, అమెరికా, రష్యాతో ప్రపంచంలోని ప్రతిదేశంతో ... సహకరించగలదని ... అనే ... కావాలని ... ... అనేదానికి ...

... కావలసిన ... వుంటుంది. మా ఎమ్మెల్యం పరిష్కారంలో కొత్త

1వ పేజీ తరువాయి

బెవిన్ ప్రసంగం

సంభవించగల యుద్ధాలుకూడా అంతర్యుద్ధంకంటె ప్రమాదకరమైనవికావు. కాబోవు విదేశాలతో యుద్ధం సాగించడంకంటె, అంతర్యుద్ధం ఘోరాతిఘోరమైనది. సోదరునిపై సోదరుడు, తల్లిపై కుమారుడు కత్తికట్టడం శోచనీయం."

అంతట ఉద్రిక్తుడై తనముందు వున్న బల్లను బాదుతూ మిస్టర్ బెవిన్ ఇలా అన్నారు:—

"ఈ విశాల ఉపఖండం, అనంత ప్రజాకోటిని గలిగివున్న భారతదేశం ఈ నింతకాలంనుంచి ఏ లక్ష్యసిద్ధికై కృషిచేస్తున్నాదో ఆ లక్ష్యం తనకు సిద్ధించినదనేగాక, ఆ లక్ష్యసిద్ధి చేకూరినపుడు భారతీయులందరు సమైక్యతతో దానిని స్వీకరింపగలిగారని సమస్త ప్రపంచానికి చెప్పగల అవకాశాన్ని చేకూర్చడానికైనా సహాయపడుచేసిన ప్రతిప్రయత్నంతోను నేను ఏకీభవించాను

"విదేశాంగ కార్యాలయంలో కూర్చొని నేను తరుచు ప్రపంచపటాన్ని చూస్తూ వుంటాను. హిందూమహాసముద్రం, దానిని ఆనుకొని విశాల ఉపఖండమైనభారతదేశం నాకుకనపడగా, ప్రపంచశాంతి భద్రతలను తన ఇష్టారిష్టాలనుబట్టి శాసించగల సంపత్తి భారతదేశానికి లభించ గలదా అని ప్రశ్నించుకుంటూ వుంటాను. ఒక ప్రక్కన రష్యన్ సామ్రాజ్య తత్వం, మరొక ప్రక్కన అమెరికా ఆర్థికసామ్రాజ్యతత్వం పెంపొందుతున్న ప్రపంచంలో ఎక్కడ అవకాశం వుంటే ... దిల్లా స్వాతంత్ర్యాన్ని ... మనముపున్నట్లు నాకు గోచరిస్తూ వుంటుంది

"అప్పుడు నాకు మరొక ... తప్పదా? మరొక ప్రపంచ పోరాటం ... అని ప్రశ్నించుకొంటూ వుంటాను ... రాజ్యాలు (రష్యా, అమెరికాలు) పోరాడుకొని ... మారదవారో ... దింపగలరా అని ఆశ్చర్యపోతూ వుంటాను.

మిస్టర్ అసఫాలీ సమాధానం

"అప్పుడు మీరు ... భారత ... స్థానంలో ... ఆశీర్వాదం కాంలియుంట ... 1100 సంవత్సరాలకు అది ప్రపంచశాంతిని కాపాడ గలదని నాకు తోస్తూ వుంటుంది.

గాంధీజీతో కాంగ్రెసు పెద్దల సమాలోచనలు

రాజకీయ పరిస్థితిపై

వైస్రాయికి పండిట్ నెహ్రూ రెండవ లేఖ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

ఇటీవలి భారత రాజకీయ పరిణామాలన్నింటిని గాంధీజీతో కాంగ్రెస్ హైకమాండు సమగ్రంగా సమాలోచనలు సాగిస్తున్నదని తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వం అనేక దేశీయ సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ, ముస్లింలీగ్ కరాచీ తీర్మానంపై తనఅభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా బ్రిటిష్‌ప్రభుత్వానికి కాంగ్రెసు పంపిన లేఖకు అది సమాధానం పంపకుండా వుండజాలదని న్యూ ఢిల్లీలోని రాజకీయవర్గాల అభిప్రాయం.

తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగ్ ప్రతినిధులవిషయమై వివరంగా తన అభిప్రాయాన్ని తెలుపవలసిందని లోగడ తాము బ్రిటిష్ ప్రభుత్వానికి పంపిన లేఖపై అది అసంతృప్తికరంగా సమాధానమివ్వడం జరిగినట్టయితే, అందుపై ఎట్టి విపరీత పరిస్థితినైనా ఎదుర్కొనడానికి తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధులు సంసిద్ధంగా వున్నారని కూడా అభిజ్ఞవర్గాల అభిప్రాయం.

ఈ నెల ప్రారంభంలో ... తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధి ... లీగ్ ప్రభుత్వంలోని తొమ్మి... పున తాను వైస్రాయిపేర ... తనకు సమాధానం చేసవ ... విషయమై బ్రిటిష్‌ప్రభుత్వం ... టించి తీరాలని కోరుతూ ... లేఖ వ్రాశాని కూడా తెలి...

రెండవలేఖ నిజమేనా?

బ్రిటిష్ ప్రభుత్వం తన ... ప్రకటించి తీరాలని హెచ్చ... పండిట్ నెహ్రూ మరొకలే ... నుంచి వచ్చిన వార్తపై ఇక ... విచారించగా, వారు అ వా ...

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ వైరి దర్యాప్తు

... ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ... రాజమండ్రి రహదారి బం... రాత్రి 7 గంటలకు ప్రమా... ఆచార్య రంగాగార ... సమావేశంలో మద్రాసు ... పార్టీ విషమ పరిస్థితినిగురిం... గురించి చర్చించబడునని ... నోటీసుగా భావించి ... ప్రకటనలో ఉంది.

బాంధవ్యతృష్ణా బ్రిటన్: హాయ ... మేము ఆశిస్తున్నాము. ... మీకు (బ్రిటన్) ... (భారతదేశం) తప్పక ... విశ్వసించండి ఈ విందు ... మంత్రి లార్డ్ పెథిక్‌లారెన్... శామ్యూల్‌రంగనాథన్‌లు ...

మార్కెట్ ధరలు

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 15—

	రు.అ.పై.
నవరం చిల్లరధర	69.2.0
పాల్గా బంగారం	107. 4.0
మూపా బంగారం	106. 4.0
వెండి వందతులాలు	158. 8.0
వెండి తులం	1.10.0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బుట్ట)

8¼ మణుగు "దోహత్"	రూ 58.11.0
9¼ మణుగు "శగోరి"	రూ 64. 9.0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

ఖాండి	300.0.0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80.10.0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202. 0.0

స్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 14—

నేటి ఓపెనింగు	32 27
నేటి క్లోజింగు	33 25

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ విదియ
ఆదివారం ఫిబ్రవరి 16-వ తేదీ
... 21-8 ఘడియలవరకు
... 6-2 ఘడియలవరకు
... 4-40 ... 227 ...
...
... 6-51 ...

పిల్లలను కడుపులో
ఒంపెంగకుండా చేసేది
తల్లిపాలు ఒక్కటే

PAYASYA
పయస్యా
తల్లులకు క్షీరవృద్ధి కలిగించే
అత్యుత్తమ రసాయనం
ఒక సీసా వెల రు. 3—4—0.
Pack & Post Extra
అన్ని మందుల షాపులలోను లభిస్తుంది
ఉత్పత్తిదారులు:
ఆత్రేయ ఆయుర్వేదిక్ వర్క్సు,
తెన్నూరు రోడ్డు, తిరుచినాపల్లి.
తంతి విలాసం: "ATREYA"
రోగులు నివసించి చికిత్సచేసుకోడానికి శ్రేష్ఠమైన NURSING HOME చేరివున్నది.
ఉత్తరాలు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయాలి
ప్రొప్రయిటర్: V. B. నటరాజశాస్త్రీ,
ఆయుర్వేదాచార్య.

నకిలు వాటినిచూచి మోసపోకండి
మైంత్రా ఆయుర్వేదిక్
ఇంజక్షన్సునే వాడండి
ఆయుర్వేదిక్ ఇంజక్షన్సును కనిపెట్టి ... చేయునది ...
సి. మిత్ర ఆయుర్వేదిక్ ఫార్మసీ
(రిజిష్టర్డ్) ఝాన్సి, (యు. పి.)
ఆంధ్ర, దత్తమండలాలకు హోల్ ఏజంట్లు:
శ్రీమదన్‌మోహన్ ఆయుర్వేద
వైద్యశాల, గుంటూరు

చిత్రకోట ఉబ్బసం - బుటి
... సంతమైన, జగత్ ప్రసిద్ధమైన ... 7-8-47 (పౌర్ణమి) నాడు ఒక్క ... ఉబ్బసం సంపూర్ణంగా నివారణ ... వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి.
... MAHATMA MONIBABA,
Ayurvedic Ashram,
CHITRAKOT, Dist. BANDA, U. P.

మీ భవిష్యత్తు 1947 వ సం॥నకు మాసవారీగా
ప్రొఫెసరు: ప్రసాద్: అస్ట్రాలజర్, స్పిరిట్యుయలిష్టు,
సాముద్రికుడు, ఏలూరు. M. S. M. Ry
ప్రతికము 1 కి ధర రు. 0-4-0. రిజిష్టర్డు బుక్కుపోస్టుద్వారా పంపిన
పోస్టేజి రు. 0-4-0 వెరశి రు. 0-8-0 మనియార్డరుద్వారా పంపుచు
మీ జన్మనక్షత్రమునుగాని, నామనక్షత్రమునుగాని వ్రాయవలెను.
వలయువారు:—
వేంకట్రామ అండ్ కో, సికింద్రాబాదు
మరియు వారి అన్ని బ్రాంచీలలోను దొరకును

వి. ఎ. నిలయంవారి "లుకోరియాక్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య వతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0. ప్యాకింగు, పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడుపేట - - మచిలీపట్నం
అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

కొబ్బరినూనె కంట్రోలు
కొబ్బరినూనె కంట్రోలునిర్ణయం జరిగింది మొదలు ప్రజల కందుబాటులో లేకుండా పోయింది. ఆ యిబ్బందిని తొలగించటానికే కవిరాజ్ మోహన్‌రావు కుటీరంవారి
శిరోవిహారి
అందుబాటులో సప్లయి చేస్తున్నాం. శిరోజముల పెంపుదలకు, మృదుత్వానికి దీనికదేసాటి.
N. b. అన్నిచోట్ల ఏజంట్లు కావలయును
మోహన్ యేజన్సీ - గాంధినగరం బెజవాడ

"హోటల్ బృందావన్"
2 వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల ఒక్కసి గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేటు

స్థానిక సంస్థలలో మైనారిటీలకు ప్రాతినిధ్యం

సంయుక్త నియోజకవర్గాల స్థాపనోద్దేశం

మార్చి 1 వ తేదీవరకు మద్రాసు అసెంబ్లీకి వాయిదా

మద్రాసు, ఫిబ్రవరి 14—

మునిసిపాలిటీల. స్థానిక స్వపరిపాలన సంస్థల చట్టం సవరణ బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పెట్టవలెనని స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీలో ఈనాటి సమావేశంలో అంగీకరించారు. సంయుక్త నియోజకవర్గాలలో మైనారిటీలకు ప్రత్యేకస్థానాలు ఏర్పాటుచేయడంవల్ల ముస్లిమ్ లీగ్ సభ్యులు తమ అసమ్మతిని వెల్లడిచేశారు.

విమ్నజాతులకు కూడా కొన్ని స్థానాలు కేటాయించాలని కొందరు కాంగ్రెస్ సభ్యులు వాదించారు.

చర్చసమయంలో. అసెంబ్లీసమావేశం వాయిదా వేయడం విషయం రా గా, ప్రతిపక్షనాయకుడు కోరినప్రకారం మార్చి ఒకటవ తేదీవరకు వాయిదా వేయడానికి తా నంగీకరిస్తున్నానని ప్రధాని తెలిపారు.

ప్రశ్నోత్తర సమయానంతరం జనాబ్ అబ్దుల్ హమీద్ ఖాన్ తిరిగి ప్రసంగిస్తూ, శాసనసభల ఎన్నికలలో ప్రత్యేక నియోజకవర్గాల సూత్రాన్ని అంగీకరించినప్పుడు, స్థానికసంస్థలవిషయంలో అభ్యంతరపెట్టడం అసమంజస మన్నాడు.

హరిజనుల ప్రాతినిధ్యం హెచ్చించాలని మిస్టర్ కక్కన్ కోరినపిమ్మట, సభవారు ఫలహారాలకు లేచారు.

ఫలహారానంతరం సభవారు తిరిగి సమావేశమైన పిమ్మట, జనాబ్ సయ్యద్ మహమ్మద్, ప్రత్యేక నియోజకవర్గాలు లేనందున, ముస్లిమ్‌లకు కలుగుతున్న ఇబ్బందులను వివరించారు.

ఎన్నికల పట్టీలనుసవరించుటకు నిర్ణయించినందుకు ప్రభుత్వంవారిని అభినందిస్తూ, స్థానిక సంస్థలలో, ముఖ్యంగా జిల్లాబోర్డులలో హరిజనులకు, వారి జనాభానుబట్టి ప్రాతినిధ్య మీయాలని వి. జి. మునిస్వామిపిళ్లెగారు కోరారు.

మైనారిటీల హక్కులు

మైనారిటీలకు వారికి న్యాయంగా ఉండవలసిన హక్కులను చేకూర్చనియెడల, ప్రజాస్వామ్య విధానమే విఫలమై, అరాజకం సంప్రాప్తించ గలదని జనాబ్ చిన్న ఖజీర్ వాదించారు.

పిమ్మట రాజారామ్ నాయుడుగారు లేచి, ఖాన్ సాహెబ్ ఖజీర్ వివరించిన కొన్ని సందర్భాలను సరిదిద్దాలని అన్న వెంటనే "ఖాన్‌సాహెబ్" అన్న బిరుదును చేర్చినందుకు కొందరు ముస్లిమ్ సభ్యులు తమ అసమ్మతిని వెలిబుచ్చారు. అంతట అధ్యక్షులు ఆ బిరుదు వాడరాదని తెలిపారు.

రాజారామ్ నాయుడుగారు మాట్లాడుతూ, కలకాలంగా హిందువులు, ముస్లిమ్‌లు పరస్పరమైత్రితో నివసిస్తున్నారని, ముస్లిమ్‌లు వేరొక జాతివారని వారికి ప్రబోధించిన పిమ్మటనే, వారిలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డవనీ అన్నారు.

బేగమ్ మీర్ అమీరుద్దీన్, జనాబ్ ఎమ్. ఎస్ అబ్దుల్ మజీద్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ప్రసంగించగా, పి. కందస్వామి, కన్నప్పన్, డి. వి. రామస్వామి, పొన్నుస్వామి గౌండర్, యస్. నారప్పగారలు తీర్మానాన్ని సమర్థించారు.

ఆంధ్రదేశంలోని క్రైస్తవులు మున్నగు వారికి సరియైన ప్రాతినిధ్య మిచ్చుటకుగాను సభ్యులను కో ఆప్టు చేసుకునే ఏర్పాటు కావాలని శిశా వెంకట్రావుగారు అన్నారు.

స్థానిక సంస్థలలోకూడా రాజకీయాలను ప్రవేశపెట్టడానికి తాను అంగీకరించనని, అయినా, రాజకీయాలకు వీటిలో స్థానమున్నంతకాలం, ప్రత్యేక నియోజకవర్గాలు తప్పవని జనాబ్ మహబూబ్ ఆలీబేగ్ వాదించాడు.

సమావేశం వాయిదా

అంతట ప్రతిపక్షనాయకుడు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్, అసెంబ్లీ ఫిబ్రవరి 27 వ తేదీకి వాయిదావేయడం తమ పార్టీవారికి అనుకూలంగా లేదని, అందువల్ల, మార్చి ఒకటవతేదీకి ఏర్పాటు చేయాలని అధ్యక్షుని కోరాడు.

వెంటనే నిర్ణయించవలసిన కొన్ని ముఖ్య విషయాలున్నవికాబట్టి, విరామం మార్చి ఒకటవ తేదీవరకు పొడిగించమని పట్టుపట్టవద్దని ప్రధాని ప్రకాశంగారు వ్యతిరేకపక్ష నాయకుని కోరారు.

కుమారరాజా ముత్తయ్య చెట్టియార్ కూడా వ్యతిరేకపక్షనాయకుని అభిప్రాయంతో ఏకీభవించినందున, మార్చి ఒకటవతేదీని తిరిగి సమావేశం కానడానికి తా నభ్యంతరపెట్టనని ప్రధాని ప్రకాశంగారు తెలిపారు.

మిస్టర్ డేనియల్ థామస్ సమాధానం

తన తీర్మానంపై పలువురు సభ్యులుచేసినవిమర్శలకు మంత్రి మిస్టర్ డేనియల్ థామస్‌సమాధానమిస్తూ ఇలా అన్నాడు. "1930వ సంవత్సరంలో స్థానికసంస్థలచట్టం సవరింపబడి సంయుక్త నియోజకవర్గాలలో మైనారిటీలకు స్థానాలు కేటాయించడం అమలులోకి వచ్చినప్పటినుంచి, ఆవిధానం సంతృప్తికరంగా పనిచేస్తున్నది. ప్రత్యేక నియోజకవర్గాల విషయమై ముస్లిమ్‌లే వివిధాభిప్రాయాలను వెల్లడిచేశారు. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు మున్నగు స్థానికశాఖలు రాజకీయ సంస్థలుకావు. అయినా ప్రజలకు సౌకర్యాలు చేకూర్చడమే కాంగ్రెస్ అభీష్టం కాబట్టి, అన్నిశాఖల పరిపాలనలోను కాంగ్రెస్ పార్టీకి అభిలాషకలదు.

"రాజకీయవిభేదాలకు స్థానికసంస్థలలో తావీయరాదని ముస్లిమ్ మిత్రులను హెచ్చరిస్తున్నాను. దానివల్ల రాగల విషాదపరిణామాలను వారు గుర్తించాలి. స్థానిక సంస్థల పరిపాలనలో ముస్లిమ్‌లకు జోక్యం క్రమేపీ హెచ్చించాలనే మా అభిలాష. ముస్లిమ్‌లు తమ జాతివారికేగాక, ప్రజలందరకు, సంయుక్త నియోజకవర్గాలద్వారా సేవ చేయాలని నా విన్నపం.

ప్రత్యేకోద్యోగుల నియామకం

"ఎన్నికల ముందు ప్రత్యేకోద్యోగులను నియమించడం పార్టీ ప్రాబల్యాన్ని పెంపొందించుట కుద్దేశింపబడిందని కొందరు విమర్శించారు. ఎన్నికలు జరగబోయే 67 మునిసిపాలిటీలలో, సగభాగంలో కాంగ్రెస్‌పార్టీకే సంఖ్యాబలం ఉన్నది. ప్రభుత్వంవారు పార్టీప్రాబల్యాన్నే ఉద్దేశించినట్లయితే, ఆ కౌన్సిల్సునే ఎన్నికలవరకు ఉంచేవారు.

ఎన్నికల కాలంలో ఈ కౌన్సిల్సు ఓటర్లపై తమపలుకుబడిని ఉపయోగించకుండుటకే వాటిని రద్దుచేసి, ప్రత్యేకోద్యోగులను నియమించుటకు ప్రభుత్వం నిశ్చయించింది. మైనారిటీల ప్రాతినిధ్యంవిషయంలో ఎవరికీ అన్యాయం జరగదని నేను హామీ నిస్తున్నాను."

అంత ఈ సవరణబిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పెట్టుటకు సభవారు అంగీకరించారు.

మిస్టర్. డేనియల్ థామస్, శ్రీ భక్తవత్సలం, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్, మహబూబ్ ఆలీబేగ్, మహమ్మద్ సేత్‌సాహెబ్, చిన్నఖజీర్ ఇబ్రాహిమ్‌సాహెబ్, ఎస్. నాగప్ప, బ్రహ్మానందరెడ్డి.ఎమ్.ఆర్. సుబ్రహ్మణ్యం, నాచప్పగౌండర్, సుబ్రహ్మణ్యమొదలియార్, హెచ్. సీతారామరెడ్డి, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ శామ్యుయల్, శ్రీమతి లక్ష్మీఅమ్మాళ్, గార్లు సెలెక్టుకమిటీ సభ్యులుగా నియమింప బడ్డారు.

సమావేశాన్ని మార్చి ఒకటవ తేదీకి వాయిదా వేయుటకు ముందు, శ్రీమతి కె. లక్ష్మీ అమ్మాళ్ హౌస్ కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోబడినట్లు అధ్యక్షుడు ప్రకటించాడు.

పంజాబ్‌లో 120 మంది ముస్లిముల అరెస్టు

ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సును ధిక్కరించిన నేరానికి

లాహోరు, ఫిబ్రవరి 14—

లాహోరులో మాల్‌వద్ద నేటి సాయంకాలం 120 మంది ముస్లిములు పంజాబ్ ప్రజా శాంతి రక్షణ ఆర్డినెన్సును ధిక్కరించి ఊరేగిన నేరానికి అరెస్టుచేయబడినారు.

అంతకు పూర్వం మోచిగేట్‌వద్ద గొప్ప బహిరంగసభ జరిగింది. సభ ముగిసినమీదట అక్కడినుంచి ఊరేగింపు బయలుదేరింది. ఊరేగింపు మాల్‌వద్దనున్న పోలీసుస్టేషన్ చేరుకునేసరికి పోలీసులువచ్చి నాయకులను అరెస్టుచేశారు. అటు పైన జనులు ప్రశాంతంగా చెదిరిపోయారు.

"మేము నేటు స్వతంత్రులమే"

లండన్ సన్మానసభలో అసఫాలీ ఉద్ఘాటన

లండన్, ఫిబ్రవరి 14—

అమెరికాకు ప్రథమ భారత రాయబారి మిస్టర్ అసఫ్ ఆలీ గౌరవార్థం నిన్నరాత్రి లండన్‌లోని భారతీయు లొక బ్రహ్మాండమైన సన్మానసభ జరిపారు. ఈ సభకు 800 మంది భారతీయులు హాజరయారు. లండన్‌లో ప్రస్తుతం యుద్ధకాలపు దీపాల 'బ్లాక్ అవుట్' అమలులో వున్నా, నిన్నరాత్రి దాని నెవరూ లక్ష్యపెట్టలేదు.

అమెరికాకు ప్రథమ భారత రాయబారి మిస్టర్ అసఫ్ ఆలీ వాక డకోటా విమానంలో నిన్న లండన్ చేరాడు.

"నే నిక్కడనుంచి బయలుదేరే ముందు లండన్‌లో కొద్దిరోజులు గడపాలని అనుకుంటున్నాను. అమెరికాలో నా నూతనపదవిని విజయవంతంగా నిర్వహించగలనని ఆశిస్తున్నాను." అని విమానం దిగగానే అతడు రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు.

పండిట్ నెహ్రూకు అంతరంగిక ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఇండియా హైకమిషనర్ తరపున శ్రీ ఆర్. ఎ. మణి ప్రభృతులు విమానాశ్రయంలో మిస్టర్ అసఫ్ ఆలీకి స్వాగత మిచ్చారు.

రాత్రి జరిగిన సన్మానసభలో "నేడు నైతికంగానేమి. మానసికంగానేమి, మా స్వతంత్రజాతి. ప్రపంచంలోని ఏ యితర స్వతంత్రజాతికీ స్వాతంత్ర్యప్రేమవిషయంలో మేము తీసిపోము" అనిమిస్టర్ అసఫ్ ఆలీ ఉద్ఘాటించాడు.

సన్మానసభలో భారతీయులు, భారతదేశాభిమానులైన, బ్రిటన్‌లో నివసిస్తున్న వలసరాజ్యాలవారు, బర్మన్లు, ఇండో-చైనీయులు, బ్రిటిష్ స్త్రీ పురుష ప్రముఖులు, అందరూ మిస్టర్ అసఫ్ ఆలీకి అమితోత్సాహంతో ఘనమైన స్వాగత మిచ్చారు.

మొన్నటివరకు అమెరికాలో ఇండియాతరపున ఏజంట్-జనరల్‌గా వున్న సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ ఇలా అన్నాడు: నేను అమెరికాలో గడిపిన అయిదు సంవత్సరాలూ అతిక్లిష్టమైనవి. అక్కడ నేను నిర్వహించవలసిన బాధ్యత ద్వంద్వంగా వుండేది. నేను ప్రజాప్రభుత్వం గల అమెరికాలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించని భారతప్రభుత్వం తరపున ప్రతినిధిగా పనిచెయ్యవలసి వచ్చింది.

"అమెరికనులు పాయుధవిప్లవంద్వారా ఏడు దీర్ఘ సంవత్సరాలపాటు ఎడతెరపి లేకుండా సాగించబడ్డ యుద్ధంనుంచి ఉద్భవించిన జాతి అని మీరంతా తెలుసుకోవాలని కోరుకున్నాను. భారతదేశంలో మనమో, శాంతియుతంగా దాస్యంలోనుంచి స్వాతంత్ర్యంలోనికి ఒక్క అంగవెయ్య గలిగాము. ఈ విషయం అమెరికా ప్రజలను సంభ్రమాశ్చర్య పరవశులను జేసి, వారికి మనపట్ల వొక ప్రత్యేకాభిమానానికి కారణమయింది.

"ఇతరదేశ ప్రజలవలెనే అమెరికాప్రజలు కూడా మహామహితాత్ములైన గాంధీ మహాత్ముని మహత్తును గుర్తించి, ఆయన ప్రచారంచేస్తున్న ఆమోఘ సిద్ధాంతం ప్రపంచప్రజలందరిచేత ఆదరణలో పెట్టబడిననాడు యుద్ధాలు నశించి, నాగరికతాభ్యుదయం జరుగుతుందని విశ్వసిస్తున్నారు."

భారత తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు అంతరంగిక ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్, అమెరికాకు ప్రథమ భారత రాయబారి మిస్టర్ అసఫ్ ఆలీని క్రిక్కిరిసి వున్న సభాసదులకు పరిచయం చేసినప్పుడందరి హృదయాలు సంతోషంతో ఉప్పొంగిపోయాయి.

మిస్టర్ అసఫ్ ఆలీ మొదట ఉరూలో ఉపన్యసించాడు. పిమ్మట ఇంగ్లీషులో ఇలా అన్నాడు:

"సాధ్యమైనంతవరకు నేనెప్పుడూ నా సొంత భాషలోనే మాట్లాడతాను.

"భారతీయుల శక్తిసామర్థ్యాలను వెల్లడించగల అనేకమంది లండన్‌లో మీకు నిత్యం తటస్థపడుతూ వుంటారని నేను ఆశిస్తున్నాను. గత 27 సంవత్సరాలలోను భారతదేశంలో సంభవించిన విప్లవాన్నిగురించి వారికి చెపుతూవచ్చాను. మీరొకసారి వెనుకటి పరిస్థితులను సింహావలోకనం చేస్తే, గత 30 సంవత్సరాలలోను పాశ్చాత్యఖండంలో యూరప్ నిర్మించిన నాగరకతను చాలావరకు భస్మీపటలంచేసిన రెండు మహాయుద్ధాలు సంభవించాయని తెలుస్తుంది. దీనినిబట్టి పరిశీలిస్తే భారతదేశంలోని విప్లవం కేవలం నిరక్తపాత విప్లవమని తేటతెల్లమౌతుంది. 40 కోట్ల మంది ప్రజలతో వున్న భారతదేశం, కేవలం అహింసాయుతమైన మార్గాలద్వారా తన స్వాతంత్ర్యంకోసం ప్రశంసనీయంగా పోరాడి ఏమి సాధించిందో మీ కందరకు విశదమే. నేడు నైతికంగానేమి, మానసికంగానేమి, మా దొక స్వతంత్ర్య జాతి. (సభకు వచ్చిన లండన్‌లోని భారతీయ విద్యార్థుల వైపు చూపుతూ) ఈ యువకులు భారతదేశానికి తిరిగి వెళ్లేసరికి, రాజ్యాంగదృష్ట్యాకూడా భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యంతో తులతూగుతూ వుండగలదని ఆశిస్తున్నాను."

చివరిగా శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ, భారతదేశంపట్ల ప్రపంచంలో సర్వత్రా అభిమానం వుండడమే కాకుండా, అది మునుముందు ప్రపంచ వ్యవహారాలలో ఎటిపాత్రను నిర్వహించగలదనే ... యమై కుతూహలం ప్రకటిస్తున్నారని తెలియజేశారు.

ఆస్ట్రియా, యుగోస్లావియాల ప్రతిపాదనలు

కరంథియావిషయమై

లండన్, ఫిబ్రవరి 14—

నేటి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల డిప్యూటీల సమావేశంలో యూగోస్లావ్, ఆస్ట్రియన్ ప్రతినిధులు కరింథియా విషయమై తిరిగి తమ వాదాలను వినిపించారని, ఆస్ట్రియా సరిహద్దు సమస్యనుగురించి డిప్యూటీలు రేపు ఎర్పర్చారని తెలుస్తున్నది.

భారత ఆయుధాల చట్టసవరణ బిల్లు

ఢిల్లీ అసెంబ్లీలో సర్దార్ పటేల్ ప్రతిఘటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు అనధికార బిల్లుల చర్చ జరిగింది. 1878 భారతీయ ఆయుధాల చట్ట సవరణకు జనాబ్ అహ్మద్ జాఫర్ తమ బిల్లును ప్రజాభిప్రాయం తెలుసుకోడానికై ప్రకటించాలని ప్రతిపాదించారు. లైసెన్సుదారులు ఎట్టి నిర్బంధంలేకుండా తుపాకులు, మందు గుండు సామగ్రి మున్నగువాటిని ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి రవాణా చేయడం వీలుపడే నిమిత్తం ఈ బిల్లు ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనను ఢిల్లీ అసెంబ్లీ త్రోసివేసింది.

ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, హోంశాఖ సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలాఅన్నాడు.

"ప్రస్తుత పరిస్థితిలో ఇట్టి బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరం నాకు కనిపించడంలేదు. ఇలాగ నిర్బంధాలు లేకుండా ఆయుధాలను లైసెన్సుదారులు రవాణా చేయడానికి అధికారమిస్తే అక్రమంగా ఆయుధాల రవాణాకు, బ్లాక్ మార్కెట్ వ్యాపారానికి దోహద మొసగినట్లౌతుంది. అప్పుడు ఆయుధాలను లైసెన్సుదారులు రవాణా చేస్తున్నారో, లేక అవి రహస్యంగా రవాణా చేయబడుతున్నవో తెలుసుకోడం చాలాకష్టం. ప్రస్తుత పరిస్థితిలో ఆయుధాలను స్వేచ్ఛగా రవాణాచేయడానికి అనుమతి ఒసగడం చాలా ప్రమాదభరితమైన పని. ఈ విషయంలో వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలతో సలహాచేశాము, అవి అన్నీ ఇట్టి బిల్లుకు ఏకగ్రీవంగా వ్యతిరేకాభిప్రాయాన్నే తెలియజేశాయి."

ఈ ప్రతిపాదనను మిస్టర్ తామ్‌జుద్దీన్‌ఖాన్ బలపరిచారు. శ్రీ డి. పి. కర్మకర్ దానిని ప్రతిఘటించారు.

మిస్టర్ అహ్మద్ జాఫర్ చర్చకు జవాబిస్తూ ఇలా అన్నారు: "ప్రస్తుత విధానం మూలంగా వ్యాపారులు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ బిల్లును ప్యాసుచేస్తే, ఆయుధాల బ్లాక్‌మార్కెటింగ్‌ను, ఆయుధాలను రహస్యంగా రవాణాచేయడాన్ని ప్రోత్సహించిన ట్లవుతుందన్న ప్రభుత్వ సభ్యుని వాదం చాలావింతగా వుంది. ఆయుధాల రవాణా విషయంలో పోలీసులు జాగ్రత్తగ కనిపెడుతూనేవుంటారు. కాబట్టి ఈ బిల్లు ప్యాసు అయినమీదటకూడా పోలీసులు ఆయుధాల రవాణాను కనిపెడుతూనే వుంటారు. ఇప్పటివరకు ఆయుధాల రవాణా విషయంలో వ్యాపారాలకు ఒక్కసారైనా సరకుచేరినట్లు తెలియలేదు."

నేరస్థజాతుల చట్ట సవరణ బిల్లు

ఢిల్లీ అసెంబ్లీ ఆమోదం

1924 నేరస్థజాతుల చట్ట సవరణ నిమిత్తం శ్రీ వెంకటసుబ్బారెడ్డియార్ ప్రతిపాదించిన బిల్లును నేడు ఢిల్లీ అసెంబ్లీ ఆమోదించింది.

"ఈ బిల్లు ఉద్దేశాలు ఇవి:—1924 లోని చట్టం ప్రకారం రెండుసార్లు నేరం చేసినవాడు మూడవసారి కూడా నేరంచేస్తే. అతనికి విధించే శిక్ష తగుమాత్రంగా వుండడానికి బదులు, చాలా తీవ్రంగా వుంది. ఈ బిల్లు ప్రకారం అట్టి వ్యక్తికి కనీసపు శిక్ష విధించడానికి బదులు, గరిష్ఠశిక్ష విధించబడుతుంది. ఇక ద్వీపాంతరవాసం అసలు వుండదు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ బిల్లు ప్రతిపాదనను ప్రభుత్వంతరపున బలపరిచాడు.

1943 ఢిల్లీ ముస్లిం ధర్మాదాయాల చట్ట సవరణ నిమిత్తం సయ్యద్ నరాంగ్ ప్రవేశపెట్టిన బిల్లునుకూడా అసెంబ్లీ ఆమోదించింది.

1872 ఇండియన్ ఎవిడెన్స్‌యాక్టు సవరణకై శ్రీ ఎస్. టి. ఆదిత్యన్ ప్రవేశపెట్టిన బిల్లును సెలెక్టుకమిటీకి ఢిల్లీ అసెంబ్లీ తెలియజేసింది.

1918 భారతీయ కంపెనీల చట్టసవరణకు డాక్టర్ దేశముఖ్ ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి అసెంబ్లీ ఆమోదించింది.

తరవాత ఈ క్రింది బిల్లులు ప్రవేశ పెటబడినవి: 1890 భారత రైల్వేల చట్టసవరణ బిల్లు. 1923 భారతీయ గని కార్మికుల చట్టసవరణ బిల్లు: 1929 బాల్య వివాహనిరోధక చట్టసవరణకు పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవగారి బిల్లు: 1898 ఇండియన్ పీనల్‌కోడ్డు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్డు చటసవరణ బిల్లు, దరగా ఖావాజా సాహెబ్ చట్ట సవరణకు సయ్యద్‌గులామ్ భిక్ నరాంగ్ గారి బిల్లు.

తరవాత ఢిల్లీ అసెంబ్లీ సమావేశం సోమవారం నాటికి వాయిదాపడింది

ఢిల్లీ అసెంబ్లీలో అధికార వ్యవహారాలు

త్వరగా సాగడానికి పండిట్ నెహ్రూ సూచన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14—

వ్యవహారాలు త్వరగా పరిష్కారమవడం నిమిత్తం వచ్చేవారంనుంచి ఢిల్లీ అసెంబ్లీసభ్యులు అధికార వ్యవహారాలుజరిగే నాలుగు రోజులలోను మామూలుకన్న రోజూ ఒక గంటసేపు అధికంగా సభలు సాగించనున్నారు

సభానాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇట్టి పద్ధతిని సూచిస్తూ, ఢిల్లీ అసెంబ్లీలో చర్చకు రావలసిన అధికార వ్యవహారాలు అనేకం వున్నాయని, గత సమావేశాలలో వ్యవహారాలు చురుకుగా సాగడంలేదనీ, సభ్యులు దీర్ఘోపన్యాసాలుచేయకుండా వ్యవహారం చురుకుగా సాగడానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

సరిహద్దు ఎన్నికలలో లీగ్ అభ్యర్థి విజయం

పెషావర్, ఫిబ్రవరి 14—

మహమూద్ ఇషాక్ ఖాన్ (ముస్లిం లీగ్) సరిహద్దు అసెంబ్లీ ... గెలుపొందాడు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి మియాన్ ... ఉల్లాఖాన్ ఓడిపోయారు. లెఫ్టినెంట్‌కర్నల్ నవాబ్ సర్ మహ్మద్ అక్బర్ (లీగ్) రాజీనామామూలంగా ఈ ఎలక్షన్ జరిగింది.

"కురులను పెంపొందించి చల్లదనమును హాయిని కలుగజేయును. ఇందు సువాసన సుగుణము రెండును గలవు."
శ్రీవిన్-ఆమ్లా
తలనూనె
యస్. విశ్వనాథం అండ్ కంపెనీ
44, బందరు వీధి - - మద్రాసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
నోటీసు
నం. 45, నం 46 మచిలీపట్టణం ప్యాసింజర్ ట్రెయినులు మునుమాక స్టేషన్‌వద్ద ఆగుతాయి
మహాశివరాత్రి ఉత్సవం సందర్భంలో కోటప్పకొండకు వెళ్లే యాత్రికుల సదుపాయంనిమిత్తం నం. 45, నం. 46, ప్యాసింజర్ ట్రెయినులు 1947 ఫిబ్రవరి 16 వ తేదీ లగాయతు 25 వ తేదీవరకు ఈ క్రింద సూచించినప్రకారం మునుమాక రైలుస్టేషన్‌వద్ద ఆగుతాయి:
ట్రెయిన్ నం. 45 మునుమాక చేరువేళ 21-7 గం॥ బయలుదేరువేళ 21-9 గం॥
ట్రెయిన్ నం. 46 మునుమాక చేరువేళ 5-16 గం॥ బయలుదేరువేళ 5-18 గం॥

ఆయుర్వేదౌషధములు
ప్రశస్తమైనవి తయారుచేయుసంస్థ
వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచీలు గలవు.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
("ఇండియాలో ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలో అన్నిటికన్న పెద్దది")
స్థాపన—డిసెంబర్, 1911
అథరైజ్డ్ కాపిటల్ రు. 5 25,00 000 రిజర్వు, ఇతర నిధులు రు. 2,74 30 600
సబ్‌స్క్రైబ్డ్ కాపిటల్ రు. 5,04,39 600 డిపాజిట్ 31/12/46 నాటికి రు. 1,05 23,64 400
పెయిడ్ అప్ కాపిటల్ రు. 2 51 26 625
హెడ్ఆఫీసు—మహాత్మాగాంధీ రోడ్డు, ఫోర్ట్, బొంబాయి.
ఇండియా అంతటా బ్రాంచీలు, పే ఆఫీసులు 320 కి పైగా కలవు.
మేనేజింగ్ డైరెక్టర్—మిస్టర్ హెచ్. సి. కాప్టెన్ జె. పి.
డైరెక్టర్లు—సర్ హోమీ మోడీ, కె. బి. ఇ; చెయిర్మన్, హరిదాస్ మాధవదాస్‌గారు, దిన్షా డి రోమర్‌గారు, విఠలదాస్ కాంజీగారు, నూర్‌మహమ్మద్ ఎ చినాయ్‌గారు, బాపూజీ దాదాభాయ్ లామ్‌గారు, ధరంసీ మూల్‌రాజ్ ఖటావ్‌గారు, హెచ్. ఎఫ్. కమ్మిసరియట్‌గారు, సర్ ఆర్దేషిర్ దలాల్, కె. సి. ఐ. ఇ.
లండన్ ఏజెంట్లు—మెస్సర్సు. బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్ అండ్ మెస్సర్సు. మిడ్‌ల్యాండ్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్క్ ఏజెంట్లు—ది గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్.
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహిస్తారు. దరఖాస్తు చేసుకుని షరతులను తెలుసుకోవచ్చును.
దక్షిణ ఇండియాలో బ్రాంచీలు—ఆకోలె, అలెప్పీ, ఆల్వాయి, అంబాసముద్రం, బెంగుళూరు, బెజవాడ, కాలికట్, కన్ననూరు, చిదంబరం, త్రివేండ్రం (మదరాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, ధారాపురం, డోన్ (ద్రోణాచలం), దిండిగల్లు, ఏలూరు, ఎర్నాకుళం, ఈరోడు, గుంటకల్లు, గుంటూరు, కరూరు, కొట్టాయం, కోవిల్‌పట్టి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మదుర, నంద్యాల, పొల్లాచి, క్విలోన్, రాజమండ్రి, రాజపాళయం (రామనాడ్ జిల్లా), సేలం, తాడేపల్లిగూడెం, తాడిపత్రి, తంజావూరు, తేని, తిరునెల్వేలి, తిరుప్పూర్, తిరువారూర్, తిరుచినాపల్లి, తిరుపూరు, టూటికొరిన్, ఉడుమలపేట, విరుదునగర్, వనర్‌పేట్టై, బళ్లారి, వేలూరు, మంగళూరు, మౌంట్‌రోడ్డు (మద్రాసు), కాకినాడ, సాట్టూరు, కొట్టూరు.
ఈ బ్యాంకువారి నబ్సిడియరీ కంపెనీ, ఎగ్జిక్యూటర్, ట్రస్టీ వ్యవహారాలు నిర్వహిస్తుంది.

ప్రశస్తమైన హిమాలయా కస్తూరి, కాశ్మీరం, స్పెయిన్ దేశాల కుంకుమ పువ్వు, నేపాళదేశపు సిలాజిత్, అంబర్, ముత్యాలు మొదలయినవాటినే వాడండి. ఇవి భారత వైద్యశాస్త్ర ప్రవీణులచే ఆమోదింపబడినవి మీ ఔషధాలకు గర్వించండి.
Sign of HIMALAYA STORES OTTAPALAM HSO Purity
సప్లయిదారులు:— హిమాలయా స్టోర్స్
గ్రేటెస్ట్ ఇంపోర్టర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ ఆఫ్ క్వాలిటీ హిమాలయా టిబెటన్ అండ్ ప్రొడక్ట్స్ ఇన్ సౌత్ ఇండియా
88, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.
ధరలపట్టీ ఉచితం. టెలిగ్రామ్: SILAJIT

బ్రిటానియా డైమండ్ కంపెని
ప్రస్తుత నిర్ణీత ధరలు | తిరుచినాపల్లి | రంగూన్ కమలములు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటీ	సూపర్ ఫైన్ క్వాలిటీ	జూనియర్ క్వాలిటీ	ఎలెక్ట్రో ఎరుపు	ఎలెక్ట్రో రోజు	సైడ్ ట్లా
	రు.	రు.	రు.	రు	రు	రు.
4 — 4½	80	73	68	100	60	....
5 — 6	80	73	68	80	45	90
7 — 8	70	63	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	20	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును



అందమయిన కేశములు వంశపారంపర్యముగా రావచ్చును. అయితే ఎక్కువగా కేశవర్ధిని వలనను మరియు చిన్నతనములో తీసికొన్న శ్రద్ధవలనను కేశ సౌభాగ్యము శాశ్వతముగా మండగలదు. చిన్నతనములోనే కేశవర్ధినితో కేశముల ఆరోగ్యమునకు పునాది వేయుడు; మీ పిల్లలకు అకాలములో నెరయుట, బట్ట తల లేర్పడుట తప్పింపుడు.

బలహీనములైన చేతులలో కండరములను వృద్ధిచేయగల్గునట్లు బొత్తిగా వెంట్రుకలే లేని తలలలో సైతము కేశవర్ధినితో కేశములు వృద్ధిచేయవచ్చును.

మీ పిల్లలకు మంచి అందమైన కేశములు పెంచగలమార్గమున్నప్పుడు ఇతరుల పిల్లలను చూచి అసూయపడెద రేల? మీ బిడ్డల శిరోజముల విషయమై అశ్రద్ధచేసి శిక్షింపకుడు.

కేశవర్ధిని

నామెకు ప్రతిదినమును దీర్ఘమైన అందమైన కుంతలముల నిచ్చుటకు వాడుడు.

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని షాంపూ	„	0-12-0
కేశవర్ధిని క్రీం		1- 0-0

ప్యాకింగు, పోస్టేజి అదికము.

వర్తకులందరివద్దను దొరకును లేక,

సౌత్ ఇండియా కెమికల్స్
కోయంబత్తూరు

(౧)

ఏటా - అశోక

స్త్రీలకిది వరప్రసాదిని. శ్వేతరక్తప్రదరములు, ఋతుశూలం ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్ర లేమి, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులకు పోగొట్టి, తాధిక్యంగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.

మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:
వాదా అండ్ కో., పి. టి. మద్రాసు
అన్ని బట్టలలోను స్టాకిస్టులు కావలె.

టాన్సో-క్యూర్
ఆపరేషన్ లేకయే
గొంతులోనికండలను హరించును
నెలకు మందు సీసా రు. 4/.
మానద్ర అన్నిరకములఆయుర్వేద ఔషధములు దొరకును.
శ్రీ చెన్నకేశవఫార్మసీ, మునిపట్నం.

చిత్రకోట్ గిరిమాలిక

ఒక మోతాదను 7-3-47 వ తేదీ వి (పౌర్ణమి). సేవిస్తే, భయంకరమైన ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయండి.

Manager,
SRI SEWA MANDAL,
P. O. CHITRAKOT, U.P.

CATARACT

Try Degon's EYE-CURE (Regd.) a guaranteed specific for CATARACT and all other eye troubles. No risk. Thousands cured, without operation. Safe, sure, world-wide reputed and tested. Success guaranteed. Particulars free. Price Rs. 3 Postage As. 12.
KAMALA WORKS (A.P.), Panchpota, Bengal.

బహిష్టు

ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయి నా, "చుంబకి రేచరి"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సుళువుగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు. 2-12-0.

"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం. అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 1-8-0.

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్బలత్వము, నరాల దౌర్బల్యం, శక్తిహీనత మొదలగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి.

వెల రు. 2-8-0.

Kaviraj M. Kabyatirtha
70, Cornwalis Street, Calcutta.

ఏలూరు, ఫిబ్రవరి 8—

సర్వతోముఖ సంస్కారం

అలవరచుకుంటేనే ఆంధ్రజాతికి అభ్యున్నతి అని ఏలూరులో ఆంధ్ర వారోత్సవాల సందర్భంలో శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి ప్రసంగం

ఏలూరు సర్ సి రామలింగారెడ్డి మునిసిపల్ కళాశాలవారి యాజమాన్యాన కళాశాల ఆవరణలో ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరిలో ఆంధ్ర వారోత్సవాలు అత్యుత్సాహంగా జరిగాయి.

వివిధ నాట్య నృత్యగాన ప్రదర్శనాలు, ఆంధ్ర సారస్వతం, దేశీయ కవిత్వం, ఆంధ్ర చరిత్ర ఆంధ్ర స్త్రీ, పౌరులు మొదలగు విషయాలపై మహామహులచేత ఉపన్యాసాలు ఏర్పాటుచేయడం చేత సభకు వేనవేలు స్త్రీపురుషులు వచ్చారు.

తొలినాటి కార్యక్రమం శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారి అధ్యక్షతన శ్రీ శిష్టా పేరయ్య శాస్త్రిగారి వేదాధ్యయనంతో శ్రీమతి శారదమ్మగారి ప్రార్థనతో ప్రారంభమైంది.

శ్రీ బులుసు చంద్రశేఖరంగారు అధ్యక్షులను, ఉపన్యాసకులను సభికులకు పరిచయంచేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యంగారు స్వాగతమిచ్చారు.

అధ్యక్షులు శ్రీ హరిసర్వోత్తమ రావుగారు ఆంధ్ర మహాసభ, ఆంధ్రోద్యమం, ఆంధ్రరాష్ట్రం పుట్టుపూర్వోత్తరాలను 1904 నుండి నేటివరకు సింహావలోకనంచేసి, ఆంధ్ర రాష్ట్రం వచ్చేరోజులు దగ్గిరకు వచ్చాయని, కాంగ్రెసుకూడా భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనవిషయమై అంగీకరించిందనీ, ఆంధ్రరాష్ట్రంలో రాయలసీమకూడా ఒక భాగమే అని, వారు మాట్లాడే భాషకూడా తెలుగు అని అన్నారు.

"సింధు మొదలగు రాష్ట్రాలవంటి నేటిబీరకాయ రాష్ట్రాలు మనకు వద్దు. ఎందుకంటే అక్కడ ఇంకా అన్య భాషలలోనే అన్ని వ్యవహారాలు జరుగుతున్నాయి, సంపూర్ణంగా అన్ని వ్యవహారాలు రాష్ట్రభాషలోనే జరగాలి. అటువంటి రాష్ట్రమే మనకు కావాలని ఈ ఆంధ్రవారోత్సవాల ద్వారా ఆందోళన జరగాలి.

"వారోత్సవాల ఉద్దేశం ఒక్క రాష్ట్రంకోసమే కాదు, ఆంధ్ర విజ్ఞాన వికాస వ్యాప్తికి కృషి జరపడానికే. ఈ ఉత్సవాల కార్యక్రమంలో నాటకాలున్నాయి, కళలున్నాయి, సాంస్కృతం ఉంది. కాని ఒక్కటిలేదు. వడ్రంగికి, కుమ్మరికి, వ్యవసాయదారునికీ, చర్మకారునికి, ఉత్సాహం కలుగజేయడానికి ఏమీ చేయడంలేదు. అలా చేసినప్పుడే మన సామాన్య ప్రజానీకాన్ని రాజకీయంలోకి, ఆంధ్రోద్యమంలోనికి తీసుకొనిరావడానికి వీలుంటుంది." అని చెప్పారు.

చిరంజీవి నోరి వేంకటసీతారామకాంత శాస్త్రి శ్రీ బసవరాజు వారి "ఆంధ్రజ్యోతి" లోని భావ గీతాలను పాడారు.

విద్వాన్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు కావ్యపఠనం గావించారు.

రాత్రి నెల్లూరు దళంవారిచేత "నేతాజీ జీవిత చరిత్ర" బుర్రకథ చెప్పబడింది, తొలినాటి కార్యక్రమం అంతటితో సమాప్తమయింది.

రెండవరోజు కార్యక్రమం

రెండవనాటి కార్యక్రమం ఉదయం 9 గంటలకు శ్రీ కోమండి లింగయ్యగారి అధ్యక్షతన ప్రారంభమైంది, శ్రీ జి. సుబ్బారావుగారు కావ్య పఠనం చేశారు.

శ్రీ పి. శ్రీరామశాస్త్రిగారు "ఆంధ్రులచరిత్ర; వారి సంస్కృతి"ని గురించి ఉపన్యసించారు.

సాయంకాలం శ్రీమతి వారణాసి కామాక్షి భావ గీతాలతో సభాకార్యక్రమం ప్రారంభమైంది. కృష్ణాపత్రికా సంపాదకులు, మహాకవి శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

సౌందర్యోపాసన

శ్రీ నండూరి సుబ్బారావుగారు తమ ఉపన్యాసంలో ఇలా ముచ్చటించారు:

"నేను ప్లీడరును. వాదప్రతివాదాలనుగూర్చి చెప్పేవాడినేకాని ఆంధ్రులు, ఆంధ్ర సారస్వతాన్ని గురించి చెప్పడానికి నాకు సామర్థ్యంలేదు. కాని ఒకటి రెండు విషయాలు మాత్రంచెబుతాను. మీరందరు ఆంధ్ర విద్యార్థులు. మీరందరు సౌందర్యోపాసకులు కండని కోరుతున్నాను. కళోపాసన ముఖ్యం. సౌందర్యోపాసనే పరమావధిగా పెట్టుకొన్నట్టయితే మీరు చిత్రాలు వ్రాసినా వ్రాయకపోయినా, కవిత్వం వచ్చినా, రాకపోయినా, మీరు సౌందర్యోపాసకు లౌతారు.

"అజంతా ఎల్లోరా మొదలగు గుహలనుచూస్తే మన ఆంధ్రులెంత సౌందర్యోపాసకులో మీకు తెలుస్తుంది. సౌందర్యోపాసనయే పరమావధిగా పెట్టుకోవడంచేతే నాకిరోజు కవి అనే అపయశస్సు లభించింది." అని చెప్పి తాము రచించిన ఎంకి పాటలనుపాడి సభ్యులను ఆనంద పరిచారు.

అధ్యక్షులు శ్రీ కాటూరి వెంకటేశ్వర రావుగారు ఇల్లా ఉపన్యసించారు.

"ఇప్పుడు మనదేశంలో అనేక విజ్ఞానోత్సవాలు జరుగుతున్నాయి. మహిళా సభలు, విద్యార్థి కాంగ్రెసు సభలు ఇంకా ఇంకా అల్లాగే యీ ఆంధ్రోత్సవాలు అని అనుకుంటాను.

విజ్ఞానం-సంస్కారం

"విజ్ఞానం "కల్చర్" అనే ఇంగ్లీషు మాటకు తెలుగులో పర్యాయపదం అనుకుంటాను. దానినే శ్రీ నండూరు సుబ్బారావుగారు "సౌందర్యోపాసన" అన్నారు. అదికూడా కల్చరే. కల్చరు అంటే సంస్కారం అని అర్థం. సంస్కారాలంటే రాజకీయ సంస్కారాలు కావు. మనం ఇప్పుడు మాట్లాడుకొనే సంస్కార మేమిటో చెబుతాను. పూర్వం మన దేశంలో పండితుని సంస్కారి అనే వారు. వేదం చదువుకొని నిత్య నైమిత్తిక కర్మలనుచేసే వారినే సంస్కారి అనేవారు. బుద్ధి కర్మల చేత సంస్కారం పొందినవారినే అలా అనేవారు. అదే సత్యమనుకుంటాను.

"శరీరం, మనస్సు, ప్రాణం ఈ మూడు మనకు ముఖ్యం, వాటిని ఎలా సంస్కరించాలో చూద్దాం. సౌందర్యోపాసన ఇందులో ఒక భాగం. మన వారిలో శరీరం క్షణభంగురం, దానికి సంస్కారం మక్కరలేదు. ఆత్మసంస్కారమే కావాలి అనే భావం చాలామందికివుంది. మనస్సు, శరీరం, వేరు వేరు కావు. ఒకదానికొకటికి సంబంధం వుంది. శరీరం మనస్సుకు అర్థం తగులుతుంది ఆది విరోధివలె ఉందికాని విరోధిమాత్రం కాదు. మనస్సుకు ఆయిదు ద్వారాలు. అవే పంచేంద్రియాలు. ఆ ద్వారాలమూలంగానే ప్రపంచాన్ని పరిశీలిస్తోంది. మనస్సు పనిచేస్తేనే శరీరం పనిచేస్తుంది. సాధకం ఎప్పుడు సాధకునిచేతిలో నుండాలి. వడ్రంగి, బాడిత, ఉలిని ఎట్లు పదును పెట్టి ఉపయోగించుకొంటాడో అల్లే, మనస్సుకు మన శరీరం సాధనకావాలి. శరీరం మనకు తల్లి వంటిది. అది పోషిస్తుంది,పరిశీలిస్తోంది. ఎడువుకు మేతపెడితే బిందం వేయనిస్తుంది. పాలు తీయనిస్తుంది. మేత పెట్టకిపోతే పశువు పోతుంది మనము పోతాము. కాబట్టి గోవువంటి తల్లి మన శరీరం. మనం శరీరానికి సంస్కారం చేయాలి. శరీరాన్నికూడా సుందరంగా ఉంచాలి. మనస్సుకు శరీరమే ముఖ్యమూలాధారం. కాబట్టి శరీరం అందంగా ఉండాలంటే మనస్సు అందంగా ఉండాలి. అందంగా ఉండాలంటే పాండురంగ మాహాత్మ్యంలో చెప్పినట్లురోజు తలంటుకోవాలి, నలుగుపెట్టుకోవాలి. కలమాన్నభోజనం వుండాలి. పూర్వం మన దేశంలో అందంగా వుండాలని శరీరానికి గంధం పూసుకొనేవాళ్ళు పూర్వం మన దేశంలో ఇప్పుడు పాశ్చాత్యదేశాలలోవలె అందంగా తయారుచేసే సంస్థలుండేవి.

స్త్రీ, పురుష సౌందర్యం

త్రాచుపాము బుసకొడుతుంటే చాలా అందంగా వుంటుంది. నెమలు వేసుకొంటూ నడిబజారులో పడుకొనియున్న బలిసిన ఆబోతుకూడా అందంగా వుంటుంది. మృగాల్లోకూడా మృగసింహంచూడండి మెడమీద జూలుతో ఎంత అందంగా వుంటుందో. ఆడసింహం గాడిదలాగ వుంటుంది. కోడి నెత్తి మీద జుట్టుతో చక్కగా వుంటుంది. పెట్ట అసహ్యంగా వుంటుంది. అందం ఆడవారికే అంటారు. కాని నిజంగా ఆడవారికంటే మగవారే సౌందర్యవంతులు.

పూర్వం దేవతలంతా ఉండడానికి వసతి ఇవ్వమని బ్రహ్మదేవునిగూర్చి తపస్సుచేస్తే, సృష్టికర్త మానవశరీరాన్ని సృష్టించిఇచ్చాడట దేవతలకు. అందేత దేవతలు నివసించే దేవాలయమే ఈ శరీరం. మకిలిపడితే లోపలివెలుగు బయటకు రాదు. కాబట్టి ఈ శరీరాన్ని గాజుకుప్పివలె నుంచాలి.

మొగవాళ్ల అందంగావున్నారంటే ఆడవాళ్ళు అందంగాలేరని అర్థంకాదు. మన కవులు, మన కావ్యాలలో అనేకవిధాలుగా స్త్రీలఅందాలను వర్ణించారు. కాళిదాసు అలకాపురి స్త్రీలనుగురించి వర్ణించాడు. పూర్వపుస్త్రీలు అందంకోసం చేతిలో పూలు పుంచుకొనేవారు. అజంతా మొదలగువాటిలో విగ్రహాలుచూస్తే తెలుస్తుంది. చేతులు వ్రేలాడితే బాగుండవని, క్షమలం అందంకోసం వుంచుకొనేవారు. శరీరాన్ని వంస్కరించాలన్నా, అందంగా వుంచాలన్నా సాత్విక ఆహారం తినాలి. అప్పుడు శరీరం మనం చెప్పినట్లు వింటుంది. మనస్సుకు ఉపకరిస్తుంది.

అనవరోధ్య విషయంలో ఇంద్రియాలు సరిగా పనిచేయవు. మనస్సును సంస్కరించాలంటే శరీర సంస్కరణ చేయాలి ఇక్కడ సౌందర్యోపాసన వస్తుంది. మనస్సునుకూడా సంస్కరించాలని తెలుస్తుంది. మనం ఎరిగిన వస్తువులే మనకు తెలంపుకు వస్తాయి. మంచి ధనం కనపడేదికాదు చిన్నలవల్ల ఆలోచించి చెప్పే శక్తి మనస్సుకుంది. జడ వస్తువులనుకూడా మన మనస్సు చూడగలదు.

కొందరు లోకాన్ని, కర్మ, జ్ఞాన అని వంటి మూడు విధాలుగా చూస్తారు. బట్టి చేసే కర్మకూడా ఉపయోగకరంగాను, అందంగాను చేయాలి. చేతిబట్టవుందని అనుకోండి. దానితో చాలా ఉపయోగాలున్నాయి. మునివారికి చేతి ఊతగాను, రాత్రిళ్లు చీకట్లో కుక్కలు కొట్టుటకు గాను ఉపయోగపడుతుంది దానికి మనం వార్నీసు, వెండిపిడి మొదలగువాటిని వేసి అందంగా చేస్తాం. ఎందుచేతంటే మనం ప్రతిదానిలోను కళ, అందం చూడాలి. అవి ఉపయోగపడేటట్లు కూడా చూడాలి. మన వాకిట్లో ముగ్గులు పెడుతాం. ఎందుకు? అందానికే విస్తరిస్తాం కొందరు సూదికుట్టినట్లు కుడుతారు. ఎందుకు? అందానికే కొందరు పుల్లాకులకు అందమేమిటంటారు. మనం మిషన్‌మీద కుట్టినవాటికి అలవాటు వడ్డాం. సౌందర్యాన్ని మరచిపోయాం. అందుచేతనే మన శిల్పచాకచక్యం, సౌందర్యం నశించిపోయింది. పూలదండలు గ్రుచ్చటం, వ్రాతలు వ్రాయడం ఇవికూడా శిల్పములే. అందువల్లనే మనపూర్వులు ప్రతి వస్తువులోను అందాన్ని చూచుటచేతనే ఇళ్లు, వాకిళ్లు చక్కగా ఉండేవి.

సృష్టి సౌందర్యం

సౌందర్యం పుస్తకంలో చదివేదికాదు. సృష్టి అంతట ప్రకృతిలో అందం మూర్తీభవించింది. కాని మనం వాటిని చూచినట్లయితే మనకు సౌందర్యం వస్తుంది. సృష్టి నన్ను ఆస్వాదించండి అని వేయినోళ్ళతో పిలుస్తోంది. కాని మనం నిరాకరిస్తున్నాం ఆ అందంతెలిస్తే మనకు సంస్కారం కలుగుతుంది. భగవంతుడు శబ్ద, రస, రూప, గంధములలో నున్నాడు, "నల్లనివాడు, పద్మనయనంబులవాడు" అన్నారు. నల్లదనంలోగూడా అందం వుందట. భగవంతుని విశ్వకరుడు అని అన్నారు. విశ్వమే మనకందకపోతే మనకు విశ్వకరుడు దెలా అందుతాడు.

చిలుక పంజరంలో వుంది. భగవంతుడు వంటింటి, సృష్టి చిలుక. చిలుకకు స్థానం పంజరం. పంజరానికి అందం చిలుక ఇస్తోంది ఇల్లే పాము-కూసం. పాము భగవంతుడు. కూసము సృష్టి. ఇది మన మనస్సుకు అందనిది.

చిత్ర, కావ్య, సౌందర్యం

అతీంద్రియములైన వాటికి గమ్యములైనవి కళలు, కావ్యం. ఎరిగిన సంగతులు ఎరిగినటు చెప్పక, కళను అతీంద్రియములైన వాటినికూడా ఇంద్రియములతోనే చూస్తారు కవులు, కళోపాసకులు. కాని కవిత్వంగా చెప్పక వ్యంగ్యంగా చెబుతారు. ఉన్నసత్యాన్ని వున్నట్లుచెప్పేది చరిత్ర కావ్యం అల్లా చెప్పదు. "ధర్మరాజు ఇంటిముందు బురద మదజలంతో నిండివుంది" అని చెప్పగా డైరెక్టుగా చెప్పినదానికంటే ఏన్నో రెట్లుగా ధర్మరాజు ఏనుగుల సంఖ్య తెలుస్తోంది.

ఇప్పటి విద్యార్థులకు ఇతిహాసములన్నీ బూటకములవలె కనబడుతున్నాయి. అవిఅన్నీ జరిగినవా అంటారు. కవిత్వం చరిత్ర కాజాలదు. ఇది

(మిగతా 8 వ పేజీలో)

తారాబలం-చంద్రబలం

[ఫిబ్రవరి 16 వ తేదీ ఆదివారంనుంచి, ఫిబ్రవరి 22 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి

వృషభంలో రాహువు, కర్కాటకంలో శని, వృశ్చికంలో గురు, కేతువులు, ధనుస్సులో శుక్రుడు మకరంలో కుజుడు. కుంభంలో రవి, బుధులు, ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

• • •

ఈ వారం 18, 19 తేదీలలో బంగారు ధర ప్రోత్సాహకరంగా ఉండే సూచన లున్నవి.

• • •

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]

ఈ వారం అన్ని విధాలా ఎంతో యోగదాయకమయిన కాలం, మీ కష్టానికి తగినంతగా లాభం కనపడుతుంది. సంఘంలో గౌరవం,ప్రతిష్ఠ పొందుతారు. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ముందుకుసాగి తృప్తికరమయిన ధనాదాయం లభిస్తుంది. దూరదేశ మందున్న బంధువులవద్దనుంచి క్షేమవార్త వింటారు. అధికారులతో స్నేహం లభిస్తుంది. అయితే నీచులు కొందరు అనవసరమయిన కలహాలకు లాగి మిమ్మలను చీకాకు పరచటానికి యత్నించవచ్చు కాని, గ్రహబలంవల్ల మీకేమీ నష్టకష్టాలు రావు. వారం మధ్యలో అత్యుష్ణత, శిరోబాధ కలిగే సూచన ఉంది. విలువగల వస్తువులు కొంటారు. అగ్ని, ఆయుధాలు మొదలయునవాటితో అశ్రద్ధగా ఉండవద్దు.

20, 21 తేదీలలో సంచారం, కలహసూచన, కార్యసిద్ధి.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా; రోహిణి, మృగశిర 1, 2 పా.]

ప్రస్తుతం ఏ పని సాహసించి జోరుగా సాగించడానికి అంత ముఖ్యమయిన తరుణం కాదు. ఎంత ధనంవచ్చినా కుటుంబంలో ఖర్చు అవుతుంది. ప్రతి చిన్న విషయాలకు కలహాలకు దిగవలసివస్తుంది. 19, 20 తేదీల తరవాత వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం. ధనాదాయం లభిస్తుంది. మీరు ఎదురుచూచిన ఇతరులచేతి ధనం సమయంలో లభించక కొంత శ్రమపడవలసివస్తుంది కోర్టు కచేరీలలో శ్రమ. ధనవ్యయం ఉంటవి. వారంమధ్యలో అకస్మాత్తుగా లాభసాటి ఆయిన ప్రయాణంచేస్తారు. మిత్రులవలన కార్యసిద్ధి కలుగుతుంది. కీర్తి, గౌరవాలకై అధికంగా ధనవ్యయం చేయవలసివస్తుంది భార్య ఆరోగ్యం సరిగాయుండదు. కారణంలేని భయం, ఇతరుల సలహాలవల్ల ధనవ్యయం. స్త్రీలు 16, 18 లలో శ్రమ. కుటుంబంలో కలత.

మిథునం [మృగశిర 3, 4 పా; ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

గతవారంకన్నా ఈవారం చాలావరకు మేలుగా వుంటుంది. మీరు గత 2, 3 వారాలనుండి ప్రయత్నించికూడా కాని కొన్ని ముఖ్యవ్యవహారాలు ఈ వారంలో శ్రమలేకుండా అనుకూలమవుతవి. బంధుమిత్రులలో గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు. లోగడ కంటే విశేషంగా ప్రవృత్తి

కర్కాటకం [పునర్వసు 4 పా; పుష్యమి, ఆశ్లేష.]

ఇంతకుముందు ప్రారంభించిన ప్రయత్నాలకు తగిన మనుష్యుల తోడ్పాటు, ధనసహాయం దొరకటంవల్ల తృప్తికరంగా నెరవేరుతవి. ఈ వారం కుటుంబవిషయాలు అంత తృప్తికరంగా ఉండేటట్టు కనబడదు. కుటుంబంలో ఖర్చులు మితి మీరడంవల్ల మనస్సుకు బాధగా ఉంటుంది. అయినా అదృష్టంబాగుంది కనుక ఖర్చులకు ఇబ్బందిపడకుండా ధనం లభిస్తూ ఉంటుంది. మీరు పెట్టుకొన్న ప్రయాణాలలోను ఒక్కటి మాత్రమే తప్పకుండా నెరవేరుతుంది. అధికారులతో కలహాలు ఏర్పడే సూచన లున్నవి. మీరు సాధ్యమయినంతవరకు ఓర్పుతో కలహపరిస్థితులు ఏర్పడకుండా తప్పించుకొని వ్యవహారాలు నెరవేర్చుకొనటం ఉత్తమం. సమర్థతలేని మిత్రులను నమ్మి ముఖ్యమయిన వ్యవహారాలను,కీర్తి ప్రధానమయిన కార్యాలను పైనపెట్టుకొంటే ఇబ్బంది పడుతారు. 16, 17 లలో విందు భోజనాలు, విలాస సౌఖ్యాలు.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

గ్రహపరిస్థితి చాలావరకు బాగానే ఉన్నట్లు కనబడుతున్నది, ఏవ్యవహారంగురించి తలపెట్టినా సుఖంగానే నెరవేరుతుంది. మీ పౌరుషం విలువ పెరుగుతుంది,ధనాదాయవిషయంలో కూడా పెద్దచిక్కేమీ వుండదు. కాని మీదేహారోగ్యం గురించిన్నీ, మీ గృహిణియొక్క ఆరోగ్యం గురించిన్నీ శ్రద్ధగా జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం ఇతరులుచెప్పే ప్రోత్సాహపు మాటలువిని మితిమీరి మించిన వ్యాపారాలకు దిగవద్దు మీరు కీర్తికాముకులు కావటంచేత అనేకమంది మోసగాండ్లు మీచుట్టు చేరి డబ్బుకాజేయచూస్తారు. కాని మీరు హుషారుగా ఉండాలి అదృష్టవంత మైనకాలం. 19, 20 లలో అధికారులవల్ల అనుకూలత గృహ కలాపం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త, 1, 2 పా.]

ఇంతవరకు ఏ ఆటంకమూ లేకుండా నడిచిన జీవితమార్గంలో ఇప్పుడు కొన్నిచిక్కులు ఏర్పడే

తుల [చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

అనేక రోజులనుంచీ ప్రయత్నిస్తున్నా నెరవేరకుండా ఉన్నపనులు ఇప్పుడు క్రమక్రమంగా అనుకూలంఅయ్యే సూచన లున్నవి. ధనాదాయం అంత విశేషంగా ఉండకపోయినా, మీరు ప్రారంభించే శుభ పుణ్యకార్యాలు నెరవేరటానికి ఏ ఆటంకమూ ఉండదు. మీరు భోజన, విహారాదులలో తగుమాత్రం జాగ్రత్తగా ఉండక తప్పదు. ఎందువల్లనంటే,ఆహారవైపరీత్యాలవల్ల అనారోగ్యంచేసే సూచనవుంది. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం చాలావరకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. వివాదంగా శుభయోగసిద్ధి 18, 19, 20 లలో సంతోష ప్రయాణాలు, కార్యసిద్ధి, కీర్తి, హోదా.

వృశ్చికం [విశాఖ 4 పా; అనూరాధ, జ్యేష్ఠ.]

మిత్రులసహాయంతో మీరు తలపెటినపనులు నెరవేరుతవి. ధనపుష్టాలు తొలగిపోతవి. అధికారులు, పెద్దహోదాలలో ఉన్నవారు మీకు అన్నివిధాలా తోడుపడతారు పెద్దమొత్తంగా ధనం చేతికవస్తుంది. స్థిరాస్తిగాని, విలువగల వస్తువులుగాని కొనడానికి యిది మంచిసమయం. కొత్త వృత్తులు ప్రారంభించడానికి. స్థానం మార్పులకు ఈ వారం అనుకూలంగాఉంది. ఇంటిలోనివారి ఆరోగ్యం జాగ్రత్తగా చూడండి, అసమ్మయిన శత్రువులు మీ ప్రయత్నాలకు విఘ్నాలు కలిగించడానికి చేతనయినంతవరకు తంటాలు పడతారుగాని మీరు అటివాటినిచూచి భయపడ నవసరంలేదు. ధైర్యంతో ఉండండి 21, 22 లలో దైవకార్యాలు, గొప్పవారితో సహావేశం, వస్త్రాది వస్తులాభం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రస్తుతం కాలం అంతప్రోత్సాహకరంగాలేదు. ఈ సమయంలో సాహసకార్యాలకు దిగకొత్త బాధ్యతలు, భారాలు పెనపెట్టుకొంటే చిక్కులలో పడుతారు మీ స్నేహితులు కొందరు మీకు సహాయంచేస్తారుకాని ప్రస్తుతం మీరున్న పరిస్థితిలో ఆ కొద్ది సహాయం ఏవిధంగానూ ఉపయోగించదు. కుటుంబంలోనివారికి అనారోగ్యం చేస్తుంది కుటుంబంలో అకారణంగా కలతలురేగే అవకాశాలున్నవి. దేహారోగ్యం జాగ్రత్తగా కాపాడకొనండి. 19, 20 తేదీలలో వాహన ఆయుధ భయం. రక్తదర్శనం. అకాల భోజనం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4 పా; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం చాలా శుభదాయకంగా ఉంటుంది. పుణ్యకార్యాలు, శుభకార్యాలూ తృప్తిగా గౌరవప్రదంగా నెరవేరుతవి. వ్యవహారరంగంలో అధికంగా ధనవ్యయం చెయ్యవలసివస్తుంది. కానీ అనుకూలత తప్పదు. కొద్దిగా శ్రమకలిగినా, డబ్బు ఖర్చుఅయినా వృత్తివ్యాపారాల అభివృద్ధికి, మార్పుకు ప్రయత్నించడం మంచిది, తప్పక లాభిస్తుంది. వాహనాలు కొనదలచినా, క్రొత్త కర్మాగారాలు స్థాపించదలచినా ప్రస్తుతం చాలా అనుకూలంగా ఉంది. బంధుమిత్రుల సహాయం లభిస్తుంది. 21, 22 తేదీలలో పుణ్యకార్యసిద్ధి, సాధుసజ్జన సమావేశం సభా గౌరవం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఇతరులను నమ్మి పెద్ద వ్యవహారాలను పైన పెట్టుకొనటంవల్ల గౌరవానికే భంగంవస్తుందేమోననే భయం కలగటానికి సూచనలున్నవి. అందువల్ల సాధ్యమయినంతవరకు తప్పుకు తిరగటం మంచిది. మీ ధనాదాయంకూడా అంత తృప్తికరంగా ఉండేటట్లు కనబడదు. కొన్ని సమయాలలో ఇతరులవద్ద అప్పు చేయవలసివస్తుందేమోననే సందేహంకూడా కలుగుతుంది. పుణ్యకార్యాలు, పరోపకారం చేస్తారు, స్థిరాస్తి, విలువగల వస్తువులుకొనే ప్రయత్నం నెరవేరకపోవటంగాని, అథవా కొంటే నష్టపడటంకాని జరుగుతుంది, అత్యుష్ణతవల్ల అనారోగ్యంచేస్తుంది. 17, 18 లలో ప్రయాణాలు, ముఖ్యులలో విరోధం, శ్రమ.

మీనం [పూర్వాభాద్ర 4 పా; ఉత్తరాభాద్ర; రేవతి.]

ఎంతో గొప్పగా అదృష్టం కనిపిస్తుందని ఆశతో ఎదురుచూచిన వ్యవహారాలు చిట్టచివరకు ఎందుకూ కొరగాకుండా వ్యర్థంగా పోయేసూచనలు తెలుస్తున్నవి దానికి మీరు అవలంబించిన అస్తంలేని పట్టుదలే కారణం అవుతుంది. మరొకచిత్రంకూడా ఏమిటంటే, ఏ పనులుచేస్తే మీకు నష్టమూ, కష్టాలూ వస్తవని గట్టిగా తెలుసునో అటువంటి పనులనే చేయడానికి ఆలోచనలు చేస్తారు. తీర్థయాత్ర, పుణ్యకార్యాలు నెరవేరుతవి. స్థిరాస్తి విలువగల వస్తువులు కొనదలచినట్లయితే ఈ వారంలో చేసే ప్రయత్నం అనుకూలించే అవకాశం ఉంది. 16, 17 తేదీలలో వ్యవహారపేచీలు, అనారోగ్యం, కుటుంబంలో అశాంతి.

—వాఘూరి సుబ్బరాయి శాస్త్రి.

magic rope...

మాయ రజ్జువు....

"త్రాటి తమాషా! ఔను. ఎక్కడో దానినిగురించి కొంత చదివినట్టు జ్ఞాపకం."

కృష్ణా ఫాబ్రిక్సునుగురించి మీ రలా అనరు. సూటింగ్సులోను, షర్టింగ్సులోను సౌకర్యం కోరేవారికి అవి అమోఘకరంగా వుంటవి. 'ఫాస్ట్-టు-బ్లీచ్-అండ్-సన్' నాణ్యం కావాలంటే, కృష్ణా కంపెనీ దుస్తులనే తీసుకోండి.

కంట్రోలు నిబంధనలమూలాన దేశమంతటా వున్న మా వర్తకులు, ఖాతాదారులు వారు కోరినంత అధికంగా అందజేయలేకపోతున్నామని వారు గ్రహింతురుగాక.

SRI KRISHNA WEAVING MILLS BANGALORE CITY

కృష్ణా సూటింగ్సు

ఉత్పత్తిదారులు:
శ్రీ కృష్ణా వీవింగ్ మిల్సు, సుబ్రహ్మణ్యపురం, బెంగుళూరు సిటీ.

సోల్ డీలర్లు. మెసర్సు యాదాళం బ్రదర్సు, లిమిటెడ్, బెంగుళూరు సిటీ.

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



వరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో అరిగిపోని పాళీ, చక్కని క్లిప్‌గలిగిన కలాలు మావద్ద దొరుకుతవి. గోల్డుప్లేటుపాళీగలది రు. 5-8-0. మీడియమ్ రు. 6-8-0. 14 క్యా. గోల్డు నిబ్ రు. 9-8-0. అతి ప్రశస్తమైనది రు. 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ. సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు. 5/- పోస్టేజి రు. 0-12-0. రు. 10/- అడ్వాన్సుతో రు. 100/- లకు అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 12½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి:

YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.



ఫోన్: 2481 గ్రామ్సు: Pecola

ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్

(పెకోలా మార్కు)

స్టాండర్డ్ బెల్ట్ ఎండ్ డ్రైవ్ అండ్ హైడ్ డ్రైవ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్ మరియు అంతర్నిర్మిత ఎక్స్‌పెల్లర్స్ సరసమయిన ధర, ప్రశస్తమయిన రకం. అన్నిరకాల ఎక్స్‌పెల్లర్ల విడిభాగాలు మావద్ద దొరుకుతవి.

THE PUNJAB ENGINEER'S CORPORATION LTD.,
Pink House, Royal Park, McLeod Road, LAHORE.

ప్రఖ్యాతమైన **కుష్టు ★ బొల్లి** ప్రసిద్ధి చెందిన

గ్యారంటీ చికిత్స

మా ఔషధరాజములు వాడబడుచున్నవి

ఏజిదీవులు, తా—సి. 28 అగస్టు, 1945.
ఎం. శామ్యూల్.
మెడికల్ మిషన్.
అయ్యా!
........................డాక్టరుగారు నన్ను మాకొంగిని కుష్ఠురోగ వైద్యశాలకు పంపారు. అందులో నేను అయిదుసంవత్సరాలు వున్నాను. మాకొంగిమంచి నేను విముక్తినైనప్పటికి, నాకేమీ గుణం కనిపించలేదు........................మీరిచ్చే మానవసేవ చేస్తున్నందుకు భగవంతుడు మీకు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధులు చేకూర్చుగాక. ఇట్లు: మీ విధేయుడు.
(సం) ఎం. శామ్యూల్.

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగు

10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు

ఉచితము!

ఇతర మందులు వాడుటకు పూర్వమే కార్డు వ్రాయుడు, నేడే!

REDDY

రెడ్డి & కో.,

(రిజిస్టర్డ్)

గోపాలపురము - తణుకు తూర్పుగోదావరిజిల్లా

బాధపడుతున్న మానవకోటికి మహోపకారం

'జైహింద్' బామ్

(అన్ని నొప్పులకు, బాధలకు)

తలనొప్పి, గుండె జబ్బు, రొంప భారం, గొంతునొప్పి, మొదలయిన అన్ని బాధలకు యాటంబాంబులాగ పని చేస్తుంది.

జై హింద్ అండ్ కో
వారిచే తయారుచేయబడింది
మద్రాసు 1.

పోస్టుబాక్సు నెం. 1151,
చాకలపేట, మదరాసు.

మహా సిద్ధిదాత కవచము

పూజనీయమగు నొకానొక పురాణ మహా యోగీశ్వరి కోర్కె ననుసరించి వంచిపెట్టబడు సృష్టి. అత్యుపాయము వెచ్చించినను, కాయక్లేశ కష్టబడినను, ఆత్మహత్యచే నయినను పొందలేని లక్ష్యము, కేవలము ఈ కవచము ధరించుటచే పొందగలరు. అష్టధాతువులచే చేయబడిన కవచమునకు గౌరవ మూల్యము రు. 7-12-0. బంగారు కవచము రు. 16-12-0 ఆధ్యాత్మిక శక్తులసహాయంతో తయారైనది. జీవితంలో వివాహం, ప్రేమ, ధనార్జన, వృత్తి, అభివృద్ధి, సేవ, బదిలీ మొదలైన క్లిష్టసమస్యల పరిష్కారానికి ఆశ్చర్యకరంగా తోడ్పడుతుంది. మీ కోరికగురించి వివరంగా వ్రాస్తే, వాటి శీఘ్ర ఫలితమునకు అనువైన కవచాన్ని సిఫారసుచేస్తాము. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

MAHESNATH MANDAPLAL BIGHA
No. 2, Katrisarai (Gaya).

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

నీరసము, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలమారిక మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు దాటును. 20 కలములు డబ్బి రు. 3-4-0. వి. పి. ప్రత్యేకం. వి. పి. ఏ. అండ్ కంపెనీ, ముత్యాల సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా. బ్రాంచి: 7, పీనుమొదలి వీధి, జి. టి.

శ్రీ కృష్ణాశ్రమం హరిజన ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు

1. ధాన్యము. మడినియ్యముగా వినదు చేతి మిషన్లు విక్రయించుచున్నాము. మిషన్ 1 కి ఆశ్రమం డెలివరి ధర రు. 250-0-0. 2. స్టీలు ట్రంకులు సైజువారిగా తయారుచేసి కంట్రోలు ధరలకు హోల్ సేలుగా అమ్మబడుచున్నవి 3. చేతితో తయారైన కాగితములను విక్రయించుచున్నాము.

మద్ది వెంకటరంగయ్య, మేనేజింగు ట్రస్టీ.



హోల్ ఏజంటు:— కె. అచ్యుతరావు, బెజవాడ.

"మూలవ్యాధులకు పైల్సు క్యూర్
తియ్యని పైల్సు క్యూర్ … నల్లని సెల్ఫు క్యూర్ … పరిరోజులకు రు. 2-8-0 31 సంవత్సరముల మానవసేవ— పైల్సుక్యూర్, పిఠాపురం"

"సంజీవని మణి" (చిత్రకోట)

పౌర్ణమినాటి రాత్రి (7-3-1947) సేవించే ఒక్క మోతాదు … (వాయు) సమూలంగా పోగొట్టగల … ఔషధం. ఉత్తర … ఇంగ్లీషులోనే వ్రాయండి

MAHATMA AGHORE BABA AYURVED ASHRAM,
P. O. CHITRAKOT, U. P.

బ్రిటిష్‌వాడికంటె కాబూలీవాడే నయం

పెట్టని బాకీలుకూడా ఇండియానుంచి గోళ్ళూడగొట్టి పుచ్చుకున్న సందర్భాల వివరణ

మనకు ఇప్పుడేలేనంత ఎగవేసే ఉపాయాల ఆలోచన

రచన
జె. సి. కుమరప్ప

ఇండియా స్టెర్లింగు ఋణపరిష్కారసందర్భంలో ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వంతరఫున సర్ విల్ఫ్రెడ్ ఈడీ నాయకత్వాన ఒక రాయబార వర్గం లండన్‌నుంచి ఢిల్లీ వచ్చి, భారతప్రభుత్వ అధికారుల ప్రతినిధులతో రాయబారాలు సాగిస్తున్నది.

అందేత, ప్రస్తుతం గ్రేట్ బ్రిటన్‌కు, ఇండియాకు మధ్యగల ఆర్థికసంబంధ బాంధవ్యాలను పరిశీలించడం సముచితం కాగలదు.

ఇప్పుడు ఏ స్టెర్లింగ్ ఋణపరిష్కార సందర్భంలో రాయబారాలు నడుస్తున్నవో, ఆ స్టెర్లింగ్ ఋణం నేటిదికాదు. బ్రిటన్ ఇండియాను ఆక్రమించిన లగాయతు ఈ పద్దు నడుస్తూనేవుంది. అయితే, ఇందులో విచిత్రమేమంటే, ఈ పద్దు ప్రారంభమైననాటినుంచి ఇండియాక్రింద తాను ఖర్చుపెట్టిన డబ్బును ఇండియాపేరుతో బ్రిటన్ ఖర్చు వ్రాస్తూనేవుందికాని, గత ప్రపంచ సంగ్రామంలో ఇండియా సరఫరాచేసిన వస్తువుల ఖరీదులనుమాత్రమే గత ఏడు సంవత్సరాలనుంచి ఇండియాపేర జమకట్టబడుతున్నవి.

ఈ విధంగా గత ఏడు సంవత్సరాలు ఇండియా పేర జమకట్టబడిన మొత్తం 3700 కోట్ల రూపాయలయింది. ఇందులో పాతబాకీ అనేపేరుతో 400 కోట్ల రూపాయలను బ్రిటన్ జమకట్టుకున్నది.

పైగా 1700 కోట్ల రూపాయలను ద్వితీయ ప్రపంచసంగ్రామంలో ఇండియాకింద అయిన ఖర్చుగా జమకట్టబడింది.

ఇక పోతే మిగిలినది 1600 కోట్ల రూపాయలు మాత్రమే. ఇదే ఇండియాకు బ్రిటన్ ఇవ్వవలసిన ఋణంగా ఎంచి, దానిపై ఇప్పుడు రాయబారాలు సాగింపబడుతున్నవి.

ఒకరి సిరిసంపదలనుచూచి మరొకరు ఈర్ష్యతో, అది తనకు సంబంధించినది కాకపోయినా, దానినెలాగైనా అపహరించాలని ప్రయత్నం చేసే టప్పుడు, అప్పటి పరిస్థితులనుబట్టి, కాజేసేవాడు కున్నవాని ప్రాబల్యాన్నిబట్టి అతడు అనుసరించగల విధానం వుంటుంది.

ఈ మార్గాలలో అన్నింటికంటె సులభమైనది తనకు చిక్కినదాన్ని అసలు యజమానికివ్వక, అతన్ని భయపెట్టితే, అసలు యజమాని హడలిపోయి, మెదలకుండా వూరుకుంటాడు.

ఇక ఇతరులు తన వద్ద దాచుకొన్నదానికి తప్పుడు లెక్కలుచెప్పడంద్వారా, అంతా ఖర్చయినట్లు చూపించడం మరొక మార్గం.

దాచు పెట్టబడికింద, దీర్ఘకాలిక ప్రణాళికలకు సంబంధించిన వాటికింద ఖర్చులుచూపడం ద్వారా క్యాపిటలిస్టులు ధనాన్ని అపహరించడం అందరికీ తెలిసిన సంగతే. బ్యాంకులనుంచి తీసుకొన్నడబ్బు సాధారణంగా యజమానులకు చెప్పకుండా దానిని స్వప్రయోజనాలకోసం వీరు వాడుకోవడంకూడా జరుగుతూ వుంటుంది.

ఒక ధర్మకర్త తన యాజమాన్యం క్రిందగల ఆస్తిని స్వప్రయోజనంకోసం వినియోగించుకొనడంకూడా అక్రమమే.

ఈ విధంగా ఆర్థికంగా అనేక నేరాలు జరుగుతూ వుండడం మనం ప్రతినిత్యం చూస్తూనే వుంటాము.

ఇండియాలో తనకు గల ప్రాబల్యాన్నిబట్టి ఎన్ని అక్రమ మార్గాలంటైతే అవకాశం వున్నదో అన్ని మార్గాలను మాత్రమే గాక, మరికొన్ని కొత్త మార్గాలనుకూడా బ్రిటన్ అనుసరించింది.

అసలు ఇండియాకు చెందిన డబ్బును బ్రిటన్ అపహరించడం క్లైవ్ పరిపాలన కాలంలోనే ప్రారంభమైంది. ప్లాసీ, వాటర్లూ యుద్ధాలకు మధ్య ఇండియాకు చెందిన 100 కోట్ల పౌనులను బ్రిటిష్ బ్యాంకులకు మార్చడం జరిగిందని విలియమ్ డిగ్బీ వ్రాశాడు.

అసలు ఇతరులు తనవద్ద దాచుకొన్నదానిని అపహరించడాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించింది. ఇతరుల ధనాన్ని తనవద్ద నిలవ వుంచుకొని, వాటిని స్వప్రయోజనాలకు వినియోగించుకొనడంలో ఈస్ట్ ఇండియా కంపెనీని మించిన సంస్థ మరొకటి ప్రపంచంలో లేదు. ఇండియాలో పన్నులేకుండా వస్తువులుకొని, యూరప్‌కు ఎగుమతిచేసి, తన లెక్కలకు వాటిని అమ్మి, వచ్చిన డబ్బును తన పద్దులో జమకట్టుకొనేది. ఈ విధంగా 1793 నుంచి 1812 వరకు ఇండియాకు ఈస్ట్ ఇండియా కంపెనీ 2600 లక్షల పౌనులను ఇవ్వతేలిందని "మైన్యూట్స్ ఆఫ్ ఎవిడెన్స్ ఆఫ్ ది ఎఫైర్స్ ఆఫ్ ఈస్ట్ ఇండియాకంపెనీ"లో వివరింపబడింది.

ఇక విక్టోరియా మహారాణి పరిపాలన ప్రారంభమయ్యేనాటికి క్లైవ్ సాగించిన దోపిడీ విధానానికి దిగడమేమి, ఈస్ట్ ఇండియా కంపెనీ సాగించినట్లుగా అక్రమపద్ధతులకు దిగడానికేమి గ్రేట్‌బ్రిటన్‌కు సుసాధ్యంగా పరిణమించింది.

ఏదోవిధంగా ఇండియాకుచెందిన డబ్బును కాజెయ్యాలని వుండేది. అయితే, పైకిమాత్రం … ధార్మికంగా వ్యవహరిస్తున్నట్టు … గ్రేట్‌బ్రిటన్‌కు వుండేది. అందేత … వ్రాయడానికే ప్రారంభించింది.

ఇండియాకు ఏమాత్రం సంబంధంలేని ఆఫ్గనిస్థాన్, బర్మా పైన … యుద్ధాలలోను, ఇండియాకు ఎంతో దూరంలోనున్న అబిసీనియా యుద్ధాలలోను ఖర్చయిన సొమ్ములో మొత్తం 700 కోట్ల పౌనులవరకు ఇండియాపేర ఖర్చు వ్రాయబడినది … అతి ఆశ్చర్యకరమైన ఇండియా అప్పుల సంగతి తెలుసుకోవాలంటే … నివేదిక పరిశీలించవలెను.

యూనియనులో అతి విచిత్రమైన … ఆధారం ఒకటి వుంది. తనకు వున్న ఆస్తింతా తనకు బహూకరింపబడిందేనని కుమారుడు అన్నపక్షంలో దానిపై అతని తల్లిదండ్రులకు ఏవిధమైన అధికారం వుండబోదు. అంతటితో తల్లిదండ్రులను పోషించే భారంకూడా తనకు లేనిపోతుంది.

20 వ శతాబ్దం రాగానే, భారతదేశం చైతన్యప్రదీప్తి కావడంచేత పైన నేను పేర్కొన్నటువంటి ఏకోటక ఆచారాన్ని అమలులోనికి తేవడం బ్రిటన్‌కు తప్పనిసరి అయింది.

తొలి ప్రపంచ సంగ్రామంలో ఇండియాలో బ్రిటన్ చాలా ఖర్చుపెట్టవలసి వచ్చింది. ఆ ఖర్చంతా భరించగలసత్తా బ్రిటన్ ఖజానాకు లేకపోయింది. అందేత, ఢిల్లీలో వున్న తన తాబేదారులకు ఈ ధనమంతా బహూమతిగా తాము బ్రిటన్ ఇచ్చినట్టు ప్రకటించవలసిందని గ్రేట్‌బ్రిటన్ తాకీదు పంపింది.

బహూమతిగా ప్రకటించబడిన ఈ సొమ్ము విషయమై కాంగ్రెసు సవాల్ చేసింది. గ్రేట్‌బ్రిటన్‌కు, ఇండియాకు మధ్యగల ఆర్థిక సంబంధ బాంధవ్యాలను పరిశీలించేందుకై కాంగ్రెసు ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘంలో బొంబాయి మాజీ అడ్వకేటు జనరల్, ఇద్దరు సభ్యులుగా నియమింపబడినారు. వారు తయారుచేసిన నివేదిక 1931 లో ప్రకటింపబడింది. భారతప్రభుత్వం ఏ రాజ్యాంగచట్టం ప్రకారం నిర్మింపబడినదో ఆ రాజ్యాంగ విధానాన్నిబట్టి ఇండియాలో కేవలం పన్నురూపేణా వసూలు చేయబడిన ధనాన్ని బహూమతిగా బ్రిటన్ కిచ్చే హక్కు ఇండియా ప్రభుత్వానికి లేదని వారు స్పష్టంగా ఆ నివేదికలో వివరించారు. అందేత ఇలాంటి బహూమతులు అక్రమంగా పరిగణింపబడినవి. అయితే "దొంగ తలచుకొంటే దెబ్బలకు కొదవేమివుంది?" గ్రేట్ బ్రిటన్ తలచుకొంటే అడ్డువచ్చే న్యాయశాస్త్రం వుంటగలదా?

యాటంబాంబు నిర్మాతయైన అమెరికాతో చేరి ప్రపంచ ప్రజాస్వామ్యత వహించిన ప్రపంచ అగ్రరాజ్యం బ్రిటన్ కాదా? అందేత న్యాయశాస్త్రాలు అది అనుసరించదగినవికావు కాబోవు. వాటన్నింటికి అతీతమైనదే బ్రిటన్. అసలు బ్రిటన్ తప్పిదాన్ని ఎలా చెప్తుంది?

స్టెర్లింగ్ సెక్యూరిటీలు

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో బ్రిటన్ ఇంకా ఒక అడుగు ముందుకువేసింది. చరిత్రలో అపూర్వమైన సర్వ విధ్వంసకయుద్ధాన్ని సాగించడానికి దానికి ఇంకా ఎక్కువడబ్బు కావలసివచ్చింది. తనకుగల కోట్లకొలది పౌనుల విలువగల వానిని అమ్ముకొని దివాలాతీసేస్థితికి గ్రేట్‌బ్రిటన్ వచ్చింది.

అట్టి పరిస్థితిలో ఇండియాపై దానికి కన్నుగుట్టడం సహజం. అందేత యుద్ధకాలంలోనే ఇండియాలో లభించగల ఆహారపదార్థాలను, మారకంచేసుకొనడానికి పనికివచ్చే తదితర వస్తుసామగ్రిని ఎంతవీలయితే అంతా తీసుకొనిపోయింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా "స్టెర్లింగ్ నిల్వలు" అనే ఒక చిత్తుకాగితాన్ని ఇండియా మొహాన కొట్టింది.

ఇదికూడా న్యాయశాస్త్రాల మరుగున బ్రిటన్ చేసిన అక్రమమే. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా యాక్టులోని 33వ సెక్షన్‌లోని రెండవ సబ్ సెక్షన్ ప్రకారం కరెన్సీ నోట్లను అచ్చువేయడంలో, ఎంత మొత్తానికైతే ఆ నోట్లను అచ్చువేస్తున్నారో ఆ మొత్తంలో అయిదింట రెండుపాళ్లు బంగారం నాణెముల రూపంలోనేమి, బంగారం రూపంలో నేమి, స్టెర్లింగ్ సెక్యూరిటీల రూపంలోనేమి వుండాలని విధింపబడింది.

1934 లో రిజర్వుబ్యాంకు యాక్టు తయారుచేసినవారు స్టెర్లింగు సెక్యూరిటీలు, బంగారంతో సరిసమానమైనవని భావించినట్లుగా కనబడుతుంది.

అయితే, బంగారాన్ని ఏనాడైనా మార్కెట్లో ఆనాటిధరకు అమ్మి డబ్బుచేసుకోవచ్చు. కాని, ఈ స్టెర్లింగ్ సెక్యూరిటీలని వ్యవహరింపబడే వానిని ఇలా మార్చుకొనడానికి వీలులేదవి. పేరులోమాత్రం మార్చుకోవడానికి అవకాశంగల సెక్యూరిటీలని ధృవపరుస్తున్నప్పటికీ, పేరుమాత్రమే గాని దాన్ని మారకం చేసుకోడానికి వీలులేదని గ్రహించాలి

ఒకవేళ ఇంగ్లండులో డబ్బుమారకమంతా బంగారం రూపంలో జరుగుతున్నా లేక ఇండియాలో చెలామణీలోకి తెచ్చిన కరెన్సీనోట్ల కిమ్మతును బంగారం రూపంలో ఇంగ్లండు బ్యాంకులలో జమకట్టడం జరిగినా ఈ స్టెర్లింగు సెక్యూరిటీలకు కొంతవిలువ వుండేది

41వ సెక్షన్‌ను పరిశీలించినట్లయితే అందులో స్టెర్లింగు రూపేణా జమకట్టబడిన … ఇండియాలో ఏ విధమైన కొనుగోలు సాగించడానికి వీలులేదని తెలుస్తుంది. అందేత బ్రిటిష్‌ప్రభుత్వం జమకట్టిన స్టెర్లింగు సెక్యూరిటీలకు దానికి కొనుగోలు శక్తి వచ్చింది ఎలా … న్యాయశాస్త్రరీత్యా గాని, యథార్థంగా చూసినగాని బ్రిటన్ ధర్మంగా ప్రవర్తించినట్టు కనబడదు. నైతికంగా ఈ విషయంలో అది హీనం చేసింది

రిజర్వుబ్యాంకు యాక్టులోని 33వ సెక్షన్‌లోని "స్టెర్లింగ్ సెక్యూరిటీలు" అనే పదాన్ని మున్ముందు … స్వతంత్ర భారతప్రభుత్వం తక్షణ …

స్వతంత్ర భారతవర్షానికి అనువైన కరెన్సీ విధానం

… వ్యాపారాలు … మనదేశానికి అనువైన పద్ధతిని కరెన్సీ విధానమైనా కొనుగోలు శక్తిని విపరీతంగా వృద్ధిచేయడానికి అవకాశమివ్వరాదు.

రైతు ఏడాదికి ఒకసారి తనకు పండిన ధాన్యాన్ని కోతకోసుకొని అమ్ముకుంటాడు అప్పుడు అతనికివచ్చిన సొమ్మే తిరిగి పంటలు చేతికి వచ్చేవరకు అతనికి దినసరి ఖర్చులకు వినియోగించుకొనడానికి ఉపయోగింపబడాలి

అందేత తన కొనుగోలు శక్తి పెరగడమేమి, తగ్గిపోవడమేమి రైతుకు సుతరామూ ఇష్టంకాదు. తనకు న్యాయంగా రావలసినదివస్తే అతడు పూర్తిగా సంతోషిస్తాడు. ఈ సందర్భంలో వడ్డీనికూడా రైతు అపేక్షించడు. కాగా భవిష్యత్తులో భారతవర్షంలో కరెన్సీ విధానాన్ని నిర్ణయించడంలో ఈ సమస్యను పరిశీలించడం అత్యావశ్యకం,

అనవద్దమన్న కరెన్సీ మారకం ఎగుడు దిగుడు లేకుండా వుండడం, అదే సమయంలో తన కొనుగోలు శక్తిని జాగ్రత్తగా దాచుకొని ఏడాది పొడుగునా తన కవసరమైనంతవరకు వినియోగించుకొనడానికి అవకాశం వుండడం రైతుకు ముఖ్యంగా అవసరం

భారతదేశంలో మారుమూలలకైన ఎల్లెడలో, బ్యాంకింగు విధానానికి ప్రోత్సాహంలేదు. అందేత బంగారం ధర అంతగా ఎగుడుదిగుడు లేకుండా వుంటుంది. … బంగారాన్ని మారకం క్రింద వినియోగించడం భారతదేశానికి శ్రేయస్కరం. ఈ కారణంవల్లనే బంగారాన్ని దాచుకొనే అలవాటు సహజంగా భారతీయులకు అబ్బిందిగాని, ఇందుకు భారతీయులకు తెలివితేటలు లేకపోవడం కారణంకాదు

ఎలాంటి సంక్షోభ పరిస్థితులలోనైనా కరెన్సీ విలువకు తగు బంగారం ఉండవలసిన వుండే విధానం పైనే భారతదేశంలో కరెన్సీ విధానం నిర్ణయించబడాలి.

చిత్తు కాగితాన్ని ఎంతటి ప్రాబల్యంగలవారు సెక్యూరిటీగా ఇచ్చినా దానిని ఆమోదించడం … పనికిరాని కాగితమే

డాలర్ నిధి

అక్కరకురాని చిత్తుకాగితాలను "స్టెర్లింగ్ సెక్యూరిటీ"లని పేరుపెట్టి 3700 కోట్ల రూపాయలవరకు తీసుకోవడంతో తృప్తిపడి వూరుకోలేదు. బ్రిటన్, భారతీయుల వ్యక్తిగతమైన డాలర్, స్టెర్లింగ్‌కాని ఆస్తులను స్వాహాచెయ్యడంకూడా మొదలుపెట్టింది. ఇవన్నీ బ్రిటన్ ఉపయోగం కొరకు లండన్‌లోని డాలర్ నిధిలో చేర్చేనిమిత్తం తీసుకుపోబడ్డాయి. ఈ విధంగా భారతదేశంనుంచి ఎంత డాలర్ సొమ్మును బలవంతంగా పట్టుకుపోయారో మనకింత వరకు తెలియదు.

పిల్చి పిప్పిచేసే విధానం

ఈ అక్రమవ్యవహారాలు ఇలా వుండగా, భారతదేశానికి తనకుతానే ధర్మకర్తృత్వం వహిస్తున్న బ్రిటన్ తన ధర్మకర్తృత్వాధికారం క్రిందవున్న యీ ఆస్తినంతను స్వప్రయోజనాలకోసం వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నది. ఇండియన్ పోలీసు, సివిల్‌సర్వీసులు భారతదేశంలో సామ్రాజ్య ప్రభుత్వపు ఏజంట్లుగా వున్నవి. ఈ సర్వీసులలోని ఉద్యోగులకు క్లైవ్ పరిపాలనాకాలంలో ప్రారంభమైన యీ దోపిడీ విధానానికి అనుగుణంగా పెద్ద జీతా లివ్వబడుతూ వున్నవి మన దేశప్రజల ఆదాయానికి ఈ జీతాలు విపరీతమొత్తాలు తలమించిపోయినవి. ఇంకిప్పుడు జాతీయ ప్రభుత్వం ఏర్పడి పనిచెయ్యడం మొదలుపెట్టడంతో ఈ బ్రిటిష్ సామ్రాజ్యం ఏజంట్లు బెదురుపుట్టి భారత జాతీయ ప్రభుత్వంక్రింద పనిచెయ్యడానికి అంగీకరించడంలేదు. వీరిని అభిమానించే వైట్‌హాల్ అధికార్లు, బ్రిటిష్ సామ్రాజ్యం ఇప్పించిన వీరి ఉద్యోగాలకు నష్టి అవుతూవుండడంవల్ల ఈ ఇండియన్ పోలీసు, సివిల్ సర్వీసు ఉద్యోగులకు తగిన పరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. కాని, వీరు తమ సాంప్రదాయం ప్రకారం ఈ పరిహారాన్ని తాము భరించడానికి బదులు దానిని భారతదేశంచేత యిప్పించడానికి చూస్తున్నారు.

గత యుద్ధంలో భారతదేశం పాల్గొనకుండా వేరేవుండాలని ఆశించింది. అయినా, లక్షలాది భారతీయులు బ్రిటిష్ బావుటాక్రింద యుద్ధం చేసేలాగ ఆకర్షించబడ్డారు. ఈ సైనికులందరు ఇప్పుడు సైన్యంనుంచి విడుదల చేయబడుతున్నారు, వీరిందరకు పనిలిచ్చి సత్కరించవలసిన వారెవరు? బ్రిటనా? భారతదేశమా? అభిరిబల సమస్యాత్మైన తమ ధర్మకర్తను ఎదుర్కొనడానికి భారతదేశానికి శక్తి చాలదు, అందుచేతే బ్రిటన్ సహాయార్థం యుద్ధం చేసిన యీ సైనికులకు ప్రతిఫలంగా భారతదేశంలోని భూము లివ్వబడుతున్నవి. ఈ సైనికులకు అతివిశాలమైన కెనడా, ఆస్ట్రేలియా దేశాలలోని భూములిచ్చి సత్కరించరు ఎందుకు? … ఇప్పించబడుతున్న యీ భారతదేశంలోని భూములనే యివ్వాలని ఎందుకు ఉద్దేశించారో మాకు ఆశ్చర్యం కలుగుతున్నది

ఋణాలు తిప్పుకొనే శక్తి

ఈ ఋణాన్ని తిప్పుకోగలశక్తి బ్రిటన్‌కు వున్నదా అని ఆలోచిస్తే, గత 7 సంవత్సరాలనుంచి పరిస్థితికి తట్టుకొనిన భారతదేశం … భరించగలిగినా … ఎక్కువ పోలికేలేని పరిస్థితి వుంది. గ్రేట్ బ్రిటన్ ఆదాయం నాటకు 800 కోట్ల పౌనులకంటె పైగా వుంటుంది బ్రిటన్ భారతదేశానికి చెల్లించవలసిన బాకీ మొత్తం దీనిలో కొన్నోవంతు మాత్రమే అవుతుంది. బ్రిటిష్ వారి ఏజంట్లు నిర్ణయించిన విలువల ప్రకారమే, వారు నిర్ణయించిన కంట్రోలుధరల ప్రకారమే — భారతదేశంలో అప్పు డమలులోవున్న ధరలకంటె అవి చాలా తక్కువ—మనకు బ్రిటన్ ఈ 3700 కోట్ల రూపాయల బాకీ పడిందని జ్ఞాపకం పెట్టుకోవాలి అనేక సందర్భాలలో, యుద్ధకాలంలో దబ్బు పడిన నిరంకుశాధికారాన్ని వినియోగించుకొని గవర్నర్ జనరల్ భారతదేశపు సరుకును స్వాధీనపరచుకొన్నారు. యుద్ధకాలంలో ప్రభుత్వం అధికంగా ఉపయోగించడంవల్ల పూర్తిగా అరిగిపోయి, పాడైపోయిన రైల్వేలు మొదలైనవాటి కియ్యవలసిన పరిహారం సంగతి ఈవిషయంలో లెక్కలోకి రాలేదు కూడాను సుమారు 30 లక్షల మంది దుర్భాగ్యతతో ప్రాణాలు కోల్పోయిన 1943 నాటి బెంగాల్ కరువే పై విషయాలకు ప్రబల తార్కాణం, మనదేశంవంటి దరిద్రదేశం బలవంతంమీద విధిలేక వారు చెప్పిన మిక్కిలి తక్కువ ధరల కంగీకరించి ఏడు దీర్ఘ సంవత్సరాలలో కూడబెట్టుకొన్న 3700 కోట్ల రూపాయలను జనులను తిరిగి చెల్లించడానికి, సాలుకు 900 కోట్ల పౌనుల ఆదాయం వచ్చే బ్రిటన్ దీర్ఘకాల వ్యవధిని కోరడంలో పలుబేమున్నది?

దరియాప్తు అగత్యం

బ్రిటన్ భారతదేశంలో పెట్టుకున్న ఆర్థిక వ్యవహారంలలో తనకు యిష్టంవచ్చినట్లు నిర్ణయాలు చేసిందని పైన సంగ్రహంగా వుదహరించిన విషయాలనుబట్టి వెల్లడవుతుంది ప్రస్తుతం పరిష్కరించవలసినదన్న స్టెర్లింగ్ సెక్యూరిటీలనబడే ఆ 1600 కోట్ల రూపాయలైనా సరిగా లెక్కలు తేల్చడంవల్ల ఏర్పడిన మొత్తంకాదు. ఇది భారతీయుల తణిఖీకి అందుకు దూరంగా బ్రిటన్‌లో వుంచబడిన కరెంట్ అక్కౌంట్‌లో తేల్చబడిన నిల్వ. తనకు ఈ కరెంట్ అక్కౌంట్ విషయంలో భారతదేశం ఆర్థికమైన బాధ్యతలను నెరవేర్చి పెట్టుకోడానికి ముందు దీని నొక నిష్పాక్షికమైన ట్రిబ్యునల్‌చేత తణిఖీ చేయింపబడవలసివున్నది. ఈ కరెంట్ అక్కౌంట్ క్లైవ్ కాలంనుంచి వస్తున్నది అప్పటినుంచి దీని నెవరూ శ్రద్ధగా తణిఖీచెయ్యలేదు. కనుక, స్వతంత్ర భారత ప్రభుత్వం బ్రిటన్‌నుంచి ఆస్తులను స్వాధీనపరచుకోడానికిగాని, ఇంపీరియల్ సర్వీసుల విషయంలో అదనపు ఖర్చులను భరించడానికిగాని ముందుగా ఈ కరెంట్ అక్కౌంట్‌ను కూలంకషంగా ఒక నిష్పాక్షికమైన ట్రిబ్యునల్ చేత తణిఖీ చేయించడానికి ఏర్పాటు చెయ్యవలసివున్నది. ఇటువంటి నిష్పాక్షిక ట్రిబ్యునల్ నియమించవలెనని కాంగ్రెస్ నెలకొల్పిన కమిటీ 1931లో సిఫార్సుచేసింది.

బ్రిటన్ భారతదేశాని కివ్వవలసిన మొత్తాల విషయమై ఇటువంటి పరిస్థితులు ఉండగా విచిత్రం ఆ ఋణాన్ని బ్రిటన్ భారతదేశంనుంచి గత 20 సంవత్సరాలలోను తీసుకుపోయిన బంగారం అంతనుగాని, కొంతగాని తిరిగి యిచ్చివెయ్యడం ద్వారాను, భారతదేశంలో బ్రిటిష్‌వారికున్న ఆస్తులలో కొన్నిటిని భారతప్రభుత్వానికి స్వాధీనం చెయ్యడంద్వారాను తిప్పుకోవచ్చును.

భారతదేశంలో ప్రస్తుతం ప్రారంభించవలసిన కొన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సుమారు 450 కోట్లరూపాయలు ఖర్చుఅవుతుంది దీనికి కోటెలు, యంత్రసామగ్రి, ఇతర సామానులు దిగుమతి చేసుకోవలసివున్నది. వీటిని బ్రిటన్‌కూడా సప్లయి చెయ్యవచ్చును. భారతదేశానికి బ్రిటన్‌తో ఋణపరిష్కారంద్వారా వచ్చేధనం నగరాలలో పెద్దపెద్ద పరిశ్రమలు స్థాపించడానికేకాక, పల్లె గ్రామ దుస్థితిని చక్కబరచే నీటివాడుకల, మంచినీటి సరఫరాల కుపయోగించే నిర్మాణాలకు వెచ్చింపబడాలి. ఈ విషయాలన్నిటినీ గురించి పైన చెప్పబడిన నిష్పాక్షికమైన ట్రిబ్యునల్ విచారణ చెయ్యవలసివున్నది

రెవెన్యూ బోర్డు

రద్దు కాగలదని ప్రధాని ప్రకాశంగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 14—

రెవెన్యూ బోర్డును ప్రస్తుతమున్న ప్రకారమే ఉండనియ్యడమా లేదా అన్నవిషయమై మంత్రివర్గ ఉపసంఘంవారు పరిశీలన పూర్తిచేసినారు. ప్రభుత్వంవారు … నిర్ణయం చేస్తారని, ఇందుకు మరి మూడు నాలుగు నెలలు కావచ్చునని రెవెన్యూశాఖా మంత్రి శ్రీ … ఈ నాటి మద్రాసు అసెంబ్లీలో తెలియజేశారు

రెవెన్యూ బోర్డు చాలా ఉపయోగంగా ఉన్నదని ప్రభుత్వంవారు గుర్తించారా? అని మరొక సభ్యుడు ప్రశ్నించగా ప్రధాని ప్రకాశంగారు లేచి, రెవెన్యూ బోర్డును రద్దుచేయాలని … అందుకు కారణాలు … అన్నారు

… సహాయం … ఆలోచిస్తున్నట్టు చెప్పారు.

వేసవిలో శక్తీనకి, బుద్ధికి మాంద్య స్థితి కలుగుతుంది. రుచ్యమైన "ఓవల్‌టిన్"ను చల్లని పాలలో కలిపి సేవిస్తే, అట్టి మాంద్యం పోతుంది.

చల్లని గ్లాసుడు "ఓవల్‌టిన్"ను తాగితే మెదడుకు శరీరానికి బలం, ఉత్సాహం, శక్తి కలుగుతుంది. మంచి బార్లి మాల్టు, మీగడ తేరిన ఆవుపాలతో, ప్రకృతిసిద్ధమైన, అమూల్యమైన విటమిన్లతో "ఓవల్‌టిన్" తయారైనది ఇతర పానీయాలను వాడవద్దు.

'ఓవల్‌టిన్'
OVALTINE …

అందరు కెమిస్టులవద్దను, స్టోర్లలోను అమ్మబడుతున్నది

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్స్ ట్రేడింగు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
18, ర్యాంక్ స్ట్రీట్, బొంబాయి, కలకత్తా, కరాచీ, మద్రాసు, రంగూనులలో కూడా.
ov/no

"ఓవల్‌టిన్" సరికొత్త సరకు సక్రమంగా ఎప్పటికప్పుడు లభించగలదు. దీని గరిష్ఠధరలను ప్రభుత్వంవారు నిర్ణయించారు. అంతకన్న హెచ్చుధర చెల్లించవద్దు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము: 1923 — హెడ్డాఫీసు: మచిలీపట్టణం

మద్రాసు, తిరుచ్చిరాపల్లి, ఉత్తరసర్కారు లందంతటను ఆఫీసులు కలవు

సీజన్ డిపాజిట్లు

3 నెలలకు, ఆపుపైన 2¼% వంతున తీసుకొనబడును

రు 10,000/- లు, అంతకుపైన మొత్తములు ఆరునెలలకు తక్కువకాని కాలపరిమితికి 3% వంతున అంగీకరింపబడును.

30-9-47 తరువాత యీ డిపాజిట్లు నిలువనుండియుండబడదు.

వారణాశి కృష్ణమూర్తి ఎం.ఏ; బి. కాం., ఎల్.ఎల్.బి; సి.ఎ.ఐ.ఐ., జనరల్ మేనేజరు.

ఆరోగ్యానికి రాజమార్గం

Mepacrine-Boots

మలేరియాను నివారిస్తుంది


1. గృహిణికి ఆరోగ్యమే మహాభాగ్యం.

2. మీ కుటుంబీకులు అస్వస్థులుగాను, జ్వరంగాను రానివ్వరాదు.


3 మలేరియా మీ కుటుంబానందానికి విఘ్నకరమవు దినినివారణకై మీ వైద్యునితో సలహాపేయండి.


4 మలేరియాను నివారించు "మెపాక్రిన్—బూట్స్" … మైన మందులను గురించి … అడగండి


స్వల్పమైన ఖరీదుగల ఈ … మీ వైద్యుని సలహా ప్రకారం సేవిస్తే—


6. మీ కుటుంబం ఆరోగ్యంగా … మలేరియా ఉండదు.

వీటినిగురించి మీ వైద్యుని అడగండి
ఇవి పెద్ద కెమిస్టులందరివద్ద లభిస్తాయి

DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY BOOTS PURE DRUG CO. LTD. NOTTINGHAM ENGLAND

పులిమార్కు కాగితములు
"ఓవర్‌లాండ్"
వైట్ (తెల్ల) బాంక్

నాన్-రాగ్ క్వాలిటీ పౌను 1కి అణాలు 7/6
(కంట్రోల్ చేయబడిన మిల్లు ధర)

బెంగాల్ పేపర్ మిల్ క్కొ, లి

మేనేజింగ్ ఏజెంట్లు.
బామర్ లారీ అండ్ కో., లిమిటెడ్. 103, క్లైవ్ స్ట్రీట్, కలకత్తా
మెసర్స్ విల్సన్ అండ్ కో., 6/8, జహాంగీర్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.

మొటిమలనుపోనిబ్బి సౌందర్యమునిచ్చును
మెదడుకు చలువదనమునిబ్బి
వెంట్రుకలను మృదువుగాపెంచును

రక్తమును వృద్ధిచేయుటకు అమోఘమైన
రసాయనము
జండువారి
హెపోపెరమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, అయము, కాల్షియం, గ్లిసరొఫాస్పేట్సు, మాల్టు గలవు. రుచికరమైనది.
దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని, నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.
ఆంధ్రదేశమునందు మా జండు ఏజంట్లవద్ద దొరుకును. లేనియెడల క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
ధర 2 ఔన్సు బుడ్డి రు. 2-0-0.

దామోదర్ అండ్ కంపెని
113, నైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.
జండు మందులు జండు ఏజంట్లవద్దనే కొనవలెను
ZANDU



EASTERNS.388

...స్త్రచికిత్సా విధానం నేను కొత్తదేమీ కాదు. ఈ విధానం అనాదినుంచి వస్తున్నదే. అయినా, గడచిన రెండు మహాసంగ్రామాల సందర్భం లోను వైద్యం అనే శస్త్రచికిత్సా విధానంలో అపూర్వమైన అభివృద్ధులను సాధించింది.

యుద్ధరంగంలో పనిచేసే సైనికులు, నావికులు, వైమానికులు ఎట్టి ప్రమాదాలకు గురియౌతారో అందరికి తెలుసు. అటి ప్రమాదాలకు గురియైన వారు వందలు, వేల సంఖ్యలైనప్పుడు ఆసుపత్రులలో పడుతున్నప్పుడు వారి చికిత్స విషయంలో వైద్యులు నూతన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

యుద్ధరంగంలో బాంబులు, తుపాకి గుండు పేలడం, సందర్భంలో, విమానాలు కూలడం మొదలైన ప్రమాదాలలో అనేకమందికి అంగవైకల్యం కలుగుతుంది. ఎముకలు విరిగిపోతాయి, రక్తనాళాలు తెగిపోతాయి. అగ్నిప్రమాదాల మూలంగా చర్మం కాలిపోవడంకూడా సంభవిస్తుంది.

శంకాలలో వుండేవారికి విశేషంగా పుర్రెకి ప్రమాదం సంభవిస్తుంది. ఇలాటి ప్రమాదాలకు గురియైనవారి విషయంలో ఏమాత్రం అశ్రద్ధ జరిగినా వారికి ప్రాణనష్టమో, లేక శాశ్వతంగా అంగవైకల్యమో సంభవించి వుండేది. కాని, యుద్ధరంగాలలో వైద్యులు అత్యద్భుతంగా అనేకమందికి చికిత్సచేసి లోకకల్యాణానికి తోడ్పడి వున్నారు.

పుర్రె పగిలిందంటే ఇదివరకు వైద్యులు కింకర్తవ్యతామూఢులై గడగడ వణికిపోయేవారు. అట్టివి గత యుద్ధంలో కొందరు వైద్యులు తుప్పు పట్టని ఒక విధమైన లోహాన్ని ఉపయోగించి పగిలిన పుర్రెలో ముక్కలను తాపటం చేసినటు, అట్టి రోగులు ప్రస్తుతం సురక్షితంగా వున్నట్లు కూడా మనం వింటున్నాము. రక్తనాళాలు తెగిపోతే మరొక శరీరంలోనుంచి రక్తనాళాలు తీసి తెగిపోయిన కొనలకు చేర్చి వైద్యులు అతుకులు పెట్టగలిగినట్లుకూడా వింటున్నాము.

శరీరంలో మృదువైన భాగాలు గాయాల

విజ్ఞానవిశేషాలు
అంగవైకల్య నివారణ

మూలంగా తెగిపోవచ్చు; లేక కాలిపోవచ్చు. ఇట్టి రోగులకు చికిత్సచేసే పద్ధతి 1914 కు పూర్వం లేదనే చెప్పవచ్చు. కాని, యుద్ధకారణంగా ఈ చికిత్సాపద్ధతి నేడెంతో అభివృద్ధి చెందింది. నేడు ఈ చికిత్సా పద్ధతులకు ప్రాముఖ్యం రావడం తోపాటు అనేకమంది వైద్యులు ఈ పద్ధతులలో ప్రత్యేకంగా తరిఫీదు చేయబడుతున్నారు. ఈ పద్ధతులు శాంతికాలంలో కూడా లోకక్షేమానికి మిక్కిలి తోడ్పడగలవు.

ఇట్టి శస్త్రచికిత్సా విధానంలో నేడు ఆరితేరిన వారు సర్ హెరాల్డ్ గిల్లీస్, ప్రొఫెసర్ టి. పి. కిల్నర్. ఒక్క బ్రిటన్‌లోనేకాక యావత్ ప్రపంచంలోను వీరు ఈ చికిత్సా నైపుణ్యంలో సాటిలేనివారనిపించుకున్నారు.

ప్రథమ ప్రపంచ సంగ్రామంలో నూతన శస్త్రచికిత్సాపద్ధతి మూలంగా అనేకమంది ప్రమాదస్థితినుంచి కాపాడబడినారు. అప్పటిలో ఈ వైద్యవిధానానికై రెడ్‌క్రాస్ సంఘంవారు ఒక సంసను నడిపినారు. కాని, యుద్ధావసరం తీరిపోయినందున ఆ సంస్థను ఎత్తివేయడంతో ఈ నూతన చికిత్సా విధానంలో అభివృద్ధి కొంతవరకు కుంటుపడింది.

కాని, ప్రస్తుతం సర్ హెరాల్డ్ గిల్లీస్, ప్రొఫెసర్ కిల్నర్—వీరు ఉభయులూ ఈ నూతన శస్త్రచికిత్సావిధాన సౌకర్యాలను శాంతికాలంలో ప్రజానీకానికి కలుగజేయడానికి దీక్ష వహించారు. ప్రమాదాల మూలంగాను వ్యాధుల మూలంగాను కలిగే గాయాలను, అంగవైకల్యాన్ని నివారించవచ్చుననే వారి అభిప్రాయం.

అంతేకాక చర్మం కుళ్లిపోవడంగాని, కాలిపోవడంగాని సంభవిస్తే, దానిపై కొత్త చర్మాన్ని అతకడం, పుట్టుకతోనే బయలుదేరే గ్రహణం మొర్రి మొదలగువాటిని కుట్టి, వికృతంగా కనబడకుండా చేయడం మున్నగు విషయాలలో యుద్ధకాలానుభవాలను పురస్కరించుకుని శాంతికాలంలో ప్రజాసేవ చేయవచ్చుననే వారి దృఢ విశ్వాసం.

ఇట్టి నూతన శస్త్రచికిత్సా పద్ధతులు నేర్పే సంస్థ 1935లో బ్రిటన్‌లో సెంట్ ఆల్బన్స్ మియోవైద్యశాలలొక్కటే. అటువంటిది నేడు బ్రిటన్‌లో దాదాపు 15 వైద్యశాలలు బయలుదేరాయి. వాటిలో కొన్నిటిలో చికిత్సచేయడమే కాక, చికిత్సా పద్ధతులుకూడా బోధింపబడుతున్నవి. ఉప్మాదం, క్షయ, జ్వరం, నేత్రరోగాలు మున్నగు రోగాల విషయంలో నర్సులను ప్రత్యేకంగా తరిఫీదుచేసి, వారికి యోగ్యతాపత్రాలు ఇస్తున్నట్లే, ఇకమీద నర్సులను ఇట్టి చర్మ సంబంధమైన శస్త్రచికిత్సావిధానం సందర్భంలో కూడా తరిఫీదుచేయడం ముఖ్యావసరమని కొందరు వైద్యులు అభిప్రాయపడుతున్నారు.



LTS. 154-111-40 TL
LEVER BROTHERS (INDIA) LIMITED

1946-47 లో ప్రపంచం మొత్తంపై వరిపంట పెంపు
ఇండియాలో నూటికి 15 వంతుల హెచ్చుదల

ప్రపంచం మొత్తంమీద, 1946-47 సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి హెచ్చుగలదని, ముఖ్యంగా బియ్యంమీదే ఆధారపడే భారతదేశంవంటి కొన్ని ప్రాచ్యదేశాలలో ఈ ఉత్పత్తి గతసాలుకన్నా హెచ్చడమేకాకుండా, యుద్ధాపూర్వపు ప్రమాణాన్ని అందుకోగలదని అమెరికా ప్రభుత్వపు వ్యవసాయశాఖవారు ప్రకటించారు.

అంచనాల ననుసరించి గతసాలుకి 687 కోట్ల 70 లక్షల బుషెల్సు లభిస్తే, ఈ సాలుకి 714 కోట్ల 70 లక్షలు లభించగలవని (యుద్ధాపూర్వపు ప్రమాణం 744 కోట్ల 30 లక్షల బుషెల్సు) వీరి జోస్యంలో ప్రకటించారు.

వివిధ దేశాల వరిపంట పరిస్థితిని ఈ క్రింది విధంగా వ్యవసాయ శాఖవారు సమీక్షించారు:—

దూరప్రాచ్య దేశాలలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంవల్ల పంటలు హెచ్చినవి. భారతదేశంలో పంట గత సాలుకన్న ఈసాలుకి నూరింట పదిహేనవవంతు అధికంగా సంప్రాప్తించగలదు. యుద్ధాపూర్వపు ఖర్చుతో సరిపోలుస్తే, యీ ఉత్పత్తి నూరింట ఎనిమిది వంతులు పెరిగిందని అంచనాలవల్ల తెలుస్తున్నది.

సింహళానికి మరికొంతకాలం దిగుమతులు తప్పవు.

యుద్ధానికిపూర్వం అధికంగా బియ్యం ఎగుమతి చేసే మూడుదేశాలలో బర్మా ఒకటి. బర్మా పంటల విషయంలో సామాన్య పరిస్థితులు ఏర్పడడం ప్రారంభమైంది. ఈ సంవత్సరం పది లక్షల ఎకరాల ప్రదేశంలో బర్మా ప్రభుత్వంవారు అధికోత్పత్తిని ప్రోత్సహించారు. పంటలుకూడా బాగున్నవి. అందువల్ల 1947 లో 200 కోట్లపౌనుల బియ్యం బర్మానుంచి ఎగుమతి కావడానికి సావకాశమున్నది. మలయావారు పంటలు పెంపొందించడంలో కొంతవరకు కృతార్థులైనారు. కాని ఇంకా హెచ్చుగానే దిగుమతులపై ఆధారపడక తప్పదు. సయాం దేశంలో గతసాలుకి లభించినంత పంటే ఈ సాలుకి లభించవచ్చు. ఇది యుద్ధాపూర్వపు పరిమితిలో నూరింట 55 వంతులే అయినప్పటికీ, కొంత భాగం ఎగుమతి చేయడానికి సావకాశం చిక్కవచ్చు.

ఇండో-చైనానుంచి ఎగుమతి కాగల మొత్తం, యుద్ధానికిపూర్వం ఎగుమతైన సరకులో నూరింట పదిహేనువంతులు మాత్రమే వుండవచ్చు. కొరియా, ఫార్మోసా ద్వీపాలఎంట వారికే సరిపోతుంది.

జపాన్ దేశంలో జనాభా పెరగడానికి తోడు యుద్ధానికి పూర్వంవలెనే ఖర్చు చేయాలంటే, కనీసం 50 కోట్ల పౌనుల బియ్యమేనా దిగుమతి చేసుకోవాలి. ఫిలిప్పీన్ ద్వీపాలు దిగుమతి చేసుకోవలసిన సరకులో సగం ఆ దేశంలోనే పండింది.

మధ్యప్రాచ్యదేశాలలోకల్లా ఒక్క ఈజిప్టే బియ్యం ఎగుమతిచేయగలదు. తొలిఅంచనాల ననుసరించి ఈజిప్టు నాలుగుకోట్ల నాలుగువందల పౌనుల బియ్యం ఎగుమతి చేయగలదు. కాని ఇది ఈజిప్టుకు కావలసిన ఇతరధాన్యాల దిగుమతులపై ఆధారపడుతుంది.

పాశ్చాత్యదేశాలన్నింటిలోకీ అమెరికాలోని పంట ఉన్నతశిఖరాలను చూచింది. సాగుప్రదేశం విస్తరించడంతోపాటు, పంటకూడా విపరీతంగా పెరిగింది. ఉత్తర అమెరికాలో యుద్ధానికి పూర్వం 5 కోట్లు, గతసాలుకి 6 కోట్ల 80 లక్షల బుషెల్సు పంట యీ సాలుకి 7 కోట్ల 20 లక్షల బుషెల్సుకు పెరిగింది.

దక్షిణ అమెరికాలో గతసంవత్సరంలో విపరీతంగా పంటలు పండినై. కాని, ఈ ఏటి పరిస్థితి అంత ప్రోత్సాహకరంగాలేదు. దక్షిణ ఆఫ్రికా అంతకు ఒక్క బ్రెజిల్ రాష్ట్రంలో బియ్యం అధికంగా లభించవచ్చు. చిలీలో మూడువంతులు తగ్గిందని అంచనావేయబడ్డది. కాని, కొలంబియానుంచి అత్యధికంగా ఎగుమతులు సాగించుటకు అవకాశమున్నది. సురినామ్‌లో గతసాలు పంటకన్న ఈ ఏడు రెట్టింపు పెరిగింది. వీరు రెండు కోట్ల పౌనుల బియ్యం ఎగుమతి చేయవచ్చు.

వివిధదేశాలలో ఈ సాలుపంట, గత సాలు పంట యుద్ధాపూర్వపు పరిమితి, వరుసగా ఈ క్రింద వివరింపబడ్డవి: (లక్షల బుషెల్సులో)

ఉత్తర అమెరికా	720, 680, 500.
ఇటలీ	260, 200, 380.
ప్రష్యా	210, 210, 190.
ఇరాక్	170, 120, 110.
బర్మా	2350, 1340, 3490.
చైనా	23 210, 21,000, 26 230.
మంచూరియా	110, 390, 320.
ఇండో-చైనా	2200, 2220, 3160.
భారతదేశం	226 00; 196,20; 190.50
జపాన్	5580, 4570, 5960.
ఫార్మోసా	550, 410, 860.
ఫిలిప్పీన్సు	990, 770, 1090.
ఆసియాఖండంమొత్తం	67,070; 58,440; 711,50.
దక్షిణ అమెరికా మొత్తం	1560, 1600, 890.
ఈజిప్టు	450, 420, 330.
ఆఫ్రికా మొత్తం	1280, 1280, 1040.
ప్రపంచ మొత్తం	714,70, 63,770; 77,430.

కారుమంచి గ్రామంలో పోలీసులపై అత్యాచార ఆరోపణ
ప్రధానివద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 13—
ఒంగోలుతాలూకా కారుమంచి గ్రామంలో హరిజనుల ఎడ్ల కొందరు పోలీసులు అత్యాచారాలుజరిపినట్లు ఆరోపిస్తూ యస్. నాగప్పగారు (యం. యల్. ఏ.) ప్రధాని ప్రకాశంగారికి నేడు తెలియజేసి విచారించవలసిందిగా కోరారు. ఈ విషయంలో సంగతి సందర్భాలు తెలుసుకుంటామని ప్రకాశంగారు చెప్పినట్లు తెలుస్తుంది.

నెల్లూరులో విద్యుచ్ఛక్తి వినియోగం
మంత్రి గిరిగారివద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 13—
నెల్లూరుజిల్లాలో విద్యుచ్ఛక్తి వినియోగించు కొనేవారి పక్షాన వి. సి రెడ్డి, యస్. పట్టాభి రామరెడ్డిగారలు నేడు పారిశ్రామిక శాఖామంత్రి గిరిగారిని సందర్శించి తమ కష్టములను నివేదించారు. మంత్రిగారా విషయములను గురించి విచారిస్తామన్నారు.

"వినిక్రిన్"
గర్భిణీ స్త్రీలకు, ప్రసవించిన తల్లులకు, గర్భస్రావం కలిగిన వారికి, తదితరులకు పుష్టిని, జీవశక్తిని ప్రసాదించగల అమోఘమైన మిప్‌కోవారి ప్రాడక్ట్.
వినిక్రిన్ కుష్కించిపోయిన టిస్యూలను పునర్నిర్మాణం చేస్తుంది. క్షీరసంవృద్ధిని కలిగిస్తుంది. జీవశక్తిని అధికంచేస్తుంది. లివర్ బాధలకు అద్భుతంగా పనిచేయగల టానిక్. నరాలకు ఉపశాంతి కలిగించే ఔషధం.
వినిక్రిన్ అమూల్యమైన టానిక్. అది జీవామృతంవంటిది.
దిమైసూర్ ఫార్మకూటికల్ కార్పొరేషన్
పి. బి. 82. బెంగుళూరు
అతి ప్రశస్తమైన అన్ని ఆయుర్వేద ఔషధాలకు ఆలయం

స్విట్జర్లెండ్‌నుండి నూతన దిగుమతి
మాగ్జిమం స్విస్‌మేడ్ సాబ్లేడ్స్
గట్టివైనవి - మంచి టెంపర్ - మన్నిక గలవి
డజను ... రు. 8-8-0 5 గ్రోసులకు పైబడి ... రు. 8-0-0
ఈ క్రింది విలాసానికి వ్రాయండి :
కె. వి. ఎస్. సుబ్రహ్మణ్యం - 311, బిగ్ బజార్ - తిరుచినాపల్లి

ది రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : బళ్లారి

ఈ బ్యాంకు ఇప్పుడు ఏడాదికి 3 పర్సెంటుచొప్పున మూడునెలలకు, అంతకన్న ఎక్కువ కాలపరిమితికి సేవింగ్ డిపోజిట్లు తీసుకుంటారు. 30-6-1947 వ తేదీకి వాటి కాలపరిమితి పూర్తి కాగలదు.

బళ్లారి,) బి. వి. శేషగిరిరావు,
21-1-47.) బి. రామ్, సెక్రెటరీ.

MISSED MENSES
Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs. 5- & Extra-Special Rs. 8- (V.P. As 12)
Mrs P. DEVEL, L.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు

మా వద్ద నాణ్యమైన ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు, విడి సామానులు, రైసు మిల్లు సామానులు సరసమైన ధరలకు దొరకును. వలయువారు యీ క్రింది అడ్రసుకు వ్రాసిన యెడల వివరములు తెలుపబడును.
ప్రొప్రయిటరు : కాకరపర్తి భావనారాయణ,
ది నేషనల్ యింజినీరింగ్ కంపెనీ, బెజవాడ

సేవాదీక్షకు జెనిత్
ది జెనిత్ అస్యూరెన్స్ కంపెని లిమిటెడ్‌లోనే
మీరు భీమా చేయండి
స్థాపితం: 1916 - - హెడ్ ఆఫీస్: బొంబాయి
జీవితం, అగ్ని, ప్రమాదం, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ భీమా వ్యాపారాలను సాగిస్తున్నది.
వివరాలకు వ్రాయండి : జాన్ జ్ఞానముత్తు, మేనేజర్,
మదరాసు శాఖ
113, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.
ఫోన్ : 2803 గ్రాంస్: జెనిత్‌లైట్



కమ్మదనము, ఘాటు, సువాసనలకు ప్రఖ్యాతివహించ్ను
వాసు మదరాసునస్యం
3 తులముల డబ్బాలలోకూడ దొరకును.
VASU BHUPENDRANATH & CO.,
KODAMBAKKAM, MADRAS. BEZWADA.

రాయలసీమ ఫార్మసూటికల్ లేబరేటరీస్
లిమిటెడ్, కడప వారి
మలేరియా డ్రాప్సు—అన్ని విధములగు మలేరియా (చలిజ్వరముల) జ్వరములను మాన్పును ... అయుర్వేద ఘన మూలికలతో తయారుచేయ బడినవి.
అన్ని ముఖ్యపట్టణములలో ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను.

చక్కగా అన్నివైపులా త్రిప్పి వళ్లుతోముటకు పిడి నదువాయమైనది



విజ్‌డమ్ టూత్ బ్రష్‌లో వంపుపిడి, దంతాలు శుభ్రపరిచే కుచ్చులమొనలు ఒకే మట్టంలో వున్నాయి. ఇందువల్ల బ్రష్‌ను అన్నివైపులా తిప్పి పండ్లుతోమడానికి చాలా సహాయంగా వుంటుంది. విజ్‌డమ్ టూత్ బ్రష్ అతి సులభంగాను చక్కగాను పండ్లను శుభ్రపరచడమే కాక ధాలా మన్నిక కలది. దాని నైలాన్ కుచ్చులు గట్టిగా ఉంటాయి. ఇవి జంతువుల వెంట్రుకలతో చేయబడిన ప్రశస్తమైన కుచ్చులకంటె, మూడింతలు ఎక్కువకాలం మన్నుతాయి.

Wisdom REGD.

THE CORRECT-SHAPE NYLON TOOTHBRUSH

ఇంగ్లాండులో ఎడిస్ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడినది.
వీరు 1780 లో మొట్టమొదటిసారి టూత్ బ్రష్‌ను చేసినవారు.
ఏజంట్లు: తె. యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పోస్టు ఆఫీసు పెట్టె 256, బొంబాయి, యితర బ్రాంచీలు.

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌకధరలు　　REGISTERED No. 4446　　పూచిగలవి

కామధేను ట్రేడ్ మార్క్ స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్క్ సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్న మీదటే సరకులను కొనాలి.

కలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE



ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ వరకు యే డిపాజిట్లుగాని నిలువ యుండనీయబడదు.
(బోర్డువారి అనుమతి)
యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ

వేఖలు

క్యాంబెల్ కాలవ విస్తరణ

ఆర్యా,

తెనాలి తాలూకాలో తాలూకా చివరనున్న రేవిచెంది. కొండంగి పెదలంక మున్నగుంట వగైరా గ్రామాదుల భూములకు సకాలంలో తగినంత నీరు అందకపోవుట చేతను, కొల్లేటి ముంపువలనకొన్ని గ్రామాదుల నష్టపడుటచేతను, పంటలుపోయి ఏటా ఈ తాలూకా ప్రజలు నష్టపడుతున్నారు దీనికితోడు ప్రభుత్వం, రెండవపంట సాగుకు నీటినీయడం లేదు.

గుడ్లవల్లేరునుండి బయలుదేరిన క్యాంబెలు కెనాలుద్వారానే కలిదిండివగైరా సుమారు 15 గ్రామాదుల భూముల వ్యవసాయానికి నీరు సప్లయి చేయబడుతోంది. ఈ కాలవక్రింద ఆయకట్టు సుమారు 16000 ఎకరాలు. ఇంకా ఆయకట్టులో సాగులకు చేర్పవలసినది సుమారు 10000 ఎకరాలు గలదు. ఈ కాల్వ ద్వారా ఇవుడీ గ్రామాదులకు నీరు సప్లయి కాక పంటలుపోయి రైతులు నష్టపడుతూ, శిస్తు రెమిషను ఇవ్వవలసివచ్చుచున్న పరిస్థితులలో మైవాక భూముల వ్యవసాయమునకనే కారణంతో, బొమ్మినంపాడునుంచి మైవాకవరకు క్యాంబెలు కెనాలలో మరియొక కాలవను త్రవ్వటకు ఎస్టిమేట్లు మంజూరు చేయబడినట్లు తెలుస్తోంది. మైవాక భూముల వ్యవసాయానికి స్వల్ప వ్యయంతో గుడ్లవల్లేరు బంటుమిల్లి కాలవలో కమలాపురంవద్ద చీలిన బంటుమిల్లి మెయిను డిస్ట్రిబ్యూటరీ మరమ్మతు వలన తగినంత నీరు సప్లయికి అవకాశం ఉండదు. వేలాది ఎకరముల పెదలంక కొండంగి వగైరా సుమారు 16 గ్రామాదులలోని భూముల ఆహారోత్పత్తిని కుంటుపరుచు చాల అధిక వ్యయంతో కూడిన ఈ ప్రణాళిక అమలు జరుపు ఉద్దేశమేమో బోధపడుటలేదు. ఒక ప్రాంతపు భూముల వ్యవసాయానికనే కారణంతో మరియొక ప్రాంతపు ప్రజలకు దెబ్బ కలుగచేయుట భావ్యమా? ఇది అధిక ఆహారోత్పత్తికి దోహదమిస్తుందా? క్రొత్త కాలవను త్రవ్వటలో కొన్ని వందల ఎకరాల భూమి కాంపెన్‌సేషన్ ఇచ్చి తీసుకొనవలసి యుండుటచే ఇది అనవసర వ్యయమేకాక ఆహారోత్పత్తిని కుంటుపరచదా?

ప్రభుత్వం ఈ విషయములన్నీ పమగ్రంగా పునర్విమర్శచేసి, క్యాంబెలు కెనాలులో మరియొక కాలవను త్రవ్వు ప్రణాళికను అమలుజరుపుటను విరమింపజేస్తారని ఆశిస్తున్నాను.

కొండంగి, 4-2-47　　ఇట్లు, బొండా వెంకటేశ్వర్లు, గ్రామ ఆహారసంఘ అధ్యక్షులు.

సుప్రసిద్ధ సంగీతవిద్వాంసుని మరణం

బలిజేపల్లి సీతారామ శాస్త్రిగారు

(మన విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 8.— గానకళా ప్రవూర్ణ బలిజేపల్లి సీతారామ శాస్త్రిగారు నిన్న స్వర్గస్థులైనారు. ఆయన సంగీతవిద్యలో అపారమైన కృషిచేసి, ఆంధ్రదేశంలోనేగాక, అరవదేశంలో కూడా బహుమతులు పొందివున్నారు. వీరుడే వీరికి షష్టిపూర్తి జరిగింది. వీరికి జ్యోతిశ్శాస్త్రమందు మంచి ప్రవేశం వుండేది. కవిత్వం చెప్పేవారు.

వీరవాసరంలో కొబ్బరినూనె కరువు

వీరవాసరం, ఫిబ్రవరి 12.— మా వీరవాసరం గ్రామములో రెండు మాసములనుండి కొబ్బరినూనె దొరకడంలేదు. కొబ్బరినూనెకు ప్రజలు చాల యిబ్బందిపడుతున్నారు. ప్రభుత్వంవారు వెంటనే వీరవాసరం కొనుగోలు ఉత్పత్తిదార్ల సహకార సంఘమునకు కొబ్బరినూనె సప్లయి చేయించి. యిబ్బందిని నివారింప జేయగలందులకు ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజమండ్రి

ప్రభ్యాపహించిన ఆంధ్రపత్రికాయుడు దామెర్ల రామారావుగారి 22 వ వర్ధంతి 8 వ తేదీన విక్టోరియా హాలులో జిల్లాజడ్జిగారి అధ్యక్షతన జరిగింది శ్రీ చల్లా...రావు. యం. యస్. ప్రకాశరావు మొదలగు ప్రముఖులు, శ్రీ రామారావుగారు చిత్రకళకై చేసిన అమోఘసేవనుగూర్చి ఉపన్యసించారు

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు సి. చలపతిరావుగారు పిన్ని పర్మిట్ లేకుండా 27 బస్తాల తెంగలను పశ్చిమగోదావరిజిల్లానుంచి రహస్యంగా దిగుమతి చేయగా, గోదావరిగట్టున పట్టుకున్నారు.

రాయదుర్గం

రాయదుర్గం పంచాయతీకోర్టుకు శ్రీ గొంచిగార తిప్పయ్యస్వామిగారినిఅధ్యక్షులుగాను ఇస్మాయిలు సాహెబుగారిని ఉపాధ్యక్షులుగాను ఎన్నుకొన్నారు.

కోవెలకుంట్ల

కోవెలకుంట్ల బోర్డు హైస్కూలు ఆవరణమున శ్రీ యం. యల్. యన్. శర్మగారి అధ్యక్షతను 10 వ తేదీ జరిగిన సభలో శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు నవ్యసాహిత్యమునుగూర్చి చర్చించారు. వారికి కోవెలకుంట్ల భాషాభిమానులు నూటపదార్లు సమర్పించారు.

రాయదుర్గం

10 వ తేదీ రాత్రి హైస్కూలు ఆవరణంలో జరిగిన "క్యాంపుఫైర్" సందర్భంలో బళ్లారి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. నరసింహశాస్త్రిగారు పువవ్య సిస్తూ, క్లిష్టసమయాలలో ప్రజలే టీచర్లను పోషించాలని రక్షించాలని చెప్పారు.

హిందూపురం

అనంతపూరుజిల్లా కలెక్టరు మిస్టర్ ఆర్. గెలటి అధ్యక్షతను 8 వ తేదీని లోను బ్యాంకు భవనమున జరిగిన సభలో రెడ్‌క్రాస్ హిందూపురం ఉపశాఖ స్థాపింప బడింది. ఈ సంఘానికి ఖాన్ బహద్దూర్ బుడన్‌సాహెబు అధ్యక్షులుగను, శ్రీ రొద్దం రాజారావుగారు ఉపాధ్యక్షులుగను స్థానిక మునిసిపల్ హెల్తు ఆఫీసరు పట్టాభిరామన్ గారు కార్యదర్శిగను, స్థానిక మునిసిపల్ ఛేర్మను శ్రీ దొంతి భీమయ్యగారు కోశాధికారిగను ఎన్నుకోబడ్డారు ఖాన్ బహద్దూర్ బుడన్‌సాహెబుగారు ఐదువేల రూపాయిలిచ్చి సంఘం ప్రధాన పోషకులుగాను. శ్రీ దొంతి భీమయ్యగారు వేయి రూపాయిలిచ్చి ఉపపోషకులుగాను చేరారు.

వేమండ

శ్రీ వెంట్రప్రగడ-శ్రీరాములుగారి అధ్యక్షతను వేమండ హిందూస్థానీ ప్రచార అభిమానుల సమావేశం 8 వ తేదీ జరిగింది. హిందూస్థానీ ప్రేమీమండలిని స్థాపించి ఈ సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ వెంట్రప్రగడ వెంకట కృష్ణారావుగారిని ఉపాధ్యక్షులుగా శ్రీ దుక్కిపాటి సత్యనారాయణగారిని కార్యదర్శిగా శ్రీ హనుమోలు వెంకటేశ్వరావుగారిని,సహాయ కార్యదర్శి, కోశాధికారిగా శ్రీ సూరపనేని సీతారామయ్యగారిని, మరి అయిదుగురు సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంలో శ్రీ వెంట్రప్రగడ వెంకటకృష్ణారావుగారు ఆంధ్రరాష్ట్ర హిందూస్థానీ ప్రచార సంఘమునకు నూట పదార్లిచ్చి యావజ్జీవిత సభ్యులుగా చేరారు.

ప్రకాశం ప్రభుత్వంలో విశ్వాసం

బళ్లారిజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశ నిర్ణయం

ఆదవాని, ఫిబ్రవరి 12.— నిన్న సాయంకాలం (ఆంధ్ర) బళ్లారిజిల్లా కాంగ్రెస్ ప్రథమ సర్వసభ్య సమావేశం కోస్గి గ్రామంలో శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టిగారి అధ్యక్షతన జరిగింది.

42 సభ్యులలో 80 మందికి పైగా హాజరైనారు.

ప్రథమంలో ఈ సంవత్సరపు ఆదాయవ్యయపు పట్టీని ఆమోదించారు.

1942 సంవత్సరం ఆగస్టు ఉద్యమంలో పాల్గొని జయిలునుంచి విడుదలైన తరవాత, క్షయరోగపీడితులై చనిపోయిన వీరభద్రయ్యగారి భార్యకు రూ. 200/లు విరాళమిచ్చుటకు తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ జిల్లానుండి ఎన్నుకోబడిన యం. యల్. ఏ. లు ఇదివరకు తమ నియోజకవర్గాలలో ప్రచారం చేసి, ప్రజల కష్టనిష్ఠూరాలను విచారింపకుండా వద్దంగా వుండుటను సభవారు తీవ్రంగా ఖండించారు.

ప్రధాని ప్రకాశంగారి మంత్రివర్గంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఇప్పుడు ఈ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి కుట్రలుపన్నుతున్న శ్రీ బి. గోపాలరెడ్డి, కామరాజనాడార్, డాక్టర్ రాజన్ ప్రభృతులను తీవ్రంగా ఖండిస్తూ, ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ తీర్మానంపై శ్రీయుతులు నారాయణస్వామి, మాజీ జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు వి. లోకరెడ్డి యింకా యితర ప్రముఖులు మాట్లాడారు.

ఈ బళ్లారి జిల్లా రాజకీయ మహాసభ నొకటి జరుపవలెనని కూడా తీర్మానించారు.

రాబోయే ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభకు చొద్ద నాట్యయబ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

హిందూస్థాన్ సేవాదళం

పలాసాలో ఆఫీసర్ల శిక్షణ శిబిర సంస్థాపన

బెజవాడ, ఫిబ్రవరి 9.— ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెస్ సంఘంవారి హిందూస్థాన్ సేవాదళం బోర్డు కార్యదర్శి ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర "హిందూస్థాన్ సేవాదళ ఆఫీసర శిక్షణ శిబిరం", ఉత్తర విశాఖజిల్లా పలాసాలో మార్చి 1 వ తేదీ నుంచి ప్రారంభించుటకు అవసరమైన పనులు సాగింపబడుతున్నవి.

"ఇటీవలనే, తాలూకాకు ఒకరు చొప్పున, కనీసం జిల్లాకు పికరుగు చొప్పున ఆఫీసర్లశిక్షణ పొందగోరు యువకులు, మహిళలను పంపమని కోరుచో అవసరమైన దరఖాస్తు ప్రమాణపత్రాలు, వివిధ జిల్లా కాంగ్రెసు సంఘాలకు పంపివున్నాము.

"ఆఫీసర్ల శిక్షణ పొందగోరు వ్యక్తుల దరఖాస్తులను, ఈ నెల 15 వ తేదీలోపుగా, ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు కార్యాలయానికి విధిగా పంపవలసినదని, వివిధ జిల్లా కాంగ్రెసు కార్యదర్శులను కోరుతున్నాము.

"దరఖాస్తులను పంపునపు, శిక్షణ నిమిత్తం పంపబడే ఆఫీసరుల యూనిఫారం కుట్టించే నిమిత్తం వారి వారి కొలతలు, డ్రెస్సు ఖర్చుల క్రింద ఒక్కొక్కరికి 60 రూపాయల చొప్పున పై కార్యాలయమునకు పంపవలెను. శిక్షణార్థం వచ్చేవారు, తమతమ చెంబులు, గ్లాసులు, పక్కలు తామే తప్పక తెచ్చుకోవలెనని కోరుతున్నాము."

గన్నవరం తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యుల సమావేశం ఫిబ్రవరి 20 వ తేదీ పగలు 2 గంటలకు గన్నవరం తాలూకా కాంగ్రెసు ఆఫీసులో జరుగుతుంది.

ప్రస్తుతం గవర్నమెంటువారు వేరుశెనగపై విధించిన కంట్రోలు రైతులకు నష్టదాయకంగా వుండుటవల్ల, దానిని త్వరలోనే తీసివేయవలెనని ప్రభుత్వాన్ని కోరినారు

'ఆంధ్రా రహట్'

60' అడుగుల లోతువరకు బావులలోనుంచి నిరుతోడును



★ బలిష్ఠమైన పనిముట్లు ★ హెచ్చు మన్నిక ★ తక్కువ పవితనము ★ ఖర్చులేని నడక ★ సరసమైన ధర

నారింజ, పసుపు, పొగాకు తోటలకు యెంతలోతు బావులనుంచి అయినను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుమోటల నీరు కడుసులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:

డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
బెజవాడ

సోల్ ఏజంట్లు:

ఆంధ్రా యింజనీరింగ్ కంపెనీ
ఇంజనీర్లు - - - - బెజవాడ

ఏజంట్లు: జి. సుబ్బరాజు,
మేనేజరు, వై. యమ్. అండ్ సన్సు, పార్కురోడ్డు, బెజవాడ.

గోల్డెన్ పాలసుగంది కాఫీ పౌడరు
తెనాలి

పాలసుగంధి, గులాబి, అశ్వగంధి, సరస్వతి, శతావరి మొదలగు మూలికలతో యీ పౌడరు తయారుచేయబడినది. విశ్వమూ వాడిన అజీర్తి, మలబద్ధకములను పోగొట్టి శరీరమునకు బలము, ఉత్సాహము నిచ్చును. అందరూ వాడవచ్చును. 1/8 పౌను ప్యాకెట్టు నాల్గణాలు. 16 అరకప్పులు అగును. ఏజెన్సీ వివరములకు వెంటనే వ్రాయండి:

వేముల సుబ్బారావు, ప్రొప్రయిటరు,
గోల్డెన్ కాఫీ, తెనాలి.

గుండెజబ్బు

ప్రమాదకరమైన యీ వ్యాధి అకస్మికముగ వచ్చి అపాయమును గల్గించుచున్నది. హార్టోజన్ గుండెజబ్బుల నన్నిటిని రాసియుం అపుసు వచ్చిన వానిని నివారించును సీసా 1 కి ఖరీదు రు 3-4-0. పోస్టేజీ ప్రత్యేకము.

అన్నిచోట్లను ఏజెంట్లు కావలెను.

తెనాలి. శ్రీ సుబ్బిశెట్టి హనుమంతరావు
గుంటూరు. పాపిరెడ్డి సింహాచలం
నరసారావుపేట. రత్నాకర ఫార్మసీ
దుగ్గిరాల. పల్లెమ్ము ట్రేడింగు కంపెనీ

ఆంధ్ర కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్సు, దుగ్గిరాల, (ఎస్. ఇండియా)

చిత్రకోట్ - కొండా గిరిమూలిక

7.3.47 పౌర్ణమినాటి రాత్రి ఒక్క మోతాదు సేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఇంగ్లీషులో స్పష్టంగా వ్రాయాలి

Manager,
VISHWA KALYAN KARYALAYA,
CHITRAKOT, U. P.

మీకు 'ఆస్పిరిన్' అవసరమైతే ఒక

"ఆస్పిరిన్" తో నూతనముగ తయారైనది:

పరిశుద్ధమగు "ఆస్పిరిన్"తో అహారకోశమునకు శమనముచేయునదియు, ఆమ్ల పిత్తమును హరించునదియునగు ప్రసిద్ధిపొందిన "అలకాల్"ను శాస్త్రీయపద్ధతులతో తయారుకాబడినది "అలసిల్" బిళ్లలవలన 5 గొప్ప సుగుణములు కలవు.

1. త్వరలో నొప్పిని తగ్గించును.
2. జీర్ణశక్తిని వృద్ధిచేసి, ఆహారకోశమును బాగుచేయును.
3. ఎక్కువగా తయారైన ఆమ్లమును హరించును.
4. చెవులగుండముట, ప్రమాదము కలుగనియ్యదు.
5. మందుఅభ్యాసము కలుగనియ్యదు.

చాలాకాలమునుండి ప్రముఖవైద్యులు, శాస్త్రజ్ఞులు నొప్పిని నివారించుటకు వాడబడినది.

"ఆస్పిరిన్"తో తయారైన క్రొత్తరకపు బిళ్లలు

"అలసిల్" బిళ్లలను తల నొప్పి, పడిశెము, పళ్ల నొప్పి, కీళ్ల నొప్పులు, తుంటినొప్పులు, నడుము నొప్పి, కొంతకాలమునకు తిరిగివచ్చు నొప్పులు, చలి తీసిపోవుట, ఆమ్లపిత్తమువలన కల్గు జీర్ణవ్యాధిసంబంధ రోగములు వాడుడు. అన్ని షాపులలోను, కెమిస్టుల వద్దను దొరకును.

మేక్లియోడ్ అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ 16. బ్యాంకు వీధి బొంబాయి. మెయిల్ 10 కిరా. పా. సి. కుడురాయంలో కొలును

శ్రేష్ఠమైన కోయంబుత్తూరు చీరలు
కరణా స్పెషల్

(80, 100 నంబర్లు) 5, 6, 7, 8, 9 గజములలో లభిస్తాయి.

ఉత్పత్తిదారులు, హోల్‌సేల్ వ్యాపారస్థులు:

కరణా వి. ఎల్లయ్యచెట్టి అండ్ బ్రదర్,
రంగే గౌండర్ వీధి,　　కోయంబుత్తూరు, ఎస్. ఐ. రైల్వే



ఈ లాంపులు, స్టవ్‌లు దిగుమతి యైన వరుసలకంటె శ్రేష్ఠమైనవని స్పష్టంగా యిప్పటికి నిరూపితమైనది. గారంటీ చీటీ యిద్దాం. రంగు శ్రేష్ఠత్వమునకు హామీ.

DAZZLE PRODUCTS LIMITED
42/1, CHETLA ROAD, ALIPORE, CALCUTTA.

మద్రాసు రాజధానిలో (సంస్థానాలతో సహా) సోల్ డిస్ట్రిబ్యూటర్సు:—
M/S కె. రాంసన్ అండు కో (1916) 228, పూనమల్లి హైరోడ్డు, మద్రాస్.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:
గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కాల్వూరు, ఏలూరు, కలుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

IODISAL అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. ఏలేపనాహారాలు పనివేసి, నరాలను పరిపుష్ఠి స్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, దుంటినొప్పి, తామర, పుండ్లు, మొదలు మొదలు సవ్యమైనవాటిని తప్పక చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

త్వరలో విడుదల

★

లక్ష్మీకాంత

జయమ్మ

నటించిన

శ్రీ వెంకట్రామా

పిక్చర్సు వారి

★ బ్రహ్మరథం ★

దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి, బి. ఎ.

స్త్రీలకు మాత్రము

దేశాయిగారి

వనితా జీవన్

అకాల బహిష్టు, శ్వేతరక్త ప్రసరములు, ఋతుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును. బుడ్డి 1 కి రు. 1-8-0

దొరకుచోట్లు:—

బెజవాడ:—చంద్రమౌళీశ్వర కంపెనీ.

రాజమండ్రి:—ఈశ్వరదాస్ కంపెనీ.

వెల్లూరు:—ఆర్యన్ ఫార్మసీ, లాంగురోడ్.

క్యాటలాగు కావలసినవారు

ఈ క్రింది విలాసమునకు వ్రాయవలయును.

దామోదర్ అండ్ కో

113, నైనియప్పనాయకవీధి, పి. టి. మద్రాసు

1. పరబ్రహ్మానంద పరిపూర్ణ బోధామృతం పరమాత్మను సూక్ష్మముగా తెలిసికొను జ్ఞానయోగ శాస్త్రం 5-0-0. 2. సంగీత కృతి దర్పణము 1, 2 భాగములు 4-0-0. 3. స్వరవర్ణ సుధానిధి 1-8-0. 4. విదేశీగలు 4 గల పెట్టె 0-14-0 5. వీణతీగలు ఏ నెంబరైనను 1 కి 0-6-0. ఇళ్ల వెంకన్న అండు సన్సు, కాకినాడ.

గుర్రం మార్కు

అమృతాంజనము

కృష్ణా, గుంటూరు ప. గోదావరి జిల్లాలకు

సోల్ ఏజంట్లు:

వియోకాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ.

రాజ్ సిరాలు

ఫౌంటెన్ కలములకు ప్రశస్తమైనవి.

అన్నిరంగులలోను, అన్నిచోట్ల దొరకును.

వర్తక వివరములకు:

వి. ఎస్. కుమారన్ అండ్ బ్రదర్సు

చీరాల

There is none better than

JAMUNA

HERBAL OINTMENT

A Magic Cure for Wounds, Cuts, Burns, & All Skin Diseases

జమున

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జిమొదలగు సమస్త చర్మవ్యాధులను మాన్పుటలో పేరుగాంచినది.

PISAY CHEMICAL WORKS, GUNTAKAL.

అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

డాక్టర్ అప్పారావుగారి "గనోసైడ్"

గనేరియావ్యాధి ప్రారంభములోగాని, దీర్ఘకాలమునుండి యున్నదిగాని స్త్రీ పురుషులకు ఎనిమిది రోజులలో నివారణ కాగలదు. అనేకమంది వాడియున్నారు వెల డబ్బా రు 5/- (అయిదు రూపాయలు). అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.

సోల్ ఏజంట్లు.—

వి. సేతురాం అండ్ కో

గాంధినగరం - - - బెజవాడ

కృష్ణా, గుంటూరు, నెల్లూరు అండ్ సీడెడ్ జిల్లాలకు ఏజంట్లు:

మెట్రో స్టోర్సు, గాంధినగరం, బెజవాడ

లకోటాప్రశ్నలు

1 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్లువేసిపంపిన దేవీమహిమచే ఫలితములువ్రాసి మీ సీళ్లకవరుసహా పంపుదును రు 2. సంగం ఫలితం నెలవారీ రు 3-8 పంపుడి నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు వేయుటక్కరలేదు ఆయుర్వేద చికిత్స. తెలని రంగునుమార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును గుణంకానిచో డబ్బు వాపసుచేయబడును తెలుపు కొంచమైయుండిన రు 2/- ముప్పతిక్కయుండిన రు 3-8-0 పూర్తిగా యుండిన రు 5/-.

సమస్తం.—ఇది మెదడుకు కంటికి మంచి బలమునిచ్చు ఔషధము.

S. S. GUPTA PHARMACY

(AD) GOLBAGICHA P.O., GAYA.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express Press 100 Wallajah Road, Mount Road, Madras.

రూపవాణి

అమెరికాలో విదేశచిత్రాలు చెలామణీ కావాలంటే....

హాలీవుడ్ నుంచి ఇటీవల జోసెఫ్ ఇగ్నేషస్ బ్రీన్ లండన్ వెళ్లారు. బ్రిటిష్ చలన చిత్ర నిర్మాతలకు కొన్ని సలహాల నీయడానికే ఇతడు లండన్ వెళ్లారు. ఇతణ్ణి హాలీవుడ్ సెన్సార్ అని అంటారు.

బ్రిటిష్ చలన చిత్రనిర్మాతలు తమ చిత్రాలను అమెరికాలో మార్కెట్ చెయ్యడానికి విశ్వప్రయత్నంచేస్తారు. చివరకు తమ చిత్రాలు సర్వసామాన్యంగా విడుదలకాక, ఉబ్బురాక నష్టపడుతూ వుంటారు

అమెరికాలో చలన చిత్రాలను ఆమోదించడానికి ఒక "కోడ్" వున్నది. ఈ కోడ్‌లో వివరించబడిన నిబంధనలకు అనుగుణ్యంగా తయారైతేనే అమెరికన్ చిత్రాలేమి, విదేశీయ చిత్రాలేమి అమెరికా అంతట విడుదల పొందగలవు వేర్వేరు దేశాలలోని సెన్సార్ నిర్బంధాల అనుభవాన్ని పురస్కరించుకొనే హాలీవుడ్ చలన చిత్రనిర్మాతలు తమకు తామై కొన్ని షరతులను నిర్ణయించారు. ఆ షరతులను అమెరికన్ చిత్ర ఆమోదక సంఘానికి అందజేశారు.

ఈ షరతులకు లోబడి చలనచిత్రం తయారు చెయ్యడంవల్ల ఎట్టి కొత్త చిక్కులకు అవకాశం లేకుండా పోతూవుంటుంది ఈ షరతులకు అనుగుణ్యంగా తయారైనపుడు ఈ సంఘం ఏచిత్రాన్ని అయినా ఆమోదిస్తుంది అమెరికాలోని థియేటర్లను కంట్రోల్‌చేసే పెద్దఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ సంస్థలు ఈ సంఘంచే ఆమోదించబడని చిత్రాలను విడుదల చెయ్యవు.

ఈ సంఘం విధించిన నిబంధన లన్నిటికీ సమంజసమైన కారణాలు నిరూపించబడుతున్నవి. ఈ కారణాలను బ్రిటిష్ చలనచిత్ర నిర్మాతల సంఘంద్వారా నిర్మాతలందరకూ విశదీకరించడానికే ఇతడు అమెరికానుంచి లండన్ వెళ్లాడు.

బ్రిటిష్ చలనచిత్రాలను అమెరికన్ ప్రజలు చూచి, హర్షించాలంటే నిర్మాతలు వాటిని అమెరికన్ ప్రజల అభిరుచులకు, పరిస్థితులకు అనుగుణంగా తయారుచెయ్యాలని సూచిస్తూ ఇతడు ఇలా అన్నాడు:

"కొంతమంది బ్రిటిష్‌ప్రజల అభిరుచులకు అనువుగా చిత్ర నిర్మాణం కొనసాగించవలసిన అవసరమేమిటి? అమెరికనుల మనస్సుకు వచ్చేటట్లుగా ఎందుకు చిత్రాలను నిర్మించి, బ్రిటిష్ నిర్మాతలు తమ వ్యక్తిత్వాన్ని, జాతీయతను చంపివేసుకోవాలి అని ప్రశ్నిస్తున్నారు. మరి కొందరు అమెరికాలో ప్రదర్శింపబడే బ్రిటిష్ చిత్రాలు బ్రిటిష్ సాంప్రదాయాలను, నడవడిని, ఆచారవ్యవహారాలను ప్రతిబింబించాలి, అప్పుడే వాటి విశిష్టత అంటున్నారు.

"వీరు చెప్పినది ఎవరూ కాదనరు. కాని బ్రిటిష్ నిర్మాతలు తమ చిత్రాలు అమెరికన్ ప్రజలకు అర్థమయ్యేటట్లు తయారుచెయ్యడం అవసరమనే నేను వాదిస్తాను అమెరికన్ చిత్రాలు బ్రిటన్‌లో చలామణీ అవుతున్నాయి. కనుకనే బ్రిటిష్ నిర్మాతలు అమెరికన్ చిత్రాలను కొన్ని సందర్భాలలో అనుకరిస్తున్నారు. అయితే బ్రిటిష్ చిత్రాలను అమెరికన్ నిర్మాతలు అనుకరించడం లేదు. అలా అనుకరించే పరిస్థితి ఇంతవరకు ప్రాపించలేదు."

బ్రిటిష్ చిత్రాలలో కథ కంటిన్యూయిటీ, సంభాషణల కంటిన్యూయిటీ అమెరికన్ ప్రేక్షకులకు అర్థంకాకపోవడమే గొప్ప చిక్కు అనీ, అటువంటివి లేకపోవడమే అమెరికన్ చిత్రాలలోని విశేషమనీ ఇతడు అంటున్నాడు.

బ్రిటిష్ చిత్రాలలో సంభాషణలు చర్వితచర్వణం కావడంలోపం హెచ్చు అనీ, అవి తాము తీసివేయకపోతే అమెరికన్ ప్రేక్షకులు చూచి కడుపుబ్బేటట్లు నవ్వి హేళనచేస్తారనీ ఇతడు అన్నాడు.

తమ సంఘంతో సహకారం నెరపుతూ, అమెరికన్ కోడ్ కనుగుణంగా బ్రిటిష్ చిత్రాల నిర్మాణంపై సలహా నీయగలవారు ఎవరైనా హాలీవుడ్‌లో వుండడం తమ అభిమతమనికూడా ఇతడు అన్నాడు.

బ్రిటన్‌పట్ల అమెరికాకు అభిమానం వుంది కనుకనే—బ్రిటిష్ చలన చిత్రాలకు అమెరికాలో మార్కెట్ ఏర్పాటుకావడం తమ వాంఛితం కనుకనే తాను అమెరికానుంచి ఇంగ్లండుకు ఇంత దూరం వచ్చానన్నట్టి ఇతడు వివరించాడు.

కాగా అమెరికాలోను, ఇతర దేశాలలోను తమ చలన చిత్రాలను ప్రదర్శింపజేయగోరే భారత చలనచిత్ర నిర్మాతలుకూడా ఈ నిబంధనలకనుగుణంగానే చలనచిత్రాలను తయారు చెయ్యడం యుక్తం.

ఈ సందర్భంలో మన దేశంలోని సెన్సార్ విధానాన్ని గురించి చర్చించడం అప్రస్తుతం కాదు.

మన దేశంలోకూడా సెన్సార్ నిబంధనలు ఆక్షేపణీయంగా వుంటున్నవి జుగుప్సాకరమైన, అవినీతికరమైన దృశ్యాలుకల చిత్రాలు కొన్నిటిని సెన్సార్‌లు ఆమోదిస్తున్నారు కొన్ని సందర్భాలలో ఎట్టి అవినీతికి తావులేని ఘట్టాలు గల చిత్రాలే సెన్సార్ నిర్బంధాలకు గురి అవుతున్నవి.

భారత ప్రభుత్వమేమి, రాష్ట్రీయ ప్రభుత్వమేమి సెన్సారింగ్ విషయంలో అమెరికన్ ప్రొడక్షన్ కోడ్ ఆఫీసు వారివలెనే కొన్ని నిర్దిష్ట నిబంధనలను ఏర్పాటుచేసి, నిర్మాతలకు సౌలభ్యం కలిగించడం యుక్తం.

ఈ సందర్భంలో నిర్మాతలుకూడా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చెయ్యడం, తాము ఒక నిర్దిష్ట విధానాన్ని ఏర్పాటు చేసుకొని వ్యవహరించడం అవసరం.

'గ్రీన్ ఇయర్స్' చిత్రంలో హాలీవుడ్ నటీ బెవర్లీ టేలర్

చెన్నరాష్ట్రంలో పంచదార ఉత్పత్తి

కొత్తఫేక్టరీల నిర్మాణానికి ఏర్పాట్లు: అసెంబ్లీలో మంత్రి గిరిగారి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 14—

చెన్నరాష్ట్రంలో వర్నాడుగు పంచదార ఫేక్టరీలున్నవని, 1945-46 సంవత్సరంలో మొత్తం 52,710 టన్నుల పంచదార వీటిలో తయారైందని ఈనాటి మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో మంత్రి శ్రీ వి. వి. గిరిగారు తెలిపారు. తంజావూరు, తిరువాడి సమీపంలోను, తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలోను, హిందూపూర్, మంగళూరు, చిత్తూరు, అనకాపల్లి, కొడైకెనాల్ మరికొన్ని ఇతర ప్రదేశాలలోను కొందరు పంచదార ఫేక్టరీలు స్థాపించనుద్దేశించారని ఈసందర్భంలో ఆయన తెలిపారు.

ప్రభుత్వంవారే పంచదార ఫేక్టరీలు నడిపించడం గురించి యోచిస్తున్నారని పంచదారకొరతను తీర్చడం నిమిత్తమై కొత్త ఫేక్టరీలు స్థాపించుటకు వీలైనంత త్వరలో ప్రయత్నిస్తారని, జనాబ్ పోకర్ సాహెబ్‌కు సమాధానమిచ్చారు.

ఈ రాష్ట్రంలో బిర్లాలం పెనీవారుగాని, డాల్మియా కంపెనీవారుగాని పంచదార ఫేక్టరీలు స్థాపించదలచినట్లు తమకు తెలియదని బీగమ్ మీర్ అమీరుద్దీన్‌కు మంత్రి గిరిగారు తెలిపారు.

నూలు ఎగుమతి

సలహాదారుల ప్రభుత్వకాలంలో భారతీయులకు చెందిన మిల్లులలో తయారైన నూలు ఎగుమతినే రాష్ట్ర టెక్స్‌టయిల్ కమీషనర్ కంట్రోలుచేసి, బ్రిటిష్‌వారికి చెందినవాటిని విచ్చలవిడిగా వదిలేశారని మంత్రి గిరిగారు వి. వెంకటేశ్వర్లుగారికి సమాధాన మిచ్చారు.

చేనేత పారిశ్రామికులకు తగినంత పని కల్పించడం విషయమై కేంద్రప్రభుత్వంవారితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారని, పారిశ్రామికుల ఇబ్బందులు తమకు పూర్తిగా తెలుసునని అన్నారు.

చేనేత పారిశ్రామిక కేంద్రాలలో ప్రభుత్వం వారు రేషన్‌షాపులు నెలకొల్పి నేత పారిశ్రామికులకే సరాసరి సరకు అందజేసే ఏర్పాటు గురించి ఆలోచించవలసి ఉన్నదని, హరిజనుల కోటాను హెచ్చించడం గురించి పరిశీలిస్తారని మరొక సభ్యునికి బదులు చెప్పారు.



"ఉయ్ టూ" చిత్రంలో మాస్టర్ మహాలింగం

చిత్రజగతి

శ్రీ వెంకట్రామా పిక్చర్సు వారి "బ్రహ్మరథం" చిత్రం ఉగాదినాటికి విడుదల కాగలదని తెలుస్తున్నది.

* * *

శ్రీ శారదా ప్రొడక్షన్సువారి ... చిత్రం ... పూర్తి అయిపోయిందని త్వరలోనే విడుదల కాగలదని అంటున్నారు.

* * *

ప్రభాత్ ప్రొడక్షన్సువారు ... నెలలో "... అనే చిత్రాన్ని ప్రారంభిస్తారు.

* * *

... వారి ... చిత్రం షూటింగు చేస్తున్నారు ... వేశారు.

4వ పేజీ తరువాయి

హాసం మానవచరిత్ర చెప్పదు చరిత్ర ఎల్లలతో సహా చెబుతున్నది. కాని ఇతిహాసచరిత్రలో అమంగళం ఆనేదిలేదు ఏదిచెప్పినా కళలన్ని విషయప్రపంచములోనే చెప్పాలి లేకపోతే కవిత్వంలేదు ఇది వ్యంగ్యం వ్యంగ్యంలేకపోతే జగత్తును జడంగా చేస్తున్నామన్నమాట ఇంద్రియములద్వారా అతీంద్రియములైనవానిని ఎట్లు తెలుసుకొనవలయునో తెలిపేదే కళ, కవిత్వం

అజంతాలో ఒకబొమ్మవుంది. తల్లి పిల్లడు ఉన్నారు. తల్లి బిడ్డనుచూపి బేయివేసినది వారిద్దరు ఏదో చూస్తూవున్నారు. అంతే అది గుంభనగావుంది. తల్లి పిల్లడిమీద చేయివేసినది కాని తల్లికి పిల్లడిపైగల ప్రేమ తెలుస్తోంది వారిద్దరు ఒకవైపు చూస్తూన్నారు, దానితో బుద్ధుడు వస్తూనాడని తెలుస్తోంది ఆ భావం మీరు పొందాలంటే మీరు చక్కని యూహలను చూడాలి

ఇండియనులు కృతిచేసిన తంబూరవలె ఉండాలి. ఈ ప్రాచీన మొగలి ... గొప్ప ఉపాసన కావాలి ... ఉండకూడదు, ... లోకానికి ... మిరపకాయ ... "

... శ్రీ ... గారి ... "అనార్కలి"లో కొన్ని రంగములు నాటకప్రదర్శనములు జరిగినవి

4వ పేజీ తరువాయి

విశాఖపట్నం జిల్లా విభజన

ఆపవలెనని ప్రధానివద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 12—

విశాఖపట్నం జిల్లానుంచి ఎన్నికోబడిన అసెంబ్లీ కౌన్సిల్ సభ్యులు నేడుదయం ప్రధానివద్దకు రాయబారంపోయి మద్రాసు ఒరిస్సా ప్రభుత్వాల మధ్య సరిహద్దు తగాదా తీరేవరకు విశాఖపట్నం జిల్లా విభజనను ఆపుచేయవలెనని కోరారు.

గుంటూరు, ఫిబ్రవరి 12—

ఫిబ్రవరి 21వ తేదీని గుంటూరులో జరుపబడ ఏర్పాటు చేయబడిన అఖిలభారత నూనె విత్తుల, పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలు వాయిదా వేయబడ్డవని సంఘ కార్యదర్శి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ప్రకటిస్తున్నారు.

పాలస్తీనా సభ సమాప్తి

సమస్యపై మిత్రరాజ్యసమితికి పిర్యాదు చెయ్యడమే బ్రిటిష్‌ప్రభుత్వ నిర్ణయమని త్వరలోనే పార్లమెంట్‌లో సమగ్ర ప్రకటన జరగగలదని బెవిన్

లండన్, ఫిబ్రవరి 14—

పాలస్తీనా సమస్యపై తాను చేసిన ప్రతిపాదనలను ఇటుపై జరగదగు చర్చలకు ప్రాతిపదికగా యూదీయులుగాని, అరబ్బులుగాని అంగీకరించే అవకాశం కనిపించనందున, ఈ సమస్య నంతటిని మిత్రరాజ్య సమితి సమ్ముఖాన ప్రవేశపెట్టడానికే బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని నేటి పాలస్తీనా సభ అంతిమసమావేశంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ అరబ్ ప్రతినిధులతో అన్నాడు.

పాలస్తీనా విభజనకుగాని, యూదు శరణార్థుల వలసకుగాని అవకాశమిచ్చే ఎట్టి ప్రతిపాదనలైనా పాలస్తీనా సమస్యాపరిష్కారానికి ప్రాతిపదికగా గ్రహించబోమని అరబ్ ప్రతినిధివర్గ నాయకులు పునరుద్ఘాటించారు.

పాలస్తీనాసభసందర్భంలో చూపిన సుహృద్భావానికి, సహకారానికి బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, వలసశాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్సులు అరబ్ ప్రతినిధులను అభినందించారు

త్వరలోనే పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం పార్లమెంటు సభలో ఒక సమగ్ర ప్రకటనను చెయ్యగలదని వీరికి తెలుపబడింది.

యూదు ఏజన్సీ నాయకులు కూడా కొలది రోజులలోనే పాలస్తీనాకు తిరిగి వెళ్ళిపోనున్నారు. అమెరికాలో నివసించే యూదునాయకుడు మోషే షెర్తాక్ పాలస్తీనా సందర్శనకు సమాయత్తమౌతున్నారు. యూదు ఏజన్సీ కార్యవర్గాధ్యక్షుడు డాక్టర్ డేవిడ్ బెన్‌గురియన్‌కూడా పాలస్తీనాకు తిరిగి వెళ్ళిపోతున్నారు.

యూదీయ కేంద్రసంఘం యూరోప్‌లోగాని అమెరికాలోగాని సమావేశమై, కర్తవ్యాన్ని నిర్ణయించగలదని తెలుస్తున్నది.

ముగ్గురు యూదు దౌర్జన్యవాదులకు ఉరిశిక్ష

జెరూసలెం, ఫిబ్రవరి 14—

మేజర్ పాడీ బ్రెట్ అనే బ్రిటిష్ ఉద్యోగిని, మరి కొందరు సార్జెంటులను డిసెంబర్ 29వ తేదీని యూదు దౌర్జన్యవాదులు కొరడాలతో కొట్టినవాటి రాత్రి ఆయుధాలను వెంటపెట్టుకు తిరిగినందుకు ముగ్గురు యూదుయువకులకు జెరూసలెంలోని బ్రిటిష్ సైనిక న్యాయస్థానం మరణదండన విధించింది.

పాలస్తీనాలోని బ్రిటిష్ సేనాని సర్ ఎవిలిన్ బార్కర్ మంగళవారంనాడు పాలస్తీనానుంచి వెళ్లిపోవడానికి పూర్వమే ఈ శిక్షలను ధ్రువపరిచాడు.

బ్రిటన్ బొగ్గు సమస్య

ట్రూమన్ వాగ్దానంపై అట్లీ ఆమోదం

లండన్, ఫిబ్రవరి 14—

యూరోప్‌లోని దేశాలకు 2,50,000 టన్నుల బొగ్గును గొనిపోతున్న ఓడలను బ్రిటన్‌కు పంపించగలనని ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన వాగ్దానానికి ఆయనను అభినందిస్తూ, బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ సన్న ఒక సందేశాన్ని అందజేశారు.

పరిస్థితిలోని క్లిష్టత పూర్తిగా తొలగిపోయినట్లు చెప్పడానికి అవకాశం లేనప్పటికీ గండం గడవగలదనే ధైర్యం నిన్న, ఇవాళ ఉదయం సిసర్ల ను కనిపించినవని బొగ్గు, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రివర్గం నేడు ప్రకటించింది

బ్రిటిష్‌ప్రధాని మిస్టర్ అట్లీ, ఇతరమంత్రులు, బొగ్గు సరఫరా సంఘసభ్యులు నేడు సమావేశమై, పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంగురించి చర్చించారు తావరణం పూర్తిగా తెరిపి ఇచ్చేదాకా, ఏ నిర్ణయం జరగదని తెలుస్తున్నది.

బొగ్గుపరిస్థితిమైన క్లిష్టపరిస్థితి కారణంగా ... కంపెనీ 14,800 మంది పనివారిని కొలువునుంచి తొలగించింది.

బ్రిటన్ బొగ్గుపరిస్థితిమై ఏర్పడిన విషమపరిస్థితి మూలంగా ఇనుము, ఉక్కు పరిశ్రమలు జాతీయం చెయ్యడం సంకల్పంలో బ్రిటిష్ ప్రభుత్వం స్వీకరించిన ప్రణాళిక వెనకబడిపోతున్నది

లాహోర్, ఫిబ్రవరి 13—

అఖిలభారత స్పెషల్ ... ఈ నెల 21, 22, 23 తేదీలలో ... జలంధర్ జిల్లా మేజిస్ట్రేటు అనుమతి నియ్యలేదు.

ఇండియాలో అమెరికా రాయబారి నియామకం

వెంటనే జరగాలని అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు సెల్లర్ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—

భారతదేశంలో అమెరికన్ రాయబారి నియామకం విషయమై బ్రిటన్ ఉదాసీనత వహిస్తున్నదని భారత ప్రభుత్వం భావించకుండా అమెరికా ప్రభుత్వం తక్షణం భారతదేశంలో వారి రాయబారిని నియమించాలని నిన్న అమెరికన్ కాంగ్రెస్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు మిస్టర్ ఇమ్మాన్యుయల్ సెల్లర్ అమెరికా ప్రభుత్వాన్ని కోరాడు.

మిస్టర్ సెల్లర్ చేసిన ప్రకటనలో ఇలా వున్నది:

"చైనా వ్యవహారాలలో బ్రిటన్ కలుగజేసుకోకుండా వుంటున్నందుకు ప్రతిగా భారత దేశ వ్యవహారాలలో అమెరికా కలుగజేసుకోకుండా వుండేటట్లు బ్రిటన్, అమెరికాలు ఒక ఒడంబడిక చేసుకొన్నవనే, అభిప్రాయం ప్రబలంగా వున్నది. ఇది నిజంకాదని నేను ఆశిస్తున్నాను.

"మనకు చైనాలో ఎంతహక్కువున్నదో భారతదేశంలోకూడా అంతహక్కు వున్నది. పై ఆరోపణ నిజమే అయినట్లయితే అమెరికాచే నియమించబడ్డవ్యక్తి అర్హత విషయమై ఆలోచించడం బ్రిటన్ కింకా తెమలలేదన్నమాట. ఈ మొండితనం చాలా ప్రమాదకరమైనది. బ్రిటిష్ పక్షపాతి ఎవరూ యీ పదవికి నియమించబడకూడదు. అలా జరిగితే భారతీయులు హర్షించరు

"భారతదేశం క్రమంగా బ్రిటన్‌కు దూరమై పోతున్నది. మనం భారతదేశంలో రాయబారిని నియమించడం ఇంకా ఆలస్యం చేస్తే బ్రిటిష్ వాణిజ్యానికి గొప్పలాభం చేకూరి అమెరికన్ వ్యాపారం దెబ్బతింటుంది."

విదేశాలలో ప్రభుత్వ ప్రచారకశాఖ

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—

భారత ప్రభుత్వపక్షాన అమెరికాలోనున్న విదేశ ప్రచారశాఖను గురించి ఢిల్లీ అసెంబ్లీలో నేడు ఉదయం సేట్ గోవింద్‌దాస్ పృచ్ఛచేస్తూ యీ శాఖ యిదివరలో భారతదేశానికి ప్రతికూలంగా ప్రచారం చేసినందున ఆ శాఖలో పనిచేసేవారిని తొలగించి కొత్తవారిని నియమిస్తారా అని అడిగారు. ప్రచురణశాఖాసభ్యుడు సర్దార్ వల్లభాయిపటేల్ అందుకు యిలా సమాధానం చెప్పారు:— ఇదివరలో ఉన్న ప్రభుత్వకాలంలో ఏమిజరిగిందో నా కది సంబంధించినదికాదు ఇప్పుడు వాషింగ్టన్‌లో భారత ప్రభుత్వప్రతినిధిని నియమించాము. ఆయన అధికారాన్ని స్వీకరించాక ఏ అభిప్రాయాలు తెలియజేస్తే ఆవిధంగా యీ శాఖలో మార్పులు చేస్తాము. ఈ సంవత్సరం ఇండియన్ ఇన్ఫర్మేషన్‌శాఖకు 6,30,800 రూపాయలు బడ్జెటులో ఏర్పాటుచేయబడింది.

సేట్ గోవింద్‌దాస్:—

ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యీ శాఖ భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేసినట్లు ప్రభుత్వమునకు తెలుసా?

సర్దార్ పటేల్:—ఆ శాఖోద్యోగులు అప్పట్లో ఉన్న ప్రభుత్వంపట్ల భక్తితో పనిచేశారు వారే యిప్పుడు యీ ప్రభుత్వంపట్ల భక్తితో అదివరలో వలెనే పనిచేయగలరు. (నవ్వు)

మద్రాసు, ఫిబ్రవరి 13—

వి. ఎస్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం పీపుల్సుపార్కులో జరిగిన ... పరిపాటి సాధారణ ... సభలో ... ఈ నూతన ... ఉరిశిక్ష ... చెయ్యాలని ... నిర్ణయించారు ... ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రధానాంధ్ర కేంద్రములలో!

ది 22-2-47 శనివారం మొదలు

శోభనాచల వారి

★ గొల్లభామ ★

★ కృష్ణవేణి ★ అంజలీదేవి ★ రఘురామయ్య ★ కోటిరత్నం వెల్లంకి ★ రేలంగి నటించినది

డైరెక్టరు: సి. పుల్లయ్య

బెజవాడ	మారుతీ	విజయనగరం	పూర్ణా
గుంటూరు	రాధాకృష్ణ	భీమవరం	మారుతీ టాకీస్, 27—2—47 మొదలు
రాజమండ్రి	మినర్వా	మచిలీపట్నం	బృందావన్
కాకినాడ	మినర్వా		

Distributors Except for Mysore and Nizams:

CHAMRIA TALKIE DISTRIBUTORS

Madras—Bezwada—Guntakal—Secunderabad

శ్రీ వనజ ఫిలిమ్స్

★ చిన్నమ్మ ★

జానపదచిత్రం - సుప్రసిద్ధ తారాగణంతో త్వరలో వెలువడుతుంది

దర్శకత్వం: కాటూర్ మోహన్

మాటలు, పాటలు: గిడుగు వెంకటసీతాపతి, కోనేరు కుటుంబరావు

సంగీతం: పెంచలయ్య

వివరాలకు: శ్రీ వనజ ఫిలిమ్స్

104/1 బి, మౌంట్ రోడ్ - తేనాంపేట - మద్రాసు

మద్రాసు - క్రౌన్ టాకీసులో

బ్రహ్మాండమైన విడుదల

14-2-'47 శుక్రవారంనాడు

★ ★ ★ ★ ★ ★ శ్రీ ★ ★ ★ ★ ★ ★

సీతారామజననం

★ ★ ★ ★ ★ తెలుగు ★ ★ ★ ★ ★

తారాగణం:

కమలా కొట్నీస్, వేమూరి గగ్గయ్య, ఋష్యేంద్రమణి

ప్రభృతులు

శని, ఆది, సోమ, మంగళవారాలలో 3 ప్రదర్శనలు

మ. 3-30, సా. 6-30, రా. 9-30 గం.

తక్కిన రోజులలో 2 ప్రదర్శనలు: సా. 6-30, రా. 9-30 గం.

ఆర్యన్ ఛాంపియన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(హెడ్ ఆఫీసు: బొంబాయి)

మద్రాసుశాఖ - 201, లింగిచెట్టి వీధి - మద్రాసు, జి. టి.

భీమాకుగాని, ప్రాతినిధ్యానికిగాని సర్వోత్తమమైన సంస్థ. తమిళనాడులో అన్ని ముఖ్య కేంద్రాలలోను చీఫ్ ఏజెన్సీలు, స్పెషల్ ఏజెన్సీలు ఇవ్వబడును. మంచి ప్రతిఫలం లభించే షరతులు, శాశ్వత సంబంధం ఏర్పడగలదని హామీపడుతాము.

టి. కె. డి. పిళ్లె, బ్రాంచి సెక్రెటరీ.



ఎలిగెంట్ గడియారాలను చూడడానికి

ఒకసారి మిమ్ము ఆహ్వానిస్తున్నాము

మక్‌బూల్ వాచ్ కంపెనీ, బెజవాడ

వెస్టెండ్, ఫేవర్‌లూబా, ఆంగ్లో స్విస్, రోలెక్స్, హెర్క్యులీస్

గడియారాలకు రిజిష్టర్డ్ డీలర్లు

గడియారాల మరమ్మతు పనులలో కడు ప్రవీణులు

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 41
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
18-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు: 806276

బర్మా పోలీసులు స్వాతంత్ర్య సమరాన్ని ప్రారంభిస్తారట

రంగూన్, ఫిబ్రవరి 16—

1947 నవంబరు 1 వ తేదీలోగా బర్మాకు స్వాతంత్ర్యం సిద్ధించని పక్షంలో, బర్మా పోలీసులు స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించగలరని అఖిలబర్మా పోలీసు యూనియన్ అధ్యక్షుడు [illegible] పదివేలమంది పోలీసులు పాల్గొన్న సభలో ఉపన్యసిస్తూ వెల్లడించారు.

ధాన్యం ధరలు

భారత ప్రభుత్వం పెంచబోవడంలేదట

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18—

నేడు ఢిల్లీ అసెంబ్లీలో శ్రీ యస్ యస్ సన్యాల్ అడిగిన ప్రశ్నకు ఆహారశాఖ కార్యదర్శి కె యల్. పంజాబీ సమాధానమిస్తూ, ప్రస్తుతం ధాన్యానికి, బియ్యానికి నిర్ణయింపబడిన ధరలు సమంజసంగా వున్నవని, వీటిని పెంచవలసిన అవసరం కలదని ప్రభుత్వం భావించడం లేదని అన్నాడు.

తూర్పుప్రాంతంలోని ధాన్యం ఉత్పత్తిలోని ముఖ్యమైన మూడు కేంద్రాలలోని ధరలను సమీక్షచేసియే యుద్ధానికి పూర్వంకంటె మూడున్నరరెట్లు ఎక్కువగా ధాన్యంధరలు నిర్ణయింప

(మిగతా 3 వ కాలంలో)

పార్టీ మీటింగ్ పెట్టమని ప్రకాశానికి పటేల్ సలహా

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం వ్యవహారంలో ఢిల్లీ మంతనాల సరళి

తుదకు కాంగ్రెస్ హైకమాండ్‌వారి [illegible]క్యం సంభవం కాగల సూచనలు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 17—

నేడు ఉదయం కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌తోను, సాయంత్రం పండిట్ నెహ్రూతోను మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారు మద్రాసు మంత్రివర్గం సంబంధించిన వ్యవహారాలను గురించి సంభాషించారు.

తదనంతరం మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు శ్రీ కళా వెంకట్రావు, డాక్టర్ టి. యస్. యస్. రాజన్ గారలు కూడా సర్దార్ పటేల్‌ను కలుసుకొని, ప్రధాని ప్రకాశంపై విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ [illegible] మంది కాంగ్రెసు పార్టీ సభ్యుల సంతకాలు గల పత్రాన్ని ఆయనకు దాఖలుచేశారని తెలుస్తున్నది.

మద్రాసు మంత్రివర్గ వ్యవహారము గురించి పండిట్ నెహ్రూ, పటేల్ చర్చించినారని, [illegible] ఒక నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసినారని తెలు[illegible]

[illegible]శంపై విశ్వాసరాహిత్య ప్రతిపాదన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకు, కాంగ్రెసు పార్లమెంటరీకు తీసుకొనవలదని సర్దార్ పటేల్ [illegible] బీహార్ రాష్ట్రపర్యటనమునుంచి [illegible] తిరిగివచ్చిన వెనువెంటనే [illegible] మెంటరీబోర్డు సమావేశాన్ని [illegible] అంతిమనిర్ణయం చేయబడదని తెలుస్తు[illegible] ఫిబ్రవరి 21 వ తేదీనగాని ఆచార్య కృపలానీ చేరజాలరు.

[illegible]అయినప్పటికీ, 48 గంటలలోగా పరిస్థితి ఒక [illegible] ధరించగలదు

అయితే ఇంతవరకు ప్రధాని ప్రకాశం పంతులుగారు ఇక్కడ కాంగ్రెసు పెద్దలతో జరిపిన సమాలోచనలతో మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో అధిక సంఖ్యాకులు తన నాయకత్వానికి విముఖులుగా వున్నట్లయితే రాజీనామా చేయవలసిందిగా ప్రకాశంగారికి సలహా యివ్వబడిందని, వెంటనే మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీని సమావేశపరచ పిలుపునివ్వవలసిందిగా కూడా ప్రధాని ప్రకాశంగారికి సలహాయివ్వబడిందని తెలుస్తున్నది

తనతో ముఖాముఖిగా నిలవవలసివచ్చినప్పుడు మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని అధిక సంఖ్యాకులు తమకు వ్యతిరేకంగా విశ్వాసరాహిత్యం [illegible] ప్రధాని ప్రకాశంగారు విరమించగా [illegible] కాంగ్రెసుపార్టీని తప్పక సమావేశపరచి, విశ్వాసాన్ని ఋజువుచేసుకోవలసినదని సర్దార్ పటేల్ సలహా ఇచ్చినాడని తెలుస్తున్నది

తాను కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు మాత్రమేగాక, మద్రాసు అసెంబ్లీనాయకుడు (ప్రధాని) కూడా కావడంచేత, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీని కాక, మద్రాసు అసెంబ్లీని సమావేశపరచి, దాని అభిప్రాయాన్ని తీసుకొనదగునని ప్రధాని ప్రకాశంగారు సర్దార్ పటేల్‌కు చెప్పగా, ఆయన సమాధానమిస్తూ, "కాంగ్రెసు పార్టీ సభ్యులు నాయకునిగా ఎన్నుకొనడం వల్లనే, అసెంబ్లీ నాయకత్వం మీకు సిద్ధించినది కనుక, అసెంబ్లీలోకాక, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోనే మీపై విశ్వాసంకలదని ఋజువు చేసుకోవాలి" అని అన్నాడట.

[illegible], ఫిబ్రవరి 28 వ తేదీ ప్రాంతంనాటికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీని సమావేశపరచవలసిందిగా ప్రధాని ప్రకాశంగారిని ప్రోత్సాహించేయడం జరగవచ్చు.

ఇంతవరకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం జరగనేలేదు.

మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని

"కాంగ్రెస్ హైకమాండ్ సహాయం కోసం నేను రాలేదు"

ప్రధాని ప్రకాశంగారి వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 16—

కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీని కలుసుకొని, మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలను చర్చించేందుకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని సమావేశపరచవలసిందిగా ఆయన్ను మద్రాసు ప్రధాని ప్రకాశంగారు కోరదలచుకున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

కోయంబత్తూరులో కార్మికుల సమ్మెను గురించి, మరికొన్ని విషయాలను గురించికూడా రాష్ట్రపతి కృపలానీతో ప్రకాశంగారు సంప్రదించదలిచారని, అయితే ఫిబ్రవరి 21 వ తేదీదాకా రాష్ట్రపతి ఢిల్లీ వచ్చేటట్టులేదని, అప్పటిదాకా ప్రకాశంగారు ఢిల్లీలో వుండజాలరని, బహుశా 18 వ తేదీనే మద్రాసు ప్రధాని ఢిల్లీనుంచి బయలుదేరవచ్చుననీ కూడా ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

మద్రాసు మంత్రివర్గం ప్రతిష్టంభన విషయంలో కాంగ్రెసు హైకమాండు సహాయాన్ని అర్థించడానికై తాను ఢిల్లీ వచ్చిననూట అసత్యమని ప్రధాని ప్రకాశంగారు ఖండితంగా చెప్పారు

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా ప్రధాని ప్రకాశంగారు ఇంకా ఇలా అన్నారు —

"మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుని విశ్వాసరాహిత్య ప్రతిపాదనగురించి చర్చించేందుకై పార్టీ సభను ఏర్పాటు చేయవలసిందిగా నాకు కొందరు సభ్యులు నోటీసిచ్చిన విషయమై ప్రస్తుతం నేనేమీ చెప్పదలచుకొనలేదు

"అయితే, కొన్ని పత్రికలు ప్రకటించినట్లుగా ("ఆంధ్ర ప్రభ" కాదు) పార్టీని సమావేశపరచవలసిందిగా నాకు నోటీసు అందజేయబడినప్పుడు 110 సభ్యులు (మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ) గాని, 114 మంది సభ్యులుగాని సంతకాలతో నా కేవిధమైన పత్రము అందజేయబడలేదని మాత్రం నేను చెప్పదలిచాను. నేను ఢిల్లీ వచ్చిన పిమ్మట ఇక్కడ తెలుసుకొన్న విషయాలనుబట్టి, కాంగ్రెసు అధ్యక్షుని కార్యాలయానికికూడా ఇటువంటిపత్రం ఇంతవరకు చేరలేదు."

జెరూసలెం, ఫిబ్రవరి 16—

పాలస్తీనాకు అక్రమంగా వలసవస్తున్న 800 మంది శరణార్థులుగల ఒక ఓడను బ్రిటిష్ డిస్ట్రాయర్ నౌకలు నిరోధించి, హైఫాకు గొనిపోతున్నవని తెలుస్తున్నది.

మూడు వర్గాలుగా వ్యవహరింపబడుతున్న సభ్యుల అభిప్రాయాలను కాంగ్రెసు నాయకులకు వివరించడం జరగడంచేత, త్వరలోనే మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలను పరిశీలించేందుకై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం జరగవచ్చు.

మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ ఈ విషయమై ఒక నిర్ణయాన్ని చేసేవరకు, ఇందులో కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు జోక్యం కల్పించుకొనరాదని సర్దార్ పటేల్ భావిస్తున్నప్పటికీ, కాంగ్రెసుపార్టీ నాయకులలో విభేదాలను తొలగించడానికై ఈ సందర్భంలో కాంగ్రెసు హైకమాండు నిర్దిష్టమైన సూచనలు చేయడం అత్యవసరమని కొందరు భావిస్తున్నారనికూడా తెలుస్తున్నది.

నిన్న మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలను గురించి కాంగ్రెసు పెద్దలు చర్చలు జరిపినప్పటికీ అంతిమనిర్ణయమేదీ జరుగలేదు.

పండిట్ జవాహర్‌లాల్‌కు గాంధీజీ వద్దనుంచి లేఖ

చాంద్‌పూర్ (నవఖాలీ), ఫిబ్రవరి 16—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు అతి ముఖ్యమైన సందేశాన్ని గాంధీజీ పంపినాడని తెలుస్తున్నది. తాత్కాలిక ప్రభుత్వంవిషయమై ఇటీవల గాంధీజీతో కాంగ్రెసు హైకమాండు సమాలోచనలు జరుపుతున్నట్టుగా వార్తలు వెలువడడంచేత, ఈ సందర్భంలో పండిట్ జీకి గాంధీజీ సందేశం పంపివుంటాడని చెప్పవచ్చు.

శ్రీ సుధీర్ ఘోష్‌ద్వారా గాంధీజీ తన లేఖను పండిట్ నెహ్రూకు పంపినాడని కూడా తెలుస్తున్నది. గతవారం ఆఖరులో శ్రీ సుధీర్ ఘోష్ విమానంలో కలకత్తావచ్చి, అక్కడినుంచి గాంధీజీని కలుసుకొనడానికై మొన్న పశ్చిమ కిరోవాకు వెళ్లాడు.

తాత్కాలిక ప్రభుత్వం విషయమై ఢిల్లీనుంచి కాంగ్రెసు హైకమాండునుంచి అతి ముఖ్యమైన సందేశాన్ని శ్రీ సుధీర్ ఘోష్ తనవెంటతీసుకొనివచ్చాడని తెలుస్తున్నది పశ్చిమ కిరోవా చేరిన వెంటనే గాంధీజీతో శ్రీ సుధీర్ ఘోష్ సంభాషించాడు. తిరిగి ఆనాటిసాయంత్రం కూడా గాంధీజీతో సుధీర్ ఘోష్ సంభాషించాడు.

శ్రీ సుధీర్ ఘోష్‌ద్వారా గాంధీజీ రెండు లేఖలను పంపినాడని. అందులో ఒకదానిపై పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చిరునామా కలిగివున్నదని తెలుస్తున్నది ఈ రెండు లేఖలలోను ఏమివున్నదో చెప్పడం బ్రహ్మకైనా తరంకాదు.

శ్రీ సుధీర్ ఘోష్ నిన్నరాత్రి కలకత్తావెళ్ళాడు అక్కడినుంచి ఆయన విమానంలో ఢిల్లీ వెడతాడు.

సింధు రాష్ట్రంలో అవినీతి ప్రాబల్యం

ఉన్నతోద్యోగులలోకూడా

కరాచీ, ఫిబ్రవరి 15—

అవినీతి నిర్మూలన సందర్భంలో సింధు ప్రభుత్వంచే నియమించబడిన ఉద్యోగి మిస్టర్ ఐడ్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు నాకు తెలుస్తున్నది ఎన్నికల సందర్భంలో అవినీతి ప్రాబల్యం మిక్కుటంగా కనిపిస్తున్నదనీ, ఆత్యున్నతోద్యోగులలో కూడా ఈ అవినీతి దోషం కనిపిస్తున్నదనీ ఆయన ఆ నివేదికలో సూచించాడు. మంత్రులు, ఇతర ఉద్యోగులు తమకు గల ఆస్తులనుగురించి ప్రకటించడం చాలాముఖ్యమని మిస్టర్ ఐడ్ సూచిస్తున్నాడు. మంత్రులక్రింద పనిచేసే పెర్సనల్ అసిస్టెంట్ ఉద్యోగులే అవినీతికి దారితీసేవారు కాబట్టి పెర్సనల్ అసిస్టెంట్ ఉద్యోగాలను రద్దు చేయడం అతిముఖ్యమని మిస్టర్ ఐడ్ హెచ్చరిస్తున్నాడు మంత్రుల కుమారులు పెద్దవ్యవహార సంస్థలతో సంబంధం కలిగివుండడం వాంఛనీయంకాదని ఆ ఉద్యోగి నివేదికలో సూచిస్తున్నాడట. ఈ నివేదిక ఇప్పటివరకు వార్తాపత్రికలలో ప్రచురణకు విడుదలచేయబడలేదు. దీనిని ప్రభుత్వంవారు అసెంబ్లీ సభ్యులకుకూడా ఇంకా అందజేయలేదట.

లార్డ్ వేవెల్ రాజీనామా?

భారత ప్రతిష్టంభన పరిష్కారం సందర్భంలో అనివార్యమట

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 16—

తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు, ముస్లిం లీగ్ పక్షాలు, విడివిడిగా వైస్రాయిద్వారా బ్రిటిష్‌ప్రభుత్వానికి పంపిన రెండు లేఖలకు ఈ వారాంతంలోగా బ్రిటిష్‌ప్రభుత్వం సమాధాన మివ్వగలదని, అయితే 20 వ తేదీలోగా బ్రిటన్ సమాధానం అసంభవమని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

పై విధంగా పండిట్ నెహ్రూకు, మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు వైస్రాయి చెప్పినాడనికూడా తెలుస్తున్నది.

వైస్రాయి పదవినుంచి తప్పుకొనదలిచానని లార్డ్ వేవెల్ బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియపరిచినాడని ఇక్కడ వదంతిగానుంది. అయితే వ్యక్తిగతంగా తనకు కొన్ని అభిప్రాయభేదాలు వచ్చినంత మాత్రంచేత వైస్రాయి పదవికి లార్డ్ వేవెల్ రాజీనామా చేయడం అసంభవమని రాజకీయవేత్తలు అంటున్నారు.

ముందు సేనానిగా వుండి, పిమ్మట లార్డ్ వేవెల్ వైస్రాయి కావడంచేత, క్రమశిక్షణకు కట్టుబడి

(మిగతా 2 వ పేజీలో)

రూపాయికి అణాచొప్పున రైలుఛార్జీల హెచ్చింపు

సరకుల రవాణాకుకూడా స్వల్పంగా హెచ్చుతాయి

భారత సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వంలో విభేదాలు

డాక్టర్ లంక సుందరం వివరణ

కరాచీ, ఫిబ్రవరి 16—

"పండిట్ నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసిన లేఖపై (ముస్లిం లీగ్ కరాచీ తీర్మానంపై అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా) బ్రిటిష్ మంత్రివర్గంలో విభేదాలు పుట్టినట్టు సూచనలు కానవస్తున్నవి. పండిట్ నెహ్రూ వాదనను లార్డ్ పెథిక్ లారెన్స్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్ సమర్థిస్తున్నారట. అయితే మిస్టర్ ఎ వి అలెగ్జాండర్, ప్రధాని అట్లీ ఈ విషయమై ఇంకా ఇతిమిత్థంగా ఒక నిర్ణయానికి రాజాలకుండావున్నారని, ఏ విధమైన చర్యతీసుకొనడమూ అన్న విషయమై వారికింకా ఏమీ పాలుపోవడంలేదని లండనులో వదంతిగానుంది" అని నేడే లండన్ నుంచి ఇక్కడికి వచ్చిన డాక్టర్ లంక సుందరం గారు అన్నారు

డాక్టర్ లంక సుందరంగారు మిత్రరాజ్య సమితి సభకు భారత ప్రతినిధివర్గసభ్యుడుగా వెళ్లి తిరిగి [illegible]

ఆయన ఇంకా ఇలా అన్నాడు —

"పార్లమెంటులో అధికసంఖ్యాక సభ్యులు పండిట్ నెహ్రూ వాదనకు అనుకూలంగా వున్నారు పైకింకా ఏదైనా అడ్డుపడకపోతే ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ కల్లోలం ప్రారంభం కాకుండా ఎప్పుడూ అడ్డుపడజాలరని అధికార, అనధికార వర్గాలలో పూర్తిగా వదంతులు ప్రబలినాయి ఏమైనప్పటికి తాత్కాలిక ప్రభుత్వంలో పండిట్ నెహ్రూ, ఆయన సహచరులు ఇంకా వుండే విషయమై మాత్రం కల్లోలం ఏర్పడునని [illegible] అంటున్నారు"

భారతదేశానికి తిరిగి వస్తూ లండనులో నాలుగు రోజులపాటు డాక్టర్ సుందరంగారు వున్నారు

కరాచీ, ఫిబ్రవరి 15—

ఇక్కడికి 10 మైళ్ల దూరంలో నున్న మాలిర్‌లో ముస్లిం లీగ్ అధ్యక్షుడు జనాబ్ జిన్నా కొంతకాలంనుంచి బసచేసిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈనెల 15 వ తేదీ ప్రాంతంలో జనాబ్ జిన్నా బొంబాయి వెళ్లడానికి ఆదిలో సన్నాహాలు చేయబడినవి. కాని ఇప్పుడు మరికొంతకాలంవరకు ఇక్కడే వుండడానికి ఆయన నిర్ణయించుకున్నాడు ఆయన భవిష్యత్ కార్యక్రమం ఇంకా నిర్ణయింపబడలేదు.

(7 వ కాలం తరువాయి)

బడినవనికూడా ఆహారశాఖ కార్యదర్శి అన్నాడు

రైతుకు ప్రతినిత్యం ఉపయోగంలోనికి రాగల పంచదార, వస్త్రాలు, ఇనుము, కిరసనాయిలు మొదలగు అనేక వస్తువుల ధరలు కంట్రోలు చేయబడినవని, రైతుకు అవసరమైన ఒక్క తిండిగింజల ధరమాత్రం కంట్రోలు చేయబడలేదని, ఇదైనా యుద్ధానికి పూర్వంకంటె 3 8 రెట్లు మాత్రం పెరిగిందని కూడా మిస్టర్ పంజాబీ అన్నాడు.

1947-1948 రైల్వే బడ్జెట్టులో డాక్టర్ జాన్ మత్తయ్ ప్రతిపాదనలు

మార్చి 1 వ తేదీనుంచి కొత్త ఛార్జీలు

50 కోట్ల వ్యయంతో రైల్వేల అభివృద్ధి: పనివారికి జీతాల విషయంలో శీఘ్రనిర్ణయ వాగ్దానం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 17—

1947 మార్చి 1 వ తేదీనుంచి రైలు ఛార్జీలు రూపాయకు ఒక అణాచొప్పున పెరుగుతాయి. ఇదివరలో ఒక స్టేషన్‌నుంచి మరొక స్టేషనుకు సరకుల రవాణాసందర్భంలో ఛార్జీలు చాలా తక్కువగా నిర్ణయించబడినవి. వాటిని ఆ విధంగా నిర్ణయించవలసిన కారణాలు ప్రస్తుతం లేవు కాబట్టి, ఈ సరకుల రవాణాఛార్జీ లేమి, కొన్ని స్పెషల్ ఛార్జీలేమి, కొద్దిగా హెచ్చింపబడుతాయి కూడా. రైలుఛార్జీ కనీసపురేటు ఇదివరలో వలెనే అణాకు మించదు. రైలు ఛార్జీలను హెచ్చిస్తున్నందున, సాలుకు రు. 4 కోట్ల 75 లక్షలు ఆదాయం అదనంగా లభించగలదు.

నేడు ఢిల్లీ అసెంబ్లీలో తాత్కాలిక ప్రభుత్వ రైల్వేశాఖ సభ్యుడు డాక్టర్ జాన్ మత్తయ్ ప్రవేశపెట్టిన 1947-48 రైల్వే బడ్జెట్‌లోని ప్రధానాంశాలివే.

రైల్వేసభ్యుడు రైల్వేబడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, ఇంకా ఈ క్రింది సంగతులు తెలిపినారు

ఏప్రిల్ 1 వ తేదీనుంచి సరకుల రవాణా ఛార్జీలలో హెచ్చింపు బహుస్వల్పంగా వుండగలదు కాబట్టి అందుమూలంగా సరకుల చిల్లర అమ్మకందరలో పెద్దతేడా రాదు దీనిమూలంగా ఆహారపదార్థాల ధరలు శేరుకు ఒక దమ్మిడీ చొప్పున, బట్టలధరలు గజానికి ఒక దమ్మిడీ చొప్పున పెరుగుతాయేమోకాని, అంతకు మించవు ఈ హెచ్చింపుమూలంగా సాలుకు రు. 5 కోట్ల 75 లక్షల ఆదాయం లభించగలదు

నిర్మాణ కార్యక్రమాలు

ఈ రైల్వేబడ్జెట్టులో నిర్మాణ కార్యక్రమాలకై ఈసారి రు 50 కోట్లు కేటాయించబడినవి ఇదివరలో ఈపనులకు ఇంతపెద్ద మొత్తాన్ని ఎన్నడూ కేటాయించి వుండలేదు ఈ కార్యక్రమంప్రకారం కాంచ్రపాలాలో రైలు ఇంజనులు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించబడుతుంది రైల్వే ఉద్యోగులకు వసతినిర్మాణం కూడా జరుగుతుంది. పెద్దస్టేషనులను కొన్నిటిని పునర్నిర్మాణం చేస్తారు, క్రిందితరగతి కంపార్టుమెంట్ల సంఖ్య తగినంతగా హెచ్చింపబడుతుంది.

తాత్కాలిక ప్రభుత్వం పదవులు స్వీకరించిన పిమ్మట ప్రవేశపెట్టబడిన ఈ మొదటి రైల్వే బడ్జెట్‌లో గ్రాంటులనిమిత్తం గల డిమాండ్లు చాలా సంస్కరించబడినవి సొమ్ము వ్యయం విషయంలో శాసనసభలకు, ప్రభుత్వానికి ఇతోధికంగా కంట్రోల్ అధికారాలు వుండేలాగున ఏర్పాటుచేసినవి రైల్వేలవంటి వాణిజ్యశాఖకు మిక్కిలి అనుగుణమైనట్టి, నూతనమైనట్టి ఆర్థిక కంట్రోల్‌పద్ధతి తలపెట్టబడినది వ్యయ [illegible] మూలంగాను, అధికాయం చేకూర్చే నూతన ప్రణాళికలమూలంగాను నికర ఆదాయాన్ని హెచ్చించే మార్గాలు అన్వేషించబడుతున్నవి 1947 లో నియమించబడిన రైల్వేవిచారణ సంఘంవారు ఈబడ్జెట్ సంవత్సర ప్రారంభంలో ఈ విషయాలనుగురించి ఆలోచించనున్నారు.

ఆయవ్యయాలు

1946-47 లో రైల్వేలద్వారా ఆదాయం రు 206 కోట్లు. ఇది 1945-46 లోని ఆదాయంకన్న రు 19 కోట్ల 75 లక్షలు తగ్గివున్నది కాని, బడ్జెట్ తొలి అంచనాకన్న రు. 29 కోట్లు మించివున్నది. సైనికుల రాకపోకలు, బొగ్గుల రవాణా, ప్రయాణీకుల రాకపోకలలో మార్పులే ఈ తేడాకు ముఖ్యకారణం. సర్వసాధారణంగా రైల్వేశాఖ నిర్వహణకు రు 159 కోట్లు వ్యయం అంచనావేయబడింది. ఇదివరలో ఎన్నడూ ఇంత వ్యయం జరిగివుండలేదు. గత సంవత్సరంకన్న ఈ సంవత్సరంలో వ్యయం రు. 14 లక్షలు అధికంగా అంచనావేయబడింది ఇది బడ్జెట్‌లోని సంఖ్యకన్న రు 33 కోట్ల 25 లక్షలు అధికంగా వున్నది, వీటిమూలంగాను, స్వల్పమైన ఇతర మార్పులమూలంగాను మొదట అనుకున్నప్రకారం మిగులు రు. 12 కోట్ల 25 లక్షలు కాకుండా, దాదాపు రు 8 కోట్ల 66 లక్షలు మాత్రమే తేలనున్నది. ఈ మిగులులోనుంచి రు. 5 కోట్ల 61 లక్షలు సాధారణ రెవిన్యూలో చేర్చబడుతాయి

ఈ సంఖ్య బడ్జెట్‌లోని సంఖ్యకన్న రు.1 కోటి 75 లక్షలు తగ్గివున్నది సాధారణ నిధి (బెటర్‌మెంట్ ఫండ్) లోనికి రు 3 కోట్లను చేర్చనున్నారు. ఇక మిగులునుంచి రైల్వే రిజర్వుకు చేరేసొమ్ము రు. 8 కోట్ల [illegible] లక్షలు మాత్రమే

1947-48

1947-48 బడ్జెట్ సంవత్సరంలో రైల్వేల మూలంగా రు 183 కోట్లు ఆదాయం ప్రస్తుతపు రేట్లప్రకారం లభించవచ్చునని అంచనా వేయబడింది. ఈ అంచనా జరుగుతున్న సంవత్సరంలోని సంఖ్యకన్న రు 23 కోట్లు తక్కువగా వున్నది. ఈ సంవత్సరంలో రైల్వేశాఖ నిర్వహణవ్యయం రు 135 కోట్ల 50 లక్షలు ఇది గత సంవత్సరపు వ్యయంకన్న రు 23 కోట్ల 50 లక్షలు తగ్గివున్నది

ప్రస్తుతంరైలుటిక్కెట్లఛార్జీలను, సరకులరవాణాఛార్జీలనుబట్టి ఈ సంవత్సరంలో మిగులు రు 7 కోట్లు వుండగలదు దీనిలోనుంచే సాధారణ రెవిన్యూలకు, బెటర్‌మెంట్ ఫండ్‌కు, రైల్వేరిజర్వుకు సొమ్ము కేటాయింపవలసి వుంటుంది.

సాధారణ రెవిన్యూ

సాధారణ రెవిన్యూలు:— అభివృద్ధి కార్యక్రమాలకై ఎంతో సొమ్ము వ్యయంచేయవలసి వున్నది. ఆదాయం తగ్గిపోతున్నది. ఋణం చేయడం కూడా తగ్గింది. కాబట్టి, ఈ సాధారణ రెవిన్యూకు రైల్వే ఆదాయంనుంచి రు 7 కోట్ల 50 లక్షలు చేర్చవలసి వుంటుంది

సౌకర్యాల నిధి

సౌకర్యాల నిధి:— ఇది గత సంవత్సరం ప్రారంభించబడింది. ప్రయాణీకులకు సదుపాయాలు, రైల్వే ఉద్యోగులకు వసతిసదుపాయాలు చేయడానికై ఈ నిధినుంచే సొమ్ము వ్యయపరచవలసి వుంటుంది. [illegible] రైల్వేశాఖ [illegible] గా పనిచేయడంనిమిత్తం మరికొన్ని పనులు చేయవలసి వుంటుంది. వీటికంతా సాలుకు కనీసం రు 5 కోట్లచొప్పున ఈ నిధికి విరాళాలు కేటాయించడం అత్యవసరం

రైల్వే రిజర్వు

రైల్వే రిజర్వ్ నిధి.—రు 800 కోట్ల మూలధనంతో పనిచేస్తున్న రైల్వేలవంటి వాణిజ్యక సంస్థకు ప్రస్తుతంగల రైల్వే రిజర్వ్ నిధి ఎంతమాత్రం చాలదు ఈ నిధి కనీసం రు. 50 కోట్లు వుండాలనుకుంటున్నాము కనీసం ఏడు సంవత్సరాలలోనైనా ఈ నిధిని రు 50 కోట్లు చేయదలచుకుంటే, అందుకు దీనికై సాలుకు కనీసం రు 6 కోట్లచొప్పున సొమ్ము కేటాయిస్తుండాలి

1947-48 సంవత్సరాంతానికి సౌకర్యాల నిధిలో రు 14 కోట్ల 36 లక్షలు, తరుగుదల నిధిలో రు 101 కోట్ల 92 లక్షలు, రైల్వే రిజర్వు నిధిలో రు 26 కోట్ల 45 లక్షలు వుంటాయి

ప్రయాణీకుల రాకపోకలు

యుద్ధకాలంలో తీసివేసిన రైళ్లను ప్రస్తుతం తిరిగి నడుపుతున్నందున, ఇదివరలో కన్న ప్రయాణీకుల రాకపోకలు అధికంగా వుండగలవు రైలుబండ్లు తగినన్ని లేనందున, ఇదివరకు నిలిపివేసిన అన్నిరైళ్లనుకూడా నడవడానికి సాధ్యపడకున్నది ఈ రైలుబండ్లు కొన్ని ఇప్పటికీ దేశరక్షణ శాఖ కంట్రోల్‌క్రింద వున్నవి యుద్ధకాలంలో నిరంతరం ఉపయోగించడంమూలంగా అరిగిపోయిన రైలుబండ్లను పునర్నిర్మాణం చేస్తున్నారు. అంతేకాక, రైల్వే కర్మాగారాలలో వీలైనన్ని కొత్త కంపార్టుమెంట్లను నిర్మిస్తున్నారు అనేక సమ్మెలమూలంగా ఈ కర్మాగారాలలో ఉత్పత్తి సగానికి సగం తగ్గిపోయింది. వాటిమూలంగానే పనులు కూడా చురుకుగా సాగడంలేదు.

ఈ సంవత్సరంలో బైటినుండి [illegible] ప్రత్యేకంగా రైలుకంపార్టుమెంట్లు తయారుచేయించాలి ఈ పని సాగితే, 1947-48 సంవత్సరాంతానికి బ్రా[illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఆదాయవ్యయ పట్టిక

	1946-47 తొలి అంచనాలు	1946-47 కొత్త అంచనాలు	1947-48 తొలి అంచనాలు
	రూ.	రూ.	రూ.
మొత్తం ఆదాయం	177 కోట్లు	206 కోట్లు	183 కోట్లు
వర్కింగ్ ఖర్చులు	126 ,,	159 ,,	185½ ,,
మిగులు	12 22 ,,	8 64 ,,	7 ,,
సాధారణ రెవెన్యూలకు జమ కట్టబడిన మొత్తం	7 36 ,,	5 61 ,,	7 5 ,,

కావలెను

ఆంధ్రజిల్లాలలోను, హైదరాబాదు సంస్థానంలోను ప్రతి పట్టణంలోను ప్రతినిధులు, మేనేజర్లు, అకౌంటెంట్లు, స్టోర్‌కీపర్లు, ఏజెంట్లు కావలెను ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

UNIVERSAL TRADERS' EXPRESS CO, Chanda, C P

అమ్మకానికి

12 అడుగుల పొడవు, 26 అంగుళాల నలయంగలిగి, మూడు ప్రెషర్ గాజెస్ వరుసగా చేర్చబడి, వీల్‌వాల్వులు ఆవసరమైన పైప్ కనెక్షనులుగల 15-గాన్ సిలెండర్. చదరపు అంగుళానికి సున్నమునుంచి 6500 పౌనులవరకు గుర్తించగల రెండు ప్రెషర్ గాజెస్. చదరపు అంగుళానికి సున్నమునుంచి 4000 పౌనులవరకు గుర్తించగల ఒక ప్రెషర్ గాజ్ అన్ని నడుపాయావులగల "ఫోర్డ్‌సన్" 3-టన్నుల ట్రక్.

ఎంతఖరీదు లివ్వగలరు ?

ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.

మీనన్స్ గారేజ్.

8, మిషన్‌రోడ్, బెంగుళూరు సిటీ.

తెనాలి మ్యునిసిపాలిటీ

(1) ఈ మ్యునిసిపాలిటీకి సంబంధించిన కూరగాయలు, చేపలు మార్కెట్లు వగైరా, కార్టు స్టాండు, బస్సుస్టాండు, జంతువధశాల వగైరాలలో 1947-48 సం॥ములో ఫీజు వసూలు చేసుకొనే హక్కుయున్నూ మార్కెట్టుకొట్లు, మారీసుపేట మ్యునిసిపల్ కొట్లు ఊరచెరువులోని ప్లాటులు వగైరా, 1947-48 సం॥ మునకు అద్దెకుయిచ్చు విషయమున్నూ, రబ్బినుడిపోలో చెత్తవేలమున్నూ ఆది 1947 సం॥ ఫిబ్రవరి 27వ తేదీ గురువారము ఉదయం 7-30 గంటల లగాయతు మ్యునిసిపల్ ఆఫీసులో కమీషనర్‌గారుగాని, లేక వారిచే నియమింపబడిన అధికారివలనగాని వేలము వేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

1947-48 సంవత్సరమునకు మ్యునిసిపాలిటీకి కావలసిన స్టేషనరీ, కుట్టుసామానులు, వీధి లాంతరులు, పాకీబండ్లు, రిపేరు చేయుట వగైరా, పశువులకు కావలసిన ఆహారములు, వరిగడ్డి, జనుము, తవుడు, తెలకపిండి వగైరా సప్లయి చేయుటకు ది 28-2-47 శుక్రవారము సాయంకాలము 4 గంటలలోపుగా మ్యునిసిపల్ కమీషనరు వలన గాని లేక వారిచే నియమింపబడిన అధికారివలన గాని సీల్డు టెండర్లు తీసుకొనబడును.

షరా:— పై విషయములో కావలసిన తఫ్సీళ్లు ఆఫీసుకు వ్రాసి తెలిసికోవలెను.

మ్యునిసిపల్ ఆఫీసు, పి పిచ్చిరెడ్డి,

తెనాలి, 14-2-47. కమీషనర్.

ప్రకటన

ఇందుమూలమున సకలజనులకు తెలియ చేయుట యేమనగా "(1) నా కుమారుడు నరసింహులు (2) నా అల్లుడు కొండా కృష్ణయ్య అను వారు నా పోషణలో ఉండినారు. ఇటీవల వారలు జూదమువగైరా దురలవాట్లకులోనై 14-2-47 తేదీన పరారయినారు. నా వ్యాపారమునకుగాని, కుటుంబ ఖర్చులకుగాని యితరులవద్ద మేము ఎవ్వరుకాని అప్పు తేవలసిన అగత్యం లేదు. నా తాలూకు స్థిర చరాస్తులు నా స్వార్జితము, అక్రమలాభమునకు ఆశించి నా కుమారుడికిగాని, నా అల్లుడు కొండా కృష్ణయ్యకుగాని. యితరులు అప్పులు యిచ్చియుండినను, యికమీదట యిచ్చినను, నేనుగాని, నా తాలూకు స్థిర చరాస్తులుగాని, నా వ్యాపారముగాని జవాబుదారి కానేరవు నాకు అచ్చువలసిన బాకీదార్లు నాకుమారుడు నరసింహులు వశంలోకాని, నాఅల్లుడు కొండా కృష్ణయ్య వశంలో కాని పైకం యివ్వకూడదు. యేల్చూరు లక్ష్మీనరసయ్య శెట్టి, జవుళి వ్యాపారం, రాజంపేట

నర్సారావుపేట మ్యునిసిపాలిటీ

1947-48 సంవత్సరమునకు నర్సారావుపేట మ్యునిసిపల్ లిమిట్సులో కూరగాయల మార్కెటు, బండ్లదొడ్డి, బస్సుస్టాండు, స్లాటర్ హౌస్, వగైరాలలో ఫీజు వసూలుచేసుకొను హక్కు ది 27-2-47 వ తేదీ, ఉదయం 8 గంటలనుండి మునిసిపల్ ఆఫీసు భవనములో బహిరంగముగా వేలమువేయబడును. వేలము షరతులు వగైరా వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనేది.

12-2-47. వి వెంకటసామి, కమీషనరు

నోటీసు

మందసా సంస్థానం అడవులలో "వియారి" లేక "అడ్డ" ఆకులను ఒకసంవత్సరం 1-3-47 నుంచి 29-2-48 వరకు పోగుచేసుకుని తీసుకు పోగల హక్కు 25-2-47 మధ్యాహ్నం 3 గంటలకు మందసా దివాన్ ఆఫీసులో బహిరంగ వేలంలో విక్రయించబడుతుంది.

వేలంలో పాల్గొనదలచినవారు (అర్హతగలిగినవారు మాత్రమే పాల్గొనాలి) ఎర్నెస్టుమనీక్రింద రు 100/- డిపాజిట్ చెయ్యాలి. గెలుపొందినవారు ఎర్నెస్టుమనీకాక, మొత్తం సొమ్ములోసగం, వేలం కాగానే సంస్థానం ట్రెజరీలో చెల్లించాలి మిగిలినది మూడు సమాన వాయిదాలలో చెల్లించబడాలి. ఎర్నెస్టుమనీ కడసారి వాయిదాలో చెల్లు పెట్టుకోబడుతుంది.

వేలానికి ముందుగా విక్రయ షరతులు ప్రకటింపబడుతవి. దివాన్, మందసా.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 18, మంగళవారం

పాలస్తీనా

కుత్రలు పెంచడం, మధ్యవర్తిత్వం చేస్తాననడం, పరిష్కారం కుదరలేదనడం—ఇది బ్రిటన్‌కు పరిపాటే.

ఈ కపటనాటకం పాలస్తీనా విషయంలో మరొకమారు తు. చ. తప్పకుండా ఆడబడింది.

పాలస్తీనాలో అరబ్, యూదీయ సమస్య ఏర్పడడానికి బాధ్యత పూర్తిగా బ్రిటన్‌దే.

ఒకొక్కప్పుడు అరబ్బుల పక్షానికి, మరొక్కొక్కప్పుడు యూదీయుల పక్షానికి మొగ్గి, ఈ వ్యవహారాన్ని ఇంత ముదరబెట్టింది బ్రిటనే.

1914-18 నాటి ప్రపంచయుద్ధ సందర్భంలో పాలస్తీనాను మీకు కట్టబెట్టగలనంటే, మీకు కట్టబెట్టగలనని అరబ్, యూదీయు లిద్దరికి ఒకరికి తెలియకుండా ఒకరికి బ్రిటన్ వాగ్దానం చేసింది.

ఆ యుద్ధం ముగిసినతర్వాత అరబ్బులకు మొండిచెయ్యిచూపించి, యూదీయులను వీపు చరిచింది. అందువల్ల 1918-1939 సంవత్సరాలమధ్య పాలస్తీనాలోని యూదీయుల సంఖ్య లక్షలోపునుంచి ఐదు లక్షలకు పెరిగింది.

పోతే, ఇప్పుడిక మధ్యప్రాచ్యలలో సోవియెట్ రష్యా పలుకుబడి పెరగకుండా అరబ్బుల అభిమానాన్ని సంపాయించుకోవాలనే ఆశతో అరబ్బుల వైపుకు మొగ్గు చూపుతున్నది.

ఒకప్పుడు పాలస్తీనాలో అరబ్‌లు తిరుగుబాటు చేసినా, ఈ నాడు యూదీయులు తిరుగుబాటు చేస్తున్నా, ఈ అశాంతి బాధ్యత,—ఈ కల్లోల దోషం—పూర్తిగా బ్రిటన్‌దే.

ఇటు అరబ్‌లకు, అటు యూదీయులకు న్యాయం చేయగోరుతున్నట్టు పాలస్తీనాను విభజించాలని బ్రిటన్ చెబితే, అది ఉభయజాతుల మధ్య ఎల్లప్పటికీ చిచ్చుపెట్టి, ఎల్లప్పటికీ తను తిష్ఠ యెత్తదనే.

నేడు యూరప్‌లో అయిదులక్షల మంది యూదీయులు నిలవ నీడ లేకుండా అల్లాడితే, వారిని జాలి తలచవలసిందే. కాని, వారిని పాలస్తీనా నెత్తి నెక్కించడం మాత్రం భావ్యంకాదు. కొన్ని వేలయేళ్ల నాడు తాము తమంతటగా విడిచి పెట్టి పోయిన పాలస్తీనా ఈ నాడు తమ జాతీయావాసం కావాలని యూదీయులనడం శుద్ధ తప్పు. వారు ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా ఖండాలకు వలస వెళ్లడం వారికీ క్షేమం; ప్రపంచానికీ క్షేమం.

తానే కల్పించిన కలహాన్ని తానే తీర్చడానికి ప్రయత్నించినట్లు నటించి తాను ఏదో ధర్మకార్యాన్ని చేయబోయి, దానిలో ఆశాభంగాన్ని చెందినట్టు బ్రిటన్ ప్రస్తుతం ధర్మపన్నాలు పలుకుతున్నది.

ఏమైనా, ఈ సమస్య ఇక మిత్రరాజ్యసమితి ముందు చర్చకు రానున్నందున, అగ్రరాజ్యాల స్వార్థాల దృష్ట్యా కాకుండా, పాలస్తీనా ప్రజల యోగక్షేమాల దృష్ట్యా, దీన్ని ప్రపంచ దేశాలు పరిష్కరించగలవనే ఆశిస్తున్నాము.

సాంఘిక, రాజకీయ విప్లవం

సంఘంలోని ఎక్కువ తక్కువలను నిర్మూలించడానికి అవసరమని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌మహాసభలో మృణాళకాంతిబోస్ ఉద్ఘాటన

కలకత్తా, ఫిబ్రవరి 16— భారతదేశంలో వున్న విపరీతమైన సాంఘిక అసమత్వాన్ని రూపుమాపాలంటే, అహింసతో గాని, దౌర్జన్యంతోగాని కూడుకున్న బ్రహ్మాండమైన సాంఘిక, రాజకీయ విప్లవం బయలుదేరవలసి వున్నదని నేడిక్కడ జరిగిన 22 వ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ మృణాళ కాంతిబోస్ స్పష్టంచేశారు.

శ్రీ మృణాళ కాంతిబోస్ తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

"అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మికోద్యమానికి ప్రధానాంగంగా పని చేసి యీ విప్లవాన్ని బయలుదేరతియ్యడంలో ప్రముఖ పాత్రను నిర్వహించవలసి వున్నది.

"యుద్ధానంతరం కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా కార్మికులకు సమ్మె చెయ్యడానికి హక్కు లేకుండాచేసి కార్మికోద్యమాన్ని అణచివెయ్యడానికి చేయబడుతున్న శాసనాలు, వాటిద్వారా తీసుకోబడుతున్నచర్య చాలా అక్రమంగా వున్నవి. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సామ్యవాదాన్ని తన ప్రస్తుతలక్ష్యంగా వుంచుకొని దానిని సాధించేనిమిత్తం ఒక సమగ్రమైన కార్యక్రమం ద్వారా కృషి చెయ్యవలసివున్నది.

"కార్మికులంతా ఏకమై ఈ విప్లవాత్మకమైన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేనిమిత్తం కలిసి పనిచెయ్యాలి సంఘీభావమే బలం ఈ సందేశాన్ని దేశంలో మూలమూలలకువెళ్ళి అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రజాబాహుళ్యాని కందజెయ్యాలి కార్మికుల కిప్పుడు కావలసింది మూడింటాడు; వారికి తినడానికి ఓండి. జీవనప్రమాణంలో అభివృద్ధి ప్రస్తుత ప్రధానావసరాలు"

"తమ సోదర మానవులపై, వారు హిందువులైనా, ముస్లిములైనా, హింసాకాండకు ప్రేరేపించే వారిని తమ శత్రువులుగా పరిగణించాలని ప్రజాబాహుళ్యాని కనవరతం నూరిపొయ్యాలి. తన సోదర మానవుని హింసించడానికి పూనడం తన ఆర్థిక పరిస్థితిని చక్కబరచుకోడానికి గల వాకాశాన్ని చంపుకోవడమే అనే సత్యాన్ని వారికి నచ్చజెప్పాలి పేదవారి విషయంలో ఇది మరీ ముఖ్యం. మతంపేర భ్రాతృహత్యాపాతకానికి పురికొల్పేవారి మోసంలో చిక్కుకుంటే ధనికవర్గాలకింద కార్మికులు బానిసత్వం ఇంకా దృఢతర మవుతుంది.

నెహ్రూ ప్రభుత్వంపై

"ప్రస్తుతం జాతీయ ప్రభుత్వం ఏర్పడి పరిపాలిస్తున్నది గనుక కార్మికుల కిష్టాలన్ని తీరిపోయాయి: ఇంక తమ ఇబ్బందులను ప్రభుత్వానికి నివేదించడమే తరవాయి అని కార్మికులు తేలికగా వదలివెయ్యకూడదు నాకు అటువంటి భ్రాంతి ఏమీలేదు ఇటీవల జరుగుతున్న సంఘటనలను బట్టిచూస్తే మనపని అంత సుగమమైనదికాదని నిరూపిస్తున్నవి.

"రాజకీయాల రీత్యా దుస్సహమైన బాధలను భరించిన వారిలో పండిట్ నెహ్రూ అగ్రగణ్యుడు, ప్రజానామాన్యానికి సేవ చెయ్యాలని ఆయన పవిత్రాశయం. అందువల్లనే ఆయన ప్రజలవిశేష ప్రేమగౌరవాలకు పాత్రుడయారు, పాత బ్రిటిష్ సామ్రాజ్యపరిపాలనాపద్ధతి అంతమొంది కొత్త జాతీయప్రభుత్వం పని ప్రారంభించిన యీ మధ్యకాలంలోనే మన జాతీయప్రభుత్వానికి అభివృద్ధికర శక్తుల అన్నింటి సహాయం అత్యావసరం. కనుక మనం ప్రస్తుతజాతీయప్రభుత్వాన్ని విమర్శించడానికి పూనుకోవడంకంటె దానికి నిర్మాణాత్మకమైన సహాయం చెయ్యడమే మిక్కిలి ఉచితం

"కనుక ప్రభుత్వంవారిచే ప్రకటించబడిన కార్మిక విధానానికి సంబంధించిన పంచవర్ష ప్రణాళికపై మన అభిప్రాయాలను ముందు ప్రభుత్వానికి ఎరుకపరచవలసివున్నది. ఈ ప్రణాళికలోని కొన్ని కొన్ని అంశాలఎడ్ల ఇంకా తగిన శ్రద్ధ తీసుకోబడడంలేదు. వాటిలో కార్మికులకు వసతుల నిర్మాణం విషయం ముఖ్యమైనది. ఈ ప్రణాళికను ఆచరణలో పెట్టడంలో తగిన శ్రద్ధ, పట్టుదల ప్రదర్శించి నట్లయితే ఇది తప్పక విజయవంతంగా ఫలిస్తుంది.

సమ్మె అనే ఆయుధం అమోఘం

"క్షణ క్షణం మారిపోతున్న మన సాంఘిక వ్యవస్థకు అనుగుణమైన ఆర్థిక విధానం మన భారతదేశానికి లేదు. ఉప్పొంగివస్తున్న విప్లవ శక్తిని అరికట్టాలనే వుద్దేశంతో మన దేశంలోని ప్రభుత్వాలు నిర్బంధ విధానాన్ని అనుసరిస్తున్నవి భారతదేశంలో అనేకచోట్ల పోలీసులు తుపాకి కాల్పులతో రక్తప్రవాహాలు ప్రవర్తిల్లజేశారు. అనేక వేలమందిని అరెస్టుచేశారు

"ప్రతికి మాటికి ప్రతిచిన్నవిషయానికి సమ్మె చెయ్యకూడదు కాని, సమగ్రమైన పద్ధతుల మీద ఏర్పాటుచేయబడిన సమ్మె అనే అమోఘమైన ఆయుధాన్ని కార్మికులు ఎరిప్యోజించవలసిన సమయం ఇంకా రాలేదు."

భారత దేశం అంతట సామాన్యమైనందిన వ్యాపారాలను, రాకపోకలను ఒక్కవారం రోజుల పాటు స్తంభింపజేస్తే నిశ్చయం బ్రిటిష్ వారిక్కడి నుంచి వైదొలగి పోతారని సర్దార్ పటేల్ చెప్పిన మాటలు గుర్తుంచుకోండి గాంధీ మహాత్ముడు పేర్కొంటున్న సంఘంలోని ఎక్కువ తక్కువలను నిర్మూలించడానికే ఆ కార్యక్రమం ఎందుకవలంబించకూడదు?

ట్రేడ్ యూనియన్‌లకు చెందిన కార్మికులు దేశంలో సంభవిస్తున్న తమ పోరాటాలలో వారి [illegible] మారంగా [illegible]

"అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యులంతా [illegible] తమ సంబంధబాంధవ్యాలను ఇనుమడింపజేసుకొని వారి స్థితిని అభివృద్ధి పరచే నిమిత్తం ఇతోధికంగా తోడ్పడడానికి కృషి చెయ్యాలి [illegible] కార్మికులమైనట్లైతే మతవాసనల న్యాయానికి సూలమ్మాత్రం."

1 వ పెజి తరువాయి

వైస్రాయి రాజీనామా?

వుండగలదని, వ్యక్తిగతంగా తనకెట్టి చిక్కులు సంభవించినా రాజీనామా చేయబోడని రాజకీయవేత్తలు అంటున్నారు.

ఏమైనప్పటికీ ఫిబ్రవరి 20 వ తేదీ దాకా బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయం కాంగ్రెసు, ముస్లిం లీగ్ ప్రతినిధులకు తెలియబోదని, ఆనాడు వైస్రాయి కూతురు పెండ్లి జరుగనుండడమే దీనికి కారణమని రాజకీయవేత్తలు అంటున్నారు

న్యూ ఢిల్లీ రాజకీయ పరిస్థితులను, తాత్కాలిక ప్రభుత్వంలో ఇరుపక్షాలకు ప్రాతినిధ్యం సంభవిస్తున్న విభేదాలను లార్డ్ పెథిక్ లారెన్సుకు, తదితర బ్రిటిష్ మంత్రులకు మిస్టర్ ఆసఫాలీ తెలియజేసి వుంటాడని రాజకీయవేత్తలు అంటున్నారు

ఒకే పక్షానికి ప్రాతినిధ్యంగల ప్రభుత్వంగాని, లేక ఒకే లక్ష్యాలను కలిగివున్న మిశ్రమ మంత్రివర్గంగాని వుండజాలని పక్షంలో రెండు పక్షాలు కలసి కీచులాడుకొంటూ వ్యవహరించే కంటే, దానినుంచి వైదొలగడమే శుభప్రదమని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

ప్రజాపరిషత్తుతో సహకరించడానికి ముస్లిం లీగ్ నిరాకరించడమే గాక పైన పేర్కొన్న సమస్యకూడా బలవత్తరంగానే పరిణమించింది.

వైస్రాయి రాజీనామా

తథ్యమని లండన్ అభిజ్ఞుల విశ్వాసం

(మన విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 16—

ప్రజాపరిషత్తుతో సహకరించడానికి ముస్లిం లీగ్ నిరాకరించడంపై, తన అభిప్రాయాన్ని వారం రోజులలోగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించని పక్షంలో, తాత్కాలిక ప్రభుత్వం రాజీనామా చేయడం సంభవమని వార్త చేరడంతో, ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభన తుదకు వైస్రాయి లార్డ్ వేవెల్ రాజీనామావాకా పోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ప్రజాపరిషత్తులో ముస్లిం లీగ్ ప్రవేశించగలదనే హామీపై తాత్కాలిక ప్రభుత్వంలోనికి ముస్లింలీగ్ ప్రతినిధులను గొనిరావడంద్వారా కాంగ్రెసును వైస్రాయి మోసపుచ్చాడని బ్రిటిష్ లేబర్‌పార్టీ వర్గాలు విశ్వసిస్తున్నవి.

సమష్టి బాధ్యతతో తాత్కాలిక ప్రభుత్వం వ్యవహరించగలదనే ప్రాతిపదికను ఆమోదించియే ప్రభుత్వంలో ముస్లిం లీగ్ ప్రతినిధులు ప్రవేశించు తున్నారని కాంగ్రెసుకు లార్డ్ వేవెల్ హామీనిచ్చిన మాట వాస్తవమేనని భారత వ్యవహారాలు బాగా తెలిసివున్న లేబర్‌పార్టీవర్గాలు అంటున్నవి.

తాత్కాలిక ప్రభుత్వంలోనికి ముస్లింలీగ్ ప్రతినిధులను కొనిరావడంలో లార్డ్ వేవెల్ చాలా కృషి చేసినప్పటికీ, నేటి ప్రతిష్టంభనకు ఆయనయే కారణమని కాంగ్రెసును ద్వేషించే వర్గాలవారు సయితం ఆమోదిస్తున్నారు.

ముస్లిం లీగ్ ప్రతినిధులు పార్లమెంటరీ ఆచారాలకు విరుద్ధంగా వ్యవహరించివుండకపోతే, ఈ విషమ పరిస్థితి సంభవించి వుండేదేకాదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు

ప్రస్తుతం పండిట్ నెహ్రూ, ఆయన సహచరుల ప్రతిష్ఠకే భంగం వాటిల్లే పరిస్థితి వచ్చింది కనుక, బ్రిటిష్‌ప్రభుత్వం అభిప్రాయాన్ని ప్రకటించితీరాలని పట్టుపట్టడం సముచితమేనని, అందుచేతనే ముస్లిం లీగ్ ప్రతినిధులు రాజీనామా చేయాలనికూడా వారు కోరుతున్నారని వీరి అభిప్రాయం.

బ్రిటిష్‌ప్రభుత్వం బొగ్గుకొరత సమస్యను, పాలస్తీనాసమస్యను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ భారతసమస్యను అలక్ష్యంచేయడానికి ఇక వీలు లేదని వీరి విశ్వాసం.

ఏదో ఒక తేదీని నిర్ణయించి, ఆ తేదీనాటికి తాము ఇండియానుంచి వైదొలగగలనని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించడ మొక్కటియే భారత సమస్యా పరిష్కారానికి మార్గమని నిన్న అతివాదపత్రిక "న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్"లో మిస్టర్ బ్రెయిల్స్‌ఫర్డ్ వ్రాసిన వ్యాసం బ్రిటిష్ ప్రభుత్వానికి సముచిత సలహానిస్తున్నదని వీరు సూచిస్తున్నారు.

పార్లమెంటు సభ్యుడు మేజర్ వ్యాట్, ఇండియా మాజీ వైస్రాయి లార్డ్ లిన్‌లిత్‌గోకూడా వెనుక ఈ విధంగానే సలహా లిచ్చారనికూడా వీరు పేర్కొంటున్నారు

తాజా వార్తలు

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 17—

ఇప్పటి పావలాలు, అర్ధరూపాయలు వలెనే నికెల్‌తో తయారైన రూపాయలు ఇకమీదట చెలామణీలోకి రాగలవు ఈ మార్పును అమలు జరపడంనిమిత్తం ఆర్థికశాఖామాత్యుడు మిస్టర్ లియాకత్ ఆలీఖాన్, ఢిల్లీఅసెంబ్లీలో నేడు ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

1 వ పెజి తరువాయి

1947-48 రైల్వే బడ్జెటు

గేజ్‌బండ్ల సంఖ్య, యుద్ధాత్పూర్వపు సంఖ్యకన్న బాగా హెచ్చుగలదు. ముమ్ముందు 11 అడుగుల పొడుగు, ఎనిమిది అడుగుల వెడల్పున వేలికి అయిన కంపార్టుమెంట్ల నిర్మాణానికి కొత్తరకం డిజైనులు తయారుచేయబడుతున్నవి. ఈ లోపున ప్రస్తుతపు డిజైనుల ప్రకారమే లభ్యమైన సామగ్రితో ప్రయాణీకులకు సాధ్యమైనన్ని సౌకర్యాలు కలిగేలాగ కంపార్టుమెంట్ల ఉత్పత్తి సాగుతుంది

వేగనులు : ఇంజనులు

బ్రాడ్‌గేజ్ వేగనులు 1939 లోకన్న నూటికి 20 వంతులు అధికంగా 1947-48 సంవత్సరాంతానికి తయారుకాగలవు. యుద్ధకాలంలో ఆర్డర్ ఇచ్చి తెప్పించిన గూడ్స్ ఇంజనులు ఈ సంవత్సరాంతానికి పనిచేయటం ప్రారంభిస్తాయి, ప్యాసింజర్ రైళ్ళకై 400 ఇంజనులకు ఆర్డరు ఇచ్చి వున్నారు వాటిలో వంద ఇంజనులు 1948-49 సంవత్సరాంతానికి పనిచేయటం ప్రారంభిస్తాయి. తక్కినవైన్ని 1950 లో నడుస్తాయి కాంచ్రపారాలో రైలు ఇంజనుల ఉత్పత్తికై ఒక కొత్త ఫ్యాక్టరీ స్థాపనకు ఈ సారి బడ్జెటులో ఏర్పాటు కలదు దీనికై రు. 11 కోట్ల 50 లక్షలు వ్యయపరచవలసివుంటుంది. ఈఫ్యాక్టరీలో ఏడాదికి 120 మొదలు 150 రైలు ఇంజనులను 50 బాయిలర్లను తయారుచేయడానికి సాధ్యపడుతుంది 1950 సంవత్సరాంతానికి ఈ ఫ్యాక్టరీనుంచి ఇంజనులు సప్లయి కాగలవు

రైల్వే ఉద్యోగులు

ఈ రైల్వేబడ్జెట్ ప్రతిపాదనసందర్భంలో రైల్వే సభ్యుడు నడుస్తున్న సంవత్సరంలో ప్రభుత్వానికి, రైల్వే కార్మికులకు మధ్యగల సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ ఇలా అన్నారు:—

"1946 జూన్ 1 వ తేదీని అఖిలభారత రైల్వేమనివారి సమాఖ్య సమ్మె నోటీసును అందజేసింది రాయబారాలు సాగినమీదట, ఆనెలలోనే 21 వ తేదీని వారు సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నారు

అప్పటిలో రైల్వే ఉద్యోగులకు తాత్కాలికంగా సహాయం చేయబడింది వారు పనిచేయవలసిన గంటల పరిమితి, విశ్రాంతివేళలు, సెలవులసందర్భంలో నిబంధనలు, మున్నగునవి మధ్యవర్తి ఉద్యోగికి తెలియపరచబడినవి

కార్మికులు సమ్మెకట్టడం, పనులలో "విలంబన" విధానాన్ని అనుసరించడం మొదలైనవన్నీ వారికి, దేశానికి కూడా అనర్థకరంగానే పరిణమిస్తాయి.

వేతనాల విషయంలో హామీ

వేతనం, ఉద్యోగం షరతులవిషయంలో మధ్యవర్తి ఉద్యోగినుంచి, వేతననిర్ణయసంఘంనుంచి నివేదికలు చేరినవెంటనే నిర్ణయాలను సత్వరం అమలుపరచడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని నేను హామీఇస్తున్నాను. కాని, ఒక విషయాన్నిగురించి కార్మికులను నేను ఈసందర్భంలో హెచ్చరించక తప్పదు. మీకు జీతాలు అత్యధికంగా చెల్లించవలసివస్తే, తదనుగుణంగా రైలు టిక్కెట్ల చార్జీలను, సరకుల రవాణాచార్జీలనుకూడా హెచ్చించవలసి వస్తుంది. దానిఫలితంగా సరకుల ధరలుకూడా హెచ్చుగలవు. అందుమూలంగా కార్మికుల స్థితి ఏ మాత్రం అభ్యున్నతి చెందదు. పైగా ఇన్‌ఫ్లేషన్‌ను మరింత అధికం చేసినవారమే ఔతాము. ఇన్‌ఫ్లేషన్ హెచ్చినకొద్దీ, ప్రజల బాధలు మరింత అధికమౌతాయి రైల్వేశాఖవారు ప్రస్తుతం పునర్నిర్మాణ కార్యక్రమాలకై విశేషంగా ధనం వ్యయపరచవలసివున్నది. కాని, ముమ్ముందు డబ్బుకు గిజగిజ ఏర్పడే సమయంలో, అభివృద్ధికార్యక్రమాలకు అత్యధికంగా సొమ్ము వ్యయపరచడానికి వీలుపడేరీతిగా ఇప్పటినుంచి ఖర్చులను సర్దుబాటు చేయడానికి ప్రయత్నిస్తాము

కొత్త రైలు మార్గాలు

కొత్త రైలుమార్గాల నిర్మాణానికి, యుద్ధకాలంలో రైలుపట్టాలు తీసివేసిన ప్రాంతాలలో తిరిగి రైలుమార్గాలు వేయడానికి ఈ సంవత్సరపు బడ్జెట్‌లో రు 2 కోట్ల 50 లక్షలు కేటాయించబడినవి. ఈ కార్యక్రమాలను గురించి పునఃపరిశీలనార్థం రాష్ట్రీయ ప్రభుత్వాలకు తెలియజేసివున్నాము.

బొగ్గు సరఫరా పరిస్థితి

బొగ్గు సరఫరా పరిస్థితి ఆందోళన కరంగానే వున్నది రైల్వేలో పరిమితంగా బొగ్గు ఉపయోగానికి అనుసరిస్తున్న విధానం మూలంగా బొగ్గులు చాల పొదుపుచేయ గలిగినాము తాత్కాలికంగా బొగ్గుకు బదులు తైలాలను వంటచెరకు మొదలైన ఇతర సాధనాలను ఉపయోగిస్తున్నారు. ఇది దీర్ఘకాల విధానంక్రింద తేలికపైన రైలుబండ్ల నిర్మాణాన్ని గురించి, 1,600 మైళ్లు పొడుగు ఎలెక్ట్రిక్ రైళ్లువేయడంగురించి ఆలోచిస్తున్నాము విద్యుచ్ఛక్తి డీసెల్ ఆయిల్ మొదలైన వాటితో రైళ్లను నడిపే అవకాశాలను గురించికూడా ఆలోచిస్తున్నాము

సెంట్రల్ ట్రాన్స్‌పోర్టుబోర్డు స్థాపించబడినది ప్రజలకు అతిస్వల్ప వ్యయంతో చౌకగా ప్రయాణ రవాణా ఎదుపాయాలు కుదిరేరీతిగా రైలు సర్వీసులు, బస్సు సర్వీసులు మున్నగు వాటిని సమన్వయింపచేసే పద్ధతిని గురించి ఈ బోర్డుసభ్యులు కాలక్రమంలో ఆలోచించనున్నారు

సమష్టిగా రైల్వే రోడ్డు కంపెనీల స్థాపన సందర్భంలో పెట్టుబడినిమిత్తం ఈ బడ్జెట్‌లో రు. 1 కోటి 50 లక్షలు కేటాయించబడివున్నవి [illegible] ప్రభుత్వాల నిర్ణయాలపై ఇట్టి కంపెనీల స్థాపన జరుగుతుంది.

రైల్వే తరుగుదలనిధి అభివృద్ధి సాధనాలు కిని పెట్టడం విషయమై విపుల పరిశీలన జరిగించి రైల్వే ఉద్యోగులవేతనాల విషయంలో మధ్యవర్తి ఉద్యోగి, వేతన నిర్ణయ సంఘంవారు చేసే సిఫారసులనుబట్టి [illegible] తెలిసివస్తుంది. రైల్వే ఆదాయాల కేటాయింపు సంప్రదాయంలో ఇదివరకు జరిగిన ఒడంబడికను గురించి పునర్విమర్శ చేయడానికై తగిన సంతృప్తికరమైన [illegible] లేదు. దీనికై ఒకసంఘాన్ని నియమించాలి ఈ సంఘసభ్యులను ఎన్నుకోడానికై ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో ఒక ప్రతిపాదన జరుగుతుంది.

యుద్ధకాల పరిస్థితి అంతమొంది ఇప్పటికి దాదాపు ఒకసంవత్సరం గడిచింది. యుద్ధకాల పరిస్థితి శాంతికాల పరిస్థితిగా మార్పుచెందడంలో మనం అనేక క్లిష్టసమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది రైల్వే పనివారు కొంత ఓర్పువహించి సహకార సద్భావాలు నిలిపి వున్న ఎడల, త్వరలోనే పెద్దపెద్ద చిక్కులన్నీ తొలగిపోగలవని ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు అప్పుడు మనం మన ఆశయానికి అనుగుణంగా ఎన్నో నిర్మాణ, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపక్రమించడానికి వీలుచిక్కుతుందనే నా ఆశయం.

స్టేట్ కౌన్సిల్‌లో రైల్వేబడ్జెట్ ప్రతిపాదన

రైల్వేల చీఫ్ కమిషనర్‌చే

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 17—

స్టేట్ కౌన్సిల్ సమావేశంలో నేడు కర్నల్ ఆర్. డి. ఎమర్సన్ (రైల్వేల చీఫ్ కమిషనర్) 1947-48 రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టినారు.

ముస్లింజాతి రక్షణకు పాకిస్థాన్ స్థాపనావశ్యకత

అలీఘర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో లియాకత్ వివరణ

అలీఘర్, ఫిబ్రవరి 16—

ఈ ఉపఖండంలో ముస్లిములు స్వతంత్రంగా ఆత్మగౌరవంతో, ఇస్లాంమత సాంప్రదాయాన్ని అనుసరించి జీవించగలందుకై పాకిస్థాన్ స్వతంత్రరాజ్యాన్ని అర్థిస్తున్నదని. ముస్లిముల లక్ష్యసిద్ధికై పాకిస్థాన్ స్థాపన అత్యవసరమని వివరిస్తూ నేడు అలీఘర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో తాత్కాలిక ప్రభుత్వం ఆర్థికశాఖ సభ్యుడు మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఒక సుదీర్ఘ ఉపన్యాసంచేశారు.

ఈ ఉపన్యాసంలో మొగల్ సామ్రాజ్య పతనం, తదనంతరం బ్రిటిష్‌ప్రభుత్వం అధికారం వహించినప్పటినుంచి ముస్లిములు సాంఘికంగా, నైతికంగా, సాంస్కృతికంగా పొందిన పతనాన్ని వర్ణించి. తిరిగి ముస్లిములు 1300 ఏండ్ల క్రితంనాటి యశస్సును సముపార్జించడానికై పాకిస్థాన్ స్వతంత్ర రాజ్యస్థాపన అత్యవసరమని, అందుకు అవసరమైన శిక్షణను ముస్లిం యువకులు పొందాలని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నారు.

ఒక తేదీని నిర్ణయించి ఆ తేదీకి బ్రిటన్ వైదొలగాలి

మిస్టర్ సోరెన్‌సన్ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 16—

"భారతదేశాన్ని ఎదుర్కొన్న సమస్య సమస్త మానవజాతికే సంబంధించినది" అంటూ నేడు అంతర్జాతీయ యువజన కేంద్ర మహాసభలో పార్లమెంటు సభ్యుడు మిస్టర్ సోరెన్‌సన్ ఉపన్యసించారు.

ప్రపంచంలోని అనేక దేశాలవలెనే భారతదేశంకూడా, తన ప్రభుత్వాన్ని సాధ్యమైనంత నిర్దుష్టంగా, ప్రజాస్వామిక సూత్రాలపై నిర్మించుకోవాలని ప్రయత్నిస్తున్నదని వివరిస్తూ, ముందు స్వాతంత్ర్యం పొందడమే దానికి సమస్యగా పరిణమించిందని మిస్టర్ సోరెన్‌సన్ అన్నారు.

కాంగ్రెసు ముస్లిం లీగ్‌ల మధ్య విభేదాలకు బ్రిటన్‌దే బాధ్యతయని తా నామోదించజాలనని, భారతదేశంలో అన్నివర్గాలు ఆమాత్య ప్రణాళికను ఆమోదించినా, ఒక్క ముస్లింలీగ్ మాత్రమే దాన్ని అమోదించలేదని, ఈ పరిస్థితులలో ఒక తేదీ నిర్ణయించి, ఆ నాటికి ఎలాంటి పరిస్థితులున్నప్పటికీ బ్రిటిష్ ఇంపీరియలిస్టులు ఇండియానుంచి వైదొలగగలరని ప్రకటించడమే బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించదగిన మార్గమని కూడా మిస్టర్ సోరెన్‌సన్ అన్నారు.

బర్తరఫ్ చేయబడిన గ్రామోద్యోగులకు తిరిగి ఉద్యోగాలు

మద్రాసు, ఫిబ్రవరి 17—

1940 41, 1942 శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొన్న కారణంచేత బర్తరఫు చేయబడిన గ్రామోద్యోగులను రాజీనామా పెట్టినవారిని తిరిగి ఆ ఉద్యోగాలకు నియమిస్తూ ప్రభుత్వంవారు ఉత్తరువుచేశారు ఇప్పుడు ఈ ఉద్యోగాలలో పని చేస్తున్నవారికి అవకాశం వచ్చినప్పుడు ఉద్యోగమీయడానికి ఆలోచించవలసిన్నట్లు వారి లిస్టులను తయారుచేయ వలసిందిగా కలెక్టర్లను కోరారు.

లండన్, ఫిబ్రవరి 16—

ఆర్థిక విషయాలలో పరస్పర సహకారంకోసం [illegible] దేశాలతో సంప్రదింపులు జరపడానికి ఆంగ్లో-ఫ్రెంచి కమిటీ ఒకటి ఒక సంయుక్త [illegible] బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ నిన్న జరిగిన ఒక లేబర్‌పార్టీ సమావేశంలో అన్నారు

మార్చి మొదటితేదీ నుంచి 90 రోజులలోపుగా గ్రీస్‌లోని తమ సేనల నన్నిటిని పూర్తిగా ఉపసంహరించడానికే బ్రిటన్ యోచిస్తున్నదనికూడా మిస్టర్ బెవిన్ అన్నారు.

ప్రధాని ప్రకాశంగారి నాయకత్వంలో విశ్వాసం

గుంటూరు జిల్లా కాంగ్రెస్ తీర్మానం

తెనాలి ఫిబ్రవరి 16—

గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ నాదెండ్ల సుబ్బయ్యగారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:—

"ఈనెల 14 వ తేదీని జరిగిన గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశంలో ప్రధాని శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని తెలియజేస్తూ తీర్మానించడమైంది. ఈ జిల్లానుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు, అసెంబ్లీకి ఎన్నుకోబడిన శాసనసభ్యులందరు బహిరంగంగా ప్రధాని ప్రకాశంగారిని సమర్థించి, ఆయనపట్ల విశ్వాస రాహిత్యతీర్మానం తెచ్చేటకు కొందరు చేస్తున్న యత్నాలను విఫలంచేయాలని కమిటీవారు కోరుతున్నారు

"ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో సంపూర్ణవిశ్వాసం కలదని, విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడినచో వారి వారి నియోజకవర్గాల ఓటర్ల విశ్వాసాన్ని కోల్పోయారని, వారిపట్ల వారివారి నియోజకవర్గాలవారు చూపిన నమ్మకాన్ని దుర్వినియోగించడం ఈ విశ్వాసరాహిత్య తీర్మానానికి ముఖ్యకారణమని కాంగ్రెస్ హైకమాండు వారికి తెలియజేయమని రాష్ట్రకాంగ్రెస్ కమిటీ వారినికోరుతూ తీర్మానించడమైంది.

"అకారణ ఆర్భాటం"

మంత్రివర్గ వ్యవహారాలపై దేశభక్తుని ప్రకటన

గుంటూరు ఫిబ్రవరి 16—

మద్రాసు మంత్రివర్గ వ్యవహారాల విషమ పరిస్థితికి చేరడం విచిత్రంగా వుందని, ప్రకాశం మంత్రివర్గం ఇంతవరకు నిర్వహించిన అభ్యుదయకరవిధానమునుపరిశీలించినట్లయితే, నేడు ఈ పరిస్థితి ఏర్పడడానికిగల కారణం దురూహ్యంగా వున్నదని ఆరోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు అన్నారు.

ప్రస్తుతం మద్రాసు మంత్రివర్గ వ్యవహారం కాంగ్రెసు హైకమాండుకు పంపబడింది కనుక, కాంగ్రెసు హైకమాండు జాగ్రత్తగా పరిస్థితిని పరిశీలించి, ఇందువల్ల సంభవించగల ప్రమాద పరిస్థితిని తప్పించేందుకై అది ప్రయత్నించగలదనితా నాశిస్తున్ననికూడా దేశభక్తుడు అన్నారు.

మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలనుగురించి గాంధీజీతో సంప్రదించడానికై తాను సవళీ వెళ్లబోవడంలేదని కూడా శ్రీ వెంకటప్పయ్యగారు అన్నారు.

బెజవాడ సభలో అల్లరి

ప్రధాని ప్రకాశం నాయకత్వంలో విశ్వాసం ప్రకటించగోరగా

బెజవాడ, ఫిబ్రవరి 17—

నిన్న సాయంత్రం అన్సారీ పార్కులో ప్రధాని ప్రకాశం నాయకత్వంలో విశ్వాసాన్ని ప్రకటించడానికి గాంధీనగర్ డివిజనల్ కాంగ్రెస్ కమిటీ, విజయవాడ సిటీ కాంగ్రెస్ ప్రచారక వర్గం, కాంగ్రెస్ సేవాసమితి యాజమాన్యాన ఏర్పాటు చేయబడినసభ భగ్నం చేయడానికి అప్రాచ్యపు పద్ధతు లెన్నో అవలంబించబడినవి.

సభ ప్రార్థనతో ప్రారంభం చేయబోయే ముందు యువకులు కొందరు అధ్యక్షస్థానం వద్దకు బాహాటంగా వచ్చిపడ్డారు, సభను యేర్పాటు చేసిన డాక్టర్ టి వి. యస్ చలపతిరావుగారు అది తగదని వాదించారు. కాని వారు ఆగలేదు. సభను అధ్యక్షుడుగా ఎవరు ఉండాలో సభవారి కోరికను తెలుసుకోవలెనని పట్టుబట్టారు. దాని మీద ప్రకాశంకి జై అనేనినాదాలు మిన్నుముట్టినవి. సభలో గందరగోళం బయలుదేరింది. ఈ అల్లరి అపడంచేతగాక సభను రద్దుచేసినట్లు డాక్టర్ చలపతిరావుగారు ప్రకటించి వెళ్లిపోయినారు.

ఈ ప్రాంతాలలో పర్యటన చేస్తూవచ్చిన పార్లమెంటరీ సెక్రెటరీ వి. యస్. మూర్తిగారు రాగా ఆ సభలో ఉపన్యసింపగోరారు. ఆయన ప్రకాశంగారి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, ఆయనను విరుద్ధంగా బయలుదేరిన కుట్రలను ఖండించారు.

ఈసభకు "ములుకోల" సంపాదకులు శ్రీ బండి బుచ్చయ్యగారు అధ్యక్షత వహించారు. ఆయన మూర్తిగారు ప్రకాశంగారి నాయకత్వ ప్రశంసనుగ్గ చిస్తూ మాట్లాడుతుండగా అంతటితో ఆగమన్నారు. అప్పుడు ఆయన పరిస్థితి గ్రహించి దిగిపోయినారు. తిరిగి సభలో అల్లరి ప్రారంభమైంది.

సభను ముగిద్దామనుకుంటుండగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామారావునాయుడుగారు సాయుధులగు రిజర్వుపోలీసులతో వచ్చారు

పార్కులో మిగిలివున్నవారు యీగలభా అంతా ముగిసిన తరువాత ప్రధాని ప్రకాశంగారి నాయకత్వంలో తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

సర్. ఎస్. వి. రామమూర్తిగారి మద్రాసు రాక

మద్రాసు, ఫిబ్రవరి 17—

సర్ ఎస్ వి రామమూర్తిగారు రేపటిరోజున ఢిల్లీనుంచి మద్రాసుకువచ్చి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తిరిగి చేరవచ్చును

బహుమూత్ర అగినదాహకంనమునకు దేవి పిల్స్- [illegible]

SEENU & Co 323, MINT ST. MADRAS. 1.

లెనిన్ వీలునామా

బ్రిటన్, అమెరికాలకు రష్యా ఆక్షేపణ

అమెరికన్ పత్రికావిలేఖరి పంపిన వర్తమానం సందర్భంలో

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 18—

లెనిన్ మరణశాసనాన్నిగురించి అమెరికాలోను, కామన్వెల్తు దేశాలలోను కొన్ని పత్రికలు ప్రకటించిన విషయాలు అప్రతిష్ఠ కరంగాను, అసంబద్ధంగాను, బాధ్యతారహితంగాను వున్నవని లండన్, వాషింగ్టన్‌లలోని రష్యన్ రాయబార కార్యాలయాలు బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలకు ఆక్షేపణ సందేశేసినట్లు అభిజ్ఞ రాజకీయ వర్గాల నుంచి తెలుస్తున్నది. లండన్‌లోని ఒక అమెరికన్ పత్రికా విలేఖరి తన పత్రికకు ముందుగా ఈ వార్తను పంపించాడట.

లెనిన్ మరణశాసనం నకిళ్లు టర్కీ, జపాను, ఫ్రాన్సు, బ్రిటన్ అమెరికాల ప్రభుత్వాలదగ్గర వున్నట్లు లండన్‌లోని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగి వెల్లడించాడనీ, 1924 జనవరి 21 వ తేదీన లెనిన్ మరణించిన పిదప, కొన్ని రోజులకే సోవియెట్ ప్రభుత్వం ఈ మరణశాసనాన్ని విషేధించిందనీ అమెరికన్ విలేఖరి తన పత్రాలో తెలియజేశాడు.

"ఈ సోవియెట్ యూనియన్‌లో అంతఃకలహాలు రేపడానికి తగినన్ని తీవ్రవిషయాలు ఈ మరణశాసనంలో వున్నవని ఈ విలేఖరి తెలుపుతున్నాడు.

లెనిన్ మరణశాసనంలో తన అనుచరులను గురించి స్వీయాభిప్రాయాలను ఉదహరించినట్లు ఈ విలేఖరి ఆరోపిస్తున్నాడు.

"స్టాలిన్ పూర్తిగా విశ్వసించదగినవాడేకాని, మొరటుతనం జాస్తి. ట్రోట్‌స్కీ అత్యంత ప్రతిభావంతుడు; కాని, ముక్కోపి. బుఖరిన్ ఒక్కడే జాతి నచ్చినవాడు అన్నిపక్షాలను కూడగట్టుకొని, విప్లవం సాగించగల సమర్థుడు అతడు ఒక్కడే" అని లెనిన్ వ్రాశాడని ఉదహరిస్తూ అమెరికన్ విలేఖరి 1938 లో బహిరంగ విచారణజరిపి, స్టాలిన్ బుఖరిన్‌ను ఉరితీయించాడని వ్యాఖ్యానించాడు.

ఈ అబద్ధాలను చెప్పిన విదేశాంగకార్యాలయోద్యోగిపేరు ప్రకటించి, అతన్ని ఉద్యోగంనుంచి తొలగించాలనీ, బ్రిటన్ రష్యాల మధ్య మైత్రి సాధ్యంకాదంటే, విదేశాంగకార్యాలయంలో రష్యాపట్లవిరోధులైన వ్యక్తుల చర్యలను నిర్బంధిస్తామనీ, బ్రిటిష్ ప్రభుత్వం తమకు వాగ్దానం చెయ్యాలని లండన్‌లోని సోవియెట్ రాయబార కార్యాలయం కోరిందట.

(5 వ కాలం తరువాయి)

వరుసగా అయిదుసంవత్సరాలనుంచి సింహళంలో నివసిస్తున్నవా రందరకు వోటింగు హక్కు ఇవే ... ఏర్పాటువంటి ఫ్రెండ్లైవా చెయ్యవలసిందని కోరుతూ సింహళ భారతీయ కాంగ్రెస్‌వారు చాలాకాలంనుంచి ఆందోళన జరుపుతున్నారు.

ఇండో-చైనాలో తీవ్ర యుద్ధం

హనోయ్ నగరం శివార్లపై శతఘ్ని, విమాన సహాయంతో ఫ్రెంచిబలాల ముట్టడి: వియత్‌నాం సైనికులచే రెండుగ్రామాల పునరాక్రమణ

పారిస్, ఫిబ్రవరి 18—

హనోయ్ ఈశాన్యపు శివార్లలో చైనీస్, అన్నామీస్ ప్రజలు నివసించే ప్రాంతంపై రెండు రోజులుగా ఫ్రెంచిసేనలు శతఘ్ని, వైమానికదళాల సహాయంతో సాగించిన ముట్టడి నిన్న మధ్యాహ్నంతో సమాప్తమైందనీ, ఫ్రెంచి సేనలు ఈ ముట్టడిలో తమ లక్ష్యాలనన్నిటినీ సాధించినవనీ హనోయ్‌నుంచి ఫ్రెంచి వర్గాలద్వారా వెలువడిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ ముట్టడి సందర్భంలో ఫ్రెంచి సైనికులు పదిమంది నిహతులైనారనీ, 20 మంది గాయపడ్డారనీ, వియత్‌నాం సైనికులు పెక్కుమంది బందీలు, ఫిరంగులు ధ్వంసం చేసిన ఇళ్లలో చిక్కుపడిపోయినందున ఎంతమంది నష్టపడ్డారో అంచనావేయడం కష్టమనీ ఈ వార్తలు సూచిస్తున్నవి.

శుక్రవారం ప్రాతఃకాలాన ఫ్రెంచి సైనికులు హనోయ్ శివార్లలోని చైనీస్, అన్నామీస్ ప్రజలు నివసించే ప్రాంతంపై భీషణంగా శతఘ్నికాల్పులు సాగించిన పిమ్మట, ఫ్రెంచివిమానాలు క్రిందుగా ఎగురుతూ కాల్పులు జరిపినవి.

శతఘ్ని, విమానదళాల ముట్టడికి పిమ్మట కాల్బలదళాలు పెరాషూట్ సైనికులతోడ్పాటుతో వీధివీధికీ, ఇంటింటికీ పోరాటం సాగిస్తూ ముందుకు చొచ్చుకుపోసాగినవి.

ఒక మార్కెట్‌దగ్గర పోరాటం మరీ తీవ్రంగా జరిగిందనీ, ఫ్రెంచి పెరాషూట్ సైనికులను ప్రచండంగా ప్రతిఘటించిన వియత్‌నమీన్‌దళాలపై ఫ్రెంచి సైనికులు టాంకులను ప్రయోగించినపుడుగాని ప్రతిఘటన తీవ్రత తగ్గలేదనీ తెలుస్తున్నది.

ఫ్రెంచిసైనిక స్థానాలపై వియత్ నమీస్ ముట్టడి

హనోయ్ ఉత్తర శివార్లలోని వియత్ నమీస్ సైన్యపర్గాను ఫ్రెంచిసైనికులు చుట్టివేస్తున్నారనీ, నగరం శివార్లలో ఇతరత్ర ఫ్రెంచిసైనిక రక్షణస్థానాలపై వియత్ నమీస్ బలాలు ముట్టడులు ప్రారంభించినందున పోరాటం సాగుతున్నదనీ తాజావార్తలు తెలుపుతున్నవి.

వియత్‌నమీస్ సైనికులు నగరం చుట్టూ వలయాకారంగా వ్యాపించివున్న రోడ్డుమీది రెండు గ్రామాలను (గియాప్‌నాల్, గియాప్‌టూ) పునరాక్రమించుకొన్నారని తెలుస్తున్నది.

హనోయ్ నగరానికి పశ్చిమంగా లిటిల్ లేక్ ప్రాంతంలో ఫ్రెంచిసేనలు వియత్‌నమీస్ సాగించిన మరొక ముట్టడిని చెదరగొట్టినవి.

హనోయ్ పశ్చిమ శివార్లలోకూడా ఫ్రెంచి వియత్ నమీస్ సైనికులమధ్య వీధివీధికీ, ఇంటింటికీ పోరాటం సాగుతున్నదనీ, ఫ్రెంచి సైనికులు రెండు వీధులను ఆక్రమించుకొన్నారనీ తెలుస్తున్నది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘ ప్రతినిధి కోశపై వియత్‌నాం రక్షణలోవున్న కొంతమంది ఫ్రెంచి ఖైదీలను, బాలబాలికలను వదిలిపెట్టడానికి రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ నిర్ణయించాడని వియత్‌నాం రేడియో శుక్రవారంనాడు ప్రకటించింది.

ఆయితే ఈ విడుదల ఎప్పుడు, ఏ విధంగా జరిగేదీ వివరించబడలేదు.

శుక్రవార నాటి పోరాటం సందర్భాన పారిస్ పత్రిక "ఫ్రాన్స్ సోయర్" విలేఖరి మారిస్ మార్టిన్ నిహతుడైనట్లు తెలుస్తున్నది.

హనోయ్ దక్షిణభాగంలో తాము వదిలివేసిన గ్రామాలను అగ్నిదగ్ధంచేస్తూ వియత్‌నాం సైనికులు చాలదూరం తిరోగమించారని సైగాన్‌నుంచి నేడు వెలువడిన ఫ్రెంచిసైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

వియత్‌నాం ప్రతినిధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

ఇండియాలోని వియత్‌నాం ప్రతినిధి మిస్టర్ మైదీచే వియత్‌నాంకు మందులు, ద్రవ్యం అత్యవసరంగా సహాయం చెయ్యవలసిందని మరొక విజ్ఞప్తిచేస్తూ డాక్టర్ హోచిమిన్ శాంతిస్థాపన ప్రతిపాదనలను ఫ్రెంచి ప్రధాని మూఘ్యార్ రమడీర్ తిరస్కరించడాన్ని గురించి చర్చించాడు.

"ఈ తిరస్కృతిమూలంగా వియత్ నమీస్‌కు డాక్టర్ హోచిమిన్ నాయకత్వాన రిపబ్లిక్ ఉనికికై తుదివరకు పోరాటం సాగించడంవినా మార్గాంతరంలేదని స్పష్టమౌతున్నది. స్వాతంత్ర్యం, న్యాయం, పరతంత్రప్రజల హక్కులు కాపాడడం కోసం ఇండియా, బర్మా, మలయా, సింహళద్వీపం, చైనాలలో వియత్‌నాం పట్ల అభిమానంగల ప్రజలు వియత్ నమీస్‌కు తమ సహాయాన్ని ద్విగుణితం చెయ్యడం అవసరమౌతున్నది" అనికూడా ఇతడు అన్నాడు.

ఈ సందర్భంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించినప్పటికీ, అది వియత్ నమీస్ స్వాతంత్ర్యానికే గాక, ఇతర ప్రాంతాల స్వాతంత్ర్యానికికూడా భంగకరం కాగలదని ఇతడు అన్నాడు.

చైనీస్ కమ్యూనిస్టు సమస్య

చాంగ్‌కై-షేక్ ప్రకటన

నాన్‌కింగ్, ఫిబ్రవరి 18—

సైనిక బలప్రయోగంవల్లనే చైనీస్ కమ్యూనిస్టు సమస్య పరిష్కారం కాగలదని జనరలిస్మో ఛాంగ్‌కై-షేక్ పూర్తిగా విశ్వసిస్తున్నాడని ఆయనకు సన్నిహితమైన వర్గాలవారు నిన్న అన్నారు.

చైనీస్‌ప్రభుత్వానికి ఆయుధసామగ్రి విక్రయం, ఆయుధోత్పత్తిని సరఫరాలు నిలిపివేయడం మూలంగా ప్రభుత్వంతో పోరాటంసాగించదగు సైన్యాన్ని చైనీస్ కమ్యూనిస్టులకు కలిగించిందని జనరలిస్మో అమెరికాను నిందించాడని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

అమెరికా ఆయుధసామగ్రి విక్రయాన్ని కొనసాగించి వున్నట్లయితే కమ్యూనిస్టుల "ప్రయివేటు సైన్యాన్ని" చైనీస్ ప్రభుత్వం త్వరితంగా ధ్వంసంచేసి, కమ్యూనిస్టు సమస్యను పరిష్కరించడానికి అవసరమైన సైనికచర్యలను జరపగలిగి వుండేదని చాంగ్‌కై-షేక్ అన్నాడట.

తెల్లవారి ప్రతిభ మెుగ్గవలసిందేనట

జనరల్ స్మట్స్ హెచ్చరిక

కేప్‌టౌన్, ఫిబ్రవరి 15—

ఫీల్డ్ మార్షల్ స్మట్స్ నేడు ఇక్కడ జరిపిన ఒక ఇంటర్వ్యూ సందర్భాన ఇండియా-దక్షిణాఫ్రికాల వివాదాన్ని, నైరృతి ఆఫ్రికా సమస్యను వాటిపేర్లు ఉదహరించకుండా చర్చించాడు.

"రెడ్ ఇండియనులను తుడిచివేసిన పిమ్మటనే ఉత్తర అమెరికా ఖండం నిర్మింపబడింది. ఈ మాటను సరిగా గ్రహించగలిగేవారు పరిస్థితి యాదార్థ్యాన్ని గుర్తించగలరు" అన్నాడు.

"ఉత్తర అమెరికాలోవలెనే ఆఫ్రికా తమ వాసులుకూడా దారిద్ర్యం, రోగపీడితులై క్రుంగి, కృశించిపోకుండా మాతోపాటు అభ్యున్నతి నందగలరని ఫీల్డ్ మార్షల్ స్మట్స్ అన్నారు.

జాతీయ, ఆర్థిక, సాంఘిక, విద్యా,రాజకీయాది పెక్కు సమస్యలలో వేర్వేరు జాతుల ప్రజల మధ్య సామరస్యానికి అఖిల ఆఫ్రికా పరిష్కారం కాగలదనీ, ఈ సామరస్యం అంతర్జాతీయ సహకారానికి దోహదమీయగలదనీ ఇతడు అన్నాడు.

యూరోప్‌ను గురించి ఫీల్డ్ మార్షల్ స్మట్స్ అన్నది ఇది:

"యూరోపియన్ దేశాలలో వైరోత్సాహ విశ్వాసాలను రేకెత్తించవలసి వున్నాం. తమ్ము క్రమ్ముకునివున్న నైరాశ్యాంధకారంనుంచి, పరాజయ సంబనితమైన వ్యాకులపాటునుంచి బయటపడడంలో తోడ్పడవలసివున్నాం.

యూరోప్‌దేశాలు పరాజయానల దందహ్యమానమైపోలేదు. అవి యుద్ధం మూలంగా ఆయాసభిన్నములై వున్నవి. ఈ ఖేదంనుంచి వాటిని గట్టెక్కించడమే మన పని. అవి తమ తొల్లిటి వైభవ ప్రాభవాన్నతుల నందుకొనేటట్లు తోడ్పడడమే మన కర్తవ్యం.

"నాగరికతా వ్యాప్తికి దోహదమిచ్చిన యూరోప్ ఉజ్వల ప్రతిభ వైజ్ఞానిక పరిశోధనల జిగిష, మహోత్సాహం పునఃప్రదీపన చెయ్యడమే మన బాధ్యత.

"జీవితానికి విశ్వాసమే పరమావధి అన్న సత్యాన్ని ప్రపంచానికి నిచ్చుచెప్పడమే మన పని

"పాశ్చాత్య రాజ్యాల నాగరికత పెంపొందడానికేమి, ప్రపంచ శాంతి స్థాపనకేమి ఆఫ్రికా సమైక్యత మూలకందం కాగలదు.

"పాశ్చాత్యరాజ్యాలకు, ఇతరరాజ్యాలకు నాగరికత విషయంలో సంఘర్షణ సాగుతున్నది. ఏది ఉత్తమమైనదనే వాదోపవాదాలు జరుగుతున్నవి.

"ఉత్తమ నాగరికతకు కాణాచిగా ఈ ప్రాంతాన్ని — ముఖ్యంగా ఇంకా పరిపూర్ణతనందని దక్షిణాఫ్రికాను తయారుచెయ్యడమే మా సంకల్పం. పరిస్థితుల పరిణామాన్నిబట్టి, ఉత్తర అమెరికా ఏ విధంగా నిర్మింపబడినదో, అదే విధాన దక్షిణాఫ్రికా యూనియన్‌ను కూడా విస్తరింపజేయడమే మా అభిమతం."

స్మట్స్ సూచనకు నేటాల్ పార్లమెంటు అసమ్మతి

(మన ప్రత్యేక విలేఖరి)

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 15—

యూనియన్ పార్లమెంటులో భూమి స్వాధీనం బిల్లుపై చర్చజరిగినప్పుడు ముఖ్యంగా గోచరించిన విషయం జాతివిభేదం భారతీయులు రంగుజాతివారు, యూదులు తీవ్రంగా విమర్శింపబడ్డారు.

నేటాల్ తన మంత్రులను వీడదని ఈ చర్చల వల్ల తెలుస్తున్నది. మునిసిపల్ కౌన్సిళ్లలో భారతీయులకు యూరోపియన్ ప్రాతినిధ్యం యివ్వాలనే స్మట్స్ ప్రతిపాదన తీవ్రంగా విమర్శించబడినది.

జార్జిరాజుకు శ్వేతజాతి అహ్వానం

బ్రిటిష్ రాజకుటుంబానికి సరుపమాన స్వాగతమియ్యడానికి దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రజలు ధనరాసులు వెదజల్లుతున్నారు.

ప్రభుత్వ భవనాలు, ప్రయివేటు భవనాలు, పార్కులు మున్నగునవి విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించబడ్డాయి.

దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుని నిరసన

దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అహమ్మద్ ఇస్మాయిల్ యీ విధంగా ప్రకటించాడు.

"రాజకుటుంబానికి స్వాగతమియ్యకుండా బహిష్కరించాలనేది దక్షిణాఫ్రికా భారతీయుల ఏకాభిప్రాయంకాదు. దక్షిణాఫ్రికా ప్రభుత్వ విధానంతో జార్జిరాజుకు సంబంధంలేదు మనము పోరాటం జరుపుతున్నది యూనియన్ ప్రభుత్వంతోగాని జార్జిరాజుతోకాదు."

అట్లీ-అంగ్‌శాన్ ఒడంబడిక

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి వారి ఏకగ్రీవామోదం

రంగూన్, ఫిబ్రవరి 18—

నేడు జరిగిన ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి సుప్రీం కౌన్సిలు సమావేశంలో, లోగడ లండన్‌లో బర్మా బ్రిటిష్ ప్రతినిధుల సంప్రదింపుల ఫలితంగా కుదిరిన అట్లీ-అంగ్‌శాన్ ఒడంబడికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

రహస్యంగా జరిగిన యీ సమావేశానికి బ్రిటిష్ డొమినియన్ల ఉపమంత్రి మిస్టర్ ఎ జి బాటమ్లీకూడా హాజరయాడు.

ఈ సుప్రీంకౌన్సిలు సమావేశంలో రేపు సాధారణ ఎన్నికలు మొదలైనవాటికి సంబంధించిన భావి కార్యక్రమాన్నిగురించి చర్చిస్తారు.

"రాజకీయంగా ఇండియా కంటె బర్మా ఉత్తమస్థితిలో వున్నది"

యు అంగ్‌శాన్ నిన్న కౌన్సిలు సమావేశంలో ప్రసంగిస్తూ, "త్వరలోనే భారతదేశంలో అంతర్యుద్ధం వొకటి చెలరేగుతుందని నాకు గట్టి నమ్మకం కుదిరింది"అని విశదపరచాడు.

యు అంగ్‌శాన్ ఇంకా ఇలా అన్నాడు:

"కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లు కలవడానికి వీలులేకుండా రాజకీయ విభేదాలు పెరిగిపోతున్న భారతదేశం ప్రపంచ అగ్రరాజ్యాలలో వొకటిగా కాజాలదని నాకు గట్టినమ్మకం ఏర్పడింది. బర్మా ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగాలేదు కాని, రాజకీయంగా తగాదాలుగలవున్న పెద్దదేశమైన ఇండియాకంటె ఉత్తమస్థితిలో వున్నది.

"ప్రస్తుతం సాగుతున్న సమ్మెలు మొదలైన అనేక సమస్యలను పరిష్కరించలేకపోయామని నన్ను అంతా తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని చక్కబరచాలనే వుద్దేశంతోనే నేను నా సహాయకులూ శక్తివంచన లేకుండా పాటుపడుతున్నాం. మేము చేస్తున్నకృషి మీకు సంతృప్తికరంగాలేక, మమ్మల్ని పదవులను పరిత్యజించమంటే, అలా చేయడానికి సిద్ధంగా వున్నాం. అయితే మమ్మల్ని వొక ప్రశ్న అడుగుతాను. మేము పదవులను పరిత్యజిస్తే మాస్థానే ఎవరు వస్తారు? దీనికి సమాధానం మీకు బాగా తెలుసును. అలా జరిగినపుడు సామ్రాజ్యవాదులు మనపై అధికారం చలాయిస్తారు."

ఇతర నగరాలకు సమ్మె వ్యాప్తి

నేడిక్కడ చేరిన వార్తలనుబట్టి ఎగువ బర్మాలోను, దిగువ బర్మాలోను వున్న అనేకపట్టణాలకు కూడా సమ్మె వ్యాపించింది తెలుస్తున్నది.

నిన్న మోంతలే, ప్రోమ్, థున్ గ్యాన్ మౌల్మీన్, చౌపిన్ పట్టణాలలోని బహిరంగ స్థలాలు కంపెనీ పనివారు తిరిగి సమ్మె ప్రారంభించారు.

బాస్సేన్, మ్యాంగ్‌మ్యా మొదలైనచోట్ల వున్న స్టీల్ బ్రదర్స్ కంపెనీ కార్మికులు రేపటినుంచి సమ్మె మొదలు పెడతారు.

ఇండియాలో అంతఃకలహాలు

రష్యా ప్రవేశానికి దారితీస్తే, అమెరికా జోక్యం తప్పదని జార్జిమార్షల్ సూచన

("ఆంధ్రప్రభ" వాషింగ్టన్ విలేఖరి పెర్టి ఫేబర్)

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—

"ఇండియాలోని అంతఃకలహాలు కమ్యూనిజం వ్యాప్తికిగాని, రష్యా ప్రవేశానికిగాని దారితీయనంతవరకు అక్కడ జరుగుతున్న సంఘటనలపట్ల అమెరికా ఆందోళన చెందబోదు" అని అమెరికన్ విదేశాంగమంత్రి జార్జి మార్షల్ సెనేట్ విదేశ వ్యవహారసంఘానికి నేటి సమావేశంలో సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ సెనేట్ విదేశవ్యవహారాల సంఘ రహస్య సమావేశంలోనే రాజకీయంగా ప్రపంచపరిస్థితి చాలా క్లిష్టంగా వున్నదనీ, (నిన్నటి 'ఆంధ్రప్రభ' లోనే సంక్షేపంగా ప్రకటించబడింది) నేడు మహావిపత్కరంగావున్నది రష్యా విదేశాంగవిధానమే అని కూడా మార్షల్ అన్నాడట.

ఈ రహస్య సమావేశానికి ప్రేక్షకులుగాని, విదేశ రాయబారులుగాని, పత్రికా విలేఖరులుగాని రానీయబడలేదు. కాని సెనేట్ సభ్యులకు సన్నిహితమైన వర్గాలవారు మార్షల్ వివిధ వివరాలను తెలియజేశారు.

విదేశాలలో అమెరికాకుగల సంబంధ బాంధవ్యాల విషయంలో ఎట్టి పోరు పొక్కులేనిది లాటిన్ అమెరికన్ దేశాలతోనే అనీ, అర్జెంటినాలో వియంత పేరాన్ మూలంగా కొన్ని సమస్యలు ఉత్పన్నమైనప్పటికీ, వాటివల్ల అమెరికన్ విదేశాంగశాఖ ఆందోళన చెందవలసిన పని ఏమీ లేదనీ జనరల్ మార్షల్ అన్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ రాజ్యాంగ విధాన విధేశలకు సంబంధించినంతవరకు రష్యా ప్రమాదం ఇదివరకటివలెనే అధికంగా కలదని మార్షల్ అన్నాడట.

జర్మనీ, ఆస్ట్రియాల శాంతి ఒడంబడికలు జరగడం అత్యవసరంగా కనిపిస్తున్నదనీ, మాస్కోలో విదేశాంగ మంత్రులు సమావేశమైనపుడు సంభవించదగు సంఘటనల పరిణామం కూడా చాలా ముఖ్యమైనదనీ జనరల్ మార్షల్ అన్నట్లు వ్యక్తమౌతున్నది.

దూరప్రాచ్యం విషయంలో చైనా పరిస్థితి పట్ల క్రొత్త అమెరికన్ విదేశాంగ మంత్రి ఎక్కువ ఆందోళన వెలిబుచ్చాడనీ, ప్రభుత్వ కమ్యూనిస్టుపక్షాలమధ్య రేగుతున్న అంతర్యుద్ధం కారణంగా చైనాలో వాణిజ్యాభివృద్ధి విషయకమైన అమెరికా యత్నాలకు అవరోధం కలిగిందన్నాడనీ తెలుస్తున్నది.

ఇండియానుగురించి మార్షల్ బహుస్వల్పంగా సూచించాడట.

ఇండియాలోని అంతఃకలహాల కారణంగా కమ్యూనిజం వ్యాపించడానికిగాని, ఇండియాలో అడుగు మోపదగు అవకాశం రష్యాకు లభించడానికిగాని అవకాశం లేనంతవరకు అక్కడి సంఘటనలలో జోక్యం కలిగించుకోవలసిన పని అమెరికాకు వుండబోదని మార్షల్ సూచించినట్లు తెలియవస్తున్నది.

జెనీవాలో జరుగనున్న అంతర్జాతీయ వాణిజ్యసభ సందర్భాన సుంకాలు, ఇతర నిర్బంధాలు తగ్గించే విషయమై అమెరికా చేయనున్న ప్రతిపాదనను గురించి జనరల్ మార్షల్ విపులంగా చర్చించాడనీ, వాణిజ్య విధానంలో అమెరికన్ విదేశాంగ శాఖను సెనేట్ బలపరచక విరాకరించేపక్షాన అమెరికా విదేశాంగ విధానం పూర్తిగా తారుమారై పోగలదన్నాడనీ కూడా వ్యక్తమౌతున్నది.

బ్రిటన్‌లో బొగ్గు కరువు

విధి విరామాలు లేకుండా కార్మికుల కృషి

లండన్, ఫిబ్రవరి 18—

రెండవవారంలో ప్రవేశించిన బ్రిటన్ బొగ్గు కరువు సందర్భంలో పరిస్థితిని చక్కబరచడానికై రైల్వే కార్మికులు, ఓడపనివారు, బొగ్గుగనుల కార్మికులు విధివిరామాలు లేకుండా పని చేస్తున్నారు.

పరిశ్రమలకు తిరిగి విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యడానికి వాతావరణం ఇంకా తెరిపిన బడలేదని తెలుస్తున్నది.

బొగ్గుకొరతను తీర్చే సందర్భంలో క్రమప్రకారంగా కృషి సాగుతున్నప్పటికీ, పరిస్థితి ఇంకా క్లిష్టంగానే వున్నందున రెండవవారంకూడా తమ కర్మాగారాలను మూసివేయడం తప్పనిసరికాగలదని మాంచెస్టర్ ప్రాంతంలోని పారిశ్రామికులు తలపోస్తున్నారు.

మాంచెస్టర్‌లో ఒక సమావేశాన బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రసంగిస్తూ, ప్రస్తుతంలో తాము గడచి గట్టెక్కవలసిన చిక్కులు పెక్కువున్నప్పటికీ, ప్రజల ఆర్థిక పరిస్థితి చక్కబడి, దేశానికి అభ్యున్నతి సమకూరడం తథ్యమని అన్నారు.

లేబర్‌పార్టీలోని కొందరు సభ్యులు బొగ్గు, విద్యుచ్ఛక్తి శాఖాసభ్యుడు మిస్టర్ షిన్వెల్‌ను విమర్శిస్తున్నప్పటికీ, ట్రేడ్ యూనియనులు, కార్మిక సంఘాలు అతని తప్పేమిలేదనీ, పరిస్థితి క్లిష్టస్వరూపం ధరించడానికి అతడు బాధ్యుడు కాడనీ అంటున్నారు.

బొగ్గు పరిస్థితిపై పరిశీలక సంఘ నిర్ణయం

మంగళవారం జరగవచ్చు

లండన్, ఫిబ్రవరి 16—

ప్రధాని మిస్టర్ అట్లీచే ఏర్పాటు చెయ్యబడిన బొగ్గుపరిస్థితి పరిశీలక సంఘం పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి ఎప్పుడు తిరిగి ఇవ్వబడేదీ మంగళవారం నాడు నిర్ణయించగల దనుకుంటున్నారు.

పరిశ్రమలైనా పూర్తిగా విజృంభించక తమ పనిని సగంమట్టుకే కొనసాగించగలవట.

బొగ్గుగనులలో పోలిష్ శరణార్థులుగాని, విరాక్రయులుగాని గాక స్వతంత్ర కార్మికులు ఎక్కువగా పనిచెయ్యనిపక్షంలో శీతకాలాన పరిస్థితి ఇంకా క్షీణించగలదని బొగ్గుగని కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మిస్టర్ ఆర్థర్ హార్నర్ అన్నాడు.

సింహళంలో భారతీయులు

వోటింగు హక్కు నిరాకరించబడుతున్నది?

కొలంబో, ఫిబ్రవరి 15—

ఆదివరకే వోటర్ల జాబితాలో నమోదుచేయబడివున్న భారతీయ కార్మికుల పేర్లను గాంపోలా జిల్లా రిజిస్ట్రారింగు ఆఫీసరు వోటింగు జాబితానుంచి తొలగించాడని గాంపోలా జిల్లా సింహళ భారతీయ కాంగ్రెస్ సంఘంవారు ప్రకటించారు.

ఓటర్లు సింహళంలో ఆస్తిపరులు, స్థిరనివాసులై వున్నట్లు సర్టిఫికెట్లు కలిగివుండాలనే కారణం చెబుతూ భారతీయ కార్మికులు, వారి తండ్రులుకూడా సింహళంలోనే పుట్టి పెరిగినవారై అక్కడే నివసిస్తున్నవారైనప్పటికీ రిజిస్ట్రేరింగ్ ఆఫీసరు వారి వోటింగు హక్కులను (తొలగిస్తు) తున్నాడనికూడా యీ సంఘంవారు తెలియజేస్తున్నారు

"ఈ పద్ధతిలో కాఫీ టీ తోటలలో పనిచేస్తున్న భారతీయకార్మికుల అందరిపేర్లు వోటర్ల జాబితానుంచి పూర్తిగా తొలగించబడ్డాయి ఇది ఇండియా మంత్రియున్న హోమ్ కేవలం వ్యతిరేకమైన చర్య" అని వీరు ప్రకటిస్తున్నారు

సింహళ స్టేట్ కౌన్సిలు సభ్యుడుగా వున్న పట్టు మిస్టర్ వల్లె సేనానాయకే స్టేట్ కౌన్సిలు నాయకుని కుమారుడు మిస్టర్ డి ఎస్ సేనానాయకే వీరు ఉభయులు తెలిసి అత్యంత రాలపై సుమారు 5 000 మంది భారతీయ కార్మికులపేర్లు వోటర్ల జాబితానుంచి తొలగించబడ్డవని ఇటీవల ప్రకటించబడింది.

ప్రస్తుతం అమలులోవున్న శాసనం ప్రకారం తేయాకు తోటలలో పనిచేసే భారతీయ కార్మికులకు వోటింగు హక్కు కావాలంటే వారు సింహళంలో స్థిరనివాస, ఆస్తిపరులుగా వున్నట్లు సర్టిఫికేటును చూపవలసి వున్నది. ఈ సర్టిఫికేటును సంపాదించడం మిక్కిలి కష్టసాధ్యమైనపని. అందుచేతనే, సర్టిఫికేటు పొందడానికి వలసిన ఆ శ్రమనంతా తొలగించి,

(మిగతా 1 వ కాలంలో)

రష్యా విదేశాంగ విధానంపై అచెసన్ విమర్శ

మొలటాఫ్ ఆక్షేపణ వివరాలు

లండన్, ఫిబ్రవరి 15—

తాత్కాలిక అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచెసన్ ఇటీవల అమెరికన్ సెనేట్‌లో యాటంశక్తి పరిశీలక సంఘాధ్యక్షుడుగా డేవిడ్ లిలెన్‌థాల్‌ను నియమించే విషయమై చర్చ జరిగిన సందర్భాన చేసిన ప్రకటన కేవలం అసంబద్ధంగాను, రష్యాకు అప్రతిష్ఠాత్మకంగాను వున్నదంటూ రష్యన్ విదేశాంగమంత్రి మిస్టర్ మొలటాఫ్ మాస్కోలోని అమెరికన్ రాయబారికి నిన్న ఒక ఆక్షేపణ నంపజేశాడని మాస్కో రేడియో ప్రకటించింది

ఉన్నత అధికారపదవిని నిర్వహిస్తున్న వ్యక్తియాన్ని గమనించకనే మిస్టర్ అచెసన్ ఎవరూ హర్షించనేరని విధంగా ప్రవర్తించాడని అన్నది

మిస్టర్ అచెసన్ ఫిబ్రవరి 10 వ తేదీన సెనేట్ చర్చలో ఒక సభ్యుడు "యాటంబాంబు రహస్యం తెలిపితే యూరోప్‌లో ఇంకా తన ఆధీనంలోలేని దేశాలను, ప్రపంచాన్నికూడా రష్యా ఆక్రమించుకొనబోదా" అని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 'రష్యా విదేశాంగ విధానం దురాక్రమణపరంగాను సామ్రాజ్య విస్తరణాత్మకంగాను వున్న"దని మిస్టర్ అచెసన్ సమాధానమిచ్చాడట

జపాన్‌లో విషమపరిస్థితి

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—

జపాన్‌లో ఆర్థికక్లిష్టపరిస్థితులు ఏర్పడివున్నవనీ నిరాశావహమైన ఈ పరిస్థితిని తొలగించాలంటే, శిథిలమైపోయివున్న ఆర్థికవ్యవస్థను త్వరలోనే చక్కబరచడం అవసరమనీ మిత్రరాజ్య సంఘాధ్యక్షుడు జార్జి అచెసన్ (జూనియర్) అన్నాడు.

తమ పరిశ్రమా గారాలను యుద్ధపరిహారంగా మిత్రరాజ్యాలు వశపరచుకొనగలవనే భయంతో, వాటిని ప్రారంభించడానికి పారిశ్రామికులు జంకుతున్నారని ఈ అనిశ్చిత పరిస్థితిలో పారిశ్రామికులకు అప్పులియ్యడానికి బ్యాంకులు జంకుతున్నవనీ ఇతడు అన్నాడు

యుద్ధపరిహారాల విషయాలకు పిమ్మట జపానులో పరిశ్రమలు ఎంతవరకు మిగులగలవో అది మిత్రరాజ్యాలు త్వరలోనే తెలియజేయడం అవసరమనికూడా ఇతడు అన్నాడు.

నాణ్యమైన 4-వ వారం

'ప్రభాత్' టాకీస్ - బళ్లారిలో

"రేణుకా" వారి అసమాన భక్తిపూరితమైన సంగీత చిత్రపటం

★ ★ త్యాగయ్య ★ ★

తారాగణం: చిత్తూరి నాగయ్య - జయమ్మ

రాయలసీమ ప్రజలను సంపూర్ణంగా ఆకర్షించి, 'జై' 'జై' ఘోషణములతో 4-వ వారం నడుస్తున్నది

విజయం కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు తణుకు, తెనాలి

సేజనుడిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు

మం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవి సంబంధించిన మరియే జబ్బయినగాని పోగొట్టునటి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగా వినుదురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగానున్నను పూర్తి చెవుడైనను, తిరుగుచెవుడైనను, జ్వరములవలనగాని, నరముల బలహీనతవలనగాని, గొంతు నసవలనగాని, ముక్కు మరి యే యితర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీము కారుటకూడ ఆగును మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:— అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారు రోడ్డు, మద్రాసు

చిర ప్రఖ్యాతి గాంచిన తలనూనె

Bathgate & Co. Ltd.
CALCUTTA • BOMBAY • LONDON

ముడిమేక, గొర్రె చర్మాలు,
ముడిమేక, గొర్రె చర్మాలు మద్రాసులో సిద్ధంగావున్న స్టాక్ లభించగలదు.
ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
SORABJI H. JOSHI & CO.,
Ravelin Street, Fort, BOMBAY.

చిత్రకోట్ - కాండా గిరిమూలికే
7-3-47 పౌర్ణమినాటి రాత్రి ఒక్కసేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఇంగ్లీసులో స్పష్టంగా వ్రాయాలి.
Manager,
VISHWA KALYAN KARYALAYA,
CHITRAKOT, U. P.

వెప్రిన్



చిన్న డాక్టరు - స్వదేశీ వస్తువు
చీమిడి దద్దినయెతల గట్టి, గాయములు, పుండ్లు, వారికేంట్లు, కరపాణి, చెన్నుకొట్లు, మొటిమలు (Pimples). బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును ఇంతేకాక, ఇంద్రియజాలమునలె తేలువిషమును పోగొట్టును. $\frac{1}{2}$ బౌన్సు రు. 0-14-0. $\frac{1}{4}$ బౌన్సు రు 0-8-0. అన్ని అంగళ్లలోను దొరకును.
ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చిక్‌పేట - బెంగుళూరు సిటీ.
స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. సెంట్రల్ స్టోర్స్, కడిరి అబ్దుల్ నబి సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి. పవమర్తి కాఫీ వర్క్సు, కడప

యౌవన సౌకుమార్యాన్ని సంరక్షించుకోవడానికి నిత్యం ఉపయోగింపవలసినది
కామినియా స్నో
రిజిస్టర్డ్
అనుకరణలను చూచి మోసపోవద్దు
ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.
బుడ్డి ఒకటికి వెల రు 1/-
వి. పి. ఖర్చులు ప్రత్యేకం.
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
285, జుమ్మా మసీద్, బొంబాయి

చిత్రకోట ఉబ్బసం - బిటి
మిక్కిలి శక్తివంతమైన ... 7-3-47 (పౌర్ణమి) ... ఒకసారి సేవిస్తే ఉబ్బసం సంపూర్ణంగా ... కాగలదు ... వ్రాయండి
SHREE MAHATMA MONIBABA,
Ayurvedic Ashram,
CHITRAKOT Dist BANDA, U. P.

ఆయాసపడవద్దు...



బిస్మాగ్ BISMAG సేవించండి

"కడుపునిండా భుజించినమీదట". ఇంతనూ జీర్ణపలసిన పనివుంటే; బిస్మాగ్ BISMAG (అనగా "బైసురేటెడ్ మెగ్నీషియా") సేవించండి. అది అజీర్ణం, ఆయాసం మొదలైన బాధలకు సులభంగాను, దక్షగాను పనిచేస్తుంది.

నకిలీమాలిన అనుకరణలను చూచి మోసపోకండి. బాగా జీర్ణం కావాలంటే........ పుచ్చుకోండి.



బిళ్లలుగాను, చూర్ణంగాను, అన్ని మందుల షాపులలో దొరుకుతుంది.

Made in India. Manners & Co., Limited. CALCUTTA, MADRAS and LAHORE

ఇండియాలో హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మాక్లీడ్ మానెర్సు అండ్ కో. లిమిటెడ్
కలకత్తా, మద్రాసు, లాహోరు

అమ్మకం

మోటర్లు చెరకు గానుగలు, మిషను గానుగలు, చేమురు రాట్నములు, పప్పు రాట్నములు, షెల్లర్లు, పైరుబాల్సు, ఎక్స్‌పెల్లరు పార్టులు, 22", 24", 25" పెల్లరు ప్రెస్సులు తయారుగా వున్నవి. వాటరు జాకెట్లు, పిస్టనులు గ్రైండరులు ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారుచేసి యివ్వగలము

నేషనల్ యింజనీరింగ్ వర్క్సు, చోడే అప్పారావు. కాకినాడ.

చిత్రకోట్ గిరిమూలిక

ఒక మోతాదును 7-3-47 వ తేదీని (పౌర్ణమి) సేవిస్తే. భయంకరమైన ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయండి

Manager,
SRI. SEWA MANDAL,
P O CHITRAKOT, U P

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

- అకస్మాత్తుగా దేశానికి కలిగిన విషయం... ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృధాగా డబ్బును వ్యయముచేయు. విధముననే కొందరు సరసముగ దొరకునట్టి కృత్రిమపు నస్యము లనుకొని ఉపయోగించి కాలక్రమమున తలనొప్పి, మైకము, ఉత్సాహములేమి నిద్రలేమి, నరముల పటుత్వము తగ్గుట, దృష్టి మాంద్యము మున్నగు వ్యాధులకులోనై ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు
- కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుదాన్ని ప్రజలు గుర్తించటంలేదు. ఎలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు ఎయుటకు తెలియుటలేదు కావి యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు కృత్రిమపునస్యాలను కన్నెత్తియైన చూచుటం లేదు.
- శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పుండదు. నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపదగినది నేడే వరీక్షించి, దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ

తవాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

వడ్లధర పెంచవలసిన ఆవశ్యకత

పశ్చిమ కృష్ణాజిల్లా ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాల సలహా

అపరాల ధర నిర్ణయంలో సూచనలు

బెజవాడ, ఫిబ్రవరి 15—

పశ్చిమ కృష్ణాజిల్లాలో ఏర్పడిన ఉత్పత్తి, కొనుగోలుదారుల సహకార సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల సమావేశం నిన్నసాయంత్రం 3 గంటలకు శ్రీ పిడికిటి రామకోటయ్యగారి అధ్యక్షతను జరిగింది. సివిల్ సప్లయిస్ డిప్యూటీకమిషనరు శ్రీ ఆర్. పి కపూర్‌గారు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

సంఘాల నిర్మాణంలో తోడ్పడిన పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కాకా వెంకటరత్నంగారి కృషికి సమావేశం కృతజ్ఞత తెలిపింది.

ప్రస్తుతం వడ్లకు గల ధర వ్యవసాయదారునకు కిట్టుబాటుగా లేదని, అందుచేత బస్తా 13/- రూపాయల చొప్పున గిట్టుబాటుగా నిర్ణయించవలెనని రాష్ట్ర, కేంద్రప్రభుత్వములను కోరారు.

సంఘాల వుత్పత్తిదారులకు అపరాలకు యీ క్రింది ధరలను యీయాలని నిర్ణయించారు:—(గూ కబస్తాలు కాక)

మినుములు	240 పౌనులు	38/- రూ॥లు
పెసలు (నల్లవి)	240 ,,	35/- ,,
పచ్చవి	230 ,,	35/- ,,
కందులు	104 శేర్లు	35/- ,,

మొదటిరకం బస్తాలు నూటికి 70/- రూపాయల చొప్పున ఖరీదు నిర్ణయించాలని ప్రభుత్వమును కోరుతూ, బస్తాలను నిలవవుంచిన వారి నుండి సొసైటీలకు సరియైన ధరలకు యిప్పించే ఏర్పాట్లు చేయవలసిందిగా డివిజనల్ ఆఫీసర్లను కోరుతూ, ధాన్యాదుల దిగుమతి చేసుకోగోరు జిల్లా సంఘములవారు వారి బస్తాలను వారే తెచ్చుకొని సరకులు విడుదల చేసుకొనగోరుతూ తీర్మానించారు

బళ్లారి స్థానిక సంస్థలకు కాంగ్రెస్ అభ్యర్థులు

యోగ్యతా నిర్ణయాధికారం

ఏషయంలో సవరణ

మద్రాసు ఫిబ్రవరి 13—

బళ్లారి జిల్లాలో మునిసిపల్ కౌన్సిల్సుకు, జిల్లా బోర్డుకు కాంగ్రెస్ అభ్యర్థుల నియోజక యోగ్యతా నిర్ణయాధికారం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షున కిస్తూ ప్రభుత్వంవారు డిసెంబరు 18 వ తేదీ ప్రకటనలో వివరించారు. ఇప్పుడు దానిలో కొద్దిపాటి సవరణ చేయబడింది బళ్లారి జిల్లాలో ఆల్లూరు, ఆదోని, రాయదుర్గం తాలూకాల కాంగ్రెస్ అభ్యర్థుల విషయంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు నిర్ణయిస్తారు. ఇంకను బళ్లారి, హాస్పేట్, శిరుగుప్ప, హరపనహళ్లి, హడగలి, కుడ్లిగి తాలూకాలనుంచి కాంగ్రెస్ అభ్యర్థులు బళ్లారి కర్నాటక కాంగ్రెస్‌సంఘ అధ్యక్షుని నుంచి నియోజక యోగ్యతాధికారం పొందాలి

శ్రీకాకుళంజిల్లా నిర్మాణం

టెక్కలిలో రైతు, కూలీల సభ తీర్మానాలు

టెక్కలి, ఫిబ్రవరి 8—

నిన్నరాత్రి యిచట రాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన రైతుకూలీ సభలో సర్దారు గౌతు లచ్చన్నగారు ప్రస్తుత దేశీయ అంతర్జాతీయ పరిస్థితులు, హరిజనుల, జమీను ఇనాం రైతుల యిక్కట్లు, మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శాసనములు, ప్రజాప్రభుత్వమునకు మద్దత్తుయిచ్చి, ప్రజలు తమ కోర్కెలను నెరవేరునట్లు ఒత్తిడి, సక్రమాందోళన చేయవలెనని, ఏప్రిల్‌లో యీ నెలాఖరున ప్రారంభమగు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సేవాదళ ఆఫీసరు శిక్షణ శిబిరము మొదలగు విషయములనుగూర్చి ఉపన్యసించారు.

హరిజనోద్ధారక శివల రామమూర్తిగారు సభ ప్రారంభోత్సవము చేశారు సత్వరము ఇనాం రైతు బిల్లుతోను జమీనురైతు బిల్లుతోపాటు ప్రభుత్వము ప్రవేశపెట్టవలెనని, ఉత్తరపళాఖ జిల్లాను "శ్రీకాకుళం జిల్లా" యని వ్యవహరించవలెనని, టెక్కలి సబ్‌కలెక్టర్ ఆఫీసు టెక్కలిలోనే యుంచవలెనని తాత్కాలికంగానైనా సోంపేటలో ఉంచరాదని తీర్మానించారు

వాడరేవు అభివృద్ధి

మంత్రులవద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 13—

శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు, రావుల లోకనాథం పంతులు, మోతే నారాయణరావు (యం యల్. ఏ) ముదుకూరి రామయ్యశెట్టిగారలు మంత్రులు శ్రీ ప్రకాశం శ్రీ భక్తవత్సలంగార్లను సందర్శించి, నిజాంపట్నం రేవు సంగతి వాడరేవు అభివృద్ధినిగురించి విన్నవించారు వాడరేవు అభివృద్ధివిషయం ప్రస్తుతం పోర్టుట్రస్టు ఉద్యోగుల పరిశీలనలో వున్నదని, పరిశీలన పూర్తికాగానే, అవసరమగు చర్య తీసుకోబడుననని, భక్తవత్సలంగారు చెప్పినట్లు తెలుస్తున్నది

మద్రాసు, ఫిబ్రవరి 11—

స్థానికసంస్థలలోను, మునిసిపాలిటీలలోను ఎన్నికలు జరిగేకాలం, ఉదయం 10.30 గంటలు మొదలు సాయంకాలం ... గంటలవరకు ... ఉదయం ... గంటలు మొదలు సాయంకాలం ... గంటలవరకు మార్చబడింది. ... [illegible] ... ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

"బియ్యానికి కటకట కొంత తగ్గింది": రాజేన్‌బాబు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16—

భారతప్రభుత్వపు ఆహారశాఖామాత్యులు బాబూ రాజేంద్రప్రసాద్ నిన్నటిరోజున కేంద్ర శాసనసభ ఆహారశాఖ స్థాయీ సంఘ సమావేశానికి అధ్యక్షతవహించిన సందర్భంలో, భారతదేశంలోని ఆహారపరిస్థితిని ముఖ్యంగా గోధుమ, వరిధాన్యాల పరిస్థితిని సమీక్షించారు.

అనుకున్నప్రకారం దిగుమతులు అందనందున గోధుమరేషన్ తగ్గించవలసి వచ్చిందని, అయినా, ఇతరధాన్యాల రేషన్ మార్పుచేయలేదని ఆయన తెలిపారు. బియ్యం విషయంలో పరిస్థితి చాలావరకు చక్కబడినప్పటికీ, సాధారణంగా బియ్యం అధికంగా పండించే సి పి రాష్ట్రంనుంచి ఈ సాయకు ఎగుమతికి సావకాశంలేదని, ఏడాదీ భారతదేశానికి పెద్దమొత్తాలు ఎగుమతిచేసే బర్మాదేశంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులవల్ల, బర్మానుంచి రాగల దిగుమతుల విషయం ఇదమిత్థంగా చెప్పడానికి సావకాశంలేదని ఆయన అన్నారు,

దిగుమతుల విషయంలో సాధారణంగా ఆశాభంగం కలుగుతున్నందున స్వశక్తిపై ఆహారపదార్థాలుగా దేశంలో పంటను ఇంకా హెచ్చుచేయవలసిన ఆగత్యాన్ని, రాష్ట్రాలలో ఉత్పత్తిలో తగ్గుదల, వివిధరాష్ట్రాలవారు ధాన్య సేకరణ విషయంలో అనుసరిస్తున్న విధానాలలో వ్యత్యాసం, బియ్యం, గోధుమ మున్నగువాటి సప్లయి విధానంలో చేసిన మార్పువల్ల మొత్తం రేషన్ తగ్గడము మున్నగు విషయాలనుగురించి స్థాయీసంఘ సభ్యులు చర్చించారట.

ఒక సమయంలో కేంద్రము క్రొత్తగా బియ్యానికో, గోధుమకో ఏదో ఒకదానికి కొరత ఏర్పడుతూవుండడం వల్లనే గత్యంతరం లేనందున బియ్యంమీద ఆధారపడేవారిని తప్పనిసరిగా గోధుమ వాడమనడం, గోధుమమీద ఆధారపడే వారిని బియ్యం కొనమనడం జరిగిందని, ధాన్యసేకరణ బాగాసాగినట్లయితే బియ్యంమీద ఆధారపడేవారికి వారి కోటాబియ్యం పూర్తిగా సప్లయి చేయడానికి సావకాశ మేర్పడవచ్చునని తెలియజేశారు,

గోధుమ విషయంలో మేమాసంలో క్రొత్తపంట చేతికివచ్చేవరకూ కొరత తీరదన్నారు

ఢిల్లీ అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో ఆహార సమస్యనుగురించి చర్చించుటకు ఒక రోజు ఏర్పాటుచేయుట విషయమై ఇతర మంత్రివర్గ సభ్యులతో సమాలోచిస్తానని బాబూ రాజేంద్రప్రసాద్ సభ్యులకు వాగ్దానమిచ్చారు.

హరిజనోద్ధరణకు ప్రత్యేక శాఖ

డెప్యూటీ లేబర్ కమిషనరుగా ఎల్లాది యజ్ఞనారాయణగారి నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 14—

మద్రాసుప్రభుత్వంవారు హరిజనోద్ధరణశాఖను ప్రత్యేకంగా నియమించే సందర్భంలో ఉత్తరువు చేశారు ఈశాఖ సర్వవిధాలా హరిజన అభ్యున్నతికి పనిచేస్తుంది. ప్రస్తుతం హరిజనోద్ధరణ కార్యాన్ని కార్మికశాఖ నిర్వహిస్తున్నది.

మంత్రి వి కూర్మయ్యగారు వివరించినవిధానం ప్రకారం సీనియర్ డెప్యూటీ కలెక్టరు గ్రేడ్‌తో హరిజన్‌జాతికి చెందినవారిఒకరిని హరిజనోద్ధరణ డైరెక్టరుగా నియమించవలసివుంటుంది

ఈ స్కీమును ప్రభుత్వం అంగీకరించేవరకు బాపట్ల అడ్వకేట్ ఎల్లాది యజ్ఞనారాయణగారిని డిప్యూటీ లేబర్ కమిషనరుగా నియమించారు. ఆయన కార్యాలయం చేపాకులో ఉంటుంది. ఈ క్రింది 9 జిల్లాలలోను హరిజనోద్ధరణ కార్యాలకుగాను జిల్లా లేబర్ ఆఫీసర్లను నియమిస్తారు:

విశాఖపట్నం, కడప, కర్నూలు, మధుర, రామనాడు, తిరునెల్వేలి, నీలగిరి, కోయంబత్తూరు, సేలం

అవసరమైతే యీ ఆఫీసర్లకు-వీరందరు హరిజన పక్షపాతులే—రెవిన్యూశాఖలో మూడునెలల శిక్షణనిస్తారు ఈ విధానం జయప్రదంగా నడిస్తే యితరజిల్లాలలో కూడా దీన్ని ప్రవేశపెడుతారు

ఈ విధానంతో ప్రభుత్వమునకు 8 లక్షలు ఖర్చు అవుతుంది. ఇది 1947 ఏప్రిల్ 1 నుంచి ఆచరణలోకి వస్తుంది

కొబ్బరినూనె సప్లయి

సహకార సంఘాలద్వారా అమ్మకం

మద్రాసు ఫిబ్రవరి 14—

రాష్ట్రమంతటా కొబ్బరినూనె కొరత ఏర్పడినందున, కొబ్బరినూనె సప్లయివిషయంలో ఈ క్రింది ఏర్పాట్లు చేయబడినవని ప్రభుత్వంవారు ప్రకటించారు —

"మలబారునుంచి కొబ్బరినూనె దిగుమతిచేయడానికి తమ తమ జిల్లాలలో కావలసిన సహకార సంఘాలను జిల్లా కలెక్టర్లు నామినేట్ చేస్తారు ఈసహకార సంఘాలు విక్రయించదలచినవారికే మలబారుకలెక్టరుచే పెర్మిట్లు మంజూరుచేయబడును సరకు ఎగుమతిచేసేముందు, సహకార సంఘాలు తమ ప్రతినిధులను మలబారు పంపి సరకునాణ్యం, ధర్యాలు పరిశీలించుకోవాలి వచ్చిన నూనెను సహకారసంఘాలు కలెక్టరు ఆజ్ఞ ననుసరించి అందరికు సమానంగా విక్రయించాలి."

రాయచోటి వీరభద్రస్వామి ఆలయంలో హరిజన ప్రవేశం

కడప, ఫిబ్రవరి 12—

రాయచోటిలోవుండే శ్రీ వీరభద్రస్వామి ఆలయంలోనికి హరిజనుల ప్రవేశంనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంవారు అనుమతించారు.

అనుమతి ప్రకారం ఫిబ్రవరి 19 వ తేదీన శ్రీ వీరభద్రస్వామి ఆలయంలోనికి హరిజనుల ప్రవేశించుటకుగాను మహాశివరాత్రి రోజు నిర్ణయించబడింది.

శ్రీ వీరభద్రస్వామి దేవాలయము ఆంధ్రదేశమునందు ప్రసిద్ధి చెందినది మన రాష్ట్రప్రజలేకాక, ఉత్తరభారతదేశమునుండి యీ దేవాలయమునకు వస్తూ ఉంటారు

నూలువడుకుటలో శిక్షణ

శిక్షణకేంద్రాల ప్రారంభం

మద్రాసు ఫిబ్రవరి 13—

నూలువడుకుటలో శిక్షణ గారిపిదు నీయడం సందర్భంలో రాష్ట్ర టెక్స్‌టయిల్ కమీషనర్ ఈ క్రింది విధంగా ప్రకటించారు

ఆంధ్రదేశంలో, గుని, బందరు, తాడిపత్రి, మునిపల్లి శిక్షణ కేంద్రాలలో ఏర్పాటుచేస్తారు వారిని ఎంచుకోవడం పూర్తయినది గుని, తాడిపత్రి, బందరు కేంద్రాలలో ఈ నెల 25 వ తేదీని విద్యార్థులు తరగతులలో చేరాలని తెలియజేయుటమైనది మునిపల్లి శిక్షణ కేంద్రంలో శిక్షణ ... ప్రారంభించేది త్వరలోనే నిర్ణయింపబడును.

గుంటూరు తాలూకాలో కాంగ్రెస్ ప్రచారం

కాంగ్రెస్‌సంఘ కార్యవర్గ నిర్ణయాలు

(మన విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 11—

నిన్న సాయంత్రం గుంటూరు తాలూకా కాంగ్రెసుసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ వాశిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షత జరిగింది.

కాంగ్రెసు సంఘానికి శ్రీమతి కొండమూడి సునందమ్మ, పఠాన్ ఇస్మాయిల్‌ఖాన్, బుల్లా దేవయ్యగార్లను కోఆప్టు చేసుకొన్నారు.

ప్రచారం నిమిత్తం నాలుగువేల రూపాయలు వసూలు చేయాలని తీర్మానించారు. గ్రామ కాంగ్రెసు సంఘాలు ఫిబ్రవరి నెలాఖరులోగా యేర్పాటు చేయవలసిందిగా తాలూకా సభ్యులను కోరారు

మెట్ట ప్రాంతాలలోని ప్రజలకు ధాన్యం పంపు ప్రదేశాలనుండి ధాన్యం తెప్పుకొనుటకు పర్మిటు ఇవవలెనని, ఇదివరకో ఈ సంవత్సరంలో పెట్టిన కేసులను ఉపసంహరించు కొనవలెనని తీర్మానించారు,

పొగాకు వ్యాపారులకు బొగ్గు సప్లయి చేయుటలో సహకారుల ప్రభుత్వంవారు చేసిన సదుపాయములను గూర్చి విమర్శించి మద్రాసు మంత్రివర్గంవారు మధ్య వ్యాపారస్థులకు లాభంచేకూర్చుటను ఖండిస్తూ ఏజన్సీలు రద్దుచేసి రైతులకు కావలసిన బొగ్గును వారే తెప్పించుకొనునట్లుగా ఏర్పాటుచేయవలసిందిగా తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు హిందూస్థాన్ సేవాదళ శిక్షణ శిబిరం

బెజవాడ, ఫిబ్రవరి 14—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కే. ఓబుల్‌రెడ్డిగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు హిందూస్థాన్ సేవాదళ ఆఫీసర్ల శిక్షణశిబిరం మార్చి 1 వ తేదీన పలాసలో ప్రారంభమవుతుంది.

ప్రతి జిల్లాసంఘము, అన్నివిధాల సమర్థులైన, చురుకైన, విద్యావంతులైన యువకులను వీలైనంత సాధ్యమైనంతవరకు తాలూకా కొకరుచొప్పున కనీసం జిల్లాకు 7 గురికి తక్కువకాకుండా, పంపాలని కోరాము ప్రతి జిల్లాసంఘము తాము శిక్షణనిమిత్తం పంపదలచిన యువకులకు అవసరమైన యూనిఫారం క్రింద ఒక్కొక్కరికి రు. 60 లు చొప్పున యీ నెల 15 వ తేదీలోగా పంపాలని, అవి కుట్టించుటకు వారి కొలతలుతీసి పంపాలనికూడ హెచ్చరించాము మార్చి 1 వ తేదీ సమీపిస్తూంది వ్యవధిలేదు. కనుక ఆ ప్రకారము జిల్లాసంఘాలు మేము కోరినప్రకారం వైతం, కొలతలు వెంటనే పంపగోరాము.

శిక్షణ పొందదలచినవారు వెంటనే తమ జిల్లా సంఘాల వారితో సంప్రదించి సేవాదళానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని, అప్లికేషన్లు దాఖలు చేయ గోరాము పుత్సాహముకలిగిన స్వార్థత్యాగులైన, దేశభక్తియుతులైన వీరయువకుల కిది మంచి అవకాశం. ఏను ఆంధ్రయువకులు యీ అవకాశాన్ని వినియోగించుకుంటారని ఆశిస్తున్నాను ఆంధ్రనో కుల పుత్సాహపూరిత సహకారసహాయ సానుభూతులను అనేకాభిమానాలను పూర్తిగా గొనే, రాష్ట్రకాంగ్రెసు యీ ప్రయత్నానికి పూనుకున్నది ఆంధ్రదేశములోని పుదామునైనవారంతా ఆంధ్రదేశంలో సుశిక్షితమైన బలవత్తరమైన జాతీయ సైన్యాన్ని నిర్మించుటకు పూనుకొన్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకు సర్వవిధాలతోడ్పడి సహాయం చేస్తారని ఆశిస్తున్నాం ఆంధ్రసోదరులు మా ప్రోత్సాహము, చేసే సహాయము బలపైనం దీని విజయం ఆధారపడివుంటుంది యీ యత్నంలో ఆంధ్రప్రజల తోడ్పాటు ఆదరణ మాకు లభిస్తాయని విశ్వసిస్తున్నాం

గుంటూరు ఫిబ్రవరి 10—

శ్రీమతి కొండా సావిత్రిదేవి శ్రీమతి గుడిపూడి ఇందుమతిదేవిగార్ల అధ్యక్షతను 7, 8 తేదీలలో శ్రీ మహాలక్ష్మి రసమందిర న్యాయ వార్షికోత్సవం జరుపబడింది అధ్యక్షీయ మందిరం అభివృద్ధినిగురించి మాట్లాడారు

గాలిలో "ఆహ్వాన వాచ యు" "లక్ష్మి సమ్మతి అర్ధకోడలు సంఘాలు" ప్రదర్శించబడినవి

శ్రీమతి సి శీలా మహాలక్ష్మమ్మగారు పంచవటిని గురించి పద్యములు చదివిరి విమల, గౌరి అనే బాలికలు వీణ వాయించారు.

విపణి వీథి

నవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 17—

	రు.అ.పై.
నవరం విల్లరధర	69.0.0
పాట్లా బంగారం	108 10.0
మూసా బంగారం	105 10.0
వెండి పందతులాలు	156 12.0
వెండి తులం	1.10.0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బుట్ట)

8¼ మణుగు 'బోహట్'	రూ 58.11.6
8¼ మణుగు "శగోరి"	రూ 64. 9.0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

గాదువ	310-0.0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు క్రొత్తది

ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80.10.0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202. 0.0

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ త్రయోదశి
మంగళవారం ఫిబ్రవరి 18-వ తేదీ
త్రయోదశి తె॥ 4-14 గంటలవరకు
ఉత్తరాషాఢ నక్షత్రం రా॥ 11-29 గంటలవరకు
వర్జ్యం తె॥ 3-50 మంచి 5-39 గంటలనుంచి

ఒంగోలుకు బొగ్గు కంట్రోలరు రాక

పొగాకు రైతులకష్టాల నివేదిక

ఒంగోలు, ఫిబ్రవరి 12—

అసిస్టెంటు బొగ్గు కంట్రోలరు శ్రీ జి వి రాఘవన్‌గారు నిన్న ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడనుంచి యిక్కడికి వచ్చారు

మధ్యాహ్నం 3 గంటలకు చుట్టుపట్ల గ్రామములనుండి పొగాకు పండించు రైతులు సుమారు వందమంది కంట్రోలరుగారివద్దకు వచ్చి, రైతులు బొగ్గు వంపకములో పడుతున్న యిబ్బందులను గురించి తెలియజేశారు.

ఒంగోలుతాలూకా పొగాకు వుత్పత్తిదార్ల సంఘ వుపాధ్యక్షులు శ్రీ చింతా రామచంద్రా రెడ్డిగారు బొగ్గు కమిటీ సభ్యులు శ్రీయుత మండవ లక్ష్మయ్య, ఆళ్ల వెంకటసుబ్బయ్యగారు, తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ నాదెండ్ల వెంకటేశ్వరరావుగారు రైతుల కష్టనుఖములు తెలియజేశారు,

సాయంత్రం 4 గంటలకు కంట్రోలరుగారు, శ్రీ ఆళ్ల వెంకటసుబ్బయ్య, కుంకాల జాలిరెడ్డి బొగ్గుయిన్స్‌పెక్టరుగారు, కారులో వెళ్లి త్రోవగుంట, మండువవారిపాలెం, లింగంగుంట, ఏటుగుండ్లపాడు గ్రామములను చూచారు

ఈ దినం వుదయం ఎక్స్‌ప్రెస్‌లో కంట్రోలరుగారు మద్రాసుకు పయనమై వెళారు.

చంద్రగిరితాలూకా ఈనాందారీరైతుల రాయబారం

మద్రాసు ఫిబ్రవరి 11—

చంద్రగిరితాలూకా యీనాందారీరైతుల రాయబారం నేడు శ్రీ మొసలి శ్రీనివాసరెడ్డిగారి నాయకత్వాన ప్రధాని ప్రకాశంగారిని, విన్న రివిన్యూ మంత్రి కిరణతుగారిని సందర్శించి యీనాందార్ ప్రాంతములలోని రైతుల కష్టములగూర్చి తెలియజేస్తూ ఒక మెమోరాండమును అందజేశారు.

ప్రధాని యీనాందార్ రైతులకష్టములు తమకు తెలియునని, వానినిగూర్చి ఆలోచిస్తున్నామని కొంతకాలం రైతులు ఓర్పు వహించాలని చెప్పారు

రివిన్యూమంత్రి జమీందారీ బిల్లుతో యీనాందార్ బిల్లును చేర్చుటకు వీలులేదని, యీ నాడు జమీందారీ బిల్లు యిత త్వరగ చర్చలోనికి రావచ్చుమునకు ముందు వెనుకటి కాంగ్రెసు ప్రభుత్వము దీనిని గూర్చి ఆలోచించినదని, ఇనాందారీ బిల్లును సేవిదముగ ప్రవేశపెట్టవలెనను విషయం ఆలోచించుచున్నామని చెప్పారు

బళ్లారిలో జూదగాండ్ర అరెస్టు

బళ్లారి, ఫిబ్రవరి 10—

బులుసుపేట సబ్ యిన్‌స్పెక్టర్ తిరుపాలుగారు సార్జంటు కె రామారావుగారు మరికొందరు పోలీసువారితో 7 వ తేదీ రాత్రి 2 గంటలకు 5 వ వార్డులోని ఒకయింటిని సోదా చేశారు అందులో పేము పానామలు పెట్టి పేకాట ఆడుతుండగా 28 మంది పోలీసువారు అరెస్టుచేసి, తరువాత జామీనుపై విడుదలచేశారు జూదంఆటలు ఆడుచు నెన్ 9 క్రింద వారిపై బళ్లారి సబ్ మేజిస్ట్రేటుకోర్టులో చార్జిషీటు దాఖలుచేశారు

నగరిపేర్కాలో గ్రామాభివృద్ధి

తిరుపతి, ఫిబ్రవరి 7—

మద్రాసు ప్రభుత్వ గ్రామాభివృద్ధి ప్రణాళిక ప్రకారము చిత్తూరుజిల్లాలో నగరిపేర్కాలో ఎనిమిది సాగుతున్నవి అభివృద్ధి ఉద్యోగి శ్రీ పి ఆర్ కుమారస్వామిగారు పిర్కాకు చెందిన 68 గ్రామాలకుపోయి, ప్రణాళికలో గుర్తింపబడిన అన్ని విషయములకు తగుయేర్పాట్లు చేశారు ఆ గ్రామములోని అవసర విషయములను గుర్తించారు గ్రామస్థులు తమకు తామే సింధ్ర, ఆహారం, ఎల్లమూడం పగెరా గ్రామములకు రోడ్డు వేసుకొంటున్నారు సింద్ర వవడించాడం గ్రామాలలో వయోజనవిద్య కొరకై రాత్రిపాఠశాలలు జరుపబడుతున్నవి గ్రామ ఆరోగ్యమునకుగాను తగు పనులు చేయబడుచున్నవి.

యునైటెడ్ కన్‌సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేటు ప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2¼%
6 నెలలు సంవత్సరానికి	2¼%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యీ డిపాజిట్లుకూడ నిలవయుంచబడియబడదు.

(బోర్డు వారి అనుమతి)

యన్ గోపాల అయ్యర్, సెక్రెటరీ.

శరీరంలో అదనంగా వున్న కొవ్వు కరిగిపోగానే, అతడు పదేళ్లు చిన్నవానివలె కనిపించాడు



మిస్టర్ ఎ. ఎ. డి. వ్రాసిన లేఖను చదివితే, ఆయనకు తిరిగి ఆరోగ్యం, యౌవనం ఎలా చేకూరినవో తెలుస్తుంది. మిస్టర్ ఎ ఎ. డి. తమ తూనిక చాలా హెచ్చుగావున్నట్టు గుర్తించారు. లావుగావుండే స్త్రీపురుషులవలెనే ఆయనకూడా అసలుకన్న ఎంతో వయసు ముదిరినమనిషివలె కనిపించేవారు ఆయనకు 2 స్టోన్లు కొవ్వు తగ్గిపోగానే, ఆయన అసలుకన్న పదేళ్లు తక్కువ వయసు మనిషివలె మారిపోయారు. మీకు కూడా తూనిక అధికంగా వున్నదో, మీరు హాయిగా మీ వ్యవహారాలు చూడలేకపోతే, నేటినుంచి క్రుషన్‌ను సేవించడం ప్రారంభించండి. క్రుషన్ శరీరంలోచేరిన మలినపదార్థాలను, అవసరంగా వుండే ఆమ్లాన్ని తొలగిస్తుంది. తత్ఫలితంగా మీ శరీరావయవాలు సక్రమంగా పనిచేస్తాయి. క్రమేణా మీ శరీరంలో అదనంగావున్న కొవ్వు కరిగిపోతుంది. అప్పుడే మీరు ఆనంద యౌవనోత్సాహాలను అనుభవించగలుగుతారు మీ కెమిస్టువద్ద క్రుషన్ వుంటుంది. నేడే ఒక సీసాను కొనండి. అది మీకు ఆరోగ్యమార్గాన్ని కనపరుస్తుంది.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కెంపులు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటీ	సూపరీ ఫైన్ క్వాలిటీ	జూనియర్ క్వాలిటీ	ఎలెక్ట్రో ఎరుపు	ఎలెక్ట్రో రోజ్	సైర్ బ్లూ
	రు	రు	రు	రు	రు	రు.
4 — 4½	80	73	68	100	.0	....
5 — 6	80	73	68	80	45	90
7 — 8	70	63	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	21	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

అసలైన ఇంద్రజాలపు అద్దం



మీరు స్త్రీలైనా, పురుషులైనా, ఈ కోరిక విషయమై ఈ అద్దాన్ని ప్రశ్నించవచ్చు అపహరింపబడిన ఆస్తి, గుప్త ధనం, మీ వ్యాధికుదిరే అవకాశాలు, మీ భవిష్యత్తు దుష్ట గ్రహబాధా వియుక్తి వృత్తి వ్యాపారాలలో విజయం, ప్రేమ ఉద్యోగం, ఎన్నికలు కోర్టు వ్యవహారాలు మొదలైన వాటిని గురించిన ఫలితాలను ఈ అద్దంద్వారా తెలుసుకోవచ్చు. మరణించిన మీ మిత్రులతోను బంధువులతో దీనిద్వారా మాట్లాడవచ్చు మీ ప్రియులు ఎంత దూరానవున్నా, అపరిచితులైనా, వారిని చూడవచ్చును ఈ అద్దం మెస్మరిజం శాస్త్ర ప్రకారంగా తయారైనది ఫలితాలు కనిపించకపోతే, సొమ్ము వాపస్ చెయబడుతుంది వెల రు 3/- స్పెషల్ రు 5/- తపాలాఖర్చు ప్రత్యేకం ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A.P.) P.B. 61. LAHORE.

Edited Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 42
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
19-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

సింధురాష్ట్ర గవర్నర్

లండన్, ఫిబ్రవరి 17— అమెరికాలో ఇంతవరకు ఇండియన్ ఏజంటుజనరల్‌గా పని చేసిన సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ ఇంత త్వరలో సింధురాష్ట్రానికి గాని, ముస్లింమెజారిటీగల మరొక రాష్ట్రానికిగాని గవర్నర్‌గా నియమింపబడగలరని ఇక్కడి రాజకీయవర్గాలు విశ్వసిస్తున్నవి. (యు. పి. ఏ.)

స్థానిక సంస్థల ఎన్నికలు

మరికొన్నాళ్ళు వాయిదా వేస్తారా?

మద్రాసు, ఫిబ్రవరి 17— [illegible]

(మిగతా 1 వ కాలంలో)

తాను ఐక్యం కలిగించుకోలేనని బ్రిటన్ చెప్పనున్నదా?

భారత ప్రతిష్టంభన విషయమై రేపో, మాపో ప్రకటన వెలువడగలదట

తొందరపడి తిరుగులేనిచర్య ఏదీ జరపవలదని పండిట్ నెహ్రూకు ఇండియామంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— బ్రిటిష్ ప్రభుత్వానికి లోగడ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన రెండు లేఖలకు సమాధానమిస్తూ, ఈ వారాంతంలో ప్రభుత్వం ఒక ప్రకటన చేయగలదని పండిట్‌జీకి ఇండియామంత్రి లార్డ్ పెథిక్-లారెన్స్ తెలియజేశాడని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. ప్రజాపరిషత్తు విషయంలో వలెనే తాత్కాలిక ప్రభుత్వం విషయంలోకూడా బ్రిటిష్ ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొనబోదని, ఈ రెండు తమ తమ కార్యక్రమాలను సాగించాలని ప్రభుత్వం ఆశిస్తున్నదని త్వరలో వెలువడగల ప్రకటనలో పేర్కొనబడనున్నట్లు వారు అంటున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

త్వరలోనే బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేయనున్నది కనుక కాంగ్రెసు-ముస్లింలీగ్ ప్రతిష్టంభనపై త్వరపడి ఏట్టి చర్యకు దిగవలదని కాంగ్రెసుకు బ్రిటన్ సందేశం పంపిన వార్తను లండన్‌లోని అధికారవర్గాలు ధృవపరచలేదని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రెడరిక్ ప్రైటన్ వ్రాస్తున్నాడు.

అయితే, త్వరలోనే భారతసమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన చేయడం తథ్యమని రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారనికూడా ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

తన వివాదాన్ని విడిచిపెట్టి బ్రిటిష్ ప్రభుత్వం త్వరలో ప్రకటనచేయడం తథ్యమని పండిట్ నెహ్రూకు లార్డ్ పెథిక్‌లారెన్స్ తెలియజేసి వుండవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలుకూడా అంటున్నవి కాని ఈ వార్త ధృవపడనేలేదు.

ప్రజాపరిషత్తులో ఇదివరకు ముస్లింలీగ్ పాల్గొనకపోయినట్లయితే, ప్రధాన రాజకీయపక్షద్వయానికి ఆమోదకరంకాగల భారత రాజ్యాంగ విధానాన్ని నిర్మించడం ఎంతటి క్లిష్టతరమో, తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసు, ముస్లిమ్ లీగులు కలసి వ్యవహరించడంకూడా అంత క్లిష్టతరమేనని లండన్‌లోని రాజకీయవేత్తలందరు విశ్వసిస్తున్నారు.

"బ్రిటిష్ మంత్రివర్గంలో విభేదాలు లేవు"

డాక్టర్ సుందరం ప్రకటనకు లండన్ అధికారవర్గాల సమాధానం

లండన్, ఫిబ్రవరి 17— ప్రజాపరిషత్తును బహిష్కరిస్తూ, తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లిం లీగ్ ప్రతినిధులు వుండడాన్ని ఆక్షేపిస్తూ పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖపై బ్రిటిష్ మంత్రివర్గంలో విభేదాలు పొడసూపిన సూచనలు ప్రస్తుతం లండన్‌లో కానవస్తున్నవని నిన్న కరాచీలో డాక్టర్ లంక సుందరం చేసిన ప్రకటనను (ఈ ప్రకటనను నిన్ననే "ఆంధ్రప్రభ" కాలిపేజీలో ప్రకటించింది) బ్రిటిష్ ప్రధాని కార్యాలయోద్యోగులేమి, ఇతర ఉన్నతాధికార వర్గాలవారేమి ఖండిస్తున్నారు.

భారత సమస్యను సమగ్రంగా తెలిసివున్న ఒక ఉన్నతోద్యోగి డాక్టర్ సుందరం ప్రకటనపై వ్యాఖ్యానంచేస్తూ, భారత సమస్య విషయమై బ్రిటిష్ మంత్రివర్గంలో ఎన్నడూ విభేదాలు పొడగట్టనేలేదని అన్నారు.

పార్లమెంటు సభ్యులలో అధికసంఖ్యాకులు పండిట్ వాదనను హృదయపూర్వకంగా హర్షిస్తున్నారని డాక్టర్ సుందరం చేసిన వివరణపై వెస్ట్ మినిస్టర్‌లో అనేక విధాలైన వ్యాఖ్యానాలు వినబడినవి.

భారత సమస్యను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తున్న బ్రిటిష్ లేబర్‌పార్టీ సభ్యులు కొందరు ఇందుపై వ్యాఖ్యానంచేస్తూ, లేబర్‌పార్టీలోని అధిక సంఖ్యాకులు పండిట్ నెహ్రూ వాదనను సమర్థించవచ్చునని అన్నారు.

ప్రస్తుత సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గమే ఒక వైఖరిని నిర్ణయించుకోవాలని, లేబర్‌పార్టీ ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడివుండాలని లేబర్‌పార్టీలోని మిగతా సభ్యుల అభిప్రాయం.

తాత్కాలిక ప్రభుత్వంనుంచి ముస్లిం లీగ్ ప్రతినిధులను వైదొలగవలసిందని చెప్పడానికే బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించినపక్షంలో, ఆ నిర్ణయాన్ని కన్సర్వేటివ్‌పక్షంలో చాలామంది సభ్యులు ప్రతిఘటించగలరని కొంతమంది లేబర్‌పార్టీసభ్యులు అంటున్నారు.

నిజానికి అట్టి పరిస్థితియే వచ్చిననాడు తా మెలా వ్యవహరించగలరో చెప్పడానికికూడా కొంతమంది లేబర్‌పార్టీ సభ్యులు నిరాకరిస్తున్నారు.

ఈ సందర్భంలో మిస్టర్ రెజినాల్డ్ సోరెన్‌సన్ అభిప్రాయం కొంతవరకు భారతదేశంపట్ల శ్రద్ధ వహిస్తున్న లేబర్‌పార్టీ సభ్యుల అభిప్రాయాన్ని వివరిస్తున్నది.

మిస్టర్ సోరెన్‌సన్ యిలా అన్నాడు:—

"ఏ కారణాలవల్ల కాకపోయినా, తుదకు ఇదమిత్థంగా తేల్చకుండా ఎంతోకాలం గడపడానికి వీలులేదని, కనీసం భారతప్రభుత్వం కృషి సాగించడానికైనా ఇది అత్యవసరమనే కారణంతోనైనా పండిట్ నెహ్రూ వాదనను లేబర్‌పార్టీలోని చాలామంది సభ్యులు సమర్థించగలరని నా అభిప్రాయం.

"ప్రజాపరిషత్తుతో సహకరించడానికి నిరాకరిస్తూ, అదే సమయంలో తాత్కాలిక ప్రభుత్వ కార్యక్రమాన్ని నిరోధించడానికికూడా ముస్లిం లీగ్ నిర్ణయించడం జరిగితే, అసలు పరిస్థితి విషమించగలదని, అప్పుడు పండిట్ నెహ్రూగాని మరొకరెవరైనాగాని భారతదేశంలో శాంతిని కాపాడడం అసాధ్యం కాగలదనికూడా నా అభిప్రాయం."

పార్లమెంటరీ బోర్డు సభ్యులతో ప్రధాని ప్రకాశం సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యులు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌లతో నేడు మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారు సంభాషించారు. మద్రాసు మంత్రివర్గం ప్రతిష్టంభనకు సంబంధించియే కాంగ్రెసు పెద్దలతో ప్రధాని ప్రకాశం సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రకాశంగారికి వెంకట్రావుగారి సమాధానం

మద్రాసు అసెంబ్లీసభ్యులు శ్రీ కళా వెంకట్రావుగారు ఢిల్లీనుంచి ఇలా ఒక ప్రకటన చేశారు: "ప్రధాని ప్రకాశంగారు నిన్న చేసిన ప్రకటన (114 మంది కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీసభ్యులు సంతకాలు పత్రం తమ కింద ఉన్నట్టు ప్రకాశంగారు చేసిన ప్రకటన నిన్ననే ఆంధ్రప్రభ ప్రచురించింది) నేను సమాధానమిస్తున్నాను. మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ [illegible] పై విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ 114 మంది పార్టీసభ్యుల సంతకాలతోగల పత్రం [illegible] న్యూఢిల్లీలోని కాంగ్రెసు కార్యాలయానికి అందజేశాము. ఈ సంగతి [illegible] ద్వారా శ్రీ శంకరరావుదేవు [illegible] తెలియజేశాముకూడా."

డాక్టర్ పట్టాభి మౌనం

(మన విలేఖరి)

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 17— సంస్థానాల పర్యటన సందర్భంలో మొన్న ఇక్కడికి వచ్చిన అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలనుగురించి ప్రశ్నించగా, ఆ విషయంలో తానేమీ చెప్పబోవడంలేదని అన్నారు.

ప్రధాని రాక

మద్రాసు, ఫిబ్రవరి 18— ప్రధాని ప్రకాశంగారు ఈ రోజు సాయంకాలం విమానంమీద మద్రాసు చేరతారని తెలిసింది.

హైదరాబాదు అసెంబ్లీ ప్రారంభోత్సవం

సంస్కరణలు గురించి సర్ మీర్జా ఇస్మాయిల్ ప్రసంగం

హైదరాబాదు, (దక్కన్) ఫిబ్రవరి 17— సర్ మీర్జా ఇస్మాయిల్ (ప్రధాన మంత్రి) హైదరాబాదు సంస్కరణల విధానంక్రింద ఏర్పడిన ప్రథమ హైదరాబాదు లెజిస్లేటివ్ అసెంబ్లీకి నేడు ప్రారంభోత్సవం చేస్తూ, ఈ సంస్కరణలు అభివృద్ధి నిరోధకమైనవన్న ఆరోపణను ఖండించారు. ఈ సంస్కరణలు హైదరాబాదు సంస్థానంలోని నిజపరిస్థితిని పురస్కరించుకుని తయారుచేయబడినవన్నారు. రాజకీయాలలో అభివృద్ధి క్రమేణా జరగవలసిందేగాని, త్వరపడితే ప్రయోజనం లేదన్నారు.

హైదరాబాదు నైజాము ఈ అసెంబ్లీ ప్రారంభోత్సవ సందర్భంలో సందేశం పంపుతూ ఈ అవకాశాన్ని సంస్థాన ప్రజాక్షేమానికి వినియోగించడానికి అసెంబ్లీ సభ్యులు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు అసెంబ్లీ ప్రారంభోత్సవం నేటి సాయంకాలం టౌన్‌హాలులో జరిగింది.

నైజామ్ కార్యనిర్వాహకుని ఇకమీద ప్రధాన మంత్రి అనాలని, కార్యవర్గాన్ని మంత్రివర్గం అనాలనీ నైజామ్ ఉత్తరువు జారీచేశాడు.

(7 వ కాలం తరువాయి)

సంస్థల చట్టం సవరణవల్ల, ప్రభుత్వంవారు ఉద్దేశించినంత [illegible] ఎన్నికలను వాయిదా వేయుటకు తగిన అధికారాన్ని పొందు [illegible] ఈ కొత్త చట్టం ప్రతిపాదించబడలేదు [illegible]

ట్రూమన్‌కు పరాజయం

ప్రభుత్వ వ్యయం సందర్భంలో

వాషింగ్టన్, ఫిబ్రవరి 17— ఈ సంవత్సరం అమెరికన్ ప్రభుత్వ వ్యయం నిమిత్తం అధ్యక్షుడు ట్రూమన్ కోరిన 31,5,54,5500 డాలర్లను మెజారిటీగల రిపబ్లికన్ పార్టీవారు కేటాయింపుల సంఘంలో 13,9,360,000 డాలర్లను తగ్గించివేశారు.

తగ్గింపువేయ్యబడిన ఫిగర్‌లో అధిక భాగం మాజీసైనికుల వ్యవహారాలకు సంబంధించినది.

నేడు జరిగిన ప్రభుత్వ వ్యయంలో కోత ముందు అర్థిక సంవత్సరానికి సంబంధించినట్టిది కాదు. కాని, ఈ సంవత్సరమే చెయ్యబడిన కేటాయింపులలో వచ్చిన లోటును పూర్తిచేసుకోడానికి సంబంధించినది.

ఇండియా, ఫ్రాన్సులలో రాయబారులు

ఇండియన్ రాయబారి ఎవరో నిర్ణయంకాలేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఇండియా, ఫ్రాన్సులమధ్య సంబంధ బాంధవ్యాలను దృఢతరం చేసుకోవాలనే తలంపుతో రెండుదేశాల ప్రభుత్వాలు ఎంబసీ ప్రతిపత్తిగల ప్రతినిధులను నియమించుకోడానికి తీర్మానించాయి.

ఎవరెవరిని ప్రతినిధులుగా నియమించాలనే విషయం ఇంకా నిర్ణయంకాలేదని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెల్పుతున్నాడు.

ఇండియాలో ఫ్రెంచి ప్రతినిధి

పారిస్, ఫిబ్రవరి 17— ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలోని హెన్రీ రూ ఇండియాలో ప్రతినిధిగా పేర్కొనబడ్డాడు.

ఆతడు త్వరలో ఇండియాకు బయలుదేరగలడు. ఇండియాలో శాశ్వతంగా ఫ్రెంచి ఎంబసీ స్థాపించే ప్రయత్నాలు చేస్తారు.

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నకు పండిట్ నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— పండిట్ నెహ్రూ (తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగ వ్యవహార శాఖ సభ్యుడు) నేడు ఢిల్లీ అసెంబ్లీలో పండిట్ శ్రీ కృష్ణదత్ పలివాల్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, తూర్పు ఆఫ్రికా, మారిషస్, వెస్ట్ ఇండీస్, ఫిజీలలో ప్రతినిధుల నియామకం విషయమై ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు తెలిపినాడు. కామన్‌వెల్తు దేశాలకు సద్భావ రాయబారులను పంపడం విషయమై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పండిట్ నెహ్రూ తెలిపినాడు.

కాంచ్రపారా రైల్వే వర్క్‌షాప్

టెండర్లు పెట్టకుండా, కంట్రాక్టును ఒక బ్రిటిష్ సంస్థకు యివ్వడానికి అధికారుల సంకల్పం?

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— కాంచ్రపారావద్ద రైలు ఇంజనులు తయారుచేసే వర్క్‌షాపు స్థాపన సందర్భంలో అధికారులు [illegible] కోరకుండానే ఒక బ్రిటిష్ సంస్థకు దాదాపు 5 కోట్లకు కంట్రాక్టు యివ్వదలచినట్లు [illegible] వినికిడి.

ఈ విషయాన్ని గురించి రైల్వే అధికారుల [illegible] సంఘంలో చర్చ జరిగిందట. ఈ సందర్భంలో [illegible]

ఈ సూచనలు లాబీవర్గాలలో తీవ్రాందోళనకు కారణమైనవి. ఈ విషయాన్ని గురించి చర్చించడానికై కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం జరగనున్నది. ఈ సమస్యను గురించి కాంగ్రెస్‌పార్టీసభ్యులు రైల్వేబడ్జెట్‌పై చర్చ సందర్భంలో చర్చించనున్నారట.

ఈ విషయంలో అధికారులు ఇంత త్వరపడడానికి గల కారణాలు చాలా వింత కలిగిస్తున్నవి. ఇండియాలో తయారైన రైలు ఇంజనులు 1950 సంవత్సరాంతానికి గాని అమలులోకి రాలేవు.

అంటే, ఈ ఇంజనులను మనం చూడడానికి ఇంకా మూడు సంవత్సరాలు పడుతుంది. ఇండియాలో రైలు ఇంజనులను తయారుచేయాలని శాసనసభలు ఇప్పటి సంవత్సరాలనుంచి మొర పెట్టుకుంటున్న సంగతి అందరికీ తెలిసిందే.

ఢిల్లీ అసెంబ్లీలో డిమాండ్లపై వోటింగ్ జరిగే సందర్భంలో ఈ విషయాన్ని గురించి మరికొన్ని వివరాలు తెలుస్తాయి.

నవఖాలీజిల్లాలో గాంధీజీ పర్యటన పరిసమాప్తి

త్రిపురజిల్లా సరిహద్దుకు మహాత్ముని ఆగమనం

దేవీపూర్, (నవఖాలీ) ఫిబ్రవరి 17— రాయపురాలో రెండు రోజులు ఆగినపిమ్మట మహాత్మాగాంధీ ఇవాళ ఉదయం 8-55 గంటలకు దేవీపూర్ చేరారు. ఈ దేవీపూర్ అనే గ్రామం త్రిపురజిల్లా సరిహద్దులో వున్నది.

గాంధీమహాత్ముని రక్షణ నిమిత్తం ఆయనతో కూడా ఇన్‌స్పెక్టర్ జ్యోతీకృష్ణ సర్కార్ నాయకత్వంక్రింద వస్తున్న 17 గురు పోలీసులు, సాయుధ పోలీసులతో సహా, ఇక్కడ త్రిపుర జిల్లాకు చెందిన వాక కొత్త పోలీసుజట్టుకు తమ చార్జి అప్పగించారు.

మహాత్ముడు రేపు త్రిపుర జిల్లాలోని అలూనియా అనే గ్రామానికి నడిచి వెళతారు.

గాంధీజీ రాయపురానుంచి ఉదయం 7-30 గంటలకు బయలుదేరారు. అక్కడకు సుమారు మూడుమైళ్ళ దూరంలో వున్న దేవీపూర్ గ్రామం చేరడానికి ఆయనకు 1 గంట 25 నిమిషాలు పట్టింది. దారిలో ఆయన కొద్దిచోట్ల కొంచెంసేపు ఆగుతూ వచ్చారు.

ఇక్కడ ప్రచారంచేస్తున్న ఉత్కళరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షురాలు మిస్ మాలతీచౌదరి, ఆమెతో పనిచేస్తున్న మరి యిద్దరు, కలరా సంబంధమైన అతిసారంతో బాధపడుతున్నారు.

గాంధీజీతోకూడా వస్తున్న పత్రికా లేఖరులు త్రిపురజిల్లా సరిహద్దులో బసచేసున్న యింటి [illegible] కలరా రావడంవల్ల వారా యిల్లు మారవలసివచ్చింది. ఈ ప్రాంతంలోని చెరువులు ఎండిపోతున్నవి. గాంధీమహాత్ముని బసకు దక్షిణంగా ప్రవహిస్తున్న డకాటియా ఏరు చాలాభాగం ఎండిపోయి ప్రస్తుతం వాక బురదసిటి [illegible] వున్నది.

ఫజులుల్ హక్‌కు గాంధీజీ జవాబు

"బెంగాలు ముస్లిం లీగ్ అధ్యక్షునికి [illegible] న్న మౌల్వీ సాహెబు (మిస్టర్ ఎ. కె. ఫజ్లుల్ హక్) వంటి బాధ్యతగల వ్యక్తి అటువంటి ప్రసంగం చెయ్యడం దురదృష్టం అని నేను భావిస్తున్నాను" అని మహాత్మాగాంధీ నిన్న రాయపురాలో ప్రార్థనా సమావేశంలో, బెంగాల్ మాజీ ప్రధాని మిస్టర్ ఫజ్లుల్‌హక్ కొమిల్లాలో చేసిన ఉపన్యాసాన్ని గురించి ముచ్చటిస్తూ అన్నారు.

మిస్టర్ హక్, నవఖాలీ, త్రిపుర జిల్లాలలో గాంధీజీ సాగిస్తున్న శాంతియాత్రనుగురించి విమర్శించి, ఆయన తూర్పు బెంగాల్‌నుంచి వెంటనే వైదొలగి వెళ్ళిపోయేటట్లు చేస్తానని చెప్పినట్లు ఇంతకుముందు ప్రకటించబడింది.

మిస్టర్ హక్ ఆవిధంగా ఉపన్యసించినాడనే వార్త నిజమైనా, కాకపోయినా, ఉభయ మతస్థుల మధ్య విద్వేషాలను కలిగించడానికి తానేమీ చేసి వుండలేదని గాంధీజీ వివరించేశారు.

గాంధీ మహాత్ముడు ఇంకా ఇలా అన్నారు: "దక్షిణాఫ్రికానుంచి తిరిగి రాగానే నేను స్వచ్ఛమైన ముస్లింనని ప్రకటించుకోవలసిందని మిస్టర్ హక్ నన్ను కోరినట్లు, అందుకు నేను నిరాకరించినట్లు మిస్టర్ హక్ ఇవ్వాళనుండి వున్యాసంలో ఆరోపించబడింది. అయితే, మా యిద్దరుమధ్య అటువంటి సంభాషణ జరిగినట్టు నాకు ఏంతమాత్రం జ్ఞాపకంలేదు, నా అంతరంగిక సంభాషణలను బహిరంగపరచకుండా దాచుకొనే అభ్యాసం నాకు లేదు. నే నీజిల్లాలో అనేకచోట్ల చేసిన ప్రసంగాలలో నేను స్వచ్ఛమైన క్రైస్తవుడనని, పార్శీనని భావించుకుంటున్నానని నేను చెబుతూ వుండడం మీ కందరకు తెలిసిన విషయమే. నేనీ విధంగా ప్రకటించుకోవడాన్ని అనేకమంది నిరసిస్తారు; ఒకసారి నిరసించారనికూడా నాకు తెలుసును. నేనన్నానని మిస్టర్ హక్ ఆరోపించిన విధంగా ఒకవేళ నేను నిజంగా అనే వున్నప్పటికీ అది నా ప్రధాన విశ్వాసానికి అభ్యంతరం కాజాలదు. నేను దక్షిణాఫ్రికాలో స్వచ్ఛమైన ముస్లింమతాభిమానిగా వుండేవాడనని ఇప్పుడు నేను చెప్పుకోగలను. అయితే నేను ప్రపంచంలోని ఇతర మతాలనుకూడా అంతటి అభిమానంతోనూ ఆదరించేవాడను."

నేడిక్కడ గాంధీజీ వాక హిందూ దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ వాక ఉత్సవం జరుగుతున్నది. 2,000 మందికి భోజనాల ఏర్పాటుకూడా చేయబడింది. గాంధీమహాత్ముడు [illegible] వంటశాలలోనికి వెళ్లిచూచి, ఈ భోజనాల పంక్తికి ముస్లిములను గాని, క్రైస్తవులను గాని రానిస్తారా అని ప్రశ్నించారు. ముస్లిములను క్రైస్తవులనుకూడా రానిస్తామని అచ్చటివారు చెప్పగానే మహాత్మునికి చాలా సంతోషం కలిగింది. తరవాత గాంధీజీ గ్రామం పొలిమేరలో వున్న [illegible] మసీదును సందర్శించారు. మౌల్వీ [illegible] అహమ్మద్ కూడా వుండి గాంధీజీకి ఆ మసీదునంతా చూపించారు.

గాంధీజీ సందర్శనానికి ఫజులుల్‌హక్ యత్నం

కలకత్తా, ఫిబ్రవరి 17— కొన్ని విషయాలను గురించి స్పష్టపరచుకొనే నిమిత్తం త్వరలోనే మహాత్మాగాంధీని సందర్శించడానికి ప్రయత్నిస్తున్నానని నేడు మిస్టర్ ఎ. కె. ఫజ్లుల్‌హక్ తెలియజేశారు.

తను కొమిల్లాలో చేసిన ప్రసంగం విషయమై గాంధీజీ ప్రార్థనా సమావేశంలో అభ్యంతరం తెలియజేశారని వారు అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి జ్ఞప్తికితేగా మిస్టర్ ఫజ్లుల్ హక్ ఇలా అన్నాడు: "నేను స్వయంగా మిస్టర్ గాంధీని సందర్శించి ఆయనతో దాపరికం లేకుండా అన్ని విషయాలు చర్చించడానికి నిశ్చయించుకొన్నాను. ఆయన నవఖాలీలో మకాంచెయ్యడం కేవలం అంతరార్థమైన పని అని నేనింకా పూర్తిగా నమ్ముతున్నాను. ఆయన ప్రస్తుతం వుండవలసిన సరియైనచోటు నవఖాలీ కాదు; న్యూఢిల్లీ. భారతదేశంలోని అన్ని మతవర్గాలకు శాంతిని సంపాదించేనిమిత్తం ఆయన అక్కడ సంప్రదింపులు సాగించవలసివున్నది. ఏమైనా, ప్రస్తుతం నేనింకాంత అధికంగా

(మిగతా 2 వ పేజీలో)

సార్వభౌమాధికార ప్రశ్న?

సంస్థానాధిపతులు పట్టు సడలించుకున్నారని, ప్రజాపరిషత్తులో దీనిప్రసక్తి వారు తీసుకొనరాని వీలులేదని డాక్టర్ పట్టాభిగారి ప్రకటన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 17— "జనవరి 29 వ తేదీనాటి నరేంద్రమండలి స్థాయీసంఘం తీర్మానంలో పేర్కొనబడిన సార్వభౌమాధికారం, తదితర వివాదగ్రస్త సమస్యలు ఇక తల యెత్తబోవు. ఏట్టి పరిస్థితులలోను ప్రజాపరిషత్తులో ఈ సమస్యలు ఉత్పన్నం చేయడానికి వీలులేదు" అని అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు, ప్రజాపరిషత్తు [illegible] అయిన డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారిని నేను ఇంటర్వ్యూ చేయగా ఉద్ఘాటించారు.

వివాదగ్రస్త సమస్యయైన సార్వభౌమాధికారాన్ని గురించి చర్చించడానికి సముచితమైన సమయం ఇటీవల జరిగిన ప్రజాపరిషత్తు నరేంద్రమండలి రాయబారసంఘాల సంయుక్త సమావేశమేనని, ఆ సమావేశంలో ఈ సమస్యను సంస్థానాధిపతులు తేవనేలేదు, దానిని చర్చించవలసిందిగా పట్టుపట్టనేలేదు అనికూడా డాక్టర్ పట్టాభి అన్నారు.

పై చర్యనుబట్టి జనవరి 29వ తేదీన స్థాయీ సంఘం తీర్మానాన్ని ఏకగ్రీవంగానే నరేంద్రమండలి ఆమోదించింది కాని, నిజానికి ఈ సమస్య పట్ల సంస్థానాధిపతులే అంత పట్టుదలగా లేరని చెప్పవచ్చుననికూడా డాక్టర్ సీతారామయ్యగారు అన్నారు.

ప్రజాపరిషత్తులో సంస్థానప్రజల ప్రాతినిధ్యం సంగతి ముచ్చటిస్తూ, డాక్టర్ పట్టాభి ఇలా అన్నారు:—

"ఉభయ రాయబార సంఘాలు చేయగల నిర్ణయాలు సలహాలుగామాత్రమే వుండగలవు. ఏప్రిల్ 15 వ తేదీన గ్వాలియర్‌లో ప్రారంభం కాగల అఖిలభారత సంస్థాన ప్రజామండలి మహాసభ ఈ సలహాలను చర్చించి, తన అభిప్రాయాలను ప్రకటించగలదు.

"ప్రస్తుతం నడుస్తున్న ఉభయ రాయబార సంఘాల సమాలోచనలలోను సంస్థానాధిపతుల ప్రతినిధులు, ప్రజాపరిషత్తు ప్రతినిధి ఉన్నారు కాని, సంస్థాన ప్రజల ప్రతినిధులు లేరు. అందుచేత ఆ రాయబార సంఘాలు చేయగల నిర్ణయాలు, సంస్థాన ప్రజలను బంధింపజాలవు. అందుచేతనే ఆ నిర్ణయాలను సంస్థాన ప్రజామండలి ఆమోదించవలసి వుంటుంది."

ప్రజాపరిషత్తులో చేరడానికి ముందుగా తమ తమ సంస్థానాలలో ప్రజలకు బాధ్యతవహించగల ప్రభుత్వాలను స్థాపించవలసిందని సంస్థానాధిపతులకు షరతులు పెట్టడం జరుగగలదా అని ప్రశ్నించగా, అలాంటి షరతు లేవీ వుండబోవని వివరిస్తూ, అయితే, ఇక సంస్థానాధిపతులు నిరంకుశ పరిపాలన సాగించడానికి అవకాశం వుండబోదని, ఒకవైపున స్వతంత్ర భారత రాజ్యాంగవిధాన నిర్మాణ కృషిలో పాల్గొంటూ, మరొక ప్రక్కన తమ సంస్థానాలలో వారు నిరంకుశ పరిపాలన సాగించడం అసంభవమని, ఒకవేళ అలా జరిగిన పక్షంలో, సంస్థానప్రజలు అందుకు తగినరీతిగా వ్యవహరించగలరని డాక్టర్ పట్టాభి అన్నారు.

నిన్నసాయంత్రం సంస్థానప్రజామండలి యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఉపన్యసిస్తూ, సంస్థానంలో ఏదోవిధంగా ప్రజలకు బాధ్యత వహించగల ప్రభుత్వం సంస్థాపించబడకపోయిన పక్షంలో, ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం సాగించగలమని లోగడ సంస్థానాధిపతికి ప్రజామండలి [illegible]

సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభింప మైసూరు కాంగ్రెసు నిర్ణయం

సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకోసమై

(మన విలేఖరి)

బెంగుళూరు, ఫిబ్రవరి 16— నేడు శ్రీ కెంగల్ [illegible] అధ్యక్షత మైసూరు సంస్థాన కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపనకై సామూహికంగా సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది.

మార్చి 8, 9, 10 తేదీలలో కోలార్ జిల్లాలో అఖిల మైసూరు కాంగ్రెసు సభ జరుగుతుంది. ఈ సందర్భంలో తిరిగి కార్యవర్గం సమావేశమై ఏ తేదీనుంచి సత్యాగ్రహోద్యమం ప్రారంభింపవలెనో నిర్ణయిస్తుంది.

ఈ సందర్భంలో మైసూరు కాంగ్రెసు కార్యవర్గం ఒక ప్రకటనచేస్తూ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపనకు మరొక గత్యంతరం లేకపోవడంవల్లనే సత్యాగ్రహోద్యమ ప్రారంభానికి నిర్ణయించడం జరిగిందని వివరించింది.

కార్యవర్గం తీర్మానం [illegible] మైసూరు మహారాజు [illegible] మైసూరు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి పంపబడినవి.

బియ్యం రేషన్ హెచ్చింపు

రాయలసీమలో

మద్రాసు, ఫిబ్రవరి 18— మద్రాసు ప్రభుత్వంవారు కడప, కర్నూల్, అనంతపురం, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాట్, తంజావూరు జిల్లాలలో ఫిబ్రవరి 23 వ తేదీనుంచి బియ్యం రేషన్‌ను [illegible] 12 ఔన్సులకు పెంచడానికి నిర్ణయించుకున్నారు.

[illegible] ఈ [illegible] 1947 మే నెలతో పూర్తి అవుతుంది. [illegible] ఇండియా సంస్థానాలలో [illegible]

500 పౌనులు బహుమతి

24 గంటలలోపున పునర్యౌవనప్రాప్తి

యౌవనోత్సాహశక్తులు కలిగించడానికి [illegible] వైటమిన్ టానిక్ అను విటొజెన్ శక్తివంతమైనది కాదని ఎవరైనా రుజువుచేయగలిగితే, వారికి 500 పౌనులు రొక్కంగా బహుమతి ఇస్తాము. మీరు అకాలంలో వృద్ధాప్యలక్షణాలుగాని, [illegible] అద్భుతంగా పనిచేయడానికి విటొజెన్ [illegible] 20 రోజులకు సరిపడే [illegible] సీసా ఒకటికి వెల రు. 6/- మాత్రమే.

[illegible]

మీ విలాసాన్ని ఇంగ్లీషులో అక్షరాలు విడివిడిగా స్పష్టంగా వ్రాసి [illegible] అందరు కెమిస్టులవద్ద లభిస్తుంది, లేక, ఈక్రింది విలాసానుండి వి. పి. పి. ద్వారా (పోష్టుఖర్చు ఉచితం) తెప్పించుకోవచ్చు.

VITOGEN AGENCY.
P.O. BOX 1141, BOMBAY 1.

చిట్ టెండర్ నోటీసు

"[illegible] తాలూకాలో రాంపేట ప్రెయివేట్ [illegible] చిట్ టెండర్ [illegible] ఎమ్. 34/0 [illegible] ప్రారంభ [illegible] ఎమ్ 1/0—1 రోజు రోజు [illegible]" [illegible] ఇతర అందజేసిన పిదప [illegible] రు 1 50 అవును.

ఈ పైకి [illegible] మధ్యాహ్నం 3 గంటల [illegible] ఆ రోజునే మధ్యాహ్నం [illegible] ప్రకటించబడును.

[illegible] 15-2-47 [illegible] 11 గంటలకు [illegible] బెజవాడ సర్కిల్.

యు [illegible] ఇంజనీర్, బెజవాడ సర్కిల్.

కంట్రోలు ధరకు కొబ్బరికాయలు
టిక్కో కెమికల్స్
316, మింట్ స్ట్రీట్, మద్రాసు
ఆపి వ్రాయండి

స్వీపు టిక్కెట్లు

(1) [illegible] హాండిక్యాప్ (గ్రాండ్ నేషనల్ (డ్రా 24-3-47 28-2-47 టికెట్ 7-8-0 (2) [illegible] (డ్రా 12-3-47 4-3-47 టికెట్ 2-4-0 (3) లండన్ [illegible] (డ్రా 16-3-47 8-3-47 [illegible] 1-4-0 12 [illegible] 12 టిక్కెట్లు కొన్న వారికి 2 టి [illegible] ఉచితం N B M O [illegible] టిక్కెట్లు పంపెదము

G. N. MURTY, AGENT,
Penugonda W. G., Dt.

కావలెను

[illegible] ప్రతి పట్టణంలోను ప్రతినిధులు కావలెను. [illegible] ఎజెంట్లు కావలెను.
ఈ క్రింది విలాసమునకు వ్రాయండి:
UNIVERSAL TRADERS' EXPRESS CO.,
Chanda, C. P.

ప్రాభావిత రత్నాకరము

[illegible] రాసిన [illegible] మీ [illegible] 1-8-0 [illegible] రాజమండ్రి

ముడిమేక, గొర్రె చర్మాలు

ముడిమేక, గొర్రె చర్మాలు మద్రాసులో సిద్ధంగావున్న స్టాక్ లభించగలదు.
ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
SORABJI H. JOSHI & CO.
Revelin Street, Fort, BOMBAY.

కుష్ఠు ★ బొల్లి

[illegible] మొహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (ఠశా పట్ట) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే [illegible] రస విపాదులు, చేర్చుతి, కస్తూరి, అంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునులిచ్చినది. లోకములో లేకుండ చేయుటకు పర్యవలికైనది. లేనివారికి పంపక [illegible] సిసా రు. 6/-. డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోల్.

[illegible] జగత్ప్రసిద్ధమైన [illegible] "లక్ష్మీబుటి" ఒక్క మోతాదును శ్రద్ధమినాడు (7-3-47) [illegible] సంపూర్ణంగా [illegible] ఇవ్వగలము.

MAHATMA SHRI JANAKI
SEWASHRAM,
Chitrakot, U.P.

(6వ కాలం తరువాయి)

[illegible] ఈ రోజులలో వెండి [illegible] లోహాన్ని నాణెముల ఉత్పత్తి నిమిత్తం [illegible] అవసరం. నేను భారత దేశంలో [illegible] ఉపయోగించబడి [illegible] ఇన్నా నోట్లే సమపాయంగా వున్నాయి భావిస్తున్నాను.

ప్రస్తుతం చెలామణిలో వుండే పెండియాహారాయల [illegible] తయారైన రూపాయి [illegible] ప్రవేశపెట్టు [illegible] నాణెముల ఉత్పత్తి [illegible] ఎంతో శ్రేష్ఠమైన [illegible]

[illegible] నాణెములకై [illegible] ఉత్పత్తికి [illegible] అమెరికాకు [illegible] ప్రభుత్వానికి అవకాశం [illegible]."

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 19, బుధవారం

రైల్వే బడ్జెట్

జాతీయ ప్రభుత్వ నిర్మాణంతో— అది తాత్కాలికమైనా—ప్రజాహిత, జాతీయవిధానం ఆచరణలోకి వస్తుందని నమ్మినవారికి ఢిల్లీ అసెంబ్లీలో రవాణాశాఖా సభ్యుడు డాక్టర్ జాన్ మత్తయ్ ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్ ఆశాభంగాన్ని కలుగజేసింది.

ఆయన ఆర్థికవేత్త కావడంతో, కేవలం లెక్కలను సరిపుచ్చడంలో ఉత్తమ మార్గాన్నే అనుసరించి యుండవచ్చు. కాని, సామాన్యంగా ప్రయాణీకుడు యీ సంవత్సరం రైలుఛార్జీ యేమైనా తగ్గిందా, రైళ్లలో సమ్మర్దం తగ్గుతుందా, మూడో తరగతి ప్రయాణీకులకు క్రొత్త సౌకర్యాలు యేమైనా చేయబడినవా, స్టేషన్లలో క్రొత్త వసతులేమైనా కల్పింపబడినవా అని అడిగే ప్రశ్నలకు యీ బడ్జెట్ సూచనలలో సమాధానం యేమీ కనిపించదు.

రైల్వే రేట్లు ఎక్కువ చేయబడినవి. ఇలా చేయడం తమకు యిష్టం లేకపోయినా, చేయక తప్పిందికాదని రవాణాసభ్యుడు తన ప్రసంగంలో చెప్పాడు. 1947-48 సంవత్సరానికి అంచనావేసిన ఆయవ్యయాలనుబట్టి, 7 కోట్లు నిలవ తేలింది. అయితే భారత ప్రభుత్వానికి యేటేటా చెల్లించే 17½ కోట్లకుగాను పదిన్నర కోట్లు లోటు పడ్డది. ఆ లోటు పూడ్చడానికి రైల్వే ఛార్జీలు యెక్కువ చేయబడినవి, సరుకుల రవాణా ఛార్జీలు కూడా యెక్కువ చేశారు. ఒకదానిమీద 4½ కోట్లు, మరి ఒకదానిమీద 5½ కోట్లు రాగలవని అంచనా వేశారు.

ఈ విధంగా యీ రేట్లను యెక్కువ చేయకుండా రైల్వే ఆదాయాన్ని వృద్ధిచేసుకోడానికి వేరు మార్గాలు లేవా అనే ప్రశ్న ఆలోచింపదగింది. వాటినిగురించి తాత్కాలిక జాతీయప్రభుత్వం రవాణా సభ్యుడు పరిశీలించకపోలేదు. కాని, ఆయన వాదం యేమాత్రం సమర్థనీయం కాజాలదు. రైల్వే ఉద్యోగులు యెక్కువజీతాలు కావలెనని కోరడం, రైల్వేలకు కావలసిన పరికరాల విలువ యెక్కువకావడం చేత, ఖర్చు యెక్కువైతే కావచ్చు. కాని, యింతవరకు రైల్వే వేతన విచారణసంఘ సూచనలు, పరిష్కార నిర్ణయంఫలితంగా యెంత ఖర్చు భరించవలసి వుంటుందో తేలలేదు. భారతప్రభుత్వానికి చెల్లించే ధనం విషయమై విచారించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించేటట్లు కూడా రవాణాసభ్యుడు ప్రకటించి వున్నాడు. అంతేగాక రైల్వేపరిపాలనలో వ్యయకర్తనునుగురించి కూడా ఆలోచనలు జరుగుతున్నవి. రైల్వేల తరుగు నిధికి, రిజర్వుఫండుకు చెల్లింపవలసిన ద్రవ్యం విషయమై నిర్ణయాలు జరగలేదు ఇన్ని విషయాలు అనిశ్చితంగా వుండగా, ఆదాయం తగ్గి, వ్యయం ఎక్కువైనట్లు అంచనాలలో తేలినా 7½ కోట్లు నిలవ తేలినప్పుడు ప్రయాణీకులపై పన్ను వేయడం యేమాత్రం సమర్థనీయం కాజాలదు.

మరి ఒక విషయ మేమంటే, రైల్వే ఛార్జీల నెక్కువ చేయడంలో అన్ని తరగతులమీద యెక్కువ చేశారు. యుద్ధ సమయంలోనైనా 1940లో రూపాయి పైగా ఛార్జీ మీదనే నూటికి 6¼ చొప్పున యెక్కువ చేశారు. ఇప్పుడు రూపాయికి తక్కువఛార్జీకు కూడా రూపాయికి అణాచొప్పున యెక్కువ చేయబడినవి. రూపాయికి పైగా ఛార్జీలకు కూడా యిపుడున్నవాటిమీద యెక్కువ చేస్తారు.

ఈ ఛార్జీల నెక్కువచేసేటప్పుడు ఒకటి, రెండు తరగతులపై యెక్కువచేసి ఉండవచ్చును. మూడవ తరగతి ప్రయాణీకుడు యిప్పటి రేట్లనే భరించలేకున్నాడు. పైగా, యిటీవల సంవత్సరాలలో మూడవ తరగతి రేట్లు యిప్పటికే పైగా అయినవి.

పోనీ, రేట్లు యెక్కువైనా, రైలు ప్రయాణంలో యెక్కువ సౌకర్యాలు జరిగితే, కష్టమనుకోరు. మూడవ తరగతి ప్రయాణీకులు పడుతున్న బాధలు యిన్నన్ని కావు. వాటిని తీర్చడానికి ప్రయత్నాలు జరపకుండా, ఛార్జీలు యెక్కువ చేయడం ప్రజాభిమతం కానేరదు. ఒకవేళ యెక్కువచేయవలసివచ్చినా, కొద్దిదూరం ప్రయాణాలకు ఛార్జీలను యెక్కువ చేయకూడని, మూడవ తరగతి ఛార్జీలు యెక్కువ చేయకుండా ఉండవచ్చు.

ఇక సరుకుల రవాణా సందర్భంలో కూడా రేట్లు యెక్కువ చేయడం మూలాన ఆ భారాన్ని ప్రజలు భరించక తప్పదు. కొన్ని రకాల వస్తువులమీద రవాణా రేటు తక్కువ ఉన్నదని రవాణా సభ్యుని అభిప్రాయమైతే, ప్రత్యేకించి వాటిపై యెక్కువ చేయవచ్చు యుద్ధసమయంలో ఆహారధాన్యాలమీద, ఎరువుల మీద, గడ్డిమీద రేట్ల నెక్కువ చేయలేదు. ఇప్పుడు కొద్దిగా యెక్కువైంది.

ఆహారధాన్యాలమీద యెక్కువ చేసింది వీసెకు ఒక దమ్మిడీ కన్న యెక్కువ వుండదని, గడ్డి గుడ్డమీదకూడా ఒక దమ్మిడీ కన్న యెక్కువ వుండదని, దాంతో వాటి ఖరీదు చిల్లర అమ్మకంలో పెరగ నక్కరలేదని రవాణాసభ్యుని వాదం. కాని, రవాణా ఛార్జీల హెచ్చింపుమూలంగా బియ్యం, గుడ్డ ధర యేమాత్రం యెక్కువైనా కష్టమే.

ప్రభుత్వంవారు శాశ్వతంగా యీ రేట్ల నీ విధంగా యెక్కువ చేయడానికి తగిన కారణాలు లేవని గ్రహించి, అనిశ్చితంగా వుండి, తేలవలసిన విషయాలు అన్నీ తేలిన తరువాత వీటిని అవసరమైతే తగ్గించేటట్లు నిర్ణయించగలరని భావిస్తాము.

1వ పెజీ తరువాయి

ఏమీ చెప్పదల్చుకోలేదు. నేను ముందు మిస్టర్ గాంధీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ఆయనను కలుసుకోదానికి తేదిని నిర్ణయించుకోవలసి వున్నది. అప్పు డాయనతో చర్చించి అన్ని విషయాలనుగురించి స్పష్టంగా తేలుస్తాను."

మహాత్మాగాంధీ గ్రామపర్యటన కార్యక్రమం జరుగుతూ వుండగానే తను కలుసుకోడాని కొక తేదిని నిర్ణయించవలసిందని మిస్టర్ ఫజ్లుల్ హక్ గాంధీజీకి వ్రాసినట్లు తెలుస్తున్నది.

మహాత్ముని చిత్రపట ఆవిష్కరణం

మద్రాసు, ఫిబ్రవరి 17—

కేరళరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ సి. కె. గోవిందన్ నాయర్గారు ఫిబ్రవరి 16 వ తేదీని ఎగ్మూరు మహజనీ క్లబ్బులో గాంధి మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనివార్యకారణాలవల్ల శ్రీ ఆర్. రాఘవ మీనన్గారు ఈ ఉత్సవానికి రాజాలకపోయినందున డాక్టర్ సి. గోపాల మీనన్గారు దీనికి అధ్యక్షత వహించారు.

డాక్టర్ ఎ. ఎన్. కె. మీనన్గారు అతిథులకు స్వాగతం చెప్పారు.

గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తు ఆవిష్కరించిన "కేరళ హైర్ ఆర్ట్" యజమానికి డాక్టర్ గోపాల మీనన్గారు ప్రతిభావా అర్పించారు.

శ్రీ గోవిందన్ నాయర్ గారు మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, త్యాగమూర్తి అయిన గాంధీజీ గుణగణాలను [illegible] మహాత్ముని ఆదర్శాలనే మనస్సులో వుంచుకొని పని చేయ్యాలని యువకులను [illegible].

శ్రీ [illegible] సభవారికి వందన సమర్పణ చేశారు.

ఉపాధ్యాయుల వేతనాలు

ఎవిధ విమర్శలకు ప్రభుత్వంవారి సమాధానం

మద్రాసు, ఫిబ్రవరి 17—

ఉపాధ్యాయుల జీతముల హెచ్చింపునిమిత్తం అనేక ఉపాధ్యాయుల సంఘాలు చేసిన విమర్శలకు సంబంధించి మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"ఎలిమెంటరీ సెకండరీ గ్రేడ్ పాఠశాలలలో పనిచేసే హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయుల, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల బేసిక్ గ్రేడ్ హెచ్చింపబడింది. దీనికితోడు ఇప్పటి వలెనే కరువు భత్యం లభిస్తూ వుంటాయి.

సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల అభివృద్ధి నిమిత్తం, స్కూళ్ల జూనియర్ డెప్యూటి ఇన్స్పెక్టర్ల ఉద్యోగాలలో అధికభాగం వివిధ శాఖలలోని సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వంవారు కేటాయించ దలచారు.

ప్రభుత్వపాఠశాలలలోని ఎల్. టి. ఉపాధ్యాయులకు [illegible] గ్రేడ్ ఏర్పాటు చేయబడినది. సెలెక్షన్ గ్రేడ్కూడా ఆయనకు వర్తింపచేయడంవల్ల పెంచబడింది. జిల్లా సర్వీస్ ఉద్యోగాలు ప్రభుత్వశాఖలలోకూడ కేటాయించబడి, జిల్లాబోర్డులు మున్నగు స్థానికసంస్థలలో పనిచేసేవారిలో అర్హతగలవారికూడా నియమించబడి ప్రభుత్వంవారి నిర్ణయించారు.

ఎయిడెడ్ స్కూళ్లు

ఎయిడెడ్ వ్యాపవిషయంలో, అవి ప్రభుత్వ ధనసహాయాన్ని పొందుతున్నవే కాని, ప్రభుత్వ పాఠశాలలవలె ప్రభుత్వంవారి ఆజమాయిషీలో ఉండవలసినది కాదు. ప్రభుత్వపాఠశాలలతో సరిసమానంగా చూడడం సాధ్యంకాదు. ఎలిమెంటరీ స్కూళ్ల విషయంలో వారి గ్రాంటులను హెచ్చించడానికి ఎస్పెషల్ ఏర్పాటు చేయబడింది. ఇవి గాక, ఇప్పటివలెనే ప్రభుత్వంవారు కరువు భత్యం మంజూరు చేస్తారు. ఈ నూతనమార్పువల్ల ఎయిడెడ్ స్కూళ్లలోని హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులకు రూ. 14 కు బదులు రూ. 20-25 జీతం రూ. 16 లు కరువుభత్యం లభించును. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఇదివరలో వలె రూ. 18 కి బదులు రూ. 25 లు జీతం, రూ. 16 లు భత్యం ప్రారంభంలోనే వచ్చును.

ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ల విషయంలో, స్థానిక బోర్డుల రేట్ల ప్రకారమే ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయులకు జీతం ఏర్పాటు చేయాలని అనేకమంది చేసిన సిఫార్సుల ననుసరించి, ప్రభుత్వంవారు ఎయిడెడ్ పాఠశాలలకు ఆధారంగానే సలహాలిస్తూ, వాటికి రావలసిన గ్రాంటులతోబాటు, ఈ రెండు రేట్లకు గల వ్యత్యాసంలో సగంభాగం ప్రత్యేక గ్రాంటుగా మంజూరు చేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఈ జీతముల మార్పు పీరెనంతవరకు 1947 జనవరి ఒకటవ తేదినుంచి అమలులోకి తేవాలని స్థానిక సంస్థలకు, ఎయిడెడ్ సంస్థలకు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేయనలచారు.

ఈ జీతముల హెచ్చింపు మూలంగా జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలు, ఇతర స్థానికసంస్థల ఖర్చు పెరుగును గనుక, ఎలిమెంటరీస్కూళ్ల ఆదనపువ్యయానికి ప్రభుత్వంవారు ముందుగా పెట్టుబడి పెడతారు. సెకండరీస్కూళ్లవిషయంలో, ఇకమీదట ఏటేటా స్థానికసంస్థల గత సాలు నిర్వహణలో సగంసొమ్మును ప్రభుత్వం వారు మంజూరుచేస్తారు. ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్లకు, పంచాయితీబోర్డుల ఎలిమెంటరీ స్కూళ్లకు, కొత్తరేట్ల ప్రకారం వారికి రాగల గ్రాంటును యావత్తూ ప్రభుత్వంవారే చెల్లిస్తారు.

ఈ వేతనముల మార్పువల్ల మొత్తం రూ. 267 లక్షలు ఖర్చగును.

చెరకుబెల్లం అమ్మకం

కంట్రోలు సడలింపు

మద్రాసు, ఫిబ్రవరి 17—

చెరకుబెల్లం నిరాటంకంగా విక్రయించవచ్చునని, చెరకుబెల్లం కంట్రోలు ఉత్తర్వులో అరవ క్లాజు రద్దుచేయబడిందని ప్రభుత్వంవారు ఈ రోజు ఉత్తర్వు చేశారు.

ఉత్పత్తిదారులు, వ్యాపారస్థులు ఇకమీదట విచ్చలవిడిగా క్రయవిక్రయాలు సాగించవచ్చును. ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు సరకు ఎగుమతి చేయడంలో ఏ నిబంధనలు లేవు.

ఈ సందర్భంలో వెలువడ్డ ప్రభుత్వ ప్రకటనలో ఈ విధంగా ఉన్నది:—

1946 వ సం॥ నవంబరులో చెరకుబెల్లం చిల్లరగాను, టోకుగాను అమ్ముటకు గరిష్ఠధరలు నిర్ణయింపబడినవి కాని, అటుపిమ్మట బెల్లం దొరకక [illegible] చెప్పబడుతున్నారని ప్రభుత్వంవారికి తెలిసినందున, జిల్లా కలెక్టర్లకు, వారి అనుమతి పొందినవారికి మాత్రమే సరకు విక్రయించాలని గతనవంబరులో మరొక ఉత్తర్వు చేయబడింది. ఇందువల్ల సరుకు నిలవైపోతున్నదని ఉత్పత్తిదారులు విన్నవించగా అమ్మకం విషయంలో నిబంధనను (అరవ క్లాజును) రద్దుచేయడమైనది. ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు బెల్లం ఎగుమతి చేయవచ్చును.

ఇకమీదట కంట్రోలుధరకు ప్రజలకు కరిసిగా విక్రయించబడునని ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు.

ఇండియా రిజర్వుబ్యాంక్

భారత ప్రభుత్వం తీసుకొను సవరణలు ఢిల్లీ అసెంబ్లీలో తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాను భారత ప్రభుత్వం తీసుకొను నిమిత్తం మిస్టర్ [illegible] ప్రవేశపెట్టిన తీర్మానం పై ఢిల్లీ అసెంబ్లీలో నేడు చర్చ జరిగింది. ఈ సంబంధమైన [illegible] మనుభవం [illegible] తామే జడ్జన్ అన్నారు.

రైల్వే బడ్జెట్ ప్రజామోదాన్ని పొందలేదు

ఢిల్లీ అసెంబ్లీ లాబీవర్గాలలో విమర్శ

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

జాతీయ తాత్కాలిక ప్రభుత్వ క్రింద ఢిల్లీ అసెంబ్లీలో ప్రథమపర్యాయం ప్రవేశపెట్టబడిన రెల్వే బడ్జెట్ నుగురించి లాబీవర్గాలలో తీవ్ర విమర్శలు బయలుదేరాయి కాంగ్రెస్ సభ్యులు ద్వారా ప్రకటించడానికి [illegible] కట్టుబడివున్నారు. కాబట్టి, వారు గట్టిగా పైకి విమర్శించ జాలకున్నారు. కాని, రైలు ఛార్జిలను హెచ్చించడానికి సముచితమైన కారణం చెప్పకపోవడం వారు లోలోన అభిప్రాయపడుతున్నట్లు నిపుణులు కనిపిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే రైళ్లలో ప్రయాణం చెయ్యడం చాలా కష్టంగావుంటోంది. ఎంతో వివాదం కలిగిస్తున్నదికూడా ప్రయాణీకులు అనేక అసౌకర్యాలకు గురికావలసివస్తున్నది. మూడవతరగతి ప్రయాణీకులు సమయాలు అంతమాత్రం చాలడంలేదు. కాబట్టి టిక్కెట్టుఛార్జీల హెచ్చింపు సమంజసం కాదనేవారు అనుకుంటున్నారు.

ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపాదించబడిన రైల్వే బడ్జెట్లో అస్పష్టమైన అంశాలు ఎన్నో వున్నాయని విమర్శకులు సూచిస్తున్నారు. రైల్వే కార్మికుల జీతాలవిషయంలో వేతన నిర్ణయసంఘ వారి సిఫారసులు, మధ్యవర్తిత్వ కోర్టు నిర్ణయాలు ఏవిధంగా వుంటాయో, వాటి ఫలితం ఏవిధంగా వుంటుందో ముఖ్యంగా తెలిసేవరకు రైల్వే బడ్జెట్ కేటాయింపు సందర్భంలో ఇది పరకు జరిగిన ఒకపంటిక నివసించు తిరిగి ఆలోచింపవలసివస్తుంది అందుకై ఒక సంఘాన్ని ముఖ్యంగా నియమించాలి. రైల్వేలలో అన్ని శాఖల పరిపాలనకు సంబంధించిన ఆర్థిక సమస్యలను గురించి భారత రైల్వేల విచారణసంఘం ఏప్రిల్ నెలనుండిగాని పరిశీలన ప్రారంభించబోదు. ఆ సంఘం నివేదిక సమర్పించడానికి ఆరునెలలు పడుతుంది. లేదా అంతకన్న అధికమే కావచ్చు. తరుగుదలనిధి (డిప్రీసియేషన్ ఫండ్)లో చేర్చవలసిన సొమ్మును నిర్ణయం కాలేదు. అదేరీతిగా రైల్వే రిజర్వ్ ఫండు విషయంలోకూడా అది కాకుండా నిర్ణయించుకున్నట్లు కనిపించదు.

బడ్జెట్లో, ఇన్ని విషయాలు నిర్ణయం కాకుండా వుండగా, ప్రభుత్వంవారు రైలు టిక్కెట్లు ఛార్జీల హెచ్చింపు, సరకుల రవాణాఛార్జీల హెచ్చింపును గురించిమాత్రమే నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వంవారు అన్ని సంఘాలనుంచి నివేదికలు వచ్చేదాకా ఆర్థికస్థితి ఎలావున్నదో తెలిసేవరకు ఈ ఛార్జీల హెచ్చింపు విషయంలో నిర్ణయించకుండా వుండవలసింది. ఈ బడ్జెట్లో రాబడి క్రమక్రమంగా తగ్గుతున్నట్లు, వ్యయం క్రమేణా హెచ్చుతున్నట్లు సూచించబడిందేగాని, లోటు కనపరచబడలేదు ఈ అంశాన్ని గురించి ఢిల్లీ అసెంబ్లీ చర్చల సందర్భంలో తీవ్ర విమర్శలు బయలుదేరగలవు.

ప్రభుత్వం స్థిరవిధానాలను అనుసరిస్తున్నట్లు కనిపించడంలేదని విమర్శకులు సూచిస్తున్నారు. ఇది వరలోవలె ఈ బడ్జెట్ కేవలం ఆయవ్యయాల పట్టిలాగే వున్నదిగాని, అందులో రైల్వే కార్మికులకుగాని, ప్రయాణీకులకుగాని సదుపాయాలు చేయడానికి తగిన ఏర్పాటు కనిపించడంలేదని విమర్శకుల అభిప్రాయం వెల్లడిస్తున్నారు.

ప్రస్తుత సమస్యలనుగురించి తీవ్రంగా ఆలోచించడానికి తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు తీరుబడి లేకపోయిందనీ అందుమూలంగా రైల్వే బోర్డులో పలుకుబడి గలవారి ప్రాబల్యం మూలంగానే బడ్జెట్ నిర్ణయాలు జరిగాయనీ, విమర్శకులు అనుకుంటున్నారు. అందువలన ప్రస్తుత ప్రభుత్వాన్ని నడుపుతున్నవారు జాతీయనాయకులు ఈ విషయం రైల్వే సభ్యుని ప్రసంగాన్నిబట్టి ద్యోతకం కావడంలేదు.

ఈ బడ్జెట్ ప్రజామోదాన్ని పొందగలదని ఢిల్లీ అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యులు, ఇతర సభ్యులు అభిప్రాయపడుతున్నారు కాని, లాబీ వర్గాలుమాత్రం ఇది ప్రజామోదాన్ని పొందజాలదనే అభిప్రాయం వెల్లడిస్తున్నవి.

భారతదేశానికి ఇండొనీసియా ధాన్యం సప్లయి

7 లక్షల టన్నులలో 54,400 చేరిను

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

భారతదేశానికి ఇండొనీసియా సప్లయి చేయడానికి అంగీకరించిన 7,00,000 ల టన్నుల ధాన్యంలోనూ, గతవారానికి 54,440 టన్నులు మాత్రమే అందినవి ఇండొనీసియాలో వర్షాకాలం మళ్లినప్పటికీ ఏప్రిల్ నెల నుంచి మరలినరవాణా ఎగుమతి ప్రారంభం కావచ్చు.

గత అక్టోబరు నవంబరు మాసాలలో ఇండొనీసియాలో తగిన రవాణా సౌకర్యాలు లేకపోవడం భారతదేశం సప్లయి చేయవలసిన గుడ్డలు వారికి అందజేయుటలో ఆలస్యంకావడం మున్నగు కారణాలవల్ల 1946 లోనే ఈ సరుకుసప్లయి పూర్తికాలేదు.

200 లక్షల రూపాయల ధాన్యానికి రు. 10,13,4 లు ధాన్యం భారతదేశం చెల్లించవలసిన మొత్తం 59 లక్షల రూపాయలు, 34 లక్షల విలువగల గుడ్డలు ఇండొనీసియాకు ఎగుమతి చేయబడినవి ఇతర [illegible] ఇంకా తీర్చుకోవలసివున్నది.

[illegible] పద్ధతి [illegible]

మద్రాసు, ఫిబ్రవరి 17—

[illegible] ఈ నెల 15 వ తేదీని [illegible] ప్రభుత్వంవారు [illegible].

కార్మిక వివాద పరిష్కారం బిల్లు

రాజకీయ సమ్మె గురించిన క్లాజు రద్దు

మిస్ మణిబెన్ కారా సవరణ: ఢిల్లీ అసెంబ్లీ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ఢిల్లీ అసెంబ్లీలో నేడు కార్మికవివాద పరిష్కార బిల్లుపై తిరిగి చర్చ సాగింది. ఈ బిల్లులోని రాజకీయసమ్మెల నిగ్రహించు క్లాజును మణిబెన్ కారా ప్రవేశపెట్టిన సవరణను సభవారు సరిగించారు.

ప్రజాసేవ సంస్థలలో కాక ఇతర పరిశ్రమలలో కూడా సమ్మెలు, లాకౌట్లు జరిపే ముందు నోటీసు ఇవ్వడం అవసరమనే క్లాజును ప్రవేశపెట్టినప్పటికీ శ్రీ వేదిలాల్ లల్లూభాయ్ ప్రతిపాదించిన సవరణ పీగిపోయింది మిస్టర్ పి. జె. గ్రిఫిత్స్ (యూరోపియన్ నాయకుడు) సర్ కొవాజీ జహంగీర్, మిస్ మణిబెన్ కారా, శ్రీ ఎన్. వి. గాడ్గిల్, లేబర్ కమిషనర్ శ్రీ ఎస్. సి. జోషిగార్లు ఈ సవరణను ప్రతిఘటించారు.

19 వ క్లాజును లేబర్ కమిషనర్ ప్రవేశపెట్టిన సవరణను అసెంబ్లీ ఆమోదించింది.

రాజకీయ సమ్మెలు

రాజకీయ సమ్మెలను నాశనమూలంగా జరిగే సమ్మెలను నిషేధించే క్లాజు తొలగింపు నిమిత్తం మిస్ మణిబెన్ కారా ప్రవేశపెట్టిన సవరణను కార్మికశాఖ సభ్యుడు శ్రీ జగ్జీవన్ రామ్ ఆమోదించారు.

సర్ కోవాజీ జహంగీర్కు కారక కాదా సరియైన జవాబిస్తూ, రాజకీయ సమ్మెలను, నాను మాత్రం సమ్మెలని సాగనిచ్చినా, అవి సంఘానికి అనిష్టం కలిగించేవిగా వుంటే, వాటిని నివారించడానికి సాధారణ న్యాయశాసనాలు ఉపయోగించబడతాయన్నారు.

మిస్టర్ పి. జె. గ్రిఫిత్స్ (యూరోపియన్ పక్ష సభ్యుడు) ఈ సవరణను ప్రతిఘటిస్తూ, ఈ సవరణను ఆమోదించడం మూలంగా ప్రభుత్వం మున్ముందు ఎంతో అనర్థానికి గురికావలసి వస్తుందన్నారు.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ ఈ సవరణను బలపరుస్తూ ఇలా అన్నారు:

"ప్రస్తుతం సభ యీ బిల్లులోనుంచి తొలగించాలని సూచిస్తున్న క్లాజువంటిది బ్రిటిష్ ప్రభుత్వ శాసనంలో కూడా వున్నది. అక్కడ కార్మిక ప్రభుత్వం పదవులు స్వీకరించగానే, అది దానిని రద్దు చేసింది. బ్రిటనే అట్టి ఏర్పాటును రద్దుచేసినప్పుడు భారత ప్రభుత్వంవారు ఆ క్లాజును తొలగించడంలో దోషమేమీలేదు. అంతేకాక ఒకవేళ సమ్మెలమూలంగా ప్రభుత్వానికే అనిష్టం వాటిల్లేలా వుంటే, అట్టి సమ్మెలను అణచడానికి ప్రభుత్వం వారు ఆర్డినెన్సుపై ఆర్డినెన్సును జారీచేస్తారు.

డాక్టర్ జియాఉద్దీన్ అహ్మద్ ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు ఎంతో ఉపద్రవం కలిగించడానికి సిద్ధపడివున్నారనీ, ఈ సవరణను ఆమోదించడం మూలంగా కమ్యూనిస్టులకు దోహదం మొనగినట్లే అవుతుందనీ అన్నారు.

శ్రీ గురుస్వామిగారు (కార్మిక ప్రతినిధి) ఈ సవరణను ఆమోదించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ సవరణను ప్రభుత్వం చే ఆమోదింపజేయడానికి పండిట్ నెహ్రూ కారకులని తనకు తెలిసినట్లు ఆయన అన్నారు.

తిరవాత మరికొన్ని సవరణలను ఆమోదించిన మీదట ఢిల్లీ అసెంబ్లీ సమావేశం రేపటికి వాయిదా పడింది.

బర్మాలో రిజర్వుబ్యాంక్ వ్యవహారాల రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

బర్మాలో రిజర్వుబ్యాంక్ వ్యవహారాల రద్దు నిమిత్తం ఆర్థికశాఖాసభ్యుడు మిస్టర్ లియాఖత్ అలీఖాన్ నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

బర్మాలో కరెన్సీనోట్లు, నాణెముల చెలామణీ సంబంధంలో బాధ్యతలను స్వంత కరెన్సీ బోర్డుకు అప్పగించడానికి బర్మా ప్రభుత్వం నిశ్చయించు కున్నది. ఈ సందర్భంలో ఇండియా-బర్మాల మధ్య జరిగిన సమష్టి ఆర్థిక ఒడంబడికను 1947 ఏప్రిల్ 1వ తేదీనుంచి రద్దుచేసుకుంటవిషయమై బర్మా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి నోటీసు ఇచ్చివున్నది. ఈ నిర్ణయం ఫలితంగా ఏప్రిల్ 1వ తేదీ అనంతరం రిజర్వు బ్యాంకుకు బర్మాలో బర్మా ప్రభుత్వానికి ఆర్థిక వ్యవహారాలలో బ్యాంకరుగా వుండజాలదు. అందుకులన రిజర్వు బ్యాంక్ దాని వ్యవహారాలను బర్మాలో రద్దుచేసుకోవాల్సి ఈ బిల్లు ఏర్పడింది.

నికెల్ రూపాయలు

ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికశాఖా సభ్యుని బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ప్రస్తుతం నికెల్తో తయారైన పావలాలు, అర్ధరూపాయలు చెలామణీలో వున్నట్లే ఇకముందు నికెల్తో తయారైన రూపాయలను చెలామణీలో పెట్టడంనిమిత్తం ఆర్థికశాఖా సభ్యుడు మిస్టర్ లియాఖత్ అలీఖాన్ నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు (ఈ వార్తను "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది)

ఈ బిల్లు ఉద్దేశాలు ఇవి: "భారతీయ నాణెముల చట్టంప్రకారం ప్రస్తుతం రూపాయలు, అర్ధరూపాయలు, పావలా నాణెములను తయారుచేసే లోహాలలో నూటికి యాభై వంతులు వెండి వుండవచ్చు ప్రభుత్వంవారు నిర్ణయించిన ఏదో ఒక లోహం ఆధారంగానే పావలా విలువల నాణెములను తయారుచేయడానికి వీలులేదు ఆర్థికశాఖ పావలానాణెములు తయారుచేయడానికి లోహంతో ఇటీవలదాకించి తయారు చేయబడుతున్నవి కాబట్టి ప్రస్తుతం వెండికిబదులు నికెల్ రూపాయలు [illegible]

"[illegible] బిల్లు [illegible]

(మిగతా 1వ పేజీలో)

బర్తరఫ్ చేయబడిన గ్రామోద్యోగులకు తిరిగి ఉద్యోగాలు

ప్రభుత్వ ఉత్తర్వు

మద్రాసు, ఫిబ్రవరి 17—

1941, 41, 1942 సంవత్సరాలలో జరిగిన సత్యాగ్రహ ఉద్యమాలలో పాల్గొన్న కారణంగా బర్తరఫ్ చేసిన గ్రామోద్యోగులను తిరిగి ఉద్యోగాలలో నియమించాలని ప్రభుత్వంవారు ఉత్తర్వులిచ్చారు. ఆ ఉద్యోగాలలో పనిచేస్తున్నవారికి ఆ కాలం [illegible] ఉద్యోగ విరమణకు [illegible] వారి [illegible] తయారుచేయవలసిందని కలెక్టర్లను కోరారు.

గుంటూరుజిల్లా [illegible] మునసబుగా ఉన్న శ్రీ [illegible] గోపాలకృష్ణయ్యగారు కృష్ణాజిల్లా [illegible] ఉపాధ్యాయునిగా నియమించబడినట్లు [illegible] ఉంది. [illegible] దరఖాస్తు పెట్టారు.

కే. లక్ష్మీనరసింహం. పి. సుదర్శన్ [illegible] వెంకటలక్ష్మీనారాయణ ఆర్. [illegible] పెండల సంపూర్ణస్వామిరెడ్డి, [illegible] గంటలో [illegible] జీతం యిచ్చి [illegible] కోరారు కాని, అందు అంగీకరించలేదు.

గుంటూరుజిల్లా నరసరావుపేట [illegible] తాలూకా గ్రామ మునసబు ఉద్యోగం [illegible] కే. బ్రహ్మానందరెడ్డి (యం. యల్. ఏ.) కిరాయి అయితే, ఆయన అసెంబ్లీ సభ్యుడుగా ఉండబట్టకుండే గ్రామమునసబు ఉద్యోగం రాజీనామా పెట్టాలి అప్పుడు వారు [illegible] యిచ్చి విధుయుస్తారు.

తాము చెల్లించిన జరిమానాలను తిరిగి యిచ్చివేయాలని దరఖాస్తు పెట్టిన ఆర్. [illegible] నాయుడు, తిరుపతి [illegible] దరఖాస్తు విచారణలో ఉన్నవి.

ఈ క్రింది వారిని ఆయా గ్రామాలలో వారి ఉద్యోగములందు తిరిగి నియమించవలసిందని ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

(1) షేక్ [illegible] సాహెబ్ (కృష్ణాజిల్లా [illegible] గ్రామము [illegible] కొండపల్లి గ్రామం) (2) షేక్ ఫకీర్ మహమ్మద్ ([illegible] గ్రామం) (3) డి. సత్యప్రసాద (కృష్ణాజిల్లా [illegible] తాలూకా, మామిళ్లపల్లి గ్రామమునసబు) (4) కే. లక్ష్మీనరసింహం (గుంటూరుజిల్లా [illegible] తాలూకా [illegible] గ్రామం [illegible] మునసబు). (5) పి. సుదర్శనరావు ([illegible] జిల్లా బాపట్ల తాలూకా పూండ్ల [illegible]) (6) [illegible] శ్రీరాములు (గుంటూరుజిల్లా [illegible] కొండూరు గ్రామమునసబు). (7) [illegible] (గుంటూరుజిల్లా [illegible] మోదుకూరు గ్రామ [illegible]) (8) కె. బ్రహ్మానంద రెడ్డి (గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకా [illegible] నబు). (9) హెచ్. శ్రీరాములు ([illegible] పత్తికొండతాలూకా, పత్తికొండ [illegible]) (10) హెచ్. రామారావు (బళ్లారిజిల్లా [illegible] తాలూకా, [illegible] గ్రామ కరణం) (11) [illegible] అమ్మయ (బళ్లారిజిల్లా ఆదోని [illegible] కలదేవకుంట [illegible]). (12) (బళ్లారిజిల్లా ఆదోనితాలూకా [illegible]) (13) డి. రామచంద్రారెడ్డి (అనంతపురం [illegible] కదిరితాలూకా, తనకల్లు గ్రామమునసబు) [illegible] యస్. రామలింగారెడ్డి (చిత్తూరుజిల్లా [illegible] తాలూకా పోతవరం గ్రామమునసబు). (15) డి. సంజీవిరాజు (చిత్తూరుజిల్లా [illegible] తాలూకా [illegible] మునసబు). (16) యం. [illegible] (నెల్లూరుజిల్లా కోవ్వూరు తాలూకా [illegible] మునసబు). (17) వి. పెంచల [illegible] (నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా, [illegible] గ్రామమునసబు). (18) ఆర్. [illegible] (నెల్లూరుజిల్లా కందుకూరుతాలూకా, [illegible] పాలెం గ్రామమునసబు). (19) [illegible] వెంకటలక్ష్మీనారాయణ (కలెక్టరు [illegible] అందుకు [illegible]). (గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా పూండ్ల గ్రామం [illegible]. (20) [illegible] పోతరాజు (కలెక్టరు ఆయన [illegible] డిప్యూటికి అవసరం ఉంటే). (గుంటూరుజిల్లా బాపట్లతాలూకా పూండ్ల గ్రామం [illegible] మునసబు)

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 18—

	రు. అ. పై.
సవరం విల్లవధర	69 2.0
[illegible] బంగారం	106 8.0
[illegible] బంగారం	105 4.0
వెండి పందితులాలు	158 0.0
వెండి తులం	1. 9.0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)

8¼ యిదుగు "[illegible]"	రూ 58-11-6
0 యిదుగు "[illegible]"	రూ 64. 9.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 17—

నేటి ఓపెనింగు	33 78
నేటి క్లోజింగు	33 80

1947 [illegible]
[illegible]
[illegible] ఫిబ్రవరి 19 [illegible]
[illegible]

దక్షిణాఫ్రికాలో జార్జిరాజు రాక

కేప్‌టౌనులో పార్లమెంటు సభల స్వాగతాలు

ప్రతిపక్షనాయకుడు మలాన్ స్వాగతసభకు హాజరుకాలేదు

కేప్‌టౌన్, ఫిబ్రవరి 17—

బ్రిటన్‌నుంచి దక్షిణాఫ్రికాకు రాజకుటుంబం ప్రయాణంచేసిన యుద్ధనౌక "వాన్‌గార్డ్" నేటి ఉదయం టేబుల్ అఖాతంలో ప్రవేశించింది.

రాజకుటుంబం నౌకమీద వుండగానే ఓంప్రథమంగా దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్ మేజర్ వాన్‌జిల్, జనరల్ స్మట్సులు స్వాగతమిచ్చారు. హార్బరులో స్వాగత సమర్పణాది ఉత్సవాల పిమ్మట రాజకుటుంబం మోటారులో నెమ్మదిగా కేప్‌టౌన్ రాజమార్గంవెంట ప్రభుత్వ భవనాన్ని చేరారు. సుమారు 2,50,000 మంది పౌరులు వీధులలో నిలబడి హర్షధ్వానాలతో రాజకుటుంబానికి స్వాగతమిచ్చారు.

గవర్నమెంట్ హౌసులో రాజకుటుంబానికి దక్షిణాఫ్రికా పార్లమెంటులోని రెండు సభలనాయకులు స్వాగతపత్రాలు సమర్పించారు. జార్జిరాజు ప్రత్యుత్తరంగా సమాధానాలిచ్చి, ప్రధానమంత్రి స్మట్సుకు "ఆర్డర్ ఆఫ్ మెరిట్" బిరుదునిచ్చారు.

దక్షిణాఫ్రికా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు (జాతీయ పార్టీనాయకుడు) డాక్టర్ డేనియల్ మలాన్ సభకు హాజరుకాలేదు. అసెంబ్లీలోని జాతీయ సభ్యులు 46 మందిలో 10 మంది మాత్రమే హాజరయారు. సెనేటులోని ప్రతిపక్షములో ఒకరుకూడా హాజరుకాలేదు.

దక్షిణాఫ్రికాకు జార్జిరాజు సందేశం

కేప్‌టౌనులో జార్జిరాజుకు జనరల్ స్మట్సు స్వాగతమిస్తూ, జార్జిరాజు ఆగమన ఫలితంగా కామన్‌వెల్తురాజ్యాల ప్రజల మైత్రి, సుహృద్భావాలు ఇతోధికం కాగలవు అన్నారు.

జార్జిరాజు సమాధానమిస్తూ యిలా అన్నారు: "శతాబ్దాలనుంచి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ... చూపుతున్నది. అదే రాజకీయ ఫలితంగా దక్షిణాఫ్రికాలో గల వివిధ ప్రజలమధ్య సంస్కృతిక సంబంధ ... యేర్పడగలదని నా విశ్వాసం. వివిధ జాతులు, వివిధ వర్ణాలప్రజలు ... కలిసి మెలిసి వుండగలరని ... చాటగలరు."

స్వాగతాలలో పాల్గొనరాదని కమ్యూనిస్టుల నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 17—

దక్షిణాఫ్రికా పర్యటనలో రాజకుటుంబానికి ఇచ్చే స్వాగతాలలో పాల్గొనరాదని కమ్యూనిస్టులు నిర్ణయించినట్లు బ్రిటిష్ సామ్రాజ్య కమ్యూనిస్టుపార్టీ సమావేశానికై వచ్చిన దక్షిణాఫ్రికా ప్రతినిధి డూప్లెసిస్ అన్నారు. సామ్రాజ్య ప్రతినిధుల సమావేశం ఫిబ్రవరి 26వ తేదీన ప్రారంభం కాగలదు.

తిరుపతి, ఫిబ్రవరి 13—

... జరిగిన తిరుపతి మునిసిపాలిటీ అత్యవసర సమావేశంలో మాజీచైర్మన్ శ్రీ రామన్న మదరాసు గవర్నరుగారికి ... తీర్మానించారు. అందుకు అయ్యే ఖర్చులకుగాను రు 300 మంజూరు ...

పసిఫిక్‌పై ప్రాబల్యం.

జపాను మాండేటరీదీవులను స్వాధీనంచేసుకుని, రక్షణస్థానాలను నిర్మించుకోవాలని యునైటెడ్‌స్టేట్సు ప్రభుత్వం పూనిక

న్యూయార్క్, ఫిబ్రవరి 17—

పసిఫిక్ సముద్రంలో జపానీస్ మాండేటరీ అధికారం కింద వుండిన కీలక ద్వీప సముదాయాన్ని అమెరికా తన రక్షణకై వుంచుకోదలచిందని అది నేడు మిత్రరాజ్య సమితికి తెలియజేసింది.

అమెరికన్ ప్రభుత్వం ఈ విషయమై ఒక ఒడంబడిక ముసాయిదాను తయారుచేసి మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి, భద్రతా సంఘసభ్యులకు పంపింది.

జపానీస్ మాండేటరీ అధికారం కింద వుండిన దీవులు "యుద్ధతంత్రరీత్యా కీలకమైనవి" అనీ, వాటిని అమెరికా యాజమాన్యంలో వుంచాలనీ ఇందులో తెల్పబడింది.

"ఈ దీవులను మాకు యివ్వడానికి మిత్రరాజ్యాలు సమ్మతించినా, సమ్మతించకపోయినా, అమెరికారక్షణకు ప్రాణప్రదమైన వీటిని మేము విడుచిపోవడం లేదు" అనికూడా అది తెల్పుతున్నది.

ఈ దీవులలో తన విమాన, నౌకాశ్రయాలను నిర్మించుకొని, మరో పెరల్ హార్బర్ సంఘటనగాని, అమెరికాపై ముట్టడిగాని జరగకుండా జాగ్రత్తపడాలని అమెరికా ఆంతర్యం. ఒకవేళ ముమ్ముందు యుద్ధంవచ్చిన పక్షంలో, అది అమెరికావరకు రాకుండా జాగ్రత్తగా దానికిదూరంగా రక్షణస్థానాల్ని నిర్మించుకోవాలని అమెరికా ప్రధానోద్దేశం.

మిత్రరాజ్య సమితికి అమెరికా పంపిన పాసు ప్రకారం అది గ్వామ్ మార్షల్స్, కారొలైన్స్ మారియానాస్ దీవులలో గొలుసుకట్టుగా రక్షణస్థానాలు నిర్మిస్తుంది. పశ్చిమ దిశనుంచి అమెరికాపై విమానాలతోగాని, నౌకాదళాలతోగాని రెక్కలబాంబులు మున్నగువాటితోగాని ముట్టడి జరగకుండా ఈ రక్షణస్థానాల్ని వినియోగించుకోగలదు.

ఆసియా తీరానికి సమీపంగా తన రక్షణస్థానాల్ని నిర్మించుకోడానికి దీవులు కావలని అమెరికా అడగడం, పోట్స్‌డం ఒడంబడిక ననుసరించి రష్యాకు కురైల్‌దీవులను ఇవ్వడంవల్ల పుట్టిన బుద్ధియని ఇక్కడి రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు.

ఇవన్నీ యిలావుండగా, పసిఫిక్‌లో అమెరికన్ రక్షణస్థానాల్ని నిర్మించాలనే అమెరికన్ యుద్ధతంత్రప్రధానుల ప్రణాళిక ఆచరణలో పెట్టబడడం, పెట్టబడకపోవడం అమెరికన్ కాంగ్రెసుపై ఆధారపడివుంది. ఈ రక్షణస్థానాల్ని నెలకొల్పడానికి చాలినంత ధనాన్ని అది మంజూరు చెయ్యాలి. యుద్ధానికిపూర్వం పసిఫిక్‌లో రక్షణస్థానాలకై అమెరికన్ కాంగ్రెస్ అధికంగా ధనాన్ని మంజూరు చెయ్యలేదనే విషయాన్ని ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవలసివుంది.

తూర్పుబెంగాల్ సహాయనిధి

రాజోలు, ఫిబ్రవరి 12—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించిన ప్రకారం రాజోలుతాలూకా యువజన కాంగ్రెస్ సభ్యులు తాలూకా మొత్తంమీద తూర్పు బెంగాల్ సహాయనిధికి 175 రూపాయలు వసూలుచేసి ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్‌కు పంపారు. వారు బాధితులకు అందజేస్తారు.

చైనీస్ ప్రభుత్వ పునర్నిర్మాణం

పార్టీవిభేదం లేకుండా జరపడానికి జనరలిస్సిమో నిర్ణయం

నాన్‌కింగ్, ఫిబ్రవరి 17—

జనరలిస్సిమో ఛాంగ్-కై-షేక్ నేటిరాత్రి అనేక సమస్యలపై పెద్ద వుత్తరువు ప్రకటించారు. సమ్మెలను నిషేధించారు. ప్రభుత్వం దుబారావ్యయాన్ని చెయ్యరాదన్నారు. పన్నెండున్నర కోట పౌనుల విలువగల సరకులను చైనాకు దిగుమతి చేయించాలని తన ప్రతిపాదనలో ప్రకటించారు.

తన ప్రకటనలో ఛాంగ్-కై-షేక్ ఇంకా యీ క్రింది విధంగా ప్రకటించారు.

"కమ్యూనిస్టులతో ప్రభుత్వానికి సమాధానం కుదరలేదు. అందుచేత కొద్దిరోజులలో స్టేట్ కౌన్సిలు పునర్నిర్మించబడగలదు. పార్టీ విభేదాలలో నిమిత్తంలేకుండా దేశంలోని ఉత్తములతో ఈ పునర్నిర్మాణం జరగగలదు. అదేవిధంగా, ప్రభుత్వ కార్యాలయాలలోకూడా పునర్నిర్మాణం జరగగలదు."

హోపేరాష్ట్రంలో కమ్యూనిస్టుల విజయం

హోపేరాష్ట్రంలో కమ్యూనిస్టుల బలాలు రెండు పట్టణాలను ఆక్రమించుకున్నాయని నేడు కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ఈసారి పోరాటం లిన్యికి వాయవ్యదిశలో తీవ్రతరంగా జరగగలదని మిలిటరీ వర్గాలు భావిస్తున్నారు.

అల్బేనియాపై బ్రిటన్ ఫిర్యాదు

ఏదో ప్రత్యేకోద్దేశంతోనే జరిగిందని మాస్కో పత్రిక ఆరోపణ

మాస్కో, ఫిబ్రవరి 18—

కోర్ఫూ అఖాతంలో మందుగుండులు మాటిసిన ... అల్బేనియాపై భద్రతాసంఘంలో బ్రిటన్ ఫిర్యాదుచేసిన సందర్భాన్ని రష్యన్ పత్రిక 'న్యూటైమ్సు' విమర్శిస్తూ 'అల్బేనియావంటి శాంతిప్రియ రాజ్యాన్ని శాంతిప్రమాదకరదేశంగా బ్రిటన్ పర్ణించబూనడంలో ఏదో ఒక ప్రత్యేకోద్దేశం వుండాలి' అన్నది.

మెడిటరేనియన్ సముద్రంలో అల్బేనియా కీలకస్థానంలో వున్నందున మెడిటరేనియన్ ప్రాంతంలో తిరుగులేని అధికారాన్ని చెలాయించదలచినవారికి ఇది గట్టివిషయమనికూడా 'న్యూటైమ్సు' వ్రాసినట్లు మాస్కోరేడియో ప్రకటించింది.

పాలస్తీనాపై దండయాత్రకు ట్రాన్స్‌జోర్డాన్ సన్నాహం?

లండన్, ఫిబ్రవరి 17—

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా ట్రాన్స్‌జోర్డాన్-పాలస్తీనా సరిహద్దులో రెండు సైన్యాల్ని యుద్ధసన్నద్ధం చేసివుంచాడనీ, సరిహద్దును దాటి పాలస్తీనాలో కొంతభాగాన్ని ఆక్రమించనున్నాడనీ పాలస్తీనాలో ప్రచురితమైన "ఎండే డిక్నాప్" రాజకీయ విలేఖరి తెల్పుతున్నాడు.

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితికి పంపాలనే బ్రిటిష్ నిర్ణయాన్ని యూదు ఏజన్సీ కార్యవర్గం ఆమోదిస్తూ నేడు తీర్మానంలో ప్రకటించింది.

"యూదు ఏజన్సీ నూతనపద్ధతిలో రాజకీయ సమరం సాగించడానికి సన్నాహమవుతున్నది" అని యూదు ఏజన్సీ కార్యవర్గం ప్రకటించింది.

మిత్రరాజ్యసమితిలో పాలస్తీనా సమస్యపై నిర్ణయం జరిగేవరకు, పాలస్తీనాలోనికి యూదుల వలసను పరిమితం చేస్తున్న 1939 వైట్‌పేపర్ విధానాన్ని బ్రిటన్ అనుసరించరాదనికూడా యూదు ఏజన్సీ ప్రకటించింది.

బ్రిటన్ తన ప్రస్తుత విధానాన్నే అనుసరిస్తూ వుంటే, పరిస్థితులు విషమించగలవని ఒక యూదు ఏజన్సీ ప్రతినిధి అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"పాలస్తీనా సమస్యను అంతర్జాతీయ సమస్యగా యూదులు అదివుంచికూడా భావిస్తున్నారు. అందుచేత, ప్రపంచమంతాకూడా పాలస్తీనా విషయంలో కొంత బాధ్యత వహించాలి.

ఒకటి రెండు రోజులలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

కామన్సు సభ కాకాలిక నాయకుడు ఆర్థర్ గ్రీన్‌వుడ్ "పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం ఒకటి రెండురోజులలో వెలువడగలదు" అని అన్నారు.

పాలస్తీనా సమస్యపై కామన్సులో చర్చజరపడానికి అవకాశం యిస్తారా అని ప్రశ్నించగా ఇలా అన్నారు:

"పాలస్తీనా సమస్య ఇంకా పరిశీలించలేదు. అయితే, చర్చ జరగగలదుగాని, ఎప్పుడు జరుగుతుందో చెప్పలేను."

యూదుల అసమ్మతి ప్రదర్శన

చట్టవిరుద్ధంగా ఒక నౌకలో వచ్చిన 1000 మంది యూదులను బ్రిటిష్ అధికారులు సైప్రస్ దీవికి పంపివెయ్యడంపట్ల పాలస్తీనా అంతటా యూదులు అసమ్మతి తెల్పుతూ ఒక గంటసేపు సమ్మె చేశారు.

ట్రాన్స్-జోర్డాన్‌తో ఒడంబడిక

టర్కీ ధ్రువపరచిందట

అంకారా, ఫిబ్రవరి 15—

టర్కీ నేషనల్ అసెంబ్లీ నిన్నరాత్రి టర్కీ-ట్రాన్స్‌జోర్డాన్‌ల మైత్రి ఒడంబడికను ధ్రువపరిచింది. ఈ ఒడంబడికను అసెంబ్లీ ధ్రువపరచడానికి పూర్వం దీని ఎట్టి రహస్య నిబంధనలు లేవని టర్కీ విదేశాంగమంత్రి హసాన్ సాకా ప్రకటించారు. ఒడంబడిక షరతులను గురించి ఇతను సంక్షిప్తంగా వివరించారుకూడా.

ఈ ఒడంబడికపై ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా జనవరి 11వ తేదీని టర్కీకి వచ్చినపుడు సంతకాలు జరిగినవి.

ఒడంబడిక వారాన్ని అంకారా రేడియో నేడు ప్రకటించింది. ఉభయదేశాలు శాంతిసామరస్యాలను పెంపొందించుకొనడానికి కృషిచెయ్యాలని, ఆతర్వాత రాయబార కార్యాలయాల ఏర్పాటును, వాణిజ్య విస్తరణకూడా యత్నించగలవనీ, ఒడంబడికను ఏ దేశం రద్దుచేసుకోదలచినా ఏడాది ముందుగా నోటీసు ఇవ్వాలని ఈ ఒడంబడికలో వుంది.

శత్రు రాజ్యాలతో శాంతి ఒడంబడికలు

బ్రిటిష్, అమెరికన్ బ్యాంకులకు దెబ్బ

'ప్రావ్దా' వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 18—

"గతవారం ఆయున్నశత్రురాజ్యాలతో జరిగిన శాంతి ఒడంబడికలు లండన్, న్యూయార్కులలోని గుత్తదారీ విధానాన్ని అనుసరించే సంస్థలకేమి పెద్దపెద్ద బ్యాంకులకేమి దెబ్బగా పరిణమించగలవు" అని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నేడు వ్యాఖ్యానించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఇటలీ బల్గేరియా, హంగరీ, రుమేనియా, ఫిన్లాండులకు ఇప్పుడు స్వతంత్రంగా తమ ఆర్థిక వ్యవస్థను మెరుగుచేసుకోగల అవకాశం లభించిందనీ, యూరోపులో నూతన పరిణామాలకు ప్రారంభాన్ని ఈ ఒడంబడికలు సూచిస్తున్నవనీ కూడా "ప్రావ్దా" వ్రాసింది.

జర్మనీనుంచి యుద్ధపరిహారం

బ్రిటన్, అమెరికాలపై రష్యా ఆరోపణ

లండన్, ఫిబ్రవరి 18—

జర్మనీనుంచి వసూలుచెయ్యవలసిన యుద్ధపరిహారం మొత్తం ఇదీ అని ప్రత్యేకంగా నిర్ణయించిచెప్పకపోయినప్పటికీ ఆక్రమణ ప్రారంభమైననాటినుంచి బ్రిటన్, అమెరికాలు వేర్వేరు రూపాలలో పరిహారాన్ని రాబట్టుకొంటూనే వున్నవని సోవియట్ పత్రిక 'న్యూటైమ్సు' చేసిన వ్యాఖ్యను మాస్కోరేడియో ప్రకటించింది.

కొన్ని లక్షలడాలర్ల విలువగల 2,00,000 జర్మన్ పేటెంట్లను బ్రిటిష్, అమెరికన్ అధికారులు వశపరచుకొన్నారని, ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అమెరికన్ సైనికప్రభుత్వ కార్యాలయంలో ఒక రహస్య సమాచారశాఖ నెలకొల్పబడిందనీ ఈ పత్రిక ఆరోపిస్తున్నది.

శత్రుదేశాలను విముక్త దేశాలలోను వైజ్ఞానిక రహస్యాలను సేకరించడానికే ప్రెసిడెంట్ ట్రూమన్ ఉత్తరువుపై ఈ శాఖ ఏర్పాటు చెయ్యబడిందట.

స్టర్లింగ్ నిల్వల పరిష్కారం

కొంత ఎగవేయాలని కన్సర్వేటివ్‌ల సూచన

లండన్, ఫిబ్రవరి 15—

స్టర్లింగ్ నిల్వలున్న దేశాలకు యుద్ధకాలంలో చేసిన సేవకు బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిఫలాన్ని కోరుతూ ఎదురుప్రతిపాదనలు చెయ్యాలని యూనియనిస్టు కన్సర్వేటివ్ మ్యలు ఇచ్చిన కామన్సు సభ సమావేశమైనసందర్భంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారని తెలుస్తున్నది.

స్టర్లింగ్ నిల్వ విషయమై తండిసూతో ... జరపడానికి రాజకీయ పరిస్థితులు అనుకూలం లేవని వార్లమెంటరీ వర్గాలవారు ... భావిస్తున్నారు.

అమెరికన్ ఋణం ... ప్రభుత్వ ... ఉపయోగిస్తున్నదో చూపించవలసి ...

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యక్రమం

కొనసాగించడానికి సమగ్రమైన ఏర్పాటు జరగాలని

మృణాళకాంతి బోస్ హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 16—

నేడిక్కడ జరిగిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభలో ప్రతినిధులు, కేవలం ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థనే సంపూర్ణ భక్తివిశ్వాసాలతో సేవిస్తామని ప్రమాణం గైకొనవలసిన ఆవశ్యకతను గురించి పెక్కుమంది ఎక్కువ వున్నవించారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మృణాళకాంతి బోస్‌కూడా యీ ప్రతిపాదనను గురించే వుపన్యసిస్తూ, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తన విధానాన్ని, కార్యక్రమాన్ని వక్రమపద్ధతులలో ఆచరణలో పెట్టడానికి సమగ్రమైన ఏర్పాట్లు చేయవలసివున్నదని వివరించారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు డాక్టర్ ఎ. ఎమ్. మాలిక్ మాట్లాడుతూ, "జాతీయ, అంతర్జాతీయ ధనికవర్గ సమష్టిప్రతిజ్ఞను ప్రతిఘటించడానికి మన మింకా పూర్తిగా సంసిద్ధులంగా లేమనే చెప్పాలి. మన మంతా కలిసి ఏ సంస్థతో చెయ్యి కలిపి పనిచెయ్యాలో నిశ్చయించుకోవలసిన తరుణం త్వరలోనే రానున్నది. భారతదేశంఅంతటా నాయకత్వం వహించవలసినది మన ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనే సంకల్పంలో మనకు విశ్వాసం వుండినట్లయితే, మన మార్గానికి అడ్డుపడే సంస్థలతో మనం సంబంధాలను తెగత్రెంచుకోవలసివున్నది" అని తెలియజేశారు.

ఈ మహాసభ వెల్లింగ్టన్ స్క్వేర్‌లోని ఒక పెద్ద పెండాలులో జరిగింది. సుమారు 10,000 మంది హాజరయారు. భారతదేశం అన్ని ప్రాంతాలనుంచి ఎన్. ఎమ్. జోషి, ఎస్. ఎ. డాంగే, ఎస్. ఎస్. మిరజ్‌కర్ మొదలైన ప్రముఖ కార్మికనాయకులు కూడా ఇందులో పాల్గొన్నారు.

మహిళా కుటీర కేసం

డిఫెన్సు సంఘం ఏర్పాటు

మదరాసు, ఫిబ్రవరి 17—

మహిళా కుటీరకేసులో నేరారోపణ చేయబడిన ముద్దాయిల సహాయార్థం పి. ఆర్. కె. శర్మ, పి. చక్రవర్తి శెట్టి, ఎస్. కృష్ణమూర్తి, శ్రీమతి దుర్గాబాయి ... మున్నగువారలతో కూడిన ఒక డిఫెన్సు సంఘం ఏర్పాటు చెయబడింది.

ఈ సందర్భంలో విరివిగా విరాళాలను ఈ దిగువ చిరునామాకు అందజేయవలసిందని డిఫెన్సు సంఘంవారు కోరుచున్నారు —

(శ్రీమతి డి. సుభద్రమ్మ (కోశాధికారి), నెంబరు 11, ఆరుళమ్మాళ్ వీధి, త్యాగరాయనగరం, మదరాసు.

నంబున ... రాజకీయ ... కాంగ్రెసు ... మ్యూ ... బ్రిటిష్ ఉద్యోగుల ... మేము తెలుపవలెను.



Termite

నే, చెదపురుగునుగురించి ఉపోద్ఘాతం అవసరం లేదు. విస్తారముగా కనిపిస్తే నాటి చెదపురుగు పుట్టలతో చేస్తాయి విజ్ఞానశాస్త్రప్రభావం వల్ల, ఇప్పుడెవ్వరూ చెదపురుగుకు భయపడ నక్కరలేదు. పరిశోధనరీత్యా కనిపెట్టబడిన "లుమినా" చెదపురుగును వేవిప్ప, త్వరను కాపాడుతుంది.

లుమినా పూతవలన కలపవస్తు వేదైనా చాలా కాలం అందంగా మెరుస్తూ వుంటుంది.

సోల్ ఏజెంట్లు:

ఏ. కే. షా అండ్ కో.,

28-29, ఆర్మీనియన్ బజార్ రోడ్, మద్రాసు.

ఉత్పత్తిదారులు: వెట్‌ఫీల్డ్ చెల్‌రాఫ్ అండ్ కో

ఏ మోడల్ కోరినా (నం. 1 నుండి 4) ఒకే ధర 3 సం॥ గ్యారంటీ సరకు కొద్దిగా వున్నది.



పటంలోవలె ఆధునికమైన రకాలు దృఢమైన స్విస్ లివర్ మెకానిజం, జ్యువెల్స్ కలవి. క్రోమియము కేసు, మరియు 10 ఏళ్ల గ్యారంటీగల రోల్డుగోల్డు కేసులలో లభిస్తాయి. వెల— రు 42/-, సుపీరియర్ రు 48/-, రోల్డుగోల్డు రు 62/-. 15 జ్యువెల్సు క్వాలిటీ— రు 68/-, సుపీరియర్ క్రోమియం రు 80/-, రోల్డుగోల్డు రు 88/- మరియు సుపీరియర్ రు 96/-. నం. 5 లేడీ సైజు క్రోమియం — రు 65/-, రోల్డుగోల్డు రు 70/- మరియు 15 జ్యువెల్సు రు 95/-, రోల్డుగోల్డు రు 110/- పోస్టేజి అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

YOUNG INDIA WATCH CO (A/7) Post Box 6744, CALCUTTA.



EASTERNS.388

రు. 5,000 బహుమానం

"ఓటోజన్" (విటమిన్ టానిక్)ను సేవించిన మొదటి 24 గంటలలోపునె వ్యక్తులలో అత్యద్భుతంగా శీఘ్రోత్సాహం హెచ్చుతుంది. దీని మూలంగా స్త్రీ పురుషులు, వారి అసలు వయసుకన్న 15 మొదలు 20 సంవత్సరాలు తక్కువ వయసుకలవారివలె శక్తి పొందుతారు. అట్టి యౌవనానందాన్ని అనుభవించగలుగుతారు. శక్తిహీనత, జ్ఞాపకశక్తి క్షీణించడం, నరాలబలహీనత, ... మనోవ్యాకులత ... మీకున్నట్లయితే, ఓటోజన్ (టానిక్) మీకు ఆనందమయజీవనమును ... ఇంగ్లండువారిచే కనిపెట్టబడినది. ప్రొఫెసర్ ఎ. పి. పార్కర్ పర్యవేక్షణ క్రింద తయారుచేయబడినది. రమ్యమైన మాధుర్యము, శరీరదార్ఢ్యం, ... అన్ని వయసులవారికి ఇది వరప్రసాదమైనది. ఓటోజన్‌ను ఉపయోగించడంతోనే మీ శరీరంలో ... రక్తము వృద్ధియై ... మీ ముఖము, పెదవులు లేత గులాబి రంగువలె ... నడుము, తొడలలో సూక్ష్మశక్తి ...

ఓటోజన్ సేవించిన పిదప అనుభవజ్ఞులైన వైద్యులు ... 100 సంవత్సరాలు వయసువారికి ఓటోజన్ ... మొదటి 10 గంటలలోపునే హెచ్చు ... ఓటోజన్ ... 100 సంవత్సరాలు జీవించండి.

ఓటోజన్ అద్భుతమైన శక్తివర్ధకమని రుజువు చేయుటకు ... రు 5000 బహుమానము ఇవ్వబడును ... (పోస్టేజి, ప్యాకింగు) ...

ప్రసిద్ధ కెమిస్టుల అంగడి వద్ద, అన్నిస్టోర్లలోను అమ్మబడును ... ఓటోజన్ ...

THE OTOGEN DEPOT,

India Office: 27 Nicholson Road LAHORE



"ప్రస్తుత మంత్రివర్గం పట్ల ప్రజాసామాన్యం అసంతృప్తి"

ప్రకాశం నాయకత్వాన మంత్రివర్గ పునర్నిర్మాణం

కాంగ్రెస్ హైకమాండుకు ఉత్తరసర్కారు నాయకుల విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 16 — ఉత్తరసర్కారు జిల్లా నాయకులు శ్రీ సి. వి. రమణమూర్తి, బెండి కూర్మన్న, టి పాపారావు ఆర్ రామచంద్రరావు, వి. అప్పారావు, ఓ శ్రీరామమూర్తి, వి రామన్నగారు ప్రధాని ప్రకాశం నాయకత్వంపై ఉపపాదింప నెంచిన అవిశ్వాస తీర్మానంపట్ల ఆంధ్ర ప్రజలు శాసన సభ్యుల వైఖరినిగురించి, భవిష్యత్కర్తవ్యాన్ని గురించి యిలా వ్రాస్తున్నారు:

"ప్రకాశంగారు మనకేగాక, దక్షిణదేశాని కంతకు, రాజకీయవర్గాలన్నింటికి నాయకు సహా మహుడు అంతమాత్రంచేత లోపాలుంటే, దిద్దిచేసుకోకూడదని కాదు, ఇప్పుడు మంత్రివర్గం ఉన్నదున్నట్లుగా ఉండజాలదు ప్రకాశంగారి నాయకత్వాన్నే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని అన్నివర్గాలకు ప్రాతినిధ్యంగల మిశ్రమప్రభుత్వం యేర్పడాలి అంతేగాకుండా శాసనసభలకు బైట ప్రచారం చేసేవారికి సన్నిహితసంబంధం ఏర్పడాలి అన్ని వర్గాలుకలిసి పనిచేయాలి అప్పుడే ఆంధ్రులకేమి ఈ రాష్ట్రానికేమి మంచి పేరు వస్తుంది. లేకుంటే, ఆంధ్రులు యీ రాజకీయ విభేదాలలో మరుగున పడిపోతారు

అందుచేత, ప్రకాశంగారిని తొలగించకుండా మంత్రివర్గం ఆయన నాయకత్వాన్నే పునర్నిర్మాణం గావలసిన అవసరం ఉంది. ఈ పని కాంగ్రెస్ హైకమాండువారు చేయవలసిందే ఆయన కూడా వారి సందుకు కోరికున్నాడు లేకుంటే, మద్రాసుకు మహావిషమపరిస్థితి సంభవిస్తుంది కాంగ్రెస్‌కు చెడ్డపేరు వస్తుంది. అందుచేత, కాంగ్రెస్ హైకమాండే మంత్రివర్గాన్ని నిర్ణయించి పార్టీకి నాయకునకు తగిన ఉత్తరువులిచ్చి, యీ విషాద క్లిష్టపరిస్థితినుండి మద్రాసును తప్పించవలెనని మా కోరిక.

మద్యపాన నిషేధం

అమలు జరుపుటగురించి మంత్రివర్గ సంఘంవారి చర్చ

మద్రాసు ఫిబ్రవరి 16 — మద్యపాన నిషేధ కార్యక్రమం అమలుజరుపుటకు అనిసవారెవరు? అన్నవిషయాన్ని పరిశీలించుటకు మద్రాసు ప్రభుత్వంవారిచే నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘంవారు నిన్నటిరోజున సమావేశమై ఉందుకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించారు.

బోర్డు మెంబర్లు మున్నగు అనధికార సంస్థలకు ఈ కార్యక్రమం నా అప్పగించి పరీక్షకు సమ్మతించినట్లు

ఈ విషయం గురించి ఈ నెల 21 వ తేదీన మరల చర్చిస్తారు.

ఆలయప్రవేశం బిల్లు

రాష్ట్ర హిందూమహాసభ అసమ్మతి

మద్రాసు ఫిబ్రవరి 16— మద్రాసు ప్రభుత్వంవారు ప్రవేశపెట్టదలచిన ఆలయప్రవేశం బిల్లుకు తమ అసమ్మతిని తెలియజేస్తూ నిన్నటిరోజున జరిగిన సమావేశమైన మద్రాసు రాష్ట్ర హిందూ మహాసభలో తీర్మానించారు

దేవాలయాలలో హరిజన ప్రవేశానికి హిందూ ధర్మాదాయ సంస్థల చట్టనిబంధనలను ప్రభుత్వం వారు సవరించుచున్నందుకు తమ అసమ్మతిని తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

దేవాలయ ధనము లౌకిక విషయములకు వినియోగించరాదని, విద్యాదాయ నిధులను వేరుచేయాలని వైవాహిక విషయంలో అందరికి స్వాతంత్ర్యము ఉండాలని కూడా తీర్మానించారు

వి వి శ్రీనివాస అయ్యంగారి అధ్యక్షతను ఈ కార్యవర్గసభ ఏర్పాటు చేయబడ్డది

"ప్రధాని ప్రకాశం నాయకత్వంకిందే వేరొక ప్రభుత్వం ఏర్పడాలి"

తూర్పుగోదావరిజిల్లా పర్యటనలో ఆంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆచార్య రంగా ఉపన్యాసాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 17— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారు యీ జిల్లా పర్యటన సందర్భంలో యిచ్చటికిరాగా, నిన్న సాయంకాలం పోలీసు మైదానంలో పట్టణకాంగ్రెసు సంఘయాజమాన్యాన గొప్ప బహిరంగసభ యేర్పాటు చేయబడింది.

ఆ సభలో పట్టణంలోని వివిధ ప్రజాసంఘాలవారు రంగాగారిని సన్మానిస్తూ, పుష్పమాలలతో స్వాగతమిచ్చారు. పట్టణ కాంగ్రెసు సంఘం తరపున కార్యదర్శి శ్రీ మూడ వీరాస్వామిరెడ్డిగారు వసూలైన రు 500 లు విరాళాన్ని రంగాగారికి సమర్పించారు.

బ్రిటిష్‌ప్రభుత్వంతో మనం ఎదుర్కొనవలసిన మహాసంగ్రామం త్వరలోనే రానున్నదని, అందులకై ఎల్లరూ సంసిద్ధులుగుండని ఉద్బోధించుటకై తాను ఢిల్లీనుండి ప్రత్యేకంగా పర్యటనచేయుటకై రాగా, తీరా ఆంధ్రదేశంలో అడుగుపెట్టగానే మన మద్రాసు మంత్రివర్గం తుపాను వినబడిందని, అది అత్యంతబాధాకరంగా తోస్తున్నదని చెపుతూ, శ్రీ ఆచార్య రంగాగారు క్రింది విధంగా ఉపన్యసించారు.—

"ఆంధ్రప్రజానీకం అంతా తమ నాయకుడు ప్రకాశం పంతులుగారే అని ఏకకంఠంతో యెలుగెత్తి చాటుచున్నప్పటికీ ఆయన ప్రధాని కాగలిగాడు కాని యీ సభ్యులు యెన్నుకొనినంతమాత్రానే ఆ పీఠాన్ని ఆయన అలంకరించాడనడం గొప్ప పొరబాటు, ఆయనమీద విశ్వాసంపోయి, వేరే నాయకుని యెన్నుకొనే అంత తీవ్రమైన అవిశ్వాసం, యింత ఆకస్మికంగా యీనాడు కలిగిందా, లేక యీ రాద్ధాంతం గూడుపుఠాణీగా జరిగిందా అని అడగడం సహజం

మంత్రివర్గంవారు వారి పరిపాలనలో పొరబాటులు చేయలేదని నేను అనను. వాటన్నిటికి నేను సక్రమం కోరక పెడుతూ వచ్చాను వారు చేస్తున్న తప్పు పనులు చేయగాని పనులు చూస్తూ నేను ఊరుకుండలేను. స్వయంగా ప్రకాశం గారిని అభివర్ణించవలసిన పనియేమి ఉందు? మంత్రివర్గంవారు యీ విధంగా వారి తీర్మానాలు బహిరంగంగా చేశారు

ఒకవేళ వారు దురాగ్రహము వనులు చేసినచో, రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షుని తోవాలో, ప్రకాశంగారు తన నాయకత్వాన్ని నిలబెట్టలేనని యెందుకు నన్ను ప్రశ్నించ కూడదు? పిలవలేదు? ఎందుకు అంగీకరించకూడదు?

నేను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుని హోదాలో కొంత పెద్దరికముగల వాడై మాట్లాడ వలసిన వ్యక్తినని నమ్ముతున్నాను. మంత్రివర్గంవారు తమ బాధ్యతలను వ్యక్తిగతంగా నిర్వహించుటలేదని మాత్రం నేను ఒప్పుకుంటాను. అంతమాత్రానికి ప్రకాశం పంతులుగారియెడ విశ్వాసం లేదని ప్రకటించడం గొప్ప అన్యాయం మరి ఒక యిబ్బంది ఈ సభ్యులు మంత్రులు కావాలని ఉండే, యీ విధంగా బాధ్యతలేని ప్రవర్తించలేదని ఆలోచించవచ్చును. యిక మంత్రివర్గం యీ విధంగా చేయలేదు.

"ప్రభుత్వకార్యకలాపం, అధికారదాహం కోరకు యీనాడు పుట్టలేదు అనడం కూడా ఒప్పుకోను నేను పొరబాటు అంటాను. జైలులో నా జీవితాలు ఏడు ప్రజాసేవలో గడిపిన తరువాతనే ప్రజాసేవకై యీనాడు యీ పదవి మోహం కలిగివుండడం న్యాయమే కాని, ప్రజాసామాన్యానికి సద్దుబాటు చేయడం యీ సభ్యుల కర్తవ్యం ఈనాడు యున్న పొలాలు నామీద నుండి తొలగించి వారివారి స్వంతకార్యాలను చేయాలి అనే అభిలాషతో జరిగే కార్యం లాభం కాదు ఇదే ప్రజాజీవితంలో వున్న యుగుడు తగిన తనయెడల యింత తీవ్రతకు మూలం ఏమిటో ప్రకాశంగారు తెలుసుకోవలెను. మానవుడు నాయకత్వం అంగీకరించడంకో దానికి అన్ని అవకాశాలు యివ్వాలి, మానవ స్వభావమే ఆ వ్యక్తి వుండదేమో అనే సంశయం పుండినప్పటికీ కాని కుదరాలనే ఆశయం తప్పు యీ సందర్భంలో మానవుని తప్ప పలుకు నిలిగిననే మాట మాత్రం చెప్పం.

అంచనావేసినందుకు యీవార్తలో కూడా పెరిగి పోతున్నదని యీచివర తీవ్రంగా వారి పని పట్టించుకొని అందులకు అనుమతి వచ్చినది దానికై రాష్ట్ర కాంగ్రెసు సంఘంయొక్క పూర్తి మద్దతు ఉంటుందని నేను ఆశిస్తాను ఈ విషయంలో శ్రద్ధవహించుటకు సంకల్పించుకొన్నాను అధికారుల పెత్తనంలో మంత్రుల అశ్రద్ధవల్లనే అని బాగా విశదమౌతున్నది అంచనాలు మంత్రుల విషయంలో మంత్రుల సమావేశం యేర్పాటుచేసి అప్పుడు నిర్ణయించి చర్య తీసుకొనుట ఉత్తమం అంతా

మంత్రివర్గం అంతా అస్థిరంగా వుందని మాత్రం నేను అనలేనుకాని, ఇంతకంటె యే మాత్రం సమర్థత కలిగిన మంత్రివర్గం యేర్పడుతుందనిమాత్రం నాకు నమ్మకంలేదు శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వంమీదమాత్రం నాకు సంపూర్ణవిశ్వాసం కలదు.

విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకంపెట్టిన మన సభ్యులెవరు ప్రమాదకర పరిస్థితిలో వున్నారని నన్ను హెచ్చరిస్తున్నారు ఈ సందర్భంలో నాకు అధికారం యెంతవరకున్నదో తెలియదు సభ్యుల పెద్దరికం కలిగినవారికి మన అధికారం సెంట్రల్ పార్లమెంటరీబోర్డుకే ఆశ శ్రీ పటేల్‌గారు కూడా ఇటీవల పరామర్శించి ఈ విషయంలో మాత్రం సెంట్రల్ పార్లమెంటరీ బోర్డువారు కోర్టుకు వెళ్లి ఏమీ సాధించలేరని ఆలోచించినట్లు మాత్రం, అది ఉండకూడదు.

దేశంలో శాంతి భద్రతలను కాపాడుకొనే అవకాశం యేర్పరచుకొనవలెను. ప్రతి చోట వ్యాయామ సంఘాల స్థాపించి పోరాటానికి సంసిద్ధులు కావాలి " అని ఆయన హెచ్చరిస్తూ, త్రిపురా నవఖాళీ దురంతాలు యెప్పటికైనా సంభవించే పరిస్థితి యేర్పడకూడదని తమ ఉపన్యాసాన్ని ముగించారు

అమలాపురం ఉపన్యాసం

అమలాపురం, ఫిబ్రవరి 17— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులగు ఆచార్య రంగాగారు తూర్పుగోదావరిజిల్లా అమలాపురం, రాజోలుతాలూకాలలో పర్యటనచేస్తూ, ముకిపురంలో ఒక సభలో ఉపన్యసించారు. ఆ సభకు రాజోలుతాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు అధ్యక్షతవహించారు.

ఆచార్య రంగాగారు ఉపన్యసిస్తూ, ప్రధాని ప్రకాశంగారిలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు అయితే, మంత్రివర్గంలో మార్పులు కావలెనని కోరారు. ప్రజలలో మంత్రివర్గంపట్ల అసంతృప్తి ప్రబలింది కాంగ్రెస్ యం యల్ ఏలు అధికసంఖ్యాకులు సంతకాలుచేసి, ఒక మెమొరాండమును ప్రకాశంగారికి అందజేశారంటే ప్రజల వాంఛితాన్ని ఆదరణలో పెట్టవలెనని వారు కోరారు మంత్రివర్గంలో మార్పులు రావలెనని అందరూ కోరుతున్నారు.

"రైతులకిష్టాలు యెటువంటివో నాకు తెలుసు వాటిని ప్రధాని ప్రకాశంగారికి తెలియజేశాను రైతులకు నిత్యజీవితంలో కావలసిన వస్తువులన్నింటి ధరలు యెక్కువ కావడంతో, వర్ల ధరలు పెంచవలసిన అవసరాన్ని ఆయనకు నచ్చజెప్పాను ఈ విషయంలో ప్రధాని యేమీ చేయజాలకుండుట దురదృష్టం. నేను యీ సందర్భంలో చేయగలిగింది చేస్తాను "

హిందూస్థాన్ సేవాదళంకు విరాళాలీయవలెనని అంతట ఆచార్య రంగాగారు కోరగా, రుద్రరాజు రామలింగరాజుగారు నూటపదార్లు. ఏ. వి యస్ నారాయణరాజుగారు నూటపదార్లు. మోరి చేనేత పారిశ్రామికులు నూటపదార్లు యిచ్చారు.

ద్రాక్షారామంలో

ద్రాక్షారామం, ఫిబ్రవరి 15— 15 వ తేదీన ద్రాక్షారామంలో స్థానిక కాంగ్రెసు సంఘ యాజమాన్యాన ఏర్పాటుచేయబడిన బహిరంగ సభలో ఆచార్య రంగాగారు ప్రసంగిస్తూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగురించి విపులంగా చెప్పారు

శ్రీ ప్రకాశంగారిపై తీసుకురాబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆయన ఖండించారు

గ్రామ కాంగ్రెసు సంఘంవారు రు 116. దేవస్థానం అర్చక సంఘంవారు రు 25 దంగేరు యువజన కాంగ్రెసువారు రు 5 ఆయనకు విరాళాలిచ్చారు

విశాఖజిల్లా పర్యటన

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆచార్య రంగాగారు 11 వ తేదీనుండి విశాఖపట్నంజిల్లాలో పర్యటనం చేస్తున్నారు మొన్న సమ్మిళితంగా జరిగిన బహిరంగసభలో ఆయన ఉపన్యసించారు కాంగ్రెసుసేవకులను తయారుచేయడమే ఆయన పర్యటనలో ముఖ్యోద్దేశము అట్టి సేవకులకాలలో ప్రజలు హెచ్చుగా చేరాలని, ప్రముఖతనహించి, కాంగ్రెసుసేవయే ప్రధానధర్మంగా గలవారికి తగినంత గౌరవ వేతనం ఏర్పాటుచేయబడుతుం ది ఆయన చెప్పారు మహాసంగ్రామం జరగనున్నదని దానికి మన మందరం సంసిద్ధులమై ఉండాలని శ్రీ రంగాగారు చెప్పారు.

ప్రస్తుతం పట్టణ, కాంగ్రెసు కమిటీలు, జిల్లా కాంగ్రెసు కమిటీలు చేస్తున్న కృషి సంతృప్తికరంగా లేదని ఆయన స్పష్టంగా చెప్పారు. కాంగ్రెసువర్గాలలోనే ప్రబలుతున్న అరాజకాలు, మనస్పర్థలు, ఫిర్యాదులు అవి వారి అభివృద్ధి నిరోధ పరిస్థితి కాంగ్రెసు వారు సభ్యులే మన అభివృద్ధికి అడ్డు అభిప్రాయం, బలం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌కమిటీకి ఇవాళ ఆయన ప్రజలు హెచ్చరించారు ప్రజలు సరిగా నడిపించగల నాయకుడు శ్రీ ప్రకాశంగారే అని శ్రీ రంగాగారు ఉద్ఘాటించారు

అయినా ఆయన కాంగ్రెసు సేవకు సరిపడని వేలాది అభ్యర్థులు నూటికి పైగా ఉన్నారని దడిపించగా, దానిని అరికట్టవలసిన కార్యకర్తలు హెచ్చు యిచ్చివేశారు

మరునాడు ప్రొద్దున బీదిపలన వెళ్లారు

శ్రీ బిక్కిన వెంకటరత్నంగారికి ద్వారపూడిలో సన్మానం

ఆలమూరు ఫిబ్రవరి 17— మంత్రి శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు రామచంద్రపురం వెళ్లుతూ నిన్న ద్వారపూడిలో మకాం చేశారు పంచాయితీ బోర్డువారు సంఘ ప్రతినిధులు ఆయనను పూలదండలతో సత్కరించారు ద్వారం పాక ఆతిథ్యం కొనుగోలుదారుల సంఘంవారు పంచాయితీబోర్డువారు సన్మానపత్రాలు సమర్పించారు మంత్రి సమాధానం చెబుతూ, గ్రామాలు స్వయంపాలనం కలిగివుండవలెనని తన యీ పదవిని వినియోగించి కృషిచేస్తానని వాగ్దానం చేశారు

స్థానిక గ్రామపత్రికలలో ఎనవేస్తే ప్రేమ మండలి పాటలు పాడారు. ... దండల సమర్పించారు. ఆ పర్యటనలో యీ విషయాలను యిచ్చిన ఆయన చెప్పారు

శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసం

ఒంగోలు, ఫిబ్రవరి 17— అడ్వకేటు శ్రీ ఎన్ సత్యనారాయణగారి అధ్యక్షతను నిన్న ఒంగోలులో జరిగిన పౌరసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానం చేయబడినది శ్రీ వెంకటరాజుగారు అసెంబ్లీ సభ్యత్వం నుంచి రాజీనామా యివ్వాలని మరొక తీర్మానం చేయబడినది. శ్రీ ప్రకాశంగారి ప్రతిపక్షీయుల చర్యలు నిశితంగా విమర్శింపబడినవి.

తాలూకా కాంగ్రెసు కమిటీవారు, కిసాన్ కాంగ్రెసు కమిటీవారుకూడ శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానాలు చేశారు

విశాఖపట్టణంలో అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సభ్యుడు శ్రీ ఎమ్ జగన్నాథరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు —

విశాఖ జిల్లా కాంగ్రెస్ సంఘం అత్యవసర సర్వసభ్య సమావేశంలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, ప్రస్తుత దేశ పరిస్థితులలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వం తొలగింపబడితే దేశానికి గొప్పహాని సంభవించగలదని హెచ్చరిస్తూ, విశాఖజిల్లాకు చెందిన శాసన సభాసభ్యులందరు శ్రీ ప్రకాశంగారి నాయకత్వాన్ని బలపరచాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేయబడినది.

ఏలూరులో గత రాత్రి ఇక్కడ శ్రీ ఎమ్. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగిన పౌర మహాసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలోను, ఆయన మంత్రివర్గంలోను సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానానికి కారకులయినవారిపట్ల డిసిప్లినరీ చర్య తీసుకోవలసినదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిని కోరుతూ తీర్మానాలు చేయబడినవి అనేక సంఘాలవారు కాంగ్రెసు హైకమాండ్‌కు టెలిగ్రాములిచ్చారు.

బెజవాడలో శ్రీ రాయసం గంగయ్యగారి అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్రీయ ఆది ఆంధ్రసంఘ సమావేశంలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానం చేయబడినది.

శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలోను ఆయన మంత్రివర్గంలోను సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ పశ్చిమ కృష్ణాజిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి టెలిగ్రాములు కాంగ్రెసు హైకమాండుకు ఇవ్వబడినవి.

అనంతపురంలో శ్రీపప్పూరి రామాచారిగారి అధ్యక్షతను 14వ తేదీ రాత్రి జరిగిన మహాసభలో ప్రకాశం మంత్రివర్గంలో విశ్వాసాన్ని ప్రకటిస్తూ ప్రకాశంగారిపై ఉపపాదింప తలపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని గర్హిస్తూ ఉపసంహరించుకోవలెనని శాసనసభ్యులను కోరుతూ తీర్మానం చారు

కొందరు శాసనసభ్యులు కాంగ్రెస్ ఎ-మాన్ని అతిక్రమించారు, ప్రజాహిత మంత్రివర్గాన్ని కూలద్రోయవలెనని చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ వారు ప్రజావిశ్వాసాన్ని కోల్పోయారని పలువురు ఉపన్యసించారు ఉపన్యసించినవారిలో అశ్వత్థప్ప, సూర్యనారాయణ రామకృష్ణారెడ్డి నాగేశ్వరరావు నంజుండప్పగారలు ఉన్నారు

విద్యార్థులు ప్రకాశం ప్రతికూలవర్గాల చర్యలను నిరసిస్తూ, నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు

ఉరవకొండలో నేటి సాయంత్రం ఉరవకొండ తాలూకా రైతుకాంగ్రెసు కార్యవర్గంవారు ఈ దిగువ తీర్మానాన్ని ఆమోదించారు

"అనంతపురం జిల్లా శాసనసభా ప్రతినిధులు శ్రీ ప్రకాశంగారి మంత్రివర్గంపైన తెచ్చిపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానానికి సంబంధించిన వ్యవహారాలలో వారిచ్చినట్లు మాకు ప్రత్యేకమూలంగా ప్రకటించినందున వారి పదవిని యీ సభవారు ఖండిస్తున్నారు యీ తీర్మానమును పెట్టినందుకు మీరు యీ విశ్వాసాన్ని కోల్పోయినారని ఈ సభవారు తలపోస్తున్నారు.

• • •

"అనంతపురం జిల్లా శాసనసభా ప్రతినిధులు శ్రీ ప్రకాశంగారి మంత్రివర్గంపై తెచ్చిపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానంలో వారిచ్చినట్లు మాకు ప్రత్యేకమూలంగా తెలియున్నది వీరిపర్యటనను యీ సభవారు ఖండిస్తున్నారు యిటి తీర్మానం తెచ్చిపెట్టినందుకు, వీరు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినారు" అని ఉరవకొండ తాలూకా సంఘంవారు తీర్మానం చేశారు

సంపాలిలో జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె అంకిరెడ్డిగారి అధ్యక్షతను పట్టణ కాంగ్రెసు, యువజన విద్యార్థి దేశ కాంగ్రెసు సంఘాలవారు నిన్న సమావేశమైనారు రాష్ట్ర శాసనసభా సభ్యులు ముఖ్యంగా ఏడ్గురు సభ్యులు ప్రకాశంగారి మంత్రివర్గాన్ని పడద్రోయడానికి ఎన్నుతున్న తంత్రాలను ఖండిస్తూ ప్రజాహిత చట్టాలు ప్రవేశపెట్టిన శ్రీ ప్రకాశంగారిమంత్రివర్గాన్ని అభినందిస్తూ, ఆయన మంత్రివర్గంలో తమ పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు

రాయచోటిలో 17 వ తేదీన స్థానిక యువజన కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెసు సంఘాలు శ్రీ టి సి రాజన్‌గారి అధ్యక్షతను సమావేశమై ప్రధాని శ్రీ ప్రకాశంగారిపట్ల పూర్తి విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించినవారి చర్యను ఖండిస్తూ, ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకించిన శ్రీ జెక్. నాయుడు రెడ్డిగారిని తన యం యల్ ఏ పదవికి వెంటనే రాజీనామా చేయాలని తీర్మానించారు.

వేటూరి— సుందరశాస్త్రిగారి

స్వర్ణ సుందరరసము

సర్వసవామేహములకుసంజీవి

గుణముప్రత్యక్షము అనుభవసిద్ధము. ఇంజెక్షన్లు అవసరంలేదు ఎటువంటిసవామేహాలనైనా నాకు దుర్చును

50 మాత్రలు రు 5-

ఆర్యరసాయనశాల, ముక్త్యాల

నడుము నొప్పి నరాలబాధ, కీళ్లవాతం?

అనారోగ్యకరమైన అన్నపానాలు, చింత, అధికశ్రమ, తదితర కారణాల మూలంగా మూత్రపిండాలకు పని అధికమౌతుంది మూత్రపిండాలు, మూత్రకోశం తిన్నగా పనిచేయనప్పుడే పైత్య ప్రకోపం, రాత్రులలో నిద్రలేకపోవడం, మూత్ర విసర్జనలో మంట, కాళ్ళు పీకడం, నరాలబాధ, మాంద్యం, మోకాళ్ళువాపడం, కీళ్ళవాతం, కన్నురెప్పల బరువు, చిన్నతనంలో వార్ధక్యం వచ్చినట్లుగా వుండడం మొదలైన బాధలు కలుగుతాయి రక్తాన్ని శుద్ధిచేయడానికి సిస్టెక్స్ (CYSTEX) ఉపయోగించి మూత్రపిండాలకు తోడ్పడండి మొదటి మోతాదు పుచ్చుకోడంతోనే మీ మూత్రపిండాల రక్తంలో ఆవసంగావున్న ఆమ్లాన్ని తొలగిస్తాయి అందువలన మీలో వెంటనే కొత్తమార్పు కలిపిస్తుంది. గుణం కనిపించకపోతే సొమ్ము వాపసు చేయబడు పూచీపద్ధతి వున్నది కాబట్టి సిస్టెక్స్ (CYSTEX) మీకు పూర్తిగా బాధను నివారిస్తుంది. లేదా మీకు సొమ్ము వాపసు ఈ హామీ సుఖం సంరక్షణ నొసగుతుంది

Cystex సిస్టెక్స్ మూత్రపిండాల బాధ కీళ్ళవాతం నివారణకు ఔషధం

Ad No BD 16/2

కావలెను

ప్రొపెగండా ఏజెంట్లు అగ్రిపేటలు ఏజెంట్లు సమర్థులైన అమ్మకానికి ఏజెంట్లు కావలెను దాంపత్య ఉపయోగం యివ్వ 1/4 వ్రాయండి

FEDERAL INDUSTRIES No 355 LAHORE

వీర్యమై, అనుమేహ మహౌషధమ పిన గోళ్ళిక అమిత్యవ్యాపకమైన ఒక్క మోతాదు పుచ్చుకొను 7 3 47 తేదీన పెరిగిన తిరిగే సంపూర్ణంగా నివారణ కొరకు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే స్పష్టంగా సీలాసం వ్రాయాలి

Manager, MAHATMA NAGA BABA AYURVED Ashram P.O., CHITRAKOT, U P

6 ఫిబ్రవరి మరిచిపోకండి!

కైలాసపర్వత ఎనిమూలి (రిజిష్ట్) 7.3.47 న స్త్రీమినాకు ఒక్క మోతాదుతో స్వప్నదోషం శాశ్వతంగా వస్తుంది.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

BRAHMACHARI G. DAS

Sri Sidh Brahmacharya Sewa Ashram P. O. CHITRAKOT (U P)

MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles ! speedy and harmless !! Rs 3-, Special Rs. 5/- & Extra-Special Rs 8 - (V.P As 12)

Mrs. P. DEVEE, F.D.S (M.A.), Tollygunge, CALCUTTA

Stockist :—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

ఎ. వి. ఎయ్యంవారి "లుకోరియాక్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య మిచ్చును. సంతానవతులగుదురు "లుకోరియా" రాసినను దివ్యౌషధము.

90 మాత్రల నా సీసా ధర రు 2-8-0 ప్యాకింగు పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్య నిలయం

రామానాయుడుపేట - - మచిలీపట్టం

అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

పుష్పాన్ని బట్టి మీ అదృష్ట నిర్ణయం

జ్యోతిశ్శాస్త్రం భారతదేశంలో ఋషులు, మునులు ఏర్పరచిన ప్రాచీనశాస్త్రం జీవితాంధకారంలో పడివున్న కష్టసమయంలో ఈ శాస్త్రం మానవులకు ఆశాజ్యోతిని కనపరుస్తుంది. మీరు మీ భవిష్యత్తునుగురించి సరిగ్గా తెలుసుకోవాలనే అభిలాష వున్నదో, నేనే మాకు ఒక పోస్టుకార్డు వ్రాయండి దానిలో మీ పేరు వ్రాయనవసరం, మీకు ఇష్టమైన ఒక పుష్పం పేరు వ్రాయాలి ... మేము జ్యోతిశ్శాస్త్ర లెక్కలుకట్టి రు 1/4 కు వివాలా ఖర్చు ప్రకారం మీకు రాబోవు 12 నెలల జాతకఫలితాలను వివరంగా తెలుపుతాము ... ఉద్యోగ ప్రాప్తి, ఉద్యోగంలో ఉన్నతి, వ్యాపారం, పరీక్ష, వివాహం, ఆనందం, ... 5 ఏండ్ల ఫలితాలు ... మా జ్యోతిష్యం సత్యం ...

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA (A. P) KARTARPUR, DIST., JULLUNDUR (Punjab)

మా పవర్ మెషీన్‌లో తయారయే స్వచ్ఛమైన 160 & 100 బిళ్లలు గల

శక్తి మార్కు కర్పూరం టిన్నులు

మీ ప్రదేశంలో గల మా ఏజెంట్లవద్ద పొందవచ్చును ఏజెంట్లులేని ప్రదేశాలలోమాత్రం నరాసరి మాకు ఆర్డర్లు పంపండి, ముస్లిమువ్యాపారం, హోల్సేలు వ్యాపారులకు, చిల్లర వ్యాపారులకు సరఫరా చేయబడుతుంది.

ఉత్పత్తిదారులు :

BOMBAY TRADING CO., TRIPLICANE, MADRAS. 3/516, HIGH ROAD,

✓ ఫ్లాంబెన్ బొకే
✓ గ్రీన్ స్పాట్
✓ రెడ్ స్పాట్
✓ ఎల్లో స్పాట్
✓ గోల్డ్ డస్ట్
✓ స్టార్ డస్ట్

మీరు బజారుకు వెళ్లేటప్పుడు ముఖ్యంగా కొనవలసింది — ఇస్పహానీస్ టీ. మీకు రుచి, శ్రేష్ఠత ప్రధానమైతే ఇస్పహానీస్ టీనే తప్పక కొనాలని జ్ఞాపకం వుంచుకోండి.

ఇస్పహానీస్ మేలురకం టీ సమ్మిశ్రమ ప్రవీణులు

ఎం. ఎం. ఇస్పహానీ లిమిటెడ్, కలకత్తా

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌకధరలు — పూచీగలవి

కామధేను ట్రేడ్ మార్కు స్వదేశీ వస్త్రాలు, పక్కాగా రంగులకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిష్టర్డ్ మార్కు సరసమైన వస్తువు చూపిస్తే యిందుకు స్వాగతించే ప్రతులను కోనాలి.

వివరాలకు.— KAMADENU TEXTILES, Kottai, ERODE



ఇత్తడి వస్తువులు తళతళ మెరవడానికి

ఏజెంట్లు. వారి అండ్ కంపెనీ, లిమిటెడ్, మద్రాసు.

బ్రిటిష్ సిలోన్ డైమండ్ కంపెనీ

ప్రసిద్ధ వర్తకులు — తిరుచినాపల్లి — రంగూన్ రాళ్ల మార్పు తయారీదారులు

సైజు	ఇమిటేషన్ క్యారెట్	యూనివర్సల్ క్యారెట్	జూబిలీ క్యారెట్	ఎక్స్‌ట్రా స్పెషల్	ఎలిజబెత్ రోజ్	బ్రిలియంట్
	రు	రు	రు	రు	రు	రు
4 — 4½	80	73	66	109	0	
5 — 6	80	73	63	87	45	90
7 — 8	70	63	58	60	40	85
9 — 10	60	53	48	60	3	75
11 — 20	50	45	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	2	35	18	40

తగిన టోకు వ్యాపారులకు కమీషన్ ఇవ్వబడును

Edited Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express Press 100 Wallajah Road, Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 43
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
20-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

806278

కొత్త యాటంబాంబు

చికాగో, ఫిబ్రవరి 18— ఇదివరలో జపాన్‌పై ప్రయోగించబడిన యాటంబాంబుకన్న నూరురెట్లు అధికంగా విధ్వంసకశక్తికలది మున్ముందు తయారు కాగలదని మిస్టర్ ఎడ్వర్డ్ టెల్లర్ సూచిస్తున్నాడు. ఇకమీదట యాటంబాంబు ఒక్కొక్కటి నాలుగు చదరపుమైళ్ళనుకాక దాదాపు 400 చదరపుమైళ్ళ ప్రాంతాన్ని ధ్వంసం చేయగలదట.

త్రిపుర జిల్లాలో గాంధీజీ శాంతియాత్ర

తృతీయఘట్టం ప్రారంభం

అలూనియా, ఫిబ్రవరి 18— గాంధీజీ త్రిపుర జిల్లాలో అలూనియా గ్రామానికి ఈ ఉదయం 8-30 గంటలకు చేరుకున్నారు. గాంధీజీ శాంతియాత్రాసందర్భంలో తృతీయ ఘట్టంలో ఇది ఆయన దర్శించిన ప్రథమగ్రామం. రేపు గాంధీజీ [illegible] గ్రామానికి వెళతారు.

28 వ తేదీని పార్టీ మీటింగు జరప ప్రధాని ప్రకాశం నిర్ణయం

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో వర్గాలు ఏర్పడినవో, లేదో విచారించడానికి కమిటీ నియామకం

వర్గాల సంస్థాపన పార్టీ నియమావళికి భిన్నమని, అట్టివారిపై చర్య తీసుకోవచ్చునని స్పష్టీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 19— పార్టీ నాయకునిపై విశ్వాసరాహిత్యతీర్మానం ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జరిపించమని కొందరు సభ్యులు కోరిన సందర్భంలో పార్టీమీటింగును ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు జరపగలమని లెజిస్లేచర్ పార్టీ నాయకుడు ప్రధాని ప్రకాశంగారు నేటి ఉదయం ప్రకటించారు.

పార్టీ నాయకుడుగా తనకుగల అధికారాల్ని పురస్కరించుకొని, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో వర్గాలు యేర్పడినవో, లేదో, అవి యేర్పడిన పక్షంలో పార్టీపైగాని, నాయకునిపైగాని, ప్రభుత్వంపైగాని వాటిచర్యల ఫలితమేమో విచారణ జరపడానికి ఒక ఉపసంఘాన్ని నియమిస్తున్నానని కూడా ప్రధాని ప్రకాశంగారు ప్రకటించారు.

ప్రధాని నియమించనున్న ఉపసంఘంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు, కేరళరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, దక్షిణ కనరాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వుండగలరు. లెజిస్లేచర్ పార్టీ నాయకుడు దీనికి అధ్యక్షుడు.

ప్రధాని ప్రకాశంగారు ప్రస్తుతం నగరంలో గల మంత్రులతో సంప్రతించినిమ్మట పై విధంగా నేటి ఉదయం 10 గంటలకు ప్రకటన చేశారు.

ప్రస్తుతం మద్రాసులో గల మంత్రులు: టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్, వి. వి. గిరి, డేనియల్ థామస్, ఆర్. రాఘవమీనన్, ఎం. భక్తవత్సలం, శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగార్లు.

వీరు ఒకరి తరువాత ఒకరు కూవమ్‌హౌస్‌కు వచ్చి, కెల్లనీనిలో గల కుర్చీలలో ఆసీనులయ్యారు. ప్రకాశంగారు ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటిలోనుండి వచ్చి సుమారు గంటసేపు తన సహచరులతో సంప్రతించారు.

సంప్రతింపుల అనంతరం ఆయన యీక్రింది ప్రకటన చేశారు:

"కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంపై విశ్వాస రాహిత్య తీర్మానం గురించి యోచించడానికై కొందరు సభ్యులు కోరినప్రకారం పార్టీ సమావేశాన్ని ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు బాంక్వెటింగు హాలులో జరపడానికి నిశ్చయించాను.

"పార్టీలో వర్గాలు"

"కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నుకున్న నిమ్మట పార్టీలో చాలావర్గాలు యేర్పడిన సంగతి అందరికీ తెలిసినదే. ఈ వర్గాల ఏర్పాట్ల్ని పురస్కరించుకొని గత పదినెలలలో అనేక సంఘటనలు జరిగాయి.

"కాని, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఎట్టి వర్గాలు యేర్పడలేదంటూ తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఫిబ్రవరి 15 వ తేదీన ప్రకటించాడు.

"కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో స్వలాభాల కోసమో, రాజకీయ కారణాలచేతనో వర్గాలు యేర్పడరాదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నియమావళి నిషేధిస్తున్నది.

"ఈ నిబంధనను అతిక్రమించినవారికి అపరాధం పార్టీనుంచి గెంటివెయ్యడమని 30 వ నిబంధనలో తెల్పబడింది. ఆ నిబంధన ఇది:

ఏ సభ్యుడైనా ఈ నిబంధనలను అతిక్రమించినా, లేదా పార్టీకిగాని, నాయకునికుగాని అమర్యాద తెచ్చేరీతిగా ప్రవర్తించినా, ఆ సభ్యుడు పార్టీనుంచి తొలగించబడవచ్చు.....

"ఇటీవలి సంఘటనలనుబట్టి పార్టీలో వర్గాలు యేర్పడినవో లేదో విచారణ జరపడం అవసరమైనది. వర్గాలు యేర్పడివుంటే, వాటిచర్యలు పార్టీమీగాని, నాయకుని మీదగాని, ప్రభుత్వం మీదగాని ఏవిధంగా ఫలించాయో అనే విషయం కూడా విచారణచెయ్యడం అవసరమైంది.

"కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా 10 వ నిబంధన ప్రకారం నాకుగల అధికారాలను బట్టి, పైన తెల్పిన విచారణ జరపవలసిందిని ఈ క్రిందివారిని ఉపసంఘంగా నియమిస్తున్నాను:

(1) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు,
(2) తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు,
(3) కేరళరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు,
(4) దక్షిణ కనరాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు.
(5) ఉపసంఘం అధ్యక్షుడుగా లెజిస్లేచర్ పార్టీ నాయకుడు (ప్రకాశంగారు.)

"ఉపసంఘంవారు ఈ క్రింది ప్రశ్నలపై విచారణ జరపాలి.

(1) కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో వర్గాలు యేర్పడినవో లేదో యథార్థం తేల్చడానికి విచారణ జరపడం:
(2) అట్టివర్గాలు యేర్పడివుంటే, అందుకు గల కారణం నిర్ణయం:
(3) వాటిలోని వర్గాలు తమకోరికలనో, రాజకీయ అభిమతాలనో నెరవేర్చుకోడానికి జరిపిన చర్యలను విచారించడం:
(4) కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో ఏలికలు రావడానికేమి, అంతరంగిక విభేదాలు తేర్పడడానికేమి వర్గాలు ఎంతవరకు కారణమో అరయుటం;
(5) వర్గాలు యేర్పడకుండా మార్గాలను సూచించి, లెజిస్లేచర్‌పార్టీ సుగమంగా పనిచెయ్యగలగడానికి అవసరమైన వాతావరణం సృష్టించడం;

రెండువైపులనుంచి కూడా ఉపసంఘంవారు సాక్ష్యాలను సేకరించవచ్చు. అవసరమైతే మద్రాసు రాష్ట్రం వెలుపలనుంచి కూడా సాక్ష్యాల్ని పొందవచ్చు.

ఈ ఉపసంఘంవారు ఫిబ్రవరి 27 వ తేదీ ఉదయం 9 గంటలకు సెక్రెటేరియట్‌లో ప్రథమ సమావేశం జరపగలరు. విచారణ పూర్తి అయేవరకు ఇది అప్పుడప్పుడు సమావేశమవుతూ వుంటుంది.

"ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి టి. విశ్వనాధంగారు ఈ ఉపసంఘం కార్యదర్శిగా వుండగలరు. ఉపసంఘం విచారణలలో ఇంగ్లీషులోనూ, దేశభాషలలోనూ కూడా షార్టుహాండ్ రిపోర్టులు తీసుకోబడగలవు.

"ఉపసంఘం కార్యదర్శి సాక్షుల పేర్ల పట్టిక తయారుచేసి వారికి నోటీసులు పంపగలరు.

"ఈ విషయమై సాక్ష్యాలు ఇవ్వదలచినవారు ఈ క్రింది చిరునామాకు తెల్పవలెను:— మిస్టర్ టి. విశ్వనాథం, ఎమ్. పార్లమెంటరీ సెక్రెటరీ, ఫోర్ట్ సెంట్ జార్జ్, మద్రాస్."

[కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నియమావళిలోని 30 వ నిబంధన యిది: "పార్టీ సభ్యులలో ఎవరైనా లెజిస్లేచర్‌పార్టీ నియమానికి అతిక్రమించినా, పార్టీకిగాని, పార్టీ నాయకునికిగాని, పార్టీ కార్యవర్గానికిగాని అపఖ్యాతి తెచ్చే విధంగా ప్రవర్తించినా, పార్టీసభ్యులలో మూడింటరెండువంతులు నుండి హాజరైన సభవారు ఆసభ్యుని పార్టీనుంచి తొలగించగలరు....."]

ప్రధాని ప్రకాశంగారికి సర్దార్ పటేల్ సలహా అంతర్య వివరణ

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18— ప్రధాని ప్రకాశంగారిపై తేబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని యోచించే నిమిత్తం ఆయన మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీని సమావేశపరచాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా యివ్వడంలో ఒక అంతరార్థంవున్నదని నాకు తెలిసింది. ప్రధాని ప్రకాశంగారు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జరపకపోతే, పార్టీసభ్యులే సమావేశమై నిర్ణయం చెయ్యడానికి వీలుకలదని సర్దార్ పటేల్ యిచ్చిన సలహాలోని అంతరార్థం.

ప్రధాని ప్రకాశంగారు పార్టీ సమావేశాన్ని జరపనిపక్షంలోనే కాంగ్రెస్ హైకమాండు జోక్యం కలిగించుకోగలదని కొందరంటున్నారు.

మద్రాసు మంత్రివర్గ సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 19— ప్రధాని ప్రకాశంగారు న్యూ ఢిల్లీనుండి నిన్న రాత్రి మద్రాసుకు తిరిగివచ్చారు.

మీనంబాకం విమానాశ్రయంలో "ఆంధ్రప్రభ" విలేఖరి ఆయన్ని కలుసుకోగా, "నా సహచరులను సంప్రతించనిదే ఏమీ ప్రకటించను" అని అన్నారు.

ప్రధాని ప్రకాశంగారు "కూవమ్ హౌస్" చేరుకోగానే, గవర్నమెంటు హౌసు మైదానంలో సర్ శాంతి స్వరూప భట్నాగర్ గౌరవార్థం వి. వి. గిరిగారు యేర్పాటుచేసిన విందుకు వెళ్ళారు.

విందు అనంతరం ప్రకాశంగారు వి. వి. గిరి, రాఘవమీనన్‌లతో సుమారు గంటన్నరసేపు సంభాషించారు.

ప్రకాశంగారు "కూవమ్ హౌస్"కు తిరిగి వచ్చేటప్పటికి రాత్రి 8 గంటలయింది.

భారత రాజకీయ ప్రతిష్టంభనపట్ల పటేల్, నెహ్రూల వైఖరి

గాంధీజీ సమర్థన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 18— ముస్లింలీగ్ కరాచీ తీర్మానమూలంగా ఏర్పడిన రాజకీయపరిస్థితిని గురించి గాంధీమహాత్ముని అభిప్రాయాలను కాంగ్రెస్ అగ్రనాయకులు తెలుసుకున్నట్లుగా యునైటెడ్‌ప్రెస్ విలేఖరికి తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఇప్పటివరకు పండిట్ నెహ్రూ, ప్రభృతులు అవలంబిస్తున్న వైఖరిని గాంధీజీ ఆమోదిస్తున్నట్లు తెలుస్తున్నది.

భారత ప్రతిష్టంభనను గురించి బ్రిటిష్ ప్రభుత్వం వారు బహుశా గురువారం ఒక ప్రకటన చేయవచ్చునని అనధికారవర్గాలద్వారా వినికిడి.

ప్రతిష్టంభనను నివారించడానికై కాంగ్రెసు, లీగ్ అగ్రనాయకులకు నిర్దిష్టమైన సలహాలు కొన్ని తెలియపరచబడినవట. మైనారిటీలహక్కులకు సంపూర్ణంగా సంరక్షణలు వుండగలవని హిందూమెజారిటీ రాష్ట్రాలలోని ముస్లిములకు, ముస్లిం మెజారిటీ రాష్ట్రాలలోని హిందువులకు హామీ ఇవ్వడానికై కాంగ్రెసును, లీగ్ అగ్రనాయకులను ప్రకటన చేయాలని బ్రిటిష్ ప్రభుత్వంవారు సూచించారట. ప్రజాపరిషత్తు వ్యవహారాలలో కూడా బైటివారి జోక్యం మూలంగా విఘాతా లేర్పడడం జరగదనే [illegible] అనుకుంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంవారు తెలిపిన సూచనలను గురించి కాంగ్రెస్, లీగ్ అగ్రనాయకులు ప్రస్తుతం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొలటావ్ ఆక్షేపణకు మార్షల్ సమాధానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 18— రష్యా విదేశాంగవిధానం దురాక్రమణ పరంగాను, అవిశ్వాసాత్మకంగాను వున్నదంటూ తాత్కాలిక విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచెసన్ చేసిన ప్రకటనపై రష్యా తెలిపిన ఆక్షేపణకు అమెరికన్ విదేశాంగ మంత్రి జనరల్ మార్షల్ నేడు సమాధానం చెప్పారు.

అమెరికాలో శాసననిర్మాణ సంఘాధికారాలు, ప్రభుత్వాధికారాలు వేరు చెయ్యబడినవని, శాసనసభ విషయంలో [illegible] మిస్టర్ అచెసన్ [illegible] సమాధానం చెప్పడం అనవసరమనీ, కాని మిస్టర్ అచెసన్ సమాధానం దురాక్రమణ పరంగాక, న్యాయసమ్మతమే కాగలదనీ జనరల్ మార్షల్ తన సమాధానములో తెలియజేశారు.

పాలస్తీనాలో ప్రేలుడులు

జెరూసలెం, ఫిబ్రవరి 19— పాలస్తీనాలో అనేకచోట్ల నిన్నరాత్రి మూడు [illegible] దౌర్జన్యకాండ చర్యల ఫలితంగా ప్రేలుడులు సంభవించినవని తెలుస్తున్నది.

ప్రధాని ప్రకాశంపై అవిశ్వాస ప్రకటన యత్న ఖండన

కొందరు ఆంధ్ర శాసనసభికుల చర్యలను విమర్శిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకార్యవర్గ తీర్మానం

కొవ్వూరు, ఫిబ్రవరి 18— "కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రకాశంగారు ఏ విధంగా భంగపుచ్చారో దానిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘానికి తెలిపి, నిరూపించడం ఆయనకు వ్యతిరేకంగా విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకాలుచేసిన లెజిస్లేచర్‌పార్టీలోని 37 గురు ఆంధ్రసభ్యులకు విధ్యుక్తమై వున్నది. ప్రజానీకమేమి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘమేమి తమపై నిడిన విపులబాధ్యతలను ఈ సభ్యులు గుర్తించినవారైతే, ప్రకాశంగారిపైన, ఆయన మంత్రివర్గంపైన తమ ఫిర్యాదులను, ఆరోపణలను పరిశీలించదగు అవకాశాన్ని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి కలిగించివుండేవారు" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యసంఘం ఫిబ్రవరి 17వ తేదీని ఆచార్య ఎన్. జి. రంగాగారి అధ్యక్షతను రాజమండ్రిలో సమావేశమై ఆమోదించిన దీర్ఘ తీర్మానం తెలియజేస్తున్నది.

ఆ తీర్మానం పాఠ మిది:

"మదరాస్ లెజిస్లేచర్ పార్టీలోని కాంగ్రెస్ సభ్యులు ప్రతిపాదిస్తున్న విశ్వాసరాహిత్య తీర్మానం నోటీసును మేము జాగ్రత్తగా పరిశీలించాం. ప్రకాశంగారు మదరాసు రాష్ట్ర ప్రధాన మంత్రిత్వం స్వీకరించి ఇప్పటికి పదిమాసాలయింది. అప్పటినుంచీ ఆయన కాంగ్రెస్ సిద్ధాంతాలనేమి, కార్యక్రమాన్నేమి ఆచరణలో పెట్టేసందర్భాన విప్లవాత్మకమైన, నిర్మాణాత్మకమైన విధానాలను అవలంబించడానికే యత్నిస్తూవచ్చారు. దీనికి మేము ఆయనను అభినందిస్తున్నాం.

"అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్, గాంధీజీలు సూచిస్తూ వచ్చిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని అమలుజరపడానికి ఆయన యత్నించడం ముదావహమైన విషయం. ఉదాహరణకు ఖాదీప్రణాళిక, హరిజనోద్ధరణ, జమీందారీ విధానం రద్దుచెయ్యడం మొదలైనవి ఎన్నిటికో ప్రధానమంత్రే బాధ్యుడు. దీనికి మనం ఆయనను ప్రశంసించక తీరదు.

"కాంగ్రెస్ మంత్రివర్గం అధికారంలోనికి రావడంతో దారిద్ర్యం, ప్రజోపయోగకరమైన వస్తుసామగ్రి విషయంలో కొరవ, అధికారులలో లంచగొండితనం మొదలైన అనర్థాలు తొలగిపోగలవని ప్రజలు ఆశించారు.

"నిజానికి ఈ సందర్భంలో ప్రజల ఇక్కట్లు విశేషంగా తొలగలేదు. అయితే, దొంగమార్కెట్ వ్యాపారం, అనవసరమైన కంట్రోల్ ఉత్తరువులు చెయ్యడం విషయంలో మట్టుకు కేంద్రప్రభుత్వానికి ఎంత బాధ్యత వున్నదో, అంతబాధ్యత రాష్ట్రప్రభుత్వం పైనకూడా వున్నదని మేము గ్రహించక పోలేదు. యుద్ధకాలపు పరిపాలనఫలితంగా ఏర్పడిన ఈ అనర్థకర విధానం రాష్ట్రీయ, కేంద్రప్రభుత్వాలకు రెండింటికీ కూడా సంక్రమించింది.

"ఆహారధాన్యాల ధరవరలు రైతులకు ఎంత మాత్రం లాభకరంగా లేవని మేము పదేపదే మంత్రివర్గానికి తెలియజేస్తూ వచ్చాం. నిత్యం అవసరమైన వస్తుసముదాయానికి, రైతుజనం ఎంతో ఇబ్బందిపడుతున్నారని, ఈ వస్తువుల విషయమై కొరవ ఏర్పడడంవల్ల, బ్లాక్ మార్కెట్ ధరలకే వాటిని కొనుక్కోవలసి వస్తున్నదని సూచించాం.

"అయితే, ఇటీవల జరిగిన రెండు ఆహార సమావేశాలకు నిమ్మట, ఆహార ధాన్యాల ధరవరలు అసంతృప్తికరంగా వుండడానికేమి, గుడ్డ, మొదలైనవాటి విషయంలో కరువు ఏర్పడడానికేమి బాధ్యత ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వానిదేనని తేల్చామైంది.

కాంగ్రెస్ సంఘాలతో సహకారం

"మంత్రివర్గం, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు పరస్పర సామరస్య, సహకారాలతో కృషిచేసే పక్షంలో, ప్రజలకు మరింతగా సేవచెయ్యడానికి అవకాశం కలగగలదని ప్రధాన మంత్రికి, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ సంఘాలకు కూడా ఇదివరకే తెలియజేశాం.

"నిర్మాణాత్మకమైన మా ప్రతిపాదనను అమలుజరపడానికి యత్నిస్తానని ప్రధానమంత్రి మాకు వాగ్దానం చెయ్యడం సంతోషకరమైన విషయం.

"ఆదినుంచీ మంత్రివర్గం చేస్తూవచ్చిన [illegible] ప్రతిపాదనలపైన, చెయ్యబూనిన [illegible] మేము నిర్మాణాత్మక [illegible] వచ్చాం. ప్రజల అవసరాలను, ఆశయాలను గురించి సూచిస్తూ వచ్చాంకూడా. మా విమర్శలను ప్రధాని హర్షిస్తూ వచ్చారు.

విశ్వాసరాహిత్య ప్రతిపాదన

"మద్రాసు లెజిస్లేచర్ పార్టీలోని కొంతమంది సభ్యులు హఠాత్తుగా ప్రధానికి వ్యతిరేకంగా విశ్వాసరాహిత్యాన్ని ప్రతిపాదిస్తూ ఆందోళన చెయ్యటంపట్ల మాకు ఆశ్చర్య విభ్రాంతులు కలిగినవి. ఈ సభ్యులు తమ నియోజకవర్గాలలో ప్రజల ఇక్కట్లు తొలగించడంసందర్భాన కాంగ్రెస్ మంత్రివర్గం చేసిన నిర్మాణాత్మక సూచనలను అమలుజరపడంలో వైఫల్యం పొందినట్లు మేము గమనిస్తూ వచ్చాం. ఒక్క ప్రజారోగ్యశాఖ, [illegible] విషయంలో తప్ప, రాష్ట్రమంత్రివర్గం ఇతర విధిమార్గాలలోను అనుసరించిన విధానాన్ని, కార్యక్రమాన్ని వీరు ఎట్టి ఆక్షేపణను, విమర్శను చెయ్యకుండా ఆమోదించారు.

రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలను సంప్రదించలేదు.

"ఈ పరిస్థితులలో వీరు అంతటి కలంపుగా విశ్వాసరాహిత్య ప్రతిపాదనను [illegible] ఆందోళన సాగించడం కాంగ్రెస్ ప్రతిష్ఠను, ప్రాబల్యాన్ని తగ్గించివేయగలవనే మేము అభిప్రాయపడుతున్నాం.

"ఇటువంటి తీవ్రచర్యకు పూనుకోవలసిన అవసర మేమువచ్చిందో, తాము ఎన్నుకొన్న నాయకుడు కాంగ్రెస్ ప్రతిష్ఠను ఏ విధంగా తగ్గించివేశాడో, ఏ సందర్భంలో ఆయన కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధంగా వర్తించాడో దానిని వీరు ప్రకటించలేదు.

"తమ యోచనలను గురించి కొందరువిడి ప్రజలకు, పత్రికలకు తెలియజేయడానికి పూర్వం తమ తమ ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాలతోను, అఖిలభారత కాంగ్రెస్‌కార్యసంఘ నాయకులతోను సంప్రదించి వుండవలసింది."

"ప్రజాస్వామ్య సూత్రబద్ధమైన, న్యాయమైన అటువంటి మార్గాన్ని వీరు అనుసరించక, వీరు 114 గురు సభ్యులు సంతకాలుగల పత్రంతో

(మిగతా 4 వ పేజీలో)

[illegible]ంగ్ బుణాలు

[illegible] సందర్భంలో యుద్ధ [illegible] విషయం ఆలోచిస్తారు

లండన్, ఫిబ్రవరి 18— [illegible]

[నె]హ్రూ లేఖల విషయమై బ్రిటిష్ మంత్రివర్గ సభ

పరిషత్తును బహిష్కరిస్తూ, తాత్కాలిక ప్రభుత్వంనుంచి వైదొలగని లీగ్ చర్యపై చర్చ

లండన్, ఫిబ్రవరి 18— [illegible]ను ముస్లిం లీగ్ బహిష్కరిస్తూనే వుంటే, తాత్కాలిక ప్రభుత్వంలో దాని ప్రతినిధులు వుండడానికి వీలుకాదని కాంగ్రెస్‌పార్టీ చేసిన [illegible] ఫలితంగా యేర్పడిన సమస్యను బ్రిటిష్ మంత్రివర్గం నేటి సమావేశంలో యోచించినట్లు తెలుస్తున్నది.

[illegible] కాంగ్రెస్‌వారు చేసిన వ్యాఖ్యానం లార్డ్ పెథిక్-లారెన్స్‌కు పంపబడినది. ముస్లిం లీగ్ వ్యాఖ్యానాలు కూడా [illegible] వాటిపై మంత్రివర్గం చర్చించడం [illegible] ఈ ప్రశ్నపై ఏదో నిర్ణయానికి [illegible] కామన్సుసభలో [illegible] తెలుపగలరని ఆశించబడుతున్నది.

ఓర్మి వహించమని నెహ్రూకు లాస్కీ హితవు

[illegible] సంవత్సరం బ్రిటిష్ కార్మికపక్షం అధ్యక్షుడు ప్రొఫెసర్ హెరాల్డ్ లాస్కీ నిన్న ఒక [illegible] యీ విధంగా తెలిపారు:

"ఇండియా సమస్యపై సమాధానం కుదరని [illegible] ఆ బాధ్యతను మాపై పెట్టడానికి వీలు [illegible] అభిప్రాయం. ఆ బాధ్యత [illegible]. అందుచేత, ఏదో పొరపాటును సంబంధించడంగాని, తటస్థంగా వుండడంగాని [illegible].

[illegible] ప్రజాపరిషత్తునేమి, దానిద్వారా బ్రిటిష్ [illegible] బెదిరించి, పాకిస్థాన్ పొందుకోజాలరు.

ఇది యిలావుండగా, బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించేవరకు పండిట్ నెహ్రూ ఇంత [illegible] ఓర్మి నే ప్రదర్శించగలడని [illegible]. పండిట్ నెహ్రూ ఓర్మి వహించడం [illegible] అని నా అభిప్రాయం."

[illegible] కన్సర్వేటివ్ సభ్యుడు గాడ్‌ఫ్రే [illegible] అన్నారు:

"[illegible] జరుగుతున్న వకాలలో ఒకదానితరఫున [illegible] సమ్మతంకాదు. ఏ యితరదేశంలో [illegible] పార్టీ విభేదాలవిషయంలో కన్సర్వేటివ్ సభ్యులు ఒకరిపట్ల వేరొకరికి నా నమ్మకం.

"భారత రాజకీయపక్షాలు మతవిద్వేషాల్ని రెచ్చగొట్టడంవల్ల కలిగే ఉపద్రవాన్ని వారు గుర్తించాలని మాత్రమే మా అర్థన. ఇండియన్ నాయకులు [illegible] మా కోరిక. ఇండియన్ రాజకీయపక్షాలు ఒకదానిపై ఇంకొకటి విజయం పొందాలని పట్టుదలతో వృథాకాలయాపన చెయ్యడం కేవలం పొరపాటు.

"పార్టీ విభేదాలు రాజకీయాభివృద్ధికి మాత్రమే కాక, ప్రజాబాహుళ్యం సామాన్య జీవితానికి కూడా ప్రతిబంధకం కాగలదు.

"ఇండియాను చీలించి పాలించచూస్తున్నదని బ్రిటన్‌పై తిరిగి నింద మోపబడితే, ఆ తప్పిదం ఇంతమాత్రం కన్సర్వేటివ్ పార్టీది కాజాలదు. బ్రిటిష్ పార్లమెంటు సభ్యులందరు ఇదేవిధంగా భావించగలరని నా నమ్మకం."

బ్రిటన్ నేడే ఒక ప్రకటన చేస్తుందా?

అట్లీయే ఒక ప్రకటన చేయవచ్చునట

లండన్, ఫిబ్రవరి 18— రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ యీ క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"లీగ్-కాంగ్రెస్ వివాదవిషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించు విధానం బహుశా గురువారంనాడు ప్రకటించబడగలదు.

"కాంగ్రెస్-ముస్లిం లీగ్ వివాదంపై నేడు బ్రిటిష్ మంత్రివర్గం నిర్ణయం చేసినట్లు నమ్మబడుతున్నది. అయితే, ఈ నిర్ణయం వివరాలు అతిరహస్యంగా వుంచబడ్డాయి. దీనిని ప్రధాని అట్లీ స్వయంగా ప్రకటిస్తారని, అదే సమయంలో ప్రభువులసభలో లార్డ్ పెథిక్-లారెన్స్ ప్రకటించగలరని భావించబడుతున్నది.

"ప్రజాపరిషత్తులో ముస్లిం లీగ్ ప్రవేశించకపోవడంవలన, భారత రాజ్యాంగ విధాన రచనకేకాక, కాంగ్రెస్-లీగ్ మిశ్రమ మంత్రివర్గం పనిచెయ్యడానికి కూడా ఇంతకుముందుకంటె ఎక్కువ అవరోధంగా వుంటున్నదని రాజకీయవర్గాలవారు నమ్ముతున్నారు.

"ఇండియాలో స్థిరమైన జాతీయప్రభుత్వం యేర్పడాలంటే, ఆ ప్రధాన రాజకీయపక్షాల రెండింటి మధ్య సమాధానం సాధించడంమూలంగా మాత్రమే సాధ్యపడగలదనే విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నొక్కి చెప్పగలదని రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

"తాత్కాలిక ప్రభుత్వం [illegible] కొనసాగగల అవకాశమున్నదనేది కూడా [illegible] ఏమీ అనుకోవడం లేదు.

"భారత విధాన సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం పార్లమెంటుకు వైట్ పేపర్ రూపంలో అందచేయబడగలదని తెలుస్తున్నది."



కృష్ణా సీలింగ్ ఫ్యానులు
తిరువాన్కూరు సంస్థానమువారిచే పరీక్షింపబడి, ఆమోదింపబడినవి
ప్రతిచోటను అమ్మబడును
కృష్ణా ఇంజనీరింగ్ వర్క్సు
జి. టి. రోడ్డు - - అమృతసర్
ఎస్. ఎన్. చార్లు, F.R.E.S. (LONDON), గాంధీ నగర్, బెజవాడ

బెజవాడలో నివేశస్థలం అమ్మకము

బెజవాడ హనుమన్తుపేటలోని R S. No 959 పాత వార్డు నెం. 19 క్రొత్తవార్డు నెం. 18 లోని బ్లాకు నెం 32 రు 768 చ॥ గజములు (ఏడువందల అరవైయెనిమిది చ॥ గజములు) విస్తీర్ణముగల నివేశన స్థలము అమ్మకమునకు సిద్ధముగానున్నది. వలయువారు ఈ క్రింది విలాసమునకు వచ్చి ముఖతః వ్యవహారము పరిష్కరించుకొనవలెను. ఉత్తర ప్రత్యుత్తరములు జరుగవు

చల్లపల్లి రంగారావు, పిఠాపురం

నోటీసు

మండపా సంస్థానం అడవులలో "పియ్యారి" లేక "అడ్డ" ఆకులను ఒకసంవత్సరం 1-3-47 నుంచి 29-2-48 వరకు పోగుచేసుకుని తీసుకుపోగల హక్కు 25-2-47 మధ్యాహ్నం 3 గంటలకు మండపా దివాన్ ఆఫీసులో బహిరంగ వేలంలో విక్రయించబడుతుంది.

వేలంలో పాల్గొననలచినవారు (అర్హతగలిగినవారు మాత్రమే పాల్గొనాలి) ఎర్నెస్టుమనీక్రింద రు 100/- డిపాజిట్ చెయ్యాలి. గెలుపొందినవారు ఎర్నెస్టుమనీకాక, మొత్తం సొమ్ములోసగం, వేలం కాగానే సంస్థానం ట్రెజరీలో చెల్లించాలి. మిగిలినది మూడు సమాన వాయిదాలలో చెల్లించవలెను. ఎర్నెస్టుమనీ కడసారి వాయిదాలో చెల్లుపెట్టుకోబడుతుంది.

వేలానికి ముందుగా విక్రయ షరతులు ప్రకటించబడుతవి. దివాన్, మండపా.

నోటీసు

1947-48 సంవత్సరానికి ఎస్టాబ్లిషును సప్లయి చేయుటానికి పెంబలిరింగు టెండర్లకు సీల్డు టెండర్లను స్టేషనరీ సూపరింటెండెంటు 1947 మార్చి 18 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు స్వీకరిస్తారు. టెండర్ షరతులు మొదలయిన వివరాలకు ఈ దిగువ సంతకంచేసిన వారిపేరు స్టేషనరీ ఆఫీసు, గిండీ (నరసు నగర్) సైదాపేట పోస్టు అని వ్రాయండి.

(సం) ఆర్ సిద్ధికీ, స్టేషనరీ అసిస్టెంటు సూపరింటెండెంట్, మద్రాసు

కావలెను

అన్నయము స్కూల్ పైనలువరకు చదువుకున్న వ్యాపారి యువకుడు మద్రాసులో పనిచేయుటకు (వేతనం రు. 45/-) కావలెను. పోస్టుబాక్సు నెం. 247, c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

కేంద్ర ప్రభుత్వ విద్యావిధానం

పత్రికా విలేఖరుల సమావేశంలో మౌలానా ఆజాద్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

మౌలానా ఆజాద్ (తాత్కాలిక ప్రభుత్వ విద్యాశాఖ సభ్యుడు) నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ముమ్ముందు తమ శాఖ అవలంబించదలచిన విధానాన్నిగురించి విశదపరిచారు. ఒక జాతీయ వస్తుప్రదర్శనశాల స్థాపన, పరిశోధనలకు నిధుల కేటాయింపు, రేడియో చలనచిత్రాలద్వారా వయోజన విద్యాప్రచారం మున్నగు కార్యక్రమాలను తమశాఖ తలపెట్టినట్లు మౌలానా ఆజాద్ సూచించారు.

పాతవిధానంలో మతవిద్యా బోధనం ఆవశ్యకతను మౌలానా ఆజాద్ నొక్కిచెబుతూ, మన దేశంలో ప్రస్తుతం కొన్ని విద్యాసంస్థలలోని బోధనపద్ధతులు విద్యార్థులలో విశాలదృక్పథాన్ని, ఐకమత్యాన్ని కలిగించడానికి బదులు, సంకుచిత దృక్పథాన్ని, విద్వేషభావాలను ఏర్పరుస్తున్నవన్నారు. మతప్రధానమైన విశ్వవిద్యాలయాలు దేశానికి కీడు అపచారంచేస్తాయి. కాబట్టి, వాటి స్థాపనను ప్రోత్సహించకూడదన్నారు. యుద్ధకాలంలో విద్యనేర్చుకున్న 20 లక్షలమంది సైనికుల సదుపాయం నిమిత్తం హిందుస్థానీ గ్రంథాలను ఇంగ్లీషు అక్షరాలలో ముద్రించడం అత్యవసరమని మౌలానా ఆజాద్ సూచించారు.

మద్రాసు కౌన్సిల్ అధ్యక్షుని వేతనాభివృద్ధికై బిల్లు

మద్రాసు, ఫిబ్రవరి 18—

మద్రాసు కౌన్సిల్ అధ్యక్షుని వేతనం 500 రూపాయలనుంచి వేయి రూపాయలు చేయడానికి, డిప్యూటీ ప్రెసిడెంటు వేతనం రు 300/ల నుంచి రు 500/లకు పెంచడానికి మద్రాసు వేతనాదిక చట్టం సవరణబిల్లు ఈ సారి అసెంబ్లీలో ప్రభుత్వంవారు ప్రవేశపెట్టనున్నారని తెలుస్తున్నది.

వినోదాలపై పన్ను హెచ్చింపు

మద్రాసు, ఫిబ్రవరి 18—

వినోదాలపై పన్ను యిప్పుడున్నదానిమీద మూడోవంతు యెక్కువచేయవలెనని ప్రభుత్వంవారు ఉద్దేశించారు. అందుకుగాను త్వరలో ఒక సవరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. అక్టోబర్ 1 నుంచి మరి యెనిమిదిజిల్లాలలో మద్యనిషేధం ప్రవేశపెట్టనున్నందున తరుగుబోయే ఆదాయాన్ని యీ విధంగా భర్తీచేయవలెనని ప్రభుత్వం ఉద్దేశించింది.

మద్రాసు కార్పొరేషన్‌కమీషనర్

సి. నరశింహంగారి నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 18—

ప్రస్తుతం మద్రాసు కార్పొరేషన్ డెప్యూటీ కమీషనర్‌గా వున్న రావ్‌సాహెబ్ సి నరశింహంగారిని తాత్కాలికంగా కార్పొరేషన్ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1947 ఫిబ్రవరి 20, గురువారం

స్పష్ట కర్తవ్యం

భారత ప్రతిష్టంభనంపై బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన వెలువడ్డంలో ఇక విలంబన జరగబోదట. ఈ ప్రకటన విషయమై బ్రిటిష్ మంత్రివర్గం నిన్నటి తన సమావేశంలో చర్చించిందట కూడా.

ప్రస్తుత ప్రతిష్టంభన సందర్భంలో కాంగ్రెసు, ముస్లిం లీగ్‌ల వైఖరులు సుస్పష్టమైనవే.

ఈ కిందిదే క్లుప్తంగా కాంగ్రెస్ వైఖరి:

"అమాత్య ప్రణాళికను ఆమోదించినవారికే తాత్కాలిక ప్రభుత్వంలో స్థానం. మేము అమాత్య ప్రణాళిక ఆమోదించాము; తాత్కాలిక ప్రభుత్వంలో చేరాము. తాను కూడా అమాత్యప్రణాళికను ఆమోదించ గలనని చెప్పి, ముస్లింలీగ్ తాత్కాలిక ప్రభుత్వంలో చేరింది. కాని, దాన్ని ఆమోదించనే లేదు. అంచేత లీగ్ ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంనుంచి తొలగించాలి. ఆ పని జరగకపోతే, మేమే తొలగిపోతాము."

కాగా, ముస్లింలీగ్ వైఖరిని సంగ్రహంగా ఈ కింది విధంగా పేర్కొనవచ్చు:

"మేము అమాత్య ప్రణాళికను ఆమోదించనిమాట నిజమే. కాని, దాన్ని కాంగ్రెసు వారైనా ఆమోదించ లేదు. అందువల్ల తాత్కాలిక ప్రభుత్వంలో వుండడానికి వారికెంత అధికారం కలదో మాకుకూడా అంత అధికారం కలదు. లేదా, వారికెంత అధికారం లేదో, మాకుకూడా అంత లేదు."

ఇప్పుడిక బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించవలసిన ప్రశ్న "కాంగ్రెస్ అమాత్య ప్రణాళికను ఆమోదించిందా, లేదా?" అనే.

ఈ ప్రశ్నకు "ఔ"నని సమాధానాన్ని చెప్పగలిగితే, తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్‌ను వైదొలగమని బ్రిటన్ చెప్పాలి. "లేదు" అని చెప్పవలసివస్తే, కాంగ్రెసు, ముస్లిం లీగ్‌లను రెండిటిని వైదొలగిపొమ్మని చెప్పాలి. ఇదితప్ప వేరే దారిలేదు.

ఈ దారిని నడవనొల్లక "మీ విభేదాలు మీరేసద్దుబాటు చేసుకోవలసింది" అని అకును అందక, పోకను పొందక బ్రిటిష్ ప్రభుత్వం హితబోధ చేయబోతే, అది ముస్లిం లీగ్‌వారి నేమోగాని, కాంగ్రెసు వారిని సంతృప్తిపరచబోదు.

కాంగ్రెసు, ముస్లిం లీగ్‌లు తమ విభేదాలను తామే పరిష్కరించుకొనగలిగివుంటే, అసలు అమాత్య ప్రణాళిక దేనికి? వైస్రాయి అధ్యక్షునుగా తాత్కాలిక ప్రభుత్వం దేనికి?

ఆ రెండింటికీ ఒడంబడికే సాధ్యపడివుంటే, బ్రిటన్ ఈసరికి చాప చుట్టుకుని వుండేదికాదా? తిష్ఠమత్తి వుండేదికాదా?

కాంగ్రెసు లక్ష్యాలు వేరు; ముస్లిం లీగ్ లక్ష్యాలు వేరు.

ఒకదాని లక్ష్యం ఏకభారతదేశం, ఏక భారతజాతి; రెండవదాని లక్ష్యం ఒక ముస్లింజాతి, వేరొక హిందూజాతి; ఒక పాకిస్థాన్, ఒక హిందూస్థాన్.

ఒకదాని లక్ష్యం మత విభేదాలకు అతీతమైన విశాలజాతీయత, రెండవదానికి మత విభేదాలే ప్రాతిపదికగాగల సంకుచిత ప్రయోజన సాధన.

ఒకటి "ఆజాద్ హింద్" సాధనకు ప్రజాశక్తిపై ఆధారపడగోరితే, రెండవది "పాకిస్థాన్" సాధనకు విదేశీయ ప్రభుత్వపు ఉనికిపై ఆధారపడ గోరుతుంది.

ప్రాక్పశ్చిమ దిశలను పోలినవి ఈ లక్ష్యాలు; ఉత్తర, దక్షిణ దిశలను పోలినవి ఈ విభేదాలు; స్వర్గపాతాళాలను పోలినవి ఈ దృక్పథాలు.

అయినప్పుడు మీలో మీరు సరిపెట్టుకోమనడం సబబు కాగలదా?

బ్రిటిష్‌వారు అసలు దేశంనుంచి లేచిపోయి, ఆమీదట అమాట అంటే మాత్రం అది సబబే కాగలదు.

అప్పుడు కొంతకాలం వివాదం తప్పకపోయినా, కల్లోలమే, బహుశా అంతర్యుద్ధమే తప్పకపోయినా, కొద్ది నెలలలోనే ఏదో ఒక పరిష్కారం విధిగా జరిగి తీరుతుంది.

కాని, బ్రిటిష్‌వారు తాము శాంతియుతంగా పరిష్కారంచేసిన మీదట గాని వైదొలగమంటున్నారు. అయినప్పుడు "మీతగవు మీతే తీర్చుకోండి; మేము జోక్యం కలిగించుకోము" అని చెప్పడంలో అర్థం లేదు.

ఈ మాటనే బ్రిటన్ చెబితే, దాని చిత్తశుద్ధినే శంకించవలసి వస్తుంది. అది రెండు నాల్కలతో మాట్లాడుతున్నదని అనుకోవలసి వస్తుంది.

ఇది ఏదీ కాకుండా తిరిగి ఏవేవో రాయబారాలనీ, తిరిగి వ్యాఖ్యానాలనీ బ్రిటన్ విలంబన చేస్తే అదీ దుస్సహమే.

తాత్కాలిక ప్రభుత్వ సభ్యులలో తక్కిన వారందరు ఏటికి లాగుతుంటే, లీగ్‌సభ్యులు కోటికిలాగడం వల్ల ఆ ప్రభుత్వం స్థాపనోద్దేశాలకే భంగం వాటిల్లుతున్నది. అంచేత ఈ తతంగానికి స్వస్తిచెప్పడానికి బ్రిటన్ పూనుకొనకపోతే, కాంగ్రెసు పూనుకుతీరుతుంది.

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం

ప్రభుత్వం బిల్లు ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 18—

మద్రాసు ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టదలచిన (1947 మద్రాస్ మెయింటెనెన్స్ ఆఫ్ పబ్లిక్ ఆర్డర్) మద్రాసు ప్రజాశాంతి రక్షణ బిల్లు వివరాలను నిన్నటి ఫోర్టు సెంట్ జార్జి గెజెట్‌లో ప్రకటించారు.

ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ప్రజారక్షణకు భంగకరంగా ఉండేవారిని డిటెన్షన్‌లో ఉంచడానికి, సాముదాయిక జరిమానాలను వసూలుచేయడానికి, సభలు-ఉత్సవాలు నిరోధించడానికి, అవసరమైన సర్వీసుల ననుపులో ఉంచుకోడానికి అధికారాలు గలిగివుంటుంది.

ఇది చెన్నరాష్ట్రానికంతకు వర్తిస్తుంది. వెంటనే ఆచరణలోకివస్తుంది. ఒక సంవత్సరం ఆచరణలో ఉంటుంది. కాని అవసరమైతే ఫోర్టుసెంట్ జార్జిగెజెట్‌లో ప్రకటించి మొత్తంమీద మరి ఒక సంవత్సరం యెక్కువగాకుండా ఆచరణలో ఉండేటట్లు చేయవచ్చు.

ఈ చట్టంప్రకారం సద్భావంతో యేదైనా చర్య జరిపినప్పుడు న్యాయస్థానాలలో యెట్టిచర్యగాని యెవరిమీదను, రాష్ట్ర ప్రభుత్వంమీదను జరపలేదు.

ఈ చట్టం కారణోద్దేశాలను వివరిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలుగజేస్తూ అల్లరులకు కారకులైనవారిపై వెంటనే సకాలంలో తగినచర్య తీసుకోడానికి యిప్పుడున్న న్యాయశాస్త్ర నిబంధనలు చాలనందున, యీ శాసనం చేయవలసి వచ్చిందని తెలియజేశారు. అప్పట్లో శాసనసభ సమావేశం కానందువల్ల వెంటనే చర్య తీసుకొనవలసి వచ్చినందువల్ల గవర్నరు మంత్రులసలహాతో 1947 మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సును ప్రకటించవలసి వచ్చింది. ఈ ఆర్డినెన్సు శాసనసభ సమావేశమైన ఆరు వారాలకు రద్దవుతుంది ఇప్పుడు శాసనసభ సమావేశమైనందువల్ల ఆర్డినెన్సు నిబంధనలలో కొద్దిపాటి మార్పులతో యీ చట్టం చేయనుద్దేశించబడింది. ఆర్డినెన్సు క్రిందనున్న అధికారాలను యీ చట్టం ద్వారా ప్రభుత్వం ఆచరణలో పెడుతుంది.

ఈ చట్టంప్రకారం పోలీసుఆఫీసరు అనుమానమున్నవారిని వారంటులేకుండా అరెస్టు చేయవచ్చు. ఏదైనా ఒకఇల్లు, ఆవరణం మొదలైనవి ప్రజారక్షణకు విరుద్ధవిధంగా ఉపయోగింపబడుతుందని అనుమానం కలిగితే దాన్ని సోదాచేయడానికి అధికారాన్ని ఒక ఆఫీసరుకు ప్రభుత్వం యీయవచ్చు.

ప్రజాశాంతి రక్షణ నిమిత్తం పత్రికా సంపాదకులు, ప్రచురణకర్తలు తాము ప్రచురించే విషయాలు ముందుగా ఒకఅధికారి పరిశీలనకు పంపవలసిందిగా ఉత్తరువు చేయవచ్చు. ఒకవిషయం యేదైనా ప్రచురించరాదని నిషేధించవచ్చు.

పంజాబ్‌లో రాజీకి లీగ్ షరతులు

గవర్నర్‌తో నజీముద్దీన్ సమావేశం

లాహోర్, ఫిబ్రవరి 18—

ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడు, అఖిలభారత ముస్లిం లీగ్ కార్యాచరణ సంఘ సభ్యుడు అయిన క్వాజా నజీముద్దీన్, పంజాబ్ గవర్నర్ ఆహ్వానంపై నేటి ఉదయం ఆయనను కలుసుకొని ప్రస్తుత పంజాబ్ పరిస్థితినిగురించి గంటన్నరసేపు చర్చించాడని తెలుస్తున్నది.

ముస్లిం లీగుకు, పంజాబ్ ప్రభుత్వానికి రాజీ కుదరాలంటే, రాష్ట్రమంతట ప్రజా పౌర స్వాతంత్ర్యాలను నిషేధిస్తూ విధించిన ఉత్తరువులను రద్దుచెయ్యడం, పంజాబ్ ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సును రద్దుచేసి, దానిస్థానే ఒక సక్రమమైన చట్టాన్ని అమలుపరచడం, అరెస్టుచేయబడిన ముస్లిం లీగ్ నాయకులను, ప్రచారకులను విడుదలచెయ్యడం అనేషరతులకు ప్రభుత్వంముందు అంగీకరించాలని క్వాజా నజీముద్దీన్ గవర్నర్‌కు స్పష్టంచేశాడని తెలుస్తున్నది అయినా, ప్రభుత్వం ప్రతిపాదించిన షరతులను జైలులోవున్న లీగ్ నాయకులకు తెలియజేస్తానని అతడు గవర్నర్‌కు తెలియజేశాడని కూడా తెలుస్తున్నది.

నేటి సాయంకాలం పంజాబ్ ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును ధిక్కరిస్తూ ఇక్కడొక ఊరేగింపును బయలుదేర దీసినందుకు పంజాబ్ పోలీసువారు 120 మందిని అరెస్టుచేశారు.

నేటి మధ్యాహ్నం పంజాబ్ అసెంబ్లీభవనం వెలుపల ముస్లింలీగ్ పార్లమెంటరీబోర్డు కార్యదర్శి రాణా వలీ-ఉల్-హమ్మద్ అరెస్టు చేయబడ్డారు.

పంజాబ్‌లో లీగ్ సమస్యా పరిష్కారానికి వైస్రాయి యత్నం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

ప్రభుత్వానికి—పంజాబ్ ముస్లిం లీగుకు మధ్య సమాధానం కుదర్చడానికి కొంతకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నవని ఇప్పటి అభిజ్ఞవర్గాల ద్వారా రూఢిగా తెలుస్తున్నది. ఈ సందర్భంలో, ఢిల్లీ అసెంబ్లీ లీగ్‌పక్ష ఉపనాయకుడు మిస్టర్ క్వాజా నజీముద్దీన్ వైస్రాయి లార్డ్ వేవెల్‌ను రెండు సార్లు సందర్శించాడు.

పంజాబ్‌లో శాసనోల్లంఘనోద్యమం విరమించబడేనిమిత్తం వైస్రాయి కొన్ని పరిష్కారసూచనలను పంజాబ్ గవర్నర్ సర్ ఇవాన్ జంకిన్స్‌కు పంపించాడని తెలుస్తున్నది.

ఈ విషయమై మిస్టర్ నజీముద్దీన్‌తో చర్చించడానికి పంజాబ్ గవర్నర్ తన సంసిద్ధతను ప్రకటించాడు. తత్ఫలితంగా ప్రస్తుతం పంజాబ్‌లో సంప్రదింపులు సాగుతున్నవి.

ఈ శాసనోల్లంఘనోద్యమం కొనసాగించబడడానికి మిస్టర్ జిన్నా సుముఖుడుగా లేడని కూడా నమ్మకంగా తెలుస్తున్నది. అందుచేతనే, రైళ్ల రాకపోకల కల్యంతరం కలిగించడం లీగ్ అనుమతించిన కార్యక్రమం కాదని ప్రకటనలు చేయబడ్డాయి. రైళ్ల రాకపోకలకు అనవసర అంతరాయం కలగకుండాను, విధ్వంసనక్రియలు జరగకుండాను తగిన గట్టిచర్య తీసుకోబడుతున్నది. లీగ్‌నాయకులు ప్రతిష్ఠకోసం ఉద్యమాన్ని ఉపసంహరించుకోడానికి సంసిద్ధంగానే వున్నారని, ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సు, ఉద్యమం పొక్కపారే ఉపసంహరించుకోబడాలని వారు కోరుతున్నారని ఇక్కడ విశ్వసించబడుతున్నది.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

లాహోర్, ఫిబ్రవరి 17—

గత రెండురోజులనుంచి రావల్పిండి, లాహోర్‌ల మధ్య నడిచే మెయిలు, ప్యాసింజరు బండ్ల రాకపోకలకు అత్యంతరం కలిగించబడుతూ వచ్చిందని నేడు పంజాబ్ ప్రభుత్వం వారు ప్రకటనచేసింది. ఇంజన్‌కు, కొన్ని పెట్టెలకు మధ్యవుండే లంకెలు తొలగించబడి, వాక్యూమ్ పైపు పాడుచెయ్యబడడంవల్ల, నిన్న రాత్రి ఫ్రాంటియర్ మెయిలు సుమారు అయిదుగంటలసేపు ఆగిపోయింది దీనిఫలితంగా, ప్రభుత్వ ఆస్తిరక్షణ నిమిత్తం రైల్వేరక్షణ విధానంక్రింద మూడు కంపెనీల సైనికులను, అవసరపు పోలీసుదళాన్ని ప్రభుత్వం రైల్వేలైను పొడుగునా కాపలా వుంచవలసివచ్చింది.

ట్రెయిన్‌పై లీగ్‌పతాక స్థాపన

ఇవాళ ఉదయం సుమారు అరువదిమంది ముస్లింవిద్యార్థులు లాహోర్‌కు రెండు మైళ్ళదూరంలో యు పి. ఫ్రాంటియర్ మెయిలును ఆపుచేసి, దాని ఇంజన్‌పై ముస్లిం లీగ్ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

ఈ విద్యార్థులు లాహోర్ రైల్వేస్టేషన్‌లో మెయిలుబండి ఎక్కి, అది రెండుమైళ్లు నడిచిన తరువాత గొలుసులాగి దానిని ఆపు చేయించారు. వెంటనే వారు ఇంజన్‌పై వారి లీగ్ జెండాను నాటించారు. రైలులో వున్న ఇద్దరు పోలీసులు వచ్చి వారిని వారించడానికి ప్రయత్నించారుగాని, ప్రయోజనం లేకపోయింది. ట్రెయిన్‌లోని బ్రిటిష్ గార్డు, ఇంజన్ డ్రైవరు ఆ లీగ్‌పతాకానికి వందనం చెయ్యకపోతే, బండిని కదలనివ్వమని ముస్లిం విద్యార్థులు పట్టుపట్టారు. పిమ్మట గార్డు, డ్రైవరు లీగ్ పతాకానికి వందనంచేశారు, రైలు కదలనిచ్చారు.

ఈ సంఘటనకారణంగా రైలు ఒక గంటసేపు ఆగిపోవలసి వచ్చింది.

లీగ్ నాయకుల విజ్ఞప్తులు

నడుస్తున్న రైలుబండ్లను గొలుసులులాగి ఆపుచేసే కార్యక్రమం ప్రారంభించవద్దని పంజాబ్ ముస్లిం లీగ్ తాత్కాలికాధ్యక్షుడు మౌలానా దావూద్ ఘజ్నవీ పంజాబ్ ముస్లిములకొక విజ్ఞప్తి చేశారు.

లీగ్ నాయకులచే ఆదేశించబడినదానికి మించి తమ ఉద్యమాన్ని హద్దుమీరి పోనీయ్యవద్దని నేటి సాయంకాలం తాత్కాలికప్రభుత్వం ఆరోగ్యశాఖ సభ్యుడు మిస్టర్ ఘజ్నఫర్ అలీఖాన్, క్వాజా నాజిముద్దీన్ కలిసి పొక సంయుక్త ప్రకటన చేశారు.

ఉపాధ్యాయుల వేతనాలు

స్వల్పంగా పెంచుతూ మద్రాసుప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు ఫిబ్రవరి 18—

ప్రభుత్వ పాఠశాలలలోను, స్థానిక శాఖలలోను గల ఉపాధ్యాయుల జీతాల విషయంలో కొన్ని మార్పులను చేస్తూ, మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది నిర్ణయాలను ప్రకటించారు:—

మునిసిపల్, స్థానికశాఖల ఉపాధ్యాయులు

ఎలిమెంటరీ స్కూళ్లు —

(1) హెడ్ మాస్టర్లు, హెడ్ మిస్ట్రెస్‌లకు అలవెన్సులు:— హెడ్ మాస్టరు, హెడ్ మిస్ట్రెస్‌తో చేరి నలుగురు ఉపాధ్యాయులున్న స్కూళ్లలో నెలకు రెండురూపాయలు అలవెన్సు. దీనికితోడు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 300 లకు మించినట్లయితే అయిదురూపాయల అలవెన్సు.

(2) లోయర్ ఎలిమెంటరీ గ్రేడ్ 20 1-30 షరా.— ప్రభుత్వ పాఠశాలలో ఇచ్చే గ్రేడ్‌ను స్థానికశాఖలుకూడా ప్రభుత్వంవారి అనుమతిపై అమలుజరుపవచ్చును.

(3) హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్:- పురుషులకు, స్త్రీలకు 25-1-40 క్రాఫ్ట్ ట్రెయినింగ్ అలవెన్సు అయిదు రూపాయలు (ప్రభుత్వ పాఠశాలలోగల గ్రేడును ప్రభుత్వంవారి అనుమతిపై అనుసరించవచ్చును.)

(4) హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్:- (ట్రెయినింగ్ కానివారు, పురుషులు, స్త్రీలు రూ॥ 20;

(i) సెకండరీ గ్రేడ్.- పురుషులు, స్త్రీలు 35-1½-65 ప్రభుత్వ పాఠశాలల గ్రేడ్‌ను ప్రభుత్వంవారి అనుమతిపై, అనుసరించవచ్చును.

(ii) సెకండరీగ్రేడ్ (ట్రెయినింగు కానివారు) పురుషులు-స్త్రీలు—రు 25.

సెకండరీ స్కూళ్లు — హైస్కూలు హెడ్ మాస్టర్లు 110-10/2-170. మిడిల్‌స్కూళ్ళు, తరగతులు పూర్తిగాని హైస్కూళ్ళు హెడ్ మాస్టర్లు—85-5/2-100 ఈ జీతాలు తరగతుల విద్యార్థుల సంఖ్యపై ఈ క్రిందిరీతిగా ఆధారపడవలెను —

(ఎ) నాల్గవఫారం అంతకులోవు తరగతులుగల సెకండరీస్కూళ్ళు:—70-5-140 (600 మంది, అంతకులోవు విద్యార్థులున్నయెడల అదనంగా పదిరూపాయలు 500 మంది విద్యార్థులకు మించినయెడల అదనంగా 25 రూపాయలు.)

(బి) ఇతర సెకండరీ స్కూళ్ళు:- 500 మంది విద్యార్థులకు లోపు ఉన్నయెడల— 150-10-200. 500 మందికి విద్యార్థులు మించినయెడల 25 రూపాయలు అదనం.

ఎల్. టి అసిస్టెంటులు -70-5-140 (క్రాఫ్టు ట్రెయినింగుకు అయిదు రూపాయలు అదనం.)

సెకండరీగ్రేడ్ ట్రెయిన్డు:— 40-1½-70 (రూ॥ 5 అదనం)

పండితులు, మున్షీలు:-(1) ఎల్. టి అసిస్టెంటుల స్కేలు 70-5-110 (2) మొదటి గ్రేడ్ పండితులు 60-4-100-5-130 (3) రెండవ గ్రేడ్ పండితులు 40-1-1/2-70

అర్హతలు:—(1) భాష ప్రధానంగాగల డిగ్రీ, ఎల్ టి, ట్రెయినింగ్; (2) మొదటి గ్రేడ్ పండితులకు, ఎస్. ఎస్. ఎల్ సి, ఎలిజిబిలిటీ, ఓరియంటల్ టైటిలు, సెకండరీ గ్రేడ్ లేక పండిట్ ట్రెయినింగ్. (3) రెండవ గ్రేడ్ పండితులు— ఓరియంటల్ టైటిలు, సెకండరీ లేక పండిట్ ట్రెయినింగ్

హైస్కూళ్లు

వారివారి అర్హతలనుబట్టి, ప్రతి స్కూలుకు ప్రభుత్వంవారు వివిధ గ్రేడులను నిర్ణయించే స్థానాలను బట్టి, ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు ఈ క్రింది మూడు గ్రేడులలోను కేటాయించబడుదురు; తగినఅర్హత లేనివారి విషయంలో, ప్రస్తుతం 45-2/2-75 గ్రేడ్‌లో ఉన్నవారిని 60-4-100 గ్రేడ్‌కు, అంతకు తక్కువ గ్రేడ్‌వారు 40-1-60 గ్రేడ్‌కు చేర్చబడుదురు.

మిడిల్‌స్కూళ్ళు

ఈ స్కూళ్ళలోని, అన్నిస్థానాలు రెండవ గ్రేడ్‌కే చెందును. తగిన అర్హతలు లేనివారు 40-1-60 గ్రేడ్‌లో చేర్చబడుదురు.

హయ్యర్‌గ్రేడ్ సర్టిఫికెట్టుగల ఫిజికల్ ట్రెయినింగు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు:- సెకండరీగ్రేడ్ ట్రెయినింగు కలవారికి 45-1½-75 ఇతరులకు 35-1-50

డ్రాయింగుమాస్టర్లు:— 40-1½-70.

హిందూస్థానీ ఉపాధ్యాయులు:— సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు కలవారికి 40-1½-70, ఇతరులకు 30-1-50.

మేన్యువల్ ట్రెయినింగు, కమర్షియల్ విద్య ఉపాధ్యాయులు:—50-2-90

డ్రాయింగు కుట్టు సంగీతం ఉపాధ్యాయినులు —40-1½-70

పైన వివరించబడనటువంటి ఇతర ఫిజికల్ ట్రెయినింగు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు. డ్రాయింగుమేస్టర్లు —30-1-50

ట్రెయినింగులేని ఉపాధ్యాయులు:— బి. యే. లు:— బి. యి. ఎల్ టి ల స్థానాలకు నియమింపబడినవారికి రూ 45

సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు.— రూ 30 ఇతరులు —రూ 25

ఎయిడెడ్ ఎలిమెంటరీ, పంచాయతీ స్కూళ్లు

లోయర్ ఎలిమెంటరీ —ట్రెయినింగు పొందినవారు—రూ 15/- ట్రెయినింగు కానివారు రూ 8/—

హయ్యర్ ఎలిమెంటరీ.—ట్రెయినింగు పొందినవారు—రూ 20-1/2—25. ట్రెయినింగు కానివారు రూ 12.

సెకండరీ:—ట్రెయినింగు పొందినవారు రూ 25-1-35, ట్రెయినింగుకానివారు రూ 15

కాలేజి సెట్:—ట్రెయినింగు కలవారు రూ 35/- కానివారు రూ 20

ప్రభుత్వ విద్యాశాఖ

(1) సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయులు (స్త్రీలు, పురుషులు) 45-3-60-2-90 (క్రాఫ్ట్ ట్రెయినింగు లేనివారికి) క్రాఫ్టు ట్రెయినింగు లేనివారు 40-3-55-2-85

(2) ఆర్ట్స్ అండ్ మెన్యువల్ ట్రెయినింగు డ్రాయింగు పేయింగు సంగీతం, కుట్టుపని ఉపాధ్యాయులు (స్త్రీలు పురుషులు) సంపన్నుల పాఠశాలల సూపరువైజర్లు —అందరకు-45-3-60-2-90

(3) (ఎ) మత విద్యా బోధకులు (స్త్రీలు, పురుషులు):— సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు కలవారు 35-2-75 పండితులు -45-3-60-2-80 సెకండరీగ్రేడ్ ట్రెయినింగు పొందనివారు 25-1-45

(3) (బి) పార్టుటైము మతవిద్యా బోధకులు:— రూ 30.

(4) హిందూస్థానీ ఉపాధ్యాయులు:— సెకండరీగ్రేడ్ ట్రెయినింగు పొందినవారు—రూ 45-3-60-2-90 సెకండరీగ్రేడ్ ట్రెయినింగు కానివారు—40-2-60.

(5) నేత, అద్దకం, పేముపని అల్లిక, బుట్టల అల్లిక మున్నగుశాఖల ఉపాధ్యాయులు (స్త్రీలు, పురుషులు) రూ 35-2-55

(6) ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లు (స్త్రీలు, పురుషులు) మొదటి గ్రేడ్.—50-3-65-2-95. రెండవగ్రేడ్.—35-1-55.

(7) పండితులు, మున్షీలు:—

కాలేజీలలో:—మొదటిగ్రేడ్ రూ. 120-5-170-7-240 (ఎల్ టి లకు అయిదు రూపాయలు అదనం) రెండవగ్రేడ్ 80-5-120-10-170.

హైస్కూళ్ళు, మిడిల్‌స్కూళ్ళు:

(1) బియ్యేలో ఏదో ఒకభాష ప్రత్యేకంగా తీసుకున్న ఎల్. టి. అసిస్టెంటులకు 80-5-120 10-170.

(2) పండితులు ఎస్ ఎస్ ఎల్ సి. ఎలిజిబిలిటీకలిగి, ఓరియంటల్ టైటిల్ పండితుల ట్రెయినింగు గాని, సెకండరీగ్రేడ్ ట్రెయినింగుగాని కలవారు (మొదటిగ్రేడ్) 70-5-150.

(3) పండితులు (2 వ గ్రేడ్) ఓరియంటల్ టైటిల్, పండితుల ట్రెయినింగు గాని సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు గాని కలవారు 45-3-60-2-90.

మిడిల్ స్కూళ్ళు

ఈ పాఠశాలలలోని అన్ని స్థానాలు రెండవ గ్రేడుకే చెందును అట్టి అర్హతలేనివారికి 45-2-75

(8) హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులు (స్త్రీలు, పురుషులు):—రూ. 25-1-45 (క్రాఫ్టు ట్రెయినింగ్ పొందినవారికి మరి అయిదు రూపాయలు అదనం.

(9) లోయర్ ఎలిమెంటరీ గ్రేడ్ (స్త్రీలు, పురుషులు):—రూ 20-1-35.

(10) అటెండరీలు:—మొదటి గ్రేడ్-రూ 24-1-32-½ (ఎ) 35. రెండవగ్రేడ్-రూ. 22 ½ (ఎ) 30

(ఓరియంటల్ మేన్యుస్క్రిప్టు లైబ్రరీ:— మొదటిగ్రేడ్- 80-5-120-10-170. (ఎల్. టిలు). రెండవగ్రేడ్. 70-5-150. ఈ అర్హతలు లేనివారికి 45-5/2-60. ప్రస్తుతం 45-5/2-60 గ్రేడ్‌కు లోపువారికి 45-2-75.

కోయంబత్తూరు కార్మికుల సమ్మె

మిల్లులు ప్రభుత్వంవారు నడిపించాలని విజ్ఞప్తి

కోయంబత్తూరు, ఫిబ్రవరి 18—

కోయంబత్తూరు మిల్లు కార్మికుల సమ్మె సందర్భంలో, కోయంబత్తూరు మిల్లు యజమానులు సమాధానానికి రావడానికి అంగీకరించనందున, ఇందువల్ల ప్రజలకు, కార్మికులకు అనేకచిక్కులు కలుగును కాబట్టి, ప్రభుత్వంవారు జోక్యం కలిగించుకొని మిల్లుయజమానుల సక్రమ విధానాన్ని అనుసరించేటట్లు చూడాలని కోయంబత్తూరుజిల్లా టెక్స్‌టయిల్ కార్మికుల యూనియన్ సభ్యులు ప్రధాని ప్రకాశంగారికి ఒక లేఖ వ్రాస్తూ, కోరారు.

ఇది సాధ్యంకానియెడల మిల్లులను ప్రభుత్వంవారే నిస్సంకోచంగా నడిపించవలసిందని నిజాదా వీరు కోరారు.

ఈ సమ్మెవిషయమై తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ ఈ రోజున మంత్రి గిరిగారుతోను ప్రధానితోను సంప్రతించారట.

తిరుప్పూరులో సమ్మె

కోయంబత్తూరుజిల్లా టెక్స్‌టైల్ కార్మిక యూనియన్ తీర్మానాన్ని అనుసరించి మూడు తిరుప్పూరు మిల్లుల కార్మికులు సమ్మె సాగిస్తున్నారు

కోయంబత్తూరు మిల్లుకార్మికుల సమ్మెవల్ల మూతపడ్డ ఉత్పత్తిలో పెట్టిలోటుగానిలువ చెన్నరాష్ట్రంలోని ఇతరమిల్లులు మూడు షిఫ్టులలో పనిచేసేటట్లు ఏర్పాటుచేయడానికి మద్రాసు ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారట.

ఈ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంవారి అనుమతి పొందగలమనే అభిప్రాయంతో అనేకమిల్లులలో ఇప్పటికే మూడు షిఫ్టులు ప్రారంభించారు

"ప్రజాశక్తి" కాగితాల వాపస్

బెజవాడ, ఫిబ్రవరి 19—

జనవరి 28 వ తేదీన "ప్రజాశక్తి" కార్యాలయాన్ని సోదాచేసి పట్టుకున్న కాగితాలు ఫైళ్లు అన్నీ తిరిగి ఫిబ్రవరి 16 వ తేదీన వారికి యిచ్చివేశారు

లండన్, ఫిబ్రవరి 19—

బ్రిటన్ ఆర్థికపరిస్థితిని వివరిస్తూ రేపు ఒక వైట్‌పేపరు ప్రచురింపబడనున్నదని తెలుస్తున్నది. అందు బ్రిటన్ యేయేదేశాలకు యెంతెంత యివ్వవలసివుంటుందో వివరింపబడుతుంది.

రిజర్వు బ్యాంకును ప్రభుత్వపరం చేయాలి

ఢిల్లీ అసెంబ్లీలో తామీజుద్దీన్ తీర్మానం

ఆర్థికశాఖాధ్యక్షుని హామీపై తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

ఢిల్లీ అసెంబ్లీలో లీగ్ ప్రతినిధి మిస్టర్ తామీజుద్దీన్ ప్రవేశపెట్టిన తీర్మానంసందర్భంలో నేడు చర్చలు ఆర్థికశాఖ సభ్యుడు మిస్టర్ లియాకత్ అలీఖాన్ జవాబిస్తూ, రిజర్వుబ్యాంకును ప్రభుత్వపరం చేయాలన్న సూచననుగురించి ప్రభుత్వం సానుభూతిపూర్వకంగా ఆలోచిస్తుందని హామీ ఇచ్చారు. రిజర్వుబ్యాంకును ప్రభుత్వపరం చేయడం దేశశ్రేయస్సుకు తోడ్పడుతుందని అభిప్రాయం కలిగితే, అందుకు సముచితంగా చర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుకీయదని ఆర్థికశాఖ సభ్యుడు అన్నాడు.

తామీజుద్దీన్‌గారి తీర్మానాన్ని శ్రీ మను సుబేదార్, డాక్టర్ జియావుద్దీన్, ఎస్. ఎస్. సన్యాల్, గోలేగార్లు బలపరిచారు కాని, ఆర్థికశాఖ సభ్యుడు సమాధానం యొసగినమీదట మిస్టర్ తామీజుద్దీన్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

బోన్‌సీకుల విడుదలవిషయమై ఖాన్ అబ్దుర్ ఘనీఖాన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఈ తీర్మానాన్ని మిస్టర్ అహ్మద్ జాఫర్, సన్యాల్, స్వామినాథన్, బాలకృష్ణశర్మ ప్రభృతులు బలపరిచారు. మరుసటి పర్యాయం అసెంబ్లీలో అనధికార తీర్మానాలపై చర్చ జరిగే రోజున తిరిగి ఈ తీర్మానంగురించి సభ్యులు చర్చిస్తారు.

తరవాత ఢిల్లీ అసెంబ్లీ సమావేశం గురువారం నాటికి వాయిదాపడింది.

చర్చ వివరాలు

మిస్టర్ తామీజుద్దీన్ రిజర్వుబ్యాంకును ప్రభుత్వపరం చేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ చర్య ఆచరణసాధ్యమేననీ, "ఈ బ్యాంకులోని ప్రయివేటు షేర్లను కొనడానికి ప్రభుత్వానికి సొమ్ము లభించగలదనీ అన్నారు.

శ్రీ మను సుబేదార్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, రిజర్వుబ్యాంకును ప్రభుత్వపరం చేయడం ముఖ్యమన్నారు. రాష్ట్రీయ కేంద్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన సొమ్మును రిజర్వుబ్యాంకు ఒక్కటే సక్రమంగా సమకూర్చ గలుగుతుందన్నారు. ఆయన రిజర్వుబ్యాంకులోని లోపాలనుగురించి వివరిస్తూ, ఒకబ్యాంకు వాటాలు కొద్దిమంది చేతులలో వుండడం ప్రమాదకరమన్నారు

మిస్టర్ జి. డబ్ల్యు. స్టైనన్ ప్రసంగిస్తూ ఈ బ్యాంకును ప్రభుత్వపరం చేయడానికి ఇది సమయంకాదన్నారు.

శ్రీ ఎస్. ఎస్. సన్యాల్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఒక రిజర్వుబ్యాంకు నేకాక, దేశంలోని బ్యాంకింగ్ పద్ధతిని పూర్తిగా ప్రభుత్వపరం చేయాలన్నారు.

డాక్టర్ జియాఉద్దీన్ అహ్మద్ ప్రసంగిస్తూ, రిజర్వుబ్యాంకు బిల్లు 1933 లో ఏర్పడినప్పుడే తాము ఆ బ్యాంకును ప్రభుత్వబ్యాంకుగా చేయవలెనని కోరినట్లు తెలిపినారు.

శ్రీ వి బి గోలేగారు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ రిజర్వుబ్యాంకు దేశంలోని బ్యాంకింగ్ విధానానికి తగినంతగా తోడ్పడడం లేదన్నారు.

శ్రీ కె జి అంబిగోకర్ ప్రసంగిస్తూ, చట్టం ప్రకారం ఇతర బ్యాంకులకు తోడ్పడడానికి రిజర్వుబ్యాంకుకు సాధ్యపడలేదు గనుక, ఆదోషం అసలు చట్టంలోనే వున్నదనీ, దీనికై చట్టాన్నే సవరించవలసి వుంటుందనీ అన్నారు.

సర్ కొయాజీ జహంగీర్ ఉపన్యసిస్తూ, ఈ సమస్యనుగురించి ప్రభుత్వం నిర్ణయించుకునే ముందు ఒక అడ్‌హాక్ కమిటీచే దానిని పూర్తిగా పరిశీలన చేయించాలన్నారు.

మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం సానుభూతిపూర్వకంగా ఆలోచిస్తుందని హామీఇచ్చిన మీదట మిస్టర్ తామీజుద్దీన్ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఆంధ్రా యూనివర్శిటీ స్పెషల్ ప్రీ రిజిస్ట్రేషన్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఫిబ్రవరి 17—

ఆంధ్రా యూనివర్శిటీవారు 1947 ఫిబ్రవరిలో జరిపిన స్పెషల్ ప్రీ రిజిస్ట్రేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు ఇవి:

ఫస్టుక్లాసు 4 17 19 24 48

సెకండుక్లాసు 1 8, 10 11, 12, 13, 14 20 21 22 23, 25 26 28 30, 33 34 35, 36 37, 39, 41 47, 48, 49

అరాక్ కెమిస్ట్రీ ప్యాసైన అభ్యర్థి 16.

ఫిజిక్స్ ప్యాసైనవారు 6 45 50

బయాలజీ ప్యాసైనవారు: 6 9 44 45.

[illegible]

న్యూయార్క్ పత్తి [మార్చి]

ఫిబ్రవరి 81

నేటి ఓపెనింగు 32 72

నేటి క్లోజింగు 33 06

1947 వ్యయనామ సంవత్సర మాఘ బహుళ అమావాస్య గురువారం ఫిబ్రవరి 20-వ తేదీ

అమావాస్య ఘ 8

ధనిష్ఠ నక్షత్రం రాత్రి 3 20 గంటలకు

పాలస్తీనా భవితవ్య సమస్య

పరిష్కారమార్గాన్ని సూచించవలసినదిగా మిత్రరాజ్య సమితిని కోరనున్నామని, తాము స్వయంగా ఏ మార్గాన్ని ప్రతిపాదించమని బెవిన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 18—

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్యసమితి సమ్ముఖాన ప్రవేశపెట్టడానికే బ్రిటిష్‌ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ నేడు పార్లమెంట్‌లో ప్రకటించాడు.

'పాలస్తీనాపై బ్రిటిష్‌ప్రభుత్వపు మాండేటరీ పరిపాలనాధికార నిర్వహణ కష్టసాధ్యమైనందువల్లను, అరబ్, యూదీయపక్షాలు సమాధానపూర్వకమైఖరి నవలంబించకపోవడంమూలంగా సంభాషణలు విఫలమైన సందర్భంలో ఎట్టి నిర్ణయాన్ని అయినా విధించడానికి బ్రిటన్‌కు అధికారం లేనందువల్లను, ఈ విధంగా నిశ్చయించుకొనవలసివచ్చిందని మిస్టర్ బెవిన్ అన్నాడు.

పరిష్కారమార్గాన్ని సూచించవలసినదిగా మిత్రరాజ్యసమితినే బ్రిటన్ కోరగలదని కూడా మిస్టర్ బెవిన్ వక్కాణించాడు.

మిస్టర్ బెవిన్ ఇంకా ఈ విధంగా అన్నాడు. "పాలస్తీనాలో బ్రిటిష్ ప్రభుత్వం గత 25 సంవత్సరాలుగా తన మాండేటరీ అధికారాన్ని నిర్వర్తించిన చరిత్రాత్మక విధానాన్ని మిత్రరాజ్య సమితికి తెలియజేస్తాం.

"మాండేట్ నిర్వహణఅసాధ్యంగా పరిణమించిందనీ, పాలస్తీనాలోని ఉభయవర్గాల ప్రజల ఎడల ప్రభుత్వానికిగల బాధ్యతల నిర్వహణ, ఆ వర్గాల విరుద్ధవైఖరి కారణంగా అసంభవమైందనీ వివరిస్తాం.

"పాలస్తీనా సమస్య పరిష్కారానికై ప్రతిపాదించబడిన అరబ్ ప్రణాళికను మేము తెలుసుకొన్నంతవరకు యూదీయ లక్ష్యాలను, ఆంగ్లో-అమెరికన్ పరిశీలక సంఘ సూచనలను, మేము స్వయంగా చేసిన ప్రతిపాదనలను కూడా మిత్రరాజ్యసమితి ముందు ఉంచుతాం.

"అప్పుడు మీ వివేచనపై యోచన జరిపి, ఒక పరిష్కార మార్గాన్ని సూచించవలసినదిగా కోరుతాం. మా అంతట మేము ఏ పరిష్కార మార్గాన్నీ మిత్రరాజ్యసమితికి సిఫారసు చెయ్యబోము.

"ఈ సందర్భంలో మా నిర్ణయాన్ని మిత్రరాజ్య సమితికి వెన్వెంటనే తెలియజేసినప్పటికీ, సెప్టెంబరులోపుగా జనరల్ అసెంబ్లీ సమావేశానికి పూర్వం ఈ విషయమై సమాలోచన జరిపించడంలో అనేక చిక్కులు కలిగిస్తున్నవి.

"పాలస్తీనాలో సైన్యాలను ఉంచి, పరిపాలన సాగించడంసందర్భాన ఇప్పటికే విసిగి వేసారివున్న బ్రిటిష్ ప్రభుత్వం, అంతిమ నిర్ణయాత్పూర్వం మరికొంత కాలం ప్రభుత్వాధికారం నెరపవలసి వచ్చినందుకు విచారిస్తున్నది.

"ఏమైనప్పటికీ, ఈ సమస్య ఇప్పుడు మిత్రరాజ్య సమితి సమ్ముఖాన ప్రవేశపెట్టబడుతున్నందున, దీనితో ప్రమేయం కలవారు అందరూ కూడా మిత్రరాజ్యసమితి తన అంతిమనిర్ణయాన్ని ప్రకటించేవరకు ఓర్పుతో వేచివుండ గలరనే మేము విశ్వసిస్తున్నాం. (హర్షం)

పార్లమెంటులో నేడు మిస్టర్ బెవిన్ పాలస్తీనాపై ప్రకటనచేసిన సందర్భంలో బ్రిటిష్, యూదీయ, అరబ్ ప్రతిపాదన లన్నిటినీ వివరించాడు.

చర్చిల్ విమర్శ

పాలస్తీనా సమస్యపై ఈ మాటను ఒక ఏడాది క్రితమే బ్రిటిష్ ప్రభుత్వం చెప్పివుండవలసిందనీ ఈ విధంగా అనవసర విలంబన జరిగివుండరాదనీ, ఇప్పుడు మిస్టర్ బెవిన్ సూచనప్రకారం మరొక ఏడాదివరకు సమస్యా పరిష్కారం కాబోదనీ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ చర్చిల్ ఆరోపించాడు.

ఈ ఏడాదిపాటు ఒకలక్ష సైన్యాన్ని అక్కడ వుంచి, మూడు, నాలుగు కోట్ల పౌనుల ఖర్చు పెట్టవలసి వుంటుందన్నారు.

మిస్టర్ చర్చిల్ ఆరోపణలకు సమాధానమిస్తూ, ప్రపంచానికి తన నాయకత్వ సమర్థతను చాటిన బ్రిటన్ ఏ ప్రయత్నం చెయ్యకుండానే మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచెయ్యడం చాలా అనర్థకరమైన విధానమైవుండేదనీ, 2,000 సంవత్సరాలుగా యూదు-అరబ్ ప్రజల మధ్య తెగని సమస్య మరొక ఏడాది పాటు విలంబనకావడంలో ప్రమాదం లేదనీ మిస్టర్ బెవిన్ అన్నాడు

సాధ్యమైనంతవరకు విలంబనకాకుండా యత్నిస్తామని, ఈ లోపుగా, నెలకు 1,500 మంది వంతునమాత్రమే యూదుశరణార్థులు పాలస్తీనాకు వలసపోవడానికి బ్రిటిష్‌ప్రభుత్వం సమ్మతించగలదనీ చెబుతూ, ఈ సందర్భంలో తమకు సాయపడవలసినదిగా అమెరికాకు, తదితర మిత్రరాజ్యాలకు మిస్టర్ బెవిన్ విజ్ఞప్తి చేశాడు.

మిత్రరాజ్య సమితి నిర్ణయం చేసేలోపుగా పాలస్తీనాలో బ్రిటిష్‌సేనలను వుంచేదీ, ఉపసంహరించుకొనేదీ మిస్టర్ బెవిన్ తన ప్రకటనలో సూచించలేదని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

చైనాలో అతిక్లిష్ట ఆర్థికపరిస్థితి

ప్రపంచ పునరుద్ధరణ సంఘానికి చైనా విజ్ఞప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 18—

అతిక్లిష్టంగావున్న చైనా ఆర్థికపరిస్థితిని చక్కబరచుకొనగలగడంకోసం 20 కోట్ల డాలర్లవిలువగల ప్రపంచపునరుద్ధరణ సంఘం సరఫరాలను తాను వినియోగించడానికి అనుమతి నీయవలసినదిగా చైనా ప్రభుత్వం కోరిందని ఉన్నత ప్రపంచ పునరుద్ధరణ సంఘోద్యోగులు నేడు అన్నారు.

ఈ సందర్భంలో జనరలిజిమో చాంగ్-కై-షేక్ చేసిన ప్రతిపాదనలను ప్రపంచ పునరుద్ధరణ సంఘోద్యోగులు పరిశీలిస్తున్నారనీ, యుద్ధకారణంగా చైనాలో విధ్వంసనపొందిన ప్రాంతాల పరిస్థితిని చక్కజేయడానికై పంపబడిన సరఫరాల వినియోగానికి ప్రపంచ పునరుద్ధరణ సంఘం అనుమతించకపోవచ్చుననీ తెలుస్తున్నది.

కరాచి, ఫిబ్రవరి 17—

ఆస్ట్రేలియానుంచి మరి 8500 టన్నుల గోధుమ ఈ రోజున కరాచీరేవు చేరింది ఇది ఎవరికి కేటాయించిందీ ఇంకా నిర్ధారణ కాలేదు

బర్మీయులతో సంపూర్ణ సమైక్యతకు సరిహద్దుప్రాంత ప్రజలు పూర్తిగా సుముఖులని బాటమ్లీ ఉద్ఘాటన

రంగూన్, ఫిబ్రవరి 18—

బ్రిటిష్ డొమినియన్ల ఉపమంత్రి మిస్టర్ ఎ. జి. బాటమ్లీ తాను వచ్చినపని విజయవంతంగా నెరవేరిందనే సంతృప్తితో నేడిక్కడనుంచి లండన్ బయలుదేరి వెళ్లారు.

రంగూన్ విలేఖరుల గోష్ఠిలో మిస్టర్ బాటమ్లీ ఇలా అన్నాడు. "నేను పరిశీలించినదానినిబట్టి సరిహద్దుప్రాంత ప్రజలకు, బర్మాప్రజలకు మధ్య మంచి సామరస్యం వున్నదని తేలింది. సరిహద్దు ప్రాంతాలవారు బర్మాప్రభుత్వంలో చేరడానికి త్రికరణశుద్ధిగా కోరుతున్నారని నాకు నమ్మకం కలిగింది."

కామన్సుసభలో ప్రకటన

లండన్, ఫిబ్రవరి 17—

బర్మామంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ నేడు కామన్సుసభలో మిస్టర్ రెజినాల్డ్ సోరెన్‌సెన్ (కార్మికపక్షం) అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ ఇలా అన్నాడు. "బర్మా గవర్నర్ కార్యవర్గం వారికి, సరిహద్దు ప్రాంతప్రజల ప్రతినిధులకు మధ్య కుదిరిన ఒడంబడిక సరిహద్దుప్రాంత ప్రజల భవిష్యత్తుకు చాలా శుభావహమైనది. ఈ విషయమై నేను త్వరలోనే పార్లమెంటులో ప్రకటన చెయ్యబోతున్నాను"

ఆంగ్‌శాన్ ప్రత్యర్థుల ప్రతిఘటన సంఘం

రంగూన్, ఫిబ్రవరి 18—

బర్మా వైట్ పేపర్‌కు ప్రాతికూల్యం వహించిన నలుగురు ప్రత్యర్థులు— డాక్టర్ బామా, థాకిన్ బాసేన్, యుశాన్, సర్ పాటన్— ఆంగ్‌శాన్‌ను నాయకత్వంనుంచి తొలగించేనిమిత్తం ఇక్కడొక "ప్రతిఘటన సంఘా"న్ని ఏర్పాటు చేశారు

దొబామాపార్టీ ప్రధాన కార్యాలయంనుంచి ఈ సంఘంవారు చేసిన ఒక ప్రకటనలో, ఆంగ్‌శాన్ బర్మాప్రజలకు ప్రాతినిధ్యం వహించజాలడని, లండన్ ఒడంబడికపై వారితరఫున సంతకం పెట్టడానికి అతనికి అధికారం లేదనీ ప్రకటించారు

ఈ ప్రత్యర్థి నాయకులు నలుగురు ఫిబ్రవరి 23 న ఒక బ్రహ్మాండమైన బహిరంగసభ జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు

బోస్ వీరుల విడుదల సమస్య

వైస్రాయి, భారత సర్వసేనానుల వైఖరిమూలంగా ప్రతిష్టంభన?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

ప్రస్తుతం జెయిళ్ళలోవున్న 13 మంది బోస్ వీరులను వెంటనే విడుదలచేయాలని తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్-లీగ్ ప్రతినిధులు ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నప్పటికీ, ఇందుకు వైస్రాయి లార్డ్ వేవెల్, భారత సర్వసేనాని సర్ క్లాడ్ ఆకిన్‌లెక్ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ బందీలనుగనక విడుదల చేసినపక్షంలో, భారత సర్వసేనానియే కాక, ఉన్నత సైనిక శాఖాధికారులు పలువురు రాజీనామా చేస్తారని వైస్రాయి సూచిస్తున్నాడట.

తాత్కాలిక ప్రభుత్వం, ప్రజాపరిషత్తుల విషయంలో ముస్లిం లీగ్ స్థితి ప్రతిష్టంభనకారణమైవుండగా, ఈ బోస్‌వీరుల విడుదలసమస్య తిరిగి ప్రతిష్టంభనకు దారితీస్తున్నది. అందుకే గత నవంబర్ సమావేశంలో బోస్‌వీరుల విడుదలసమస్య చర్చకువచ్చినప్పుడు, చర్చను ప్రస్తుతపు బడ్జెట్ సమావేశానికి వాయిదావేయవలసిందని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రతిపాదించాడు. ఈ సమస్యపై ఏప్రిల్ నెలలో ఢిల్లీ అసెంబ్లీలో చర్చ జరగవచ్చు, అప్పటికి ఈ వ్యవహారం ఎటో ఒకవైపు తేలిపోగలదని, ఆ విధంగా విషమస్థితి తప్పిపోవచ్చుననీ అభిజ్ఞవర్గాలలో వినికిడి.

ప్రాథమిక హక్కులపై సలహా సంఘం

అధ్యక్షుడు సర్ అల్లాడి ఎన్నుకోబడవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ప్రజాపరిషత్తులోని ప్రాథమిక హక్కులపై సలహాసంఘం ప్రథమ సమావేశం ఫిబ్రవరి 27 వ తేదీన జరిగినప్పుడు, ఈ సంఘం అధ్యక్షుడు ఎన్నుకోబడగలడని. ఈ సందర్భంగా సర్ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారి పేరు సూచించబడుతున్నదనీ యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెల్పుతున్నారు.

ప్రజాపరిషత్తు సలహాసంఘం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

మైనారిటీ సమస్యలను, ప్రాథమిక హక్కులను విచారించి, వివేచిత సమర్పించడానికై ప్రజాపరిషత్తుచే నియమించబడిన సలహాసంఘం ఫిబ్రవరి 27 వ తేదీ సమావేశం కాగలదని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

ఇండో-చైనాలో యుద్ధం

శాంతి సంస్థాపనకు వియత్‌నాం రిపబ్లిక్ ఫ్రాన్సుకు కొత్త ప్రతిపాదనలను పంపించిందా?

పారిస్, ఫిబ్రవరి 18—

వియత్‌నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ ఒక లేఖలో తెలియజేసిన కొన్ని ప్రతిపాదనలపై ఫ్రెంచిప్రధాని ముష్యూర్ రమడీర్‌తో సంప్రదించడానికై పారిస్‌లోని వియత్‌నాం ప్రతినిధులు ప్రయత్నిస్తున్నట్లు తెలియవస్తున్నది.

డాక్టర్ హోచిమిన్ లేఖ వివరాలు వెల్లడించబడలేదు.

ఇండో-చైనాలోని ఫ్రెంచిహైకమీషనర్ అడ్మిరల్ డి ఆర్జెన్లియూ గురువారంనాటి ఉదయం విమానంలో పారిస్‌కు బయలుదేరి వెడతాడని సైగానులోని అభిజ్ఞ ఫ్రెంచి వర్గాలవారు తెలుపుతున్నారు.

ఫ్రెంచిప్రభుత్వ ప్రధాని రమడీర్ సంప్రదింపులనిమిత్తమై తిరిగిరావలసినదిగా హైకమీషనరుకు ఆదేశించాముకాని, కాలుకుదెబ్బ తగలడంవల్ల ప్రయాణంలో విలంబన జరిగింది.

హానోయ్‌నుంచి కోస్తాకు పోయే మోటారు రైలు మార్గాలను ఫ్రెంచి సేనలు శత్రుసైన్యవిముక్తం చెయ్యడమేగాక, హైజవాంగ్‌నుంచి పురోగమిస్తున్న ఇతర ఫ్రెంచిదళాలతో మిలాఖత్ అయినవి.

ఈ సందర్భంలో ఐదు గ్రామాలనుంచి ఫ్రెంచిసేనలు వియత్‌నమీస్ సైనికులను తరిమివేసినవనీ, పెక్కుమంది వియత్‌నమీస్ సైనికులు నిహతులైనారని ఈ వార్తలు తెలుపుతున్నవి.

హైఫాంగ్‌కు పశ్చిమంగా ఫ్రెంచిదళాలు ఒక ప్రధానమైన ముట్టడి జరుపుతున్నారట

హానోయ్ శివార్లలోని ఫ్రెంచి రక్షణస్థానాలపై వియత్‌నమీస్ శతఘ్నికాల్పులు ఇంకా సాగుతున్నవని కూడా తెలియవస్తున్నది.

హానోయ్‌కి పశ్చిమంగా తీవ్ర పోరాటం

హానోయ్, ఫిబ్రవరి 18—

ఉత్తర టోన్‌కింగ్ రాష్ట్రంలోని హానోయ్‌కి పశ్చిమంగా హైఫాంగ్‌కు పోయేమార్గంలో వియత్‌నాం- ఫ్రెంచిబలాల మధ్య నిన్న నేడు కూడా పోరాటం జరిగిందని తెలుస్తున్నది

టాక్‌మిన్ లోడ్డుపైన, హానోయ్ శివార్లలోను కూడా ఉభయపక్షాల మధ్య సంఘర్షణలు జరిగినవట.

ఈ సంఘర్షణ లన్నిటిలోను ఫ్రెంచిబలాలే విజయాన్ని సాధించినవని ఫ్రెంచి అర్ధాధికార వార్తలు తెలుపుతున్నవి

రంగూన్ సమ్మెలో 16,000 మంది భారతీయ కార్మికులు

రంగూన్, ఫిబ్రవరి 18—

రంగూన్‌లో ప్రస్తుతం సమ్మెచేస్తున్న 40,000 మంది కార్మికులలో సుమారు 16,000 మంది భారతీయులు కూడా వున్నారని అనధికార అంచనాలనుబట్టి తేలుతున్నది వీరిలో 12,000 మంది భారతీయ కార్మికులు; తక్కిన 4,000 మంది గుమాస్తా వుద్యోగాలు చేస్తున్నవారు.

సమ్మెదారులలో చాలామంది సమ్మెను ఏర్పాటుచేస్తున్నవారి బెదరింపులకు జడిసి, ఇందులో చేరినట్లు తెలుస్తున్నది. ఈ వారాంతంలో, సమ్మెలో చేరడానికి నిరాకరించిన అనేకమంది కార్మికులపై పికెటర్లు దౌర్జన్యం ప్రయోగించినట్లు వార్తలు వచ్చాయి.

సమ్మెమూలంగా సుమారు వారంరోజులనుంచి దేశంలో వాణిజ్య వ్యాపారాలన్నీ స్తంభించిపోవడంవల్ల, దీని నే విధంగానైనా విరమింపజేసేనిమిత్తం యు ఆంగ్ శాన్, ఇతర బర్మా తాత్కాలిక ప్రభుత్వసభ్యులు బ్యాంకు గుమాస్తాలతోను, వ్యాపార సంస్థలలో పనిచేసేవారితోను ఇవాళ్లా సమావేశాలు జరిపారు.

నాయకులు వ్యాపారసంస్థల యజమానుల ప్రతినిధులతోను, సమ్మె సంఘంవారితోను సంప్రదింపులు జరిపారుకాని, పరిష్కారమార్గం ఇంకా యేమీ కుదరలేదు. రేపుకూడా యీ సంప్రదింపులు కొనసాగించబడతాయి.

సుమారు మూడువారాలనుంచి సమ్మె చేస్తున్న ఓడరేవు కార్మికులు, ఇతర పనివారు ఇవాళ రాత్రి ఒక బ్రహ్మాండమైన సభ జరుపుతున్నారు. ఈ సభలో సమ్మెను విరమించడానికి నిశ్చయించబడవచ్చునని భావింపబడుతున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ఆలిండియా రేడియో నూతన డైరెక్టర్-జనరల్ పి. సి. చౌదరి ఈ రోజున పదవిని స్వీకరించారు.



మద్య నిషేధం

అనేక కుటుంబాలకు శ్రేయోదాయకమైనది

ఇది ఎలా సాధ్యపడుతుంది?

ప్రతిదినం మద్యపానం నిమిత్తం వ్యయపరిచే సొమ్మును కూడబెట్టి

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు

కొనండి

ఒక్కొక్కరు 5 రూపాయలు మొదలు 5000 రూపాయలవరకు కొనవచ్చును.

తపాలాఫీసులలోగాని, ప్రభుత్వంవారిచే నియమించబడిన అధికార నియుక్తులగు ఏజెంట్లవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలో గాని పొందవచ్చును

ADS 166 N. S. 10

ప్రధానాంధ్ర కేంద్రములలో!

ది 22-2-47 శనివారం మొదలు

శోభనాచల వారి

★ గొల్లభామ ★

★ కృష్ణవేణి ★ అంజలీదేవి ★ రఘురామయ్య ★ కోటిరత్నం వెల్లంకి ★ రేలంగి నటించినది

డైరెక్టరు: సి. పుల్లయ్య

బెజవాడ	మారుతీ	విజయనగరం	పూర్ణా
గుంటూరు	రాధాకృష్ణ	భీమవరం	మారుతీ టాకీస్
రాజమండ్రి	మినర్వా	బళ్లారి	ముబారక్
కాకినాడ	మినర్వా	27—2—47 మొదలు	
		మచిలీపట్నం	బృందావన్

Distributors Except for Mysore and Nizams:

CHAMRIA TALKIE DISTRIBUTORS

Madras—Bezwada—Guntakal—Secunderabad

CIBOL సైబాల్

మొటిమలు అడుసుపుండ్లు, గజ్జిపురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు: రాజన్ డ్రగ్‌స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 1.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ
గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

చుంబనం ప్రేమప్రభావానికి చిహ్నంగా వుండాలి



తొలిసారి ముద్దులో మీ పెదవులు తడబడుతూ అతని మోవిని కలుసుకున్నప్పుడు, ... మీ నోటి దుర్గంధంవల్ల రెండవసారి రసాస్వాదనకు భంగం కలిగించకండి. 10 మందిలో 7 గురికి నోటి దుర్వాసనవుంటుంది. అది వారికి తెలియదు.

కనుక, ఈ విషయమై శ్రద్ధవహించండి కాల్గేట్ డెంటల్ క్రీమును ఉపయోగించండి దాని నురుగు పండ్ల సందులలో ప్రవేశించి సూక్ష్మక్రిములను, దుర్వాసనకు, పండ్లమాలిన్యానికి, చిగుళ్ల మెత్తదనానికి, పుచ్చిపండ్లకు కారణమైన ఆహారాణువులను కరిమివేస్తుంది కాల్గేట్ నుపయోగిస్తే పండ్లు పరిశుభ్రంగా, అందంగా వుంటవి చిగుళ్లు ఆరోగ్యస్థితిలో వుంటవి నోరు పరిమళభరితంగా వుంటుంది.

వందల కొద్ది దుర్వాసన పోగొట్టును కనుక, కాల్గేట్‌ను దంతవైద్యులు సిఫారసు చేస్తారు.

భోజనానంతరం, నిద్రకుముందు, ప్రాతఃకాల ఉదయం కాల్గేట్ వాడండి.

కాల్ గేట్

పండ్లను శుభ్రపరుస్తుంది అందంగా వుంచుతుంది ఊపిరిని పరిమళభరితంగా వుంచుతుంది

Ad No DC 9

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లె వీధి, తెప్పకుళం. P. O.

· ROTARY OIL MILLS ·

FILTER PRESS and SPARE PARTS

REFER

R. SAVAILAL & CO.,

Sindhi Lane, BOMBAY 4.

Grams: GLUCACID.



కారం, వాసన, గుణం కలిగినది.

పోష్టుబాక్సు నెం. 1151, చాకలపేట, మదరాసు.

ముడిమేక, గొర్రె చర్మాలు

ముడిమేక, గొర్రె చర్మాలు మద్రాసులో సిద్ధంగావున్న స్టాక్ లభించగలదు
ఈ క్రింది సిలాసానికి వ్రాయండి:
SORABJI H JOSHI & CO.
Ravelin Street Fort BOMBAY.

బహిష్టు ఆగినదా? కలవరము వద్దు
దేవి పిల్స్ అతిశీఘ్రముగా అతిసులభముగాను యేకారణము వలనైనను ఆగిపోయిన బహిష్టును కలుగచేయును. నమ్మకముగా పనిచేయును ధర రూ. 6-, రూ. 7/8 స్పెషల్ ప్రత్యేకము
SEENU & Co. 325, MINT ST. MADRAS. 1.

ఉబ్బసం క్రిమి సంహారం 24 గంటలలో

ఒక అమెరికన్ వైద్యుని సృష్టిఫలితంగా దగ్గు, ఉబ్బిరోగ్సు, వగర్పు, గురకతో కూడుకున్న ఉబ్బసం మూలకారణమైన రక్తంలోని క్రిములను సంహారించడానికి వీలుపడుతున్నది. పౌడులను కాల్చ పొగ పీల్చడంగాని, చర్మంలోకి ఇంజక్షనులుగాని అవసరంలేదు. ఈ దివ్యౌషధం మెండాకో (MENDACO) గుణం [illegible] నిమిషాలలో కనిపిస్తుంది అది ఉబ్బసం క్రిములను సంహరించి శ్వాసను [illegible], రోగానికి శక్తి చేకూర్చుతుంది కాబట్టి మీకు రాత్రులు హాయిగా నిద్రపట్టుతుంది, [illegible] జీవితానందం అనుభవించవచ్చును మెండాకో (MENDACO) 24 గంటలలో [illegible] మెండాకో (MENDACO) [illegible]

Mendaco
మెండాకో
44. No. RD 4/2

ధాన్యంధర పెంచరట: బోనసు లివ్వరట: రైతుకు కావలసిన వస్తువుల ధర తగ్గింప యత్నిస్తారట

మద్రాసు, ఫిబ్రవరి 19—

ధాన్యం ధర పెంచడం సందర్భంలో ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటించారు:— "ధాన్య సేకరణ సందర్భంలో గత సాలులోవలెనే రైతులకు బోనస్సులు మంజూరు చేయవలసి వుంటుందని ప్రధాని సూచించినట్లు నేటి ఉదయం పత్రికలలో ప్రకటించబడింది. ఈ ప్రకటన నిజస్థితిని వెల్లడి చేయడం లేదని ప్రభుత్వంవారు రైతులకు తెలుపగోరుతున్నారు.

ధాన్యంధరను పెంచాలనిగాని, బోనస్సు మంజూరు చేయాలనిగాని ప్రభుత్వంవారు యోచించడంలేదు అయితే రైతులకు అన్నివిధాలా సహాయం చేయాలని ప్రభుత్వంవారు ఆతురతచెందుతున్నారు. రైతుకు అవసరమైన వస్తువుల ధరలను తగ్గించడంమూలంగా వ్యవసాయపు ఖర్చులను తగ్గించి, రైతులకు మేలుచేయడానికి ప్రభుత్వంవారు సకలవిధాలా యత్నిస్తారు.

"బోనసులు, ఇతర ధనసహాయం రాగలదని ఆశించి వరకు విడుదలచేయకుండా నిలవచేయరాదు. కొరతజిల్లాలలో ధాన్యం లేమి హెచ్చుగున్నది కాబట్టి ఇదివరలోవలెనే ధాన్యసేకరణ సందర్భంలో తోడ్పడవలసిందని ప్రభుత్వంవారు రైతుల నందరిని కోరుతున్నారు."

ముందుకు కూడా కొంత నిల్వచేసుకోడానికి సావకాశం ఏర్పడ్డది మొత్తంమీద ఆహార పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నది."

కడప, కర్నూలు మున్నగు ఏడుజిల్లాలలో బియ్యం రేషన్ పదిఔన్సులనుంచి పన్నెండు ఔన్సులకు పెంచడానికి ప్రభుత్వంవారు నిశ్చయించడం ప్రసక్తికి తెగా, అన్ని జిల్లాలలోను పన్నెండు ఔన్సుల రేషన్ ఇదివరకే చేయాలని ప్రభుత్వంవారు యోచించారని, కాని, క్రమేణా అమలుజరపడం మంచిదన్న అభిప్రాయంతో ఇన్నాళ్లు ఆగారని ప్రధాని అన్నాడు.

"సమస్యను మనం ఇక్కడే పరిష్కరించుకోవాలి"

ప్రధాని ప్రకటన

మద్రాసు ఫిబ్రవరి 19—

ధాన్యం బియ్యం ధరల పెంపక విషయంలో గత సాలులో వలెనె ఈ యేడుకూడా బోనసు లివ్వవలెనా అని మద్రాసు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారట ఈ విషయమై త్వరలోనే ఒక నిర్ణయం జరగవచ్చునట

చెన్నరాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ను మార్చి నెల ప్రారంభంనుంచి బియ్యం రేషన్ పన్నెండు ఔన్సులకు హెచ్చించబడవచ్చునట,

"బియ్య సమస్య మనమే మన రాష్ట్రంలోనే పరిష్కరించవలసి ఉంది" అని నిన్న సాయంకాలం ఢిల్లీనుంచి తిరిగి వచ్చినవెంటనే ప్రధాని ప్రకాశంగారు అన్నారట

ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్ర ఆహారశాఖ మంత్రుల సమావేశం ఫలితాలేమిటని ప్రధానిని ప్రశ్నించగా, ధాన్యంధర ఒక్కొంధర పెంచడానికి ప్రస్తుతం [illegible] కనిపించవని [illegible] ప్రభుత్వాల ఆహారశాఖా కార్యదర్శి ఢిల్లీ ఆహ్వానంపై [illegible] జ్ఞాపకంచేసి, ప్రధాని ఇలా అన్నారు. "ఈ ఏడు గత సాలులోవలె [illegible] వాటి నిమిత్తం [illegible] ధాన్య సేకరణ [illegible] మనమే పరిష్కరించాలి అన్నిప్రదేశాల్లో వర్షాలు బాగా కురియడంవల్ల, అన్ని జిల్లాలలోను పంటలు సమృద్ధిగా పండినవి

"సాధారణంగా క్షామపరిస్థితులకు పాల్పడే జిల్లాలలో కూడా వర్షాలు విస్తారంగా కురిసి, పంటబాగా పండింది. ఇందువల్ల ఇప్పటికే గాక

నూనెగింజల, నూనెల ధరల కంట్రోలు

ఢిల్లీ సమావేశంలో వివిధ అభిప్రాయాలు

మద్రాసు, ఫిబ్రవరి 19—

నూనెగింజల, నూనెల (కొబ్బరినూనె మినహా) ధరల కంట్రోలు అమలులో ఉంచడమా? లేదా అనే ప్రశ్నను కేంద్రప్రభుత్వంవారు ఒక పక్షం రోజులలో తేలుస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది

బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతను ఈనెల 16, 17 తేదీలలో ఢిల్లీలో జరిగిన వివిధరాష్ట్రాల ఆహారశాఖ మంత్రుల సమావేశంలో సభ్యులు వివిధాభిప్రాయాలను వెల్లడిచేసినందున, ఈ విషయమై ఎట్టి నిర్ణయం జరగకుండానే సభ వాయిదా వేయబడ్డది.

వేరుసెనగ నూనె, వేరుసెనగ పప్పు ధరల కంట్రోలు తొలగించినప్పటికి, వేరుసెనగ పప్పు ఎగుమతి కంట్రోలుమాత్రం రద్దుచేయరాదని మద్రాసు ప్రభుత్వంతరపున ఈ సమావేశానికి వెళ్ళిన ప్రధాని ప్రకాశంగారు మంత్రి శ్రీరాఘవ మీనన్‌గారు వక్కాణించారట. ధరల కంట్రోలును తొలగించరాదనే కేంద్రప్రభుత్వంవారు నిర్ణయించినట్లయితే, ధరలను పెంచినందుకుంలో, ఒక ప్రభుత్వంనుంచి మరొక ప్రభుత్వం కొనుగోలుసాగించే పద్ధతిలో ఈ కంట్రోలువిధానం నడిపించడానికి మద్రాసు ప్రభుత్వంవారు సంసిద్ధులేనని వీరు తెలిపారట

1వ పేజీ తరువాయి

రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

ప్రధానిపై యుద్ధానికి తలపెడ్డారు కాంగ్రెసు అధ్యక్షులు ఇటీవల జారీచేసిన సర్క్యులరే వీరిచర్య ప్రజాస్వామిక విధానానికి విరుద్ధంగా వున్నట్లు సూచిస్తున్నది ఈ విధంగా చేసి, వీరు కాంగ్రెస్‌పై ప్రజలకుగల నిరుపమానమైన అభిమానాన్ని తగ్గించివేయడానికి యత్నించారు

"కాంగ్రెస్‌కు విరోధులైన వారి ప్రవర్తన ఎంత ప్రమాదకరమో, వీరి చర్యకూడా అంతే ప్రమాదకరమైనదని చెప్పకతీరదు ఈ పరిస్థితిని మేము గర్హిస్తున్నాం ప్రధానితో వీరికి విభేదాలు ఏర్పడడమ్కు ముఖ్యమైన విషయం ఏమీ కానరాదు

"మంత్రివర్గంలోని సభ్యత్వాలు, పదవులు తమ తమ వర్గాల మధ్య చేజిక్కించుకొనడంకోసమే తాపత్రయపడుతూ వీరు కాంగ్రెస్ ప్రాబల్యాన్ని తగ్గించివేస్తున్నట్లుగా కనిపిస్తుంది.

వీరి చర్యలు కాంగ్రెస్‌లో ఏలికలకే దోహదమీయగలవు ఈ సంఘటనల పరిణామాన్ని గమనించి ఆవేదనపొందని కాంగ్రెస్‌వాదులు ఎవరూ వుండరని చెప్పవచ్చు

ప్రజాసేవయే లెజిస్లేటర్ల లక్ష్యం

"లెజిస్లేటర్లను బహుళసంఖ్యంగా ఎన్నుకొన్నది రాష్ట్రకాంగ్రెస్ వీరి అభ్యర్థిత్వాన్ని ఆమోదించడంతోపాటు, సంఘం కనక ప్రజాప్రభుత్వంలో తాము ఒకభాగమని గుర్తించి, ప్రజాసేవ చెయ్యడమే తమ విధ్యుక్తధర్మమని వీరు గ్రహించాలి ఈ గౌరవాన్ని గమనించకుండా ప్రజాభిమానం చూరగొన్న ప్రధానిపైన దండయాత్ర ప్రారంభించి, కాంగ్రెస్‌పట్లనేమి, రాష్ట్రప్రభుత్వంపట్ల నేమి ప్రజలలో వైముఖ్యం ఉత్పన్నంచెయ్యబోవడం వీరికి తగని పని.

"తనతో అనిగ్రందాల ఇంకా కలిసిరాకుండా వున్న లెజిస్లేచర్ సభ్యుల సహకారాన్ని సంపాదించడానికి అనుగుణంగా మంత్రివర్గం పునర్నిర్మించడం ప్రజల యోగక్షేమాలకు అవసరమని మేము ప్రధానికి సూచించివున్నాం అయితే, ఈ సందర్భంలో ఆయన కృషి ఫలించకపోవడం సంతాపకరం.

"ఈ పరిస్థితులలో మౌనం వహించడం సమంజసంకాదని మేము భావిస్తున్నాం.

"లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జరపవలసినదిగా ప్రధానిని కోరుతూ సంతకాలుచేసిన వారిలోని 67 మంది ఆంధ్ర సభ్యులు ఏ విధంగా ప్రధాని కాంగ్రెస్ సిద్ధాంతాలకు భిన్నంగా వర్తించినదీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి నిరూపించడం అవసరమని మేము అభిప్రాయపడుతున్నాం. ప్రజలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం తమపై వుంచిన విశ్వాసబాధ్యతను గుర్తించినవారైతే, ప్రకాశంగారిపైన, ఆయన మంత్రివర్గంపైన విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గౌరవిరావడానికి పూర్వం తమ ఫిర్యాదులను ఆరోపణలను పరిశీలించదగు అవకాశాన్ని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘానికి కలిగించి వుండురు. ఆ తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ సంఘ నిర్ణయందృష్ట్యా తాము తీసుకోబూనిన తీవ్రచర్యకు తగినంత కారణం వున్నదో లేదో నిర్ణయించవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు సంఘ నాయకులను కోరివుండురు

"ఈ విధానాన్ని వీరు ఇప్పటికైనా అవలంబించడం విధ్యుక్తధర్మం. ప్రజాస్వామిక సూత్రబద్ధమైన ఇట్టి నిర్మాణాత్మక మార్గాన్ని వీరు అనుసరించనట్లయితే, ప్రజాప్రతినిధులుగా వీరిని ఎన్నుకొని రాష్ట్ర కాంగ్రెస్‌సంఘంవల్ల వీరు తమ విధులను తప్పినవారు కాగలరని మేము నిర్ణయించకతప్పదు

చర్య తీసుకోవలసినదిగా రంగాగారికి సూచన

కాకినాడ, ఫిబ్రవరి 18—

"రాష్ట్రీయ ప్రభుత్వ పురోభివృద్ధిని విరోధిస్తూ, పదవులకోసం ప్రాకులాడుతున్న ఆ సెంబ్లీ సభ్యులపై మీరు ఎందుకు డిసిప్లినరీచర్య తీసుకోరు? కాంగ్రెస్ విధానాన్ని అతిక్రమించిన కారణాలను పురస్కరించుకొని, వీరిని రాజీనామా నివ్వవలసినదిగా ఆదేశించి, ఎందుకు కొత్త సభ్యుల ఎన్నిక జరిపించరు? "ఇటువంటి ప్రశ్నలనే పెక్కుమంది నిన్న మధ్యాహ్నం జరిగిన బహిరంగ సమావేశంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాగారిని అడిగారు.

సమావేశానికి తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణరాజుగారు అధ్యక్షత వహించారు. ఈయన ఉపన్యసించడానికి లేవగానే శ్రోతలు అల్లరిచేసి, ప్రసంగింపకుండా చేశారు.

(ప్రకాశం మంత్రివర్గానికి ఈయన వ్యతిరేకంగా మాట్లాడివుండేవాడట)

మదరాస్ మంత్రివర్గ విషమస్థితినిగురించి ఆచార్య రంగాగారు మాట్లాడుతూ, తాను ప్రకాశంగారి నాయకత్వాన్ని ఎప్పుడూ బలపరుస్తునే వున్నానని అన్నారు. ఆయన నాయకత్వం కోల్పోవరాదని చన్నారు. అయితే కొన్నితప్పులున్నవనీ, ఆ తప్పులు ఎవరి నాయకత్వానికైనా తప్పవనీనేనీ ఆయనను. ఆయన మంత్రివర్గాన్ని బలపరచడం అందరకు నమ్మతమైన విషయం కాగలదనీ రంగాగారు వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

రాష్ట్రంలో లంచగొండితనం. బ్లాక్ మార్కెట్ వ్యాపారం హెచ్చుతున్నవని కొందరు అంటున్నారు వీటిని ఏ ప్రభుత్వం సహించబోదు ప్రస్తుతం అధికారంలోవున్న ప్రభుత్వం ఈ రెండు అనర్థాలను నిర్మూలించడానికి ప్రజలప్రభుత్వం చేస్తున్నది. శాసనసభల సభ్యులు, ప్రజలుకూడా ఈ సందర్భంలో సహకరించడం అవసరం సరుకుల సేకరణకు, పంపిణీకి ఉత్పత్తిదారుల కొనుగోలుదారుల సహకార సంఘాలు ప్రజలకు ఎంతైనా మేలు చేయగలవు"

రాష్ట్రంలో శాంతిస్థాపనకు ప్రజా శాంతిరక్షకదళాల ఏర్పాటు అవసరమని రంగాగారు అన్నారు

చిత్తూరులో బహిరంగ సభ

చిత్తూరు, ఫిబ్రవరి 17—

ప్రకాశం మంత్రివర్గాన్ని అధికారం నుంచి తప్పించే విషయాన్ని గురించి నిన్నసాయంకాలం జిల్లా కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో చర్చించ బడింది

శ్రీ ఎల్ సుందరరాజ అయ్యంగారు సభకు అధ్యక్షత వహించారు.

అసెంబ్లీ సభ్యుడు శ్రీ కె వరదాచారిగారు ప్రస్తుత మంత్రివర్గాన్ని సమర్థిస్తూ జమీందారీ విధానాన్ని, మిల్లు యజమానులను, పదవివ్యామోహితులై ఆశాభంగం పొందిన శాసనసభ సభ్యులను అభిమానించేవారే ప్రస్తుత విశ్వాసరాహిత్యపు తతంగానికి కారకులని అన్నారు.

జైలుకువెళ్లడం, వినాదాలు చెయ్యడంలో పటిష్ఠత్వం—ఇవే అర్హతలుగా ప్రస్తుత మంత్రివర్గ సభ్యులు ఎన్నుకోబడిన ఫలితంగానే ఈ విషమస్థితి సంభవించిందని చెబుతూ బహుశా గవర్నర్ అసెంబ్లీని రద్దుచెయ్యవచ్చునని సూచించారు.

మంత్రివర్గంపట్ల గాని, వ్యక్తిపరంగాగాని కలభిమానాన్ని పురస్కరించుకొని బాధ్యతగల ఏ కాంగ్రెస్ వాది అనవసరపు వ్యాఖ్యానాలు చెయ్యరాదని టి కె టి వీరరాఘవాచారిగారు, అన్నారు.

ఇంకా మరి కొందరు సభ్యులు మాట్లాడారు

ప్రకాశం మంత్రివర్గంపట్ల విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ విశాఖపట్నంజిల్లా కాంగ్రెస్ సంఘం, ఎలమంచిలి తాలూకా ఆహారసంఘం భీమవరం తాలూకా గ్రామకాంగ్రెసు సంఘాలు. మచిలీపట్నం, బెజవాడ, ఏలూరు, గుంటూరు సభలు తీర్మానించినవి

నాయకులకు టెలిగ్రాములు

తణుకు, ఫిబ్రవరి 18—

ప్రకాశంగారి నాయకత్వంపట్ల సంపూర్ణవిశ్వాసాన్ని, విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై నిరసనను వెలిబుచ్చుతూ తణుకుతాలూకా కాంగ్రెస్‌సంఘం, పట్టణ కాంగ్రెస్ సంఘం, విద్యార్థి కాంగ్రెస్ సంఘం, పశ్చిమ గోదావరి జిల్లా ప్రగ్రెసివ్‌సంఘం, తదితరసంఘాల తరపున రాష్ట్రపతికి, పండిట్ నెహ్రూకు, సర్దార్ పటేల్‌కు టెలిగ్రాములు పంపబడినవి

కోయంబుత్తూరు మిల్లులు బందు

సమాధానం కుదరనికారణంగా

(మన విలేఖరి)

కోయంబుత్తూరు, ఫిబ్రవరి 17—

కోయంబుత్తూరు మిల్లు కార్మికుల వివాదం పరిష్కరించుటకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనందున, మిల్లులు మూయబడినవి కావలదారులుకూడా సమ్మెలో చేరినందున యంత్రాలభద్రతకై మిల్లులు మూయబడినవని మిల్లుయజమానులు తెలిపారు.

కొట్లాటలు, అల్లరులు వివాదించులగాను 144వ సెక్షన్ అమలులో ఉండడంవల్ల ఎప్రిల్ 17వ తేదీవరకు పొడిగించబడింది.

సహజ సౌందర్యం

పేలకొండి ప్రతి దినం కామినియా ఆయిల్ ఉపయోగించువారికి రోజు సౌందర్యాన్ని పెంపొందింపచేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి వైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్ (రిజిష్టర్డ్)
ఉచిత సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్ (రిజిష్టర్డ్)
మనోహరమైన పరిమళ ద్రవ్యం.
ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి.
అందరు పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.
సోల్ ఏజెంట్లు:
ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.



అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

ప్రెసిడెంటు అమ్లా
హేర్ ఆయిల్ ఉపయోగించుడు
అది కేశములను అభివృద్ధి చేయుట గాక, మెదడు, కండ్లు వీనికి చల్లదనమును యివ్వగలదు.
RATHOD TRADING COMPANY
21, THOLASINGAM ST., SOWCARPET, MADRAS

ఆధునిక గృహ నిర్మాణం

ఆధునిక గృహానికి శాస్త్రజ్ఞానం, కళాభావం రెండు సమానంగా అవసరమే. ప్రకృతిలో అత్యుత్తమంగా కనబడుతున్నదానికి శిల్పి కాగితంమీద ఆకారాన్ని కల్పిస్తాడు. శాస్త్రజ్ఞుడు నిర్మాణానికి కావలసిన ప్రశస్తమైన సామగ్రిని ఎంజనీర్‌కు సమకూర్చుతాడు.

ఇంటర్‌నేషనల్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌వారు మధ్యతరగతివారికి అనుకూలంగా వుండే పద్ధతిలో, నేటి జీవిత సౌకర్యాలకు తగినట్లుగా ఆధునిక గృహాల ప్లానులను, అంచనాలను తయారుచేశారు ఖరీదు సాధ్యమైనంత స్వల్పంగా వుండడానికి ప్రత్యేకమాదిరులు కనిపెట్టబడినవి స్థలంకాని, గృహ నిర్మాణానుభవంగాని, కావలసినంత ధనంగాని లేక, సొంతయిండ్లు కావాలని అనుకునేవారికి తగినయిండ్లు కట్టించియిచ్చి, సొసైటీ ప్రజాసేవ చేస్తుంది హైర్-పర్చేజ్ హౌసింగ్ అని ఈ సొసైటీ ఒక పద్ధతి ఏర్పెట్టింది ఈ పద్ధతి ప్రకారం యింటి ఖరీదులో 20% ముందుచెల్లించి, తక్కినది 6 మొదలు 20 సంవత్సరాలలోగా అనుకూల నెలవాయిదాలలో చెల్లింపవచ్చును

మా ప్రతినిధులు లేని తావులలో మా తరఫున పనిచేయడానికి యిష్టమున్నవారు ఈ దిగువ అడ్రసుకు వ్రాయవచ్చును:

ది ఇంటర్‌నేషనల్ బిల్డింగ్ సొసైటీ, లిమిటెడ్

నోబుల్ ఛేంబర్స్ - పార్శీ బజార్ స్ట్రీట్ - బొంబాయి

విజయం కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:
గవర్నరుపేట (బెజవాడ), నూజవీడు, మంగళగిరి, కొవ్వూరు. ఏలూరు, తణుకు, తెనాలి

సీజను డిపాజిటు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

బ్రిటానియా డైమండ్ కంపె[illegible]

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ [illegible] తయారు చేయబా[illegible]

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపరి ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	ఎలెక్ట్రో రోజ్	[illegible]
	రు.	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	60	73	68	100	60	[illegible]
5 — 6	80	73	69	80	45	90
7 — 8	70	63	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	21	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION CPM OF 4th CATALOGUE)

Last date for receipt of tenders is 19th March, 1947.

Following types of stores are available for sale:

Hand Tools: Eyed tools including Agricultural implements, etc., All other types.

Machine Tools: Lathes, Drilling, Shaping, Slotting, Planing and Milling machines, Grinders; etc.

Engineering Workshop and Constructional Machinery and Plant: Air Compressors and Machines driven by compressed air and accessories; Workshop machinery and accessories; Lifting and Transport machinery and accessories (Cranes, Travelling Cranes, etc.); Electrical Welding machinery and accessories; Gas Welding and Cutting machinery and accessories, Other Engineering Workshop and Constructional machinery and plant, including Boilers

Engines, (other than M. T., Aero and Large Marine Engines): Internal Combustion Engines, Steam Turbines and Engines, and Gas Engines

Other Plant and Machinery: Road making; Agricultural; Refrigerating, Heating; Lighting (non-electric); Pumping; Special Industry machinery; etc.

Bridges and Heavy Constructional Materials.

Structural Steel Works.

Survey and Optical Instruments, Binoculars, Monoculars, Telephones, Range Finders, Other Optical instruments, Drawing [illegible], etc.

Buildings

Factories and Industrial Units.

Installations, Hospitals etc.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section CPM of the Fourth Catalogue which is available at Rs. 2/- on or about 20th February, 1947 from the addresses given below

A. Publicity Officer, Directorate General of Disposals, Shahjahan Road, NEW DELHI.

B. Regional Commissioner (Disposals) at
BOMBAY - Mercantile Chambers, Graham Road, Ballard Estate.
CALCUTTA - 6, Esplanade East.
LAHORE - G.P.O. Square, The Mall.
CAWNPORE - 15/159, Civil Lines

C. Dy. Regional Commissioner (Disposals) at
KARACHI - Variawa Building, McLeod Road.
MADRAS - United India Life Building, Esplanade

D. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order

NOTE: ***Watch for further announcement regarding Section CPM of Fifth Catalogue which will contain a further list of stores available for disposal.***

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI

AC 388

నరసూస్ గుణములో మేటి

బజారులో అనేక రకముల కాఫీ దొరకుచున్నది నరసూస్ కాఫీ మాదిరి రుచి గుణముగలది మరొకటి లేదు.
అనేక సంవత్సరముల అనుభవముతో సరిగా పక్వమైన గింజలను ఏరి నూతన యంత్ర సహాయముతోవేచి పొడిచేసినటువంటిది నరసూస్ కాఫీ.
నరసూస్ కాఫీకోసమే నిర్బంధించుడు. రుచి గుణములో మేటి అయినటువంటిది.

నరసూస్
యిండియా ఉత్పత్తులలో ఉత్తమమైనది

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 44
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
21-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806279

మిస్టర్ అట్లీ ఇండియా వస్తారా?

లండన్, ఫిబ్రవరి 19—
త్వరలోనే ఆస్ట్రేలియా, న్యూజీలెండులకు వెళ్ళనున్నారు గనుక, అప్పుడు బ్రిటిష్ ప్రధాని అట్లీ ఇండియాలో కొంతకాలం మకాం వేయవచ్చునని ఇక్కడి భారత రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు. నిన్న కామన్సులో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తా నిప్పుడు న్యూజీలెండ్ వెళ్ళదలచినదీ ఇప్పుడు నిర్ణయించడం కష్టమని మిస్టర్ అట్లీ అనిన మాటను ఈ సందర్భంలో వారు పేర్కొంటున్నారు (యు. పి. ఏ.)

15 నెలలలోగా ఇండియానుంచి బ్రిటన్ వైదొలగగలదా?

న్యూయార్కు, ఫిబ్రవరి 20—
వైస్రాయి పదవినుంచి లార్డ్ వేవెల్ ను తప్పిస్తారని కామన్సులో బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటన చేయగలడని నేడు న్యూయార్కు టైమ్సు ... 12 లేక 15 నెలల్లోగా ఇండియానుంచి బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగగల ... ఈ ప్రకటనలో ప్రధాని ప్రకటించగలడని ప్రకటించింది.

వైస్రాయిపదవినుంచి వేవెల్‌ను తప్పిస్తున్నామని అట్లీ ప్రకటిస్తాడా?

నూతన రాజప్రతినిధిగా మౌంట్‌బాటెన్ నియామకం సంభవమట

మరొక అమాత్య దౌత్యం?

లండన్, ఫిబ్రవరి 19—
భారత రాజకీయరంగంలో ఇటీవల సంభవించిన పరిణామాలవల్ల వైస్రాయిని కొత్త ఒకళ్ళను ఎన్నుకొన్నప్పటికి, ఇంతమాత్రంగా వైస్రాయిపదవికే భంగం వాటిల్ల కలదా లేదా అనే సమస్య ఉత్పన్నమైనదని విశదిస్తూ "టైమ్సు" పత్రిక పార్లమెంటరీ విలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు:

"భారతదేశానికి మరొక అమాత్య రాయబారవర్గాన్ని పంపి, ప్రధాన రాజకీయపక్షద్వయంమధ్య సమాధాన సాధనకై మరొకసారి ప్రయత్నించడం అత్యవసరమని కొందరు మంత్రులు భావిస్తున్నట్లు ... బయలుదేరినా, ఇంత ... ఇట్టి రాయబారవర్గం బయలుదేరవలసినదానికి తగు నిదర్శనాలు కనబడడం లేదు.

ఇండియానుంచి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణకు ఒక గడువును నిర్ణయించడం కూడా జరగవచ్చునట

బ్రిటన్ చేయనున్న ప్రకటన విషయమై లండన్ రాజకీయవర్గాల ఊహలు

లండన్, ఫిబ్రవరి 19—
వైస్రాయి పదవినుంచి లార్డ్ వేవెల్‌ను తప్పించి, ఆయన స్థానంలో అడ్మిరల్ లూయీ మౌంట్‌బాటెన్‌ను నియమించడం జరుగవచ్చునని, భారత సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ రేపు గురువారంనాడు కామన్సులో ప్రధాని అట్లీ, లార్డ్సు సభలో లార్డ్ పెథిక్-లారెన్సు చేయనున్న ప్రకటనలో ఇది ముఖ్యమైన అంశం కాగలదని రాజకీయ వర్గాలలో వినవస్తున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రాజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

భారత రాజకీయ ప్రతిష్టంభనపై రేపు (గురువారంనాడు) కామన్సులో ప్రధాని అట్లీ ఒక ప్రకటన చేయగలడని, ఈ ప్రకటనతోపాటుగా ఒక వైట్ పేపర్‌కూడా ప్రకటింపబడవచ్చునని, భారతదేశానికి ఇది చాలా ముఖ్యమైన ప్రకటన కాగలదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రధాని అట్లీ రేపు కామన్సులో చేయనున్న ప్రకటన ఏమి, రేపే ప్రకటింపబడనున్న వైట్ పేపర్‌లో ఏమి వుండగల విషయాలు అతి రహస్యంగా వుంచబడి నప్పటికీ, ఈ ప్రకటనలు భారత రాజ్యాంగ పరిస్థితి మరింత విషమించి పోకుండా నిరోధించ వచ్చునని రాజకీయ వేత్తలు అంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిపాదించగా విధానాన్ని సమష్టి బాధ్యతతో ప్రధాన భారత రాజకీయ పక్షద్వయం ఆచరణలో పెట్టవలెనని సూచించ బడవచ్చునని కూడా రాజకీయవేత్తలు అంటున్నారు.

ప్రజాపరిషత్తును ముస్లింలీగ్ బహిష్కరించడంచేత, అది భారత రాజ్యాంగ విధాన నిర్మాణ కార్యక్రమానికి బలవత్తర ప్రతిబంధకం కాగలదని అభిజ్ఞవర్గాలు విశ్వసిస్తున్నప్పటికీ, భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికై బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించనున్న విధానాన్ని గురించి జోస్యం చెప్పడానికి వీరు నిరాకరిస్తున్నారు అయితే, రేపు ప్రధాని అట్లీ చేయగల ఉపన్యాసమేమి, ప్రభుత్వం ప్రకటించగల వైట్ పేపర్ ఏమి ఎలా వున్నప్పటికీ, వీటిని అతి జాగ్రత్తగా పరిశీలించి, చర్చించవలసి వుంటుందని మిస్టర్ చర్చిల్ కోరవచ్చు.

అతి ముఖ్య ప్రకటన

లండన్, ఫిబ్రవరి 19—
వైస్రాయిపదవినుంచి లార్డ్ వేవెల్‌ను తప్పించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని వైట్‌హాల్ అధికారవర్గాలద్వారా తెలుస్తున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నాడు.

భారత రాజకీయ ప్రతిష్టంభనపరిష్కారంగా బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయం రేపు (గురువారంనాడు) కామన్సులో బ్రిటిష్ ప్రధాని అట్లీచే ప్రకటింపబడగలదని కూడా ఈ అధికారవర్గాలు అంటున్నవి.

ప్రధాని అట్లీ ప్రకటనతోపాటుగానే ఒక వైట్ పేపర్ కూడా ప్రకటితం కాగలదని, రేపు వెలువడగల ప్రకటన భారతదేశానికి అత్యంత ముఖ్యమైనది కాగలదని కూడా అధికారవర్గాలవారు అంటున్నారు.

భారత రాజకీయ ప్రతిష్టంభన, తాత్కాలిక ప్రభుత్వం పట్ల శ్రద్ధకే దారితీసేటట్టుగా వున్నదని కూడా బ్రిటిష్ ఉద్యోగులు అంటున్నారు.

నిర్ణీతకాలంలో బ్రిటన్ వైదొలగగలదా?

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నిర్ణీతకాలంలో ఇండియానుండి బ్రిటన్ వైదొలగగలదనే సమస్య ప్రస్తుతం ఉత్పన్నంకాగల అవకాశం కూడా లేకపోలేదని ఒక ఉద్యోగి అన్నాడు. కాని, ఈ సమాధానాన్ని విశదీకరించడానికి నిరాకరించాడు.

లార్డ్ వేవెల్‌ను శాశ్వతంగా వెనుక్కు పిలిపించడం కాగలదా, లేక గతసంవత్సరం పిలిపించినట్టుగా ప్రస్తుత ప్రతిష్టంభనా పరిష్కారాన్ని గురించి సమాలోచనలకయ్యే పిలిపించడం కాగలదా అని ప్రశ్నించినప్పటికీ, ఇండియానుంచి ఏ విధంగా బ్రిటన్ వైదొలగడం జరగగలదని ప్రశ్నించినప్పటికీ, అధికారవర్గాలు సమాధానం చెప్పడంలేదు కాని, ఈ సారి లార్డ్ వేవెల్ తిరిగి ఇండియా వెళ్లబోడని రాజకీయవర్గాల విశ్వాసం.

లార్డ్ వేవెల్ ఆగమన వదంతిని ఇండియా కార్యాలయం ఖండించడమూలేదు, ధృవపరచడం లేదు కూడా.

ప్రజాపరిషత్తును ఒకవైపున బహిష్కరిస్తూ, తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగ్ తిష్టవేయడాన్నిగురించి వైస్రాయిద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి కాంగ్రెసు ప్రతినిధులు వ్రాసిన లేఖను, ఇందుపై ముస్లిం లీగ్ ప్రతినిధులు ఇచ్చిన సమాధానాన్ని కూడా బ్రిటిష్ మంత్రివర్గం చర్చించింది. ఒకనిర్ణయానికి వచ్చిందని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన 24 గంటలలో వెలువడబోతూ వుండడంచేత, దానిపై జోస్యం చెప్పడానికి అభిజ్ఞవర్గాలు నిరాకరిస్తున్నవని, అయితే, ఈ ప్రకటన లండన్, ఢిల్లీలనుంచి ఒకే సారి వెలువడగలదని వారు అంటున్నారని కూడా రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు

రేపు పార్లమెంటులో బ్రిటిష్‌ప్రధాని ప్రకటనపై కన్సర్వేటివ్ పక్ష నాయకుడు మిస్టర్ చర్చిల్ వరుసగా అనేక ప్రశ్నలు వేయవచ్చునని రాజకీయవేత్తలు అంటున్నారు

ప్రభుత్వ ప్రకటనపై కామన్సు సభలోను, లార్డ్సు సభలోను చర్చను అభిలషించడం సంభవమని, ప్రభుత్వవర్గాలు భావిస్తున్నవి అయితే, ప్రకటన వెలువడిన వెంటనే చర్చ జరుగగలదా లేక కొంత వ్యవధి వుండగలదా అనేది ప్రధాని ప్రకటనపై ఆధారపడి వుంటుందని రాజకీయవేత్తలు అంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన వివరాలు

తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు తెలియజేయబడినవా?

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19—
రేపు కామన్సులో బ్రిటిష్‌ప్రధాని అట్లీ, లార్డ్సు సభలో ఇండియామంత్రి లార్డ్ పెథిక్-లారెన్సు చేయనున్న ప్రకటనపాఠం ముందుగానే వైస్రాయి లార్డ్ వేవెల్‌కు పంపబడిందని, నేడు జరిగిన తాత్కాలిక ప్రభుత్వసభ్యుల సమావేశం (ప్రతివారం జరిగేది) లో ఈ ప్రకటన వివరాలను తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు వైస్రాయి తెలియజేశాడని తెలుస్తున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఏమైనప్పటికీ, రేపు సాయంత్రం ప్రభుత్వ ప్రకటన ఢిల్లీనుంచి ప్రకటింపబడవచ్చు

వైస్రాయి మార్పునుగురించి లండన్‌లో నేడు బయలుదేరిన వదంతులు రాత్రి ప్రొద్దుపోయిన పిదప ఢిల్లీలో ప్రచారమయినవి. అయితే, కొన్ని నెలలుగా ఇలాంటి వదంతులు వ్యాపిస్తూ వుండడంచేత, అట్టివే ఇవికూడానని రాజకీయవేత్తలు భావించడంచేత, అంత ఆశ్చర్యం కల్గింపలేదు.

గత నవంబరులో కాంగ్రెసు, లీగ్ ప్రతినిధులను తీసుకొని లార్డ్ వేవెల్ ఇంగ్లండు వెళ్ళినప్పుడు కూడా ఇలాంటి వదంతులు వ్యాపించినవి

మామూలు వైస్రాయిలవలె అయిదేండ్లవరకు ఈ పదవిని ఆయనయే నిర్వహించే పద్ధతిపై లార్డ్ వేవెల్ నియమింపబడలేదని, ఆనాటి యుద్ధప్రాముఖ్యతనుబట్టి, అప్పుడు సర్వసేనాని పదవిలోవున్న లార్డ్ వేవెల్‌ను వైస్రాయిగా నియమించడం జరిగిందని అభిజ్ఞవర్గాలు అంటున్నారు రేపే వైస్రాయి లార్డ్ వేవెల్ కుమార్తె వివాహం జరుగనున్నది. ఈ వివాహానికి తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు, అనేక మంది ప్రముఖనాయకులు హాజరౌతారు.

కాంగ్రెసుకు గాంధీజీ సలహా

ప్రస్తుత పరిస్థితులలో తాత్కాలికప్రభుత్వంనుంచి రాజీనామా చేయడం సముచితమని?

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19—
ముస్లిం లీగ్ కార్యవర్గం కరాచీ తీర్మానంవల్ల ఏర్పడిన రాజకీయ పరిస్థితిపై గాంధీజీ అభిప్రాయం ఇప్పుడు పూర్తిగా కాంగ్రెసు హైకమాండుకు తెలిసిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ, ఇతర కాంగ్రెసు నాయకులు తీసుకొన్న చర్యలను గాంధీజీ ఆమోదించినాడనికూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం తాత్కాలిక ప్రభుత్వం కార్యక్రమం నడుస్తున్నట్టుగా కాంగ్రెసు, ముస్లిం లీగ్ ప్రతినిధుల విభేదాలవల్ల ప్రతివిషయం అస్థిరంగా ఉండడం మరి కొంతకాలం సాగనివ్వరాదని, ఇందువల్ల కొన్ని ప్రాంతాలలో, భారతదేశం తిరిగి కోలుకొనజాలనంతటి భయంకరమైన కల్లోలం ప్రారంభం కావచ్చుననికూడా కాంగ్రెసు నాయకులవలెనే గాంధీజీకూడా భావిస్తున్నాడని తెలుస్తున్నది.

తాత్కాలిక ప్రభుత్వంనుంచి బలవంతాన ప్రతినిధులచేత బ్రిటిష్ ప్రభుత్వం రాజీనామా చేయించడం జరిగితే, తిరిగి కొన్ని ప్రాంతాలలో మతకలహాలు చెలరేగగల ప్రమాదం వున్నప్పటికీ, ముస్లిం లీగ్‌ను తోకొట్టడానికి ప్రయత్నించే విధానం సముచితంకాదని కాంగ్రెసు పెద్దలతో గాంధీజీ ఏకీభవిస్తున్నాడు.

ప్రస్తుతం వున్న పరిస్థితులలోనే తాత్కాలిక ప్రభుత్వంలో వుండేకంటే, ముస్లిం లీగ్ ప్రతినిధులు తదితర పక్షాల ప్రతినిధులు కలసి బ్రిటిష్ ప్రభుత్వం ఆధ్వర్యాన తాత్కాలిక ప్రభుత్వాన్ని నడపడానికి అవకాశం కల్పిస్తూ, దానినుంచి కాంగ్రెసు వైదొలగడమే సముచితమని కాంగ్రెసు పెద్దలు భావిస్తున్నారు.

ప్రస్తుతం వున్న పరిస్థితులలోనే వుండి, న్యూ ఢిల్లీలో ఎందుకూకొరగాని స్థితిలో తాత్కాలిక ప్రభుత్వంలో వుండేదానికంటే, దానినుంచి కాంగ్రెసు రాజీనామా చేసి, తిరిగి అజ్ఞాతవాసం చేయడమే శుభప్రదమని గాంధీజీ సలహా ఇచ్చినాడని, తుదకు కాంగ్రెసును తిరిగి సర్వశక్తివంతమైన సంస్థగా చేయడానికి ఈ విధానం ఉపకరించగలదనికూడా రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు.

అయితే, తాత్కాలిక ప్రభుత్వంనుంచి కాంగ్రెసు రాజీనామా చేసి, అజ్ఞాతవాసం చేయడమే సంభవించితే, ప్రజాపరిషత్తు రద్దుచేయబడడం తథ్యమని కూడా వారు విశ్వసిస్తున్నారు

శ్రీమతి సుచేతాకృపలాని ద్వారా గాంధిజి సందేశం

అగర్తలా (త్రిపుర) ఫిబ్రవరి 19—
రాష్ట్రపతి కృపలానీ సతీమణి శ్రీమతి సుచేతా కృపలానీ ఒకటి రెండు రోజులలో బీహార్ వెళ్లనున్నది. ఆమె తనవెంట తాత్కాలిక ప్రభుత్వ సభ్యులకు గాంధీజీవ్రాసిన లేఖను తీసుకొని వెళ్లగలదని తెలుస్తున్నది.

శ్రీ మూంజి హెచ్చరిక

అహమ్మదాబాదు ఫిబ్రవరి 19—
తాత్కాలిక ప్రభుత్వంనుంచి కాంగ్రెసు ప్రతినిధులు రాజీనామా నివ్వరాదని సిఫారిస్తూ, హిందూ మహాసభ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. యస్ మూంజీ ఒక ప్రకటన చేశాడు.

సరిహద్దు స్పీకర్ హెచ్చరిక

లాహోర్, ఫిబ్రవరి 19—
40 కోట్ల పతిత భారతప్రజానీకం పురోభివృద్ధికోసమై రాజ్యాంగ విధాన నిర్మాణసభను విలంబనలేకుండా జరిగించడం అత్యవసరమని వివరిస్తూ పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేన్‌బాబు, మౌల్నా ఆజాద్‌లకు సరిహద్దు అసెంబ్లీ స్పీకర్ నేడు ఒక తంతిని పంపాడు.

కెయిరోనుంచి బ్రిటిష్ ఉపసంహరణ

మార్చిమాసాంతంలోపుగా

కెయిరో, ఫిబ్రవరి 19—
కెయిరోనుండి బ్రిటిష్ సైనికులు అందరు మార్చి 31 వ తేదీని ఖాళీచేసి వెళ్లిపోగలరని బ్రిటిష్ సైనికాధికారులు ఈజిప్షియన్ ప్రభుత్వానికి తెలియజేశారు

కెయిరోనగర మధ్యభాగంలోని కాసర్-ఎల్-నిల్ బారకాసులు ఆనాటితో పూర్తిగా ఖాళీచేయ్యబడుతవట.

మార్చి, ఆసియాల దగ్గర వున్న మిలిటరీ పోలీస్ బారకాసులు, వర్కుషాపులు, మార్చి నెలలో ఖాళీచెయ్యబడగలవని కూడా వీరు ఈజిప్షియన్ ప్రభుత్వానికి తెలియజేశారు.

ఈజిప్టు ప్రభుత్వం 5 కోట్ల పౌనుల ఖర్చుపై బ్రిటిష్ సైనిక నౌకాశాలలను, ఆయుధ కర్మాగారాలను నిర్మించే విషయమై యోచిస్తున్నదట.

న్యూయార్కుకు అసఫ్ అలీ ఆగమనం

న్యూయార్కు, ఫిబ్రవరి 20—
అమెరికాకు ప్రథమభారత రాయబారి మిస్టర్ అసఫ్ అలీ లండన్‌నుంచి విమానంలో ఇవాళ తెల్లవారుజామున న్యూయార్కు లాగార్డియా విమానాశ్రయంలో దిగాడు.

అమెరికాలోని అనేక భారతీయ సంస్థల ప్రతినిధులు, అమెరికా ప్రభుత్వాధికారులు మిస్టర్ అసఫ్‌అలీకి స్వాగత మిచ్చారు.

రాష్ట్రకాంగ్రెసుకు శాసన సభ్యులపై అధికారంకలదా

లేదని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు: కలదని శ్రీ తెన్నేటి విశ్వనాథం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యవర్గం తీర్మానంపై ఖండన, మండనలు

మద్రాసు ఫిబ్రవరి 20—
ప్రధాని ప్రకాశంపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనకు సుముఖంగా సంతకాలు చేసిన మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలోని ఆంధ్ర కాంగ్రెసు సభ్యులపై డిసిప్లినరీచర్యను తీసుకొనగలనని బెదిరిస్తూ, తీర్మానం చేయడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గానికి అధికారంలేదని, కాంగ్రెసుపార్టీ నియమావళికి విరుద్ధమైనదని వివరిస్తూ, నిన్న శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు (ఎం. ఎల్. ఏ.) ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో శ్రీ కాళేశ్వరరావుగారు ఇంకా ఇలా వివరించారు:—

"మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులందరు ఆలిండియా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుచే నామినేటు చేయబడినవారే. ఆలిండియా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సూచనల ప్రకారం అది విధించగల నియమాలకు లోబడి మాత్రమే శాసన సభ్యులుగా లెజిస్లేచర్‌లోనేమి, బయట నేమి వీరు వ్యవహరించగలరు.

"అయితే, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయించిన నియమావళికి కూడా వీరుబద్ధులై వ్యవహరించాలి శాసనసభ్యులుగా వీరు ఆ నియమావళికి విరుద్ధంగా వ్యవహరించినట్లయితే, వారిపై పార్టీ డిసిప్లినరీ చర్య తీసుకొనవడానికి అధికారం వుంటుంది."

"శాసన సభ్యులుగా తమ తమ నియోజకవర్గాలను ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించి, ఆ నియోజక వర్గానికి లాభం సమకూర్చడంతోబాటు ప్రతి విషయంలో నూ సమస్త మద్రాసు రాష్ట్ర శ్రేయస్సును లక్షించి, ప్రభుత్వం చక్కగా వ్యవహరించడానికి అనువైన రీతిగా వీరు వ్యవహరించాలి.

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు ఆంధ్రులనిగాని, తమిళులనిగాని, కేరళీయులనిగాని, కన్నడులనిగాని ప్రత్యేకవర్గాలుగా వ్యవహరించడానికి వీలులేదు.

"తమ తమ రాష్ట్రాలనుంచి ఎన్నికయినట్టి శాసన సభ్యులకు ఆర్థిక, రాజకీయ విధానాలపై ఆయా రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు సలహాలను మాత్రమే ఇవ్వగలవు గాని, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడానికి వారికే విధమైన అధికారం లేనేలేదు.

"కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో తమతమ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలతో సంప్రదించకుండానే, శాసనసభ్యులు యథేచ్ఛగా వ్యవహరించారు. కొందరు ఆంధ్రులు శ్రీ ప్రకాశంగారికి, అందులో కొందరు శ్రీ ముత్తురంగం మొదలియార్‌కు పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో ఓటు చేయడం జరిగింది. అదిమొదలు కాంగ్రెసు హైకమాండు సలహాప్రకారమే వ్యవహరించాలని అంటున్నవారు పార్టీ నాయకుని ఎన్నికసమయంలో తటస్థవైఖరి అవలంబించారు. ఇన్ని విధాలుగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు వ్యవహరించడానికి వారికి సంపూర్ణంగా హక్కువున్నది.

"ఇక, ఇప్పుడు ప్రస్తుతం వున్న నాయకుని తొలగించి, కొత్త నాయకుని ఎన్నుకొనే సందర్భంలో కూడా కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులు ఎవరికి తోచినట్లు వారు వ్యవహరించడానికి కూడా హక్కు వున్నది పార్టీ నాయకుని ఎన్నికసందర్భంలో యథేచ్ఛగా వ్యవహరించడానికి కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులకి హక్కు వున్నట్టుగానే, ఒక నాయకుని తొలగించి, మరొకరిని ఎన్నుకొనే విషయంలో కూడా యథేచ్ఛగా సభ్యులు వ్యవహరించడానికి హక్కు వున్నది.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని 77 మంది ఆంధ్ర సభ్యులపైగాని, తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు లెజిస్లేచర్‌పార్టీలోని 101 మంది తమిళ సభ్యులపైగాని తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవలసినదని ఆదేశించడానికి వీలులేదు ఈ విషయంలో ముందుగా కాంగ్రెసుపార్టీకి ఆయా రాష్ట్ర కాంగ్రెసు సంఘాల అనుమతిని కూడా పొందవలసిన అవసరం లేదు.

"అందులోను ప్రత్యేకంగా మద్రాసు రాష్ట్రంలో ఒక రాష్ట్ర కాంగ్రెసు సంఘం ...

(మిగతా 2 వ పేజీలో)

హనోయ్‌లో యుద్ధసమాప్తి

భూగర్భ మార్గంగుండా ఇండో-చైనా దేశభక్తులు సాగించిన అంతిమ ప్రతిఘటన వైఫల్యం

వియత్‌నాం ప్రతినిధులతో సంప్రదింపులకు ఫ్రెంచి ప్రభుత్వాధికారుల తిరస్కృతి

పారిస్, ఫిబ్రవరి 20—
హనోయ్‌లోని చైనీస్, అన్నామీస్ పౌరులు నివసించే పేటలో అంతిమ ప్రతిఘటన సాగిస్తున్న వియత్‌నమీస్ సైనికులు పలాయనం చిత్తగించారని నిన్న సైగాన్‌నుంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

వియత్‌నాం సైనికులు భూగర్భంలోని ఒక సొరంగమార్గంగుండా తప్పించుకు పోయారని ఈ ప్రాంతం విస్తృతి విధ్వంసన పొందివున్నదని వ్యక్తమౌతున్నది.

చైనీస్ పౌరులు సురక్షితంగా వున్నారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

హైఫాంగ్‌కు పశ్చిమంగా వియత్‌నమీస్ సైనికులు తీవ్రమైన ముట్టడులు జరిపారనీ ఫ్రెంచిదళాలు ఆ ముట్టడులను చెదరగొట్టారనీ తెలుస్తున్నది.

160 మంది వియత్‌నమీస్ సైనికులు ఫ్రెంచి వారికి ఖయిదీలుగా చిక్కారట

నామ్ దిన్ పట్టణంలో వియత్‌నాం సైనికులు పెక్కు ఇళ్లను అగ్నికి ఆహుతి చేశారు.

పారిస్‌లో వియత్‌నాం ప్రతినిధివర్గం

ఇండో-చైనా వివాద పరిష్కారంసందర్భంలో సంప్రదించడానికి పారిస్‌లోని వియత్‌నాం ప్రతినిధివర్గం ఫ్రెంచి ప్రధాని మిస్టర్ రమడియర్‌తో ఇంటర్వ్యూను కోరాడని, ఫ్రెంచిప్రభుత్వం వియత్‌నాం ప్రతినిధుల అభ్యర్థనను గురించి నిరాకరించిందని ... తెలుపుతున్నది

"వియత్‌నాం ప్రతినిధివర్గం ప్రతిపాదన ఫ్రెంచి ప్రభుత్వానికి అందజేయలేకపోయింది ... వియత్‌నాం శాంతిపూర్వక పరిష్కారాన్ని కోరితే, బలప్రయోగానికి తాను పూనుకొన్న నిర్ణయాన్ని తప్పించుకునేందుకోసమే ఈ చర్యను జరిపింది" అని కూడా వియత్‌నాం రేడియో ప్రకటించింది.

పెరిక్స్ దస్పెల్ అనే ఓడ 1,400 మంది ఫ్రెంచి సైనికులతో మార్సెయిల్స్‌నుంచి ఇండో-చైనాకు బయలుదేరి వెళ్ళిందని తెలుస్తున్నది

తాజా అంచనాలనుబట్టి ఇండో-చైనాలో ఇప్పుడు 80,000 మంది ఫ్రెంచి సైనికులున్నారని, వియత్‌నాం సైనికుల సంఖ్యకూడా ఇంతే వుండగలదని. ఈ సైన్యం గాక, 50,000 మంది వియత్‌నాం గెరిల్లాలు కూడా చర్యలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో బొగ్గుకొరత

పరిస్థితి కొంతవరకు చక్కబడినట్లే

మిడ్‌లాండ్సు ప్రాంతానికి సోమవారంనుంచి విద్యుచ్ఛక్తి

లండన్, ఫిబ్రవరి 19—
వచ్చే సోమవారంనుంచి బ్రిటన్‌లోని ప్రధాన పారిశ్రామికప్రాంతం మిడ్‌లాండ్సుకు విద్యుచ్ఛక్తి తిరిగి సరఫరా కాగలదని బ్రిటిష్‌ప్రభుత్వం తలపోస్తున్నట్లు ప్రధాని మిస్టర్ అట్లీ కామన్సుసభలో నేడు ప్రకటించాడు.

ఇతర ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి ఎప్పుడు అందజేయబడేదీ తాను చెప్పజాలననీ, పరిస్థితిని తాము ప్రతిరోజు సమీక్షిస్తున్నామనీ మిస్టర్ అట్లీ అన్నాడు

ప్రతి విద్యుచ్ఛక్తి కేంద్రంలోను ... పరిస్థితి ... ప్రజల ... కొన్నాళ్లు వుంచవలసి వస్తుందని మిస్టర్ అట్లీ అన్నాడు

నాన్‌కింగ్, ఫిబ్రవరి 19—
ఢిల్లీలో మార్చి 23 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న ఆసియా మహాసభకు ... చైనా డెమొక్రాటిక్ ... అంగీకరించాడు ... భారతదేశానికి వెళ్ళి ... సభ పూర్తికాగానే ఆయన చైనాకు తిరిగి వెళతాడు.

రైలు చార్జీల పెంపు

ఉప్పుపన్ను రద్దు చేయడానికట

ఆంధ్రప్రభ (ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19—
రైల్వే చార్జీలు పెంచడం ఉద్దేశాన్ని గూర్చి ... సూచనకు తాత్కాలిక గవర్నమెంటు సభ్యులెవ్వరు ఏమాత్రం అంగీకరించడంలేదట ఈనాటి కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సమావేశంలో పండిట్ నెహ్రూ, శ్రీ రాజగోపాలాచారి, మిస్టర్ జాన్ మత్తయ్ తీసుకున్న విషయాలనుబట్టి ఈ విషయం విశదమవుతున్నది. రైలుచార్జీలు హెచ్చింపవలసిన ఆవశ్యకతకు కారణం ముందు ముందు చేయవలసిన వ్యయం, ఆదాయంలో రాగల లోటు మున్నగు విషయాలు కాకపోయినా, ఉప్పు పన్నును రద్దు చేస్తామని కాంగ్రెసుసభ్యులు మహాత్మా గాంధీకి ప్రమాణం చేసిన వాగ్దానమే ఇందుకు ముఖ్యకారణమట.

ఉప్పుపన్ను రద్దు చేయడం మహాత్ముని నాయకత్వాన, కాంగ్రెస్ ఆదేశాలలో ఒక ముఖ్య సిద్ధాంతంగా పరిణమించింది. ఈ పన్నును రద్దు చేయడంవల్ల, ఆర్థికంగా ఏర్పడే లోటును పూడ్చడానికి ఇతర మార్గాలను చూస్తున్నారు. వాటిలో మొదటిది రైలుఛార్జీల పెంపు.

రైల్వే బడ్జెటు: కాంగ్రెస్‌పార్టీ సమాలోచన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19—
ఢిల్లీ అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీసభ్యులు ఈనాటి ఉదయం సమావేశమై, రైల్వే బడ్జెటువిషయమై సమాలోచించారు రైలుచార్జీలు పెంచడానికి అనేకమంది సభ్యులు అంగీకరించినప్పటికీ, బడ్జెటులో ఏ మార్పులు చేయకుండా, ఉన్నది ఉన్నట్లుగానే ప్రతిపాదించాలని సభవారు అభిప్రాయపడ్డారట ఆహారపరిస్థితిని గురించి చర్చించుటకు ఆదివారంనాడు మరొక సమావేశం జరుగును.

లీగ్‌పార్టీ కొత్తతీర్మానాలు

ఢిల్లీ అసెంబ్లీలోని ముస్లిం లీగ్ సభ్యులు ఈ రోజున సమావేశమై, ప్రభుత్వోద్యోగాలు, వేతనాలకొరత, విద్యుచ్ఛక్తితో రైళ్ళు నడుపుట, ముస్లిములకు ఉద్యోగాలు మున్నగు విషయాలను చర్చించుటకుగాను అసెంబ్లీలో కొత్తతీర్మానాలు ప్రతిపాదించుటకు నిశ్చయించారు.

యు సా, బా సేన్‌ల రాజీనామాలకు బర్మా గవర్నర్ ఆమోదం

రంగూన్, ఫిబ్రవరి 19—
బర్మా కార్యవర్గంలో విద్యాశాఖసభ్యుడు యు సా, రవాణాశాఖసభ్యుడు థాకిన్ బా సేన్— వీరిద్దరు తమ పదవులకు సమర్పించిన రాజీనామాలను బర్మాగవర్నర్ సర్ హ్యూబర్ట్ రాన్సు ఆమోదించాడు.

షాన్ సంస్థానాలలో కొద్దిరోజులపాటు పర్యటనం చేసివచ్చిన గవర్నర్ ఈ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

ఆహారధాన్యం వర్తకులకు ప్రకటన

మద్రాసు ఎండర్‌సన్ స్ట్రీట్ 13/11 లోని ది మద్రాస్ ప్రావిన్షియల్ ఫుడ్ గ్రెయిన్సు మర్చెంట్సు అసోసియేషన్‌వారు, ఈ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ 24-2-47 వ తేదీని జరుపుతుంది. రాష్ట్రంలోని ఆహారధాన్యాల వర్తకులందరు ఈ సభకు హాజరై సభ్యులుగా చేరాలని కోరుతున్నారు.

డి గుంటూరు టుబాకో మార్కెట్ కమిటీ, గుంటూరు

నోటీసు

గుంటూరు జిల్లాలోవున్న పొగాకు వ్యాపారస్థులు, కమీషనువాళ్లు, బ్రోకర్లు మద్రాసు వ్యాపారపైరల మార్కెట్సు చట్టంక్రింద 1947 సంవత్సరమునకు 15-3-1947 తేదీ లోపుగా గుంటూరు పొగాకు మార్కెట్ కమిటీ ఆఫీసులో రిజిస్ట్రేషను రుసుం చెల్లించుకోవలయునని యిందుమూలముగా తెలియపర్చనైనది. వారి లైసెన్సు దారుల గోడౌను లైసెన్సులకొరకు కూడా కమునుపే లైసెన్సులకొరకు దరఖాస్తు పెట్టవలెను. క్రొత్తగా లైసెన్సు తీసుకొనువారు రిజిస్ట్రేషనుతోపాటు గోడౌను లైసెన్సుకు కూడ దరఖాస్తుచేయవలెను. అలా చేయనియెడల, చట్టప్రకారం ప్రాసిక్యూషను జరుపబడును.

ది 17-2-47 } (సం) కొల్లా వెంకయ్య, బి.ఏ.,
గుంటూరు } చెర్మన్.

ప్రకటన

కావలెను

గుంటూరుజిల్లా, రేపల్లెతాలూకా ఓలేరులోని శ్రీ కృషివిద్యా శశంకరీ స్కూలుకు, బి. ఎ ఎల్. టి. గాని, బి. ఇ డి గాని హెడ్‌మాష్టరుగాను, క్వాలిఫైడు సెకండు గ్రేడు డ్రిల్లు అండు డ్రాయింగ్‌మాష్టరునూ కావలెను. వారి క్వాలిఫికేషన్లు జీతము వేర్కొంటు తెలియపరచుచూ ది 25-2-47 లోగా స్కూలు శెక్రటరీగారికి దరఖాస్తులు చేంపవలెను.

రవవరపు చిన వెంకట్రామయ్య, శెక్రటరీ.
శ్రీ కృషివిద్యాసంఘం, ది 17-2-47.

నోటీసు

1947-48 సంవత్సరానికి వస్త్రాలను వప్లయి చేయుటానికి కెయిలరింగు దార్జీలకు సీల్డు టెండర్లను స్టేషనరీ సూపరింటెండెంటు 1947 మార్చి 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు స్వీకరిస్తారు. టెండర్ షరతులు మొదలయిన వివరాలకు ఈ దిగువ సంతకంచేసినవారి పేరు స్టేషనరీ ఆఫీసు, గిండి (వనసు నగర్), సైదాపేట పోస్టు అని వ్రాయండి.

(సం) ఆర్. సిద్దిక్, స్టేషనరీ
అసిస్టెంటు సూపరింటెండెంట్, మద్రాసు.

'బియ్యం కొరత ఇంతలో తీరదు'

బ్రిటిష్ మంత్రి హెచ్చరిక

సింగపూర్, ఫిబ్రవరి 17—

బియ్యపు కొరత ఇంతలో తీరగలదని ఆశించకూడదు, ఆగ్నేయ ఆసియాలోని ఆహార పరిస్థితిని పరిశీలించుటకు పర్యటన సాగిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వపు ఆహారశాఖ మంత్రి సర్ హెరాల్డు హెండర్‌సన్ ఈ రోజున ఒక సమావేశంలో చెప్పారు. బియ్యం ఎగుమతిచేసే, సయాం, బర్మా, ఇండో-చైనా మున్నగుదేశాలు రాజకీయ అశాంతిలో మునిగిపోవుటవల్ల, బియ్యం ఉత్పత్తి విషయమై వాటి దృష్టిని లగ్నం చేయలేకున్నవి. అందువల్ల, పరిస్థితులు చక్కబడటానికి కొన్ని సంవత్సరాలు పట్టునని ఆయన అన్నారు. సర్ హెరాల్డు ఈ నెల 22 వ తేదీని జావా వెళ్ళను పిమ్మట, భారతదేశంలోని బ్రిటిష్ రాయబారిని కలుసుకోడానికి ఢిల్లీకి ప్రయాణమవుతారు.

పుగాకు రైతులకు నేరుగా బొగ్గు సరఫరా

మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, ఫిబ్రవరి 17—

రైతులకు బొగ్గు నేరుగా సరఫరా చేయడానికి వీలుకాకుండా మద్రాసు ప్రభుత్వం చేసిన ఉత్తరువు వలన రైతులకు కలుగుతున్న యిబ్బందులను గురించి గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాదివ సుబ్బారావుగారు, జిల్లా పొగాకు రైతు సంఘ కార్యదర్శి శ్రీ చింతా రామచంద్రారెడ్డిగారు కలిసి ప్రభుత్వం వారికి ఒక మెమోరాండమును అందజేశారు. ఏజెంట్లవల్ల రైతులకు కలుగుతున్న చిక్కులు మెమోరాండంలో వివరింపబడినవి. ఈ విషయాన్ని గురించి రైతు లు నవంబరు నెలనుంచి యింతవరకు వదిసార్లు మంత్రికి తెలియజేశారు. ఆచార్య రంగాగారు స్వయంగా మంత్రికి తెలియజేశారు. రాష్ట్రకాంగ్రెసుసంఘం ఈ విషయమై తీర్మానంచేసి పంపింది. నేటివరకు ఫలితం కనబడలేదు. మంత్రికి నిన్న తుదివిజ్ఞాపన చేసినప్పుడు, ఈ నెల 22 వ తేదీని తప్పక ఆలోచిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

హరిజన ఆలయప్రవేశం

నెల్లూరు, ఫిబ్రవరి 19—

ఈ రోజున నెల్లూరు, మూలస్థానేశ్వరాలయం హరిజనులకు తెరువబడింది. శ్రీ కె. శివషణ్ముఖం పిళ్లె, మంత్రి భాష్యంగార్ల సమక్షన వెయ్యిమందికి పైగా హరిజనులు ఆలయ ప్రవేశం చేశారు

మద్రాసులో

అరుణాచలేశ్వరాలయంలో ఈ రోజున 500 మంది హరిజనులు పార్లమెంటరీ కార్యదర్శి వి. పరమేశ్వరంపిళ్లెగారి నాయకత్వాన ప్రవేశించారు.

మద్రాసు, ఫిబ్రవరి 20—

సర్ ఏ. వి. రామమూర్తిగారు మద్రాసు ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శిగా ఈ రోజు తిరిగి బాధ్యత వహిస్తున్నారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1947 ఫిబ్రవరి 21, శుక్రవారం

మరింత అధ్వానం

ప్రజాశాంతిని రక్షించవలసిందే. కాని, ప్రజాశాంతి రక్షణ పేరుతో పౌర స్వాత్ర్యాల భక్షణ సమర్థనీయం కాదు.

మద్రాసు ప్రభుత్వం ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును ప్రకటించి నప్పుడు దాన్ని మేము ఖండించింది ఈ దృష్టితోనే.

సమానాధికారాలు, సమానావకాశాలు: ఇవే ఎక్కడైనా ప్రజాస్వామికత్వానికి ప్రధాన ప్రాతిపదికలు.

అతడు అగ్రకులజుడు కావచ్చు; నిమ్నజాతివాడే కావచ్చు. భాగ్యభోగాలతో తులతూగుతున్నవాడు కావచ్చు: పొట్టకూటికి గతిలేనివాడే కావచ్చు. అధికారంలోనున్న వర్గాలకుచెందినవాడు కావచ్చు; ప్రతిపక్ష వర్గాలవాడే కావచ్చు. అతడు ఎవడైనా అతని మతంతో, కులంతో, వర్గంతో ఎట్టి నిమిత్తంలేకుండా, ప్రతి పౌరునికి చట్టం దృష్ట్యా సమానాధికారాలనిచ్చేదే ప్రజాస్వామికం.

ఇదే విధంగా జాతి, మత, కుల, వర్ణ, వర్గ విభేదాలతో ఎట్టి నిమిత్తం లేకుండా ప్రతి పౌరుడు అతడి శక్తిసామర్థ్యాల ప్రకారం పరిపూర్ణ వికాసాన్ని చెందడానికి సమానావకాశాల నిచ్చేదే ప్రజాస్వామికం.

ఈ సమానాధికారాలను, ఈ సమానావకాశాలను ఒక వ్యక్తిగాని, ఒక వర్గంగాని, సంఘ క్షేమానికి భంగకరంగా, ప్రజాస్వామిక వ్యవస్థకే ప్రమాదకరంగా వినియోగించినప్పుడు దాన్ని సహించరు; సహించడం తగదుకూడా.

కాని, అట్టి సందర్భంలోనైనా కొన్ని ప్రాథమిక పౌరస్వత్వాలకు విరుద్ధంగా వెళ్లడం ప్రజాస్వామ్య విశిష్టతకే ప్రాణాంతకం.

"నీపై నేరారోపణ లేకుండా, నిన్ను న్యాయస్థానంలో విచారించకుండా, నీకు న్యాయాధిపతి శిక్ష చెప్పనిదే, నిన్ను కారాగారబద్ధుని చేయబోము"—ఇది ఒక ప్రాథమిక పౌరస్వత్వం.

దీనికి పూర్తిగా విరుద్ధమైనది గనకనే డిటెన్షన్ పద్ధతిని ప్రతి ప్రజాస్వామికవాది ఏహ్యభావంతో చూస్తారు; దాన్ని నిరసిస్తారు; నిందిస్తారు.

నవభారతం ప్రజాస్వామికం కావాలని మనంలక్షిస్తున్నాము. ఆ ప్రజాస్వామికత్వం అవతరణకోసం ఆతురత చెందుతున్నాము; దాని అవతరణలో అనుక్షణ విలంబన మనకు దుస్సహమైనదిగా పరిణమిస్తున్నది కూడా.

ఈ పరిస్థితులలో ప్రాథమిక పౌరస్వత్వాలకు భంగకరమైన ఆర్డినెన్సు ప్రకటన మనకు బాధాకరం కావడం సహజం కాదా ?

"నీవు చేప్పేదాన్ని నేను ఏవగించుకోవచ్చు. కాని, దాన్ని చెప్పడానికి నీకుగల హక్కును కాపాడ్డానికి నేను నా ప్రాణ మొడ్డుతాను" అని వాల్టేర్ ఉద్ఘాటించి వున్నాడు. ప్రపంచ ప్రఖ్యాతినందిన ఈ ఫ్రెంచి ప్రజాస్వామికవాది అవలంబించిన ఈ వైఖరే ప్రతిప్రజాస్వామికవాది అవలంబించ దగినట్టిది; అభిసించ దగినట్టిది.

ప్రజాస్వామ్య సిద్ధాంతానుసారం ప్రతిష్ఠాపితమై, నవభారతావని సర్వస్వతంత్ర్య ప్రజాస్వామిక రాజ్యం కావాలని లక్షిస్తూ, ఆ లక్ష్యసిద్ధికోసం కృషి చేస్తున్న మన ప్రజాప్రభుత్వం—పరిస్థితులు విషమరూపాన్ని ధరిస్తున్నవనే విశ్వాసంతో—ప్రజాశాంతిక రక్షణ ఆర్డినెన్సును ఒక వేళ ప్రకటించినా, ఆ ఆర్డినెన్సుకు చట్టరూప మిచ్చే సందర్భంలో ప్రాథమిక పౌరస్వత్వాలకు భంగం వాటిల్లే ప్రమాదాన్ని తొలగించగలదని మేము ఆశించాము. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ విషయమై చర్చ జరిగిన సందర్భంలో ఆర్డినెన్సును గురించి జరిగిన విమర్శలను దృష్టిలో పెట్టుకోగలనని మన ప్రధాని వాగ్దానం చేసివున్నారు కూడా.

కాని, నిన్న మద్రాసు ప్రభుత్వం వారిచే గెజెట్టులో ప్రకటించబడిన చిత్తుబిల్లును చూడగా, చేయబోయే శాసనంకంటె, చేసిన ఆర్డినెన్సే మెరుగేమోనని తోస్తున్నది.

ఆర్డినెన్సులోని అన్ని అపసవ్యాలు యథాతథంగా చిత్తుబిల్లులో కలవు సరిగదా, ప్రభుత్వంచే ఆదేశించబడిన అధికారులు ఎప్పుడైనా సరే, ఎవరియింటిలోనైనాసరే దూరి సోదాచేయడానికేమి, జప్తుకు చేయడానికేమి కొత్తగా అధికారం కల్పించబడింది. ఇట్టి చర్యలను గురించి చెప్పుకోడానికి ఒక దిక్కు చూపించడంలేదు కూడా,

వారంటులేకుండా అరెస్టు, విచారణలేకుండా శిక్ష మొదలైన నిరంకుశాధికారాలనే కాకుండా, ఎవరియింటిలోనైనా దూరడానికి, దేనినైనా జప్తుచేయడానికి పోలీసులకు అధికారమిచ్చిననాడు ఇక ఎవరికి శాంతి ? ఎవరికి భద్రత ?

ప్రభుత్వాధికారులు నిరంకుశత్వంగా ప్రవర్తిస్తే, సామాన్య పౌరస్వత్వాలకు సయితం భంగం కలిగిస్తే, పత్రికలద్వారానైనా ఆందోళన జరుపుకొనగోరితే, పత్రికల నోరు నొక్కివేయడానికి "ప్రీ సెన్సార్‌షిప్" అధికారం కూడా ప్రభుత్వం ఏర్పరుచుకొనగోరుతున్నది.

డిటెన్యూల కేసులను పరిశీలించడానికి ఒక అడ్వయిజరీ సంఘ నియామకాన్ని చిత్తుబిల్లు సూచించక పోవడంలేదుగాని, ప్రభుత్వం చే నియమించబడి, ప్రభుత్వానికి కేవలం సూచనలనుమాత్రం చేయగల ఈ సలహాసంఘ ప్రయోజనం శూన్యం.

ప్రజాస్వామిక సిద్ధాంతాల కేమి, ప్రాథమిక పౌరస్వత్వాల కేమి, భంగం కలిగించే ఈ చిత్తు బిల్లుకు ఈ రూపంలో మద్రాసు శాసనసభ సమ్మతి నివ్వబోదనే ఆశించవచ్చునా ?

విదేశాలలోని భారతీయుల రక్షణ

సేట్‌కౌన్సిల్‌లో పండింట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

నేడు స్టేట్ కౌన్సిల్‌లో పండిట్ కుంజ్రూ ట్రినిడాడ్‌లో, బ్రిటిష్ గయానాలో, ఫీజీలో భారత ప్రభుత్వ ప్రతినిధులను నియమించి అచ్చట ఉంటున్న భారతీయుల ఆర్థిక విజ్ఞాన సముద్ధరణకు తోడ్పడేటట్లు చేయవలెనని భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఉపపాదించారు.

ప్రభుత్వపక్షాన ఆ తీర్మానాన్ని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ అంగీకరిస్తూ ఆ దేశాలకు భారతప్రభుత్వం ఒక సహ్యద్రయనాన్ని పంపనుద్దేశించిందని, ఆ విషయం బ్రిటిష్‌ప్రభుత్వానికి తెలియజేశారని, ప్రత్యుత్తరంకోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. ఆయన యింకా యిలా అన్నారు:

"విదేశాలలోఉన్న భారతీయుల విషయంలో మనం భారతీయులందరు దేశంనుంచి చేయగల సహాయం చేయవలసిందే కాని దేనిలోను గూడా ముందు వెనుకలున్నవి ముందుగా మనం భారతదేశంలో సంపూర్ణాధికారం చేతులలోకి రావడానికి సర్వప్రయత్నాలు చేయవలసియుంటుంది తరువాతనే యితర విషయాలనూడ. అయితే విదేశాలలోఉన్న భారతీయులకు మనం ఒక సంగతి తెలియజేయాలి భారతదేశంవారివల్ల జరిగే అత్యాచారాలను గర్హిస్తున్నాము ఈ రోజున వారికి రక్షించడానికి అవకాశంలేకపోయినా రేపు అదిరాగానే రక్షించగలమని వారికి తెలియజేయాలి.

రాష్ట్రమంతటా పన్నెండు ఔన్సుల బియ్యం రేషన్

ఒకవారం రోజులలో ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 20—

బియ్యం రేషన్ ఏ ఔన్సులనుంచి పన్నెండు ఔన్సులకు ఒకవారం రోజులలో మిగత జిల్లాలలో కూడా హెచ్చింపబడవచ్చునట.

ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వపు ఆహారశాఖామంత్రి శ్రీ ఆర్ రాఘవమీనన్‌గారు ఇలా అన్నారు: "మిగతా పన్నెండు జిల్లాలలోను కూడా బియ్యం రేషన్ పన్నెండు ఔన్సులకు ఒక వారంరోజులలో హెచ్చించగలమని ఆశిస్తున్నాం ఈ ఉద్దేశంతోనే వీలైనంత త్వరగా సరకు రవాణా అయ్యేటట్లు చూస్తున్నాం."

మలబారులో కూడా ఒకటి రెండు వారలలో పన్నెండు ఔన్సులరేషన్ ఏర్పాటుచేయడానికి ఇతర ప్రదేశాలనుంచి రైలుమీద సముద్రంమీద బియ్యం రవాణా చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఏడు జిల్లాలలో 12 ఔనుల బియ్యం రేషన్

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు ఫిబ్రవరి 19—

అనంతపురం, బళ్లారి, కడప, కర్నూలు, ఉత్తర ఆర్కాటు, చెంగల్‌పట్, తంజావూరు జిల్లాలలో ఈనెల 23 వ తేదీనుంచి బియ్యం రేషన్ పన్నెండు ఔన్సులకు హెచ్చింపబడునని మద్రాసు ప్రభుత్వంవారు ప్రకటించారు.

ఈ జిల్లాలలో బియ్యంమీద ఆధారపడే వారికి పన్నెండు ఔన్సులకు మించకుండా బియ్యం, గోధుమమీద ఆధారపడేవారికి నాలుగు ఔన్సుల బియ్యం, జొన్నధాన్యాలపై ఆధారపడేవారికి బియ్యం రెండు ఔన్సులు మిగిలిన ఎనిమిది ఔన్సులు మొక్కజొన్న మొదలైనవి సప్లయి చేయబడును

ఈ ఏడు జిల్లాలలో కలిపి పన్నెండు ఔన్సుల రేషన్ సప్లయిచేసే జిల్లాలు మొత్తం పన్నెండు.

బిస్కట్లకు మైదాపిండి సప్లయి

మద్రాసు, ఫిబ్రవరి 17—

బిస్కట్లు తయారుచేసే వారికి మొక్కజొన్న పిండి, బార్లీపిండి విరువయోగంగా ఉన్నదని వారు ప్రభుత్వంవారికి విన్నవించినందున ఇక మీదట రేషన్ ప్రకారం వాటికిగాను మైదాపిండిని మాత్రమే తీసుకొని మొక్కజొన్న బార్లీపిండి కోటాను వదలుకోవచ్చునని ప్రభుత్వం వారు ఉత్తర్వు చేశారు. కాని మొక్కజొన్న బార్లీకి అదనంగా మైదాపిండిమాత్రం సప్లయి చెయబడదట.

కమ్యూనిస్టుల అరెస్టు

ఢిల్లీ అసెంబ్లీలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

"గత ఐదు సంవత్సరాలలోను పోలీసు వారిచ్చిన ప్రతికూలనివేదిక మూలంగాగాని, రాజకీయ కారణాలవల్లగాని ప్రభుత్వోద్యోగాలకు అనర్హత యేర్పడినయెడల దానిని తొలగించే విషయం విచారించవలసిందిగా ఆయా శాఖలకు ఉత్తరువులు పంపాము" అని నేడు ఢిల్లీ అసెంబ్లీలో సేట్ గోవిందదాస్ ప్రశ్నకు సమాధానమిస్తూ, హోంమెంబర్ సర్దార్ పటేల్ చెప్పారు. ఆ పరిశీలన ఫలితంగా కొందరికు అనర్హత తొలగించబడిందనికూడా చెప్పారు.

కమ్యూనిస్టుల అరెస్టులు

1946లో రాష్ట్రాలలో 1950 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినట్లు, ఆ పార్టీలో 53,700 మంది సభ్యు లున్నారని మిసర్ అహమ్మద్ జాఫర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా హోంమెంబరు చెప్పారు.

లంచగొండితనం విచారణ

లంచగొండితనం విచారణకై ప్రత్యేకం పోలీసు సిబ్బందిని నియమించడం మూలంగా ప్రభుత్వానికి 1946 డిసెంబరు ఆఖరువరకు 2 కోట్ల 60 లక్షల నష్టం కలిగినట్లు హోంమెంబరు చెప్పారు.

ఢిల్లీ అసెంబ్లీలో రైల్వే బడ్జెట్‌పై చర్చ

ఛార్జీలు ఎక్కువచేయడంపై విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20—

రైల్వే బడ్జెట్‌పై నేడు ఢిల్లీ అసెంబ్లీలో చర్చ ప్రారంభమైంది.

సేట్ గోవిందదాస్ (కాంగ్రెస్) మాట్లాడుతూ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రైలుచార్జీలు యెక్కువ చేయకుండా ఉంటే బాగుండేదని అన్నారు. అలా చేయక తప్పని పక్షంలో తాము అందుకు ఒప్పుకొనేవారమే అన్నారు. అయితే రెండో తరగతి రేట్లు నూటికి 12½ వొప్పున, మొదటి తరగతి రేట్లు నూటికి 25 వొప్పున యెక్కువచేస్తే రైల్వేలకు ఆదాయం బాగావచ్చేదని మూడవ తరగతి ప్రయాణీకులు యిమన్ని పైతరగతి రేటుఎక్కువ చేశారు గదా అనికినియెడల ఆయుధాలంచారు. మూడవ తరగతి ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు చేయవలెననికూడా ఆయన తెలియజేశారు.

యూరోపియన్ వర్గనాయకుడు మిసర్ పి జె గ్రిఫిత్సు బడ్జెట్ రాజకీయ పిల్లనెత్తో కూడుకున్నదని ప్రశంసించారు. రేట్లు ఎక్కువ చేసినా కొద్దిపాటి అని ఆయన అన్నారు.

మిసర్ మహమ్మద్ నౌమన్ (ముస్లింలీగ్) రైలురేట్లను ఎక్కువచేయడాన్ని ప్రతిఘటించారు.

మద్రాసు, ఫిబ్రవరి 20—

నస్యం తయారుచేసే పరిశ్రమ పెనీలకు చెందిన పనివారు ఈ నాడు సమ్మె ప్రారంభించారు

జీతాలు హెచ్చింపు, పనిచేసే కాలనిర్ణయం, బోనసు, ప్రావిడెంటు ఫండ్ మున్నగు ఏర్పాట్లు చేయవలసిందని వీరు కోరుతున్నారు.

1వ పేజి తరువాయి

రాష్ట్ర కాంగ్రెసు తీర్మానంపై వాద, ప్రతివాదాలు

రాష్ట్రంలోనుంచి ఎన్నిక అయిన శాసనసభ్యులకు వలెనానివిధంగా వ్యవహరించాలని హెచ్చరించేందుకే వీలులేదు."

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను ఒక కారణాన్ని ఉపాహరించవలసిన అవసరం అంతేలేదు అంతగా అవసరమైతే అందుకుగల కారణాలు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభలోనే వివరించవచ్చు

"ఈ ప్రకటన వెలువడిన తరువాతనైనా ఈ విషయంలోగల హక్కులనుగురించి ఆచార్య రంగాకు ఏదైనా అనుమానముంటే ఆలిండియా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుకు వ్రాసి, వారి అభిప్రాయాన్ని ముందుగా ఆయన తెలుసుకొనడం అవసరం.

గౌష్టి అధికారానికి సంబంధించిన 30 వ నిబంధనను గురించి నిన్న ప్రవాసి ప్రకాశంగారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే, ఈ నియమావళి ప్రకారం ఒక సభ్యుని వెళ్లగొట్టే విషయాన్ని గురించి చర్చించే సభలో పార్టీలో మూడింట రెండు వంతుల సభ్యులైనా హాజరు కావాల, ఆ సభ్యునికి తన సమాధానం వివరించుకొనే అవకాశ మివ్వాలని కూడా నిర్దేశిస్తున్నది. సభ్యుని వెళ్లగొట్టే అధికారం పార్టీ నాయకునికి లేదని, ఈ విషయమై పార్టీదే అంతిమ నిర్ణయమని కూడా ఈ నియమావళి పేర్కొంటున్నది. ఒక్క కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీకి తప్ప ఈ విషయంలో మరొక దానికి దేనికి అధికారంలేదు."

శ్రీ కాళేశ్వరరావుగారికి శ్రీ విశ్వనాథంగారి సమాధానం

కాంగ్రెసు పార్టీ సభ్యులపై రాష్ట్ర సంఘానికి అధికారం కలదని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 20—

కొందరు ఆంధ్ర శాసనసభ్యుల చర్యను విమర్శిస్తూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని ఖండిస్తూ, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు చేసిన ప్రకటనకు మద్రాసు ప్రభుత్వం ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సమాధానమిస్తూ ఒక ప్రకటన చేశారు:—

"అసెంబ్లీ సభ్యులపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకు ఏవిధమైన అధికారం లేనేలేదని శ్రీ కాళేశ్వరరావుగారు ప్రకటనలో వివరించారు

"అసెంబ్లీలో ఆంధ్రులు, ఆంధ్రేతరులనే విభేదాలతో శాసనసభ్యులు వ్యవహరించకూడదని మాటవాస్తవమే అయినా, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీసభ్యులను ఎన్నికలకు నిలిపిందికనుక వారందరు దానికి బాధ్యత వహించి వ్యవహరించవలసిందే. కేవలం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి సంబంధించిన విషయాలే గాక, అవి కాంగ్రెసు ప్రతిష్ఠకు, కార్యక్రమానికి సంబంధించినవి కాగలవు గనుక ఆంధ్ర శాసనసభ్యులపై తప్పక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి అధికారం వున్నది కాగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంపట్ల ఆంధ్రశాసన సభ్యులకు గల విధ్యుక్తధర్మాన్ని శ్రీ కాళేశ్వరరావు విస్మరించడం ఆశ్చర్యకరంగా వుంది.

"రేపే, వాయిదతిరిగి అసెంబ్లీ ఎన్నికకు నిలవవలసివస్తే, ముందు తమ అప్లికేషనును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘానికే పంపవలసివున్నది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికే ప్రమాణపత్రమివ్వవలసివుంటుందని వారు విస్మరించడం, శోచనీయం. "హైకమాండ్" అనేమాటను అడ్డం పెట్టుకొనడానికి శ్రీ కాళేశ్వరరావుగారు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘం చేసిన నిర్ణయంపై అపీలు చేసుకొనడానికి అప్పుడు గలదే హైకమాండు. రాష్ట్ర కాంగ్రెసు సంఘం ప్రాథమికసంస్థ కనుక అది చేసిన నిర్ణయంలో ఏదైనా పొరబాటువుంటే దానిని సరిచేసే అధికారం మాత్రమే హైకమాండుకున్నది.

"అంతేత, ఇంతటి అనుభవం, ఇంతటి వయస్సుగల శ్రీ కాళేశ్వరరావుగారి అంతటి వ్యక్తి పత్రికలకోసం పరుగెత్తి తమపై రాష్ట్రీయ కాంగ్రెసు సంఘానికి ఏవిధమైన అధికారం లేదని చెప్పబూనడం కేవలం అప్పిదం.

"ఇతరులతో ఎవ్వరితోను సంబంధం లేకుండా "ఆంధ్రవర్గం" అనే పేరుతో వ్యవహరించవలసిందిగా శ్రీ కాళేశ్వరరావు గారిని ఎవ్వరూ కోరలేదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని విచ్ఛిన్నంచడానికోసం లోకాన్ని మోసం చేయడానికై రాష్ట్రకాంగ్రెసు సంఘంపై ఈ విధంగా వారు అసత్య ఆరోపణ చేశారు.

"అటు మంత్రివర్గానికి, ఇటు అసెంబ్లీకి, అటు దేశానికి పరస్పర సంబంధం సమకూర్చగల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం అభిప్రాయాల ప్రకారం, కొంతవరకు దాని సహకారం, సానుభూతి వుండేటట్లుగా కాళేశ్వరరావుగారు వ్యవహరించి తీరవలసిందే అంతేగాని, తన కర్తవ్యాన్ని ఢిల్లీయో (కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు) లేక అలహాబాదో (రాష్ట్రపతి) వివరించగలదని, వారి ఆదేశాలకోసం శ్రీ కాళేశ్వరరావుగారు ఎదురుచూడడం సమంజసంకాదు.

"పైగా ఇట్లాంటి విషయాలలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులతో నేమి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునితోనేమి సంప్రదించకుండా పత్రికలలో ప్రకటనలు చేయడానికికూడా శ్రీ కాళేశ్వరరావుగారికి అధికారం లేదు.

"ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించిన ప్రతి స్వల్ప విషయంలోను గురించి వారి నాయకుని సంప్రదించవలెనను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు ఎలా భావిస్తారో, కాబట్టి సంబంధించిన ముఖ్యమైన విషయాలలో పార్టీ సభ్యులు రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షునితో నేమి పార్టీనాయకునితో నేమి ఆలోచించడం అత్యవసరమని భావించవలసియుంది లేదా పైగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి దాని పదవికి సంబంధించిన అతిముఖ్య సమస్యల విషయం పార్టీ సభ్యులు ఈ విషయాన్ని గుర్తించకపోవడం శోచనీయం ఇప్పటికైనా శ్రీ కాళేశ్వరరావుగారు ఓరిమితో వ్యవహరింతురని యున్నాను"

శ్రీ వరదాచారి ప్రకటన

మద్రాసు అసెంబ్లీ సభ్యుడు శ్రీ యస్ యస్ వరదాచారి (కాంగ్రెసు) గారు ఈ విధంగా వ్రాస్తున్నారు:—

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ ఎన్నుకునియున్నటికి వెళ్లి...

దక్కన్ సంస్థానాల సమాఖ్య

సంస్థానాధిపతులతో ప్రజాప్రతినిధుల ఒడంబడిక

సాంగ్లీ ఫిబ్రవరి 19—

ఇటీవల న్యూఢిల్లీలో దక్కన్ సంస్థానాధిపతుల ప్రతినిధులు, కాంగ్రెసు నాయకులు కలిసి సమాలోచనలు జరిపినసందర్భంలో దక్కన్ సంస్థానాల సమ్మేళనంవిషయమై వీరిమధ్య ఒడంబడిక కుదిరిందని తెలుస్తున్నది. త్వరలోనే జరుగనున్న దక్కన్ సంస్థాన ప్రజాప్రతినిధుల మహాసభ ఈ సమాధానాన్ని చర్చించి, తన అభిప్రాయాన్ని ప్రకటించగలదని కూడా తెలుస్తున్నది.

సంస్థానాధిపతుల ప్రతినిధులకు కాంగ్రెసు నాయకులకు మధ్య జరిగిన ఒడంబడికలో ఈ క్రింది ముఖ్యవిషయా లున్నవని తెలుస్తున్నది:

(1) ప్రజలనుంచియే సర్వాధికారం సిద్ధించునని సంస్థానాధిపతులు ప్రకటనచేయాలి.

(2) దక్కన్ సంస్థానాల సమాఖ్య రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించేందుకై ప్రతి లక్షజనాభాకు ఇద్దరు ప్రతినిధులచొప్పున ప్రజాప్రతినిధులుగల సర్వస్వతంత్ర ప్రజాపరిషత్తు స్థాపింపబడాలి.

(3) భాషనుబట్టి రెండు యూనియన్‌లుగా, మహారాష్ట్ర, కర్ణాటకభాగాలుగా ఈ సమాఖ్య స్థాపింపబడాలి.

(4) భాషాప్రయుక్త రాష్ట్రాలు స్థాపించబడినపుడు, ఆ రాష్ట్రాలలో ఆయా యూనియనులు చేరడానికి అవకాశం వుండాలి అప్పుడు ఆయా సంస్థానాధిపతులకు కొన్ని రక్షణలు కల్పింపబడాలి

(5) సంస్థానాధిపతుల సంఘం వ్యక్తిగా మాత్రమే యూనియన్‌కు ప్రతినిధిగా వ్యవహరిస్తారు.

(6) యూనియన్ ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన సలహాపై యూనియన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంస్థానాధిపతుల సంఘం నియమించాలి.

(7) ప్రస్తుతం వివిధ సంస్థానాలకుగల పరిహద్దులన్నీ రద్దు కాగలవు ఈ సమాఖ్యలో ముథోల్, సావంత్వాడీ సంస్థానాలు కూడా చేరగలవని తెలుస్తున్నది. మొత్తం దక్కన్ సంస్థానాల సమాఖ్యలో 12 లక్షల జనాభా వుంటుంది. దీనికి సంవత్సరానికి ఒక కోటి, 20 లక్షల రూపాయలదాకా శిస్తువసూలు వుంటుంది.

ఈ ప్రణాళికను పండిట్ నెహ్రూ, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారలు ఆమోదించినారని తెలుస్తున్నది.

బియ్యం పండించే దేశాల అంతర్జాతీయ మహాసభ

భారతదేశంలో జరగవచ్చు

మద్రాసు, ఫిబ్రవరి 19—

బియ్యం ఉత్పత్తిచేసే దేశాల అంతర్జాతీయ సమావేశమొకటి ఆగ్నేయ ఆసియాలో, బహుశా భారతదేశంలో, జూలైమాసంలో జరగవచ్చునని ఆహార వ్యవసాయ మహాసభకు వాషింగ్టన్ వెళ్ళివచ్చిన సర్ టి. శ్రీ రామమూర్తిగారు ఈనాడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూ చేయగా తెలిపారు.

ఈ సమావేశం కార్యక్రమావళి మే నెలలో, భారతదేశంలో జరుగనున్న సన్నాహసభలో సిద్ధం చేయబడునని ఆయన అన్నారు

వాషింగ్టన్ సమావేశంలో ఎవరు నిర్ణయాలు పంపకం గురించినా అన్ని దేశాలకు ఉపయోగించునటుగాను ప్రపంచ మొత్తంమీద పంటలు అభివృద్ధి చేయడం విషయమై నానా ప్రతినిధులు సంఘటిత ఎంతలు ఎంపాసి దేశాలకు ఇమిడిన సహాయం అందించడానికి ఎక్కువ వాతావరణం ఉన్నాయి, సర్ రామమూర్తిగారు తెలిపారు. ఇట్టి అభివృద్ధి విషయమై ఇతరదేశాల వ్యాప్తి లగ్నం కావడం ఆర్థికోద్దేశం కాకపోయినా భారత దేశాలకు అమితంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

అఖిలభారత హరిజన మహాసభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

అఖిలభారత హరిజన మహాసభ ఢిల్లీలో ఫిబ్రవరి 22, 23, తేదీలలో డాక్టర్ సేన్ (బెంగాల్ యమ్. యల్. ఏ., ప్రజా పరిషత్తు సభ్యుడు, కలకత్తా కార్పొరేషన్ మాజీ మేయర్) గారి అధ్యక్షతను ఢిల్లీలో జరుగుతుంది. అఖిలభారత హరిజనసమితి కార్యదర్శి శ్రీ ఠక్కర్ బాపా వంప్ ప్రారంభిస్తున్నారు.

ఆస్ట్రియాలో "జర్మన్ ఆస్తులు"

ఆగ్రరాజ్య మంత్రుల డిప్యూటీల చర్చ

లండన్, ఫిబ్రవరి 19—

ఆస్ట్రియా భవిష్యత్తుకు అత్యంత ప్రధానమైనది, ఆస్ట్రియా ఒడంబడిక కుదరటానికి అతిక్లిష్టమైనదీ అయిన "జర్మన్ ఆస్తుల" సమస్యపై అగ్రరాజ్య విదేశాంగమంత్రుల డిప్యూటీలు నేడు చర్చ ప్రారంభించారు.

పోట్స్‌డాం ఒడంబడికనుబట్టి యుద్ధపరిహారంగా స్వాధీనపర్చబడగల జర్మన్ ఆస్తుల విషయంలోనే ఈ చర్చ జరుగుతున్నది.

ఈ సందర్భంలో బ్రిటన్, అమెరికాలకు, రష్యాకు మధ్య తీవ్ర వివాదం జరిగింది.

బ్రిటన్, రష్యాలు ఈ సందర్భంలో మెమోరాండములను అందజేసినవి. ఆస్ట్రియాలోని రష్యన్ ఆక్రమిత మండలంలోని పరిశ్రమలను రష్యనులు ఈపాటికే వశపరచుకొన్నారనీ, ఆ చర్యను సమర్థించడానికే రష్యన్ ప్రతిపాదనలు నిర్దేశించబడినవనీ, దీనికి అమెరికా ఎన్నడూ ఆమోదించదనీ జనరల్ మార్క్ క్లార్క్ (అమెరికన్ ప్రతినిధి) అన్నారు.

ఆస్ట్రియాలో జర్మన్ ఆస్తిగా పరిగణించవలసిన పరిశ్రమాగారాలు 250 వున్నవని రష్యావాదం, పీటిలో 200 పరిశ్రమాగారాలు జర్మనులకు సంబంధించినవి కావని ఆస్ట్రియావాదం.

"జర్మన్ ఆస్తి" నిర్వచనంపై సాగిన చర్చ ఫలితంగా ఏ నిర్ణయం కుదరనందున, డిప్యూటీలు ఆర్థికవిషయక సలహాసంఘాన్ని ఈ సమస్యపై తమ అభిప్రాయం సోమవారంనాటికి తెలుపవలసినదిగా ఆదేశించారు

యాటంకంట్రోల్ పట్ల రష్యా వైఖరి

భద్రతాసంఘ సభలో అసంపూర్ణ చర్చ

వాషింగ్టన్, ఫిబ్రవరి 1

నిన్నరాత్రి జరిగిన భద్రతాసంఘ సభ యాటంబాంబులను, యాటంశక్తితో నడిగల ఇతర ఆయుధాలను ఒక ఆదేశం నిషేధించాలనీ, ఇప్పుడు ఉన్న యాటంబాంబులను ధ్వంసంచెయ్యాలనీ, కంట్రోలుకు ఒక అంతర్జాతీయవిధానం యుండాలని సోవియట్ ప్రతినిధి మిస్టర్ గ్రోమికో ప్రతిపాదించారు.

పరమాణుశక్తి పరిశీలకసంఘం ఇతరు 12 సవరణలను ప్రతిపాదించగా సవరణలను పోలెండ్ బలపరచింది.

భద్రతా సంఘానికి లోబడే అంతర్జాతీయ సంఘం వర్తించాలనీ, ఈ సంఘం వీటో అధికార ప్రయోగానికి లోబడి కూడా రష్యన్ ప్రతిపాదనలు తెలుపుతు

చర్చ పూర్తికానందున సమావేశం వాయిదా వేయబడింది.

ప్రపంచ ఆహారసం[స్థా]పన

భారతీయుల కృషి

సర్ రామమూర్తిగారి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 20—

గోఖలేవర్ధంతి సందర్భంలో నిన్న సాయంకాలం గోఖలేహాలులో జరిగిన బహిరంగసభలో, ప్రపంచ ఆహారసంఘంలో భారతీయప్రతినిధిగా నాలుగుమాసాలు అమెరికాలోఉండివచ్చిన సర్ కొంతి రామమూర్తిగారు ప్రసంగిస్తూ, నాము అమెరికాదేశానికి ఆహారసంఘం కార్యక్రమం విషయమై బ్రిటన్ అమెరికాలు ఏ విధమైన ఉత్సాహం వెలిబుచ్చలేదని, ఇట్టి సంఘం ఆవశ్యకతను ప్రథమంగా పెక్కాణించింది భారతీయ సభ్యులేనని వెల్లడి చేశారు. రెండుమాసాల తర్వాత ఇతరదేశాలు ఈ సంఘంలో చేరిన పిమ్మట బ్రిటన్, అమెరికాలుకూడా చేరినవని, ఈ సభ సంస్థాపన భారతదేశం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:—"ప్రపంచ ఆహార సంఘం స్థాపించడం విషయంలో భారతదేశం అంతగా పట్టుపట్టడానికి కారణం, అది భారత దేశానికి లాభదాయకం కాగలదని కాదు. "ఏకైక ప్రపంచం" అన్న సిద్ధాంతంలో భారతదేశానికి గల విశ్వాసమే ఇందుకు ముఖ్యకారణం. భారతీయ ప్రతినిధుల ఉత్సాహాన్ని చూసి, ఈ సంఘం భారతదేశంపైనే ఆధారపడి వున్నదని సంభావ్యుడు సర్ బోయిడ్ ఆర్ పలికారు.

గోఖలే జీవితాన్నిగురించి ప్రసంగిస్తూ ఆయన వివాదాల సన్నివేశీ శ్రద్ధగా పరిశీలించి విమర్శగాని ఏ సిద్ధాంతాన్ని ఆయన అరిగేవారుకాదని ఆ గుణవాదాన్ని అందరూ నేర్చుకోవాలని ప్రజల ప్రాథమిక అవసరాలపై ముందు న్యాయంగా పెట్టబడుమే అందరి లక్ష్యము కావాలని అన్నారు

అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 20—

అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం పాట్నాలో మార్చి 3 వ తేదీ జరుగునుమని కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

కలకత్తా ఫిబ్రవరి 20—

తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగ్ ప్రవేశించిన పిమ్మట కాంగ్రెసు అవలంబిస్తున్న వైఖరి ... లీగ్ బెంగాలు ప్రధాని ... "స్టేట్స్‌మన్" పత్రికా విలేఖరి ... సందర్భంలో ఈ విధానమే ... భారతీయులు ... అన్నారు.

నేటికీ నవఖాలీ గ్రామాలలో అక్కడక్కడ దురంతాలు

చాంద్‌పూర్, ఫిబ్రవరి 17— నవంబర్‌నుంచి చాంద్‌పూర్ సబ్‌డివిజన్‌లో మతకల్లోల బాధితులకు సహాయపడుతున్న అఖిల భారతీయ హరిజన సేవకసంఘ ప్రధానకార్యదర్శి ఏ. వి. ఠక్కర్, నవఖాలీ జిల్లాలో రాక్షసకృత్యాలు ఇంకను జరుగుతున్నాయని ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"హైమ్‌చార్ చుట్టుపట్ల రాక్షసకృత్యాలు ఇంకనూ తగ్గినట్లు కానరాదు.

చార్‌సాలాది అనేగ్రామంలో గతనెలనుంచి ఒకవ్యక్తి కనిపించడం లేదు. ఇంతవరకు అతని జాడ తెలియరానందున, హత్యచెయ్యబడివుంటాడని అనుకుంటున్నారు.

"సాదుల్లాపూర్‌లో ఒకవ్యక్తి ఫిబ్రవరి 12 వ తేదీనుంచి కనిపించడంలేదు. ఇది హైమ్‌చార్‌కు నాలుగున్నరమైళ్లదూరంలో వుంది. అతడు మిరప విత్తనాలు తెచ్చుకోడానికి పొరుగుగ్రామానికి వెళ్ళి, తిరిగి రాలేదు. అతడు అంతకుముందు కొందరు దుండగీళ్లు హత్యచేస్తామని బెదిరిస్తున్నారని చెప్పేవాడట.

"లక్ష్మీపూర్‌లో ఒకచోట రక్తంమరకలు కనిపించాయని హసన్‌బార్ పోలీసు ఆఫీసరు చెప్పారు.

"హైమ్‌చార్‌కు అయిదుమైళ్ల దూరంలోగల గాజీపూర్‌లో ఒక ఆసామికి చెందిన ఎద్దును దుండగీళ్ళు ఫిబ్రవరి 12 వ తేదీన పట్టపగలు అపహరించారు."

అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు నోమాని ఉత్తరువు ననుసరించి, హైమ్‌చార్‌లో శాశ్వతికంగా బజారును ఏర్పాటు చెయ్యడానికి ఖాస్‌మహల్ ఆఫీసర్ ప్రయత్నాలు చేస్తున్నారు.

హైమ్‌చార్ జగన్నాథదేవాలయంలో సభామంటప నిర్మాణం పనులు ప్రారంభమైనవి.

మెజారిటీవర్గం హింస మాననిచో, మైనారిటీవర్గం పరిహారం పొంది లేచిపోవచ్చునని గాంధీజీ హితవు

అటియ్యా, ఫిబ్రవరి 18— "లీగ్ ప్రభుత్వంగాని, లేదా మెజారిటీవర్గం వారుగాని తగు నష్టపరిహార మివ్వగలమంటే, కల్లోలితప్రాంతంలోని హిందువులు లేచిపోవడాన్ని మీరు అంగీకరించగలరా?" అని ఒకరు ప్రశ్నించగా, నేడు గాంధీజీ ప్రార్థన సమావేశంలో యిలా అన్నారు:

"అహింసావిధానందృష్ట్యా ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నాను. మెజారిటీ వర్గంవారు హిందువులే అయినా, ముస్లిములే అయినా, ఈ సూత్రం అన్ని రాష్ట్రాలకు వర్తించగలదు.

"మైనారిటీ వర్గంపట్ల మెజారిటీవర్గం అంతద్వేషభావం వహించినట్లయితే ప్రభుత్వం మాత్రం ఏమి చెయ్యగలదు? నా అభిప్రాయంలో మెజారిటీ వర్గాన్ని లొంగతీసుకోడానికి ఒత్తిడిజరపడం సముచితంకాదు. నిరంతరం బాయ్‌నెట్‌ల బెదిరింపుతో మైనారిటీ వర్గాన్ని కాపాడడం కూడా సముచితం కాదు.

"రామ్‌ధున్‌నుగాని, చప్పట్లు చరచడంగాని మెజారిటీవర్గంవారు సహించరనుకుందాం. లేదా "రామ" అంటే, ఒక వ్యక్తికాదనీ, భగవంతుని నామమనీ మెజారిటీవర్గంవారు నమ్మకనుకుందాం. అటువంటప్పుడు, మైనారిటీ వర్గంవారు తగినంత పరిహారం తీసుకొని, వైదొలగవచ్చునని చెప్పడానికి సంకోచించను."

త్రిపుర శరణార్థుల శిబిరం నివేదిక

గాంధీజీ అటియ్యాచేరగానే, త్రిపురజిల్లా శరణార్థుల శిబిరం నివేదికను తీసుకున్నారు. మతకల్లోలంలో పీడించబడిన హిందువుల ప్రస్తుత పరిస్థితి దీనిలో వివరించబడింది.

శరణార్థులకు యిళ్ళు కట్టడానికై ప్రభుత్వం మంజూరుచేసిన ధనం చాలా స్వల్పమనీ, వ్యవసాయపు పనిముట్లు లభించనందువ, మిరప మున్నగు పంటలు చెడిపోతున్నాయనీ దీనిలో నివేదించబడింది.

త్రిపురజిల్లా శరణార్థులు వస్తువులు కొనుక్కోడానికై ప్రభుత్వం 150 రూపాయలు మంజూరు చేసింది. ఒకజత యెడ్లు కొనాలంటే, 500 రూపాయలు అవుతుంది. అందుచేత, ప్రభుత్వం మంజూరుచేసిన ధనం అత్యల్పం. అదేవిధంగా విత్తనాలు కొనుక్కోడానికి మంజూరుచెయ్యబడిన ధనం లెక్కలోనిది కాదు.

హిందువుల భూములలో పనిచేసే ముస్లిములను దుండగీళ్లు బెదిరిస్తున్న కారణంగా, ఆ ముస్లిములు సహకరించడం మానుకున్నారని కూడా ఈ నివేదికలో తెల్పబడింది.

గాంధీజీవద్దకు ఖాక్సారుల రాయబారం

గాంధీజీవద్దకు లాహోరునుంచి ఒక ఖాక్సారు రాయబారవర్గం వచ్చింది.

గత ఏడు సంవత్సరాలనుంచి తెలియబడక ననుభవిస్తున్న ఖాక్సారులవిషయమై వారు గాంధీజీతో విచారించుకోడానికి వచ్చారు.

చార్‌దుఖియాకు గాంధీజీ ఆగమనం

చార్‌దుఖియా (త్రిపుర), ఫిబ్రవరి 19— గాంధీజీ నేడు వుదయం చార్‌దుఖియా గ్రామానికే తెంచారు. నలిన్‌చంద్ర దాస్ అనే పెద్దమనియింట ఆయన మకాంచేశారు.

గాంధీజీ సంచారం ద్వితీయఘట్టంలో ఇది 13 వ గ్రామం. త్రిపురజిల్లా సంచారంలో రెండవ గ్రామం.

గాంధీజీ సంచారంలో తృతీయఘట్టం కార్యక్రమం ఇంకా నిర్ధారణకాలేదు. తృతీయఘట్టం ప్రారంభించడానికి పూర్వం ఆయన హైమ్‌చార్‌లో కొంత విశ్రాంతి తీసుకోగలరని తెలుస్తున్నది.

బీహార్ కాందిశీకుల రక్షణ

బెంగాల్ ప్రభుత్వానికి హిందూ-శిఖ్ఖు సంఘం హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 19— "వెంటనేగా బెంగాల్ ప్రభుత్వం బీహార్ ముస్లిం కాందిశీకులను బీహార్‌కు తిరిగి పంపించివెయ్యనిపక్షంలో, హిందూ - శిఖ్ఖు - మైనారిటీల సంఘంవారు బయటి రాష్ట్రాలనుంచి 5,000 మందినిగాని, ఎక్కువమందినిగాని శిఖ్ఖులను, హిందువులను తీసుకువచ్చి వారికి బెంగాల్‌లో స్థిరనివాసా మేర్పాటు చెయ్యడం ప్రారంభిస్తారు" అని కొత్తగా ఏర్పడిన హిందూ శిఖ్ఖు మైనారిటీల రక్షణ సంఘం బెంగాల్‌శాఖ కార్యవర్గ సమావేశంలో నేటిరాత్రి తీర్మానించబడింది.

బెంగాల్‌శాఖ ప్రధాన కార్యదర్శి నేటిసాయంకాలం ఇలా వొక ప్రకటన చేశారు. "హిందూ శిఖ్ఖు మైనారిటీల రక్షణ సంఘంవారు, బెంగాల్ మంత్రివర్గం 1,50,000 మంది బీహార్ ముస్లిం కాందిశీకులకు నిచ్చిన బెంగాల్‌లో స్థిరనివాసా మేర్పరచినందుకు తమ తీవ్రమైన అసమ్మతిని తెలియచేస్తూ, ఈ కాందిశీకుల నందరను బీహారుకు తిరిగి పంపించి వెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం అలా చెయ్యనిచో తూర్పు బెంగాల్‌లో స్థిరనివాసా మేర్పరచుకొనే ఒందుకు సహసహస్రంల మంది కోరుతూ శిఖ్ఖు గురుద్వారాలు స్థాపించబడతాయి. మా సంఘంవారు ప్రస్తుతం మాస్టర్ తారాసింగ్, గియానీ కర్తార్‌సింగ్ ప్రభృతులతోను, ఇతర శిఖ్ఖు, హిందూనాయకులతోను సంప్రదింపులు జరుపుతున్నారు. వారి నిశ్చయాన్ని అనుసరించి త్వరలోనే ఒక ఉద్యమం బయలుదేర దియ్యబడుతుంది."

హిందూ- శిఖ్ఖు మైనారిటీల రక్షణ సంఘం బెంగాల్ శాఖ నిన్న ఇక్కడ స్థాపించబడింది. బెంగాల్ హిందూ మహాసభాధ్యక్షుడు శ్రీ ఎన్. సి. చటర్జీ దీనికి అధ్యక్షుడు. బెంగాల్‌లో జిల్లా సంఘాలను నియమించడానికి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీకి అధికార మివ్వబడింది.

"మీరు వెంటనే బీహార్‌కు వెళ్లాలి"

గాంధీ మహాత్మునికి ఫజలుల్‌హక్ తంతివార్త

కలకత్తా, ఫిబ్రవరి 18— మిస్టర్ ఏ. కె. ఫజ్లుల్‌హక్ (బెంగాల్ మాజీ ప్రధాని) ఈ నెల 23 వ తేదీ అనంతరం గాంధీజీతో సంప్రదించడానికై అనుమతికోరుతూ, నేడు గాంధీజీకి ఒక తంతివార్త పంపినాడు. అందులోని విషయాలివి: "మీరు వెంటనే నవఖాలీని వదలిపెట్టాలని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. నా దృఢ విశ్వాసాన్ని ఎవ్వరు మార్చలేరు. మీరు వెంటనే బీహారుకు వెళ్లి అక్కడ ఉభయసంఘాల మధ్య సుహృద్భావ సంబంధాలు ఏర్పరచడానికి పాటుపడాలి. అటుపైన మీరు ఢిల్లీకివెళ్లి భారతదేశాన్ని రక్షించాలి. మీరు ఇలా నవఖాలీలో కొబ్బరిచెట్ల క్రింద కూర్చుండి కాలాన్ని వ్యర్థపరుస్తుండగా, భారతదేశపరిస్థితి మహోపద్రవకరంగా పరిణమిల్లబోతున్నదన్న సంగతిని గుర్తించాలి."

బెంగాల్‌లోని బీహార్ శరణార్థులు

బీహార్ ప్రధానితో చర్చకై బెంగాల్ ప్రధాని ప్రయాణం

కలకత్తా, ఫిబ్రవరి 20— బెంగాల్ ప్రధాని మిస్టర్ హెచ్. యస్. సుహ్రావర్దీ యీ రాత్రి బయలుదేరి పాట్నా పోతున్నాడు. అక్కడ ఆయన బీహార్ ప్రధానితో బెంగాల్‌లోని బీహార్ శరణార్థుల విషయం చర్చిస్తారని తెలుస్తున్నది.

ఐక్యసంఘకార్యదర్శి మిస్టర్ జసుదేవప్రసాద్ గాంధీమహాత్మునివద్దనుంచి కలకత్తా వచ్చినప్పటినుంచి యిప్పటికి మూడోసారి యీ ఉదయం ప్రధానినిచూచి బీహార్ బెంగాల్ శరణార్థుల సమస్యను గురించి చర్చించారు. ఆయనకూడా పాట్నాకు బెంగాల్ ప్రధానితో పోతున్నారు. త్వరలోనే ఆయన మళ్ళీ గాంధీజీవద్దకుపోయి అర్థుల సమస్యనుగురించి చర్చిస్తారట.

'బ్రిటన్‌లో ఆహారం కరువుతప్పక పోవచ్చు'

అధినివేశమంత్రి హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 20— "బ్రిటన్‌లో ఆహారం విషయమై త్వరలో కరువు అసంభవం కాకపోవచ్చునని అధినివేశ శాఖమంత్రి వైకౌంట్ అడిసన్ నేడు హెచ్చరించారు. ఈ కరువును వారించడానికి ఆహారోత్పత్తిని హెచ్చించాలని కూడా ఇతడు అన్నాడు.

కాంగ్రెసు పునరుద్దీపన

అలహాబాదు, ఫిబ్రవరి 19— బీహార్ పర్యటన ముగించుకొని ఫిబ్రవరి 21 వ తేదీన ఇక్కడికి వచ్చి, ఫిబ్రవరి 22, 23 తేదీలలో జరుగనున్న రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్ష, కార్యదర్శుల సమావేశానికి రాష్ట్రపతి కృపలానీ అధ్యక్షత వహిస్తాడు.

వివిధ రాష్ట్రాలలోను కాంగ్రెసు సంస్థను పునరుద్దీపింపజేసే విషయమేకాక, కాంగ్రెసు వాలంటీరుదళాల స్థాపనసమస్య కూడా ఈ సమావేశంలో నిర్ణయింపబడగలదని తెలుస్తున్నది.

ఎటుతిరిగి ఫిబ్రవరి 25 తేదీనాటికి రాష్ట్రపతి కృపలానీ ఢిల్లీ చేరుతాడు. (యు. పి. ఐ.)

పంజాబ్ ప్రజారక్షణ ఆర్డినెన్సు సవరణ

డిటెన్షకు అధికారం

లాహోరు, ఫిబ్రవరి 19— ఈ మధ్య లాహోరు హైకోర్టులో లాహోరు ఇస్లామియా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ మాలిక్ ఉమర్‌హయ్యత్ డిటెన్షన్‌పై హెబియస్ కార్పస్ పిటీషనులో పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద గవర్నరు వారంటుమీద అరెస్టుచేయడానికి అధికారం ఉందిగాని డిటెన్షనులో ఉంచడానికి అధికారంలేదని వాదించబడింది. ఇంకా ఆ పిటీషనుమీద తీర్పుచెప్పలేదు.

పంజాబ్ గవర్నరు నేడు ప్రజారక్షణ ఆర్డినెన్సును సవరణచేస్తూ రాష్ట్రప్రభుత్వం యెవరినైనా అరెస్టుచేయడానికి గాని డిటెన్షనులో ఉంచడానికిగాని అధికారం కలిగి ఉంటుందని విధించారు. ఈసవరణవల్ల డాక్టర్ మాలిక్, మరి యితర లీగ్ నాయకుల డిటెన్షన్ ఆర్డినెన్సు ప్రకారం క్రమబద్ధ మవుతుంది.

ఖ్వాజా నజీముద్దీన్-గవర్నర్ సంభాషణలు

లాహోర్, ఫిబ్రవరి 19— ఖ్వాజా నజీముద్దీన్ (సెంట్రల్ యం. యల్. ఏ) యివ్వాళ సాయంత్రం మళ్ళీ ఒకగంటసేపు పంజాబ్ గవర్నరుతో మాట్లాడారు.

ఆయన మాండర్ విల్లాకు తిరిగివచ్చాక, అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో మాట్లాడుతూ "నేను, గవర్నరు 50 నిమిషాలసేపు పరస్పరం ఒకరి అభిప్రాయాల నింకొకరం తెలుసుకున్నాము" అన్నాడు.

ఖ్వాజా నజీముద్దీన్ లాహోరులోమరి ఒకరోజు ఉంటారు.

మైసూరులో రాజ్యాంగ సంస్కరణలు

ప్రజాభిప్రాయం తెలుసుకొన ప్రభుత్వ ప్రకటన

(మన విలేఖరి)

బెంగుళూరు, ఫిబ్రవరి 18— మైసూరు ప్రభుత్వంవారు ప్రవేశపెట్టదలచిన రాజ్యాంగ సంస్కరణలను గురించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనగోరుతూ ఒక ప్రకటన చేశారు. రెండు శాసనసభలు ఉండాలా, లేక ఒకటి చాలునా, వాటిప్రయోజనాలెటువంటివి, శాసనసభ నిర్మాణం యేవిధంగా జరగాలి, నియోజకాధికారం యేవిధంగా ఉండాలి, ఎన్నికలేవిధంగా జరగాలి, అల్పసంఖ్యాక ప్రాతినిధ్యం, కార్యనిర్వాహకాధికారులు, కార్యనిర్వాహకులకు శాసనసభలకు పరస్పర సంబంధం యేవిధంగా ఉండాలి మున్నగు విషయాలలో ప్రజాభిప్రాయం తెలుసుకొనవలెనని ప్రభుత్వం కోరుతున్నది. మార్చి 31 లోగా ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపవలసిందిగా కోరబడినది.

భాషాప్రయుక్తరాష్ట్ర విభజనావశ్యకత

ప్రముఖ కర్ణాటక కాంగ్రెస్ నాయకుని ప్రకటన

హుబ్లీ, ఫిబ్రవరి 18— "ప్రజాపరిషత్తు యీసారి సమావేశమైనప్పుడు, భారతదేశాన్ని భాషా, విజ్ఞానప్రయుక్తంగా విభజించేవిషయంలో ఆలోచించక తప్పదు" అంటూ కర్ణాటక కాంగ్రెస్ ప్రముఖనాయకుడు ప్రజాపరిషత్తు సభ్యుడు మిస్టర్ ఆర్. ఆర్. దివాకర్ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో ఇంటర్వ్యూలో అన్నారు.

"ఇదివరలో యీ సమస్యనుగురించి చర్చించడానికి కొన్ని ముఖ్యమైన అభ్యంతరాలు వచ్చినవి. కాని. యిసారి సమావేశానికి అవి యేమీ అడ్డురాజాలవు"

"నూతన రాజ్యాంగాన్ని ప్రజలే నిర్మించుకోబోతున్నప్పుడు, రాష్ట్ర పునర్విభజన చేయకుండా అందుకు పూనుకోవడం కర్ణాటక, ఆంధ్ర, కేరళ దేశాలలోని లక్షలాది ప్రజలు నిరర్థకంగా భావిస్తారు. శాసనసభలలోను, పరిపాలనలోను యేమి జరుగుతున్నదో ప్రజలు గ్రహించగలిగిననాడే ప్రజాస్వామ్యం సార్థకం కాగలదు.

"ఈ విషయంలో ప్రజాభిప్రాయం యెంత పటుతరంగా ఉందో అందరకూ తెలిసిందే. ప్రజాపరిషత్తు అగ్రనాయకులు యీ సమస్యను త్వరలోనే పరిష్కరింపబూనగలరని నాకు నమ్మకమున్నది" అని ఆయన అన్నాడు.

ఫ్రాన్సు-పోలెండ్‌ల ఒడంబడిక

పారిస్, ఫిబ్రవరి 20— అయిదుసంవత్సరాలపాటు అమలులో వుండగల ఒకమైత్రి ఒడంబడికపై ఫ్రాన్సు,పోలెండులు నిన్న సంతకాలు చేసుకొన్నవి.

పంచాయతీ రాజ్యం మనలక్ష్యం

పాట్నా బహిరంగసభలో రాష్ట్రపతి అభిభాషణ

పాట్నా, ఫిబ్రవరి 18— "మన దేశాభ్యుదయానికి అంతరాయంగా నిలుస్తూవచ్చిన బ్రిటిష్‌సామ్రాజ్యం వినాశం పొందింది. ఇప్పుడు మనమార్గం నిష్కంటకమయింది. అయితే మార్గావరోధం తొలగింపబడినంతమాత్రాన గమ్యస్థానాన్ని చేరడం సుగమమైపోలేదు. మనం పురోగమించవలసివున్నది. లేనినాడు బ్రిటిష్‌వారు భారతదేశంనుంచి వైదొలగిపోగానే ఏ పరరాజ్యమో మనదేశంమీదపచ్చిపడుతుంది. దానితో మనప్రజలు పంచాయతీరాజ్యమనే నిజమైన స్వరాజ్యాన్ని స్థాపించుకోవడంఅసాధ్యమైపోతుంది" అని నిన్న సాయంకాలం బంకిపూర్ మైదానంలో జరిగిన వొక బ్రహ్మాండమైన బహిరంగ సభలో వుపన్యసిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ విశదంచేశాడు. ఈ సభకు బీహార్‌రాష్ట్ర కాంగ్రెస్‌సంఘాధ్యక్షుడు ప్రొఫెసర్ అబ్దుల్ బారీ అధ్యక్షత వహించాడు.

ఆచార్య కృపలానీ ఇంకా ఇలా అన్నాడు:

స్వరాజ్య యుక్తమైన భారతదేశానికి ఢిల్లీ ఎన్నడూ రాజధాని కాజాలదు. అది ఎప్పుడూ సామ్రాజ్య వాదులైన సార్వభౌములకు రాజధాని. ప్రజాసామాన్యం నివసించే గ్రామాలే స్వరాజ్య భారతానికి నిజమైన రాజధానులు.

"బీహార్ మత కల్లోలాలు మానవ చరిత్రకు తీరని కళంకం ఆపాదించాయి. సహన ధర్మాన్ని ప్రధానంగా ప్రచారంచేసిన హిందూ మతం హత్యా పాతకాని కెన్నడూ ప్రేరేపించలేదు. నవఖాలీలో జరిగిన సంఘటనలకు ముస్లిం లీగ్ విద్వేషాలను పురికొల్పుతూ చేసిన ప్రచారమే కారణం. భారతదేశంలో పాకిస్తాన్ స్థాపించబడరాదు. భారత దేశాన్ని హిందూస్థాన్, పాకిస్తాన్‌ల క్రింద చీల్చడం దేశానికి అనర్థదాయకం.

అంతిమ పోరాటం హాస్యాస్పదం

"అంతిమ పోరాటం వొకటి త్వరలోనే, అవసరమైతే దౌర్జన్యయుక్తంగా, విధిగా జరగవలసివున్నదని కొంతమంది విధివిరామం లేకుండా ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా హాస్యాస్పదమైన విషయం. ఎందుకంటే, సామ్రాజ్యతత్వం ఏనాడో కాలధర్మం పొందింది, చచ్చిన పామును కొట్టి ఏమిప్రయోజనం? అయితే ఒక పోరాటం మాత్రం మనం ఇంకా సాగించవలసివున్నది. అది బ్రిటిష్‌వారితో కాదు; మన భారతీయులలోనే వృద్ధిపొందుతున్న మతవర్గవిద్వేషాలు, అస్పృశ్యత, రాజకీయ సంస్థలలోకూడా ఆచరించుకుంటున్న వర్ణవివక్షణ మొదలైన అరిష్టాలను నిర్మూలించే నిమిత్తం మన మీ అంతిమ పోరాటం సాగించాలి.

"దౌర్జన్యాన్ని గురించి ప్రసంగం చేస్తున్న నాయకులందరు పట్టి అవివేకులు. అవివేకిఎంతటి దేశభక్తుడైనప్పటికి అతనికి రాజకీయాలలో స్థానం లేదు."

పాట్నా పౌరుల తరపున కాంగ్రెస్ అధ్యక్షునకు వొక పర్సు సమర్పించబడింది.

ఆచార్య కృపలానీ నేటిఉదయం షాబాద్ జిల్లాలో పర్యటనం చేసిరావడానికి వెళ్లాడు. ఆయన దారిలో దినాపూర్‌లో జరపబడే సభలో వుపన్యసించి సాయంకాలాని కిక్కడకు తిరిగివచ్చి రేపు బయలుదేరి గయ వెడతాడు.

హుస్సేన్ ఇమామ్‌కు స్టేట్ కౌన్సిల్ సభ్యుల అభినందనలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 17— స్టేట్‌కౌన్సిల్ బడ్జెట్ సమావేశాలు నేడు మిస్టర్ హుస్సేన్ ఇమాం అధ్యక్షతను ప్రారంభమైనవి. సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్తార్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సి. హెచ్. భాభా, పండిట్ కుంజ్రూ ప్రభృతులు స్టేట్‌కౌన్సిల్‌కు అధ్యక్షుడుగా నియమింపబడిన మిస్టర్ హుసేన్ ఇమామ్‌ను అభినందించారు. ఇదివరకు 16 సంవత్సరాలుగా అధ్యక్షత పదవిని నిర్వహించిన సర్ మానెక్‌జీ దాదాభాయ్‌కి సభ్యులు కృతజ్ఞత వెల్లడిచేశారు.

గ్రామపరిపాలన పునర్నిర్మాణం

మన్నార్‌గుడి, ఫిబ్రవరి 13— గ్రామపరిపాలనను పునర్నిర్మాణం చేయుటవిషయమై జిల్లా కలెక్టర్లను వారి అభిప్రాయాలు తెలియజేయమని మద్రాసు ప్రభుత్వం వారు కోరారట.

వంశపారంపర్యా ఉద్యోగాలీయడము, గ్రామమునసబు,కరణం ఉద్యోగాలు ఒకరికే యియ్యడం, కొత్త జీతగాండ్ల సంఖ్య తగ్గింపు,గ్రామ లెక్కలు సులభం చేయడం మున్నగు విషయాల గురించి కలెక్టర్ల అభిప్రాయాలను కోరారట.

గుంటూరు, ఫిబ్రవరి 12— ప్రకాష్ అండ్ కంపెనీ ప్రొప్రయిటర్ శ్రీ చుండూరి వెంకట సుబ్బారావుగారు ఓవల్‌టిన్ బ్లాక్‌మార్కెట్ ధరకు అమ్మినందుకు గుంటూరు వస్తు క్లాస్ మేజిస్ట్రేట్ రు 200/- జరిమానా విధించారు.

సుహ్రావర్దీకి సవాలు

బెంగాల్‌లో ప్రత్యర్థ లీగ్ నాయకులచే

ప్రస్తుత ప్రభుత్వ అస్పష్ట విధానంపట్ల ప్రజల అసంతృప్తి

చార్‌దుఖియా (త్రిపుర), ఫిబ్రవరి 19— తూర్పు బెంగాల్ మైనారిటీవర్గానికి బెంగాల్ లీగ్ ప్రభుత్వం న్యాయం జరపగలదని గాంధీజీ పూర్తిగా ఆశ వదులుకున్నాడని చెప్పవచ్చునని ఒక విలేఖరి యీక్రింది విధంగా తెల్పుతున్నాడు:

"నవఖాలీ, త్రిపుర జిల్లాలలో మతకల్లోలం జరిగి నాలుగు నెలలుపైగా కావస్తున్నది. దుండగీళ్లను శిక్షించడానికిగాని, సుస్థిరశాంతిని నెలకొల్పడానికిగాని బెంగాల్‌ప్రభుత్వం చెప్పదగిన ప్రయత్నం ఒక్కటైనా చెయ్యలేదు,

"ఒకవేళ సుహ్రావర్దీ ప్రభుత్వానికి గట్టిచర్యలు తీసుకోవాలని వున్నప్పటికీ కూడా దానికి సాధ్యం కాదు.

"అధికార ప్రియులైన ఇతర లీగ్ నాయకులు సుహ్రావర్దీప్రభుత్వాన్ని బహిరంగంగా సవాలు చేస్తున్నారు. నిరక్షరకుక్షులై, ఉద్రిక్తులు కాగల జనసామాన్యానికి నచ్చుబాటు కాగల కార్యక్రమాలతో, ఒక వర్గాన్ని ఇంకొకవర్గం తోసిరాజుచెయ్యాలనే తలంపుతో వారు విశ్వప్రయత్నాలు చెయ్యడం త్వరలో చూడగలము.

"బెంగాల్ ప్రభుత్వం తూర్పుబెంగాల్ ప్రజల నుద్ధరించడానికి ఏదో చేస్తుందని తను అంతకాలం ఎదురుచూచి వుండడం అనవసరమని కూడా గాంధీజీ భావిస్తూండవచ్చు.

"లీగ్ రాష్ట్రాలలోని మైనారిటీ వర్గంపట్ల లీగ్ ప్రభుత్వాలు, లీగ్ హైకమాండు తమ విధానాలను విధిగా ప్రకటించేటట్లు చెయ్యడానికై గాంధీజీ ప్రస్తుతం బాధితుల పరిహారం సమస్యనుగురించి గట్టిపట్టు బడుతున్నారు.

"లీగ్ హైకమాండు ఇక్కడి పరిస్థితులలో జోక్యం కలుగచేసుకోవాలని బెంగాల్ ముస్లిములు చూస్తున్నారు. ప్రస్తుత లీగ్ ప్రభుత్వం అనిశ్చితవిధానమేమి, అలక్ష్యమేమి అన్నివర్గాలలో గందరగోళం పుట్టిస్తున్నది."

"ఈ విషయాలను గురించి ప్రతివారు చర్చించుకొంటూ, ప్రభుత్వం తన విధానాన్ని త్వరలో ప్రకటించాలని గట్టిగా కోరుతున్నారు."

"నా విష్ణుః పృథ్వీపతిః" వాదాన్ని సమర్థించలేను

అయితే, దైవదత్త విధి సంస్థానాధిపతులకు కలదని సర్ సి. పి. వివరణ

(మన విలేఖరి)

తిరుచినాపల్లి, ఫిబ్రవరి 17— "సంస్థానాధిపతులు దైవాంశసంభూతులనే సూత్రాన్ని నేను సమర్థించినానని ఒక వదంతి లేవదీయబడింది. నేనెవిధంగా ఎన్నడూ అనలేదు. పైగా నాకు వాదనలో విశ్వాసమే లేదు కూడా" అంటూ నేడు తిరుచినాపల్లి పురపాలకసంఘం తన కిచ్చిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ, సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉద్ఘాటించారు.

తానెన్నడూ అనని మాటలను తనకు ఆరోపించి వాటిని విమర్శించడం పత్రికలలోను, బహిరంగసభలలోను జరుగుతున్నదని వివరిస్తూ, సర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఇంకా ఇలా అన్నాడు:

"సంస్థానాధిపతులలో కొందరికి చాలా కష్టం కలిగించినందుకు, కొందరిని ఎటూ తోచని స్థితిలో నేను దింపినందుకు గర్విస్తున్నాను.

"దైవదత్తాధికారంవల్లకాక, దైవదత్త విధివల్ల సంస్థాన ప్రజలకు ధర్మకర్తలు, సంరక్షకులు అయి సంస్థానాధిపతులు భావిభారతంలో అనుపమకృషి సాగించాలి—సాగించగలరుకూడా అని లోగడ నేను అన్నాను. తిరిగి ఇప్పుడుకూడా అంటున్నాను"

ప్రజాపరిషత్తులో స్వేచ్ఛగా సంస్థానాల ప్రవేశం

బరోడా దివాన్ సంతసం

బరోడా, ఫిబ్రవరి 17— ప్రజాపరిషత్తు నరేంద్రమండలి రాయబారాల సంఘాల మధ్య ఇటీవల నడచిన రాయబారాలపై లోగడ తాను చేసిన ప్రకటనపై సర్ సి. పి. రామస్వామి అయ్యర్ చేసిన విమర్శకు సమాధానమిస్తూ ప్రస్తుతం స్వేచ్ఛగా ప్రజాపరిషత్తులో సంస్థానాలు పాల్గొంటున్నవని ఆయన వివరించినందుకు తాను సంతసిస్తున్నానని బరోడా దివాన్ సర్ బి. యల్. మిత్తర్ అన్నాడు.

ప్రజాపరిషత్తు కార్యక్రమం నడిచినంతకాలం ఈ విధంగానే సంస్థానాధిపతులు వ్యవహరించగలరని తా నాశిస్తున్నానని ఉభయ రాయబార సంఘాలు సహేతుపూర్వకంగా సంచరించి సముచిత నిర్ణయాలు చేయాలని కోరడం, అలా జరిగిందని ఎవరైనా చెబితే సంతోషించడం కంటె తన పని మరొకటి లేదనికూడా సర్ మిత్తర్ అన్నాడు.

(ప్రజాపరిషత్తును బెదరించి దానిచేత షరతులు ఆమోదింప చేయాలని నరేంద్రమండలి రాయబార సంఘం ప్రయత్నించిందని, తాను ఆ సమయానికి ఢిల్లీవెళ్ళి ప్రజాపరిషత్తుతో నరాసరి రాయబారాలు జరపడంద్వారా నరేంద్రమండలి కుయత్నాలు విఫలమైనవని ఇటీవల సర్ బి. యల్. మిత్తర్ ప్రకటన చేయగా, అది సర్వాబద్ధమని ఉభయ రాయబార సంఘాలు సామరస్యంతో, హృదయపూర్వకంగా, స్వేచ్ఛగా నిర్ణయాలు చేసినవని సర్ మిత్తర్‌కు సర్ సి. పి. రామస్వామి అయ్యర్, భోపాల్ నవాబ్ సమాధాన మిచ్చారని "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఎడిటర్.)

త్వరలో అంతిమ స్వాతంత్ర్య సమరం

శ్రీమతి కమలాదేవి హెచ్చరిక

బెంగుళూరు, ఫిబ్రవరి 18— "భారతదేశ ప్రజలకు బ్రిటన్‌లోని కార్మికపక్ష ప్రభుత్వంపై విశ్వాసం పూర్తిగా తొలగిపోయింది. పరిస్థితి ఈ విధంగానే వుంటే త్వరలో తిరిగి స్వాతంత్ర్య సమరం అపూర్వపద్ధతులలో తీవ్రతరంగా ప్రారంభం కాగల" దని శ్రీమతి కమలాదేవి (అఖిలభారత కాంగ్రెస్ సంఘ సభ్యురాలు) నేడు విలేఖరికి తెలిపినారు:

ఆమె ఇంకా ఇలా అన్నారు: "రానున్న స్వాతంత్ర్య సమరం ఏవిధంగా వుండగలదో నేను సూచించలేను. బహుశాదీనికి ఒక కార్యక్రమాన్ని గాంధీజీయే సిద్ధపరచవచ్చు.

"ఈసారి జరిగే ఉద్యమంలో ప్రజలు కేవలం జెయిళ్లకు వెళ్లడంతో సరిపోతుం దనుకోకూడదు ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెస్ మంత్రివర్గాలు పనిచేస్తున్నవి. ప్రజాపరిషత్తు సమావేశాలుకూడా సాగుతున్నవి. ఈ సమయంలో చర్య తీసుకోడానికి ప్రజలకెంతో శక్తికలదు. కాబట్టి, ఈ అంతిమ సమరంలో సంపూర్ణ స్వాతంత్ర్యం తప్పక చేకూరగలదు."

రానున్న స్వాతంత్ర్య సమరస్వరూపం

బీహార్ సమావేశంలో ఆచార్య నరేంద్రదేవ్ సూచన

పూరియా, ఫిబ్రవరి 16— ఆచార్య నరేంద్రదేవ్ నిన్న బీహార్ కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ అరవవార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ, భారతదేశ స్వాతంత్ర్యావాప్తికై మున్ముందు జరగనున్న సమర స్వరూపాన్ని వెల్లడిచేశాడు. అప్పుడు ఆయన ఇలా అన్నాడు:

"ఈ సారి స్వాతంత్ర్యసమరం సందర్భంలో హింసావిధానానికి తావులేదు. గత పర్యాయం బల్లియా, మిద్నపూర్, సతారా మున్నగు ప్రదేశాలలో జరిగినట్లుగా స్వతంత్రం స్థానిక ప్రభుత్వ స్థాపనకూ అవకాశంవుండదు."

"రానున్న ఉద్యమంలో కార్మికకర్షకులు ప్రముఖభాగం నిర్వహిస్తారు. కాబట్టి ఇట్టి ఉద్యమ నిర్వహణసందర్భంలో వారిని తిరిపిచ్చేసి వుంచడం చాలాముఖ్యం, బాగా కంట్రోలు అధికారాలు సంపాదించినప్పుడు, విప్లవాత్మకశక్తులను అన్నిటినీ కేంద్రీకరించ గలిగినప్పుడు తప్ప, పంచాయితీ రాజ్యస్థాపన సాధ్యపడదు. పోరాటం సాగనిదే, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించడం అసంభవమనే నా అభిప్రాయం."

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడు) ప్రధాన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, ఇటీవల ఝరియా బొగ్గుగనులలో సోషలిస్టుపార్టీ ప్రచారకుల అరెస్టును ఖండించారు ఈ సందర్భంలో అరెస్టుచేయబడిన ప్రచారకులను అధికారులు విడుదలచేయని పక్షంలోను, కేంద్ర ప్రభుత్వం నియమించిన సమాధానసంఘ సభ్యులను మార్పుచేయని పక్షంలోను, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తాము ధనబాద్‌లోను ఇతర ప్రాంతాలలోను బొగ్గుగనులలో పనిచేయు కార్మికులసాధారణ సమ్మెను ఏర్పాటు చేస్తున్నట్లు బెదిరించారు.

సోషలిస్టుపార్టీని అణిచివేయడానికి కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రయత్నించిన పక్షంలో వందలకొలది సోషలిస్టులు అరెస్టుకు సిద్ధపడగలరన్నారనీ, కాంగ్రెస్ దాని లక్ష్య సంసిద్ధికై విప్లవాత్మక పద్ధతులను పరిత్యజించి చట్టబద్ధమైన పద్ధతులనే అనుసరించేపక్షంలో కాంగ్రెస్‌నుంచి సోషలిస్టులు వేరుపడక తప్పదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

జావా ఒడంబడిక

ఇండొనీసియనులు డచ్చివ్యాఖ్యానాన్ని ఆమోదించక పోవచ్చునట

హేగ్, ఫిబ్రవరి 19— డచ్చి ప్రతిపాదనలను ఇండొనీసియనులు అంగీకరింపజాలరని బటేవియాలోని ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి సూచించినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నదని డచ్చి న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

చెరిబాన్ ఒడంబడికవిషయంలో వివాదగ్రస్తమైన అంశాల పరిష్కారానికి డచ్చి విదేశభాగశాఖమంత్రి మష్యూర్ జోంగ్‌మన్ అందజేసిన ఆహ్వానాన్ని ఇండొనీసియనులు అంగీకరించని పక్షంలో, ఇక జరగదగు చర్చలకు నియతి వుండబోదని ఇండొనీసియన్ ప్రతినిధి అన్నాడు.

ఒకవేళ డచ్చిప్రతినిధులు, డచ్చిప్రభుత్వం కూడా ఇండొనీసియనుల ఆక్షేపణలను ఆమోదిస్తామన్నప్పటికీ, ఈవివాదం పరిష్కారం కానేరదనీ, డచ్చివ్యాఖ్యానానికి ఇండొనీసియనులు ఆమోదించేపక్షంలోనే ఒడంబడికపై సంతకాలు జరగాలన్న నిర్ణయానికి డచ్చిప్రభుత్వం బద్ధమైవున్నదని ఇతడు అన్నాడు.

కాగా, డచ్చివ్యాఖ్యానంపై జరగదగు సవరణలు, మార్పులు డచ్చిపార్లమెంటు సమ్ముఖాన తిరిగి ప్రవేశపెట్టవలసి వుంటుందనీ, వివాదగ్రస్తమైన అంశాలన్నిటినీ మార్పు నివేదించడానికి చాలకాలం పట్టగలదనీ కూడా ఇండొనీసియన్ ప్రతినిధి అన్నాడు.

కీర్తిశేషులయిన పాలకోడేటి బాపనమ్మగారు

రాజమండ్రి, ఫిబ్రవరి 14— శ్రీమతి పాలకోడేటి బాపనమ్మగారు (డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి తల్లి) ఫిబ్రవరి 13 వ తేదిని 83 వ ఏట రాజమహేంద్రవరంలో స్వర్గస్థులయినారు.

లండన్, ఫిబ్రవరి 18— అమెరికాకు భారత ప్రభుత్వ రాయబారిగా పోతున్న మిస్టర్ అసఫ్‌అలీకి బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు కొందరు నిన్నరాత్రి విందుచేశారు. ఈ విందుకు వచ్చినవారిలో మిస్టర్ రెజినాల్డ్ సోరెన్సన్ కూడా ఉన్నారు.

ఇండియా యూనియన్

నిజాం చేరుతుందా? లేదా?

ఇంకను ఒక నిర్ణయం జరగలేదట

హైదరాబాదు (దక్కన్), ఫిబ్రవరి 19— నేడు నైజాం ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన యీ క్రింది విధంగా తెల్పుతున్నది.

"ఇండియన్ యూనియన్‌లో నైజాం ప్రభుత్వం చేరడానికి నిశ్చయించుకున్నదనే వార్త సత్యం కాదు.

"భారత సంస్థానాలకు చెందిన వివిధ ప్రధాన సంఘాలు ఈ మధ్య ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని సంస్థాన రాయబార సంఘం సంభాషణలు జరిపింది. ఈ రాయబార సంఘంలో సర్ మీర్జా ఇస్మాయిల్ సభ్యుడు. పైన తెల్పిన తీర్మానం ఒక సంగతి స్పష్టం చేస్తున్నది. సంభాషణలలో పాల్గొనడంబట్టిగాని, లేదా ప్రజాపరిషత్తులో పాల్గొనడం బట్టిగాని సంస్థానాలు, లేదా ఒక సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరినట్లు అర్థంకాదు ఎందుకంటే, ఇండియన్ యూనియన్ ఏ విధంగా వుండగలదో సమగ్రచిత్రం తయారైన పిమ్మటగాని ఆ విషయం నిర్ణయించబడదు."

నైజాం సంస్థానంలో రాజ్యాంగ సంస్కరణల ప్రసక్తితెచ్చి, ఆ ప్రకటన యీ క్రిందివిధంగా తెల్పుతున్నది:

"నైజాం సార్వభౌమాధికారానికి ప్రమాదం రానీకుండా సంస్కరణలు మార్పు చేయబడు యనే వార్తకూడా నిరాధారమైనది. 1939 సంస్కరణల ప్రణాళికలో అట్టి మార్పేమీ చెయ్యబడలేదు. అదేవిధంగా, ఒక వర్గానికిగాని, మతానికిగాని, ఉద్యోగాలవిషయంలో అపచారం జరపాలనే ఏదీ చెయ్యబడలేదు."

నైజాంపట్ల, నైజాం ప్రభుత్వంపట్ల విశ్వాసపాత్రులైన వుద్యోగులు ఒకరి తరువాత వొకరు చొప్పున తొలగించబడుతున్నారనే ప్రకటన కూడా అసత్యమని ప్రకటించబడింది.

సంస్థానంలోని ప్రధాన ముస్లిం సంస్థ మజ్లిస్ ఇత్తిహాద్-ఉల్-ముస్లిమీన్ చేసిన తీర్మానంలోని సూచనలకు విమర్శగా నైజాం ప్రభుత్వం పై ప్రకటన చేసింది.

సంస్కరణలపట్ల షెడ్యూల్డుతరగతుల అసంతృప్తి

హైదరాబాదు (దక్కన్), ఫిబ్రవరి 18— హైదరాబాదు షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు జే. హెచ్. సుబ్బయ్యగారు ఒక బహిరంగసభకు అధ్యక్షత వహించి ఇలా అన్నారు:

"హైదరాబాదు నూతన శాసనసభలో షెడ్యూల్డు తరగతులవారు అయిదుగురు నామినేట్ చెయ్యబడగలరట. అయితే, ఫెడరేషనువారు సంస్కరణలను జాగ్రత్తగా పరిశీలించి షెడ్యూల్డు తరగతుల హక్కులకు రక్షణలేదని తేలింది.

"షెడ్యూల్డు తరగతుల హక్కుల రక్షణ గురించిన సమస్యను సౌజన్యంతో పరిష్కరించుకోవాలని మా అభిమతం. అయితే, ఈ విషయమై మేము విధిగా పోరాటం జరపవలసివుంటే, ఎంతటి త్యాగానికైనా మేము సంసిద్ధులం."

షెడ్యూల్డు తరగతుల హక్కుల విషయమై నైజాం ప్రభుత్వంతో రాయబారం జరపడానికి సభవారు డాక్టర్ అంబేద్కర్‌కు, సుబ్బయ్యగారికి అధికార మిచ్చారు.

ఇండోర్‌లో డాక్టర్ పట్టాభి

ఇండోర్, ఫిబ్రవరి 17— అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నిన్న ఢిల్లీనుంచివచ్చి ఇక్కడ జరిగిన హోల్కారు సంస్థాన ప్రజామండలి జనరల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో సంస్థానంలో ఆహార పరిస్థితిని గురించి, ప్రజామండలి భావికార్యక్రమాన్నిగురించి చర్చించారు.

డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారికి ఇండోర్ మునిసిపాలిటీవా రొక సన్మానపత్రం సమర్పించారు.

ఇక్కడ జరిగిన వొక బహిరంగ సభలోను, విద్యార్థి వర్తక, మిల్లుపనివారల సమావేశాలలోను డాక్టర్ పట్టాభిగారు ఉపన్యసించారు.

మధ్యఇండియా సంస్థానాలలో పర్యటనం చేసిరావడానికి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు నేడిక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. ఈయన ఫిబ్రవరి 25 వ తేదీకి ఢిల్లీ తిరిగి వెళ్లేలోపుగా, ధార్‌రాజ్య ప్రజామండలి రెండవసమావేశాన్ని ప్రారంభిస్తారు.

ఆరోగ్యమందిరము

సర్కారు మైదానము - గవర్నరుపేట - బెజవాడ

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కటి వసతులు గలవు శ్రీ విష్ణుగర్త్తి డా. ఆనంద లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. బి. యస్. గారు యీనెల 23 నుండి, 28 వరకు యిచ్చటనుండి రోగులను పరీక్షించి సలహానిచ్చెదరు.

బెజవాడ. 17-2-47 | సర్వాధికారి. ఆరోగ్యమందిరము.

ముడిమేక, గొర్రె చర్మాలు

ముడిమేక, గొర్రె చర్మాలు మద్రాసులో సిద్ధంగావున్న స్టాక్ లభించగలదు

ఈ క్రింది విలాసానికి వ్రాయుడి:

SORABJI H JOSHI & CO.
Ravelin Street Fort, BOMBAY

"జన్మనిగ్రహం" [illegible] ... కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి లభించును ... వాడుచున్నారు. స్త్రీలకొరకు 1-8 రు. [illegible] పురుషులకు 6 గు. పెట్టె రు. 4-0-0 [illegible] ఏజంటు: డాక్టర్ ఎ. కనకరాజు

మరుచటి పోటీపందెములో



అమృతి

రక్త శుద్ధి ద్రావకము.

అతిడు, తిన ప్రావీణ్యాన్నంతా కనపరచవలసి వచ్చినప్పుడు, శ్రమలేకుండా, నిర్విచారంగా వుండడానికి తోడ్పడుతుంది. మీ నరాలను వక్రమస్థితిలో వుంచుతుంది.

355.A.E.

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

ఒరిస్సా, ఫైఫ్లా సంస్థానానికి, ఆంధ్ర జిల్లాలకు, తమిళనాడుకు ఏజెంట్లు :

సీతారామ జనరల్ స్టోర్స్

బరహంపూర్, సికందరాబాద్, బెజవాడ, మధుర.

జగత్ప్రసిద్ధమైన, అమోఘమైన మహామహిమాన్వితమైన "చిత్రకోట ఆశ్రమ ఉబ్బసవ్యాధినివారణ మందు". ఒక్కమోతాదును పౌర్ణమినాడు 7-3-47 వ తేదీని సేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే స్పష్టంగా విలాసం వ్రాయాలి.

Manager,
MAHATMA NAGA BABA AYURVED.
Ashram P.O., CHITRAKOT, U.P.

200 దేశీయ నాయకులు

సినిమా స్టారులు మొదలయిన ఫోటోలు ఆర్టు పేపరుపైని ప్రింటుచేయబడినవి 200 ఫొటోలు 16 పాకెటు సైజు ఆల్బములో వి. పి. పి. ద్వారా రు. 6/- లు. ఏజెంట్లు కావలెను.

జీన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

అల్లోపతి డాక్టర్లు నిరాశ చేసుకొన్న వందల్లా రోగులకు, దేశీయమైన ఆయుర్వేద వైద్యం గుర్తింపుకు మాపును ప్రసాదించగలిగింది.

....డాక్టరు పట్టాభి.

పుష్టిదాయకమైన ఆయుర్వేదౌషధాల్లో నాయకమణి

మదనమంజరి

మాత్రలు

స్త్రీ పురుషులకుగూడ ఉపయోగకరము

అజీర్ణవ్యాధుల తొలగొట్టును, రక్తమును శుద్ధిపరచి వృద్ధిచేయును, జ్ఞాపకశక్తి నుద్దీపింపజేసి, నరములకు దార్ఢ్యత నొసగును, ఇంకా ఎలాంటి దౌర్బల్యాన్నయినా తొలగించును.

40 మాత్రల డబ్బీ రు. 1-4-0.

మదనమంజరి ఫార్మసీ.

184, టీపాజజారురోడ్డు, మద్రాసు.

ఆంధ్రదేశ ముఖ్యకేంద్రము లన్నిటిలో దొరకును

7 రోజులలో 5 పౌనులు తూనిక హెచ్చుతుంది

మీరు ఎటువంటి ఆహారాన్ని సేవిస్తున్నప్పటికి, మీ తూనిక ఒక ఔన్సుఅయినా హెచ్చకపోయినా, మీకు బలం కలగకున్నా—మీరు దుర్బలులై తూనికతగ్గి, అలిసిపోయి, రోగపీడితులై వున్నా అంతమాత్రాన అధైర్యపడ నవసరంలేదు. కాలిఫోర్నియాలోని ఒక వైద్యుడు హాలీవుడ్‌లోని సినిమా తారలకు చికిత్సచేయడం సందర్భంలో దక్షిణ తొమ్మిది ఎక్స్‌ట్రాక్టులను సమ్మిశ్రణం చేసే ఒక రహస్య పద్ధతిని కనిపెట్టినాడు. ఈ ఎక్స్‌ట్రాక్టులు మీలో చక్కటి ఎర్రని రక్తాన్ని, కండపుష్టిని కలిగిస్తాయి. ఇది గ్రంధులకు ఆహారంగా ఉపయోగిస్తుంది. అందువలన ఇది శరీరం ప్రకృతిసిద్ధంగా ఆరోగ్యవంతమై, దానిని మామూలుగావుండవలసిన తూనికరావడానికి తోడ్పడుతుంది, ఇలా మీకు తగిన తూనికరాగానే సౌష్ఠవం ఆకర్షణ చేకూరుతుంది. అప్పుడు మీరు యౌవనవంతులుగా కనిపిస్తారు. "బ్యూరాయిడ్స్" (BUROIDS) అనేపేరుతో ఈ రహస్య సమ్మిశ్రణను కెమిస్టులు ఈ దేశంలోకి దిగుమతిచేస్తున్నారు. ఈ "బ్యూరాయిడ్స్" (BUROIDS) అత్యంత జయప్రదంగా పనిచేస్తున్నది. కనుక స్త్రీపురుషులకు సరియైన ఆరోగ్యానందాలను తూనికను నిశ్చయంగా ఒసగగలదు. మీకు పూర్తిగా సంతృప్తి కలగనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుందని హామీ కలదు. నేడే మీ కెమిస్టునుంచి "బ్యూరాయిడ్స్" (BUROIDS) పుచ్చుకోండి. ఈ హామీ మీ సంరక్షణ నొసగుతుంది.

Buroids తూనిక బ్యూరాయిడ్స్ హెచ్చడానికి

Ad. No. BD. 7/3.

పాలస్తీనా సమస్య: మిత్రరాజ్యసమితికి బ్రిటన్‌కంటె ముందుగా అరబ్ రాజ్యాలు ఫిర్యాదుచేయాలని సిరియా సూచన

న్యూయార్కు, ఫిబ్రవరి 19—

పాలస్తీనా సమస్యపై బ్రిటన్‌కంటె ముందుగా అరబ్ రాజ్యాలే మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యవచ్చునని ప్రపంచ భద్రతాసంఘంలోని సిరియన్ ప్రతినిధి ఫారిస్ ఎల్ ఖౌరీ నేడు సూచించాడు.

పాలస్తీనా సమస్యపై ఇతర మిత్రరాజ్య ప్రతినిధులతో తాను వెన్వెంటనే సంప్రదింపులు ప్రారంభిస్తానని కూడా ఇతడు అన్నాడు.

పాలస్తీనా విషయంలో ఏదో ఒక చర్యను తక్షణమే తీసుకోవలసి వుందని చెబుతూ, యూదీయులఎడ్ల బ్రిటన్ మరీ ఉదారంగా వుంటున్నదని ఇతడు విమర్శించాడు.

ఎల్ ఖౌరీ ఇంకా ఇలా అన్నాడు:

"పాలస్తీనాకు యూమశరణార్థుల వలస ఇంకా కొనసాగినట్లయితే, అరబ్‌లను యూదీయులు తరిమివేయక మానరు. పెక్కు సంవత్సరాలకు పూర్వం మతంపేరిట క్రూసేడర్లు ఏ విధానాన్ని అనుసరించారో, అదే విధానాన్ని యూదీయులు ఇప్పుడు అనుసరించనున్నారు.

"యూదీయులు, అరబ్‌లు కూడా కలిసి జీవించడానికి అనువుగా పాలస్తీనాను స్వతంత్ర రాజ్యాంగా చెయ్యడంవల్లనే ఈ సమస్య పరిష్కారం కాగలదు. ఉభయజాతుల ప్రజలుకూడా ఒకే ఒక ప్రజాస్వామిక ప్రభుత్వవిధానాన్ని అనుసరించి పాలించబడగలరు."

పండిట్ నెహ్రూపట్ల అరబ్‌నాయకుని ప్రశంస

లండన్, ఫిబ్రవరి 19—

పాలస్తీనా సమావేశానికి అనధికార పరిశీలకుడుగా ఇండియానుంచి వెళ్లిన అబ్దుర్‌రహమాన్ సిద్దిక్ గౌరవార్థం అరబ్ లీగ్ లండన్‌శాఖవారు నిన్న చేసిన విందు సందర్భంలో అరబ్ ప్రతినిధివర్గ నాయకుడు జమాల్ బే హుస్సేనీ ప్రసంగిస్తూ, పండిట్ నెహ్రూను ఆయన పంపిన సుహృద్భావపూర్వక సందేశానికి అభినందించాడు.

పాలస్తీనావిషయంలో అరబ్‌లు చేస్తున్న వాదన సహేతుకమైనదని పండిట్ నెహ్రూ సందేశం స్పష్టీకరిస్తున్నదనీ, తమ వాదంపట్ల ముస్లింఇండియాయేగాక, యావద్భారతదేశం శ్రద్ధాసక్తులు కలిగివున్నట్లు నిరూపిస్తున్నదనీ జమాల్ బే అన్నాడు

మిస్టర్ అబ్దుర్ రహమాన్ సిదిక్ సమాధానమిస్తూ, ఇండియా, పాలస్తీనాల స్వాతంత్ర్యసమరంలో ముస్లిములు తదితరులు సమైక్యంగా వున్నారనీ, బ్రిటిష్‌వారి చేతిలోని కీలుబొమ్మలవలె వర్తిస్తున్నారని అనడంకంటె అసత్యం మింకొకటి లేదనీ అన్నాడు

అరబ్‌రాజ్యాల సమావేశం

డమాస్కస్, ఫిబ్రవరి 9—

పాలస్తీనా సమస్యపై చర్చ జరపడంకోసం అరబ్‌రాజ్యాలు సౌదీ అరేబియాలో సమావేశం కావచ్చునని ఇక్కడి అధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

లండన్ సంభాషణలు విఫలమైపోయినందున, పాలస్తీనాపరిస్థితిపై అరబ్‌రాజ్యాలు ఐక్యాభిప్రాయానికి రావడంకోసం ఒక సమావేశం అవసరమని కొందరు అంటున్నారు.

సౌదీ అరేబియా రాజా ఆంతరంగిక కార్యదర్శి సిరియా అధ్యక్షునితో మాట్లాడినపిదప, లెబనాన్, ట్రాన్స్-జోర్డాన్ రాజధానీ నగరాలకు బయలుదేరివెళ్లాడు.

ముగ్గురు యూదు దౌర్జన్యవాదుల మరణదండనకు వాయిదా

జెరూసలెం సైనికన్యాయస్థానంచే యూదీయ దౌర్జన్యవాదులపైన విధించబడి, జనరల్ సర్ ఎవిలిన్ బార్కర్‌చే ధ్రువపరచబడిన మరణదండన అధికారపూర్వకంగా వాయిదా వేయబడింది.

పోలీసుస్టేషన్‌పై ముట్టడికి మరణశిక్ష విధింపబడిన దోవ్ గ్రన్నర్ హేసుపై ప్రివీకౌన్సిల్ నిర్ణయం వెలువడేవరకు ఈ ముగ్గురు దౌర్జన్యవాదుల మరణదండన నిలుపుచేయబడుతుందట.

'పాలస్తీనా పూర్తిగా మా అధీనం కావాలి'

యూదు దౌర్జన్యోద్యమం ప్రకటన

జెరూసలెం, ఫిబ్రవరి 20—

"మా దండయాత్ర కార్యక్రమంలో ట్రాన్స్ జోర్డాన్‌కూడా వున్నది. పాలస్తీనా అంతా-జోర్డాన్ నదికి తూర్పున, పడమట వున్న ప్రాంతం అంతా కూడా మా అధీనం కావాలి. మిత్రరాజ్య సమితికి మేము చేయనున్న ప్రతిపాదనలు స్పష్టం కావాలి." అని యూదు దౌర్జన్యోద్యమం ఇర్గన్ జ్వై ల్యూమీ నేడు రహస్య రేడియోలో ప్రకటించింది.

ఐర్లెండ్‌లో బొగ్గుకొరవ

డబ్లిన్, ఫిబ్రవరి 18—

ఐర్లెండ్‌లో బొగ్గుకరువు ఆరోజు కారోజు విషమస్వరూపం ధరిస్తున్నది. వారానికి 11000 టన్నుల బొగ్గు దమకు సరఫరా చెయ్యమని ఐర్లెండ్ బ్రిటన్‌ను కోరిందని. అయితే, బ్రిటన్ ఇంకా ఎట్టి వాగ్దానం చెయ్యలేదని తెలుస్తున్నది

ఐర్లెండ్‌లో రైళ్లు నడవడానికి వారానికి 20,000 టన్నుల బొగ్గు అవసరమనీ, అయితే వారానికి 2,000 టన్నుల బొగ్గును మాత్రమే ఐర్లెండు ఉత్పత్తి చేసుకోగలుగుతున్నదనీ వ్యక్తమౌతున్నది.

ఈ కరువు ఇంకా కొన్నివారాలపాటు సాగితే, రైళ్లు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం సంభవించవచ్చునట.

రంగూన్‌లో సమ్మె విరమణ

మూడు వారాలపాటు కొనసాగించిన తర్వాత

రంగూన్, ఫిబ్రవరి 19—

సుమారు మూడు వారాలనుంచి రంగూన్‌లో సమ్మె సాగిస్తున్న 30 వేలమంది ఓడరేవు పనివారు, ఇతర కార్మికులు రేపటినుంచి (గురువారం) సమ్మె విరమించుకొని, తిరిగి తమ తమ పనులలో ప్రవేశిస్తున్నారు ఈ కార్మికులు 67 ట్రేడ్ యూనియన్‌లకు చెందినవారు.

యు ఆంగ్ ఖాన్, ఇతర కార్యవర్గ సభ్యులు మధ్యవర్తులుగా సమ్మెసంఘంవారు, వివిధ వ్యాపార సంస్థల యజమానులు జరిపిన సంప్రదింపుల ఫలితంగా కార్మికులు కోరిన ఇంచుమించు అన్ని కోరికలు నెరవేర్చబడగలవని కంగీకరించబడడం వల్ల అఖిలబర్మా ట్రేడ్‌యూనియన్ సంస్థవారు రేపటినుంచి సమ్మె విరమించుకోడానికి నిశ్చయించారు.

సుమారు పదిహేను రోజులనుంచి సమ్మె చేస్తున్న మిలిటరీ కార్యాలయాలలోని సివిలియన్ గుమాస్తాలు, బ్యాంకులు, ఇతర వ్యాపారసంస్థలలో పనిచేసే గుమాస్తాలు మాత్రం సమ్మె ఇంకా సాగిస్తున్నారు.

సివిల్ సప్లయి శాఖకు చెందిన పనివారు సుమారు 5,000 మంది రేపటినుంచి సమ్మె ప్రారంభిస్తున్నారు.

ఇండియాలో బర్మా ప్రతినిధి నియామకం

రంగూన్, ఫిబ్రవరి 19—

బర్మాప్రభుత్వం త్వరలోనే భారతదేశంలో ఒక బర్మాప్రభుత్వ ప్రతినిధిని, వొక బర్మా ట్రేడ్ కమిషనర్‌ను నియమిస్తుందని ఇక్కడ అధికారరీత్యా తెలిసింది.

ఈ పదవులకు ఎవరిని నియమించాలనే విషయమై ప్రస్తుతం బర్మా కార్యవర్గంవారు ఆలోచిస్తున్నారు. వీరి నిశ్చయం యీ వారాంతంలోగా ప్రకటించబడుతుందని తెలుస్తున్నది.

బ్రిటన్, ఇండియాల అన్యోన్య ఆర్థికసహాయం

అతిముఖ్యమని అసఫాలి హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 19—

ఇండియా—బ్రిటన్ దేశాల మధ్య అన్యోన్య ఆర్థికసహాయం చాలా అవసరమని అమెరికాకు భారత రాయబారిగా వెడుతున్న మిస్టర్ ఆసఫ్ ఆలీ నేటి మధ్యాహ్నం విమానంలో లండన్‌నుంచి అమెరికాకు ప్రయాణమై వెడుతూ తెలియజేశాడు.

మిస్టర్ ఆసఫ్ ఆలీ ఇంకా ఇలా అన్నాడు:

"నేను లండన్‌లోవున్న యీ అయిదు రోజులలోను యీ విషయమై మిస్టర్ బెవిన్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌లకు, ఇంకా ఇతర పార్లమెంటు సభ్యులకు నచ్చచెప్పాను. బ్రిటిష్ ఆర్థికవ్యవస్థ పునర్నిర్మించబడాలి; ఇది అత్యంత శీఘ్రంగా జరగవలసివున్నది కూడాను.

"విశేషమైన ఆర్థిక వస్తుసంపదలతో తులతూగుతున్న భారతదేశం ఇప్పుడు మునపటిలాగ లేదు. త్వరలోనే అక్కడ బ్రహ్మాండమైన అభివృద్ధి కలగబోతున్నది. ఈ అపార వస్తుసంపద అంతా ఆర్థిక వ్యవస్థాభివృద్ధికై వినియోగించబడుతుంది.

"33 సంవత్సరాలకు తరవాత మళ్ళీ ఇప్పుడు నేను లండన్ వచ్చాను. ఈ లోపున ఇక్కడ జరిగిన విపరీతమైన మార్పులకు నాకు చాలా విచారం కలుగుతున్నది. ఇక్కడ భయంకరమైన శత్రు బాంబు ప్రయోగంవల్ల ధ్వంసితులమైన దృశ్యాలన్నీ చూశాను. పెక్కువేలమంది ముఖాలు ఇంకా కవళికతప్పి, కాంతి విహీనంగా వుండడం చూస్తున్నాను."

అసఫాలీ అమెరికా ప్రయాణం

భారతదేశంలో అంతర్యుద్ధం రాబోతున్నదని వ్యాపింపజెయ్యబడుతున్న భయాలన్నీ కేవలం కల్పితమైనవి. బ్రిటిష్ స్త్రీలు, పిల్లలు ఇండియానుంచి బ్రిటన్‌కు పంపించివెయ్యబడుతున్నారనే విపరీతమైన అతిశయోక్తులతోకూడిన వార్తలు పరిస్థితిని ఇంకా విషమింపజేయగలవని అమెరికాకు భారత రాయబారిగా వెడుతున్న మిస్టర్ ఆసఫ్ ఆలీ అన్నాడని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి ద్వారా తెలియచేస్తున్నాడు.

మిస్టర్ ఆసఫ్ ఆలీ ఇవాళ లండన్ నుంచి విమానంలో న్యూయార్కు కు ప్రయాణమై వెడుతున్నాడు.

భారతదేశంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలనుగురించి ముచ్చటించడానికి మిస్టర్ ఆసఫ్ ఆలీ ఇష్టపడలేదు. కాని, గత శుక్రవారంనాడు తా నిచ్చిన వుపన్యాసాన్ని గుర్తుకుతెస్తూ, "అంతర్యుద్ధాన్నిగురించి మనం ఎంత తక్కువ మాట్లాడితే, అంత మంచిది" అని ఆయన అన్నాడు.

ఇండియాకు బ్రిటన్ బాకీ

"నున్నకునున్నా, హళ్లికిహళ్లీ" అని చెప్పనున్నదా?

స్టర్లింగ్ నిల్వల విషయమై డాల్టన్ ప్రకటన ఆంతర్యం

లండన్, ఫిబ్రవరి 18—

స్టర్లింగ్‌ఋణాల తెఖ్ఖలను తేల్చడంలో జరుగుతున్న రాయబారాలసందర్భాన ఆయాదేశాలు యుద్ధకృషికి ఎంతవరకు తోడ్పడినదీ పరిగణించాలని బ్రిటిష్ కోశాంగమంత్రి డాక్టర్ హ్యూ డాల్టన్ నేడు కామన్సు సభలో ప్రకటించాడు.

యుద్ధంలో ఆలస్యంగా ప్రవేశించిన లాటిన్ అమెరికన్ రాజ్యాలకు యుద్ధపు నిల్వలవిషయంలో ఎట్టి ఎదురుప్రతిపాదనలు చెయ్యబడిన వని, బ్రిటన్ యుద్ధకృషిని పురస్కరించుకొని తటస్థంగా వుండడంమూలంగా ఏ దేశాలు లబ్ధి పొందినవనీ కన్సర్వేటివ్ సభ్యుడు కర్నల్ క్రాన్‌వెయిట్ ప్రశ్నించినసందర్భంలోనే బ్రిటిష్ కోశాంగమంత్రి డాక్టర్ హ్యూ డాల్టన్ పై సమాధానాన్ని ఇచ్చారు.

డాక్టర్ హ్యూ డాల్టన్ ప్రకటన ఇండియాకు చాలా ముఖ్యం కావచ్చునని రాయిటర్ ఆర్థిక విషయక సంపాదకుడు సిడ్నీ గాంప్‌బెల్ ప్రస్తావించాడు.

విదేశ దండయాత్ర ప్రమాదంనుంచి ఇండియాను రక్షించడంసందర్భాన బ్రిటన్ చేసిన కృషికి ప్రతిఫలం కోరుతూ ఎదురుప్రతిపాదనలు చెయ్యడగు అధికారం బ్రిటిష్‌ప్రభుత్వానికి కలదని తాను ఇండియాకు తెలియజేసివున్నట్లు యుద్ధకాలంలో ప్రధానిగావున్న మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ ఇటీవల కామన్సుసభలో వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యానానికీ, స్టర్లింగ్ ఋణాల పరిష్కారానికి కొందరు ముడిపెట్టవచ్చు.

మరొక ముఖ్య విషయం, ఇండియా ప్రస్తుతపు స్టర్లింగ్ మార్పిడి. ఈ స్టర్లింగ్ మార్పిడికి బ్రిటన్ అమెరికానుంచి ఋణంతీసుకొన్నసందర్భంలో ఒప్పుకొనివుంది.

ఈ ఒప్పందంకారణంగా ఇండియాకు చెల్లించదగు నిల్వల పరిస్థితి ప్రతికూలంగా పరిణమించింది.

ఏమైనాగాని, పార్లమెంట్‌లో బ్రిటిష్ విదేశాంగమంత్రి నేడు చేసిన ప్రకటన ఈ సందర్భంలో చాలా ముఖ్యమైనది కావచ్చు. లాటిన్ అమెరికన్ రాజ్యాల విషయంలో అడిగిన ఒక ప్రశ్నకు ఇది కేవలం సమాధానం అయినప్పటికీ, స్టర్లింగ్ ప్రాంతం వెలుపలి ఋణదాతల విషయంలోకూడా ఇది ముఖ్యం కావచ్చు.

స్టర్లింగ్ ప్రాంతంలో పలి ఇండియా, ఈజిప్టులకు, బ్రిటన్ ఋణపడివున్న ఇతరదేశాలకు ఇది మరీ ముఖ్యమైనది కావచ్చు.

అమెరికానుంచి బ్రిటన్‌కు ఋణంవిషయమై రాయబారాలు జరిపిన బ్రిటిష్ ఆర్థిక నిపుణుడు కీర్తిశేషుడైన లార్డ్ కీనెస్ వాషింగ్టన్‌లో ఈ రాయబారాలు సాగిన సమయాన యుద్ధకృషి, త్యాగం అంటూ చేసిన వాదన నిష్ప్రయోజకమైనదని గ్రహించాడు.

అయితే, ఈ సందర్భంలో ఒక్క తేడా మాత్రమే వుంది అమెరికా అరువు-కౌలు పద్ధతిని పూర్తిగా రద్దుచేసింది. దానికి ప్రతిరూపమైన స్టర్లింగ్ నిల్వలు కూడా పూర్తిగా రద్దుకావడమే అమెరికన్‌ప్రజల ఉద్దేశం అయితే, ఇంతవరకు తమ స్టర్లింగ్ నిల్వలను తగ్గించుకొంటామని ఒక్క దేశంకూడా ముందుకు రాలేదు.

ఇండియా రక్షణకై బ్రిటన్ పాటుపడింది. కనక, ఎదురు ప్రతిపాదనలు చెయ్యదగు హక్కు తమకున్నట్లు ఇండియాకు తెలియజేసే వున్నామని మిస్టర్ చర్చిల్ కామన్సుసభలో అనగా, ఆవిషయం తనకు జ్ఞాపకం లేదనీ, అయితే, అటువంటి దేమీ జరిగివుండలేదని తాను నిష్కర్షగా చెప్పజాలననీ డాక్టర్ డాల్టన్ అన్నాడు.

బ్రిటన్ అశక్తత

స్టర్లింగ్ ప్రాంతం వెలుపల బ్రిటన్ బాకీ పడివున్న దేశాలు మూడు. అవి అర్జెంటీనా, బ్రెజిల్, పోర్చుగల్, ఈ మూడు దేశాల బాకీలను కూడా బ్రిటన్ పరిష్కరించింది. ఏ సందర్భంలోను తగ్గింపుసమస్య ఉత్పన్నం కాలేదు. అర్జెంటీనా ఋణంమొత్తాన్ని బ్రిటన్ పూర్తిగా ఆమోదించింది. అర్జెంటీనాలోని తనరైళ్లను అమ్మివేయడం మూలంగా ఆ బాకీని బ్రిటన్ తీర్చివేస్తున్నది.

దీనితో బ్రిటన్ విదేశమారకపు ఆదాయం సాలీనా 50 లక్షల పౌనులకు తగ్గిపోతున్నది. విదేశాలు తమ ఖాతాదారు (బ్రిటన్) చితికిపోవడానికి ఆమోదిస్తవో, లేదో చూడవలసివుంది.

స్టర్లింగు ప్రాంతంలోని ఋణదాతృదేశాల—ముఖ్యంగా ఇండియా పరిస్థితి వేరు. ఇటీవల స్టర్లింగ్ ఋణపరిష్కారం సందర్భంలో భారత ప్రతినిధులు బ్రిటిష్ ప్రతినిధులను కలుసుకొన్నప్పుడు వారు చేసిన ప్రతిపాదనలు భారత ప్రతినిధులకు విభ్రాంతిని కలిగించినవి.

ఇంతకాలం స్టర్లింగ్ బాకీపై చేర్చుతూ వచ్చిన వడ్డీని కూడా ఇక చేర్చగల పరిస్థితిలో బ్రిటన్ లేదని గ్రహించి, మిరు నిర్విణ్ణులైనారు.

నిజానికి ఈ స్టర్లింగ్ ఋణం ఒక్క కాసీ అయినా చెల్లించేశక్తి బ్రిటన్‌కు లేదు. తన దిగుమతుల పరిమితంచేసుకొని, మితిమీరిన బొగు ఎగుమతులను సాగిస్తున్నప్పటికీ, బ్రిటన్ తన కాళ్లపై తాను నిలబడగల పరిస్థితిలో లేదని కూడా చెప్పవచ్చు.

బ్రిటిష్ ప్రజల ఆగ్రహం

స్టర్లింగ్ ఋణపరిష్కారంవిషయంలో బ్రిటిష్ ప్రజలలో కొందరు ఆగ్రహాన్ని వెలిబుచ్చుతున్నారు బ్రిటన్ నాశనమైపోయే పద్ధతిలో ఇండియా అభ్యుదయానికి యత్నించడం ఏ సబబు అని అడుగుతున్నారు.

యుద్ధం ప్రారంభమైనది మొదలు కడకంటా ఒంటరి బ్రిటనే పోరాడివున్న పరిస్థితిలో యుద్ధంలో పాల్గొన్న అన్ని దేశాలు విక్షేపంలా వుండగా ఎందుకు తాను మాత్రమే పరిహారాన్ని చెల్లించాలని వీరు ప్రశ్నిస్తున్నారు.

ఈజిప్టు యుద్ధంలో చాలా ఆలస్యంగా చేరిందని వీరు ప్రత్యేకించి చూపుతున్నారు.

ఆహార ధాన్యాలు ఇంతవరకు పరిమితంగా మాత్రమే లభ్యమౌతున్నవి. ఇవి ఎప్పుడైతే అధికంగా లభిస్తవో అప్పుడే చిక్కు ఏర్పడగలదు.

ఇండియాకు ఆహారధాన్యాలు అత్యవసరంగా కావలసివుంది. బ్రిటన్ తనకుగల కొలది డాలర్లను తన అవసరాలతోపాటు ఇండియా అవసరాలకు కూడా ఖర్చు పెడుతున్నది.

ఇప్పుడు ఆహార ధాన్యాలు అధికంగా లభించదగు సూచనలు కనిపిస్తున్నవి. ఇండియా పెద్ద ఎత్తున వీటి దిగుమతికై యత్నించడంతో బ్రిటన్ డాలర్ ప్రమాణం ప్రమాదంలో పడగలదు.

తన అవసరాలమాట ఎలావున్నా, ఇండియా విషయంలో బ్రిటన్ ఆ దిగుమతుల విలువను చెల్లించడం తప్పనిసరి అవుతుంది. అలా చెల్లించని పక్షంలో ఇండియాకు ఆహార ధాన్యాలు అందవు.

ఇండియా స్టర్లింగ్ నిల్వల పరిస్థితి ఆననుకూలంగా వున్నప్పటికీ, వచ్చే జులైనుంచి జరిగే మార్పిడి గత కాలంలోని ఋణాలుగాని, పరిహారంగాని ప్రాతిపదికగాగాక ప్రజల అవసరాలు ప్రాతిపదికగా మాత్రమే జరుగుతుంది.

అయితే, ఇండియాపారిశ్రామికాభివృద్ధికి బ్రిటన్ డాలర్లను ఉపయోగించడం సమస్య ఉత్పన్నమైనపుడు తమ పరిశ్రమల అభివృద్ధికే చాలినంత డబ్బులేక, తామే ఇబ్బందిపడుతున్నామని బ్రిటిష్ ప్రజలు సూచించవచ్చు.

రష్యాకు వ్యతిరేకంగా ప్రబలమైన మిత్రరాజ్యం

సమైక్య భారతదేశాన్నిగురించి బెవిన్ ఉద్ఘాటనలో అంతరార్థం

(మనవిలేఖరి)

లండన్, ఫిబ్రవరి 19—

క్రిందటివారం మిస్టర్ ఆసఫ్ ఆలీ గౌరవార్థం చేయబడిన ఒక విందులో మిస్టర్ బెవిన్ అన్న విషయాలు ఇక్కడ కొంత సంచలనానికి కారణమయాయి అవిభాజ్యమైన సమైక్య భారతదేశాన్నిగురించి మిస్టర్ బెవిన్ నొక్కి చెప్పడంలో తాత్పర్యం, సోవియెట్ రష్యాకు వ్యతిరేకంగా భారతదేశాన్ని వొక ప్రబలమైన మిత్రరాజ్యంగా తయారుచేసుకోవాలనే బ్రిటిష్‌వారి సంకల్పాన్ని ద్యోతకం చెయ్యడమేనని ఇక్కడ భావించబడుతున్నది. భారత దేశంలో నానాటికి అధికమైపోతున్న కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యాన్నిగురించి బ్రిటిష్ ప్రభుత్వం అమితంగా ఆందోళన చెందుతున్నది.

ఫ్రాన్సుదేశానికి భారత రాయబారి

భారత ప్రతినిధితో డాక్టర్ కేస్కార్ ప్రయాణం

(మన విలేఖరి)

లక్నో, ఫిబ్రవరి 19—

ఇదివరలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ బి వి కేస్కార్, భారత రాయబారిగా ఫ్రాన్సుకు వెళ్లడంలేదని. అయినా ఈయన భారత రాయబారితోకూడా అక్కడకు వెడుతున్నాడని తెలుస్తున్నది.

డాక్టర్ కేస్కార్‌కు ఫ్రాన్సుదేశాన్ని గురించి చక్కగా తెలుసును. ఈసారి డాక్టర్ కేస్కార్ పారిస్‌లో కొద్దికాలం మాత్రమే వుంటాడు. అయినా, పారిస్‌లో భారత రాయబారి కార్యాలయ సుస్థిరస్థాపనకు పండిట్ నెహ్రూ ఈయన సహాయాన్ని కోరాడు.

డాక్టర్ కేస్కార్ ఫ్రెంచి భాషలో గొప్పపండితుడు. ఈయనకు యూరప్‌ఖండ రాజకీయాలలో మంచి పరిజ్ఞానం వున్నది

దక్షిణాఫ్రికాకు జార్జిరాజు రాక

బహిష్కరించవలదన్న విజ్ఞప్తి వైఫల్యం

డర్బన్, ఫిబ్రవరి 17—

దక్షిణాఫ్రికాకు జార్జిరాజురాకను బహిష్కరించవలసినదిగా చేసిన తొలి నిర్ణయాన్ని మార్చడానికి నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ చేసిన మొదటి ప్రయత్నం నేడు విఫలమైపోయింది.

పీటర్ మారిట్స్‌బర్గ్‌లో ఈ సందర్భాన జరిగిన సమావేశంలో ప్రేక్షకుల ఉద్రేకాన్ని చూసి జార్జిరాజు రాకసందర్భాన జరగరగు వేడుకలలో ప్రజలు పాల్గొనాలని అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. నాయుడు సూచించినప్పటికి, కాంగ్రెస్ నిర్ణయాన్ని మార్చవలసినదిగా తీర్మానాన్ని ప్రతిపాదించడానికి యత్నించలేదని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ప్రక్కతాళం వేసేవారిచే ఏర్పాటు చెయ్యబడిన ఈ సమావేశంలో డర్బన్‌నుంచి వచ్చిన కాంగ్రెస్ ప్రముఖులు ప్రసంగించడానికి అధ్యక్షుడు అనుమతించకపోవడంవల్ల వీరు మరొకచోట సమావేశం జరిపి వేడుకలలో ప్రజలు పాల్గొనరాదన్న తమ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానానికి అనుకూలంగా మాట్లాడిన వారిలో గాంధీజీ కుమారుడు శ్రీ మణిలాల్ గాంధీకూడా వున్నారు.

మద్రాసు, ఫిబ్రవరి 17—

పృథ్వీ ఇన్‌స్యూరెన్సు కంపెనీ భవనం కూలిపోయినసందర్భంలో విచారణసంఘంవారి నివేదికను ప్రచురిస్తూ, ఈ విషయమై ఏవిధమైన కోర్టు చర్యను తీసుకో దలచుకోలేదని ప్రభుత్వంవారు ప్రకటించారు.

సరసము సులభము

కేశఆరోగ్యానికి కేశవృద్ధికి

కాశ్మీర్-కుసుమ్

MFRS. B SHAW AYURBEDASHRAM CALCUTTA

మీ తలనూనెలో వేసియుంచుడు

యునైటెడ్ కన్‌సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్టుకూడ నిలువయుండనీయబడదు.

(బోర్డు వారి అనుమతి)

యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.

జె. డబ్ల్యు. డిపోస్ గ్రైప్‌టానిక్

పిల్లల ఆరోగ్యమునకు

దేశీయ వైద్యపద్ధతిని మూలికలతో తయారు మనదేశమున.

అన్ని అంగళ్లలోనూ దొరకును. వివరాలన్నీ మందుతోగలవు.

ఏజెంట్లు : వి. యస్. నారాయణసన్సు,

హెడ్డాఫీసు—కాకినాడ.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా పుటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటె ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు ఏదో ఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల పుటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీనీ, ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాము, 4 (2.69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P.) Jullunder City.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కముంములు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	ఎలెక్ట్రో రోసు	సైర్ బ్లూ
	రు.	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	80	73	68	100	50	....
5 — 6	80	73	68	80	45	90
7 — 8	70	63	58	70	40	85
9 — 10	60	53	48	60	35	75
11 — 20	50	43	40	50	30	60
21 — 30	45	40	32	35	25	45
31 — 100	30	25	20	25	18	40

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



సరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో అరిగిపోని పాళీ, చక్కని క్లిప్‌గలిగిన కలాలు మావద్ద దొరుకుతవి. గోల్డుప్లేటుపాళీగలది రు. 5-8-0. మీడియమ్ రు. 6-8-0. 14 క్యా. గోల్డు నిబ్ రు. 9-8-0 అంప్రశస్తమైనది రు 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ. సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు. 5/- పోస్టేజి రు. 0-12-0. రు. 10/- అడ్వాన్సుతో రు. 100/- లకు, అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 12½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి :

YOUNG INDIA WATCH CO. Post Box 6744, CALCUTTA.

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ

మరుసటి వార్షిక సమావేశం మద్రాసులో

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ మరుసటి వార్షిక సమావేశాన్ని, స్థాయి సంఘ సమావేశాన్ని మద్రాసులో మార్చి 18, 19 20 తేదీలలో జరపడానికి నిశ్చయించినారు. అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో నామినేషన్ పత్రాలను శ్రీ కె. ఎస్. సభానికి మార్చి 10 వ తేదీ లోపల పంపాలి.

ఈ స్థాయి సంఘ సమావేశానికి శ్రీ పి. డి శర్మ, వి. ఎల్ సోంధి, రామగోపాల్ గార్లను ప్రత్యేకంగా ఆహ్వానించినారు.

ఉత్తర విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 7—

ఉత్తరవిశాఖజిల్లా కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం, మిస్టర్ అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతను 6వ తేదీని షేర్ మహమ్మద్ పురంలో జరిగింది.

విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెసు మహాసభకు ఆహ్వానసంఘం ఏర్పాటుచేయబడింది. శ్రీనంద ఆదినారాయణగారు అధ్యక్షుడుగాను, శ్రీ సత్య నారాయణ చౌదరిగారు కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. మహాసభను మార్చి రెండవవారంలో షేర్ మహమ్మద్ పురంలో జరపడానికి తీర్మానించారు:

విశాఖజిల్లాను విభజిస్తునందుకు రివెన్యూశాఖ మంత్రిని అభినందిస్తూ, ఉత్తరవిశాఖజిల్లాను శ్రీకాకుళం జిల్లా అని వ్యవహరించాలని తీర్మానం చేయబడింది.

తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

కాకినాడ, ఫిబ్రవరి 7—

పిఠాపురంలో జరిగిన తూర్పుగోదావరి విద్యార్థి కాంగ్రెసు మహాసభను గురించి పత్రికలో ప్రచురింపబడిన వార్తలో పొరపాటువని కాకినాడ విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి మాణిక్యరంగారు యీ విధంగా ఒక ప్రకటన చేశారు:

"కొందరు విద్యార్థినులవల్ల ఆ మర్యాద ఉల్లంఘించబడడం, ప్రీలు నొచ్చుకుని వెళ్ళిపోయినవన్నీ అబద్ధం. ఎన్నికలు సక్రమంగానే జరిగినవి ఏ ఆక్షేపణకి పోటీ లేదు."

తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చెలికాని భావనరావుగారు యీ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 1,2 తేదీలలో తూర్పుగోదావరి విద్యార్థి కాంగ్రెసు మహాసభలు పిఠాపురంలో జయప్రదంగా జరిగినవి మహాసభ యావత్తూ నేనే నిర్వహించాను. పిఠాపురం రాజా వారు కెన్నడు కిని, విని పరిగణించి చైతన్యం తో చిత్రకారుల ప్రదర్శనాలు, వార్తాపత్రికాలయాలు, వైజ్ఞానిక ప్రదర్శనా, ఊరేగింపులు, సభలు, నాటకాలు, జరిగినవి గ్రామస్థులు విద్యార్థులు సభలను పోషించినారు."

బందరు, ఫిబ్రవరి 19—

వేదోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారి సతీమణి కాశీనాథుని సాంబశివరావుగారు ఎల్ల గ్రామంలో స్వగృహంలో 70 వ యేట మంగళవారం రాత్రి పరమపదించినారు.

"ఈనాములను కూడా తప్పక జమీందారీ బిల్లులో చేర్చాలి"

బొబ్బిలి సభలో రంగా హెచ్చరిక

బొబ్బిలి, ఫిబ్రవరి 13—

ఆచార్య శ్రీ రంగాగారు నిన్న బొబ్బిలికి వచ్చారు రాష్ట్ర ప్రాయాలు ఆవరణలో గొప్ప బహిరంగసభ జరిగింది. పట్టణ కాంగ్రెసు సంఘం, హిందీ ప్రేమిమండలి మొదలైన సంస్థలు ఆయనకు సన్మానపత్రాలను సమర్పించినవి.

బొబ్బిలి పురజనులతరఫున శ్రీ కోటగిరి సీతారామస్వామిగారు (పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు) శ్రీ రంగాగారికి స్వాగతమిస్తూ, రానున్న జమీందారీ బిల్లులో యీనాందారీలను కూడా చేర్చ వలసిందని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుని కోరారు

శ్రీ రంగాగారు మాట్లాడుతూ యిలా అన్నారు: "జమీందారీ విధానం పోవాలనే నినాదం వెంకటగిరి సంస్థానంలో జనించి, కొంచెమ్ముల్లా యావద్భారతదేశం ప్రాకింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు, మొదట ఈ జమీందారీలను కోర్టు ఆఫ్ వార్డ్సుక్రింద ప్రభుత్వం తీసుకోవలసినదనీ, ఏమ్మట రెండు, మూడు సంవత్సరాలలో జమీందారులకు పరిహారం మిచ్చి వాటిని రద్దు చేయాలని సూచించారు. జమీందారులతోబాటు, దొంగమార్కెటుదారులు, ఫ్యాక్టరీ యజమానులు కూడ పోవాలి పెట్టుబడిదారీ తత్వం పదిపదిహేను సంవత్సరాలలో తప్పక నశించగలదు. షాహుకారులు మొదలగు వనికులకు ఒక సెంటుభూమిని కూడ రైతులు అమ్మవద్దు జమీందారీలలోని విచారకరమైన పరిస్థితులకు కారకులైన జమీందారీ ఉద్యోగులు జమీందారీలు పోయినవెంటనే తొలగింపబడుతారు వారికి ఏ విధమైన పరిహారం యివ్వకూడదు."

ఉపన్యాసం ముగిస్తూ రానున్న అంతిమ స్వాతంత్ర్య సంగ్రామానికి అందరు సంసిద్ధులై వుండాలని ఆయన ప్రజలను హెచ్చరించారు బొబ్బిలివారు తమ ధైర్యసాహసాలను, దేశభక్తిని వెల్లడించాలని శ్రీ రంగాగారు కోరారు. నిన్నరాత్రి రంగాగారు పార్వతీపురం వెళ్లారు. అక్కడనుంచి జమిందారైతు మహాసభకు అధ్యక్షత వహించడానికి "తాడాడ" అను గ్రామానికి వెళతారు.

అమలాపురంలో ఆచార్య రంగాగారు

అమలాపురం, ఫిబ్రవరి 17—

తాలూకా కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ రంగాగారు 16 వ తేదీని ముక్తేశ్వరంలో జరిగిన సభలో మాట్లాడారు. ఆయనకు నూరుమూపాయ లివ్వబడినవి. తరువాత అమలాపురంలో శ్రీ సుబ్బరాజుగారి భవనంలో జరిగిన సభలో ప్రసంగించారు అక్కడ కాంగ్రెస్ సంఘంవారు హిందూస్థానీ సేవాదళానికి నూట పదార్లు ఇచ్చారు.

ద్రాక్షారామం, ఫిబ్రవరి 16—

ద్రాక్షారామం పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు అధికార దుర్వినియోగానికి లంచగొండితనానికి స్థానిక కాంగ్రెస్‌వాదులు తెచ్చిన అభియోగాలను గురించి తూర్పు గోదావ జిల్లా పోలీసు సూపరింటెండెంటు విచారణచేసి, యిదివరలో ఆయనను సస్పెండుచేశారు ఈ సందర్భంలో యీ రోజు ఎనిమిదిమంది ప్రాసిక్యూషన్ సాక్షుల విచారింపబడ్డారు. విచారణ యింకా జరుగుతూ వున్నది.

ఆంధ్రమహిళాసభ పారిశ్రామిక పాఠశాల:

ప్రభుత్వామోదం

మద్రాసు, ఫిబ్రవరి 14—

ఆంధ్ర మహిళాసభ రాజ్యలక్ష్మీ పారిశ్రామిక పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చెన్నుగంటి కృష్ణారావుగారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

"మా పారిశ్రామిక పాఠశాలలో నడుస్తున్న టైలరింగు, కుట్టు అల్లిక, చేనేత మున్నగు గృహ పరిశ్రమలలో ఇచ్చే శిక్షణవిధానాన్ని మద్రాసు ప్రభుత్వపు పారిశ్రామిక శాఖవారు ఆమోదించి, అధికారికంగా గుర్తించారు."

నూలు కొరత తీర్చుటకు మద్రాసు ప్రభుత్వం యత్నాలు

మద్రాసు, ఫిబ్రవరి 17—

చెన్నరాష్ట్రంలోని మిల్లులలో తయారవుతున్న నూలును ఇతరరాష్ట్రాలకు ఎగుమతిచేయడం ఒక్క కోయంబత్తూరు మిల్లులకే పరిమితంచేయ వలసిందని, ఇతర మిల్లులలో సరకు ఈ రాష్ట్రానికే వినియోగించవలసిందని మద్రాసుప్రభుత్వం వారు కేంద్రప్రభుత్వంవారిని కోరినట్లు అభిజ్ఞ వర్గాలలో తెలిసింది.

కోయంబత్తూరు మిలుకార్మికుల సమ్మె కారణంగా, రాబోయే నెలలలో, ముఖ్యంగా మార్చి నెలలో ఈ రాష్ట్రంలో ఏర్పడగల కొరతను అందుమూలంగా చేనేతపారిశ్రామికులకు సంప్రాప్తింపగల చిక్కులను తొలగించడంనిమిత్తం మద్రాసు ప్రభుత్వంవారు ఈ విధంగా కోరుటకు నిశ్చయించారట

చిత్తూరుజిల్లా కాంగ్రెసుసంఘ సమావేశం

(మనవిలేఖరి)

తిరుపతి, ఫిబ్రవరి 13—

గత ఆదివారం చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘ సమావేశం, అధ్యక్షులు శ్రీ సి. రామిరెడ్డిగారి అధ్యక్షతను చిత్తూరులో జరిగింది.

పాతకాంగ్రెసు నియమావళిమేరకే కాంగ్రెసు అభ్యర్థిగా చేరుటకు 4 అణాలు చందా చెల్లింపవలయుననీ, కాంగ్రెసు సంఘమునకు అభ్యర్థిగా నిలుచుటకు నిర్మాణకార్యక్రమం 5 కార్యములను చేయుచు వుండవలయుననీ, కాంగ్రెసు ఉద్యమములలో జైలుకు వెళ్ళినవారికి, అన్నిటిలోను మొదట స్థాన మివ్వవలయుననీ, తీర్మానించారు.

అన్ని కాంగ్రెసు సంస్థలను, అనగా విద్యార్థి కాంగ్రెసు, చేనేత కాంగ్రెసు, రైతుకాంగ్రెసు మొదలగునవి, కాంగ్రెసు అధ్యక్షునికులోబడి ఉండవలెనని తీర్మానించారు.

మద్రాసు, ఫిబ్రవరి 14—

హోటల్లు క్లబ్బులు, ఫలహారశాలలలో దీపాలు, పంకాల సంఖ్యను పరిమితంచేయాలన్న నిబంధనను రద్దుచేస్తూ విద్యుచ్ఛక్తి రేషన్ విధానానికి మద్రాసు, పోలీస్ కమీషనర్ ఒకసవరణ ఉత్తర్వు చేశారు. ఈ సవరణ ననుసరించి సినిమాలలో వారానికి మొత్తం 21 ఆటలు, ప్రదర్శనాలు ఏర్పాటుచేయవచ్చు. ప్లయిన్సు పన్నెండింటికి పరిమితం చేయబడ్డవి.

ఆంధ్రదేశంలో ప్రధాని ప్రకాశం పర్యటన

ఈ నెల 20-25 తేదీల మధ్య

మద్రాసు ఫిబ్రవరి 20—

ప్రధాని ప్రకాశంగారు ఈ నెల 20 వ తేదీ మొదలు 25 వరకు ఆంధ్రదేశంలో మోటారులో పర్యటిస్తారు

వార్లమెంటరీ కార్యదర్శి, శ్రీ ఎస్. మూర్తిగారు ప్రధానితో కూడా సంచారం చేస్తారు

పర్యటన కార్యక్రమం వివరాలు.— 20 వ తేదీ నాయుడు కాలం మద్రాసునుంచి నెల్లూరు బయలుదేరి 21 వ తేదీ ఉదయం నెల్లూరు నుంచి ఒంగోలుకు ప్రయాణం అనాడే ఒంగోలునుంచి, దాపిల్లి, నరసారావుపేట, గుంటూరులమీదుగా బెజవాడ చేరెదరు 22 వ తేదీ ఉదయం బెజవాడ వదలి, గుడివాడ, బందరు, ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం రాజమండ్రి వెళతారు రాజమండ్రిలో 23 వ తేదీ ఉదయం బయలుదేరి, కాకినాడ, పిఠాపురం, తుని, అనకాపల్లిమీదుగా విశాఖపట్నం చేరెదరు 24 వ తేదీ ఉదయం. విజయనగరం, శ్రీకాకుళం. అనాడే శ్రీకాకుళంలో బైలుదేరి. 25 వ తేదీ ఉదయం రైల్లో, మద్రాసు చేరెదరు.

గిడ్డంగుల వద్దకు ధాన్యం రవాణా

అమ్మినవారిని ఇబ్బంది పెట్టరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి

పాలకొండ, ఫిబ్రవరి 17—

"ఆహారధాన్యం సేకరణలో కొనుగోలుదారే ధాన్యాన్ని స్వంతఖర్చులతో గిడ్డంగికి తోలుకొనిపోవడం ఆచారంలో ఆచారంగా ఉండేది ఆ విధంగా విజయనగరం సెంట్రల్ స్టోర్సువారికి, కొనుగోలు యేజెంట్లకు కాంట్రాక్టు కూడా జరిగింది.

రెవిన్యూబోర్డు, విశాఖపట్నంజిల్లా కలెక్టరు ఉత్తరువు ప్రకారం ధాన్యాన్ని అమ్మినవారే స్వంతఖర్చులతో పాలకొండకు మూడుమైళ్ల దూరానికి మించిన ప్రాంతంనుంచి కూడా ధాన్యం తోలిపెట్టవలసి వస్తున్నది. కొందరు పాలకొండలోని గిడ్డంగులకు 20 మైళ్ల దూరంనుంచి కూడా ధాన్యం స్వంతఖర్చులతో తోలుకొని రావలసి వస్తున్నది.

అందుచేత ప్రభుత్వంవారు గిడ్డంగులు దగ్గరలో ఉండేటట్లు యేర్పాటుచేయడం ధర్మం ఇప్పుడు ధాన్యం అమ్మేవారు బండ్లబాడుగ అదనంగా భరించవలసి వస్తున్నది. అది దుర్భరమైన విషయం, ప్రభుత్వంవారు యీ విషయంలో వెంటనే జోక్యం కలిగించుకొని యీ ఉత్తరువులను రద్దుచేయవలెను" అని రాష్ట్రకాంగ్రెసు సంఘ సభ్యుడు లింగం నారాయణరావుగారు (పాలకొండ) పాలకొండ తాలూకా కాంగ్రెస్ సంఘకార్యదర్శి సింహాచలపల్లి సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశావశ్యకత

అఖ్యక్షునకు దేశభక్తుని విజ్ఞప్తి

గుంటూరు ఫిబ్రవరి 19—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ సర్వసభ్యసమావేశం గుంటూరులో ఫిబ్రవరి 25 వ తేదీలోపుగా జరపవలెనని, ఆ సభకు ఆంధ్ర మంత్రులను, ఆంధ్రరాష్ట్ర శాసనసభ్యులను ఆహ్వానించి, ఆ సమావేశంలో మద్రాసు మంత్రివర్గ విషమపరిస్థితిని గురించి చర్చించడానికి అవకాశం కలుగజేయాలని కోరుతూ 'దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారికి ఒక టెలిగ్రాం పంపారు.

ఉత్తర విశాఖ వేరుసెనగ ఉత్పత్తిదారుల సభ

టెక్కలి, ఫిబ్రవరి 12—

9 వ తేదీ సాయంత్రం ఆముదాలవలసలో ఉత్తర విశాఖజిల్లా వేరుసెనగ ఉత్పత్తిదారుల మహాసభ శ్రీ గరిమెళ్ల వెంకటరమణ మూర్తిగారి అధ్యక్షతను జరిగింది. పార్వతీపురం, చీపురుపల్లి, పాలకొండ పాతపట్నం, ఇచ్ఛాపురం, టెక్కలి సోంపేట నర్సన్నపేట, శ్రీకాకుళం తాలూకాల నుండి వచ్చారు.

వేరుసెనగకూడా కంట్రోలుచేసి జిల్లానుండి జిల్లాలకు సరఫరా పెర్మిట్లు యీయవలెనని, అలా చేయనిపక్షంలో కొనుక్కునేవారందరికి న్యాయమైన ధరలకు లభించకున్నదని తీర్మానించారు అందువిషయమై మద్రాసు ప్రభుత్వంవద్దకు రాయబారం పంపుటకుకూడా తీర్మానించారు.

ఫార్వర్డ్ బ్లాక్ ప్రచారం

బెజవాడ, ఫిబ్రవరి 14—

ఇటీవల బెజవాడలో శ్రీ ఎర్రమిల్లి నరసింహారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ ఆర్. వి. వి రాజుపత్నాయు చెట్టిగారు (మద్రాసు ప్రభుత్వ ప్రచురణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి) ఈ విధంగా ప్రసంగించారు:

"స్వాతంత్ర్యాన్ని ప్రతిరోజు శక్తులను కూడగట్టుకొని జాతియావనులను స్వాతంత్ర్యసమరోన్ముఖులనుగా జేయుడానికి నేతాజీ ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించారు. అది కాంగ్రెసుకు, కాంగ్రెసునాయకులను విమర్శించడానికి ఏర్పడిన సంస్థ కాదు.

కాంగ్రెసులో ప్రబలుతున్న పార్లమెంటరీ తత్వాన్ని, అధికార వాంఛను పోగొట్టి, సూచన చిహ్నావేదికాన్ని కలిగించి, ఉద్యోగాలానికి కావలసిన కృషి చేయుటానికి పార్వర్డ్ బ్లాక్ స్థాపింపబడినది నేతాజీ నేతాజీ మార్గాలు భిన్నమైనా వారిరువురి లక్ష్యం మాత్రం ఒక్కటే వారిరువురు స్వతంత్ర భారతదేశాన్ని కిసాన్ మజ్దూర్ రాజ్యంగానే భావించారు"

తరువాత శ్రీ కాంతిలాల్, డాయమ్మోగార్లు ఉపన్యసించారు.

వస్త్రవ్యాపారాన్ని సహకార సంఘాలకు అప్పగించరాదట

బెంగుళూరు నూలు బట్టల వర్తకుల సంఘ తీర్మానం

బెజవాడ ఫిబ్రవరి 10—

శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆంధ్రరాష్ట్ర నూలుబట్టల వర్తకుల మహాసభ ఆంధ్రదేశపు ఫెడరేషనువారి ఆధ్వర్యాన నిర్వహించబడింది శ్రీ వాయుహారి అధ్యక్షత వహించారు

శ్రీ బండారు శశిభూషణ గుప్తగారు సభను ప్రారంభించారు.

ఇప్పటివరకు వ్యాపారంపై ఆధారపడిన కుటుంబములన్నీ ప్రభుత్వం తలపెట్టిన సహకార సంఘముల ప్రణాళిక అమలుజరగడంతో నిర్మూలమవుట వలన ఆర్థికముగా దెబ్బతిను వ్యాపారులందరూ మిల్లుల నుండి రాబోయే బట్టను ఐకమత్యంతో యెత్తుకొని తమ హక్కులకొరకు పోరాడవలెనని కోరారు.

తరువాత శ్రీయుతులు మంగిరాజుగారు, అప్పల వీరభద్రంగారు కె వెంకటసుబ్బయ్యగారు కొత్త వెంకట కృష్ణమ్మగారు, బొంతా కృష్ణమూర్తిగారు, కె యస్ రామకృష్ణగారు ఉపన్యసించారు శ్రీ గంధి లక్ష్మణస్వామిగారి వందనములతో సభ ముగిసింది.

తీర్మానాలు

ప్రస్తుతము అమలులోగల రేషనింగ్ కంట్రోల్ విధానం సహకార సంఘముల నిర్మాణ మవసరంలేకనే జరుగుచున్నదని, నూలు బట్టలవ్యాపారము ఆ సంఘములకు ఒప్పగించరాదని, సహకార సంఘములలో వర్తకులకు ప్రాతినిధ్య మీయవలెనని కోరారు.

ప్రభుత్వముచే అమలు పెట్టబడుచున్న ఖాదీవిధానము వస్త్ర పరిశ్రమకు పోటీరాకుండు నట్లు చేయవలెనని, ఇతర రాష్ట్రములకు నూలు ఎగుమతులు తగ్గించి మనరాష్ట్రంలోని మగ్గములకు ఎక్కువ సరఫరాచేయవలెనని. అమ్మకపుపన్ను ఉత్పత్తిదారుని వద్దగాని కొనుగోలుదారుపద్దగాని ఒకచోటనే వసూలుచేయవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర మహేంద్ర మహాజనుల కోర్కెలు

బెజవాడ. ఫిబ్రవరి 10—

ఆంధ్రరాష్ట్ర మహేంద్ర (మేదర) మహాజన సంఘ ప్రతినిధుల మహాసభ శ్రీ నాగినేని బాలయ్య గారి కలప డిపో ఆవరణలో శ్రీ జోరిగె రాజులుగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

స్థానిక సంస్థలలోనూ, శాసన సభలలోను ప్రత్యేక స్థానముల రిజర్వు చేయవలెనని, యీ కులస్థులను కష్టజీవులుగా పరిగణించి పూర్తిరేషను యివ్వవలెనని, గృహ ర్మాణ సహకార సంఘ ప్రణాళికను ఏర్పరచి, యీ కులస్థులందరకూ 12 సంవత్సరాల వాయిదాలపై తీర్చునట్లు, యిండ్లుకట్టి యీయవలసిందిగాను, వచ్చి వెదురును సరఫరాచేయుటకు ప్రత్యేక సదుపాయములు చేయవలసిందిగాను ప్రభుత్వమును కోరుతూ తీర్మానాలు చేశారు.

ఈ విషయము ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు శ్రీయుతులు జోరిగె రాజులు శ్రీ గిరి అదెయ్య, కోడి అప్పారావుగార్లతో ఒక ఉపసంఘమును నియమించారు. శ్రీ జోరిగె రాజులుగార్ని అధ్యక్షులుగానూ, శ్రీ కోడి అప్పారావుగార్ని ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

ఏలూరులో ఆంధ్ర వారోత్సవాలు

ఏలూరు ఫిబ్రవరి 11—

సర్ సి ఆర్. రెడ్డి మునిసిపల్ కళాశాల ఆంధ్ర వారోత్సవాలు నిన్నటితో జయప్రదంగా సమాప్తమయినవి. మూడవనాటి ఉదయం నాట్య విశారద శ్రీ బి వి నరసింహారావుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ అమ్ములమడక మాధవ రాయశర్మగారు, నాట్యకళను గురించి ఉపన్యసించారు. శ్రీ పి రామశాస్త్రిగారు నాట్య సాహిత్యాన్నిగురించి ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ నరసింహారావుగారు కళలనుగురించీ, ప్రత్యేకంగా భరతనాట్యాన్నిగురించీ ప్రసంగించారు.

సాయంకాలం శ్రీ మోతే నారాయణరావుగారి పుత్రిక శ్రీమతి వేదకుమారి గానంతో సభప్రారంభమైనది దానికి శ్రీ తెలికిచర్ల వెంకటరత్నంగారు అధ్యక్షత వహించారు. శ్రీ కొనకళ్ళ వెంకటరత్నంగారు కావ్యపఠనం చేశారు. శ్రీ తెలికిచర్ల వెంకటరత్నంగారు ఆంధ్ర వాఙ్మయాన్నిగురించి, అభ్యుదయ రచనగురించి సింహావలోకనం చేశారు కవి బ్రహ్మశ్రీ పెయ్యూరి వెంకటనరసయ్య చౌదరిగారు ల్నాటి పీఠంనుగురించి ఉపన్యసించారు. శ్రీ బి వి నరసింహారావు కుమారి ఎస్ కమలంగార్ల భరతనాట్యం జరిగింది,

నాల్గవరోజు సాయంకాలం శ్రీ రాయప్రోలు కృష్ణగారి అధ్యక్షతను సభ జరిగింది శ్రీ సామవేదం జానకిరామశర్మగారు అభ్యుదయ రచనగురించి ముచ్చటించి, త్యాగరాజునుగురించి ఆయన రచించిన పదాలను చదివి వినిపించారు సభ్యుల కోరికపై శ్రీ పెయ్యూరి వెంకటనరసయ్యగారు పల్నాటి వీరుల బాలచంద్రుడుగురించి గంటలో పన్యసించారు.

మద్రాసు శెట్టిబలిజ ఉన్నతి సంఘం

మద్రాసు ఫిబ్రవరి 10—

ఈ నెల ఏడవ తేదీని జిల్లా పంచాయతి అధికారి శ్రీ కె. ఎం. సింహాచలంగారి అధ్యక్షతను మద్రాసులోని శెట్టిబలిజ ప్రముఖులు సాయిపేటలోని ఉడ్‌లాండ్స్ హోటలులో సమావేశమై మద్రాసులో శెట్టిబలిజ ఉన్నతి సంఘం ఏర్పాటుచేశారు. ఈ సంఘానికి శ్రీ కె. రత్నస్వామిగారు అధ్యక్షులుగాను శ్రీ దాసానారాయణరావుగారు కార్యదర్శిగా ఎన్నుకొనబడ్డారు.

ప్రధానాంధ్ర కేంద్రములలో!

ఈ 22-2-47 శనివారం మొదలు

శోభనాచల వారి

★ గొల్లభామ ★

★ కృష్ణవేణి ★ అంజలీదేవి ★ రేలంగి వెంకట్రామయ్య ★ కోటేశ్వరం పెల్లంకి ★ రేలంగి నటించినది

డైరెక్టరు: సి. పుల్లయ్య

బెజవాడ	మారుతి	విజయనగరం	పూర్ణా
గుంటూరు	రాధాకృష్ణ	బళ్లారి	ముఖరంజ్
రాజమండ్రి	మినర్వా		27—2—47 మొదలు
కాకినాడ	మినర్వా	మచిలీపట్నం	బృందావన్
		ఏలూరు	కేసరి

Distributors Except for Mysore and Nizams:

CHAMRIA TALKIE DISTRIBUTORS

Madras—Bezwada—Guntakal—Secunderabad

నిరీక్షించండి!

పి. యు చిన్నప్ప, పి. భానుమతి, టి. ఎ. మధురం, ఎం. కె. మీనలోచని, టి. ఎస్. దురైరాజ్, డి. బాలసుబ్రహ్మణ్యం నటించిన

★★ రత్నకుమార్ ★★

న్యూటోన్ స్టూడియోలో అతి త్వరగా తయారుచేయబడుచున్నది

విడుదలకు సిద్ధంగా వుంది

పి. కన్నాంబ, వి. ఎ. చెల్లప్ప, కె. ఆర్ రామస్వామి, ఎం. వి. మణి, టి. ఎస్. దురైరాజ్, ఎస్. పి. ఎల్. ధనలక్ష్మి, కె. ఆర్. చెల్లం నటించిన

"దైవనీతి" { భక్తిరసపూరిత గాథ / తిరువళ్లువార్ పురాణం }

విండ్సర్ ప్రొడక్షన్స్ తయారుచేసిన చిత్రం

సంపూర్ణ వినియోగహక్కులు (సిలోన్ మినహాగా) మేము కలిగివున్నాము.

వివరాలకు:

MURUGAN TALKIE FILM CO.,

MADURA　　BANGALORE　　BEZWADA

మంచి పౌరుడ వగుము



నీవు ఎంతవరకూ మంచి పౌరుడవు? ఈ విషయం నీవు దినదినమూ చేసేకృత్యాలు స్వార్థంగా, సంఘ విరుద్ధంగా వుంటాయో, లేక ఇతరుల అవసరాలని గుర్తించే ఆలోచనాశక్తి చాటిస్తూవుంటాయో - వీనిపై ఆధారపడి వుంటుంది. ఈ కరవు రోజులలో విశ్వ కృత్యాలకి కావలసినదీ, దుర్లభమైనదీ 501 సబ్బుల వంటివి అనేకమున్నాయి. నీకు కావలసినంత వరకు మాత్రమే కొంటే, నీవు మంచి పౌరుడ వవుతావు.

501 సబ్బులు

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

ఉదర రోగ పీడితుడు చెప్పును

మెక్లీన్సును నేను ఎంతగా మెచ్చుకొందును

తీవ్ర అజీర్ణముచేత బాధ పడుచుండి భోజనానంతరము నొప్పిని కలిగిగాని యితర బాధకర చిహ్నములనుగాని కలిగినయెడల మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును తీసుకొనుము. శీఘ్రముగా ఆది బాధను తొలగించి జీర్ణశక్తిని చేకూర్చును.

అయ్యా,

"మెక్లీన్"ను నేను ఎంతగా మెచ్చుకొందునో మీకు తెలుపుటకు వ్రాయుచున్నాను. నా ఉదరమందలి నొప్పులచేత సంవత్సరములుగా నేను విపరీతముగా బాధపడుచుండగా, దానిని వాడితిని......మెక్లీన్సు లేకుండినయెడల నేనేమి చేయవలసియుండెనో నిజముగా నాకు తెలియదు.

మీ విశ్వాస పాత్రుడు.　　(సంతకము) డబ్ల్యు. బి. ఆర్.

మెక్లీను బ్రాండు స్టమక్ పౌడరుయొక్క బహుళ వాడుకనే సుగుణమును, ఆహార కోశములోని వాయువును, ఆమ్లములను, అజీర్ణము వల్ల కలిగిన ఉదర బాధలను తీసి వేయుటలోను, దానికి యున్న ప్రభావమును తెల్పు సాక్ష్యము.

"ఎలెక్స్ సి మెక్లీన్" అని సంతకము లేని పొడులు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు, బిళ్లలు కూడా వున్నవి

మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు

MACLEAN Brand Stomach Powder

Alex. C. Maclean

Copyright

Highly appreciated by the Officers of the Educational Department.

Madras and Andhra S.S.L.C. Public Examination, 1948.

ప్రారంభ హైయరుగ్రేడు టీచర్లు S.S.L.C. పరీక్షకు తామే స్వంతముగా హాజరు కావచ్చును.

(G.O. Ms. No. 344, Education 19-2-47)

పై సర్కారు ఉత్తర్వు (Government Order) ను అనుసరించి ప్రారంభింపబడిన Madras S.S.L.C. Institute లో S.S.L.C. పరీక్షకు పోవుట ద్వారా మీ యిండ్లకడ్డనేయుండి, తరిఫీయ్యాతు పొందుటవలన మంచి తరుణము సామాన్య విద్య (General education), ఆంగ్ల జ్ఞానము, పీనిసరించిన భయమువలదు ఇంగ్లీషు పాఠములను తెనుగులో బాగుగ తెలియజెప్పుదుము, మిగిలిన పాఠము లన్నింటిని తెనుగులోనే గఱపుదుము.

కాలము: 16-1-47 మొదలు 14-3-48 వరకు

బహుజనుల కోరిక ననుసరించి, 16-1-47 తారీఖునుండు దరఖాస్తుల సంగీకరించుటకు విద్యానిలయ డైరెక్టర్లు ఒప్పుకొనియున్నారు.

తక్షణము దరఖాస్తును పంపుకొనుడు

ఒక రూపాయి (రూ. 1-0-0) M. O. పంపిన దరఖాస్తు ఫారము, విద్యానిలయ వివరణపత్రిక (Prospectus) పంపబడును.

DIRECTOR, Madras S.S.L.C. Institute, MADURA.

ఇస్పహానీస్
టీ
రుచికి
శ్రేష్ఠతకు
పొదుపుకు

ఎం. ఎం. ఇస్పహానీ లిమిటెడ్, కలకత్తా

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

● ఆకలైనపుడు చేతికందినవానిని భుజించి, ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృథాగా డబ్బును వ్యయముచేయు విధమునసే కొందరు సరసముగ దొరకునట్టి కృత్రిమపు నస్యము లనుకొని ఉపయోగించి కాలక్రమమున తలనొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్రలేమి, నరముల పటుత్వము తగ్గుట, దృష్టి మాంద్యము మున్నగు వ్యాధులకులోనై, ఆర్జించిన ధనమును వెచ్చింపుచున్నారు.

● కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుదాన్ని ప్రజలు గుర్తించటంలేదు. ఏలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయటకు తెలియుటలేదు కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు. కృత్రిమపునస్యాలను కన్నె త్తియైన చూడటం లేదు.

● శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పు వుండదు నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపదగినది నేడే పరీక్షించి, దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ

తపాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

ఆగిన బహిష్టు

ఆందోళన చెందకుము.

ఉపయోగించుటకిది మిక్కిలి భద్రము - సులభము. శీఘ్రముగ గుణమిచ్చును. ఏ కారణమువల్ల ఆగిన బహిష్టు అయినను, తిరిగి 24 గంటలలో తప్పక మొదలుపెట్టును వెల రు 5-8-0.

మెన్సోలీ స్పెషల్

వెంటనే పనిచేయును వెల రు 12-4-0

హెచ్చరికలు:- వీనిని గర్భవతియైనప్పుడు వాడరాదు, అట్లు వాడినచో గర్భస్రావం కావచ్చును.

జాబులు ఇంగ్లీషులోనే వ్రాయుము,

Lady Doctor,
IMPERIAL CHAMBER OF SCIENCE,
(A.P.) P B. 61, Lahore, 2b (2-46)

సంద్యాల

ఇటీవల శిరువెళ్ల తాలూకా ఎర్రగుంట్ల గ్రామంలో తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. రామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కోశాధ్యక్షుడు శ్రీ వీరావారిగారు ప్రస్తుత రాజకీయపరిస్థితులను గురించి, ఉపన్యసించారు జాతీయ ముస్లిమ్ జనాబ్ గులాందస్తగిరి సాహెబు అభినందనాలతో సభ ముగిసింది.

భట్టిప్రోలు

ఇటీవల మిల్లుయజమాని శ్రీ పాములపాటి అంకినీడుగారు భట్టిప్రోలు ఉత్పత్తి-కొనుగోలు సహకారసంఘానికి అధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు.

నిడుబ్రోలు

ఇటీవల నిడుబ్రోలు ఉత్పత్తి- కొనుగోలువారల సహకార సంఘానికి శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఆధరాపురపు శేషగిరిరావుగారు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకున్నారు.

ఎలమంచిలి

ఎలమంచిలితాలూకా ఆహార సంఘ సమావేశం జిల్లా ఆహారసంఘ సభ్యుడు శ్రీ దంతులవాటి వెంకటసూర్యనారాయణరాజుగారి అధ్యక్షతను 15 వ తేదీని జరిగింది. శ్రీ అప్పుల్ల పిచ్చిరాంగారిచే గ్రామసంఘాలు చేయవలసిన విధులు, ఒక్సాయిల్ సమస్య విశదీకరింపబడిన పిమ్మట శ్రీ ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో పూర్ణ విశ్వాసం వెల్లడింపబడినవి. వ్యవసాయదారులకు రేషన్ 40 తులాలకు హెచ్చించవలసినదని, రైతులకు విత్తనాలను ప్రభుత్వంవారు సరఫరా చేయవలసినదనీ, ప్రస్తుతం ప్రభుత్వంవారి దృష్టిలో ఉన్న మిల్లుల లైసెన్సులు రద్దుచేయుట సమంజసం కావనీ, ప్రతి 5 వేల జనాభాకు యీ తాలూకా వర్తకసంఘంవారు ఏర్పరచిన కేంద్రాలను స్థిరపరచి, డీలర్లను ఏర్పాటు చేయవలసినదని తీర్మానాలు చేయబడినవి.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పట్టణ కాంగ్రెసు సంఘానికి శ్రీ దామోదరపు మాధవరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ కోటీ కృష్ణారావుగారు కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు

బాపట్ల తాలూకా ఆహార సంఘం

సభనుంచి సభ్యుల నిష్క్రమణ
అధికారుల అమర్యాదకారణంగా

ఒంగోలు, ఫిబ్రవరి 13—

ఒంగోలుతాలూకా ఆహారసంఘ సాధారణ సమావేశం నిన్న మధ్యాహ్నం 2 గంటలకు తాలూకా ఆఫీసులో జరుగుతుందని శ్రీ డి వి సుబ్బారావుగారు (తహశీల్దారు సెక్రటరీ) నోటీసులు పంపారు.

సభ్యులు ముందుగా, తాలూకా ఆఫీసు ఆవరణలో సమావేశమై, అన్ని విషయాలను ముందుగా పార్టీ సమావేశంలో నిర్ణయించుకొని, ఆ ప్రకారం సభలో వ్యవహరించుకోవాలని తీర్మానించారు.

కొందరు సభ్యులు సమావేశానికి వెళ్లారు అనధికార సభ్యులు 14 మందికి 6 కుర్చీలు రెండు బల్లలు మాత్రం ఏర్పాటుచేయబడినవి అందులో నలుగురు అధికారులు కుర్చీలమీద కూర్చున్నారు. నాటి సభకు చీరాల ఎక్సైజు ఆఫీసరు, లైసెన్సు యిన్స్పెక్టరు తెనాలి నుంచి ఎ. టి సి కూడ హాజరయినారు. అధికారులకు మాత్రమే కుర్చీలు వేసి తక్కినవారికి బల్లలు వేసినందున, రెండు గంటలకు జరగవలసిన సభ నాలుగుగంటలవరకు, సమావేశపరచనందునను తమ అసమ్మతిసూచకంగా సభ్యులు బయటికి వచ్చి, అధికారులు అమర్యాదగా ప్రవర్తించినందున, తాము ఆ సభలో పాల్గొనజాలమనీ, సమావేశం 28 వ తేదీకి వాయిదావేస్తూ కార్యక్రమంతో సహా నోటీసులు పంపవలసినదనీ, తహశీల్దారుకు ఒక నోటీసును పంపి వెళ్ళిపోయినారు తాలూకా ఆహార సంఘం ఏర్పడినప్పటినుంచి తహశీల్దారు ప్రవర్తన సరిగా లేదని కొందరు సభ్యులు చెబుతున్నారు.

శ్రీశైల, మహానంది యాత్రికులకు ఇనాక్యులేషన్

నంద్యాల, ఫిబ్రవరి 16—

శ్రీశైల, మహానంది యాత్రికుల సౌకర్యార్థమై నంద్యాల మునిసిపాలిటీవారు యాత్రికులకు ఇనాక్యులేషన్ చేస్తున్నారు విక్టోరియా రీడింగ్ రూమువద్ద, సంతమార్కెట్టులో పాకలు వేయబడినవి. శ్రీశైల మేనేజ్మెంటుబోర్డు అధ్యక్షుడు శ్రీ పాలుట్ల విశ్వనాథరావుగారు, కార్యదర్శి తాళంక వెంకటకృష్ణయ్యశ్రేష్ఠిగారు అక్కడి యేర్పాట్లను చూడడానికి వాహనంలో జులకిందట వెళ్లారు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం

జిల్లా రాజకీయసభ జరపడానికి నిర్ణయం

బెజవాడ, ఫిబ్రవరి 13 —

పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నిన్న ఉదయం శ్రీ పేట బాపయ్యగారి అధ్యక్షతను సమావేశమైంది. మధ్యలో శ్రీ కాకాని వెంకటరత్నంగారు వచ్చి, అధ్యక్షస్థానంలో వుండి కార్యక్రమం జరిపించారు

తిరిగి సాయంత్రం సమావేశమైనప్పుడు రాష్ట్ర రాజకీయ మహాసభకు అధ్యక్షులుగా శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిని యెన్నుకున్నారు. బలరామకృష్ణయ్యగారికి 27 వోట్లు ఎర్నేని సుబ్రహ్మణ్యంగారికి 10 ఓట్లు వచ్చినవి.

రాష్ట్ర కాంగ్రెసువారిచే ఏలూరులో నడుపబడుతున్న హిందుస్థాన్ సేవాదళం ట్రైనింగు సెంటరుకు అయిదుగురు వాలంటీర్లను పంపుటకు తీర్మానించారు.

జిల్లా రాజకీయ మహాసభ నందిగామలో మార్చి మొదటివారంలో జరుపనిశ్చయించబడింది.

తాలూకా కాంగ్రెసు కమిటీలు జిల్లా సభకు అధ్యక్షుని సూచించవలసిందిగా, తాలూకా రాజకీయ మహాసభలు జరపవలసిందిగా కోరుతూ తీర్మానాలు చేశారు.

లింగగిరి వరగణాలలో గల వ్యవసాయకవివాదాలను విచారించి నివేదించుటకు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ అనుమల రామగోవిందళ్ళగార్లను నియమించారు

రాజమండ్రి సుజనరంజనీ ప్రెస్ కార్మికుల సమ్మె

రాజమండ్రి, ఫిబ్రవరి 15—

రాజమండ్రి సుజనరంజనీ ప్రెస్‌లో పనిచేస్తున్న కార్మికులు నిన్నటినుంచి సమ్మె చేస్తున్నారు ప్రెస్‌లో కంపోజిటర్‌గావున్న యూనియన్ ప్రతినిధి శ్రీ డి. సింహాద్రి అనే కార్మికుని ఆ కారణంగా యజమాని పనిలోనుంచి తొలగించడమే సమ్మెకు కారణమని చెప్పి ఆయనను చేర్చుకునేవరకు పనిచేయమని యజమానికి కార్మికులందరు కలిసి నోటీసు జారీచేశారు ఈ విషయాన్ని కార్మికులు ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర అల్యూమినియమ్ అండ్, ఇత్తడి కార్మికసంఘ ప్రథమసమావేశం మార్చినెలలో రాజమండ్రిలో జరుగుతుంది.

ఆంధ్రరాష్ట్ర ఆదిమనివాసుల మహాసభ

పిడదవోలు, ఫిబ్రవరి 12—

ఆంధ్రరాష్ట్ర ఆదిమనివాసుల మహాసభ ఈ నెల 9 వ తేదీని నిడదవోలు పంచాయతీ బోర్డు ఆఫీసులో శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది రాష్ట్రంనుంచివచ్చిన ప్రతినిధులందరికి గ్రామకాంగ్రెసు సంఘంవారు, పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ ని హెచ్. నాగభూషణాచార్యులుగారు స్వాగతమిచ్చారు ఆదిమనివాసుల కష్టసుఖాలనుగురించి స్వామి సచ్చిదానంద (గుంటూరు) మొదలయినవారు అనేకులు చర్చించి, వారి అభ్యుదయానికి మార్గాలను సూచించారు.

రాజమండ్రి కాలేజి వార్షికోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 11—

ఫిబ్రవరి 22 వ తారీఖున గవర్నమెంటు ఆర్ట్సుకాలేజీ వార్షికోత్సవం శ్రీ సిద్ధా ఆప్పారావుగారి అధ్యక్షతను, 23 వ తారీఖున గవర్నమెంటు ట్రెయినింగుకాలేజి వార్షికోత్సవం శ్రీ పాలగోదేటి గురుమూర్తిగారి అధ్యక్షతను జరుగుతునవియు, కార్యదర్శి శ్రీ దేవర రామమోహానరావుగారు తెలుపుచున్నారు

తిరుపతి, ఫిబ్రవరి 13—

చిత్తూరుజిల్లా టెక్స్‌టయిల్ ఉపసంఘ సమావేశం సోమవారంనాడు చిత్తూరు కలెక్టరు ఆఫీసులో జిల్లా ఇన్‌స్పెక్టింగు టెక్స్‌టైల్ ఆఫీసరు శ్రీ బి సోమయాజులుగారి అధ్యక్షతను జరిగింది.

ప్రస్తుతము జిల్లాలో నూలు, బట్టలపరిస్థితిని గూర్చి చర్చించి ప్రస్తుతమున్న బట్టలను తాలూకా వారికే పంపిపెట్టువిషయమై 22 వ తేదీన జరుగు జిల్లా ఆహారకమిటీలో చర్చించి ఆస్లే పంపిపెట్టవలయునని తీర్మానించారు.

శ్రీ ప్రకాశం నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం

తిరుపతి పట్టణ కాంగ్రెసు కమిటీ తీర్మానం

తిరుపతి, ఫిబ్రవరి 18—

మొన్న సాయంత్రం తిరుపతి పట్టణ కాంగ్రెసు కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు శ్రీ పి ఎస్ గురవారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. అందులో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి:

మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకులు శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారిమీద ప్రవేశపెట్టబడిన విశ్వాసరాహిత్య తీర్మాన సందర్భంలో సంతకంచేసిన చంద్రగిరి నియోజకవర్గ ప్రతినిధి శ్రీ టి కె టి యస్ ఆర్. తాతాచారిగారి అభిప్రాయం ఆయన వ్యక్తిగత అభిప్రాయమేగాని, సభాభిప్రాయం కాదని తీర్మానింపబడినది.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారిపై సంపూర్ణవిశ్వాస మున్నదని యేకగ్రీవంగా సభలో తీర్మానంచేయబడినది.

తిరుచానూరులో బహిరంగసభ

నిన్న తిరుచానూరులో తిరుపతి పట్టణకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి యస్. గురవారెడ్డిగారి అధ్యక్షతను ఒక బహిరంగసభ జరిగింది. అందులో చిత్తూరుజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ని రామిరెడ్డిగారు ప్రసంగించారు

సభలో శ్రీ ప్రకాశంపంతులుగారిపై సంపూర్ణవిశ్వాస మున్నదని తీర్మానించబడినది

పొన్నూరు ఫిర్కా వోటర్ల విశ్వాస ప్రకటన

(మన విలేఖరి)

పొన్నూరు, ఫిబ్రవరి 19 —

పొన్నూరు పిర్కా వోటర్లు నిన్నరాత్రి సమావేశమైనప్పుడు, మద్రాసు మంత్రివర్గంపట్ల ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వంపట్ల సంపూర్ణవిశ్వాసాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానం చేశారు విశ్వాసరాహిత్య ప్రతిపాదనసందర్భంలో ఒంగోలు నియోజకవర్గంనుంచి ఎన్నుకోబడిన అసెంబ్లీసభ్యులు శ్రీ పుట్టా సుబ్బయ్య, అరుణరావు మంతెన వెంకటరాజుగార్లును లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనంగారును సంతకాలు చేసినట్లుగా తెలుస్తున్నది కాబట్టి వారిపై డిసిప్లినరీ చర్యతీసుకోవలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని సభవారు కోరారు.

"ఈ సభకు శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారు అధ్యక్షతవహించారు"

అమలాపురంతాలూకా ప్రజల విశ్వాస ప్రకటన

అమలాపురం, ఫిబ్రవరి 19—

అమలాపురం తాలూకాలో కాట్రేనికోనలో నిన్నరాత్రి జరిగిన బహిరంగసభలో పది పరిసర గ్రామాలలోని పౌరులు పాల్గొన్నారు సభకు శ్రీ ఎం. వీరభద్రుడుగారు అధ్యక్షతవహించారు మంత్రివర్గ విషమస్థితి, పోటీల విద్యుత్తిర్మాన్ని గురించి శ్రీ శాస్త్రిగారు ప్రసంగించారు

తరవాత సభవారు మద్రాసు మంత్రి వర్గంపట్ల శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వం పట్ల విశ్వాసాన్ని వెల్లడిస్తూ తీర్మానాలు చేశారు. శ్రీ కళా వెంకటావు, పరుస లక్ష్మణస్వామి (స్థానిక ఎం. ఎల్. ఏలు) గార్ల పట్ల విశ్వాస రాహిత్యాన్ని వెల్లడిస్తూ, వారిని వెంటనే ఆ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలసిందిగా కోరుతూ సభ్యులు తీర్మానించారు

ప్రకాశంగారినాయకత్వం

వ్యతిరేకించిన శాసనసభ్యులు రాజీనామాచేయాలని తీర్మానం

మద్రాసు, ఫిబ్రవరి 20—

ప్రధాని ప్రకాశం నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ, మద్రాసునగరంనుంచి శాసనసభకు ఎన్నుకోబడిన నలుగురు సభ్యులు ప్రకాశంగారి నాయకత్వానికి అనుకూలంగా ఓటు చేయాలని, వ్యతిరేకంగా ఓటుచేసే సభ్యులు వెంటనే తమ సభ్యత్వానికి రాజీనామా సీయాలని నిన్నసాయంకాలం మద్రాసు జిల్లా (ఆంధ్ర) కాంగ్రెస్ కమిటీవారి యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో తీర్మానించారు శ్రీ బి జగన్నాథదాసుగారు సభాధ్యక్షత వహించారు.

శ్రీ జగన్నాథదాసుగారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఇంత త్వరితంగా మరెవ్వరూ అమలుజరిపి ఉండలేదని, ప్రస్తుత మంత్రివర్గం రద్దయినట్లయితే, ఈ రాష్ట్రంలో సుస్థిరంగా మరే మంత్రివర్గం నిలవలేదని, ప్రకాశంగారిపై తిరుగుబాటు ఫలితంగా పార్టీ విభేదాలను సవరించుకోవాలని ప్రకటించారు.

శ్రీయుతులు కె కృష్ణమూర్తి, కె వి స్వామి, టి. రామకృష్ణారెడ్డిగార్లు, ప్రజాశ్రేయానికై ప్రకాశంగారు చేసిన త్యాగాన్ని వివరించారు

రాష్ట్రపతికి తంతివార్త

మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఈ క్రింది తంతిని పంపారు—

"ప్రధాని ప్రకాశం నాయకత్వంలో విశ్వాసం లేదని కొందరు శాసనసభ్యులు చేసిన ప్రతిపాదనను ఖండిస్తూ ఆ శాసనసభ్యులు మంత్రివర్గ ప్రాంతాలవారు ప్రకటించారు. ప్రజలకు విశ్వాసం లేదని మద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్రపతి ఆచార్య కృపలానీ సర్దార్ పటేల్ పండిట్ నెహ్రూలకు తంతిద్వారా తెలియజేశారు"

పొన్నూరు, ఫిబ్రవరి 19—

పొన్నూరు పట్టణకాంగ్రెసు యెన్నికలు నిన్నసాయంకాలం శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మేళ్వరి సత్రంలో జరిగినవి. శ్రీ ఆలపాటి సాంబశివరావుగారిని అధ్యక్షులుగాను శ్రీ ఆ ఆదిశేషుగారిని కార్యదర్శిగాను మరి 5 గురు కార్యవర్గసభ్యులను ఎన్నుకొన్నారు.

మార్కెట్ రేట్లు

సహరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 20—

పంచదార

(2 హంద్రెడ్ 35 వెయిట్ బస్తా)

8½ మణుగు "బోహట్"	రూ 58.11.6
9 మణుగు "శగోలి"	రూ 64- 9-0

కొబ్బరిసూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	310.0.0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది

ఎక్స్‌పిల్లర్ ధర కండ్రోలు ధర	80.10.0
వేరుశెనగనూనె కండ్రోలు ధర	202. 0.0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 18—

నేటి ఓపెనింగు	33 93
నేటి క్లోజింగు	33 92

1947 వ్యయనామ సంవత్సర
మాఘ బహుళ అమావాస్య
శుక్రవారం ఫిబ్రవరి 21-వ తేదీ

అమావాస్య ఉ॥ 7-5 గంటలవరకు
శతభిష నక్షత్రం తె॥ 4.44 గంటలవరకు
వర్జ్యం: ప॥ 11-0 నుండి 12-41 గంటలవరకు

ద్వీపాంతరవాస శిక్ష రద్దు

గుంటూరు కేసులో హైకోర్టు తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 18—

సయ్యద్ కాసింబీ తనభర్తకు అన్నంలో విషం పెట్టి చంపెననే నేరారోపణమీద గుంటూరు జిల్లా సెషన్సు జడ్జి విచారించి, ద్వీపాంతరవాస శిక్ష విధించారు

మద్రాసు హైకోర్టులో మిస్టర్ జస్టిస్ హార్విల్, మిస్టర్ జస్టిస్ బెల్ దానిమీద అప్పీలులో విచారణచేసి, ముద్దాయిని విడుదలచేస్తూ నిన్న తీర్పుచెప్పారు. ముద్దాయి తన భర్తను చంపవలెననే దురుద్దేశంతో విషం పెట్టినట్లు సాక్ష్యం యేమీ లేదని, అనుమానాస్పదంగా ఉన్నప్పుడు ముద్దాయిని శిక్షించరాదని తీర్పులో ఉల్లేఖించారు.

"డాక్టర్ సరోజినీనాయుడు"

ఉస్మానియా విశ్వవిద్యాలయం బిరుదప్రదానం

హైదరాబాద్, ఫిబ్రవరి 18—

శ్రీమతి సరోజినీనాయుడు, సర్ సి. వి రామన్, సర్ జాన్ సార్జెంట్‌లను ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఈనాటి పట్టప్రదానోత్సవ సమయంలో డాక్టర్ బిరుదులతో సత్కరించారు.

విశ్వవిద్యాలయాధ్యక్షుడు సర్ మీర్జా ఇస్మాయిల్ ఈ పట్టప్రదానోత్సవ సమయంలో 780 మంది విద్యార్థులకు, 61 మంది విద్యార్థినులకు బి. ఎ పట్టాలనొసగారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీమతి సరోజినీ నాయుడుకు బిరుదునొసగుతూ, సారస్వతానికి గాని, సాంఘిక, రాజకీయరంగాలలో ఆమెచేసిన అపూర్వసేవను కొనియాడుతూ, ఆమె ఒక్క హైదరాబాద్ సంస్థానంవారిమేగాక, యావత్తు భారతదేశం, సర్వప్రపంచానికిచెందిన ఉత్తమ వ్యక్తి అని ప్రశంసించారు.

ఏలూరులో అభ్యుదయ రచయితల మహాసభపై నిషేధం

ఉపసంహరించాలని ప్రధాన కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 9—

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఏలూరు అభ్యుదయ రచయితల మహాసభను స్థానిక పోలీసు అధికారులు 144 వ సెక్షనుక్రింద నిషేధించారనీ, అర్వాత ఏలూరు అభ్యుదయ రచయితల మహాసభ జరుపుకోడానికి జిల్లా కలెక్టరు అనుమతికోరగా, ఆయన అనుమతి నివ్వ నిరాకరించాడనీ తెలుస్తున్నది.

వెస్టాఫ్రికసభకు వర్తింపని 144 వ సెక్షన్‌ను మన్నిస మోకరించి, జాతిని శాసిస్తాన్ని అతివ్వ జూస్తున్న అధికారులపై ప్రజాప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. దేశంలోని వైజ్ఞానిక వికాసానికి కోహం చేయవలసింది ప్రజాప్రభుత్వం అనుకొ, వారు ఈ విషయంలో జోక్యం కలిగించుకొని మహాసభను జరుపుకోడానికి ఏలూరు రచయితల కవకాశం కలిగించాలని కోరుతున్నాను"

కర్నూలులో బెల్లంధరలు

కర్నూలు, ఫిబ్రవరి 9—

కర్నూలులో ఒకనెలనుంచి బెల్లంలేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వారి బాధలు వినేవారులేరు కలెక్టరుగారి ఉత్తరువు ప్రకారం ఉప్పలెలం అంతా సీజుచేసినారు నెలరోజులైనది అమ్ముటకు ఎప్పుడు తిరిగి ఉత్తరువు యిస్తారో తెలియుటలేదు. వీశె యొక్క 2.8.0 నుండి రూ 3-0-0 వరకు దొంగమార్కెటులో అమ్మబడుతున్నది. యీ యిబ్బందిని ప్రభుత్వమువారు గుర్తించి నిర్ణయ చేయుటకు త్వరగా కలెక్టరుగారికి ఉత్తరువు చేయుదురని ఆశిస్తున్నారు.

కాలం చాలా ముఖ్యమైనది

అవర్ గ్లాస్, సన్ డయల్ మొదలైన కాలమాన సాధనాల రోజులు వెళ్లిపోయాయి.—ఇప్పుడు కాలం అంటే, నిమిషాలతో లెక్క. అందుకే అందరూ నేడు చూపుకు రమ్యమైన సరియైనవేళ సూచించడానికి పూచీగల ఫేవర్-లూబా గడియారాన్నే కోరుతారు. దురదృష్టవశాత్తు ఫేవర్-లూబా గడియారాలు ఇప్పటికీ తగినన్ని దొరకడంలేదు. కాని, అవి ధారాళంగా సరఫరా అయే రోజు మళ్ళీ వస్తుంది.



FAVRE-LEUBA

ఫేవర్-లూబా అండ్ కంపెనీ ★ బొంబాయి ★ కలకత్తా

ఇప్పుడు తిరిగి లభించుచున్నవి
-ప్రఖ్యాతి గాంచిన 'గొఱ్ఱె మార్కు' గుడ్డలు



బెంగళూరు మిల్స్‌వారిచే తయారు చేయబడిన గుడ్డలన్నిటి మీద పేర్గాంచిన "గొఱ్ఱెమార్కు" గలదు. ఇది గుడ్డలయొక్క యోగ్యతకు, దీర్ఘోపయోగమునకు, విలువకు గ్యారంటీ. ఏడు సంవత్సరముల నుండి భారతదేశ మిత్రమై రాంత్రింబవళ్ళు ఎక్కువ కృషి చేసితిమి. అందువల్ల మీకు గుడ్డల కొరతయైనది. కాని ఇప్పుడు "గొఱ్ఱెమార్కు" సూటింగు, షర్టింగు, నమూనాల గుడ్డలు తిరిగి లభించు చున్నవి. వీటినుండి లాభమేమన:

యోగ్యత — "గొఱ్ఱెమార్కు" దూదిగుడ్డలు శ్రేష్ఠమైన మూల వస్తువులతో అతి జాగ్రత్తగా, అసామాన్యమైన నిపుణులతో భారతదేశపు శీతోష్ణములకు తగినట్లు ప్రత్యేకముగా తయారు చేయబడినవి.

దీర్ఘోపయోగము — చాలకాలము మనును. మోటైన చాకలికూడా చింపలేడు.

విలువ — "గొఱ్ఱెమార్కు" యొక్క ధరలుకూడా బహు సరసము. మీరిచ్చు డబ్బుకు ఈమార్కు గుడ్డ గ్యారంటి ఐన ప్రతిఫలము

"సెల్లా" షర్టింగులు మరియు లాంగ్ క్లాత్ ● గోల్డ్ స్టాండర్డు షర్టింగులు ● లేడీ లాంగ్‌క్లాత్ ● రంగుల లాంగ్‌క్లాత్ ● టస్సూర్." సుప్రిమా " సూటింగులు

యుద్ధకాలపు రికార్డు:
యుద్ధ కాలములో సర్కారు వారికి ఈ ఈ క్రింద్కను బరువైన దూదిగుడ్డలను సప్లయిచేసినాము:—
కాటన్ ప్యారషూట్ కార్డేజ్ 1,08,142 పౌనులు.
కాకి డ్రిల్. 2,01,49,000 గజములు.
ఆలివ్ గ్రీన్ షర్టింగ్ 2,87,47,534 ..
సప్లయిలను క్రిందికి వేయుటకు ప్యారషూట్ గుడ్డ 1,03,00,000 ..
ఏరో మన్ షర్టింగ్, ఇతర గుడ్డలు. — 1,20,45,439 ..
మీకు గుడ్డల కరువైన దెందుకో ఇందువల్ల విశద మగును.

బెంగళూర్ మిల్స్ వారిచే తయారు చేయ బడినవి.

ది బెంగళూర్ ఉలెన్, కాటన్,

బెంగళూర్ సిటీ.

ఏజంట్లు, సెక్రటరీలు మరియు ట్రెజరర్లు:
బిన్ని అండ్ కం., (మదరాసు) లి.

"గొఱ్ఱె మార్కు" ధరించుటకు యోగ్యమైన గుడ్డలు.

Copyright Bangalore Mills

రెండవ వారం
మద్రాసు — క్రౌన్ టాకీసులో
శ్రీ సీతారామ జననం (తెలుగు)
తారాగణం: కమల కొట్నీస్, వేమూరి గగ్గయ్య, ఋష్యేంద్రమణి, తదితరులు
శని, ఆది, సోమ, మంగళవారాలలో 3 ప్రదర్శనాలు. సాయంత్రం 3-30; 6.30; 9.30.
మిగిలిన రోజులలో రెండు ప్రదర్శనాలు: సాయంత్రం 6-30; 9-30.

వుడ్ స్క్రూలు ½"×4 మరియు 5
నియమంగా మావద్దనే సరకుకొనే కాతాదార్లకు ½"×4 మరియు 5 వుడ్ స్క్రూలను గ్రోస్ ఒకటికి 12 అణాల చొప్పున ఇప్పుడు మేము సప్లయి చేయగలమని అత్యానందంగా ప్రకటిస్తున్నాము.
మా ఇతర వస్తువులు,
వుడ్ స్క్రూలు ½" నుంచి 2" వరకు.
మెషీన్ స్క్రూలు 1/8", 5/32", 3/16", ¼" అర్ధ కొంత.
టిన్‌మాన్స్ రివెట్స్ నెంబర్లు 6 నుంచి 20 వరకు
UNIVERSAL SCREW FACTORY, Chheharta, Amritsar.
మద్రాసు ఏజంట్లు. మెసర్స్ ఖానా అండ్ కో., 33, సెంబుదాస్ వీధి. మదరాసు 1.

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0
300 కమలములకు పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0
రేట్ల జాబితా ఉచితం
హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరీ
తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S I.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the Indian Express' Press, 100 Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 4475.

సంపుటి 8 సంచిక 8
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
23-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

906282

బ్రిటన్ చేసే మరొక ప్రకటన?

లండన్, ఫిబ్రవరి 21—

లార్డ్ లూయీ మౌంట్ బాటెన్ వైస్రాయి పదవిని స్వీకరించే సందర్భంలో, అప్పటినుంచి తాత్కాలిక ప్రభుత్వం సంపూర్ణ స్వాతంత్ర్యంతో వ్యవహరించగలదని వివరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం మరొక ప్రకటన చేయగలదని, లోగడ పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖకుకూడా ఆ ప్రకటనలోనే సమాధానం ఇవ్వగలదని రాజకీయవర్గాలవారు అంటున్నారు. (ఎ. పి. ఐ.)

బర్మాకు పదిలక్షల గజాల మిల్లుబట్ట

ఇండియా ప్రభుత్వం ఆమోదం

రంగూన్, ఫిబ్రవరి 20—

1947 జనవరిలోగా బర్మా దేశం నుంచి ఇండియా 15,00 ... (10,00,000 గజాలు) మిల్లు బట్టను పంపుటకు అంగీకరించిన విషయమై భారత ప్రభుత్వంతో జరుపుతున్న సంప్రదింపులు పూర్తి అయినవని నేడు బర్మా ప్రభుత్వం ప్రకటించింది.

బ్రిటిష్ ప్రభుత్వంతో లార్డ్ వేవెల్‌కు వచ్చిన మత విభేదాలు

పరిపాలన దుస్తరమౌతున్నందున దేశంలో కొన్ని భాగాలనుంచి బ్రిటిష్ ఉద్యోగుల ఉపసంహరణ జరగాలని వైస్రాయి సూచన

ఇంతగా భయాందోళనలు చెందడానికి తావులేదని అట్లీ ప్రభుత్వంవారిచే ఆ సూచన తిరస్కృతి

లండన్, ఫిబ్రవరి 21—

...నాడు అధ్వాన్నమై, తుదకు పూర్తిగా కూలిపోగల ప్రమాదకర పరిస్థితినుంచి భారత ప్రభుత్వాన్ని కాపాడ్డానికి ...వదగు విధానంపై బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంలో విభేదాలే ఫీల్డ్‌మార్షల్ వైకౌంట్ వేవెల్‌ను వైస్రాయి ...ంచి తప్పించడానికి కారణమని ఒక విశ్వసనీయవర్గం నేడు తెలుపుతున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి ...వైటన్ వ్రాస్తున్నాడు.

వైకౌంట్ వేవెల్ ఉద్యోగవిరమణనుగురించి అధికారవర్గాలవారు చర్చించక పోయినప్పటికీ, భారత స్థితిలోని తీవ్రతనుబట్టి, కొన్ని ప్రాంతాలపై బ్రిటిష్ ప్రభుత్వం తన అధికారాన్ని వదులుకోవడమేమి, ...నుంచి బ్రిటిష్ ఉద్యోగులను, ఉపసంహరించుకొనడమేమి యుక్తమని వైస్రాయి సూచించాడనీ, లార్డ్ ...నంతగా భయాందోళన కారణం ఏదీ లేదనే ఉద్దేశంతో ఆయన సూచనను బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కరిస్తున్నది.

...వమ్ముష్య అనిశ్చిత, క్లిష్ట స్వరూ...ంతరం ఫలితంగా ఇండియన్ ...తిలంచడాన్నిగురించి, తది...రించి యోచించిన మీదటనే ప్రధాన రాజకీయపక్షాలు తమ ...గించుకొని సామరస్యంతో ...నిర్వహిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ...ర్ణయించినట్లు కనిపిస్తుంది.

వచ్చేఏడు జూన్ నెల దాటకుండా ... ప్రకటన చెయ్యవలసివచ్చిన ...ంచి ప్రభుత్వం మిస్టర్ చర్చిల్‌కు ప్రతికూలపక్షనాయకులకు వివరించిందని ...ది. అలా వివరించిన తర్వాతకూడా ...నిన్న మిస్టర్ చర్చిల్ లార్డ్ వేవెల్ ఉద్యోగ విరమణపట్ల తీవ్ర నిరసన విభేదాలను వివరించమని పట్టుపట్టడం పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించిందట.

అనిశ్చిత పరిస్థితి

...రత ప్రభుత్వం ఎదుర్కొంటున్న పరిస్థితి యుద్ధం ప్రారంభమైనతర్వాత ఇండియన్ సర్వీస్‌కు ఉద్యోగులను తీసుకొనడం జరగ... యుద్ధకాలంలో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగుల విరమణవల్ల, రాజీనామాలవల్ల, ఇతర సంఘటనలవల్ల క్షీణించింది. ఈ సందర్భంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడివుంది.

కాంగ్రెస్ - ముస్లిం లీగ్‌లమధ్య వైషమ్యాలు పెచ్చుపెరిగి వున్నవి. ప్రజాపరిషత్తును లీగ్ బహిష్కరించింది. వీటికితోడు మతకలహాలు కల్లోలాలు ఇవి అన్నీ భారత ప్రజానాయకులలో అనిశ్చిత వాతావరణం ఏర్పడడానికి దోహదమిచ్చినది.

వీటన్నిటినిమించి, స్వతంత్ర భారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించదగు ప్రజాపరిషత్తులో పాల్గొనని పక్షంలో తాత్కాలిక ప్రభుత్వం నుంచి ముస్లింలీగ్ ప్రతినిధులు రాజీనామా ఇవ్వాలని ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ ఆందోళన ప్రారంభించింది.

తమ ప్రతిపాదనకు సమ్మతించనిపక్షంలో తాత్కాలిక ప్రభుత్వంనుంచి పండిట్ నెహ్రూ, ఇతర కాంగ్రెస్ సభ్యులు రాజీనామా ఇస్తేటట్లు కనిపించింది.

కాగా వెన్వెంటనే చర్య గైకొనవలసిన పరిస్థితి సన్నిహితమైంది. అలా తీసుకోదగు చర్యపైనే బ్రిటిష్ ప్రభుత్వానికి, వైస్రాయికీమధ్య విభేదాలు పొడమినవని తెలుస్తున్నది.

జటిలమైన, నిరవధికమైన భారత రాజకీయ సమస్యలమధ్య ఆరేళ్లుగా వైస్రాయి సతమతమౌతూ వచ్చాడనీ, భారత రాజకీయ సంఘటనల పరిణామంపై వైస్రాయి అందజేసిన అమూల్యమైన ...నప్పటికీ సమస్యా పరిష్కారం సంపర్కాన బ్రిటన్ చేస్తూవచ్చిన యత్నాలు ఫలించకపోవడంవల్ల వైస్రాయి అభిప్రాయాలు కొంతవరకు మారివుండవచ్చునని పరిశీలకులు సూచిస్తున్నారు.

దేశపరిపాలన బాధ్యతను పూర్తిగా భారతీయులే వహించాలంటూ కాలపరిమితిని ఏర్పాటు చెయ్యడంవల్ల కేంద్రంలో శక్తివంతమైన మిశ్రమ ప్రభుత్వస్థాపనకేమి, సర్వపక్ష ప్రాతినిధ్యంలో లీగ్, సంస్థానాలు సహా ప్రజాపరిషత్తు వ్యవహరించగలగడానికేమి భారత రాజకీయపక్షాలు సుముఖులై, సామరస్య, సహకారాలతో కృషి చెయ్యడానికి అవకాశం వుండగలదనే బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

అధికారం మార్పుకు ప్రధాన రాజకీయపక్షాల మధ్య ఒడంబడిక సాధ్యమో కాదో పరిశీలించడమేమి భారతనాయకులు తరుచుగా "అధికారాన్ని మాకు వశంచేస్తే మా మతకలహాలను మేము రూపుమాపుకుంటాం" [illegible]. ప్రధాన రాజకీయపక్షాలమధ్య ఒడంబడిక సాధ్యమో, కాదో యత్నించడం కొత్తవైస్రాయి బహుశా కడపటి వైస్రాయికి కర్తవ్యం కాగలదు.

(మిగతా 2 వ పేజీలో)

తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ ప్రతినిధుల విషయమై కూడా విభేదాలే

బ్రిటన్ వైదొలగిపోవడానికి ఒక గడువు పెట్టడం కూడా లార్డ్ వేవెల్‌కు రుచించలేదట

లండన్, ఫిబ్రవరి 21—

అధికారాన్ని భారతీయుల పరంచేసే విషయంలో ఒక నిర్దిష్టమైన గడువును నిర్ణయించడం, ప్రజాపరిషత్తులో చేయవలసినదిగా ముస్లింలీగును బ్రిటిష్ ప్రభుత్వం ఒత్తిడి పెట్టడం-ఇవే బ్రిటిష్ మంత్రివర్గానికీ, వైస్రాయి లార్డ్ వేవెల్‌కూమధ్య అంతిమ విభేదాలకు కారణమైందని అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరి హారోల్డ్ గార్డ్ రేడియోద్వారా తెలుపుతున్నాడు.

ప్రజాపరిషత్తులో బహిష్కరించే పక్షంలో ముస్లిం సభ్యులు తాత్కాలిక ప్రభుత్వం నుంచి రాజీనామా చెయ్యాలన్న కాంగ్రెస్ వాదాన్ని బ్రిటిష్ మంత్రులు బలపరచారట.

ఈ సందర్భంలో ఒత్తిడిని తాను ఏకమాత్రం హర్షించజాలనని, ఈ ఒత్తిడిమూలంగా తన్ను తప్పించవలసినదిగా కోరడం మినహా తనకు మార్గాంతరం లేనట్లు లార్డ్ వేవెల్ గతవారాంతంలో స్పష్టీకరించడంతోనే పరిస్థితి అంతిమ పరిణతి నందుకొన్నదని ఈ విలేఖరి తెలుపుతున్నారు.

ఇతడు ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

"ముస్లింలీగ్ సహకరించాలి, లేదా తాత్కాలిక ప్రభుత్వంనుంచి విరమించాలి" అన్న కాంగ్రెస్ పార్టీవాదాన్ని బలపరిచే బ్రిటిష్ ప్రభుత్వ వైఖరికి అనుగుణంగానే వైకౌంట్ మౌంట్ బాటెన్ నియామకం జరిగింది.

ప్రస్తుతం కాంగ్రెస్, లీగ్‌మధ్య విభేదాలు వున్నప్పటికీ, మిస్టర్ అట్లీ ప్రకటనమూలంగా బెంగాల్, సింధురాష్ట్రాలలో ముస్లిములకు అధికారం లభించగలదు.

మత కల్లోలాలు కొనసాగడానికి లార్డ్ మౌంట్ బాటెన్ అంగీకరించబోడని ఆయన సంగతి బాగా తెలిసినవారు అంటున్నారు.

కొత్త వైస్రాయి విశాల దృక్పథంవల్ల వైషమ్యాలపాలైన భారతరాజకీయ పక్షాలు ఏకం కావచ్చుననీ, బర్మా బ్రిటన్‌లమధ్య ఇటీవలసాగిన సంభాషణలలో లార్డ్ మౌంట్ బాటెన్ నిర్వర్తించిన పాత్ర విశేషంగా ఫలించిందనీ రాజకీయ వర్గాలవారు సూచిస్తున్నారు. 15 మాసాలలోపుగా భారతదేశాన్ని అంతిమస్వాతంత్ర్య పథంలో ప్రవేశపెట్టడం భారం ఇండియా కడపటి వైస్రాయి లార్డ్ మౌంట్ బాటెన్ వహించనున్నాడు.

ఇండియాలో బ్రిటిష్‌పరిపాలనపై చిరకాలంగా విమర్శిస్తున్న అమెరికాలో అట్లీ ప్రకటన కారణంగా ప్రజాభిప్రాయం చాలమట్టుకు మారవచ్చునట.

అట్లాంటిక్, సూయజ్ కాలువలలో బ్రిటన్ ఆధిక్యం తగ్గడం, బ్రిటిష్ సామ్రాజ్య విలుప్తిల దృష్ట్యా అమెరికా పరిస్థితులను గమనిస్తుందనీ అయితే పసిఫిక్‌లో అతి స్వల్పసంపన్నత అమెరికాకు చికాకు కలిగించగలదనీ ఒక పార్లమెంటరీ వర్గం అన్నది.

"ఇండియానుంచి మేము వైదొలగితే మా స్థానం ఆక్రమించుకొనడానికి మరొకరు రాగలరని మనం భావించాలి" అని కూడా ఆ వర్గం అన్నది.

మహాత్ముని మౌనం

అట్లీ ప్రకటనపై

కమలాపూర్, (త్రిపుర) ఫిబ్రవరి 21—

నిన్న కామన్సులో బ్రిటిష్ ప్రధాని అట్లీ చేసిన ప్రకటన సారాంశాన్ని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తీసుకొని వెళ్లి గాంధీజీకివ్వగా, ప్రొఫెసర్ నిర్మల్‌బోస్‌చేత దానిని చదివించుకొని పూర్తిగా మహాత్ముడు విన్నాడు. కాని ప్రకటన పూర్తిగా విన్నపిదప దానిపై గాంధీజీ వ్యాఖ్యానం చేయనేలేదు.

నేటి ఉదయం దిస్కాటాలీలో బయలుదేరి గాంధీజీ కమలాపూర్ వచ్చారు. దిస్కాటాలీ నుంచి కమలాపూర్ రెండున్నర మైళ్లదూరంలో వుంటుంది.

భారతసమస్యపై చర్చ

కామన్సులో వారం, పదిరోజులలో జరగవచ్చునట

లండన్, ఫిబ్రవరి 21—

బ్రిటిష్ ప్రభుత్వం వచ్చేవారంగాని, ఆపై వారంలో ఇండియానుగురించి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నిన్న చేసినప్రకటనపై కామన్సుసభలో చర్చకు అవకాశమిస్తుందని తెలుస్తున్నది.

వచ్చేవారం లార్డ్సుసభలో కన్సర్వేటివ్ ప్రతికూల పక్షనాయకుడు లార్డ్ టెంపుల్‌వుడ్ ప్రభుత్వ చర్యతో తాము ఏకీభవించబోమని విమర్శిస్తూ, ప్రతిపాదించనున్న తీర్మానంపై ముందుగా చర్చకు వీమ్మటనే, ఆపై వారంలో కామన్సుసభ్యుల చర్చ జరుగుతుంది.

లార్డ్ టెంపుల్ వుడ్ ఈ సందర్భంలో తన తీర్మానాన్ని వోటుకు పెట్టవచ్చు. కామన్సుసభకంటె లార్డ్స్ (ప్రభువుల) సభలోనే కన్సర్వేటివ్ సభ్యులు అధికంగా వున్నందున ప్రభుత్వపక్షానికి ఈ డివిజన్ ప్రతిపాదన కారణంగా పరాజయం ఘటిల్లవచ్చు.

అయితే కామన్సు సభలో సంభవించదగు పరాజయానికిగల విపరీత ప్రాధాన్యం లార్డ్స్ సభలో వోటమికి లేదు.

కన్సర్వేటివ్ పక్షం మొత్తంమీద రెండువిషయాలలో తీవ్రంగా ఆందోళన పడుతున్నట్లు తెలుస్తున్నది. మొదటిది: ఇండియానుంచి బ్రిటన్ వైదొలగడంలో ఒక గడువు పెట్టడం. రెండవది: వైస్రాయిని మార్చడానికిగల కారణాలను వివరించక పోవడం.

కామన్సుసభలోని కన్సర్వేటివ్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటువేసే అవకాశాలను చర్చిస్తున్నట్లు ప్రస్తుతంలో ఏమీ కనిపించదు.

కొత్త వైస్రాయి కార్యభారం

కొత్తవైస్రాయి కార్యభారాన్ని రెండుపట్టాలుగా విభజించవచ్చునని కన్సర్వేటివ్ సభ్యులు తలపోస్తున్నారు.

మొదటిది: భారతదేశంలోని ప్రధాన రాజకీయ పక్షద్వయానికి సమ్మతం కాగల రాజ్యాంగ విధాన నిర్ణయానికి అనువుగా ప్రజాపరిషత్తులో పాల్గొనవలసినదని ముస్లింలీగ్‌కు నచ్చచెప్పి, ఒక ఒడంబడిక కుదర్చడానికి ప్రయత్నించడం.

ఈ కార్య నిర్వహణలో వైస్రాయి విఫలుడైనట్లయితే, భారతదేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలమధ్య ఒడంబడిక కుదరని సందర్భాన ప్రభుత్వబాధ్యతను ఎవరిపరం చెయ్యడమా అనే అత్యంత క్లిష్టసమస్యను పరిష్కరించడానికి పూనుకోవడం రెండవది.

ఇదివరలో బెంగాల్ గవర్నర్‌గా పనిచేసిన కన్సర్వేటివ్ ప్రముఖుడు ఈ విషయమై మరీ ఎక్కువ తాపత్రయాన్ని వెలిబుచ్చుతున్నాడు. ఆ కార్యనిర్వహణం అనేక చిక్కులతో నిండివుండగలదని భావిస్తున్నాడు.

ఆరు లేక ఎనిమిది మాసాల లోపుగానే, అధికారాన్ని భారతీయులపరం చేసే విషయంలో సాగించవలసిన ప్రాథమిక కార్యకలాపమంతా కొత్త వైస్రాయి పూర్తి చెయ్యవలసివుంటుందని, ఇది మానవ మాత్రులకు ఎవరికైనా అసాధ్యమైన కార్యమే అని కన్సర్వేటివ్‌లు అంటున్నారు.

ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని యుద్ధకాలాన అధికారంలోవున్న మిశ్రమ ప్రభుత్వానికి లతో పాటు కన్సర్వేటివ్‌లు కూడా అంగీకరించి వున్నారు. అయితే ఈ సమస్య ఒడంబడికమూలంగా పరిష్కారం కావాలన్న సూత్రానికి తాము ఇప్పటికీ కట్టుబడివుంటామని వీరు స్పష్టీకరిస్తున్నారు.

ప్రభుత్వం ఈ పట్టాన్ని దాటి పరిస్థితి ముందుకు గొంపోయినదని వీరు సూచిస్తున్నారు.

ఇండియా రక్షణవిషయమైకూడా వీరు ఆందోళన పడుతున్నారు.

ప్రధాన రాజకీయపక్షాలమధ్య ఒడంబడిక కుదరనిపక్షంలో, చిన్నచిన్న భాగాలుగా విడదీసి ఇండియాపై అధికారాన్ని ఆ భాగాలకు వశపరచడంవల్ల ఎట్టి పరిస్థితి ఏర్పడగలదని వీరు ప్రశ్నిస్తున్నారు.

ఇండియానుంచి బ్రిటన్ వైదొలగడానికి 14 నెలల గడువును ఏర్పాటుచెయ్యడంవల్ల— ఈ స్వల్ప వ్యవధిలో రాజ్యాంగనిర్ణయానికి అవకాశంవుండ...

(మిగతా 3 వ పేజీలో)

వైస్రాయితో పండిట్ నెహ్రూ సమావేశం

అట్లీ ప్రకటనలోని కొన్ని అంశాలపై విశదీకరణ కోరబడిందట

కాంగ్రెసువర్గాలలోని తొలి ఆశాభావంలో మాంద్యం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

వైస్రాయి లార్డ్ వేవెల్‌తో నిన్న సాయంత్రం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సంభాషించాడు. ఈ సంభాషణలో బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటనపై తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు సభ్యుల అభిప్రాయాన్ని తెలిపి, ఆ ప్రకటనలో విశదీకరించవలసిన అంశాలు ఏవేవో కూడా పండిట్‌జీ తెలిపివుండవచ్చు.

ఇదే విధంగా తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లిం లీగ్ ప్రతినిధుల అభిప్రాయాన్ని వైస్రాయికి మిస్టర్ లియాకత్ అలీఖాన్ తెలియజేయవచ్చు.

భారత సంస్థానాలనుగురించి అట్లీ ప్రకటనలో చేయబడిన ప్రతిపాదనలపై ఇంతవరకు పొలిటికల్ డిపార్టుమెంట్‌కు విశదీకరణ అందలేదనీ, విడివిడిగా సంస్థానాలతో బ్రిటిష్ ప్రభుత్వం ఏ విధంగా ఒడంబడికలు చేసుకొనదలిచిందోకూడా పొలిటికల్ డిపార్టుమెంటుకు తెలియరాలేదనీ తెలుస్తున్నది.

సంస్థానాధిపతులుకూడా కొన్ని విషయాలపై బ్రిటిష్ ప్రభుత్వాన్ని విశదీకరణ కోరగలరని తెలుస్తున్నది.

పైన నేను వివరించిన కారణాలవల్ల భారత సమస్యపై పూర్తిగా పార్లమెంటులో చర్చజరిగి, అన్ని సమస్యలపైనా బ్రిటిష్ ప్రభుత్వం విశదీకరణ చేయడం జరిగేవరకు, మిస్టర్ అట్లీ ప్రకటనపై భారతరాజకీయవేత్తల విమర్శలు ఇతమిత్థంగా వున్నవని వివరించడానికి వీలులేదు.

నెహ్రూ-జిన్నా సమావేశం సంభవమా?

నెహ్రూ-జిన్నా సమావేశం జరుగవచ్చునని ముస్లింలీగ్ వర్గాలు అంటున్నవి. అయితే, ఇందుపై గాంధీజీ అభిప్రాయంకోసం అందరూ నిరీక్షిస్తున్నారు.

మిస్టర్ అట్లీ ప్రకటనపై మొదట రాజకీయ వర్గాలలో కానవచ్చిన సంతసం క్రమేపీ చల్లబడిపోయింది. పరస్పరం సమాలోచనలు జరుపుకున్నపిదప, నిదానంగా తిరిగి ప్రకటనను పరిశీలించినపిదప మొన్న రాత్రి వెలిబుచ్చిన సంతోషం నిన్న కాంగ్రెసువర్గాలలో మటుమాయమైంది.

"హిందూస్థాన్, పాకిస్థాన్, రాజాస్థానులు మూడూ ఒకే చుట్టగా చుట్టబడినవి" అని లాబీ వర్గాలు అంటున్నవి.

"ఇండియానుంచి వైదొలగిపోవడానికి ఒక గడువును ఈ ప్రకటనలో బ్రిటిష్‌ప్రభుత్వం బయటపెట్టినా, ప్రభుత్వాధికారాన్ని తాను ఎవరికి అప్పగించ దలచిందనే విషయాన్ని చాలా సందిగ్ధస్థితిలో పెట్టిందని కాంగ్రెసువర్గాలు అంటున్నవి.

ముస్లింలీగ్‌పై మమకారం?

ముస్లింలీగ్ కరాచీ తీర్మానంపైనేమి, అఖిల ఇండియా కాంగ్రెసు కమిటీ ఢిల్లీ తీర్మానంపైనేమి ఏ విధమైన వ్యాఖ్యానం చేయకుండా, ముస్లింలీగ్ సముచితమైన సమాధాన మివ్వటంలో తనకుగల బాధ్యతను బహు మెళకువతో బ్రిటన్ తప్పించుకొన్నదని వీరు అంటున్నారు.

ఇప్పుడు ముస్లిం లీగ్ అవలంబించిన విరోధక విధానాన్ని విమర్శించకపోగా, ప్రస్తుతం ప్రజాపరిషత్తు సంపూర్ణ ప్రాతినిధ్య సంస్థ కాదనికూడా బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించిందని వీరు సూచిస్తున్నారు.

పరోక్షంగా పాకిస్థాన్?

తుదకు, అవసరమైతే రాష్ట్రీయ ప్రభుత్వాలతో కూడా తాను రాయబారాలు నాగించగలనని బ్రిటిష్ ప్రభుత్వం పేర్కొనడంవల్ల భారతదేశాన్ని విభజించాలనే వాదనను ప్రోత్సహించడానికే అది నిర్ణయించినట్లు స్పష్టపడిందని, ఇందుమూలంగా పరోక్షంగా పరిమితమైన పాకిస్థాన్ సంస్థాపనకు అది అవకాశం కల్పించిందని రాజకీయవేత్తలు విమర్శిస్తున్నారు.

సరిహద్దు, అస్సాం రాష్ట్రాలను పాకిస్థాన్ వర్గంలో చేరవలసిందిగా బ్రిటిష్‌ప్రభుత్వం నిర్బంధపెట్టజాలనని ఈ సందర్భంలో అది వివరించినా, పరోక్షంగా పాకిస్థాన్ స్థాపనకు అది సమ్మతించినట్లు సూచించిందని వీరి అభిప్రాయం.

ఇందుమూలంగా ముస్లింలీగ్ మెజారిటీగా వున్న సింధు, బెంగాల్ రాష్ట్రాలలో రాష్ట్రీయ రాజ్యాంగవిధానాలను ముస్లింలీగ్ నిర్ణయించడానికి కూడా బ్రిటిష్‌ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని విమర్శిస్తున్నారు.

పంజాబ్‌లోనేమి, సరిహద్దు రాష్ట్రంలోనేమి ప్రస్తుతం ముస్లిం లీగ్ సాగిస్తున్న ఉద్యమంలో కేవలం రాష్ట్రీయప్రభుత్వాలను వశపరచుకొనడమే అంతర్యమని, ప్రత్యేక ప్రజాపరిషత్తు సంస్థాపించడానికోసమే ఈ రెండు రాష్ట్రాలలో కూడా తన ప్రాబల్యాన్ని వృద్ధిచేసుకోడానికోసం ముస్లిం లీగ్ ప్రాకులాడుతున్నదని అభిజ్ఞులు అంటున్నారు.

సంస్థానాధిపతులతో విడిగా ఒడంబడికలు చేసుకొనగలదని బ్రిటిష్‌ప్రభుత్వం వివరించడాన్ని కాంగ్రెసువర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నవి. 16 నెలల్లో భారతదేశంనుంచి వైదొలగిపోవడానికి ఒకవైపున ఆమోదిస్తూ, మరొక వైపున భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో తన ప్రాబల్యాన్ని దృఢతరం చేసుకొనడానికి బ్రిటన్ ప్రాకులాడుతున్నదని ఈ సందర్భంలో వారు సూచిస్తున్నారు.

కొత్త వైస్రాయికి బ్రిటిష్ ప్రభుత్వం ఇవ్వగల సలహాలు, తాత్కాలిక ప్రభుత్వానికి అది ఇవ్వగల అధికారాలు, దేశ శాంతి, రక్షణల దృష్ట్యా గడువులోగా తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించగల కార్యక్రమం— ఈ అంశాలన్నీ మిస్టర్ అట్లీ ప్రకటనకు గీటురాయి కాగలవని కాంగ్రెసు వర్గాలు అంటున్నవి.

కాంగ్రెసు, ముస్లిం లీగ్ నాయకుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడవవచ్చునుగాని, ముస్లిం లీగ్ వర్గాలలో అపరిమిత సంతోషం కానవస్తున్నది. తాత్కాలిక ప్రభుత్వంనుంచి తాము వైదొలగవలసిన అవసరమేమి, ప్రజాపరిషత్తులో విధిగా పాల్గొనవలసిన అగత్యమేమి బ్రిటిష్ ప్రకటనలో కానరాకపోవడమే వారి సంతసానికి కారణం.

సమాధానాన్ని సాధించడమో, లేక అది సాధించడం దుస్సాధ్యమైన పక్షంలో దాని ఫలితాలను అనుభవించడమో భారతీయులదేనని, వారికే ఆ బాధ్యత వదలివేయబడిందని అన్ని రాజకీయ వర్గాలు ఆమోదిస్తున్నవి.

ఏమైనా, కాంగ్రెసు, ముస్లిం లీగ్ హైకమాండులు సమావేశమై అట్లీ ప్రకటనను చర్చించేవరకు ఇదమిత్థంగా రాజకీయ పక్షాల అభిప్రాయం తెలియరాదు.

Telegram: "SANTHA", TRICHY. Factory: TRICHY.

Genuine Rangoon Diamonds

ఒరిజినల్ శాంతా వజ్రములు

(రిజిష్టర్డ్)



రాయల్ స్టార్ వజ్రములు

వి. పి. పి. ఆర్డర్లవిషయంలో సత్వరం వ్యవహరిస్తాము.

ప్రొప్రయిటర్: వి. పి. నరసింహులు నాయుడు

పెద్దబజారు - - - - తిరుచినాపల్లి

1946 Achievements

1946 లో సాధించిన విజయం

వ్యాపారం ద్విగుణీకృతం

పైగా మితవ్యయంలో కార్యనిర్వహణ

కొత్త జీవిత బీమావ్యాపారం రు. 58,00,000 మించినది

కొత్త జీవిత బీమావ్యాపారంపై ఆదాయం రాబడి రు. 46,00,000 మించినది

అగ్ని, ఇతర శాఖల బీమావ్యాపారంపై రాబడి రు. 10,00,000 మించినది

TRANSACTING LIFE, FIRE, AVIATION, MOTOR, MARINE, ACCIDENT & MISCELLANEOUS

వైమానిక శాఖ

అన్నిరకాల విమానాలు—కమర్షియల్ విమానాలు— ఫ్లయింగ్ క్లబ్బులవి—ప్రైవేటు యాజమాన్యంలోనివి— ... ఇతర ప్రమాదాలు ...

A TOWER OF STRENGTH

Branches cover the whole of India:
ALLAHABAD ALLEPPEY BANGALORE, BOMBAY BENARES CALCUTTA, CAWNPORE, COIMBATORE COLOMBO, GAUHATI, KARACHI, KUMBAKONAM, LAHORE, MADRAS, MADURA, MANGALORE, PATNA, RAJAHMUNDRY, SECUNDERABAD (DN)

STERLING GENERAL INSURANCE COMPANY LIMITED

స్టర్లింగ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: న్యూ ఢిల్లీ

మదరాసు ఆఫీసు: 10, లింగిచెట్టి వీధి, జి. టి. మదరాసు

రెసిడెంటు మేనేజరు: శ్రీ కే. ఎస్. రామమూర్తి

శ్రీ హింద్ హోటళ్ళు మార్కు మార్కు అంటే ముష్కు నొల్లెకొట్టి సరియైను కొని మోస పోకుడు ఆంధ్రదేశంలో మన భారతీయులే

తయారుచేసిన భారతమాతా మిస్కి ఇంగువనే కొని ఉపయోగించండి. ఎల్లచోట్లా లభిస్తుంది.

సొట్టలుపడిన పాత సామగ్రి విక్రయం

ఇత్తడి కడ్డీలతో తయారుచేయబడిన ఈ క్రింది వస్తువుల వాటి ప్రక్కనే తెలియజేసిన ధరలకు మా సొసయిటీలో అమ్మబడుతవి

(1) నీలాంజనం డజను 1 కి రు. 4-12-0 (జ్యోతి లైట్)

(2) అకర్ డజను 1 కి రు. 3-12-0

(3) జోడు కవాశి హండిల్, ఇడ్లీ పెనైగుండు, కాఫీఫిల్టర్ గుండు—మణుగు 1 కి రు. 30/- ఈ ధరలు వస్తువులను సొసయిటీలో విడుదలచేయు నాటికి మాత్రమే అమ్మకం పన్ను ప్రత్యేకం. అవసరాలకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.

తిరువళిక్కేణి మెటల్ వర్కర్స్ కో ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసయిటీ, 25/26, అరిముత్తు ఆచారి స్ట్రీట్, తిరువళిక్కేణి, మద్రాసు

నకలు వాటినిచూచి మోసపోకండి

మైత్రా ఆయుర్వేదిక్ ఇంజక్షన్స్‌నే వాడండి

ఆయుర్వేదిక్ ఇంజక్షన్సును కనిపెట్టి తయారుచేయువది వీరొక్కరే.

ఫి. మిత్ర ఆయుర్వేదిక్ ఫార్మసీ (రిజిస్టర్డ్) ఝాన్సి, (యు. పి.)

ఆంధ్ర, దత్తమండలాలకు సోల్ ఏజంట్లు:

మదన్‌మోహన్ ఆయుర్వేద వైద్యశాల, గుంటూరు

మాడరన్ శాండల్ ఆయింట్‌మెంట్

చర్మరోగ నివారిణి

ఏజంటు: పి. ఉ. ఎస్. వాసన్ 4, ఐందరుపేరి, మద్రాసు.

ఇండో-చైనా సమస్యా పరిష్కారం

శాంతియుతంగా జరగాలని ఫ్రెంచి ప్రధాని ఆశ

పారిస్, ఫిబ్రవరి 20—

త్వరలో ఇండో-చైనా సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదని ఆశించ తగినంతగా అక్కడ మిలిటరీ చర్యలు సాగుతున్నవని ఫ్రెంచి ప్రధానమంత్రి పాల్ రమడీర్ నేడు ప్రకటించాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ఉత్తరాన హానోయ్, హ్యూలు, అన్నాం తీరంలోని టూరేన్‌లు ఫ్రెంచివారి స్వాధీనంలో వున్నాయి కొంచెం కొంచెంగా ఇండో-చైనాను వశపరచుకోవాలని మన తలంపుగాదు. ఫ్రెంచి సైనికుల, పౌరుల భద్రతకోసమే ఈ చర్యల్ని తీసుకుంటున్నాము."

గాంధి మహాత్ముని శాంతి పర్యటన

మూడవ ఘట్టం ప్రారంభంలో కొంత విలంబన

కమలాపూర్ (త్రిపుర), ఫిబ్రవరి 21—

గాంధిమహాత్ముడు ఫిబ్రవరి 24న హేమచార్ చేరగానే కొద్దిరోజులపాటు విశ్రాంతి పుచ్చుకుంటారని రూఢిగా తెలుస్తున్నది. అందుచేత ఆయన పర్యటన మూడవఘట్టం ప్రారంభం కావడానికి కొంత విలంబన జరగక తప్పకపోవచ్చు హేమచార్‌లో మిస్టర్ ఫజ్లుల్‌హక్ గాంధీ మహాత్మునితో ముచ్చటించ నున్నారని తెలియవచ్చింది.

గాంధిమహాత్ముడు వచ్చేనెలలో ఒకనాడు అక్కడి నుంచి పయనిస్తారని ఊహిస్తున్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 23, ఆదివారం

కొన్ని పేచీలు

"ఇన్నేళ్లుగా మన రక్తమాంసాల్ని పీలుస్తున్న బ్రిటిష్ జాతి—ఇంతకాలంగా మనల్ని దోచుకు తింటున్న బ్రిటిష్‌జాతి—ఇప్పటికీ తన ఆశను పూర్తిగా చంపుకోలేము; తన పట్టును పూర్తిగా వదలలేము. ఏదో ఒక పేచీ పెట్టాలని, ఏదో ఒక మెలిక వెయ్యాలని, తాను తొలగినా, తనకు కొంత పలుకుబడి కావాలని ప్రయత్నించక మానదు".

—అట్లీ ప్రకటనను ఆహ్వానిస్తూనే నిన్నటి సంపాదకీయంలో మేము ఈ హెచ్చరికను చేశాము.

ఈ హెచ్చరిక చేయవలసిన అగత్యం ఎంతైనా కలదని ప్రధాని అట్లీ ప్రకటనను స్థూలంగా పరిశీలించిన వారికైనా ప్రత్యేకంగా చెప్ప నవసరంలేదు.

ఇక, ఇండియానుంచి వైదొలగక తప్పనందున రాజ్యాధికారాన్ని భారతీయులకు అప్పగించడానికి అది ఒక గడువును పేర్కొన్నప్పటికీ, ఆ రాజ్యాధికారాన్ని ఎవరికి అప్పగించడం అనే విషయంలో—నిన్నటి సంపాదకీయంలోనే మేము సూచించినట్టు—ఒక పేచీని. లేదా, ఒక మెలికిని అది పెట్టింది.

యావద్భారతంపైన ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బ్రిటన్‌కు నేడు ఆధికార్య మున్నది. అంచేత అది తాను వైదొలగుతున్నప్పుడు యావద్భారతంపై తనకుగల అధికారాన్ని యావద్భారత కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం న్యాయం; ధర్మం. ఇంతే కాదు. భారతదేశ సర్వతోముఖ పురోభివృద్ధిని బ్రిటన్ లక్షిస్తుంటే, ప్రపంచశాంతి రక్షణలో అది ప్రధాన పాత్రను నిర్వహించాలని బ్రిటన్ ఆకాంక్షిస్తుంటే—ఇదే తమ లక్ష్యమని, ఇది తప్ప వేరు తమ ఆకాంక్ష కాదని ఇటీవలనే బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ ఉద్ఘాటించి వున్నాడు—రాష్ట్రాలకు ఎంత అధికంగా స్వపరిపాలనాధికారాల నిచ్చినా, భారతదేశం సమైక్యతకు ఎంతమాత్రం భంగం వాటిల్లరాదు. అమాత్య ప్రణాళికలో ఈ విషయాన్ని గుర్తించడం జరిగింది కూడా. విభాగిత భారతావని ఆత్మరక్షణ చేసుకోలేదు సరిగదా, అభ్యున్నతి నందలేదని ఆ ప్రణాళిక స్పష్టంగా—నిష్కర్షగా ఉద్ఘోషించింది.

అయినప్పటికీ, ఇప్పటి ప్రకటనను చూస్తే, రాజ్యాధికారాన్ని భారత కేంద్రప్రభుత్వానికే కాకుండా, కొన్నికొన్ని చోట్ల రాష్ట్రీయ ప్రభుత్వాలకు అప్పగించడం గాని, ఇతర విధాల ఇతరులకు అప్పగించడం గాని సంభవమని తోస్తున్నది.

సింధు, బెంగాల్ రాష్ట్రాలలో నేడు లీగ్ ప్రభుత్వాలు కలవు గనక, ఆ రాష్ట్రీయప్రభుత్వాలకు రాజ్యాధికారాన్ని అప్పగించినా, పంజాబ్, సరిహద్దు రాష్ట్రాలలో ముస్లిములకు మెజారిటీ కలదు గనక, అక్కడ రాజ్యాధికారాన్ని లీగ్‌కు కట్టబెట్టినా, అంతకంటె భారతదేశ సమైక్యతకు విఘాతం వుండబోదు.

ఈ విధంగా బ్రిటిష్ ఇండియాలో కొన్ని చోట్ల రాజ్యాధికారాన్ని రాష్ట్రాలకు అప్పగించి, ప్రధాని అట్లీ ప్రకటన సూచిస్తున్నట్టు స్వదేశ సంస్థానాలతో విడి విడిగా బ్రిటన్ ఒడంబడికలను కూడా చేసుకొనడం తటస్థిస్తే, అఖిలభారతావనిలో ఒక హిందుస్థాన్, ఒక పాకిస్థాన్, ఒక రాజస్థాన్ ఏర్పడుతుంది. దానితో బ్రిటన్ పేరుకు వైదొలగిపోయినా, నిజానికి దాని జోక్యం తగ్గదు; దాని పలుకుబడి తగ్గదు.

ఇంతే కాదు. భారత జాతీయవాదులు ముస్లిం లీగ్‌తో ఎంతగా సామరస్యాన్ని కోరినా—ఎంతగా సమాధానానికి యత్నించినా—కొన్ని కొన్ని చోట్ల, కొన్ని కొన్ని సందర్భాలలో రాష్ట్రాలకు రాజ్యాధికారాన్ని అప్పగించిపోవడం సంభవమైనంతవరకు అది (లీగ్) తన ప్రస్తుత వైఖరిని విడనాడబోదు.

లీగ్ కలిసి రాకపోవడానికి వీలుంచి, కాంగ్రెసు ముస్లింలీగ్‌లు ఇప్పటికైనా ఒక మాటకు రాగలవని తాము ఆశిస్తున్నామని అట్లీ ప్రధాని ప్రకటించడంలో అర్థంలేదు.

ఈ విధంగా ఇప్పుడు జరిగిన ఈ ప్రకటనలో పేచీలు, మెలికలు వున్నప్పటికీ, 1948 జూన్‌నెలలోగా బ్రిటన్ వైదొలగిపోనున్నదని గడువుపెట్టడం మాత్రం హర్షించదగిన విషయం.

భారత రాజకీయపక్షాల మధ్య రాయబారాలలో ఇంతవరకు తాము వాస్తవిక స్వాతంత్ర్యాన్ని గురించి వాస్తవిక సమాధానాన్ని కుదుర్చుకొనబోతున్నామనే భావం రాలేదు. అది రావడానికి అట్లీ ప్రధాని ప్రకటన ఉపకరించవచ్చు.

బ్రిటన్ ఏ పేచీలు పెట్టినా, ఏ మెలికలు వేసినా, మనం సంకుచిత దృష్టిని విడనాడితే, పాక్షిక ప్రయోజనాలను పోనాడితే, 1948 జూన్ వరకు ఆగనవసరం లేకుండానే మనం స్వాతంత్ర్యాన్ని పొందగలము.

గడువు నాటికి సమాధానం కుదరకపోతే

భారతసమస్య మిత్రరాజ్యసమితికి ప్రతిపాదించ బడగలదా?

("ఆంధ్ర ప్రభ" వాషింగ్టన్ విలేఖరి)

న్యూయార్క్, ఫిబ్రవరి 22—

గతరాత్రి మిస్టర్ అట్లీ భారత సమస్యపైచేసిన ప్రకటన, అమెరికాకు భారతరాయబారి మిస్టర్ అసఫాలీ ఆగమనం నేడు ప్రముఖంగా పత్రికలలో ప్రకటింపబడినవి రేడియో బ్రాడ్‌కాస్టులో కూడా ముందు ఈ వార్తేవుంది.

అయితే ఇందుపై వ్యాఖ్యానం చేయడానికి పత్రికలకు తగు వ్యవధి లేకపోయింది

లాగార్డియాలో విమానంనుంచి దిగి నేడే మిస్టర్ అసఫాలీ నరాసరి వాషింగ్‌టన్ వెళ్లాడు. ఆయనకూడా మిస్టర్ అట్లీ ప్రకటనపై వ్యాఖ్యానం చేయలేదు. న్యూయార్క్‌లో మిస్టర్ అసఫాలీకి కొంతమంది భారతీయులు స్వాగత మిచ్చారుగాని, ఈ సభకు అమెరికన్ అధికారులెవ్వరూ హాజరుకాలేదు. వాషింగ్‌టన్‌లో మిస్టర్ అసఫాలీకి స్వాగతమివ్వడానికై అమెరికన్ విదేశాంగశాఖ బ్రహ్మాండమైన ఏర్పాట్లుచేస్తున్నది.

మిత్రరాజ్య సమితి పౌరసత్వాల ఉపసంఘానికి భారత ప్రతినిధిగా వచ్చిన శ్రీమతి హంసమెహతా ఇలా అన్నది:—

"బ్రిటిష్ ప్రధాని ప్రకటన అత్యంత సాహసమైనది. చిరకాలంగా భారతీయులు వాంఛిస్తున్నదీ ప్రకటననే. వలానా తేదీనుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించగలదని ఈ ప్రకటన పేర్కొంటున్నది. అనగా ఆ గడువు వచ్చేలోగా భారతదేశంలోని వివిధ రాజకీయ పక్షాలకలసి సమైక్యతతో ఒక కేంద్రప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసివుందన్నమాట.

"ఆ గడువులోగా భారతీయులు ఏకాభిప్రాయానికి రాజాలకపోతే, అది అత్యంతవిషాదకరమైనదే కాగలదు."

మిస్టర్ అట్లీ ప్రకటనలో ఏమైనా లోపాలున్నవని మీరు భావిస్తున్నారాఅని ప్రశ్నింపగా శ్రీమతి హంసమెహతా ఇలా అన్నది:—

"కొత్త భారత ప్రభుత్వ నిర్మాణానికికూడా అమాత్య ప్రణాళికనే ప్రాతిపదికగా భారతీయులు స్వీకరించాలని బ్రిటన్ భావిస్తున్నది. ఇందుమూలంగా అత్యవసర పరిస్థితులలో మిస్టర్ అట్లీ ప్రకటనను మార్పుచేసుకొనడానికి బ్రిటన్ ప్రయత్నించవచ్చు"

ఒకవేళ బ్రిటన్‌లో కన్సర్వేటివులు అధికారంలోనికి వచ్చినట్టయితే, అప్పుడు పరిస్థితి ఎలా వుండగలదని ప్రశ్నింపగా, కొంతకాలందాకా లేబర్ ప్రభుత్వం తప్పక అధికారంలో వుండగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీమతి హంసమెహతా అన్నది.

1948 జూన్‌నెల నాటికికూడా భారతీయులు సమాధానానికి రాజాలకపోతే పాలస్తీనాసమస్యను వలెనే భారతసమస్యనుకూడా మిత్రరాజ్యసమితికి బ్రిటన్ ప్రతిపాదించగల అవకాశాన్ని గురించి ముచ్చటిస్తూ బ్రిటన్‌గాని మరొక దేశంగాని కాంగ్రెసు ముస్లిం లీగ్‌లకు సమాధానం కుదరని పక్షంలో భారతదేశంలో అంతర్యుద్ధం ప్రారంభం కాగలదనే కారణంతో ఈ సమస్యను మిత్రరాజ్యసమితికి ప్రతిపాదించే అధికారం వున్నదని శ్రీమతి మెహతా ఆమోదించింది.

1వ పేజీ తరువాయి

వైస్రాయితో విభేదాలు

అని చేయాపట్టిన ప్రకటన యుక్తాయుక్తాలను నిరూపించదగు సంఘటనలు జరుగతవేమో పరిశీలించడంగాని కొత్తవైస్రాయికి బహుశా కిదపటి వైస్రాయికి కర్తవ్యం కాగలదు.

"బర్తరఫ్" సరియైన మాటకాదు

లార్డ్స్ సభలో వేవెల్ ప్రకటన చెయ్యవచ్చు

లండన్, ఫిబ్రవరి 21—

ఒక పక్షం రోజులుగా బ్రిటిష్ పత్రికలు ప్రధానంగా ప్రకటిస్తూవచ్చిన బొగ్గు-విద్యుచ్ఛక్తి విషయిక సమస్య స్థానే ఇండియాపై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన చారిత్రిక ప్రకటనను, ఆ ప్రకటనపై రేగుతున్న వ్యాఖ్యానాలను ప్రకటిస్తున్నవి.

"బ్రిటన్ నిష్క్రమణానికి ఇంతకంటె మరొక తార్కాణంలేదు" అని "డెయిలీ హెరాల్డు" రాజకీయవిలేఖరి ఎర్నెస్ట్ జా వ్రాస్తున్నాడు. ఇది భారత రాజకీయ నాయకులకు సవాల్ అని, లార్డ్ వేవెల్ అతిక్లిష్టకాలంలో తన బాధ్యతను సమర్థతతో నిర్వహించాడనీ, అయితే మౌంట్‌బాటెన్ నూతనవైఖరి, దృక్పథాలకారణంగా ఈ అధికారం మార్పు సత్వరంగా జరగదగు పరిస్థితి నెలకొనవచ్చుననీ ఇతడు వ్రాస్తున్నాడు.

'డెయిలీ ఎక్స్‌ప్రెస్' వ్యాఖ్య

లార్డ్ వేవెల్ ఉద్యోగం విరమణ ప్రతికి "బర్తరఫ్" అని ఉపయోగించరాదని ప్రభుత్వ వర్గాలు అన్నట్లు "డెయిలీ ఎక్స్‌ప్రెస్" రాజకీయ విలేఖరి గై ఈడెన్ వ్రాస్తున్నాడు.

తన ఉద్యోగం తాత్కాలికమైనదనే లార్డ్ వేవెల్ ఎప్పుడూకూడా భావిస్తూవచ్చాడనీ, ప్రభుత్వం వైస్రాయిని మార్చడానికి ఇది యుక్తసమయంగా భావించిందనీ ఇతడు వ్రాస్తున్నాడు.

అయితే, ఇండియాపట్ల బ్రిటన్ అనుసరిస్తున్న విధానంతో లార్డ్ వేవెల్ బాలరోజులుగా ఏకీభవించలేకపోతున్నమాట వాస్తవమేననీ, ఉద్యోగభారంనుంచి తప్పించవలసినదిగా పెక్కుమాసాలకు పూర్వమే ఇతడు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నదని కూడా ఇతడు వ్రాస్తున్నాడు.

లార్డ్ వేవెల్‌కు కొత్తగా లభించిన హోదాను పురస్కరించుకొని, లార్డ్స్ సభలో తన రాజీనామాకారణాలపై ఒక ప్రకటన చెయ్యడానికి ఆయనకు ఆభ్యంతరమేమీ లేదని కూడా ఇతడు తెలుపుతున్నాడు. (గ్లోబ్)

వైస్రాయి మార్పు ఒక్కటే అతిముఖ్యం

మిస్టర్ అట్లీ ప్రకటనపై కాంగ్రెసు ప్రముఖుని అభిప్రాయం

అలహాబాదు, ఫిబ్రవరి 22—

"ఇండియానుంచి బ్రిటన్ వైదొలగగల గడువును బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించడం అతి సాహసమైన కార్యమే. అయితే, ఎంతవరకు ఈ ప్రకటనకు కట్టుబడి అది వ్యవహరించగలదన్నదే ఇప్పుడు ప్రధాన సమస్య" అని బ్రిటిష్ ప్రధాని అట్లీ గురువారంనాడు చేసిన ప్రకటనపై యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో ముచ్చటిస్తూ కాంగ్రెసు హైకమాండుకు చెందిన ఒక ప్రముఖనాయకుడు ఉద్ఘాటించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:—

"తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగ్ ప్రతినిధులు వుండవచ్చునా లేదా అనే ముఖ్యసమస్యపై ఈ ప్రకటన మౌనం వహిస్తున్నది.

మరొక ముఖ్య సమస్యపైకూడా, అనగా డిశెంబరు ఆరవ తేదీ నాటి ప్రకటనను కాంగ్రెస్ ఆమోదించిందా లేదా అనే సమస్యపైకూడా ప్రకటన ఇదమిత్థంగా ఏమీ చెప్పలేదు.

"ప్రజాపరిషత్తును బహిష్కరించడానికి ముస్లింలీగ్‌చేసిన నిర్ణయంపై మిస్టర్ అట్లీ ఏమీమాట్లాడకపోవడంవల్ల ప్రజాపరిషత్తు ప్రాధాన్యం కొంత కుంచించబడింది. పైగా అన్నిపక్షాల ఆమోదాన్ని పొందగల రాజ్యాంగవిధానాన్ని ప్రజాపరిషత్తు రూపొందించాలని పదేపదే మిస్టర్ అట్లీ నొక్కిచెప్పడం కేవలం ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని విధ్వంసనచేయడమే కాగలదు."

"వైస్రాయి పదవిలో లార్డ్ వేవెల్‌కు బదులుగా లార్డ్ లూయీ మౌంట్‌బాటెన్ నియమించబడినాడు. మిస్టర్ అట్లీ చేసిన ప్రకటన ఒక్కటియే చాలా ముఖ్యమైన నిర్ణయం.

"వర్గీకరణపై ఇక వివాదా లనవసరం"

ముస్లింలీగ్ ప్రముఖుని అభిభాషణ

ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడైన ఒక ప్రముఖ ముస్లింలీగ్ నాయకుడు మిస్టర్ అట్లీ ప్రకటనపై ఇలా అన్నాడు:

"ఇక రాజ్యాంగ సమాలోచన " రాష్ట్రాల వర్గీకరణ సమస్య వివాదపూరిత సమస్యల కానవసరం లేదని తోస్తున్నది. మిస్టర్ అట్లీ ప్రకటనవల్ల అస్సాంరాష్ట్రంపై ముస్లిమ్‌లీగ్‌కు ప్రాబల్యం పూర్తిగాపోవచ్చు కాని, పంజాబ్, సరిహద్దు రాష్ట్రాలు పూర్తిగా ముస్లింలీగ్ ఆధిపత్యం క్రిందపడ గలవు"

భారతదేశానికి బ్రిటన్ అధికారాన్ని అప్పగించ పెట్టేగడువువచ్చేలోగా పంజాబులోను, సరిహద్దురాష్ట్రంలోను తిరిగి అసెంబ్లీ ఎన్నికలు జరపవలసిందిగా ముస్లింలీగ్ హైకమాండు పట్టుబట్టాలని ఇందుమూలంగా తమకు ఎట్టిప్రభుత్వం కావలెనో అక్కడి ముస్లిం ప్రజానీకం నిర్ణయించడానికి అవకాశం చేకూరగలదనికూడా ఈ లీగ్ ప్రముఖుడు అన్నాడు.

పంజాబు, సరిహద్దు రాష్ట్రాలలో తిరిగి ఎన్నికలు జరిగినట్లయితే ముస్లింలీగ్ విజయం పొందగలదని విశ్వాసం, అధికారాన్ని స్వీకరించడం తథ్యమని ముస్లింలీగ్ వర్గాలు చాలా విశ్వాసంతో వున్నారు.

మిస్టర్ అట్లీ ప్రకటనలో అధికారం ఒప్పగించ పెట్టే పద్ధతికి సంబంధించిన "పేరా" ప్రకారమే బ్రిటన్ వ్యవహరించినట్లయితే అప్పటికి బెంగాల్, పంజాబు, సింధు, సరిహద్దు బలూచిస్థానాలలో అధికారంలో వుండగల ముస్లింలీగ్ వర్గాలకే అధికారం అప్పగింపబడగలదని. అప్పుడు ఇక్కట్లను ఏ పక్షంతో ముస్లింలీగ్ పోరాడుతున్నదో ఆ పక్షం సిద్ధించినట్లేనవిఁకూడా లీగ్‌వర్గాలు అంటున్నవి

(యు. పి. ఐ.)

తాత్కాలిక ప్రభుత్వానికి కొత్త ప్రతిపత్తి

కొత్తవైస్రాయికి బ్రిటన్ చేయగల సూచనలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

నేటి ఉదయం పండిట్ నెహ్రూగారిలో తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసుసభ్యులు సమావేశమై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించారు

తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగ్ ప్రతినిధులు వుండగలరా లేదా అనే సమస్యపై ఈ ప్రకటనలో తన అభిప్రాయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం సూచించలేదనీ, ఇంతటి ముఖ్య సమస్యను అది వదలివేసిందని అభిజ్ఞులు అంటున్నారు.

ఇంతకాలం మిస్టర్ అట్లీ మౌనందాల్చినందుకు అనేక విధాలుగా విమర్శలు వస్తున్నవి

తాత్కాలిక ప్రభుత్వంనుంచి ముస్లింలీగ్‌ను వైదొలగమనడం లేబర్ ప్రభుత్వానికి కిష్టంలేదని, ఏనాటికైనా పూర్తిగా అధికారం భారతీయులకు అప్పగించబడగలదు కనుక అందాకా ముస్లిం లీగ్ తాత్కాలిక ప్రభుత్వంలో వుండడానికి కాంగ్రెసు ఉపేక్షించగలదని అది భావించిందని కొందరు అంటున్నారు.

కొత్త వైస్రాయికి బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని సూచనలు చేయగలదని, ఈ విషయమై ముస్లింలీగ్ ప్రతినిధులతో సమాలోచనలు జరిపి వారిని ప్రజాపరిషత్తులో చేరమనియో లేక కాంగ్రెసుతో సమాధానపడమనియో వత్తిడి చేయవలసిందిగా కొత్త వైస్రాయిని లేబర్ ప్రభుత్వం ఆదేశించగలదని మరికొందరు అంటున్నారు.

ఇక తాత్కాలిక ప్రభుత్వం నిజమైన మంత్రివర్గంవలె వ్యవహరించగలదని, దానికి పండిట్ నెహ్రూయే నాయకుడని, అది సమష్టిబాధ్యతతో వ్యవహరించాలని స్పష్టపరచవలసిందనికూడా లార్డ్ మౌంట్‌బాటెన్‌ను లేబర్ ప్రభుత్వం కోరవచ్చునని, ఇది ముస్లింలీగ్‌కు ఆమోదకరం కాకపోవచ్చునని ఇంకా కొందరి అభిప్రాయం.

ఎలాంటి పరిస్థితులలోను తాత్కాలిక ప్రభుత్వం వాస్తవంగా అధినివేశ ప్రభుత్వంవలె వ్యవహరించగలదని, తాత్కాలిక ప్రభుత్వసభ్యుల సమావేశానికి వైస్రాయి అధ్యక్షత వహించరాదని లేబర్‌ప్రభుత్వం స్పష్టపరచడం తథ్యమే కావచ్చు ఇందుకు ముస్లింలీగ్ సభ్యులు ఆమోదించి నట్లయితే తాత్కాలిక ప్రభుత్వంలో వుండవచ్చు లేదా దానినుంచి వారు వైదొలగక తప్పదు. ఒకవేళ లీగ్ ప్రతినిధులు తాత్కాలిక ప్రభుత్వంలో వుండడమే సంభవించినా నేటివలెగాక కొత్త సమాధానంపైనే వారు తాత్కాలిక ప్రభుత్వంలో వుండగలరనవచ్చు.

మిస్టర్ అట్లీ ప్రకటనలో తాత్కాలిక ప్రభుత్వానికి సంబంధించి ఒక్కమాటయైనా లేకపోయినా, కొత్త వైస్రాయికి లేబర్ ప్రభుత్వమివ్వగల సూచనలలో ఇది పూర్తిగా వివరించబడగలదని రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు.

ఇండియానుంచి బ్రిటన్ వైదొలగడానికి 16 నెలలు గడువు నిర్ణయించబడినా, తాత్కాలిక ప్రభుత్వంలో సర్వస్వతంత్ర మంత్రివర్గంతోవలె వ్యవహరించవలసిందిగా కొత్తవైస్రాయికి లేబర్ ప్రభుత్వం సూచన లివ్వగలదని రాజకీయవేత్తలు అంటున్నారని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

లోగడ ప్రజాపరిషత్తుపై విధింపబడిన ఆంక్షలన్నీకూడా మిస్టర్ అట్లీ ప్రకటనతో రద్దయినవని, ఇక అది శరవేగంతో తన కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి ప్రయత్నించవచ్చుననికూడా రాజకీయవేత్తల అభిప్రాయం.

నిరంతరం ప్రతిష్టంభనకు అవకాశం

అస్సాం ప్రధాని విమర్శ

గౌహతి, ఫిబ్రవరి 21—

ప్రస్తుతం భారతదేశాన్ని ఎదుర్కొన్న రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి అట్లీ ప్రకటన ఏ విధమైన మార్గాన్ని చూపడంలేదని మాత్రమే వెంటనే నేను చెప్పగల అభిప్రాయం" అని అస్సాం ప్రధాని గోపీనాథ్ బార్డొలాయ్ అన్నాడు.

పైగా మిస్టర్ అట్లీ ప్రకటన నిరంతరం భారతదేశంలో ప్రతిష్టంభన వుండడానికి అవకాశమిస్తున్నదనికూడా శ్రీ బార్డొలాయ్ అన్నాడు.

మిస్టర్ అట్లీ ప్రకటనను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పరిశీలించి, తన అభిప్రాయాన్ని ప్రకటించగలదని కూడా శ్రీ బార్డొలాయ్ అన్నాడు.

యు పి శాసనసభ్యుల నోటీసు

లక్నో, ఫిబ్రవరి 21—

బ్రిటిష్ ప్రధాని తాజా ప్రకటన రాజకీయంగా అత్యంత ముఖ్యమైనది కనుక దానిని ఫిబ్రవరి 25, 26 తేదీలలో అసెంబ్లీ చర్చించడానికి అవకాశం కల్పించాలని దాదాపు 40 మంది యు పి. అసెంబ్లీ సభ్యులు నేడు స్పీకరుకు నోటీసు అందజేశారు.

"ప్రజాబలం నాకు లేదనితోస్తే నేనే వెంటనే రాజీనామా పెడతాను": బెజవాడ సభలో ప్రకాశంగారి ప్రసంగం

(మన విలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 22—

"ఎలాంటి విపరీత పరిస్థితి సంభవించినా దానిని ఎదుర్కొనడానికోసం ప్రతినిత్యం నేను యుద్ధానికి సిద్ధమవుతున్నాను పదవులపై, అధికారంపై గల వ్యామోహంవల్లనే నాపై కొందరు విశ్వాసరాహిత్య ప్రతిపాదన చేశారు.

నేను ప్రజావిశ్వాసాన్ని కోలుపోయినానని నాకు నమ్మకం కలిగిన మరుక్షణంలో ఎవరికైనా సరే కాంగ్రెసుపార్టీ నాయకత్వం అప్పగించిపెట్టి వారితో కలిసి పనిచేయడానికి నేను సంసిద్ధంగా వున్నాను అంటూ నేటిచ్చట జరిగిన బ్రహ్మాండమైన సభలో మద్రాసు ప్రధాని శ్రీ టి. ప్రకాశం పంతులుగారు ఉపన్యసించారు.

శ్రీ ప్రకాశంగారికి అనేక సంస్థల తరపున స్వాగతపత్రాలు సమర్పింపబడినవి.

ఈ సభకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్యరంగా అధ్యక్షత వహించాడు. గత 15 రోజులనుంచి నాలుగు తెలుగు జిల్లాలలో ప్రతి మారుమూలలకు తాను వెళ్ళివచ్చానని, శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపై ఆంధ్ర ప్రజానీకానికి ఎంతటి విశ్వాసమున్నది తాను స్వయంగా గ్రహించగలిగానని ఆచార్యరంగా అన్నాడు.

తదనంతరం శ్రీ ప్రకాశంపంతులుగారు ఉపన్యసిస్తూ తనపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై సంతకాలుచేసిన శాసనసభ్యులు తనపై ఆరోపణలను రుజువుపరచవలెనని సవాల్ చేశాడు. తమను శాసనసభకు పంపిన ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయడానికి శాసనసభ్యులకు నైతికంగా ఏమాత్రం హక్కులేదనికూడా ప్రకాశంగారు అన్నారు.

ప్రజానీకం పురోభివృద్ధికై ప్రస్తుతం అధికారంలోనున్న మద్రాసు మంత్రివర్గం అమలు జరిపిన అనేక ప్రణాళికలను వివరించి, గాంధి మహాత్ముడు రూపొందించిన విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని అమలుజరపడానికి మద్రాసు మంత్రివర్గం దీక్షను పూనిందని ప్రధాని ప్రకాశంగారు అన్నారు.

పతిత గ్రామోద్ధరణకుకూడా మద్రాసు మంత్రివర్గం ప్రతిన గైకొన్నదని, మద్రాసు ప్రభుత్వం అమలులోనికి తెచ్చిన సహకారసంఘ ప్రణాళికయే గ్రామ పంచాయితీ రాజ్యసంస్థాపనకు నాందియని, మద్రాసు మంత్రివర్గం అమలుజరిపిన ఈ కార్యక్రమాన్ని పరపలించియే దానిపై ఒక నిర్ణయాన్ని చేయడం సముచితమని ప్రకాశం పంతులుగారు అన్నారు.

ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడానికై మద్రాస్ ప్రభుత్వం ఎట్టి కార్యక్రమాన్ని అమలు జరపదలచిందో వివరించి, వారికేమైనా అనుమానాలుంటే వాటిని తీర్చడానికి, తమపై ఎలాంటి పరిస్థితులలో విశ్వాసరాహిత్య ప్రతిపాదన తేబడిందో ప్రజలకు విశదీకరించడానికి తానిప్పుడు పర్యటన చేస్తున్నానని శ్రీప్రకాశంగారు అన్నారు.

ప్రజలకు అపాయకరం కాగల ఏ కార్యక్రమాన్ని తాను అమలుజరపనేలేదనీ, పైగా కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ తన చర్యలను ఇంతవరకు పూర్తిగా ఆమోదించిందనీ వివరించారు.

"రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం చట్టవిరుద్ధం కాదు"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల చేసిన తీర్మానం చట్టవిరుద్ధమైనది కాదనికూడా ప్రకాశంగారు అన్నారు.

తదనంతరం శ్రీ ప్రకాశంపంతులుగారి నాయకత్వంపై పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఆయనపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై సంతకాలు చేసిన శాసనసభ్యుల చర్యలను ఖండిస్తూ ఒక తీర్మానం ఆమోదింపబడింది.

వర్గాల సంస్థాపన పై విచారణ కమిటీ

ఆచార్య రంగా సమ్మతి

(మనవిలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 21—

"శ్రీ టి. ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై సంతకాలు చేసిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులపై ఆంధ్ర ప్రజానీకానికి కోపం పెచ్చుపెరిగిన సూచనలు కానవస్తున్నవి" అంటూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య రంగా నేడొక ప్రకటన చేశాడు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా ఆచార్య రంగా వివరించాడు:

"ప్రతిచోటా శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపై సంపూర్ణవిశ్వాసం ప్రకటింపబడుతున్నది అసెంబ్లీ సభ్యులపై కాంగ్రెస్ సంస్థలో ఏ విధంగా విభేదించబడినదో పూర్తిగా తెలియక, ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై సంతకాలుచేసిన అసెంబ్లీ సభ్యులపై డిసిప్లినరీ చర్య తీసుకొననందుకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాన్నికూడా ఆంధ్ర ప్రజానీకం విమర్శిస్తున్నారు. విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలలో 10 రోజులపాటు పర్యటన చేసినపిదప నాకు కలిగిన అభిప్రాయాన్ని పైన వివరించాను.

"ఈ పరిస్థితులలో దేశసౌభాగ్యాన్ని, మద్రాసు రాష్ట్రప్రజల అభిప్రాయాన్ని గుర్తించి శ్రీ ప్రకాశంగారి నాయకత్వం క్రింద సేవచేయడానికి మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నిశ్చయించడం సముచితం కాగలదు.

"జాతీయ రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు నలుగురు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకులైన తాను ఎరిగిన ఒక ఉపసంఘాన్ని నియమించి ప్రస్తుత ప్రతిష్టంభనను నివారించడానికై కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి ఈ ఉపసంఘం సలహా నివ్వగలదని ప్రధాని ప్రకాశంగారు ప్రకటించినందుకు నేను చాలా సంతసిస్తున్నాను."

లండన్, ఫిబ్రవరి 21—

మెల్‌బోర్నులో మార్చి 4వ తేదీన జరుగబోయే యూనివర్సిటీ కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడానికి లండన్ సందర్శనకై వచ్చిన యూదు ప్రతినిధులు ముందువారంలో బయలుదేరగలరు.

కాంగ్రెసుపార్టీ సభను ఏర్పాటు చేస్తూ ప్రకాశంగారి ప్రకటన

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యుల సలహాకు భిన్నంగా వున్నదనే

(మన విలేఖరి)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21—

ఇటీవల ప్రధాని ప్రకాశం ఢిల్లీవచ్చి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యులతో సమాలోచనలు జరిపినప్పుడు సరిగా ఏమి జరిగినదో మద్రాసు పత్రికలు ప్రకటించకపోయినందున ఢిల్లీలోని రాజకీయవర్గాలు ఆశ్చర్యం చెందుతున్నవి.

మద్రాసు మంత్రివర్గ వ్యవహారాలను పరిష్కరించే విషయమై ప్రధాని ప్రకాశంగారికి కాంగ్రెస్ పెద్దలు ఏమి సలహా లిచ్చారు?

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యులు సర్దార్ పటేల్, రాజెన్‌బాబు, మౌలానా ఆజాద్ ప్రత్యేకంగా మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలను పరిశీలించేందుకు, మద్రాసు ప్రధాని ప్రకాశంగారు చెప్పనున్న విషయాలను వినేందుకుగాను సమావేశమైనారు. ఈ సభలో ప్రత్యేక ఆహ్వానంపై పండిట్ నెహ్రూకూడా పాల్గొన్నాడని అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రధాని ప్రకాశంగారి వాదనను విన్నపిదప తనపై తేబడిన విశ్వాసరాహిత్య ప్రతిపాదనను ఎదుర్కొనవలసిందని ప్రకాశంగారికి పార్లమెంటరీ బోర్డు సలహా నివ్వలేదనికూడా తెలుస్తున్నది. ఇందుకు ప్రధాని ప్రకాశంగారు సమాధానమిస్తూ మద్రాసు వెళ్లిన పిదప తాను ఈవిషయమై నిర్ణయం చేయగలనని అన్నాడట. తుదకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యులకు తాను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటుచేయబోవడంలేదనే అభిప్రాయాన్ని ప్రధాని ప్రకాశం కల్పించినాడని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రధాని ప్రకాశం మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటుచేస్తున్నాడో లేదో తెలుసుకొనడానికై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను చర్చించేందుకై లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటు చేయవలసిందిగా ప్రకాశంగారికి కాంగ్రెసు దర్శి శ్రీ శంకరరావు తంతి విచ్చినాడని తెలిసింది.

అంచేత కాంగ్రెసు హైకమాండుకు పైనే తుదకు లెజిస్లేచర్ పార్టీ సభను ప్రధాని ప్రకాశం నిర్ణయించినాడని చెప్పవచ్చు.

అయితే ఈ సందర్భంలో ప్రకాశంగారు చేసిన ప్రకటన బహు చిత్రంగావుంది.

ఆ ప్రకటనలో "విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించి కొందరు సభ్యులు పంపిన నోటీసును గురించి చర్చించేందుకై" లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటుచేస్తున్నట్టు ప్రధాని ప్రకాశంగారు పేర్కొన్నారు "విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించి చర్చించేందుకై" పార్టీ సభను ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెసు హైకమాండు ఆదేశించగా, తన ప్రకటనలో పైరీతిగా ప్రధాని ప్రకాశంగారు పేర్కొనడం ఇక్కడి రాజకీయ వర్గాలలో ఆశ్చర్యం కల్గించింది.

కాంగ్రెసు కార్యదర్శి మద్రాసు రాగలడట

ఫిబ్రవరి 28 వ తేదీన శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించి చర్చించేందుకై ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభకు హాజరుకావడానికై అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శిని మద్రాసుకు పంపవలెనా అనే విషయమై రేపు అలహాబాదులో సమావేశం కానున్న రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుల, కార్యదర్శుల సమావేశం చర్చించి ఒకనిర్ణయాన్ని చేయగలదని ఢిల్లీలోని అఖిలభారత కాంగ్రెసు కార్యాలయంలో విచారించగా తెలిసింది.

సాధ్యమైనంత తొందరగా లెజిస్లేచర్ పార్టీ సభను ఏర్పాటుచేయవలసిందిగా ప్రధాని ప్రకాశంగారికి అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయం ఒక తంతినికూడా పంపినట్టు తెలిసింది.

తనకుగాని, ఢిల్లీలోని అఖిలభారత కాంగ్రెసు సంఘం కార్యాలయానికిగాని తనపై విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ కొందరు కాంగ్రెసు పార్టీ సభ్యుల సంతకాలుగల పిటిషన్ అందలేదని ప్రకాశంగారు ప్రకటనచేసిన పిదప అఖిలభారత కాంగ్రెసు సంఘం కార్యాలయానికి ఆ పిటిషన్ అందినట్టుకూడా తెలిసింది.

(ఏ పి ఐ.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశం

మద్రాసులో ఫిబ్రవరి 27 వ తేదీన జరపడానికి నిర్ణయం

బెజవాడ, ఫిబ్రవరి 21—

ప్రధాని ప్రకాశంపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనవల్ల ఏర్పడిన పరిస్థితినిగురించి చర్చించడానికై మద్రాసులో ఫిబ్రవరి 27వ తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం అత్యవసరసమావేశం ఏర్పాటుచేయబడినట్లు కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య రంగా నేడొక ప్రకటన చేశాడు.

ఈ ప్రకటనలో అన్నిరకాలుగాను రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులందరు సకాలానికి హాజరు కావలసిందని కూడా ఈ ప్రకటనలో ఆచార్య రంగా విన్నవించాడు.

ఇండొనీసియాలో తిరిగి యుద్ధం సంభవమా?

ఒడంబడికను రిపబ్లికన్ ప్రభుత్వం భంగపరిచినదని డచ్ సేనాని ఆరోపణ

హేగ్, ఫిబ్రవరి 21—

నిన్న డచ్ పార్లమెంటు సమావేశంలో 1947 యుద్ధ బడ్జెట్టుపై చర్చ జరిగినప్పుడు, డచ్ యుద్ధశాఖామంత్రి లెఫ్టినెంట్ కర్నల్ అలెగ్జాండర్ ఫీవెజ్ యిలా అన్నాడు: "నెదర్లాండ్స్ ఈస్టిండీస్‌లో యుద్ధవిరామ సంధిసూత్రాలు అతిక్రమించబడుతూనేవుంటే సైనికచర్యలు తీసుకోబడవలసి వుంటుంది. ఇండొనీసియాలో ఎట్టిచర్యకైనా అక్కడ తగినన్ని డచ్ సైన్యాలు కలవు."

డచ్ యుద్ధశాఖామంత్రి ఇంకా యిలా అన్నాడు: "నెదర్లాండ్స్ ఈస్టిండీస్‌లో డచ్ సర్వసైన్యాధ్యక్షుడు పాన్‌స్పూర్ ఇండొనీసియాలో రక్తపాతం జరగాలని కోరడంలేదు."

కమ్యూనిస్టు సభ్యుడు ఏ. జె. కోజెమన్స్ యిలా అన్నాడు: "ఇండొనీసియాపై మిలిటరీ వొత్తిడి తేవాలని జనరల్ పాన్‌స్పూర్ ఇటీవల పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నాడు. ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో డచ్ ప్రభుత్వం శాంతియుతంగా ఒడంబడిక చేసుకోవాలనే ప్రయత్నాలకు ఇది విరుద్ధం."

కోజెమన్స్ విమర్శకు లెఫ్టినెంట్ కర్నల్ ఫీవెజ్ సమాధానమిస్తూ యిలా అన్నాడు: "డచ్ ప్రభుత్వానికి జనరల్ స్పూర్‌లో పరిపూర్ణ విశ్వాసంకలదు. అతడు రక్తపాతాన్నే కోరేవాడైతే ప్రభుత్వానికి అతడిలో విశ్వాసం వుండడం జరగదు. అయితే, యుద్ధవిరామసంధి సూత్రాలు భగ్నపరచబడితే చర్యలు తీసుకోవలసి వుంటుంది."

ఇండొనీసియాపట్ల డచ్ ప్రభుత్వ వైఖరి

ఒక డచ్ ప్రభుత్వ ప్రకటన యీ క్రిందివిధంగా తెల్పుతున్నది:

ఇండొనీసియా రిపబ్లిక్ చేతులలో నిజానికి ఎంత అధికారం కలదనేది ప్రధానవిషయంకాదు.

లింగద్‌జతి ఒడంబడికకు ప్రాతిపదికగా ఇండొనీసియా ప్రభుత్వాన్ని గుర్తించడమే దానియందు డచ్ ప్రభుత్వానికి విశ్వాసం కలదనడానికి నిదర్శనం. దానితో శాంతియుతంగా ఒడంబడిక చేసుకోవాలని డచ్ కోరిక అనడానికి కూడా అది నిదర్శనం.

"ఇండొనీసియాలో నూతన రాజ్యాంగ విధానం అమలుజరుపబడేవరకు, ఇండొనీసియా ప్రభుత్వం తనలో వుంచబడిన విశ్వాసాన్ని సద్వినియోగం చేసుకొనేవరకు డచ్ ప్రభుత్వానికి ఇండొనీసియాపై బాధ్యత వుండగలదు. అందుచేతనే, ఇండొనీసియాలో డచ్ ప్రభుత్వం తగినన్ని సైన్యాల్ని వుంచింది."

సరిహద్దురాష్ట్ర ప్రధాని భవంతిపై రాళ్లవర్షం

ముస్లిం లీగర్ల దౌష్ట్యం

పెషావర్, ఫిబ్రవరి 21—

పెషావర్ పరిస్థితుల విషయమై సరిహద్దు ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటిం…

… పెషావర్ నగరంలో ఒక ముస్లిమ్ … జరిగిన పిమ్మట సభ్యులు ఊరే… ఇంటివైపు వచ్చారు. త్రోవలో … తాలిగుమ్మందాటి లోపల ప్రవే… ప్రయోగం చేయబడ్డది. … పినవారిలో కొందరు … మలు మున్నగు ఆయుధాలను ధరించి ఇంటిదగ్గర చేరిన పిమ్మట రాళ్లతో … మోటారు పగులగొట్టడం … సైనికదళాలువచ్చి వారిని చెదర…

నాయకుని అరెస్టు

పెషావర్, ఫిబ్రవరి 21—

… సందర్భంలో ఇంతవరకు … మంది అరెస్టయ్యారు.

… రాష్ట్ర ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు … ఖాన్ అరెస్టుకు పిమ్మట … వారిని చెదరగొట్టుటకు పోలీసులు … ప్రయోగం చేయవలసివచ్చింది. కాని, … గుంపు ఊరేగుతూవచ్చినందున … చేసి 55 మందిని అరెస్టుచేశారు.

ప్రభుత్వ ప్రకటన

… సందర్భంలో సరిహద్దు రాష్ట్ర … ఈ క్రింది విధంగా ప్రకటించారు:- … 18 వ తేదీని కొందరు ముస్లింలీగ్‌వారు … కమీషనర్ దగ్గరకువచ్చి … (పిల్లుయవతి) ని అమృతసరం … ఒక దరఖాస్తు అందజేసి తిరిగి … త్రోవలో కొందరు హిందువుల దుకా… కొల్లగొట్టారు. ఈ సంఘర్షణలో పది … గాయపడ్డారు. అంతట పోలీసువారు 17 … అరెస్టుచేశారు.

… రోజు ఉదయం జిల్లామేజిస్ట్రేటు 144 వ … ప్రయోగించారు.

… సరిహద్దు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు … అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ పోలీసురాణా దగ్గిర … ఒక జనసమూహంలో ప్రవచం గిస్తూ, … వ సెక్షన్‌ను ధిక్కరించదలచానని చెప్పగా … కూడావున్న అక్బర్‌ఖాన్, పీర్ … మ్మద్‌లను అరెస్టుచేశారు. బాష్పవాయు … గంవల్ల గుంపును చెదరగొట్టారు.

మద్రాసు ఫిబ్రవరి 21—

చెన్నరాష్ట్రీయ ప్రారంభ ఉపాధ్యాయ మహాసభ మార్చి 1, 2 తేదీలలో పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యస్. చట్టనాద కరైయాలర్‌గారి అధ్యక్షతను జరుగుతుంది. స్వదేశమిత్రన్ సంపాదకులు శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్‌గారు సభను ప్రారంభించేస్తారు. ఫిబ్రవరి 25 తేదీలోగా తీర్మానాలు, విరాళాలు పంపేవారు పంపవలెనని ప్రచురణ కార్యోద్యోగి ప్రకటిస్తున్నారు.

టెక్కలి, ఫిబ్రవరి 16—

ఒరిస్సా ప్రభుత్వం 1941 లో గంజాం ఏజన్సీలో ప్రవేశించరాదని శ్రీ మలిపెద్ది కృష్ణమూర్తిగారిపై జారీ చేసిన నిషేధపుటుత్తరువు యిప్పుడు రద్దుచేశారు గాన శ్రీ కృష్ణమూర్తిగారు దానిమీద వెనుకటివలెనే కాంగ్రెసుప్రచారం ఏజన్సీ ప్రాంతాలలోకూడా కొనసాగిస్తున్నారు.

(5 వ కాలం తరువాయి)

చేరిన తక్షణమే గాని, త్వరలోనేగాని తన నిర్ణయాలను చెయ్యవలసి వుంటుంది.

"అమాత్య ప్రణాళికపై బ్రిటన్ వెలువరించిన వైట్ పేపర్‌లో ఇండియా విభజన సైనిక దృష్ట్యానేమి, ఆర్థిక దృష్ట్యానేమి ఆచరణకు అసాధ్యమైనందున అసంభవమని తెలుపబడింది. ఇప్పుడు విభజనకు ఏ ఏర్పాటు చెయ్యకుండానే అధికారాన్ని కొన్నివర్గాలకు వప్పగించివేసి వైదొలగుతామని ప్రభుత్వం అంటున్నది. ఈ వర్గాలను ఫలానా అని నిరూపించలేదు. ఇవి రాష్ట్రాలుకావచ్చు. లేదా సంస్థానాలు కావచ్చు.

"క్రమకు, కాలయాపనకు ఓర్చి పరిష్కార మార్గాన్ని యోచించడానికి మారుగా ఇట్టి ఏర్పాటు ఏదో ఆర్థికంగా గాని, రక్షణ విషయకంగాగాని ఆచరణసాధ్యం కాగలదనే బ్రిటిష్ ప్రభుత్వం యోచిస్తున్నదా అని నా సందేహం."

ఆలోచించిగాని ఏమీ చెప్పలేనని మిస్టర్ జిన్నా

కరాచీ, ఫిబ్రవరి 20—

పార్లమెంటులో ప్రధాని అట్లీ చేసిన ప్రకటనపై మీ అభిప్రాయమేమిటని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నించగా, మిస్టర్ జిన్నా యిలా అన్నాడు:

"బ్రిటిష్ ప్రకటనను పూర్తిగా చూడనిదే ఏ సంగతీ చెప్పజాలను.

"బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన అత్యంత ప్రధానమైనదిగా కానవస్తున్నది. దానిపై నేనుగాని, ముస్లిం లీగ్‌గాని ఏ అభిప్రాయాన్నయినా ప్రకటించడానికి ముందు దానిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించడం అవసరం.

"ఈ విషయమై యోచించి, సాధ్యమైనంత త్వరలో మేము సముచిత మనుకునే చర్య తీసుకోగలము."

"ఇక, జిన్నా ఒకదారికి రావచ్చు": లండన్‌లో ఆశ

అయితే, సింధు, బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు పాకిస్థాన్‌గా ఏర్పడగల అవకాశం లేకపోలేదట

లండన్, ఫిబ్రవరి 21—

ఇండియానుంచి బ్రిటిష్ సైన్యాల్ని తరలించడం వాక్కు ఒక వివేకవంతమైనమార్గం కాగలదని చాలా కాలం క్రిందటనే దృఢనమ్మకం కల అభ్యుదయ కార్మికవర్గాలవారికి మిస్టర్ అట్లీ చేసిన అస్పష్ట ప్రకటన ఏపాటి సంతృప్తి కలిగించగలదని భావించవచ్చునో అపాటి సంతృప్తి కలిగించింది.

ఏమైనా, భారతదేశాన్ని విభజించాలనే తలంపు కలవారికి ఈ ప్రకటన తిరిగి ప్రేరేపించగలదని కొందరు కార్మికపక్షం పార్లమెంటు సభ్యులు తలపోస్తున్నారు.

డబ్ల్యు. జి. కోవ్ యిలా అన్నారు: "బ్రిటిష్ ప్రభుత్వ నూతన విధాన నిర్ణయంలో అభివృద్ధి నిరోధక శక్తుల పలుకుబడి పనిచేసి వుండాలి. 1948 జూన్ నెలవరకు కాంగ్రెస్, లీగ్ విభేదాల పరిష్కారం కాకుండా వుండగలవని అభివృద్ధి నిరోధకులు ఆశిస్తున్నారు.

భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం అంతమొందుతున్నదని టోరీలు గిజగిజ కొట్టుకుంటున్నప్పటికీ, వారు తిరిగి యోచించుకున్న దానినిబట్టి ఇంకా నిరాశచేసుకోవలసిన పనిలేదని అంటున్నారు.

"పాకిస్థాన్‌ను పూర్తిగా నిరాకరించిన అమాత్య ప్రణాళికలోని వాగ్దానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం భగ్నం చేస్తున్నది. ఇక, కొత్త ప్రకటనలో భారత విభజనకు కావలసిన బీజాలు కలవు. భారత విభజనకు తిరిగి అవకాశం కల్పించబడింది."

అయితే, ఇంతవరకు తేలినదానినిబట్టి మిస్టర్ జిన్నాను బలహీనపరచగల విషయాలు ప్రభుత్వ ప్రకటనలో లేవనడానికి వీలులేదు.

వీటిలో మొదటిది వేవెల్‌ను డిస్మిస్ చెయ్యడం. "డెయిలీమెయిల్" అన్నట్లు తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్‌మంత్రులు వుండితీరాలని వేవెల్ పట్టుబట్టడంవలన ఇది జరిగింది. అంతేకాక, పండిట్ నెహ్రూకు సన్నిహిత మిత్రుడని భావించబడుతున్న మౌంట్‌బాటెన్‌ను ఇండియాలో బ్రిటిష్ అధికారానికి స్వస్తివాచకం చదవవలసిందని నియమించడం.

ఇక రెండవ విషయం, బ్రిటిష్ ప్రభుత్వాధికారం భారత కేంద్రప్రభుత్వానికి అప్పగించబడని పక్షంలో, అప్పుడు రాష్ట్రాలలో గల ప్రభుత్వాలకు అది అప్పగించ బడగలదని ప్రకటించడం. దీని అర్థం, జిన్నాకు సింధు, బెంగాల్‌లుమాత్రమే దక్కగలవని. అంతే, మిస్టర్ జిన్నా ఎంత ప్రదేశం పాకిస్థాన్‌లోకి రావాలని గొడవచేస్తున్నాడో దానిలో సగభాగమైనా ముస్లిముల అధికారంలోకి రాదన్నమాట.

పోతే, స్థిరప్రభుత్వాలులేని రాష్ట్రాలలో ఎన్నికలు జరపడం మూడవ విషయం. నేను అనుభవోపేతులైన కొందరు రాజకీయ పరిశీలకులతో ఈ విషయం ముచ్చటించగా, వారు ఇలా అన్నారు:

"రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరంగా లేనిచోట్ల కొత్త యెన్నికలను జరపవచ్చు. అయినప్పటికీకూడా, ఎన్నికల ఫలితాలు మిస్టర్ జిన్నాకు పెద్ద సంతోషం కలిగించజాలవు. ఎందుకంటే, ఎట్టి పరిస్థితులలోనూకూడా జనాబ్ జిన్నాకు సరిహద్దు, అస్సాం రాష్ట్రాలు దక్కవు."

కొందరు కార్మికపక్షం పార్లమెంటు సభ్యులు భయపడుతున్నట్లుగా ఒకవేళ జరిగితేకూడా జనాబ్ జిన్నా బెంగాల్, పంజాబ్, సింధురాష్ట్రాలను కంట్రోల్ చెయ్యగలడు. అందుచేత కేంద్ర ప్రభుత్వంలో మాత్రం ఆయనమాట చెల్లనేరదు.

భోపాల్-నెహ్రూ ఒడంబడికద్వారా సంస్థానాల సమస్యలో విషమస్థితి తొలగింది. కాంగ్రెస్‌తో సమాధానపడడానికి సంస్థానాలు నిశ్చయించుకున్న వనడంలో సందేహంలేదు. అందుచేత, టోరీలు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్‌కు, నరేంద్రమండలికి సంఘర్షణ రాగల అవకాశం లేదు.

పై విషయాల నన్నింటినీబట్టి, మిస్టర్ జిన్నా గనుక సమాధానానికి రాకపోతే తనగొయ్యి తానే త్రవ్వుకోవడం కాగలదని మంత్రివర్గంతో సన్నిహితత్వం గలవారంటున్నారు.

కాని, మిస్టర్ జిన్నా సూక్ష్మదృష్టిగల రాజకీయవేత్త గనుక ప్రజాపరిషత్తులో ప్రవేశించడానికి నిర్ణయించుకోగలడని కూడా అంటున్నారు.

ఏడురోజులపాటు దీర్ఘచర్చ తర్వాత కార్మికవివాదాల పరిష్కారం బిల్లుకు ఢిల్లీ అసెంబ్లీ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

నేడు ఢిల్లీ అసెంబ్లీలో యిప్పటికి యేడు రోజులు చర్చజరిగిన తర్వాత పారిశ్రామిక వివాద విచారణ పరిష్కారం బిల్లు అంగీకరించబడింది. 33 మంది అనుకూలంగాను, ముగ్గురు ప్రతికూలంగాను వున్నారు.

ముగ్గురు కార్మికపక్ష సభ్యులు మిస్టర్ యన్. యం. జోషీ, మిస్టర్ యస్. గురుస్వామి, మిస్ మణిబెన్‌కారా యీ బిల్లును ప్రతిఘటిస్తూ యెన్నో సవరణ లుపపాదించారు. సభవారు యేవో కొన్ని సవరణలను మాత్రం అంగీకరించారు.

బిల్లు నిబంధనలపై చర్చ ముగిసినపిదప సభాంగీకారానికై మూడవసారి బిల్లును ప్రతిపాదింపవలదని మిస్టర్ జోషీ అధ్యక్షునకు విజ్ఞప్తిచేస్తూ, దీర్ఘచర్చ అయినపిదప తిరిగి యిప్పుడే సభ్యులు అలసింతంగా బిల్లును పూర్తి చేయగోరుట న్యాయం కాదన్నారు.

కాని అధ్యక్షుడు బిల్లును అంగీకరించకుండా యిప్పుడు ఆపియుంచ నక్కరలేదని నిర్ణయించారు.

బిల్లుపై మూడవ ప్రతిపాదనమీద చర్చ జరుగుతుండగా సత్యప్రియ బెనర్జీ, డాక్టర్ జియుద్దీన్ అహమ్మద్, యన్. యం. జోషీగారలు మాట్లాడినపిదప మిస్ మణిబెన్ కారా లేచి మాట్లాడబోయే సమయంలో చర్చను యింతటితో సమాప్తి చేయవలెననే ఉపపాదన రాగా అది సఫలుకాదని, బిల్లును అంగీకరించడానికి తగినంత చర్చ జరగలేదని మిస్టర్ జోషీ అడ్డుచెప్పారు.

అధ్యక్షుడు బిల్లుపై తగినంతగా చర్చజరిగినట్లు నిర్ణయించాడు.

మిస్టర్ యన్. యం. జోషీ యీ బిల్లును అంగీకరించరాదని మాట్లాడుతూ, యిప్పుడు దేశంలో ఆర్థిక అశాంతి యే కారణంచేత యేర్పడిందో అవగాహన చేసుకోకుండా యీ బిల్లు తయారుచేయబడిందని అన్నారు. ఇందులో లోపాలెన్నో ఉన్నవి. కార్మికుల ప్రాథమిక స్వత్వాలను గమనించలేదు.

ప్రభుత్వంవారు యీ దేశంలో ఉత్పత్తికి భంగం కలుగకుండా చేయవలెనని ఆతురతతో ఉండడం న్యాయమే. కాని భారత ప్రభుత్వం కాలం యే విధంగా ఉందో గమనించకుండా తగాదా పరిష్కారానికి మధ్యవర్తి నియామకాన్ని సూచిస్తూ సమ్మెలు అక్రమమని విధింప బూనారు. గత మహాసంగ్రామం మూలాన దేశంలో ప్రపంచం అంతటిలోవలెనే అశాంతి యేర్పడింది. ఈ దేశంలో యుద్ధానికి తోడు స్వాతంత్ర్య సంరంభం కూడా దానికి తోడ్పడింది. భారతదేశానికి స్వాతంత్ర్యం కావలెనని కోరేటప్పుడే కార్మికులు ఆర్థిక స్వాతంత్ర్యం కావలెనని కోరడం తప్పా? కార్మికులకు యజమానులకు తగాదావచ్చినప్పుడు నిర్బంధంగా మధ్యవర్తి పరిష్కారానికి దింపడం దేనికని ఆయన అడిగారు.

బలవంతంగా మధ్యవర్తి పరిష్కారానికి ఒప్పుకోవలెననడం, సమ్మెలు న్యాయవిరుద్ధమనడం యుక్తికాదని అన్నిపక్షాలవారు చేరిన అఖిల భారత కార్మికసంఘ మహాసభ తీర్మానించి యీ బిల్లు నిబంధనలను విమర్శించింది. ముందుగా కార్మిక యోగక్షేమాలకు సంబంధించిన చట్టంచేసి తరువాత యిటువంటి చట్టం చేస్తే బాగుండేది. కార్మికుల కష్టాలను తీర్చడానికి బిల్లులో విధించిన కర్మకాండఅంతా జరగడానికి యెన్ని సంవత్సరాలైనా పడుతుంది "అని జోషీగారు చెప్పి, యెప్పటికైనా తమ వాదాన్ని ప్రభుత్వం అంగీకరించక తప్పదంటూ బిల్లును అంగీకరించరాదన్నారు.

కార్మిక సభ్యుని ప్రత్యుత్తరం

ప్రభుత్వ కార్మికశాఖాసభ్యుడు చర్చకు ప్రత్యుత్తరమిస్తూ జోషీగారు సవరణలను ఉపపాదించడంలో పట్టుదలను ప్రశంసించారు. ఇంతవరకు కార్మికుల యోగక్షేమాలకు ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టామన్నారు త్వరలో యింకా కొన్ని ప్రవేశపెడతామన్నారు.

గత మహాసంగ్రామంమూలంగా ప్రపంచమంతటిలోవలెనే మనదేశంలోను కార్మికులలో అశాంతియేర్పడ్డది. ఈ పరిస్థితిలో బలవంతులగు యజమానులతో బలహీనులగు కార్మికులు తగాదాకు దిగగా ప్రభుత్వంచూస్తూ ఊరుకోరాదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవలసి ఉంటుంది. అదే యీ బిల్లు ఉద్దేశమని మిస్టర్ జగ్‌జీవన్‌రాం అన్నారు.

చివరకు బిల్లు వోటుకు పెట్టగా 38 మంది అనుకూలంగాను, ముగ్గురు ప్రతికూలంగాను వోటు చేశారు.

అడ్జరన్‌మెంట్ ప్రతిపాదన త్రోసివేత

నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కాగానే పంజాబ్‌లో పౌర స్వాతంత్ర్య రక్షణకై జరిపిన ఉద్యమాన్ని అణగద్రొక్కడానికి సైన్యమును రప్పించడాన్ని గురించి చర్చించడానికి మిస్టర్ నామన్ అడ్జరన్‌మెంట్ ప్రతిపాదన జేయగోరారు. అధ్యక్షుడు దాని ఆవశ్యకతకు తగిన కారణం కనిపించలేదన్నారు. అయినా యీ విషయం పంజాబు రాష్ట్రానికి సంబంధించిందని చర్చించడానికి వీలులేదని త్రోసివేశారు.

పంజాబ్‌లో లీగ్ ఉద్యమం

పరిష్కార యత్నాలు

లాహోర్, ఫిబ్రవరి 21—

పంజాబులో 29 రోజులుగా సాగుతున్న ముస్లింలీగ్ ఉద్యమం పరిసమాప్తిచేయుట సందర్భంలో వివిధ జైళ్లలో నిర్బంధింపబడిన లీగ్ నాయకులు విన్నటిరోజున లాహోర్‌కు రప్పించబడినపిమ్మట ఒక సమావేశం జరిపారట. రాత్రి ఎనిమిది గంటలలోగా ఏ విధమైన సమాధానం కుదరలేదట.

ఈ రోజు ఉదయం బేగమ్ కమాలుద్దీన్ నాయకత్వాన 400 మంది స్త్రీలు ఊరేగుతూ వెళ్లి సెక్రటేరియట్ ఎదుట ప్రదర్శనాలు సాగించారు.

సాయంకాలం ఊరేగింపు చేసినందుకు 120 మంది ముస్లిమ్‌లు అరెస్టయ్యారు.

హైకోర్టులో దరఖాస్తు

శాంతి రక్షణ ఆర్డినెన్సు అమలుజరుపుటకు పంజాబు గవర్నరుకు అధికారంలేదని గుజరన్‌వాలా సెషన్సు జడ్జి కోర్టులో నేరారోపణ చేయబడిన ముస్లిమ్ లీగర్ల తరపున దరఖాస్తులు పెట్టబడినవి. అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో విచారణకువచ్చిన నాలుగు కేసులను నిలుపుదల చేయమని దరఖాస్తు పెట్టగా హైకోర్టువారు అందుకు అంగీకరించారు.

మిస్ షానవాజ్ దరఖాస్తు: 50 వేలు నష్టపరిహారమీయాలని

లాహోర్, ఫిబ్రవరి 20—

బేగమ్ షానవాజ్ కుమార్తె మిస్ ముంతాజ్ షానవాజ్ తనను, మరి ఏడుగురు ముస్లిమ్ స్త్రీలను జైలు వార్డర్ కొట్టినందుకు నష్టపరిహారంగా యాభైవేల రూపాయలు కోరుతూ పంజాబ్ ప్రభుత్వంవారికి తన న్యాయవాదిద్వారా నోటీసు జారీచేసింది. తనకు నష్టపరిహారంగా 50 వేలు, గుడ్డలు చినిగినందుకు 150 రూపాయలు కోరిందట.

మద్రాసు, ఫిబ్రవరి 22—

చెన్నరాష్ట్రంలో ప్రభుత్వేతర యాజమాన్యం క్రిందవున్న ప్రాథమికపాఠశాలలలోని వుపాధ్యాయుల ఇబ్బందులను ప్రభుత్వందృష్టికి తెచ్చే నిమిత్తం. మార్చి 1, 2 తేదీలలో చెన్నపట్నంలో ఒకమహాసభ జరుప నిశ్చయించబడిందని శ్రీ పి. [illegible]

1వ పేజీ తరువాయి

బోడనీ, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలరాజ్యాంగ విధాన నిర్మాణానికి చాలకాలం పట్టిందనీ వీరు తెలుపుతున్నారు.

తుదకు అల్లకల్లోలం తప్పదనే భయాన్ని మీరు వెలిబుచ్చుతున్నారు.

భారతీయులకు బ్రిటన్ సవాల్

కాంగ్రెస్ లీగ్‌లకు ఒడంబడిక కుదరని పక్షంలో దేశవిభజన తప్పదని

ఇండియాలోని తమ పరిపాలన పరిసమాప్తికి ఒక గడువును నిర్ణయిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులకు సవాల్ చేసింది.

"ముస్లిములు, హిందువులు తమ కలతలు రూపుమాపుకొని, సక్రమ ప్రాతినిధ్యంగల ప్రభుత్వ నిర్మాణానికి సమ్మతించనిపక్షంలో ఇండియాను విభజించి, రాష్ట్ర ప్రభుత్వాలకే అధికారాన్ని వశపరచగలమని హెచ్చరించింది.

ఈ ప్రకటనవల్ల తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య ఇదివరకటికంటె సహకారం హెచ్చగలదనీ, ప్రజాపరిషత్తులో ముస్లింలీగ్ పాల్గొనడం సందర్భాన ఇక విలంబన వుండబోదనీ బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నట్లు రాజకీయ వర్గాలవారు సూచిస్తున్నారు.

విభజించి పాలించడమే బ్రిటన్ అభిప్రాయమన్న ఆరోపణకు అవకాశంలేకుండా చెయ్యడానికికూడా బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

కన్సర్వేటివ్‌ల ఆందోళన

ఇండియా విషయంలో కన్సర్వేటివ్ సభ్యులు ఎక్కువ ఆందోళన పడుతున్నారనీ, ఈ లేబర్ ప్రభుత్వ ప్రకటన కారణంగా సభ్యులలో ఇదివరలో ఎప్పుడు లేనంత ఏకీభావం ఇప్పుడు కానవొస్తున్నదనీ పెక్కుమంది అంటున్నారు.

కన్సర్వేటివ్‌పక్ష ప్రతినిధి మిస్టర్ ఆర్. ఏ. బట్లర్ నేటి రాత్రి రాయిటర్ విలేఖరితో ఇలా అన్నారు:

"పరిపాలనను సమర్థతతో నిర్వహించగల భారత ప్రభుత్వానికిగాని, ప్రభుత్వాలకుగాని అధికారం ఒక క్రమబద్ధ విధానాన్ని అనుసరించి వప్పగించడానికి నేను ఎప్పటికీ సుముఖుడనే. అయితే ప్రస్తుత సమయంలో భయంకరమైన చిక్కులు అనేకం వున్నందున ఇండియాలో అంతర్యుద్ధానికి గాని, అరాచకానికిగాని త్రోవతీయగల చర్యపట్ల నాకు సుముఖత్వం లేదు.

"గడువు నిర్ణయంవల్ల కొత్త వైస్రాయి కార్యభారం మరింత క్లిష్టమౌతున్నది. 1948 జూన్ లోపుగా బ్రిటిష్ పార్లమెంటు ఈ ప్రకటన మేరకు వప్పందంచెయ్యవలసివున్నది. కొత్తవైస్రాయిఇండియా

(మిగతా 2వ కాలంలో)

34 సంవత్సరాల | ప్రజా సేవ



నిజం తెలుసుకోదలచినవారికి ముఖ్యమైన సంగతులు

వ్యాపారాభివృద్ధి

1943 లో	1,35,00,000	పైగా
1944 లో	2,05,00,000	పైగా
1945 లో	2,41,00,000	పైగా
1946 లో	2,47,00,000	పైగా

ఇన్సూరుచేయడానికి, ప్రతినిధిగా పనిచేయడానికి లక్ష్యప్రాయమైన ఇండియన్ ఇన్సూరెన్సు కంపెనీ.

ది ఇండస్ట్రియల్ అండ్ ప్రూడెన్షల్ ఎస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: ఇండస్ట్రియల్ ఎస్యూరెన్సు బిల్డింగ్, ఫోర్ట్, బొంబాయి.

మద్రాసు ఆఫీసు: 10, లింగిచెట్టి స్ట్రీట్, జి. టి. మద్రాసు 1.

E.P.I. 2.

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌక ధరలు | పూచీగలవి

REGISTERED No 4446

కామధేను ట్రేడ్ మార్కు స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సత్వరంగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్కు సరకులపై వున్నట్లు చూచి నిశ్చయంచేసుకున్న మీదటే సరకులను కొనాలి.

వివరాలకు:— KAMADENU TEXTILES, Kottal, ERODE

కమ్మదనము, ఘాటు, సువాసనలకు ప్రఖ్యాతిచెందినది



వాసు మదరాసునస్యం

3 తులముల డబ్బాలలోకూడదొరకును.

VASU BHUPENDRANATH & CO.

KODAMBAKKAM, MADRAS. BEZWADA.

"విటమిన్" ది మల్టి-విటమిన్ నిప్కో ప్రాడక్ట్

ఐరన్ కాంపౌండ్స్ అధికంగా గల శక్తివంతము, పుష్టికరము అయిన బ్లడ్ టానిక్.

మెదడు బలహీనతకు, రక్తక్షీణతకు, నరాలజబ్బులకు, జీర్ణకోశంలోని సకల బాధలకు శీఘ్రంగాను, నమ్మకంగాను పనిచేయగలదు.

మైసూరు ఫార్మకూటికల్ కార్పొరేషన్

పి. బి. 82 - బెంగుళూరు

ప్రతినిధులులేని ప్రాంతాలకు ప్రతినిధులు కావలెను.

ప్రశస్తమైన హిమాలయా కస్తూరి, కాశ్మీరం, స్పెయిన్‌దేశాల కుంకుమ పువ్వు, నెపాళదేశపు సిలాజిత్, అంబర్, ముత్యాలు మొదలయినవాటినే వాడండి. ఇవి భారత వైద్యశాస్త్ర ప్రవీణులచే ఆమోదింపబడినవి మీ ఔషధాలకు గర్వించండి.

Sign of HIMALAYA STORES OTTAPALAM — Purity

సప్లయిదారులు:— హిమాలయా స్టోర్స్

గ్రేటెస్ట్ ఇంపోర్టర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్స్ ఆఫ్ క్వాలిటీ హిమాలయా టిబెటన్ అండ్ ప్రాడక్ట్స్ ఇన్ సౌత్ ఇండియా

88, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

ధరలపట్టీ ఉచితం. టెలిగ్రామ్: SILAJIT

శ్రేష్ఠమైన కోయంబుత్తూరు చీరలు

కరణా స్పెషల్

(80, 100 నంబర్లు) 5, 6, 7, 8, 9 గజములలో లభిస్తాయి.

ఉత్పత్తిదారులు, టోకు వ్యాపారస్థులు:

కరణా వి. ఎల్లయ్యచెట్టి అండ్ బ్రదర్,

రంగే గౌండర్ వీధి, కోయంబుత్తూరు, ఎస్. ఐ. రైల్వే

T.R. గూళ్ళమార్కు నం. 1 పట్నంపొడి.

కారము, వాసన, గుణములలో మిక్కిలి మేలైనది.

T.R. క్రిష్ణా పొడికంపెని

బాకలపేట, మదరాసు.

ఆయుర్వేదౌషధములు

ప్రశస్తమైనది తయారుచేయుసంస్థ

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.

చింతలూరు

ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచీలు గలవు.

పోస్టుబాక్సు నెం. 1151,
చాకలపేట, మదరాసు.

మహాసిద్ధిదాతకవచము

పూజనీయులగు నొకానొక పురాణ మహాయోగీశ్వరి కోర్కె ననుసరించి పంచిపెట్టబడుచున్నది. లక్షరూపాయలు వెచ్చించినను, కాయకష్టముల కష్టబడినను, ఆత్మహత్యచే నయినను పొందింపలేని లక్ష్యము, కేవలము ఈ కవచము ధరించుకొనుటచే సాధించగలరు. అష్టదాతువులచే చేయబడిన కవచమునకు గౌరవమూల్యము రు. 7-12-0. బంగారు కవచము రు. 16-12-0 ఇది ఆధ్యాత్మిక శక్తులసహాయంతో తయారైనది. మీ జీవితంలో వివాహం, ప్రేమ, ధనార్జన, వృత్తి, అభివృద్ధి, సేవ, బదిలీ మొదలైన క్లిష్టసమస్యల పరిష్కారానికి జయప్రదంగా తోడ్పడుతుంది. మీ బాధలనుగురించి వివరంగా వ్రాస్తే, వాటి శ్రీఘ్ర నివారణకు అనువైన కవచాన్ని సిఫారసుచేస్తాము.

ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

SRI
PARASNATH MANDAPLAL BIGHA
No. 2, Katrisarai (Gaya).



అమర్‌చంద్ గోవిందంద్, మద్రాసు.

ఆరోగ్యమందిరము

కర్నూలు మైదానము - గవర్నరుపేట - బెజవాడ

అన్నిరోగులు విపరించుటకు చక్కటి వసతులు గలవు. శ్రీ భిషగ్రత్న డా. ఆచంట లక్ష్మీపతి బి. ఏ. ఎం. బి. సి. యం. గారు యూరప్ నుండి, 28 వరకు యిచ్చటనుండి రోగులను చూచి సలహాలిచ్చెదరు.

బెజవాడ. 17-2-47. సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

హార్లోజన్

గుండెజబ్బులను రానీయదు. వచ్చినవానిని వెంటనే నివారించును.

సీసా 1 కి ఖరీదు రు. 5-4-0. పోస్టేజి ప్రత్యేకం

అన్నిచోట్లను స్టాకిష్టులు కావలెను.

ఆంధ్ర కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు, దుగ్గిరాల, (ఎస్. ఇండియా)

"మూలవ్యాధులకు పైల్సుక్యూర్

తియ్యని పైల్సుక్యూర్ బిళ్లలు దగ్గని పైల్సుక్యూర్ పాలపొడి రెండుమందులు పదిరోజులకు రు. 2-8-0. 33 సంవత్సరముల మానవసేవ—పైల్సుక్యూర్, పిఠాపురం."

LEPROSY & LEUCODERMA

Acute or chronic, partial or all over the body, treated successfully by our safe, sure, world-wide reputed and tested Herbal Home-treatment in four weeks. Particulars on request.

KAMALA WORKS,
M|6, Panchpota, BENGAL.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:—అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజష్టర్డు) "రజో-వియోహిని" తీసికొనుడు. నిరపాయమైనది, ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమప్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—12—0 లు. రోధక్తి: సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారే కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-0 వి. పి. అ. 12. జాబులు యింగ్లీషులో వ్రాయుడు KAVIRAJ M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120|1|1, Upper Circular Road, CALCUTTA-9.

భారత రాజకీయ పక్షాలన్నింటి ఆమోదంపొందగల రాజ్యాంగ విధానం రూపొందింపబడినా, లేకపోయినా, భారతీయులు ప్రభుత్వాధికారాన్ని అప్పగించేందుకై ఒకగడువును బ్రిటిష్‌ప్రభుత్వం నిర్ణయించడం చాలా ప్రమాదకరమైన విషయమని శుక్రవారం (ఫిబ్రవరి 21 న) వెలువడ్డబ్రిటన్‌లోని పత్రికలలో చాలాభాగం ప్రభుత్వచర్యను విమర్శించాయి.

లండన్ టైమ్సు

ఇంత స్వల్పవ్యవధి నిర్ణయించడంతో ప్రభుత్వం పూర్తిగా "పప్పులో కాలువేసిం"దని, ఇందుమూలంగా బ్రిటిష్‌ప్రభుత్వం ఆశిస్తున్నట్టుగా భారతదేశంలో మతసహిష్ణుత పెంపొందడానికి మారుగా, మతకల్లోల ప్రజ్వలనకు ఇది దారితీయగలదని "టైమ్స్" పత్రిక హెచ్చరికచేసింది.

ఈ కింది సూత్రాలపై ఈ నిర్ణయానికి బ్రిటిష్ ప్రభుత్వం వచ్చివుండవచ్చునని ఇంకా ఇలా "టైమ్స్" వ్రాసింది:

ఒకటి:— సాధ్యమైనంత తొందరగా భారతీయులకు బ్రిటన్ అధికారాన్ని అప్పగించాలి.

రెండు:— మైనారిటీలకోసమై అనిర్దిష్టంగా మెజారిటీ పురోగమనాన్ని విరోధించడానికి వీలులేదు.

మూడు:— యావద్భారతానికి రాజ్యాంగ విధానాన్ని నిర్మించగల ప్రజాపరిషత్తులో ఒక ముఖ్య భారతీయ వర్గానికి ప్రాతినిధ్యం లేకుండానే, ఆ ప్రజాపరిషత్తు యావద్భారత రాజ్యాంగాన్ని తయారుచేయడం సంభవించినపక్షంలో, అందుకు సమ్మతింపని ప్రాంతాలపై ఆ రాజ్యాంగవిధానం బలవంతంగా విధింపబడదోదు.

గురువారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఈ మూడు సూత్రాలను కలిపి, వాటికొక వ్యూహాన్నివ్వడానికి ప్రయత్నం జరిగినట్టు కానవస్తున్నది.

భారత కేంద్రప్రభుత్వ నిర్వహణవల్ల బ్రిటనుకు గల బాధ్యత ఒక గడువునాటికి తీరిపోగలదని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడంవల్ల భారత రాజకీయపక్షాలు ప్రస్తుతం అవలంబిస్తున్న మతవిషయిక దృష్టిని మరల్చుకొని, త్వరలో తమపై బడనున్న బాధ్యతను స్వీకరించడానికై సమైక్యతతో వ్యవహరించగలవని బ్రిటిష్ ప్రభుత్వం ఆశించినట్టుగా తోస్తున్నది.

"అయితే, ఇలా గడువును నిర్ణయించడంవల్ల కలుగు ఫలితాన్ని అంచనా వేయడంలో ప్రభుత్వం పూర్తిగా పప్పులో కాలువేసి"నట్టే ఈ గడువు వివిధ రాజకీయ పక్షాల మధ్య విభేదాలను అమనయింపజేసి వారిమధ్య సుహృద్భావాన్ని పెంపొందింపజేయడానికిమారుగా మైనారిటీలు మరింత బిరబిగిసి, విభేదాలు తీవ్రతరం కావడానికి మరింత దోహదమివ్వగలదు.

మతకలహాలను నిర్మూలించడానికి మారుగా, మతకలహాల ప్రజ్వలనకు ఇదే కారణం కాగలదు.

నిర్ణయింపబడిన స్వల్పవ్యవధిలోపట్టే, ప్రభుత్వం అవలంబించదగు కార్యక్రమాన్ని జాగ్రత్తగా తయారుచేయవలసిన అవసరం కలదనడంలో ఏమీ సందేహం లేకపోగా, ఇది మాత్రం ఆత్మవిధ్వంసకవిధాన మనకతప్పదు.

పైగా యావద్భారతానికి సంపూర్ణ ప్రాతినిధ్యం వహించగల ప్రజాపరిషత్తు ఒక వివాదగ్రస్త సమస్య యున్నప్పటికీ 16 నెలల్లోగా తన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆశించడం కూడా అసమంజసమే.

ఇండియానుండి బ్రిటన్ వైదొలగే గడువునాటికి భావి భారత రాజ్యాంగ విధానం తయారై

లేబర్ ప్రభుత్వం పప్పులో కాలువేసిందట

మతకల్లోల ప్రజ్వలనకే అట్లీ ప్రకటన దారితీయగలదట

బ్రిటిష్ టోరీల పత్రికల సంపాదకీయాలు

వుండాలని కూడా లేదు. పరకు, అప్పుడు ఏబాధ్యతలనైతే బ్రిటన్ వదలివేయదలచుకున్నదో, వాటినన్నింటినీ బొదలదాల్చి నిర్వహించగలశక్తి సామర్థ్యాలతో ఒక ప్రభుత్వంగాని, కొన్ని ప్రభుత్వాలుగాని అధికారంలో వుండాలని బ్రిటిష్‌ప్రభుత్వం పరతుపెట్టింది.

ఇందుమూలంగా గడువులోగా తన అధికారాన్నేమి, ప్రాబల్యాన్నేమి వృద్ధిచేసుకొనవలెనని ప్రస్తుతం అధికారంలోనున్న ప్రభుత్వాలు కృషి చేయవచ్చు.

గురువారంనాటి ప్రకటనవల్ల కాంగ్రెసుపక్షంగాని, ముస్లిం లీగ్‌పక్షంగాని, తన ప్రత్యర్థిపక్షం కోరుతున్నవానిలో ఒకదానినైనా ఆమోదించకుండా, బ్రిటిష్ ప్రభుత్వాన్ని నిర్బంధపెట్టడం ద్వారా తమతమ శక్తిని పెంపొందింప జేసుకొనడానికే ప్రయత్నించవచ్చు. ఈ సందర్భంలో తన వాదనను ఆమోదించకపోతే, తాను కేంద్ర ప్రభుత్వంనుంచి వైదొలగగలనని బెదరించి, తన కోరికలన్నింటినీ నెరవేర్చుకొనేందుకు కూడా ఆపక్షాలు ప్రయత్నించవచ్చు. కనుకనే ఇది అత్యంత ప్రమాదకరమైన నిర్ణయం కాగలదని చెప్పవచ్చు.

భారత రాజ్యాంగవిధాన నిర్ణాయకకృషిలో ఇంతటి పురోగమనం జరిగినపిదప బ్రిటన్‌లోని ఏ వర్గం ఇలాంటి నిర్ణయాన్ని చేయడమైనా అది అనమంజసమైనదే కాగలదు. నైతికంగానేమి, అధికారపూర్వకంగానేమి భారతదేశానికి పూర్తిగా అంతరంగికమైన విషయాలలో తన భావాలను భారతదేశంపై రుద్దడానికి బ్రిటన్‌లోని ఏ వర్గానికి అధికారం లేనేలేదు.

ఏ దృష్టితో చూచినా, గురువారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన విధానం చాలా లోపభూయిష్టంగా వుంది. తుదకు భారత సమైక్యతను సాధించడం అసంభవమైనపక్షంలో, అనేక ప్రాంతాలలో గల ప్రభుత్వాలను కూడా తాను గుర్తించగలనని ఈ ప్రకటనలో ప్రభుత్వం వివరించింది.

లార్డ్ వేవెల్‌కు జోహార్లిస్తూ ఆయన్ను వైస్రాయి పదవినుంచి తీసివేయడం బ్రిటిష్ ప్రజలకు బాధాకరం కాగలదని, తన విధ్యుక్తధర్మాన్ని చక్కగా గుర్తెరిగిన వైకౌంట్ మౌంట్‌బాటెన్‌ను ప్రత్యేకంగా ఇప్పుడు హెచ్చరించ నవసరంలేదని కూడా "టైమ్స్" పత్రిక వ్రాసింది

డైలీ టెలిగ్రాఫ్

మిష్టర్ అట్లీ ప్రకటనను పూర్తిగా విమర్శిస్తూ, ఏ విధమైన దాపరికంలేకుండా "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక ఈ విధంగా సంపాదకీయం వ్రాసింది:—

"ఇప్పటికే భారతదేశంలో రక్తస్రవంతులకు దారితీసిన విభేదాలు మరింత ప్రజ్వలించడానికే గురువారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటన దోహద మివ్వగలదుగాని, అంతకుమించి దానివల్ల కలుగగల ప్రయోజనం వుండబోదు."

"దాని ఫలితం ఎలా వుండగలదో విచారించకుండా ఇంతటి ముఖ్య నిర్ణయాన్ని చేయడం లోగడ ఎన్నడూ జరుగనేలేదు."

బాధ్యతారహితమైన దనడంకంటే ఈ విధానాన్ని వర్ణించతగు మాటలేదని వివరిస్తూ, బ్రిటిష్ సామ్రాజ్యంలోని జనాభాలో నాలుగింట మూడువంతుల జనాభాను సామ్రాజ్యంనుంచి విడదీయడానికై ఇంత ఆలోచనారహితంగా నిర్ణయం చేయడం తగదని హెచ్చరిస్తూ, డైలీ టెలిగ్రాఫ్ ఇలా వ్రాసింది:—

"భారతీయులకు అధికారాన్ని అప్పగించే విషయంలో ఎప్పుడూ చిక్కులు రానేలేదు. విప్లవ ప్రమాదం లేకుండా ప్రభుత్వాధికారాన్ని స్వీకరించగల ఒకవర్గం కానరాకపోవడమే అసలు సమస్య."

"ఇప్పుడు భారతీయులే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని బ్రిటన్ సవాల్ చేసింది. ఏ సమస్యపైనైతే భారతదేశమంతటా కల్లోలం ప్రజ్వలించగలదో ఆ సమస్యపై తనకు గల సమస్త బాధ్యతలను వదలుకొనడానికే సోషలిస్టు ప్రభుత్వం నిర్ణయించింది.

"అమాత్య రాయబారవర్గం ఇండియాకు వెళ్ళి రావడంవల్ల సంభవించిన ఈ పరిస్థితులను చూచి, ఆశ్చర్యంచెంద నవసరంలేదు. తాను వైస్రాయిగా వుండి చేయగలిగిం దేమీలేదని లార్డ్ వేవెల్ భావించివుండవచ్చు.

డైలీ మెయిల్

"డైలీ మెయిల్" పత్రిక బ్రిటిష్ ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ, ప్రభుత్వం చేసిన ప్రకటన పార్లమెంటుకు అమిత ఆశ్చర్యం కలిగించిందని, ప్రపంచమంతటా ఇ ఆశ్చర్యాన్ని రేకెత్తింపగలదని వ్రాసింది.

అనేక సందర్భాలలో బ్రిటిష్ సామ్రాజ్యం తన అధికారాలను విదేశీయులకు అప్పగించడం జరిగినా, ఇలాంటి పరిస్థితులలో ఈ విధంగా అధికారాన్ని అప్పగించడానికి ఎన్నడూ బ్రిటన్ నిర్ణయించడం జరగలేదనికూడా వ్రాసింది.

లేబర్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన లగాయతు అనేక విషయాలలో అది జూదమాడిందికాని, భారతదేశంతోను, అందులో గల 40 కోట్ల ప్రజానీకంతోను అది ప్రారంభించిన జూదం వెనుకటివాటన్నింటికంటె అతి ముఖ్యమైనదని వివరిస్తూ ఇలా వ్రాసింది.

"ఫలానా తేదీనాటికి స్వాతంత్ర్యం సిద్ధించగలదని ప్రకటింపబడడంవల్ల భారతీయులలో విభేదాలు తప్పక హెచ్చుపెరుగగలవు. బ్రిటన్ వైదొలగినంతనే అధికార స్వీకరణకై భారతదేశంలో విషమైన యుద్ధం ప్రారంభమవుతుంది. అప్పుడు భారతదేశాన్ని చూచి జాలిపడే వారుకూడా కరువవుతారు."

అమెరికన్ విదేశశాఖ మౌనం

మిస్టర్ అట్లీ ప్రకటన చేయకుముందే అమెరికాలో ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 21—

భారతసమస్యా పరిష్కారానికై బ్రిటిష్‌ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటన పూర్తిపాఠం అందనిదే దానిపై వ్యాఖ్యానం చేయడానికి వీలులేదని అమెరికా విదేశాంగశాఖా కార్యాలయం నిరాకరించింది.

ఎంతోకాలంనుంచి "భారతదేశం భారతీయులకే" అనే నినాదాలతో పత్రికలు సంపాదకీయాలు వ్రాయడమేమి, కాంగ్రెసుసభ్యులు, అనేకమంది నాయకులు ఉపన్యాసా లివ్వడమేమి, తుదకు మహిళా సంఘాలుకూడా ఇదేవిధంగా తీర్మానాలు చేయడమేమి జరుగుతున్నప్పటికీ 1946 జూన్‌లోగా భారతప్రభుత్వాధికారాన్ని భారతీయులకు బ్రిటన్ అప్పగించగలదని మిస్టర్ అట్లీ చేసిన చరిత్రాత్మక ప్రకటన అమెరికాలో ఏ విధమైన ఉత్సాహాన్ని రేకెత్తించలేదు.

అమెరికాలోని బ్రిటిష్ రాయబారి లార్డ్ ఇన్వర్‌చాపెల్ అమెరికన్ విదేశాంగ కార్యాలయంలో అమెరికన్ విదేశాంగ మంత్రి జార్జి మార్షల్‌తో మాట్లాడి బయటికి వస్తూ, సరిగా ఇంకో పదిహేను నిమిషాలకు కామన్సులో మిస్టర్ అట్లీ ప్రకటన చేస్తాడనగా, ఆ ప్రకటనలోని వివరాలను అక్కడ వేచివున్న పత్రికా విలేఖరులకు చెప్పారు. అప్పుడు ఆ విలేఖరులందరు విస్తుపోయారు.

బ్రిటిష్ ప్రధాని ప్రకటన అతిజాగ్రత్తగా పరిశీలించేవరకు దానిపై ప్రకటన చేయడానికి కాంగ్రెసువర్గాలు నిరాకరిస్తున్నవి.

ఈ విషయం సూచనగానివ్వ ఉదయం పత్రికలలోనే ప్రకటింపబడింది. అయితే, లార్డ్ వేవెల్‌తో బ్రిటిష్ ప్రభుత్వానికి ఏ విషయంలో విభేదాభిప్రాయాలు వచ్చినవో మాత్రం ఇంకా ఇక్కడి విలేఖరులకు పెద్ద చిక్కు సమస్యగానే వుంది.

అయితే నేటి ఉదయం న్యూయార్కులో వెలువడిన పత్రికలలో ప్రచురించడానికి తగు సమయంలో అందలేదు కాని, నేటి పగలు వెలువడిన పత్రికలలో తొలిపేజీలలో ప్రముఖంగా ప్రకటించినవి.

లాహోర్ కోర్టులో సబ్ జడ్జిపై దౌర్జన్యం

లాహోర్, ఫిబ్రవరి 20—

లాహోర్ సబ్ జడ్జికోర్టులో, కేసు విచారణ జరుగుతున్న సమయంలో, తనకు వ్యతిరేకంగా తీర్పుచెప్పాడన్న కారణాన ఒక ముద్దాయి సబ్ జడ్జిని కత్తితో పొడిచాడు. ఆయనకు తీవ్రమైన గాయాలు తగిలినందున వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

ముద్దాయిని కొందరు న్యాయవాదులు అటకాయించి పట్టుకుని పోలీసులకు స్వాధీనం చేశారట.



బందరులోని ఉమా గోల్డు కవరింగు వర్క్సు వారి వ్యాపారాభివృద్ధివల్ల వారి తపాలా వసతులకొరకు ప్రత్యేకముగా పై పేరుతో నూతనముగా ఒక సబ్ పోస్టుఆఫీసును పోస్టల్ సూపరింటెండెంటుగారైన శ్రీ హెచ్. యన్. మిత్రగారు 11-2-47 తేదీ సాయంకాలము ప్రారంభోత్సవము జరిపిరి. తత్సందర్భమున పోస్టల్ డిపార్టుమెంటు ఉద్యోగులు పురప్రముఖులు వచ్చివిచ్చేసి ప్రారంభోత్సవము జయప్రదము గావించిరి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	1,10,000
చెల్లించిన మూలధనము	రు.	1,07,000
రిజర్వు నిధి	రు.	1,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్ల ప్రకారము అంగీకరించును.

3 నెలలు సంవత్సరానికి	2%
4 & 5 నెలలు సంవత్సరానికి	2¼%
6 నెలలు సంవత్సరానికి	2½%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్లుకూడ చెల్లువయుండవు.

(బోర్డువారి అనుమతి)
యస్. గోపాల అయ్యర్, మేనేజరు.

గ్రహస్థితి:

వృషభంలో రాహువు, కర్కాటకంలో శని, వృశ్చికంలో గురు కేతువులు, ధనుర్మకరాలలో శుక్రుడు, కుంభంలో రవి కుజాలు, కుంభ మీనాలలో బుధుడు, మీనమేష వృషభ మిథునాలలో చంద్రుడు.

• • •

ఈ వారంలో బంగారు ధరలో మార్పులు యెక్కువ. 25, 26 లలో మందీ చూడవచ్చు.

• • •

తారాబలం-చంద్రబలం

[ఫిబ్రవరి 23 వ తేదీ ఆదివారంనుంచి, మార్చి 1 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 పా.]

ఈ వారం ఆరంభంలో మీరు మనస్సులో ఎన్నో ఆలోచనలు చేసి, చిత్రవిచిత్ర మనోరథాలు కొనలసినట్లు కనుపించినా, దానినిగురించి విచారించ నవసరంలేదు. అది గ్రహస్థితిగాని, మీ లోపం మాత్రం కాదు. వృత్తిలో శ్రమ, అసంతృప్తి మొదలయినవి కనుపిస్తవి. ఇతరులవద్దనుంచి రావలసిన ధనానికి కలహించవలసివస్తుంది. 25,26 తేదుల తరువాత, గొప్పవారి తోడ్పాటు లభిస్తుంది. కుటుంబంలో శుభ సంతోష కార్యాలకై ధనవ్యయం చేస్తారు. వారాంతంలో మీ ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. బంధు మిత్రులకు సహాయం చెయ్యవలసివస్తుంది. లోగడ మీరు ఇతరులకు చేసిన వాగ్దానాలను చెల్లించుకొని, పదిమందిలో గౌరవం నిలుపుకొంటారు. 27,28 లలో కలహ సూచన, విందుభోజనం, ధనవ్యయం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా; రోహిణి, మృగశిర 1, 2 పా.]

గతవారంకన్నా ఈ వారం చాలా ఉత్తమయోగకాలం. వ్యాపార ఉద్యోగాలలో ఇతరుల సహాయంతో గౌరవాన్నీ, తృప్తికరమయిన ఆదాయాన్నీ పొందగలుగుతారు. దూరమందున్న బంధువుల వద్దనుంచి శుభవార్త తెలుస్తుంది. తలపెట్టిన పుణ్యకార్యాలు నిర్విఘ్నముగా కొనసాగుతవి. పిల్లల ఆరోగ్యం సరిగాయుండక, కొంత చికాకు కలిగించే సూచన ఉంది. పురాణ శ్రవణము, సద్గ్రంథ పఠనము మొదలయినవాటితో కాలం గడుస్తుంది. శుభకార్య ప్రయత్నాలు సుఖంగా నెరవేరుతవి. 24, 25 తేదీలలో కార్యసిద్ధి, మిత్ర సమాగమం సభా గౌరవం;

మిథునం [మృగశిర 3, 4 పా; ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ప్రస్తుతం మీకు శుభప్రదమయినకాలం. మీరు లోగడచేసిన శ్రమకు ఈ వారంలో తృప్తికరమైన ఫలితాన్ని పొందగలుగుతారు. తలపెట్టిన శుభ, పుణ్యకార్యాలు నిరాటంకముగా సాగిపోతవి. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటవి. గొప్పవారి ఆదర సహాయాలతో కార్యానుకూలత ఉంటుంది. భార్య ఆరోగ్యం సరిగా ఉండదు. విరోధులు కొందరు మీమీద లేనిపోని నిందలు ఆరోపించడానికి యత్నిస్తారు. ప్రయాణాలు సుఖంగా నెరవేరుతవి. కుటుంబంలో వృథా ఖర్చులు శ్రమ ఎక్కువ. 23.24 లలో విలాస సుఖం, శుభకార్యసందర్భంలో ఖర్చులు.

కర్కాటకం [పునర్వసు 4 పా; పుష్యమి, ఆశ్లేష.]

కుటుంబ ధనవిషయాలలో విశేషం ప్రోత్సాహకరంగా ఉండేటట్లు కనపడదు. కుటుంబంలోని వారి దేహారోగ్యం సరిగా ఉండదు. వృత్తి ఉద్యోగాలలో పైవారితో కలహాలువచ్చే సూచనఉంది. సక్రమంగా మీకు రావలసిన ధనానికి అనవసరమైన పేచీలు ఏర్పడి, సమయంలో రాక, ఇబ్బంది పడవలసివస్తుంది. ఇతరులకు ధనసహాయం చేసే బాధ్యతలు పైన పెట్టుకొంటే, తరువాత ఇబ్బంది పడవలసివస్తుంది. ముఖ్య బంధువులతో కలతలువచ్చే సూచన ఉంది. 25,26 తేదుల తరువాత స్నేహితుల సహాయంవల్ల కార్యసిద్ధి, మనస్సుకు శాంతి కలుగుతుంది. వృత్తిలో 2, 3 మంచి అవకాశాలు లభిస్తవి 27,28 లలో మనస్సుకు విలకడ తక్కువ, కార్యహాని; వ్యర్థమయిన ఆలోచనలు.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈ వారం చాలా యోగకరమైనది. పదిమందిలో మీ మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. స్నేహితులు మీకు ఏ లోపము రాకుండా, ఎంతో జాగ్రత్తతో కనిపెట్టి ఉంటారు. కుటుంబంలో సంతోషం, సుఖం అధికంగా లభిస్తవి. వృత్తి ఉద్యోగాలలో విశేషం ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఇతరుల వ్యవహారాలలో మధ్యవర్తిత్వం వహిసి, కీర్తి ప్రతిష్ఠలను పొందగలుగుతారు. ఈ వారంలో మీ ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండడం అవసరం, సీమలతో కలహసూచన ఉంది. విలువగల వస్తువులు, స్థిరాస్తి కొనడానికి ఇది అనుకూలమయిన కాలం. 28, 1 తేదీలలో కార్యవిఘ్నం, దుర్వార్తా శ్రవణం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా; హస్త, చిత్త, 1,2 పా.]

ప్రస్తుతంలో గ్రహాలు కొంత వ్యతిరేకంగా సంచరించడంవల్ల, మీరు కూడా తగినట్లు కాలం గడపడం అవసరం, లోగడ మీకు అనుకూలురుగా ఉంటున్నవారితోనే విరోధించవలసి వస్తుంది. ధనవిషయంకూడా అంత తృప్తికరంగా ఉండదు. మీ మనస్సులో అనేక ఆలోచనలు చేస్తారు. కాని, కార్యరూపంలోనికి రావటం అసంభవం వృత్తి వ్యాపారాలలో సాధారణంగా ఉంటుంది, కొద్ది విషయాలకు కూడా పట్టుదలలు పెరిగి, కలహాలు వస్తవి. 27 తరువాత కొంతవరకు పరిస్థితులు అనుకూలంగా మారుతవి ఆదాయం తృప్తికరంగా ఉంటుంది. 24, 25 లలో మనస్సులో తెలియని చింత, శత్రుబాధ.

తుల [చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

ఈ వారం భార్య, పిల్లల ఆరోగ్యంవిషయంలో మీరు తగినంత జాగ్రత్తగా ఉండవలసి వస్తుంది. ఈ సమయంలోనే శుభకార్య ప్రయత్నాలను గురించి ఆలోచనలు కూడా వస్తవి; బహుశా అవి కొంతవరకు అనుకూలమే అవుతవి. వృత్తి వ్యాపారాలలో కొంత ప్రోత్సాహం కనబడుతుంది కాని, ఫలితం ఆలస్యంగా అందుతుంది, భాగస్తులు, లేక కూడా పనిచేసేవారు మారుతారు. దేహసౌఖ్యం ఈవారాంతంనుంచి బాగా ఉంటుంది. బంధువులతో మైత్రి సరిగా ఉండదు. ప్రయాణం సాగటం అసంభవం. శ్రమ యెక్కువలేకుండా ధనాదాయం కనబడుతుంది. 23.24 లలో పుణ్యకార్యాచరణ, వృత్తిలో ప్రోత్సాహం; సాటివారిలో గౌరవం.

వృశ్చికం [విశాఖ 4 పా; అనూరాధ, జ్యేష్ఠ.]

కుటుంబంలోని చిక్కులమూలంగా మీవృత్తి ఉద్యోగాలకు కూడా యిబ్బంది కలగవచ్చు, తన వారితోనే కలహాలు రాగల అవకాశం కనబడుతున్నది. ఈ సమయంలో ఏ విధంగానూ యితరుల సహాయం ఎదురుచూడరాదు. ధనవ్యయం అమితంగా అవుతుంది. ఈ సమయంలో మీ ధైర్యమే మిమ్మలను కాపాడుతుంది. 27,28 తేదీలలో కుటుంబంలోని యిబ్బందులు ఎక్కువ అయ్యే అవకాశాలు కనబడుతున్నవి. దైవాన్ని నమ్మి, మీ ప్రయత్నం మీరు చేయండి; కొంతవరకు సుఖంగా ఉంటుంది. ఇకమీద యింత యిబ్బంది ఉండదు ప్రయాణ ప్రయత్నాలు పెట్టుకోవద్దు, ధనకష్టం కొంతవరకు తొలగుతుంది.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం సగం గడిచేటప్పటికి, మీ జీవిత మార్గం క్రొత్తఉత్సాహం కనబడుతుంది. రకరకాల స్నేహితులు ఏర్పడుతారు; వృత్తి, వ్యాపారాలలో ముందుముందు అధికంగా లాభించడంకోసం యిప్పుడు శ్రమపడటం, ధనవ్యయం చెయ్యటం జరుగుతుంది. విదువయోగమైన పనులలో కొద్దిగా ధనం ఖర్చు అవుతుంది. కాని, మీరు దానిని విలువలేదు. స్నేహితు లెవరూ సమయంలో సహాయం చెయ్యరు. కనుక, మీరు మీ స్వశక్తిపైన ఆధారపడి వ్యవహారం జరుపుకొనండి, కోర్టు కచేరీ వ్యవహారాలు వాయిదా పడుతవి. ఆల్పశత్రువులవల్ల, చోరులవల్ల భయం. 28, 1 తేదీలలో అనారోగ్యం, త్రిప్పట, ఇష్టంలేని ఖర్చు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4 పా; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గడచిన అనేకవారాలకన్న యీ వారం చాలా ప్రోత్సాహకరంగా ఉండేటట్లు కనబడుతుంది. ధనాదాయం పెరుగుతుంది. ప్రారంభించిన పనులు తృప్తికరంగా ముందుకు సాగుతవి. శుభకార్య ప్రయత్నాలు నిరాటంకంగా నెరవేరుతవి, వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది, వస్త్రాలు, అలంకారాలు మొదలయిన విలాసవస్తువులకోసం ఖర్చుచేస్తారు. అకస్మాత్తుగా పెద్ద ధనలాభం రాదగిన అవకాశాలు కొన్ని కనబడుతవి. మీ మాటకు విలువ పెరుగుతుంది. 28, 2 లలో శుభసంతోషకార్యములు, వాహనసౌఖ్యం, లాభం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మీరు పైకితెలియని మానసిక బాధతో క్రుంగిపోయే సూచనలున్నవి. బంధుమిత్రులు మిమ్ములను పొగమోటపెట్టి, క్రొత్తవ్యాపారంలాంటివి ప్రారంభించుటకు యత్నిస్తారు. కాని, మీరు మాత్రం తొందరపడి అలాంటి ప్రయత్నాలకు దిగితే కష్టనష్టాలు తప్పవు. ముందుగా ఇతరులకు సహాయంచేస్తామని మాటఇచ్చి తరువాత బాధపడుతారు కుటుంబంలో సుఖం లభిస్తుంది. పిల్లల మూలంగా సంతోషం. పుణ్యకార్యాలు సుఖంగా నెరవేరుతవి. వృత్తి ఉద్యోగసందర్భాలలో సాధారణంగా ఉంటుంది. కోర్టుకచేరీలలో శ్రమ, ధనవ్యయం ఉంటవి. 27, 28 లలో మనసుకు అశాంతి, బంధువులతో కలహం.

మీనం [పూర్వాభాద్ర 4 పా; ఉత్తరాభాద్ర; రేవతి.]

ఈ వారం ఏ విషయంలోనూ విశేషం తృప్తికరంగా ఉండే సూచనలు లేవు. కోర్టువ్యవహారాలలో అనుకూలత తక్కువ, వృత్తి ఉద్యోగసందర్భాలలో భాగస్తులతో కలహాలు వస్తవి. కుటుంబంలో వృథాఖర్చులు, ఎంత ధనం వచ్చినా చాలక బాధపడవలసి వస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా యుండదు. దూరప్రయాణాలు చేస్తారు. విలాస సుఖాలకై ధనవ్యయం చేస్తారు. ఇతరులను నమ్మి, బాధ్యతలు ఏమీపైన పెట్టుకోవద్దు. పుణ్యకార్యాలు నెరవేరుతవి. ఇతరులు మిమ్ములను కలహాలకు దింపవచ్చు; కాని, మీరు ఓర్పుతో ఉండటం మంచిది.

23, 24, 25 లలో అనారోగ్యం, మనోచింత, భోజనసుఖం.

—పాతూరి సుబ్బరాయ శాస్త్రి.

ఆరోగ్యానికి రాజమార్గం

Mepacrine-Boots

మలేరియాను నివారిస్తుంది



1. గృహిణి: ఆరోగ్యమే మహాభాగ్యం.
2. మీ కుటుంబీకులకు అస్వస్థతగాని, జ్వరంగాని రానివ్వకూడదు.
3. మలేరియాయే మీ కుటుంబానందానికి గర్భశత్రువు. దీనివిషయమై మీ వైద్యునితో సలహాచేయండి.
4. మలేరియాను నిర్మూలించు "మెపాక్రిన్—బూట్స్" అను అద్భుతమైన బిళ్లలను గురించి ఆయనను అడగండి.
5. స్వల్పమైన ఖరీదుగల ఈ బిళ్లలను మీ వైద్యుని సలహాప్రకారం సేవిస్తే—
6. మీ కుటుంబ ఆరోగ్యానందాలకు మలేరియా అడ్డురాలేదు.

వీటినిగురించి మీ వైద్యుని అడగండి
ఇవి పెద్ద కెమిస్టు లందరివద్ద లభిస్తాయి

DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO LTD NOTTINGHAM, ENGLAND.

మిత్రరాజ్య సమితిలో కొందరు ప్రముఖులు

అమెరికాలో అసఫాలీకి సన్మానం

భారతజాతీయసంఘం ఆధ్వర్యాన హిందూ ముస్లిముల ఘనమైన ఏర్పాట్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21.—

ప్రథమ భారత రాయబారి మిస్టర్ అసఫ్ ఆలీకి స్వాగత మివ్వడంలో అమెరికాలోని హిందువులు, ముస్లిములు ఒకటిగా కలిసి, ఉత్సాహానందాలతో [illegible]వేస్తున్నారని నేడు అమెరికాలోని భారత స్వాతంత్ర్య జాతీయ సంఘ కార్యదర్శి డాక్టర్ [illegible] సింగ్ తెలియజేశారు. మిస్టర్ అసఫ్ ఆలీ [illegible]రవార్థం జాతీయ సంఘంవారి ఆధ్వర్యం క్రింద [illegible] బుధవారంనాడు ఏర్పాటు చెయ్యబడిన [illegible] వబకు హాజరు కావడానికి కాలిఫోర్నియా [illegible] దూరప్రాంతాలనుంచి కూడా భారతీయులు [illegible]స్తున్నారు.

భారతరాయబారిగా అమెరికాకు మిస్టర్ [illegible] ఆలీ ఆగమనంతో తమ సంఘం ప్రధాన [illegible] ప్రయోజనాలు సిద్ధించాయని అమెరికా భారత స్వాతంత్ర్య జాతీయ సంఘంవారు ప్రకటించారు.

ఈ ఉత్సవ సమయాన్ని పురస్కరించుకొని [illegible] సంఘాధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ హుస్సేన్ [illegible]దేశంనుంచి ఇలా కేబుల్ చేస్తున్నారు: [illegible] దేశ స్వాతంత్ర్యావసరాన్ని గురించి అమె[illegible] ప్రజలకు, ప్రభుత్వానికి వర్ణించి చెప్పేవిమి [illegible] [illegible] ఏర్పడిన అమెరికా భారతస్వాతంత్ర్య [illegible] సంఘంవారి ఆధ్వర్యంక్రింద ప్రథమ [illegible] రాయబారికి సన్మానం జరగడమే ఎక్కిలి [illegible]. ఈ సంఘం ఏర్పడినప్పుడు, ఇది [illegible] బాధ్యత నిర్వహించడానికి పరిస్థితులు [illegible], అనుకూలంగాను వుండేవి. [illegible] భారతజాతీయ ప్రభుత్వ రాయబారి [illegible] మా సంఘంవారు కృతకృత్యు లయారు; [illegible] చరితార్థ మయింది."

అమెరికాకు ప్రథమ భారతరాయబారి మిస్టర్ [illegible] ఆలీ, ఇక్కడనుంచి వాషింగ్టన్‌కు బయలు [illegible] తాము విశ్రాంతి తీసుకోడానికి ఉన [illegible]నుంచి ఇలా వాక్రువ్రకటన [illegible] "అమెరికా స్వతంత్రరాజ్యంలో [illegible] [illegible] వున్నది. అభ్యుదయ సౌభాగ్యాలలో [illegible] అగ్రగామ్యం మీది. మీరు [illegible] గత కొద్దిసంవత్సరాలలోను రెండు [illegible] దేశం జాతీయ, అంతర్జాతీయ [illegible] విజయవంతమైన కృషి [illegible]. ప్రాచీనదేశంనుంచి వంద్లైకోట్ల [illegible] మహోద్వాప్ర పురస్సరమైన అభి[illegible] స్వాతంత్ర్య [illegible] మీకు గావి[illegible]

నేటివరకు మిత్రరాజ్య సమితి కార్యకలాపాలను సమీక్షించినట్లైయితే, కొన్ని సంఘటనలను ప్రముఖ వ్యక్తులను మరువలేము.

మిత్రరాజ్య సమితి తొలిసమావేశాల చరిత్రాత్మకంగా వుండగలదు. ఈ సమావేశం జరిగిన హాలు నేత్రానందకరంగా వున్నది. అంతర్జాతీయ సమావేశం అనడానికి తగినట్టుగా ప్రపంచ విఖ్యాతిగన్నవారు సమావేశమయ్యారు.

అధ్యక్షుని స్థానానికి వెనుక విమానాన్ని [illegible] చూచింటే పెద్ద దేశపటం వ్రేళ్ళాడగట్టి విభిన్న మతాలనుంచి ఏకప్రపంచాన్ని [illegible] దలచిన స్త్రీ పురుష ప్రతినిధులకు ఈ దేశపటం తగిన చిహ్నంగా వుంది.

సభాస్థలం లోపలిభాగం ఉదారంగు వస్తువులతో అలంకరించబడ్డది. ఇది స్వాతంత్ర్య చిహ్నం. పైగా, ఈ సభలో ప్రతినిధులు వరుసగా అనేక గంటలకాలం గడపవలసి వుండడంచేత, కళ్ళకుకూడా ఇది శ్రమ కలుగనీయదు.

ఇక్కడ చేరినవారు ప్రపంచాన్ని పునర్నిర్మించాలనే కోరికతో చేరినవారు కావడంచేత, ఈ సభలో పాల్గొనడమేమి, దీని బాధ్యతలో భాగం వహించడమేమి ఎవరికైనా గర్వించదగినది.

మిత్రరాజ్యసమితి ప్రథమ సమావేశమంతటా నాకు ఈ అభిప్రాయమే కలదు. ప్రతినిధులలో అధికసంఖ్యాకులకు కూడా ఇదే అభిప్రాయం కలదని నా విశ్వాసం.

ప్రథమ సమావేశంలో చెయ్యబడిన ఉపన్యాసాలలో చాలాభాగం ధర్మపన్నాలతో కూడిన వైనప్పటికీ, నిస్సందేహంగా చిత్తశుద్ధితో చెయ్యబడడంచేత అవి పఠనదులను మున్గనలను చేశాయి.

అధ్యక్షుడు

మిత్రరాజ్య సమితి అధ్యక్షుడు పాల్ హెన్రీ స్పాక్, బెల్జియమ్ విదేశాంగమంత్రి. అతడు గొప్ప వక్త, మృదుమధురమైన శైలిలో,భావానుగుణ పద జాలంతో తన అభిప్రాయాలకు వన్నె తేగలడు.

ఆకృతిలో చర్చిల్‌ను పోలినవాడు. పెద్దరకం చుట్టలను కాల్చడంలో, నించోవడంలో, మాట్లాడే ధోరణిలోకూడా చర్చిల్ అలవాట్లే ఇతడికి కలవు. అయితే, చర్చిల్‌కంటె చిన్న. నిస్సందేహంగా పాల్ హెన్రీ స్పాక్ గణనీయుడు.

ట్రిగ్వేలీ

అధ్యక్షునికి ప్రక్కగా వేదికపై కూర్చున్నవాడు ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ. ఇతడు నార్వే దేశస్థుడు. విశాలహృదయుడు, ప్రశాంతచిత్తుడు. మాటకారి కాదుగాని, కూలంకష విజ్ఞాని.

అతడు సంభాషిస్తూవుంటే, చెప్పదలచిన విషయంపట్ల సానుభూతికలవాడనే అభిప్రాయం కలుగుతుంది.

ఆడంబరాలుగాని, నటనగాని అతడిలో కాన[illegible]

ప్రపంచ ప్రఖ్యాతి నందినవారు కాకపోయినా, ప్రపంచ పురోభివృద్ధికి తోడ్పడుతున్నవారు

[illegible] విందులో నేను అతడి [illegible] తటస్థించింది. ఆ విందులో [illegible] గౌరవనీయుడు. అతడు భౌతికవిషయాలకు ప్రాముఖ్యం యివ్వరాదంటూ ఇలా అన్నాడు:

"నన్ను చూడండి, ఏ మయిందో నా అభిరుచులకు తగినట్టుగా ఒక సుందరోద్యానవనం, దానిమధ్య రమ్యమైన భవనం కట్టించాను. అయితే, ఏమైంది? నేను రాజకీయాలలో ప్రవేశించగానే వాటిని వదిలిపెట్టి, మరొకచోట నివసించవలసి వచ్చింది. కాని, వాటిపై నేను మమకారం విడిచి పుచ్చగలిగాను:..."

ఇలా అంటూవుండగా ట్రిగ్వేలీ నాతో యిలా అన్నాడు:

—రచయిత్రి—

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

"నాజీలు నార్వేను ఆక్రమించుకున్నప్పుడు, నా ఆస్తినంతనూ, ఇళ్లనూ వశపరచుకున్నారు. నన్ను ఖైదీగా పట్టుకున్నారు నాభార్యాబిడ్డలు తలదాచుకోడానికై చెట్టు పుట్టలవక తిరగవలసి వచ్చింది."

ఇటువంటి ట్రిగ్వేలీ ఆనాటి విందులో యితరులతోపాటు ఉపన్యాసం చెయ్యకపోవడం గమనించదగిన విషయం. అయినప్పటికీ, అక్కడ చేరినవారిలో ఒకవ్యక్తికి ప్రాణతుల్యమైన సమస్తాన్నీ కోల్పోయినవాడు అతడొక్కడే.

యూక్రెయిన్ అధ్యక్షుడు

భారత ప్రతినిధివర్గానికి సన్నిహితులై సభాదిలో యూక్రెయిన్ ప్రతినిధివర్గం అధ్యక్షుడు డిమిట్రీ మాన్యూల్‌స్కీ వొకరు.

దక్షిణాఫ్రికాపై ఇండియాతెచ్చిన ఫిర్యాదును విచారణచేసిన న్యాయ, రాజకీయ సంఘాధ్యక్షుడు.

అతడు పొట్టిగా వుంటాడు, నెరసినజుట్టు విశాల నేత్రాలు. ఎప్పుడుచూచినా, మందహాసంగా వుంటాడు. చలోక్తులంటే సరదా. చర్చలలో తనపై ఇతరులు చలోక్తి చేస్తే, అందుకు సంతసించడమే కాకుండా, వెంటనే ప్రతిచలోక్తి చెయ్యగలవాడు.

గంభీరంగా, ఉద్రిక్తంగా ఉపన్యసించగల వక్త. అతడు తన యౌవనంలో చాలా సంవత్స[illegible]

రాలు సైబీరియాలో ప్రవాసిగా కాలంగడిపాడంటే నమ్మడం కష్టం.

అధ్యక్షుడుగా అతడు, సమర్థుడు అయితే, తరచు బ్రిటిష్ ప్రతినిధివర్గంతో వివాదపడేవాడు.

డాక్టర్ రికార్డో

పెనామా రాయబార వర్గనాయకుడు డాక్టర్ రికార్డో అల్‌ఫ్రో అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన న్యాయవాది. అమెరికా అంతటా గౌరవించబడుతున్నాడు.

విస్పష్టభాషి అనీ, సూక్ష్మబుద్ధిగలవాడు అనీ, అన్యాయం సహించడనీ అతడి ప్రతీతి.

దక్షిణాఫ్రికా సమస్య రాజకీయ సమస్య అంటే, అతడి న్యాయశాస్త్ర పరిజ్ఞానం అంగీకరించలేదు. అయినప్పటికీ, అతడు భారత రాయబారవర్గానికి సన్నిహితుడు.

అబిసీనియా నాయకుడు

అబిసీనియా రాయబార ప్రతినిధివర్గ నాయకుడు బ్లాటా ఎఫ్రెం మెకెన్ సహృదయుడు. పొడవుగా, దృఢకాయం గలవాడు. నల్లనిఛాయ.

అతడు గంభీరమైన వక్త. మిత్రరాజ్యసమితి సంఘాలలో ఒకదానికి అధ్యక్షత వహించాడు.

అతడితో నేను చాలాసార్లు సంభాషించడానికి అవకాశం కలిగింది. అతడి నిరాడంబరధోరణి, ప్రపంచ సమస్యలగురించిన జ్ఞానం అచ్చెరువు కలిగించాయి.

భారత మిత్రుడు

మిత్రరాజ్యసమితి శాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశమైనప్పటినుంచి కూడా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు జనరల్ కార్లో రోములో నాకు మిత్రుడు.

ఆ రోజులలో నేను అధికారికంగా భారత ప్రతినిధికాను గనుక, నేను అనేక సమావేశాలకు హాజరుకావడానికి అనుమతి లేకపోయింది.

అయినప్పటికీ, జనరల్ రోములో తనంతట తానువచ్చి, తను భారతమిత్రుడ నని మాతో పరిచయం కలుపుకున్నాడు.

రోములో సాహసుడు. న్యాయమైన కోరికల నన్నింటినీ బలపరుస్తాడు. అతడి ఉపన్యాసాలు ఉద్రేకంగా వున్నప్పటికీ, శక్తివంతమైనవి.

ఫిలిప్పీన్ ప్రజలందరివలెనే వయస్సుకంటె చిన్నవాడివలె కనిపిస్తాడు.

సర్ హార్ట్‌లీ షాక్రాస్ బ్రిటిష్ ప్రతినిధి బ్రిటిష్ అటార్నీ-జనరల్. న్యూరెంబర్గ్ విచారణలలో ప్రాసిక్యూటరుగా ప్రపంచానికి తెలిశాడు.

లాయరుగా తెలివితేటలుగలవాడేగాని, అతి తెలివిచూపిస్తాడు.

రాజకీయ వ్యవహారాల సంఘంలో భారత ప్రతినిధులను ముద్దాయిలుగా చెయ్యాలని ప్రయత్నించి. తత్ఫలితంగా తన వాదనను బలహీనం చేసుకున్నాడు. ప్రవర్తనలో మొరటుతనం కనిపిస్తుంది.

ఇతడి స్వభావానికి బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు నోయెల్ బేకర్ స్వభావం సరిగా విరుద్ధం.

ఫిలిప్ నోయెల్ బేకర్ శక్తిసామర్థ్యాలు గలవాడు. స్ఫురద్రూపి. ఎటువంటి తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసివచ్చినప్పటికీ కటువుగా ప్రవర్తించడు.

మిత్రరాజ్య సమితి ప్రముఖవ్యక్తులలో కొందరినిగూర్చి కావాలని ఇక్కడ ఉదహరించలేదు. ఎందుకంటే, వారిని గురించి తరుచు పత్రికలలో చదువుతూనే వుంటారు.

ఉత్తర బెంగాల్‌లో పోలీసు కాల్పులు

15 మంది మరణం; కమ్యూనిస్టులతో సంఘర్షణ సందర్భంలో

బలూర్‌ఘాట్ (ఉత్తర బెంగాల్), ఫిబ్రవరి 20—

ఉత్తర బెంగాల్‌లో బలూర్‌ఘాట్ సమీపమున్న ఖానపూర్ గ్రామంలో సాయుధ పోలీసు దళాలకు, కమ్యూనిస్టుల నాయకత్వాన్ని ఆయుధధారులై వచ్చిన ఒక పెద్ద గుంపుకు ఈ రోజు ఉదయం పెద్ద సంఘర్షణ జరగగా, పోలీసువారు తుపాకులు పేల్చారు. గుండు దెబ్బలు తగిలినవారిలో 15 మంది, ఒక స్త్రీతో సహా వెంటనే మరణించారు.

రైతుకు "రెండుపంతుల వాటా" ఉద్యమం సందర్భంలో కొందరు కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి పోలీసు దళాలు ఖానపూర్ రాగా వారిపై గ్రామస్థులు బాణప్రయోగం, రాళ్ళురువ్వట ప్రారంభించినందున తుపాకులు పేల్చ వలసి వచ్చిందట.

కురచనైన కుచ్చు పలువరుసలో చక్కగా ఇముడుతుంది



పై పటాన్ని చూడండి. పొడవైన కుచ్చుగల పాతరకం టూత్‌బ్రష్, పలువరుస వంపు లోపలిభాగాన్ని సరిగా శుభ్రపరచలేదు. వళ్ళ పిప్పిపట్టడానికి మూలకారణమైన ఆహారపు పలు సందులో మిగిలిపోతాయి. విజ్‌డమ్ టూత్‌బ్రష్‌కు గల కురచనైన కుచ్చు పలువరుసలో ఇమిడి, పండ్ల ముందుభాగంతో సమానంగా వెనుకభాగాన్ని కూడా శుభ్రపరుస్తుంది. దానికి నైలాన్ కుచ్చుఉండడంచేత అది, జంతుసంబంధమైన వెంట్రుకల కుచ్చుగల నాణ్యమైన టూత్ బ్రష్ కంటె మూడురెట్లు అధిక కాలం మన్నగలదు.

MADE IN ENGLAND

Wisdom REGD.

THE CORRECT-SHAPE NYLON TOOTHBRUSH

ఇంగ్లాండులో ఎడ్డిస్ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడినది. వీరు 1780 లో మొట్టమొదటిసారి టూత్ బ్రష్‌ను చేసినవారు.

డిస్ట్రిబ్యూటర్లు: జె. యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్. పోస్టు ఆఫీసు బాక్సు 258, బొంబాయి, యితర బ్రాంచీలు.

JAI HIND

తిరుప్పూర్ ఖద్దర్

మావద్ద శుద్ధ ఖద్దరుతో తయారుచేయబడిన 4 మూరల గడి లుంగీలును, సాదా లుంగీలును ఆంధ్రదేశానికి కావలసిన 7 మూరల, 8 మూరల పంచెలును, కొట్టడి టాక్కర్, ప్లెయిన్ అండ్ ప్రింటింగ్ కలర్‌తుండ్లు, పీసులుగా, తెలుపు లేక, రంగు చొక్కాగుడ్డలు, తెలుపు లేక, రంగు కోటుగుడ్డలు, చీటీరకాలు, సాదారకాలు, మేలిమిమైనరకాలు సరసమైన ధరలకు టోకుగాను, చిల్లరగాను మావద్ద ఎల్లప్పుడూ లభిస్తాయి.

వలయువారు ఈ క్రింద తెలిపిన విలాసానికి వ్రాయండి:

R. S. P. SABAPATHI CHETTIAR & CO.,
KHADI PRODUCERS, Eswarankoil Street, TIRUPUR.

షరా:—ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

ఆంధ్రా రహట్

60' అడుగుల లోతువరకు బావులలోనుంచి నీరు తోడును



★ ఎక్కువ నిర్మాణమైన పనితనము ★ హెచ్చు మన్నిక ★

★ చక్కని పనితనము ★ అర్చు లేని నడక ★ సరసమైన ధర ★

నారింజ, చెరుకు, తోటలకు బావులనుంచి అంటను నీరు తోడవచ్చును. రెండెడ్లుగాని, రెండు దున్నపోతులతో నైనను మూడుతోటల నీరు కరుసుంతగా తోడవచ్చును. సామానులు యావత్తు ఎక్కువమైన స్టీలు యాంగ్లేర్సుతోను, షాఫ్టింగులతోను తయారు అయినవి.

వివరములకు వ్రాయుడు:

డైమండ్ మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్సు
బెజవాడ

ఫోర్ ఏజంట్లు:

ఆంధ్రా ఇంజినీరింగ్ కంపెనీ
ఇంజనీర్సు - - - - బెజవాడ

ఏజెంట్లు: జి. సుబ్బరాజు,
మేనేజరు, వై. యమ్. అండ్ సన్సు, పార్కురోడ్డు, బెజవాడ.

సేవారీతకు జెనిత్

ది జెనిత్ అస్యూరెన్సు కంపెని లిమిటెడ్‌లోనే
మీరు భీమా చేయండి

స్థాపితం: 1916 - - హెడ్ ఆఫీస్: బొంబాయి

జీవితం, అగ్ని, ప్రమాదం, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ భీమా వ్యాపారాలను సాగిస్తున్నది.

వివరాలకు వ్రాయండి: జాన్ జ్ఞానముత్తు, మేనేజర్.

మదరాసు శాఖ
118, ఆర్మీనియన్ వీధి, జి. టీ. మద్రాసు.

ఫోన్: 2808 గ్రాంస్: జెనిత్‌లైన్



ప్రతి ఒక దుస్తునందును శీఘ్రముగ మురికి పట్టేభాగము లున్నవి— ఈభాగములే నశ్వ స్వల్పముగ పట్టించి, నీళ్లలోనుంచి, బాగి పురుకుట వలన ఎక్కువ నష్టమును పొందుచున్నవి.

మీబట్టలను సన్‌లైట్ పద్ధతి ననుసరించి వుతుకించుకొని బాడుట వలన కలిగే నష్టమును రానీయకుడు.

సన్‌లైట్ సబ్బుయొక్క అపరిమితమైన న్నయముగా—పనిచేయు నురుగు తడి ఉరుపుసుండి నెమ్మదిగా పులుమబడి తరువాత పిండబడుట వలన దానిని తెల్లగను బాగా పరిశుభ్రముగను చేయును . . . మరియు మీఉరుపునకు తూలికలవంటి మృదుత్వము నిచ్చి ఈ శుద్ధమైన సబ్బును వుపయోగించెడి వారలకు ఆనందముకల్గించును. సన్‌లైట్ మీబట్టలకును వాటి రంగులకును మంచిది, మరియు మీచేతులను మృదువుగను నున్నగను వుంచును.



S. 71-46 TL. LEVER BROTHERS (INDIA) LIMITED

ఆయుర్వేద మందులు

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయబడిన వంట, బజ్లీ ఔషధములు, భస్మములు, ఆసవారిష్టములు, లేహ్యములు, పేటెంటు మందులు సరసమైన ధరలకు లభించును. అన్నిపట్టణములయందును ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను. కేటలాగు ఉచితము.

కృష్ణా లేబొరేటరీ, మదాసు
సబ్‌ఆఫీసు, పార్కురోడ్, బెజవాడ.

EASTERNS.388

ఎ. వి. నిలయంవారి "లుకోరియాక్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము. 90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0. ప్యాకింగు, పోస్టేజ అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడుపేట - - మచిలీపట్నం

అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0

300 కమలములకు పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0

రేట్ల జాబితా ఉచితం

హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరీ

తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S I.

పులిమార్కు కాగితములు
W/M అజూర్ లైడ్

నాన్-రాగ్ క్వాలిటీ డబుల్ స్కేప్ 24 పౌనులు. 500 కాగితాలు అంతకుపైగా
పౌను 1 కి అణాలు 8/5
(కంట్రోల్ చేయబడిన మిల్లుధర)

బెంగాల్ పేపర్ మిల్ కొం,లి

మేనేజింగ్ ఏజెంట్లు.
బాల్మర్ లారీ అండ్ కో., లిమిటెడ్. 103, క్లయివ్ స్ట్రీట్, కలకత్తా.
మెసుర్స్ విల్సన్ అండ్ కో., 5/8, జహాంగీర్ స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు.

బ్రిటానియా డైమండ్ కంపెని

ప్రస్తుత నిర్ణీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కమంములు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	స్కై బ్లూ
	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	58	52	47	50	80
5 — 6	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

'ఆస్ప్రో'
ఇక్కడనే వున్నది!

జాణతనంగా తయారుచేసిన పోలీపరకు కొనవద్దు ఆస్ప్రో అనే పదము ప్రతీ బిళ్ళ మీదా చూచి కొనవలెను. 'ఆస్ప్రో' నొప్పిని,జ్వరమును 10 నిమిషాల్లోనిలిపి వేయును.అది హృదయము అన్నకోశములకు హానికలిగించదు.

'ఆస్ప్రో' కంట్రోల్ వెలలు: 1 అణా 3 బిళ్ళల ఒక ప్యాకెట్టు 10 అణాలు 30 బిళ్ళల ఒక ప్యాకెట్టు



'ఆస్ప్రో' అన్నిచోట్లా అమ్మబడును

కుష్ఠు ★ బొల్లి
గ్యారంటీ చికిత్స!

ఒరిస్సా మంత్రి, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్, గ్రూపు సెక్రటరీ ఆఫీసర్, పోర్కిన్ ఇన్‌స్టిట్యూట్, బొంబాయి, శానకార్ శేఖ, లయకా, మొదలగు ప్రముఖుల అభిప్రాయముం బోల్కర్ ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)
H. O. గోపాలపురం (వయా) చాగల్లు, దా. గోదావరిజిల్లా
బ్రాంచ్ ఆఫీసులు:—
బెజవాడ • వాల్తేరు • సికింద్రాబాద్
గాంధీనగరం R. S. పోస్టు 3560, కింగ్స్ వే
కటక్, బక్సీబజార్

గ్రంథ సమీక్షలు

1857 నాటి విప్లవం

[రచన—అశోక మెహతా: అనువాదం—చంద్రశేఖర్. 131 పుటలు. వెల రు. 1-8-0. గ్రంథం దొరకుచోటు: జాతీయ జ్ఞానమందిరం, హిందీ ప్రచారసభ, త్యాగరాయనగరం, మద్రాసు]

విప్లవద్యోతకమైన ఎర్రరంగు అట్ట, దానిమీద ఇంపైన అక్షరాలు చూస్తే, ప్రతివారికి పుస్తకం చదవాలని బుద్ధిపుడుతుంది. పుస్తకం క్రౌను సైజులో చక్కని గ్లేజు కాగితం మీద అందంగా అచ్చొత్తబడింది. లోపల అయిదు పేజీలలో విప్లవనాయకుల బొమ్మలున్నవి.

అనువాదం సుబోధకమైన సరళభాషలో వున్నది. పుస్తకం మొదలు పెడితే, చివరవరకు చదవా లనిపిస్తుంది.

భారత స్వాతంత్ర్యసమరానికి ప్రాతిపదిక అయిన 1857 వ సంవత్సరంలో జరిగిన ప్రథమ భారత జాతీయ విప్లవం దీనిలోని ఇతివృత్తం.

కాని, యీ భారతీయ విప్లవమహాయజ్ఞం దుర దృష్టవశాత్తు విఫలమైపోయింది. దీనికిగల కారణాలీ గ్రంథంలో సంగ్రహంగా చర్చించబడ్డాయి. ఈ విప్లవసమరాన్ని విశేష సామర్థ్యంతో నడిపించిన భారతవీరుల చరిత్ర స్ఫూర్తిపులాకంగా చిత్రించబడింది.

ఇంతవరకు పారతంత్ర్య పాశబద్ధమైన భారతదేశంలోని చరిత్రకారులు, వీరందరు బ్రిటిష్‌పక్ష పాతులు, వారి తాబేదార్లూ కావడంవల్ల, ఈ ప్రథమభారత స్వాతంత్ర్య సమరాన్ని అలసగా సిపాయీల తిరుగుబాటని వ్రాసూవచ్చారు. కాని అశోక మెహతా దీని నిజచరిత్రను సాహసంతో వ్రాసి ప్రకటించి, భారతీయుల మన్ననకు పాత్రుడయారు. కాని, "ఇందు ఆకారంమాత్రమే కనబడుతుందికాని, పూర్తిస్వరూపం గోచరంకా"దని, నవీన భారతదేశాన్నిగురించి తానొక పెద్దగ్రంథం వ్రాశానని అశోకమెహతా పీఠికలో వ్రాశారు. జాతీయ జ్ఞానమందిరంవారు సాధ్యమైతే ఆ ఉద్గ్రంథాన్ని కూడా అనువదింపించి, ఆంధ్రలోకానికి అర్పించినట్టయితే, వారి కృతజ్ఞతను చూరగొనగలరు. భారత స్వాతంత్ర్యసిద్ధికోరకు అంతిమవిప్లవోద్యమం వొకటి నేడో, రేపో వచ్చితీరాలని విశ్వసించబడే ప్రస్తుత సమయంలో, ఇటువంటి విప్లవాత్మక చరిత్ర గ్రంథాల ప్రచురణ మిక్కిలి అవసరం.

— రాజు.

చేనేత మజూరీల కంట్రోలు

సహాయనిరాకరణ తప్పనిసరి కావచ్చునని హెచ్చరిక

...కాం రాజమండ్రి, ఫిబ్రవరి 17—

చెన్నరాష్ట్ర చేనేతకాంగ్రెసు అధ్యక్షులు, రాష్ట్రీయ నూలు సలహాసంఘ సభ్యులు శ్రీ దామర్ల రమాకాంతరావుగారు యిలా ప్రకటిస్తున్నారు:—

"చేనేత మజూరీల కంట్రోలు విషయమై కాంగ్రెసు అసెంబ్లీపార్టీవారి ఉపసంఘ నివేదిక ఆశ్చర్యాన్ని కలుగజేసింది. ఆ నివేదిక పూర్తి వివరాలు మావద్దలేవుగాని, పత్రికలలో ప్రకటించినంతవరకూ ఆ నివేదికలోని సూచనలు చేనేత వారికి పూర్తిగా విరుద్ధం.

"రాష్ట్రీ నూలుసలహాసంఘమువారు అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించినమీదనే చేనేత వారి నందరిని సహకారసంస్థలలో నిర్బంధంగా జేర్చి తద్వారా చేనేతవారికి నూలు పంపకంచేసి మజూరీ-ర్ణయం, ధరలనిర్ణయం చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సంఘములో చేనేత ప్రతినిధులు, మిల్లు ప్రతినిధులు, నూలు వర్తకుల ప్రతినిధులు, చేనేత వస్త్ర వ్యాపారస్తుల ప్రతినిధులు ఉన్నారు. వారందరూ పరిస్థితులు పూర్తిగా తెలిసినవారు. నూలు పంపకములోని అవకతవలూ, మజూరీ నిర్ణయములోని కష్టములూ, ధరలనిర్ణయములో గుర్తించవలసిన సర్వ విషయములూ వారికి తెలుసు. ఈ అనుభవముతోనే వారు ఏకగ్రీవముగా సహకారసంస్థలు నెలకొల్పుటకు తీర్మానించినారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆమోదించారు. ఇందుకు విరుద్ధంగా కాంగ్రెసుపార్టీ ఉపసంఘంవారు చేనేతవారి నందరినీ సహకార సంఘాలలో చేర్చుట దుస్సాధ్యమనీ, మధ్యవర్తకులు అందరు ఉండవలసినదేనని యీ ధరలు ముద్రణ జరుగాలని నిర్ణయాలు చేయుట చాలా అన్యాయంగా ఉంది.

"మధ్యవర్తులకోసము చేనేతవారిపై అనేకప్రతిబంధకాలు కల్పించదలచుట సహింపరాని విషయము. మధ్యవర్తకులచేతులలో కలకాలము చిక్కియుండటానికి చేనేతవారు అంగీకరించరు. ఈ ఉపసంఘ నివేదికను కాంగ్రెస్ పార్టీవారు అంగీకరించక త్రోసివేయాలని కోరుతున్నాము. అట్లు త్రోసివేయక ప్రభుత్వంవారు కూడా యీ ఉపసంఘంవారి సూచనలు అంగీకరిస్తే దేశములో తీవ్రపరిస్థితులు ఏర్పడుతవి. నెల్లూరు సమావేశంలో చేనేతప్రతినిధులు నిర్ణయించినట్లు సహాయ నిరాకరణ తప్పనిసరి అవుతుందని హెచ్చరిస్తున్నాను."

మిల్లుగుడ్డల కొరత ఇంతలో తీరదట

చేనేతగుడ్డ వాడాలని రాజాజీ సలహా

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 21—

యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘం టెక్స్‌టయిల్ శాఖాంగ సలహా ననుసరించి, గుడ్డల మిల్లుల ఉత్పత్తి శక్తి పెంపొందించుటకుగాను 20 లక్షల 85 వేల మరమగ్గాలకు లైసెన్సులు మంజూరుచేయబడ్డవని పార్లమెంటరీశాఖాసభ్యుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు ఈనాటి ఢిల్లీ అసెంబ్లీలో పండిట్ శ్రీ కృష్ణదత్ పాలివాల్ గారికి తెలిపారు.

భారతదేశంలో గుడ్డల మిల్లుల యంత్రనిర్మాణాన్ని ప్రోత్సహించుటకు ప్రయత్నిస్తున్నారని. ఇప్పటికే ఒక కంపెనీవారు పనిప్రారంభించారని. త్వరలోనే మరి ఒకటి రెండు కంపెనీలు కూడా యంత్రాలు తయారుచేయగలవని ఆయనఅన్నారు.

1947 సంవత్సరంలో కనీసం పది గుడ్డల మిల్లులైనా స్థాపింపబడగలవని ఆశిస్తున్నారని ఆయన తెలిపారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "భారతదేశంలో మరి కొన్ని సంవత్సరాలపాటు మిల్లుగుడ్డ కావలసినంతా లభించక పోవచ్చునని భారతప్రభుత్వంవారి అభిప్రాయం. అందువల చేనేత గుడ్డలు ఎంత ఎక్కువగా తయారుచేసి, ఉపయోగిస్తే అంత ఉత్తమం. అనేక రాష్ట్రప్రభుత్వాలు ఖాదీ ఉత్పత్తిని ప్రోత్సహించుటకు తగిన కృషి చేస్తున్నాయి".

బందరు హిందూ హైస్కూలు ఉపాధ్యాయుల సమ్మె

ఆదివారంవరకు వాయిదా

బందరు, ఫిబ్రవరి 21—

బందరు హిందూకాలేజీ హైస్కూలు ఉపాధ్యాయులు తమ మేనేజిమెంటువారికి నేటినుంచి సమ్మెచేస్తామని నోటీసు జారీచేశారు. కాని, విద్యార్థుల తల్లిదండ్రులు జోక్యంకలుగజేసుకుని మేనేజిమెంటువారితో మాట్లాడి రాజీకై ప్రయత్నిస్తామనీ, ఆదివారంవరకు సమ్మెను వాయిదావేయవలసినదనీ కోరారు. వారి కోరిక ననుసరించి ఉపాధ్యాయులు సమ్మెను ఆదివారంవరకు విరిపివేశారు.

1947 పొడుగునా బియ్యం కొరత

ఆహారశాఖా కార్యదర్శి ప్రకటన ఢిల్లీ అసెంబ్లీలో

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 21—

భారతదేశంలో బియ్యంకొరత 1947 వ సంవత్సరం పొడుగునా ఉండగలదని భారత ప్రభుత్వపు ఆహారశాఖా కార్యదర్శి మిస్టర్ కె. ఎల్. పంజాబీ ఈనాటి ఢిల్లీ అసెంబ్లీ ప్రశ్నోత్తరసమయంలో జనాబ్ అబ్దుల్ జబ్బార్‌కు తెలిపారు.

ఇతర ఆహార ధాన్యాలవిషయంలో, అతివృష్టివల్ల బొంబాయి హైదరాబాద్, సి. పి., మధ్య ఇండియాలలో గోధుమపంట పాడైనదని తెలిసిందని, అతిపొదుపుగా వాడుకోవలసిన కాలం రానున్నట్టున్నదని మిస్టర్ పంజాబీ అన్నారు. విదేశాలనుంచి వీలైనంత హెచ్చుగా ఆహారధాన్యాలను దిగుమతిచేయడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

దిగుమతుల విషయంలో ఆయన ఇలా అన్నారు: "1946 లో విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న ఆహారపదార్థాల ఖరీదు సుమారు '77 కోట్ల 43 లక్షల రూపాయలు. రాష్ట్రాలలో ఉన్న ధరలను నిలబెట్టుచేయుటకుగాను ఈ దిగుమతి సరకువిషయంలో కేంద్రప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వాలకు 1946 లో 15 కోట్ల 50 లక్షల రూపాయలు విరాళ మిచ్చారు. అధికాహారోత్పత్తి విషయంలో, 1946 ఏప్రెల్ మొదలు 1947 జనవరి 15 వ తేదీలోగా రాష్ట్రప్రభుత్వాలకు రూ॥ 4,74,32,128 లు గ్రాంట్లకింద మంజూరు చేయబడ్డవి."

పంచవర్ష ప్రణాళిక

అధికాహారోత్పత్తిసందర్భంలో, 1947లో ప్రారంభమయ్యే పంచవర్ష ప్రణాళిక ననుసరించి 52 సంవత్సరాంతానికి, ఏటేటా 40 లక్షలటన్నుల ఆహార ధాన్యాల అధికోత్పత్తి జరుగగలదని వ్యవసాయశాఖాకార్యదర్శి సర్ ఫెరోజ్ ఖర్గాట్ తెలిపారు.

ప్రపంచ చరిత్ర
(Glimpses of World History).
రచన: జవహర్‌లాల్ నెహ్రూ.
ఆంధ్రీకరణము: చింతా దీక్షితులు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు కుమార్తెనుద్దేశించి లేఖలుగా వ్రాసిన "ప్రపంచ చరిత్ర"ను కొన్నిభాగములుగా ప్రచురింపనున్నాము. మొదటి భాగము త్వరలో వెలువడును. 208 పుటలు. వెల రూ. 2-0-0. వి. పి. లు పంపబడవు. రు. 2-2-0 మనియార్డరు పంపాలి

వివరములకు- కల్చరల్ బుక్స్ లిమిటెడ్
పెరంబూరు - - - మద్రాసు. 11

ఆరు పుస్తకాలూ రూ 5 లు

వారం వారం	—	(శ్రీశ్రీ)
రాధ నవ్వింది	—	(చందూరి)
ప్రేమాగ్ని	—	(సౌరిస్)
వారసత్వం	—	(కృష్ణశర్మ)
సినీమాజ్వరం	—	(దలం)
మాదేలోకం	—	(వసంతరావు)

విడిగా ఒక్కొక్కటి రూపాయి
PROTIMA BOOKS,
2, Washermen Alley, G.T., Madras.

1. పరబ్రహ్మానంద పరిపూర్ణ బోధామృతం పరమాత్మను సూక్ష్మముగా తెలిసికొను జ్ఞానయోగ శాస్త్రం 5-0-0. 2. సంగీత కృతి దర్పణము 1, 2 భాగములు 4-0-0. 3. స్వరవర్ణ సుధానిధి 1-8-0. 4. ఫిడేలుతీగలు 4 గల పెట్టె 0-14-0 5. వీణతీగలు పే నెంబరైనను 1 కి 0-6-0. బళ్ల వెంకన్న అండు సన్స్, కాకినాడ.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్పక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

అరుణ
గర్భాశయరోగ నివారిణి

అరుణ సేవనవలన స్త్రీలకుగలుగు ఋతుశూల అకాలబహిష్టు, బహిష్టుకాకుండుట, మైల అధికముగాను, తక్కువగాను పెడలుట, శరీరము లావుబారుట, తిమ్మెర్లు, కుసుమరోగము, సంతానహీనత, మున్నగు వ్యాధులను "అరుణ" సేవనవలన పూర్ణ ఆరోగ్యము చేకూర్చి, సంతానమును గలుగచేయును.



పండిత డి. గోపాలాచార్యులవారి
ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్ మదరాసు.

"క్షమించండి!"

"అంతఃపరిశుభ్రతయే శరీరారోగ్యానికి ప్రధానం!"

శరీరారోగ్యానికి ప్రధానసూత్రమైన అంతఃపరిశుభ్రతను ఆండ్రూస్ చేకూర్చగలదని ప్రజలు గ్రహిస్తున్నారు. శరీర బహిరంతర్భాగాల పరిశుభ్రత ముఖ్యావసరం. ఆండ్రూస్ ద్వారా అంతఃపరిశుభ్రత సులభసాధ్యం. ప్రకాశవంతమైన గ్లాసుడు ఆండ్రూస్ ఆదర్శప్రాయమైన విరేచన సాధనం, అంతేకాక, అది శరీరావయవాలలో మాలిన్యాన్ని తొలగించి శుభ్రపరుస్తుంది. నిత్యం వచ్చే మలబద్ధం, పిత్తం మొదలైన బాధలకు కారణమైన విషపదార్థాలను పారదోలుతుంది. నియమం ప్రకారం గ్లాసుడు ఆండ్రూస్‌ను సేవించి, ఆరోగ్యభాగ్యం అనుభవించండి—అప్పుడు అది ఎలాగ చలవచేసి, ఉత్సాహం, చురుకుతనం కలిగిస్తుందో తెలుసుకోవచ్చు. ఆండ్రూస్ ఈ క్రిందివిధంగా క్రమబద్ధంగా, అంతర్భాగాలను పరిశుభ్రంచేస్తుంది:

మొదట .... ఆండ్రూస్ నోటిని, నాలుకను శుభ్రపరిచి ఉల్లాసం కలిగిస్తుంది.
తరవాత .... అది జీర్ణకోశంలో ప్రవేశించి, ఆమ్లాన్ని పోగొట్టుతుంది.
తదనంతరం .... ఆండ్రూస్ యకృత్తును సక్రమస్థితిలో వుంచి, పైత్యాన్ని నివారిస్తుంది.
తుట్టతుదకు .... అంతఃపరిశుభ్రత పూర్తి అవడానికి, ఆండ్రూస్ ప్రేగులను శుభ్రపరుస్తుంది. అది బాధాకరమైన విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తంలోని వేడిని తగ్గించి, దానిని శుభ్రపరుస్తుంది.

ఆదర్శప్రాయమైన విరేచన సాధనం



టిన్నులలోను, పొట్లాలుగాను ప్యాక్ చేయబడినవి.
ఎల్లచోట్ల సరికొత్త సరకు లభిస్తుంది.

ANDREWS
ఆండ్రూస్ లివర్ సాల్ట్
చలవచేసి-ఉల్లాసం-చురుకుతనం కలిగిస్తుంది

"హోటల్ బృందావన్"
2 వ లైను - అరండల్‌పేట - గుంటూరు
కాఫీ, భోజన అండ్ వసతి గృహం
అన్ని సౌకర్యములు గల చక్కని గదులు, రుచిగల పదార్థములు, సరసమైన రేట్లు

రాజా స్నో & హెరాయిల్



మొటిమలనుపోనిచ్చి సౌందర్యమునిచ్చును
మెదడుకు చలువదనమునిచ్చి
వెంట్రుకలను మృదువుగాపెంచును

ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు



మా వద్ద నాణ్యమైన ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు, విడి సామానులు, ఆయిల్ ఫిల్టర్ ప్రెస్సులు, రైసు మిల్లు సామానులు సరసమైన ధరలకు దొరకును. వలయువారు ఈ క్రింది అడ్రసుకు వ్రాసినయెడల వివరములు తెలుపబడును.

ప్రొప్రయిటరు: కాకరపర్తి భావనారాయణ,
డి నేషనల్ యింజినీరింగ్ కంపెనీ, బెజవాడ

బాధపడుతున్న మానవకోటికి మహావరం

'జైహింద్' బామ్

JAI HIND BALM

(అన్ని నొప్పులకు, బాధలకు)

తలనొప్పి, గుండె జబ్బు, రొంప భారం, గొంతునొప్పి, మొదలయిన అన్నిబాధలకు యాటంబాంబులాగ పని చేస్తుంది.

జైహింద్ అండ్ కో

వారిచే తయారుచేయబడింది

మద్రాసు 1.

నారసింహ లేహ్యము

(బంగారుచేరినది)

మేహములు, నిస్సారము, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుపొరిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుడు. 20 తులములు డబ్బి రు. 8-4-0. వి. పి. ఖర్చి ప్రత్యేకం. సి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా. మద్రాసు బ్రాంచి: 7. సినుమొదలి వీధి, జి. టి.

శ్రీ కృష్ణాశ్రమం హరిజన ఇన్‌డస్ట్రియల్ స్కూలు, గుంటూరు

1. ధాన్యము, మిరపియ్యముగా విసరు చేతి మిషన్‌లు విక్రయించుచున్నాము. మిషన్ 1 కి ఆశ్రమం డెలివరి ధర రు 250-0-0. 2. స్టీల్ బ్రంకులు నైజాలువారిగా తయారుచేసి కంట్రోలు ధరలకు హోలుసేలుగా అమ్ముచున్నవి. 3. చేతితో తయారైన కాగితములను విక్రయించుచున్నాము.

మద్ది వెంకటరంగయ్య, మేనేజింగు ట్రస్టీ.

టాన్‌సా-క్యూర్

ఆపరేషన్ లేదు

టాన్సిలోని కంఠబిలమునిగినను

వెల మందు సీసా రు. 4/-

[illegible]

[illegible] దొరకును.

శ్రీవెంకటేశ్వర పార్మసి [illegible]

రాజ్ సిరాలు

ఫౌన్‌టెన్ కలములకు ప్రశస్తమైనవి అన్నిరంగులలోను, అన్నిచోట్ల దొరకును.

వర్తక వివరములకు:

వి. ఎస్. కుమారన్ అండ్ బ్రదర్సు

చీరాల

డాక్టర్ అప్పారావుగారి "గనోసైడ్"

గనేరియావ్యాధి ప్రారంభములోగాని, దీర్ఘకాలమునుండి యున్నదిగాని స్త్రీ పురుషులకు ఏడి ఏడి రోజులలో నివారణ కాగలదు. అనేకమంది వాడియున్నారు. వెల డబ్బా రు. 5/- (అయిదు రూపాయలు). అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.

హోల్ ఏజంట్లు:—

ఏ. సీతురాం అండ్ కో

గాంధినగరం - - - బెజవాడ

కృష్ణా, గుంటూరు, నెల్లూరు అండ్ సీడెడ్ జిల్లాలకు ఏజంట్లు:

మెట్రో స్టోర్సు, గాంధినగరం, బెజవాడ

జగత్ప్రసిద్ధమైన, అమోఘమైన మహామహిమాన్వితమైన "చిత్రకోట ఆశ్రమ ఉబ్బసవ్యాధినివారణ మూలి", ఒక్కమోతాదును పౌర్ణమినాడు 7-3-47 వ తేదీన సేవిస్తే, ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే స్పష్టంగా విలాసం వ్రాయాలి.

Manager,
MAHATMA NAGA BABA AYURVED,
Ashram P.O., CHITRAKOT, U.P.

బహిష్టు

ఏ కారణంవలన, ఎంత కాలంగా నిలిచిపోయినా, "దంపతి సేవని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సుఖంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు. 2-12-0.

"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0, తాత్కాలిక గుణమిచ్చేది రు. 1-8-0.

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా హరకోటుతుంది 7 రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి.

వెల రు. 2-8-0.

Kaviraj M. Kabyatirtha
70, Cornwallis Street, Calcutta.

ఆంధ్రరాష్ట్రవార్తలు

నందిగామ

తాలూకా హరిజన సేవాసంఘం యాజమాన్యాన నిర్మించబడిన హరిజన విద్యార్థి వసతిగృహ ప్రారంభోత్సవము చేయుటకు. మద్రాసు ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శి, ఆంధ్ర రాష్ట్ర హరిజన సేవాసంఘ అధ్యక్షులుగు శ్రీ బి యస్. మూర్తిగారు 15 వ తేదీన నందిగామ వచ్చారు. హరిజన వసతిగృహ నిర్మాణవిషయములో ఇంతవరకు జరిగిన పనినిగురించి, ముందు జరుగవలసియున్న కార్యక్రమమునుగురించి శ్రీ బండి తిరుపతయ్యగారు సభికులకు ఎరుకపరిచారు. తరువాత శ్రీ మూర్తిగారు వసతిగృహమునకు తోడ్పడిన దాతలు శ్రీ ముక్కపాటి గోపయ్య, శ్రీ గోపు ఎర్రమయ్యగార్లను అభినందిస్తూ, హరిజన సేవ మొదలగు విషయములనుగురించి ఉపన్యసించారు.

పొన్నూరు

ఈ ప్రాంతాలలో యీ సంవత్సరం పంట వానవరదలవల్ల చెడిపోయి సగమే పండినది. అగ్గిపెట్టెలు ఈ వూరికి 60 కట్టలు వచ్చినవి కోఆపరేటివ్ స్టోర్సులో ఒక్కొక్కరికి ఒక పెట్టె ఇస్తున్నారు. తక్కినదుకాణదారులకు వచ్చిన అగ్గిపెట్టెలు యేమయిపోయినవో ఆచూకీ చిక్కలేదు. కొబ్బరినూనె సవాసేరు రెండు రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. అగ్గిపెట్టెలకు, కొబ్బరినూనెకు ప్రజలు యిబ్బంది పడుతున్నారు.

కోశి

జిల్లాకలెక్టరు శ్రీ కె. ఎ అనంతరామన్‌గారి కృషి ఫలితంగా కోశి గ్రామంలో హైస్కూలు స్థాపింపబడే అవకాశం కలిగింది. దీనికి చందాలు వసూలుచేయుటకు ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది. దీనికి శ్రీ హనుమంతయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ పరమేశ్వరప్పగారు కార్యదర్శిగాను, ఎన్నుకోబడ్డారు. ఇప్పటికి సుమారు రు 35,000/- వసూలు అయినది. వీరిలో కె హనుమంతయ్య, పరమేశ్వరప్ప, ఇల్లూరు శేషయ్యగారలు ఒక్కొక్కరు 5,000/-విరాళ మిచ్చారు.

ఏలూరు

పశ్చిమగోదావరిజిల్లా గవర్నమెంటు ఇన్‌ఫీరియర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సాధారణ సభ్యుల మహాసభ శ్రీమతి యీదర సుబ్బమ్మాదేవి స్కూలులో (వెంకట్రావుపేట) 16 వ తేదీని జరిగింది. 1947 మార్చి మాసాంతంలోగా, డఫేదారు, దలాయతులు చిన్న ఉద్యోగులకు ప్రభుత్వంవారు జీతాలను ఎక్కువ చేయకపోతే, ఏప్రిల్ 1 వ తేదీనుండి జీతాలు పుచ్చుకోడం మాని వేయుటకి ఈ సభ వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

రేణిగుంట

12 వ తేదీని రేణిగుంట స్టేషన్ ప్లాట్‌ఫారముపై చంద్రగిరితాలూకా సప్లయి ఆఫీసరుగారు, రైల్వే పోలీసువారి సహాయంతో రాయచూర్ ప్యాసెంజర్ బండిలో కడపజిల్లాకుపోతున్న ఆహారధాన్యములు (బియ్యం, వడ్లు, రాగులు, సజ్జలు) మున్నగునవి సుమారు 30 నెత్తిమూటలు పట్టుకొన్నారు. వాటివిషయం విచారణ జరుపుతున్నారు.

గుడివాడ

17 వ తేదీని గుడివాడలో కరెడ్ల రామయ్యగారి అధ్యక్షతను కె. శ్రీమన్నారాయణమూర్తిగారి ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు డాక్టర్ ఆర్. వెంకట్రావుగారు బందరునుండి వచ్చారు. పట్నంలోని పలువురు పెద్దలు, యేర్పాటుచేయబడ్డ టీపార్టీలో పాల్గొని, ఆస్పత్రి పురోభివృద్ధిని కోరుతూ ఆశీర్వదించారు.

గణపవరం

గణపవరం ఇంపీరియల్ బ్యాంకు గొడౌను కీపరు శ్రీ వెంపరాల వెంకటసూర్యారావుగారు మారుచేసి ఆపీసుకు బదిలీఅయినసందర్భంలో ఇచ్చటి వర్తకులు పురజనులు వారికి వీడ్కోలు విందుచేశారు.

రాజంపేట

రాజంపేటతాలూకా ఆహార సంఘ సమావేశం 20 వ తేదీని శ్రీ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ప్రభుత్వంవారు యీ తాలూకాకు ఇచ్చే తెలగపిండిని పరిమాణములకు, నారింజతోటలకు సక్రమంగా పెందేటట్లు పంపకం చేయబడాలని తీర్మానం చేశారు.

శ్రీకాకుళం

డిప్యూటీ డైరెక్టరు వి. ఆర్. చిర్రాగారు విజయనగరంనుండి "గార" ఫిర్కా చూచే నిమిత్తం వచ్చారు.

శ్రీ తమిరిపాటి కృష్ణమూర్తి(ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసరు)గారు, కుటీరపారిశ్రామికోద్యోగి శ్రీ బుదును వెంకటరత్నంగారి సహాయంతో గార ఫిర్కా అంతా పర్యటనచేశారు.

తిరుపతి

18 వ తేదీని తిరుపతి పౌరులతరపున శ్రీ యం. శ్రీనివాసాచారి నాయకత్వాన కొందరు పెద్దలు తిరుపతి పి. యం. మిషన్ ఉన్నతపాఠశాల పాలకవర్గాన్ని సందర్శించి ఆ పాఠశాలను రేణిగుంటకు తీసుకొనిపోకూడదని ఒక మహజరు సమర్పించారు. తిరుపతి పట్టణ కాంగ్రెసుకమిటీవారు కూడా ఆదేవిధంగా ఒక తీర్మానాన్ని చేసి, ఆ పాఠశాల పాలకవర్గానికి అందిజేశారు.

నరసన్నపేట

నరసన్నపేటలో శ్రీ స్వామిబాబుగారి అధ్యక్షతను 16 వ తేదీని తాలూకా చేనేత పారిశ్రామికుల మహాసభ జరిగింది. సుమారు 2000 మంది హాజరైనారు. శ్రీ కావిర బసవరాజుగారు దేశీయమైన చేనేతపరిశ్రమను అభోగతిపాలు చేయడానికి తూర్పు ఇండియా వర్తక సంఘం నాటినుంచి జరుగుతున్న చర్యలను జ్ఞాపకం చేశారు. ప్రభుత్వంవారి నూతన ముద్రణ విధానాన్ని ఖండిస్తూ, నేతబట్టపై కంట్రోలుతోపాటు యీ ముద్రణవిధానాన్నిగూడ ప్రభుత్వంవారు రద్దు చేయాలని కోరారు. తమ కోర్కెలపట్ల ప్రభుత్వంవారు శ్రద్ధచూపకపోతే తాము సహాయ నిరాకరణానికి కూడా సంసిద్ధులమేనని ప్రకటించారు.

నెల్లూరు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం నిన్న సాయంత్రం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి యాజమాన్యాన జరిగింది. సభ్యులు 80 మందికి పైగా హాజరయినారు. బెజవాడలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ అధ్యక్ష పదవికి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి పేరు యేకగ్రీవంగా సూచింపబడింది.

టెక్కలి

నిన్న సాయంత్రం టెక్కలితాలూకా చేనేత కాంగ్రెసువారు జిల్లా చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కాసిన బసవరాజుగారి నాయకత్వాన టెక్కలి తహశీల్‌దారు వద్దకువెళ్ళి ప్రస్తుత ముద్రణావిధానంవల్ల కలుగుతున్న కష్టనష్టాలను ఎరుకపరిచి, చేనేతబట్టపై కంట్రోలు విధానాన్ని రద్దుచేయాలని కోరారు

• • •

శ్రీ శివల సూర్యారావుగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం జరిగిన టెక్కలితాలూకా చేనేత కాంగ్రెసుసభలో ముద్రణావిధానం, కంట్రోలు విధానం రద్దుకావాలని తీర్మానం చేయబడినది.

హిందూపురం

హిందూపురం తాలూకా అభ్యుదయ సంఘం వారి యాజమాన్యాన గ్రామాభ్యుదయ శిక్షణ పాఠశాల తరఫున ఒక గొప్ప ప్రదర్శనం తాలూకా ఆఫీసు ఆవరణలో 13, 14, తేదీలలో ఏర్పాటు చేయబడింది. ఈ ప్రదర్శనంలో సేవామందిర్‌వారి చరఖాలు, అద్దరునూలు, కొయ్యపరిశ్రమ వస్తువులు, తదితర చేతిపనులు, పట్టుపురుగు, పట్టుదారంతీసే యంత్రాలు, వ్యవసాయశాఖ వారి ఆధునిక పనిముట్లు, ప్రభుత్వ బాలికా మాధ్యమిక పాఠశాలవారి చిత్రాలు, కుట్టుపనులు, తదితర గ్రామపరిశ్రమవస్తువులు ప్రదర్శింపబడినవి

రేపల్లె

భూమి తనఖాబ్యాంకి సర్వసభ్య సమావేశం 16వ తేదీని హైస్కూలులో జరిగింది బడ్జెట్‌ను అంగీకరించి నూతన సంవత్సరానికి శ్రీ వాకూరి సుబ్బయ్యగారిని అధ్యక్షునిగాను, శ్రీ దావలి శ్రీకృష్ణయ్య పంతులుగారిని కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎలమంచిలి

ఎలమంచిలి తాలూకా చేనేత పారిశ్రామిక సంఘంవారు 17 వ తేదీని, జిల్లా చేనేత కార్యదర్శి శ్రీ జి. అప్పలరాజుగారి అధ్యక్షతను సమావేశమై నేతబట్టలమీద సీలింగు వేయరాదనీ, కంట్రోలు వల్ల అనేక కష్టనష్టములు కలుగగలవని, నూలు సరఫరాకు హామీ యివ్వనిదే మజూరీ నిర్ణయించ కూడదనీ సహకార సంఘాలు స్థాపించి తమ్ము సభ్యులనుగా చేర్పించినట్లయితే బట్టలధరలు తగ్గగలవనీ తీర్మానాలు చేసి, తహసీల్దారు ద్వారా దాయదారం పంపారు.

కాళహస్తి

19 వ తేదీ కాళహస్తి తాలూకాబోర్డులో తమిళనాడు పార్వర్డుబ్లాక్ సంపాదకుడు మద్రాస్ ప్రభుత్వ ప్రచారక కార్యమంత్రి కార్యదర్శి శ్రీ జి రాజమన్నార్ శెట్టిగారి యాజమాన్యాన సభ జరిగింది. చిత్తూరుజిల్లా రాజకీయ బాధితుల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ బి. కృష్ణమూర్తిగారిచే సభ ప్రారంభింపబడినది.

ఈ జిల్లాలో రాజకీయ బాధితుల సంఘ మేల స్థాపింపబడినదో ముచ్చటిస్తూ, దేశసేవాపరాయణులు దేశస్వాతంత్ర్యము కొఱకు చేసిన పోరాటాలను గురించిన గాథలు చెప్పారు ప్రస్తుతం లెజిస్లేచర్‌లోనున్న ప్రతినిధిపర్గంపక్షము మార్గాన్ని వహింపడమే యీ సంఘ ఆశయమని ఉగ్గడించారు.

• • •

కాళహస్తిలో 19 వ తేదీని జనాబ్ అఫజల్ ఉలమా మౌలానా మౌల్వీ అబ్దుల్ వాహెబ్ సాహెబ్ బొకారి (ప్రొఫెసర్ గవర్నమెంట్ ముస్లింకాలేజి, మద్రాసు) వారి అధ్యక్షతను మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం జరిగింది. డాక్టర్ స్వాములు, శ్రీ రాజా వి. వెంకటరంగరాయనింవారు, జనాబ్ మహమ్మద్ రజాఖాన్, జిల్లా కలెక్టరు శ్రీ సి. డబ్ల్యు. బ్రమన్‌హిర్, రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యు. వెంకటేశ్వర్లు, మొదలయిన హిందువులు, మహమ్మదీయులు పాల్గొన్నారు. అధ్యక్షులవారు మహమ్మద్ ప్రవక్త ఆశయాలను సిద్ధాంతాలను వివరిస్తూ, ఏ ఏ విధముగా ఈ నాడు అసూక్తులు సిద్ధాంతాలు, హిందూ ప్రజానీకంలో ఆచరణలోకి వచ్చినవో చెప్పారు

రాయలసీమ-ఆంధ్ర విశ్వవిద్యాలయం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 17—

నిన్న శ్రీ జి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగిన సభలో ప్రభుత్వం త్వరపడి రాయలసీమ ప్రదేశమును ఆంధ్ర విశ్వవిద్యాలయమునుండి విడదీసి మదరాసు విశ్వవిద్యాలయములోనికి చేర్చకూడదని యిందునిమిత్తం ప్రభుత్వంవారు యేర్పాటుచేసిన కమిటీలో కడప వాస్తవ్యులగు రిటైర్డు జిల్లా జడ్జి శ్రీ భుజంగరావుగారిని, ఆర్ సూర్యనారాయణరావుగారిని (యం యల్. సి.), పి. యల్. నరసింహారెడ్డిగారిని సభ్యులుగా చేర్చుకొనవలెననీ, రాయలసీమలోని ప్రముఖుల ప్రజాసంస్థల అభిప్రాయమును గుర్తెరుంగవలెనని ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు.

బళ్లారిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

బళ్ళారి, ఫిబ్రవరి 17—

బళ్లారిజిల్లాకాంగ్రెస్‌కార్యవర్గం కోసిగిగ్రామంలో సమావేశమై ఒక ఉపాధ్యక్ష స్థానమునకు శ్రీ నేమల్లు రంగమ్మగారిని కోశాధ్యక్ష స్థానమునకు శ్రీ టి. చిన్నప్పగారిని (రాయదుర్గం) కో ఆప్టు చేసుకున్నారు. ఆంధ్రరాష్ట్ర సంఘంవారి విధి సర్క్యులర్లను, ఆదేశాలను, ఆచరణలో పెట్టుటకై తీర్మానించుకున్నారు. జిల్లా సంఘంవారు 5, 6 మాసములనుండి చేసిన కృషి విషయంలో ఒక సమగ్ర నివేదికను తయారుచేసి త్వరలోనే ఆంధ్రరాష్ట్ర సంఘంవారికి పంపనిలయుకున్నారు.

ప్రకాశంగారి నాయకత్వంలో విశ్వాస ప్రకటనకు సభలు

నర్సారావుపేటలో 18 వ తేదీని శ్రీ భృగుబండ వెంకటవామయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ఏకగ్రీవంగా వెల్లడింపబడినది. విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆమోదించిన శాసనసభ్యులలో నాటి సభికులు తమ అవిశ్వాసాన్ని వెల్లడించారు.

నరసాపురంలో మాధవాయిపాలెం యువజన కాంగ్రెస్, అంకాలమ్మపేట యువజన కాంగ్రెస్, పొన్నచెర్ల యువజనకాంగ్రెస్‌వారు ఆజాద్ హిందు ప్రచారక దళంవారి ఆఫీసులో 18 వ తేదీ సమావేశమై, ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

నరసన్నపేటలో శ్రీ స్వామి బాబుగారి అధ్యక్షతను 16 వ తేదీని జరిగినసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం వెల్లడింపబడినది.

కాళహస్తిలో 19 వ తేదీని జరిగిన బహిరంగ సభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, ఆయన నాయకత్వం క్రిందనే మంత్రివర్గంలో తగు మార్పులు చేయవచ్చుననీ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆమోదించిన 114 సభ్యుల చర్యలను ఖండిస్తూ తీర్మానం చేయబడినది.

కుల్లూరు, (నెల్లూరు జిల్లా) ఇటీవల శ్రీ వెంకటనరసయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు సేవాసంఘంవారిచే శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం వెల్లడింపబడినది. విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆమోదించినవారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినారని సభలో వక్కాణింపబడినది.

కడపలో 17 వ తేదీని జరిగిన సభలో జిల్లా కాంగ్రెసు సంఘంవారు ప్రధాని శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించేవారి చర్యలను ఖండిస్తూ తీర్మానంచేశారు.

రాజంపేటలో ఇటీవల రైతు కాంగ్రెసుసంఘం యువజన కాంగ్రెసు సంఘం, తాలూకా కాంగ్రెసు సంఘం శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించినవారిపై డిసిప్లినరీ చర్య తీసుకోవాలని తీర్మానం చేయబడినది.

తాడేపల్లిగూడెంలో శ్రీ కేశవరావుగారి అధ్యక్షతను పట్టణ కాంగ్రెస్ సభవారు జరిపిన మహాసభలో శ్రీ ప్రకాశంగారి మంత్రివర్గంపట్ల సంపూర్ణ విశ్వాస తీర్మానములు చేయబడినవి. ఆ తీర్మానములు, యిచ్చటి కాంగ్రెస్ యువజన సంఘం, చేనేత పారిశ్రామిక సంఘం. తాలూకా కాంగ్రెస్ సంఘం హరిజన సేవాసమితి ఆంధ్రమహాసభ, విజ్ఞాన సమితి జర్నలిస్టు సంఘం, సభికుల సమితివారలచే బలపరచబడినవి. రామారు. ఎజ్జుమిల్లి గ్రామములలో కూడా సభలుచేసి ప్రకాశం మంత్రివర్గంపట్ల విశ్వాసమును తెలుపుతూ తీర్మానాలు చేయబడినవి.

బొబ్బిలిలో జరిగిన పట్టణ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసినదని శాసనసభ సభ్యులనుకోరుతూ తీర్మానం చేయబడినది.

బెజవాడలో బెజవాడ సిటీ లైబ్రరీ అసోసియేషన్ సమావేశం శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారి అధ్యక్షతన జరిగి, మద్రాస్‌ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంగారి నాయకత్వంలో వారిమంత్రివర్గంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. ఆ తీర్మానాన్ని కాంగ్రెస్ అధ్యక్షునకు, సర్దార్ పటేల్‌గారికి తంతిద్వారా తెలియజేశారు.

టెక్కలిలో టెక్కలి తాలూకా, టవును కాంగ్రెస్ సంఘముల తరఫున ప్రకాశం మంత్రివర్గం పట్ల తమ విశ్వాసమును ప్రకటిస్తూ కాంగ్రెస్ మహాసభాధ్యక్షునకు తంతినిచ్చారు.

ఆదోనిలో బళ్ళారిజిల్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ టి జి తిమ్మయ్యశెట్టిగారు తమ కాంగ్రెసు కమిటీవారు తీర్మానించినమేరకు 17 వ తేదీని సర్దారు పటేలుకు తంతివార్త పంపుతూ శ్రీ టి. ప్రకాశంగారి నాయకత్వంలో తమకుగల పూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

తాడిపత్రిలో 19 వ తేదీ సాయంత్రం గాంధీ జండా మైదానంలో విద్యార్థి కాంగ్రెస్‌వారి యాజమాన్యాన జరిగినసభలో కొందరు కాంగ్రెస్ శాసనసభ్యులు కాంగ్రెస్‌ను అవిశ్వాసపాలుచేసి, ప్రజాహిత మంత్రివర్గాన్ని కూలద్రోయవలెనని చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ప్రకాశం పంతులు గారి నాయకత్వమున సంపూర్ణ విశ్వాసం వెల్లడిస్తూ తీర్మానం చేశారు.

కుప్పంలో 17 వ తేదీని కుప్పం తాలూకా కాంగ్రెస్ సంఘం సమావేశమై ప్రధాని ప్రకాశం పంతులుగారి నాయకత్వంపై సంపూర్ణవిశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ తీర్మానించేసి, ఈ తీర్మానాన్ని ఢిల్లీగాంధ్వారా కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులు శ్రీ సర్దార్ వల్లభాయిపటేలు, ఆచార్య కృపలానీ, పండిత జవహర్‌లాల్ నెహ్రూగార్లకు పంపారు.

సాలూరులో రామభద్రపురం గ్రామస్థులు శ్రీ హరిరావుగారి అధ్యక్షతను సమావేశమై, శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలోను, ఆయన మంత్రివర్గం లోను సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టిన శాసనసభ్యుల చర్యను ఖండిస్తూ తీర్మానంచేశారు.

ఎలమంచిలిలో 15 వ తేదీన జరిగిన విశాఖ జిల్లా ఎలమంచిలితాలూకా ఆహార, వస్త్ర సంఘాల సమావేశంలో శ్రీ ప్రకాశంగారి. నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం వెల్లడింపబడినది.

అనంతపురం క్రొత్త ప్రకాశంపంతులుగారిపై మద్రాసు శాసనసభ్యులు ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానంపట్ల తమ అసంతృప్తిని తెలియజేయుటానికి అనంతపురం పౌరులు విద్యార్థులు ఈ జిల్లానాయకుడు శాసనసభ్యుడు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు, మద్రాస్ నుంచి రాగానే, రైల్వేస్టేషనువద్ద నల్లజండాలతో సన్మానించారు

శ్రీ ప్రకాశంగారిని, పదవీభ్రష్టుని చేయడం న్యాయంకాదనీ ప్రజలు ఎన్నటికీ అట్టి చర్యను సమ్మతించరనీ, తాము ఆ ప్రయత్నం వెంటనే విరమించుకోవలసినదనీ శ్రీ సుబ్బారావుగారిని ప్రజలు కోరారు

శ్రీ నీలం సంజీవరెడ్డి, జి వెంకటరెడ్డి గార్ల గృహాలవద్దకూడా విద్యార్థులు నల్లజండాల ప్రదర్శనం చేశారు. వారిని వెంటనే రాజీనామా నివ్వవలసినదని విద్యార్థులు కోరారు.

శాసనసభ్యులు చేసే ప్రయత్నాలవల్ల జిల్లా అంతటా ఎక్కువ అలజడి కలుగుతున్నది.

అనంతపురం పట్టణకాంగ్రెసు యాజమాన్యాన జరిగిన పౌరసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసముగలదనీ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని వెంటనే విరమించుకోవలసినదనీ, లేనియెడల వారు రాజీనామానివ్వాలి, మరల ఎన్నికకు నిలవవలసినదనీ కోరుతూ తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదింపబడినది ఇట్టి తీర్మానాలు ఉరవకొండలో శ్రీ ఎ వెంకటస్వామిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభలోను, ఉరవకొండ తాలూకా కాంగ్రెసు కిసాన్ సంఘ సమావేశాలలోను చేయబడినవి.

కడపజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను

రాజంపేట, ఫిబ్రవరి 16—

రాజంపేట శ్రీ సత్యనారాయణ హాలులో 15 వ తేదీని ద్వితీయ విద్యార్థి మహాసభ జరిగింది. తొలినాటి ఉదయం జరుగవలసిన కార్యక్రమానికి శ్రీమతి అమ్మన్నరాజాగారు రాజాలక పోవడంచేత, మధ్యాహ్నం నాలుగుగంటలకు ప్రారంభింపబడ్డది.

శ్రీ జి. హనుమంతరెడ్డిగారు పతాకవందనోత్సవం జరుపుతూ రాబోవు స్వాతంత్ర్య పోరాటంలో, ఈ జాతీయపతాకంక్రింద అందరు సంఘీభవించి పోరాడాలని చెప్పారు. సాయంత్రం శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను సభ ప్రారంభమైంది.

శ్రీ. పి. యస్. ఆర్. కృష్ణగారు ఈ విధంగా ప్రసంగించారు:

"జాతీయ కాంగ్రెస్ అంతనే నిలిచి, మనం పనిచేస్తున్నాం, రానున్న స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులు సంఘీభవించి, దేశ కళ్యాణంకోసం కృషి చేయాలి.''

శ్రీ నాగభూషణరావుగారు "విద్యార్థులు రాజకీయాలలో ప్రవేశించవచ్చునా" అనే విషయాన్ని గురించి దీర్ఘంగా ఉపన్యసించారు. "ప్రతివిద్యార్థీ అహర్నిశలు సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించే వరకు పాటుపడాలనీ, క్రమశిక్షణ పొందాలనీ చెప్పారు.

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఈ విధంగా చెప్పారు:

"1942 లో బ్రిటిష్ సింహాన్ని గడగడలాడించి. దెబ్బకొట్టినది విద్యార్థి కాంగ్రెసు సంఘమే. సతారా మొదలయిన కొన్నిచోట్ల కొన్ని నెలలు బ్రిటిష్‌ప్రభుత్వం పూర్తిగా స్తంభించింది ప్రతివారు తమ విధిని తామే నెరవేర్చాలని నేతాజీ ఆదేశం. మనఐక్యత జాదరగాంధ్ర స్నేహం వంటిదిగాక, స్వార్థరాహిత్యంతో, ఉన్నత లక్ష్యంతో, క్రమశిక్షణతో సంబంధించినది. కాంగ్రెస్‌వారు ప్రజాపరిషత్తులో తీర్మానించిన ప్రజాసామాన్య రాజ్యమే మనకు సర్వవిధాలా శ్రేయస్కరం."

బందరు దివ్యజ్ఞాన సమాజ మందిర నిర్మాణ నిధి

బందరు, ఫిబ్రవరి 20—

బందరు ఆల్‌కాట్ దివ్యజ్ఞాన సమాజ మందిరం అధ్యక్షులు శ్రీ ధూర్జటి సుబ్రహ్మణ్యంగారు ఇలా వ్రాస్తున్నారు:—

బందరు ఈడేపల్లిలో ఏడుసూరులు అని పిలువబడే ప్రదేశమును ప్రభుత్వంవారు ఆల్‌కాట్ దివ్యజ్ఞాన సమాజ భవన నిర్మాణానికి ఉచితంగా యిచ్చారు ఆ స్థలంలో దివ్యజ్ఞాన భవన నిర్మాణం కొరకై పురజనులను, తదితరులను కోరగా, వారందరు చేసిన సహాయాన్ని పురస్కరించుకొని భవనమును పూర్తిచేయ గలిగాము ఈ భవన నిర్మాణానికి సహాయంచేసినవారికి కృతజ్ఞుడను.

ఈ భవనంలో అన్ని మతములవారు సమావేశమగుటకు, అన్ని మతములలోని ఉత్కృష్ట విషయములను అర్థము చేసుకొనుటకు. ఒక గ్రంథాలయము, పఠన మందిరము, పాఠ్యనిలకొల్పుటకు తగు ఏర్పాట్లు చెయ సంకల్పించాము ఇందుకు చాలా ధనసహాయం కావలసి ఉన్నది కావున, యథాశక్తిగా అందరు యీ సమాజమునకు చేయూతనిచ్చి, కార్యసాఫల్యము చేయవలెనని కోరుచున్నాను

ఈ సంవత్సరము మార్చి 2, 3 తేదీలలో జరపరిలో అమెరికానుండి ఇండియాకు వచ్చిన, యీ సమాజ ఉపాధ్యక్షులు శ్రీ సి. జినరాజదాసు యీ నూతన భవన ప్రారంభోత్సవం జరుపుతారు. బందరు దివ్యజ్ఞాన సమాజం స్వర్ణోత్సవ కూడా శ్రీ బల్లపల్లి రాఘవ అధ్యక్షతను అప్పుడే జరుగుతుంది భవన నిర్మాణానికి ఎక్కువవల్ల 2035 రూపాయలు వసూలైనవి శ్రీ ఉపయోగి గోపాలకృష్ణయ్యగారు ఒక సొమ్ము చేయించియున్నారు. శ్రీ తటవర్తి నాగభూషణరావుగారు యీ నిధికి పెయ్యి రూపాయలిచ్చారు.



కావలెను

బంకిం ప్రాడెక్ట్సువారి మందులు అమ్ముటకు కమీషన్ బేసిస్‌పై యేజంట్లు కావలయును.

B. P. NO. 1.	తేలు-పాము మొదలగు విషజంతువుల కాటుకు మరియు రొమేటిక్ పెయిన్స్	సీసా రు. 0-10-0
B. P. NO. 2.	పరబీజములకు గ్యారంటీ	సీసా రు. 3-0-0
B. P. NO. 3.	ఇది స్త్రీల గర్భాశయ వ్యాధులను బాగుచేయుటలో ప్రసిద్ధిపొందినది	సీసా రు. 4-8-0
B. P. NO. 4.	ఇది స్త్రీల గుండెదడ, మూర్ఛ, ఇష్టేరియా వ్యాధులకు పనిచేయును	సీసా రు. 5-0-0

మా పై తెలిపిన మందులను మీరు ఒకసారి వాడిచూచిన వాటి గుణము మీకే తెలియును.

బంకిం ప్రాడెక్ట్సు, బెజవాడ



DAZZLE PRODUCTS LIMITED
42/1, CHETLA ROAD, ALIPORE, CALCUTTA.

మద్రాసు రాజధానిలో (సంస్థానాలతో సహా) సోల్ రిప్రజెంటేటివ్స్:—
M/S కే. రాంజస్ అండు కో (1916) 226, పూనమల్లి హైరోడ్డు, మద్రాస్.

రక్తమును వృద్ధిచేయుటకు అమోఘమైన

రసాయనము

జండువారి

హెపోపెరమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, అయము, కాల్షియం, గ్లిసరొఫాస్ఫేట్సు, మాల్టు గలవు. రుచికరమైనది.

దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని, నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

ఆంధ్రదేశమునందు మా జండు ఏజంట్లవద్ద దొరకును. లేనియెడల క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ధర 2 ఔన్సు బుడ్డి రు. 2-0-0.

దామోదర్ అండ్ కంపెని

113, సైనియప్ప నాయకన్ వీధి, మదరాసు.

జండు మందులు జండు ఏజంట్లవద్దనే కొనవలెను

ZANDU

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



[illegible]

YOUNG INDIA WATCH CO. Post Box 6744. CALCUTTA.

దేశాయిగారి
వనితాజీవన్

అకాల బహిష్టు, శ్వేతరిక్త ప్రసరములు, బుతుశూల మొదలగు స్త్రీల గర్భాశయరోగములను గుణపరచును. బుడ్డి 1కి రు. 1-8-0

దొరకుచోట్లు:—
బెజవాడ:—చంద్రమౌళీశ్వర కంపెనీ.
రాజమండ్రి:—ఈశ్వరదాస్ కంపెనీ
నెల్లూరు:—ఆర్యన్ ఫార్మసీ. ట్రంకురోడ్.
గుడివాడ:—జి సత్యనారాయణరావు.
క్యాటలాగు కావలసినవారు యీ క్రింది విలాసమునకు వ్రాయవలయును.
దామోదర్ అండ్ కో
113, నైనియప్పనాయక వీధి, పి.టి. మద్రాసు

బహిష్టు సకాలానికి కాకపోతే ఆందోళన పడకండి. "హిస్టోరిన్" బిళ్లలవల్ల ఒక్కరోజులో నిరపాయంగా పని జరుగుతుంది. వెల రు. 2/- మాత్రమే పోస్టుచార్జీ ప్రత్యేకం విమన్ కెమికల్ వర్క్సు, 115/8. కారన్‌వాలిస్ స్ట్రీట్, కలకత్తా

గుంటూరు అగ్రహారంలోని
ది మెడికల్ అండ్ ఆప్టికల్
ఎంపోరియంవారి బిల్డింగ్సు
(మేడ) అమ్మబడును

సినిమా, విల్లు నివాసం

మొదలగు వాటిలో విద్యుచ్ఛక్తి అమర్చు పనుల సందర్భంలో మీరు ఎల్లప్పుడూ విద్యుచ్ఛక్తికి సంబంధించిన పనులలో కడు నిపుణుడును, మద్రాసు ప్రభుత్వ మాజీ ప్రథమ ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరును అగు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం బి ఎ, ఎం. ఐ ఇ గారి సహాయాన్ని పొందవచ్చును. విలాసం: 22, లింగచెట్టి వీధి, మద్రాసు 1.


గుఱ్ఱం మార్కు **అమృతాంజనము**

కృష్ణా, గుంటూరు ప. గోదావరి జిల్లాలకు హోల్ ఏజంట్లు:
వియోకాంటినెంటల్ ఏజన్సీస్, బెజవాడ.

విటా-అశోక

శరీరానికి పర్రసాదిని. శ్వేతర క్తప్రదరములు, బుతుశూల బుతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేమి, బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులను పోగొట్టి, టానిక్కుగా పనిచేయును. గర్భిణీస్త్రీల వ్యాధులకు అమోఘమైనది.
మద్రాసు రాష్ట్రమునకు ఏజెంట్లు:
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు
అన్ని బజార్లలోను స్టాకిస్టులు కావలెను.



హోల్‌ఏజంటు:— కె. అచ్యుతరాం, బెజవాడ.

MISSED MENSES
Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs. 5|- & Extra-Special Rs. 8|-. V.P. As. 12).
Mrs. P. DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

వెటూరి సుందరశాస్త్రిగారి
పేర్ల సుందరరసము
సర్వసవాయ మేహములకు సంజీవి
గుణముప్రత్యక్షము అనుభవసిద్ధము. ఇంజెక్షన్లు అవసరంలేదు. ఎటువంటిసవాయి మేహాలనైనాకు దుర్చును
60 మారుల-
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

నెరిశిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని రంగునుమార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును గుణంకానిచో డబ్బు వాపసుచేయబడును. కొంచెం తెలుపు కొంచెమైయుండిన రూ. 2/- మధ్యతరమైయుండిన రూ. 3-8-0. పూర్తిగా యుండిన రూ. 5/-
గమనించు:—ఇది మెదడుకు కంటికి మంచి బలమునిచ్చు ఔషధము.
S. S GUPTA PHARMACY.
(An) GOLBAGICHA P.O., GAYA.

రూపవాణి

★★ ముడిఫిల్ము సరఫరా

కంట్రోల్ చెయ్యడంవల్ల కలిగిన నష్టం

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం ప్రారంభమైనది మొదలు నేటివరకు ఇండియాకు విదేశాలనుంచి దిగుమతి అయిన ముడిఫిల్ము నగటున 8, 28, 97, 349 అడుగులు.

1939 సెప్టెంబరులో యుద్ధం ప్రారంభమైనది. మొత్తంమీద ఆ ఏడాదిలో ముడిఫిల్ము దిగుమతికి యుద్ధపు ఒత్తిడి తగలలేదనే చెప్పవచ్చు.

1939 లో 148 చిత్రాలు సెన్సార్ అయినవి. 1939 లో దిగుమతి అయిన ముడిఫిల్ము 8,29,59,301 అడుగులు. తరువాతి ఏడు సంవత్సరాలలోను కూడా రమారమి అంతే ముడిఫిల్ము దిగుమతి అయింది. వాస్తవానికి గత ఏడు సంవత్సరాలలోను నగటున దిగుమతి అయిన ముడిఫిల్ము పరిమాణాన్ని బట్టిచూస్తే, నగటున భారత చలనచిత్ర నిర్మాతలు 148 చిత్రాలు తయారు చెయ్యగలరని చెప్పవచ్చు.

అంటే 1944-45 లో 124, 1945-46 లో 98 చలనచిత్రాలు మాత్రమే తయారైనవి. యుద్ధం ప్రారంభమైన పిమ్మట మొదటి మూడు సంవత్సరాలలోను-అంటే అమెరికా యుద్ధంలో ప్రవేశించడానికి ముందు సాలుకు నగటున 8,18,32,757 అడుగుల ముడిఫిల్ము దిగుమతి అయింది. కనకనే ఆ మూడేళ్లలోను నిర్మాతలు నగటున 148 చిత్రాలు తయారుచెయ్యగలిగారు.

తరువాతి నాలుగు సంవత్సరాలలోను, అమెరికా యుద్ధంలో చేరిన పిమ్మట, ముడిఫిల్ము దిగుమతి ఇంకా హెచ్చింది. నిజానికి సాలుకు నగటున 8,33,45,792 అడుగుల ముడిఫిల్ము దిగుమతి అయింది. కాగా, మొదటి మూడు సంవత్సరాలలోను నిర్మాతలు నగటున సాలుకు ఎన్ని చిత్రాలు తయారు చెయ్యగలిగారో, అన్ని చిత్రాలు తయారు చెయ్యడానికి అవకాశం వుంది.

అయితే, అలాగాక గత నాలుగుసంవత్సరాలలోను నగటున సాలుకు 134 చిత్రాలవంతునే తయారైనవి.

1944 ఏప్రిల్‌నుంచి 1946 సంవత్సరాంతం వరకు తయారైన చిత్రాల సంఖ్య ఎరీ తగ్గిపోయింది.

దీనికి కారణమేమిటి? దిగుమతి అయిన ముడిఫిల్ములో నూరింట 25 వంతులు ఇండియా ప్రభుత్వం తన వార్తాచిత్ర నిర్మాణానికి అట్టే పెట్టుకుంది.

నిర్మాతలకు లైసెన్సుల పద్ధతిని ప్రవేశపెట్టి, ముడిఫిల్మును నెలవారిగా కొంచెం కొంచెంగా సప్లయిచేస్తూ వచ్చింది. ఈ పద్ధతివల్ల నిర్మాణంలో తగని విలంబనజరిగి, వ యం మితిమీరి, పరిశ్రమలో ఇన్‌ఫ్లేషన్‌కు దారి ఏర్పడింది.

అనుభవం లేనివారు, నిర్మాణం అంటే ఏమో తెలియనివారు కొత్తగా రంగంలో ప్రవేశించి, చిత్రనిర్మాణానికి పూనుకొనడానికి ప్రోత్సాహమిచ్చింది.

ఈ చర్యల ఫలితం వేరే చెప్పనక్కరలేదు. ఈ సందర్భంలో ముఖ్యంగా గమనించవలసిన విషయాలు ఇవి: యుద్ధకాలంలో కూడా బ్రిటన్ అమెరికాలనుంచి ముడిఫిల్ము దిగుమతి ఎంత మాత్రం తగ్గలేదు. రెండవది; ప్రభుత్వం చలనచిత్ర పరిశ్రమలో జోక్యం కలిగించుకొని, కంట్రోల్సును ప్రవేశపెట్టివుంతనట్లయితే, నిర్మాణంలో ఎట్టి ఒడుదుడుకులు ఏర్పడక, 1939-40 నాటి నిర్మాణప్రమాణమే ఆతరువాతి సంవత్సరాలలో కూడా కొనసాగివుండేది.

మూడవది: ప్రభుత్వం తనకుతానై వార్తాచిత్రాలను, ఇతర "షార్టు" చిత్రాలను నిర్మించడానికి పూనుకొనకుండా, దేశరక్షణ నిబంధనలను అనుసరించి, నిర్మాతలనే షార్టుచిత్రాలు నిర్మించవలసినదిగా ప్రభుత్వం ఉత్తరువుచేసి వుండవలసింది.

అలా చెయ్యడంవల్ల వార్తాచిత్రాలు, ప్రచారాత్మక చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు నిర్మించడంవల్ల నిర్మాతలకు తగిన శ్రద్ధాసక్తులు, అవసరమైన తరిఫీదుకూడా లభించివుండేవి.

కొత్తగా ఇంతమంది నిర్మాతలు బయలుదేరివుండేవారు కాదు అన్నిటికంటె ముఖ్యమైనది ముడిఫిల్ము, లైసెన్సులు అమ్మకంలో బ్లాక్ మార్కెట్ ఏర్పడి వుండేది కాదు.

యుద్ధం ముగిసి అప్పుడే ఏణ్ణర్ధం దాటినప్పటికీ, నిర్మాతలకు ముడిఫిల్ము చేమూలగా లభించకపోవడంమూలంగా, 160 రూపాయలకు లభించవలసిన 1,000 అడుగుల ముడిఫిల్ము సుమారు 1,200 లేక 1,300 రూపాయలకు నిర్మాతలు బ్లాక్‌మార్కెట్‌లో కొనుక్కోవలసి వస్తున్నది.

కాగా, ప్రభుత్వం ఇప్పుడైనా, తనకు చలనచిత్ర పరిశ్రమనుంచి వస్తున్న ఆదాయాన్ని పురస్కరించుకొని అయినా, చలనచిత్ర పరిశ్రమపట్ల శ్రద్ధవహించి, నిర్మాతలకు అవసరమైన సౌకర్యాలను కలిగించడం, ముడిఫిల్ము సరఫరా విషయమై నిర్మాతలకు ఎట్టి ఇబ్బందులు కలగకుండా చూడడం అవసరం.

పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గుర్తించి, పరిశ్రమ మూలంగా దేశానికి, జాతికి కలగదగు అభ్యున్నతిని గ్రహించి, కేంద్రప్రభుత్వం ఈ పరిశ్రమను జాతీయంచెయ్యడం కూడా యుక్తం.

—ఎన్. ఎస్. పి. శర్మ.

"గొల్లభామ" చిత్రంలో శ్రీమతి కృష్ణవేణి

కొవ్వూరులో ఆచార్య రంగా

వడ్లమాని లక్ష్మీ నృసింహంగారి చిత్రపటావిష్కరణ

కొవ్వూరు, ఫిబ్రవరి 19—
ఆచార్య రంగా, రాజమండ్రి నుంచి యీ గ్రామం నిన్న ఉదయం వచ్చారు. రైల్వేస్టేషను వద్ద తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాసుమల్లి పట్టాభి రామయ్య, పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ తదితర కాంగ్రెసు ప్రచారకులు స్వాగత మిచ్చారు

అంతటవారు వీరమందిరము వద్దకు వెళ్ళి, కీర్తిశేషులు వడ్లమాని లక్ష్మీ నరసింహంగారి చిత్రపటమును ఆవిష్కరించారు ఆ సభకు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

'వీరమందిర' కార్యదర్శి శ్రీ కేశరాజు లక్ష్మీ నరసింహ అప్పారావుగారు వీరమందిరంలోని ఆంధ్ర కాంగ్రెసు ప్రచారక సంఘం, ఆంధ్ర విజ్ఞాన వ్యాపక మండలి, గ్రామిక ధర్మసాధక సంఘం, దీనికి సంబంధించిన ఏజన్సీ ప్రజల అభివృద్ధి, శాంతిరక్షక దళము మున్నగు సంస్థలను గురించి క్లుప్తంగా వివరించారు.

ఆచార్య రంగాగారు, వడ్లమాని లక్ష్మీ నరసింహంగారి త్యాగమును, దేశసేవను అభినందించారు.

అటుపిమ్మట ప్రజలకోరికమీద ప్రస్తుత దేశకాలపరిస్థితులను గురించి ఉపన్యసిస్తూ ప్రకాశంగారికి వ్యతిరేకంగా, శాసనసభ్యులు సంచరించడం చాలా శోచనీయమనియు, యీ క్లిష్ట పరిస్థితులలో మన ఆంధ్రదేశమునకు ఆయన ఒక్కడే నాయకుడనియు, రేపు రానున్న పోరాటములో మనము బ్రిటిష్ ప్రభుత్వముమీద యుద్ధం ప్రకటించవలసివస్తే ప్రకాశంగారు నాయకుడని అన్నారు

అంతట ఆచార్య రంగాగారు మలకపల్లి, కుమారదేవ గ్రామాదులు వెళ్ళి, సాయంత్రం తణుకు వెళ్లారు.

ఆచార్య రంగాగారు మలకపల్లి, దొమ్మేరు మున్నగు గ్రామాదులు సంచారము చేసినప్పుడు మలకపల్లి గ్రామస్థులు రు 500/లు. శ్రీ లె వె రంగారావు జమిందారు గారు (దొమ్మేరు) రు 1000/-లు, కొవ్వూరు గ్రామకాపురస్థులు శ్రీ కోడూరి కృష్ణారావుగారు రు. 116/-లు శ్రీ అల్లూరి బాపినీడుగారు రు 500/లు చాగల్లు గ్రామ కాపురస్థులు శ్రీ తాతూరి సూరన్నగారు 50/లు, పశివేదల గ్రామ కాపురస్థులు అల్లూరి రామారావుగారు రు 100/లు శ్రీ రంగాగారికి బహూకరించారు.

"గొల్లభామ" చిత్రసమీక్ష

శ్రీ శోభనాచల పిక్చర్స్‌వారు తయారుచేసిన "గొల్లభామ" చిత్రం గత ఆదివారం "మ్యాజెస్టిక్"లో ప్రత్యేక ప్రదర్శన జరిగింది.

కాశీమజిలీ కథలనుంచి చిత్రం కథావస్తువు గ్రహించబడింది.

ఒకరాజు తనముత్రుడు వేటకువచ్చి గొర్రెలు కాచుకొంటున్న ఒక పిల్లనుచూసి బలాత్కరించగా ఆమె రాజు నడుమునవున్న బాకునులాగి పొడిచి చంపుతుంది. రాజు స్నేహితుడు ఆమెను బలాత్కరిస్తున్న సమయంలో మరొకరాజు కుమారుడువచ్చి కాపాడి, తనరాజ్యానికి గొనిపోయి సమస్తవిద్యా పారంగతురాలుగా చేస్తారు. స్వయంప్రభ అని పేరు పెడతారు. వారిద్దరు కోటలో విహరించడం మోహిని అనే అప్సరసచూసి, పాముగా మారి అతన్ని కరిచి తనతో దేవలోకానికి గొనిపోతుంది. ప్రియవియోగ సంతప్తురైన రాకుమారుని కోరికపై స్వయంప్రభను ఒక రాత్రి రప్పించి ఉదయమే భూలోకానికి పంపివేస్తుంది. రాకుమారుడు స్మృతినాశని మందు ప్రయోగించబడి, భార్యమాట మరచి మోహినితో దివ్యభోగాలననుభవిస్తూ వుంటాడు.

కొడుకురాక, కోడలు గర్భవతి కావడంవల్ల ఆమె దేవలోక ప్రయాణాలోదంతాన్ని విశ్వసించక, అత్తమామలు విధించిన మరణదండనను తప్పించుకొని, స్వయంప్రభ ఒక కోయగూడెం చేరుకొంటుంది.

ఆమె కన్నకుమారుని కోయలు తమ రాజు కొడుకు ఆరోగ్యప్రాప్తికి కాళికి బలి ఈయబోగా ఆమె విష్ణువర్షం కురిపించి బిడ్డను ఉదయార్క మహారాజుకు ఇస్తుంది.

దేశదేశాలు తిరిగి స్వయంప్రభ ఉదయార్కుని పట్టణంలో ఒక కుంట ఆశ్రయాన ఉండిగం చేస్తూ వుండగా ఒకనాడు వీలాటేవులో చూసిన కుమారుడు మాతృప్రేమ పెంపున ఆశ్చర్యానందచకితుడుకావడం మిత్రుడు చూసి అపార్థం చేసుకొని, అమెకడకు గొనిపోతాడు. యువరాజు చేతిమీది పచ్చబొట్టు గుర్తుచూసి, స్వయంప్రభ తన కుమారుడని గ్రహించి, స్మృతితప్పి పడిపోగా, అతడు దిగ్భ్రాంతుడై వెళ్ళిపోతాడు.

ఆ తర్వాత మోహిని మోహపాశంనుంచి విడివడి భూలోకానికి వచ్చిన భర్త తల్లి అని గ్రహించి కుమారుడు వెదకివెదకి ఒకచోట ఆమెను కలుసుకొని ఇంటికి వస్తారు. శుభాంతంగా కథ ముగుస్తుంది.

ఈ చిత్రంలో నాయిక స్వయంప్రభగా శ్రీమతి కృష్ణవేణి అమోఘంగా నటించింది. చక్కగా పాడింది.

సంభాషణలు బాగున్నా, పాటలు అంత సులభంగా పట్టుబడడానికి అనువుగా లేకపోవడంవల్లనేమో అవి రసస్ఫూర్తి కలిగించలేదు. కుమారుని గుర్తించిన ఘట్టంలో కృష్ణవేణినటన మరపురానిదిగా వుంది. "రూపతి చింపిరిని" అన్న పద్యపఠనంకూడా ప్రశంసనీయం.

రఘురామయ్య పర్వాలేదనిపించాడు. సెట్టింగులు అట్టహాసంగా వున్నాయి. ఛాయా, శబ్దగ్రహణాలలో లోపంలేదు. సంగీతంకూడా బాగానే వున్నది.

అంజలీదేవి నాట్యం, అభినయం ఎన్నదగినవిగా వున్నవి.

వెల్లంకి వెంకటేశ్వర్లు, రేలంగి వెంకట్రామయ్య, ఎ వి సుబ్బారావు మున్నగువారు తమ భూమికలను చక్కగా నిర్వహించాదు. పుల్లయ్యగారి దర్శకత్వాన తయారైన ఈ చిత్రం "కాశీమజిలీ" కథ అయినా ఉత్తమచిత్రాల శ్రేణికి చెందుతుంది.

—రాధాకృష్ణ

చిత్రజగతి

బొంబాయి ప్రకాష్ పిక్చర్స్‌వారు "భక్తధ్రువ" చిత్రం తయారు చేస్తున్నారు.

• • •

బొంబాయి టాకీస్‌వారు రవీంద్రనాథ టాగోర్ "నౌకాభంగం" నవల ననుసరించి తయారుచేసిన "మిలన్" చిత్రం విడుదల అయింది.

• • •

లాహోర్ చిత్రప్రొడక్షన్స్‌వారు అజ్‌మేర్‌కి" అనే చిత్రం నిర్మిస్తున్నారు. దర్శకుడు ఖ్వాజా అహమ్మద్ అబ్బాస్.

"ఉయ్ టూ"

(తమిళ చిత్రం)

కరైకుడి ఏ. వి ఎం. పిక్చర్స్‌వారి తమిళ సాంఘిక చిత్రం "ఉయ్ టూ" గత ఆ. వారం సాగర్ టాకీస్‌లో ప్రత్యేక ప్రదర్శన జరిగింది.

మాస్టర్ మహాలింగం, టి ఆర్. పంతులు టి ఆర్. రామచంద్రన్, కె ఆర్. చలం, టి. ఏ. జయలక్ష్మి నటించారు.

చిత్రం బాగున్నది. ప్రసిద్ధ తమిళ కవి శ్రీ సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు ఈ చిత్రానికి వన్నె తెచ్చినవి.

మాక్‌బెత్ చిత్రం

న్యూయార్క్, ఫిబ్రవరి 21—
చికాగోలోని "వినెట్కా" అమెచ్యూర్స్ షేక్స్పియర్ నాటకం "మాక్‌బెత్"ను 16 మిలిమీటర్ చిత్రంగా 3,000 అడుగులలో తయారు చేశారు పాఠశాలలలోను, కళాశాలలోను ప్రదర్శించడానికి తయారుచేసిన ఈ చిత్రం చాలా బాగున్నందున ఈ సమాజంవారు "హామ్లెట్", "జూలియస్‌సీజర్" నాటకాలనుకూడా చిత్రాలుగా నిర్మించ దలచుకొన్నారని తెలుస్తున్నది.

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 17—
వరంగల్లు జిల్లా కాంగ్రెస్ మహాసభలు, లోగడ ప్రకటించిన విధంగాకాక, మార్చి 6-6-7 తేదీలలో మధిరతాలూకా కల్లూరులోనే జరుగుతాయని ఆహ్వానసంఘాధ్యక్షుడు ప్రకటిస్తున్నారు.

రాజమండ్రి తాలూకా ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలు

రాజమండ్రి, ఫిబ్రవరి 17—
శ్రీ మిత్తింటి నరసింహమూర్తిగారి అధ్యక్షతను నిన్న జరిగిన రాజమండ్రి తాలూకా ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో పాధ్యాయ సంఘ సమావేశంలో ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయులకు అతి హీనమైన జీతాలు యివ్వబడుటవలన స్థిరత్వం లేకపోవుటచేత మిక్కిలి అసంతృప్తి చెంది ఉన్నారుగాన, సమాన అర్హతలు గలిగిన బోర్డు, మునిసిపల్, గవర్నమెంటు యాజమాన్యాన పనిచేసే ఉపాధ్యాయులతో సమానంగా వారిని పరిగణించమని ప్రభుత్వాన్ని కోరుచు తీర్మానించారు

తనిఖీ కొరకు అనవసరంగా నియమింపబడిన తనిఖీ సిబ్బందిని తగ్గించి, మధ్యాహ్న భోజనాలు, నిర్బంధ విద్యా విధానాన్ని తాత్కాలికంగా అపుజేసి వారి న్యాయమైన కోర్కెలను నెరవేర్చమని కూడా యీ సభవారు ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

కార్పరేషన్ ఉపాధ్యాయులకు తాత్కాలిక ధన సహాయం

మద్రాసు ఫిబ్రవరి 20—
మద్రాసు కార్పరేషన్ పాఠశాలలో ఉపాధ్యాయులకు 1947 జూలై ఒకటవ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలో ఇచ్చే రేట్లప్రకారం తాత్కాలిక ధన సహాయం చేయుటకు కార్పరేషన్‌వారు ఉత్తర్వు చేశారు

పారిస్, ఫిబ్రవరి 20—
ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ అడ్మిరల్ థార్జెన్లియూ నేడు సైగాన్ నుంచి పారిస్‌కు విమానంలో బయలుదేరాడు.

ఇతడు తిరిగి వచ్చేవరకు ఇండో-చైనాలోని ఫ్రెంచి సేనాని జనరల్ ఖ్వాన్‌వాలీ హైకమీషనర్ పదవిని తాత్కాలికంగా నిర్వహిస్తాడని తెలుస్తున్నది.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 22—

	రు.అ.పై.
సవరం చిల్లరధర	67-12-0
పొట్లా బంగారం	100 4-0
మూసా బంగారం	99- 0-0
వెండి వందతులాలు	154 0-0
వెండి తులం	1- 9-6

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బుట్ట)

8½ మణుగు "లోహట్"	రూ 58-11-6
9 మణుగు "శగోలీ"	రూ 64- 9-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	310-0-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెసిన్ వరకు కొత్తది

ఎక్స్‌పిల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మార్చి]

ఫిబ్రవరి 21—

నేటి ఓపెనింగు	33 96
నేటి క్లోజింగు	34 06

1947 వ్యయనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ విదియ
ఆదివారం ఫిబ్రవరి 23-వ తేదీ
విదియ ఉదయం 7-51 గంటలవరకు
ఉత్తరాభాద్ర నక్షత్రం తె॥ 5-47 గంటలవరకు
వర్జ్యం: ప॥ 3-13 నుంచి 4-50 గంటలవరకు

కమ్యూనిస్టులతో సంధికి యు అంగ్‌శాన్ ప్రయత్నం

రంగూన్, ఫిబ్రవరి 20—
బర్మా గవర్నర్ కార్యవర్గాన్ని తాత్కాలిక ప్రభుత్వంగా పనిచెయ్యడానికిఅనుకూలంగాపునర్నిర్మించడం ఇప్పటిలో జరిగేటట్లు లేదని, అంగ్‌శాన్ నాయకుడైన ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి, బర్మా కమ్యూనిస్టు పార్టీలమధ్య ఒడంబడిక జరిగే నిమిత్తం సంప్రదింపులింకా సాగుతూవుండడమే దీనికి కారణమని ఇక్కడ భావించబడుతున్నది.

గవర్నర్ కార్యవర్గంలో రవాణాశాఖ సభ్యుడుగావున్న థాకిన్ బాసేన్, విద్యాశాఖ సభ్యుడు యు సా, వీరిద్దరూ తమ పదవులకు రాజీనామా నివ్వడంవల్ల యీ కార్యవర్గ పునర్విభజనావశ్యకత్వం ఏర్పడింది.

తాత్కాలిక ప్రభుత్వంలో కనీసం ఒక్క అధిక సంఖ్యాబలంగల రాజకీయ పక్షాన్ని అయినా తన ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి తోడుగా కలుపుకోవాలని యు అంగ్‌శాన్ చాలా ఆతురతతో వున్నాడని బర్మా రాజకీయ వర్గాలవారిద్వారా తెలుస్తున్నది. ప్రస్తుతం ఇతడు కమ్యూనిస్టులతో సాగిస్తున్న మంతనాల అంతరార్థం, కమ్యూనిస్టులచేత ప్రోత్సహించబడుతున్నదనబడే కార్మికుల అసంతృప్తి, తద్వారా జిల్లాలలో కలుగుతున్న కల్లోలాలు, వీటిని తప్పించుకోడానికేనని వ్యాఖ్యానించబడుతున్నది. అయితే, కమ్యూనిస్టులుమాత్రం, కొన్ని నెలల క్రిందట తమను ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి నుంచి బయటకు వెళ్లగొట్టిన యు అంగ్‌శాన్‌తోను, అతని సహచరులతోను బేరాలకుదిగి వీలయిన అధికారాలను రాబట్టుకోడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. కమ్యూనిస్టులు కార్యవర్గ సభ్యత్వ పదవులలో సరిసమానమైన వాటా కావాలని, కమ్యూనిస్టులకు ప్రతికూలురైన కొందరు నాయకులను ప్రజామండలినుంచి తొలగించడం, "ఎరజెండా"పై నిషేధాన్ని రద్దుచెయ్యడం ముందు జరగాలని కోరుతున్నారట.

ఈ కోరికలను బట్టిచూస్తే, ప్రజామండలి కమ్యూనిస్టుపార్టీలమధ్య సామరస్యం కుదరడం అసంభవమని, అందుచేత యు అంగ్‌శాన్ ఖాళీగావున్న కార్యవర్గ పదవులకు తన పార్టీసభ్యులనే నియామకం చేస్తాడని విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఒకవేళ ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి, కమ్యూనిస్టుపార్టీల మధ్య సంధి కుదిరేపక్షంలో వీరు సమష్టిగా ఇతర రాజకీయపక్షాలన్ని ఏకమై అట్లీ-అంగ్‌శాన్ ఒడంబడికను భగ్నం చెయ్యడానికి సలుపుతున్న ప్రయత్నాన్ని ప్రతిఘటించి నిగ్రహించగలుగుతారని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ హరిసర్వోత్తమరావుగారి హైద్రాబాదు ప్రయాణం

గుంటూరు, ఫిబ్రవరి 20—
తెలంగాణాలోని ఆంధ్రుల స్థితిగతులను పరిశీలించడానికి, హైదరాబాదు సంస్థానం దివాను సర్ మీర్జా ఇస్మాయిల్ ఆహ్వానాన్ని అనుసరించి, ఆంధ్ర మహాసభ కార్యవర్గాధ్యక్షుడు శ్రీ హరిసర్వోత్తమరావుగారు, ప్రధానకార్యదర్శి శ్రీ జి వి పున్నయ్యశాస్త్రిగారు నిన్నరాత్రి హైదరాబాద్ వెళ్లారు. ఆంధ్ర గ్రంథాలయ సభాసభ్యుడు శ్రీ ఎమ్. సత్యనారాయణగారు కూడా వారితో వెళ్లారు.

మద్రాసు, ఫిబ్రవరి 17—
మద్రాసు చిల్లరగుడ్డల వ్యాపారస్థులసంఘం యాజమాన్యాన్ని, మద్రాసు ప్రభుత్వంవారి విధానాలను పరిశీలించుటకు రాష్ట్రంలోని గుడ్డల వ్యాపారస్థుల మహాసభ మద్రాసులో మార్చి మొదటివారంలో జరుగునని సంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

అద్భుతమైన నృత్యములతో!
అమరగానములతో!!
రసవత్తరమైన సన్నివేశములతో!!!
ఆ బాలగోపాలము నానందపరచ వచ్చుచున్నది
వచ్చుచున్నది
శ్రీ వెంకట్రామా పిక్చర్సు వారి మహత్తర కళాసృష్టి

★ బ్రహ్మరథం ★
పాటలు. మాటలు: కవితాకళానిధి | సంగీతం: మోతీబాబు | నృత్యం: వెంపటి | ఆర్టు: శర్మ | స్టూడియో: శోభనాచల
దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి, బి ఏ.
నటీనటులు
అద్దంకి, పారుపల్లి, రఘురామయ్య, ఎ. వి. సుబ్బారావు, సదాశివరావు, వి. కోటీశ్వరరావు, రామారావు, యం. సి. రాఘవన్, కుంపట్ల, జయమ్మ, సరోజ, సౌదామిని, టి. కనకం, శ్రీరంజని, అనసూయ
ఆంధ్ర:—పూర్ణా పిక్చర్సు, బెజవాడ.
రాయలసీమ:—మల్లికార్జునా పిక్చర్సు, నంద్యాల
నైజాము:—దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, హైదరాబాద్

పాకిస్థాన్ ★ తెనుగు వార పత్రిక
గుంటూరు
ఆనరరీ ఎడిటర్: యం. ఏ. సలాం, యం. యల్. ఏ.
500 కాపీలు మాత్రమే కలవు
చందాదారులుగా చేరదలచినవారు వెంటనే దరఖాస్తులు చేయాలి
ఏజెన్సీ షరతుల కొరకు వెంటనే వ్రాయండి
వ్యాపారస్థులు ఎడ్వరుటైజుమెంటు రేట్ల కొరకు వ్రాసి తెలుసుకోండి
ఆఫీసులో పనిచేయటానికి సమర్థతగల ఎడిటరు, టైపిస్టు కావాలి

"కురులను పెంపొందించి చల్లదనమును హాయిని కలుగజేయును. ఇందు సువాసన సుగుణము రెండును గలవు.
శ్రీవన్-ఆమ్ల తలనూనె
యస్. విశ్వనాధం అండ్ కంపెనీ
44, బందరు వీధి - - మద్రాసు

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)
రక్తశుద్ధిచేస్తుంది. విరేచనసాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. వెల సీసా ఒకటికి రు. 2.
ఎల్లచోట్ల లభిస్తుంది
ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG. CO., MADURA.
ఏజెంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్సు, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.
సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరికా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the 'Indian Express' Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 46
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
24-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

కాంగ్రెసు కార్యదర్శి మద్రాసు రాక?

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

లక్నో, ఫిబ్రవరి 22—

మద్రాసు ప్రధాని ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదన సందర్భంలో త్వరలోనే కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవు మద్రాసు వెళ్ళగలరని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. బహుశా ఫిబ్రవరి 24 వ తేదీనఆయన మద్రాసుకు ప్రయాణం కావచ్చు.

ఇండియా ఆఫీసులో వైకౌంట్ బాటెన్

లండన్, ఫిబ్రవరి 21—

ఇండియా కొత్తవైస్రాయి వైకౌంట్ మౌంట్ బాటెన్ తన మిలిటరీ సివిల్ సలహాదారులైన జనరల్ లార్డ్ ఇస్మే, సర్ ఎరిక్ మీవిల్లీలతో పాటు ఇండియా కార్యాలయంలో భారతరాజకీయ పరిస్థితులను నేటినుంచి పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

ఇండియా కార్యాలయం సీనియర్ ఉద్యోగులతో కూడా వైకౌంట్ మౌంట్ బాటెన్ నేడు సమావేశాలు జరిపారని, వచ్చేనెలలో ఇండియాకు బయలుదేరేవరకు కూడా ఈ సమావేశాలు కొనసాగుతవనీ కూడా వ్యక్తమౌతున్నది.

"అట్లీ ప్రకటన విజ్ఞతాపూర్వకమైనది; సాహసోపేతమైనది"

ప్రజాపరిషత్తు కృషిని ఇక శీఘ్రతరం చెయ్యాలని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటన

వేవెల్ నిష్కాపట్యం

ఎప్పుడూ శంకించ లేదని నెహ్రూ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ఈ విధంగా ఒక ప్రకటన చేశారు:

"నాకు సన్నిహితమైన వర్గంవారు చెప్పినట్లుగా ఒక వార్తాసంస్థ [illegible] నాకు, లార్డ్ వేవెల్‌కు [illegible] గౌరవప్రదం కానేరని ఒక సమాచారాన్ని ప్రకటించింది. బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటనపై నేను, నా సహచరులుకూడా మా అభిప్రాయాలను విస్పష్టంగా తెలుపుతాం. అయితే ఆ వార్తా సంస్థ ప్రకటించిన వర్తమానం [illegible] కలిగింపజాలినదిగావుంది. ముఖ్యంగా లార్డ్ వేవెల్‌ను, లార్డ్ మౌంట్ బాటెన్‌లను గురించి ఉపహరించబడిన వాటిని గురించే నేను ఆందోళన పడుతున్నాను.

కొంతి మాసాలుగా మా మధ్య విభేదాలు ఏర్పడుతున్నమాట వాస్తవమే గాని [illegible] లార్డ్ వేవెల్ అభిప్రాయాల్ని నేనెప్పుడూ శంకించివుండలేదు [illegible] గురుతరకార్యభారాన్ని వహించారు. [illegible] ఆయన మీదల నాకు అనంత గౌరవం వుంది. ఆయనను విడిచి పెట్టడం [illegible] విచారం నాకెంతో కలిగించగలదు. గత సంవత్సరం సింగపూర్ వెళ్ళిన సందర్భంలో లార్డ్ మౌంట్ బాటెన్‌ను కలుసుకున్నాను. ఆయనే నన్ను చాలా మర్యాదచేశారు. [illegible] ఆయన ఢిల్లీ నుంచి ప్రయాణం [illegible] సందర్భంలో [illegible] ఇండియాకు వచ్చేందుకే విషయమై కొన్ని సంగతులు మాట్లాడడానికి మరొకసారి కలుసుకొన్నాము. మా ఇద్దరి మధ్య ఇంతవరకు ఈ రెండు సమావేశాలు మాత్రమే జరిగినవి.

"అత్యధికమైన శ్రద్ధతో ఆలోచించి ఎదుర్కోవలసిన నూతన పరిస్థితులు ఏర్పడివున్న సమయాన ఇటువంటి అనధికార పూర్వకమైన, అసత్యపుటూహాగానం జరగడం నాకు విచారాన్ని కలిగిస్తున్నది."

ఆస్ట్రేలియా పార్లమెంటులో చర్చకు సూచన

ఇండియాపై అట్లీ ప్రకటనను గురించి

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 22—

ఇండియాపై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనపై ప్రస్తుతం ప్రతిపక్షనాయకుడు, మాజీ ప్రధాని అయిన మిస్టర్ రాబర్ట్ జి. మెంజీస్ నేడు ఇలా అన్నాడు.

ఇది ఆస్ట్రేలియాకు చాలా ముఖ్యమైన విషయమైనందున పార్లమెంట్‌లో సాధ్యమైనంత త్వరలో చర్చించదగు అవకాశ మివ్వాలి. ఈ నిర్ణయం అత్యధిక విభ్రాంతిని కలిగిస్తున్నది. ఈ నిర్ణయంలోని మంచి చెడ్డలను పూర్తిగా పరిశీలించేవరకు ఎట్టి వ్యాఖ్యానాన్ని చేయరాదు.

"ఆగ్నేయ ఆసియాలో నేమి, పసిఫిక్ రంగంలో నేమి రాజకీయంగా ఎంత ప్రధానమైన మార్పులు సంభవించినప్పటికీ ఇండియాతో ఆస్ట్రేలియా సన్నిహిత సంబంధబాంధవ్యాలు కలిగి వుండడం అవసరం. పసిఫిక్ ప్రాంతంలో బ్రిటన్ ప్రజాస్వామిక విధానానికి ఆస్ట్రేలియనులు ఇప్పటికీ [illegible] పాలిస్తునే వున్నారు. బ్రిటన్ ఆస్ట్రేలియాల మధ్య మైత్రికి ఎప్పటికీ భంగంకలగదు" అని ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఇవాట్ అన్నారు.

"ప్రజాస్వామిక సూత్రబద్ధమైన సుస్థిర శాంతి స్థాపనకు సాగుతున్న ప్రయత్నాలలో బ్రిటన్‌తోనే గాక, ఇండియాతోకూడా ఆస్ట్రేలియా చేయూత నివ్వగలదు."

(5 వ కాలం తరువాయి)

నేను నిన్న సూచించినట్లుగా, తాత్కాలిక ప్రభుత్వ మంత్రుల సమావేశానికి అధ్యక్షత వహించక, మంత్రివర్గమే నిర్ణయాలను చెయ్యనీయవలసిందని కొత్త వైస్రాయికి బ్రిటిష్‌ప్రభుత్వం ఉత్తరువు నియ్యగలదు.

మొత్తంమీద, కాంగ్రెస్ మంత్రులకేటు బ్రిటిష్ ప్రభుత్వం తన సమాధానాన్ని పై విధంగా అవకాశంలో చూపగలదు.

ఆ విధంగా లీగ్ మంత్రులు రాజీనామా యివ్వాలనే ప్రశ్నయే వుండక, తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ మంత్రులు బాధ్యత వహించగలరో లేదో వివరణకాగలదు.

భయసంకోచాలను పోనాడమని లీగ్‌కు విజ్ఞప్తి

ఈ చారిత్రాత్మక సమయానికి తగినట్టు సంచరించ అన్ని పార్టీలకు హెచ్చరిక

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటన విజ్ఞతాపూర్వకమైనదని, సాహసోపేతమైనదని వివరిస్తూ ఇక ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని ద్విగుణీకృత వేగంతో సాగించవలసి వుంటుందని హెచ్చరిస్తూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడొక ప్రకటన చేశాడు.

ఈ సందర్భంలో ముస్లిం లీగ్‌కు వినతి చేస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"మహిమాన్వితమైన ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని సాగించడంలో, ఇంతవరకు సహకరించకుండా వున్న వారందరినీకూడా తిరిగి ఇప్పుడు ఆహ్వానిస్తున్నాము. స్వాతంత్ర్యసిద్ధిని పొందబోతున్న మహత్తరజాతికి భయసందేహాలు తగవు. కాగా భయసందేహాలను వదలివేసి చరిత్రాత్మకమైన ఈ సమష్టి కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని హృదయపూర్వకంగా అర్థిస్తున్నాము."

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రకటన పాఠమిది:—

"భారతదేశంపట్ల బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించదలచిన విధానాన్ని పునరుద్ఘాటిస్తూ, ఫిబ్రవరి 20 వ తేదీన కామన్సులో బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనను భారతీయులు అధికారం స్వీకరించేలోపుగా ప్రస్తుతం నడుస్తున్న మధ్యేకాలం సంతృప్తికరంగా పూర్తికావలెనని హృదయపూర్వకంగా ఆశిస్తున్న వారందరు ఎంతో శ్రద్ధగా పరిశీలించారు— ఇంకా పరిశీలిస్తున్నారు కూడా.

"మిస్టర్ అట్లీ ప్రకటనలో కొన్నిభాగాలు స్పష్టంగా లేవు వాటిని జాగ్రత్తగా పరిశీలించడం అత్యవసరం.

"ఏమైనప్పటికీ, 1948 జూన్ నెలలోగా భారతీయులకు ప్రభుత్వాధికారాన్ని అప్పగించి వెట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయమే ఈ ప్రకటనలో అత్యంత ముఖ్యమైన విషయం. ఇందుకు అవసరమైన చర్యలను గడువునాటికి ముందుగానే ప్రారంభించవలసి వుంటుందనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

"గడువునాటిక్కి పూర్తి సంపూర్ణ అధికారం అప్పగించబడవలెనంటే, ఇది అతిముఖ్యమైన విషయం.

"మిస్టర్ అట్లీ ప్రకటనపై నాకు, నా సహచరులకు తోచిన అభిప్రాయాన్ని పూర్తిగా ఇక్కడ వివరిస్తున్నాను వచ్చేనెల ప్రారంభంలో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశమై ఇప్పుడు ఏర్పడిన కొత్త పరిస్థితిపై తన అభిప్రాయాన్ని ప్రకటిస్తుంది.

విజ్ఞ, సాహసోపేత ప్రకటన

"ఏమైనప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వంచేసిన నిర్ణయం విజ్ఞతాపూర్వకమైనదని, సాహసోపేత మైనదని ఇప్పుడే నేను చెప్పదలిచాను.

"1948 జూన్ నెలలోగా ప్రభుత్వాధికారాన్ని భారతీయులకు అప్పగించగలదని స్పష్టంగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించడంవల్ల, అనేక అనుమానాలు, దురభిప్రాయలు తొలగిపోవడమేగాక, ప్రస్తుత భారతస్థితి నిజస్వరూపం తెలుసుకొనడానికి అవకాశంకూడా లభించింది.

"ఈ నిర్ణయంవల్ల అత్యంతముఖ్యమైన ఎల్లి బాధ్యత కలుగగలవనడంలో నేమి, అందరిపైన ఇందుమూలంగా బాధ్యత పడిందనటంలో నేమి సందేహంలేదు.

"ఇది మనందరికి సవాల్, మనమందరం సవాల్‌ను ఎలా ఎదుర్కొనవలెనో అదే విధంగా దీనిని ఎదుర్కొనడానికి ప్రయత్నించాలి"

"ఇంతవరకు మన ప్రయత్నాలను విఫలంచేసి, మన పురోభివృద్ధిని విఘ్నం చేసిన అంతరంగిక విభేదాలను సమయింపచేసుకొని, ఈ క్లిష్టపరిస్థితి దాటడానికి, భారత స్వాతంత్ర్యం, పురోభివృద్ధి అనే లక్ష్యంవైపు కృషి చేయడానికి మనమందరం దీక్షాకంకణధారులం కాగలమని నేను విశ్వసిస్తున్నాను.

ప్రజాపరిషత్తు కార్యక్రమం

"నవ, స్వతంత్ర భారతావనికి ఒక స్వరూపమిచ్చి, దాని ప్రతిపత్తికి తగిన రాజ్యాంగ విధానాన్ని దానికి సమకూర్చడంద్వారా, సమస్త భారత ప్రజానీకానికి ఇక్కట్లుబాపి, పురోభివృద్ధి గాంచడానికై అవకాశం చేకూర్చడానికిగాను ఈ ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని ద్విగుణీకృత వేగంతో సాగించడం అత్యవసరం.

"ఇట్టి మహిమాన్విత కార్యక్రమ నిర్వహణలో ఇంతవరకు పాల్గొనకుండా వున్నవారిని తిరిగి మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

"స్వాతంత్ర్య సిద్ధిని పొందబోతున్న మహత్తర జాతికి భయసందేహాలు తగవు కాగా భయసందేహాలను విసర్జించి, చారిత్రాత్మకమైన ఈ సమష్టి కార్యక్రమ బాధ్యతను అందరు భాగస్వాములై పొందవలెనని మేము హృదయపూర్వకంగా అర్థిస్తున్నాము.

"ఏవిధంగా ఏర్పడివున్నప్పటికీ ఈ ప్రజాపరిషత్తు మాత్రమే స్వేచ్ఛాపూర్వకంగా ఈ కార్యక్రమాన్ని సాగించగలదు.

"సంసర్గాలనుబట్టి ఎవ్వరూ అలక్ష్యం చేయడానికి వీలుకాని విషయంలో నేనా, మరొక విషయంలో ఏ నిర్ణయం చేయడం జరుగబోదు.

"ఏ క్షణంలో నైతే బ్రిటిష్ పరిపాలన అస్తమించగలదో, ఆ క్షణంనుంచియే భారతదేశ పరిపాలనాబాధ్యత భారత ప్రజానీకంపైన, వారి ప్రతినిధులపైన పడడం అనివార్యం. భారత ప్రజానీకం పరిపాలనా బాధ్యతను పొందలేదన్నట్టు తప్పదు.

"అందుచేత, ఇప్పుడే అనివార్యతను స్వీకరించి పరస్పర సంబంధం కలిగివున్న మన సమస్యలను పరిష్కరించుకొనడానికై మనందరం కలిసి ఇప్పుడే ఎందుకు కృషి చేయరాదు? భవిష్యత్తులో ఏ విదేశ ప్రభుత్వం మనకు సహాయం చేయబోదు. మనకు అవరోధాలు కల్పింపబోదుకూడా.

బ్రిటన్‌తో సంబంధం

"బ్రిటిష్ ప్రజానీకంతరఫున భారతీయులపట్ల వారి సుహృద్భావాన్ని, ఆశీస్సులను బ్రిటిష్ ప్రభుత్వం అందజేసింది. ఇండియా, బ్రిటన్‌ల గత చరిత్ర పరస్పర విద్వేషపూరితమే అయితే, ఇది గత చరిత్రయే కాగలవని హృదయపూర్వకంగా మనము ఆశిస్తున్నాము.

"శాంతియుతంగా, పరస్పర సహకారంతో మధ్యకాలం గడిచిపోయి ఇండియా బ్రిటనులకు పరస్పర ప్రయోజన కరంగా వుండగల విధంగా బ్రిటిష్ ప్రజానీకంతో స్నేహబాంధవ్యాలు ఏర్పడగలవని, ప్రపంచ స్వాతంత్ర్యానికి, శాంతికి ఈ స్నేహబాంధవ్యాలు దోహదమివ్వగలవని ఆశిస్తున్నాము.

"పైకి ఉదారంగానే వున్నా సూచనలలో పస కానరాదు"

పండిట్ నెహ్రూ ప్రకటనపై ముస్లింలీగ్‌వర్గాల వైఖరి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

పండిట్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలోని తన సహచరులతో సంప్రదించిన పిమ్మట చేసిన ప్రకటనపట్ల ముస్లిం లీగ్ వర్గాలవారు అత్యధిక శ్రద్ధాసక్తులను వెలిబుచ్చారు. తన వర్కింగ్ కమిటీ సమావేశమైనప్పుడు గాని దీనికి ముస్లిం లీగ్ అధికారరీత్యా సమాధాన మీయకపోయినప్పటికీ, పండిట్ నెహ్రూ ప్రకటనలో విశాలభావాలు ద్యోతకమౌతున్న వేగాని, నిర్దిష్టమైన ప్రతిష్టంభన పరిష్కారసూచనలు కానరావని అనధికార లీగ్ వర్గాల వారు భావిస్తున్నట్లు నేటిరాత్రి తెలియవచ్చింది.

ఈ వైఖరిని గురించి వెల్లడించిన వర్గం ఇలా అన్నది:

"ప్రధానమైన ఉభయజాతుల ప్రజలకు వాస్తవిక స్వాతంత్ర్యం ప్రాతిపదికగా శాంతియుత పరిష్కారానికి లీగ్ ఎప్పుడూ సిద్ధంగానే వున్నది. ఇదివరలోకూడా కాంగ్రెస్ ఇటువంటి విజ్ఞప్తులను ప్రకటించింది. కాని సమైక్య భారతావని ప్రాతిపదికగా కేంద్రానికే విస్తృతాధికారాలు వుండవలెనన్న వాదాన్ని మట్టుకు కార్యరూపేణ ఎప్పుడు వదిలివేయలేదు

"ఈ వాదం సఫలం కానేరదనే బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. పండిట్ నెహ్రూ ప్రకటన ఈ వాదాన్ని కాంగ్రెస్ వదలగలదనే సూచించే పక్షంలో ఆయన విజ్ఞప్తిని ముస్లిములు మన్నించడానికి అవకాశం లేకపోలేదు.

"ముస్లిముల సహకారంపట్ల పండిట్ నెహ్రూ వెలిబుచ్చిన కోరికకు, ప్రజాపరిషత్తును గురించి చెప్పిన మాటలకు సమన్వయం కుదరడంలేదు

"ఫిబ్రవరి 20 వ తేదీన జరిగిన ప్రకటన మూలంగా కొత్తపరిస్థితి ఏర్పడుతున్నది ప్రస్తుతం ప్రజాపరిషత్తు అనుసరిస్తున్న విధానాన్ని వదిలివేసి, కొత్త విధానాన్ని అనుసరించవలసిన అవసరం ఏర్పడుతున్నది.

"సర్దుబాటుగా చేసుకొనదగు ఒడంబడిక ద్వారా తమ సమష్టి ప్రయోజనాల సాధనకై ఏకీభావంతో వుండగల రెండు సర్వ స్వతంత్ర ప్రభుత్వాల సంస్థాపనమే ఈ నూతన విధానానికి ప్రాతిపదికగా వుండాలి ఈ సూత్రాన్ని కాంగ్రెసు ఏ క్షణంలోనైతే ఆమోదించగలదో, ఆ క్షణంలోనే పరిస్థితి సంపూర్ణంగా మారిపోగలదు ఆ క్షణంలోనే విద్వేషాలన్నీ మటుమాయం కాగలవు"

లీగ్ వర్కింగ్‌కమిటీ సమావేశం మార్చిలో

బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కొత్త ప్రకటనను గురించి యోచించడంకోసం ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ మార్చి నెల రెండవవారం ఢిల్లీలోనే సమావేశం కావచ్చునని ఇండియా యునైటెడ్‌ప్రెస్ తెలుపుతున్నది.

ప్రస్తుతం కరాచీలోవున్న జనాబ్ జిన్నా బొంబాయివచ్చి అక్కడనుంచి వర్కింగ్ కమిటీ సమావేశానికై ఢిల్లీకి బయలుదేరి వెళ్ళగలరని తెలుస్తున్నది.

లార్డ్ వేవెల్‌ను బ్రిటనుకు రమ్మనడానికి కారణం

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

లార్డ్ వేవెల్‌ను లండనుకు పిలిపించడానికి గల కారణం గురించి రాయిటర్ పంపినవార్తను చూచిన ఒక తాత్కాలికప్రభుత్వంలోని ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు "పచ్చి అబద్ధం" అని అన్నాడు ఆ ముసాయిదా తెల్పడానికి వీలు కాదు.

కొన్నిరాష్ట్రాలకు ఇతోధిక పరిపాలనాధికారాలివ్వాలని వైస్రాయి పట్టుబట్టినందువల్ల వెనక్కి పిలువబడ్డాడనే అంతమాత్రం సత్యం కాదు.

ముస్లింలీగ్ మంత్రులను తాత్కాలికప్రభుత్వం నుంచి పంపివేసిన పిమ్మట యేర్పడే పరిస్థితిని ఎదుర్కోడానికి సమ్మతిలేదని వేవెల్ తెల్పిన పిమ్మట ఆయనను వెనక్కి రమ్మనడం జరిగిందని విషయజ్ఞులు సూచిస్తున్నారు

తాత్కాలిక ప్రభుత్వం సంయుక్త బాధ్యతను వైస్రాయి ఆచరణలో పెట్టాలని, తాత్కాలిక ప్రభుత్వంలో తనకు భాగం లేదన్నట్లుగా లీగ్ ప్రవర్తించడానికి వైస్రాయి సమ్మతించరాదని, బ్రిటిష్‌ప్రభుత్వం సూచించిన మీదట, వైస్రాయిని వెనక్కి రమ్మనమనే సంబంధం యేర్పడింది.

బ్రిటిష్ ప్రభుత్వం ఈ విధంగా వేవెల్‌ను మూడుసార్లు కోరింది. ప్రతిసారికూడా వేవెల్ తనకంత సమర్థతలేదని విన్నవించుకున్నాడు.

వైస్రాయి తన చేతకానితనాన్ని ప్రదర్శించి, తాత్కాలిక ప్రభుత్వాన్ని లీగ్ విడిచిపెట్టిన అనంతరం యేర్పడే పరిస్థితిని ఎదుర్కొనగల పనిని ఒప్పుకోగానే పరిస్థితులు మిన్నుముట్టినవి.

అందుచేతనే, కరాచీ తీర్మానం పిమ్మట ఒకసారి, హజారా సంఘటనలపట్ల లీగ్ మంత్రుల వైఖరి వ్యక్తమైన పిమ్మట మరొకసారి కాంగ్రెస్ మంత్రులు తొమ్మండుగురు బ్రిటిష్ ప్రభుత్వానికి 'లీగ్ పరిస్థితిని పరిరక్షించవలసింది' అని కోరుతూ వ్రాసిన లేఖను వైస్రాయి లండనుకు పంపినట్లు తెలుస్తుంది

అనంతరం, వైస్రాయి తన పదవికి తగిన పాత్ర నిర్వహించలేనని బ్రిటిష్ ప్రభుత్వాన్ని నమ్మించగలిగి, ఆయన్ని బ్రిటనుకు పిలవాలనుకున్నది.

ఈ విధంగా, రాయిటర్ వార్త తెల్పుతున్నట్లు, లార్డ్ వేవెల్ వెనక్కి పిలువబడ్డాడంటే ఆయనకు విశాల దృష్టి వుండడం కారణంకాక, ఆయన అభివృద్ధి నిరోధక వైఖరి, తంత్రంచేసి లీగును తాత్కాలిక ప్రభుత్వంలోకి తేవడం కారణాలు.

తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ పరిస్థితిని గురించి వివరించవలసిందని కాంగ్రెస్ మంత్రులు వ్రాసిన లేఖలోని విషయాలను బ్రిటిష్ ప్రభుత్వం ప్రచురించకపోయినప్పటికీ సంయుక్త బాధ్యతను అమలుజరిపే విధిని కొత్త వైస్రాయికి అప్పగించగలదని విశ్వసనీయమైన అత్యున్నత వర్గాలవారు అంటున్నారు.

(మిగతా 1 వ కాలంలో)

అధికారం మార్పు గురించి కొత్తవైస్రాయిచే సంభాషణలు

ఆయన ఇండియా చేరగానే ప్రారంభం కాగలవని విషయజ్ఞుల ఊహలు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

ప్రభుత్వాధికారాన్ని భారతీయులకు మార్చడం 1948 జూన్ నాటికి పూర్తికాగలందుకు మార్గాన్వేషణకై లార్డ్ మౌంట్ బాటెన్ ఇండియాచేరగానే అత్యంత ప్రధాన సంభాషణలు ప్రారంభమవుతాయని నాకు తెలిసింది.

బ్రిటిష్‌ప్రభుత్వం తన అభిమతాన్ని కొత్త వైస్రాయికి పూర్తిగా తెలియపరచగలదనీ, వైస్రాయి ఇండియాకు రాగానే ఈ సంభాషణలు ప్రారంభించడమే ఒక ప్రధానవిధిగా వుండగలదనీ విషయజ్ఞులు విశ్వసిస్తున్నారు. త్వరలోనే భారతనాయకులకు ఈ విధంగా వార్తాలాప సంపద గలవనికూడా తెలుస్తున్నది.

ముస్లింలీగ్ సహకరించినా, సహకరించకపోయినా భారత రాజ్యాంగవిధానం 1948 ముగియకముందే తయారుకాగలదని కాంగ్రెస్ వర్గాల అభిప్రాయం అప్పుడు, దాని అమలు జరపాలని ప్రజాపరిషత్తు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరగలదు. ఈ రాజ్యాంగవిధానం ఏ వర్గపులోని అదరరాష్ట్రాలకు, యూనియన్‌లో చేరడానికి సమ్మతించగల అస్సాం, సరిహద్దు రాష్ట్రాలకు వర్తించగలదనడంలో సందేహం లేదు.

బెంగాల్, సింధురాష్ట్రాలు యూనియన్‌లో చేరడానికి సమ్మతించని పక్షంలో, అవి రక్షణ రహదారుల, విదేశ వ్యవహారాలను తమ [illegible] వుంచుకోగలవు.

కాంగ్రెస్, లీగ్‌ల మధ్య సమాధానం కుదరని పక్షంలో బ్రిటిష్ ప్రభుత్వం యూనియన్ కేంద్రానికో, యూనియన్‌లో చేరని రాష్ట్రాలకో ఆమాత్య ప్రణాళిక ప్రకారం అధికారాన్ని మార్చగలదనీ, అందుచేత, ఈ శాఖలు చిన్న యూనిటీలకు అప్పగించబడవనీ పరిశీలకులు నమ్ముతున్నారు.

కొత్త వైస్రాయి భారతనాయకులతో సంభాషణలు ప్రారంభించిన పిమ్మట, అధికారాన్ని మార్చడం గురించి ఇంకా వివరాలు తెలియగలవు.

ప్రస్తుతం ముఖ్యంగా సంస్థానాలపరిస్థితి గురించిమాత్రం భయసందేహాలు కానవస్తున్నాయి.

"సంస్థానాలను తన పలుకుబడికింద వుంచుకోడానికి బ్రిటిష్‌ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?" అన్నది ఈ సందేహం.

కాంగ్రెస్ లీగ్‌ల రౌండ్‌టేబుల్ సభ

జి. ఎం. సయ్యద్ విజ్ఞప్తి

కరాచీ, ఫిబ్రవరి 22—

హిందూ ముస్లిం జాతుల ప్రజలు బ్రిటన్‌నుంచి ఇండియాకు సంక్రమించనున్న అధికారాన్ని సంయుక్తంగా స్వీకరించడానికి అనువుగా వారి మధ్య ఒక ఒడంబడికను సంఘటించడానికి ఉభయ రాజకీయపక్షం ప్రతినిధులతోను ఒక రౌండ్‌టేబుల్ సమావేశం జరపమని సింధు ప్రోగ్రెసివ్ ముస్లిం జమయత్ నాయకులు జి. ఎం. సయ్యద్, షేక్ అబ్దుల్ మజీద్, హాజీ మౌలా బక్షులు కాంగ్రెస్, ముస్లిం నాయకులను ఉద్దేశించి ఒక సంయుక్త విజ్ఞప్తిని ప్రకటించారు.

తమ ప్రకటనలో వీరు బ్రిటిష్ ప్రభుత్వపు క్రొత్త ప్రకటన కారణంగా కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లకు కలుగదగు లాభనష్టాలను ఇండియా భవిష్యత్తుకు సమకూరగల ఫలితాలను చర్చించారు.

సంస్థానాల భవిష్యత్తు

అట్లీ ప్రకటనపై సర్ సి. పి. వ్యాఖ్యానం

త్రివేంద్రం, ఫిబ్రవరి 22—

ఇండియా పట్ల బ్రిటిష్ విధానాన్ని వివరిస్తూ కామన్సులో అట్లీ చేసిన ప్రకటనపై మీ అభిప్రాయ మేమిటని తిరువాన్కూర్ దివాన్, సంస్థానరాయబార సంఘసభ్యుడు అయిన సర్ సి. పి. రామస్వామయ్యర్ గారిని ఇంటర్‌వ్యూ చెయ్యగా ఆయన యిలా అన్నారు:

"భారత సంస్థానాల పరిస్థితి విస్పష్టం చెయ్యబడింది.... ఇండియాకు పూర్తిగా అధికారం మార్పబడిన పిమ్మట సంస్థానాలు భావి భారత ప్రభుత్వంతో జరగగల ఒడంబడికలకు లోబడి రాజకీయంగా స్వతంత్రమైనవి కాగలవు. ఈ పరిస్థితులలో భారత సంస్థానాలు ప్రముఖ పాత్ర వహించ గలవు.

"ఇండియాలో బ్రిటిష్‌వారు పరిపాలన ప్రారంభించినది మొదలుకొని ఇంతవరకు వెలువడిన ప్రకటనలలో మిస్టర్ అట్లీ ప్రకటన అత్యంత ప్రధానమైనది."

"1948 జూన్ దాటకుండా బాధ్యతగల భారతీయులకు అధికారాన్ని మార్చగలమని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించుకొనడం దాని చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రపంచరాజ్యాల పట్ల బ్రిటిష్‌విధానం ప్రాతిపదికలోనే మార్పువచ్చినట్లు అది సూచిస్తున్నది.

ఆ దేశసమయంలో, బ్రిటిష్ ప్రకటన బ్రిటిష్ ఇండియా మీదనేమి, భారత సంస్థానాలమీదనేమి తప్పించుకోడానికి వీలుకాని గురుతరబాధ్యత పెట్టింది.

అనేక విషయాలు అస్పష్టంగా ప్రకటించబడినప్పటికీ, అట్లీప్రకటన ఈ క్రిందివిధంగా [illegible] యున్నట్లుగా కనిపించగలదు.

ఒకటి-ప్రస్తుత ప్రజాపరిషత్తుకు సంపూర్ణ ప్రాతి

(మిగతా 2 వ పేజీలో)

బ్రిటన్‌కు, లీగ్‌కు సవాల్?

ప్రజాపరిషత్తు నిర్మించిన రాజ్యాంగాన్ని ముస్లింలీగ్ ఆమోదించకపోతే ముస్లిములకు స్వయంనిర్ణయ హక్కును కాంగ్రెసు గుర్తించగలదని

వైస్రాయి మార్పుపై కాంగ్రెసుపెద్దల సంతృప్తి

అలహాబాద్, ఫిబ్రవరి 22—

వివిధ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుల, కార్యదర్శుల సభ సందర్భాన ఇక్కడికి వచ్చివున్న కాంగ్రెస్ నాయకులు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనపై నేడు ఇష్టాగోష్ఠి జరిపారు.

ఈ సభ సందర్భంలో రాష్ట్రపతి ఆచార్య కృపలానీ వచ్చిన సమయంలోనే ఆయనతో సాన్నిహిత్యం కలవారుకూడా పాల్గొంటూ వుండడం వల్లనే ఈ ఇష్టాగోష్ఠి ప్రాధాన్యం హెచ్చింది.

మిస్టర్ అట్లీ ప్రకటన మూలంగా ఏర్పడిన పరిస్థితి పట్ల కాంగ్రెస్ అగ్రనాయకుల వైఖరిని తెలుసుకొనదగు అవకాశాలు ఈ ఇష్టాగోష్ఠి సందర్భంలో లభించగలవని కొందరు సూచిస్తున్నారు.

ఈ ఇష్టాగోష్ఠి పోరంభించబట్టి మార్చి ఆయిదవ తేదీని ఢిల్లీలో ప్రారంభంకాగల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వైట్‌పేపర్ ప్రకటనమంచి ఉత్పన్నమైన మూడుసమస్యలను ఆమోదించగలదని తెలుస్తున్నది.

వాటిలో మొదటిది ఇండియానుంచి వైదొలగడం సందర్భంలో బ్రిటన్ ఒక గడువును నిర్ణయించడం.

రెండవది: లార్డ్ వేవెల్‌స్థానే కొత్త వైస్రాయిని నియమించడం

మూడవది: ప్రజాపరిషత్తు కార్యక్రమానికి నిరోధకరంగా పరిణమించగల దనుకొన్న రాష్ట్రీ వర్గీకరణ విషయికమైన చిక్కు తొలగడం.

ఈ కాంగ్రెస్ నాయకులకు ఆమోదకరం కాజాలని వైట్ పేపర్ అంశాలు ఇవి: తాత్కాలిక ప్రభుత్వంలోని ముస్లింలీగ్ సభ్యుల వైఖరిపై పండిట్ నెహ్రూ వైస్రాయికి వ్రాసిన లేఖ సంగతి ఏమీ లేకపోవడం, వైట్‌పేపర్ [illegible] బ్రిటిష్ ఇండియాలోని కేంద్రప్రభుత్వానికి మొత్తంమీద పూర్తిగా అధికారం అప్పగించబడదని [illegible] చడం.

మొదటి అంశానికి సంబంధించినంతవరకు కొత్త వైస్రాయి తాత్కాలిక ప్రభుత్వం సమష్టి బాధ్యతతో వ్యవహరించే విషయమై బ్రిటిష్ ప్రభుత్వం నుంచి నిష్కర్షగా కొన్ని ఆదేశాలను గొనిరాగలదని ఈ రాష్ట్రీయ కాంగ్రెస్ నాయకులు తలపోస్తున్నారు. ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ ప్రతిపాదనకు బ్రిటిష్ ప్రభుత్వం తన వైట్ పేపర్లో అంగీకరించినట్లుగానే వీరు తలపోస్తున్నారు.

ఇక రెండవ విషయంలో ప్రజాపరిషత్తు తొలి సమావేశంలో పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాల నిర్వచన తీర్మానానుసారంగా ప్రజాపరిషత్తు భారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించవలసినదనే వీరు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాపరిషత్తు నిర్మించదగు రాజ్యాంగ విధానాన్ని ముస్లిం లీగ్ ఆమోదించకపోయినా, ఇండియన్ యూనియన్‌లో చేరబోమని ముస్లిం మెజారిటీ రాష్ట్రాలు నిర్ణయించినా, కాంగ్రెస్ స్వయం నిర్ణయహక్కు విషయంలో తనవిధానానికి అనుగుణంగా లీగ్ నిర్ణయాన్ని ఆమోదించగలదని కూడా వీరు తెలుపుతున్నారు.

సింధురాష్ట్రంలో లీగ్ మెజారిటీ

అక్రమ చర్యలవల్లనే సాధించబడిందట

(ఆంధ్రప్రభ విలేఖరి)

కరాచీ, ఫిబ్రవరి 22—

రాష్ట్రీయ శాసనసభలో ముస్లింలీగ్ స్వకీయ విధానం ననుసరించే మెజారిటీ సంపాదించలేదనీ [illegible] కోసం. ఇటువంటి అక్రమ చర్యలు ఇటుపైన జరగకుండా నిరోధించడం కోసం సింధు జమయత్ పార్టీవారు అరుకేసులను సిద్ధంచేశారు.

ఈ అక్రమ చర్యలను సాగించినవారిని అరెస్టు చేయించడానికి కూడా వీరు యత్నిస్తున్నారు. ఈ అక్రమచర్యలలో విద్యామంత్రి పీర్ ఇల్లాహిబక్షీ, అసెంబ్లీ స్పీకరు సోదరుడు కాశిం అలీషా, పెక్కుమంది పోలింగ్ ఏజంట్లు కాజీ అబ్దుల్ మజీదు కూడా వున్నారు. ఈ సందర్భంలో జిల్లా సబ్‌మేజిస్ట్రేటుల సమ్మతిన అనుకేసులు బనాయించబడినవని, అతిరహస్య విషయాలు వెల్లడి కాగలవని తెలుస్తున్నది.

ఆరోగ్యసుధ
సమస్త మేహవేగ సవాయి వ్యాధులకు
తులము 1కి రు. 6-0-0లు

స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్త వ్యాధులకు
తులము 1కి రు. 4-0-0లు

బాలసుధ
బాలురయొక్క సమస్త వ్యాధులకు
50 మాత్రలు రు. 1-0-0

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.RY.)

ఆరోగ్యమందిరము

పర్కసు మైదానము - గవర్నరుపేట - బెజవాడ

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కటి వసతులు గలవు శ్రీ భిషగ్రత్న డా॥ ఆచంట లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. సి. యం. గారు యీనెల 23 నుండి, 28 వరకు యిచ్చటనుండి రోగులను పరీక్షించి సలహానిచ్చెదరు

బెజవాడ, 17-2-47 } సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

సుభాషిత రత్నాకరము

అందు వేలకొలది సుభాషితములు, న్యాయములు, తెనుగు సామెతలు హితోపదేశములు సవివరణముగా కూర్చబడిన 200 పుటల గ్రంథము. మీరు సరిగా వ్రాయుము. పోస్టేజితో రు 1-8-0 శ్రీ మునునూరి వెంకటశాస్త్రి, రాజమండ్రి

నోటీసు
మద్రాసు కార్పొరేషన్

ఆరవ డివిజన్ పెరంబూర్ నార్తుటౌన్ లింగ్ స్కీములో "00" 30 అడుగుల వెడల్పుగల స్కీమురోడ్డు వేయుటకు 3-3-47 మధ్యాహ్నం మూడు గంటలవరకు రిపన్ బిల్డింగ్సులోని మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ చే టెండర్లు స్వీకరించబడును

టెండర్ ఫారములు, స్పెసిఫికేషన్ వివరాలు 8/- చెల్లించి మద్రాసు కార్పొరేషన్ ఇంజనీర్ వద్ద పొందవచ్చును.

ప్రతి టెండరును కార్పొరేషన్ ఖజానాలో ధరావతు 250/- రూపాయలు చెల్లించి, ఆ చలాన్‌ను జతపరచవలెను. చెక్కుగాని, రొఖ్ఖంగాని, షెడ్యూలు బ్యాంకు ఎడ్వర్టైజ్మెంట్‌గాని టెండర్లు పరిశీలించే యెడల అంగీకరించబడవు. వర్కుకు అయ్యే సుమారు అంచనా మొత్తం రు. 5,000.

రిపన్ బిల్డింగ్స్, ...2-1947. } జె. వి. ఎల్. నివోయ్, కమీషనర్.

టెండర్ నోటీసు

1947-48 సంవత్సరమునకు ప్రింటింగుకు, బైండింగ్, వీధులలోని చెత్తతీసివేయుటకు నాలుగు బండ్లు, ఎద్దులు, బండితోలువానితోసహా సప్లయి చేయుటకు; ఎద్దులకు కావలసిన ఉలవలు, ఎండుగడ్డి, తవుడు, తెలగపిండి, పూదూసుకు, బియ్యం, చింతపండు, మిర్చి, ఉప్పు, కాయకూరలు, వంటచెఱకు సప్లయి చేయుటకును, సీలు వేయబడిన టెండర్లు 10-3-47 వ తేదీ సాయంకాలము 4 గంటలలోగా మునిసిపల్ కమీషనరుగారికి అందచేయవలెను. షరతులు, యితర వివరములు మునిసిపల్ ఆఫీసునుండి తెలుసుకొనేది.

మ్యునిసిపల్ ఆఫీసు, భీమునిపట్నం, 20-2-1947. } యం. సీతారామస్వామి, కమీషనరు.

రాజమండ్రి మునిసిపాలిటీ
నోటీసు

1947-48 సంవత్సరాలకు (1) స్టేషనరీ (2) లైటింగ్ సామగ్రి, (3) ఇంజనీరింగ్‌కు అవసరమైన స్టేషనరీ సామానులు, (4) వాటర్ వర్క్సుకు అవసరమైన పరికరాలు, (5) పెట్రోలు, (6) కిరోసిన్‌నూనె, (7) మోబిల్ ఆయిల్, (8) మూలికలు సప్లయి చెయ్యడానికి 14-3-1947 తేదీ సాయంకాలం నాలుగుగంటలవరకు టెండర్లు స్వీకరించబడును. వివరాలుగల టెండర్ నోటీసు, టెండర్ ఫారం ఒక్కొక్కటి రూ॥ లెక్కను చెల్లించి, పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి, 18-2-47. } జి. వాల్తయ్యపంతులు హెల్తుఆఫీసర్ అండ్ కమీషనర్.

1వ పేజీ తరువాయి

...త్వం లేదని బ్రిటిష్ ప్రభుత్వం తలంపు ...అమాత్య ప్రజాళిక అభిప్రాయానుసారంగా అది ...వివేయ్యడం లేదని కూడా అది భావిస్తున్నది.

రెండు. కాంగ్రెస్, లీగ్‌లలో దేనిమీదనూ బ్రిటిష్ ప్రభుత్వం బాధ్యతను పెట్టలేదు. ఆరోపణ కూడా చెయ్యలేదు, అందుచేత, సంపూర్ణ ప్రాతినిధ్యంలేని ప్రజాపరిషత్తు నిర్ణయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించజాలదని మాత్రమే తెల్పదలచినట్లుంది.

మూడు. ఎవరికి యిష్టమైనా, యిష్టంకాకపోయినా ఇది మిస్టర్ జిన్నాకు విజయ మానసముపుడు. ప్రజాపరిషత్తులో చేరరాదనే లీగ్‌కు ఈ ప్రకటన నిస్సందేహంగా మరింత ప్రోత్సాహము య్యగలదు.

"నాపై కత్తికట్టిన కాంగ్రెసు పార్టీ సభ్యులు ప్రజలవద్దకు ఎందుకుపోరు?"
ప్రధాని ప్రకాశంగారి ప్రశ్న

(మన విలేఖరి)

రాజమండ్రి ఫిబ్రవరి 23—

"నాపై విశ్వాసరాహిత్యాన్ని తెలుపుతూ కొంతమంది సభ్యుల సంతకాలుగల కాగితాన్ని నాకు అందజేయకుండా, ఆచార్య రంగాగారికి అందజేయడంలో అర్థం ఏమిటి? ఆయన నా కార్యదర్శియా? నాకు మేనేజరా? నా గుమాస్తానా? యజమాని లేకపోతే గుమాస్తాకు కోర్టు వ్యూన్ నోటీసును అందజేయడంవంటిదా ఇది?" అంటూ గతరాత్రి ఇక్కడ పోలీసుమైదాన లో జరిగిన బ్రహ్మాండమైన సభలో మద్రాసు ప్రధాని ప్రకాశం పంతులుగారు ఉపన్యసించారు.

తనకు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో ని కొందరు సభ్యులకు మధ్య పొడసూపిన విభేదాలు అత్యల్పమైనవని, దురదృష్టవశాత్తు ఈ విభేదాలను పత్రికలు గోరంతలు కొండంతలుగా ప్రకటించి ప్రజలను కలవరపెట్టినవని, ప్రజల అనుమానాలను తీర్చుటకే తాను పర్యటన సాగిస్తున్నానని ప్రకాశంగారు అన్నారు.

ప్రకాశం మంత్రివర్గం ప్రజాప్రభుత్వం కావడం చేత, అది ఎన్నటికీ పతనం కాదన్నారు. ఒకవేళ అది పతనం కావడమే జరిగితే, ప్రజాప్రభుత్వం పతనమైనట్లే నని శ్రీ ప్రకాశంగారు అన్నారు.

తన ప్రతిపక్షులను హెచ్చరిస్తూ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో విభేదాలు పొడసూపినపుడు, ఈ విభేదాలకు సంబంధించిన సభ్యులు తమ తమ నియోజకవర్గాలకు వెళ్లి, తమను ఎన్నుకొన్న వారికి ఆ సంగతులు వివరించి, వారి ఆదేశం ప్రకారం వ్యవహరించాలిగాని హైకమాండు వద్దకు పరుగెత్తరాదని శ్రీ ప్రకాశంగారు అన్నారు.

కాంగ్రెసు పార్టీలో వర్గాల సంస్థాపన గురించి విచారణ జరపడానికై తాను నియమించిన విచారణ సంఘం ప్రస్తావన తెచ్చి, వర్గాలతో సంబంధం కలిగివున్న సభ్యులను శిక్షించడానికిగాను తాము ఈ విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయలేదని, పరిస్థితులు తమ చేయిదాటి పోవడంచేతనే విధిలేక తాము ఇలా చేయవలసి వచ్చిందని అన్నారు.

మంత్రివర్గంలో సభ్యులివ్వడంలో తాను చాలా ధర్మంగా ప్రవర్తించినానని నాయకుని ఎన్నికసమయంలో తనకు వ్యతిరేకంగా ఓటుచేసిన వారికి కూడా తాను మంత్రిపదవులిచ్చినానని శ్రీ ప్రకాశంగారు వివరించారు.

కాంగ్రెస్ పార్టీలోగల ప్రతివర్గానికి మంత్రిపదవుల పంపకాలేటట్లు విభజించడంద్వారా ప్రతిష్ఠంభన ఏర్పడకుండా చేయాలని తాను ప్రయత్నించినాననికూడా ప్రకాశంగారు అన్నారు.

కాంగ్రెస్‌పార్టీలో మంత్రులుకాదగిన యోగ్యతకలవారు చాలామంది వున్నప్పటికీ, దురదృష్టవశాత్తు అందరికీ మంత్రిపదవు లివ్వడానికి తగినన్ని పదవులు లేవని, ఇందుమూలంగా పార్టీలో విప్లవం గోచరించడం సముచితంకాదని ప్రకాశంగారు అన్నారు.

మద్రాసు మంత్రివర్గానికి ప్రజాబలం
కలదని గుంటూరులో శ్రీ ప్రకాశంగారి వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 22—

నిన్న సాయంత్రం గాంధీ పార్కులో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మద్రాసు ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగారు ఉపన్యసిస్తూ, సంపూర్ణ ప్రజాబలం, మహాత్ముని ఆశీస్సులు పొందివున్న మద్రాసు మంత్రివర్గంపై మద్రాసు దినపత్రికలు కొన్ని కత్తికట్టి దుష్ప్రచారం సాగిస్తూ వుండడం వల్లనే తాను ఈ పర్యటన సాగించవలసివచ్చిందని అన్నారు.

ప్రజాబలంలేని మంత్రివర్గం అధికారంలో వుండరాదని ఏక్షణంలో మంత్రివర్గంపై ప్రజలకు విశ్వాసం తొలగితే ఆక్షణంలోనే అది రాజీనామా చేయాలని అన్నారు.

గాంధీజీ పేరు చెప్పుకొని అసెంబ్లీకి, కౌన్సిల్‌కు ఎన్నికకాబడిన కాంగ్రెస్ సభ్యులు ఏ ఆశయ సిద్ధికోసమైతే గాంధీజీ కృషి చేస్తున్నారో ఆ ఆశయాలనే నేడు ప్రతిఘటించడం తనకు ఆశ్చర్యంగా వున్నదని ప్రధాని ప్రకాశంగారు అన్నారు.

తనపై గావించబడిన విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించి ముచ్చటిస్తూ, తాను ఎంతకాలమైతే ధర్మంగా ప్రవర్తిస్తున్నానో అంతకాలం వరకు అలాంటి ప్రతిపాదనలనుగురించి తానేమీ భయపడబోనని అన్నారు:

ప్రస్తుతం తనను ప్రతిఘటిస్తున్నవారు త్వరలో మేలుకొని ప్రజాసౌభాగ్యంకోసమై తనతో సహకరించగలరని తా నాశిస్తున్నానని కూడా ప్రకాశంగారు అన్నారు.

ప్రకాశంగారు ఉపన్యసించడానికి పూర్వం అధ్యక్షులు శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు ఉపన్యసిస్తూ, ప్రకాశం మంత్రివర్గంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం కలదని అన్నారు.

ఈ సభకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాకూడా హాజరైనారు.

ఒంగోలులో

ఒంగోలు, ఫిబ్రవరి 21—

"ప్రజలు నా పక్షాన్ని, ఉన్నంతకాలం నేను, మంత్రివర్గం ఇప్పటి చిక్కులనుంచి జయప్రదంగా బైటికిరాగలమని నాకు పూర్తిగా నమ్మకమున్నది. ఇదివరలో వలెనే ఇకమీదటకూడా కాంగ్రెస్ కార్యక్రమాన్ని అమలు జరుపుటలో ఎంతటి ఆటంకాలు వచ్చినా నేను వెనుదీయను" అని ప్రధాని ప్రకాశంగారు ఈ నాడు ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఆంధ్రదేశ సంచారం సందర్భంలో ఈనాటి ఉదయం ప్రధాని ఇక్కడకు రాగా సి.పి. మోహాయిలో బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. సభలో ప్రసంగిస్తూ, ఖాదీ ఉత్పత్తి, సహకార సంఘాల ఏర్పాటు, జమీందారీబిల్లు మున్నగు విషయాలలో ప్రభుత్వ విధానాన్ని వివరించారు

సహకార సంఘాల ఏర్పాటువల్ల దళారులు వ్యవస్థానికి తొలగింపబడినా, ఇకమీదట దేయనున్న ఏర్పాట్లవల్ల ధనవంతులు, వ్యాపారస్థులు తమ సొమ్మును ప్రజాభివృద్ధి విధానాలలో పెట్టుబడిగా ఉపయోగించవచ్చునని ఆయన అన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఇక్కడనుంచి నరసారావుపేటకు బైలుదేరారు.

ప్రకాశంగారిలో పరిపూర్ణ విశ్వాసం

రాజోలు, ఫిబ్రవరి 23—

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా కాంగ్రెస్ సంఘం 22 వ తేదీన అత్యవసర సమావేశం జరిపి, ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసం ప్రకటించారు.

కొందరు కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యులు, ముఖ్యంగా ఆంధ్రులు కాంగ్రెస్‌పార్టీలో చీలికలు తేవడానికి చేస్తున్న దుష్ప్రయత్నాన్ని ఈ సంఘం వారు ఖండించారు. ఇందుకు కారకులైన తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కొందరు సభ్యులను, ముఖ్యంగా కళా వెంకట్రావుగారి ప్రవర్తన కాంగ్రెస్‌కు విద్రోహకరంగా వున్నదని విమర్శించారు.

గుంటకలులో 20 వ తేదీని శ్రీ రాయప్ప (ఎం. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగిన సభ శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలోను, ఆయన మంత్రివర్గంలోను సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించినవారిపై డిసిప్లినరీ చర్య తీసుకోవాలనీ ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది.

కనగాలలో 18 వ తేదీ సాయంత్రం శ్రీ వాట్టి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన గ్రామ యువజన కాంగ్రెసు సమావేశంలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానంచేయబడినది.

తిరుపతిలో శ్రీ కె. రంగన్నగారి అధ్యక్షతను 20 వ తేదీని జరిగిన బహిరంగసభలో శ్రీ ప్రకాశంగారిలో సంపూర్ణవిశ్వాసాన్ని ప్రకటిస్తూ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టిన శాసన సభ్యుల చర్యలను నిరసిస్తూ తీర్మానం చేయబడినది.

రేణిగుంటలో శ్రీ పి. ఎస్. గురవారెడ్డిగారి అధ్యక్షతను 18 వ తేదీని జరిగిన బహిరంగ సభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఆ సభలో విశ్వాసం లేనివారు తమ పదవులకు రాజీనామా యివ్వాలని తీర్మానించబడినది.

చీరాలలో 18 వ తేదీని శ్రీ వచ్చిపులుసు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగిన పట్టణ కాంగ్రెసు సంఘ సమావేశంలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణవిశ్వాసాన్ని ప్రకటిస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించినవారి చర్యలను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానంచేయబడినది.

గుంటూరులో 17 వ తేదీని దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతను జరిగిన గొప్ప బహిరంగసభలో శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయబడినది.

గుంటూరు జాతీయ ముస్లిములు ప్రత్యేకసభ జరిపి, శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణవిశ్వాసాన్ని ప్రకటిస్తూ. తీర్మానంచేశారు. వారు తీర్మానాన్ని నెహ్రూకు, ఎసెల్‌కు పంపారు.

పుంగనూరులో ఇటీవల జరిగిన తాలూకా కాంగ్రెసుసంఘ సమావేశంలో శ్రీ టంగుటూరి ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణవిశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానంచేయబడినది.

తాడిపత్రిలో 15 వ తేదీని జరిగిన బహిరంగ సభలో శ్రీ టంగుటూరి ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేయబడినది.

ప్రకాశంగారిపై విశ్వాస రాహిత్యం

అమలాపురం, ఫిబ్రవరి 22—

ప్రస్తుత మద్రాసు మంత్రివర్గంపై తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకాలోని ఈ క్రింది గ్రామ కాంగ్రెస్ రైతు సంఘాలు విశ్వాసరాహిత్య తీర్మానాలు చేశాయి:

గెద్దనపల్లి, కొంతుకుర్రు, పలమకుర్రు, కుందలేశ్వరం, దేవగుప్తం, గోడిలంక, మొగళ్ళమూరి, వేమవరం, మొదపల్లి, రైతుకాంగ్రెస్, భీమనపల్లి, విరవల్లి, నంగవరం రైతు కాంగ్రెస్ సంఘాలు.

(మన విలేఖరి)

మద్రాసు, ఫిబ్రవరి 22—

తిరువాన్కూరు ప్రస్తుత పరిస్థితులపై వెలువడిన విమర్శలకు నేను జర్నలిస్టుల సమావేశంలో సమాధానమిస్తూ యిలా అన్నారు;

"తిరువాన్కూరు రాజ్యాంగవిధాన నిర్ణయం కోసమై తిరువాన్కూరు ప్రభుత్వం ప్రజాప్రతినిధులను సమావేశపరచబోవడం లేదు. అంతేకాక, అధినివేశ ప్రతిపత్తిని పోలిన బాధ్యతాయుత ప్రభుత్వాన్నికూడా ప్రవేశపెట్టబోవడం లేదు.

(7 వ కాలం తరువాయి)

ఓడిపోయిరి అందులకు కారణము లేమి? ఎన్నికైన విధానాలు ఏమిటి? ప్రస్తుతము మంత్రులలో నొకరు ఆ రోజులలో ఒకపదవినుండి సంతకముగూడ చేయలేదు? వారిపై క్రమశిక్షణకు గురుదు అభిమానులా ఏమి?

ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ
మద్రాసులో 26 వ తేదీ రాత్రి జరుగుతుంది

బెజవాడ, ఫిబ్రవరి 23—

మంత్రివర్గ పరిస్థితినిగురించి యోచించడానికి మద్రాసులో ఫిబ్రవరి 27 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అత్యవసర సర్వసభ్య సమావేశం జరపడానికి నిశ్చయించబడినది గనుక, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం అత్యవసర సమావేశంకూడా మద్రాసులోనే 26 వ తేదీ రాత్రి జరుపబడుతుంది. మద్రాసు జిల్లా కాంగ్రెస్ సంఘం త్వరలో జరుపు సమావేశం యేర్పాట్లనుగురించి ప్రకటించగలదని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కాయింటు కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ప్రధానికి కర్నాటక కాంగ్రెసు అధ్యక్షుని తంతి

మద్రాసు, ఫిబ్రవరి 22—

కర్నాటక కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప ఈ విధంగా నేడు మద్రాసు ప్రధాని ప్రకాశంగారికి తంతినిచ్చారు:—

నేటి పత్రికలు చూశాను. అసెంబ్లీ సభ్యులపై వర్గాల సంస్థాపన విషయంలో విచారణసంఘాన్ని నియమించే అధికారం వంగతి అలా వుండనీ, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాన్ని సంప్రదించకుండానే ఈ విచారణ సంఘంలో కర్నాటక ప్రతినిధినికూడా చేర్చడం ప్రజాస్వామిక సూత్రానికి విరుద్ధం."

కేరళ కాంగ్రెసు సంఘం సమావేశం

కల్లికోట, ఫిబ్రవరి 22—

మద్రాసు మంత్రివర్గం వ్యవహారాలనుగురించి చర్చించేందుకై కల్లికోటలో ఫిబ్రవరి 28వ తేదీన కేరళరాష్ట్ర కాంగ్రెసుసంఘ సమావేశం ఏర్పాటు చేయబడింది.

మద్రాసు బడ్జెట్ సమావేశం
మార్చి 1 వ తేదిని

మద్రాసు, ఫిబ్రవరి 22—

మద్రాసు ప్రధాని శ్రీ టి. ప్రకాశం పంతులుగారు 1947-48 సంవత్సరం బడ్జెట్‌ను మార్చి 1 వ తేదీని శాసనసభలోను ప్రవేశపెడతారు.

మద్రాసు అసెంబ్లీ శనివారం మార్చి 1 వ తేదీని 11 గంటలకు సమావేశమవుతుంది. శ్రీ పిఠాపురం యువరాజాగారు అసెంబ్లీ సభ్యుడుగా ప్రమాణం స్వీకరిస్తారు.

పిమ్మట ప్రధానిప్రకాశం పంతులుగారు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు ఇది పూర్తి అయాక అసెంబ్లీ తిరిగి అనాడే సాయంత్రం అయిదు గంటలకు సమావేశమవుతుంది. అప్పుడు ప్రజాశాంతి రక్షణబిల్లుపై చర్చ జరుగుతుంది.

మార్చి 3 నుంచి 7 వ తేదీవరకు అసెంబ్లీ సమావేశం రోజూ ఉదయం 11 గంటలనుంచి రాత్రి 8-30 గంటలవరకు జరుగుతుంది. మార్చి 13 వ తేదీతో ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సు కాలం పరిసమాప్తి అయిపోతుంది గనుక ఈ లోగానే ప్రజాశాంతి రక్షణ బిల్లును శాసన రూపం లోకి తీసుకురావడానికి వీలుగావుండే నిమిత్తం ఇలా ఏర్పాటు చెయ్యబడింది.

(6 వ కాలం తరువాయి)

డా॥ ప. తప్పకుండా అనుసరించగలనని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గానికి, ఆచార్య రంగాకు నేను హామీనిస్తున్నాను.

"కాంగ్రెసు విస్తృత సంస్థ దాని నియమావళి, క్రమశిక్షణ నిబంధనలు చాలా విస్తృతమైనవి."

"మాలో ఎవరమైనా క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినామని, తనకు కళంకం తెచ్చినామని కాంగ్రెసు భావించినట్లయితే, అది కోరినదే తడవుగా నేను రాజీనామా పత్రం అందజేస్తాను. అయితే, రాజీనామా నివ్వవలసిందిగా నన్నుకోరడానికి పూర్వం కాంగ్రెసు కార్యనిర్వాహకులలో సంప్రదించాలని మాత్రం ఆచార్య రంగాగారిని నేను కోరుతున్నాను."

"అలాకాక, ఇంకే విధానంగానైనా వ్యవహరించడంవల్ల పరిస్థితి చెడుతుంది. మాలో కొందరిపై ఎవ్వరూ విశ్వాసరాహిత్య తీర్మానాలను చేయవలసిన అవసరంలేదు. నాలో కొంత గౌరవతనం వుండడం చేతనేను ఏ స్పూ కొనబడినా దని అనుకొనేవాడినికాను. కాంగ్రెసు టిక్కెట్టుపైనే ఎన్నికలలో నేను నిలువబెట్టబడినాను. లోగడ నేను తీసుకొన్న ప్రమాణపత్రాలను అక్షరాలా అమలు జరిపాను. ఇకముందుకూడా అలాగే నడుచుకగలను. కాంగ్రెసుకు, వస్తుపెట్టెకు మాత్రమే ప్రజలు ఓటువేశారు. చప్పపెట్టెకు నేను ప్రతినిధిమాత్రమే. నాపై విశ్వాసం కోల్పోయే ముందుగా కాంగ్రెసుపై విశ్వాసాన్ని కోల్పోవాలి.

"ఎంతకాలమైతే కాంగ్రెసు నన్ను విడవదో, అంతకాలంవరకు నేను ప్రజలకు చెప్పగలిగింది ఇదియే. ఏ క్షణంలోనైతే, నను వైదొలగవలసిందని కాంగ్రెసు కోరుతుందో అప్పుడు నా పరిస్థితి ఏమిటో బయటపడుతుంది కాంగ్రెసు టిక్కెట్టుపైగాక మరొక టిక్కెట్టుపై నేను ఎన్నడూ ఎన్నికలో పోటీచేయను. నేను తప్పిదం చేస్తే, నన్ను కాంగ్రెసు నుండి వెళ్లగొట్టవచ్చు ఇదే గీటురాయి.

"ప్రస్తుత పరిస్థితులకు చింతిస్తున్న వార్తలో నేను వాదించను. ఈ పరిస్థితిని ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం, కాంగ్రెసు సూత్రాలప్రకారం, గాంధీజీ సిద్ధాంతాల ప్రకారం పరిష్కరించు కొనడానికి మనం నిర్ణయించుకోవాలి.

"ప్రస్తుతం సంభవించిన విషాద పరిస్థితిని తప్పించడానికోసమై గత పదినెలలనుంచి మా శక్తికొలదీ మేము ప్రయత్నించాము కాని ప్రయోజనం లేక పోయింది ఇక ప్రజాస్వామిక సూత్రాలే మనకు శరణ్యం కాగలవు."

"మేము ద్రోహులమా?"
"ఎవరికి? ఎందుకు? అని శ్రీ కళావెంకటరావు ప్రశ్న
'మా చర్యలలో ఏఒక్కటి కాంగ్రెసు నియమాలకుగాని, ఆంధ్రజాతి క్షేమానికిగాని విరుద్ధమైనదికాదు'

మద్రాసు, ఫిబ్రవరి 23—

మద్రాసు అసెంబ్లీసభ్యుడు శ్రీ కళా వెంకట్రావు (కాంగ్రెసు) గారు ఈ విధంగా ఒక ప్రకటన చేస్తున్నారు:—

ఇప్పుడు ఆంధ్రదేశంలో పర్యటనసాగిస్తూ, కాంగ్రెసు మంత్రివర్గం అనేక విప్లవాత్మకమైన ప్రణాళికలను అమలు జరుపుతున్నదని ప్రజలకు మద్రాసు ప్రధాని వివరించవలసిన అవసరంలేదు

"ప్రస్తుతం మద్రాసు మంత్రివర్గంచే అమలు జరుపబడిన ప్రణాళికలేమి. ఇకముందు అమలు జరపబడగల ప్రణాళికలేమి కాంగ్రెసు అది కారంలో మున్న అన్నిరాష్ట్రాలలోను అమలు జరుపబడుతున్నవే. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో వివరించబడిన కార్యక్రమమే ఇది.

"ఈ కార్యక్రమంలో మద్రాసు మంత్రివర్గం కొన్ని మార్పులు చేసివుంటే, మంత్రి వర్గానికి పూర్తిగా సహాయంచేసే కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులందరికీ ఆ ఖ్యాతి దక్కగలదు.

"ప్రధాని ప్రకాశంగారేమి ఆయన సహచరులేమి ఈ ఖ్యాతిఅంతా తమదేనని చెప్పుకొంటూ, ఏ ప్రజాస్వామిక పక్షి కార్యపద్ధతినైనా మార్పు కొనడానికి ప్రజాస్వామిక విధానాన్ని అనుసరించి ఆ పక్ష సభ్యులకు ఎలాంటి అధికారాలు ఉండగలవో, ఆ అధికారం ప్రకారమే వ్యవహరిస్తున్న సభ్యులపై నేరారోపణకు దిగడం అనుచితం.

"ఇందులో ఏ క్రమేమంటే, తమ విధ్యుక్త ధర్మాన్ని గుర్తించి, రాజ్యాంగ చట్టరీత్యా ప్రభుత్వ పాలనవర్గంలో కొన్నిమార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్న వారిని "ద్రోహులని," "అధికార వ్యామోహ పీడితులని" నిందించడం జరుగుతున్నది.

"ఎవరికి మీరు ద్రోహులు? ఎందుచేత మీరు ద్రోహులు? "కాంగ్రెసుపట్ల మేము ద్రోహకరంగా ప్రవర్తించినామని ఎవరైనా భావిస్తూవుంటే, అది కేవలం నిరాధారమైనదని, అన్యాయమైనదని నేను స్పష్టంగా చెబుతున్నాను.

"మాకుగల సర్వప్రాబల్యంతోను కాంగ్రెసుకు సేవచేయడానికే మేము ప్రతిన బూనాము. గత 25 ఏండ్లుగా కాంగ్రెసుకు సేవచేస్తూ వచ్చి, నేడు దానిఆదేశాలనే మేము నూచనలనేమి తిరస్కరించవలెననే తలంపే మాకు భయోత్పాతంగా వుంటుంది. ఇక దానికి విద్రోహం చేయాలనడం ఎంతటి కష్టతరమో చెప్పనవసరంలేదు. ఇప్పుడైనా మేము సంపూర్ణంగా కాంగ్రెసు ఆదేశాలను పరిపాలిస్తూనే వున్నాము. "ఇప్పటికైనా కాంగ్రెసు పార్టీ సభ్యులందరు కాంగ్రెసు సంస్థ నిర్ణయించిన ఆదేశాలకు తలవొగ్గి, అది సూచించిన రాజీవిధానం ప్రకారం నడవడానికి ఆమోదిస్తే, మద్రాసు మంత్రివర్గం ప్రతిష్ఠంభన దానంతటదిమే సద్దుబాటు కాగలదని నేను విశ్వసిస్తున్నాను. ఇందుకు మేము హృదయపూర్వకంగా సమ్మతిస్తున్నాము. మరి ఇందుకు ప్రధాని ప్రకాశంగారు సమ్మతించగలరా?

"ఒకవేళ మేము ఆంధ్రదేశానికి ద్రోహం చేశామని ఎవరైనా అనుకుంటే, నాకుగల సర్వప్రాబల్యాన్నిబట్టి ఆంధ్రరాష్ట్ర సంసిద్ధికై తదితరులెంతటి పట్టుదలగా వున్నారో మేమూ అంతటి పట్టుదలతోనే వున్నామని చెప్పగలము. పైగా 1938 లో నేను, 1946, 1947 లలో నేను సందర్భాన్నిబట్టి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై నాశక్తికొలదీ నేను కృషిచేస్తున్నాను. ఈ విషయం ఆంధ్ర ప్రజానీకానికి తెలిసినదే. అయితే ఎంతటి ప్రాబల్యంగల ఆంధ్రనాయకుడైనా, సమస్త భారత శ్రేయస్సుకంటే ఆంధ్రదేశ సౌభాగ్యం అత్యవసరమని, సకలాంధ్రావని శ్రేయస్సుకంటె, తన శ్రేయస్సు ముఖ్యమని భావించడం తగదు.

అధికారవ్యామోహ పీడితులమా?

"ఇక స్వార్థపరులమని, అధికార వ్యామోహ పీడితులమని మాపై చేయబడుతున్న ఆరోపణల సంగతి ప్రస్తావిస్తాను. తన వాదనను సమర్థించుకొనడానికి తగినన్యాయమైన కారణాలు లేనపుడు ప్రత్యర్థి స్వార్థపరుడనడం చాలా తేలికైన విషయం."

"ఒకరు మంత్రిగాని, పార్లమెంటరీ కార్యదర్శిగాని అయితే ప్రజాసేవకోసమే వారు ఆ పదవిని స్వీకరించారనడం, ఆనికంటె అనుభవం కలవారు, త్యాగశీలురు, సమర్థులు, అన్నింటిని మించి చిత్తశుద్ధికలవారు అదే పదవిని పొందితే ఆయన అధికార వ్యామోహ పీడితుడనడం వరిపాటి.

"ఈ విషయంలో అందరిని ఒకే ప్రాసుకో తూచవలసిందని ప్రజలకు నేను వినతిచేస్తున్నాను. గత 25 సవత్సరాలనుంచి నేను ప్రధాని ప్రకాశంగారితో కలిసి పనిచేస్తున్నప్పటికీ ఒక ఉద్యోగానికోసం నేను ఆయనగారిని ఎన్నడూ అర్థించలేదు. ప్రస్తుత పరిస్థితులలో నాకుగాని మరొకరికిగాని ఉద్యోగాన్ని శ్రీ ప్రకాశంగారినిగాని, ఆయన స్థానంలో మరొ ప్రధానినైనా ఆయన్నిగాని అర్థించనని హామీ ఇస్తున్నాను.

విశ్వాస రాహిత్య ప్రతిపాదన

"ఇక విశ్వాస రాహిత్య ప్రతిపాదనగురించి ముచ్చటిస్తాను.

"ఈ విశ్వాస రాహిత్య ప్రతిపాదన సమంజసమైనదో కాదో సమావేశమైనపుడు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీయే చర్చించగలదు. ఇప్పుడు పత్రికలను, సభలలోను ఒకరినొకరు విమర్శించుకొనడంవల్ల ప్రయోజనం ఏమీ వుండబోదు"

"నాయకత్వం, ఆచారం ఒక విధానాన్ని నిర్ణయించినప్పుడు మనం ఆవిధానాన్ని ఉపయోగించుకొనవచ్చు, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిపై నేను, పార్టీ విధానాలపైనేమి నేను ఎన్నడూ బహిరంగంగా ఎదిరిస్తున్నామ అనలేదు. నాకేపైనా విభేదాభిప్రాయంవుంటే దానిపై నిర్ణయం జరిగేవరకే, ఆ పిదప ఆ నిర్ణయాన్నే అనుసరిస్తూ వస్తున్నాను

"అయితే, ఇప్పుడు మేము అవలంబించిన విధానంపైకూడా చాలా విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నియమావళి ప్రకారమేమి, ఎన్నికల ప్రణాళిక ప్రకారమేమి, ఇంతవరకు అమలులోవున్న ఆచారాలనుబట్టియేమి ప్రస్తుతం మేము అవలంబించిన విధానం అక్షరాలా సక్రమమైనదే.

"ఇటీవల నేను ఢిల్లీవెళ్ళి, ఇందుకు సంబంధించినవారితో ఆలోచించి ఇది స్పష్టంగా తెల్సుకున్నాను. అందేత ప్రస్తుతం మేము అవలంబించిన విధానం చట్టసమ్మతమైనది కాదని ప్రజలకు భ్రమపెట్టడం సముచితంకాదని నేను హెచ్చరిస్తున్నాను.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

"ఇటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని నేను చూశాను. ఇంతవరకు పత్రికలలో ప్రచురించబడిన ఆచార్యరంగా ఉపన్యాసాలు చదివాను. ఆంధ్రదేశంలోని కొన్ని ప్రాంతాలలో విశ్వాసరాహిత్య ప్రతిపాదనపైగల ఉద్రేకం కూడా నాకు తెలుసు. ఈ సందర్భంలో మాకు పంపబడిన సందేశాలు, సర్వవిషయాలను తెలుసుకోకుండానే ఉద్రేకంతో మాపై చేయబడిన విశ్వాసరాహిత్య తీర్మానాలు చూశాను. వీటన్నింటికి నేను ఇవ్వగల సమాధానం ఒకటే కాంగ్రెస్ సభ్యులము కనుక కాంగ్రెస్ సంఘాల సలహాలను

(మిగతా 4 వ కాలంలో)

బి. యస్. మూర్తిగారికి బాపినీడుగారి జబాబు

మద్రాసు, ఫిబ్రవరి 22—

శ్రీ మాగంటి బాపినీడుగారు (యం. యల్. ఎ.) యిలా వ్రాస్తున్నారు:—

మద్రాసు మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానమును గురించి శ్రీ బి. యస్. మూర్తిగారు యీ మధ్య ఒక ప్రకటన పత్రికలో వెలువరించిరి. కాంగ్రెసు పార్టీకి, తమ నాయకునిపై విశ్వాస రాహిత్య తీర్మానమును పెట్టుటకు హక్కులేదని నిర్ణయించుటయే అందలి ముఖ్యాంశం. ప్రజాస్వామ్యముగల ప్రతిదేశములోను, ఎన్నికలలో నెగ్గిన బలాధిక్యముగల పార్టీయే రాజ్యభారము వహించును. ఆ పార్టీ సంఘకార్యాన్ని పార్టీ నిబంధనలను, నాయకుడును, పద్ధతులను గలవు కాని ఎప్పుడనుగూడ ఎన్నుకొనబడిన నాయకునిపై ఒక నిర్ణీతకాలమువరకు విశ్వాస రాహిత్యప్రకటన చేయరాదనను నిర్ణయముగాని, సంప్రదాయముగాని లేదు. ప్రతి పార్టీయుచేయు తీర్మానములకు లోబడియే, ప్రతిపార్టీ సభ్యుడును సంచరించవలసియుండును; అట్టి నిబంధనయే మదరాసుపార్టీ రూల్సులోని 29 వ నిబంధన పార్టీకి, ఏ విషయమును గురించియైనా చర్చించి తీర్మానించు హక్కుగలదు. అట్టి తరి విశ్వాస రాహిత్య ప్రకటనకూడ ఒక తీర్మానమే కావున శ్రీ మూర్తిగారి వాదన సముచితముగాని, శాస్త్రబద్ధముగానికాదు;

కాంగ్రెసు పార్టీలో వర్గాలున్నాయనియు, ఆ వర్గాల చరిత్రనుగురించి విచారించుటకొక కమిటీని నిర్ణయించుచున్నామనియు ప్రధానిగారు ప్రకటించిరి. వర్గాలనగా నేమో 29 వ నిబంధన వివరించుచున్నది. ఆ వివరణ ప్రకారం వచ్చేటూడిని వర్గాలలో కాంగ్రెస్ పక్షములో లేనేలేవు; ఎవరైనా కొందరు పార్టీ సభ్యులు తమతమ అభిప్రాయములను తమలో తాము సంప్రదించుకొనుట తప్పు కానేరదు. పోనీ వర్గాలున్న వనుకొందము అట్లైనచో గత పదిమాసములనుండియు మూకీ భావమువహించిన కారణమేమి? శ్రీ విశ్వనాథంగారు స్పీకరు ఎన్నికలో ఓడిపోయిరి మార్తి శరంతు గారు పార్టీ కార్యనిర్వాహకవర్గము ఎన్నికలో

(మిగతా 8 వ కాలంలో)

రైల్వే ఛార్జీల నెక్కువచేసే విషయం పునర్విచారణ చేస్తామని రైల్వే సభ్యుని హామీ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22—

నేడు ఢిల్లీ అసెంబ్లీలో రైల్వేరేట్ల విధానాన్ని మార్పుచేయవలెనని ప్రభుత్వానికి తెలియజెప్పడం కోసం మిస్టర్ టి. వి. శతగోపాచారి రైల్వే గ్రాంటులో కోత ప్రతిపాదనచేయగా దానిమీద రైల్వేసభ్యుడు డాక్టర్ జాన్ మత్తయ్ ప్రత్యుత్తరమిస్తూ ప్రయాణపురేట్లలో యే తరగతికైనా తగ్గించడానికి వీలవుతుందేమో ఆలోచిస్తామని, వర్యాయుతి ఆ సందర్భంలో ఒక ప్రకటనచేస్తామని హామీనీయగా కోతప్రతిపాదన ఉపసంహరించుకోబడింది.

రైల్వే ఉద్యోగాలు భారతీయులకే యెక్కువగా యివ్వే విషయంలో చేయగలదంతా చేస్తామని రైల్వేసభ్యుడు హామీనిచ్చారు.

ఇకముందు భారతీయులు కాని వారిని కొత్తగా రైల్వే ఉద్యోగాలలో చేర్చుకోనికుండా ఉండవలెననే భారతప్రభుత్వవిధానమని కూడా ఆయన వివరించారు.

శతకోపాచారిగారు తమ ఉపపాదనమీద మాట్లాడుతూ రైల్వేరేట్లు మన దేశంలో వ్యవసాయాన్ని పరిశ్రమను ప్రోత్సహించడానికి అనుకూలంగా ఉండవలెనని, రేట్లవిషయం విచారించడానికి ఒక ట్రిబ్యునల్‌ను నియమించవలెనని సూచించారు.

మిస్టర్ మహమ్మద్ నౌమన్ రేట్లను మార్పడంమూలంగా సామాన్య ప్రజలకు, బీదవారికి భరలు యెక్కువై కష్టంకలగకుండా చేయాలన్నారు.

మిస్టర్ లక్ష్మీకాంతమైత్ర యిప్పుడున్న రేట్ల విధానం విదేశపు దిగుమతుల కనుకూలంగా ఉందిగాని, యీ దేశంలో తయారయ్యేవస్తువుల రవాణాకు అనుకూలంగా లేదని, ముడిపదార్థాల ఎగుమతులకు ప్రోత్సాహకరంగా ఉన్నదని, రాష్ట్రీయ ఎక్కువ చేసినా ప్రయాణికులకు దాంతోపాటు కలిగే లాభాలేమీలేవని విమర్శించారు.

మిస్టర్ వెంకటసుబ్బారెడ్డియార్ రేట్ల విధానంలో మార్పు వస్తేనేగాని పారిశ్రామికంగా అభివృద్ధి సాధ్యం కాదన్నారు.

రైల్వేబోర్డు సభ్యుడు మిస్టర్ జి.వి. రేబరన్ మాట్లాడుతూ మైళ్ల లెక్కను బట్టి రేట్లను నిర్ణయించ బోర్డు ఉద్దేశించిందని, రేట్ల సంస్కరణకు చేయవలసినపని చాల ఉందని, ఎవరికైనా రేట్ల మూలంగా కష్టం కలిగితే రేట్ల సలహా సంఘానికి ఫిర్యాదు చేసుకోవచ్చునని, రేట్లను నిర్ణయించేముందు వాణిజ్యశాఖల ప్రతినిధులతో సంప్రదిస్తామని చెప్పారు.

రైల్వే సభ్యుడు డాక్టర్ మత్తయ్ నిపుణుల ఉపసంఘం రేట్ల విధానాన్నిగురించి పరిశీలిస్తున్నదని, త్వరలోనే అది పూర్తికాగలదని, రేట్ల విధానం రైల్వేలకు, ప్రజలకుకూడా అనుకూలంగా ఉండేటందుకు మార్పుకావలెనని ఆయన ఒప్పుకుంటున్నానని చెప్పారు. రేట్ల విచారణకై ఒక ట్రిబ్యునల్‌ను స్థాపించినా ప్రభుత్వ బాధ్యత యేమీ మారదని, వారు చేసే సలహాలను జాగ్రత్తగా ఆలోచిస్తామని ఆయన అన్నారు.

రైల్వే ఛార్జీలను ఎక్కువ చేసినందుకు సభ్యులలో ప్రతికూలాభిప్రాయ మున్నందువల్ల దాన్ని యే విధంగానైనా తగ్గించవచ్చునేమో ఆలోచిస్తామన్నారు.

రైల్వే సభ్యుని హామీమీద శతకోపాచారి గారు తమ కోత ప్రతిపాదన ఉపసంహరించుకున్నారు.

రైల్వే పరిపాలనలో మార్పుల అవసరం

మిస్టర్ డి. వి. కర్మాకర్ ఒక కోత ప్రతిపాదన చేస్తూ రైల్వే పరిపాలన పునర్నిర్మాణం, రైల్వే బోర్డు భారతీయపరం చేయడం వగైరా దర్యాప్తు తరువాత రైల్వేసభ్యుని హామీ మీద ఆయన కోత ఉపపాదన ఉపసంహరించుకున్నారు.

మిస్టర్ కర్మకర్ మాట్లాడుతూ రైల్వేశాఖలో భారతీయేతరులు చాలామంది, ఉన్నారని, అందువల్ల దేశానికి హానికలుగగలదని, సాధ్యమైనంత త్వరలో ఆ పరిస్థితి మారవలెనని కోరారు.

మిస్టర్ యన్. యం. జోషీ రైల్వే కార్మికుల యోగక్షేమాల విచారణకోసం ప్రత్యేకం తేబర్ కమిషనరును నియమించవలెనని సూచించారు.

మిస్టర్ నౌమన్ రైల్వే ఉద్యోగాలలో భారతీయులనే నియమించవలెననే నాదాన్ని బలపరుస్తూ ముస్లిములకు తగిన ప్రాతినిధ్య మీయవలెనని కోరారు.

బాబు రామనారాయణసింగ్ రైల్వే ఉద్యోగాలు భారతీయపరంచేయడం చాలా అవసరమన్నారు.

మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ రైల్వే ఉద్యోగుల నడతకు సంబంధించిన నిబంధనలు చాలా ఘోరంగా ఉన్నవని, యిన్నేళ్ల ఉద్యోగంచేసినా కారణం చెప్పకుండా డిస్మిస్‌చేసే అధికారం యీ శాఖలోనే ఉన్నదని విమర్శించారు.

రైల్వే సభ్యుడు డాక్టర్ జాన్‌మత్తయ్ చర్చకు సమాధానమిస్తూ రైల్వే ఉద్యోగాలు భారతీయపరం చేసే సందర్భంలో అభిప్రాయ భేదమేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యికముందు సర్వీసులలోకి భారతీయేతరులను అవసరమైతేతప్ప నియమించరాదని నిర్ణయించారు కూడా. 1941 నుంచి యే శాఖలోనైనా నేమి భారతీయేతరులను నియమించలేదు.

ఇప్పటికి 30 యేండ్ల క్రిందటనే మన జాతీయ నాయకులు భారతీయులనే ఉద్యోగాలకు నియమిస్తే ఖర్చు తక్కువవుతుందని వాదించేవారు. విదేశాలనుంచి తెప్పించిన వారికి యెక్కువ జీతాలు యిస్తుంటే అదే ఉద్యోగాలకు యీ దేశంవారిని నియమించినా అధికంగానే యీయవలసి వస్తున్నది. వెంటనే ఆ జీతాలు భారతీయులను నియమించినా తగ్గక పోవచ్చు. కాని పోనుపోను ఖర్చు చాలావరకు తగ్గిపోతుంది. ఈ ప్రభుత్వం యీ విషయంలో చాలా శ్రద్ధతో పనిచేస్తుంది.

ఇకమీదట భారతీయేతరులను యీ ఉద్యోగాలలో నియమించరాదనే ప్రభుత్వ విధానం నిర్ణయించబడింది (వినుడు.వినుడు) అయితే యింతవరకు ఉన్న భారతీయేతరులకు జాతిభేద కారణంగా పైఉద్యోగా లీయకుండా ఆపడం ధర్మం కాదు. మిస్టర్ జోషీ చేసిన సూచనల నాచరణలో పెట్టే ఉద్దేశంతో ఉన్నట్లు ఆయన చెప్పారు.

శిక్షలకు భంగం కలుగకుండా మిస్టర్ ఆంథోనీ చెప్పిన విషయం ఆలోచిస్తామన్నారు

అంతట మిస్టర్ కర్మాకర్ ఉపపాదనను ఉపసంహరించుకున్నారు.

రైల్వే పరిపాలనలో వ్యయ కర్తనము

పండిట్ గోవిందమాళవ్యా ఒక కోత ప్రతిపాదన గావిస్తూ రైల్వే పరిపాలన వ్యయం తగ్గించవలసిన అవసరాన్ని సూచించారు. దాన్ని మిస్టర్ ముఖోపాధ్యాయ బలపరిచారు

డాక్టర్ మత్తయ్ ప్రయాణికుల సౌకర్యాల నెక్కువ చేదామని, సాధ్యమైనంత వరకు ఖర్చు తగ్గించవలెననే ఆలోచనలోనే తామున్నట్లు చెప్పారు

దానిమీద పండిట్ గోవిందమాళవ్యా తమ ఉపపాదన నుపసంహరించుకున్నారు. అసెంబ్లీ తిరిగి సోమవారం సమావేశమవుతుంది.

లస్టర్

రిజిస్టర్డ్
టానిక్ TONIC

వీర్య శక్తి ప్రధాన మెక్కువున్నది? తినిన ఆహార పదార్థములను జీర్ణించుకొనడానికై నరముల శక్తి అవసరము. అటువంటి చైతన్యము నిచ్చి శరీరమును పోషించుటకు లస్టరు అద్వితీయమైనది. లస్టరును వుపయోగించుటవల్ల, ధాతుక్షీణము, పుష్టవ్యాధి, మలబద్ధకము, అజీర్ణము, మేహ కురుపులు, విశ్వశక్తి, నరముల దౌర్బల్యము, పైత్యవ్యాధులు ఇవన్నియూ మాయమై, రక్తశుద్ధియై, శరీరమునకు కాంతివచ్చును.

వెల పెద్ద సీసా 3-12-0. మీడియం 2-2-0.

లస్టర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
టిక్ షేల్, బెంగుళూరు సిటీ.

స్టాకిస్టులు:— సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ. పెంగ్విన్ స్టోర్సు, కదిరి. అబ్దుల్ న హాతీఫ్ అండ్ సన్సు, తాడిపత్రి. సరస్వతీ బుక్ డిపో, కడప.



ఎలెక్ట్రిక్ రింగ్

ఈ ఉంగరం ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావం మూలంగా తయారు చేయబడినది. ఇది అద్భుతంగా పని చేస్తుంది. ఈ ఉంగరాన్ని ధరించిన వ్యక్తి ఎంత ప్రయత్నమైన, ఎంత క్లిష్టమైన పనినైనా జయప్రదంగా సాధించగలుగుతాడు. ఇది మిమ్మల్ని అన్ని ఆపదలనుంచి, వ్యాధులనుంచి రక్షిస్తుంది. దుష్ట [illegible]. ఈ వుంగరాన్ని ధరించినవారు పురుషుడైనా, స్త్రీయైనా, లేక ఎంత గర్విష్ఠియైనా, లేక ఎంత అమాయకుడో ఆ వ్యక్తిని సులభంగా వశపరచుకొనవచ్చు. అదృశ్యశక్తులు మీవల్ల అతి వినమ్రులై మీ ఆజ్ఞను ధరించలేక నిరాకరిస్తారు(?). ప్రేమ, ఉద్యోగాల విషయంలో, మీయుక్తి [illegible] విశేషంగా డబ్బు సంపాదిస్తారు. ఒక్కసారి [illegible], ఈ ఉంగరం మీకు అంగ[illegible]. ఒకసారి దీనిని ఉపయోగించి, ఫలితాలను మొదటి రాత్రే పరీక్షించండి. రు. 3, తపాలాఖర్చులతోసహా. ఫలితం లేకపోతే సొమ్ము వాపసుచేయబడుతుంది

IMPERIAL CHAMBER OF SCIENCE
(A.P.M.) P. B. 61 Lahore.

[illegible] కాకపోయినా, ఏ కారణంచేతనైనా [illegible] పోయినా "ఋతుప్రవర్తిని" [illegible] అయ్యేట్లు [illegible]మైనది. గవర్నమెంటు [illegible] రు. 3/-

[illegible] ప్రయోగానికి "పార్వతి" మిక్కిలి ప్రమాదమైనది. తాత్కాలిక ఫలితానికి మందు [illegible] శాశ్వతంగా పనిచేసేది రు. 4-8-0. వి. పి. 12 అణాలు.

Kaviraj: R. Chakravorty (A.P.)
Bhowanipur: Calcutta.—25.
Stockist:— APPAH & CO.,
364, China Bazaar Road, or Esplanade, Madras.

వేలం అమ్మకం

[illegible] విమానాలకు చెందిన ఏరోస్క్రావ్, హెర్క్యులెస్ VI ఇంజను, ఒక మెర్లిన్ ఇంజను, కొయ్య ఏరియల్ మాస్టులు, ఇతర [illegible] గన్నవరం (బెజవాడ దగ్గిర) ఆర్. ఏ. ఎఫ్. విమానాశ్రయందగ్గర 27-2-47 గురువారం ఉదయం 11 గంటలకు మదరాసు డి. ఆర్. (డి) వారి ఉత్తరువు ప్రకారం వేలం పాటలో [illegible]. షరా: పాట కొట్టివేయగానే మొత్తం పూర్తిగా చెల్లించి వెంటనే సామగ్రి డెలివరీ తీసుకోవలెను. ఇక్వయా సన్స్ లిమిటెడ్ ఆక్షనర్సు, నెం. 1. నుంగంబాకం హైరోడ్, మదరాసు.

కుష్టు ★ బొల్లి

[illegible] మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. శ్రీ వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఇండో-చైనా వివాదం

ఇండియా మధ్యవర్తిత్వానికి వియత్‌నాం రిపబ్లిక్ సంసిద్ధత

వియత్‌నమీస్ ప్రతిఘటనోద్ధతి లేశమైనా తగ్గలేదట

సైగాన్, ఫిబ్రవరి 22—

ఫ్రాన్సుతో తనకు ఏర్పడిన వివాదంవిషయంలో వియత్‌నాం ఇండియా మధ్యవర్తిత్వాన్ని ఆమోదించగలదని ఒక ప్రముఖ వియత్‌నాం రహస్యోద్యమ నాయకుడు రాయిటర్ విలేఖరితో నేడు అన్నాడు.

డాక్టర్ హోచిమిన్, జనరలిజ్మో చాంగ్-కై-షేక్‌లకంటె పండిట్ నెహ్రూ డాక్టర్ హోచిమిన్‌ల దృక్పధాలు చాలమట్టుకు ఏకోన్ముఖమైనవని ఇతడు అన్నాడు.

సైనికంగా వియత్‌నమీస్ లొంగిపోవడమనేది వట్టిమాట అయినప్పటికీ, పరస్పర న్యాయం ప్రాతిపదికగా శాంతి సమాలోచనలకు డాక్టర్ హోచిమిన్ ప్రభుత్వం సిద్ధపడగలదని ఇతడు అన్నాడు.

తాము గుర్తించినది డాక్టర్ హోచిమిన్ ప్రభుత్వమే కనుక ఏ సంప్రదింపైనా ఆయనతోనే జరగాలని చెబుతూ ఇతడు ఇంకా ఇలా అన్నాడు:

"కొంతమంది అన్నామీస్ రాజకీయవాదులు, కేథలిక్ ప్రముఖులు పూర్వపు అన్నామీస్ చక్రవర్తి బావోదాయిని తిరిగి అధికారంలోకి గొనిరావాలని యత్నిస్తున్నప్పటికి, మేము దాని కెన్నటికి సమ్మతించం. ప్రభుత్వ సలహాదారుగా గాని వియత్‌నమీస్ ప్రజలలో ఒక వర్గపు ప్రతినిధిగా గాని మాత్రమే ఆతణ్ణి గుర్తించగలం."

కొచిన్ చైనానుగురించి ఇతడు ఇలా అన్నాడు:

"కొచిన్ చైనాకు స్వపరిపాలనాధికారంకొంతవరకు ఇవ్వడానికే వియత్‌నాం రిపబ్లిక్ అంగీకరిస్తుంది. సంపూర్ణ స్వపరిపాలనాధికారాన్ని ఇచ్చి, "విభజించి పాలించే" ఫ్రాన్సు అనర్థక విధానానికి దోహదమీయదు."

వియత్‌నాం ప్రతిఘటన

తీవ్రత తగ్గలేదు

సైగాన్, ఫిబ్రవరి 22—

వియత్‌నమీస్ దేశభక్తులు ఫ్రెంచివారికిలొంగిపోయారంటూ పారిస్‌నుంచి వ్యాపించిన వదంతులవల్ల ఇండో-చైనాలోని ఒక ఫ్రెంచి ఉన్నత ప్రభుత్వోద్యోగి ఆశ్చర్యం వెల్లడించాడు.

"ఈ లొంగుబాటు ప్రచారం మాకేమీ తెలియదు. ఈ వదంతి హనోయ్‌లోని చైనీస్-అన్నామీస్ ప్రజలు నివసించే పేట విషయంలో బయలుదేరివుండాలి. ఈ పేటను ఫ్రెంచి అధికారులు ఇటీవల ఆక్రమించుకొన్నారు. వియత్‌నామ్ ప్రతిఘటన తీవ్రత ఏ మాత్రమూ తగ్గలేదు. మొత్తంమీద వియత్‌నమీస్ సైన్యం విచ్ఛిత్తి కాగలసూచన అంతకంటె కనిపించడంలేదు. శాంతి కోసం వియత్‌నమీస్ తాపత్రయ పడడం లేదని ఇటీవల ఒక వియత్‌నామ్ ప్రతినిధి సూచించాడు కూడా" అని ఈ ఉద్యోగి అన్నాడు.

ఒక వారంరోజులపాటు ఫ్రెంచి సైన్యంతో పోరాటం సాగించినపిదప హనోయ్‌లోని ఇండో-చైనీస్ పేటను వియత్‌నాం సైనికులు ఖాళీచేశారని వియత్‌నాం రేడియో నేడు ప్రకటించింది.

ఉత్తర ఇండో-చైనాలోని ఫ్రెంచి మతాధికారులను, ప్రచారకులను మతదేశాలలోని [illegible] వియత్‌నమీస్ ఎత్తుకుపోయారన్న ఫ్రెంచి ఆరోపణ నిజంకాదని వియత్‌నాం కేంద్ర సమాచార శాఖాధికారి తెలిపినట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి రూన్‌కొంఫ్‌బెల్ వ్రాస్తున్నాడు.

సయాంసుహృద్భావ రాయబార సంఘం

బాంగ్‌కాక్, ఫిబ్రవరి 22—

సుహృద్భావ రాయబార నాయకుడుగా ప్రపంచ పర్యటనం చేసి గురువారంనాడు ఇక్కడకు తిరిగి వచ్చిన సయామీస్ మాజీప్రధాని ప్రిడీ ఫానో మ్యాంగ్, బహుశా యీ వేసవిలో రష్యా, ఈజిప్టు, పెర్షియా, ఇండియా, బర్మా దేశాలలో పర్యటనం చేసి రావడానికి మళ్లీ బయలుదేరుతున్నాడు.

నేడొక పత్రికావిలేఖరుల గోష్ఠిలో, సయాం పునర్నిర్మాణానికి అవసరమైన ఆర్థికసహాయం అమెరికానుంచి లభిస్తుందని తనకు గట్టి నమ్మకం గలదని ఇతడు తెలియజేశాడు.

ఈ వారాంతంలో వివిధరాజకీయపక్షాల సమావేశమవుతున్నవి గనుక, బహుశా ప్రభుత్వశాఖల పునర్విభజన జరగవచ్చునని నేడిక్కడ ఊహించబడుతున్నది.

బర్మా రైలులో చెట్టియార్ హత్య

పట్టపగలు బందిపోటు దొంగతనం

రంగూన్, ఫిబ్రవరి 22—

రంగూన్‌కు ఉత్తరంగా వున్న పెగూ సమీపంలో, నిన్న పట్టపగలు బర్మా బందిపోటు దొంగలు మూడవదే మెయిలును అపుచేసి రైలులో ప్రయాణంచేస్తున్న వొక దక్షిణాది చెట్టియార్‌ను హత్యచేసి, అతనిదగ్గర విశేషంగా వున్న ధనం దోచుకొని పారిపోయారు. సాయుధ రైల్వేరక్షకభటులు తుపాకులు కాల్చడంవల్ల వొక దొంగమాత్రం దెబ్బతిని మరణించాడు.

ఈ దొంగతనం టాన్బో అనే వొక చిన్న స్టేషన్ దగ్గర జరిగింది. రైఫుల్సు, చేతిబాంబులు (హ్యాండ్ గ్రెనేడ్సు) చేతబట్టుకొని యీ దొంగలజట్టు చెట్టియార్ వున్న పెట్టెలో ప్రవేశించారు. దొంగలలో వొకడు చెట్టియార్‌ను బాకుతో ఛాతీలో పొడిచాడు. రెండవవాడు చెట్టియార్ వీపుపై రివాల్వర్‌తో మూడుసార్లు కాల్చాడు. మూడవవాడు, కదలితే రివాల్వర్‌తో కాల్చి చంపుతానని తక్కిన ప్రయాణీకులను బెదరిస్తూ వారు కదలకుండా చేశాడు.

చెట్టియార్ తక్షణం మరణించాడు. బందిపోటు దొంగలు ఒక ధనపు సంచీని తీసుకుని పారిపోయారు. రైల్వే రక్షకదళంవారి తుపాకులు కాల్పుగా వొక దొంగ మాత్రం దెబ్బతిని మరణించాడు.

ఈ చెట్టియార్ వర్తకం చేద్దామనే వుద్దేశంతో రంగూన్‌కు చాలాధనం తీసుకు వెళుతున్నాడని, అపహరించబడిన ధనం ఎంతవున్నదో తెలియరాలేదని అధికారులు తెలియజేశారు.

ఈ సమాచారమంతా ముందు తెలుసుకునే దొంగలీ పనిచేసివుంటారనికూడా వారు భావిస్తున్నారు.

బర్మా ఎన్నికలు వోటర్ల జాబితాలు

తయారుచెయ్యడంలో అనుసరించబడే కొత్త విధానంపట్ల ముస్లిముల అసమ్మతి

రంగూన్, ఫిబ్రవరి 18—

బర్మా అంతట జరగనున్న సాధారణ ఎన్నికల నిమిత్తం వోటర్ల జాబితాలను తయారుచెయ్యడంలో కొత్త విధానం అనుసరించబడుతున్నందున అఖిలబర్మా ముస్లిం యూనియన్ వారు నేడు తమ అసమ్మతిని తెలియజేశారు.

ఈ ముస్లిముల సంఖ్య దాదాపు పది లక్షలు వుంటుంది. ఈ కొత్త విధానం మూలంగా, ఫిబ్రవరిలోగా వైట్ పేపర్‌లోని నిర్వచనానికి అనుగుణంగా తాము బర్మీయులమని నిరూపించుకుంటే తప్ప బర్మా వోటర్లుగా జాబితాలో ఇదివరకే నమోదు చేయబడిన భారతీయులు, చైనా-బర్మనులు, చైనావారు బర్మీయేతరులుగా పరిగణింపబడతారు. ఈ ముస్లిములంతా, తమ పేర్లు భారతీయ ముస్లిముల పేర్లవలె వున్నప్పటికి తాము జన్మతః బర్మీయులమేనని, జననమరణాల రిజిస్టర్లు మొదలైన రికార్డు లేకపోడంవల్ల ఇది ఋజువు చేసుకోవడం అసాధ్యమైపోయిందని, ఈ కారణంగా తమకు వాస్తవమైన వోటింగు హక్కు లేకుండా చెయ్యడం అక్రమమని ఫిర్యాదుచేశారు.

ఆరకాన్ ముస్లిము లొక పెద్దసభజరిపి, వోటర్ల జాబితాలు తయారు చెయ్యడంలో అవలంబించబడుతున్న ఈ కొత్తవిధానంయెడ తమ అసమ్మతిని ప్రకటించారని నేడు అక్యాబ్‌నుంచి వచ్చిన వార్తవల్ల తెలుస్తున్నది.

కొక్యాన్‌దీవిలో ఫ్రెంచి సైన్యాలు

హనోయ్, ఫిబ్రవరి 21—

హనోయ్‌కి కొదిమైళ్ళ ఉత్తరానగల రెడ్‌రివర్‌లోని కొక్యాన్ దీవిపై ఫ్రెంచి పదాతి, నౌకాదళాలు దిగినవని అర్థాధికార ఫ్రెంచి ప్రకటన తెల్పుతున్నది.

ఇండియన్ వైస్-కాన్సల్ మెహతా నేడు హనోయ్‌లో విధ్వంసమైన భారతీయుల ప్రదేశాలను తిలకించాడు. భారతీయులకు చెందిన దుకాణాలన్నీ ప్రమాదపడ్డాయి. కొన్ని పూర్తిగా ధ్వంసం చెయ్యబడ్డాయి. సరుకులలో సగంవరకు అపహరించబడ్డాయి.

డార్జెన్లూ పారిస్‌కు బయలుదేరడానికి కొన్ని గంటలపూర్వం వెలువడిన ఒకప్రకటనలో యీ క్రిందివిధంగా తెల్పబడింది:

"రెండునెలలకు పూర్వం పారంభమైన ఫ్రెంచి, వియత్‌నామ్ సంఘర్షణ ఉత్తర రాష్ట్రం టోంకింగ్‌లో ఇంకా జరుగుతున్నది."

చైనాపత్రికలపై రష్యా విమర్శ

చైనీస్ కమ్యూనిస్టులకు రష్యా సహాయం లేదని

మాస్కో, ఫిబ్రవరి 20—

మంచూరియాలోని రష్యన్ కంట్రోలులో గల డార్నీ, ఆర్థర్ రేవులనుంచి రష్యనులు చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలకై చేఫూరేవుకు మందుగుండు సామగ్రి పంపబడుతున్నట్లు చైనా పత్రికలలో వెలువడిన వార్త శుద్ధ అబద్ధమని సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ ఏజన్సీ ప్రకటించింది.

చైనీస్ కమ్యూనిస్టు సైనికులను ఎక్కించుకొని మూడు యుద్ధనౌకలు డార్నీ రేవును చేరాయన్న వార్తకూడా అసత్యమని టాస్ ఏజన్సీ ప్రకటించింది.

మెంగ్యిన్ ప్రదేశంలో కమ్యూనిస్టుల కేంద్రీకరణ

నాన్‌కింగ్, ఫిబ్రవరి 20—

ప్రభుత్వ సైన్యాలు ఆక్రమించిన లిన్యీ నగరానికి వాయవ్యంగా 48 మైళ్ళలోగల మెంగ్యిన్‌లో కమ్యూనిస్టులు తమబలాలను కేంద్రీకరిస్తున్నారు. చైనీస్ ప్రభుత్వం టీన్సిన్-పుకౌ రైలుమార్గాన్ని తెరువలేకుండా చెయ్యడానికీ, తమ పలాయనమార్గాన్ని కాపాడుకోడానికీ ఈ విధంగా చేస్తున్నారు.

టీన్సిన్-పుకౌ రైలుమార్గంలో త్వరలో తీవ్రతరయుద్ధం విజృంభించగలదట.

నీగ్రోను హత్యచేసిన 11గురు అమెరికనులు

కోర్టులో నేరం అంగీకరించారు

గ్రీన్‌విల్, ఫిబ్రవరి 20—

విల్ ఎర్ల్ అనే నీగ్రోను చిత్రవధ చేసినట్లు పదకొండుమంది ముద్దాయిలు (అమెరికనులు) నేరం అంగీకరించారు.

ఒక మోటారుడ్రయివరును కత్తితో పొడిచాడనే అనుమానంపై నీగ్రో అరెస్టుచెయ్యబడి, జెయిలులో పెట్టబడగా, ఈ పదకొండుమంది ఆ జెయిలుపైపడి, అతడిని హత్యచేశారు.

పాకిస్థాన్ వాదం

మధ్యప్రాచ్యం ముస్లిం ప్రజల ప్రాతికూల్యం

ఇండియా విభజన ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధమట

బొంబాయి, ఫిబ్రవరి 22—

"మధ్యప్రాచ్యంలోని ఇస్లామిక్ రాజ్యాలలో ప్రముఖ రాజకీయవేత్తలుగాని, పురోగామిభావాలు గల ముస్లిములుగాని ఎవరూకూడా ముస్లిం లీగ్ కోరుతున్న "పాకిస్థాన్" వాదాన్ని సమర్థించలేదు. నా పర్యటన సందర్భాన ప్రత్యక్షంగా తెలుసుకొన్న విషయం ఇది" అని ఆబిద్ అలీ జఫర్ భాయ్ "గ్లోబ్" విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూలో నేడు అన్నాడు.

భారత ప్రతినిధిగా మాంట్రీల్‌లో జరిగిన 29 వ అంతర్జాతీయ కార్మిక సమావేశానికి వెళ్ళిన ఆబిద్ అలీ జఫర్ భాయ్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, డెన్మార్క్, స్వీడన్, ఇటలీ, గ్రీస్‌లను, ఇతర మధ్యప్రాచ్యదేశాలనుకూడా సందర్శించాడు.

ఇతడు ఇంకా ఇలా అన్నాడు:

"అలాగే పాలస్తీనాను అరబ్ల మధ్య, యూదీయులమధ్య విభజించడంపట్లఒక్క ముస్లింకూడా సుముఖాభిప్రాయాన్ని వెలిబుచ్చలేదు.

"ఇండియా, పాలస్తీనాలను విభజించరాదన్న మాటపై మధ్యప్రాచ్యంలోని ముస్లిం ప్రజలు ఏకాభిప్రాయులై వున్నారు. ఈ విభజన ముస్లిం సంప్రదాయాలకు విరుద్ధమని, ఇస్లాంచరిత్రలో అరుదైన సంఘటన అని వారు భావిస్తున్నారు.

ఇస్లాం శాంతిప్రియమైన మతమనీ, కాగా పొరుగురాజ్యాలతోగాని, సోదరప్రజానీకంతో కలహించడంగాని ఇస్లాం మతసిద్ధాంతాలకు వ్యతిరేకమనీ వీరు సూచిస్తున్నారు.

"ఇండియాను విభజించాలన్న ముస్లింలీగ్ ప్రతిపాదనను మధ్యప్రాచ్యంలోని ఇస్లామిక్ రాజ్యాలలోగల ముస్లిం ప్రజలు హర్షించలేకుంటున్నారు.

"ఇండియాలో తమ సంఖ్య బహు స్వల్పంగా వున్నప్పుడు ముస్లిములు ఆ దేశాన్ని కొన్ని శతాబ్దాలపాటు పరిపాలించారుకూడా.

బర్మాలో కల్లోల పరిస్థితి

అంగ్‌శాన్ పార్టీవారి పొరపాటువల్ల ప్రారంభమైన విప్లవోద్యమ ఫలితంగా

లైసెన్సులులేని ఆయుధాలను స్వాధీనం చెయ్యవలసిందని అంగ్‌శాన్ విజ్ఞప్తి

రంగూన్, ఫిబ్రవరి 22—

ఈ నెల ఆరంభంలో ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి హితులు పొరపాటున "ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం" పారంభించడంవల్ల బర్మా అంతర్భాగంలో అనేక ప్రదేశాలలో అశాంతి, కల్లోలాలు ప్రబలిపోయినవని నేడు బర్మా వార్తా పత్రికలలో ప్రకటించబడింది.

లోగడ లండన్‌లో బ్రిటిష్-బర్మా ప్రభుత్వ ప్రతినిధులమధ్య బర్మాభవిత్యం విషయమై జరిగిన సంభాషణలు విఫలమైన పక్షంలో ఒక బ్రహ్మాండమైన విప్లవోద్యమాన్ని బయలుదేర దియ్యడానికి ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలివారు తగినఏర్పాట్లు కట్టుదిట్టాలు చేసివుంచారు. ప్రస్తుతం జరుగుతున్న కల్లోలాలు ఈ విప్లవోద్యమం కార్యక్రమం ప్రకారమే సాగుతున్నవి. గ్రామోద్యోగులను తొలగించి వారిస్థానే విప్లవకారులను నియమించడం, పోలీసుస్టేషన్లు దగ్ధపరచడం, ప్రజల దగ్గరనుంచి పన్నులు వసూలుచెయ్యడం బర్మాలో ద్వంద్వ ప్రభుత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించడం మొదలైనవి ఈ కార్యక్రమంలో ప్రధానాంశాలు.

ఈ ప్రతిఘటన విప్లవోద్యమం ప్రారంభంకావడానికి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి జిల్లా నాయకులు తమ అగ్రనాయకుల ఉత్తరువులను తప్పుగా అర్థం చేసుకోవడమో, ఆంగ్లో-బర్మీస్ ఒడంబడిక కుదిరిన తరువాత అగ్రనాయకులు పంపిన ఉత్తరువు లీ జిల్లా నాయకులకు చేరకపోవడమో కారణమై వుంటుంది.

"ఈ ప్రమాద జనితమైన విప్లవోద్యమం" వల్ల ఐరావతీ డెల్టాలోని హెన్జాడా, బెస్సీన్, మ్యోంగ్‌మ్యా, ఉత్తర బర్మాలోని మాగ్వే జిల్లాలు అధికనష్టాలకు గురి అయినవి.

తన పార్టీవారే వివిధ జిల్లాలలోని యీ కల్లోలాని కంతటికీ కారకులు అవడంవల్లనే నేడు జనరల్ అంగ్‌శాన్, లైసెన్సులు లేకుండా చట్టవిరుద్ధంగా తమ దగ్గరవున్న ఆయుధాలను స్వాధీనం చెయ్యవలసిందని "ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలివారికీ, ప్రతికూల పక్షంవారికీ"కూడా విజ్ఞప్తి చేశాడని ఇక్కడ భావించబడుతున్నది. "ప్రస్తుతానికి విప్లవోద్యమం వాంఛనీయం కా"దని జనరల్ అంగ్‌శాన్‌చేసిన విజ్ఞప్తిలో తన అనుయాయులకు తెలియజేస్తూ, మార్చిలోగా తన విజ్ఞప్తిప్రకారం ఆయుధాలను స్వాధీనంచేసినవారు దండనలేకుండా క్షమించబడతారని వాగ్దానం చేశాడు.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి సెక్రటరి జనరల్ యు క్యా న్యీన్ ఇప్పుడు గవర్నర్ కార్యవర్గంలో హోంశాఖ సభ్యుడుగా నియమించబడ్డాడు. ఇతడు ప్రజామండలి సెక్రటరీ జనరల్‌గా వున్నప్పుడు తయారుచేసిన కార్యక్రమం ప్రకారమే ప్రస్తుతం వివిధ జిల్లాలలో కల్లోలాలు చెలరేగుతున్నవి. తానువేసిన ముడిని తానే విప్పవలసివచ్చినట్లు ఈ పరిస్థితిని చక్కబరచవలసినది ఇప్పుడితని ప్రథమ కర్తవ్యమైనదని యిప్పటి రాజకీయ వర్గాలలో అనుకుంటున్నారు.

యు క్యా న్యీన్, యు బా చో, వీరుభయులు నేడు బర్మా గవర్నర్ కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకరణచేశారు. వీరిలో యు క్యా న్యీన్ హోంశాఖను, యు బా చో సమాచారశాఖను నిర్వహిస్తారు.

కొత్తగా విద్యాశాఖా సభ్యుడుగా నియమించబడిన మిస్టర్ అబ్దుల్‌రజాక్ సోమవారంనాడు ప్రమాణం స్వీకరిస్తారు.

లండన్‌లో బర్మా మొదటి హైకమిషనర్‌గా తప్పకుండా నియమించబడతాడని అనుకుంటున్న ఆర్థికశాఖా సభ్యుడు యు టిన్ టట్ ఇప్పుడుఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలిలో సభ్యుడుగా చేరాడు.

మ్యా నాయకత్వంక్రింద వున్న బర్మా సోషలిస్టు పార్టీవారు ఆట్లీ-అంగ్‌శాన్ ఒడంబడికను ఆమోదిస్తూ, వచ్చే ప్రజా పరిషత్తు ఎన్నికలలో పాల్గొనడానికి నిశ్చయించామని నేడు ప్రకటించారు.

బర్మా ప్రజా పరిషత్తుకు ఎన్నికలు ఏప్రిల్ 9, 11 తేదీలలో జరుగుతాయని, అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను మార్చి 15 లోపుగా సమర్పించుకోవాలని నేడు అధికార రీత్యా ప్రకటించబడింది.

బర్మా సైనికుల తిరుగుబాటు

రంగూన్‌కు ఉత్తరంగా 40 మైళ్ల దూరంలో వున్న పెగూలో వుంచబడిన బర్మా రైఫుల్సు అయిదవ బెటాలియన్‌కు చెందిన సుమారు 1,000 మంది బర్మా సైనికులు గత మూడురోజులనుంచి తిరుగుబాటు చేస్తున్నారని నేడు నమ్మకంగా తెలిసింది.

పెగూ క్యాంపులోని కొందరు సైనికులకు, ఒక ఆఫీసర్‌కు మధ్య ఏర్పడిన వివాదం ఫలితంగా యీ తిరుగుబాటు జరుగుతున్నది.

సైనికులను యథాప్రకారం తమతమ పనులలో ప్రవేశించమని యెన్ని సార్లు ప్రోత్సహించినా ప్రయోజనం లేక పోవడంవల్ల ఈ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసరు ఈ సైనికుల నందరను "తిరుగుబాటు వాళ్లు"గా ప్రకటించి, వారు బారకాసులు దాటి బయటికి పోకూడదని ఉత్తరువు చేశాడు.

జి. నారాయణస్వామి నాయుడు విడుదల

మద్రాసు, ఫిబ్రవరి 21—

శాంతిరక్షణ ఆర్డినెన్సు నిబంధనల ననుసరించి ఆమధ్య అరెస్టుచేయబడిన కిసాన్ నాయకుడు జి నారాయణస్వామి నాయుడు (మాయవరం) గారు ఈ నాడు మద్రాసు పెనిటెన్షియరీ జైలునుంచి ప్రభుత్వంవారి ఉత్తర్వుపై ఈ రోజున విడుదల చేయబడ్డారు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేట్లుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2½%
6 నెలలు సంవత్సరానికి	2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్లుకూడ నిలువయుండనీయబడదు.
(బోర్డువారి ఆజ్ఞమేర)
యన్. గోపాల అయ్యర్, సెక్రెటరీ.

ది మెట్రోపోలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(హెడ్డాఫీసు : కలకత్తా)

తనతోపాటు స్థాపితమైనవాటిలో అత్యంత పురోభివృద్ధి నందిన జీవిత భీమాసంస్థ

కొత్త వ్యాపారం 1946 లో పూర్తిచేసినది 3 కోట్ల 52 లక్షలు పైగా
జీవిత భీమా నిధి 31-12-45 నాటికి రు. 66 లక్షలు పైగా
ప్రీమియం రాబడి 31-12-45 నాటికి రు. 33 లక్షలు పైగా

దినదినాభివృద్ధి పొందుతున్న ఈ జీవిత భీమాసంస్థకు ఆకర్షణీయమైన షరతులపై ఏజెంట్లు కావాలి.

మద్రాసు బ్రాంచి :
52-53, తంబు చెట్టి వీధి - జి. టి. మద్రాసు

బెజవాడ సబ్ ఆఫీసు : 17/114, స్వామి స్ట్రీట్, గాంధీనగర్, బెజవాడ
మదుర సబ్ ఆఫీసు : 29, నందపేట వీధి. మదుర

నోటీసు

మెసర్సు సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్ వారి "ఎస్. ఎస్. ఇంగ్లిస్థాన్" 1947 మార్చి 6 వ తేదీనిగాని, ఆ ప్రాంతంలోగాని విశాఖపట్టణంనుంచి రంగూన్‌కు బయలుదేరుతుంది. మొదటి, రెండవ తరగతి, డెక్ ప్రయాణీకులను గొనిపోతుంది.

ఇండియా ప్రభుత్వంగాని, బర్మా ప్రభుత్వంగాని యిచ్చిన ఐడెంటిటీ (గుర్తు) సర్టిఫికేట్లుగాని, పర్మిట్లుగాని పొందివున్న ప్రయాణీకులు విశాఖపట్టణంలోని ఎమిగ్రెంట్సు ప్రొటెక్టర్‌ను కలుసుకోవాలి. ఆయన పరీక్షించి, బర్మా ప్రయాణానికి అనుమతించినవారికే టిక్కెట్లు ఈయబడుతవి.

ప్రయాణీకులు టీకాలు వేయించుకొన్నట్లు కూడా సర్టిఫికేట్లు చూపాలి

ప్రయాణపు ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం కాక
మొదటి తరగతి	రు. 188/-	రు. 160/-
రెండవ తరగతి	రు. 126/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, బుకింగ్‌లకు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి :
మెసర్సు ఏ. వి. భానోజీరావు, గరుడా పట్టాభిరామయ్య అండ్ కంపెనీ
ఏజెంట్లు : ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్, హార్బర్ మెయిన్ గేటుదగ్గర, విశాఖపట్టణం.

ఇంద్రియపుష్టి తగ్గినదని వ్యసనపడనేల:

"పంచబాణ రసాయనము"

వెంటనే సేవింపుము
20 రోజులకు 40 మాత్రలు. వెల రు. 10/- మాత్రమే.
వాడుకలోనున్న 300 విధములగు ఆయుర్వేద ఔషధములు దొరకును. కేటలాగు ఉచితం.
ఆయుర్వేదాచార్య శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి,
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం, బ్రాడీపేట, గుంటూరు

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా250 రకముల శాస్త్రీయౌషధములును
మాఅనుభూతమందులనుమాగ్రంథములునుమావద్దను
మాఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడు సిద్ధముగనుండును
N.B: మాకుఆంధ్రదేశమందు సుమారు100ఏజన్సీలుకలవు.

బ్రిటానియా డైమండ్ కంపెని

ప్రస్తుత విక్రీత ధరలు | తిరుచినాపల్లి | రంగూన్ కమ్మలు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్‌ఫైన్ క్వాలిటి	జూబిలియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	సైడ్ బ్లూ
	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	59	52	47	50	80
5 — 6	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

లాహల్ లో

గ్రొతెలపై విర్చా గాంచని వాల్కినా మెంలకై చాలా ఎక్కువగాయున్న ఎచ్చికబయిన్న తోను పశ్చిమ టిబెటుకు ఉత్తర పంజాబు మధ్య లాహల్ ఒక కొండప్రదేశము. అది ఎప్పుడు 10,000 అడుగుల ఎత్తునను ఉన్నది దేశముయొక్కయు, శీతోష్ణస్థితి యొక్కయు కాఠిన్యము ఒక బలిష్ఠజాతిని నిర్మాణముచేసినది కాని వాణిజ్యవస్తువులేమీ స్త్రీయున్న మక్కువను వారు తగ్గించలేరు. పండుగ సమయములందు లాహల్ స్త్రీలు అందరు టార్క్వాయిస్ వగైరాలు, మరియు వెండినగలను వైభవముగా ధరించుదురు.

ప్రకృతిలాగవు హిమాలయశ్రేణి యీ సామాన్యమైన, కాని స్నేహానుగుణ్యమైన జనులతో సంబంధము కల్పగుచున్నది. హమామ్ సబ్బు ఆదూరదేశములోనికి కూడా పొచ్చుకుపోయినది.

హమామ్

భారతదేశపు జనులకు
మక్కువయైన సబ్బు



HAMĀM
India's Favourite soap

హామ్ కొ పెట్టె పేరు, పో బా: 13-ఎ. వాల్ యర్ పీసీ, పోస్టుబాక్సు నెం 3, మద్రాసు

A TATA PRODUCT

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెని లిమిటెడ్

200 దేశీయ నాయకులు

సినిమా స్టారులు మొదలయిన ఫోటోలు ఆర్టు పేపరుపైని ప్రింటుచేయబడినవి 200 ఫోటోలు 16 పాకెటు సైజు ఆల్బములలో వి పి పి ద్వారా రు. 6/- లు ఏజెంట్లు కావలెను

జీన్ బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

రూ **1,000** లు పందెం

అద్భుత పరిశోధన

మ్యాజిక్ రింగ్

ఈ వుంగరము మ్యాజిక మెస్మరిజం శక్తితో తయారుచేయబడ్డది దీన్ని ధరించినవారికి అపజయ మనేది లేదు అన్ని ఆపత్తులనుండి అది కాపాడుతుంది. మనుష్యులు వశమవుతారు ప్రేమ వ్యాజ్యం, ఉద్యోగములలో జయం కలుగుతుంది ఇది అంగరక్షకుడుగా పనిచేస్తుంది. మొదటిరాత్రిలోనె యీ వుంగరంయొక్క ప్రభావం వెల్లడి అవుతుంది. ఖరీదు రు 1-15. ప్యాకింగు పోస్టేజి యెక్స్ట్రా 0-13-0. 3 వుంగరాలు రు. 5. 12 వుంగరాలు రు. 18.

గుణం లేకపోతే ఖరీదు వాపసు

MOHANI BHANDAR
P. B. 233, (A.Pb.M.), Lahore.

బహిష్టు ఆగినదా? కలవరము వద్దు
దేవి పిల్స్ - అతిశీఘ్రముగా
అతిసులభముగాను యేకారణము వలననైనను ఆగిపోయిన బహిష్టును కుదుర్చును. నమ్మకముగా పనిచేయును
ధర రూ. 6/- రూ 7/8 స్పెషల్
SEENU & Co 325, MINT ST. MADRAS. 1.

కావలెను

కౌరకం సిగరెట్లు అగ్గిపెట్టెలు సబ్బులు అమ్మేటందుకు ఏజెంట్లు కావలెను వివరములు ఉచితంగా పంపబడును 1947 క్యాటలాగు వ్రాయండి

FEDERAL INDUSTRIES,
No 330, LAHORE.

లేఖలు

ఆహార సంఘాలు

అయ్యా,

ప్రభుత్వం వారు ఆహారసంఘాలను నియమించారు గాని వాటి పనిని గురించి నిర్దిష్టంగా నడవవలసిన విధానం నిర్ణయించలేదు. పిర్కా సప్లయి ఆఫీసర్లు అనవసరమని తోస్తున్నది. ప్రభుత్వంవారు దిగువ సూచనలు అమలులో పెట్టవలెనని కోరుతున్నాను

1 ప్రభుత్వంవారు ప్రకటించేమార్పులు తాలూకా జిల్లా కమిటీల వివరణ అయినతర్వాతనే గ్రామ కమిటీలకు, ఆయా ఉద్యోగులను పంపాలి కనిపించు ఉద్యోగులుగాని మరి యే ఉద్యోగులు గాని వారు సరాసరి గ్రామ కమిటీల వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోరాదు వారి కెట్టి అధికారములు ఉండరాదు.

2. ప్రభుత్వపు ఉత్తరువులు, అత్యవసరమని తోచినప్పుడు, అవసరపు మీటింగులు ఏర్పాటు చేయవలెను.

3 ఢిల్లీ లోనయములను వారికి ఆదేశించు ఉత్తరువులను తాలూకా కమిటీకి నివేదించిన పరిమాణమే ధర్మ అయినుండవలెను

4 46 జూన్ 11వ తేది జి ఓ నెం 450 లో తెలుపబడిన విధంగా గ్రామ కమిటీలపై రాబడే అన్ని దావాల కంప్లయింట్లు, తాలూకా ఆహార కమిటీ సబ్ కమిటీ మూలమే పరిష్కరించుటకు వీలుకలదని ప్రకటించాలి

5. గ్రామ కమిటీనుండి గాని ఇతరులనుండి గాని, తాలూకా ఆహార కమిటీ పేర లేక జిల్లా ఆహార కమిటీపేర రాబడే ఎవిధమైన దరఖాస్తులైన ఒక ప్రత్యేక రిజిష్టరులో నోటు చేయవలెను అట్టే కిర్చాది రిజిష్టరుకూడా ఉండవలెను

6. గ్రామ కమిటీలపై రాబడే ఫిర్యాదులను గురించి, ఆయా సెక్రటరీలు, రాబడిన కాగితముపై జరిగిన చర్యలను పిటిషనర్లకు తెలియజేయవలెను

7 తాలూకా ఆహార కమిటీల తీర్మానములు గ్రామ కమిటీలకు పంపవలసియున్నవన్నీ 5 రోజులలో ఆయా కమిటీలకు అందజేయవలయును

8 తాలూకా కమిటీలకు ఒక ఆనరరీ సెక్రటరీ యెన్నుకోబడవలెను. (ఆహారోత్పత్తిలు దాస్లకు, తాలూకా సంచారముపల్ల గ్రామ కమిటీలకు యితరులకు సంబంధించిన వ్యవహారములు త్వరత్వరగా అమలు పెట్ట వీలుండదు)

9 తాలూకా ఆహార కమిటీకి, అవుసరమైనంత కాగితమూ పోస్టేజి టి ఏ లు. తాలూకా ట్రెజరీనుండి యిస్తూ మొత్తము తాలూకా జమా ఖర్చులలో వ్రాయటానికి వీలు కలుగజేయవలెను

10 గ్రామ కమిటీలు తయారుచేసిన పంపకం జాబితాను పిర్కా సప్లయి ఆఫీసర్లు ఆమోదించవలసిన అగత్యంలేదు. తాలూకా సంఘమే ఆమోదించవలెను

11 గ్రామ కమిటీలపై ఫిర్యాదుచేయువారు తమకు జరిగిన అన్యాయమును గురించి ముందు గ్రామ కమిటీకి తెలియజేసి తమకు న్యాయం జరగనప్పుడు మాత్రమే, రిపోర్టుచేసుకోవాలి. యీలాంటి రిపోర్టులు, తాలూకా ఆహార కమిటీ సబ్ కమిటీ మాత్రమే పరిష్కరించవచ్చును.

12 గ్రామ కమిటీలు తెయారుచేసిన పంటల అంచనాలు రేటను హెచ్చింపు తగ్గింపులు పిర్కా సప్లయి ఆఫీసరుద్వారా, ఆయన రిమార్కులతో తాలూకా కమిటీ యెదుటకు రావలెను.

13 చేనేత పారిశ్రామిక ప్రతినిధులకుకూడా కమిటీ అన్ని వ్యవహారములలో పాల్గొనుటకు హక్కు కలిగించాలి.

14 రాష్ట్రమునకు ప్రత్యేకించబడిన ఇనుము మొత్తం వ్యవసాయ శాఖద్వారా లేదా, కో-ఆపరేటివ్ సంస్థల ద్వారా జిల్లా, తాలూకా గ్రామ కమిటీల పంపకానికి అప్పగించాలి.

15 గ్రామ సంఘాలపై రాబడే అన్ని విధములైన ఫిర్యాదులు విచారించే హక్కు తాలూకా జిల్లా, కమిటీలు ప్రభుత్వమూ వరుసగా పొందుతూ ఉండాలి.

ఈ సూచనలలో కొన్ని యిదివరకే జి ఓ లలో వున్నప్పటికీ అందుకు భిన్నంగా వ్యవహరించేవారికి నిర్వచించి చెప్పటానికి పై విషయములను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక నూతన ప్రకటనను చేయాలని కోరుతున్నాను

సంధిగ్రామ, 13-2-47 ఇట్లు, వేజండ్ల వెంకటసుబ్బయ్య

రైసుమిల్లులకు లైసెన్సు

మంజూరు చేయవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వు

మద్రాసు ఫిబ్రవరి 21—

కొత్తగా రైసుమిల్లులు స్థాపించడానికి ప్రభుత్వంవారికి ఇంతవరకు అభ్యంతరంలేదని తెలియజేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఈ రోజున ఒక ప్రకటన చేశారు

ఆ ప్రకటనలో ఇలా ఉన్నది:—

కొత్తగా రైసు మిల్లులు స్థాపించరాదని చెప్పేదింపుటవల్ల యంత్రనిర్మాణం, గృహనిర్మాణం పూర్తిచేసుకుని లైసెన్సుకోసం వేచియున్నవారికి గొప్ప నష్టం సంభవించునని ప్రభుత్వంవారికి తెలిసినందున, గృహ నిర్మాణం, యంత్ర నిర్మాణం పూర్తిచేసుకొని మునిసిపల్ లైసెన్సు పొంది 1947 జనవరి ఎనిమిదవ తేదీ నాటికి లైసెన్సుకోసం దరఖాస్తులు పెట్టినవారికి లైసెన్సులు మంజూరుచేయుమని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

దంపుడు బియ్యం వాడుకను ప్రోత్సహించుటకుగాను రైసుమిల్లులకు లైసెన్సు లీయరాదని 1947 జనవరి 8 వ తేదీని ప్రభుత్వంవారు ఉత్తర్వుచేసిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే.

బెంగాల్ ప్రధాని బీహారుకు రాక

పాట్నా, ఫిబ్రవరి 21—

బెంగాల్ ప్రధాని మిస్టర్ హెచ్. యస్, సుహ్రావర్ది యీవాళ ఉదయం యిక్కడికి వచ్చారు రైలుస్టేషనులో బీహారు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి, బీహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్, ముస్లిం లీగ్ నాయకులు ఆయనకు స్వాగతమిచ్చారు.

తిరుపతి దేవాలయంలో హరిజన ప్రవేశానికి ప్రభుత్వం ఆమోదించాలని దేవస్థానం కమిటీ కోరిక

(మన విలేఖరి)

తిరుపతి, ఫిబ్రవరి 22—

ఈదినం తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ సర్ గోవింద నారాయణస్వామిచెట్టిగారి అధ్యక్షతన జరిగింది

కొన్ని రోజుల క్రిందం శ్రీమతి రామసుబ్బమ్మగారి నాయకత్వం క్రింద దేవాలయ ధర్మాదాయ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి వద్దకు రాయబారం వెళ్ళి 10, వేల హిందూ భక్తులు చేవ్రాలుతో తిరుపతి దేవస్థానమునకు చెందిన తిరుమల ఏడుకొండల వేంకటరమణుని దేవాలయమును హరిజనులకు తెరవవలెనని కోరుతూ ఒక మెమోరాండమును సమర్పించారు ప్రభుత్వంవారు ఆ మెమోరాండమును దేవస్థానం కమిటీవారికి పంపి వారి అభిప్రాయమును తెల్పవలెనని కోరారు.

అందుపై కమిటీవారు దిగువ తీర్మానమును ఏకగ్రీవముగా ఆంగీకరించారు.

శ్రీ వేంకటేశ్వరస్వాములవారి భక్తులలో అనేకులు హరిజన దేవాలయ ప్రవేశమునకు అధిక ఉత్సాహం చూపుతున్నారు ఈ ఉత్సాహం, ముక్కోటి ఏకాదశినాడు హరిజనులు తిరుమలకు వెళ్ళినప్పుడు ఏర్పడినది అంతేగాక 10 వేల మందిహిందూ భక్తులచే సమర్పింపబడిన మెమోరాండంకూడా దీన్ని ధ్రువపరుస్తున్నది అందుచేత ప్రభుత్వంవారు ఇంతవరకు తిరుపతి, తిరుమల దేవాలయంలో ప్రవేశంలేని హిందువులకు ప్రవేశముయిప్పించుటకు త్వరలో దేవస్థానం కమిటీ వారికిఅనుమతి నివ్వవలెనని ప్రభుత్వమును కోరుతున్నారు

సభకు హాజరైన సభ్యులు, శ్రీ కోకా అప్పారావు, శ్రీ రావు బహదూరు సూర్యారావు, శ్రీ వి యస్ మునిలియార్, గారలు.

రైల్వేఛార్జీల హెచ్చింపు

స్టేట్ కౌన్సిల్ లో అసమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

నేడు స్టేట్ కౌన్సిల్ లో రైల్వేబడ్జెట్ పై చర్చ సందర్భంలో పలువురు సభ్యులు రైల్వేఛార్జీలు హెచ్చు చేయటను మూడవతరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు చేయకపోవుటను విమర్శించారు

పండిట్ కుంజ్రూ రైల్వే ఛార్జీలను యెక్కువ చేయకుండా ప్రస్తుతానికి అపితే బాగుండేది అన్నారు ఇంజన్లు తయారుచేసే కర్మాగారాన్ని కాంచరపాడాలో స్థాపించడం యుక్తంకాదని, మరి ఒకచోట స్థాపించాలని సూచించారు.

తిరుమలరావుగారు కూడా కాంచరపాడాలో ఇంజన్ల కర్మాగారాన్ని స్థాపించడాన్ని విమర్శించారు జాతీయప్రభుత్వసభ్యుడు ప్రవేశపెట్టాడన్నమాట తప్పితే ఈ బడ్జెటులో విశేషమేమీ లేదన్నారు.

ఢిల్లీ — మద్రాసుల మధ్య రైళ్లు వేగంగా నడిచే యేర్పాటుచేయవలెనని, విద్యుచ్ఛక్తితో రైళ్లు నడపవలెనని ఆయన సూచించారు

సయ్యద్ మహమ్మద్ పాదా మూడవతరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు చేయవలెనని సూచించారు.

రైల్వేల చీఫ్ కమిషనర్ కర్నల్ రావు చర్చకు సమాధానంచెబుతూ ప్రయాణీకుల కష్టాలు యీ దేశంలోనేకాక యితర దేశాలలోకూడా ఈ విధంగానే ఉన్నవన్నారు కాంచరపాడా కర్మాగారం స్థాపనవిషయంలో సమాధానంచెబుతూ గత మహాసంగ్రామంవంటిది యింకొకటివస్తే ఆ కర్మాగారం యెక్కడఉన్నా ఒకటేఅన్నారు రైల్వేలలో ముస్లిములకు ప్రాతినిధ్యం ఎక్కువవుచున్నదని నిరూపించారు.

రిజర్వు ఫండుక్రింద యిస్తున్నది ఎక్కువ కాదని ఆయన అన్నారు.

రైల్వే సభ్యులు డాక్టర్ జాన్ మత్తయ్ చర్చను ముగిస్తూ, రైల్వే ఛార్జీలను యెక్కువ చేయటాన్ని సమర్థించారు మిలిటరీ రవాణాలేక ఆదాయం తగ్గిపోతుంది ఇతర ప్రయాణీకులవల్ల ఆదాయం యిప్పుడప్పుడే యెక్కువకాదు. పే కమిషన్, మధ్యవర్తితీర్పు యింకా రావలసిఉన్నవి ఈ కారణాలచేత లోటురాకుండా ముందు జాగ్రత్త పడడం మంచిదని ఆయన తెలిపారు

మూడవతరగతి ప్రయాణీకులకు వీలైనంతవరకు సౌకర్యాలు చేస్తారని డాక్టర్ జాన్ మత్తయ్ హామీ యిచ్చారు

స్టేట్ కౌన్సిల్ తిరిగి ఫిబ్రవరి 24వ తేదీ సమావేశమవుతుంది

కొత్తటెక్స్టయిల్ మిల్లులు

బొంబాయికి కోటా లేదట

బొంబాయి, ఫిబ్రవరి 21—

బొంబాయిరాష్ట్రంలో కొత్తగా గుడ్డలమిల్లులు స్థాపించడానికి అవకాశం లేదట.

టెక్స్టయిల్ పరిశ్రమకు సంబంధించిన యుద్ధానంతర ప్రణాళికను కేంద్రప్రభుత్వం ఆమోదించడంలో ఆ రాష్ట్రానికి కొత్తమిల్లులు కేటాయింపబడలేదని బొంబాయి ప్రభుత్వపు ప్రముఖ అధికారి ఈ రోజున ప్రకటించారు.

భారతదేశం మొత్తంమీద 125 గుడ్డలమిల్లులు కొత్తగా నిర్మింపబడునని, వాటిలో 24 బొంబాయి రాష్ట్రానికి కేటాయింపబడినవని పత్రికలలో వచ్చినవార్తలు సరియైనవి కావని, బొంబాయికి కొత్తమిల్లులు కేటాయింపబడలేదని ఈ ప్రకటనలో ఉన్నది.

లక్నో, ఫిబ్రవరి 21—

మిస్టర్ అట్లీ ప్రకటన స్వాతంత్ర్యం ఇవ్వడానికి గాను సంసిద్ధతగా చెప్పబడింది, ఏమైనా అది అనుకూలమైన ప్రకటనగానే పరిగణించాలని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ అన్నది

విశాల ఒరిస్సా రాష్ట్ర నిర్మాణం

ప్రజాపరిషత్తుకు ఒరిస్సా అసెంబ్లీ వినతి

కటక్, ఫిబ్రవరి 21—

బీహార్, సి. పి బెంగాల్, మద్రాసు రాష్ట్రాలలో ఒరియాభాష మాట్లాడే ప్రదేశాలన్నింటిని ఒరిస్సా రాష్ట్రంలో చేర్చి విశాల ఒరిస్సా రాష్ట్రాన్ని నిర్మించవలెనని 1938 లో కాంగ్రెస్ మంత్రివర్గం చేసిన తీర్మానానుసారం ఆచరణలోకి వచ్చేటట్లు చేయవలెనని ప్రజాపరిషత్తులో ఒరిస్సా ప్రతినిధులుగానున్న సభ్యులను కోరుతూ నేడు ఒరిస్సా అసెంబ్లీలో ఒక తీర్మానం చేయబడినది.

బీహారు ప్రధానితో జనాబ్ సుహ్రావర్ది సంప్రతింపు

పాట్నా ఫిబ్రవరి 21—

బీహారుప్రధాని శ్రీ కృష్ణ సిన్హా, బెంగాల్ ప్రధాని జనాబ్ సుహ్రావర్ది, బెంగాల్ శరణార్థుల రక్షణ శాఖామంత్రి ఇతర బీహారు మంత్రులు ఈ రోజున బీహారు ప్రధాని కార్యాలయంలో సమావేశమై బెంగాల్ లో ఉన్న బీహారు శరణార్థులకు నివాస మేర్పరచడం విషయమై విపులంగా చర్చించారు.

చెన్నరాష్ట్రంలో వరిసాగు పెరుగుదల

ప్రభుత్వం అంచనా

మద్రాసు ఫిబ్రవరి 20—

చెన్నరాష్ట్రంలో ఈ వాటికి వరిసాగు వివరాలను తెలియజేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటించారు:—

1946-47లో ఈ రాష్ట్రం మొత్తంమీద 1,05,73,000ల ఎకరాల ప్రదేశంలో వరిసాగు చేయబడింది. గత సాలుకి సాగుచేయబడిన ప్రదేశం 1,02,02,580 ఎకరాలు. ఈ ఏటి నాటుతో సరిపోల్చినట్లయితే వెయింట 36 వంతులు పెంపు కనిపిస్తున్నది.

ఇరిగేషన్కు ముఖ్య ఆధారమైన ప్రదేశాలలో తగిన నీరు ఉండడంవల్ల ఈ ఏటికి రెండవ పంట కూడా బాగా ఉండవచ్చు.

తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు తంజావూరు, మలబారు, దక్షిణ కనరా జిల్లాలలో మినహా మిగతా అన్నిజిల్లాలలోను వరిసాగుచేసే ప్రదేశం గతసాలుకన్న హెచ్చుగనే ఉంటుందని అంచనా వేయబడ్డది.

పంటప్రారంభంలో తగిన వర్షాధారం లేనందున, నవంబరు, డిసెంబరు మాసాలలో అతివృష్టివలనా, ఈ ఏటి పంట అన్ని జిల్లాలలోను ప్రతిఏటాకన్న తక్కువగానే వుంటుంది నెల్లూరు, చిత్తూరు మున్నగు జిల్లాలలో కొన్నిచోట్ల పంటకు చీడపట్టిందట

మద్రాసు, ఫిబ్రవరి 22—

మద్రాసు, ప్రాత చాకలపేట, పిట్టి త్యాగరాయశెట్టి హైస్కూలులో ఈ నెల 23 వ తేది ఆదివారము మొదలు "సువర్ణ ఘంటాయుత సింహలలాట, హరికథా శార్దూల బిరుద శ్రీమాన్ ఆదిభట్ల వెంకటనరసింహదాసుగారిచే సంపూర్ణ రామాయణము హరికథాకాలక్షేపము రాత్రి 8 మొదలు 10 గంటలవరకు 40 రోజులు జరుపబడును గాన అందరు రా ప్రార్థన.

హరిజనులకు సమానావకాశాలు లభించేవరకు తాను నిద్రపోనని ఆచార్య వినోబాభావే ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వార్ధాగంజ్, ఫిబ్రవరి 21—

"హరిజనుల ఇక్కట్లన్నీ తొలగించబడి, ఆర్థిక, సాంఘిక, మత, విద్యారంగాలలో నేగాక, తదితర రంగాలలో కూడా వారికి సమాన హక్కులు, అవకాశాలు లభించేవరకు నేను నిద్రపోను" అని వార్ధా హోటల్, ఫలహారశాలల ప్రారంభోత్సవ సందర్భాన ఆచార్య వినోబాభావే నేటి ఉదయం అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"1942 లో మేము "క్విట్ ఇండియా" మంత్రాన్ని జపించాము. ఇటీవలి బ్రిటిష్ మంత్రివర్గ ప్రకటన మూలంగా ఈ మంత్రతత్వరలోనే సఫలంకాగల సూచనలు కానవస్తున్నవి.

పరిపాలకులు మారినంతనే స్వరాజ్యం సిద్ధించదు. ప్రజా రాజ్యం ఏర్పడడమే స్వాతంత్ర్యానికి నిదర్శన.

తమ పురోభివృద్ధిని జాతిమతవర్గ విభేదాలు నిరోధించ నేరవని సామాన్య పౌరులు భావించగల్గినపుడే, చాలినంత తిండి, గుడ్డ, వసతి, విద్య, వైద్య సదుపాయాలు ప్రజలకు సరసలాభ్యమైనపుడే ప్రజారాజ్యం ఏర్పడగలదు.

1948 జూన్ లోపుగా మనం మన విభేదాలన్నిటినీ రూపుమాపుకొని, రామరాజ్యంలోవలె ప్రపంచ శాంత్యభ్యుదయాలకు, పారతంత్ర్య శృంఖలాబద్ధమైవున్న దేశాల స్వాతంత్ర్య సంసిద్ధికి కృషిచెయ్యవలసివున్నాను

ఇతరులు మనలను ఆదాగ్రహించినప్పటికీ మనకును వైరాగ్యం క్రమ్ముకొన్నప్పటికీ, స్వరాజ్య సంపాదనపట్ల సముత్సాహంతో కృషిచెయ్యగలిగినపుడే ఆ కృషికి సార్థకత.

"భారతదేశంలో అస్పృశ్యతను ఒక్క ఏడాదిలోపుగా తొలగించడానికి, నేడే నిర్ణయించుకొనండి ఆ ఏడాది తర్వాత అంటరాని వారని ఎవరినీ గాని పరిగణించబడరాదని కూడా నిశ్చయించుకొండి "

ఆ తర్వాత ఆచార్యవినోబాభావే మున్సిపల్ హోటళ్ళలో హరిజనులతోపాటు ప్రవేశించారు

సరిహద్దు ముస్లింలీగ్ నాయకుని అరెస్టు

అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు

పెషావర్, ఫిబ్రవరి 20—

సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ వ్యతిరేకపక్ష నాయకుడు జనాబ్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖాన్, మరి ఇద్దరు ప్రముఖ ముస్లిం లీగ్ నాయకులు ఈ రోజున మర్దానులో అరెస్టు చేయబడ్డారని తెలుస్తున్నది.

ఒక శిక్కుయువతి, మహమ్మదీయమతం స్వీకరించి, ఒక ముస్లిమును వివాహమాడిన సందర్భంలో, ఆమెను ముస్లింలకు స్వాధీనం చేయాలని డిప్యూటీ కమిషనర్ ఇంటి ముందర ప్రదర్శనాలు చేసినందుకు 17 మంది ముస్లింలీగ్ సభ్యులను అరెస్టుచేశారని లీగ్ కార్యాలయంవారు తెలియచేశారు

అంతకు ముందు రోజున పెషావర్ లో ఒక అసమ్మతి సభచేసి, జనాబ్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖాన్ నాయకత్వాన కొందరు లీగ్ సభ్యులు ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్ తో ఈ విషయమై సంప్రదించారు.

హైంచార్ లో గాంధీజీ విశ్రాంతి

ఫిబ్రవరి 24 తరువాత వారంరోజులు

బిస్కటాలీ (త్రిపుర). ఫిబ్రవరి 20—

గాంధీజీ ఫిబ్రవరి 24వ తేదీన హైంచార్ను చేరుకున్న తరువాత వారంరోజుల పాటు విశ్రాంతి తీసుకోడానికి సమ్మతించారు.

దేవీపూర్ లో కొందరు విద్యార్థులు గాంధీజీ దర్శించగా ఆయన యిలా అన్నారు

"భారత స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మార్గం నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడమేనని నా అభిప్రాయం. అందుచేత మరు నిర్మాణ కార్యక్రమంపట్ల శ్రద్ధవహించాలి "

నిన్న వారముఖిమారి గాంధీజీ కస్తూరిబా వర్ధంతి జరిగింది. కస్తూరిబాను సంస్మరిస్తూ ఉదయంపూట ప్రత్యేకప్రార్థన సమావేశం జరుపబడింది గాంధీజీ బసచేసిన గుడిసెలో కస్తూరిబా ఫోటో పూలతో అలంకరింపబడింది.

భారతమంత్రిపై 3 లక్షలు నష్టపరిహారం దావా

ఇండియన్ సివిల్ సర్వీసునుంచి తొలగింపబడిన ఉద్యోగి

లక్నో, ఫిబ్రవరి 18—

ఇండియన్ సివిల్ సర్విస్ ఉద్యోగంనుండి తొలగింపబడిన మిస్టర్ జే నిగం భారతమంత్రి మీద మూడు లక్షలు నష్టపరిహారం కోరుతూ లక్నో సివిల్ జడ్జి కోర్టులో దావా వేశారు.

1942 ఆగస్టు ఉద్యమ సమయంలో మిస్టర్ నిగం అజంగఢ్ జిల్లా మేజిస్ట్రేటుగా ఉండేవారు. ఆయన జిల్లా అధికారిగా ఉండి, పాలించడంలో దౌర్బల్యం ప్రదర్శించడంవల్ల, జిల్లాలోని ఆ ప్రాంతంలో ఆయన అధికారాలను నిర్వహించలేదని ఆరోపించి, ఆ కారణంగా 1944 ఫిబ్రవరినుంచి ఇండియన్ సివిల్ సర్విస్ నుంచి తొలగించారు.

మహమ్మదు జన్మదినోత్సవం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 17—

16వ తేదీన సిటీ కమిటీ ఆధ్వర్యాన, పోలీసులో మసీదువద్ద, ప్రవక్త మహమ్మదు జన్మదినోత్సవం ఉత్సాహంగా జరుపబడింది ఇంపీరియల్ బ్యాంకు ఏజంటు శ్రీ ఏ. మహబూబు సభకు అధ్యక్షత వహించారు. వక్తలు హిందూ, మహమ్మదీయ ప్రముఖులు మహమ్మద్ జీవితాన్ని గురించి, ఆయన స్థాపించిన మతాన్ని గురించి ప్రసంగించారు

సభలు: సమావేశాలు

నూజివీడు తాలూకా ఉపాధ్యాయ మహాసభ కుమారరాజాగారి అధ్యక్షతను మార్చి 1 వ తేదీ శనివారం నూజివీడు ఎస్ ఆర్ ఆర్ హైస్కూలు భవనములో జరుగుతుంది

తూర్పు గోదావరిజిల్లా యువజన మహాసభ మార్చి 14, 15, 16, తేదీలలో రామచంద్రపురం తాలూకా పసలపూడిలో జరుగుతుంది.

1947 వ్యయనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ పాడ్యమి
సోమవారం ఫిబ్రవరి 24-వ తేదీ
పాడ్యమి ఉదయం 7-26 గంటలవరకు
రేవతి నక్షత్రం తెల్లవారు 5-16 గంటలవరకు
వర్జ్యం, సా॥ 5-41 నుండి 7-16 గంటలవరకు



విజయం కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచీలు:

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

ఎం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

గాలియాతగ్రంధకర్తగారి
దివ్యధూర్ణాలు
మొండివ్యాధులనుఖండించును
యోగి.యస్.వి.ఆచార్య, శింగరాయకొండ, నెల్లూరుజిల్లా.



ఆటోమేటిక్
ఆరుగుళ్ల పిస్తోలు
లైసెన్సు అవసరం లేదు

నాటకాలు, సినిమాలకు, అపాయ సమయములో దొంగలను భయపెట్టుటానికి మంచి వుపయోగకరము పేల్చినప్పుడు పొగ, మంటలు వచ్చును నిజమైన రివాల్వర్ వలె వుంటుంది సైజు 7½" × 4" తూకము 10 ఔన్సులు ఖరీదు రు 8/-. ఒక డజన్ గుండ్లు (అలారం పిస్తోలు) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు. 2/-. స్పెషల్ కాపర్ అక్సిడైజు నెం 666 రు. రు 10/-. అదనము రు. 1-2/- లు ప్రతి ఆర్డరుతో రివాల్వరు సూనెట్టి ఉచితము నచ్చకపోతే ఖరీదు వాపసు జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి 7 (2-112)

IMPERIAL CHAMBER OF SCIENCE, P.B. 61, LAHORE

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0
300 కమలముల పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0
రేట్ల జాబితా ఉచితం
హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరి
తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S I

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the 'Indian Express' Press 100, Wallajah Road, Mount Road Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 47
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
25-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806284

అట్లీ ప్రకటనపై రష్యా మౌనం

లండన్, ఫిబ్రవరి 23— మాస్కో రేడియో నిన్న ఉదయం ఇండియాపై బ్రిటిష్ ప్రధాని కామన్సుసభలో చేసిన ప్రకటనను, మిస్టర్ చర్చిల్ ప్రశ్నలను బ్రాడ్‌కాస్ట్ చేసింది. కాని, ఏ వ్యాఖ్యానమూ చెయ్యనేలేదు.

నెహ్రూ-జిన్నా సమావేశం సంభవమా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ముస్లిం లీగ్‌తో సమాధానసాధనపై తిరిగి రాయబారాలు సాగించడానికి కాంగ్రెసువర్గాలు ఆశ పెట్టుకున్నవని తెలుస్తున్నది. ఇందుకోసమై ఒక వైపున జనాబ్ జిన్నాతోను రెండవవైపున పండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ ప్రభృతులతోను మధ్యవర్తులు సమాలోచనలు సాగిస్తున్నారని కూడా తెలుస్తున్నది.

"పాకిస్థాన్ విషయమై మా పట్టుదల ఎంతమాత్రం సడలబోదు"

పదికోట్లమంది మహమ్మదీయులకు విముక్తిమార్గం ఇది ఒక్కటేనని జనాబ్ జిన్నా ఉపన్యాసం

కరాచీ, ఫిబ్రవరి 24— "పాకిస్థాన్ స్వతంత్రరాజ్యం సంస్థాపన విషయంలో ఈషణ్మాత్రంగానైనా ముస్లిం లీగ్ పట్టు సడలించుకొనబోదు" అని నిన్న సాయంత్రం బీహార్‌నుంచి ఇక్కడికి వచ్చిన ముస్లిం శరణార్థుల శిబిరంలో ఉపన్యసిస్తూ ముస్లిం లీగ్ అధ్యక్షుడు జనాబ్ జిన్నా ఉద్ఘాటించాడు.

ఈ సందర్భంలో జనాబ్ జిన్నా ఇంకా ఇలా అన్నాడు:

"హిందువులు ఏమి చేసినా, వారిపట్ల మనం (ముస్లిములు) సౌజన్యంతో, సుహృద్భావపూర్వకంగా వ్యవహరిస్తాము.

"భారతదేశంలోని 10 కోట్లమంది ముస్లిముల స్వాతంత్ర్యసిద్ధికి మన కోరిక ఒక్కటే సముచితమైనది. ఇది చాలా న్యాయమైనది కూడా. బీహార్‌లోను, ఇతర ప్రాంతాలలోను ఇటీవల ముస్లిములు పొందిన కష్టనష్టాలు కూడా, మనకు (ముస్లిములకు) ప్రత్యేక స్వతంత్ర పాకిస్థాన్ రాజ్యం వుండాలని స్థిరపరచినవి.

"అనేక త్యాగాలు చేయనిదే రాజ్యాలు సంస్థాపించబడబోవు. ఇన్ని కష్టనష్టాలకు లోనైన బీహార్ ముస్లిములను చూచి, నేను చాలా గర్విస్తున్నాను.

"మనలక్ష్యమైన స్వతంత్ర పాకిస్థాన్ సంస్థాపనను వారే శీఘ్రతరం చేశారు. మన లక్ష్యసాధనలో ఎంతత్యాగానికైనా సంసిద్ధులముగా వున్నామని కూడా మీరు నిరూపించారు."

బీహార్ ముస్లిముల బాధానివారణకృషికి జనాబ్ జిన్నా అయిదువేల రూపాయలు విరాళమిచ్చాడు.

సింధురాష్ట్ర ముస్లిం లీగ్ మంత్రివర్గం విధానాన్ని, కార్యక్రమాన్ని నిర్ణయించడంలోనేమి, ఆచరణలో పెట్టడంలోనేమి అధికశ్రద్ధవహించడానికై క్రిందటివారం లీగ్ లెజిస్లేచర్ పార్టీ ఆయిదుగురు సభ్యులతో నియమించిన సలహా సంఘానికి నేడు సింధురాష్ట్ర ముస్లిం లీగ్ సంఘం సమావేశమై, ముగ్గురు సభ్యులను నామినేటు చేసింది.

రాష్ట్రీయ ముస్లిం లీగ్ సభలో జనాబ్ జిన్నా ఉపన్యసిస్తూ అసెంబ్లీ ఎన్నికలలో విజయం పొందడంద్వారా సమస్త భారతదేశంలోను ముస్లిం లీగ్‌కు ఖ్యాతిని గొనవచ్చినందుకు రాష్ట్రసంఘాన్ని అభినందించాడు.

సామాన్య ప్రజల పురోభివృద్ధికై శాసనసభ్యులు కృషిచేయాలని సలహాయిస్తూ, ఏదేండ్ల నుంచి తగు ప్రాబల్యం లేకపోవడంవల్ల, ముస్లిం లీగ్ అనుకున్న కార్యక్రమాన్ని జరిపించలేకపోయిందని, నేడు దానికి తగు ప్రాబల్యం, శక్తి సామర్థ్యాలు సమకూరినవి కనుక, దాని లక్ష్యమైన పాకిస్థాన్ సంస్థాపనలో అనుమానం లేదని జనాబ్ జిన్నా అన్నాడు.

"కాంగ్రెసుకే అధికారం అప్పగింత పెట్టాలి"

"మాంచెస్టర్ గార్డియన్" హెచ్చరిక

మాంచెస్టర్, ఫిబ్రవరి 24— బ్రిటిష్‌ప్రధాని అట్లీ ప్రకటన సముచితమైనదని వివరిస్తూ నేడు "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక ఇలా వ్యాఖ్యానం చేసింది.

"కాంగ్రెసు, ముస్లిం లీగ్‌లు అకస్మాత్తుగా సమాధానానికి రావడం అసంభవం. అందేత వీనిలో దేనికి మనం అధికారం అప్పగింత పెట్టడమూ అనేది నిర్ణయించుకోవాలి. ఒకవేళ ముస్లిం లీగ్‌కే అధికారం అప్పగించడానికి మనం నిర్ణయించితే, భారత విభజనకు మనం ఆమోదించినట్లే, అందేత భారత జాతీయవాదులలో విద్వేషాన్ని మనం కొనితెచ్చుకొన్నట్లే, కాగలదు. అధికారం అప్పగింతపెట్టడానికి కాంగ్రెసునే మనం ఎన్నుకొంటే, సమైక్యతా సూత్రంపైనే నిర్మింపబడిన సంస్థను మనం ఎన్నుకున్నట్లు కాగలదు. నిజమే. దానిలో ఎక్కువమంది హిందువులున్నారు మరి అది హిందూదేశమేగా, దానినాయకులు ధీరులు. కాంగ్రెసునే మనం ఎన్నుకొంటే భారతదేశంలో ఎక్కువమంది ప్రజల విశ్వాసాన్ని మనం పొందినట్లే."

ప్రధాని ప్రకాశంగారు

మద్రాసు, ఫిబ్రవరి 24— సెక్రెటేరియట్‌లో విచారించగా ప్రధాని ప్రకాశంగారు ఆంధ్రదేశ పర్యటన ముగించుకొని ఫిబ్రవరి 26 వ తేదీ ఉదయం మద్రాసుకు తిరిగి వస్తారని తెలుస్తున్నది.

వేవెల్ దయచేయడం: మౌంట్‌బాటెన్ వేంచేయడం

"ఇదొక్కటే అట్లీ ప్రకటనలో నిర్దిష్టవిషయం" -రాష్ట్రపతి కృపలానీ

అలహాబాదు, ఫిబ్రవరి 23— ఇటీవల బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనపై మీ అభిప్రాయాన్ని చెప్పవలసిందని రాష్ట్రపతి ఆచార్య కృపలానీని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ప్రశ్నించగా, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై ఈ ప్రకటనను చర్చించి, తన అభిప్రాయాన్ని ప్రకటించేలోగా, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులైనవారు ఈ ప్రకటనపై తమ అభిప్రాయాన్ని ప్రకటించడం భావ్యంకాదని సమాధాన మిచ్చాడు.

అయినప్పటికీ, చిరునవ్వుతో రాష్ట్రపతి ఇలా అన్నాడు:

"లార్డ్ వేవెల్ నిష్క్రమిస్తున్నాడని, ఆయనస్థానంలో వైస్రాయిగా లార్డ్ మౌంట్‌బాటెన్ రాగలడనేది ఒక్కటే ఆ ప్రకటనలో నిర్ధారణగా తేలిన విషయం."

జర్మనీలో నాజీల కుట్ర

యూరోపియన్ రాజ్యాలన్నీ ఏకమై, రష్యాపై యుద్ధానికి సిద్ధపడకపోతే, భయంకర క్రిమియుద్ధం ప్రారంభించగలమని బెదరింపు

హెర్‌ఫర్డ్ (జర్మనీ), ఫిబ్రవరి 23— కొన్నివేలమంది బ్రిటిష్, అమెరికన్ గూఢచారులు ఉద్యోగులు నిన్న రాత్రి పెక్కుమంది నాజీ రహస్యోద్యమ నాయకులను అరెస్టుచేశారని నేడు ఇక్కడ ప్రకటింపబడింది.

ఈ రహస్యోద్యమం జర్మనీలోని నాలుగు ఆక్రాంత మండలాలలోను కూడా వ్యాపించిందని, యూరోపియన్ రాజ్యాలన్నీ రష్యాపై యుద్ధానికి సమ్మతించనిపక్షంలో భయంకరమైన రహస్య మారణాస్త్రాన్ని ప్రయోగించగలమని బెదిరిస్తూ వచ్చిందని బ్రిటిష్ గూఢచారుల ప్రధానోద్యోగి అన్నాడు.

నాజీ స్టారమ్‌ట్రూపర్ దళాలకుచెందిన పెక్కుమంది ఈ ఉద్యమానికి నాయకులని, వీరు జర్మనీలో నియంతృత్వ ప్రభుత్వ పునస్థాపనకు యత్నిస్తున్నారనీ ఇతడు అన్నాడు.

నియంతృత్వ విధానాలపై జర్మనీలో కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించడానికి, నిర్బంధలో వున్న నాజీ సైనికోద్యోగులను విడుదల చేయించడానికి వీరు ప్రతిపాదిస్తున్నారనీ ఈ ఉద్యోగి చెబుతూ ఇలా అన్నాడు:

"జర్మనీనుంచి యుద్ధపరిహారాల వసూలు సందర్భంలో యంత్రాగారాలను గొనిపోరాదని, బొగ్గును ఎగుమతిచెయ్యరాదని వీరు ఆందోళన చేస్తున్నారు. ఈ నాజీ సైన్యాధికారుల క్రింద యుద్ధకాలంలో క్రిమియుద్ధ పరిశోధకశాలలో పనిచేసిన హాన్స్ జార్జ్ ఐక్‌మాన్‌ను పెక్కుమంది జర్మన్ స్టారంట్రూపర్ దళ నాయకులను అరెస్టుచేశారు.

"ఆనాటి కానారు ఆక్రమణబలాల సంఖ్య తగ్గించబడడంతో, జర్మనులకు అధికంగా స్వాతంత్ర్య మివ్వడంతో ఈ రహస్యోద్యమాల తీవ్రత హెచ్చింది. అధికమైన జాగరూకత వహించవలసిన అవసర మేర్పడింది.

"వీరు మిత్రరాజ్యాలపై ప్రయోగిస్తామంటూ బెదరించిన రహస్యాయుధం క్రిమియుద్ధానికి సంబంధించింది."

చైనీస్ కమ్యూనిస్టు సేనల విజృంభణ

మంచూరియాలోని పెక్కు నగరాలపై

నాన్‌కింగ్, ఫిబ్రవరి 23— చైనీస్ కమ్యూనిస్టుసేనలు మంచూరియాలోని చైనీస్ ప్రభుత్వాధీనంలోగల ప్రాంతాలపై ముప్పేట ముట్టడి జరుపుతున్నవని చాంగ్‌చున్ నుంచి నేడు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

చైనీస్ కమ్యూనిస్టుబలాలు చాంగ్‌చున్ వైపుగా పురోగమించడమేగాక ముక్డెన్‌కు తూర్పుగా 100 మైళ్ల దూరంలోని పట్టణాలపైకూడా ముట్టడులు జరుపుతున్నవనీ, షాంటుంగ్ రాష్ట్రంలో పెకింగ్‌కు, టిసియాంగ్‌టావోకు మధ్యగల రైలు మార్గం పొడుగునకూడా ముట్టడులు సాగిస్తున్నవనీ తెలియవస్తున్నది.

చైనీస్ ప్రభుత్వ బలాలు షాంటుంగ్ రాష్ట్రం పశ్చిమ భాగంలోని యాంగ్ చెంగ్‌ను వశపరుచుకొని, ఎల్లోనది వైపుగా పురోగమిస్తున్నారని తెలుస్తున్నది. చైనీస్ ప్రభుత్వ బలాలు హోనాన్ రాష్ట్రంలోకూడా కొన్ని విజయాలు సాధించినవట.

15 కొత్త దీవులు

అడ్మిరల్ బర్డ్‌చే కనిపెట్టబడినవట

డ్యూనెడిన్, న్యూజీలెండ్, ఫిబ్రవరి 23— అమెరికానుంచి బయలుదేరిన అడ్మిరల్ బర్డ్ పరివారం అంటార్కిటిక్ ఖండం కోస్తా ప్రాంతంలో 1,25000 చతురపు మైళ్లదూరం ప్రయాణంచేసి తగు మాత్రం పెద్దవైన 15 దీవులను, నాలుగు అఖాతాలను, 15,000 అడుగుల ఎత్తు వ్యాపించిన రెండు పర్వత శ్రేణులను కనిపెట్టినట్లు తెలుస్తున్నది.

రెండు మాసాలకుపూర్వం బయలుదేరిన అడ్మిరల్ బర్డ్ పరివారం రెండు దిక్కులుగా ఓడలలోను, విమానాలలోను సాగించిన పరిశోధనల ఫలితంగానే ఈ దీవులు బయటపడినవని వ్యక్తమౌతున్నది.

జెనీవా, ఫిబ్రవరి 23— అంతర్జాతీయ కార్మిక సమావేశం సందర్భాన ఇక్కడకు వచ్చివున్న ఇండియా హైకమీషనర్ సర్ భష్యామ్ రంగనాధన్ తాము భారత ప్రభుత్వపు ఏజంటుగావున్నందున ఈసందర్భంలో ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేనని అన్నాడు.

జపాన్ నూతన రాజ్యాంగం

మెకార్థర్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 23— "గత సంవత్సరం నవంబర్ మూడవతేదీని జపాన్ చక్రవర్తి ప్రవేశపెట్టిన నూతన రాజ్యాంగ సిద్ధాంతాలను అకిరాటా నిర్వర్తించి, ఆచరణలో పెట్టవలసిన బాధ్యత జపానీస్ ప్రజలపై కలదని జనరల్ మెకార్థర్ జపాన్‌పై తాను వెలువరించిన నివేదికలో అన్నాడు.

"జపాన్ నూతన రాజ్యాంగంలో యుద్ధ విరమణకై సూచించబడిన పద్ధతులు గమనార్హంగా వున్నవని, ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపనకై నిర్దేశించబడిన ఈ రాజ్యాంగాన్ని అమలు జరపడంలో జాపనీస్ మంత్రివర్గం బాధ్యతారహిత వర్గాలకు ఎంతమాత్రం అవకాశమియరాదని జనరల్ మెకార్థర్ అన్నాడు.

మిస్టర్ జిన్నా బొంబాయి ప్రయాణం

కరాచీ, ఫిబ్రవరి 24— మిస్టర్ జిన్నా రేపు సాయంత్రం బోటులో బయలుదేరి బొంబాయి పోతున్నారు. బొంబాయిలో 15 రోజులుండి ఆతరువాత ఆయన ఢిల్లీ పోతారు.

జబల్పూర్ ఉపాధ్యాయుల సమ్మె

జబల్పూర్, ఫిబ్రవరి 24— జబల్పూర్‌లోని ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 600 మంది యెక్కువ జీతాలు కోరుతూ సమ్మె ప్రారంభించారు.

నూతన భారత రాజ్యాంగం

1947 లోగా సిద్ధంచేయాలని నెహ్రూ సూచన

ఢిల్లీఅసెంబ్లీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయగలరట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— కనీసం ఈ సంవత్సరం డిశెంబరునెలలోగానైనా నవ భారత రాజ్యాంగ ముసాయిదాను ప్రజాపరిషత్తు తయారుచేయవలసిన ఆగత్యం కలదని, అందేత సాధ్యమైనంత త్వరితంగా ఢిల్లీ అసెంబ్లీ కార్యక్రమాన్ని ముగించవలసి వున్నదని నేడు జరిగిన ఢిల్లీఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వివరించినాడని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

నేడు ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ చాలా సేపు జరిగింది. ఈ సభలో ఆహారసమస్యను గురించి, అసెంబ్లీలో వివిధ విషయాలపట్ల పార్టీ అవలంబించదగు విధానాన్ని పార్టీ నియమావళి మార్పులనుగురించి చర్చించబడింది.

ఇటీవల బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటనపై, తాను, తన సహచరులు కలిసి చేసిన ప్రకటనను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వివరించినాడని తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని ప్రకటనపై సత్వరమే ఒక ప్రకటన చేయడానికిగాను వెంటనే ఢిల్లీకి రావలసిందని రాష్ట్రపతి కృపలానీకి సందేశం లోగడ పంపబడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఆచార్య కృపలానీ అస్వస్థతగా వున్నందున, ఆయన ఎలాగూ ఢిల్లీ రాజాలడు గనుక, కాంగ్రెసు అభిప్రాయాన్ని తెలుపడంలో విలంబన తగదనే అభిప్రాయంతో పండిట్ నెహ్రూయే ప్రకటన చేయాలని నిర్ణయింపబడిందని, ఆప్రకారమే పండిట్‌జీ ప్రకటనచేయడం జరిగిందని కూడా తెలిసింది.

ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని వేగంగా ప్రారంభించడానికి వీలుగా వుండేందుకుగాను సాధ్యమైనంత త్వరితంగా ఢిల్లీ అసెంబ్లీ కార్యక్రమాన్ని ముగించవలసిన ఆవశ్యకతను పండిట్‌జీ ఈ సభలో వివరించినాడని తెలుస్తున్నది.

ఈ సంవత్సరం డిసెంబరు నెలలోగా నవ భారత రాజ్యాంగం ముసాయిదా పూర్తికావలసిన అవసరాన్ని పండిట్‌జీ విశదీకరించినాడని కూడా తెలుస్తున్నది.

అట్లీ ప్రకటనపై బెంగాల్ మాజీగవర్నర్ వ్యాఖ్యానం

"అంతర్యుద్ధ ప్రమాదం లేనేలేదు; సముచితమైన నిర్ణయం"

మెల్బోర్న్, ఫిబ్రవరి 24— "ఇండియానుంచి బ్రిటన్ వైదొలగడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఒక గడువును నిర్ణయించడం లార్డ్ వేవెల్‌కు ఎంతమాత్రం ఇష్టంలేదనడం సందిగ్ధమే. ఇట్టి గడువును నిర్ణయించడంవల్ల హిందూ, ముస్లిములమధ్య సమాధానం కుదరడం సంభవమని ఆయన విశ్వాసం" అంటూ "మెల్బోర్న్ హెరాల్డు" పత్రికలో బెంగాల్ మాజీ గవర్నర్ మిస్టర్ ఆర్. జి. కేసీ (కలకత్తాలో ఆ సమయంలో అధికారంలోవున్న వ్యక్తి) వ్యాఖ్యానం వ్రాశాడు.

ఆతడింకా ఇలా వ్రాశాడు:

"భారతదేశపరిత మైపున్న గత కొన్ని సంవత్సరాలలో లార్డ్ వేవెల్‌ను మించి, భారతదేశ శ్రేయస్సుకై కృషిచేయగలిగిన వ్యక్తి మరొకడు వుండబోడు. కాని రాకున్న పదిహేను నెలలలోను భారతదేశంలో ఇంతవరకు ఏమాత్రం సంబంధంలేని వ్యక్తియే వైస్రాయిగా వుండడం సముచితం.

"బ్రిటిష్‌ప్రభుత్వం బాధ్యతారహితంగా, అనవసరమైన నిర్ణయాన్ని చేయలేదు. ఎంత త్వరగా భారతీయులకు మనం రాజ్యాంగాధికారం అప్పగించితే అంతమంచిదని నా విశ్వాసం. ఏవిధమైన అధికారం మనకు లేకపోయినా, బాధ్యత మనపైనే వుంది.

"ఇంతవరకు అంతర్యుద్ధ ప్రమాదంవున్న మాట నిజమే. కాని, ఇప్పుడు ఏ పక్షానికి బ్రిటిష్ బాయ్‌నెట్లు లభింపబోవుగనుక, ఇక అంతర్యుద్ధ ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందని నేను విశ్వసిస్తున్నాను.

"భారతదేశం ఎన్నడూ అధినివేశరాజ్యంగా వుండబోదు. నే నెన్నడో ఈ విషయాన్ని విశ్వసించనే లేదు."

దక్షిణాఫ్రికాలో భారతీయులు

మిత్రరాజ్య సమితి ఆదేశాన్ని జనరల్ స్మట్స్ పాలించాలి

ఢిల్లీ అసెంబ్లీలో పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— నేడు ఢిల్లీ అసెంబ్లీలో సర్దార్ మంగళ్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయాన్ని అనుసరించి దక్షిణాఫ్రికా ప్రభుత్వం అచ్చటి భారతీయుల కష్టనష్టాలను నివారించడానికి కృషి సల్పుతుందని మనం ఎదురుచూడడం సహజం అని తెలియజేశాడు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు: "దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇటువంటి చర్య నేదైనా తీసుకున్నట్లయితే భారత ప్రభుత్వం తప్పకుండా హర్షించి, తగినసహకారం చూపుతుంది. ఈ విషయంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోబోతున్నదో భారత ప్రభుత్వం ఇంకా చూడవలసి వున్నది. కనుక యీ పరిస్థితిలో దానిపై చర్చించడంవల్ల ప్రయోజన మేమీ వుండబోదు."

దక్షిణాఫ్రికా సమస్యనుగురించి చర్చించడానికి ప్రభుత్వ మేదైనా తేదీని నిర్దేశిస్తుందా అని సర్దార్ మంగళ్ సింగ్ అడిగినప్రశ్న.

బీహార్-ఆర్తులకు పండిట్ నెహ్రూ విరాళం

పాట్నా, ఫిబ్రవరి 23— బీహార్‌రాష్ట్రంలో యీ మధ్య అల్లరుల మూలంగా నష్టపడిన వారి సహాయార్థం పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ స్వయంగా అయిదువేల రూపాయలకు చెక్కు ఒకటి బీహార్ అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ పేర పంపుతూ దాన్ని ఆయన విచక్షణప్రకారం ఖర్చు చేయవలసిందిగా కోరాడు.

బొంబాయిలో భారత నావిక విప్లవ దినోత్సవాలు

ఫార్వర్డు బ్లాక్ కార్యదర్శి అరెస్టు, లాఠీ ప్రయోగం

బొంబాయి, ఫిబ్రవరి 23— భారతీయ నావికుల తిరుగుబాటు ప్రథమ వార్షిక దినోత్సవం, బొంబాయి ప్రభుత్వంవారు ఊరేగింపులు ఉత్సవాలు నిషేధించుటవల్ల, ఏవిధమైన ఆర్భాటం లేకుండా జరిగింది.

మూడుసార్లు పోలీసువారు లాఠీ ప్రయోగం చేయవలసి వచ్చింది.

ఫార్వర్డు బ్లాక్, విద్యార్థి కాంగ్రెస్, మజ్దూర్ ట్రాట్‌స్కీ సంఘం, బోల్షివిక్ లెనిన్ సంఘం సభ్యులు ఈ నాటి ఉత్సవాలను ఏర్పాటుచేశారు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఇందు పాల్గొనలేదు.

సాయంకాలం సముద్రతీరాన్ని బహిరంగసభ జరుపుటకు ప్రయత్నించగా, ఆలిండియా ఫార్వర్డు బ్లాక్ కార్యదర్శి, పండిట్ శీలభద్ర యాజీతో సహా 16 మందిని పోలీసువారు అరెస్టు చేశారు.

దుండగీడులు మూడు పర్యాయాలు, రాళ్లు రువ్వడం ప్రారంభింపగా పోలీసులు లాఠీ ప్రయోగం చేశారు.

"ప్రభుత్వోద్యోగుల చెప్పుచేతలలో కాంగ్రెసు ప్రభుత్వాలు మెలగుతున్న సూచనలు"

ప్రజల యోగక్షేమాలకే ప్రాధాన్య మివ్వవలసిందిగా కాంగ్రెసు మంత్రులకు రాష్ట్రపతి హెచ్చరిక

జరోహిత్ (మా-పీర్), ఫిబ్రవరి 23— "మన మంత్రులు ప్రజల చెప్పుచేతలలోగాక, ప్రభుత్వోద్యోగుల చెప్పుచేతలలో అధికంగా మెలగుతున్నట్లు కానవస్తున్నది. వివిధ రాష్ట్రాలలో గల కాంగ్రెసు ప్రభుత్వాలు బ్రిటిష్ ఐ. సి. యస్. ఆఫీసర్ల మాయలలో పడిపోక, జాగరూకులై వుండాలి. పాతప్రభుత్వ స్వభావాన్నే పూర్తిగా మార్చివెయ్యాలి" అని రాష్ట్రపతి కృపలానీ నిన్న హెచ్చరించాడు.

"ప్రజాసౌభాగ్యమే అతిముఖ్యమైనదని మంత్రివర్గాలు గ్రహించి, ఆ విధంగా వ్యవహరించాలి" అని కూడా రాష్ట్రపతి ఉద్ఘోషించాడు.

నిన్న మాండీర్ జిల్లా రాజకీయ మహాసభలో రాష్ట్రపతి కృపలానీ ఇంకా ఇలా అన్నాడు:—

"దేశానికంటె కాంగ్రెసుసంస్థ గొప్పదికాదని, కాబోదని ప్రజలు, కాంగ్రెసుసభ్యులు కూడా గుర్తించాలని నేను వినతిచేస్తున్నాను. దేశానికి సేవచేయడంవల్లనే కాంగ్రెసుగాని, కాంగ్రెసు నాయకులుగాని వేరు ఇంతటి సామర్థ్యాన్ని పొందగలిగారు.

"కాంగ్రెసే దేశమని భావించరాదు. ఈ సత్యాన్ని కొంతవరకు చాలామంది ప్రజలు తెలుసుకున్నారు. ఈ పర్యటనసందర్భంలో, నేనెక్కడికి వెడితే, అక్కడల్లా కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడినా, తమకు చాలినంత ఆహారం, వస్త్రాలు లేవని ప్రజలు చెబుతున్నారు. ప్రజా ప్రభుత్వం సంస్థాపించబడిందని ఎవ్వరూ అనలేదు.

"ప్రస్తుతం నేను సాగిస్తున్న పర్యటనలో గాంధీజీసందేశాన్ని మాత్రమే నేను ప్రజలకు అందజేశాను. నేను ప్రజలకు, కాంగ్రెసు సభ్యులకు మాత్రమేకాక, రాష్ట్రీయ మంత్రివర్గాలకు కూడా నేను సందేశ మివ్వగలను. ఈ మంత్రివర్గాలు ప్రజామంత్రివర్గాలు కావు.

"ప్రజాభిప్రాయానికంటె, బ్రిటిష్ ఐ. సి. యస్. ఉద్యోగుల అభిప్రాయాన్నే మంత్రులు స్వీకరిస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతున్నది? మంత్రులేమి, ప్రస్తుతం అధికారంలో నున్న ఉద్యోగులేమి, ఒకే తరగతికి చెందినవారు కావడంవల్లనే. ఆందోళన సాగించినవారేమి, పరిపాలకులేమి, ఒకే తరగతికి చెందినవారు. నిరంకుశ పరిపాలకవర్గానికి చెందిన శాశ్వత ఉద్యోగులు, పై అధికారుల అడుగులకు మడుగులొత్తి, వారికి ముఖప్రీతిమాటలు చెప్పడంలో బాగా శిక్షణపొంది. వారు అందేత, బాగా మంత్రులను వశపరచుకొనగలరు. నిజానికి ఇలా జరిగింది కూడా.

"పాతప్రభుత్వ స్వభావాన్ని పూర్తిగా మార్చవలెనంటే, మంత్రులు అతిజాగ్రత్తగా సంచరించాలి. ప్రజాశ్రేయస్సునే అతిముఖ్యంగా ఎంచి, వ్యవహరించాలి."

కాంగ్రెసు సభ్యులకు ఆదేశం

"ప్రజల సహకారంవల్లనే కాంగ్రెసు మంత్రివర్గాలు సంస్థాపించబడినవని కాంగ్రెసుసభ్యులకు నేను హెచ్చరించదలిచాను. నిజానికి కాంగ్రెసు మంత్రులేమి, కాంగ్రెసు నాయకులేమి ప్రజల అండతోనే ఇంతదూరం వచ్చారు. వేరు ఈ అండను వారు నిర్లక్ష్యం చేయరాదని సలహా నిస్తున్నాను."

"గాంధీజీ నిరంతరం మనకు చెబుతున్నట్లుగా త్యాగంపైన, నిరాడంబరత్వంపైన మాత్రమే కాంగ్రెసు శక్తిసామర్థ్యాలు ఆధారపడి వుండగలవని కాంగ్రెసువారులు విస్మరించరాదు. మహాత్ముని బోధనలవల్ల, స్వాతంత్ర్యంపై గల వ్యామోహంతో మీరు (కాంగ్రెసువాదులు) మీ వ్యక్తిత్వాన్ని గోలుపోయినారు. ఇప్పుడు నిజంగా ప్రజలకు సేవచేయడానికి మీకు అవకాశం వచ్చినది కనుక లోగడ మీరు అనుసరించిన విధానాన్ని విడనాడతగదు.

"బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించడంద్వారా కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలను స్థాపించడానికోసం మనం ఇంతకాలం పోరాడలేదు.

"ప్రస్తుతం ప్రజలు అనుభవిస్తున్న కష్టనష్టాలను తొలగించడానికి బ్రిటిష్‌ప్రభుత్వం అశక్తంగా వున్నందువల్లనే దానిని తొలగించడానికి మనం కృషిచేశాము. ఇప్పుడు ఆ ఆశ్రయం తీరిపోయింది కనుక మన లక్ష్యసాధనకై మనమే కృషిచేయాలి. ఈలక్ష్యం సిద్ధించవలెనంటే ఇంతకాలంమనకు గాంధీజీ చేస్తున్న బోధనలప్రకారం మనం జీవించజాలాలు.

"స్వాతంత్ర్యాన్ని ప్రజలే సాధించుకోవాలని ప్రజలకు నేను హెచ్చరిక చేస్తున్నాను. స్వాతంత్ర్యం ఆకస్మాత్తుగా పైనుంచి ఊడిపడేదికాదు. దేశమే పైకి ప్రాకాలి ప్రతిపురుషుడు పౌరుడు కావాలి. దేశసేవ స్వయం సేవయని ప్రతిపురుషుడు భావించి కృషిచేయాలి.

లంచగొండితనాన్ని ప్రజలు మాత్రమే రూపుమాపగలరు బ్లాక్‌మార్కెట్టునుకూడా అంతరింపజేయగల శక్తి ప్రజలకు మాత్రమేవుంది.

"సర్వదా ఆటంకాలతోనే దేశం జీవించలేదు. బ్రిటన్‌పై మనం సాగిస్తున్నయుద్ధం ఇప్పుడు పూర్తిఅయినది కనుక, ఈ పోరాటంలో మనం పొందిన ఐకమత్యాన్ని అనుభవించేందుకు ప్రయత్నించాలి. అప్పుడే మన విజయం సార్థకమైనది కాగలదు.

"ఇప్పటికీ మనం విజయం పొందనేలేదని, ఇంకా పోరాటం సాగించవలసివున్నదని విశ్వసించేవారు లేకపోలేదు. 1942 లో జరిగినదానిని పోలిన మరొక పోరాటాన్ని వారు అభిలషిస్తున్నారు.

"వారికి నేను చెప్పేదల్లా ఇదే. 1942 లో మీరేమి చేశారు? టెలిగ్రాఫ్ తీగెలు తెగగొట్టారు పోలీసు స్టేషనులు తగులబెట్టారు. అజ్ఞాతవాసం సాగించారు. ఆ విధంగా నేడైనా మీరు పోరాటం సాగించవచ్చునుగాని, ఇలాచేస్తే మీరు మీ మాతృదేశ సౌభాగ్యాన్ని నాశనంచేస్తారన్న మాట. ఇక ఇప్పుడు పోలీసులు మీవెంట పడరు కనుక "మీ గోతులను మీరు త్రవ్వుకొనడ"మే మీకు ఇప్పుడు శిక్షకాగలదు. అంతిమ సమరానికై సన్నాహం సాగించాలని ఇప్పుడు కొందరు చేస్తున్న ప్రచారంగురించి ఇంతకుమించి నాకు తోచడంలేదు.

"స్వపరిపాలనపట్ల మీ వైఖరిని యధార్థ పరిస్థితులనుబట్టి నిర్ణయించుకొనడం సముచితం. మా ఉపన్యాసాలను వినడంతోనేమి, మేము కోరిన నిధులకు విరాళమివ్వడంతోనేమి, మాకు ఓట్లు ఇవ్వడంతోనేమి మీరు (ప్రజలు) తృప్తిపడరాదు. పంచాయతులద్వారా, సహకారసంఘాల ద్వారా మీరు స్వపరిపాలనను ఆచరణలో పెట్టాలి."

మద్రాసు, ఫిబ్రవరి 24— ఈ మధ్య సమ్మె సాగించిన కోయంబత్తూరు మిల్లు లన్నింటిలోను నిర్విఘ్నంగా పనిసాగుతున్నదని కార్మిక శాఖామంత్రి శ్రీ గిరిగారికి తంతి వార్త వచ్చింది.

ప్రకటన

పసుపువర్ణం గలిగి, హెక్సగన్ ఆకారంలో ఉన్న, నల్లనిముల్లుగల సుప్రసిద్ధమైన అమెరికన్ పెన్సిళ్లు యిప్పుడే వచ్చినవి. గ్రోసు 1 కి రు. 18/-. కావలసినవారు 25% అడ్వాన్సుతో వ్రాయండి.

AGENCIES (INDIA), LTD.
19 Medows Street, Fort, BOMBAY.

నర్సారావుపేట మ్యునిసిపాలిటీ

1947-48 సంవత్సరమునకు నర్సారావుపేట మ్యునిసిపల్ లిమిట్సులో కూరగాయల మార్కెట్టు, బండ్లదొడ్డి, బస్సు స్టాండు, స్లాటర్ హౌస్ వగైరాలలో పీజు వసూలుచేసుకొను హక్కు ది 27-2-47 వ తేదీ, ఉదయం 9 గంటలనుండి మునిసిపల్ ఆఫీసు భవనములో బహిరంగముగా వేలముపేయబడును. వేలము షరతులు వగైరా వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనేది.

పి. వెంకటరమణయ్య,
12-2-47. కమీషనరు.

కావలెను

లాత్సు, డ్రిల్లింగ్ మెషీనులు, ష్యాపింగ్ మెషీనులు, ఎలక్ట్రికల్ మోటారులు, ప్లానింగ్ మెషీనులు, ఒక టేవ్‌ఖార్ కావలెను. మెసర్సు శ్రీ స్వర్ణ ఇండస్ట్రియల్ ఎంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్. హెడ్ ఆఫీసు, గాంధీనగర్, బెజవాడ.

కావలెను

హిందీ పండితుడు, పిలయితే, టి. ఎస్. ఎల్. సి. గాని, ఎస్. ఎస్. ఎల్. సి. గాని ఉండి, హిందీలో ఆమోదింపబడిన అర్హతగలిగినవారు, —1947 జూన్ నాటికి కావలెను. ప్రిన్సిపాల్, శ్రీ. శ్రీ. శ్రీ. హైస్. ఎస్., బెజవాడ ఆ వి వ్రాయండి. వేతనం అర్హతనుబట్టి వుంటుంది.

ప్రకటన

అయ్యా!

ఇందుమూలకముగా తెలియపర్చడము యేమనగా, కనగాల కాస్త్రీరప్పారావు మేనాదతీత మూర్తిగారి భార్య శీతారావమ్మగారు రేపల్లెగ్రామం కాలూకు S. NO. 241/1 A. 0-50 భూమిలో A 0-20 సెంట్లు భూమిని సెంటు 1 కి రు. 25/ చొప్పున నాకు విక్రయమునకు పరిష్కారము చేసుకొని, నావల్ల రు. 500/ (అయిదువందల రూపాయలు) పుచ్చుకొని, యిప్పటికి 5 సంవత్సరములు క్రిందట స్వాధీనపరచియున్నది. అప్పటినుంచిన్నీ స్వాధీనములో వుంచుకొని తోట వాని యింట్లు కట్టుకొని కాపురము చేయుచున్నాను. అప్పటినుంచి యిప్పటివరకు ఎన్ని పర్యాయములు రిజిష్ట్రీ చేయివ్వమన్నను కాలయాపనము చేస్తూ, పెద్దమనుష్యుల చెప్పినను రిజిష్ట్రీ చేయక రిజిష్ట్రీనోటీసులకు జవాబుయివ్వకముగాని, తిను కొనుట్లగాని, పమాదానము చెప్పుటగాని మనిషి కనబడుటగాని లేదు. పై విషయములనుబట్టి చూడగా, దురుద్దేశ్యముతో నన్ను నష్టపెట్టి, యితరులకు అమ్ముకొనునట్లు తెలుస్తుంది. ఆ ప్రకారం వచ్చు తెలిపినలో భూమిని నాకు తెలియకుండా యితరులు విక్రయించుకొనుటగాని యే విధమైన స్వాధీన్యాక్రాంతములు ఆమెవల్ల చేయించుకొనుట గాని, నా హక్కుకు యేలాటి భంగము కలుగనే రద్దవిన్ని, నాకు అయ్యే యావత్తు నష్టములు కొను వారు భరించవలసియుంటువని తెలియపర్చడమైనది.

రేపల్లె, ఇట్లు,
19-2-47. కే. యల్. నారాయణ.

వైద్యసోదరులకు విజ్ఞప్తి

గవర్నమెంటు రిజిష్టర్డు ఆయుర్వేద డిప్లొమాలు పోస్టుద్వారా పొందవచ్చును. వివరములకు 0-1-6 స్టాంపు పంపవలెను. డా॥ యం. సూర్యనారాయణ, గుత్తి. R. S. అనంతపురము (జిల్లా)

"జన్మనిగ్రహం" ముఖ్యాకృతి వివారములకు, జన్మ నిగ్రహానికి అమెరికాలో కనిపెట్టిన సాధనాలు అమ్మకానికి కలవు. అంతా వాడుచున్నారు. ధ్రింతొండుగు 1-8 రు. 2-8-0. పుస్తకములకు 6 గల పెద్ద రు. 3-0-0. అచ్చువేరు. తెలుపుడు: డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

యౌవన సౌకుమార్యాన్ని

నంరక్షించుకోడానికి
నిత్యం ఉపయోగింపవలసినది

కామినియా స్నో

— రిజిష్టర్డ్ —

అనుకరణలను చూచి మోసపోవద్దు

ఇండియాలో తయారైన స్నోలలో శ్రేష్ఠమైనది.

బుడ్డీ ఒకటికి వెల రు. 1/-
వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
285, జుమ్మా మసీద్, బొంబాయి

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1947 ఫిబ్రవరి 25, మంగళవారం

రాష్ట్రపతి వ్యాఖ్య

"ఈ ప్రకటనలో నిర్దిష్టమైన విషయ మొక్కటే. లార్డ్ వేవెల్ వెళ్ళిపోతున్నాడు; లార్డ్ మౌంట్‌బాటెన్ వేంచేస్తున్నాడు".

—ప్రధాని అట్లీ ప్రకటన విషయమై ఇది రాష్ట్రపతి కృపలానీ వ్యాఖ్య.

ఆ ప్రకటనపై ఇది సంపూర్తి వ్యాఖ్య కాదు; సమగ్ర వ్యాఖ్య కాదు.

"కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై చర్చించక పూర్వం ప్రధాని అట్లీ ప్రకటనపై వ్యాఖ్య చేయడం కమిటీ సభ్యులలో ఎవ్వరికీ సముచితం కానేరదు" అని రాష్ట్రపతి చెప్పనే చెప్పాడు.

అయితే, చతురోక్తికి అవకాశం కానవస్తే, దాన్ని జారవిడవలేని వ్యక్తి ఆచార్య కృపలానీ

అది సమయం కావచ్చు; అసమయమే కావచ్చు. అది గంభీర విషయం కావచ్చు; పేలవమైనదే కావచ్చు. అతడు తనకు పూజనీయుడే కావచ్చు; ప్రబల ప్రత్యర్థే కావచ్చు. ఎప్పుడైనా సరే, ఎవరైనా సరే, ఏమైనా సరే ఒక విసురు విసరడానికి వీలుకనబడితే చూస్తూ చూస్తూ దాన్ని ఆయన విడిచి పుచ్చలేడు.

ఇతరులపై ఛలోక్తులు విసరడమే కాదు; తనపై తానే, వాటిని విసురుకొనగల ప్రజ్ఞాశాలి కూడా ఆచార్య కృపలానీ.

అయితే, ఇతరుల ఛలోక్తులకు —ఉదాహరణకు, గాంధీజీ విసిరే వాటికి—కృపలానీ విసిరేవాటికి ఒక ముఖ్యమైన భేదం కానవస్తుంది.

గాంధీజీ ఛలోక్తులలో మార్దవం వుంటుంది. అవి హృదయాన్ని గాయపరచవు; దాన్ని వికసింపజేస్తాయి; దాన్ని పులకరింపజేస్తాయి. ఇక, ఆచార్య కృపలానీ ఒక విసురు విసిరాడంటే, అది నూటికి తొంభై పాళ్లు గుండెను ములుకువలె దూసుకు పోవలసిందే. అది నవ్వించకపోదు. కాని, దానిదెబ్బ తిన్నవారు నవ్వేనవ్వు ఏడవలేక నవ్వే నవ్వు!

నవ్వించినా, ఏడిపించినా ఛలోక్తి ప్రత్యేకత—దాని విశిష్టత—పది వాక్యాలలో చెప్పవలసిన దాన్ని మూడు ముక్కలలో యిమడ్చడమే; ఎంతటి గభీర సత్యమునైనా సూత్రప్రాయంగా కొట్టివెయ్యడమే.

ఈ దృష్టితో చూచినప్పుడు "ఈయన దయ చేయడం, ఆయన వేంచేయడం ఒక్కటే అట్లీ ప్రకటనలో నిర్దిష్టమైన విషయం" అని రాష్ట్రపతి పేర్కొన్నదానిలో ఎంతో అర్థం యిమిడివున్నదని ఎవరికైనా స్పష్టపడుతుంది.

లార్డ్ వేవెల్ చిత్తశుద్ధిని మనం శంకించనక్కరలేదు. ఆయన ఎప్పుడేమిచేసినా, బ్రిటన్, భారతదేశాల యోగక్షేమాలనే దృష్టిలో పెట్టుకు చేశాడని ఆమోదించడానికి కూడా అభ్యంతరం లేకపోవచ్చు.

అయినా, అమాత్య ప్రణాళికకు వైఫల్య ప్రమాదం సంభవించడానికేమి, తాత్కాలిక ప్రభుత్వం రెండు విభిన్న వర్గాలకు నిత్య సంఘర్షణ రంగంగా పరిణమించడానికేమి, లార్డ్ వేవెల్ చర్యలే ప్రధానంగా కారణ మనడం నిర్వివాదం.

అమాత్య ప్రణాళికను ఆమోదించని వారికే తాత్కాలిక ప్రభుత్వంలో స్థానమిచ్చి ఆ ప్రణాళిక స్పష్టంగా పేర్కొంటున్నప్పటికీ, దాన్ని (ఆ ప్రణాళికను) ఆమోదించని ముస్లిం లీగ్ ప్రతినిధులు తాత్కాలిక ప్రభుత్వంలోనికి రప్పించినవాడు లార్డ్ వేవెల్.

అమాత్య ప్రణాళికను తప్పక ఆమోదించగలమని ముస్లిం లీగ్ వాగ్దానం చేయగా, దాన్ని నమ్మి మోసపోవడమే జరిగిందని అనుకోడానికైనా, లీగ్ కరాచీ తీర్మానం తర్వాతకూడా దాని ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వంనుంచి తొలగించనివాడు లార్డ్ వేవెల్.

ఈ విషమ పరిస్థితిని తొలగించే నిమిత్తం "క్విట్ ఇండియా" కు ఒక గడువును పెట్టబోతే, దానికి (ఇటీవల లండన్‌నుంచి వచ్చిన వార్తలేమి, నేడు వచ్చిన మిస్టర్ కే సీ వ్యాసమేమి నమ్మదగినవైతే, అభ్యంతరం చెప్పినవాడు కూడా లార్డ్ వేవెలే.

ఈ అన్ని కారణాలనుబట్టే భారత సమస్యా పరిష్కారానికి క్రొత్త వైస్రాయి నియామకం అనివార్యమైంది.

ఈ విషయాన్ని ఈ నాటికైనా బ్రిటన్ గుర్తించగలిగినందుకు కాంగ్రెసు సంతోషిస్తున్నదని ఆచార్య కృపలానీ ఛలోక్తికి ఘనం అర్థం చెప్పుకోవచ్చు.

ఈయన పోకడ, ఆయన రాకడ విడదీసిచ్చితే, అట్లీ ప్రకటనలోని తక్కిన విషయాలన్నీ విశదీకరణ కోరదగినవేనని కూడా అర్థం చెప్పుకోవచ్చు.

మాకు కావలసింది క్రొత్త వైస్రాయి కాదు; క్రొత్త వ్యవస్థ; స్వాతంత్ర్య వ్యవస్థ" అని అర్థం చెప్పుకున్నా చెప్పుకోవచ్చు.

ఈ ఛలోక్తిలో ఆలోచించాలే గాని మీకు మరెన్ని అర్థాలైనా తోచవచ్చు.

మాతృభాషలో విద్యాబోధనం

మౌలానా ఆజాద్ ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 23—

"దేశభాషలలోనే విద్యాబోధనం జరగాలి, అయితే యూరోపియను భాషలలో ఒకటి. ఇంగ్లీషు అయితే మంచిది- నిర్బంధంగా చదివేటట్టు చేయాలి, అదైనా ఆధునిక పరిస్థితులలో జాతీయ విద్యా విధానానికి అనుగుణ్యంగా యీ మార్పు జరగాలి" అంటూ భారత తాత్కాలికప్రభుత్వం విద్యాశాఖసభ్యుడు మౌలానా ఆజాద్ నేడు యిక్కడ యు. పి. ప్రభుత్వం స్థాపించిన అరబిక్ పర్షియన్ కమిటీ సమావేశానికి అధ్యక్షుడుగా మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని స్పష్టీకరించాడు.

త్వరలోనే ఆయన రాష్ట్రప్రభుత్వముల విశ్వవిద్యాలయముల ప్రతినిధులను సమావేశపరచి విద్యాబోధనపయోభాషలో జరగాలి అనేవిషయాన్ని నిర్ణయింపబోతున్నామని చెప్పారు.

లక్నో, పాట్నా, నాగపూరు విశ్వవిద్యాలయాలు యీ విషయంలో మార్గదర్శకంగా ఉన్నందుకు, ఆయన అభినందిస్తూ ప్రభుత్వాధికారం భారతీయ హస్తగతంకాగా నూతన పరిస్థితులలో ఇంగ్లీషులో విద్యాబోధనం ఆగత్యంలేదని ఆ భాషలో వ్రాయను, చదువను, మాట్లాడను పరిజ్ఞానం యేర్పడితే చాలునని వక్కాణించాడు.

విద్యావిధానంలో మార్పు రావలసిన ఆగత్యం ఉన్నదనికూడా ఆయన వివరించాడు. భారత ప్రభుత్వసభ్యుడుగా విద్యావిషయాలలో. ముఖ్యంగా ప్రాథమ్య విద్యావిషయాలలో జరగవలసిన సంస్కరణలను గురించిన తన అభిప్రాయాన్ని బలవంతంగా యితరులు అంగీకరించేటట్టు చేయవలెననే భావన తనకేమాత్రంలేదని. బలవంతాన యీప్రభుత్వంలో చేరవలసివచ్చెనని ఆయన తెలియజేశాడు.

1947-48 బొంబాయి ప్రభుత్వం బడ్జెట్

5 లక్షల 93 వేల మిగులు

బొంబాయి, ఫిబ్రవరి 24—

నేడు బొంబాయి అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి మిస్టర్ వైకుంఠ మెహతా 1947-48 బడ్జెటును ప్రవేశపెట్టారు.

ఆదాయం 3891 లక్షల 26 వేలు, ఖర్చు 3885 లక్షల 33 వేలు ఉండునని, 5 లక్షల 93 వేలు మిగులునని అంచనా వేయబడింది.

క్రొత్తపన్నులు లేమి వేయడంలేదని, ఉన్న పన్నులు యెక్కువ చేయడంలేదని ఆర్థికసభ్యుడు ప్రకటించాడు.

ఇండియాపట్ల బ్రిటన్ విధానం

లిబరల్ పక్షంకూడా సమర్థించవచ్చునట

లండన్, ఫిబ్రవరి 22—

ఇండియాపై బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం నిర్ణయాలను, బ్రిటిష్‌వారు ఇండియానుంచి వైదొలగడగు గడువు నిర్ణయంసహా నచ్చేవారంగాక, ఆపైవారం కామన్సుసభలో చర్చ సందర్భాన సుమారు 400 మంది పార్లమెంట్ సభ్యులలోను అధికమైన మెజారిటీ సమర్థించవచ్చునని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో కొన్ని లక్షలమంది ప్రజలకు ప్రాతినిధ్యంవహించే లిబరల్‌పార్టీ సభ్యులు కొలది మందే అయినా ప్రభుత్వాన్ని సమర్థిస్తారని అనుకుంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనను తీవ్రంగా విమర్శించడంలో కన్సర్వేటివ్ ప్రతిపక్ష సభ్యులు సుమారు 200 మంది మిస్టర్ చర్చిల్ అంతను నిలుస్తారని అంటున్నారు. అయితే కన్సర్వేటివులు ప్రభుత్వ నిర్ణయాలను వోటుకు పెట్టాలనే వరకు ఆ విమర్శను సాగించదలచినదీ లేనిది ఇంత వరకు వెల్లడించలేదు,

వీరు ముఖ్యంగా బ్రిటిష్‌వారు వైదొలగడంపై గడువు నిర్ణయించడాన్నే విమర్శించవచ్చునని తెలుస్తున్నది. ఇలాగా వైస్రాయి మార్పు విషయంపై కూడా చర్చ జరగవచ్చు.

గడువు నిర్ణయించడంపై ఎక్కువగా మథన పడుతున్నవారిలో సర్ జాన్ ఆండర్సన్ (మాజీ బెంగాల్ గవర్నర్) ఒకడు. 15 మాసాల లోపుగా ఇండియాలోని ప్రధాన రాజకీయపక్షాల మధ్య ఒడంబడిక కుదిర్చి అధికారాన్ని భారతీయులకు వప్పగించడం అసంభవమని ఈయన వాదం.

కామన్సుసభలో చర్చకు లార్డ్సు సభలో చర్చ ఉపోద్ఘాతమని చెప్పవచ్చు. లార్డ్సు సభ సభ్యులు కామన్సు సభ్యుల వైఖరిని మార్చడం సంభవం కాకపోయినా ప్రభుత్వానికి పరాజయం సంఘటించడానికి అవకాశంవుంది. ఒకవేళ లార్డ్సు సభలో ప్రభుత్వానికి వోటమే కలిగే పక్షంలో కామన్సు సభలో మెజారిటీగల ప్రభుత్వ పక్ష సభ్యులు అందరూకూడా ఏకంకా మానరు.

ప్యారీకంపెనీ వివాదం

మధ్యవర్తి తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 21—

ప్యారీ కంపెనీ ఉద్యోగులసమ్మె పరిష్కారం సందర్భంలో, మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటించారు.—

ప్యారీ కంపెనీ ఎజెంట్లకు, యజమానులకు మధ్య ఏర్పడ్డ వివాదం సందర్భంలో మధ్యవర్తి నివేదిక ప్రభుత్వంవారికి అందినది. కరవుభత్యం విషయంలో, గుమాస్తాల జీతాలు 45 రూపాయలకు పెంచబడ్డవి. కొత్త ట్రేణి ఇప్పుడున్న రూ. 28-8-0 లు చాలునని, ఇకమీదట అయిదు పాయింట్లకు ఒక రూపాయి, అయిదవ నాయంటు నాలుగు అణాలు లెక్కను 1948 లో అములులో ఉన్న విధానాన్నే అనుసరించాలని ఆయన సలహానిచ్చాడు.

గుమాస్తాలు కానివారికికూడా (నౌకర్లుగాక) గుమాస్తాల రేట్లప్రకారమే భత్యాలు ఏర్పాటు చేసారి, ముసైహివాయలకు తక్కువ జీతంగల వారి విషయంలో వారి జీతం అయిదు రూపాయలు పెంచబడింది కాబట్టి భత్యం, పాయింటుకు రెండు అణాలు చొప్పున చాలు.

1947 జనవరి ఒకటవ తేదీనుంచి హెడ్ ఆఫీసు భత్యంగా నెలకు, మూడు రూపాయలు ఆదనంగా ఇయ్యబడును ఇంతవరకు ఏ విధమైన కరవుభత్యము లభించని వారికి గత నవంబరు మాసంనుంచి భత్యాలీయబడును. వారిని 1947 జనవరి ఒకటవ తేదీనుంచి పెర్మనెంటుచేసి హెడ్ ఆఫీస్ భత్యంకూడా మంజూరు చేయబడును.

మధ్యవర్తిచేసిన ఈ పై సూచనలను ప్రభుత్వం వారు అంగీకరించారు

అనకాపల్లిలో శ్రీ కె. ఆర్. కరంత్

అనకాపల్లి, ఫిబ్రవరి 19—

నిన్న అనకాపల్లిలోని గాంధీ ఆశ్రమంలో జరిగినసభలో మద్రాసురాష్ట్ర రెవిన్యూశాఖామంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ ఈ విధంగా ప్రసంగించారు

"మేము మంత్రి పదవులను స్వీకరించి పట్టుమని పది నెలలైనా కాలేదు. ఈ స్వల్పకాలంలో దినదిన గండంగా ఎన్నో ప్రతికూలశక్తులను ప్రతిఘటించి, ఎన్నో అవాంతరాలను దాటుకుంటూ కాంగ్రెసు ప్రణాళిక ననుసరించి ప్రజాక్షేమకరమైన పనులను సాధించాం. 6 నెలలలో జమీందారీ విధానం రద్దునుగురించి శాసనంచేసి అమలు పరుస్తాం. 144 సంవత్సరాలనాటి భూమిశిస్తులను స్థిరపరచే ప్రయత్నం చేస్తున్నాం. మద్రాసురాష్ట్రంలోని జమీందారు లందరుకలిసినా, మమ్ముకొని, లోబరచుకోలేరు ఆహారధాన్యాలను పండించే రైతులకు రక్షణనిచ్చాం. ఇక్కడ రైతులకు హాని కలుగుతున్న పనులేవైనా జరుగుతున్నట్లయితే, నిదర్శనాలతో మాకువ్రాయండి. తక్కిన ప్రాంతాలలోకంటె అనకాపల్లి వర్తకులు ఘుమ్మెక్కువ ఒత్తిడిచేస్తున్నారు. అనకాపల్లిని పెద్దపట్టణకేంద్రంగా చేయాలని మా ఆశయం. విత్తనం నాటిన మరునాటినుంచి మొక్కపెరుగుతున్నదా, లేదా అని నేలను తవ్విచూచే పిల్లలవలె కొందరు శాసనసభ్యులు మమ్ము బహుకాలంనుంచి పరీక్షిస్తున్నారు."

కందులు, మినుగులు సప్లయి

కొరత జిల్లాలకు కేటాయింపు

మద్రాసు, ఫిబ్రవరి 24—

మినుగులు, కందులు, అలచలు మున్నగువాటి పంపకం విషయంలో ఇదివరలోవలెనే రాష్ట్రాన్ని కొన్ని కొన్నివర్గాలుగా విభజించడానికి ప్రభుత్వం వారు నిశ్చయించారట.

ఈ ధాన్యాలను విరివిగా పండించేజిల్లాలలోవాలా కొద్దిగా ఉన్నవి కాబట్టి, ఆదినవ్వుపరకులు కొన్ని

(మిగతా 6 వ కాలంలో)

తన పార్టీసభ్యులపై నాయకుని ప్రచారం కనివినియెరుగని విషయం: శ్రీ కాశేశ్వరరావుగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 24—

శ్రీ కాశేశ్వరరావుగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు:

"శ్రీ ప్రకాశంగారు, తనపై ప్రతిపాదింపబడిన విశ్వాసరాహిత్య తీర్మానసందర్భంలో పార్టీలోని గ్రూపుల ఏర్పాటును గురించి విచారణచేసి, విశ్వాసరాహిత్య తీర్మానానికి అనుకూలంగా సంతకం చేసిన వారిమీద డిసిప్లినరీ చర్యను తీసుకోడంకోసం ఒక కమిటీని నియమించడం చాలా అసహ్యకరమైన పని. ఆ పనికి, ఆయన కార్యవర్గంవారి అనుమతిని పొందలేదు. పార్టీ నిబంధనలలో 10 వ సూత్రం ఆవిధమైన కమిటీ నియామకానికి వర్తించదు. "ఏదైనా ఒక ప్రత్యేక విషయాన్ని గురించి సమగ్ర పరిశోధనచేసి పార్టీ అనుమతిపొందిన తరువాత కొనసాగించడంకోసం ప్రణాళికలను తయారుచేయడానికి ఒక ఉపసంఘాన్ని పార్టీ కార్యవర్గంగాని, నాయకుడుగాని నియమించవచ్చు" అని మాత్రమే ఆ నిబంధన చెబుతున్నది. గ్రూపులను నిషేధించే 29 వ నిబంధన క్రిందికి రాగల గ్రూపులు పార్టీలో లేనే లేవు "ప్రాంతీయమైనవి గాని, మత విభేద సంబంధమైనవిగాని కమిటీలు, గ్రూపులు ఒక ప్రత్యేక రాజకీయ లాభాలకోసం పార్టీలో ఏర్పడకూడదు"ని 29 వ నిబంధన చెబుతున్నది. "ప్రాంతీయ" అంటే, ఆంధ్ర, తమిళ మొదలైనవని అర్థం. మత విభేద సంబంధం అంటే వివరించ నక్కరలేదు ప్రత్యేక లాభాలకోసం గ్రూపులు అంటే, కిసానులు, కార్మికులు, వర్తకులు, భూస్వాములు మొదలయిన వర్గాలని అర్థం. రాజకీయాభిప్రాయాల ప్రచారంకోసం గ్రూపులు అంటే, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్. పది నెలలక్రింద కొందరు శ్రీ రాజాజీకి, మరికొందరు శ్రీ ప్రకాశంగారికి, యింకొందరు శ్రీ ముత్తురంగం మొదలియారుకు వోట్లు ఇవ్వదలచుకొంటే వారిని 29 వ నిబంధనప్రకారం గ్రూపులనడానికి వీలులేదు. వారిని శ్రీ ప్రకాశంగారు వ్యంగ్యార్థం ఉపయోగించుకుంటే, ప్రజా పరిషత్తుకు వారిలోనుంచి అభ్యర్థులను ఎన్నుకుంటే, వారిలో కొందరికి తాను మంత్రి పదవులిస్తే, అది ఆయన దోషమే. ఇప్పుడు కమిటీ నియమింపబడడానికి తగిన కారణం లేదు. ఆ కమిటీవల్ల కలిగే ప్రయోజనం లేదు.

శ్రీ ప్రకాశంగారు బహిరంగసభలలో తన పార్టీసభ్యులనే నిందిస్తున్నారు. ప్రపంచంలోని ప్రజా ప్రభుత్వ చరిత్రలో ఏ పభ్యుడు తన పార్టీ సభ్యులకే వ్యతిరేకంగా ప్రచారంచేయడం అనేదిజరగలేదు. లిబరల్‌పార్టీ మిస్టర్ ఆస్క్విత్ నాయకత్వం అక్కరలేదని తెలిపినప్పుడు, పార్టీ సమావేశంలో చల్లగా చర్చ జరిగింది. లాయిడ్ జార్జి ఎన్నుకోబడ్డాడు. ఆ విధంగానే, కన్సర్వేటివ్ పార్టీవారు ఛేంబర్ లెయిన్‌ను రాజీనామా యివ్వవలసినదని కోరారు. చర్చిల్ ఎన్నుకోబడ్డాడు. ఇటీవలనే లేబర్ పార్టీలో కొందరు మిస్టర్ అట్లీని గురించి అసంతృప్తిని వెల్లడించగా, అతడు పార్టీ సభ్యులలో ఓట్లు తీసుకున్నాడు, వారెన్నడు నియోజకవర్గాలకు వెళ్లి పరస్పరం దూషించుకోలేదు. శ్రీ ప్రకాశంగారికి వ్యతిరేకంగా సంతకాలుచేసినవారు, తీర్మానంలోగాని, వ్రాతలలోగాని విశ్వాసరాహిత్యానికిగల కారణాలను చెప్పలేదు. కారణాలను అంతరంగికంగా, పార్టీ సమావేశంలో చర్చించుకోవచ్చు. ప్రజాస్వామ్యపద్ధతి సూత్రాలన్నిటికి విరుద్ధంగా ప్రవర్తించిన శ్రీ ప్రకాశంగారిపై అఖిల భారత పార్లమెంటరీబోర్డువారు డిసిప్లినరీ చర్యను తీసుకొనితీరాలి. సాధారణ ఎన్నికల సమయాలలో ఒకపార్టీ మరొక పార్టీనిగురించిగాని, విదేశ ప్రభుత్వాన్ని గురించిగాని శ్రీ ప్రకాశంగారు, ఆయన అనుచరులు శ్రీకరంత్, విశ్వనాథం, సూర్యయ్య, బి. ఎస్. మూర్తిగార్లు యిప్పుడు చేస్తున్న ప్రసంగాలు విర్లోభములు కాగలవు. విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకాలుచేసినవారు ఆ తీర్మానానికి కారణమైన పరిపాలనలోని పెద్ద పెద్ద లోపాలను బహిరంగంగా వెల్లడించకూడదని అభిప్రాయపడుతున్నారు.

గాంధీజీ సలహాకు విరుద్ధంగా, శ్రీ ప్రకాశంగారు ప్రజాస్వామ్యసూత్రాన్ని ఆధారంచేసుకుని ఎన్నికలలో నిలిచి, గెలిచి నాయకుడయినాడు. ఆయన, అమెరికా అధ్యక్షునివలె రాష్ట్రంలోని సాధారణ నియోజకవర్గాలచే ఎన్నుకోబడలేదు. ఇప్పుడు పార్టీ సభ్యులలో అధికసంఖ్యాకులు ఆయనలో విశ్వాసంలేదని తెలియజేశారు. సంతకాలుచేసినవారిప్పటికి 117 మంది ఉన్నారు. ఈ సంఖ్య వృద్ధిపొందుతున్నది. విశ్వాసరాహిత్యాన్ని గురించి విచారణచేయడానికి పార్టీసమావేశాన్ని ఏర్పాటుచేయవలసినదని అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆదేశించింది. ఆ ప్రకారం శ్రీ ప్రకాశంగారు ప్రజాస్వామ్య సూత్రాల ననుసరించి, ఓట్లు తీసుకోవాలి. అధికసంఖ్యాకులు ఆయనకు వ్యతిరేకంగా వోటుచేసినట్టయితే, ఆయన తన ప్రధాని పదవిని, నాయకత్వాన్ని విడిచిపెట్టాలి. నియోజకవర్గాల వారి అభిప్రాయంతో ఈ విషయానికి సంబంధంలేదు. ప్రజాభిప్రాయంతో సంబంధం ఉన్నా, రాష్ట్రంలోని 26 జిల్లాలలోగల వోటర్ల అభిప్రాయమే తీసుకోవాలిగాని, సభల తీర్మానాలకు విలువలేదు.

"కాంగ్రెస్ శిక్షణకు బద్ధులము"

ప్రకాశంగారి ప్రచారం విచిత్రం

శ్రీ కళా వెంకట్రావుగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 24—

శ్రీ కళా వెంకట్రావుగారు (యం. యల్. ఏ.) క్రిందివిధంగా ఒక ప్రకటన చేస్తున్నారు

"ప్రధాని ప్రకాశంగారు ఆంధ్రదేశ పర్యటన సందర్భంలో కావిస్తున్న ప్రసంగాలలో కొన్ని విషయాలు పరిశీలింపదగి ఉన్నవి.

ఒక నియోజకవర్గంలోని వోటర్లు, లేదా ప్రజాసామాన్యమే తమ ప్రతినిధులు యేటువంటి శాసన, పాలనావిధానాన్ని అనుసరించవలెనో, పార్టీనాయకుడుగా యెవరిని యెన్నుకోవలెనో నిర్ణయించుకోగలవారు, అప్పడంగా తమ ప్రతినిధులపై ఒత్తిడి తేదగునని ఈ ఉపన్యాసాలలో ప్రజక్తిచేస్తున్నట్లు ద్యోతకమవుతున్నది. ప్రజలనుంచే అధికారం ప్రాదుర్భవమవుతున్న దనే అంశాన్ని ఎవరూ కాదనరు కాని, ఒకనాయకునే, అతను యెంతగొప్పవాడైనా, నాయకుడుగా ఉంచవలెనని ప్రజలు కోరవలెనని ప్రోత్సాహపరచడం ఆధునిక ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వసూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తున్నది.

కాంగ్రెస్ టికెటు అభ్యర్థులుగా నియమింపబడిన వారు కాంగ్రెస్ కార్యవిధానాన్ని అనుసరించవలెననే కాకుండా, వారు సత్ప్రవర్తనతో ఉండవలెనని కూడా ఈ ఉపన్యాసాలలో కోరుతున్నట్లున్నది. ప్రజలు కాంగ్రెస్ సంస్థపట్ల అభిమానంతో తమవోట్ల నిచ్చారుగాని, వ్యక్తులకియ్యలేదు ఎన్నుకొనబడిన సభ్యులుకూడా ఆ సంస్థపట్లనే భక్తితగిలి ఉండాలి. ఈ అంశాన్ని లక్ష్యంచేయనప్పుడు ప్రజలు పేరు, కాంగ్రెస్ సంస్థ పేరు అని చెప్పవలసి వస్తుంది. దాంతో ఆ సంస్థకు, శిక్షణకూడా వ్యక్తి చెప్పవలసిందే

ప్రకాశంగారు విధితంగా సర్వాంగీకృత కార్యవిధానానికి ప్రతికూల ప్రవర్తిస్తుంటారు. ఈ సందర్భంలో వెనకటి గాథ ఒకటి జ్ఞాపకం చేయవలసివస్తున్నది 1930 లో ఉప్పుసత్యాగ్రహం ప్రారంభించే ముందు కాంగ్రెస్ శాసనసభ్యులందరను రాజీనామా చేయగోరారు. అప్పుడు ప్రకాశంగారు వెంటనే గాకుండా, పదిహేనురోజుల తరువాత ఢిల్లీ అసెంబ్లీసభ్యత్వానికి రాజీనామాపెట్టారు. కాంగ్రెసువద్దన్నా ఊరుకోక, స్వతంత్ర అభ్యర్థిగా తిరిగి యెన్నుకోబడినారు. కాంగ్రెస్ శిక్షణ విషయంలో ఆయన ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని మాత్రం మార్చుకోవలెనని కోరుతున్నాము.

రెండో విషయ మేమంటే, ఆయన పార్టీలోని వారు, కొందరు సభ్యులు తన అభివృద్ధి సూచక కార్యవిధానాలకు ప్రతిబంధకంగా ఉన్నారని నిందిస్తున్నారు. అయితే, ఆ విధానా లేవో పరిశీలిద్దాము.

ఆహార శాఖావిధానం విషయంలో అభిప్రాయభేద మేమీలేదు. అయితే, కొందరు పార్లమెంటరీ కార్యదర్శులుమాత్రం జిల్లాలలోని ఆహార సంఘాల ఏర్పాటుసందర్భంలో చేసిన సమన విషయంలో విమర్శకు గురికావలసి ఉంటుంది.

ఇక మద్యనిషేధం అందరూ కావలెనంటున్నదే. అందరు అది సర్వత్ర వ్యాప్తి కావలెనని కోరుతున్నారు.

ఖాదీ విషయంలో పార్టీవారిలో ప్రతికూలంగా ఉన్నవా రెవరూ కనిపించలేదు. సావంటివాళ్లకు ఆ విధానం అంటే, అమిత అనురక్తికూడాను. అయితే యింకా యెక్కువ చేయలేకపోవడం తప్పితే, యేమీ ఆక్షేపణలేదు. అయితే, కొందరు మిత్రులకు మరకట్టుక్కను రద్దుచేయడం యిష్టంలేదు. ఈ విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకులలోనే భేదాభిప్రాయాలున్నవి. అటువంటప్పుడు, పార్టీలోని కొంద రావిధంగా ఉన్న కారణాన వారిని మిల్లుయజమానుల ఏజెంట్లనడం ధర్మంకాదు. తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్ నాయకులనే ఆ మాట అనవలసి ఉంటుంది.

జమీందారీలను రద్దుచేయవలెనని అందరూ అంగీకరించిందే. అయితే, 1802 నాటిరేట్లను ఆచరణలో పెట్టడం దుస్సాధ్యమని కొందరు భావిస్తున్నారు. సావంటివారు బిల్లు ఉద్దేశాన్ని బలపరిచారు. ప్రధాని మమ్ములను అందుకు అభినందించారు కూడా.

అటువంటప్పుడు, ప్రజలను మోసపుచ్చడమనేది యెక్కడ? పార్టీ సభ్యులుగా బందిఖానాలు నడిచేటట్లు చేశాము. మేము మాత్రం సారథి స్థానంలో లేము. ఇప్పుడు నాయకత్వంలో మార్పు రావలెనని కోరడం ప్రజాక్షేమ కార్యాలను సరిగా నిర్వహించడంలేదనే మాటేలేదు. అయితే, పరిపాలనా పద్ధతులు కొన్ని మాత్రం మాకు అసూతంగా కనిపించినవి అవి చక్కబడేటట్లు చేయడం మా విధి. వాటినిగురించి పార్టీ సమావేశంలో చర్చించవలసిందేగాని మైదానంమీదకాదు. నాయకుడెవరైనాసరే కాంగ్రెస్ కార్యవిధానాచరణ తప్పదు కాంగ్రెస్ పేరు, ప్రజలు వేసుకొన్నారు. ప్రజలు కాంగ్రెసునే నమ్ముతున్నారుగాని వ్యక్తులనుకాదు. ఆ వ్యక్తులైనా తమపేరు ప్రతిష్ఠలు దక్కవలెనంటే కాంగ్రెసు కార్యవిధానాన్నే అనుసరించాలి కాంగ్రెస్ చిరస్థాయిగా ఉండవలెనంటే కాంగ్రెస్ నాయకత్వంలో విశ్వాసం కలిగివుండాలి. అప్పుడే బ్రిటిష్‌వారు యీ దేశాన్ని విడిచిపోగలరు భారత దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుంది.

మేము విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకం చేసినవార మందరము కాంగ్రెస్‌పట్ల, కాంగ్రెస్ శిక్షణ, కార్యవిధానాలపట్ల భక్తిగల్గి ఉంటామని దృఢంగా చెప్పగలము.

కాంగ్రెస్ అధికారులు, పార్టీవారు ప్రకాశంగారి నాయకత్వాన వారి మంత్రివర్గమే ఉండవలెనంటే వారికి మేము సర్వవిధాలా తోడ్పడుతూ ఉంటాము. అలా కావని వారు నిర్ణయిస్తే ప్రకాశంగారు అందుకు అంగీకరించవలెను అంగీకరించక ఆయన భిన్నమార్గాలను అవలంబిస్తే, ప్రజలు ఆయననే వరించవలెనో, కాంగ్రెసును వరించవలెనో నిర్ణయించవలసి ఉంటుంది.

(4 వ కాలం తరువాయి)

విత్తిత కొరత జిల్లాలకే కోటా యిస్తారట.

శనగల విషయంలో, చాలాభాగం పైరాష్ట్రాలనుంచి రావలసిందే కాబట్టి దిగుమతైన సరుకంతా కొరతజిల్లాలకే కేటాయింపబడునట. సాధారణంగా మినుగులు, కందులు సప్లయి చేసే సి. పి. రాష్ట్రం, ఇతర సంస్థానాలలో పంట సరిగా లేనందున వారు ఈ ఏటికి ఇంపవరిమా ఎటకు సప్లయి చేయలేకున్నారట.

కాంగ్రెసు పార్టీలలో ముఠాలు

రాష్ట్రపతి కృపలానీ ఖండన

అలహాబాదు, ఫిబ్రవరి 23—

నిన్న ఇక్కడ ప్రారంభమైన రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్ష, కార్యదర్శుల సభను ప్రారంభిస్తూ రాష్ట్రపతి కృపలానీ ఇచ్చిన ఉపన్యాసంలో (ఉపన్యాసం వేరొకచోట ప్రచురిస్తున్నాము- ఎడిటర్) మాతృసంస్థకు దోహదకరంగా వున్నట్టు యితర కాంగ్రెసులో అంతర్వర్గాలున్నా, హానిలేదని వివరించి ఇంకా ఇలా అన్నాడు:

"ఇంతమాత్రంచేత కాంగ్రెసువర్గా లుండవచ్చునని, అది ఆక్షేపణకరం కాదని కాంగ్రెసువాదులు తలంచరాదు.

"ఈ వర్గాలు సంకుచితాభిమానాలకులోనై, కాంగ్రెసుపట్ల తమకుగల విధ్యుక్తధర్మాల్ని విస్మృత్యం చేయడం జరిగినపుడుమాత్రం, అది ఉండవ్యంకాదు.

"దురదృష్టవశాత్తు నేడు కాంగ్రెసులో జరుగుతున్న దిదియే. నాయకుల మధ్య గల వ్యక్తి విభేదాలు, వారి అనుయాయులలో భేదాభిప్రాయాలు కలిగించడం ద్వారా, కాంగ్రెసుకే కళంకం తెస్తున్నవి.

"పలుకుబడిగల వ్యక్తులు, కొంతమంది సభ్యులను చేర్చుకొని. వారికి తాము నాయకులు కావడం పార్టీలకంటె కూడా ప్రమాదకరమైన విషయం. వీరికి ఒక మాత్రమంటూ ఏదీ లేదు; కేవలం అధికారంపై వ్యామోహమే.

"స్వదేశంలో వచ్చిన సాంప్రదాయాలకన్నా నైతేనేమి, విదేశ ఆచారాలనుబట్టి [illegible] పార్టీలలోను, వర్గాలలోను కొన్ని ముఠాలను (క్లిక్) ఏర్పరుచుకోడానికి మనం అలవాటు పడ్డాము.

"సాంఘికంగా మనకుగల వర్ణవ్యవస్థే [illegible] కీయాలలోనికి దిగుమతి చేసుకొన్నాము. ఏ [illegible] సాంప్రదాయాలను, ఆచారాలనైతే దూని [illegible] సమైక్యతను సాధించడానికి కాంగ్రెసు [illegible] ఇంతవరకూ విలచిందో, అటువంటి [illegible] దాయాలే కాంగ్రెస్‌కు ఇప్పుడు [illegible] కాంగ్రెసుకు కళంకం ఆపాదిస్తూ, [illegible] విశీర్ణంచేస్తున్న ఈ దుష్టశక్తులను ఎలా [illegible] మానవలెనో ఆలోచించి, నిర్ణయించదగిన [illegible] మీపై (రాష్ట్రీయ కాంగ్రెసు కార్యకర్తలపై) ఉన్నది."

రాష్ట్రీయ విద్యార్థి కాంగ్రెస్ తృతీయవార్షిక సమావేశం

తుది పోరుకు సిద్ధపడాలని [illegible]

మద్రాసు, [illegible]

"యావత్తు ఆసియాఖండం [illegible] సాహంతో, వివిధ వంచలనా [illegible] ఉన్నది. భావి ప్రపంచ నిర్మాణంలో [illegible] అత్యంత ప్రధానమైన స్థానము [illegible] అంతర్జాతీయ యువజన [illegible] భారతీయ, చైనా యువకుల [illegible]" అని [illegible] కాంగ్రెస్ మహాసభ [illegible] కోత్సవ సమయంలో విద్యార్థి కాంగ్రెస్ [illegible] రామకృష్ణసిన్హా ప్రారంభోపన్యాసం [illegible]

భారత విద్యార్థి కాంగ్రెస్ [illegible] శ్రీ ఎమ్. ఎస్. అప్పారావుగారు [illegible] వహించారు.

స్వాతంత్ర్య సముపార్జనకు [illegible] అంతిమ పోరాటానికి విద్యార్థులందరు [illegible] కావాలని సభవారు హెచ్చరించారు.

రామకృష్ణ సిన్హా [illegible] అన్నారు:— "అంతర్జాతీయకర్తవ్యం [illegible] కాకూడదు, రాబోయే అంతర్జాతీయ [illegible] మహాసభలో భారతీయ విద్యార్థులు, చైనా [illegible] ముఖ్యస్థానాన్ని ఆక్రమిస్తారు."

"కమ్యూనిస్టులు అదన్ను [illegible] భారత దేశానికి గొప్పద్రోహం చేశారు. [illegible] 1942 నాటి విప్లవాలను [illegible] వారికి అర్హతలేదు.

"సంస్థానాధీశులు యుగధర్మం గుర్తించి ప్రవర్తించడం మంచిది.

సభాధ్యక్షుడు ఎమ్. ఎస్. అప్పారావుగారు మాట్లాడుతూ కర్షకులకు, కార్మికులకు ఇతరులతో సమాన స్థాన మేర్పడేటట్లు. దేశపునర్నిర్మాణం సాగాలని, రాబోయే తుదిపోరుకు విద్యార్థులందరు సిద్ధపడాలని, పునర్నిర్మాణ కార్యక్రమం, విద్యార్థి కాంగ్రెస్ విధానంలో ఒక భాగమని వచించారు.

వయోజనుల ఓటిగు హక్కు సూత్రాన్ననుసరించి ఎన్నికలు జరిపి ప్రజాప్రభుత్వ ఏర్పాటు చేయాలని, ప్రజాకాంటకమైన ఆర్డినెన్సు తొలగించాలని, బోస్ సేనలను విడుదలచేయాలని. కాలేజీల విధానాలను మార్పుచేయాలని [illegible] తీర్మానించారు.

పహాదోపుట్టంలో రోజు కొకగ్రామం

మహాత్ముని తూర్పు బెంగాల్ పర్యటన

దార్ కృష్ణపూర్ (త్రిపుర, ఫిబ్రవరి 22—

గాంధీమహాత్ముడు నేడు ఉదయం 8-30 గంటలకు దార్‌కృష్ణపూర్ గ్రామానికివచ్చి చేరారు. కమలాపూర్ నుంచి మూడుమైళ్లు నడిచివచ్చారు.

గాంధీమహాత్ముని పర్యటన తిప్పరాలో దాదాపు ముగిసినట్లే చెప్పవచ్చు. ఈ పర్యటనలో హైంచార్ చివరిగ్రామం. అక్కడ ఒకవారం రోజులుంటారు. ఆ తరువాత రోజు కొకగ్రామం చొప్పున రెండు మాసాలు పర్యటన చేస్తారు.

"కాంగ్రెస్‌లో అంతర్వర్గాలున్నా అవి ద్రోహదకరాలైతే హానిలేదు"

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో రాష్ట్రపతి కృపలానీ అభిభాషణ

అలహాబాద్, ఫిబ్రవరి 22—

రాష్ట్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమ ప్రధానులు. వీరి సమావేశం నేటిమధ్యాహ్నం ఇక్కడ ప్రారంభమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ దీని కధ్యక్షత వహించారు. ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీ శంకర్‌రావు దేవ్, ఆచార్య జుగల్ కిశోర్ కూడా హాజరయారు.

ఆచార్య కృపలానీకి కొంచెం అస్వస్థతగా వున్నప్పటికి ఆయన సుమారు 45 నిమిషాలసేపు సమావేశంలో ఉపన్యసించారు. పిమ్మట ఆచార్య కృపలానీ విశ్రాంతి తీసుకోడానికి వెళ్ళిపోవడంవల్ల నేటి సమావేశానికి శ్రీ శంకరరావుదేవ్ అధ్యక్షత వహించారు.

దర్భాంగ రాజమందిరంలో నేడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆచార్య జె. బి. కృపలానీ కాంగ్రెస్ సంస్థలోపల లోపాలను రూపుమాప వలసిందని ఆవేశపూరితమైన విజ్ఞప్తిచేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ సందర్భంలో మనమంతా మన హృదయాలను ఒక సారి శోధించి చూచుకోవలసివున్నది. కాంగ్రెసు సంస్థలోకి ఏదైనా లోపం ప్రవేశించి వచ్చిందంటే ఆలోపం మన అందరిదీ అవుతుంది. అంతేగాని దానికొరకు కాంగ్రెసులోని వారినిగాని, వర్గాలనుగాని నిందించి ప్రయోజనం లేదు.

"కాంగ్రెసులో వివిధ వర్గాలుండడంవల్ల హాని లేదు. కాని ఈ వర్గాలన్నీ మాత్రం కూడా కాంగ్రెసు ఆదర్శాలకు కట్టుబడి పనిచెయ్యాలి. అంతేగాని అంతర్వర్గం ఘర్షణ [illegible] వుండకూడదు. కాంగ్రెస్ వ్యవహారాలను స్థానిక నాయకులు [illegible] వాటిని స్వయం సమృద్ధములుగా, [illegible]గా వుండగలిగేటట్టు చెయ్యడానికి [illegible] చెయ్యాలి"

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రారంభోపన్యాసం తరువాత, సమావేశంవారు నిర్మాణ కార్యక్రమాన్ని సమగ్రంగా ఆచరణలో పెట్టడాన్ని [illegible], కాంగ్రెస్ పునర్నిర్మాణం విషయమై [illegible] కాంగ్రెస్ సంఘం చేసిన సూచనల గురించి ఆలోచించడానికి రెండు ఉపసంఘాలను నియమించారు. రేపు మధ్యాహ్నం ఈ సూచనలను అందజెయ్య వలసిందని [illegible] కోరడమైనది. వాటిపై రేపటి సమావేశంలో చర్చ [illegible].

కాంగ్రెసు చరిత్రలో ఇటువంటి సమావేశం [illegible] ఇదే ప్రథమం. కాంగ్రెస్ సంస్థ [illegible]క్రమం, ముఖ్యంగా నిర్మాణ కార్యక్రమం [illegible] సంబంధించి రాష్ట్ర, జిల్లా, ప్రాథమిక కాంగ్రెస్ సంఘాలు నిర్వర్తించవలసిన విధులను [illegible] అంశాలు చర్చించబడ్డవి.

[illegible] క్రిందట కాంగ్రెస్ అధ్యక్షుడు [illegible] సర్క్యులర్ సమర్పించిన కాంగ్రెస్ [illegible], రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు [illegible] వుండవలసిన పరస్పర సంబంధాలను [illegible] యీ సమావేశంలో దీర్ఘంగా చర్చించడం [illegible] ప్రెస్ ఆఫ్ ఇండియా ద్వారా [illegible]. ఈ సందర్భంలో విషమపరిస్థితిలో [illegible] ప్రతిష్టంభన తప్పనిసరిగా ఏర్పడగల [illegible] మంత్రివర్గం విషయం, విషమ పరిస్థితిని [illegible] ఒరిస్సా మంత్రివర్గం విషయం [illegible] ప్రత్యేక ప్రాముఖ్యం వహించాయని [illegible] తెలుస్తున్నది.

కాంగ్రెస్ మంత్రివర్గాలకు, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు మధ్యవుండవలసిన పరస్పర సంబంధం విషయమై కాంగ్రెస్ అధ్యక్షుని సర్క్యులర్‌లోని సూచనల కనుగుణంగా యీ సమావేశంలో ఒకతీర్మానం ఆమోదించబడవచ్చునని భావించబడుతున్నది.

కాంగ్రెస్ సంస్థలో అంతర్వర్గాలు ఏర్పడకున్న గురించి, కాంగ్రెస్‌నిర్మాణ కార్యక్రమాన్ని గురించి కూడా విపులంగా చర్చించినట్టు తెలుస్తున్నది

ఈ మూడు రోజుల సమావేశం జరుగుతున్న దర్భాంగ రాజమందిరాని కొక చరిత్రప్రాముఖ్యం వున్నది. ఈ కోటలోనే 1888 వ సంవత్సరంలో నాలుగవ అఖిలభారత జాతీయ కాంగ్రెస్ మహాసభ జరిగింది. ప్రస్తుతం దర్భాంగ రాజమందిరం వున్నస్థలాన్ని నాలుగవ కాంగ్రెస్ మహాసభ జరపడానికి వీలుగా 1888 లో దర్భాంగ మహారాజా శ్రీ లక్ష్మీశ్వర్‌సింగ్ దగ్గర కొన్నారు.

ఈ సమావేశానికి మామూలుగా రావలసిన ప్రతినిధులు కాక, హిందూస్థానీ తాలీమీ సంఘానికి చెందిన శ్రీ జె రామచంద్రన్, కస్తూర్బాగాంధి విద్యాలయానికి చెందిన శ్రీ ధీరేన్ మజుందార్, అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘానికి చెందిన శ్రీ జె. సి. కుమారప్ప, గోసేవాసంఘానికి చెందిన శ్రీ ఆర్. డి. రానకా, శ్రీ ఎస్. జాజూ, శ్రీ ఆర్. ఆర్. దివాకర్. డాక్టర్ ప్రపుల్లచంద్ర ఘోష్, శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం, శ్రీ దివాన్ చమన్‌లాల్ ప్రభృతులుకూడా ఆహ్వానింపబడ్డారు.

"ప్రజాశక్తిని జాగరితం చేయండి"

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల రెండవనాటి సమావేశంలో తీర్మానం

అలహాబాద్, ఫిబ్రవరి 23—

నేడు జరిగిన రాష్ట్రకాంగ్రెస్ సంఘాధ్యక్షులు, కార్యదర్శుల రెండవనాటి సమావేశంలో, దేశంలోని కాంగ్రెస్‌వాదులు నిర్మాణకార్యక్రమాన్ని సమగ్రంగా ఆచరణలో పెట్టడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చించారు. ఈవిషయమై ప్రత్యేకంగా ఆలోచించడానికి నిన్న నియమింపబడిన ఉపసంఘంవారు నేటి ఉదయం తమ సూచనలను సమర్పించారు. వాటిపై చర్చ జరిగింది. ఈ విషయమై ఒక తీర్మానం రేపటి సమావేశంలో ఆమోదించబడుతుందని తెలుస్తున్నది.

కాంగ్రెస్‌సంస్థ పునర్నిర్మాణం విషయమై ఆలోచించడానికి నియమించబడిన రెండవ ఉపసంఘంవారు చేసిన సూచనలపై కూడా రేపటి సమావేశంలోనే చర్చ జరుగుతుంది.

ప్రజాబాహుళ్యంతో ఇతోధిక సన్నిహితత్వం ఏర్పరచుకునే నిమిత్తం అవలంబించవలసిన కార్యక్రమం విషయమై నేటి సమావేశంలో ఈ క్రిందితీర్మానం ఆమోదించబడింది:—

"భారతదేశంలో విదేశీయుల పరిపాలన అంతమయే ముహూర్తం ఆగమించింది గనుక, భారత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ సభలు, సమావేశాల ద్వారాను, ఇతర నిర్మాణకృత్యాల ద్వారాను ప్రజాసౌభాగ్యం కోరి, వారి అవసర సమస్యల పరిష్కారానికి తోడ్పడే విధంగా వారిలో వికాసం కలిగించి, ప్రజాశక్తిని పేకరించి, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని ద్విగుణీకృతమైన శ్రద్ధతో ఆదరణలోనికి తీసుకువచ్చే గురుతరబాధ్యతను తన రాష్ట్ర, జిల్లా, ప్రాథమిక సంఘాలపై వుంచుతున్నది. ఈ విషయంలో దృఢకరమైన చర్యను తీసుకుంటూ తాము నిర్వహించినదానిని గురించి తరచు అఖిలభారత కాంగ్రెసు సంఘానికి నివేదికలను పంపవలసిందని ఈ రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంవారు వివిధ కాంగ్రెసు సంఘాలను కోరడమైనది."

ఖాన్‌పూర్ సంఘర్షణలు

20 మంది మరణం

బెలూర్‌ఘాట్, ఫిబ్రవరి 22—

రెండు వంతుల పంట రైతుదేవన్న ఉద్యమం సందర్భంలో కమ్యూనిస్టుల నాయకత్వాన్ని ఈ మధ్య తూర్పు బెంగాలులో ఖాన్‌పూర్ గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల సందర్భంలో ఇరువురు స్త్రీలతో సహా ఇప్పటికి ఇరవైమంది మరణించారు. జిల్లా మేజిస్ట్రేటు వైద్య సహాయంతో బెలూర్‌ఘాట్ వచ్చారు.

ఇతర వైద్యులుకూడా ఖాన్‌పూర్ వచ్చి గాయపడ్డవారికి చికిత్సచేశారు.

ఆత్రేయ నది పడమటి తీరాన్ని సైదపూర్ మున్నగు గ్రామాలలో దోపిడీలు ప్రారంభమైనవని తెలుస్తున్నది.

గాంధీ-ఫజ్లుల్‌హక్ సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 23—

బెంగాల్ మాజీ ప్రధాని మిస్టర్ ఏ. కె. ఫజ్లుల్ హక్ గాంధీ మహాత్ముని చాంద్‌పూర్‌లో ఫిబ్రవరి 27వ తేదీ కలుసుకొని మాట్లాడ నిర్ణయించుకున్నారు.

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 23—

చైనాలో భారతీయ రాయబారిగా నియమించబడిన మిస్టర్ కె పి. ఎస్. మీనన్ చైనా ప్రయాణం ఈ నెల 28 వ తేదీకి వాయిదావడ్డది.

అట్లీ ప్రకటన

"డాన్" పత్రిక వెకిలిసంతోషం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 21—

ముస్లిం లీగ్ పత్రిక "డాన్" మిస్టర్ అట్లీ ప్రకటనపై యీ విధంగా వ్యాఖ్యానం చేసింది:

"అట్లీ ప్రకటన చదువుతూవుంటే, అది భారత సమస్యా పరిష్కారానికి కొత్త ప్రయత్నమని ఎవరికైనా అనిపించకపోదు.

"సమైక్య భారతదేశానికి ఏకరాజ్యాంగ విధానాన్ని రచించడ మనేది కేవలం ఊహాస్వప్నమని ముస్లిం లీగ్ పదే పదే ఖచ్చితంగా చెప్పిన విషయాన్ని ప్రధాని అట్లీ, ఆయన సహచరులు గుర్తించినట్లు కనిపిస్తుంది.

"అట్లీ ప్రకటనలోని 10వ పేరా ప్రాముఖ్యం ఇది— మే 16 వ తేదీ ప్రకటనలోని షరతుల ప్రకారం ప్రస్తుత ప్రజాపరిషత్తు తగినంతగా ప్రాతినిధ్యం కలది కాదు. అందుచేత, ప్రస్తుత ప్రాతిపదికపై ప్రజాపరిషత్తు చేస్తున్న కృషి నిష్ఫలం కాగలదు.

ఒక గడువులోగా భారతప్రభుత్వాధికారాన్ని భారతీయులకు అప్పగించగలమనీ, 10 వ పేరాతో పాటు 13 వ పేరాను చేర్చి, అధికారాన్ని మార్పిడిచేసిన వివిధ ప్రతినిధులతో బ్రిటిష్ ప్రభుత్వం వేర్వేరుగా ఒడంబడికలు చేసుకోగలదనీ మిస్టర్ అట్లీ చేసిన సూచనలు ముస్లిములకు ఆమోదకరమైనవి. ఇంతకంటె బ్రిటిష్ ప్రభుత్వం తన సూచనలను స్పష్టంగానే, ముస్లిం మెజారిటీ ప్రాంతాలలో లీగ్‌తోనూ. హిందూ మెజారిటీ ప్రాంతాలలో కాంగ్రెస్‌తోనూ ఒడంబడికలు చేసుకోగలమనే ప్రకటించి వుండవలసింది."

తాత్కాలిక ప్రభుత్వానికి సంబంధించిన భాగాన్నిగురించి "డాన్" యీ క్రింది విధంగా ప్రకటించింది:

"తాత్కాలిక ప్రభుత్వంనుంచి లీగ్ మంత్రులను పంపివెయ్యాలనే పండిట్ నెహ్రూ ప్రభృతుల విన్నపాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించక పోవడమేకాక, దానిని గమనించనైనా గమనించక పోవడం, కాంగ్రెస్‌నే దెబ్బతియ్యడం."

"టైమ్సు ఆఫ్ ఇండియా"

బొంబాయి, ఫిబ్రవరి 21—

లేబర్ ప్రభుత్వం అతి తీవ్రమైన చర్యను తీసుకొన్నదని, ఈ చర్యను అందరు, తుదకు భారతదేశంలోని వారందరుకూడా ఆమోదించక పోవచ్చును, అయినప్పటికీ ఈ చర్యవల్ల చాలా ప్రయోజనాలు సిద్ధించగలవని వివరిస్తూ నేడు "టైమ్సు ఆఫ్ ఇండియా" పత్రిక బ్రిటిష్ ప్రధాని ప్రకటనను వ్యాఖ్యానంచేస్తూ సంపాదకీయం వ్రాసింది.

బ్రిటిష్ ప్రభుత్వం ఇప్పుడు చేసిన ప్రకటనవల్ల దాని చిత్తశుద్ధిపై అందరికి అనుమానరహితం కాగలదనికూడా ఈ పత్రిక వివరిస్తూ, ఇప్పటికైనా భారత రాజకీయవాదులు తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించడం సముచితమని హెచ్చరించింది.

"నేషనల్ స్టాండర్డ్"

బొంబాయి, ఫిబ్రవరి 21—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటనపై "నేషనల్ స్టాండర్డ్" పత్రిక ఇలా సంపాదకీయం వ్రాసింది.

"1942 లో "పోస్టు డేటెడ్ చెక్" అని కాంగ్రెసు నిరాకరించిన చెక్కు ఇప్పుడు సరియైన తేదీతో పంపబడింది. నేటినుంచి అది 16 నెలల తరువాత మార్చుకొనడానికి వీలుగల "డిమాండు డ్రాప్ట్". 16 నెలల తరువాత స్వతంత్ర భారతావని అవతరిస్తుంది. యూనియన్ పతాకం పీడపడకుండా, ఇంపీరియలిస్టు దోపిడీగాండ్రకిక చిక్కకుండా, ఇక్కడే స్వాతంత్ర్యం ఇక్కడే మన వతిష్ట, ఇక్కడే మనలక్ష్యసిద్ధి."

"ఈ మహత్తర ఆనందకరంగాలలో 16 నెలలో 16 రోజులవలె గడిచిపోగలవు. భారతీయులు ద్విగుణీకృతోత్సాహంతో తమలోగల విభేదాలను విస్మరించుకొని. ఆనాటికి బాధ్యతను స్వీకరించడానికై సమైక్యతతో ముందుకు రాగలరని ఆశిస్తున్నాము.

"సరియైన సమయంలో బయటపడి, ఒక తేదీని నిర్ణయించడంద్వారా, భారతస్వాతంత్ర్యానికి హామీ నివ్వడంద్వారా, సందేహాలకు అవకాశ మివ్వక పోవడంద్వారా మానవజాతిలో బ్రిటన్ అనుపమ ఖ్యాతి నార్జించుకున్నది."

"హిందూస్థాన్ స్టాండర్డ్"

కలకత్తా, ఫిబ్రవరి 21—

మిస్టర్ అట్లీ ప్రకటనపై వ్యాఖ్యానంచేస్తూ హిందూస్థాన్ స్టాండర్డ్ పత్రిక ఇలా వ్రాసింది:—

"ఫలానా తేదీనాటికి ప్రభుత్వాధికారాన్ని అప్పగించగలమని బ్రిటన్ ప్రకటించడంవల్ల భారతీయులు మోసపోరని ఆశిస్తున్నాము.

"ఒక తేదీని నిర్ణయించడం ముఖ్యమైనదే అయితే ఇందుకు అవసరమైన చర్యలను తీసుకొనడం ద్వారా శాంతియుతంగా ప్రభుత్వాధికారాన్ని అప్పగించడానికి అనువైన పరిస్థితులను కల్పించడానికి మారుగా అల్లకల్లోలాన్ని రెచ్చగొట్టడానికే ఈ ప్రకటన దోహదమిస్తున్నది.

"ప్రస్తుతంవున్న కేంద్ర ప్రభుత్వాధికారాలు కేంద్ర ప్రభుత్వానికేగాక కొన్ని ప్రాంతాలలో గల రాష్ట్రీయ ప్రభుత్వాలకు కూడా అప్పగించగలమని ఈ ప్రకటనలో బ్రిటన్ పేర్కొనడం ద్వారా, ఇండియానుంచి వైదొలగేలోగా, రాజకీయంగా ఇండియా సమైక్యతను ఛిన్నాభిన్నం చేయవలెనిందన్నమాట. అంతేకాక ఇట్టి షరతుపై శాంతియుతంగా అధికార స్వీకరణం అనేపేరుతో రాజకీయంగా విధ్వంసనాన్ని ఆహ్వానించేకంటే, భారతదేశం విప్లవజ్వాలలను రగుల్కొల్పడమే శ్రేయస్కరం."

విదేశాలలో ఉన్నత విద్య:

విద్యార్థి వేతనాల విధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

భారతీయ విద్యార్థులను ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు పంపడం విషయంలో విద్యార్థి వేతనాల విధానాన్ని పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వంవారొక ప్రత్యేక సంఘాన్ని నియమించారు.

"ప్రజాప్రభుత్వమేగాని ప్రకాశం ప్రభుత్వం అనేదిలేదు"

ఆంధ్రదేశ పర్యటనలో ప్రధాని ఉద్ఘాటన

గుడివాడ, ఫిబ్రవరి 22—

మద్రాసు ప్రధాని శ్రీ ప్రకాశంగారు నేటి ఉదయం శ్రీ బి. ఎస్. మూర్తి, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, మాగంటి అంకినీడు గార్లతో యిక్కడికి వచ్చారు. గొప్ప బహిరంగసభ ఏర్పాటు చేయబడినది. పదివేలకుపైగా జనులు హాజరయినారు. జిల్లా కలెక్టరు, తదితర ఆఫీసర్లుకూడ మాట్లాడారు. సభలో శ్రీ ప్రకాశంగారు యీ విధంగా మాట్లాడారు:

"నేను విజంగా పడిపోతానని మీకు బెంగపెట్టుకుంటారేమోనని, అటువంటి భయమేమీ వద్దని మీకు చెప్పడానికే నేను మీ వద్దకు వచ్చాను. సంజీవిని పోసినా, నా మంత్రివర్గం బ్రతకదని, నేను పడిపోయినానని పత్రికలు ఘోషిస్తున్నవి. దీనిని చూచి నవ్వుకుంటున్నాను నా అస్తి పోతుందని దిగులా? నేను ద్రోహబుద్ధితో సంచరిస్తున్నానని భయమా? ద్రోహబుద్ధితో ప్రవర్తిస్తే, ఎవరికి చెప్పకుండానే నా మంత్రివర్గం నశిస్తుంది. దేశంలో అన్నానికి, గుడ్డకు యింత కరువు వుండగా నేను ఏవిధంగా పరిపాలన చేయగలనా అని కొందరు నన్ను హేళనచేశారు ప్రజాబలం వున్నదని నాకు తెలుసు. బ్లాక్ మార్కెట్టులను పట్టుకోడానికే నేను ప్రయత్నిస్తున్నాను. బ్లాక్‌మార్కెట్టుల వల్ల కావలసినంత అన్నం, బట్ట ఉండికూడ కరువు అనుభవిస్తున్నాం.

"ఖాదీప్రణాళిక విషయంలో గాంధీజీ ఆశీర్వచనం పొందాను. ఆయనవద్దనుంచి మూడు గొప్ప ఉత్తరాలు నాకు చేరినవి. నా టెక్స్‌టయిల్ విధానాన్ని పత్రికలు విమర్శించినవి. గాంధీజీ లేఖలను పార్టీ సమావేశంలో చదివి వినిపించాను. కొంత కాలానికి పత్రికలలో ప్రకటన చేస్తాను. కొద్ది కాలంలోనే జమీందారీ బిల్లు సమర్పిస్తాను. నామీద విశ్వాసరాహిత్య తీర్మానంవిషయంలో "రాహిత్య" మెక్కడో తెలుసుకుందామని ఒక కమిటీని నియమించాను. ఆ కమిటీలో నాలుగు రాష్ట్రాల కాంగ్రెసు అధ్యక్షులున్నారు. నాకు మొదటినుంచి ప్రత్యర్థిగాఉంటున్న నాదార్‌ను కూడా కమిటీసభ్యునిగా నియమించాను. న్యాలో తప్పు లేనంతవరకు నే నెవ్వరికి లొంగిపోను. ప్రజావిశ్వాసాన్నిచూరగొన్న కాంగ్రెసు సంస్థ ద్వారా ఎన్నుకోబడి, ఏదో గుమ్మడికాయఉన్నది కోసుకొని తిందామని ఆత్రులుచాచి యిష్టంవచ్చినట్లు ప్రవర్తించడం తగనిపని, పత్రికలే విధంగా వ్రాసినా, నేను మీకు కనబడితే విషయమంతా తెలిసిపోతుంది గదా అని వచ్చాను."

కృష్ణాజిల్లా గ్రామాలలో

బెజవాడ, ఫిబ్రవరి 22—

ప్రధాని ప్రకాశంగారు ఈ ఉదయం 7-30 గంటలకు బెజవాడలో బయలుదేరి పడమటలంక, పోరంకి, పెనమలూరు, ఈడుపుగల్లు ఉలుకూరు కంకిపాడు, ప్రొద్దుటూరు, దావులూరు, నెప్పల్లి, ఆకునూరు, ఉయ్యూరు, మంటాడ, తనమూరు, పామర్రు, గుడివాడ, అరుగొలను కానుమోలు జంక్షన్ గ్రామాదులలో ప్రజల స్వాగతాన్ని అందుకొని, అన్నిచోట్ల ఉపన్యసించారు. ప్రధాని ప్రకాశంగారు "కొంతమంది ప్రకాశంప్రభుత్వం పడిపోతుందంటున్నారు అసలు ప్రకాశం ప్రభుత్వమంటూ ప్రత్యేకం ఏమీలేదు. ప్రజా ప్రభుత్వం ఉన్నది. ఈ ప్రజాప్రభుత్వాన్ని కూల్చడానికి కొందరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని పత్రికలు బాధ్యతా రహితంగా వ్రాస్తున్నాయి ప్రకాశం ప్రభుత్వం పడిపోవడమంటే ప్రజాప్రభుత్వం పడిపోవడమే ఈ వాదులు విని మీరు భయపడవద్దు నేను లెక్కచేయను. ప్రజాబలం సానుభూతి, సహకారాలు మాకు ఉన్నాయి కొబట్టి మాకు ధైర్యమే.

"150 ఏండ్లపైగా పాతుకుపోయిన కష్టాలను పెకలించటానికి ప్రయత్నిస్తున్నాము. దీనికి వ్యవధికావాలి. క్రమశిక్షణ కలిగిఉండటం నేడు అవసరం." అని ఉద్ఘాటించారు.

ప్రధానితోబాటు పశ్చిమ కృష్ణా, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షకార్యదర్శులు, శ్రీ కాకాని వెంకటరత్నం పేట బాపయ్యగారలుకూడా వున్నారు మంటాడ వద్ద ఆంధ్రకాంగ్రెస్ సహాయకార్యదర్శి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కలుసుకున్నారు. జంక్షన్‌వద్ద ప్రధానికి పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్‌వారు తమ జిల్లాలో ఆహ్వానించారు.

ప్రకాశంగారి నాయకత్వంపట్ల గుంటూరు న్యాయవాది సంఘం విశ్వాసం

గుంటూరు, ఫిబ్రవరి 22—

శ్రీ ప్రకాశంపంతులుగారి నాయకత్వం పట్ల తమ సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ గుంటూరు న్యాయవాది సంఘం నిన్న సాయంత్రం జరిగిన సమావేశంలో తీర్మానించారు

గుంటూరు తాలూకా వర్తకసంఘంవారు యింది. సుబ్బారావుగారి అధ్యక్షతన సమావేశమై, ప్రకాశంగారి నాయకత్వంయెడల సంపూర్ణవిశ్వాసం ప్రకటిస్తూ తీర్మానించారు

ఇంకా అనేకసంస్థలు, సంఘాలు పైవిధముగా తీర్మానాలు చేశాయి.

శ్రీ ప్రకాశంగారిలో సంపూర్ణ విశ్వాసం

మద్రాసు, ఫిబ్రవరి 24—

ఇటీవల విశాఖపట్టణంలోను, ఉత్తర విశాఖ జిల్లాలోను, కళింగపట్టణం, చూరపల్లి, వివిధ పోలు పేర్కా., భీమవరంతాలూకా, మెదాపురం, తాడేపల్లిగూడెం, అత్తిమాంజేరిపేట, పోలుకురవ పల్లె గ్రామాలలో ప్రజలు సభలుచేసి శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

హైదరాబాదు ఆంధ్రనాయకుల ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 23—

హైదరాబాదు ఆంధ్రనాయకులు శ్రీ బూర్గుల రామకృష్ణారావు, మందముల నరసింగరావు, కొండా వెంకటరంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి రామచంద్రరావు, కోదాటి నారాయణరావు, జమలాపురం కేశవరావు ప్రభృతులు 30 మంది మద్రాసు ప్రధాని ప్రకాశంగారి నాయకత్వంలో అవిశ్వాసాన్ని ప్రకటించడంలో 37 గురు ఆంధ్రులు కూడా చేరినందుకు విచారం తెలుపుతూ క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:—

ఇరువదిఅయిదు సంవత్సరములనుండి గాంధి మహాత్ముని నాయకత్వంక్రింద కాంగ్రెసు సంస్థ భారతదేశ రాజకీయ స్వాతంత్ర్య సంపాదనకొరకై పోరాడుచున్నది, స్వాతంత్ర్యారావ ఇంకనూ దరి చేరలేదు.

తొమ్మిదికోట్లకు మించి ఉన్న దేశీయ సంస్థాన ప్రజలకు స్వాతంత్ర్యము లేనపుడు, భారతదేశ స్వాతంత్ర్యమనుమాటకు అర్థములేదు. కొన్ని కారణములవల్ల భారతజాతీయ కాంగ్రెసు ఇప్పటి వరకు సంస్థానములలో జోక్యం కలిగించుకోలేదు. అందుచే రాజకీయ సంచలనంలో సంస్థాన ప్రజలు 25 సంవత్సరములు వెనుకబడివున్నారు. నేడు సంస్థానముల పరిహద్దులో కాంగ్రెసు ప్రభుత్వములు అధికారంలో వున్నవి కొలదికాలంనుండి సంస్థానములలో ప్రజాసంస్థలు పనిచేయ మొదలిడినవి. సంస్థాన ప్రభుత్వములు నిరంకుశంగా యీ సంస్థలను అణచివేయుచున్నవి. ఇట్టి స్థితిలోనైనా సరిహద్దుల లోని ప్రజా ప్రభుత్వములు సానుభూతి చూపగలవని ఆశించినాము. హైదరాబాదుప్రజలు, బొంబాయి, మధ్యపరగణాలు, మద్రాసులోని కాంగ్రెసు ప్రభుత్వములపై కండ్లు పెట్టుకొని వున్నారు. ముఖ్యంగా హైదరాబాదు 80 లక్షల ఆంధ్రులు మద్రాసులో శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వంక్రిందనున్న కాంగ్రెసు మంత్రివర్గంలో ఎంతో ఆశ నుంచుకున్నారు.

ఆంధ్రరాష్ట్ర సంపాదనకొరకై ఆతురతజెందుచున్నారు. అటువంటిదేమీ కనుచూపులోనికి రాకముందే, మద్రాసు మంత్రివర్గ నాయకత్వమునకు 37 గురు ఆంధ్రులు ముప్పు తేనున్నారని తెలుసుకొనుటకు హైదరాబాదు ఆంధ్రులు చింతిల్లుచున్నారు. అప్పటి ఆంధ్రులలో ఐక్యత వుంటేనే గాని ఇప్పటి ఆంధ్రులకు మోక్షం కలగదు. ఇంతవరకు భారతదేశ స్వాతంత్ర్య సమరంలో నిమగ్నులై ఉన్న మీరు మా కీమాత్రము సహాయం చేయలేక పోయినారు.

మీకు స్వాతంత్ర్యమనేది సంప్రాప్తమగుచున్న సమయంలో మీ మీరు గ్రుద్దులాడుకొనుచుంటే, ఇక్కడి మా ప్రజా ఉద్యమమునకు సహాయమేమి చేయగలరు, మీ వలన సహాయంలేకపోగా మీలో ఉద్భవిల్లిన భేదములు మా మీద ప్రసరించి నష్టమును కలుగజేయుచున్నవి ఆంధ్రులు సమష్టిగా కలసిమెలసి పని చేయజాలరను అపవాదునకు గురియగుచున్నారు.

హైదరాబాదు నిరంకుశ ప్రభుత్వ పరిపాలన క్రింద అణగి చితికిపోయివున్న యెనుబదిలక్షల ఆంధ్రుల దుస్థితినిచూచి అయినా బ్రిటిషు ప్రాంత ఆంధ్రులు ఐక్యంగా ఉంటగలరని ఆశిస్తున్నాము.

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి ప్రకటన

రాజమండ్రి, ఫిబ్రవరి 19—

రాజమండ్రి పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు, రాష్ట్రకాంగ్రెసు సంఘసభ్యుడు డాక్టర్ కె. ఎల్. నరసింహారావు గారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు: "శ్రీ ప్రకాశంగారిపై ప్రవేశపెట్టబడిన విశ్వాసరాహిత్య తీర్మానంవల్ల మిక్కిలి విషాద పరిస్థితి ఏర్పడింది. శాసనసభ్యులు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకో వలసినదనీ, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కోరినప్రకారం శ్రీ ప్రకాశంగారు మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయవలసినదనీ కోరుకున్నాం."

ఒరిస్సాలో మద్యపాన నిషేధం

కటక్, ఫిబ్రవరి 20—

కటక్ జిల్లాలోని కొన్ని నిర్ణీత ప్రదేశాలలో వివిధరకాల మద్యపానాలను నిషేధించుటకు ఒరిస్సా ప్రభుత్వంవారు నిశ్చయించారని ఒరిస్సా ప్రధాని ఈనాటి అసెంబ్లీ సమావేశంలో తెలిపారు.

సంవత్సరం మధ్యలో రాష్ట్రమంతటా మద్యపాన నిషేధం అమలుజరుపుటలో గల ఇబ్బందులను ప్రధాని సభవారికి తెలియజేశారు.

1942 వ సంవత్సరపు నాటుగలనే స్థిరపడుస్తు ఇరిగేషనుపనుల చట్టాన్ని శాసనసభవారు ఆమోదించారు

ఎస్టేటు భూముల చట్టం

కోరాపుట్టు, గంజాం జిల్లాలలోని ప్రొప్రయిటరీ ఎస్టేటు భూములలో పన్ను తగ్గించడానికి తేలిన ఎస్టేటు భూముల చట్టసవరణ బిల్లు సెలెక్టు కమిటీ విచారణకు పంపబడింది.

కాలికట్, ఫిబ్రవరి 24—

మహాశివరాత్రి సందర్భంలో ఇక్కడ ఏలూరు వాస్తవ్యులు ఆంధ్ర వైణిక విద్వాన్ శ్రీ జగన్నాధ సూరిగారు శ్రీకంఠేశ్వరాలయంలో వీణ కచ్చేరి జరిపారు. శ్రోతలు చాలా ఆనందించారు.

మద్రాసు, ఫిబ్రవరి 24—

మద్రాసు జిల్లాకాంగ్రెస్ సంఘం (ఆంధ్ర) కార్యవర్గ సమావేశం 27 వ తేదీ గురువారం సాయంకాలం 5-30 గంటలకు జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యాలయంలో ఇంద్రభవనంలో జరుగుతుంది.



ఛాయాచింట్ యెలక్ట్రో డైమండు వర్క్సు

50, మొగల్ వీధి, రంగూను

తిరుచినాపల్లి పెద్ద అంగడి వీధి మోతి శ్రీరాములు శెట్టిగారిని ఛాయాచింట్ యెలక్ట్రో డైమండు కమలములకు చెన్నరాష్ట్రంలోనూ, స్వదేశ సంస్థానాలలోనూ వ్యాపారముచేయుటకు సోల్ యేజెంటుగా వియమించియున్నాము. యుద్ధానికిపూర్వంవలెనే యికముందుకూడా ఆయనతో నేరుగా వ్యాపారం చేయడంలో మాకు యేభాటి అభ్యంతరములేదు.

రంగూన్, 7-2-47. ఛాయాచింట్ ఎలెక్ట్రో డైమండ్ వర్క్సు తరపున (Sd) UKYAW, ప్రొప్రయిటరు.

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0
300 కమలములకు పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0
రేట్ల జాబితా ఉచితం

హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరీ

తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S. I.

కొత్తగా స్థాపించబడిన యెడల అద్భుతమైన రోమనాశని

అజద్ సబ్బు

అనవసరమైన రోమములను శీఘ్రముగా తీసివేయును. చర్మమునకు హానిచేయదు. పురాతనాని కుటుంబములలో వాడబడుచున్నది. ప్రతిపోటలను అమ్మబడును. ఖరీదు 3 బిళ్లలు రు. 0-8-0. వి. పి. పోస్టేజి 8 అణాలు అదనము. వివరములకు: లోకల్ జనరల్ మర్చంట్సు, స్టోర్సు, షాపులలో అడుగుడు. సోల్‌యేజంట్లు: జె. డి. షా అండ్ కో లోహార్ చాల్, బొంబాయి 2.

పుష్పాన్ని బట్టి మీ అదృష్ట నిర్ణయం

జ్యోతిశ్శాస్త్రం భారతదేశంలో ఋషులు, మునులు ఏర్పరిచిన ప్రాచీనశాస్త్రం. జీవితాంధకారంలో పడివున్న కష్టసమయంలో ఈ శాస్త్రం మానవులకు ఆశాజ్యోతిని కనపరుస్తుంది. మీకు మీ భవిష్యత్తునుగురించి నిర్దిష్టంగా తెలుసుకోవాలనే అభిలాషవున్నచో, నేడే మాకు ఒక పోస్టుకార్డు వ్రాయండి. దానిలో మీ పేరు, పూర్తివిలాసం, మీకు ఇష్టమైన ఒక పుష్పం పేరు వ్రాయాలి. అన్నుడు మేము జ్యోతిశ్శాస్త్రరీత్యా లెక్కగట్టి, రు. 1/4 కు తపాలా ఖర్చు ప్రత్యేకం, మీకు రానున్న 12 నెలలలో జరగనున్న సంఘటనలను వివరంగా తెలియపరుస్తాము. వాటిలో వ్యాపారంలో లాభనష్టాలు, పెద్ద ఉద్యోగ ప్రాప్తి, ఉద్యోగంలో బదిలీ, ఆరోగ్యం, వ్యాధి పరీక్షలలో విజయం, లాటరీ, ప్రేమ, వివాహం, ఆనందం, శరీరానికి కలిగే బాధలు మొదలైన విషయాలు చేరివుంటాయి దుష్టగ్రహాల బారినుంచి మీకు సంరక్షణకై మార్గాలు సూచింపబడుతాయి. ఒకసారి మీరు మాకు వ్రాసిచూస్తే, మా జోస్యం ఎంత సరియైనదో మీకే నమ్మకం కలుగుతుంది.

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA (A. P.)
KARTARPUR, DIST., JULLUNDUR (Punjab).



అసలైన ఇంద్రజాలపు అద్దం

మీరు స్త్రీలైనా, పురుషులైనా, ఈ కోరిక విషయమై ఈ అద్దాన్ని ప్రశ్నించవచ్చు. అపహరింపబడిన ఆస్తి, గుప్తధనం, మీ వ్యాధికుదిరే అవకాశాలు, మీ భవిష్యత్తు, దుష్టగ్రహబాధా విముక్తి, వృత్తి వ్యాపారాలలో విజయం, ప్రేమ ఉద్యోగం, పరీక్షలు, కోర్టు వ్యవహారాలు మొదలైన వాటిని గురించిన ఫలితాలను ఈ అద్దంద్వారా తెలుసుకోవచ్చు. మరణించిన మీ మిత్రులతోను బంధువులతో దీనిద్వారా మాట్లాడవచ్చు మీ ప్రియులు ఎంత దూరానవున్నా, అపరిచితులైనా, వారిని చూడవచ్చును. ఈ అద్దం మెస్మరిజం శాస్త్రప్రభావంతో తయారైనది. ఫలితాలు కనిపించనిచో, సొమ్ము వాపస్ చేయబడుతుంది. వెల రు 3/. స్పెషల్ రు. 5/. తపాలాఖర్చు ప్రత్యేకం. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A.P.) P.B. 61, LAHORE.

ఎమ్. పి. వారి సుప్రసిద్ధమయిన స్పెసిఫిక్స్

బ్లడ్-టోన్: శరీరతత్వాన్ని పునర్నిర్మాణం చేయగల జనరల్ టానిక్.
కఫ్ బీన్స్: దగ్గుకు, రొంపకు అద్భుతమైన ఔషధం.
మాలెనాల్: క్వినైన్ అక్కరలేకుండా మలేరియాకు ప్రత్యేకౌషధం.
మెన్‌సాల్: స్త్రీల ఆరోగ్యానికి.
శిశుటోన్: శిశువులకు అమోఘమయిన టానిక్.
మిల్కబిన్: తల్లుల క్షీరవృద్ధికి పని చేస్తుంది.

మోడల్ ఫార్మసీ, బెజవాడ

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
రాజారామ్‌ఠక్కర్ అండ్ కంపెనీ,
520, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాస్.

మాస్కోలో అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సభ

చైనా సూచనకు బ్రిటన్, ఫ్రాన్సు అమెరికాల అంగీకారం

లండన్, ఫిబ్రవరి 23—

మార్చినెలలో మాస్కోలో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు సమావేశమైనపుడు తమ కర్పులను ఆర్పివి. ఆస్ట్రియాతో శాంతి ఒడంబడికలకు మాత్రమే కేంద్రీకరించ వలసిందన్న చైనాకోరికకు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు సమ్మతించినవని ఒక చైనీస్ విదేశాంగ కార్యాలయ వర్గం నేడు అన్నది.

ఈ సందర్భంలో రష్యానుంచి ఇంతవరకు చైనాకు సమాధానం ఏది అందలేదట.

శాంతిసభకు పూర్వం జరగదగు ఎట్టి సమాలోచనలలో చైనా పాల్గొనవలెనని కూడా ఈ మూడు దేశాలు నిర్ణయించిన వట.

పారిస్‌నుంచి వెలువడిన ఒక వార్త ఇలా తెలుపుతున్నది:

"మాస్కోలో జరగనున్న అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొన జాలిక చైనాకు హక్కు కలదని అగ్రరాజ్య చతుష్టయానికి చైనా తెలుపుతూ, జర్మనీ, ఆస్ట్రియాలపై గల తదితర సమస్యలపై జరగదగు నిర్ణయాలకు చైనా బాధ్యత వహింపజాలదని సూచించింది.

ఆస్ట్రియాకు సైన్యం

అగ్రరాజ్య చతుష్టయం డిప్యూటీలు ఆస్ట్రియాకు వుండదగు సైన్యాన్నిగురించి ఒక ఒడంబడికకు ఇంకా రాలేకపోయారు. 50,000 సైన్యం వుండవచ్చునని రష్యా, 55 000 వుండవచ్చునని బ్రిటన్, అమెరికాలు సూచించినవి, 90 విమానాలు వుంచుకొనడానికి వీరు అంగీకరించారు.

నలుగురు యూదులు హింసించబడ్డారట

యూదు ప్రకటనలో సత్యంలేదని బ్రిటిష్ కార్యాలయ ప్రకటన

జెరూసలెం, ఫిబ్రవరి 20—

బ్రిటిష్ మిలిటరీ అధికారులు నలుగురు యూదులను హింసించారని, అయిదవ వానిని చిత్రవధ చేశారని యూదు శిస్త్రకారుల సంఘం చేసిన ఆరోపణలలో వాస్తవంలేదని బ్రిటిష్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది. ఆ యూదులు [illegible] క్షేమంగావున్నారని కూడా ప్రకటించింది.

కలకత్తా కల్లోలం

హిందూ, మహమ్మదీయులలో ఏ ఒక పక్షంగాని ముందుగానే సన్నద్ధపడిన నిదర్శనాలులేవని విచారణ సంఘానికి బెంగాల్ ప్రభుత్వ నివేదిక

కలకత్తా, ఫిబ్రవరి 23—

కలకత్తా కల్లోలాల విచారణసంఘంవారు లోగడ జనాతికంగా జరిపిన విచారణ వివరాలు ఇప్పుడు ప్రకటించబడ్డవి.

తమకు లభ్యమైన సమాచారాన్నిబట్టి, ఉభయమతవర్గాలలో ఏ వర్గం వారు కూడా ఆగస్టు 16 న జరిగిన ప్రత్యక్ష ప్రతిఘటనోత్సవదినంనాడు ముందుగా కట్టుదిట్టాలు చేసుకొని, మరీ కల్లోలాలు ప్రజ్వలింపజెయ్యడానికి పూనుకొన్నట్టు కనబడ్డంలేదని బెంగాల్ ప్రభుత్వంవారు విచారణ సంఘం వారికి సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

"ఉభయ మతవర్గాలవారిలోను చిరకాలంనుంచి అంతర్గతంగా రగులుతున్న వైషమ్యాలను పురస్కరించుకొని వారు కల్లోలాలను ప్రజ్వరిల్ల జెయ్యడానికి ప్రత్యక్ష ప్రతిఘటన దినోత్సవం ఒక అవకాశంగా పరిణమించింది. రెండు మత వర్గాలవారిలోను కొంత కొంతమంది ఈ అవకాశం వస్తున్నదని ముందే గ్రహించి జాగ్రత్తపడినట్లు వారు విసరడానికి రాళ్ళను, ఇటుకలను గుట్టలుగా చెయ్యడం, తరవాత దొమ్మీ సమయాలలో సోడా బుడ్లు వుపయోగించడం మొదలైన వాటివల్ల స్పష్టమవుతున్నా, మొత్తంమీద ఈ రెండు మతవర్గాలవారిలోనూ ఎవరూ కల్లోలాలు బయలుదేరదియ్యడానికి ముందుముంచి ఏర్పాట్లు చెయ్యలేదని బెంగాల్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది" అనికూడా వారి నివేదికలో వున్నది.

బెంగాల్ ప్రభుత్వ నివేదికలో ఇంకా ఇలా వున్నది:

"హిందూ - ముస్లింవర్గాల మధ్య వైషమ్యాలు క్రమక్రమంగా పెచ్చు పెరిగిపోవడమే యీ కల్లోలాల ప్రజ్వలనకు కారణం, అధికారాన్ని అప్పజెప్పే సమయం సమీపించినకొద్దీ యీ ఉభయ వర్గాల ప్రయోజనాలలో విభేదం అధికతరమై, అధికార సంపాదనకొరకు తీవ్ర యత్నం, తద్వారా సంఘర్షణ ప్రబలతరమవుతాయి. ప్రత్యక్షప్రతిఘటనదినోత్సవం, కాంగ్రెస్, హిందూమహాసభలకు భూసాయిపుట్టించే ముస్లింలీగ్‌వారి పాకిస్థాన్‌కోరికను గురించి ప్రచారం చెయ్యడానికి భారతదేశమంతటా ఏర్పాటుచెయ్యబడిన వాక్ ప్రదర్శనం.

జూలై 29 ని కలకత్తా అంతట జరిగిన సార్వత్రిక సమ్మె ఇదివరలో కలకత్తాలోజరిగిన హర్తాళ్‌లకు అగ్రగణ్యమై వెలిసింది. ఇటువంటి సంపూర్ణ హర్తాళ్‌ను జరిపించి, తన ప్రతిఘటన దినోత్సవాన్ని విజయవంతంగా చేసుకోవాలని ముస్లింలీగ్ ఆశించింది. బెంగాల్‌ప్రభుత్వం ఆగస్టు 16 వ తేదీని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించినందుకు అసమ్మతిని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్, హిందూ మహాసభ, అన్ని జాతీయ పత్రికలవారు కలిసి, ముస్లింలీగ్ ప్రకటించిన హర్తాళ్ విజయవంతంగా నెరవేరకుండా చెయ్యడానికి పూనుకొన్నారు.

"రెండవ ప్రపంచ యుద్ధం పూర్తిఅయిన మొదటిరోజులలో భారతదేశ చరిత్ర చూస్తే, అనునయవిధానం అవలంబించబడుతూ వచ్చినట్లు తెలుస్తుంది. 1945 నవంబరులో ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవంతో ప్రారంభమైన సంఘర్షణలు అంతకంతకు పెద్దపెద్ద కల్లోలాలుగా పరిణమించి, కలకత్తాలో ప్రభుత్వాధికార ధిక్కారానికి దారితీశాయి. నగరంలో శాంతిభద్రతలు నశించి క్రమంగా 1946 జూలై 26 న జరిగిన తపాలా సమ్మెతోను, సానుభూతి సమ్మెలతోను అది అరాజకంగా పరిణమించి, నగరజీవితం పూర్తిగా స్తంభించిపోయింది. సమ్మెదారులే పూర్తిగా అధికారం చలాయించారు. ఇది 1946 ఆగస్టు 16 నాటికి కలకత్తా నగరంలోని వాతావరణం.

"ఆగస్టు 16 న సంభవించిన ప్రచండ కల్లోలాలకు ఈ ప్రభుత్వాధికార ధిక్కారం ఎంతగా దోహదంచేసిందో చెప్పడం కష్టం. ఉభయ మత వర్గాలవారిలోనూ అసలే అంతర్గతంగా రగులుతున్న పరస్పర వైషమ్యాలకుతోడు ప్రభుత్వాధికారంపట్ల ప్రజలకు లక్ష్యం నశించడంవల్ల, లీగ్ వారి పాకిస్థాన్ వాంఛను బలపరిచే వుద్దేశంతో ఏర్పాటుచెయ్యబడిన హర్తాళ్‌లో యీ విపరీతసంఘటన, కల్లోలాలుబయలుదేరడానికి ఒక మంచి అవకాశంగా ఏర్పడింది. కల్లోలాలను అదుపులోనికి తీసుకు రావడానికి అవసరమైన చర్య యావత్తూ తీసుకోబడింది. ఇంత చేసినా, అంత భయంకర హత్యాకాండ ప్రవర్తిల్లడానికి, రెండు మతవర్గాల మధ్య రగులుతు వస్తున్న విపరీతమైన వైషమ్యమే కారణం, దీనిని ముందుగా కనిపెట్టడానికి అవకాశం లేకపోయింది."

సరిహద్దు ప్రాంతాలలో నెహ్రూ పర్యటన

తేదీ నిర్ణయం కాలేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

పండిట్ నెహ్రూ ఈ రోజున ఢిల్లీ అసెంబ్లీలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా, తాను తిరిగి సరిహద్దు ప్రాంతంలో పర్యటన ఎప్పుడు వెళ్లబోయేదీ తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ సమావేశం, ప్రజాపరిషత్తు సమావేశాలకు సంబంధించిన కార్యకలాపాలవల్ల ఢిల్లీ వదలిపెట్టుటకు తగిన సావకాశం చిక్కడంలేదని ఆయన అన్నారు.

ఇపీఫకీర్‌వద్దనుండిగాని, మంకీ షరీఫ్ పీర్ సాహెబు దగ్గరనుంచిగాని తనకు ఏ సందేశం రాలేదని పండిట్ నెహ్రూ తెలిపారు.

మాల్ ఖండ్ పొలిటికల్ ఏజెంటు కుయత్నం

పండిట్ నెహ్రూపై ప్రదర్శనం ఏర్పాటుచేసిన ఘనుడు

కాన్పూర్, ఫిబ్రవరి 23—

గతసంవత్సరం వాయవ్యసరిహద్దులో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పర్యటనచేసినసందర్భంలో ఆయనకు వ్యతిరేకంగా జరుపబడిన ప్రదర్శనమంతా మాల్‌ఖండ్, పొలిటికల్ ఏజెంటు మిస్టర్ మహబూబ్ అలీచేతనే ఏర్పాటుచేయబడిందని ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కుమారుడు ఖాన్ అబ్దుల్ గనీఖాన్ (సెంట్రల్ అసెంబ్లీ సభ్యుడు) నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

పండిట్ నెహ్రూకు వ్యతిరేకంగా ప్రదర్శనం ఏర్పాటుచేయడంలో మిస్టర్ మహబూబ్ అలీ అభిప్రాయాన్ని వివరిస్తూ, ఇందుకుగల బాధ్యత అంతా ముస్లింలీగ్ పైనేవేసి, తాను తప్పించుకోవాలని ఆయన ప్రయత్నించాడని మిస్టర్ గనీఖాన్ అన్నారు.

ఈ ప్రయత్నంలో మిస్టర్ మహబూబ్ అలీ ఎంతవరకు కృతకృత్యు డైనాడని ప్రశ్నించగా, పఠానుజాతి స్వతస్సిద్ధమైన అతిథిసత్కార స్వభావానికి ఇది విరుద్ధమని ఆయన గుర్తించజాలకపోయినాడని, అందువల్ల మిస్టర్ మహబూబ్ అలీ ప్రయత్నమంతా వ్యర్థమైనదని మిస్టర్ గనీఖాన్ అన్నారు.

సంస్థానాల ప్రాతినిధ్యం

ప్రజాపరిషత్తులో సంస్థానాధిపతులకు, ప్రజలకు చెరిసగమని ఒక నిర్ణయం జరిగిందా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

మార్చి ఒకటవతేదీన జరుగనున్న నరేంద్ర మండలి, ప్రజాపరిషత్తు రాయబార సంఘాల సమష్టిసమావేశంలో ప్రజాపరిషత్తులో సంస్థానాలకు కేటాయించబడిన స్థానాల విభజన విషయం చర్చకు రాగలదని తెలుస్తున్నది.

ప్రజాపరిషత్తు కార్యాలయంలోను, నరేంద్ర మండలి కార్యాలయంలోనుగల ముఖ్యమైన ఉద్యోగులుకలసి ఇటీవల జరిపిన సంభాషణల ఫలితంగా ఒక ప్రణాళిక నిర్ణయించబడిందని తెలుస్తున్నది.

ఇందుమూలంగా జనసంఖ్యనుబట్టి పెద్ద సంస్థానాలకు రెండు, మూడు స్థానాలిచ్చాలని, ఒకస్థానం లభించిన చిన్న సంస్థానాలను, అసలు ప్రాతినిధ్యం లభించజాలని స్థానాలను కలిపి వర్గాలుగా విభజించాలని, కనీసం ఒక వర్గానికి ఇద్దరైనా ప్రతినిధులు లభించేటట్టుగా వర్గీకరణ జరుగవలెననికూడా నిర్ణయించబడింది.

సంస్థానాధీశులకు, సంస్థాన ప్రజలకు ప్రజాపరిషత్తులో సరిసమాన ప్రాతినిధ్యం లభించేటట్టు చూడడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశమని కూడా తెలిసింది.

నరేంద్రమండలి స్థాయీసంఘం, సంస్థాన ప్రజామండలి స్థాయీసంఘం కలిసి ఇద్దరికీ అమోదకరంగాగల ప్రతినిధుల జాబితాను తయారు చేయవలెనని సంస్థాన ప్రజామండలి తరఫున ఒక ప్రతిపాదన చేయబడిందని, ఈ ప్రతిపాదనలోనే సంస్థానాధిపతులకు ఒక స్థానమైతే, ప్రజా మండలికి రెండుస్థానాలిచ్చే పద్ధతిపై జాబితాను తయారు చేయాలనికూడా సూచించబడిందని తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనలోనే సంస్థానాధిపతుల ప్రతినిధులను నరేంద్రమండలి, ప్రజా ప్రతినిధులను ప్రజామండలి ఎన్నుకొనవలెనని కూడా సూచించబడిందట.

ఒకవేళ సంస్థానాల ప్రతినిధులనందరిని ఎన్నికల ద్వారా ఎన్నుకొనవలెనని నిర్ణయించబడిన పక్షంలో ఆయా సంస్థానాలలోగల శాసనసభల, ప్రజా ప్రతినిధి సంస్థల ద్వారా ఎన్నుకొనడం జరుగుతుంది.

అమూల్య ప్రణాళిక జనసంఖ్యనుబట్టి సంస్థానాలకు ప్రజాపరిషత్తులో 93 స్థానాలను కేటాయించింది. ఇందుమూలంగా జనసంఖ్యనుబట్టి 18 పెద్ద సంస్థానాలకు 60 స్థానాలు లభించగలవు. అందులోను నరేంద్రమండలిలో సభ్యత్వంలేని సంస్థానాలకు అనగా హైదరాబాదు, మైసూరు, కాశ్మీర్, తిరువాన్కూర్, బరోడా, ఇండూర్ సంస్థానాలకు 38 స్థానాలు లభించగలవు. మిగిలిన 33 స్థానాలు చిన్నసంస్థానాలకు లభించగలవు.

మొత్తం భారతదేశంలోగల 584 సంస్థానాలలోను 238 సంస్థానాలు మాత్రమే నరేంద్ర మండలిలో సభ్యత్వం కలిగివున్నవి.

(యు. పి. ఐ.)

నవభారతంలో సంస్థానాధీశులు

గవర్నర్లతో తుల్యంగా వుండాలని డాక్టర్ పట్టాభి

షాజాపూర్, ఫిబ్రవరి 21—

విన్న సెంట్రల్ ఇండియా సంస్థానాల ప్రాంతీయ ప్రజామండలి మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్రాలలో గవర్నర్లవలెనే, సంస్థానాలలో సంస్థానాధిపతులు రాజ్యాంగ బద్ధరీత్యా పెద్దలు మాత్రంగానే వ్యవహరించడం సముచితమని అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు హెచ్చరించారు.

ఈ సభకు గోపీ కృష్ణాజీ విజయవర్గీయ అధ్యక్షత వహించారు.

డాక్టర్ పట్టాభిగారు ఇంకా ఇలా అన్నారు:—

"ఇక భారతస్వాతంత్ర్యం స్వప్నసదృశం కాదు. అది వాస్తవిక స్వరూపాన్ని ధరించింది. స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడానికి తగు అర్హతను ఇక ప్రజలు సముపార్జించుకోవాలి."

ప్రజాపరిషత్తును గురించి ప్రస్తావిస్తూ, ఇండియన్ యూనియన్‌లో సంస్థానాధిపతులు పూర్తిగా చేరినట్లేనని డాక్టర్ పట్టాభిగారు అన్నారు.

కొచ్చిన్ మహారాజా, కొచ్చిన్ మహారాజును గ్వాలియర్ మహారాజా అనుసరించడం యుక్తమని, సాధ్యమైనంతత్వరగా ప్రజల కోరికలను గ్వాలియర్ మహారాజు మన్నించకపోతే, అక్కడ త్వరలోనే రాజకీయకల్లోలం ప్రారంభం కాగలదని అన్నారు.

సుసాంగ్ ప్రాంతంలో సైనికుల దౌర్జన్యం

భారత ప్రభుత్వంవారి దర్యాప్తు

కలకత్తా, ఫిబ్రవరి 23—

తూర్పుబెంగాల్‌లో మైమెన్‌సింగ్ జిల్లాలో సుసాంగ్ దగ్గర సైనికులు కొన్ని గ్రామాలను నాశనంచేశారని, నాలుగు పోలీసుశాఖలు నేలమట్టం చేయబడ్డవని, ప్రజాపరిషత్తులో కమ్యూనిస్టు సభ్యుడు సోమనాథ్ లహిరీ పండిట్ నెహ్రూ, మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, జనాబ్ జిన్నా లకు టంతివార్తలు పంపగా, సుసాంగ్‌లో సైనికుల దౌర్జన్యం విషయమై భారతప్రభుత్వంవారు దర్యాప్తు చేస్తున్నారని పండిట్ నెహ్రూ సోమనాథ్ లహిరీకి సమాధానం పంపించారు.

మైమెన్‌సింగ్ జిల్లాలోని మినహాయింపు ప్రదేశాలలోని రైతులకు, ప్రభుత్వంవారికి పన్నులు వస్తురూపంలో వసూలుచేయడంవిషయమై చిరకాలంగా సాగుతున్న వివాదంఫలితంగా, సైనికులు గృహాలను భస్మంచేయడం, ఆహారపదార్థాలు కొల్లగొట్టడం, విమానాలలోనుంచి మరతుపాకులు పేల్చడం మున్నగు దౌర్జన్యాలు సాగించారని సోమనాథ్ లహిరీ తెలిపారు.

పెషావర్‌లో 144 వ సెక్షన్ ప్రయోగం

మరికొందరు లీగ్ నాయకుల అరెస్టు

పెషావర్, ఫిబ్రవరి 23—

పెషావర్‌లో రెండు మాసాలపాటు 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని ప్రకటించారు.

ప్రధాని ఖాన్ సాహెబ్ భవనాన్ని సైనికులు సంరక్షిస్తున్నారు. నగరశివారులలో సైనికశాఖలు గస్తీ తిరుగుతున్నవి.

ఇదివరలో అరెస్టయినవారుగాక, రాష్ట్ర ముస్లిం లీగ్ మాజీ అధ్యక్షుడు ఖాన్ బహదూర్ [illegible] మున్నగు నాయకులతో కూడా మరి [illegible] మందిదాక అరెస్టయ్యారు.

విన్నటిరోజున అరెస్టు చేసిన ముస్లిం [illegible] సమాఖ్య అధ్యక్షుడు, కార్యదర్శి, మరి [illegible] ఇస్లామియా కాలేజీ విద్యార్థులు [illegible] చేయబడ్డారు. మర్దాన్ పరిస్థితులు [illegible] వున్నవని తెలుస్తున్నది. విన్నటిరోజున [illegible] జరిగిన మూడు ఊరేగింపులను పోలీసులు [illegible] గొట్టారు.

ఇది ప్రకటన మాత్రమే కాని, ప్రాస్పెక్టస్ కాదు.

పూర్తి ప్రాస్పెక్టస్ నకలు రిజిస్ట్రేషన్ కొరకు మద్రాసు జాయింట్ స్టాక్ కంపెనీల అసిస్టెంటు రిజిస్ట్రారువద్ద దాఖలుచేయబడినది.

కంపెనీ షేర్ల జాబితా నిర్ణయసందర్భంలో యుక్తకాలంలో మద్రాస్ స్టాక్ ఎక్స్‌చేంజ్ అసోసియేషన్ లిమిటెడ్, మద్రాస్‌వారికి దరఖాస్తు పెట్టుకోబడుతుంది.

ది శంకర్ ఫౌండ్రీ అండ్ మెషినరీ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్

అనుమతిపొందిన మూలధనం రు. 25,00,000

ఒక్కొక్కటి రు. 100/- ల 15,000 సాధారణషేర్లుగాను, 5½% పన్నులేని ఒక్కొక్కటి రు. 100/- ల 10,000 క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లుగాను విభజించబడినది.

ప్రిఫరెన్సుషేర్ల సందర్భంలో మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ నిబంధనలు ఈ క్రింది అవకాశాలను కలిగిస్తుంది:—

"అప్పటికి చెల్లింపబడిన మూలధనంమీద (బ్రిటిష్‌ఇండియాలో పన్నులేకుండా) సంవత్సరానికి 5½% చొప్పున స్థిరమైన క్యుములేటివ్ ప్రిఫరెన్షల్ డివిడెండ్‌కు ప్రిఫరెన్సుషేర్లు హక్కుకలిగి వున్నవి. ముగింపుచేసుకునేసందర్భంలో మూలధనం, ముగింపునాటివరకుగల డివిడెండు బాకీలు, సంపాదింపబడినవిగాని, ప్రకటింపబడినవిగాని, ముందుపుచ్చుకునే హక్కు సాధారణ షేర్లకంటె యీ షేర్లు ముందుగా కలిగివుంటుంది. కాని, ముగింపుచేసుకున్న తర్వాత వచ్చే లాభాలలోగాని, ఆస్తులలోగాని ఏవిధమైన హక్కు వుండదు."

ప్రస్తుతము జారీచేసిన మూలధనం: రు. 5,00,000

వీటిలో ఒక్కొక్కటి రు. 100/- ల 3,500 సాధారణషేర్లు, ఒక్కొక్కటి రు. 100/- ల 5½% బ్రిటిష్ ఇండియాలో పన్నులేని 1,500 క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లు గలవు. వాటిపై సొమ్ము ఈ విధంగా చెల్లింపవలెను:

ప్రిఫరెన్సు మరియు/లేక సాధారణ షేరు 1 కి దరఖాస్తుమీద రు. 20/-, ఎలాట్‌మెంట్‌మీద రు. 20/- మిగిలినది నెల తక్కువగాని వ్యవధిగల తడవులలో ఒకపరి రు. 20 మించనట్లు కోరినప్పుడు చెల్లించవలెను. పైన తెలియజేసిన జారీచేసిన మూలధనంలో మెమొరాండం ఆఫ్ అసోసియేషన్‌లో దరఖాస్తుదారులు చేసిన చందాలు:

1,826 సాధారణషేర్లు ఒక్కొక్కటి రు. 100/-	రు. 1,82,600
325 ప్రిఫరెన్సుషేర్లు ఒక్కొక్కటి రు. 100/-	రు. 32,500
	2,15,100
విశ్వాసిత మిత్రులవద్దనుండి వచ్చిన దరఖాస్తులు:	
499 సాధారణషేర్లు 1 కి రు. 100/-	49,900
ఇవి పూర్తిగా ఎలాట్‌చేయబడుతవి. మొత్తం	2,65,000
జారీచేయబడిన మూలధనంలో మిగిలినది:	
1,175 సాధారణషేర్లు 1 కి రు. 100/-	రు. 1,17,500
1,175 ప్రిఫరెన్సుషేర్లు 1 కి రు. 100/-	రు. 1,17,500
మొత్తం	రు. 2,35,000

ఇదిమాత్రమే పబ్లిక్కుకు యిప్పుడు జారీ చేయబడుచున్నది.

చందాల పట్టీ 1947 ఫిబ్రవరి 25 వ తేదీ ఉదయం 11 గంటలకు తెరువబడుతుంది. అది 1947 మార్చి 4 వ తేదీలోగా అనుకున్న సొమ్మునకు జాబాపుగా పడిపడగల దరఖాస్తులు చేరగానే మూసివేయబడుతుంది.

డైరెక్టర్లు:

1. కె. వి. సుబ్బారావుగారు, బి. ఎస్‌సి. (ఇంజనీరింగు) ఎ.ఎం. ఐ.ఇ.ఇ., ఎ. ఎం. ఐ. ఇ., చైర్మన్. మేనేజింగ్ డైరెక్టరు: ది మెకెలెక్ ఎంజనీరింగ్ కంపెనీ, లిమిటెడ్, మేనేజింగ్ పార్ట్‌నర్: మెసర్సు కె. వి. సుబ్బారావు అండ్ కో; డైరెక్టర్ అండ్ మేనేజింగ్ పార్ట్‌నర్ ఆఫ్ మేనేజింగ్ ఏజెంట్సు: ది మెకెలెక్ మ్యాట్రిమెంట్సు అండ్ ఫార్మస్యూటికల్సు లిమిటెడ్, ది కిర్లంపూడి షుగర్ మిల్సు లిమిటెడ్, ది మద్రాస్ వనస్పతి లిమిటెడ్; చైర్మన్: ది తిరుకోయిలూర్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, డైరెక్టర్: ది మైనూర్ ఆగ్రాసిన్సు లిమిటెడ్, ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, ది గుడివాడ ఎలెక్ట్రికల్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, ది ఉడిపి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్ వగైరా, 99.ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు 1.
2. ఆర్. కె. ఎన్. గజపతిరాజుగారు, మేనేజింగ్ డైరెక్టర్: ది ఆంధ్ర ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్; డైరెక్టర్: ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్, ది విశాఖపట్టణం ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, ది అనకాపల్లి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, ఈస్ట్ కోస్ట్ నిర మిక్సు లిమిటెడ్, బెజవాడ (కృష్ణాజిల్లా)
3. పి. పార్థసారథి నాయుడుగారు, మేనేజింగ్ డైరెక్టర్: ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్; డైరెక్టర్. ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణం (కృష్ణాజిల్లా).
4. ఫుల్‌చంద్ హన్స్‌రాజ్ మోడీగారు, c/o మెసర్సు జె. [illegible] అండ్ కంపెనీ, మెషినరీ డీలర్సు, బెజవాడ (కృష్ణాజిల్లా)
5. తులసీదాస్ బోలుమల్ గారు, బ్యాంకర్, బెజవాడ (కృష్ణాజిల్లా)
6. ఎలిసెట్టి కొండయ్యసెట్టిగారు, మునిసిపల్ చైర్మన్, నంద్యాల.
7. టి. కాశయ్యగారు, మిల్లు యజమాని, హిన్సాన్‌గంజ్, సికింద్రాబాద్.
8. వై. వెంకన్న చౌదరిగారు, డైరెక్టర్. ది ఉడిపి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, కారంచేడు, (చీరాలమీదుగా) (గుంటూరు జిల్లా)
9. బి. వి. శరభయ్యగారు, డైరెక్టర్: ఎస్. కె. ఎన్. లిమిటెడ్, (ఎక్స్-ఆఫీసియో) బెజవాడ (కృష్ణాజిల్లా)
10. డి. ఎస్. ప్రకాశరావుగారు, బి. ఎస్‌సి. (ఇంజనీరింగు), ఎ. ఎం. ఐ. ఇ. ఇ., మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ కె ఎన్. లిమిటెడ్, సెరికో ఏజెన్సీస్ లిమిటెడ్: డైరెక్టర్: ఆర్కాట్ ఏజెన్సీస్ లిమిటెడ్ (ఎక్స్ ఆఫీసియో), 17-ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

మేనేజింగ్ ఏజెంట్సు:

మెసర్సు ఎస్. కె. ఎన్., లిమిటెడ్, 17-ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాస్.

బ్యాంకర్సు:

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాస్ అండ్ బెజవాడ.

ది ఆంధ్ర బ్యాంక్, లిమిటెడ్, మద్రాస్ అండ్ బెజవాడ.

ఆడిటర్లు:

మెసర్సు ఫ్రాప్ అండ్ షా, ఇన్‌కార్పొరేటెడ్ అక్కౌంటెంట్సు, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాస్-1.

బ్రోకర్లు:

మెసర్సు సోమయాజులు అండ్ కంపెనీ, స్టాక్ అండ్ షేర్ బ్రోకర్సు, మెంబర్లు: ది మద్రాస్ స్టాక్ ఎక్స్‌చేంజ్ అసోసియేషన్ లిమిటెడ్, 336, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాస్, 1.

పి. ఆర్. సుబ్రహ్మణ్యంగారు, ఎం. ఎ., స్టాక్, షేర్ అండ్ ఫైనాన్సు బ్రోకర్, 61, స్టాక్ ఎక్స్‌చేంజ్ బిల్డింగ్, అపోలో స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

కన్సల్టింగ్ ఇండస్ట్రియల్ కెమిస్ట్:

ఎల్. గోపాలరావుగారు, బి. ఎస్. సి. (ఆనర్సు), కన్సల్టింగ్ అండ్ కెమికల్ ఎంజనీర్, కామసికా టెక్, అంధేరి, (బొంబాయి. 1)

వర్క్‌షాపులున్న ప్రదేశం

బెజవాడ, (కృష్ణాజిల్లా)

రిజిస్టర్డ్ ఆఫీసు

17-ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాస్.

1. కంపెనీ ఉద్దేశాలు

మెమొరాండం ఆఫ్ అసోసియేషన్‌లో తెలియజేసిన ఉద్దేశాలలో అన్నీగాని, కొన్నిగాని నెరవేర్చడానికి, ముఖ్యంగా ఇండస్ట్రియల్ మెషీనరీని, దాని విడిభాగాలను తయారుచేసి అమ్మడానికి ఈ కంపెనీ ఏర్పాటు చేయబడినది.

2. మెషీనరీని తయారుచేసే పరిశ్రమావశ్యకత

భారీ, మధ్యమ, చిన్నపరిశ్రమలు దేశంలో వేగంగా వృద్ధిపొందుతున్న సంగతిని జాతీయ ప్రభుత్వమేగాక, ప్రజాబాహుళ్యంకూడా గమనిస్తున్నది. దేశానికి కావలసిన యంత్రసామగ్రిని తయారుచేయవలసిన సమస్యను ఎదుర్కోవలసి వున్నది. అన్నిదేశాలనుంచి ముఖ్యంగా యుద్ధంలో విశేష నష్టంపొంది, పునర్నిర్మాణం అవసరమైన దేశాలనుంచి, తెంపులేకుండా వస్తున్న ఆర్డర్లవల్ల పాశ్చాత్య దేశాలు భారతదేశానికి కావలసిన కాపిటల్ గుడ్సును సప్లయిచేయలేక పోతున్నవి.

భారతదేశంలో అవసరమైన కర్మాగారాలున్నవి. నైపుణ్యంకూడా వున్నది. ఈ కర్మాగారాలు పరస్పరం సమానపడుతవి. వాటికి శాస్త్రజ్ఞానం సహాయపడినట్లయితే, కాపిటల్ గుడ్సులో చాలాభాగం మనదేశంలోనే తయారుచేసుకోవచ్చు. యంత్రాలను తయారుచేసే పరిశ్రమ నేడు దేశానికి కావలసిన ముఖ్యమైన అవసరం. ఈ పరిశ్రమ అభివృద్ధిపొందడానికి కావలసినంత అవకాశమున్నది. బహుకాలంనుంచి కలుగుతున్న ఈ అవసరాన్ని తీర్చడానికి అత్యవసరమైన ఈ సమయంలో ఈ కంపెనీ స్థాపింపబడినది.

3. ఇప్పుడు బెజవాడలోవున్న కర్మాగారాలు

దక్షిణ ఇండియాలోని వర్కుడులలో సుప్రసిద్ధ పారిశ్రామిక కేంద్రమైన బెజవాడలో చిరకాలం క్రిందట స్థాపింపబడి, చక్కని సాధనసదుపాయాలు కలిగిన రెండు శంకర్ ఫౌండ్రీ వర్క్‌షాపులను ఈ కంపెనీ కొనినది.

సిటీ వర్క్‌షాపు 1915 లో స్థాపింపబడినది. నాటినుంచి ఆ ప్రాంతంలో ప్రశస్తమైన ఎక్స్‌పెల్లర్ విడిభాగాలను అది సప్లయి చేస్తున్నది. శంకర్ ఫౌండ్రీ తయారుచేసే వస్తువుల సంగతి, అనేక ఎక్స్‌పెల్లర్ ఫ్యాక్టరీలవారికి తెలుసు. దీని ప్రొప్రయిటర్ల పరిపాలనా నైపుణ్యంవల్ల, బుజువర్తనంవల్ల, శ్రద్ధవల్ల, ఈ కర్మాగారం దక్షిణ హిందూదేశంలోను, హైదరాబాదులోను ఖ్యాతి వహించింది. ప్రజల అవసరాలకు తగినన్ని వస్తువులు దానిలో తయారుకావడం సాధ్యంకానందున ఆ ప్రొప్రయిటర్లు బెజవాడకు సమీపంలోఉన్న దుర్గాపురంలో మరొక పెద్ద కర్మాగారాన్ని స్థాపించారు. గత మూడు సంవత్సరాలలో ఇన్‌కమ్‌టాక్సు లెక్కల ప్రకారం ఈ కర్మాగారాల టరన్ ఓవర్ వచ్చిన లాభం తెలుసుకోవాలని కుతూహలంగా ఉండవచ్చు:

	టరన్ ఓవర్	లాభాలు
1942-43	రు. 1,52,621-7-5	రు. 35,932-0-0
1943-44	రు. 2,30,384-11-9	రు. 49,812-0-0
1944-45	రు. 235,182-14-10	రు. 55,882-0-0

ఈ వర్క్‌షాపులు ఇటీవలనే మిస్టర్ కె. వై. శ్రీనివాసన్ బి.ఎస్‌సి (ఇంజనీరింగు)గారిచేత ఖరీదు కట్టబడినవి. అవి రు. 2,50,000 విలువగలవిగా నిర్ణయింపబడినవి. ఈ కంపెనీ ప్రమోటర్లు ఈ రెండు వర్క్‌షాపులను, వాటికి సంబంధించిన స్థలాలను, భవనాలను, గుడ్‌విల్లును రు. 2,00,000 లకు మాత్రమే సంపాదింపబడి 5-7-1946 తేదీని సేల్‌డీడ్ రిజిస్టరు చేయబడినది. వర్క్‌షాపులు 5-7-1946న కంపెనీవారిచే స్వాధీనం చేసుకోబడినవి. నాటినుంచి అవి పూర్తిగా పనిచేస్తున్నవి.

5-7-1946 తేదీని వర్క్‌షాపులను స్వాధీనం చేసుకున్న నాటినుంచి 5-1-1947 వరకు చేసిన వ్యాపారంవల్ల వచ్చిన లాభం దాదాపు రు. 24,800 అని మేనేజింగ్ ఏజెంట్లు తెలియజేయుటకు సంతసించుచున్నారు.

4. శాస్త్రజ్ఞాన ప్రవీణులు

ఇప్పటికే అనేకమంది నిపుణులయిన పనివారు కంపెనీ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. సుప్రసిద్ధులయిన బొంబాయి ఇండస్ట్రియల్ కెమిస్ట్ మిస్టర్ ఎల్. గోపాలరావు కంపెనీ కన్సల్టింగ్ కెమికల్ ఎంజనీర్. ఆయన అమూల్యమైన సలహా ఇండస్ట్రియల్ ప్లాంట్సును తయారుచేసే పరిశ్రమాభివృద్ధికి మిక్కిలి ఉపయోగకరంగా ఉంటుంది. మేనేజింగ్ ఏజెన్సీకి చెందిన మిస్టర్ డి. ఎస్. ప్రకాశరావు, బి. ఎస్‌సి, (ఇంజనీరింగు) ఎ. ఎం. ఐ. ఇ. ఇ. ఆరితేరిన ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్. ఇండస్ట్రియల్ మెషీనరీ పరిశ్రమలో ఆయన విశేషానుభవం గలవారు. అదనపు ఖర్చులేకుండా ఆయన సహాయం లభించడం కంపెనీ అదృష్టం.

5. మానుఫాక్చరింగు ప్రోగ్రామ్

దక్షిణ ఇండియాలో పరిశ్రమావసరాలకు అనేక రకాల విడిభాగాలను విస్తారంగా తయారుచేసే ప్రస్తుత వ్యాపారంతోపాటు చిన్న పరిశ్రమలకు, వ్యవసాయానికి, రిపేర్చేయడానికి ప్రైవేట్ ప్లాంటులను, ఫార్మస్యూటికల్, చక్కెర, రిఫైన్ ఆయిల్, వెజిటబుల్ నెయ్యి మొదలైనవి. పరిశ్రమలకు ఇండస్ట్రియల్ ప్లాంటులను విస్తారంగా తయారుచేయాలని సంకల్పింపబడినది. కంపెనీ రిజైనింగ్ డిపార్ట్‌మెంటు సాధనసదుపాయాలు గలిగి వున్నది.

6. ప్లాంట్ అండ్ మెషినరీ

స్వాధీనం చేసుకోబడిన వర్క్‌షాపులు సాధనసదుపాయాలు కలిగివున్నవి. భావిపరిశ్రమకు కావలసిన చిల్లర యంత్రసామగ్రి ఏర్పాటు చేయబడుతున్నది.

7. ఫైనాన్షియల్ ఎస్టిమేట్లు

వర్క్‌షాపులు విడిభాగాలను తయారుచేస్తున్న వ్యాపారం టరన్‌ఓవర్ సాలుకు రు. 2,00,000 మామూలుగావస్తున్న నికర లాభం రు. 50,000 ఇండస్ట్రియల్ సాధనసదుపాయ [illegible] 5 సంవత్సరాలలో రు. 5,00,000 [illegible] సుమారు రు. 20,00,000 వరకు [illegible] సాలు టరన్ఓవర్ వృద్ధిపొందుతుందని [illegible] అంచనా వేయబడినది. మెషీనరీని తయారుచేసే పరిశ్రమకు 20% నికరలాభం ఉంటుందని అందరికీ తెలిసిన సంగతే. ఈ అంచనాల ఆధారంతో సాధారణ షేర్లమీద సంతృప్తికరమైన డివిడెండ్ల నివ్వడం సాధ్యమవుతుందని డైరెక్టర్లు నమ్ముతున్నారు.

8. మేనేజిమెంటు

మెసర్సు ఎస్. కె. ఎన్. లిమిటెడ్ కంపెనీ వారు కంపెనీకి 20 సంవత్సరాలకాలం మేనేజింగ్ ఏజెంట్లుగా నియమింపబడ్డారు. కంపెనీ వ్యాపారం ప్రారంభించిన నాటినుండి, వారు ఈ క్రింది ప్రతిఫలం పొందడానికి హక్కుకలిగి వుంటారు.

(1) నెల 1కి రు. 750 ఆఫీసు అలవెన్సు

(2) కంపెనీ నికర లాభాలమీద 10% అ[illegible] మతికోస్తులో గొప్ప పలుకుబడిగల వ్యాపారస్తులు, పారిశ్రామికులు వున్నారు. కంపెనీకి వారంతటి అమూల్యమైన ఆలోచన, సహాయం కలుగుతుంది.

9. డైరెక్టర్ల అర్హత

ఎక్స్ ఆఫీసియో డైరెక్టరుగాని డైరెక్టరు కంపెనీలో రెండువేల అయిదువందల రూపాయల విలువకు సరిపడగల షేర్లను కలిగివుండవలెను.

10. బ్రోకరేజ్

సాధారణ లేక ప్రిఫరెన్సు రు. 100 షేరు 1-కి రు. 1 చొప్పున అనుమతిపొందిన బ్యాంకర్లకు, బ్రోకర్లకు యిలాటుచేసిన షేర్ల ఆధారంచేసుకుని, వారివద్దనుంచి రబ్బరుస్టాంపు గల దరఖాస్తులపై చెల్లింపబడుతుంది.

11. షేర్లకు దరఖాస్తు

షేర్ల దరఖాస్తులకు ప్రాస్పెక్టస్ కాపీలు, ఫారములు బ్రోకర్లవద్దగాని, బ్యాంకర్లవద్దగాని, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులోగాని దొరకగలవు. షేర్లకు దరఖాస్తు ప్రాస్పెక్టస్‌కు చేర్చివున్న ఫారములోగాని, లేక అటువంటి ఫారంలోగాని పెట్టుకోవలెను. వానిని పైన తెలిపినవారిలో ఎవరికైనా పంపవచ్చును. బ్యాంకర్సు విషయంలో ఇండియాలోని వారి ఆఫీసులలో ఎక్కడైనా ఇవ్వవచ్చు.

"కేవలం కాలయాపనకు ఇది ఒక యెత్తు మాత్రమే"

ప్రధాని అట్లీ చేసిన ప్రకటనపై కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. సి. జోషీ వ్యాఖ్యానం

"వైదొలగడం అబద్ధం, విభజన తథ్యం"

బొంబాయి, ఫిబ్రవరి 23—

"బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ కామన్సు సభలో చేసిన ప్రకటనకు మనం సంతోషంతో ఉప్పొంగవలసిన పనిలేదు. పైగా, అనుమానించడానికి అనేక కారణాలు వున్నవి. ఈ ప్రకటన కాలయాపనకై ఉద్దేశించబడిన ఒక ఇంపీరియలిస్టు యెత్తుగాని, ఇండియానుంచి వైదొలగిపోగలమని చేసిన ప్రమాణం కాదు" అని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. సి. జోషీ నేడు ఒక ప్రకటన చేశారు.

శ్రీ పి. సి. జోషీ ఇంకా ఇలా అన్నారు:-

"ప్రజాపరిషత్తులో చేరడానికి ముస్లిం లీగ్ నిరాకరించడంతో బ్రిటిష్ ప్రభుత్వ రాజ్యాంగ ప్రణాళిక విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది. కాంగ్రెస్ సభ్యుల రాజీనామా ఇయ్యగలరని పండిట్ నెహ్రూ బెదిరించడంతో తాత్కాలిక ప్రభుత్వమే కూలిపోగల ప్రమాదాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఎదుర్కొనవలసి వచ్చింది.

"1947నాటి భారతదేశాన్ని గురించి గ్రహించగల్గినట్టైతే కాంగ్రెస్ ప్రతిఘటనవైఖరినే అనుసరించి కర్తవ్యం నిర్ణయించుకుంటే, బ్రిటిష్ ప్రభుత్వం ఈ కులంలో విప్లవాన్ని ఎదుర్కొనవలసివుంటుందని చెప్పక మానదు. దేశంలోని పరిస్థితి నేడు మహోద్రిక్తంగా వున్నది. దేశాన్ని నేడు శాంతి భద్రతలతో నడపగలిగినది బ్రిటిష్‌నాయకులు— కాంగ్రెస్.

"స్వదేశంలైవున్న భారత ప్రజలను సమాధానపరచడానికి భారతీయ మంత్రులను పిలిపించి కొత్త పద్ధతులతో తమ శక్తిని కొనసాగించడంపై శ్రద్ధ వహించి ... ఎన్నవలసిన అవసర పరిస్థితిలోనే నేడు బ్రిటన్ వున్నది.

"1948 జూన్‌లో వైదొలగగలమని ఒక గడువును నిర్ణయించడం భారత నాయకులను మరల సైద్ధాంతానికి బ్రిటన్ వేసిన అత్యుత్సాహమైన ఇంపీరియలిస్టు ఎత్తు కాని, ప్రపంచానికి తన చిత్తశుద్ధిని ప్రదర్శించడానికికూడా ఈ ఎత్తు ఉద్దేశించబడింది.

"ఈ గడువు నిర్ణయాన్ని, అధికారాన్ని భారతీయులపరం చెయ్యడంకోసమే బ్రిటన్ ఉద్దేశించినదేమీ లేదు.

"భారతీయులకు అధికారం మార్పుతో సంబంధంగల విషయాలపై నిర్ణయించడానికే ఈ గడువును ఏర్పాటుచేసింది. ఇందుకే ఈ సమస్యలను ఉద్దేశపూర్వకంగా సందిగ్ధంగా వుంచడం జరిగింది. ఈ లోపుగా వీటిపై సంబంధించబడిగల ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించినవారికి ఈ విషయం స్పష్టం కాగలదు.

బ్రిటన్ లక్ష్యాలు

"ప్రస్తుత సమయంలో బయటపెట్టడం కోసం అస్పష్టంగా సందిగ్ధంగా వుంచుతున్న బ్రిటిష్ ప్రతిపాదనల లక్ష్యాలు ఇవి:

"మొదటిది: భారతదేశ సివిల్ పరిపాలన విషయంలో కూడా బ్రిటిష్‌వారు కొంత శక్తిని వుంచుకొనడానికి అభిలషిస్తున్నారు. సమర్థులైన ఉద్యోగులు ... అంటే ఇండియన్ సివిల్ సర్వీసుగాని, ఇండియన్ పోలీసు సర్వీసుగాని బ్రిటిష్ ఉద్యోగులను ఉంచాలనే వీరు యోచిస్తున్నారన్న మాట. లేదా ఇటీవల ఇండియా శాఖమంత్రి మిస్టర్ హెండర్సన్ సూచించిన విధంగా ఈ బ్రిటిష్ ఉద్యోగులకు పెద్ద పెద్ద మొత్తాలు పరిహారంగా ఇప్పించడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని చెప్పవచ్చు.

రెండవది: ఇండియా రక్షణకు సంపూర్ణమైన కట్టుబాట్లు జరగాలని దీని అర్థం. భారత సైనిక ప్రధాన కార్యాలయాన్ని బ్రిటన్ తన కంట్రోల్‌లోనే వుంచుకొనగోరడమేగాక, సైనికోద్యోగులుగా పెక్కుమంది బ్రిటిష్‌వారినే అట్టిపెట్టకోరుతున్నది.

మూడవది: బ్రిటిష్ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలకు అధిక సౌకర్యాలు కలిగిస్తామని పూచీ పడాలట. అధిక సౌకర్యాలు అంటే బ్రిటిష్ దృష్టిలో ఏమో బ్రిటిష్ ప్రతినిధులు ఇటీవల స్టెర్లింగ్ నిల్వలపై రాయబారాలు జరపడానికి వచ్చినప్పుడే విదితమవుతుంది. వాస్తవానికి వీరువచ్చి సంప్రదింపులు జరపలేదు. తమ నిర్ణయాలను మాత్రమే సూచించారు.

నాలుగవది: నేడు బ్రిటిష్‌వారి ఆధీనంలో వున్నది కొన్ని ప్రాంతాలుగా విభజించబడవచ్చు. అలా విభాగితమైనవన్నీ వేర్వేరుగా వేర్వేరు ప్రభుత్వాలలో బ్రిటిష్‌ప్రభుత్వం విడివిడిగానే రాయబారాలు జరుపుతూ వుంటుంది. విభజిత భారతదేశం, దుర్బలమై బ్రిటిష్‌వారి ఒత్తిడికి సులభంగా దాసోహం అనవలసిన స్థితిలో వుంటుంది.

సంస్థానాల సమస్య

అయిదవది: సంస్థానాలసమస్య: సంస్థానాధిపతులను బ్రిటిష్ ప్రభుత్వం సర్వస్వతంత్రులుగా విడుదల చేస్తున్నది. కాంగ్రెస్‌తో గాని, ముస్లిం లీగ్‌తో గాని, బ్రిటన్‌తో గాని, సంబంధ బాంధవ్యాలను ఏర్పాటుచేసుకొనడానికి వీరికి అధికారం వున్నది.

"ఈ విధంగా బ్రిటిష్ ఇంపీరియలిష్టులు భారతదేశం సమైక్యమైనప్పుడు, విభాజ్యమైనప్పుడు, తమకు ఎక్కువకాలంపాటే కీలుబొమ్మలను ఏర్పాటుచేసుకొంటున్నారు. ఇంతేకాక, సంస్థానాలను సైనికపరంగా, ఆర్థిక, రాజకీయ, సైనిక కార్యాలయాలుగా ఏర్పాటుచేసుకొని, దేశంలో అన్ని మూలాలా తిష్ఠవేసుకొని జూస్తున్నారు.

"కాగా, ఇది ఒక ఏడాదిలో ఇండియానుంచి వైదొలగడానికి గాక, మన మాతృభూమిని బ్రిటన్ అనేక ఉపగ్రహరాజ్యాలుగా విచ్ఛిన్నంచెయ్యడానికి వేసిన ఎత్తే అని ప్రస్ఫుటమౌతున్నది. భారతీయ నాయకులు బ్రిటన్ ప్రకటనలను తమ కోరికలదృష్ట్యాగాక, బ్రిటిష్‌వారి ఆచరణవిధానం దృష్ట్యా యోచిస్తే, సక్రమ నిర్ణయాలను చేసుకోగలుగుతారు.

భారత రాజ్యాంగాన్ని నిర్ణయించదగు ప్రజాపరిషత్తును తమ అభిమతంమేరకు వ్యవహరింపజేయడానికి బ్రిటన్ వాంఛిస్తున్నట్లు మిస్టర్ అట్లీ ప్రకటన సూచిస్తున్నది.

"గడువు నిర్ణయిస్తూ మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనమూలంగా బ్రిటన్ అత్యంత క్లిష్టపరిస్థితి నుంచి తప్పుకోగలిగింది. భారత రాజకీయ పరిస్థితులను పూర్తిగా తారుమారు చేసింది.

"గడువు నిర్ణయించి విస్తృత విప్లవోద్యమానికి సిద్ధంకాకుండా తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్ సహకారాన్ని చూరగొనగలిగింది. వర్గీకరణ, విభజనలపై ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చెయ్యడంద్వారా హిందూ-ముస్లిం విభేదాలను ఎక్కువచేసింది.

"ఈ విధంగా "విభజించి పాలించే" బ్రిటిష్ విధానం పర్యవసానంగా 'క్విట్ ఇండియా' సూచన అబద్ధం, విభజన నిజం అయ్యేటట్లు కనిపిస్తున్నది.

"ఒక టోరీ ఫీల్డ్ మార్షల్ వైస్రాయిగా, మరొక టోరీ నౌకాదళాధిపతి, కరడుగట్టిన ఇంపీరియలిస్టు వేవెలుని సలహాదారుగా గౌనివస్తున్నారు. వీరు ఉభయులూ కూడా మిస్టర్ చర్చిల్‌కు అభిమాన భాజనులే.

"బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రకటన ఇండియానుంచి 1948 జూన్‌లో బ్రిటిష్‌వారు వైదొలగ నిశ్చయించుకొన్నారని గాక, తమ ఇష్టవచ్చిన చొప్పున, ఆ నాడు పరిష్కారం చెయ్యడానికి అనుగుణంగా భారతీయుల విభేదాలను హెచ్చించడానికే నిర్ణయించుకొన్నట్లుగా సూచిస్తున్నది."

ప్రజాపరిషత్తుతో కొచ్చిన్ రాయబారాలు

ఎర్నాకులం, ఫిబ్రవరి 23—

ప్రజాపరిషత్తుతో కొచ్చిన్ తరఫున రాయబారాలు సాగించడానికై నరేంద్రమండలి రాయబార సంఘం ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో సాగించగల రాయబారాలలో నరేంద్రమండలి సంఘానికి సలహా నిచ్చేందుకై విద్యాశాఖమంత్రి శ్రీ గోవిందమీనన్ రేపు ఢిల్లీ వెళ్లగలరని నేడు కొచ్చిన్ ప్రభుత్వం ప్రకటించింది.

బెంగాల్‌లో హిందువులు

"ముస్లిములకు దాసులై వుండబోరు"

శ్యామప్రసాద్ ముఖర్జీ హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 22—

బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాపై చేసినప్రకటన మొత్తంమీద సరియైన ధోరణనే చూపుతున్నదని హిందూమహాసభ నాయకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడు ఒక ప్రకటనలో అన్నారు.

"అధికారం శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వానికే వప్పగించబడాలని మనమందరం ముక్తకంఠంతో చాటాలి. ఇండియాతో సంబంధం లేకుండా బెంగాల్‌ను ప్రత్యేకవర్గంగా చేయుచేసే ఏ విధానాన్ని అయినా హిందువులు ఆత్మార్పణచేసి అయినా ప్రతిఘటించగలరు. 50 లక్షల మంది హిందువుల ప్రజాలక్ష్యాలను గుర్తించి, అధిక గుత్తంగా వ్యవహరించనేరని ఒక వర్గానికి దాసులై వుండడానికి ఎప్పటికీ సమ్మతించబోరు. బ్రిటన్ తనకుతానై ఇండియానుంచి వైదొలగటానికి నిశ్చయించడం నిస్సంశయంగా ప్రశంసనీయమైన కార్యమనక తీరదు." అనికూడా ఆయన అన్నారు.

"క్విట్ ఇండియా" ఆమోదించబడిందని డాక్టర్ ఖాన్‌సాహెబ్

పెషావర్, ఫిబ్రవరి 23—

"ఇండియాలో బ్రిటిష్ పరిపాలన ప్రారంభమైన పిదప తొలిసారిగా అధికారం మార్పుకు బ్రిటిష్ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ఒక గడువును నిర్ణయించడంవల్ల ఈ ప్రకటన అత్యంత ప్రముఖమైందిగా వున్నదని నేను భావిస్తున్నాను. చివరకు బ్రిటిష్ ప్రభుత్వం "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించడమే నాకు బాగా నచ్చింది" అని సరిహద్దురాష్ట్ర ప్రధాని డాక్టర్ ఖాన్‌సాహెబ్ అన్నారు.

"మే 16 ప్రకటనకు విరుద్ధం"

ఆచార్య నరేంద్రదేవ్ ప్రకటన

కాన్పూర్, ఫిబ్రవరి 23—

కాంగ్రెస్ సోషలిస్టునాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ ఇండియా యునైటెడ్ ప్రెస్ విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన ఇలా అన్నారు:

"కేంద్ర అసెంబ్లీలోని కాంగ్రెస్‌సభ్యులు బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనపట్ల ఆమోదాన్ని వెలిబుచ్చడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఆశ్చర్యంగాని, సంతోషంగాని పొందవలసిన విశేషమేమీ దీనిలో లేదు. నిజానికి 1946 మే 16వ తేదీనాటి ఆమాత్య ప్రకటనకువిరుద్ధంగ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ఇండియన్ యూనియన్ నిర్మాణ ప్రతిపాదననే తలగవచ్చారు.

"విస్తృతాధికారాలు లేనిపక్షంలో అయినా కేంద్రం అనేది ఒకటి ఏర్పాటుకావడంకోసం కాంగ్రెస్ చేసిన కృషి అనల్పం. ఇప్పుడు కేంద్రం ప్రసక్తే కానరాదు.

"మన గతికి మనలను వదిలివేసే ఏ నిర్ణయం చెయ్యకుండా వైదొలగమని కాంగ్రెస్ ఒకవంక కోరుతూవుంటే, "విభజించి వైదొలగ"మనే జనాబ్ జిన్నా నినాదమే ఫలస్వరూపం ధరించేటట్లు కనిపిస్తున్నది. ఈ ప్రకటన కొన్ని విషయాలలో సందిగ్ధంగా వుంది. ప్రతిష్టంభన పరిష్కారానికి ఇది సాయపడగలిగే సూచన కనిపించదు.

"ఈ పరిస్థితిలో 1946 మే 16వ తేదీ ప్రకటనకు తాను బద్ధంకానక్కర్లేదని కాంగ్రెస్ భావిస్తున్నదని ప్రకటించడం సముచితం కాగలదు."

లీగ్‌పట్ల అట్లీ వైఖరి

పట్వర్ధన్ విమర్శ

కాన్పూర్, ఫిబ్రవరి 23—

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అచ్యుత పట్వర్ధన్ ఇలా అన్నారు:

"బ్రిటన్ దివాలితనాల మూలంగా అధికారం దానంతట అదే స్వర్గలోకంనుంచి అమృతభాండంలా వచ్చిపడదని, అధికారాన్ని మనం వశపరచుకోవలసి వుంటుందని బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన ఒక పాఠాన్ని తెలుపుతున్నది.

"తన ముస్లిం లీగ్ మిత్రులకు అసంతుష్టి కలిగించడానికి మిస్టర్ అట్లీ సాహసించలేకపోయారు. మే 16వ తేదీనాటి ప్రకటనను నిరసిస్తూ లీగ్ చేసిన ప్రకటనను ఖండించవలెనని ఒక్క మాట అయినా అనలేకపోయారు. తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ వుండటమూ మానటమూ అనే మాటే అతడు ఎత్తుకొనడానికి తెగువచెయ్యలేకపోయారు కూడా."

'క్విట్ ఇండియా' విజయం

పంత్ ఆమోదం

లక్నో, ఫిబ్రవరి 22—

"నిన్నటి బ్రిటిష్ ప్రకటన అంతర్యం ఏమైనప్పటికీ 1948 జూన్‌లో అప్పటికంటా వైదొలగుతామనటం 1942లో కాంగ్రెస్ ఆమోదించిన "క్విట్ ఇండియా" తీర్మాన విజయాన్నే సూచిస్తున్నదని పండిట్ గోవింద వల్లభ పంత్ నేడు అన్నారు.

లార్డ్ వేవెల్ విరమణపై లీగ్ సభ్యుని సంతృప్తి

లండన్, ఫిబ్రవరి 23—

ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఫి. ఆర్. సిద్దీక్ నేడు ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ సభా వేదికలో ప్రసంగిస్తూ, ఇండియాపై బ్రిటన్ చేసిన ప్రకటనను తీవ్రంగా విమర్శించారు.

బ్రిటన్ ఇండియానుంచి మాత్రమే అని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనలో అర్థంలేదని ఇతడు అన్నారు.

లార్డ్ వేవెల్ ఉద్యోగ విరమణపై సంతృప్తిని వెల్లడించారు.

భారతసమస్యా పరిష్కారాన్ని సాధించగల అమోఘ పథకం: అట్లీ ప్రకటనపై లండన్ పత్రిక వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 23—

ఇండియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వంచేసిన నిర్ణయాన్ని రాజనీతిజ్ఞతతో కూడిన సాహసోపేతమైన చర్యగా ప్రశంసిస్తూ 'సండే పిక్టోరియల్' నేడు ఈ విధంగా ప్రకటించింది:

"భారతీయులకు అధికారం వశపరచడం సందర్భంలో నిర్దిష్టమైన ఒక గడువును నిర్ణయించడం మూలంగా బ్రిటిష్ ప్రభుత్వం అనేకులను ఆవరించివున్న భయసందేహాలను పటాపంచలుచేసింది. కీనీడలతో నిండిన భారత రాజకీయరంగాన్ని కాంతివంతంచేసింది.

"గత గురువారంవరకు బ్రిటన్ పరిస్థితి ఎంత వక్రమో, అంత ప్రమాదకరం. కాని, ఒక్కరాత్రిలో మన చిక్కులన్నీ విడిపోయినవి. కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య ఒడంబడిక కుదిరినా, కుదరకపోయినా మనం 1948 జూన్‌లో వైదొలగుతాము. వివాదాన్వితమైన భారత రాజకీయసమస్యా పరిష్కారానికి ఇంతకంటె ఉత్తమపద్ధతి మరొకటి వుండబోదు."

"వచ్చే సంవత్సరం జూన్‌నెలలో ఇండియా ఎట్టి కల్లోలపరిస్థితిలో వున్నప్పటికీ, బ్రిటిష్ ఆధిపత్యం పరిసమాప్తి నొందగలదనే ప్రధాన విషయాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం ఎన్ని వ్యావృత్తులతో ఇప్పుడు నిమగ్నమైవున్నప్పటికీ కూడా విస్మరించరాదని "సండే డిస్పాచ్" నేటి సంపాదకీయ వ్యాసంలో వ్రాసింది.

ఈ పత్రిక ఇంకా ఇలా వ్యాఖ్యానించింది:

"దేశంలో పరస్పర విరోధభావంగల వర్గాల ప్రజలు ఒకరి కుత్తుకను ఒకరు ఉత్తరించుకోకుండా ఏ శక్తిఅయితే ఇంతకాలం అవరోధంగా వున్నదో, దానిని ఇండియా ఇప్పుడు కోల్పోతుంది.

"బ్రిటిష్ సామ్రాజ్యం నాలుగింట మూడు వంతుల మంది ప్రజలను కోల్పోతుంది. మిస్టర్ అట్లీ, ఆయన ప్రభుత్వం మాత్రమే ఈ చర్య బాధ్యతను వహించవలసి వుంటుంది. దీనిలో సందేహంలేదు.

"సాంప్రదాయంగా వస్తున్న బ్రిటిష్ విధానం ఆకస్మికంగా మార్పుచేయబడింది. బ్రిటిష్‌వారి అధికారం నిర్వహిస్తూవచ్చిన వేర్వేరు ప్రభుత్వాలు పెక్కుజాతుల, మతాల ప్రజలుగల ఇండియాకు కొన్ని మెట్టాలలో స్వపరిపాలనాధికార ప్రదానం చెయ్యవలెననే ఉద్దేశించినవి. క్రమబద్ధమైన, సాధికార భారతీయ ప్రభుత్వం ఏర్పాటు కాగల అంతిమఘట్టం ఇంకా సన్నిహితం కాలేదు."

"సండే డిస్పాచ్" రాజకీయ విలేఖరి లార్డ్ వేవెల్‌స్థానే కొత్త వైస్రాయిని నియమించడంపై వ్యాఖ్యానిస్తూ, ఇండియాలో హిందువులకు, ముస్లిములకు ఒడంబడిక కుదరగల అవకాశాలలో నిమిత్తంలేకుండా ఇండియానుంచి వైదొలగగల గడువును నిర్ణయించి ప్రకటించడం అంత సమంజసకార్యం కాదని తాను భావిస్తున్నా నన్నారు.

ఇతడు ఇంకా ఇలా తెలుపుతున్నారు:

"ప్రాచ్యరాజ్యాల సమితివంటి సంస్థను స్థాపించడానికి పండిట్ నెహ్రూ యోచిస్తున్నట్లు తెలియవస్తున్నది. ఈ సందర్భంలో రష్యా ఇతోధిక శ్రద్ధాసక్తులను వెలిబుచ్చగలదని పెక్కుమంది అనుకుంటున్నారు."

'సండే అబ్జర్వర్' వ్యాఖ్య

"ఇండియానుంచి వచ్చే ఏడాది వైదొలగడం సందర్భాన బ్రిటిష్ ప్రభుత్వంచేసిన నిర్ణయంపై ఎవరు ఏవిధంగా అభిప్రాయపడినప్పటికీ, ఇంతవరకు ఏ వైస్రాయి ఎదుర్కొనని మహత్తర కార్యభారాన్ని లార్డ్ వేవెల్ అతిసమర్థతతో నిర్వహించాడని అన్ని పార్టీలవారు అంగీకరించక తప్పదని "సండే అబ్జర్వర్" వ్యాఖ్యానించింది.

లండన్ పత్రికలలో నెహ్రూ ప్రకటన

వ్యాఖ్యానించడానికి వీలులేకుండా ఆలస్యంగా అందినప్పటికీ, వచ్చే ఏడాదిలో అధికారాన్ని భారతీయులపరం చెయ్యడానికి బ్రిటన్‌చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ, పండిట్ నెహ్రూ చేసిన ప్రకటనను లండన్‌లోని ఆదివారపు పత్రికలన్నీ ప్రాధాన్యమిచ్చి ప్రకటించినవి.

పెక్కు పత్రికలు "సండే ఎక్స్‌ప్రెస్" లోని రాయిటర్ వర్తమానాన్నే ప్రకటించినవి. "బ్రిటన్ నిర్ణయం ఇండియాకు సవాల్ అని నెహ్రూ: వేవెల్ కార్యనిర్వహణపై నాయకుని ప్రశంస" అంటూ "సండే ఎక్స్‌ప్రెస్" శీర్షిక పెట్టింది.

అలాగే "అబ్జర్వర్" "నెహ్రూ సాహసోపేత నిర్ణయం. సవాలును ఎదుర్కొవాలని" అని శీర్షిక పెట్టింది.

బ్రిటన్ చిత్తశుద్ధికి తార్కాణం

"ఈ దార్శనిక నిర్ణయం ఇండియా స్వాతంత్ర్య సంపాదనపట్ల బ్రిటన్ చిత్తశుద్ధిని నిరూపించగల"దని ఇండిపెండెంట్ లేబర్‌పార్టీకి చెందిన నేషనల్ కౌన్సిల్ ప్రకటించింది.

విభేదాలు విభజించకుండా ... గుర్తించి, సమదృష్టితో వ్యవహరించిన లార్డ్ వేవెల్‌ను ఉద్వాసన చెయ్యడం విచారం కలిగిస్తున్నది. పండిట్ నెహ్రూను సమాధానపరచడానికి లార్డ్ వేవెల్‌ను ఉద్వాసన చేసినట్లు, లార్డ్ మౌంట్‌బాటెన్‌ను కూడా త్రోసివేయవచ్చునని "ఈవెనింగ్ న్యూస్" సంపాదకీయంలో వ్రాసింది.

"బ్రిటిష్ ప్రభుత్వానికి ఇండియాపై తనకుగల ఆధిపత్యాన్ని వదులుకొనే కోరిక నిజంగా లేదు" అని లండన్ హిందూ సంఘ కార్యదర్శి ఎస్. సి. బోంట్ అన్నారు.

జార్జిరాజు సార్వభౌమత్వం?

బ్రిటిష్ కామన్వెల్తునుంచి ఇండియా వైదొలగితే పక్షంలో, ... తమ కొత్త సమస్యలను ... బ్రిటిష్ ప్రభుత్వ నిపుణులు ... తెలుపుతున్నారు.

జార్జిరాజు బిరుదులనుంచి "ఇండియాకు సార్వభౌముడు" అనేది తొలగించడాన్ని గురించి, నాణెముల మార్పును గురించి, ఇండియాకు చెందిన కిరీటం యాజమాన్యాన్ని గురించి వీరు చర్చిస్తున్నారు.

కామన్వెల్తునుంచి ఇండియా విడిపోతే రాజు చక్రవర్తిబిరుదం వదులుకొనక తప్పదని, ఇండియా కార్యాలయం అధినివేశ కార్యాలయంలోనో, విదేశాంగ కార్యాలయంలోనో ఒక భాగంగా మాత్రమే వుంచబడగలదని అనుకుంటున్నారట.

అయిదవ జార్జిరాజు ఢిల్లీ దర్బార్‌సమయంలో ధరించడంకోసం 6,170 వజ్రాలతో 60 000 పౌనుల ఖర్చుపై కిరీటం తయారుచెయ్యబడిందని, అది జార్జిరాజు ఆభరణాలతోపాటు భద్రంగావుంచబడిందని తెలుస్తున్నది.

మౌంట్‌బాటెన్‌కు అభినందనలు

లండన్, ఫిబ్రవరి 23—

ఇండియాకు వైస్రాయిగా నియమించబడినట్లు ప్రకటన జరిగిన పిమ్మట, లార్డ్ మౌంట్‌బాటెన్ నేడు ఎయిర్‌బారన్ ఫోర్సెస్ క్లబ్ (పేరాషూట్ దళాలు)కు వెళ్లగా, క్లబ్బు సంస్థాపకుడు లెఫ్టినెంట్ జనరల్ ఎ. ఎం. బ్రౌనింగ్ ఆయనను వైస్రాయిగా నియమించబడినందులకు అభినందించారు.

అమెరికాలో సంతోష; సంతాపాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21—

భారత స్వాతంత్ర్య సిద్ధికి ఒక గడువును నిర్ణయిస్తూ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నిన్న చేసిన ప్రకటనపై అమెరికన్ కాంగ్రెసు సభ్యులు కొందరు సంతోషాన్ని, మరి కొందరు సంతాపాన్ని వెల్లడించారు.

భారత స్వాతంత్ర్యంపట్ల శ్రద్ధాసక్తులుగల కాంగ్రెసుసభ్యుడు మిస్టర్ ఇమాన్యూయెల్ సెల్లర్ ప్రధాని అట్లీ ప్రకటనపై వ్యాఖ్యానంచేస్తూ, ప్రధాని అట్లీ ద్వంద్వంగా ప్రకటన చేయడాన్ని విమర్శించారు. వెనుక బ్రిటిష్ ప్రభుత్వంచేసిన ప్రకటనలమాదిరి దాని చిత్తశుద్ధిని నిరూపించడానికి వీలులేదని వివరిస్తూ "బాధ్యతాయుతులైన భారతీయులకు" ప్రభుత్వాధికారం అప్పగించడానికి బ్రిటన్ నిర్ణయించిన దనడంలో ఏదో ఒక కీలకం లేకపోలేదని అన్నారు.

ప్రస్తుతం హిందూ మెజారిటీపట్ల ముస్లిములు చూపిస్తున్న మొండివైఖరిను ఈ సందర్భంలో ప్రధాని అట్లీ విమర్శించకపోవడం, సార్వభౌమాధికారాలు తిరిగి సంస్థానాలకే సంక్రమించగలవనడాన్ని కూడా ఈయన విమర్శించారు.

మరికొందరు కాంగ్రెసు సభ్యులు ఇందుమూలంగా భారత దేశంలో విభేదాలు అంతరించిపోక తప్పదని సంతోషాన్ని వెలిబుచ్చారు.

పారిస్‌లో కలవరం

పారిస్, ఫిబ్రవరి 21—

మిస్టర్ అట్లీ ప్రకటన ఇక్కడి అధికార వర్గాలలో ఆశ్చర్యం కల్గించిందని, ఇంత తొందరలో గడువు నిర్ణయించబడగలదని ఎవ్వరూ భావించనే లేదని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

ఇంత నిష్కర్షగా మిస్టర్ అట్లీ ప్రకటన చేయడంవల్ల, ఇండో-చైనా పట్ల ఇదే విధంగా ఫ్రెంచి ప్రభుత్వం వ్యవహరించాలని ఫ్రాన్సులోని అతివాదవర్గాలు వాదించవచ్చునని అధికార వర్గాలు కలవరం చెందుతున్నవి.

భారతదేశానికి పంచదార సప్లయి

అంతర్జాతీయ ఆహార సంఘం కేటాయింపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 22—

భారతదేశానికి 1947వ సంవత్సరానికి సుమారు 11,30,000 టన్నుల పంచదార కేటాయింపబడిందని అంతర్జాతీయ అవసర ఆహార సంఘంవారు ప్రకటించారు. దీనిలో సింహభాగం అప్పు మిగతా వరకు భారతదేశంలోనే తయారు కావాలట. భారత ప్రభుత్వంవారు కోరిన దిగుమతి కోటాలో సగంభాగం మాత్రమే కేటాయింపబడింది.

కుర్ద్ నగరంపై పర్షియన్ సైన్యాల ముట్టడి

టెహరాన్, ఫిబ్రవరి 23—

నేడు పర్షియన్ సైన్యాలు ఎగువ కుర్దిస్తాన్ నగరమైన ఓష్నూను వశపరుచుకున్నాయి.

ఈ నగరం అనేకవేల మంది కుర్ద్ తెగవారికి కేంద్రం. క్రిందటి బర్జానీ తెగవారు ఇరాక్ ప్రభుత్వంపై తిరుగుబాటు లేవదీసిన పిమ్మట ఈ నగరానికి పారిపోయి దాక్కున్నారు.

సరసము　　సులభము

కేశ ఆరోగ్యానికి　　కేశ వృద్ధికి

కాశ్మీర్-కుసుమ్

MFRS. B. SHAW AYURBEDASHRAM CALCUTTA

మీ తలనూనెలో వేసియుంచుడు

యునైటెడ్ కన్‌సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

దుర్భరమైన అజీర్ణబాధను త్వరలో నిర్మూలించాలి!



ఆధునిక జీవన పరిస్థితులమూలంగా మీకు అజీర్ణబాధ కలిగితే, దానికి డైజెస్టిఫ్ రెన్నీస్ బిళ్ళలే అద్భుత నివారణసాధనం. అవి రుచ్యమైనవి. పిప్పరమెంటు బిళ్ళలవలె వాటిని మీరు చప్పరించవచ్చును. ఈ బిళ్ళలలో వున్న 15 పదార్థాలు నోటిలో సులభంగా కరిగి, జీర్ణకోశంలో ప్రవేశిస్తాయి. అవి అక్కడ ... ఆమ్లాన్ని ... అజీర్ణం, వాయువు, కడుపునొప్పి బాధలను సత్వరం నిర్మూలిస్తాయి. రెన్నీస్ బిళ్ళలు ఇమిడికగలవి, వాటిని ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరం వచ్చినప్పుడు ఉపయోగించడానికై మీ జేబులోగాని, పర్సులోగాని వుంచుకోవచ్చు.

DIGESTIF RENNIES

డైజెస్టిఫ్ రెన్నీస్ 36 బిళ్ళలుగల ప్యాకెట్లరూపంగా అమ్మబడుతుంది. ప్రతి బిళ్ళ వేర్వేరుగా కాగితంలో చుట్టబడివుంటుంది గనుక, దానిని సులభంగా మీ వద్ద వుంచుకోవచ్చు. మంచి కెమిస్టుల అంతటిలోను లభిస్తుంది.

భావి జీవితానికి కాపుదల మార్గమున్నదా మీకు?

మీరున్నూ, మీ పోషకవర్గమున్నూ, భావి జీవితము కట్టుదిట్టము చేసుకునే అందుకు సురక్షితమైన బీమా పథకాన్ని నిర్ణయించుకొని జాగ్రత పడవలసిన తరుణం నేడే. తక్కువ బీమా ఖర్చుతో, పూర్తి భద్రత ..., ముందునాటి మీ అవసరములను గమనించి, మకరమైన పాలసీ షరతులతో, ఒక ప్లానును సిద్ధము చేసింది "ఆంధ్ర"

ఆంధ్ర "యొక్క రక్షణ, "ప్లాను వలన,భావి జీవితాన్ని కాపుదల చేయండి

1946 లో పూర్తి చేసిన కొత్త వ్యాపారం 127 లక్షలు

ఆంధ్ర ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అగ్ని బీమా వ్యాపారము కూడ నిర్వహించబడును.

బ్రాంచి: ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్స్, తంబుచెట్టి వీధి, జి. టి., మద్రాసు.

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత ధరలు　　తిరుచినాపల్లి　　రంగూన్ కమలముల తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	సైం బ్లూ
	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	59	52	47	50	80
5 — 6	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

గిల్‌బర్ట్సు అతిమూత్ర నివారిణి

ప్రపంచ ప్రసిద్ధికెక్కిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్ట్సు డయాబెటిస్ క్యూర్) యిప్పుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది ... గొప్ప వైద్యశాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను చేరనీయక ... కఠినమైనదైనా, యెంత పురాణమైనదైనా, ... ఆనుకూల్యమైన యీ ... ప్రారంభించి, ... ఆరోగ్యము, ... విందురు. ఒకటి సీసా రు 10/- ల ... పోస్టేజి వేరు. ... అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో, 286, చైనాబజారు రోడ్ మదరాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
ఖారీచేసి, చందా వేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లింపబడిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేటుప్రకారము అంగీకరించును.—

3 నెలలు సంవత్సరానికి　2¼%

4 & 5 నెలలు సంవత్సరానికి　2½%

6 నెలలు సంవత్సరానికి　2¾%

1947 సెప్టెంబరు 30 వ తేదీ వరకు ఈ రేట్లు అమలులో వుండును.

(బోర్డు వారి ఆజ్ఞ ప్రకారం)

యస్. ... అయ్యర్, సెక్రెటరీ.

ఏడు సంవత్సరాలు
బాధపడినవిందట

ఇప్పుడు కీళ్లవాతం బాధ అసలు లేదు

ఈ వ్యక్తి వ్యాధి బాగా ముదిరిపోయేవరకు అశ్రద్ధచేసినా, క్రుషన్ సేవించడం ప్రారంభించాక ఇప్పుడు ఆ వ్యాధి పూర్తిగా మాయమైపోయింది. ఈ లేఖలో అతడు వర్ణిస్తున్న అనుభవం వ్యాధి పీడితులకు ఉపయోగించవచ్చు. అతడు ఇలా వ్రాస్తున్నాడు:—"నేను క్రుషన్ సాల్టులను నిత్యం ఎంతో ఆనందంగా సేవిస్తున్నాను. కాబట్టి దాని శ్రేష్ఠతను గురించి చెప్పగలను. నేను కీళ్ళవాతం, వెన్నునొప్పి, మలబద్ధం, మాంద్యం మున్నగు వ్యాధులతో ఏడు సంవత్సరాలు బాధపడ్డాను. 20 సంవత్సరాల క్రిందట నాకున్న శక్తి, ఉత్సాహం తిరిగి నేడు నాకు వచ్చింది. ఇప్పుడు నేను 66 సంవత్సరాల వయసులో వున్నాను. ఇప్పుడు నేను అనుభవిస్తున్నంత విశేషంగా ఆనందోత్సాహాలను నా జీవితంలో ఇంతవరకు ఎప్పుడూ అనుభవించి వుండలేదు" —ఎ. కె.

కీళ్ళవాతం చికిత్స సందర్భంలో ప్రతిదినం ప్రేగులను, మూత్రపిండాలను సక్రమస్థితిలో వుంచటం అత్యవసరం. ఇది విరేచన సాధనం, మూత్రసాధనం గనుక, పై పనిని నిరపాయంగా, అతి సులభంగా చేయుచున్నది. హానికరమైన ఆమ్లాలు, విషపదార్థాలు మూత్ర పిండాలద్వారా బయటకు వెడలిపోవును. జీర్ణకోశం సక్రమంగా పనిచేయునట్లు క్రుషన్ చేయుచున్నది. [illegible] కీళ్ళనొప్పులు తొలగి యౌవనం సంప్రాప్తించుచుంది.

Ad. No. K. 9

ముఖ్యముగా గమనింపవలసిన విషయము ఏది?

- ఆకలైనపుడు చేతికందినదానిని భుజించి, ఆరోగ్యము పోగొట్టుకొని మందులకోసం వృధాగా డబ్బును వ్యయముచేయు విధమునసే కొందరు సరసముగ దొరకునట్టి కృత్రిమపు నస్యము లనుకొని ఉపయోగించి కాలక్రమమున తలనొప్పి, మైకము, ఉత్సాహములేమి, నిద్రలేమి, నరముల పటుత్వము తగ్గుట, దృష్టిమాంద్యము మున్నగు వ్యాధులకులోనై, ఆర్జించిన ధనమును వెచ్చించుకొంటున్నారు.
- కృత్రిమపు నస్యముల ఉపయోగించుటవల్లనే ఈ వ్యాధులు వచ్చినవి లేక, వచ్చుచున్నవి అనుభవాన్ని ప్రజలు గుర్తించటంలేదు. ఏలన, ఈ కృత్రిమపునస్యముల ఉపయోగించుటచే కలుగు కీడులు బయలకు తెలియుటలేదు. కాని యీ కీడులను గ్రహించిన జడ్జీలు, డాక్టరులు మరియు లక్షలకొలది జనము "శ్రీ అంబాళ్ మద్రాసు నస్యం" ఒక్కదానిని మాత్రమే ఉపయోగించి ఆనందాన్ని పొందుతున్నారు. కృత్రిమపునస్యాలను కన్నెత్తియైన చూడటం లేదు.
- శ్రీ అంబాళ్ పట్టణపునస్యము కారమునకై యెట్టి రసాయనపు వస్తువును కలుపబడినది కాదు. నెలరోజులుంచినను గుణమున మార్పు వుండదు. నాసికకు హితమును, మెదడునకు ఉత్సాహమును కలిగింపదగినది. నేడే వరీక్షించి, దాని గుణమును మీ మిత్రులకు తెలుపుడు.

శ్రీ అంబాళ్ & కంపెనీ
తపాలాపెట్టె నెం. 3 :: మద్రాసు

వేస్ప్రిన్

చిన్న డాక్టరు - స్వదేశ వస్తువు
దీనిని ఉపయోగించుటవల్ల గజ్జి, గాయములు, పుండ్లు, నారిపుండ్లు, తామర, వెన్నుకొట్లు, మొటిమలు (Pimples), బొబ్బలు, [illegible] మొదలగునవి [illegible] [illegible] ఇంగ్లీషు [illegible]
అన్ని అంగళ్ళలోను దొరకును.
ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
చిక్‌పేట - బెంగుళూరు సిటీ
[illegible]

లేఖలు

గ్రంథాలయోద్యోగుల వేతనాలు

ఆర్యా,

స్థానికసంస్థల యాజమాన్యాన నడపబడుతున్న పబ్లిక్ లైబ్రరీలలో పనిచేస్తున్న లైబ్రేరియన్ల అర్హతలు-జీతములు-స్కేలుల్ని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వంవారు 1944 మేనెల 12 వ తేదీని నెం. 735 ఖలో ఉత్తర్వులు జారీచేశారు.

ఇప్పుడు కాలమాన పరిస్థితులు మారినందున స్థానిక సంస్థలలోని గుమాస్తాల అందరిజీతములు పెంపుచేయుటకు ప్రభుత్వమువారు పూనుకొన్నారు. అందరు గుమాస్తాలతోపాటు వారితో సమానార్హతకలిగి వారికి సరిపోయిన సర్వీసు కలిగిన లైబ్రరీ గుమాస్తాల జీతములు స్కేలులు కూడా పెంపుచేసి గ్రంథాలయ సేవకులకు అన్యాయము జరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంవారిమీద ఉంది.

పది సంవత్సరముల క్రితం ప్రభుత్వంవారొక సారి లైబ్రేరియన్ల సర్వీసు "సుపీరియర్" అని ఉత్తరువు చేశారు. తరువాత రెండు మూడు సంవత్సరములకు తిరిగి "ఇన్‌ఫీరియర్" సర్వీసుగా మార్చివేసారు. ఇది అన్యాయం.

వెంటనే ప్రభుత్వంవారు తిరిగి లైబ్రేరియన్ల సర్వీసును సుపీరియరుగా మార్చడం, లైబ్రరీలలో పనిచేస్తున్న జూనియర్ గ్రేడు గుమస్తాలకు లోవర్ డివిజన్ గుమస్తా జీతం, సీనియర్‌గ్రేడు లైబ్రేరియనులకు అప్పర్ డివిజన్ గుమస్తాజీతం యిచ్చునట్లు, తక్కిన సిబ్బందితోపాటు అలవెన్సులు, బోనసులు, ఇంక్రిమెంట్లు అన్నీ సమానంగా వీరికిని వర్తించునట్లున్నూ ఆర్డరు జారీచేసి గ్రంథాలయోద్యమాభివృద్ధికి తోడ్పడడం అత్యవసరం.

పటమటలంక, (ఏయా) బెజవాడ 17-2-47. — ఇట్లు, పాటూరి నాగభూషణం, కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం

ప్రత్యేక ఆంధ్రమహాసభ

ఆర్యా,

ప్రత్యేక ఆంధ్రమహాసభ, మద్రాసులో మార్చి 29, 30 తేదీలలో జరుపబడునని ప్రకటింపబడింది. 30 మార్చి శ్రీరామనవమి పండుగ దినము. శ్రీరామనవమి ఆంధ్రదేశం ప్రతి గ్రామంలో ప్రతి ఇంట గొప్పగా జరుపుతారు ఇటువంటిరోజున ఈ సభను ఏర్పాటుచేయడం యిబ్బందిగా ఉంటుంది.

ఈ సభ గత డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నుండి వాయిదా వేయబడినది. కను, మార్చి రెండవవారంలోగాని, మూడోవారంలోగాని జరపడం మంచిదని కోరుతున్నాను.

తుమ్మపూడి, 14-2-1947 — ఇట్లు, వాశిరెడ్డి పార్థసారధి, తెనాలి తాలూకా ఆంధ్రమహాసభ అధ్యక్షుడు

శ్రీ అరవిందుని దర్శనం

పుదుచేరి, ఫిబ్రవరి 21—

శ్రీ అరవిందాశ్రమం 'ది మాతృదేవి' జన్మదినోత్సవ సందర్భంలో నేడు శ్రీ అరవిందుడు మాతృదేవి 1500 మందికి దర్శనమిచ్చారు. వారిలో ఆశ్రమవాసులు 500 మంది ఉన్నారు మాతృదేవి ఈ క్రింది సందేశాన్ని 'మానవకోటికి అందజేస్తున్నది:

"సర్వమూ అంతకంతకు అధోగతి పాలవుతున్నట్లు తోస్తున్న ఈ ముహూర్తంలోనే మనం విశ్వాసాన్ని ప్రకటించి, పరమేశ్వరునికరుణ మనం నెన్నడు విడనాడరాదన్న సత్యాన్ని గ్రహించాలి"

"సూర్యోదయాత్పూర్వం ఉండేచీకటి మిక్కిలి దట్టమైనది.

స్వాతంత్ర్యం సిద్ధించడానికి ముందు అనుభవించవలసిన దాస్యం మిక్కిలి దుస్సహమైనది.

"కాని, విశ్వాసపూరిత హృదయంలో, ఆశాజ్యోతి నిరంతరం జ్వలిస్తూ నిరుత్సాహానికి అవకాశంలేకుండా చేస్తుంది."

అటవీశాఖా మంత్రి పర్యటన కార్యక్రమం

ద్రాక్షారామం, ఫిబ్రవరి 19—

శ్రీ చిక్కాల వేంకటరత్నంగారు ఆయన కార్యదర్శి కోపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు, తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ సాకి సత్యనారాయణమూర్తిగారితో రామచంద్రపురం తాలూకాలోని ద్రాక్షారామం, వెంకటాయపాలెం, గంగవరం, తామరపల్లి, పాణింగిపల్లి, కూళ్ల, వాకతిప్ప, పామర్రు, అంగర, కపిలేశ్వరపురం, ఆలమూరు, మండపేట మొదలయిన గ్రామాలలో పర్యటన చేశారు. ద్రాక్షారామ గ్రామంలో శ్రీ మాణిక్యాంబ రైస్ మిల్లువారి అల్పాహార విందును స్వీకరించారు యితర గ్రామాలలో కొందరు గోలు పుత్తి సహకారసంఘముల ఆహ్వానముల స్వాగతపత్రములు స్వీకరించారు వాకతిప్ప గ్రామంలో త్రివర్ణపతాకాలతో 25 జతల ఎడ్లను కట్టి స్వాతంత్ర్యరథాన్ని తయారుచేసి దానిపైని మంత్రిని ఊరేగించారు.

స్త్రీ హత్య-అరెస్టు

నిడుబ్రోలు, ఫిబ్రవరి 20—

గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షుడు శ్రీ కులవర్తి వెంకట నరసయ్యగారి పినతల్లి మహిళ (60) పద్మాలయాదిన్నపురంలో వారి యింటిలో ముఖం చితుకగొట్టి చంపి, పంటిమీద ఉన్న 100/-ల విలువగల ఆభరణాలను ఎవరో దొంగిలించుకుపోయారు [illegible] [illegible] [illegible] జరుగుతున్నది.

హిందూపురం, ఫిబ్రవరి 18—

శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవం హిందూపురంలో శ్రీ రామమందిరంలో 16వ తేదీని శ్రీ [illegible] [illegible] శిష్యులు జరిగింది [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] పొరకాళ్లా మిక్కిలి గొప్పగా ప్రసంగించారు. రాత్రి భజన జరిగింది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కొవ్వూరు

శివరాత్రినాడు కొవ్వూరుకు వేలకొలది యాత్రికులు వచ్చారు. ఆ సందర్భంలో "జై హింద్ క్లబ్" వారు యాత్రికులకు అనేక సదుపాయాలను చేశారు. మధ్యాహ్నం సుమారు వెయ్యిమందికి (అన్ని వర్ణాలవారికి) అన్నదానం చేయబడినది. సాయంకాలం వాగిశ్వరం, భరతనాట్యం, హరికథ జరిగినవి. తోలు వాద్యగానికి "జై హింద్ క్లబ్" వారు బంగారు పతకాన్ని బహూమతి యిచ్చారు.

యలమంచిలి

మహాశివరాత్రినాడు యలమంచిలిలో స్థానిక హరిజన సంఘ కార్యదర్శి శ్రీ పీసా అప్పన్నగారి నాయకత్వాన యలమంచిలి హరిజనులు సుమారు 200 మంది హరినామగానంతో, జాతీయ గీతాలతో, జైహింద్ నినాదాలతో ఊరేగుతూ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రవేశించి దేవుని పూజించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. పౌరులు హరిజన సోదరులకు ఆలయ ప్రవేశానికి స్వాగతమిచ్చారు.

టెక్కలి

ఇటీవల టెక్కలిలో శ్రీ శివల సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో టెక్కలి తాలూకాకు కావలసిన ఖద్దరును సేకరించడానికి తగు మార్గాలను చర్చించి, తాలూకా ఖద్దరు ఉత్పత్తి, విక్రయ సహకార సంఘం స్థాపింపబడినది.

బరంపురం

నూలు తీయించడం నూనె ఆడించడం, బియ్యం దంపించడం మొదలయిన గృహపరిశ్రమలకు సహకారపద్ధతులపైన నెలకొల్పే విషయాన్ని గురించి ఆలోచించడానికి ఇటీవల బరంపురంలో కొంతమంది ప్రముఖులతో ఒక సభ జరిగింది. చేనూలు, ఎరపతి సంఘాలు శ్రీ కృపాసింధు రంగాగారి సలహాననుసరించి స్థాపింపబడవలసి తెలుస్తున్నది.

పుంగనూరు

పుంగనూరు తాలూకా కాంగ్రెస్‌సంఘ అధ్యక్షపదవికి శ్రీ ఆర్. చన్నారెడ్డిగారు రాజీనామా యిచ్చినందున, తాలూకా కాంగ్రెసు కమిటీ పుంగనూరులో సమావేశమై శ్రీ కట్టుబావి సుబ్బరావుగారిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు ఈ సమయంలోనే యీ తాలూకాలోని శ్రీ పుంగనూరు జమీందారు ఆధీనంలో వున్న దేవాలయాలలో హరిజన ప్రవేశానికి అనుమతి యివ్వవలసినదిగా జమీందారుని కోరుతూ తీర్మానం చేయబడినది.

రేపల్లె

19 వ తేదీని రేపల్లెలో అరవపల్లి కోటీశ్వర స్వామివారి తిరునాళ్ళ ప్రశాంతంగా జరిగింది ఈ సందర్భంలో అక్కడికి వచ్చిన యాత్రికులకు పంచాయతీబోర్డు ఆఫీసరు శ్రీ కొనరాజు సత్యనారాయణచౌదరిగారు చాలా సహాయంచేశారు.

మదనపల్లి

ఈ నెల రెండవ వారంలో సుమారు పదిమందికి ప్లేగు తగిలింది. ముగ్గురు మరణించారు 1946 డిసెంబరు 15 వ తేదీ నుంచి ఈనెల 17 వ తేదీవరకు 100 మందికి ప్లేగు తగిలింది. వారిలో 28 మంది మరణించారు చిత్తూరు జిల్లా కలెక్టరు ప్లేగు వీధులను చూచారు. ప్లేగు ప్రాంతాలలోనుంచి ఖాళీ చేయదలచుకున్న ప్రజలకు ప్రభుత్వంవారు కొన్ని సౌకర్యాలను చేయదలచుకున్నట్లు తెలుస్తున్నది. సినిమా భవనాలు, కొన్ని పాఠశాలలు యింకా కొంతకాలం మూసివేయబడే ఉంటవి కళాశాల 24 వ తేదీని, మునసబ్ కోర్టు మార్చి 1 వ తేదీని తెరుస్తారు.

• • •

ఇటీవల ఇక్కడికి సుమారు మూడు మైళ్ళ దూరంలో మద్రాసు—బొంబాయి ట్రంకురోడ్డుమీద వేగంగా పోతున్న లారీ పల్లపు ప్రదేశంలో పడిపోయింది. ముగ్గురు వెంటనే మరణించారు అయుగురికి బలమైన గాయాలు తగిలినవి.

దర్శి

22 వ తేదీని దర్శి పట్టణ కాంగ్రెసు సంఘం వారు సమావేశమై శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఆవిశ్వాసతీర్మానంపై సంతకాలు చేసిన ఆంధ్ర యం యల్ ఏ లపై క్రమశిక్షణ గైకొనవలసినదిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిని కోరుతూ తీర్మానించారు

దర్శి గ్రామ కాంగ్రెస్ సంఘం కూడా ఇదే విధంగా తీర్మానించింది.

గుడియాత్తం

19 వ తేదీ మహాశివరాత్రిదినమున శ్రీమతి కస్తూరిబా గాంధీ స్మారకదినోత్సవం జరుపబడింది కస్తూరిబా చిత్రపటమును ఊరేగింపు ఎత్తుగల దానిని చిత్రకారుడు [illegible] వ్రాయించి తెచ్చి, గుడియాత్తం రాబర్ట్‌సన్ మునిసిపల్ హైస్కూలులో తెచ్చి ఊరేగించారు

ఆళ్లగడ్డ

21 వ తేదీ ఆళ్లగడ్డ అహ్వానాలయంలో హరిజన ప్రవేశము మంత్రి కోటిరెడ్డిగారిచే జరుపబడింది.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘం

కార్యవర్గ, సర్వసభ్య సమావేశం

నిడదవోలు, ఫిబ్రవరి 18—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సర్వసభ్య సమావేశాలు నిన్నమధ్యాహ్నం నిడదవోలు గోశంకర విలాస్‌సత్రంలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను జరిగినవి.

సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి 106 గురు సభ్యులు వచ్చారు.

పిమ్మట ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభకు కొందరు శ్రీ దుగిరాల బలరామకృష్ణయ్యగారిని అధ్యక్షులుగా సూచించారు. మరి కొందరు శ్రీ కల్లూరి చంద్రమౌళి గారిని పేర్కొన్నారు. శ్రీ బలరామకృష్ణయ్యగారికి 60 వోట్లున్నూ, చంద్రమౌళి గారికి 40 వోట్లున్నూ వచ్చినవి.

పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ మహాసభను కొవ్వూరు తాలూకాలో జరపడానికి తీర్మానింపబడినది.

పశ్చిమగోదావరి జిల్లాలో జమీందారులకు, రైతులకుగల తగాదాలను పరిష్కరించడానికి గత డిసెంబరు 27 వ తేదీని శ్రీ ఆత్మూరి అమ్మిరాజుగారిని కన్వీనరుగా ఏర్పరుస్తూ నియమించిన కమిటీనే మళ్లీ నియమించారు.

ధాన్యం ధరలు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో రైతులకు న్యాయంగా లేవని ఆ సభవారు భావించారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం

రాజమండ్రి ఫిబ్రవరి 22—

నిన్నరాత్రి రాజమండ్రిలో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను జరిగిన పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో శ్రీ ప్రకాశంగారిపై ప్రవేశ పెట్టబడిన విశ్వాసరాహిత్య తీర్మానంవల్ల ఏర్పడిన దుస్థితికి విచారాన్ని తెలుపుతూ, ప్రజాక్షేమం కోసమైనా శాసనసభ్యులు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసినదని కోరుతూ శ్రీ ప్రకాశంగారు తన మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేసి ఐకమత్యాన్ని పునఃస్థాపించాలని కోరుతూ తీర్మానం చేయబడినది

రాయచోటి దేవాలయంలో హరిజన ప్రవేశం

రాయచోటి, ఫిబ్రవరి 20—

రాయచోటితాలూకా కాంగ్రెసు [illegible] [illegible] శ్రీ టి. [illegible] ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు.

"19 వ తేదీని రాయచోటి వీరభద్రస్వామి ఆలయంలో హరిజనప్రవేశం జరిగింది. ఆజాద్ మైదానంనుండి [illegible] ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు [illegible] శ్రీ [illegible] రెడ్డిగారు, తాలూకాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ [illegible] నారాయణశెట్టిగారు, శ్రీ కందుకూరి, గుర్రా వెంకట రామానాయుడుగార్లు నాటి ఉత్సవంలో పాల్గొన్నారు."

ప్రపంచ యువజన సమాఖ్య ప్రతినిధులకు స్వాగతం

మద్రాసు ఫిబ్రవరి 24—

సోవియట్ రష్యా యువ యువతులు మీ ఒకిమె వహించి, మీ స్వాతంత్ర్య పోరాటంలో సాయపడుటకు సంసిద్ధులంగా ఉన్నాం." అని భారతీయ యువకుల సమస్యలను పరిశీలించుటకు వచ్చి, అంతర్జాతీయ యువజన సమాఖ్య ప్రతినిధి వర్గ సభ్యురాలు మిస్ ఓల్గా ఛట్‌ఛట్‌కినా నిన్న సాయంకాలం భారతీయ విద్యార్థి కాంగ్రెస్‌వారి యాజమాన్యాన రాయపేటలో, జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నది. మద్రాసు మేయర్ శ్రీ తాయి సుందరరావునాయుడుగారు సభాధ్యక్షత వహించారు.

శ్రీ సుందరరావు నాయకుగారు ప్రతినిధివర్గ సభ్యులకు స్వాగతమిచ్చిన పిమ్మట, ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ ఓల్‌సన్ మాట్లాడుతూ రాజకీయాలలో ఏ విధమైన భేదాభిప్రాయాలున్నా, స్వాతంత్ర్య సాధనవిషయంలో అంతర్జాతీయ యువజనసమాఖ్య ఎల్లప్పుడూ వలసరాజ్యాల పక్షమేనని వక్కాణించాడు.

నిన్న ఉదయం ప్రతినిధివర్గసభ్యులు వివిధ భారతీయ విద్యార్థిసంస్థల ప్రతినిధులను కలుసుకొని, యువజనసమస్యలవిషయమై ముచ్చటించారు

కార్మికులతో సంప్రతింపు

పిమ్మట వివిధ ట్రేడ్‌యూనియన్‌ల ప్రతినిధులతోను ముచ్చటిస్తూ, కార్మికుల పరిస్థితులను గురించి ప్రశ్నించారు.

ఫ్రాన్సులో కార్మికుల పరిస్థితులను వివరిస్తూ ట్రేడ్‌యూనియన్‌ల కృషివల్లనే అచ్చటి కార్మికులకు అనారోగ్యకాలంలో ధనసహాయార్థం సోషల్ ఇన్సూరెన్సు మున్నగు సౌకర్యాలు చేయబడినవని మిస్టర్ లతిఫియర్ తెలిపాడు.

యుగోస్లావియా దేశంలో ఎర్రిశ్రమలన్నీ జాతీయం చేయబడినందున, కార్మికులు స్వతంత్రులైనారని యుగోస్లావియా ప్రతినిధి మిస్టర్ రాజకోవిక్ అన్నాడు.

రష్యా ప్రతినిధి మిస్. ఓల్గా చెట్‌చెట్‌కినా మాట్లాడుతూ యుద్ధాత్పూర్వం రష్యాలో కార్మికులు రోజుకు ఆరుగంటలే పనిచేసినా, ప్రస్తుతం ఎనిమిది గంటలు పనిచేయవలసి వస్తున్నదని, కార్మికులకు వారి వేతనంలో సూరింట అయిదవ వంతు పొదుపుగా చేసి, ధనాగామ సౌకర్యాలు చేయబడిందని, విన్న సౌకర్యాలు చేకూర్చినా, కార్మికులు ఇంకా జీవితావసరాలు ఏర్పాటుచేయాలని పోరాడుతూ వున్నారని తెలిపింది.

గుంటూరు, ఫిబ్రవరి 22—

ఆంధ్ర ఇతిహాస సంశోధకమండలి డాక్టర్ మారేమండ రామారావుగారు యిలా వ్రాస్తున్నారు

గుంటూరులోని ఆంధ్రేతిహాస సంశోధకమండలివారు రాబోవు ఏప్రిల్ నెలలో కృష్ణానిండ్రప హాజరుకానిస్తోంది, ఆమరావతి, చార్లెస్ కాలములలో కాలవాహిని నాగార్జున పర్యటించుటకు నిశ్చయించారు. దేశమందలి పరిశోధకపండితులు, ప్రముఖులు మండలివారికి సహాయముచేయ కోరుతున్నారు.

మద్రాసు ప్రజాశాంతిరక్షణ బిల్లు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం సమర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 22—

మద్రాసు ప్రధాని ప్రకాశంగారిపై శాసనసభ్యులు కొందరు ప్రకటించిన విశ్వాసరాహిత్య తీర్మానమును చర్చించుటకు 17 వ తేదీ రాజమహేంద్రవరంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యవర్గం సమావేశమైనప్పుడు, దిగువ తీర్మానాలుకూడ చేయబడినవి. ఆ సమావేశమునకు ఆచార్య రంగాగారు, 11 మందిసభ్యులు హాజరయినారు.

మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన ప్రజాశాంతి రక్షణ బిల్లును సమర్థిస్తూ కాంగ్రెసువారు లెవ్వరూ కాంగ్రెసేతర పార్టీల స్వార్థరాజకీయ ప్రచార వ్యామోహంలో పడవలదని హెచ్చరించినారు.

కాంగ్రెసువాదులపై ప్రబలుతున్న అవినీతి నిందలు దుర్భరంగా ఉన్నవని అభిప్రాయపడుతూ, కాంగ్రెసువాదులలో ప్రబలుతున్న అవినీతిని అరికట్టుటకు గట్టిచర్యలు గైకొనడానికి నిశ్చయించారు.

రాష్ట్ర రాజకీయమహాసభ ఏప్రిల్‌కు వాయిదా వేశారు.

లోగడ నియమించిన ఆర్థికాభివృద్ధి సంఘమునకు, హరిజనాభివృద్ధి సంఘమునకు మరి కొందరుసభ్యులను, కోఆప్టుచేశారు. తరువాత రాష్ట్ర కాంగ్రెసు సంఘం నియమించే ఉపసంఘముల నన్నింటినీ రద్దుచేసినట్లుగా, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శులు సమావేశపరచాలని తీర్మానించారు.

అధ్యక్షులు రంగాగారిచే నియమింపబడి అఖిల భారత హిందూస్థాన్ మజదూర్ సేవాసంఘం వారిచే ఆమోదింపబడిన ఆంధ్రరాష్ట్ర హిందూస్థాన్ మజదూర్ సేవాసంఘమును సోదర సంఘంగా గుర్తిస్తూ, ఆంధ్రదేశంలో ఇకముందు వ్యవసాయ, పారిశ్రామిక, కార్మికరంగ ముఖంగా పనిచేసే కాంగ్రెసువారందరూ ఈ బోర్డు యాజమాన్యాన సమావేశంకావలెనని ఆదేశిస్తూ తీర్మానించారు.

గ్రామాభ్యుదయము పాఠశాల విద్యార్థులకు సబ్ కలెక్టరు హితవు

హిందూపురం, ఫిబ్రవరి 15—

హిందూపురం తాలూకా అభ్యుదయ సంఘం వారి యాజమాన్యాన నిన్నసాయంత్రం తాలూకా ఆఫీసు ఆవరణలో పెనుకొండ సబ్‌కలెక్టరు శ్రీ ఆర్. సి. నాయర్ అధ్యక్షతను ఒక గొప్ప బహిరంగసభ జరిగింది. కార్యక్రమం జాతీయగీతాలతో ప్రారంభమైంది. ఆటపాటలలో గెలుపొందిన అయ్యాయి పాఠశాలా విద్యార్థులకు బహుమతులను సబ్‌కలెక్టరు శ్రీ హెచ్. లింగన్నగారు (సేవామందిర్ వ్యవస్థాపకుడు) శ్రీ కొప్పం రాజారావు మ. ఆభివృద్ధి శాఖా ఉద్యోగి, మరి వారు వివిధ ఉద్యోగులు, ఉపన్యసిస్తూ, గ్రామాభివృద్ధిని గురించి పెక్కు సలహాలిచ్చారు

అధ్యక్షుడు ఉపన్యసిస్తూ భారతీయ నాగరికత చాలా గొప్పదనీ, అట్టి నాగరికతను గ్రామస్థులను మేల్కొలపడమే ఈ విద్యార్థుల కర్తవ్యమనీ అట్టి కర్తవ్యాన్ని నిర్వహించడంలో, వారు సేవా పరాయణులై త్యాగబుద్ధితో ప్రచారం చేయాలని ఉద్బోధించారు.

నిత్యావసరవస్తువుల ధరలు

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 24—

	రు అ.పై.
నవరం చిల్లరధర	65. 0-0
పాట్లా బంగారం	96 4-0
మూసా బంగారం	95. 0-0
వెండి వందతులాలు	157. 8-0
వెండి తులం	1- 9-6

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)	
8½ మణుగు "లోహల్"	రూ 58-11-6
9 మణుగు "కగోరీ"	రూ 64- 8-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

రాదువ	310-0-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెపిన్ వరకు కొత్తది	
ఎక్స్‌పెల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202. 0-0

1947 వ్యయనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ చవితి
మంగళవారం ఫిబ్రవరి 25-వ తేదీ
చవితి త్యాజ్యం 6-38 గంటలవరకు
పంచమి తె॥ 5-20 గంటలవరకు
అశ్విని నక్షత్రం తె॥ 4 35 గంటలవరకు
వర్జ్యం. రాత్రి 11-47 నుంచి 2-19 గంటలవరకు

హరిజన ఆలయప్రవేశం

మద్రాసు ఫిబ్రవరి 23 —

మూళ్ళరోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిన్న సాయంకాలం మద్రాసు శాసనసభాసభ్యుడు శ్రీ శివషణ్ముఖం పిళ్లెగారి నాయకత్వాన హరిజన ఆలయ ప్రవేశ మహోత్సవం జరిగింది

తిరువణ్ణామలైలో

ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ శివషణ్ముఖం పిళ్లెగారి సమక్షంలో ఈ రోజు అనేకమంది హరిజనులు ఊరేగింపుగా ఆలయంలో ప్రవేశించారు

మునిసిపల్ కౌన్సిలువారు మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పించారు.

విశాఖపట్నంలో

విశాఖపట్నం ఫిబ్రవరి 20 —

విశాఖపట్నం టవున్ పోలీసు స్టేషనువద్దనున్న శివాలయ ధర్మకర్త శ్రీ పేకేటి కామయ్యగారు మెయిన్‌రోడ్డు మహాకాళిపేట ప్రాంతమున నిన్న శివాలయ ధర్మకర్త శ్రీ బాలభూపాలి అప్పారావుగారు పైరెండు శివాలయములలోను హరిజన ప్రవేశమునకు అంగీకరించగా, ప్రేమసమాజం ఆధ్వర్యాన, పట్టణములోని హరిజనులు నేటి ఉదయం ఉత్సవంతో ఊరేగి పూజచేశారు. ఆలయాలలో దైవదర్శనం చేసి ఆరాధన చేశారు

స్వయం
వెండితో

Lakshmi Vilas



యే కారణముతోను యెనామల్ రంగులు వెలిసిపోకుండ గొప్ప పనివారిచే తయారింపబడినవి.

★

Distributors:
RAJA AGENCIES,
Exporters, Importers
Distributors, SALEM.

అమ్మకం

మా వద్ద వెరకు నాణగలు, మిషను నాణగం, చమురు రాట్నములు, ఫష్ప రాట్నములు, పెల్లర్లు, పై కుదాళ్లు, ఎక్స్‌పెల్లరు పార్టులు, 22", 24", 25" సైజు పిల్లియు (ప్రెస్సులు తయారుగా వున్నవి. వాటరు జాకెట్లు, పిస్టనుల వగైరాయు ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారుచేసి యివ్వగలము
ది నేషనల్ యింజనీరింగ్ వర్క్సు
చోడే అప్పారావు, కాకినాడ

మాడర్న్ శాండల్ ఆయింట్‌మెంట్
చర్మరోగ నివారిణి
పిలంబుడు: వి. ఎ. ఎస్ వాసవి
4, బంగారువీధి, మద్రాసు.

Highly appreciated by the Officers of the Educational Department.

Madras and Andhra S.S.L.C. Public Examination, 1948.
ప్రారంభ హైయరుగ్రేడు టీచర్లు S.S.L.C. పరీక్షకు తామే స్వంతముగా హాజరు కావచ్చును.
(G.O. Ms. No. 344, Education 19-2-47)

పై సర్కారు ఉత్తర్వు(Government Order)ను అనుసరించి ప్రారంభింపబడిన **Madras S.S.L.C. Institute** లో S.S.L.C. పరీక్షకు పోస్టుద్వారా మీ యిండ్లవద్దనేయుండి, తరిబియ్యతు పొందుటకుఇది మంచి తరుణము. సామాన్య విద్య (General education), ఆంగ్ల జ్ఞానము, వీనినిగురించిన భయముపలదు ఇంగ్లీషు పాఠములను తెలుగులో బాగుగ తెలియజెప్పుదుము. మిగిలిన పాఠము లన్నింటిని తెలుగులోనే గఱపుదుము.

కాలము: 16-1-47 మొదలు 14-3-48 వరకు

[illegible] కోరిక ననుసరించి, 16-1-47 తారీఖునుండి ఎంత్రాస్తుల సంగీతరింపుటకు విద్యానిలయ డైరెక్టర్లు ఒప్పుకొనియున్నారు.

తక్షణము దరఖాస్తును పంపుకొనుడు

ఒక రూపాయ (రూ. 1-0-0) M. O. పంపిన దరఖాస్తు ఫారము, విద్యానిలయ విషయసూచిక (Prospectus) పంపబడును.

DIRECTOR, Madras S.S.L.C. Institute, MADURA.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 48
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు బుధవారం
26-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806285

కొత్త వైస్రాయికి తర్ఫీదు

లండన్, ఫిబ్రవరి 24—
ఇండియా వైస్రాయిగా నియమింపబడిన లార్డ్ మౌంట్ బాటెన్ నేడు ఇండియా కార్యాలయంలో పనిచేశాడు.

ఇంతవరకు జరిగిన ఏర్పాట్ల ప్రకారం మార్చి 10 వ తేదీన లార్డ్ మౌంట్ బాటెన్ విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెళ్లగలడని, అటుపైన అయిదురోజులలో చార్జీ స్వీకరించగలడని తెలుస్తున్నదని ఒక రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

బీహార్ బడ్జెట్‌లో 37 లక్షల లోటు

పాట్నా, ఫిబ్రవరి 24—
నేడు బీహార్ అసెంబ్లీలో ఆర్థికశాఖామంత్రి శ్రీ అనుగ్రహనారాయణ సిన్హా 1947-48 బడ్జెటును ప్రతిపాదించాడు. దీనిలో 37 లక్షం లోటు వున్నది.

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమానికై 4 కోట్ల రూపాయలను బీహార్ ప్రభుత్వం కేటాయించడమే ఈ బడ్జెట్‌లో అతి ముఖ్యమైన విషయం.

"మంచి చెడ్డల బాధ్యత ఇక కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లదే"

ప్రధాని అట్లీ ప్రకటనపై గాంధీజీ వ్యాఖ్య

"మన రాజకీయపక్షాలు ఒకమాటకువస్తే, వాటి కోర్కెను కాదనగలశక్తి ప్రపంచంలో లేనే లేదు"

హైమచార్, ఫిబ్రవరి 24—
"మంచి జరిగినా, చెడు జరిగినా, ఇక బాధ్యత మన రాజకీయపక్షాలదే. కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లు ఒక మాటకు వస్తే, వాటి కోర్కెను ప్రపంచంలో ఇక ఏశక్తీ అడ్డలేదు" అని ప్రధాని అట్లీ ప్రకటన సందర్భంలో గాంధీజీ నేడు అన్నాడు.

ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ, మిస్టర్ అట్లీ ప్రకటనపై తన అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా ప్రతినిత్యం తనకు దూకుతున్న టెలిగ్రాముల, ఉత్తరాల ప్రసక్తి తెచ్చి, పై విధంగా గాంధీజీ అన్నాడు. ఈ ప్రకటనపై అధికారపూర్వకమైన వ్యాఖ్య ప్రకటించవలసింది కాంగ్రెసు, ముస్లిం లీగ్, తదితరపక్షాలు మాత్రమేనని వివరిస్తూ గాంధీజీ ఇంకా ఇలా అన్నాడు:

"1948 జూన్‌లోగాగాని, జూన్‌లోనేగాని భారతదేశంపై బ్రిటిష్ ఆధిపత్యం ముగిసిపోగలదని బ్రిటిష్ ప్రధాని ప్రకటించినందేత, తమకు యుక్తమని తోచిన విధంగా వ్యవహరించగల భారం వివిధ రాజకీయపక్షాలపై పడింది.

"హిందువులు, ముస్లిములు ఇతరుల ఒత్తిడి లేకుండా తమ విభేదాలను తామే రూపుమాపుకొని, సమైక్యను సాధించుకొనగలిగినపక్షంలో, వారు రాజకీయంగా తమ పరిస్థితిని చక్కబరచుకొనడమేగాక, సమస్త భారతదేశానికి, బహుశా సర్వప్రపంచానికి, శ్రేయస్సు సమకూర్చగలరని నా మట్టుకు నేను గట్టిగా నమ్ముతున్నాను.

నవఖాలీ పునర్నిర్మాణం

మహాత్మునికి లక్షరూపాయల విరాళం

నవఖాలీ, ఫిబ్రవరి 24—
మహాత్మా గాంధీకి ఒక లక్షరూపాయల విరాళం అందజేయాలని ఈ మధ్య కలకత్తాలో జరిగిన నవఖాలీ రక్షణసంఘం అత్యవసర సమావేశంలో నిర్ణయించారట.

నవఖాలీ జిల్లాలో శాశ్వతమైన పద్ధతిని నిర్మాణ కార్యక్రమం ప్రారంభించవలసిందని, ఈ సొమ్ము మార్చినెలలో అందజేసేటప్పుడు మహాత్మునికి విన్నవిస్తారట.

ఫ్రాన్సులో రహస్యంగా రాజరిక పక్షం

ఏర్పడి, పనిచేస్తున్నట్టు విషీలో బయటపడ్డది

పారిస్, ఫిబ్రవరి 24—
ఫ్రాన్సులో తిరిగి రాజరిక స్థాపనకై రహస్య ప్రచారక సన్నాహాలు జరుగుతున్నట్లు పెటాన్ మంత్రివర్గంరోజులలో ఫ్రెంచి రాజధాని నగరం విషీలో నిన్న రాత్రి బయటపడిందని ఫ్రెంచి వార్తాసంస్థ ప్రకటించింది.

నిన్నరాత్రి పోలీసువారు ఒక మంగలి షాపును సోదాచెయ్యగా, రాజరిక స్థాపనకు సంబంధించిన ప్రచారకపత్రాలు, పోస్టర్లు, ఫ్రెంచి సింహాసనానికి వారసుడనంటున్న గైస్ ప్రభువు ఫొటోలు మున్నగునవి పట్టుబడ్డాయి.

రాజరిక పక్షం నాయకుడు చార్లెస్ మౌరాస్ వ్రాసిన పుస్తకాలుకూడా పట్టుబడ్డాయి. నాజీలతో సహకరించిన నేరానికి ఇతడు ప్రస్తుతం యావజ్జీవశిక్ష అనుభవిస్తున్నాడు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—
ఆలిండియా రేడియో అనుసరించే భాషావిధానాన్ని గురించి ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారనీ, త్వరలోనే ఒకప్రకటన చేయబడుతుందని నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రచురణ శాఖాసభ్యుడు సర్దార్ పటేల్ ప్రకటించాడు.

సమాధానపడే ధోరణి లీగ్ వర్గాలలో పూజ్యం

తాత్కాలిక ప్రభుత్వసభ్యులు సమష్టిబాధ్యతతో వ్యవహరించాలని కొత్త వైస్రాయి పట్టుపట్టవచ్చు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24—
సామరస్య సాధనకు పండిట్ నెహ్రూ చేసిన విజ్ఞప్తిని ముస్లిం లీగ్ నాయకులు తిరస్కరించినట్టే తోస్తున్నది.

ఇటీవల బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటన కాంగ్రెసు—లీగ్ సమాధానాన్ని ప్రోత్సహించకపోగా, వాటిమధ్య గల విభేదాలను పెంపొందింపజేయడానికే ఉపకరించగలదని రాజకీయవేత్తలు అంటున్నారు.

అయితే, మార్చి 15 వ తేదీ దాటిన పిదప, అనగా, కొత్త వైస్రాయి అధికారాన్ని స్వీకరించగానే ముస్లిం లీగ్ సభ్యుల ధోరణి మారితీరవచ్చునట.

తాత్కాలిక ప్రభుత్వం సమష్టి బాధ్యతతో వ్యవహరించాలని కొత్త వైస్రాయి పట్టుపట్టగలడని భావించడానికి తగు తార్కాణాలు నానాటికీ ఎక్కువగా గోచరిస్తున్నవని, ఇందుకు ముస్లిం లీగ్ ప్రతినిధులు తప్పక సమ్మతింపవలసివస్తుందని కూడా రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు.

శనివారంనాడు రాత్రి తన సహచరులతో సంప్రదించినమీదట అట్లీ ప్రకటనపై తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసు ప్రతినిధుల అభిప్రాయాన్ని వివరిస్తూ పండిట్ నెహ్రూ ప్రకటన చేయడానికి రెండు కారణాలు గలవని లావీవర్గాలు అంటున్నారు.

ఒకటి— భారతదేశంనుంచి వైదొలగిపోవడానికి బ్రిటిష్‌ప్రభుత్వం గడువు నిర్ణయించిన మీదట, దానికి ఏమాత్రం విలంబన చేయకుండా సమాధానమివ్వడం అత్యవసరమని భావించడం.

రెండు—అట్లీ ప్రకటనకారణంగా భారత నాయకులపై పడిన మహత్తర బాధ్యతను గుర్తించవలసిందని ముస్లిం లీగ్ నాయకులను హెచ్చరించడం, బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన సవాలును కాంగ్రెసునాయకులు ఆమోదించినారని ప్రపంచానికి చాటడం.

అయితే, ఇందుకు సమాధానంగా తిరిగి పాకిస్థాన్‌విషయమై తమ పట్టుదల ఎంతమాత్రం సడలబోదని జనాబ్ జిన్నా పాత పాట పాడడం వినా, పండిట్ నెహ్రూ ప్రకటనపట్ల ఏమాత్రం సుముఖత్వం చూపించనే లేదు.

ఇప్పుడు కాంగ్రెసుతో సమాధానం చేసుకొనడానికి ముస్లిం లీగ్ నాయకులు సుముఖత్వం చూపనిపక్షంలో, తిరిగి ముస్లిం లీగ్‌తో రాయబారాలు నడపడానికి కాంగ్రెసు హైకమాండు ప్రయత్నించబోదని రాజకీయవేత్తలు అంటున్నారు.

పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదనకు ముస్లిం లీగ్ సమాధానమివ్వనిపక్షంలో, తిరిగి కాంగ్రెసు రాజీకి ప్రయత్నించబోదని వీరు విశ్వసిస్తున్నారు.

ప్రభుత్వాధికారం భారతీయులకు అప్పగించే సందర్భంలో వివిధ రాజకీయపక్షాల మధ్య సమాధానాన్ని సాధించడానికై కొత్తవైస్రాయి ప్రయత్నించగలడని, లార్డ్ మౌంట్‌బాటెన్ ప్రయత్నాలపట్ల భారత రాజకీయపక్ష నాయకులు అవలంబించనగు వైఖరిపైనే, దీని ఫలితం ఆధారపడి వుండగలదని రాజకీయవేత్తలు అంటున్నారు.

త్వరలోనే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై, అట్లీ ప్రకటనను పరిశీలించి, ఇకముందు తీసుకొనవలసిన చర్యను నిర్ణయించగలదు. ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ ఇటీవల చేసిన ప్రకటన ముఖ్యమైనదని చెప్పవచ్చు.

లార్డ్సు సభలో "క్విట్ ఇండియా" నిర్ణయంపై చర్చ

ప్రతిఘటించడానికే టోరీలు నిశ్చయిస్తారా?

లండన్, ఫిబ్రవరి 24—
రేపుసాయంకాలం బ్రిటిష్ లార్డ్సు సభలో ఇండియా విషయమై జరగబోయే చర్చ సందర్భంలో ప్రభుత్వపు "క్విట్ ఇండియా" ప్రతిపాదనలకు అసమ్మతి పూర్వకంగా తాము ప్రతిపాదించనున్న సవరణను వోటుకు పెట్టించడమా, మానడమా అనే విషయమై కన్సర్వేటివ్ పక్షానికి చెందిన లార్డ్సు రేపు ఉదయం సమావేశమై, నిశ్చయిస్తారని ఇవాళరాత్రి ఇక్కడ తెలిసింది. ఈ సవరణను వోటుకు పెట్టినట్లయితే, కామన్సు సభలో లేబర్ పక్షానికి వున్న అధిక సంఖ్యాబలం కంటె లార్డ్సు సభలో ప్రభుత్వపక్షం (లేబర్) కంటె కన్సర్వేటివ్ లార్డ్సుకు ఎక్కువ అధిక సంఖ్యాబలం వుండడంవల్ల, ప్రభుత్వపక్షం ఎలాగా వోడిపోతుంది గనక చివరకు ఈ సవరణను వోటుకు పెట్టకుండా వుండడానికే నిశ్చయించబడవచ్చునని నేటిరాత్రి రాజకీయవర్గాలలో భావించబడుతున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి షేజర్ వైటన్ కేబుల్ చేస్తున్నాడు.

లార్డ్సు సభవారు ప్రభుత్వ విధానానికి ప్రతికూలంగా వుండి ప్రతిబంధకాలను కల్పించడానికి పూనుకున్నట్లయితే లార్డ్సు సభవల్ల ప్రభుత్వానికే విషమైన హాని జరగకుండా వుండేలాగ శాశ్వతంగా వుండిపోయే చర్యతీసుకోబడుతుందని లేబర్ వర్గాలవారు సూచిస్తున్నారు.

ఒక పెద్ద సమస్య ఏదైనా వచ్చినప్పుడు దానిని తీవ్రంగా ప్రతిఘటించి యీ బెదిరింపు ఎంతవరకు నిలుస్తుందో పరీక్షించాలని కన్సర్వేటివ్ పక్షం లార్డ్సు యోచిస్తున్నారని, బహుశా ప్రస్తుత "క్విట్ ఇండియా" ప్రతిపాదననే ప్రతిఘటించడానికి పూనుకోవచ్చునని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. అయితే వీరు భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధింపజెయ్యాలనే ప్రాథమిక సూత్రాన్ని ప్రతిఘటించరు. అది ఏవిధంగా సిద్ధింపజెయ్యాలనే విషయమై మాత్రమే అభిప్రాయభేదాలు ఏర్పడ్డవి.

వైకౌంట్ వేవెల్ "బర్తరఫ్"

కారణాలు ఆయన బహిరంగప్రకటన వేయవచ్చునట

లండన్, ఫిబ్రవరి 24—
ప్రభుత్వంలో ఉన్నతపదవిని నిర్వహిస్తున్న వ్యక్తి సహజంగా ఎట్టి పరిమితులకులోనై ప్రకటనలు చేయవలసి వుంటుందో, ఆ షరతులను దాటకుండా తన వైస్రాయి ఉద్యోగం విరమణనుగురించి బహిరంగంగా ప్రకటన చేయడానికి వైకౌంట్ వేవెల్‌కు స్వాతంత్ర్య మున్నదని నేడు పార్లమెంటులో మిస్టర్ అట్లీ అన్నాడు.

తన బర్తరఫ్ విషయమై బహిరంగంగా వైకౌంట్ వేవెల్ ప్రకటనచేయడానికి అనుమతించగలరా అని పార్లమెంటులో లిబరల్ నేషనల్ సభ్యుడు మిస్టర్ హెండర్సన్‌స్టీవర్ట్ ప్రశ్నించగా, దానికి పై విధంగా మిస్టర్ అట్లీ సమాధానమిచ్చాడు.

లార్డ్ వేవెల్ కృషి: మౌలానా ఆజాద్ ప్రశంస

"వైస్రాయిగా భారత చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించాడు"

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24—
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌తో అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా, మిస్టర్ అట్లీ ప్రకటన తనకు సంతోష, సంతాపాలను రెండింటినీ కల్గించిందని అన్నాడు.

1945 జూన్‌లో తా నవలంబించిన వైఖరి సముచితమైనదని ఆనాటినుంచి నేటివరకు జరిగిన పరిస్థితులు ధృవపరచినందుకు సంతసిస్తున్నప్పటికీ, ఇండియా, ఇంగ్లండుల సంబంధబాంధవ్యాల చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించిన లార్డ్ వేవెల్ నిర్గమనానికి తాను చాలా చింతిస్తున్నానని కూడా మౌలానా ఆజాద్ అన్నాడు.

1945 జూన్‌నెలలో తాను జైలునుంచి విడుదలైవచ్చి, సిమ్లా సమావేశానికి వెళ్లినప్పటి పరిస్థితులు వివరిస్తూ, అప్పటికి మూడేండ్లుగా జరిగిన సంఘటనలు బ్రిటన్‌పై భారతీయులకు కోపాన్ని కలిగించినా, లార్డ్ వేవెల్ సిమ్లా సభ్యాన్ని గ్రహించగానే తన మనస్సు మారిపోయిందని వివరిస్తూ, అందేతనే అప్పటినుంచి రాజకీయ లక్ష్యసాధనకై నిర్మాణ కార్యక్రమాన్ని అవలంబించవలసిందిగా తాను సలహా నిచ్చినానని మౌలానా ఆజాద్ అన్నాడు.

అప్పటినుంచి మరొక ఉద్యమాన్ని సాగించవలసిందిగా నాలుగుపార్శ్వయనా కాంగ్రెసుపై ఒత్తిడి తేబడిందని, అయినప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వం చిత్తశుద్ధిపై తనకు గల్గిన అభిప్రాయం వల్లనే ఉద్యమప్రారంభానికి తాను సమ్మతించలేదని, అప్పటినుంచి నేటి వరకు నడచిన పరిస్థితులు తనవైఖరి సముచితమైనదని ధ్రువపరచినవని ఆజాద్ అన్నాడు.

గత రెండు, మూడు వారాలనుంచి బ్రిటిష్ ప్రభుత్వానికి లార్డ్ వేవెల్‌కు మధ్యన ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచినవో తనకు తెలియదని వివరించి, లార్డ్ వేవెల్ అభిప్రాయంతో మనం ఏకీభవించజాలకపోయినా, ఆయన చిత్తశుద్ధిని శంకించడానికి వీలులేదని, నేడు ఇండియా బ్రిటనుల సంబంధబాంధవ్యాలలో కలిగిన్న మార్పు ఆయన 1945 జూన్ నెలలో లార్డ్ వేవెల్ అవలంబించిన వైఖరియే కారణమని మౌలానా అన్నాడు.

క్రిప్స్ రాయబారం విచ్ఛిత్తి కాగానే యుద్ధం పూర్తి అయ్యేవరకు భారతసమస్యపై రాయబారాలు ప్రారంభించరాదని చర్చిల్ ప్రభుత్వం నిర్ణయించినా తిరిగి రాయబారాలు ప్రారంభం కావడానికి లార్డ్ వేవెల్ కృషియే కారణమనికూడా అన్నాడు.

భారత దేశానికి లార్డ్ వేవెల్ చేసిన సేవవల్ల భారతీయులు ఎన్నడూ ఆయన్ను విస్మరించజాలరని, భారత స్వాతంత్ర్యసిద్ధిని భావికాలంలో వివరించగల చరిత్రకారుడు ఇంగ్లండు, ఇండియాల సంబంధబాంధవ్యాలలో మార్పుకు లార్డ్ వేవెల్ కారణమని వివరించగలడనికూడా తాను విశ్వసిస్తున్నానని మౌలానా ఆజాద్ అన్నాడు.

ఇండియన్ సివిల్ సర్వీసుల రద్దు

తిరిగి త్వరలో రాయబారాలు ప్రారంభం కాగలవట

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24—
ఇండియన్ సివిల్, పోలీసు రద్దుచేసే విషయమై అంతిమ నిర్ణయానికి రావడానికిగాను తిరిగి ఇండియా బ్రిటనులమధ్య రాయబారాలు ప్రారంభం కాగలవని అభిజ్ఞ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ సర్వీసులపై ఇండియా మంత్రి ఆధిపత్యం రద్దు కాగానే, ఉద్యోగాలనుంచి విరమించదలచినవారికి నష్టపరిహార మివ్వవలెనని ఇండియా ఉపమంత్రి మిస్టర్ హెండర్సన్ చేసిన ప్రతిపాదనకు తాత్కాలిక ప్రభుత్వ హోంశాఖా మంత్రి సర్దార్ పటేల్ సమ్మతించకపోవడంవల్ల, ఇటీవల ఢిల్లీలో జరిగిన రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడిందని 'ఆంధ్ర ప్రభ' పాఠకులకు విదితమే

1948 జూన్ నెలలోగా భారతదేశానికి ప్రభుత్వాధికారాన్ని బ్రిటన్ అప్పగించగలదని ఇటీవల ప్రధాని అట్లీ ప్రకటన చేయడంవల్ల, ఈ సర్వీసులలో కొద్దిమందికిమాత్రమే నష్టపరిహార మివ్వవలసిందని తన ప్రతిపాదనను మార్చుకొని, త్వరలో తాత్కాలిక భారత ప్రభుత్వంతో బ్రిటన్ సంప్రదింపులు ప్రారంభించగలదనడానికి నిదర్శనలు కానవస్తున్నవి.

ఈ సందర్భంలో క్రిందవివరించిన విషయాలపై తనఅభిప్రాయాన్ని పంపవలసిందిగా ఈసర్వీసులలోవున్న ప్రతి ఉద్యోగికి తాత్కాలిక ప్రభుత్వ హోంశాఖ ఒక సర్క్యులర్‌ను పంపుతున్నదని కూడా తెలిసింది.

(1) ఈ సర్వీసులపై ఇండియామంత్రి ఆధిపత్యం రద్దుకాగానే ఏర్పడగల కొత్తపరిస్థితులలో

(మిగతా 6 వ కాలంలో)

అమృతసర్‌లో మహాతీవ్రకల్లోలం

శాంతిరక్షణలో పోలీసులకు సహాయంగా సైన్యంరాక

జలంధర్‌లో పోలీసు తుపాకికాల్పులు

పంజాబ్ రాష్ట్రంలో నిన్నటి తీవ్రసంఘర్షణలలో ఇద్దరి మరణం; 145 మందికి గాయాలు

లాహోర్, ఫిబ్రవరి 24—
ముస్లిం లీగ్‌వారి ప్రదర్శనాల ఫలితంగా అమృతసర్ నగరంలో నేడు పరిస్థితి విషమించగా, శాంతిభద్రతలను కాపాడేనిమిత్తం పోలీసులకు సహాయంగా బ్రిటిష్ సైనికులను పిలిపించవలసివచ్చింది. పోలీసు కమీషనర్ ఈ విషయమై రాత్రి ప్రొద్దుపోయేవరకు మిలిటరీ అధికారులతో సంప్రదించాడు.

నగరంలో పరిస్థితి విషయమై నేటి రాత్రి అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ట్రంక్ టెలిఫోన్‌లో దర్యాప్తుచెయ్యగా, "పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. రేపు ఏదైనా అత్యవసర పరిస్థితి తటస్థించేమాటవుంటే దానికి అవసరమైన కట్టుదిట్టాలన్నీ చెయ్యబడిన"వని ఒక ఉద్యోగి తెలియజేశాడు.

పంజాబ్ ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును ధిక్కరిస్తూ పంజాబ్‌లో ముస్లింలీగ్ వారు నెల్లాళ్లనుంచి జరుపుతున్న ఆందోళన నేడు తీవ్రతరంగా పరిణమించింది. ప్రధాన నగరాలైన అమృతసర్, జలంధర్‌లలో ఇవాళ పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చింది. దీనిఫలితంగా అమృతసర్‌లో 115 మంది గాయపడ్డారు. జలంధర్‌లో ప్రదర్శకులు రాళ్ల దువ్వినందువల్ల పోలీసు సూపరింటెండెంట్ మిస్టర్ లింకర్న్‌కు, ఒక సబ్ ఇన్స్పెక్టర్‌తో కలిపి 31 మంది పోలీసులకు దెబ్బలు తగిలాయి. ఇక్కడే పోలీసు సూపరింటెండెంట్‌పై ఎవరో నాటు బాకును విసిరారు గాని అతడు దైవికంగా తప్పించుకొన్నాడు.

రాష్ట్రంలో వివిధ జిల్లాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి ముస్లిములంతా తమ షాపులను మూసివేసి వ్యాపారం కట్టిపెట్టివేశారని, అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయని తెలుస్తున్నది.

అమృతసర్‌లో పరిస్థితి కొత్తగా విషమించింది. ప్రదర్శకులు అదుపులో లేకపోవడానికి సాధ్యంకాకుండా వీధులలో గుంపులు గుంపులుగా విచ్చలవిడిగా విహారం చేస్తున్నారు. కీలక ప్రదేశాలలో కావలావుంచిన చిన్న చిన్న పోలీసు జట్లులపై వారు తిరగబడి దౌర్జన్యం ప్రయోగించారు. కూపర్ రోడ్డులో ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య అనేక బాహాబాహీ సంఘర్షణలు జరిగాయి. పోలీసులు బాష్పవాయువును, లాఠీలను ప్రయోగించారు. ప్రదర్శకులు రాళ్ల వర్షం కురిపించారు. దెబ్బలు తిన్నవారిలో ఇంతవరకు ఒక శిక్కు కానిస్టేబుల్, ఒక ముస్లింప్రదర్శకుడు మరణించారు. కొంతమంది గుంపుగా వచ్చి సివిల్ ఆసుపత్రిలో చొరబడి యీ ముస్లిం ప్రదర్శకుని శవాన్ని బలవంతంగా తీసుకుపోయారు. చికిత్సకై ఆసుపత్రిలో చేర్చబడినవారిలో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ కూడా వున్నాడు.

నేడు జరిగిన సంఘర్షణలవల్ల అమృతసర్ అంతా భీకరంగా వున్నది. మహమ్మదీయేతరుల రక్షణ నిమిత్తం ప్రబలమైన చర్య తీసుకోవలసిందని శిక్కునాయకుడు మాస్టర్ తారాసింగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

లాహోర్ ప్రదర్శనాలు: ప్రభుత్వం రికార్డులకు నష్టం

లాహోర్‌లో ముస్లిం లీగర్లు లీగ్ జండాలను పట్టుకొని, లీగ్ నినాదాలు చేసుకుంటూ ప్రతి వీధిలోను, సందులోను ఊరేగారు. అన్ని ముస్లిం వ్యాపారసంస్థలు, విద్యాలయాలు మూసివేయబడ్డాయి. జిల్లా కోర్టులలోను, సెక్రెటేరియట్‌లోను ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనాలు జరిగాయి. ఈ ప్రభుత్వ భవనాలపై లీగ్ పతాకాలు ప్రతిష్ఠింపబడ్డాయి. ప్రదర్శకులు జిల్లాకోర్టుల తలుపులను, అద్దాల కిటికీలను బద్దలుకొట్టారు. కొన్ని ప్రభుత్వపు రికార్డులు ధ్వంసంచెయ్యబడ్డాయని కూడా తెలుస్తున్నది.

లాహోర్‌లో ఇంతవరకు జరిగినవాటి అన్నింటికంటె మిక్కిలి పెద్దదైన ఊరేగింపు వొకటి ఇవాళ సాయంకాలం బయలుదేరతీయబడింది. ఊరేగింపు చెదిరిపోయేలోగా పోలీసులు 400 మందిని అరెస్టు చేశారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన పరిష్కార సూచనల విషయమై మిస్టర్ జిన్నాతో సంప్రదించడానికి కరాచీ వెళ్లిన పంజాబ్‌రాష్ట్ర ముస్లిం లీగ్ తాత్కాలికాధ్యక్షుడు మౌలానా దావూద్ ఘజ్నవీ ఇవాళ మధ్యాహ్నం లాహోర్‌కు తిరిగివచ్చాడు. పంజాబ్ ముస్లిం లీగ్‌వారి నిశ్చయం పంజాబ్ ప్రభుత్వానికి రేపు తెలియజెయ్యబడుతుందని తెలుస్తున్నది.

పంజాబ్‌లో లీగ్ ఆందోళనకు సంబంధించిన అనధికార వార్తలను ప్రకటించడానికిముందు వాటిని ప్రభుత్వ పరిశీలనకు పెట్టాలనే ఉత్తరువు మరొక పదిరోజులపాటు అమలులో వుంటుందని నేడు పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది.

2,000 మంది బురఖాలుధరించిన ముస్లిం వనితలు ఇవాళమధ్యాహ్నం మంత్రివర్గ వ్యతిరేక నినాదాలు చేసుకుంటూ సివిల్ సెక్రెటేరియట్ వైపు ఊరేగుతూ వెళ్లారు. వీరిలో కొంతమంది పసిపిల్లలతో కూడా బయలుదేరారు. ఈ ఊరేగింపు సమీపించగానే సెక్రెటేరియట్ ఆవరణ గేటు మూసివేయబడ్డది. ఊరేగింపుదార్లలో కొంతమంది ఎలాగో గేటు మీదనుంచి లోపలకుపురికి మంత్రుల కార్యాలయాని కెదురుగా ప్రదర్శనం జరిపారు. ఒక అరగంటసేపు అక్కడవున్నాక వీరు బయటకు వచ్చేసి జిల్లా కోర్టులవైపు బయలుదేరి వెళ్లారు. ఊరేగుతున్న యీ వనితలలో ఒకామె డిప్యూటీ కమీషనర్ కోర్టు భవనంపైకి ఎక్కి అక్కడ వాక లీగ్ పతాకాన్ని ప్రతిష్ఠించింది.

పిమ్మట ఊరేగింపుదార్లు ప్రశాంతంగా చెదిరిపోయి ఇండ్లకు వెళ్ళిపోయారు.

నేటి మధ్యాహ్నం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ రాయ్‌సాహిబ్ పండిట్ జనక్‌రాజ్‌కు, టౌన్‌హాల్ దగ్గర చేరిన ఒక ముస్లిం గుంపును చెదరగొట్టడానికి ప్రయత్నించగా ఎవరో రాయి విసరడంవల్ల మొహంపైన గాయమయిందని, అతనిని ఆసుపత్రికి తీసుకువెళ్లారని తెలుస్తున్నది.

సరిహద్దు రాష్ట్రంలో లీగ్ ఉద్యమం

రైలుబండిని పట్టాలు తప్పించడానికి యత్నం

పెషావర్, ఫిబ్రవరి 24—
సరిహద్దు రాష్ట్రంలో నాలుగు రోజులనుంచి సాగుతున్న ముస్లిం లీగ్ ఉద్యమం సందర్భంలో నేడిక్కడ పెషావర్, మర్దాన్ జిల్లాలకు చెందిన అనేకమంది లీగ్ నాయకులు, ప్రచారకులు అరెస్టుచేయబడ్డారు. వీరిలో సరిహద్దురాష్ట్ర ముస్లిం లీగ్ కార్యవర్గ సభ్యులుకూడా వున్నారు.

పెషావర్ జిల్లా, చార్‌సద్దా తహసీలుకు చెందిన సుమారు 16 గురు ముస్లిం ఖాన్సాహెబులు నిన్న అరెస్టుచెయ్యబడ్డారని తెలుస్తున్నది.

ఇవాళ ఉదయం పెషావర్‌లో పరిస్థితి ఇదివరకుకంటె కొంచెం ప్రశాంతంగానే వున్నది. పోలీసులు నగరం ప్రవేశించే మార్గాలను అప్రమత్తులై కావలా కాస్తున్నారు. బయటివారెవరూ నగరంలో ప్రవేశించడానికి వీలులేకుండా నగర దక్షిణ ద్వారాలు మూసివేయబడ్డవి.

ఇవాళ ఉదయం మర్దాన్‌లో ముస్లిం నేషనల్ గార్డ్సు ఒక చిన్న ఊరేగింపును బయలుదేరదీశారు. చౌక్‌తోరా దగ్గర పదిమంది ముస్లిం వాలంటీర్లను తాత్కాలికంగా అరెస్టుచేశారు. దానితో ఊరేగింపు ప్రశాంతంగా చెదిరిపోయింది. మధ్యాహ్నం ముస్లిం లీగ్ నేషనల్ గార్డ్సు మరొక ఊరేగింపు చేశారని, తిరిగి పోలీసులు చౌక్‌తోరావద్ద పదిమందిని అరెస్టుచేసి గుంపును చెదరగొట్టారని తెలుస్తున్నది.

తఖ్తభాయ్ రైల్వేస్టేషన్ దగ్గర రైలుబండిని పట్టాలనుంచి తొలగించడానికి ప్రయత్నం జరిగిందని, ఇవాళ ఉదయం అక్కడ రైలు పట్టాల క్రిందవుండే నాలుగు దూలాలు అంటుకొని మండుతున్నవని, హాథియన్ వైపు వెళ్ళే ట్రెయిన్ ప్రమాదమేమీ లేకుండా దాటి వెళ్ళిపోయిందని తెలుస్తున్నది.

ఆస్ట్రియా ఒడంబడిక

ఆర్థిక సూత్రాలపై నిరంగీకారం

లండన్, ఫిబ్రవరి 24—
ఆస్ట్రియన్ ఒడంబడికలోని ఆర్థికసూత్రాలపై నేటి విదేశాంగ మంత్రుల ప్రతినిధుల సమావేశంలో ఎంతమాత్రం సమాధానం కుదరలేదని రాయిటర్ రాజకీయ విలేఖరి తెలుపుతున్నాడు.

(2 వ కాలం తరువాయి)

ఉద్యోగం చేయడానికి మీరు సంసిద్ధంగావున్నారా?

(2) ఉద్యోగం చేయడానికి సుముఖంగావున్న పక్షంలో ఏ రాష్ట్రంలోనైనా ఏ రాష్ట్రంలో ఉద్యోగం చేయాలని మీరు వాంఛిస్తున్నారు.

(అ. ప్ర. ఐ.)

ఐర్లెండ్ యూనియన్

అమెరికా మధ్యవర్తిత్వం వహించాలని సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 24—
ఉత్తర ఐర్లెండును, ఐర్సు యూనియన్‌గా కలపడానికి అమెరికన్ ప్రభుత్వం తన పలుకుబడిని ఉపయోగించవలసిందని నేడు కాంగ్రెస్‌లో విజ్ఞాపన చెయ్యబడింది.

మెస్సాచుసెట్స్ నియోజకవర్గంలోని ఐరిష్ అమెరికన్ ప్రజల ప్రతినిధి, కాంగ్రెస్‌లో రిపబ్లికన్ పక్ష సభ్యుడు రాయిన థామస్ లేన్ కాంగ్రెస్‌లో యిలా అన్నాడు.

ఐర్లెండ్ అస్వాభావిక విభజనను పరిష్కరించడానికి ఐర్, అల్స్టర్, బ్రిటన్, అమెరికన్ ప్రతినిధుల కొన్ని సమావేశాలు జరపాలని నా సూచన. ఐరిష్ సమస్యలో మనం మధ్యవర్తిత్వం వహించగల ఉత్తమ పరిస్థితిలో వున్నాము.

వాషింగ్టన్, ఫిబ్రవరి 24—
రష్యన్ ఆక్రమిత కొరియాలో 17-25 సంవత్సరాల మధ్య వయస్సుగల కొరియనులను రష్యను సైన్యాలలో చేరుస్తున్నట్లు నేటిరాత్రి రష్యన్ రేడియో బ్రాడ్‌కాస్టు చేసిందని దక్షిణ కొరియాలో అమెరికన్ సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ హోడ్జ్ అన్నాడు.

దీనిప్రకారం, నూరు, నూటపదిలక్షల జనాభా గల కొరియనులలో అయిదు లక్షల మంది సైన్యంలో చేరగలరన్నాడు.

కావలెను

మద్రాసు రాజధానిలో అన్ని జిల్లాల లోను, దక్షిణసంస్థానాల వహా ఆర్గనైజర్లు కావలెను.

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

ఇండియా ఆదర్శప్రాయమైన జీవితభీమా సంస్థ

ఈ క్రింది విలాసానికి వ్రాయండి :
వి. హెచ్. ఖదిల్కర్‌గారు
బి. ఏ; బి. కామ్.
మేనేజర్:
మద్రాసు బ్రాంచి
16, మూర్ వీధి,
జి. టి., మద్రాసు.

బహిష్టు ఆగినదా? కలవరము వద్దు
దేవి పిల్స్ - అతిశీఘ్రములో అతి సులభముగాను యే కారణము వలననైనను ఆగిపోయిన బహిష్టును కుదుర్చును. నమ్మకముగా పనిచేయును ధర రూ. 6- రూ 7/8 స్పెషల్
SEENU & Co. 325 MINT ST. MADRAS. 1.

కొలదికాలం మాత్రమే

గ్రాండ్ ఫెయిరీ సర్కస్

పీపుల్స్ పార్క్ (పాత్ర కొటాల్లకు ఎదురుగా)
25-2-47 నుంచి 1-3-47 వరకు

విశ్వాసంతోని ఖుషిచేయగలిగి, మా కూడా ఖుషిను చూసినవారికి రేట్లు తగ్గించబడునవి. మిమ్ములను మీ ప్రిన్సిపాల్సునుగాని, హెడ్ మాస్టర్లనుగాని, హెడ్‌మిస్ట్రెస్‌లనుగాని అడగండి. పార్కులో భద్రము కలిగినదే ఉన్నది.

విద్యార్థులకు మాత్రమే

మెంగిర్ బాక్సు రు 3; ఫస్టుక్లాసు రు 1-10-0 సెకండ్ క్లాసు రు 0-13-0; గ్యాలరీ 0-6-8; ప్రొప్రయిటర్: పి. యూంబా; జనరల్ మేనేజర్ ప్రొప్రయిటర్, కె. జి. నంబియార్, ఏజంట్:-మిస్టర్ ఎ జి కన్నప్ప మొదలియార్, ప్రొప్రయిటర్: (హ దెన్హి యల్ (సేడింగ్ కే. పి. శివర్‌గుప్త్ మానుఫాక్చరర్స్, ఏజెంట్స్ ప్లెక్స్ హ్యూజ్, పచ్చయప్ప బిల్డింగ్స్, మద్రాసు.

అమ్మకమునకు గిత్తలు, కోడెలు రకములు— మూడుపూట్లు, ఆగాయకు వికిపెర్తి మూడు మూర్తు తట్టుకుగలిగి, దక్కని పుటకలు గల, అందమగలిగిన కోడెలు, గిత్తలు గలవు. ఆడుకుల ఉన్నాయి రైల్వేస్టేషను 8 మైళ్ళు దూరము. రోడ్డు యున్నది. అడుగవలసిన పోష్టు: కాజ వెంకటరామారావు, వేమవరం, గుంటూరుజిల్లా. 15-2-47.

ఏలం అమ్మకం

మూడు విమానాలకు చెందిన ఏరోప్లేన్, షైక్ హేర్‌క్యూలెస్ VI ఇంజను, ఒక మెట్లిన్ ఇంజను, గొయ్యి పీరియల్ మాస్టలు, ఇతర ప్రొప్లేన్ గన్నవరం (బెజవాడ దగ్గర) ఆర్. ఏ. ఎఫ్. విమానాశ్రయందగర 27-2-47 గురువారం ఉదయం 11 గంటలకు మదరాసు డి. ఆర్. పి. (డి) వారి ఉత్తరువు ప్రకారం ఏలం పాటలో విక్రయించబడునవి. షరా: పాట కొట్టివేయగానే మొత్తం పూర్తిగా చెల్లించి వెంటనే సామగ్రి వైలివల్ల తీసుకోవలెను. ఇక్రియా వప్స్ లిమిటెడ్ ఏక్షనర్స్, నెం. 1. మంగంబాకం హైరోడ్, మదరాసు.

కావలెను

పొకలకం సిగరెట్లు, అగ్గిపెట్టెలు, వర్తులు. కలమానెలు అమ్మకానికి ఏజెంట్లు కావలెను. షరతులకు, సాంపిళ్లకు ఉచితంగా యిచ్చే 1947 క్యాలెండరుకు వ్రాయండి :

FEDERAL INDUSTRIES,
No. 330, LAHORE.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. ఊ. వి. శెట్టి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

సుభాషిత రత్నాకరము

ఇందు పెలకొలది సుభాషితములు, న్యాయములు, తెనుగు సామెతలు, హితోపదేశములు సవివరముగ కూర్చబడిన 200 పుటల గ్రంథము. మీ అడ్రను సరిగా వ్రాయుడు. పోస్టేజితో రు 1-6-0. విద్వాన్ మునునూరి వెంకటశాస్త్రి, రాజమండ్రి.

MISSED MENSES

Restored at any stage by use of KUMARI (Tabs) & prevents future troubles! speedy and harmless!! Rs. 3-, Special Rs. 5.- & Extra-Special Rs. 8/-. (V.P. As 12).
Mrs. P. DEVEE, F.D.S. (M.A.), Tollygunge, CALCUTTA
Stockist:—HARRY & SON, 93, China Bazar Rd., MADRAS.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచార గల ఆంధ్ర దినపత్రిక
1947 ఫిబ్రవరి 26, బుధవారం

నేడు: రేపు

"భావి మనదైనట్టే ఇప్పుడిక బాధ్యత మనది; కలలవంట మనదైనట్టే ఇప్పుడిక కర్తవ్య పరిపాలన మనది.

"సమయానికి తగిన సామరస్య శక్తులను మనం సమీకరించుకో గలమా? ఫలానికి తగిన పరిణత ప్రజ్ఞను మనం ప్రదర్శిస్తామా?

"ఇదే నేడు ముఖ్యమైన ప్రశ్న. ఈ ప్రశ్ననుబట్టే భావి చరిత్రకారకుడు మీకు—మాకు—మనలో ప్రతి ఒక్కరికి విలువ కడతాడు.

—అట్లీ ప్రకటన వెలువడిన నాడు "ఆంధ్ర ప్రభ" వ్రాసిన సంపాదకీయంలోనివి ఈ వాక్యాలు.

భారత జాతీయవాదు లందరు ఈ సందర్భంలో అనుసరించవలసిన వైఖరి ఇదేనని మొన్న పండిట్ నెహ్రూ, నిన్న గాంధీజీ చేసిన ప్రకటనలు ధృవపరుస్తున్నాయి.

"ఇది మనకు బ్రిటన్ విసిరిన ఒక సవాల్. ఇందుకు అనుగుణంగా మనం సంచరించాలి." అని పండిట్ నెహ్రూ చెప్పారు.

"మంచి జరిగినా, చెడుగు జరిగినా ఇక దాని బాధ్యత మనదే" అని గాంధీజీ అన్నారు.

ఇది చారిత్రాత్మకమైన సమయము. ఒక అపూర్వావకాశం మన చేతిలో నేడు కలదని మనలో ప్రతి ఒక్కరు గుర్తించ గలిగితే, అది మనకే కాక, సమస్త ప్రపంచానికే (మహాత్ముడు చెప్పినట్లు) శ్రేయోదాయకం కాగలదు.

మనలో కొందరిది హిందూ మతం కావచ్చు; మరి కొందరిది ఇస్లాం మతం కావచ్చు; వేరొక కొందరివి అన్యమతాలు కావచ్చు. మన మతాలు ఏవైనా, ఎట్టివైనా, మనం ఒకే దేశంలో చిరకాలంగా నివసిస్తున్నాము; చిరకాలందాకా మనం ఒకే దేశంలో నివసించాలి. కష్టాలైనా, సుఖాలైనా, వాటి అనుభూతి మనకు సమానంగానే. నేడు మనం బానిసలమైతే, సమానంగా బానిసలము; రేపు స్వతంత్రులము కాగలిగితే, సమానంగా స్వతంత్రులము.

ఈ సత్యాన్ని మనం గుర్తించ గలిగితే, మన విభేదాలు సమసిపోవడంలో విలంబన జరగదు; మనలో మనకు ఒక ఒడంబడిక కుదరడానికి ఎన్నో రోజులు పట్టదు.

కాని, ముస్లిం లీగ్ వైఖరిని చూస్తే, ఇది చారిత్రాత్మక సమయమనిగాని, ఒక అపూర్వావకాశం నేడు యావద్భారతజాతి సమ్ముఖంలో కలదనిగాని ఆది గుర్తించనున్నట్లు తోచదు.

ప్రధాని అట్లీ ప్రకటన వెలువడిన తర్వాత తాను చేసిన బహిరంగోపన్యాసంలో సామరస్య వాంఛనుగాని, సమాధానాభిలాషనుగాని ఈ షణ్మాత్రంగానైనా సూచించే భావాన్ని జనాబ్ జిన్నా ప్రకటించలేదు సరిగదా, పాకిస్తాన్ విషయమై తన పట్టుదల ఎంతమాత్రం సడలలేదని ఉద్ఘోషించాడు.

సరిగా ఇదేసమయంలో పంజాబులోనేమి, సరిహద్దు రాష్ట్రంలో నేమి లీగ్ ప్రతిఘటనోద్యమ తీవ్రత హెచ్చిందికూడా.

రాష్ట్రీయ ప్రభుత్వాలకు బ్రిటన్ రాజ్యాధికారాన్ని అప్పగించిపోవడానికి ప్రధాని అట్లీ ప్రకటన కల్పిస్తున్న అవకాశం దృష్ట్యా, పంజాబ్‌లోనేమి, సరిహద్దు రాష్ట్రంలో నేమి ప్రస్తుత ప్రభుత్వాలను కూలద్రోసి, లీగ్ ప్రభుత్వాలను సంస్థాపించ వలెనని ప్రస్తుతం ఉద్దేశించబడుతున్నట్లుగా తోస్తున్నది.

ఒకవేళ ఈ ప్రయత్నం ఫలించినా (ఫలిస్తుందని మేము అనుకోము.) పంజాబ్‌లోని శిఖ్ఖులేమి, హిందువు లేమి, పాకిస్థాన్‌లో చేరడానికి సమ్మతించరు; వారి యిష్టానికి భిన్నంగా వారిని ప్రపంచంలోని ఎంతటి బలీయ శక్తులైనా పాకిస్థాన్‌లో చేర్చలేవు కూడా.

పంజాబ్‌లో మహమ్మదీయేతరులు అత్యధిక సంఖ్యాకులుగాగల పరగణాలేమి, బెంగాల్‌లో హిందువులు అత్యధిక సంఖ్యాకులుగాగల సమస్త పశ్చిమభాగ మేమి విడదీయబడినప్పుడు, అస్సాం లభించడం కలలో వార్త కానున్నప్పుడు, పాకిస్థాన్ విస్తీర్ణ మెంత? దాని బల మెంత? ప్రపంచంలో దానికి ఏ పాటి స్థానం లభించగలదు?

పైగా, హిందూ మెజారిటీ రాష్ట్రాలలోని ముస్లిములు ఏమి కావాలి? వీరు పాకిస్థాన్‌కు వలస వెళ్ళగలరా? ఖనిజ సంపత్తిగాని, పరిశ్రమలుగాని అంతగాలేని పాకిస్థాన్ ప్రాంతం వీరిని పోషించ గలదా?

తాత్కాలికంగానైనా ఆగ్రహాన్ని వీడి, ఆవేశాలను తగ్గించుకొని, శాంతంగా, విజ్ఞతతో ఆలోచించుకో గలిగితే, ముస్లింలీగ్‌కు చెందినవారికైనా పాకిస్థాన్ సంస్థాపన తమకే అనర్థదాయకం కాగలదని తోచక పోతుందా?

ఒకరిని ఒకరు శంకించడానికి, ఒకరిని చూచి, ఒకరు భయపడ్డానికి, ఒకరిపై ఒకరికి ఆగ్రహం కలగడానికి, అందరు ఆవేశపూరితులు కావడానికి ఇదివరలో మన దేశ దౌర్భాగ్యంవల్ల ఏవో కొన్ని కారణాలు ఏర్పడితే ఏర్పడివుండవచ్చు. కాని, ఇప్పటికైనా ఒకరి నొకరు నమ్మకపోతే, కలహాలను చంపుకొనకపోతే, లోకం మనలను నవ్వుతుంది; భావి మనలను అపహసిస్తుంది; అధోగతిలో మనం పడిపోతాము.

ఇది చారిత్రాత్మక సమయం; శీఘ్రతరంగా మనం ప్రవర్తించాలి. లీగ్ దీన్ని గుర్తించక పోవడం శోచనీయం.

ప్రజాపరిషత్తుకే అధికారం

బ్రిటన్ అప్పగించిపెట్టాలని గాంధీజీ కోరగలరా?

లండన్, ఫిబ్రవరి 24— బ్రిటిష్ ప్రధాని ప్రకటనపై పండిట్ నెహ్రూగాని, జనాబ్ జిన్నాగాని సరిగ్గా ఇంతవరకూ ఒక ప్రకటనచేయనందున, భారతదేశానికి సంబంధించినంతవరకు గాంధీజీయే ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఏర్పడివున్న ప్రజాపరిషత్తుకుగాని, తాత్కాలిక ప్రభుత్వానికిగాని తన అధికారాన్ని బ్రిటన్ అప్పగించాలని వివరిస్తూ, గాంధీజీ ప్రకటన చేయవచ్చునని. ఒకవేళ ప్రజాపరిషత్తుకే అధికారం అప్పగించవలసిందిగా గాంధీజీ ప్రకటిస్తే ప్రజాపరిషత్తుపట్ల తనవైఖరిని ముస్లిం లీగ్ మరొకసారి నిర్ణయించుకొనవలసి రాగలదని ఆయనకు సన్నిహితులైన వర్గాలద్వారా తెలుస్తున్నది. (యు. పి. ఏ.)

బీహార్‌లో పర్యటనకు గాంధీజీ సమ్మతి

శ్రీ వసుదేవప్రసాద్ ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 24— బీహార్ జిల్లాల బాధితుల పునరుజ్జీవన, పునర్నిర్మాణ కార్యక్రమంలో సహాయంచేయ దానికై త్వరలో బీహార్‌కు వెళ్ళడానికి గాంధీజీ ఆమోదించినాడని శ్రీ వసుదేవప్రసాద్ ఒక్క ప్రకటించారు.

ఇటీవల నవఖాలీ వెళ్ళి, గాంధీజీతో వసుదేవ ప్రసాద్ సంభాషించి వచ్చారు. గాంధీజీని బీహార్‌కు గొనివచ్చే ప్రయత్నంలో తాను కృతకృత్యుడ నైనట్లు వివరిస్తూ, బెంగాల్, బీహార్ మతకలహాలనుగురించి గాంధీజీని అప్రస్తుత ప్రశ్నలు వేయరాదని శ్రీ ప్రసాద్ హెచ్చరించుతూ ఇలా అన్నాడు:

ఒకవేళ గాంధీజీ బీహార్ వచ్చినట్లయితే బీహార్ శరణార్థుల పునరుజ్జీవన కార్యక్రమాన్ని గురించియే ఆయన కృషిచేస్తారు. అంచేత, ఆయన్ను అప్రస్తుత ప్రశ్నలడుగడంద్వారా ఆయన అమూల్యకాలాన్ని వ్యర్థంచేయడం భావ్యంకాదు."

శ్రీ వసుదేవప్రసాద్ ప్రస్తుతం భారత సమైక్యతసంఘానికి కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఇటీవల శ్రీ ప్రసాద్ కలకత్తా వెళ్ళినపుడు, గాంధీజీ బీహార్‌లో వుండగా, ఉత్తరాలద్వారాగాని మరొకవిధంగాగాని, బెంగాల్ ముస్లిములు గాంధీజీకి ప్రశ్నలు వేయకుండా తన ప్రాబల్యాన్ని వినియోగించి, విరోధించవలసిందని బెంగాల్ ప్రధానిని కోరారు.

ఈ విషయమై బీహార్‌లోని ముఖ్యులైన హిందూ, ముస్లిం నాయకులతోకూడా శ్రీ ప్రసాద్ సమాలోచనలు సాగించబోతారు.

ముస్లింశరణార్థులకు తగిన వసతులను కల్పించడానికై ఒకవైపున బీహార్ ప్రభుత్వం కృషిచేస్తూవుంటే, మరికొన్ని రాష్ట్రాలలో ఇందుకు విరుద్ధంగా ప్రచారం జరుగుతూ వుండడం సమంజసంకాదని విమర్శిస్తూ, బీహార్ రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ప్రొఫెసర్ అబ్దుల్ బారీ ఒక ప్రకటనచేశారు.

బీహార్‌లో గాంధీజీ పర్యటన కార్యక్రమం

నేడు భారత సమైక్యతాసంఘం సమావేశమై, గాంధీజీ బీహార్ రాగలపక్షంలో, ఆయన పర్యటన కార్యక్రమాన్ని తయారుచేసే విషయమై చర్చించింది.

ఈ సంఘానికి బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో కాటల విభాగాన్ని ఆమోదించింది.

పంజాబులో రాజీయత్నం

జనాబ్ జిన్నాచే ప్రతిపాదన

కరాచీ, ఫిబ్రవరి 24— గతరాత్రి పంజాబ్ ముస్లిం లీగ్ తాత్కాలిక అధ్యక్షుడు మౌలానా దావూద్ గజ్నవీతో జనాబ్ జిన్నా సంభాషించి, పంజాబు ప్రభుత్వానికి, ముస్లిం లీగ్‌కు గౌరవంగా వుండగల ఒక సమాధానాన్ని రూపొందించినారని నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

ఈ సమాధానాన్ని రూపొందించడంలో లాభాన్ని పొందవలెననే ఆకాంక్ష ముస్లిం లీగ్‌కు లేనే లేదని జనాబ్ జిన్నా అన్నారు.

ప్రభుత్వంతో సమాధానం కుదరవచ్చునట

లాహోర్, ఫిబ్రవరి 25— పంజాబ్ ప్రభుత్వంవారికి, ముస్లిమ్ లీగ్‌వారికి సమాధానం కుదరగల నావకాశాలు యాదైనాట్లు కలవని ఈ రోజున కొందరు అభిజ్ఞులు తెలిపారు.

జనాబ్ జిన్నా లీగ్‌నాయకుడు మామ్‌దోత్ నవాబుకు పంపిన లేఖను, కానూర్ జైలులో ఆయనకు అందజేసినపిమ్మట, జనాబ్ మౌలానా దావూద్ ఘజ్నవీ నిన్న రాత్రి లాహోర్ తిరిగి చేరుకున్నారు.

లీగ్ నాయకుల నిర్ణయాన్ని తెలిసికొనుటకు పంజాబ్ ప్రభుత్వ ప్రతినిధి ఈ నాటి మధ్యాహ్నం కానూర్ జైలుకు వెళతాడట.

కాంగ్రెసు సంఘాలకు, మంత్రివర్గాలకు సన్నిహితత్వం

రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల సభ సూచనలు

అలహాబాదు, ఫిబ్రవరి 24— కాంగ్రెసులో కొన్నివర్గాలు రాజకీయ పక్షంగా ఏర్పడి వుండడంవల్ల, కాంగ్రెసునంస్థ ప్రాబల్యానికేమి, క్రమశిక్షణకేమి పూర్తిగా భంగం వాటిల్లుతున్నదని, ఇందుమూలంగా సామాన్య ప్రజానీకానికి తీరని నష్టం కలుగుతున్నదని వివరిస్తూ, గత మూడురోజులుగా దర్భాంగ రాజమందిరంలో నడుస్తున్న రాష్ట్రీయ కాంగ్రెసు కార్యకర్తల సభలో తీర్మానింపబడింది.

ఇట్టి పరిస్థితులను నిరోధించడానికై అవసరమైన చర్యలను తీసుకొనవలసిందిగా కాంగ్రెసు వర్కింగ్ కమిటీని ఈ తీర్మానంలో హెచ్చరించింది, కాంగ్రెసులో రాజకీయపక్షం ఏర్పాటును సామరస్యపూర్వకమైన మరొక విధానంద్వారా నిరోధించడం అసంభవమైనపక్షంలో, అవసరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకొనవలసిందని కూడా వివరింపబడింది.

నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించే విధానం, కాంగ్రెసు పునరుజ్జీవన విధానం మొదలగు విషయాలపై సూచనలుచేస్తూ, మరొక తీర్మానము కూడా చేయబడింది. ఇదే ఈ సభలో ముఖ్యమైన తీర్మానం

రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాలకు, రాష్ట్రీయ మంత్రివర్గాలకు సన్నిహిత సంబంధాల విషయమై ఇంకొక తీర్మానంచేస్తూ, ఈ సన్నిహితత్వాన్ని సాధించేందుకై రాష్ట్రీయ ప్రధానులుగాని, వారిచే నియమితులైన మరొక మంత్రిగాని, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు, లేక వారి ప్రతినిధులు కలసి, తరచు నెలకొకసారైనా సమావేశాలు జరుపవలెనని, ఈ సమావేశ వివరాల (మినిట్స్)ను అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు, ఆయారాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ కార్యాలయాలకు పంపవలెననికూడా సూచించబడింది. అఖిలభారత పార్లమెంటరీ బోర్డు కూడా ఇప్పటికంటె ఎక్కువ శ్రద్ధవహించి, తరచు సమావేశాలు జరుపుతూ వుండాలని కూడా ఈ తీర్మానంలో సూచించబడింది.

న్యూయార్క్, ఫిబ్రవరి 25— మిత్రరాజ్యసమితిలోని ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘం అధ్యక్షుడు ఎస్ ఏ రామస్వామి మొదలియార్‌గారు నిన్నరాత్రి విమానంలో లా గార్డియా విమానాశ్రయం చేరారు.

"ప్రజలే గనక నన్ను పొమ్మంటే నేను చూరుపట్టుకు వ్రేలాడబోను": ఏలూరుసభలో ప్రధాని ప్రకాశం ప్రసంగం

(మన విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 23— మూడుగంటలు ఎండలో పదివేలకు పైగా స్త్రీలు, పిల్లలు, పురుషులు ఏలూరు మునిసిపల్ ఆఫీసు ఆవరణలో నేటి మధ్యాహ్నం ప్రధాని ప్రకాశంగారి రాకకై ఎదురుచూస్తూ నిలబడి, ప్రకాశంగారిపై తమకెంత విశ్వాసంకలదో ప్రదర్శించారు.

మద్రాసు ప్రధానికి ప్రకాశంగారు, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తి ప్రభృతులతో కలిసి సాగిస్తున్న ఆంధ్ర రాష్ట్ర పర్యటన సందర్భంలో నిన్న ఇక్కడికి వచ్చారు. వారికి వివిధసంస్థలతరఫున స్వాగతపత్రాలు సమర్పించబడిన పిమ్మట, బహిరంగసభలో శ్రీ ప్రకాశంగారు ఇలా ఉపన్యసించారు:

"నేను ఉపన్యాస మివ్వడానికి రాలేదు. మీకు కనపడిపోదామని వచ్చాను. దేశంలో చాలా ఆందోళనగా వుంది. మూడుగంటలు నాకోసం ఎండలో మీరుండి కనబరచిన ప్రేమ విశ్వాసాలకు నా వందనాలు. మీ బలంతోనే ఎన్ని ఆవాంతరాలు వచ్చినా ఈ పదిమాసాలనుంచి ప్రభుత్వాన్ని సాగించాం. ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడానికై, ప్రజానీకం పురోభివృద్ధికై మద్రాసు మంత్రివర్గం అనేక ప్రణాళికలను అమలు జరుపుతున్నది. గాంధీమహాత్ముడు గత 25 వత్సరాలనుంచి తలపెట్టిన విప్లవాత్మకమైన కార్యక్రమాలను విదేశీపాలక మూలకంగా ఆచరణలో పెట్టలేకపోయాం. ఇప్పుడు మీ ప్రజాప్రభుత్వం వానిని ఆచరణలో పెట్టగలిగింది.

"పరాయి ప్రభుత్వంలో వ్యాపారాలవల్ల, కమీషన్లవల్ల, లక్షలు, కోట్లు సంపాదించిన వర్తకులకు, పెట్టుబడిదార్లకు, మిల్లుయజమానులకు మేము వ్యతిరేకుల మయ్యామని, వారి కోపానికి గురియైనామని, అసంతృప్తికి కారణ మయ్యామని మాకు తెలియకపోలేదు.

"ప్రజాబాహుళ్యంకోసం బీదసాదలకు అన్నం, వస్త్రం కల్పించడంకోసం, మా మంత్రివర్గం ప్రత్యేకమైన మద్యనిషేధం, ఖద్దరు, సహకారసంఘ విధానం, జమీందారు విధానం రద్దు, మొదలైన ప్రణాళికలను తలపెట్టి, వాటిని అమలుజరపడానికి దీక్షవహించింది. ఈ ప్రణాళికలు చాలా బాగున్నాయని ప్రపంచమంతా ఆమోదించింది ఈ మధ్య శ్రీ రాధాకుముదముఖర్జీని కలుసుకొన్నాను, మద్రాసు ఖాదీ ప్రణాళికనుగూర్చి అమెరికా ఆర్థికవేత్తలకు తెలియజేస్తే, వారు చాలా బాగుందని సంపూర్ణ ఆమోదాన్ని తెలియజేశారని ఆయన చెప్పారు. కాగా, మిల్లు యజమానులకు, వర్తకులకు, జమీందారులకు, పత్రికలకు ఈ ప్రణాళికలు నచ్చలేదు. ఇది మన దౌర్భాగ్యం.

"కష్టం వచ్చిందంటే, నేను భయపడను. కష్టాలంటే నాకు చాలా సంతోషం. కష్టాలను ఎదుర్కొనవలసినప్పుడెల్లా నేను యువకుణ్ణి అవుతాను, నాకు బలం వస్తుంది. ఆ బలం ప్రజాబలమే. మీరు మీబలాన్ని ఓట్లరూపకంగా యిచ్చి, నన్ను మంత్రిగా చేశారు. నేను పదిరోజులనుంచి, అపజయం పొందాననుకొన్నా, ప్రజలు అపజయం పొందినట్లే!

"ప్రజలకు అపాయకరమైన పనులు నేను చేయనంతవరకు, మానవుని సేవయే మాధవుని సేవయని అనుకొని చిత్తశుద్ధితో ప్రజాసేవ చేస్తున్నంతవరకు, నాకు ఏ విధమైన భయంలేదు.

"ప్రజా విశ్వాసాన్ని కోలుపోయినపుడు నేను చూరుపట్టుకొని వ్రేలాడను. ప్రజలకు ద్రోహం చేసి, ఏ మంత్రి ఒక నిమిషం కూడా ఉండలేడు."

తాడేపల్లిగూడెం, తణుకు, నిడదవోలు కార్యక్రమాలను విరమించుకొని, ప్రధాని ప్రకాశంగారు సాయంకాలం కొవ్వూరు వెళ్ళారు.

నరసరావుపేటలో

నరసరావుపేట, ఫిబ్రవరి 22— నిన్న ప్రధాని ప్రకాశంగారు యిక్కడికి రాగా ఏర్పాటు చేయబడిన విరాటు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ యిలాచెప్పారు:

ఇప్పటికి పదినెలలక్రితం ఏర్పరుపబడిన మంత్రివర్గం విషమపరిస్థితిలో వున్నదని, కొద్ది రోజులలో పతనం తప్పదని ప్రజలు అభిమానించి ఆయాయిచ్చి కొంతేనేగాని నిజువతాలని పత్రికలు చేసే ప్రచారంచూచి ఆందోళనచెందే మీకు, (ప్రజలకు) అసంతృప్తి కలుగనిదే స్వార్థపరులైన ఏకొలదిమందో ఏమీచేయలేరని చెప్పిపోవడానికే నేను వచ్చాను. ఎప్పుడైతే మాపై ప్రజలకు అసంతృప్తికలుగుతుందో ఆరోజు మంత్రులు వుండరు. సభ్యులు వుంటారు ఏ కొద్దిమంది వ్యాపారస్థులకు, ధనికులకు స్వలాభపరులకో అసంతృప్తి కలుగునేమోనని, తిండి గుడ్డలేని కోట్ల ప్రజలకు వుపయోగ పడేమార్గాలనుంచి మారిడం ఎన్నడూ జరుగదని తెలుసుకోండి

ఆ భాగ్యహీనులైన ప్రజలకొరకే నేను జీవిస్తాను. వారి శ్రేయస్సుకే కృషిచేస్తాను, ఇప్పటివరకు ఎన్నో క్లిష్ట పరిస్థితులను దాటుకొని వచ్చాము. ఎట్టి పరిస్థితిలోకూడా అప్పటికి నన్ను పంపిన మీ యిష్టములేనిదే ఏమీ జరుగదు. ఈ పది నెలలనుంచి జరుగుతున్న గాథ చరిత్రగా వ్రాసి పుస్తకములు యిస్తే వాటిని చదివి మీ వంతరి కూడా యిటువంటి అవినీతి ప్రవర్తనలో పడకుండా వుండటానికి ఎంతో వుపయోగపడతాయి" అన్నారు. ఈ సభకు శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుపంతులుగారు అధ్యక్షత వహించారు.

పౌరుల తరఫున, గ్రామాంస్థలతరఫున సన్మానపత్రాలు సమర్పింపబడినవి ఇప్పటినుండి నాయంత్రం 4 గంటలకు శ్రీ ప్రకాశంగారు గుంటూరు వెళ్లారు.

మునిపల్లి, ఫిబ్రవరి 24— గురువారం మళ్లీ 12 మందికి ప్లేగు తగిలింది ఈ వరకూ 118 మందికి ప్లేగు తగిలింది వారిలో 29 మంది మరణించారు. కాలాలలో పైస్కూలు తెరిపబడినవి. ఎలిమెంటరీస్కూళ్లు ఇంకా తెరిపలేదు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కార్యక్రమం వివరాలు

మద్రాసు, ఫిబ్రవరి 25— మద్రాసు జిల్లా ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షుడు క్రింద విధంగా ప్రకటిస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశం 26 వ తేదీ బుధవారం రాత్రి 8 గంటలకు నెం 7 పెల్విన్ గార్డన్ రోడ్డు మైలాపూర్‌లో జరుగుతుంది. కార్యవర్గ సభ్యులకు భోజనవసతులు 31 పెల్విన్ గార్డన్ స్ట్రీటులో రామకృష్ణ మిషన్‌స్కూలుదగ్గర ఏర్పాటు చేయబడినవి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశం 27 వ తేదీ గురువారం మధ్యాహ్నం 1 గంటకు నారాయణబాగ్‌లో జరుగుతుంది. రాష్ట్ర సంఘ సభ్యులకు వసతి, భోజన సదుపాయములు ఉభోదయాశ్రమం (నారాయణబాగ్), 38, మౌంట్ రోడ్ స్పెన్సర్ హోటలుకు ఎదురుగా ఏర్పాటు చేయబడినవి. యితర వివరములు జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యాలయములో (హైకోర్టు కెదురుగానున్న ఈస్ట్ అండ్ వెస్టు ఇన్సూరెన్సు బిల్డింగులో) తెలుసుకోగలరు:—

బహిరంగ సభ

26 వ తేదీ బుధవారం సాయంత్రం 5-30 గంటలకు మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన శ్రీ ప్రకాశం పంతులుగారి నాయకత్వమును సమర్థించుటకు బహిరంగ సభ జరుగుతుంది. శ్రీ యం. కే. వి. రెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

"ఉభయపక్షాలు" వివాదం చంపుకోవాలి

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సలహా

చిత్తూరు, ఫిబ్రవరి 23— మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలో వర్గాలేర్పడినవా లేదా అన్న విషయమై విచారణ సాగించడం ప్రధాని ప్రకాశంగారు మానుకోవాలని, ప్రధానిపై విశ్వాసరాహిత్య తీర్మానసందర్భంలో కాంగ్రెస్ సభ్యులు తొందరపడి ఏచర్యను తీసుకోరాదని విజ్ఞప్తిచేస్తూ శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగారు ఎమ్. ఎల్. ఏ. (కేంద్ర) ఒక ప్రకటనచేశారు.

నాయకుడు ప్రజల అభినందనలను పొందుటకు బదులు విశ్వాసరాహిత్యాన్ని ఎదుర్కొనవలసి రావడం శోచనీయమని, ప్రస్తుత మంత్రివర్గం మార్పు చేయడంవల్ల, శాసనసభలు రద్దు, ప్రజలకు అన్యాయంచేసినవా రవుతారని, పరిపాలనావిధానాన్ని మార్పుచేయాలంటే, ఒక సంఘాన్ని నియమించి, ప్రభుత్వం వారికి సలహా నీయవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు.

వర్గాలు ఏర్పడినమాట నిజమే అయినప్పటికీ, ఆ విభేదాలు అంతటితోనే సమసిపోయేటట్టు చేయడం మంచిదని, పార్టీ సభ్యులలో రేకెత్తిన వివిధ అపోహలను తొలగించుటకు ప్రభుత్వంవారికి సలహా నిచ్చుటకుగాను, పార్టీ సభ్యులలో పెద్దల సంఘం ఒకటి ఏర్పాటు చేయవలసిందని ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నానని, ఇరుపక్షాలవారు మాటపట్టింపుకే పోతే, రాష్ట్రంలో శాశ్వతంగా ప్రత్యర్థి వర్గాలు స్థాపితం కాగలవని శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈ ప్రకటనలో తెలిపారు.

పుగాకు రైతులకు నేరుగా బొగ్గు సరఫరా

మద్రాసు, ఫిబ్రవరి 22— ఇటీవల గుంటూరుజిల్లా పుగాకు ఉత్పత్తిదార్ల సంఘకార్యదర్శి శ్రీ చింతా రామచంద్రరావుగారు, శ్రీ వి. వి. గిరిగారిని కలుసుకొని పుగాకు రైతులకు బొగ్గును నేరుగా సరఫరా చేయవలసిన అవసరాన్ని గురించి, బొగ్గు వ్యాపారస్థులవల్ల, పొంగ మార్కెటుదారులవల్ల రైతుల కిప్పుడు కలుగుతున్న యిబ్బందులను గురించి, బొగ్గు సలహా కమిటీల ఆశక్తతను గురించి చెప్పారు. అప్పుడక్కడ బొగ్గు కంట్రోలరు కూడ ఉన్నారు.

ఈ సంవత్సరానికి, బొగ్గు సలహా కమిటీల సహాయంతో వ్యాపారస్థుల వద్దనే బొగ్గు కొనవలసినదేనని, గత్యంతరం లేదని శ్రీ గిరిగారు చెప్పారు

రైతులజాబితా యిచ్చినవారికి ముందుగా బొగ్గు సరఫరా కాగలిగేటట్లు చూస్తానని కంట్రోలరు అన్నారు.

తిరిగి బియ్యం కొరత?

అంతర్జాతీయ ఆహారసంఘంవారి హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 24— అంతర్జాతీయ ఆహార సంఘంలోని బియ్యం కేటాయింపు సంఘంవారు బియ్యం దిగుమతులపై ఆధారపడే దేశాలను యీ క్రిందివిధంగా హెచ్చరిస్తున్నారు:

"ఎగుమతులకు వీలుగా వుండగల బియ్యం 1847 చివరి ఆరునెలలలో మొదటి ఆరునెలలకంటె తగ్గగలదు."

ఈ దేశాలు మొదటి ఆరునెలలలో లభించిన బియ్యం జాగ్రత్త పరచుకొని, చివరి ఆరునెలలలో వాడుకోవలసిందని ఈ సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రకాశంగారికి ఆదేశం

విలంబనచేయక పార్టీసభ జరపమని

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీని నూటిగా విశ్వాసరాహిత్య తీర్మానంపై ఎదుర్కొనవలసిందని సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ నెహ్రూలు ప్రధాని ప్రకాశంగారికి లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది

ముఖ్యంగా సర్దార్ పటేల్, తనకు ప్రజాబాహుళ్యం తోడ్పాటు వున్నదనిపించుకోడానికి ప్రస్తుతం ప్రకాశంగారు చేస్తున్న తంత్రాన్ని ఆమోదిస్తున్నట్లు కనిపించదు.

ప్రధాని ప్రకాశంగారు ప్రజాస్వామిక బద్ధులై, తద్విధమైన మార్గాన్ని అనుసరించాలని పండిట్ నెహ్రూ నొక్కి వక్కాణించారని తెలుస్తున్నది.

త్వరలో సమావేశంకానున్న పార్టీ సమావేశాన్ని విలంబన చెయ్యాలని ప్రకాశంగారు చేస్తున్న తంత్రానికి హైకమాండ్ విముఖత్వంతో వున్నట్లు తెలుస్తున్నది.

విశ్వాసరాహిత్య తీర్మానానికి ఇదమిత్థమైన కారణాలేవీ తెల్పలేదనే కారణం హైకమాండు సంతృప్తికరదదు. కాంగ్రెస్ పార్టీకి ప్రకాశం విశ్వాసం వున్నదాలేదా అనేదే వారికి కావలసిన విషయం.

మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో వల విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించేటట్లు చేయమని శంకరరావ్ దేవ్‌కు విస్పష్ట సలహా ఇవ్వబడ్డాయట.

ఒక వేళ ఏకారణం చేతనైనా యీ విధి జరగనిచో, మద్రాసు కాంగ్రెస్‌పార్టీ పరిష్కారానికై ప్రజాస్వామిక విధానాన్ని అనుసరించే ఆలోచన వుండనే వున్నదని తెలుస్తున్నది.

కృష్ణన్, భాగవతార్ కేసు

ప్రివీ కౌన్సిల్ విచారణ

లండన్, ఫిబ్రవరి 24— లక్ష్మీకాంతం హత్యకేసులో మద్రాసు హైకోర్టువారిచే ద్వీపాంతరవాస శిక్ష విధింపబడిన ఎం. కె. త్యాగరాజ భాగవతార్, ఎన్. ఎస్. కృష్ణన్ కేసులో హైకోర్టు తీర్పుపై ఈ రోజున ప్రివీకౌన్సిల్‌లో అపీలు లార్డ్ థంకర్టన్ ఎదుట మరి సదురు అప్పీలు ఎదుట విచారణకు వచ్చింది.

ముద్దాయిల తరపున మిస్టర్ డి. ఎన్. ప్రిట్ వాదిస్తూ, ఎనకుండుగురిమీద నేరారోపణ చేయబడిందని, భాగవతారు, కృష్ణన్‌లు ఈ హత్యకు దోహద మిచ్చారని నేరారోపణ చేయబడిందని తెలియజేసిన పిమ్మట, ఈ కేసులో ముఖ్యమైన మూడు విషయాలను పరిశీలించాలని అన్నారు.

మూడు విచారణాంశాలు

ఒక విషయ మేమంటే యీ కేసు మద్రాసు హైకోర్టు క్రిమినల్ ఒరిజినల్ కేసుగా విచారించబడి, ఆ కోర్టులోనే అప్పీలు చేయబడినది. అందుచేత, ఒక హైకోర్టు తీర్పునుంచి అదే హైకోర్టుకు అప్పీల్ చేసినప్పుడు ఆ హైకోర్టు అధికారం ఎంతవరకో నిర్ణయించాలి. రెండవ విషయం ఈ ముద్దాయిలలో ఒకరు తాను చేసిన తప్పు ఒప్పుకున్నప్పుడు ఆ అంగీకారాన్ని మరొక ముద్దాయిపట్ల సాక్ష్యంగా వినియోగించవచ్చునా? మూడవ విషయం యీ కేసులో ముద్దాయిగా ఉన్న ఒకరు అప్రూవర్ అయిన తరువాత యిచ్చిన సాక్ష్యం ఫలిత మేమిటి? అనే విషయాలు ఈ అప్పీలులో నిర్ణయించవలసి ఉన్నవని మిస్టర్ ప్రిట్ వాదించారు.

అంతేగాకుండా, కృష్ణన్ భాగవతార్లమీద సాక్ష్యం చాలా అల్పంగాను స్వల్పంగానుకూడా ఉంది. అట్టి అందరికీ ద్వీపాంతరవాస శిక్షనే విధించారు. ఇద్దరికి మరణశిక్ష విధించి మిగిలినవారికి కొద్దిశిక్షనైనా విధించియుండదగిన సాక్ష్యంఉంది. హైకోర్టువారు అప్పీలులో జూరీ నిర్ణయాన్ని రద్దుచేయడానికి వీలులేదని తీర్పునిస్తూ అలా చేయడానికి జూరీ నిర్ణయం సాక్ష్యాన్నిబట్టి ఇతర పరిస్థితులనుబట్టి, విరుద్ధంగా ఉండవలిగోస్తేనే తప్ప, వీలులేదన్నారు.

ఈ యిద్దరు ముద్దాయిలమీదగల దాఖాలైన సాక్ష్యాన్ని పరిశీలించవలెనని మిస్టర్ ప్రిట్ కోరారు.

సాక్షి జయానందం ఒప్పుదలను ముఖ్యంగా గ్రహించి ఉంతరాదు అటువంటప్పుడు సెషన్సులో విచారణచేసిన మిస్టర్ జస్టిస్ విర్ మారెట్ ఆ సాక్ష్యంమీద ఆధారపడి జూరీకివివరించి చెప్పారు. అంతట మిస్టర్ ప్రిట్ జడ్జి తీర్పులోని భాగాలు చదివి వినిపించారు.

మిస్టర్ ప్రిట్‌తోపాటు పి. వి సుబ్బారావుగారు కూడా అప్పెలెంట్ల తరఫున హాజరైనారు.

కేసు విచారణ రేపటికి వాయిదా వేయబడింది.

లాహోర్‌లో లాఠీచార్జి

25 గురికి గాయాలు

లాహోర్, ఫిబ్రవరి 25— ఇవాళ మధ్యాహ్నం సివిల్ సెక్రటేరియట్‌కు బయలుదేరిన ముస్లిం గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ చేయగా ఫలితంగా 25 మంది గాయపడ్డారు. బాష్పవాయు ప్రయోగ ఫలితంగా బాధపడుతున్న ఇద్దరు స్త్రీలు ఆసుపత్రికి చేర్చబడ్డారు

రంగూన్, ఫిబ్రవరి 24— బర్మాలో సమ్మెలను నిరోధించడానికై ఎమర్జెన్సీ వ్యతిరేక ఆర్డినెన్సును ప్రయోగించవలసిందిగా బర్మా గవర్నర్‌ను త్వరలోనే రాజ్యాంగ కార్యవర్గం కోరగలదని తెలుస్తున్నది.

ELEPHANT BRAND

FROM ½ TOLA TO 5 TOLAS
PURE GOLD BARS
CHOKSHI
KIRTILAL JESHINGLAL & CO.
ZAVERI BAZAR BOMBAY 2

ఇండో-చైనాలో యుద్ధం

పెక్కు రంగాలలో తిరిగి తీవ్ర సమర ప్రజ్వలన

హానోయ్, ఫిబ్రవరి 24—

ఇరవై నాలుగు గంటల ప్రశాంతత పిమ్మట ఇండో-చైనా యుద్ధరంగంలో పోరాటం తీవ్రతరంగా విజృంభించిందని ఫ్రెంచి వర్గాలద్వారా తెలుస్తున్నది.

హానోయ్‌కి ఉత్తరాన 63 మైళ్ల దూరంలో సుమారు 7 వారాలనుంచి ఫ్రెంచివారికి దిగ్బంధం చెయ్యబడివున్న నామ్‌దిన్‌లో ఫ్రెంచి, వియట్‌నామీస్ సైనికులు ఘోరంగా పోరాడుతున్నారు. ఈ పోరాటం మరింత తీవ్రవ్యాపం దాలుస్తున్నది.

ఉత్తరాన లాంగ్‌సన్‌కు, పశ్చిమాన అయిదు మైళ్ళ దూరంలోగల వియట్‌నామ్ సైనికస్థానంపై ఫ్రెంచి సైనికులు దుపాసుముట్టడి జరిపి, విజయం పొందారు. వియట్‌నామ్ సైనికులకు విశేషంగా నష్టాలు కలిగింపబడ్డాయి.

ఇది యిలా వుండగా, వియట్‌నామ్ సైనికులు తమ మామూలు విధానాన్ని అనుసరిస్తూ, ఒక గ్రామాన్ని పూర్తిగా కాల్చి నేలమట్టంచేశారు.

వియట్‌నామ్ గ్రామీణులు ఇదే సమయంలో హానోయ్ పశ్చిమ శిబిరాలపై ముట్టడి జరిపారు.

ఫ్రెంచి సైనికులు హానోయ్—హైఫాంగ్ రైలు మార్గాన్ని పూర్తిగా తమవశంలో వుంచుకో గలిగారు.

కొచ్చిన్-చైనాలోని సైగాన్-చొలోన్ ప్రాంతంలో సంఘర్షణలు జరిగినప్పుడు నష్టపడిన చైనీసు పౌరులు, ఫ్రెంచివారి సహాయాన్ని కోరవలసిందని తమ కాన్సల్-జనరల్‌కు విజ్ఞాపన చేశారు.

ఇండో-చైనాలో 7000 మంది చైనాపౌరులు ఎక్కువగా నష్టపడ్డారని ప్రస్తుతం ఆగ్నేయ ఆసియాలో సంచారంచేస్తున్న చైనా వలసశాఖామంత్రి అన్నారు.

చైనీస్‌పౌరులు ఇండో-చైనాలో ఎక్కువగా నష్టపడ్డారని, ఇండొనేసియాలో అనేక వేలమంది దండింపబడ్డారని అన్నారు.

అన్నామీస్ యూనియన్

కొచ్చిన్-చైనా జాతీయ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్నల్ త్విన్ క్వాయన్ నేడు పారిస్‌లో యిలా అన్నారు.

ఇండో-చైనీస్ రాజ్యాలతో అన్నామైట్ యూనియన్ స్థాపనమే ప్రస్తుతం ఇండో-చైనా సమస్యకు పరిష్కారమార్గం."

ఇతడు పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"కొచ్చిన్-చైనా ప్రజలలో నూటికి 80 మంది ప్రాన్సులో పూర్తిగా విడిపోవాలనేవారుకారు; తిరిగి ఫ్రెంచి యూనియన్‌లోనే వుండాలని అనరు. వారు కేవలం స్వపరిపాలన కావాలంటారు."

"అందుచేత, టోంకింగ్, అన్నామ్, కొచ్చిన్-చైనా ఏకగణాలతో యూనియన్ యేర్పడాలని వారి కోరిక."

ఇక చైనా భావి నిర్ణయం యుద్ధరంగంలోనే నా?

యెనాన్, ఫిబ్రవరి 23—

కోమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుపార్టీల మధ్య మహోద్ధతితో అంతర్యుద్ధం ప్రారంభమైనదని, యుద్ధరంగంలో ఇటో, అటో తేలవలసిందేగాని ఆ రెండు పార్టీల మధ్య సమాధానానికి ఇక అవకాశంలేదని చైనా, మంచూరియాలలోని కమ్యూనిస్టు సేనల సర్వాధిపతి జనరల్ ఛూటే నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరితో అన్నారు.

యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి ప్రత్యేకంగా ఇంటర్‌వ్యూ జరుపగా జనరల్ ఛూ-టే ఇంకా యిలా అన్నారు:

"అంతర్యుద్ధం చాలాకాలం సాగినప్పటికీ, అంతిమ విజయం కమ్యూనిస్టులదే కాగలదు.

"మేము గాంతిని కోరుతున్నాము. కాని, పోరాటం విధివిరామం లేకుండా చాలాకాలం జరిగినప్పటికీ విజయం కమ్యూనిస్టులదే కాగలదని మా విశ్వాసం.

"చైనాలో ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపించబడే పర్యంతం మేము కొనప్రాణం వరకు పోరాటం జరపగలము.

"చైనా సమస్యల పరిష్కారానికై మాకు ఇంకొకదేశం సహాయంగావి, వలహాగాని అవసరంలేదు. అమెరికన్ ప్రభుత్వం చాంగ్-కై షేక్‌కు సహాయపడిఉండకపోతే చైనీస్ సమస్య చాలాకాలం క్రిందటనే పరిష్కారమై, అంతర్యుద్ధం సమాప్తమైవుండేది.

"తృతీయ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ రద్దుచెయ్యబడినప్పటినుంచి చైనీస్ కమ్యూనిస్టులకు, రష్యాకు ఎట్టి సంబంధబాంధవ్యాలుగాని ప్రత్యేక అభిమాన ఆదరణలుగాని లేవు."

చైరెన్‌లో సోవియట్ సైన్యాలు వున్నవా అని ప్రశ్నించగా జనరల్ ఛూ-టే యిలా అన్నారు:

"చైనా-రష్యా ఒడంబడిక ప్రకారం డైరెన్ స్వతంత్ర రేవుస్థలం. ఆ రేవులో ఏదేశపు సైన్యాలు లేవు. స్థానిక చైనీస్ పోలీసువారుమాత్రం అక్కడ శాంతిభద్రతలు కాపాడుతున్నారు."

లైవూలో కమ్యూనిస్టు విజయం

యెనాన్‌లోని చైనీస్ కమ్యూనిస్టు రేడియో స్టేషన్ నేడు యీ క్రింది విధంగా ప్రకటించింది

"మధ్య షాంటుంగ్‌రాష్ట్రంలో కమ్యూనిస్టులు లైవూదగ్గర విజయం పొందారు. ఒక ప్రభుత్వ సైన్యం యావత్తు తుడిచిపెయ్యబడింది."

చైనీస్ పత్రికలు యీక్రింది విధంగా ప్రకటించాయి:

"లైవూ దగ్గర ప్రభుత్వ సైన్యాలపై 50,000 మంది కమ్యూనిస్టు సైనికులు యెదురుముట్టడి జరిపారు."

భారతదేశ రాయబారుల ప్రతిపత్తి

ఆయాదేశాలలోని బ్రిటిష్ రాయబారుల ప్రతిపత్తితో సరిసమానం

లండన్, ఫిబ్రవరి 24—

ఇటీవల వివిధదేశాలలోను నియమింపబడిన ఇండియన్ రాయబారులకు, ఆయా దేశాలలోని బ్రిటిష్ రాయబారులతో సమానమైన ప్రతిపత్తి వుంటుందని, ప్రత్యేకంగా భారతదేశానికై ఈ విధంగా రాయబారులను నియమించడం జరిగిందని నేడు పార్లమెంటులో ఇండియా ఉపమంత్రి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ వివరించారు.

ఆయా దేశాలలో నియమింపబడిన ఈ ఉద్యోగులందరూ ఆయా దేశాలలో భారతదేశ యోగక్షేమాల విషయమై సరాసరి భారత ప్రభుత్వానికే నివేదికలు పంపుతారని వివరిస్తూ మిస్టర్ హెండర్సన్ ఇంకా ఇలా అన్నారు:—

"భారత ప్రభుత్వం శిఫారసుచేయగా, భారత రాయబారులను చార్జి రాజు నియమించినారు. ఇండియన్ కాన్సలర్ ఆఫీసర్లను, ట్రేడ్ కమీషనర్లను భారత ప్రభుత్వమే నియమించింది. కొన్ని దేశాలలో చాలా సంవత్సరాలనుంచి ఇండియన్ కాన్సలర్ ఆఫీసర్లు, ట్రేడ్ కమీషనర్లు పనిచేస్తూనే వున్నారు."

ఇండియా ఏజంటులు, కాన్సలర్లు, ట్రేడ్ కమీషనర్ల ప్రతిపత్తిని వివరించవలసిందని మిస్టర్ థామస్ రీస్ (లేబర్) ప్రశ్నించగా, పైవిధంగా మిస్టర్ హెండర్సన్ సమాధానమిచ్చారు.

ఫాన్ పాపెన్‌కు 8 సంవత్సరాల కఠిన శిక్ష

ఆస్తిని జప్తుచెయ్యాలని కోర్టువారి తీర్పు

న్యూరెంబర్గ్, ఫిబ్రవరి 24—

ప్రముఖ జర్మన్ రాజకీయవేత్త ఫాన్‌పాపెన్‌కు జర్మన్ నాజీకస్మాలన కోర్టువారు ఎనిమిది సంవత్సరాల కఠినశిక్ష విధించారు. యుద్ధనేరస్థుల విచారణ సంఘంవారు ఫాన్‌పాపెన్‌ను విముక్తుల చేసినప్పటినుంచి ఈ కోర్టువారు పాపెన్‌ను విచారణ చేస్తున్నారు.

ఫాన్ పాపెన్ వయస్సు 67 సంవత్సరాలు.

ఫాన్ పాపెన్ ఆస్తిని జప్తు చెయ్యాలని కూడా కోర్టువారు ఉత్తరువు చేశారు.

ఫాన్ పాపెన్ ఇప్పటికే 17 నెలలనుంచి జైలులో వుంటూవచ్చినందుకు ఇదికూడా శిక్షాకాలంగా పరిగణించబడగలదన్నారు. ఫాన్‌పాపెన్‌కు కఠినశిక్ష విధించబడినప్పటికీ, అతనికి కఠినమైన పనులు చేయించవలసిన అవసరంలేదని తీర్పు యిచ్చారు.

అనివార్య పాలుపోయిన ముఖంతో కోర్టులో మొదటి వరుసలో వకుతూ కూర్చుంది. ఆమె కుమార్తెలు ఆమెను పట్టుకుని వున్నారు.

ఫాన్ పాపెన్ కోర్టుహాలులోకి విదుషన్యుతో ప్రవేశించి, కోర్టువారికి ప్రణామం చేశారు.

ఆతని సొంత ఆస్తిలో 5000 మార్కులు (సుమారు 125 పౌనులు) విలువగల దానిని మాత్రం అతను అట్టే పెట్టుకోడానికి కోర్టువారు సమ్మతించారు.

...ద మేల్కొనే లోపున కీళ్లనొప్పి పోతుంది

...సిస్టెక్స్ (CYSTEX) ఈ బాధలకు... 24 గంటలలో... కీళ్లనొప్పులు...

Cystex సిస్టెక్స్

సంబంధమైన బాధావివారణకు ప్రస్తుతం 3 సైజులలో లభిస్తుంది.

Ad. N. BD 163

ఇండియన్ ఎంబసీలలో ఉద్యోగాలు

సీనియర్ ఐ. సి. ఎస్. ఉద్యోగులకు సర్క్యులర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

వివిధ దేశాలలోను త్వరలో ప్రారంభంకాగల ఇండియన్ ఎంబసీలలో బాధ్యతగల పదవులు నిర్వహించడానికై ప్రభుత్వం ఎన్నుకొన్న పక్షంలో, ఆ ఉద్యోగాలకు వెళ్ళడానికి సమ్మతించగలరో లేదో మార్చి ఒకటవతేదీలోగా తెలియపరచవలసిందని కోరుతూ, ఇండియన్ సివిల్ సర్వీసులో 15 సంవత్సరాల అనుభవం కలిగివున్న అందరు ఉద్యోగులకు తాత్కాలిక ప్రభుత్వ విదేశశాఖ ఒక సర్క్యులర్ పంపినట్లు తెలుస్తున్నది.

ఇండియన్ ఎంబసీలలో బాధ్యతగల పదవులు నిర్వహించడానికై అనుభవంగల కొందరు ఉద్యోగులను, శిక్షణ ఇచ్చి తీసుకొనడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని ఇటీవల ఢిల్లీ అసెంబ్లీలో పండిట్ నెహ్రూ ప్రకటన చేసిన సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే. (యు. పి. ఐ.)

ఫ్రాన్సులో భారత రాయబారి

దివాన్ చమన్‌లాల్ నియామకం తథ్యమట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ డిప్యూటీనాయకుడు దివాన్ చమన్‌లాల్ ఫ్రాన్సులో భారత రాయబారిగా నియమించ బడగలడని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

దివాన్ చమన్‌లాల్ నియామకానికి ఫ్రెంచి ప్రభుత్వం ఆమోదించిందని, ఈ సందర్భంలో అధికారప్రకటన త్వరలోనే వెలువడగలదని కూడా తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

మద్రాస్, ఫిబ్రవరి 24—

మద్రాసు హైకోర్టు వేసంగి సెలవులకు ఏప్రిల్ 28 నుంచి మూసివేయబడుతుంది. తిరిగి జూన్ 4 వ తేదీ తెరుస్తారు. సెలవులలో మిస్టర్ జస్టిస్ పి. వి. రాజమన్నార్, మిస్టర్ జస్టిస్ హాపెల్ వకేషన్ జడ్జీలుగా ఉంటారు.

జర్మనీలో నాజీల కుట్రలు విచ్ఛేదానికి ప్రబలయత్నం

ఫ్రాంక్‌ఫర్ట్ (జర్మనీ), ఫిబ్రవరి 23—

రహస్య నాజీసంస్థ నిర్మూలనకై ఆంగ్లో-అమెరికన్ సైనికాధికారుల తీవ్ర ప్రయత్నాలను గురించి తీర్పువలసింధని ఒక సి. ఐ. డి. అధికారిని ఇంటర్‌వ్యూ చెయ్యగా అతడు ఇలా అన్నాడు:

"జర్మనీలోని మిత్రరాజ్య సైన్యాలపై విషక్రిమిలను ప్రయోగించి యుద్ధం జరపగలమని ఈ రహస్య నాజీసంస్థ బెదిరిస్తున్నది.

"హిట్లర్ డిప్యూటీ మార్టిన్ బోర్మన్ మరణించాడని నా నమ్మకమైనప్పటికీ, అతనుజీవించి వున్నాడనడానికికూడా కారణాలు లేకపోలేదు. అతడికి ఈ విషక్రిముల యుద్ధ సన్నాహాలతో సంబంధంవున్నదనికూడా భావించడానికి అవకాశం కలదు."

బెర్లిన్‌లో రహస్యంగావున్న నాజీలను పట్టుకోడానికి ముందువారంలో చర్యలు ప్రారంభంకాగలవని ఒక అమెరికన్ సి. ఐ. డి. ఉద్యోగి అన్నాడు.

నాజీ రహస్యసంఘం నిర్మూలనకు ఇంతవరకు బెర్లిన్‌లో ఎట్టి చర్యలు జరుపబడలేదని బ్రిటిష్, అమెరికన్ సి. ఐ. డి. అధికారులిద్దరూకూడా అంగీకరించారు.

మద్రాసు కార్పొరేషన్ కమీషనర్

మద్రాసు, ఫిబ్రవరి 24—

రావ్ సాహెబ్ వి. నరసింహంగారు మిస్టర్ వినాయక్ స్థానే ఈనాడు మద్రాసు కార్పొరేషన్ వర్కింగ్ కమీషనర్‌గా చార్జీ తీసుకున్నారు.

అఖిల ఆసియా రాజ్యాల మహాసభ

మార్చి 23 న ప్రారంభం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24—

ఆసియా రాజ్యాల సమావేశం, కార్యవర్గం సమావేశం యేర్పాట్లుగురించి అంతిమ నిర్ణయాలు చెయ్యడానికి నిన్న సమావేశమైంది. శ్రీమతి సరోజినీ నాయుడు అధ్యక్షత వహించింది.

ఆసియారాజ్యాల బహిరంగ సమావేశాలను మార్చి 23, 24 తేదీలలో జరుపడానికి నిశ్చయించబడింది. ప్రేక్షకులుగా రాదలచినవారు 50 రూపాయలు, 10 రూపాయలు, 5 రూపాయల టిక్కట్లు కొనాలి.

మార్చి 23 వ తేదీన పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఆసియారాజ్యాల ప్రతినిధుల గౌరవార్థం విందు యిస్తారు.

మార్చి 23 వ తేదీన ప్రారంభం కాగల అఖిల ఆసియారాజ్యాల మహాసభ వ్యయానికై సుమారు 2,50,000 రూపాయలు అంచనా వెయ్యబడినట్లు తెలుస్తున్నది. దీనిలో అధిక భాగాన్ని తాత్కాలికప్రభుత్వం యివ్వగలదని వర్గాన మివ్వబడినట్లు తెలుస్తున్నది.

ఇండియాకాక, ఇతర ఆసియాదేశాలనుంచి 200 నుంచి 250 మందివరకు ప్రతినిధులు రాగలరు.

సమావేశం వినోదాల సందర్భంగా పండిట్ నెహ్రూ గ్రంథం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'ను నృత్యనాటికగా ప్రదర్శించడానికి ఇండియన్ నేషనల్ థియేటర్స్ (బొంబాయి) వారిని యేర్పాటు చేశారు.

ఇరానియన్ ప్రతినిధి

టెహరాన్, ఫిబ్రవరి 24—

న్యూఢిల్లీలో జరగనున్న అఖిల ఆసియా రాజ్యాల మహాసభకు వెళ్ళనున్న ఇరానియన్ ప్రతినిధివర్గ సభ్యుడుగా టెహరాన్ యూనివర్సిటీ అధ్యాపకుడు ప్రొఫెసర్ గులామ్ హుస్సేన్ సాదిక్ నియమించబడ్డారు.

త్వరలో కాన్పూరులో జరుగనున్న అఖిల భారత టెక్స్‌టైల్ మహాసభకు తాత్కాలిక భారత ప్రభుత్వం పారిశ్రామిక శాఖ సభ్యుడు శ్రీ సి. రాజగోపాలాచారి అధ్యక్షత వహిస్తారు.

ఇక బ్రిటన్‌తో వినా మరెవరితోను సంస్థానాలకు ప్రమేయంలేదని

సర్ సి. పి. రామస్వామి ఉద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 24—

ఇటీవల బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనపై, పండిట్ నెహ్రూ, జనాబ్ జిన్నా, ఆచార్య నరేంద్రదేవు ప్రభృతులు చేసిన ప్రకటనలపై అభిప్రాయాన్ని చెప్పవలసిందని తిరువాన్కూర్ దివాన్ సర్ సి. పి. రామస్వామి అయ్యర్‌ను అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి కోరగా, మిస్టర్ అట్లీ ఇటీవల చేసిన ప్రకటనవల్ల, అమూల్య ప్రణాళిక రద్దయినట్లేనని, ఆమోదించినదే అమూల్య ప్రణాళికను ఆచరణలో పెట్టడానికి వీలులేదని అన్నారు.

జనాబ్ జిన్నా తన వైఖరిని మార్చుకొనని పక్షంలో, ఆచార్య ప్రణాళికనుసరించి, ఇండియన్ యూనియన్ సంస్థాపనయేమి పూర్తిగా వీలులేనట్లేనని, అట్టి పక్షంలో ఏర్పడగల స్వపరిపాలన ప్రభుత్వాలతో సదివదిగా సంస్థానాలు ఒడంబడికలు చేసుకొనవలసి వుంటుందని వివరిస్తూ, సర్ సి. పి. ఇంకా ఇలా అన్నారు:—

"ఈ పరిస్థితులలో సమైక్య కేంద్రప్రభుత్వ విధానానికై శక్తివంచనలేకుండా ప్రయత్నించడం, ప్రజాపరిషత్తు కార్యక్రమాన్ని (రాజ్యాంగ విధాన నిర్మాణాన్ని) సాగించడం సమస్యలను మరింత క్లిష్టతరంచేయడమే కాగలదు. బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనపై నాతోచిన అభిప్రాయాన్నిబట్టి, ఇప్పటినుంచి 1948 జూన్ లోగా భారతసంస్థానాలు సాగించవలసిన రాయబారాలన్నీ బ్రిటిష్ ప్రభుత్వంతోనే గాని, మరొకరితో ప్రమేయం లేదు."

న్యాయశాఖ, కార్యవర్గశాఖ విభజన సమస్య

మంత్రి భాష్యంగారి వివరణ

వెల్లూరు, ఫిబ్రవరి 21—

న్యాయ, కార్యవర్గశాఖల విభజన త్వరలో జరిగేటట్టు చేసేదీ ప్రస్తుత మంత్రివర్గం పదవిలో ఉండటంమీద ఆధారపడివుందని న్యాయశాఖ మంత్రి శ్రీ కె. భాష్యంగారు నిన్నటిరోజున వెల్లూరు న్యాయవాదుల సంఘంవారు స్వాగతమిచ్చిన సందర్భంలో తెలిపారు.

విభజనకావడానికి పరిపాలనవర్గాలవల్ల వ్యతిరేకంగా ప్రతిఘటించినందున, ప్రస్తుత మంత్రివర్గంవారు విభజనకు సిద్ధముల నేను తాల్చి తొలగించెదను. కమ్యూనిస్టులు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి. ఆ విషయం వెంటనే పరిష్కరించటానికి వీలులేదని అయన అన్నారు.

గత సెప్టెంబరు మాసంలో బెంగాల్ గవర్నర్ ప్రకటించిన గూండాచట్టం ఆర్డినెన్సులోగల ఆదేశాలను మరొక ఆరునెలలదాకా అమలులో వుండడానికి వీలుగా తయారు చేయబడిన బెంగాల్ ఆర్డినెన్సు బిల్లును నోటుచారించారు బెంగాల్ అసెంబ్లీ ఆమోదించింది.

నోటీసు

మెసర్స్ సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్ వారి "ఎస్. ఎస్. ఇంగ్లిస్తాన్" 1947 మార్చి 6 వ తేదీనిగాని, ఆ ప్రాంతంలోగాని విశాఖపట్టణంనుంచి రంగూన్‌కు బయలుదేరుతుంది. మొదటి, రెండవ తరగతి, డెక్ ప్రయాణీకులను గొనిపోతుంది.

ఇండియా ప్రభుత్వంగాని, బర్మా ప్రభుత్వంగాని యిచ్చిన ఐడెంటిటీ (గుర్తు) సర్టిఫికేట్లుగాని, పర్మిట్లుగాని పొందివున్న ప్రయాణీకులు విశాఖపట్టణంలోని ఎమిగ్రేషన్ ప్రొటెక్టర్‌ను కలుసుకొనాలి. ఆయన పరీక్షించి, బర్మా ప్రయాణానికి అనుమతించినవారికే టిక్కెట్లు ఇయ్యబడును.

ప్రయాణీకులు టీకాలు వేయించుకొన్నట్లు కూడా సర్టిఫికేట్లు చూపాలి.

ప్రయాణపు ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేక
మొదటి తరగతి	రు. 188/-	రు. 160/-
రెండవ తరగతి	రు. 128/-	రు. 112/-
డెక్	—	రు. 28/-

ఇతర వివరాలకు, బుకింగ్‌లకు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

మెసర్స్ ఏ. వి. భానోజీరావు, గరుడా పట్టాభిరామయ్య అండ్ కంపెనీ

ఏజెంట్లు: ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్,

హార్బర్ మెయిన్‌గేటుదగ్గర, విశాఖపట్టణం.

500 పౌనులు బహుమతి

24 గంటలలోపున పునర్యౌవనప్రాప్తి

యౌవనోత్సాహశక్తులు కలిగింపడానికి జగత్ప్రసిద్ధమైన విటమిన్ టానిక్ అగు విటొజెన్ శక్తివంతమైనది కాదని ఎవరైనా రుజువుచేయగలిగితే, వారికి 500 పౌనులు రొక్కంరూపంగా బహుమతి ఇస్తాము. మీకు అకాలంలో వృద్ధాప్యలక్షణాలుగాని, దౌర్బల్యంగాని సంప్రాప్తించినచో, మీపై అద్భుతంగా పనిచేయడానికి ఒక్కసారి విటొజెన్ కు అవకాశమివ్వండి. 20 రోజులకు సరిపడే ఔషధం సీసా ఒకటికి వెల రు. 5/- మాత్రమే.

ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

మీ విలాసాన్ని ఇంగ్లీషులో అక్షరాలు విడివిడిగా స్పష్టంగా తెలిసేటట్లు వ్రాయాలి, లేనిచో, మీకు వివరాలు తెలుపడానికిగాని, మీ ఆర్డర్లను గుర్తించడానికిగాని వీలువడదు.

అందరు కెమిస్టులవద్ద లభిస్తుంది, లేక, ఈ క్రింది విలాసంనుంచి వి. పి. పి. ద్వారా (పోష్టుఖర్చు ఉచితం) తెప్పించుకోవచ్చు.

VITOGEN AGENCY.
P.O. BOX 1141, BOMBAY 1.

FAS-338

The first essentials

Plan

ప్లాను

గృహనిర్మాణాన్నిగురించి ఆలోచించే ప్రతివారు గమనించే విషయాలు సౌందర్యం, సౌకర్యం, పొదుపు. వీటికి ముఖ్యంగా కావలసినది ప్లాను. శిల్పి, నిర్మాత, ఎంతపెట్టు వేసి ప్లాను కావలసినది ప్లాను. మీరు ఆమోదించిన ప్లానును అనుసరించి మీరు గృహాన్ని నిర్మిస్తారు.

దేహారోగ్యానికి కావలసిన విధిష్టమైన సబ్బు-మలబార్ లిమడా.

మలబార్ లిండా సబ్బు

LIMDA

వెజిటబిల్ సోప్ వర్క్స్ కాలికట్

డిస్ట్రిబ్యూటర్లు: సేట్. N.P.L.Co.. కాలికట్.. బొంబే.. మదరాస్.

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0
300 కమలములకు పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0

రేట్ల జాబితా ఉచితం

హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరీ

తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S. I.



ఫీవర్ క్యూర్

చలి, మలేరియా మొదలగు సర్వజ్వరములకును అత్యంత త్వరితముగా పనిచేయును. క్వినైన్ చేర్పబడలేదు కాబట్టి దీనిని ఉపయోగించి మలేరియా జ్వరమును తాత్కాలికముగా అణచిపెట్టి తిరిగి ఎప్పుడో మరల మలేరియా జ్వరమువచ్చే బాధపడ నవసరములేదు. మీకు దగ్గరగానున్న మందుల షాపులలో అడుగుడు.

కృష్ణాలేబొరేటరీ, మద్రాసు
సబ్‌ఆఫీసు, పార్కురోడ్, బెజవాడ.

EASTERNS.388

ఒక అపూర్వావకాశం!

చౌకధరగల చేనేతవస్త్రాలు

చౌకదరలు పూచిగలవి

కామధేను ట్రేడ్ మార్కు స్వదేశీ వస్త్రాలు, పక్కారంగుకు పూచీగలవాటిని సరఫరా చేస్తాము.

కోటింగ్, షర్టింగ్, ధోవతులు, అనేకరకాల బెడ్ షీట్లు అన్నీ సరసమైనధరలకు సప్లైగా సరఫరా చేయబడుతాయి.

కామధేను రిజిస్టర్ మార్కు సరకులపై వున్నటు చూచి నిశ్చయించుకొన్న మీదటనే సరకులను కొనాలి.

వివరాలకు:— KAMADENU TEXTILES, Kottai, ERODE



బ్రోకన్ "ఏ" గ్రేడ్ అస్సాం డస్ట్ టీ వీటం తలంపాటుకకు ప్రశస్తమైనది గోల్డ్ డస్ట్ అ స్పాండూహార్ట్ టీ సమ్మిశ్రణ స్వయం తక్షణ లాభం అధికం.

కాఫీహోటళ్లలో, బజారులలో అతిథి సత్కారం చేసేవారి ఇళ్లలోను కెటిల్ ఎప్పుడూ మరుగుతుంటుంది—అక్కడ ఏ క్షణంలో నైనా తేనీరు సిద్ధంగా వుంటుంది.

శీఘ్రంగా, పొదుపుగా తేనీరు తయారుచేయటానికి ఇస్పహానీ వారి గోల్డ్ డస్ట్, స్టార్ డస్ట్ ప్రశస్తమైనవి. వాటి ధరకూడా తగుమాత్రమే.

గోల్డ్ డస్ట్, స్టార్ డస్ట్ టీ

ఇస్పహానీస్

మేలురకం టీ సమ్మిశ్రణ కళానిపుణులు

ఎం. ఎం. ఇస్పహానీ లిమిటెడ్, కలకత్తా

1.5 42.

గృహలక్ష్మి

స్త్రీల మాస పత్రిక

ఫిబ్రవరి సంచిక

తే 28 దిన వెలువడనున్నది

ముఖ్య వ్యాసములు

శ్రీమతి సరోజినీదేవి
మహాత్ముని పాదసంచారము
భోగంమేళాల నిషేధం
వరకట్నాలు
భార్యలకు హితవాక్యములు
బ్రతుకు తెరువు, పాకకళ
ఇంటిపనులలో మెలకువలు
పాటలు, బాలానందం మున్నగునవి

విడిప్రతి 6 అణాలు — సాలుచందా రు. 4-8-0

గృహలక్ష్మి కార్యాలయము - రాయపేట - మద్రాసు

ఇత్తడి వస్తువులు
తళతళ మెరవడానికి

ఏజెంట్లు: షావీ అండ్ కంపెనీ, లిమిటెడ్, మద్రాసు.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—బెజవాడ

బ్రాంచీలు:

గవర్నరుపేట (బెజవాడ), నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి

సీజను డిపాజిట్లు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు నూటికి రు. 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

పదివేల రూపాయలకు మించిన మొత్తములకు ఆరుమాసముల వాయిదాకు సంవత్సరమునకు నూటికి రు. 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును.

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు.

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

ఎ. ఏ. నిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య వంతులగను, సంతానవతులగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.

90 మాత్రల ప్యాకెటు రు. 2-8-0 ప్యాకింగు, పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్య నిలయం

రామానాయుడుపేట - - మచిలీపట్టణం

అన్ని మందుల షాపులలో అమ్మబడుచున్నది.

భారత వాణిజ్య రాయబార వర్గాలు

సభ్యులలో అనధికారులకు అధిక ప్రాతినిధ్యం అవసరమని స్టేట్‌కౌన్సిల్‌లో సూచన

అధికారులని, అనధికారులని ప్రజాప్రభుత్వంలో పట్టింపులు తగవని పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24.—

నేడు స్టేట్ కౌన్సిల్‌లో భారత ప్రభుత్వం విదేశాలకు రాజకీయ, విజ్ఞాన, వర్తక రాయబారులను పంపేటప్పుడు, భారత శాసనసభలలోని అనధికార సభ్యులకు అట్టి అవకాశా లీయవలెనని భారత ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ తిరుమలరావు గారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ సత్యేంద్రకుమార దాస్ ఈ తీర్మానానికి ఒక సవరణ ఉపపాదిస్తూ విదేశాలకు యే రాయబారాలు పంపినా, భారతశాసనసభలకు యెన్నుకొనబడిన అనధికారసభ్యులను నియమించవలెనని కోరారు.

సర్ రామున్ని మీనన్ సవరణను ప్రతిఘటిస్తూ, అధికార అనధికారసభ్యుల విచక్షణ చేయడం తగదన్నారు.

సయ్యద్ మహమ్మద్ పాద్షా (ముస్లిం లీగ్) తీర్మానాన్ని బలపరుస్తూ, ముస్లిములను యీ రాయబారాలలో పంపే ముందు ప్రభుత్వం ముస్లిం లీగ్ కార్యవర్గంతో సంప్రదించవలె నన్నారు

ఫ్లైట్ లెఫ్టినెంట్ యాప్‌చంద్ తీర్మానాన్ని బలపరిచారు మిస్టర్ యస్. కే. దాస్ తన సవరణ నుపసంహరించుకున్నారు.

కామన్ వెల్తు రిలేషన్సు శాఖా కార్యదర్శి ప్రత్యుత్తర మిస్తూ, విదేశాలకు రాయబారాల పంపడంలో అనధికార సభ్యులను పంపడమే ఆచరణశీఘ్రంగా ఉండేనని వివరించారు. తిరుమలరావుగారు తాత్కాలిక ప్రభుత్వం వచ్చిన తరువాత, విదేశాలలో జరుగుతున్న మహాసభలకు వారిని ప్రభుత్వ ప్రతినిధులను పంపిన విషయం పరిశీలించి ఉండవచ్చు అవి శాసనసభల సభ్యులు వెళ్లతగినవి కావు అన్నారు.

పండిట్ నెహ్రూ జవాబు

పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ, తీర్మానానికి ప్రభుత్వ ఆక్షేపణ యేమీ లేదన్నారు. ప్రభుత్వం వాగ్దానమైనంతవరకు విదేశాలకు రాయబారాలు పంపడంలో శాసనసభ్యులనే పంపవలెను. ఉద్దేశించి ఎన్నికలు అయితే, కొందరు సభ్యులు యీ సందర్భంలో తెల్పిన అభిప్రాయాలతో ఏకీభవించజాలకున్నా మన్నారు.

"ప్రభుత్వం ఒక నియామకం చేసినప్పుడు, అది బాగా లేనపుడు అంతమే కాక, యింత వరకు చేసిన నిర్ణయాలన్ని యుక్తమైనవే మంచి ఫలితాలకు దారి తీసినవి. విదేశాలకు పంపే రాయబారాలు చాలావరకు ప్రత్యేకంగా సాంకేతికవిషయాలకు సంబంధించినవి వాటికి వెళ్లే వారు ప్రత్యేక శాస్త్రజ్ఞానం ఉండవలసినవారు, వారు యేదో ఒకవర్గంవారైన కాకుంటా, ప్రభుత్వం ఎన్నిన రాయబారులుగా పంపవలెను

ఈ రాయబారాలలో వివిధపక్షాలకు ప్రాతినిధ్యం ఉండవలె ననడం యుక్తంకాదు ప్రభుత్వ విధానంతో యేకీభవించనివారిని విదేశాలకు పంపజాలము విదేశాలకు ముగ్గురిని పంపితే, ముగ్గురూ మూడువిధాల వేర్వేరు విధానాల నవలంబిస్తే అది చాల దుస్సహంగా ఉంటుందికదా?

అంతర్జాతీయ సభలలో సాంకేతికశాస్త్రవిషయాలు చర్చించవలసి ఉంటుంది కాబట్టి, శాసన సభ్యులు అందుకు తగినవారు ఉంటే, వారినే పంపిస్తాము

అయితే, శాసనసభ్యులు యింకా శాసన సభలలో ప్రజాయుక్తం. అధికారసభ్యులకు భేదం ఉన్నట్లుగా మాట్లాడటం విపరీతంగా ఉంది. అప్పటి పరిస్థితులలో అధికార అనధికార సభ్యులుగల రాయబారాలు కావలెనని కోరారు అది అంతా గతచరిత్ర. ఈ రోజులలో ఆ భేదం చేస్తే అర్థంలేదు. ప్రజానియుక్తసభ్యులే ప్రాతినిధ్యం వహించగలరని, ప్రభుత్వసభ్యులు తగరని అంటే, నేను ఒప్పుకోను అదంతా వెనకటిమాట అది అయిపోయింది. ఇకముందు యీ పద్ధతిని ప్రభుత్వసభ్యులే యెక్కువగా నిర్వహిస్తారు.

మన ప్రతినిధులు ప్రభుత్వ అభిప్రాయాన్నే విదేశాలలో వివరించగలరు. ప్రభుత్వాభిప్రాయం ఒకటేగాని, రెండుగాదు. రెండు అభిప్రాయాలుంటే, వాటిని యేకంచేయాలి. ప్రభుత్వాభిప్రాయంలో పొరపాటు ఉంటే, దాన్ని శాసనసభలు సరిచేయాలి. ప్రభుత్వం దాంతో యేకీభవించకపోతే, రాజీనామా ఈయవలసి ఉంటుంది" అన్నారు.

ఆగ్నేయ ఆసియాకు సుహృద్రాయబారం

తిరుమలరావుగారు ఆగ్నేయ ఆసియా దేశాలలో ఉన్న భారతీయుల స్థితిగతులనుగురించి విచారించడానికి శాసనసభ్యుల ఉపసంఘాన్ని పంపవలెనని, విదేశాలకు సుహృద్రాయబారాలను పంపవలెనని మరి ఒక తీర్మానాన్ని ఉపపాదించారు.

దానిమీద పండిట్ నెహ్రూ మాట్లాడుతూ, శాసనసభ్యులు విదేశాలకు తిరుచు పోతూ, యీ దేశం సుహృద్భావాన్ని ప్రకటించడం యుక్తమే అంటూ, అందుకూడా కొందరు అధికారసభ్యులు ఉండతప్ప దన్నారు.

విదేశాలకు అనధికార భారతీయసభ్యుల రాయబారం పోయినా, అవి ప్రభుత్వానికే ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ రోజుల ప్రభుత్వం వేరు. అనధికారసభ్యులు వేరు అనడానికి వీలులేదు అంటూనే, విదేశాలకు అనధికార సభ్యుల రాయబారం పోయి అక్కడ వారు యేమి చేసినా, యేమి చెప్పినా, ప్రభుత్వమునకు చాలా ముఖ్యం. వారు ప్రభుత్వమునకు యిష్టంలేని ఒప్పందాలు చేయ కోవచ్చు. వారు మంచి చేయవచ్చు చెడు చేయవచ్చు. మన పొరుగుదేశాలైన ఇరాన్, ఇరాక్, సయాం అఫ్ఘనిస్తాన్ వంటి దేశాలలో నే కొన్ని గూఢ మర్మ ఉన్నవి, వాటిని రహస్యంగా పరిష్కరించవలసి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో అనధికార సభ్యుల రాయబారం పంపితే యీ సమస్యలు తెలియనందువల్ల కొన్ని చిక్కులు రావచ్చు

రెండు మాసాలవరకు ఆగ్నేయాసియా దేశాలకు మన దేశంనుండి రాయబారాలు పంపడానికి అనుకూలమైన సమయం కాదు. ఆ దేశాలనుండే ఆసియా మహాసభకు ప్రతినిధులు వస్తున్నారు" "అని పండిట్ నెహ్రూ చెప్పారు" అంతట సభవారు తిరుమలరావుగారి తీర్మానాన్ని అంగీకరించారు

సస్యాభివృద్ధి ప్రణాళిక

భారతదేశంలో పంటల అభివృద్ధిని గురించి ఒక ప్రణాళికను సిద్ధం చేసి, ఒక కార్యక్రమం నిర్ణయించవలసియుంటే ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవలెనని కోరుతూ, పండిట్ కుంజ్రూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా, దాన్ని ప్రభుత్వ పక్షాన ఆహార శాఖ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అంగీకరించారు. ఈ సందర్భంలో 1944 భారత వ్యవసాయ పరిశోధన సంఘం చేసిన సూచనలను ఆచరణ్యంగా ఉంచవలెనని, 15 సంవత్సరాలలో మెరుగుపరచుటకు అయ్యే మార్గాలు అన్వేషించవలెనని ఆ తీర్మానంలో కోరబడినది.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ యింతవరకు ప్రభుత్వం సస్యాభివృద్ధికి అనుసరించిన మార్గాలన్నింటినీ వివరించారు.

వ్యవసాయం రాష్ట్రాలకు సంబంధించినవిషయమని, వాటి సహకారం అవసరమనీ ఆయన చెప్పారు. రాష్ట్రాలు పంచవర్షప్రణాళిక సంగీకరించిన దున, అయిదుసంవత్సరాలు పూర్తి అయ్యేనాటికి 90 లక్షల టన్నుల ఆహారం ఎక్కువ రాగలదని ఆశిస్తున్నామని ఆహారశాఖసభ్యుడు చెప్పారు.

స్టర్లింగ్ ఋణం రావలసి ఉండిగదా అని యెంత కాలం ప్రభుత్వం ఆహార ధాన్యాల దిగుమతిచేస్తూ ధనసహాయంచేస్తూ ఉండగలదు? అధికారాలో తృప్తి ప్రచారంలో సభ్యులు సహకారంచేయవలెనని డాక్టర్ రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తిచేశారు

అంతట సభవారు అసెంబ్లిలో అంగీకరించిన విధంగా 1924 క్రిమినల్ ట్రైబ్స్ బిల్లులను సవరించవలెనని శ్రీ తిరుమలరావుగారు తెచ్చిన బిల్లుకు అంగీకరించారు

స్టేట్‌కౌన్సిల్ తిరిగి రేపు సమావేశమవుతుంది

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 25—

	రు.అ.పై.
సవరం చిల్లరధర	67- 0-0
పాట్లా బంగారం	101- 4-0
మూసా బంగారం	100- 4-0
వెండి వందతులాలు	158- 0-0
వెండి తులం	1- 8-6

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బుట్ట)

8¼ మణుగు "లోహట్"	రూ 58-11-6
9¾ మణుగు "కగోరి"	రూ 64- 9-0

కొబ్బరినూనె

30 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

దాడువ	310-0-0

వేరుశెనగగింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు కొత్తది

ఎక్స్‌పెల్లర్ దర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మే]

ఫిబ్రవరి 24—

నేటి ఓపెనింగు	33.08
నేటి క్లోజింగు	33 82

1947 వ్యయనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ షష్ఠి
బుధవారం ఫిబ్రవరి 26-వ తేదీ
షష్ఠి తె॥ 3.38 గంటలవరకు
భరణీ నక్షత్రం తె॥ 4.0 గంటలవరకు
వర్జ్యం రాత్రి 1-57 నుండి 3-31 గంటలవరకు

ప్రయివేట్ ఖద్దరు వ్యాపారం

కొనసాగనివ్వరాదని మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు ఫిబ్రవరి 24—

ఖద్దరు వ్యాపారంలో ప్రయివేట్ వ్యాపారస్థులు పాల్గొనకూడదని తెలియజేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రిందివిధంగా ప్రకటించారు.—

"మద్రాసు శాసనసభలో ప్రభుత్వంవారు ప్రకటించిన ప్రకారం ఖద్దరు ఉత్పత్తి, అమ్మకం విధానాలలో ప్రయివేటు వ్యాపారస్థులు పాల్గొనవలసిన విధానం త్వరలోగా అమలు జరుపబడుతున్నది. గుంటూరుజిల్లా గుడివాడ [illegible], తూర్పుగోదావరి జిల్లాలో, [illegible] ప్రాంతాలలోను [illegible] ఈ విధానం ప్రధానంగా అమలులోకి వస్తుంది

ఈ ప్రదేశాలలో ప్రయివేట్ ఖద్దరు వ్యాపారం చేస్తున్నవారు వెంటనే తమ వ్యాపారం ముగించుకోవాలి. లేనిచో తమ నిల్వలకు తామే బాధ్యులు కాగలరని హెచ్చరిస్తున్నారు ఈ ప్రాంతాలనుంచి ప్రయివేట్ వ్యాపారస్థులు ఖద్దరు ఎగుమతి చేయుటానికి వీలు లేదని కూడా వివరిస్తున్నారు

కాళ్లపై కురుపులు 3 రోజులలో నివారణ

మీకు ఒక్కక్షణం కూడా తోచకుండా చికాకు కల్గించే రీతిగా, కాళ్లపై కురుపులు దురదపెట్టడం, మంటడం ఎప్పుడైనా వుంటుందా? మీ చర్మం చీటలువేయడం, లేక పొరలు ఊడిపోవడం, లేక, నెత్తురుకారడం ఎప్పుడైనా సంభవిస్తుందా? ఇటి బాధలకు కారణభూతమైన క్రిములు ప్రపంచం అంతటా వ్యాపించివున్నాయి వాటికి అతిలెట్స్ ఫుట్, సింగపూర్ ఇచ్, ధోబి ఇచ్, అని అనేక పేర్లు వున్నవి. ఇట్టి బాధలను, వాటికి మూలకారణమైన క్రిములను సంహరించినమిదట గాని, నివారించడానికి వీలుపడదు. నిక్సోడెర్మ్ (NIXODERM) అనే నూతన వస్తువిశేషం దురదలను 7 నిమిషాలలో పోగొట్టుతుంది. 24 గంటలలో క్రిములను సంహరిస్తుంది. మూడు రోజులలో చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా అద్దంలాగ చేస్తుంది. ఈ నిక్సోడెర్మ్ (NIXODERM) కాళ్లమీద కురుపులనే కాక, ముఖంమీదనూ శరీరంమీదనూ గల తామర, మొటిమలు, గజ్జి, చిడుము మొదలగువి ఎంత బాధిస్తున్నా, వాటిని కూడా జయప్రదంగా నివారించగలదని గ్యారంటీ చేయబడినది అలా జరుగనిచో ఖాళీప్యాకేజీ తిరిగి పంపితే, సొమ్ము వాపసుచేయబడుతుంది నేడే మీ కెమిస్టునుకోరి నిక్సోడెర్మ్ (NIXODERM) సంపాదించండి ఈ సంరక్షణ మీకు హామీ నొసగగలదు

Nixoderm చర్మ వ్యాధులకు
నిక్సోడెర్మ్

BD. 24/2.

స్విట్జర్లెండ్‌నుండి సరాసరి దిగుమతి

మాగ్జిమమ్ స్విస్ మేడ్ సా బ్లేడ్స్

శ్రేష్ఠమైనవి - మంచి టెంపర్ - మన్నిక కలవి

చిల్లరధర గ్రోసు రు. 8-8-0 5 గ్రోసులకు అధికమైనచో రు. 8-0-0

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

కె. పి. ఎస్. సంతానం - 371, బిగ్ బజార్ - తిరుచినాపల్లి

బ్రిటానికా డైమండ్ కంపెని

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కమ్మలు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటీ	సూపర్‌ఫైన్ క్వాలిటీ	జూనియర్ క్వాలిటీ	ఎలెక్ట్రో ఎరువు	వైర్ జ్లా
	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	59	52	47	50	80
5 —	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras



ప్రపంచంలో రుచి నిర్ణయంలో మీ నాలుకను మించిన సున్నితమైన సాధనం మరేదీ లేదు. రుచిలేని పదార్థాలు దానికినచ్చవు. అనేక విరోచన సాధనాలను వాడినప్పుడు, నోరు అసహ్యంగా వుంటుంది. కాని, 'స్వస్తిక్' మెడిసినల్ కాస్టర్ఆయిల్ విషయంలోమాత్రం ఇలా వుండదు. ఎందుకంటే, రుచి లేకపోవడమే కాక, దానికి వాసన, రంగుకూడా వుండదు. నేడే ఒకసీసా తెప్పించుకోండి.



SWASTIK
MEDICINAL CASTOR OIL
Unmatched For Quality
SWASTIK OIL MILLS LIMITED
WADALA BOMBAY
BE INDIAN, BUY INDIAN!

సేల్స్ డిపో: నం. 11, G. స్ట్రింగర్ స్ట్రీట్ (రోస్‌స్ట్రీయరు), మద్రాసు
సేల్స్ డిపో: అవ్యాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు సిటీ.

ఏ మోడల్ కోరినా (నం. 1 నుండి 4) ఒకే ధర 3 సం॥ గా రంటీ సరకు క్యాష్‌గా



పటంలోవలె అమర్చిన రకాలు [illegible] స్విస్ లివర్ మెకానిజం జ్యూవెల్స్ కలవి. క్రోమియం కేసు, మరియు 10 సంవత్సరాల గ్యారంటీగల రోల్డుగోల్డు కేసులలో లభిస్తాయి వెల— రు 42/-, సుపీరియర్ రు 49/-, రోల్డుగోల్డు రు 62/-, 15 జ్యూవెల్సు క్వాలిటీ— రు 68/-, సుపీరియర్ క్రోమియం రు 80/-, రోల్డుగోల్డు రు 88/-. మరియు సుపీరియర్ రు 96/-, నం. 6 లేడీ సైజు క్రోమియం — రు 55/-, రోల్డుగోల్డు రు 70/-, మరియు 15 జ్యూవెల్ రు 95/-, రోల్డుగోల్డు రు 110. వాసేజి ఉచితం ఇంగ్లీషులో వ్రాయండి.

YOUNG INDIA WATCH CO (A7) Post Box 6744, CALCUTTA.

రెండు సమస్యలు



సమస్య:— నాలుగు అగ్గి పుల్లలను తీసివేసి, ఐదు చదరములను ఉండనిండు



జవాబు:— 1, 2, 3, మరియు 4 చదరములను ఏర్పరచు వెలుపలి పుల్లలను తీసివేయుడు.

నాలుగు చదరములు పోయి ఐదు చదరములు ఉండును ఈ సమస్యకు జవాబు కష్టమైనదికాదు. రెండవ సమస్యను పరిష్కరించుటయు కష్టము కాదు. మీరు దాచుకొనిన డబ్బుతో ఏమి చేయవలెను?

మీ డబ్బును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో

పెట్టుబడి చేయుడు.

వీటివలన కలుగు ముఖ్యమైన లాభములు ఏవనగా:—

1. మీరు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1000 లేక 5000 రూపాయలకు కొనవచ్చును.

2. ఒక కుటుంబములోని ప్రతి మనిషియు (ఈడు వచ్చిన మనిషి లేక మైనరు) 5,000 రూపాయల వరకు కొనవచ్చును. ఇద్దరు కలిసి 10,000 రూపాయల వరకు కొనవచ్చును.

3. 12 సంవత్సరములలో వీటి విలువ 100 కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయి, రూ 1-8-0 లు అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అధిక లేక వడ్డీ.

4. వచ్చు వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్టవలసినదిలేదు.

5. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని రొక్కమునకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో 18 మాసములు దాటిన చాలును)

6. కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. ఇట్లు కొనగా కొనగా, స్టాంపుల మొత్తము 5 రూపాయలైనపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.

7. సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజెంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యూరోలలోగాని దొరకును.

మీ సేవింగ్సు గ్రూపులో మీరు ఇప్పుడే చేరండి!

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 49
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
27-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

ఇండియాలో చైనా రాయబారి

నాన్కింగ్, ఫిబ్రవరి 25—

ప్రసిద్ధ చైనీస్ విద్యాధికుడు, రచయిత మిస్టర్ లో చియా లూయెన్ ఇండియాలో తొలి చైనీస్ రాయబారిగా నియమించబడినారు.

మిస్టర్ లో చియా లూయెన్ అమెరికా, యూరోపులలో విద్య నభ్యసించిన వారు. 1945 లో మిత్రరాజ్యసమితి విద్యావిషయక ఉపసంఘంలో పాల్గొన్న చైనీస్ ప్రతినిధివర్గంలో ఈయన ఒక సభ్యుడు.

మౌంట్ బాటెన్ కారుకు ప్రమాదం

లండన్, ఫిబ్రవరి 25—

ఇండియా కొత్త వైస్రాయి వైకౌంట్ మౌంట్ బాటెన్ బ్రిటిష్ నౌకాశాఖకు చెందిన ఒక కారులో లండన్‌కు వెడుతూవుండగా హాంప్‌షైర్‌లో, బాసింగ్‌స్టోక్ దగ్గర మంచుతో ఎండిన రోడ్డుపై కారు దెబ్బతిన్నది.

లార్డ్ మౌంట్ బాటెన్ గాయపడకుండా తప్పించుకొని ఒక మోటారుకారులో తన ప్రయాణాన్ని కొనసాగించారట.

"ఈ పథకం విఫలమైపోతే, మరొకటి": ఇండియామంత్రి సూచన

"ప్రధాని అట్లీ ప్రకటన ఎంతవరకు ఫలించగలదో ఎదురు చూస్తున్నాము"

ప్రభువుల సభలో భారత భవితవ్య సమస్యపై చర్చ

లండన్, ఫిబ్రవరి 26—

ఇండియా విషయమై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటన ఎంతవరకు ఫలించగలదో మొదట చూడదలచాము. ఏ లక్ష్యంతో ఆ ప్రకటన చెయ్యబడిందో, అది సాధించబడగలదో లేదో చూడదలచాము. ఆ ప్రకటన లక్ష్యం నెరవేరకపోతే, బ్రిటిష్ ప్రభుత్వం వేరొకమార్గం అనుసరించవలసివుంటుంది" అని ప్రభువుల సభలో ఇండియాపై రెండురోజులపాటు జరగనున్న చర్చ సందర్భంలో నేటి విమర్శలకు ప్రత్యుత్తరమిస్తూ ఇండియామంత్రి లార్డ్ పెథిక్-లారెన్స్ అన్నాడు.

లార్డ్ టెంపుల్‌వుడ్ (లార్డ్ కొకపూర్వం ఈయన పేరు.—సర్ శామ్యూల్ హోర్) అడిగిన ప్రశ్నకు పెథిక్-లారెన్స్ సమాధాన మివ్వ నిరాకరించాడు. టెంపుల్‌వుడ్ అడిగిన ప్రశ్న యిది "బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన లోవున్న మార్పులను కొనసాగించడానికి శాసనం చెయ్యవలసిన సమయం వచ్చినప్పుడు పార్లమెంటు కర్తవ్యాన్ని గురించి ప్రభుత్వోద్దేశాలను తెలపగలరా?"

పెథిక్-లారెన్స్ దీనికి సమాధాన మివ్వక, పై విధంగా అన్నాడు. ప్రతిపక్షంవారు తమ ప్రతిపాదనపై వోటు తీసుకోవాలనే పట్టుదల వహించవలదని పెథిక్-లారెన్స్ విజ్ఞాపన చేశాడు.

లార్డ్ టెంపుల్‌వుడ్ అడ్డువచ్చి "ప్రభుత్వం ఒక నిశ్చితాభిప్రాయానికి రావడానికి ఎంతకాలం పట్టగలదు" అని ప్రశ్నించగా, పెథిక్-లారెన్స్ "అది మనం ఎదుర్కోవలసిన సమస్యలపై ఆధారపడిగలదని" అన్నాడు.

ఈ ప్రారంభంలో లార్డ్ టెంపుల్‌వుడ్ (వెనుకటి పేరు సర్ శామ్యూల్ హోర్) పై విధంగా ఆరోపణ చేశాడు.

ఈ సమస్య విషయమై బ్రిటన్‌లోగల పార్టీలన్నీ ప్రభుత్వం పెడగొట్టుతున్నది. ప్రభుత్వ ప్రకటన కేవలం దుస్సాహసమైనది, వైట్ పేపర్ ప్రతిపాదనలు భారత [illegible] నా అభిప్రాయం."

ఈ పార్టీనాయకుడు లార్డ్ శామ్యూల్, ప్రతిపాదనను విమర్శించి, అది భారత పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గం [illegible].

దేశంలో ప్రభుత్వాధికారాన్ని మార్చడం గడువు పెట్టినంతమాత్రంచేత హిందూ-ముస్లిం సమాధానం పొసగజాలదని చర్చలో కన్సర్వేటివ్ ఉపన్యాసకులలో చాలా మంది అన్నారు. వారిలో మాజీ ఇండియా మంత్రి లార్డ్ మున్‌స్టర్, సెల్‌బోర్న్ ప్రభువు బొంబాయి గవర్నరు స్కార్‌బరో ప్రభువు కూడా వున్నారు. వీరిందరు ప్రభుత్వ ప్రతిపాదనలు శోచనీయంగా వున్నాయన్నారు.

సెల్‌బోర్న్ ప్రభువు యిలా అన్నాడు.

"బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన భారత రాజ్యాంగ సమస్యను పరిష్కరించడానికి బదులు అంతర్యుద్ధాన్ని, రక్తపాతాన్ని, వాటి వెమ్మట దుర్భర క్షామాన్ని, లక్షలాది ప్రజలను బలిగొనే అంటు వ్యాధులను తేగలదు."

స్కార్‌బరో ప్రభువు యీ విధంగా విమర్శించాడు:

"భారత సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోగలదంటే నాకు నమ్మకంలేదు. ప్రభుత్వం ఆ విధంగా చెయ్యదలచినట్లయితే అది బ్రిటిష్ రాజకీయ పక్షాల నాయకులందరిని పిలిచి, భారత నాయకులమధ్య సమాధానం కుదరడానికై వారికి సహాయపడే నిమిత్తం తుదియత్నం చెయ్యడానికి ఒక రాయబారవర్గాన్ని పంపించివుండేది. ప్రభుత్వం విఫలమైవుంటే, బ్రిటిష్ రాజకీయ పక్షనాయకులు, మరొక పదిసంవత్సరాలపాటో మరి పై సంవత్సరాలపాటో బ్రిటిష్ పరిపాలన భారతదేశంలో సాగడం అవసరమని విజ్ఞాపన చేసివుండేవారు."

చర్చలకు మాజీ ఉపఇండియామంత్రి, పోస్టు మాస్టర్ జనరల్ అయిన లార్డ్ లిస్టోవెల్ సమాధానమిస్తూ యిలా అన్నాడు.

"ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ప్రత్యామ్నాయంగా మరొక సంతృప్తికర మార్గంలేదు. రెండు విషయంలో ఏమి జరిగిందో, సమయం గడిచిపోయినవెమ్మట ఒకకృతం ప్రసాదించామనే కానం ఎటువంటి దుష్ఫలితం ఇచ్చిందో మనం ఎరుగుదుము."

ఆ వెమ్మట ప్రభువుల సభలో చర్చ రేపటికి వాయిదా వెయ్యబడింది.

చర్చ వివరాలు

ఇండియా సమస్యపై ప్రభువుల సభలో రెండు రోజులు చర్చజరగాలని నిశ్చయించబడిన ప్రకారం నేడు చర్చ ప్రారంభమైంది. నేడు ప్రభువులంతా క్రిక్కిరిసివుంది.

వైకౌంట్ టెంపుల్‌వుడ్ చర్చను ప్రారంభిస్తూ ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించాడు:

"భారతప్రభుత్వానికో, లేదా ప్రభుత్వాలకో 1948 జూన్‌లో అధికారాన్ని మార్చడానికి బ్రిటిష్‌ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ప్రకటనలో పేర్కొనబడిన షరతులు ఇంతకుముందు చెయ్యబడిన ప్రకటనలలోని షరతులకు విరుద్ధమైనవిగా కనబడుతున్నవి. మైనారిటీల హక్కులు కాపాడబడవలసిగాని, లేదా బ్రిటిష్ ప్రభుత్వం తన యితర విధులను నిర్వర్తించగలిగిగాని భారత సమస్యా పరిష్కారానికై చెయ్యబడిన ప్రకటనలో తెల్పబడలేదు. అందుచేత, ఈ ప్రకటన భారత దేశం శాంతిసౌభాగ్యాలను భగ్నపరచగలదు."

సర్ శామ్యూల్ హోర్ నామధేయంతో 1935 లో ఇండియా మంత్రిగావుండి 1935 లో ఇండియా చట్టాన్ని కామన్సుసభచే ఆమోదింప చేసిన వైకౌంట్ టెంపుల్‌వుడ్ పై తీర్మానమును చేస్తూ యిలా అన్నాడు:

"కొంతకాలంగా ఇండియా సమస్యపై బ్రిటన్‌లో ఎన్నడెగిన ఏకీభావం కుదిరిందని చెప్పవచ్చు.

"ఈ ఏకీభావానికి మూడు కారణాలు కలవు—ఒకటి-అధికారం మార్పు క్రమంగా జరగాలనడం,

రెండు-భారత రాజకీయ పక్షాలలో చెప్పదగినంత సమాధానం పొసగిన పిమ్మట అధికారాన్ని మార్పుచెయ్యాలనడం.

మూడు అనేక తరాలుగా భారత ప్రజానీకానికి బ్రిటిష్‌ప్రభుత్వం చూపించిన దానిపై గల బాధ్యతలు నిర్వర్తింపబడేటట్లు అధికారాన్ని మార్చాలనడం

"వెనుకబడిన జాతులవారితో కూడా కలిసి మైనారిటీల హక్కులను కాపాడడం, భారత సంస్థానాలకు బ్రిటిష్‌ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాలను గౌరవించడం, ఈ షరతులపై అధికారం మార్పుజరగాలని క్రిప్స్ ప్రణాళికలో పేర్కొనబడింది. ఈ వాగ్దానం పాలించబడే నవసరంలేదని ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించకపోవడమే కాక, క్రిప్స్ ప్రణాళిక పిమ్మట అది చాలా సందర్భాలలో ఈ వాగ్దానాలను పునరుద్ఘాటించింది.

"ఈ షరతులలోని వివరాలు అప్పుడప్పుడు స్వల్పంగా మార్చబడుతూ వచ్చినప్పటికీ, భారత సమస్యపై బ్రిటన్‌లో ఏకీభావానికి ప్రాతిపదికగా వున్నవి. ప్రతిపక్షంతో సంప్రతించడమైనా సంప్రతించక, ఈషరతులలో ఒక దానినైనా నొక్కివక్కాణించక ప్రభుత్వం ఆకస్మాత్తుగా కలంపోటుతో 1948 జూన్ దాటకుండా అధికారం మార్చనున్నది.

"ఇది భారత దేశానికి క్రమశః అధికారాన్ని మార్చడంకాక, మనం తరతరాలుగా ఎవరికైతే వాగ్దానాలిచ్చామో వారిని బలిపెట్టి దేశదరుగా లొంగిపోవడ మన్నమాట.

"ఈ వాస్తవ విషయాలనుబట్టి, ప్రభుత్వ ప్రకటనలతో ప్రతిపక్షానికి సంబంధం లేదని ఈ తీర్మానం ద్వారా ప్రకటించకతప్పదు. దురదృష్టంగా, బ్రిటిష్ రాజకీయపక్షాలలో భారతసమస్యపై ఏకీభావాన్ని భగ్నపరుస్తున్నది ప్రభుత్వమే గాని మనం కాదని దేశానికేమి, వారికేమి తెల్లం చెయ్యవలసివుంది.

దుస్సాహసం

"భారత సమస్యలపై కొలంకషజ్ఞానంగల కొందరు ప్రస్తుత విషమ పరిస్థితికి కారణం, భారతదేశంలో సమాధానం కుదిరితేగాని కొత్త ప్రతిపాదనలు చెయ్యరాదనే వైఖరి నవలంబించక పోవడమని భావిస్తున్నారు ప్రభుత్వం గతంలో చేసిన ప్రకటనల కన్నింటికి కేవలం విరుద్ధమైన వాటిని చేస్తున్నదని మాకు అనిపిస్తున్నది. ప్రభుత్వం దుస్సాహసం చేస్తున్నది. ఈ దుస్సాహసం విచ్ఛిన్నభారతప్రభుత్వానికి తీరనిప్రమాదం కలిగించవచ్చు.

"ప్రభుత్వం వచ్చింతకలదనే మనం గౌరవిస్తాం కాని, ఏమి జరగబోతున్నదీ త్వరలో అధికారం మార్పబడగలదని ప్రకటించడం వలన భారత దేశంలో సమాధానం కుదరబోతుందా? లేక,

(మిగతా 3 వ పేజీలో)

ఇండియాకు అట్లీ రాగలడా?

భారతరాజకీయ సమస్యాపరిష్కారం సందర్భంలో

లండన్ ఫిబ్రవరి 25—

ఇండియానుంచి వైదొలగడానికి బ్రిటన్ ఒక గడువు నిర్ణయించడం భారత రాజకీయ పక్షాలను రాజీలోకి ఒడంబడికకు వచ్చేటట్లు చేయ డానికే నిర్ణయించబడిందని, భారత రాజకీయపక్షాల మార్గాంతరం లేకుండాచేసే పద్ధతిలో ఇప్పు బ్రిటిష్ ప్రభుత్వానికి ఇండియాను విభజించే ఉద్దేశంలేదని బ్రిటిష్ మంత్రివర్గానికి చెందిన ఒక ఉన్నతోద్యోగి నేడు అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరితో అన్నాడు.

ఇండియాపై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటన తదుపరి ప్రకటనే కాబోయేది ఇండియాలో పోటీలు పడుతున్న వేర్వేరు రాజకీయ పక్షాల మధ్య సామరస్యం సంపాదించి, నూతనమైన స్వతంత్ర ప్రభుత్వం స్థాపించబడానికి బ్రిటిష్ ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచెయ్యగలదని ఆ ఉద్యోగి అన్నాడు.

ఒకవేళ అవసరమైతే మిస్టర్ అట్లీయే స్వయంగా ఇండియాకు బయలుదేరి వెళ్ళవచ్చునని కూడా ఆయన అన్నాడు.

"రాజ్యాధికారంతోపాటు దేశరక్షణ బాధ్యతకూడా అప్పగించబడుతుంది"

పండిట్ నెహ్రూతో గాంధీజీ సంప్రదింపు

ఇటీవలి రాజకీయ సంఘటనలపై

హైమ్‌చార్, ఫిబ్రవరి 25—

బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కొత్త ప్రకటనపై గాంధీజీతో సంప్రదించడంకోసం కొంతమంది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ్యులు హైమ్‌చార్‌కు రానున్నారని తెలుస్తున్నట్లు ఇండియా యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది

గాంధీజీ ఇక్కడ ఒక వారమున్నాడుసిఇంటవరకే వుంటారు.

అసోసియేటెడ్ ప్రెస్ ఇలా తెలుపుతున్నది.

"భారత రాజకీయరంగంలోని ఇటీవలి పరిణామాలపై గాంధీజీ కొందరు కాంగ్రెస్ నాయకులతో సంప్రదిస్తూవున్నట్లు తెలుస్తున్నది పండిట్ నెహ్రూ, శ్రీ శంకరరావుదేవ్, శ్రీ గోపీనాథ

(మిగతా 7 వ కాలంలో)

తన ఇటీవలి ప్రకటన విషయమై ప్రధాని అట్లీ విశదీకరణ

"బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో ఇండియా భాగస్వామిగా నిలిచిపోగోరితే, అది వేరే విషయం"

లండన్, ఫిబ్రవరి 25—

1948 జూన్‌లోపుగా అధికారాన్ని సంపూర్ణంగా భారతీయులపరం చెయ్యడమే తమ తలంపని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిందనీ, ఏ తేదీని ఈ అధికారం మార్పు జరుగుతుందో ఆనాటినుంచే భారతదేశాన్ని విదేశ దండయాత్రలనుంచి కాపాడుకొనవలసిన బాధ్యత భారతీయులే వహించవలసి వుంటుందనీ బ్రిటిష్ మిస్టర్ ప్రధాని క్లెమెంట్ అట్లీ నేడు కామన్సు సభలో కన్సర్వేటివ్ సభ్యుడు బ్రిగేడియర్ లో ప్రశ్నకు సమాధాన మిచ్చిన సందర్భాన అన్నాడు.

1948 జూన్‌కు పిమ్మట ఇండియాను విదేశ దండయాత్రలనుంచి కాపాడగల భారాన్ని బ్రిటిష్ ప్రభుత్వమే వహించగలదన్న వార్తను ధ్రువపరుస్తారా అనే బ్రిగేడియర్ లో అడిగాడు.

ఈ ప్రశ్నకు బదులుచెబుతూ మిస్టర్ అట్లీ ఇంకా ఈ విధంగా అన్నాడు:

"బ్రిటిష్ కామన్వెల్తులోపలనే వుండడానికి ఇండియా నిశ్చయించుకొంటే, బ్రిటిష్ ప్రభుత్వానికీ, బ్రిటిష్ కామన్వెల్తు దేశాలకూ మధ్య వుండే సంబంధ బాంధవ్యాలు వున్నదో, అటువంటివే ఇండియా, బ్రిటన్‌ల మధ్య ఏర్పడగలవు

"బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి విడిపోవడానికే ఇండియా నిర్ణయించుకొన్నట్లయితే, ఇండియాకు ఇప్పటివలెనే రక్షణ సమకూరడం విషయంలో బ్రిటిష్ కామన్‌వెల్త్ తగు శ్రద్ధను కనబరచక మానదు విదేశ దండయాత్రలనుంచి రక్షణ సందర్భంలో (ఇండియా, బ్రిటన్‌లు రెండింటికి మిత్రరాజ్యసమితి ప్రణాళికపట్లగల బాధ్యతలకు లోబడి) పరస్పర సహాయానికి తగు ఒడంబడికను ఇండియాతో చేసుకొనడానికి బ్రిటిష్‌ప్రభుత్వం సహజంగా సర్వసంసిద్ధతను ప్రదర్శిస్తుంది."

క్లిష్టమైన ఈ సందర్భంలో బ్రిటిష్ ఉద్యోగుల ప్రతిపత్తి విషయమై ఏమైనా కొంత హామీ నివ్వగలరా అని కన్సర్వేటివ్ సభ్యుడు కర్నల్ గోమీ డన్‌కన్ ప్రశ్నించాడు.

"అది వేరే విషయ"మని ప్రధాని అన్నాడు.

ప్రతిష్టంభన తొలగించుకొనమని భారత నాయకులకు యునైటెడ్ స్టేట్సు విదేశాంగమంత్రి హెచ్చరిక

"పరస్పర సహకారానికి న్యాయయుత ప్రాతిపదికను ప్రధాని అట్లీ చేసిన ప్రకటన సమకూర్చుతున్నది"

వాషింగ్టన్, ఫిబ్రవరి 25—

బాధ్యతాయుతులైన భారతీయులకు పరిపాలనాధికారాన్ని అప్పగించే విషయమై బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన ప్రతిపాదన సహకారానికి న్యాయసమ్మతమైన ప్రాతిపదిక కాగలదని అమెరికన్ విదేశాంగమంత్రి జనరల్ జార్జి మార్షల్ నేడు అన్నాడు.

సవాలుగావున్న ఈ సవాల్‌ను భారత రాజకీయనాయకులు అంగీకరించి, కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లమధ్య ఏర్పడివున్న ప్రతిష్టంభనను తొలగించడానికి పూనుకొన గలరని తాను ఆశిస్తున్నానని కూడా జనరల్ మార్షల్ అన్నాడు.

ఒక పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, జనరల్ మార్షల్ ఇంకా ఈవిధంగా అన్నాడు.

"ఫిబ్రవరి 20 వ తేదీని భారతదేశ రాయబారిగా అమెరికాకు మిస్టర్ అసఫాలీ రావడంతో,-ఆనాడే 1948 జూన్ లోపుగా బాధ్యతాయుతులైన భారతీయులకు బ్రిటిష్‌ప్రభుత్వం తన అధికారాన్ని వశపరచగలదని బ్రిటిష్ ప్రధాని ప్రకటన చెయ్యడంతో ఇండియా-అమెరికాల సంబంధబాంధవ్యాలలో నూతనాధ్యాయం ప్రారంభమైంది.

"శాంతియుత విధానాలద్వారా ఇండియా సంపూర్ణస్వపరిపాలనాధికారాన్ని పొందడమే తన అభిలాష అని యునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వం ఇటీవల చేసిన అధికార ప్రకటనలలో తెలుపుతూ వచ్చింది.

"ఇండియాలోని ప్రధాన రాజకీయ పక్షాలను సమైక్యపరచడానికేమి, 40 కోట్ల భారత ప్రజానీకానికి ఉపయుక్తంకాదగు ఒక ఫెడరల్ యూనియన్‌ను త్వరలో స్థాపించడానికేమి బ్రిటిష్ ప్రభుత్వం వహించబడిగా చేస్తూవచ్చిన విశ్వసనీయ ప్రయత్నాలను అమెరికన్ ప్రభుత్వం ఇదే సమయంలో ప్రశంసిస్తూ వచ్చిందికూడా.

"బ్రిటిష్ ప్రభుత్వం సూచించిన ప్రణాళిక సహకారానికి న్యాయయుతమైన ప్రాతిపదిక కాగలదని ఇప్పటికే మేము విశ్వసిస్తున్నాం."

"తమ ప్రజానీకానికి రాజకీయంగా ఉన్నత ప్రతిపత్తి చేకూర్చడంలోనేమి, ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికేమి, స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టడానికేమి భారతీయ నాయకులు వహిస్తున్నది గురుతరమైన బాధ్యత కాదని గాని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు క్లిష్టమైనవి కావనిగాని అనలేము

"అధికారాన్ని బాధ్యతాయుతులైన భారతీయుల పరం చెయ్యడం సందర్భాన బ్రిటిష్ ప్రభుత్వం ఒక గడువును నిర్ణయించడంలోగల తీవ్రతను కూడా అమెరికన్ ప్రభుత్వం పూర్తిగా గ్రహించకపోలేదు

"బ్రిటిష్ ప్రభుత్వం భారత రాజకీయ నాయకులకు సూటిగా ఒక సవాల్ చేస్తున్నది. ఈసవాల్‌ను అంగీకరించి, కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లమధ్య ఏర్పడి వున్న ప్రతిష్టంభనను తొలగించడానికి భారత రాజకీయ నాయకులు పూనుకొనగలరనే అమెరికా ఆశిస్తున్నది.

"సుస్థిర ప్రపంచ శాంతి స్థాపనకు, అభ్యుదయానికి కృషిచెయ్యడం సందర్భాన తనకుగల బాధ్యతలను నిర్వర్తించకుండా ఇండియాను ఈ అంతఃకలహాలు నిరోధిస్తున్నవి అంతఃకలహాల కారణంగా ఛిన్నాభిన్నమైన ఇండియా ఆశ్యవసరమైన ఈ బాధ్యతల నిర్వహణ కష్టసాధ్యం కాకతీరదు అంతే కాదు. ఇప్పుడిప్పుడే శాంతిపథంలో అడుగిడుతున్న ప్రపంచంలో అంతర్జాతీయవివాదాలు రేగడానికి కూడా ఇండియా పరిస్థితి ఒక కారణం కాగలదు."

పెషావర్ విద్యార్థుల ప్రభుత్వాజ్ఞ ధిక్కారణ

పోలీసు లాఠీఛార్జిలో ముగ్గురు బాలురకు గాయాలు

పెషావర్, ఫిబ్రవరి 25—

ప్రభుత్వ నిషేధాజ్ఞను ధిక్కరిస్తూ నేటి ఉదయం ఇక్కడ విద్యార్థిలోక వూరేగింపు బయలుదేరడం విద్యార్థి వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చెయ్యవలసివచ్చింది. దాని ఫలితంగా ముగ్గురు బాలురు. ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడ్డారు గాయపడినవారిని పోలీసుస్టేషన్‌కు తీసుకుపోయారు ఊరేగింపువాళ్లు పట్టుపట్టగా పోలీసులు ఆ ముగ్గురు బాలురను విడిచిపెట్టారు. అంతట విద్యార్థులంతా వారిని ముస్లిం లీగ్ నినాదాలు చేసుకుంటూ ఊరేగించారు కల్లోలాలు ప్రారంభిస్తాయనే భయంతో షాపులన్నీ మూసివేయబడ్డాయి.

ప్రభుత్వ నిషేధాజ్ఞను ధిక్కరిస్తూ ఊరేగినందుకు నేడు మర్దాన్‌లో తొమ్మిదిమంది ముస్లిం నేషనల్ గార్డ్సును, మరి ముగ్గురను పోలీసులు అరెస్టుచేశారు

మదనపల్లి, ఫిబ్రవరి 24—

మదనపల్లికి 8 మైళ్లలో యింకొక క్షయరోగ ఆసుపత్రిని ప్రభుత్వంవారు నిర్మించబోతున్నారని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియాకు భారతీయుల వలస

కోటావిధానానికి భారతప్రభుత్వ యత్నం

సిడ్నీ, ఫిబ్రవరి 28—

తన 'శ్వేత ఆస్ట్రేలియా విధానాన్ని' సవరణ చేసుకోవలసినదిగా ఇండియా త్వరలోనే ఆస్ట్రేలియాను కోరవచ్చునని ఇక్కడి అధికారవర్గాల వారు యోచిస్తున్నారని "సిడ్నీసన్" పత్రిక కాన్‌బెరా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ సందర్భంలో ప్రస్తుతం అమలుజరుగుతున్న నిషేధాజ్ఞ స్థానే భారతీయులు ఆస్ట్రేలియాకు వలసపోయే సందర్భంలో ఒక కోటా విధానాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా భారత ప్రభుత్వం ఆస్ట్రేలియన్ ప్రభుత్వాన్ని కోరవచ్చుననీ, భావికాలంలో ఇండియా, ఆస్ట్రేలియాలమధ్య ఏర్పడదగు రక్షణ విషయికమైన సంబంధ బాంధవ్యాల దృష్ట్యా ఈ ప్రతిపాదనను ఆస్ట్రేలియా జాగ్రత్తగా యోచించవలసి వుంటుందనీ ఇతడు వ్రాస్తున్నాడు.

స్టేట్‌కౌన్సిలులో ప్రశ్నలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24—

నేడు స్టేట్‌కౌన్సిల్‌లో ఆస్ట్రేలియాకు భారతీయులు వలసపోవడానికి గల విరోధాలను గురించి స్టైట్ లెఫ్టినెంట్ రూపచంద్ ప్రశ్నించగా కామన్‌వెల్తు రిలేషన్సుశాఖ కార్యదర్శి ఇలా సమాధానం చెప్పాడు:

"ఆస్ట్రేలియాకు భారతీయులు వలసపోగల విరోధాలను తొలగించే సందర్భంలో ప్రభుత్వం యెట్టిచర్యా తీసుకోలేదు. ఆస్ట్రేలియాలో శ్వేతముఖులు తప్ప యితరులు ఉండరాదని అనుసరిస్తున్న విధానాన్ని విడనాడవలసిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని కోరే విషయం యింతవరకు ప్రభుత్వం ఆలోచించనే లేదు.

ఎన్ని సంవత్సరాలనుంచో భారతప్రభుత్వం ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ దేశాలు ఆవలి వివిధదేశాల హక్కుల విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని భారత ప్రభుత్వం ప్రతిఘటించలేను కారణం భారతీయులు ఆదేశాలకు పోవడానికి అవకాశాలు తక్కువైన కారణంగా ఆ దేశాలలో ఉంటున్నవారికి యెక్కువ సౌకర్యాలు లభిస్తవని ఆశించాము కాని, అలా జరగలేదు. అయినా, భారతదేశానికి స్వాతంత్ర్యం రాగానే, అంతర్జాతీయంగా ఎంతో యెక్కువ ఏకాగానేకాక భారతీయులపట్ల విదేశాలలో చూపబడుతున్న వివక్షతను తొలగించడానికి భారతదేశం తగినచర్య తీసుకుంటుంది. మిత్రరాజ్యసమితి సమావేశంలో భారత ప్రభుత్వం [illegible] ఉన్నట్లు స్పష్టంచేయబడినది.

మిస్టర్ బెనర్జీ మరియొక ప్రశ్నకు సమాధానం చెబుతూ 1922 నుంచి జరిగిన రాయబారాల మూలంగా ఆస్ట్రేలియాలోని భారతీయుల అసౌకర్యాలు చాలావరకు తొలగింపబడినవన్నారు మిగిలినవాటి విషయంలో ప్రభుత్వంవారు రాయబారాలు జరపనున్నారు అందుకుగాను ఆ దేశంలోని భారతీయుల అసౌకర్యాలు లేటివో తెలియ చేయవలసిందిగా హైకమీషనరును వ్రాశారు.

విదేశాలకు భారతీయులు పోయినప్పుడు ఆ దేశాల ప్రభుత్వాలు వలసపోయే భారతీయులకు సమాన సౌకర్యాలు కల్గజేస్తామని హామీ నిస్తే తప్ప భారతీయులు వలసపోయి విదేశాలలో స్థావర మేర్పరచుకోవడం తెలివితక్కువని భారతప్రభుత్వం భావిస్తున్నట్లు కూడా మిస్టర్ బెనర్జీచెప్పాడు.

పసిఫిక్ దీవులపై ధర్మకర్తృత్వం

అమెరికా వహించడానికి రష్యా ఆమోదం

వాషింగ్టన్, ఫిబ్రవరి 25—

ఇదివరలో జపాన్ మాండేటరీ అధికారం క్రిందవున్న పసిఫిక్ దీవులపై అమెరికా ధర్మకర్తృత్వాధికారాన్ని రష్యా ఆమోదించిందని అమెరికన్ విదేశాంగమంత్రి జనరల్ మార్షల్ అన్నాడు.

సోవియట్ ప్రభుత్వంనుంచి ఈ సందర్భంలో అందిన ఒక సందేశాన్ని గురించి జనరల్ మార్షల్ పత్రికాప్రతినిధుల సమావేశంలో ముచ్చటించాడు జపాన్‌కు పరాజయం ఘటించడంలో అమెరికన్ సైనిక, నౌకా, వైమానికబలాలు ఇతరదేశాలకంటె ఎక్కువ బాధ్యతను నిర్వహించినదని, అధికంగా త్యాగం చేసిందని రష్యా గుర్తించినదని జనరల్ మార్షల్ అన్నాడు

ఈ విషయంలో బ్రిటన్‌నుంచి తమకెట్టి సమాధానం రాలేదనికూడా జనరల్ మార్షల్ అన్నాడు

జపానులో రైలు ప్రమాదం

178 మంది మరణం

టోకియో, ఫిబ్రవరి 25—

టోకియోకు పశ్చిమంగా 40 మైళ్ళదూరంలో ఒక ప్రయాణీకుల రైలుబండి రైలుపట్టాలనుంచి పడిపోయిన సందర్భంలో 178 మంది మరణించారనీ, 800 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

ఈ బండిలో మిత్రరాజ్య సైనికులు ఎవరూ లేరనీ, పీరు ప్రమాదంలో చిక్కుకున్నవారికి సహాయం చేస్తున్నారనీ తెలుస్తున్నది.

(5 వ కాలం తరువాయి)

భార్గవలాయింకు ఆయన ఈ సందర్భంలో లేఖలు వ్రాశారనికూడా వ్యక్తమౌతున్నది.

గాంధీజీ దగ్గరవున్న బెంగాలీద్వికాషి ప్రొఫెసర్ నిర్మల్‌బోస్ ఐదుగురు పనిమీద ఎక్కడికో వెళ్లారనీ, త్వరలోనే తిరిగి ఇక్కడకు రాగలరనీ తెలియవస్తున్నది.

గ్రామ్స్: "ఎగ్జిబిషన్" ఫోన్: 88225

హరిజన ఇండస్ట్రియల్ స్కూల్ సహాయార్థం ప్రదర్శనం

(ఠక్కర్‌బాబా విద్యాలయ మేనేజింగ్ కమిటీవారిచే ఏర్పాటుచేయబడినది)

15 మార్చి 1947 నుంచి 15 ఏప్రిల్ 1947 వరకు

ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలనుంచి 9 గంటలవరకు

తేనాంపేట కాంగ్రెసు మైదానంలో

కెథిడ్రల్ పోస్టు ఆఫీసు - మద్రాసు

ప్రత్యేక లక్షణాలు: సేవాగ్రామ్ కోర్టు, ప్రదర్శనాలు, గృహపరిశ్రమలు, శారీరక ప్రదర్శనాలు, వినోదములు-కళలు వగైరా.

ప్రాస్పెక్టస్, దరఖాస్తుఫారముల నిమిత్తం ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి —

సెక్రెటరీ, హరిజన ఇండస్ట్రియల్ స్కూల్ బెనిఫిట్ ఎగ్జిబిషన్, కాంగ్రెసు గ్రౌండ్సు, కెథిడ్రల్ పోస్టు ఆఫీసు - మద్రాసు

భాస్కర (నాణ్యమైనది)
హారతి కర్పూరం బిళ్లలు

100 బిళ్లల తబ్బీలుగాని, 160 బిళ్లల గిరికిలుగాని సప్లయి చేయబడుతవి.

శాంపిల్ కావలసినవారు 4 అణాల బిళ్లలను పంపవచ్చును. దానితోపాటు ధరల వివరాలు పంపి చేయబడుతవి.

BHASKARA CAMPHOR WORKS
Main Road, Shevapet,
SALEM.
Tel "CAMPHOR"

ప్రెసిడెంటు
ఆమ్లా.
హేర్ ఆయిల్స్
వినియోగించుడు
అది కేశముల అభివృద్ధి చేయును గాక, మెదడు, కండ్లు వీటికి చల్లదనమును యిచ్చును.
RATHOD TRADING COMPANY
THULASINGAM ST., SOWCARPET, MADRAS

కావలెను

తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు సంఘంలో పనిచేయుటకు రిజిస్టర్డు కో-ఆపరేటివ్ ఆడిటర్ లేక సీనియర్ ఇన్‌స్పెక్టర్లు కావలెను. దరఖాస్తులను సంఘంపేరట రాజమహేంద్రవరం పంపవలెను.

కనపడడములేదు

శ్రీ కొమారుడు టి ఆర్ రామకృష్ణన్ వయస్సు 22 సం॥. పొడుగు మనిషి. చామనఛాయ. (క్రాఫు), అర్ధచంద్ర పళ్లుగలవాడు. బుద్ధి స్థిరము లేదు. 18-12-'46 నుండి శ్యామసుందరం దగ్గర నుండి కనపడటములేదు. ఆచోకీ తెల్పినవారికి తగు బహుమానం, ఖర్చులు యివ్వబడును.

టి. యస్. రంగనాథ మొదలియార్,
కంట్రాక్టరు, అనంతపురం.

తప్పిపోయినాడు

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, కొత్తపేట గ్రామము పద్దర్ సాహెబు సుమారు 40 సం॥ల వయస్సు, 6 అడుగుల పొడుగు, త్రిపురసేరం తెలుపు పొడుగుచున్న గలవాడు మతిభ్రమించి తప్పిపోయినాడు. ఎవరైనా చూచినట్లైన తెలిపినవారికి తగిన బహుమానము యివ్వగలను.

భార్య: అమ్మాజీ బీబీ

నోటీసు
మద్రాసు కార్పొరేషన్

తండియార్‌పేటలో సోమరిగా తిరిగే విద్యల ... రోగుల గదులను, స్టోరు గదులను కట్టడానికి టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు రిప్పన్ బిల్డింగ్సులోని తన ఆఫీసులో 5-3-47 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు స్వీకరిస్తారు.

టెండర్ ఫారమును, వివరాలు వగైరా రు 5/- చెల్లించి మద్రాసు కార్పొరేషన్ ఎంజనీర్ వద్ద పొందవచ్చును.

ప్రతి టెండర్‌తోపాటు మద్రాసు కార్పొరేషన్ ఖజానాలో ఎర్నెస్టుడిపాజిట్టుగా రు 100/- చెల్లించి ఆ చలానాను రసీదుకూడా పంపాలి. ఈ పని విలువ సుమారు రు 8,800/- అంచనా వేయబడినది.

మద్రాసు } పి. నరసింహం,
14-2-47 } కమీషనరు

ప్రకటన

యీ తిరుపతి ఎంబ్రాయిగల మా తాలూకా చేనేత కార్మికుల సంఘంయొక్క బిల్లు పుస్తకాలు వగైరా పోయినందున తేదీ 18-2-47 వ ద్వారపూడి సంతకు అమలాపురం అ ... తప్పిపోయినవి. కాబట్టి ఎవరికైనా దొరకినట్లుగా తెలియవచ్చిన, వారిని బహూకరించెదము.

... } N P తాతయ్య
... } డి. దుర్గా ప్రసాదరావు

నోటీసు
మద్రాసు కార్పొరేషన్

మద్రాసు కార్పొరేషన్‌వారి అచ్చువనులకు 1947 ఏప్రెల్ 1 నుండి ఒక సంవత్సరం కాంట్రాక్టుకు టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనరు రిప్పన్ బిల్డింగ్సులోని తన ఆఫీసులో 1947 మార్చి 10 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు. టెండర్ల అచ్చుఫారములు మద్రాసు కార్పొరేషన్ పేర్ అక్కౌంట్సు ఆఫీసర్‌వద్ద రు. 5/- లకు దొరకగలవు.

సి. నరసింహం,
5-2-47 అఫిషియేటింగ్ కమీషనరు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1947 ఫిబ్రవరి 27, గురువారం

మొసలి కన్నీరు

ఎంత ఆవేదన? ఎంత ఆందోళన! ఎంత ఆక్రోశం?

జాగృత భారతజాతిని—ప్రబుద్ధ భారతవర్షాన్ని—శాశ్వతంగా తాము పరిపాలించలేమని తెలుసు.

యుద్ధానంతరం భారతీయులు తమ భావిని తామే యథేచ్ఛగా నిర్ణయించుకొనవచ్చునని, కోరితే బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి వారు వైదొలగిపోవచ్చునని 1942 లో తామే స్వయంగా ప్రకటించివున్నారు కూడా!

అయినా, ఈనాడు బ్రిటిష్‌టోరీలు ఇంత ఆవేగన చెందడం దేనికి? ఇంత ఆవేదం ప్రకటించడం దేనికి? ఇంతగా ఆక్రోశపడ్డం దేనికి?

బ్రిటిష్ సార్వభౌముని కిరీటంలో మహోజ్జ్వలమణిగా భారతావని కల కాలం మిగులక పోయినా, అది ఇంతలో తమచేయి జారిపోవని ఈ టోరీలు భావించారు.

భారతావనిలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పెట్టని కోటగా జమీందారులున్నారు, జాగీరుదారు లున్నారు; తాలూకాదారు లున్నారు; రాజులున్నారు; మహారాజు లున్నారు, నవాబులున్నారు; నవాబ్‌జాదా లున్నారు, మౌల్వీలున్నారు; మహాంతులున్నారు.

ఇంతేకాదు.

బిరుదలను ఆశించేవారున్నారు; పదవులకు ప్రాకులాడేవారున్నారు; స్వప్రయోజనాలనే కాంక్షించే వారున్నారు; స్వసంఘ క్షేమాన్ని మించి లక్షించలేనివారున్నారు.

పారతంత్ర్యంపై, పరప్రభుత్వం పై ఇంతగా, ఇన్నివిధాల తమ క్షేమానికి, తమ ప్రాబల్యానికి, తమ సర్వస్వానికి ఆధారపడేవారు ఇందరున్నప్పుడు భారతీయులను ఒకరిపై ఒకరిని ప్రయోగించడం ఏమంత కష్టం? వారిలో వారు ఒక ఒడంబడికకు రాకుండా చేయడం ఏమంత పెద్ద సమస్య?

"మీలో మీరు ఒక మాటకు వచ్చినతర్వాత మేము మీ దేశంలో ఒక్క క్షణమైనా నిలుస్తామా?" అని చెబితే, ఒకే సమయంలో ఇహపరాలను సాధించవచ్చు.

వైదొలగడానికి తనకు అభ్యంతరంలేదని బ్రిటన్‌తెగవేసి చెప్పడం లేదా?" అని లోకరి హర్షిస్తుంది.

కాని, భారతీయులలో ఒక ఒడంబడిక కుదరడం అసంభవమని ఆశించవచ్చు గనక, ఇండియా నుంచి వైదొలగడమనే అగత్యం రానేరాదు.

ఈవిధంగా ఆలోచించుకున్న బ్రిటిష్‌టోరీలకు అట్లీప్రకటన విషాద, విస్మయ, విభ్రమాలను కలిగించడం సహజమే కాదా?

ఇప్పుడు ఈటోరీలగోడు "క్విట్ ఇండియా"కు ప్రధాని అట్లీ సమ్మతించాడని కాదు; ఇందుకు తామే ఇదివరలో సమ్మతించి వున్నారు. వైదొలగి పోతామని చెప్పడంతో సరిపుచ్చక, ఫలానా తేదిలోగా వైదొలగి పోగలమని ఒక గడువు పెట్టడం దేనికనే వారి రోదనం.

అయితే, అమాటనైనా వారు పైకి చెప్పరు; గట్టిగా చెప్పరు; గుండె నిబ్బరంతో చెప్పరు. అలా చెబితే, లోకం తమను నిందిస్తుందని భయమే!

అందువల్ల అసలు ఒక గడువు ఎందుకు పెట్టినారని అడగక, ఈ గడువు పెట్టడంవల్ల ఇండియాలో విభేదాలు పెరగగలవని, కిల్లోలాలు చెలరేగ గలవని, రక్తవాహినులు ప్రవహించ గలవని ఏవేవో ధర్మ పన్నాలు పలుకుతారు.

ఈవిధమైన "మొసలి కన్నీటినే" ప్రభువుల సభలో ప్రస్తుతం వారు కురిపిస్తున్నారు.

ఇండియా క్షేమాన్ని తప్ప తద న్యాన్ని లక్షించడంలేదని వారింత నటన చేస్తున్నారుగాని, దేశవిభజన ఒకవేళ అనివార్యమైతే, అది దాస్య బాధకంటె మేలుకాదా? కల్లోలం తప్పకపోతే, రక్తవాహినులే ప్రవహిస్తే, అది ఇప్పటి శ్మశానవాటిక శాంతికంటె మేలేకదా?

మృత్యువే తప్పక పోయినా, బానిసగా మరణించడంకంటె స్వాతంత్ర్యంతో మరణించడమే మేలుకాదా?

ఈ అన్ని విషయాలను భారతీయులు లేపో, మాపో గుర్తించక పోరు; బ్రిటిష్ టోరీలచే వాటిని గుర్తింప జేయగలరు కూడా!

పాలస్తీనా భావి
లండన్‌సభ వైఫల్యానికి అమెరికాయే కారణం
బెవిన్ ఆరోపణ

లండన్, ఫిబ్రవరి 26—పాలస్తీనా సమస్యపై కామన్సు సభలో చర్చ ప్రారంభమైన సందర్భాన బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ అమెరికా కోసం గాలం గానే యూదు, అరబ్ వర్గాల మధ్య సామరస్య సంఘటన అసంభవమై లండన్ సమావేశం విఫలమై పోయిందని అన్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ గత అక్టోబర్లో యూదు శరణార్థుల వలస పై ప్రకటన చెయ్యడంకోనే యూదు ప్రతినిధులతో సంప్రదింపులు అసంభవమైనవని, యూదీయుల ప్రత్యేక రాష్ట్రానికి పట్టుబట్టని ఎత్తులో లక్షమంది యూదు శరణార్థుల వలసకు అనుమతులను ఒప్పించడం సాధ్యపడి వుండేదని మిస్టర్ బెవిన్ అన్నారు.

"మేము బ్రిటన్ మాండేటరీ అధికారాన్ని వశపరచడం కోసమే మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చెయ్యడం లేదు. మాండేటరీ అధికారాన్ని కొనసాగించడం అశక్యమైన సందర్భంలో ఏంచెయ్యవలసినది సలహా ఇవ్వవలసి అడగడానికే ఈ సమస్యను మిత్రరాజ్యసమితి సమ్ముఖాన ప్రవేశపెడుతున్నాం" అని బ్రిటిష్ వలసశాఖ మంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్స్ అన్నారు.

86 మంది ఉపాధ్యాయుల సమ్మె
గుంటూరు హిందూ హైస్కూలులో

(మన విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 26—హిందూకాలేజీ హైస్కూలు ఉపాధ్యాయులు 86 మంది ఈనాడు సమ్మె ప్రారంభించారు. హైస్కూలు పాలకవర్గంవారు, తమ కోర్కెలను నెరవేర్చనందున ఉపాధ్యాయులు తరగతులలోకి వెళ్లికూడా, పాఠాలు చెప్పడం మానివేశారు.

1947 జనవరినుంచి ప్రభుత్వ పాఠశాలలలో ఇచ్చే జీతాలనే తమకు ఇవ్వాలని, కరవుభత్యం ఒకనెలజీతం బోనస్ మంజూర్ చేయాలని వీరు కోరారట.

కర్నూల్ థర్మల్ స్కీమ్
పదకొండు లక్షల మంజూరు

మద్రాసు, ఫిబ్రవరి 25—కర్నూల్ మునిసిపాలిటీవారి ఎలక్ట్రిసిటీ శాఖను ప్రభుత్వవారుస్వాధీనం చేసుకొనుటకుగాను మద్రాసు ప్రభుత్వంవారు సుమారు పదకొండు లక్షల రూపాయలు మంజూరుచేశారు. ఇదిలో 4 లక్షల 95 వేల. పిమ్మట అయిదు సంవత్సరాలలోగా మిగతా సొమ్ము మంజూరు చేయబడును. 1952 లో తుంగభద్రా ప్రాజెక్టునుంచి కర్నూలుకు విద్యుచ్ఛక్తి సప్లయి జరిగేలోగా, ఈ సొమ్ముతో ఇప్పటి యంత్రాలను అభివృద్ధి చేస్తారట.

ఆచార్యరంగా

మద్రాసు, ఫిబ్రవరి 26—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆచార్యరంగాగారు నేటు ఉదయం మద్రాసు వచ్చారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘసమావేశం రేపు 27 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు (ఒంటి గంటకు కాదు) "శుభోదయ" బిల్డింగ్సులో జరుగుతుంది.

బహిరంగసభ

మద్రాసు, ఫిబ్రవరి 26—27 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు హైకోర్టు బీచి నాగేశ్వరపట్టంలో ప్రకాశంగారి నాయకత్వాన్ని సమర్థించడానికి ఒక సభ జరుగుతుంది. ఆచార్య యన్. జి. రంగా మొదలగు ప్రముఖ కాంగ్రెసు నాయకులు పాల్గొంటారు.

మద్రాసుకు అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి ప్రయాణం

మద్రాసు ప్రధాని ప్రకాశంపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన సందర్భంలో
శ్రీ శంకర్‌రావ్‌దేవ్ ఏ ఉద్దేశంతో పార్టీ మీటింగుకు వస్తున్నాడో తనకు తెలియదని ప్రధాని

మద్రాసు, ఫిబ్రవరి 26—అఖిలభారత కాంగ్రెస్ సంఘ కార్యదర్శి మిస్టర్ శంకరరావుదేవు యివ్వాళ సాయంత్రం విమానంలో మద్రాసు వస్తున్నారు. 28 వ తేదీ జరిగే మద్రాసు లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి హాజరవుతారు.

ఈ విధంగా ప్రధాని ప్రకాశంగారికి ఢిల్లీనుంచి రాష్ట్రపతి ఆచార్య కృపలానీవద్దనుంచి టెలిగ్రాం వచ్చింది.

శంకరరావుదేవు పార్టీ మీటింగుకు రావడం ఉద్దేశమేమిటో తనకు తెలియదని ప్రకాశంగారు పత్రికాప్రతినిధులతో అన్నారు.

ప్రధానికి పటేల్, నెహ్రూ లేఖలు
వచ్చినవని ప్రకాశంగారు ధ్రువపరిచారు

మద్రాసు, ఫిబ్రవరి 26—ప్రధాని ప్రకాశంగారు నేడు ఆంధ్రదేశ పర్యటననుంచి తిరిగివచ్చిన తరువాత సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలవద్దనుంచి యేమైనా లేఖలు వచ్చినవాఅని అడిగితే వచ్చినవన్నారు.

ఆ రెండు లేఖలలో యేమి వ్రాశారో పత్రికలకు తెలియజేయడం లేదన్నారు. అయితే సర్దార్ పటేల్ వ్రాసినదానిలో ప్రకాశంగారు ప్రస్తుత పరిస్థితులలో యేమిచేయవలెనో సలహాయివ్వ సక్కరలేదని, ఆయన ఆరోపించిన రాజకీయపేక్ష అని వ్రాశాడని ఒప్పుకున్నారు.

అయితే సర్దార్ పటేల్‌గాని, పండిట్ నెహ్రూగాని తనకు పలానా విధంగా చేయవలసిందిగా ఆదేశించలేదని ప్రకాశంగారు చెప్పారు.

"చివరకు ఏమిచెయ్యాలో, ఏమి చెప్పాలో నాకు తెలుసు" అన్నారు ప్రకాశంగారు.

చెన్నపురికి ప్రధాని ప్రకాశం పునరాగమనం
సెంట్రల్‌లో స్వాగతం
కొందరు శాసనసభ్యులపట్ల ప్రతికూల ప్రదర్శనాలు

మద్రాసు, ఫిబ్రవరి 26—మద్రాసు ప్రధాని ప్రకాశంగారు ఆంధ్రమండల పర్యటన ముగించుకొని నేటు ఉదయం కలకత్తా మెయిలులో మద్రాసు వచ్చారు.

స్టేషనువద్ద మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘసభ్యులు, ఆహార శాఖ సహాయమంత్రి మిస్టర్ ఆర్ రాఘవమీనన్, అటవీ శాఖమంత్రి మిస్టర్ బిక్కిని వెంకటరత్నంగారలు ప్రకాశంగారికి స్వాగతమిచ్చారు.

డాక్టర్ కె. వి. ఆర్. స్వామిగారు ప్రకాశంగారిని పుష్పమాలాలంకృతుని చేసి "ప్రకాశంకీ జై" అనే నినాదాలతో కారువద్దకు తీసుకొని పోయినారు.

మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సభ్యులు ఒక కరపత్రాన్ని పంచిపెట్టారు. అందులో ప్రకాశంగారి నాయకత్వంలో విశ్వాసంలేదని ఉపపాదించు మన్న తీర్మానాన్ని శాసనసభ్యులు ఉపసంహరించుకోనేటట్లు ప్రజలు ఒత్తిడి చేయవలెనని కోరారు.

వల్లంరాజు, యం. నాగేశ్వరరావు, యం వెంకటరాజు (యం. యల్. ఏ. లు) గారలపైకి వారు విరసిస్తూ వినాదాలు చేయగా నాగేశ్వరరావుగారు, వెంకటరాజుగారుకూడా అలా చేయడం కూడదని నిరసించారు. ఆ సమయంలో నాగేశ్వరరావుగారిపై దౌర్జన్యం జరిగేటట్టుండగా డాక్టర్ కె. వి. ఆర్. స్వామిగారు అడ్డువచ్చి ఆయనను బైటికి తీసుకొనివెళ్లారు.

వెంకటరాజుగారు యీ ప్రతికూల వినాదాలను నిరసిస్తూ తమ నియోజకవర్గంలోకి వస్తే ప్రకాశంగారివల్ల, వారిమంత్రివర్గంవల్ల ప్రజలు యేవిధంగా విఘుఖత్వంతో వున్నారో విశదపరుస్తారన్నారు. అంతట యీ ప్రతికూల ప్రదర్శనలు చేసేవారందరు వెళ్ళిపోయినారు.

పిఠాపురంలో శ్రీ ప్రకాశంగారు

పిఠాపురం, ఫిబ్రవరి 23—ఇటీవల శ్రీ బంగుటూరి ప్రకాశంగారు పిఠాపురంలో ఈ విధంగా ప్రసంగించారు:

"మనం ఆత్మబలాన్ని వినియోగించుకోగలిగితే కష్టపడంగా స్వాతంత్ర్యాన్ని సాధించగలం. ఇది వరలో జరిగిన ఎన్నికలలో మీ ప్రతినిధివి మీ అభ్యుదయంకోసం ఎన్నుకున్నారు. కనుకనే నేను ఎన్నుకోబడ్డాను. మీ ఎని మీరు నాయంగా దేశాదు దిగ్విజయంగా ఎన్నుకోబడిన నేను మీ రాజ్యస్థాపనకై చేసే కృషిలో మీరు ఎవాం కించాలి."

"గాంధీమహాత్ముని విప్లవాత్మకమైన నిర్మాణ కార్యక్రమాన్ని మద్రాసు మంత్రివర్గం అమలు జరపడానికి పూనుకుంటే, కొందరు శాసనసభ్యులు వ్యతిరేకించి, పదవీవ్యామోహంకలిగి అవిశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నారు."

"ధర్మబద్ధమైన ప్రభుత్వ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన పత్రికలే శాసనసభ్యుల స్పష్టతకు కారణం. ప్రజాభ్యుదయంకోసం నేనేమి చేసినా, స్వార్థపరత్వంతో కూడిన పత్రికలు వ్యతిరేకిస్తున్నవి. ఈ పత్రికలకంటె ఎక్కువ పెట్టుబడితో నా వద్దనిమిదేండ్ల అనుభవంతో నేనే పత్రికలను..."

పరిగా నడిపించేవాణ్ణి. పత్రికా ముఖంగాకంటె స్వయంగా నేను మీకు కనబడి చేసే ప్రచారం వల్లనే మీకు న్యాయం బోధపడగలదని పర్యటన చేస్తున్నాను.

"ప్రకాశం ప్రభుత్వం పడిపోదు. ప్రకాశం ప్రభుత్వం పడిపోవడమంటే ప్రజాప్రభుత్వం పడిపోవడమన్నమాట. ప్రజలే ప్రకాశం అల్పసంఖ్యాకులయిన పోలీసుల నా ఆజ్ఞలను ఆచరణలో పెట్టలేక పోవచ్చు. నాకు కావలసినది మీ సహకారం."

యలమంచిలిలో

యలమంచిలి, ఫిబ్రవరి 24—శ్రీ ప్రకాశంగారు నిన్న సాయంత్రం యిక్కడికి వచ్చిన సందర్భంలో గొప్ప బహిరంగ పభ జరిగింది. శ్రీ ప్రకాశంగారు మాట్లాడుతూ యిలా అన్నారు.

"మంత్రిపదవిఅంటే కాంగ్రెసుకు, దేశానికి సేవచేయుటమేగాని, కిరీటధారణం కాదు. ప్రకాశం ప్రభుత్వం పడిపోవడమంటే, ప్రజా ప్రభుత్వం కూలిపోవడమన్న మాట. పత్రికల ఆందోళన చూచి ప్రజలు మోసపోకూడదు. నేను ఉండడమో, ఊడడమో ప్రజలే నిర్ణయించాలి."

శ్రీ ప్రకాశంగారిలో సంపూర్ణ విశ్వాసం

మద్రాసు, ఫిబ్రవరి 25—వలమూరు, వెంకటగిరి, కంభం, వీరావురం, విశ్వపోడు, ద్రాక్షారం, మాసేపల్లి, చింతలపల్లి, వ్యాదేవుపల్లి, గుడిమెళంక, రామరాజులంక, దాటిపాక, చిన్నదండ్లూరు, బిజివాడ, తిమ్మరాజీ, వీరవల్లి, శంపాడు, పంగిపురం, వెలిగండ్ల, సత్తెనపల్లి, నరసరావుపేట, చల్లపల్లి, తిరువూరు, కొణకంచి, జలంపల్లి, వెంకటాపురం, కొత్తపేట గ్రామాలలో ఇటీవల జరిగిన బహిరంగ సభలలో శ్రీ ప్రకాశంగారిలో సంపూర్ణ విశ్వాసం వెల్లడింపబడినది. పశ్చిమ కృష్ణాజిల్లా జాతీయ ముస్లిమ్ సంఘంవారు ఈ నెల 22వ తేదీని సమావేశమై శ్రీ ప్రకాశంగారి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

ప్రధానిపై విశ్వాస రాహిత్యం
కొత్తపల్లి పౌరుల తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 25—ప్రకాశం మంత్రివర్గం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విశ్వాసరాహిత్య తీర్మానాన్ని బలపరుస్తున్నామని, కొత్తపల్లి యువజన కాంగ్రెస్ కొత్తపల్లి ఫిర్కా చేనేత కాంగ్రెస్ సంఘాలు తీర్మానించినవి.

కమ్యూనిస్టుల అరెస్టులు
విమర్శలకు నైజాంప్రభుత్వం సమాధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—కమ్యూనిస్టు నాయకుల అరెస్టులను గురించి చెలరేగిన విమర్శల సందర్భంలో, కమ్యూనిస్టుల కార్మిక విధానాలకు, ఈ అరెస్టులకు ఏవిధమైన సంబంధమూ లేదని నైజాం ప్రభుత్వంవారు ప్రకటించారు.

కార్మికుల యోగక్షేమాల నుద్దేశించి కృషి సాగిస్తున్న ఇతర కార్మికసంస్థలకు ఏవిధమైన ఆటంకాలను కలుగజేయక పోవడమే ఇందుకు తార్కాణమని, ట్రేడ్ యూనియన్ ఉద్యమం ప్రోత్సహించడమే నైజాంప్రభుత్వంవారి ఉద్దేశమని ఆ ప్రకటనలో ఉన్నది.

కాలేజీలలో కరవుభత్యం
సగంఖర్చు ప్రభుత్వం భరిస్తుందట

మద్రాసు, ఫిబ్రవరి 25—ఎయిడెడ్ కాలేజీలలో ఉపాధ్యాయులకిచ్చే కరవుభత్యంలో సగం భాగాన్ని, ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూళ్ల విషయంలోవలెనే ప్రభుత్వంవారు భరించడానికి అంగీకరించారట. ప్రభుత్వంవారిచ్చే మొత్తం ఉపాధ్యాయులకు పంచిపెట్టే బాధ్యత కాలేజీల పాలకవర్గాలకు వదిలిపెట్టబడును.

ప్రభుత్వంవారి ఉద్దేశానుసారం ద్రవ్యాలపంపకం జరుగుతున్నదీ, లేనిదీ విద్యాశాఖాధికారి పరిశీలిస్తారట.

అమలాపురం పట్టణ యువజన కాంగ్రెస్

అమలాపురం, ఫిబ్రవరి 24—నిన్న యువజనకాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ యువకులందరూ శ్రీ వజానేని విశ్వేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశమై పట్టణ యువజనకాంగ్రెస్‌ను ఏర్పరచుకొని అధ్యక్షులుగా శ్రీ మాపూరి అప్పాజీగారిని ఉపాధ్యక్షులుగా శ్రీ గారపాటి సత్యనారాయణమూర్తిగారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కలవకొల్లు వెంకటరాజుగారిని సహాయ కార్యదర్శులుగా శ్రీ చిక్కం మన్నాంగారు, శ్రీ బుర కనకయ్యగారలను ఎన్నుకొన్నారు.

రాజంపేట, ఫిబ్రవరి 23—నిన్నరాత్రి ఎర్రపల్లెలో దొమ్మీ జరిగిన సందర్భంలో చప్పిడి గంగిరెడ్డి అనే అతను ఖూనీచేయబడ్డాడు మరి ఇద్దరికి బలమైన గాయాలు తగిలినవి. వారు ఆసుపత్రిలో చేర్చబడ్డారు. యీ సందర్భంలో అయిదుగురు నిర్బంధింపబడ్డారు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో వర్గాలనుగురించి విచారణ
ఉపసంఘం కార్యకలాపాలలో పాల్గొన తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుని నిరాకరణ

మద్రాసు, ఫిబ్రవరి 26—మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుడు ప్రకాశంగారు పార్టీలో వర్గాలేర్పడి పార్టీపురోభివృద్ధికి భంగకరంగా ప్రవర్తిస్తున్న విషయాన్ని గురించి విచారించడానికి నియమించిన ఉపసంఘంలో తాను సభ్యుడుగా ఉండడం లేదని తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్ ప్రకాశంగారికి ఒక లేఖద్వారా తెలియజేశారు. ఆ లేఖలో నాడార్‌గారు యిలా వ్రాశారు—

"ప్రస్తుత పరిస్థితులలో, ఆ కమిటీని నియమించడంలో ఉద్దేశ మెటువంటిదైనా, అది మీ మీద ప్రతిపాదింపబోయిన విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకం చేసినవారిని నిర్బంధపెట్టి తిప్పి వేయడానికిది ఒక ప్రయత్నంగా అన్వయిస్తారు."

నాడార్‌గారు తామీ మధ్య పత్రికలకు పంపిన ప్రకటన నుల్లేఖిస్తూ ఆ లేఖలో యింకా యిలా వ్రాశారు.—

"నేను కాంగ్రెస్ పార్టీలో వర్గాలనేవి యేమీ లేవని స్పష్టంగా ఖండించి ఉన్నాను. నేనా ప్రకటన చేసినప్పుడు మీరు ఒక కమిటీని నియమించేముందు నాతో సంప్రదించినా ఉండవలసింది.

"మీరు యిప్పుడు వినియోగించ దలచిన పార్టీ నిబంధనలు ఆ న్యాయ ప్రయోజనాలకు ఉద్దేశింపబడినవి. ఇప్పటికైనా మీరు యీ విషయంలో పునరాలోచనచేసి కమిటీ నిర్మాణోద్దేశాన్ని ఉపసంహరించుకుంటారనుకుంటాను.

నాడారుగారు ఆ లేఖలో యింకా యిట్లా వ్రాశారు: మీరు కమిటీ నిర్మాణం విషయంలో 18 వ తేదీ వ్రాసిన లేఖలోనూ 24 వ తేదీ శ్రీ విశ్వనాథంగారు నన్ను 27 వ తేదీ సమావేశానికి రావలసిందిగా పోస్టుమెంట్ జారీచేసిన సాయంత్రం పంపిన టెలిగ్రాంకూడా అందింది. శ్రీ విశ్వనాథంగారు పత్రికలలో ఒక ప్రకటన చేస్తూ యిలా అన్నారు.

యన్ యస్. వరదాచారిగారు (విర్మాణాలోచన) విశ్వాసరాహిత్య తీర్మానంపై సంతకం చేసినవారిని ఆ యత్నం ఉపసంహరించేట్లు నిర్బంధం చేయడానికి ఈ ప్రయత్నం అన్నారు. కాని ఆయన ముఖాల నుంచి వస్తుందని ఆయన తెలుసుకోగింతు"

"మీరు కర్నాటక ప్రతినిధి ఆహ్వానం మీద శ్రీ నిజలింగప్ప అసమ్మతి తెలిపారు. అయినప్పటికీ యీ విషయంలో పునరాలోచన చేసి ప్రయత్నం నుంచి విరమింపవలెను."

మత సంస్థలకు ప్రభుత్వ సహాయం కూడదు
చాంద్‌పూర్‌లో గాంధీజీ అభిభాషణ

మామలపూర్ (త్రిపుర), ఫిబ్రవరి 22—"మతసంస్థలకు ప్రభుత్వం ధన సహాయం చెయ్యడానికి నేను సమ్మతించను" అని నేటి సాయంకాలం ప్రార్థనా సమావేశంలో గాంధీమహాత్ముడు ప్రకటించారు.

గాంధీజీ ఇంకా ఇలా అన్నారు:

"ఏ సంస్థ అయినా, తన మతప్రచారానికి అవసరమైన ధన సహాయాన్ని సేకరించుకోలేకపోతే, దానికి నిజమైన మత మంటే ఏమిటో తెలియదన్నమాట. ప్రభుత్వ ధన సహాయం పొందే పాఠశాలలలో నీతిబోధన జరగకూడదని దీని అర్థం కాదు. ప్రాథమిక నీతి సూత్రాలు అన్ని మతాలలోను ఒక్క విధంగానే వుంటాయి"

చాంద్‌పూర్ పరిసర గ్రామాలనుంచి అనేకమంది గాంధీజీని సందర్శించడానికి వచ్చారు. ప్రార్థనా సమావేశానికి వచ్చినందుకు వారందరను ఆయన అభినందించి, "పాపం, మీ కందరకు ఎండగా వున్నట్లుంది. అయినా భారతీయ సూర్యుడంటే మీరు భయపడవలసిన అవసరంలేదు. సూర్యుడే మనకు ఈశ్వరుడు ప్రసాదించిన అత్యుత్తమమైన వరం. సంవత్సరంలో అధికభాగం సూర్యరశ్మిని చూరగొనగలిగిన భారతదేశం అదృష్టం మిక్కిలి గొప్పది" అని వివరించారు.

మహాత్మాగాంధీ, కాంధీకుల రక్షణ విషయంలో తన విధిని విక్రమంగా నిర్వర్తించినందుకు చాంద్‌పూర్ పౌరులు వదినందించి హిందువులు, ముస్లిములు సామరస్యంతో, సోదరభావంతో మెలగాలని హితవుచెప్పారు.

మతాంతర వివాహాలకు సుముఖత్వం

పిమ్మట గాంధీమహాత్ముడు తన ముందుంచిన రెండు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వాటిలో మొదటి ప్రశ్న ఇది. "వర్ణాంతర వివాహాలు మంచివని మీరు అంగీకరిస్తున్నారు. భారతదేశంలో మతాంతర వివాహాలకుకూడా మీరు సమ్మతిస్తారా? మతాంతర వివాహం చేసుకొన్నవారు ఏ మతానికి చెందినవారమని ప్రకటించుకోవాలా లేక చెరొక మతానికి చెందిన భార్యాభర్తలు ఎవరి మతవిధులను వారు అనుసరించవచ్చునా? అలా అయితే వారి వివాహకాండ ఏవిధంగా జరగవలసి వుంటుంది? మతం వ్యక్తిగతమైనదిగా వుండాలని మీరు భావిస్తున్నారా?"

గాంధీజీ ఇలా సమాధాన మిచ్చారు: "నేనెల్లప్పుడూ దీని కంగీకరించక పోయినా, మతాంతర వివాహం జరిగినప్పుడు మాత్రం అది మంచిదేఅని చిరకాలంక్రిందటే గ్రహించాను కాని. కేవలం కామోద్రేకవశంచేత మాత్రం ఇటువంటి వివాహం జరగకూడదని నా అభిప్రాయం. కామోద్రేకమే ప్రధానకారణమైనవివాహం వివాహంకానేరదు అది వ్యభిచారంతో తుల్యమవుతుంది. వివాహం పరమ పవిత్రమైన కర్మ. కనుక, భార్యాభర్తలమధ్య అన్యోన్యమైన స్నేహం, ఒకరిమతమంటే వేరొకరికి గౌరవం వుండాలి. వధూవరులు భిన్నమతస్థులైనప్పుడు వారి ఉభయుల మతగురువులు కలిసి వారికి వివాహంచేస్తారు. గనక ఈ విషయంలో మతాంతరీకరణ ప్రసక్తికే తావులేదు. ఉభయమతవర్గాలవారు పరస్పరం శత్రుత్వాలను విడనాడి, ప్రపంచ మతాలపై సౌజన్యభావం కలిగియున్నప్పుడే ఇట్టి వివాహబంధం సాధ్యమౌతుంది."

మతం వ్యక్తిగతవిషయం

రెండవప్రశ్న: "పాఠశాలలో మతబోధనం ప్రభుత్వామోదాన్ని పొందినవిధానం ప్రకారం జరగాలా? మత బోధన సుగమం కావడానికి వివిధ మతాలకు చెందిన పిల్లలకు వేరువేరు పాఠశాలలు వుండాలంటారా? లేకపోతే మతబోధనవిషయం ప్రయివేటు సంస్థలకు విడిచిపెట్టడం మంచిదా?"

గాంధీజీ సమాధానం: "దేశంలోని ప్రజలందరికీ నాకు తెలిసినంత మతపరమైన, మత విషయాలలో ప్రభుత్వం కలుగజేసుకోవడానికి నేను సమ్మతించను. అసలు ప్రభుత్వం బోధ్యం కల్పుగజేసుకోవడం ... మతం వాంఛనీయంకాదు కూడాను. మతం కేవలం వ్యక్తిగతమైన విషయం. పెరానికి ప్రపంచంలో ఎన్ని మనస్సులున్నాయో అన్ని మతాలున్నవన్నమాట. ఒక్కొక్క మనస్సు భగవంతుని ఒక్కొక్క విధంగా చిత్రించుకుంటుంది. ఒక వ్యక్తి ఊహించుకొన్న భగవంతుని స్వరూపం మరొకవ్యక్తి ఊహించుకొన్నదానిని పోలివుండవలెను."

తాజావార్తలు

వాషింగ్టన్, ... అమెరికా విదేశాంగమంత్రి ... భారతదేశం బ్రిటన్‌చేసిన ప్రకటన"ను అంగీకరించి, ... ముస్లిం సమస్యను పరిష్కరించి ... జూన్ నాటికో, లేక 1948 ... స్వాతంత్ర్యం సంపాదించుకొంటుందని ఆశిస్తున్నదని వేడు ప్రకటించారు.

రైల్వేలైనుల పునరుద్ధరణ—ఆ...
ఢిల్లీ అసెంబ్లీలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి ... నేడు ఢిల్లీ అసెంబ్లీలో రైల్వే ... కోత ప్రతిపాదనచేస్తూ, మిస్టర్ పి. ... ఇదివరలో మొత్తివేసిన రైల్వేలైనులు ... వేయవలెనని, కొత్తమార్గాలను ... కోరారు.

దానిమీద డాక్టర్ జాన్ మత్తయ్ ... చెబుతూ, ఇదివరలో మొత్తివేసిన రైల్వేలైనులు వేయుటవిషయంలో రాష్ట్రప్రభుత్వాలు ... కనుక్కొంటున్నట్లు చెప్పారు. ... సందర్భంలో వాటికయ్యే ఖర్చు, వాటివల్ల ఆదాయం ముఖ్యంగా ప్రభుత్వం మొదట ... గురించి విచారించక తప్పదన్నారు.

మద్రాసు ప్రభుత్వంవారు పోరనూరు-నీలాంబూరు రైల్వేలైను పునరుద్ధరించే విషయం ఇంకా ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

అంతట ఈ ఉపపాదన ఉపసంహరింపబడింది.

ఇంజన్ల నిర్మాణం

పండిట్ బాలకృష్ణ శర్మగారు ఇంజన్ల వాగన్లు, ఇంజన్లు తయారుచేసే విషయంలో ఒక కోతతీర్మానాన్ని ఉపపాదించగా, డాక్టర్ మత్తయ్ కాంచ్రపాలాలో ఒకటి, సింగభూంలో మరి ఒకటి ఇంజన్లు తయారుచేసే కర్మాగారాలను స్థాపించ నుద్దేశించినట్లు, ఒకనోట 120 నుండి 150 వరకు, మరొకచోట 50 ఇంజన్లను తయారు చేయవచ్చునని చెప్పారు.

అంతట యీ ఉపపాదన ఉపసంహరింపబడింది.

రైలు-రోడ్డు పోటీ

మోహన్లాల్ సాక్సెనా రైలు-రోడ్డుపోటీ లేకుండా సమీకరణమార్గంలో పనిచేసే విధానాన్ని గురించి చర్చించవలెనని ఒక కోత ఉపపాదన చేశారు. దానిమీద చర్చ జరుగుతుండగా, సభ ముగింపబడింది.

ఇండో-చైనా యుద్ధం

హానోయ్, ఫిబ్రవరి 26—ఉత్తర టోన్‌కింగ్ రాష్ట్రంలోని లాంగ్సన్‌కు తూర్పుగా ఫ్రెంచి, వియట్నాం బలాలమధ్య నిన్న తీవ్ర పోరాటం జరిగిందనీ, చివరకు వియట్నాం బలాలే ఓటమి పొందినవనీ ఫ్రెంచి వర్గాలవారు అన్నారు.

హానోయ్, హైఫాంగ్‌లమధ్య కూడా ఉభయపక్షాల సైనికులమధ్య సంఘర్షణలు జరిగినవట.

పెప్పర్ మింట్ లేదా బిస్కెట్ డ్రాప్స్...

ఏమీకి కావలసిన రుచి ఏమిటో సరిగ్గా తెలుసుకోవటంలో ఎంత ఆనందం ఉంది! ఈవేళ పెప్పర్ మింట్ ఇష్టం. రేపు కేరామెల్ ఇష్టం కావచ్చు. కె.సి.పి. వారు అన్ని రకాలూ తయారు చేస్తారు. వాటి అన్నిటిలోనూ తప్పకుండా ఉన్న ముఖ్యలక్షణం లోపంలేని పరిశుభ్రత.

ఆదరించబడినవి



ప్రిన్స్ స్వీట్స్

కె. సి. పి. తయారీ



...చంద్ కోభాచంద్, మద్రాసు

...దశాబ్దులు నిరాశ చేసుకొన్న వందల్కొ... దేశీయమైన ఆయుర్వేద వైద్యం గుర్తించి ప్రసాదించగలిగింది

...ద్వారా ఒట్లాశ ...న ఆయుర్వేదౌషధాల్లో నాయకమణి

మదనమంజరి మాత్రలు

స్త్రీ పురుషులకుగూడ ఉపయోగకరము ...వ్యాధుల బోగొట్టును, రక్తమును శుద్ధిచేయును, జ్ఞాపకశక్తి నుద్దీపింపజేసి, ...దార్ఢ్యత నొసగును. ఇంకా ఎలాంటి ...బలహీనతలనైనా తొలగించును.

40 మాత్రల డబ్బీ రు 1-4-0

మదనమంజరి ఫార్మసీ,

184, చినాబజారురోడ్డు, మద్రాసు.

ఆంధ్రదేశ ముఖ్యకేంద్రము లన్నిటిలో దొరకును

సహజ సౌందర్యం



వేంకొంతమంది ప్రతి దినం 'కామినియా' ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని సంపాదించు కొనుచున్నారు. అది శిరోజాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. జడకు దళసరినిస్తుంది. జిడ్డు నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్ (రిజిష్టర్డ్)

...త సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం.

...చ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం తరుగ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది.

...త సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి.

అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ., బొంబాయి, 2.

1వ పేజీ తరువాయి

అవసరమైతే బ్రిటన్ మరొక పథకం ప్రకటిస్తుందట

గడువు పెట్టడం మూలంగా ఆచరణ సాధ్యమైన రాజ్యాంగ విధానం ఉత్పన్నం కాగలదా? భారత దేశంలో అంగీకారం కుదిరి, శాంతి సౌభాగ్యాలకు దారి తియ్యగలదా?

"నా వుద్దేశంలో గడువు పెట్టడంవలన, పై ఆశయాలకు పూర్తిగా విరుద్ధఫలితం కలగగలదు.

"వైట్ పేపర్ప్రకారం బ్రిటిష్ప్రభుత్వం పదిహేను నెలలవిమ్మట తమతో వేర్వేరుగా సంభాషణలు జరపగలదనే విషయాన్ని భారత దేశాన్ని విభజించాలనే వర్గాలవారు గమనించి వుండగలరని నాకే అనిపిస్తున్నది. అందుచేత, వారు ఇంతకు పూర్వం కంటె భారతదేశాన్ని విభజించాలని ఎక్కువపట్టుదల పూనగలరని నేను అనుకోగలను

"వైట్ పేపర్ ఫలితం ఈవిధంగా వుండగలదని కొన్ని భారతవర్గాలలో అప్పుడే సూచనలు కానవస్తున్నాయి

"వైట్ పేపర్ మూలంగా భారతదేశంలో వివిధ భాగాలు వేరుపడి పోగలవని ప్రభుత్వం ఊహించగలిగిందా? ప్రకటనబట్టి చూడగా, ప్రభుత్వానికి ఈవిషయం తెలిసియే వుండగలదని అనిపించక పోదు. భారతదేశాన్ని విభజించాలనేదే ప్రభుత్వం తలంపు అయినట్లయితే అందుకు ఈ ప్రకటన బొత్తిగా పనికిమాలిన పద్ధతి

"ఇండియాలో బ్రిటిష్వారు వుండడం వల్లనే భారతీయులలో ఐకమత్యం కుదిరగలదని నావ్యక్తిగతాభిప్రాయం మన యిష్టానిష్టాలు ఎలా వున్నప్పటికీ, బ్రిటిష్వారు వైదొలగగానే భారతీయులలో ఐకమత్యం నశించి పోగలదు

"ఇండియాలో బ్రిటిష్ సైన్యాలు వుండాలనే తలంపుతో నేను ఈ వాదన చెయ్యడంలేదు. నగ్న సత్యం తెల్పుతున్నాను."

"భారతదేశాన్ని విభజించడమే వైట్ పేపర్ లక్ష్యమైతే, ఈ విభజన ఒక క్రమం ప్రకారం జరగాలి

కలతలకుగాని ఐకమత్యమార్గంకాదు

"వైట్ పేపర్ ప్రతిపాదనల ఫలితంగా భారత దేశం ఛిన్నాభిన్నం కాగలదుగాని ఐకమత్యం పొసగజాలదని నేను భావిస్తున్నాను భారతదేశం ఆ విధంగా చీలిపోవడంలో కూడా దుస్సహ పరిస్థితులలో జరగ గలదు"

బ్రిటిష్ ప్రతిపాదనల మూలంగా ఆచరణ యోగ్యమైన రాజ్యాంగ విధానం ఉత్పన్నం కాగలదా? లేక, శాంతి సౌభాగ్యాలు సృష్టించ గలదా? అని తను అడిగిన ప్రశ్నలగురించి లార్డ్ టెంపుల్వుడ్ యిలా అన్నాడు.

"అధికారం మార్పుగురించి ఇంతస్వల్పంగా గడువు పెట్టడంలో నిస్సందేహంగా ప్రభుత్వం ఎట్టి ఫలితాన్ని ఆశిస్తున్నదో, సరిగా దానికి విరుద్ధంగా జరుగుతుందేమోనని నాభయం

భారత రాజ్యాంగ విధానం వివరాలను తయారు చెయ్యడానికి నేను ప్రయత్నించిన వెనుకటి కాలాన్ని తలచుకుంటున్నాను. ఏడు సంవత్సరాల పాటు భారత రాజ్యాంగ విధాన రచనకోసం మాత్రమే కృషిచేశాను బ్రిటిష్, ఇండియన్ నాయకుల సహకారంతో ఏడు సంవత్సరాల అనంతరం ఒక రాజ్యాంగ విధానాన్ని తయారుచేశాం

"భారత రాజ్యాంగ సమస్యలో గల చిక్కు, ప్రపంచంలో మరేరాజ్యాంగ సమస్యలో కానరాదు అటువంటప్పుడు, ఇంతకు పూర్వం చెయ్యబడిన రాజ్యాంగ విధానాలను ధ్వంసంచేస్తే, పదిహేను నెలల వ్యవధిలో దానిని తయారు చెయ్యగలమని గాని, మరొక కొత్త రాజ్యాంగ విధానాన్ని సృష్టించగలమని గాని ఊహ సాధ్యమా?"

కేంద్రానికిగాని, రాష్ట్రాలకుగాని 1948 జూన్ 1వ తేదీ లోగా ఆచరణయోగ్యమైన రాజ్యాంగ విధానం తయారు చెయ్యబడగలదంటే ఊహించడానికి వీలుకావని అన్నాడు.

కొన్ని ప్రశ్నలు

పిమ్మట ప్రభుత్వాన్ని ఈ క్రింది ప్రశ్నలడిగాడు;

"ఇంత స్వల్పకాలంలో రాజ్యాంగవిధానాన్ని ఏవిధంగా తయారుచెయ్యవచ్చు ననుకుంటున్నారు? ఎటువంటి శాసనాన్ని చెయ్యాలని తలపోస్తున్నారు?

"ఉన్న వ్యవధి తక్కువ. అందుచేత, ప్రభుత్వం తలంపు ఏమిటో వెంటనే సభవారికి తెలియపరచవలసివుంది. ఒకవేళ రాజ్యాంగ పరిషత్తులో సర్వాంగీకారమైన రాజ్యాంగవిధానం తయారుచెయ్యబడని పక్షంలో, అధికారాన్ని ఎవరికి మార్పుదలవారు?"

ఇవి ప్రభుత్వం వెంటనే సమాధానమివ్వవలసిన ప్రశ్నలని టెంపుల్వుడ్ వక్కాణించగా, కన్సర్వేటివ్ సభ్యులు హర్షధ్వానాలు చేశారు

టెంపుల్ వుడ్ ఇంకా యీ క్రింది విధంగా ప్రశ్నించాడు.

"అధికారం మార్పు జరుగుతున్న మధ్యే కాలంలో అనుసరించబోవు విధానమేది? (కన్సర్వేటివ్ల హర్షధ్వానాలు")

"అధికారాన్ని మార్చడం వెంటనే ప్రారంభించగలమని ప్రభుత్వం వైట్ పేపర్లో ప్రకటించింది. ఇది అస్పష్టంగా వున్నప్పటికీ అధికారాన్ని పూర్తిగా అప్పగించబడేటప్పుడు శాసనం చెయ్యడం అవసరంగాని, మధ్యేకాలంలో అది అవసరంకాదని వైట్ పేపర్ అంతర్యంగా తోస్తున్నది దీనికి ఇతమిత్థంగా వెంటనే సమాధాన మివ్వాలి."

"అధికారాన్ని హడావిడిగా మార్చడం వలన ఇండియాలోని సర్వీసులపై, మైనారిటీలపై సంస్థానాలపై దానిఫలితం ఏ విధంగా వుండగలదు?

"కాంగ్రెస్ నాయకులు మనల్ని బెదరించడం ఎరుగుదుము ఇండియా సర్వీసులలో గల కొంత మంది వ్యక్తులపై అప్పుడే ఈ బెదిరింపుల ప్రకారం జరిగించనికూడా నాకు తెలియవచ్చింది

వారి పరిస్థితి గురించి ఇప్పుడే ఆలోచించండి గడువు పెట్టినప్పుడు ... మనం భారతప్రభుత్వంతో పోరాడగా సంభాషణలు జరుపగల శక్తి గలిగింది. గడువు అనంతరం ఇండియామంత్రి ద్వారా తమకు సహాయం జరగదని ఈ సర్వీసుల లోని వారికి తెలుసు"

ఈ సర్వీసులలోని వారికి ఏ విధంగా పరిహారం యివ్వబడ గలదో తెల్పాలన్నాడు. 1948 జూన్ నెలతో బ్రిటిష్వారు వైదొలగ నుండడం వెనుక ఉద్దేశాలు తమ హక్కుల రక్షణకై ఏ ఆశతో సంభాషణలు జరపగలరో, బ్రిటిష్ వాగ్దానాలు ఏ విధంగా నెరవేర్చబడగలవో తనకు తెలియడం లేదన్నాడు"

నరేంద్రుల పరిస్థితి మరింత బలహీనం

భారత సంస్థానాల ప్రసక్తి తెచ్చి వైకౌంట్ టెంపుల్వుడ్ యిలా అన్నాడు.

"బ్రిటిష్ సామ్రాజ్యం ప్రమాదపరిస్థితిలో పడినప్పుడల్లా భారత నరేంద్రులు దానికి సహాయపడ్డారు

"ప్రభుత్వాధికారం మార్పు మధ్యే కాలంలో ప్రారంభం కావడంవలన, వైస్రాయి బ్రిటిష్ ఇండియామంత్రుల సలహాప్రకారం ప్రవర్తించవలసిన గవర్నర్-జనరల్ అవుతున్నాడు దీనిని బట్టి, నరేంద్రులపై వైస్రాయికి అధికారం పోగలదు దీని పర్యవసానంగా, భారత ప్రభుత్వంతో నరేంద్రులు జరిపే సంభాషణలలో వారి పరిస్థితి మునుపటికంటె బలహీనం కాగలదన్నమాట

"ఆవిధంగా నరేంద్రుల అధికారం చాలా విషయాలలో పరిమితం కాగలదు ఉదాహరణకు, మరణశిక్షల విధింపు విషయంలో, సాయుధ బలాల విషయంలో వారి అధికారాలు పరిమితంగా వుండగలవు

"అందుచేత, నరేంద్రులకు న్యాయం జరపాలంటే, భారతప్రభుత్వానికి అధికారం మార్పు తంతోపాటు, ఇప్పటినుంచి నరేంద్రులకు అధికారాన్ని మార్చాలి"

ప్రభుత్వ ప్రతిపాదనలు ఆచరణలో మాత్రమే కాక, నైతికంగా కూడా లోపభూయిష్టమైనవన్నాడు

బ్రిటిష్ ప్రతిపాదనలు ఆచరణసాధ్యమైనవి కావన్నాడు ఇండియానుంచి బ్రిటన్ వైదొలగడానికిపూర్వం అది తన వాగ్దానాలను చెల్లించాలన్నాడు.

లార్డ్స్ సభలో లిబరల్ పార్టీ నాయకుడు లార్డ్ శామ్యూయల్, అట్లాంటిక్ ప్రణాళికను ప్రకటించడంతో ఆసియా, ఆఫ్రికా జాతుల స్వాతంత్ర్యోద్యమానికి అధికమైన ప్రోద్బలం లభించిందని తెలియజేస్తూ ఇలా అన్నాడు

ఇండియా పట్ల ప్రభుత్వ విధానం కాలానుకాలంగా క్రమంగా మార్పులు చెంది చెంది చివరకొక స్థాయీభావాన్ని పొంది ప్రస్తుత ప్రకటనగా పరిణమించింది. ఇప్పుడు సభవారిచే చర్చింపబడుతున్న ప్రతిపాదన ఆ ప్రకటనను ఖండిస్తున్న దేగాని దానికి ప్రత్యామ్నాయంగా ఏ పద్ధతైన విధానాన్ని సూచించడంలేదు. (లిబరల్, ప్రభుత్వ పక్షంవారి హర్షధ్వానాలు) లార్డ్ టెంపుల్వుడ్ చేసిన ఉపన్యాసంలో కూడా ప్రభుత్వ ప్రకటనకు ప్రతిగా ... సూచించదగ్గ కొన్ని విధానాన్ని గురించి ఒక్క మాట అయినాలేదు నేను భారత దేశ శాంతి సౌభాగ్యాలకేమీ హానిలేదా? భారతదేశంలోని సివిల్ ప్రభుత్వం, కొత్తవారిని చేర్చుకోడానికి వీలులేకుండా క్రమంగా అధికార సామ్యాలను గోలుపోతూవుంటే మనం చూస్తూ వూరుకోవలసిందేనా? బ్రిటిష్ సైన్యాలు ఇంకా భారత దేశంలోని ప్రధాన పక్షాల రెండింటి మధ్య సంఘర్షణలు సంభవించకుండా చూసేబాధ్యతను పెట్టుకోవలసిందేనా? ఆ మతసంఘర్షణలు మరీ విజృంభించిపోయి పకంతప్పిపోతే అక్కడి శాంతి భద్రతలను కాపాడడానికి మనమిక్కడినుంచి ఇంకా అధికంగా సైన్యాలను పంపిస్తూ వుండవలసిందేనా?

భారతదేశంలోని పరిస్థితులను గురించి ప్రభుత్వానికి ఇక్కడున్న వారందరికంటె చక్కగా తెలుసును విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించిన పిమ్మటనే ప్రభుత్వం ప్రస్తుత ప్రకటనను చేసింది. కనుక ప్రభుత్వ నిశ్చయాన్ని, వివేకాన్ని గురించి సందేహించడం సమంజసమైన పనికాదని నా అభిప్రాయం. ప్రభుత్వం నిర్వహించలేని విధానాన్ని ప్రకటించడం మిక్కిలి అనర్థదాయకం

బ్రిటిష్వారు చేసే సహాయంతో తమ భవితవ్యాన్ని రూపొందించుకొమ్మని మైనారిటీలను తిరాన్నిప్రోత్సహించి తనవాగ్దానాలను నిలబెట్టుకోలేకపోతే అది మైనారిటీలకు అనర్థదాయకంగా పరిణమించడమే కాకుండా బ్రిటన్కు కళంకాన్ని ఆపాదిస్తుంది కూడాను.

మిస్టర్ చర్చిల్ నాయకత్వంక్రింద అధిక సంఖ్యాబలంతో కాన్సర్వేటివ్ పక్షం పూర్వం లార్డ్ టెంపుల్వుడ్ను తీవ్రంగా ప్రతిఘటించింది అదే ప్రస్తుతపు చిక్కులకు ప్రధాన కారణం

అట్లాంటిక్ ప్రణాళికపై సంతకంపెట్టి వచ్చిన వెంటనే మిస్టర్ చర్చిల్ కామన్సు సభలో, అట్లాంటిక్ ప్రణాళిక భారతదేశానికి, ఇతర బ్రిటిష్ డొమినియన్లకు వర్తించడానికి ఉద్దేశింపబడలేదని వాటి సమస్యతోయీ ప్రణాళికకేమీ సంబంధం లేదని చేసిన ప్రకటనను మనం గుర్తు నందుంచుకోవాలి

ఆ ప్రకటనవిని భారతదేశంలోఅంతా నిస్పృహతో నొచ్చుకున్నారు. ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది, ప్రస్తుతం మిస్టర్ చర్చిల్ కాన్సర్వేటివ్ పార్టీ నాయకుడు ఆయన మళ్లీ తనపార్టీని అపాతత్వం పైన నడిపించుకుని వెడుతున్నాడు.

అమెరికా, ఐర్లెండ్ల విషయం

కాన్సర్వేటివ్ పార్టీ చరిత్రలో ఎక్కడచూసినా యీ తత్వమే గోచరిస్తుంది మనం అమెరికన్ కాలనీలను గోల్పోవడానికి, ఐర్లెండ్తో వివాదపడడానికి కాన్సర్వేటివ్ పార్టీ తత్వమే కారణం బోర్ యుద్ధానంతరం దక్షిణాఫ్రికాకు స్వాతంత్ర్యాన్ని సిరా రిప్పా లార్డ్ బాల్ఫోర్ చేసిన ప్రకటనతో దక్షిణాఫ్రికాకూడా మనకు దక్కకుండా పోవలసిందే. భారతదేశం పరిపాలన దుష్కరమై పోవడానికి కారకులై యిప్పుడు కాన్సర్వేటివ్లు ఈ జాబితాకు మరొక ప్రధాన దేశాన్ని కలపడానికి చూస్తున్నారు

భారతదేశం మిక్కిలి విశాలమైన దేశం. దానికి ఏకైక ప్రభుత్వం వుండడం లాభదాయకం కాదు దానిని రెండుగాని, అంతకంటె ఎక్కువ గాని స్వతంత్ర రాజ్యాలుగా విభజించడంవల్ల భవిష్యత్తులో వాటిమధ్య సంఘర్షణలు ఏర్పడడానికి అవకాశం వుంటుంది గనుక ఆ పద్ధతికూడా యోగ్యమైనదికాదు.

మద్రాసుకు మరకదుళ్ల కోటాలు రద్దు కావని, అవి 1947 లోగా దిగుమతి కాగలవని భారత ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25 — నేడు సెంట్రల్ కౌన్సిల్లో పారిశ్రామిక శాఖా కార్యదర్శి సర్ ఆర్థర్ వాగ్ ఒకప్రశ్నకు ప్రత్యుత్తర మిస్తూ ఆసవాలో మరకదుళ్లకు దరఖాస్తుచేసిన వారికై వాటిని సప్లయిచేస్తామని, ఒప్పందంచేసిన తరువాత, వాటిని రద్దుచేయడం సాధ్యంకాని పని అని మద్రాసు ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియజేసినట్లు చెప్పాడు 1947 లో భారత దేశానికి 350 వేల మరకదుళ్ళు రాగలవని ఆశిస్తున్నట్లుగాను. సంవత్సరాంతంలోగా టెక్స్ టయిల్ యంత్రసామగ్రి మొదటిదఫా బట్వాడా కావచ్చుననుకుంటున్నామని ఆయన చెప్పాడు.

అందుకనే భారతదేశం హితంకోరే వారందరు భారతదేశం ఒక ఫెడరేషన్గా ఏర్పడడ ఉత్తమోత్తమమైన పద్ధతి అని సహజంగా భావిస్తున్నారు.

ఇది అందరి అంగీకారంతోను జరగవలసిన పని 1935 వ సంవత్సరపు విధానానికి లార్డ్స్ సభ సభ్యులందరు చాలా ప్రోద్బలం యిచ్చారు

కొంతవరకు ముస్లిం లీగ్ వారి వాదాన్ని కాదనడానికి వీలులేదు కాని ప్రస్తుతం లీగ్ వాదం శ్రుతిమించింది ఇప్పుడు లీగ్ అవలంబిస్తున్న విధానం తప్పు అని నా అభిప్రాయం లీగ్ కోరికలను అంగీకరించడానికి కాంగ్రెస్ ఎంతమాత్రం ఇష్టపడడం లేదు ఒకవేళ అంగీకరించవలసి వచ్చినప్పుడైనా వారు హృదయ పూర్వకంగా అలా చెయ్యడం లేదు ముందు అంగీకరించి, తరవాత నిందవేస్తున్నారు

ప్రజాస్వామిక సంస్థలను నిర్వహించడంలో భారతీయ నాయకులకు అనుభవం చాలదు ఆ నిర్వహణ ఎంత దుష్కరమైందో, ఇదివరలో ఈ నిర్వహణయత్నం ఎన్నిసార్లు విఫలమైపోతూ వచ్చిందో వారికి తెలియదు.

నెహ్రూ ధోరణిలో మార్పు

వైట్ పేపర్ భారత ప్రజలకు ముఖ్యంగా స్వాతంత్ర్యాలు కలిగించడానికి ఉద్దేశింపబడినదనడంలో సందేహమేమీలేదు దీనిఫలితం స్పష్టంగా కనబడుతున్నది కూడాను పండిట్ నెహ్రూ ఈ విషయమై ఇటీవల చేసిన ప్రసంగం చూస్తే ఆయన ధోరణి మార్చినట్లు మనకు స్పష్టపడుతున్నది ఆయన ఇదివరదాకా చేస్తున్న వుపన్యాసాలకు, ప్రస్తుత వుపన్యాసానికి మధ్యన చాలా వ్యత్యాసం వున్నది

అందుచేతే ప్రస్తుత ప్రతిపాదన, బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనవల్ల భారతదేశంలో ఇప్పుడు ఏర్పడివున్న వాతావరణాన్ని పాడుచేస్తుందని నేను భయపడుతున్నాను ప్రభుత్వ విధానంపై ఇప్పుడు లార్డ్స్సభలో అభిప్రాయభేదం ఏర్పడడంవల్ల, చివరకీసమస్య ఎలాగా వాయిదా వేస్తారనే అపోహ భారత ప్రజలలో కలగవచ్చును

దీనికి వ్యతిరేకంగా జరగడానికి కూడా అవకాశం వున్నది తాము త్వరపడి వెంటనే పొత్తు అంగీకారానికి రాకపోయినట్లయితే ఇంతలో మళ్లా చర్చిల్ ప్రభుత్వం ఏర్పడి తమ పురోగమనానికి అంతరాయం కలిగి జయము దరిన చేరినట్టే వెనక్కి వెళ్ళిపోవలసివస్తుందో అనే భయం భారతీయులకు కలగవచ్చును కూడాను

కనుక ఈ విధంగా ప్రస్తుత పరిస్థితులలో తీర్మానించబడడం వివేకం కాదని మా పక్షం వారి అభిప్రాయం యుగ యుగాలనుంచివస్తున్న దాస్య శృంఖలాలు విచ్ఛేదమై ఇప్పుడే స్వాతంత్ర్య ప్రాంగణంలో చేరుతున్నా మనే ఉత్సాహ భావంతో భారతీయు లిప్పుడు ఉత్సాహ వంతులై వున్నారు స్వాతంత్ర్యంతో తలయెత్తుకుని తిరగగలమనే ధైర్యం, గర్వం వారికి చేకూరాయి. అందుచేత, మత వైషమ్యాలను అవకాశంగా తీసుకుని మనం ఇంకా సామ్రాజ్య తత్వాన్నే పట్టుకుని ప్రాకులాడుతూ, చివరకు భారతీయుల విప్లవానికి తట్టుకోలేక భారతదేశాన్ని వదలవలసి వచ్చిందనే మాట రానిచ్చుకోవడం మనకు తగదు

మనం ఇప్పుడిక్కడ చేసే నిర్ణయం ఫలితాలు, ఇంగ్లండ్, భారతదేశం భావి సంబంధ బాంధవ్యాలలో ఒక తరంవరకు నిలిచిపోతాయి కనుక దీనికి నిందలు, క్రోధాలు, రక్తపాతాలు మొదలైన అసహ్యకర విషయాలతో ఎట్టి సంబంధం లేకుండా చెయ్యడం మన విధి. లేకపోతే ఉభయజాతుల మధ్య పరస్పర ద్వేషభావాలు మాత్రమే నిలిచిపోవడం జరుగుతుంది అందుచేత మనం భారతీయుల కెప్పుడూ మిత్రులమే అనే భావం వారికి కలిగించడానికి ప్రయత్నించడమే మన కర్తవ్యం.

ఇండియా మంత్రి సమాధానం

ఇండియా మంత్రి లార్డ్ పెథిక్లారెన్స్ చర్చకు సమాధానమిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం అతి ప్రధానమైన ఈ నిర్ణయం చెయడానికి గల కారణాలను వివరీకరిస్తానని, కొందరు సభ్యుల ప్రశ్నలకుకూడా జవాబు చెప్పగలనని అన్నాడు.

సభ్యుల హర్షధ్వానాల మధ్య వైకౌంట్ వేవెల్ను గొప్ప వైస్రాయిగా ఉగ్గడిస్తూ లార్డ్ పెథిక్లారెన్స్ ఇలా అన్నాడు.

"అత్యంత క్లిష్టమైన కార్యభారాన్ని నిర్వహించడం సందర్భాన వైకౌంట్ వేవెల్ చూపిన నిష్పాక్షికత్వం, ప్రదర్శించిన అకుంఠిత కార్యదీక్ష ఆయనపట్ల అందరకు గౌరవాభిమానాలను కలిగించినవి

"ఇండియాకు అమాత్యదౌత్యం సందర్భాన మేము వెళ్ళిన సమయంలో ప్రజాపరిషత్తు స్థాపనకేమి, తాత్కాలిక ప్రభుత్వస్థాపనకేమి భారతీయ నాయకులలో ఒప్పందమేదీ కుదిర్చే సందర్భంలో మాతోపాటు ఆయన సల్పిన అపూర్వకృషిని నేను విస్మరించలేను."

లార్డ్ టెంపుల్వుడ్ విమర్శకు లార్డ్ పెథిక్లారెన్స్ సమాధానమిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం తన ప్రతిపాదనల పరిణామాన్ని ఊహించకుండానే వర్తిస్తున్నదని ఆయన అన్నాడని, వాస్తవిక పరిస్థితులను వివరించినట్లుగానే ఆయన భావిస్తున్నట్లు ... జాతికి ఆయన స్వాప్నిక జగత్తులోనే విహరిస్తున్నాడని అన్నాడు

ఆయన ఇంకా యీ విధంగా అన్నాడు.

అసలు సంగతి ఇది గత 20 సంవత్సరాల నుంచీకూడా ఇండియాలో స్వపరిపాలనా ప్రభుత్వ స్థాపనకు కృషి కొనసాగుతూనేవుంది ఈకృషిలో బ్రిటన్లోని అన్నిపక్షాలూకూడా పాల్గొన్నవి. ఇప్పుడు మనం ఒకనూతనఘట్టం చేరుకున్నాం భారతదేశ పరిపాలనాధికారమేమి, బాధ్యతయేమి వాలమట్టుకు ఈవరకే భారతీయుల పరమైనవి

"ఇదివరకటి పరిస్థితులదృష్ట్యా నేటి పరిస్థితిని సమీక్షించడానికి అవకాశంలేదు అలా అవకాశం లేకపోవడానికి కారణం ప్రస్తుతం బ్రిటిష్ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంకాదు ఇదివరలో అధికారం నెరపిన ప్రభుత్వాలు ఏవిధానాల ననుసరించినా వాటి సహజ పరిణామ ఫలితంగానే నేడు పరిస్థితులలో మార్పు సంభవించింది.

రెండు మార్గాలు

"యుద్ధకాలంలో ఇండియన్ సివిల్ సర్వీస్కు గాని, పోలీస్ శాఖకుగాని కొత్తఉద్యోగుల నియామకం జరగలేదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలకు బ్రిటిష్వారిని నియమించడంపై ఇండియాలో తీవ్ర వైముఖ్యం ఏర్పడివుంది. ఈ వైముఖ్యాన్ని చూస్తూ కొత్తఉద్యోగుల నియామకాన్ని కొనసాగించడమా, మానడమా అని యోచించవలసిన పరిస్థితి నేడు ఏర్పడివున్నది.

"ప్రభుత్వానికి రెండేమార్గాలు కనిపిస్తున్నవి. ముందుకు వెళ్లడమా, వెనకకు పోవడమా అని మనం ముందుకే వెళ్లవలసివుంటే అది ఇండియాలోని వివిధ రాజకీయపక్షాల సహకార సామరస్యాలపై ఆధారపడవలసి వుంటుంది అలాకాని పక్షంలో తిరిగి అరెస్టులు, విచారణతో నిమిత్తం లేకుండా నిర్బంధాలు మొదలైన చర్యలకు ఉపక్రమించి, తమకిష్టమైన ఏదోఒక విధాన నిర్ణయించుకొనడానికే దృఢంగా సంకల్పించివున్న భారత ప్రజలతో ప్రత్యక్ష సంఘర్షణకు పాల్పడవలసి వుంటుంది

"ప్రభుత్వం ఈ సందర్భంలో ముందంజ వేయనగునన్న అభిప్రాయంతో ఎవరో కొందరు తప్ప మిగిలిన అన్నిపక్షాల ప్రజలూ కూడా ఏకీభవించారు

"ఇండియాపై ఇదివరలో వలెనే సంపూర్ణమైన బ్రిటిష్ ఆధిపత్యం తాత్కాలికంగా ఏర్పాటుచెయ్యడానికి మనం తలపోసినప్పటికీ, కనీసం 10 లేక 15 సంవత్సరాలు, ఇంకా ఎక్కువకాలమో ఉండడానికి నిశ్చయించుకొన్న మీఎటనే అట్టి ప్రయత్నం చెయ్యవలసి వుంటుంది.

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ వైఖరి నవలంబించ నిచ్చగించక కొత్త వైఖరి ననుసరించడానికే నిర్ణయించింది ఇండియాకు సంపూర్ణ స్వపరిపాలనాధికారం సిద్ధించదగు వ్యవస్థను నిర్మించే తలంపుతోనే ఈ విధంగా కొత్తవైఖరి ననుసరించ నిర్ణయించింది."

అమాత్యదౌత్య ఫలితం

ఇండియాకు అమాత్య రాయబారవర్గం వెళ్లిన సందర్భాన్ని గురించి చర్చిస్తూ లార్డ్ పెథిక్లారెన్స్ ఇలా అన్నాడు.

"నిజానికి మేము ఇండియా చేరుకోగానే ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది. కాంగ్రెస్ విధానంలో తీవ్ర విప్లవాత్మక వైఖరికూడా మాకు పొడచూపింది

"దేశంలో ప్రజలు సంపూర్ణస్వాతంత్ర్య సాధనకై విప్లవాత్మక దౌర్జన్యవిధానాల ననుసరించడంవల్ల సుముఖులైవున్నారని మాకు గ్రాహ్యమైంది.

"ముందుకు పోవడమా, వెనుకకు మరలడమా అనే సమస్య పునరుత్పన్నమైంది."

"అమాత్య రాయబారవర్గం సర్వపక్షప్రతినిధియుక్తమైన ప్రజాపరిషత్తు సంస్థాపనలోనేమి, మిశ్రమ ప్రభుత్వస్థాపనలోనేమి విజయాన్ని సాధించలేక పోయినప్పటికీ, ఒక లక్ష్యాన్నిమట్టుకు కొంతవరకు సాధించింది. అది బ్రిటిష్ప్రభుత్వం ఎట్ల భారతప్రజలలో నెలకొనివున్న అనుమాన నివృత్తి

బ్రిటన్ ఇండియాలమధ్య సుహృద్భావం పెంపొందించడం సందర్భంలో ఈ అనుమాన నివృత్తి చాలా ప్రధానమైంది.

"ఈ సందర్భంలో ఒక విధానాన్ని నిర్ణయించవలసిన బాధ్యత ప్రజాపరిషత్తుకు కాదు ప్రభుత్వానిది. అయితే ప్రభుత్వం అతి క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది ఏదో ఒక చర్యతీసుకోవడమో, ఏ చర్యాతీసుకోకుండా ఊరుకోవడమో తప్పనిసరి అయింది.

'ఇండియాలో పరిస్థితిఎంతగా కల్లోలితమైపోతున్నప్పటికీ చూస్తూ ఊరుకోవడం అవ్యక్తమని గ్రహించే ఈ చర్య తీసుకొన్నాం మా నిర్ణయాన్ని ఇండియాలో అనేకులు ఆమోదించారని చెప్పడానికి అనేక నిదర్శనలున్నవి ఈ నిర్ణయం ఇండియాకు సులుంగా లాభకారికావచ్చు

"పరిస్థితి అనాటి కానాటు అధ్వాన్నమైపోతూ వుందని గ్రహించే ఫిబ్రవరి 20వ తేదీన మేము ఇండియాపై ప్రకటన చేశాం"

(మిగతా 4వ పేజీలో)

చిరునవ్వుతో రంజింపజేయాలంటే, మెరుస్తుండే పండ్లు ఉండాలి అందుకోసం నేను తరుచుగా నియామకంగా కాల్గేట్ డెంటల్క్రీమ్తోనే పండ్లు తోముకుంటాను.

కాల్గేట్ డెంటల్ క్రీమ్, సున్నితమైన ఎనామిల్కు, సుకుమారమైన చిగుళ్లకు హాని కలగకుండా పండ్లను శుభ్రం చేస్తుంది. కాల్గేట్ నురుగు మీ పండ్లసందులలో ప్రవేశించి, దుర్వాసనకు కారణమై కుళ్లిపోతున్న ఆహారాణువులను తొలగిస్తుంది.

నేటినుంచే కాల్గేటును వాడండి. అది నిజంగా పండ్లను ఎంత శుభ్రంగాను, కాంతిగాను చిగుళ్ల ఆరోగ్యస్థితిలోను, నోరు పరిమళభరితంగాను ఉంచుతుందో చూడండి

Ad No DC 3

ది మద్రాస్ కో-ఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్ లిమిటెడ్

పోస్టు బాక్సు నెం. 609 — — లజ్, మైలాపూర్, మద్రాసు 4.

చెల్లింపబడిన మూలధనం : రు. 11 లక్షలకు పైగా

రిజర్వులు : రు. 20 లక్షలకు పైగా

అధ్యక్షులు దివాన్ బహదూర్ సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్, సి. బి. ఇ.,

100 కి 2¾, డిబెంచర్లు మద్రాసు ప్రభుత్వంచే హామీ యివ్వబడినది

ఇష్యూ 28 లక్షల రూపాయలకు పరిమితం చేయబడినది

20-ఏండ్ల డిబెంచర్లు సంవత్సరానికి నూటికి 2¾ వడ్డీచొప్పున స్వీకరింపబడడానికి సిద్ధంగా వున్నవి రాష్ట్రంలో వ్యవసాయభూముల మొదటి తనఖామీద డిబెంచర్లను పొందవచ్చును.

ఈ డిబెంచర్ల మూలధనానికి, వడ్డీకి మద్రాసుప్రభుత్వంవారు హామీయిచ్చారు

డిబెంచర్లు, 1938 ఇన్సూరెన్సు ఆక్టు ప్రకారం ట్రస్టు సెక్యూరిటీలు. అనుమతి పొందిన సెక్యూరిటీలు. డిబెంచర్లు జారీచేయబడిన నాటినుంచి పదేండ్లవరకు తీర్చబడవు డిబెంచర్లు ఫలించగానే యిచ్చివేయబడడానికి రిడెంప్షన్ ఫండు (సింకింగ్ ఫండ్) ఏర్పాటుచేయబడుతుంది.

వడ్డీ, మా బ్యాంకర్లు ఇవ్వగల ఇంటరెస్టు వారంట్ల మూలంగా చెల్లింపబడుతుంది. వడ్డీ చెల్లించే తేదీకి కొన్నిరోజులు ముందుగా ఇంటరెస్టు వారంట్లు డిబెంచర్లు గలవారికి పంపబడుతవి అవి ఇచ్చేచోట రాబడి పన్ను మినహాయించుకోబడదు.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరాలు మద్రాసులోని బ్యాంకులోగాని, యితర బ్రోకర్ల వద్దగాని పొందవచ్చును పూర్తి సొమ్ము దరఖాస్తుతో పంపవలెను.

ఎం. దత్తాత్రేయులు, బి.ఏ., బి.ఎ.ఐ.ఐ.బి., ఆక్టింగ్ సెక్రెటరీ

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలిపుండ్లు, తామర మొదలయినవాటికి అమోఘమయిన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

ఏజెంట్లు రాజన్ డ్రగ్ స్టోర్స్, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.

సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.

గిరిజా మెడికల్ స్టోర్స్, బెంగుళూరు సిటీ.

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మ వ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి

మా ఔషధరాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు 10 బాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి & కో., (రిజిష్టర్డ్) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, జి. గోదావరిజిల్లా

బ్రాంచి ఆఫీసులు —

బెజవాడ గాంధీనగరం ★ వాల్తేరు R. S. ★ కటక్ బక్సిబజార్ ★ సికిందరాబాద్ 3500 కింగ్స్వే

బ్రిటానియా డైమండ్ కంపెనీ

ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కమ్మలు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎరుపు	సైర్-జ్లా
	రు.	రు.	రు.	రు.	రు.
4 — 4½	59	52	47	50	80
5 — 6	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడును



బ్రూక్ బాండ్

రెండాకులు ఒక మొగ్గ

రు. 5,000 బహుమానం

"ఓటోజన్" (విటమిన్ టానిక్)ను సేవించిన మొదటి 24 గంటలలోపునసే వ్యక్తులలో అద్భుతంగా వీర్యశక్తి ఉత్సాహం హెచ్చుతుంది. దీనిమూలంగా స్త్రీ పురుషులు, వారి అసలు వయసుకన్న 15 మొదలు 20 సంవత్సరాలు తక్కువ వయసుకలవారివలె కనిపించడమేకాక, అట్టి యౌవనానందాన్ని అనుభవించగలుగుతారు. శక్తిహీనత, జ్ఞాపకశక్తి క్షీణించడం, నరాలపటుత్వం తగ్గిపోడం, రక్తం చెడిపోడం, చర్మరోగాలు, మనోవ్యాకులత, నిద్రలేమి, మున్నగువాటిమూలంగా మీరు బాధపడుతున్నచో, ఓటోజన్ (టానిక్) మీకు ఆనందమయజీవనపు ఆశలు పొడచూపుతుంది. ఇది దిఫాపర్ లెబరెటరీ లిమిటెడ్, ఇంగ్లండ్‌వారిచే కనిపెట్టబడినది; ప్రొఫెసర్ ఎ. పి. పార్కర్ పర్యవేక్షణకింద తయారుచేయబడినది. రమ్యమైన ముఖవర్చస్సు, శరీరదార్ఢ్యం, ఎముకబలం, శుభ్రమైన రక్తంలేని అలగ్నులకు అనేక లక్షలమందికి ఇది వరప్రసాదమైనది. ఓటోజన్‌ను ఉపయోగించడంతోనే మీ స్వరూపంలో ఆకస్మాత్తుగా అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. మీ నేత్రాలలో కళాకాంతులు ప్రవేశిస్తాయి. తూనిక హెచ్చుతుంది, మీ బుగ్గలకు, పెదిమలకు లేత గులాబిరంగు వస్తుంది. మీకు ఆకలి హెచ్చుతుంది. అప్పుడు ఎంత దుర్భరమైనా ప్రతిరోజూ ఒకసారి, శేక అంతకన్న ఎక్కువ వెన్నను సులభంగా జీర్ణించేసుకోగల శక్తి ఏర్పడుతుంది ఓటోజన్ కనపరిచే ఫలితాలనుచూచి, అనుభవజ్ఞులైన వైద్యులు, ప్రముఖ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపడ్డారు. 100 సంవత్సరాలు వయసుగలవారికి ఓటోజన్ తిరిగి యౌవనాన్ని చేకూర్చింది. మీరు ఒక్కచిక్కిపున్నచో, ఓటోజన్ మూలంగా మీ తూనిక ఒక వారంలోపున 5 మొదలు 10 పౌనులవరకు హెచ్చుతుంది. శరీరానికికూడా సౌకుమార్యం చేకూరుతుంది. చిన్నతనంలోవలె మీ శరీరం మృదువుగా, ఆకర్షణీయంగా, కోమలంగా తయారౌతుంది. కాబట్టి మీరు వెంటనే, ఓటోజన్‌ను సేవించడం ప్రారంభించి, యౌవనాన్ని, శరీరదార్ఢ్యాన్ని, బలాన్ని, ఆరోగ్యాన్ని ముఖసౌందర్యాన్ని కాపాడుకుంటూ 100 సంవత్సరాలు జీవించండి.

ఓటోజన్ అద్భుతమైన శక్తిప్రభావాలనుగురించి మాకు ఇప్పటివరకు చేరిన యోగ్యతాపత్రాలు యథార్థమైనవి కావని ఎవరైనా ఋజువుచేయగలిగితే, రు. 5000 బహుమానం ఇవ్వబడుతుంది. పెం పెట్టె ఒకటికి రు. 5 మాత్రమే. ఉపయోగించవలసిన విధానాన్ని సూచించే పత్రంకూడా పెట్టెలోవుంటుంది. (పోష్టుఖర్చు, బంగీ ఖర్చులు ప్రత్యేకం). ఆర్డర్ ఇచ్చేటప్పుడు మీ పేరును, విలాసాన్ని స్పష్టంగా ఇంగ్లీషులోనే విడివిడి అక్షరాలుగా వ్రాసివంపాలి. ఈ షరతును పాటించలేకపోయినా తగాదాలేదు.

ప్రసిద్ధ కెమిస్టుల అందరివద్ద, అన్నిస్టోర్లలోను అమ్మబడుతుంది.

షరా:—ఏ కారణంవలన అయినా మీ కెమిస్టు మీకు "ఓటోజన్"ను సరఫరాచేయలేకపోతే, మీరు సరాసరి ఇండియా ఆఫీసుకు ఈ క్రింది విలాసానికి వ్రాయవచ్చును.

THE OTOGEN DEPOT,

India Office: 27, Nicholson Road, LAHORE.

T.R. గుర్రాశిమార్క్ నం.1 పట్టణం పొడి.

కారము, వాసన, గుణములలో మిక్కిలి మేలైనది.

T.R. క్రిష్ణా పొడికంపెని బాకలపేట, మదరాసు.

300 కమలములవరకు కమీషన్ 100 కమలములకు రు. 2-0-0

300 కమలములకు పైబడ్డ ఆర్డరులకు కమీషన్ 100 కి రు. 5-0-0

రేట్ల జాబితా ఉచితం

హిందూస్థాన్ డైమండ్ ఫ్యాక్టరీ

తపాలు పెట్టె నెం. 7 - - - తిరుచ్చినాపల్లి S. I.

3వ పేజీ తరువాయి

ప్రభువులసభలో భారత సమస్యపై చర్చ

"ఇండియాకు అధికారాన్ని వప్పగించే విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం నిర్దేశించిన మార్పులను కొనసాగించడం కోసం శాసనం చెయ్యవలసిన సమయం వచ్చినపుడు పార్లమెంటు చెయ్యవలసిన పనిని గురించి ప్రభుత్వం ఏమి ఉద్దేశిస్తున్నదని లార్డ్ టెంపుల్‌వుడ్ అడిగారు. చర్చ సందర్భంలో తన ప్రశ్నకు జవాబు చెప్పాలని ఆయన కోరుతున్నాడు.

"ఆయన ప్రశ్నకు నేను నేరు సమాధానమివ్వజాలను. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన- అది నిర్దేశించబడిన ప్రయోజనాలను ఎంతవరకు సాధించగలదో దానిని నేను ముందుగా చూడవలచుకొన్నాను. అది ఏ ప్రయోజనాన్నీ సాధించలేని పక్షంలో మేము మరొక పథకాన్ని సూచించవలసివుంటుంది.

"ఈ సందర్భంలో ఏది ఉపయుక్తమైన చర్యో దానిని నేను నిర్ణయించుకోకుండా ఇది జరుగుతుందని, అదిజరుగుతుందని ఇప్పుడు ఏమీ చెప్పలేను."

వైకౌంట్ టెంపుల్‌వుడ్: మీరు నిర్ణయించుకొనడానికి ఎంతకాలం పట్టుతుందో చెప్పగలరా?

లార్డ్ పెథిక్ లారెన్స్: ఏది ఎలా జరుగుతుందో చూచేవరకు ఎట్టి చర్యలను తీసుకోలేతున్నానో వాటిని గురించి యోచించడానికి నేను సిద్ధంగా లేను. ఇండియాలో ఏంజరుగుతుందో చూసిన పిమ్మటనే నేను ఏమైనా చెప్పగలను.

వైకౌంట్ టెంపుల్‌వుడ్: నా ప్రశ్న ఎంత అవసరమైనదో గమనించారు కదా?

లార్డ్ పెథిక్-లారెన్స్: అది ముఖ్యమైనదే కావచ్చుకాని అంత అవసరమైనదికాదు. మీకు వచ్చేవారం జబ్బుచేస్తే ఏంమందు పుచ్చుకొంటారని ఇప్పుడు అడిగితే ఎలావుంటుందో అలావుంది మీ ప్రశ్న. ఇదే డాక్టర్ నడిగితే మీ వ్యాధి ఏదో ముందు పరీక్షించనోయండి ఆతర్వాత మందిస్తానంటాడు.

లార్డ్ క్రాన్‌బోర్న్: (ప్రతిపక్షనాయకుడు:) ప్రస్తుతంలో రోగి ఆరోగ్యంగాలేడు. దుగ్గత వివరాలు ఇదివరలోనే బయటపడ్డాయి

లార్డ్ పెథిక్ లారెన్స్: అది ఏరోగమైనప్పటికీ, దానిని నివృత్తిచేసే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఇంతకుమించి ప్రస్తుతంలో నేను ఏమీ చెప్పదలచుకొనలేదు."

సంస్థానాల సమస్య

వైట్‌పేపర్‌లో భారతసంస్థానాలకు సంబంధించినపేరానుగురించి చర్చిస్తూ లార్డ్ పెథిక్ లారెన్స్ ఇలా అన్నాడు:

"తీవిఅర్థం ఒకసంస్థానంగాని, కొన్ని సంస్థానాలుగాని అధికారం మార్పు కొనసాగుతున్న సందర్భంలో ప్రస్తుత పరిస్థితుల మార్పులను గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదించ నభిలషించవచ్చునని, దీనికి ఎవరూ ఆక్షేపణ చెప్పను కొంటాను. సార్వభౌమాధ్యానికి, సంస్థానాలకూ మధ్యగల సంబంధబాంధవ్యంలో కొంత మార్పునే అది సూచిస్తుంది.

ఇండియా ప్రభుత్వానికి అధికారం వశపరచిన న్నట్లే సంస్థానాలకు కూడా అదే సమయంలో అధికారం వశపరచడంగలదా అని వైకౌంట్ టెంపుల్‌వుడ్ ప్రశ్నించారు.

లార్డ్ పెథిక్-లారెన్స్: ఆ ప్రశ్నకు నిష్కర్షగా సమాధానం చెప్పలేను. తాత్కాలిక వ్యవధిలో అధికారం మార్పిడి కొంతవరకు తప్పదని, అది సహజమేనని నేను ఇదివరకే చెప్పివున్నాను. సంస్థానాల విషయం వచ్చినపుడు మార్పుఅప్పుడే ప్రారంభమైనట్లు కనిపిస్తూనే వుంది. అతి సున్నితమైన ఈ ప్రశ్నలపై అడుగువాళ్ళు వేయరాదని నేను వైకౌంట్ టెంపుల్ వుడ్‌ను కోరుకున్నాను. పరిస్థితిని స్పష్టీకరించాననే నేను తలపోస్తున్నాను.

మైనారిటీలమాట

"వైకౌంట్ టెంపుల్‌వుడ్ ఫిబ్రవరి 20వ తేదీ ప్రకటనకు గత మేనెల 25వ తేదీనాటి ప్రకటనకు మైనారిటీల విషయంలో తేడాకనిపిస్తున్నదని అంటున్నారు. ఈ సందర్భంలో నేను కొంత వివరించ దలచుకొన్నాను.

"ఇండియాలోని ప్రధానరాజకీయ పక్షాలు మైనారిటీల ప్రధాన హక్కులను, తదితర హక్కులను కాపాడదగు ఏర్పాట్లు జరగడానికి అంగీకరించినవి మే 25వ తేదీ ప్రకటనకు పిమ్మట అనేక ప్రధాన సంఘటనలు జరిగినవి. ప్రజాపరిషత్తు ఒక సలహా సంఘాన్ని నియమించింది. తన లక్ష్యాలను వివరిస్తూ ఒక తీర్మానం చేసింది.

"భారత దేశానికి నిర్ణయం కాదగు రాజ్యాంగ విధానంలో యావత్తు ప్రజానీకానికీ న్యాయ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన హక్కులు, సమానావకాశాలు లభించడానికి హామీలు వుండాలని ఆ తీర్మానం సూచిస్తున్నది.

"మైనారిటీలకు, కొండజాతులవారికి కూడా తగిన రక్షణలకు అవకాశమీయబడ్డింది.

"ఒక్క ముస్లిములు మినహా మిగిలిన అన్ని పక్షాలవారికి ఈ సలహాసంఘంలో ప్రాతినిధ్యం వున్నది. ముస్లిముల స్థానాలు ఇప్పటికీ ఖాళీగా వుంచబడినవి. ఈ సంఘం చేసిన సిఫారసులు అన్యాయంగావున్న వనడానికి అవకాశంలేదు.

"బ్రిటన్ వైదొలగిన పిమ్మట రాజ్యాంగవిధానంలో ఏ రక్షణలైతే మైనారిటీలకు కాగితంలో ఉదహరించబడినవో వాటిని ఆచరణలో పెట్టడం భారతీయుల విజ్ఞతపైన. రాజనీతిజ్ఞతపైన, ప్రపంచాభిప్రాయంపైన ఆధారపడివుంటుంది.

"ప్రజాపరిషత్తు ఆమోదించిన ఈ తీర్మానం అమాత్యరాయబారవర్గంచేసిన సూచనలలో ఒకటి. ఈ పరిస్థితిలో మైనారిటీల రక్షణకై మనం పీకే సంగా సాధించా మనే చెప్పవచ్చు.

గడువు నిర్ణయం

"అధికారాన్ని భారతీయులకు వశపరచే విషయంలో గడువును నిర్ణయించడం మాట. ఈ అధికారం మార్పు విషయంపైకూడా గత 20 సంవత్సరాలనుంచి తర్జన భర్జనలు జరుగుతూనే వున్నాయి. బాధ్యతను ఉపయోగించుకోదగు హక్కును వదలి పేరుకుమాత్రమే పెత్తనం చేతిలో వుంచుకొనేపద్ధతి నిర్నిమిత్తంగా కొనసాగినందువల్ల ప్రయోజనం ఏమీ వుండబోదు.

"బ్రిటిష్ ప్రభుత్వాధికారం ఇండియాలో 1948 పిమ్మట కొనసాగడం దుస్తరమనే అక్కడి బాధ్యతాయుత పదవులవారు పరిస్థితులను పూర్తిగా యోచించినమీదటనే సలహాలిచ్చారు.

"ఇటీవల కొన్ని సంవత్సరాలుగా బ్రిటన్‌లో అధికారం సాగించిన ప్రభుత్వాలు ఇండియాపట్ల అనుసరిస్తూ వచ్చిన విధానాన్ని బట్టి ఒక్క విషయం తేటపడింది.

"అధికారాన్ని పూర్తిగా భారతీయులకు వశపరచడం ఇప్పుడో ఆ తర్వాతనో జరగక తప్పదని అలా వశపరచదగు సమయం వచ్చినపుడు ఆ అధికారాన్ని స్వీకరించదగు సమర్థత భారతీయులకు వుండగలదని.

"ఈ బాధ్యతను వహించడానికి భారతీయులు అనర్హులనే వాదాన్ని మనం ఇప్పుడు ప్రారంభించలేము. ఇండియానుంచి బ్రిటిష్‌వారు వైదొలగగల గడువును నిర్ణయించడంలోని మొదటి ఉద్దేశం అధికారం మార్పుపట్ల బ్రిటిష్ చిత్తశుద్ధిని నిరూపించడం.

రెండవది, బ్రిటన్ సహాయంగాని, పెత్తనంగాని లేకుండా తమ చిక్కులను తామే పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను భారత ప్రజలు గుర్తించేటట్లు చెయ్యడం.

"ఈ తేదీ గాక మరి కొంత ఆలస్యంగా గడువును నిర్ణయించడంవల్ల మరింత పిత్తవరాజ్యాంగ వ్యవస్థను నిర్మించడానికి అవకాశం వుండబోదు."

"కొన్ని సంవత్సరాలకు పిమ్మట ఈ గడు

(మిగతా 5వ పేజీలో)

పంజాబ్ రాష్ట్రంలో రాజీ

శాసనోల్లంఘన విరమణకు లీగ్ నిర్ణయం

తీవ్ర దౌర్జన్య కృత్యాలకు శిక్షించబడినవారు వినా, మిగిలినవారి విడుదల: కొన్ని నిషేధాల రద్దు

లాహోర్, ఫిబ్రవరి 26—

పంజాబ్ ప్రభుత్వానికి, ముస్లింలీగ్‌కు రాజీకుదిరినట్లు నేటి మధ్యాహ్నం ప్రకటించబడింది.

ముప్పైనాలుగు రోజులనుంచి సాగుతున్న శాసన ధిక్కారణోద్యమాన్ని విరమించవలసిందిగా పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు నేడు ప్రకటించాడు.

రాజీ షరతుల ననుసరించి ఈ ఉద్యమం సందర్భంలో డిటెన్యూలుగా పట్టుకొనబడిన వారికేమి, విచారణలో నున్నవారికేమి, శిక్షించబడినవారికేమి విడుదలచేస్తున్నారు. ఇండియన్ పీనల్‌కోడ్ 325 సెక్షన్ క్రిందనేమి, మరింత తీవ్రదౌర్జన్య కృత్యాలను జరిపినారనే ఆరోపణలపై అదే చట్టంలోని ఇతర సెక్షనుల క్రిందనేమి అరెస్టు చేయబడినవారిని మాత్రం విడుదల చేయబోరు.

ఆ సమాధానంషరతులు క్రిందివిధంగా ఉన్నవి:—

1. బహిరంగసభలపై నిషేధం తొలగింపబడినది.

2. పంజాబు ప్రకారక్షణ ఆర్డినెన్సుస్థానే శాంతిరక్షణకుగాను అవసరమైన శాసనమును చేయవచ్చును.

3 ఈ ఉద్యమం సందర్భంలో రక్షించబడి నట్టిగాని, విచారణలోనున్నట్టిగాని ఖైదీలనందరను విడుదల చేయాలి, అయితే ఇండియను పీనల్‌కోడ్డు 325 సెక్షను క్రిందగాని, యితర తీవ్రనేరాలక్రిందగాని శిక్షింపబడినవారిని మాత్రం విడుదల చేయనక్కరలేదు.

4. ఉర్సులు, ఊరేగింపులపై నిషేధం ఉంటుంది.

ఖైదీల విడుదల

పంజాబు ప్రభుత్వానికి, ముస్లిం లీగుకు జరిగిన సమాధానం ఫలితంగా ప్రభుత్వంవారు శాసనోల్లంఘన జరిపినందుకు శిక్షింపబడి ఖైదులో ఉన్న సుమారు 15 వందల మందిని విడుదల చేస్తూ ఉత్తరువులు చేశారు.

వారు లాహోరు రాగానే బ్రహ్మాండమైన స్వాగతమీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

ఇవ్వాళ సాయంత్రానికి పంజాబులోని జెయిళ్లన్నింటినుంచి లీగ్ ఖైదీల నందరను విడుదల చేయవచ్చు.

కాసూరు సబ్‌జెయిలునుంచి లీగ్ అగ్రనాయకులగు మామ్‌డట్, మాలిక్ ఫెరోజ్‌ఖాన్‌నూన్, సర్దార్ షౌకత్‌మియాన్ ఇప్తికారుద్దీన్ ప్రభృతులను యివ్వాళ మధ్యాహ్నం విడుదల చేసినట్లు రేడియో వార్తలద్వారా తెలిసింది.

ప్రధాని ప్రకటన

పంజాబ్ ప్రధాని మాలిక్ సర్ ఖిజారహయత్ ఖాన్ తివానా ముస్లింలీగ్‌తో చేసుకున్న సమాధానంపై ఒక ప్రకటనచేస్తూ ఫిబ్రవరి 20వ తేదీని బ్రిటిష్ ప్రభుత్వంచేసిన ప్రకటనతో నూతన పరిస్థితియేర్పడినదని, అన్నిపక్షములు, మతముల నాయకులు యేకమై పంజాబ్ భవిష్యత్తును గురించి నిర్ణయించుకోవలసిన అవసర మేర్పడెనని ప్రజాశాంతి రక్షణకు అన్నిమతములవారి బాధ్యతను గుర్తించి వారు సక్రమపద్ధతు లవలంబించుటకు ఎంతవరకు వీలగునో అంతవరకు తాము నిరోధాలను తొలగింప నెంచితిమని స్పష్టంచేశారు. కొన్ని నిరోధాలు ఉంచక తప్పదన్నారు. పంజాబు బడ్జెట్ సమావేశం సమయంలో పార్టీ నాయకులను సంప్రతించి ప్రజాశాంతి రక్షణకు ఆర్డినెన్సు స్థానే ఒక చట్టాన్ని విధించే ఆలోచన చేస్తామన్నారు.

పంజాబ్‌లీగ్ అధ్యక్షుని ప్రకటన

పంజాబ్ లీగ్ అధ్యక్షుడు ఖాన్ ఆఫ్ మామ్‌డట్ ఒక ప్రకటనచేస్తూ పంజాబ్ ప్రభుత్వ ప్రకటన మూలంగా, సమాధాన ఫలితంగా శాసనోల్లంఘనోద్యమాన్ని విరమించామన్నారు.

తొలి వార్తలు

ముస్లిమ్ స్త్రీల దాడి

పంజాబ్ సెక్రెటేరియట్ భవనంవద్ద లాఠీఛార్జీ

25 మందికి గాయాలు

లాహోర్, ఫిబ్రవరి 25—

ఈ రోజు మధ్యాహ్నం పంజాబ్ సెక్రటేరియట్ దగ్గిర చేరిన ఒక గుంపుపై పోలీసువారు లాఠీ ప్రయోగం చేయగా, 25 మంది గాయపడ్డారు. బాష్పవాయు ప్రయోగం దుష్ఫలితాలకు లోనైన ఇరువురు స్త్రీలను ఆస్పత్రికి చేర్చారు.

సింధు ప్రధాని భార్య, లేడీ గులామ్ హుస్సేన్ హిదైతుల్లా నాయకత్వాన అనేకమంది ముస్లిమ్ స్త్రీలు ఊరేగుతూ వచ్చి, మూసివేసిన సెక్రటేరియట్ గేట్లపైకి ఎక్కి భవనంలో ప్రవేశించి మంత్రుల గదులముందర ప్రదర్శనాలు సాగించి, గవర్నరు కార్యాలయంపై లీగ్ పతాకం స్థాపించారు.

ఈలోగా పోలీసువచ్చి గేటుదగ్గర చేరిన గుంపుపై లాఠీప్రయోగం చేసినవి, పిమ్మట బాష్పవాయు ప్రయోగంవల్ల లోనున్న స్త్రీలను చెదరగొట్టి, లేడీ హిదైతుల్లాను, మరికొందరు యువతులను కొంతసేపు నిర్బంధనలో ఉంచారు.

ఊరేగింపుకు పూర్వం ఒక స్త్రీలసమావేశంలో లేడీ హిదైతుల్లా, బెంగాల్ శాసన సభ్యురాలు బేగమ్ హుస్సామీ ఉపన్యసించారు.

165 మంది అరెస్టు

ఈనాటి సాయంకాలం ఊరేగుతూ రెవెన్యూ శాఖామంత్రి ఇంటివద్దకు వచ్చిన వారిలో 165 మందిని పోలీసువారు అరెస్టుచేశారట.

అమృతసర్‌లో ప్రశాంతి

ఊరేగింపులు వలదని లీగ్ నాయకుని సలహా

అమృతసర్, ఫిబ్రవరి 25—

అమృతసర్‌లో కొట్లాటలు అణచివేసి సాయుధ పోలీసులను నగరం వివిధప్రాంతాలలోను కాపలాపెట్టారు.

నిన్నటిరోజు కొట్లాటలలో తీవ్రంగా గాయపడ్డ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు ఇన్‌స్పెక్టరు ప్రాణాపాయస్థితినుంచి బయటపడ్డారని ప్రకటించారు.

స్థానిక ముస్లిమ్‌లీగ్ ఉపాధ్యక్షుడు, విరాక్ టిన్‌పాల్, మునిసిపల్ కమీషనర్ జహూరిన్‌పాల్, మియాన్ అల్లావిత్తాలను నిన్నటి సంఘర్షణల సందర్భంలో అరెస్టు చేశారు.

నిన్నటిరోజున ఏర్పడ్డ తీవ్రపరిస్థితులదృష్ట్యా, ఊరేగింపులు చేయరాదని, బహిరంగసభలు మాత్రమే సాగించాలని అమృతసర్ ముస్లిమ్‌లీగ్‌వారికి పంజాబ్ లీగ్ నాయకుడు జనాబ్ మౌలానా దావూద్ ఘజ్నవీ సలహానిచ్చారు.

పంజాబ్ అలరులు: సైనిక దళాల ఉపయోగం

డిఫెన్సు సభ్యుని ప్రకటనకు వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—

పంజాబు అల్లరులను అణచుటకు సైనికులను వినియోగించుట గురించి స్టేట్‌కౌన్సిల్ సభలో లీగ్ సభ్యుడు జనాబ్ సయ్యద్ మహమ్మద్ పాషా గతవారం ప్రతిపాదించిన అడ్జర్న్‌మెంట్ తీర్మానం సందర్భంలో, తీర్మానం ప్రతిపాదించిన సభ్యుడు ఈనాటి సభలో లేనందున, తాను చేయదలచిన ప్రకటనను మరొక పర్యాయం చేస్తానని డిఫెన్సు శాఖ సభ్యుడు సర్దార్ బలదేవ్‌సింగ్ తెలిపాడు.

పంజాబ్ అసెంబ్లీ పంథిక్‌పార్టీ తీర్మానం

లాహోర్, ఫిబ్రవరి 25—

పంజాబ్ శాసనసభలో సిఖుపంథిక్ పార్టీ సభ్యులు ఈరోజున సమావేశమై, ముస్లిమ్‌లీగ్‌వారు అనుసరిస్తున్న ఉద్యమకార్యక్రమాలు మరికొంతకాలం సాగినయెడల తీవ్రమైన విషమ పరిణామాలకు కారణం కాగలవు కాబట్టి వాటిని వెంటనే పరిసమాప్తం చేయాలని ముస్లింలీగ్‌వారికి విన్నవిస్తూ తీర్మానించారు. ఉద్యమకార్యక్రమం ఇక మీదటకూడా సాగినపక్షంలో రాష్ట్రంలోని శాంతిభద్రతలకు భంగకరమైన ఈ విధానాలను అణచుటలో పంజాబ్ ప్రభుత్వంవారు గట్టిచర్యలను తీసుకోవాలని కూడా తీర్మానించారు.



ఛాయాచింట్ యెలక్ట్రో డైమండు వర్క్సు

50, మొగల్ వీధి, రంగూను

తిరుచినాపల్లి పెద్ద అంగడి వీధి మోతి శ్రీరాములు శెట్టిగారిని ఛాయాచింట్ యెలక్ట్రో డైమండు కమలములకు చెన్నరాష్ట్రంలోనూ, స్వదేశ సంస్థానాలలోనూ వ్యాపారముచేయుటకు సోల్ యేజెంటుగా నియమించియున్నాము. యుద్ధానికిపూర్వంవలెనే యికముందుకూడా ఆయనతో నేరుగా వ్యాపారం చేయడంలో మాకు యేలాటి అభ్యంతరములేదు.

రంగూన్, 7-2-47. ఛాయాచింట్ ఎలెక్ట్రో డైమండ్ వర్క్సు తరఫున (Sd) UKYAW, ప్రొప్రయిటర్.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. P.C

దైవసహాయం



స్వతంత్రంగా జీవించ నెంచేవారికి, తమమీద ఆధారపడ్డవారికి, తమదేశానికి సేవచేసేవారికి భగవంతుడు మేలుచేస్తాడు. ఆ సహాయం ఒక్క అణాయే కావచ్చు; ఒక రూపాయ కావచ్చు.

కొద్దిమొత్తములనుకూడబెట్టు విధానము మీధనాన్ని సురక్షితంగా ఉంచడానికి ఉత్తమసాధనం. అంతేకాదు, మీ ధనాన్ని ఈస్కీము వృద్ధిచేస్తుంది కూడా.

కొద్ది మొత్తములను కూడబెట్టు విధానము:

1. మీ ఖర్చును తగ్గిస్తుంది.
2. ఇన్‌ఫ్లేషనును అరికట్టుతుంది.
3. మీకు వార్ధక్యంలో ఉపకరిస్తుంది.

ధనసంచయం భద్రతను బలమును ఒనగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనండి

FAS 3B

తపాలాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమించబడిన అధికార నియుక్తులగు ఏజెంట్లవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని వీటిని సంపాదించవచ్చును.

P.N.S.O., Madras. N. S. 31.

ప్రభుత్వపు బిల్లులు ఎనిమిదింటికీ స్టేట్ కౌన్సిల్ ఆమోదం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25—

నేటి స్టేట్ కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరముల అనంతరం ఢిల్లీ అసెంబ్లీ అంగీకరించిన ప్రభుత్వపు బిల్లులు ఎనిమిది అంగీకరింపబడినవి. అవి లంచగొండితనాన్ని నిరోధించడానికి సంబంధించిన బిల్లు. 1903 ఇండియన్ ఎక్స్ప్లోజివ్స్ ఆక్టు సవరణబిల్లు. 1942 కాటన్ మార్కెట్ ఎక్స్‌ప్రెసిన్ ఆక్టు సవరణబిల్లు. 1934 ఫ్యాక్టరీస్ ఆక్టు సవరణ బిల్లు. 1890 ఇండియన్ రైల్వేసు ఆక్టు సవరణ బిల్లు. విదేశీపు మారకాలు, సెక్యూరిటీలకు సంబంధించినబిల్లు, 1934 భారత నావికాశిక్షణదళం సవరణ బిల్లు, పంచదారపై ఎక్సైజు, పన్ను వసూలుకు సంబంధించిన బిల్లు

ఆఫనిస్థాన్‌లోని భారతీయులు

రౌలట్ చట్టం, హిజరత్ ఉద్యమం కాలంలో ఆఫ్గనిస్థాన్‌కు వలసపోయిన భారతీయులు తిరిగి ఇండియాకు రావడానికి యెట్టి ప్రతిబంధకము లేదని రాజా యువరాజా దత్తాసింగ్ ప్రశ్నకు సమాధానంగా హోంశాఖ కార్యదర్శి మిస్టర్ పోర్టర్ చెప్పారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి యెందరు భారతీయులు తిరిగి వచ్చారో, ఎందరక్కడ నివసిస్తున్నారో భారత ప్రభుత్వానికి సరియైన సమాచారం తెలియదు.

కాబూల్‌నుంచి పెషావరకు రైలువేసే విషయం ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కొంతకాలం క్రిందట పత్రికలలో ప్రచురించింది తప్పితే ఆ విషయంలో ప్రభుత్వమునకు ఎక్కువ విషయాలు తెలియవని కామన్‌వెల్తు రిలేషన్సుశాఖ కార్యదర్శి మిస్టర్ ఆర్. యన్. బెనర్జీ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

స్టేట్‌కౌన్సిల్ తిరిగి ఫిబ్రవరి 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సమావేశమవుతుంది

విడదవోలు

విడదవోలులో శ్రీ పెలాల పురుషోత్తంగారిచే ప్రారంభింపబడిన డాక్టర్ కోట్నీసు మెడికల్‌హాలుకు శ్రీ బి. వి. ఎస్. ఎస్. రాజుగారు ప్రారంభోత్సవం చేశారు అల్పాహార విందు చేయబడినది.

హిందూదేశపు పేటెంటు మందులు

ఇక్వేటిక్, యుల్లోపతిక్, యూనానీ వైద్య 481 దేశీయ, విదేశీయ పేటెంటు రహస్యము—మందులందు ఏమే మిన్ని యెన్ని భాగములు కలవు మీటుల తయారు చేయబడినవో, సర్వ వివరములను వెల్లడించగల గ్రంథము పుస్తకము. వెల రు. 3-0-0

డాక్టరు జి. వి. చలపతిరావు, [illegible], P. O. గుంటూరు Dt.

4వ పేజీ తరువాయి

బ్రిటిష్ టోరీల ఆక్రోశం

వును నిర్ణయించడంవల్ల భారతరాజకీయ నాయకులలో హృదయపరివర్తనం కలగడానికి అవకాశంవుండదు. వారి హృదయపరివర్తనం కోసమే ఈ గడువు నిర్ణయించబడింది. ఇప్పటినుంచే ప్రధాన సమస్యలపై సమాధానానికి రావడానికి, వాటివివరాలను ఏర్పరించడానికి ఈ వ్యవధి చాలు

"ఇది పూర్తిగా నెరవేరకపోయినా, తాత్కాలిక ప్రభుత్వంపైనే మిగిలిన కార్య నిర్వహణ భారాన్నివుంచి, ఆధికారాన్ని ఆ తాత్కాలిక ప్రభుత్వం పరం చెయ్యడానికి బ్రిటన్‌కు వంటివ పోతుంది.

"ఈ ప్రకటన వల్ల ఇండియాలో ఆశించిన ప్రయోజనం సిద్ధించిన సూచనలు కానరావని. విరుద్ధసూచనలు తోస్తున్నవని వైకౌంట్ టెంపుల్ వుడ్ అన్నారు.

"అటువంటి విరుద్ధ సూచనలు ఏమీ కనిపించ లేదు పైగా ఈ ప్రకటనవల్ల పెక్కుమందిలో సుముఖత్వమే కానవస్తున్నది.

నెహ్రూవైఖరి

"పండిట్ నెహ్రూ ప్రకటనను పూర్తిగా పునశ్చరణ చెయ్యలేనుగాని ఆయన అన్నిటి విజంగా ప్రోత్సాహకరంగానే వున్నది. రాబోయే రాజ్యాంగ నిర్ణయంలో ముస్లిం లీగ్‌ను కూడా కూడగట్టుకోవడంలోని ప్రాధాన్యాన్ని పండిట్ నెహ్రూ, కాంగ్రెస్సుకూడా పూర్తిగా గ్రహించినట్లు నాకు తోస్తుంది.

"నాకు తెలిసినంతవరకు ముస్లిం లీగ్ ఇంతవరకు తన వైఖరిని సూచించలేదు. అయితే మా ప్రకటనను జాగ్రతగా పరిశీలిస్తే వారు కోరుతూ వచ్చిన "పాకిస్థాన్" సాధనకు కూడా అవకాశం లేకపోలేదు. (వైకౌంట్ టెంపుల్ వుడ్ సూచించినంత అవకాశం వున్నది.)"

బ్రిటిష్ ప్రకటన పరిస్థితి యథార్థ స్వరూపాన్ని గురించి భారత ప్రజలకు తెలియచెయ్యగలిగినదిగా వుండటమేగాక నవాబ్‌చేసిన ప్రకటనను లార్డ్ పెథిక్-లారెన్స్ పునరుద్ఘాటించారు.

"టైమ్సు" పత్రికలో మాజీ బెంగాల్ గవర్నర్ మిస్టర్ రిచర్డ్ కేసీ, తన పక్షానికిచెందినవ్యక్తి బ్రిటిష్ ప్రభుత్వపుర్య అనవసరంకాదనీ, అధికారం లేని బాధ్యత మాత్రమే బ్రిటన్‌పై కలదనీ, పరిస్థితిలో అంతర్యుద్ధ సూచనలు తోస్తున్నవనీ అంటూ వ్రాసిన ఒక వ్యాసాన్నికూడా పునరుద్ఘాటిస్తూ ఇలా అన్నారు:

"మిస్టర్ కేసీ ప్రకటనను చదవవలసినదని వైకౌంట్ టెంపుల్‌వుడ్‌ను నేను కోరుతున్నాను

"కామన్వెల్తులో వుండడానికి ఇండియా ఇష్టపడక, విడి పోగోరేపక్షంలో బ్రిటన్ చేయగలిగినది ఏదీ వుండబోదనే కొందరు సభ్యులు తలపోస్తున్నారు. కామన్వెల్తునుంచి వైదొలగే అభిలాషను ఇండియా ఇంతవరకూ వ్యక్తీకరించ లేదు. అట్టి సమయంవచ్చినప్పుడు పరిస్థితులను యథాతథంగా గమనించిన పిమ్మట—వైదొలగడానికే ఉద్దేశిస్తుంటే ఆ ఉద్దేశాన్ని మార్చుకొనడానికి కూడా అవకాశం వుంటుంది.

"ఇండియా కామన్వెల్తులో కలిసివున్నా, విడిపోయినా ఉభయదేశాలు సహకారపూర్వకంగా, సామరస్యపూర్వకంగా, ఉభయతారకంగా వ్యవహరించవీలు రంగాలు అనేకం వున్నాయి (ప్రభుత్వపక్ష సభ్యుల హర్షం.)

"మనం ఇక్కడ ఏ అభిప్రాయాలనైతే వెలిబుచ్చుతామో, వాటిని భారతప్రజలు అతిశ్రద్ధాసక్తులతో గమనిస్తారు. నిజానికి బ్రిటన్‌లోని లిబరల్ పక్షంవారు ఇదివరలో వహిస్తూ వచ్చిన వైఖరే భారత ప్రజలలో స్వాతంత్ర్య సంపాదనేచ్ఛను, ప్రజాస్వామిక ప్రభుత్వానురక్తిని రేకెత్తించినవి.

"ఈ కలవరమంతా సమసి, ఇండియా ఎట్టి స్వాతంత్ర్యాన్ని కోరుతున్నదో, ఎట్టి స్వాతంత్ర్యాన్ని పొందడానికి అర్హత వున్నదో దానిని పొందగలిగినప్పుడు ఇదివరలోవలెనే ఉభయదేశాల మధ్య మైత్రి, సాన్నిహిత్యం పెంపొంది పరస్పర సౌమనస్యం పొందగలదు."

సభ్యులకు విజ్ఞప్తి

పార్లమెంటులో తాము అనేమాటలను ఒకసారి గాక, రెండు మూడుసార్లు యోచించుకుని మరీ అనవలసినదని లార్డ్ పెథిక్-లారెన్స్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

తాము అనేమాటలు భారత పత్రికలలో పూర్తిగా ప్రచురించబడి, అవార్తలకు దోహదం మీయవచ్చునని, బ్రిటన్ చేసిన ప్రకటన విలువ తగ్గి పోవచ్చునని అన్నారు.

చర్చ ముగిసిన పిదప ఈ విషయాన్ని వోటుకు పెట్టడమో, మానడమో అది సభ్యులు నిర్ణయించుకోవచ్చునన్నారు.

"ఒకవేళ మీరు దీనిని వోటుకుపెట్టి ప్రభుత్వపక్షానికి వ్యతిరేకంగానే నిర్ణయించే పక్షంలో అది ప్రభుత్వ నిర్ణయం సాధించగల లక్ష్యానేర్పదుపు చెయ్యగలదు" అని కూడా ఆయన అన్నారు.

'ఇదివరకటి విధానాలకు విరుద్ధం'

ముస్టర్ ప్రభువు విమర్శ

ఇండియా మంత్రి చెప్పినది సభ్యుల సందేహానుమానులను ఏ మాత్రం కూడా నివృత్తి చెయ్య లేదని మాజీ ఇండియా ఉపమంత్రి కన్సర్వేటివ్ సభ్యుడు అయిన ముస్టర్ ప్రభువు అన్నారు.

ప్రతికూలపక్షంవారు గత గురువారం వెలిబుచ్చిన సందేహాలకు ఇండియామంత్రి ప్రకటన లేశమైనా నివృత్తిచెయ లేదని. ఏవేవో ధర్మ పన్నాలు ఏకరువుపెట్టడం తప్పితే ఇండియా ప్రభుత్వం ఏ విధంగా ఏర్పాటు కాగలదో దానిని సూచించలేదనీ, గడువు నిర్ణయం బ్రిటన్ ఇదివరలో అనుసరిస్తూవచ్చిన విధానాలకు విరుద్ధమని అన్నారు

బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనవల్లనే ఇండియాలో సమైక్యత సాధించబడిందనీ, ఇండియా చట్టంలోను, క్రిప్స్ ప్రణాళికలోను, అమెర్య ప్రణాళికలోను ఉదాహృతమైన మైనారిటీల ప్రత్యేకరక్షణ ప్రసక్తి వైట్ పేపర్‌లో లేనేలేదని. మైనారిటీ వర్గాలు తమ భవిష్యంకోసం పోరాడవలసి వుంటుందనీ, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలు లోపభూయిష్టంగావున్నవనీకూడా ముస్టర్ ప్రభువు అన్నారు.

ఎటుపొంచి ఎటువచ్చినప్పటికి భారతదేశంపై బ్రిటిష్ అధికారం ఒక్కనాటికి ఉపసంహరించుకోబడదని లార్డ్ సెల్‌బోర్న్ భావిస్తున్నట్టున్నారు. కాని, ఆయన, ఇతర ప్రతికూలపక్ష సభ్యులుకూడా భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించడానికి వుద్దేశించబడిన క్రిప్స్ ప్రతిపాదనకు అంగీకరించారన్న విషయం మరిచి పోకూడదని లార్డ్ లిస్టోవెల్ అన్నారు.

లార్డ్ సెల్‌బోర్న్: భారతరాజకీయపక్షలవారు తమలో తామొక అంగీకారానికి వచ్చినప్పుడే వారు స్వాతంత్ర్యానికి అర్హులౌతారని అమోదించాము.

లార్డ్ లిస్టోవెల్: అది నిజమే. అయితే, భారతదేశంలో మనం ఆ చంద్రార్కంగా అధికారం చలాయించాలని మీరు సూచించకూడదు. అది 1942 వ సంవత్సరంలో చేసిన ప్రతిపాదనకు విరుద్ధంగా వుంటుంది.

ప్రజాపరిషత్తు

ఉత్తమ పరిష్కార మార్గం

లార్డ్ లిస్టోవెల్ ఇంకా ఇలా అన్నారు:- "ముస్లిం లీగ్, కాంగ్రెస్‌కూడా ప్రజాపరిషత్తులో పాల్గొని దానిని విజయవంతంగా కొనసాగిస్తాయని మనం ఆశించాం. ప్రజాపరిషత్తే యీ సమస్యా పరిష్కారానికి ఉత్తమమైన మార్గం. కాని, ప్రతికూల పక్షంవారు అంటున్నట్టు ముస్లిం లీగ్ ప్రజాపరిషత్తులో చేరేవరకు వేచివుండాలని ఎదురుచూస్తే ఇక తెములదని ప్రభుత్వంవారు అభిప్రాయ పడుతున్నారు.

1948 నుంచి భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన అంతమవుతుందనడంవల్ల భారతదేశంలోని ఉభయ పక్షాలవారూ తమకున్న రాజకీయ చతురతను వినియోగించి, పరులపై ఆధారపడకుండా ఒక సమాధానానికి రావడానికి మంచి అవకాశం ఏర్పడుతుంది. భారతీయుల సమాధానం ఇంకా కుదరక పోయినా, ముందుగానే భారతదేశం ఫలానాతేదీనుంచి స్వతంత్రరాజ్యమవుతుందని ప్రకటించడానికిదే ముఖ్యకారణం. ఇంతవరకు వచ్చిన వార్తలను బట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేదెదని నిశ్చయిస్తూ మన ప్రధాని చేసిన ప్రకటనకు అక్కడి అన్ని పక్షాలవారు హర్షిస్తున్నారని తెలుస్తున్నది. నాకు తెలిసినంత మట్టుకు ఇదివరలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ఏప్రకటనకు భారతీయులింతగా తమ ఆనందామోదాలను ప్రకటించి వుండలేదు.

1948 జూన్‌తో భారతదేశానికి సర్వస్వతంత్రాధికారం చేకూరుతుందని ప్రకటించడమే బ్రిటిష్‌వారి చిత్తశుద్ధికి ప్రబల నిదర్శనం.

భారతదేశంతో మన సంబంధ బాంధవ్యాలు ఇంతటితో పోయేవికావు. భారత ప్రజల జీవనప్రమాణం హెచ్చించడంలో నైతేనేమి, వారి శాంతిభద్రతలకు భంగం కలిగినప్పుడు వారికి తగు సహాయంచెయ్యడంలో నైతేనేమి మనమిత్రత్వాన్ని నిరూపించుకోవలసివున్నది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నుండి రాజీనామా తప్పదట

(మన విలేఖరి)

అలహాబాద్ ఫిబ్రవరి 25—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యత్వానికి రాజీనామానిచ్చిన సందర్భంలో మరి నిర్ణయం తెలుపవలసిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తరం పంపినట్లు తెలుస్తుంది. దానిమీద శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రత్యుత్తరమిస్తూ తన రాజీనామాను అంగీకరించవలసిందిగా అధ్యక్షుని కోరాడట. ఆయన రాజీనామా అంగీకరింపబడుతుందని నేను ఖాయిగా చెప్పగలను.

టోకియోలో భూకంపం

స్వల్పమాత్రమే

టోకియో, ఫిబ్రవరి 25—

ఇవ్వాళఉదయం 8-15 గంటలకు టోకియోలో పెద్ద భూకంపం కలిగింది కొన్నిచోట్ల ప్రాతఃకాల భోజనం చేస్తుంటే విల్లలన్నీ పడిపోయినవట. ఇంకా దేశంలో యితరభాగాలలో యేమైనా నష్టంకలిగిందేమో తెలియలేదు.

ఈ మధ్యనే 1946 డిసెంబరు 22వ తేదీని పెద్ద భూకంపం ఉప్పెనరాగా వికోకి దెబ్బ తిన్నది. అప్పుడెంతో అనష్టం గలిగింది ఇవ్వాళ కలిగిన భూకంపం టోకియో అవాతం ప్రాంతంలో రావడాన పట్టణంలో మాత్రం పెద్దగా కంపించింది, పెద్దనష్టమేమీ కలగలేదు.

అంతటితో చర్చ రేపటికి వాయిదా వెయ్యబడింది.

లార్డ్‌సభలో ఇండియాపై చర్చను రేపు (రెండవ రోజు) లార్డ్ సైమన్ ప్రారంభిస్తారు. రేపటి చర్చలో ఇండియా మాజీ వైస్రాయి లార్డ్ హాలిఫాక్స్ ప్రభృతులు పాల్గొంటారు. లార్డ్ క్రాన్‌బోర్న్ ప్రతికూల పక్షం తరఫున చర్చను ముగిస్తారు. డొమినియన్ల మంత్రి లార్డ్ ఎడిసన్ చర్చకు సమాధానం చెబుతారు

కాన్సర్వేటివ్ పత్రిక "డెయిలీ మెయిల్" పార్లమెంటరీ విలేఖరి, లార్డ్ పెథిక్ లారెన్స్ చేసిన విజ్ఞప్తిని సంకుగొనకుండా కాన్సర్వేటివ్ ప్రభువులు తమ సవరణను వోటుకుపెట్టించాలనే చూస్తున్నారని వ్రాస్తున్నారు.

నూతన మార్గం కలదా?

కన్సర్వేటివ్ సభ్యుడు శాలిస్‌బరీ ప్రభువు మాట్లాడుతూ, పండిట్ నెహ్రూ, మిస్టర్ జిన్నాలు సమాధానపడజాలరని, అటువంటప్పుడు లార్డ్ మౌంట్ బాటెన్ చెయ్యగలదేమీ లేదని అన్నారు "మౌంట్ బాటెన్ ప్రయత్నాలు విఫలమైన పక్షంలో, మనకొక కొత్తమార్గానికై అప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నవని మనం అనుకోవలెనా?" అని అడిగారు

స్వతంత్ర కార్మికపక్షం సభ్యుడు లార్డ్ డార్వెన్, శాలిస్బరీని విమర్శిస్తూ, కార్మిక ప్రభుత్వం రాజనీతి దక్షతకు వైట్ పేపర్ తార్కాణమన్నారు. ఇండియాలో హిందూ ముస్లిముల మధ్య సహకారం నెలకొంటున్నదన్నారు

వైట్‌పేపర్‌ను పండిట్ నెహ్రూ ఆమోదించడం ప్రసక్తి తెచ్చి, అధికారం మార్పునకు గడువుపెట్టడం బ్రిటిష్ చిత్తశుద్ధికి ఉత్తమ తార్కాణంగా వుండగలదన్నారు.

బ్రిటిష్ విమానదళాధ్యక్షుడుగా ఇండియాలో చాలా సంవత్సరాలు పనిచేసి, న్యూజీలాండ్ గవర్నర్-జనరల్‌గా పనిచేసిన లార్డ్ నెవాల్ బ్రిటిష్ ప్రతిపాదనలను విమర్శించారు ఇండియా నుంచి బ్రిటన్ బుట్టచెట్ట ఎత్తుకుని వైదొలగుతుందని దీని అర్థమా అన్నారు.

భారతదేశంలో ఈ ప్రతిపాదనల ఫలితంగా అంతర్యుద్ధం చూడగలమని సెల్‌బోర్న్ ప్రభువు (కన్సర్వేటివ్) విమర్శించారు.

లార్డ్ లిస్టోవెల్ సమాధానమిస్తూ యిలా అన్నారు:

"ప్రభుత్వాధికారాన్ని భారతీయులకు మార్చడమంటే ఇండియాను కాళీచేసి రాగలమని కాదు. ఇక జరగనున్నది అధికారం మార్పుగాని, ఇండియాను కాళీచెయ్యడం కాదు.

"ఈ మార్పు రాజకీయమైనదిగాని, సైనికమైనదికాదు."

ప్రతిపక్షనాయకుడు లార్డ్ క్రాన్‌బోర్న్ అడ్డువచ్చి యిలా అన్నారు:

"ఇండియానుంచి వైదొలగడం కాకపోతే, అధికారం మార్పడం అంటే అర్థమేమిటి? ఇండియాలో బ్రిటిష్ సైన్యం, సివిల్ వుద్యోగులు వుంటారా? సభవారికి ఇది అర్థం కాకుండా వున్నదనుకుంటాను.

లిస్టోవెల్: ప్రధానమైన ఈ విషయంలో లార్డ్ క్రాన్‌బోర్న్ అడిగిన విషయాలకన్నింటికీ నేను వివరంగా సమాధానమివ్వడం సముచితం కాదు.

క్రాన్‌బోర్న్: లార్డ్ లిస్టోవెల్ వీటికన్నింటికీ సమాధాన మివ్వలేకపోతే అర్థం చేసుకోగలము. పోనీ లార్డ్ పెథిక్-లారెన్స్ సమాధాన మివ్వగలరా?

పెథిక్-లారెన్స్ మొదటి వరుసలో వుండి నప్పటికి పలకలేదు

ఈ ప్రశ్నలకు రేపు సమాధానం రాగలదని లిస్టోవెల్ అన్నారు.

కన్సర్వేటివ్‌లమధ్య అసంతృప్తితో గుసగుసలు బయలుదేరాయి. ఆయినా లిస్టోవెల్ ఇలా అన్నారు:

భారతదేశంనుంచి వైదొలగడమంటే శత్రుదేశంనుంచి వైదొలగడంకాదు. కాని, ఇంతకు ముందు ఎన్నడూ లేనంతగా మనపట్ల ఆదరాభిమానాలు కలిగివున్న భారత ప్రజలకు అధికారాన్ని మార్చడమనే దానిఅర్థం"

భారత సైన్యంలో గూర్ఖాసైనికులకు సాధ్యమైనంత ఎక్కువ ఆదరణవుండేటట్లు బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించగలదనికూడా ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జిన్నా ప్రతిబంధకం

భారత స్వాతంత్ర్య సమైక్యతల సాధనలో

'న్యూయార్క్ టైమ్స్' తీవ్రవిమర్శ

("ఆంధ్ర పత్రిక" వాషింగ్టన్ విలేఖరి స్పెషలిస్టు)

న్యూయార్క్, ఫిబ్రవరి 24—

భారతీయ సమైక్యతపట్ల అలక్ష్యవైఖరిని వహిస్తున్న జనాబ్ జిన్నాను 'న్యూయార్క్ టైమ్సు' పత్రికేముందుగా దుయ్యబట్టింది ముస్లిం లీగ్ నాయకుడు సహాయనిరాకరణపై చేసిన ప్రకటనను ఉదహరిస్తూ, తీవ్రమైన సంపాదకీయవ్యాసం వ్రాసింది.

పాకిస్థాన్‌కోసం జనాబ్ జిన్నా సాగిస్తున్న వాదం మతంపేరిట కల్లోలం సాగిస్తున్న వర్గాలను పోటీ ప్రభుత్వంకోసం ఆందోళన చెయ్యగల వర్గాలుగా మార్చివేయడానికి తోడ్పడడమేగాక, స్వాతంత్ర్య సమైక్యతా సాధన మార్గంలో యథాప్రకారం ప్రతిబంధకాలను కల్పిస్తూవుంది అన్నది.

ఇంతవరకు "టైమ్సు" పాకిస్థాన్ వాదంపట్ల ఇంత తీవ్రంగా సంపాదకీయం వ్రాసివుండక పోవడంవల్ల, పండిట్ నెహ్రూ లీగ్‌పట్ల చూపుతూ వచ్చిన సహృదయత కారణంగా అమెరికన్ ప్రజాభిప్రాయంకూడా మారినట్లే ఈ సంపాదకీయాన్నిబట్టి గ్రహించవలసివున్నది

ఇండియా పురోభివృద్ధికి జిన్నా అవరోధం

ముస్లింలీగ్‌కే ముప్పు కాగలదట

లండన్ 'టైమ్స్' వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 25—

తాము ఇటువంటి కలిగించగల అవరోధాలమూలంగా మొత్తంమీద ఇండియాకు కలగగల చెరుపుకంటె తమకే ఎక్కువ చెరుపు కలగగలదని జనాబ్ జిన్నా, ముస్లింలీగ్‌లు గ్రహించడం అవసరమని లండన్ "టైమ్సు" పత్రిక పండిట్ నెహ్రూ శనివారంనాడు చేసిన ప్రకటనపై తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

పండిట్ నెహ్రూ తన ప్రకటనలో బ్రిటిష్ ప్రకటన ఆంతర్యాన్ని భారత ప్రజలకు స్పష్టీకరించ ప్రయత్నించడమే గాక బ్రిటన్ నిష్కాపట్యాన్ని ప్రశంసించడంవల్ల ఆయనకు, తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్ సభ్యులకు మొత్తం మీద కాంగ్రెస్‌కు బ్రిటిష్ ప్రకటనపట్ల మొత్తంమీద కలిగిన వైఖరి సూచన అవుతున్నదనీకూడా వ్రాసింది.

లీగ్‌తో సమాధానానికి కాంగ్రెస్ చెయ్యదగు కొత్త ప్రతిపాదనలను జనాబ్ జిన్నా తిరస్కరించే పక్షంలో దేశంలో మెజారిటీగల హిందువుల పరిపాలనాధికారమే కొనసాగాలని వాదించే వర్గాలనే ఆతడు బలపరచినట్లు కాగలదని కూడా "టైమ్సు" తన సంపాదకీయ వ్యాసంలో ప్రకటించింది.

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు పక్షం

కార్యవర్గ సమావేశం చర్చలు

కాన్పూరు, ఫిబ్రవరి 25—

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ కార్యవర్గం నేడు రెండుసార్లు సమావేశమై సంస్థ [illegible] విషయాలను గురించి చర్చించింది. తిరిగి రేపు సమావేశమవుతారు. కార్యవర్గ సభ్యులలో శ్రీమతి కమలాదేవి, అచ్యుత్‌పట్వర్ధన్, జయప్రకాశ్ నారాయణ్, పురుషోత్తమదాస్ త్రికందాస్, యస్. ఎం. గోరె, అశోకమెహతా, డాక్టర్ రామమనోహర లోహియా, ఆచార్య నరేంద్రదేవ, హరిహరనాథశాస్త్రి, మోహన్‌లాల్‌గౌతం, ముఫ్తి అహమ్మద్దీన్, గంగాశరణ్‌సింగ్, బసవర్‌సింగ్, రామనందన మిశ్ర, సురేంద్రదత్, శివనాథ బెనర్జీ, ఫరీదుల్‌హక్ అన్సారీ, అగస్టార్ బగడీ, యస్. ఆర్. సుబ్రహ్మణ్యన్, గారలు హాజరైనారు.

ప్రత్యేకాహ్వానంమీద శ్రీమతి కుర్షీద్ బెన్ నౌరోజీ, సురేశదేశాయి, డాక్టర్ కే. బి. మీనన్, గోవింద మజుందార్, కే. కే. మీనన్ గారలు హాజరైనారు

నిన్న జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షతను కార్యవర్గం సమావేశమై వారు అనుసరించదగు కార్యవిధానాన్ని గురించి చర్చించారు.

అఖిలభారత కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సమావేశమై యిప్పటికి 9 యేండ్లయినది. నాటికి నేడు తిరిగి సమావేశమవుతున్నది. ఈ సమావేశంలో సోషలిస్టు ఆదర్శంతో విస్పష్టంగా పనిజేయుగోరు ప్రధానికుల కార్యవిధానాన్ని గురించి మార్పులు చేయవలసిన అవసరాన్నిగురించి చర్చిస్తారు.

దేశంలో పారిశ్రామికుల అసహ్యాన్ని ఎదుర్కొనవలసి వున్నదనీ, సోషలిస్టుమార్గాల సంపూర్ణ నిర్మాణం కావలెననే అభిప్రాయం ప్రజలలో వ్యాప్తంగా ఉన్నదని దానికి యేవిధంగా రాజకీయ ప్రాముఖ్యం కలిగేటట్లు చేయదగునో ఆలోచనీయాంశమని ఒక సోషలిస్టు కార్యవర్గ సభ్యుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

చైనీస్ కమ్యూనిస్టు సేనల విజయం

చాంగ్ చున్ ప్రాంతంలో

నాన్‌కింగ్, ఫిబ్రవరి 25—

చాంగ్‌చున్‌కు ఉత్తరంగా 60 మైళ్ళదూరంలోని చైనీస్ ప్రభుత్వ కేంద్రం [illegible]లోనికి చైనీస్ కమ్యూనిస్టు సేనలు 20,000 మంది చొచ్చుకుపోయాయని నేడు ప్రకటించిన ప్రభుత్వ అర్థాధికార వార్తలు తెలుపుతున్నవి

మంచూరియాలోని లైషూ పోషాన్ పట్టణాల దగ్గర కూడా చైనీస్ ప్రభుత్వ కమ్యూనిస్టు బలాల మధ్య తీవ్రపోరాటం, రేగుతున్నదని తెలుస్తున్నది.

ప్రజాస్వామిక విధానం ఏమిటి?

శ్రీ వెంకట్రావు, కాశేశ్వరరావుగార్లకు విశ్వనాథంగారి జవాబు

మద్రాసు, ఫిబ్రవరి 25—

మద్రాసు ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ విధంగా నేడొక ప్రకటన చేశారు:

"శ్రీ కళా వెంకట్రావు, అయ్యదేవర కాళేశ్వరరావుగారలు ఇటీవల చేసిన రెండు ప్రకటనలు నేను చూశాను. వీరిరువురు ఒకప్పుడు నా సహచరులే నేడు ప్రధాని ప్రకాశంగారు ఆంధ్రరాష్ట్రంలో పర్యటన చేస్తున్నందుకు వారు చాలా కోపంగా వున్నారు. ఇది పరిపాలనలో పెద్ద లోపమని వీరిరువురి అభిప్రాయం.

"ప్రధాని ప్రకాశంగారు, ఆయన మంత్రివర్గం అనుసరిస్తున్న కార్యక్రమాన్ని తాను సర్వవిధాల ప్రోత్సహిస్తున్నానని వెంకట్రావుగారు అంటున్నారు. పరిపాలనావిధానం తమకు ఆమోదకరంగా లేదని వారు పేర్కొంటున్నారు.

"ఆ విధానా లెట్టివిఅయినా, వాటినిగురించి ఇంతవరకు ఒక్కసారిఅయినా ప్రధాని ప్రకాశంగారితో శ్రీ వెంకట్రావుగారు సంభాషించడానికి పోనీ, తమతో మాట్లాడడానికి శ్రీ వెంకట్రావుగారు వస్తే, వీలులేదని ఎప్పుడైనా శ్రీ ప్రకాశంగారు నిరాకరించడం జరిగిందా? అలాంటిది ఇంతవరకు ఏమీ జరుగలేదు.

"శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్యానికి గల కారణాలను బహిరంగంగా తాము చర్చించజాలమని శ్రీ కాశేశ్వరరావు, శ్రీ వెంకట్రావుగార లిరువురూ వివరించారు. ఇంతకాలం వీ రేమి చేస్తున్నారని ఎవరైనా ఆశ్చర్యపడకపోరా? ఏమైనా ఈ సంగతులు బహిరంగంగా చర్చించవలసిందని వారి నెవ్వరూ కోరలేదు.

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభను జరుపవలసిందిగా శ్రీ ప్రకాశంగారికి నోటీసు ఇచ్చినపుడు, వారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనకు గల కారణాలను ఎందుకు వివరించలేదని కోరడం జరిగింది. విశ్వాసరాహిత్య ప్రతిపాదనకు సుముఖంగా సంతకాలు చేసిన వారి జాబితాను కూడా ప్రకాశంగారి కెందుకు కివ్వలేదని ప్రశ్నించాం. వారు నిష్కాపట్యంతో కాంగ్రెసుపార్టీని సమావేశపరచవలసిందని కోరివున్నట్టయితే, పై విధంగా వారు చేసివుండవలసింది.

"జిల్లాకమిటీల సభ్యులజాబితా, అడ్‌హాక్ కమిటీల సభ్యులజాబితా, ప్రజాపరిషత్తు సభ్యుల (మద్రాసు) జాబితా, విశ్వవిద్యాలయ సెనేటులకు అసెంబ్లీనుంచి ఎన్నికయైన సభ్యుల జాబితా, పారిశ్రామికసంఘం జాబితా. ఈ మొదలైన వానిని పరిశీలించినట్లయితే, ప్రధానిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనకు సుముఖంగా సంతకాలు పెట్టినవారిలో చాలామంది పేర్లు కనపడగలవని వీరిరువురు, ప్రజలుకూడా తెలుసుకోవాలి.

"ఇప్పటికీ తమకు ప్రకాశంగారిపై విశ్వాసం లేదని వారంటుంటే ప్రాబల్యానికై పెనుగులాటలో ఇంగిత జ్ఞానం లేకుండా వారు వ్యవహరిస్తున్నారని, ఇటీవల రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ప్రయోగించినట్టుగా (అలహాబాదు ఉపన్యాసం) ముఖాలను ఏర్పాటుచేస్తున్నారని ఎవరైనా అనుకొనవలసివస్తుంది.

"ఇప్పుడు అప్రస్తుత విషయాలను చర్చించవలసిన అవసరం లేదని శ్రీ కాశేశ్వరరావు సుబోధిస్తారు. అయితే, వారు క్రిందటి సంవత్సరం జరిగిన పార్టీ నాయకుని ఎన్నిక సంగతి విస్మరించినట్టు వున్నారు శ్రీ ప్రకాశంగారు తన "గొంతెమ్మకోర్కెల"ను నెరవేర్పక పోవడంవల్ల అప్పటినుంచి శ్రీ కాశేశ్వరరావుగారు ఈ విధానానికి దిగారని అనుకుంటున్నాను.

"ఉపసంఘాన్ని (ఈ కాంగ్రెస్ పార్టీ వర్గాల విషయమై విచారణ ఉపసంఘం) నియమించడంలో శ్రీ ప్రకాశంగారు అవలంబించిన విధానం అనుచితమని కూడా విమర్శించడం జరుగుతున్నది. ఈ ఉపసంఘం నియమావళిపై ఈ స్నేహితు లిరువురు చేసిన వ్యాఖ్యానం పెడదారికి దోవతీస్తున్నది.

"ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన పిదపనే ఈ ఉపసంఘాన్ని శ్రీ ప్రకాశంగారు నియమించారు. ఈ ఉపసంఘాన్ని నియమించే ముందు ఆ రోజున (ఫిబ్రవరి 19 వ తేదీన) మద్రాసులోవున్న మంత్రులందరితోను ప్రకాశంగారు సమాలోచనలు జరిపారు. కాంగ్రెసుపార్టీలో వర్గాల సంస్థాపనవిషయమై విచారణచేసి, వీటిని నిరోధించడానికై సూచనలుచేయడం, పరిపాలన సామరస్యంగా సాగడానికి సలహాలివ్వడం మాత్రమే ఈ ఉపసంఘం కార్యక్రమం. నిజానికి ఇదే ఈ ఉపసంఘం ప్రధాన కార్యక్రమం.

"వీరిరువురు (వెంకట్రావు, కాశేశ్వరరావు గార్లు) ప్రజాస్వామిక విధానాన్నిగురించి ముచ్చటించారు. ఈ మాటను ఉపయోగించడానికి నిజానికి వారికి అర్హత లేనేలేదు. వీరిరువురు ఏ నియోజక వర్గాలనుంచి అసెంబ్లీకి ఎన్నిక అయినారో, ఆ నియోజకవర్గాలలో ప్రధాని ప్రకాశంగారిపై సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ అనేక తీర్మానాలు చూపుతున్న సంగతి వీరిరువురికి తెలిసే వుంటాది. వీరిరువురుగాని, వీరితోపాటు సంతకాలు చేసినవారుగాని, ప్రజల అభిప్రాయప్రకారం వ్యవహరించడం లేదని స్పష్టంగా తేలింది

"ప్రజాస్వామిక విధానంలో అత్యంత ప్రధానమైన సూత్రం వీరికి తెలిసివుంటే ప్రజాభిప్రాయం ప్రకారం వీరు నడుచుకొనడం అవశ్యకరం.

"ఒకవేళ కొందరు వ్యక్తులకు ప్రకాశంగారిలో విశ్వాసం లేకపోతే, ఈ విషయంలో ఓటర్ల అభిప్రాయాన్ని తీసుకోవడం అత్యవసరం"

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు సమావేశం

ఈ నెల 27 వ తేదీని మద్రాసులో

నరసాపురం, ఫిబ్రవరి 25—

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెస్ అత్యవసర సమావేశం ఈ నెల 27 వ తేదీ మధ్యాహ్నం మూడుగంటలకు మద్రాసులో, నెంబరు [illegible] వీధిలో సమావేశమవుతుంది. అందరు సభ్యురాండ్రు తప్పక హాజరుకావాలని మహిళా కాంగ్రెస్ కార్యదర్శిని, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు ప్రకటిస్తున్నారు.

క్షమించండి!

పిల్లలకు కూడా! "అంతఃపరిశుభ్రతయే ఆరోగ్యానికి ప్రధానం!"

ఆదర్శ విరేచన సాధనం

"అంతః పరిశుభ్రతయే ఆరోగ్యానికి ప్రధానం" అనే సూక్ష్మ సూత్రాన్ని చిన్నతనంలోనే నేర్చుకోవచ్చు. ఇది పిల్లలకు ప్రియమైన ఆరోగ్య పానీయం. సేవించిన ప్రతి గ్లాసూ సురక్షితంగా, సమగ్రంగా, మృదువుగా అంతఃపరిశుభ్రత చేకూర్చుతుంది. అలవాటైపోదు. కొద్దిమోతాదే చాలు.

మొదట.... ఆండ్రూస్ నోటిని శుభ్రపరుస్తుంది. తరవాత .... జీర్ణకోశంలోకి వెళ్ళి, ఆమ్లాన్ని పోగొట్టును. పిదప .... యకృత్తును సరిచేసి, పైత్యాన్ని పోగొట్టును. తుదకు .... ప్రేగులను శుద్ధిపరిచి, విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తపువేడి తగ్గించి, శుద్ధి చేస్తుంది.

ANDREWS

టిన్నులు, బొట్టిళ్లలో ఎల్లచోట్ల లభిస్తుంది.

చలవచేసి — ఉల్లాసం — చురుకుతనం కలిగిస్తుంది 101A

దిమెట్రోపోలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(హెడ్డాఫీసు : కలకత్తా)

తనతోపాటు స్థాపితమైనవాటిలో అత్యంత పురోభివృద్ధి నందిన జీవిత భీమాసంస్థ

కొత్త వ్యాపారం 1946 లో పూర్తిచేసినది	3 కోట్ల 52 లక్షలు పైగా
జీవిత భీమా నిధి 31-12-45 నాటికి	రు. 66 లక్షలు పైగా
ప్రీమియం రాబడి 31-12-45 నాటికి	రు. 33 లక్షలు పైగా

దినదినాభివృద్ధి పొందుతున్న ఈ జీవిత భీమాసంస్థకు ఆకర్షణీయమైన షరతులపై ఏజెంట్లు కావాలి.

మద్రాసు బ్రాంచి:

52-53, తంబు చెట్టి వీధి — జి. టి. మద్రాసు

బెజవాడ సబ్ ఆఫీసు: 17/114, స్వామి స్ట్రీట్, గాంధీనగర్, బెజవాడ

మధుర సబ్ ఆఫీసు: 28, వందపేట వీధి, మధుర

హాలేరిన

అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్తవిరోచనాలు, వాంతులు జబ్బుపడ్డప్పుడు జ్వరం వీటిని తగ్గించును.

అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి

ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా "క్యాప్సినాల్" పనిచేస్తుంది. దగ్గులు, రొంపలు, ఇన్ఫ్లుయెన్జా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.

6 మాత్రలు గల ప్యాకెట్ 4 అణాలు.

4 ప్యాకెట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్నిషాపులలోనూ దొరకును

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

చిక్‌పేట - బెంగుళూరుసిటీ

స్టాకిస్టులు:—

సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. సెంట్రల్ స్టోర్స్, కదిరి. అబ్దుల్ [illegible] సాహెబ్ అండ్ సన్స్, తాడిపత్రి. [illegible] కాఫీ వర్క్స్, కడప.

T.A.S. రత్నం

మదరాసు నశ్యం

కారం, వాసన, గుణం కలది

పోస్టుబాక్సు నెం. 1151, త్యాకలపేట, మదరాసు.

ప్రకటన

మా ఆంధ్రపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల విక్రయానికి అనకాపల్లిలో ఏజెంటుకావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

"Break Pills" దిగంబర మునిపుంగవులచే కనిపెట్టబడినది. రస విషాదులు చేర్చక, కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో మునులతపము లోకములో లేకుండి చేయుటకు వీర్యపతనత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు సీసా రు. 5/- డాక్టర్ ఎ. కనకరాజు, చికాకోలు.

ఉబ్బసం-శ్వాసకాస కఫం కరిగిపోతుంది.

దగ్గు, ఊపిరినొప్పి పోతుంది

దగ్గు, గురక, ఊపిరినొప్పితో బాధపడుతున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును రాత్రులు హాయిగా నిద్రపట్టుతుంది. పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు రుచియున్నప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) టెబ్లెట్లు సేవిస్తే, ఇదివరలో మీరు ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికి, ఉచితంగా ఆ బాధ నివారణ కాగలదు మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు ఏర్పడగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని హామీ. గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి అది మీకు హామీ నిస్తుంది ఉబ్బసాన్ని శ్వాసకాసను [illegible]

Mendaco

మెండాకో

Ad. No. B. D. 10/2

బాపులకు కోటిన్నర రూపాయలు మంజూరు

1947 లో మద్రాసు ప్రభుత్వంవారి ప్రణాళిక

బొబ్బిలి, ఫిబ్రవరి 21— శ్రీ కరంత్‌గారు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ లింగరాజుగారితో సాయంకాలం ఇక్కడికి నేటిమధ్యాహ్నం వచ్చారు. వారికి పౌరులు గొప్ప స్వాగతమిచ్చారు. వారికి సమర్పింపబడినసన్మానపత్రాలలో బొంగుమార్కెట్టులు, కంట్రోలువిధానం పోవాలని తెలియజేయబడింది. ఇరిగేషన్‌ప్రాజెక్టు ఆవశ్యకతను గురించి వివరంగా చెప్పబడినది. విశాఖజిల్లా విభజన కూడదని తెలియజేయబడినది.

శ్రీ కరంత్‌గారు సమాధానం చెబుతూ యిలా అన్నారు:

"ప్రస్తుత మంత్రివర్గంలో మీకు గల విశ్వాసానికి మేము కృతజ్ఞులం. అన్ని రాష్ట్రాలలోకీ మద్రాసు రాష్ట్రమే ముందంజవేస్తున్నది. ఈ పదినెలలలో మద్రాసు ప్రభుత్వం చేసిన ఘన కార్యాలకు నేను చాలా గర్వపడుతున్నాను. త్వరలో జమిందారీ బిల్లు ప్రవేశ పెట్టబడగలదు. మేమే ప్రణాళికను ప్రవేశపెట్టినా, సామాన్య ప్రజనే మనస్సులో పెట్టుకుంటాం. నూతన సౌకర్యంకోసం ప్రభుత్వంవారు ఈ సంవత్సరం ఒకటిన్నరకోట్ల రూపాయలను వెచ్చించ నిశ్చయించుకున్నారు.

"ప్రతి శాసనసభ్యుడు మంత్రికాలేడు. అధికారం స్వీకరించిన నాటినుంచి మమ్ము పరీక్షించడం తలచుకుంటే, పసిబిడ్డలు విత్తనంనాటిన నాటినుంచి చెట్టు ఎంతవరకు ఎదిగిందోనని నేలను త్రవ్విచూస్తున్న సంగతి జ్ఞాపకానికి వస్తున్నది. ఒకసారి నాయకుని ఎన్నుకున్న తర్వాత ఆయనతో సహకరించడమే కర్తవ్యం."

టెక్కలిలో

టెక్కలి, ఫిబ్రవరి 23— శ్రీ కరంత్‌గారు, శ్రీ లింగరాజు (పార్లమెంటరీ కార్యదర్శి), కుమారస్వామి (ఎమ్. ఎల్. ఎ.) గార్లతోను, మిస్టర్ రహమాన్ (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు) తోను, తదితరులతోను నిన్న ఉదయం శ్రీకాకుళం వచ్చారు. మధ్యాహ్నం శ్రీ కరంత్‌గారు తన అనుచర బృందంతో నరసన్నపేట, కోటబొమ్మాళి, టెక్కలి, పలాసాలకు వెళ్ళారు.

శ్రీ కరంత్‌గారు, తనకు సమర్పింపబడిన సన్మానపత్రాలకు సమాధానమిస్తూ యిలా అన్నారు:

"గత పదిమాసాలలో మేము ప్రజాక్షేమకరములయిన కార్యాలనెన్నిటినో తలపెట్టినాము. మాకు ప్రజాబలమున్నదని తెలుసు. స్వలాభంతో కొందరు ప్రతిపాదిస్తున్న విశ్వాసరాహిత్య తీర్మానానికి మేము ఎంతమాత్రం బెదిరిపోము. క్రమశిక్షణ, కట్టుబాట్లు లేకపోవడంవల్ల యిటువంటి వైపరీత్యాలు పుడుతున్నవి"

ఇండియాకు కాటక ప్రమాదం తప్పినట్టే

గోధుమలకు మాత్రం కొంత కొరత ఏర్పడవచ్చు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— "దేశంలో ఆహారధాన్యాలు విస్తృతమైన రేషనింగ్ విధానంద్వారా సరఫరా చెయ్యబడుతున్నందువల్లను, ఇటీవలనే పంటలు అందిరావడంవల్లను ప్రమాదానికి కాటక భయంలేదని నేటిఉదయం ఢిల్లీ అసెంబ్లీలో మిస్టర్ అహమ్మద్ జాఫర్ అడిగిన ప్రశ్నకు ఆహారశాఖా కార్యదర్శి శ్రీ కె ఎల్. పంజాబీ తెలియజేశారు. ఆత డింకా ఇలా అన్నారు: "ఇంకా కొన్ని వారాలపాటు గోధుమరేషన్ పరిమాణం మాత్రం తక్కువగానే వుంచవలసి వుంటుంది. గోధుమ ప్రధాన ఆహారంగా వుపయోగించే ప్రదేశాలన్నీ గోధుమ కొరతవల్ల ఇబ్బందిపడవలసి వస్తుంది. మొత్తంమీద ప్రస్తుతం దేశంలోవున్న ఆహారధాన్యాల నిల్వలను, విదేశాలనుంచి వస్తాయని ఎదురుచూసే దిగుమతులనుబట్టి చూస్తే 1947 వ సంవత్సరం మొదటి మూడునెలలు క్లిష్టంగానే వుంటాయి.

మన రైలుబళ్ళలో ఇక మూడే తరగతులు

మొదటి తరగతి సౌకర్యాలు ఎత్తివేస్తారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— నేడు ఢిల్లీ అసెంబ్లీ సమావేశంలో మిస్టర్ ఇసాక్ సేత్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రైల్వే శాఖాసభ్యుడు డాక్టర్ జాన్ మత్థయ్, ప్రస్తుతం రైలు బండ్లలో వుంటున్న నాలుగు తరగతులకు (మొదటి, రెండవ, ఇంటర్, మూడవతరగతులు) బదులుగా ఇకముందు ఇంటర్ తరగతిని ఎత్తివేసి ఒకటి, రెండు, మూడు తరగతులు మాత్రమే వుంచడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, సౌకర్యాల విషయంలో ఈ ఒకటి, రెండు, మూడు తరగతులు ప్రస్తుతం వున్న రెండవతరగతి, ఇంటర్, మూడవతరగతి పెట్టెలను పోలివుంటాయని తెలియజేశారు. బ్రాంచి లైనులపై తిరిగే బండ్లలో ఇకముందునుంచి స్పెషల్ తరగతి, జనరల్‌తరగతి అనబడే రెండు తరగతులు మాత్రమే వుంచడానికి, మొత్తంమీద ప్రస్తుతం వున్న మొదటితరగతి బండ్లలో లభించే సౌకర్యాలను ఎత్తివెయ్యడానికి నిశ్చయింపబడిందని కూడా ఆయన తెలియజేశారు.

బొబ్బిలి - సాలూరు రైల్వేలైను

పునరుద్ధరిస్తామని రైల్వే సభ్యుని హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— బెంగాల్-నాగపూరు రైల్వేలోని బొబ్బిలి-సాలూరు బ్రాంచి లైను పునరుద్ధరించవలెనని రైల్వే సభ్యుడు డాక్టర్ జాన్‌మత్థయ్ వద్దకు న్యాయపతి నారాయణమూర్తిగారు, కే. వెంకటనారాయణగారు (సాలూరు) రాయబారంపోయి ఒక మెమొరాండం అందజేశారు.

దానిని రైల్వే సభ్యుడు ప్రత్యుత్తరమిస్తూ, యుద్ధకాలంలో తీసివేసిన రైల్వేలైనులను తిరిగి వేయవలెననే తమ ఉద్దేశమనీ, అయితే లాభకరంగా ఉండనివాటిని మాత్రం వదలివేస్తారని చెప్పారు. బొబ్బిలి-సాలూరు రైల్వేలైను విషయంలో ఆలోచిస్తామని హామీ నిచ్చారు.

మూడవ తరగతి రైలు ప్రయాణీకులకు సౌకర్యాలు

వీలుపడితే మరొక కోటి వెచ్చిస్తారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— నేడు ఢిల్లీఅసెంబ్లీలో రైల్వే మాంద్య సందర్భంలో మిస్టర్ అహమ్మద్ జాఫర్ (లీగ్) ప్రతిపాదించిన కోత తీర్మానానికి ప్రత్యుత్తరమిస్తూ డాక్టర్ మత్థయ్ (రైల్వే సభ్యుడు) మూడవ తరగతి ప్రయాణీకుల సౌకర్యాలు ఎక్కువ చేయడానికిగాను వచ్చే సంవత్సరం సాధ్యమైతే మరి ఒక కోటి రూపాయలు ఖర్చుచేయడానికి సంసిద్ధంగా మున్నారని ప్రకటించాడు. రైల్వేబడ్జెట్‌లో ప్రస్తుతం అందుకుగాను ఒక కోటిరూపాయలు ప్రత్యేకించబడేవున్నవి. ఈ కోత ఉపపాదనను అమ్ముస్వామి నాధన్, సి. పి. లాసన్, మహమ్మద్ నౌమన్, డాక్టర్ సోలంకి ప్రభృతులు బలపరిచారు. రైళ్లు, క్రిక్కిరిసి ఉంటవని, ఆలస్యంగా వస్తూవుంటవని, పరిశుభ్రంగా ఉండవని, లంచగొండితనం ఉందన్ని, ప్రయాణీకులపట్ల రైల్వే ఉద్యోగులు అసభ్యంగా ప్రవర్తిస్తారని, మూడవ తరగతి ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు చేయవలెనని యీ ఉపపాదనపై మాట్లాడిన వారందరు సూచించారు

చర్చ జరిగినతరువాత ఆ ఉపపాదన ఉపసంహరించుకోబడింది.

డాక్టర్ మత్థయ్ చర్చకు సమాధానమిస్తూ ఈ సభలో చర్చనుబట్టి రైల్వే ప్రయాణీకుల సౌకర్యంకోసం అదివరలో సూచించిన(?) కోటిరూపాయలను ఎక్కువచేయవలసిన విషయం ఆలోచిస్తున్నట్లు, యీ సంవత్సరం మరి ఒక కోటి రూపాయలు ఖర్చు చేయడానికి సాధ్యమయ్యే ఆలోచన చేస్తామని చెప్పగా సభవారు హర్షించారు

"మూడవ తరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు చేయడంలో టిక్కెట్లు కొనుక్కోడానికి, స్టేషన్లలో నిలవఉండడానికి, మంచినీటి వసతులు మున్నగునవి ఎక్కువచేయ ఉద్దేశింపబడినవి. ఇవన్నీ చేస్తాము కాని అన్నింటికన్న ముఖ్యమైన విషయం మూడవతరగతి ప్రయాణీకులకు రైల్లో ఎక్కేటప్పుడు, టిక్కెట్లు కొనుక్కొనేటప్పుడు తగిన మనిషి సహాయం యేర్పరచడం గమనించదగిందిగా తోస్తుంది. దాన్ని గురించి నేను ఆలోచిస్తున్నాను. నేను ఉద్యోగంలో ఉండగా మూడవ తరగతి ప్రయాణీకులకు చెయదగిన సౌకర్యాలు చెయవలెననే నిశ్చయంతోనే ఉన్నాను. (వినుడు. వినుడు.)

రైళ్ల సమ్మర్దం ఎక్కువగా ఉన్నదంటే యుద్ధంనాటనుంచి ప్రయాణీకుల సంఖ్య రెట్టికిరెట్టి ఎక్కువైంది, రైలుబండ్లు నూటికి పదో పదిహేనో మాత్రం ఎక్కువైనవి. దాన్నిబట్టే సమ్మర్దం యెక్కువ కావడానికి కారణం తెలుస్తుంది,

అందుచేత రైలు ప్రయాణం తగ్గించుకోమని చెప్పడంలేదు, రైల్వే పరిపాలనలోగల కష్టాలు తెలుసుకోవలసిందనిమాత్రం నా కోరిక. ఎక్కువ బండ్లు వేస్తేగాని యీ సమ్మర్దం తగ్గదు. కొత్త బండ్లు తయారవుతున్నవి, ఈ పని ఒక ఏడాదిలో సాధ్యమయ్యేదికాదు. ఇప్పటి పరిస్థితులలో చేయదగింది చేస్తాము. ఇతరదేశాలలో రైల్వేల పరిస్థితిని గమనిస్తే యీ దేశంలో రైల్వే ప్రయాణాన్ని గురించి అంతగా విమర్శించి ఉండరు. రైల్వే-రోడ్డు ప్రయాణం సమీకరణ సందర్భంలో రాష్ట్రప్రభుత్వాలు, మోటార్ యజమానులు, రైల్వేలు కలసి పనిచేయవలసి ఉన్నది. రోడ్డు రవాణా ముఖ్యంగా రాష్ట్రాలకు సంబంధించింది. రైలు ప్రయాణం కేంద్రప్రభుత్వానికి సంబంధించింది. ఏవిధంగాను రోడ్డు రవాణా నష్టమేమి ఉండదు. రెండు కలిసి ఒక సమీకరణ మార్గాన పనిచేయడానికి అవకాశం కలుగుతుందనే నా నమ్మకం. టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసే వారు ఎక్కువవుతున్నారు. ఆ విషయం రైల్వేలకు ప్రజలకు కూడా చాలా ముఖ్యమైంది" అని డాక్టర్ మత్థయ్ చెప్పారు

వేగన్ల కొరత

మిస్టర్ మహమ్మద్ నౌమన్ ఒక కోత ప్రతిపాదన చేస్తూ, వేగన్ల కొరతను గురించి చర్చింపగోరారు. వేగన్ల సప్లయికిగాను జరిగే ఆలస్యం, లంచాల మూలంగా వర్తకులకు చాలా కష్టాలు కలుగుతున్నవని, దేశపారిశ్రామికాభివృద్ధికి భంగం కలుగుతున్నదని ఆయన అన్నారు.

డాక్టర్ మత్థయ్ ప్రత్యుత్తరమిస్తూ, వేగన్ల కొరత వెంటనే తీరేదికాదని, ఆహారధాన్యాల రవాణాకుగాను వేగన్లను వినియోగిస్తూ ఉండడం చేత చాలావేగన్లు రేవుప్రదేశాలలో ఉంచవలసి వచ్చేనని, ఇంజన్లలో మూడవవంతు పనికిరాకుండా పోతున్నవనిచెప్పి, మిస్టర్ నౌమన్ చెప్పిన కష్టాలను గురించి ప్రత్యేకంగా వారితో చర్చిస్తామన్నారు.

మిస్టర్ నౌమన్ కోత ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు.

జీతాల చెల్లింపు

మిస్టర్ యు. యం. కిదేదర్(?) ఒక కోత ప్రతిపాదనచేస్తూ, రైల్వే ఉద్యోగుల జీతాలను చెల్లించడానికి కమిషన్ పద్ధతిని ప్రైవేటు ఏజెన్సీకి అధికారమిచ్చే పద్ధతిని విమర్శించారు. ఈ పద్ధతిని తొలగించి రైల్వేలే స్వయంగా ఆ పని చూడవలెనని డాక్టర్ జియుద్దీన్ అహమ్మద్, మిస్టర్ ఇసాక్ సేట్ కోరారు.

రైల్వేల ఫైనాన్షల్ కమిషనర్ మిస్టర్ టర్నర్ ఇప్పటిపద్ధతే తృప్తికరంగా పనిచేస్తున్నదన్నారు. ఇప్పుడు కమిషన్కింద వాయువ్య రైల్వే 28 వేల రెండువందలు ఇస్తుండగా, రైల్వేలే ఆ బాధ్యతవహిస్తే 42 వేలు అవుతుందని అన్నారు

రైల్వేసభ్యుడు ఈ విషయం ఆలోచిస్తామన్న మీదట కోత ప్రతిపాదన ఉపసంహరించుకోబడింది.

మిస్టర్ హామిజుద్దీన్‌ఖాన్ ఒక కోత ప్రతిపాదన చేస్తూ, రైల్వేలను విశాలదృక్పథంతో(?) ఎక్కువగా నడిపించే విషయం ఆలోచించవలసిందని కోరారు

మిస్టర్ తిరగోపాచారి ఈ ఉపపాదనను బలపరిచారు. దీనిపై చర్చ ముగియకముందే సభ నాటికి చాలించబడింది.

తిరిగి అసెంబ్లీ రేపు సమావేశమౌతుంది.

హైదరాబాద్‌లో ప్లేగ్

వారంరోజులలో 56 మంది మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 23— హైదరాబాద్ నగరంలో ఈ నెల మొదటి వారం ప్లేగ్ వ్యాధికి లోనైన 285 మందిలోను 56 మంది మరణించారు.

ఇంకా నగరం వివిధభాగాలలోను ప్లేగ్ వ్యాధికి లోనవుతూనే ఉన్నారు.

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 26.

	రు. అ. పై
సవరం చిల్లరధర	67-8-
పాళ్లా బంగారం	104-10-
మూసా బంగారం	108-[illegible]
వెండి వందతులాలు	167-1[illegible]-
వెండి తులం	1-10-

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)

8¼ మణుగు "లోహాట్"	రూ [illegible]
8 మణుగు "శగోరి"	రూ 64-

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

కాడుక	305-0-[illegible]

వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు కొత్తది	
ఎక్స్‌పెల్లర్ తర కంట్రోలు ధర	80-10-[illegible]
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202[illegible]

న్యూయార్క్ ప్రత్తి [మే]

ఫిబ్రవరి.

నేటి ఓపెనింగు

నేటి క్లోజింగు

1947 వ్యయనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ సప్తమి గురువారం ఫిబ్రవరి 27-వ తేదీ

సప్తమి రా॥ 1-39 గంటలవరకు

కృత్తిక నక్షత్రం రా॥ 2-45 గంటలవరకు

వర్జ్యం. ప॥ 3-22 నుంచి 4-53 గంటలవరకు

సభలు: సమావేశాలు

గన్నవరం తాలూకా రైతుసంఘ నూతన వార్షిక సర్వసభ్య సమావేశం మార్చి 1 వ తేదీ ఉదయం 8 గంటలకు కొయ్యగూరపాడులో జరుగుతుంది.

ఆంధ్రదేశములో అద్వితీయముగా నడుచుచున్న అసమానచిత్రము

శోభనాచలవారి

"గొల్లభామ"లో

శ్రీమతి కృష్ణవేణి

22—2—47 ప్రారంభము:

బెజవాడ - - మారుతీ | గుంటూరు - - రాధాకృష్ణ
కాకినాడ - - మినర్వా | రాజమండ్రి - - మినర్వా
ఒంగోలు - - ముబారక్ | విజయనగరం - - పూర్ణ

27—2—47 మొదలు

ఏలూరు - - కేసరి | బందరు - - బృందావన్

(చప్రియా రిలీస్)

(కాశీమజిలీకథ)

యాత్రార్థం ఒక సిద్ధుడు పుణ్యకాశీ క్షేత్రానికి ఒక శిష్యుణ్ణి వెంటబెట్టుకొని ప్రయాణమవుతాడు. మార్గమధ్యంలో ఒక శిథిల స్తూపంపైన ఒకరాజు, ఒక గొల్లభామ బొమ్మలు చిత్రింపబడి, వాటిక్రింద ఈ పద్యం చెక్కివుంటుంది.

భూపతి బంపితిన్, మగడు భూరి
భుజంగము చేత జచ్చెనే
వావర తెంది చెంది యుదయార్కుని
పట్టమేగి వేశ్యనై
పాపము గట్టుకొంటి నట వట్టి
విటుండయి రాగ జూచి నే
తాపముతెంది యగ్గిపడి దగ్ధముగా కిటు
గొల్లభామనై
యీ పని కొప్పుకొంటి నృపతీ
వగపేటికి చల్లచిందినన్ ?

దీనిని చదివి శిష్యుడు ఎక్కడలేని కుతూహలంతో, ఆ వృత్తాంతం వివరించవలసినదని సిద్ధుణ్ణి కోరుతాడు. తన వద్దనుండే దివ్యమణి ప్రభావం వల్ల, తత్సంబంధమైన కథ నాద్యంత మెరింగి, శిష్యుడి కీ ప్రకారంగా తెలియపరుస్తాడు.

పూర్వ మొక రాజ్యాన్ని ఒక దుష్టభూపతి పాలిస్తూ ఉండేవాడు. ఆ రాజ్యంలో ఒక నవయవ్వన లావణ్యరాశి, కడు బీదపిల్ల గొర్రెల్ని కాచుకుంటూ జీవనం గడిపేది. పరిసర ప్రాంతారణ్యంలో, ఒకనాడాపిల్ల ఒంటరిగా గొర్రెలను మేపుతోన్న సమయంలో ఆ దుష్టరాజు తన స్నేహితుడితో కలిసివచ్చి ఆమెనుబట్టి బలాత్కరిస్తాడు. నిస్సహాయురాలై వారి చేతుల్లో చిక్కి, మానసంరక్షణార్థం వారి రొంటినున్న బాకులాగి వానిని పొడిచి చంపి, పారిపో ప్రయత్నిస్తుంది. అంతలో రాజు స్నేహితుడు దగ్గరికి వచ్చి(?), ఆమెను పట్టుకుంటాడు. భయంతో ఆ పిల్ల కేకలు పెడ్తుంది.

మరోదేశపు రాజకొడుకు, స్నేహితునితో కలిసి వేటకోసం ఆ అరణ్యాని కొచ్చి, ఆ ఆర్తనాదం విని ఆమెను రక్షిస్తాడు. ఆమె రూపానికి మురిసి, తనతో తీసుకొనిపోయి, ఆమెను సకలకళాకోవిదురాల్నిగాచేసి పెళ్ళాడతాడు.

ఆ ప్రియ దంపతు లొకనాడు తమ తోటలో దాగుడుమూత లాడుతుండగా, ఆ ప్రాంతానికి దేవలోకంనుంచి మోహిని అనే అప్సరసాంగన కోటి చెలులతో విహారార్థం రావటం తటస్థిస్తుంది.

అతి మోహనరూపుడైన రాకుమారుణ్ణి చూచి, మోహిని మోహితురాలై తన చెలికత్తెలలో నొకతెను పాముగామార్చి, దానిచే నాతనిని కరిపించి దేవలోకానికి తనతో తీసుకుపోతుంది.

పాము కరిచి మాయమైపోయిన పతికోసం పరితపిస్తూ ప్రచండ దుఃఖసాగరంలో మునిగిపోయింది కథానాయకురాలు. రాకుమారుడు దేవలోకంలో, తన ప్రియసతి యెడబాటుకు పరిపరి విధాల చింతిస్తూ, మోహినియొక్క ప్రణయ వన్నాలు పెడచెవిని పెడ్తాడు. భార్యని గురించిన బాధ భరించలేక, ఎలాగైనా తన భార్యతో ఒక రాత్రి గడిపే అవకాశం కల్పించితే, తనకి యావజ్జీవం దాసుణ్ణి కాగలనని మోహినితో రాకుమారుడు మొర పెట్టుకుంటాడు. అందు కిష్టపడి, భూలోకంనుంచి కథానాయకురాల్ని తెచ్చి, రాకుమారునితో ఒకరాత్రి గడపనిస్తుంది. ఆ ప్రేమ దంపతులు తమ పునస్సమాగమానికి బ్రహ్మానందపడి, అప్సరసలు భద్రపరచుకున్న అమృతాన్ని దప్పికతీర సేవించి, ఆ రాత్రి అమర ప్రేమలో మునిగిపోతారు.

మరునాడు తన పక్కలో భార్య లేకపోవటం చూచి మళ్ళీ భార్యా విచారంలో మునిగిపోతాడు రాకుమారుడు. మోహినికిచ్చిన వాగ్దానం నెరవేర్చలేక, బాకుతో పొడుచుకొని ప్రాణత్యాగానికి ప్రయత్నించి విఫలుడై, అమృతపానంవల్ల సిద్ధించిన అమరత్వాన్ని గురించి బాధపడుతోన్న రాకుమారుడికి, "స్మృతి వినాశం" అనే మరపు మందును ప్రయోగిస్తుంది మోహిని. ఆ క్షణం మొదలు అతడు భార్యమాటనే మరచి, మోహినీ మోహపాంగత్యంలో దివ్యభోగా లనుభవిస్తూ కాలం గడుపుతూ వుంటాడు.

రాత్రంతా భర్తతో గడిపి భూమిచేరిన కథానాయకురాలు రాకుమారుడి తల్లిదండ్రులతో చెబుతుంది. కాని వారు కల కనివుంటుందని ఆమె మాట నమ్మరు. కొంతకాలాని కామె కడుపుతో వున్నదని గ్రహించి, దాసీలు వెంటనే రాజుకి తెలియపరుస్తారు.

లోకాపవాదుకు భయపడి, మంత్రి మాట మీద రాజు ఆమెకు మరణదండన విధిస్తాడు. తలారులామెని నడవికి తీసుకుపోయి తల నరకటానికి ప్రయత్నించగా ఆమె త్రాగిన అమృతప్రభావంవల్ల వారికత్తులు నిరుపయోగమవుతాయి. ఎక్కడలేని భయంతో తలారులామె పాదాలకు మ్రొక్కి, రాజునిగ్గడికిపోయి రాజాజ్ఞ నెరవేర్చినట్లు చెప్తారు

పాపమా మహాపతివ్రత నిండుచూలాలు. అడవిలోపడి పోయి పోయి ఒక కోయగూడెం చేరి అక్కడ ఒక కోయవాని ఇంట్లో మగశిశువును కంటుంది. కోయల ఆచారప్రకారం కత్తి చేతపుచ్చి తన భర్త రాజముద్రాంకమైన "దీపం" పచ్చబొట్టు పొడిపిస్తుంది.

ఒకనాడు పెద్దకోయ కొడుక్కి ప్రాణం మీదికొస్తుంది. కాళీమాతకి నరబలి ఇస్తేకాని ఆ కుర్రాడు బతకడని కథానాయకురాలి కొడుకుని కోయలు దొంగతనంగా ఎత్తుకుపోయి, కాళికాలయంలో బలి ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. కాళీమాత కోపగించి, కత్తివెంట మంటలు క్రక్కి, వాళ్లందరినీ వెళ్లగొట్టి, ఆ కుర్రవాణ్ణి తన భక్తుడైన ఉదయార్క మహారాజుకి ప్రసాదిస్తుంది. అపుత్రకుడైన ఆ మహారాజు, కుర్రవాణ్ణి తన రాజ్యానికి తీసుకుపోయి పెంచుకుంటాడు,

భర్తతోపాటు కొడుకునికూడా పోగొట్టుకున్న కథానాయకురాలు కడు విచారంతో, కోయగూడెం విడిచి, కొన్నాళ్లకి ఉదయార్కుని పట్టణం చేరుకుంటుంది. ఆ పట్టణంలో రంగసాని అనే వేశ్య, ఆమె రూపలావణ్యాలకచ్చెరువుపడి, ఆమె నెలాగైనా తన వృత్తిలోదింపి మంచి డబ్బు గడించాలనే ఆశతో ఆమెను చేరదీసి ఆశ్రయమిస్తుంది. వృత్తిమాట యెత్తినప్పుడల్లా ఆమె తోకత్రొక్కిన త్రాచులాగ లేవటంచూచి, రంగసాని ఆ ప్రయత్నాలన్నీ విరమించుకొని, ఇంటి చాకిరంత ఆమెచేత చేయించుకుంటూ ఉండేది.

ఇరవైయేళ్లు గడిచింది. యుక్తవయస్సు వచ్చిన కథానాయకురాలి కొడుకుకి ఉదయార్క మహారాజు యువరాజ పట్టం కట్టాడు. ఒకనాడు యువరాజు నీలాటి రేవుదగ్గర కథానాయకురాలిని చూచి, ఆమె వృత్తాంతం తెలుసుకోవాలని ఎంతో కుతూహలపడతాడు. అతని భావాన్ని అపార్థం చేసుకున్న స్నేహితుడు, ఒకనాడు రాత్రి యువరాజు కథానాయకురాల్ని కలుసుకునేటట్లు రంగసానిద్వారా ఏర్పాటుచేస్తాడు. ఆ అపశ్యమైన యేర్పాటుకి స్నేహితుణ్ణి మందలించి, అయినా ఆమెనుగురించి తెలుసుకోవాలన్న కుతూహలం ఎక్కువకాగా, రంగసాని ఇంటికి పేరటిదారిని వెళ్తాడు. చీకట్లో తెలియక అక్కడ కట్టివున్న ఆవుమీద కాలుత్రొక్కటం తటస్థిస్తుంది. ఆ మూగ జీవం అరచి తల్లితో జరిగినవిషయం చెప్పుకుంటుంది. అందుకు ఆవు. "కన్ను మిన్ను తెలియకుండా, తల్లికే వ్యభిచారించి వారొస్తున్న రాజకొడుక్కి నీ తోక తగిలిందా(?)" అని ఆవు సమాధానంచెప్పి ఓదారుస్తుంది. [illegible] యువరాజు, ఆవుమాటలు విని [illegible] లోపలికి వెళ్తాడు. రంగసాని ఎదురొచ్చి [illegible] గదిచూపించి వెళ్తుంది.

యువరాజు గదితలుపు తెరచుకొని లోపలి కడుగుపెట్టంతలో, "ఎవరు" అని [illegible] 'అమ్మా' అని కేకేసి, చేతితో [illegible] దుఃఖిస్తూ కుమిలిపోతున్న కథానాయకురాలు 'అమ్మా' అనే కేకకి అదిరి తలయెత్తి చూస్తుంది. గుమ్మంలో నిల్చునున్న యువరాజు చేతిమీద "దీపం" పచ్చబొట్టు ఆమె కంటపడుతుంది. సంభ్రమాశ్చర్యాలతో తన కొడుకుని గుర్తించి, లేచి ఆతని కౌగిలించుకోబోతుంది. యువరాజు అర్థంకాని హృదయసంచలనంతో ముందుకు సాగి, ఆమె యెదుట నిలుస్తాడు. ఆమె మాతృహృదయం ఉప్పొంగి రొమ్ములోంచి పాలు పొంగి కట్టి యువరాజు ముఖంమీదికి చిమ్ముతాయి.

తత్తరపాటుతో యువరాజు వెనక్కితిరిగి వెళ్లిపోతాడు. "నాయనా" అని పిలవబోయి మూర్ఛపోతుంది కథానాయకురాలు. కొంతసేపటికి మూర్ఛతెలిసి కొడుకు దృష్టిలో కులటగా కనపడవలసి వచ్చినందుకు అవమానంతో క్రుంగిపోతూ, అక్కడనుంచి పారిపోతుంది.

ఉదయార్కమహారాజుకి తాను కాళీవల్ల ప్రసాదించబడినట్లు తెలుసుకొని, తన కన్నతల్లి రంగసాని ఇంట్లో చూచిన ఆమెయే యని గ్రహించి, ఆమెను వెతకటానికి యువరాజు నలువైపులా బయలుదేరుతాడు.

అక్కడ దేవలోకంలో స్మృతివినాశక ఓషధి ప్రభావంనుంచి బయటపడి కథానాయకుడు యథాప్రకారం భార్యను గురించి వాపోవటం చూచి, మోహిని అతనిని భూలోకానికి పంపించివేస్తుంది. తన అంతఃపురంలో భార్యని కానక, తల్లిదండ్రుల వల్ల భార్య వధింపబడినట్లు విని, అమృత ప్రభావం చేత ఆమెకు మరణం అసంభవమని, కథానాయకురాలిని వెతుక్కుంటూ బయలుదేరుతాడు కథానాయకుడు.

తల్లికోసం కొడుకు వెతుకుతున్నాడు—భార్యకోసం భర్త వెతుకుతున్నాడు—కథానాయకురాలేమయింది?

తల్లి, తండ్రి, కొడుకు ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా కలుసుకునేది తెరమీద చూడండి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938.

సంపుటి 10 సంచిక 50
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
28-2-1947

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 806287

లార్డ్ మౌంట్ బాటెన్‌తో కృష్ణమీనన్ సంభాషణ

లండన్, ఫిబ్రవరి 26— పండిట్ నెహ్రూ ఆంతరంగిక ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న లండన్‌లో లార్డ్ మౌంట్ బాటెన్‌తో గంటకుపైగా సంభాషించినారని తెలుస్తున్నది. పాత స్నేహాన్ని తిరగవేసుకున్నామని తప్పితే, ఈ సంభాషణనుగురించి శ్రీ మీనన్ ఏమీ చెప్పలేదు. అంచనవేసే మీనన్ వ్యవహారాలు ముడివేసేవాడైనాడని అధికార వర్గాలలో అన్నారు.

భాగవతార్, కృష్ణన్ అప్పీలు

తీర్పుకు వాయిదా

లండన్, ఫిబ్రవరి 25— లక్ష్మీకాంతం హత్యకేసులో శిక్షించబడిన త్యాగరాజ భాగవతార్, కృష్ణన్ మొదలైన వారి కేసులో ఉభయపక్షాల న్యాయవాదుల వాదనలను విన్నమీదట తీర్పును ప్రివీకౌన్సిల్ వాయిదా వేసింది.

ప్రధాని అట్లీ విధాన ప్రతిఘటనకు బ్రిటిష్ టోరీల గుండెబెదురు

ఓటింగ్ జరగకుండానే ప్రభువుల సభలో భారత సమస్యపై చర్చ పరిసమాప్తి

నూతన విధానం ప్రమాదకరమైనా వేరుమార్గం లేదని జోవిట్ ఉద్ఘాటన

రాజ్యాధికారం భారతీయులపరం కాగానే బ్రిటిష్‌సేనల ఉపసంహరణ జరగగలదట

లండన్, ఫిబ్రవరి 26— లార్డ్ హాలిఫాక్స్ (ఇండియా మాజీ వైస్రాయి), కాంటర్బరీ ఆర్చిబిషప్‌లు చేసిన విజ్ఞప్తులకు అంగీకరిస్తూ, లార్డ్ టెంపుల్‌వుడ్ లార్డ్స్ సభలో ఇండియాపై తాను ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నాడు. ఈ ఉపసంహరణ మూలంగా తీర్మానాన్ని వోటుకు పెట్టవలసిన అవసరం లేకపోయింది. [హాలిఫాక్స్ ఉపన్యాసాన్ని ఈ పుటలోనే విడిగా ప్రచురిస్తున్నాము].

ప్రభుత్వం తీసుకొంటున్న చర్య అతి ప్రమాదకరమైనదే అయినా, వివాదాలను నిర్లక్ష్యంచేసి సాహసోపేతంగా ప్రవర్తించడమే నిజమైన రాజనీతి కాగలదని లార్డ్ జోవిట్ అన్నాడు. ప్రమాదంతో కూడినదైనా ఈ నిర్ణయమే సముచితమైనదని బ్రిటిష్ ప్రభుత్వం తీర్మానించుకున్నదని ఆయన పేర్కొన్నాడు.

ఎప్పుడైతే అధికారం భారతీయులకు వశపరచబడుతుందో, అప్పుడే బ్రిటిష్ సేనలు ఇండియానుంచి ఉపసంహరించబడగలవని లార్డ్ జోవిట్ అన్నాడు.

లార్డ్స్ సభలో లార్డ్ టెంపుల్‌వుడ్ ప్రతిపాదించిన తీర్మానంపై నేటి మధ్యాహ్నం లార్డ్ సైమన్ (లిబరల్) చర్చను ప్రారంభించారు.

1948 జూన్‌లో ఇండియాకు అధికారాన్ని వశపరచడంమూలంగా ఇండియా శాంతి, అభ్యుదయాలు భంగపడగలవనే లార్డ్ టెంపుల్‌వుడ్ ఆక్షేపించాడు.

ఎడిసన్ సమాధానం

చర్చకు బ్రిటిష్ ఆదివేశ శాఖా మంత్రి వైకౌంట్ ఎడిసన్ సమాధానమిస్తూ ప్రతికూల పక్షులలో కొందరికి తమపూర్వపు చరిత్రను స్మరించడం దుర్ఘటమౌతున్నదన్నాడు.

దక్షిణాఫ్రికా స్వపరిపాలనాధికార ప్రాప్తికై సముఖ బ్రిటిష్ రాజనీతిజ్ఞుడు సర్ హెన్రీ కాంప్‌బెల్ ఏ విధంగా కృషిచేశాడో, అదేవిధంగా లేబర్ ప్రభుత్వంకూడా ఇండియా విషయంలో వ్యవహరిస్తున్నదని వైకౌంట్ ఎడిసన్ అన్నాడు.

ఇండియాలో ప్రస్తుత పరిస్థితుల అంతర్యాన ఉన్నటువంటి జాతీయ స్వాతంత్ర్య సముపార్జనోత్సాహం, ఉద్రేకం ఇమిడివున్నవో అవి లార్డ్ హాలిఫాక్స్‌కు విశేషంగా తెలుసునన్నాడు.

ఇండియా విషయమై తనకు గల అపారానుభవాన్ని పురస్కరించుకొని లార్డ్ హాలిఫాక్సు బ్రిటిష్ ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ చేసిన ప్రకటన సమంజసంగా వుందనికూడా వైకౌంట్ ఎడిసన్ అన్నాడు దీనితో చర్చముగిసింది.

చర్చ వివరాలు

ఇండియాపై నేడుకూడా లార్డ్స్ సభలో చర్చ కొనసాగిన సందర్భాన సభామందిరం ప్రేక్షకులతో క్రిక్కిరిసిపోయింది.

నిన్నటి సమావేశంలో లార్డ్ టెంపుల్‌వుడ్ ఈ విధంగా ఒక ప్రతిపాదన చేశారు:

"1948 జూన్‌లో బ్రిటిష్‌ప్రభుత్వం భారత ప్రభుత్వానికిగాని, ప్రభుత్వాలకుగాని అధికారాన్ని వశపరచడానికి నిర్ణయించింది. ఏ పరిస్థితిలో ఈ అధికారం మార్పుజరగలదో సూచిస్తూ ఇదివరలో ప్రభుత్వం చేసిన ప్రకటనలకు ఈ నిర్ణయం విరుద్ధంగావుంది. ఈ నిర్ణయంలో మైనారిటీల రక్షణకుగాని తదితర బాధ్యతల నిర్వహణకుగాని అవకాశం ఏమీ కలిగించబడనందున ఇది ఇండియా శాంతి అభ్యుదయాలకు భంగకరంగా పరిణమించవచ్చు."

చర్చను ప్రారంభిస్తూ లార్డ్ సైమన్ (లిబరల్) ఇలా అన్నాడు:

"బోయరులకుగాని, ఐర్లెండ్‌కుగాని స్వపరిపాలనాధికారం ఇవ్వడానికి, నేడు మనమందరం ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యకు సంబంధంలేదు దక్షిణాఫ్రికాలో నేమి, ఐర్లెండ్‌లో నేమి ఒకేజాతి ప్రజలతో వ్యవహరించవలసి వచ్చింది. దక్షిణాఫ్రికా, ఐర్లెండ్‌ల విషయంలో మనం ఏ విధంగా వ్యవహరించామో అదేవిధంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నామనుకోవడం కంటె గొప్ప పొరపాటు మరొకటుండదు.

"ఇదివరలో ప్రభుత్వంచేసినప్రకటనలకు, ప్రస్తుత ప్రకటనకు సమన్వయంలేదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనవల్లే. ఇండియాలోని కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య ఒడంబడిక కుదిరినా, కుదరకపోయినా 1948 జూన్‌లో అధికారాన్ని వప్పగించివేస్తామనే ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదిస్తున్నది

"కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య సమాధానం కుదరగలదనే మనం ఆశించాలి అయితే ఇది బ్రిటిష్ విధానంలో ప్రధానమైన మార్పుగా భావించరాదని మీరు అంటున్నారు. ఈ వాదం అర్థంబద్ధమైనదో, కాదో నిర్ణయించే భారాన్ని సభ్యులకే నేను వదిలిపెడుతున్నాను

"రానున్న పదిహేను మాసాలలోను పరిష్కారమార్గం లభ్యమయ్యేపక్షంలో, ప్రజాపరిషత్తులో సర్వపక్షాల ప్రతినిధులు పాల్గొనగల అవకాశం లభిస్తుంది అప్పుడేతోనే పనికి కార్యకలాపాలు పునఃప్రారంభమౌతాయి.

"భారతదేశ భావి రాజ్యాంగవిధానానికి సంబంధించిన సమస్త ప్రధాన సమస్యలపైన ఒడంబడిక కుదిరేవరకు ప్రజాపరిషత్తు సమావేశాలను కొనసాగించవలసివుంటుంది ఇంతకంటె ప్రపంచంలో క్లిష్టతరమైన కార్యం మరొకటి వుండబోదు

"న్యూ ఢిల్లీలో కొనసాగుతున్న ప్రజాపరిషత్తు సభలు సవర్ణహిందువులు, హరిజనుల ప్రతినిధులని చెప్పుకొంటున్న మరికొందరు సవర్ణ హిందువులు, ముగ్గురు నలుగురు సిక్కులు మాత్రమే పాల్గొంటున్నారని, ముస్లింలీగ్ సభ్యులు అసలే పాల్గొనడం లేదనీ ఒక అభిప్రాయం వ్యాపించివుంది. ఇటువంటి అభిప్రాయం వ్యాపించడం సంతాపకరం. ఈ అభిప్రాయం సరియైనది కాదు.

"రాజ్యాంగ నిర్ణయసందర్భాన గడువు నిర్ణయం పురోభివృద్ధికి సహాయపడబోదు. ఈ పనులు ముందుకుతోస్తే జరిగేవి కావు. గడువును సమీపించినకొలదీ, ఒక రాజకీయపక్షం మరొక రాజకీయపక్షంకంటె ఉత్తమమైన పరిస్థితిలో వుండాలని తాపత్రయపడగల ప్రమాదం వుంది.

"నిన్న చర్చసందర్భాన భారతీయ పత్రికలలో ప్రకటించబడిన వ్యాఖ్యానాలనే కొందరు ప్రభుత్వ పక్షసభ్యులు ఉదహరించటానడం శోచనీయ మనకు తీరదు.

"ఓంప్రథమంగా భారతదేశంలో ప్రభుత్వ నిర్ణయంవల్ల అనుకూలాభిప్రాయాలు వెలువడడంలో ఆశ్చర్యంలేదు అయితే, ఆ తర్వాత ఆ అభిప్రాయాలు ఏ విధంగా మారుతవో, ఏ విధంగా బ్రిటిష్ ప్రకటన ఫలించనున్నదో చూడవలసివుంది.

"ఈ నిర్ణయ పరిణామంవల్ల ఇప్పుడే ఆశాభావం పెంపొందించుకోవడం ప్రమాదకరం ఇట్టి ప్రకటన జరగగలదని, జరిగితే ఇట్టి పరిణామాలు వుండగలవని భారతీయ ప్రముఖులు ఈ వరలోనే తలపోశారనుకోవడం భారతీయుల విజ్ఞతను శంకించడమే కాగలదు.

"యూరోపియనులు తామే ప్రతిభావంతులమని అనుకోవచ్చు కాని, ఇటువంటి నిర్ణయాల పరిణామాన్నిగురించి చెప్పవలసి వచ్చినప్పుడు మాత్రం భారతీయుల ప్రతిభ నిరుపమాన మనక తప్పదు.

"దీర్ఘంగా యోచించిన పిమ్మట 1948 జూన్

(మిగతా 6వ పేజీలో)

అట్లీ ఇండియాకు రాబోవడం లేదట

లండన్, ఫిబ్రవరి 26— ప్రభుత్వాధికారాన్ని భారతీయులకు అప్పగించే విషయంలో బ్రిటిష్ ప్రధాని అట్లీ ఇండియాకు వెళ్ళనున్నాడనే వదంతి నిరాధారమైనదని ఒక అధికార ప్రతినిధి అన్నాడు.

శిల్పంలో ప్రపంచ ప్రసిద్ధినందిన డచ్ మహిళ క్లేరా క్వీన్ నెహ్రూ శిలావిగ్రహాన్ని సిద్ధపరుస్తున్న దృశ్యం.

కొత్త వైస్రాయికి సలహా

లీగ్‌తో కాంగ్రెస్ ఒడంబడిక సాధింపజాలక పోతే, పాకిస్థాన్‌కు సమ్మతించవలసిందిగా పండిట్ నెహ్రూను ఒత్తిడి పెట్టమనబున్నారా?

లండన్, ఫిబ్రవరి 26— ముస్లిం లీగ్‌తో ఒడంబడికను సాధించజాలనిపక్షంలో పాకిస్థాన్ స్థాపనకు ఆమోదించవలసిందిగా పండిట్ నెహ్రూను ఒత్తిడి పెట్టవలసిందని లార్డ్ మౌంట్ బాటెన్‌కు బ్రిటిష్ ప్రభుత్వం సలహా ఇవ్వగలదని, అలా కానిపక్షంలో, బ్రిటన్ వైదొలగడంవల్ల, భారతదేశానికి ఆత్మరక్షణశక్తి క్షీణించగల ప్రమాదం కలదని కూడా పార్లమెంటువర్గాలు అంటున్నవి. (యు. పి. ఎ.)

"క్విట్ ఇండియా" ఒక్కటే నేడు పరిష్కారమార్గం

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించవలదని లార్డ్ హాలిఫాక్స్ వినతి

ప్రపంచంలో భారతదేశం ఆర్జించుకున్న సద్యఃప్రతిపత్తిని గుర్తించి వ్యవహరించడం సముచితమని హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 26— లార్డ్ టెంపుల్‌వుడ్ నిన్న ప్రతిపాదించిన తీర్మానంపై ఓటింగ్ తీసుకోవాలనే అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని వివరిస్తూ "భారత చరిత్రలోని నేటి అధ్యాయం పూర్తికావలెనంటే, నవ్య ప్రతిపత్తిని సముపార్జించుకొనడానికై భారతదేశం సాగిస్తున్న కృషితో సహకరించడం వినా మరొక మార్గం లేదు నేటి రాత్రి భారతదేశానికి మనం పంపగల సందేశం ఇట్టి భావాన్ని కలిగివుండగలదనే నేను ఆశిస్తున్నాను" అని ఇండియా మాజీ వైస్రాయి లార్డ్ హాలిఫాక్స్ నేడు భారతసమస్యపై లార్డ్స్ సభలో జరిగిన చర్చలో వినతిచేశాడు.

భారతసమస్యా పరిష్కారానికై మరొక మార్గాన్ని తాను సూచించజాలనంతవరకు బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన వైఖరిని విమర్శించడం తనకు సుతరామూ యిష్టంలేదని కూడా లార్డ్ హాలిఫాక్స్ అన్నాడు

వైకౌంట్ టెంచర్డ్ (లిబరల్) ప్రసంగించిన పిదప కన్సర్వేటివ్‌పార్టీ సభ్యుడు లార్డ్ హాలిఫాక్స్ మాట్లాడుతూ ఏ విధానాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా బ్రిటిష్‌పార్లమెంటుకు ఏవిధమైన కంట్రోలు వుండాలలో, ఆ విధానాన్ని ఆచరణలో పెట్టడానికై బ్రిటిష్ సైనికదళాలను బ్రిటిష్ ప్రభుత్వం వినియోగింపదలచలేదని తాను ఆశిస్తున్నట్లు వివరించగా, సభలో హర్షధ్వనులు చెలరేగినవి.

ఆ పిదప లార్డ్ హాలిఫాక్స్ ఇలాఅన్నారు:

"భారతదేశానికి స్వపరిపాలన సిద్ధింపజేయడమే సర్వదా బ్రిటన్ విధానం. ప్రస్తుతం భారతదేశంలో ఏర్పడిన పరిస్థితి పరిష్కరింపబడగల విధానాన్ని నిర్ణయించడం కష్టతరం

"భారతదేశంలో సమాధానం కుదరడం అత్యవసరమని పట్టుపట్టడం మంచిదేనని నేను ఆమోదిస్తాను అయితే, 1948 లో ఇందుకు పూర్తిగా విరుద్ధమైన పరిస్థితులలో ఇందుకోసమై పట్టుపట్టడం సముచితం కాదనే అభిప్రాయంతో ఈ విధానాన్ని మార్చివేయ నవసరంలేదు.

"భారతీయులలో సమాధానమే ప్రాతిపదికగా క్రిప్స్ ప్రతిపాదన చేయబడింది మిస్టర్ చర్చిల్, బ్రిటిష్ ప్రజలుకూడా ఆ ప్రతిపాదనకు చేర్చబడిన షరతులు అత్యంత ప్రధానమైనవిగా భావించారు కాని, స్వపరిపాలనాధికారంకోసమై నిరీక్షిస్తున్న భారతీయులు ఆ ప్రతిపాదనకు ఏ విధమైన షరతులు లేవని వాదించారు.

"భారతదేశ స్వాతంత్ర్యాన్ని [illegible] పూర్తిగా ప్రకటించవలసిన అవసరం లేదని తుదకు కన్సర్వేటివ్ ప్రభుత్వం ఆమోదించింది. అయితే, ఇందుపై ఒడంబడికను సాధింపజాలనంతమాత్రం చేత, ఆ ప్రతివాదనచేయడానికి పూర్వంగల పరిస్థితిని తిరిగి అమలులోనికి తెచ్చే ప్రయత్నాన్ని సమర్థించడం సముచితం కాదు.

"సమాధాన సాధనకై ప్రయత్నాలు జరిగేలోగా అంతకుపూర్వం వున్నట్లుగానే కంట్రోలు కలిగివుండడం పూర్తిగా న్యాయసమ్మతమైనదే అయితే, పనికి ఇందులో విజయం పొందగలిగామూ అని నేను సందేహిస్తున్నాను

"ఈ విధానమునే కొనసాగింపవలెనన్న [illegible] పట్టుపట్టుకొని కూర్చుంటె, మనరాజకీయయంత్రం పైనేమి, ఇండియాలో సైనికయంత్రం పైనేమి మనం అత్యధిక బాధ్యతలను వేసినవార మవుతామని అనుకుంటున్నాను పైగా ఇట్టి విధానాన్ని భారతీయులు ఏ మాత్రం సహించజాలరని చెప్పడానికి కూడా నేను ఎంతో [illegible]

"సమాధాన సాధనప్రయత్నాలు పూర్తిఅయ్యేవరకు భారతదేశంలో మనఆధిపత్యం సడలకుండా వుండడానికి మనం ప్రయత్నించినట్లయితే, అందుమూలంగా అల్పసంఖ్యాకులకు పూర్తిగా హక్కులు అప్పగించడం జరిగివుండేది ఇందుమూలంగా భారతదేశంలోనేమి, ప్రపంచంలోనేమి మన చిత్తశుద్ధిపై పూర్తిగా విమర్శలు చెలరేగివుండేవి కూడా."

బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొన్న చర్యవల్ల కలుగగల లాభనష్టాలను వివరిస్తూ, ఇందువల్ల అనిశ్చిత పరిస్థితి తొలగిపోయిందని లార్డ్ హాలిఫాక్స్ అన్నాడు

చాలామంది సభ్యులు ఇప్పుడు అమలులో వున్న విధానమునే ఏ విధమైన ప్రతిబంధకాలు లేకుండా నిర్వహింపవచ్చునని భావిస్తున్నారని, అయితే, భారతదేశంనుంచి తనకు చేరిన సమాచారాన్నిబట్టి పరిస్థితి చేయిదాటి పోయే టట్టుగా వున్నదని తనకు తోస్తున్నదని, తనకున్న అధికారాన్ని మించి ఏఏ విషయాలలో తనకెక్కువ బాధ్యతవున్నదో, ఆ విషయాలు [illegible] భారతప్రభుత్వం—బ్రిటిష్ [illegible] అన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వంచేసిన ప్రకటనవల్ల (క్విట్ ఇండియా) ఇంతవరకు దానిపై వచ్చిన విమర్శలకు అవకాశం తొలగిపోయిందని, ఇందుమూలంగా భారతీయులలో సమాధానం సాధించడానికి అవకాశంకూడా లభించిందని వివరిస్తూ లార్డ్ హాలిఫాక్స్ ఇలా అన్నాడు —

"అయితే, దీనిపై అనేక వ్యాఖ్యలు బయలుదేరినవి ఈ ప్రకటనవల్ల భారతదేశంలో సమైక్యత సిద్ధించడానికి ఎంత అవకాశంకలదో, విభేదాలు పెరగడానికి కూడా అంత అవకాశం కలదని కొందరు అన్నారు.

"కాని, భారతదేశాన్నిగురించిన సమస్త సమాచారం బ్రిటిష్ ప్రభుత్వానికి తెలిసివుంటుంది కనుక, భారతదేశంనుంచి వైదొలగడానికి ఒక గడువును నిర్ణయించడంవల్ల, భారతదేశంలో సమైక్యత సాధింపబడగలదని భావించియే బ్రిటిష్ ప్రభుత్వం ఈ విధంగా ప్రకటించి వుండవచ్చునని నేను భావిస్తున్నాను"

ఈ సందర్భంలో భోపాల్‌నవాబ్ చేసిన ప్రకటనను శ్రద్ధగా గమనించవలసిందని లార్డ్ పెథిక్-లారెన్స్ వినతిచేశాడని, ప్రస్తుత పరిస్థితులలో భారత సంస్థానాధిపతులు చేయగలిగింది అంతకుమించి ఏమీలేదని తాను భావిస్తున్నానని వివరిస్తూ లార్డ్ హాలిఫాక్స్ ఇలా అన్నాడు:

"బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటనపై లాభనష్టాలను నిర్ణయించడానికి వీలుకాలేదు. ఇందులో అధికభాగం మహా అయోమయంగా వుంది ఇంతవరకు తమ రక్షణకోసం, తమకు న్యాయంకోసం బ్రిటిష్ పార్లమెంటును, బ్రిటిష్‌సింహాసనాన్ని ఆశ్రయిస్తున్న భారతదేశంలోని శక్తిహీనులను అలక్ష్యంచేయడం జరిగిందని కొందరు అంటున్నారు.

"అయితే, ఈ విషయంలో మనం వాస్తవిక పరిస్థితులను అర్థంచేసుకొని, వాటిప్రకారం వ్యవహరించాలి (హర్షధ్వానాలు) డాక్టర్ అంబేడ్కర్‌కుగాని, ఆంగ్లో-ఇండియనులకుగాని, లేక మరికొందరు ప్రజలకుగాని న్యాయం చేయవలెననే తలంపుతో ఒకవేళ సంధికాలంలో మనం షరతులు పెట్టడం జరిగినప్పటికీ, మనం ఎవరికైతే అధికారం అప్పగించనున్నామో వారే ఆ సందర్భంలో షరతులను అమలు జరుపవలసివుంటుందని, కాగా సుహృదయతపై మనం పెట్టే షరతుల ప్రయోజనం ఆధారపడివుండగలదని మనం విస్మరించరాదు.

"కాగా, భారతీయులకు పరిపూర్ణాధికారాలను అప్పగించనున్నామని వివరించడంద్వారా కాక మరొకవిధంగా ఈ సమస్యను పరిష్కరించడం అసంభవం. నిజానికి మనకున్న అధికారంకంటె, ఎక్కువ అధికారం మనం కలిగివున్నామని నటించడం ఘోరాతిఘోరమైన తప్పిదం

"బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం తప్పిదమని చెప్పడం చాలా తేలిక కాని, అది ఎట్లా తప్పిదమైనదని వివరించడం చాలా కష్టం ఏది ఏమైనా, ఇప్పుడు నేను వివరించబోవడంలేదు కాని, ప్రభుత్వ చర్య తప్పిదమని నిర్ణయించడం మాత్రం అర్థం తప్పిదమని చెప్పదలిచాను.

"ప్రతిఘటనలేకుండా, ప్రమాదం లేకుండా భారత సమస్యను పరిష్కరించగల మార్గం నేను కానకపోవడం వాస్తవం అందుచేత, భారత సమస్యాపరిష్కారానికై విశ్వాసంతో, హృదయపూర్వకంగా ఇంతటికంటె మంచిమార్గాన్ని నేను చూపించజాలనంతకాలం, బ్రిటిష్‌ప్రభుత్వ చర్యను విమర్శించడం నాకు సుతరామూ ఇష్టంలేదు

"మన ప్రయత్నాలు విఫలంకావడంచేత, మన ఆశలు భగ్నంకావడంచేత వేదనకలగడం సహజం అయితే, ప్రస్తుతం ప్రభుత్వచర్యను విమర్శిస్తానే మనం నిర్ణయించడం అతి విషాదకరమైనదని నేను విశ్వసిస్తున్నాను.

"కాగా, తాను ప్రతిపాదించిన తీర్మానంపై ఓటింగు జరిగితీరాలని లార్డ్ టెంపుల్‌వుడ్ పట్టుపడితే, ఆయనకు అనుకూలంగా నేను ఓటుచేయజాలను"

ప్రస్తుతం ఈ తీర్మానంపై ఓటింగ్ జరిగితీరాలని పట్టుపట్టవలదని సభ్యులను అర్థిస్తూ, ఓటింగ్ తీసుకొనడంవల్ల లభించగల ప్రయోజనం తనకు కానరావడంలేదని, ప్రతిపక్షవర్గం తన అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రకటించిందనివివరిస్తూ, లార్డ్ హాలిఫాక్స్ ఇలా అన్నాడు:

"ఇక్కడ ఓటింగ్ తీసుకుంటే, ఫలితం ఎలా వుండగలదో నాకు అనుమానంలేదు. అదేవిధంగా దీనిపై ఇండియాలో ఓట్లు తీసుకొంటే ఫలితం ఎలా వుండగలదో కూడా నాకు తెలుసు. కాగా, ఈ ఫలితాన్ని గమనించి మనం జాగ్రత్తగా మన అభిప్రాయాలను ప్రకటించాలి."

బ్రిటన్ అంతిమ విధానాన్ని అనుసరించడంలో గల విభేదాభిప్రాయాలను గమనించవలసిందని బ్రిటన్ విధానంపై ఏ విధమైన అభిప్రాయభేదంలేక పోవడంకూడా గమనించవలసిందని వినతిచేస్తూ, లార్డ్ హాలిఫాక్స్ ఇలా అన్నాడు —

"బ్రిటిష్ విధానంపై భేదాభిప్రాయాలు లేవు నాకు, భారతదేశానికి స్వపరిపాలనాధికారం సమకూర్చే కార్యక్రమం సాగిపోవలసిందే. దాన్ని నిరోధించాలని ఎవ్వరూ భావించరు అట్టిపక్షంలో భవిష్యత్తులో భారతదేశానికి బ్రిటన్‌కు మధ్య వుండగల సంబంధ బాంధవ్యాలపైనే సర్వదా మన మనస్సును లగ్నంచేయరాదు. ఏ దృష్టితో చూసినా—భారత అభ్యుదయదృష్ట్యానేమి, కామన్‌వెల్తు అభ్యుదయదృష్ట్యానేమి, ప్రపంచ భద్రత దృష్ట్యానేమి—ప్రస్తుతం ప్రపంచంలో భారతదేశం సముపార్జించుకున్న కొత్త ప్రతిపత్తికే అత్యధిక ప్రాధాన్య మివ్వతీరాలి

"ఒకరికొకరు ఎంత ఇవ్వుకోవాలన్నది భారతదేశం, బ్రిటన్ కూడా ఆలోచించవలసిందే. అందేత, ఈ రెండు దేశాలలోను గల పెద్దలు ఎంతో కృషి చేస్తున్నారు. [illegible] ప్రస్తుత ప్రయత్నాలవల్ల ఈ రెండు దేశాల మధ్య కొత్త సంబంధం ఏర్పడవలెనని గ్రహించి, ఆ సంబంధాన్ని రూపొందించగల మార్గాన్వేషణకై నిరంతరం కృషిచేస్తున్నారు [illegible] నుంచి ఒక ప్రభుత్వం వైదొలగుతున్న [illegible] ఎవ్వరు మాట్లాడినా నేను సహించజాలకుండా వున్నాను

"ఇవి కేవలం నిరాశలు కాగలవని నేను భావించడం లేదు. భారతదేశం తన [illegible] యథేచ్ఛగా నిర్ణయించుకొనడానికై [illegible] అవసరమైతే అంతవరకు [illegible] డానికి తాను సంసిద్ధంగావున్నట్లు [illegible] ప్రభుత్వం వివరించిన [illegible] మ్సులో అట్లీ (పాటన్) [illegible]

(మిగతా 2 వ పేజీలో)

అర్ధ రూపాయిలోపు రైలు ఛార్జీలు హెచ్చబోవు

ఢిల్లీ అసెంబ్లీలో డాక్టర్ జాన్ మత్తయ్ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 26— రూపాయికి అణా చొప్పున రైలు ఛార్జీల హెచ్చింపు ప్రతిపాదన అర్ధ రూపాయలోపు ఛార్జీలకు వర్తించబోదని రైల్వే సభ్యుడు డాక్టర్ జాన్ మత్తయ్ నేడు ఢిల్లీ అసెంబ్లీలో ప్రకటించారు. తమ తొలి ప్రతిపాదనలో ఈ మార్పు చేయడంవల్ల రాగలదని అనుకున్న అదనపు ఆదాయంలో 5 లక్షల తగ్గుదల కానరాగలదని ఆయన అన్నారు. రైలుఛార్జీల హెచ్చింపుపై జరిగిన విమర్శల సందర్భంలో దీన్ని మించి భారతప్రభుత్వం చేయగలిగింది ఏదీలేదని ఆయన స్పష్టపరిచారు కూడా.

ఈ ప్రకటన తర్వాత రైలుఛార్జీల హెచ్చింపు విషయమై తాను ప్రతిపాదించిన కోతతీర్మానాన్ని సర్దార్ మంగళసింగ్ ఉపసంహరించుకున్నారు.

లార్డ్స్ సభలో వేవెల్ ప్రకటన

సంభవమని పార్లమెంట్ వర్గాల అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 26— ఇండియానుంచి తిరిగి వచ్చినపిదప లార్డ్స్ సభలో లార్డ్ వేవెల్ ఒక ప్రకటన చేయగలడని పార్లమెంటు వర్గాలద్వారా నేడు తెలిసింది

తనకు లేబర్ ప్రభుత్వంతో వచ్చిన విభేదాభిప్రాయాలను ఈ ప్రకటనలో లార్డ్ వేవెల్ వెల్లడింపగలడనికూడా తెలుస్తున్నది

హిందువులు, ముస్లిములుకలిసి మిశ్రమమంత్రివర్గాన్ని నిర్వహించగల అవకాశం లేనే లేదని, భారతదేశంలో బ్రిటిష్ సేనలు లేపోతే, భారతదేశంలో భీకరమైన పోరాటాన్ని నిరోధించడం అసంభవం కాగలదని లోగడ బ్రిటిష్ లేబర్ ప్రభుత్వానికి లార్డ్ వేవెల్ సలహా నిచ్చినట్లు తెలుస్తున్నది.

కనీసం ఇంకో అయిదేండ్లవరకైనా భారతదేశంలో బ్రిటిష్‌సేనలను ఉంచి పెట్టవలసిందని కూడా లార్డ్ వేవెల్ సలహా నిచ్చాడట

ఫిబ్రవరి 20 వ తేదీన కామన్సులో బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటన చేయడానికి ముందుగా, తాను బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసిన లేఖలో 15 నెలల్లోగా భారతదేశంలో తనకుగల బాధ్యతలను వదిలివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించడం "అత్యంతప్రమాదకరమైన చర్య" యని వైస్రాయి వేవెల్ హెచ్చరించినాడని కూడా తెలిసింది.

నంద్యాల మునిసిపాలిటీ

ప్రకటన

నరకము కాంచిన 1920 సంవత్సరం మదరాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టుయొక్క V వ ఆక్షరంలోని 78 వ సెక్షన్ అనుసరించి మునిసిపల్ కౌన్సిలు వారు 28-2-47 తేదీగల 285 వ తీర్మానము ప్రకారము యీ మునిసిపాలిటీలో 1-4-47 తేదీ లాగాయతున్ను, ఆటు తరువాతను వ్యవసాయ కార్యములకు ఉపయోగింపబడనట్టియు కట్టడములచే ఆక్రమింపబడని, లేదా కట్టడములకు ఆనుకొని వాటిలో చేరియుండనట్టియు భూముల (కాళీస్థలములు) పైన ఆస్తి పన్ను వాటి భూముల ధరను (క్యాపిటల్ వ్యాల్యూ) మీద యీ క్రింద సమూదుచరచిన రేట్లమేరకు విధించుటకు కౌన్సిల్ వారు అభిప్రాయపడినారుగాన వదరుపన్ను విధింపు విషయమై ఆక్షేపణలు వున్నయెడల వదరు ఆక్షేపణలు కౌన్సిలువారి పునర్విమర్శన నిమిత్తము 28-3-47 వ తేదీ లోపల కమీషనర్‌గార్కి చేరునట్లు పంపుకోవలెను. పై తేదీ తర్వాత వచ్చిన ఆక్షేపణలు ఆలోచింపబడనేరవని యిందుమూలకముగా ప్రకటించనైనది.

పన్ను రేట్లు వివరం

సామాన్యముగ ఆస్తిపన్ను ½% మూటికి అర్ధసంవత్సరమునకు

పాటీపన్ను 1/16% మూటికి అర్ధ సంవత్సరమునకు

మునిసిపల్ ఆఫీసు, నంద్యాల, 28-2-47 } (సం) మహమ్మద్ ఆఫీర్ అహమ్మద్ కమీషనరు

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

క్రింద తెలియజేసిన వస్తువులకు 1947 - సంవత్సరానికి సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ రిప్పింగుంలోని ఆన ఆఫీసులో 1947 ... 10 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకొనబడును.

... ప్రేటలోని అంటు వ్యాధుల ..., కృష్ణాంపేటలోని ఉర్దూబాల వ్యాధి ... విద్యాంధ్ర స్పెషల్ హోమ్‌కు, ... అంతుప్రదర్శనశాలకు, ... కేంద్రాలకు పాలసప్లయి.

... లోని పూర్ అంట్ వర్క్ ... ఆహారపదార్థాల సప్లయి.

... పేటలోని అంటు వ్యాధుల ... ఆహారపదార్థాల సప్లయి.

... ప్రదర్శన శాలలోని జంతువులకు ... ఆహారపదార్థాల సప్లయి.

... కృష్ణాంపేటలోని స్పెషల్ హోమ్ కు ...

(2) (a) ఆహారసామగ్రి (బి) చింతాద్రి ... లోగల కేంద్రానికి, సంవత్స ... కేంద్రాలకు ...

... ఆయుర్వేద, సిద్ధ, యునాని వైద్యశాల ... తయారుచేయుటకు ...

... సుమారు 8,000 ... ఎద్దుమాంసం.

... సుమారు 20,000 ...

అన్ని విషయాలకు నివరాలు వరకుంగల ... రు. 2/- ... మద్రాసు ... కొరకగలరు. ... టెండర్ పాకముతో ... ప్రకారం ... హిమ్మును ... వెళ్ళింది, ... చెల్లించాలి.

(10) ... టెండర్ ... తెలియజేయాలి, ... చేయాలి.

... అంతం ఉన్న విషయంలో కార్పొరేషన్ ... రు. 50/- డిపాజిట్‌ను చెల్లించి దాని ... టెండర్‌తో పంపాలి.

... అంగీకరింపబడిన టెండరు గలవారు ... మొత్తం సొమ్ములో 1/10 ... కార్పొరేషన్‌వద్ద డిపాజిట్ చేసి, ... సక్రమంగా నిర్వహింపగలమని అగ్రిమెంట్ వ్రాయాలి.

సి. నరసింహం,

28-2-47 అపిషియేటింగ్ కమీషనరు.

బెజవాడ (బ్రాంచి)

మునిసిపల్ హైస్కూలుకు ఉత్తరము బోస్ ... ప్రక్కను స్థాపనమకు ఎదుట.

చరకాశ్రమం

ఆయుర్వేదఫార్మసీ, గుంటూరువారి బ్రాంచి కార్యాలయం చేయబడినది.

మా కంపెనీలో అసలు ధరలకే సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.

వైద్యులకు, వర్తకులకు ప్రత్యేక కమీషను కల్పించబడును.

ప్రకటన

మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల విక్రయానికి ఆసక్తిగలవారు ఏజెంటుగా చేయవలెను.

మేనేజరు, ఆంధ్రప్రభ

ఆంధ్రప్రభ
ఆంధ్ర ... దినపత్రిక

1947 ఫిబ్రవరి 28, శుక్రవారం

పట్టువిడుపులు

ఎంత కోపంగా లేచారో, అంత చల్లగా సర్దుకున్నారు. ఇదే బ్రిటిష్ టోరీల స్వభావం. ఇదే వారిని కాపాడుతున్నది కూడా.

బ్రిటన్‌లో రాజరికం వుండవచ్చు. అయినా, అది ప్రజాస్వామిక రాజ్యం. సాంప్రదాయాలపట్ల ప్రేమాభిమానాల వల్లనే ఒక రాజును ఒక రాజవంశాన్ని బ్రిటిష్ ప్రజలు గుర్తిస్తున్నారుగాని, రాజ్యాధికారం బ్రిటిష్ రాజుది కాదు; ప్రజలదే.

బ్రిటన్ ప్రజాస్వామిక రాజ్యం గనకనే అక్కడ నేడు కార్మిక ప్రభుత్వం పరిపాలన కొనసాగించ గలుగుతున్నది.

"కూలిజనమా మనపై పెత్తనం చేయవలసింది?" అని భూస్వాములు, ధనాఢ్యులు మొదలైనవారు ఎదురు తిరిగితే, దేశంలో కల్లోలం తప్పదు గదా? బహుశా అంతర్యుద్ధమే తప్పదు గదా?

ఇట్టి విషమస్థితే ఏర్పడితే, ప్రజాశక్తి ముందు తమకు సర్వవినాశనం తప్పదని బ్రిటిష్ భూస్వాములు, ధనాఢ్యులు మొదలైనవారికి ఎవ్వరు చెప్ప నవసరంలేకుండానే తెలుసు. అంచేత బిర్రబిగియగలమని తోచిన చోట వారు కొంచెం బిర్రబిగిసి పోతుంటారు; దిగజారక తప్పదని తోచినచోట దిగజారిపోతుంటారు.

ఈ పట్టువిడుపులే వారికి పెట్టని కోటగా వుంటున్నాయి. ఇవే వారిని కాపాడుకొస్తున్నాయి.

ప్రభువులసభలో టోరీలదే మెజారిటీ కావాలంటే, వారు భారతదేశం విషయంలో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం చేసిన కొత్త ప్రకటనను నిరసిస్తూ ఒక తీర్మానాన్ని అతి సులభంగా చేయగలిగి వుండేవారే.

అయితే, ప్రభువుల సభకు ఏదైనా ఒక నిర్ణయాన్ని విలంబన చేయగల అధికారమే కలదుగాని, త్రోసిపుచ్చగల అధికారం లేదు. కామన్సు ఒక తీర్మానాన్ని చేస్తే, దాన్ని ప్రభువులసభ ఒకసారి త్రోసివేయగలదు; రెండు సార్లు త్రోసివెయ్యగలదు; కాని, మూడవసారి దాన్ని ఆమోదించితీరాలి. లేకపోతే, ప్రధాని తన పక్షీయులను ప్రభువుల సభలో సభ్యులనుగా చేసి, తనకు కావలసిన మెజారిటీ సంపాదించుకోవచ్చు; లేదా, అసలు ప్రభువుల సభనే రద్దుచేయమని కోరవచ్చు.

ఈ పరిస్థితిని తెచ్చుకొనడానికి బ్రిటిష్ టోరీలు బుద్ధిహీనులుకారు. అంచేత వారు ఏ వ్యవహారాన్ని తెగేవరకు సాగదియ్యరు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే, అట్లీ ప్రకటన విషయమై తాము ఎంతగా కలతచెందుతున్నా — కల్లోల పడుతున్నా — బ్రిటిష్ టోరీలు ప్రభువులసభలో తమ తీర్మానాన్ని ఎందుకు ఉపసంహరించు కున్నారో బోధపడగలదు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ

చాలారోజులు జరగగలదని

అట్లీ ప్రకటనపై నిర్ణయాన్ని చేయగలదని సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

త్వరలో సమావేశం కానున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో ఫిబ్రవరి 20 వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వంచేసిన ప్రకటనను చర్చించడం ప్రధానాంశం కాగలదని తెలుస్తున్నది.

ఈ ప్రకటనపై పార్లమెంటులో చేయబడగల వ్యాఖ్యానాలన్నింటిని కలిపి, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చించగలదని తెలుస్తున్నది.

ఈ ప్రకటనపై కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ అంతిమనిర్ణయం చేయడంలో, ఈ ప్రకటనవల్ల ఉత్పన్నంకాగల అంశాలపై గాంధీజీ అభిప్రాయం పూర్తిగా వర్కింగ్‌కమిటీకి ఉపకరించగలదని ఇక్కడి రాజకీయవేత్తలు విశ్వసిస్తున్నారు.

ఈ సందర్భంలో గాంధీజీ అభిప్రాయాన్ని తెలుసుకోదలిస్తే ఎవరైనా కాంగ్రెసు పెద్దలు నవఖాలీ వెళ్ళగలరో లేదో ఇంకా తెలియలేదు

మిస్టర్ అట్లీ ప్రకటనపై వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసు నాయకుల అభిప్రాయాలు కాంగ్రెసు హైకమాండ్‌కు చేరినవని, వర్కింగ్‌కమిటీ నిర్ణయానికి ఈ నాయకుల అభిప్రాయాలు ఉపకరించ గలవని తెలుస్తున్నది.

బహుశా ఈ వర్కింగ్ కమిటీ సమావేశం చాలాకాలం జరుగవచ్చు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనపై కాంగ్రెసుపై జరిపి వివరిస్తూ ఈ సభలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సుదీర్ఘ తీర్మానాన్ని చేయవచ్చు. ఈ తీర్మానంలోనే ఇటీవల ఒక ప్రకటనచేస్తూ ప్రజాపరిషత్తులో చేరవలసిందిగా వివిధ రాజకీయ పక్షాలకు పండిట్ నెహ్రూ చేసిన వినతిని కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ కూడ పునరుద్ఘాటించవచ్చునని తోస్తున్నది. (యు. ప్రె. ఐ.)

త్వరలోనే గాంధీజీ కొమిల్లా ప్రయాణం

హైమ్‌చార్ (త్రిపుర), ఫిబ్రవరి 28—

త్వరలోనే మహాత్మాగాంధీ తిప్పెర కొమిల్లాకు వెళ్లగలరని తెలుస్తున్నది. ఆయన అక్కడకు కాలినడకను వెళ్లాలని యోచిస్తున్నారు.

గాంధీజీ కొమిల్లాకు వెళ్లడం రూఢి అయినందువల్ల ఆయన గ్రామపర్యటన కార్యక్రమంలో మార్పు ఉల్లం మానుకోవలసివచ్చింది. కొమిల్లాలో మార్చి మొదటి వారంలో జరగబోయే కాంగ్రెసు సంఘం సమావేశం నాటికి ఆయన అక్కడకు చేరవస్తే బాగుంటుందని అంతా ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశానికి డాక్టర్ అకీర్ హుస్సేన్ కూడా హాజరవుతారు.

లక్ష్మీపూర్‌కు సమీపంగావున్న గెయార్ సేర్ అనే గ్రామంగుండా గాంధీమహాత్ముడు కొమిల్లాకు బయలుదేరవచ్చును. ఈ మార్గంగుండా వెడితే ఆయన సుమారు 10 మైళ్ల దూరం నడవవలసి వుంటుంది. అక్కడికి మార్చి 2వ తేదీన చేరతారు.

హైదరాబాదు స్వతంత్రరాజ్యం కాగలదా?

హైదరాబాదు (దక్కన్), ఫిబ్రవరి 28—

భారతీయులకు బ్రిటన్ సంపూర్ణంగా అధికారాన్ని అప్పగించడం పూర్తి అయిన మరుక్షణంలో, హైదరాబాదు సంస్థానం దానంతటదియే ఒక స్వతంత్ర రాజ్యంకాగలదని అట్లీ ప్రకటనపై వ్యాఖ్యానంచేస్తూ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ అన్నాడు.

బ్రిటనుకు కొత్త అమెరికన్ రాయబారి

అకస్మాత్తుగా జరిగిన నియామకం

వాషింగ్టన్, ఫిబ్రవరి 27—

ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న లూయిస్ విలియమ్స్ డగ్లస్‌ను బ్రిటన్‌లో అమెరికన్ రాయబారిగా నియమించాడు.

ఆతడు రాయబారిగా నియమించబడగలడని ఏ వర్గాలలోను అనుకోక పోవడంచేత ఈ నియామకం ఆశ్చర్యం కలిగించింది.

లూయిస్ డగ్లస్ ఆర్మసీలో మిలిటరీ ప్రభుత్వ శాఖకు సలహాదారుడు.

ఇదివరలో ఆతడు ఆరిజోనా నియోజకవర్గం నుంచి అమెరికన్ కాంగ్రెస్‌కు ప్రతినిధిగా యెన్నుకొబడ్డాడు.

బ్రిటన్, ఇండియాలతో బర్మా మైత్రి

కొత్త బర్మామంత్రి పునరుద్ఘాటన

రంగూన్, ఫిబ్రవరి 28—

బ్రిటన్‌తో, ఇండియా, చైనా మున్నగు ఆసియారాజ్యాలతో బర్మా అత్యంత మైత్రితో వుండడానికి సంకల్పించుకున్నదని కొత్తగా నియమించబడిన సమాచారశాఖా మంత్రి యూ-బా-చోవే అన్నాడు

బర్మా, ఇండియాల గురించి బ్రిటన్ ఈమధ్య చేసిన ప్రకటనలనుబట్టి దానిపైగల అనుమానాలు తొలగిపోయినవన్నాడు.

బియ్యం రేషన్ హెచ్చింపు

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో

మద్రాసు, ఫిబ్రవరి 27—

బియ్యం రేషన్ పదిఔన్సులనుంచి పన్నెండు ఔన్సులకు వీలైనంత త్వరలో హెచ్చించమని గుంటూరు, నెల్లూరు చిత్తూరు జిల్లాల కలెక్టర్లకు మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు

మద్రాసు నగరంలో కూడా ఈ హెచ్చింపు మార్చినెల మధ్యలో అమలులోకి రావచ్చును.

సరిహద్దు రాష్ట్రంలో లీగ్ ఉద్యమం

అయిదుమంది శాసనసభ్యుల అరెస్టు

పెషావర్, ఫిబ్రవరి 28—

సరిహద్దురాష్ట్ర శాసన సభ మాజీ అధ్యక్షుడు జనాబ్ సర్దార్ బహదూర్‌ఖాన్, ఇరువురు శాసన సభ్యులతోకూడ, 29 మంది నిన్నరాత్రి మన్‌సెరా, అబోత్తాబాద నగరాలలో సరిహద్దు నేరములచట్ట నిబంధనల ననుసరించి అరెస్టుచేయబడ్డారు.

లీగ్ ఉద్యమం సందర్భంలో అరెస్టు చేయబడి సెంట్రల్ జైలులో నిర్బంధింపబడిన ముస్లిమ్‌లీగ్ సభ్యులను తాత్కాలికప్రభుత్వ సభ్యుడు జనాబ్ సర్దార్ అబ్దుర్ రాబ్ నిస్తార్, ముస్లిమ్‌లీగ్ కార్యాచరణ సంఘసభ్యుడు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్ కలుసుకున్నారు

అంతకుపూర్వం పీరు, మనకీ షరీఫ్ పీర్ (ప్రముఖ సరిహద్దునాయకుడు)తో సంప్రతించారు.

రాజీ యత్నాలు

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వంవారికి, ముస్లింలీగ్ సభ్యులకు మధ్య సమాధానం కుదుర్చుటకు ప్రయత్నాలుసాగుతున్నవి ఈ రోజు మధ్యాహ్నం సరిహద్దు రాష్ట్ర ప్రధానితోను, గవర్నరుతోను జనాబ్ సర్దార్ నిస్తార్ సెక్రెటేరియట్‌లో గంటన్నరసేపు సంప్రతించారు తదనంతరం పత్రికా విలేఖరులు ప్రశ్నించగా పరిష్కారం విషయమై స్నేహభావంతో చర్చించామని డాక్టర్ ఖాన్ సాహెబ్, సర్దార్ నిస్తార్ తెలిపారు.

ప్రభుత్వ ప్రకటన

సరిహద్దురాష్ట్ర పరిస్థితులను గురించి ఈనాడు వెలువడ్డ అధికార ప్రకటనలో ఈక్రింది విధంగా ఉన్నది —

నిన్నరాత్రి హజారాలో 35 మంది ముస్లిమ్‌లీగ్ సభ్యులు అరెస్టు అయ్యారు రాష్ట్ర శాసనసభ సభ్యులు, జనాబ్ సర్దార్ మియాన్ జియాఉద్దీన్ ఖాన్, కెప్టెన్ జియాన్ మహమ్మద్‌ఖాన్‌లుకూడా ఈ అరెస్టయినవారిలో ఉన్నారు ఉదయం అబోత్తాబాద్‌లో ఒక గుంపుచేరగా పోలీసువారు లాఠీప్రయోగం చేశారు ఈ సందర్భంలో జనాబ్ సుల్తాన్ హస్సాన్ ఆలీ (ఎమ్ ఎల్ ఏ,) మరి 20 మంది అరెస్టు అయ్యారు.

పెషావర్ చాలావరకు ప్రశాంతంగానే ఉన్నందున సైనిక దళాలు ఉపసంహరింపబడ్డవి కొందరు ఊరేగింపు చేయుటకు ప్రయత్నించగా, 14 మంది ముస్లిమ్ లీగ్ నేషనల్‌గార్డ్సు టబులవ నిర్బంధనలో ఉంచారు

మర్దాన్‌లో, యార్ హుస్సేన్ గ్రామం నుంచి వచ్చిన ఎనమండుగురు వాలంటీర్లను అరెస్టు చేశారు.

పంజాబ్‌లో లీగ్ విజయోత్సవాలు

మార్చి రెండవ తేదిని

లాహోర్, ఫిబ్రవరి 27—

పంజాబ్ రాష్ట్రమంతటా మార్చి రెండవ తేదీని ముస్లిమ్‌లీగ్ విజయోత్సవాలు జరపమని పంజాబ్ ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు మామ్‌దోత్ నవాబ్ లీగ్ సంఘాలకు తెలిపాడు.

అమృతసర్ పోలీసు కాల్పులు

అమృతసర్‌లోను, అంబాలాలోను ముస్లిమ్ లీగ్ వారిపై ఈ మధ్య పోలీసువారు తుపాకులు పేల్చిన విషయమై విచారణ జరుపుటకు మామ్‌దోత్ నవాబు అయిదుగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించాడు —

సంఘసభ్యులు రేపటిరోజున అమృతసర్ వెళ్లి, సాయంకాలానికి అంబాలా చేరెదరు.

ఆరుగురు ఖాక్సారుల అరెస్టు

లాహోర్, ఫిబ్రవరి 27—

పంజాబ్ ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సు నిబంధనల ననుసరించి, సాయుధులై సైనికుల రీతిని వరుసగా వెళుతున్న ఆర్గురు ఖాక్సారులను నిన్న రాత్రి లాహోరులో అరెస్టు చేశారు.

పంజాబ్‌లో రాజీ

జనాబ్ నిస్తార్ అభినందన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

పంజాబ్ రాష్ట్రంలో ముస్లిం లీగ్ వారికి, ప్రభుత్వం వారికి రాజీకుదిరిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వ సభ్యుడు జనాబ్ ఘజన్‌ఫర్ ఆలీఖాన్, ఒక ప్రకటనచేస్తూ, పౌరస్వాతంత్ర్యపు హక్కులను సంపాదించుటకు పంజాబ్‌ముస్లిమ్‌లు, శ్రీ పురుషులు చేసిన కృషిని ప్రశంసించాడు మత విద్వేషాలు చెలరేగకుండా అన్యమతస్థులు చూపిన ఓర్మిని ఆయన అభినందించాడు.

శ్రీ కృష్ణమీనన్

స్విట్జర్లాండ్‌తో రాయబారాలకు ప్రయాణం

లండన్, ఫిబ్రవరి 28—

యూరప్‌లో పండిట్ నెహ్రూ అంతరంగిక రాయబారిగా పనిచేస్తున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు జెనీవా విమానంలో వెళ్లాడు. స్విట్జర్లాండ్‌తో ఇండియాకు రాజకీయ సంబంధ బాంధవ్యాల సంస్థాపన ఈ ప్రయాణోద్దేశం.

స్విట్జర్లాండ్ నుంచి మిస్టర్ మీనన్ ఇట్టి పనిమీదే చెకొస్లోవాకియాకు వెళతాడు. దారిలో ఆయన ప్రాగ్యులో ఆగవచ్చు.

వివిధ యూరోపియన్ రాజ్యాలతో తన సమాలోచనల ఫలితాలను పండిట్ నెహ్రూకు విపేదించడానికి మార్చి 15 వ తేదీ ప్రాంతాల శ్రీ కృష్ణమీనన్ ఇండియాకు వెళతాడట.

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26—

మద్రాసు పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ సభ్యుడు, జనాబ్ ఖాన్‌బహదూర్ జనాబ్ హుస్సేన్ ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుడుగా 1947 మార్చి ఒకటవతేదీనుంచి నియమింపబడినట్లు భారత ప్రభుత్వంవారు ప్రకటించారు.

మిత్రరాజ్య సమితి కార్యకలాపాల నిర్ణయసంఘ కార్యకర్తగా నియమించబడిన శ్రీ కె. యన్. సుబ్రహ్మణ్యం (ఐ. సి. యస్.)

ప్రధాని ప్రకాశం చర్యకు మంత్రుల అసమ్మతి!

విచారణ ఉపసంఘాన్ని నియమించే సందర్భంలో

మద్రాసు, ఫిబ్రవరి 27—

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో వర్గాల సంస్థాపన విషయమై విచారణ చేసేందుకు ఒక ఉపసంఘాన్ని శ్రీ ప్రకాశంగారు నియమించడాన్ని, కాంగ్రెసుపార్టీ సభ్యులు కొందరు విమర్శిస్తున్నట్లుగా, మంత్రులలోకూడా కొందరు దానిని ఆమోదించలేదని తెలుస్తున్నది

పార్టీనియమావళిగల 30 నిబంధనలక్ష్యం పాటీ సమైక్యతను సాధించడమేనని దీన్ని ఆధారంచేసుకొని పార్టీసభ్యులపై డిసిప్లినరీచర్య తీసుకొనడానికి శ్రీ ప్రకాశంగారు ప్రయత్నించడాన్ని కూడా కొందరు మంత్రులు హర్షించడంలేదని తెలుస్తున్నది.

ప్రకాశంగారి నాయకత్వం

సమర్థిస్తూ బహిరంగసభ

మద్రాసు, ఫిబ్రవరి 27—

ప్రధాని ప్రకాశంగారి నాయకత్వాన్ని సమర్థిస్తూ నిన్న సాయంకాలం ఆంధ్రాజిల్లా కాంగ్రెస్‌కమిటీ వారి యాజమాన్యాన గోఖలేహాల్‌లో జరిగిన బహిరంగసభలో మధ్య మధ్య గలభాలతో సాగింది

ప్రారంభంలో శ్రీ తల్లూరాఘవాచారిగారు సమావేశోద్దేశాలను వెల్లడిచేశారు

సభాధ్యక్షుడు శ్రీ ఎమ్ కె వి రెడ్డిగారు మాట్లాడుతూ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదింపదలచిన శాసనసభ్యులు ఏవిధమైన నేరాలను తెలియజేయలేదని, ప్రస్తుతమంత్రివర్గం పరిపాలనలో ఉన్న ఈకొద్ది కాలంలోను వారిపరిపాలనం విధానం ఇతర రాష్ట్రాలకు ఏమాత్రం తీసిపోదని అన్నారు గ్రామాభివృద్ధి ఖాదీవిధానం, హరిజనోద్ధరణ మున్నగు విధానాల విషయంలో మ్రాసు దర్శకు లయ్యారని ఇది అందరు గర్వించవలసిన విషయమని ఆయన అన్నారు

శ్రీ ఖాసా సుబ్బారావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

ఈ విశ్వాసరాహిత్య తీర్మానం సందర్భంలో ఒక తమాషా ఏమంటే అది ఎవరిపై తేదల్చారో వారికిగాని, పార్టీకిగాని మొదట తెలపనే లేదు,

"ఈ తొలిసూచనలు పత్రికలకును, ప్రజలకును బయటపడిన పిమ్మటగాని పార్టీవారికి ఈ విషయం వెల్లడికాలేదు. కాంగ్రెస్ సంస్థ నిబంధనలకు ఇది వ్యతిరేకమైన మార్గమని మా అభిప్రాయం. కొన్నికొన్ని వర్గాలు, వ్యక్తిగతంగానే కొందరు సభ్యులచేత బలవంతంగా సంతకాలు పెట్టించారు".

ఆ సమయంలో సభలోగలభా ప్రారంభమైంది ఎన్. ఎస్ వరదాచారి (ఎమ్ ఎల్ ఏ.) గారు లేచి సుబ్బారావుగారి ప్రసంగం మధ్యలో ఏదో చెప్పబోగా ఇట్టి ఆటంకాలకు తాను వెరవనని సుబ్బారావుగారు అన్నారు అంతట టిట్లా ? ఎవా వారిగారు సభవారిని ప్రశాంతంగా వుండమని ఏన్న వించారు.

ఖాసా సుబ్బారావుగారు తిరిగి ప్రసంగిస్తూ శ్రీ కామరాజనాడార్ ప్రసక్తిరాగా తిరిగి గలభా ప్రారంభమైంది. అంతట పోలీసువారు వేదికపైకి వచ్చారు

ఎస్. గోవిందస్వామి ఎమ్ ఎల్ ఏ. గారు, మద్దూరి అన్నపూర్ణయ్యగారు లెఫ్టినెంట్‌కర్నల్ శాస్త్రిగారు, శ్రీ వి. సుబ్బారావుగారు మున్నగువారుకూడా ప్రకాశంగారిని సమర్థిస్తూ మాట్లాడారు

పెళ్లి పంక్తులలో నూరుమంది భుజించవచ్చు

మద్రాసు, ఫిబ్రవరి 27—

పెళ్ళి పంక్తులలో ఇకమీదట నూరుమంది భుజించవచ్చునని మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు రాష్ట్రంలో బియ్యం పరిస్థితి చక్కబడ్డది కొబట్టి ఈ ఏర్పాటు చేయుటకు సావకాశం కలిగిందట.

కడప సబ్‌కోర్టు

మద్రాసు, ఫిబ్రవరి 26—

కడప సబ్‌కోర్టును 1947 మార్చి ఒకటవ తేదీ నుంచి ఎత్తివేయుమని మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు

ఇండియా రాయబారికావాలని

ఆగాఖాన్ అభిలాష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—

తనను ఏ విదేశంలోనైనా ఇండియా రాయబారిగా నియమించడం తనకు సమ్మతమే కాగలదని, కోరితే తన సేవలను ఈ విధంగా ఉపయోగించు కొనవచ్చునని ఆగాఖాన్ పండిట్ నెహ్రూకు తెలియజేశాడట.

శ్రీ శంకరరావుదేవ్‌తో స్థానిక నాయకుల సమాలోచన

మద్రాసు, ఫిబ్రవరి 27—

నేడు దక్షిణ హిందీ ప్రచారసభ సభాభవనంలో అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్‌తో చాలామంది స్థానిక నాయకులు సంభాషించారు.

అందరికంటె నేడు ముందుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు శ్రీ రామనాథగోయెంకా శ్రీ శంకరరావుదేవ్‌తో సంభాషించారు,

ఆ పిదప శ్రీ మాగంటి బాపినీడు, ఆవినాశలింగం, భక్తవత్సలం, సంగురేశన్, యస్ గోవిందాచారి, విడివిడిగా కాంగ్రెసు కార్యదర్శితో సంభాషించారు

ఆ పిదప డాక్టర్ పి. సుబ్బరాయన్, యస్ యస్ వరదాచారి కలిసివెళ్ళి దాదాపు ఒక గంటసేపు సంభాషించారు,

తదనంతరం బళ్లారిజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ టి సుబ్రహ్మణ్యం, పిఠాపురం యువరాజాగారలు సంభాషించారు.

ఆ పిదప శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, కళా వెంకట్రావులు కలిసివెళ్లి సంభాషించారు

టి టి. కృష్ణమాచారి, కామరాజనాడార్ వెళ్లి రేపు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సభలో అనుసరింపబడవలసిన విధానం గురించి కాంగ్రెస్ కార్యదర్శితో సంభాషించారు.

పత్రికలను ప్రకాశంగారు విమర్శించలేదట

మద్రాసు, ఫిబ్రవరి 27—

ఇటీవల ఆంధ్రదేశంలో ప్రధాని ప్రకాశంగారు పర్యటనచేసిన సందర్భంలో మద్రాసు పత్రికలను విమర్శించినట్టి అవసరమైతే పత్రికలను ప్రభుత్వం అదుపులోనికి తేగలదని అన్నట్లుగా పత్రికలలో ప్రచురింపబడిన వార్తలు అసత్యమని వివరిస్తూ మద్రాసు సమాచారశాఖా డైరెక్టర్ నిన్న ఒక ప్రకటన చేశారు.

రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ

ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఓల్డుబాయిస్ తీర్మానం

రాజమండ్రి ఫిబ్రవరి 24—

రాజమండ్రి గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీలో ప్రిన్సిపాల్ పదవికి ఎవరిని నియమించకుండా ఇన్నాళ్ల ఖాళీ పెట్టినందుకు తమఅసమ్మతిని వెల్లడిచేస్తూ, వెంటనే ప్రిన్సిపాల్‌ను నియమించాలని ప్రభుత్వంవారికి విన్నవిస్తూ, మొన్నటిరోజున శ్రీ పిప్పా అప్పారావుగారి అధ్యక్షతను జరిగిన ఓల్డు బాయిస్ అసోసియేషన్ సమావేశంలో తీర్మానించారు

కాలేజీకి క్రొత్తభవనం నిర్మించాలని, సైన్సు డిపార్టుమెంటు అభివృద్ధిచేయాలని ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

మునిసిపల్ కౌన్సిలర్ల పదవీకాలం పొడిగింపు

మద్రాసు, ఫిబ్రవరి 28—

ఈ దిగువ వివరించిన మునిసిపాలిటీలలో, ప్రస్తుతం సభ్యులుగా ఉన్నవారి పదవీకాలం మార్చి ఒకటవ తేదీనుంచి 31 వ తేదీకి పొడిగింపబడిందని ప్రభుత్వంవారు ప్రకటించారు —

బెజవాడ, పాలకొల్లు పెద్దాపురం నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, హిందూపురం, తిరుపతి, విజయనగరం, అనంతపురం, తెనాలి, ఆకోట.

తాటికల్లుగీతపై నిషేధం

మద్రాసు, ఫిబ్రవరి 27—

బెల్లం తయారుచేయుటకు తాటికల్లు గీయరాదని నిషేధించుటకు మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించారట

మద్యపాన నిషేధం వల్ల కల్లుగీసేవారిలో నిరుద్యోగులైన వారికి తిరిగి వృత్తికల్పించు ఉద్దేశంతో కొబ్బరికల్లుగీసి సహకార సంఘాలద్వారా బెల్లం తయారుచేసే ఏర్పాటుచేయాలని మద్రాసు ప్రభుత్వంవారు ఇదివరలో యోచించారట కాని, ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని మార్చుకున్నారు.

3వ పేజీ తరువాయి

కలదుగనక, ఈ తీర్మానాన్ని పూర్తిగా చేయవలదని హెచ్చరిస్తున్నది.

"దేశరాజకీయాలే అత్యంతకల్లోల సంధికాలంగా వున్న ఈ విషమసమయంలో ఇట్టి విద్వేషపూరిత చర్యకు 'యుద్ధానికి' దిగడం మంచిదికాదని హెచ్చరిస్తూ ప్రత్యేకంగా అనేక ప్రాంతీయ విభాగములుగల ఈ రాష్ట్రంలో ఇట్టి చర్యకు వారు దిగినట్లయితే, కాంగ్రెసు సభ్యుల పైన, కాంగ్రెసుపైన ప్రజలకు విశ్వాసం సడలిపోగలదని వారిని హెచ్చరిస్తున్నది.

"ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రానికి, ఆంధ్ర ప్రజానీకానికి ప్రధాని ప్రకాశంగారు చేసిన సేవను ఉగ్గడిస్తూ, కాంగ్రెసు పార్టీలోని అన్నివర్గాలు ఆయన నాయకత్వాన్ని నిలబెట్టి, ఆయన ఇక ముందు చేయనున్న ప్రజాసేవా కార్యక్రమంలో పూర్తిగా సహకరించగలవని విశ్వసిస్తున్నది.

"ఈ తీర్మానం గౌరవించబడేటట్లు చూడడంలో నేను, కాంగ్రెసుపట్ల, ప్రజానీకంపట్ల తమకుగల విధ్యుక్తధర్మాన్ని ఆంధ్ర శాసన సభ్యులు నిర్వహించేటట్లు చూడడంలోను, అఖిలభారత సంఘం సహకారంతో, అవసరమైన చర్యలు తీసుకొనడానికి ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గానికి ఈ సంఘం అధికారమిస్తున్నది

"శ్రీ ప్రకాశంగారి నాయకత్వంపై ఆంధ్ర ప్రజానీకం విశ్వాసాన్ని పునరుద్ఘాటించడంచేత, ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను సమర్థించవలదని విశ్వాసరాహిత్య ప్రతిపాదనవల్ల ఆంధ్ర ప్రజానీకంలో ఉద్రేకం పెరగగల అవకాశంకలదని ఆంధ్ర శాసన సభ్యులను హెచ్చరించడం తన విధ్యుక్తధర్మమని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం భావిస్తున్నది."

మద్రాసు బడ్జెటులో లోటు?

మద్రాసు, ఫిబ్రవరి 27—

రాబోవు మద్రాసు శాసనసభలో మద్రాసు ప్రభుత్వంవారు ప్రతిపాదింపదలచిన 1947-48 వ సంవత్సరం బడ్జెట్‌లో మద్యపాన నిషేధం మున్నగు అత్యధిక వ్యయాలతో కూడిన కార్యక్రమాల కారణంగా మద్రాసు ప్రభుత్వంవారు రాబోయే శాసనసభ సమావేశంలో ప్రతిపాదింప దలచిన 1947-48 సంవత్సరం బడ్జెట్‌లో లోటు కనిపించవచ్చునట. కాని, ప్రభుత్వాదాయ రిజర్వు పండునుంచి కొంత మొత్తాన్ని తీసుకుని, బడ్జెటులో నామకహా అధికాదాయాన్ని చూపించవచ్చును.

వృత్తి విద్యాబోధ

పుస్తకాల తయారుకు నిపుణుల సంఘం ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 27—

వృత్తి విద్యాశిక్షణలో విద్యార్థులకు కావలసిన పుస్తకాలను తయారుచేయుట సందర్భంలో ఒక నిపుణుల సంఘాన్ని నియమించుటకు మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించారట.

కాలేజీ విద్యార్థులకు, హైస్కూలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను తయారుచేయుట గురించికూడా ప్రభుత్వంవారు యోచిస్తున్నారట. కాని, ఈ విషయమై ఒక నిర్ణయానికి రాలేదు.

బెజవాడలో అరెస్టులు

144 వ సెక్షన్ అతిక్రమించినందుకు

(మన విలేకరి)

బెజవాడ, ఫిబ్రవరి 24—

144 వ సెక్షన్ అతిక్రమించి బహిరంగసభ చేయుటకు ప్రయత్నించినందుకు దాసరి రామారావు, ఎ. లక్ష్మణరావు, వి నారాయణరావులను అరెస్టుచేశారు

భారతీయ నౌకాదళ విప్లవ వీరోత్సవ దినం సందర్భంలో బహిరంగ సభ జరపుటకు అనుమతి ఈయనందున దాసరి రామారావుగారు కర్ఫ్యూ జరుగుతుండగా ... సెంట్రల్ లాడ్స్‌స్కేర్‌లో మాట్లాడటం ప్రారంభించగా రోడ్డుమీద జనం గుమిగూడారట.

మునిసిపాలిటీల గ్రేడ్‌లు మార్చుచేయుమని ఉత్తర్వు

మద్రాసు ఫిబ్రవరి 26—

చెన్నరాష్ట్రంలోని మునిసిపాలిటీల ఆర్థిక స్థితిని, ఆదాయాల్ని పునఃపరిశీలించిన ... ప్రస్తుతం రెండవగ్రేడ్‌కు చెందిన ఆరు మునిసిపాలిటీలను మొదటిగ్రేడ్‌కు, మూడవగ్రేడ్‌కు చెందిన ఆయుదింటిని రెండవగ్రేడ్‌కు మార్చవలసినదని మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

ఇందువల్ల తెలుగు జిల్లాలలో రాజమండ్రి, విశాఖపట్నం, గుంటూరుమునిసిపాలిటీలు మొదటిగ్రేడ్‌కు, తెనాలి మునిసిపాలిటీ రెండవగ్రేడ్‌కు మార్చబడుతున్నవి

ఈ మార్పులు కారణంగా సిబ్బందిని తొలగించవలసిన అగత్యం లేదనికూడా ప్రభుత్వంవారు తెలిపారట.

సాలుకి నాలుగులక్షల ఆదాయంగల వాటిని మొదటిగ్రేడ్‌గాను, రెండున్నరలక్షలు ఆదాయంగల మునిసిపాలిటీలను రెండవ గ్రేడ్‌గాను పరిగణిస్తారు.

పెషావర్, ఫిబ్రవరి 28—

మర్దాన్‌లో 144 వ సెక్షన్ ఉత్తర్వును ఉల్లంఘిస్తూ ఎనిమండి నేషనల్ గార్డ్సు ... జరిపిన ఒక చిన్న ఊరేగింపు చేయ్యగా పోలీసువారు ఎనమండుగురిని అరెస్టుచేసి, గుంపును చెదరగొట్టారు ఈరోజున ముగ్గురు లీగ్‌సభ్యులను కూడా అరెస్టు చేశారు,

1వ పెజి తరువాయి

హాలిఫాక్స్ హితవు

రింపబడినట్టుగా భారతదేశం కోరగల్గ దేనినైనా మనం స్వేచ్ఛగా, పూర్తిగా సహకరించగల మనోభావంతో మనకుకూడా పాలువుండాలని మనస్ఫూర్తిగా ఆశించవలదా?

"భారతదేశ శక్తి సంపదలను అభివృద్ధి చేయడం అత్యవసరమని భావించేవారు భారతదేశంలోని ప్రతి రాజకీయ పక్షంలోను వున్నారు. అయితే, తమపై ఎవాయి ప్రభుత్వం అధిపత్యం కలిగి వుండగా, ఎన్నడూ సహకరించడానికి వీలు అంగీకరింపబడుగాని, ఏ ఉదంతంలోనైతే భారత ప్రత్యేకమైన అనుమానం తీరిపోతుందో, ఆ క్షణం నుంచి ఈ కృషిలో సహకరించడానికి వీరందరు సంసిద్ధంగా వున్నవారే

"భారత చరిత్రలోని ప్రస్తుత అధ్యాయం పూర్తికావలెనంటే, నూతన ప్రతిపత్తిని సమ్మతింపచేసుకొనడానికై భారతదేశం సాగిస్తున్న కృషిలో ఎలానా తేపినాటుంటే మేము సహకరించగలమని నిర్ణయించుకుంటే సముచితమైన విధానం మరొకటి లేదని నేను విశ్వసిస్తున్నాను. ఈ భావనతోనే నేను మనం భారతదేశానికి సందేశం పంపగలమని ఆశిస్తున్నాను"

లార్డ్ హాలిఫాక్స్ ప్రసంగం పూర్తిచేయగానే సభలో హర్షధ్వానాలు చెలరేగినవి



ఏజంటు: పి. ఎ. ఎస్. వాసన్
4, బందరుపేట, మద్రాసు.

పాలస్తీనా విషయమై బ్రిటన్, అమెరికాల మధ్య కలత?

యూదులవలస సాగాలని ట్రూమన్ పట్టుదల

బెవిన్ ఆరోపణలపట్ల వాషింగ్టన్‌లో ఆగ్రహం

లండన్, ఫిబ్రవరి 28—

పాలస్తీనా సమస్యపట్ల ప్రెసిడెంటు ట్రూమన్ అవలంబించిన వైఖరిపై మంగళవారంనాడు కామన్సుసభలో మిస్టర్ బెవిన్ చేసిన ఆరోపణ "ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఆశ్చర్యం" కలిగించినదని "డెయిలీ మెయిల్" వాషింగ్టన్ విలేఖరి తెల్పుతున్నాడు.

"పాలస్తీనాకు లక్షమంది యూదులను వెంటనే వలస పంపాలని ట్రూమన్ ఇప్పటికీ సంకల్పించివున్నాడు" అని ఈ విలేఖరి తెల్పుతున్నాడు. పాలస్తీనా సమస్యనుగురించి బ్రిటన్, అమెరికాలకు నిస్సందేహంగా కలత రాగలదనికూడా ఇతడు అంటున్నాడు

లక్షమంది యూదులను వెంటనే పాలస్తీనాకు పంపాలని ప్రకటించడం ద్వారా ట్రూమన్ లండన్ సంభాషణలను భగ్నపరిచాడని బెవిన్ కామన్సులో చేసిన ఆరోపణ (ఈ వార్తను "ఆంధ్ర ప్రభ" నిన్ననే ప్రకటించింది)

"డెయిలీ మెయిల్" వాషింగ్టన్ విలేఖరి ఇంకా యీ క్రిందివిధంగా వ్రాస్తున్నాడు.

"పాలస్తీనా సమస్య గురించి బ్రిటన్, అమెరికాలకు నిస్సందేహంగా కలతరాగల అవకాశం లేకపోలేదని ఇప్పుడు భావించబడుతున్నది

"నిన్ననే తన ప్రయివేటు భవనంలో ప్రెసిడెంట్ ట్రూమన్ పన్నెండుగురు యూదు నాయకులతో రహస్య సమావేశం జరిపాడు. యూదులను పాలస్తీనాకు వలస పంపాలని తను ప్రయత్నాలు చేస్తున్నట్లు వారికి వాగ్దానమిచ్చాడు. యూదుల సహాయార్థం ఈ యూదు నాయకులు రు.25,00,000 పౌనుల నిధిని ప్రోగుచేస్తున్నారు

"పాలస్తీనాకు యూదులను వలస పంపాలనేది అమెరికా విదేశాంగ విధానంలో ఒక ప్రధాన అంశంగా పరిణమించింది

"కామన్సులో బెవిన్ చేసిన ఆరోపణలపై అమెరికా ప్రభుత్వం అధికారరీత్యా ఎట్టి విమర్శ చేయదుగాని, విదేశాంగ కార్యాలయానికి మాత్రం ఆ ప్రకటన ఆశ్చర్యం కలిగించినదనడంలో సందేహంలేదు

"ఈ సమస్య అమెరికన్ ప్రభుత్వంపై ఎన్నడూ ఇట్టి విమర్శగాని, అత్యాశనిపై ఇంతగా ఆరోపణ చెయ్యడంగాని జరగలేదు" (గ్లోబ్)

కామన్సులో బెవిన్ ఆరోపణ వివరాలు

పాలస్తీనా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికై జరిగిన లండన్ సమావేశంలో యూదులను, అరబ్‌లను సన్నిహితం చెయ్యాలని ఉద్దేశించబడిన సంభాషణలను ప్రెసిడెంటు ట్రూమన్ వెడగొట్టాడని నిన్న బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్నెస్ట్ బెవిన్ ఆరోపించాడు. వెంటనే లక్షమంది యూదులను పాలస్తీనాకు వలస పంపాలని గత శరత్కాలంలో అమెరికా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం సందర్భంలో ట్రూమన్ ప్రకటన చెయ్యడంద్వారా లండన్ సంభాషణల విఫలం కావడానికి కారకుడయాడని బెవిన్ ఆరోపించాడు

పాలస్తీనా సమస్యపై నేడు కామన్సు సభలో బెవిన్ చర్చను ప్రారంభిస్తూ ఇంకా యీ క్రింది విధంగా అన్నాడు:

"పాలస్తీనా సమస్యపై గత అక్టోబర్ నెలలో నేను యూదులతో, అరబ్‌లతో అత్యంత ప్రధాన సంభాషణలు జరిపాను. సంభాషణలు ఫలించ గలవని ఆ రోజులలో ఆశ పొడచూపింది. నేను అతిశక్తి చేస్తున్నానని అనుకోను. చిట్టచివరకు పాలస్తీనా సమస్యా పరిష్కారానికి సరియైన మార్గం గోచరించినదని భావించాను. ఆయితే, లాభం లేకపోయింది

"నేను ఆ రోజులలో పారిస్ శాంతి సమావేశానికి తిరిగివెళ్ళిన మరునాడు ప్రధానమంత్రి అట్లీ నాకు అర్ధరాత్రి టెలిఫోన్ చేశాడు. పాలస్తీనాకు లక్షమంది యూదులను వలస పంపాలని ప్రెసిడెంటు ట్రూమన్ మరొక ప్రకటన చెయ్యనున్నాడని అట్లీ నాకు చెప్పాడు"

ఈ సమయంలో మిస్టర్ బెవిన్ ఒక్క నిమిషం ఆగి, ప్రతిమాటను నొక్కి పలుకుతూ యిలా అన్నాడు:

"లక్షమంది యూదులను పాలస్తీనాకు వలస పంపాలనే సమస్యపై ట్రూమన్ పట్టుదలగా వున్నాడనే విషయాన్ని బ్రిటన్, ప్రపంచము కూడా గమనించవలసి వున్నదని నా వుద్దేశం

"అట్లీ నాతో మాట్లాడిన పిమ్మట ఆ సమయమే నేను అమెరికన్ విదేశాంగమంత్రి బర్న్సును కలుసుకున్నాను. నేను అంతవరకు యూదులతో, అరబ్‌లతో ఎడతెగకుండా సంభాషణలు జరిపానని, బ్రిటనుకు మాత్రమే పాలస్తీనా సమస్యా పరిష్కార బాధ్యతను విడిచిపెట్టినట్లయితే బ్రిటను విశ్వసనీయంగా దానిని నిర్వర్తించగలదని అతడికి తెలియజెప్పాను

"ప్రెసిడెంటు ట్రూమన్ ఆ విధంగా ప్రకటన చెయ్యరాదని నేను ప్రతిమాలాను. కాని, అతడు

(మిగతా 5 వ పేజీలో)

ప్రష్యన్ ప్రభుత్వం రద్దు

జర్మనీకి నూతన రాజ్యాంగ చట్టం

మిత్రరాజ్య కంట్రోలు కౌన్సిలు నిర్ణయం

హాంబర్గ్, ఫిబ్రవరి 25—

నేడు బెర్లినులో మిత్రరాజ్యాల కంట్రోలు కౌన్సిలు సమావేశమై జర్మన్ ప్రభుత్వ చట్టాల్ని రద్దుచేసిందని జర్మనీలోని బ్రిటిష్‌వార్తా సంస్థ ప్రకటించింది.

నాలుగు ఆక్రాంత జర్మన్‌భాగాల డిప్యూటీ గవర్నర్లు గతవారం తయారుచేసిన కొత్త జర్మన్ శాసనం మార్చి 1 వ తేదీన ప్రకటించబడుతుంది.

డిప్యూటీ మిలిటరీ గవర్నర్లు తయారుచేసిన ఒక నివేదికనుకూడా కంట్రోల్ కౌన్సిలు చర్చించి, ఆమోదించింది. జర్మనీ ప్రస్తుత పరిస్థితి గురించి చర్చించడానికి మాస్కోలో సమావేశమయే విదేశాంగ మంత్రుల సమావేశానికి ఈ నివేదిక పంపబడగలదు.

ఇండియాపై మార్షల్ ప్రకటన

సత్ఫలితాల నీయగలదని అసఫాలీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 26—

తమ విభేదాలను మాపుమాపుకొని ప్రతిష్టంభనను తొలగించుకోవలసినదిగా ఇండియాలోని హిందువులను, ముస్లిములను ఉద్దేశించి అమెరికన్ విదేశాంగమంత్రి జనరల్ మార్షల్ చేసిన ప్రకటనలోని విజ్ఞప్తిని అమెరికాలోని భారత రాయబారి మిస్టర్ అసఫాలీ ప్రశంసించాడు

జనరల్ మార్షల్ కార్యాలయంనుంచి బయటకు రాగానే జరిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మిస్టర్ అసఫాలీ ఇలా అన్నాడు

"విజ్ఞతాపూర్వకమైన ఈ ప్రకటన సత్ఫలితాలను ఈయగలదు"

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తన అధికారపత్రాలను సమర్పించడం విషయమై జరగవలసిన ఏర్పాట్లనుగురించి మాట్లాడడంకోసమే జనరల్ మార్షల్ కార్యాలయానికి మిస్టర్ అసఫాలీ తొలిసారిగా నేడు వెళ్లాడు.

జనరల్ మార్షల్‌తో తన సంభాషణ స్నేహపూర్వకంగా వున్నదన్నాడు

"ఇది భారతదేశ చరిత్రకు, ప్రపంచ చరిత్రకు అత్యంత ప్రధానమైనదని కూడా మిస్టర్ అసఫాలీ అన్నాడు

కొంది రోజులలోనే ప్రెసిడెంట్ ట్రూమన్‌ను మిస్టర్ అసఫాలీ కలుసుకొని, ఆతర్వాత తన రాయబారి ఉద్యోగాన్ని స్వీకరించగలడని తెలుస్తున్నది.

కాశ్మీర్ సరిహద్దులో పెద్ద బ్రిటిష్ సైనిక కేంద్రం

ఇండియాలో వైమానికబల సన్నద్ధం

రష్యాపట్ల భీతితో బ్రిటన్ సన్నాహాలు

బ్రిటిష్ కమ్యూనిస్టు పామీదత్ ఆరోపణలు

లండన్, ఫిబ్రవరి 28—

భారతదేశంలోని ముఖ్యమైన స్థావరాలలో వైమానికదళాలు వుండడానికి అనువుగా 1950 జూలై నాటికి 18 విమానాశ్రయాలను నిర్మించాలని, వానిలో దూరప్రయాణం చేయగల బాంబర్లదళం వుండడానికై ఆరు విమానాశ్రయాలు వుండాలని, 1946 సంవత్సరం పూర్తి అయ్యేనాటికి వీనిలో 11 సైనిక కాశ్రయాల నిర్మాణం పూర్తికావాలని గత జూన్ నెలలో బ్రిటిష్ వైమానికశాఖ ఆదేశించిందని నేడు లండన్‌లో ప్రారంభమైన బ్రిటిష్ సామ్రాజ్య కమ్యూనిస్టుపార్టీల సభలో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ఉపాధ్యక్షుడు మిస్టర్ ఆర్. పామీదత్ వెల్లడించాడు.

ఈ సందర్భంలో మిస్టర్ పామీదత్ ఇంకా ఇలా అన్నాడు —

"ఈ అభివృద్ధి నిరోధక మిలిటరీ చర్యలనేమి, కీలక స్థావరాలను పటిష్టపరుచుకొనే ఆతురతనేమి నిరోధించి, వీటిని రూపుమాపడం మనకు అత్యవసరం. బ్రిటిష్‌ప్రజలేమి, అధినివేశాలు, ఇండియా, వలసరాజ్యాల ప్రజలుకూడా ఈ అభివృద్ధి నిరోధక చర్యలను గర్హిస్తున్నారు

రష్యా-ఇండియా సరిహద్దులో సైనికస్థావరం

సోవియెట్ రష్యాకు భారతదేశంలోని కాశ్మీర్ సంస్థానానికి మధ్యన సరిహద్దుగావున్న జిల్‌జిట్ ప్రాంతాన్ని విడగొట్టి, దాన్ని ప్రత్యేకమైన సైనికస్థావరంగా మార్చడానికి సన్నాహాలు జరుగుతున్నవని, సమస్త భారతదేశంలోను వ్యాపిస్తున్న సోవియెట్‌రష్యా ప్రతికూలప్రచారానికి కిది కార్యాలయనికూడా మిస్టర్ పామీదత్ అన్నాడు

ఆయన ఇంకా ఇలా అన్నాడు

"మధ్యప్రాచ్యంలో అట్టిపెట్టబడిన సైనిక దళాలన్నింటిని అక్కడి ఆటబలులను అణిచేందుకుగాదు. సోవియెట్‌రష్యాకు ప్రతికూలంగా మధ్యప్రాచ్యంలో ఒక ఏర్పాట్ని లేవనెత్తడానికే అక్కడ సైనిక బలాలను అట్టిపెట్టడం జరిగింది

"జూన్ 1948"

భారతదేశ చరిత్రలో అతి ప్రధానమైనదట

రామమనోహరలోహియా ప్రకటన

కాన్‌పూర్, ఫిబ్రవరి 25—

"1948 జూన్" అపూర్వ ప్రాధాన్యం వహించినదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన అన్నాడు

బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాపై చేసిన ప్రకటనను గురించి వ్యాఖ్యానిస్తూ డాక్టర్ లోహియా ఇంకా ఇలా అన్నాడు:

"అంత్య సందేశాలను గురించి, ఇతర గడువులనుగురించి వినడం మనకు పరిపాటి అయిపోయింది. ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వమే తాను వైదొలగడంపై ఒక గడువును నిర్ణయించింది. ఆ నాడే హిందుస్థాన్ భావినిర్ణయం కాబోతున్నది. ఈ భవితవ్య నిర్ణయంలో బ్రిటన్ ఏదోఒక విధంగా ఇంకా జోక్యం కలిగించుకొనదలచితే యుక్తినై భారత దేశంలో ఆరని విప్లవానలజ్వాలలు ప్రజ్వరిల్లగలవు."

మైనారిటీహక్కుల సంఘం

మరి ముగ్గురు సభ్యుల నామినేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—

ప్రజాపరిషత్తులో మైనారిటీల హక్కుల సలహా సంఘంలో మరిముగ్గురు సభ్యులను నియమిస్తూ భారత ప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటించారు —

మైనారిటీల ప్రాథమిక హక్కుల విషయమై సలహానివ్వడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని ప్రజాపరిషత్తువారు చేసిన తీర్మానంలో మొత్తం 22 మంది సభ్యులకు మించకుండా, అధ్యక్షుడు మరికొందరు సభ్యులను నామినేటు చేయడానికి అధికారమీయబడింది. ఆ అధికారాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు ప్రస్తుతానికి మిస్టర్ ఎమ్. రత్నస్వామి, అమృతలాల్ వి ఠక్కర్, రాజకృష్ణబోస్ గారలను నామినేట్ చేశాడు

"బాల్య వివాహాలు పోవాలి: వితంతు వివాహాలు జరగాలి"

గాంధిమహాత్ముని నిశ్చితాభిప్రాయం

హైమచార్ (త్రిపుర జిల్లా), ఫిబ్రవరి 24—

దార్ పౌలాద్రిగ్రామంలో నిన్న సాయంకాలం ప్రార్థనానంతరం బాల్యవివాహం విషయమై కొందరు కొన్ని ప్రశ్నలు వేయగా, గాంధీజీ వాటికి ప్రత్యుత్తరాలను చెప్పారు. ఆ ప్రశ్నోత్తరాల వివరాలివి —

ప్రశ్న:- నామశూద్ర హరిజన బాలికలకు సామాన్యంగా పన్నెండు, పదమూడు సంవత్సరాల వయస్సు రాగానే వివాహం జరుగుతున్నది, పూర్వం, కొందరికి ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలు రాగానే వివాహమయ్యేది. పెండ్లికొడుకు, పెండ్లికుమార్తెకు 150 రూపాయలు వరకట్నం ఈయాలి. పదూపదుల వయస్సులో, సగటున పన్నెండు, పదిహేను సంవత్సరాల వ్యత్యాసమున్నది. ఒక వర్ణంవారిలో వితంతువివాహాలు కూడా ఆచారంలో వున్నవి కాని, తమకన్న ఉత్తమవర్గంగా భావించబడే రెండవ వర్గంవారి సాంప్రదాయాన్ని అనుసరించి, వితంతువివాహాలను వీరు కూడా మానుకుంటున్నారు. ఈ బాల్యవివాహాలు, వితంతువివాహాల విషయమై మీ అభిప్రాయ మేమి?

ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ విషయమై తనకు స్థిరాభిప్రాయ మేర్పడ్డదని, బాల్యంలో వైధవ్యం సంప్రాప్తించగల సావకాశం లేకుండా ఆదిలోనే జాగ్రత్తపడాలని మహాత్ముడు తెలిపాడు

"బాల్యవివాహాలకు నే నెప్పుడూ ప్రతికూలుడనే. ఈ దురలవాటును నామశూద్రులు బహుశా ఉత్తమజాతులనబడే వారివల్ల నేర్చుకుని వుంటారు

"వరకట్నంవిధానానికి నే నంగీకరించను. అది బాలికలను విక్రయించడం వంటిది. నామ శూద్రులలో కూడా వరవిక్రయం వుండడం మిక్కిలి శోచనీయం

"ఈ వ్యత్యాసాలను పెంచనే రద్దుచేయమని నేను వారికి సలహా నిస్తున్నాను. జాతి విభేదాలన్నీ పూర్తిగా తొలగిపోయి, ఒకే ఒక జాతి. భంగీజాతి మాత్రమే అమలులోకి రావాలి. తాను భంగీ అనిపించుకోడానికి ప్రతి హిందువుడు గర్వపడాలని నే నిదివరలో చెప్పిన సలహా శూద్రులకు కూడా వర్తిస్తుంది,

"బాల్యవివాహాల దేనియెడల, ఎక్కడో అతి స్వల్పంగాతప్ప, బాల్య వితంతువులే వుండరు. పురుషులు ఏకపత్నీవ్రతులుగాను, స్త్రీలు పతివ్రతలుగాను వుండాలని నా సిద్ధాంతం. బలవంతంగా వైధవ్యాన్ని అనుభవించడానికి ఉత్తమవర్గాలనబడేవాటికి చెందిన స్త్రీలు అలవాటుపడ్డారు. పురుషుల విషయంలో దీనికి వ్యతిరేకమైన ఆచారం అమలులోకి రావడం విస్తుపేటు. కాని, సంఘం అట్టి శోచనీయమైన పరిస్థితులకు లోనైనది కాబట్టి, బాల వితంతువులకు పునర్వివాహమే శరణ్యం.

"స్త్రీ పురుషుల సరిసమానత్వంలో నాకు దృఢ విశ్వాస మున్నది. కాబట్టి, పురుషులకు గల హక్కులే స్త్రీలకు ఉండాలని నా అభిప్రాయం"

రెండవప్రశ్న —ఆంతర్వివాహాలు మీ కంగీకారమేనా? భార్యాభర్తలు తమ తమ మతాలనే అనుసరించాలని, అందువల్ల సివిల్ వివాహాలకు మీకు అభ్యంతరంలేదని అన్నారు. విభిన్న మతాలకు చెందినవారు, వివాహమాడిన పిమ్మట, తమ తమ మతాలనే జీవితాంతంవరకు అనుసరించినవా రెవరైనా ఉన్నట్లు మీ రెరుగుదురా?

సివిల్ వివాహాలు మత సాంప్రదాయాలకు విరుద్ధంకాదా? ఇందువల్ల మతాభిమానం సమసిపోదా?

ఈ ప్రశ్నలకు మహాత్మాగాంధీ సమాధానమిస్తూ ఇలా అన్నారు — "నాకు తెలిసిన మిత్రులు ఇంకా సజీవులై వుండడంవల్ల జీవితాంతం వరకు భార్యాభర్తలిరువురు వారివారి మతాలనే అనుసరించినదీ లేనిదీ ప్రస్తుతం తెలియజేయలేను. ఆయినా, తమతమ నమ్మకాలను ఏ మాత్రం విడువకుండా కాలం గడుపుతున్న భార్యాభర్తలను నే నెరుగుదును. కాని, గత అనుభవాలపైనే ఆధారపడవలసిన ఆగత్యం లేదని కూడా అంటాను. నూతన సంభవాలకు స్థానమిస్తు, ... తొలగించాలని నా అభిప్రాయం. సివిల్ చట్టప్రకారమైన వివాహాలలో నాకు విశ్వాసం లేనప్పటికీ, సంఘ సంస్కరణార్థం అవసరమైనప్పుడు వాటిని అంగీకరిస్తాను."

స్వతంత్ర భారతావని అవతరణకు ఆస్ట్రేలియా ఎదురు చూస్తున్నదని

డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ ప్రకటన

కాన్‌బెర్రా, ఫిబ్రవరి 28—

"ఆస్ట్రేలియావలెనే ఇండియా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని, స్వపరిపాలనాధికారాన్ని పొందాలని ఆస్ట్రేలియా ఎదురుచూస్తున్నది" అని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ అన్నాడు.

నేడు ఆస్ట్రేలియన్ పార్లమెంటులో ఉపన్యసిస్తూ హెర్బర్ట్ ఇవాట్ ఇంకా యిలా అన్నాడు:

ఇండియాకు స్వాతంత్ర్యం యివ్వబడింది, ఇండొనేసియనులు అత్యధికంగా రాజకీయ స్వపరిపాలనాధికారాన్ని సాధించారు. అదే విధంగా ఆగ్నేయ ఆసియా రాజ్యాలన్నీ చైతన్యం పొందుతున్నవి.

"ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో ఆస్ట్రేలియాకు ప్రత్యక్షంగా సంబంధం కలదు. ఆగ్నేయ ఆసియా రాజ్యాలమధ్య సామరస్య సంబంధ బాంధవ్యాలు యేర్పడడానికి ఆస్ట్రేలియా కృషిచెయ్యాలి. ఈ రాజ్యాలమధ్య ఇతోధిక రాజకీయ, వైజ్ఞానిక, వాణిజ్య సహకారం పెంపొందడానికి వీలుగా అవి రాజకీయంగా అధికారాలు కలిగేటట్లు ఆస్ట్రేలియా శ్రద్ధవహించాలి

"డచ్-ఇండొనేసియన్ సంభాషణలు వారావరకు సాగినవి గనుక, ఆ సమస్యను సత్వరమే పరిష్కరించుకోవలసిన గురుతర బాధ్యత ఇరుపక్షాలమీదనూ కలదు

"పరస్పర ప్రయోజనాలకు చెందిన పనులపై ఇండియాతో ముఖాముఖిన చర్చించుకోడానికి ఆస్ట్రేలియాకు ఎంతయు సంతసం కాగలదు"

ఆస్ట్రేలియా వాణిజ్యాభివృద్ధికి గల అవకాశాల ప్రసక్తి తెచ్చి డాక్టర్ ఇవాట్ యిలా అన్నాడు:

"ప్రస్తుత సూచనల ప్రకారం, ఆస్ట్రేలియాలో తయారగు వస్తువులను ఆగ్నేయ ఆసియా రాజ్యాలు విరివిగా దిగుమతి చేసేని, వాటికి బదులుగా అవి ఆస్ట్రేలియాకు తమకు అత్యధికంగా గల ముడిపదార్థాలను పంపే అవకాశం అమోఘంగా వుందని తెలుస్తున్నది. అందుచేత, ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోను, పశ్చిమ పసిఫిక్ రాజ్యాల ప్రాంతంలోను ఈ రాజ్యాల ప్రజల ప్రయోజనాల రక్షణ చూడగల ఒక ప్రాంతీయ సంఘాన్ని యేర్పాటుచెయ్యడానికి సమయమాసన్నమైంది.

బ్రిటన్‌తో సంబంధం వుండాలని వాదన

డాక్టర్ ఇవాట్ ఇంకా యిలా అన్నాడు:

"ప్రాచీన విజ్ఞాన సంపద్విలసితమై, ప్రజాస్వామిక స్వాతంత్ర్య సాధనకు కృతనిశ్చయమైన భారతదేశం శీఘ్రగతిని రాజకీయ, ఆర్థిక స్వపరిపాలనాధికారాన్ని పొందగలదని ఆశిస్తున్నాను

"ఆస్ట్రేలియా యితర బ్రిటిష్ రాజ్యాలతో చేరి వుండికూడా సంపూర్ణ స్వపరిపాలనాధికారాన్ని అనుభవిస్తున్న సంగతి భారత ప్రజలు గుర్తించాలి. ఇదేవిధంగా, ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్తు రాజ్యాలతో సంబంధం త్రెంచుకోకుండానే తన సమస్త జాతీయాశయాలను సాధించగలదు

"ఇండియాకు బ్రిటన్‌వలన జరిగిన లాభాలు ఇన్నీ అన్నీ కావు. ముఖ్యంగా ఎంజినీరింగులో, రైళ్లు, రోడ్లు మున్నగు సౌకర్యాలలో, ఇంకా యితర విధాలలో ఇండియాకు బ్రిటన్‌వలన లాభం జరిగింది.

"ఇండియాతో ఆస్ట్రేలియన్ పరిశ్రమలకు నిరంతరం సన్నిహితసంబంధం యేర్పడడం, ముఖ్యంగా ఇండియా సమస్యల పరిష్కారానికి ఆస్ట్రేలియా తోడ్పడడం అవసరం

"భారతదేశం ఆమోఘంగా ... సంపన్న ... అంటేత, ఇంకొకరి సహాయంతో, ప్రజల అత్యవసరాలను తీర్చడానికై ఉత్పత్తిని వృద్ధి చేసుకోగలదు"

పరస్పర సహకారంవలన ఇండియా, ఆస్ట్రేలియాలకు మాత్రమేకాక, ప్రపంచరాజ్యాలకు సయితం మిక్కిలి ఉపకారం జరగగలదన్నాడు.

బిర్లా లేబొరేటరీస్ తయారింపులలో ఒకటి. కల్కత్తా. 64, ...
మద్రాసు రాజధానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
దాదా అండ్ కంపెని
88, నైనియప్ప నాయక్ వీధి, పార్కుటౌను, మద్రాసు

నరాలబాధ ఉపశమనానికి

సినిమా తారలు అనుసరించే పద్ధతి

హారిసన్‌లో ... కష్టపడి పనిచేసే సినిమాతారలకై ఒక కాలిఫోర్నియన్ వైద్యుడు ఒక చిట్కాను కనిపెట్టాడు. తొమ్మిది బలవర్ధకాల సమ్మిశ్రణమైన ఈమందు నరాలకు అధిక బలము, వీర్యవృద్ధి, రక్తవృద్ధి గ్రంధులకు చురుకుదనం కలిగించి, ప్రశాంతనిద్రకు తోడ్పడుతుంది. ఈ ఔషధం ఇప్పుడు మనదేశానికి దిగుమతిచేయబడినది. ఇది (BUROIDS) "(బ్యూరాయిడ్స్) అనేపేరుతో అందరు కెమిస్టులవద్ద లభిస్తుంది. ఇది మిక్కిలి జయప్రదంగా పనిచేస్తున్నది. కాబట్టి ఎవరికైనా గుణం కనిపించనిచో, ఖాళీ పెట్టెను పంపితే, మీకు సొమ్ము వాపసు చేయబడుతుందనే హామీ ఒసగబడుతున్నది. "(బ్యూరాయిడ్స్)ను కొనుటకు (BUROIDS) ఈ హామీ సంరక్షణ నొసంగుచుంది

Buroids యూనిక

బ్యూరాయిడ్స్ హెచ్చుటానికి

Ad. No. BD 7/4.

కుచ్చులోకుదుళ్ళ ఎడంగానున్నందున దంతాలపిప్పివట్టే చోటునుకూడా శుభ్రపరుస్తాయి.



పైనచూపిన పాతరకం టూత్ బ్రష్‌ను చూడండి. దాని కుచ్చులు చాలా దగ్గరగా వుండడంచేత అవి పండ్లసందులలో ప్రవేశించలేవు. విజ్డం టూత్‌బ్రష్ కుచ్చులు దూరదూరంగాను, సూటిగాను వున్నందున అవి పండ్లమధ్య దూరి, అక్కడ చిక్కుకుని పండ్లు పాడి పిప్పిపట్టడానికి కారణమైన ఆహారపదార్థాల అణువులను తొలగించి శుభ్రపరుస్తాయి. అవి నైలాన్ కుచ్చులు కనుక జంతుసంబంధమైన వాటికంటె మూడు రెట్లు కాలం పనిచేయగలుగుతవి.

Wisdom REGD

THE CORRECT-SHAPE NYLON TOOTHBRUSH

ఇంగ్లండులో ఎడ్డిస్ లిమిటెడ్‌వారిచే తయారుచేయబడినది.
వీరు 1780 లో మొట్టమొదటిసారి టూత్ బ్రష్‌ను చేసినవారు.
డిస్ట్రిబ్యూటర్లు: జె యల్ మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్,
పోస్టు ఆఫీసు బాక్సు 258, బొంబాయి, ఉత్తర ప్రాంతీయ.

స్థిరత్వానికి ప్రసిద్ధికెక్కినది

చరిత్ర ప్రసిద్ధమయిన మధుర దేవాలయపు ఔన్నత్యం శిల్పవిద్యలో ఎంత ప్రధానమైనదో, "భారత్" కంపెనీ ఇన్సూరెన్సు రంగంలో అంత అగ్రస్థానం వహించింది.

ఇన్సూరుచేసేప్రజలు భారత్ కంపెనీని ఖ్యాతికి, స్థిరత్వానికి అగ్రగణ్యమైన దానినిగా భావిస్తున్నారు. అది 1896 లో స్థాపింపబడినది. ప్రజోపకారం చేసిన ప్రధాన సంస్థగా దాని స్వర్ణోత్సవం జరుపబడినది. లక్షలకొలది ప్రజలు దాని అండనుచేరి, రక్షణ పొందారు.

ఏజెంట్లు స్త్రీలు, పురుషులు
కావలెను
భారత్ కంపెనీ మీ జీవితాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి సహాయపడగలదు. దాని పేరు ప్రతిష్ఠలే, మీకు నమ్మకం కలిగిస్తాయి. మీకు సమీపంలో వున్న బ్రాంచికి దరఖాస్తు పెట్టుకోండి

భారత్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

దక్షిణ ఇండియాలో దాని బ్రాంచీలు
మద్రాసు — మధుర — ఎర్నాకుళం — బెంగుళూరు — గుంటూరు
పట్టణాలలో కలవు
చీఫ్ ఏజెంట్లు:—శాస్త్రి అండ్ రావు, గుంటూరు.
రెడ్డి బ్రదర్స్, కర్నూలు సీడెడ్ జిల్లాలకు.

మేహధ్వంసిని

శరీరము కృశింపి మానవుని జీవచ్ఛవము చేయు శిరంగివుండు, మేహవాయువు, మేహస్రావము, మేహజ్వరము, చర్మ వ్యాధులు, శీఘ్రస్ఖలనము "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధి పరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము హెచ్చుగా పథ్యము లేదు. ఇంజక్షనుల అవసరము లేకుండా గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును

పెద్ద సీసా 1-3 రు. 4-1-0
మీడియం " 2-8-0

స్టాకిస్టులు కావలెను. ఎల్లచోట్ల అమ్మబడుచుండు

దీ లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని,

... సిటీ

స్టాకిస్టులు — సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ. సంపత్ స్టోర్స్, ... అబ్దుల్ నబీ సాహెబ్ అండ్ సన్స్, ... సమస్తే కాపీ వర్క్స్, ...

300 రమణులుంచినకు కమీషన్ 100 రమణులుంచు రు. 2-0
300 ... కమీషన్ 100 ... రు. 5-0
పేర్ల జాబితా ఉచితం
హిందూస్థాన్ డైమండ్ షాపు
తపాలు పెట్టె నెం. 7 - - - [illegible]

"ప్రకాశం నాయకత్వానికి వ్యతిరేకంగా వోటు చేయవద్దు"

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానం

"లేనిచో, ఆంధ్ర రాష్ట్రంలో ఉద్రేకాలు పెరగగల ప్రమాదం కలదు"

మద్రాసు, ఫిబ్రవరి 27—

ప్రస్తుత పరిస్థితులలో ప్రధాని ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించడమేమి, దానిపై ఓటింగ్ జరగాలని పట్టుపట్టడమేమి అనుచితమని హెచ్చరిస్తూ, లోగడ ఫిబ్రవరి 17వ తేదీన రాజమండ్రిలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీసభ్యులకు, అందులో ప్రత్యేకంగా ఆంధ్ర శాసనసభ్యులకు తాను ఇచ్చిన సలహాను పునరుద్ఘాటిస్తూ, నేటి ఉదయం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

నేటి సాయంత్రం 3 గంటలకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం సమావేశమై ఈ తీర్మానంపై చర్చను ప్రారంభించింది.

నిన్న సాయంత్రం మైలాపూర్‌లోని శ్రీ యం. కె. వి రెడ్డిగారి భవనంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం శ్రీ ఆచార్య రంగా అధ్యక్షతన సమావేశమై కొంతతడవు చర్చించి నేటి ఉదయంవరకు వాయిదా పడింది. ఈ సమావేశంలో మొత్తం 19 మంది సభ్యులకుగాను 14 మంది హాజరయినారు.

నిన్న సాయంత్రం సభలో ప్రత్యేక ఆహ్వానంపై మంత్రి కూర్మయ్య, బి యస్ మూర్తి గారలుకూడా పాల్గొన్నారు. ఈ సభకు ప్రత్యేక ఆహ్వానంపై శ్రీ ప్రకాశంగారుకూడా వచ్చారుగాని ఉదయ సభలో వీరు పాల్గొనలేదు.

నేటి ఉదయం తిరిగి సమావేశమై ఈ దిగువ తీర్మానాన్ని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించింది.

"శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనకు అనుకూలంగా 37 మంది ఆంధ్రశాసనసభులు సంతకాలు చేయడంవల్ల సంభవించిన పరిస్థితిపై ఫిబ్రవరి 17 వ తేదీన రాజమండ్రిలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంచేసిన తీర్మానాన్ని, అప్పుడు అవలంబించినవైఖరిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం అత్యవసరసమావేశంలో ఆమోదిస్తున్నది. ఆ తీర్మానంలో మద్రాసుశాసనసభ్యులకు, ప్రత్యేకంగా ఆంధ్రఓటర్లకు ఎవరి వదవడికైతే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం హామీయిచ్చి వ్యవహరిస్తున్నదో అట్టి ఆంధ్రశాసనసభ్యులకు ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం ఇచ్చిన సలహానుకూడా ఈ సభ ఆమోదిస్తున్నది.

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని వివిధ సభ్యులమధ్యగల విభేదాలను సమయింపజేయడానికై దూరదృష్టితో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులతో ఒక ఉపసంఘాన్ని ఇటీవల ప్రధాని నియమించినందుకు హర్షిస్తున్నది. అందులో మా ప్రత్యేకంగా పార్టీలో వర్గాలున్నట్టయితే, వాటిని తొలగించడంలో సలహా లివ్వడానికి, ప్రజాస్వ పరిపాలన సౌమ్యంగాను మార్దవంగానునడిచిపోవడానికి అవసరమగు వాతావరణాన్ని కల్పించడంతో నూతనంగా చేయడానికిగాను ఇట్టి ఉపసంఘాన్ని ప్రధాని నియమించి నందుకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం సంతసిస్తున్నది. ప్రస్తుతం ప్రధాన మంత్రికి, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులకు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీసభ్యులకు గల విభేదాలు సమసిపోయి, పరస్పర స్నేహబాంధవ్యాలు ఏర్పడడానికి, మొత్తం రాష్ట్రంలోని ప్రజా సముదాయానికి సేవ చేయడానికి ఇందువల్ల అవకాశం చిక్కగలదని ఆశిస్తున్నది.

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అంతిమనిర్ణయాన్ని చేయడానికి వీలుగా ఈ ఉపసంఘం సూచనలు చేయడానికి అవకాశం లభించగలదని, అందుమూలంగా కాంగ్రెసు పార్టీలోగల వివిధసభ్యుల మధ్య సన్నిహితత్వం వృద్ధిపొందడానికేమి, తారంతరు హృదయపూర్వకంగా సహకరించడానికేమి, ప్రభుత్వ కృషితో రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాలు సహకరించడానికేమి అవకాశంకలుగగలదనికూడా ఈ సభ విశ్వసిస్తున్నది. అలిండియా కాంగ్రెసుకమిటీ సలహాలప్రకారం ప్రజాసేకంవల్ల కాంగ్రెసు శాసనసభ్యులకు, కాంగ్రెసు మంత్రివర్గాలకు, మొత్తం కాంగ్రెసు సంస్థకేగల బాధ్యతలను నిర్వహించగల బాధ్యత రాష్ట్రీయ సంఘాలదే కనుక మంత్రివర్గం కృషికి వాటి సహకారం అత్యవసరం.

"అంచేత ఈ నిర్మాణయుతమైన కార్యక్రమంవల్ల ఎంత లాభంకలదో, అంతను పొందడానికి ప్రయత్నించవలసిందని, పార్టీలోని వివిధవర్గాల మధ్యగల విభేదాలను సమయింపచేయడంలో ప్రధానికి సహాయం చేయవలసిందని, సోదరరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలను ఈ సభ అర్థిస్తున్నది. కాంగ్రెసు లక్ష్యమైనసేవ, క్రమశిక్షణ, సమైక్యత మొదలగు వాటిని పెంపొందించడంద్వారా అభ్యుదయకర విధానాన్ని మంత్రివర్గం అనుసరించేటట్టు చూడడంలోనేమి, రాజమండ్రిలో కార్యవర్గంచేసిన తీర్మానంలో వివరించబడినట్టుగా మంత్రివర్గాన్ని పునర్నిర్మించడంద్వారా ఇంతవరకు మంత్రివర్గ కృషితో సహకరించకుండా వున్న పార్టీసభ్యుల సహకారాన్ని మంత్రివర్గానికి చేకూర్చడంలోనేమి సోదర రాష్ట్రీయ సంఘాలు కూడా తగుచర్యను తీసుకొనవలెనని ఆంధ్రకాంగ్రెసు సంఘం అర్థిస్తున్నది.

"సమస్త పార్టీ విశ్వాసాన్ని సాధించడానికై సమైక్యతను తిరిగి సాధించడానికై విజ్ఞతతో ప్రధాని సమకూర్చిన ఈ అపూర్వ అవకాశాన్ని శాసనసభ్యులు, తనకు ప్రత్యేక బాధ్యతగల ఆంధ్ర శాసనసభ్యులు జారవిడువరాదని, ప్రస్తుతం విశ్వాసరాహిత్యతీర్మానంవల్ల తక్షణమే ప్రయోజనం కలిగేటట్టు కనబడుతున్నప్పటికీ, ఇందువల్ల విభేదాలు పెచ్చుపెరిగి, అవ్యవస్థ విధ్వంసన జరిగేప్రమాదం

(మిగతా 2 వ పేజీలో)

విచారణ ఉపసంఘం సమావేశం

ఇద్దరుసభ్యులే హాజరయినా విచారణ ప్రారంభం

కాంగ్రెసు పార్టీలో వర్గాయికలవని ఇద్దరి కైఫియతు

మద్రాసు, ఫిబ్రవరి 27—

గత 19 వ తేదీన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో వర్గాల సంస్థాపన విషయమై విచారించడానికిగాను ప్రధాని ప్రకాశంగారిచేత నియమించబడిన ఉపసంఘం నేడు సెక్రటరియేట్‌లోని కమిటీ గదిలో సమావేశమై దాదాపు రెండున్నర గంటలసేపు విచారణ జరిపిన పిదప రేపటిదాకా వాయిదాపడింది.

ఈ ఉపసంఘ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ ప్రకాశంగారు సోమ, ఒక్క ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాగారు మాత్రమే పాల్గొన్నారు. కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేలప్పన్, కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పన్, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ సమావేశానికి హాజరు కాలేదు. ఉపసంఘం కార్యదర్శి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సభకు హాజరైనారు.

ఈ ఉపసంఘం నేడు శ్రీ యస్. గోవింద స్వామి (యం. యల్. ఎ.), టి పురుషోత్తం (యం. యల్. సి) గారలను విచారించింది. వీరిరువురు కాంగ్రెసు పార్టీలో వర్గాలు కలవని చెప్పారు.

తిరిగి విచారణ రేపటికి వాయిదా పడింది.

మద్రాసు మంత్రివర్గం సమావేశం

గవర్నరుతో ప్రధాని సమాలోచనలు

విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై చర్చలు

మద్రాసు, ఫిబ్రవరి 27—

నిన్నసాయంత్రం మద్రాసు గవర్నరు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సభలో మంత్రులందరు పాల్గొన్నారు.

ఈ సమావేశానంతరం గవర్నర్ ఛేంబర్‌కు వెళ్ళి గవర్నరుతో ప్రధాని ప్రకాశంగారు సమాలోచన జరిపారు.

శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించియే ఈ సమాలోచనలు నడిచినవని తెలుస్తున్నది.

గవర్నరుతో సంభాషణ పూర్తియైన పిదప, తన గదికి తిరిగివచ్చి, మంత్రులు శ్రీ వి వి. గిరి, కరంత్, కోటిరెడ్డి, రాఘవమీనన్‌గార్లతో ప్రధాని ప్రకాశంగారు సమాలోచనలు జరిపారు.

నిన్న శ్రీ ప్రకాశంగారు సెక్రటరియేట్‌కు రాగానే ముందు మంత్రి కుమారస్వామిరాజాగారిని పిలిపించి వారితో సంభాషించారు. వీరిరువురు ఏమి సంభాషించినదీ తెలియలేదుగాని, మంత్రి కుమారస్వామిరాజావద్దనుంచి రాజీనామా పత్రాన్ని ప్రధాని తీసుకొని వుంటాడని అభిజ్ఞవర్గాలు అంటున్నారు. లోగడ ప్రకాశంగారు మంత్రులందరి వద్దనుంచి రాజీనామా పత్రాలు తీసుకొని ఢిల్లీవెళ్లిన సమయంలో మంత్రి కుమారస్వామిరాజాగారు ఊళ్లో లేరన్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. అయితే, ప్రకాశంగారు మంత్రులవద్దనుంచి రాజీనామా లెందుకు తీసుకున్నారో ఎవ్వరికీ అర్థంకావడంలేదు.

రేపు ఉదయం జరుగగల కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీసభలో తమ బలాబలాలను ప్రదర్శించుకొనడానికై శ్రీ ప్రకాశంగారి పక్షంవారేమి, ప్రతిపక్షులేమి విపరీతంగా సన్నాహాలను సాగిస్తున్నారు.

నిన్న, ఇవ్వాళ్లలో రాష్ట్రంలోని పలుప్రాంతాలనుంచి శాసన సభ్యులు, తదితరులు చాలామంది మద్రాసు చేరారు.

(5 వ కాలం తరువాయి)

రాదు. ఇది జాగ్రత్తగా రక్షించబడేటట్టు చూడవలె నని."

శ్రీ శంకరరావ్ దేవ్‌తో మద్రాసు రాజకీయాల చర్చ

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శితో ప్రకాశం, రంగా, కామరాజనాడార్ గార్ల సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 27—

గతరాత్రి దక్షిణభారత హిందీ ప్రచారసభ భవనంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్‌తో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా, తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్, మద్రాసు ప్రధాని శ్రీ టి. ప్రకాశం, మంత్రి శ్రీ ఆర్. రాఘవ మీనన్ సమాలోచనలు జరిపారు.

ముందు శ్రీ శంకరరావుదేవుతో ఆచార్య రంగా, కామరాజనాడార్‌గారలు సంభాషించిన పిదప, మంత్రి రాఘవమీనన్‌తో కలిసివెళ్ళి, ఒక గంటసేపు ప్రధాని ప్రకాశంగారు కాంగ్రెసు కార్యదర్శితో సమాలోచనలు జరిపారు.

శ్రీ శంకరరావుతో సంభాషించి బయటికిరాగానే, తాము మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ వ్యవహారాలనుగురించి, ఆయనతో సంభాషించినామని శ్రీ కామరాజనాడార్ విలేఖరులతో అన్నారు

నతిగా రాత్రి 10-30 గంటలకు హిందీప్రచారసభాభవనానికి వెళ్ళి, శ్రీ శంకరరావుదేవుతో ప్రధాని ప్రకాశంగారు ఒక గంటసేపు సంభాషించారు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను గురించి వీరు సంభాషించారని తెలుస్తున్నది.

మద్రాసుకు కాంగ్రెస్ కార్యదర్శి ఆగమనం

నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావు దేవు వచ్చారు. రేపు శ్రీ ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చర్చించగలదు కనుక, ఆ సభలో పాల్గొనడానికే శ్రీ శంకరరావుదేవు ఇక్కడికి వచ్చారు

విమానాశ్రయంవద్ద ఆచార్య రంగా, కామరాజ నాడార్, ఆర్ రాఘవమీనన్, అయ్యదేవర కాళేశ్వరరావు, కళావెంకట్రావు, మాగంటి బాపినీడు, ఎల్లంరాజు, టి టి కృష్ణమాచారి, డాక్టర్ సుబ్బరాయన్ ప్రభృతులు శ్రీ శంకర్‌రావుదేవుకు స్వాగతమిచ్చారు.

"ఇక్కడి పరిస్థితులు స్వయంగా చూచి తెలుసుకొనేందుకై నేనిక్కడికి వచ్చాను." అని "ఆంధ్రప్రభ" విలేఖరితో శ్రీ శంకరరావుదేవు అన్నారు అలహాబాదునుంచి తాను మంగళవారం సాయంత్రం ఢిల్లీచేరానని, బుధవారం ఉదయానే బయలుదేరి, ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చానని, అంచేత మద్రాసు పరిస్థితులను సమగ్రంగా తెలుసుకొనడానికి తగు అవకాశం తనకు ఢిల్లీలో చిక్కనేలేదని కూడా శ్రీ శంకరరావుదేవు అన్నాడు.

మార్చి ఒకటవ తేదీన తిరిగి తాను ఢిల్లీకి బయలుదేరగలనని ఆశిస్తున్నానని కూడా అన్నారు

ఒక పత్రికావిలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను తీర్పుచెప్పేందుకు ఇక్కడికి రాలేదని, ఇతరులను తాను విచారణచేసే ప్రమేయమే లేదని వివరిస్తూ, శ్రీ శంకరరావుదేవు ఇలా అన్నారు:—

"కాంగ్రెసు క్రమశిక్షణ, ప్రతిష్ఠ చెక్కుచెదర

(మిగతా 3 వ కాలంలో)

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు జోక్యం మద్రాసు మంత్రివర్గం వ్యవహారంలో అవసరమని కేరళ కాంగ్రెస్ తీర్మానం

(మన విలేఖరి)

కళ్ళికోట, ఫిబ్రవరి 27—

నిన్న సాయంత్రం టవున్‌హాలులో కేరళ రాష్ట్రీయ కాంగ్రెసుసంఘం సమావేశమై ప్రధాని ప్రకాశంగారిపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనవల్ల సంభవించిన పరిస్థితిలో తక్షణమే అలిండియా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు జోక్యం కల్గించుకోవాలని కోరుతూ ఒక తీర్మానం చేయబడింది.

మొత్తం 58 మంది సభ్యులలోను 42 మంది సభ్యులు ఈ సభకు హాజరైనారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకై సరాసరి నిన్న సాయంత్రానికి అలహాబాదునుంచి, కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేలప్పన్, సభకు అధ్యక్షత వహించారు.

ఈ సభకు పత్రికావిలేఖరులనేమి, ప్రేక్షకులనేమి రానివ్వలేదుగాని, మొత్తం రెండున్నర గంటలసేపు సభజరిగింది. సమావేశం పూర్తికాగానే ఈ కింది తీర్మానం ఆమోదింపబడినట్టుగా ప్రకటింపబడింది.—

"మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులు తమ నాయకుని ఎన్నుకొనడంలోనేమి, తొలగించడంలోనేమి జోక్యం కల్గించుకోవాలని కేరళ రాష్ట్ర కాంగ్రెసు సంఘం భావించడంలేదు.

అయితే, కాంగ్రెసు మంత్రివర్గాలు వక్రమంగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి అంతరాయం కాగల యిట్టి విషయాలలో అఖిలభారతకాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు జోక్యంకల్గించుకోవాలి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలకు, పార్టీసభ్యులకు సలహాలివ్వవలసి కేరళ కాంగ్రెసు సంఘం కోరుతున్నది.

"ఇట్టి ప్రతిపాదనలను చేసేముందు తమ తమ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలతో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు సంప్రతించడం అత్యవసరం.

"కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని కొందరు సభ్యులు తమ నాయకునిపై విశ్వాసరాహిత్యాన్ని ప్రతిపాదించడంచేత దురదృష్టవశాత్తు అప్పుడే కాంగ్రెసు నాయకులలో విభేదాలు పెచ్చుపెరిగిపోయినవి.

'కాంగ్రెసు సభ్యులలో సమైక్యత, క్రమశిక్షణావశ్యకరిలు తీవ్రతరమైన ఈ సమయంలో కాంగ్రెసు నాయకులలో విభేదాలు పొడసూపడం అత్యంత ప్రమాదకరం. పైగా ఇందుమూలంగా కాంగ్రెసుకే కళంకంరాగలదు. అంచేత, ఎలాంటి పరిస్థితులలోను ఈ పరిస్థితిని సాగనివ్వరాదు.

"అంతరంగికమైన ఇలాంటి విభేదాలతో ఏ కాంగ్రెసు మంత్రివర్గం సమైక్యతతో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించజాలదు. కాగా, ఈ విషయంలో వెంటనే అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు జోక్యం కలిగించుకోవాలని ఈ సభ అర్థిస్తున్నది. అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటుచేయగల ఏ సలహానైనా తు. చ తప్పకుండా అనుసరించవలసిందని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులనుకూడా కేరళ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం హెచ్చరిస్తున్నది "

ఈ తీర్మానాన్ని శ్రీ కె ఎ దామోదరమీనన్ ప్రతిపాదించారు. చర్చలో శ్రీ కె మాధవమీనన్, ఇ. మొయిదు మౌల్వీ, ఎ. వి రాఘవన్‌కూడా పాల్గొన్నారు.

'ఈ గండం గడుస్తుంది'

ప్రధాని విశ్వాసం

విజయనగరం, ఫిబ్రవరి 25—

"నేను ప్రధానమంత్రి స్థానాన్ని ఆక్రమించడానికి కారకులైన ప్రజలకు నా వల్ల, నా మంత్రివర్గంవల్ల, విశ్వాసముంటే ప్రస్తుత విషమ పరిస్థితులనుంచి తప్పకుండా బైటపడగలను. కాంగ్రెస్ ఉద్యమాన్ని హృదయపూర్వకంగా కొనసాగించినంతకాలం, నే నెట్టివిధానాన్ని అవలంబించినా, నన్నేదిక్కులు ఎదురాడజాలవు" అని నిన్నటిరోజున శ్రీ బి. ఎస్. మూర్తిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రధాని ప్రకాశంగారు అన్నారు

ప్రజలకు తనలో విశ్వాసం లేనియెడల తాను పదవినుంచి తప్పుకొని, క్రొత్తగా వచ్చిన నాయకునితో సహకరిస్తానని, ప్రజలకు తనయందు పరిపూర్ణ విశ్వాసమున్నదని తన నమ్మకమని ఆయన తెలిపారు.

తనపై ఆరోపించిన నేరాలను శాసనసభ్యులను బుజావు చేయమని సవాలుచేస్తూ, మంత్రివర్గం వారు గత పది మాసాలలోను అమలు జరిపిన కార్యక్రమాలను వివరించారు

మహాత్మాగాంధీకి బద్ధులైన కాంగ్రెస్ పార్టీ వారిచే నిర్ణయింపబడిన కార్యక్రమాన్ని మంత్రివర్గం యథాతథం ఏకోన్ముఖంగా అమలుజరిపిందని, గ్రామీణుల దుస్థితిని బాపుటకు సహకారసంఘాలు నెలకొల్పబడినవని, పత్రికలు నిజస్థితిని వెల్లడి చేయడంలేదని ప్రకాశంగారి ఉపన్యాసంలో అన్నారు.

పాలకొల్లు

శాసనసభ్యులు, ముఖ్యంగా తమ నియోజకవర్గానికి చెందిన అల్లూరి సత్యనారాయణ రాజుగారి చర్యను తీవ్రంగా ఖండిస్తూ, సత్యనారాయణ రాజుగారి విధానం మార్చుకొని ప్రజాక్షేమాన్ని ఉద్దేశించి తన విధుల నిర్వర్తించాలని జిన్నూరు, పాలకొల్లు పిర్కాలలో డాక్టర్ గోపాలంగారి అధ్యక్షతను నిన్నటిరోజున జరిగిన బహిరంగ సభలలో తీర్మానించారు

వెంకటగిరి

వెంకటగిరితాలూకా హరిజనులు ప్రకాశం మంత్రివర్గంలో విశ్వాసాన్ని వెల్లడిచేస్తూ, విశ్వాసరాహిత్య తీర్మానంలో జోక్యం కలిగించుకున్న గూడూరు డివిజన్ హరిజన శాసనసభ్యుల చర్యను ఖండిస్తూ తీర్మానించారు.

వెంకటగిరితాలూకా కాంగ్రెస్‌వారు కూడా ఏవిధంగానే తీర్మానిస్తూ గూడూరుడివిజన్ శాసనసభ్యులు రాజీనామా ఏయాలని కోరారని సంఘ కార్యదర్శి రామానాయుడుగారు తెలుపుతున్నారు

నెల్లూరు

నెల్లూరు, ఫిబ్రవరి 27—

ప్రకాశంగారి నాయకత్వంలో విశ్వాసాన్ని తెలుపుతూ, సామాన్య ప్రజల శ్రేయస్సుకు విద్రోహంగా ప్రవర్తిస్తున్న వారి చర్యలకు ఖండిస్తూ నెల్లూరు మొదటి డివిజన్ కాంగ్రెసు కమిటీవారు తీర్మానించారు.

అనేక సంవత్సరాలుగా భారత నారీమణులకు విశ్వసనీయంగా సేవచేసి, లోద్ర పూర్తిగా ఆధారపడదగిన గర్భాశయ దోషశమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోద్ర ను వాడితే మంచి ఆరోగ్యమూ, బలమూ చేకూరుతవి

...సరి కుటీరము, లిమిటెడ్, మద్రాసు 14.

స్పె. నైజామ్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు, తమిళనాడులకు ఏజెంట్లు:

...రామ జనరల్ స్టోర్సు. ...సికింద్రాబాద్ - బెజవాడ - గుంటూరు

...ముగా గమనింపవలసిన విషయము ఏది?

...చేతికందినవానిని తుంచి, ఆరోగ్యమునకు ... మందులకోసం వృధాగా వ్యయముచేయు విధమునే కొందరు ...దొరకునట్టి కృత్రిమపు వస్తువు ...ఉపయోగించి కాలక్రమమున ... మైకము, ఉత్సాహములేమి, నిద్ర... పటుత్వము తగ్గుట, దృష్టి... మున్నగు వ్యాధులకులోనై, అర్థం... వెచ్చించుకొంటున్నారు.

...వస్తువుల ఉపయోగించుటవల్లనే ...లు వచ్చినవి లేక, వచ్చుచున్నవి ...ప్రజలు గుర్తించటంలేదు. ఏలన, ...కృత్రిమపువస్తువుల ఉపయోగించుటచే ...బయటకు తెలియుటలేదు. కావి... గ్రహించిన ఉద్దీలు, డాక్టరులు ...అంగీకరించిన మన "శ్రీ అంబాళ్ ..."తో ఒక్కదానిని మాత్రమే ...గించి ఆనందాన్ని పొందుతున్నారు. ...స్యాలను కన్నెత్తియైన చూడటం...

...వల్లబడుచున్నను కారమునకై ...వస్తువుల ...ఇంచినను గుణమున మార్పు ... హితమును, మెదడునకు ... కలిగింపదగినది. నేడే ... గుణమును మీ మిత్రులకు...

...అంబాళ్ & కంపెనీ

...పెట్టై నెం. 8 :: మద్రాసు

...సుందరశాస్త్రిగారి
...సుందరరసము
...మేహములకుసంజీవి
గుణముప్రత్యక్షము అనుభవసిద్ధము. ఇంజెక్షన్లు అవసరంలేదు. ఎటువంటిసవామేహాలనైనాకు దుర్చును ...
...సాయనశాల, ముక్త్యాల

200 దేశీయ నాయకులు

సినిమా స్టారులు మొదలయిన ఫోటోలు అద్దకపుపైని ప్రింటుచేయబడినవి. 200 ఫోటోలు 16 పాకెట్లు పైజ అల్బములో వి. పి. పి. ద్వారా రు. 8/- లు. ఏజెంట్లు కావలెను.

జీన్‌బాల ఏజెన్సీలు — రాజమండ్రి.

బహిష్టు ఆగినదా? కలవరమువద్దు
దేవి పిల్స్ - అతిశీఘ్రముగా
అతి సులభముగాను యేకారణము వలననైనను ఆగిపోయిన బహిష్టును కుదుర్చును. నమ్మకముగా పనిచేయును ధర రూ. 6/- రూ 7/8 స్పెషల్ ...
SEENU & Co. 325, MINT ST. MADRAS. 1.

సరసము సులభము
కేశఆరోగ్యానికి కేశవృద్ధికి
కాశ్మీర్-కుసుమ్
MFRS. B SHAW AYURBEDASHRAM CALCUTTA
మీతలనూనెలో వేసియుంచుడు
యునైటెడ్ కన్సరన్, 54. బందరు వీధి. మద్రాసు.

నిరీక్షించండి!
పి. యు చిన్నప్ప, పి. భానుమతి, టి. ఎ. మధురం. ఎం. కె. మీనలోచని. టి. ఎస్. దురైరాజ్, డి. బాలసుబ్రహ్మణ్యం నటించిన
★★ రత్నకుమార్ ★★
న్యూటోన్ స్టూడియోలో అతి త్వరగా తయారుచేయబడుచున్నది
విడుదలకు సిద్ధంగా వుంది
పి కన్నాంబ, వి ఎ. చెల్లప్ప, కె. ఆర్. రామస్వామి, ఎం. వి మణి, టి. ఎస్. దురైరాజ్, ఎస్. పి ఎల్. ధనలక్ష్మి, కె ఆర్. చెల్లం నటించిన
"దైవనీతి" { భక్తిరసపూరిత గాథ / తిరువిళైయాడల్ పురాణం }
విండ్సర్ ప్రొడక్షన్స్ తయారుచేసిన చిత్రం
సంపూర్ణ వినియోగహక్కులు (సిలోన్ మినహాగా) మేము కలిగివున్నాము.
వివరాలకు.
MURUGAN TALKIE, FILM CO.,
MADURA BANGALORE BEZWADA

జె. డబ్ల్యు. డిపోస్
గ్రైప్‌టానిక్
పిల్లల ఆరోగ్యమునకు
దేశీయ వైద్యపద్ధతిని మూలికలతో తయారు మనదేశమున.
అన్ని అంగళ్లలోనూ దొరకును. వివరాలన్నీ మందుతోగలవు.
ఏజెంట్సు: వి. యస్. నారాయణసన్సు,
హెడ్డాఫీసు—కాకినాడ.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము	రు.	71,10,900
చెల్లించిన మూలధనము	రు.	51,67,608
రిజర్వు నిధి	రు.	61,50,000
డిపాజిట్లు	రు.	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలల వరకు రు. 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేటుప్రకారము అంగీకరించును:—

3 నెలలు సంవత్సరానికి	2¼%
4 & 5 నెలలు సంవత్సరానికి	2¼%
6 నెలలు సంవత్సరానికి	2¼%

1947 సెప్టెంబరు 30 వ తేదీ పిదప యే డిపాజిట్టుకూడ విముక్తియుండనీయబడదు.
(బోర్డు వారి అనుమతి)
యస్. గోపాల అయ్యర్. సెక్రెటరీ.

గవర్నమెంటు కంట్రోల్ ధరకు ఫౌంటెన్ పెన్స్



సరుకు యిప్పుడే దిగింది. స్వల్పమైన ఖరీదుకు అనేక రంగుల రకాలలో అరిగిపోని పాళీ, చక్కని క్లిప్ గలిగిన కలాలు మావద్ద దొరుకుతవి గోల్డుప్లేటుపాళీగలది రు 5-8-0. మీడియమ్ రు 6-8-0 14 క్యా. గోల్డు నిబ్ రు. 9-8-0 అతి ప్రశస్తమైనది రు 12/-. విడిగా గోల్డుప్లేటు నిబ్ 8 అ సుపీరియర్ రు. 1/4/-. 14 క్యా. సాలిడ్ గోల్డు నిబ్బు రు 5/- పోస్టేజి రు. 0-12-0 రు. 10/- ఆర్డర్సుతో రు. 100/- లకు, అంతకు ఎక్కువగాను చేసే ఆర్డర్లకు 12½% కమీషను ఇవ్వబడుతుంది. ఇంగ్లీషులో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి:
YOUNG INDIA WATCH CO Post Box 6744, CALCUTTA.

బ్రిటానియా డైమండ్ కంపెని
ప్రస్తుత విక్రీత ధరలు — తిరుచినాపల్లి — రంగూన్ కముంమలు తయారు చేయువారు

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్ ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	ఎలెక్ట్రో ఎదుపు	సైక్లో
	రు.	రు.	రు.	రు	రు
4 — 4½	59	52	47	50	80
5 — 6	55	48	43	45	70
7 — 8	50	43	38	40	60
9 — 10	45	38	33	35	50
11 — 20	38	31	26	30	40
21 — 30	32	25	20	20	30

తగిన టోకు వ్యాపారులకు కమిషన్ ఇవ్వబడు.

3వ పేజీ తరువాయి

పాలస్తీనా

నాకు చెప్పిన సమాధానం యిది—ట్రూమన్ ఆ ప్రకటన చెయ్యకపోతే, రిపబ్లికన్ పార్టీ ప్రచారం సందర్భంగా థామస్ డ్యూయీ అట్టి ప్రకటన చేసేవాడు."

బెవిన్ ఈ క్రిందివిధంగా అనగా సభవారు "వినుడు, వినుడు" అని కేకలు వేశారు:

"స్థానిక ఎన్నికలలో విజయం పొందడానికై నాకు సంబంధించిన సమస్యలను బలిపెట్టేమేరకు నేను అంతర్జాతీయ వ్యవహారాలలో పరిష్కారం కుదర్చజాలనని చెప్పకతప్పదు.

సమాధానానికి ఇప్పటికీ అవకాశం

పిమ్మట బెవిన్ యిలా అన్నాడు:

"నేను ఎంత వద్దన్నప్పటికీ ట్రూమన్ ఆ విధంగా ప్రకటన చేశారు. నా ప్రయత్నాలన్నీ విఫలమైనాయి.

"అరబ్, యూదులు తమ పట్టుసడలుమాని, మిత్రరాజ్య సమితికి వెళ్ళక, పాలస్తీనా సమస్యను పరిష్కరించుకోవాలనే తలంపు వుంటే ఇప్పటికీ అవకాశం లేకపోలేదు. ఇంకనూ ప్రయత్నం చెయ్యాలనేదే నా తలంపు.

"యూరోప్‌లోని లక్షమంది యూదులను పంపడం మాత్రమే అయితే, అందుకు మార్గాన్ని చూడగలమని అనుకుంటాను. దురదృష్టవశాత్తు ఇప్పటికి యేర్పడిన సమస్య అదికాదు. యూదుల ... ప్రస్తుతానికి మాత్రమే ఈ లక్షమందిని పంపాలట. ఆటుపిమ్మట ఇంకా అనేక లక్షలమందిని పాలస్తీనాకు పంపాలని యూదు ఏజన్సీ అభిప్రాయం.

"పాలస్తీనాకు 1945 నుంచి సాలీనా 18000 మంది యూదుల వలస వెళ్ళడానికి అరబ్‌లు అంగీకరించేటట్లు చేసివుండేవాళ్ళం. లక్షమంది యూదులను వెంటనే పంపాలంటూ ప్రకటించి, యూదులకు, అరబ్‌లకు ఉద్రేకాలు కలిగించకుండా వుంటే, యూదులకు ఇంకా ఎక్కువ సహాయం చేయగలిగేవాళ్ళం. యూదుల వలస సంఖ్యను ఇంకా పెంచడానికి ప్రయత్నించి వుండుము.

"బ్రిటన్‌లోగల యూదులు అరబ్, యూదు ప్రతినిధులతో సంభాషణలు జరపడానికి ఇష్టపడుతున్నారు. కాని, అమెరికన్ యూదుల ప్రాబల్యంగల యూదుఏజన్సీ అందుకు యిష్టపడడం లేదు."

పిమ్మట, పాలస్తీనా సమస్యా పరిష్కారానికి మిత్రరాజ్యసమితి ఒక ప్రాతిపదికను నిర్ణయించాలన్నారు. అటువైనగాని బ్రిటన్ పాలస్తీనా సమస్యను పరిష్కరించ జాలదన్నారు.

"బెవిన్ ప్రకటన పచ్చి అబద్ధం"

ఎమాన్యూల్ సెల్లర్ విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 26—

అమెరికన్ కాంగ్రెస్‌లో డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు ఎమాన్యూల్ సెల్లర్, బెవిన్ చేసిన ఆక్షేపణ "పచ్చి అబద్ధం" అన్నాడు.

"బెవిన్ లెక్కకు రాడు" అని "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" విమర్శించింది.

న్యూయార్క్ పత్రికలన్నీ బెవిన్ ప్రకటనను ప్రముఖంగా ప్రకటించి, వ్యాఖ్యానించినవి.

అమెరికన్ ప్రభుత్వ విమర్శ

వాషింగ్టన్, ఫిబ్రవరి 26—

నేడు వైట్ హౌస్, కామన్సుసభలో పాలస్తీనా సమస్యపై జరిగిన చర్చలనుగురించి ప్రకటన చేస్తూ, "పాలస్తీనా సమస్యపై సంభాషణలు తిన్నగా జరపడానికి అమెరికా కారణమనడం చాలా శోచనీయమైన విషయం. కామన్సు చర్చలలోని అంతర్యం దురభిప్రాయాలను కలిగిస్తున్నది" అని విమర్శించింది.

అందులో ఇంకా యీ విధంగా తెల్పబడింది:

"పాలస్తీనా సమస్య విషయంలో అమెరికాకుగల శ్రద్ధ ఈనాటిదికాదు. రాజకీయ సమస్యలతో ప్రసక్తి లేకుండా పాలస్తీనా ప్రజలపట్ల అమెరికన్ ప్రజలకు మిక్కిలి శ్రద్ధకలదు.

"కామన్సు చర్చలలో ప్రసక్తి తేబడిన ప్రెసిడెంటు ట్రూమన్ ప్రకటన (1946 అక్టోబరు 4), 1945 వేసవినుంచి అమెరికా పాలస్తీనాపట్ల, యూదుల వలసపట్ల అమెరికన్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి పునరుద్ఘాటన మాత్రమేగాని, మరొకటికాదు. పాలస్తీనా సమస్య న్యాయంగా పరిష్కరించబడాలనే ఇప్పటి వాంఛను తెలిపేనే అధ్యక్షుడు ఈ ప్రకటన చెయ్యడం జరిగింది.

పాలస్తీనా విషయమై అమెరికన్ ప్రభుత్వాభిప్రాయాన్ని అధ్యక్షుడు 1945 ఆగస్టు 31వ తేదీన ప్రధాని అట్లీకి ఎరుకపరచాడు. ఇది 1945 నవంబరు 13వ తేదీన బహిరంగంగా ప్రకటించబడింది. పాలస్తీనా సమస్యా పరిష్కారానికి ఆంగ్లో-అమెరికన్ విచారణ సంఘాన్ని స్థాపించాలని ఇందులో సూచించబడింది. 1946 అక్టోబరు 4వ తేదీన చెయ్యబడిన ప్రకటన అమెరికన్ ప్రభుత్వ వైఖరిని పునశ్చరణ చేస్తున్నది."

బెవిన్ ఆరోపణ రాజకీయరంగంలో ... ఇందుమూలంగా తీవ్రపరిణామాలు రాగలవని ఇదివరలో రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు హామిల్టన్ ఫిష్ విమర్శించాడు.

మిత్రరాజ్య సమితిలో పాలస్తీనా సమస్యపై చర్చ

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 26—

సెప్టెంబరులో జనరల్ అసెంబ్లీ సమావేశానికి పూర్వమే పాలస్తీనా సమస్యను బ్రిటన్ మిత్రరాజ్య సమితికి పంపగలదని తెలుస్తున్నది.

పాలస్తీనాను మూడు సంవత్సరాలు ధర్మకర్తృత్వ విధానంక్రింద వుంచాలని మిత్రరాజ్య సమితి అధికారులు సూచిస్తున్నారట.

అబ్దుల్లా ప్రయత్నం

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితికి పంపనవసరంలేకుండా, యూదులకు, అరబ్‌లకు అంగీకారంకాగల ఒక సూత్రాన్ని ముందునెలలో ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లా తెల్పగలడని లండన్‌లోని విషయజ్ఞులు భావిస్తున్నారు.

1వ పేజీ తరువాయి

ప్రభువులసభలో బ్రిటిష్ టోరీల దిగజారుడు

లోపుగా ప్రభుత్వం ఈ సందర్భంలో కృతకృత్యత సంపాదించలేని అంగీకరించడం అసంభవంగా కనిపిస్తుంది.

"ఒకవేళ 1948 జూన్ లోపుగా సర్వపక్ష ప్రాతినిధ్యయుక్తమైన ప్రజాప్రతినిధి సభ భారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించజాలకపోయిన పక్షంలో ప్రభుత్వం అధికారాన్ని భారతప్రభుత్వానికిగాని పండిట్ నెహ్రూకుగాని వశపరచగలదనే ఈ నిర్ణయం అర్థమా అలా ఎప్పటికీ కాజాలదు.

"అధికారాన్ని ఎవరి పరంచెయ్యడమా అనే విషయమై ప్రభుత్వానికి ఏదో ఒక ఉద్దేశం వుండవచ్చు. ఎవరికి వశపరచడమో అది ఆ తర్వాత నిర్ణయించుకోవచ్చు కూడా. అధికారాన్ని వప్పగించదగు ప్రభుత్వాన్ని తామే ఏర్పాటుచెయ్యడానికి అవకాశమిచ్చే పద్ధతిని మనం ఇదివరలో చాలకాలంక్రితం తిరస్కరించాం.

"1948 జూన్‌కు పిమ్మట ఇండియాలో వుండను బ్రిటిష్‌సేనల మాటేమిటి? ఇప్పుడు ఇండియాలో వున్న బ్రిటిష్ సైనికుల మాటేమిటి? ఉద్యోగుల మాటేమిటి?

"ప్రభుత్వ ప్రకటననుబట్టి బ్రిటిష్‌సేనలు 1948 జూన్‌లో ఇండియానుంచి ఉపసంహరించబడగలవనే బోధపడుతున్నది. పార్లమెంటు సభ్యులు, తదితరులు కూడా అదేవిధంగా భావిస్తున్నారు."

లార్డ్ నెవెల్ ప్రశ్నకు లార్డ్ లిస్టోవెల్ నిన్న సమాధానమిస్తూ బాధ్యతాయుతులైన భారతీయులకు అధికారం వశపరచడం అంటే, ఇండియాను భాగించేసేవిగలమని అర్థంకాదనీ, తామునంకల్పించింది రాజకీయపరమైన చర్యకాదని అనడం తనకు ఆశ్చర్యం కలిగించిందని లార్డ్ సైమన్ అన్నాడు.

బ్రిటిష్ సైన్యం బాధ్యత

ఇండియాలోని బ్రిటిష్ సైనికుని బాధ్యత రెండిందాలని చెబుతూ లార్డ్ సైమన్ ఇలా అన్నాడు:

"ఇండియాలో శాంతిభద్రతలను నెలకొల్పడం పరిహద్దులను కాపాడడం-ఈ రెండు బాధ్యతలను బ్రిటిష్ సైనికులు నిర్వర్తించవలసివున్నారు.

"అధికారం మార్పుచెయ్యవలసిన పరిస్థితిలో దేశంలో శాంతిభద్రతల పరిరక్షణకోసం పోలీసులకు సహాయంగా బ్రిటిష్ సైనికులను ఉపయోగించడమవసరం.

"ఇండియా విదేశాంగ వ్యవహారాలు, పరిసర సంస్థానాలతో సంబంధబాంధవ్యాలు-వీటిపై ఇంతవరకు బ్రిటిష్ ప్రభుత్వానికి, బ్రిటిష్ ప్రభుత్వం తరపున సైన్యాధికారి అధికారం వుంటూవచ్చింది. ఈ అధికారం అలా బ్రిటన్ చేతిలో వున్నప్పుడే పరిహద్దుల రక్షణ విషయంలో ఏదో ఒక ఏర్పాటు చేసుకొనడానికి అవకాశం వుండేది.

"అలా గాక, అధికారం భారతీయులపరం చేసేసందర్భంలో కూడా బ్రిటిష్ సైనికులను పరిహద్దులరక్షణకోసమని ఇండియాలో అట్టే పెట్టవలసిన అవసరమేమిటి? ఆపరిస్థితిలో బ్రిటిష్ సైనికుల పెరపరాలపై, వాడకాలపై, రాకపోకలపై అధికారం భారతప్రభుత్వ మంత్రులకే వుంటుందిగదా.

"ఒకవేళ ఇండియా పశ్చిమోత్తరభాగంలో కల్లోలం రేగిందనుకొందాం. పరిహద్దు వెలుపలి ముస్లిములు ఇండియాలోని తమ సోదరముస్లిములకు అన్యాయం జరుగుతున్నదనే భావంతో వారి సహాయానికి రాబోతారనుకుందాం.

"లేదా ముస్లింమెజారిటీగల రాష్ట్రంలోని ప్రజలకు సాయపడడానికే వారు వస్తారనుకుందాం. అటువంటి పరిస్థితులలో కూడా బ్రిటిష్ సైన్యం ఆ వచ్చినవారిని తరిమివేయడానికి ఉపయోగింపబడవలసిందేనా? బ్రిటిష్ సైన్యం హిందువులకు మెజారిటీగల రాష్ట్రప్రభుత్వంక్రింద వుండవచ్చు. లేదా ముస్లిం ప్రభుత్వంక్రింద వుండవచ్చు. ఒక హిందువు కాపరంవున్న ఇంటిప్రక్కనే ఒక ముస్లిం నివసిస్తూ వుండవచ్చు.

"ఈ ప్రశ్నకు ప్రభుత్వపక్ష సభ్యుడు విన్న సమాధానమిస్తూ, ఇది అధికారం మార్పేగాని, దేశాన్ని ఖాళీచేసిపోవడంకాదని సమాధానమిచ్చాడు.

"ప్రజలకు వారివారి స్వప్రయోజనాల సాధనకై బ్రిటిష్ సైన్యాన్ని సహాయంగా పంపిస్తూ వుండడం సంభవమా అని నేను అనుకొన్నాను.

"ఈ సందర్భంలో ఇరాక్‌ను సామ్యంగా గొనివచ్చి, నన్ను సమాధానపరచడానికి ప్రభుత్వపక్షసభ్యులు యత్నించరనే నేను విశ్వసిస్తున్నాను.

"ఇరాక్ స్వతంత్రరాజ్యమైనప్పుడు మేముకొన్ని విమానాశ్రయాలు కావాలనే మనం కొన్ని షరతులను విధించాం. ఆ విమానాశ్రయాలను, రాకపోకలను, తన్మూలంగా పైపులైనును మనం కాపాడదగు బాధ్యతను వహించాం. ఇండియా విషయంలో ప్రభుత్వం ఏమి ఉద్దేశిస్తున్నదో నాకు తెలియదు.

"చివరకు ఈ ప్రయత్నాల ఫలితంగా ఇండియాలో శాంతి స్థాపన జరగడానికి బదులుగా బ్రిటన్ పేరుకు మాయనిమచ్చ రాగలదనే నా భయం. (హర్షం.)

ఇండియా రక్షణ

రాయల్ వైమానిక దళ స్థాపకులలో ఒకరైన వైకౌంట్ ట్రెంచర్డ్ ఇండియా రక్షణకు సంబంధించిన ప్రశ్నలను ఎన్నిటినో అడిగాడు.

"దేశ రక్షణకార్యతను బ్రిటన్ ఇండియాకే వదిలివేయనున్నదా? లేక రక్షణకై తగిన ఏర్పాట్లను చేయనున్నదా?

బ్రిటిష్‌ప్రభుత్వ నిర్ణయాన్నిబట్టి బ్రిటిష్ సైన్యం, వైమానికదళాలు ఇండియానుంచి ఉపసంహరించబడగలవని గ్రహించాలా, లేక భారతప్రభుత్వాధీనంలోనే వుంచబడగలవను కోవాలా?

"పరిహద్దురాష్ట్రంలో పరిహద్దుకు లోపలగల గ్రామాంతరక్షణ ఏర్పాట్లను చెయ్యవలసివుంది ఎవరు? పెషావర్, అమృతసర్ వంటి నగరాలను పరిహద్దు వెలుపలనుంచి రాదగు ముఠాల ముట్టడులకు వదిలివేయవలసిందేనా?

అని వైకౌంట్ ట్రెంచర్డ్ ప్రశ్నించాడు.

ఏదో ఇదమిత్థమని నిర్ణయం జరిగేలోపుగా ఇండియాలోగాని, మరెక్కడనైనాగాని శాంతి భద్రతల పరిరక్షణకై వైమానికబలం ఉపయోగించ బడదనే బహిరంగ ప్రకటన జరగగలదనే తాను ఆశిస్తున్నాననికూడా వైకౌంట్ ట్రెంచర్డ్ అన్నాడు.

లార్డ్ టెంపుల్‌వుడ్ ప్రతిపాదనను తాను సమర్థించజాలనని, సాధ్యమైతే ఆ ప్రతిపాదనను వోటుకుపెట్టరాదని ఇండియా మాజీ వైస్రాయి లార్డ్ హాలిఫాక్స్ అన్నాడు.

(లార్డ్ హాలిఫాక్స్ ప్రసంగం వేరొకచోట ముద్రించబడింది.)

లార్డ్ జోవిట్ సమాధానం

లార్డ్ జోవిట్ (లార్డ్ ఛాన్సలర్) ఇలా సమాధానమిస్తూ:

"లార్డ్ హాలిఫాక్సు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను."

"అసలు బ్రిటన్ నిర్వహించవలసిన పాత్ర విషయంలో యీ ఏర్పాటులో ఆలోచింపబడలేదు. భవిష్యత్తులో బ్రిటన్ సేనలతో వెళ్ళబోయే ... బాధ్యతలను గురించి మనం జాగ్రత్తగా ఆలోచించడముందు ముఖ్యం. అధికారంలేకుండా బాధ్యతను నిర్వహించడం అసాధ్యం. ... శాంతిభద్రతలరక్షణ బాధ్యత నేడు మనచేతుల్లో వున్నమాట నిజమే. కాని అసలు వాస్తవంగా అప్పుడు మనం నిర్వహించవలసిన ధర్మం ఏమిటి?

"నవంబర్ ... వ్యవహారాలలో ... కాంగ్రెస్ మంత్రులు రాజీనామా యివ్వడం, దానితో ... తీవ్రమైన క్లిష్టపరిస్థితి యేర్పడడం జరుగుతుందని లార్డ్ లిన్‌లిత్‌గో అన్నాడు. అయితే బ్రిటన్ నాని, బ్రిటిష్ పార్లమెంటు ... కలుగ జేసుకోదానికి వీలులేని విధానాన్ని సమర్థించడానికి బ్రిటిష్ సైన్యాలు వుపయోగించబడడం అసంభవం గనక అటువంటి పరిస్థితి తటస్థించినా అది అట్టే కాలం నిలవదు.

"లాభమో, నష్టమో ప్రస్తుతవిధానాన్ని అవలంబించడంలో బ్రిటిష్ ప్రభుత్వం అసాధారణమైన సాహసాన్ని ప్రదర్శించింది. దీనివల్ల అనర్థం చేకూరడానికి అవకాశం వున్నదని కూడా మాకు తెలుసు. అయితే అపాయం వున్నదని భయపడకుండా సాహసం ప్రదర్శించడమే నేటి రాజనీతి చతురత సారం.

"భారతదేశంలోని రెండు ప్రధానరాజకీయ పక్షాలకుంది యీ నూతన విధానం ప్రభావం ఎలా పరిణమిస్తుందో ముందు ఆలోచిద్దాం. లార్డ్ స్వాల్‌బరో చెప్పినట్లు వారిపై తీవ్రప్రభావం ... కావచ్చును కూడాను. అయితే యీ సమస్యా పరిష్కారభారం పూర్తిగా భారతీయులపై విడిచిపెట్టడంలో ప్రయోజనం లేకపోలేదు. మనం భారతదేశంలో ఇంతకాలమని నిసువు లేకుండా తిష్టవెయ్యడం కంటె ప్రస్తుతవిధానం వల్లనే ఇంకా ప్రయోజనం వుండడాని కెక్కువ అవకాశం వున్నది. పరిపాలనా చతురత ముఖ్యంగా సహనభావంమీద ఆధారపడి వుంటుంది. పరిపాలనాభారం నిర్వహించవలసి వచ్చినప్పుడు తరచుగా సహనభావం అలవరచుకొనే అగత్యం ఏర్పడుతుంది. స్వపరిపాలనా భారం భారతీయులకు అప్పజెప్పకుండా మనం వారి నుంచి స్వపరిపాలనా ప్రతిపత్తికి సంబంధించిన సహనభావాన్ని, బాధ్యతలను ఆశించడం సమంజసం కాదు. ఇప్పుడు మనంవేసిన పాచిక విఫలం కావచ్చునని అంగీకరించినా, ప్రస్తుత పథకానికి బదులు పోనీ ఆయుదు పది సంవత్సరాలు గడువు పెట్టడం వల్ల మనం సంభవమని అనుకుంటున్న విపత్తు ఏమైనా తగ్గుతుందనుకోవడాని కేమి ఆస్కారమున్నదని నే నిప్పుడు ప్రశ్నిస్తున్నాను.

ఇండియన్ పోలీసు, సివిల్ సర్వీసులు

"యుద్ధం ప్రారంభం అయినప్పటినుంచి కొత్తవారిని చేర్చుకోడంమానివేసినందున ఇండియన్ పోలీసు, సివిల్ సర్వీసులు క్షీణించి పోతున్నవి. ప్రస్తుతం యీ సర్వీసులలో అధికంగా భారతీయులనే నియమిస్తున్నందువల్ల వారిపై భారత జాతీయవాదుల ప్రభావం తీవ్రతరం అవడం సహజం.

"భారత ప్రజల, నాయకుల గౌరవ సుహృద్భావాలింకా మనపై ఇలా వున్నప్పుడే మనం భారతదేశమునుంచి ప్రశాంతంగా వైదొలగడం ఉచితం. అలా చెయ్యక మనం ఇంకా భారతదేశంలోనే తిష్ట వెయ్యడానికి ప్రయత్నించినట్లయితే మనం దుర్భరమైన అననుకూల పరిస్థితి నుంచి తప్పించుకొని బయట పడవలసిన సమయం ముందు రావచ్చును.

"అన్ని విషయాలు సమగ్రంగా, శ్రద్ధగా ఆలోచించిన పిమ్మటే ప్రస్తుత విధానం నిశ్చయించబడిందని నేను మీకు చెప్పగలను. ఇది కామన్వెల్త్ విచ్ఛిన్నానికి కారణ మవుతుందని నేననుకోను. కామన్వెల్త్ చిరస్థాయిగా వుండాలంటే బల ప్రయోగాలను ప్రయోగించ మాటకూడదు; హేతువాదంతో మన మార్గానికి వచ్చేలాగ ప్రోత్సహించాలి.

"ఇండియా, బ్రిటన్‌లు స్నేహ సుహృద్భావాలతో శాశ్వతంగా నిబంధించబడాలి. భవిష్యత్తు అంతా అగమ్యగోచరంగా వున్నది. ఈ దుష్కరసమయంలో బ్రిటన్, భారతదేశాలు అన్యోన్యం సహకారం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. భారతదేశం ప్రారంభించనున్న నూతన అభ్యుదయ జీవితానికి అవసరమైన సహాయమంతా బ్రిటన్ చేస్తుంది.

"ప్రస్తుత ప్రభుత్వవిధానంవల్ల భారతదేశంలో వున్న బ్రిటిష్ వారింతా ఇక్కడకు తిరిగి వచ్చివెయ్యవలసిన అవసరమేమీ లేదు. అచ్చట వుద్యోగాలు అయిపోయిన సివిలు సర్వీసులోని బ్రిటిష్ వుద్యోగులు, బ్రిటిష్ సైనికులు మాత్రమే తిరిగి వచ్చేస్తారు. ప్రస్తుతం భారతదేశంలోవున్న బ్రిటిష్‌వారిలో అధిక సంఖ్యాకులు వాణిజ్య పరిశ్రమ వ్యాపారాలలోనే అక్కడ నివసిస్తున్నారు. ఇప్పుడు రాబోయే నూతన పరిస్థితులలోకూడా వారికి పూర్వంలాగే వివిధ సౌకర్యాలు లభిస్తాయని బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

"రాజ్యాధికారం భారతీయులకు అప్పగించగానే ఇండియాలోవున్న బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించుకోదానికి నిశ్చయించబడింది. పట్టపరిస్థితులు తటస్థించినా, నూతన భారత ప్రభుత్వం అధికారం క్రిందగాని, పార్లమెంటుకు జవాబుదారీగాని మరే యితర అధికారం క్రిందగాని బ్రిటిష్ సైన్యాలను వుంచడానికి మనం అంగీకరించం." (హర్షధ్వనులు).

అరాజకం ఏర్పడుతుందని హైలీ భయం

పంజాబ్ మాజీ గవర్నర్ లార్డ్ హైలీ ఇలా అన్నాడు:

"కాంగ్రెస్ అధికారం స్వాధీనం ... ముస్లింలీగ్‌తో సమాధానానికి వచ్చే మని ఎన్నడూ సూచించలేదు. భారతదేశంలో శాంతియుతమైన ప్రభుత్వం ఏర్పడడానికి ముందు భారతదేశం అంతర్యుద్ధం రానడానికి అవకాశం వున్నదని మహాత్మాగాంధీ ఒకసారి ప్రకటించాడు కూడాను.

"ఆత్మరక్షణ ... కాంగ్రెస్ ముస్లిములను అణగత్రొక్కవచ్చునని భావిస్తున్నది. కేంద్ర భారతప్రభుత్వానికి గాని, ... ప్రభుత్వాలు గాని అధికారం అప్ప... బ్రిటిష్ ప్రభుత్వం ... ముస్లింలీగ్ ... అధికారం స్వాధీనం చెయ్యబడే రాష్ట్రాలలో కొన్ని తమ పాకిస్తాన్‌కు చెందిన రాష్ట్రాలు ఉండాలని గట్టిగా కోరవచ్చును. ఇట్టి పరిస్థితిలో భారతదేశంలో మహాత్మాగాంధీ పొంచివున్న అరాజకం తప్పక ఏర్పడకతీరుతుంది."

పిమ్మట వైకౌంట్ క్రానిగేల్ (కార్మిక పక్షం) ... దిక్కు తెలియక కొట్టుకుంటున్న భారతదేశానికి ఏ విధంగా సహాయం చెయ్యగలమనే దాము ముఖ్యంగా ఆలోచించాలి.

... ప్రతికూల పక్షం ... లార్డ్ హాలిఫాక్స్ ... ప్రస్తుత ప్రతిపాదనను వోటుకు పెట్టడం ... ఈ సందర్భంలో ఒకవేళ ప్రభుత్వం వోడించబడిందంటే భారత సమస్యా పరిష్కారానికి వున్న మహావకాశం వ్యర్థమైపోయిందని తెలియజేశాడు.

లార్డ్ రీడ్ కూడా ప్రస్తుత ప్రతిపాదనకు ప్రతిపాదనను వోటుకు పెట్టడం అనర్థదాయకమని తెలియజేశాడు.

తరువాత లార్డ్ రిండిసే (కార్మికపక్షం), రాజ్యాంగ పద్ధతుల ద్వారా, క్రమక్రమంగా మార్పులు జరగాలని ప్రతిపాదిస్తున్నవారు పదే పదే వక్కాణిస్తున్నారు గాని దూర ప్రాచ్య దేశాలప్రజలలో బ్రహ్మాండమైన రాజకీయ చైతన్యం కలిగిందన్న సంగతి వారు విస్మరించకూడదని వివరించేశాడు.

ప్రతికూలపక్ష నాయకుడు లార్డ్ క్రాన్‌బోర్న్ ఇలా అన్నాడు: "మనం భారతదేశంతోని సంబంధబాంధవ్యాలకిప్పుడు స్వస్తివాచకం చెబుతున్నాం. ("కాదు", "కాదు" అని కేకలు). పరిస్థితిని సరిగా వర్ణించాలంటే ఇదే చక్కనిమాట. ప్రభుత్వం ఎంత దాచడానికి ప్రయత్నించినా, మనమిప్పుడు నిజంగా మన మిత్రులను విడనాడుకొని, చేతులు కడుక్కుని ఇంటికి వచ్చెయ్యడానికి సంకల్పించామన్నది స్పష్టం. (కన్సర్వేటివ్ పక్షంవారి హర్షధ్వనులు).

ప్రస్తుత ప్రభుత్వ పథకం బ్రిటన్‌లో అన్నిపార్టీలవారి అంగీకారాన్ని పొందిందనడానికి నేనెంతమాత్రం అంగీకరించను. భారతదేశానికి ముందు అధినివేశ ప్రతిపత్తి, తరవాత క్రమంగా సంపూర్ణస్వాతంత్ర్యం ప్రసాదించబడాలని అన్నిపక్షాలవారు అంగీకరించినమాట నిజమే. అయితే భారతదేశానికి పరిపాలనాధికారం అప్పజెప్పడానికి ముందు అచ్చటి ప్రధాన రాజకీయ పక్షాలమధ్య సమాధానం కుదరాలన్నది ముఖ్యంగా గమనించవలసిన విషయం. వైట్ పేపర్‌లో ఈ ముఖ్య విషయాన్ని గురించిన ప్రస్తావనే లేదు. లార్డ్ హాలిఫాక్స్ చేసిన వుపన్యాసంవల్ల నా విశ్వాసంలో ఏమీ మార్పు కలగలేదు.

ప్రభుత్వ విధానంలో పురోభివృద్ధి ఆకాంక్షించబడిందని లార్డ్ పెథిక్ లారెన్స్ అన్నాడు గాని, దీనివల్ల భారతదేశంలో పరిస్థితి విషమించక మానదు. భారతదేశ ప్రధాన రాజకీయ పక్షాలమధ్య సమాధానం కుదర్చడం సాధ్యం కాకపోతే బ్రిటన్ ఏం చెయ్యదల్చుకుంది? భారతదేశాన్ని అరాజకంపాలుజేసి చూస్తూ వూరుకుంటుందా? కాంగ్రెస్‌వారి ప్రస్తుత వైఖరినిబట్టి అధికారం అప్పగించడానికి తగిన బాధ్యతగల సంస్థ కాంగ్రెసే అని ప్రభుత్వం భావిస్తున్నదా? ప్రభుత్వం సుగమమైన మార్గమేదో దానిని అవలంబించాలని చూస్తున్నట్లు విశదమవుతున్నది. మనకు పరమమిత్రులైన స్వదేశ సంస్థానాధిపతుల రక్షణ సంగతి ఏమాలోచించారు? తుదకు తాముపెట్టుకొన్న బాధ్యతలను నెరవేర్చకుండా, ఎవరినీ రక్షించడానికి వీలులేని పరిస్థితివచ్చేదాకా ప్రభుత్వం ఉపేక్షచేసింది. ప్రభుత్వం ఒకకార్యం విజయవంతంగా నెరవేర్చిందా, లేదా అనే చూస్తారుగాని ఆ కార్యం తలపెట్టడంలో ప్రభుత్వం ఉద్దేశం మంచిదా, కాదా అని ఎవరూ ఆలోచించరు.

"భారతదేశంలో పెద్ద రాజ్యాంగ పోరాటం వచ్చేముందు అచ్చటి ప్రధాన రాజకీయ పక్షాల మధ్య సమాధానం కుదరాలన్న క్రిప్స్‌ప్రణాళికలోని షరతును మించి ప్రతికూలపక్షంవారు మరి దేనికి అంగీకరించజాలరు. పరస్పరం సమాధానానికి రాలేకపోవడం కొంతవరకు భారతీయ రాజకీయ నాయకుల లోపమే అయినా వారు సమాధానపడడానికి తగినవ్యవధిలేకుండా రాజ్యాధికారం అప్పజెప్పడానికి ఇంత తక్కువ గడువును నిర్ణయించడం ఎంతమాత్రం ఉచితంగా లేదు. గడువు దీర్ఘంగావుంటే అచ్చటి పరిస్థితి అనుకూలంగా మారడానికి అవకాశంవుండేది.

"మొదట ఈ సవరణను తప్పక వోటుకు పెట్టించాలనే నిశ్చయించాను. కాని పెక్కుమంది సభ్యులు చేసిన విజ్ఞప్తులు విన్నాక, అసలు భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించబడాలనే ప్రాథమిక సూత్రంపైనే మనకు అభిప్రాయభేదం ఏర్పడిందని వైరాలకి అపోహ కలగకుండా వుండగలందులకు, నేనీ సవరణను వోటుకు ప్రతిపాదించడం విరమించుకుంటున్నాను.

ఎడిసన్ సమాధానం

చర్చకు అధినివేశశాఖామంత్రి వైకౌంట్ ఎడిసన్ సమాధానమిస్తూ, లార్డ్ టెంపుల్‌వుడ్ ప్రతిపాదనను వోటుకు పెట్టించకని ... మూలంగా లార్డ్ క్రాన్‌బోర్న్ ఎంతో మేలుచేశాడని అన్నాడు.

ప్రతికూలపక్ష సభ్యులలో కొందరు తమ పూర్వవృత్తాంతాలను, చర్యలను విస్మరించలేకున్నారన్నాడు.

"దక్షిణాఫ్రికాకు స్వపరిపాలనాధికారం సిద్ధించడంలో విపరీతమైన కృషిచేసి, బ్రిటిష రాజకీయ చరిత్రలో స్వర్ణఘట్టాన్ని సృజించిన సర్ హెన్రీ కాంప్‌బెల్‌కు స్వపరిపాలనాధికార ప్రదానంపట్ల ఎట్టి అభిప్రాయాలు కలవో, అట్టి అభిప్రాయాలతో నేడు లేబర్ సభ్యులు వక్కాణిస్తున్నారు.

"పరిస్థితులను ఒక కొలిక్కి తీసుకురావడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఇక తిరుగులేదు. ఇందుకంటె మేము చెయ్యవలసిన నిర్ణయం మరొకటి కనిపించలేదు.

"ప్రభుత్వ ప్రతిపాదనకు ప్రత్యామ్నాయంగా జరిగిన ప్రతిపాదనలు ఆచరణసాధ్యంగా లేవు.

"ఒకవంక అనుమానం, విముఖభావం ప్రబలంగా వ్యాపించివున్న పరిస్థితులలో మనం చేసిన వాగ్దానాలను ... పరిస్థితిలో ... నిర్బంధం సాగించడం ... కాకపోదు.

("ఒక సభ్యుడు సూచించినట్లు 20 ఏళ్లపాటు సాగించిన నిర్బంధయుతప్రభుత్వాన్ని తిరిగి కొనసాగించడంకూడా అసాధ్యం."

"ఇండియా రాజకీయ భవిష్యత్తుపై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ చేసిన ప్రకటనను వుదహరిస్తూ వైకౌంట్ ఎడిసన్ ఇలా అన్నాడు.

"ఇండియాలో నిర్బంధయుత ప్రభుత్వాధికార పునస్థాపనకు 10 లేక 15 సంవత్సరాలపాటు అక్కడ వుండగల బ్రిటిష్ సైనికులను పంపించడం ఈ ప్రతిపాదనలకిగాని, మరే ప్రభుత్వానికి గాని సాధ్యంకాదు.

"... అధికారం ... ఇండియాలో ... బ్రిటన్‌కు ...

"కొన్ని ... ప్రభుత్వం ఈ నిర్ణయానికి ... లార్డ్ హాలిఫాక్సు ... సమర్థించాడు. ఇండియా విషయంలో ... ప్రభుత్వ విధానాన్ని ... తెలిపాడు.

"ప్రస్తుత పరిస్థితుల అంతర్యంలో భారత ప్రజల స్వాతంత్ర్య సంపాదనోత్సాహం, తద్దీక్షత ఎంత ప్రబలంగా అణగివున్నదో ఆయనకు బాగా తెలుసు.

స్వతంత్ర భారత దేశంతో మైత్రి

"ఇతర ప్రతిపాదనలకు అనుగుణంగా వుండదగు భారతదేశంకంటె స్వతంత్ర భారతదేశమే బ్రిటన్ యెడల మరింత సాన్నిహిత్యంతో మెలగగలదు. అదే మా విశ్వాసం. ఆ సాన్నిహిత్యం కోసమే మా తాపత్రయం. మా కృషి."

"ఈ సమస్యను సుహృద్భావంతో పరిష్కరించడం వల్లనే ఇండియా బ్రిటన్‌లో అత్యంతంగా సహకారం నెరపడానికి అవకాశంవుండిది. ఇది శాశ్వతమైన మైత్రికే దోహదమిస్తుంది. ఈ విషయాన్ని ప్రతికూల పక్షంవారు గ్రహించగలిగితే, ఇట్టి నిర్ణయానికే రాగలిగి వుండేవారు.

"లార్డ్ క్రాన్‌బోర్న్ సూచించినట్లుగా మనం భయపడి పారిపోయి రావలసిన పరిస్థితులు ఏర్పడలేదు. బ్రిటిష్ కామన్వెల్త్‌తో ఇండియాకు సుస్థిర మైత్రి ఏర్పడగలదనే ఉద్దేశంతోనే మేము ఈ త్రోవను అనుసరించాం గాని భయపడి కాదు.

"రెండు రోజులుగా లార్డ్సు సభలో సాగిన చర్చను నిష్పక్షపాత బుద్ధితో గమనించినవారికి ప్రభుత్వం ప్రమాదంతోను, సాహసంతోను కూడినదైనప్పటికీ ఈ నిర్ణయాన్ని సహృదయంతోనే చేసిందనే నిశ్చయానికి రాకమానరు.

"రాజకీయ విజ్ఞతకు తార్కాణంకాదగు ఈ చర్యమూలంగా ఇండియా బ్రిటన్‌తోపాటు పరమోత్కృష్టమైన స్వాతంత్ర్యాన్ని సాధించగలదు."

లార్డ్ టెంపుల్‌వుడ్ ప్రతిపాదనపై వోటింగును కొనసాగించని లార్డ్ హాలిఫాక్స్ చేసిన విజ్ఞప్తిని కాంటర్బరీ ఆర్చిబిషప్ పునశ్చరణచేస్తూ సందేహానుమానాలను మాని భారత ప్రజానీకానికి తమ విభేదాలను రూపుమాపుకొని కర్తవ్య సాధనకు గడంగవలసినదిగా సందేశం అందజేయనగునని అన్నాడు.

టెంపుల్ వుడ్ అసంతృప్తి

లార్డ్ టెంపుల్‌వుడ్ ఇలా అన్నాడు:

"నా తీర్మానంపై సభ్యులు వోటు వేసినా, మానినా నాకు చింతలేదు. లార్డ్ ఎడిసన్ వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను, నా తీర్మానంపట్ల సుముఖత్వంగల సభ్యులు ఏకీభవించలేమనే నేను చెప్పదలచుకొన్నాను. తాను చెప్పినది సహేతుకమని, సక్రమమని ఆయన భావించవచ్చు. అది ఎప్పటికీ సక్రమం కానేరదనే మా అభిప్రాయం.

"ప్రభుత్వ నిర్ణయం ఆచరణ సాధ్యంకాదనే నాతలంపు దాని యాదార్థ్యాన్ని ఆ తర్వాత జరగదగు సంఘటనలే నిరూపించగలవు.

"ఈ సమస్యపై ప్రస్తుతంలో ఉత్పన్నంకాని అంశాలు ఇటుపైన జరగదగు చర్చలలో స్పష్టీకరించబడగలవని నేను ఆశిస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ఒక్క ప్రశ్నకుకూడా సరియైన సమాధానం రాలేదు. వచ్చిన సమాధానాలు మాకు తృప్తి కలిగించలేదు. సరియైన సమాధానాలు వచ్చేవరకు మేము ప్రశ్నించడం జరుగుతూనే వుంటుంది.

"ప్రతిపక్ష నాయకుడు, మరి కొందరు సభ్యులు సూచించిన ప్రకారం నేను ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి నిశ్చయించాను. దీనికి సభ్యులు అనుమతించగోరుతున్నాను."

పిమ్మట తీర్మానం ఉపసంహరించుకు అనుమతి నివ్వడంతో వోటు తీసుకోకుండానే సభ వాయిదా వేయబడింది.

నోటీసు

హిందుస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారిచే రు 2,000 లకు పొట్లూరు రామమూర్తి గారి పేర (నరసన్నపేట, విశాఖపట్టణము జిల్లా) జారీ చేయబడిన నెం. 280 రు పట్టా యెక్కడో పోయినట్లుగా మాకు తెలియవచ్చి, కొత్త పట్టా కోసము దరఖాస్తు చేసిరి. ఇందుకు అభ్యంతరములు యేమయినా వున్నయెడల యీ ప్రకటన తేదీ లగాయతు ఒక నెలలోగా మాకు తెలియపరచవలసివుండును. అభ్యంతరములు యేమీ రాని యెడల సదరు పట్టాదారుకు కొత్తపట్టా జారీచేయబడును.

ఘట్లపెనుమర్తి రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు,
బందరు, 22.2.47.

కావలెను

అనుభవము, సమర్థతగల కాంపౌండరు వెంటనే కావలెను. వివరములకు:
డా॥ వై. సూర్యనారాయణరావు, ఎల్. ఐ. ఎం., బ్రాహ్మణ వీధి, బెజవాడ.

నోటీసు

ఇందుమూలముగా సకలమైన జనులకు తెలియచేయడ మేమనగా,

చిత్తూరుజిల్లా మదనపల్లె తాలూకా మాలెపాడు గ్రామంలోయుండు బేగు ఓబులప్ప కొడుకుడు బేగు వెంకటసామి అను నా భర్తకు సుమారు యిప్పటికి 1 సంవత్సరముగా స్థిరచిత్తములేక బుద్ధివైకల్యమునొంది మాలెపాడు గ్రామం విడచి పుంగనూరు తాలూకా కాపుపల్లి అను గ్రామంలో వుంటూవున్నారు. యితనికి యీ బుద్ధి వైకల్యము యింకా కుదురలేదు. ... యున్నారు. నాకు సుమారు 6 మాసములుగల నరసింహులు అనే బిడ్డయున్ను, ఒక సంవత్సరము వయస్సుగల ... బిడ్డయున్ను వున్నారు. యీ మైనరు సంరక్షన కర్తలు, నేను, నా తండ్రి బత్తిని కొండ గురప్ప యిద్దరుగా యున్నాము. కనుక మదనపల్లె తాలూకా మాలెపాడు గ్రామంలో యుండు చరస్థిరాస్తులు ... ఆధీనముగాని, విక్రయముగాని, ... భోగ్యముగాని వుంచుకోకూడదు అట్లు వుంచుకొన్నవారు మైనరు సంరక్షణ కర్తలు మైనమేము తెచ్చు దావాలకు, ఖర్చులకు, యింకా గలుగగల కష్ట నష్టములకున్ను పూచీదార్లు అగుదురని తెలియచేయడమైనది. అట్లు నా భర్తయైన ... బేగు వెంకటసామి వద్ద వ్రాయించుకొన్న యే దస్తావేజులుగాని చెల్లనేరవని తెలుపుకొనుచున్నాను.

ఇట్లు,
బేగు వెంకటసామి భార్య రెడ్డెమ్మ.
17-2-47

మా పట్ల ప్రజాభిమానం ద్విగుణీకృతమైనది

మేము స్వచ్ఛమైన శాకాహారాలను ఆరితేరిన బ్రాహ్మణులచే వండించి అందజేయడం ప్రారంభించినప్పటినుండీ, నానాటికి అధికమౌతున్న మా నూతన ఖాతాదారుల అవసరాలకు తగినంతగా సప్లయిచేయలేకపోతున్నాము. ఆ ప్రత్యేకమైన రుచిగలిగిన "మై కాఫీ" ఇప్పుడు కప్పు రెండణాలకే అమ్మబడుతుంది. పట్టణమంతటిలోకి మిక్కిలి రమ్యమైన ప్రాంతంలోవున్న "మై కాఫీ బార్"లోకి ప్రవేశించి ఆనందించండి.

"మై కాఫీ బార్" - - 1/11-బి, మౌంట్ రోడ్

పసిబిడ్డలకు తల్లిపాలు లేనిచో, ఏకైక ఆహారము:

పయస్యా PAYASYA



తల్లులకు అద్భుతమైన ...
ఒక సీసా వెల రు. 3-4-0
Pack & Post Extra
అన్ని మందుల షాపులలోను లభిస్తుంది
మద్రాసు నగరానికి, ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు: మెడికల్ అండ్ ఎలక్ట్రికల్ కంపెనీ, 22, వెంకటాచలపిళ్లై వీధి, తిరువళ్లిక్కేణి, మద్రాసు.
ఉత్పత్తిదారులు: ఆత్రేయ ఆయుర్వేదిక్ వర్క్సు, తెన్నూర్ రోడ్, తిరుచినాపల్లి.
తంతి విలాసం: "ATREYA"
శాస్త్రీయమైన ఔషధములకు, రోగులు నివసించి చికిత్స చేయించుకోదానికి శ్రేష్ఠమైన NURSING HOME కలదు.
(ఉత్తరాలు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయాలి)
ప్రొప్రయిటర్: V. B. నటరాజశాస్త్రి, ఆయుర్వేదాచార్య.

తక్షణమే రవాణాకు బ్రిటన్‌లో సిద్ధంగా వున్నాయి



పారిశ్రామిక సాధన సంపత్తి వాడుతూవున్న మంచిమిషన్ పనిముట్లు మున్నగువాటి వివరములను తెలిపే మా సరిక్రొత్త కేటలాగు యొక్క కొద్దిమాత్రం ప్రతులు త్వరలోనే రానున్నవి. బ్రిటనులో సిద్ధంగావున్న సరకు నుంచి యీ ... సరఫరా చేయడానికి అవకాశం వున్న వస్తువులే యీ కేటలాగులో వున్నవి. ... కేటలాగు ప్రతులు ... వ్యాపారసంస్థల ... మీద ... వ్రాసిన వారికే కేటలాగులు సరఫరా చేయబడును.

థామస్ డబ్లియు.వార్డు

షెఫీల్డ్. లిమిటెడ్



... ఏజంట్లు:
మార్షల్ సన్సు అండ్ కో (ఇండియా) లిమిటెడ్
99, క్లైవు వీధి

MWHIST6

చిత్తూరుజిల్లా నూలు వర్తకుల మహాసభ

ఉత్పత్తి, కొనుగోలుదార సహకారసంఘాలకు ప్రాతినిధ్యం

తిరుపతి, ఫిబ్రవరి 24 —

నిన్న నగరిలో చిత్తూరుజిల్లా నూలు వర్తకుల మహాసభ శ్రీ కె వరదాచారి (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతక్రింద జరిగింది

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ టి సి గోవింద సామిశెట్టిగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు

శ్రీ త్రికందాన్ జమ్నాదాస్‌గారు మహాసభను ప్రారంభించారు.

వరదాచారిగారు తమ ఉపన్యాసంలో గ్రామాలలో ఆహార, వస్త్ర విషయములందు ప్రజలకు స్వయంపోషణ విధానమును సమకూర్చుటయే అఖిలభారత కాంగ్రెసు ముఖ్యఆదర్శమని వివరించారు.

ఉత్పత్తి, కొనుగోలుదార్ల సహకార సంఘముల విషయమై వర్తకులు చేయు వ్యాఖ్యానములు సరికావని, సహకార సంఘము లెన్నిస్థాపించినా, మనదేశంలో చాలాకాలంవరకు వర్తక వాణిజ్యమునకు తగినంత చోటులేకపోదని, మద్రాసు ప్రభుత్వ కార్యక్రమములపట్ల దిగులు పొందనవసరంలేదని చెప్పారు.

ఆంధ్రవస్త్రోత్పత్తి. ఖద్దరు ఒకటి కొకటి వ్యతిరేకములని మిల్లుయజమానులు, పెట్టుబడిదారులు ఖద్దరు పరిశ్రమకు, ఉత్పత్తికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విమర్శించడం యుక్తంకాదని ఆయన చెప్పారు.

ఉత్పత్తి, కొనుగోలుదార్ల సహకార సంఘ నిర్మాణాన్ని ఖండిస్తూ ఒక తీర్మానం చేయబడింది.

శ్రీ వడ్డాది సుబ్బారాయ కవి వర్ధంతి

శిలావిగ్రహ ప్రతిష్ఠాపనకు నిర్ణయం

రాజమండ్రి, ఫిబ్రవరి 23—

శ్రీ వడ్డాది సుబ్బారాయ కవి వర్ధంత్యుత్సవ సందర్భంలో పురమందిరంలో నిన్న శ్రీ సోమేని కామేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. కవి రచనాసామర్థ్యాన్ని విద్యాధికులు అనేకులు విశేషంగా మెచ్చుకున్నారు శ్రీ వడ్డాది సుబ్బారాయ కవి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి బహుమానము లివ్వబడినవి కవి రచించిన వేణీసంహార నాటకంలోని ఒక భాగం రసవంతంగా ప్రదర్శించబడింది. ఈ సభలో వడ్డాది సుబ్బారాయ కవిశేఖరుని శిలావిగ్రహప్రతిష్ఠను రాజమండ్రిలో చేయాలని యేకగ్రీవంగా తీర్మానించబడినది. అందుకై యేర్పడిన సంఘంలో శ్రీ రాజా వాద్రేవు విశ్వసుందరరావుగారు అధ్యక్షులుగాను, సోమిని కామేశ్వరరావుగారు ఉపాధ్యక్షులుగాను, పాలకోడేటి గురుమూర్తి, మల్లిడి అన్నారెడ్డి, సొంఠ బావనయ్యగార్లు కార్యదర్శులుగాను ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజమండ్రి

అటవీ శాఖామంత్రి శ్రీ చిక్కాల వెంకటరత్నంగారు ఇటీవల రాజమండ్రి వచ్చారు రామదాసు కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్‌వారు, సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ మాదిన సుబ్బారావుగారు మంత్రి గౌరవార్థం అల్పాహార విందు ఇచ్చారు

* * *

ప్రపంచ యువజనసమితి డెలిగేషన్‌సభ్యులు నిన్న మెయిలులో మద్రాసుకు పోతున్నప్పుడు రాజమండ్రి రైల్వే స్టేషనువద్ద పట్టణంలోని అన్ని సంఘాలవారు, పురప్రముఖులు వారిని సన్మానించారు. చెకొస్లావేకియా, డెన్‌మార్కు, ఫ్రాన్సు, రష్యా మొదలయిన దేశస్థులు యీ డెలిగేషన్‌లో సభ్యులు. డెలిగేషన్‌నాయకుడు రైలుదిగి కొన్ని నిమిషాలు ఉపన్యసించాడు. ఈ దేశానికి వారు వచ్చిన విషయాన్ని భారతప్రజలు గుర్తించినందుకు తమ సంతోషాన్ని వెలిబుచ్చుతూ, తాము యే పార్టీకిచెందిన వారంకామనీ, అన్నివర్గాల అభ్యున్నతికి, స్వాతంత్ర్యానికి పాటుపడడమే తమ కర్తవ్యమనీ, తాము 60 అభ్యుదయదేశాలలోని 5 కోట్ల యువజనుల ప్రతినిధులమనీ, యీ దేశంలోని పరిస్థితులను కనుగొని యిక్కడి యువజనులకు సాయపడగల మార్గాల నన్వేషించడానికి తాము వచ్చామనీ తెలియజేశారు ఏ పార్టీవారి ప్రత్యేక ఆహ్వానానికి తాము లొనుగామని ఆయన చెప్పారు.

కుప్పం

వెంకటగిరి కోట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు కొంగనపల్లి గ్రామస్థుడు బొక్కా నాగప్ప అను నతడు సుమారు 5000 రూపాయలు ఖరీదుచేసే పెనగకాయలను మైసూరు ప్రాంతానికి 20 బండ్ల మీద తీసుకొని పోతుండగా పట్టుకొని అరెస్టుచేసి, రిమాండులో వుంచారు. దర్యాప్తు జరుగుతున్నది.

* * *

వెంకటగిరి కోట అబ్దుల్ హమీద్ అనునతడు 600 రూపాయల ఖరీదుగల పెనగకాయలను మైసూరు ప్రాంతానికి తీసుకు పోతుండగా వెంకటగిరి కోట సబ్ ఇన్‌స్పెక్టరు పట్టుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది

కొవ్వూరు

ఈ వూరు విలేఖరి ప్రచురణశాఖా డైరెక్టరు శ్రీ సి. వి. హనుమంతరావుగారిని 22 వ తేదీని యిచ్చట కలుసుకొని, మద్రాసు ప్రభుత్వంవారు, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు బాగా తెలియచేయడానికి తాలూకా ప్రచురణశాఖా ఆఫీసర్లను నియమిస్తారా అని ప్రశ్నించగా, "ప్రస్తుతం జిల్లా ప్రచురణ ఆఫీసర్లను మాత్రమే నియమిస్తున్నాం" అని సమాధానమిచ్చారు.

* * *

శ్రీ తంగిరాల రామచవారావుగారు తదితర కాంగ్రెసు ప్రచారకులు యిక్కడికి శ్రీ ప్రకాశంగారు వస్తారని ఏలూరునుంచి వచ్చారు కాని, శ్రీ ప్రకాశంగారు యిక్కడ ఆగకుండా అనకట్టమీద నుంచి వెళ్లిపోయినారు.

ప్రొద్దుటూరు

23 వ తేదీ ఉదయం శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయ ఆవరణంలో (నూతన కూరగాయల మార్కెటులో) శ్రీ కె బాలనారాయణరెడ్డి (ఎం ఎల్ ఎ) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది అధ్యక్షులు ప్రసంగిస్తూ, ప్రొద్దుటూరు పట్టణం పెద్దది కావడంవల్ల, వివిధ ప్రదేశాలవారికి అనుకూలించడానికి కొత్త మార్కెట్టవసరమని తెలియజేశారు చెయిర్మన్ శ్రీ కె ఆనందరావుగారు ఆ మార్కెట్టు నిర్మాణవిషయమై కమీషనరు శ్రీ ఆల్లాడి శంకరయ్యగారు మిక్కిలి శ్రద్ధ వహించినారని చెబుతూ, ఆయన గౌరవార్థమై దానికి "శంకరయ్యగారి మార్కెట్టు" అని నామకరణం చేశారు

ఓపువరం

ఇటీవల కొంతకాలంనుంచి భీమవరంలో దోమలసంఖ్య బహువేగంగా వృద్ధిపొందుతున్నది దోమలు చాలా పెద్దవి ప్రజలు దోమలవల్ల బాగా బాధపడుతున్నారు

* * *

మొన్నటివరకు కంట్రోలుకరువుతో నానా బాధలు పడిన ఈ పట్టణపౌరులు యిప్పుడు పంచదార, అగ్గిపెట్టెల, పోస్టుకార్డుల, కొబ్బరినూనెల కరువుతో యిబ్బందిపడుతున్నారు.

టెక్కలి

20 వ తేదీని ఇక్కడ శ్రీ పి వి జోగారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో ప్రచారక్ శ్రీ పి. ఎమ్ శర్మగారు ప్రసంగిస్తూ, ఎట్టి పరిస్థితులలోనైనా భారతదేశంలో వివిధ ప్రాంతీయులకు సంహీభావాన్ని పెంపొందింపజేసేది హిందీ భాషే అని చెప్పారు

* * *

మహాశివరాత్రినాడు హరిజనులు రావివలసకు యాత్రచేసి అక్కడ దేవాలయప్రవేశం చేశారు

తాడేపల్లిగూడెం

22 వ తేదీ మధ్యాహ్నం యిక్కడికి ప్రకాశం పంతులుగారు వస్తారని తాలూకా ఆఫీసు ముందు పెద్ద పందిళ్లు వేయబడినవి అనేక బాలభట సంఘాలు, పురజనులు వారిరాకకై వేచి వున్నారు సుమారు 4-30 గంటలకు శ్రీ ప్రకాశంగారు కారణాంతరాలవల్ల యిక్కడికి రా వీలులేక పోయినందుకు చింతిస్తున్నామనీ, ఏలూరునుంచి కొవ్వూరు వెళ్లుతున్నామనీ టెలిగ్రాంద్వారా తెలియజేశారు

ఆదోని

ఇటీవల బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ ఆఫీసు అధికారి శ్రీ రాజగోపాలన్ గారిని కొందరు నేతపనివారు సంప్రదించి చేనేత సమస్యలను గురించి అడుగగా, తాము మార్కెటింగ్ బోర్డు నిర్ణయం విషయమై విచారణ చేస్తున్నామనీ చేనేత పరిశ్రమకు తప్పక రక్షణ యివ్వబడుతుందనీ చెప్పారు

ఆంధ్ర కాంగ్రెసు సేవా సంఘం

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

ఏలూరు ఫిబ్రవరి 21—

పశ్చిమగోదావరిజిల్లాలో శ్రీ ఆచార్య రంగాగారి సంచార కార్యక్రమాన్ని గురించి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఇలా తెలియజేస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆచార్య రంగాగారు మనజిల్లాలలో ఈనెల 18, 19, 20 తేదీలలో సంచారంచేసినసందర్భంలో ఆంధ్ర కాంగ్రెసు సేవాసంఘనిధికై, కొవ్వూరు, తణుకు, నరసాపురం, భీమవరం తాలూకాలలో సుమారు తొమ్మిదివేల రూపాయలవరకు వసూలు అయినవి ఆ నిధికి తమ విధ్యుక్త ధర్మమును గుర్తెరింగి సమర్పించిన పశ్చిమగోదావరిజిల్లా ప్రజలకు జిల్లా కాంగ్రెసు సంఘంతరఫున కృతజ్ఞతాభివందనాలను అర్పిస్తున్నాను వెంటనే జిల్లాలో గౌరవవేతనాలపై తాలూకాకు ఒకరిని చొప్పున కాంగ్రెసు సేవకులను నియమించడానికి పేర్లను సూచించవలసిందిగా రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు కోరి ఉన్నారు కార్మిక, రైతు, కాంగ్రెసు సంఘాలలో పనిచేయడానికి అర్హులైనట్లు కూడా కావలసి ఉన్నారు వేతనాలు లేకుండాగాని, గౌరవవేతనాల మీదగాని పనిచేయ దలచినవారు, వారికి గల ప్రత్యేక అర్హతలను ఉదహరిస్తూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు దరఖాస్తులను పంప గోరుతున్నాను

సిద్ధాంతంలో శివరాత్రినాడు హరిజన దేవాలయ ప్రవేశం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20—

ఉత్తరవిశాఖజిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి సిద్ధాంతంలోని కోవెలను హరిజన ప్రవేశంనిమిత్తం మహాశివరాత్రినాడు తెరిచారు.

ఈ సందర్భంలో ఒక సభ ఏర్పాటు చేయబడ్డది శ్రీ త్రిపురాన హరిహరరావుగారు అధ్యక్షత వహించారు. "కళాప్రపూర్ణ" బిరుదాంకితులు శ్రీ త్రిపురాన వెంకటసూర్యప్రసాదరావుగారు ఉపన్యసించారు

ప్రపంచ యువజన ప్రతినిధి వర్గం

నిడదవోలు, ఫిబ్రవరి 22—

ప్రపంచ యువజన ప్రతినిధివర్గం కలకత్తా నుంచి మద్రాసువెళ్లుసందర్భంలో వారికి, నిడదవోలు రైలుస్టేషనువద్ద అనేకమంది యువకులు, విద్యార్థులు వచ్చి స్వాగత మిచ్చారు ఊరునుంచి కూడా అనేకమంది వచ్చారు యువజన ప్రతినిధి దళనాయకుడు 'మేము ఏపార్టీకిచెందిన వారమంకాము. మేము ప్రపంచ పరిస్థితులు జాగ్రత్తగా పరిశీలించడానికే వచ్చాం' అని చెప్పారు.

శ్రీ పి యస్. జెయినీ (మద్రాసు కొత్త పోస్ట్‌మాస్టర్ జనరల్)

ఉత్పత్తిదారుల కొనుగోలుదారుల సహకార సంఘాలు

ధాన్యం వ్యాపారస్థుల విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 23—

మద్రాసు ప్రభుత్వంవారి ఉత్పత్తిదారుల, కొనుగోలుదారుల సహకార సంఘాల విధానానికి తమ అసమ్మతిని వెల్లడిచేయుటకు నిన్న సాయంకాలం పి. నటేశన్ ఎమ్ ఎల్ ఎ గారి అధ్యక్షతను మద్రాసు నగర ఆహారధాన్యాల వ్యాపారస్థుల సంఘంవారి యాజమాన్యాన ఒక బహిరంగ సభ జరిగింది.

ఈ సహకార సంఘాలు తగిన అనుభవంలేని ప్రభుత్వోద్యోగులచే నడిపింపబడుచున్నవి కాబట్టి అవి లాభదాయకం కాజాలవని, వీటిని సరిగా నడిపించుటకు కావలసిన పెట్టుబడిని వర్తకులే సమకూర్చగలరని పి. నటేశన్‌గారు అన్నారు.

షణ్ముగనాడార్‌గారు ప్రసంగిస్తూ, కంట్రోల్సువల్లనే దొంగవ్యాపారం ప్రబలమైందని, అనేక సహకార సంఘాలు దివాలాతీసినవి గాని వ్యాపారస్థులలో ఎక్కడోగాని అట్టిది జరగదని, వ్యాపారస్థులను తొలగించడంవల్ల వారికి గొప్పనష్టం సంభవించునని అన్నారు

సహకారోద్యమానికి వర్తకులు వ్యతిరేకులు కారని, పరపతి సంఘాలు, తణఖా బ్యాంకులు మున్నగువాటి ఏర్పాటును తాముకూడా హర్షిస్తామని సహకార సంఘాలతో ఇతర వ్యాపారస్థులనూ పోటీచేయనియ్యాలని ఆసంపపద్మనాభన్‌గారు వచించారు

పలువురు సభ్యులు మాట్లాడిన పిమ్మట అధ్యక్షులు నటేశనగారు సమావేశాన్ని ముగిస్తూ వాణిజ్యశాఖకు ఒక ప్రత్యేక మంత్రి ఉండాలని వక్కాణించారు

ఋణాలు చేయగల అధికారం

ఉత్పత్తి, కొనుగోలుదార్ల సంఘాలకు అవసరమని సూచన

ఏలూరు ఫిబ్రవరి 15—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"ప్రభుత్వంవారు తలపెట్టిన ఉత్పత్తిదారుల కొనుగోలుదార్ల సహకారసంఘాలు అనేక విమర్శలకులోనై చివరకు స్థాపింపబడినవి కాని, ప్రారంభించిన కొద్ది రోజులలోనే అనేక ఆటంకాలు కలుగుతున్నవి మామూలుగా వర్తకులు పొందు బ్యాంకి వగైరా సౌకర్యాలు కూడా ఈ సంఘాలకు లభ్యంకాకుండలేదు దీనికి తోడు మిల్లుయజమానులకు, సంఘాలకు ఉండవలసిన సంబంధ బాంధవ్యాల ఇమిత్తమని ప్రభుత్వంవారు నిర్ణయించకపోవడంచేత వారి సహకారం బొత్తిగా లభించడంలేదు ప్రతిదినం రైతులు తెచ్చేధాన్యాన్ని కొని, నిల్వచేయడానికి తగిన సౌకర్యాలు, ధనంకూడ దొరకడం లేదు. ఈ రోజులలో బీదరైతులకు ధనం ముఖ్యంగా అవసరం లోన్లు చేయించుకొనుటకుగాను మూలధనానికి కనీసం అయిదు రెట్లు ఋణం లభించే అవకాశం లేకపోవడంచేత సంఘాల కున్న ధనంతో ధాన్యం కొనిన పిమ్మట ఏమి చేయాలో తెలియడంలేదు షేర్లను యింకా వసూలు చేయమని డైరెక్టర్లను అధికార్లు కోరుతున్నారు కాని, వీటిలాభం రైతులకు తెలిసేవరకు షేర్లుకొనడం అసంభవం.

"ఈ పరిస్థితులే ఇంకా కొన్ని రోజులపాటు ఉన్నట్లయితే ఈ సంఘాలవల్ల ప్రయోజనం ఉండదన్న విశ్వాసం ప్రజలలో ఎక్కువ అవుతుంది. కనుక వెంటనే అప్పుతెచ్చుకొనే అర్హతను నిర్ణయిస్తూ తగిన బ్యాంకులతో లావాదేవీలు గవర్నమెంటు ఏర్పాటుచేస్తూ తగిన ఉత్తర్వులు ఇచ్చి రైతుల విశ్వాసంపొందడానికి తగిన సదుపాయాలు వెంటనే చేస్తారని విశ్వసిస్తున్నాను."

ఆంధ్ర కాంగ్రెస్ హిందూస్థాన్ సేవాదళం

బెజవాడ, ఫిబ్రవరి 23—

ఆంధ్ర కాంగ్రెస్ హిందూస్థాన్ సేవాదళం కార్యదర్శి శ్రీ గొట్టు లచ్చన్నగారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు —

"ఎలాహా శిక్షణాలయం ప్రారంభదినం మార్చి 15 వ తేదీకి వాయిదా వేయబడింది. ప్రతిజిల్లా కాంగ్రెస్ కమిటీవారు ఇరువురు స్త్రీలతో కలిసి కనీసం ఎనుగురు విద్యార్థులను పంపింపవచ్చు తాలూకా, పట్టణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులు రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల సిఫారసుపై ఇతరులకు కూడా శిక్షణ ఏర్పాటు చేయబడుతుంది. మార్చి అయిదవతేదీలోగా దరఖాస్తులు. 60 రూపాయలు. యూనిఫారమ్ దుస్తుల, బోర్డు కొలతలతో సహా అందజేయాలి ప్రత్యేక యేర్పాట్లు చేయబడుతవి."

[illegible]

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 27—

	రు. అ. పై
సవరం చిల్లరధర	87- 8-0
పాళ్లా బంగారం	104- 8-0
మూసా బంగారం	103 8-0
వెండి వందతులాలు	157- 8-0
వెండి తులం	1-10-0

పంచదార

(2 హండ్రెడ్ వెయిట్ బస్తా)	
8¼ మణుగు 'దోహాల్'	రూ 58-11-6
9 మణుగు "శగోలి"	రూ 64- 9-0

కొబ్బరినూనె

36 పౌనుల డబ్బా	వ్యాపారంలేదు

ఆముదం

బారువ	305-0-0

వేరుశెనగగింజలు

(581 పౌనులు) మెసిన్ వరకు కొత్తది	
ఎక్స్‌పిల్లర్ ధర కంట్రోలు ధర	80-10-0
వేరుశెనగనూనె కంట్రోలు ధర	202- 0-0

న్యూయార్క్ ప్రత్తి [మే]

ఫిబ్రవరి 26—

నేటి ఓపెనింగు	33 14
నేటి క్లోజింగు	33 58

1947 వ్యయనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ అష్టమి
శుక్రవారం ఫిబ్రవరి 28-వ తేదీ
అష్టమి రా॥ 11-40 గంటలవరకు
రోహిణి నక్షత్రం రా॥ 1-16 గంటలవరకు
వర్జ్యం నా॥ 5-41 నుంచి 7-15 గంటలవరకు

పండితుల వేతనాలు

ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శ

ధవళేశ్వరం ఫిబ్రవరి 20—

ఉపాధ్యాయ పండిత పరిషదధ్యక్షుడు శ్రీ పిల్లా సూర్యనారాయణ శాస్త్రిగారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు

ఇరువది ఏళ్లనుంచి జరుపుతున్న ప్రయత్న ఫలితంగా నేడు ఆంధ్ర ప్రభలో పండితుల, మునిషీల జీతాల స్కేల్సు ప్రకటింపబడినవి అవి ఉపాధ్యాయ పండితజాతి కంతకు ఆశ్చర్యం కలిగిస్తున్నవి పండితుల కన్నీళ్లు తుడిచేవిగా కూడా లేవు సరిగదా, కన్నీళ్లు తెప్పించేవిగానే ఉన్నవి

పండితుల కేదో మహోపకారం చేస్తున్నట్లుగా రు 70-5-150 అని మొదటి గ్రేడు ప్రకటింపబడినదిగాని, దీనివల్ల పండితుల కేమీ లాభంలేదు ప్రభుత్వానికే ఆ లాభం ఇప్పుడు మద్రాసు నగరంలోను ఆంధ్రదేశంలోని వివిధ పాఠశాలలలోన్ని పండితులు మునిషీలు సుమారు 1200 వీరిలో స్కూలు ఫైనలు ప్యాసైనవారు సుమారేటబడుంది ఉంటారేమో; ఈ ఎక్కికి న్యాయంగా 11 వందలమందికి లభించే గ్రేడ్ రెండవది అది 45-3-60-2-90 వ్రాతిచేయని సెకండరీస్కూళ్ల పండితులకు, మునిషీలకు ఏ భాగ్యంలేదు

1935 లోకల్‌బోర్డు మునిసిపాలిటీలలోని పండితులకు 45 75 గ్రేడులు ఇవ్వబడినవి అదే ఇక మొదటి గ్రేడు ప్రకటించిన ప్రయోజనమేమిటి? రెండవ దానివల్ల పండితులు పొందిన లాభమేమిటి?

పాఠశాలలలో ఆంగ్లభాషకు ప్రాధాన్యం తగ్గించడానికి, దేశభాషలకు ప్రాధాన్యం హెచ్చించడానికియూస్తున్న ప్రభుత్వంవారుపండితులకు లాభించని గ్రేడు చూపడం కన్నీళ్లు తుడవడం కూడా కాదనడం నిజమే కదా,

ఓరియంటల్ హైస్కులు, ఎస్ ఎస్ ఎల్ సి ని అంటగట్టడంలో అభిప్రాయం పండితుల వేతనాలక్రింద హెచ్చు ద్రవ్యం ఖర్చుకాకుండా చేయడమేకాని వేరుగాదు లేకపోతే, యిప్పటికి 80 సంవత్సరాలుగా పాఠశాలా కళాశాలలలో సంస్కృతాంధ్రాదిదేశ భాషలను బోధిస్తూ అందరి మెప్పుపొందుతున్న పండితజాతిలోని ఉపాధ్యాయ పండితులకు వచ్చీరాని యింగ్లీషు ముక్కలుగల యిప్పటి స్కూలుఫైనలు పరీక్ష కావాలన్న షరతును విధించడం యెందుకు? పండితులకు పరిషత్తు యిస్తున్న ట్రెయినింగును ప్రభుత్వం సమ్మతించింది.

ఓరియంటల్ హైస్కూళ్ల పండితులకు యస్. టి. లతో సమానంగా వేతనాలు ఇప్పించాలన్న పరిషత్తు విన్నపాలను ఇపుడిచ్చిన గ్రేడ్లను ప్రభుత్వంవారు మరల పరామర్శించి పండితులకు జరిగిన అన్యాయాన్ని తొలగిస్తారని మనవి చేస్తున్నాను.

ఏలూరులో పశుప్రదర్శనం

ఏలూరు, ఫిబ్రవరి 17—

పశ్చిమగోదావరిజిల్లా పశు ప్రదర్శనం నిన్న ఏలూరులో పాత డిప్యూటీ కలెక్టరు ఆఫీసు ఆవరణలో డాక్టరు మూల్పూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది. సుమారు 200 ఎద్దులు, ఆవులు, గేదెలు ప్రదర్శనలో పాల్గొన్నవి 30 కుక్కల ప్రదర్శనంకూడా జరిగింది

రావు బహదూర్ కల్లి చిట్టిఅబ్బాయినాయుడుగారు ఆహ్వాన సంఘం తరపున సభ్యులకు, ప్రదర్శకులకు స్వాగతమిచ్చారు పశ్చిమగోదావరి జిల్లా జడ్జి శ్రీ టి డి రామయ్య పంతులుగారు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు శ్రీ జి ఎస్ అయ్యంగార్, రాజవాల గోపాలరావు నాయుడు, ఎం చంద్రశేఖరంగారు మొదలయిన వారు, పశుప్రదర్శనాల ఆవశ్యకతనుగురించి ముచ్చటించారు

సాయంకాలం పశువుల పోటీలు జరిగినవి. గెలుపొందినవారికి శ్రీమతి టి డి. సుందరమ్మ గారు బహుమతులను పంచిపెట్టారు.

AVM ప్రొడక్షన్సు వారి

మనమిద్దరం

(అరవము)

ఇప్పుడు ఆంధ్రదేశంలో క్రిక్కిరిసిపోతున్న జనాలతో ప్రదర్శింపబడుతున్నది

బెజవాడ - లక్ష్మీటాకీస్ — విశాఖపట్టణం - పూర్ణటాకీస్
రాజమండ్రి - కృష్ణటాకీస్ — గుంటూరు - న్యూ సిటీటాకీస్

a POORNA RELEASE

నోటీసు

మెసర్స్ సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ, లిమిటెడ్ వారి "ఎస్ ఎస్ [illegible]" 1947 మార్చి 4 వ తేదీ గాని, ఆ ప్రాంతాలలోగాని విశాఖపట్టణంనుంచి రంగూన్‌కు బయలుదేరుతుంది మొదటి, రెండవ తరగతి, డెక్ ప్రయాణీకులను గొనిపోతుంది

ఇండియా ప్రభుత్వంగాని, బర్మా ప్రభుత్వంగాని యిచ్చిన ఐడెంటిటీ (గుర్తు) సర్టిఫికెట్టుగాని, పర్మిట్లుగాని పొందివున్న ప్రయాణికులు విశాఖపట్టణంలోని [illegible] టిక్కెట్లు తీసుకోవాలి

ప్రయాణికులు టీకాలు వేయించుకొన్నట్లు కూడా సర్టిఫికెట్లు చూపాలి.

ప్రయాణపు ఛార్జీలు

	భోజనంతో సహా	భోజనం లేక
మొదటి తరగతి	రు 188/-	రు 160/-
రెండవ తరగతి	రు 121/-	రు 112/-
డెక్	—	రు 28/-

ఇతర వివరాలకు బుకింగులకు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి

మెసర్స్ ఏ వి భానోజీరావు, గరుడా పట్టాభిరామయ్య అండ్ కో
ఏజెంట్లు ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్,
హార్బర్ మెయిన్‌రోడ్డు విశాఖపట్టణం

టెనార్‌సిగరెట్టు లనుపయోగించు వారు యెల్లప్పుడు ను సంతసయుగ నేయుందురు

T.130 tel.

tenor Cigarettes

JAMES CARLTON LIMITED, LONDON

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:— బెజవాడ

బ్రాంచిలు

గవర్నరుపేట (బెజవాడ) నూజివీడు, మంగళగిరి కొవ్వూరు ఏలూరు తణుకు, [illegible]

సీజను డిపాజిటు

3, 4, 5, 6 మాసముల వాయిదాకు సీజను డిపాజిట్లు సంవత్సరమునకు రు 3-8-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

ఐదువేల రూపాయలకు మించని మొత్తములకు [illegible] రమునకు నూటికి రు 3-12-0 వడ్డీచొప్పున అంగీకరించబడును

వివరములు మా ఆఫీసులలో తెలుసుకొనగలరు

మ. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

వృధాపరచకు

నేడు బట్టలు అత్యంతవిలువగలవస్తువులు. కనుకనే, 501 సబ్బుతో వుతికి పిండుస్తులను ఎంతకాలం మన్నుటకు వీలుంటుందో అంతకాలమూ మన్నించుకో. కాని, సబ్బుని వృధాపరచకు-దానిని ఉపయోగించు. కాని కొలదిగా, మురికిని తొలగించడానికి అవసరమైనంతమాత్రమే. ఈవిధంగా సబ్బు మిగులుతుంది, బట్టలూ మన్నుతాయి.



501 సబ్బులు

టి తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ప్రకటన

1947 మార్చి 1వ తేదీనాటినుంచి రైలు ప్రయాణీకుల చార్జీలు, సీజన్ టిక్కెట్లు ధరలు 6¼% చొప్పున (రూపాయికి 1 అణా వంతున) ఎక్కువచేయబడుతవి ఈ దిగువ మినహాయింపులు మాత్రం జరుగుతవి.

వస్టుక్లాసు ప్రయాణాలు 3 మైళ్లవరకు, సెకండ్‌క్లాసు ప్రయాణాలు 7 మైళ్లవరకు, ఇంటర్‌క్లాసు ప్రయాణాలు 14 మైళ్లవరకు, మూడవక్లాసు మెయిల్ ప్రయాణాలు 20 మైళ్లవరకు, మూడవక్లాసు ప్యాసింజర్ ప్రయాణాలు 23 మైళ్లవరకు

పార్కుటవున్, మద్రాసు, 26-2-1947. చీఫ్ కమర్షియల్ మేనేజరు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా పుటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే, నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదో ఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితాను సారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లీ, భూమి లేక ఆస్తివలన సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినదేదీ లగాయతు ఒక సంవత్సరంలోపల జరిగేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా ఫలితములను వ్రాసి కేవలం ఒక్కరూపాయి వావలాకు వి. పి ద్వారా పంపుతాము పోస్టేజీ వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయంకూడా వ్రాసి పంపుతాము అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును ఒక్కసారి పరీక్షవలసనే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంత గట్టివాళ్లమైందీని ఇది తప్పని ఋజువుచేస్తే, యిచ్చిన కిమ్మతు పెన్ను వాపసుచేస్తాము 4 (2 69)

SAT NARAIN JOTISH ASHRAM, (A P) Jullunder City.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.